ఈనాడు
అల్లూరి సీతారామరాజు
బుధవారం 16 జులై 2025

సచివాలయం ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

నోరెండుతోంది.. నీరందలేదు

చింతూరు, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండు చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో కల్లేరు పంచాయతీ సచివాలయం ఎదుట మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు. ఐద్వా మండల అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ.. చేతి పంపులు మరమ్మతుకు గురై కలుషిత నీరు వస్తోందన్నారు. తాగునీటి పైపులైన్ ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. చిన్నమ్మి, రాములమ్మ, బుచ్చమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో ఉద్యోగ మేళాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఈనెల 18న పెద బొడ్డేపల్లిలోని డాన్‌బాస్కో కళాశాలలో ఉద్యోగ మేళా జరగనుంది. ఐసీఐసీఐ బ్యాంకు, డెక్కన్ కెమికల్స్, కియా మోటార్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, డి-మార్ట్, పేటీఎం వివిధ కంపెనీల ప్రతినిధులు ఎంపికలు నిర్వహిస్తారని కళాశాల ప్రతినిధులు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు, ఐటీఐ, ఎంసీఏ, బీటెక్ అర్హత కలిగినవారు పాల్గొనవచ్చని వివరించారు.

★ ఈనెల 19న నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరబిందో ఫార్మా ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. బీఎస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణత, ఎమ్మెస్సీ ఫార్మసీ, బి.ఫార్మ్, డి.ఫార్మ్, ఐటీఐ, డిప్లొమా చదివినవారు బయోడేటాతో ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని తెలిపారు.

అంతర్రాష్ట్ర అవస్థల రహదారి

ఇదేదో మారుమూలనున్న గిరిజన గ్రామానికి వెళ్లే దారనుకుంటే బురదలో కాలేసినట్లే. నాలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి ఇది. సిర్గాలంలోనున్న ఈ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు ఇలా తయారైంది. తూర్పు కనుమల మీదుగా ఆంధ్రా నుంచి ఒడిశాకు వెళ్లే ఈ మార్గంలో దుప్పులవాడ పంచాయతీ పెల్లిగెడ్డ వద్ద వంతెన నిర్మించారు. అధికారులు అప్రోచ్ రోడ్డు నిర్మించకుండా మట్టి వేసి వదిలేయడంతో వర్షాలకు వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయి. అధికారులు తక్షణమే రాకపోకలకు ఇబ్బంది లేకుండా అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సీలేరు

వంతెన దాటాలంటే ఈ మాత్రం కష్టం పడాలి

గుడిసెలో గూడులేని బడి

మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీలోని గుడిస గ్రామం ప్రముఖ పర్యాటక కేంద్రంగా భాసిల్లుతోంది. వందలాది మంది పర్యాటకులు ఇక్కడకు వస్తూ ఆహ్లాదకర వాతావరణంలో ప్రకృతి అందాలను వీక్షిస్తుంటారు. ఎత్తయిన కొండపై ఉన్న ఈ గ్రామం పేరుతో పర్యాటకంగా రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా.. స్థానికంగా వసతుల కల్పనకు అధికారులు దృష్టిసారించడం లేదు. గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ప్రాథమిక పాఠశాలకు భవనం లేదు. గ్రామస్థుల శ్రమతో వేసిన గుడిసెలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో 11 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. వర్షం వస్తే పాఠాలకు సెలవే. కమ్యూనిటీ బేస్డ్ ఎకో-టూరిజం (సీబీఈటీ) ఆధ్వర్యంలో పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

14 శాతం బాలింతల్లో మానసిక సమస్యలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రస్తుతం దేశంలో 15కోట్ల మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, వారిలో 80శాతం మంది రోగమేంటో తెలియని పరిస్థితిలో ఉన్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మంగళవారం విశాఖ మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 25వేల మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉన్నారని, ఈ సంఖ్య 50వేలకు పెరగాల్సి ఉందన్నారు. కనీసం లక్ష మందికి ముగ్గురైనా మానసిక వైద్యులు ఉండాలన్నారు. ప్రస్తుతం 0.7 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని చెప్పారు. దీన్ని అధిగమించేందుకు యువత సైకాలజీ కోర్సులను ఎంచుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రంలోని తీర ప్రాంతంలో చేసిన కొన్ని సర్వేలను పరిశీలిస్తే 14.5 శాతం బాలింతలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఇందులో 19 శాతం గ్రామీణులు కాగా, గిరిజనులు 21 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు.

చెరువులో మునిగి ఇద్దరు చిన్నారుల మృతి

అఖిల్

సంతోష్

హుకుంపేట, న్యూస్‌టుడే: ఇద్దరూ ఒక ఈడుపిల్లలు. వరసకు అన్నదమ్ములు. ఒకే బడి. ఒకటే తరగతి. చదువు, ఆటపాటల్లో అన్నింటా కలిసే ఉండేవారు. బడిలోనే కాదు.. బడి బయటా కలిసిమెలిసి తిరిగేవారు. అన్నదమ్ముల్లంటే ఇలాగే ఉండాలి అనిపించేవారు. ఇంటికి దీపాల్లా ఉండే ఆ ఇద్దరు చిన్నారులు ఒకేసారి మృత్యుఒడికి చేరుకోవడం కన్నవారికి తీరని శోకాన్ని మిగిల్చింది. హుకుంపేట మండలం గడ్డిపుట్టు గ్రామంలో ఆటలాడుతూ చెరువులో ఈతకు దిగిన ఇద్దరు చిన్నారులు నీటమునిగి మృతిచెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గెమ్మెలి డుంబ్రో, గెమ్మెలి షణ్ముఖరావు అన్నదమ్ములు. వీరు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. డుంబ్రో, భవాని దంపతుల సంతానం అఖిల్ (8).. షణ్ముఖరావు, కొండమ్మ దంపతుల కుమారుడు సంతోష్ (8) జీకేమండ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నారు. పాఠశాల నుంచి మంగళవారం సాయంత్రం ఇంటికి వచ్చిన అనంతరం ఇద్దరూ ఆడుకునేందుకు గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లి ఈత కొట్టేందుకు దిగారు. చెరువులో లోతు అంచనా వేయలేక నీటిలో మునిగిపోయారు. ఈ విషయం పక్కనే పొలాల్లో పశువులు కాస్తున్న గెమ్మెలి సోమరాజు గమనించారు. వెంటనే పరుగున చెరువు వద్దకు వచ్చి చూసి రక్షించేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటికే ఇద్దరు మృతిచెందారు. పొలం పనుల్లో ఉన్న తల్లిదండ్రులకు విషయం తెలిసి పరుగున వచ్చి.. విగతజీవులై ఉన్న పిల్లలను చూసి బోరున విలపించారు. అంతవరకు తమముందు ఉత్సాహంగా ఉరకలేసిన చిన్నారులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం స్థానికులను కలచివేసింది.

కన్ను పడితే వాహనం మాయం

1 ■ ఈనెల 4న జి.మాడుగుల మండలం బొయితిలి గ్రామానికి చెందిన తెరవాద చిట్టిబాబు ద్విచక్ర వాహనం అర్ధరాత్రి చోరీ గురైంది.

2 ■ ఈనెల 5న దామనపల్లి పంచాయతీ బొర్రామామిడి గ్రామానికి చెందిన కిల్లో కృష్ణారావు బైక్ ఇంటి బయట ఉంచగా.. గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు.

3 ■ గతనెల 23న పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు కొండబాబు వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. సెన్సర్ వాహనం కావడంతో స్టార్ట్ కాలేదు. కొంత దూరం నెట్టుకుంటూ వెళ్లి గ్రామ సమీపంలో వదిలి వెళ్లిపోయారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే

మన్యంలో ఇటీవల ద్విచక్రవాహనాల చోరీలు పెరుగుతుండటం ప్రజలను కలవరపెడుతోంది. రాత్రి ఇంటి ముందు ఉంచిన వాహనం ఉదయం లేచి చూసేసరికి మాయం అవుతోంది. ప్రతి మండలంలో నెలకు కనీసం పదికి పైగా ద్విచక్రవాహనాలు చోరీ అవుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. గంజాయి మత్తుకు బానిసలైనవారు, వ్యసనాలు, జల్సాలకు అలవాటుపడిన యువత నేరాల బాట పడుతున్నారు. వీరే బైకులు, మొబైల్ చోరీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేయడంతోపాటు వెంటనే విక్రయించేందుకు వీలుండటంతో ఈ తరహా దొంగతనాలు ఎక్కువవుతున్నాయి. పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి పోలీసులు ఇటీవల చోరీకి గురైన పలు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని యజమానులకు అప్పగించారు.

తుప్పల్లో వదిలేసిన గిన్నెలకోట ఎంపీటీసీ సభ్యుడి ద్విచక్ర వాహనం

ఇక్కడి వాహనాలు ఒడిశాకు.. ఒడిశాకు చెందిన కొందరు మన రాష్ట్రంలో స్థానిక యువతతో కలిసి ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారు. గంటల వ్యవధిలోనే రాష్ట్ర సరిహద్దులు దాటించేసి విక్రయించడం వీరికి కలిసొస్తున్న అంశం. ఏ బండి దొంగిలించాలో ముందుగానే నిర్ణయించుకునేందుకు ముందుగా రాత్రి సమయాల్లో రెక్కీ నిర్వహిస్తారు. ప్రధాన కూడళ్లు, బస్టాండు, రద్దీగా ఉండే ప్రాంతాలు, ఇంటి బయట విద్యుద్దీపాలు లేని గృహాలను ఎంచుకుంటారు. ఇలా దొంగిలించిన వెంటనే ఒడిశాకు తరలిస్తారు. విడి భాగాలను అక్కడే తుక్కు దుకాణాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కండిషన్ బాగున్న వాహనాలను రూ. 15 వేల నుంచి రూ. 20 వేల వరకు విక్రయిస్తున్నారు. చోరుల్లో అధికశాతం మైనర్లు, యువతే ఉంటున్నారు. తక్కువ వ్యవధిలో సులభంగా డబ్బు సంపాదించవచ్చని నమ్మి.. నేరాలు చేసి కటకటాల పాలవుతున్నారు. మూడేళ్ల క్రితం ఒడిశాకు చెందిన సుబల, సుబాష్, అబలకారిక్ మన్యంలోని పలు ప్రాంతాల్లో 15 ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. అప్పట్లో జి.మాడుగుల పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి జైలుకు పంపారు. న్యాయస్థానం నిందితులకు 18 నెలల శిక్ష విధించింది. వీరంతా యువకులే.

జీపీఎస్ అమర్చుకోవాలి.. వాహనాలు కలిగిన వారు తప్పనిసరిగా జీపీఎస్ అమర్చుకోవాలి. దీని ద్వారా వాహనం ఎక్కడ ఉన్నా కనిపెట్టవచ్చు. తాళాలు అరిగిన వాటిని పక్కన పెట్టి, అధునాతనమైనవి పెట్టుకోవాలి. అలారం సిస్టం అమర్చుకోవాలి. నిఘానేత్రాల కవరేజీ ఉండే ప్రాంతాల్లో వాహనాలను నిలపాలి. కొత్త వాహనాల్లో సెన్సర్ ఉన్నవాటిని కొనుగోలు చేస్తే మేలు. పత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయొద్దు. అలాంటి వాహనాలు దొంగతనానికి గురైనా గుర్తించడం కష్టం. ద్విచక్రవాహనాల చోరీల నియంత్రణకు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహిస్తున్నాం. అనుమానితులు గ్రామాల్లో సంచరిస్తే తెలియజేయండి.
- శ్రీనివాసరావు, జి.మాడుగుల సీఐ

16 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ఏడాది ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ అందుబాటులోకి వచ్చిందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి మంగళవారం తెలిపారు. ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తొలివిడత పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు సంబంధించి ఈ నెల 9 నుంచి 12 వరకూ వెబ్ ఆప్షన్లకు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుమతి ఇచ్చిందన్నారు. తిరుపతి, చింతపల్లి కళాశాలలను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంతో వెబ్ ఆప్షన్లు కనిపించకుండా పోయాయి. చింతపల్లి పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు సంబంధించి ఈ నెల 16 వరకు వెబ్ ఆప్షన్లకు తాజాగా అవకాశం కల్పించారన్నారు. తొలివిడత ప్రవేశాల అనంతరం రెండో విడత ప్రవేశాలకూ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

చింతపల్లి, న్యూస్‌టుడే: పెంటపాడులోని ప్రభుత్వ పారిశ్రామిక నివాసానుబంధ శిక్షణ కేంద్రం (ఆర్ఐటీఐ)లో రెండో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమణ మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన వారు సమీపంలోని ఆర్ఐటీఐలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలన్నారు. ఈనెల 23న జరిగే కౌన్సెలింగ్‌కు ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 98855 49944, 77802 40104 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

మృత్యుశకటాలు

అధిక వేగం, లోడుతో టిప్పర్ల పరుగులు

» ఈనెల ఒకటో తేదీ అర్ధరాత్రి రాంబిల్లి శివారు ప్రాంతానికి చెందిన ఈరుగుల కృష్ణ అచ్యుతాపురం వైపు వెళ్తుండగా.. జంగాలపాలెం వద్ద క్వారీ నుంచి బండరాళ్లతో వస్తున్న లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఆయన కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు.

» నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన కలిమి శ్రీనివాసరావు ఈనెల 14న తెల్లవారుజామున గ్రామ శివారులోని శివాలయానికి భార్యతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్లారు. కొబ్బరికాయ మరిచిపోవడంతో తిరిగి చెట్టుపల్లికి బైక్‌పై వస్తుండగా.. నర్సీపట్నం నుంచి రోలుగుంట వైపు వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయం అవడంతో.. అక్కడికక్కడే మృతి చెందాడు.

» సోమవారం నర్సీపట్నం నుంచి నల్లరాయి పరిమితికి మించిన లోడ్ వేసుకుని వెళ్తూ.. తాళ్లపాలెం వారపు సంత మలుపు వద్ద అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి సమీపంలోని చెరకు తోటలోకి దూసుకుపోయింది. ఆ సమయంలో అటుగా ఎవరూ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

చెరకు తోటలోకి దూసుకుపోయి బోల్తాపడ్డ టిప్పర్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో క్వారీ లారీలు అధిక వేగంతో దూసుకుపోతున్నాయి. చాలాచోట్ల క్వారీలు నుంచి వస్తున్న బండరాళ్ల లారీల మూలంగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఫలితంగా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇలా.. ఈనెలలో జిల్లాలో 15కు పైగా ప్రమాదాలు జరిగాయి. ఇద్దరు మృతి చెందగా.. మిగిలిన వారు గాయాలపాలయ్యారు. అయినా.. రవాణా, మైనింగ్, పోలీస్ శాఖ అధికారులు తనిఖీలు చేయడంలేదు. జిల్లా కేంద్రానికే పరిమితమయ్యారు. కనీసం.. లక్ష్యాల మేరకు కూడా తనిఖీలు చేయడం లేదు.

» తనిఖీలు చేయరేం..: జిల్లాలోని ఎలమంచిలి, అనకాపల్లి, రావికమతం, రోలుగుంట మండలాల్లో రాతి క్వారీలు ఉన్నాయి. ఇక్కడ నుంచి భారీ బండరాళ్లతో ప్రత్యామ్నాయ నావికా స్థావరానికి (ఎన్ఏఓబీ) వెళ్తుంటాయి. 15 నుంచి 25 టన్నుల బరువుగల వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్లు వేసినా.. అంతకుమించే లోడుతో లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. వాస్తవానికి టిప్పర్.. 25 టన్నుల బండరాళ్లను మాత్రమే తీసుకెళ్లాలి. కానీ.. ఇవి నిబంధనలు పాటిస్తున్నాయా లేదా, అనుమతికి మించి రవాణా చేస్తున్నారా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? లాంటి అంశాలపై కనీసం పరిశీలించడం లేదు.

‘జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో క్వారీ లారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. నంబర్ లేని, కాలం చెల్లిన వాహనాలను వినియోగించడం నేరం. ప్రత్యేక డ్రైవ్‌లు సైతం నిర్వహిస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటున్నామని’ జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

ఆసుపత్రిలో ఎప్పుడూ ఇంతేనా?

అంధకారంపై కలెక్టర్ ఆగ్రహం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో తరచూ విద్యుత్తు సరఫరా నిలిచిపోతుండటంపై కలెక్టర్ దినేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం ఆసుపత్రికి వచ్చిన ఆయన పలు విభాగాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. వార్డుల్లో ఇన్వర్టర్ సదుపాయం లేకపోవడం ఆయనకు ఆగ్రహం తెప్పించింది. నెల రోజుల్లో మళ్లీ విద్యుత్తు సమస్య ఉత్పన్నం కావడమేంటి. ఇన్వర్టర్ ఏర్పాటు చేయరా అంటూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై మండిపడ్డారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులు ఏం చేస్తున్నారు. అన్ని విభాగాల్లో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సదరం శిబిరాన్ని పరిశీలించారు. పిల్లల వార్డులో చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు.

విద్యుత్తు అంతరాయంపై ఆసుపత్రి పర్యవేక్షకులు విశ్వామిత్రను ప్రశ్నిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రయోగాత్మకంగా కొత్త వంగడాల సాగు

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన రైతులకు అధిక దిగుబడినిచ్చే నూతన వరి వంగడాలను పంపిణీ చేస్తున్నట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ ఆళ్ల అప్పలస్వామి చెప్పారు. విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డితో కలిసి కొమ్మంగి పంచాయతీలో ఎంపిక చేసిన గిరిజన రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు. నెల్లూరు 3648, రాగోలు 7034 రకాలతోపాటు పరిశీలన నిమిత్తం తెలంగాణ సన్నాలను రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఎన్ఎల్ఆర్, రాగోలు రకాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదన్నారు. మన్యం వాతావరణంలో వీటి దిగుబడులు ఎలా ఉంటాయన్న దానిపై పరిశీలన నిమిత్తం రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. వాటి ఫలితాల ఆధారంగా రానున్న రోజుల్లో విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. పూర్తిగా సేంద్రియ విధానంలోనే వీటిని సాగు చేసేలా రైతులను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

కొమ్మంగిలో గిరిజన రైతుకు నూతన వరివిత్తనాలను పంపిణీ చేస్తున్న అప్పలస్వామి, బాలహుస్సేన్‌రెడ్డి

రీసర్వేలో నిర్లక్ష్యం సహించం: జేసీ

పాడేరు, న్యూస్‌టుడే: భూముల రీసర్వేలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా రీసర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీసర్వేలో జాప్యంపై వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులుగా ఎలాంటి పురోగతి లేదని మండిపడ్డారు. వీఆర్వోలను బాధ్యులను చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. జలాశయాల పరిధిలోని రైతులకు డిమాండ్ నోటీసులు జారీ చేసి నీటి తీరువా వసూలు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాల్లో 12 ఆడిట్ పేరాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత పాల్గొన్నారు.

వీసీలో మాట్లాడుతున్న జేసీ, డీఆర్వో

రానున్న వారంలో వర్షాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: వచ్చే వారం రోజుల్లో అల్లూరి జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి మంగళవారం చెప్పారు. ఆకాశం మేఘావృతమై, గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుందన్నారు. ఈదురుగాలులు వీచే ఆస్కారముందన్నారు.

కష్టపడిన వారికి సముచిత స్థానం

పాడేరు, హుకుంపేట, న్యూస్‌టుడే: తెదేపాలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా హుకుంపేట మండలం దాలిగుమ్మడి గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. పాడేరులోని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నివాసంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పాడేరు నియోజకవర్గంలో వెనుకబడి ఉందని, విజయవంతం చేసేందుకు అందరూ సహకారం అందించాలని సూచించారు. నాయకులు బొర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దాలిగుమ్మడిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న కిడారి శ్రావణ్

తాడిగుడ.. చేరాలంటే గుండెదడ

తుప్పల్లోంచి నడుస్తున్న పర్యాటకులు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యం ప్రకృతి అందాలకు నిలయం. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు నిత్యం సందర్శకులు తరలివస్తుంటారు. సీజన్‌లో వీరి సంఖ్య మరింత అధికంగా ఉంటుంది. ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో జలపాతాలు ఉరకలెత్తుతున్నాయి. ఈ జలపాతాల వద్ద కనీస వసతులు కరవయ్యాయి. అనంతగిరి మండలం తాడిగుడ జలపాతానికి వెళ్లేందుకు పర్యాటకులు భయపడుతున్న పరిస్థితి. ఇక్కడ ఎక్కడ చూసినా చెత్తే దర్శనమిస్తోంది. రెయిలింగ్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. మహిళలు దుస్తులు మార్చుకునే భవనం, మరుగుదొడ్లు, ఫలాహారాలవద్దా ఇదే పరిస్థితి. జలపాతం కింతకు వెళ్లే దారి పిచ్చిమొక్కలతో మూసుకుపోయింది. అధికారులు స్పందించి జలపాతం వద్ద వసతులు మెరుగుపర్చాలని, పిచ్చిమొక్కలు తొలగించాలని పర్యాటకులు, స్థానికులు కోరుతున్నారు.



వినియోగంలోలేని మరుగుదొడ్లు

సూరంపాలెం ప్రాజెక్టు అభివృద్ధికి కృషి

సూరంపాలెం రిజర్వాయర్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి, నాయకులు

గంగవరం, న్యూస్‌టుడే: సూరంపాలెం ప్రాజెక్టు అభివృద్ధికి సంయుక్తంగా కృషి చేస్తామని రంపచోడవరం, జగ్గంపేట ఎమ్మెల్యేలు శిరీషాదేవి, జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ప్రాజెక్టు ఛైర్మన్ ఉంగరాల రాముతో కలిసి మంగళవారం ఆయకట్టుకు నీరు విడుదల చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉండటంతో ఆయకట్టు రైతులకు నీటి ఎద్దడి ఏర్పడుతోందన్నారు. సమస్య పరిష్కారానికి భూపతిపాలెం నుంచి దిగువకు వస్తున్న సీతపల్లి వాగునీటిని సూరంపాలెం ప్రాజెక్టుకు మళ్లించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సూరంపాలెంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. నాయకులు అర్జున్, రాంబాబు, తీగల ప్రభ, ప్రకాశ్, వెంకటరమణ, పావని, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

రైతులే భూసార పరీక్షలు చేసుకోవచ్చు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రైతులే మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేసుకోవచ్చని మత్స్యపురం రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీవో) సీఈవో హనుమంతరావు చెప్పారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ కేంద్రం (ఐఐఎంఆర్) అందజేసిన మట్టి నమూనా పరీక్ష కిట్లను సొలభం సచివాలయంలో మంగళవారం రైతులకు అందజేశారు. నలుగు పంచాయతీల్లోని 37 గ్రామాల్లో 35 మంది ఉత్తమ రైతులను ఎంపిక చేసి కిట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. మట్టి పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇస్తామన్నారు. పెదలోచలి సర్పంచి చిన్నకుమారి, ఎంపీటీసీ పూర్వ సభ్యుడు బాలయ్యదొర, మత్స్యకొండం నాయుడు పాల్గొన్నారు.

సొలభంలో కిట్లను అందజేస్తున్న సీఈవో హనుమంతరావు

రాగులతో ఆరోగ్య పరిరక్షణ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రాగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు. జి.మాడుగుల సచివాలయంలో రైతులకు రాయితీపై రాగుల విత్తనాలను ఎంపీపీ అప్పలరాజు మంగళవారం పంపిణీ చేశారు. మండలానికి 315 విత్తన కిట్లు వచ్చాయని, వంద శాతం రాయితీపై అందజేస్తున్నట్లు ఏవో చెప్పారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. సర్పంచులు రాంబాబు, కొండబాబు, నాయకులు చిట్టిబాబు, రైతు సాధికార సంస్థ యూనిట్ ఇన్‌ఛార్జి కృష్ణ, వ్యవసాయ సిబ్బంది ప్రశాంత్, ఉదయ్ పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అప్పలరాజు, ఏవో వరప్రసాద్

శ్రమదానంతో తాగునీటి పథకం శుభ్రం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కుట్రవాడ సమీపంలోని సత్యసాయి రక్షిత తాగునీటి పథకాన్ని కార్యకర్తలు మంగళవారం శ్రమదానంతో శుభ్రం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ట్యాంకులు, ఫిల్టర్‌బెడ్లు మట్టితో నిండాయి. ఈ క్రమంలో కార్యకర్తలంతా ట్యాంకులు, ఫిల్టర్‌బెడ్లను శుభ్రం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి 24 నెలల వేతన బకాయిలను విడుదల చేయాలని వారంతా కోరారు.

కుట్రవాడలో తాగునీటి పథకం ప్లాంటు శుభ్రం చేస్తున్న సత్యసాయి కార్యకర్తలు

రోడ్డు విస్తరణలో ఏటీఎం మాయం

రంపచోడవరం - పాడేరు మార్గంలో కిందమండ వద్ద రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా దుకాణాలు, ఏటీఎంను తొలగించారు. స్థానికంగా ఏటీఎం లేకపోవడంతో బ్యాంకుకు వెళ్లాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. జాతీయ రహదారి పనులు పూర్తయిన వెంటనే ఏటీఎంను పునరుద్ధరించకపోవడం గమనార్హం. బ్యాంకు అధికారులు స్పందించి కిందమండలో ఏటీఎం సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

కక్ష కట్టారు.. కత్తి పట్టారు

జనం మధ్యలోనే దాడులు... హత్యలు

వరస ఘటనలతో నగరంలో కలకలం

ఈనాడు-విశాఖపట్నం: నగరంలో రౌడీమూకలు రెచ్చిపోతున్నాయి. కత్తులు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారు. పాతకక్షలను మనసులో పెట్టుకుని ఒక్కసారిగా మద్యంలో దాడులకు తెగబడుతున్నారు. ప్రత్యర్థులను విచక్షణారహితంగా జనం మధ్యలోనే కత్తులతో పొడిచి ప్రాణాలు తీస్తున్నారు. ప్రశాంత నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఘటనలు ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నాయి.

అలా ఒక్కసారిగా..

1 ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత డాబా గార్డెన్స్ వద్ద ఎల్లాజీ (21) అనే యువకుడిపై దాడి చేసి కత్తితో పొడవగా కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. డెలివరీ బాయ్‌గా పనిచేసే ఎల్లాజీ మద్యం తాగిన సమయంలో స్నేహితులతో చిన్న గొడవ జరిగింది... అది తీవ్ర పరిణామాలకు దారి తీసింది.

2 ఈ నెల 9న మాధవధారలో లోకేశ్ (20) అనే యువకుడిని ప్రత్యర్థులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. నేర చరిత్ర కలిగిన నలుగురు అర్ధరాత్రి వరకు మద్యం తాగారు. పాత కక్షలు మనసులో పెట్టుకుని కత్తులతో దాడి చేసిన తీరు సీసీ ఫుటేజీలో వెలుగులోకి రాగా...నగరంలో చర్చనీయాంశమైంది.

మత్తులో రెచ్చిపోతున్నారు

★ రెండు రోజుల క్రితం మద్యం మత్తులో వైర్లెస్ కాలనీ వద్ద కొట్లాట చోటు చేసుకుంది. వీధివ్యాపారి, ఓ డ్రైవర్ ఉద్యోగి మధ్య వాగ్వాదం.. ఇరువర్గాలు ఇనుప రాడ్లతో పరస్పరం దాడి చేసుకుని స్టాయికి వెళ్లింది. ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

★ గాజువాక బీసీ రోడ్డులో 14వ తేదీ అర్ధరాత్రి యువకులు మద్యం మత్తులో ఓ ఇంటి యజమానిపై బీరు బాటిళ్లతో దాడి చేశారు. ఆ ప్రాంతంలో హల్‌చల్ చేశారు.

అర్ధరాత్రి తనిఖీలేవీ: రౌడీ మూకలు అర్ధరాత్రిళ్లు నిర్మానుష్య ప్రదేశాల్లో, పార్కుల్లో మద్యం, గంజాయి తాగుతున్నారు. అక్కడ జరుగుతున్న మద్యంలో ఒకరిపై ఒకరు దాడులకు తెగబడుతున్నారు. నేర చరిత్ర కలిగిన యువకులు కొందరు ఏకంగా జేబుల్లో కత్తులు పెట్టుకుని రాత్రిళ్లు ద్విచక్రవాహనాలపై ప్రధాన రహదారులపై చక్కర్లు కొడుతున్నారు. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా ఏమైందనే విమర్శలొస్తున్నాయి. పకడ్బందీగా తనిఖీలు జరగడం లేదు. గోపాలపట్నం వద్ద కొన్ని రోజుల క్రితం కత్తులతో రోడ్డుపై హల్‌చల్ చేసిన తీరుతో జనం హడలిపోయారు.

డాబా గార్డెన్స్ వద్ద ఘటనలో స్వాధీనం చేసుకున్న కత్తులు

కౌన్సెలింగ్‌తో సరి: నగరంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్‌తో సరిపెడుతున్నారు. జైలుకు వెళ్లి వచ్చినా కొందరు రౌడీషీటర్లలో మార్పు రావడం లేదు. ఇటీవల ఓ రౌడీషీటర్ భూవివాదం వద్ద పంచాయితీ చేసి మధ్యానికి డబ్బులివ్వాలని కత్తితో బెదిరించారు. కొందరు తతదితర దాడి చేయడంతో మృతి చెందారు. గతంలో మాట వినని రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేసిన ఉదంతాలున్నాయి. అలాగే వారితో కలిసి తిరిగే కొందరు బాలుర వద్ద మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్నారు.

ప్రత్యేక నిఘా: 'ప్రతి స్టేషన్ పరిధిలో హద్దు మీరుతున్న రౌడీషీటర్ల జాబితా సిద్ధం చేస్తున్నాం. కొందరిపై ఇప్పటికే పీడీ యాక్టు ప్రతిపాదన ప్రయత్నాలే పంపాం. మద్యం మత్తులో రాత్రిళ్లు మర్దన ఆలస్య పెట్టాలున్నాయి. వారిని వ్యసన విముక్తి కేంద్రాలకు పంపడం తోపాటు, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెడతాం' అని సీపీ శంఖబ్రత బాగ్చి అన్నారు.

విశాఖ కమిషనరేట్ పరిధిలో స్టేషన్లు: 22 | రౌడీషీటర్లు: 350 మందికి పైగా | కార్యకలాపాలు సాగిస్తుంది: 180మందికి పైగా

నేడు మాజీ ఉపరాష్ట్రపతి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు బుధవారం నగరానికి రానున్నారు. హైదరాబాద్ నుంచి ఉదయం 8.40 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి కిర్లంపూడి లేఅవుట్‌లోని నివాసానికి వెళ్తారు. ఉదయం 11.20 గంటలకు వాల్తేర్‌క్లబ్‌లో జరిగే దివంగత వేగేశ్న ఆనందరాజు స్మారకసభలో పాల్గొని నివాళి అర్పిస్తారు. ఈనెల 20న తిరిగి హైదరాబాద్ వెళ్తారు. అప్పటి వరకు విశాఖలోనే ఉంటారు.

17న కేంద్ర రక్షణమంత్రి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 17న విశాఖ రానున్నారు. ఆ రోజు సాయంత్రం దిల్లీ నుంచి నగరానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. 18న ఉదయం 10 గంటలకు నేవల్ డాక్‌యార్డులో రక్షణశాఖకు సంబంధించిన ఐఎన్ఎస్ నిస్తార్‌ను ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం తిరిగి దిల్లీకి బయలుదేరి వెళ్తారు. కేంద్రమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం ఎస్పీజీ, నేవల్ అధికారులు, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, జీవీఎంసీ తదితర శాఖల అధికారులు భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

అశోక్ గజపతిరాజుకు అప్పన్న ఆశీర్వచనాలు

సింహాచలం, న్యూస్‌టుడే: గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజును సింహాచలం దేవస్థానం తరఫున మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈవో వేండ్ర త్రినాధరావు, ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, వేద పండితులు విజయనగరంలోని అశోక్ బంగ్లాలో ఆయనను కలిశారు. పండితులు వేదమంత్రాలతో అశోక్‌ను ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈవో త్రినాధరావు దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈవో రమణమూర్తి, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్ గజపతిరాజుకు ఆశీర్వదిస్తున్న ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు

అన్న మతస్థుల సేవలను తిరస్కరించాలి

సింహాచలం దేవస్థానంలో జరిగే ప్రధాన ఉత్సవాల సమయంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల తరఫున సేవలను పొందేటప్పుడు ఇతర మతస్థులు రాకుండా చూసుకోవాలని పూడిపెద్ది శర్మ పేర్కొన్నారు. ఇటీవల గిరి ప్రదక్షిణ మహోత్సవంలో సింహగిరిపై ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో అన్యమతస్థులైన వైద్యులు పాల్గొన్నారన్నారు. హిందూ మతంపై విశ్వాసం లేని వారి సేవలను తిరస్కరించాలని సూచించారు.

ఉచితంగా పెళ్లి మండపాలు కేటాయించాలి

సింహాచలం దేవస్థానం పరిధిలో పెళ్లి మండపాల వేలం జరుగుతున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు పేద భక్తులకు ఉచితంగా మండపాలు కేటాయించాలని వీహెచ్‌పీ మందిర అర్చక పురోహిత్ విభాగం రాష్ట్ర సురక్ష ప్రముఖ్ పూడిపెద్ది శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉచిత మండపాల కేటాయింపుపై గతంలో నిరాహార దీక్ష చేసినప్పుడు దేవస్థానం అధికారులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మేరకు రోజూ అయిదు మండపాలు నిరుపేదలకు ఉచితంగా అందజేయాలని కోరారు. ఈ విషయాన్ని దేవస్థానం అధికారులు టెండర్ నిబంధనల్లో చేర్చని నేపథ్యంలో వేలంలో దక్కించుకున్న గుత్తేదారుతో అమలు చేయించే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు.

వైద్య, ఆరోగ్య రంగాల బలోపేతంపై దృష్టి

శిలాఫలకం వద్ద మంత్రి సత్యకుమార్, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలోని అభివృద్ధి చేసిన సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాలను మంగళవారం ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.29.70కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి చేయాలంటే నిధులు ముఖ్యం కాదని, ఆలయం ప్రధానమన్నారు. మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాన్ని ప్రారంభించడానికి 5ఏళ్ల సమయం పట్టిందన్నారు. అదే ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే ఏడు నెలల్లో పూర్తి చేసేవారన్నారు. ఈ ఆసుపత్రి మనరాష్ట్రం వారికే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలకు కూడా సేవలందిస్తోందని పేర్కొన్నారు. ★ ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేలా విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ(విమ్స్)ను నిమ్స్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పెదవాల్తేరులో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ రామిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

కూనవరం, న్యూస్‌టుడే: ముల్లూరు ప్రాథమిక పాఠశాలలో శాశ్వత ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ కూటూరు సర్పంచి వెంకమ్మ, గ్రామస్థులు ఇన్‌ఛార్జి ఎంపీడీవో జగన్నాథరావుకు మంగళవారం వినతిపత్రం అందించారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు డిప్యుటేషన్‌పై వెళ్లగా మరొకరు ఉన్నత చదువు నిమిత్తం సెలవులో ఉన్నారన్నారు. వాలంటీరుతో పాఠశాల నడపడం సరికాదన్నారు. ఎంపీటీసీ పూర్వ సభ్యుడు మేకల నాగేశ్వరరావు, ప్రసాద్, జ్యోతి, కుమారి, బొజ్జి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

19న స్పాట్ అడ్మిషన్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఒకేషనల్(బ్రిడ్జి) ఇంటర్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఈనెల 19న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా రెండో ఏడాది ప్రవేశాలకు వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈనెల 18లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. 19న అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలపై సమాచారమివ్వండి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు, నాణ్యతా లోపాలపై సమాచారం ఇవ్వొచ్చని సామాజిక తనిఖీ బృందాల రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ పున్నపునాయుడు సూచించారు. మారేడుమిల్లి మండలంలోని 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై గ్రామాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీ చేస్తున్నాయి. చట్లవాడ పంచాయతీ బోదులూరులో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ నెల ఒకటి నుంచి 20 వరకు తనిఖీలు కొనసాగుతాయని, 21న మారేడుమిల్లిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు పున్నపునాయుడు పేర్కొన్నారు. తనిఖీల్లో భాగంగా రహదారులు, చెరువులు, పంట కుంటల పనులను పరిశీలించారు. ఏపీఓ మణికుమారి పాల్గొన్నారు.

ఏపీడీ, ఎంపీడీవోకు వినతి అందజేస్తున్న మేట్లు, వేతనదారులు

ఈసీపై చర్యకు డిమాండు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ శ్రామికులను, మేట్లను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈసీ రాజుబాబుపై చర్యలు చేపట్టాలంటూ రాజవొమ్మంగి పంచాయతీలోని మేట్లు, శ్రామికులు మండల పరిషత్తు కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. మస్తర్లు సక్రమంగా వేయకపోవడం వల్ల తామంతా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులకు గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎంపీడీవో యాదగిరీశ్వరరావును ప్రశ్నించారు. ఏపీడీ రాంబాబు, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. ఎంపీపీ వెంకటలక్ష్మి ఆందోళనకు మద్దతు తెలిపారు.

తల్లికి వందనానికి అధిక ప్రాధాన్యం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులు అందిరికీ తల్లికి వందనం పథకం అందేలా చూడాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. బడి బయట పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రగతిపై కలెక్టరేట్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తల్లికి వందనం పథకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ నెల 16 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రతి ఒక్కరి ఆధార్ నమోదు చేయాలని సూచించారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ఒకసారి వాడే ప్లాస్టిక్ సీసాలను నిరోధించాలన్నారు. ఎంఈఓలు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు ప్రతి రోజూ రెండు పాఠశాలలను విధిగా సందర్శించాలని పేర్కొన్నారు. సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రజని, జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ మురళి, ఇన్‌ఛార్జి డీఎం హెచ్‌ఓ విశ్వేశ్వరరావు నాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి.ఎస్.కుమార్, ఎల్‌డీఎం మాతునాయుడు, గృహ నిర్మాణ ఈఈ బాబు పాల్గొన్నారు.

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ మురళి

దూరవిద్య డిగ్రీ విద్యార్థులు ఫీజు చెల్లించాలి

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ దూర విద్య కేంద్రంలో 2022-23 సంవత్సరంలో ప్రవేశాలు పొందిన తుదిసంవత్సరం విద్యార్థులు, 2024 బ్యాచ్ ప్రవేశాలు పొందిన వారు సెమిస్టర్, ట్యూషన్ ఫీజులు/పరీక్ష ఫీజులు ఆన్‌లైన్‌లో చెల్లించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబ్బాయి మంగళవారం సూచించారు. తృతీయ సంవత్సరం విద్యార్థులకు 3 సెమిస్టర్ బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులు అసైన్‌మెంట్స్ ఇచ్చినట్లు చెప్పారు. వాటిని సకాలంలో పూర్తిచేసి అందజేయాలన్నారు. వివరాలకు 94414 15881 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

గంగవరం, న్యూస్‌టుడే: బయ్యనపల్లిలో సోమవారం రాత్రి రెండు తాటాకు ఇళ్లు దగ్ధమై రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బాధిత కుటుంబాలకు ఎస్సై బి.వెంకటేష్, సిబ్బంది రూ.ఐదు వేల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ నరమాల శ్రీను, కూటమి నాయకులు నీలాలమ్మ, వెంకటరమణ, కృష్ణ, పావని పరామర్శించారు.

శ్మశానానికి స్థలం కేటాయించాలని ఆందోళన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగిలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలంటూ ఆదివాసీ నాయకుడు టి.రాంబాబు ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం ఆందోళన చేపట్టారు. చైతన్యనగర్ నుంచి వాల్మీకినగర్ వరకు ర్యాలీ చేసి కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం సచివాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ అక్కడకు చేరుకుని గిరిజనులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించే దిశగా సర్వే చేసి భూమిని కేటాయించాలని సిబ్బందిని ఆదేశించారు. అబ్బాయి, ముసలమ్మ, లోవకుమార్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట బైఠాయించి ఆదివాసీల నిరసన

బంగారు కుటుంబాలపై సర్వే

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 బంగారు కుటుంబాల దత్తతపై సర్వే చేపట్టాలని తహసీల్దారు రామకృష్ణ సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, రెవెన్యూ అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు విధిగా ఒక బంగారు కుటుంబాన్ని ఎంపిక చేసి దత్తత తీసుకోవాలన్నారు. వారికి మార్గదర్శనం చేయాలన్నారు. రెవెన్యూ, అటవీ భూములు, కొత్త రేషన్‌కార్డుల మంజూరు, ఈకేవైసీ జీవో నంబరు 23 ప్రకారం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల మంజూరు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు రామకృష్ణ

ఎస్పీ చొరవతో పాఠశాలకు మరమ్మతు

పెదబయలు, న్యూస్‌టుడే: కుంతుర్ల పంచాయతీ పాతపాడులో కొద్దిరోజుల కిందట గంజాయి తోటల ధ్వంసానికి ఈగల్ టీం ఆధ్వర్యంలో ఎస్పీ అమిత్ బర్దార్ వచ్చారు. స్థానిక పాఠశాలను సందర్శించిన ఆయన భవనం మరమ్మతు చేయిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా రూ.లక్షతో మరమ్మతుకు శ్రీకారం చుట్టారు. ఎస్సై రమణ మంగళవారం పనులను పరిశీలించారు.

మరమ్మతు పనులు చేస్తున్న కూలీలు

ఉక్కులో వీఆర్ఎస్‌కు 1152 దరఖాస్తులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలో మంగళవారం సాయంత్రం నాటికి 1152 మంది ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. దరఖాస్తుల ఉపసంహరణకు ఈనెల 18 వరకు అవకాశం ఉంది. అయితే ఎక్కువ మంది అనర్హులే దరఖాస్తు చేశారని, వేరీ గుడ్ క్వాలిటీ ఉన్న వారు కొందరే దరఖాస్తు చేశారని సమాచారం. తొలిదశ వీఆర్ఎస్‌లో 1160 మంది స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్నారు.

జిందాల్‌కు గనుల కేటాయింపును వ్యతిరేకిస్తున్న కార్మికులు..: విశాఖ ఉక్కుకు కాదని, జిందాల్ కర్మాగారానికి ఐరన్ ఓర్ గనులు కేటాయించడంతో విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు మరోసారి రుజువైందని ఉక్కు సిటూ నాయకులు జె.అయోధ్యరామ్, వై.టి.దాసు, యు.రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలు చేస్తుంటే.., చట్టం అనుమతించడం లేదని చెబుతున్న కేంద్రం, ఇప్పుడు జిందాల్‌కు గనులు కేటాయించడంలో చట్టం ఎలా అనుమతించిందని ప్రశ్నించారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన చదువు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఎస్సై పాపినాయుడు చెప్పారు. కిల్లోగుడ ప్రభుత్వ ఉన్నత, బాలుర ఆశ్రమ పాఠశాలలో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై పాపినాయుడు

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: చదువుతోపాటు విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.సత్యవేణి అన్నారు. పాఠశాలలో మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఐటీ ఒకేషనల్ ట్రైనర్లు విజయదుర్గ, రాజేశ్వరి పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్, శిక్షకులు

వృత్తి విద్యలో నైపుణ్యం గీటురాయి

వరరామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యలో నైపుణ్యం సాధించాలని ప్రధానోపాధ్యాయుడు బొర్రా రమేశ్ సూచించారు. సున్నంవారిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేశారు. నైపుణ్య శిక్షణ ఉపాధ్యాయుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నాయకత్వ లక్షణాలపై శిక్షణ

అడ్డతీగల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంవో) భాస్కర్ సూచించారు. వేటమామిడి హోసన్నా పాఠశాలలో రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని 11 మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. స్వీయ అవగాహన, నిర్వహణ, సమాచారం, ఆర్థిక వనరుల ప్రభావం, డేటా ఆధారిత అంశాలపై శిక్షణ కొనసాగింది. ఎంఈవో శ్రీనివాసరావు, హోసన్నా పాఠశాల ప్రిన్సిపల్ సందీప్, రిసోర్స్ పర్సన్లు రాజు, సత్తిరాజు, రాజారావు, అప్పారావు, నాగప్రసాద్, మధు, రాఘవులు పాల్గొన్నారు.

ప్యాకేజీ ఇవ్వకుండా తరలింపు సరికాదు

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు చట్ట ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండు చేశారు. పరిహారం ఇచ్చాకే గ్రామాలను ఖాళీ చేయించాల్సి ఉండగా.. దేవీపట్నం నిర్వాసితులను ముందుగానే తరలించడమేంటని ప్రశ్నించారు. మంటూరు ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీలో మంగళవారం సీపీఎం నాయకులు సోమరాజు, వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మంటూరు పునరావాస కాలనీలో నిర్వాసితుల సమస్యలపై మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మద్యం మత్తులో బీరుసీసాతో దాడి

11 మంది యువకుల అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే: అర్ధరాత్రి వేళ ఇంటి ఎదుట ఘర్షణ పడుతున్న యువకుల్ని మందలించిన ఇంటి యజమానిపై బీరుసీసాలతో దాడి చేసిన ఘటనపై గాజువాక పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. బాధ్యులైన 11 మందిని అరెస్టు చేశారు. సీఐ పార్థసారథి వివరాల ప్రకారం.... బి.జీవన్‌కుమార్(31) బీసీరోడ్డులో నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి సింహగిరికాలనీ, అజీమాబాద్, తదితర ప్రాంతాలకు చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో ఆయన ఇంటి ఎదుట గొడవపడ్డారు. స్పందించిన జీవన్‌కుమార్... 'ఇక్కడ గొడవ పడకండి. పక్కనే పార్క్ చేసి ఉన్న కారు పాడైపోతుంది. మీ ఇళ్లకు వెళ్లిపోండి..' అని సూచించారు. దీంతో ఆగ్రహించిన డి.అప్పలరాజు (21), ఎం.వెంకటరమణ (22), షేక్ బషీర్ (19), మోహన్‌కార్తీక్ (21) తదితరులు ఆయన ఇంటి గేటుపైకి ఎక్కి పూల కుండీలను ధ్వంసం చేశారు. ఇంతలో కిందకు వచ్చిన జీవన్‌కుమార్ తలపై అప్పలరాజు బీరుసీసాతో దాడి చేశాడు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న బాధితుడిని కుటుంబీకులు గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఈ ఘటనలో నలుగురు ప్రధాన నిందితులపై రౌడీషీట్లు తెరుస్తున్నట్లు సీఐ తెలిపారు. హత్యాయత్నం కేసు కింద మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గాజువాక ఎస్ఐ నజీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు 'న్యాయ' వాక్‌థాన్

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి '1కే' వాక్‌థాన్ నిర్వహిస్తామని జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు మంగళవారం తెలిపారు. న్యాయసేవల ప్రచార కార్యక్రమంలో భాగంగా 'దేశం కోసం-మధ్యవర్తిత్వం' అనే అంశంపై అవగాహన కల్పించేలా వాక్‌థాన్ ఏర్పాటు చేశామన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

(c) eenadu

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఎంపీడీవో సీతా మహాలక్ష్మి మంగళవారం చెప్పారు. విద్యా శాఖ పాత కార్యాలయంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

16న అభిప్రాయ సేకరణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన చట్టాలు, జీవో నం.3పై ఎన్జీవోలు, ఉపాధ్యాయ, గిరిజన సంఘాల నాయకులు, న్యాయవాదుల అభిప్రాయ సేకరణకు ఈ నెల 16న గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ భార్గవి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో సింహాచలం మంగళవారం చెప్పారు. ఆయా సంఘాల ప్రతినిధులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

మండల పరిషత్తు సమావేశం 19న

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈ నెల 19న జరగనుంది. ఎంపీపీ వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఆయా శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలతో హాజరుకావాలని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు మంగళవారం సూచించారు.

ఉపాధి హామీ నిధుల విడుదలకు డిమాండ్

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని దామనాపల్లి సర్పంచి కె. రామకృష్ణ మంగళవారం డిమాండ్ చేశారు. ఉపాధి శ్రామికులకు నెల తరబడి చెల్లింపులు నిలిచిపోయాయన్నారు.

వలజంగిలో వైద్య శిబిరం

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: రంగబయలు పంచాయతీ వలజంగి గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటైంది. లబ్బూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యాంప్రసాద్ సిబ్బంది 18 మంది జ్వర పీడితులను పరీక్షించి మందులు ఇచ్చారు. ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, వైస్ ఎంపీపీ భాగ్యవతి ఇంటింటికీ వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: దకిలింత పంచాయతీ దర్జానగర్‌లో విశాఖపట్నం మెడికవర్, విజయనగరం పుష్పగిరి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటైంది. వైద్యనిపుణులు భాగ్యరాజ్, శ్రావణ్‌కుమార్, ఎం.ఎస్.ఎన్.రాజు వంద మందిని పరీక్షించి మందులిచ్చారు. సర్పంచి సూరిబాబు, శేషగిరిరావు, నాగు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ పునఃప్రారంభం హర్షణీయం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్గానిక్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పునఃప్రారంభం కావడం హర్షణీయమని మాజీమంత్రి పసుపులేటి బాలరాజు మంగళవారం పేర్కొన్నారు. కళాశాలను రద్దు చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేయడంతో తల్లిదండ్రులు, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 11న ఏడీఆర్ అప్పలస్వామిని కలిసి చర్చించినట్లు చెప్పారు. కళాశాలను కొనసాగించాలని మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి, ఎన్జీ రంగా వర్సిటీ ఉపకులపతికి లేఖలు రాసినట్లు వెల్లడించారు. కళాశాలను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడంతోపాటు ఈ ఏడాది ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వర్సిటీ అధికారుల నుంచి సమాచారం వచ్చిందన్నారు.

వసతిగృహ మరమ్మతుకు చర్యలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: స్థానిక జూనియర్ కళాశాల బాలికల వసతి గృహం మరమ్మతుకు వెంటనే చర్యలు చేపట్టాలని పేసా కమిటీ మండల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. వసతిగృహాన్ని మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. వర్షం కురిస్తే వసతిగృహం లోపలకు నీరు చేరుతోందని విద్యార్థులు చెప్పారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పేసా కమిటీ సభ్యులు బాలయ్యపడాల్, సోమన్నదొర, కొండబాబు, బద్రీ, వీరబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి..

అనంతగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వైకాపా నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని అనంతగిరి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ నీలవేణి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఆందోళన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రామారావు, సుంకరమెట్ట సర్పంచి చిన్నబాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సుంకరమెట్టలో గిరిజన కుటుంబాలతో కలిసి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ మంగళవారం నిరసన చేపట్టారు.

కలుషిత నీరు.. వ్యాధులతో పోరు

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి నీటి వనరులు కలుషితమవుతున్నాయి. ఆ నీటినే తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండటంతో స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు. ముంచంగిపుట్టు మండలంలోని 23 పంచాయతీల్లో వందకుపైగా గ్రామాల్లో రక్షిత తాగునీటి పథకాల్లేవు. ఆ గ్రామాలకు చెందిన వారంతా గెడ్డలను ఆశ్రయిస్తూ ఊట నీటిని సేకరిస్తున్నారు. వర్షాలకు గెడ్డల్లో నీరు కలుషితమై వ్యాధులు ప్రబలుతున్నాయని లక్ష్మీపురం, బరడ, బుంగాపుట్టు, బూసిపుట్టు, రంగబయలు, కుమడ, జర్జుల పంచాయతీలకు చెందిన వారంతా వాపోతున్నారు. రంగబయలు పంచాయతీ లంగాపోదొర్, వలజంగి గ్రామాల్లో పలువురు జ్వరాల బారిన పడుతున్నారు. లబ్బూరు, కిలగాడ, రూడకోట పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లోనూ జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోంది. అధికారులు స్పందించి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని వారంతా కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

గెడ్డనీరు వినియోగిస్తున్న లంగాపోదొర్ మహిళలు

నమ్మండి తాగునీరే!

ఇటీవల కురిసిన వర్షాలతో గిరిజన గ్రామాల్లో తాగునీటి పథకాలు కలుషితమయ్యాయి. పోతంగిలో రక్షిత పథకం నుంచి సరఫరా అయ్యే నీరు బురద రంగులో ఉండటంతో తాగేందుకు స్థానికులు భయపడుతున్నారు. గత్యంతరం లేక ఆ నీటినే తాగునీటి అవసరాలకు వాడుతున్నామని చెబుతున్నారు. అధికారులు స్పందించి తాగునీటి పథకాల నిర్వహణపై దృష్టిసారించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

పోతంగిలో బురదమయంగా కుళాయి నీరు

కార్మికుల సమ్మెతో నిలిచిన నీటి సరఫరా

సత్యసాయి రక్షిత తాగునీటి పథకం పరిధిలోని గ్రామాల ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న 53 మంది కార్మికులకు 19 నెలలుగా గుత్తేదారు వేతన బకాయిలు చెల్లించడం లేదు. కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం ఎనిమిదో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు పైపులైన్లలో నీటిని జాగ్రత్తగా వాడుతూ వచ్చారు. ఫజుల్లాబాద్ నుంచి శరభవరం వరకు పైపుల్లో చుక్కనీరు లేకపోవడంతో మంగళవారం ఇబ్బందులు తప్పలేదు. మన్యంతోపాటు మైదాన ప్రాంతాల పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 80 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దేవీపట్నం

సత్యసాయి రక్షిత తాగు నీటి కోసం నిర్వాసితులు ఇక్కట్లు

ఫజుల్లాబాద్ వద్ద తాగు నీటి కోసం బారులు

గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: అరడకోట పంచాయతీ గ్రామ తెదేపా కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబమారి ఆధ్వర్యంలో మంగళవారం ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా గెమ్మెలి రాంచందర్, ఉపాధ్యక్షుడిగా వంతల చిన్నయ్య, కార్యదర్శిగా లక్ష్మణ్, పది మంది సభ్యులు ఎన్నికయ్యారు. మాజీ ఎంపీపీ కొండయ్య, నాయకులు చిన్ని, రాజారావు, వినోద్, బాలు, సత్తిబాబు పాల్గొన్నారు.

పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జిగా హరిబాబు

అడ్డతీగల, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పర్సన్ ఇన్‌ఛార్జిగా కోనలోవకు చెందిన బూర్లె హరిబాబు నియమితులయ్యారు. అరకు పార్లమెంటరీ సమన్వయ కమిటీ సభ్యుడిగా, రంపచోడవరం నియోజకవర్గ ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. తెదేపా నాయకులు శ్రీనివాస్, ఏసు, వరలక్ష్మి, వీరారెడ్డి, వేగిరాజు, జనసేన నాయకులు జయరాం హరిబాబుకు అభినందనలు తెలిపారు.

హరిబాబును సత్కరిస్తున్న కూటమి నాయకులు

తూము శిథిలం.. ప్రయాణం ప్రమాదం

వరరామచంద్రపురం, న్యూస్‌టుడే: పాపికొండల పర్యాటక రేవు పోచవరం వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. ఈ దారిలో పలుచోట్ల గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొటారుగొమ్ము - ములకపల్లి మధ్యలో తూము ఇటీవల వర్షాలకు కోతకు గురైంది. వరద ప్రవాహానికి తూము కింద ఒకవైపు మట్టి కొట్టుకుపోయింది. గమనించకుండా వాహన చోదకులు రాకపోకలు సాగిస్తుండటంతో స్లాబ్ నాలుగు అడుగుల వరకు ముక్కలై కాలువలో పడి పెద్ద గొయ్యిలా మారింది. మిగిలిన స్లాబ్ కూడా పగుళ్లిచ్చాయి. తూము కింద పునాది రెండువైపు పగుళ్లు ఏర్పడి, ఏదైనా నాలుగు చక్రాల వాహనం అటుగా వెళ్తే కుప్పకూలే ప్రమాదముంది. అదే జరిగితే.. వరద తగ్గినా పాపికొండల పర్యాటకం పోచవరం నుంచి నడపడం సాధ్యం కాదు. అక్కడి వరకు వాహనాలు వెళ్లవు. స్థానికులకు జీసీసీ బియ్యం, ఇతర సరకుల సరఫరా కోటారుగొమ్ము వద్ద ఆగిపోతుంది. మిగిలిన గ్రామాలకు వెళ్లడానికి వీలుపడదు. వరదల సమయంలో సహాయక చర్యలకు ఇబ్బందులు తప్పవు. ఐటీడీఏ అధికారులు స్పందించి సిమెంటు పైపులతో తాత్కాలికంగా తూము నిర్మాణం చేపట్టాల్సిన అవసరముంది.

ములకపల్లి - కొటారుగొమ్ము మధ్యలో సగం కూలిన తూము, (అంతర చిత్రంలో) ఒకవైపు కూలిన పునాది

వంతెన చెంత.. గుంతతో చింత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: లోతట్టు గ్రామాల్లో ప్రభుత్వ శాఖలు అభివృద్ధి పనులు చేపడుతున్నా సక్రమంగా పూర్తిచేయకపోవడంతో గిరిజనులకు ఇక్కట్లు తప్పడం లేదు. పలు సందర్భాల్లో ఆయా పనులు శాపంగానూ పరిణమిస్తున్నాయి. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని పాతకోట పంచాయతీ పరిధిలో చెలకవీధి - తుమ్మిచేలు గ్రామాల మధ్య నున్న వాగుపై చిన్న వంతెన నిర్మాణం చేపట్టారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్లను సరిగా నిర్మించకపోవడంతో వర్షాలకు ఒకవైపు కుంగి పెద్ద గుంత ఏర్పడింది. ఇటీవల ఓ ట్రాక్టరు అదుపుతప్పి గోతిలో పడింది. ఆయా శాఖల అధికారులు స్పందించి గుంతను పూడ్చి అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

వంతెనకు ఒకవైపు ఉన్న గోతిలో ఇటీవల పడిపోయిన ట్రాక్టర్

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు వంతల దేవదాసు లబ్ధిదారులకు సూచించారు. కోనాపురం పంచాయతీ అతిమల్ల, కితలంగి, కరాయిగుడ, గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించేందుకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నట్లు చెప్పారు. అనంతరం కితలంగిలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని పీఆర్ జేఈని ఆదేశించారు. అరకులోయ నియోజయకవర్గ భాజపా అధ్యక్షుడు రామచంద్ర, కాఫీ బోర్డు డైరెక్టర్ రాజు, హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న దేవదాసు

శాకంబరిగా గంగమ్మతల్లి

అరకులోయ, న్యూస్‌టుడే: ఎండపల్లివలసలో గంగమ్మతల్లి మంగళవారం శాకంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలు రకాల కూరగాయలతో అమ్మవారిని, ఆలయ పరిసరాలను అలంకరించారు. భక్తులు అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు చెల్లించారు.

చందాలతో సీసీ రోడ్డు నిర్మాణం

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితోపాటు పలువురు విరాళాలు వేసుకుని సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఆసుపత్రిలో ప్రసూతి, శిశు ఆరోగ్య విభాగాలకు వెళ్లేందుకు రోడ్డు సదుపాయం లేదు. సూపరింటెండెంట్ డాక్టర్ శేషారెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బందితోపాటు స్థానికులు రూ.2.5 లక్షలు చందాలు వేసి రోడ్డు నిర్మాణంతోపాటు పూల మొక్కల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. వైద్యులు, సిబ్బందిని ఐటీడీఏ పీవో సింహాచలం అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు: 89853 66570, అరకులోయ: 63034 86346, రంపచోడవరం: 94908 77172

మోతుగూడెం, న్యూస్‌టుడే: యూసీఐఎం చర్చి వీధిలో నాలుగు నెలలుగా వీధి దీపం వెలగకపోవడం లేదు. పంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పినా ఫలితం లేదు. - ప్రేమ్‌చంద్, మోతుగూడెం

❖ వీధి దీపం ఏర్పాటు చేయిస్తాం. - మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక సాయినగర్ నుంచి అంగన్‌వాడీ కేంద్రం మీదుగా నాగమ్మతల్లి ఆలయానికి సీసీ రోడ్డు మంజూరై మూడు నెలలు అవుతోంది. ఇప్పటివరకు పనులు చేపట్టలేదు. - సత్యనారాయణదొర, రంపచోడవరం ❖ త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. - వెంకటరమణ, పీఆర్ డీఈ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: లబ్బర్తి రహదారి నుంచి సీతారామపురం వెళ్లే మార్గం గోతులమయంగా ఉంది. - పీఏ రాజు, సీతారామపురం ❖ రోడ్డును పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. - యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ పంచాయతీ కొత్తులబయలు గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం ఆరేళ్లుగా పూర్తి కాలేదు. రెండు కి.మీ. దూరం కంకర పరిచి వదిలేశారు. - రామకృష్ణ, స్థానికుడు

❖ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు నిధుల మంజూరు కోరుతూ ప్రతిపాదనలు పంపాం. - మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్ఆర్ పురం పంచాయతీ పెదకోనెల గ్రామానికి రహదారి లేక రెండు కి.మీ. దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తోంది. - కోటపర్తి గంగులు, స్థానికుడు

❖ రహదారి పనులను గుత్తేదారు మధ్యలో వదిలేశారు. మళ్లీ టెండర్ పిలిచి పనులు చేపడతాం. - గణేష్, ఏఈ, గిరిజన సంక్షేమ శాఖ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - రంపచోడవరం రహదారిలో గురుకుల జూనియర్ కళాశాల ఎదురుగా వెదుర్లు రోడ్డుపైకి వంగి ప్రమాదకరంగా ఉన్నాయి. - వెంకటరెడ్డి, జీఎంవలస ❖ వెదుర్లను పరిశీలించి రాకపోకలకు అడ్డుగా ఉన్న వాటిని సిబ్బందితో తొలగిస్తాం. - శ్రీనివాస విశ్వనాథ్, ఎంపీడీవో

స్పందనకు వందనం

❖ మారేడుమిల్లి - భద్రాచలం రహదారికి స్థానిక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సిమెంటు రోడ్డుకు మధ్య మట్టి వేసి చదును చేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. 'ఎత్తు రోడ్డుతో తప్పని అవస్థలు' శీర్షికన ఈ నెల 2న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ర.భ.శా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని ఎస్ఈ జీఎన్ ప్రసాద్ సూచించారు. చింతపల్లి విద్యుత్తు కార్యాలయం వద్ద చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాలకు చెందిన సిబ్బందితో మంగళవారం సమావేశమయ్యారు. సమస్యలపై కార్యాలయానికి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. ఫోన్ చేసి చెప్పినా సమస్యను నమోదు చేసి పరిష్కరించాలి. ఈఈలు వేణుగోపాల్ చిన్నబాబుపాత్రుడు, సన్నీరాంబాబు, ఏఈఈలు ప్రభాకర్, ఎంవీ రమణ, నాగేశ్వరరావు శ్రీనివాస్, మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్ఈ ప్రసాద్

జనసేనలో పలువురి చేరిక

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో జనసేనకు ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు పేర్కొన్నారు. వంచుల పంచాయతీ చామగెడ్డగణ ర్మానువీధికి చెందిన పలువురు మంగళవారం జనసేనలో చేరారు. నాయకులు సిద్ధార్థమార్క్, వీరవెంకట్, ఇమ్మానుయేల్, కోటేశ్వరరావు, పరమేశ్వరరావు, రఘువంశీ, శ్రీను, మోహన్‌రావు, రామారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

రంపచోడవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తోందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక సత్తెమ్మతల్లి ఆలయం వీధి, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సలాది బాపిరాజు, నాయకులు బాపిరాజు, బాపిరాజుదొర, రమణకుమార్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు చూపుతున్న రంపచోడవరం నాయకులు

చింతూరు, న్యూస్‌టుడే: బొడ్డుగూడెంలో జేకేటీసీ ట్రస్టు ఛైర్మన్ జమాల్‌ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. స్థానికులకు కరపత్రాలు పంచారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు సాల్మన్‌రాజు, నాయకులు వెంకయ్య, మోహన్, జయసుధ, జోగారావు, కన్నమ్మ పాల్గొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చింతూరులోని పలు కాలనీల్లో కరపత్రాలు పంచారు. సురేశ్‌కుమార్‌చౌదరి, నర్సింహరావు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్డుగూడెంలో ప్రచారం చేస్తున్న జమాల్‌ఖాన్ తదితరులు

విబేధాలు సృష్టిస్తే ఊరుకునేది లేదు

కొయ్యూరు, న్యూస్‌టుడే: పాడేరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని విమర్శిస్తే సహించేది లేదని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొరబాబు, సీనియర్ నేత సుమర్ల సాంబశివరావు మంగళవారం స్పష్టం చేశారు. విమర్శలు గుప్పించిన వారంతా ఎక్కడైనా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారా అని ప్రశ్నించారు. విబేధాలు సృష్టిస్తూ గొడవలు చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అనంతగిరి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి తండ్రి, తనయుడు గాయపడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. అరకులోయ మండలం పప్పుడువలసకు చెందిన వెంకట్రావు, ప్రవీణ్ ద్విచక్ర వాహనంపై విశాఖపట్నం వెళ్తుండగా, అనంతగిరి మండలం డముకు సమీపంలో ఘాట్ రోడ్డు మలుపులో అదుపుతప్పి కిందపడ్డారు. వెంకట్రావు తీవ్రంగా గాయపడగా, ప్రవీణ్‌కు స్వల్పగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న బొర్రా ట్రైబల్ మోటార్ యూనియన్ సభ్యులు వారికి సపర్యలు చేశారు. వెంకట్రావును శృంగవరపుకోట ఆసుపత్రికి తరలించారు.

అటవీశాఖ ఉద్యోగికి.. అటవీ శాఖ బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కూడ భాస్కర్‌రావు, ఆయన సోదరుడు వెంకట్రావు ద్విచక్ర వాహనంపై అరకులోయ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరి కాళ్లకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు గంగరాజులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. అరకులోయ నుంచి మైదానానికి వెళ్తున్న మినీ వ్యాన్ టైడా సమీపంలో బోల్తా పడింది. రెండు గంటల సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

రహదారికి అడ్డంగా పడిన వ్యాన్

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: సూరంపాలెంకు చెందిన పి.అప్పలనాయుడు అనారోగ్యంతో ఇంటికే పరిమితం కాగా, సీఎం సహాయ నిధి నుంచి రూ.33,282 మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని తెదేపా మండల అధ్యక్షుడు పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి కేశవ్ మంగళవారం చెక్కు రూపేణా బాధిత కుటుంబానికి అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, నాయకులు సత్తిబాబు, చిన్నారావు, బుజ్జి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి వితరణ

కూనవరం, న్యూస్‌టుడే: గండికొత్తగూడెంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన తెల్లం వెంకయ్య కుటుంబానికి సీపీఎం నాయకులు మంగళవారం బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. జేకే ఛారిటబుల్ ట్రస్టు నుంచి ఇంటి సామగ్రి, స్థానిక ఉద్యోగుల నుంచి రూ.8 వేలు సాయంగా ఇచ్చారు. పెదార్కూరు సర్పంచి నాగమణి, నాగేశ్వరరావు, బొర్రయ్య, రామారావు, తమ్మయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలకు సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలొద్దు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పాఠశాలలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా విక్రయాలు నిషేధమని ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. పాన్ షాపులు, కిరాణా దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. పొగాకు ఉత్పత్తులు లభ్యం కావడంతో దుకాణదారులకు జరిమానా విధించారు.

చింతపల్లి గ్రామీణం: చింతపల్లిలోని పలు దుకాణాల్లో ఎస్సై వెంకటేశ్వరరావు తనిఖీలు చేశారు. పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవని దుకాణ యజమానులను హెచ్చరించారు.

చింతపల్లిలో..

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల వద్ద దుకాణాల్లో సిగరెట్లు, గుట్కా, ఖైనీ విక్రయాలు చేయవద్దని ఎస్సై భూషణం వ్యాపారులకు సూచించారు. రంపచోడవరంలో విద్యాలయాలకు సమీపంలోని దుకాణాల్లో సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. పలు దుకాణాల్లో గుట్కా, ఖైనీ ప్యాకెట్లు లభ్యంకావడంతో వ్యాపారుల నుంచి జరిమానా వసూలు చేశారు.

కూనవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలలకు వంద మీటర్ల దూరంలోని దుకాణాల్లో పొగాకు సంబంధిత విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై లత్రశ్రీ హెచ్చరించారు. కూనవరంలో పాఠశాలల సమీపంలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. పొగాకు ఉత్పత్తులు లభ్యం కావడంతో దుకాణదారుడికి జరిమానా విధించారు.

రంపచోడవరంలో పోలీసుల తనిఖీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా జడ్డంగిలో దుకాణాలను ఎస్సై చినబాబు తనిఖీ చేశారు. పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో ఉన్న దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

తగ్గుతున్న గోదావరి.. కూలుతున్న దుకాణాలు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదావరిలో వరద ఉద్ధృతి తగ్గింది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయం వద్ద మంగళవారం సాయంత్రానికి వరద తగ్గడంతో పోశమ్మగండి - డి.రావిలంక రహదారిపై రాకపోకలు సాగుతున్నాయి. అమ్మవారి ఆలయం, భక్తుల క్యూలైన్లు ముంపులోనే ఉన్నాయి. వరద తగ్గుతున్న నేపథ్యంలో కొద్దిరోజులుగా నీటిలో నానుతూ ఉన్న తాటాకు పాకలు కూలిపోతున్నాయి. సీతపల్లి వాగుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

నేలకూలిన దుకాణం

క్షయ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయండి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: క్షయ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి కిరణ్‌కుమార్ సూచించారు. జర్రెల, ఆర్వీనగర్ పీహెచ్‌సీలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షయ రోగులకు అందిస్తున్న సేవలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం కొత్తవెదురుపల్లిలో క్షయ రోగితో మాట్లాడి వైద్యం, మందుల పంపిణీపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జర్రెల, ఆర్వీనగర్ పీహెచ్‌సీ వైద్యులు మణిదీప్, సౌమ్య, రాజా రవీంద్రనాథ్‌చౌదరి, సామాజిక ఆరోగ్య అధికారి మురళి, క్షయ యూనిట్ ఎన్‌టీఎస్ అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవెదురుపల్లిలో స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా అధికారి కిరణ్‌కుమార్, వైద్యులు

(c) eenadu

ఈనాడు అమరావతి
గుంటూరు
బుధవారం జులై 16, 2025

అమ్మవారి దర్శనానికొచ్చే భక్తులకు ఇబ్బందులున్నాయా?

ఈనాడు మీతోడు

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆలయమైన విజయవాడ దుర్గగుడికి నిత్యం వేల సంఖ్యలో భక్తులొస్తుంటారు. ఏటా కోటిన్నర మందికి పైగా భక్తులు దేశవిదేశాల నుంచి తరలివస్తున్నారు. తాజాగా ఆలయంలో భక్తులకు ఆహ్లాదకరమైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు వారి సమస్యలను దుర్గగుడి ఈవో వి.కె. శీనానాయక్ దృష్టికి తీసుకువచ్చే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. ప్రసాదాలు, దర్శనాల క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం, క్లోక్‌రూం, కేశఖండనశాలు, చెప్పుల స్టాండ్లు, సెల్‌ఫోన్ కౌంటర్లు, స్నానఘట్టాలు, ఆలయ ఉచిత బస్సులు సహా వేటికి సంబంధించిన సమస్యలున్నా ఈవో దృష్టికి తీసుకురావొచ్చు. దిగువ ఇచ్చిన ఫోన్ నంబర్‌కు నిర్దేశిత సమయంలో ఫోన్ చేసి మీ సమస్యను తెలియజేస్తే.. ఆలయ ఈవో పరిష్కారాన్ని చూపిస్తారు. - ఈనాడు, అమరావతి

దుర్గగుడి ఈవో శీనానాయక్‌తో ఫోన్‌ఇన్ నేడు

73374 44081 | తేదీ: బుధవారం 16.7.2025 | సమయం: ఉదయం 11 నుంచి 12 వరకు

వైభవం.. కార్మెల్ మాత ఉత్సవం

వాక్యోపదేశం చేస్తున్న బిషప్ భాగ్యయ్య

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: లోక రక్షకుని మరియు మాత క్రీస్తుకు జన్మనిచ్చిందని గుంటూరు మేత్రాసన పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగ్యయ్య తెలిపారు. ఫిరంగిపురం కార్మెల్ మాత ఉత్సవాలు విచారణ గురువులు పాతిమా మర్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాలయేసు కథెడ్రల్ దేవాలయం నుంచి దివ్య సత్ప్రసాద పేటికను ఊరేగింపుగా కార్మెల్ కొండ వద్దకు వెళ్లారు. అక్కడ దివ్య బలిపూజ, అఖండ జపమాల జరిగింది. ముఖ్య అతిథి భాగ్యయ్య మాట్లాడుతూ కార్మెల్ మాత ఆలయ ఘన చరిత్రను వివరించారు. నంద్యాల జిల్లా బనగాపల్లి గ్రామానికి చెందిన భూక్యా రాజారత్నం భార్య రాజమ్మ, కైపారాజు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీ అన్నదానం చేశారు. విశ్వాసులు మెట్ల మార్గం ద్వారా కొండపైకి వెళ్లి మాతను దర్శించుకున్నారు.

మార్గదర్శులకు ఆహ్వానం

ఇప్పటికే వంద మంది నమోదు
జీఎంసీ పరిధిలో 46,421 బంగారు కుటుంబాలు

ఈనాడు - అమరావతి

మనతోపాటు పుట్టినవారికి తిండి లేదు. మనం పెద్ద ప్యాలెస్‌లో ఉంటే వారికేమో ఉండ దానికి ఇల్లు లేదు. మీలో చాలా మంది సమాజం వల్ల పైకొచ్చారు. కాబట్టి తిరిగి దానికి ఎంతోకొంత ఇవ్వాలి. పేదవాళ్లగానే ఉన్న మీతోటి వారిని పైకి తీసుకొచ్చే బాధ్యతను సంపన్నులు తీసుకోవాలి. దీనిని ప్రభుత్వం పర్యవేక్షించాలని 'మార్గదర్శి - బంగారు కుటుంబం - పీ4 జీరో పావర్టీ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.

- జీరో పావర్టీ - పీ4 కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న మాటలివి.

పేదరికాన్ని పూర్తిగా పోగొట్టే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమం చేపట్టింది. ఇది ఏపీలో పెట్టుబడులు, ఆర్థిక సాయానికి సంబంధించిన కార్యక్రమం. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, విదేశీ సంపన్నులు.. పేద ప్రజలను ఆదుకోవాల్సి ఉంటుంది. అందుకే ఈ కార్యక్రమాన్ని పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీపీ) అని పిలుస్తున్నారు. ఈ పీ4 ఎలా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు ప్రభుత్వం ఒక సర్వే చేపట్టడం, అనంతరం బంగారు కుటుంబాలను గుర్తించే ప్రక్రియను ప్రారంభించడం తెలిసిందే. జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో 46,421 కుటుంబాలు తమ వివరాలను నమోదు చేసుకున్నాయి.

మార్గదర్శులపై దృష్టి

బంగారు కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శుల వివరాల నమోదుపై యంత్రాంగం దృష్టి పెట్టింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి జీఎంసీ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, తూర్పు నియోజకవర్గానికి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సారథ్యంలో రెండు బృందాలు ఏర్పాటయ్యాయి. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఈ తరహా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో ఐదుగురు సిబ్బంది ఉన్నారు. సచివాలయాల్లోని ప్లానింగ్ సెక్రటరీలు డిప్యుటేషన్‌పై సేవలందిస్తున్నారు. ప్రస్తుతం జీఎంసీలో రెండు నియోజకవర్గాల పరిధిలో వందమంది మార్గదర్శులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. మరింత మంది ముందుకొచ్చేలా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

నియోజకవర్గం	బంగారు కుటుంబాలు	సభ్యులు
గుంటూరు తూర్పు	21,791	65,844
గుంటూరు పశ్చిమ	18,861	54,711
ప్రత్తిపాడు(జీఎంసీ పరిధి)	5,769	15,918
మొత్తం	46,421	1,36,473

ఎవరెవరికి అవకాశం అంటే..

మార్గదర్శకులుగా ఉండడానికి ఎవరైనా ముందుకు రావొచ్చు. బిల్డర్లు, రియల్టర్లు, విద్యా సంస్థల యాజమాన్యాలు, వైద్యులు, న్యాయవాదులు, ఎన్నారైలు, రోటరీక్లబ్బులు, విశ్రాంత ఉద్యోగులు, ఎన్‌జీవోలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గుత్తేదారులు, ఆటోమొబైల్ యాజమాన్యాలు, ఎంటర్‌ప్రెన్యూర్స్... ఇలా ఎవరైనా తమ పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లేదా గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ ఓబులేసు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంలో పీడీని కలవొచ్చు.

మన్ను తిన్న మాఫియా!

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - మేడికొండూరు

భారీ యంత్రాలతో అక్రమ తవ్వకాలు

ప్రభుత్వ భూమిలో మట్టి కనిపిస్తే చాలు అక్రమార్కులు అక్కడికి వాలిపోతున్నారు. పెద్ద పొక్లెయిన్లు పెట్టి మరీ వందలాది లారీల మట్టి తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందాలో అధికార పార్టీ నేతతోపాటు నల్లపాడు, పేరేచర్లకు చెందిన వైకాపా నాయకులు కూడా ఉన్నారు. యంత్రాంగం మాత్రం ఎప్పటిలాగే కళ్లు మూసుకుని తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తోంది.

గుంటూరు నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లో స్థిరాస్తి వెంచర్లు ఉండడంతో వీటిల్లో తాత్కాలికంగా రోడ్లు వేయడానికి, లోతట్టు ప్రాంతాలను మెరక చేయడానికి, చదునుకు మట్టి అవసరం. దీనికి డిమాండ్ పెరగడంతో అక్రమార్కులు ఒప్పందాలు చేసుకుని మరీ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తవ్వేస్తున్నారు. రాయల్టీ వసూలు చేసే ప్రైవేటు ఏజెన్సీ ఇచ్చే బిల్లులనే చూపుతూ.. అనుమతులు ఉన్నాయని బురిడీ కొట్టిస్తున్నారు.

పేరేచర్లలో కొండల మధ్య మట్టి తవ్వకాలు

☛ **మేడికొండూరు మండలం పేరేచర్ల రెవెన్యూ పరిధిలో** కైలాసగిరి వెనుకవైపు కొండల నడుమ మట్టిని అక్రమంగా తవ్వుతున్నారు. కుంటలో తవ్వేస్తూ జేబులు నింపుకొంటున్నారు. రెండు రోజుల నుంచి పగటి వేళ నిరాటంకంగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఇక్కడ రెండు పొక్లెయిన్లు పని చేస్తున్నాయి. టిప్పర్ల ద్వారా మట్టిని రవాణా చేస్తున్నారు. దూరాన్ని బట్టి టిప్పరు మట్టికి రూ. 4 వేల నుంచి రూ. 6 వేల వరకు వసూలు చేస్తున్నారు. రోజుల వ్యవధిలోనే వందలాది టిప్పర్ల మట్టి తరలిపోయింది. కొన్ని రోజులుగా పట్టా భూముల్లో తవ్విన అక్రమార్కులు గత రెండు రోజులుగా ప్రభుత్వ భూమిపై పడ్డారు. గుంటూరు నగరానికి చెందిన అధికారపార్టీలో మాజీ ప్రజాప్రతినిధి బంధువు ఈ అక్రమాల్లో కీలకంగా ఉన్నారు.

☛ **పేరేచర్ల కొండల సమీపంలో** ప్రభుత్వానికి చెందిన కుంట ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇక్కడ పెద్దఎత్తున అక్రమంగా అత్యంత లోతుకు తవ్వేయడంతో భారీ గోతుల్లో నీరు నిలిచింది. అదే ప్రాంతంలో ఇప్పుడు మళ్లీ తవ్వుతున్నారు. పట్టా భూముల్లో కొన్ని రోజులుగా తవ్వి.. తాజాగా ప్రభుత్వ కుంటలో ప్రారంభించారు. కొండల నడుమ ఉండడం, పరిసరాల్లో అనుమతులున్నాయంటూ తవ్వకాలు చేస్తుండడం, గంటల వ్యవధిలోనే భారీ యంత్రాలతో తవ్వేసి వెంటనే తరలించేస్తుండడం ద్వారా అక్రమార్కులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకోసం మట్టి అవసరమైన వారితో ముందస్తుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ప్రైవేటు ఏజెన్సీకి రాయల్టీ చెల్లిస్తున్నా.. ప్రభుత్వ భూముల్లో తవ్వేయడం గమనార్హం.

కోర్టు మానిటరింగ్ సెల్ ప్రారంభం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో అధునాతన సదుపాయాలతో ఆధునికీకరించిన కోర్టు మానిటరింగ్ సెల్‌ను మంగళవారం ఎస్పీ సతీష్‌కుమార్ ప్రారంభించారు. కేసుల సత్వర పరిష్కారానికి ఈ సెల్ విభాగం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీలు హనుమంతు, రమణమూర్తి, సుప్రజ, సీఐలు నరసింహారావు, అళహరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గొంతెండిన నగరం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ, పట్టాభిపురం

- కార్మికుల సమ్మె ప్రభావం
- నిలిచిన మంచినీటి సరఫరా

వానా కాలంలో ఎండలు మండిపోతున్న వేళ గుంటూరు నగరంలో దాహం కేకలు మిన్నంటుతున్నాయి. మంచినీటి సరఫరా లేక.. పలు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డిమాండ్ల సాధనకు వాటర్‌వర్క్స్ కార్మికులు సమ్మెలోకి దిగడం, మద్దతుగా పంప్, వాల్వ్ ఆపరేటర్లు, ఇతర తాగునీటి సిబ్బంది విధులకు రాకపోవడంతో ఆదివారం సాయంత్రం నుంచి మంచినీటి సరఫరాకు పాక్షికంగా అంతరాయం కలుగుతూ వచ్చింది. మంగళవారం ఉదయానికి తీవ్రస్థాయికి చేరడంతో ఇబ్బందులు మొదలయ్యాయి. నగరంలోని పలుచోట్ల, శివారు ప్రాంతాలు, పైపులైన్లు లేనిచోట్ల జనం యాతన పడుతున్నారు.

★ అత్యధికశాతం శుద్ధ జలం తాగునీటి హెడ్‌వాటర్ వర్క్స్ నుంచి వస్తుంది. సరఫరా నిలిచిపోయి.. నెహ్రూనగర్, లక్ష్మీపురం హెచ్‌ఎల్‌ఆర్‌కు నీరు రాలేదు.

★ స్తంభాలగరువు, హనుమయ్యనగర్, వికాస్‌నగర్, ఏటీఅగ్రహారం, గుజ్జనగుండ్ల, హెచ్‌బీ కాలనీ రిజర్వాయర్ల పరిధిలో నీరందలేదు. స్వర్ణాంధ్రనగర్, కృష్ణబాబు కాలనీ, రత్నగిరినగర్ ప్రాంతాల నుంచి 2 కిలోమీటర్ల దూరంలోని స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్ కుళాయిల వద్దకొచ్చి నీరు పట్టుకుని వెళ్లారు. కేవీపీ కాలనీ, మల్లారెడ్డినగర్, వెంకటరమణకాలనీ, సీతమ్మకాలనీలవాసులు ఇబ్బంది పడ్డారు.

★ పొన్నూరురోడ్డు, షాబాహుస్సేన్‌నగర్, సుద్దపల్లిడొంక ప్రాంతాలు, పాతగుంటూరు, సంజీవయ్యనగర్, నెహ్రూనగర్, గుంటూరు వారితోట ప్రాంతాల్లో నీరు రాలేదు.

ప్రత్యామ్నాయ చర్యలేవీ?

జీతాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని సమ్మెలోకి వెళ్తున్నట్టు ఇంజినీరింగ్ కార్మికులు రెండువారాల ముందే అధికారులకు నోటీసులిచ్చారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ఇంజినీరింగ్ అధికారులు విఫలమయ్యారు. మంగళవారం సాయంత్రం శాశ్వత కార్మికుల్లో కొందరిని హెడ్‌వాటర్‌వర్క్స్, తాగునీటి సరఫరా రిజర్వాయర్ల వద్దకు పంపి పునరుద్ధరణకు ఏర్పాట్లు చేశారు.

దూరం నుంచి వచ్చి పలకలూరురోడ్డు రిజర్వాయర్ వద్ద కుళాయి నీరు పట్టుకుంటున్న జనం

మేయర్ నచ్చజెప్పినా...

మేయర్ కోవెలమూడి రవీంద్ర కార్మికులతో మాట్లాడారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమ్మె విరమించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో కొంత మంది కార్మికులు విధుల్లో చేరారు. మళ్లీ రౌండ్ టేబుల్ సమావేశంలో అడ్డం తిరిగి సమ్మెలో పాల్గొంటున్నట్టు ప్రకటించారు. చివరకు కొంత మంది సిబ్బంది ఆందోళనల్లో పాల్గొంటూనే.. విధులకు హాజరవడానికి అంగీకరించారని అధికారులు తెలిపారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు మంగళవారం కూడా గుంటూరు, కొల్లిపర, తెనాలి, పొన్నూరు, చేబ్రోలు మండలాల్లోని విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు చేశాయి. రూ.9.53 కోట్ల విలువైన 3,206.86 టన్నుల ఎరువులను, రూ.46.16 లక్షల విలువైన 4,192 లీటర్ల పురుగు మందుల అమ్మకాలను నిలిపేశారు. రూ.2.64 లక్షల విలువైన 0.19 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ. నాగేశ్వరరావు తెలిపారు. తనిఖీల్లో ఏడీఏలు పి.మురళీకృష్ణ, ఎం.సునీల్, విజిలెన్స్ అధికారులు కె.వెంకటేశ్వర్లు, సిహెచ్ రవిబాబు, ఏవోలు పాల్గొన్నారు.

ప్రైవేటుకు పెత్తనం.. పరిశోధనలకు గ్రహణం..!

ఈనాడు,అమరావతి

ఏఎన్‌యూలోని ఆక్వాకల్చర్ పరిశోధనా కేంద్రం దుస్థితి
తాజాగా మరో సంస్థకు కట్టబెట్టేందుకు ప్రయత్నం

ఏఎన్‌యూ అధికారులు ప్రైవేటు వ్యవహారాలంటే తరించిపోతున్నారు. కీలకమైన కేర్ విభాగాన్ని పదేళ్ల క్రితం ప్రైవేటు సంస్థకు అప్పగించి.. పరిశోధనలకు కాలగ్రహణ పట్టించి.. . తాజాగా మరో సంస్థను తెరపైకి తీసుకొచ్చేందు ప్రయత్నిస్తున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (కేర్)ను 2014లో అప్పటి ఉన్నతాధికారులు ఓ ప్రైవేటు సంస్థకు పదేళ్లపాటు లీజుకిచ్చారు. ఇది నిబంధనలకు విరుద్ధమైనా పట్టించుకోలేదు. ఆక్వాలో పరిశోధనలు ప్రోత్సహించడం, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం దీని ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు, పరిశోధకులకు క్షేత్రస్థాయి అధ్యయనానికి ఉపయోగపడాలి. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోనే సిమెంట్ పాండ్స్, ప్రయోగశాల, ఇతర మౌలిక వసతులు కల్పించారు. చాలా ఏళ్లపాటు లబ్ధిదారులకు చేప పిల్లలు పంపిణీ చేశారు. కొన్నాళ్లకు ఎస్సీ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ప్రైవేటుకు అప్పగించేశారు.

ఎన్‌ఎఫ్‌డీబీ నుంచి రూ. 80 లక్షలు

ఎంవోయూ ప్రకారం సదరు సంస్థ ఇక్కడ సిమెంటు పాండ్స్ పునర్నిర్మించాలి. తరగతి గదులు, ప్రయోగశాల ఏర్పాటు చేయాలి. ఆక్వాకల్చర్ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలి. ఇవేమీ చేయలేదు. పైపెచ్చు కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎన్‌ఎఫ్‌డీబీ) - హైదరాబాద్ నుంచి రూ. 80 లక్షలు ఏఎన్‌యూ వర్గాల ప్రతిపాదనలతో దక్కించుకుంది. వీటితో కొన్ని పనులు చేసింది. ఏఎన్‌యూలోని ఆక్వా కోర్సులను నీరుగార్చేందుకే ఆ ప్రైవేటుసంస్థతో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించారన్న ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయి.

★ ఏడాదికి రూ.50 వేల నామమాత్రపు ఫీజు చెల్లించేలా నాలుగెకరాలను ఆ సంస్థకు అప్పగించారు.

★ ఆ సంస్థ నిబంధనలను పాటించడం లేదని 2016లో జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఫ్యాకల్టీ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసినా ఎవరికీ పట్టలేదు. విజిలెన్స్‌వర్గాలు ఈ వ్యవహారంపై లోతుగా దృష్టి సారించాల్సి ఉంది.

పిచ్చిమొక్కల మధ్య భవనం

మళ్లీ ప్రైవేటుకు ఎందుకో..?

గతేడాదే లీజు గడువు ముగిసినా.. సదరు సంస్థ గత ఏప్రిల్‌లో కేర్‌ను వర్సిటీకి అప్పగించింది. ఈ మేరకు ఏఎన్‌యూ ఉన్నతాధికారులు. నలుగురితో ఓ కమిటీని వేసి ఎంవోయూ క్లోజింగ్‌పై పరిశీలించాలని కోరారు. ఆలోపే సదరు సంస్థకు క్లీన్‌చిట్ ఇచ్చి పంపేయడం గమనార్హం. చివరకు మరమ్మతుల భారాన్నీ మీదేసుకున్నారు. ఇప్పుడు ఆగమేఘాలపై మరో సంస్థకు లీజుకిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పట్లో ఆక్వాకల్చర్ విభాగంలో 30 మంది విద్యార్థులుండేవారు. ఇప్పుడు వారి సంఖ్య 60కు చేరింది. శాఖాపరంగానే కేర్‌ను నిర్వహించుకునే అవకాశం ఉన్నా.. ప్రైవేటుపై ఎందుకంత ప్రేమ చూపుతున్నారన్నది అంతుచిక్కని ప్రశ్న.



చెత్త నుంచి సంపద

న్యూస్‌టుడే - పొన్నూరు

- పొన్నూరు మున్సిపాల్టీ - ఐటీసీ మధ్య అవగాహన ఒప్పందం
- జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు

పొన్నూరును చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తడి, పొడి చెత్త, ఇతర వ్యర్థాల తరలింపు లేకపోవడంతో డంపింగ్ యార్డులో గుట్టలుగా వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటిని యార్డు నుంచి బయటకు తరలించడం పురపాలకసంఘానికి ఆర్థికంగా భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాలతో వాటిని తరలించేందుకు పొన్నూరు మున్సిపాల్టీ, ఐటీసీ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జిల్లాలో ప్రయోగాత్మకంగా పొన్నూరు పురపాలకసంఘ పరిధిలో ఈ విధానం అమలు చేయనున్నారు.

చెత్త సేకరణను పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

పొన్నూరులోని కుటుంబాలు: 19,075

జనాభా	:	61,500
రోజూ వచ్చే చెత్త	:	15 మెట్రిక్ టన్నులు
తడి చెత్త	:	13 మెట్రిక్ టన్నులు
ఇతర వ్యర్థాలు	:	2 మెట్రిక్ టన్నులు

- పట్టణ పరిధిలో 15 ప్రాథమిక, 3 పురపాలక ఉన్నత, ఒక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో సుమారు 1,500 మంది విద్యార్థులున్నారు. ఐటీసీ ప్రతినిధులు ప్రతీ పాఠశాలకు వెళ్లి తడి.. పొడి చెత్త, ఇతర వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. ప్రతీ విద్యార్థికి సంచి అందజేస్తారు.
- పాఠశాలకు వచ్చే సమయంలో వారు పొడిచెత్తను సంచిలో తీసుకురావాల్సి ఉంటుంది. దీన్ని తూకం వేసి వెంటనే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి ఇస్తారని పురపాలక సంఘ అధికారులు తెలిపారు.
- పురపాలకసంఘంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహన పెంచుతారు. ఇందులో ఐటీసీ ప్రతినిధులు భాగస్వాములవుతారు.
- తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఆదాయ వనరులను పెంచుకునే దిశగా ప్రయత్నిస్తారు.
- పురపాలక సంఘ కమిషనర్ ఎం. రమేష్‌బాబు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు చెత్త నిర్వహణపై పురపాలక సంఘం, ఐటీసీ సంస్థ ఒప్పందం చేసుకున్నాయని చెప్పారు.

ప్రతి కుటుంబం నుంచీ ఓ వ్యాపారవేత్త

స్టార్ మహిళలుగా ఎంపికైన విజయవాడ స్వయం సహాయక మహిళా సభ్యులతో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్‌భరత్

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఓ వ్యాపారవేత్తను తయారు చేయాలనే ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా పనిచేయాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ కోరారు. తాడేపల్లిలో మంగళవారం 'లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎక్సలరేషన్ ప్రోగ్రాం' (లీప్), ఎస్ఎంఈ ఇండియా ఫోరం సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి వనరుల పెంపుపై 'మెప్మా' సిబ్బందికి నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యశాలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్వయం సహాయక సంఘాలు ఆదాయ వనరులను ఏ విధంగా పెంపొందించుకోవాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రూపు లావాదేవీల ఆధారంగా రూ.కోటి వరకు రుణాలు తీసుకున్న ఎస్‌హెచ్‌జీ బృందాలు ఉన్నాయన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, ఆదాయ వనరులపై దృష్టిసారించే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తొలి దశలో విశాఖ, విజయవాడ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇప్పటికే ఆదాయ వనరులను మెరుగు పరచుకుని వ్యాపారవేత్తలుగా రాణిస్తున్న గ్రూపు సభ్యులను స్టార్ మహిళలుగా ఎంపిక చేయాలన్నారు. మెప్మా ఎండీ తేజ్‌భరత్ మాట్లాడుతూ... వచ్చే మార్చి నాటికి 30 వేల మంది మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా తయారు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాని చెప్పారు. ఇండియా ఎస్ఎంఈ ఫోరం అధ్యక్షులు వినోద్‌కుమార్, డైరెక్టర్ జనరల్ సుష్మా మర్థానియా తదితరులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో తుళ్లూరులో ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్

తుళ్లూరు, న్యూస్‌టుడే: విజయవాడ రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం సౌజన్యంతో ఈ నెల 22, 23వ తేదీల్లో తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సీఆర్డీఏ కమిషనర్ కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా రోజుకు 35 మంది నుంచి దరఖాస్తులను స్వీకరించి 70 మందికి పాస్‌పోర్టులు జారీ చేయనున్నారు. దీని కోసం passportindia.gov.in అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జులై 22, 23 స్లాట్ దొరకని పక్షంలో దరఖాస్తుదారులు ఇతర తేదీలను ఎంచుకోవచ్చు. అధికారులు వాటిని డ్రైవ్ జరిగే తేదీలకు సర్దుబాటు చేస్తారు. దరఖాస్తుదారులు నిర్ణీత ధ్రువపత్రాలతో జులై 16, 17వ తేదీలలో తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో సైతం దరఖాస్తు చేసుకునేందుకు సంప్రదించవచ్చు. 1500 చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం జనరేట్ అయ్యే ఏపీఎన్ నంబరును సీఆర్డీఏ సీనియర్ లైవ్లీహుడ్ స్పెషలిస్ట్ సి. హెచ్ శంకర్‌కు అందజేయాల్సి ఉంటుంది. వివరాలకు గ్రామాల్లోని సీఆర్డీఏ ఫెసిలిటేటర్స్‌ను సంప్రదించవచ్చు లేదా సీహెచ్ శంకర్: 98484 24207 నంబరుకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. సాధారణ పాస్‌పోర్ట్ (మొదటి సారి) దరఖాస్తు చేసేందుకు ఆధార్ కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రంతో పాటు 10వ తరగతి సర్టిఫికెట్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, టీసీ, బ్యాంకు పాస్ పుస్తకాల్లో ఏదో ఒకటి తీసుకురావాల్సి ఉంటుంది. పాత పాస్‌పోర్ట్ రెన్యువల్, పోయిన పాస్‌పోర్ట్‌కు సంబంధించిన సేవలు ఈ డ్రైవ్‌లో లభ్యం కావని పేర్కొన్నారు.

(c) eenadu

మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ


మాట్లాడుతున్న మంత్రి ఎండీ ఫరూఖ్, పక్కన ఎమ్మెల్యే నసీర్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎండీ ఫరూఖ్ స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 54వ డివిజన్‌లో మంగళవారం జరిగిన 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ఏడాదిలో చేసిన మంచి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతికి సంబంధించిన కరపత్రాలు ప్రజలకు అందజేసి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఉందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. కేవలం ఏడాదిలోనే 80 శాతం పైగా హామీలు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రజలు సంతోషంగా ఉండడం ఇష్టంలేక జగన్ పరామర్శల పేరిట ఆందోళనలు చేస్తూ వైకాపా నేతలతో రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ 'మద్యం స్కామ్‌లో దొంగలకు ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు. అయిదేళ్లలో జగన్ ముఠా దోచుకున్న సొమ్మును దుబాయ్‌కు తరలించి దాచుకున్నారు. నగరంలో అభివృద్ధి నిలిచిపోయింది. సొంత పార్టీ కార్పొరేటరే అధ్వానంగా ఉన్న రోడ్డుపై పడి గాయాలపాలయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నారు. రాబోయే నాలుగేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుంది'.. అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు ముప్పవరపు భారతి, పోతురాజు సమత, ఎల్లావుల అశోక్, పరిశీలకులు గంజం రాఘవేంద్ర, తెదేపా నాయకులు దాసరి రాజామాస్టర్, మద్దిరాల మ్యాని, చిట్టాబత్తిన చిట్టిబాబు, వేములకొండ శ్రీనివాస్, గోళ్ల ప్రభాకర్, ఎర్రగుంట్ల ఆనంద్, గుడిమెట్ల దయారత్నం తదితరులు పాల్గొన్నారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ తెనాలి XI వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 130/2019 Arbitration Case No.151/2018
బిట్వీన్:
M/s. Shriram City Union Finance Limited Tenali rep by its Authorised Person / Office Assistant. DHr
And
1) Kamineni Srinivasa Chakravarthi & another JDrs

పై సంబరు ఎగ్జిక్యూషన్ పిటీషనులో 1వ జెడిఆర్ అయిన కామినేని శ్రీనివాస చక్రవర్తి గారికి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నది. ఈ కేసులో జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీకోర్టు వారు బహిరంగ వేలము వేయుటకు ది.04-08-2025 తేదీకి వాయిదా వేసియున్నారు కనుక వేలములో పాల్గొనదలచిన వారు పై తెలిపిన తేదీన ఉదయము గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి వేలములో పాల్గొనవలసినది. వేలము వేయబోవు ఆస్తి వివరములు:

షెడ్యూలు-ఎ

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, తెనాలి నారాకోడూరు రోడ్డు, వార్డు నెం.1, బ్లాక్ నెం.4, టియస్ నెం.110 నందు 161 చ॥అ॥ విస్తీర్ణము, టియస్ నెం.111 నందు 276 చ॥అ॥ విస్తీర్ణము, టియస్ నెం.112 నందు 176 చ॥అ॥ విస్తీర్ణము, టియస్ నెం.113 నందు 352 చ॥అ॥ విస్తీర్ణము, టియస్ నెం.114 నందు 17132 చ॥అ॥ విస్తీర్ణము మరియు టియస్ నెం.19/1 నందు య॥ 1.75 సెంట్లలో 1659 చ॥అ॥ వెరశి మొత్తము 19796 చ॥అ॥ విస్తీర్ణములో 3/4వ భాగమైన 1646 చ॥గ॥ల స్థలములో నిర్మించిన రోజా కిషోర్ రెసిడెన్సీ ఈ దిగువ హద్దులలో: తూర్పు: జెట్టి రమేష్ మరియు సక్రుతి వెంకట సుబ్బమ్మ యొక్క ఆస్తి - 170.6 అ॥; దక్షిణం: నారాకోడూరు రోడ్డు అనగా మునిసిపల్ బజారు 84.00 అ॥; పడమర: మునిసిపల్ రోడ్డు 168.00 అ॥; ఉత్తరము: మునిసిపల్ రోడ్డు 91.00 అ॥. ఈ హద్దుల మధ్య 1646 చ॥గ॥ల స్థలములో డి.నెం. 101-53 తో నిర్మించిన రోజా కిషోర్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్.

షెడ్యూలు-బి

పైన పేర్కొన్న షెడ్యూలు-ఎ ఆస్తిలో 1646 చ॥గ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 32 చ॥గ॥ లేదా 26.75 చ॥మీ॥ స్థలము మరియు రోజా కిషోర్ రెసిడెన్సీ, రెండవ అంతస్తులో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.205 కు సంబంధించిన యావత్తు. ఈ దిగువ హద్దులలో: తూర్పు: ఉమ్మడి వరండా; దక్షిణం: శూన్యాకాశము; పడమర: శూన్యాకాశము; ఉత్తరము: ఫ్లాట్ నెం. 204. ఈ హద్దుల మధ్య రోజా కిషోర్ రెసిడెన్సీ, రెండవ అంతస్తులో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.205.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఇ.పి. అమౌంట్	: 13,65,272/-
డి.హెచ్.ఆర్. విలువ	: 20,00,000/-
అమీనా విలువ	: 25,00,000/-
హియరింగ్	: ది.04-08-2025
ఫర్దర్ హియరింగ్	: ది.11-08-2025

నందికట్టె వెంకట మహేశ్వరరావు
డిక్రీ హోల్డర్ తరఫు న్యాయవాది
అగ్నికుల క్షత్రియుల వీధి, గంగానమ్మపేట, తెనాలి.

తెరుచుకున్న ఎక్స్‌రే కేంద్రం

ఏడాది తర్వాత అందుబాటులోకి వచ్చిన సీటీస్కాన్

స్పందించారు.. మరమ్మతులు చేశారు

ఈనాడు స్పందన

జీజీహెచ్‌లో ఎక్స్‌రే, సీటీస్కాన్‌లకు అధికారులు మరమ్మతులు చేయించి, రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. రోజుల తరబడి ఇవి మూలన పడినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ నెల 14న 'ఈనాడు'లో 'పాడైతే చూడరు. మరమ్మతులు చేయరు' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు మరమ్మతులు చేయించారు. - ఈనాడు గుంటూరు

విధుల కేటాయింపులకు వసూళ్లా!

✤ మిర్చియార్డులో ఇదీ పరిస్థితి

మిర్చియార్డు, న్యూస్‌టుడే

గుంటూరు మిర్చియార్డులో గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు, అవకతవకలు జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజిలెన్స్ విచారణ జరిగింది. కొంతమంది అక్రమార్కులపై చర్యలకు సిఫార్సు చేశారు. ప్రభుత్వం 18 మందికి ఛార్జిమెమోలు జారీ చేసింది. ఇంత జరిగినా.. ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా పరిస్థితి షరా మామూలే. గతంలో ఎన్నడూ లేని విధంగా చివరకు విధుల కేటాయింపులకు వసూళ్లకు పాల్పడడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇటీవల జరిగిన బదిలీల్లో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాల్లో ప్రమేయమున్న 26 మందిపై బదిలీ వేటు వేశారు. ఇందులో అధికంగా 19 మంది సూపర్‌వైజర్లు ఉన్నారు. వారి స్థానంలో అంతమంది సూపర్‌వైజర్లను మార్కెటింగ్ కమిషనరేట్ అధికారులు నియమించలేదు. బదిలీ అయిన సూపర్‌వైజర్ల స్థానంలో ఎనిమిది మందిని మాత్రమే నియమించారు. సహాయ కార్యదర్శి, జేఎంఎస్, గుమస్తాతో కలిపి 11 మంది వచ్చారు. గ్రేడ్-3 కార్యదర్శులు ఇద్దరు, యూడీసీ, గ్రేడ్-1 కార్యదర్శికి బదిలీ అయినప్పటికీ పలుకుబడి, ఇతర అస్త్రాలతో నిలిపివేయించుకున్నారు.

సిబ్బంది కొరత వల్లే..

మిర్చియార్డులో గతంలో ఎన్నడూ లేనంతగా సిబ్బంది కొరత ఉంది. పలు రకాల బాధ్యతలు నిర్వర్తించేందుకు సూపర్‌వైజర్ల పాత్ర ఎంతో కీలకం. సగానికి పైగా సూపర్‌వైజర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కమీషన్ ఏజెంట్లు(దిగుమతి), ఎగుమతి వ్యాపారుల కార్యకలాపాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. కొత్తగా వచ్చి విధుల్లో చేరిన సూపర్‌వైజర్లకు.. ఎవరెవరికి ఏయే బాధ్యతలు కేటాయించాలనే విషయాలపై తర్జనభర్జనలు కొనసాగాయి. పైకం వచ్చే సీట్లు కేటాయించాలంటే ఇంత ముట్టజెప్పాల్సిందేనని షరతు విధించారు. ఇందులో భాగంగా రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు చేతులు మారుతున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ సజావుగా నడిచేందుకు గ్రేడ్-3 కార్యదర్శితో పాటు యూడీసీ, సూపర్‌వైజర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, వీరితో పాటు బిల్లు టు బిల్లు, కటింగ్, జీరో వ్యాపారాలకు సంబంధించి వసూళ్లను వేమెన్ల సంఘ నాయకులకు అప్పగించినట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇదే అటు వ్యాపార వర్గాల్లోనూ, ఇటు అధికారులు, సిబ్బందిలోనూ చర్చనీయాంశంగా మారింది.

కూటమి ప్రభుత్వంలోనే అర్చకుల సంక్షేమం

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న రాష్ట్ర నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయని అర్చక జేఏసీ రాష్ట్ర నాయకులు జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి, శేషాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం దేవాదాయశాఖ కార్యాలయంలో కమిషనర్ రామచంద్ర మోహన్‌ను కలిసి అర్చకుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరశాస్త్రి, శేషాచార్యులు మాట్లాడుతూ ఆలయాల్లో బయోమెట్రిక్ విషయంలో ఎదురవుతున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన బయోమెట్రిక్ నుంచి అర్చకులను మినహాయించే విషయంలో సడలింపు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. జేఏసీ నాయకులు కిరణ్‌కుమార్, మురళీకృష్ణ, వేణుగోపాల్, జగన్‌మోహన్, కృష్ణమాచార్యులు, రవికుమార్, శేషగిరిరావు, గోపీచంద్, ఆంజనేయులు, రఘురాం, రమణాచార్యులు, మల్లికార్జునశర్మ, వాసుదేవాచార్యులు, కిరణ్, దశరథరామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శత వసంతాల వేడుక.. వారసుల కానుక

నాలుగు తరాల కుటుంబ సభ్యులతో వీరాంజనేయులు

శతమానంభవతి అనే దీవెనను సాకారం చేసుకున్నారు ఫిరంగిపురం గ్రామానికి చెందిన నెర్సు వీరాంజనేయులు. 1925వ సంవత్సరంలో పుట్టిన ఆయన మంగళవారం వందో ఏట అడుగుపెట్టారు. ఈ అరుదైన సందర్భాన్ని ఆ కుటుంబానికి చెందిన నాలుగు తరాల వారు ఓ పండగలా నిర్వహించారు. బంధుమిత్రులందరినీ ఆహ్వానించి ఆయనతో కేక్ కట్ చేయించి కానుకలు సమర్పించుకున్నారు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కోడళ్లు, కూతురు, అల్లుడు, మనవళ్లు ఏడుగురు, మనవరాళ్లు తొమ్మిది, మునిమనవరాళ్లు ఏడుగురు ఉన్నారు. ఐరన్ సంబంధిత వ్యాపారం నిర్వహించిన ఆయన.. యువకుడిగా ఉన్నప్పటి నుంచి సైకిల్, నడకపైనే ఎక్కువగా ఆధారపడేవారు. భోజనం విషయంలో క్రమశిక్షణ పాటించడం వల్లే ఇప్పటికీ ఆయన చురుగ్గా ఉన్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. - ఈనాడు గుంటూరు, న్యూస్‌టుడే, మేడికొండూరు

దుర్గగుడి సెక్యూరిటీ ఉద్యోగిపై దాడి

సెక్యూరిటీ గార్డుపై దాడి చేస్తున్న తాడేపల్లి యువకులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: టోల్‌గేట్ నుంచి కారును దుర్గగుడి ఘాట్ రోడ్డులోకి అనుమతించలేదన్న కోపంతో పదిమంది యువకులు సెక్యూరిటీ ఉద్యోగిపై దాడి చేసిన ఘటన మంగళవారం జరిగింది. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన ముగ్గురు యువకులు కారులో దుర్గగుడికి వచ్చారు. దీంతో ఘాట్ రోడ్డులో పార్కింగ్ చేసేందుకు స్థలం లేదని కనకదుర్గానగర్ వైపు వెళ్లమని సెక్యూరిటీ గార్డు చెప్పారు. దీంతో వారి మధ్య మాట మాట పెరిగింది. సదరు ముగ్గురు యువకులు తిరిగి తాడేపల్లి వెళ్లి పదిమంది యువకులతో కలిసి వచ్చి సదరు సెక్యూరిటీ గార్డుపై దాడి చేశారు. ప్రాణభయంతో ఆంజనేయస్వామి గుడి వరకు పరిగెత్తినా వెంటపడి మరీ దారుణంగా కొట్టారు. అడ్డువచ్చిన హోంగార్డు, సెక్యూరిటీ సిబ్బందిని పక్కకు నెట్టేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన సెక్యూరిటీ గార్డు వన్‌టౌన్ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే టోల్‌గేటు వద్ద ఉద్యోగం చేయలేమని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ గార్డుపై దాడిచేసిన వ్యక్తిని తప్పించేందుకు అతడి వెంట వచ్చిన వారు రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడంతో కేసు నమోదు చేయలేదని సమాచారం.

ANDHRA PRADESH CENTRAL POWER DISTRIBUTION CORPORATION LIMITED SUPERINTENDING ENGINEER, OPERATION, CRDA CIRCLE, AMARAVATHI VIDYUTH BHAVAN, RAYAPUDI (V), THULLUR (M) – 522237.

E-Procurement Notice

Tender Notice Nos: SE/O/CRDA/AMT: 03/2025-26, Dt:15-07-2025.

Bids are invited on e-procurement platform from the eligible Bidders/Contractors for 01 No work

Name of work: Providing of 33 KV UG cable duly dismantling the over head line in respect of 33 KV Tadikonda feeder, emanating from 132/33 KV SS Tadepalli, in **"Mangalagiri - Krishna Canal Railway Crossing"** of Operation Section D-2 Mangalagiri in Mangalagiri Sub-Division in Amaravathi Division in CRDA Circle.

The tender will be made available from 16-07-2025 after 17:00 Hrs in the website: www.apeprocurement.gov.in Last date for downloading of tender specifications :- 31.07.2025 before 11:00 Hrs.

Contact No: 08645294633

SUPERINTENDING ENGINEER
CRDA CIRCLE::AMARAVATHI

జూనియర్ సహాయకుల పదోన్నతికి దస్త్రం సిద్ధం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు జోన్ ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుల(ఆర్డీ) కార్యాలయ పరిధిలో పని చేస్తున్న జూనియర్ సహాయకుల్లో పదోన్నతికి అర్హులైన వారి వివరాలను ఈనెల 18వ తేదీ లోపు పంపించాలని ఆర్డీ సుచిత్ర మంగళవారం ఆదేశాలిచ్చారు. వీరికి త్వరలో సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించనున్నారు.

న్యాయ శాఖ సిబ్బందికి బదిలీలు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఒకేచోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన న్యాయశాఖ సిబ్బందిని బదిలీ చేస్తూ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణచక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. పది మంది సీనియర్ సూపరింటెండెంట్లు, 14 మంది సూపరింటెండెంట్లు, 21 మంది సీనియర్ అసిస్టెంట్లు, 28 మంది స్టెనోగ్రాఫర్లను బదిలీ చేశారు.

ఏఎన్‌యూలో క్వాంటం కోర్సుల నిర్వహణకు సన్నాహాలు

ఏ.ఎన్.యు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్వాంటం కంప్యూటింగ్ సేవల్లో సత్తా చాటేందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సన్నాహాలు చేస్తోంది. ఈ విద్యా సంవత్సరం నుంచే క్వాంటం కంప్యూటింగ్‌లో ప్రత్యేక కోర్సులు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఎలాంటి కోర్సులు నిర్వహించాలి? ఏయే కోర్సులతో విద్యార్థులకు ప్రయోజనం అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నారు. విజయవాడలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన క్వాంటం కంప్యూటింగ్ వర్క్‌షాప్‌నకు ఏఎన్‌యూ ఇంజినీరింగ్ అధ్యాపకులు హాజరయ్యారు. ప్రభుత్వం ఏయే అంశాలకు ప్రాధాన్యం ఇస్తోంది? ఎలాంటి పరిశోధనకు ప్రాముఖ్యం ఉంటుందనే వాటిపై సమగ్ర నివేదిక తయారు చేస్తోంది. త్వరలో జరగబోయే బీవోఎస్‌లో క్వాంటం కంప్యూటింగ్ కోర్సులు నిర్వహించేందుకు అనుమతి తీసుకోనున్నారు. కోర్సులతోపాటు అధ్యాపకుల కోసం కూడా అన్వేషిస్తున్నారు. ఇంజినీరింగ్‌లో ఈ సంవత్సరం నాలుగో ఏడాది చదువుతున్న విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభించే లోపు ఏఎన్‌యూ విద్యార్థులు ఆ రంగంలో సత్తాచాటాలనే అధ్యాపకులు భావిస్తున్నారు.

PUBLIC NOTICE

1. Know all men by these presents that the present Notice is being issued to the public at large and particularly to the persons who have been uploading their interviews in private channels through youtube with allegations against my client Sri. Siva Manikanta Annadana Charitable Trust, rep. by its Founder, Sri. M.Prudhvi Raghavendra, address H.O.8-3-228/354A, Rehmath Nagar, Yusufguda, Hyderabad, Telangana-500045.
2. My client informed me that my client being a Charitable Trust, undertaking various charitable services like Annadanam to the Pilgrims visiting Sri. Arunachaleswara Swamy vari Devasthanam, Thiruvannamalai, situated in State of Tamil Nadu, apart from pilgrims visiting various other temples in the state of Telangana and Andhra Pradesh.
3. My client except conducting charitable services at free of cost, has never collected any amounts from anybody for purposes other than Annadanam. But recently, it came to light that 1. Mr.Sri Guru Murthy, who functioned as Secretary of my client's Trust, alleged to have organized holy trips to various religious places by collecting amounts from the public and upon coming to know of the same, the management of the Trust have taken disciplinary action against him by suspending him from his role as Trustee, vide proceedings dt 24.06.2025,
4. While so, it is noticed that, several individuals have been uploading personal interviews through private channels in 'you tube', making public to know about alleged collection of amounts by the said suspended Trustee namely Sri. Guru Murthy. However, it is noticed from the said videos uploaded in you tube that the persons while making allegations against the said Guru Murthy, have been making several attributions by referring the name of my client Trust i.e. Sri. Siva Manikanta Annadana Charitable Trust, thereby causing disruption and damage to the reputation of my client Trust, so as to make public to loose confidence, such actions are unwarranted and untenable. Therefore the present notice is being issued.
5. Therefore the public at large and particularly the persons who are uploading remarks against my client in you tube are hereby continued to defer and refrain from repealing such actions, failing which appropriate legal proceedings will be initiated involving consequences of civil and criminal proceedings.

G.V.SHIVAJI, ADVOCATE, HIGH COURT OF A.P.,
H.No.3-353/7, Mangalagiri Road, Polakampadu, Tadepalli Mandal, Guntur District. Ph: 9849054698, 7013952398

Date: 15.07.2025

పింఛను ధ్రువీకరణ సవరణలతో తీవ్ర నష్టం

కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల ప్రదర్శన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో పాటు ప్రవేశపెట్టిన పెన్షన్ ధ్రువీకరణ సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సమాఖ్య పిలుపుతో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1972 సెంట్రల్ సివిల్ సర్వీసు రూల్స్‌కు చేసిన సవరణ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వల్ల మున్ముందు పెన్షనర్లు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్‌లు వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లకు అన్ని రైళ్లలో సీనియర్ సిటిజన్ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. జిల్లా శాఖ అధ్యక్షుడు కె.పిచ్చయ్య మాట్లాడుతూ పింఛనర్లంతా సమైక్యంగా ముందుకు సాగితే సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలికి వినతిపత్రం అందించారు. ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణయ్య, సహాధ్యక్షుడు సీహెచ్.మాధవరావు, కార్యనిర్వాహక కార్యదర్శి ఇర్ఫాన్, జిల్లాలోని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అప్పుల భారం తాళలేక కౌలు రైతు ఆత్మహత్య

సుబ్బారావు (పాత చిత్రం)

తాడికొండ, న్యూస్‌టుడే: అప్పుల భారం భరించలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నిడుముక్కల గ్రామానికి చెందిన నెప్పలి సుబ్బారావు(50), కోటేశ్వరమ్మ దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఓ కుమారుడు, కుమార్తె సంతానం. కొడుకు నరేంద్ర, తండ్రి సుబ్బారావు కలిసి 20 ఏళ్లుగా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నారు. కొన్నేళ్లుగా పంటలు నష్టం వచ్చి రూ.20 లక్షలు అప్పులు అయ్యాయి. ఈ ఏడాది 15 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ప్రత్తి పంట వేశారు. వానలు లేకపోవడంతో పైరు మొలవలేదు. ఓ పక్క అప్పుల భారం, మరోవైపు వాన లేకపోవడంతో మనస్తాపం చెందిన సుబ్బారావు ఈ నెల 14న కలుపు నివారణ మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం సుబ్బారావు మృతి చెందారు. ఈ మేరకు తాడికొండ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, రిటైల్ ధర - 121, చికెన్ విత్‌స్కిన్ - 175, చికెన్ స్కిన్‌లెస్ - 200.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 98, 107, 118 రిటైల్ ధర, చికెన్ స్కిన్‌లెస్ - 190 [illegible]

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర [illegible]

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
మువ్వ వేవ	ఉ. 11 - మ. 2
మస్త్ మజా	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 92912 32223

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

షెడ్యూలు ఆస్తి వివరములు

[illegible]

రిజర్వు ధర : రూ.1,47,00,000/-	ధరావత్తు : రూ.14,70,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 19-08-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ప్రాపర్టీ తనిఖీ తేదీ: 16-07-2025 నుండి 18-08-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

[illegible]

తేదీ: 15-07-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్ / నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. Ph: 9491314477.

SHARES

షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్), ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్. GNT. Cont: 98854 69566.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

REAL ESTATE

LEASE/ SALE

GENERAL

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు దగ్గర, విద్యాసంస్థలకు, హాస్టల్స్‌కు అనుకూలమైన 13,000 Sft, Ready to occupy 10 ఫ్లాట్స్ గల అపార్ట్మెంట్ మొత్తముగా అద్దెకు/ అమ్మకానికి కలదు. 95531 55743, 90590 66880.

JOBS

Wanted Part time/full time faculty in Management, Commerce, Microbiology, Nutrition, Tourism Management, Hotel Management, English, Communicaion Skills. Interested candidates may attend a Walk-in-interview at 11 A.M on 19-07-2025. Anantha Institute of Business & Hotel Management, NGO Colony road, Near Syamala Nagar Railway Gate, Guntur . ✆ 98480 32350, 90630 09624.

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

Guntur, Lakshmipuram Vacancy for Male all rounder and Unisex hair stylist in reputed Salon. Salary based on experience. Contact: 83412 50222 or 89785 63443.

Wanted Mobile Technician and Front Desk Officer Experience minimum 2 years. Mi Authorized service center Guntur. Ph No: 93474 96394 15k to 20k.

శ్రీ సాయి EM స్కూల్ నాదెండ్ల నందు 5th (to) 10th వరకు మాథ్స్ చెప్పుటకు టీచర్స్ కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలం వారు మాత్రమే. ✆: 95059 77315.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యా భర్తలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వసతి సౌకర్యం కలదు. 98661 32826, 94411 21025.

గుంటూరు గుజ్జనగుండ్లలోని మా టిఫిన్స్ హోటల్‌లో పనిచేయుటకు ఒక అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. 99123 00171.

గుంటూరు సిటీ, ఓల్డ్ క్లబ్ రోడ్‌లోని, ఆపిల్ డెంటల్ కేర్ నందు పనిచేయుటకు ఛైర్ సైడ్ అసిస్టెంట్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ, గుంటూరు నందు పనిచేయుటకు ఇన్సూరెన్స్ అడ్వైజర్స్, ఏజెంట్స్, పార్ట్ టైం/ ఫుల్ టైం కావలెను. ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. 99856 66606.

తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ✆ 81065 22261, 08644 228103 (9am to 9pm)

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన Marketing Managers, Operation Managers, Field Officers కావలెను. అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. Location: Vijayawada, Guntur & Ongole. ✆ 79972 06111, 72077 73417.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

సీఎం సహాయ నిధి మంజూరు


బాధితుడికి చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

ఎర్రబాలెం(మంగళగిరి), న్యూస్‌టుడే: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన మల్లాది రాధాకృష్ణకు సీఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షల నగదు మంజూరైంది. ఈమేరకు మంగళవారం నగదు చెక్కును బాధితులకు తెదేపా నాయకులు అందజేశారు. గత కొంతకాలంగా రాధాకృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ తాడేపల్లి మణిపాల్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

కార్మెల్ కొండపై సందడి

బాలయేసు, మేరీమాత ప్రతిమ ఊరేగింపు

కార్మెల్ మాత ఉత్సవాల నేపథ్యంలో మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి విశ్వాసులు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. బాలయేసు, మేరీమాత ప్రతిమను ఊరేగింపు కనులపండువగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. -న్యూస్‌టుడే, పిరంగిపురం గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు గ్రామంలో ప్రధాన రహదారి పక్కన మంచినీటి పైపులైను పగిలి పోయింది. దీని మరమ్మతులు కోసం పంచాయతీ సిబ్బంది ప్రధాన రహదారి పక్కన గుంత తవ్వారు. ఇది ప్రధాన కూడలిలో ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. -గ్రామస్థుడు
✔ త్వరితగతిన పనులు పూర్తిచేసి సమస్య పరిష్కరిస్తాం. -లక్ష్మీ ప్రసాద్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్.

వైభవంగా సుందరకాండ మహా యజ్ఞం

ప్రత్తిపాడు: హోమం చేస్తున్న దంపతులు

ఏటుకూరు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ఏటుకూరు బైపాస్ రోడ్డు లోని 79 అడుగుల అభయాంజనేయ స్వామి ఆలయంలో పూర్వాభాద్ర నక్షత్ర పూర్వక 108 సుందరకాండ హోమ మహాయజ్ఞం మంగళవారం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు రాజ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి జన్మనక్షత్రం సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారు సాంబశివరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

‘ఆయుష్’ పోస్తేనే.. ఆరోగ్యం

మూతపడిన ఆయుర్వేద ఆసుపత్రులు

తుళ్లూరులో నిరుపయోగంగా వైద్యశాల

తుళ్లూరు, న్యూస్‌టుడే: భారతీయ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రస్తుతం ఆదరణ పెరుగుతోంది. యువత కూడా దీనిపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయుష్ విభాగంలో ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆయుర్వేద ఆసుపత్రులను గత వైకాపా పాలనలో వీటిని పట్టించుకోకపోవడంతో సేవలు స్తంభించి అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వీటికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తే ప్రజలు మరింత ప్రయోజనం చేకూరుతుంది. రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు, వెంకటపాలెం గ్రామాల్లో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రుల్లో ప్రస్తుతం వెంకటపాలెం గ్రామంలోని ఆసుపత్రి మాత్రమే కొనసాగుతుంది. తుళ్లూరులో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఆయుర్వేద వైద్యశాల గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి నిరుపయోగంగా మారింది. 2011లో ప్రారంభమైన వైద్యశాల కొన్నేళ్ల పాటు సవ్యంగా సాగినా..గత వైకాపా ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు. వేల మంది కర్షకులు అమరావతి నిర్మాణ పనుల చేస్తున్నారు. ఆయుర్వేద వైద్యశాలను అందుబాటులోకి తీసుకు వస్తే అందరికీ ఉపయుక్తంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలి

వెంకటపాలెంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో పంచకర్మ వంటి సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని స్థానికులు కోరుతున్నారు. శిథిలావస్థలో ఉన్న వైద్యశాలను గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఈ పత్రిలో ఒక వైద్యుడు, సహాయకుడు, అటెండర్ డిప్యుటేషన్ విధానంలో కొనసాగుతున్నారు. ఆసుపత్రికి శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం వైద్యులను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరలో పంచకర్మ సేవలు..

ఆయుర్వేద వైద్య విధానాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా అనుసరిస్తున్నారు. వెంకటపాలెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు పంచకర్మ సేవలకు నిధులు మంజూరు అయ్యాయి. ఆరోగ్య భారత్ సేవా కార్యక్రమంలో భాగంగా త్వరలో పంచకర్మకు ఇద్దరు ఉద్యోగులు రానున్నారు. ప్రస్తుతం యోగా నేర్పటానికి ఒక బోధకుడు ఉన్నారు. మరో మహిళా బోధకురాలిని నియమిస్తాం. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం. -బాలకృష్ణ, ఆయుర్వేద వైద్యుడు, వెంకటపాలెం

ఇక్కడ సేవలు లేనట్లేనా..?

ఈమని పీహెచ్‌సీలో ఆయుర్వేద విభాగానికి తాళం వేశారిలా..

ఈమని(దుగ్గిరాల), న్యూస్‌టుడే: దుగ్గిరాల మండలం ఈమని పీహెచ్‌సీలోని ఆయుర్వేద విభాగం ద్వారా గతం నుంచి అందిస్తున్న సేవలు నేడు కను మరుగయ్యాయి. దాదాపు ఏడాది కాలంగా ఆయుర్వేద కేంద్రం మూతపడే ఉంది. కొన్నేళ్లుగా ఇక్కడ ఆయుర్వేద మందులను తీసుకునే వాళ్లు ఉన్నారు. వారంతా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఏడాది నుంచి లోపలే ఉన్న మందులు కాలంచెల్లి పనికిరాకుండా పోయే అవకాశం లేకపోలేదు.

ఎంపీటీసీ సభ్యులకు జీతాలేవి?

ప్రశ్నకు సమాధానం ఇస్తున్న ఎంపీపీ షేక్ జబీన్

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఎంపీటీసీ సభ్యులకు 2024 జనవరి నుంచి గౌరవ వేతనం ఇవ్వడం లేదని వారు మంగళవారం ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో వైకాపా సభ్యులు ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడే వీరికి జీతాలు లేవు. అప్పటి నుంచి లెక్కిస్తే దాదాపు 19 నెలలుగా వేతనం ఇవ్వడం లేదు. గతం ఎలా ఉన్నా ఇప్పుడు బడ్జెట్ కూడా ‘పెట్టం’ అని ఎంపీపీ జబీన్ చెప్పారు. మునగ చెట్టు పెంచే రైతులు ఉంటే వారికి పెట్టడం రెడ్డం నుంచి పెంచే సమయంలో సూచనలు, పెంపకాన్ని శిక్షణ, మార్కెటింగ్ అన్నీ ప్రభుత్వం కల్పిస్తుందని, ఉత్సాహం ఉన్న రైతులు పేర్లు ఇవ్వాలని ద్వారా మండల వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్ చెప్పారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలు సభ్యుల ముందు చదివి వినిపించారు. పెదపాలెంలో నిలిపివేసిన ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణం పరిస్థితి ఏంటని సర్పంచి పాటిబండ్ల కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. వైస్ ఎంపీపీలు పసుపులేటి సాయిచైతన్య, మరీదు రమణ, ఎంపీడీవో శ్రీనివాసరావు ఉన్నారు.

పరీక్ష కేంద్రం సందర్శన

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు)న్యూస్‌టుడే: మండలంలోని పుల్లడిగుంట ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు పోటీ పరీక్షలను గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఆయన స్థానిక తహసీల్దారు క్షమారాణితో కలసి పరీక్షలు జరుగుతున్న తీరును గమనించారు. మొత్తం 97 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా కేవలం 49 మంది మాత్రమే పరీక్షలకు హాజరు అయ్యారు.

అవినీతి రహిత పాలన అందించండి

చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఉన్నం ర్యూనీరాణి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రైతులకు అవినీతికి రహిత పాలన అందించాలని గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ తెదేపా నాయకుడు పోతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం దుగ్గిరాల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగలు, బల్లీ పోగాకు, మామిడి రైతుల్ని ఆదుకుంది కూటమి ప్రభుత్వమేనన్నారు. నారా లోకేశ్ ద్వారా నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరుగుతుందో చూస్తున్నామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నం ర్యూనీరాణి, వైస్ చైర్మన్ జనసేన పార్టీకి చెందిన శిరసాని రవిశేఖర్, పాలకవర్గ సభ్యులుగా బాణావత్ తరఫున కొంగర ద్రోణ ప్రసాద్, ఇతర సభ్యులుగా బుస్సా నాగరాజు, యలవర్తి అంకమ్మ రావు, యార్లగడ్డ సౌజన్య, ప్రసంగి గాయత్రి, నరిశెట్టి రోజా, తాడిబోయిన పార్వతి, బాణావత్ శ్రీనునాయక్, నక్కబోయిన విజయకుమారి, కాసరనేని జశ్వంత్, షేక్ ఆరిఫా, కొండూరు కిరణ్‌కుమార్, లోకం శివ కృష్ణల చేత యార్డు కార్యదర్శి జేవీ సుబ్బారావు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

మంగళగిరి: ఎర్రబాలెంలో ఎమ్మెల్సీ అనురాధ, జయసత్య..

తాడేపల్లి: మహానాడులో ...

శాఖమూరులో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కూటమి నాయకులు

మంగళగిరి, తుళ్లూరు, మంగళగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ఎర్రబాలెంలో మంగళవారం ‘సుపరిపాలనకు తొలి అడుగు’ కార్యక్రమంలో ఆమె పాల్గొని స్థానికులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. ★ తుళ్లూరు మండలం ఐనవోలు, శాఖమూరు గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అమరావతితో పాటు రాజధాని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తామని భరోసా కల్పించారు. కూటమి నాయకులు పోతురాజు శ్రీనివాసరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ★ తాడేపల్లి మహానాడులో యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ తదితరులు పర్యటించారు.

80 శాతం రాయితీపై డ్రోన్లు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం 80 శాతం రాయితీపై డ్రోన్లు అందిస్తోందని గుంటూరు సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్.మోహన్‌రావు చెప్పారు. ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు, గనికపూడి గ్రామాల్లో మంగళవారం ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో మోహన్‌రావు మాట్లాడారు. కౌలు రైతులు వీఆర్వోను సంప్రదించి పంట సాగు హక్కు పత్రాలను పొందాలని సూచించారు. ఏవో షేక్.సుగుణ బేగం పాల్గొన్నారు.

కాలువలో అడ్డుకట్ట తొలగింపు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని కొలను కొండ వద్ద గుంటూరు కాలువలో తాగునీరు దిగువకు రాకుండా పంతెన నిర్మాణదారులు అడ్డుకట్ట వేశారు. దీంతో మంగళగిరికి రావాల్సిన తాగునీటి ప్రవాహం తగ్గిపోయింది. అప్పటికే కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలిగే పరిస్థితి ఏర్పడింది. మంగళగిరి, కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేసి మంగళవారం ఉదయం అడ్డుకట్ట తొలగింపజేశారు. దీంతో నీటి ఎద్దడి ముప్పు తప్పింది.

అమ్మవార్లకు సారె సమర్పణ

పెదనందిపాడులో భక్త బృంద సభ్యులు మంగళవారం మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పోలేరమ్మ అమ్మవారికి, బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారికి, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఊరేగింపుగా తరలి వెళ్లి ఆషాఢ సారె సమర్పించారు. - న్యూస్‌టుడే, పెదనందిపాడు

లంక భూముల్లో అక్రమాలపై చర్యలు తీసుకోండి

తుళ్లూరు, న్యూస్‌టుడే: కృష్ణానదిలోని దొండపాడు క్రిస్టియన్ టెనెంట్స్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన భూముల్లో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆ సొసైటీ సభ్యులు తుళ్లూరు తహసీల్దార్ జి.సుజాతకు వినతి పత్రం అందించారు. ‘కృష్ణానది లంకలో దొండపాడు సొసైటీ సభ్యులకు పూర్వం నుంచి 40 ఎకరాల భూమి ఉంది. అడంగళ్, 1బిలో పూర్వం నుంచి ఉన్న సభ్యుల పేర్లను తొలగించి కొత్త వ్యక్తుల పేర్లు చేర్చటానికి సర్వే చేయిస్తున్నారు. లంక భూముల్లో వాటా ఇప్పిస్తామని కొందరు దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి’ అని అర్జీలో పేర్కొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

అప్పిరెడ్డి, నాగవర్ధిని దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: మందపాడు జడ్పీ ఉన్నత పాఠశాల స్థల దాత వజ్రాల అప్పిరెడ్డి నాగవర్ధిని దంపతులను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అప్పిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హెచ్ఎం శాంతిభూలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి దాతలు చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో వజ్రాల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి పాటించాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: విత్తనశుద్ధితో పంటల్లో చీడపీడలను అరికట్టవచ్చని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు(బీసీ ల్యాబ్) సునిత అన్నారు. అన్నవరం, కొప్పర్రులలో మంగళవారం జరిగిన రైతుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన

పెదనందిపాడు : ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనా పథకాలను వినియోగించుకోవాలని ఎల్‌డీఎం మహిపాల్ రెడ్డి అన్నారు. అబ్బినేనిగుంటపాలెంలో మంగళవారం చిమటా సంజీవ్ కల్యాణ మండపంలో జరిగిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు రుణాలు ఇస్తున్నారని.. ఆ భూముల యజమానులమైన తమకు ఎందుకు మంజూరు చేయడం లేదని కొందరు ప్రశ్నించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతీయ కార్యాలయ అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు చేయూత

తోపుడు బండి అందజేస్తున్న తెదేపా నాయకులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తెదేపా నాయకులు పేదలకు సహాయ, సహకారాలు అందించాలని విద్యా, ఐ.టి శాఖ మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన పిలుపు మేరకు తుళ్లూరు మండలం మాజీ తెదేపా అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్ మంగళవారం తుళ్లూరు, రాయపూడి, దొండపాడు, శాఖమూరు గ్రామాలకు చెందిన చిరు వ్యాపారులకు ఉచితంగా 18 తోపుడు బళ్లు పంపిణీ చేశారు. నాయకులు జమ్ముల అనిల్, కొల్లి నరేంద్ర, మూల్పూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి రోటరీ అధ్యక్షుడిగా రాజశేఖర్

ఎంపికైన నూతన కార్యవర్గం

మంగళగిరి, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షుడిగా వీజే విద్యాసంస్థల అధినేత ప్రగడ రాజశేఖర్, కార్యదర్శిగా పారెపల్లి నిరంజన్‌గుప్తాతోపాటు కార్యవర్గాన్ని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎస్‌వీ రామ్‌ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం చినకాకాని లిటిల్ విలేజ్‌లో జరిగిన సమావేశంలో నూతన రోటరీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. సేవా కార్యక్రమాల్లో మహిళలు, బాలికల భాగస్వామ్యం పెంచాలని కోరారు. రోటరీ సేవలు సమాజంలోని అందరికీ చేరాలంటూ నూతన సభ్యులను చేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించారు. తొలుత అతిథులకు రోటరీ పూర్వ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు స్వాగతం పలికి గత ఏడాది చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యదర్శి అందె మురళీమోహన్‌రావు నివేదికను సమర్పించారు. అసిస్టెంట్ గవర్నర్ 3150 ఈవీ పూర్ణచంద్, రోటరీ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ 3150 ఛైర్మన్ రత్నప్రభాకర్, రోటరీ చార్టర్ అధ్యక్షులు అనిల్ చక్రవర్తి ఇసునూరి తదితరులు పాల్గొన్నారు. మంగళగిరిలోని శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంతోపాటు స్వామివారి కల్యాణ వేదిక వద్ద రోటరీ ఆధ్వర్యాన మంగళవారం మొక్కలు నాటారు.

‘వైకాపా.. రాష్ట్ర వినాశనం కోరుకుంటోంది’

కాకుమాను, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర వినాశనం కోరుకుంటోందని సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ పాలనలో 10 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెట్టేందుకు కృషి చేస్తుంటే... మాజీ మంత్రి పేర్ని నాని ఆయనపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం దారుణమని పేర్కొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులే పీ4 లక్ష్యం

ఎంపీడీవోలతో సమీక్ష చేస్తున్న ఎమ్మెల్యే బూర్ల

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే పీ4 కార్యక్రమం లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టరు బూర్ల రామాంజనేయులు చెప్పారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలతో పీ4 కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని గ్రామాల వారీగా బంగారు కుటుంబాలను గుర్తించి, వారి వివరాలను అందించాలన్నారు. జడ్పీ కార్యాలయం ఏవో శ్యామూల్‌పాల్, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవో, పీ4 కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కోరారు. తాడేపల్లి పరిధిలోని నులకపేటలో భాజపా కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన వల్లూరు శివరామకృష్ణను నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్‌తో కలసి ఆయన అభినందించారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా డీవీఎన్ సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గట్ల శివకొండారెడ్డి ఎంపికయ్యారు. మాజీ పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు, జిల్లా మహిళా నాయకులు విద్యారమ్య, యశోద తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న తీసుకెళ్లిపోయారంటూ ఫిర్యాదు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల సెంట్రల్ వేర్‌హౌస్‌లో తెనాలికి చెందిన సత్యనారాయణ అనే మొక్కజొన్న వ్యాపారి రూ. 16 కోట్ల విలువైన మొక్కజొన్న నిల్వ పెట్టారు. మంగళవారం మూడు లారీల సరకును అమ్మేందుకు బయటకు తీశారు. ఈ విషయం తెలుసుకున్న మరో ముగ్గురు మొక్కజొన్న వ్యాపారులు వాటిలో రెండు లారీల సరకును మధ్యాహ్నం దౌర్జన్యంగా తీసుకెళ్లి దుగ్గిరాలలోని తమ గోదాముల వద్ద పెట్టుకున్నారంటూ సత్యనారాయణ ఎస్పీని ఆశ్రయించారు. దీంతో ఆయన ఆదేశాల మేరకు మంగళగిరి పోలీసు అధికారులు విచారిస్తున్నారు. కాగా సత్యనారాయణే తమకు నగదు ఇవ్వాలని సరుకు తీసుకెళ్లిన వ్యాపారులు చెబుతున్నారు. దుగ్గిరాలలో గోదాము వద్ద ఉంచిన లారీలను మంగళవారం రాత్రి మంగళగిరి పోలీసుల వద్దకు తీసుకెళుతున్నట్లు ఇక్కడి వ్యాపారులు చెప్పారు.

యువకుడిపై పోక్సో కేసు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: బాలికను వేధించిన కేసులో యువకుడిపై పోక్సో మంగళవారం కేసు నమోదు చేసినట్లు దుగ్గిరాల ఎస్సై వెంకటరవి చెప్పారు. మండలంలో ఒక గ్రామానికి చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థినితో బాపట్ల జిల్లా జమ్ములపాలెం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి మేకా శరత్‌చంద్రతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఏడాది క్రితం పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. తర్వాత అతను అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పోలీసులతో దురుసు ప్రవర్తన.. వ్యక్తి అరెస్టు

మంగళగిరి, న్యూస్‌టుడే: నూతక్కిలో రాత్రి గస్తీ సమయంలో విధి నిర్వాహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దురుసుగా వ్యవహరిస్తూ అనుచితంగా ప్రవర్తించిన డేవిడ్‌రాజు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు మంగళవారం గ్రామీణ ఎస్ఐ వెంకట్ తెలిపారు. అర్ధరాత్రి రహదారిపై ఉండకూడదని చెప్పిన కానిస్టేబుల్‌తో మద్యం తాగి ఉన్న నిందితుడు అనుచితంగా వ్యవహరించి, విధి నిర్వహణకు ఆటంకం కల్పించాడని చెప్పారు.

బంగారు ఆభరణాల చోరీ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో తాపీపని చేసుకుంటూ జీవనం సాగించే బొందలపాటి యోగేశ్వరరావు ఇంటి తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి చోరీకి పాల్పడిన ఘటనపై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 9వ తేదీ కుటుంబ సమేతంగా నాగపట్నం వెళ్లి మంగళవారం తిరిగి వచ్చేసరికి బీరువాలోని నగదు, బంగారు వస్తువులు కనిపించలేదని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో బాధితుడు తెలిపారు. ఎస్ఐ ప్రతాప్‌కుమార్ ఘటనా ప్రదేశాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జిటి రోడ్డు, మంగళగిరి బ్రాంచి (64430)
డోర్.నెం.1-643, పాత జిటి రోడ్డు, మంగళగిరి, కాంటాక్ట్ నెం.9137564430. ఈ-మెయిల్: ubin0564435@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిటి రోడ్డు, మంగళగిరి బ్రాంచి (64430). అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/తనఖాదారులకు/హామీదారులకు/కో ఆబ్లిగెంట్స్‌కు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఈ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం “ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది” ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం ది.30-06-2025 నాటికి రూ. 17,43,898.52 పై (అక్షరాలా పదిహేడు లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిటి రోడ్డు, మంగళగిరి బ్రాంచి (64430), వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది.14-08-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 14-08-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత, తనఖాదారు(లు)/గ్యారంటర్(లు)/కో ఆబ్లిగెంట్(లు) పేర్లు మరియు చిరునామా: **ఋణగ్రహీత(లు):** మెస్సర్స్ ఆద్యా ఆగ్రో ఫార్మ్స్ (భాగస్వాములచే ప్రాతినిధ్యం వహించబడినది), డోర్ నెం. 5-63, షాప్స్ సెంటర్ దగ్గర, వెనిగండ్ల (పోస్ట్), పెదకాకాని (మండలం), గుంటూరు జిల్లా. **భాగస్వాములు/తనఖాదారులు/హామీదారులు:** 1) శ్రీ ఉప్పల శ్రీనివాస రావు, తండ్రి: నరసింహా రావు, డోర్ నెం.11-58, కుమ్మర బజార్, పెదకాకాని (గ్రామం & మండలం), గుంటూరు-522509. 2) శ్రీ దుర్గం రాజేష్ బాబు, తండ్రి: మహేంద్ర రావు, హెచ్. నెం.5-84, దుర్గం వారి వీధి, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 3) శ్రీ దుర్గం నరేష్, తండ్రి: అంకమ్మ రావు, హెచ్.నెం. 5-84, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 4) శ్రీమతి సురగాని కుసుమ, భర్త: రాజశేఖర్, ఫ్లైస్-411, ఐ.జే.ఎం. రైన్‌ట్రీ పార్క్ నంబూరు, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 5) శ్రీమతి దుర్గం కస్తూరి, భర్త: మహేంద్ర రావు, హెచ్.నెం.5-84, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 6) శ్రీమతి నరుకుల్లపాటి కోటేశ్వరి, భర్త: శివ, హెచ్.నెం.5-84, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 7) శ్రీమతి ఉల్లంగుల విజయ శాంతి, భర్త: సర్పబాబు, హెచ్.నెం.4-469, అంబేద్కర్ నగర్ కాలనీ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 8) శ్రీమతి ఉల్లంగుల మధు లత, భర్త: సత్యనారాయణ మూర్తి, హెచ్.నెం.4-469, అంబేద్కర్ నగర్ కాలనీ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 9) శ్రీ దుర్గం కిరణ్ కుమార్, తండ్రి: అంకమ్మ రావు, హెచ్.నెం.6-91, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. 10) శ్రీ దుర్గం నాగేశ్వర రావు, తండ్రి: వీర స్వామి, హెచ్.నెం.5-82/ఏ, కోట్ల సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్.టి.ఆర్ జిల్లా), పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతీ, ప్లాట్ నెం.7, “సిరి ఎన్‌క్లేవ్”, డి.నెం. 2-573/2, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-201, నివాస ఫ్లాట్ (అపార్ట్‌మెంట్) శ్రీమతి సురగాని కుసుమ, భర్త: రాజశేఖర్ గారి పేరున కలదు. దీనికి హద్దులు క్రింద ఇవ్వబడినవి (డాక్యుమెంట్ ప్రకారం): **సిరి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, మున్సిపల్ రోడ్డు (42 అడుగులు), **దక్షిణం:** ప్లాట్ నెం. 6 (61.00 అడుగులు), **పడమర:** ప్లాట్ నెం.12 (42.00 అడుగులు), **ఉత్తరం:** చలసాని రాజేంద్ర ప్రసాద్ గారికి చెందిన ప్లాట్ నెం.8 (61.00 అడుగులు). **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** బాల్కనీ, **దక్షిణం:** కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లు, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం. ఈ హద్దులలో 71.16 చదరపు గజాల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా మరియు 1500.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఫ్లాట్, 150 చదరపు అడుగుల ఉమ్మడి ప్రాంతాలు, 150 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతం మరియు ఉమ్మడి సౌకర్యాలు ఉన్నాయి.

రిజర్వు ధర (రూ.) : రూ. 51,51,000/-, ధరావత్తు ధర (రూ.) : రిజర్వు ధర పై 10%
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

ఆస్తి-2: గుంటూరు, పెదకాకాని మండలం, వెనిగండ్ల పంచాయతీ, డి.నెం.315/3, 314/2 లలో ఉన్న 395.00 చదరపు గజాలు లేదా 334.45 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన ఖాళీ నివాస స్థలం శ్రీమతి దుర్గం కస్తూరి, శ్రీమతి నరుకుల్లపాటి కోటేశ్వరి, శ్రీమతి ఉల్లంగుల విజయశాంతి, శ్రీమతి ఉల్లంగుల మధులత మరియు శ్రీ దుర్గం రాజేష్ బాబు (శ్రీ దుర్గం దేవ మహేంద్ర రావు యొక్క చట్టబద్ధమైన వారసులు)గార్ల పేరున కలదు. దీని హద్దులు క్రింద ఇవ్వబడినవి (డాక్యుమెంట్ ప్రకారం): **హద్దులు: తూర్పు:** పులగం శేషి రెడ్డి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** జొన్నల సీతమ్మ గారికి చెందిన ఆస్తి, **పడమర:** పులగం అంకి రెడ్డి గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** పులగం పుల్లా రెడ్డి గారికి చెందిన ఆస్తి మరియు రోడ్డు.

రిజర్వు ధర (రూ.) : రూ. 16,79,000/-, ధరావత్తు ధర (రూ.) : రిజర్వు ధర పై 10%
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి www.unionbankofindia.co.in / https://baanknet.com లో అందించిన లింక్‌ను సందర్శించండి.
తేది: 15-07-2025 అధీకృత అధికారి
ప్రదేశము: మంగళగిరి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంచమ వర్ధంతి

చెదిరిపోదు నీ రూపం..
మరచిపోదు మా హృదయం..
నీవు ఎప్పుడూ మాతోనే
మా హృదయాంతరాలలోనే,
నీవు భౌతికంగా మామండి దూరమై
ఐదు సంవత్సరాలు గడిచినామా
నీ మధురస్మృతులు మా మదిలో
మెదులుతూనే ఉంటాయి.
నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

మరణం: 16-07-2020
కీ॥శే॥ నందం సామ్రాజ్యం గారు
బోసుబొమ్మ సెంటర్, పాతమంగళగిరి

భర్త: నందం సాంబశివరావు (లేటు) Ex - కౌన్సిలర్

కుమారులు - కోడళ్ళు : నందం సదాశివరావు - పుష్పలత, నందం శివకోటేశ్వరరావు - లక్ష్మీభారతి
మనుమళ్ళు - మనుమరాలు : వెంకట శివశరణ్‌కుమార్ - భువనేశ్వరి
మునిమనుమరాలు : హన్సిక‌సార
మనుమరాలు : నిరజ్ శివసాయికుమార్
మనుమరాలు - మనుమళ్ళు : భవని లక్ష్మి శివకుమారి - కలికికాండ సాయి నాగ సంపత్
మునిమనుమరాలు : జ్ఞాన్విక
కుమార్తె - అల్లుడు : శివలక్ష్మి - కాటూరి కిషోర్‌బాబు USA
మనుమడు : నీలోత్పల్
వాసంతి లక్ష్మి శివకుమారి - దామర్ల పార్థసారథి
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

తెనాలి

•తెనాలి •పొన్నూరు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న వైద్యులు

క్షయ రహిత భారత్ నిర్మిద్దాం

కొల్లిపర, న్యూస్‌టుడే: క్షయ రహిత భారత్‌కు కృషి చేద్దామని డాక్టర్ డి.సుభాష్‌రమాదేవి పిలుపునిచ్చారు. టీబీ విముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు, ప్రదర్శనలు చేపట్టాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. సదస్సులో పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.నేహారెడ్డి, ఎంపీహెచ్‌వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పీ4 గ్రామసభలు

కొల్లిపర, న్యూస్‌టుడే: జీరో పావర్టీ (పేదరిక నిర్మూలన) పీ4 అమలుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.విజయలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మండల పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బుధవారం చక్రాయపాలెం గ్రామంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ. (క్వింటా)

అత్యధికం: 1,700
అత్యల్పం: 1,000
సగటు: 1,400

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందనకు వందనం

❖ తెనాలి చెంచుపేటలో విద్యుత్తు రెవెన్యూ కార్యాలయంలో బిల్లులు చెల్లించడానికి గంటల కొద్దీ వేచి చూడాల్సి వస్తుందని, ముఖ్యంగా పెద్దలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఈనెల 13న విద్యుత్తు అధికారులకు తెలిపారు. బిల్లులు చెల్లించే వినియోగదారులు అధిక సంఖ్యలో ఉన్నప్పుడు అదనపు కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈమేరకు ఏర్పాట్లు చేశారు.

❖ మేమున్నాం...మీకు తోడుగా శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పొన్నూరు విద్యానగర్‌లోని మురుగు నీటి కాల్వలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు.

? పొన్నూరు 11వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. - ఎస్. రంగనాథ్, 11వ వార్డు ✔ వీధి దీపం బాగు చేయించేలా చర్యలు తీసుకుంటా. - జంగం అప్పారావు, సహాయ ఇంజినీరు.

? పొన్నూరులోని జీబీసీ రహదారిలో రెండు రోజులు నుంచి చెత్తను తొలగించలేదు. - లక్ష్మీనారాయణ ✔ చెత్తను తొలగించేలా చూస్తా. - శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి.

? తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో తరుచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. - స్థానికులు, కొలకలూరు ✔ క్షేత్ర పరిశీలన చేసి సమస్య పరిష్కార చర్యలు తీసుకుంటా. - బి.అశోక్‌కుమార్, విద్యుత్తు విభాగ ఏఈ.

? తెనాలి పట్టణ స్వరాజ్ థియేటర్ పక్క నుంచి కొత్త వంతెనకు దారి తీసే మార్గంలో వీధి దీపాలు చాలా డిమ్ముగా వెలుగుతున్నాయి. - స్థానికులు, ముత్తంశెట్టివారిపాలెం ✔ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీపతిరావు, ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమిషనర్ - న్యూస్‌టుడే, తెనాలి టౌన్, పొన్నూరు

కొండెక్కిన కూరగాయల ధరలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే పెరిగాయి. వర్షాభావం, స్థానిక పంటలు అందుబాటులో లేక పోవడం, చిత్తూరు, మైదుకూరు, అనంతపురం తదితర దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటుండటంతో రవాణా ఖర్చులు, సరుకు తక్కువ, డిమాండ్ ఎక్కువ ఉన్న క్రమంలో సాధారణ మార్కెట్ సూత్రం ప్రకారం ధరలు పెరిగాయి. తెనాలిలో ఆరు రైతు బజార్లు ఉన్నాయి. రోజూ సగటున సుమారు 300 క్వింటాళ్ల కూరగాయల విక్రయాలు జరుగుతాయి. బయట ప్రైవేటు మార్కెట్లో జరిగే విక్రయాలు అదనం. తెనాలి రైతు బజార్లలో గత నెల, ప్రస్తుతం పెరిగిన ధరల వివరాలు ఇలా ఉన్నాయి. ✿ మిగిలిన కూరగాయలను కూడా కిలోకు సగటున రూ.5కు పైగా పెరిగాయి. బహిరంగ మార్కెట్లో ధరలు రైతు బజార్ కంటే కిలోకు రూ.10కు పైగా ఉన్నాయి. వానలు కురిసి, స్థానిక పంటలు అందుబాటులోకి వస్తే వచ్చే నెలలో ధరలు కొంత తగ్గుతాయని ప్రధాన రైతు బజార్ పర్యవేక్షక అధికారి రామకృష్ణ తెలిపారు.

తెనాలి ప్రధాన రైతు బజార్..

కిలో ధర రూ.లలో	జూన్	జులై
పచ్చి మిర్చి	35	70
టమాట	18	30
వంకాయలు	24	34
దొండకాయలు	18	26
సొరకాయ	10	20
బీట్‌రూట్	30	40
కీర	30	48
క్యాప్సికం	70	90

వేతనాల పెంపుపై మొండి వైఖరి తగదు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని కోరుతూ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నుంచి తాము కూడా సమ్మె చేస్తున్నట్లు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ తెనాలి పట్టణ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. వీరు బుధవారం తమ సమ్మె సమాచారంతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ వల్లూరు మహాలక్ష్మీపతికి చాంబర్లో అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు షేక్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పెంపుపై ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని, విధి పరిస్థితిలో సమ్మెలోకి వచ్చారని పేర్కొన్నారు. కార్మికులు ప్రశాంత్, చక్రి, గోపి, దిలీప్‌కుమార్, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ మహాలక్ష్మీపతికి వినతి పత్రం అందజేస్తున్న వార్డు సచివాలయాల ఉద్యోగులు

వార్షిక ఇంక్రిమెంట్లకు వినతి: ఈనెలలో వేయాల్సిన వార్షిక ఇంక్రిమెంట్ జమ చేయాలని ఏపీ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అసోసియేషన్ తెనాలి శాఖ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. వీరు మంగళవారం ఆయనను చాంబర్లో కలిశారు. కొందరు ఉద్యోగులకు గతనెలలో ప్రొబేషన్ పూర్తయ్యిందని ఆయనకు వారు వివరించారు. ఈ సమస్యపై రాసిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో షేక్ జానీ బాషా, ధర్మేంద్రనాయుడు, ఎం.అజయ్‌కుమార్, శేషుబాబు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు

తెనాలి: దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలోని ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల దుకాణాల్లో మంగళవారం వ్యవసాయ, విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. నందివెలుగు గ్రామంలోని దుకాణంలో అనుమతి లేని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రూ.1.95 లక్షల విలువ చేసే 145 బస్తాల ఎరువుల విక్రయాలను నిలిపేశారు. తనిఖీల్లో అధికారులు సునీల్, రవిబాబు, సుధీర్‌బాబు, కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు. దుకాణదారులు నిబంధనలను పక్కాగా పాటించాలని, తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు పట్టణంలోని పురుగు మందుల దుకాణంలో మంగళవారం వ్యవసాయశాఖాధికారులు సునీల్, రవిబాబు, విజిలెన్స్ అధికారి కిషోర్ తనిఖీలు చేశారు. పురుగుమందులను విక్రయించడానికి సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో రూ.37.91 లక్షల పురుగు మందుల విక్రయాలను నిలిపేసినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారులు రామకోటేశ్వరి, ఎ.వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండల పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 494 ఎరువుల బస్తాల అక్రమ నిల్వలను గుర్తించామని విజిలెన్స్ అధికారి రవికుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రూ.4.72 లక్షల విలువైన ఎరువులను సీజ్‌చేశామని పేర్కొన్నారు. సేల్‌రిజిస్టరు, స్టాక్ రిజిస్టరుకు, దుకాణాల్లోని నిల్వలతో సరిపోలేదని తెలిపారు. తనిఖీల్లో గన్నవరం ఏడీఏ ఎం.సునీల్, ఏవో వి.కిషోర్, కొల్లిపర ఏవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు: రికార్డుల పరిశీలన

యువజన నైపుణ్య దినోత్సవం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా తెనాలి పురపాలక, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. చదువుతో పాటు నైపుణ్యాల ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, పెదరావూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు రెడ్డిసుధాకర్ పర్యవేక్షించారు.

కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాల కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

శ్రీగురు పురస్కారం ప్రదానం

పొన్నూరు: విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త, ప్రవచకులు, సంస్కృత అధ్యాపకులు గుడిమెళ్ల శ్రీకూర్మనాథ్ శ్రీగురు పురస్కారాన్ని విజయవాడలో అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘ సభ్యుల నుంచి మంగళవారం అందుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధ్యక్షుడు రత్తయ్య అభినందించారు.

క్రమశిక్షణకు మారుపేరు డాక్టర్ సజ్జా చంద్రమౌళి

పొన్నూరు, న్యూస్‌టుడే: దివంగత మాజీ ఎమ్మెల్యే, వైద్యులు సజ్జా చంద్రమౌళి క్రమశిక్షణకు మారుపేరు అని పొన్నూరు పురపాలక సంఘం మాజీ ఛైర్‌పర్సన్ సజ్జా హేమలత పేర్కొన్నారు. మంగళవారం దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సజ్జా చంద్రమౌళి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సజ్జా హేమలత, ప్రముఖ వైద్యులు సజ్జా రవీంద్రబాబు, పట్టణంలోని వైద్యులు, పుర ప్రముఖులు, వైద్య సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హేమలత మాట్లాడుతూ చంద్రమౌళి రాజకీయ రంగంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారని చెప్పారు.

చంద్రమౌళి విగ్రహానికి నివాళులర్పిస్తున్న హేమలత

వినియోగంలోకి తెచ్చారు

స్పందనకు వందన

ప్రభుత్వ కార్యాలయాలకు కేంద్రంగా నిత్యం రద్దీతో ఉండే కొత్తపేటలో మూత్రశాల వద్ద చెట్ల కొమ్మలు పడి, బేసిన్లు పగిలిపోయి ప్రజలు వినియోగించే పరిస్థితి లేని విషయాన్ని ఈనాడులో ఈనెల 4న 'మూత్రశాల ఇలా... స్వచ్ఛత ఎలా?' శీర్షికతో మున్సిపల్ అధికారులకు తెలియచేసింది. స్పందించిన ఇంజినీరింగ్ విభాగం అధికారులు మరమ్మతులు నిర్వహించి మూత్రశాలను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మురుగు కాల్వల్లో వ్యర్థాలు వేయొద్దు

తెనాలి (కొత్తపేట): మురుగు కాల్వల్లో వ్యర్థాలు వేయొద్దని మున్సిపల్ ఛైర్మన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. ఆమె మంగళవారం 26వ వార్డులో పర్యటించారు. చెత్తని డబ్బాల్లో వేసి ఇంటికి వచ్చిన కార్మికులకు అందజేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె పారిశుద్ధ్య పనులపై వార్డు వాసులను ఆరా తీశారు. ఎంహెచ్‌వో మొవ్వా ఏసుబాబు, శానిటేషన్ కార్యదర్శి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక

జిల్లా ఆసుపత్రి దస్త్రాల ఆడిట్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రిలో గత మూడేళ్ల దస్త్రాలను అధికారులు ఆడిట్ చేస్తున్నట్టు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వీరు మంగళవారం ఆసుపత్రిలో మాట్లాడారు. సోమవారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం మరో రెండు రోజులు ఉంటుందని చెప్పారు.

అశోక్ గజపతిరాజుకు అభినందనలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నాయకుడు అశోక్ గజపతిరాజుకు అభినందనలు తెలియచేస్తున్నట్లు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మంగళవారం పేర్కొన్నారు. నన్నపనేని కుటుంబంతో గజపతిరాజుల కుటుంబానికి పూర్వం నుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, గతంలో అశోక్‌గజపతిరాజుకు తెనాలిలో నన్నపనేని వెంకట్రావు పురస్కారాన్ని అందించినట్లు వివరించారు. గవర్నర్‌గా ఆయన పదవికి వన్నె తెస్తారన్న పేర్కొన్నారు.

అడుగు తీసి.. అడుగు వేయలేం..!

గ్రామీణ రహదారుల్లో అవస్థలు

మండలం : పొన్నూరు	గ్రామాల సంఖ్య : 29 జనాభా :63,504
	సిమెంటు రహదారులు : 175 కిలోమీటర్లు

పొన్నూరు, న్యూస్‌టుడే

కట్టెంపూడిలో పగుళ్లిచ్చి..

పచ్చలతాడిపర్రులో అనుసంధానించని మార్గం

పొన్నూరు మండలంలోని కట్టెంపూడి, మన్నవ, దొప్పలపూడి, గాయంవారిపాలెం, మాచవరం, ములుకుదురు తదితర గ్రామాల్లో సిమెంటు రహదారులు నిర్మించి చాలాకాలం కావడంతో అక్కడక్కడ పగుళ్లిచ్చాయి. ఆ మార్గంలో రాకపోకలకు స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా పాలనలో రహదారులకు మరమ్మతులు చేయాలని కోరినా స్పందించ లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

పచ్చలతాడిపర్రు, చింతలపూడి, వెల్లలూరు, మునిపల్లె తదితర ప్రాంతాల్లో జీబీసీ రహదారిని గ్రామాల్లోని మార్గాలతో అనుసంధానం చేయలేదు. దీంతో వర్షం కురిసినప్పుడు నీళ్లు నిలబడుతున్నాయి. జీబీసీ రహదారికి పల్లె మార్గాలను అనుసంధానం చేయాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంత రహదారులపై వేగ నిరోధకాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దండమూడి, అలూరు, తాళ్లపాలెం, ఆరెమండ, మామిళ్లపల్లి తదితర గ్రామాల్లో రహదారులు నిర్మించి చాలా సంవత్సరాలు కావడంతో అక్కడక్కడ కుంగిపోయాయి. వర్షం కురిసినప్పుడు నీరు పోయే మార్గం లేక రోజులు తరబడి రహదారిపై నిల్వ ఉంటోంది. ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాహనదారులకు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పంచాయతీలదే బాధ్యత.. దీనిపై పంచాయతీరాజ్ సహాయ ఇంజినీరు మదన్‌మోహన్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించి వివరణ కోరగా రహదారి మరమ్మతులు నిర్వహించాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ అధికారులదేనని పేర్కొన్నారు.

పంచనామా నమోదు పుస్తకం ఏర్పాటు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ చెంచుపేటలోని ముస్లిం శ్మశాన వాటికలో ఖననానికి తీసుకొచ్చిన మృతుల వివరాలు నమోదు చేసుకునే పంచనామా పుస్తకం గత 15 రోజులుగా అందుబాటులో లేని విషయాన్ని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.ఖలీల్ ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతిరావుకు తెలిపారు. ఆయన వెంటనే పుస్తకాన్ని ఏర్పాటు చేయించారు. ఖలీల్‌కు, లక్ష్మీపతిరావుకు ఫ్రంట్ ప్రతినిధులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

పాస్టర్ల సంఘ సమావేశం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి సమావేశం అధ్యక్షుడు బిషప్ పాముల పరంజ్యోతి అధ్యక్షతన, కార్యదర్శి సువర్ణరాజు పర్యవేక్షణలో మంగళవారం నిర్వహించారు. అతిథులుగా బిషప్ పినపాటి జాన్‌పాల్, బిషప్ కత్తెర సురేష్‌కుమార్, డేవిడ్ శామ్యూల్ హాజరై మాట్లాడారు. వివిధ అంశాలపై చర్చించారు, ప్రార్థనలు నిర్వహించారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పాస్టర్‌కు ఆర్థిక సహాయం అందించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

తెనాలి టౌన్: అగ్ని ప్రమాదాలు, వంట గ్యాస్ లీకైనప్పుడు సంభవించే విపత్తులు, ఆయా సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం నమూనాల సహితంగా వివరించింది. తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమాన్ని తహసీల్దార్ గోపాలకృష్ణ పర్యవేక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హాజరయ్యారు.

80 శాతం రాయితీపై డ్రోన్లు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం 80 శాతం రాయితీపై డ్రోన్లు అందిస్తోందని గుంటూరు సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్.మోహన్‌రావు చెప్పారు. ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు, గనికపూడి గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో మోహన్‌రావు మాట్లాడారు. కౌలు రైతులు వీఆర్వోను సంప్రదించి పంట సాగు హక్కు పత్రాలను పొందాలని సూచించారు. ఏవో షేక్.సుగుణ బేగం పాల్గొన్నారు.

బీమా పథకాలు వినియోగించుకోండి

పెదనందిపాడు : ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనా పథకాలను వినియోగించుకోవాలని ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి అన్నారు. అబ్బినేనిగుంటపాలెంలో మంగళవారం చిమటా సంజీవ్ కల్యాణ మండపంలో జరిగిన ఖాతాదారుల సమావేశంలో మాట్లాడారు.

గట్టుపైనే పూడిక మట్టి..

తెనాలి నియోజకవర్గ పరిధిలో గత నెలలో రూ.లక్షలు వ్యయంతో పంట కాల్వల్లో పూడిక తొలగించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే సాగుకు మేలు చేసే కార్యక్రమం చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కానీ కాల్వల నుంచి తొలగించిన పూడిక మట్టి, ఇతర వ్యర్థాలు ఇటు పట్టణం, అటు మండలంలోని గ్రామాల్లో అనేకచోట్ల గట్ల మీదే గుట్టలుగా పడి ఉన్నాయి. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఇటు పురపాలక సంఘానికి, అటు జలవనరుల శాఖ విభాగానికి మధ్య సమన్వయ లోపం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఒక్క వాన పడినా ఈ మట్టి కరిగి తిరిగి కాల్వల్లోకే చేరుతుంది. మరోపక్క పట్టణ పరిధిలోని పంట కాల్వల వ్యర్థాల వల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై జలవనరుల శాఖ అధికారులను సంప్రదించగా వ్యర్థాలను పురపాలక సంఘ సహకారంతో వీలైనంత త్వరగా తొలగిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు వెంటనే ఇవ్వండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సాగు పనులు మొదలైనందున తెనాలి, వేమూరు నియోజకవర్గాల్లో నీటి అవసరం చాలా ఉందని, దరఖాస్తులు చేసుకుని రుసుములు చెల్లించిన రైతులకు వీలైనంత త్వరగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చందు సాంబశివుడు కోరారు. ఈ మేరకు మంగళవారం విద్యుత్తు డివిజన్ కార్యాలయంలో ఈఈ చిరంజీవికి వినతిపత్రం అందించారు. విద్యుత్తు కనెక్షన్ ఉంటే మోటార్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. దరఖాస్తులు చేసుకున్న ప్రాధాన్య క్రమంలో పనులు చేయిస్తున్నామని ఈఈ తెలిపారు. పొన్నూరు శశి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈఈ చిరంజీవికి వినతిపత్రం అందిస్తున్న డాక్టర్ చందు సాంబశివుడు, ఇతర నాయకులు

విద్యుత్తు అంతరాయాలు లేకుండా చూడండి: విద్యుత్తు విభాగ గుంటూరు ఎస్‌ఈ రమేష్ మంగళవారం తెనాలి డివిజన్ కార్యాలయానికి వచ్చారు. వ్యవసాయ కనెక్షన్లు, సౌర విద్యుత్తు, ఇతర ప్రగతి పనుల అంశాలను సమీక్షించారు. అంతరాయాలు లేని సరఫరా ప్రథమ లక్ష్యంగా అప్రమత్తతతో సాగాలని సూచించారు. అధికారులు పాల్గొన్నారు.

తూటికాడ తొలగింపు ఉత్తదే

ఉప్పలపాడు పక్షుల కేంద్రం చెరువులో పేరుకుపోయిన తూడు

ఉప్పలపాడు పక్షుల సంరక్షణ కేంద్రంలోని చెరువులో పేరుకుపోయిన తూటికాడ తొలగింపు మమ నిర్వహించారు. చెరువులో తూటికాడ పేరుకుపోవడంతో పక్షులకు ఆహారం అందక అవి వెళ్లిపోతున్నాయి. దీనిపై ఈనాడులో కథనం ప్రచురితమైన సంగతి పాఠకులకు విదితమే. స్పందించిన అటవీశాఖ అధికారులు జూన్ 26న కార్మికులు తూటికాడ తొలగిస్తున్నట్లు ఫొటో తీసి ఉన్నతాధికారులకు పంపారు. తీరా ఇప్పటికీ చెరువు నిండా తూటికాడ ఉండడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పక్షులు చెరువును విడిచి వెళ్లకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - ఉప్పలపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

పొన్నూరు, న్యూస్‌టుడే: వెద సాగులో కలుపును నివారించుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని డాట్ సెంటర్ సమన్వయకర్త ఎన్.వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కొండమూది, వడ్డిముక్కల గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో లాంఫాం శాస్త్రవేత్త దయానా గ్రేస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెద సాగు చేసిన 40 రోజులు అనంతరం కలుపు మందు పిచికారీ చేయాలని సూచించారు. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దని చెప్పారు. వెద సాగులో ఎలుకల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులకు సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకట లక్ష్మి

సేంద్రియ సాగు మేలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ సాగు చేసి ఖర్చులు తగ్గించుకోవాలని ఏవో ప్రియదర్శిని అన్నారు. మంగళవారం చేబ్రోలు, వడ్లమూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులంతా విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. జీవామృతం పిచికారీతో భూమి సారవంతం అవుతుందని, ఎలా తయారు చేసుకోవాలో చేసి చూపించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాధికారి సత్యన్నారాయణ, రైతులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

తెనాలి టౌన్: రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో తమ 6వ తరగతి విద్యార్థిని సమీరా ఛాంపియన్ పురస్కారాన్ని, 4వ తరగతి విద్యార్థి సిరాజ్ ప్రతిభా పురస్కారాన్ని, 6వ తరగతి విద్యార్థిని తన్వి ఉత్తమ ప్రతిభను కనపర్చి రాణించారని భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ మణికాంత్‌దత్ పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. ప్రధానోపాధ్యాయిని జిగర్, జడ్‌ఈవో హృదయ రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు చేయూత

తుళ్లూరు, న్యూస్‌టుడే: తెదేపా నాయకులు పేదలకు సహాయ, సహకారాలు అందించాలని విద్యా, ఐ.టి శాఖ మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన పిలుపు మేరకు తుళ్లూరు మండలం మాజీ తెదేపా అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్ మంగళవారం తుళ్లూరు, రాయపూడి, దొండపాడు, శాఖమూరు గ్రామాలకు చెందిన చిరు వ్యాపారులకు ఉచితంగా 18 తోపుడు బళ్లు పంపిణీ చేశారు.

యువకుడిపై పోక్సో కేసు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: బాలికను వేధించిన కేసులో యువకుడిపై పోక్సో మంగళవారం కేసు నమోదు చేసినట్లు దుగ్గిరాల ఎస్సై వెంకటరవి చెప్పారు. మండలంలో ఒక గ్రామానికి చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థినితో బాపట్ల జిల్లా జమ్ములపాలెం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి మేకా శరత్‌చంద్రతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఏడాది క్రితం పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. తర్వాత అతను అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన పట్టణ నాలుగు వరుసల రోడ్డులో మంగళవారం జరగగా, వాహనం నడిపిన వ్యక్తి గాయపడి తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మూడో పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కజొన్న తీసుకెళ్లిపోయారని ఫిర్యాదు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల సెంట్రల్‌వేర్‌హౌస్‌లో తెనాలికి చెందిన సత్యనారాయణ అనే మొక్కజొన్న వ్యాపారి రూ. 16 కోట్లు విలువైన మొక్కజొన్న నిల్వ పెట్టారు. మంగళవారం మూడు లారీల సరకును అమ్మేందుకు బయటకు తీశారు. ఈ విషయం తెలుసుకున్న మరో ముగ్గురు మొక్కజొన్న వ్యాపారులు వాటిలో రెండు లారీల సరకును మధ్యాహ్నం దౌర్జన్యంగా తీసుకెళ్లి దుగ్గిరాలలోని తమ గోదాముల వద్ద పెట్టుకున్నారంటూ సత్యనారాయణ ఎస్పీని ఆశ్రయించారు. దీంతో ఆయన ఆదేశాల మేరకు మంగళగిరి పోలీసు అధికారులు విచారిస్తున్నారు. కాగా సత్యనారాయణే తమకు నగదు ఇవ్వాలని సరకు తీసుకెళ్లిన వ్యాపారులు చెబుతున్నారు. దుగ్గిరాలలో గోదాము వద్ద ఉంచిన లారీలను మంగళవారం రాత్రి మంగళగిరి పోలీసుల వద్దకు తీసుకెళుతున్నట్లు ఇక్కడి వ్యాపారులు చెప్పారు.

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు



విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు పాఠశాల భద్రత దినోత్సవ శుభాకాంక్షలు

ప్రెసిడెన్సీ హైస్కూల్ చేబ్రోలు, గుంటూరు జిల్లా సెల్: 9642254839

(c) eenadu

గుంటూరు తూర్పు

17న దిల్లీలో స్వచ్ఛసూపర్ లీగ్ సిటీ అవార్డు బహూకరణ

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరపాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీ అవార్డు ఈ నెల 17న గురువారం దిల్లీలో అందజేయనున్నారు.. అవార్డు స్వీకరించేందుకు మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. కమిషనర్ ఈ నెల 18న శుక్రవారం విధుల్లో ఉంటారు. అప్పటి వరకు ఇన్‌ఛార్జి కమిషనర్‌గా అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు వ్యవహరిస్తారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 30, వంగ 28, బెండ 23, పచ్చిమిర్చి 68, కాకర 29, క్యారెట్ 45, క్యాబేజీ 23, బీర 25, దొండ 29, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరు చిక్కుళ్లు 42, దోస 19, పొట్ల 24, చామదుంప 28, మునగ 7, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 38, కీర 48, క్యాప్సికం 73, అల్లం 58, ఫ్రెంచి బీన్స్ 84, సొర 12, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

తాగునీటి కటకట!

బావిలో నీటిని తీసుకొస్తున్న మహిళ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలో మంచినీటి ఎద్దడితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గడ్డిపాడు, ఆర్టీసీకాలనీ, సీతానగర్, శారదాకాలనీ, జానీ నిశ్చం జయనగర్, మంగళదాస్‌నగర్, ఐపీడీ కాలనీ తదితర ప్రాంతాలవాసులు తాగునీరు సరిగా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. గత మూడు రోజులుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెకు దిగడంతో రిజర్వాయర్లకు మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో మంగళవారం నగరంలోని అనేక ప్రాంతాలవాసులకు నీరందలేదు. గొంతు తడుపుకోవటానికి కొంతమంది శుద్ధజలం డబ్బాలను కొనుగోలు చేస్తున్నారు. ఆర్థిక స్తోమతలేని వారు వీధుల్లోని బోరింగ్‌లు, బావుల్లోని నీటిని తెచ్చుకుంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందనకు వందనం

★ వీవర్స్ కాలనీ ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు తీయకుండా అలాగే వదిలేయడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు మాధవరావు 'మేమున్నాం.. మీకు తోడుగా' తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

★ శివనాగరాజు కాలనీ నాల్గోలైన్ సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు మీరావలి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

పొంచి ఉన్న ప్రమాదం

ప్రమాదకర స్థితిలో విద్యుత్తు తీగలు

విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు

న్యూస్‌టుడే - గుంటూరు నేరవార్తలు

ప్రభుత్వాసుపత్రి నుంచి వైద్య కళాశాలకు వెళ్లే రహదారిలో ఈ నెల 8న చెట్టుకొమ్మలు విరిగి తీగలపై పడటంతో వరుసగా రెండు విద్యుత్తు స్తంభాలు నడిరోడ్డుపై పడిపోయాయి. ఈ ఘటనలో ఇద్దరికి ప్రాణాపాయం తప్పినా గాయాలతో ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చింది. పడిపోయిన స్తంభాల స్థానంలో కొత్తవి అమర్చి అక్కడి వరకు తీగలను అనుసంధానించి విద్యుత్తు సిబ్బంది వెళ్లిపోయారు. ఈ మార్గంలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, జిల్లా కోర్టు, సీఐడీ, ఏసీబీ, నేరవిభాగ పోలీసు విభాగం, ఎన్‌జీవోస్ కార్యాలయం, మెడికల్ కళాశాల, ప్రభుత్వాసుపత్రి, రైల్వేస్టేషన్, రైల్వే ఆసుపత్రి, శంకర్‌విలాస్, ఏసీ కళాశాల ఇలా అనేక ప్రాంతాలకు జనం ప్రయాణిస్తుంటారు. వైద్యకళాశాలకు విద్యార్థులు పెద్దసంఖ్యలో బస్సుల్లో వస్తుంటారు. న్యాయమూర్తులు, కలెక్టర్, పోలీసు, రెవెన్యూశాఖ అధికారులు, నగరపాలక సంస్థ కమిషనర్, న్యాయవాదులు, వైద్యులు, ఆచార్యులు ఇలా ఎంతోమంది ప్రముఖులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అంతటి కీలకమైన మార్గంలో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్తు స్తంభాలు నడిరోడ్డుపై పడిపోకుండా సిబ్బంది గట్టి చర్యలు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఘటనకు కారణమైన చెట్టుకొమ్మలను తొలగించకుండా అలానే పడేశారు. ఆ రహదారిలో మరికొన్నిచోట్ల స్తంభాలపై కొమ్మలు ఉన్నాయి. నగరంలో కొద్ది రోజులుగా ఈదురుగాలులు వీస్తున్నాయి. ఈ క్రమంలో అవి విరిగిపడితే పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ఆ రోజు స్తంభాలు పడిపోయినప్పుడు రోడ్డుపై రద్దీ లేదు. మరికొద్ది రోజుల్లో శంకర్‌విలాస్ పైవంతెనపై నుంచి రాకపోకలు నిలిపివేయనున్నారు. అప్పుడు ఈ మార్గం మరింత రద్దీగా మారుతుంది. అలాంటి పరిస్థితుల్లో గాలుల తీవ్రతకు కొమ్మలు విరిగి స్తంభాలపై పడితే ప్రమాదానికి అవకాశం ఎక్కువ. అధికారులు స్పందించి ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జులై 8న తీగలపై విరిగిపడిన చెట్టుకొమ్మలు నేటికీ అలాగే..

స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోండి

మాట్లాడుతున్న అజయ్‌కుమార్. పక్కన మాల్యాద్రి, హనుమంతురావు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో ఏడాది కాలంలో ప్రజలపై రూ.15,485 కోట్ల భారం మోపారని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ విమర్శించారు. మంగళవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు ఉద్యమ దాలపై బుధవారం మల్లయ్యలింగం భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పేదల కోసం రోటరీ సేవలు

బాలింతలకు డ్రై ఫ్రూట్స్, పండ్లు, రొట్టెలు, గుడ్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ అధ్యక్షులు రవిరెడ్డి పద్మజ, రమణ, వేణుగోపాల్, డాక్టర్ ప్రియా నందన

పట్నంబజారు, న్యూస్‌టుడే: పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ అధ్యక్షురాలు రవిరెడ్డి పద్మజ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ మాసం సందర్భంగా మంగళవారం కన్నావారితోటలోని నందన ఆసుపత్రిలోని బాలింతలకు డ్రైఫ్రూట్స్, పండ్లు, రొట్టెలు, గుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు సేవా కార్యక్రమాలతోపాటు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియా నందన, అవంతి జైన్, వేణుగోపాల్, ఆదిశేష, సుబ్బారావు, విమల తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణాలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల్లో విద్యా వాతావరణం ఉండాలని.. మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని, ప్రమాణాలు పాటించని వాటిపై చర్యలుంటాయని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. మంగళవారం ఆమె గుంటూరు నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని వివిధ ప్రైవేటు విద్యాసంస్థలు చైతన్య, భాష్యం, విజ్ఞాన్‌తోపాటు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో పలు లోపాలు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న ఆహారాన్ని ఇవ్వడం, మరుగుదొడ్ల తలుపులు లేకపోవడం, సెల్లార్లో వందల మంది విద్యార్థులను స్టడీ అవర్స్ కూర్చోబెట్టడం వంటివి గమనించారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదుల బాక్సులు అన్నిచోట్లా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచకపోవడం, విద్యాసంస్థల ప్రవేశద్వారం సరిగా నిర్వహించకపోవడం గమనించారు. ఈ లోపాలన్నీ తిరిగి సవరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఆర్‌ఐవో సునీత, జిల్లా మహిళ, శిశు సంక్షేమ సాధికార అధికారి పి.ప్రసన్న, ఎంఈవోలు అర్జున్ సీడీపీవో అరుణ, ఉపవిద్యాశాఖాధికారి ఏసుబాబు, ఎంఈవోలు అబ్దుల్ ఖుద్దూస్, జ్యోతి కిరణ్, నాగేంద్రమ్మ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న బత్తుల పద్మావతి

డీఈవో కార్యాలయం వద్ద నిరసన

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతంలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు మంగళవారం ఎంటీఎస్ ఉపాధ్యాయులను కౌన్సెలింగ్‌కు రావాలని జిల్లా విద్యాశాఖ ఆదేశించింది. తమను పల్నాడు ప్రాంతానికి బదిలీ చేయొద్దని డిమాండ్ చేస్తూ మినిమం టైం స్కేల్ (ఎంటీఎస్) ఉపాధ్యాయులు డీఈవో కార్యాలయం ఎదుట కొంతసేపు నిరసన చేపట్టారు. దీంతో కౌన్సెలింగ్‌ను అధికారులు వాయిదా వేశారు.

డీఈవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఎంటీఎస్ ఉపాధ్యాయులు

తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగించొద్దు: కమిషనర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ పరిధిలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ఇంజినీరింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ, చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం తక్కెళ్లపాడు ప్రధాన తాగునీటి శుద్ధి కేంద్రం, నల్లచెరువు, అరండల్‌పేట ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండవల్లి నుంచి ముడి నీటి సరఫరా, ఫిల్టరేషన్‌కు సమస్యలు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తక్కెళ్లపాడు వాటర్ వర్క్స్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

ప్రణాళిక కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు.. వర్షాకాలం దృష్ట్యా డ్రెయిన్లలో పూడికతీత పనులు చేట్టాలని, వాటిపై ఆక్రమణలను తొలగించాలని ఆదేశిస్తున్నా కొంతమంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. నల్లచెరువు ప్రధాన రోడ్డులో ప్రధాన అవుట్‌లెట్ డ్రైయిన్‌పై ఆక్రమణలు వల్ల పూడిక తీయడం వీలుకావడం లేదన్నారు. వాటి తొలగింపుదలలో నిర్లక్ష్యంగా ఉన్న 57, 58 వార్డు సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులకు షోకాజ్ నోటీసులివ్వాలని ఆదేశించారు. అరండల్‌పేట నాలుగో లైన్‌లో పార్కు వద్ద ప్రధాన రోడ్డును ఆక్రమించిన వ్యాపారాలపైనా ఆగ్రహం వ్యక్తంచేశారు. 142 వార్డు సచివాలయం ప్రణాళిక కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేసి, యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో కమిషనర్ వెంట సీపీ రాంబాబు, డీఈఈ రమేష్‌బాబు, కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, ఎం.శ్రీవల్లి, ఉన్నారు.

ప్రజావసరాల దృష్ట్యా సమ్మె విరమించండి

మేయర్ కోవెలమూడి వినతి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ఇంజినీరింగ్ విభాగం కార్మికులు సమ్మె విరమించి విధుల్లోకి రావాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. మంగళవారం ఆయన తక్కెళ్లపాడు హెడ్‌వాటర్‌వర్క్స్‌లో నీటి శుద్ధి కేంద్రాలను పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న కార్మికుల నిరసన శిబిరం వద్దకు వెళ్లి మాట్లాడారు. సమ్మె కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనున్నదన్నారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పటికే పురపాలకశాఖ మంత్రి నారాయణ ఈ సమస్యపై దృష్టి పెట్టారని తెలిపారు. కార్మికులు సమ్మెలో ఉన్నందున తాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను చెప్పారు. ఉండవల్లి నుంచి ముడి నీరు సరఫరా, ఫిల్టరేషన్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు నమస్కరించి మాట్లాడుతున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంతలో పడితే అంతే

గుంటూరు నుంచి ఆటోనగర్‌కు వెళ్లే రహదారిపై గుంత ప్రమాదకరంగా మారింది. గుంటూరు, విజయవాడకు ప్రధాన మార్గం కావడంతో నిత్యం వేల సంఖ్యలో ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులతోపాటు విద్యాసంస్థల బస్సులు ప్రయాణిస్తుంటాయి. రోడ్డుకు మధ్యలో పడిన గుంత వాహనదారులకు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంటోంది.
- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

ఇలా వదిలేస్తారా?

పశువుల ఆసుపత్రి ముందు భాగంలో విద్యుత్తు బాక్స్ ప్రమాదకరంగా మారింది. తరచూ మంటలు వస్తున్నాయని ఆ ప్రాంతవాసులు తెలిపారు. వ్యాపార సముదాయాల మధ్య ప్రమాదకరంగా మారిన బాక్స్ కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు వివరించినా చర్యలు తీసుకోలేదని ఆ ప్రాంతవాసులు వివరించారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

పడిపోతున్నా పట్టించుకోరా?

బస్టాండు సెంటర్ నుంచి గుంటూరువారితోటకు వెళ్లే మార్గంలో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. ఇటీవల అధికారులు డ్రైనేజీ మరమ్మతులు చేసి మ్యాన్‌హోల్‌పై ప్రమాదసూచికగా కర్రను ఏర్పాటు చేశారు. నిత్యం వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఇటుగా రాకపోకలు కొనసాగిస్తుంటారు. రాత్రి వేళ పాదచారులు ప్రమాదవశాత్తు గుంతలో పడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై మూతను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

వ్యర్థాల తొలగింపునకు చర్యలేవీ?

లాంచెస్టర్‌రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దాదాపు వారం రోజుల నుంచి వాటిని తొలగించటం లేదని ఆ ప్రాంతవాసులు తెలిపారు. వీటి నుంచి వచ్చే దుర్వాసన కారణంగా ప్రజలు రాకపోకలు సాగించేందుకు వెనుకాడుతున్నారు. పేరుకుపోయిన వ్యర్థాల మధ్య ఆవులు చేరి వీటిని రోడ్డుపైకి చెల్లాచెదురు చేస్తున్నాయి. - న్యూస్‌టుడే, పట్నంబజారు

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

కళాశాలల వద్ద పోలీసు అధికారులు, శక్తి బృందం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో మంగళవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పశ్చిమ డీఎస్పీ అరవింద్, మహిళా పోలీసుస్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐలు గంగా వెంకటేశ్వర్లు, ఆరోగ్యరాజు, నజీర్‌బేగ్, నారాయణ, కృష్ణయ్య, ఎస్సైలు తమ సిబ్బందితో నగరంపాలెం, అరండల్‌పేట, పట్టాభిపురం పరిధిలోని కళాశాలల వద్ద డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు చేశారు. మైనర్ డ్రైవింగ్, నంబర్‌ప్లేట్‌లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. విద్యార్థులు, మహిళలు, యువతుల భద్రతకు ప్రత్యేక దృష్టి సారించామని డీఎస్పీలు అరవింద్, శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా, అల్లర్లు చేసినా, అమ్మాయిలను, విద్యార్థినులను ఏడిపించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బదిలీ స్థానాల్లో చేరిన సచివాలయాల కార్యదర్శులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాలమేరకు వార్డు సచివాలయాల కార్యదర్శుల బదిలీ ప్రక్రియ పూర్తయింది. బదిలీలపై కొత్త స్థానాలకు వెళ్లిన వారు సోమవారం పాత వార్డు సచివాలయాల్లో రిలీవ్ అయ్యారు. మంగళవారం నూతన స్థానాల్లో చేరారు. విధుల్లో చేరినట్లు జాయినింగ్ లెటర్లు మంగళవారం జీఎంసీ కార్యాలయంలో అందజేశారు.

షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోండి

మాట్లాడుతున్న లక్ష్మణరావు. పక్కన లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, అజయ్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణరావు, దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజాసంఘాలు మద్దతుగా ఉంటాయని తేల్చి చెప్పారు. లక్ష్మణరావు, దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న కార్మికులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు శ్రీనివాసరావు, సాంబశివరావు, అజయ్‌కుమార్, చిష్టి, బాషా, సలీం, రాజేశ్వరరావు, యశ్వంత్ పాల్గొన్నారు.

హమ్మయ్య.. రోడ్లు బాగుపడ్డాయ్

న్యూస్‌టుడే - నెహ్రూనగర్

కొత్తపేటలో మరమ్మతులకు గురైన పలు రహదారులకు మోక్షం లభించింది. కొత్తపేట, ఇండియన్ స్ప్రింగ్స్ నుంచి శనక్కాయల ఫ్యాక్టరీకి వెళ్లే రహదారి, మూడు వంతెనల మార్గాలను నూతనంగా నిర్మించారు. గత వైకాపా పాలనలో ఈ మార్గాలు గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉండడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రభుత్వాసుపత్రికి ఇటుగా వెళ్తుంటారు. వర్షం వస్తే రహదారులు చిన్నపాటి చెరువులను తలపించేవి. కొత్తపేట, గుంటూరువారితోట, ఓల్డ్‌క్లబ్ రోడ్డు, గణేశ్వరరావువీధి, సోమువారివీధి, డొంకరోడ్డు, నెహ్రూనగర్, బుచ్చయ్యతోట, రైలుపేట, సాంబశివపేట, రాజాగారితోట, అరండల్‌పేట, వసంతరాయపురం, శ్రీనగర్ తదితర ప్రాంతాలవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి పశ్చిమలోకి వెళ్లే సులువైన మార్గం కావడంతో నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఇలాంటి ముఖ్యమైన రోడ్డు దెబ్బతిన్నా.. నాటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం మరమ్మతులు కూడా చేయించలేదు. తాగునీటి పైపుల కోసమని రహదారిని తవ్వి పైపైన కంకర చిప్స్ పోసి వదిలేసేవారు. ఆ ఎగుడు, దిగుడు రోడ్లపై ద్విచక్రవాహనాలపై వెళ్లేటప్పుడు బాలింతలు, గర్భిణులు నరకయాతన అనుభవించారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చింది. గతేడాదిగా నగరంలోని అనేక రహదారులను నిర్మించింది. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. తాజాగా ఇండియన్ స్ప్రింగ్స్, శనక్కాయల ఫ్యాక్టరీ కూడలి రహదారులను తారు (బీటీ) రోడ్లుగా వేయడంతో ఆ మార్గాలలో ప్రయాణించే వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శంకర్‌విలాస్‌పై వంతెన పనులు ప్రారంభించినప్పటి నుంచి వాహనాలను ఈ మార్గం మీదుగా మళ్లించారు.

నూతనంగా వేసిన రహదారి

23, 24 తేదీల్లో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలు

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, దీవెనరావు, వలి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర మహా సభలు ఈ నెల 23, 24 తేదీల్లో గుంటూరులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో రాష్ట్ర మహా సభల గోడప్రతులు ఆవిష్కరించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏడేళ్లుగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పనిచేయకపోవడంతో కార్మికులు అనేకవిధాలుగా నష్టపోతున్నారని తెలిపారు. పాతగుంటూరు యాదవుల బజార్‌లోని శ్రీకృష్ణ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న మహాసభలకు జిల్లాలోని కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు కోటేశ్వరరావు, దీవెనరావు, ఖాసింవలి, సీతారామయ్య, అక్కారావు, మస్తాన్ వలి, నికల్సన్, విమల్ పాల్గొన్నారు.

దుకాణాల వేలం నిర్వహిస్తున్న డీసీ శ్రీనివాసరావు

కార్పొరేషన్ దుకాణాలకు వేలం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ దుకాణాలను లీజుకిచ్చేందుకు కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం జీఎంసీ రహదారి బంగ్లాలో బహిరంగ వేలం నిర్వహించారు. డీసీ డి.శ్రీనివాసరావు రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు. డీసీ మాట్లాడుతూ నాజ్‌సెంటర్, శ్రీనాథపీఠం, ఎల్‌ఎల్‌ఆర్, గన్‌హాల్, పాతగుంటూరు కూరగాయల మార్కెట్, బీఆర్ స్టేడియం, బీఆర్ స్టేడియం(ఎఫ్‌ఎఫ్), హెచ్‌ఏసీఎస్‌డీపీ కాంప్లెక్స్‌ల్లో దుకాణాలకు టెండర్లు నిర్వహించినట్లు తెలిపారు. శ్రీనాథ పీఠం, బీఆర్ స్టేడియం, బీఆర్ స్టేడియం(ఎఫ్‌ఎఫ్), హెచ్‌ఏసీఎస్డీపీ కాంప్లెక్స్‌లకు ఎవరూ పాల్గొనలేదని తెలిపారు. అధిక బిడ్ దాఖలు చేసిన వాటిని ఆమోదం కోసం కమిషనర్, స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. వేలం ప్రక్రియలో ఆర్వోలు మదన్‌గోపాల్, రెహ్మాన్, రవికిరణ్‌రెడ్డి, సాదిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు రూ.2 లక్షల కార్యకర్త నిధి అందజేత

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: నగరంలోని 57వ డివిజన్‌కు చెందిన ఆటోడ్రైవర్ షేక్ అక్బర్ బాషా కాలును మధుమేహ వ్యాధి కారణంగా వైద్యులు తొలగించారు. పూట గడవడం కష్టంగా ఉండటంతో తెదేపా కోసం అహర్నిశలు పని చేసిన ఆయనకు కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించారు. ఈ చెక్కును ఎమ్మెల్యే నసీర్ ఆయనకు అందజేశారు.

రూ.2 లక్షల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

అత్తింటి వేధింపులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య

పట్నంబజారు: అత్తింటి వేధింపులు తట్టుకోలేక మహిళ ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ఇది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం.. యాదవబజారుకు చెందిన తాడిబోయిన వెంకటసాయికి, ప్రత్తిపాడుకు చెందిన శ్రీలత (22)తో 2022లో వివాహమైంది. నాటి నుంచి వెంకటసాయితోపాటు అతని కుటుంబసభ్యులు అధిక కట్నం కోసం శ్రీలతను వేధింపులకు గురి చేస్తున్నారు. వాటిని తట్టుకోలేక శ్రీలత సోమవారం రాత్రి ఉరేసుకుని మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ వెంకటప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.45.88 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ పద్దులకు రూ.45.88 కోట్ల బడ్జెట్ ఆమోదిస్తూ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జి, జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజ ఆమోదించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో మంగళవారం గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 అంశాలపై సభలో చర్చించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఖర్చులకు బడ్జెట్‌ను ఆమోదించారు.

PUBLICATION
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE: GUNTUR
E.P.NO.128/2017 IN O.S.NO.13/2016
Between: Pavuluri Mohan Babu ... DHR
AND
Marella Srinivasa Rao and others ...JDRS
పై నెంబరు ఇ.పి.128/17లో షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టు వారు వేలం నిమిత్తం ది.31-7-2025న ఉ.10.30 గం.లకు వేలం వేయుటకు గాను కోర్టువారు ఆర్డరు ఇచ్చియున్నారు. సదరు ఆర్డరు ప్రకారం క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఆర్.సి.సి. డాబా ఇంటితో సహా, పై ఆస్తికి సంబంధించి వేలంలో పాల్గొనదలచిన పాటదారులు ది.31-7-2025 ఉదయం. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలములో పాల్గొనవలసినది.
షెడ్యూలు: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డి॥ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల సంగడిగుంట, మంత్రివారి వీధి, వడ్డెరగూడెం, వార్డు నెం.9, బ్లాక్ నెం.10, టి.యస్.నెం.766, విస్తీర్ణము 60 చ.గ.లు అందులో గల ఆర్.సి.సి. బిల్డింగ్, అసెస్మెంట్ నెం. 26100/9, డి.నెం.18-41-33రు.నకు హద్దులు: తూర్పు: బత్తుల సోమయ్య గారి ఆస్తి - 22 1/2 అడుగులు, దక్షిణం: రోడ్డు - 25 1/2 అడుగులు, పడమర: చల్లా గురవయ్య గారి ఆస్తి - 22 1/2 అడుగులు, ఉత్తరం: మారెళ్ళ చిన్నబ్బాయి గారి ఆస్తి - 25 1/2 అడుగులు. పై హద్దుల మధ్య గల 60 చ.గ.లు స్థలంతో పాటు ఆర్.సి.సి.బిల్డింగ్, అసెస్మెంట్ నెం.26100/9, డోర్ నెం.18-41-33రు, నందు గల ఆస్తి.
సం/- యస్.ఆదినారాయణ, అడ్వకేట్ ఫర్ డి.హెచ్.ఆర్

గుంటూరు పశ్చిమ

పశ్చిమలో అభివృద్ధి పనులు ముమ్మరం

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, మేయర్ రవీంద్ర

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే గల్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. నగరంలోని 37వ డివిజన్ చంద్రమౌళినగర్‌లో రూ.2.21 కోట్లతో నిర్మించనున్న డ్రెయిన్లు, కల్వర్టులకు మంగళవారం వారు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 'కొన్నాళ్ల క్రితమే ఈ ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి చేశాం. ఇప్పుడు డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాం. 11 సీట్లకే పరిమితమైనా వైకాపా నాయకులకు బుద్ధి రాలేదు. జగన్ అధికారంలోకి వస్తే మా గన్నులు, లారీలు బలంగా పని చేస్తాయని ఎస్పీ కార్యాలయం ఎదుటే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటే.. వారి మానసిక స్థితి ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. వైకాపా నేతలకు ఆ అవకాశం ఇచ్చేది లేదు'.. అని ఎద్దేవా చేశారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ వైకాపా అధికారంలో ఉన్నప్పుడు కక్షపూరితంగా వ్యవహరించి ప్రాంతాల్లో అభివృద్ధి చేయకుండా పక్షపాత వైఖరి అవలంబించారన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ముత్తినేని రాజేష్, ఆర్.వి.నారాయణ, మొవ్వా వేణు, రాయపాటి అమృతరావు, పాకాల వెంకట మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.లో): టమాట 30, వంగ 34, బెండ 27, పచ్చిమిర్చి 68, కాకర 40, బీర 40, క్యాబేజీ 23, క్యారెట్ 45, దొండ 32, బంగాళదుంప 26, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 43, దోస 20, సొర 18, పొట్లకాయ 20, అరటికాయ 7, చామదుంప 28, మునగ 10, బీట్‌రూట్ 34, కీరదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికం 38, కొత్తిమీర 20, ఆకు కూరలు 15, నిమ్మకాయలు 26, అల్లం 55, వెల్లుల్లి 110. -న్యూస్‌టుడే, పట్టాభిపురం

పట్టాభిపురం ప్రధాన రహదారికి మహర్దశ

రూ.1.2 కోట్లతో డ్రెయిన్లు, రోడ్డు అభివృద్ధి

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గుంతలమయమై అధ్వాన స్థితికి చేరుకున్న పట్టాభిపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అయిదేళ్ల వైకాపా పాలనలో కనీసం మరమ్మతులకు కూడా నోచుకోని కారణంగా ఆ రహదారిపై రాకపోకలు సాగించే వాహనచోదకులు పడిన వెతలు అన్నీ ఇన్నీ కావు. చిన్నపాటి వర్షం పడినా.. సైడు డ్రెయిన్లు లేకపోవడంతో రోడ్డు తటాకాన్ని తలపించేది. రోడ్డు దుస్థితి గురించి గతంలో 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఇంతలో ప్రభుత్వం మారడం, ఎమ్మెల్యేగా గల్లా మాధవి విజయం సాధించడంతో రోడ్డు అభివృద్ధికి అడుగులు ముందుకు పడ్డాయి. ఆమె పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని స్థానికులు విన్నవించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాధవి రూ.1.2 కోట్లు మంజూరు చేయించారు. దీంతో పట్టాభిపురం ప్రధాన రహదారి అభివృద్ధికి మార్గం సుగమమైంది.

పూర్తయిన డ్రెయిన్ నిర్మాణం

డ్రెయిన్ నిర్మాణానికి నిధులు:	రూ.60 లక్షలు
పొడవు:	370 మీటర్లు
రోడ్డు అభివృద్ధికి నిధులు:	రూ.60 లక్షలు
పొడవు:	370 మీటర్లు, వెడల్పు: 10 మీటర్లు

రెండు వైపులా డ్రెయిన్లు.. విశాలమైన రహదారి..: పట్టాభిపురం ప్రధాన రహదారిలో పెట్రోల్ బంకు దగ్గర నుంచి కంచికామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రం శివాలయం, సత్యనారాయణస్వామి దేవాలయం వరకు రెండు వైపులా డ్రెయిన్లు, తారు రోడ్డును అభివృద్ధి చేస్తున్నారు. ఆక్రమణలను తొలగించి సైడు కాలువల నిర్మాణం పెంచి డ్రెయిన్లు నిర్మించారు. ఇప్పటికే డ్రెయిన్ల నిర్మాణం చాలా వరకు పూర్తయింది. రోడ్డు అభివృద్ధికి అవరోధంగా నిలిచిన విద్యుత్తు స్తంభాలు మార్చే పనులు కొనసాగుతున్నాయి.

శివాలయం సెంటర్ కూడలిలో ఆక్రమణలు తొలగించక విశాలంగా ఇలా..

రోడ్డు విస్తరించడంతో విద్యుత్తు స్తంభాలు కొన్ని ప్రాంతాల్లో మార్చాల్సి వస్తోంది. ఇప్పటి వరకు ఉన్న పాత కాపు వంతెన పక్కన కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. కల్వర్టు మధ్యలో ఉన్న వాటిని పక్కకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డు అభివృద్ధి పూర్తయ్యాక మార్కింగ్, ఆక్రమణలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. శివాలయం సెంటర్‌లో ఆక్రమణలు తొలగించడంతో రహదారి విశాలంగా ఉంది. ఆ ప్రాంతంలో అల్పాహార బండ్లు మళ్లీ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. విద్యుత్తు స్తంభాల నిర్మాణం పూర్తయిన తర్వాత రోడ్డు అభివృద్ధి పనులు చేపడతామని డీఈ రమేష్ తెలిపారు.

రూ.45.88 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ పద్దులకు రూ.45.88 కోట్ల బడ్జెట్ ఆమోదిస్తూ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జి, జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ ఆమోదించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో మంగళవారం గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 అంశాలపై సభలో చర్చించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఖర్చులకు బడ్జెట్‌ను ఆమోదించారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుబ్బరత్నమ్మ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాడి చేస్తున్నారు.. త్వరగా రండి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరులోని వైద్యారోగ్య శాఖలో ఓ అధికారి మంగళవారం మధ్యాహ్నం ఆ శాఖలో నాలుగో తరగతి ఉద్యోగి దాడి చేస్తున్నాడని.. అత్యవసరంగా రావాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నలుగురు పోలీసులు హుటాహుటిన కార్యాలయానికి వచ్చి విచారించారు. సిబ్బందిని ఆరా తీశారు. అటువంటిదేమీ లేదని తేలడంతో వెళ్లిపోయారు.

17న దిల్లీలో స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీ అవార్డు బహూకరణ

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరపాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీ అవార్డు ఈ నెల 17న గురువారం దిల్లీలో అందజేయనున్నారు. అవార్డు స్వీకరించేందుకు మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. కమిషనర్ ఈ నెల 18న శుక్రవారం వరకు దిల్లీలో ఉంటారు. అప్పటి వరకు ఇన్‌ఛార్జి కమిషనర్‌గా అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు వ్యవహరిస్తారు.

బదిలీల ఉత్తర్వుల్లో మార్పులకు ప్రయత్నాలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్‌ఎం గ్రేడ్-3గా పని చేస్తున్న వారికి బదిలీల ఉత్తర్వులను గతవారమే ఇచ్చారు. అయినప్పటికీ కొందరు మార్పులు, చేర్పుల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. డీఎంహెచ్‌వోను మంగళవారం కలిసి విజ్ఞప్తులు అందజేశారు. మరికొందరు పరస్పర బదిలీలకు దరఖాస్తులు అందజేస్తుండడం గమనార్హం.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

97042 53525, 80085 74897

కాలువల్లో పూడికతీత: నగరంపాలెం మస్తాన్ దర్గా ప్రాంతంలోని కాలువల్లో మురుగు నీరు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని ఓ పాఠకుడు సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తొలగించారు.

? కొబాల్ట్‌పేటలో పది రోజులుగా తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మధ్యాహ్నం అరగంట ఇస్తున్నారు. ఆ సమయంలో పనులకు వెళ్తుంటాం. జీఎంసీ అధికారులు తాగునీటి సరఫరా గతంలో వలే అందించాలి. - **మహిళలు, కొబాల్ట్‌పేట** ✔ మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉండడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తాత్కాలికంగా తాగునీరు అందిస్తున్నాం. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. - **విజయ, ఏఈ, నగరపాలక సంస్థ** - న్యూస్‌టుడే, నగరంపాలెం

బదిలీ స్థానాల్లో సచివాలయాల కార్యదర్శులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాలమేరకు వార్డు సచివాలయాల కార్యదర్శులు బదిలీ ప్రక్రియ పూర్తయింది. బదిలీలపై కొత్త స్థానాలకు వెళ్లిన వారు సోమవారం పాత సచివాలయాల్లో రిలీవ్ అయ్యారు. మంగళవారం నూతన స్థానాల్లో చేరారు. విధుల్లో చేరినట్లు జాయినింగ్ లెటర్లు మంగళవారం జీఎంసీ కార్యాలయంలో అందజేశారు.

నాయకత్వ లక్షణాల పెంపుతో మార్పు

జ్యోతి వెలిగించి శిక్షణ ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు నాయకత్వ లక్షణాలు పెంచుకోవడం ద్వారా వ్యవస్థలో మార్పు తీసుకురావచ్చని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో మహిళా జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు 'మార్పు ద్వారా విజేతలు- సాధికారతతో స్వపరిపాలన సాధ్యం' అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జ్యోతి వెలిగించి క్రిస్టినా ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని సూచించారు. సమావేశంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, డీపీవో నాగసాయికుమార్, బాపట్ల ఈటీసీ సీనియర్ ఫ్యాకల్టీ కె.లలిత, రీసోర్స్‌పర్సన్లు వరూధిని, రూపవతి, గాయత్రి, డీపీఆర్‌సీ ఏవో ప్రతాప్, డీపీఎం నాగేశ్వరరావు, నిరంజన్, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తీరిన విద్యార్థుల దాహార్తి

ఆర్వో యంత్రం వద్ద మంచినీళ్లు పట్టుకుంటున్న విద్యార్థినులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: స్తంభాలగరువులోని చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ఎట్టకేలకు వినియోగంలోకి వచ్చింది. 'ఈనాడు'లో జూన్ 10వ తేదీన 'ఏళ్లుగా పనులు పరిశీలించి' అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. గత ప్రభుత్వం గుత్తేదారు నగదు చెల్లించకపోవడంతో పిల్లర్లు తీసుకొచ్చినా అమర్చలేదు. ఫలితంగా ఆర్వో నీటి పథకం ఉన్నా ఉపయోగం లేకుండా పోయిందని వచ్చిన కథనానికి అధికారులు కదలిక వచ్చింది. గుత్తేదారుకు చెల్లించాల్సిన నగదు చెల్లించారు. పిల్లర్లు తీసుకొచ్చి అమర్చడంతో ఆర్వో సిస్టమ్ వినియోగంలోకి వచ్చింది. గతంలో మంచినీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఆర్వో నీటి పథకం వాడుకలోకి రావడంతో విద్యార్థుల దాహార్తి తీరినట్లయింది.

దళిత యువకులపై దాడి హేయం

నగరంపాలెం, న్యూస్‌టుడే: దళిత యువకులపై దాడికి పాల్పడడం దుర్మార్గమని, నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భీమ్‌సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల సమీపంలోని అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చౌదరపాలెం మండల స్థాయి తెదేపా నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యనమదల గ్రామానికి చెందిన యువకులు శరత్, రామస్వామిలపై అగ్రకులానికి చెందిన వారు దాడి చేశారన్నారు. దీంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి కాటూరు వైద్యశాల, గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధితుడు యువకుల శరత్ తండ్రి బాబు మాట్లాడుతూ గతంలో కూడా ఇదే తరహాలో దాడి చేశారని, పోలీసులు, ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు చిన్నం డేవిడ్ విలియమ్స్, బండ్లమూడి స్టాలిన్, బత్తుల అనిల్, కాంతారావు, మోపర్తి శ్రీను, చిన్న, శామ్యూల్, డి.ప్రసాద్, ఆర్.కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

నాగమల్లేశ్వరరావుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ పరామర్శ

గోరంట్ల, న్యూస్‌టుడే: గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మన్నవ గ్రామ సర్పంచి నాగమల్లేశ్వరరావును యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మంగళవారం పరామర్శించారు. దాడికి సంబంధించిన విషయాలను నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ వైకాపాలో బలమైన నాయకులు, కార్యకర్తలను అక్రమ కేసులతో జైల్లో పెట్టేందుకు చూస్తున్నారన్నారు. నాగమల్లేశ్వరరావుపై దాడి దారుణమన్నారు.

◇ నియంత్రిక చెంత.. ప్రమాదం చింత..

మల్లారెడ్డి నగర్‌లో ఇస్కాన్ మందిరానికి వెళ్లే దారిలో ఇండియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న విద్యుత్తు నియంత్రిక వద్ద ఫ్యూజ్ బాక్స్‌కు మూత లేకపోవడం, చేతికి అందే ఎత్తులో ఉండడంతో ప్రమాదకరంగా పరిణమించింది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నియంత్రిక దగ్గర కూతవేటు దూరంలోనే పాఠశాల ఉంది. రోడ్డు అంచుకు వెళ్తే ఫ్యూజ్ బాక్స్‌కు తగిలి ప్రమాదం బారిన పడే అవకాశముంది. అధికారులు స్పందించి ఫ్యూజ్ బాక్స్‌ను పైకి జరిపి రక్షణ ఉండేలా ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

◇ బారికేడ్ పెడితే సరా.. మూత అమర్చరా..

శ్రీనగర్ ప్రధాన రహదారిలో ఓ మ్యాన్‌హోల్ మూత విరిగింది. కొత్తది అమర్చేందుకు తీసుకొచ్చి.. రోడ్డుపై వదిలేశారు. రోడ్డుపై ఉంచిన మ్యాన్‌హోల్ మూతతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతుండడంతో స్థానికంగా ఉన్న బారికేడ్‌ను మ్యాన్‌హోల్ వద్ద ఉంచారు. నగరపాలక సంస్థ అధికారులు త్వరితగతిన మూతను అమర్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు, వాహన చోదకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గోరంట్ల**

◇ నిర్మిస్తారా.. అలాగే వదిలేస్తారా..

రెడ్డిపాలెం శ్మశానవాటిక నుంచి మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డుకు వెళ్లే మార్గంలోని చప్టాకు ఇరువైపులా కొంతమేర రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. రెండు నెలల కిందట చప్టా పనులు పూర్తయ్యాయి. నెలలు గడుస్తున్నా ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మించకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు, వాహనచోదకులు అంటున్నారు. త్వరితగతిన రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గోరంట్ల**

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గుంటూరు విద్యుత్తు: టౌన్-2 సబ్ డివిజన్ పరిధిలో లైన్ల మరమ్మతులు చేస్తున్నందున విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ గురవయ్య తెలిపారు. దీనివల్ల బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎస్వీఎన్‌కాలనీ, తారకరామనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

'వారికి నియామక ఉత్తర్వులు జారీ చేయలేదు'

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వేతనాల బకాయిలు చెల్లించాలని జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఆందోళన నిర్వహించిన సిబ్బందికి పొరుగు సేవల విధానంపై నియామక ఉత్తర్వులు జారీ చేయనందున వారికి జీతభత్యాలు చెల్లించడం లేదన్న ప్రశ్న ఉత్పన్నం కాదని జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు ఓ ప్రకటనలో తెలిపారు. సిబ్బంది ఆందోళనకు సంబంధించి మంగళవారం వచ్చిన కథనాలపై సీఈవో స్పందించారు. జిల్లా పరిషత్ కార్యాలయం పరిధిలోని కార్యాలయాలను శుభ్రపర్చేందుకు, రాత్రి కాపలాదారులుగా నలుగురు సిబ్బందిని తాత్కాలికంగా రోజువారీ కూలీ పద్ధతిపై, ఎటువంటి నోటీసు, ముందస్తు సమాచారం తెలపకుండా విధుల నుంచి తొలగించడానికి జడ్పీ యాజమాన్యానికి పూర్తి హక్కులు ఉన్నాయన్నారు. వారికి ఏప్రిల్, 2023 నుంచి మార్చి, 2024 వరకు రోజువారీ కూలీ చెల్లించారన్నారు. కాల పరిమితి ముగిసిందని తెలిపి, అనంతరం వీరికి ఎటువంటి నియామక ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా ఆడిట్ శాఖ నిర్వహించిన జడ్పీ ఆర్థిక లావాదేవీలపై సిబ్బందికి చెల్లించిన నిధులపై అభ్యంతరం నమోదు చేయడంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి నియామక ఉత్తర్వులు జారీ చేయలేదని వివరించారు.

మూడు గ్రామాలకు రహదారి అనుసంధానం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని ఆ రహదారి మూడు శాసనసభ నియోజకవర్గాల పరిధిలోనిది. తాడికొండ నియోజకవర్గం లాం అడ్డరోడ్డు నుంచి తాతిరెడ్డిపాలెం, గుంటూరు గ్రామీణ తూర్పు మండలం జొన్నలగడ్డ గ్రామం మీదుగా పొన్నూరు నియోజకవర్గంలోని వెనిగండ్ల గ్రామం వరకు ఉంటుంది. సుమారు పది కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బీ రహదారి నిర్మించేందుకు గత వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయిదేళ్లలో లాం అడ్డరోడ్డు నుంచి తాతిరెడ్డిపాలెం గ్రామం పొలిమేర వరకు..

జొన్నలగడ్డ గ్రామం ప్రధాన రహదారిలో వేసిన తారు రోడ్డు

జొన్నలగడ్డ గ్రామంలోని ఎస్సీ కాలనీ దాటిన తర్వాత నుంచి వెనిగండ్ల గ్రామం పొలిమేర వరకు మాత్రమే నిర్మించారు. గుత్తేదారుకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో.. జొన్నలగడ్డ గ్రామంలో, వెనిగండ్ల ఎస్సీ కాలనీ నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు రోడ్డు నిర్మించకుండా వదిలేయడంతో రెండు గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రెండు గ్రామాల్లో అసంపూర్తిగా వదిలేసిన రోడ్ల నిర్మాణాలను ఇటీవలే గుత్తేదారు నిర్మించారు. దాంతో మూడు గ్రామాలకు రహదారి అనుసంధానం పూర్తి చేయడంతో రాకపోకలు సాగించేందుకు వీలు ఏర్పడినందుకు గ్రామస్థులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుంతలను పూడ్చడంతో పాటు అసంపూర్తిగా ఉన్న రోడ్లను సైతం కూటమి ప్రభుత్వం దశలవారీగా పూర్తి చేస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతున్నాయి.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

కళాశాలల వద్ద పోలీసు అధికారులు, శక్తి బృందాలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో మంగళవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పశ్చిమ డీఎస్పీ అరవింద్, మహిళా పోలీసుస్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐలు గంగా వెంకటేశ్వర్లు, ఆరోగ్యరాజు, నజీర్‌బేగ్, నారాయణ, కృష్ణయ్య, ఎస్సైలు తమ సిబ్బందితో నగరంపాలెం, అరండల్‌పేట, పట్టాభిపురం పరిధిలోని కళాశాలల వద్ద డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు చేశారు. మైనర్ డ్రైవింగ్, నంబర్‌ప్లేట్‌లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. విద్యార్థులు, మహిళలు, యువతుల భద్రతకు ప్రత్యేక దృష్టి సారించామని డీఎస్పీలు అరవింద్, శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా, అల్లర్లు చేసినా, అమ్మాయిలను, విద్యార్థినులను ఏడిపించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'వైకాపా అయిదేళ్ల పాలన నరకం'

కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో ప్రజలు నరకం చూడాల్సి వచ్చిందని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి విమర్శించారు. 31వ డివిజన్‌లోని ఏటీ అగ్రహారంలో 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, మంచి పనులతో రూపొందించిన కరపత్రాలు అందజేసి వివరించారు. ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు గుర్తించామన్నారు. అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులు పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వరరావు, దాసరి జ్యోతి, దాసరి రమణ, గొర్ల శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజావసరాల దృష్ట్యా సమ్మె విరమించండి : మేయర్ వినతి

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు నమస్కరించి మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ఇంజినీరింగ్ విభాగం కార్మికులు సమ్మె విరమించి విధుల్లోకి రావాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. మంగళవారం ఆయన తక్కెళ్లపాడు హెడ్ వాటర్‌వర్క్స్‌లో నీటి శుద్ధి కేంద్రాలు పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న కార్మికుల నిరసన శిబిరం వద్దకు వెళ్లి మాట్లాడారు. సమ్మె కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకూడదన్నారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని, ఇప్పటికే పురపాలకశాఖ మంత్రి నారాయణ ఈ సమస్యపై దృష్టి పెట్టారని తెలిపారు. కార్మికులు సమ్మెలో ఉన్నందున తాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఉండవల్లి నుంచి ముడి నీరు సరఫరా, ఫిల్టరేషన్‌కి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి


సాయి సందీప్ (పాత చిత్రం)

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రేమ వ్యవహారం కారణంగా ఎలుకల మందు తిని ఆత్మహత్యకు యత్నించిన యువకుడు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. వసంతరాయపురానికి చెందిన భీమవరపు సాయి సందీప్ (25) డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. అతడి తల్లిదండ్రులు కొన్నాళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుంచి ఆయన వసంతరాయపురంలోని మేనత్త ఈశ్వరి వద్ద నివాసం ఉంటున్నాడు. ప్రేమ వ్యవహారం కారణంగా ఈనెల 13న ఎలుకల మందు తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బాబాయ్ రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

23 సిలిండర్లు సీజ్

పట్టుకున్న సిలిండర్లను చూపుతున్న సీఎస్‌డీటీ ఖాదర్ బేగ్

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వ్యాపార అవసరాలకు గృహ వినియోగ సిలిండర్లను వినియోగిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం అరండల్‌పేటలోని పలు ప్రాంతాల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. అరండల్‌పేట నాలుగో లైనులోని రెండు టిఫిన్ సెంటర్లను తనిఖీ చేయగా.. అక్కడ గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను వినియోగించడాన్ని అధికారులు గుర్తించారు. రెండు టిఫిన్ సెంటర్లలో 7 గృహ వినియోగ సిలిండర్లు, పరిమితికి మించి నిల్వ ఉన్న 16 కమర్షియల్ సిలిండర్లను సీజ్ చేశారు. నిర్వాహకులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ డీటీ ఖాదర్‌బేగ్ తెలిపారు. అల్పాహార దుకాణాల్లో గృహ వినియోగ సిలిండర్లు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, అలా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిమితికి మించి కమర్షియల్ సిలిండర్లను కూడా టిఫిన్ సెంటర్లలో ఉంచరాదని సూచించారు. తనిఖీల్లో వీఆర్వో కోకిలరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ పరిధిలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ఇంజినీరింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ, చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం తక్కెళ్లపాడు ప్రధాన తాగునీటి శుద్ధి కేంద్రం, నల్లచెరువు, అరండల్‌పేట ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండవల్లి నుంచి ముడి నీటి సరఫరా, ఫిల్టరేషన్‌కు సమస్యలు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రణాళిక కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు.. : వర్షాకాలం దృష్ట్యా డ్రెయిన్లలో పూడికతీత పనులు చేట్టాలని, వాటిపై ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలిస్తున్నా కొంతమంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. నల్లచెరువు ప్రధాన రోడ్డులో ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్‌పై ఆక్రమణల వల్ల పూడిక తీయడం వీలుకావడం లేదన్నారు. వాటిని తొలగించడంలో నిర్లక్ష్యంగా ఉన్న 57, 58 వార్డు సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులకు షోకాజ్ నోటీసులివ్వాలని ఆదేశించారు. అరండల్‌పేట నాలుగో లైన్‌లో పార్కు వద్ద ప్రధాన రోడ్డును ఆక్రమించిన వ్యాపారులపైనా ఆగ్రహం వ్యక్తంచేశారు. 142 వార్డు సచివాలయం ప్రణాళిక కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేసి, యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో కమిషనర్ వెంట సీపీ రాంబాబు, డీఈఈ రమేష్‌బాబు, కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, ఎం.శ్రీవల్లి, ఉన్నారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితుడు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మహిళ హత్య కేసులో నిందితుడిని నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సత్తెనపల్లికి చెందిన పద్మావతి నాలుగు రోజుల క్రితం పలకలూరు రోడ్డులోని ఓ ప్రైవేటు కళాశాల మహిళా వసతి గృహం సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం విదితమే. ఆమె మృతి చెందడానికి కారణం వివాహేతర సంబంధమేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. పీసపాడుకు చెందిన సత్యనారాయణరెడ్డి ఆమెతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. దీంతో ఆమె పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేసింది. ఆయన తల్లిని అత్త అని పిలవడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయాడు. దీంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయానికి వచ్చాడు. పద్మావతి గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలడంతో సత్యనారాయణరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

(c) eenadu



ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యుంటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిఫాల్ట్‌గా అదృశ్యమవుతాయి. ముమ్ముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!

అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్స్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతోంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు ".onion" డొమైన్లను వాడుకుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరపున వెబ్ పేజీలను శోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

ఈనాడు its@eenadu.in

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర.. 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్.. ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా

ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

- చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
- డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?

తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్

- నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) నూతన ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు బాధ్యతలు స్వీకరించారు? (సుప్రీంకోర్టులో రెండో సీనియర్ న్యాయమూర్తిని ఈ పదవికి భారత రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.) **జ:** జస్టిస్ సూర్యకాంత్
- అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవాన్ని

మాదిరి ప్రశ్నలు

ఐక్యరాజ్యసమితి ఏటా ఏ రోజున నిర్వహిస్తుంది? ('ది ఇంపార్టెన్స్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ ఇన్ వన్ హెల్త్' అనే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు.) **జ:** మే 12

- విరాట్ కోహ్లీ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. కోహ్లీ టెస్ట్ కెరీర్‌లో అత్యధిక స్కోరు ఎంత? (2019లో దక్షిణాఫ్రికాపై ఈ స్కోరు చేశాడు. 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించాడు. తన ఖాతాలో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.) **జ:** 254
- బ్రహ్మోస్ క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల ఎక్కడ ప్రారంభించారు? (రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఈ కేంద్రం ఏటా 80–100 బ్రహ్మోస్ క్షిపణులను తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.) **జ:** లఖ్‌నవూ

మరింత సమాచారం

మాక్ కౌన్సెలింగ్ 2025
ఐసెట్
నీట్

సత్వర గణనకు సరళ మార్గాలు!

ఒక సంఖ్య మరో సంఖ్యను శేషం లేకుండా భాగించగలుగుతుందో లేదో వేగంగా, సులభంగా తెలుసుకోవడానికి ఉపయోగపడే పద్ధతులే భాజనీయత సూత్రాలు. ఇవి భాగించే ప్రక్రియను చేయకుండానే సంఖ్య లక్షణాలను బట్టి భాజనీయతను నిర్ధారిస్తాయి. ప్రధాన కారణాంకాలను కనుక్కోవడానికి, భిన్నాలను సరళీకరించడానికి, సత్వర గణనకు సాయపడతాయి. ఈ సూత్రాలను నేర్చుకోవడం వల్ల సంఖ్యల నిర్మాణంపై మంచి అవగాహన ఏర్పడుతుంది. అభ్యర్థులు సూత్రాల్లోని తర్కాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. వీలైనన్ని ఎక్కువ ఉదాహరణలను ప్రాక్టీస్ చేయాలి. ప్రతి సూత్రాన్ని తరచూ రివిజన్ చేసుకోవాలి.



జనరల్ స్టడీస్
అరిథ్‌మెటిక్

భాజనీయతా సూత్రాలు

★ భాజనీయతా సూత్రాలు ఉపయోగించడం ద్వారా భాగహారం చేయకుండానే ఆప్షన్స్ ఎలిమినేషన్ పద్ధతిలో సరైన జవాబును సులభంగా గుర్తించవచ్చు.

⇒ చివరి అంకె/అంకెల ఆధారంగా ⇒ 2, 5, 10, 4, 8 కి సంబంధించిన భాజనీయతా సూత్రాలు.

A) 2 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్య చివర ఒకట్ల స్థానంలో 0, 2, 4, 6, 8 ఉండాలి.

ఉదా: 2452 2456 2468 1234

B) 5 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్య చివర ఒకట్ల స్థానంలో 0 లేదా 5 ఉండాలి.

ఉదా: 12345 14560

C) 10 భాజనీయతా సూత్రం

ఒక సంఖ్య చివర ఒకట్ల స్థానంలో '0' మాత్రమే ఉండాలి.

ఉదా: 123450

D) 4 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్యలో చివరి రెండు అంకెలు 4తో భాగించబడాలి లేదా చివరి రెండు అంకెలు '00'లు ఉండాలి.

ఉదా: 1232 6700 4568 6840

E) 8 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్యలో చివరి మూడు అంకెలు 8తో భాగించబడాలి లేదా చివరి మూడు అంకెలు '000'లు ఉండాలి.

ఉదా: 123456 123000 78640

⇒ అంకెల మొత్తం ఆధారంగా ⇒ 3, 9 భాజనీయతా సూత్రాలు.

F) 3 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్య అంకమూలం 3, 6, 9 అవ్వాలి.

ఉదా: ఎ) 12345

అంకమూలం = 1 + 2 + 3 + 4 + 5 = 15

⇒ 1 + 5 = 6

అంకమూలం '6' కాబట్టి 12345 అనేది 3 తో భాగించబడుతుంది.

బి) 45723

G) 9 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్య అంకమూలం '9' అవ్వాలి.

ఉదా: 45,225

★ అంకమూలం = 9 కాబట్టి ఇది 9 తో భాగించబడుతుంది.

H) 11 భాజనీయతా సూత్రం

★ ఇచ్చిన సంఖ్యలో సరి స్థానాల్లోని అంకెల మొత్తం, బేసి స్థానాల్లోని అంకెల మొత్తానికి సమానం లేదా వాటి భేదం 11 గుణిజం అయితే ఆ సంఖ్య 11తో భాగించబడుతుంది.

a b c d e f

a + c + e = b + d + f లేదా

(a + c + e) – (b + d + f) అనేది 11 గుణిజం అవ్వాలి.

ఉదా: 1) 1 5 3 1 5 3 (9, 9)

2) 5 2 4 2 0 5 (9, 9)

3) 7 4 5 2 5 (6, 17)

భేదం = 17 – 6 = 11

నోట్: పోటీ పరీక్షల దృష్ట్యా 11, 9, 3 చాలా ముఖ్యం.

I) 6 భాజనీయతా సూత్రం

★ ఒక సంఖ్య 2, 3 లతో భాగించబడాలి.

J) 7 భాజనీయతా సూత్రం

★ ఇచ్చిన సంఖ్యలో ఒకట్ల స్థానంలోని అంకెను రెట్టింపు చేసి, మిగిలిన సంఖ్య నుంచి తీసివేస్తూ వెళ్లాలి. చివరికి 0 లేదా 7 గుణిజం రావాలి.

ఉదా: 763 ⇒ 76
–6
70 ఇది 7 గుణిజం.

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 4 తో భాగించబడని సంఖ్య?
   1) 24432 2) 35628 3) 15630 4) 68640

వివరణ: 3వ ఆప్షన్ 15630 లో చివరి 2 అంకెల సంఖ్య 30 అనేది 4 తో భాగించబడదు. **జ: 3**

2. 23,474 అనే సంఖ్య కింది వాటిలో వేటితో భాగించబడుతుంది?
   1) 2, 3 2) 2, 4 3) 2, 11 4) 2 మాత్రమే

వివరణ: 23,474 లో చివరి అంకె 4 కాబట్టి 2 తో భాగించబడుతుంది.

2 3 4 7 4 (10, 10)

సరిస్థానాల్లోని అంకెల మొత్తం = బేసి స్థానాల్లోని అంకెల మొత్తం

కాబట్టి '11'తో భాగించబడుతుంది. **జ: 3**

3. 5x793x4 అనే సంఖ్యను 3 నిశ్శేషంగా భాగిస్తే x గరిష్ఠ విలువ?
   1) 9 2) 7 3) 4 4) 3

వివరణ: 5x793x4 అంకమూలం

5 + x + 7 + 9 + 3 + x + 4 = 28 + 2x

= 1 + 2x

గరిష్ఠ విలువ 7.

1 + 2(7) = 15

దీన్ని 3 తో భాగించవచ్చు.

1 + 5 = 6 **జ: 2**

4. 348★471 అనేది 9తో నిశ్శేషంగా భాగించబడితే, 'a' కనిష్ఠ సహజ సంఖ్య ఎంత?
   1) 0 2) 3 3) 6 4) 9

వివరణ: 348★471 అంకమూలం

3 + 4 + 8 + ★ + 4 + 7 + 1 = 9 + ★

★ స్థానంలో '0' లేదా 9 రాయవచ్చు. అయితే '0' సహజ సంఖ్య కాదు కాబట్టి జవాబు '9'. **జ: 4**

5. ఒక పది అంకెల సంఖ్య 54726x79y6 ను 72 నిశ్శేషంగా భాగిస్తుంది. అయితే y కనిష్ఠ విలువకు 5x - 3y విలువ ఎంత?
   1) 16 2) 15 3) 14 4) 13

వివరణ: ఇచ్చిన సంఖ్య 72తో భాగించబడాలంటే 8, 9 లతో భాగించబడాలి.

8... భాజనీయతా సూత్రం ప్రకారం ఇచ్చిన సంఖ్యలో చివరి 3 అంకెలు 9y6ను 8తో భాగించాలంటే y = 3 ఉండాలి.

9... భాజనీయతా సూత్రం ప్రకారం ఇచ్చిన సంఖ్య అంకమూలం 5 + 4 + 7 + 2 + 6 + x +7 + 9 + 3 + 6 = 49 + x

x = 5 అయినప్పుడు మాత్రమే అంకమూలం 9 అవుతుంది.

అడిగిన ప్రశ్న 5x – 3y

= 5(5)–3(3) = 25–9 = 16 **జ: 1**

రచయిత: పిరాది నరేష్

ప్రాక్టీస్ బిట్స్

1. కింది వాటిలో 11 తో భాగించబడేది?
   1) 59609 2) 45332 3) 23581 4) 44433
2. 8A5146B అనే సంఖ్య 88 తో నిశ్శేషంగా భాగించబడుతుంది. అయితే A^B విలువ ఎంత?
   1) 27 2) 81 3) 64 4) 12
3. మూడంకెల సంఖ్యలు abc, cab, bca ల మొత్తం కింది వాటిలో దేంతో భాగించబడదు?
   1) 37 2) 3 3) 31 4) a + b + c
4. 823p2q అనే 6 అంకెల సంఖ్య 7, 11, 13 లతో భాగించబడుతుంది. అయితే p - q =?
   1) 8 2) 5 3) 11 4) 3
5. x యొక్క ఏ విలువకు 46393x8 అనే సంఖ్య 11 తో నిశ్శేషంగా భాగించబడుతుంది?
   1) 7 2) 2 3) 5 4) 3

సమాధానాలు: 1-1; 2-2; 3-3; 4-2; 5-4.

గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. 517x324 అనే సంఖ్య 12 తో భాగించబడాలంటే x కనిష్ఠ విలువ?
   1) 0 2) 2 3) 1 4) 3
2. 8439x53 అనే ఏడంకెల సంఖ్య 99 తో భాగించబడాలంటే x విలువ?
   1) 6 2) 4 3) 3 4) 9
3. ఒక సంస్థ ఒక క్రికెట్ టీంలోని 11 మంది ఆటగాళ్లకు 10x + y టీషర్టులు కొనుగోలు చేసింది. మళ్లీ తిరిగి 10y + x టీషర్టులు కొనుగోలు చేసింది. వాటిని వారందరికీ సమంగా పంచితే, మిగిలిన టీషర్టులు ఎన్ని?
   1) 0 2) 1 3) 2 4) 3
4. $N = 9^9$ అయితే N ను భాగించే కచ్చితమైన ఘన కారణాంకాలు ఎన్ని?
   1) 6 2) 7 3) 4 4) 5

సమాధానాలు: 1-2; 2-2; 3-1; 4-2.

(c) eenadu

22, 23 తేదీల్లో ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్

తుమ్మలపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 22, 23వ తేదీల్లో తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సీఆర్‌డీఏ కమిషనర్ కార్యాలయం మంగళవారం తెలిపింది. రోజుకు 35 మంది నుంచి దరఖాస్తులను స్వీకరించి 70 మంది పాస్‌పోర్టులు జారీ చేయనున్నారు. దీని కోసం passportindia.gov.in అధికారిక వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివరాలకు గ్రామాల్లోని సీఆర్‌డీఏ వెల్ఫేర్ ఆఫీసర్లను లేదా సీఆర్‌డీఏ సీనియర్ లైజ్ హెడ్ స్పెషలిస్ట్ శంకర్‌ను 98484 24207 నంబరులో సంప్రదించవచ్చు. సాధారణ పాస్‌పోర్ట్ (మొదటిసారి) దరఖాస్తు చేసేందుకు ఆధార్ కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రంతో పాటు 10వ తరగతి సర్టిఫికెట్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, టీసీ, బ్యాంకు పాస్ పుస్తకాల్లో ఏదో ఒకటి తీసుకురావాల్సి ఉంటుంది.

అమ్మవారి దర్శనానికొచ్చే భక్తులకు ఇబ్బందులున్నాయా?

ఈనాడు ఈతోడు

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆలయమైన విజయవాడ దుర్గగుడికి నిత్యం వేల సంఖ్యలో భక్తులొస్తుంటారు. ఏటా కనీసం కోటిన్నర మందికి పైగా భక్తులు దేశవిదేశాల నుంచి తరలివస్తున్నారు. తాజాగా ఆలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు వారి సమస్యలను దుర్గగుడి ఈవో వి.కె. శీనానాయక్ దృష్టికి తీసుకురావొచ్చు. ప్రధానంగా దర్శనాల వ్యవస్థ, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం, క్షౌరశాల, కేశఖండనశాల, చెప్పుల స్టాండు, సెల్‌ఫోన్ కౌంటర్లు, స్నానఘాట్లు, ఆలయ ఉచిత బస్సుల సహా వేటికి సంబంధించిన సమస్యలున్నా ఈవో దృష్టికి తీసుకు రావొచ్చు. దిగువ ఇచ్చిన ఫోన్ నంబరుకు నిర్దేశిత సమయంలో ఫోన్ చేసి మీ సమస్యను తెలియజేస్తే.. ఆలయ ఈవో పరిష్కారాన్ని చూపిస్తారు. **- ఈనాడు, అమరావతి**

దుర్గగుడి ఈవో శీనానాయక్‌తో ఫోన్ఇన్ నేడు

73374 44081 | తేదీ: బుధవారం 16.7.2025 | సమయం: ఉదయం 11 నుంచి 12 వరకు

అనర్హులకు పట్టా.. తేలని చిట్టా..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం -న్యూస్‌టుడే, గుడివాడ

పెడనలోని జగనన్న లేఅవుట్

గత ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేయాల్సిన ఇళ్ల పట్టాలను పెద్దఎత్తున అనర్హులకు కట్టబెట్టారు. జగనన్న కాలనీల్లోని ప్రతి లేఅవుట్‌లోనూ 20 శాతం స్థలాలు అర్హత లేని వారి వశమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వాటిల్లో అనర్హులెవరనేది తేల్చేందుకు సర్వే చేపట్టింది. అధికారుల డొల్ల సర్వేతో అనర్హులను పూర్తి స్థాయిలో గుర్తించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

6 మండలాల్లో అనర్హులే లేరట: జిల్లాలో ఇప్పటివరకు జరిగిన సర్వేలో బాపులపాడు మండలంలో 4817 ప్లాట్లు ఉంటే 616 మంది అనర్హులున్నారని గుర్తించారు. పెడన, నందివాడ, మొవ్వ, పమిడిముక్కల, ఉయ్యూరు మండలాల్లో అనర్హులే లేరని నమోదు చేశారు. బంటుమిల్లి, కృత్తివెన్ను, ఉంగుటూరు, పామర్రు, మోపిదేవి మండలాల్లో ఒక్కొక్కరే అర్హతలేని వారని నిర్ధారించడం గమనార్హం. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లకుండా సర్వే చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో వీఆర్వోల చేతుల మీదుగా స్థలాలు పొందినవారు, అప్పటి పాలకుల అనుచరులు.. పాలకుల బినామీలపైన తీసుకున్న ప్లాట్లను ఇంకా గుర్తించకపోవడం విడ్డూరం.

అధికారులు బురిడీ: వైకాపా సర్కార్ 2020 డిసెంబరులో మొదటిసారి 'పేదింటి మహిళల పేరిట ఇంటి పట్టాలు పంపిణీ చేసింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సైతం కొందరికి స్థలాలు ఇచ్చారు. ఇలా జిల్లాలో 90,504 ప్లాట్లు మంజూరు చేశారు. అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులనే ఉద్దేశంతో ఒకే ఇంట్లో ఇద్దరు- ముగ్గురికి కూడా భూమి కట్టబెట్టారు. మరికొందరు అనధికారికంగా కొనుగోలు చేసి రెండు మూడు అంతస్తుల నిర్మించుకున్నారు. ఇల్లు కట్టుకొని, అధికారికంగా స్థలం కొనుగోలు చేసిన వ్యక్తి అధికారుల వద్దకు వస్తున్నారనగానే గతంలో పట్టా పొందిన లబ్ధిదారుడిని పిలిపించి అసలైనవారే ఉన్నారని పేద వ్యక్తిని నమోదు చేసుకునేలా బురిడీ కొట్టిస్తున్నారు. రెవెన్యూ అధికారుల చేతులు తడుపుతుండడంతో చూసీచూడనట్టు వదిలేస్తున్నారని సమాచారం.

★ బాపులపాడు మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలం పొందిన వ్యక్తికి మూడు అంతస్తుల భవనం ఉన్నా వైకాపా నాయకుల అండతో స్థలం పొందారు. ★ కానుమోలులో అప్పటికే ప్రభుత్వం ద్వారా ఇంటి రుణం పొందిన వ్యక్తికి పట్టాలు ఇచ్చారు. ★ గూడూరు మండలంలో 23 మంది అనర్హులను గుర్తించగా అందరికీ ఇది వరకే ఇళ్లు ఉన్నా స్థలాలు కట్టబెట్టారు.

ఇదీ జిల్లా పరిస్థితి..

పట్టాలు పొందినది:	90,504
అర్హులు	: 89,669
అర్హులని నిర్ధారించింది	: 835
ఖాళీగా ఉన్న ప్లాట్లు	: 54,574

ఈనెల 20 వరకు గడువు ఇచ్చాం

-చంద్రశేఖరరావు, ఇన్‌ఛార్జి జేసీ

జిల్లాలో ఈ నెల 20వ తేదీలోపు పూర్తిస్థాయిలో సర్వే చేసి అనర్హుల వివరాలు తెలపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. తహసీల్దార్, ఆర్‌ఐ, సర్వేయర్, వీఆర్వోలతో ఏర్పాటైన బృందాలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి విచారించి అనర్హుల వివరాలు త్వరితగతిన నమోదు చేయాలని గట్టిగా చెప్పాం.

అందని నీరు.. శివారు కన్నీరు!

ఎండిపోతున్న పొలాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

బందరు మండలం పోతేపల్లి పరిధిలో మోటారు ఇంజిన్‌తో పొలానికి నీరు అందిస్తున్న రైతులు

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ముందస్తుగా కాలువలకు నీరు వదలడంతో అన్నదాతలు సాగుకు సమాయత్తమయ్యారు. అయితే కొన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, విడుదల చేసిన నీటిని ఎగువన ఉన్న రైతులు కాలువలకు అడ్డుకట్ట వేసి వినియోగించుకోవడంతో శివారు ప్రాంతాలకు నీరు అందక పలువురు అవస్థలు పడాల్సి వస్తోంది. ఓ పక్క వచ్చిన నీటితోనే నాట్లు వేస్తుంటే మరో ప్రాంతంలో ఎండిపోతున్న నారుమళ్లు, వెద పొలాలు చూసి రైతులు ఆవేదన చెందుతున్నారు.

అడ్డంకులు తొలగేనా.. బందరు కాలువ కింద కంకిపాడు, వీరంకి, నిడుమోలు, బందరు సెక్షన్లు ఉన్నాయి. వీటి పరిధిలోని కాలువల ద్వారా ఆయా మండలాలకు సాగు, తాగునీరు అందుతోంది. ఈ కాలువ వెంబడి పలు చోట్ల గట్టు ఆక్రమణలకు గురై కుంచించుకుపోవడంతో ఇప్పటికీ నీటి ప్రవాహం తక్కువగా ఉంటోంది. మరో ప్రధానమైన రైవస్ కాలువ గుడ్లవల్లేరు లాకుల వద్ద నుంచి పలు అనుబంధ కాలువల ద్వారా ఆయా మండలాలకు నీరు సరఫరా అవుతోంది. బంటుమిల్లి కాలువ కింద పెడన, గుడ్లవల్లేరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల పరిధిలోని వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. ఆయా ప్రధాన కాలువల నుంచి ఉప కాల్వలకు నీరు విడుదల చేస్తున్నా తక్కువ నీటిమట్టం ఉండటంతో వదిలిన నీటిని ఎగువ ప్రాంతాల్లో ఉన్న రైతులు మోటార్లతో పెట్టుకుని సాగు చేసుకుంటుంటే బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల కర్షకులు మాత్రం నీటి కోసం ఆందోళన చెందుతున్నారు. ★ బందరు కాలువకు వచ్చే నీటిని వీరంకి లాకుల వద్ద నుంచి ఎగువ ప్రాంత రైతులే ఎక్కువ శాతం వినియోగించుకుంటున్నారని, కాలువ దిగువ ప్రాంతంలోని వారు వాపోతున్నారు. దిగువ ప్రాంతానికి రావాల్సినంత నీరు అయినా సక్రమంగా వస్తుందో లేదోనని ఆవేదన చెందుతున్నారు. ★ రైవస్ కాలువ పరిధిలోని గుడ్లవల్లేరు లాకులకు నీరు అంతంత మాత్రంగా చేరుతుంది. వచ్చిన నీరు వచ్చినట్టు ఎగువన ఉన్న ప్రాంతాల వారు వాడేసుకుంటున్నారని దిగువ రైతులు వాపోతున్నారు. ★ రామరాజుపాలెం చానల్ కింద పెడన, గూడూరు, బందరు మండలాల్లో పాటు పలు ప్రాంతాలకు చెందిన 45 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. వంతుల విధానంలో నీరు సరఫరా అవుతున్నా శివారు ప్రాంతాలకు ఇంకా అందని పరిస్థితి. పామర్రు హెడ్ రెగ్యులేటర్ నుంచి 500 క్యూసెక్కుల నీరు వదిలితే తప్ప శివారు ప్రాంతాలకు నీరు చేరదు. ★ కేఈబీ చానల్‌పై అవనిగడ్డ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల ఆయకట్టు ఉంది. దీని పరిధిలో అలస్యంగా నాట్లు వేస్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలోని సమస్యలను పరిష్కరించి శివారు వరకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

వరిసాగు : 1,62,123 హెక్టార్లు	
ఇప్పటి వరకు సాగైంది : 10,676	
వెద పద్ధతిలో వేసినది : 20,657	
నారుమళ్లు : 3,687 హెక్టార్లు	

కాలువ	నీటి విడుదల
కేఈబీ	1,507
బందరు	2,114
ఏలూరు	1,511
రైవస్	5,017
మొత్తం	10,149

(క్యూసెక్కుల్లో)

నదుల అనుసంధాన ఆలోచనకు ఆద్యుడు కేఎల్ రావు

విజయవాడ(విద్యాధరపురం), న్యూస్‌టుడే: నదుల అనుసంధాన ఆలోచనకు ఆద్యుడు కేఎల్ రావు అని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కేంద్ర మాజీ మంత్రి కేఎల్ రావు జయంతి పురస్కరించుకుని విజయవాడ దుర్గాఘాట్ సమీపంలోని ఆయన సమాధి వద్ద విగ్రహానికి మంగళవారం మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జునసాగర్, హీరాకుడ్ వంటి బహుళార్థక సాధక ప్రాజెక్టుల రూపకల్పనలో కేంద్ర మంత్రిగా నాడు ఆయన కృషి చిరస్మరణీయం అన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారన్నారు. తెదేపా పాలనలో నదుల అనుసంధాన ప్రక్రియకు రూ.1300 కోట్లు వెచ్చించి పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో గోదావరి, కృష్ణానదులను కలిపామన్నారు. ఈ పథకంతో రూ.90 వేల కోట్ల సంపదను సృష్టించిన ఘనత తెదేపాకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ఇంజినీర్లను ప్రభుత్వం తరపున సత్కరించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవబోయిన వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ అడ్మిన్ శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

కేఎల్ రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు

పరిశ్రమల ఏర్పాటుకు సహకారం అందిస్తాం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సహకారం అందిస్తామని కలెక్టర్ బాలాజీ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా పరిశ్రమలు ఎగుమతుల మండలి ప్రోత్సాహక సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పీఎం ఎఫ్ఎంఈ పథకం ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వం ఇస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతిని సమీక్షిస్తూ పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులు సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా ప్రైవేట్ పార్క్ పాలసీ విధానాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొత్త జీవో తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా బాపులపాడు మండలం వేలూరులో 40 ఎకరాల్లో శ్రీదేవ ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు చేసిన ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులతో పరిశ్రమల ఏర్పాటుపై వర్క్‌షాప్ నిర్వహించాలన్నారు. పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వెంకట్రావు, ఎల్‌డీఎం రవీంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీటీపీఎస్‌లో తనిఖీలు...?

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఎన్టీటీపీఎస్‌లో గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యులు మంగళవారం పర్యటించి పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. ఎన్టీటీపీఎస్ మొదటి, రెండో దశల్లో ఈఎస్‌పీలు పాడవ్వడంతో కొన్ని నెలల నుంచి బూడిద రేణువులు నేరుగా జనావాసాల్లోకి చేరుకుంటున్నాయి. వీటిపై రెండేళ్లుగా స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లాయి. ఈ నేపథ్యంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ డైరెక్టర్ మురళీకృష్ణ నేతృత్వంలో గ్రీన్ ట్రిబ్యునల్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పలు దశల్లో యూనిట్లను తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ విషయంపై ఎన్టీటీపీఎస్ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. కొందరు అధికారులు సమాచారం తెలియజేయడానికి నిరాకరించారు.

నాట్లు వేస్తున్న బెంగాలీ కూలీలు

గోదారి పరవళ్లు.. మురిసిన పైర్లు

మోపిదేవి-అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రస్తుతం కేఈబీ కాలువలో గోదావరి-కృష్ణా నదుల సంగమ నీటి విడుదలతో రైతుల మోముల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. పులిచింతల నుంచి 5వేల క్యూసెక్కులు, పట్టిసీమ నుంచి 7500 క్యూసెక్కులు ప్రస్తుతం వదులుతున్నారని జల వనరుల శాఖ ఈఈ రవికిరణ్ వివరించారు. 2023-24 సీజన్‌లో స్వల్పంగా గోదావరి నీరు వచ్చిందన్నారు. 2014-19లో అధిక భాగం గోదావరి నీరు దివిసీమ రైతులను ఆదుకుంది. గోధుమవర్ణంలో ఉన్న గోదావరి నీరు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పొలాల్ని అలరిస్తోంది. దీంతో దివిసీమలోని పంటభూముల్లో వేగంగా వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాల్ని రైతులు పంటలు పండించడం ద్వారా నిరూపించనున్నారు.

కేఈబీ కాలువలో సాగునీటి ప్రవాహం

30 వరకు ప్రవేశాలకు అవకాశం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందని డీఐఈవో ఎస్.సరళ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు నిర్దేశిత ధ్రువపత్రాలతో కళాశాలలో చేరాలని ఆమె సూచించారు. ధ్రువపత్రాలు సమర్పించిన వారికి 'తల్లికి వందనం' పథకం మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. జూన్‌లోనే చేరిన వారికి ఇప్పటికే 'తల్లికి వందనం' నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయిందన్నారు. ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు తెలుగు మాధ్యమం పుస్తకాలు అందుబాటులోనికి వచ్చాయని, వీటిని త్వరలో ప్రిన్సిపాళ్లకు అందజేస్తామని తెలిపారు.

కూచిపూడి-ఐలూరు దారంతా గోతులే..

నరకానికి దగ్గర దారి..

పామర్రు-చల్లపల్లి, అవనిగడ్డ-విజయవాడ కరకట్ట రహదారిని కలిపే కూచిపూడి-ఐలూరు ప్రధాన రహదారిది. దీనిని దారి అని చెప్పుకోవడానికి వీల్లేకుండా ఉంది. మొత్తం 10 కిలోమీటర్ల దూరంలో 100 మీటర్లు కూడా బాగున్నది లేదు. గత వైకాపా పాలనలో ఈ రహదారి నిర్మిస్తామని చెప్పి శంకుస్థాపనలు చేశారే కానీ కనీసం గోతులు కూడా పూడ్చలేకపోయారు. నిత్యం పాఠశాల విద్యార్థుల ఆటోలు.. ద్విచక్ర వాహనచోదకులు ఎవరో ఒకరు ఈ దారిలో పడి గాయాలపాలవుతున్నారు. ఇటు ఉయ్యూరు, అటు మొవ్వ మండలాలకు చెందిన ఆర్‌అండ్‌బీ రహదారి దుస్థితిది. **- ఈనాడు, కృష్ణా**

శంకుస్థాపన చేశారే.. పనులు ప్రారంభించరే..!

మొవ్వ నుంచి కొండవరం, పెదముత్తేవి, కోసూరు, మల్లంపల్లి మీదుగా ఘంటసాల వెళ్లే సుమారు 15 కి.మీ ఆర్ అండ్ బీ రహదారిది. గోతులు తప్ప 100 మీటర్ల దారి కూడా సరిగ్గా లేదు. ఎత్తుపల్లాలతో..భారీ గోతులతో దారంతా అత్యంత దారుణంగా మారింది. ఈ దారిలో ప్రయాణమంటే ఆటోవాలాలు సైతం రామని ఖరాకండీగా చెప్పేస్తారు. మొవ్వ నుంచి కొండవరం వరకూ రూ.2.5కోట్లతో రహదారికి శంకుస్థాపన చేసి నెలరోజులు దాటుతున్నా ఇంకా పనులు ప్రారంభించలేదు. పెదముత్తేవి లింగమనేనివారి విశ్రాంతి మందిరం సమీపంలోని దృశ్యమిది. **- ఈనాడు, కృష్ణా**

ముస్తాబాదలో బీఐఎస్ బృందం తనిఖీలు

సీజ్ చేసిన వస్తువులతో అధికారులు

ముస్తాబాద(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా వస్తువులు విక్రయించినా.. నిల్వ చేసినా.. ప్రదర్శించినా చర్యలు తీసుకుంటామని సంస్థ విజయవాడ డైరెక్టర్ ప్రేమ్‌సజని పట్నాల హెచ్చరించారు. ముస్తాబాదలోని ఈ-కామర్స్ సంస్థలైన ఫ్లిప్‌కార్ట్, ఈ-కార్ట్, మీషో గోదాలపై బీఐఎస్ బృందం మంగళవారం దాడులు నిర్వహించింది. నాణ్యత నియంత్రణ ఉత్తర్వులు ఉల్లంఘించి బీఐఎస్ ధ్రువీకరణ లేని అనురక్షిత ఉత్పత్తులను ఆయా సంస్థలు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎలక్ట్రానిక్స్, ఎల్‌ఈడీ బల్బులు, బొమ్మలు, టేబుల్ ఫ్యాన్లతో పాటు 25 రకాల వస్తువులను సీజ్ చేశారు. బీఐఎస్ చట్టం 2016 సెక్షన్ 17కి విరుద్ధంగా ఆయా సామగ్రి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు ప్రేమ్‌సజని తెలిపారు.

నేటితో ఇంజినీరింగ్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ పూర్తి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి సంబంధించి విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ బుధవారంతో ముగియనుంది. మంగళవారం జరిగిన కౌన్సెలింగ్‌కు 434 మంది అభ్యర్థులు వచ్చి తమ ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయించుకున్నారు. ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాల్లో 1,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు పిలిచారు. ఎన్‌సీసీ విభాగంలో 162, క్రీడా విభాగంలో 112 మంది వచ్చారు. ఆర్మీ సంతతి విభాగంలో 1,00,001 నుంచి 1,50,000 ర్యాంక్ వరకు పిలవగా. . 160 మంది హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి తెలిపారు. చివరి రోజు బుధవారం 16న ఆర్మీ విభాగంలో 1,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు, దివ్యాంగులు, ఆంగ్లో ఇండియన్, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో ఒకటి నుంచి ఆఖరి ర్యాంకు వరకు అభ్యర్థులు వచ్చి ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేయించుకోవాలని తెలిపారు.

17 నుంచి పాలిసెట్‌కు తుది విడత..

రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికి ఈనెల 17వ తేదీ నుంచి తుది విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. 17 నుంచి 19వ తేదీ వరకు ఫీజు చెల్లింపు, 18 నుంచి ధ్రువీకరణ పత్రాల పరిశీలన, 18 నుంచి 20వ తేదీ వరకు ఐచ్ఛికాలు పెట్టుకోవాలి. 21న సీట్ల కేటాయింపు ఉంటుంది. 24 నుంచి 26వ తేదీ వరకు ఆయా కళాశాలల్లో విద్యార్థులు చేరాలి.

ఏసీ పేలింది..

మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక మూడో వార్డులోని మానేపల్లి టవర్స్ 4వ అంతస్తులో అద్దెకు ఉంటున్న ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ గృహంలో ఏసీ పేలడంతో జరిగిన అగ్నిప్రమాదంలో రూ.9.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి సుధాకర్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో భవనంలో బిగించిన ఏసీ పేలింది. అంతకు ముందు ఏసీ సర్వీసింగ్ చేసి, 2 గంటలు పరిశీలనలో పెట్టారు. ఆ సమయంలో ఏసీ పేలినట్లు చెప్పారు. దీంతో భవనంలో ఏర్పాటు చేసిన సీలింగ్ కాలిపోయి, ఇంటి నుంచి మంటలు, పొగ వచ్చాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

ఎగదోసే వేగం.. పడదోసే ప్రాణం

నగరంలో హడలెత్తిస్తున్న ప్రమాదాలు

ఈనాడు, అమరావతి

వాహనంతో రోడ్డెక్కితే క్షేమంగా ఇంటికి తిరిగి వస్తామన్న నమ్మకం లేదు. ఎటువైపు నుంచి ఏ వాహనం ఢీకొంటుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా ఎదుటి వ్యక్తి అజాగ్రత్త ప్రమాదానికి కారణమవుతోంది. రోడ్డు రద్దీగా ఉన్నా.. ఖాళీగా ఉన్నా.. అతి వేగంతో ద్విచక్రవాహనాలు దూసుకుపోతుంటాయి. కార్లనూ అడ్డదిడ్డంగా నడుపుతున్నారు. అసలే చాలీచాలని రోడ్లు.. నిర్లక్ష్య డ్రైవింగ్ తోడై విజయవాడలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

నిర్లక్ష్యంగా నడపడంతోనే అనర్థాలు: ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న ప్రమాదాలు అధికంగా ద్విచక్ర వాహనాల కారణంగా జరుగుతున్నాయి. ఆ తర్వాత భారీ వాహనాల వల్ల సంభవిస్తున్నాయి. తనిఖీలు చేసినప్పుడు మాత్రమే జరిమానాలు విధిస్తారు. మిగిలిన సమయాల్లో ఎవరూ పట్టించుకోరన్న ధీమా వాహనదారుల్లో నెలకొంటోంది.

ఇవే కారణాలు..

అతి వేగం:	60%
వాహనాలను అధిగమించే ప్రయత్నం	10%
తాగి నడపడం	20%
మొబైల్‌లో మాట్లాడుతూ నడపడం, బండి కండిషన్‌లో లేకపోవడం, వ్యతిరేక దిశలో నడపడం...	10%

★ యువకులు బైక్ రేసులు, ర్యాష్ డ్రైవింగ్ వంటి విన్యాసాలు చేస్తున్నారు. వీటికి ఇన్నర్ రింగ్ రోడ్డు, బీఆర్‌టీఎస్ రోడ్లు వేదికలవుతున్నాయి. చాలా మంది నిర్ణీత వయసు లేకుండానే వాహనాలను నడుపుతున్నారు. డ్రైవింగ్ లైసెన్సులూ ఉండడం లేదు.

★ సైడ్ స్టాండు అలాగే ఉంచి, బుల్లెట్ వాహనాలకు సైలెన్సర్లను తొలగించి పెద్ద శబ్దంతో ప్రమాదకరంగా నడుపుతున్నారు.

★ పరిమితి దాటేస్తున్నారు: అధిక వేగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం పరిమితిని నిర్దేశించింది. ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారులపై 80 కి.మీ, నగర పరిధిలో 60 కి.మీ వేగం వరకు వెళ్లొచ్చు. ఆటోలు అన్ని రకాల రోడ్లపై 50 కి.మీ మించకూడదు. కార్లు జాతీయ రహదారులపై 100 కి.మీ, నగర పరిధిలో 70 కి.మీ వరకు వెళ్లొచ్చు. ఈ వేగ పరిమితిని వాహనదారులు మీరుతున్నారు. స్పోర్ట్స్ బైక్‌లపై నగరంలోనే 80 నుంచి 100 కి.మీ వేగంతో దూసుకెళ్తున్నారు.

★ రెండు వారాల కిందట కృష్ణలంకకు చెందిన యువకుడు వ్యక్తిగత పనిమీద బైక్‌పై గుంటూరు వెళ్లి తిరిగి వస్తూ వారధి దాటిన తర్వాత వేగం కారణంగా అదుపు తప్పి వంతెన పైనుంచి కిందపడి చనిపోయాడు.

మూడేళ్లలో కమిషనరేట్ పరిధిలో..

	ప్రమాదాలు	మరణాలు	గాయాలు
2023	1,522	376	1,412
2024	1,343	432	1,154
25 (జూన్)	589	201	512

★ గత నెలలో రామవరప్పాడు రింగ్ వద్ద మితిమీరిన వేగం ఇద్దరు యువకుల ప్రాణాలు తీసింది. అర్ధరాత్రి రోడ్డు మీద ఎవరూ లేకపోవడంతో ఏసు (20) ద్విచక్రవాహనం నడుపుతూ రోడ్డు దాటుతున్న తనుష్‌కుమార్(22)ను ఢీకొన్నాడు. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విజయవాడ ఆసుపత్రిలో ఉన్న పినతండ్రిని చూసి తనుష్ తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

కాటేస్తే నాగు.. చేయకు జాగు..

జిల్లాలో పెరుగుతున్న పాముకాటు కేసులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

ఇటీవల అంతటా పాములు బుసలు కొడుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ సంచరిస్తూ ప్రజలను భయపెడుతున్నాయి. గతంతో పోల్చుకుంటే ఈ మధ్యన తరచుగా పాముకాటు మరణాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ పనులు సాగుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

గూడూరు సామాజిక ఆసుపత్రి

గణనీయంగా పెరుగుదల

మచిలీపట్నం సర్వజనాసుపత్రి నివేదికల మేరకు గతంలో నెలకు 5 నుంచి 10 కేసులు నమోదైతే ఇటీవల అది గణనీయంగా పెరుగుతోంది. ఒక్కో నెల 25 నుంచి 50 వరకు నమోదైన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడే ఇలా ఉందంటే జిల్లాలోని ఆసుపత్రుల్లో ఇంకెన్ని కేసులు నమోదవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా తెలుగు రాష్ట్రాల్లో 300 రకాల జాతుల సర్పాలు ఉంటాయి. వీటిలో తాచు, కట్ల పాము, రక్తపింజరి విష ప్రభావం కలవి. గతంలో తాచు, కట్లపాములు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం కొండ ప్రాంతాలకే పరిమితమయ్యే రక్తపింజర్లు జిల్లా అంతటా వ్యాపిస్తున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరదలతో కృష్ణానది ఒడ్డునున్న అవనిగడ్డ పరిసర ప్రాంతాలకు చేరుతున్నాయని పశు సంవర్ధక శాఖాధికారులు, వైద్యులు చెబుతున్నారు.

ఏడాది	నమోదైన కేసులు
2022	629
2023	784
2024	754
2025	202

(జూన్ ఆఖరు వరకు)

సిఫారసు చేస్తున్నారు

పీహెచ్‌సీల్లో ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులను బట్టి పాముకాటు మందులు అందిస్తున్నారు. కొన్నింటిలో అందుబాటులో లేక పక్కనున్న ఆసుపత్రులకు వైద్యులు సిఫారసు చేస్తున్నారు. దీంతో చికిత్స ఆలస్యమై బాధితుల ప్రాణాలు పోతున్నా సంఘటనలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణంగా 10 నుంచి 20 వైల్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. అదనంగా వాటిని అందుబాటులో ఉంచి క్షేత్ర స్థాయిలో సేవలు అందించేలా ఉన్నతాధికారులు సిబ్బందిని సన్నద్ధం చేయాలి.

అవగాహన అవసరం

ఇప్పటికీ చాలా మంది పాము కరిస్తే నాటు మందును ఆశ్రయిస్తున్నారు. పెద్దవాళ్లు చెప్పారని చదువుకున్న వాళ్లూ దాన్నే ఆచరిస్తూ ప్రమాదమన్న సంగతిని మర్చిపోతున్నారు. పాముకాటుకు గురైన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తీసుకురాకుండా జాప్యం చేయడంతో మరణాలు సంభవిస్తున్నాయి. వెంటనే తీసుకువస్తే ఎలాంటి ప్రాణాపాయం ఉండదు. దీనికి సంబంధించి కావాల్సిన చికిత్స బందరు సర్వజన ఆసుపత్రిలో అందుబాటులో ఉంది. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అందుబాటులో ఉన్నాయి

పాము కాటుకు సంబంధించిన మందులు జిల్లాలో అన్ని పీహెచ్‌సీల్లో సిద్ధంగా ఉన్నాయి. వైద్యం అందించే విషయంలో జాప్యం ఉండదు. బాధితులను సకాలంలో ఆసుపత్రికి తీసుకురాకపోవడంతోనే మరణాలు సంభవిస్తున్నాయి. ప్రజలు నాటు వైద్యాన్ని ఆశ్రయించకుండా ఆసుపత్రికి తీసుకురావాలి.

- డా.శర్మిష్ట, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి

సహనాన్ని చేతకానితనంగా భావించొద్దు : కొల్లు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : మాజీ మంత్రి పేర్ని నాని, కొందరు వైకాపా నాయకులు వ్యవహరిస్తున్న తీరును సహించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టానికి గౌరవం ఇస్తున్న తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అడ్డగోలు ఆరోపణలు చేయడం తగదన్నారు. అవినీతి సంపాదనతో రూ.కోట్లు కూడబెట్టుకున్న పేర్ని తల్లీతండ్రిని రోడ్డున పడేసి, కుమారుడితో గంజాయి వ్యాపారం చేయించి యువత జీవితాలను బుగ్గిచేశారన్నారు. తాతల కాలం నుంచి తమ కుటుంబం ఇన్‌కంటాక్స్ చెల్లించిందని, ఐదు దశాబ్దాల క్రితమే ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల్లో వందలాది మందికి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

ఉపాధి కల్పించిన ఘనత తమదన్నారు. తన సంపాదన, ఖర్చుకు సంబంధించిన ప్రతి పైసాకు లెక్క ఉందన్నారు. ఇసుకలో కమిషన్ తింటున్నారంటూ ప్రేలాపనలు సరికాదన్నారు. ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడ లేదని తాము నమ్ముకున్న రామాలయంలో ప్రమాణం చేస్తానని, తనపై చేసిన ఆరోపణలు వాస్తవమేనంటూ పేర్ని వచ్చి ప్రమాణం చేయాలంటూ సవాల్ విసిరారు. బియ్యం కేసులో గోడలు దూకి పారిపోయిన పేర్ని గుడివాడ ఘటనను కులం, మతం పేరుతో కుట్ర పూరితం చేయాలని ఇంటి నుంచి ప్రణాళికలు వేయడంపై మండిపడ్డారు. ఉప్పాల హారికకు జడ్పీ ఛైర్‌పర్సన్ పదవి రాకూడదని కుట్రలు చేసి ఇప్పుడు ఏదో ఆ కుటుంబంపై కపట ప్రేమ ఒలకబోయడం పేర్నికే చెల్లిందన్నారు. వైకాపా హయాంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఇంటిపైకి పోలీసులను పంపినా మౌనంగా ఉన్నామంటే అది కేవలం తమ సంస్కారమే అన్నారు. చంద్రబాబును విమర్శించిన ఒకరికి రంగు వెలిసిందని, మరొకరికి గుండెపోటుతో జాకెట్ వేసుకోవాల్సి వచ్చిందని, ఇక పేర్నికి గోచి వచ్చే సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, ఎంఎంసీ ఛైర్మన్ కుంచె నాని, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీ-4 అమలుపై ప్రత్యేక దృష్టి అవసరం

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : పీ-4 అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బాలాజీ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో ఆయన సమీక్షించి మాట్లాడారు. పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన పేద కుటుంబాలను దత్తత తీసుకొనేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి వచ్చిన ప్రణాళికా విభాగ అసిస్టెంట్ మేనేజరు దుర్గాప్రసాద్ కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు, కీలక పనితీరు, సూచికలు, జనాభా నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డీపీవో అరుణ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వెంకట్రావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి చిన నరసింహులు, మార్కెటింగ్ ఏడీ నిత్యానందం, సీపీవో భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు నష్టపోకుండా బీమా చేయించండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలోని రైతులందరూ ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లించేలా చూడాలని కలెక్టర్ బాలాజీ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. బీమా పథక అమలుపై కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి పర్యవేక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు నష్టపోకుండా ఖరీఫ్‌లో ముందుగా బీమా చేయించుకోవడం ముఖ్యమన్నారు. వరి పంటకు గ్రామం యూనిట్‌గా, పసుపునకు జిల్లా యూనిట్‌గా తీసుకోవాలన్నారు. టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లాలో బీమా అమలు ఏజెన్సీగా వ్యవహరిస్తోందన్నారు. వరి పంట ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 15, పసుపు పంటకు ఈ నెల 31 వరకు గడువు ఉందన్నారు. ఫసల్ బీమా యోజనకు సంబంధించిన కర, గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. వ్యవసాయ శాఖ ఏడీ మణిధర్, జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, గణాంక అధికారి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కూలిన భారీ వృక్షం.. రాకపోకలకు అంతరాయం



పెడనలో మంగళవారం మధ్యాహ్నం భారీ వృక్షం నేలకూలింది. మచిలీపట్నం- గుడివాడ ప్రధాన రహదారిపై స్థానిక మండల పరిషత్తు రోడ్డులో కూలిన వృక్షంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఆ సమయంలో అటు వైపుగా జన సంచారం, వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ వృక్షానికి సుమారు వందేళ్ల వయసు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఎల్.వెంకట్రామరెడ్డి తెలిపారు. కమిషనర్ పర్యవేక్షణలో ఆ వృక్షాన్ని కార్మికులు రాత్రి 8గం.ల ప్రాంతంలో రోడ్డుపై నుంచి తొలగించారు. **- న్యూస్‌టుడే, పెడన**

విద్యార్థినికి రూ.50 వేల ప్రతిభా పురస్కారం

ఉపకార వేతనాన్ని అందుకుంటున్న విద్యార్థిని మనీషా

గుడివాడ, న్యూస్‌టుడే: క్రీడలలో అత్యంత ప్రతిభ కనబర్చిన గుడివాడ పురపాలక సంఘంలోని ఎస్‌పీఎస్ పాఠశాల విద్యార్థిని మనీషాకు హెచ్‌సీఎల్ ఫౌండేషన్ వారు రూ.50 వేల క్రీడా ఉపకార వేతనాన్ని గన్నవరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం అందజేశారు. ఖోఖో క్రీడలో ప్రతిభ కనబర్చిన మనీషాకు హెచ్‌సీఎల్ ప్రతీ ఏటా ఈ ఉపకార వేతనం అందిస్తుందన్నారు. దీంతో మనీషాను హెచ్‌సీఎల్ ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ శివ ప్రసాద్, డైరెక్టర్ సెమిసిరి, జిల్లా ఖోఖో సంఘం ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి మద్దినేని సత్య ప్రసాద్, అధ్యక్షులు మడకా ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు వై.కిరణ్ కుమార్‌లు అభినందించారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను తరచుగా తనిఖీలు చేయాలని డీఎంహెచ్‌వో శర్మిష్ట అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, అలాంటి పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో లింగ నిష్పత్తి ప్రకారం 1000 మంది బాలురు ఉంటే 951 మంది బాలికలు ఉన్నారన్నారు. బాలికల గర్భధారణ వల్ల మాతా, శిశు మరణాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. నిర్దేశించిన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు. బాల్య వివాహాల నియంత్రణకు అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. డీఐవో ప్రేమ్‌చంద్, వైద్యులు రోజా, వినీల్, ఎం.హారిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శర్మిష్ట, పాల్గొన్న వైద్యులు, సంస్థల ప్రతినిధులు

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

ఫ్లెక్సీ కడుతుండగా ఘటన

ప్రమోద్ మృతదేహం

పెనమలూరు, న్యూస్‌టుడే: ఫ్లెక్సీ కడుతుండగా ఓ యువకుడు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బందర ప్రమోద్(19) కానూరులో ఉంటున్నాడు. ఇతను విజయవాడ మాచవరం వద్ద ఉన్న ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ చదువుతున్నాడు. ఖాళీగా ఉన్న సమయంలో ఫ్లెక్సీ బ్యానర్లు కడుతూ కుటుంబానికి చేదోడుగా ఉంటున్నాడు. సోమవారం రాత్రి పోరంకి కూడలిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా పెద్దగా గాలి వీచింది. దీంతో ఫ్లెక్సీ బోర్డు పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. అప్పటికే ప్రమోద్ ఇనుప చువ్వ పట్టుకొని ఉండడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. తండ్రి ప్రకాశ్ కానూరులో ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తుంటారు. తల్లి గృహిణి కాగా.. ప్రమోద్‌కు ప్రవల్లిక అనే సోదరి ఉంది. వీరి కుటుంబం బతుకుదెరువు కోసం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామం నుంచి ఇక్కడకు వచ్చింది. చేతికందొస్తాడనుకున్న కుమారుడు ఇలా మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యులు మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధి కొమరవోలులో మంగళవారం ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఆటో అదుపు తప్పి పక్కనే ఉన్న లంక కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో

ఆటో నుంచి బయటకి వస్తున్న ప్రయాణికులు

అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో గుడివాడలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఆటో గుడివాడ నుంచి పామర్రు వైపు జాతీయ రహదారిపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఏఎస్‌వో పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : మచిలీపట్నంలోని జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్(ఏఎస్‌వో) పోస్టులో పని చేయడానికి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పీవీజే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. స్కూల్ అసిస్టెంట్ అయితే ఐదేళ్లు, ఎస్‌జీటీ ఎనిమిదేళ్లు అనుభవం ఉండాలని చెప్పారు. ఆసక్తి గల వారు ఏడు రోజుల్లోపు డీవైఈవోలు లేదా ఎంఈవోల ద్వారా సమ్మతి తెలియజేయాలని కోరారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు సహించను

మాజీ మంత్రి కరారి ఈశ్వర్ కుమార్

గుడివాడ, న్యూస్‌టుడే: వైకాపాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు సహించనని మాజీ మంత్రి కరారి ఈశ్వర్ కుమార్ పేర్కొన్నారు. గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తొలుత కరారి యాదవ, బీసీ సామాజికవర్గ నేతలతో కలిసి మాజీ మంత్రి కొడాలి నాని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆ తర్వాత నానితో కలిసి గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ నాని తన ముందస్తు బెయిలు వ్యవహారంలో సంతకం పెట్టారు. అనంతరం కరారి మాట్లాడుతూ తెలుగుదేశం గూండాలు ప్రజల చేత ఎన్నికైన ఉప్పాల హారికను చాలా దారుణంగా అవమానించారన్నారు. బీసీలకు ఆత్మాభిమానం, ఐక్యత ఉందని నిరూపించడానికి పోరాటం చేస్తామన్నారు. గుడివాడలో కొడాలి నానికి పూర్తి మద్దతు పలుకుతున్నానన్నారు. పోలీసులు కూడా హారికపై దాడి వ్యవహారంలో అసమర్థులుగా వ్యవహరించారని, వారు పచ్చ చొక్కాలు తొడుక్కుని తిరగాలని పోలీసులకు చెప్పామన్నారు.

ఆర్టీవో కార్యాలయ ముట్టడి

ఆర్టీవో కార్యాలయం వద్ద వాహన యజమానుల ఆందోళన

గుడివాడ, న్యూస్‌టుడే: రవాణా రంగంలో ఆటోమొబైల్ ట్రాన్స్‌ఫర్ సిస్టం ప్రైవేటీకరణ రద్దు చేయాలని ది గుడివాడ ట్రాన్స్‌పోర్టు వాహనాల యజమానుల సంఘం నేతలు అడుసుమిల్లి శ్రీనివాస్, గుత్తా శివరామకృష్ణ(చంటి)లు పేర్కొన్నారు. పట్టణంలోని రాజేంద్రనగర్‌లో గల ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని సంఘం ఆధ్వర్యంలో వాహన యజమానులు మంగళవారం ముట్టడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో 7 వేల ట్రాన్స్‌పోర్టు వాహనాలు ఉన్నాయని, ఇక్కడే బ్రేకు చేసే ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే 70 కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ట్రాన్సుపోర్టు కమిషనర్ తదితర అధికారులను కోరామన్నారు. కానీ లాభం లేదని, అందువలన తొలుత ఈ ముట్టడి కార్యక్రమం చేపట్టామన్నారు. ఇంకా స్పందించకుంటే నిరాహార దీక్షలు, దశల వారీగా ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రామిక హక్కుల పోరాట సమితి నేత టి.లక్ష్మణరావు, బాజి తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

అప్పుల బాధతో లారీల వ్యాపారి ఆత్మహత్య

పెనమలూరు, న్యూస్‌టుడే: అప్పులు తీర్చలేక పెనమలూరుకు చెందిన ఓ లారీల వ్యాపారి పాపినేని సురేష్(56) కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీల వ్యాపారంలో నష్టాలు రావడంతో కొంతకాలం కిందట సురేష్ లారీలను అమ్మేశారు. అయినా అప్పులు తీరలేదు. జీవనోపాధి కోసం ఇతను లారీట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. మిగిలిన అప్పులు తీర్చే మార్గం కావడం లేదంటూ ఇటీవల కుటుంబ సభ్యుల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన ఫ్రాన్స్‌లో ఉద్యోగం చేస్తున్న ఇతని కుమారుడు చిరంజీవి మణికంఠ ప్రసాద్.. తాను అప్పులు తీరుస్తానని, ఆందోళన చెందవద్దని తండ్రికి తెలిపాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన సురేష్ మనోవ్యధతో ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు గుర్తించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కుమారుడి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, 107, 118 చికెన్ విత్ స్కిన్ - 190 చికెన్ స్కిన్‌లెస్ - 200.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

సినీ నటి సరోజాదేవి మృతికి సంతాపం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ సినీ నటి బి.సరోజాదేవి మృతిపై ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. బెంగళూరులో తెలుగు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయ పురస్కారాన్ని సరోజాదేవికి అందించే అవకాశం కలిగిందన్నారు. ఆమె మరణవార్త బాధించిందన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

సరోజాదేవితో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ (పాత చిత్రం)

SHOW CAUSE NOTICE

Whereas, the registration of an Association/ Body of individual citizens of India as a political party is governed by the provisions of Section 29A of the Representation of the People Act, 1951; and Whereas, the purpose of registration of an association as a political party with the Election Commission under the aforesaid Section 29A is stated in that Section itself, i.e. to avail of the provisions of that part for the purposes of the Representation of the People Act, 1951, which means participation in elections conducted by the Commission under the said Act; and Whereas, "Telugu Rashtra Shakti Party" was registered as a political party under the said Section 29A, on an application made by the party under the said Section; and Whereas, the current address of the said Political Party is not known; and Whereas, as per the records of the Commission, the said party did not set up any candidate at any of the elections held, either to the House of the People or to any State Legislative Assembly or bye-elections for the last 06 years since 2019; and Whereas, in view of the above, it is self-evident that the said party has ceased to function as a political party for the purposes of the aforesaid Section 29A; and Whereas, in the above circumstances, the Commission, in exercise of its powers under Article 324 of the Constitution of India and Section 29A of the Representation of the People Act, 1951, proposes to delist the Political Party "Telugu Rashtra Shakti Party" from the list of registered parties; and Whereas, before taking action as proposed above, the Commission has decided to provide to the said party an opportunity of making a representation/showing cause, if any, as to why the proposed action may not be taken;

Now, therefore, the Political Party "Telugu Rashtra Shakti Party" is called upon to make a written representation to the undersigned in this behalf if it so desires. The representation, if any, should be duly accompanied by an affidavit from the President or General Secretary of the party, and all supporting documents on which the party proposes to rely, and should reach the undersigned latest by 16.07.2025.

It is also stated that the date of hearing for the party has been scheduled on 21.07.2025 at 01:00 PM. Such hearing should mandatorily be attended by the President/ General Secretary/ Head of the Party. If no reply is received from the party by the aforesaid date, it will be presumed that the party has nothing to say in the matter and the Commission will pass appropriate orders without any further reference to the party.

By Order,
Sd/- VIVEK YADAV
CHIEF ELECTORAL OFFICER, ANDHRA PRADESH
Chief Electoral Officer & E.O. Secretary to Government,
General Administration (Elections) Department,
A.P. Secretariat, Velagapudi, AMARAVATI-522 238.
To President/Secretary, Telugu Rashtra Shakti Party,
302, GVR, Residency, Beside GVR Towers,
Gannavaram, District- Krishina, Andhra Pradesh-521101.

పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

వేకనూరు (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అవనిగడ్డ మండలం వేకనూరులోని దక్షిణ పంట కాలువలో కొట్టుకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గ్రామస్థులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాసరావు మృతదేహాన్ని బయటకు తీయించి పరిశీలించారు. మృతుడు లైట్ కలర్ చారల చొక్కా, నిండు పచ్చరంగు ప్యాంటు ధరించి ఉన్నాడని ఎస్సై తెలిపారు. మృతుడి చొక్కాపై పామర్రుకు చెందిన సుప్రియ టైలర్స్ అనే స్టిక్కరు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు అవనిగడ్డ పోలీస్‌వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సై చరవాణి 9440796466, సీఐ 9440796467కు సంప్రదించాలని తెలిపారు.

కాలువలో పడి పెయింటర్ మృతి

పెనమలూరు: యనమలకుదురు వద్ద బందరు కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బడుగు మధుసూదనరావు(52) యనమలకుదురు నివాసి. ఇతను పెయింటింగ్ పనులు చేస్తుంటారు. ఈ నెల 14వ తేదీ రాత్రి ఇతనికి భార్యతో వివాదం ఏర్పడింది. ఇంటి నుంచి బయటకు వచ్చి సమీపంలో వంతెన వద్దకు వచ్చి కూర్చున్నారు. చీకట్లో ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. మంగళవారం ఉదయం ఇతని మృతదేహాన్ని జన్మభూమి వంతెన సమీపంలో పోలీసులు గుర్తించారు. కుమారుడు అన్వేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగస్టులో ఆయిల్, మీల్ మేళా

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే :ఈనాడు, అమరావతి: అఖిల భారత సీడ్ క్రషర్స్ అసోసియేషన్, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్ల అసోసియేషన్ సంయుక్తంగా ఆరో పత్తి విత్తనాలు, ఆయిల్, మీల్ మేళా-2025 కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించనున్నాయి. ఆగస్టు 2, 3 తేదీల్లో జరిగే ఈ సదస్సును కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించనున్నారు. ఇందులో పత్తి గింజల ప్రాధాన్యం, వినియోగం, శాస్త్రీయ విధానాలు, పశు సంవర్ధక రంగంలో లాభాలపై చర్చించనున్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (ప్లాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న బంగారం ... మార్కెట్ ధరకు కొనబడును. క్యాష్. సంప్ర: 81422 92071.

HEALTH & CARE

మధ్యపానం మానేయుటకు ... షుగర్ ... పాతబస్తీ ... ప్రతినెల 2, 16 తేదీల్లో మందులు.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషెంట్స్ సేవకు, ఇంటి వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు మా వద్ద లభించును. 82474 49042, 96404 96577.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹ 1200/- (5 Lines)
PH: 98496 97616
5% అదనం

స్వామి వివేకానంద గ్రూప్, VJA, ... సేవకు, ఇంటి వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు మా వద్ద లభించును. 99580 21122, 99580 31122.

REAL ESTATE

బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రాపర్టీస్ 3BHK ...

PLOT FOR SALE

GENERAL

VJA, అమరావతి రాజధాని, ... DTCP & CRDA ... 1,975/ ... 6,900/-, సంప్ర: 93985 76997.

1+1 బంకర్ బెడ్ 50 గజాలు ... 91609 47999, 98666 47033.

TO LET

COMMERCIAL

పటమట బెంజిసర్కిల్ దగ్గరలో ... 1000 S.Ft. Double Bedroom Flat అద్దెకు కలదు. సంప్రదించండి. 99891 89622.

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, ... వెయిటర్స్/ క్లీనర్స్ కావలెను. 9121620696.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు Sales Executives కావలెను. Min. 1 Year Exp. Qualification: Any Degree, Salary: 15K నుండి 20K. 80749 62899, 93967 28839.

... 79972 06111, 72077 73417.

... 92214 52827, 92214 52838.

విజయవాడ గన్నవరం ... MSS 98404 62551.

విజయవాడ సంస్థలో పనిచేయుటకు ఎటువంటి చెడు అలవాట్లు లేని కారు డ్రైవర్ కావలెను. అన్ని కార్లు నడపగల్గి ఉండాలి. సంప్ర: 89776 10237.

విజయవాడ గాంధీనగర్ ప్రముఖ హోటల్లో ... 96180 88336, 81794 12974.

DRIVERS

WANTED DRIVER Working in Lawyers Office at Benze Circle Vijayawada. Timings 8.30 am to 7 pm. Salary 14000/- and negotiable. Send your Bio-data and Contact: 93904 10747.

ACCOUNTING

Wanted CA Articles and Semi B.Com/ M.Com/ MBA. 3-5 Yrs. Exp. for CA Firm at Vijayawada 9642724010, 9948016020.

విజయవాడ సంస్థలో పనిచేయుటకు Tally Accountsలో అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను. MGరోడ్, విజయవాడ. 81421 43660.

గమనిక

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

నక్షత్ర

పెనుమల్లి బాలికకు ట్రిపుల్ ఐటీలో సీటు

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : పెనుమల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి పూర్తి చేసిన కట్టా నక్షత్ర అనే విద్యార్థిని ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సీటు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం ఎ. నాగేశ్వరరావు తెలిపారు. హైస్కూల్ నుంచి ఈ సంవత్సరం ఈ బాలిక మాత్రమే సీటు సాధించిందని చెప్పారు. ప్రతిభ చూపించిన బాలికను సర్పంచి గరికపాటి రామానాయుడు, మాజీ సర్పంచి శీరం ప్రసాద్ తదితరులు మంగళవారం అభినందించారు. ఈ బాలిక తండ్రి వెంకటేశ్వరరావు ఆర్మీలో పని చేయడంతో ఆ కోటాలో సీటు సాధించింది.

ధర వరలు

టమాట 33, వంగ 24, బెండ 20, పచ్చిమిర్చి 70, కాకర 40, క్యాబేజీ 24, క్యారెట్ 44, దొండ 25, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 34, దోస 17, సొర 10/8, అరటికాయ 8/7, చిక్కుళ్లు 48, బీర 35, చామదుంప 30, మునగ 07/08, కంద 54, బీట్‌రూట్ 32, కీరదోస 50, బీన్స్ 95, క్యాప్సికం 90, అలసందలు 30, చిలకడదుంప 36, కొత్తిమీర 17/8, పుదీనా 15/5 బుధవారం రైతు బజారుకు సెలవు. గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఏవైనా ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సినిమాలు

రేవతి : ఓ భామ అయ్యోరామ,
మినీ రేవతి : కుబేర
సిరికృష్ణ : సూపర్ మ్యాన్
సిరి వెంకట్ : ది 100

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

❖ నగరంలోని ఈడేపల్లిలో ప్రధాన డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకొని మురుగు పారడం లేదని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ బాపిరాజు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి దానిలోని వ్యర్థాలను తీయించారు. సమస్య పరిష్కరించారు.

❖ నగరంలోని పరాసుపేట డీఎంహెచ్‌వో కార్యాలయం పక్క వీధిలో రహదారి పక్కన వేసిన చెత్త తొలగించడం లేదని స్థానికులు, ప్రయాణికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వాటిని తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

జిల్లా స్థాయి యోగ పోటీలకు ఆహ్వానం

భాస్కరపురం (మచిలీపట్నం): ఉయ్యూరు మండలం గండిగుంటలో ఈ నెల 19న నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగ పోటీలకు హాజరు కావాలని కలెక్టర్ బాలాజీని జిజిల్లా యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. కృష్ణ మంగళవారం ఆహ్వానించారు. కలెక్టర్ ఛాంబర్‌లో బాలాజీని కలిసి పోటీలకు సంబంధించిన పత్రికను అందించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పురుషులకు, మహిళలకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో విజయం సాధించిన వారిని చిత్తూరులో జరిగే రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు పంపుతామన్నారు.

సాంకేతిక చిక్కులు.. వీడక చుక్కలు

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్ఠం చేయడంతో పాటు పారదర్శకంగా సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వీటిల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని ఈ నెల ఒకటో తేదీ నుంచి ముఖ గుర్తింపు ఆధారంగా పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసింది. అయితే క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమవుతున్న సాంకేతిక సమస్యలతో అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బందరులో లబ్ధిదారుల ముఖ గుర్తింపు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్త

చాలా వరకు పాడైపోయాయి

బందరు, పెడన నియోజకవర్గాల్లోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పోషకాహారం పక్కదారి పట్టడంపై అధికారులు విచారణ చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటివి అన్ని చోట్లా జరుగుతుండడంతో ముఖ గుర్తింపు విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. కానీ క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలతోనే అంగన్‌వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్నారు. కేంద్రాల్లో నిర్వహించే పనులకు సంబంధించి గతంలో ఇచ్చిన చరవాణుల్లో చాలా వరకు పాడైపోయాయి. ఉన్నవి కూడా పని చేయక పలువురు ఎప్పటి నుంచో తమ సొంత ఫోన్లను వినియోగిస్తున్నారు. లబ్ధిదారులకు సరకులు ఇచ్చే సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పోషణ్ ట్రాకర్, రాష్ట్ర ప్రభుత్వ బాల సంజీవని యాప్‌ల్లో వీటిని అప్‌లోడ్ చేస్తున్నారు.

మండలం పేరు	గర్భిణులు, బాలింతలు	చిన్నారులు
మచిలీపట్నం	657	2,755
బందరు అర్బన్	1,267	4,543
పెడన	478	1,450
గూడూరు	371	1,567
బంటుమిల్లి	323	918
కృత్తివెన్ను	30	1,031

దానికే అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ముఖ గుర్తింపు సమయంలో సర్వర్ పని చేయడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు. లబ్ధిదారుల ఆధార్‌కు లింకైన చరవాణికి వచ్చే ఓటీపీని అందులో నమోదు చేయాల్సి ఉంది. అధికారులు స్పందించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సమర్థవంతంగా అమలు

ముఖ గుర్తింపు ఆధారంగా పోషకాహార పంపిణీ ప్రక్రియ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. దీంతో లబ్ధిదారులకు మేలు జరుగుతుంది. అయితే చాలామంది తమ చరవాణి నంబర్లను మార్చివేయడంతో కొంత ఇబ్బందులు వస్తున్నాయి. ఆధార్‌కు అనుసంధానించిన సంఖ్య ఉంటే సులువుగా అయిపోతుంది. ఇంకా ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. - గ్లోరి, సీడీపీవో, మచిలీపట్నం

హనుమంతునికి ప్రత్యేక అలంకరణ

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని ఈడేపల్లి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా మంగళవారం స్వామి వారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవదర్శనం చేసుకున్నారు. ఇందులో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

పామర్రు, న్యూస్‌టుడే : స్థానిక తెదేపా కార్యాలయంలో కాజ గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీహెచ్. విజయబాబుకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ట్రై సైకిల్‌ను అందించారు. మొవ్వ మండల తెదేపా అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ బ్రాహ్మీ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించాలన్నదే లక్ష్యం

మచిలీపట్నం (గొడుగుపేట): ఉద్యోగ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో బుధవారం నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ఆయన మంగళవారం సాయంత్రం పరిశీలించారు. బందరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30కి పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటున్నాయన్నారు. ఎక్కువ మంది వినియోగించుకోవాలన్న లక్ష్యంతో ముందు నుంచే అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పించడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పలువురు నాయకులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే : రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శివారు ప్రాంతాలకూ సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. కాల్వలకు నీటి విడుదలపై మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రేఖా చిత్రపటం ద్వారా సాగునీటి విడుదలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రైవస్ కాల్వకు 5,200 క్యూసెక్కులు, ఏలూరు కాల్వకు 1,500, బందరు కాల్వకు 3,000 క్యూసెక్కులు విడుదల చేసినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ చాలా ప్రాంతాల్లో రైతులు సాగునీరు అందడం లేదని, పంటలు, నారుమళ్లు ఎండిపోతున్నాయంటూ ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ప్రతి రోజూ క్షేత్ర స్థాయిలో ఇంజినీర్లు, లస్కర్లు అందరూ కాల్వల వెంట తిరిగి ఏవైనా సమస్య లుంటే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంట క్వాల పరిస్థితిని తాను పరిశీలిస్తానన్నారు. జలవనరుల శాఖ ఎస్ఈ మోహనరావు, ఈఈలు ఆంజనేయ ప్రసాద్, రవికిరణ్, డీఈఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

విజన్- 2047పై నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

పెడన, న్యూస్‌టుడే : విజన్- 2047 లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం విజన్- 2047, పీ-4లపై అధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన శాశ్వత పనులపై నివేదికలను త్వరితగతిన అందజేయాలని కోరారు. వీటిని ప్రభుత్వానికి పంపించి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు. 2047 నాటిని స్వర్ణాంధ్ర సాధనకు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, దీన్ని మండల స్థాయి ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలన్నారు. విజన్- 2047పై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అధికారులకు సూచించారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంపొందించడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయం తదితర అంశాలపై చర్చించారు. జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, నాలుగు మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సదస్సులో సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

చినగొల్లపాలెం(కృత్తివెన్ను): మండలంలోని చినగొల్లపాలెం దీవిలోని ఏటిమొండి పల్లెపాలెం, సానావారిపేట, సీ-పేట, జానకీపురం, మైనవానిలంక తదితర గ్రామాల్లో మంగళవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. నాయకులు ఒడుగు తులసీరావు, పిన్నెంటి రత్తయ్య, డీసీ ఛైర్మన్ నెక్కంటి విజయ భాస్కరరావు, కూనసాని చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణ ఛార్జీల్లో రాయితీ కల్పించాలి

మచిలీపట్నం (గొడుగుపేట): పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా పింఛనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని ధర్నా చౌక్‌లో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు గుడివాడ రామస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన వ్యాలిడేషన్ అమెండ్‌మెంట్ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. సమగ్ర ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశ పెట్టి, పింఛనుదారులకు భాగస్వామ్యం చేయాలని కోరారు. సీనియర్ సిటిజన్స్‌కు రైలు, విమాన ప్రయాణ ఛార్జీల్లో కూడా రాయితీలు కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ బాలాజీని కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు భదిరి శంకర్‌నాథ్, సుబ్బారావు, ప్రసాదరావు, పిళ్లాశెట్టి శ్రీనివాసరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న పింఛనుదారులు

జడ్పీ ఛైర్‌పర్సన్‌కు పరామర్శ

పెడన, న్యూస్‌టుడే : జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై గుడివాడలో దాడి జరిగిందంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వైకాపా శ్రేణులు పెడన మండలం కృష్ణాపురంలోని ఆమె నివాసానికి గత రెండ్రోజులుగా వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ నేతలు కొడాలి నాని, దేవినేని అవినాశ్, మొండితోక జగన్మోహనరావు, మల్లాది విష్ణు తదితరులు విచ్చేసి సానుభూతి తెలిపారు. అయితే నాయకులు ఎవరు వస్తున్నారు.. ఏం మాట్లాడుతున్నారు? అన్న దానిపై ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచి వర్గాలు నిఘా ఉంచాయి.

ఏమి సేతువులు.. ఎన్నాళ్లీ పాట్లు

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

బందరు, పెడన నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన వంతెనలు వణుకు పుట్టిస్తున్నాయి. గతంలో పలు చోట్ల వారధులు కూలడం, అనేక చోట్ల కూలడానికి సిద్ధంగా ఉండటంతో పాటు తరచుగా ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలు, రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

❖ గూడూరు మండలంలోని ఆకుమర్రు లాకుల వంతెన ప్రమాదకరంగా మారింది. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఇది. ఇప్పటికి పటిష్ఠంగానే ఉన్నా రక్షణ గోడ లేకపోవడంతో దీనిపై నుంచి రాకపోకలు అంటేనే ప్రజలు భయపడి పోతున్నారు. రక్షణ గోడ నిర్మించాలని పలువురు ఏళ్ల తరబడి అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఇంత వరకు ఎవరు పట్టించుకోవడం లేదు. ప్రతి రోజూ సగటున 500 వాహనాలు వివిధ ప్రాంతాలకు దీనిపై నుంచి రాకపోకలు సాగిస్తాయి. వంతెన ఎత్తులో ఉండటంతో పైన రక్షణగోడ సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయని ప్రయాణికులు వాపోతున్నారు.

బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి సమీపంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న వారధి

❖ మల్లవోలు పంచాయతీ పరిధిలోని పలు వారధులు, రామరాజుపాలెం ఛానల్‌పై కోకనారాయణ పాలెం వద్ద ఉన్నది కూడా ఇలాగే తయారయ్యాయి.

❖ తరకటూరు గ్రామంలోని వంతెన శిథిలావస్థకు చేరడంతో స్థానికులతో పాటు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని నిర్మాణం కోసం వైకాపా హయాంలోనే రూ. 8.60 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. కానీ ఆ తర్వాత దాని గురించి పట్టించుకోలేదు.

❖ బంటుమిల్లి- గుడివాడ రహదారి మధ్యలో పెదతుమ్మిడి సమీపంలోని డ్రెయిపై నిర్మించిన వారధి కూలేందుకు సిద్ధంగా ఉంది. దాని రక్షణ గోడ తుప్పుపట్టి పాడైపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. లారీలు, ట్రాక్టర్లు డ్రెయిన్‌లో పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. అయినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

❖ పెడన మండలంలోని కమలాపురం వంతెన వద్ద రహదారి కోతకు గురై సగం మేర రోడ్డు ధ్వంసమైంది. ఇటీవల తాత్కాలికంగా మరమ్మతులు చేసినా సమస్య మాత్రం మళ్లీ యథాస్థితికి చేరింది. బందరు మండలంలోని తాళ్లపాలెంతో పాటు వివిధ ప్రాంతాల్లో వంతెనలు అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వంలోనైనా వారధుల నిర్మాణాలు జరుగుతాయన్న ఆశతో ప్రజలు ఎదురు చూస్తున్నారు.

తెదేపాతోనే బ్రాహ్మణులకు గుర్తింపు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : బ్రాహ్మణులకు గుర్తింపు తెదేపాతోనే సాధ్యమని బ్రాహ్మణ సంఘ మహిళా నాయకురాలు అంబటిపూడి నాగలక్ష్మి అన్నారు. బ్రాహ్మణ సంఘ నాయకురాలు చోడవరపు లక్ష్మీప్రసూన మచిలీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బందరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బ్రాహ్మణ మహిళకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి కేటాయించినందుకు మంత్రి కొల్లు రవీంద్రకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా నాయకులు పి. విమల గాయత్రి, ఎం. ఉమాదేవి, కె. కళాధరి, కె. మాధురి, ఎం. పద్మావతి, ఎం. లక్ష్మీసౌజన్య, కానుకొలను అనుపమ పాల్గొన్నారు.

లక్ష్మీప్రసూనను సత్కరిస్తున్న మహిళా నాయకులు

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు అవసరం

గుడిదిబ్బ (కృత్తివెన్ను), న్యూస్‌టుడే : సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ఎస్. హెచ్. వి. సాయి సందీప్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కృత్తివెన్ను గుడిదిబ్బలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కాచి, చల్లార్చి వడకట్టిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. నిల్వ చేసిన ఆహార పదార్థాలను తినరాదని, వండిన ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలన్నారు. ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కె. గంగాధరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిదిబ్బలో చేపట్టిన ర్యాలీలో వైద్య సిబ్బంది

సంక్షేమ పథకాలు అమలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మరో వైపు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి చెందుతుందని తెదేపా నాయకులు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెదతుమ్మిడిలో తెదేపా గ్రామ అధ్యక్షుడు బొర్రా శ్రీను, భాజపా నాయకుడు మురాళ వెంకటేశ్వరరావు ఇంటింటా వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ విధానాలను స్థానికులకు తెలిపారు.

కరపత్రాలు అందిస్తున్న తెదేపా నాయకులు

సాగునీటి విడుదలపై దృష్టి సారించండి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : ప్రభుత్వం సాగునీటి విడుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. బందరు మండలంలో బుద్ధాలపాలెం పరిసర గ్రామాలతో పాటు పెడన మండలంలోని తోటమూల తదితర ప్రాంతాల్లో మంగళవారం పర్యటించి పొలాలను పరిశీలించి మాట్లాడారు. మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో వెద పొలాలు నీరు అందక చనిపోతున్నాయన్నారు. శివారు వరకు సాగునీరు అందకపోతే వెద, నాట్లు వేసిన పొలాలూ దెబ్బతిని రైతులు నష్టపోతారన్నారు. సక్రమంగా సాగునీరు అందించడంతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు. ముక్కు రాంబాబు, నాగమణి, వాలిశెట్టి నాగేంద్రరావు, కొక్కు బాలాజీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బుద్ధాలపాలెంలో పొలాలు పరిశీలిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

విత్తన శుద్ధి తప్పనిసరి

వాడపాలెం (మచిలీపట్నం రూరల్): రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసిన తర్వాతే నారుమడులు పోయాలని మండల వ్యవసాయాధికారి ఎం. రామ్ కుమార్ సూచించారు. మంగళవారం వాడపాలెం, పెదయాదర గ్రామాల్లో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖ సిబ్బంది స్టాన్లీ, వీఏఏ ఆంజనేయులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో అధికారులు, రైతులు

పెనుమల్లిలో ఒకరికి డయేరియా

పెడన, న్యూస్‌టుడే : మండల పరిధి పెనుమల్లిలోని ఒక మహిళకు డయేరియా సోకింది. ఆ గ్రామానికి చెందిన గోకరకొండ సుమతి(50) రెండు రోజులుగా వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. ఈ మేరకు బాధితురాలిని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నట్లు సర్పంచి రామానాయుడు తెలిపారు. ఆ గ్రామంలో బుధవారం ఇంటింటా సర్వే నిర్వహిస్తామని చేవేంద్రపాలెం వైద్యాధికారి ప్రదీప్ కుమార్ చెప్పారు.

ఎక్స్‌రే యూనిట్ ప్రారంభం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలోని ప్రభుత్వాసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి ప్రభుత్వాసుపత్రిలో ప్రమాద బాధితుల సౌకర్యార్థం రూ. 10లక్షలతో ఏర్పాటు చేసిన రెండు ఎక్స్‌రే యంత్రాలు, ఒక కంప్యూటెడ్ రేడియోగ్రఫీ మిషన్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. బయోమెడికల్ వేస్ట్ గదులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ పాముకాటు వ్యాక్సిన్‌లు, గుండెపోటు సమయంలో చేయాల్సిన ఖరీదైన ఇంజక్షన్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. తొలుత ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచి పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, వరదా హరిగోపాల్, ఎస్. కృష్ణవేణి, సూపరింటెండెంట్ డాక్టర్ బి. ఎస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు రాజీలకు తావులేదు

జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి పాండురంగారెడ్డి

అవనిగడ్డ గ్రామీణం: మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం పొందే కేసుల్లో బలవంతపు రాజీలకు తావులేదని, కక్షిదారులకు లాభమే కానీ నష్టం వాటిల్లదని అవనిగడ్డ 6వ అదనపు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి పి. పాండురంగారెడ్డి చెప్పారు. అవనిగడ్డ మండల పరిషత్తు కార్యాలయంలో 'మధ్యవర్తిత్వం- దేశం కోసం'పై మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు తహసీల్దారు కె. నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. న్యాయమూర్తి మాట్లాడుతూ 90 రోజులపాటు మధ్యవర్తిత్వంపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లుగా చెప్పారు. కక్షిదారులు న్యాయవాదులను సంప్రదించి కేసులను మధ్యవర్తిత్వానికి తీసుకెళ్లేలా చూసుకోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత ఓల్గా మాట్లాడుతూ మధ్యవర్తిత్వం వల్ల త్వరితంగా ప్రయోజనం సమకూరుతుందని చెప్పారు. అవనిగడ్డ బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సనకా రఘురామ్ ప్రసాద్, మీడియేషన్ సభ్యుడు కొండవీటి ఈశ్వరరావు న్యాయవాదులు వీరబాబు, ఎ. ఈశ్వరరావు, ఎంపీడీవో మరియాదేవి, ఎంపీపీ తుంగల సుమతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

కోతకు గురవుతున్న కాల్వగట్టు

రామరాజుపాలెం ఛానల్ గట్టు కోతకు గురవడంతో పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. రామరాజుపాలెం రోడ్డు పక్కనున్న కాల్వ గట్టు క్రమేపీ కోతకు గురై కుంచించుకు పోయింది. దాన్ని అధికారులు పట్టించుకోకుండా వదిలేస్తే గట్టు పూర్తిగా కోతకు గురై గండిపడే అవకాశం ఉంది. అలాగే జరిగితే వందలాది ఎకరాలు ముంపు బారిన పడే అవకాశం లేకపోలేదు. ఇది ప్రధానమైన కాల్వ కావడంతో ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు. గండి పడక ముందే గట్టును పటిష్ఠం చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, గూడూరు

పొంచి ఉన్న ఆపద

నారాయణపురం పరిధి జాతీయ రహదారి 216లోని నాలుగు రోడ్ల కూడలి నుంచి మల్లేశ్వరం వెళ్లే రోడ్డు వెంబడి ఉన్న ఇనుప స్తంభం ప్రమాదకరంగా మారింది. మలుపు వద్ద ఆ స్తంభం వాలి ఉండటంతో రాత్రి పూట ఎవరికి కనిపించడం లేదు. దీని వల్ల వాహన చోదకులకు ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బంటుమిల్లి

గుంతలు పూడ్చక.. ఇబ్బందులు తప్పక..

మండల కేంద్రం బంటుమిల్లిలోని బైపాస్ రోడ్డుపై గుంతలు పడి అధ్వానంగా తయారైంది. సకాలంలో వాటికి మరమ్మతులు చేయక పోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. బంటుమిల్లి సచివాలయం- 1 నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు సుమారు కి.మీ ఉండే ఈ దారి వెంట ఆసుపత్రికి వెళ్లే రోగులు, నాగేశ్వరరావుపేట తదితర గ్రామాలకు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ దీన్ని పట్టించుకునే వారే కరవయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బంటుమిల్లి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ముమ్మరంగా వాహన తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై సురేష్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్‌లో మంగళవారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తున్నవారికి ఎస్సై వి.సురేష్ ఆధ్వర్యంలో జరిమానా విధించారు. 'ఆదేశాలు బేఖాతరు...అదిగో అదే తిరుగుతూ' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు' కథనం ప్రచురించింది. స్పందించిన పోలీసులు జంక్షన్‌లో తనిఖీలు చేపట్టారు. చరవాణిలో మాట్లాడుతూ బండి నడపడం, ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించడం, సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు.

ఈనాడు కథనానికి స్పందన

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కాంటాక్ట్ : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

❖ పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల వెనుక నాలుగు వీధి కూడలులకు లీకులు ఏర్పడినట్లు గ్రామస్థులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా గ్రామ కార్యదర్శి అప్పారావుకు ఆదివారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కార్యదర్శి సోమవారం పంచాయతీ సిబ్బందితో పైపులైన్లకు మరమ్మతులు చేయించారు.

❖ పెనమలూరులో తాగునీటిలో నలకలు వస్తున్నాయంటూ పలు ప్రాంతాలకు చెందిన నివాసితులు రెండు రోజుల కిందట కార్యదర్శికి సమాచారం అందించగా ఆయన స్పందించి గ్రామంలో ఉన్నటువంటి ట్యాంకులను శుభ్రం చేశారు.

❖ వణుకూరు లూథరన్ చర్చి సమీపంలో తాగునీటి పైపులైన్లు పగిలిపోయాయని స్థానికులు కార్యదర్శి పద్మావతి దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఆమె పంచాయతీ సిబ్బందితో మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, పెనమలూరు

❖ పోరంకి రామాపురం కాలనీ వెళ్లే రోడ్డులో పిచ్చిమొక్కలు పెరిగి పాములు, పురుగులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి పిచ్చిమొక్కలను తొలగింపునకు చర్యలు చేపట్టారు. ❖ పోరంకి సెంటర్లో మురుగు నిలిచి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కమిషనర్ 'షేక్ నజీర్'కు తెలిపారు.. ఆయన స్పందించి సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

- న్యూస్‌టుడే, పోరంకి(కానూరు)

చెరువులు చెరబట్టి.. నిర్మాణాలు చేపట్టి

❖ ఆగని ఆక్రమణలు
❖ అధికారుల హెచ్చరికలు బేఖాతరు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

గన్నవరం నియోజకవర్గంలో చెరువులు, ఇతర ప్రభుత్వ భూముల ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇష్టారీతిన రెచ్చిపోయిన అక్రమార్కులు సహజ వనరుల్ని అన్యాక్రాంతం చేసేసుకున్నారు. కొన్నిచోట్ల చెరువుల్ని పూడ్చివేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టగా, మరికొన్నిచోట్ల పంట పొలాలుగా మార్చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా వీటికి అడ్డుకట్ట పడకపోవడం ఆందోళన కల్గిస్తోంది. దీనికితోడు చెరువుల్లో సాగు చేపట్టడం, నిర్మాణాలు చేయడం చట్టరీత్యా నేరమని, రెండు నెలల కిందట కోడూరుపాడు పెద్దిగుంట చెరువులో రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక సూచిక అలంకారప్రాయమయ్యింది.

ఇదీ పరిస్థితి : ❖ బాపులపాడు మండలం వేలేరు చిన్నమల్లమ్మకుంట చెరువులో గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. నివాసాలతో పాటు సహకార సంఘాలకు అనుసంధానంగా బహుళ ప్రయోజన వసతి కేంద్ర(ఎంపీఎఫ్‌సీ) భవనాన్ని నిర్మించేశారు. చెరువులో కట్టారు కాబట్టి బిల్లులు మంజూరు చేయవద్దని కూటమి నాయకులు అధికారులకు సూచించారు. కానీ గత నెలలో ఈ చెరువులో పదుల సంఖ్యలో పాకలు, షెడ్లు నిర్మాణం చేపట్టారు.

వేలేరు చిన్నమల్లమ్మకుంట చెరువులో వెలిసిన కట్టడాలు

❖ బొమ్ములూరులో 16వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పెద్దగండి చెరువుని, దిగువకు వచ్చే వాగుని సైతం పూడ్చివేసి టోల్‌ప్లాజా కేంద్రంగా విస్తరిస్తున్న వివిధ హోటళ్ల నిర్వాహకులు శాశ్వత కట్టడాలు నిర్మించేస్తున్నారు.

❖ కోడూరుపాడు పెద్దిగుంట చెరువుని క్రమేణా సాగు భూమిగా మార్చేస్తున్నారు. దీనిపై తరచుగా ఫిర్యాదులు వెళ్లడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆక్రమణల్ని అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కానీ రెండు వారాల కిందట కొందరు సాగుకు వీలుగా కార్యాచరణ చేపట్టారు.

శాఖల మధ్య సమన్వయ లోపం

ఆక్రమణలు అడ్డుకోవాలని గతంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించినా అధికారుల తీరు మారలేదు. ఈ విషయంలో అధికారుల ఉదాసీనతపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నీటిపారుదల, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వీటికి అడ్డుకట్ట వేయడంతో పాటు, చెలరేగిపోతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెసులుబాటు ఉన్నా కూడా అరకొర చర్యలకు పరిమితమవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.

కోడూరుపాడు పెద్దిగుంట చెరువులో సాగుకు వీలుగా దమ్ము చేశారిలా..

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

ముక్కపాడు, లంకపల్లి(గన్నవరం గ్రామీణం): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు కూటమి సర్కారు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు మండలం ముక్కపాడు, లంకపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గంలో ఏడాదిగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

పెనమలూరు, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మరింత వేగంగా అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం పెనమలూరులోని ఎస్సీ కాలనీలో పర్యటించారు. కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ పనులు గుత్తేదారు ప్రారంభించి వదిలేశారు.. వాటిని వెంటనే పూర్తిచేయాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడి వెంటనే పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

కానూరు, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకర బాబు కానూరు సనత్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించారు. యనమలకుదురులో జరిగిన కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కొంతి శివరామప్రసాద్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎం.శ్రీనివాస్, బలగం నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

❖ కూటమి ప్రభుత్వం మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం కల్పించనుందని తెదేపా రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర అన్నారు. కానూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు.

కంకిపాడు, న్యూస్‌టుడే: కాసరనేనివారిపాలెంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వీరంకి పావన మూర్తి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పెద్ది గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సాంకేతికత అందిపుచ్చుకుంటే ఫలితం

కానూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విజయవాడ వాటర్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంటు ఎస్‌ఈ జీవీఎస్.శివకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో [illegible] 124వ జయంతిని నిర్వహించారు. ఎస్‌ఆర్‌కేఈ స్టూడెంట్ ఛాప్టర్ నేతృత్వంలో వాటర్ రిసోర్సెస్ రంగంలో రీసెంట్ ట్రెండ్స్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నీటి నిర్వహణలో ప్రాజెక్టుల రూపకల్పన చాలా కీలకమన్నారు. సివిల్ విభాగానికి చెందిన విద్యార్థులు, విభాగాధిపతి డి.మల్లికార్జునరావు, ఎస్‌ఏసీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ హరూన్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నతస్థానం

కానూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో ఉన్నతస్థానాలు అధిరోహించవచ్చని మానవ వనరుల అభివృద్ధి శిక్షకులు ఎంఎస్‌రావు అన్నారు. మంగళవారం కానూరు జేవీఎస్ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన పాఠశాల సంస్థాపన దినోత్సవం, విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకుని ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులను గంగా, కావేరి, గోదావరి, కృష్ణా, పెన్నా, యమున, అనే 6 గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూపునకు నాయకుడు, ఉపనాయకుడిని నియమించి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎంఎస్‌రావు, కన్వీనర్ వీరపనేని శశికర, ప్రిన్సిపల్ వి.సాయి కృష్ణ బ్యాడ్జీలు అందజేసి అభినందించారు.

కుటుంబాలను దత్తత తీసుకోండి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు.. తమ సంస్థల్లో పనిచేసే పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని గన్నవరం నియోజకవర్గ ప్రత్యేకాధికారి షాహిద్‌బాబు సూచించారు. గన్నవరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ కొండా రవికుమార్, తహసీల్దార్ వెంకటశివయ్య, మూడు మండలాల ఎంఈవోలతో కలిసి షాహిద్‌బాబు మాట్లాడారు. సంపన్నులు-పేదలను ఒక వేదిక చేర్చడం లక్ష్యంగా ఏపీ సర్కార్ పీ-4 విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధి ఉప్పులూరులో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యారోగ్య సిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని మురుగు కాలువల్లో దోమల మందు పిచికారీ చేయించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దోమల నివారణకు చర్యలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి జీవీ శ్రీనివాసరావు, సర్పంచి లాం సోనియా, కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ కృష్ణప్రియ, హెల్త్ అసిస్టెంట్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

కంకిపాడు గ్రామీణం, కంకిపాడు, న్యూస్‌టుడే: కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, రాయితీ ప్రయోజనాలు పొందడానికి ఈ పంట నమోదు తప్పనిసరని మండల వ్యవసాయ అధికారిణి ఉషారాణి తెలిపారు. మంగళవారం మండల పరిధి తెన్నేరు, మారేడుమాక గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే చర్యలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యాన్ని నిరోధించడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తు వినియోగిస్తే చర్యలు తప్పవని సీపీడీసీఎల్ విజిలెన్స్ విభాగం ఈఈ సీహెచ్.వాసు తెలిపారు. మంగళవారం హనుమాన్‌జంక్షన్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించామని, నిబంధనలు ఉల్లంఘించి విద్యుత్తు వినియోగిస్తున్న 447 సర్వీసులను గుర్తించి, రూ.1.30 కోట్లు జరిమానా విధించామన్నారు. ఎక్కడైనా చౌర్యం జరిగితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డీఈఈ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉయ్యూరు రోటరీ అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సీహెచ్ నాగ సుబ్రహ్మణ్యం ఎంపికయ్యారు. ఆయన వరుసగా రెండోసారి అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. రాయల్ రోటరీ క్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఎం.రమణమూర్తి హాజరై కార్యవర్గ ప్రతినిధిగా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ సంస్థ సేవలు అందిస్తోందని చెప్పారు. కార్యదర్శిగా మీర్జా అమీర్ రెండోసారి ఎంపికయ్యారు. కేసీపీ జనరల్ మేనేజరు(కేన్) వీవీ ప్రసాదరావు, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది మందికి వైద్య సహాయంగా రూ.1.20 లక్షలు నాగసుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందజేశారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల అధికారులు కోరారు. గన్నవరం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులతో ఏఈఆర్వో, తహసీల్దార్ వెంకటశివయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఈఆర్వో టి.శివరామప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఓటర్లు 2,80,109 మంది, 307 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని తెలిపారు. అనేకచోట్ల 1200 మందికి మించి ఓటర్లు ఉన్నారని, ఆయా బూత్‌లను పునర్వ్యవస్థీకరించాలన్న తెదేపా ప్రతినిధి ఆళ్ల గోపాలకృష్ణారావు సూచన మేరకు కొత్తగా 20 పోలింగ్ స్టేషన్లను విభజించినట్లు చెప్పారు. 12 పోలింగ్ స్టేషన్లను విశాల భవనాల్లోకి మార్చేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.

అన్నదాత శ్రేయస్సే లక్ష్యం

ఆముదాలపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే : రైతుల సంక్షేమానికి నూతన సొసైటీ కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు సూచించారు. ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి పీఏసీఎస్ నూతన కార్యవర్గం మంగళవారం కొలువుదీరింది. అధ్యక్షుడు దాసరి నాగేంద్రబాబు, సభ్యులు జంగం జోజిబాబు, తేలు సత్యనారాయణలను బాలవర్ధనరావు అభినందించారు.

వైకాపా నాయకుల వినతి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గుడివాడలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడి ఘటనలో బాధ్యులను అరెస్టు చేయాలని వైకాపా నాయకులు గన్నవరం పోలీస్ స్టేషన్లో మంగళవారం వినతిపత్రం అందించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సాతులూరు శివనాగరాజకుమారి, ఎంపీటీసీ సభ్యులు తిరువీధి పాల్గొన్నారు.

గుడ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : ఉంగుటూరు మండలం ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 'గుడ్, బ్యాడ్ టచ్'లపై విద్యార్థినులకు స్థానిక ఎస్సై గోవింద్ అవగాహన కల్పించారు. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. అప్పనవీడుకు చెందిన పల్లెల దుర్గారావు సోదరుల ఆధ్వర్యంలో 200 మంది భక్తులకు అన్నదానం చేశారు.

మద్యం దుకాణంలో కొట్లాట.. పరస్పర కేసుల నమోదు

పెనమలూరు, న్యూస్‌టుడే: మద్యం దుకాణంలో రెండువర్గాల మధ్య జరిగిన కొట్లాటపై పెనమలూరు పోలీసులు పరస్పర కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్బర్ కంకిపాడు నివాసి. కారు డ్రైవరుగా పనిచేస్తుంటాడు. ఈ నెల 13న మద్యం తాగేందుకు తన స్నేహితుడు పంచకర్ల పృథ్వీ, మరికొందరితో కలిసి కంకిపాడు ఫ్లైఓవర్ వద్ద ఉన్న ఓ వైన్స్‌కు వెళ్లారు. అదే దుకాణంలో పృథ్వీ తండ్రి కూడా మద్యం తాగుతుండగా.. అతనితో కొందరు వ్యక్తులు గొడవకు దిగారు. ఇది గమనించిన పృథ్వీ, అక్బర్‌లు నచ్చజెప్పేందుకు వెళ్లగా అందులో ఉన్న ఓ వ్యక్తి అక్బర్‌పై బీరు సీసాతో దాడిచేసి గాయపరిచాడు. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఇదే సంఘటనలో వణుకూరుకు చెందిన ముఖేష్ తాను మద్యం తాగుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి కొట్టారని ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేశారు. ఆయా కేసుల్లో నిందితులను గుర్తించడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాద ఘటనపై ఫిర్యాదు

పెనమలూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిద్దే శ్రీనివాసరావు గుడివాడ నివాసి. స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 7న ద్విచక్రవాహనంపై గుడివాడ నుంచి విజయవాడకు వెళ్తుండగా తాడిగడప సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆటో అతని వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో శ్రీనివాసరావుకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి కారణమైన ఆటో కోసం పోలీసులు గాలిస్తున్నారు.

'రైతులకు మెరుగైన సేవలందించండి'

పెనమలూరు, న్యూస్‌టుడే: రైతులకు మెరుగైన సేవలందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బోడేప్రసాద్ కోరారు. పెనమలూరులో మంగళవారం నిర్వహించిన ప్రాథమిక సహకార పరపతి సంఘ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఎమ్మెల్యే పాలకవర్గ ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న రైతులు

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన పాలకవర్గం నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. రుణాల మంజూరు, ఇతర కార్యకలాపాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. బ్యాంకు నూతన భవన నిర్మాణానికి తాను కృషిచేస్తానని.. దానికి సంబంధించిన వివరాలు తనకు నివేదిక రూపంలో అందజేయాలని కోరారు. బ్యాంకు నూతన అధ్యక్షుడు కిలారు శ్రీనివాసరావు, సభ్యులు హరీష్, కేశవరావును అభినందించారు. ప్రమాణస్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే ప్రసాద్‌తో పాటు బ్యాంకు పాలకవర్గ ప్రతినిధులకు రైతులు పుష్పాలతో స్వాగతం పలికారు. తెదేపా నేతలు దయాకేశ్వరరావు, కోయ ఆనంద్, సర్పంచి లింగాల భాస్కర్, సుబ్బారావు, శివప్రసాద్, భాస్కర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కర్షకులకు విరివిగా రుణాలు

హనుమాన్‌జంక్షన్: సహకార సంఘం ద్వారా రైతులకు విరివిగా రుణాలందిస్తామని వీరవల్లి సహకార సంఘం ఛైర్మన్ కలపాల నానిబాబు(నాని) పేర్కొన్నారు. ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను ఖరారు చేసిన నేపథ్యంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా బొడ్డుపాటి నాగరాజు, మరీదు చెన్నకేశవులు ప్రమాణ స్వీకారం చేశారు. ఉప సర్పంచి లంక అజయ్, ఎంపీటీసీ సభ్యులు అమృతపల్లి సూర్యనారాయణ, పుసులూరి లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు గుండపనేని ఉమాప్రసాద్, లంక సురేంద్రబెనర్జీ, మండాది రవీంద్ర, కలపాల శ్రీధర్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కలపాల నాని

చిన ఓగిరాలలో రీసర్వే పూర్తి

చిన ఓగిరాల(ఉయ్యూరుగ్రామీణం), న్యూస్‌టుడే: చిన ఓగిరాలలో భూముల రీ సర్వే పూర్తయిందని తహసీల్దార్ ఎం.సురేశ్‌కుమార్ తెలిపారు. రీ సర్వే పూర్తయిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. హాజరైన రైతులకు భూమి పూర్వపు రికార్డుల్లో ఎంత ఉంది? ప్రస్తుత రెవెన్యూ రికార్డుల్లో ఎంత ఉంది అనే విషయాలు తెలియజేశామని చెప్పారు. అనంతరం వారి సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు.

నైపుణ్యాల పెంపుపై దృష్టి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీ నాగేశ్వరరావు అన్నారు. ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు ధ్రువపత్రాలు అందజేశారు.

ప్రమాదవశాత్తూ కింద పడి కార్మికుడి దుర్మరణం

వీరపనేనిగూడెం(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: పరిశ్రమలో సీలింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తూ కింద పడి కార్మికుడు మృతి చెందిన సంఘటన వీరపనేనిగూడెంలో చోటుచేసుకుంది. ఎస్సై చావా సురేష్ వివరాల మేరకు.. గొల్లనపల్లికి చెందిన కర్రే రామలక్ష్మణ్(35) స్థానిక ఏపీఐఐసీ పారిశ్రామికవాడలోని పీఎస్ఆర్ సంస్థలో కార్మికుడిగా పని చేస్తున్నారు. తోటి కార్మికులతో కలిసి సీలింగ్ పనిచేస్తున్నారు. సీలింగ్ ఫైబర్ షీట్‌పై కాలు మోపడంతో ప్రమాదవశాత్తూ అది విరిగింది. దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడిన రామలక్ష్మణ్ అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అప్రమత్తమైన తోటి సిబ్బంది.. యాజమాన్యం చిన్నఅవుటపల్లిలోని డా.పిన్నమనేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసిన ఆత్కూరు పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు మంగళవారం తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రామలక్ష్మణ్(పాతచిత్రం)

రోడ్డు ప్రమాదంలో ఎలక్ట్రీషియన్ మృతి

పటమట, న్యూస్‌టుడే: సరకులు కొని ఇంటికి వెళ్తున్న భార్యాభర్తలను లారీ ఢీకొట్టడంతో భర్త లారీ కిందపడి చనిపోయిన ఘటన ప్రసాదంపాడులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. రామవరప్పాడుకు చెందిన కంట రాము(54) ఎలక్ట్రీషియన్. అతనికి భార్య శాంతమ్మ, ఇద్దరు సంతానం ఉన్నారు. మంగళవారం రాత్రి ఎనికేపాడులోని డీమార్ట్‌లో సరకులు తీసుకుని ఇంటికి ద్విచక్ర వాహనంపై భార్య శాంతమ్మతో కలిసి వెళ్తున్నారు. ప్రసాదంపాడులోని మహేంద్ర షోరూం సమీపంలో గన్నవరం నుంచి వస్తున్న లారీ ముందు భాగం రాము ద్విచక్ర వాహనం హ్యాండిల్‌కు తగిలింది. వాహనం అదుపుతప్పి ఇద్దరూ కిందపడిపోయాడు. రాము కుడి పక్కకు పడిపోవడంతో లారీ ముందు చక్రాలు అతని మీద నుంచి వెళ్లి అక్కడిక్కడే మృతి చెందారు. శాంతమ్మకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్ కిషోర్ తెలిపారు.

అంతిమయాత్ర



శ్రీ రావి వెంకట నారాయణరావు గారు
వణుకూరు
శ్రీ రావి వెంకట నారాయణరావు గారు ది. 13-07-2025 ఆదివారం స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
అంతిమయాత్ర : ది. 17-07-2025 గురువారం ఉ॥ 8 గంటలకు వణుకూరులోని మా స్వగృహము నుండి బయలుదేరును. కావున తెలియపరచటమైనది.
ఇట్లు **కుటుంబ సభ్యులు**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జిటి రోడ్డు, మంగళగిరి బ్రాంచి (64430)
డోర్.నెం.1-643, పాత జిటి రోడ్డు, మంగళగిరి,
కాంటాక్ట్ నెం.9137564430. ఈ-మెయిల్:
ubin0564435@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ **చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిటి రోడ్డు, మంగళగిరి బ్రాంచి (64430).** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/తనఖాదారులకు/హామీదారులకు/కో ఆబ్లిగెంట్స్‌కు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఈ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ **నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం ది.30-06-2025 నాటికి రూ. 17,43,898.52 పై** (అక్షరాలా పదిహేడు లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిటి రోడ్డు, మంగళగిరి బ్రాంచి (64430), వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.14-08-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 14-08-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత, తనఖాదారు(లు)/గ్యారంటర్(లు)/కో ఆబ్లిగెంట్(లు) పేర్లు మరియు చిరునామా: ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఆద్యా ఆగ్రో ఫార్మ్స్ (భాగస్వాములచే ప్రాతినిధ్యం వహించబడినది), డోర్ నెం. 5-63, షాప్స్ సెంటర్ దగ్గర, వెనిగండ్ల (పోస్ట్), పెదకాకాని (మండలం), గుంటూరు జిల్లా. **భాగస్వాములు/తనఖాదారులు/హామీదారులు: 1) శ్రీ ఉప్పల శ్రీనివాస రావు,** తండ్రి: నరసింహా రావు, డోర్ నెం. 11-58, కుమ్మర బజార్, పెదకాకాని (గ్రామం & మండలం), గుంటూరు-522509. **2) శ్రీ దుర్గం రాజేష్ బాబు,** తండ్రి: మహేంద్ర రావు, హెచ్. నెం.5-84, దుర్గం వారి వీధి, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **3) శ్రీ దుర్గం నరేష్,** తండ్రి: అంకమ్మ రావు, హెచ్.నెం. 5-84, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **4) శ్రీమతి సురగాని కుసుమ,** భర్త: రాజశేఖర్, ఫైన్-411, ఐ.జే.ఎం. రైన్‌ట్రీ పార్క్, నంబూరు, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **5) శ్రీమతి దుర్గం కస్తూరి,** భర్త: మహేంద్ర రావు, హెచ్.నెం.5-84, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **6) శ్రీమతి నరుకుల్లపాటి కోటేశ్వరి,** భర్త: శివ, హెచ్.నెం.5-84, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **7) శ్రీమతి ఉల్లంగుల విజయ శాంతి,** భర్త: సర్వబాబు, హెచ్.నెం.4-469, అంబేద్కర్ నగర్ కాలనీ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **8) శ్రీమతి ఉల్లంగుల మధు లత,** భర్త: సత్యనారాయణ మూర్తి, హెచ్.నెం.4-469, అంబేద్కర్ నగర్ కాలనీ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **9) శ్రీ దుర్గం కిరణ్ కుమార్,** తండ్రి: అంకమ్మ రావు, హెచ్.నెం.6-91, అడ్డకట్ట సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509. **10) శ్రీ దుర్గం నాగేశ్వర రావు,** తండ్రి: వీర స్వామి, హెచ్.నెం.5-82/ఏ, కోట్ల సెంటర్, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు-522509.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్.టి.ఆర్ జిల్లా), పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతీ, ప్లాట్ నెం.7, "సిరి ఎన్‌క్లేవ్", డి.నెం.2-573/2, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-201, నివాస ఫ్లాట్ (అపార్ట్‌మెంట్) శ్రీమతి సురగాని కుసుమ, భర్త: రాజశేఖర్ గారి పేరున కలదు. దీనికి హద్దులు క్రింద ఇవ్వబడినవి (డాక్యుమెంట్ ప్రకారం): **సిరి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, మున్సిపల్ రోడ్డు (42 అడుగులు), **దక్షిణం:** ప్లాట్ నెం. 6 (61.00 అడుగులు), **పడమర:** ప్లాట్ నెం.12 (42.00 అడుగులు), **ఉత్తరం:** చలసాని రాజేంద్ర ప్రసాద్ గారికి చెందిన ప్లాట్ నెం.8 (61.00 అడుగులు). **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** బాల్కనీ, **దక్షిణం:** కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లు, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం. ఈ హద్దులలో 71.16 చదరపు గజాల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా మరియు 1500.00 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా కలిగిన ఫ్లాట్, 150 చదరపు అడుగుల ఉమ్మడి ప్రాంతాలు, 150 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతం మరియు ఉమ్మడి సౌకర్యాలు ఉన్నాయి.

రిజర్వు ధర (రూ.) : రూ. 51,51,000/-, ధరావత్తు ధర (రూ.) : రిజర్వు ధర పై 10%
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

ఆస్తి-2: గుంటూరు, పెదకాకాని మండలం, వెనిగండ్ల పంచాయతీ, డి.నెం.315/3, 314/2 లలో ఉన్న 395.00 చదరపు గజాలు లేదా 334.45 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన ఖాళీ నివాస స్థలం శ్రీమతి దుర్గం కస్తూరి, శ్రీమతి నరుకుల్లపాటి కోటేశ్వరి, శ్రీమతి ఉల్లంగుల విజయశాంతి, శ్రీమతి ఉల్లంగుల మధులత మరియు శ్రీ దుర్గం రాజేష్ బాబు (శ్రీ దుర్గం దేవ మహేంద్ర రావు యొక్క చట్టబద్ధమైన వారసులు)గార్ల పేరున కలదు. దీని హద్దులు క్రింద ఇవ్వబడినవి (డాక్యుమెంట్ ప్రకారం): **హద్దులు: తూర్పు:** పులగం శేష్ రెడ్డి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** జొన్నల సీతమ్మ గారికి చెందిన ఆస్తి, **పడమర:** పులగం అంకి రెడ్డి గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** పులగం పుల్లా రెడ్డి గారికి చెందిన ఆస్తి మరియు రోడ్డు.

రిజర్వు ధర (రూ.) : రూ. 16,79,000/-, ధరావత్తు ధర (రూ.) : రిజర్వు ధర పై 10%
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **www.unionbankofindia.co.in / https://baanknet.com** లో అందించిన లింకను సందర్శించండి.
తేది: 15-07-2025 — అధీకృత అధికారి
ప్రదేశము: మంగళగిరి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

బంగారు కుటుంబాలను దత్తత తీసుకోండి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన పీ4 పథకాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో తెదేపా మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బీసీ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. విమాదేవి మాట్లాడుతూ.. మార్గదర్శకులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనే విధంగా నాయకులు సహకరించాలన్నారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో కాజ గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీహెచ్. విజయబాబుకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ట్రై సైకిల్‌ను అందించారు. మొవ్వ మండల తెదేపా అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ బ్రూస్లీ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షునిగా ప్రకాష్‌మాదుర్

చినముత్తేవి(కూచిపూడి): మొవ్వ మండలం చినముత్తేవి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా కొసరాజు ప్రకాష్‌మాదుర్ నియమితులయ్యారు. సభ్యులుగా మురారి శివ నాగరాజు (కొండవరం), ఎస్.వెంకటేశ్వరరావు (చినముత్తేవి)ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మొవ్వ మండల తెదేపా అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కాట్రగడ్డ శ్రీనివాసరావు వీరిని అభినందించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలోని సబ్‌స్టేషన్‌లో లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ దేవదాసు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? చినగొన్నూరు నుంచి గుడ్లవల్లేరు వచ్చే రహదారి అధ్వానంగా మారింది. నిధులు మంజూరైనా పనులు చేయడం లేదు. - **శాయన సూర్యప్రసాదరావు, చినగొన్నూరు.** ✔ నిధులు మంజూరైన విషయం వాస్తవమే, కానీ విడుదల లేక గుత్తేదారుడు ముందుకు రావడం లేదు. కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభింపచేస్తాం. - **రామస్వామి, ఆర్అండ్‌బి వర్క్ఇన్‌స్పెక్టర్,**
- న్యూస్‌టుడే, గుడ్లవల్లేరు

స్పందనకు వందనం

• పెదపారుపూడి గ్రామంలో వాటర్ పైపులైనుకు లీకు పడిందని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి గంటా కృష్ణవేణి స్పందించారు. మరమ్మతులు చేయించారు. • పెదపారుపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపం వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు కార్యదర్శి గంటా కృష్ణవేణి స్పందించారు. వెంటనే వీధి దీపం వేయించారు. • పెదపారుపూడి నుంచి యలమర్రుకు వెళ్లే రోడ్డులో డ్రైనేజీ పూడుకుపోయిందని అందిన ఫిర్యాదు మేరకు కార్యదర్శి గంటా కృష్ణవేణి స్పందించారు. పూడిక తీయించారు. • పెదపారుపూడి మండలం చినపారుపూడిలో మంచినీటి పైపులైను పగిలిపోయిందని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి పి.దయామణి స్పందించారు. పైపులైను బాగుచేయించారు. • చినపారుపూడి బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు కార్యదర్శి పి.దయామణి స్పందించారు. వీధిదీపాలు వేయించారు.

• చినపారుపూడి పాత పంచాయతీ పక్కన ఉన్న డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయని అందిన ఫిర్యాదు మేరకు కార్యదర్శి పి.దయామణి స్పందించారు. పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, పెదపారుపూడి

ప్రాథమిక విద్య వికసించేనా..!!

తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

అవనిగడ్డ, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వంలో పాఠశాలల విభజన పేరుతో ప్రాథమిక పాఠశాలలను 1, 2 తరగతులకే పరిమితం చేసి, 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఆ విధానాన్ని మార్చుచేసి 1 నుంచి 5 తరగతులను ప్రాథమిక పాఠశా లల్లో కలుపుతారని పలువురు తల్లిదండ్రులు ఆశించారు. అయితే మరో విధానాన్ని అమలులోకి తీసుకు రావడంతో ఆశించిన ఫలితాలు రాలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధానంలో గతంలో కంటే ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు మరింత తగ్గిపోయారని అంటున్నారు. కొత్త విధానంలో ఫౌండేషన్ పాఠశాలల పేరుతో తక్కువ మంది విద్యార్థులు ఉంటే, వాటిలో 1, 2 తరగతులను మాత్రమే కొనసాగిస్తున్నారు. 45 మంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలను బేసిక్ ప్రైమరీ పాఠశాలల పేరుతో 1 నుంచి 5 తరగతులు నిర్వహిస్తున్నారు. 45 మంది కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న పాఠశాలలను మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలుగా పిలుస్తున్నారు. ఈ విధానంలో పిల్లలు ఎక్కువ మంది ఉంటే వాటిని అభివృద్ధి చేస్తూ, పిల్లలు తక్కువ మంది ఉంటే వాటిని గతంలో వలే కొనసాగిస్తున్నారు. ఈ విధానంలో ప్రైమరీ పాఠశాలలు (45 మందికంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న వాటి సంఖ్య) కూడా తక్కువగానే ఉన్నాయి. నియోజకవర్గంలో ఏ మండలంలో పరిశీలించినా అటువంటివి 3 నుంచి 5 మాత్రమే ఉన్నాయి. 45 మంది విద్యార్థులు ఉన్నవి 10 నుంచి 25 వరకు ఉన్నాయి.

• ఫౌండేషన్ పాఠశాలలు మాత్రం నియోజకవర్గంలో 28 ఉండటం విశేషం. వాటిలో కూడా అత్యధికంగా 5గురు లోపు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. అవనిగడ్డ మండలంలో 4, నాగాయలంక మండలంలో 7, కోడూరు మండలంలో 3, మోపిదేవి మండలంలో 9, చల్లపల్లి మండలంలో 3, ఘంటసాల మండలంలో 2 ఉన్నాయి. వీటిలో ఒక విద్యార్థి నుంచి 5గురు లోపు ఉన్న పాఠశాలలే ఎక్కువ. అంటే గత ప్రభుత్వం మాదిరిగానే విద్యార్థులు తక్కువ ఉన్న పాఠశాలల అభివృద్ధికి ప్రస్తుతమూ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని భవిష్యత్‌లో విద్యార్థులు లేరని మూసివేసే పరిస్థితి ఏర్పడనుందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

అవనిగడ్డ 3వ వార్డులో ఒక విద్యార్థి, ఒక ఉపాధ్యాయురాలున్న పాఠశాల



అవనిగడ్డ 2వ వార్డు ఎస్టీ కాలనీలో నలుగురు పిల్లలు, ఒక ఉపాధ్యాయుడు

• గతంలో అమలు చేసిన 1-5 ప్రైమరీ, 6,7 తరగతులతో యూపీలు, 6-10 ఉన్నత పాఠశాలల విధానమే బాగుంది. ఆ విధానమే అమలు చేయమని కోరుతున్నాం. 1-5 ప్రైమరీ విధానంలో కుటుంబంలోని ఇద్దరు/ముగ్గురు పిల్లలు ఒకే స్కూలులో చదువుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుత విధానంలో యూపీలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. పాత పద్ధతినే కొనసాగించాలి. **- బి.కనకారావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు**

• గతంలో నిర్వహించిన మాదిరిగానే ప్రస్తుతమూ కొనసాగించాలి. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానంలో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కట్టిన భవనాలు నిరుపయోగం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గిపోయే ప్రమాదం ఏర్పడింది. **- వి.సాంబశివరావు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

• మూడో తరగతిలో చేర్చాలంటే దూరం వెళ్లాల్సి వస్తోందన్న కారణంతో తమ పిల్లల్ని 2వ తరగతి తర్వాత దగ్గరలోని ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రులు కూడా ఉన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతోంది. 'తల్లికి వందనం' ప్రైవేటు పాఠశాలల్లో చదివే వారికి కూడా ఇస్తుండటంతో అక్కడ విద్యార్థులు పెరుగుతుండగా, ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్నారని పలువురు ఉదహరిస్తున్నారు.

భారీగా భక్తుల రాక

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయానికి మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. ఆదాయం రూ.7,91,875లు వచ్చినట్లు వివరించారు. ● భక్తుల తాగునీరు అవసరాలను తీర్చేలా ఆలయ నిధులతో నిర్మించిన తాగునీటి ప్లాంటును ప్రారంభించారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: రొయ్యూరులో అదృశ్యమైన బాలుడు నిదీష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొసాగుతున్నాయని సీఐ వై.చిట్టిబాబు మంగళవారం తెలిపారు. రెండో రోజు కేఈబీ కాలువలో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది గాలించినా ఆచూకీ లభించలేదన్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడి ఆచూకీ తెలియక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బాబు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని దేవుడిని వేడుకుంటున్నామని చెప్పారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: అడ్డాడలో సీబీసీఎన్‌సీ చర్చి స్కూల్ ఆవరణలో గుడ్ షెఫర్డ్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జాన్ డెవిడ్ ట్విన్సన్ బృందం రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గుడివాడ, న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వ అహరహం శ్రమిస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని 8, 9 వార్డులలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి మంగళవారం ఇంటింటికీ పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించాలనే సంకల్పంతో చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్నారు. నేతలు యలవర్తి శ్రీనివాసరావు, దింట్యాల రాంబాబు, లింగం ప్రసాద్, పోలాసి ఉమ, గోకవరపు సునీల్, చేకూరు జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ నేపథ్యంలో రైతులకు సాగు నీటిని అందించడంలో అలక్ష్యం చేయకుండా చివరి భూముల వరకూ నీరందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల గురించి క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచాలన్నారు. అనంతరం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఆహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాము

'సమస్యలు తెలుసుకొని పరిష్కరించండి'

గోపువానిపాలెం(పమిడిముక్కల), న్యూస్‌టుడే: తెదేపా నాయకులందరూ తమ పరిధిలోని ప్రజలతో మమేకమవుతూ అక్కడి సమస్యలు తెలుసుకొని, అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా కోరారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం తాడంకి, గురజాడ, గోపువానిపాలెంలో పర్యటించారు. కూటమి నాయకులు ఇంటింటికీ తిరిగి ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా ప్రతినిధి మైనేని ఇందిర, సర్పంచి యార్లగడ్డ భూషయ్య, నాయకులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. తోట్లవల్లూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

అగ్నిప్రమాదంలో 8 ఎకరాల గడ్డివాములు దగ్ధం

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: పెదప్రోలులో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు పశుపోషకులు బాచు శ్రీనివాసరావు, తోట వెంకటేశ్వరరావులకు చెందిన వరిగడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించిన శ్రీనివాసరావు తండ్రి కృష్ణమూర్తి గాయాలయ్యాయి. నష్టం రూ.95వేలు అంచనా వేశామని అవనిగడ్డ అగ్నిమాపక కేంద్ర అధికారి సుధాకరరావు తెలిపారు. గాయపడిన కృష్ణమూర్తిని మండలి వెంకటరామ్, జనసేన నాయకులు పరామర్శించారు.

అగ్నికి ఆహుతి అవుతున్న వరిగడ్డివాములు

చల్లపల్లిలో ఎక్స్‌రే యూనిట్ ప్రారంభం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రమాద బాధితుల సౌకర్యార్థం రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన రెండు ఎక్స్‌రే యంత్రాలు, ఒక కంప్యూటెడ్ రేడియోగ్రఫీ మిషన్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మెడికల్ స్టోర్ గదులను పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ పాముకాటు వ్యాక్సిన్, గుండెపోటు సమయంలో వేయాల్సిన ఖరీదైన ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. తొలుత ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచి పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ మోర్ల రాంబాబు, వరద హరిగోపాల్, ఎస్.కృష్ణవేణి, సూపరింటెండెంట్ డాక్టర్ బి.ఎస్.కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌రే గదిలో సీఆర్ మిషన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

బలవంతపు రాజీలకు తావులేదు

జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి పాండురంగారెడ్డి

అవనిగడ్డ(గ్రామీణం), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం పొందే కేసుల్లో బలవంతపు రాజీలకు తావులేదని, కక్షిదారులకు లాభమే కానీ నష్టం వాటిల్లదని అవనిగడ్డ 6వ అదనపు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి పి.పాండురంగారెడ్డి చెప్పారు. అవనిగడ్డ మండల పరిషత్తు కార్యాలయంలో 'మధ్యవర్తిత్వం- దేశం కోసం'పై మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు తహసీల్దారు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. న్యాయమూర్తి మాట్లాడుతూ 90 రోజులపాటు మధ్యవర్తిత్వంపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లుగా చెప్పారు. కక్షిదారులు న్యాయవాదులను సంప్రదించి కేసులను మధ్యవర్తిత్వానికి తీసుకెళ్లేలా చూసుకోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత ఓల్గా మాట్లాడుతూ మధ్యవర్తిత్వం వల్ల త్వరితంగా ప్రయోజనం సమకూరుతుందని చెప్పారు. అవనిగడ్డ బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సనకా రఘురామ్ ప్రసాద్, మీడియేషన్ సభ్యుడు కొండవీటి ఈశ్వరరావు న్యాయవాదులు వీరబాబు, ఎ.ఈశ్వరరావు, ఎంపీడీవో మరియాదేవి, ఎంపీపీ తుంగల సుమతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న 6వ అదనపు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి పాండురంగారెడ్డి

విద్యుత్ తీగల కింద ఆటలాడి బాలుడి మృతి

గుడివాడ, న్యూస్‌టుడే: స్నేహితుని ఇంటి వద్ద ఆడుకుంటూ భవనంపై నుంచి వెళ్లిన విద్యుత్ తీగలు తగిలి ఓ బాలుడు కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం పట్టణంలోని నాగవరప్పాడుకు చెందిన ఎం.సుధాకర్ కుమారుడు సుజిత్ (9) శనివారం తమ పక్కనే ఉండే స్నేహితుని ఇంటికి వెళ్లి డాబాపై ఆడుకుంటూ విద్యుత్ తీగలు తగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతడిని విజయవాడలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సుజిత్ సోమవారం మృతి చెందాడు. సుధాకర్‌కు వివాహం అయిన పదేళ్లకు సుజిత్ జన్మించాడు. కేవలం అమాయకత్వంతో విద్యుత్ తీగల కింద ఆడుకుని బాలుడు మృతి చెందడం స్థానికులను కలిచివేసింది.

సుజిత్

విద్యుదాఘాతానికి భవన నిర్మాణ కార్మికుడు..

గుడివాడ, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని మండపాడుకు చెందిన ఎం.వాసు (33) తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో స్థానిక మందపాడులో ఓ భవనం శ్లాబు పని చేస్తుండగా భవనంపై నుంచి వెళ్లిన 11 కె.వి విద్యుత్ లైన్ తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే వాసు మృతి చెందాడని వైద్యులు గుర్తించారు. ఈమేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాసుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వాసు

గుంటాకోడూరులో నిధుల గోల్‌మాల్‌పై విచారించండి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మండలం గుంటాకోడూరు గ్రామ పంచయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులు అన్యాక్రాంతం అయ్యాయని, విచారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని మంచినీటి చెరువులో నీటిని తోడుకోవడానికి ఓ రైతు ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చారని. కానీ, 2023-24లో పంచాయతీ చెరువుకు విద్యుత్ మోటారు ఉండగా దానిలో నీటిని తోడడానికి ఆయిల్ ఇంజన్లకు రూ.లక్ష ఖర్చు అయ్యిందని బిల్లులు చేసుకున్నారని పేర్కొన్నారు. 2024-25లో రెండు లక్షల రూపాయలు బ్లీచింగ్ పిచికారి చేసినట్లు చూపి అక్రమంగా బిల్లులు డ్రా చేసుకున్నారన్నారు. తక్షణం విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయంపై ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్ విచారించి తప్పు జరిగితే చర్యలు తప్పవన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

కూరాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కూరాడ లాకు దిగువున ముదినేపల్లి-గుడ్లవల్లేరు రూట్‌గా మంగళవారం శ్రీకనకదుర్గ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా వై.నరేశ్, ఉపాధ్యక్షులుగా బి.కృష్ణమోహన్‌లు ఎన్నిక కాగా, నేతలు సమ్మెట సాంబయ్య, కల్యాణపు నవాబు అభినందించారు.

పశువైద్యశాల నిర్మాణం ఎండమావేనా?

ఇరుకు గదిలోనే సేవలతో అవస్థలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: వేకనూరులోని మండల పశువైద్యశాల నూతన భవనం నిర్మాణం ఎండమావిగానే మిగిలింది. పశువైద్యశాల భవనం నిర్మాణానికి గత తెదేపా ప్రభుత్వంలోనే రూ.33లక్షల నాబార్డు నిధులు మంజూరై, టెండర్లు ఖరారైనా నిర్మాణానికి నోచుకోలేదు. భవనం నిర్మాణానికి అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం 10 సెంట్ల స్థలాన్ని కూడా సమకూర్చింది. వైకాపా ప్రభుత్వ హయాంలో నిధులు సమకూరినా భవనం నిర్మాణం మాత్రం జరగకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయినట్లు పశుసంవర్ధకశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

● ప్రస్తుతం రైతు సేవా కేంద్రంలో ఒకే గదిలో పశువైద్యశాలను నిర్వహిస్తున్నారు. చాలనీ చాలనీ గదిలో నిర్వహణ ఇబ్బందికరంగా ఉందని వైద్యులు, సిబ్బంది పేర్కొంటున్నారు. మందులు, దాణా తదితరాలను పెట్టుకోవడానికి తగిన వసతి లేదని వారు వాపోతున్నారు.

ఇరుకు గదిలో నిర్వహిస్తున్న పశువైద్యశాల

● పశువులకు వైద్య పరీక్షలు చేయడానికి వీలులేకుండా చుట్టూ మురుగు నీరు ఆవరించి ఉంది. కూటమి ప్రభుత్వంలోనైనా భవనం నిర్మాణానికి తిరిగి నిధులు మంజూరు చేయించాలని పశుపోషకులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

బుసక టిప్పర్ల పట్టివేత

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సోమవారం రాత్రి 11 గంటల సమయంలో బుసకతో వెళుతున్న 4 టిప్పర్లను డీఎస్పీ విద్యాశ్రీ పట్టుకుని ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావుకు అప్పగించారు. తహసీల్దార్ ఒక్కొక్క టిప్పర్‌కు రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు.

పట్టుకున్న బుసక టిప్పర్లు ఇవే..

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోందని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు చెప్పారు. దక్షిణ చిరువోలులంకలో తెదేపా శ్రేణులతో కలిసి మంగళవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. బచ్చు రఘునాథ్, మండలి వెంకటేశ్వరరావు, బాలకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చిట్టిబాబు, తదితరులు

అవనిగడ్డ ఈఆర్వోగా మోహన్‌బాబు నియామకం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి)గా జిల్లా సప్లైస్ అధికారి జి.మోహన్ బాబును నియమించారు. ఆయనకు తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు మంగళవారం స్వాగతం పలికారు. అనంతరం రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఓటర్ల జాబితాలలో తప్పులు లేకుండా చూడాలని, అందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. వివిధ పార్టీల నాయకులను పరిచయం చేసుకున్నారు. ఎన్నికల ఉప తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్.ఐ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఈఆర్వోకు స్వాగతం పలుకుతున్న తహసీల్దార్

మోడల్ పాఠశాల సందర్శన

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి నారాయణరావు నగర్‌లోని మోడల్ పాఠశాలను అంగలూరు డైట్ కళాశాల అధ్యాపకులు చండిక వేణుగోపాల్ మంగళవారం సందర్శించారు. విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం వంటి విషయాలపై ఆరాతీశారు. విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఎంఈవోలు కె.సుజాత, పి.వెంకటేశ్వరరావు, హెచ్ఎం కైతేపల్లి దాస్, విజయదుర్గ, దుర్గాప్రసాద్, బుల్లియ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న అధ్యాపకులు

మోతాదుకి మించి ఎరువులు వాడొద్దు

పామర్రు(గ్రామీణం): రైతులు తమ పొలాల్లో మోతాదుకి మించి ఎరువులు వాడొద్దని డీఆర్‌సీ డీసీటీ కె.జ్యోతిరమణి అన్నారు. మంగళవారం మండలంలోని పసుమర్రు, పెరిశేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్‌ను సమతుల్యంగా వాడాలని సూచించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ఘంటసాల, న్యూస్‌టుడే: లంకపల్లి-జీలగలగండి కాలనీ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లతో కూడిన ప్లాస్టిక్ డ్రమ్ములను ఏర్పాటు చేసినట్లు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు తెలిపారు. మంగళవారం ప్లాస్టిక్ డ్రమ్ముల ఏర్పాట్లను సీఐ ఈశ్వరరావుతోపాటు ఘంటసాల ఎస్సై ప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

ప్లాస్టిక్ డ్రమ్ముల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ ఈశ్వరరావు, ఎస్సై ప్రతాప్‌రెడ్డి

'పేర్ని నాని ప్రవర్తన సరిగా లేదు'

అవనిగడ్డ, న్యూస్‌టుడే: వైకాపా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని ప్రవర్తన సరిగా లేదని తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పేర్ని నాని కొడుకు ఓటమి, భార్య అవినీతి కేసు మెడకు చుట్టుకోవడంతో రకరకాలుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు వయస్సుకు మించి మాట్లాడిన వారంతా చంకల్లో బెల్టు వేసుకుని దర్శనం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇకనైనా పేర్ని ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలన్నారు. నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బొబ్బా గోవర్ధన్, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం వీరే

అవనిగడ్డ, న్యూస్‌టుడే: దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కార్యదర్శి మూల్పూరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావుకు ఉత్తర్వుల కాపీని అందించారు. మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, అధ్యక్షుడిగా కొల్లూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా రాజనాల వీరబాబును, సభ్యులుగా జరుగు ఆదినారాయణ, కారాని సరస్వతి, కొక్కిలిగడ్డ లక్ష్మీకుమారి, మంగళగిరి శ్రీనివాసరావు, మాతంగి వెంకటేశ్వరమ్మ, పిల్లి మల్లేశ్వరి, పిరాటి శిరీష, పుప్పాల ఏసు, షేక్ పర్వీనా, తలశిల లలిత, మెరకనపల్లి నరేశ్, ఉప్పాల శివరాఘవ వరప్రసాద్, విశ్వనాథపల్లి సోమేశ్వరరావు, తదితరులను సభ్యులుగా నియమించారు.

రాత పుస్తకాల వితరణ

పామర్రు(గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధి కురుమద్దాలి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు రాత పుస్తకాలు పంపిణీ చేశారని ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ. . దివంగత కొసరాజు రామచంద్రరావు కుమారుడు రమేష్ విద్యార్థులకు రూ.30 వేలు విలువైన రాత పుస్తకాలు పంపిణీ చేశారని చెప్పారు.

పబ్లిక్ నోటీసు

కృష్ణా జిల్లా, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి, మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారము తెలియజేయునది ఏమనగా:-

అవనిగడ్డ గ్రామ కాపురస్తురాలు దుట్టా మిన్విత లక్ష్మి D/o. ఉమామహేశ్వరరావు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని, దుట్టా వెంకట వసుమతి W/o. ఉమామహేశ్వరరావు గారి వద్ద నుండి ది. 23-4-2025న రిజిష్టరు దఖలు దస్తావేజు నెం.1178/25గా పొంది, సదరు ఆస్తిని, అంగీకరించి అనుభవించుచున్నారని, మరియు దుట్టా వసుమతి గారు కోడూరు లీలా రామకోటేశ్వరరావు గారి భార్య నిరీష మరియు కోడూరు పవన్‌కుమార్ గారి భార్య చంద్రిక స్వరూప గార్ల వద్ద నుండి ది. 10-11-2017 రిజిష్టరు క్రయ దస్తావేజు నెం. 1983/2017 రిజిష్టరు పొందినారని, మరియు నిరీష, చంద్రిక స్వరూపలు ది. 25-4-2016న మురాల ఖాశీం బీబి, కాగిత విజయలక్ష్మి, జోగి భానుప్రకాష్ భార్య మురాల మధుకుమారి, మురాల లలిత కుమారి, మురాల అరుణ కుమారి, మురాల శ్రీలక్ష్మి వగైరాల వద్ద నుండి క్రయ దస్తావేజు నెం. 714/2016 ద్వారా క్రయము పొందినారనియు, మరియు సదరు ఆస్తిని, మురాల ఆదెమ్మ గారు ది. 22-5-1936న శోబిల లక్ష్మమ్మ వగైరాల నుండి క్రయ దస్తావేజు నెం. 1090/1936గా పొంది, సదరు ఆదెమ్మ గారు చనిపోయిన దర్మిలా మురాల సూర్యనారాయణ మూర్తి మరియు ఆయన సోదరులకు సంక్రమించి, మరియు వారి సోదరులు 1985లో పూర్వము మూజువాణి పంపిణీ చేసుకొనగా, సూర్యనారాయణ మూర్తి గార్కి సంక్రమించి, ఆయన మరణించిన దర్మిలా ఆయన వారసులకు సంక్రమించి, వారలు ది. 25-4-2016 క్రయము చేయగా, తదుపరి 10-11-2017 క్రయము జరిగి, ది. 23-4-25న దఖలు పొందిన దుట్టా మిన్విత లక్ష్మి గారు, స్టేట్ బ్యాంకు వారి నుండి లోను పొందుటకు సంప్రదించగా సదరు ఆస్తిపై ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల నాకు గాని, బ్యాంకు మేనేజరు గార్కి గాని వారము రోజులలోపు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేనిచో నిరభ్యంతరకరమైన ఆస్తిగా పరిగణించబడును.

షెడ్యూలు దాఖల ఆస్తి: కృష్ణా జిల్లా, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామము R.S.No. 272/1ఎలో 273.16 చ॥గ॥ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** జిల్లా పరిషత్ రోడ్డు 33 అడుగులు, **దక్షిణం:** ఈ నెంబరులో ఉమామహేశ్వర రావు గారి 20 లింకుల బాట హద్దు 80 అడుగులు, **పడమర:** అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు వగైరాల 33 అడుగులు, **ఉత్తరం:** రేపల్లె హేమాంబరధరరావు - 69 అడుగులు.

ఇట్లు: సనకా రఘురామప్రసాద్, అడ్వకేట్, అవనిగడ్డ, Cell No. 99499 88835

బ్రాంచి మేనేజరు: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచి అవనిగడ్డ, Cell No. 99085 24821

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యింటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిపాల్ట్‌గా అదృశ్యమవుతాయి. ముందుముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరకంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!



అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్స్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతోంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు ".onion" డొమైన్లను వాడుకుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరపున వెబ్ పేజీలను శోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

ఈనాడు its@eenadu.in

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర.. 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్.. ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా

ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

- చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
- డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?

తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

గజదొంగను పట్టేశారు..!

ముంబయిలో మోస్ట్ వాంటెడ్ ● బెజవాడ పోలీసులకు చిక్కాడు

సురేష్ మోరీ (సీసీ ఫుటేజీ)

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : వరుస నేరాలతో ముంబయి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. 15 పెద్ద పెద్ద దొంగతనాలు చేసి.. గత నాలుగేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ సురేష్ మోరీ... చివరికి బెజవాడ పోలీసులకు చిక్కాడు. నేరం చేసే విధానం, వేషభాషలే అతడిని పట్టించాయి. చిన్న పాటి క్లూతో పట్టేశారు. వరుస నేరాలతో రెండు రాష్ట్రాల పోలీసులను ఉరుకులు పెట్టిస్తున్న గజదొంగ ఆట కట్టించారు.

సీసీ కెమెరాలు జల్లెడ పట్టి...

గత నెలలో విజయవాడ, భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక భారీ దొంగతనం జరిగింది. తలుపులు పగలకొట్టి 15 కాసుల బంగారం, రూ.లక్షల్లో నగదు దోచేశారు. సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి.. సీసీ కెమెరా ఫుటేజీలు సేకరించారు. ఒక న్యాయవాది ఇంటి ముందు పెట్టిన కెమెరాకు.. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడి గురించి ఆరా తీస్తుండగానే... భవానీపురం పరిధిలోనే మరో దొంగతనం జరిగింది. అక్కడి ఫుటేజీలు పరిశీలించగా.. అదే వ్యక్తి కనిపించాడు. అతడు ప్రత్యేక వేషధారణలో కనిపించాడు. టోపీ, పాత కాలపు కళ్లద్దాలు, ముక్కుపై నుంచి కర్చీఫ్ కట్టుకోవటం, స్టోన్ వాష్ షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. నగరంలోని సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. రైల్వేస్టేషన్‌లో కనిపించడంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీఎస్, భవానీపురం పోలీసులు రెండు బృందాలుగా బయలుదేరారు. గుంటూరు రైల్వేస్టేషన్‌కు భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు నేతృత్వంలో చేరుకున్న బృందం.. రైల్వేస్టేషన్‌లో సేద తీరుతున్న వ్యక్తిని పట్టుకున్నారు. రెండు సార్లు నేరం చేసినప్పుడు, పోలీసులకు చిక్కినపుడు ఒకే రకమైన వస్త్రాలు ధరించి ఉన్నాడు. అదే అతడిని పట్టించింది. వివరాలు సేకరించగా.. ముంబయికు చెందిన సురేష్ మోరీ అని గుర్తించారు. గుంటూరులోనూ 4 నేరాలు చేసినట్లు విచారణలో తేలింది.

ఇక్కడ చేసి అక్కడకు... అక్కడ చేసి ఇక్కడకు..

సురేష్ మోరీ రాత్రి వేళ నేరాలు చేస్తాడు. తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంపిక చేసుకుంటాడు. నేరం చేసిన వెంటనే ఊరు విడిచి వెళ్లిపోతాడు. భవానీపురంలో ట్రిపుల్ ఎక్స్ కాలనీలో నేరం చేసి, కర్నూలు వెళ్లిపోయాడు. అక్కడ నేరం చేసి మళ్లీ విజయవాడకు వచ్చాడు. ఇక్కడ నేరం చేసి గుంటూరు వెళ్లిపోయాడు. గుంటూరులో ఉండగా.. బెజవాడ పోలీసులు కనిపెట్టి అదుపులోకి తీసుకున్నారు.

మహారాష్ట్రలో 15 నేరాలు

సురేష్ మోరీ సొంత ఊరు ముంబయి. అక్కడ నేరాలు చేసేవాడు. పోలీసులకు దొరికితే అనారోగ్యం ఉన్నట్లు నటించేవాడు. ఒకసారి గుండె జబ్బు, మరోసారి కాలేయ జబ్బు ఉన్నట్లు నటించి.. పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. అప్పటికే అక్కడ దాదాపు 15 వరకు నేరాలు చేసి.. ముంబయి పోలీసులకు మోస్ట్ వాంటెడ్ అయ్యాడు. నాలుగు సంవత్సరాలుగా పోలీసులు అతడి కోసం గాలిస్తున్నా.. చిన్న ఆచూకీ కనిపెట్టలేకపోయారు. చివరకు టెక్నాలజీనే ఆయుధంగా చేసుకున్న బెజవాడ పోలీసులకు దొరికిపోయాడు.

ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌పై కేసు

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ఓసీ క్లబ్‌లో ఈ నెల 13న వైకాపా ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ-మోస గ్యారంటీ' పేరుతో నిర్వహించిన సమావేశంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కృష్ణా జిల్లా వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై సోమవారం రాత్రి కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ సమావేశంలో అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో ఏడాదిగా వేధిస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దాటిన వార్తలు టీవీల్లో వచ్చిన వెంటనే తమను వేధించిన వారికి తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. తమను ఇబ్బంది పెట్టిన కూటమి నాయకులను, అధికారులను తమ కార్యకర్తల ఇళ్ల వద్దకే తీసుకొచ్చి రప్పా.. రప్పా.. చేస్తామంటూ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైఎస్ జగన్ ఊరుకున్నా.. తన సోదరుడు జగన్‌మోహనరావు ఊరుకున్నా తాను మాత్రం వదిలిపెట్టనని హెచ్చరించారు. దీనిపై స్పందించిన కంచికచర్ల మండల తెదేపా అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ(బాబు) ఆధ్వర్యంలో తెదేపా నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 14న ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ వ్యాఖ్యలు తమ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేలా ఉన్నాయని, తగు చర్యలు తీసుకోవాలని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌పై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 192, 353(1)(సి), 351(2) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై బోనగిరి రాజు తెలిపారు.

స్ఫూర్తిప్రదాత కె.ఎల్.రావు

కె.ఎల్.రావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మోహన్‌రావు, గోపాలకృష్ణారావు, శ్రీరామ్ తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపకర్త డాక్టర్ కె.ఎల్.రావు అని జలవనరుల శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆర్.మోహన్‌రావు పేర్కొన్నారు. ఆయన కాంక్రీట్‌పై రాసిన పుస్తకం నేటికీ ఎన్నో ప్రాజెక్టుల రూపకల్పనకు ఉపయోగపడుతుందని కొనియాడారు. మంగళవారం గవర్నర్‌పేటలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ డాక్టర్ కె.ఎల్.రావుభవన్‌లో ప్రముఖ ఇంజినీర్, మాజీ ఎంపీ డాక్టర్ కె.ఎల్.రావు జయంతి నిర్వహించారు. పలువురు ఇంజినీరింగ్ ప్రముఖులు పాల్గొని కె.ఎల్.రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోహన్‌రావు మాట్లాడుతూ.. కె.ఎల్.రావు స్ఫూర్తితో యువ ఇంజినీర్లు క్రమశిక్షణతో పనిచేసి, కొత్త ప్రాజెక్టుల రూపకల్పనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. నదుల అనుసంధానంతోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్న కె.ఎల్.రావు స్ఫూర్తితో తెదేపా హయాంలో 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశారని గుర్తు చేశారు. కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాలకు, చేపలు, రొయ్యల చెరువులకు 268 టీఎంసీల గోదావరి జలాలు అందించి.. రైతులకు రూ.50వేల కోట్ల ఆదాయం తెచ్చారన్నారు. ఆయన కృషితోనే నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్‌లోని తిరువూరు, నూజివీడు, గన్నవరం, మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సాగులోకి వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ మాజీ ఛైర్మన్లు సి.వి.శ్రీరామ్, ఎం.ఆర్.ఎస్.ప్రకాశరావు, ప్రముఖ ఇంజినీర్లు ఎల్.కృష్ణప్రసాద్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సంక్షేమానికి సమగ్ర చట్టం అవసరం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కౌలు రైతులకు అన్యాయం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. కౌలు రైతుల సంక్షేమం, రక్షణకు సమగ్రమైన చట్టాన్ని తేవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దాసరి భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన

మాట్లాడుతున్న రామకృష్ణ. వేదికపై శోభనాద్రీశ్వరరావు, ప్రసాద్ తదితరులు

మాట్లాడారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంతో వారికి 'అన్నదాత సుఖీభవ' రాలేదని, పంట రుణాలు దరి చేరడం లేదని వాపోయారు. వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ఎలాంటి హామీ లేకుండా కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఆధ్వర్యంలో పంటల రుణ ప్రణాళిక విడుదల చేసినప్పుడు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని కౌలు రైతులకు పంటల రుణాలు ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. కౌలు రైతులు పండించే అన్ని పంటలకు ఉచిత బీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఆలిండియా కిసాన్ సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.హరినాథ్ మాట్లాడుతూ.. కౌలుదారులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్, జాగృతి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరీదు ప్రసాదబాబు మాట్లాడుతూ.. ఏటా పెరుగుతున్న కౌలు ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పలు తీర్మానాలను ఆమోదించారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.బాలు, ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తూమాటి శివయ్య, వివిధ సంఘాల నాయకులు కాటమయ్య, పి.జమలయ్య, ఆర్.రవీంద్రనాథ్, నేతి మహేశ్వరరావు, డి.యలమందరావు, పి.చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు వివరించి, ప్రజలు ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. సౌర విద్యుత్తుతో పర్యావరణ పరిరక్షణ, తగ్గుతున్న విద్యుత్తు బిల్లులపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. సోమవారం సూర్యారావుపేటలోని విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో ఎన్టీఆర్ సర్కిల్ అధికారులతో ఆయన సమీక్షించారు. సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని చెప్పారు. ఆర్‌డీఎస్ఎస్ పథకంలో మండల ప్రాంతంలో మంజూరైన 33 కె.వి., 11 కె.వి. వ్యవసాయ ఫీడర్లను విభజించే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తద్వారా మండలాల్లో

మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి. వేదికపై మురళీకృష్ణ యాదవ్, మూర్తి, వెంకటేశ్వర్లు

గృహ, వాణిజ్య, పరిశ్రమలకు 24 గంటలు 3 ఫేజ్ విద్యుత్తు సరఫరా చేయాలని ఆదేశించారు. 33/11 కె.వి. ఉపకేంద్రాల పరిధిలో అంతరాయాలు గణనీయంగా తగ్గించాలని, నిర్వహణ పనులు ముందుగానే చేసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయాయని, కరెంటు పోయిందని ఫిర్యాదులు వస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయానికి 9 గంటల నిరంతరం సరఫరా అందించాలని, నూతన వ్యవసాయ కనెక్షన్లను తక్షణమే మంజూరు చేసి విడుదల చేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలో బిల్లులు చెల్లించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్ (టెక్నికల్), కె.వి.ఎస్.ఎన్.మూర్తి (ప్రాజెక్ట్స్), ఎస్.వెంకటేశ్వర్లు (ఫైనాన్స్), చీఫ్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) రాందాస్, సూపరింటెండింగ్ ఇంజినీర్ తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల 'చలో విజయవాడ' ఉద్రిక్తం

విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు, వర్కర్ల నిరసన

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ధర్నా అనంతరం ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చేందుకు వెళుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. సమస్యలు పరిష్కరిస్తామంటూ సీఎం ప్రకటనలు చేయడమే తప్ప ఆచరణలో చూపడం లేదని నాయకులు ధ్వజమెత్తారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోతలు లేకుండా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు, సరెండర్ లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటిపై ఏడాదిగా మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. 'చలో విజయవాడ'ను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. నాయకులు సుబ్బారాయుడు, ఎస్. వెంకటసుబ్బయ్య, రాజేష్ గౌడ్, కల్యాణి అప్పలరాజు, ముబారక్, ఇంద్రాణి, చలపతి నాయుడుతో సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, ఎ.రంగనాయకులు, కె.మల్లేశ్వరరావు, కె.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

జై జగన్ అనాలని భాజపా కార్యకర్తపై దాడి

- ఫోన్ బలవంతంగా లాక్కొని రూ. 3 వేలు బదిలీ
- పెనమలూరు వైకాపా కార్యకర్తలపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: జై జగన్ అనాలంటూ భాజపా కార్యకర్తపై ముగ్గురు వైకాపా కార్యకర్తలు దాడి చేసి కొట్టడంతో పాటు దుస్తులు ఊడదీసిన ఘటన కృష్ణా జిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తిరి రమేష్ హైదరాబాద్‌లో కూకట్‌పల్లి వాసి. భాజపా కార్యకర్త కాగా.. అక్కడ ట్రావెల్స్ వ్యాపారం చేస్తుంటారు. ఇతని భార్యా పిల్లలు కృష్ణా జిల్లా పోరంకిలో నివసిస్తుంటారు. ఇతను ప్రతి వారం పోరంకిలోని కుటుంబ సభ్యుల వద్దకు వస్తుంటారు. గత ఆదివారం రాత్రి రమేష్ ఇంట్లో నిద్రిస్తుండగా 11 గంటల సమయంలో ఇతనికి పరిచయం ఉన్న పెనమలూరు వైఎస్ఆర్ కాలనీకి చెందిన గంగాధర్.. బొర్రా వెంకట్‌తో కలిసి కలిసి రమేష్ ఇంటికి వెళ్లి పెనమలూరు వెళదాం రమ్మంటూ తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరో వ్యక్తితో సాయంతో రమేష్‌ను వైఎస్ఆర్ విగ్రహం వద్దకు తీసుకెళ్లారు. నువ్వు భాజపా కార్యకర్తవైతే ఏంటి.. జై జగన్ అనాలంటూ చితకబాదారు. అప్పటికీ రమేష్ జై జగన్ అనడానికి ఇష్టపడకపోవడంతో ఒంటిపై ఉన్న దుస్తులు ఊడదీసి మరింతగా కొట్టారు. ఫోన్‌లో డబ్బులు ఎంత ఉన్నాయంటూ రమేష్ ఫోన్ లాక్కున్నారు. ఫోన్‌పే పిన్ నంబరును చెప్పాలంటూ మరోసారి కొట్టడంతో తట్టుకోలేక పిన్ నంబరు చెప్పారు. దీంతో దాడికి పాల్పడ్డ ముగ్గురూ రమేష్ ఫోన్‌పే నుంచి రూ.3 వేలు బలవంతంగా తమ బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకున్నారు. అనంతరం రమేష్‌ను సమీప మెడికల్ షాపు వద్దకు తీసుకెళ్లి కొన్ని మందుబిళ్లలు ఇప్పించి ఇంటికి వెళ్లి పోవాలని లేకపోతే చంపేస్తామంటూ బెదిరించారు. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇతడిని కొట్టిన గంగాధర్, బొర్రా వెంకట్‌తో పాటు అందుకు సహకరించిన వ్యక్తిపైనా కేసు పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

22, 23 తేదీల్లో ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్

తుళ్లూరు, న్యూస్‌టుడే: విజయవాడ రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం సౌజన్యంతో ఈ నెల 22, 23వ తేదీల్లో తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సీఆర్డీఏ కమిషనర్ కార్యాలయం మంగళవారం తెలిపింది. రోజుకు 35 మంది నుంచి దరఖాస్తులను స్వీకరించి 70 మందికి పాస్‌పోర్టులు జారీ చేయనున్నారు. దీని కోసం passportindia.gov.in అధికారిక వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివరాలకు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది లేదా సీఆర్డీఏ సీనియర్ లైవ్లీ హుడ్ స్పెషలిస్ట్ శంకర్‌ను 98484 24207 నంబరులో సంప్రదించవచ్చు. సాధారణ పాస్‌పోర్ట్ (మొదటిసారి) దరఖాస్తు చేసేందుకు ఆధార్ కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రంతో పాటు 10వ తరగతి సర్టిఫికెట్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, టీసీ, బ్యాంకు పాస్ పుస్తకాల్లో ఏదో ఒకటి తీసుకురావాల్సి ఉంటుంది.

అమ్మవారి దర్శనానికొచ్చే భక్తులకు ఇబ్బందులున్నాయా?

ఈనాడు మీతోడు

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆలయమైన విజయవాడ దుర్గగుడికి నిత్యం వేల సంఖ్యలో భక్తులొస్తుంటారు. ఏటా కనీసం కోటిన్నర మందికి పైగా భక్తులు దేశవిదేశాల నుంచి తరలివస్తున్నారు. తాజాగా ఆలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు వారి సమస్యలను దుర్గగుడి ఈవో వి.కె. శీనానాయక్ దృష్టికి తీసుకురావచ్చు. ప్రధానంగా దర్శనాల వ్యవహారం, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం, క్లోక్‌రూం, కేశఖండనశాల, చెప్పుల స్టాండ్లు, సెల్‌ఫోన్ కౌంటర్లు, స్నానఘాట్లు, ఆలయ ఉచిత బస్సుల సహా వేటికి సంబంధించిన సమస్యలున్నా ఈవో దృష్టికి తీసుకురావాలి. దిగువ ఇచ్చిన ఫోన్ నంబరుకు నిర్దేశిత సమయంలో ఫోన్ చేసి మీ సమస్యను తెలియజేస్తే.. ఆలయ ఈవో పరిష్కారాన్ని చూపిస్తారు. – ఈనాడు, అమరావతి

దుర్గగుడి ఈవో శీనానాయక్‌తో ఫోన్‌ఇన్ నేడు

73374 44081 | తేదీ: బుధవారం 16.7.2025 | సమయం: ఉదయం 11 నుంచి 12 వరకు

మునగ.. మురిపించునుగ.!

ఎకరానికి రూ.95వేల ఉచిత పెట్టుబడి సాయం

ఈనాడు, అమరావతి

జిల్లాలో మునగ రైతులకు మంచి రోజులొచ్చాయి. ప్రధాన పంటగా లేదా గట్ల వెంట అంతర పంటగా సాగు చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ద్వారా పైసా పెట్టుబడి లేకుండా ఎకరానికి రూ. 95వేల వరకు ఆదాయం పొందేలా రైతులకు దన్నుగా నిలుస్తున్నారు.

పైసా పెట్టుబడి లేకుండా..

పత్తి, మిరప, మొక్కజొన్న కూరగాయలు పండించే రైతులు గట్ల వెంట ఎకరానికి రెండు వరుసల్లో 190 మొక్కలు వేస్తారు. దరఖాస్తు చేసిన రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా రెండేళ్ల రూ.32వేల ఉచిత పెట్టుబడి సాయం అందిస్తున్నారు. ప్రధాన పంటకు మునగ పంట ఆదాయం అదనం. ఒక వేళ ప్రధాన పంటలకు నష్టాలు వచ్చినా రైతును ఆదుకుంటుంది. మునగే ప్రధాన పంటగా వేస్తే ఎకరానికి 448 మొక్కలకు రెండేళ్లలో రూ. 95 వేల పెట్టుబడి సాయం ఇస్తారు. భూమిని చదును చేసేందుకు రూ.2వేలు, విత్తన కొనుగోలుకు రూ.2వేలు, లేదా మొక్కకు 8 చొప్పున రూ.3,584 చెల్లిస్తారు. మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వితే నేలను బట్టి రూ.11వేల నుంచి రూ. 14,900 వరకు ఇస్తారు. మొక్కలు నాటినందుకు మొక్కకు రూ.5.47 చొప్పున రూ.2451, ఎరువులు, కలుపు మందులకు మొక్కకు రూ.12 చెల్లిస్తారు. కాపలా వర్షపుకాలం 98 రోజులకు రూ. 30వేలు ఇస్తారు.

వెయ్యి ఎకరాల్లో సాగు..

ఉద్యానానికి ఊతమివ్వాలన్న కూటమి సర్కారు లక్ష్యాన్ని ఎన్టీఆర్ జిల్లా అధికారులు మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. మిగిలిన జిల్లాల్లో మునగ పంట లక్ష్యం 50 నుంచి 100 ఎకరాల లోపే ఉంది. జిల్లాలో మాత్రం వెయ్యి ఎకరాల సాగు లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటికే 601 ఎకరాల్లో మునగ సాగు చేసేందుకు రైతులను గుర్తించారు. ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, చందర్లపాడు, పెనుగంచిప్రోలు, నందిగామ, గంపలగూడెంలో రైతులు ఎక్కువ మంది ఉన్నారు.

పెనుగంచిప్రోలులో కాయలు కోస్తున్న రైతులు

అంతరపంటగా వేస్తే ఎకరానికి రూ.1.5లక్షలు, ప్రధాన పంటగా వేస్తే రూ.3లక్షల వరకు ఆదాయం వస్తుంది. నాలుగు నెలల్లో కాపు మొదలు కావడంతో వేగంగా రైతుకు ఆదాయం మొదలవుతుంది. మునగ చెట్ల నీడ పడినా ఇతర పంటలకు నష్టం ఉండదు. మునగకు రాలితే ప్రధాన పంటలకు ఎరువుగా పనికి వస్తుంది. కాయలతో పాటు ఆకులను అమ్ముకో వచ్చు. మునగ పంట నవంబరు, డిసెంబరులో వస్తుంది. పత్తి, మిరప సీజన్ మార్చి, ఏప్రిల్‌లో ఉంటుంది. మునగ అంతర పంటగా వేసినా రైతులకు ఇబ్బంది ఉండదు.

★ 'మునగ వల్లే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మార్కెటింగ్ సులభం. ఏటా పంట విస్తీర్ణం పెంచేందుకు ప్రయత్నం చేస్తాం' అని డ్వామా పీడీ రాము తెలిపారు.

ఎగదోసే వేగం.. పడదోసే ప్రాణం

నగరంలో హడలెత్తిస్తున్న ప్రమాదాలు

ఈనాడు, అమరావతి

వాహనంతో రోడ్డెక్కితే క్షేమంగా ఇంటికి తిరిగి వస్తామన్న నమ్మకం లేదు. ఎటువైపు నుంచి ఏ వాహనం ఢీకొంటుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా ఎదుటి వ్యక్తి అజాగ్రత్త ప్రమాదానికి కారణమవుతోంది. రోడ్డు రద్దీగా ఉన్నా.. ఖాళీగా ఉన్నా.. అతి వేగంతో ద్విచక్రవాహనాలు దూసుకుపోతుంటాయి. కార్లనూ అడ్డదిడ్డంగా నడుపుతున్నారు. అసలే చాలీచాలని రోడ్లు.. నిర్లక్ష్య డ్రైవింగ్ తోడై విజయవాడలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

నిర్లక్ష్యంగా నడపడంతోనే అనర్థాలు: ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న ప్రమాదాలు అధికంగా ద్విచక్ర వాహనాల కారణంగా జరుగుతున్నాయి. ఆ తర్వాత భారీ వాహనాల వల్ల సంభవిస్తున్నాయి. తనిఖీలు చేసినప్పుడు మాత్రమే జరిమానాలు విధిస్తారు. మిగిలిన సమయాల్లో ఎవరూ పట్టించుకోరన్న ధీమా వాహనదారుల్లో నెలకొంటోంది.

ఇవే కారణాలు..

- అతి వేగం: 60%
- వాహనాలను అధిగమించే ప్రయత్నం 10%
- తాగి నడపడం 20%
- మొబైల్‌లో మాట్లాడుతూ నడపడం, బండి కండిషన్‌లో లేకపోవడం, వ్యతిరేక దిశలో నడపడం... 10%

★ యువకులు బైక్ రేసులు, ర్యాష్ డ్రైవింగ్ వంటి విన్యాసాలు చేస్తున్నారు. వీటికి ఇన్నర్ రింగ్ రోడ్డు, బీఆర్‌టీఎస్ రోడ్లు వేదికలవుతున్నాయి. చాలా మంది నిర్ణీత వయసు లేకుండానే వాహనాలను నడుపుతున్నారు. డ్రైవింగ్ లైసెన్సులూ ఉండడం లేదు.

★ సైడ్ స్టాండు అలాగే ఉంచి, బుల్లెట్ వాహనాలకు సైలెన్సర్లను తొలగించి పెద్ద శబ్దంతో ప్రమాదకరంగా నడుపుతున్నారు. ★ పరిమితి దాటేస్తున్నారు: అధిక వేగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం పరిమితిని నిర్దేశించింది. ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారులపై 80 కి.మీ, నగర పరిధిలో 60 కి.మీ వేగం వరకు వెళ్లొచ్చు. ఆటోలు అన్ని రకాల రోడ్లపై 50 కి.మీ మించకూడదు. కార్లు జాతీయ రహదారులపై 100 కి.మీ, నగర పరిధిలో 70 కి.మీ వరకు వెళ్లొచ్చు. ఈ వేగ పరిమితిని వాహనదారులు మీరుతున్నారు. స్పోర్ట్స్ బైక్‌లపై నగరంలోనే 80 నుంచి 100 కి.మీ వేగంతో దూసుకెళ్తున్నారు.

★ రెండు వారాల కిందట కృష్ణలంకకు చెందిన యువకుడు వ్యక్తిగత పనిమీద బైక్‌పై గుంటూరు వెళ్లి తిరిగి వస్తూ వారధి దాటిన తర్వాత వేగం కారణంగా అదుపు తప్పి వంతెన పైనుంచి కిందపడి చనిపోయాడు.

మూడేళ్లలో కమిషనరేట్ పరిధిలో..

	ప్రమాదాలు	మరణాలు	గాయాలు
2023	1,522	376	1,412
2024	1,343	432	1,154
25 (జూన్)	589	201	512

★ గత నెలలో రామవరప్పాడు రింగ్ వద్ద మితిమీరిన వేగం ఇద్దరు యువకుల ప్రాణాలు తీసింది. అర్ధరాత్రి రోడ్డు మీద ఎవరూ లేకపోవడంతో ఏసు (20) ద్విచక్రవాహనం నడుపుతూ రోడ్డు దాటుతున్న తనుష్‌కుమార్(22)ను ఢీకొన్నాడు. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విజయవాడ ఆసుపత్రిలో ఉన్న పినతండ్రిని చూసి తనుష్ తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

కష్టపెట్టె నాడు.. కట్టిపెట్టె నేడు

గేట్లు కిందకి దిగక అడ్డుగా ఇసుక బస్తాలు(పాతచిత్రం)

మరమ్మతుల అనంతరం అమర్చారిలా..

గత వైకాపా పాలనలో నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. వెలగలేరు బుడమేరు హెడ్ రెగ్యులేటర్ గేట్లు తుప్పుపట్టిపోగా కనీసం గ్రీజు పెట్టలేదు. లాకుల వద్ద గేట్లు ఎత్తాలన్నా దించాలన్నా పైకి, కిందికి కదిలే పరిస్థితి లేదు. దీనికి 11 గేట్లు ఉన్నాయి. గతేడాది వరద వచ్చే సమయానికి గేట్లు పైకి, కిందికి కదల్లేదు. దీంతో గేట్లపై నుంచి వరద నీరంతా ఒకేసారి వచ్చి పడడంతో కాల్వ గట్లు తెగిపోయి బుడమేరు పరిసర ప్రాంతాలు, విజయవాడలోని లోతట్టు ప్రాంతాలన్నీ మునిగిపోయి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. వరద సమయంలో స్థానికులు, రైతుల సాయంతో గేట్లను మాన్యువల్‌గా ఎత్తి తర్వాత దించారు. వరద తగ్గాక మూడు గేట్లు కిందకి పూర్తిగా దిగకపోవడంతో వాటి కింద ఇసుక బస్తాలు ఉంచారు. కూటమి ప్రభుత్వం ఈ రెగ్యులేటర్‌కు రెండు నెలల నుంచి సుమారు కోటిన్నరతో మరమ్మతులు ప్రారంభించింది. గేట్లన్నీ తొలగించి, మరమ్మతులు చేయించి, రంగులు వేసి మళ్లీ అమర్చారు. –ఈనాడు, అమరావతి

నదుల అనుసంధాన ఆలోచనకు ఆద్యుడు కేఎల్ రావు

విజయవాడ(విద్యాధరపురం), న్యూస్‌టుడే: నదుల అనుసంధాన ఆలోచనకు ఆద్యుడు కేఎల్ రావు అని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కేంద్ర మాజీ మంత్రి కేఎల్ రావు జయంతి పురస్కరించుకొని విజయవాడ దుర్గాఘాట్ సమీపంలోని ఆయన సమాధి వద్ద విగ్రహానికి మంగళవారం మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జునసాగర్, హీరాకుడ్ వంటి బహుళార్థక సాధక ప్రాజెక్టుల రూపకల్పనలో కేంద్ర మంత్రిగా నాడు ఆయన కృషి చిరస్మరణీయం అన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారన్నారు. 2019 నాటికి 70 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టును వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. తెదేపా పాలనలో నదుల అనుసంధాన ప్రక్రియకు రూ.1300 కోట్లు వెచ్చించి పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో గోదావరి, కృష్ణానదులను కలిపామన్నారు. ఈ పథకంతో రూ.90 వేల కోట్ల సంపదను సృష్టించిన ఘనత తెదేపాకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ఇంజినీర్లను ప్రభుత్వం తరపున సత్కరించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవబోయిన వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ అడ్మిన్ శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



కేఎల్ రావు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి నిమ్మల తదితరులు

కాలువలకు సాగు నీరు విడుదల

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు మంగళవారం 13,156 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 10,149, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,007 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 5,017, ఏలూరు 1,511, బందరు 2,114, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,507 క్యూసెక్కుల చొప్పున నీటిని ఇస్తున్నారు.

ఎన్టీటీపీఎస్‌లో తనిఖీలు...?

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఎన్టీటీపీఎస్‌లో గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యులు మంగళవారం పర్యటించి పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. ఎన్టీటీపీఎస్ మొదటి, రెండో దశల్లో ఈఎస్‌పీలు పాడవ్వడంతో కొన్ని నెలల నుంచి బూడిద రేణువులు నేరుగా జనావాసాల్లోకి చేరుకొంటున్నాయి. వీటిపై రెండేళ్లుగా స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లాయి. ఈ నేపథ్యంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ డైరెక్టర్ మురళీకృష్ణ నేతృత్వంలో గ్రీన్ ట్రిబ్యునల్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పలు దశల్లో యూనిట్లను తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ విషయంపై ఎన్టీటీపీఎస్ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. కొందరు అధికారులు సమాచారం తెలియజేయడానికి నిరాకరించారు.

తెల్లార్లూ తూగుతున్నారు!

- గత నెలలో ఓ పబ్‌లో పోలీసుల లాఠీఛార్జి
- తాజాగా వెలుగులోకి సీసీ కెమెరా దృశ్యాలు

ఈనాడు, అమరావతి

అది.. జూన్, 14వ తేదీ శనివారం అర్ధరాత్రి దాటింది.. సమయం.. 2 గంటలు ప్రాంతం.. విజయవాడ బందరు రోడ్డులోని ఓ షాపింగ్ మాల్‌లోని పబ్.. రాత్రి గస్తీ తిరుగుతున్న కృష్ణలంక సీఐ నాగరాజు బృందానికి.. అక్కడ పది మంది పొట్టి దుస్తులు వేసుకున్న యువతులు, యువకులు కాపలాదారుడితో గొడవ పడుతున్న దృశ్యం కనిపించింది. అది గమనించి అక్కడకు వెళ్లిన పోలీసులు దానిపై వాకబు చేశారు. మూడో అంతస్తులో ఉన్న బార్‌లోకి అనుమతించాలని వాగ్వాదానికి దిగారని, కాపలాదారుడు పోలీసులకు వివరించాడు. 2 గంటల వరకు బార్ నడవటమేంటని అనుమానం వచ్చి పై అంతస్తుకి వెళ్లారు. అక్కడ.. మద్యం మత్తులో.. సంగీతం మధ్య దాదాపు 200 మంది వరకు యువతీ యువకులు చిందులు వేస్తున్నారు. వెంటనే పోలీసులు లాఠీలకు పనిచెప్పడంతో అందరూ పరారయ్యారు. అప్పటివరకు తీసుకున్న మద్యం, ఆహారానికి బిల్లులు కూడా చెల్లించకుండా తలోదిక్కుకు పారిపోయారు. దాదాపు రూ.2లక్షల వరకు బిల్లులు జమ కాలేదు. గత నెలలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి బార్‌లోని సీసీ కెమెరాలో నిక్షిప్తమైన పోలీసు లాఠీఛార్జి దృశ్యాలు మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇది బయటకు వచ్చింది.

పబ్‌లో లాఠీలు ఝుళిపిస్తున్న పోలీసులు

వేళాపాళలు లేవు.. నగరం మొత్తం 110 బార్లు, రెస్టారెంట్లు, నాలుగు పబ్‌లు ఉన్నాయి. చాలా వాటిల్లో వేళాపాళలు పాటించడం లేదు. నిబంధనల ప్రకారం బార్లు ఉదయం 10 నుంచి రాత్రి 11గంటల వరకు మద్యం విక్రయించేందుకు అనుమతి ఉంది. 12గంటల వరకు ఆహారం అందించేందుకు అనుమతిస్తారు. నిబంధనలు పాటించకుండా చాలా బార్లు ఉదయం నుంచే తెరుస్తున్నారు. జనావాసాల్లో ఉండేచోట మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. పలు బార్లు వారాంతాల్లో తెల్లవారుజామున 4గంటల వరకు నడుస్తున్నాయి.

నేరాలకు పథక రచన: నేరాలకు బీజం బార్లలోనే పడుతున్నట్లు విచారణలో తేలింది. మద్యం మత్తులోనే పలు నేరాలకు పథక రచన జరుగుతున్నట్లు గుర్తించారు. నగరంలో జరుగుతున్న 60 శాతం నేరాలకు బార్, రెస్టారెంట్లు కేంద్రాలుగా మారుతున్నాయని గుర్తించారు. మద్యం మత్తులో చోటుచేసుకుంటున్న చిన్న ఘర్షణలు తర్వాత.. చినికిచినికి దాడులు, హత్యలకు దారి తీస్తున్నాయి. వీటిపై నిఘా పెట్టడంలోనూ పోలీసులు విఫలమవుతున్నారు.

పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ శాఖలు

గతంలో నగర పోలీసులు బార్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ప్రతీ రెస్టారెంట్‌కు ఐపీ చిరునామా ఉన్న సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెస్టారెంట్ పార్కింగ్, లోపల, వెలుపల పరిసరాలు కనిపించాలని గట్టిగా చెప్పారు. అక్కడి కెమెరాల్లోని దృశ్యాలు నేరుగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించారు. గొడవలను ఆయా ప్రాంత పోలీస్‌స్టేషన్ల అధికారులకు తక్షణం తెలియజేయాలని ఆదేశించారు. ఆ తర్వాత పోలీసులు వీటిని గురించి అనుశీలన చేయకపోవడం, యాజమాన్యాలు కూడా పట్టించుకోకపోవడం మానేశాయి. ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడడం లేదు.

నేటితో ఇంజినీరింగ్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ పూర్తి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి సంబంధించి విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ బుధవారంతో ముగియనుంది. మంగళవారం జరిగిన కౌన్సెలింగ్‌కు 434 మంది అభ్యర్థులు వచ్చి తమ ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయించుకున్నారు. ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాల్లో 1,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు పిలిచారు. ఎన్‌సీసీ విభాగంలో 162, క్రీడా విభాగంలో 112 మంది వచ్చారు. ఆర్మీ సంతతి విభాగంలో 1,00,001 నుంచి 1,50,000 ర్యాంక్ వరకు పిలవగా.. 160 మంది హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి తెలిపారు. చివరి రోజు బుధవారం 16న ఆర్మీ విభాగంలో 1,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు, వికలాంగులు, ఆంగ్లో ఇండియన్, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో ఒకటి నుంచి ఆఖరి ర్యాంకు వరకు అభ్యర్థులు వచ్చి ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేయించుకోవాలని తెలిపారు.

17 నుంచి పాలిసెట్ తుది విడత కౌన్సెలింగ్

రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికి ఈనెల 17వ తేదీ నుంచి తుది విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. 17 నుంచి 19వ తేదీ వరకు ఫీజు చెల్లింపు, 18 నుంచి ధ్రువీకరణ పత్రాల పరిశీలన, 18 నుంచి 20వ తేదీ వరకు ఐచ్ఛికాలు పెట్టుకోవాలి. 21న సీట్ల కేటాయింపు ఉంటుంది. 24 నుంచి 26వ తేదీ వరకు ఆయా కళాశాలల్లో విద్యార్థులు చేరాలి.

శ్రద్ధాంజలి



శ్రీ జె.సుదర్శనరావు గారు, M.A. (SW)
Addl. Superintendent of Police (Retd)
ది. 12-07-2025న స్వర్గస్తులైనారు.

కరిగే కాలంలో... తరగని జ్ఞాపకం మీరు...
కదిలే ఆలోచనలో... చెరగని స్మృతి మీరు...
మా హృదయాలలో మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం.

మంచికి, సేవాతత్పరతకు మారుపేరుగా నిలిచి, ఎంతో మందికి ఉపాధిమార్గం చూపించి, పోలీసు శాఖలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి, మా అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించి, అజరామరమైన కీర్తి ప్రతిష్టలను సంపాదించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ... మీ పవిత్రాత్మకు శాంతిని చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తూ...

భార్య : జె.సరోజారాణి
కుమారులు, కోడళ్లు, మనుమరాండ్రు మరియు కుటుంబసభ్యులు

ఆదరణ కూడిక: ది. 16-07-2025 బుధవారం, క్వారీ కెనాల్ రోడ్, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లాలో మా స్వగృహం నందు జరుగును.

18న ఉద్యోగ మేళా

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, పటమట, న్యూస్‌టుడే: కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ నెల 18న విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. మంగళవారం నగరంలోని గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఆయన ఉద్యోగ మేళా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ✪ పదో తరగతి నుంచి బీటెక్, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా http:///naipunyam.ap.gov.in అనే వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 99599 84226, 93477 79032 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆదరించాల్సిన తరుణమిదే..!

ప్లాట్లపై రుణాలు అందక రాజధాని రైతుల ఇక్కట్లు

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-తుళ్లూరు

రిటర్నబుల్ ప్లాట్లపై బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన విధంగానే ఇప్పుడూ మంజూరు చేయాలని కోరుతున్నా బ్యాంకర్ల నుంచి స్పందన లేదు. వివిధ అవసరాల కోసం ప్లాట్లను తాకట్టు పెట్టి రుణం తీసుకుందామన్నా చుక్కెదురవుతోంది. అటు సేద్యం లేక, ఇటు కుటుంబ అవసరాల కోసం చేతిలో డబ్బుల్లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

సన్న, చిన్నకారు రైతులే ఎక్కువ

రాజధాని నిర్మాణానికి 34,385 ఎకరాల భూమిని సీఆర్డీఏ సమీకరించింది. రైతులతో ఒప్పందం మేరకు వారికి నివాస, వాణిజ్య ప్లాట్లను కేటాయించింది. భూములిచ్చిన వారిలో సన్న, చిన్నకారు రైతులే ఎక్కువమంది ఉన్నారు. ఎకరాలోపు 20,490 మంది ఇచ్చారు. ఒకటి నుంచి రెండెకరాల్లోపు ఇచ్చిన వారు 5 వేల మందికి పైగా ఉన్నారు. పిల్లల చదువులు, వివాహాలు, ఆరోగ్య అవసరాలు, ఇళ్ల నిర్మాణాలకు ప్లాట్లను తాకట్టు పెట్టి రుణాలు పొందేందుకు అన్నదాతలు బ్యాంకుల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించడం లేదు. బిడ్డల ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాలకు పంపాలన్నా చేతిలో చిల్లిగవ్వ లేక దిక్కుతోచని పరిస్థితి. పలువురు రైతులు వచ్చిన కాడికి ప్లాట్లను విక్రయించి పిల్లలను చదివిస్తున్నారు. ఇళ్ల నిర్మాణం, చిరు వ్యాపారాలకూ డబ్బుకు కటకటలాడాల్సిన పరిస్థితులు.

మార్గదర్శకాలు లేవంటూ...

వైకాపా అధికారంలో ఉన్న సమయంలో మూడు రాజధానుల వైఖరితో అమరావతి నిర్మాణ పనులు నిలిపేసింది. అప్పట్నుంచి బ్యాంకులు రుణాలివ్వడం లేదు. సీఆర్డీఏ ఉన్నతాధికారులను కలిసి సమస్యను వివరించినా బ్యాంకర్లతో మాట్లాడి పరిష్కరిస్తామని చెబుతున్నా ఫలితం కనిపించడం లేదు. ప్లాట్లపై రుణాల మంజూరులో తమకు మార్గదర్శకాలు లేవంటూ బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ)లో సానుకూల నిర్ణయం తీసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మూడు నెలల క్రితం జరిగిన సమావేశంలో సీఆర్డీఏ వద్ద రిజిస్టర్ అయిన ప్లాట్లపై రుణాలివ్వాలని అధికారులు కోరినా ఇప్పటి వరకు కార్యాచరణ ప్రారంభం కాలేదు. మార్గదర్శకాలు కూడా ఇవ్వలేదు.

☛ వెంకటపాలేనికి చెందిన సాంబశివరావు.. 81.6 సెంట్ల భూమిని ఇచ్చారు. సీఆర్డీఏ ఆయనకు 810 చదరపుగజాల నివాస, 360 చదరపు గజాల వాణిజ్య ప్లాట్లను కేటాయించింది. పెద్ద కుమార్తెకు వివాహం చేయగా.. మరో కుమార్తె, కుమారుడు ఇంజినీరింగ్ చదువుతున్నారు. పిల్లల చదువులు, సొంతిల్లు నిర్మాణానికి రూ. 10 లక్షల అప్పు చేశారు. ప్రస్తుతం వ్యవసాయం లేక ఖాళీగా ఉంటున్నారు. ప్లాట్లు విక్రయిద్దామనుకున్నా మంచి ధర లేదు. సీఆర్డీఏ ఇచ్చిన ప్లాట్లపై బ్యాంకులో రుణం ఇవ్వకపోవటంతో అప్పులకు వడ్డీ చెల్లించలేని పరిస్థితి.

అప్పుల ఊబి నుంచి బయటపడతా

☛ శాఖమూరుకు చెందిన రాజు.. స్థానికంగా వెల్డింగ్ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఒక కుమార్తె 10వ తరగతి, మరొకరు 4వ తరగతిలో ఉన్నారు. పూలింగ్‌లో తండ్రి సుబ్బారావు, సోదరుడు శ్రీనివాసరావుతో కలిసి ఎకరా ఇచ్చారు. వెయ్యి చదరపు గజాల నివాస ప్లాట్‌ను గతంలో కుటుంబ అవసరాల కోసం తక్కువ ధరకు అమ్ముకున్నారు. ఇంకా 250 చదరపుగజాల వాణిజ్య ప్లాటు మిగిలింది. అప్పులు చేసి సొంతింటి నిర్మాణం చేపట్టారు. సమీప బంధువు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15 లక్షల అప్పు చేశారు. ఇంటి నిర్మాణం సగంలో నిలిచిపోయింది. ప్రస్తుతం భార్యతో పాటు కూలి పనులకు వెళ్తున్నారు. ప్లాట్‌పై రుణం ఇప్పిస్తే అప్పుల ఊబి నుంచి బయటపడతామంటున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

జీఎస్‌టీ 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

కూలుతున్నా చూడరు.. కట్టమన్నా కదలరు..

ధ్వంసమైన వారధిపై ప్రయాణాలు...

కుంగిన వంతెనపై తప్పని రాకపోకలు...

మండలంలోని హెచ్.ముత్యాలంపాడు వద్ద బుడమేరుపై నాలుగున్నర దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన దుస్థితికి చేరింది. ఈ వంతెనకు దిగువన గత వైకాపా నాయకులు ఇసుక అక్రమ తోలకాలు చేయడంతో పునాదులు కదిలి 2022లో కుంగిపోయింది. దీంతో 2023లో తాత్కాలిక వంతెన పూర్తి చేసి రాకపోకలు పునరుద్ధరించారు. గతేడాది వరదలకు ఇది కాస్తా మరింత అధ్వాన స్థితికి చేరడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. మండలంలోని 5 గ్రామాల ప్రజలు జి.కొండూరు చేరుకోవడానికి.. మైలవరం నియోజకవర్గం విజయవాడ వెళ్లేందుకు దీనినే ఉపయోగిస్తారు. అంతేకాక ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద ట్రాఫిక్ మళ్లిస్తే విజయవాడ వెళ్లాల్సిన భారీ వాహనాలు సైతం ఇటుగానే ప్రయాణిస్తుంటాయి. పడేలాగా ఉన్నా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులు రూ.8.5 కోట్లతో శాశ్వత వంతెనకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా గత ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయలేదు. దీంతో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం దృష్టికి పరిస్థితి తీసుకెళ్లగా రూ.10.5 కోట్లతో ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. ఈ విషయమై సంబంధిత సహాయక ఇంజినీర్‌ను వివరణ కోరగా నిధులు మంజూరైతే త్వరితగతిన వంతెన నిర్మాణం చేపట్టి రాకపోకలకు అవస్థలు తొలగిస్తామని చెప్పారు.

- ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే. జి.కొండూరు

ఇసుక కొండలు

మండలంలోని కంచల మునేటి ఒడ్డున ఇసుక కుప్పలు కొండలను తలపిస్తున్నాయి. మునేటికి వరదొస్తే వర్షాకాలం ఇసుక కొరత రాకుండా గనుల శాఖ ముందస్తుగా ఇక్కడ భారీగా ఇసుక నిల్వ చేసింది. చాలా ఎత్తైన ఇసుక కుప్పలకు సీసీ కెమెరాలతో రక్షణ కల్పించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఆన్‌లైన్ ద్వారా ఇక్కడి స్టాకు పాయింట్‌లో ఇసుకను తరలిస్తారు. - కంచల(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే

ఆగస్టులో ఆయిల్, మీల్ మేళా

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే :ఈనాడు, అమరావతి: అఖిల భారత సీడ్ క్రషర్స్ అసోసియేషన్, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్ల అసోసియేషన్ సంయుక్తంగా ఆరో పత్తి విత్తనాలు, ఆయిల్, మీల్ మేళా-2025 కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించనున్నాయి. ఆగస్టు 2, 3 తేదీల్లో జరిగే ఈ సదస్సును కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించనున్నారు. ఇందులో పత్తి గింజల ప్రాధాన్యం, వినియోగం, శాస్త్రీయ విధానాలు, పశుసంవర్ధక రంగంలో లాభాలపై చర్చించనున్నారు.

అక్షరమే స్ఫూర్తి.. అవస్థలు ఏపాటి?

ఈ పిల్లలను చూశారా..బడికెళ్లాలంటే నిత్యం 10 కిలోమీటర్లు నడవాల్సిందే..దీనికి తోడు వాళ్ల పాఠశాలకు వెళ్లే రోడ్డు కూడా అధ్వానంగా ఉండడంతో అటుగా పయనించే వాహనదారులు కూడా పిల్లల అభ్యర్థనను సైతం నిరాకరిస్తుంటారు..పైగా మరే ఇతర వాహనాలు కూడా అటు రాకపోకలు సాగించే పరిస్థితిలేదు...చేసేదేమీ లేక ఆ చిన్నారులు భారమైనా..ఆపసోపాలు పడుతూ సాగుతున్నారు. ఇదీ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంలోని కేతనకొండ గ్రామ శివారు మోడల్ కాలనీ విద్యార్థుల పరిస్థితి. ఆ ఊరి నుంచి పది మంది పిల్లలు నిత్యం 5 కి.మీ దూరంలో ఉన్న కాచవరం ప్రాథమిక పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు.. ఒక్కోసారి ఆ చిన్నారుల అవస్థలు చూడలేక ఆ బడి ఉపాధ్యాయులే వారిని తమ ద్విచక్ర వాహనాలపై ఇళ్ల వద్ద దింపి వస్తుంటారు. తాము దినసరి కూలీలమని.. ప్రత్యేక ప్రయాణ వాహనాలను ఏర్పాట్లు చేసుకోలేక పిల్లలను అలానే పంపిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లకు దూరంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం రవాణా ఛార్జీలు చెల్లించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం

తల్లికి వందనం.. నిరుపేదలకు వరం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు తమ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను అమలు చేస్తున్నామని, తల్లికి వందనం పథకం పేదలకు వరమని రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తెలిపారు. పాతబస్తీ 54వ డివిజన్‌లో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, రోడ్లపై గుంతలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ.. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకే ఎక్కువ లబ్ధి చేకూరిందని, ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నగదు జమ చేశామని తెలిపారు. రానున్న నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ...గత వైకాపా ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను విస్మరించిందని, అనేక పథకాల వారిని మోసం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అబ్దుల్ అకీమ్ అర్షద్, నాయకులు నాగుల్‌మీరా, ఎండీ పతావుల్లా, మైలవల్లి రాజు, షేక్ ఆసిఫ్, సోలంకి రాజాజీ, తాజుద్దీన్, జాహిద్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న మంత్రి ఫరూఖ్, పక్కన ఎంపీ కేశినేని శివనాథ్, నాగుల్‌మీరా తదితరులు

నూతన విద్యావిధానంతో మెరుగైన ఫలితాలు

బెంజసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా ప్రధానోపాధ్యాయులు పని చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. నాయకత్వ లక్షణాల పెంపొందించుకోవడంపై జిల్లాలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మాంటిస్సోరి కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. రెండో రోజైన మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ.. నూతన విద్యా విధానాల వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలియజేశారు. నాణ్యమైన విద్యా బోధన చేస్తే, మంచి ఫలితాలు వస్తాయని, దాంతో ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులతో మంచి సంబంధాలు కొనసాగుతాయని తెలిపారు. సెంట్రల్ ఎంఈవో విజయ రామారావు, సమగ్ర శిక్ష ఏఎంవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో సుబ్బారావు

మహిళల ఆధిపత్య పోరు.. స్టేషన్‌కు వెళ్లిన తీరు

విజయవాడ, న్యూస్‌టుడే: కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పబ్‌లో ఇద్దరి మహిళల మధ్య ఆధిపత్య పోరు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడి.. పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకునేవరకు వెళ్లింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పటమటకు చెందిన గాయని పబ్‌కు వెళ్లింది. అదే పబ్‌కి పటమట ప్రాంతానికి చెందిన ఆమె స్నేహితురాలు కూడా వెళ్లింది. కొద్దిరోజులకు పబ్‌లో ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. రెండు నెలల కిందట వారి మధ్య గొడవ చోటుచేసుకుంది. మహిళలిద్దరూ మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దాంతో తన మెడలోని బంగారం గొలుసు గాయని దొంగిలించినట్లు ఆమె స్నేహితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు గాయనితో పాటు ఆమెకు సన్నిహితంగా ఉండే వ్యక్తిని స్టేషన్‌కు పిలిపించారు. పెద్ద మనుషుల మధ్యవర్తిత్వంతో స్నేహితురాలికి గాయనితో గొలుసు ఇప్పించారు. దాంతో వారి మధ్య వివాదం సద్దుమణిగింది. తనపై పోలీసులకు ఫిర్యాదు చేసిందన్న కోపంతో తన స్నేహితురాలిని కూడా పోలీస్ కేసులో ఇరికించాలని గాయని భావించింది. తన స్నేహితురాలి వద్ద పెద్ద సంఖ్యలో విదేశీ మద్యం ఉన్నట్లు వేరే వారితో గాయని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఫిర్యాదు చేయించింది. ఫలితంగా ఆ మహిళ ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేశారు.

చంపుతానని బెదిరింపులు..

గాయని.. తనకు సన్నిహితంగా ఉండే వ్యక్తి సహకారంతో తనను చంపుతానని బెదిరిస్తోందని ఆమె స్నేహితురాలు సీపీని ఆశ్రయించింది. సీపీ ఆదేశాల మేరకు కృష్ణలంక పోలీసులు గాయనితో సన్నిహితంగా ఉండే వ్యక్తిని స్టేషన్‌కు పిలిపించారు. గాయని స్నేహితురాలిపై దాడి జరిగితే బాధ్యత మీదేనంటూ అతన్ని మందలించారు. అదే సమయంలో కొత్తపేట ప్రాంతానికి చెందిన మహిళ కృష్ణలంక పోలీసులను ఆశ్రయించింది. తన భర్త (గాయనికి సన్నిహితంగా ఉండే వ్యక్తి) తనకు తెలియకుండా మహిళను వివాహం చేసుకుని తనను మోసగించాడని, తన వద్ద రూ.70 లక్షల నగదు, బంగారం తీసుకున్నాడని చెప్పింది. కొత్తపేట పీఎస్‌లో ఫిర్యాదు చేయాలని కృష్ణలంక పోలీసులు మహిళకు సూచించారు. ఈ నేపథ్యంలో గత నెలలో గాయని మహిళా పీఎస్‌కు వెళ్లింది. తనకు సన్నిహితంగా ఉన్న వ్యక్తి తనను బెదిరించి రెండో పెళ్లి చేసుకున్నట్లు ఫిర్యాదు చేసింది. గాయని వైఖరిపై అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేపట్టారు. ఆమె గతంలో కొంతమందిని పెళ్లి చేసుకుని మోసానికి పాల్పడినట్లు నిర్ధారించారు. ఈ వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఉండడంతో విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం.

లయన్స్ క్లబ్, అమ్మా సంస్థల దాతృత్వం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మా) సంస్థలు దాతృత్వం చూపాయి. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక పీ-4 విధానం కింద బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చాయి. మహానగర్ లయన్స్ క్లబ్ 245 కుటుంబాలు, అమ్మా అసోసియేషన్ 180 కుటుంబాలను దత్తత తీసుకోనున్నాయి. సదరు బంగారు కుటుంబాలకు తాము మార్గదర్శకులుగా వ్యవహరిస్తామని నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు మంగళవారం ప్రతిజ్ఞా పత్రాలు అందజేశాయి. మహానగర్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వక్కలగడ్డ భాస్కరరావు, జోన్ ఛైర్‌పర్సన్ ఎన్.వి.గుప్తా, కార్యదర్శి ఎల్.నాగబెనర్జీ, పాస్ట్ ప్రెసిడెంట్లు ఐ.లక్ష్మణరావు, కందుల నాగేశ్వరరావు, అమ్మా అసోసియేషన్ అధ్యక్షుడు గారపాటి సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దోనేపూడి దుర్గాప్రసాద్, జి.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మీ మార్గదర్శకమే పేదలకు మేలిమి బంగారమన్నారు. ఇప్పటి వరకు సుమారు 1,500 మంది మార్గదర్శకులుగా నమోదైనట్టు ఆయన తెలిపారు.

ప్రతిజ్ఞ పత్రాలను కలెక్టర్ లక్ష్మీశకు అందజేస్తున్న విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు, అమ్మా అసోసియేషన్ ప్రతినిధులు

2029 నాటికి పేదరిక నిర్మూలనే లక్ష్యం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పేదరిక నిర్మూలనకు ప్రభుత్వ ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం (పీ-4) విధానాన్ని జిల్లాలో శరవేగంగా అమలు చేస్తూ, సమష్టిగా పని చేద్దామని కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. 2029 నాటికి ఈ లక్ష్యం సాధించాలని పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో ఏడు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ జిల్లా ఛాప్టర్ సభ్యులతో మంగళవారం కార్యశాల నిర్వహించారు. శూన్య పేదరికం-పీ4, జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు, కీలక ప్రగతి సూచికలు, జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ)పై చర్చించారు. సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమైన పీ-4 విధానం అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు. 30 శాఖల పరిధిలో 523 కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) ఉన్నాయని, వీటిలో పురోగతి సాధనే ప్రగతికి కొలమానం అన్నారు. ఉదాహరణకు పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖల్లో 28 ప్రగతి సూచికలు ఉన్నాయని వివరించారు. ఈ నెల 18 నుంచి వచ్చే నెల 5 వరకు గ్రామ సభల నిర్వహణ, అవసరాల మదింపు సర్వే, నూతనంగా చేర్చిన అంశాలపై పీ-4 ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్ (పీఎంయూ) కన్సల్టెంట్ సంతోష్ కుమార్ వివరించారు. సీపీవో వై.శ్రీలత, గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా అధికారిణి జి.జ్యోతి, ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మరోసారి వ్యవసాయ సహాయకుల సస్పెన్షన్

ఆలస్యంగా వెలుగులోకి

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని పుల్లూరులో వైకాపా ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న పంట నష్టపరిహారంలో అక్రమాలకు బాధ్యులైన ఇద్దరు గ్రామ వ్యవసాయ సహాయకులను మరోసారి సస్పెండ్ చేసిన వైనం మంగళవారం వెలుగులోకి వచ్చింది. అక్రమాలను 2021లో 'ఈనాడు' వెలుగులోకి తీసుకు రాగా.. అప్పట్లో వ్యవసాయాధికారిగా ఉన్న సంజీవ్‌కుమార్, సహాయకులు జమలయ్య, చందు, వీఆర్వో శ్రీనివాసరెడ్డిలను సస్పెండ్ చేశారు. విచారణలో ఉండగా, సస్పెండైన వారికి కొన్నాళ్లకు వేరే ప్రాంతాల్లో తిరిగి పోస్టింగులు ఇచ్చారు. సుమారు రూ. కోటికి పైగా అక్రమంగా రైతుల ఖాతాల్లోకి వెళ్లాయని, అందుకు ఈ-క్రాప్ నమోదులో చోటుచేసుకున్న అవకతవకలే కారణమని అధికారులు నిర్ధారించారు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరోసారి ఇద్దరు సహాయకులను సస్పెండ్ చేయాలంటూ నాలుగు నెలల కిందట వ్యవసాయశాఖ కమిషనర్ నుంచి స్థానిక అధికారులకు ఆదేశాలు అందగా.. ఈ నెల 4న ఏడీఏ శ్రీనివాస్ ఇద్దరు సహాయకులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. సుదీర్ఘకాలం తర్వాత చోటుచేసుకున్న సస్పెన్షన్ల వ్యవహారం, వ్యవసాయశాఖలో సంచలనంగా మారడంతో విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని, ఇటీవల ఆదేశాలను అమలు చేసినట్లు ఏడీఏ తెలిపారు.

☛ 2020లో సంభవించిన వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటకు సంబంధించి, 2021లో రైతులకు పరిహారాన్ని అందించారు. ఆయా గ్రామాల్లో గతంలో, ప్రస్తుతం చోటా నాయకులుగా చెలామణి అవుతున్న కొందరు, రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసి, వారికి తెలియకుండా ఈ-క్రాప్ నమోదు చేయించుకున్నారు. కొంతమంది మామిడి, పామాయిల్ తోటలను సైతం పత్తి పంట వేసినట్లుగా చూపి, పరిహారం నొక్కేశారు. సుమారు రూ.6 లక్షల వరకు మాత్రమే రికవరీ చేయగలిగారు.

దుర్గగుడి సెక్యూరిటీ ఉద్యోగిపై దాడి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: టోల్‌గేట్ నుంచి కారును దుర్గగుడి ఘాట్ రోడ్డులోకి అనుమతించలేదన్న కోపంతో పదిమంది యువకులు సెక్యూరిటీ ఉద్యోగిపై దాడి చేసిన ఘటన మంగళవారం జరిగింది. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన ముగ్గురు యువకులు కారులో దుర్గగుడికి వచ్చారు. దీంతో ఘాట్ రోడ్డులో పార్కింగ్ చేసేందుకు స్థలం లేదని కనకదుర్గానగర్ వైపు వెళ్లమని సెక్యూరిటీ గార్డు చెప్పారు. దీంతో వారి మధ్య మాట మాట పెరిగింది. సదరు ముగ్గురు యువకులు తిరిగి తాడేపల్లి వెళ్లి పదిమంది యువకులతో కలిసి వచ్చి సదరు సెక్యూరిటీ గార్డుపై దాడి చేశారు. ప్రాణభయంతో ఆంజనేయస్వామి గుడి వరకు పరిగెత్తినా వెంటపడి మరీ దారుణంగా కొట్టారు. అడ్డువచ్చిన హోంగార్డు, సెక్యూరిటీ సిబ్బందిని పక్కకు నెట్టేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన సెక్యూరిటీ గార్డు వన్‌టౌన్ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే టోల్‌గేటు వద్ద ఉద్యోగం చేయలేమని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ గార్డుపై దాడిచేసిన వ్యక్తిని తప్పించేందుకు అతడి వెంట వచ్చిన వారు రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడంతో కేసు నమోదు చేయలేదని సమాచారం.

సిబ్బందిపై చేయి చేసుకుంటున్న తాడేపల్లి యువకులు

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలోని ఎరువులు, విత్తనాలు, పురుగుల మందు దుకాణాల్లో మంగళవారం రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. దుకాణాల్లో రికార్డులు పరిశీలించారు. అనంతరం గోదాముల్లో స్టాక్ నిల్వలు తనిఖీ చేసి అక్రమాలను గుర్తించారు. స్థానిక వెంకటసాయి విత్తనాల దుకాణంలో జీరో ఫారమ్ లైసెన్స్ నమోదు లేని విషయాన్ని గుర్తించారు. దీంతో రూ.8.37 లక్షలు విలువ చేసే 31.5 మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించారు. అదేవిధంగా బాలాజీ మిత్ర సీడ్స్ దుకాణంలో పురుగుల మందు నిల్వ రిజిస్టరు, డిస్‌ప్లే బోర్డు లేకపోవడాన్ని గుర్తించారు. దీంతో రూ.63,62,807 విలువ చేసే 3747 లీటర్ల విక్రయాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అధికారులు తనిఖీలు చేస్తుండటంతో ఆయా దుకాణాల వ్యాపారులు అప్రమత్తమై దుకాణాలను మూసివేశారు. దీనిలో స్క్వాడ్ బృందం ఏడీఏ వి.హనుమంతురావు, సహాయ సంచాలకులు ఐ.కె.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి జి.నాగేశ్వరరావు, టెక్నికల్ ఏవో కె.వెంకటేశ్వరరావు, స్థానిక ఏవో ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

గోదాములో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

ఫ్లెక్సీ కడుతుండగా ఘటన

పెనమలూరు, న్యూస్‌టుడే: ఫ్లెక్సీ కడుతుండగా ఓ యువకుడు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బలంత ప్రమోద్(19) కానూరులో ఉంటున్నాడు. ఇతను విజయవాడ మాచవరం వద్ద ఉన్న ఎస్ఆర్ఆర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ చదువుతున్నాడు. ఖాళీగా ఉన్న సమయాల్లో ఫ్లెక్సీ, బ్యానర్లు కడుతూ కుటుంబానికి చేదోడుగా ఉంటున్నాడు. సోమవారం రాత్రి పోరంకి కూడలిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా పెద్దగా గాలి వీచింది. దీంతో ఫ్లెక్సీ బోర్డు పక్కనే ఉన్న విద్యుత్తు తీగలపై పడింది. అప్పటికే ప్రమోద్.. ఫ్లెక్సీకున్న ఇనుపచువ్వ పట్టుకొని ఉండడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. తండ్రి ప్రకాశ్ కానూరులో ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తుంటారు. తల్లి గృహిణి కాగా.. ప్రమోద్‌కు ప్రవల్లిక అనే సోదరి ఉంది. వీరి కుటుంబం బతుకు దెరువు కోసం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామం నుంచి ఇక్కడకు వచ్చింది. చేతికందొస్తాడనుకున్న కుమారుడు ఇలా మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యులు మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లక్నోలో జాతీయ శాస్త్రీయ అధ్యయన సదస్సులో నెట్టెం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : ఆప్కాబ్ ఆధ్వర్యంలో లక్నోలో మంగళవారం ప్రారంభమైన మూడు రోజుల జాతీయ స్థాయి శాస్త్రీయ అధ్యయన సదస్సులో కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. నాబార్డ్ అనుబంధ సంస్థ అయిన బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(బర్డ్)లో ఈ సదస్సు జరిగింది. నాయకత్వం, సామర్థ్యం, బోర్డు, కమిటీల బాధ్యతలపై జరిగిన చర్చలో నెట్టెం పాల్గొన్నారు. అనంతరం ఆయన అక్కడ ప్రముఖ చేపల జన్యు పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి మత్స్య పరిశ్రమలో తాజా విధానాలపై అధ్యయనం చేశారు. వ్యవసాయ సహకార బ్యాంకుల ద్వారా సమకాలీన రంగాలపై మరింత కృషి చేసేందుకు ఈ సదస్సు ఉపయోగకరమని నెట్టెం అభిప్రాయం వ్యక్తం చేశారు.

చేపల పెంపకాన్ని పరిశీలన చేస్తున్న రఘురాం తదితరులు

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

చందర్లపాడు, న్యూస్‌టుడే: ముప్పాళ్ల సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇంద్రకంటి కాశీ(30) మృతి చెందగా మరో విద్యార్థికి గాయాలయ్యాయి. ఎస్సై దుర్గామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్లపాడు గ్రామానికి చెందిన కనిశెట్టి నాగసాయి, తండ్రి కొండ, కుమారుడు పవన్‌సాయిలు నందిగామ నుంచి తుర్లపాడుకు, నందిగామ ముక్కపాటి కాలనీకి చెందిన కాశీ ముప్పాళ్ల నుంచి నందిగామకు ద్విచక్ర వాహనాలపై వెళుతుండగా ముప్పాళ్ల సమీపంలో ఢీకున్నాయి. ఈ సంఘటనలో కాశీ మృతి చెందగా పవన్‌సాయి చేయి విరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, 107, 118 చికెన్ విత్ స్కిన్ - 190 చికెన్ స్కిన్‌లెస్ - 200.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్‌పై విచారణ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగశేషమ్మపై శాఖాపరమైన విచారణకు డీఎంఈ నరసింహం మంగళవారం ఆదేశాలిచ్చారు. ఆమె కర్నూలు నుంచి ఎనిమిది నెలల కిందట ఉద్యోగోన్నతిపై విజయవాడ వచ్చారు. తరువాత ఆమెపై అనేక ఆరోపణలు వచ్చినట్టు తెలిసింది. విద్యార్థినులు ఆమెపై ప్రభుత్వానికి, వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. వారి నుంచి నగదు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం కళాశాలలోనే ఆమె నివాసం ఉంటున్నారు. కానీ బయట ఉంటున్నట్టు ప్రభుత్వం నుంచి బిల్లులు పొందుతున్నారని తెలిసింది. పలువురు విద్యార్థినులను దుర్భాషలాడి.. వేధిస్తున్నట్టు ఫిర్యాదులున్నాయి. విద్యార్థినులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదులు చేశారు. ఆ ఫిర్యాదులు డీఎంఈకి సైతం రావడంతో ఆమెపై విచారణకు కమిటీని నియమించారు. కమిటీ సభ్యులు మంగళవారం విద్యార్థినులను విచారించారు.

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. విజయవాడ: శ్రీశరణం లాడ్జి, పాతబస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్వామి వివేకానంద గ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

REAL ESTATE

బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రాపర్టీస్ 3BHK (పటమటలంక, ఈస్టు ఫ్లాట్/ఫ్లోర్-95L); 290గ (అశోకనగర్, 5 ఫ్లోర్ల ప్లానుతో-3.1C); 989గ (ఉయ్యూరు, 20 ఫ్లాట్ల ప్లానుతో-3.6C); 1.40Ac (చోడవరం చిన్నకట్టకి 3వ పొలం-4C); 1.04Ac (పెనమలూరు నార్త్ రోడ్ ఉన్న పొలం-12C); క్లియర్ టైటిల్స్, నోబ్రోకర్స్. ✆ 9848419818

PLOT FOR SALE

GENERAL

బందర్‌రోడ్‌కి అతి చేరువలో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో ప్లాట్స్ కలవు. ✆ 99633 28823.

VJA, అమరావతి రాజధాని, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్ దగ్గర DTCP & CRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥గ॥ 1,975/- నుండి 6,900/-. సంప్ర: 93985 76997.

1+1 బంపర్ ఆఫర్! 50 గజాలు కొంటే 50 గ॥లు ఉచితం. 50 గజాలు కేవలం 3 లక్షల 99 వేలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 91609 47999, 98666 47033.

TO LET

COMMERCIAL

పటమట దానయ్య గారి బజారులో 1000 S.Ft. Double Bedroom Flat అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 99891 89622.

JOBS

క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పని చేయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను. స్త్రీ అభ్యర్థుల వయస్సు 25 సం॥లోపు ఉండి ఇంటర్ పాస్ అయి ఉండాలి. పురుష అభ్యర్థులు 10 ఆపై చదివి వయస్సు 30 సం॥లోపు గల వారు ఈ క్రింది ఫోన్ నెం. నందు సంప్రదించగలరు. ✆ 81798 68999.

మార్కెటింగ్ ఏజెంట్స్‌కి శుభవార్త. విజయవాడలోని ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన రియల్ ఎస్టేట్ కంపెనీ వారి 200 అ॥ బందరు రోడ్డులో CRDA లేఅవుట్ ప్లాట్లు సేల్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ✆ 99665 19909.

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు వెయిటర్స్/ స్టీవార్డ్స్ కావలెను. సం॥ 9121620696.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు Sales Executives కావలెను. Min. 1 Year Exp. Qualification: Any Degree, Salary: 15K నుండి 20K. ✆ 80749 62899, 93987 28839.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన Marketing Managers, Operation Managers, Field Officers కావలెను. అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. Location: Vijayawada, Guntur & Ongole. ✆ 79972 06111, 72077 73417.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

విజయవాడ గన్నవరం దగ్గర, ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్స్, మెకానికల్ టెక్నీషియన్స్, ప్లంబర్స్, తాపీ మేస్త్రులు, హెల్పర్స్ కావలెను. MSS ✆ 98404 62551.

విజయవాడ సంస్థలో పనిచేయుటకు ఎటువంటి చెడు అలవాట్లు లేని కారు డ్రైవర్ కావలెను. అన్ని కార్లు నడపగల్గి ఉండాలి. సంప్ర: ✆ 89776 10237.

విజయవాడ గాంధీనగర్ ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల రిసెప్షనిస్టులు & రూమ్‌బాయ్స్ కావలెను. ✆ 96180 88336, 81794 12974.

DRIVERS

WANTED DRIVER Working in Lawyers Office at Banze Circle, Vijayawada. Timings 8.30 am to 7 pm. Salary 14,000/- and negotiable. Send your Bio-data and Contact: 93904 10747.

ACCOUNTING

Wanted CA Articles and Semi B.Com/ M.Com/ MBA. 3-5 Yrs. Exp. for CA Firm at Vijayawada ✆ 9642724010, 9948016020.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Tally Accountsలో మంచి అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను. MGరోడ్, విజయవాడ. ✆ 81421 43660.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

చెత్త తొలగిస్తున్న పురపాలిక కార్మికులు

◆ పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలో 12వ వార్డులో పీటీ కొత్తూరు వద్ద రహదారి పక్కన పిచ్చి మొక్కలు, చెత్త ఉందని, డ్రెయినేజీలో తీసిన పూడికతో అపరిశుభ్రతగా ఉందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును పురపాలిక కమిషనర్ మనోజ దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె స్పందించి పురపాలిక కార్మికులతో పూడిక మట్టి, చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయించారు.

◆ పట్టణంలోని 9వ సచివాలయం పరిధిలో 17వ వార్డులో సాయిబాబా గుడి వీధిలో రహదారిపై చెత్త ఉందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించి పురపాలిక కార్మికులతో రహదారిపై చెత్త తీయించారు.

◆ పట్టణంలోని 8వ సచివాలయం పరిధిలో 14వ వార్డులో రైస్ మిల్లు రోడ్డులో మురుగు నీరు పారుదల కాల్వలో పూడిక ఉందని, పిచ్చి చెట్లు పెరిగాయని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించి పురపాలిక కార్మికులతో పిచ్చి మొక్కలను, డ్రెయినేజీలో పూడిక తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, తిరువూరు

బోరు మరమ్మతులు చేశారు

వెల్లటూరు శివారు భీమవరప్పాడులో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటి సరఫరా నిలిచిపోయిందని స్థానికులు సమస్యను 'న్యూస్‌టుడే'కి చెప్పారు. ఈ విషయాన్ని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సిబ్బందితో మంగళవారం మరమ్మతులు చేయించి నీటి సరఫరా పునరుద్ధరించారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

పూడిక తొలగింపు

స్థానిక పంచాయతీలోని కుమ్మర్ల బజార్‌లోని డ్రెయినేజీలో మురుగు నీటి పారుదల సక్రమంగా జరగడం లేదని స్థానికులు మేమున్నాం... మీకుతోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావుకు తెలియజేయగా సిబ్బంది పంపి మంగళవారం మురుగు కాల్వలో పూడిక చెత్త తొలగించారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

వీఆర్‌వోలకు ఘనంగా సన్మానం

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోలుగా పని చేస్తూ బదిలీపై మైలవరం మండలానికి వెళ్తున్న శ్రీను, జానీసాహెబ్, ధనలక్ష్మిలను మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.సుశీలాదేవి, డీటీ సతీష్ కుమార్, ఆర్ఐ జి.పుల్లయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ద్వారకా తిరుమలకు బస్సు ఏర్పాటు

మైలవరం, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల దేవస్థాన ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు (ఎస్వీఎస్) సూచనల మేరకు మైలవరం నుంచి ద్వారకా తిరుమల వరకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు ఆయన కార్యాలయ వర్గాలు తెలిపారు. ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన బస్సు ప్రతి రోజు ఉదయం 6 గంటలకు మైలవరంలో బయలుదేరి 9.30 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. తిరిగి మధ్యాహ్నం 2.40 గంటలకు ద్వారకా తిరుమలలో బయలుదేరి సాయంత్రం 6 గంటలకు మైలవరం చేరుకుంటుందని వివరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బర్డ్ ఆస్పత్రిలో ఎముకలు, కీళ్లు, అంగవైకల్యం, మోకాళ్ల శస్త్ర చికిత్సలను తక్కువ రుసుముతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అతిథి అధ్యాపకుడి నియామకానికి దరఖాస్తులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న గణిత శాస్త్రానికి అతిథి అధ్యాపకుడు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.ఝాన్సీ మంగళవారం తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 50 శాతం మార్కులు ఎంఎస్సీ గణితంలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు 18వ తేదీ లోపు దరఖాస్తులను కళాశాలలో అందజేయాలన్నారు. 19న ఉదయం సదరు అభ్యర్థులకు ముఖాముఖీ నిర్వహిస్తామన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం.. ప్రశ్నార్థకంగా ప్రజారోగ్యం

● ప్రబలుతున్న వ్యాధులు ● సమన్వయం లేని వ్యవస్థలు

కొండపల్లి, న్యూస్‌టుడే

కొండపల్లి పురపాలికలోని 5వ డివిజన్ రహదారిపై వ్యర్థాలు

ప్రత్యేక డంపింగ్ యార్డ్ లేక అడవి క్వారీ ప్రాంతంలో చెత్త పోస్తున్న ట్రాక్టర్

వ్యాధుల కాలం వచ్చేసింది. వర్షాల రాకతో పాటు వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడం, వారంలో రెండు రోజులు విపరీత ఎండలు, మరో మూడు రోజులు వర్షాలు పడడంతో సీజనల్ జ్వరాలతో పాటు అనేక వ్యాధులు విజృంభిస్తున్నాయి. కొండపల్లి పురపాలిక పరిధిలోని రెండు పీహెచ్‌సీలకు తోడు రెండు అర్బన్ క్లినిక్‌లు ఉన్నాయి. ఈ సమయంలో వైద్య, పురపాలిక వ్యవస్థలు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నా.. అది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ సహాయక సిబ్బంది ఇప్పటికే మూడు రోజుల నుంచి సమ్మెలోకి వెళ్లడం గమనార్హం. దీంతో ఇతర పారిశుద్ధ్య సిబ్బందిపై పని భారం పెరిగి పారిశుద్ధ్యం దాదాపుగా అడుగంటింది. దీనికి తోడు తాగునీటి వ్యవస్థ నిత్యం కలుషితంగా మారింది.

కేసుల వివరాలు	జూన్‌లో (రోజుకు)	నిన్నటి వరకు
ఇబ్రహీంపట్నం	180 నుంచి 200	200 నుంచి 220
కొండపల్లి	150 నుంచి 160	180 నుంచి 200

కొరవడిన పర్యవేక్షణ

దాదాపు లక్ష మంది నివాసముంటున్న పురపాలికకు పారిశుద్ధ్య అధికారి లేకపోవడం గమనార్హం. రెండేళ్ల కిందట పారిశుద్ధ్య అధికారి సుధాకర్ బదిలీ అయ్యారు. ఆ తరువాత ఆ పోస్టు నేటికీ భర్తీ కాలేదు. ప్రస్తుతం మేనేజర్‌గా ఉన్న వ్యక్తి డిప్యుటేషన్‌పై అప్పుడప్పుడు విధులు నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య, ఇతర పనులకు మొత్తం పురపాలికలో 180 మంది ఉండగా వారిలో 30 మంది సమ్మెలోకి వెళ్లారు. 150 మంది రెండు ప్రాంతాల్లో శానిటేషన్ పనులు చేస్తున్నారు. పారిశుద్ధ్య మేస్త్రీలు సైతం సమ్మెలో ఉన్నారు.

తాగునీరు అనేక కలుషితం

గడిచిన మూడు నెలలుగా ఎనిమిది సార్లు కుళాయిల ద్వారా వచ్చే తాగునీటిలో బూడిద కలవడం గమనార్హం. పురపాలికలోని 40 శాతం ప్రజలు ఈ నీటినే తాగుతున్నారు. సిబ్బంది కొరతతో వాటర్ స్టోరేజీ ట్యాంకులు అప్పుడప్పుడు మాత్రమే శుభ్రం చేస్తున్నారు.

సిబ్బంది కొరత కొంత ఇబ్బంది

పురపాలికలో పారిశుద్ధ్య అధికారిగా డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నాను. సిబ్బంది కొరత ఉన్నా దాదాపుగా పారిశుద్ధ్య పనులు సక్రమంగానే చేస్తున్నాం. సమస్య తెలిసిన వెంటనే స్పందిస్తున్నాం. - వెంకటరత్నం, మేనేజర్

పరిస్థితి గమనిస్తున్నాం

సీజనల్ వ్యాధులు వస్తున్నాయి. ఇప్పటికే వీటిపై ఏఎన్ఎంలు సర్వేలు నిర్వహిస్తూ పారిశుద్ధ్య అధికారులకు పరిస్థితిని తెలియజేస్తున్నారు. దోమలు తీవ్రమైన ప్రాంతాలను వారికి వివరిస్తున్నారు. డ్రైడేను నిర్వహించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పరిస్థితి అదుపులోనే ఉంది. - రాథోడ్, వైద్యుడు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలో 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతులు నేపథ్యంలో బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బైపాస్ రోడ్డు, ఎన్నెస్పీ కాలనీ, గుళ్లపల్లి ఎన్‌క్లేవ్, ఫ్యాక్టరీ సెంటర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రాంతం, సుందరయ్య కాలనీ, చింతల కాలనీ, దారా పూర్ణయ్య టౌన్‌షిప్, శాంతినగర్, జాషువా చర్చి, సూర్యా రెస్టారెంట్, కొత్త కాలనీ, తొకపల్లి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

మేడూరు(గంపలగూడెం): మండలంలోని మేడూరు భ్రమరాంబిక సమేత రామలింగేశ్వర స్వామి గుడిలో మంగళవారం అర్చకులు బాదం పూడి రామలింగప్రసాద్ ఆధ్వర్యంలో శివపార్వతుల ఉత్సవమూర్తులకు నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొన్నారు.

అర్హులందరూ అర్జీలు ఇవ్వాలి

కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు

గానుగపాడు, కొత్తూరు(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని గానుగపాడు, కొత్తూరు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారిణి పి.పద్మ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరిలో కలుపు, నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తిలో రసం పీల్చు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన రైతులు జాబితాలో పేర్లు లేకపోతే వెంటనే రైతు సేవా కేంద్రంలో అర్జీ ఇవ్వాలన్నారు. ఏఈవో జి.అరుణ్‌కుమార్, వీఏఏలు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలి

తిరువూరు, న్యూస్‌టుడే: మండలంలోని పీటీ కొత్తూరు సమీపంలో ఏడేళ్ల కిందట నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం టిడ్కో ఇళ్లను పరిశీలించిన నాయకులు పి.శ్రీనివాసరావు, బి.ప్రకాశరావు, జీవన్‌బాబు, యు.లక్ష్మీదాసు విలేకర్లతో మాట్లాడారు. 2014-19లో తెదేపా ప్రభుత్వ పాలనలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టి 70 శాతం పనులు పూర్తి చేశారన్నారు. 2019-24 వరకు అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం పూర్తి చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఉమ్మడిదేవరపల్లి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఉమ్మడిదేవరపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటికీ పర్యటించి ఏడాది కాలంలో ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలు పంపిణీ చేశారు. అంతకుముందు తోటమూలలో ఎమ్మెల్యే పర్యటించారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉండాలని కూటమి ప్రభుత్వం సుపరిపాలన చేస్తుందని నాయకుడు సీతారామయ్య అన్నారు. కొండపల్లి పురపాలికలోని 5వ డివిజన్‌లో సుపరిపాలన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్-6 హామీలు తప్పకుండా నెరవేరుస్తూ అర్హులైన వారికి పథకాలను అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ధారు నాయక్, పురపాలిక వైస్ ఛైర్మన్ శ్రీను, కౌన్సిలర్ గోపాలరావు, నాయకులు శ్రీనివాసరావు, నెహ్రూ, కోటేశ్వరరావు, అప్జర్, రాము తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందిస్తున్న తెదేపా సీనియర్ నాయకులు

నదుల అనుసంధానానికి కేఎల్‌రావు నాంది

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఉమామహేశ్వరరావు, నాయకులు

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఐదు దశాబ్దాల కిందటే నదుల అనుసంధానానికి ప్రముఖ ఇంజినీరు కేఎల్‌రావు నాంది పలికారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కేఎల్‌రావు జయంతి సందర్భంగా గొల్లపూడిలోని కార్యాలయంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేఎల్‌రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నీటి పారుదల రంగాల్లో ఆయన కృషి మరువలేనిదని, తెలుగు వ్యక్తి కావడం గర్వకారణమన్నారు. విజయవాడ లోక్‌సభ సభ్యుడిగా మూడు సార్లు ఎన్నికై కేంద్రమంత్రిగా పని చేశారన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి ఎం.శైలజ

మైలవరం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు స్థానిక కోర్టు న్యాయమూర్తి ఎం.శైలజ పేర్కొన్నారు. డ్రైవ్‌లో భాగంగా మంగళవారం కోర్టు ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో పలు అంశాలను న్యాయమూర్తి వివరించారు. న్యాయస్థానంలో నిరంతరం జరిగే మధ్యవర్తిత్వ కార్యక్రమంలో, వివాహ సంబంధమైన వివాదాలు, ప్రమాద, చెక్ బౌన్స్, భూముల పంపకాల తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. సమావేశంలో బార్ సభ్యులు రమేష్‌బాబు, శ్రీనివాసరావు, కిషోర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ

మైలవరం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షుడు చనమోలు నాగభూషణం కుమార్తె గ్రీష్మిత పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక భవిత కేంద్రంలోని విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్సిళ్లు, పలకాలు అందజేశారు. ఎస్సైలు కె.సుధాకర్, సతీష్‌కుమార్, మోహన్‌రావు, ఏజీపీ ఏడీ ప్రసాద్, క్లబ్ నాయకులు బాలగోపాల రెడ్డి, శ్రీధర్, వెంకటేశ్వరరావు, రామిరెడ్డి, హరీష్, జి.వెంకటేశ్వరరావు, ఎం.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారికి అడ్డంగా తవ్వి..

కుళాయి కనెక్షన్ అక్రమంగా పొందేందుకు ప్రధాన రహదారులను సైతం తవ్వేస్తున్నారు. కొండపల్లి ఆరు పంపుల కూడలి వద్ద తాగునీటి కుళాయి కనెక్షన్ కోసం కొందరు గత శనివారం రహదారికి గాడి ఏర్పాటు చేసుకున్నారు. మూడు రోజుల కిందట ఏర్పాటు చేసిన గాడిలో పైప్‌లైన్ వేసి సిమెంటుతో పూడ్చారు. సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దాన్ని అలా వదిలేశారు. ఇదే రహదారి మీదుగా కమిషనర్, ఇతర పురపాలిక అధికారులు మూడు రోజుల నుంచి రాకపోకలు సాగిస్తున్నా దీని గురించి పట్టించుకోకపోవడం గమనార్హం. ఇటువంటి అక్రమ కుళాయి కనెక్షన్లు పురపాలికలో 2 వేల వరకూ ఉంటాయని సమాచారం. ఇలా కనెక్షన్ ఏర్పాటు చేయడానికి రూ.2 వేల నుంచి 3 వేలు తీసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, కొండపల్లి

మురుగు నీటితో తిప్పలు

చెవుటూరు రామాలయం చివర ఇళ్ల మధ్యలో సీసీ రోడ్డుపై మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ మురుగు నీటిలో పలు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. సీసీ రోడ్డు పల్లంగా మారడంతో మురుగు నీరు చేరినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పై పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం శూన్యమని వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

నిర్మించినా... నిరుపయోగం

మూలపాడు, జూపూడి, కేతనకొండ, కాచవరం గ్రామాలు విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారికి ఇరువైపుల విస్తరించాయి. ఆయా గ్రామాలకు చెందిన వారు సమీప గ్రామాలకు వెళ్లేందుకు వ్యతిరేక దిశలో రాకపోకలు సాగిస్తూ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల మూలపాడు, కేతనకొండ, కాచవరం గ్రామ సెంటర్ నుంచి అపసవ్య దిశలో వివిధ వాహనాల ద్వారా రాకపోకలు సాగిస్తున్న ముగ్గురు మృతి చెందగా మరో నలుగురు గాయపడ్డారు. గతంలో జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా ఇబ్రహీంపట్నం, మూలపాడు, కేతనకొండ గ్రామాల వద్ద 'క్యాటిల్ పాస్ వే' పేరిట రహదారి కింద వంతెనలను నిర్మించారు. గ్రామస్థులు వాటిని వినియోగించడం లేదు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు 'క్యాటిల్ పాస్ వే'లను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

ముఠా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు తీర్మానం

తిరువూరు, న్యూస్‌టుడే: ముఠా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన ముఠా కార్మికుల 4వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. సరకులు ఎగుమతులు, దిగుమతుల్లో కార్మికులు కీలకంగా ఉన్నారని, వారి సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఠా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సమావేశంలో అధ్యక్షుడిగా ఎం.సీతారాములు, ఉపాధ్యక్షుడిగా సీహెచ్.నరసింహులు, జి.వెంకట్రావు, ఎం.ఇజ్రాయిల్, ప్రధాన కార్యదర్శిగా వెంకటనారాయణ, కోశాధికారిగా సీహెచ్.దాసు, మరో 17 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

మైలవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వర్కర్ల సంఘం 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ సుప్రజ పేర్కొన్నారు. ఆగస్టు 13న జిల్లాలోని నందిగామలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రాజెక్టు ముఖ్య కార్యకర్తల సమావేశంలో, మహాసభకు సంబంధించిన కరపత్రాలను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్కర్లు, హెల్పర్లు చాకిరికే పరిమితమయ్యారని, ప్రభుత్వాలు వారి సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు. డిమాండ్ల సాధనకు పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ సుధాకర్, ప్రాజెక్టు నాయకులు పుష్పకుమారి, శారద, కుమారి, అరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోటూరు హనుమంతరావుకు నివాళులు

కొండపల్లి: కొండపల్లి అప్మెల్ కంపెనీ కార్మికులకు మెరుగైన వేతనాలకు అలుపెరుగని కృషి చేసిన హనుమంతరావుకు సీఐటీయూ కొండపల్లి కమిటీ సభ్యులు మంగళవారం నివాళులు అర్పించారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శిగా పదేళ్ల పాటు సేవలందించిన ఆయన హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సేంద్రియ ఎరువులు వినియోగించండి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వరి నారుమడి తయారీలో సేంద్రియ ఎరువులను వినియోగించాలని ఏవో వై.రజని రైతులకు సూచించారు. జూపూడి, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆమె నారు మడులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నాట్లు వేయడానికి వారం ముందు 3జీ గుళికలను వేసుకోవాలని పేర్కొన్నారు. దీనివల్ల నారుమడిలో కాండం తొలుచు పురుగును నివారించవచ్చన్నారు. నారు నాటే ముందు నారు చివరిలో తుంచి నాటాలని చెప్పారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకురాలు వాసవీ పాల్గొన్నారు.

అప్పుల బాధతో లారీ యజమాని ఆత్మహత్య

పటమట: లారీల యజమాని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అశోక్‌నగర్‌లో చోటుచేసుకుంది. మైలవరం మండలం చంద్రాల వాసి సూరనేని తిరుమల నాగరాజు(48) అశోక్‌నగర్‌కు చెందిన వరలక్ష్మిని 26 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు ఉన్నారు. అమెరికాలో చదువుకుంటున్నాడు. భార్య హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. నాగరాజుకు కొన్ని లారీలు ఉన్నాయి. ఆ వ్యాపారం చూసుకుంటూ చంద్రాల, హైదరాబాద్, అశోక్‌నగర్‌లోని అత్త గారింట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. లారీల వ్యాపారంలో నష్టం రావడంతో కొంతకాలంగా దిగాలుగా ఉన్నారు. సోమవారం రాత్రి అశోక్‌నగర్‌లో అత్త మామలతో కలిసి భోజనం చేసి పడుకున్నారు. ఉదయం లేచి చూడగా హాల్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ప్రాణాలు వదిలారు.

నైపుణ్యాలతో ఉన్నత అవకాశాలు

మైలవరం, న్యూస్‌టుడే: యువత నేర్చుకునే అంశాల్లో నైపుణ్యాలను సాధించడం ద్వారా ఉన్నత అవకాశాలను పొందవచ్చని స్థానిక బాలికోన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయుడు వై.రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాఠశాలలో వృత్తి కోర్సుల విద్యార్థినులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఎం.బాబూరావు, ఒకేషనల్ శిక్షకులు తిరుమల, కల్యాణి, సారిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో బహుమతులు సాధించిన విద్యార్థినులు

గొల్లపూడి, న్యూస్‌టుడే: యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థానానికి చేరవచ్చని ఎల్ఐసీ నిర్వహణాధికారి జి.కిషోర్ పేర్కొన్నారు. ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని గొల్లపూడిలోని నలంద కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం యువతలో పోటీతత్వం పెరిగిందని, భవిష్యత్తు మొత్తం ఏఐతోనే ముడిపడి ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ షేక్.ఖాసీంషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవో నంబరు 36 అమలుకు డిమాండ్

తిరువూరు: సమ్మెలో పురపాలిక ఇంజినీరింగ్ కార్మికులు

కొండపల్లిలో..

తిరువూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీ ఇంజినీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారం మూడో రోజుకు చేరింది. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరుతూ పట్టణంలో కార్మికులు ప్రదర్శన చేశారు. ప్రభుత్వం జీవో నంబరు 36 అమలు చేయాలని నినాదాలు చేశారు. గత సమ్మెకాలంలో ఆమోదించిన ఒప్పందాలను అమలు చేయాలని నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, పురపాలిక ఇంజినీరింగ్ ఉద్యోగుల సంఘ నాయకులు బాజీ, శ్రీనివాసరావు, వాసు, పావని, సుజాత, అబ్దుల్ రఫీ, నారాయణ, శ్రీను, ప్రసాద్ తదితరులు సమ్మెలో పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా పాల్గొన్నారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పురపాలిక ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకొంది. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో కార్మికులు 30 మంది పాల్గొన్నారు. తమకు అన్యాయం జరిగిందంటూ చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో మహేష్, శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల కమిటీ ఎంపిక


సుబ్బారెడ్డి వెంకటేశ్వరరావు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని రెండు ప్రాథమిక వ్యవసాయ పరిపతి సహకార సంఘాలకు (పీఏసీఎస్)లకు త్రీమెన్ కమిటీ సభ్యులు, ఛైర్‌పర్సన్ ఎంపిక చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు విస్సన్నపేట కేడీసీసీ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్ మంగళవారం తెలిపారు. రెడ్డిగూడెం సహకార సంఘానికి ఛైర్‌పర్సన్‌గా ఉయ్యూరు సుబ్బారెడ్డి, సభ్యులుగా చాపలమడుగు కాంతారావు, బలగాని గోపిలు, కూనపరాజుపర్వ సహకార సంఘానికి ఛైర్‌పర్సన్‌గా రాయుడు వెంకటేశ్వరరావు, సభ్యులుగా సంగం శివరావు, పాలంకి గోపాలరెడ్డిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: ఎ.కొండూరు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ కె.కాంతారావు మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తిరువూరులోని కోకిలంపాడు రోడ్డులోని ఒక వెంచర్ వద్ద కాంతారావు అపస్మారక స్థితిలో పడిపోయి ఉండడాన్ని కొందరు గమనించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని అతన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. కానిస్టేబుల్ స్పృహలోకి వచ్చాక ఇచ్చే ఫిర్యాదు ఆధారంగా చర్యలు ఉంటాయని పోలీసులు తెలిపారు.

మోసగించిన నిందితుడి అరెస్టు

జి.కొండూరు, న్యూస్‌టుడే: గంగినేని గ్రామంలో రూ.17 లక్షల చిట్టీలు, సుమారు రూ.కోటి టోకరా వేసిన నిందితుడు ఇందుర్తి సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జి.కొండూరు మండలంలోని దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన సత్యనారాయణ దర్జీ. ఆయనకు ముగ్గురు కుమారులు.. ఇద్దరు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తుండగా.. మరో కుమారుడు తండ్రితో ఉంటున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడి ముగ్గురు కుమారుల ఆచూకీ తెలుసుకుని అదుపులో తీసుకుని విచారించారు. పరారీలో ఉన్న నిందితుడు ఫోన్ స్విచ్ ఆన్ చేయడంతో సిగ్నల్ ట్రాక్ చేసి విశాఖపట్నంలో ఉన్నట్లు తెలుసుకున్న సీఐ చంద్రశేఖర్, ఎస్సై సతీష్‌కుమార్‌లు సోమవారం రాత్రి సిబ్బందిని పంపి మైలవరం తరలించి విచారణ చేస్తున్నట్లు తెలిసింది. సత్యనారాయణ నేరం ఒప్పుకున్నాడని.. నగదు తిరిగి చెల్లించేందుకు అంగీకరించాడని సమాచారం.

కుమార్తెను అపహరించారని తల్లి ఆవేదన

విస్సన్నపేట, ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: కుమార్తె అపహరణకు సంబంధించి విస్సన్నపేట మండలానికి చెందిన ఓ మహిళ ఖమ్మం టూటౌన్ పోలీసు స్టేషన్‌కు మంగళవారం వచ్చారు. 'నాకు ముగ్గురు కుమార్తెలు. వీరిని ఓ ప్రముఖ ఫౌండేషన్‌లో ఏడాది క్రితం చేర్పించాం. ఫౌండేషన్‌లో రమేశ్ అనే ఓ వ్యక్తి తన కుమార్తెలను చదివిస్తానని తెలిపాడు. దత్తత పేరిట తన రెండో కుమార్తె(17)ను లైంగికంగా లోబర్చుకున్నాడు. ఈ విషయం తెలియటంతో నా కుమార్తెలను కళాశాలకు పంపించకుండా ఇంటి వద్దే ఉంచుకున్నాను' అని ఆమె విలేకరులకు తెలిపారు. రమేశ్ అనే వ్యక్తి మూడు రోజుల క్రితం అర్ధరాత్రి తన ఇంటికి వచ్చి రెండో కుమార్తెను అపహరించాడని ఆరోపించారు. ఈ అంశంపై విస్సన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. మంగళవారం ఫోన్ చేస్తే హైదరాబాద్‌లో ఉన్నానని రమేశ్ బదులిచ్చాడని చెప్పారు. పాపను తీసుకొచ్చి ఖమ్మంలో అప్పగిస్తానని తెలపటంతో విస్సన్నపేట ఠాణాలోని ఓ కానిస్టేబుల్‌ను ఎస్సై తనతో పాటు పంపించారని వెల్లడించారు. ఖమ్మంలో ఓ ఫంక్షన్ హాల్‌లో తనను, తన కుమార్తెను చంపుతానని రమేశ్ బెదిరించాడని ఆరోపించారు. అమ్మాయిని తిరువూరు సీఐ సమక్షంలో అప్పగిస్తామంటూ తీసుకెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఖమ్మం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చానని ఆమె చెప్పారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణను 'న్యూస్‌టుడే' సంప్రదించగా కేసులో గందరగోళం ఉందన్నారు. విస్సన్నపేటలో విచారణ జరుగుతున్నందున తాము ఖమ్మంలో కేసు నమోదు చేయలేదని తెలిపారు.

◆ విస్సన్నపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైనట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ చెప్పారు. బాలిక ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టినట్లు ఆయన చెప్పారు.

దస్తావేజు పోయినది
ఆంధ్రప్రదేశ్, NTR జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొటికలపూడి D.No. 4-61 గ్రామ కాపురస్తులైన కట్ట దయరామకృష్ణ S/o. తిరుపతిరావు (లేటు) తెలియజేయునది ఏమనగా.. మా తండ్రి గారికి ఇబ్రహీంపట్నం (మం) దాములూరు గ్రామంలో పట్టా నెం. 383లో కొంత వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమికి సంబంధించిన 3540/2007 నెంబరు గల ఒరిజినల్ డాక్యుమెంట్ ది.03-07-2025 గురువారం మా స్వగృహము నుండి ఆటోలో ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
✆ 90100 93213

(c) eenadu

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

❖ రెండో డివిజన్ మాచవరం వెంకట స్వామి వీధిలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతుందని స్థానిక నివాసి బాపిరెడ్డి మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పూడిక తీయించారు.

❖ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ రోడ్డులో తాగు నీటి పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి రాజారావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.

❖ నాలుగో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ మూడో రోడ్డు ఎస్ఆర్ఎస్ క్యాంటీన్ సమీపంలో 4-58/54, 55 విద్యుత్ స్తంభాలున్న దీపాలు కొంత కాలంగా వెలగడం లేదని స్థానిక నివాసి అమర్నాథ్ వరలక్ష్మి మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

వేంపల్లి ఘటనపై విచారణ అవసరం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గం వేంపల్లి ఘటన ప్రతిపక్ష పార్టీ ప్రమేయం వల్లే జరిగినట్లు తెలుస్తోందని, దానిపై విచారణ చేసి సామాన్యులపై కేసుల నమోదు చేయకుండా చర్యలు తీసుకోవాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీ కోరారు. సచివాలయంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్‌ను కలిసి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రి.. హోంశాఖ మంత్రి అనిత, తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవికి ఫోన్ చేశారు. అమాయక ప్రజలను ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి వారిని కోరినట్లు షిబ్లీ తెలిపారు.

గేట్లు.. రాకపోకలకు ఇక్కట్లు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

గేటు వద్ద వాహనాల బారులు

ఏలూరు రోడ్డు గుణదల వంతెన సెంటర్ నుంచి నున్న వైపునకు వెళ్లే వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. రైల్వే గేట్ల కారణంగా రోజూ వేలాది వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్నేళ్లుగా సమస్య ఉన్నా.. పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బారులు తీరిన వాహనాలతో ఏలూరు రోడ్డు గుణదల వంతెన ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. * విజయవాడ నుంచి బందరు వైపునకు వెళ్లే రైల్వే లైను రైవస్, ఏలూరు కాలువల మధ్య నుంచి వెళ్తుంది. ఆ ప్రాంతంలో దాదాపు 8 కాలనీలున్నాయి. వారంతా వివిధ పనుల నిమిత్తం గుణదల సెంటరుకు రావాల్సిందే. రెండు కాలువల అవతల అంధుల పాఠశాల, బధిరుల కళాశాల ఉన్నాయి. రోజూ విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఆ ప్రాంతంలో గడ్డి భూములు ఉండడంతో గుణదల ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో గేదెలు రెండు కాలువలు, రైల్వే క్రాసింగ్ దాటి వెళ్తుంటాయి. ఆ సమయాల్లో వాహనాలు ముందుకు సాగలేక ఇబ్బందిపడాల్సిందే.

సమయానికి చేరుకోలేక..

విశాఖపట్నం వైపునకు వెళ్లే రైల్వే లైను గుణదల ప్రాంతంలోనే ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నున్న వైపు కొన్ని కంపెనీలు వచ్చాయి. ఫలితంగా నగరం నుంచి వాహనాల రాకపోకలు పెరిగాయి. ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలుదేరినా 10 గంటలకు విధులకు చేరలేకపోతున్నామని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే క్రాసింగ్ వద్ద సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్రాంతంలో పైవంతెన, అండర్‌పాస్ నిర్మించాలని ప్రతిపాదన ఉన్నా పట్టాలెక్కలేదు. అధికారులు, పాలకులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

రోజూ ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరి

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో నిత్యం ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరిగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు, రామవరప్పాడు రింగ్, కరెన్సీనగర్, హైటెన్షన్ రోడ్డు, గుణదల కాలనీ, పటమట, పంట కాలువ రోడ్డు, రైతుబజారు, హైస్కూలు రోడ్డు ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యర్థాలను విభజించి మాత్రమే సేకరించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అవసరమైతే వార్డుకు పది మంది ఒప్పంద కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పెద్ద వార్డులైతే ఎక్కువ మందిని తీసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో 60 ట్రాక్టర్లు, 140 క్లాప్ ఆటోలు, 15 ప్రైమర్ ఆటోలను చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. వీటిని సమర్థవంతంగా వినియోగించుకుని నిత్యం చెత్త సేకరణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. అన్ని డివిజన్లను అందంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత శానిటరీ ఇన్‌స్పెక్టర్లదేనని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాలపై అంతస్తు నిర్మాణానికి సుముఖత



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న జాస్తి సాంబశివరావు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నాలుగో డివిజన్ భారతీనగర్, శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ, సీటీవో కాలనీల్లోని గ్రంథాలయాల్లో సచివాలయాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, వాటిపై పైఅంతస్తు నిర్మించుకోవడానికి మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర సుముఖత వ్యక్తం చేసినట్లు కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తెలిపారు. ఆరేళ్లుగా కాలనీల్లో గ్రంథాలయాలు లేక కాలనీ మహిళలు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు' పలుమార్లు కథనాలు ప్రచురించింది. ఆ కథనాల క్లిప్పింగ్‌లు జోడించి అంతస్తు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కాలనీల్లో 9 అంతర్గత రహదార్ల ఏర్పాటుకు కమిషనర్ పచ్చజెండా ఊపారని తెలిపారు. ప్రధాన కాలనీలోని సైడు కాలువల్లో పూడికతీత, పుల్లేటి కట్ట, పంట కాలువ డ్రెయిన్ పూడికపైనా చర్చించామని చెప్పారు. వెటర్నరీ కాలనీ పార్కును అభివృద్ధి చేసేందుకు కమిషనర్ సుముఖంగా ఉన్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

మంటలు ఆర్పే విధానాన్ని వివరిస్తున్న అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని పెద్ద దుకాణాలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు తప్పనిసరిగా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డులోని కొన్ని పెద్ద దుకాణాలను మంగళవారం వారు తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరికరాల పనితీరును పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరగకుండా అనుసరించాల్సిన ముందస్తు వ్యూహంపై ప్రతి వ్యాపార సంస్థ ప్రతినిధి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాపార సంస్థ భవనంలో ప్రమాద నివారణ పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. వాటి వినియోగాన్ని గురించి తమ సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని తెలిపారు. మంటలు ఆర్పే విధానాన్ని ప్రత్యక్షంగా చేసి చూపారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో, మార్షల్, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్మాత దుర్గమ్మకు ఆషాఢ సారె

రాజరాజేశ్వరి దేవస్థానం నుంచి ఇంద్రకీలాద్రి వెళ్తున్న మహిళలు

పటమట, న్యూస్‌టుడే: స్థానిక దర్శిపేటలోని శ్రీరాజరాజేశ్వరి దేవస్థానం నుంచి 108 ఆడపడుచులు మంగళవారం ఇంద్రకీలాద్రి వెళ్లి దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పించారు. దర్శిపేటలో ఆలయం నుంచి మేళతాళాలతో మిఠాయిలు, పొంగల్లు, పూలు, ఫలాలు, చీరలతో కాలినడకన కొండపైకి చేరుకొని జగన్మాతకు సారె సమర్పించారు. పూజలు చేయించారు. కమిటీ సభ్యులు, శ్రీరాజరాజేశ్వరి మహిళా మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం అమలు అవుతోందని, ఏడాది పాలనపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కమ్మురి, శాలివాహన సంక్షేమ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పేరేప ఈశ్వర్ అన్నారు. 19వ డివిజన్‌లోని వైద్యుల వీధిలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. నాయకులు ఎస్.ఫిరోజ్, ఎండీ ఖలీల్, భాగం సాయిప్రసాద్, నాగేంద్ర, కలాం, హయత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసం నుంచి వికాసం దిశగా ఏపీ

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: వైకాపా తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి విధ్వంస పాలన కొనసాగించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం వికాసం దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం 11వ డివిజన్‌లోని యాదవుల బజారులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ... అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాలను అరికట్టడానికి పోలీస్ అధికారులతో ఈగల్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని ఉక్కుపాదం మోపి అణచివేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డివిజన్‌కు చెందిన కార్యకర్తకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే రిక్షా బండిని ఉచితంగా అందజేశారు. నాయకులు కోనేరు రాజేష్, కిషోర్ బాబు, కొల్లా నాగమణి, దేవరపల్లి అంజనేయులు, నడ్డెల రాజేష్, పాలడుగు ప్రదీప్, బెజవాడ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులమయం'

ఐక్యత చాటుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి తదితరులు

పటమట, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారని, ఆర్థిక వ్యవస్థను దివాలా తీయించారని ది రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్తున్నారని, ఆ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం పటమటలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఐసీయూలో ఉన్న రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ జాతీయ కార్యదర్శి శివనాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ పార్టీ సహకరించిందని, ఆ సమయంలో పార్టీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారని, ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని అన్నారు. నాయకులు వై.సాంబశివరావు, సంజయ్, బెజవాడ సాంబశివరావు, ముత్యయ్య, మస్తాన్‌రెడ్డి, గురవయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: పటమట పాత పోస్టాఫీస్ రోడ్డులో విద్యుత్ దీపానికి చెట్లకొమ్మలు అడ్డుగా వచ్చి చీకట్లు అలముకుంటున్నాయని ఈనెల 13వ తేదీన 'విద్యుత్ దీపానికి అడ్డుగా చెట్ల కొమ్మలు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సరఫరా నిలిపి యంత్రాల సాయంతో చెట్లకొమ్మలను తొలగించామని ఆటోనగర్ ఏఈ ఏడుకొండలు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట పడిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

డ్రెయిన్ వంకర... మురుగు పారేనా?

మహానాడు రోడ్డు దంత వైద్య కళాశాల ఎదురుగా ఎన్టీఆర్ కాలనీ వెంబడి నిర్మిస్తున్న సైడు డ్రెయిన్ వంకర తిరిగింది. ఆ ప్రాంతంలో విద్యుత్తు స్తంభం అడ్డు ఉండడంతో వంక తిప్పారని స్థానికులు చెబుతున్నారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వెంకటేశ్వరనగర్‌లో డ్రెయిన్ మధ్యలో స్తంభాలు ఉంచి నిర్మించారు. ఇక్కడ మాత్రం వంక తిప్పారు. మురుగు పారుదలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

శుభ్రం చేయక.. తొలగని పూడిక..

కృష్ణలంక 22వ డివిజన్ అన్నమ్మతల్లి గుడి వీధిలో సీపీఐ కార్యాలయానికి ఆనుకుని ఉన్న అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకున్నాయి. మురుగు పారుదల సక్రమంగా ఉండడం లేదు. దైనందిన క్రమంలో డ్రెయిన్‌ను శుభ్రం చేయకపోవడం వల్ల పారుదల నిలుస్తున్నట్లు స్థానిక ప్రజలు చెబుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

రాత్రికి రాత్రే ఆక్రమణ..

మూడో డివిజన్ హైటెన్షన్ రోడ్డు నుంచి బాయన బాబూజీ రహదారికి వెళ్లే మలుపు వద్ద రాత్రికి రాత్రే ఆక్రమణ చోటు చేసుకుంది. తెల్లారే సరికే హోటల్ వెలిసింది. ఇప్పటికే ఆయుష్ హాస్పిటల్ ఎదురుగా నాగార్జున నగర్ వద్ద చిరుతిళ్ల వ్యాపారులు అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండతో స్టాళ్లు ఏర్పాటు చేసుకోగా, తాజాగా ఫుట్‌పాత్‌ను ఆక్రమించి హోటల్ పెట్టారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

వ్యర్థాలు తిష్ఠ.. వాడుక నీరు వెళ్లేదెలా?

ఆంధ్రా లయోల కళాశాల ప్రధాన ద్వారం వద్ద పుల్లేటి కట్టలో వ్యర్థాలు నిలిచి మురుగు నీటి పారుదలకు ఆటంకంగా నిలిచాయి. మురుగు వెళ్లక దుర్వాసన వస్తోంది. నిత్యం వేలాది మంది విద్యార్థులు కళాశాలకు వచ్చి పోతుంటారు. ఆ ప్రాంతంలో దుర్వాసన రావడంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. వ్యర్థాలు తొలగించాలని కోరుతున్నారు.
- కరెన్సీనగర్, న్యూస్‌టుడే

అప్పుల బాధతో లారీ యజమాని ఆత్మహత్య

పటమట, న్యూస్‌టుడే: లారీల యజమాని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అశోక్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మైలవరం మండలం చంద్రాల గ్రామానికి చెందిన సూరనేని తిరుమల నాగరాజు(48) అశోక్‌నగర్‌కు చెందిన వరలక్ష్మిని 26 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు ఉన్నారు. అమెరికాలో చదువుకుంటున్నాడు. భార్య హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. నాగరాజుకు కొన్ని లారీలు ఉన్నాయి. ఆ వ్యాపారం చూసుకుంటూ చంద్రాల, హైదరాబాద్, అశోక్‌నగర్‌లోని అత్త గారింట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. లారీల వ్యాపారంలో నష్టం రావడంతో కొంతకాలంగా దిగాలుగా ఉన్నారు. సోమవారం రాత్రి అశోక్‌నగర్‌లో అత్తమామలతో కలిసి భోజనం చేసి పడుకున్నారు. ఉదయం లేచి చూడగా హాల్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని కనిపించారు. మామ శ్రీనివాసరావు చుట్టుపక్కల వారి సహాయంతో కిందకు దింపి చూడగా అప్పటికే మృతి చెందారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్ కిషోర్ తెలిపారు.

ఎన్ఎంసీ సభ్యుడిగా డాక్టర్ చంద్రశేఖర్

ఈనాడు, అమరావతి: జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) సభ్యుడిగా ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పి. చంద్రశేఖర్ నియమితులయ్యారు. కేంద్ర ఆరోగ్య- కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి నడ్డా నేతృత్వంలో తీసిన లక్కీడ్రాలో ఆంధ్రప్రదేశ్ నుంచి చంద్రశేఖర్‌కు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎంపికైన సభ్యుల కోటాలో అవకాశం దక్కింది. ఈ హోదాలో రెండేళ్లపాటు కొనసాగుతారు. ఎన్ఎంసీ సభ్యుడిగా ఎంపికవ్వడం పట్ల ఆనందంగా ఉందన్నారు.

శ్రద్ధాంజలి
శ్రీ చిట్టా వెంకటేశ్వరరావు గారు
ది.06-07-2025 ఆదివారం నాడు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...
ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.
శ్రీ చిట్టా వెంకటేశ్వరరావు గారు
AAE/(Retd.) / APSPDCL

SAD DEMISE
With grief,
We inform the
sad demise
of our mother
L. Saraswathi garu
on 13th July 2025.
Deeply mourned
by your children:
LALITHA KUMARI
PRABHAKAR
BALAJI
Ph. 9884039094
L. SARASWATHI
(Retd. Drawing Teacher,
NSM Public School, Padamata, Vijayawada)

రోహిత్.. లఘు చిత్రాలు హిట్

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు

నటుడికి సీన్ వివరిస్తున్న కృష్ణతేజ (కుడి వైపు వ్యక్తి)

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ఆ యువకుడికి చిన్ననాటి నుంచి సినిమా రంగమంటే ఇష్టం. సినిమాలు చూస్తూ... తానూ అలాంటి చిత్రాలు తీయాలని కలలు కనేవాడు. ఆర్థిక ఇబ్బందులున్న కుటుంబమే అయినా.. ఎక్కడా నిరాశ చెందకుండా ఒక్కో అడుగు వేస్తూ.. తన లక్ష్యం వైపు సాగుతున్నాడు. ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే సామాజిక మాధ్యమాల ద్వారా దర్శకత్వ నైపుణ్యాలను పెంపొందించుకున్నాడు. లఘు చిత్రాలు తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు. భవిష్యత్తులో సినిమా రంగంలో రాణించాలని భావిస్తున్నాడు. అతనే విజయవాడ అయోధ్యనగర్‌కు చెందిన పుచ్చ రోహిత్ ఫణి కృష్ణతేజ.

● కృష్ణతేజ తండ్రి ఆంజనేయులు అనారోగ్యంతో చనిపోయారు. తల్లికి వచ్చే పింఛన్‌తోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కృష్ణతేజ చదువుతూనే పార్ట్ టైమ్ ఉద్యోగం చేసుకుంటూ.. తన ఆసక్తికి మెరుగులద్ది లఘు చిత్రాలు తీస్తున్నాడు. సినిమా అవకాశాలు అందుకునేందుకు తొలి మెట్టు లఘు చిత్రాలే. తన నైపుణ్యంతో ఉత్తమ చిత్రాలు తీసి.. ఆ తర్వాత సినీ రంగంలోకి ప్రవేశించాలని ఆలోచన. ఇప్పటివరకు.. సోల్జర్, హ్యాపీ న్యూయర్- 2020, జార్జ్‌రెడ్డి, టీ24, మనోరంజన్, సత్యమేవ జయతే తదితర పొట్టి చిత్రాలు తీశాడు. తనలాగే నటన మీద ఆసక్తి ఉన్న సామాన్యులనే నటీనటులుగా పెట్టుకొని ప్రోత్సహిస్తున్నాడు.

విజయాలు కొన్ని.. ● తెలంగాణ ఆర్టీసీ కోసం తీసిన టీ24 లఘు చిత్రానికి అక్కడి అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ● మనోరంజన్, సత్యమేవ జయతే చిత్రాలకు ఉత్తమ నటుడు, సినిమాటోగ్రఫీ, స్క్రీన్‌ప్లే, కథా రచయిత విభాగాల్లో రెండేసి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నాడు. ● 2022లో ముంబయి, పుణే, నొయిడా, దిల్లీ, బెంగళూరు, తమిళనాడుల్లో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో మనోరంజన్ లఘు చిత్రానికి గాను బెస్ట్ డైరెక్టర్, రైటర్, యంగ్ ఫిల్మ్ మేకర్ సహా పలు అవార్డులొచ్చాయి. ● 2023లో రాయల్ సొసైటీ ఆఫ్ టెలివిజన్ అండ్ మోషన్ పిక్చర్ అవార్డు వరించింది.

దర్శకుడిని కావడమే లక్ష్యం

ఈ సందర్భంగా కృష్ణతేజ మాట్లాడుతూ.. 'చిన్నప్పటి నుంచే చిత్ర రంగం అంటే ఆసక్తి. ఉత్తమ చిత్రాలు తీసే దర్శకుడిని కావాలన్నది నా లక్ష్యం. అందుకే లఘు చిత్రాలు తీయడం ప్రారంభించాను. ఎంతోమందికి నటించే అవకాశం కల్పించాను. నేను తీసిన చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి. జాతీయ, అంతర్జాతీయ అవార్డులు తెచ్చాయి. నాపై మరింత బాధ్యత పెరిగింది.'

దోమల బెడద.. ప్రజల కలత

అశోక్‌నగర్(పటమట), న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని అశోక్‌నగర్‌లో మురుగు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని మార్గాల్లో సీసీ రోడ్లు నిర్మించారు. అందుకు అనుగుణంగా మురుగు కాలువలు లేవు. పైగా తరచూ పూడిక తీయకపోవడంతో వాడుక నీరు పారుదల ఆగిపోతోంది. ముఖ్యంగా ప్రధాన కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడం వల్ల రోజుల తరబడి మురుగు నీరు నిలిచిపోతోంది. దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద కూడా అధికంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. తరచూ ఫాగింగ్ కూడా చేయట్లేదని, జ్వరాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాలువలో చేరిన చెత్త

నారాయణ శతకం వృథా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రకాశం బౌలర్ దినేష్ చెలరేగి ప్రత్యర్థి కృష్ణా బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చగా.. పశ్చిమ గోదావరి బ్యాటర్ కేపీ నారాయణ శతకం వృథా అయింది. మంగళగిరి, పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం మంగళగిరి ఏసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జట్టు 43 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించి 48.5 ఓవర్లలో 156 పరుగులకు కుప్పకూలింది. జట్టులో పి.అభినవ్ విక్రాంత్ (50) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ జె.దినేష్ (5/37) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు ఆట నిలిపే సమయానికి 55 ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి 178 పరుగులతో కొనసాగుతోంది. డి.హెన్రీ (69) క్రీజ్‌లో కొనసాగుతున్నాడు. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 239 పరుగులు చేసిన సంగతి పాఠకులకు విదితమే. దాంతో ప్రకాశం జట్టు 261 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

కేపీ నారాయణ (143)

జె.దినేష్ (5/37)

◆ పేరేచర్ల మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో 454 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన గుంటూరు జట్టు 106.3 ఓవర్లలో తొమ్మిది వికెట్లను కోల్పోయి 489 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జట్టులో ఎస్వీ గోపీచంద్ (71) క్రీజ్‌లో నిలిచాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు 75.5 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. కేపీ నారాయణ శతకం(147)తో విజృంభించగా.. ప్రత్యర్థి బౌలర్ విష్ణు (4/82) మెరిశాడు. ఫాలో ఆన్ దిశగా రెండో ఇన్నింగ్స్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి ఒక ఓవర్‌లో వికెట్ కోల్పోకుండా ఒక పరుగుతో కొనసాగుతోంది.

బీఐఎస్ బృందం తనిఖీలు

ముస్తాబాద(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా వస్తువులు విక్రయించినా.. నిల్వ చేసినా.. ప్రదర్శించినా చర్యలు తీసుకుంటామని సంస్థ విజయవాడ డైరెక్టర్ ప్రేమ్‌సజని పట్నాల హెచ్చరించారు. ముస్తాబాదలోని ఈ-కామర్స్ సంస్థలైన ఫ్లిప్‌కార్ట్, ఈ-కార్ట్, మీషో గోదాలపై బీఐఎస్ బృందం మంగళవారం దాడులు నిర్వహించింది. నాణ్యత నియంత్రణ ఉత్తర్వులు ఉల్లంఘించి బీఐఎస్ ధ్రువీకరణ లేని అనురక్షిత ఉత్పత్తులను ఆయా సంస్థలు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎలక్ట్రానిక్స్, ఎల్ఈడీ బల్బులు, బొమ్మలు, టేబుల్ ఫ్యాన్లతో పాటు 25 రకాల వస్తువులను సీజ్ చేశారు. బీఐఎస్ చట్టం 2016 సెక్షన్ 17కి విరుద్ధంగా ఆయా సామగ్రి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు ప్రేమ్‌సజని తెలిపారు.

The touch of Silk The Grace of Handlooms!
You are Invited to
INDIAN SILK GALLERY EXPO
Exclusively Designed Silk Expo for Weddings & Varamahalakshmi Festival
Grand Inauguration Today
Chief Guest

Mrs. Gadde Anuradha
Ex. ZP Chairman
Dates :
16th to 20th July 2025
(5 Days)
Venue:
A CONVENTION CENTRE
Benz Circle, Vijayawada
Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products
Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tassar Kantha & Printed | Chanderi / Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks | Bihar & Jharkhand Tassar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri /Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery
Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

• కొత్తబెల్లంకొండవారిపాలెంలో వీధి దీపాలు వెలుగడం లేదని స్థానికులు పంచాయతీ కార్యదర్శి జనార్దనకుమార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఎలక్ట్రీషియన్‌తో ఎల్ఈడీ వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. • పల్లగిరి, మునగచర్ల గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు వెలుగడంలేదని స్థానికులు పంచాయతీ కార్యదర్శులు వీరబాలకృష్ణ, మురళీకృష్ణ దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన వారు ఎలక్ట్రీషియన్లను పంపి వీధిదీపాలకు మరమ్మతులు చేయించారు. • మాగల్లు వైఎస్ఆర్ కాలనీలో డ్రెయిన్లు లేక మురుగునీరు ప్రవహించడం లేదని స్థానికులు పంచాయతీ కార్యదర్శి జీవనజ్యోతి దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆమె 15వ ఆర్థిక సంఘం నిధులతో కాలనీలో డ్రెయిను నిర్మాణ పనులు చేపట్టారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

భక్తితో మండల శాంతి పూజలు

జగ్గయ్యపేట: ధనశైల సీతా రామాంజనేయ స్వామి ఆలయం (పెద్దరామాలయం)లో పునఃప్రతిష్ఠలు జరిగి మండల కాలం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం నుంచి ప్రత్యేక శాంతి పూజలు ప్రారంభించారు. స్వామివారికి విశేష పూజలతో అంకుర్పాణ నిర్వహించారు. బుధవారం ఉదయం మహా మండలాభిషేకాలు, శాంతిహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, కౌన్సిలర్లు, నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్న వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ వెంటనే పదవి నుంచి వైదొలిగి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కంచికచర్లల్లో వైకాపా కార్యకర్తల సమావేశంలో తాము అధికారంలోకి రాగానే తెదేపా నాయకులను రప్పా.. రప్పా.. నరుకుతాం అంటూ ఎమ్మెల్సీ మొండితోక రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడంపై కృష్ణకుమారి, కౌన్సిలర్లు, తెదేపా నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా క్రూర రాజకీయాలకు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తమకు నేర్పిన సంస్కారం అడ్డు వస్తోందని, లేకపోతే మరోకరకంగా ఉంటుందన్నారు. మొండితోక సోదరులు తమ తీరు మార్చుకోకపోతే నియోజకవర్గ ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజాదరణ పొందుతుండడంతో ఓర్వలేక వైకాపా నాయకులు హింసా రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. కౌన్సిలర్లు తాటి వెంకటకృష్ణ, మారం అమరయ్య, గద్దే శేషుకుమారి, యేచూరి రత్నకుమారి, బండారు గంగమ్మ, విశ్వనాథపల్లి వాణి, సాంబయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు యేచూరి రామకృష్ణ, ప్రధానకార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.11.27 కోట్లు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేటలో తాగునీటి సమస్యను సమూలంగా పరిష్కరించేందుకు చేసిన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కూటమి ప్రభుత్వం అమృత్ 2.0 కింద రూ.11.27 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ ఛైర్మన్ శ్రీరాంసుబ్బారావు, కౌన్సిల్ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గత తెదేపా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కృష్ణా జలాల ప్రాజెక్ట్ ద్వారా ప్రస్తుతం కేవలం 6 ఎంఎల్‌డీ నీటిని మాత్రమే సరఫరా చేయగలుగుతున్నారని, ప్రస్తుత నిధులతో ఈ సామర్థ్యాన్ని 12 ఎంఎల్‌డీ వరకు పెంచేందుకు ఏర్పాట్లు జరగనున్నాయన్నారు. ఈ నిధులతో నూతనంగా 500 కేవీ విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేయడంతోపాటు, కొత్త పంపింగ్‌హౌస్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెయ్యి కిలో లీటర్ల సామర్థ్యంతో కొత్త ఈఎస్ఎల్ఆర్ నిర్మిస్తారని, గత 40 ఏళ్లుగా ఉన్న పాత పైపులైన్లు పునరుద్ధరించడం ద్వారా నిర్వహణ లోపాలు అధిగమించనున్నట్లు తెలిపారు. బలుసుపాడు రోడ్డులో టిడ్కో, ఎల్‌పీ1 గృహ సముదాయాలకు కూడా తాగునీటి పైపులైన్లు విస్తరించనున్నట్లు వివరించారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ మంత్రి నారాయణలకు తాతయ్యాసహా కౌన్సిల్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు మైనేని రాధ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టె నాగరాజు, పేరం సైదేశ్వరరావు, నాయకులు మారేపల్లి శౌరి, కర్లజోజి, గింజుపల్లి కృష్ణ, కాటగాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆమెకు భరోసా

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

నైపుణ్యాభివృద్ధి శిక్షణతో 233 మంది మహిళలకు లబ్ధి

బయోమెట్రిక్ డేటాఎంట్రీ ఆపరేటర్ శిక్షణ పొందుతున్నారిలా..

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన స్కిల్ హబ్.. గ్రామీణ మహిళా నిరుద్యోగులకు వరంగా మారింది. పది, ఇంటర్, డిగ్రీ చదివిన మహిళలకు ఇక్కడ పలు కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ధ్రువపత్రాలు ఇవ్వడంతో పాటు జాబ్ మేళాలు నిర్వహించి పలు కంపెనీల్లో ఉపాధి కల్పిస్తుండడంతో నందిగామ నియోజకవర్గంలో పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2023లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ హబ్ ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు 18 బ్యాచ్‌లకు బ్యూటీషియన్, డొమిస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. ఉద్యోగ మేళాలు నిర్వహించి 233 మంది మహిళలకు పలు కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు మండలాల మహిళలకు ఈ కేంద్రం ఉపయుక్తంగా మారింది. ప్రస్తుతం 30 మంది మహిళలకు టైలరింగ్, మరో 30 మంది మహిళలకు బయోమెట్రిక్ డేటాఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. నిత్యం నాలుగు గంటలు కోర్సు మొత్తం 460 గంటల శిక్షణ ఇస్తారు. నిరుద్యోగ మహిళలతో పాటు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ, సీసీపీ డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థినులకు సైతం నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నారు. చదువు పూర్తి కాగానే ఉపాధి లభించడానికి ఈ కేంద్రం ఉపయోగపడుతోంది. కేంద్రం ఇన్‌ఛార్జి ఉన్నం సాయిచరణ్ తేజ శిక్షణను పర్యవేక్షిస్తున్నారు.

కోర్సుతో ఉపాధి లభ్యం

- యు.శ్రీలక్ష్మి, ముప్పాళ్ల

పదో తరగతి వరకు చదువుకున్నా. గృహిణిగా కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వాలని బయోమెట్రిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు శిక్షణ పొందుతున్నా. మహిళలకు ప్రత్యేకించి దగ్గర్లో ఈ కేంద్రం ఏర్పాటువల్ల శిక్షణ పొందడానికి వీలుకుదిరింది. శిక్షణ తరువాత ఉపాధి కల్పిస్తుండంతో కోర్సులో శిక్షణ పొందుతున్నా. కుటుంబానికి ఇది ఆదరవుగా నిలుస్తుంది.

ఎంతో ఉపయుక్తం

- బి.రమ్య, గండేపల్లి

ఇంటర్ వరకు చదువుకున్నా. డిగ్రీ చదివించే ఆర్థిక కస్థోమత లేదు. దీంతో ఇక్కడ స్కిల్ హబ్ గురించి తెలుసుకుని బయోమెట్రికల్ డేటా ఎంట్రీ కోర్సులో నెల రోజులుగా శిక్షణ పొందుతున్నా. శిక్షణ తరువాత ధ్రువపత్రం ఇస్తారు. ఇక్కడే జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగం ఇప్పిస్తారు. గ్రామీణ నిరుద్యోగ మహిళలకు ఈ కేంద్రం ఉపయుక్తంగా మారింది.

నార సంచుల తయారీపై మహిళలకు శిక్షణ

నందిగామ, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా మహిళలకు నందిగామలో సత్యసాయి సేవా సమితి, జనశిక్షణా సంస్థాన్‌ల ఆధ్వర్యంలో నార సంచుల తయారీపై ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సమితి కన్వీనర్ వాసుదేవరావు తెలిపారు. స్థానిక రైతుపేటలో సత్యసాయి మందిరంలో 40 మందికి రెండు నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 18 నుంచి 44 ఏళ్లలోపు మహిళలు అర్హులని తెలిపారు. ఈ నెల 18 నుంచి సత్యసాయి మందిరంలో రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవాలని కోరారు. విద్యార్హతలు అవసరం లేదన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న వారు రిజిస్ట్రేషన్‌కు ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఫోన్ వెంట తీసుకురావాలని సూచించారు.

మురుగు పారేదెప్పుడు?

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలం గుమ్మడిదుర్రులో పలు ప్రాంతాల ప్రజలు మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయిన్ నిర్మాణాలు లేని ప్రాంతాల్లో స్థానికులు మురుగు నీటి కోసం ఇంకుడు గుంతలు తవ్వుకుంటున్నారు. వర్షాలు కురిసినప్పుడు ఆ నీరంతా రోడ్లపై పారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. ప్రధాన రహదారిలో కొన్నిచోట్ల డ్రెయిన్లు మూసివేయడంతో అవి మూసుకుపోయి మురుగంతా ఎక్కడికక్కడ నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఎస్సీ కాలనీలో డ్రెయిన్లు ఉన్నా సరైన నిర్వహణ లేదు. ఈ సమస్యను ఉప ఎంపీడీవో సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళల భద్రతపై అవగాహన

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ కళాశాలలో ఏసీపీ తిలక్ సూచనల మేరకు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని శక్తి బృందం మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మాదక ద్రవ్యాల వినియోగ దుష్పరిణామాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించారు.

వేమా నరసింహారావుకు నివాళి

కంచికచర్ల: స్థానిక నెహ్రూ సెంటర్‌లో మంగళవారం మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వేమా నరసింహారావు 94వ జయంతి నిర్వహించారు. కంచికచర్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రంగారావు, సురేష్‌బాబు, శివకోటి, శ్రీనివాసరావులు పాల్గొని నరసింహారావు విగ్రహానికి నివాళులర్పించారు.

వరి నాట్లు ప్రారంభం

ఐతవరం(నందిగామ గ్రామీణం): ఖరీఫ్‌లో వరినాట్లు ప్రారంభమయ్యాయి. బోర్లు ద్వారా నీటిసదుపాయం ఉన్న రైతులు పశ్చిమబెంగాల్ కూలీలతో నాట్లు వేయిస్తున్నారు. ఐతవరం గ్రామం వద్ద వరి నారుమడిలో కూలీలు నారుతీస్తుండగా 'న్యూస్‌టుడే'కు కనిపించింది. వరి నారుమడులు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. వాతావరణం అనుకూలిస్తే వరి నాట్లు ముమ్మరం చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.

జారిపోగలరు.. జాగ్రత్తా..

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై పాతకంచల క్రాసింగ్ ప్రదేశంలో ఇసుక పేరుకుంది. దీంతో ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ వాహనాలు జారిపడే ప్రమాదం ఉంది. అంబారుపేట వద్ద రహదారి అంచుల్లో మట్టి పేరుకుని ద్విచక్ర వాహనాలు తప్పుకోవడానికి వీలుపడక చోదకులు అసౌకర్యానికి గురవుతున్నారు. జాతీయ రహదారుల విభాగం రహదారిపై ఇసుక, మట్టి తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

చెరువు కట్టపై చెత్త కుప్పలు

పాతకంచల చెరువు కట్టపై చెత్త పోస్తున్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను రిక్షాలో తీసుకువచ్చి చెరువు పక్కన సంపద తయారీ కేంద్రానికి చేర్చాలి. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను పక్కనే ఉన్న చెరువు కట్టపై పోస్తున్నారు. దీనివల్ల కట్టపై నడిచే పరిస్థితి ఉండదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

బురద కయ్యాలా డొంక రోడ్డు

సాగునీటి పథకానికి వెళ్లే డొంక రోడ్డు అధ్వానం తయారైంది. వాహనాలు లోతు గుంతలతో అవస్థలు పడుతున్నామని వెల్లంకి గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామం నుంచి సుమారు 3 కి.మీ ఉండే ఈ డొంక రోడ్డులో ప్రధానంగా రైతులు, రైతు కూలీలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంకా అవసరాల కోసం ఇసుక తరలించడానికి ఈ మార్గం గుండానే రోజూ 40 నుంచి 50 ట్రాక్టర్లు తిరుగుతుంటాయి. వర్షం పడినప్పుడల్లా డొంక రోడ్డు బురద కయ్యలా మారుతుండడంతో గ్రామస్థులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి దీనిని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వెల్లంకి(వీరులపాడు)

అవగాహన కల్పిస్తున్న ఎస్సై అభిమన్యునాయక్

లక్ష్యాన్ని ఎంచుకుని చదివితే మేలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థినులు లక్ష్యాన్ని ఎంచుకుని సాధించే దిశగా కృషి చేయాలని స్థానిక ఎస్సై అభిమన్యునాయక్ సూచించారు. మంగళవారం నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శక్తిటీం, ఈగల్ టీం గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో విద్యార్థినులు 100 నంబరుకు డయల్ చేస్తే పోలీసులు రక్షణ కల్పిస్తారని చెప్పారు. మత్తుపదార్థాలు, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వి.శ్రీలక్ష్మి, అధ్యాపకులు ముజీబ్, రాజనాయక్ తదితరులు పాల్గొన్నారు.

దర్జీ బలవన్మరణం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ముచ్చింతాల గ్రామానికి చెందిన దర్జీ బొమ్మకంటి సీతయ్య మంగళవారం బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎస్సై అర్జున్ తెలిపిన వివరాల మేరకు.. సీతయ్య స్వగ్రామం వీరులపాడు మండలం జయంతి. కుటుంబ సభ్యులతో విభేదాలు రావడంతో ఏడాదిగా ముచ్చింతాల్లో ఒంటరిగా ఉంటూ దర్జీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కొంత అప్పులు చేశారు. వాటిని తీర్చలేని పరిస్థితి ఏర్పడడంతో మంగళవారం ఇంట్లోనే ఉరి వేసుకొని మృతి చెందారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అదృశ్యమైన బాలికల గుర్తింపు

చందర్లపాడు, న్యూస్‌టుడే: అదృశ్యమైన ఇద్దరు బాలికల కేసును గంటల వ్యవధిలోనే పోలీసులు చేధించి తల్లిదండ్రులకు సోమవారం అర్ధరాత్రి అప్పగించారు. ఎస్సై దుర్గామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కొడవటికల్లుకు చెందిన 10, 7 తరగతులు చదువుతున్న ఈ బాలికలు ఇంట్లో అలిగి సోమవారం ఉదయం వెళ్లిపోయారు. గుణదలలో దేవాలయానికి వెళ్లి అక్కడి నుంచి బంధువులు ఇంటికి వెళ్లడానికి వరంగల్ బయలుదేరి బస్సులో మధిర చేరుకున్నారు. వాళ్ల దగ్గర ఉన్న డబ్బులు సరిపోకపోవడంతో బస్‌స్టాండ్‌లో మహిళ దగ్గర చరవాణి తీసుకొని గతంలో తాము కూలికి వెళ్లిన సమయంలో ఎక్కిన ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి ఫోన్‌పే ద్వారా నగదు పంపించమని కోరగా.. అతడు బాలికల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో బాలికలు ఖమ్మంలో ఉన్నారని తెలుసుకున్నారు. అక్కడి పోలీసుల సహకారంతో వారిని అర్ధరాత్రి స్టేషన్‌కు తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

వర్షాలు కురవాలని పూజలు

శాకంబరిగా దర్శనమిస్తున్న భద్రకాళి సమేత వీరభద్రస్వామి

గోళ్లమూడి(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలం గోళ్లమూడిలో మంగళవారం భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని కూరగాయలతో అలంకరణ చేశారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహిళలు భారీ ప్రదర్శనగా వచ్చి గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, గంగానమ్మ, శీతలమ్మ, శివాలయం, రామాలయాల్లో అమ్మవార్లకు సారె సమర్పించారు. బిందెలతో నీటిని తెచ్చి జలాభిషేకం చేశారు. సామూహికంగా కుంకుమార్చన నిర్వహించారు. వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని పూజలు చేశారు.

కుంకుమార్చనలో మహిళలు

అమ్మవారి బోనాల వేడుకలకు ఏర్పాట్లు

మాగల్లు(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మాగల్లు గ్రామ దేవత ముత్యాలమ్మ దేవాలయానికి దాతల సౌజన్యంతో ముఖ మండపం నిర్మించారు. దీనికి, ప్రహరీకి సున్నంవేసి కార్మికులతో రంగులు వేయిస్తున్నారు. అమ్మవారికి బోనాల వేడుక కోసం ఇలా ముస్తాబు చేస్తున్నారు. దీంతో దేవాలయం నూతన శోభ సంతరించుకుంది.

రంగులు వేస్తున్న కార్మికులు

సభ్యత్వ ధ్రువపత్రాలతో సంఘ నాయకులు బెనర్జీ, నరసింహారావు తదితరులు

యూటీఎఫ్ సభ్యత్వాల నమోదు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చెర్వుకొమ్ముపాలెం, పెద్దవరం, లింగాలపాడు, ఐతవరం గ్రామాల్లోని జడ్పీ, ఎంపీయూపీ పాఠశాలల్లో మంగళవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) నాయకులు సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. సంఘ మండల శాఖ అధ్యక్షుడు ఎంవీఎస్ఎన్ బెనర్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న తమ సంఘాన్ని ఆదరించాలని ఉపాధ్యాయులను కోరారు. సంఘ నాయకులు చిన్నం నరసింహారావు, బొద్దుకోలు రమణయ్య, కుంచం లక్ష్మీనారాయణ, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

చదరంగ పోటీల్లో ప్రతిభ

బహుమతులు అందుకున్న విజేతలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట అయ్యప్పనగర్‌లోని కాకతీయ సేవా సమితి భవనంలో శ్రీవిశ్వకర్మ ట్యుటోరియల్స్ వారు మంగళవారం నిర్వహించిన చెస్ టోర్నీ-2లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వైద్యాధికారి ఆళ్ల హరీష్ బహుమతులు ప్రదానం చేశారు. వివిధ కేటగిరీలకు చెందిన 40 మంది క్రీడాకారులకు 5 రౌండ్లలో జరిగిన పోటీల్లో విజేతలతో పాటు ఉత్తమ ప్రతిభ చూపిన విజ్ఞాన్, తపోవన్ పాఠశాలలకు బెస్ట్ స్కూల్ జ్ఞాపికలు అందజేశారు. ఛాంపియన్ ట్రోఫీ విజేతలుగా రక్షిత్‌చారి(తేజా స్కూల్), మోహన్ వాత్సల్య(చేగు స్కూల్) బహుమతులు గెలుచుకున్నారు. 9, 11, 13, 15 ఏళ్ల విభాగాల్లో గణపతి, విహాన్, మిథిన్ కార్తీక్, రిత్విక్‌సాయి, విష్ణుకౌశిక్, నిహార్‌సాయి, సాలంరాజు, ఆశ్వంత్, హర్షవర్మ, ఈషాన్, సదావైభవ్, ముషాహిదా, తన్విశ్రీ, తేజశ్రీ, గాయత్రి, కారుణ్య, హెలెన్, ప్రిస్కిల్లా, హెప్సిబా, జాస్మిన్‌లు బహుమతులు గెలుచుకున్నారు. కాకతీయ సేవా సమితి కార్యదర్శి మందడపు రమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో కోచ్ యడ్ల మహేష్, సంస్థ ప్రిన్సిపల్ ఆలూరి రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు జ్యోతి, త్రివేణిలు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి సరఫరాకు కృషి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరాకు కృషి చేస్తానని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. మంగళవారం రాత్రి తొర్రగుడిపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనానికి ప్రహరీ నిర్మించాలని, డ్రెయిన్లు నిర్మించాలని, తొర్రగుడిపాడు-దాములూరు జడ్పీ రహదారిని అభివృద్ధి చేయించాలని కోరారు. దిశ జిల్లా కమిటీ సభ్యురాలు మన్నె కళావతి, సర్పంచి హైమారావు, తెదేపా నాయకులు నాగమల్లేశ్వరరావు, సాంబశివరావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చెర్వుకొమ్ముపాలెంలో మంగళవారం రాత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించగా తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సజ్జా అజయ్, యూనిట్ ఇన్‌ఛార్జి గర్మిడి సురేష్, నాయకులు ఇంటూరి సీతారామయ్య, జమళ్లమూడి విష్ణు, కోటేశ్వరరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

మాట్లాడుతున్న శంకర్

జిల్లా సీపీఐ మహా సభలకు కార్యాచరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఆగస్టు 1, 2 తేదీల్లో జగ్గయ్యపేట వేదికగా జరగనున్న జిల్లా సీపీఐ మహా సభలను విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యాచరణలో ప్రతి కార్యకర్త, కార్మికుడు భాగస్వామి కావాలని జిల్లా అధ్యక్షుడు దోనేపూడి శంకర్ కోరారు. మంగళవారం స్థానిక డిపో సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చే పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు అవసరమైన ఏర్పాట్ల విషయమై చర్చించారు. ర్యాలీ, బహిరంగసభ, ముఖ్యప్రతినిధుల సభ తదితర కార్యక్రమాల నిర్వహణకు బాధ్యులను నిర్ణయించారు. పార్టీ శతవసంతాల నేపథ్యంలో జగ్గయ్యపేటలో జిల్లా సమావేశాలు జరగడాన్ని నియోజకవర్గ పార్టీ ఎంతో గర్వంగా భావిస్తోందని నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ అన్నారు. ఇందులో భాగంగా 16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. పోతుపాక వెంకటేశ్వర్లు, మెటికల శ్రీనివాసరావు, భోగ్యం నాగులు, కరీం, అజదుల్లా, నీలకంఠం శవప్రసాద్, కుమారి, రాణి, ఆదెమ్మలు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

వంట వండుతున్న సీఐటీయూ కార్యదర్శి గోపాల్, కార్మికులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వంటా, వార్పుతో నిరసన తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేశారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, ఇతర డిమాండ్లు తీర్చాలని కోరుతూ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. దీనిలో భాగంగా మూడో రోజు వంటా వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ జీవో నంబరు 36 ప్రకారం ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వెంటనే ప్రభుత్వం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి చనుమోలు సైదులు మద్దతు తెలిపారు. సీఐటీయూ నాయకుడు కర్రి వెంకటేశ్వరరావు, కార్మికుల సంఘ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్‌కుమార్, దారెల్లి అశోక్‌కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు సరికాదు: అరుణ్‌కుమార్

నందిగామ, న్యూస్‌టుడే: మండలం రాఘవాపురం కొండలో గ్రావెల్ అక్రమ తవ్వకాలతో అక్రమార్జనకు పాల్పడుతున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యను ఏమని పిలవాలో చెప్పాలని వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొండలో అర్ధరాత్రి అక్రమ తవ్వకాల వల్ల లారీ డ్రైవర్ మృతికి ఎవ్వరు కారణమని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైకాపా నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయాన్ని కంచికచర్లల్లో వైకాపా కార్యకర్తల సమావేశంలో తాను ప్రస్తావిస్తూ సినిమాలో రప్పా.. రప్పా.. సినిమా డైలాగ్ చెప్పానని తెలిపారు. దీనిపై నియోజవర్గంలోని అన్ని పోలీసుస్టేషన్లలో తనపై కేసులు పెట్టించినందుకు ధన్యవాదాలన్నారు.

మూడు బంగారు కుటుంబాల దత్తత

మార్గదర్శి గోపాలకృష్ణ, సంధ్యారాణిలతో మండల పరిషత్ అధికారులు

నరసింహారావుపాలెం(వీరులపాడు): ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో నరసింహారావుపాలెంకు చెందిన రైతు తిపురనేని గోపాలకృష్ణ, సంధ్యారాణి దంపతులు మార్గదర్శులుగా నమోదయ్యారని మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో బి.రాజు తెలిపారు. ఆదాయంలో అట్టడుగున ఉన్న 3 కుటుంబాలను(బంగారు కుటుంబాలు) వారు దత్తత తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రత్యేక అధికారి షేక్ సుభాని, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజు, ఉప ఎంపీడీవో సీహెచ్ శేఖర్, గ్రామ కార్యదర్శి సునీల్ కుమార్‌లు మార్గదర్శును అభినందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

స్టార్టప్ కంపెనీల సందర్శన

చిట్టినగర్: ఇంజినీరింగ్ విద్యార్థులు స్టార్టప్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్ అన్నారు. కళాశాల కంప్యూటర్స్, దాని అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ స్టార్టప్ కంపెనీలను సందర్శించినట్లు తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆవిష్కరణలపై పట్టు సాధించాలని, నూతన పరిశ్రమల స్థాపనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి నవ్యశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన

❖ చెరువు సెంటర్ నార్నిడి వారి వీధిలో డ్రైనేజీలో చెత్త తరలించడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. ఈ సమస్యను మంగళవారం ప్రచురించడంతో స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ❖ విద్యాధరపురం నాలుగు స్తంభాల కూడలి లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ అధికారులు కుక్కలను పట్టించారు. ❖ భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో ఆకతాయిలు రాత్రి వేళ బైక్ రేసులు నిర్వహిస్తున్నారని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇవ్వగా, స్పందించిన భవానీపురం పోలీసులు ఆకతాయిలపై గస్తీ నిర్వహించారు. ❖ రథం సెంటర్ వద్ద చెత్త తరలించడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.

? వించిపేట నైజాంగేటు ప్రాంతంలో రెండు రోజులుగా రంగు మారిన నీరు సరఫరా అవుతోంది. –రంగారావు, స్థానికుడు
✔ పైపులైన్లను లీకేజీలున్నాయేమో పరిశీలిస్తాం. – రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ
? కేఎల్‌రావు నగర్ మూడో లైన్‌లోని కాల్వలో పూడిక తీయక దుర్వాసన వస్తోంది. –సహదేవరావు, స్థానికుడు
✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. –వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
? మల్లికార్జునపేట వార్డు సచివాలయ పక్కన కాల్వలో పూడిక పేరుకుపోయింది. –రాజేష్, స్థానికుడు
✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. –నరసింహారావు, స్థానికుడు
? సామారంగంచౌక్ ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. –చాందిని, స్థానికుడు
✔ పరిశీలించి వాటిని పట్టిస్తాం. –సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి –న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అగ్ని ప్రమాదాలను నివారిద్దాం

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని వస్త్ర దుకాణాలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు తప్పనిసరిగా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డులోని కొన్ని వస్త్ర దుకాణాలను మంగళవారం వారు తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరికరాల పనితీరును పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరగకుండా అనుసరించాల్సిన ముందస్తు వ్యూహంపై ప్రతి వ్యాపార సంస్థ ప్రతినిధి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాపార సంస్థ భవనంలో ప్రమాదాల నివారణ పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. వాటి వినియోగం గురించి తమ సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని తెలిపారు. మంటలు ఆర్పే విధానాన్ని ప్రత్యక్షంగా చేసి చూపారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

భవానీపురం: భవానీపురం హెచ్‌బీకాలనీకి చెందిన విద్యార్థి ఫ్రాన్సిస్ ఏంజెల్ మనోహర్‌కు సుజనా ఫౌండేషన్ నుంచి రూ.25 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని శాసనసభ్యుడి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ విద్యార్థికి మంగళవారం అందజేశారు. ఇంజినీరింగ్ ఫీజు నిమిత్తం ఈ నగదు సహాయం చేశారు.

మేల్కోకుంటే ప్రమాదమే..!

కుంగుతోన్న కెనాల్ రోడ్డు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

రోడ్డు కుంగిన ప్రాంతంలో తాత్కాలికంగా సరిపెట్టారిలా..

పాతబస్తీ కెనాల్ రోడ్డు 15 ఏళ్ల కిందట కాలిపోయింది. ఫుట్‌పాత్‌పై పడుకున్న ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. ఎలుకలు, పందికొక్కులు మట్టితోడడంతో రోడ్డు కూలిపోయిందని నాడు కార్పొరేషన్ అధికారులు తేల్చారు. దీంతో అప్పట్లో జియో సింథటిక్ విధానంలో రూ.3 కోట్లు వెచ్చించి కెనాల్ బండ్ నిర్మించారు. అప్పుడు పూర్వ స్థితి ఏర్పడుతోంది. వినాయకుని గుడి నుంచి రథం సెంటరు వరకు రోడ్డు మధ్యలో కుంగుతోంది. కార్లు, వ్యాన్లు, ద్విచక్ర వాహనాల పార్కింగ్‌కు ఈరోడ్డును అనధికారికంగా వినియోగిస్తున్నారు. దసరా, భవానీ దీక్షల విరమణ సమయాల్లో దుర్గగుడి అధికారులు రోడ్డు మీద గుంతలు తవ్వి క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. తరువాత గుంతలు పూడ్చకపోవడంతో వాటిద్వారా వర్షం నీరు చేరి రోడ్డు బలహీనమవుతోంది. రోడ్డు నిర్వహణను కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారుతోంది.

ధ్వంసమైన మెష్

కెనాల్ రోడ్డులో పాదచారుల భద్రత కోసం కార్పొరేషన్ అధికారులు రూ.లక్షలు వెచ్చించి మెష్ ఏర్పాటు చేశారు. తరువాత మందు బాబులు, రిక్షా కార్మికులు, ఆకతాయిలు మెష్ తొలగించి కాల్వను బహిరంగ విసర్జన ప్రాంతంగా మారుస్తున్నారు. వీరికితోడు మద్యం, గంజాయి బ్యాచ్‌లు, అసాంఘిక శక్తులకు ఈప్రాంతం అడ్డాగా మారింది. పోలీసుల పర్యవేక్షణ కూడా కరవైంది. గత ఏడాది ఈరోడ్డులో గంజాయి తాగిన యువకుల మధ్య తలెత్తిన వివాదంలో ఒక రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు.

పాడైన మెష్ స్థానంలో ఏర్పాటు చేసిన రేకులు

మరమ్మతులు చేపడతాం..

దీనిపై సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాసును 'న్యూస్‌టుడే' సంప్రదించగా క్షేత్రస్థాయి పరిశీలన చేశాక మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాదచారుల భద్రతకు పటిష్ఠ చర్యలు చేపడతామన్నారు. రోడ్డుపై క్యూలైన్ల నిర్మాణం కోసం తవ్విన గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేఎల్‌రావు ఆశయ సాధనకు కృషి చేద్దాం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రముఖ ఇంజినీర్, కేంద్ర మాజీ మంత్రి, ప్రాజెక్టుల స్ఫూర్తి కేఎల్‌రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్క ఇంజినీర్ కృషి చేయాలని విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు పలువురు పిలుపు ఇచ్చారు. కేఎల్‌రావు జయంతిని మంగళవారం కేఎల్‌రావునగర్‌లో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ గతంలో గట్టు వెనక ప్రాంతానికి రాకపోకలు సాగించాలంటే పాల ఫ్యాక్టరీ కొండమలుపు చుట్టూ తిరిగి రావాల్సి వచ్చేదన్నారు. చిట్టినగర్‌లో కొండను తొలిచి సొరంగం మార్గాన్ని ఏర్పాటు చేసి సులువుగా ఉంటుందని కేఎల్‌రావు భావించారన్నారు. ఆయన మేధాశక్తితో సొరంగ మార్గాన్ని ఏర్పాటు చేయడంతో రాకపోకలకు అనువుగా ఉందన్నారు. ఈనేపథ్యంలో చిట్టినగర్‌కు సమీపంలోని ప్రాంతానికి ఆయన పేరు పెట్టారన్నారు. ప్రతి భావి ఇంజినీర్ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నన్నం దుర్గాదేవి, కడియాల కాళీ, దేరంగుల రమణ, దిద్దుకూరు శివ, అయితా కృష్ణకిషోర్ పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కమిటీ సభ్యులు

వేడుకగా బోనాల సమర్పణ

చిట్టినగర్, న్యూస్‌టుడే: భీమనవారిపేటలో కొలువుదీరిన శ్రీముత్యాలమ్మ, శ్రీకనకదుర్గమ్మ అమ్మవార్ల దేవస్థానంలో బోనాల సమర్పణ వేడుక మంగళవారం వైభవంగా నిర్వహించారు. విజయవాడ నగర బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో లంబాడీపేట నుంచి భారీ ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించారు. ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి జానకిలక్ష్మి పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన లంబాడీ మహిళలతో కలిసి జానకిలక్ష్మి నృత్యం చేశారు. వేడుకల్లో నాయకులు నాగుల్‌మీరా, గుర్రం కనకదుర్గ, చెన్నుపాటి ఉషారాణి, లోకేశ్, బంజారా సేవా సంఘం నాయకులు మురళీనాయక్, మైనరుబాబు, దేవత్ అశోక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో సంప్రదాయ దుస్తుల్లో మహిళలు

జగన్మాత దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని జగన్మాత దుర్గమ్మకు పలు సంఘాల నాయకులు, మహిళా బృందాలు మంగళవారం ఘనంగా సారె సమర్పించారు. దేవాలయాల కేశ ఖండన కార్మికుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గుంటుపల్లి రామదాసు నేతృత్వంలో నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు సంప్రదాయ పద్ధతిలో సారెను అమ్మవారికి సమర్పించారు. అరండల్ సత్రంలోని కేశఖండనశాలలో నాయీబ్రాహ్మణ సంఘ సభ్యులతో కలిసి ఈవో శీనానాయక్ దుర్గమ్మ ఉత్సవమూర్తికి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో గంగాధర్, నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు ఆర్.వెంకటరమణ, ఎ.జి.ఎల్.నారాయణ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి సారె తీసుకొస్తున్న ఈవో శీనానాయక్

❖ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సతీమణి జానకిలక్ష్మి, తెలుగు మహిళ పశ్చిమ నియోజకవర్గ కమిటీ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు సారె సమర్పించారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పొంగళ్లు, మిఠాయిలతో పెద్ద సంఖ్యలో మహిళలు పశ్చిమ నియోజకవర్గంలోని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఊరేగింపు ప్రారంభించారు. దేవస్థానం సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో దుర్గమ్మ ఉత్సవమూర్తి వద్ద సారె సమర్పించారు. ఆశీర్వచన మండపంలో వారికి సామూహిక ఆశీర్వచనం అందజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విరాజిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు జానకిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చెన్నుపాటి ఉషారాణి, షేక్ ఆషా, సుకాశి సరిత, బంకా నాగమణి, బూదాల నందకుమారి పాల్గొన్నారు.

తెలుగు మహిళా నాయకులతో కలిసి సారె తీసుకొస్తున్న జానకిలక్ష్మి తదితరులు

విజయవాడ వన్‌టౌన్, : పాతబస్తీలోని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి దుర్గమ్మ ఆలయం వరకు ఆషాఢ సారె సమర్పించేందుకు తెలుగు మహిళా నేతలతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సతీమణి కేశినేని జానకిలక్ష్మి భారీ ప్రదర్శనగా వెళ్లారు. తెదేపా రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎండీ ఫతావుల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో షేక్.ఆషా, సరిత, షేక్.మీరాబీ, ఆచంట సునీత, ఉషారాణి, మాధవ, వై.రామయ్య పాల్గొన్నారు.

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాత రాజరాజేశ్వరి పేటలోని మహిళలు పెద్ద సంఖ్యలో శ్రీ విజయదుర్గాదేవి ఆలయానికి వెళ్లి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. మేళ తాళాలతో ఊరేగింపుగా మంగళవారం ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మన్నెం హసీనా, కుమారి, వాసా ఆదిలక్ష్మి, కొత్తపల్లి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిజయదుర్గాదేవి ఆలయంలో..

టీబీపై అప్రమత్తత అవసరం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: టీబీ పట్ల ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని వించిపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి పద్మానాగేంద్రరావు అన్నారు. పాతబస్తీ వించిపేట, నైజాంగేటు ప్రాంతాల్లో మంగళవారం ఆరోగ్య సూపర్‌వైజర్(హెచ్‌వీ) లలితకుమారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీబీపై అవగాహన కల్పించారు. టీబీకి ఏ లక్షణాలు ఉంటాయనే వివరాలతో కూడిన గోడపత్రికను పద్మానాగేంద్రరావు ఆవిష్కరించారు. యూపీహెచ్‌సీకి వచ్చే రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీబీ సిబ్బంది, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న పద్మానాగేంద్రరావు తదితరులు

సీనియర్ అసిస్టెంట్‌కు ఉద్యోగోన్నతి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావుకు జాతీయ ఎస్టీ కమిషన్ ఉత్తర్వుల మేరకు సూపరింటెండెంట్‌గా ఉద్యోగోన్నతి లభించింది. మూడేళ్లుగా తనకు రావాల్సిన ప్రమోషన్ ఇవ్వకుండా ఇతరులకు ఇచ్చారని జాతీయ ఎస్టీ కమిషన్‌ను గత ఏడాది ఆయన ఆశ్రయించారు. ఇటీవల సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావును పెనుగంచిప్రోలుకు బదిలీ చేశారు. ఉద్యోగోన్నతి ఉత్తర్వులు విడుదలైన విషయం తెలియడంతో ఆయన దుర్గమ్మను దర్శించుకున్నారు.

పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు స్థలం కేటాయింపుపై హర్షం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు అమరావతిలో 6.8 ఎకరాల స్థలం కేటాయించడంపై ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో 58 అడుగుల ఎత్తు ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహంతోపాటు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఆర్‌డీఏ స్థలాన్ని కేటాయించిందని పేర్కొన్నారు. మంత్రి నారాయణ చేతుల మీదుగా కేటాయింపు పత్రాలు ట్రస్టుకు అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో అమరజీవి స్మృతివనం పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

రోహిత్.. లఘు చిత్రాలు హిట్

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు

నటుడికి సీన్ వివరిస్తున్న కృష్ణతేజ (కుడి వైపు వ్యక్తి)

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ఆ యువకుడికి చిన్ననాటి నుంచి సినిమా రంగమంటే ఇష్టం. సినిమాలు చూస్తూ... తానూ అలాంటి చిత్రాలు తీయాలని కలలు కనేవాడు. ఆర్థిక ఇబ్బందులున్న కుటుంబమే అయినా.. ఎక్కడా నిరాశ చెందకుండా ఒక్కో అడుగు వేస్తూ.. తన లక్ష్యం వైపు సాగుతున్నాడు. ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే సామాజిక మాధ్యమాల ద్వారా దర్శకత్వ నైపుణ్యాలను పెంపొందించుకున్నాడు. లఘు చిత్రాలు తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు. భవిష్యత్తులో సినిమా రంగంలో రాణించాలని భావిస్తున్నాడు. అతనే విజయవాడ అయోధ్యనగర్‌కు చెందిన పుచ్చ రోహిత్ ఫణి కృష్ణతేజ.

● కృష్ణతేజ తండ్రి ఆంజనేయులు అనారోగ్యంతో చనిపోయారు. తల్లికి వచ్చే పింఛన్‌తోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కృష్ణతేజ చదువుతూనే పార్ట్ టైమ్ ఉద్యోగం చేసుకుంటూ.. తన ఆసక్తికి మెరుగులద్ది లఘు చిత్రాలు తీస్తున్నాడు. సినిమా అవకాశాలు అందుకునేందుకు తొలి మెట్టు లఘు చిత్రాలే. తన నైపుణ్యంతో ఉత్తమ చిత్రాలు తీసి.. ఆ తర్వాత సినీ రంగంలోకి ప్రవేశించాలని ఆలోచన. ఇప్పటివరకు.. సోల్జర్, హ్యాపీ న్యూయర్- 2020, జార్జ్‌రెడ్డి, టీ24, మనోరంజన్, సత్యమేవ జయతే తదితర పొట్టి చిత్రాలు తీశాడు. తనలాగే నటన మీద ఆసక్తి ఉన్న సామాన్యులనే నటీనటులుగా పెట్టుకొని ప్రోత్సహిస్తున్నాడు.

విజయాలు కొన్ని..

● తెలంగాణ ఆర్టీసీ కోసం తీసిన టీ24 లఘు చిత్రానికి అక్కడి అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ● మనోరంజన్, సత్యమేవ జయతే చిత్రాలకు ఉత్తమ నటుడు, సినిమాటోగ్రఫీ, స్క్రీన్‌ప్లే, కథ రచయిత విభాగాల్లో రెండేసి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నాడు. ● 2022లో ముంబయి, పుణే, నొయిడా, దిల్లీ, బెంగళూరు, తమిళనాడుల్లో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో మనోరంజన్ లఘు చిత్రానికి గాను బెస్ట్ డైరెక్టర్, రైటర్, యంగ్ ఫిల్మ్ మేకర్ సహా పలు అవార్డులొచ్చాయి. ● 2023లో రాయల్ సొసైటీ ఆఫ్ టెలివిజన్ అండ్ మోషన్ పిక్చర్ అవార్డు వరించింది.

దర్శకుడిని కావడమే లక్ష్యం

ఈ సందర్భంగా కృష్ణతేజ మాట్లాడుతూ.. 'చిన్నప్పటి నుంచే చిత్ర రంగం అంటే ఆసక్తి. ఉత్తమ చిత్రాలు తీసే దర్శకుడిని కావాలన్నది నా లక్ష్యం. అందుకే లఘు చిత్రాలు తీయడం ప్రారంభించాను. ఎంతోమందికి నటించే అవకాశం కల్పించాను. నేను తీసిన చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి. జాతీయ, అంతర్జాతీయ అవార్డులు తెచ్చాయి. నాపై మరింత బాధ్యత పెరిగింది.'

ప్రాణాలు తీస్తున్న మలుపులు

☛ ఇటీవల జాతీయ రహదారిపై వ్యవసాయ మార్కెట్ వద్ద మలుపులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. పలువురికి గాయాలయ్యాయి. అలాగే శీతల పానీయాల కంటైనర్ కూడా బోల్తా పడింది. జాతీయరహదారిపై ఉన్న మలుపుల వద్ద ఇలా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీపురం, గొల్లపూడి ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. ముఖ్యంగా విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారితోపాటు ఐఆర్‌ఆర్(ఇన్నర్ రింగ్ రోడ్డు) తదితర ముఖ్యమైన మార్గాలు భవానీపురం స్టేషన్ పరిధిలోని ప్రాంతాల మీదుగా ఉన్నాయి. విజయవాడ-హైదరాబాద్ మార్గంలో రోజూ 35 వేల వాహనాలు వెళ్తుంటాయని అధికారులు ఇటీవల అంచనా వేశారు. అయితే జాతీయ రహదారి, ఐఆర్‌ఆర్‌లో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. వాటి వద్ద హెచ్చరిక బోర్డులు లేవు. భద్రతా చర్యలు కూడా తీసుకోలేదు. డ్రైవర్లు వాహనాలను వేగంగా నడపడంతో మలుపులు వచ్చే సరికి అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి.

రాత్రి పూట చీకట్లే..

ప్రధాన రహదారులపై రాత్రి పూట వీధి దీపాలు వెలగని పరిస్థితి ఉంది. భవానీపురం ప్రాంతం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోకి, గొల్లపూడి విజయవాడ గ్రామీణ మండలం పరిధిలోకి వస్తుంది. దీంతో వీధి దీపాలపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు. ఫలితంగా రాత్రి సమయంలో రహదారులపై చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. జాతీయరహదారిపై నల్లకుంట సెంటర్, వ్యవసాయ మార్కెట్‌యార్డు, దర్గా, గొల్లపూడి హైస్కూలు, స్వాతి సెంటర్, తదితర ప్రాంతాల్లో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. అలాగే ఐఆర్‌ఆర్‌పై ఊర్మిళానగర్ వద్ద ప్రమాదకర మలుపు ఉంది. అక్కడ కూడా వీధి దీపాలు వెలగని పరిస్థితి. ఫలితంగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. కొన్ని బోల్తా కూడా పడుతున్నాయి. అక్కడ హెచ్చరిక బోర్డులు కూడా లేవు. సంబంధిత అధికారులు స్పందించి మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గొల్లపూడి హైస్కూలు వద్ద ప్రమాదకరంగా..

జాతీయ రహదారిపై అంధకారం

అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచినా సంక్షేమ పథకాలు సరిగా అమలు కావడం లేదని సీపీఎం ఫ్లోర్ లీడర్, పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు ఆరోపించారు. మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు కొత్త పింఛన్లు ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో గీత, మత్స్య కార్మికులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వితంతువులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన లక్షల మంది పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పింఛను పొందుతున్న భర్త చనిపోతే భార్యకి లబ్ధి అందజేస్తామని జూన్ 12న నగరంలో 635 మందితో జాబితా కూడా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వారికి నేటికీ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం స్పందించి సంక్షేమ పథకాల అర్హత ఉన్న అందరికీ లబ్ధి అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు కె.సూరిబాబు, మల్లేశ్వరి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే అర్చకుల సంక్షేమం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయని అర్చక జేఏసీ రాష్ట్ర నాయకులు జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి, శేషాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం దేవాదాయశాఖ కార్యాలయంలో కమిషనర్ రామచంద్రమోహన్‌ని కలిసి అర్చకుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరశాస్త్రి, శేషాచార్యులు మాట్లాడుతూ ఆలయాల్లో బయోమెట్రిక్ విషయంలో నెలకొన్న గందరగోళాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన బయోమెట్రిక్ నుంచి అర్చకులను మినహాయించే విషయంలో సడలింపు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. జేఏసీ నాయకులు కిరణ్‌కుమార్, మురళీకృష్ణ, వేణుగోపాల్, జగన్‌మోహన్, కృష్ణమాచార్యులు, రవికుమార్, శేషగిరిరావు, గోపీచంద్, ఆంజనేయులు, రఘురాం, రమణాచార్యులు, మల్లికార్జునశర్మ, వాసుదేవాచార్యులు, కిరణ్, దశరథరామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న రాష్ట్ర నాయకులు

రోజూ ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో నిత్యం ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరిగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు, రామవరప్పాడు రింగ్, కరెన్సీ నగర్, హైటెన్షన్ రోడ్డు, గురునానక్ కాలనీ, పటమట, పంట కాలువ రోడ్డు, రైతుబజారు, హైస్కూలు రోడ్డు ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యర్థాలను విభజించి మాత్రమే సేకరించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అవసరమైతే వార్డుకు పది మంది ఒప్పంద కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పెద్ద వార్డులైన పక్షంలో ఎక్కువమందిని తీసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో 60 ట్రాక్టర్లు, 140 క్లాప్ ఆటోలు, 15 ప్రైమరీ ఆటోలను చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నందున చెత్త సేకరణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. అన్ని డివిజన్లను అందంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత శానిటరీ ఇన్‌స్పెక్టర్లదేనని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చర్యలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు తెలిపారు. పాతబస్తీ నెహ్రూబొమ్మ కూడలిలో ఉన్న బూస్టర్ హౌస్‌ను మంగళవారం పరిశీలించారు. డివిజన్ ప్రజలకు ఫోన్లు చేసి మంచినీటి సరఫరా సమయాలను అడిగారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. చెత్త వేసేందుకు ప్రజలంతా కుండీలను వాడాలని, సిబ్బంది సమ్మె కారణంగా పలు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.

డ్రైవర్ బలవన్మరణం

భవానీపురం, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి...భవానీపురం నులకపేటకు చెందిన బాలరాజు(32) ఐరన్‌యార్డులో రవాణా ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. భార్య ఆదిలక్ష్మి ప్రకాశం జిల్లాలో నివాసం ఉంటున్నారు. అప్పుడప్పుడు భార్య వద్దకు వెళ్లి వస్తుంటాడు. భవానీపురంలో ఉంటున్న ఒక మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఆ మహిళ అతడికి వచ్చే డబ్బులు తీసుకోవడంతోపాటు అతని వాహనాన్ని సైతం తన పేరు మీదనే రాయించుకుంది. ఈ నేపథ్యంలో ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం బాలరాజు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. సమాచారం అందుకున్న భార్య ఆదిలక్ష్మి ఇక్కడకు వచ్చింది. తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ ఆయన వద్ద ఉన్న డబ్బులను తీసుకోవడంతో మనస్తాపం చెంది ఉరి వేసుకుని చనిపోయాడని భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొత్తపేట స్టేషన్ పరిధిలో మరొకరు..

చిట్టినగర్, న్యూస్‌టుడే: ట్రాక్టర్ డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వైఎస్ఆర్‌కాలనీలో జె.దుర్గాప్రసాద్(34), మల్లేశ్వరి దంపతులు ఉంటున్నారు. ఇద్దరు సంతానం. దుర్గాప్రసాద్‌కు మద్యం తాగే అలవాటు ఉంది. భార్యాభర్తలిద్దరికీ తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య పుట్టింటికి మాచర్ల వెళ్లగా..దుర్గాప్రసాద్ కూడా కొంతకాలం అక్కడే ఉన్నాడు. అక్కడ కూడా గొడవలు జరగడంతో తిరిగి కాలనీలోని అతని అక్క సీతామహాలక్ష్మి ఇంట్లో ఉంటున్నాడు. ఈనేపథ్యంలో ఈనెల 15న భార్యతో ఫోన్‌లో గొడవపడ్డాడు. అనంతరం ఎదురుగా ఉండే బంధువు లేని సమయంలో వారి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. లుంగీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న అక్క..చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే దుర్గాప్రసాద్ మృతి చెందాడు. మృతుడి అక్క కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పాత నేరస్థుడి అరెస్టు.. సొత్తు స్వాధీనం

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రైల్లో చోరీలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న పాత నేరస్థుడిని రైల్వే పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జీఆర్పీ సీఐ జేవీ రమణ తెలిపిన వివరాల ప్రకారం..తెలంగాణ రాష్ట్రంలోని తాండూరు గ్రామానికి చెందిన ఫిరంగి వీరేశం విజయవాడ రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా తనిఖీ చేశారు. విచారణ చేయగా ఈ ఏడాది రైల్లో నాలుగు చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద రూ.2 లక్షల విలువ చేసే రెండు ల్యాప్‌టాప్‌లు, రూ.6 వేల నగదు, నాలుగు గ్రాముల బంగారం వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై విశాఖపట్నం జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో గతంలో మూడు కేసులు నమోదైనట్లు సీఐ రమణ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండుకు తరలించారు.

శ్రద్ధాంజలి

శ్రీ చిట్టా వెంకటేశ్వరరావు గారు
ది.06-07-2025 ఆదివారం నాడు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...

శ్రీ చిట్టా వెంకటేశ్వరరావు గారు
AAE/(Retd.) / APSPDCL

ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

The touch of Silk · The Grace of Handlooms!
You are Invited to
INDIAN SILK GALLERY EXPO
Exclusively Designed Silk Expo for Weddings & Varamahalakshmi Festival
Grand Inauguration Today
Chief Guest

Mrs. Gadde Anuradha
Ex. ZP Chairman
Dates : 16th to 20th July 2025 (5 Days)
Venue: A CONVENTION CENTRE Benz Circle, Vijayawada
Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products
Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tassar Kantha & Printed | Chanderi / Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks | Bihar & Jharkhand Tassar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri /Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery
Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

(c) eenadu

విజయవాడ మధ్య

విశ్రాంత ఉద్యోగుల వెతలు తీర్చండి

మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు శాస్త్రి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్టుడే : విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటి, రెండు తేదీల్లో పింఛను ఇస్తున్నారు సంతోషం. మిగతా సమస్యలను కూడా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయీస్ (ఏపీఎస్జీఆర్ఈ) అసోసియేషన్ కోర్ కమిటీ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విజయవాడలోని సంఘ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎస్.ఎస్.ఎస్.పి.శాస్త్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కార్డుల (ఈహెచ్ఎస్)పై నగదు రహిత వైద్య సేవలు అందడం లేదు. కరవు భత్యం, పీఆర్సీ తదితర బకాయిలు ఇవ్వడం లేదు. మధ్యంతర భృతి ప్రకటన లేదు, పీఆర్సీ కమిషనర్ నియామకం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను కలెక్టర్లు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసినా ఫలితం కనిపించడం లేదన్నారు. చాలా మంది అనారోగ్యాలకు గురవుతున్నారు, పలువురు మరణిస్తున్నారు, వయో వృద్ధులపైన ఇలా బాధపెట్టడం భావ్యం కాదని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి అమలు చేసే కొత్త సీపీసీ కమిషన్ రికమెండ్ ఓపీఎస్ వారికి వర్తింపచేసే విధంగా ఉంటాయనే ఒక్క మాటను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూటిగా చెప్పాలని విజ్ఞప్తి చేశారు. సంఘ కోశాధికారి పి.నాగరాజు, సహ అధ్యక్షులు ఆర్.రామమూర్తి, కె.ఎస్. హనుమంతరావు, వి.గురునాథరావు, జి.జేమ్స్, ఇతర సంఘ బాధ్యులు బి.లోకకుమార్, ఎన్.నారాయణ, జి.జయబాబు, ఎస్.సత్యనారాయణ రాజు, షౌకుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం.. సీఎం సహాయ నిధి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

అజిత్సింగ్నగర్, న్యూస్టుడే : ప్రభుత్వం సామాన్యుల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం అజిత్సింగ్నగర్ తెదేపా కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.1,06,100 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా.. ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నామన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం సహాయనిధి అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మంటా కృష్ణమోహన్, 33వ డివిజన్ ఇన్ఛార్జి గార్లపాటి విజయకుమార్, బత్తుల కొండ, పలగాని బాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూపర్-6తో ప్రజల అభ్యున్నతి

బాధితులకు సరుకులు అందజేస్తున్న తెదేపా నాయకులు

అజిత్సింగ్నగర్, న్యూస్టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాల ప్రజల అభ్యున్నతికి దోహదపడతాయని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మంటా కృష్ణమోహన్ అన్నారు. ఈ నెల 7న డాబా కొట్లు సెంటర్లో ప్రమాదవశాత్తు పోతిన బోయిన నాంచారమ్మ ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయారు. బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అజిత్సింగ్నగర్ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సొంత నిధులతో రూ.10వేలు, బియ్యం బస్తాలు, కూరగాయలు, వంట సామాన్లు, గ్యాస్ బండ అందజేశారు. కార్యక్రమంలో 59వ డివిజన్ అధ్యక్షులు గణాల బంగారు నాయుడు, క్లస్టర్ ఇన్ఛార్జి దాసరి కనకరావు, 59వ డివిజన్ ఇన్ఛార్జి పిరియ సోమేశ్వరరావు, మహేష్, గొరిపిటి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలు

మధురానగర్, న్యూస్టుడే : మధురానగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో విద్యుత్తు సరఫరా అంతరాయాలను తగ్గించేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. రాబోయే రోజుల్లో గాలి వానలు వచ్చినా.. తీగలపై చెట్ల కొమ్మలు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వి.వి. నరసరాజురోడ్డులో భారీ చెట్టు ఉంది. దీని కొమ్మలు తీగలకు తగులుతున్నాయి. గాలి వాన వస్తే ఇబ్బందులు వస్తాయని గుర్తించి.. మంగళవారం ఏపీసీపీడీసీఎల్ క్రేన్ తెప్పించి కొమ్మలను తొలగింపజేశారు.

అయోధ్యనగర్కు మహర్దశ

ఒనగూరిన సౌకర్యాలు

అయోధ్యనగర్, సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్టుడే

కూటమి ప్రభుత్వం రాకతో నగరం నడిబొడ్డున ఉన్న అయోధ్యనగర్కు మహర్దశ పట్టింది. గత ఐదేళ్లుగా అభివృద్ధిపరంగా కుంటుపడిన ఈ ప్రాంతంలో.. ఇప్పుడు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. డివిజన్లోని కీలకమైన లోటస్ల్యాండ్ మార్క్లో గతంలో మంచి నీటికి తీవ్ర ఇబ్బందులు పడే వారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చొరవతో కొత్త మోటార్లు బిగించారు. ప్రస్తుతం సమస్య తీరింది. అలాగే పార్కులు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, సైడు కాలువల నిర్మాణం, అన్న క్యాంటీన్ను పూర్తి స్థాయిలో ఆధునికీకరించారు.

లోటస్లో కొత్తగా వేసిన బోరు

ఆధునికీకరించిన అన్న క్యాంటీన్

ఏయే పనులకు ఎన్ని నిధులు ఖర్చు చేశారంటే (రూ.లక్షల్లో)..

- ★ లోటస్ సెక్టార్ 1, 3, 4లో మంచినీటి బోర్లు : 20
- ★ రామలింగేశ్వరపేటలో బోర్లు : 38
- ★ రహదారుల మరమ్మతులు : 5 ★ కొత్త పైపులైన్లు : 8
- ★ బుడమేరు కట్ట వద్ద నిర్మాణం : 38.35
- ★ అన్న క్యాంటీన్ ఆధునికీకరణ : 7
- ★ ఆంజనేయస్వామి గుడి వద్ద డ్రెయిన్లు : 14
- ★ రామలింగేశ్వర నగర్లో కొత్త పైపులైన్లు : 26
- ★ సామాజిక భవనంలో వసతుల కల్పన : 19.87

నీటి సమస్యకు పరిష్కారం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత లోటస్ ల్యాండ్ మార్క్లో రూ.లక్షల్లో అభివృద్ధి పనులు చేశారు. ముఖ్యంగా ప్రజలు మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారు. కొత్తగా రూ. 20 లక్షలతో మోటార్లు బిగించడంతో ఆ సమస్య పరిష్కారం అయింది. కొత్తగా పైపు లైన్లు వేశారు. వివిధ రకాల వసతులు సమకూరాయి.

- వెలగా సురేష్, లోటస్ ల్యాండ్ మార్క్ అధ్యక్షుడు

కోట్లతో అభివృద్ధి పనులు

డివిజన్-32లో కోట్ల రూపాయిలతో అభివృద్ధి చేస్తున్నాం. రహదారులు, డ్రెయిన్లకు మరమ్మతులు చేశాం. రూ. లక్షలతో పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. పెండింగ్ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తాం

- చెన్నగిరి రామోహ్మహనరావు, కార్పొరేటర్

బాలలకు వాహనాలు ఇస్తే చర్యలు

మాట్లాడుతున్న సీఐ కిషోర్బాబు

గాంధీనగర్, న్యూస్టుడే : బాలలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. జైలు శిక్ష తప్పదని మూడో ట్రాఫిక్ సీఐ కిషోర్బాబు హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్లు డ్రైవింగ్ చేస్తుండగా సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోసారి పునరావృతమైతే తల్లిదండ్రులపైనా కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. పెద్దల ప్రోత్సాహించడం సరికాదన్నారు. 18 ఏళ్ల లోపు వయసు పిల్లలకు ఎట్టిపరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వొద్దన్నారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, నో హెల్మెట్, సెల్ఫోన్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సీపీ రాజశేఖరబాబు, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జి.వి.ఎన్.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్య పోటీలు

అజిత్సింగ్నగర్, న్యూస్టుడే : అజిత్సింగ్నగర్ లూనా సెంటర్లోని ఎం.కె.బేగ్ మున్సిపల్ పాఠశాలలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో యువజన నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, లోగోపై పోటీలు నిర్వహించారు. ఆయా విభాగాల్లో విజేతలకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. హుస్సేన్, సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి శ్రీలత, ఉషా, రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై ప్రచారం

కక్షిదారులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న జడ్జి సత్యానంద్

గవర్నర్పేట, న్యూస్టుడే : మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని రెండో అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం న్యాయస్థానాల సముదాయంలో కక్షిదారులకు 'మధ్యవర్తిత్వం-దేశం కోసం' కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, సుప్రీం కోర్టు మీడియేషన్ కన్సలియేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్థ జులై 1 నుంచి ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం దీనికి సంబంధించిన కరపత్రాలను జడ్జి పంపిణీ చేశారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా మాట్లాడుతూ.. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆషాఢ మాస పూజలు

అమ్మవారికి సారె తీసుకువచ్చిన మహిళలు

గవర్నర్పేట, న్యూస్టుడే : ఆషాఢ మాసం సందర్భంగా లెనిన్ కూడలిలోని శిర్డీ సాయిబాబా, నాగ మానసాదేవి మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని రకరకాల కూరగాయలతో సుందరంగా అలంకరించారు. మందిర వ్యవస్థాపకుడు సుదాస్వామి ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. శాకంబరీదేవి అలంకారంలో ఉన్న నాగమానసాదేవిని దర్శించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

కళాశాలలో పర్యావరణ పరిరక్షణ

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

మాచవరం, న్యూస్టుడే : స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, తపస్ ఫౌండేషన్(ఢిల్లీ) ఆధ్వర్యంలో మంగళవారం పూల మొక్కలు నాటినట్లు ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. బజాజ్ ఫైనాన్స్ సౌజన్యంతో ఈ మెగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం శుభపరిణామమని ఎన్ఎస్ఎస్ ఎన్టీఆర్ జిల్లా సమన్వయకర్త కొల్లేటి రమేష్ పేర్కొన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు విపుల్ సింగ్, స్నేహదీప్ బిశ్వాస్, వ్యాయామ విద్యా విభాగాధిపతి డి.యుగంధర్, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

మాచవరం, న్యూస్టుడే : మాచవరం ఉప కేంద్రం.. 11కేవీ దాసాంజనేయ ఫీడర్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఈ నెల 16వ తేదీ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. మాచవరం బీఆర్టీఎస్ రోడ్డు, క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంతం, నార్లవారి వీధి, కుటుంబరావు వీధి, బుల్లెయ్య వీధి, కాటూరివారి వీధి, దానయ్య వీధి, పోలిసెట్టివారి వీధి, అక్కులు తాతయ్య వీధి, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మాచవరం రైవస్ కాలువ కట్ట ప్రాంతం, పడవల రేవు బీఆర్టీఎస్ రోడ్డు నుంచి మాచవరం ఆంజనేయస్వామి గుడి మధ్య ప్రాంతాల్లో విద్యుత్తు నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కోట శ్రీనివాసరావు మృతి తీరనిలోటు

నివాళులర్పిస్తున్న కళా సంస్థల నిర్వాహకులు

గాంధీనగర్, న్యూస్టుడే : సినీ రంగానికి కోట శ్రీనివాసరావు మృతి తీరని లోటని పలువురు కళా సంస్థల నిర్వాహకులు పేర్కొన్నారు. తెలుగు కళావాహిని, జీకేఆర్ పోలవరపు సాంస్కృతిక సమితి, కళావాహిని, సాహితీ కళాపీఠం, బీఆర్ అంబేడ్కర్ సాంస్కృతిక సమితి, ఎక్సెల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కౌతా కళావేదికపై కోట చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోనూ తన ప్రత్యేకత చాటుకున్నారని పేర్కొన్నారు. ఇదే వేదికపై నటి బి.సరోజాదేవికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, వీరభద్రరావు, డేవిడ్రాజు, బి. ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలు తొలగింపు

స్పందనకు వందనం

అరండల్పేట (సీతారాంపురం): అరండల్పేట మహబూబ్ సుభాని కాలనీలోని విద్యుత్తు పోల్ (నం: 25/96/164)కు ఉన్న దీపం సరిగా వెలగడం లేదు. చెట్టు కొమ్మలు అడ్డుగా ఉండడంతో వెలుతురు రావడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా..'కు తెలియజేశారు. దీనిపై ఈ నెల 15వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. వీఎంసీ విద్యుత్తు ఏఈ ఎం.బాలసుబ్రహ్మణ్యం స్పందించారు. తమ సిబ్బందితో చెట్టు కొమ్మలు తొలగించి, దీపం వెలుతురు సరిగా వచ్చేలా చర్యలు తీసుకున్నారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నీతి ఆయోగ్ సభ్యుడితో ముఖాముఖి

గాంధీనగర్, న్యూస్టుడే : విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో ఈ నెల 18న తేదీన నీతి అయోగ్ సభ్యుడు అరవింద్ విర్మానీతో ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు ఛాంబర్ అధ్యక్షుడు గద్దం బాల వెంకట రవికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాపారం, ఎక్స్పోర్ట్, అంతర్జాతీయ వ్యాపారం తదితర అంశాలపై ప్రసంగిస్తారని చెప్పారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు పాల్గొని.. సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

స.హ.చట్టం బుక్లెట్ల ఆవిష్కరణ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్టుడే : సమాచార హక్కు చట్టం బుక్లెట్లను నగరంలోని కలెక్టరేట్లో కలెక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఆవిష్కరించారు. వ్యవసాయ శాఖ నేతృత్వంలో జిల్లాలోని 17 మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వ్యవసాయాధికారులు (ఏవోలు), ఏడీఏలు, వీఈఈఎస్లు స.హ.చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించినట్టు డీఏవో విజయకుమారి తెలిపారు.

'కాపులకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి'

మాధవ్కు వినతిపత్రం ఇస్తున్న అంజిబాబు, జస్వంత్కుమార్, ఉషాజ్యోతి తదితరులు

సూర్యారావుపేట: మహారాష్ట్ర తరహాలో రాష్ట్రంలోనూ జనాభా దామాషా ప్రకారం కాపు, తెలగ, బలిజ కులాలకు 12 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంశెట్టి అంజిబాబు కోరారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ను ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని, కాపు కార్పొరేషన్కు ఏటా రూ.3వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. దామాషా ప్రకారం రాజకీయ పార్టీల్లో నామినేటెడ్ పదవులను కాపులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి జస్వంత్కుమార్, విశ్వంశెట్టి ఉషా జ్యోతి, దాసరి రమణ, కర్రి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రోహిత్.. లఘు చిత్రాలు హిట్

నటుడికి సీన్ వివరిస్తున్న కృష్ణతేజ

విజయవాడ సిటీ, అయోధ్యనగర్, న్యూస్టుడే

ఆ యువకుడికి చిన్ననాటి నుంచి సినిమా రంగమంటే ఇష్టం. సినిమాలు చూస్తూ... తానూ అలాంటి చిత్రాలు తీయాలని కలలు కనేవాడు. ఆర్థిక ఇబ్బందులున్న కుటుంబమే అయినా.. ఎక్కడా నిరాశ చెందకుండా ఒక్కో అడుగు వేస్తూ.. తన లక్ష్యం వైపు సాగుతున్నాడు. ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే సామాజిక మాధ్యమాల ద్వారా దర్శకత్వ నైపుణ్యాలను పెంపొందించుకున్నాడు. లఘు చిత్రాలు తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు. భవిష్యత్తులో సినిమా రంగంలో రాణించాలని భావిస్తున్నాడు. అతనే విజయవాడ అయోధ్యనగర్కు చెందిన పుచ్చ రోహిత్ ఫణి కృష్ణతేజ.

- కృష్ణతేజ తండ్రి ఆంజనేయులు అనారోగ్యంతో చనిపోయారు. తల్లికి వచ్చే పింఛన్తోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. కృష్ణతేజ చదువుతూనే పార్ట్ టైమ్ ఉద్యోగం చేసుకుంటూ.. తన ఆసక్తికి మెరుగులద్ది లఘు చిత్రాలు తీస్తున్నాడు. సినిమా అవకాశాలు అందుకునేందుకు తొలి మెట్టు లఘు చిత్రాలే. తన నైపుణ్యంతో ఉత్తమ చిత్రాలు తీసి.. ఆ తర్వాత సినీ రంగంలోకి ప్రవేశించాలని ఆలోచన. ఇప్పటివరకు.. సోల్జర్, హ్యాపీ న్యూయర్- 2020, జార్జ్రెడ్డి, టీ24, మనోరంజన్, సత్యమేవ జయతే తదితర పొట్టి చిత్రాలు తీశాడు. తనలాగే నటన మీద ఆసక్తి ఉన్న సామాన్యులనే నటీనటులుగా పెట్టుకొని ప్రోత్సహిస్తున్నాడు.

విజయాలు కొన్ని.. ● తెలంగాణ ఆర్టీసీ కోసం తీసిన టీ24 లఘు చిత్రానికి అక్కడి అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ● మనోరంజన్, సత్యమేవ జయతే చిత్రాలకు ఉత్తమ నటుడు, సినిమాటోగ్రఫీ, స్క్రీన్ప్లే, కథా రచయిత విభాగాల్లో రెండేసి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నాడు. ● 2022లో ముంబయి, పుణే, నొయిడా, దిల్లీ, బెంగళూరు, తమిళనాడుల్లో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో మనోరంజన్ లఘు చిత్రానికి గాను బెస్ట్ డైరెక్టర్, రైటర్, యంగ్ ఫిల్మ్ మేకర్ సహా పలు అవార్డులొచ్చాయి. ● 2023లో రాయల్ సొసైటీ ఆఫ్ టెలివిజన్ అండ్ మోషన్ పిక్చర్ అవార్డు వరించింది.

దర్శకుడిని కావడమే లక్ష్యం

ఈ సందర్భంగా కృష్ణతేజ మాట్లాడుతూ.. 'చిన్నప్పటి నుంచే చిత్ర రంగం అంటే ఆసక్తి. ఉత్తమ చిత్రాలు తీసే దర్శకుడిని కావాలన్నది నా లక్ష్యం. అందుకే లఘు చిత్రాలు తీయడం ప్రారంభించాను. ఎంతోమందికి నటించే అవకాశం కల్పించాను. నేను తీసిన చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి. జాతీయ, అంతర్జాతీయ అవార్డులు తెచ్చాయి. నాపై మరింత బాధ్యత పెరిగింది.'

బోరు బాగు చేశారు..!

స్పందనకు వందనం

పాయకాపురం, న్యూస్టుడే : పాయకాపురం సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న బోరు పనిచేయడం లేదు. అత్యవసర సమయంలో ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేది. దీనిపై 'బాగు చేస్తే ప్రయోజనం' శీర్షికతో మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మంచినీటి విభాగం అధికారులు స్పందించారు. మరమ్మతులు చేయించి బోరును వినియోగంలోకి తీసుకొచ్చారు. ఇప్పుడు తాగునీరు వస్తుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బకాయిల విడుదలకు డిమాండ్

విజయవాడ(గాంధీనగర్), న్యూస్టుడే : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని వాపోయారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు దూరం చేసే జీవో నంబరు 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు బి.నాసర్, ఎం.సాయికుమార్, యశ్వంత్, సాదిక్ బాబు, కార్తీక్, శివ, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజ్, నాసర్, సాయికుమార్ తదితరుల నిరసన

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్టుడే: నగరంలోని వస్త్ర దుకాణాలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు తప్పనిసరిగా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డులోని కొన్ని వస్త్ర దుకాణాలను మంగళవారం వారు తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరికరాల పనితీరును పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరగకుండా అనుసరించాల్సిన ముందస్తు వ్యూహంపై ప్రతి వ్యాపార సంస్థ ప్రతినిధి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాపార సంస్థ భవనంలో ప్రమాదాల నివారణ పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. వాటి వినియోగం గురించి తమ సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని తెలిపారు.

లాడ్జిలో యువకుడి బలవన్మరణం

విజయవాడ (గవర్నర్పేట), న్యూస్టుడే : పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన శివప్రసాద్ (23) విజయవాడ, గవర్నర్పేటలోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. శివప్రసాద్ ఈ ఏడాది ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కాకినాడ జిల్లా అన్నవరం సమీపంలోని జైత్ర టెక్నాలజీస్ అనే సంస్థలో మోటార్ డిజైనింగ్లో శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 12న స్నేహితులతో కలిసి తిరుమల వెళ్లారు. 14న విజయవాడకు వచ్చానని, స్నేహితుడి రూమ్కు వెళ్లి.. అక్కడి నుంచి దుర్గగుడికి వెళ్లి వస్తానని తల్లికి ఫోన్ చేసి చెప్పారు. 14వ తేదీ మధ్యాహ్నం తల్లి.. అతడికి ఫోన్ చేయగా ఎత్తలేదు. రాత్రి వరకు సమాధానం లేకపోవడంతో.. సోదరుడు సాయికుమార్ విజయవాడకు వచ్చారు. లోకేషన్ ద్వారా గవర్నర్పేటలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున వచ్చి గది తలుపులు తెరవగా.. శివప్రసాద్ ఉరేసుకుని కనిపించారు. దీనిపై సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

19న పచ్చదనం.. పరిశుభ్రత

సూర్యారావుపేట, న్యూస్టుడే : విజయవాడ న్యాయస్థానాల ప్రాంగణంలో ఈ నెల 19న నిర్వహించే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి సహకరించాలని బీబీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కె.బాషా, కె.వి.రంగారావు తదితరులు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రను కోరారు. రెండో అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్ ఆదేశాల మేరకు మంగళవారం బీబీఏ మాజీ అధ్యక్షుడు, మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సెల్ పిళ్లా రవి సమక్షంలో మున్సిపల్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. పచ్చదనం.. పరిశుభ్రత కార్యక్రమానికి సిబ్బందిని పంపించాలని కోరారు. నగరంలోని పబ్లిక్ టాయిలెట్స్లో శుభ్రతా చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. బీబీఏ ఉపాధ్యక్షుడు పిళ్లా శ్రీనివాసరావు, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు చెల్లించాల్సిందే

గాంధీనగర్, న్యూస్టుడే : పే రివిజన్ కమిషన్ వేసి పెండింగ్ డీఏలు చెల్లించాలని ఏపీ ఇంటర్మీడియట్ పింఛనర్ల సంఘం అధ్యక్షుడు ఎం.రాధాకృష్ణ కోరారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పింఛనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలిండియా పింఛనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మంగళవారం సెంట్రల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలన్నీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జె.ప్రభాకర్, క్రిస్టోఫర్, సంపూర్ణరావు, ప్రభాకరరెడ్డి, గంగాధరరావు, సుధారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధాకృష్ణ తదితరులు

'స్మార్ట్ మీటర్లు మాకొద్దు'

అజిత్సింగ్నగర్: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారులపై అధిక భారం పడుతోందని సీపీఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు అన్నారు. మంగళవారం అజిత్సింగ్నగర్ కృష్ణా హోటల్ సెంటర్లోని విద్యుత్తు కేంద్రం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలపై భారాలు మోపేలా ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు విద్యుత్తు రంగాన్ని అప్పగిస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికే బిగించిన మీటర్లు తొలగించడంతో పాటు, ఇళ్లకు కొత్తగా బిగించడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం జూనియర్ ఇంజినీర్ ఎస్.భాస్కరరావుకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సెంట్రల్ కార్యదర్శి కె.దుర్గారావు, నగర కమిటీ సభ్యులు ఎస్.కె.జాముద్దీన్, ఎస్.కె.పీర్ సాహెబ్, నాయకులు ఎస్.కె.దేవికుమారి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, ప్రజలు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్మెంట్స్) కొరకు
Cell: 98496 97616

The touch of Silk The Grace of Handlooms!
SILK MARK
You are Invited to
INDIAN SILK GALLERY EXPO
Exclusively Designed Silk Expo for
Weddings & Varamahalakshmi Festival
Grand Inauguration Today
Chief Guest

Mrs. Gadde Anuradha
Ex. ZP Chairman
Dates :
16th to 20th July 2025
(5 Days)
Venue:
A CONVENTION CENTRE
Benz Circle,
Vijayawada
Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products
Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tassar Kantha & Printed | Chanderi / Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks | Bihar & Jharkhand Tassar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri /Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery
Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

(c) eenadu



ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యుంటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిఫాల్ట్‌గా అదృశ్యమవుతాయి. ముందుముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!



అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్స్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతోంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు ".onion" డొమైన్లను వాడుకుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరపున వెబ్ పేజీలను శోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

its@eenadu.in

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర..

120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్.. ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా

ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

- చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
- డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?

తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

గజదొంగను పట్టేశారు..!

ముంబయిలో మోస్ట్ వాంటెడ్ ● బెజవాడ పోలీసులకు చిక్కాడు

సురేష్ మోరీ (సీసీ ఫుటేజీ)

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : వరుస నేరాలతో ముంబయి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. 15 పెద్ద పెద్ద దొంగతనాలు చేసి.. గత నాలుగేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ సురేష్ మోరీ... చివరికి బెజవాడ పోలీసులకు చిక్కాడు. నేరం చేసే విధానం, వేషభాషలే అతడిని పట్టించాయి. చిన్నపాటి క్లూతో పట్టేశారు. వరుస నేరాలతో రెండు రాష్ట్రాల పోలీసులను ఉరుకులు పెట్టిస్తున్న గజదొంగ ఆట కట్టించారు.

సీసీ కెమెరాలు జల్లెడ పట్టి...

గత నెలలో విజయవాడ, భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక భారీ దొంగతనం జరిగింది. తలుపులు పగలకొట్టి 15 కాసుల బంగారం, రూ.లక్షల్లో నగదు దోచేశారు. సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి.. సీసీ కెమెరా ఫుటేజీలు సేకరించారు. ఒక న్యాయవాది ఇంటి ముందు పెట్టిన కెమెరాకు.. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడి గురించి ఆరా తీస్తుండగానే... భవానీపురం పరిధిలోనే మరో దొంగతనం జరిగింది. అక్కడి పుటేజీలు పరిశీలించగా.. అదే వ్యక్తి కనిపించాడు. అతడు ప్రత్యేక వేషధారణలో కనిపించాడు. టోపీ, పాత కాలపు కళ్లద్దాలు, ముక్కుపై నుంచి కర్చీఫ్ కట్టుకోవటం, స్టోన్ వాష్ షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. నగరంలోని సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. రైల్వేస్టేషన్‌లో కనిపించడంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీఎస్, భవానీపురం పోలీసులు రెండు బృందాలుగా బయలుదేరారు. గుంటూరు రైల్వేస్టేషన్‌కు భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు నేతృత్వంలో చేరుకున్న బృందం.. రైల్వేస్టేషన్‌లో సేద తీరుతున్న వ్యక్తిని పట్టుకున్నారు. రెండు సార్లు నేరం చేసినప్పుడు, పోలీసులకు చిక్కినపుడు ఒకే రకమైన వస్త్రాలు ధరించి ఉన్నాడు. అదే అతడిని పట్టించింది. వివరాలు సేకరించగా.. ముంబయికు చెందిన సురేష్ మోరీ అని గుర్తించారు. గుంటూరులోనూ 4 నేరాలు చేసినట్లు విచారణలో తేలింది.

ఇక్కడ చేసి అక్కడకు... అక్కడ చేసి ఇక్కడకు..

సురేష్ మోరీ రాత్రి వేళే నేరాలు చేస్తాడు. తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంపిక చేసుకుంటాడు. నేరం చేసిన వెంటనే ఊరు విడిచి వెళ్లిపోతాడు. భవానీపురంలో ట్రిపుల్ ఎక్స్ కాలనీలో నేరం చేసి, కర్నూలు వెళ్లిపోయాడు. అక్కడ నేరం చేసి మళ్లీ విజయవాడకు వచ్చాడు. ఇక్కడ నేరం చేసి గుంటూరు వెళ్లిపోయాడు. గుంటూరులో ఉండగా.. బెజవాడ పోలీసులు కనిపెట్టి అదుపులోకి తీసుకున్నారు.

మహారాష్ట్రలో 15 నేరాలు

సురేష్ మోరీ సొంత ఊరు ముంబయి. అక్కడ నేరాలు చేసేవాడు. పోలీసులకు దొరికితే అనారోగ్యం ఉన్నట్లు నటించేవాడు. ఒకసారి గుండె జబ్బు, మరోసారి కాలేయ జబ్బు ఉన్నట్లు నటించి.. పోలీసుల కళ్లు కప్పి పారిపోయాడు. అప్పటికే అక్కడ దాదాపు 15 వరకు నేరాలు చేసి.. ముంబయి పోలీసులకు మోస్ట్ వాంటెడ్ అయ్యాడు. నాలుగు సంవత్సరాలుగా పోలీసులు అతడి కోసం గాలిస్తున్నా.. చిన్న ఆచూకీ కనిపెట్టలేకపోయారు. చివరకు టెక్నాలజీనే ఆయుధంగా చేసుకున్న బెజవాడ పోలీసులకు దొరికిపోయాడు.

ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌పై కేసు

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ఓసీ క్లబ్‌లో ఈ నెల 13న వైకాపా ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ-మోస గ్యారంటీ' పేరుతో నిర్వహించిన సమావేశంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కృష్ణా జిల్లా వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై సోమవారం రాత్రి కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ సమావేశంలో అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో ఏడాదిగా వేధిస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దాటిన వార్తలు టీవీల్లో వచ్చిన వెంటనే తమను వేధించిన వారికి తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. తమను ఇబ్బంది పెట్టిన కూటమి నాయకులను, అధికారులను తమ కార్యకర్తల ఇళ్ల వద్దకే తీసుకొచ్చి రప్పా.. రప్పా.. చేస్తామంటూ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైఎస్ జగన్ ఊరుకున్నా.. తన సోదరుడు జగన్‌మోహనరావు ఊరుకున్నా తాను మాత్రం వదిలిపెట్టనని హెచ్చరించారు. దీనిపై స్పందించిన కంచికచర్ల మండల తెదేపా అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ(బాబు) ఆధ్వర్యంలో తెదేపా నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 14న ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ వ్యాఖ్యలు తమ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేలా ఉన్నాయని, తగు చర్యలు తీసుకోవాలని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌పై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 192, 353(1)(సి), 351(2) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై బోనగిరి రాజు తెలిపారు.

స్ఫూర్తిప్రదాత కె.ఎల్.రావు

కె.ఎల్.రావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మోహన్‌రావు, గోపాలకృష్ణారావు, శ్రీరామ్ తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపకర్త డాక్టర్ కె.ఎల్.రావు అని జలవనరుల శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆర్.మోహన్‌రావు పేర్కొన్నారు. ఆయన కాంక్రీట్‌పై రాసిన పుస్తకం నేటికీ ఎన్నో ప్రాజెక్టుల రూపకల్పనకు ఉపయోగపడుతుందని కొనియాడారు. మంగళవారం గవర్నర్‌పేటలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ డాక్టర్ కె.ఎల్.రావుభవన్‌లో ప్రముఖ ఇంజినీర్, మాజీ ఎంపీ డాక్టర్ కె.ఎల్.రావు జయంతి నిర్వహించారు. పలువురు ఇంజినీరింగ్ ప్రముఖులు పాల్గొని కె.ఎల్.రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోహన్‌రావు మాట్లాడుతూ.. కె.ఎల్.రావు స్ఫూర్తితో యువ ఇంజినీర్లు క్రమశిక్షణతో పనిచేసి, కొత్త ప్రాజెక్టుల రూపకల్పనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. నదుల అనుసంధానంతోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్న కె.ఎల్.రావు స్ఫూర్తితో తెదేపా హయాంలో 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశారని గుర్తు చేశారు. కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాలకు, చేపలు, రొయ్యల చెరువులకు 268 టీఎంసీల గోదావరి జలాలు అందించి.. రైతులకు రూ.50వేల కోట్ల ఆదాయం తెచ్చారన్నారు. ఆయన కృషితోనే నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్‌లోని తిరువూరు, నూజివీడు, గన్నవరం, మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సాగులోకి వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ మాజీ ఛైర్మన్లు సి.వి.శ్రీరామ్, ఎం.ఆర్.ఎస్.ప్రకాశరావు, ప్రముఖ ఇంజినీర్లు ఎల్.కృష్ణప్రసాద్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సంక్షేమానికి సమగ్ర చట్టం అవసరం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కౌలు రైతులకు అన్యాయం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. కౌలు రైతుల సంక్షేమం, రక్షణకు సమగ్రమైన చట్టాన్ని తేవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దాసరి భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన

మాట్లాడుతున్న రామకృష్ణ. వేదికపై శోభనాద్రీశ్వరరావు, ప్రసాద్ తదితరులు

మాట్లాడారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంతో వారికి 'అన్నదాత సుఖీభవ' రాలేదని, పంట రుణాలు దరి చేరడం లేదని వాపోయారు. వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ఎలాంటి హామీ లేకుండా కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఆధ్వర్యంలో పంటల రుణ ప్రణాళిక విడుదల చేసినప్పుడు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని కౌలు రైతులకు పంటల రుణాలు ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. కౌలు రైతులు పండించే అన్ని పంటలకు ఉచిత బీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఆలిండియా కిసాన్ సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.హరినాథ్ మాట్లాడుతూ.. కౌలుదారులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్, జాగృతి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరీదు ప్రసాదబాబు మాట్లాడుతూ.. ఏటా పెరుగుతున్న కౌలు ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పలు తీర్మానాలను ఆమోదించారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.బాలు, ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తూమాటి శివయ్య, వివిధ సంఘాల నాయకులు కాటమయ్య, పి.జమలయ్య, ఆర్.రవీంద్రనాథ్, నేతి మహేశ్వరరావు, డి.యలమందరావు, పి.చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు వివరించి, ప్రజలు ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. సౌర విద్యుత్తుతో పర్యావరణ పరిరక్షణ, తగ్గుతున్న విద్యుత్తు బిల్లులపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. సోమవారం సూర్యారావుపేటలోని విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో ఎన్టీఆర్ సర్కిల్ అధికారులతో ఆయన సమీక్షించారు. సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని చెప్పారు. ఆర్‌డీఎస్ఎస్ పథకంలో మండల ప్రాంతంలో మంజూరైన 33 కె.వి., 11 కె.వి. వ్యవసాయ ఫీడర్లను విభజించే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తద్వారా మండలాల్లో

మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి. వేదికపై మురళీకృష్ణ యాదవ్, మూర్తి, వెంకటేశ్వర్లు

గృహ, వాణిజ్య, పరిశ్రమలకు 24 గంటలు 3 ఫేజ్ విద్యుత్తు సరఫరా చేయాలని ఆదేశించారు. 33/11 కె.వి. ఉపకేంద్రాల పరిధిలో అంతరాయాలు గణనీయంగా తగ్గించాలని, నిర్వహణ పనులు ముందుగానే చేసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయాయని, కరెంటు పోయిందని ఫిర్యాదులు వస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయానికి 9 గంటల నిరంతరం సరఫరా అందించాలని, నూతన వ్యవసాయ కనెక్షన్లను తక్షణమే మంజూరు చేసి విడుదల చేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలో బిల్లులు చెల్లించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్ (టెక్నికల్), కె.వి.ఎస్.ఎన్.మూర్తి (ప్రాజెక్ట్స్), ఎస్.వెంకటేశ్వర్లు (ఫైనాన్స్), చీఫ్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) రాందాస్, సూపరింటెండింగ్ ఇంజినీర్ తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల 'చలో విజయవాడ' ఉద్రిక్తం

విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు, వర్కర్ల నిరసన

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ధర్నా అనంతరం ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చేందుకు వెళుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. సమస్యలు పరిష్కరిస్తామంటూ సీఎం ప్రకటనలు చేయడమే తప్ప ఆచరణలో చూపడం లేదని నాయకులు ధ్వజమెత్తారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోతలు లేకుండా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు, సరెండర్ లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటిపై ఏడాదిగా మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. 'చలో విజయవాడ'ను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. నాయకులు సుబ్బారాయుడు, ఎస్.వెంకటసుబ్బయ్య, రాజేష్ గౌడ్, కల్యాణి అప్పలరాజు, ముబారక్, ఇంద్రాణి, చలపతి నాయుడుతో సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, ఎ.రంగనాయకులు, కె.మల్లేశ్వరరావు, కె.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

జై జగన్ అనాలని భాజపా కార్యకర్తపై దాడి

- ఫోన్ బలవంతంగా లాక్కొని రూ. 3 వేలు బదిలీ
- పెనమలూరు వైకాపా కార్యకర్తలపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: జై జగన్ అనాలంటూ భాజపా కార్యకర్తపై ముగ్గురు వైకాపా కార్యకర్తలు దాడి చేసి కొట్టడంతో పాటు దుస్తులు ఊడదీసిన ఘటన కృష్ణా జిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తిరి రమేష్ హైదరాబాద్‌లో కూకట్‌పల్లి వాసి. భాజపా కార్యకర్త కాగా.. అక్కడ ట్రావెల్స్ వ్యాపారం చేస్తుంటారు. ఇతని భార్యా పిల్లలు కృష్ణా జిల్లా పోరంకిలో నివసిస్తుంటారు. ఇతను ప్రతి వారం పోరంకిలోని కుటుంబ సభ్యుల వద్దకు వస్తుంటారు. గత ఆదివారం రాత్రి రమేష్ ఇంట్లో నిద్రిస్తుండగా 11 గంటల సమయంలో ఇతనికి పరిచయం ఉన్న పెనమలూరు వైఎస్ఆర్ కాలనీకి చెందిన గంగాధర్.. బొర్రా వెంకట్‌తో కలిసి కలిసి రమేష్ ఇంటికి వెళ్లి పెనమలూరు వెళదాం రమ్మంటూ తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరో వ్యక్తితో సాయంతో రమేష్‌ను వైఎస్ఆర్ విగ్రహం వద్దకు తీసుకెళ్లారు. నువ్వు భాజపా కార్యకర్తవైతే ఏంటి.. జై జగన్ అనాలంటూ చితకబాదారు. అప్పటికీ రమేష్ జై జగన్ అనడానికి ఇష్టపడకపోవడంతో ఒంటిపై ఉన్న దుస్తులు ఊడదీసి మరింతగా కొట్టారు. ఫోన్‌లో డబ్బులు ఎంత ఉన్నాయంటూ రమేష్ ఫోన్ లాక్కున్నారు. ఫోన్‌పే పిన్ నంబరును చెప్పాలంటూ మరోసారి కొట్టడంతో తట్టుకోలేక పిన్ నంబరు చెప్పారు. దీంతో దాడికి పాల్పడ్డ ముగ్గురూ రమేష్ ఫోన్‌పే నుంచి రూ.3 వేలు బలవంతంగా తమ బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకున్నారు. అనంతరం రమేష్‌ను సమీప మెడికల్ షాపు వద్దకు తీసుకెళ్లి కొన్ని మందుబిళ్లలు ఇప్పించి ఇంటికి వెళ్లి పోవాలని లేకపోతే చంపేస్తామంటూ బెదిరించారు. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇతడిని కొట్టిన గంగాధర్, బొర్రా వెంకట్‌తో పాటు అందుకు సహకరించిన వ్యక్తిపైనా కేసు పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

ఈనాడు
అనకాపల్లి
బుధవారం 16 జులై 2025

చోడవరం పంచాయతీలో నిధుల గోల్‌మాల్

సమగ్ర పరిశీలనకు ఎమ్మెల్యే ఆదేశం

చోడవరం, న్యూస్‌టుడే

చోడవరం పంచాయతీ అక్రమాల పుట్టగా తయారైంది. పంచాయతీ నిధులను సిబ్బంది పప్పుబెల్లాల్లా వాడేసుకున్నా లెక్కలు చెప్పడం లేదు. ఇప్పటికే పంచాయతీలో ఇళ్ల పన్నులుగా వసూలు చేసిన నగదు ప్రభుత్వానికి జమ చేయకుండా సొంత జేబుల్లో వేసుకున్నారు. బిల్లు కలెక్టర్లు ముగ్గురు కలిసి రూ.15.38 లక్షల మేర స్వాహా చేసినట్లు రుజువు అయింది. వారి నుంచి రికవరీ కోసం జిల్లా అధికారికి పంచాయతీ సిబ్బంది లేఖ రాశారు. తాజా, 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుకు సంబంధించి లెక్కలు పొంతన లేకుండా ఉన్నాయి. రూ. 30 లక్షల నుంచి రూ. 43 లక్షల వరకు నిధుల వ్యయానికి దస్త్రాలు లేకపోవడం ఉన్నతాధికారులను ఆశ్చర్యపోయేలా చేస్తోంది.

పంచాయతీ లెక్కలను సరిచూస్తున్న ఎమ్మెల్యే రాజు, పక్కన ఎంపీడీఓ అంజనేయులు, కార్యదర్శి శ్రీనివాసు, సర్పంచి సూకాలమ్మ

చోడవరం పంచాయతీ వైకాపా హయాంలో అవినీతి అడ్డాగా మారిపోయింది. ఇంటి నిర్మాణ అనుమతుల పేరిట యజమానులను దోచేశారన్న విమర్శలు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే రాజు పంచాయతీకి పట్టిన అవినీతి మరకలు చెరిపే ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే పాత వాసనలు వీడని పూర్వపు ఇన్‌ఛార్జి కార్యదర్శి కె.వి.వి.నారాయణరావు ఎమ్మెల్యేతోపాటు అధికారులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేశారు. దీంతో రికార్డుల పరిశీలనతో కార్యదర్శి బాగోతం ఒక్కొక్కటి వెలుగు చూస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధుల వ్యయంపై ఎమ్మెల్యే రాజు మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విస్తుపోయే అక్రమ అంశాలు కనిపించడంతో సమగ్రంగా పరిశీలించాలని ఎంపీడీఓ అంజనేయులును ఎమ్మెల్యే రాజు ఆదేశించారు.

★ కార్యదర్శి నారాయణరావు రూ. 1.09 కోట్లు వెచ్చించినట్లు బిల్లులు చూపించారు. కార్యాలయ ఖర్చులుగా రూ. 5.83 లక్షలు, బ్లీచింగ్‌సున్నం కొనుగోలుకు రూ. 3.1 లక్షలు ఖర్చు చేసినట్లు చూపించారు. విద్యుత్తు విడిభాగాల కొనుగోలుకు రూ. 11.38 లక్షలు, వీధి దీపాల నిర్వహణ, మరమ్మతుల నిమిత్తం రూ. 10.6 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

★ ఇటీవల మళ్లీ వీధి దీపాల సామగ్రిని రూ. 5.44 లక్షలతో కొనుగోలు చేశామని తెలిపారు. మొత్తంగా రూ. 30 లక్షల నుంచి రూ. 43 లక్షల వరకు వ్యయంపై పలురకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

» చోడవరం పంచాయతీ కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు గతనెల 11న బాధ్యత విధుల్లో చేరారు. అంతవరకు నారాయణరావు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. కొత్త కార్యదర్శికి బాధ్యతలు అప్పగించినప్పుడు 15వ ఆర్థిక సంఘం నిధులు (పీఎఫ్‌ఎంఎస్) రూ. 8,070, సాధారణ నిధులు రూ. 80 వేలు ఉన్నట్లు ఛార్జి బదలాయింపులో పేర్కొన్నారు. ఆర్థికపరమైన రికార్డులు ఇంకా పక్కాగా అప్పగించలేదు.

ట్యూనాలు చిక్కాయి

చేపలను మోసుకొస్తున్న మత్స్యకారులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడక మత్స్యకారులకు మంగళవారం ట్యూనా చేపలు భారీగా చిక్కాయి. ఒక్కోచేప రూ.10 వేలు పలికింది. 50 నుంచి 80 కేజీలు బరువు ఉండేవి చిక్కడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం వేటకు వెళ్లిన మత్స్యకారులు మంగళవారం ట్యూనా చేపలతో తిరిగి వచ్చారు. ఈ చేపలను కొనుగోలు, విక్రయదారులతో పూడిమడక తీరం సందడి నెలకొంది.

మృత్యుశకటాలు

అధిక వేగం, లోడుతో టిప్పర్ల పరుగులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో క్వారీ లారీలు అధిక వేగంతో దూసుకుపోతున్నాయి. పాలాచోట్ల క్వారీల నుంచి వస్తున్న బండరాళ్ల లారీల మూలంగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఫలితంగా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇలా.. ఈనెలలో జిల్లాలో 15కు పైగా ప్రమాదాలు జరిగాయి. ఇద్దరు మృతి చెందగా.. మిగిలిన వారు గాయాలపాలయ్యారు. అయినా.. రవాణా, మైనింగ్, పోలీస్ శాఖ అధికారులు తనిఖీలు చేయడంలేదు. జిల్లా కేంద్రానికే పరిమితమయ్యారు. కనీసం.. లక్ష్యాల మేరకు కూడా తనిఖీలు చేయడం లేదు.

» తనిఖీలు చేయరేం..: జిల్లాలోని ఎలమంచిలి, అనకాపల్లి, రావికమతం, రోలుగుంట మండలాల్లో రాతి క్వారీలు ఉన్నాయి. ఇక్కడ నుంచి భారీ బండరాళ్లను ప్రత్యామ్నాయ నావికా స్థావరానికి (ఎన్‌ఏఓబీ) వెళ్తుంటాయి. ఎలమంచిలి, రోలుగుంట, అచ్యుతాపురం, రాంబిల్లి మీదుగా భారీ లోడుతో రాత్రింబవళ్లు తేడా లేకుండా పరుగులు తీస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో 15 నుంచి 25 టన్నుల బరువుగల వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్లు వేశారు. అంతకుమించి లోడుతో లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇరుకు రోడ్లు, గ్రామాల మధ్య నుంచి భారీ లారీలు వెళ్తుండటంతో ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. వాస్తవానికి టిప్పర్.. 25 టన్నుల బండరాళ్లను మాత్రమే తీసుకెళ్లాలి. కానీ.. ఇవి నిబంధనలను పాటిస్తున్నాయా లేదా, అనుమతికి మించి రవాణా చేస్తున్నారా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? లాంటి అంశాలపై కనీసం పరిశీలించడం లేదు. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గుంతల దగ్గర కూడా వేగం తగ్గించక పోవడంతో.. బండరాళ్లు జారి పడుతున్నాయి. క్వారీ లారీలతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇవి ఢీకొని గాయపడిన ఘటనల్లో కేసులు నమోదు చేయట్లేదు. సెటిల్మెంట్లు చేసి.. ఆ విషయం బయటకు పొక్కకుండా చేస్తున్నారు. దీనికి స్థానిక నేతలు కూడా సహకారం అందిస్తున్నారు.

చెరకు తోటలో దూసుకుపోయి బోల్తాపడ్డ టిప్పర్

» ఈనెల ఒకటో తేదీ అర్ధరాత్రి రాంబిల్లి శివారు ప్రాంతానికి చెందిన ఈరుగుల కృష్ణ అచ్యుతాపురం వైపు వెళ్తుండగా.. జంగాలపాలెం వద్ద క్వారీ నుంచి బండరాళ్లతో వస్తున్న లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఆయన కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు.

» నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన కరిమి శ్రీనివాసరావు ఈనెల 14న తెల్లవారుజామున గ్రామ శివారులోని శివాలయానికి భార్యతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్లారు. కొబ్బరికాయ మరచిపోవడంతో తిరిగి చెట్టుపల్లి బైక్‌పై వస్తుండగా.. నర్సీపట్నం నుంచి రోలుగుంట వైపు వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయం అవడంతో.. అక్కడికక్కడే మృతి చెందారు.

» సోమవారం నర్సీపట్నం నుంచి నల్లరాయి పరిమితికి మించిన లోడ్ వేసుకుని వెళ్తూ.. తాళ్లపాలెం వారపుసంత మలుపు వద్ద అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి సమీపంలోని చెరకు తోటలోకి దూసుకుపోయింది. ఆ సమయంలో అటుగా ఎవరూ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

'జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో క్వారీ లారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. నంబరు లేని, కాలం చెల్లిన వాహనాలను వినియోగించడం నేరం. ప్రత్యేక డ్రైవ్‌లు సైతం నిర్వహిస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటున్నామని' జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

కురవని వానలు.. కదలని ఖరీఫ్

అనకాపల్లి, న్యూస్‌టుడే

మేలో ఎండలు మండిపోతాయి. అటువంటిది ఈ ఏడాది ఆ నెలలో వర్షాలు కురవడంతో వాతావరణం చల్లగా సాగిపోయింది. వేసవి వేడి అంతగాలేదని సంబరపడిన జిల్లావాసులకు మూడు రోజులుగా కాస్తున్న ఎండలు ఠారెత్తిస్తున్నాయి. సాధారణంగా జిల్లాలో జులై రెండోవారంలో వర్షాలు ప్రారంభమవుతాయి. వాతావరణం చల్లబడుతుంది. అటువంటిది ఈసారి అటు ఇటు అయిందని వాతావరణ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఆశించిన స్థాయిలో వానలు పడకపోవడంతో ఖరీఫ్ పనులు ముందుకు కదలడం లేదు.

జిల్లాలో ఏటా 85,857 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తారు. దీనిలో వరి ఒక్కటే 54,493 హెక్టార్లు. జిల్లాలో అధికశాతం భూములు వర్షాధారంగానే సాగవుతుంటాయి. మేలో కురిసిన వర్షాలకు చాలామంది రైతులు వేసవి దుక్కులు చేసుకొని భూమి సిద్ధం చేసుకున్నారు. వరి పండించేవారంతా దాదాపుగా విత్తనాలు కొనుగోలు చేసి అనువైన పరిస్థితుల కోసం వేచి చూస్తున్నారు. కొందరు బోర్లు, బావులు ఉన్న ప్రాంతాల్లో నారు పోశారు. కానీ ఎండవేడికి నారు దెబ్బతింటోందని రైతులు తెలిపారు. జిల్లా మొత్తంమీద వరి సాధారణ విస్తీర్ణంలో కేవలం 15 శాతం మాత్రమే ఇంతవరకు నాట్లు పడినట్లు అంచనా.

★ ఇటీవల నాటిన చెరకు తోటలు నీరు లేక ఎండిపోతున్నాయి. కూండ్రం, కుంచంగి, రొంగలివాని పాలెం, గొబ్బూరు, అమీన్‌సాహెబ్‌పేట, నర్సింగబిల్లి, నాగవరం ప్రాంతాల్లోని 350 ఎకరాల్లో చెరకు తోటలు ఎండిపోయాయి. అనకాపల్లి, తీడ, సుందరయ్యపేట, నాగలాపల్లి, మూలపేట గ్రామాల్లో కూరగాయలు ఎక్కువగా సాగు చేస్తారు. కూరగాయలకు మార్కెట్‌లో ధరలు ఆశాజనకంగా ఉన్నా నీటి తడులు ఇవ్వకపోవడంతో వంగ, బీర, దొండ పంటలు దెబ్బతినడంతో దిగుబడులు తగ్గిపోయాయని రైతులు తెలిపారు. సరుగుడు తోటలు ఎండవేడిని తట్టుకోలేక మొక్కలు చనిపోతున్నాయి. కష్టపడి తడులిద్దామన్నా నూతుల్లో నీరు అడుగంటింది. చెరువులు, కాలువలు జలం జాడలేక వెలవెల బోతున్నాయి. బోర్ల నుంచి తక్కువ నీరు వస్తోందని అనకాపల్లికి చెందిన రైతులు రామకృష్ణ, ముసిలినాయుడు తెలిపారు.

చుక్కనీరు లేని ఆవకాలువ

ఆందోళన వద్దు : రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈవారంలో వర్షాలు పడే సూచనలు ఉన్నాయని పరిశోధన కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్త గౌరీ తెలిపారు. రుతుపవనాలు త్వరగా వచ్చాయన్నారు.

వేసవిని తలపిస్తున్న ఎండలు

● జులై నెలలో సాధారణ ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 సెల్సియస్ డిగ్రీలు ఉండాలి. ప్రస్తుతం 37 నుంచి 38 డిగ్రీల వరకు నమోదవుతోంది. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సోమవారం 37.8, మంగళవారం 37.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. సాధారణం కంటే మూడు డిగ్రీలు అధికంగా ఉందని వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

● మే నెలలో సాధారణ వర్షపాతం కంటే 45 శాతం ఎక్కువగా పడింది. జూన్‌కు వచ్చేసరికి సాధారణం 130 మిల్లీమీటర్లు కాగా 127 మి.మీ. కురిసింది. ఈనెలలో సాధారణ వర్షపాతం 170 మిల్లీమీటర్లు కాగా... ఇంతవరకు కేవలం 23 మిల్లీమీటర్లు నమోదైంది.

ఉపాధిలో ఆమే మేటి!

నక్కపల్లి, న్యూస్‌టుడే

వలసల నివారణే లక్ష్యంగా ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదింటి గడపల్లో వెలుగులు నింపుతోంది. ముఖ్యంగా మహిళలకు ఈ పథకం వరప్రదాయినిగా మారింది. అందుబాటులోనే పని.. ఆశించిన స్థాయిలో కూలి లభిస్తుండటం శ్రామికులందరినీ మట్టి పనివైపు అడుగులు వేయిస్తోంది. ఫలితంగా జిల్లాలో ఏటా ఉపాధి పొందే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది.

పుష్కరకాలం క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ అందరికీ చేరువయ్యేలా చూస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రామికులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. అంతకుముందు స్థానికంగా పనులు అందుబాటులో లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. ఈ పథకం వచ్చిన తర్వాత మార్పు మొదలైంది. కాగా గతంతో పోల్చితే.. ప్రస్తుతం పనిలోకి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. ఏడాదికి ఓ జాబ్‌కార్డు ద్వారా వంద రోజుల పని కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం అమలవుతుండగా, దీన్ని చాలామంది వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా సెలవు రోజుల్లో చదువుకునే యువత సైతం పనిలోకి వస్తుండటం విశేషం. ప్రాంతాలవారీగా అనేక రకాల పనులు చేస్తున్నారు. ఇందులో సాగునీటి వనరుల అభివృద్ధి, నీటి నిల్వలు పెంచడం, పండ్ల తోటల పెంపకం, పూడిక తీతలు, పుంత రహదారుల అభివృద్ధి తదితర పనులు ఉన్నాయి. ఈ క్రమంలో గడచిన నాలుగేళ్లలో కూలీల సంఖ్య అంతకంతకు పెరిగింది. ఈ ఏడాది రెండు నెలల్లోనే రెండున్నర లక్షల మందికిపైగా పనుల్లో పాలుపంచుకున్నారు.

పనికి వెళుతున్న మహిళలు

మూడొంతులు మహిళలే

జిల్లా ప్రస్తుతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. మగవారు బయటి పనులకు వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తుండగా, కుటుంబానికి చేదోడుగా మహిళలు ఉపాధి హామీని వినియోగించుకుంటున్నారు. ఈ కారణంగా మగవారికంటే ఆడవారే అధికంగా పనులకు వస్తున్నారు. ప్రతిచోటా మూడొంతులకు పైగా వీరే ఉంటున్నారు. దీనికి తోడు తక్కువ సమయంలో నిర్దేశించిన పనిని కూలీలంతా కలిసి చేస్తుండటం వారికి బాగా లాభిస్తోంది. గతంతో పోల్చితే ప్రస్తుతం వేతనాలు బాగా పెరిగాయి. ప్రస్తుతం రోజుకు రూ. 307 ఇస్తుండగా, చాలామంది రూ. 300 వరకు పొందుతున్నారు. తద్వారా నెలకు రూ. 7 వేల వరకు సంపాదిస్తున్నారు.

జిల్లాలో ఉపాధి హామీ ప్రగతి.. వ్యయం (రూ.కోట్లల్లో)

ఏడాది	కూలీలు	పురుషులు	మహిళలు	ఖర్చు
2023	3,01,000	90,300	2,10,700	359
2024	3,06,000	91,800	2,14,200	411
2025	3,08,000	92,400	2,15,600	425
2026 (జూన్ వరకు)	2,67,000	66,750	2,00,250	228

ఆర్థికాభివృద్ధికోసం

గతంతో పోల్చితే ఇప్పుడు ఉపాధి పనికి వచ్చే వారి సంఖ్య పెరిగిందనడంలో సందేహం లేదు. యువత చదువుకుంటూనే అవకాశం ఉన్న సమయాల్లో పనిలోకి వస్తున్నారు. ఈ వేతనంతో వీరి చదువు అవసరాలను తీర్చుకుంటున్నారు. ముఖ్యంగా ఇళ్ల వద్ద ఉండే మహిళలు పనిలోకి రావడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. తద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తున్నారు.

– డీవీ యరకయ్య, ఏపీడీ, ఇన్‌ఛార్జి

14 శాతం బాలింతల్లో మానసిక సమస్యలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రస్తుతం దేశంలో 15కోట్ల మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, వారిలో 80శాతం మంది రోగమేంటో తెలియని పరిస్థితిల్లో ఉన్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మంగళవారం విశాఖ మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 25వేల మంది మాత్రమే సైక్రియాటిస్టులు ఉన్నారని, ఈ సంఖ్య 50వేలకు పెరగాల్సి ఉందన్నారు. కనీసం లక్ష మందికి ముగ్గురైనా మానసిక వైద్యులు ఉండాలన్నారు. ప్రస్తుతం 0.7 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని చెప్పారు. దీన్ని అధిగమించేందుకు యువత సైకాలజీ కోర్సులను ఎంచుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రంలోని తీర ప్రాంతంలో చేసిన కొన్ని సర్వేలను పరిశీలిస్తే 14.5 శాతం బాలింతలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఇందులో 19శాతం గ్రామీణులు కాగా, గిరిజనులు 21శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే రామకృష్ణబాబు పాల్గొన్నారు.

అవకాశాల సద్వినియోగంతో ఉన్నతి

నక్కపల్లి, న్యూస్‌టుడే: అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత స్థానాలకు చేరగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు సూచించారు. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం జిల్లా స్థాయి మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు. దీన్ని గోవిందరావు, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతనుద్దేశించి ఆయన మాట్లాడుతూ మంత్రి అనిత ఆదేశాలతో ఇక్కడ మేళా ఏర్పాటు చేశామని, ఇందులో అనేక సంస్థలు అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు ఇస్తాయన్నారు. ఉద్యోగాల్లో చేరిన తర్వాత ప్రతిభతో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగేలా బాటలు వేసుకోవాలన్నారు. బహుళ జాతి కంపెనీల్లో 1500 వరకు ఉద్యోగ ఖాళీలున్నాయని తెలిపారు. అవకాశాలను, సమయాన్ని వృథా చేసుకుంటే చాలా నష్టపోవాల్సి వస్తుందన్నారు. వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి అనిత కృషి కారణంగా ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. త్వరలోనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. శిబిరానికి 545 మంది హాజరు కాగా, 225 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 60 మందికి అక్కడే నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి. సీతారామరాజు, నాలుగు మండలాల నాయకులు గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి గోవిందరావు

కళాశాలల్లో ఉద్యోగ మేళాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఈనెల 18న పెదబొడ్డేపల్లిలోని డాన్‌బాస్కో కళాశాలలో ఉద్యోగ మేళా జరగనుంది. ఐసీఐసీఐ బ్యాంకు, డెక్కన్ కెమికల్స్, కియా మోటార్స్, నవత ట్రాన్స్‌పోర్ట్స్, డి-మార్ట్, పేటీఎం వివిధ కంపెనీల ప్రతినిధులు ఎంపికలు నిర్వహిస్తారని కళాశాల ప్రతినిధులు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అర్హత కలిగినవారు పాల్గొనవచ్చని వివరించారు.

★ ఈనెల 19న నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరబిందో ఫార్మా ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాజు తెలిపారు. బీఎస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణత, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బి.ఫార్మ్, డి.ఫార్మ్, ఐటీఐ, డిప్లమా చదివిన వారు బయోడేటాతో ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని తెలిపారు.

నిధులిచ్చినా అభివృద్ధి చేసుకోకపోతే ఎలా?

కోటవురట్ల, న్యూస్‌టుడే: నిరంతరం సాగుకు అనుకూలంగా నీరు నిల్వ ఉండేలా చెరువును అభివృద్ధి చేసుకోవడానికి నిధులు మంజూరుచేస్తే పనులు ఎందుకు చేసుకోలేకపోయారని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు చేక్ అమడవ్ తిడియాన్ డియేవ్, వెంకట్రావు ఆయకట్టు రైతులను ప్రశ్నించారు. కోటవురట్ల మండలం సుంకపూరులో జిల్లాస్థాయి జలవనరులు, ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మంగళవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పర్యటించారు. గ్రామంలో 68 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద చెరువును పరిశీలించారు. 2018-19లో చెరువు అభివృద్ధి కోసం మంజూరు చేసిన రూ. 97 లక్షల వినియోగంపై ఆరా తీశారు. నిర్మించిన పొర్లుకట్టు, రెండు మదుముల అభివృద్ధి పనులను చూశారు. నిధులిచ్చినా అభివృద్ధి చేసుకోకపోతే ఎలా అని రైతులను ప్రశ్నించారు. తెదేపా సీనియర్ నాయకుడు బాబ్జీ మాట్లాడుతూ చెరువు కింద 416 ఎకరాల సాగు భూమి ఉందన్నారు. చెరువులో నీరు ఆధారంగానే పంటలను పండించుకుంటామని చెప్పారు. చెరువు అభివృద్ధి పనులు జరగకపోవడంతో, పంట భూములకు నీరందటం లేదన్నారు. మిగిలిన నిధులతో చెరువు పూడికతీత, రైతుల భూముల్లోకి నీరు పారేలా పొర్లు మదుములు ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు ఉపయోగకరంగా ఉండే పనులు చేయించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జలవనరుల శాఖ రాష్ట్రస్థాయి అధికారులు ఎస్‌ఈ వేణుగోపాల్, ఈఈ రేవతి, శాస్త్రి, డీడీ సుబ్బారావు, మస్తాన్‌రావు, డీఈ రాజేంద్రకుమార్, డీపీడీ రాజేశ్వరరావు, దుగ్గాడ కాలువ ఛైర్మన్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు

యూనిట్లు పెడితేనే రుణాల మంజూరు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న రుణాలు చిన్నచిన్న పరిశ్రమలు నిర్వహించే వారికే మంజూరు చేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ శచీదేవి అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ఆమె సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 39.4 లక్షల సంఘాల్లో 4.4 లక్షల మంది సభ్యులు ఉన్నారన్నారు. వీరిలో వ్యాపారం చేసుకునేందుకు పెట్టుబడి రుణాలు కావాల్సిన మహిళలకు బ్యాంకుల లింకేజీతో రూ. 900 కోట్ల రుణాలు లక్ష్యం కాగా.. ఇప్పటివరకు రూ. 193 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. వ్యాపారం కోసం రుణాలు తీసుకున్న మహిళలు మరొకరికి ఉపాధి చూపే విధంగా ఖర్చు చేయాలన్నారు. స్త్రీనిధి ద్వారా రూ. 221 కోట్ల రుణాల మంజూరు లక్ష్యం కాగా.. ఇప్పటివరకు రూ.19 కోట్లు ఇచ్చామన్నారు. జిల్లాలో ఉన్న అయిదు మహిళా మార్టులు స్వల్ప లాభాలతో నడుస్తున్నాయన్నారు. మాకవరపాలెం మహిళా మార్టుకు సంబంధించి పెట్టుబడులు పెట్టిన మహిళలకు లాభాలు పంచేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది కొత్తగా 3,316 స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం మంగ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న శచీదేవి

డీసీఎంఎస్‌కు ఆర్థిక చేయూతకు వినతి

అనకాపల్లి, న్యూస్‌టుడే: డీసీఎంఎస్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరినట్లు ఆ సంస్థ ఛైర్మన్ కోట్ని బాలాజీ తెలిపారు. ఇటీవల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన అమరావతిలో మంగళవారం ముఖ్యమంత్రిని కలిశారు. వాటి వివరాలను 'న్యూస్‌టుడే'కి తెలిపారు. సంస్థకు పట్టణం నడిబొడ్డున విలువైన రెండు స్థలాలు ఉన్నాయన్నారు. వాటిలో వాణిజ్య సముదాయం, కల్యాణమండపం వంటివి నిర్మించాల్సి ఉందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు వంటివి అమ్మేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఇందుకు అవసరమైన ఆర్థిక చేయూత ప్రభుత్వం అందివ్వాల్సిందిగా కోరామన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని బాలాజీ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ

రెండు ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల గుర్తింపు రద్దు

ఈనాడు, అమరావతి: సబ్బవరం మండలంలోని నైటింగేల్, ఫ్లోరెన్స్ నర్సింగ్ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. క్లినికల్ శిక్షణ ఒప్పందాలు, విద్యార్థుల శిక్షణకు సంబంధించి నకిలీ పత్రాలు సమర్పించడంతో ఈ చర్యలు తీసుకుంది. విశాఖలోని 1 బోన్స్ అండ్ జాయింట్ ఆసుపత్రి యాజమాన్యం ఆయా నర్సింగ్ కళాశాలలు తమ వైద్యశాలలో ఎటాచ్‌మెంట్ అనుమతి పొందలేదని, విద్యార్థులకు తాము శిక్షణ ఇవ్వలేదని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో నకిలీ పత్రాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు విచారణ జరపగా.. నైటింగేల్ కళాశాల తమ విద్యార్థులకు 'క్యూ 1 ఆసుపత్రి', కమల నర్సింగ్ హోమ్‌లలో క్లినికల్ శిక్షణ ఇప్పించినట్లు, ఫ్లోరెన్స్ కళాశాల కేజీహెచ్‌తోపాటు.. 'క్యూ 1 ఆసుపత్రి'లో శిక్షణ ఇప్పించినట్లుగా తప్పుడు పత్రాలు సమర్పించాయని తేలింది. దీంతో ప్రభుత్వం ఈ రెండు విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసింది. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులను ఇతర కళాశాలల్లో చేర్చాలని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

పోక్సో కేసులో నిందితుడికి జైలు, జరిమానా

విశాఖ లీగల్, పాయకరావుపేట, న్యూస్‌టుడే: బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడేళ్ల కారాగార శిక్ష, రూ.26వేలు జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) ప్రత్యేక న్యాయమూర్తి పి.మంగాకుమారి తీర్పు ఇచ్చారు. బాధితురాలికి రూ.25వేలు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. మంగళవారం పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన కేసు వివరాలివి. పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బి.ఆనంద్‌కుమార్(20) వృత్తి రీత్యా పెయింటర్. అతడు 2022 జూన్‌లో పదో తరగతి చదువుతున్న బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో, బాధిత కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదైంది

(c) eenadu

విద్యా సంస్థల్లో దాహం కేకలు..!

మూలకు చేరిన ఆర్వో ప్లాంట్లు

ఏయూ స్టూడెంట్స్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద ఆరు నెలలుగా నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలి. ముఖ్యంగా సురక్షిత మంచినీరు తప్పనిసరి. కానీ, పలు విద్యాసంస్థల్లో ఆ సౌకర్యం కనిపించడం లేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రక్షిత మంచినీటి ప్లాంట్ల(ఆర్‌ఓ)ను దాతలు విరాళంగా ఇచ్చినా వినియోగంలోకి తీసుకురాక నిరుపయోగంగా ఉంచారు.

✦ రూ.2.36కోట్లతో 71 ఆర్వోప్లాంట్లు: దివీస్ లేబొరేటరీ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.2.36కోట్లతో 71ఆర్వో ప్లాంట్లను ఆంధ్రవిశ్వవిద్యాలయానికి వితరణగా ఇచ్చింది. వీటిని గతేడాది డిసెంబరున అందజేయగా ఇప్పటి వరకు విభాగాల్లో పూర్తి స్థాయిలో అమర్చలేదు. వీటిని అమర్చిన తర్వాత ఏడాదిపాటు టాటా కంపెనీ నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. ఒక్కో ప్లాంటు ఏర్పాటుకు రూ.5వేల నుంచి రూ.10వేల లోపే ఖర్చు అవుతుంది. ఈ మాత్రం ఖర్చు చేయలేని దుస్థితిలో ఏయూ ఉందా అనే విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహాలు, ఇతర వసతిగృహాలు, సైన్స్, కామర్స్, మహిళా ఇంజినీరింగ్ కళాశాల విభాగాల్లో ఆర్వోప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఆర్ట్స్ కళాశాల, గ్రంథాలయం, సెక్యూరిటీ విభాగం, ఏయూ వైద్య ఆరోగ్యశాలల్లో అమర్చాల్సి ఉంది. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఆయా పనులు జరుగుతున్నాయి. ఈ నెల 1న ఏయూ పునఃప్రారంభమైంది. విద్యార్థులు వసతిగృహాలు, తరగతులకు హాజరవుతున్నారు. అధికారులు శ్రద్ధ పెట్టి ఆర్వో ప్లాంట్లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు.

నేడు మాజీ ఉపరాష్ట్రపతి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు బుధవారం నగరానికి రానున్నారు. హైదరాబాద్ నుంచి ఉదయం 8.40 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి నేరుగా కిర్లంపూడి లేఅవుట్‌లోని నివాసానికి వెళ్తారు. ఉదయం 11.20 గంటలకు వాల్తేర్‌క్లబ్‌లో జరిగే దివంగత వేగేశ్న ఆనందరాజు స్మారకసభలో పాల్గొని నివాళి అర్పిస్తారు. ఈనెల 20న తిరిగి హైదరాబాద్‌కు వెళ్తారు. అప్పటి వరకు విశాఖలోనే ఉంటారు.

కక్ష కట్టారు.. కత్తి పట్టారు

జనం మధ్యలోనే దాడులు... హత్యలు

వరస ఘటనలతో నగరంలో కలకలం

ఈనాడు-విశాఖపట్నం: నగరంలో రౌడీమూకలు రెచ్చిపోతున్నాయి. కత్తులు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారు. పాతకక్షలను మనసులో పెట్టుకుని ఒక్కసారిగా ఘర్షణలు, దాడులకు తెగబడుతున్నారు. ప్రత్యర్థులను విచక్షణారహితంగా జనం మధ్యలోనే కత్తులతో పొడిచి ప్రాణాలు తీస్తున్నారు. ప్రశాంత నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.

అలా ఒక్కసారిగా..

1 ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత డాబా గార్డెన్స్ వద్ద ఎల్లాజీ (21) అనే యువకుడిపై దాడి చేసి కత్తితో పొడవగా కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. డెలివరీ బాయ్‌గా పనిచేసే ఎల్లాజీ మద్యం తాగిన సమయంలో స్నేహితులతో చిన్న గొడవ జరగ్గా... అది తీవ్ర పరిణామాలకు దారి తీసింది.

2 ఈ నెల 9న మాధవధారలో లోహిత్ (20) అనే యువకుడిని ప్రత్యర్థులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. నేర చరిత్ర కలిగిన నలుగురు అర్ధరాత్రి వరకు మద్యం తాగారు. పాత కక్షలు మనసులో పెట్టుకుని కత్తులతో దాడి చేసిన తీరు సీసీ ఫుటేజీలో వెలుగులోకి రాగా...నగరంలో చర్చనీయాంశమైంది.

మత్తులో రెచ్చిపోతున్నారు

★ రెండు రోజుల క్రితం మద్యం మత్తులో రైల్వే గ్రౌండ్స్ వద్ద కొట్లాట చోటు చేసుకుంది. వీధివ్యాపారి, ఓ రైల్వే ఉద్యోగి మధ్య ఘర్షణ.. ఇరువర్గాలు ఇనుప రాడ్లతో పరస్పరం దాడి చేసుకునే స్థాయికి వెళ్లింది. ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

★ గాజువాక బీసీ రోడ్డులో 14వ తేదీ అర్ధరాత్రి యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అక్కడ గొడవ పడొద్దని చెప్పిన ఓ ఇంటి యజమానిపై బీరు బాటిళ్లతో దాడి చేశారు. ఆ ప్రాంతంలో హల్‌చల్ చేశారు.

అర్ధరాత్రి తనిఖీలేవీ?: రౌడీ మూకలు అర్ధరాత్రిళ్లు నిర్మానుష్య ప్రదేశాల్లో, పార్కుల్లో మద్యం, గంజాయి తాగుతున్నారు. అక్కడ జరుగుతున్న ఘర్షణల్లో ఒకరిపై ఒకరు దాడులకు తెగబడుతున్నారు. నేర చరిత్ర కలిగిన యువకులు కొందరు ఏకంగా జేబుల్లో కత్తులు పెట్టుకుని రాత్రిళ్లు ద్విచక్రవాహనాలపై ప్రధాన రహదారులపై చక్కర్లు కొడుతున్నారు. ఇలాంటి వారిపై పోలీసుల నిఘా ఏమైందనే విమర్శలొస్తున్నాయి. పకడ్బందీగా తనిఖీలు జరగడం లేదు. గోపాలపట్నం వద్ద కొన్ని రోజుల క్రితం కత్తులతో రోడ్డుపై హల్‌చల్ చేసిన తీరుతో జనం హడలిపోయారు.

డాబా గార్డెన్స్ వద్ద ఘటనలో స్వాధీనం చేసుకున్న కత్తులు

విశాఖ కమిషనరేట్ పరిధిలో స్టేషన్లు: 22 | రౌడీషీటర్లు: 350 మందికి పైగా | కార్యకలాపాలు సాగిస్తుంది: 180మందికి పైగా

కౌన్సెలింగ్‌తో సరి: నగరంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్‌తో సరిపెడుతున్నారు. జైలుకు వెళ్లి వచ్చినా కొందరు రౌడీషీటర్లలో మార్పు రావడం లేదు. ఇటీవల ఓ రౌడీషీటర్ శ్మశానం వద్ద పనిచేసుకునేవారిని మద్యానికి డబ్బులివ్వాలని కత్తితో బెదిరించగా..కొందరు అతడిపై దాడి చేయడంతో మృతి చెందాడు. గతంలో మాట వినని రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేసిన ఉదంతాలు న్నాయి. అలాగే వారితో కలిసి తిరిగే కొందరు బార్ల వద్ద మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్నారు.

ప్రత్యేక నిఘా: 'ప్రతి స్టేషన్ పరిధిలో హద్దు మీరుతున్న రౌడీషీటర్ల జాబితా సిద్ధం చేస్తున్నాం. కొందరిపై ఇప్పటికే పీడీ యాక్టు ప్రతిపాదన ప్రభుత్వానికి పంపాం. మద్యం మత్తులో రాత్రిళ్లు ఘర్షణలకు పాల్పడుతున్నారు. వారిని వ్యసన విముక్తి కేంద్రాలకు పంపడంతోపాటు, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెడతాం' అని సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు.

ఎస్.రాయవరం ఎంపీపీ ఎన్నిక నేడు

ఎస్.రాయవరం: ఎస్.రాయవరం మండల పరిషత్ అధ్యక్షుడి ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గతంలో ఎంపీపీగా పనిచేసిన కేసుబోయిన వెంకటలక్ష్మి పదవికి రాజీనామా చేశారు. దీంతో తదుపరి ఎన్నిక నోటిఫికేషన్ వచ్చేవరకు జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉప ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావుకు పదవీ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు బుధవారం ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎస్.రాయవరంలో ఎన్నికకు ఏర్పాట్లు చేశారు. మండలంలో 21 ఎంపీటీసీ స్థానాలకు 20 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో 16 మంది వైకాపా, ముగ్గురు తెదేపా, ఒకరు జనసేన పార్టీకి చెందినవారు. ఎంపీపీ పదవి బీసీ మహిళకు కేటాయించారు. వైకాపాలో ముగ్గురు బీసీ వర్గానికి చెందిన సభ్యులు ఉన్నారు. ఇటీవల తాత్కాలిక ఎంపీపీగా నియమితులైన ఉన్న బొలిశెట్టి గోవిందరావును స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు ఎంపీపీగా కొనసాగించాలని సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతో సభ్యులు గైర్హాజరు కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

ఏటికొప్పాకకు గుర్తింపు ఆనందదాయకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఏటికొప్పాక బొమ్మలకు జాతీయ అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని ఎంపీ సి.ఎం.రమేశ్ అన్నారు. ప్రధానమంత్రి మోదీని మెప్పించిన ఇక్కడి బొమ్మలు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. కళాకారుల నైపుణ్యానికి జాతీయంగా గౌరవ గుర్తింపు లభించడం ఆనందదాయకమని ఆ పేర్కొన్నారు.

విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌లో విజిలెన్స్ తనిఖీలు

విత్తన నిల్వలను పరిశీలిస్తున్న విజిలెన్సు అధికారులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: తంగేడులో ఏర్పాటు చేసిన విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను విజిలెన్సు అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా నాణ్యత తనిఖీ విజిలెన్స్ అధికారులు మహారాజన్, సింహాచలం విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించి, 172 క్వింటాళ్ల ఆర్‌జీఎల్ వరి విత్తనాలు నిల్వ ఉన్న ఉన్నట్లు గుర్తించారు. వాటికి సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని, లోపాలు దొర్లితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా విజిలెన్స్ ఏడీ సరోజినీ, పాయకరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఉమా ప్రసాద్, మండల వ్యవసాయాధికారిణి సరోజిని, యూనిట్ ఆర్గనైజర్ శివ పాల్గొన్నారు.

రూ. 2.37 కోట్లతో కాలువల్లో పూడికతీత

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టలేదని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని శంకరం, రేబాక, కొండుపాలెం, తుమ్మపాల తదితర గ్రామాల్లో సాగునీటి కాలువల్లో చేపడుతున్న పూడికతీత పనులను మంగళవారం సాగునీటి సంఘాల ఛైర్మన్లతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 2.37 కోట్లతో కాలువల్లో పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు. ఉపాధి హామీ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలతో పూడికతీత పనులు చేపట్టడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. అధికారులతో పలు అంశాలపై చర్చించారు. నీటి సంఘాల ఛైర్మన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాలువ పూడికతీత పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల

వైద్యారోగ్య రంగాల బలోపేతంపై దృష్టి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలోని అభివృద్ధి చేసిన సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ విభాగాలను మంగళవారం ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.29.70కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి చేయాలంటే నిధులు ముఖ్యం కాదని, ఆశయం ప్రధానమన్నారు. మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ విభాగాన్ని ప్రారంభించడానికి 7ఏళ్ల సమయం పట్టిందన్నారు. అదే ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే ఏడు నెలల్లో పూర్తి చేసేవారన్నారు. ఈ ఆసుపత్రి మనరాష్ట్రం వారికే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలకు కూడా సేవలందిస్తోందని పేర్కొన్నారు.

✦ ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేలా విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ(విమ్స్)ను నిమ్స్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పెదవాల్తేరులో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, తూర్పు, ఉత్తర ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం వద్ద మంత్రి సత్యకుమార్, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు

పెదపల్లిలో భూసేకరణ సర్వే అడ్డగింత

ఎలమంచిలి: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెదపల్లి గ్రామంలో ఓ పరిశ్రమ కోసం వెయ్యి ఎకరాల భూమిని సేకరిస్తున్నామంటూ సర్వే అధికారులు మంగళవారం గ్రామానికి చేరుకోవడంతో ఒక్కసారిగా గ్రామస్థులు ఆందోళనకు దిగారు. భూసేకరణ సర్వే నిలిపివేయాలని అడ్డుకున్నారు. స్థానిక తహసీల్దార్ వరహాలుకు తెదేపా, వైకాపా నాయకులు, గ్రామపెద్దలు కలిసి వినతి పత్రాన్ని అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బొద్దపు నాగేశ్వరరావు, బొద్దపు ఎర్రయ్యదొర తదితరులు ఉన్నారు

17న కేంద్ర రక్షణమంత్రి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 17న విశాఖ రానున్నారు. ఆ రోజు సాయంత్రం దిల్లీ నుంచి నగరానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. 18న ఉదయం 10 గంటలకు నేవల్ డాక్‌యార్డులో రక్షణశాఖకు సంబంధించిన ఐఎన్ఎస్ నిస్తార్‌ను ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం తిరిగి దిల్లీకి బయలుదేరి వెళ్తారు. కేంద్రమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం ఎస్పీజీ, నేవల్ అధికారులు, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, జీవీఎంసీ తదితర శాఖల అధికారులు భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

మిషన్ వాత్సల్య ఆర్థిక సాయం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: మిషన్‌వాత్సల్య పథకం కింద 18 ఏళ్లలోపు విద్యార్థులకు రెండు సంవత్సరాలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ అధికారి సూర్యలక్ష్మీ పేర్కొన్నారు. ఆమె మంగళవారం సింగందొరపాలెం, ఎ.కోడూరుల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఇంటినుంచి పాఠశాలకు వెళ్లి వచ్చే వారికి నెలకు రూ. 4 వేలు ఇస్తున్నామన్నారు. ఈ పథకం కింద 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.42 కోట్లు మంజూరు కాగా, తొలి విడతగా 332 మందికి రూ. 19.92 లక్షలను విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమచేశామన్నారు. మలివిడతలో 408 మందికి రూ. 1.22 కోట్లు త్వరలో జమచేయనున్నట్లు తెలిపారు. సీడీపీఓ లలితకుమారి, సూపర్‌వైజర్లు సుశీల, అనిత పాల్గొన్నారు.

సింగందొరపాలెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీడీ సూర్యలక్ష్మీ

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారితోపాటు రద్దీ మార్గాల్లో ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు తెలిపారు. నక్కపల్లి పోలీసు స్టేషన్‌కు మంగళవారం వచ్చిన ఆయన పలు కేసులకు సంబంధించి వివరాలపై సీఐ కె.కుమారస్వామితో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అనిత చొరవతో పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో కొద్దిరోజుల క్రితం 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని.. నేర నియంత్రణ, పరిశోధనకు ఇవి ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఇటీవల కాలంలో నక్కపల్లి స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా తరలింపును సమర్థంగా అడ్డుకున్నామన్నారు. ఇక్కడి సీఐ, ఎస్సైతోపాటు సిబ్బంది పనితీరు బాగుందన్నారు. రోడ్డు ప్రమాదాలు తరచూ జరిగే ప్రాంతాలను గుర్తించి తగు నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు. ఇటీవల ఉపమాక రోడ్డు కూడలిలో ప్రత్యేకంగా స్టాపర్లు ఏర్పాటు చేయడంతోపాటు, దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయించినట్లు వివరించారు. యువత, ప్రజలు తమ వంతు బాధ్యత గుర్తెరిగితే మరిన్ని సత్ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

సీఐ కుమారస్వామితో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి

ఎలమంచిలి/గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులంతా విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలని, సైనికుల్లా పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు మంచిపేరు తేవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావునాయుడు కోరారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం, జంపపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సన్నబియ్యంతో భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం వంట చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 27 మంది విద్యార్థులను ఈ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని ఉపాధ్యాయులు వివరించడంతో ఆయన అందరినీ అభినందించారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్లు ఇలాగే పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. ఒక్క ఏడాది ఇంతమంది విద్యార్థులను ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం గొప్ప విషయం అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు రత్నం రాజు తన సొంత నిధులతో సమకూర్చిన ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాల పరీక్ష పుస్తకాలను డీఈఓ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ విశ్వేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, బి.కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు మృత్యుంజయరావు, పద్మజ పాల్గొన్నారు.

సోమలింగపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేస్తున్న డీఈఓ అప్పారావునాయుడు

ఎలమంచిలిలో మంత్రి నారాయణ పర్యటన నేడు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ బుధవారం పర్యటించనున్నారు. మంత్రి మధ్యాహ్నం ఎలమంచిలి చేరుకుని పట్టణంలో పర్యటిస్తారు. తొలుత సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటినీ సందర్శిస్తారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని అధికారులతో మాట్లాడతారు. తరువాత స్థానిక గురవప్ప చౌటరీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం తెదేపా జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. మంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. పెద్ద సంఖ్యలో బహిరంగ సభకు జనం తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎలమంచిలి ఎస్సీ కాలనీలో పర్యటిస్తున్న తాతయ్యబాబు, ఛైర్మన్ ప్రగడ తదితరులు

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

Good Running Restaurant for sale with equipment 60ft Road Jayabheri Road, Nakkavanipalem ✆ 9032861822, 7799657888.

BUILDING CONSTRUCTION

ఇళ్ళు, ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గజాలలోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

INDUSTRY

పరవాడ APIIC లో 1 ఎకరం స్థలంలో 20,000 Sft. షెడ్‌తో అద్దెకి ఇవ్వబడును. గొడౌన్ & ఇండస్ట్రీకి అనుకూలం. 9848294957, 9581686558.

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ✆ 9866321992.

RUSHIKONDA

2700 Sft New 3BHK E/F Beachview Residential Flat, Sagarnagar Beach Road. One Flat Per Floor. Ph: 7893126804.

SEETHAMMADHARA

2450 Sft New Smart 3BHK N/F Luxory Flat. One Flat Each Floor. Seethammadhara, HB Colony. Ph: 7893126804

YENDADA

2/3BHK E, Visalaxingr, 2/3BHK E,N,S, Yendada, MVP 2000 E, Akkaypalem 1500 E, Setamdara 2/3 BHK E/N. ✆ 8125469243/ 8688926789.

PLOT FOR SALE

ANAKAPALLI

90 yards VUDA approved west plot very near Anakapalli Collector office, Rebaka. ✆ 9030840631.

GAJUWAKA

వైజాగ్- గాజువాక స్టీల్ ప్లాంట్ రోడ్, బాబా గుడి ఎదురు రోడ్, K.L. రావునగర్, ఉడా లేఅవుట్ (ప్లాట్ నెం. 54) 284 గ॥ (64x40) లు స్థలం అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

TO LET

COMMERCIAL

GENERAL

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475.

JOBS

Wanted Mathematics Faculty (Part Time) for CA Foundation course qualification: M.Sc Maths EAPET/IIT Teaching. Experience is desirable. Salary Negotiable. Working Location: Master Minds College, Vizag. Contact: 92487 33325, 92487 33303.

Wanted Office Assistant in Arilova, Hanumanthavaka Area. Should have 2 wheeler. Contact: 9441106114.

ద్వారకానగర్ కళ్యాణి మెస్‌లో పనిచేయుటకు *వెజ్ అసిస్టెంట్ కుక్స్ *వెజ్ చైనీస్ అసిస్టెంట్ కుక్స్ * పుల్కా తయారు చేయువారు కావలెను. జీతం+వసతి. Ct: 9912462673.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, రూమెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 9985209038.

సువర్ణావకాశం మీరు VRS, Rtd. ఇన్సూరెన్స్, టీచర్స్, చిట్స్, హౌస్‌వైఫ్స్, బిజినెస్ వారికి మా కార్పొరేట్ సంస్థలో మేనేజర్ హోదాతో నెలకు 1 లక్ష ఆపై సంపాదనకి (స్త్రీ/పు) Cont: 9032838397, 9553529529.

బెంగుళూరు సిటీలో పెద్ద ఇంట్లో సహాయకురాలుగా పనిచేయుటకు ఎటువంటి బాదరబందీలేని 20 నుండి 25 సం॥ మధ్య వయస్సుగల ఆడ మనిషి కావలెను. జీతం 20,000/-. ఫోన్: 7331167845.

MARKETING/ SALES

Wanted PRO's/marketing staff for a reputed residential school in Vizag. No's: 9441225296, 7569534430.

FACULTY/ TEACHERS

Wanted Teachers Higher Classes Maths & Social Springdales High School New Gajuwaka. ✆ 9848199867.

Wanted Tutors for NEET Chemistry Spoken Hindi Trainer, Engineering Maths. Office Boy. Ct: 9397955328.

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు Day JL's (8.30AM-6PM) Sal- 8 వేలు Evening JL's (6.30PM-9.30PM) Sal- 4 వేలు, Qul: B.Sc/ B.Tech. Ph: 9059035255 / 7660001061.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనకాపల్లిలోని నెహ్రూచౌక్‌వద్ద సంఘ సభ్యులు మంగవారం ధర్నా చేపట్టారు. ముందుగా పింఛన్‌దారుల ఆరాధ్యుడు నకారా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సవరణలు రద్దు చేయాలన్నారు. రైలు, విమాన టికెట్లలో సీనియర్ సిటిజన్ రాయితీని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు సోమేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సాంబమూర్తి పాల్గొన్నారు.

నకారా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సించన్‌దారుల సంఘ సభ్యులు

19న స్పాట్ అడ్మిషన్లు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్ ఒకేషనల్(ఐవీసీ) గ్రూపులో బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఈనెల 19న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా రెండో ఏడాది ప్రవేశాలకు వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈనెల 18లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. 19న అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.

ప్రాంతీయ నౌకాశ్రయ సహకారానికి ప్రాధాన్యం

నగరంలో ముగిసిన బిమ్స్‌టెక్ సదస్సు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులోని హోటల్లో జరుగుతున్న బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా మంగళవారం బంగాళాఖాతం తీర ప్రాంతంలో ప్రాంతీయ నౌకాశ్రయ సహకారం, పోర్టు సామర్థ్యం, క్రూయిజ్ పర్యటనలు, మానవ వనరుల ప్రగతిపై చర్చించారు. వివిధ రంగాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రాంతీయ అంతర్ వాణిజ్యాన్ని పెంపొందించాలని, ప్రస్తుతం ఉన్న 7 శాతం వృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ మేరకు కస్టమ్స్ విధానాలు సరళీకృతం చేయడంతో పాటు, సరకు రవాణాలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. తీర ప్రాంతాల్లో జీవ వైవిధ్యం, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక, ఆధ్యాత్మిక పర్యటనలు, ఈకోటూరిజం తదితరాలపై ప్రతిపాదనలు చేశారు. నౌకాశ్రయ కార్మికులకు నైపుణ్యం పెంపొందించడం, పీపీపీ అమలుపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ హిందుస్థాన్ షిప్‌యార్డును సందర్శించి, ఆ తర్వాత డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో కేంద్ర జలరవాణా శాఖ కార్యదర్శి టీకే.రామచంద్రన్, విశాఖ పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, డిప్యూటీ ఛైర్మన్ దుర్గేశ్‌కుమార్ పాల్గొన్నారు. రెండు రోజుల సదస్సు మంగళవారంతో ముగిసింది.

మాట్లాడుతున్న కేంద్ర జలరవాణా శాఖ కార్యదర్శి రామచంద్రన్, చిత్రంలో పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేశ్‌కుమార్ తదితరులు

తాటిచెట్టు నుంచి జారిపడి గీత కార్మికుడి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: శారదాకాలనీ సమీపంలోని తాటిచెట్టు నుంచి కల్లు తీస్తున్న సమయంలో జారిపడి కల్లుగీత కార్మికుడు మృతిచెందాడు. పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మునగపాక మండలం నాగులాపల్లికి చెందిన రంగాల గురువునాయుడు (47) మంగళవారం తాటిచెట్టు నుంచి జారిపడ్డాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. భార్య గంగాభవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్‌గా సర్జన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎస్.సర్జనను నియమిస్తూ ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈమె డిప్యుటేషన్‌లో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తిరిగి ఆమెను మాతృ సంస్థకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: సూపర్‌మేన్, రామచంద్ర: 3బీహెచ్‌కే శ్రీసత్య: ది100, సత్యనారాయణ స్క్రీన్-1: కన్నప్ప, స్క్రీన్-2: జురాసిక్ వరల్డ్, వెంకటేశ్వర: వర్జిన్ బాయ్స్, పరిసాయి: ఓ భామ అయ్యో రామ, షిర్డిసాయి: తమ్ముడు, అచ్యుతాపురం: స్క్రీన్-1: ఓ భామ అయ్యో రామ, సూపర్‌మేన్, స్క్రీన్-2: 3బీహెచ్‌కే, వర్జిన్ బాయ్స్.

హైమాస్ట్ విద్యుద్దీపాలు ప్రారంభం

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 80వ వార్డు పరిధిలోని సత్యలక్ష్మి గ్రాండ్, చినరామస్వామి గుడి, రాజుపాలెం, వల్లూరు తదితర ప్రాంతాల్లో ఇటీవల కొత్తగా ఏర్పాటుచేసిన హైమాస్ట్ విద్యుద్దీపాలను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) మంగళవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకువచ్చారు. కూటమి నాయకులు జోగినాయుడు, బుద్ధ శ్రీను, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

కళ్ల సంరక్షణలో జాగ్రత్తలు అవసరం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సత్యనారాయణపురం పంచాయతీ మూలపేటలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కళ్లను దృష్టిలో పెట్టుకుని, ఆకు కూరలు, పండ్లు, గుడ్లు, పాలు తదితర ఆహారంను తీసుకోవడం మంచిదన్నారు. డాక్టర్ యశోద, ఆప్తమాలజిస్టు మురళీ కృష్ణ పరీక్షలు చేశారు. గురునాథ గుప్తా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపర్చండి

మునగపాక: విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని ఎంపీపీ వేణుగోపాలరావు ఉపాధ్యాయులకు సూచించారు. మునగపాక మండలం తిమ్మరాజుపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, నెంబరు.1 ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ వేణుగోపాలరావు సందర్శించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులు అప్పారావు, కోలపర్తి అప్పారావు, సీఆర్పీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

హోంమంత్రి పర్యటన నేడు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం పేటలో పర్యటించనున్నారు. సత్యవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరవుతారు. ఉదయం ఎనిమిది నుంచి గ్రామంలో పర్యటిస్తారు.

ప్యాకేజీ పెంచాలంటూ నేడు పాదయాత్ర

నక్కపల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమల నిమిత్తం ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ప్యాకేజీ రూ.25 లక్షలకు పెంచాలంటూ బుధవారం పాదయాత్ర చేపడుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం అప్పలరాజు తెలిపారు.

వసతిగృహాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వసతిగృహాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీకాంత్ తెలిపారు. పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల, ఎలమంచిలిలో 295 ఖాళీలున్నాయన్నారు. ఆసక్తి ఉన్న వారు వసతిగృహ సంక్షేమాధికారులను సంప్రదించాలని కోరారు.

పీఏసీఎస్ అధ్యక్షుల నియామకం

నక్కపల్లి, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: నక్కపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా తెదేపా ఉపమాక క్లస్టర్ ఇన్‌ఛార్జి కొప్పిశెట్టి బుజ్జి నియమితులయ్యారు. డైరెక్టర్లుగా నక్కపల్లి భాజపా నేత కోసూరు శ్రీనివాసరావు, ఎన్.నర్సాపురానికి చెందిన తెదేపా నాయకుడు మనబాల కొండబాబుని నియమించారు. ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు పీఏసీఎస్ ఛైర్మన్‌గా తిమ్మాపురానికి చెందిన తెదేపా నేత గుర్రం రామకృష్ణ, సభ్యులుగా కోన అప్పలరాజు (కోనవానిపాలెం), దుబాసి రామదేవి (గెడ్డపాలెం) నియమితులయ్యారు.

బుజ్జి, రామకృష్ణ

మరింత పారదర్శకంగా పొదుపు సంఘాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సభ్యుల హాజరు నుంచి రుణాల పంపిణీ వరకు పూర్తి పారదర్శకత, సత్వర సేవలు అందేలా డిజిటల్ విధానాన్ని తీసుకువచ్చింది. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలను పెంచడంతోపాటు రాయితీలు ఇస్తోంది. సంఘాలకు అందించే సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసేలా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సంఘాలను పర్యవేక్షించే రిసోర్సు పర్సన్లు (ఆర్పీ)కు ట్యాబ్‌లు అందజేసింది.

సమావేశమైన మహిళలు

▌జోన్ పరిధిలోని ఐదు వార్డుల్లో 1,604 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 17,033 మంది సభ్యులుగా ఉన్నారు. 44 మంది ఆర్పీలకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఇటీవల ట్యాబ్‌లు అందజేశారు. గతంలో సంఘాల్లోని సభ్యులు, ఇతర వివరాలు సరిగా నమోదయ్యేవి కావు. పొదుపు డబ్బు, బ్యాంకు లింకేజీ రుణాల నగదు పక్కదారి పట్టిన సందర్భాలున్నాయి. మొబైల్ కీపింగ్ విధానంలో సంఘాల్లోని మహిళల వ్యక్తిగత, బృంద రుణాలు, ఎంత ఆర్థిక లబ్ధి చేకూరింది, ఎంత చెల్లించారనే వివరాలు సభ్యులంతా తెలుసుకోవచ్చు. ట్యాబ్‌ల ద్వారా యాప్‌ల్లో సంఘాలకు సంబంధించిన లావాదేవీలు అనుసంధానం చేయడం ద్వారా ప్రతి రూపాయి గురించి సభ్యులు తెలుసుకునే అవకాశముంది.

▌సభ్యుల హాజరు, నెలవారీ సమావేశాల వివరాలు, కొత్తగా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు అన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. సభ్యుల ముఖహాజరు తప్పనిసరి చేశారు. సమావేశాలు జరిగే ప్రాంతాలను జియో ట్యాగింగ్ చేస్తారు. ఇంతవరకు చాలా మంది సభ్యులు సమావేశాలకు హాజరయ్యేవారు కాదు. పొదుపు డబ్బు ఎవరితోనో పంపేవారు. బ్యాంకులు రుణాలు ఇచ్చే సమయంలోనే వచ్చే వారు. ఇకపై పొదుపు సంఘాల కార్యకలాపాల సమస్త సమాచారం యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. సమావేశాలన్నీ పక్కాగా జరిగేలా చర్యలు చేపట్టారు.

ఎంతో ఉపయోగం..: మెప్మా ఆధ్వర్యంలో పనిచేసే రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు పంపిణీ చేశాం. వీటి వినియోగం, వివరాల నమోదు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రుణాల పంపిణీ, రికవరీ అంతా పారదర్శకంగా ఉంటుంది. డ్వాక్రా మహిళలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. - సంతోష్‌కుమార్, ఏపీడీ, అనకాపల్లి

వసతిగృహాలకు కొత్తరూపు

రూ. 60.24 లక్షలతో పనులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: శిథిలావస్థకు చేరిన వసతి గృహాలకు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి. అసౌకర్యాలకు నిలయంగా మారిన వీటికి మరమ్మతులు చేపడుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. లక్షలాది రూపాయల నిధుల కేటాయించడంతో పనులు జరుగుతున్నాయి. విద్యార్థుల ఇబ్బందులు తొలగనున్నాయి.

పేటలోని ఎస్సీ బాలుర వసతిగృహం

వసతిగృహాలు సమస్యలకు నిలయాలు మారాయి. గతంలో స్లాబులు పాడై పోవడంతో పెచ్చులూడి విద్యార్థులు గాయపడిన సందర్భాలు చోటు చేసుకున్నాయి. దీంతోపాటు కిటికీలు, తలుపులు ఊడిపోవడంతో ఇబ్బందులు పడేవారు. శీతాకాలంలో చలికి వణికిపోతుండేవారు. వర్షాలు వస్తే స్లాబుల నుంచి నీరు కారిపోయేవి. పుస్తకాలు, దుస్తులు భద్రపరుచుకోవడానికి నానాపాట్లు పడుతుండేవారు. ప్రస్తుతం వీటన్నింటికీ కొత్తరూపు తీసుకువస్తున్నారు. నియోజకవర్గంలోని కోటవురట్ల, పాయకరావుపేట, నక్కపల్లి సహా ఎలమంచిలిలోని ఎస్సీ వసతిగృహాలకు రూ.60.24 లక్షలతో మరమ్మతులు చేపడుతున్నారు. పేట ఏఎస్‌డబ్ల్యూఓ పరిధిలోని ఎలమంచిలిలో రెండు, పాయకరావుపేటలో ఒక బాలురు, రెండు బాలికల వసతిగృహాలకు, నక్కపల్లిలో ఒకటి, కోటవురట్లలో మరో వసతిగృహంలో సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయించారు. వీటితో భవనాలకు కొత్తరూపు తీసుకువస్తున్నారు. మరుగుదొడ్లు శుభ్రం చేయిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన కిటికీలు మార్చడంతోపాటు దోమలు రాకుండా తెరలు ఏర్పాటు చేస్తున్నారు. తలుపులు అమరుస్తున్నారు. భవనాలకు రంగులు వేస్తున్నారు. పేటలో దాదాపు 90 శాతం పనులు పూర్తి కావస్తున్నాయి. మిగతా చోట్ల సకాలంలో మరమ్మతులు పూర్తి చేస్తే విద్యార్థుల కష్టాలు తీరినట్లే.

రూపుమారిన మరుగుదొడ్లు

అభివృద్ధికి దూరంగా సరయ్య చెరువు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణం నడిబొడ్డున పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న సరయ్య చెరువు అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ప్రధాన రహదారికి పక్కనే ఉన్న దీనికి ప్రణాళికబద్ధంగా కొత్తరూపు తీసుకువస్తే పేటకు మినీ ట్యాంకుగా అభివృద్ధి చేయొచ్చు. గతంలో దీనిని తాగునీటి చెరువుగా వినియోగించేవారు. బోర్లు, బావులు, చేతిపంపులు అందుబాటులోకి రావడంతో చేపల పెంపకానికి లీజుకు ఇచ్చేవారు. క్రమేపీ చెరువులోకి మట్టిపక్కలు ఉన్న తోళ్ల పరిశ్రమ నుంచి వ్యర్థాలు, డ్రైనేజీల మురుగు చేరడంతో ఈ చెరువు ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. చేపల పెంపకానికి పనికి రాకుండా మారిపోయింది. దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. వర్షాకాలంలో చెరువు చుట్టూ ఉన్న గట్టుపై పూలు, పళ్లు ఇచ్చే మొక్కలను పెంచే అవకాశముంది. దీనిలో వ్యర్థాలు రాకుండా అడ్డుకట్ట వేస్తే చెరువుకు పూర్వవైభవం వస్తుంది. చిత్తశుద్ధి ఉంటే దీనిని బోటింగ్ కేంద్రంగానూ మార్చవచ్చు. పట్టణవాసులకు సేద తీరే సదుపాయం ఉంటుంది.

చిట్టడవిలా సరయ్య చెరువు

కదలని మురుగు..!

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: తిమ్మాపురంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడే మురుగు నిలిచిపోతుంది. వ్యర్థాలు కాలువల్లో ఎక్కువగా పేరుకుపోవడంతో ముందుకు మురుగు ముందుకు కదల్లేదు. రోజుల తరబడి నిల్వ ఉండడంతో తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టి మురుగు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆవ అభివృద్ధి.. పట్టదెవరికీ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లోని పలు గ్రామాలకు సాగునీటిని అందించే మంగవరం ఆవ అభివృద్ధిని గాలికి వదిలేశారు. గత వైకాపా ప్రభుత్వం సాగునీటి వనరుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయలేదు. దీంతో ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటా పంట చేతికి అందొచ్చే సమయానికి జలాలు అందని పరిస్థితి ఉంటోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆవ ద్వారా గోపాలపట్నం, పెంటకోట, మాసాహెబ్‌పేట, గున్నిపూడి, సీహెచ్‌ఎల్ పురం, ఉద్దండపురం, ఒడ్డిమెట్ట తదితర ప్రాంతాలకు సుమారు వెయ్యి ఎకరాలకు పైగా నీరు అందుతుంది. ఆవలో పూడిక పేరిపోయింది. ఈ కారణంగా నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతోంది.

తెలుగు యువత అధ్యక్షుడిగా నాగు

సత్కారం పొందిన నాయకులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మండల తెలుగు యువత అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గొల్లపల్లి నాగును నియమించారు. అదేవిధంగా క్లస్టర్ ఇన్‌ఛార్జిలుగా వెంకట నగరం సర్పంచి వంకా రమణ, మంగవరం మాజీ సర్పంచి దేవవరపు ఆనంద్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. వీరిని తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్ తదితరులు పేట పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, బి.కాశీవిశ్వనాథ్, కె.వెంకటేశ్వరరావు, లాలం కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాను, ఆటో ఢీ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పట్టణంలోని సర్వీసు రోడ్డు కూడలి వద్ద మంగళవారం ఉదయం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. అనకాపల్లి వైపు వెళ్తున్న వ్యానును, ఇనుప ఊచలతో వెళ్తున్న తొట్టె ఆటో వెనుక నుంచి ఢీకొంది. ఆటో బోల్తా పడింది. ఇనుప ఊచలు జాతీయ రహదారిపై పడ్డాయి. ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసులు, జాతీయ రహదారి సిబ్బంది వచ్చి వాహనాలను తొలగించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టారు.

అందరికీ స్థానం కల్పించాలి

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పాటు చేయనున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని కమిటీ సభ్యుడు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. అప్పలరాజు మాట్లాడుతూ త్వరలో ఎస్పీ, కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందిస్తామన్నారు. కమిటీలో మాల, మాదిగ వర్గాలకు చెందిన వారు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కట్టుమూరి మంగరాజు, జిల్లా దళిత బహుజన ఆదరణ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కొల్లి చిన్న అప్పారావు, రేబాక మధు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విస్తరణ పనులు చేపట్టండి

అనకాపల్లి పట్టణం: అనకాపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మలసాల భరత్‌కుమార్ కోరారు. నిలిచిపోయిన విస్తరణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ. సమస్యను వెంటనే పరిష్కరించాలని లేకుంటే పార్టీ తరపున ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మందపాటి జానకీరామరాజు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువుతో భూసారం పెంపు

రాంబిల్లి: భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులు వేయాలని వ్యవసాయాధికారిణి సి.సుమంత రైతులకు సూచించారు. కొప్పుగొండుపాలెం, రాంబిల్లిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస్, కుమారి, వీఏఏలు పైడికొండ, కోటేశ్వరరావు, అనిల్, గగన్, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పైడితల్లి అమ్మవారి జాతర

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొప్పాక పైడితల్లి అమ్మవారి జాతరను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో పూజలు ప్రారంభించారు. సమీప 12 గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా నిమ్మకాయలు, పూలదండలతో అలంకరించారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగజగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్రతోపాటు వివిధ పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

కొప్పాకలో పైడితల్లి అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కొణతాల

ఘనంగా పరదేశమ్మ పండగ

రాంబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మూలజంపలో మంగళవారం పరదేశమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని, ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం మేళతాళాలతో సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. కోలాటాలు, భజనలను ప్రదర్శించారు.

పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

అనకాపల్లి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు తెలిపారు. స్థానిక చిన్నవీధిలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నిదానందొడ్డిలో గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ నాయకులు బోడి వెంకటరావు, కుప్పిల జగన్, శ్రీకాకుళం గణపతి, పొలమరశెట్టి చందు, సుందర్, పొలిమేర ఆనంద్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: చోడపల్లిలో ఏపీ రహదార్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్‌తో కలిసి ఇంటింట తెదేపా కార్యక్రమం నిర్వహించారు. నాయకులు కర్రి వెంకటరమణ, మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, దేశంశెట్టి వెంకటరమణ, చిన్నయ్యనాయుడు పాల్గొన్నారు

చినరాజుపేటలో కరపత్రాలు అందిస్తున్న బుద్ధ

నక్కపల్లి: ముఖ్య సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు అండ దొరికిందని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. పెదతీనార్లకు చెందిన గోసల కాసులకు మంజూరైన రూ.63,695 చెక్కును పార్టీ నాయకులంతా కలిసి మంగళవారం అందించారు. గొడిచెర్లలో మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు వైబోయిన రమణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, చినతాతారావు పాల్గొన్నారు.

పెదతీనార్లలో చెక్కు అందజేస్తున్న నాయకులు

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.బాబరు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. మండల మహిళా అధ్యక్షురాలు సీరం వెంకటలక్ష్మి, సిదిరెడ్డి ప్రసాద్, మేడిశెట్టి నాగ రామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి): అనకాపల్లి మండలం సంపతిపురం, చిన సంపతిపురం, తమ్మయ్యపేట తదితర గ్రామాల్లో తెదేపా మండల పార్టీ నాయకుడు నంబారి శ్రీను, సర్పంచి నంబారి నాగమణి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి, ఏడాదిలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

తెదేపా నాయకులు ప్రగడ, రాజాన, తెదేపా నాయకుల ప్రచారం

పేదలకు బియ్యం పంపిణీ

దివ్యాంగుడికి బియ్యం బస్తా అందిస్తున్న రత్నాకర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణనగర్‌లోని పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కోశారు. దివ్యాంగులు, పేదలకు బియ్యం బస్తాలు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనకాపల్లి, కశింకోట మండలాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు విచ్చేసి రత్నాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తుమ్మపాల పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. చౌడేశ్వర సాంబమూర్తి ఆలయంలో అన్నసమారాధన నిర్వహించారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

కశింకోట, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు భారత పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. వీరిలో తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఒ.లహరి ప్రసన్న, కె.మీనాకుమారి, కె.నాగ వెంకటలక్ష్మి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వీరికి భారత పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయిని జి.శశికళ, డ్రాయింగ్ టీచర్ పి.వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులతో విజేతలైన విద్యార్థినులు

రైతుల అభిప్రాయం మేరకే భూ సేకరణ

మునగపాక, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గపరిధిలో పారిశ్రామిక అభివృద్ధికోసం ప్రభుత్వం భూ సమీకరణ చేస్తోందని, ఇందులో భాగంగా మండలంలోని పాటిపల్లి రెవెన్యూపరిధిలోని భూములను ఎంపిక చేశారని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. రీ సర్వేకు ఆయా భూ యజమానులు సహకరించాలని కోరారు. నారాయుడుపాలెంలో మంగళవారం రైతులతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. పారిశ్రామిక అభివృద్ధికి సహకరించిస్తున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎలాంటి పరిశ్రమలు వస్తాయో తెలియకపోతే ఏవిధంగా రైతులు సహకరిస్తారని ప్రశ్నించారు. తాము కేవలం సర్వే మాత్రమే చేస్తున్నామని తహసీల్దార్ తెలిపారు. తదుపరి చర్యలు ప్రభుత్వం తీసుకొంటుందన్నారు. సర్పంచి వెంకట లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఇల్లా శిరీషా, పాల సంఘం అధ్యక్షుడు సబ్బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు

కశింకోట, నక్కపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతోపాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, తద్వారా భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని జి.శశికళ సూచించారు. ప్రపంచ యువ వృత్తి నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా కశింకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న 9, 10 తరగతి బాలికలకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. వృత్తి విద్యా ఉపాధ్యాయులు బి.నిర్మల, ఎం.స్టెల్లా నిఖిల్, కె.రజిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల, వేంపాడు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి అంశాలపై వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు సత్యకుమార్, వరలక్ష్మి, ఉపాధ్యాయిని లలిత పాల్గొన్నారు.

వేంపాడులో బహుమతులతో విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేటలోని తాండవ చక్కెర కర్మాగారం సమీపంలో నర్సీపట్నం వెళ్లే రోడ్డులో భారీ గుంత పడింది. దీనివల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. - డి.ప్రసాద్, స్థానికుడు, ✓: గుంతలు పూడ్చిస్తాం. సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తాం. - జయప్రకాశరావు, ఎంపీడీఓ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడామైదానంలో బాస్కెట్ బాల్ కోర్టు నెట్ లేదు. ఏర్పాటుచేయగలరు.- తులసీ ప్రసాద్, అనకాపల్లి, ✓: సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - గోపాలకృష్ణ, జీవీఎంసీ డీఈ, అనకాపల్లి

అనకాపల్లి, న్యూస్‌టుడే: మార్కెట్ యార్డులో వీధిదీపాలు పూర్తిగా వెలగడం లేదు. - దాడి కోటి, అనకాపల్లి, ✓: పాడైన వాటిని బాగు చేయిస్తాం. - శకుంతల, కార్యదర్శి, మార్కెట్ కమిటీ, అనకాపల్లి

వెలిగిన సిగ్నల్ లైట్లు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని తోటాడ కూడలి వద్ద సిగ్నల్‌లైట్లకు మరమ్మతులు చేపట్టారు. ఇక్కడ సిగ్నల్ లైట్లు లేక పడుతున్న ఇబ్బందులపై ఈనాడు వచ్చిన వార్తకు స్పందించిన ట్రాఫిక్ సీఐ వెంకట రమణ లైట్ల మరమ్మతు పనులు చేపట్టి పునరుద్ధరించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రమాదాలు నివారించేలా సిగ్నల్ లైట్లు ఏర్పాటుచేయడంతో సమస్య తీరింది.

స్మార్ట్ మీటర్లు తొలగించాలని ఆందోళన

మునగపాక, న్యూస్‌టుడే: వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు, నివాస గృహాలకు ఏర్పాటుచేసిన స్మార్ట్ మీటర్లను తక్షణమే తొలగించి అధిక బిల్లుల భారాన్ని తగ్గించాలని డిమాండ్‌చేస్తూ ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు మునగపాక విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. అధిక బిల్లులు వచ్చిన రసీదులను దహనం చేశారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ఏఈ శరగడం జగదీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, గనిశెట్టి సత్యనారాయణ, మురళీకృష్ణ, కె.కృష్ణగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పూడిమడకలో నిరసన కార్యక్రమం జరిగింది. స్మార్ట్ మీటర్ల వల్ల రూ.15 వేల కోట్ల భారం వినియోగదారులపై పడిందన్నారు. నష్టాలు తగ్గిస్తామని హామి ఇచ్చిన కూటమి ఇప్పుడు ప్రజలపై అదనపు భారం మోపారని నినాదాలు చేశారు. నాయకులు సోమునాయుడు, రొంగలి రాము, చేపల తాతయ్య, చోడపల్లి అప్పారావు,చింతకాయల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఏఈ జగదీష్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు. వినియోగదారులు

అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవిపై హర్షం

నక్కపల్లి, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతిరాజు గవర్నర్‌గా నియమితం కావడంపై వేంపాడులో క్షత్రియులు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి వీరంతా పూలమాలలు వేశారు. తర్వాత మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయినంపూడి అప్పలరాజు, విజయరాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు, వి.సూర్యనారాయణరాజు, రవిరాజు, అయినంపూడి రామకృష్ణరాజు, కమ్మెల శివరామకృష్ణరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భద్రత - ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

నేడు పాఠశాల భద్రత - ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మా విద్యార్థినీ విద్యార్థులకు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ...

- స్కూల్ బస్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన మరమ్మత్తులు చేయించాలి.
- పాఠశాల భవనాలకు తగిన గాలి, వెలుతురు వచ్చేలా చూడాలి.
- విద్యార్థినీ విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కలిగించాలి

LORVEN SCHOOL
(RECOGNISED BY GOVT. OF AP)
PVR ICON BUILDING, SATTAMMA ARCH,
GAVARAPALEM, ANAKAPALLI

APPLICATIONS ARE ISSUING FOR ADMISSION INTO Ist to VIIth CLASS FOR THE YEAR 2025-26

FOR DETAIL PLEASE CONTACT: MD ZAHIDA
9110564417, 9494828838

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకన్య **ఆడి1:** కుమారి 21 ఎఫ్, మిరపకాయ, కుబేర, ఓ భామ అయ్యో రామ, **ఆడి2:** కుబేర, మార్గన్, **ఆడి3:** సూపర్ మ్యాన్, **ఆడి4:** జురాసిక్ వరల్డ్, ఎఫ్1 ది మూవీ, **బంగారాజు:** వర్జిన్ బాయ్స్, **రాజు:** 3బిహెచ్‌కె, **చోడవరం: శ్రీసాయిలక్ష్మి:** సూపర్ మేన్, **సాయిలక్ష్మి:** వర్జిన్ బాయ్స్, **పూర్ణ:** 3బిహెచ్‌కె

19న చోడవరంలో జాబ్ మేళా

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణంలో ఈ నెల 19న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చోడవరం, రావికమతం, బుచ్చెయ్యపేట, రోలుగుంట మండలాలకు చెందిన నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా మోదమాంబ పండగ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో మోదమాంబ పండగ మంగళవారం ఘనంగా జరిగింది. పల్లెవీధి, నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అమ్మవారి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. నేలవేషాలు, బాణసంచా వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఊరేగింపులో నేలవేషాలు

నేడు ఉచిత కంటివైద్యశిబిరం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు రామాలయం వద్ద బుధవారం సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వివిధ ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

బుచ్చెయ్యపేట: జిల్లా నీటియాజమాన్య సంస్థ (డుమా) పీడీ ఆర్.పూర్ణిమాదేవి మంగళవారం బుచ్చెయ్యపేట మండలంలో పర్యటించారు. వడ్డాది, బుచ్చెయ్యపేట గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. వడ్డాదికి చెందిన ఉపాధి కూలీలు సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి స్పందనలో ఫిర్యాదు చేశారు. తమకు సరిగా వేతనాలు లభించలేదని, బదిలీపై వెళ్లిన టెక్నికల్ అసిస్టెంటు ఆనంద్ ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పీడీ పూర్ణిమాదేవి ఇక్కడ పర్యటించి ఉపాధి పనులు జరిగిన తీరు గురించి తెలుసుకున్నారు.

పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం తగదు

రావికమతం: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టే విషయంలో అలసత్వం చూపితే బాధ్యులపై చర్యలు తప్పవని ఎంపీడీవో వెంకన్నబాబు స్పష్టం చేశారు. చీమలపాడు, జెడ్.కొత్తపట్నం పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు జరగట్లేదంటూ ఐవీఆర్ఎస్ సర్వేలో ఫిర్యాదులు రావడంతో మంగళవారం ఎంపీడీవో వెంకన్నబాబు, డిప్యూటీ ఎంపీడీవో సీతారామస్వామి ఆ గ్రామాల్లో పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు.

ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలకు ప్రచారం

బుచ్చెయ్యపేట: వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు అధ్యాపకులు కృషి చేస్తున్నారు. ప్రిన్సిపల్ జి.చిన్నారావు ఆధ్వర్యంలో సిబ్బంది గొన్నవానిపాలెం, కందిపూడి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. కోర్సుల వివరాలు, ఉత్తమ విద్యాబోధన, ఇతరత్రా ప్రయోజనాలపై ప్రత్యేకంగా కరపత్రాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు అందించారు.

పాఠశాలలకు కరదీపికల పంపిణీ

చోడవరం పట్టణం: ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సబ్జెక్టు ఉపాధ్యాయుల కరదీపికలు మండల కేంద్రానికి చేరాయి. ఎంఈఓలు లక్ష్మణరావు, సింహాచలం వీటి పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు లెసెన్ ప్లాన్, డైరీగా, వార్షిక ప్రణాళికగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

అభయం అటకెక్కిందా..?

అభయ హస్తం పథకం లబ్ధిదారులకు ఇప్పుడు మొండి చేయే మిగిలింది. 60 ఏళ్లు పైబడిన వారికి పింఛను ఇచ్చే సదుద్దేశంతో దీన్ని 2009లో ప్రవేశపెట్టారు. అప్పట్లో దీని కింద లబ్ధిదారులు మృతి చెందితే వారికి బీమా సొమ్ము అలాగే కుటుంబాల్లోని చదువుకున్న పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించే వారు. తరువాత తెదేపా ప్రభుత్వ హయాంలోనూ ఇది కొనసాగింది. వైకాపా పాలకుల పాలన పగ్గాలు చేతపట్టిన తర్వాత దీన్ని పూర్తిగా అటకెక్కించారు. దీంతో పింఛన్లు మాకు వద్దు కట్టిన సొమ్ము తిరిగి ఇచ్చేస్తే చాలంటూ లబ్ధిదారులు వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, నర్సీపట్నం**

» పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయ సంఘాల సభ్యుల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. డాక్టర్ వైఎస్ఆర్ పేరిట పొదుపు సంఘాల భాగస్వామ్య పింఛను పథకంగా దీన్ని పేర్కొన్నారు. 18 నుంచి 45 ఏళ్ల లోపు వయసు గల మహిళలు దీనికి అర్హులు. రోజుకు ఒక రూపాయి చొప్పున ఏడాదికి రూ.365 చెల్లించి వారంతా ఇందులో చేరారు. వీరి కుటుంబాల్లో ఇంటర్, డిగ్రీ చదివిన వారికి ఏడాదికి రూ.1200 చొప్పున ఉపకార వేతనాన్ని చెల్లించేవారు. లబ్ధిదారుల్లో ఎవరైనా మరణిస్తే రూ.30 వేలు బీమాను అందజేసేవారు. తదనంతర కాలంలో చంద్రన్న బీమా పథకం అమల్లో సైతం బీమా, ఉపకార వేతనాలు మినహాయించి పెన్షన్ అమలయ్యేది. ఆ తర్వాత వైకాపా పాలకులు దీన్ని పట్టించుకోలేదు.

» పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పర్యవేక్షణలో జిల్లాలోని నర్సీపట్నం ఎలమంచిలిలో ప్రస్తుతం దీని లబ్ధిదారులు సుమారు నాలుగు వేల మంది ఉంటారని అంచనా. గ్రామీణ జిల్లాలో వెలుగు ఆధ్వర్యంలో 5.5లక్షల మంది ఈ పథకానికి సొమ్ము చెల్లించారు. వీరిలో 80 శాతం మంది పెన్షన్‌కు అర్హులు. దీనిపై మెప్మా, డీఆర్‌డీఏ అధికారులను సంప్రదించగా లాగిన్ నిలుపు చేయడంతో దీనిపై ఇప్పుడు ఏమీ మాట్లాడలేమన్నారు.

కూటమి ప్రభుత్వమే ఆదుకోవాలి

ఎప్పటి నుంచో సొమ్ము చెల్లిస్తూ పింఛనుకు అర్హత సాధించాం. మాలో ఎవరికి చిల్లి గవ్వ సైతం చెల్లించలేదు. అధికారులు దీనిని ఆపేశారంటున్నారు. కట్టిన సొమ్ము అయినా తిరిగి ఇవ్వమంటే ఎవరూ మాట్లాడడం లేదు. కూటమి ప్రభుత్వం తమ పరిస్థితి అర్థం చేసుకొని న్యాయం చేసేలా తగిన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాం.
– జి.రామలక్ష్మి, లబ్ధిదారు, కె.చినతల్లి, నర్సీపట్నం

గిరిజనుల శ్రమదానంతో రహదారికి మోక్షం

రోలుగుంట: అత్యవసర వైద్య సేవలు అందడమే లక్ష్యంగా మండలంలోని అర్ల శివారు పెదగరువు గ్రామానికి చెందిన గిరిజనులు శ్రమదానంతో రహదారి నిర్మాణం ప్రారంభించారు. 108 వాహనాలు రాకపోకలు సాగించేందుకు రహదారిపై రాతిపేర్పు చేపట్టారు. అర్ల నుంచి పత్రిగెడ్డ, జాజులబంద గ్రామాల మీదుగా కొయ్యూరు మండలం మూలపేట వరకూ ఉపాధిహామీ పథకంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు ద్వారా రూ.4.10కోట్లను జిల్లా కలెక్టరు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ సుమారు రూ.కోటి విలువైన పనులను చేశారు. తారు పనులకు ప్రారంభించకముందే ఇటీవల ఏకధాటిగా కురిసిన వర్షాలకు ఈ రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో పెద్దగరువు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు శ్రమదానంతో పనులు చేశారు. రహదారి మధ్యలో సుమారు కిలోమీటరు దూరం వరకూ నాలుగురోజులు శ్రమించారు. ఈ కార్యక్రమంలో కిల్లో నాగేష్, మహేష్, సుందర్రావు, పరమేష్ పాల్గొన్నారు.

శ్రమదానంతో ఏర్పాటు ఏచేసిన రాతిపేర్పు

డిప్యూటీ ఎంపీడీవోగా మూర్తిబాబు

నాతవరం, న్యూస్‌టుడే: ఇక్కడి మండల పరిషత్తు కార్యాలయం ఉప ఎంపీడీవోగా మూర్తిబాబు మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంత వరకూ మాడుగులలో పనిచేసి వచ్చినట్టు తెలిపారు. పలువురు సచివాలయ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు.

మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నియామకం

చీడికాడ: మాడుగుల వ్యవసాయ మార్కెటు కమిటీ వైస్ ఛైర్మన్‌గా చీడికాడ మండలం అడవి అగ్రహారం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు దాలిబోయిన రామగోవింద నియమితులయ్యారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు.

విప్పలపాలెం ఆయకట్టుకు నీరు విడుదల

గొలుగొండ, న్యూస్‌టుడే: ఈ ఖరీఫ్ సీజన్‌లో నారుమళ్లకు అవసరమైన సాగునీరు అందించేందుకు మంగళవారం విప్పలపాలెం ఆనకట్టు ప్రధాన గేటును ఎత్తారు. నీటి సంఘం సభ్యులు సత్యనారాయణ, వీరబాబు తదితరులు కొబ్బరికాయ కొట్టి నీటిని విడుదల చేశారు. ఈ ఆనకట్టు ఆధారంగా ఏటా సుమారు వెయ్యి ఎకరాలు సాగవుతోందని ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. నిరంతరం ప్రవహించే బొడ్డేరు నీరు అందుబాటులో ఉండడంతో సాగుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆనకట్టు గేటు ఎత్తేందుకు కొబ్బరికాయ కొట్టిన రైతులు

లఘు నాటికను ప్రదర్శించిన విద్యార్థినులు, శిక్షకులు

ఘనంగా ప్రపంచ నైపుణ్య దినోత్సవం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని బేతపూడి కేజీబీవీలో ప్రపంచ నైపుణ్య దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాలయ ప్రత్యేక అధికారి సీహెచ్. భువన మాధురి మాట్లాడుతూ విద్యతో పాటు వృత్తి విద్యాకోర్సులు నేర్చుకుంటే ప్రతి బాలిక స్వయం సమృద్ధిని సాధించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు దేవి, శిక్షకురాలు ఎల్.సునీత పాల్గొన్నారు.

రెగ్యులర్ ఎంఈవోను నియమించాలి

రావికమతం: మండలానికి శాశ్వత ఎంఈఓను నియమించాలని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు గెంజి నాగేశ్వరరావు, పోలిన అప్పారావు జిల్లా విద్యాశాఖాధికారులను కోరారు. ఇక్కడ ఎంఈవో-1గా సిహెచ్. తలుపులు పనిచేస్తున్నారు. నర్సీపట్నం మండలానికి రెగ్యులర్ ఎంఈవోగా, నర్సీపట్నం జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడిగా ఏక కాలంలో విధులు నిర్వహిస్తుండంతో ఇబ్బంది పడుతున్నట్లు నాయకులు తెలిపారు.

పాడి రైతులకు ఊరట

✦ చౌకగానే పెయ్య కోసం ఇంజెక్షన్

నర్సీపట్నం, న్యూస్‌టుడే

సంకరజాతి పశువులు ఉన్న పాడి రైతులుకు తీపి కబురు. కూటమి ప్రభుత్వం చౌకగానే పెయ్య జన్మించేందుకు ఇంజెక్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. గతంలో రూ.500 ఉండే ఇది ఇప్పుడు కేవలం రూ.150కే పొందవచ్చు. దీని ద్వారా రైతులకు మరింతగా ఆదాయం మెరుగుపడుతుంది.

✦ లింగ నిర్ధారిత వీర్యంగా పేర్కొంటున్న ఈ ఇంజెక్షన్ ఎంతో ఉపయోగకరమైంది. వైకాపా హయాంలో దీని ధర బాగా అధికం కావడంతో రైతులు ఎవరూ దీని కొనుగోలుకు ముందుకు రాలేదు. ఇటీవల గుంటూరులో రైతులు పలువురు దీని విషయమై విజ్ఞప్తి చేయడంతో స్పందించిన సీఎం కేవలం రూ.150కే దీనిని అందజేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇవి ఆ ధరకు లభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

✦ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పాడి రైతుల ప్రయోజనం కోసం వీటిని అందజేస్తున్నాయి. వీటితో జన్మించే ఆడ దూడల పాల విక్రయాలతో రైతులకు ఎంతో లాభం చేకూరుంది. గత ఏడాది జిల్లాలో రూ.500 చొప్పున 8 వేల డోసులు లక్ష్యంగా వీటి సరఫరాకు ఏర్పాట్లు చేశారు. రేటు ఎక్కువై కేవలం 585 డోసులే వినియోగమయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వం 35 వేల డోసులు లక్ష్యంగా వీటికి విస్తృత ప్రచారం చేపడుతోంది. జిల్లాలో 1,23,415 సంకర జాతి ఆవులు, 1,56,112 గేదెలు ఉన్నాయి. పాడి పశువులపై ఆధారపడిన కుటుంబాలు 3.36 లక్షలు ఉన్నాయి.

✦ విదేశీ జాతులైన హెచ్ ఎఫ్, జెర్సీ సంకర జాతులు దేశవాళి ఐనాగిరి రకం ఆడ పెయ్యల ఇంజెక్షన్ సిద్ధంగా ఉన్నాయని నర్సీపట్నం పశు పశుసంవర్ధక శాఖ ఏడీ **రాంబాబు** తెలిపారు. చిన్న, సన్న కారు రైతులంతా వీటిని కొనుగోలు చేయవచ్చన్నారు. పశు వైద్య శాలలు, రైతు భరోసా కేంద్రాల్లో కేవలం ఆధార్ కార్డుతో వీటిని పొందవచ్చన్నారు. ఏకంగా 70 శాతం రాయితీతో ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్.శివరాంపురం గ్రామానికి చెందిన దేవర చిలుకునాయుడుకు యాదవ సంఘం నాయకులు చేయూత అందించారు. గత నెలలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన ఆయన భార్య మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. సంఘం జిల్లా నాయకులు అర్జునరావు వెంకట్రావు మంగళవారం చిలుకునాయుడును పరామర్శించి ఆర్థికసాయాన్ని అందించారు. పిల్లల చదువు బాధ్యతలను తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఖండివరం విద్యార్థుల ప్రతిభ

చీడికాడ, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి సేవా సంస్థలు కృషి చేస్తున్నాయని సత్యసాయి భజన మండలి కన్వీనర్ లక్ష్మణనాయుడు అన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా చీడికాడ మండలం అప్పలరాజుపురం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఖండివరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

14 గ్రామాలకు గెడ్డ నీరే ఆధారం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వాలాబు పంచాయతీలో మంచినీటి సమస్య తలెత్తింది. గత మూడు రోజుల నుంచి రక్షిత మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ఈ పంచాయతీలోని 14 శివారు గ్రామాల తాగునీటికి అవస్థలు పడుతున్నారు. తమ సమీపంలో ఉన్న గెడ్డ నీళ్లను తెచ్చుకుని తాగునీటితో పాటు ఇంటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించి, గిరిజనులకు తాగునీరు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బి.టి.దొర డిమాండు చేశారు. బోరుగుమ్మి వద్ద మోటారు విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది. మోటారు మరమ్మతులకు పంపించామని, రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు.

నీటిని తీసుకువస్తున్న వాలాబు గిరిజనులు

పథకాలను వివరించడమే తొలిఅడుగు

చోడవరం, న్యూస్‌టుడే: చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. సోమవారం రాత్రి యడ్లవీధి, ఈశ్వపేట, పేటలలో ఆయన పర్యటించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు ఏడువెట్టి రమేష్, జనసేన నాయకులు, బీజేపీ మాజీ సభ్యులు ఈర్లె శ్రీను, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు దేముడు పాల్గొన్నారు.

చోడవరంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రాజు

చీడికాడ, న్యూస్‌టుడే: తెదేపా కష్టపడి పనిచేసిన కార్యకర్త, నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శతశాతం పూర్తిచేసిన చీడికాడ మండల అడవిఅగ్రహారం గ్రామ బూత్ కన్వీనర్, సహాయ కన్వీనర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను అప్పలనాయుడు అభినందించారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు ద్వారా కూటమి నాయకులంతా ప్రజలతో మమేకం కావాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కోరారు. మాడుగుల నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడునాయుడు, రైవాడ జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు సత్కరించారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సూదివలసకు చెందిన నాయకులు, ఇంటింటికి వెళ్లి పథకాలు గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీపీ నాయుడు, సింహాచలం నాయుడు, కోరెడ్డి అప్పలనాయుడు, కన్నూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాతవరం, న్యూస్‌టుడే: పంచాయతీల వారీగా ఉన్న సమస్యలు పరిష్కారం కోసం ప్రతివారం అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తాండవ ఛైర్మన్ కరక సత్యనారాయణ తెలిపారు. ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులను సమావేశ పరిచి కార్యకర్తలు, నాయకులు ప్రతిపాదించిన గ్రామ సమస్యలు ఇతర విషయాలపై ముఖాముఖీ నిర్వహిస్తామన్నారు.

జీవితాలతో చెలగాటం ఆడొద్దు

సమావేశంలో గిరిజనులు, సీపీఐ నాయకులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: గిరిజన జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు విమర్శించారు. మండలంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదిత ప్రాంతంలో సీపీఐ నాయకుల బృందం మంగళవారం పర్యటించింది. గిరిజన గ్రామాల్లో సమావేశం నిర్వహించింది. గిరిజనులతో మాట్లాడిన అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఆదానీ కంపెనీకి గిరిజనుల భవితను తాకట్టు పెడుతున్న ప్రభుత్వాలపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను ధ్వంసం చేస్తున్న జీవో నంబరు 117ను రద్దు చేయాలని పీడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

రావికమతం: మండలంలోని గర్నికంలోని దుర్గా ఫాస్ట్ ఫెడ్ సెంటర్‌లో మంగళవారం వంట చేస్తుండగా గ్యాస్ లీకేజీ అయింది. తిరుమల ఫంక్షన్ హాలు సమీపంలోని ఫుడ్‌సెంటర్‌లో మంగళవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. సమీపంలోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వంట సిబ్బంది ప్రయత్నించి అగ్నిమాపక వాహనం వచ్చేప్పటికే మంటలు నియంత్రించారు.

జె.పి.అగ్రహారం మాజీసర్పంచి మృతి

రోలుగుంట: జె.పి.అగ్రహారం మాజీసర్పంచి రొంగల సన్యాసినాయుడు (65) మంగళవారం మృతి చెందారు. మూడురోజుల క్రితం స్వల్పంగా గుండెనొప్పి వచ్చింది. మంగళవారం మరోసారి నొప్పి తీవ్రమవడంతో నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు. విశాఖ తరలిస్తుండగా మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

మాడుగుల: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రాజారామ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మాడుగులలో డిగ్రీ కళాశాలకు, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలకు స్థల పరిశీలన చేయాలని ఉపతహసీల్దారు రాజాతో చెప్పారు. అనంతరం ఖరీఫ్ విత్తనాలు మొలక శాతం తగ్గిందని సభ్యుడు జగన్నాథరావు తెలియజేయగా వారం రోజులు వర్షాలు కారణంగా మొలకలు తగ్గాయని వ్యవసాయ అధికారి తెలిపారు. ఆసుపత్రిలో త్వరలో వైద్యుల నియామకం జరుగుతుందని వైద్యాధికారి చంద్రశేఖరరావు పేర్కొన్నారు. కొండవీధి, కాగిత, చినశారాడ గ్రామాలకు తాగునీరు అందించలేదని ఎమ్మెల్యే ఆదేశించారు. బీసీ వసతి గృహం భవనాలు మరమ్మతులకు రూ.27లక్షలు మంజూరు చేశారని త్వరలోనే పనులు చేస్తారని వసతి గృహం అధికారి శ్రీరామూర్తి తెలిపారు. ర.భ. శాఖ ఏఈ సాయిశ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపతహసీల్దారు రాజా, ఎంపీడీవో కొంకు అప్పారావు, పెద్దేరు నీటి సంఘం ఛైర్మన్ అద్దిపిల్లి జగ్గారావు హజరయ్యారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వద్దు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుచ్చెయ్యపేటలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వినియోగదారులకు అవగాహన కల్పించారు. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దొడ్డిదారిన విద్యుత్తు చార్జీలు పెంచడంతో పాటు స్మార్ట్ మీటర్లను అమర్చుతోందని ఆరోపించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వి.శ్రీనువాసరావు, ఎస్.వి.నాయుడు, సాంబశివరావు పాల్గొన్నారు.

రోలుగుంట : మా ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించవద్దని మండలంలోని జె.నాయుడిపాలెం గ్రామానికి చెందిన మహిళలు స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రచార పత్రాలతో గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకుడు ఈరెల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

గొలుగొండ,మాకవరపాలెం, న్యూస్‌టుడే: మారుతున్న వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి హైమావతి పేర్కొన్నారు. మంగళవారం చీడిగుమ్మల పీహెచ్‌సీ పరిశీలనకు వచ్చి ఇక్కడ వైద్యాధికారి కీర్తితోపాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి రోజువారీగా వచ్చే రోగులు వివరాలు, మందులు నిల్వలు పరిశీలించారు. గర్భిణులకు పలు సూచనలు చేశారు.

★ మాకవరపాలెం పీహెచ్‌సీని ఆమె సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారిణి సీతామహాలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రోలుగుంట: మండలంలోని అర్ల శివారు కొండశిఖర గ్రామమానికి చెందిన సాయి మహిళ డోలీ మోతతో వెళుతున్న సమయంలో మార్గమధ్యంలో చెట్టు కింద ప్రసవం అయింది. ఆమె ఆరోగ్య పరిస్థితిపై డీఎంహెచ్‌ఓ హైమావతి తెలుసుకున్నారు. నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతను పరామర్శించారు.

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్‌ఓ హైమవతి

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

నర్సీపట్నం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలోని లింగాపురంలో దోమలు ఎక్కువగా ఉన్నాయి. వెంటనే ఈ ప్రాంతంలో ఫాగింగ్‌తో పాటు దోమల నివారణ మందు పిచికారి చేయాలి. **– చిన నూకరాజు, లింగాపురం,** ✔: ఒకటి, రెండు రోజుల్లోనే ఆ ప్రాంతంలోనూ ఫాగింగ్, స్ప్రేయింగ్ పనులు చేపడతాం. **–చిట్టిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నర్సీపట్నం**

రావికమతం, న్యూస్‌టుడే: భీమునిపట్నం- నర్సీపట్నం(బి.ఎన్) రోడ్డు రావికమతం నుంచి రోలుగుంట వరకు గుంతలు పడి అధ్వానంగా ఉంది. మండల కేంద్రం రావికమతానికి వెళ్లే గ్రామీణ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉంది. దెబ్బతిన్న రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **– అర్జున్, కిత్తంపేట,** ✔: బి.ఎన్ రోడ్డులో మేడివాడ- గర్నికం మధ్య మరమ్మతులు చేయించి రాకపోకలు సాగించేందుకు వీలుగా మెరుగు పరుస్తున్నాం. గ్రామీణ రోడ్లు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెడతాం. **– సాయి శ్రీనివాస్, జేఈ, ఆర్అండ్‌బీ, వి.మాడుగుల సెక్షన్**

రావికమతం, న్యూస్‌టుడే: మరుపాక గ్రామంలోని వీధి రోడ్లన్నీ గుంతలు పడి అధ్వాన్నంగా ఉన్నాయి. వాటిపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నాం. రోడ్లను మెరుగు పరచి సమస్యను పరిష్కరించాలి. **– రాంబాబు, మరుపాక,** ✔: దెబ్బతిన్న రోడ్లను గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ పథకం నిధులతో మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటాం. **– కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శి, మరుపాక**

గొలుగొండ, న్యూస్‌టుడే: చోద్యం కూడలిలో కుక్కల సంఖ్య ఎక్కువై జనాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలకు అడ్డం పడుతుండటంతో ప్రమాదాలు జరిగి గాయాలపాలవుతున్నారు. **– సుబ్బారావు, స్థానికుడు,** ✔: కూడలిలో వ్యాపారం చేసుకుంటున్న దుకాణదారులు, ప్రయాణికులు నుంచి ఫిర్యాదులు వచ్చాయి. మండల పరిషత్తు అధికారులతో చర్చించి చంపకుండా వీటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటాం. **– అప్పారావు, కార్యదర్శి**

స్పందనకు వందనం

వంతెన మధ్యలో గుంతల పూడ్చివేత

గొలుగొండ, న్యూస్‌టుడే: ద్వారకనగరం-గొలుగొండ సమీపంలో బ్రిటిష్ కాలంలో నిర్మించిన ప్రధాన రహదారిలో వంతెన మధ్యలో ఏర్పడిన గోతులు ప్రమాదకరంగా మారాయి. అసలే ఇరుకు రోడ్డు కావడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది. దీనిపై గత నెల 10న 'మేమున్నాం. మీకు తోడుగా' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ర.భ. శాఖ నల్లకంకర, తారు మిశ్రమంతో గుంతలు పూడ్చి చదును చేశారు.

అందుబాటులోకి అదనపు వసతులు

రోలుగుంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి పెద్దపీట వేస్తోంది. మంత్రి లోకేష్ నేతృత్వంలో పిల్లలకు మెరుగైన విద్యను అందించడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాముఖ్యతను ఇస్తున్నారు. ఇందులో భాగంగానే స్థానిక కేజీబీవీకి ప్రస్తుత భవనంతో పాటు మరో ఆరు గదులతో అదనపు భవనానికి సుమారు రూ.1కోటి నిధులు కేటాయించారు. శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. 6నుంచి 10వ తరగతి పిల్లలతో పాటు ఇంటర్మీడియట్ ప్రారంభం కావడం, ఏటా మెరుగైన ఫలితాలు కనిపిస్తుండటంతో ఇక్కడి విద్యాలయాన్ని మెరుగైన వసతులతో విశాలమైన ప్రాంగణంలో నిర్మాణాలు చేస్తున్నారు. ప్రయోగశాల అదనపు గదులను సిద్ధం చేశారు. ప్రస్తుతం రంగులు దిద్దుకుని నాలుగైదు రోజుల్లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

రోలుగుంటలో ప్రారంభానికి సిద్ధమైన భవనం

గొలుగొండ, న్యూస్‌టుడే: పప్పుశెట్టిపాలెం శివారు జమ్మదేవిపేట పాఠశాలకు అదనపు భవన నిర్మాణానికి మంగళవారం పనులు ప్రారంభించారు. శాసన సభాపతి అయ్యాపాత్రుడు కృషితో 11.20 లక్షలు మంజూరైనట్లు విద్యాభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. పిల్లలు సంఖ్య పెరిగినా 1 నుంచి 5 వరకు పాత భవనంలోనే తరగతుల నిర్వహణ జరిగేదని, సమస్యను అయ్యన్న దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించినట్లు తెలిపారు.

పీఏసీఎస్ కమిటీల నియామకం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రాథమిక సహకార సంఘాలకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులొచ్చాయి. వేములపూడికి ఛైర్మన్‌గా బోళెం రామప్రసాద్, సభ్యులుగా పైల గంగాధర్, నల్లబిల్లి నాగశివ, నర్సీపట్నానికి ఛైర్మన్‌గా రుత్తల కృష్ణ, సభ్యులుగా పొన్నాడ అప్పలకొండ, బయ్యపురెడ్డి నూకరాజు, చెట్టుపల్లికి ఛైర్మన్‌గా అప్పికొండ రాజారావు, సభ్యులుగా వూడి వెంకటగణేష్, కలిమి సత్తిబాబు నియమితులయ్యారు. శృంగవరానికి ఛైర్మన్‌గా సింగంపల్లి సన్యాసిదేవుడు, సభ్యులుగా బొబ్బర జ్యోతిబాబు, అంకంరెడ్డి రామకృష్ణ, నాతవరానికి ఛైర్మన్‌గా ఆదిరెడ్డి మహలక్ష్మి, సభ్యులుగా అప్పన సత్యనారాయణ, శెట్టి నాగేశ్వరరావును ప్రకటించారు. పీకే గూడేనికి ఛైర్మన్‌గా అంకంరెడ్డి సన్యాసయ్య, సభ్యులుగా గాడి లక్ష్మణరావు, చింతకాయల గంగరాజు, మాకవరపాలంకు ఛైర్మన్‌గా శీరంరెడ్డి వెంకట నాగచిన్నబాబు, సభ్యులుగా అడిగర్ల రాంబాబు, గనిశెట్టి శంకరరావును నియమించారు.

దేవరాపల్లి : మండలంలోని రెండు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పీఏసీఎస్‌లు) రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను నియమించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ప్రకటన విడుదలయింది. ఎం.అలమండ పీఏసీఎస్ ఛైర్మన్‌గా అదే గ్రామానికి గొర్లె గోవిందను నియమించగా సభ్యులుగా యాళ్ల అప్పలనాయుడు, బొడ్డు వెంకటరావును నియమించారు. ములకలాపల్లి పీఏసీఎస్ ఛైర్మన్‌గా చామంతుల సన్యాసిరావు, సంఘ సభ్యులుగా బోకం సోమేశ్వరరావు, రొంగలి గోవిందరావు నియమితులయ్యారు.

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - సూపర్ మ్యాన్ (2డీ తెలుగు)
స్క్రీన్-2 - ఓ భామ.. అయ్యో రామ

జూద శిబిరంపై పోలీసుల దాడి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక సమీపంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై మంగళవారం పరవాడ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడ జూదం ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సై కృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.8430 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం

డీఎస్ఎన్ఎల్‌యూ వ్యవస్థాపక ఉపకులపతి వై.సత్యనారాయణను సత్కరిస్తున్న వీసీ డి.సూర్యప్రకాశరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రపంచ రాజ్యాంగాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం ఉందని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ) వ్యవస్థాపక ఉప కులపతి వై.సత్యనారాయణ అన్నారు. డీఎస్ఎన్ఎల్‌యూలో మొదటి సంవత్సరం విద్యార్థులకు 'భారత రాజ్యాంగం - ముఖ్య లక్షణాలు' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యాసం చేశారు. దేశంలో అనేక జాతులు, కులాలు, వర్గాల హక్కులకు భారత రాజ్యాంగం రక్షణగా నిలుస్తోందన్నారు. బీఆర్ అంబేడ్కర్, బీఎన్ రావు వంటి న్యాయ కోవిదులు రూపొందించిన ఈ రాజ్యాంగం అనేక చట్టాలకు మార్గదర్శకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ డి. సూర్యప్రకాశరావు, అకడమిక్ డీన్ సోమా భట్టాచార్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: 97వ వార్డు చినముషిడివాడ చాణక్యనగర్‌లోని రామాలయం కూడలి వద్ద హైమాస్ట్ దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ కూడలి వద్ద చీకటిగా ఉంటోంది. - గణపతిరావు, చాణక్యనగర్

✓: త్వరలోనే మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - హరి బహదూర్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 97వ వార్డు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 98వ వార్డు అప్పన్నపాలెంలో వీధి దీపాలు సమయపాలన లేకుండా వెలుగుతున్నాయి. రాత్రి 11 గంటలకు వెలిగి ఉదయం 10 గంటలకు ఆరుతున్నాయి. - వెంకటరావు, అప్పన్నపాలెం

✓: సమయానికి వెలిగేలా తగు చర్యలు తీసుకుంటాం. - హరిబహదూర్, వీధి దీపాల నిర్వహణ అధికారి, జోన్-8

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం చినగొల్లలపాలెం వద్ద వ్యర్థాలు పేరుకు పోయాయి. దోమలు, ఈగలు వృద్ధి చెంది కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. - డి.సోమేశ్వరరావు, చినగొల్లలపాలెం

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - డి.ప్రసాదరావు, సర్పంచి సబ్బవరం

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం బుడగ జంగాల కాలనీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు ముందుకు కదలడం లేదు. అధికారులు సమస్యను పరిష్కరించాలి. - గ్రామస్థులు, బుడగ జంగాల కాలనీ

✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. - చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ నుంచి భరణికం వెళ్లే మార్గంలోని పలు స్తంభాలకు వీధి దీపాలు లేవు. రాత్రయితే చీకటిగా ఉంటోంది. ప్రయాణాలకు ఇబ్బందులు తప్పడం లేదు. - నాగేష్, పరవాడ

✓: దీపాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం. - ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ

లక్ష్యాన్ని మింగేస్తున్న నిర్లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే

కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా మంచి లక్ష్యంతో ప్రభుత్వ రంగ, ప్రైవేట్ సంస్థలు చేపడుతున్న అభివృద్ధి పనులు అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. సింహాద్రి ఎన్టీపీసీ పరవాడ మండల కేంద్రం, వాడచీపురుపల్లిలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించింది. గత 10 నెలలుగా ఇవి మూతపడి నిరుపయోగంగా మారడంతో స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరవాడ మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో ప్రయాణికుల తాకిడి బాగా పెరుగుతోంది. ఇక్కడి ప్రజలు, బయట నుంచి వచ్చే వారి అవసరార్థం 2021 జులైలో పరవాడ సంతబయలు కోనాం వద్ద, వాడచీపురుపల్లి పీహెచ్‌సీ వద్ద మొత్తం రెండు ప్రాంతాల్లో సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు ఒక్కోదానికి రూ.18.50 లక్షలు చొప్పున మొత్తం రూ.37 లక్షలు వెచ్చించి సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. ఒప్పందం ప్రకారం మూడేళ్ల పాటు వీటి నిర్వహణను సింహాద్రి ఎన్టీపీసీ చూసుకుంది. పారిశుద్ధ్య కార్మికులను నియమించి

పరవాడలో మూతపడిన సామాజిక మరుగుదొడ్డు

వారికి నెలనెలా జీతాలు కూడా అందజేసింది. ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు వీటిని కార్మికులు తెరిచి ఉంచేవారు. ఒప్పంద గడువు ముగియడంతో వీటి నిర్వహణను ఆయా పంచాయతీలకు అప్పగించి తాళాలను అందించింది. అప్పటి నుంచి ఇవి మూతపడి ఉన్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో విధులకు రావడం మానేశారు. బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాలనే మంచి లక్ష్యాన్ని అధికారులు, పంచాయతీల పాలకవర్గం నిర్లక్ష్యం మింగేసింది.

అత్యవసరమైతే తప్పని ఇబ్బందులు: వాడచీపురుపల్లిలో పీహెచ్‌సీ రోగులతో పాటు తీర ప్రాంతానికి చాలామంది పర్యాటకులు వస్తారు. పరవాడలో ప్రతి మంగళవారం పెద్దఎత్తున వారపు సంత జరగడంతో పాటు మిగిలిన రోజుల్లో మార్కెట్ ఉంటుంది. ఆయా రోజుల్లో ఇక్కడికి వచ్చే వారంతా అత్యవసరమైతే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో గత్యంతరం లేక సమీప రహదారులు పక్కన బహిర్భూమికి వెళ్లడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 10 నెలలుగా మరుగుదొడ్లు మూతపడి ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు పాలకులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గొర్లెవానిపాలెంలో ర్యాలీలో పాల్గొన్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, తదితరులు

ప్రభుత్వ పథకాలపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెంలో మంగళవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు గండి ముత్యాలునాయుడు, ఎల్లాజీ గొర్లె కృష్ణ చైతన్య, బలిరెడ్డి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై తీవ్ర నిర్లక్ష్యం

జిందాల్‌కు గనుల కేటాయింపును వ్యతిరేకిస్తున్న కార్మికులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు కాదని, జిందాల్ కర్మాగారానికి ఐరన్ ఓర్ గనులు కేటాయించడంతో... విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్లు మరోసారి రుజువైందని ఉక్కు సీటూ నాయకులు జె.అయోధ్య రామ్, వై.టి.దాసు, యు.రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలు చేస్తుంటే.., చట్టం అనుమతించడం లేదని చెబుతున్న కేంద్రం, ఇప్పుడు జిందాల్‌కు గనులు కేటాయించడంలో చట్టం ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో గనుల కొండల్ని జిందాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, విశాఖ ఉక్కుకు గనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

కాలనీవాసులకు కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. 97వ వార్డు సుజాతనగర్ కార్మికనగర్, గిరిప్రసాద్‌నగర్-3 కాలనీల్లో కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు అధ్యక్షతన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు అవగడ్డ అప్పలనాయుడు, తెదేపా నాయకులు తైనాల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుంచే చట్టాలపై అవగాహన అవసరం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో భవిష్యత్తులో మంచి పౌరులుగా ఉంటారని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ అన్నారు. 97వ వార్డు చినముషిడివాడలోని కేకేఆర్ గౌతమ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నేరాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. పోక్సో చట్టం, శక్తి యాప్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వేదికగా జరిగే మోసాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించి, చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయో వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సీఐ సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు

సీఎం సహాయనిధి అందజేత

బాధిత కుటుంబీకులకు సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని పలువురి అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి మంజూరైంది. మంగళవారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో వేపగుంట గౌతమ్ నగర్‌కు చెందిన పొంతపల్లి శివకుమార్‌కు రూ.2,24,100, నాయుడుతోట, గణేశ్‌నగర్‌కు చెందిన గిండుగు గోవింద్‌కు రూ.2,00,990, లంకెలపాలెంకు చెందిన తరసల అప్పలనర్సమ్మకు రూ.15,861, పరవాడ మండలం రావాడకు చెందిన మోటూరు వినాయక రామసత్య అరుణకు రూ.2,00,479 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, నాయకులు పిళ్లా శివకృష్ణ, పిన్నింటి పార్వతి, వియ్యపు చిన్న, కంచిపాటి మధు, ఆదిబాబు, డీబీఎల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సహకారంతో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. శిబిరాన్ని మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించి మాట్లాడారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 106 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 30 మందికి శస్త్రచికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ గొంప వెంకటరావు, ఉప సర్పంచి కుండ్రపు శ్రీను, ట్రస్ట్ సభ్యులు రామారావు, సత్యనారాయణ, ముత్యాలు, రాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేడు పినగాడిలో ఎమ్మెల్యే పర్యటన

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పినగాడి పంచాయతీలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం పర్యటిస్తారని ఆయన కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పంచాయతీ పరిధిలోని కోట్నివానిపాలెంలో ఉదయం 9.30 గంటలకు రూ.61.20 లక్షలతో నిర్మించిన రోడ్లు, కాలువలు, రూ.90 లక్షలతో చేపట్టిన జలజీవన్ మిషన్ మంచి నీటి సరఫరాను ప్రారంభోత్సవం చేస్తారని పేర్కొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొంటారని వివరించారు.

సబ్బవరంలో తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ..

సబ్బవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ నేడు సబ్బవరంలో పర్యటించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం అంతకాపల్లి, అసకపల్లి, పెదగొల్లలపాలెంలో నిర్వహించబోయే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అయ్యన్నపాలెం, బోదువలస, గుల్లేపల్లి గ్రామాలను సందర్శించి గ్రామస్థులతో మమేకమవుతానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా విన్నకోట రాము

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా చినముషిడివాడకు చెందిన విన్నకోట రామును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడానికి కృషి చేస్తానని రాము తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును పలువురు అధికారులు రత్నగిరినగర్‌లోని కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలను వివరించారు. విద్యుత్తు శాఖ ఈఈ బి.సింహాచలంనాయుడు, జిల్లా విజిలెన్స్ అధికారి కె.ప్రభాకర్‌నాయుడు, దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి దాసరి సూర్యప్రకాశరావు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

పంచకర్లతో వీసీ దాసరి సూర్యప్రకాశరావు

ఆర్థిక సమస్యలతో విద్యార్థిని ఆత్మహత్య

గోపాలపట్నం, న్యూస్‌టుడే: చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 92వ వార్డు ఇందిరానగర్‌కి చెందిన ఓ విద్యార్థిని (18) పాలిటెక్నిక్ పూర్తి చేసింది. ఇటీవల ఈసెట్‌లో 300వ ర్యాంకు వచ్చింది. ప్రభుత్వ కోటాలో కాకుండా మేనేజ్‌మెంట్ కోటాలో సీటు వచ్చింది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చేర్పించేందుకు తండ్రి రూ.5లక్షలు అప్పు చేశారు. తన చదువు కోసం తండ్రి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చూడలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థిని తండ్రి గోపాలపట్నంలో సెల్‌ఫోన్ రిపేర్ దుకాణం నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

పదోన్నతులు కల్పించాలని వినతి

గురుద్వారా, న్యూస్‌టుడే: జేఎల్ఎం గ్రేడ్-2 విద్యుత్తు సహాయకులను ఏపీఈపీడీసీఎల్‌లో పూర్తిగా విలీనం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యురాలు, సంస్థ సీజీఎం డి.సుమన్ కల్యాణిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. జేఎల్ఎం గ్రేడ్-2 సహాయకులను సహాయక లైన్‌మెన్లగా పదోన్నతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వేపాడ సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.సత్యారావు, పి.శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, ఎస్.అప్పలరాజు, కె.శంకరరావు, ఎస్.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుమన్ కల్యాణికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

శ్మశానవాటిక స్థలం పరిరక్షణకు చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం రావాడ పంచాయతీ గొల్లగుంట ముస్లిం మైనార్టీ ప్రజలకు చెందిన శ్మశానవాటిక స్థల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. శ్మశాన వాటిక ఆక్రమణలపై ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో నునపర్తి, సచివాలయ వీఆర్వోలు చేరుకుని శ్మశానవాటిక స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరారు.

గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను ప్రారంభించడంలో ఆలస్యం జరుగుతున్న కారణంగా గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే జారీ అయ్యేలా చూడాలని రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీ శ్రీభరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచితంగా పెళ్లి మండపాలు కేటాయించాలి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పరిధిలో పెళ్లి మండపాల వేలం జరగనున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు పేద భక్తులకు ఉచితంగా మండపాలు కేటాయించాలని వీహెచ్‌పీ మందిర అర్చక పురోహిత్ విభాగం రాష్ట్ర సురక్ష ప్రముఖ్ పూడిపెద్ది శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉచిత మండపాల కేటాయింపుపై గతంలో నిరాహార దీక్ష చేసినప్పుడు దేవస్థానం అధికారులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మేరకు రోజూ అయిదు మండపాలు నిరుపేదలకు ఉచితంగా అందజేయాలని కోరారు.

జాతీయ బీసీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పద్మావతి

గురుద్వారా: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 24వ వార్డు నక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన తొత్తడి పద్మావతి నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, సమన్వయకర్త యలగాల నూకాలమ్మ చేతులమీదుగా మంగళవారం నియామక పత్రాన్ని అందుకున్నట్లు పద్మావతి పేర్కొన్నారు.

కంఫర్ట్ హోమ్స్‌లో స్వచ్ఛతపై అవగాహన

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: అందరూ స్వచ్ఛత, పరిశుభ్రతను పాటించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి పేర్కొన్నారు. పురుషోత్తపురం కంఫర్ట్‌హోమ్స్‌లోని బహుళ అంతస్తుల భవన సముదాయంలో స్వచ్ఛత-శుభ్రతపై జేడీ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ అను ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన వైద్యాధికారి నరేశ్‌కుమార్, కంఫర్ట్ హోమ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శేషకుమార్, కాళికేశ్వరరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి

ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జీసీడీవో జమీమా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. నైపుణ్యాలు గల యువత ప్రపంచ ప్రగతికి ఎంతో ఉపయోగపడతారన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీత ఒకేషనల్స్ కోఆర్డినేటర్స్ సుధాకర్, రమేశ్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తెలిపారు. రైల్వేన్యూకాలనీలోని సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉత్తమ విద్యార్థులకు బహుమతులిచ్చి సత్కరించేందుకు కార్యవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలోని ఆశీర్వాద్ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గణబాబు, మేయరు పీలా శ్రీనివాసరావు, సూరిశెట్టి జవహర్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చుఅప్పారావు, సంఘం ప్రతినిధులు కె.వి.కె.శ్రీనివాసరావు, మల్లా బలరాం, వేగి సత్యనారాయణ, పి.గణేశ్, మల్లా రవి తదితరులతో కలిసి బుద్ధ శివాజీ ఆవిష్కరించారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బుద్ధ శివాజీ, సంఘం ప్రతినిధులు

ఉక్కులో పరిశుభ్రతకు పెద్దపీట

ప్రారంభోత్సవంలో ఉక్కు సీజీఎం రంజన్ మొహంతి, తదితరులు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలోని సింటర్ ప్లాంట్-2 వద్ద నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చి వ్యాక్యూమ్ క్లీనర్ యంత్రాన్ని మంగళవారం ఉక్కు సీజీఎం(వర్క్స్) ఇంఛార్జి రంజన్ మొహంతి ప్రారంభించారు. సింటర్‌ప్లాంట్, ఎఫ్ఎండీ విభాగాల ఉద్యోగుల కృషితో అందుబాటులోకి తీసుకొచ్చిన యంత్రంతో పరిశుభ్రత పనులు చకచకా సాగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, వీరేశం, పి.ఎస్.రావు, రమాదేవి, గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

వేపగుంట, న్యూస్‌టుడే: గుంటూరులో ఇటీవల నిర్వహించిన 9వ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో స్థానిక ఆళ్వార్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థిని మరిశెట్టి మోక్షిత ప్రసన్నశ్రీ ప్రతిభ చూపింది. సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ప్రసన్నశ్రీ రెండు విభాగాల్లో విజేతగా నిలిచిందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ హర్షలత, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, కోఆర్డినేటర్ భగవాన్ ప్రసన్నశ్రీని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ హర్షలత, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్

వైభవంగా పైడితల్లమ్మ ఉత్సవం

కృష్ణరాయపురం(వేపగుంట), న్యూస్‌టుడే: అనంతగంధవరం పైడితల్లమ్మ వారి మారువారం ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామునుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయధర్మకర్త మీసాలగోపీ ఆధ్వర్యంలో అర్చకులు ఓరుగంటి సన్యాసిశర్మ భక్తులను ఆశీర్వదించారు. బాణాసంచా కాల్పులు, ఘటాల ఊరేగింపు నడుమ అమ్మవారి అనుపుఉత్సవం జరిపారు.

ఘనంగా జువ్వాలమ్మవారి పండగ

గౌతంనగర్(వేపగుంట), న్యూస్‌టుడే: జువ్వాలమ్మవారి మారువారం పండగ మంగళవారం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. 93, 94వార్డుల కార్పొరేటర్లు రాపర్తికన్నా, బల్ల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కమిటీ సభ్యులు బల్ల రాంబాబు, నాగేశ్వరరావు, బాపూజీ, అప్పలనాయుడు, శానాతి దేముడు పాల్గొన్నారు. అమ్మవారి అనుపు ఉత్సవం జరిపి.. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు.

భయపెడుతున్న శిథిల కల్వర్టు

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక నుంచి యాష్ పాండ్ మీదుగా తిక్కవానిపాలెం వెళ్లే ప్రధాన రహదారిలో ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ సమీపంలో ఉన్న కల్వర్టు(మినీవంతెన) శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. వంతెన శ్లాబుకు పెద్ద రంధ్రం పడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. వంతెన దెబ్బతిని నేడోమాపో అన్నట్లుగా ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రంధ్రం పడిన ప్రాంతం మీదుగా వాహనాలు రాకపోకలు సాగించకుండా పెద్ద ఇనుప గొట్టాలు అమర్చి చేతులు దులుపుకొన్నారు. వంతెనకు మరమ్మతులు చేపట్టకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పరిసర ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి వంతెన కూలిపోకముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

వంతెనకు పడిన రంధ్రం

రాకపోకలు సాగించకుండా అడ్డుగా పెట్టిన గొట్టాలు

ఆగని మట్టి అక్రమ తవ్వకాలు

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు పరిధి చినపాలెం సమీపంలోని వక్ఫ్ భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా రెండురోజులుగా యంత్రాలతో తవ్వకాలు చేసి మట్టి తరలించుకుపోతున్నారు. నిర్మాణాలు ఊపందుకోవడంతో మట్టికి డిమాండ్ ఏర్పడింది. లారీ మట్టి రూ.3 వేలు పలుకుతోంది. దీన్ని ఆసరాగా తీసుకొని కొంత మంది మట్టి అక్రమ తవ్వకాలకు తెరలేపారు. రాత్రి వేళల్లో యంత్రాలతో తవ్వి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. తవ్వకాల కారణంగా ఏర్పడిన గుంతల్లో వర్షాలు పడితే నీరు చేరి పశువులకు, పిల్లలకు ప్రమాదం పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



తవ్వకాలతో ఏర్పడిన గొయ్యి

(c) eenadu

ఈనాడు
అనంతపురం
బుధవారం జులై 16, 2025

ఏపీఎల్‌కు ఉమ్మడి జిల్లా నుంచి 11 మంది

పి.గిరినాథ్‌రెడ్డికి అత్యధిక ధర

పి.గిరినాథ్‌రెడ్డి (కదిరి)

బి.వినయ్‌కుమార్ (అనంతపురం)

కేహెచ్ వీరారెడ్డి (అనంతపురం)

డీబీ ప్రశాంత్‌కుమార్ (అనంతపురం)

అర్జున్ తెందూల్కర్ (ధర్మవరం)

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు సంబంధించి నిర్వహించిన వేలంలో ఉమ్మడి జిల్లా నుంచి 11 మంది ఎంపికయ్యారు. రంజీ ఆటగాడు పి. గిరినాథ్‌రెడ్డి అత్యధిక ధర పలికాడు. రాయల్స్ ఆఫ్ రాయలసీమ ఫ్రాంఛైజీ అతన్ని రూ. 10.50లక్షలకు దక్కించుకుంది. ఆగస్టు 8నుంచి ప్రారంభమయ్యే ఈ లీగ్‌లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటాయి. అన్ని మ్యాచ్‌లు విశాఖలోనే నిర్వహిస్తారు. బి.వినయ్‌కుమార్‌ను అమరావతి రాయల్స్ రూ. 7.50 లక్షలకు, కేహెచ్ వీరారెడ్డిని సింహాద్రి వైజాగ్ రూ. 4.20 లక్షలకు, డీబీ ప్రశాంత్‌కుమార్‌ను తుంగభద్ర లయన్స్ రూ. 2.20లక్షలకు, పి.అర్జున్ తెందూల్కర్‌ను కాకినాడ కింగ్స్ రూ.1.20 లక్షలకు, జి.మల్లికార్జునను అమరావతి రాయల్స్ రూ. 90వేలకు, బి.సంతోశ్‌ను రూ. 60వేలు, ఎస్.కామిల్‌ను సింహాద్రి వైజాగ్ రూ. 50 వేలకు, ఎం.దీపక్‌ను తుంగభద్ర లయన్స్ రూ. 30వేలకు, ఎన్. మనోజ్‌ను రాయల్స్ ఆఫ్ రాయలసీమ రూ.30 వేలకు కొనుగోలు చేశారు. ఈసారి ఉమ్మడి జిల్లా నుంచి 11 మంది లీగ్‌లో చోటు సంపాదించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, కార్యదర్శి భీమలింగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

అందరి చూపు రామగిరి ఎంపీపీ ఎన్నిక వైపు!

రామగిరి, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో రామగిరి ఎంపీపీ ఎన్నిక చర్చనీయాంశం కావడంతో అందరి చూపు రామగిరి వైపు మళ్లింది. రామగిరి ఎంపీపీ మీనగ నాగమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో అప్పటి నుంచి ఎంపీపీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం, వాయిదా పడటం జరుగుతోంది. ఇప్పటికే రెండుసార్లు అలా జరగడంతో మూడోసారైనా జరుగుతుందా? అన్న అనుమానం సర్వత్రా వ్యక్తమవుతోంది. రామగిరి ఎంపీపీ ఎన్నిక ఈ నెల 16న నిర్వహించనున్నట్లు ఉత్తర్వులు రావడంతో పాటు, ప్రాదేశిక సభ్యుల ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఎన్నికల అధికారి సభ్యులకు ఉత్తుర్వులు అందజేశారు. రామగిరి ఎంపీపీ ఎన్నికకు రెండు సార్లు నోటిఫికేషన్ వచ్చినా కోరం లేక వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పేరూరు-1 ఎంపీటీసీ కరెన్నతో పాటు మాదాపురం ఎంపీటీసీ సంతప్‌కుమార్ తెదేపాలోకి రావడంతో తెదేపా సభ్యుల సంఖ్య మూడుకు చేరింది. మూడోసారి నోటిఫికేషన్ రావడంతో ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలువురు పోలీసులు ఇతర ప్రాంతాల నుంచి రామగిరికి తరలివచ్చారు. మంగళవారం ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో రామగిరిలో కవాతు నిర్వహించారు.

కాలుష్యం చిమ్ముతున్న డంపింగ్ యార్డు

- పరిసర ప్రాంతాల్లోని 20 వేల మందిపై తీవ్ర ప్రభావం
- ఇదీ జిల్లా కేంద్రంలో పరిస్థితి

డంపింగ్ యార్డు సమీపాన అనంతపురం-గుత్తి ప్రధాన రహదారిని కమ్మేసిన పొగ

డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న పొగ

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, అశోక్‌నగర్: నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు నిత్యాగ్నిహోత్రంలా మండుతూ కాలుష్య కుంపటిగా మారింది. గుట్టలుగా పేరుకుపోయిన చెత్త నిత్యం తగలబడుతుండటంతో దట్టమైన పొగ చుట్టుపక్కల కాలనీలను కమ్మేస్తోంది. లెక్చరర్స్ కాలనీ, రాజీవ్‌కాలనీ, రీక్షాకాలనీ, చర్చికాలనీ, హెచ్చెల్సీకాలనీ, ఎర్రనేలకొట్టాల, మార్కెట్ యార్డు, గుత్తి రోడ్డు ప్రాంతాల్లో నివాసముంటున్న సుమారు 20 వేల మంది ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

- డంపింగ్ యార్డు సమీపంలో పలు విద్యాసంస్థలు ఉండటంతో విద్యార్థులు చదువుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు.
- అనంతపురం-గుత్తి మార్గాన్ని పొగ కమ్మేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో యార్డు నుంచి వెలువడే పొగ తీవ్రత అధికంగా ఉంటోంది. కొన్నిసార్లు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. స్థానికులు, వాహనదారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నగరపాలిక అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనర్థాలు అనేకం..

యార్డులోని ప్లాస్టిక్ వ్యర్థాలు మండటం వల్ల విషపూరిత రసాయనాలు గాల్లో కలిసిపోయి వాయు కాలుష్యానికి దారి తీస్తోంది. మరోవైపు శ్వాసకోశ, చర్మ సంబంధ వ్యాధులు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హానికర వాయువులు పీల్చితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

నాలుగు దశాబ్దాల కిందటిదే..

గుత్తి రోడ్డులోని డంపింగ్ యార్డును సుమారు 40 ఏళ్ల కిందట ఏర్పాటు చేశారు. అప్పట్లో జనావాసాలు లేకపోవడంతో ఇబ్బంది ఉండేది కాదు. నగర జనాభా రోజురోజుకు పెరిగిపోవడంతో 120 నుంచి 140 మెట్రిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం డంపింగ్ యార్డులో 1.68 లక్షల టన్నుల చెత్త ఉన్నట్లు అధికారులు తేల్చారు. బయోమైనింగ్ ద్వారా తొలగించాల్సి ఉన్నా పనులు ముందుకు సాగడం లేదు. గత వైకాపా ప్రభుత్వంలో అరకొరగా చేసి చేతులు దులుపుకొన్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు ఇంకా పనులు మొదలుపెట్టలేదు.

తలుపులు, కిటికీలు తెరిచే పరిస్థితి లేదు

- జి. కిష్టప్ప, విశ్రాంత ఆర్ఐఓ, లెక్చరర్స్ కాలనీ

డంపింగ్ యార్డు కారణంగా వేలాది మంది ఇబ్బంది పడుతున్నారు. ఉదయాన్నే పొగంతా ఇళ్లలోకి వస్తోంది. కిటికీలు, తలుపులు పూర్తిగా బంధించుకోవాల్సి వస్తోంది. 17 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతునే ఉన్నాం. ప్రస్తుతం నగరం విస్తరించిన తరుణంలో డంపింగ్ యార్డును తరలిస్తేనే శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

పత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్ వినోద్‌కుమార్, ఇతర అధికారులు

యువతకు ఉపాధి కల్పనకే ప్రాధాన్యం

8 ప్రాంతాల్లో ఉద్యోగ మేళాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగికి ఏదో ఒక రూపంలో ఉపాధి కల్పించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయం నుంచి పలు శాఖల అధికారులతో వీసీ నిర్వహించారు. ప్రస్తుత త్రైమాసికంలో ప్రతి నియోజకవర్గ పరిధిలో ఉద్యోగమేళాను జరపాలన్నారు. జులై, ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో 8 మేళాలను పూర్తి చేయాలన్నారు. పీజీఆర్ఎస్‌లోనూ ఉపాధి కల్పన కోసం వినతులు వస్తున్నాయి. ఒప్పంద, పొరుగు సేవల రూపంలో ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను చూపించాలన్నారు. డిగ్రీ కళాశాలల్లో స్కిల్ హబ్‌లను ఆగస్టు నాటికి ఏర్పాటు చేయాలన్నారు. జేఎన్‌టీయూ ఆవరణలో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్ర ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని త్వరలో స్వయంగా సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.

మేళాలు ఎప్పుడు.. ఎక్కడంటే..

ఈనెల 18 నుంచి సెప్టెంబరు 27దాకా విడతల వారీగా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉద్యోగమేళాలను నిర్వహిస్తారు. ఈనెల 18న కళ్యాణదుర్గం, 28న రాప్తాడు, ఆగస్టు ఒకటిన అనంత అర్బన్, 16న గుంతకల్లు, 29న రాయదుర్గంలో, సెప్టెంబరు 12న శింగనమల, 19న తాడిపత్రి, 27న ఉరవకొండలో ఉద్యోగమేళాలను నిర్వహించాలని నిర్ణయించారు.

బడి భళా.. భవితకు భరోసా!

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేవి పాఠశాలలు. విజ్ఞానం పెంపొందించుకోవడానికి వేసే తొలి అడుగు ఇక్కడే ఆరంభమవుతుంది. అలాంటి బడుల్లో సకల సౌకర్యాలు, భద్రత ఉంటేనే విద్యార్థులకు మనుగడ ఉంటుంది. ఇప్పటికీ పలు పాఠశాలలు సమస్యల వలయంలోనే ఉన్నాయి. కొన్ని మాత్రం అన్ని విధాలా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలుస్తున్నాయి. నేడు పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొన్ని ప్రభుత్వ బడులపై స్ఫూర్తిదాయక కథనం.

రాయలుకు తగ్గట్టుగా ఎస్కేడీ..

జేఎన్‌టీయూ: అనంత జిల్లా కేంద్రంలోని ఎస్కేడీ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతోంది. అరవిందనగర్‌లో శ్రీకృష్ణదేవరాయ నగరపాలకోన్నత పాఠశాల ఏర్పాటు చేశారు. ఇక్కడ 738 మంది విద్యార్థులున్నారు. పెద్ద ప్రహరీతోపాటు పది తరగతి గదులున్నాయి. నాణ్యమైన భోజనం, శుద్ధజలాలు కోసం వాటర్‌ప్లాంట్ ఉంది. 19 మంది ఉపాధ్యాయులు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. 10 డిజిటల్ తరగతులు, ఒక వర్చువల్‌గది ఉంది. ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

తరగతి గదిలో డిజిటల్ బోధన

ప్రత్యేక నిఘా, వైద్యసేవలు

పెనుకొండ: మండలంలోని గుట్టూరు జడ్పీ ఉన్నత పాఠశాల భద్రతకు దాతల సహకారంతో హెచ్‌ఎం నాగార్జునుడు ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. కిచెన్‌షెడ్డు నిర్మించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ప్రతి గురువారం స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ద్వారా విద్యార్థులకు పరీక్షలు చేయిస్తున్నారు. బాలికలకు అవసరమైన రుతు రుమాళ్లు అందుబాటులో ఉంచారు. ఇక్కడ 221 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

పాఠశాలలో సీసీ కెమెరాలు

బాలికల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గది

బుళ్లసముద్రం.. ఆదర్శం

మడకశిర గ్రామీణం: మడకశిర మండలం బుళ్లసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించారు. 330 మంది అభ్యసిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ సొంత నిధులతో గ్రిల్స్‌తో భోజనశాల, విద్యార్థులకు ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేశారు. ఎక్కడా లేని విధంగా బాలికలకు విశ్రాంతి గది ఉంది. ప్రతి తరగతి గది ముందు తాగునీటి క్యాన్లు ఉంచారు. బడి చుట్టూ ప్రహరీ ఉంది. గోడలపై ఉన్న జాతీయ నాయకుల చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి.

రుచికర భోజనం.. అందుబాటులో ఔషధాలు

ఉరవకొండ: ఉరవకొండలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థినులు ఉన్నారు. బడి చుట్టూ ప్రహరీ ఉంది. భద్రతాపరంగా సమస్యలు లేవు. ప్రాంగణంలో పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. విధిగా మెనూ పాటిస్తూ నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ప్రాథమిక వైద్యానికి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు ఉన్నాయి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

అనంతపురంలోని ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ఉద్యానశాఖ, సూక్ష్మ సాగునీటి పథకం సంచాలకుల కార్యాలయ ఉద్యోగులకు నిర్వహించిన చదరంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పోటీల్లో ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని ఎత్తుకు పైఎత్తు వేశారు. విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

-న్యూస్‌టుడే, అనంతపురం (కళ్యాణదుర్గం రోడ్డు)

- పూర్తి వివరాలు 6లో

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణకు పోస్ట్‌కార్డు ఉద్యమం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిసప్తున్న ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అనంత నగరంలోని కేఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థినులు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఉత్తరాలు రాశారు. ఆర్డీటీ అభిమానులు, విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టనున్నారు. ప్రతి మండలం నుంచి 1600 పోస్టు కార్డులు రాసి.. దిల్లీలో ఉంటున్న హోంమంత్రికి పంపనున్నారు. జిల్లా లో ఉత్తరాల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



రేపు తుంగభద్ర.. కృష్ణమ్మ విడుదల

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఎట్టకేలకు తుంగభద్ర.. కృష్ణమ్మ విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఉమ్మడి అనంత జిల్లా వరప్రదాయినులుగా భావించే హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువల ద్వారా నీటి ప్రవాహాన్ని కొనసాగించేందుకు సర్వం సిద్ధం చేశారు. గురువారం అటు తుంగభద్ర జలాశయం, ఇటు శ్రీశైలం ప్రాజెక్టు వెనుక ఉన్న మాల్యాల పంప్‌హౌస్ నుంచి నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు హెచ్చెల్సీ, హంద్రీనీవా ఎస్ఈలు విశ్వనాథ్‌రెడ్డి, స్వరూప్‌కుమార్ వెల్లడించారు. 17న 500 క్యూసెక్కుల ప్రకారం నీటిని విడుదల చేయాలంటూ ఇక్కడి హెచ్చెల్సీ ఎస్ఈ మంగళవారం టీబీ బోర్డుకు ఇండెంట్ పంపారు. ఇప్పటికే కర్ణాటక పరిధిలో 105 కి.మీ. దాకా హెచ్చెల్సీ జలాలు చేరాయి. అనంత జిల్లా సరిహద్దులో ఈనెల 18న జలహారతి కార్యక్రమంతో షట్టర్లను పైకెత్తి నీటి విడుదలకు శ్రీకారం చుడతారు. గురువారం మాల్యాల పంప్‌హౌస్ వద్ద హంద్రీనీవా కాలువకు నీరు విడుదల చేస్తే... జిల్లా సరిహద్దుకు ఈనెల 21 లేదంటే 22న చేరే అవకాశం ఉందని ఇంజినీర్లు పేర్కొన్నారు.

హెచ్చెల్సీకి 18.396 టీఎంసీలు

ప్రస్తుత నీటి సీజన్‌లో తుంగభద్ర ప్రాజెక్టుకు 120 టీఎంసీలు లభ్యం అవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. దామాషా (ప్రోరేట్) ప్రకారం హెచ్చెల్సీ వాటాగా 18.396 టీఎంసీలను కేటాయించారు. ఈనెల 17 నుంచి ప్రవాహం మొదలు కానుంది. గతేడాది నీటి సీజన్‌లో 30.430 టీఎంసీలు, కేసీ కాలువ మళ్లింపు వాటా కింద 3.5 టీఎంసీలు కలిపి 33.930 టీఎంసీలు జిల్లాకు విడుదల చేశారు. ఈదఫా డ్యాం గేట్ల భద్రత, ఇతరాత్ర కారణాలతో వాటా తగ్గినట్లు తెలుస్తోంది.

హంద్రీనీవాకు 40..

హంద్రీనీవా ప్రధాన కాలువకు ఈదఫా ముందస్తుగా నీటిని విడుదల చేస్తున్నారు. గతేడాది మాల్యాల పంప్‌హౌస్ వద్ద 27.604 టీఎంసీలు ఎత్తిపోయగా.. జిల్లా సరిహద్దుకు 24.351 టీఎంసీలు చేరాయి. ఈసారి హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు చేయడంతో రోజువారీ ప్రవాహాన్ని రెట్టింపు స్థాయిలో పెంచాలని భావిస్తున్నారు. తొలుత ఆరు పంపులతో ఎత్తిపోసినా.. క్రమంగా పంపుల సంఖ్యను పెంచాలని ఇప్పటికే నిర్ణయించారు. కనీసం 40 టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెండో దశ ప్రధాన కాలువలో లైనింగ్ పనులు జరుగుతున్న దృష్ట్యా... రెండు వారాలపాటు జీడిపల్లి జలాశయం నుంచి నేరుగా పీఏబీఆర్‌కు నీటిని మళ్లించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అనంత, శ్రీసత్యసాయి జిల్లాలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పీఏబీఆర్‌లో నీటిని నిల్వ చేయనున్నారు.

గుంతకల్లును వణికిస్తున్న టైఫాయిడ్!

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టైఫాయిడ్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. దీంతో ల్యాబ్ వద్ద రోగులు రక్త పరీక్ష చేయించుకోవడానికి బారులు తీరుతున్నారు. అక్కడక్కడ వర్షాలు పడుతుండటంతో పరిసరాల అపరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోకపోవడం, కలుషిత నీరు సరఫరా తదితర కారణాలతో ఈ పరిస్థితి నెలకొందని వైద్యులు అంటున్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 14 వరకు 165 రక్త నమూనాలు ల్యాబ్ టెక్నీషియన్లు సేకరించారు. వాటిలో 79 మందికి టైఫాయిడ్ నిర్ధారణ అయినట్లు చెబుతున్నారు. మలేరియా కేసులు లేవు. ఇప్పటి దాకా డెంగీ రక్త నమూనాల 45 వరకు తీసుకోగా, వాటిని అనంతపురానికి పంపారు. రోజూ రక్త నమూనాలను ఇవ్వడానికి 75 మందికి పైగా రోగులు వస్తుంటారని... సోమ, మంగళ, శుక్రవారం దినాల్లో 80 నుంచి 120 మంది దాకా పరీక్షల కోసం ల్యాబ్‌కు వస్తుంటారని ఆయా వర్గాలు చెబుతున్నాయి.

కొండల్ని కరిగిస్తారు.. మట్టిని తోడేస్తారు!

- యథేచ్ఛగా అక్రమ రవాణా
- రోజూ టిప్పర్ల కొద్దీ తరలింపు
- పట్టని అధికార యంత్రాంగం

తవ్వకాలతో యర్రగుంటపల్లి కొండ ఇలా..

తాడిపత్రి నుంచి యల్లనూరు వైపు మట్టితో వెళ్తున్న టిప్పర్

తాడిపత్రి, తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే : గత వైకాపా పాలనలో సహజ వనరులను యథేచ్ఛగా కొల్లగొట్టిన అక్రమార్కులు మళ్లీ అదే తంతును కొనసాగిస్తున్నారు. తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు మండలాల్లో కొండలను తవ్వి మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా పట్టపగలే సాగుతున్నా ఎవరికీ పట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

- తాడిపత్రిలోని యర్రగుంటపల్లి, ఆవులతిప్పాయపల్లి, ఆలూరు, గదరగుట్టపల్లి గ్రామాల్లో వందల ఎకరాల్లో కొండలు విస్తరించి ఉన్నాయి. వీటిల్లో కొన్ని చోట్ల జాతీయ రహదారి నిర్మాణ కోసం కొండల్లో మట్టిని తవ్వారు. అదే చోట అక్రమ వ్యాపారులు మట్టిని తవ్వి వెంచర్లకు తరలిస్తున్నారు. రోజూ సుమారు 40 టిప్పర్ల మట్టిని అమ్ముకుంటున్నారు.
- ప్రధానంగా వెంచర్లకు, రైతులకు ఈ మట్టిని ఎక్కువ ధరకు విక్రయిస్తూ రూ.లక్షలు వెనకేసుకుంటున్నారు. టిప్పర్ మట్టి రూ.6 నుంచి రూ.8వేల వరకు అమ్ముకుంటున్నారు. ఈ మట్టిని తాడిపత్రి పట్టణం, కడప, నంద్యాల జిల్లాలోని సరిహద్దు గ్రామాలకు తరలిస్తున్నారు. రోజూ పట్టణంలో నుంచి ఇతర ప్రాంతాలకు తరలుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఇసుక తీసుకెళ్లి.. మట్టిని తెస్తూ..

యల్లనూరులోని చిత్రావతి నుంచి ఇసుకను యాడికి మండలంలోని పలు గ్రామాలకు తరలిస్తారు. అక్కడి నుంచి తిరిగి వచ్చేటప్పుడు చెరువు మట్టిని తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. ఈ అక్రమ రవాణా రోజూ ఉదయం సమయంలో తాడిపత్రి పట్టణం మీదుగానే సాగుతోంది. రోజూ సుమారు 20 టిప్పర్లు పైగానే ఇసుకను తీసుకెళ్లి, అక్రమంగా మట్టిని తెస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా భారీ వాహనాలు తిరగడంతో పట్టణంలోని యల్లనూరు రోడ్డు దెబ్బతింటోంది. అతివేగంగా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఆయా ప్రాంతాల్లో నిఘా ఉంచుతాం

-సోమశేఖర్, తహసీల్దార్, తాడిపత్రి

తాడిపత్రిలోని యర్రగుంటపల్లి, ఆవులతిప్పాయపల్లి గ్రామాల పరిధిలో ఉన్న కొండల వద్ద సిబ్బందితో పరిశీలించి నిఘా ఉంచుతాం. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే అటువంటి వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. అంతేకాకుండా ఎక్కడైనా చెరువులు, వంకల్లో మట్టిని తోడినా మైనింగ్ అధికారులకు తెలియజేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం.

(c) eenadu

ఎస్సీ గురుకులాల్లో ఖాళీ సీట్లకు నేడు కౌన్సెలింగ్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు, ఐదో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి బుధవారం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆ విద్యాలయాల ఉమ్మడి జిల్లా సమన్వయకర్త కె.జయలక్ష్మి తెలిపారు. స్పాట్ కౌన్సెలింగ్ కురుగుంట విద్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అర్హ్ గ్రూపుల్లో మాత్రమే సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె వివరించారు. నల్లమడ విద్యాలయంలో సీఈసీ, ఉరవకొండలో ఎంఈసీ, సీఈసీ, బ్రహ్మసముద్రంలో సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్లు ఉన్నాయన్నారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో ఉరవకొండ, నల్లమడ, కురుగుంట, హిందూపురం బాలికలు, అమరాపురం, మలుగూరు కళాశాలల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఐదో తరగతిలో ఉరవకొండలో (ఎస్సీ-1, బీసీ-1, జనరల్-1 సీట్లు), హిందూపురం బాలికల పాఠశాలలో ఎస్సీకి ఏడు సీట్లు, అమరాపురం (ఎస్సీ-1, జనరల్-1), మలుగూరు పాఠశాలలో ఎస్సీ-2, ఎస్టీ-1 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు అర్హతలకు సంబంధించిన పత్రాలు తీసుకురావాలని ఆమె వివరించారు.

సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరిధిలో జులైలో నిర్వహించిన బీటెక్ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదలయ్యాయి. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్ష విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్ ఫలితాలు విడుదల చేశారు. బీటెక్ ఒకో సంవత్సరం మొదటి సెమిస్టర్, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేశారు.

'రైల్వేలైన్లకు భూమిలివ్వం'

ఏఈఎన్ సుధాకర్‌కు విన్నవిస్తున్న రైతులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఇప్పటికే తాము ఎస్ఎస్‌ట్యాంకులు, సాగునీటి కాలువ, రైల్వే లైన్ల నిర్మాణం కోసం 1500 ఎకరాలను ప్రభుత్వానికి అందజేశాం. మిగిలిన కొన్ని భూములను రైల్వే బైపాస్‌లైన్ నిర్మాణం కోసం తీసుకోవడం తమను ఆదుకోవాలని గుంతకల్లుకొట్టాల గ్రామ రైతులు రైల్వే అధికారులను వేడుకున్నారు. మంగళవారం డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, ఏఈఎన్ సుధాకర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. నక్కనదొడ్డి రైల్వేస్టేషన్ నుంచి గుంతకల్లు కొట్టాల గ్రామం నుంచి బనవనహళ్లికి రైల్వే అధికారులు బైపాస్‌లైన్ నిర్మించడానికి సర్వే చేపట్టారు. ఆపనులు చేస్తే ఉన్న భూములను కోల్పోయి రోడ్డున పడతామని అధికారులతో వాపోయారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, ప్రసాద్, రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, చంద్రశేఖర్, రాజగోపాల్ నాయుడు, వెంకటనాయుడు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఐదు రోజుల్లో మోస్తరు వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: రానున్న ఐదు రోజుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. 25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. పగటి ఉష్ణోగ్రతలు 34.8 నుంచి 35.6 డిగ్రీలుగానూ రాత్రి ఉష్ణోగ్రతలు 23.6 నుంచి 24.3 డిగ్రీలుగా నమోదు కావచ్చన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 14 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 73 శాతం, మధ్యాహ్నం పూట 67 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఆటలతో ఆరోగ్యం.. సంతోషం

'ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు చెస్ పోటీలు

పోటీలో నిమగ్నమైన మహిళా ఉద్యోగులు

ఎత్తుకు పైఎత్తు వేస్తూ..

అనంతపురం (కళ్యాణదుర్గం రోడ్డు), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఒత్తిడి ఎదుర్కొంటున్న ఉద్యోగులకు క్రీడలు కూడా ముఖ్యమేనని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారని సూక్ష్మసాగునీటి పథక సంచాలకులు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ఉద్యానశాఖ, సూక్ష్మ సాగునీటి పథకం సంచాలకుల కార్యాలయ ఉద్యోగులకు సంయుక్తంగా నిర్వహించిన చదరంగం పోటీలు విజయవంతంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా పీడీ రఘునాథరెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఉద్యోగుల్లో సంతోషం చూశామన్నారు. 'ఈనాడు'లో ప్రజలకు, రైతులకు, మహిళలు, యువత, చిన్నారులు ఇలా అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం ఇస్తూ అనేక సామాజిక బాధ్యతలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారన్నారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు దేవానందకుమార్ మాట్లాడుతూ 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగులకు విధులతో పాటు ఆటపాటలు ముఖ్యమేనన్నారు. తాము పాఠశాల స్థాయిలో ఆడిన ఆటపాటలను ఆయన గుర్తు చేశారు. అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న 'ఈనాడు'ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈనాడు అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు ఆట విడుపుగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి తగ్గించేందుకు క్రీడలు ఉపయోగపడుతాయన్నారు. నెలలోసారి చొప్పున ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సమన్వయకర్తగా అనంతపురం మండల ఉద్యానాధికారి రత్నకుమార్ వ్యవహరించారు. అనంతపురం మండల వ్యవసాయాధికారి వెంకటకుమార్ నగరపాలక సంస్థ ఏడీహెచ్ రాజాకృష్ణారెడ్డి, సీనియర్ నేషనల్ ఆర్బిటర్ గోవిందరాజులు పాల్గొన్నారు.

సంతోషంగా ఉంది

చెస్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉంది. విద్యార్థి దశలో క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనేవారం. ఉద్యోగంలో చేరిన తర్వాత ఆటలే మరిచిపోయాం. తొలిసారిగా క్రీడా పోటీల్లో పాల్గొన్నా. పోటాపోటీగా సాగింది. ఈ పోటీల్లో విన్నర్‌గా గెలిచా. మళ్లీ క్రీడల్లో పాల్గొనేందుకు ఈనాడు అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు. **- లోకేశ్వరి**

విజేతలు వీరే..

చదరంగం పోటీల్లో ఏపీఎంఐపీ ఉద్యానశాఖ-శాఖల్లో సుమారు 30 మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు రౌండ్లు నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠగా సాగింది. పురుషుల విభాగంలో నగరపాలక సంస్థ ఉద్యాన సహాయ సంచాలకులు రాజాకృష్ణారెడ్డి విన్నర్‌గాను, జిల్లా ఉద్యానశాఖ పరిపాలనాధికారి ఖాసింబాషా రన్నర్‌గాను నిలిచారు. మహిళల విభాగంలో రైతు సేవా కేంద్రాల గ్రామ ఉద్యాన సహాయకులు లోకేశ్వరి విన్నర్‌గాను, లక్ష్మీదేవి రన్నర్‌గా నిలిచారు.

అభినందనీయం..

'ఈనాడు' ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించడం పట్ల అభినందనీయం. ఉద్యోగ విధుల్లో క్రీడలంటే మరిచిపోయే రోజుల్లో మళ్లీ క్రీడ పట్ల ఆసక్తి పెంచడం హర్షణీయం. చెస్ పోటీల్లో ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నా. అందులో రన్నర్‌గా గెలవడం మరింత ఆనందంగా ఉంది. ఉద్యోగుల పని ఒత్తిడి గుర్తించి, క్రీడలు నిర్వహించడంపై ఈనాడుకు ప్రత్యేక కృతజ్ఞతలు.. **- ఖాసింబాషా**

ఎన్‌సీసీ బెటాలియన్లను సందర్శించిన ఎయిర్ కమాండర్

ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలానికి స్వాగతం పలుకుతున్న ఎన్‌సీసీ క్యాడెట్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: రుద్రంపేటలో ఉన్న బాలురు, బాలికల ఎన్‌సీసీ బెటాలియన్లను మంగళవారం ఎయిర్ కమాండింగ్ డైరెక్టర్ జనరల్ నర్సింగ్ సైలాని సందర్శించారు. ఎన్‌సీసీ నగర్‌లో జరుగుతున్న తల్‌సేనా శిక్షణ శిబిరాలపై ఆయన ఆరా తీశారు. నర్సింగ్ సైలానితో పాటు ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి, బెటాలియన్ కమాండింగ్ అధికారులు కల్నల్ రోడ్రిగేజ్, కులకర్ణిలు కూడా సందర్శించారు. జేసీఓ బల్వీర్‌సింగ్, సుబేదారి ఇంద్ర బహదూర్ చక్రి, కార్యాలయ పర్యవేక్షకుడు నాగేంద్ర ప్రసాద్‌లు కూడా ఆయనతో పాటు ఉన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎన్‌సీసీలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

పాలిటెక్నిక్‌లో ఐవీసీ ప్రవేశాలు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఒకేషనల్ కోర్సులు చదివిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో చేరడానికి తక్షణ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ నెల 19న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. 18న సాయంత్రం 4లోపు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పెన్షనర్లకు న్యాయం చేయాలని నిరసన

ప్లకార్డులను ప్రదర్శిస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక బిల్లుతోపాటు ప్రవేశపెట్టిన వ్యాలిడేషన్ సవరణ ప్రక్రియను సత్వరమే రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జీపీఏ) ఆధ్వర్యంలో మంగళవారం అనంత కలెక్టర్ కార్యాలయం ముందు సామూహిక ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ఎస్‌జీపీఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న గౌడ్, జయరామప్ప మాట్లాడుతూ.. పెన్షనర్ల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటే సహించేది లేదన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న రాయితీలు, హక్కులను కాలరాయాలని చూస్తే ఉద్యమాలతో బుద్ధి చెబుతామని అన్నారు. కేంద్రంలో 8వ పే కమిషనర్, రాష్ట్రంలో 12వ పీఆర్‌సీని సత్వరమే నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐఆర్ కూడా ప్రకటించాల్సి ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వం కమ్యూటేషన్ కాలాన్ని 15 ఏళ్లకు పెంచి అన్యాయం చేసిందన్నారు. దీన్ని 11 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్, నగర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి మద్దతుగా మాట్లాడారు. ఆ తర్వాత కలెక్టర్‌కు వినతి అందించారు. ఈ నిరసనలో సీఐటీయూ నాయకులు రాజమోహన్, వెంకట నారాయణ, పెన్షనర్ల సంఘం నాయకులు ప్రభాకర్, రమణ, రామకృష్ణ, గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం, వంటి ప్రాంతాల నుంచి పెన్షనర్లు పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Vehicles for Sale: (1) 2023 Model Ashok Leyland Dost Strong AP39UQ9613, (2) Bada Dost AP39VC6217, (3) 2022 Model Eicher Pro 2080 AP39UK7769. Sundaram Finance, Cell: 9440909745/7901679182.

EDUCATION

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో క్వాలిఫై కానీ స్టూడెంట్స్‌కి B.Sc (MLT), BPT (ఫిజియోథెరపి)కి గవర్నమెంట్ సీట్స్‌కు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

JOBS

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

ATP నందు పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్లు, సూపర్ వైజర్లు కావలెను. Males/ Females. ఆకర్షణీయమైన జీతం. ©: 94906 95786.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECC-61058, అనంతపురము

స్వాధీనతా ప్రకటన (స్థిర ఆస్తి కోసం)
(అనుబంధం-IV, చట్టం-8(1) మరియు (2) క్రింద)

A/C No's: 1) 42654171651 (H/L), 2) 42654195811 (Suraksha)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురం యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 02-05-2025 తేది గల డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత : శ్రీమతి బి.విజయలక్ష్మి, భర్త ఆర్.నాగరాజు, డి.నం. 77-40-11-14-A, M.S. లక్ష్మినగర్, కల్లూరు, కర్నూలు. సహరుణగ్రహీత: శ్రీ ఆర్.నాగరాజు, తండ్రి ఆర్.పి.క్రిష్ణయ్య, B/C-19,B క్యాంప్, కర్నూలు. వారిని సదరు నోటీసులో తెలిపిన మొత్తం 1) తేది 02-05-2025 నాటికి రూ. 34,64,260/- (ముప్పై నాలుగు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల అరవై రూపాయలు మాత్రమే), 2) తేది 02-05-2025 నాటికి రూ. 3,20,706/- (మూడు లక్షల ఇరవై వేల ఏడు వందల ఆరు రూపాయలు మాత్రమే), + తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున తేది 03-05-2025 నుండి తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ వాటిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోగా తిరిగి చెల్లించాలని కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు 10-07-2025 న నిర్ణయాత్మక స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారం జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా మొత్తం 1) తేది 02-05-2025 నాటికి రూ. 34,64,260/- (ముప్పై నాలుగు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల అరవై రూపాయలు మాత్రమే), 2) తేది 02-05-2025 నాటికి రూ. 3,20,706/- (మూడు లక్షల ఇరవై వేల ఏడు వందల ఆరు రూపాయలు మాత్రమే)తో కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి 03-05-2025 నుండి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు చార్జీలు మొ॥వి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురం చార్జ్‌కు లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను / గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి చెల్లించడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై రుణగ్రహీత / హామీదారు / తనఖాదారు దృష్టిని ఆకర్షించడం జరిగింది.

స్థిర ఆస్తి వివరణ

రెసిడెన్షియల్ ఇంటి డోర్ నెం. 120/3-S-B-S-N-P-1 భూమి విస్తీర్ణం, సర్వే నెం. 16 మరియు 17లో ప్లాట్ నంబర్ 1లో 175 చదరపు గజాల విస్తీర్ణం, కర్నూలు జిల్లా, పందిపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీకి చెందిన సబ్-డివిజన్ సర్వే నం. 16/1, 16/2, 16/3, 16/4, 16/5 మరియు 17, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలు అధికార పరిధిలోకి వస్తాయి. ఈ ఆస్తి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్, నెం: 5194/2024, తేదీ: 21-02-2024 ప్రకారం శ్రీమతి విజయలక్ష్మి, భర్త ఆర్.నాగరాజు కి చెందినది.

సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 2, పడమర : ఇతర భూమి, ఉత్తరం : 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: డాక్టర్ వరప్రసాద్ భూమి.

కొలతలు: తూర్పు వైపు ఉత్తరం-దక్షిణం: 70 అడుగులు, ఉత్తరం-దక్షిణం పడమర వైపు: 70 అడుగులు, ఉత్తరం వైపు తూర్పు-పడమర: 20 అడుగులు 6 అంగుళాలు, దక్షిణం వైపు తూర్పు-పడమర: 24 అడుగులు 6 అంగుళాలు, మొత్తం విస్తీర్ణం: 175 చ.గజాలు, R.C.C ఇంటితో పాటు 1256.6 చ.అడుగులు.

తేది : 10-07-2025
స్థలం : అనంతపురం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురం

జవాన్ మురళీకి కన్నీటి నివాళి

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

మురళీ పార్థివదేహంపై జాతీయ పతాకాన్ని కప్పుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, సీఆర్‌పీఎఫ్ అధికారులు

కనగానపల్లి, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈనెల 13న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పుర్‌లోని 65వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తూ.. తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న సీఆర్‌పీఎఫ్ జవాన్ మురళీ పార్థివ దేహాన్ని మంగళవారం సొంత గ్రామం కనగానపల్లి మండలం శివపురం కొట్టాలకు తీసుకొచ్చారు. పార్థివదేహాన్ని సందర్శించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకొని నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు అందరినీ కలచి వేసింది. తన తండ్రి తనువు చాలించిన విషయం తెలియని నాలుగేళ్ల కుమారుడు తారకరామ్.. 'మీరంతా ఇంటికి వెళ్తే మా నాన్న లేచి కూర్చుంటాడు.. నాతో మాట్లాడతాడు' అంటున్న మాటలు అందరినీ కంటతడి పెట్టించాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత, సీఆర్‌పీఎఫ్ అధికారులతో కలిసి మురళీ పార్థివదేహంపై జాతీయ పతాకాన్ని కప్పి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారిక లాంఛనాలతో అంతక్రియలు చేపట్టారు.

అన్ని విధాలా ఆదుకుంటాం..

చిన్న వయసులోనే జవాన్ మృతి చెందడం బాధాకరమని సునీత పేర్కొన్నారు. మురళీ కుటుంబ సభ్యులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామన్నారు. రూ.50 వేల నగదును మురళీ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. జవాన్ సోదరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి కుటుంబ సభ్యులకు వర్తించే పరిహారాన్ని త్వరలో అందజేస్తామన్నారు. లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

తోపుదుర్తిపై చర్యలు ఉంటాయా?

ముగిసిన హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల గడువు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండల పోలీసులు వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై తదుపరి చర్యలను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల గడువు 15తో ముగిసింది. రామగిరి మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనలో బాధిత బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వైకాపా నాయకులు పోలీసులు అనుమతి నిరాకరించినా వెళ్లే ప్రయత్నం చేశారు. కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామం వద్ద తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మతోపాటు మరికొంత మందిని పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి తరలించారు. ఓ వాహనంలో వైకాపా నాయకులు పేరూరుకు చేరుకున్నారు. కూటమి నేతలు ఒకరికొకరు తారసపడి అక్కడ ఘర్షణ తలెత్తింది. తమ ఆదేశాలను ధిక్కరించి వెళ్లారని ఓ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తోపుదుర్తితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. విచారణకు రావాలని రెండుసార్లు తాఖీదులు జారీ చేసినా రాలేదు. దీన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు చర్యలకు సిద్ధమైనట్లు తెలియడంతో తోపుదుర్తి హైకోర్టు మెట్లు ఎక్కారు. అతనిపై తదుపరి చర్యలను 3 వారాలు నిలిపివేస్తూ గత నెల 24న కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కౌంటర్ వేయాలని పోలీసులను ఆదేశించి విచారణను వాయిదా వేసింది. మూడు వారాల గడువు 15తో ముగిసింది. పోలీసుల చర్యలు ఏమిటన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వచ్చేవారంలో కేసుపై విచారణ జరుపనున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. మరోవైపు పాపిరెడ్డిపల్లి హెలిప్యాడ్ ఘటనలో సైతం గత నెల 20న విచారణకు రావాలని 17న తోపుదుర్తికి తాఖీదులు జారీ చేయగా గైర్హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటివరకూ 90 మందిని విచారించామని, మరో 10, 15 మందిని విచారించి ఛార్జిషీట్ వేస్తామని విచారణ అధికారి తెలిపారు.

'బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నోరు అదుపులో పెట్టుకో'

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే : వైకాపా నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రస్తుతం తెదేపా నాయకులపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. తాడిపత్రిలో దశాబ్దాలుగా రాజకీయంగా తమను ఆదరిస్తున్న ప్రజలే తన ఊపిరి అని, ఉన్నంతకాలం వారికి రుణపడి ఉంటానని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఆయన నివాసంలో మంగళవారం మహిళలతో భారీగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా తమ కుటుంబాన్ని తాడిపత్రి ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో అప్పటి నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని మహిళలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించారని ఆరోపించారు. పెద్దారెడ్డి తాడిపత్రికొస్తే మహిళలే అడ్డుకుంటారన్నారు.

ఆర్థిక ఇబ్బందులతోనే బెంగళూరు వాసి ఆత్మహత్య

బుక్కరాయసముద్రం: రాఘవేంద్రకాలనీ శివారులోని తడకలేరు వాగులో సోమవారం బెంగళూరుకు చెందిన దేవరాజు మృతదేహాన్ని పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. దేవరాజ్ కుమారుడు మంగళవారం బెంగళూరు నుంచి బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వివరాలను పోలీసులకు తెలిపారు. బెంగళూరులో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే దేవరాజ్ కుటుంబ పోషణకు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవాడన్నారు. ఐదు రోజుల కిందట బెంగళూరు నుంచి అనంతపురం వచ్చి తడకలేరు వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. మృతుడి కుమారుడు జోసెఫ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: సోమలాపురం రైల్వేస్టేషన్ సమీపంలోని కెంచప్పకొండ వద్ద రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి(25) మృతి చెందాడు. గుంతకల్లు రైల్వే ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం రాత్రి రైల్వేస్టేషన్‌కు సమీపంలో పట్టాలపై మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. రైల్వే పోలీసులు ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎవరికైనా మృతుడి ఆచూకీ తెలిస్తే చరవాణి సంఖ్య: 9866144616, 7013501955 కు తెలియజేయాల్సిందిగా పోలీసులు పేర్కొన్నారు.

కోర్టులో లొంగిపోయిన హత్య కేసు నిందితుడు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో సోమవారం రాత్రి హర్షవర్ధన్‌రాజు(28) అనే యువకుడిని నరికి హత్య చేసిన ఘటనలో నిందితుడు వడ్డే నాగరాజు మంగళవారం ఉదయం తాడిపత్రి కోర్టులో లొంగిపోయాడని సీఐ సాయిప్రసాద్ తెలిపారు. గతంలో హర్షవర్ధన్‌రాజు, నాగరాజులు స్నేహంగా ఉండేవారని, ఇటీవల ఇరువురి మధ్య ఆర్థికలావాదేవీలు, కుటుంబ సమస్యలు రావడంతో మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇరువురు నిత్యం గొడవలు జరుగుతుండేవన్నారు. హర్షవర్ధన్‌రాజు రెండు రోజుల కిందట పట్టణంలోని బండలచేను కాలనీలో ఉన్న వడ్డె నాగరాజు ఇంటి వద్దకు వెళ్లి ఘర్షణ పడ్డాడు. దీన్ని మనసులో ఉంచుకొని పక్కా ప్రణాళికతో పుట్లూరు రోడ్డులో ఉన్న హర్షవర్ధన్‌రాజును హతమార్చినట్లు సమాచారం. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు సీఐ వివరించారు.

సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పలు సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లాలో 11 సంఘాలకు, శ్రీసత్యసాయి జిల్లాలో 16 సంఘాలకు త్రిసభ్య కమిటీలు నియమించింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 120 సొసైటీలు ఉన్నాయి. దశల వారీగా కమిటీలను నియమిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నందున ఆచితూచి పాలకవర్గాలను నియమిస్తున్నారు. ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన సభ్యుల అర్హతను పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి జాబితాను పంపిస్తున్నారు. త్రిసభ్య కమిటీల సొసైటీల వారీగా ఇలా.... అనంతపురం జిల్లాలోని మామడూరు, తొండపాడు, గుంతకల్లు, పి.కొత్తపల్లి, గార్లదిన్నె, చాగల్లు, యర్రగుంటపల్లి, యాడికి, చాపిరి, గొల్లపల్లి, డి.కొండాపురం సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో చిలమత్తూరు, సోమఘట్ట, బూదిలి, గోరంట్ల, వానవోలు, మహమ్మద్‌బాద్, గొల్లలచెరువు, పీకేవీ పల్లి, టి.సదం, అమరాపురం, మండ్లపల్లి, మడకశిర, ఇస్లాపురం, సోమందేపల్లి, దామాజిపల్లి, కనగానిపల్లి సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.

19న జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల సమావేశం

పోస్టరును విడుదల చేస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం ఈ నెల 19న నిర్వహించాలని నిర్ణయించారు. వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టరును జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య మంగళవారం విడుదల చేశారు. వీసీ మాట్లాడుతూ కళాశాల ఆడిటోరియంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ అనుభవాలు, సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి శోభాబిందు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

'మూడేళ్ల తర్వాత అందరి లెక్కలు తేలుస్తా'

మాట్లాడుతున్న వైకాపా నియోజకవర్గ బాధ్యుడు శైలజానాథ్ తదితరులు

నార్పల, న్యూస్‌టుడే : మూడేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో వైకాపా తరఫున ఎమ్మెల్యేగా గెలుస్తా.. అప్పుడు అందరి లెక్కలు తేలుస్తానని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు శైలజానాథ్ హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి వస్తారన్నారు. మంగళవారం 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వాల్మీకి సామాజిక భవనంలో కార్యక్రమం నిర్వహించడానికి వైకాపా నాయకులు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దేవాలయాల్లో రాజకీయ పార్టీల సమావేశాలు వద్దని సూచించారు. దీంతో శైలజానాథ్ పోలీసులు, తెదేపా నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చేది వైకాపా ప్రభుత్వమే అనే విషయాన్ని పోలీసులు, తెదేపా నాయకులు గుర్తు పెట్టుకోవాలన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని కార్యక్రమాలను ఆపలేరన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరరావు, భాస్కర్, నాగరత్నమ్మ, రఘునాథరెడ్డి, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH STATE WAQF BOARD
(4th Floor, Imdad Ghar Complex,
Near Head Post Office, Vijayawada-1)

F.No. 149/Lease/DM&Rent/ATP/2024, Dated: 15-07-2025

TENDER NOTICE

Sealed tenders are invited from the interested bidder / persons to participate in the bid for utilization of JCNRM (Moulana Abul Kalam) Shadi Khana hall only for Exhibition of Handicrafts and Handlooms purpose situated at Tadipatri (Town & Mandal) Anantapuramu District for a period of Thirty (30) days only from the date of handing over of the premises.

The tender schedule can be obtained from the 0/o A.P.State Waqf Board at Vijayawada during office hours or can be downloaded from the QR code. For further details please contact Mobile No.99493 52388.

Sd/- CHIEF EXECUTIVE OFFICER

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

ఐటీఐలో ప్రవేశానికి గడువు పెంపు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లో రెండో విడత కౌన్సిలింగ్‌కు సంబంధించి దరఖాస్తు గడువును ఈనెల 20 వరకు పెంచినట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రకుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఇతర వివరాలకు 99851 46746 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

పాలిటెక్నిక్‌లో తుదిదశకు అవకాశం

ఉరవకొండ, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం పొందడానికి ప్రభుత్వం తుదిదశ షెడ్యూల్ ఖరారు చేసిందని ఉరవకొండ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశ్రఫ్‌అలీ మంగళవారం పేర్కొన్నారు. గుంతకల్, వజ్రకరూరు, బెళుగుప్ప, కూడేరు విద్యార్థుల కోసం ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

మధ్యవర్తిత్వంపై విస్తృత ప్రచారం

ప్రదర్శనలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గాకల్యాణి తదితరులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: కక్షిదారులు రాజీ మార్గాల్లో వివాదాలు పరిష్కరించుకోవడమే లక్ష్యంతో మధ్యవర్తిత్వంపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని ఉరవకొండ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గాకల్యాణి పేర్కొన్నారు. ఈ అంశంపై మంగళవారం ఆమె న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. కరపత్రాలతో ప్రచారం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజశేఖర ప్రసాద్, ఆదినారాయణరెడ్డి, జయరాజ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా తయారీకి సహకరించండి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: తప్పులేని ఓటరు జాబితా తయారు చేయడానికి అన్ని పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈఆర్వో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ నాగరాజు, ఈడీటీ సుజాత, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

శెట్టూరు సహకార సంఘం అధ్యక్షుడిగా రంగప్ప

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండల సహకార సంఘ కార్యవర్గాన్ని మంగళవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కనుకూరుకు చెందిన రంగప్ప చౌదరి, డైరెక్టర్లుగా చిన్నంపల్లికి చెందిన వెంకటేశులు, లక్ష్మంపల్లికి చెందిన ఖాదర్ వలి ఎన్నికైనట్లు సీఈవో చంద్రశేఖర్ తెలిపారు.

ఖాళీ స్థలాలు.. కాకి లెక్కలు!

➤ రూ.1.09 కోట్ల పన్నుకు వసూలైంది రూ.8.45 లక్షలే ➤ మున్సిపల్ అధికారులు ఉదాసీనత

దుగ్గిలమ్మగుడి వద్ద ఖాళీ స్థలాల్లో పెరిగిన కంపచెట్లు

న్యూస్‌టుడే, రాయదుర్గం

భవిష్యత్తులో స్థలాలకు ధరలు పెరుగుతాయనే ఉద్దేశ్యంతోపాటు స్థిరాస్తి వ్యాపారుల పుణ్యమా విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కొందరు స్థానికంగా స్థలాలు కొనుగోలు చేసి వృథాగా వదిలేస్తున్నారు. దీంతో పట్టణంలో సుమారు మూడు వేల వరకు ఖాళీ స్థలాలున్నాయి. సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది వాటిపై దృష్టి సారించకపోగా.. కాకి లెక్కలతో కాలం గడిపేస్తున్నారు. ఖాళీ స్థలాలకు పన్నులు చెల్లించకపోవడంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడటంతోపాటు ప్రజలు కంప చెట్లు, విష పురుగులు, మురుగు గుంటలతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పెద్దమొత్తంలో ఆదాయానికి గండి

ప్రస్తుతం పట్టణంలోని ఖాళీ స్థలాలకు వేసే పన్ను ద్వారా పురపాలక సంఘానికి రూ.1.09 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా రూ.8.45 లక్షలు మాత్రమే వసూలైంది. ఇంకా రూ.1.01 కోట్లు బకాయిలు మిగిలిపోయాయి. పట్టణంలో అప్రూవల్ లేఅవుట్లు సుమారు 20 వరకు ఉండగా. . అనధికారికంగా 50 ఉన్నాయి. వీటన్నింటిలో 40 శాతం మేర రోడ్లు, రిజర్వు స్థలాలు పోను ఖాళీ స్థలాలకు లెక్కగట్టి పన్నులు వసూలు చేస్తే పురపాలికకు పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంది. గతంలో ఒక లేఅవుట్ వేశాక విడదీసిన ఖాళీ స్థలాలకు పన్నును వాటి యజమానే చెల్లించాల్సి ఉండేది. ప్రస్తుతం ఈ విధానాన్ని అధికారులు గాలికొదిలేశారు. మరోవైపు ప్రతి ఆరు నెలలకు ఖాళీ స్థలాల పన్నులు వసూలు చేయాల్సి ఉండగా... కొందరు సిబ్బంది చేతివాటం వల్ల ఖాళీ స్థలాలకు పన్ను వసూలైన దాఖలాల్లేవు. దీంతో పురపాలికకు రూ.లక్షల్లో నష్టం కలుగుతుంది.

నోటీసులు ఇచ్చి వసూలు చేస్తాం

- వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

పట్టణంలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి వారికి పన్ను నోటీసులు జారీ చేస్తాం. కొందరి చిరునామాలు తెలియవు. స్థలాల సర్వే నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం సాయంతో తెలుసుకుంటాం.

శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరాపై వాగ్వాదం

ఆరోపణలు చేసుకుంటున్న వైకాపా, తెదేపా సభ్యులు

కణేకల్లు: శ్రీరామిరెడ్డి తాగునీటి సమస్య పరిష్కార నిర్ణయంపై వైకాపా, తెదేపా సభ్యులు మండల సభలో పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. ఎంపీపీ వంద్రయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సభలో తాగునీటిపై వాడీవేడీగా చర్చ సాగింది. ఈ పథకం నీరు పంపిణీ కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైకాపా సభ్యులు అధికారులపై మండిపడ్డారు. వైకాపా పాలకులు, గుత్తేదారుల వల్లే నీరు అందడం లేదని తెదేపా ఎంపీటీసీ సభ్యుడు నరేంద్ర చౌదరి పేర్కొనడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంపీడీఓ విజయసింహారెడ్డి నచ్చజెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ సభలో తహసీల్దారు బ్రహ్మయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



5వ వర్ధంతి

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మీరు మా నుండి దూరమై దైవసన్నిధికి చేరి నేటికి 5 సంవత్సరాల కాలం అయిననూ మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ దబ్బిడి చిన్న బోవన్న గారు

మరణం: 16-07-2020 రాయదుర్గం

భార్య: వన్నమ్మ

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

అగ్నిగుండంలో నమాజ్ చేస్తున్న భక్తుడు

శెట్టూరు మండలం యాటకల్లులో పీర్లు..

భక్తిశ్రద్ధలతో మొహర్రం

శెట్టూరు, ఉరవకొండ, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం యాటకల్లులో మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో మొహర్రం నిర్వహించారు. పూలతో పీర్లను అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వీధుల్లో పీర్ల ప్రదర్శన చేపట్టారు.

భక్తితో నమాజ్: ఉరవకొండలోని పదో వార్డులో హసేన్, హుసేన్ పీర్ల చావిడి ఎదుట ఉన్న అగ్నిగుండంలో మంగళవారం వేకువజామున లోక కల్యాణార్థం పట్టణానికి చెందిన షఫీవుల్లా, సాయిప్రసాద్‌లు వేర్వేరుగా నమాజ్ చేశారు. ఈ ఘట్టాన్ని చూడడానికి స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆ తరువాత వారు పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు.

మండల సభ బహిష్కరణ

బొమ్మనహాళ్: ఎంపీటీసీ సభ్యులకు 21 నెలలుగా గౌరవ వేతనం ఇవ్వడం లేదని, తక్షణమే విడుదల చేయాలని మంగళవారం మండల సమావేశాన్ని సభ్యులు బహిష్కరించారు. ఎంపీపీ పద్మ అధ్యక్షతన సభ ప్రారంభం కాగానే ఎంపీటీసీ సభ్యులంతా వాకౌట్ చేశారు. ఈ నిరసనలో ఉప ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ సభ్యులు తిమ్మప్ప, రాజేశ్వరి, చిక్కన్న, వెంకటేశులు, శరణమ్మ మాట్లాడుతూ బకాయిలు చెల్లించేంతవరకు సమావేశానికి హాజరుకామని తెలిపారు. తదుపరి ఎంపీడీవో విజయభాస్కర్, ఈవోపీఆర్‌డీ దాస్, తహసీల్దార్ మునివేలును కలసి వినతి పత్రం ఇచ్చారు. మండల సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ప్రకటించారు.

తాగునీటి సరఫరాపై పర్యవేక్షణ ముఖ్యం

☛ సమ్మె విరమించిన శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు
☛ కలెక్టర్ వినోద్‌కుమార్ వెల్లడి

జిల్లా సచివాలయం, ఉరవకొండ: 'జిల్లాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజవర్గాలకు కీలకమైన శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరాను రోజూ పర్యవేక్షించాలి. ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఇంజినీర్లదే బాధ్యత. పైపులు పగిలిపోతే మరమ్మతు చేయించాల్సింది గుత్తేదారులే. ఇందులో ఏ తేడా వచ్చినా కఠిన చర్యలు తప్పవు'.. అని కలెక్టర్ వినోద్‌కుమార్ ఉద్ఘాటించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లతో భేటీ అయ్యారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మొదటి వారంలో రూ.6 కోట్లు, తాజాగా రూ.3.83 కోట్లను గుత్తేదారుడి ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. దీనికి మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేల చొరవ ఉందని గుర్తు చేశారు. కార్మికులు వంద రోజుల సమ్మె విరమించి. . మంగళవారమే పీఏబీఆర్ జలాశయం నుంచి తాగునీటి సరఫరాలో పాల్గొన్నట్లు వివరించారు.

వందశాతం నమోదు తప్పనిసరి: కంబదూరు సచివాలయ ఉద్యోగుల హాజరు 57 శాతమే నమోదైంది. ప్రతి సచివాలయంలోనూ వందశాతం నమోదు కావాల్సిందేనన్నారు. ఈ నెల 19న స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

కూటమితోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కంబదూరు, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం మరిమేకలపల్లి, గుద్దెళ్ళ, ములకనూరు గ్రామాల్లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'తల్లికి వందనం' పథకానికి మరిమాకులపల్లిలో ఒకే ఇంటిలో అర్హులైన 12 మందిలో 9 మందికి నగదు అందించారు. మిగిలిన ముగ్గురికీ నగదు చేరుతుందన్నారు. ములకనూరుకు చెందిన బీటెక్ విద్యార్థి చైతన్య చదువుకు రూ.50 వేల ఆర్థిక సాయం చేశారు. తెదేపా అబ్జర్వర్ నాగేశ్వర యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకులు శ్రీరాములు, వెంకటేశులు, సురేంద్ర, తిప్పేస్వామి పాల్గొన్నారు.

18న మెగా ఉద్యోగమేళా

కళ్యాణదుర్గం గ్రామీణం: నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అమిలినేని మంగళవారం పేర్కొన్నారు. రెండోసారి ఈనెల 18న ప్రజావేదికలో మెగా ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని కోరారు.

జలజీవన్ పథకం అమలు చేయండి

కళ్యాణదుర్గం గ్రామీణం: ప్రతి ఇంటికి తాగునీరు అందించే 'జలజీవన్ మిషన్ పథకాన్ని' అమలు చేయాలని దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడును కళ్యాణదుర్గం ఎమ్మెల్యే తనయుడు, ఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ యశ్వంత్ మంగళవారం కోరారు.

15వ వర్ధంతి

కీ॥శే॥ పి.తిప్పన్న గారు

Retired I.A.S.

జననం: 03-02-1947 మరణం: 16-07-2010

భార్య: శ్రీదేవి

శ్రీదేవి ఎంటర్ ప్రైజెస్, ప్రొప్రైటర్ ఎన్.క్రిష్ణ

Indane శ్రీదేవి ఎంటర్ ప్రైజెస్

ఏజెన్సీ సిబ్బంది

లక్ష్మిబజార్, రాయదుర్గం, ఫోన్: 08495-252110

కాంగ్రెస్ నేత మృతికి ఎమ్మెల్యే సంతాపం

కళ్యాణదుర్గం గ్రామీణం: పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాల నరేంద్రబాబు(61) అనారోగ్యంతో మృతిచెందగా.. స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతోపాటు పలు పార్టీల నాయకులు, సంఘాల సభ్యులు సంతాపం ప్రకటించారు.

తెదేపాతోనే పట్టణాభివృద్ధి

రాయదుర్గం, న్యూస్‌టుడే: తెదేపాతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని తెలుగు యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్ పేర్కొన్నారు. పట్టణ 7వ వార్డు ఇన్‌ఛార్జి శివ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెదేపా నాయకులు కోదండరాముడు, వెంకటస్వామి నాయుడు, ప్రవీణ్, కిరణ్, రమేష్, కపిల్, వినాయక, దాసరి పత్తి, గోవిందు,శీను, పసుపులేటి నాగరాజులు పాల్గొన్నారు.

అటవీ భూమి పరిశీలన

కణేకల్లు, న్యూస్‌టుడే: వేదవతి హగరిలో నిర్మించనున్న వంతెనకు అటవీ శాఖ భూమి అవసరం కావడంతో డీఎఫ్ఓ విఘ్నేష్‌అప్పారావు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదించి వారి ఆమోదం మేరకు తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. ర.భ డీఈ రవిశంకరరెడ్డి, తహసీల్దారు బ్రహ్మయ్య, గుత్తేదారుడు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ప్రకటన

Boya Vanajakshi W/o B.Surya narayana, D.No: 1-16, B.C.Colony, Golla. Doc No: 1886/2020, Survey No: 335-2, Open Site: Kalyanadurgam.

Boundaries: ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాటు నెం.19, **తూర్పు:** 30 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.13.

పై తెలిపిన వివరాలు గల ప్లాటును కళ్యాణదుర్గం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కళ్యాణదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజుల లోపల కళ్యాణదుర్గం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేట్, కళ్యాణదుర్గం.

ఐక్యతతోనే హక్కుల సాధన

రాయదుర్గం పట్టణం: సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని 'పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్' జిల్లా అధ్యక్షుడు నెహమ్యా పేర్కొన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ కాలనీలో తాలూకా నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. తాలూకా అధ్యక్షుడిగా సురేశ్, ఉపాధ్యక్షులుగా మోషే, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరికృష్ణ, కార్యదర్శిగా దానియేలు, సహాయ కార్యదర్శిగా జాన్సన్, కోశాధికారిగా జాన్ పాల్‌లను ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మార్క్, ఈసీ సభ్యులు జాషువా పాల్గొన్నారు.

26 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం మాకొడికిలో ఇటీవల మొహర్రం సందర్భంగా దళితులపై జరిగిన దాడి ఘటనలో 26 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్‌భూపాల్ మంగళవారం తెలిపారు. ఈ ఘటనలో బాధితులు, దళిత యువకుడు గంగాధర్‌తోపాటు మరికొందరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. మొహర్రం సందర్భంగా ఎస్సీలను పీర్ల వద్దకు రాకుండా అడ్డుకున్న ఘటనలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగిన విషయం తెలిసిందే.

ప్రియురాలు మాట్లాడలేదని యువకుడి ఆత్మహత్య

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రియురాలు ఫోన్ మాట్లాడలేదని మనస్తాపానికి గురైన వజ్రకరూరు మండలం వెంకటంపల్లి తండాకు చెందిన జయపాల్ నాయక్(19) రాజంపేట మండలం మన్నూరులో మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, ANANTAPUR.

H.M.O.P. No. 115/2024

Between:
S.Raju, S/o S.Yerriswamy ... **Petitioner**

And

T.Sindhu, W/o S.Raju, D/o. T.Mallikarjuna ... **Respondent**

NOTICE TO RESPONDENT

To,
T.Sindhu, W/o S.Raju, D/o T.Mallikarjuna, Age: 27, Address: Narasapuram Village, Beluguppa Mandal, Ananthapuram District.

పై నెంబరు హక్కు మంజూరు దావాలోని ప్రతివాది అయిన మీరు హాజరుకై పై కోర్టు వారు 07-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10-30 గంటలకు మీరు పై కోర్టు ఎదుట స్వయంగా గాని లేక న్యాయవాదుల ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియచేయవలెను. మీరు హాజరుకాని యెడల పై హక్కు మంజూరు దావా మీ పరోక్షముగా విచారించబడుతుంది అని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

R.Balaji Naik, Y.Chinnarayudu
Advocates, Ananthapuramu. Cell: 90327800175

చిరుత సంచారంతో భయాందోళన

బెళుగుప్ప, న్యూస్‌టుడే: చిరుత సంచారంతో రైతులు భయందోళనకు గురవుతున్నారు. ఆవులెన్న గ్రామ సమీపంలో రైతులు ఎర్రిస్వామి, దస్తగిరిలు సాగు చేస్తున్న మొక్కజొన్న పైరులో మంగళవారం కూలీలు చిరుతను గుర్తించారు. రెండు వారాలుగా చిరుత సంచారం ఉందని, రాత్రివేళల్లో తోటల్లోకి వెళ్లాలంటే భయంగా ఉందని పలువురు రైతులు వాపోతున్నారు.

ప్రణాళికతో అభివృద్ధికి కృషి

కళ్యాణదుర్గం గ్రామీణం: అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రణాళిక రూపొందించుకుని పంచాయతీల అభివృద్ధికి కృషి చేద్దామని డీఎల్‌డీవో నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఇన్‌ఛార్జి ఎంపీడీవో శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు.

కళ్యాణదుర్గం గ్రామీణం: ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని తహసీల్దారు భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం ఆ శాఖ అధికారులు, ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడారు.

అనుమానితుల ఇళ్లల్లో సోదాలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: మంగళవారం తెల్లవారుజామున ఉరవకొండ పట్టణంలోని పలువురి ఇళ్లలో ఎస్సై జనార్దన్‌నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది సోదాలు నిర్వహించారు. గతంలో గంజాయి రవాణాలో పట్టుబడిన నిందితుల ఇళ్లల్లోనూ తనిఖీలు కొనసాగాయి. మత్తు పదార్థాల అమ్మకానికి స్థానికంగా అవకాశం లేకుండా చూస్తామని ఎస్సై పేర్కొన్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి బిలి వసుంధర గారు
మాజీ సర్పంచ్, కళ్యాణదుర్గం
మరణం: 14-05-2025

కీ॥శే॥ శ్రీ బాల నరేంద్ర బాబు గారు
మాజీ ఉప సర్పంచ్, కళ్యాణదుర్గం
మరణం: 15-07-2025

కళ్యాణదుర్గం మేజర్ గ్రామ పంచాయతి
అభివృద్ధికి ఎనలేని కృషిచేసి
వీరి పరిపాలనలో కళ్యాణదుర్గం
పంచాయతికి గుర్తింపు తెచ్చిన
మహనీయులు. వీరి ఇరువురి
ఆకస్మిక మరణం అందరికీ తీరనిలోటు.
వీరి ఆత్మలకు శాంతి చేకూర్చాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ..
వీరి ఆశయాలు కళ్యాణదుర్గంలో
వీరు చేయాలనుకొని చేయలేకుండా
మిగిలిపోయిన పనులు
అభివృద్ధి చేసి వీరి ప్రజల
ఆశయాలు నెరవేరుస్తామని
తెలియచేస్తూ..
వీరి ఇరువురి
కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ
సానుభూతి
తెలుపుతూ.. మీ..



అమిలినేని సురేంద్రబాబు
శాసనసభ్యులు, కళ్యాణదుర్గం

జాతీయ పాఠశాల భద్రతా దినోత్సవం

• పరిశుభ్రమైన పౌష్టిక ఆహార పదార్థాలు తీసుకోవాలి.
• బోధన అర్హత గల ఉపాధ్యాయులను నియమించాలి.
• ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో కూడిన విద్యను అందించటానికి కృషి చేయాలి

B.విజయకుమారి, MEO, కళ్యాణదుర్గం

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: రైతులు సాధారణ, ఉద్యాన పంటల సాగులో యాజమాన్య పద్ధతులు తెలుసుకోవడం ద్వారా అధిక దిగుబడులు పొందే ఆస్కారం ఉందని జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, వ్యవసాయ శాస్త్రవేత్తలు విజయశంకరబాబు, మాధవీలత, యుగంధర్, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి, వ్యవసాయ ఏడీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఉరవకొండకు చెందిన 'జై కిసాన్ ఫౌండేషన్ సంస్థ' రైతులకు నిర్వహించిన శిక్షణలో వారు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆ సంస్థ అధ్యక్షుడు ఓబులేసు, ఏవో రామకృష్ణుడు, సభ్యులు రజనికుమారి, మనస్వి, చరణ్, లావణ్య, నిరంజన్‌గౌడ్, బసవరాజు పాల్గొన్నారు.

ఉరవకొండ: వేరుసెనగలో వేరు, కాండం కుళ్లు తెగుళ్లను నివారించుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధ్యం అవుతుందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త విజయశంకర్‌బాబు, శాస్త్రవేత్త మాధవిలత, ఉరవకొండ వ్యవసాయ ఏడీ సత్యనారాయణ పేర్కొన్నారు.

జాతీయ పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవం

❖ పాఠశాలల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
❖ మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లలపట్ల జాగ్రత్త అవసరం.
❖ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతిపాఠశాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.

శుభాకాంక్షలతో.. ఇట్లు

ఇమ్మానుయేల్ స్కూల్

H.D.P. Road, Head Post Office దగ్గర, కళ్యాణదుర్గం.

కరస్పాండెంట్: కె.ద్రోణతిమ్మ

అదృశ్యమైన విద్యార్థి ఆచూకీ లభ్యం

కణేకల్లు, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాల నుంచి సోమవారం అదృశ్యమైన 6వ తరగతి విద్యార్థి ఆచూకీ మంగళవారం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కళ్యాణదుర్గం పోలీసులు విద్యార్థిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని ప్రిన్సిపల్ వెంకటనాయుడు తెలిపారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

వైభవంగా గంగమ్మ జాతర

గార్లదిన్నె, గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కల్లూరు అగ్రహారం గ్రామ సమీపంలో వెలసిన గంగమ్మ జాతర రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య హాజరయ్యారు. అన్ని పంచాయతీలకు కూడిన 'దోబీఘాట్' ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి నాగన్న, కల్లూరు రజక సంఘం నాయకులు రుద్ర, పుల్లన్న, రామాంజనేయులు, వెంకటేశు, రాజు, కృష్ణా, పాండు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్థులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని లక్షుంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసిన ప్రధానోపాధ్యాయుడు హరినాథ్, ఉపాధ్యాయులు నాగరాజు, ఆదినారాయణ, చంద్రమౌళి, శ్రీనాథ్, వెంకటరామిరెడ్డి, విజయ్, అంజనేయులు, సురేశ్‌బాబు, సుజాత తదితరులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషాచలం, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు పిల్లలకు అందించిన విద్యాబోధన గురించి గ్రామస్థులు ప్రత్యేకంగా కొనియాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: శింగనమల మండలం అలంకరాయునిపేట గ్రామంలో పాఠశాల గదులు శిథిలమవుతున్నాయి. - నాగేంద్ర
సమాధానం: నూతన గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరవగానే పనులు చేపడతాం. - నరసింహరాజు, మండల విద్యాధికారి, శింగనమల
సమస్య: శింగనమల ఎస్సీ కాలనీలో తాగునీరు సరిగా రావడం లేదు. - కాంతమ్మ
సమాధానం: త్వరలోనే సమస్యను తీరుస్తాం. - భాస్కర్, ఎంపీడీవో - న్యూస్‌టుడే, శింగనమల
సమస్య: గుంతకల్లులోని ఆలూరు రోడ్డు, ప్రశాంతి నగర్ కాలనీలో శివాలయం వెనకాల డ్రైనేజీ శుభ్రం చేయడం లేదు. - లక్ష్మీ
సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. - చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

మురుగు కాలువల్లో తాగునీటి గొట్టాలు

● శుద్ధజలం సరఫరాకు ఆటంకాలు ● తరచూ లీకేజీలతో ఇబ్బందులు

కసాపురం రోడ్డు పక్కన మురుగు కాలువలో తాగునీటి ప్రధాన పైప్‌లైను

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లులో తాగునీటి పైపులైన్లు ఎక్కువ సంఖ్యలో మురుగు కాలువల గుండా ఏర్పాటు చేయడంతో తరచూ మురుగు, వర్షంనీరు వాటిల్లోకి వెళ్తోంది. ఫలితంగా కుళాయిలకు వచ్చే తాగునీరు రంగుమారి కలుషితమై వస్తోందని జనం ఆరోపిస్తున్నారు. కొన్ని సమయాల్లో పాత గొట్టాలు దెబ్బతిని నీరు లీకేజీ అవుతోంది. మున్సిపాలిటీలో 30 ఏళ్ల కిందట వేసిన పైపులైన్లే నేటికీ ఉన్నాయి. అవన్నీ దాదాపు దెబ్బతిన్నాయి.

పటిష్ఠమైన చర్యలు అవసరం

గుంతకల్లు మున్సిపాలిటీలో దాదాపు 250 కి.మీ.ల పొడవైన తాగునీటి పైపులున్నాయి. పట్టణంలో 40 వేల వరకు ప్రైవేట్ కుళాయిలున్నాయి. గతంలో తక్కువ వెడల్పు ఉన్న పైపులు ఏర్పాటు చేశారు. జనాభా పెరగడంతో నీటి అవసరాలూ పెరిగాయి. నీటి అవసరాలను తీర్చడానికి ఎక్కువ వెడల్పు ఉన్న పైపులను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పుడున్న పైపులు సగం వరకు నీటి ఒత్తిడికి తట్టుకోలేక లీకేజీ అవుతున్నాయి. ఇక ఎస్‌ఎస్ ట్యాంకుల నుంచి వచ్చే నీటిని శుభ్రం చేయడానికి ఉన్న రెండు శుద్ధజల ప్లాంట్లలో ఒకటి చాలా ఏళ్లనాటిది. దీన్ని 35 ఏళ్ల కిందట ఏర్పాటు చేశారు. ఇది సక్రమంగా నీటిని శుభ్రం చేయడం లేదు.

● అమృత్ పథకం కింద రూ.8 కోట్లతో చేపట్టిన శుద్ధజల ప్లాంట్ పనుల విషయంలో మున్సిపాలిటీ, గుత్తేదారుకు మధ్య వివాదం నడిచింది. ఫలితంగా ఆయా పనులు ఐదేళ్ల కిందటే ఆగిపోయాయి. సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చొరవచూపడం లేదన్న విమర్శలున్నాయి. ప్లాంట్ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు శుద్ధజలం అందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

సమస్య పరిష్కారానికి కృషి

పట్టణంలో ఎక్కడైతే మురుగు కాలువల్లో తాగునీటి పైపులు వెళుతున్నాయో వాటిని అక్కడి నుంచి తొలగిస్తున్నాం. ఇప్పటికే ఇళ్లకు చెందిన కుళాయిల పైపులు మురుగు కాలువల్లో ఉంటే వాటిని తొలగించి వేరొక మార్గంలో వేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని యజమానులకు నోటీసులు ఇవ్వాలనుకుంటున్నాం. ఎప్పటికప్పుడు సమస్యల్ని పరిష్కరించి ప్రజలకు మంచి నీరు సరఫరా అయ్యే విధంగా చూస్తాం.

- ఇంతియాజ్, మున్సిపల్ ఈఈ

'18న తాడిపత్రిలో జరిగే సమావేశానికి హాజరవుతాం'

అనంత నగరపాలక: ఈ నెల 18న తాడిపత్రిలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వైకాపా నేతలు స్పష్టం చేశారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 'వైకాపా.. పీపుల్స్ వార్, ఎల్‌టీటీఈలాగా' నేరప్రవృత్తి కలిగిన పార్టీలని కూటమి నేతలు చేస్తున్న వాద పార్టీలు కావని రాజ్యాంగం, చట్టం, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైంది. 2019లో 151 ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలు గెలిచిన పార్టీ, రాష్ట్రంలో ఎక్కడైనా, ఎప్పుడైనా మీటింగ్ పెట్టుకోవడానికి హక్కు ఉన్నా ఆ హక్కును కాలరాయడం అన్యాయం అన్నది తగదు. గుడివాడలో కొడాలి నానిని, తాడిపత్రిలో పెద్దారెడ్డిని కూటమి పార్టీ ఇబ్బంది పెడుతోంది. 'పెద్దారెడ్డిని అడ్డుకోవడం మంచిది కాదు' అని గోరంట్ల మాధవ్ హెచ్చరించారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి దుతూ.. మంగళవారం తాడిపత్రిలో జరగాల్సిన రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో సమావేశాన్ని వాయిదా వేశామన్నారు. తాడిపత్రిలో జరిగే సమావేశానికి మంత్రులు వస్తుండటంతో వాయిదా వేయాలని పోలీసులు పార్టీ కోరారని, ఈనెల 18న సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఆర్డీటీని కాపాడుకుందాం

దీక్షలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

పామిడి, న్యూస్‌టుడే: పామిడిలోని అంబేడ్కర్ కూడలిలో ఐక్య మాదిగ సమాజ్ అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన 100 గంటల రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా మంగళవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ పోరం నాయకులు రామాంజనేయులు, బీటీఎస్ ఓబులేసు, ఎంఎస్‌ఎఫ్ నగేశ్, శివశంకర్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి దోహదం పడుతున్న ఆర్డీటీని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మి, సూర్యనారాయణ, కేశవ, శంకర్ తదితరులు రిలే దీక్షలో పాల్గొన్నారు. అనంతరం తహసీల్దారు షర్మిలకు వినతిపత్రం అందజేశారు.

ఘనంగా పామిడమ్మ తిరునాల

అలంకరణలో పామిడమ్మ

పామిడి, న్యూస్‌టుడే: పామిడిలో ప్రసిద్ధి గాంచిన పామిడమ్మ తిరునాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున నుంచి భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి హారతులు పట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

● పామిడమ్మ ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ లు ఆలయ కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువా, పూలమాలలతో సత్కరించారు.

'సంక్షేమ పథకాల్లో కోతలు'

శింగనమల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో కోతలు విధిస్తోందని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు శైలజానాథ్ పేర్కొన్నారు. స్థానిక కల్యాణ మండపంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేదలు సంతోషంగా ఉన్నారన్నారు. చంద్రబాబు వచ్చిన తర్వాత పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన స్తంభాలు సరిచేశారు

స్పందనకు వందనం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని మిడుతూరుకు వెళ్లే రహదారి పొలాల్లో ఒరిగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభాలపై గత నెల 22న 'ఈనాడు'లో 'స్తంభాలు ఒరిగిపోతున్నా పట్టదా' అనే శీర్షికతో చిత్ర వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. మండల విద్యుత్తు ఏఈ షేక్ఉద్దీన్ స్పందించి ఒరిగిపోయిన స్తంభాలు సరిచేసి రైతులకు ఇబ్బందులు తప్పించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సీబీ రోడ్డు, యల్లనూరు రోడ్డు, పుట్లూరు రోడ్డు, బస్టాండు సమీపంలో ఉన్న పలు దుకాణాల్లో వారు తనిఖీలు చేశారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, ఎరువుల నాణ్యత, కాలపరిమితి వంటివి పరిశీలించారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ కమిషనర్ నుంచి ఏడీఏ సాలురెడ్డి, విజిలెన్స్ ఎస్ఐ నరేంద్ర భూపతి, తాడిపత్రి ఏడీఏ రవి, ఏవో అంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కసరత్తు

మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

యాడికి, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వివిధ రకాల వినతులపై మంగళవారం గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు ఆరా తీశారు. స్థానిక రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోని వాటిపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వెంటనే క్షేత్రస్థాయిలోకి వెళ్లి బాధితుల సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్‌ఐ కిష్టప్ప, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిందే!

వంటా వార్పు చేస్తున్న మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో పనిచేసే ఇంజినీరింగ్ కార్మికులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనులు చేస్తున్నా ఎటువంటి భద్రత లేకుండా పోయిందన్నారు. పలువురు సీఐటీయూ, మున్సిపల్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న భాజపా నాయకులు

భాజపాతోనే దేశాభివృద్ధి సాధ్యం

తాడిపత్రి, న్యూస్‌టుడే: భాజపాతోనే దేశాభివృద్ధి సాధ్యమని భాజపా నాయకులు పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భాజపా నాయకులు అంజనేయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్తలకు రిమాండ్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో తెదేపా కార్యకర్తలపై దాడి చేసిన గాయపరిచిన ఘటనలో 8 మంది వైకాపా కార్యకర్తలను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పుల్లయ్య తెలిపారు. ఈ నెల 9న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న తెదేపా కార్యకర్తలపై 8 మంది వైకాపా కార్యకర్తలు కర్రలతో దాడిచేశారు. ఈ ఘటనలో ఏడుగురు తెదేపా కార్యకర్తలు గాయపడ్డారు. దాడికి పాల్పడిన నిందితులను మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించామని సీఐ పుల్లయ్య 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఎంఈవోల చరవాణులు ధ్వంసం

గార్లదిన్నె, గ్రామీణం, గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పాతకల్లూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న నరసింహులు, అతని కుమారుడు విశ్వనాథ్ తమ చరవాణులు ధ్వంసం చేశారని ఎంఈవోలు చంద్రానాయక్, వెంకటరమణ నాయక్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ప్రధానోపాధ్యాయుడు నరసింహులు ఇంక్రిమెంట్ విషయమై కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఇదివరకు ఎంఈవోలు ప్రధానోపాధ్యాయుని పనితీరు, రికార్డులు సరిగా లేవని షోకాజ్ నోటీసు అందజేశారు. మంగళవారం మరోసారి షోకాజ్ నోటీసు అందజేయడానికి వెళ్లిన ఎంఈవోలతో ప్రధానోపాధ్యాయుడు, అతని కుమారుడి మధ్య వాదనలు జరిగాయి. అనంతరం తీవ్రస్థాయికి చేరింది. ఈక్రమంలో ఆవేశం తట్టుకోలేక విశ్వనాథ్ ఎంఈవోల చరవాణులను బలవంతంగా తీసుకొని ధ్వంసం చేశారని బాధితులు తెలిపారు. తమపై చేసిన దౌర్జన్యంపై బాధితులు పోలీసులను ఆశ్రయించి, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ మేరకు తండ్రీకుమారులపై కేసు నమోదు చేశామని పోలీసులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వంకపై వంతెన నిర్మించండి

మండలంలోని లోలూరు- ఆకులేడు గ్రామాల మధ్య ఉన్న వంక ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డుకు మధ్యలో ఉన్న వంక లోతుగా ఉండటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ వంతెన నిర్మాణం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, శింగనమల

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. రక్షణ కంచె లేకపోవడంతో పాటు పూజాలు తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మూగ జీవాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఎన్నిసార్లు సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్తుశాఖ ఏఈ నరసింహులుకు వివరణ కోరగా సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, పెద్దపప్పూరు

ప్రహరీ కూలినా పట్టించుకోరా?

పెద్దవడుగూరు మండల తహసీల్దారు కార్యాలయ ప్రహరీ కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. సుమారు వందమీటర్ల మేరకు కూలిపోవడంతో ప్రస్తుతం మూగజీవాలకు పోవటానికి మందుబాబులకు చేరి పరిసరాల్లో ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

టీపీఆర్ ట్రస్ట్ అధినేత మృతికి సంతాపం

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: టీపీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు తలారి పరశురాముడు మృతికి మంగళవారం పలువురు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, భాజపా నాయకులు విజయభాస్కర్, తెదేపా నాయకుడు ముప్పూరు తిమ్మప్ప, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్‌కుమార్ గౌడ్, సీనియర్ నాయకుడు ముక్కన్న గారి రామాంజనేయులు, మన్మథన్ ఉన్నారు.

'అక్రమ అరెస్టులు ఆపండి'

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: చెన్నంపల్లిలో తెదేపా, వైకాపా కార్యకర్తల మధ్య జరిగిన గొడవ విషయంలో అక్రమ అరెస్టులు ఆపాలని వైకాపా శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజానాథ్ పోలీసు అధికారులను కోరారు. బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆయన డీఎస్పీ వెంకటేశులు, సీఐ పుల్లయ్యలతో మాట్లాడారు. డీఎస్పీ వెంకటేశులుతో మాట్లాడుతూ చట్ట ప్రకారమే వ్యవహరిస్తాం, ఎవరిపై అక్రమ అరెస్టులు ఉండబోవని స్పష్టం చేశారు.

భర్తపై వేధింపుల కేసు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని రజాపురానికి చెందిన నారాయణస్వామిపై భార్యను వేధించిన కేసులో పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. గొందిపల్లికి చెందిన నాగమణికి రజాపురానికి చెందిన నారాయణస్వామితో ప్రేమ వివాహం జరిగింది. నారాయణస్వామి ఆమెతో కొంత కాలం పాటు సఖ్యతగా కాపురం చేశాడు. తన ఇంటికి తీసుకెళ్లగా అక్కడ అత్తమామలు ఆడపడుచులు వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. వేధింపులతోపాటు గృహ హింసకు పాల్పడుతున్నట్లు ఆమె ఆరోపించారు. ఈక్రమంలో భర్తపై కేసు నమోదు చేశారు.

నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం : ఎమ్మెల్యే

విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, అధికారులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వీరాపురం గ్రామం వద్ద 33/11 కేవీ సామర్థ్యంతో నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. గుత్తి డీఈ పద్మనాభ పిళ్లై, తాడిపత్రి ఏడీఈ ప్రభాకర్‌రావు, ఏఈలు రవిశంకర్, వీరాంజనేయరెడ్డి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయండి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: సమయానికి పనులు పూర్తి చేసినప్పుడే రైతులకు ఫలితం ఉంటుందని, అప్పుడే రైతులకు అందించే సాగునీటి కేటాయింపులు సక్రమంగా అందించేలా చూడాలని హెచ్చెల్సీ అధికారులను ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి సూచించారు. మండలం అధికారికంగా యాడికి మండలంలోని సరఫరా అయ్యే ప్రధాన కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయా పనులను ఎమ్మెల్యే సొంత నిధులతో చేపట్టడం విశేషం. ఆయన వెంట తెదేపా పెద్దవడుగూరు, యాడికి మండలాల కన్వీనర్లు కేశవరెడ్డి, దివాకరరెడ్డి, గంగరాజు, బాలిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, హరినాథరెడ్డి, చిరంజీవులు, వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి శరత్, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో అధ్యక్షుడిగా శివశంకర్ యాదవ్

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: తొండపాడు సింగిల్ విండో అధ్యక్షుడిగా గొందిపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ యాదవ్ ఎంపికయ్యారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సహకార సంఘాల సొసైటీలకు త్రిసభ్య కమిటీల పాలకవర్గాలను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, స్థానిక నాయకులకు శివశంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మజ్దూర్ యూనియన్ జయకేతనం

నయబ్‌రసూల్

గుత్తి: గుత్తిలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకవర్గం ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ జయకేతనం ఎగరవేసింది. సంఘ్, ఎస్సీ ఆర్‌ఎంయూ పోటాపోటీగా ఎన్నికల్లో తలపడ్డాయి. మంగళవారం పోలింగ్ నిర్వహించారు. కార్యదర్శిగా నయబ్‌రసూల్, సహాయ కార్యదర్శిగా విజయకుమార్, కోశాధికారిగా కృష్ణ ఎన్నికయ్యారు. మొత్తం 790 ఓటర్లు ఉండగా 747 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. హోరాహోరీగా జరిగిన పోరులో ఆరుగురు డైరెక్టర్లతోపాటు పాలకవర్గం అంతా మజ్దూర్‌యూనియన్ కైవసం చేసుకుంది. రాత్రి ఫలితాలు రావడంతో విజయోత్సవాన్ని నిర్వహించారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకవర్గానికి ఎన్నుకున్నందుకు ఓటర్లకు నయబ్ రసూల్ కృతజ్ఞతలు తెలిపారు. విజయం అందరిది అన్నారు. అనంతరం సంబరాల్లో పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని జగన్ దివాలా తీయించారు'

గుత్తి: ప్రజలకు కరపత్రాలు ఇస్తున్న వెంకటశివుడుయాదవ్

గుత్తి, న్యూస్‌టుడే: జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ ఆరోపించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. మంగళవారం గుత్తిలోని 17వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రగతిని ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు.నాయకులు ఎంకే చౌదరి, రంగస్వామి, రామాల్, సురేశ్ గౌడ్, శీనా తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే ప్రజాసంక్షేమం

పామిడి, న్యూస్‌టుడే: తెదేపాతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మంగళవారం పామిడిలోని 9, 13వ వార్డుల్లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయనతో పాటు యువనేత పామిడి, గుత్తి మండలాల బాధ్యుడు గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.

కౌలు రైతులకు సాగు హక్కు పత్రాలు

కౌలు రైతులతో జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: గ్రామాల్లో భూములు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న వారు రైతు సేవా కేంద్రాల్లో పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం కొర్రపాడు గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ నెలాఖరు లోపు రైతులు బ్యాంకు ఖాతాల్లో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేస్తామన్నారు. అనంతరం పంట పొలాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్యాంప్రసాద్‌రెడ్డి, పశువైద్యులు గోవిందరాజులు, రైతుసేవా కేంద్రం సిబ్బంది రమాకాంత్, చంద్రశేఖర్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ పాఠశాల భద్రతా దినోత్సవం
• పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
• సిసికెమెరా నిఘాలో నడుపబడుచున్న స్కూల్.
• మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన.
• విద్యార్థుల కొరకు విశాలమైన ఆట స్థలము గలదు.
• విద్యార్థులకు మా పాఠశాల యందు ప్రత్యేక శిక్షణ అబాకస్, కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీషు, సైన్స్ ల్యాబ్ సౌకర్యం కలదు.
• ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు అందిస్తున్న పాఠశాల.
• చిన్నపిల్లల నిమిత్తం విద్యార్థులకు Pre KG, LKG, UKG పిల్లలను ప్రత్యేక శ్రద్ధ కనబరచుటకు ఆయాలు గలరు.
కార్మెల్ జ్యోతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్
గుత్తి రోడ్డు, గుంతకల్లు
9502154343, 9441583020

జాతీయ పాఠశాల భద్రతా, ఆరోగ్య దినోత్సవం
★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
★ మధ్యాహ్నభోజన సమయంలో చిన్నపిల్లలపట్ల జాగ్రత్త అవసరం
★ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.
★ శిథిల భవనములో విద్యాభ్యాసం ప్రాణాంతక ప్రమాదాలకు మూలం
జాతీయ పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీ సరస్వతి విద్యామందిరం
గుత్తి రోడ్, గుంతకల్లు

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

ఆత్మకూరు మండలం మదిగుబ్బలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని మదిగుబ్బ గ్రామంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా పాలనలో రీసర్వే పేరుతో భూ సమస్యలను సృష్టించారన్నారు. ఎమ్మెల్యే గ్రామస్థులు తమ పొలాల్లోకి వైకాపా నాయకులు దారి లేకుండా చేశారంటూ విన్నవించారు. రెవెన్యూ అధికారులతో చర్చించి భూ సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. అనంతరం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి ఆరాతీసి వాటిని యాప్‌లో నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే అనేక హామీలను నెరవేర్చామని త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తుందన్నారు. అనంతరం ఆత్మకూరు మండలానికి చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ లేదని గ్రామస్థులు విన్నవించగా వెంటనే నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి పాల్గొన్నారు.

తాగునీరు వృథా పట్టదా?

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీరు వృథా అవుతోంది. నీటిని మళ్లించే వాల్వు వద్ద లీకేజీలు ఏర్పడి నీరు మొత్తం వృథా అవుతూ కలుషితం అవుతోంది. పరిసర ప్రాంతం అంతా బురదమయంగా మారి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. నీరు లీకేజీ లేకుండా చూడాల్సిన అధికారులు పట్టించుకోవటంలేదు. పెద్ద ఎత్తున నీరు వృథా అవుతున్న చోట మరమ్మతులు చేస్తున్నారుగానీ.. చిన్న చిన్న లీకేజీలను పట్టించుకోవట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

లక్ష్మీనగర్‌లోని నాగులకట్ట నుంచి రాంనగర్‌కు వెళ్లే ప్రధాన దారిలో తాగునీరు నిత్యం వృథా అవుతోంది. ఉదయం, సాయంత్రం రోడ్డుపై రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. ఈ దారిలో నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో పందులు సంచరిస్తున్నాయి.

మూడో రోడ్డు నాలుగో క్రాస్‌లో కొన్ని నెలలుగా తాగునీరు వృథా సమస్య ఉంది. ఉదయం, సాయంత్రం నీరు వదిలిన సమయాల్లో నీరు లీకేజీ అవుతూ దారి మొత్తం బురదమయంగా మారుతోంది. సమస్యను పరిష్కరించాలని అనేక మార్లు నగర పాలిక కార్మికులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.

యువత శక్తివంతంగా తయారవ్వాలి

ఆత్మకూరు: ఉద్యోగాల కోసమే కాకుండా అనేక రంగాల్లో రాణిస్తూ యువత శక్తివంతంగా తయారవ్వాలని డీవీఈవో వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని నిర్వహించారు. మెరుగైన జీవనోపాధి కోసం యువత అనేక మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఉద్యోగం కోసం వెతుకుతూ జీవితాన్ని వృథా చేసుకోకుండా తమలో ఉన్న నైపుణ్యతను గుర్తించి ముందుకు సాగాలన్నారు. నిరుద్యోగుల శాతం పెరుగుతున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నాయన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు క్విజ్, రోల్‌ప్లే, చిత్రలేఖన పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు.

తాగునీటి సరఫరాపై పర్యవేక్షణ ముఖ్యం

సమ్మె విరమించిన శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'జిల్లాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజవర్గాలకు కీలకమైన శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరాను రోజూ పర్యవేక్షించాలి. ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఇంజినీర్లదే బాధ్యత. పైపులు పగిలిపోతే మరమ్మతు చేయించాల్సింది గుత్తేదారులే. ఇందులో ఏ తేడా వచ్చినా కఠిన చర్యలు తప్పవు'.. అని కలెక్టర్ వినోద్‌కుమార్ ఉద్ఘాటించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లతో భేటీ అయ్యారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మొదటి వారంలో రూ.6 కోట్లు, తాజాగా రూ.3.83 కోట్లను గుత్తేదారుడి ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. దీనికి మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేల చొరవ ఉందని గుర్తు చేశారు. కార్మికులు వంద రోజుల సమ్మె విరమించి.. మంగళవారమే పీఏబీఆర్ జలాశయం నుంచి తాగునీటి సరఫరాలో పాల్గొన్నట్లు వివరించారు.

పీ-4 భాగస్వాములవుదాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 బంగారు కుటుంబాలను(పేదలు) దత్తత తీసుకునే కార్యక్రమంలో భాగస్వాములవుదామని కలెక్టర్ అన్నారు. తన కార్యాలయంలో అన్ని కేడర్ల ఉద్యోగులు, అధికారులతో దృశ్య సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామ, మండల అధికారి తమ పరిధిలో కుటుంబాలను దత్తత తీసుకోవాలని సూచించారు. రోజూ 3 వేల కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి కావాలన్నారు. వైద్యులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు.. ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ● కంబదూరులో సచివాలయ ఉద్యోగుల హాజరు 57 శాతమే నమోదైంది. ప్రతి సచివాలయంలోనూ వందశాతం నమోదు కావాల్సిందేనన్నారు. ఈ నెల 19న స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

యువత నైపుణ్యాలకు పదునుపెట్టాలి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: యువతలో దాగున్న నైపుణ్యాలకు పదునుపెట్టి కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త జి.మమత పిలుపునిచ్చారు. దేశంలోని యువతలో ప్రతిభా పాటవాలు ఉన్నాయని ప్రోత్సాహం లేక కుమరుగవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని మై భారత్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రోగ్రాం ఇన్‌ఛార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, స్కిల్‌ఫండ్ ఇండియా ప్రాజెక్టు మేనేజరు ఎం.అరవింద్, మై భారత్ రాష్ట్ర సమన్వయకర్త బి.భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్‌కుమార్, జయమారుతి పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సౌకర్యాలు ఇంటిని తలపించాలి

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో సౌకర్యాలు ఇంటిని మరిపించే విధంగా ఉండాలని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల అధికారులతో సమావేశం నిర్వహించారు. డీడీ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేసినా ఇంకా పూర్తి చేయలేదన్నారు. వసతి గృహాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని సూచించారు.

గ్రామస్థాయిలో అవసరాలపై ప్రణాళికలుండాలి

అనంత సంక్షేమం: గ్రామ స్థాయిలో మహిళలతో పాటు గ్రామానికి సంబంధించిన అంశాలన్నింటినీ ప్రణాళిక రూపంలో సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ పీడీ శైలజ పేర్కొన్నారు. మంగళవారం శిక్షణ సాంకేతిక అభివృద్ధి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి సంబంధించి అవసరాలు ఏం ఉన్నాయో వాటిని అంతా గుర్తించాలి అన్నారు. వ్యక్తిగత వివరాలన్నీ క్రోడీకరించాలన్నారు. అన్నీ ఫ్లాన్ చేసి కొంటే వివరాలన్నీ గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్‌లోకి అనుసంధానం చేస్తారన్నారు. ప్రణాళిక సిద్ధం చేసిన ప్రకారం నిధులు విడుదల చేస్తారన్నారు. ఇప్పటికే శిక్షణ పొందిన ఏపీఎంలు, సీసీలు మండలాలకు వెళ్లి గ్రామ సంఘాల లీడర్లకు, యానిమేటర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

సంస్థాగత శిక్షణకు జేసీ

జిల్లా సచివాలయం: మూడు రోజుల సంస్థాగత శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి జాయింట్ కలెక్టర్ (జేసీ) శివనారాయణ శర్మ మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈనెల 16 నుంచి 18 దాకా ఉత్తరాఖండ్ రాష్ట్రం ముస్సోరీలో ఉన్న లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ శిక్షణ-పరిపాలన అకాడమీలో జరిగే 'భూ సేకరణ-మౌలిక సదుపాయాలు' అన్న అంశంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ అనంతరం ఈ నెల 19న విధుల్లో చేరనున్నారు.

బాలిక అదృశ్యం

అనంత నేరవార్తలు: నగరంలోని రంగస్వామినగర్‌కు చెందిన ఓ బాలిక అదృశ్యమైంది. సోమవారం రాత్రి స్థానికంగా పీర్లను చూసి వస్తానని ఇంటి నుంచి వెళ్లింది. తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు స్థానికంగా గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో వారు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

'వైకాపా మాటలు ప్రజలు నమ్మరు'

కమలానగర్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని తెదేపా నేత సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. మంగళవారం శ్రీనివాస్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వైకాపా మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

పేదలకు అన్నదానం

కమలానగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రజాభివృద్ధి కోసం పోరాటం చేసిన నాయకుడు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు.

అడ్డుకున్నా అభివృద్ధి ఆగదు

రంగస్వామినగర్‌లో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, మహిళానాయకురాళ్లు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : నగరంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్నా నగర మేయర్ వసీం అడ్డుపడదంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంగళవారం నగరంలోని రంగస్వామినగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు-తెదేపా ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. వంతెన శిథిలమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ● మేయర్‌కు మెదడు పనిచేయడం లేదని మాటలుగా విమర్శించారు. నగరపాలకలో 45 మంది కార్పొరేటర్లు ఉన్నారని, కౌన్సిల్ తీర్మానం చేయాలంటూ మేయర్ దాటవేసే మాటలు మాట్లాడుతున్నారన్నారు. మరోవైపు జీవో నంబరు 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం అనంతపురం అర్బన్ క్యాంపు కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన చేపట్టి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

కార్మికుల సమ్మె మరింత ఉద్ధృతం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరపాలక కార్మికుల సమ్మె మరింత ఉద్ధృతం కాబోతోంది. సీఐటీయూ అనుబంధ సంఘం మున్సిపల్ వర్కర్స్ ఇంజినీరింగ్ కార్మికులు గత మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. బుధవారం నుంచి పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలోకి వెళుతుండటంతో పారిశుద్ధ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. సమ్మెలో భాగంగా మంగళవారం ఇంజినీరింగ్ కార్మికులు నగరపాలక వద్ద పలు రూపాల్లో నిరసనలు చేశారు. నగరంలో కార్మికులు ప్రదర్శన చేశారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. జీఓ నంబరు 36ప్రకారం రూ.21వేల నుంచి రూ.24500 వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. పదవీ విరమణ పొందిన సౌకర్యాలు, మృతి చెందిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని, 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు పెంచాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న సమస్యలను నగర కమిషనరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థాయిలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. నేతలు గోపాల్, వెంకటనారాయణ, నాగరాజు, సంజీవరాయుడు, మురళి, పోతులయ్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య: పాతూరు వంతెన సమీపంలో రమణ, రమేష్ థియేటర్‌కు వెళ్లే ప్రాంతంలో మురుగు కాలువ మీద బండలు తీసి వాటిని సక్రమంగా వేయలేదు. - ఆనంద్

సమాధానం: సక్రమంగా వేసి అక్కడ ఉన్న వ్యర్థాలను తొలగిస్తాం.

సమస్య: భవానీనగర్ కూడలి రోశయ్య విగ్రహం వద్ద ఆవులు రోడ్డుపై అడ్డంగా ఉంటున్నాయి. -నారాయణస్వామి

సమాధానం: ఆవులను రోడ్డు మీదకు వదిలి అసౌకర్యాన్ని కల్గిస్తే వాటిని గోశాలకు తరలిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఎంహెచ్ఓ రంగస్వామి సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, అశోక్‌నగర్

'18న తాడిపత్రిలో జరిగే సమావేశానికి హాజరవుతాం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఈనెల 18న తాడిపత్రిలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వైకాపా నేతలు స్పష్టం చేశారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి నివాసంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వైకాపా.. పీపుల్స్ వార్, ఎల్‌టీటీఈలాగా తీవ్రవాద పార్టీలు కావని రాజ్యాంగ, చట్ట, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైనది. 2019లో 151 ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలు గెలిచిన పార్టీ. రాష్ట్రంలో ఎక్కడైనా, ఎప్పుడైనా మీటింగ్ పెట్టుకోవడానికి హక్కు ఉన్నా ఆ హక్కును కాలరాయడం తగదు. గుడివాడలో కొడాలి నానిని, తాడిపత్రిలో పెద్దారెడ్డిని కూటమి పార్టీ ఇబ్బంది పెడుతోంది. పెద్దారెడ్డిని అడ్డుకోవడం మంచిది కాదు' అని గోరంట్ల మాధవ్ హెచ్చరించారు. పెద్దారెడ్డి మాట్లాడుతూ.. మంగళవారం తాడిపత్రిలో జరగాల్సిన రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో సమావేశాన్ని వాయిదా వేశామన్నారు.

నేటి నుంచి పారాయణ శిక్షణ తరగతులు

అనంత సాంస్కృతికం: నగరంలోని అశోక్‌నగర్ సత్యదేవాలయంలో ఈనెల 16 నుంచి 31 వరకు శ్రీమహాలక్ష్మి మాత కటాక్షంనకు సంబంధించి వేదమంత్రాలు, పారాయణ శిక్షణ తరగతులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. నిత్యం రెండు బ్యాచులుగా (ఉదయం 7కు, సాయంత్రం 5 గంటలకు) రామకృష్ణ వివేకానంద శిష్య పరంపర అర్చనానంద స్వామి శిక్షణనిస్తారు.

విమర్శలకు తావులేకుండా బయోమైనింగ్

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కమిషనరు బాలస్వామి, ఇంజినీరింగ్ అధికారులు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : డంపింగ్ యార్డులో చెత్తను బయోమైనింగ్ చేసే ప్రక్రియలో పొరపాట్లు, విమర్శలకు తావు లేకుండా చేపడతామని కమిషనరు బాలస్వామి స్పష్టం చేశారు. ఈనెల 10న 'అయోమయంగా బయోమైనింగ్!' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి కమిషనరు బాలస్వామి స్పందించారు. ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. కొత్త చెత్తను ఓ వైపు వేసి, కొత్త చెత్తను బయోమైనింగ్ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఎంత చెత్త ఉంది రోజుకు ఎంత బయోమైనింగ్ చేస్తున్నారు అన్న వివరాలన్నీ డ్రోన్ కెమెరాలు, సాంకేతిక అంశాలతో నమోదు చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనరు పావని, ఎస్ఈ రాజశేఖర్, ఈఈలు షాకీర్, నరసింహులు, ఎంహెచ్ఓ రంగస్వామి, పబ్లిక్ హెల్త్ విభాగం ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

వర్సిటీలో నాణ్యమైన విద్య అందిస్తాం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య అనిత పేర్కొన్నారు. ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలకు రెండు కొత్త కోర్సులు మంజూరు కావడంతో ఆ కళాశాల వద్ద ఆనందోత్సవాలు నిర్వహించారు. బీటెక్ కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్‌లెర్నింగ్, డేటా సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. సీఎస్ఈ, ఈసీఈ కోర్సులకు అదనంగా 60 సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. రిజిస్ట్రార్ రమేశ్‌బాబు, ప్రిన్సిపల్ రామచంద్ర, ఏఆర్ తిమ్మప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు.

పనితీరు మారాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: వర్సిటీలో పనితీరు మారాలని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత ఆదేశించారు. విభాగాధిపతులు, వసతిగృహాల అధికారులతో ఇన్‌ఛార్జి వీసీ మంగళవారం సమావేశం నిర్వహించారు. తరగతులు సక్రమంగా నిర్వహించాలన్నారు. బుధవారం నుంచి జరిగే సెమిస్టర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మెస్‌బిల్లుల బకాయిలు వసూలు చేయాలన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. సమయపాలన పాటించాలని హెచ్చరించారు. రెక్టార్ వెంకట నాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

తవ్విన గుంత పూడ్చేదెవరు?

నగరంలోని అగ్నిమాపక కార్యాలయం నుంచి కోర్టుకు వెళ్లే దారిలో గ్యాస్ పైపులైను కోసం సిమెంట్ రోడ్డును తవ్వేశారు. తరచూ తవ్వడం.. పూడ్చడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

-న్యూస్‌టుడే, అశోక్‌నగర్

అంతర పంటలతో లాభం

రాప్తాడు, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో అంతర పంటల సాగు లాభదాయకమని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ రైతులకు సూచించారు. మంగళవారం మరూరు, హంపాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతులు కౌలు కార్డులు చేయించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణచైతన్య మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవలో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. పంటల బీమాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

బీమా గడువు పొడిగింపునకు డిమాండ్

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రైతులకు వాతావరణ బీమా గడువు ఆగస్టు 15 వరకు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రైతుల సమస్యలపై ఆ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని లీడ్ బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. మల్లికార్జున మాట్లాడుతూ.. జిల్లాలో నేటికీ వర్షాలు సక్రమంగా కురవక రైతులు పంటలు సాగు చేయలేదన్నారు. అప్పులు చేసి విత్తనాలు సిద్ధం చేసుకున్నా, వానలు పడలేదన్నారు. బ్యాంకుల్లో రుణాలను అసలు వడ్డీతో చెల్లించాలని నిబంధన పెట్టడంతో చాలా మంది రైతులు రుణాలు నవీకరణ చేసుకోలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకుల్లో విద్యుత్తు సమస్య, సాంకేతిక లోపాలు తలెత్తడంతో సకాలంలో రెన్యువల్ కాలేదన్నారు. పంటల బీమా జులై 15తో ముగుస్తుండటంతో బీమా కోల్పోవాల్సి వస్తుందన్నారు. కాబట్టి రెన్యువల్‌కు గడువు పెంచాలని కోరారు. సంఘం ఉపాధ్యక్షుడు నారాయణస్వామి, నాయకులు రాము, వెంకటరాముడు, రామంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.

అనంతపురం, కడప జట్లు ముందంజ

అద్భుత శతకంతో టి.వంశీకృష్ణ

పర్హాద్ ఖాద్రి శతకం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ మూడురోజుల పోటీల్లో అనంతపురం, కడప జిల్లా జట్లు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సాధించాయి. రెండోరోజు మంగళవారం అనంత క్రికెట్ మైదానంలో ఉదయం 106/2 ఓవర్‌నైట్ స్కోరుతో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన అనంతపురం జట్టు 242 పరుగులకు ఆలౌటైంది. దీంతో కేవలం 5 పరుగుల ఆధిక్యత లభించింది. ఎం.జయకృష్ణ (52), బి.వినయ్‌కుమార్ (40)లు బ్యాటింగ్‌లో నిలకడగా రాణించారు. నెల్లూరు బౌలర్ భరత్ 5 వికెట్లు కూల్చి అనంతపురం నడ్డి విరిచాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు ఆటముగిసే సమయానికి 53 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులతో భారీస్కోరు దిశగా పయనిస్తోంది. పర్హద్ ఖాద్రి (111; 118 బంతుల్లో), రోషన్ పవన్‌కుమార్ (71)లు అద్భుత బ్యాటింగ్‌తో కదంతొక్కారు. అనంత బౌలర్లు వినయ్‌కుమార్, ప్రమోద్‌కుమార్‌లు చెరో రెండు వికెట్లు తీశారు. ● ఇంకో మ్యాచ్‌లో కడప జట్టు కర్నూలుపై మొదటి ఇన్నింగ్స్‌లో 183 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించింది. బ్యాట్స్‌మెన్ టి.వంశీకృష్ణ (157) మెరిపించాడు. కర్నూలు బౌలర్లు అతన్ని పెవిలియన్ పంపడానికి అనేక ప్రయోగాలు చేసి విఫలమయ్యారు. మరో ఆటగాడు అరిఫ్ హుస్సేన్ (92), పవన్‌కుమార్‌రెడ్డి (37)లు నిలకడగా రాణించడంతో భారీ స్కోర్ నమోదైంది. కర్నూలు బౌలర్ ఇస్మాయిల్ 5 వికెట్లు పడగొట్టాడు. చిత్తూరు జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

మలుపులో మురుగు భయం..

నగరంలోని రాంనగర్ పార్కు ఎదురుగా శ్రీవాస్ ఎన్‌క్లేవ్ ఎదురు సందులో మూడు రోడ్ల మలుపు వద్ద మురుగు కాలువపై కప్పులేక ప్రమాదకరంగా మారింది. ఎగువ ప్రాంతం నుంచి మురుగు వచ్చి ఇక్కడే నిల్వ ఉంటోంది. కాలువ వంకర్లతో ఉండటంతో మురుగు పారేందుకు అడ్డంకులు వస్తున్నాయి. కాల్వలు శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా రాక మురుగు పేరుకుపోతుండటంతో దోమలు పెరుగుతున్నాయి. శనివారం ఉదయం రోడ్డుపై ప్రవహించింది. దానికితోడు రోడ్డుపై గుంతలు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలు తప్పించే క్రమంలో పక్కనే ఉన్న ఓపెన్ కాలువ ఆనుకుని వెళుతున్నారు. ఏమరుపాటుగా ఉంటే లోతైన కాలువలో పడే ప్రమాదం ఉంది.

- న్యూస్‌టుడే, శారదానగర్

మలుపు తిరిగేచోట ఇబ్బందికరంగా

పీర్ల లడ్డూ వేలం

అనంత సాంస్కృతికం: నగరంలో మొహర్రం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. పలుచోట్ల వెలసిన పీర్ల శిబిరాలను భక్తులు సందర్శిస్తూ చదివింపులు చేసుకుంటున్నారు. నవోదయ కాలనీలోని 80 ఫీట్ రోడ్డులోని మౌలాలి మకాన్‌లో ఏర్పాటైన హజరత్ సయ్యద్ మౌలాలి, బీబీ ఫాతిమా పీర్ల శిబిరంలోని లడ్డు వేలం మంగళవారం రాత్రి జరిగింది. చరణ్ రూ.8500లకు దక్కించుకున్నారు. నవోదయ కాలనీ మూడో క్రాస్‌లో ఏర్పాటైన పెద్ద మకాన్‌లో బడా హుసేన్, చోటా హుసేన్, ఇమామే ఖాసీం పీర్లను పలువురు దర్శించుకుంటున్నారు.

నవోదయ కాలనీలో చదివింపులు చేస్తున్న భక్తులు

శాకంబరి అలంకరణలో అమ్మవారు

వాసవీమాతకు సామూహిక పూజలు చేస్తున్న ఆర్యవైశ్యులు

అనంత సాంస్కృతికం: ఆషాఢ మాసం మూడో మంగళవారాన్ని పురస్కరించుకుని నగరంలో పలు ఆలయాల్లో జగన్మాతకు శాకంబరి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పుష్పాలతో జగజ్జననిని అలంకరించి పలు ధార్మిక కార్యక్రమాలు చేశారు.

● కొత్తూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య మహిళామండలి అధ్యక్షురాలు నిర్మలాదేవి సారథ్యంలో మండలి సభ్యులు ఏకరూప దుస్తులతో ఉత్సవంలో పాల్గొని పూజలు చేసి మురిపించారు.

● సూర్యనగర్ మల్లాలమ్మ ఆలయంలో అమ్మవారికి చేసిన కూరగాయల అలంకరణ ఆకట్టుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

● నగరంలోని సాయినగర్ నాలుగో క్రాస్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో ఇదే తరహాలో అమ్మవారిని పూజించారు.

సూర్యనగర్‌లో మురిపించిన మల్లాలమ్మ

బొలెరోను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణం పరిధిలోని కామారుపల్లి బస్టాపు సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. బెళుగుప్ప మండల కేంద్రానికి చెందిన అభిషేక్, అక్షిత అనంతపురం వైపునకు ద్విచక్ర వాహనంలో వెళ్తూ, ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇరువురూ ఎగిరి రోడ్డుపై పడ్డారు. వీరిలో యువతికి కాళ్లు, చేతులు విరిగాయి. యువకుడికి తల, కాళ్లు చేతులకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. యువతి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు చరవాణిలో మాట్లాడుతూ, ఎడమ వైపు నుంచి కుడివైపునకు వెళ్లడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టిందని స్థానికులు తెలిపారు.

కామారుపల్లి బస్టాపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యం

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S. N0: 1023/2021
Between:
Keelupotla Ramya @ Dasari Ramya & Others ..Plaintiffs
And
Dasari Sunkamma & others .. Defendant
Notice to the Defendants 2 & 7:
D2: M.Sunkamma W/o Mogasala Thippaiah, R/o D.No. 4-396-A, V Road, Anantapuramu Town & Dist.
D7: Y.Rajeswari W/o Y.Veeranna, R/o D.No.4-149-32-11, Sreerama Nagar, Nallagutta, Dhone Town & Post, Kurnool Dist.
Madams,
Whereas the above named Plaintiffs filed the above suit against you for partition and separate possession of their legitimate share in the plaint schedule properties, you are hereby wanted to appear in person or by pleader duly instructed before the Hon'ble Court on 13-8-2025 at 10.30 a.m., to show cause against the case, failing which the said matter will be heard and determined by ex parte.
// By Court Order //
N.Jayaram,
Advocate for the Plaintiffs

(c) eenadu

అన్నమయ్య.. మెరుగు పడాలయ్యా!

● చెత్త సేకరణపై ప్రజాభిప్రాయం వ్యక్తీకరణ

రాయచోటిలోని ఓ ప్రాంతంలో చెత్త నిల్వలు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం నిర్వహణలో జిల్లా ఇంకా 'చెత్త'గానే ఉందని పలువురు పెదవి విరిచారు. పురపాలక సంస్థల పరిధిలో చెత్త సేకరణ - తరలింపు.. నిర్వహణపై ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ పద్ధతిలో జిల్లాలోని పురపాలక సంస్థల వాసుల అభిప్రాయాలను ఇటీవల సేకరించింది. జులై నెలకు సంబంధించి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అన్నమయ్య 25వ స్థానంలో నిలిచింది. మీ ఇంటి నుంచి చెత్త సేకరిస్తున్నారా అనే ప్రశ్నకు 51 శాతం మంది అవునని సమాధానమిచ్చారు. కనీసం వారానికి రెండు సార్లయినా ఇంటింటా చెత్త సేకరకణ చేస్తున్నారా అనే ప్రశ్నకు 46 శాతం మంది మాత్రమే అవునని బదులిచ్చారు. చెత్త నిర్వహణలో ఫర్వాలేదు(యావరేజ్) అని 49 శాతం మంది తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొత్తంగా పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక సంస్థలు తమ పనితీరును ఇంకా మెరుగు పర్చుకోవాలనే సంకేతాలిచ్చారు.

నేలను దున్ని.. నింగి వైపు చూపులు

● అదును దాటుతున్నా జాడ లేని వరుణుడు
● నానాటికీ అడుగంటుతున్న భూగర్భ జలాలు

రాయచోటి మండలం ఎగువ అబ్బవరంలో ఎండిపోతున్న వరినారు

రాయచోటి, న్యూస్‌టుడే: పంట పండేందుకు నీరు అవసరం. కరవు నేలగా పేరొందిన అన్నమయ్య జిల్లాకు వర్షమే అందుకు ఆధారం. ఈ ఏడాది తొలినాళ్లలో మురిపించిన వరుణుడు ఆనక ముఖం చాటేశాడు. నైరుతి దాటుతున్నా చెప్పుకోదగిన వర్షం లేకపోయింది. ఓ వైపు దుక్కులు దున్ని సాగుకు భూములను సిద్ధం చేసిన రైతులు. . ఇప్పుడు ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు. వర్షాభావంతో భూగర్భ జలాలూ అడుగంటుతున్నాయి. తాగునీటికీ కొన్ని చోట్ల కష్టంగా మారింది. జులై నెల సగం గడుస్తున్నా చినుకు రాలకపోవడం రైతులను కలవరపాటుకు గురిచేస్తోంది.

గత మూడేళ్లలో వర్షపాతం వివరాలు (ఖరీఫ్ కాలం)				
సంవత్సరం	జూన్		జులై	
	సాధారణం - కురిసింది		సాధారణం - కురిసింది	
2023-24	75.1	44.4	90.5	58.4
2024-25	75.1	155.6	90.5	107.2
2025-26	75.1	26.6	27.5	2.7(9.07.25)

ఇళ్లలోనే వేరుసెనగ విత్తనాలు

జిల్లాలో గత ఆరు మాసాలుగా వర్షాలు అంతగా లేవు. వంకలు, వాగులలో నీరు రాకపోవడంతో చెరువులు, కుంటలు, నదులు ఒట్టిపోయాయి. జిల్లాలో వర్షాధారంగా సాగు చేసే భూమి 1.25 లక్షల హెక్టార్లు ఉంది. నీటి వనరుల కింద ఏటా 55 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తారు. ఓ వైపు కార్తెలు దాటిపోయినా వర్షం కురవలేదు. వ్యవసాయ బోరు బావుల్లో నీరు అడుగంటిపోవడంతో వరి నార్లు వేసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. అక్కడక్కడా ధారలా వస్తున్న నీటిపై ఆధారపడి వరినార్లు వేసి రైతులు నీటి తడులు ఇవ్వలేకపోవడంతో నాటినవి ఎండుముఖం పడుతున్నాయి. వేరుసెనగ విత్తనాలు సిద్ధం చేసుకున్నా అదునుకు పదును లేక ఇళ్లల్లోనే నిల్వ ఉంచారు.

ట్యాంకర్లతో తప్పని తడులు

జిల్లాలో మెట్ట భూములు అత్యధికంగా ఉన్నాయి. ఏటా వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతుండడంతో నీటి ఆధారిత పంటల సాగు గణనీయంగా తగ్గిపోయింది. బోరు బావుల ఆధారంగా నీటి తడులు ఇచ్చే ఉద్యాన పంటల సాగుపై రైతులు మక్కువ చూపారు. ఇప్పుడు 900 అడుగులు లోతు బోరు బావులు తవ్వినా చుక్క నీరు లభించని దుస్థితిలో కాపాడుకునేందుకు నానాపాట్లు పడుతున్నారు. ట్యాంకర్లతో నీటిని తోలుకుంటూ చెట్లను కాపాడుకుంటున్నారు.

వీరబల్లి మండలం పెద్దివీడులో ట్యాంకరుతో మామిడి చెట్లకు నీరు అందిస్తున్న రైతులు

సాగు వివరాలు	
2024 జులై నాటికి సాగు లక్ష్యం	
సాధారణం	సాగైంది
5,5496(హెక్టార్లు)	7,046(హెక్టార్లు)
2025 జులై నేటి వరకు	
సాధారణం	సాగైంది
5,5496(హెక్టార్లు)	2,137(హెక్టార్లు)

యాగం.. పుష్ప శోభితం

క్రతువును తిలకిస్తున్న భక్తులు

సిద్దేశ్వర స్వామికి పుష్పయాగం నిర్వహిస్తున్న పండితులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట శివ, నారాయణ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామి వార్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు. ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని స్వామివార్లకు పుష్పయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తితిదే వేద పండితులు తిరుమల నుంచి ప్రత్యేక వాహనంలో రెండు టన్నుల పుష్పాలు తెచ్చారు. శివకేశవులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు.

DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam – 517 426, Chittoor Dist., A.P
Accredited by NAAC with 'B' Grade
College Code: DRAVSF
University College of Engineering and Technology
Admissions Open – 2025
Courses Offered: • B.Tech CSE • B.Tech CSE with AI & ML • MCA • MBA
Facilities Available: • Separate Hostels for Boys & Girls • 1M1B Training Centre for Skilling • Industry Linkages & Career Support • Central Digital Library • Dedicated Placement Cell • WiFi Enabled Campus • Excellent Sports Infrastructure • University Health Centre
GOVERNMENT FEE REIMBURSEMENT AVAILABLE
For Further Details Contact: 9949031968
Visit Website: www.dravidianuniversity.ac.in

ఊతమిద్దాం.. ఎదగనిద్దాం

● పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4
● జిల్లాలో 66,024 కుటుంబాల ఎంపిక

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాజంలో పేదరికంతో అట్టడుగు స్థానంలో ఉండి కనీస అవసరాలు తీర్చుకోలేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఇటువంటి వాటిని గుర్తించి ఆర్థికంగా చేయూతనందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకనుగుణంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వారిని మార్గదర్శకులుగా నిలిపేలా ముందుకు రావాలని కోరింది. వారి తోడ్పాటుతో అట్టడుగున ఉన్న కుటుంబాలను అన్ని విధాలా చేయూతనిచ్చి అభివృద్ధికి బాటలు వేయించాలని నిర్ణయించింది. విజన్ స్వర్ణాంధ్ర-2047 'పేదరిక రహిత' పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్‌షిప్) అనే కార్యక్రమాన్ని తెచ్చింది. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులు, సంస్థలు అట్టడుగున ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకుని అభ్యున్నతికి కృషి చేయిస్తోంది.

● **క్షేత్రస్థాయిలో కదిలిన అధికారులు:** ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక పీ-4 కార్యక్రమం అమలుకు క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి సర్వే చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పేదరికంలో ఉన్న 66,024 కుటుంబాలను జిల్లాలో గుర్తించారు. వీరిని బంగారు కుటుంబాలుగా అనుసంధానం చేయనున్నారు. అనంతరం ఆర్థిక, మాట సాయం అందజేసి వారిని సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపిస్తారు. ఈ విషయమై కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్రలో భాగంగా జిల్లాలో 66,024 కుటుంబాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యం నిర్దేశించుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో అంతా భాగస్వాములు కావాలని కోరారు.

కలికిరిలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్.. చిత్రంలో అధికారులు(పాత చిత్రం)

ఆ బడిలో వెనక బెంచీ విద్యార్థులుండరు

'బ్యాక్ బెంచీ స్టూడెంట్స్' కొన్ని సినిమాల ప్రభావంతో ఈ పదం బాగా ప్రాచుర్యం పొందింది. వెనక కూర్చునే విద్యార్థులు చదువులో వెనకబడి ఉంటారనే భావన [illegible] మారింది. దీంతో పుల్లంపేట మండల పరిధిలోని దళవాయిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్వీ.రమణ వినూత్నంగా ఆలోచించారు. వెనకబాటుకు తావు లేని విధంగా విద్యార్థులను వలయాకారంలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. తామంతా ఒకటే అనే భావన రేపటి పౌరుల్లో పెంపొందించేందుకే ఈ తరహాలో కూర్చోబెడుతున్నట్లు ఆయన తెలిపారు. **- న్యూస్‌టుడే, పుల్లంపేట**

తరగతి గది లోపల వలయాకారంలో కూర్చున్న చిన్నారులు

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to JNTUA, Anantapur)
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa Dist., A.P - 516003, web: www.aitskadapa.ac.in
COUNSELING CODE : AITK
COURSES OFFERED
B.Tech.: Civil Engineering, Electrical and Electronics Engg., Mechanical Engineering, Electronics and Communication Engg., Computer Science & Engineering, Artificial Intelligence & Data Science, CSE (Artificial Intelligence & Machine Learning)
Diploma: Electrical and Electronics Engg., Electronics and Communication Engg., Computer Engineering
• M-Tech. • MCA • MBA
For Admissions Contact : 9603999591, 7386324079
You can avail free help desk at our campus for web options

వేలంవెర్రే తప్ప సౌకర్యాలేవీ!

● అసౌకర్యాలతో సంతసించని జనం ● వసతులు విస్మరిస్తున్న యంత్రాంగం

పీలేరు, న్యూస్‌టుడే: గ్రామీణులకు వారపు సంతలే సూపర్ బజార్లు. వీటి నుంచి పంచాయతీలకు ఏటా ఆదాయం సమకూరుతుంది. సరకుల విక్రయానికి వచ్చే చిరు వ్యాపారులు కూడా గుత్తేదారులకు అద్దెలు చెల్లిస్తుంటారు. ఇంతవరకు బాగానే ఉంది. పంచాయతీల అధికారులు, గుత్తేదారులకు వేలం నిర్వహణ, వసూళ్లపై ఉన్న శ్రద్ధ వసతుల కల్పనలో కానరావడం లేదు. ఫలితంగా ఇటు చిరు వ్యాపారులు, అటు కొనుగోలుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

● **పీలేరు.. నేలబారు అమ్మకాలు:** పీలేరు సంత నిర్వహణతో పంచాయతీకి ఏటా రూ. 28.25 లక్షల ఆదాయం సమకూరుతుంది. అందుకు అనుగుణంగా ఇక్కడ షెడ్లు లేవు. దీంతో వ్యాపారులు ఎండ వానల నుంచి రక్షణగా ప్లాస్టిక్ పట్టలు కట్టుకుని విక్రయాలు సాగిస్తున్నారు. సంత ప్రాంతంలో సగం వరకే సిమెంట్ దిమ్మెలున్నాయి. మిగిలిన వారు నేలపై కూర్చొని సరకులు విక్రయించుకుంటున్నారు. తాగునీటి సౌకర్యంలేదు. సంత రాత్రి ఏడు గంటల వరకు కొనసాగుతుంటుంది. అయినా కనీసం విద్యుత్తు దీపాలు కానరావు.



పీలేరులో పరదాల దిగువన నడుస్తున్న సంత

● **కలికిరి.. అంతా కిరికిరి:** ఇక్కడి సంత నిర్వహణతో స్థానిక సంస్థకు ఏటా రూ.16 లక్షల ఆదాయం సమకూరుతుంది. ఇక్కడ ఒక వరుసలో షెడ్లు, సిమెంట్ దిమ్మెలు నిర్మించి సంత రోజున క్యాన్లలో తాగునీరు ఏర్పాటు చేస్తారు. షెడ్లు లేని చోట్ల వ్యాపారులు నేలపై పట్టలు వేసుకుని వాటిపైన సరకులు విక్రయించుకోవాల్సిందే. మరుగుదొడ్లకు ప్రతిపాదించినా ఇంకా కార్యరూపం దాల్చలేదు. ప్రహరీ పూర్తి స్థాయిలో నిర్మించలేదు.

● **వాల్మీకిపురం.. గందరగోళం:** సంత నుంచి ఏటా వాల్మీకిపురం పంచాయతీకి రూ.12.53 లక్షల ఆదాయం చేకూరుతోంది. నిర్వహణ ప్రాంతంలో సగ భాగం రేకుల షెడ్లే దిక్కు. మరుగుదొడ్ల సౌకర్యంగా లేదు. అవసరాలు తీర్చుకునేందుకు ప్రజలు బస్టాండ్‌కు పరుగులు తీయాల్సిన దుస్థితి. ● కలకడలోనూ ఇవే అసౌకర్యాలు వెంటాడుతున్నాయి. వ్యాపారులకు సౌకర్యంగా కనీసం షెడ్లు ఏర్పాటు చేయలేదు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించలేదు.

● **సదుపాయాలు కల్పిస్తాం:** సంతల్లో నెలకొన్న సమస్యలపై మదనపల్లె డివిజనల్ పంచాయతీల అధికారి నాగరాజ 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని కొన్ని చోట్ల షెడ్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రధానంగా మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విచారణ ఖైదీల సమస్యలపై సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: విచారణ ఖైదీల సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని మంగళవారం సమీక్ష నిర్వహించారు. కోర్టు ద్వారా బెయిల్ మంజూరు ఉత్తర్వులు వెలువడినా పూచీకత్తు సమర్పించలేని వారి సమస్యలపై చర్చించారు. మొదటి సారి నేరం చేసి, శిక్ష కాలంలో మూడింట ఒకవంతు పూర్తి చేసిన వారి పైనా చర్చించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వైఎస్సార్ కడప జేసీ అదితి సింగ్, అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ భవనంలో మధ్యవర్తిత్వంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని, సీనియర్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పాల్గొని బ్యాంకు, చిట్‌ఫండ్, ఆర్టీసీ అధికారులు, న్యాయవాదులకు అవగాహన కల్పించారు.

బరువు దించితేనే చదువు

ఆటో పైకి ఓ విద్యార్థి ఎక్కి.. అక్కడ ఉన్న సంచులను తీసుకుంటూ.. కింద ఉన్న వారికి అందిస్తున్న ఈ చిత్రం రాయచోటిలోని గాలివీడు రోడ్డు మార్గంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద కనిపించింది. కొందరు ఆటో డ్రైవర్ల నిర్వాకంతో చదువుకునేందుకు విద్యార్థులు బరువులు ఎత్తే.. దించే హమాలీల అవతారం ఎత్తాల్సి వస్తోంది. పరిమితికి మించి ఎక్కించకూడదనే నిబంధనలున్నా ఖాతరు చేయడం లేదు. డ్రైవర్ సీటుకు రెండు వైపులా విద్యార్థులను కూర్చోబెట్టి తీసుకెళ్తున్నారు. పది నుంచి పదిహేను మంది వరకు విద్యార్థులను తీసుకెళ్తూ.. వారి బడి పుస్తకాల సంచులను ఆటోపై వేయిస్తున్నారు. బడికి వెళ్లిన తర్వాత.. ఇళ్లకు చేరుకున్నాక వాటిని తీసుకునే బాధ్యత వారికే అప్పగిస్తున్నారు. ఈ క్రమంలో ఓ విద్యార్థి ఆటో పైనుంచి ప్రమాదకరంగా సంచులను కిందికి దించుతున్న దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' కెమెరాతో క్లిక్‌మనిపించింది. **- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI
MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి
న్యూరాలజీ

రోగ లక్షణాలు మరియు రుగ్మతలు:
• తలనొప్పితో కూడిన వాంతులు
• ఫిట్స్ / మూర్ఛ • ఆకస్మిక అంధత్వం
• ముఖం / మెడ / వెనుక భాగాలలో నొప్పి
• ఆందోళన • శరీర అవయవాల బలహీనత
• చెవుల్లో శబ్దం / వినికిడి లోపం • డిప్రెషన్
• నిద్ర రుగ్మతలు • స్ట్రోక్ / పక్షవాతం
• వణుకు/ అసాధారణ కదలికలు • పార్కిన్సన్
• మెదడు కణితులు
Dr. M.M Salahudeen
MBBS, MCh (Neurosurgery)
Senior Neurosurgeon
సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
తేదీ మరియు సమయం: 19 జూలై 2025 శనివారం (10am - 5pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

2,000 మెట్రిక్ టన్నుల యూరియా

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లాలో యూరియా కొరత అదునుగా చేసుకుని కొందరు డీలర్లు రైతులకు అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి జిల్లాకు రెండు వేల మెట్రిక్ టన్నులో చ్చేలా చర్యలు చేపట్టారు. ఆ నిల్వలను రైతు సేవా కేంద్రాల్లో ఉంచి.. మంగళవారం నుంచి విక్రయాలు ప్రారంభించారు.



35వ వర్ధంతి
మీరు వెళ్ళినది తిరిగిరాని లోకము
మాకు మిగిలినది తీరని దుఃఖము
మీ జ్ఞాపకాలతోనే బ్రతుకుతున్నాము.
మా ఇలవేలుపు
కీ॥శే॥ శ్రీ N.A.K. చెంగల్రాయశెట్టి
నీలం దాసార్లపల్లి, వి.కోట
మరణం: 16-7-1990
డా॥ ఎస్.ఎస్.రఘుపతి, డా॥ సి.కె.లక్ష్మీదేవి
M.D., D.C.H., తిరుపతి M.B.B.S., D.L., M.D.
మనుమడు: డా॥ శశాంక్ నీలం M.B.B.S., M.D. DNB Cardiology
డా॥ నీలిమ శశాంక్ DNB, Anaesthesia
శ్రీమతి ప్రియాంక ఆర్.శివకుమార్
B.Tech, MS. అమెరికా B.Tech, MBA, అమెరికా
ఓం సాయి కార్తీక్ - గహన్ - శాన్వికతనిష్క

ఉపేక్షిస్తే వెలిగొల్లుమంటుంది

● ప్రమాదంలో జలాశయం ఆనకట్ట ● రాకపోకలపై అధికారుల ఆందోళన

వెలిగల్లు స్పిల్‌వే

గాలివీడు, న్యూస్‌టుడే: సాగు, తాగు నీరందించడంలో జలాశయాలది కీలకపాత్ర. వీటిని కాపాడుకోవడమూ ఎంతో ముఖ్యం. వెలిగల్లు విషయంలో అధికార యంత్రాంగం ఈ విషయాన్ని విస్మరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి స్పిల్‌వేపై భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ పద్ధతి తగదంటూ ఇంజినీర్లు ఓ వైపు చెబుతూనే ఉన్నారు. అయినా రాకపోకలు సాగిస్తుండటం ప్రాజెక్ట్ భద్రతపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

● **యథేచ్ఛగా రాకపోకలు:** రాయచోటి- కదిరి ప్రధాన రోడ్డు జలాశయం వెనుక జలాల్లో పదహారేళ్ల క్రితం మునిగిపోయింది. దీంతో రవాణాకు ఆటంకం ఏర్పడకూడదనే ఉద్దేశంతో జలాశయం మట్టి కట్ట, స్పిల్‌వేపై అప్పట్లో తాత్కాలికంగా బస్సులు నడిపేందుకు రోడ్డు వేశారు. పదహారేళ్లుగా రాకపోకలు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో జలాశయం భద్రతపై నాణ్యతా విభాగం ఇంజినీర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలు నిలిపివేయాలని చెబుతున్నారు. అయినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదు.

● **పెరిగిన నిల్వలతో కోతలు:** గత ఆరేళ్ల నుంచి జలాశయంలో నీటి నిల్వలు పెరిగాయి. గతేగాది పూర్తి స్థాయిలో నిండటంతో అయిదు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ పరిస్థితులతో జలాశయం మట్టి కట్ట దారి అక్కడక్కడ కుంగిపోయింది. కదిరి వైపు మట్టికట్ట మలుపు వద్ద వర్షాలకు కోతకు గురైంది. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసినప్పటికీ భారీ వాహనాలు ఈ మార్గంలో వెళ్తుండటంతో భద్రతకు ముప్పుగా మారిందని నాణ్యత నిపుణుల కమిటీ హెచ్చరికలు జారీ చేసింది. ఈ విషయాన్ని వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ విషయమై వెలిగల్లు జలాశయం డీఈఈ శిరీష్ కుమార్ మాట్లాడుతూ.. జలాశయం స్పిల్‌వే, మట్టి కట్టపై భారీ వాహనాల రాకపోకలను నిలుపుదల చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించినట్లు చెప్పారు.

● ప్రాజెక్ట్ పేరు: వెలిగల్లు జలాశయం
● నిర్మిత ప్రాంతం: పాపాఘ్ని నదిపై గాలివీడు మండలం వద్ద
● నిర్మాణ వ్యయం: రూ. 209 కోట్లు
● గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం: 4.64 టీఎంసీలు
● మొత్తం ఆయకట్టు: 24 వేల ఎకరాలు
● స్పిల్‌వే పొడవు: 700 మీటర్లు

రామిరెడ్డి రాయలసీమ విద్యా సంస్థల వారి
SREE RAMA ENGINEERING COLLEGE-SRET
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu) - Recognised under Section 2(F) of the UGC Act, 1956
ACCREDITED BY NAAC WITH Grade 'A'
Rami Reddy Nagar, Karakambadi Road, Tirupati - 517507 |
Ph: 99634 66669, 97045 66669 | www.sreerama.ac.in | Email: info@sreerama.ac.in
Sri. M.RAMI REDDY, M.A., H.D.C. Chairman
A/C HOSTEL FACILITY FOR GIRLS WITHIN CAMPUS
COUNSELLING CODE:EAPCET/ECET/ ICET / PGECET
SRET
COURSES OFFERED
B.Tech Courses
CE - Civil Engineering
EEE - Electrical & Electronics Engineering
ME - Mechanical Engineering
ECE - Electronics & Communication Engineering
CSE - Computer Science Engineering
AI&DS - Artificial Intelligence & Data Science
AI&ML - Artificial Intelligence & Machine Learning
M.Tech Courses
SE - Structural Engineering
ES - Embedded Systems
VLSID - VLSI Design
CSE - Computer Science & Engineering
MBA - Master of Business Administration
Salient Features : Highly Qualified & Experienced Faculty • Fully Equipped Laboratory • Ragging Free Campus • Hygienic Canteen & Lush Green Campus • A/c Hostel Facility for Girls within the campus • 80% of the Eligible Students are getting jobs • Campus under CCTV Surveillance • Each Classroom with LCD Projector for blended / hybrid learning • Bus Facility from Srikalahasthi, Kodur, Chandragiri, Venkatagiri
Follow us: sreeramaengineeringcollege | sreerama engineeringcollege
SRI MANNEM RAMI REDDY, Chairman M.A, H.D.C.
M.ARAVIND KUMAR REDDY, DIRECTOR & JOINT SECRETARY B.E., M.Tech., MBA (London)
M.RAMASUBBA REDDY, SECRETARY B.E., MBA (London)

(c) eenadu

గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధే లక్ష్యం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధిని అంచనా వేయడానికి పంచాయతీ పురోగతి సూచిక 2.0 కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని డీపీవో రాధమ్మ, డీఎల్‌డీవో లక్ష్మీపతి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు 'పంచాయతీ పురోగతి సూచిక 2.0 ఫైనాన్షియల్ ఇయర్ 2023-24' కార్యక్రమంపై జిల్లా అధికారులకు శిక్షణ ఇచ్చారు. పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఆదాయ వనరుల మార్గాలు కనుగొనడం తదితర విషయాలపై చర్చించారు. శిక్షణ తీసుకున్న సిబ్బంది ఈ నెల 17 నుంచి వారి పరిధిలోని ఇతర సిబ్బందికి పంచాయతీ పురోగతి సూచిక 2.0 కార్యక్రమంపై శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటరత్నం, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, డీఏవో శివనారాయణ, డీఈవో సుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ, పక్కన అధికారులు

సిబ్బంది సంక్షేమమే ఎన్ఎంయూ ధ్యేయం

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కృషి చేస్తోందని రాయలసీమ శాఖ అధ్యక్షులు పి.వినోద్ బాబు పేర్కొన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకను రాయలసీమ జోన్ అధ్యక్షుడు వినోద్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా బస్టాండులో కేకు కోయగా, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందజేశారు. అమ్మచెరువు మిట్టలోని అనాథ పిల్లలకు, బస్టాండులో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.ఎం.రాజు, రెండో డిపో కార్యదర్శి పి.మునికృష్ణ, పీలేరు డిపో అధ్యక్షుడు రమణ, కార్యదర్శి ఆదినారాయణ, నాయకులు పి.వి.చలపతి, అచ్చమ్మ, సుధాకర్, రెడ్డిబాషా, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఆర్టీసీ సీనియర్ కండక్టర్ అచ్చమ్మ, చిత్రంలో ఎన్ఎంయుఏ రాయలసీమ శాఖ అధ్యక్షుడు పి.వినోద్‌బాబు, సిబ్బంది

హుండీ ఆదాయం రూ.5.23 లక్షలు

ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లెకు సమీపంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి మల్లయ్యకొండకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.5,23,275లు ఆదాయం వచ్చినట్లు ఈఓ మునిరాజా తెలిపారు. ఆలయంలో మంగళవారం ఈఓ, కూటమి నాయకులు, భక్తుల ఆధ్వర్యంలో హుండీలో వేసిన కానుకలను లెక్కించారు. ఈ ఏడాది మార్చి 12 నుంచి జులై 15వ తేదీ వరకు హుండీ కానుకలను లెక్కించగా.. ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతుండటం, కొండపైకి పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం ఉండడంతో మల్లయ్యకొండకు భక్తుల తాకిడి పెరుగుతున్నట్లు ఈఓ తెలిపారు.

హుండీ కానులను లెక్కిస్తున్న దేవదాయ శాఖ అధికారులు

ఆస్తుల పంపకంపై మాట్లాడేందుకు వెళితే దాడి

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కందుల రాజమోహన్‌రెడ్డి కుమారుడు కందుల మురళీమోహన్‌రెడ్డిపై కందుల శివానంద రెడ్డి కుమారుడు కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అలియాస్ నానితో పాటు అతడి అనుచరులు మంగళవారం మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడు హుటాహుటిన రక్తస్రావంతోనే ఒకటో పట్టణ ఠాణాకు వచ్చారు. అక్కడి నుంచి పోలీసులు ఆయనను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన నగరంలో చర్చనీయాంశమైంది. బాధితుడు కందుల మురళీమోహన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. తాను రాజారెడ్డివీధిలోని కందుల బహుళ అంతస్తు భవనంలో ఉంటున్నానన్నారు. అదే భవనంలోని ఆరో అంతస్తులో కందుల శివానందరెడ్డి భార్య తన పెద్దమ్మ కందుల రాజేశ్వరమ్మ ఉంటున్నారు. తన భార్యపిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ప్రతి రోజు ఉదయం రాజేశ్వరమ్మ ఇంటికి వెళ్లి టీ తాగి మాట్లాడేవాడినన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం టీ తాగేందుకు పెద్దమ్మ ఇంటికి వెళ్లాను. ఇంతలో కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అలియాస్ నాని వచ్చి ఏమి మాట్లాడకుండా తనపై దాడికి దిగారని వాపోయారు. అతడితో కలిసి మరికొందరు దాడి చేశారన్నారు. ఆస్తుల పంపకాల సరిగ్గా జరగలేదని, ఆ విషయం గురించి మాట్లాడేందుకు వెళ్లగా తనపై ఇలా విచక్షణారహితంగా దాడి చేశారని బాధితుడు ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అలియాస్ నానితో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

EENADU Classifieds

JOBS

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

పల్లా హాస్పిటల్, 7రోడ్స్ సర్కిల్, కడప నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ & C-ARM టెక్నీషియన్స్ కావలెను. Cont: 9849040153.

Krushi Samstha Thamballa Palli Required: ORW-1 Qualification : Inter or, Salary & TA: 12000/- Cont: 9703547150.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి వట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గ్రామీణులకు వరం... ఉపాధి హామీ పథకం

■ వలసలు నిరోధించేలా జిల్లా వ్యాప్తంగా కీలక పనులు

జిల్లా	: అన్నమయ్య
జాబ్‌కార్డులు	: 2,52,873
కూలీలు	: 4,32,689 మంది
యాక్టివ్ కార్డులు	: 2,01,928
యాక్టివ్ కూలీలు	: 3,19,765

మదనపల్లె మండలంలోని పొలంలో నీటి కుంటను తవ్వుతున్న ఉపాధి కూలీలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నదాతకు సాగునీటి కష్టాలు తీర్చేందుకు జల వనరుల అభివృద్ధితో పాటు నీటి ఎద్దడి ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పలు పనులను తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల కూలీలకు ఉపాధి కల్పిస్తూనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ పొలాల్లో నీటి కుంటలు, పశువులకు నీటితొట్టెలు, గోకులం షెడ్లు. ఎరువుల గుంతల తవ్వకాలు, కూలీలకు సగటు వేతనాలు లభించేలా పనులు చేపట్టింది.

పంటపొలాల్లో నీటి కుంటలు

రైతుల పంట పొలాల్లో సాగునీటి కష్టాలు తీర్చేందుకు అవసరమైన నీటి కుంటల పనులు చేపట్టారు. వర్షపునీటిని ఒడిసి పట్టేందుకు ఈ నీటి కుంటలు దోహదపడతాయి. పంటలకు సాగునీరు అందుతుంది.

నివాసాల వద్ద ఇంకుడు గుంతలు

వర్షపు నీరు ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టారు. దీంతో ఇళ్లపై కురిసే వర్షపునీటితో పాటు, ఇళ్లల్లో వినియోగించే నీరు ఇంకుడు గుంతల్లోకి వెళ్లేలా పనులు చేపట్టారు.

పశువుల దాహార్తి తీర్చేలా నీటి తొట్టెలు

గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు అవసరమైన తాగునీరు అందించేందుకు నీటి తొట్టెలు నిర్మించారు. అదేవిధంగా పశువులు వర్షాలకు, ఎండకు ఇబ్బంది పడకుండా గోకులం షెడ్లు మంజూరు చేశారు.

కూలీలకు వేతనాలు

ఉపాధి హామీ పథకం కూలీలకు సగటు వేతనం లభించేలా పనులు చేపడుతున్నారు. ప్రతి కూలీకి వంద రోజుల పనిదినాలు కల్పించి రోజుకు కనీసం రూ. 307 కూలీ లభించేలా ఉపాధి పనులు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధి హామీపథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న పనులను జాబ్‌కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలి. అనివార్య కారణాలతో పనులు చేయకుండా రద్దయిన జాబ్‌కార్డులను ఆయా మండలాల్లోని ఏపీవోలను సంప్రదించి క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం ఉంది. తద్వారా పనులు కల్పిస్తాం. **- వెంకటరత్నం, డ్వామా పీడీ, అన్నమయ్య జిల్లా**

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పనులు

పనుల వివరాలు	లక్ష్యం	పూర్తైన పనులు
పొలాల్లో నీటికుంటలు	16,447	9,841
ఇంకుడు గుంతలు	9,049	5,798
పశువుల నీటి తొట్టెలు	1,941	1,181
గోకులం షెడ్లు	1,306	1,176
కాంపోస్ట్‌బిట్స్ (ఎరువుల గుంతలు)	9,691	1,471

ఇళ్ల ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు

దారి సమస్య తీర్చిన కలెక్టర్

గుర్రంకొండ, న్యూస్‌టుడే : దశాబ్దకాలంగా గ్రామంలో ఇద్దరి మధ్య నెలకొన్న దారి సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టరు చామకూరి శ్రీధర్ మంగళవారం చర్యలు తీసుకున్నారు. మండలంలోని శెట్టివారిపల్లె పంచాయతీ అరిగెలవారిపల్లెకు చెందిన ఇద్దరు రైతులు తమ పొలాల మధ్య దారి కోసం గొడవపడుతున్నారు. తరచూ గొడవ పడి పోలీసులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. భూమి మధ్యలో దారి ఇవ్వాలని ఒకరు, భూమి చివరలో ఇస్తామని మరో రైతు గొడవ పడుతుండటంతో పరిష్కరించడానికి కలెక్టరు వచ్చి పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఉన్నందున చివరలోనే బండిబాట ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అరిగెలవారిపల్లెలో దారి సమస్యను పరిశీలిస్తున్న కలెక్టరు శ్రీధర్ చామకూరి

పశువులకు థైలేరియాసిస్ టీకాలు

కలకడ, న్యూస్‌టుడే : పశువుల్లో థైలేరియాసిస్ వ్యాధి నివారణకు వేస్తున్న టీకాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై సూచించారు. మండలంలోని బాటవారిపల్లె, పోతువారిపల్లె గ్రామాల్లో పశువులకు టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ వ్యాధి సోకితే తీవ్రమైన జ్వరం వస్తుందని, పాల దిగుబడి తగ్గుతుందన్నారు. వైద్యం కోసం రూ.4 వేల నుంచి రూ.5 వేలు ఖర్చవుతోందన్నారు. వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు మొత్తం 18,000 డోసుల టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా టీకాలు వేయడంతో మూడో స్థానంలో ఉందన్నారు. పశువైద్య సేవల కోసం పాడి రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాలు, పశువైద్య కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు కృష్ణయ్య, శివారెడ్డి, లోకేశ్, పాపిరెడ్డిగారిపల్లె పశువైద్యాధికారి తేజ్‌కల్యాణ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువుకు టీకా వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై

సమస్యలు పరిష్కరించాలని పింఛన్‌దారుల ధర్నా

రాయచోటి, న్యూస్‌టుడే: పింఛను వ్యాలిడేషన్ అమెండ్మెంట్‌ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దేశ వ్యాప్త ఆందోళనల్లో భాగంగా జిల్లాలోని పింఛనర్లు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ బిల్‌తో పాటు ప్రవేశపెట్టిన పింఛను వ్యాలిడేషన్ అమెండ్మెంట్ బిల్లును రద్దు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.సి రెడ్డెన్న కోరారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. డీఆర్వో మధుసూదన్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని పింఛనర్ల సంఘం జిల్లా నాయకులు బి.వి.రమణ, రెడ్డికుమార్, జయచంద్రారెడ్డి, నరసింహులు, ఎంవీ రమణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్దకు ర్యాలీ వస్తున్న పింఛన్‌దారుల సంఘం నాయకులు

రాజకీయ గూండాల నుంచి రక్షణ కల్పించాలని వినతి

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లాలోని రాజకీయ గూండాల నుంచి రక్షణ కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఉప ఛైర్‌పర్సన్ సుజాతరాణి కోరారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.. రాయచోటిలోని మాసాపేట 123 సర్వే నంబరులో మొగల్ జాఫర్ బేగ్‌తో పాటు అతడి సోదరుడికి 80 సెంట్ల స్థలముందన్నారు. వీరి నుంచి ఆ భూమిని తాను కొనుగోలు చేసి కేవలం అగ్రిమెంటు చేయించానన్నారు. కొంత డబ్బులు కూడా ఇచ్చానన్నారు. ఈ భూమి సమస్య కోర్టులో ఉండటంతో చివరకు అన్నదమ్ములకే దక్కిందన్నారు. జేసీ వద్దకు వెళ్లి భూమిని ఆన్‌లైన్ చేయాలని కోరానన్నారు. సర్వే చేయాలని సర్వేయర్‌కు చెప్పడంతో ఆయన పట్టించుకోలేదని పలుమార్లు తిప్పించుకున్నాడన్నారు. తహసీల్దారు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కొందరు తెదేపా నాయకులు తమను ఇబ్బంది పెడుతున్నారని తహసీల్దారు చెప్పారన్నారు. ఆన్‌లైన్ చేయాలని స్వయంగా ఐఏఎస్ అధికారి చెప్పినా తహసీల్దారు చేయకపోవడంతో సరికాదన్నారు. తమ వద్ద అన్ని రకాల ఆధారాలున్నాయన్నారు. తమపై రాజకీయ గూండాలు దౌర్జన్యానికి దిగారని వాపోయారు. 80 సెంట్ల భూమిని ఎలాగైనా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజకీయ గూండాలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తమకు న్యాయం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ఉప ఛైర్‌పర్సన్ సుజాతరాణి

22.5 మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయాలు నిలిపివేత

రాజంపేట, న్యూస్‌టుడే: విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు రాజంపేటలో పురుగు మందులు, ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రెండు ఎరువుల దుకాణాల్లో రూ.4,18,900 విలువ చేసే 22.5 మెట్రిక్ టన్నుల డీబీటీ ఎరువుల విక్రయాలు నిలిపివేసినట్లు అనంతపురం జిల్లా కల్యాణదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.పి.ఎల్లప్ప, తిరుపతి పోలీస్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. క్రాంతి ట్రాన్స్‌పోర్టులో చేపట్టిన సోదాల్లో అనుమానాస్పదంగా ఉన్న రూ.89,110 విలువ చేసే పురుగుమందులను సీజ్ చేశారు. ప్రతి ఒక్కరూ సరకులు విక్రయించేటప్పుడు కచ్చితమైన బిల్లులు రైతులకు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు నాగలక్ష్మి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ప్రియురాలు పలకలేదని యువకుడి ఆత్మహత్య

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రియురాలు ఫోన్ మాట్లాడలేదని మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాజంపేట మండలం మన్నూరులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం వెంకటపల్లి తాండాకు చెందిన జయపాల్ నాయక్ (19) ఎలక్ట్రికల్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల కిందట రాజంపేట మన్నూరులో ఉంటూ మోటార్లకు మరమ్మతులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అతనికి వజ్రకరూరుకు మండలానికి చెందిన యువతితో ప్రేమలో ఉన్నారు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఆమె మాట్లాడట్లేదు. పలు మార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో మనస్తాపానికి గురైన అతను మన్నూరులో నివాసం ఉంటున్న ఓ గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసిన మన్నూరు పోలీసులు శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

జయపాల్‌నాయక్ (పాత చిత్రం)

మనస్తాపంతో పురుగుల మందు తాగి...

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మనస్తాపంతో వ్యక్తి పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బి.కొత్తకోట మండలంలో మంగళవారం జరిగింది. తంబళ్లపల్లె మండలం రామాపురానికి చెందిన చిన్నవెంకటరమణ కుమారుడు చౌడప్పకు (30) చౌటకుంటపల్లెకు చెందిన కనకలక్ష్మితో వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమారుడు దేవాన్ష్ ఉన్నాడు. చౌడప్ప తన కుటుంబంతో కలసి బి.కొత్తకోట మండలం కనికలతోపులో ఉంటూ నీళ్లక్యాన్లు తరలించే వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని భార్యాభర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో మనస్తాపానికి గురైన అతను ఇంట్లోనే పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు అతన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రి శవాగారానికి తరలించారు. బి.కొత్తకోట పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆంధ్రా - కర్ణాటక సరిహద్దుల్లో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం జరిగింది. కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు మండలం కదిరికుంటపల్లెకు చెందిన శ్రీనివాసులు (42) ద్విచక్ర వాహనంపై మదనపల్లె నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా చీకలబైలు చెక్‌పోస్టు సమీపంలోని అక్కిబిక్కికాలనీ వద్ద వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న బెంగళూరుకు చెందిన ఉమేశ్ (28) తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని రాయల్పాడు 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాయల్పాడు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు కింద పడి యువకుడి దుర్మరణం

మదనపల్లె నేరవార్తలు : ఆర్టీసీ బస్సు కింద పడి యువకుడి మృతి చెందిన ఘటన మదనపల్లెలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. ములకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన గోవిందు, లక్ష్మీదేవి కుమారుడు మల్లికార్జున (22) మతి స్థిమితం సక్రమంగా లేకపోవడంతో మదనపల్లెలో భిక్షాటన చేస్తున్నాడు. అతను రోజూ నీరుగట్టువారిపల్లెలో వచ్చి వెళ్లే బస్సులను నిలిపి డబ్బులు అడుగుతున్నాడు. ఈ క్రమంలో అతను మంగళవారం మధ్యాహ్నం మదనపల్లె నుంచి గాలివీడుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రి శవాగారానికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సీఐ ఎరిసావల్లి తెలిపారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : మండలంలోని దిగవపల్లెలో జరిగిన నల్లమ్మ హత్యకు పాల్పడిన ఇరువురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ లక్ష్మన్న మంగళవారం తెలిపారు. ఈ నెల 10వ తేదీన నల్లమ్మను ఆమె కోడలు భాగ్యమ్మ, మనవడు నాగేంద్రనాయుడులు కలిసి రాళ్లతో కొట్టి హత్య చేశారు. హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను బంగ్రేవు బస్టాండు వద్ద ఉండగా వారిని అరెస్టు చేసినట్లు సీఐ చెప్పారు. సీఐ వెంట ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆందోళన

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : కేంద్ర ప్రావిడెంటు ఫండ్ సంస్థ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులపై వివక్షత చూపిస్తోందని పేర్కొంటూ విశ్రాంత ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో విశ్రాంత ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సంఘం నాయకులు పీఆర్ బాబు, కేఆర్ మూర్తి, భీమయ్య, కోదండ మాట్లాడుతూ బర్కత్‌పురాలోని పి.ఎఫ్.కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 500 మందికి చెందిన పింఛనుదారుల ఖాతాలకు సంబంధించిన దస్త్రాలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం నేరుగా కలిసినా ఫలితం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ప్రధాన కార్యాలయ అధికారులకు సైతం వినతి పత్రాలు అందజేసినా, వాటి గురించి పి.ఎఫ్. అధికారులతో సంప్రదింపులు చేయడం లేదని వాపోయారు. ఆర్టీసీ ప్రధాన కార్యాలయ అధికారులు తమపై కరుణ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌పీఎస్-13, 17లో అత్యధిక ఫించను కోసం డిమాండ్ నోటీసు ఇవ్వకుంటే పేర్కొన్న నగదును ఎలా చెల్లించగలమని ప్రశ్నించారు. ఇకనైనా ఆర్టీసీ ప్రధాన కార్యాలయ అధికారులు జోక్యం చేసుకుని ఈపీఎఫ్ సమస్య పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ధర్నాలో పాల్గొన్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

నైపుణ్యాలు మెరుగు పరచుకుంటేనే ఉజ్వల భవిత

రాజంపేట, న్యూస్‌టుడే: యువత ఆలోచనలు నైపుణ్యాల వైపు ఉండాలని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం, మన్నూరు సీఐ కుళ్లాయప్ప అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువజన కేంద్రం సహకారంతో వికసిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నైపుణ్యాలు, విజ్ఞానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత నేరాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా చదువుపై దృష్టి సారించాలని.. ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు సుగమం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ వెంకటనరసయ్య, మహిళ సాధికారిత విభాగం కోఆర్డినేటర్ పార్వతి, తెలుగు అధ్యాపకులు నాగరాజు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మన్నూరు సీఐ కుళ్లాయప్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం

అసభ్యకర పోస్టుల కేసులో సర్పంచి అరెస్టు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే : సార్వత్రిక ఎన్నికలకు ముందు తెదేపా అధినేత నారా చంద్రబాబు, యువనేత నారా లోకేశ్‌పై అసభ్యకర పోస్టులను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసిన వైకాపా సానుభూతిపరుడు, సర్పంచి షేక్ అర్షద్ అయూబ్ బాషా (33)ను తిరుపతి ప్రాంతీయ విభాగం సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రామస్వామి ఆధ్వర్యంలోని బృందం వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి గుంటూరులోని సీఐడీ కోర్టులో ప్రవేశపెట్టారు. చక్రాయపేట మండలం ఉప్పరాండ్లపల్లి సర్పంచి అయిన నిందితుడు వైకాపా సానుభూతిపరుడిగా కొనసాగుతున్నాడు. వైకాపా అధినేత వైఎస్ జగన్ దృష్టిలో పడేందుకు చంద్రబాబు, లోకేశ్ చిత్రాలను అసభ్యకరంగా చిత్రీకరించి.. అనుచిత పోస్టులు వైరల్ చేసిన ఘటనపై అప్పట్లో కేసు నమోదు చేసిన తిరుపతి సీఐడీ పోలీసులు విచారణ అనంతరం అరెస్టు చేశారు.

నిందితుడు షేక్ అర్షద్ అయూబ్ బాషాతో పోలీసులు

2.150 కిలోల గంజాయి పట్టివేత

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట మండలం బోయనపల్లిలోని పాత ఆర్టీవో కార్యాలయం సమీపంలో మంగళవారం ఇద్దరు వ్యక్తుల నుంచి 2.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. రాజంపేటలో మంగళవారం వారు వివరాలు వెల్లడించారు. ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లిలోని చేనివారిపల్లికి చెందిన ఈశ్వరయ్య, రాజంపేట మండలం బోయనపల్లికి చెందిన శేఖర్‌లను అదుపులోకి తీసుకుని వారి నుంచి గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన గంజాయితో పాటు నిందితులతో ఎక్సైజ్ శాఖ అధికారులు

నా భర్త అనారోగ్యంతో ఉన్నారు.. స్వదేశానికి రప్పించండి

■ కువైట్‌లో చిత్రహింసలు పెడుతున్నారని మహిళ ఆవేదన

వీరబల్లి, న్యూస్‌టుడే: బతుకు దెరువు కోసం కువైట్‌కు వెళ్లిన మహిళ తన భర్త అనారోగ్యంతో ఉన్నారని.. పిల్లలను చూడాలని ఉందని చెప్పినా అక్కడి షేట్‌లు పంపించడం లేదని వీరబల్లికి చెందిన సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేస్తున్న వీడియో వైరల్ అయింది. స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లను వేడుకుంటున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. . వీరబల్లికి చెందిన సంధ్యారాణి జీవనోపాధి నిమిత్తం ఏడాది కిందట గల్ఫ్ దేశానికి వెళ్లారు. కొద్దిరోజులుగా అక్కడే ఓ షేట్ ఇంట్లో పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఆమె భర్త వెంకటసుబ్బయ్య అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఆమె స్వదేశానికి రావాలని ప్రయత్నించగా అక్కడి షేట్లు రానివ్వట్లేదని ఆమె ఓ సెల్ఫీ వీడియో తీసి సామాజిక మాధ్యమాలల్లో విడుదల చేశారు. తనను ఓ గదిలో ఉంచి చిత్రహింసలకు గురి చేస్తునారని బాధితురాలు వాపోయారు. తన కుటుంబం వద్దకు చేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

అనారోగ్యంతో బాధ పడుతున్న వెంకటసుబ్బయ్యతో కుటుంబసభ్యులు

మాట్లాడుతున్న సంధ్యారాణి

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

సహకార సంఘాలకు అధ్యక్షుల నియామకం

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు నియోజకవర్గంలోని ఆరు ప్రాథమిక సహకార సంఘాలకు అధ్యక్షులు, డైరెక్టర్లను నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. కలికిరి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఎస్.చంద్రకుమార్‌రెడ్డి, డైరెక్టర్లుగా జె.సుబ్బయ్య, ఎస్.అల్లాబక్ష, గుర్రంకొండ సహకార సంఘానికి అధ్యక్షుడిగా మూర్తిరావు, డైరెక్టర్లుగా ఎం.ఎస్.సలార్‌సాహెబ్, ఎస్.సత్యనారాయణ, కలకడ సహకార సంఘానికి అధ్యక్షుడిగా ఎం.వెంకట్రమణ నాయుడు, డైరెక్టర్లుగా ఎం.వెంకట్రమణ, బి.గిరిబమ్మ, పీలేరు అధ్యక్షుడిగా యెల్లల రెడ్డెప్పరెడ్డి, డైరెక్టర్లుగా ఎ.వల్లయ్య, ఎస్.అమానుల్లా, కంభంవారిపల్లె సహకార సంఘానికి అధ్యక్షుడిగా ఎన్.సురేశ్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్లుగా కె.వెంకట్రమణ, డి.నారాయణనాయుడు, వాల్మీకిపురం సహకార సంఘానికి అధ్యక్షుడిగా కె.కృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా పి.మోహిద్దీన్ ఆలీ ఖాన్, ఎల్.మదను నియమించారు. వీరు త్వరలో ప్రమాణస్వీకారం చేయనున్నారు.

అవగాహన లేకుంటే ఖాతాలు ఖాళీ

'ఈనాడు-ఈటీవీ' సదస్సులో సీఐ మోహన్‌కుమార్

మదనపల్లె విద్య, పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై అప్రమత్తంగా లేకుంటే బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతాయని.. ప్రజలు తప్పక జాగ్రత్త వహించాలని మదనపల్లె ట్రాఫిక్ సీఐ మోహన్‌కుమార్ అన్నారు. మంగళవారం మదనపల్లెలోని శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐతోపాటు శక్తి బృందం ఎస్ఐ గాయత్రి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, పోర్డు సంస్థ డైరెక్టర్ లలితమ్మ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఆధార్ అప్‌డేట్, డెబిట్ కార్డు అప్‌డేట్ చేస్తామని ఓటీపీ చెప్పాలని మోసం చేస్తున్నారన్నారు. విదేశాల నుంచి గిఫ్ట్ వచ్చిందని దాన్ని తనిఖీ చేస్తే గంజాయి, మాదకద్రవ్యాలు ఉన్నాయని, దీనిపై కేసులు నమోదు చేశామని డబ్బు పంపితే కేసులో లేకుండా చేస్తామని, ఉద్యోగాలు ఇస్తామని ఇలా రకరకాలుగా చెప్పి మోసం చేస్తున్నారని వివరించారు. ఆన్‌లైన్ ద్వారా తీసుకున్న రుణం సకాలంలో చెల్లించకుంటే మన ఫొటోలను మార్ఫింగ్ చేసి చరవాణికి పంపి బ్లాక్‌మెయిల్ చేస్తారన్నారు. ఇలా బ్లాక్‌మెయిల్‌కు గురైన వారిలో చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నాయన్నారు. కొత్తగా ఇప్పుడు తల్లికి వందనం పేరుతో లింక్‌లు పంపడం దానిని ఓపెన్ చేస్తే వెంటనే ఖాతాలో డబ్బులు కొట్టేయడం జరుగుతోందన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, ఏటీఎం కార్డు అప్‌డేట్ చేస్తామని చరవాణికి పంపిన ఓటీపీ చెప్పాలని కోరుతూ మాటలతో బురిడీ కొట్టించి బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్ము కాజేస్తున్నారన్నారు. ఇలాంటి మోసాలకు ప్రజలు గురికావద్దన్నారు. ఒక వేళ ఎవరైనా సైబర్ నేరాలబారిన పడితే వెంటనే పోలీసులను ఆశ్రయించవచ్చన్నారు. శక్తి బృందం ఎస్ఐ గాయత్రి మాట్లాడుతూ సైబర్ నేరాలు అరికట్టేందుకు ప్రభుత్వం 1930, 112 టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసిందన్నారు. ఖాతాల్లో డబ్బు కాజేశారని తెలిసిన వెంటనే పై నంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే డబ్బు కాజేసిన వారి ఖాతాలు ఫ్రీజ్ చేస్తారన్నారు. దీనివల్ల కొంత డబ్బు అయినా మిగులుతుందన్నారు. విద్యార్థులు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి, శక్తి బృందం సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మదనపల్లె ట్రాఫిక్ సీఐ మోహన్‌కుమార్, పక్కనే కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ఎస్ఐ గాయత్రి, పోర్డు సంస్థ డైరెక్టర్ లలితమ్మ

అప్రమత్తంగా ఉంటాం..

సైబర్ నేరాల గురించి పోలీసు అధికారులు చక్కగా వివరించారు. తెలియని చాలా విషయాలు తెలుసుకున్నాం. ఇకపై చరవాణి వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉంటాం. స్నేహితులకు, స్థానికులకు వారికి దీనిపై అవగాహన కల్పిస్తాం. - విజయ్‌కుమార్, విద్యార్థి

అందరికీ తెలియజేస్తాం..

సైబర్ నేరగాళ్లు ప్రజలను ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారు. వాటన్నింటి గురించి చాలా చక్కగా వివరించారు. సైబర్ మోసాలు ఎన్ని రకాలున్నాయో తెలుసుకున్నాం. మా ఇంటి చుట్టుపక్కల ఉన్నవారందరికీ దీని గురించి తెలియజేస్తాం. - మధుశ్రీ, విద్యార్థి

స్పందించారు.. పరిష్కరించారు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని బెంగళూరు రోడ్డు నక్కలదిన్నె పురపాలక సంఘం పరిధిలో కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై ఈ నెల 3న 'ఈనాడు'లో సమస్యపై వార్త ప్రచురితం కావడంతో పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల స్పందించారు.

● దేవతానగర్ ప్రాంతంలో పంచాయతీ అధికారులు వీధి దీపాలను మరమ్మతులు చేపట్టారు. ఇక్కడ రాత్రివేళల్లో దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు'కు సమాచారం ఇవ్వడంతో 'మేమున్నాం.. మీకుతోడుగా'లో శీర్షికన వార్త ఈ నెల 3న ప్రచురించడంతో అధికారులు స్పందించారు.

● పట్టణంలోని సొసైటీ కాలనీలో చెత్తదిబ్బలను కార్మికులు సంపద కేంద్రానికి తరలించారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై ఈ నెల 3న 'ఈనాడు'లో వార్త ప్రచురితం కావడంతో పురపాలక సంఘం కార్మికులు చర్యలు చేపట్టారు.

● నీరుగట్టువారిపల్లెలో పురపాలక సంఘం కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ ప్రాంతంలో మురుగు రోడ్డుపై పారుతుండటంతో స్థానికులు 'ఈనాడు' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఈ నెల 3న 'మేమున్నాం.. మీకుతోడుగా' శీర్షికన వార్త ప్రచురించడంతో పురపాలక సంఘం పారిశుద్ధ్య విభాగం అధికారులు స్పందించారు. ● మండలంలోని పుంగనూరురోడ్డులో పంచాయతీ అధికారులు చెత్తదిబ్బల తొలగింపు చర్యలు చేపట్టారు. వలసపల్లె పంచాయతీ పరిధిలోని ఈ మార్గంలో చెత్త దిబ్బలు ఉండటంతో స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు సమాచారం ఇచ్చారు. ఈ సమస్యపై జూన్ 18న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించారు.

గంజికాలువ మురుగు తొలగింపు

గుర్రంకొండ, న్యూస్‌టుడే : స్థానిక పట్టణం నడిబొడ్డున ఉన్న గంజికాలువలో మురుగును పంచాయతీ కార్మికులు మంగళవారం తొలిగించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీహరి చెప్పారు. ఈ నెల 15వ తేదీ 'ఈనాడు'లో 'మంచినీటి కాలువ మురుగుమయం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు మురుగు తొలిగింపు పనులు చేపట్టారు. కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని పీఎస్ పేర్కొన్నారు.

కంటి ఓపీలో పరీక్షలు చేస్తున్న అప్తాలమిక్ అధికారి ఆజాద్

కంటి చికిత్స సేవలు ప్రారంభం

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి విభాగంలో పనిచేసే అప్తాలమిక్ అధికారి అనారోగ్యంతో సెలవు పెట్టడంతో ఈ విభాగం మూత పడింది. వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ కంటి పరీక్షలు చేసే అప్తాలమిక్ అధికారి లేకపోవడంతో సదరం శిబిరానికి వచ్చే వారితో పాటు రోజూ ఓపీకి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో 'కంటి విభాగం మూత.. రోగులకు వెత' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ సమస్యను జిల్లా వైద్యశాలల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు దృష్టికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరి తీసుకెళ్లారు. రోగులు ఎక్కువగా వస్తుండటంతో వారికి ఇబ్బంది లేకుండా సెలవులో ఉన్న అప్తాలమిక్ అధికారి వచ్చే వరకు వాల్మీకిపురంలో విధులు నిర్వహిస్తున్న అప్తాలమిక్ అధికారి ఆజాద్‌ను నియమించారు. దీంతో మంగళవారం నుంచి కంటి ఓపీ తెరుచుకుంది. దీంతో రోగులు సంతోషం వ్యక్తం చేశారు.

టమాటా మార్కెట్‌లో పారిశుద్ధ్యం పనులు

కలకడ: కలకడలోని జీకేరోడ్డు మార్గంలో ఉన్న దినసరి టమాటా మార్కెట్‌లో పంచాయతీ అధికారులు మంగళవారం పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. మార్కెట్‌లో గుంతలు పడటం అందులో మురుగు నిల్వ ఉండటంతో వ్యాపారులు, రైతులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు స్పందించిన అధికారులు ట్రాక్టర్లతో మట్టితోలి గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. మురుగు నిల్వ లేకుండా ఎత్తుగా మట్టి వేస్తున్నారు. పనులను డిప్యూటీ ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి దేవేంద్ర, సర్పంచి కుమారుడు వైకాపా నాయకుడు జవాద్‌బాషా పాల్గొన్నారు.

మిట్స్‌లో సంబరాలు

బాణసంచా కాలుస్తున్న మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు డీమ్డ్ టూబి యూనివర్సిటీ గుర్తింపు రావడంతో మంగళవారం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. డీమ్డ్ టూబి విశ్వవిద్యాలయంగా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి ప్రపంచ స్థాయి విద్యను విద్యార్థులకు అందించనున్నట్లు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి పేర్కొన్నారు.

పీలేరులో చంద్రగిరి ఎమ్మెల్యే

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం పీలేరులో పర్యటించారు. ఎర్రావారిపాళెం మండల జడ్పీటీసీ మాజీ సభ్యుడు కుమార్ నివాసానికి వచ్చి అల్పాహారం తీసుకున్నారు. అటు నుంచి ఎర్రావారిపాళెం మండల పర్యటనకు వెళ్లారు. రాజంపేట పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి కలప రవి, జగదీశ్, మణి పాల్గొన్నారు.

అధికారులపై విచారణకు డిమాండ్

పీలేరు గ్రామీణ : జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెండ్ అయిన గృహ నిర్మాణ శాఖ అధికారులపై కాలయాపన లేకుండా విచారణ జరిపించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పీలేరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి టీఎల్ వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం పీలేరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ నాయకుల మెప్పు కోసం తాపత్రం పడితే ఇలాగే ఉంటుందన్నారు.

నేడు సత్యసాయి ప్రేమ రథయాత్ర

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర బుధవారం బి.కొత్తకోట చేరుకుంటుందని స్థానిక సత్యసాయి సేవా సమితి కన్వీనరు శేఖర్‌బాబు, కమిటీ సభ్యులు షాజహాన్‌ఖాన్, డాక్టర్ వీవీరెడ్డి, ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టపర్తి సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రారంభమైన రథం మధ్యాహ్నం మూడు గంటల నుంచి పట్టణ వీధుల గుండా తిరుగుతుందని పేర్కొన్నారు.

శాకంబరిగా వాసవీ మాత

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : ఆషాఢ మాసం పురస్కరించుకుని పట్టణంలోని పెద్ద బజారువీధిలో వెలిసిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని రకరకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. విశేషాలంకరణలో ముస్తాభైన అమ్మవారు శాకంబరిదేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్థానిక ఆర్య వైశ్య మహిళా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కాలనీవాసుల నిరసన

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండలంలోని కోళ్లబైలు పంచాయతీకి చెందిన శివాలయం కాలనీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయంలో అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండు చేశారు. అనంతరం ఎంపీడీఓ తాజ్‌మస్రూర్‌కు వినతిపత్రం అందజేశారు.

బస్టాండ్‌లో నిర్మాణ పనుల పరిశీలన

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఆర్టీసీ డీఈ పోతురాజు, చిత్రంలో ఏఈలు శిద్దమల్లు, సూర్యప్రకాశ్‌రెడ్డి, గుత్తేదారు రాజారెడ్డి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : స్థానిక ఆర్టీసీ డిపోలో చేపట్టిన నిర్మాణ పనుల్లో వేగం పెంచుతామని ఆర్టీసీ సివిల్ విభాగం డీఈ పోతురాజు తెలిపారు. మంగళవారం స్థానిక బస్టాండులో సుమారు రూ.12 లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఏఈలు సూర్యప్రకాశ్‌రెడ్డి, శిద్దమల్లుతో కలసి పరిశీలించారు. నాణ్యతగా పనులు చేపట్టాలని గుత్తేదారు రాజారెడ్డిని డీఈ ఆదేశించారు. ఆవరణంలో ఎగువన ఏర్పడిన గుంతలు పూడ్చి, 1, 2 డిపోల వద్ద ఏర్పాటు చేసిన వేగ నిరోధకాల ఎత్తు తగ్గిస్తామని డీఈ చెప్పారు. మలి విడతలో మరో వంద అడుగుల సిమెంటు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపామని తెలిపారు. రెండో డిపో ఆవరణం సమీపాన సిమెంటు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన పంపాలని డిపో మేనేజరుకు సూచించారు. గ్యారేజీలో కొత్తగా సబ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

మధ్యవర్తిత్వం శ్రేయస్కరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాసు

పీలేరు, న్యూస్‌టుడే : న్యాయస్థానాల్లో దీర్ఘకాలికంగా పరిష్కారం కాని కేసుల్లో కక్షిదారులకు నష్టం కలగకుండా కేసుల్లోని ఇరువురి మధ్య మధ్యవర్తిత్వం జరిపి రాజీమార్గంలో పరిష్కరించుకోవడం శ్రేయస్కరమని పీలేరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాసు అన్నారు. మంగళవారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్వహించిన మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు, పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు ఉక్రోషంలో భేషజాలకు వెళ్లి కేసులు పెట్టుకుని న్యాయం కోసం న్యాయస్థానాల చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవడంతోపాటు శ్రమకు గురవుతున్నారన్నారు. మధ్యవర్తిత్వం విషయంలో చట్ట పరిధిలో పరిష్కరించుకోవడం వల్ల ఇరువురికి న్యాయం జరుగుతుందని వివరించారు. న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

ఆస్తి తీసుకుని అనాథని చేసి..!

● తల్లిని వృద్ధాశ్రమంలో చేర్పించిన పిల్లలు

పుంగనూరు గ్రామీణ: ఆదరణ, ఆప్యాయతగా చూడాల్సిన పిల్లలు ఆ తల్లి పట్ల అమానుషంగా వ్యవహరించారు. కడుపున పుట్టినవారే ఆస్తి తీసుకుని తల్లిని వృద్ధాశ్రమంలో చేర్పించి చేతులు దులుపేసుకున్న ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. పట్టణంలోని బజారు వీధికి చెందిన కాంతమ్మ(86)కు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడేళ్ల కిందట భర్త మృతి చెందారు. అనంతరం ఆస్తిని బిడ్డలకు పంచారు. తల్లి కాంతమ్మకు వచ్చిన అర కిలో బంగారం, ఐదు కిలో వెండి, దుకాణం విక్రయించగా వచ్చిన రూ.25 లక్షలను కదిరికి చెందిన పెద్ద కుమార్తె రత్నమ్మ, అల్లుడు శ్రీనివాసులు తీసుకుని తల్లిని తీసుకువెళ్లారు. వారు కొంత కాలం చూసుకున్న తర్వాత మదనపల్లెలోని ఓ అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమె మంగళవారం తనను తన కుమారులు కృష్ణయ్య, బాలాజీ, కుమార్తెలు సరిగా చూసుకోవడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమం యాక్ట్-2007 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై అశ్వర్థనారాయణ పేర్కొన్నారు.

బైపాస్‌లోనే నాన్‌స్టాప్ బస్సుల రాకపోకలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : మదనపల్లె నుంచి తిరుపతి మధ్య నడిచే నాన్‌స్టాప్ బస్సులు బైపాస్ రోడ్డులోనే నడపాలని సిబ్బందిని ఆదేశించినట్లు రెండో డిపో మేనేజరు బి.అమరనాథ్ తెలిపారు. ఈ బస్సులు మదనపల్లెలో రోజూ ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటలకు, అలాగే తిరుపతి నుంచి ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటలకు చివరి బస్సు బయలుదేరుతుందన్నారు. నాన్‌స్టాప్ బస్సులు పీలేరు వెళ్లి రావటాన్ని ఆపేశామని, ఇకపై బస్సులు మదనపల్లె - తిరుపతి మధ్యన నడుస్తాయన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాన్‌స్టాప్ బస్సుల్లో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసు అధికారులపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లా పోలీసు అన్నతాధికారులపై ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లె రామ్‌చంద్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పర్యటనకు వచ్చిన ఆయనకు బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆయన్ను కలిసి ఫిర్యాదు చేశారు. మదనపల్లె బుద్ధుడి కొండపై బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేసిన ఘటనపై నిందితులపై చర్యలు తీసుకోకుండా ప్రజా ఉద్యమ నేతలపై కేసులు నమోదు చేసిన జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

బాలికలు.. ఫుట్‌బాల్‌లో ఆణిముత్యాలు

● ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : అబ్బాయిలకు తాము ఏమాత్రం తీసిపోమని సత్తా చాటుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు మదనపల్లె బాలికలు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తూ శెభాష్ అని ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి జూనియర్ బాలికల పుట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. తమ ప్రతిభకు పదును పెడుతున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికల మనోగతమిది..

ఫుట్‌బాల్ ఆడుతున్న అమ్మాయిలు

జడ్జినై అందరికీ న్యాయం అందిస్తా..

మా నాన్న సోమశేఖర్ న్యాయవాది. అమ్మ అరుణ గృహిణి. నాన్నను ఆదర్శంగా తీసుకుని చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నాను. కష్టమైన క్రీడ అయినప్పటికీ ఫుట్‌బాల్‌ను ఎంపిక చేసుకున్నాను. ఈ క్రీడలో శారీరక శ్రమ ఎక్కువ. చురుకుదనం, క్రమశిక్షణ అలవడుతుంది. ఆరోగ్యానిస్తుంది. రెండు సంవత్సరాల నుంచి కోచ్ సహకారంతో ఆటలో రాణిస్తున్నాను. ఇప్పటి వరకు తిరుపతి, మదనపల్లె, చిత్తూరు ప్రాంతాల్లో జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్ష. పెద్దయ్యాక జడ్జి అయి అందరికీ న్యాయం అందిస్తాను. - స్నేహ, 9వ తరగతి, మదనపల్లె.

అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి అవ్వడమే లక్ష్యం

ఫుట్‌బాల్‌లో రాణించి అంతర్జాతీయ క్రీడాకారిణి కావాలన్నదే నా లక్ష్యం. దాన్ని సాధించేందుకు కఠోర సాధన చేస్తున్నాను. అందుకు అమ్మానాన్న మధుసూదన్‌రెడ్డి, మోక్షలక్ష్మి ప్రోత్సహిస్తున్నారు. వారి ప్రోత్సాహంతోనే ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నా. ఇప్పటి వరకు తిరుపతి, హిందూపురం, అనంతపురం, చిత్తూరు, మదనపల్లెలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. ఇటీవల జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి జట్టులో స్థానం సంపాదించాను. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నాను. లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేస్తాను. - నేహా, 9వ తరగతి, మదనపల్లె

కోచ్‌నవుతాను..

చిన్నప్పటి నుంచి ఫుట్‌బాల్ క్రీడంటే ఇష్టం. అందుకే అమ్మానాన్నలను ఒప్పించి ఫుట్‌బాల్ సాధన చేస్తున్నాను. మూడు సంవత్సరాలుగా శిక్షణ తీసుకుంటున్నాను. ఇప్పటి వరకు అనంతపురం, గుంటూరు, విశాఖపట్నం, మదనపల్లెలో జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాను. అందులో రాణించి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లి కోచ్ కావాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాను. - వైష్ణవి, 10వ తరగతి, మదనపల్లె

వేర్వేరు ప్రమాదాల్లో అయిదుగురికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు ప్రమాదాల్లో అయిదుగురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాలివీడుకు చెందిన రెడ్డెప్పరెడ్డి (45), అతని భార్య పుష్పలత (42)లు మంగళవారం ద్విచక్ర వాహనంపై మదనపల్లెకు వచ్చి టైల్స్ కొనుగోలు చేశారు. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు హైవే రోడ్డుపైకి రావడంతో వేగంగా వచ్చిన బి.కొత్తకోట మండలం కంటేవారిపల్లెకు చెందిన నాగరాజు (47) ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకటోపట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

● గుర్రంకొండ మండలం దౌలత్‌ఖాన్‌పల్లెకు చెందిన ఆదిమూర్తి (70), అతని భార్య పాపులమ్మ (65)లు మంగళవారం ద్విచక్ర వాహనంపై మదనపల్లెకు వస్తుండగా అమ్మచెరువు మిట్ట వద్ద వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దంపతులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకటోపట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

కాలువ నిర్మాణానికి స్థల పరిశీలన

మదనపల్లె పట్టణం : కదిరి రోడ్డు టిప్పుసుల్తాన్ మైదానం నుంచి కురవంక వరకు కాలువ నిర్మించడానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా స్థల పరిశీలన చేశారు. మంగళవారం ఉదయం పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ గంగాధర్‌ను వెంటపెట్టుకుని స్థల పరిశీలన చేశారు. రామిరెడ్డి లేఅవుట్, నీరుగట్టువారిపల్లె, రామిరెడ్డిలేఅవుట్ విస్తరణ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు కురవంకలో కలిసేలా కాలువ నిర్మాణం చేపట్టడానికి క్షేత్రస్థాయిలో పర్యటించారు. కాలువ నిర్మాణానికి రోడ్డు పక్కనున్న వాణిజ్య దుకాణాల యజమానులు సహకరించాలని కోరారు. కాలువ నిర్మించే స్థలంలో విద్యుత్తు స్తంభాలు ఉంటే వాటిని తొలగించి మరోచోట ఏర్పాటు చేయించాలని ఈఈ గంగాధర్‌కు సూచించారు. రూ.కోటితో కాలువ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, నాగార్జున బాబు, పురుషోత్తం, భారతీనాయుడు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూములు ఆక్రమిస్తే చర్యలు

కురవంకలో కరపత్ర పంచి ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : సామూహిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హెచ్చరికలు చేశారు. మంగళవారం కురవంకలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల్లో అన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆగస్టు 15న సీఎం ప్రారంభిస్తారన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే సర్వే చేయించి తొలగిస్తామన్నారు. అనంతరం స్థానికులు ఎమ్మెల్యేకు పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.5,02,093ల చెక్కును కురవంకలో నివాసముంటున్న ఎస్.షాహీరాకు ఎమ్మెల్యే అందజేశారు.

పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

మద్రికుంటపల్లె (కలికిరి), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారులకు చేరేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వాసునూరి చంద్రశేఖర్ తెలిపారు. కలికిరి మండలం మద్రికుంటపల్లె గ్రామం గాజులబండ కురవపల్లెలో ఆయన సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డయ్య, బాబు, ద్వారక, చల్లయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు : రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనని మండల తెదేపా అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ములకలచెరువులో సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వికలాంగ అధ్యక్షుడు రామాంజులు, సిద్దమ్మ, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, నాయకులు రషీద్‌బాషా, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కలికిరి : గాజులబండ కురవపల్లెలో కరపత్రం అందిస్తున్న తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు

8వ వర్ధంతి 16వ వర్ధంతి

కీ॥శే॥శ్రీమతి దొమ్మలపాటి సరోజమ్మ గారు
మరణం: 30-06-2017
కీ॥శే॥ దొమ్మలపాటి రాధాక్రిష్ణమనాయుడు గారు
శ్రీరంగనాథ గ్రూప్స్, మదనపల్లె
ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు అందరికి పంచి, కల్మషమెరుగని మంచి మనుషులుగా జీవించి కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మాకు బంగారు భవిష్యత్తును ప్రసాదించి మా నుండి దూరమై 16 సం॥లు గడిచినను మీ మధురస్మృతులు మరువలేకున్నాము. దైవసన్నిధిలో మీ ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుమారులు: డి.ఆర్.జగదీష్, డి.ఆర్.తులసీప్రసాద్, డి.ఆర్.నరేంద్ర, డి.ఆర్.శ్రీధర్‌నాయుడు
డి.లక్ష్మీసుస్మిత, డి.వెంకటప్రణీత్, డి.హరిదీప్తి, డి.హర్షిక్రిష్ణ
కుమార్తె : డి.ఆర్.శ్రీలత
డి.ఆర్.జయశ్రీ, డి.ఆర్.విజయలక్ష్మి డి.ఆర్.కవిత, డి.హర్షిక, డి.తనూజ
మరియు కుటుంబసభ్యులు, మదనపల్లె.

(c) eenadu

కస్తూర్బా పాఠశాల తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దారు భాగ్యలత

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం తహసీల్దారు భాగ్యలత పరిశీలించారు. మధ్యాహ్న భోజన వసతులపై ఆమె ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటల తయారీ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

సదరం ధ్రువ పత్రాల పరిశీలన

సుండుపల్లి, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు అందిన సదరం ధ్రువ పత్రాల పరిశీలన అంశంపై జిల్లా వైద్యాధికారి లక్ష్మీనరసయ్య మంగళవారం జి.రెడ్డివారిపల్లెలో విచారించారు. కొరివివాండ్లపల్లెలో వైద్యాధికారి పర్యవేక్షణలో ఆరోగ్యసిబ్బంది కొరివివాండ్లపల్లెలో ఇంటింటికీ తిరిగి నీటిలో లార్వా ఉందా లేదా అనే అంశంపై పరిశీలించారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొరివివాండ్లపల్లిలో పర్యటిస్తున్న జిల్లా వైద్యాధికారి లక్ష్మీనరసయ్య తదితరులు

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న డీఈవో సుబ్రహ్మణ్యం

రాయచోటి, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు కృత్రిమ మేధ, నైపుణ్యాల్ని గడించాల్సిన అవసరం ఉందని డీఈవో సుబ్రహ్మణ్యం అన్నారు. డైట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన మాట్లాడారు. డైట్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు ఎలక్ట్రికల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వృత్తి విద్య శిక్షణ అందుబాటులో ఉందన్నారు. పాఠ్యాంశాలు ఆధునంగా చిన్నప్పటి నుంచి వృత్తి విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా వృత్తి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. అనంతరం వృత్తి విద్యార్థుల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు, రోల్‌ప్లే, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిర్మలాదేవి, సమగ్ర శిక్ష సీఎంవో కరుణాకర్, ఏపీవో చంద్రశేఖర్, జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ యోగేష్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మొక్క నాటుతున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, సభ్యులు

వీరబల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాయచోటి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.శ్యామ్ అన్నారు. వీరబల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్థానికుడు నాగరాజు ఆర్థిక సాయంతో విద్యా సామగ్రి మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ వలకు చిక్కితే ఖాతా ఖాళీ

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నేటి సమాజంలో ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటోందని.. బ్యాంకుతో సంబంధం లేకుండా ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తున్నారని ఈ నేపథ్యంలో అప్రమత్తంగా లేకపోతే సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని రాజంపేట మన్నూరు సీఐ కుళ్లాయప్ప తెలిపారు. రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పలు విషయాలను వెల్లడించారు.

★ ఫోన్ ఉపయోగించే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసే వీలుంటుందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఖాతా వివరాలు చెప్పాలని అడిగితే స్పందించవద్దన్నారు. ఒకవేళ సమాచారం చెప్పి మోసం జరిగినట్లు తేలితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. గంటలోపే 1930, 112 నంబర్లకు ఫిర్యాదు చేస్తే నగదు రికవరీ చేసేందుకు వీలుంటుందన్నారు.

★ యువత సామాజిక మాధ్యమాల్లో కుటుంబ సభ్యుల వివరాలు, వారి చిత్రాలు, ఫోన్ నంబర్లను పంచుకోవడం కారణంగా కొందరు సైబర్ నేరగాళ్లు వారి ఫొటోలతో మార్ఫింగ్ చేసి ఫోస్లు చేసి బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలు బయటకు చెప్పుకోలేక కొంత మంది బాధితులు ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారన్నారు. అనంతరం పలువురు విద్యార్థుల సందేహాలకు సీఐ సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పురుషోత్తం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

అవగాహన కల్పిస్తున్న సీఐ కుళ్లాయప్ప చిత్రంలో ప్రిన్సిపల్ పురుషోత్తం

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారానే ఎక్కువ ఆర్థిక నేరాలు జరుగుతున్నాయి. ఇప్పటికే చాలా సార్లు కొందరు మహిళలు తమ సెల్‌ఫోన్లకు వచ్చే గుర్తు తెలియని కాల్స్ ఆన్సర్ చేసి మాట్లాడటంతో సమస్యలు వస్తున్నాయి. ఒకవేళ వారితో మాట్లాడిన వారు అడిగిన ఓటీపీలు చెప్పడం, బ్యాంకు ఖాతా నెంబర్లు చెప్పడంతోనే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయి. మనం సరదాకు చేసే కొన్ని చాటింగ్‌లు కూడా ఇలాంటి ప్రమాదాలకు గురి చేస్తాయి. మహిళలు, ముదసలి వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. **- ప్రశాంతి, డిగ్రీ విద్యార్థిని**

చాలా మందికి ఉపయోగకరం

సైబర్ నేరాలపై ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం వల్ల ఎన్నో విషయాలు తెలుసుకున్నా. నేటి యువతకు అవగాహన లేక మోసాలకు గురవుతున్నారు. నేను ఈ కార్యక్రమం ద్వారా తెలిసిన విషయాలను మా స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేస్తా. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసే వారితో మాట్లాడకుండా వదిలేయడం, ఓటీపీలు చెప్పాలని అడిగితే వెంటనే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలనే విషయం తెలుసుకున్నా. **- వినయ్, డిగ్రీ విద్యార్థి**

ఫోన్లకు వచ్చే లింకులపై అప్రమత్తంగా ఉంటాం

ఫోన్లకు వచ్చే వివిధ లింకులు క్లిక్ చేస్తే చరవాణి హ్యాక్ చేసే అవకాశం ఉంటుందని తెలుసుకున్నా. బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు ఎలా స్వాహా చేస్తారో తెలిసింది. ఆ సమయంలో ఏం జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎవరికి ఫిర్యాదు చేయాలని తెలుసుకున్నా. **- సుబ్రహ్మణ్యం, డిగ్రీ విద్యార్థి, రాజంపేట**

విద్యుత్తు స్తంభాలకు తీగల తొలగింపు

స్పందనకు వందనం

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆర్.వడ్డిపల్లె, టి.కమ్మపల్లె పరిసర ప్రాంతాల్లోని విద్యుత్తు స్తంభాలకు మొక్కల తీగలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. ఈ సమస్యపై 'ఈనాడు'లో మంగళవారం 'స్తంభమంత నిర్లక్ష్యం' శీర్షన ప్రచురితమైన చిత్ర కథనం ప్రచురితమైంది. ఆ శాఖ ఏఈ కుమార్ స్పందించి విద్యుత్తు స్తంభాలకు అల్లుకున్న తీగలను తొలగింపజేశారు.

చిరుధాన్యాల సాగుపై దృష్టి

కొత్తపల్లెలో మాట్లాడుతున్న డీఏవో శివనారాయణ

చిన్నమండెం, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితులను బట్టి రైతులు చిరుధాన్యాల పంటల సాగుపై దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ రైతులకు సూచించారు. మండల పరిధిలోని కొత్తపల్లెలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . వర్షాలు సకాలంలో కురవకపోవడంతో వరికి ప్రత్యామ్నాయంగా రాగి, ఉద్ది, పెసర, కంది వంటి పంటలు సాగు చేసుకోవాలన్నారు. రైతులు రసాయన ఎరువుల మోతాదును తగ్గించి సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో గీత, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమావేశాల నిర్వహణ తప్పనిసరి

వీరబల్లి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని ఏపీఎం ఖాదర్‌వలి అన్నారు. మట్లి పంచాయతీలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రమంతప్పని సమావేశాల వల్ల సంఘాలు బలోపేతమవుతాయన్నారు. అన్ని రకాల లావాదేవీలు జరుపుకోవాలన్నారు. సమాఖ్య అధ్యక్షురాలిగా నాగమునెమ్మ, కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా గౌతమిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీసీ సుధాకర్, వీవోఏలు సుధారాణి, సుధాకర్‌లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK ISAMIL (OLD NAME), S/o SHAIK MAHAMMAD KHASIM, R/o D.No: 2/29, NAGIRIPADU VILLAGE & PANCHAYATHI, CHITVEL (ML), ANNAMAYYA DIST., A.P - 516110. I CHANGED MY NAME TO SHAIK ISMAIL, S/o SHAIK MAHAMMAD KHASIM. HENCEFORTH, I WILL BE KNOWN AS **SHAIK ISMAIL** (NEW NAME), S/o SHAIK MAHAMMAD KHASIM.

CHANGE OF NAME

I, **THATIGUNTLA UDAIKIRAN REDDY**, Son of THATIGUNTLA BHASKARA REDDY (Old Name), Resident of Reddivaripalli, Peddiveedu Village, Veeraballi Mandal, Annamayya District, A.P. have changed my name as **THATIGUTLA UDAY KIRAN REDDY**, Son of Thatigutla Bhaskar Reddy (New Name).

ప్రకటన

అన్నమయ్య జిల్లా, చిన్నమండెం మండలం, వడమటికోన గ్రామం, నాగూరివాండ్లపల్లెలో ఉన్న శ్రీ భైరవేశ్వర స్వామి దేవాలయంను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు అభ్యంతరం ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన పది రోజుల్లోగా రాయచోటిలో జిల్లా దేవాదాయ అధికారి వారికి తెలియజేయగలరు.

ఇట్లు : ఇన్‌స్పెక్టర్, సి.శివయ్య

సర్వీస్ రికార్డు పోయినది

డా॥ మడితాటి మధుసూధనరెడ్డి, మెడికల్ ఆఫీసర్ PHC సంబేపల్లె, అనునాకు సంబంధించిన సర్వీస్ రిపోర్టు (S.R), నేను రాయచోటి నుండి సంబేపల్లి PHCకి బస్సులో వెళ్తుండగా మార్గం మధ్యలో పోయినవి. కావున అవి దొరికిన వారు క్రింద తెలిపిన అడ్రస్సుకు లేక సెల్ నెంబర్‌కు గాని తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి.

ఇట్లు : డా॥ యం.మధుసూధనరెడ్డి, మెడికల్ ఆఫీసర్, PHC సంబేపల్లె, సెల్ : 9440822945

నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువు, ఉద్యోగంతో పాటు తన కాళ్లపై తాను నిలిచేలా చేతి పని నేర్చుకోవాలని బోయనపల్లి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని భారతి అన్నారు. పాఠశాలలో మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల వద్ద విద్యార్థులకు తినుబండారాలు అమ్ముకునే ఓ వృద్ధురాలు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆమె భర్త వెంకటసుబ్బయ్యకు హెచ్‌ఎం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు.

వెంకటసుబ్బయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న హెచ్ భారతి

కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న కెనరా బ్యాంకు మేనేజర్ రామనాథ్‌రెడ్డి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ప్రజలకు అనేక పథకాలు అందిస్తోందని సద్వినియోగం చేసుకోవాలంటూ రాయచోటి కెనరా బ్యాంకు మేనేజర్ రామనాథ్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని శిబ్యాలలో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విడ్స్ సంస్థ కౌన్సిలర్ కవిత, డీఆర్‌డీఏ ఏపీఎం శ్రీనివాసులురెడ్డి, కో-ఆర్డినేటర్ శివ తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడితో నేతల భేటీ

రాయచోటి, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను మంగళవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో కలిసి సత్కరించినట్లు ఆ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన సూచించారన్నారు. జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు కార్మికుల సమ్మె

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పురపాలక శాఖలో పని చేస్తున్న ఇంజినీరింగ్ విభాగం కార్మికులు తమ డిమాండ్ల సాధనకు చేస్తున్న నిరవధిక సమ్మెను మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కొనసాగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్, శంకరయ్య, ఈశ్వర్‌రెడ్డి, మల్లికార్జున, దేవ, రమణ, రమేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఎన్నికల కమిటీల ఎంపికపై నివేదిక

సంస్థాగత ఎన్నికల పరిశీలకులను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: సంస్థాగత ఎన్నికల బూత్ లెవల్ కమిటీ ఎంపికపై తెదేపా అధిష్ఠానానికి నివేదిస్తామని త్రీమెన్ కమిటీ పరిశీలకులు చైతన్యకృష్ణ, రాజానాయుడు, రైల్వేకోడూరు పరిశీలకులు హేమాంబరధరరావు, మండల పరిశీలకులు మందపల్లె శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఓ కల్యాణం మండపంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల బూత్ లెవల్ కమిటీలు ఎంపికపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కొందరు నాయకులు తమకు ఎలాంటి సమాచారం అందించకుండానే కమిటీలు ఎంపిక చేశారని వాపోయారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వివాదం సద్దుమణిగింది.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్, వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎల్లప్ప ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల విక్రయ డీలర్లకు సంబంధించిన గోదాములు, అక్కడి నిల్వలను పరిశీలించారు. యూరియా పంపిణీపై దృష్టి సారించినట్లు వారు చెప్పారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. ఓ దుకాణంలో రూ.30 వేలు విలువ చేసే ఎరువులను సీజ్ చేశారు. సంబంధిత పత్రాలను చూపితే విడుదల చేస్తామన్నారు. రైల్వేకోడూరు ఏవో సందీప్, జేడీ కార్యాలయ ఏవోలు పవన్‌కుమార్, నవీన్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని చిట్వేలి ఎస్సై నవీన్ అన్నారు. చిట్వేలి మండల పరిధిలో బహిరంగంగా మద్యం తాగుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు మంగళవారం ఆయన తెలిపారు. మామిడికాయల లోడుతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్లను నిలిపి చోదకులపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

విద్యుత్తు నియంత్రిక ధ్వంసం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట రైల్వేస్టేషన్ సమీపంలోని గౌస్ బాషా పొలంలో ఉన్న 16కేవీ విద్యుత్తు నియంత్రికను దుండగులు ధ్వంసం చేసి అందులోని సామగ్రి తీసుకెళ్లారని బాధిత రైతు మంగళవారం ఎస్పీడీసీఎల్ ఏఈ ఉదయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. జన సంచారం లేని సమయంలో దుండగులు తీగలను తీసుకెళ్లారన్నారు. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు.

గణితంపై విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టాలి

డైట్(రాయచోటి), న్యూస్‌టుడే: గణితంపై విద్యార్థులకు ఉండే భయాన్ని పోగొట్టాలని డీఈవో సుబ్రహ్మణ్యం అన్నారు. డైట్ కేంద్రంలో మంగళవారం అధ్యాపకులు శివభాస్కర్, కేథార్‌నాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామానుజన్ మ్యాథ్స్ క్లబ్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు మరింత ఆసక్తికరంగా, అర్థమయ్యేలా సరళ పద్ధతిలో బోధించడానికి నూతన విధానాలను అనుసరించాలని ఆయన సూచించారు. డైట్ ప్రిన్సిపల్ అజయ్‌బాబు మాట్లాడుతూ డైట్ ఒక ప్రయోగశాలగా బోధనాభ్యసనలో వినూత్న విధానాలు రూపొందిస్తామన్నారు. మెరుగైన ఫలితాల సాధనకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి జనార్దన్, అధ్యాపకులు ఎం.నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్‌బాబు, వెంకటసుబ్బారెడ్డి, వైసీ రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

అడవిలో తుపాకీతో వన్యప్రాణిపై వేట

పోలీసుల అదుపులో నిందితుడు

సిద్దవటం, అట్లూరు: అట్లూరు మండల పరిధిలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి అభయారణ్యంలో వన్యప్రాణిని తుపాకీతో కాల్చి చంపిన కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు సిద్దవటం రేంజి అటవీ అధికారిణి కళావతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. గోపవరం మండలం వెంకటరామాపురం గ్రామానికి చెందిన బొడిమిగుంట రమణయ్య, అట్లూరు మండలం చెలంగారిపల్లె గ్రామానికి చెందిన గుమ్మల వెంకటసుబ్బయ్య, గుమ్మల శ్రీనివాసులు సోమవారం రాత్రి అట్లూరు మండలం చలంగారిపల్లెలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణిని నాటు తుపాకీతో కాల్చి చంపారన్నారు. కొంత మాంసాన్ని అడవిలోనే వండుకుని తింటుండగా తమకు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి వెళ్లి దాడులు చేశామన్నారు. బొడిమిగుంట రమణయ్య పట్టుబడగా మరో ఇద్దరు పరారయ్యారన్నారు. వారి నుంచి మాంసం, కత్తులు, టార్చిలైట్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. రమణయ్యను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని తెలిపారు.

మహిళాజిల్లా చిట్ఫండ్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, కడప

DRK No. 113/2023

M/s Sri Sai Anjana Chit Funds Rayalaseema Pvt. Ltd., Rajampet, Rep. by its Manager /Foreman - **Disputant**

Vs

1) Chinnapoli Rama Devi and others - **Opponents**

Opponents No. 1, 4 & 5 కు నోటీసు

1) Chinnapoli Rama Devi, W/o C. Venugopal Reddy, aged 38 years, Housewife, Residing at Near Raju School, Noonevaripalli, Rajampeta Town, Annamayya District, 4) Chinnapoli Venu Gopal Reddy, S/o C. Subba Reddy, aged 45 years, working as Prop. of Sri Sai Home Needs, Rajampet, Annamayya District, Residing at near Raju School, Noonevaripalli, Rajampeta Town, Mandal, Annamayya District, 5) Thambela Maruthi Kumari, W/o T.Venugopal Reddy, aged 31 years, Prop. of Anjana Grand Hotel, Rajampet, Residing at D.No. 13/56, Kothaindlu, Mandaram, Rajampeta, Annamayya District.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తం రూ. 11,43,440/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponents No. 1, 4 & 5 అయిన మీరు తేదీ : 23.07.2025 న ఉదయం 11 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Town-Ship, Kadapa నందు మీరు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల మీపై దావా పరోక్షంగా తీర్మానించబడును.

By Order of The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Kadapa.

G. Srinivasulu Naidu, A.V. Ramana, Advocates for Disputant, Kadapa

మట్లిరాజుల కోటలో విద్యార్థుల సందడి

సిద్దవటం కోటలో విద్యార్థులు

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటంలోని మట్లిరాజుల కోటను మంగళవారం కడపలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సందర్శించారు. విహార యాత్రలో భాగంగా సమారు 150 మందికి పైగా విద్యార్థులు, సిబ్బంది తరలివచ్చి కోటలోని పలు పురాతన కట్టడాలను సందర్శించారు. కోట చరిత్ర గురించి స్థానిక పురావస్తుశాఖ సిబ్బంది వివరించారు. సందర్శకుల కోసం కోటలో సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు.

ఇంటి పట్టాల పంపిణీకి వినతి

పుల్లంపేట, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఇంటి పట్టాలు అందించాలని మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో దివ్యాంగుల ఇంటి పట్టాల సమస్యలను తహసీల్దారు పుల్లారెడ్డికి మంగళవారం వివరించారు. స్పందించిన ఆయన సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వాహిద్ పాల్గొన్నారు.

పాగాకు విక్రయాలపై తనిఖీలు

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని సిద్దవటం, భాకరాపేట, వంతాటిపల్లె, జ్యోతి, జంగాలపల్లె గ్రామాల్లోని కిరాణా దుకాణాల్లో మంగళవారం ఎస్సై మహమ్మద్ రఫీ, పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కిరాణా దుకాణాల్లో పొగాకు సంబంధించిన ఎలాంటి ఉత్పత్తులు విక్రయించినా కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల పరిధిలో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థికి ఉపాధ్యాయుల సత్కారం

చిన్నమండెం: మండల పరిధిలోని దిగువగొట్టివీడు ఉన్నత పాఠశాలలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఎం.రెడ్డి నిరంజన్ అనే విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ విద్యార్థికి పదో తరగతిలో 561 మార్కులు వచ్చాయని హెచ్‌ఎం మురళి తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

మురుగు.. పడేదెలా అడుగు!

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న మురుగు కాలువపై ఏర్పాటు చేసిన మూత బండలకు కాలం తీరిపోతోంది. ఒక్కొక్కటిగా మొత్తం బండలు పగిలిపోతున్నాయి. ఏ మాత్రం బరువుతో ఉన్న వాహనాలు వాటిపై ప్రయాణించినా అవి తట్టుకోవడం లేదు. వెంటనే బండలు పగిలి మురుగు నీరు రోడ్లపై బయటకు వచ్చేస్తోంది. రోడ్డు పక్కన నిర్మాణాలు చేపట్టేవారు ఇసుక, కంకర, మట్టి వాహనాలను బండలపైకి తీసుకు రాగానే అవి ఒక్కసారిగా పగిలిపోయి కాలువలో పడిపోతున్నాయి.

★ దీంతో ప్రధాన రహదారి పక్కన ఉన్న దుకాణాలు, ఇళ్ల ముందు మురుగు కాలువలు ప్రవహిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని కడప రోడ్డులో సమస్య ఎక్కువగా ఉంటోంది. ఈ పరిస్థితిపై సర్పంచి బుడిగి శివయ్య మాట్లాడుతూ రెండు రోజుల్లో పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. పగిలిన బండల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించి, కాలువను శుభ్రం చేయిస్తామని వివరించారు.

పట్టణంలోని కడప రోడ్డులో బండలు లేకపోవడంతో దుస్థితి ఇదీ

పురపాలక కార్మికుల అరెస్టు అన్యాయం

రాజంపేట, న్యూస్‌టుడే: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని విజయవాడలో ఆందోళన చేపట్టిన పురపాలక కార్మికులను అరెస్ట్ చేయించడం అన్యాయమని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా ఇంతవరకు పుర కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని గత సమ్మె కాలపు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈనాడు బాపట్ల
బుధవారం జులై 16, 2025

మధ్యవర్తిత్వంతో డబ్బు, సమయం ఆదా

చీరాల, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయంతో పాటు డబ్బు ఆదా అవుతాయని సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధ అన్నారు. మధ్యవర్తిత్వంపై అవగాహనలో భాగంగా మంగళవారం కోర్టు సముదాయం నుంచి 1కే నడక నిర్వహించారు. జెండా ఊపి నడకను ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న విషయాలకే ఘర్షణలకు దిగుతున్నారని, ఇటువంటి వాటిని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకొని ప్రశాంత వాతావరణం నెలకొల్పవచ్చన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎంవీ వాహిని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.రమేష్ బాబు, ఏజీపీ బి.రమేష్, డీఎస్పీ మెయిన్, సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు

విద్యుత్తు సమస్యలపై ఫోన్‌ఇన్ నేడు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులా..మీటర్ పని చేయటం లేదా..వ్యవసాయ కనెక్షన్ల మంజూరు..ఆక్వా చెరువులకు విద్యుత్తు రాయితీ..లోవోల్టేజీ ఇతర ఏ సమస్యలు ఉన్నా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆంజనేయులు దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింది నంబరుకు ఫోన్ చేసి సమస్యను అధికారికి వివరించవచ్చు. ఫోన్‌ఇన్‌లో సదరు అధికారి అందుబాటులో ఉంది మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు.

ఈనాడు మీతోడు

ఫోన్ చేయాల్సిన నంబరు: **80085 73141**

16-07-2025, బుధవారం

ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు

మీటర్లు గిర్రు గిర్రు

- ✶ వేసవిని తలపించేలా ఎండలు
- ✶ పెరిగిన విద్యుత్తు వినియోగం

బాపట్ల, న్యూస్‌టుడే

వేసవి జులైకి మారినట్లుగా ఉంది. వర్షాలు కురవాల్సిన సమయంలో వేసవిని తలపించేలా వాతావరణం ఉంది. ఉదయం తొమ్మిది నుంచే ఎండ తీవ్రత కనిపిస్తోంది. పగటిపూట గరిష్ఠంగా 39 నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. వేడిగాలులు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ కారణంగా విద్యుత్తు వినియోగం ఒక్కసారిగా భారీగా పెరిగింది. మీటర్లు గిర్రున తిరుగుతుండటంతో బిల్లుల భారం పడనుంది. విద్యుత్తు నియంత్రికలపై అధిక లోడ్ పడి ఉప కేంద్రాల్లో పరికరాలు దెబ్బ తిని సరఫరా అంతరాయం ఏర్పడి వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.

➡ గత నెలతో పోలిస్తే ప్రస్తుతం విద్యుత్తు వినియోగం బాగా పెరిగింది. జిల్లా కేంద్రం బాపట్ల, వాణిజ్య కేంద్రం చీరాల పట్టణాల్లో విద్యుత్తు డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ఈ నెల మొదటి వారం నుంచి ఎండల తీవ్రత పెరిగింది. ఒక్క శుక్రవారం తప్పించి గత పది రోజులుగా వేడి, ఉక్కపోత వాతావరణం నెలకొంది. సోమ, మంగళవారాలు ఇది మరింత పెరిగింది. ఈ కారణంగా పగలు, రాత్రులు తేడా లేకుండా ఏసీలు వినియోగిస్తున్నారు. జిల్లాలో గరిష్ఠ విద్యుత్తు వినియోగం సగటున రోజుకు ఆరు మిలియన్ యూనిట్లకు చేరింది. గృహాలు, వాణిజ్య దుకాణాల్లో ఏసీల వినియోగం పెరగడంతో డిమాండ్ పైపైకి పోతోంది.

జిల్లాలో వినియోగం (మిలియన్ యూనిట్లలో)

తేది	జూన్	జులై	పెరుగుదల
10	5.80	6.20	0.40
11	5.82	6.25	0.43
12	5.70	6.32	0.62
13	5.50	6.42	0.92
14	5.44	6.45	1.01

➡ విద్యుత్తు నియంత్రికలపై లోడు పెరిగి విఫలమవుతుండటం.. ఒక్కసారిగా పదుల సంఖ్యలో మార్చాల్సి రావడం ఆ శాఖకు ఇబ్బంది మారింది. నియంత్రిక దెబ్బతింటే కొత్తది అమర్చడానికి ఆక్వా చెరువులకు రెండు వారాలు తీసుకుంటున్నారు. ఉప కేంద్రాల్లో పరికరాలు దెబ్బతిని గంటల తరబడి కరెంటు సరఫరా నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బాపట్ల పట్టణ విద్యుత్తు ఉప కేంద్రంలో సోమవారం బ్రేకర్ సమస్య వచ్చి రెండు గంటలకు పైగా సరఫరాకు అంతరాయం కలిగింది.

లెక్క తప్పింది

- పౌరసేవల నగదు జమ చేయని ఉద్యోగులు
- 2022 నుంచి ఈ ఏడాది వరకు ఇదే తంతు

బాపట్ల, నరసరావుపేట, న్యూస్‌టుడే

గ్రామ, వార్డు సచివాలయాలు వచ్చిన తరువాత వివిధ పౌర సేవలకు ప్రభుత్వం నిర్దేశిత రుసుం వసూలు చేస్తోంది. కొన్నాళ్లుగా విద్యుత్తు బిల్లులు చెల్లించే అవకాశాన్ని కూడా కల్పించింది. సేవలు పొందే క్రమంలో ప్రజలు చెల్లించిన నగదును ఒకటి, రెండ్రోజుల్లోనే ఉద్యోగులు ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. చాలామంది ఉద్యోగులు 2022 నుంచి ఆ నగదు జమ చేయలేదు. తమ సొంతానికి వాడుకుని ఉంటారని తెలుస్తోంది. ఆన్‌లైన్ ద్వారా అందించిన పౌర సేవలకు సంబంధించి ఫీజుల రూపంలో జమ కావాల్సిన నగదు లెక్కల్ని కూటమి ప్రభుత్వం తీసింది. సరైన పర్యవేక్షణ లేక లెక్క తప్పినట్లు గుర్తించింది. ఉద్యోగుల నుంచి నగదు వెనక్కి తీసుకుని వెంటనే జమ చేయాలని అధికారులను ఆదేశించింది.

జిల్లాలోని 408 గ్రామ, 69 వార్డు సచివాలయాల ద్వారా 500కి పైబడి సేవలు అందిస్తున్నారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాల్ని ఏపీ సేవా పోర్టల్ ద్వారా జారీ చేస్తున్నారు. వివిధ రకాల సేవలకు ప్రజల నుంచి రుసుం వసూలు చేసినా చాలామంది ఉద్యోగులు ఆ నగదును ప్రభుత్వ ఖాతాలో జమ చేయలేదు. గత నాలుగేళ్లలో ఆన్‌లైన్‌లో అందించిన సేవలకు ప్రజల నుంచి వసూలు చేసిన రుసుం సరిగ్గా ప్రభుత్వ ఖజానాకు జమైందా? లేదా అని పరిశీలిస్తే ఎన్నో లోపాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విద్యా డేటా ప్రాసెసింగ్ కార్యదర్శుల నుంచి ఈ-సర్వీసు నగదు తీసుకుని వెంటనే ప్రభుత్వ ఖజానాకు జమయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు ఉన్నతాధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించారు.

సచివాలయంలో సేవలందిస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వానికి జమ కావాల్సిన ఈ-సర్వీసు నగదు (రూపాయల్లో)..

జిల్లా	2022	2023	2024	2025	మొత్తం
పల్నాడు	1,74,676	97,125	64,962	25,46,593	28,83,356
బాపట్ల	67,523	46,371	77,766	46,97,773	48,89,163

వెంటనే జమ చేయాలని ఆదేశాలు

పల్నాడు జిల్లాలో రూ.28.83 లక్షలు, బాపట్ల జిల్లాలో రూ.48.89 లక్షల పౌర సేవల రుసుం నగదు ఉద్యోగుల నుంచి ప్రభుత్వ ఖజానాకు అందాల్సి ఉంది. నగదు తిరిగి చెల్లింపులో (చలానా జనరేషన్) సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం సూచించింది. 2.0- ఏపీ సేవా పోర్టల్ పెండింగ్ నగదును(ఈ-సర్వీసు) వెంటనే జమ చేసేలా పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు పురపాలక, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత: గొట్టిపాటి

వెల్లలచెరువు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతనందించేందుకు కృతనిశ్చయంతో పని చేస్తోందని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వెల్లలచెరువులో మంగళవారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమసమాజ స్థాపనకు ఆర్థిక అసమానతలు రూపుమాపడానికి విద్య ఆయుధమన్నారు. విద్య కోసం ఖర్చుపెట్టే ప్రతి రూపాయి సమాజాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు జాష్టి రంగారావు ఆర్థిక సహకారంతో సమకూర్చిన 137 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. స్థానికంగా రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారులు, పక్కా మురుగు కాలువలను ప్రారంభించారు. తెదేపా నాయకులు తేలప్రోలు రమేష్, గాడిపర్తి వెంకట్రావు, ఆలూరి శ్రీనివాసరావు, చింతా రామారావు, అధికారులు పాల్గొన్నారు.

వెల్లలచెరువులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న రవికుమార్

స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి

బాపట్ల, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్స్, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మధుకర్ గుప్తా అన్నారు. జడ్పీ, మండల పరిషత్తు, పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై బాపట్ల జిల్లా అధికారులతో మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలన్నారు. పంచాయతీరాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. డీలిమిటేషన్, రిజర్వేషన్ల అమలును పరిశీలించాలని, ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. గత ఎన్నికల అనుభవాలు పరిగణనలోకి తీసుకుని రాజకీయ ఒత్తిడి లేకుండా సమర్థంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 459 పంచాయతీలు ఉన్నాయని, 426 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, మిగిలినవి కోర్టు కేసుల నేపథ్యంలో నిలిచిపోయాయన్నారు. మొత్తం 4,306 వార్డులు ఉండగా.. గత ఎన్నికల్లో గెలుపొందిన వారి అధికారాలు 2026 ఏప్రిల్ ఒకటితో ముగుస్తాయని తెలిపారు. జిల్లా పరిషత్తు స్థానాలు గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోనే ఉన్నాయన్నారు. గుంటూరు జిల్లా పరిధిలో 862 ఎంపీటీసీ, 57 జడ్పీటీసీ స్థానాలు, ప్రకాశం జిల్లా పరిధిలో 792 ఎంపీటీసీ, 57 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని తెలిపారు. డీలిమిటేషన్ ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. డీపీవో ప్రభాకరరావు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో గ్లోరియా, పురపాలక కమిషనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మధుకర్ గుప్తా, పక్కన నీలం సాహ్ని

కృష్ణా బేసిన్లో వరద తగ్గుముఖం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: కృష్ణా ఎగువ బేసిన్లో వరద తగ్గుముఖం పట్టింది. సాగర్ జలాశయానికి నీటి ప్రవాహం తగ్గింది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 64,789 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి 56,562 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం సాయంత్రం 6 గంటలకు 557.00 అడుగులకు పెరిగింది. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1650 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our CHIRALA Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT KK	40	75,000	30,00,000
FT B	40	5,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. G SARABAIAH** for further details.
Mobile Nos. 80087-62666, 70360-14501 Landline: 08594-237707, 230509.

ప్రైవేటుకు పెత్తనం.. పరిశోధనలకు గ్రహణం..!

ఏఎన్‌యూలోని ఆక్వాకల్చర్ పరిశోధన కేంద్రం దుస్థితి ఇది

తాజాగా మరో సంస్థకు కట్టబెట్టేందుకు ముమ్మర యత్నాలు

ఈనాడు – అమరావతి

ఏఎన్‌యూ అధికారులు ప్రైవేటు వ్యవహారాలంటే తరించిపోతున్నారు. కీలకమైన కేర్ విభాగాన్ని పదేళ్ల క్రితం ప్రైవేటు సంస్థకు అప్పగించి.. పరిశోధనలకు కాలగ్రహణ పట్టించి... తాజాగా మరో సంస్థను తెరపైకి తీసుకొచ్చేందు ప్రయత్నిస్తున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్(కేర్)ను 2014లో అప్పటి ఉన్నతాధికారులు ఓ ప్రైవేటు సంస్థకు పదేళ్లపాటు లీజుకిచ్చారు. ఇది నిబంధనలకు విరుద్ధమైనా పట్టించుకోలేదు. ఆక్వాలో పరిశోధనలు ప్రోత్సహించడం, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోనే సిమెంట్ పాండ్స్, ప్రయోగశాల, ఇతర మౌలిక వసతులు కల్పించారు. చాలా ఏళ్లపాటు లబ్ధిదారులకు చేప పిల్లలు పంపిణీ చేశారు. కొన్నాళ్లకు నిర్లక్ష్యం రాజ్యమేలడంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇదే అదనుగా ఎస్సీ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ప్రైవేటుకు అప్పగించేశారు.

పిచ్చిమొక్కల మధ్య అధ్వానంగా దర్శనమిస్తున్న భవనం

ఎన్ఎఫ్‌డీబీ నుంచి రూ. 80 లక్షలు

ఎంవోయూ ప్రకారం సదరు సంస్థ ఇక్కడ సిమెంటు పాండ్స్ పునర్నిర్మించాలి. తరగతి గదులు, ప్రయోగశాల ఏర్పాటు చేయాలి. ఆక్వాకల్చర్ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలి. ఇవేమీ చేయలేదు. పైపెచ్చు కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్‌డీబీ) - హైదరాబాద్ నుంచి రూ.80 లక్షలు ఏఎన్‌యూ వర్గాల ప్రతిపాదనలతో దక్కించుకుంది. వీటితో కొన్ని పనులు చేసింది. ఈ వ్యవహారంపై అప్పట్లో దుమారం రేగగా.. ఏఎన్‌యూలోని ఆక్వా కోర్సులను నీరుగార్చేందుకే ఆ ప్రైవేటు సంస్థతో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించారన్న ఆరోపణలున్నాయి.

★ ఏడాదికి రూ.50 వేల నామమాత్రపు ఫీజు చెల్లించేలా నాలుగెకరాలను ఆ సంస్థకు అప్పగించారు. ★ విద్యుత్తు ఛార్జీలు సహా ఇతర ఖర్చులు ఆ సంస్థే భరించాలని పేర్కొన్నారు. ★ 2014 జూన్ 14 నుంచి 2024 జూన్ 13 వరకు ఒప్పందం అమల్లో ఉంది.

★ విజిలెన్స్ వర్గాలు ఈ వ్యవహారంపై లోతుగా దృష్టి సారించాల్సి ఉంది.

మళ్లీ ప్రైవేటుకు ఎందుకో..?

గతేడాదే లీజు గడువు ముగిసినా.. సదరు సంస్థ గత ఏప్రిల్‌లో కేర్‌ను వర్సిటీకి అప్పగించింది. ఈ మేరకు ఏఎన్‌యూ ఉన్నతాధికారులు నలుగురితో ఓ కమిటీని వేసి ఎంవోయూ క్లోజింగ్‌పై పరిశీలించాలని కోరారు. ఆలోపే సదరు సంస్థకు క్లీన్‌చిట్ ఇచ్చి పంపేయడం గమనార్హం. ఇప్పుడు ఆగమేఘాలపై మరో సంస్థకు లీజుకిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పట్లో ఆక్వాకల్చర్ విభాగంలో 30 మంది విద్యార్థులుండేవారు. ఇప్పుడు 60కు చేరింది. శాఖాపరంగానే కేర్‌ను నిర్వహించుకునే అవకాశం ఉన్నా.. ప్రైవేటుపై ఎందుకంత ప్రేమ చూపుతున్నారన్నది అంతుచిక్కని ప్రశ్న.



32 సొసైటీలకు పాలకవర్గాలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో 32 సహకార సంఘాలకు తాత్కాలిక పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతలో ఈ నెల 8న 50 సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జులను ప్రభుత్వం నియమించింది. ఎమ్మెల్యేల సిఫార్సుల ఆధారంగా ప్రతి సొసైటీకి ఓ ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించారు. తెదేపా, జనసేన, భాజపా నేతలకు అవకాశం కల్పించారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే వరకు తాత్కాలిక పాలకవర్గాలు కొనసాగుతాయని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం 112 సంఘాలు ఉండగా ఇప్పటి వరకు 82 సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జుల నియామకం జరిగింది. ఇంకా 30 సంఘాలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంది.

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించండి

బాపట్ల, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేలు అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం విద్యుత్తు అదాలత్ నిర్వహించారు. మొత్తం 24 అర్జీలు రాగా 19 పరిష్కరించినట్లు తెలిపారు. ఐదు కోర్టు పరిధిలో ఉన్నందున ఎలాంటి చర్యలు చేపట్టే అవకాశం లేదన్నారు. కర్లపాలెం మండలం గణపవరంలో విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేస్తానని గతంలో పని చేసిన ఏఈ రూ.2 లక్షల నగదు వసూలు చేశారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఛైర్మన్ స్పందిస్తూ 20 రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇదే గ్రామానికి చెందిన మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యుత్తు కనెక్షన్ కోసం ఐదేళ్ల క్రితం రూ.1.62 లక్షలు చెల్లించినా ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. సాధ్యమైనంత త్వరగా విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఛైర్మన్ ఆదేశించారు. మూడేళ్లుగా సౌర విద్యుత్తును ఆ శాఖకు విక్రయిస్తున్నా నగదు చెల్లించలేదని పట్టణానికి చెందిన శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. విక్టర్ ఇమ్మానియేలు స్పందిస్తూ తక్షణమే బకాయిలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, సునీత, ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ భాస్కరరావు, డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేలు

యూట్యూబ్ చూసి.. బుల్లెట్ బైక్‌ల చోరీలు

ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల అరెస్టు

అద్దంకి, న్యూస్‌టుడే: యూట్యూబ్ చూసి బుల్లెట్ ద్విచక్రవాహనాల తాళాలు ఎలా తీయాలో నేర్చుకొని దొంగతనాలు చేస్తున్న ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను అద్దంకి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.25.20 లక్షల విలువైన 16 బుల్లెట్‌లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపిన వివరాల ప్రకారం.. అద్దంకికి చెందిన పల్లా సాయిరాం, పల్నాడు జిల్లా రెంటచింతల మండలం తుమ్మకోటకు చెందిన నార్లగడ్డ గోవింద రాజు, ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలేనికి చెందిన రాయపూడి వసంతకుమార్, కొత్తపట్నం మండలం ఆలూరుకు చెందిన అక్కల వెంకటసాయిరెడ్డి, జరుగుమల్లి మండలం యెద్లూరిపాడు వాసి దివి వేణుగోపాల్, నెల్లూరు జిల్లా కావలి మండలం చౌదరిపాలేనికి చెందిన కోడెల పవన్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కొత్తపెండ్యాలకు చెందిన జీనేపల్లి నరేంద్రవర్మలు ఒంగోలు, కందుకూరులోని ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ చదువుతున్నారు. వీరు ఒంగోలు వీఐపీ రోడ్డులో గది అద్దెకు తీసుకుని కళాశాలలకు వెళ్లి వస్తున్నారు. వ్యసనాలకు బానిసలైన వీరు సులభంగా డబ్బులు సంపాదించాలని చోరీల బాట ఎంచుకున్నారు. శింగరకొండ తిరునాళ్ల నుంచి ఇప్పటివరకు 17 ద్విచక్రవాహనాలను దొంగతనం చేశారు. అద్దంకిలో తొమ్మిది, చిలకలూరిపేటలో మూడు, జె.పంగులూరులో రెండు, నరసరావుపేట గ్రామీణ, మేదరమెట్ల, మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. ఒకే తరహాలో బుల్లెట్‌లు అపహరణకు గురికావడాన్ని ఎస్పీ తుషార్ డూడీ తీవ్రంగా పరిగణించారు. చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్ సారథ్యంలో అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. అపహరించిన ద్విచక్ర వాహనాలను అద్దంకి పట్టణ శివారు బ్రహ్మానందం కాలనీలో దాచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసును పకడ్బందీగా ఛేదించిన సీఐ సుబ్బరాజు, ఏఎస్సై వసంత, హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు, పీసీలు బ్రహ్మయ్య, పి.బ్రహ్మయ్య, వెంకటగోపయ్యలకు నగదు రివార్డులు అందించారు.

నిందితులు, ద్విచక్ర వాహనాలతో చీరాల డీఎస్పీ మొయిన్, అద్దంకి సీఐ సుబ్బరాజు, సిబ్బంది

నాయకత్వ లక్షణాలతో వ్యవస్థలో మార్పు

గుంటూరు: స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు నాయకత్వ లక్షణాలు పెంచుకోవడం ద్వారా వ్యవస్థలో మార్పు తీసుకురావచ్చని జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో మహిళా జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు 'మార్పు ద్వారా విజేతలు- సాధికారతతో స్వపరిపాలన సాధ్యం' అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జ్యోతి వెలిగించి క్రిస్టినా ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని సూచించారు. సమావేశంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, డీపీవో నాగసాయికుమార్, బాపట్ల ఈటీసీ సీనియర్ ఫ్యాకల్టీ కె.లలిత, రీసోర్స్‌పర్సన్లు వరూధిని, రూపవతి, గాయత్రి, డీపీఆర్‌సీ ఏవో ప్రతాప్, డీపీఎం నాగేశ్వరరావు, నిరంజన్, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

(c) eenadu

సాగులో సందేహాలపై ఫోన్‌ఇన్ రేపు

బాపట్ల, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు విత్తనాలు కొనుగోలు చేసి నారుమడులు పోస్తున్నారు. వెద పద్ధతిలో నేరుగా విత్తనాలు నాటుతున్నారు. పంటల సాగులో ప్రతికూల పరిస్థితులు కొంత ఇబ్బంది పెడుతున్నాయి. వరి సాగులో నాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కలుపు నివారణ, సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించటానికి బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో 'ఈనాడు ఫోన్ ఇన్' నిర్వహిస్తోంది. అన్నదాతలు కింది నంబరుకు ఫోన్ చేసి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో మాట్లాడి పంటల సాగులో విలువైన సలహాలు, సూచనలు పొందటంతో పాటు సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

ఈనాడు మీతోడు

ఫోన్ చేయాల్సిన నంబరు: 80085 73141

17-07-2025, గురువారం

ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనరేట్ ఏడీఏ శ్రీనివాసరావు నేతృత్వంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అన్ని రకాల రికార్డులతో పాటు నిల్వలు పరిశీలించారు. నిబంధనలకు లోబడి ఎరువులు, పురుగు మందుల విక్రయాలు ఉండాలని, అక్రమాలకు పాల్పడితే చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయాధికారి ఏవో మోహనరెడ్డి, వ్యవసాయాధికారి నిర్మలాదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు దీరజ్, రమేష్ ఉన్నారు.

APS RTC టెండరు ప్రకటన

[illegible] OPRS(Online Passengers Reservation System) [illegible] https://apsrtc.ap.gov.in [illegible] tenders [illegible] APSRTC [illegible]

నెం: O27797(03)2025-DPTO(BPTL), తే: 14-07-2025

PUBLIC NOTICE

1. Know all men by these presents that the present Notice is being issued to the public at large and particularly to the persons who have been uploading their interviews in private channels through youtube with allegations against my client Sri. Siva Manikanta Annadana Charitable Trust, rep. by its Founder, Sri. M.Prudhvi Raghavendra, address H.O.8-3-228/354A, Rehmath Nagar, Yusufguda, Hyderabad, Telangana-500045.

2. My client informed me that my client being a Charitable Trust, undertaking various charitable services like Annadanam to the Pilgrims visiting Sri. Arunachaleswara Swamy vari Devasthanam, Thiruvannamalai, situated in State of Tamil Nadu, apart from pilgrims visiting various other temples in the state of Telangana and Andhra Pradesh.

3. My client except conducting charitable services at free of cost, has never collected any amounts from anybody for purposes other than Annadanam. But recently, it came to light that 1. Mr.Sri Guru Murthy, who functioned as Secretary of my client's Trust, alleged to have organized holy trips to various religious places by collecting amounts from the public and upon coming to know of the same, the management of the Trust have taken disciplinary action against him by suspending him from his role as Trustee, vide proceedings dt 24.06.2025,

4. While so, it is noticed that, several individuals have been uploading personal interviews through private channels in 'you tube', making public to know about alleged collection of amounts by the said suspended Trustee namely Sri. Guru Murthy. However, it is noticed from the said videos uploaded in you tube that the persons while making allegations against the said Guru Murthy, have been making several attributions by referring the name of my client Trust i.e. Sri. Siva Manikanta Annadana Charitable Trust, thereby causing disruption and damage to the reputation of my client Trust, so as to make public to loose confidence, such actions are unwarranted and untenable. Therefore the present notice is being issued.

5. Therefore the public at large and particularly the persons who are uploading remarks against my client in you tube are hereby continued to defer and refrain from repeating such actions, failing which appropriate legal proceedings will be initiated involving consequences of civil and criminal proceedings.

G.V.SHIVAJI, ADVOCATE, HIGH COURT OF A.P., H.No.3-353/7, Mangalagiri Road, Polakampadu, Tadepalli Mandal, Guntur District. Ph: 9849054698, 7013952398

Date: 15.07.2025

నాణ్యత కల్ల.. పనులు డొల్ల..

న్యూస్‌టుడే, భట్టిప్రోలు

భట్టిప్రోలు చినపులివర్రుకు వెళ్లే రహదారిలో వెల్లటూరు ఛానల్‌పై రైల్వే శాఖ రూ.1.40 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులు నాసిరకంగా ఉంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పనుల్లో నాణ్యత లోపిస్తోంది. గడ్డ కట్టిన సిమెంటు వినియోగిస్తున్నారు. నిర్మాణంలో సిమెంటు లేక కంకర రాళ్లు బయటపడుతున్నాయి. వాటికి సిమెంటు పూస్తున్నారు. పనులు ప్రారంభంలో అధికారులు చూశారు తప్ప తర్వాత పర్యవేక్షించడం లేదు. దీంతో గుత్తేదారు ఇష్టారాజ్యమవుతోంది. బాలశౌరి కాలనీ సమీపంలో ఉన్న రైల్వేగేటును మూసివేసేందుకు ఈ వంతెన పనులు జరుగుతున్నాయి. రూ.లక్షల్లో జరిగే పనుల్లో నాణ్యత లేకపోతే ప్రజాధనం వృథాగా మారుతుంది.

నిర్మాణంలో వారధి

ఛానల్ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతోంది. నీటిఉద్ధృతి ఎక్కువగా ఉండే ఈ కాలువలో వంతెన పటిష్ఠంగా ఉండాలి. గతంలో రైలు పట్టాలు కిందగా రూ.2 కోట్లతో అంతర్గత రహదారిని ఏర్పాటు చేశారు. డెల్టా ప్రాంతం కావడంతో వర్షపునీరు నిల్వ ఉండి రహదారి నిరుపయోగంగా మారింది. నిర్మాణ పనుల సమయంలోనే రాళ్లు బయడపడుతున్నాయంటే నాణ్యత ఎలా ఉందో అర్థమవుతోంది. ముఖ్యంగా గడ్డలు కట్టిన సిమెంటునే వినియోగిస్తుండటంతో వంతెన పటిష్ఠతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వంతెన మార్గంలో రైతులకు సంబంధించిన ట్రాక్టర్లు, లారీలు వంటివి ప్రయాణించే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు పర్యవేక్షించి పనులు నాణ్యంగా జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

గడ్డలు కట్టిన సిమెంటు బస్తాలు

రోజుకు 500 బేళ్లు కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మేదరమెట్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బర్లీ పొగాకు సాగు చేసిన ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తోందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం తమ్మవరంలో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేయడం ఇదే తొలిసారి అని తెలిపారు. ప్రస్తుత కేంద్రాల్లో కొనుగోలు నెమ్మదిగా సాగుతోందని.. రోజుకు 500కు పైగా బేళ్లను కొనాలని మార్క్‌ఫెడ్ అధికారులకు సూచించారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ అనంతరాజు, డీఈ ఎ.శ్రీనివాసులు, సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రూ.72 లక్షలతో ఆధునికీకరణ
ఇది రుద్రభూమే!

శ్మశాన వాటిక ముఖద్వారం

దహన వాటికల పక్కన పరమేశ్వరుని విగ్రహం

కొత్తపేట (వేటపాలెం), న్యూస్‌టుడే: కొత్తపేట హిందూ శ్మశాన వాటికకు ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. మొన్నటి వరకు ఇందులోకి వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉండేది. ఎండలోనే మృతదేహాల కార్యక్రమాలు నిర్వహించాల్సిన పరిస్థితి. ప్రస్తుతం చూస్తే రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. దీని అభివృద్ధికి సహృదయం కలిగిన దాతల నుంచి రూ.60 లక్షల విరాళాలుగా సేకరించారు. వీటితో రెండు దహన వాటికలు, పదిమంది ఒకేసారి స్నానం చేసేలా షవర్లు, చుట్టూ ప్రహరీ ఎత్తు పెంచారు. పచ్చదనం ఉట్టిపడేలా 250 రకాల మొక్కలు నాటారు. [illegible] వారు ఎవరైనా కాలం చేస్తే అటువంటి వారిని ఉంచేలా రెండు గదులను మరుగుదొడ్లతో సహా ఏర్పాటు చేశారు. చిన్న, పెద్ద క్రతువులు నిర్వహించేందుకు వీలుగా సిమెంటు శ్లాబులతో వేదికలు రెండు [illegible] నిర్మించారు. పంచాయతీ నుంచి మంజూరు చేసిన రూ.12 లక్షలతో సిమెంటు రోడ్డు, ముఖద్వారాన్ని నిర్మించారు. ఇందులో ప్రత్యేకంగా పరమేశ్వరుడు, కాటికాపరి విగ్రహాలను గ్రానైట్‌తో తయారు చేయించి ఉంచారు. రొటేరియన్ కరణం శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో తోటకూర మాధవరావు, తన్నీరు ప్రసాద్, విష్ణుమొలకల మధుబాబు, పెడవల్లి శంభు ప్రసాద్, సోమిశెట్టి రమేష్‌బాబు, మిరియాల శ్రీనివాసరావు, కల్లూరి లింగ మహేశ్వరావులు పనులను పర్యవేక్షించి పూర్తి చేశారు. రెండు రోజుల క్రితం దీన్ని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ప్రారంభించారు.

పురపాలక ఇంజినీరింగ్ సిబ్బంది భిక్షాటన

భిక్షాటనతో నిరసన తెలుపుతున్న సిబ్బంది

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పనిచేసే ఇంజినీరింగ్ సిబ్బంది మంగళవారం భిక్షాటన చేస్తూ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ చేపట్టిన సమ్మె మంగళవారానికి మూడో రోజుకు చేరుకుంది. పురపాలక కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా తిరిగి కార్యాలయం వరకు భిక్షాటన సాగింది. సీఐటీయూ నేతలు తంగిరాల వెంకటేశ్వర్లు, పి.తిరుపతిరెడ్డి, పి.ఆదాం మాట్లాడారు. శామ్యూల్, రాఘవులు, కోటేశ్వరరావు, బ్రహ్మం, వెంకటేశ్వర్లు, తన్నీరు రాజు, ఆవుల నాగేశ్వరరావు మీరావలి పాల్గొన్నారు.

నాలుగో రోజుకు కార్మికుల సమ్మె

బాపట్ల, న్యూస్‌టుడే: వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పురపాలక ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాలుగోరోజుకు చేరుకుంది. కార్మికులు విధులు బహిష్కరించి పాత బస్టాండ్ కూడలిలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నేత శరత్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. నెలకు రూ.24,500 వేతనం చెల్లించాలని, తల్లికి వందనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రత్నం, నాని, అశోక్, మురళీకృష్ణ, హరిబాబు పాల్గొన్నారు.

అధ్వానంగా కాలువ.. మురుగు కదిలేదెలా?

అప్పికట్ల మురుగుకాలువ ఇలా..

బాపట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అప్పికట్ల మురుగుకాల్వ అధ్వానంగా ఉంది. ఏటా ఆగస్టు నుంచి డిసెంబరు వరకు కురుస్తున్న భారీవర్షాలతో ముంపు సమస్య తలెత్తి నాలుగు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగి రైతులు నష్టపోతున్నారు. నారుమడులు దెబ్బతింటున్నాయి. నాట్లు వేసినా వర్షపు నీరు పొలం నుంచి బయటకు వెళ్లకుండా వారం నిలిచి కుళ్లిపోయి పైరు దెబ్బతింటోంది. కాల్వలో పూడికతీసి ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మురుగుపారుదల శాఖ అధికారులను రైతులు కోరుతున్నారు.

ఎండాకాలం మళ్లీ వచ్చిందా?

గడిచిన పది రోజులుగా సెగతో పాటు ఈదురుగాలులు వీస్తున్నాయి. ప్రతిరోజు కనీసం 35 డిగ్రీలకు తగ్గకుండా ఉష్ణోగ్రత నమోదు కావడంతో మళ్లీ ఎండాకాలం వచ్చిందా అన్నట్లుగా ఉంటోంది. సోమవారం అయితే 37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత ఉంది. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఫలితంగా మధ్యాహ్నం 12 గంటలకే రోడ్లపై జనసంచారం తగ్గుతోంది. ఇక దీర్ఘకాలిక రోగులు, చిన్నపిల్లలు అల్లాడిపోతున్నారు. బయటకు రావడం తప్పనిసరి అయితే కనీస జాగ్రత్తలు లేకుండా రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండాల్సిన మేలో వర్షాలు కురవడంతో ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

- చీరాల అర్బన్, న్యూస్‌టుడే

పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అవసరం

మాట్లాడుతున్న డీఈవో పురుషోత్తం

చీరాల గ్రామీణం: గ్రామస్థులు, తల్లిదండ్రుల సహకారంతో ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని డీఈవో పురుషోత్తం సూచించారు. చీరాల వీఆర్ఎస్, వైఆర్ఎన్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణను ఆయన మంగళవారం పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ.. వ్యక్తిగత విభేదాలు పక్కన బెట్టి సమన్వయంతో పనిచేసి సత్ఫలితాలు సాధించాలన్నారు. సర్వశిక్ష ఏఎంవో మోజెస్, శిక్షణ బాధ్యురాలు పద్మజ, సమన్వయకర్త సాగర్, శిక్షకులు సుజాత, సుబ్బారావు, ప్రభాకర్‌రావు, విజయభాస్కరరెడ్డి, పలు జిల్లాలకు చెందిన 280 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్యంలో అహిర్ రెజిమెంట్‌ను పునరుద్ధరించాలి

చీరాల, న్యూస్‌టుడే: భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్‌ను పునరుద్ధరించాలని అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు డిమాండ్ చేశారు. యాదవ వీరులు ధైర్య సాహసాలతో నేల కొరిగిన ప్రాంతంలో సేకరించిన మట్టితో చేపట్టిన దేశవ్యాప్త కలశయాత్ర మంగళవారం రాత్రి చీరాలకు చేరుకుంది. స్థానిక గడియారస్తంభం కూడలిలో మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జి.మహేశ్వరీ యాదవ్, కలశయాత్ర సమన్వయకర్త దత్తాత్రేయ యాదవ్ మాట్లాడుతూ సైన్యంలో వివిధ సామాజిక వర్గాలకు ప్రత్యేకంగా దళాలు కొనసాగే సంప్రదాయం ఉందన్నారు. భారత్-చైనా మధ్య జరిగిన యుద్ధంలో లడాఖ్ ప్రాంతాన్ని కాపాడిన యాదవ రెజిమెంట్‌కు చెందిన 114 మంది యాదవ సైనికులు వీరమరణం పొందారన్నారు. అంతకుముందు ములాయం సింగ్ యాదవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెరుగు భాస్కర్, లక్ష్మీప్రసాద్, చిమటా నారాయణ స్వామి, రామారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

అమర్‌నాథ్ గౌడ్ కేసులో స్పెషల్ పీపీగా అవకాశం కల్పించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: చెరుకుపల్లి మండలం రాజోలులో 2023 జూన్‌లో జరిగిన విద్యార్థి అమర్‌నాథ్‌గౌడ్ సజీవ దహనం కేసు విచారణ హైకోర్టులో త్వరలో ప్రారంభం కానుంది. కేసుకు సంబంధించి ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా ఉన్న కావూరి గోపీనాథ్, రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం బాపట్ల వచ్చి ఎస్పీ తుషార్‌డూడీని కలిశారు. హైకోర్టులో వినిపించాల్సిన వాదనలు, ప్రవేశపెట్టాల్సిన సాక్ష్యాలపై చర్చించారు. స్పెషల్ పీపీగా అవకాశం కల్పిస్తే కేసులో సమర్థంగా వాదనలు వినిపించి నిందితులకు త్వరలో శిక్ష పడేలా కృషి చేస్తానని న్యాయవాది అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ కేసు విచారణ వేగంగా జరగటానికి పోలీసుశాఖ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

వెంట్రుక వాసిలో ప్రమాదం.. తప్పని ప్రయాణం

ఇసుకదర్శి వద్ద వంతెనకు రాసుకుంటూ వెళుతున్న టిప్పర్

మార్టూరు: వెంట్రుక వాసిలో ప్రమాదం తప్పించుకుని నిత్యం ప్రయాణిస్తున్న వాహనాల తీరు స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. గ్రానైట్‌కు పేరుగాంచిన మార్టూరులో నిత్యం పరిశ్రమలో వినియోగించిన వ్యర్థాలను తరలిస్తారు. కొందరు భారీ టిప్పర్‌లో పైభాగానికి మించి డస్ట్ నింపుకోవడంతో హైవే వంతెనల వద్ద పైశ్లాబుకు రాసుకుంటూ ప్రమాదకరంగా ప్రయాణాలు సాగించడం పరిపాటైంది. అందులో భాగంగా మండలంలోని ఇసుకదర్శి వద్ద గ్రానైట్ డస్ట్ పైకంటూ నింపుకొన్న టిప్పర్ వెంట్రుక వాసిలో పైకప్పునకు రాసుకుంటూ వెళ్తున్న తీరును 'న్యూస్‌టుడే' మంగళవారం క్లిక్ మనిపించింది.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

బాపట్ల: కేంద్ర ప్రభుత్వ ఆర్థికబిల్లుతో ప్రవేశపెట్టిన పింఛను వేలిడేషన్ అమెండ్మెంట్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద విశ్రాంత ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక బిల్లు అమలులోకి వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కేంద్రం ఎనిమిదో వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. సమగ్ర ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, నేతలు వెంకటేశ్వర్లు, ప్రసాద్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

కల్తీకల్లు విక్రయిస్తే కఠిన చర్యలు

బాపట్ల: కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈఎస్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆబ్కారీ శాఖ కార్యాలయంలో గీత కార్మికుల సంఘం నేతలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లు విక్రయానికి లైసెన్స్ తీసుకోవాలన్నారు. నకిలీ, అనధికార మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వద్దు

బాపట్ల: విద్యుత్తు వినియోగదారులకు భారంగా మారుతున్న స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య డిమాండ్ చేశారు. విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేలు నిర్వహించిన అదాలత్‌లో సీపీఎం నాయకులు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ట్రూఅప్, స్థిర ఛార్జీలు రద్దు చేయాలని కోరారు. ప్రజలకు తెలియకుండా స్మార్ట్ మీటర్లను బిగించటం దుర్మార్గమన్నారు. నేతలు కృష్ణమోహన్, సుభాషిణి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

కొల్లూరు: ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు పొందే అవకాశం ఉన్నందున ఈ పంట సాగు చేపట్టాలని ఉద్యానశాఖ జిల్లా అధికారి కలీం రైతులకు సూచించారు. మండలంలోని జువ్వలపాలెంలో నంబూరు గోపాలరావు ఆయిల్‌పామ్‌ను పరిశీలించేందుకు వచ్చిన ఆయన రైతులతో మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుకు ఉద్యానశాఖ అందజేస్తున్న ప్రోత్సాహకాలు ఆయన వారికి వివరించారు. జిల్లా అధికారి వెంట మండల ఉద్యానశాఖాధికారి కల్యాణ చక్రవర్తి, ఉద్యాన శాఖాధికారులు సుధాకర్‌రెడ్డి, భాషా, వీహెచ్ శిరీష, బాలయ్య పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించాలి

నగరం: మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్‌లను ప్రోత్సహించాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక స్టేషన్లో మద్యం వ్యాపారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడార. మద్యం దుకాణాల్లో తప్పనిసరిగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దుకాణాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. సీఐ శ్రీరామ్ ప్రసాద్, మద్యం వ్యాపారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంటల బీమాతో మేలు

బాపట్ల: వరి రైతులు ఎకరాకు రూ.800 ప్రీమియం చెల్లించి పంటల బీమా చేసుకోవాలని ఏడీఏ ధనరాజ్ అన్నారు. వెదుళ్లపల్లిలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రీమియం చెల్లించటానికి ఆగస్టు 15 తుది గడువన్నారు. ఏవో శారద పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, రిటైల్ ధర - 121, చికెన్ విత్‌స్కిన్ - 175, చికెన్ స్కిన్‌లెస్ - 200.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 98, 107, 118 చికెన్ విత్ స్కిన్ - 190 చికెన్ స్కిన్‌లెస్ - 200.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

91.9 FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి [illegible] Ph: 87907 41166.
బంగారం బ్యాంకులలో / [illegible] Ph: 81422 92071.

FINANCIAL SERVICES
[illegible]

SHARES
[illegible]

PEOPLE CARE
OLD AGE HOME
[illegible] Ph: 82474 49042, 96404 96677.
[illegible] Ph: 99590 21122, 99590 31122.

REAL ESTATE
LEASE/ SALE
GENERAL
JOBS
Wanted Mobile Technician and Front Desk Officer Experience minimum 2 years. Mi Authorized service center Guntur. Ph No: 93474 96394 15k to 20k.
Wanted Part time/full time faculty in Management, Commerce, Microbiology, Nutrition, Tourism Management, Hotel Management, English, Communication Skills. Interested candidates may attend a Walk-in-interview at 11 A.M on 19-07-2025. Anantha Institute of Business & Hotel Management, NGO Colony road, Near Syamala Nagar Railway Gate, Guntur. Ph: 98480 32350, 90630 09624.
Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School at agraharam 7th line Guntur 4. 94408 84154.
Guntur, Lakshmipuram Vacancy for Male all rounder and Unisex hair stylist in reputed Salon. Salary based on experience. Contact: 83412 50222 or 87955 63443.
Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 91944 99254.
[illegible] Ph: 93474 96394, 95059 77315, 96335 21122, 96631 01122, 98661 32826, 94411 21025, 99123 00171, 63022 43437, 99856 66606, 81065 22261, 08644 228103 (9am to 9pm), 79972 06111, 72077 73417, 92814 52827, 92814 52838.

గమనిక
[illegible]

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జీ.ఎస్.టీ. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

అందుబాటులోకి వరి విత్తనాలు

కుంచాలవారిపాలెం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ఎండీ.ఫరూక్ తెలిపారు. మంగళవారం మండలంలోని రాంభొట్లవారిపాలెం, కుంచాలవారిపాలెంలో ఆయన పొలంపిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. రాగోలు వరి పరిశోధన కేంద్రం నుంచి ఆర్‌జీఎల్ 7034, 7038, 7039 రకం విత్తనం అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విత్తనం ఉల్లికోడు, దోమపోటు తట్టుకుంటుందన్నారు. కాండం బలంగా ఉండి చేను పడిపోకుండా ఉంటుందన్నారు. 140 నుంచి 145 రోజులకు పంట చేతికి వస్తుందన్నారు. ఏరువాక శాస్త్రవేత్త ఉష, ఏడీఏ లక్ష్మి, ఏఈవోలు రామకృష్ణ, ప్రియాంక, బ్రహ్మయ్య, రహేల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండ

నీరు విడుదల చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు సుబ్బయ్య

నిజాంపట్నం, న్యూస్‌టుడే: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని జడ్పీటీసీ సభ్యుడు నర్రా సుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం నిజాంపట్నం లాకులు వద్ద గుడ్‌వాటర్ ఛానల్‌కి సాగునీరు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అన్నివిధాలా చేయూత ఇవ్వాలని ప్రభుత్వం రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు అందిస్తున్నట్లు చెప్పారు. సాగునీటి సంఘ అధ్యక్షుడు నక్కల పోలిరాజు, మునాఫ్, సహకార సంఘ అభివృద్ధి కమిటీ సభ్యుడు కేసన మోహనరావు, రైతులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

నడింపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ? నడింపల్లిలో విద్యుత్తు స్తంభానికి పిచ్చితీగలు అల్లుకుపోయి రాత్రిళ్లు వీధి దీపం సరిగా కనిపించడం లేదు. - శ్రీనివాసరావు, నడింపల్లి
✔ విద్యుత్తు స్తంభానికి అల్లుకున్న పిచ్చి తీగలు తొలగించి శుభ్రం చేయిస్తాం. - సురేష్‌బాబు, విద్యుత్తు శాఖ డీఈ, చెరుకుపల్లి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ? గ్రామంలో మురుగు నిల్వ ఉండి దోమలు పెరుగుతున్నాయి. -భాస్కరరావు, అద్దేపల్లి
✔ దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. -నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె మండలం పేటేరు ఆంజనేయస్వామి కాలనీలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. -వెంకటేశ్వర్లు, సోనికుడు
✔ వెంటనే మరమ్మతులు చేయించి వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. -దాసరి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, పేటేరు

చెరుకుపల్లి న్యూస్‌టుడే: ? చెరుకుపల్లి చెన్నకేశవనగర్‌లో మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. -సానికులు
✔ కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా నీటిని సరఫరా చేస్తాం. - ఈపూరి విజయబాబు, పంచాయతీ కార్యదర్శి, చెరుకుపల్లి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? చందోలు పంచాయతీ పరిధిలోని ఎస్సీకాలనీలో తాగునీటి ట్యాంకు అపరిశుభ్రంగా ఉంది. - సూరి, చందోలు
✔ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి, చందోలు

వీధి దీపం ఏర్పాటు

స్పందనకు వందనం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె గరువురోడ్డులో వీధిదీపం వారం రోజులుగా వెలగడం లేదు. సమస్యను మేమున్నాం..మీకుతోడుగా శీర్షికతో ఈనెల 15న అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. మున్సిపల్ ఏఈ శామ్యూల్ మంగళవారం కార్మికులను పంపి వీధిదీపం ఏర్పాటు చేయించారు.

ఆసనాల్లో పట్టు.. పతకాలు కొల్లగొట్టు..

యోగాలో వనితల ప్రతిభ

న్యూస్‌టుడే, చెరుకుపల్లి గ్రామీణ

ఆసక్తిగా యోగా సాధన మొదలు పెట్టారు. అది పోటీల్లో పాల్గొని విజయం సాధించే వరకు తీసుకెళ్లింది. తీరంలోని చెరుకుపల్లి మండలానికి చెందిన పలువురు మహిళలు దశాబ్దాలుగా యోగా సాధన చేస్తున్నారు. గురువుల ప్రోత్సాహం, నిరంతర సాధనతో ఆసనాలపై పట్టుసాధించారు. తద్వారా పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. ఇటీవల బాపట్లలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ బాపట్ల డిస్ట్రిక్ ఆధ్వర్యంలో యోగా పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వనితల గురించి తెలుసుకుందాం.

యోగా సాధనలో మహిళలు, బాలికలు

విధులకు హాజరవుతూనే విజయం

చెరుకుపల్లి మండలం, తూర్పుపాలెంలో పశువైద్యురాలిగా పనిచేస్తున్న **గంజరబోయిన ఉషశ్రీ** నిత్యం యోగా సాధన చేస్తున్నారు. గత నెలల్లో నిర్వహించిన యోగాంధ్ర పోటీల్లో ఆమె మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో సత్తా చాటారు. జిల్లా తరపున ఆమె విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో టాప్-5లో నిలిచారు. ఈనెల 13న బాపట్లలో యోగాసన క్రీడల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. 35-45 ఏళ్ల విభాగంలో బ్యాక్ బెండింగ్‌లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. సంప్రదాయ యోగా పోటీలో ఆమె ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉదయం లేవగానే ఆసనాలు సాధన చేసి విధులకు హాజరవుతున్నారు. తద్వారా రోజంతా చలాకీగా ఉంటూ సమర్థంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వంటింటి నుంచే పోటీలకు సాధన

చెరుకుపల్లికి చెందిన **అవ్వారు చంద్రికా లక్ష్మి** గృహిణి. ఆమె ఇంటి పని చేసుకుంటూనే ఉదయం సాయంత్రం యోగా, ధ్యానం సాధన చేస్తున్నారు. దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకున్నారు. అనతికాలంలోనే ఆమె ఆసనాలపై పట్టు సాధించారు. యోగా గురువులు రోశయ్య, సాంబశిరావు పర్యవేక్షణలో శిబిరాల్లోనూ పాల్గొంటున్నారు. తద్వారా ఎక్కువ సాధన చేశారు. గత నెలలో నిర్వహించిన యోగాంధ్ర పోటీల్లో ఆమె మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తాచాటారు. బాపట్లలో నిర్వహించిన పోటీల్లో ఆమె విజయం సాధించారు. బ్యాంక్ బెండింగ్‌లో ప్రథమస్థానం, సంప్రదాయ యోగాలో ద్వితీయ స్థానంలో నిలిచారు. కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి ఇల్లాలు ఆరోగ్యంగా ఉండాలనే తలపుతో ఆమె తన ఆరోగ్యంపై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఇంట్లో పిల్లలకు ఆమె యోగా, ధ్యానం నేర్పిస్తున్నారు.

స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దుతాం

బాపట్ల: తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దుతామని కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. పురపాలక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె, పొన్నూరు పురపాలక సంఘాలతో జీటీటీ ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలిపారు. కమిషనర్లు రషీద్, రమేష్‌బాబు, సాంబశివరావు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

బాపట్ల: తాగునీటి చెరువులు నింపడానికి బాపట్ల ఛానల్‌కు జలవనరుల శాఖ అధికారులు మంగళవారం నీరు విడుదల చేశారు. పాలెం, కంకటపాలెం, మురుకొండపాడు గ్రామాల రక్షిత నీటి పథకాల చెరువుల్లో నీరు అడుగంటిపోయిన వైనంపై ఈనెల 6న 'నీటి నిల్వలు అడుగంటి..దాహం కేకలు మిన్నంటి' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కాలువలో అత్యవసర మరమ్మతులు పూర్తిచేసి తాగు, సాగునీరు అవసరాల నిమిత్తం కొమ్మమూరు కాలువ నుంచి డీఈ ప్రసాద్ నీరు వదిలారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత


చెక్కు అందజేస్తున్న అనగాని శివప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఎమ్మెల్యే, మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాసంలో మంగళవారం తెదేపా నేత శివప్రసాద్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.21,51,947 చెక్కులు అందజేశారు. నాయకులు తాతా ఏడుకొండలు, రాజశేఖర్, వీరయ్య, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

చుండూరు, కొల్లూరు, భట్టిప్రోలు, న్యూస్‌టుడే: చుండూరు మండలం మోదుకూరుకు చెందిన ఆళ శ్రీనివాసరెడ్డి, మున్నంగివారిపాలేనికి చెందిన చీడేపూడి శ్రీనివాస రెడ్డి, కొల్లూరు మండలం ఈపూరులంకకు చెందిన కోగంటి ఉమామహేశ్వరరావు, భట్టిప్రోలుకు చెందిన ఆదె సాంబయ్య, కన్నెగంటి వారిపాలేనికి చెందిన బోయపాటి నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్నారు. వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారందరికీ కలిపి రూ.7.59 లక్షల సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సుపరిపాలనలో తొలిఅడుగు

పెసర్లంకలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందబాబుతో కూటమి పార్టీల నాయకులు, స్థానికులు

కొల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెసర్లంక, చుండూరు మండలంలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంచారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పీఏసీఎస్ ప్రతినిధుల ప్రమాణ స్వీకారం

కొల్లూరు: గాజుల్లంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి నూతనంగా నియమితులైన అధ్యక్షుడు గల్లా తిరుపతి వెంకయ్య, డైరెక్టర్లు కోగంటి వెంకటరామారావు, సుగ్గున వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం ఆవులవారిపాలెంలో మంగళవారం జరిగింది. ఎమ్మెల్యేతో పాటు జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ తెదేపా మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్, వేమూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ శిగిలిశెట్టి రాఘవరావు పాల్గొన్నారు.

ఇన్సులేటర్ పేలి నిలిచిన విద్యుత్తు సరఫరా

నగరం: విద్యుత్తు సబ్‌స్టేషన్లో ఇన్సులేటర్ పేలడంతో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి విద్యుత్తు సరఫరా నిలిచింది. సిబ్బంది రాత్రి ఏడు గంటల సమయంలో మరమ్మతులు నిర్వహించి సరఫరా పునరుద్ధరించారు. మళ్లీ పది నిమిషాల్లో మరో ఇన్సులేటర్ పేలింది. రెండో ఇన్సులేటర్‌కు మరమ్మతులు చేయటానికి గుంటూరు నుంచి సిబ్బంది రావాల్సి ఉందన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

బాపట్ల: ఆర్టీసీ సేవలు మెరుగుపరచడానికి కొత్త బస్టాండ్‌లో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు డీఎం శ్రీమన్నారాయణ తెలిపారు. ప్రయాణికులు 99592 25425 నంబరుకు బుధవారం ఉ.11 గంటల నుంచి 12 గంటల మధ్య కాల్ చేయవచ్చన్నారు.

జవాన్ హాజీబాషా కుటుంబ సభ్యులకు సన్మానం

హాజీబాషా కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందిస్తున్న సైనిక ప్రతినిధులు

చందోలు(పిట్టలవానిపాలెం): అమర సైనికుడు మహమ్మద్ హాజీబాషా దేశసేవ చేయాలని తపన పడే ప్రతి వ్యక్తికి ఆదర్శప్రాయుడని జూనియర్ కమాండో ఆఫీసర్ వెంకటరెడ్డి అన్నారు. 1999లో కార్గిల్ యుద్ధంలో అమరవీరులకు భారత సైన్యం నిర్వహిస్తున్న '26వ కార్గిల్ విజయ దివస్' సందర్భంగా వీరులను గుర్తు చేసుకుంటూ మంగళవారం చందోలు రావటం జరిగిందన్నారు. కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న క్రమంలో బాంబు పేలి హాజీబాషా అమరుడయ్యారని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు సేవామెడల్ అందజేసి సన్మానించారు. సైనికాధికారులు రాజేష్, చిరంజీవి, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, దావూద్, ఆయుబ్, సుల్తాన్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ

మైకిసెట్ అందిస్తున్న ఉపాధ్యాయురాలు రజని

నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని మంత్రిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగజ్యోతి అన్నారు. గ్రామానికి చెందిన పవర్ టెక్ ఫౌండేషన్ నిర్వాహకులు సజ్జా కిషోర్‌బాబు, శివరామకృష్ణ ప్రసాద్‌లు ఒకటో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు 400 రాత పుస్తకాలను మంగళవారం అందించారు. కార్యక్రమంలో అన్నవరపు వెంకట శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

✤ పాఠశాల అభివృద్ధికి చేయూత: పని చేస్తున్న పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని ఎంఈవో వీరాంజనేయులు అన్నారు. నగరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాంద్‌బాషా రూ.10వేలు, ఉపాధ్యాయురాలు రజని సుమారు రూ.7వేల మైక్ సెట్, మరో ఉపాధ్యాయుడు శ్రీధర్ రూ.5వేలు పాఠశాల అభివృద్ధికి సాయం చేసినట్లు చెప్పారు.

చుండూరు: ఆలపాడుకు చెందిన తన్నీరు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలోని 50మంది విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఛారిటబుల్ నిర్వాహకులు టి.శివశంకర్ పాల్గొన్నారు.

సాగులో యాంత్రీకరణతో రైతులకు మేలు

నడింపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: సాగులో యాంత్రీకరణతో రైతులకు మేలు జరుగుతుందని బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఉషా అన్నారు. మండలంలోని నడింపల్లిలో ఆదర్శరైతు గోగినేని వెంకటసుబ్బారావు వ్యవసాయ క్షేత్రం వద్ద శక్తిమాన్ సంస్థ తయారు చేసిన ఎరువులు చల్లే యంత్రాన్ని ఆమె పరిశీలించారు. వరి నాట్లు వేసిన పొలంలో యంత్రం పైరుపై పురుగుమందును పిచికారీ చేయడాన్ని పర్యవేక్షించారు. ఏవో ఫరూక్ యంత్రంలో కూర్చొని స్వయంగా పొలంలో పిచికారీ పరిశీలించారు. ఏడీఏ ఎ.లక్ష్మి, శక్తిమాన్ సంస్థ ఇండియా సేల్స్ మేనేజర్ యూ.హేమంత్‌కుమార్, నీటి సంఘ అధ్యక్షుడు గోగినేని రామాంజనేయులు, సంస్థ సాంకేతిక నిపుణుల బృందం, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుంచి రైతులు, డీలర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

యంత్ర సాయంతో పిచికారీని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త ఉషా, ఏడీఏ లక్ష్మి, ఏవో ఫరూక్, రైతులు

కొనసాగిన సమ్మె

రేపల్లె అర్బన్: రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం రెండోరోజూ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ జీవో నంబరు 30 ప్రకారం వేతనం రూ.24.500 ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు బుజ్జి, పావని, కీర్తి, దేవి తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. తొలుత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెదేపా నేత శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు

నిజాంపట్నం: పంచాయతీల్లో పక్కాగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం నిజాంపట్నంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆమె పర్యవేక్షించారు. తడి, పొడి చెత్త వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు చేశారు. కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

శాకంబరిగా అమ్మవారి అలంకరణ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం పురస్కరించుకుని గ్రామంలోని అమ్మాభగవాన్ మందిరంలో మంగళవారం అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. వివిధరకాల కూరగాయలతో అమ్మవారికి చేసిన అలంకరణ ఆకట్టుకుంది.

వెదసాగుకు వాతావరణం అనుకూలం

పిట్టలవానిపాలెం: ప్రస్తుత పరిస్థితులు వెదసాగుకు అనుకూలంగా ఉన్నాయని ఏవో సత్యానంద్ అన్నారు. మంగళవారం మండలంలోని జి.ఎన్.పాలెం, పిట్టువారిపాలెంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వెద పెట్టిన రైతులు 24 గంటలలోపు కలుపు మందు పిచికారీ చేయాలని సూచించారు. ఖరీఫ్‌లో వరి సాగు చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎకరానికి రూ.800 చెల్లించి పంట బీమా చేయించుకోవాలని సూచించారు. ఏఈవో సుదర్శన్, గ్రామ వ్యవసాయ సహాయకులు బాజి, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాల అందజేత

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు చక్రాల కుర్చీలు అందజేత

వేమూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో జ్యోతి తెలిపారు. వేమూరు భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాల పిల్లలకు చక్రాల కుర్చీలు, చెవిటి మిషన్‌లు, తదితర ఉపకరణాలు అందజేశారు. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా నమోదు చేసుకోండి

మినీకిట్లు పంపిణీ చేస్తున్న భరత్‌కుమార్

యలవర్రు (అమృతలూరు), న్యూస్‌టుడే: రైతులు పంటల బీమా నమోదు చేసుకోవాలని ఏవో భరత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం యలవర్రులో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి సమయాల్లో, పంట దెబ్బతిన్న సమయంలో బీమా చేసి ఉంటే రైతులను ఆదుకుంటుందని తెలిపారు. వెదసాగులో కలుపు యాజమాన్యం, కౌలు రైతుల గుర్తింపుకార్డులు తదితర అంశాలను వివరించారు. ప్రయోగాత్మక వరిసాగు కోసం రైతులకు ఎంటీయూ 1443, ఆర్‌జీఎల్ 7034, 7038, 7039 రకాల మినీకిట్స్ రైతులకు పంపిణీ చేశారు. ఏఈవో మాధవి, వీఏఏ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుతో భూసారం పెంపు

రైతులతో మాట్లాడుతున్న ఏవో ప్రేమ్‌సాగర్

వేమూరు,న్యూస్‌టుడే: రైతులు పొలాల్లో సేంద్రియ ఎరువును అభివృద్ధి చేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్ తెలిపారు. మండలంలోని జంపనిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట వేసిన రైతులు రోటోవేటర్‌తో భూమిలో కలియదున్నాలని సూచించారు.

నాణ్యమైన విద్య అందించాలి

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ హనుమంతరావు

చుండూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్య అవసరమని చుండూరు సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.హనుమంతరావు తెలిపారు. అంతర్జాతీయ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాబూరావు, సీఆర్పీ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి

నిరుపయోగంగా జనరేటర్

తుపాన్ల సమయంలో విద్యుత్తు సరఫరాకు అవాంతరాలు ఏర్పడితే సమాచార వ్యవస్థ దెబ్బతినకుండా ఏడేళ్ల క్రితం అన్ని మండలాల్లోని ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాలకు జనరేటర్లు అందించారు. నిర్వహణ లేకపోవడంతో రూ.లక్షల విలువైన పరికరాలు నిరుపయోగంగా మారాయి. వాటి వినియోగానికి డీజిల్ కొనగోలుకు నిధులు కేటాయించలేదు. ఆ ఖర్చు ఎవరు భరించాలన్న విషయంపై స్పష్టత లేదు. దీంతో జిల్లాలో 25 వరకు మూలకు చేరాయి.

– న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

చింతాయపాలెం పీఏసీఎస్ ఛైర్మన్‌గా తిరుపతయ్య

కర్లపాలెం, న్యూస్‌టుడే: చింతాయపాలెం ప్రాథమిక సహకార సంఘం(పీఏసీఎస్) ఛైర్మన్‌గా పేరలికి చెందిన మద్దిబోయిన తిరుపతయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యాజలికి చెందిన కొసనం రామయ్య, కట్టావాదకు చెందిన మార్పు పద్మారావు సభ్యులుగా నియమితులయ్యారు. సొసైటీ ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందేలా కృషి చేస్తానని ఛైర్మన్ తెలిపారు.

పారాయణ ప్రారంభం

చెరుకుపల్లి: అవధూతేంద్ర సరస్వతి భక్త బృందం మంగళవారం చెరుకుపల్లి శ్రీ కోదండరామ మందిరంలో అఖండ రామనామ పారాయణం ప్రారంభించింది. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ మందిరంలో ఐదురోజుల పాటు నిరంతరాయంగా అఖండ పారాయణం చేయనున్నట్లు భక్త బృందం తెలిపింది.

బ్యాగుల పంపిణీ

భట్టిప్రోలు: పెసర్లంక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు హెల్ప్‌హ్యాండ్ సంస్థ ద్వారా మంగళవారం పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు బ్యాగ్‌లు, ధ్రువపత్రాలు భద్రపర్చుకునేందుకు ఫైళ్లు అందించారు.

మహిళల భద్రతకు శక్తి యాప్

బాపట్ల, న్యూస్‌టుడే: మహిళల భద్రతకు శక్తి యాప్ కీలకమని శక్తి బృందం ఎస్సై అనిత అన్నారు. మండల పరిధిలోని కేబీ పాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్- బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిరోధం, శక్తియాప్‌పై ఆమె మంగళవారం అవగాహన కల్పించారు.

ఆ హాజరు మినహాయింపు ఇవ్వండి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: అర్చకులకు బయోమెట్రిక్ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్‌కు వినతిపత్రం అందజేసినట్లు బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘ ప్రధాన కార్యదర్శి బృందావనం గోపిచంద్ తెలిపారు. అర్చకుల ఈనాం భూములకు అనుభవదారునిగా పేరు నమోదు అవకాశం కల్పించాలని, రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పిట్టలవానిపాలెం: రెడ్డిపాలెం కూడలిలో మంగళవారం రాత్రి చందోలు నుంచి ఖాజీపాలెం వెళుతున్న లారీ ఖాజీపాలెం నుంచి బాపట్ల వెళ్లే ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న బాపట్లకు చెందిన నీలా వెంకటస్వామి గాయపడ్డాడు. క్షతగ్రాతుడిని 108 వాహనంలో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు చందోలు ఎస్సై శివకుమార్ తెలిపారు.

అధ్వాన దారులు... అగచాట్ల ప్రయాణం

న్యూస్‌టుడే, వేమూరు, అమృతలూరు

❖ అమృతలూరు మండలం కూచిపూడి నుంచి గోవాడ వెళ్లే మార్గం కూచిపూడి శివారు నుంచి అమృతలూరు వరకు అధ్వానంగా ఉంది. దీనిపై గుంతలు పూడ్చి తారువేయడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు రూ. 2కోట్లు కేటాయించారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు గుంతలను చదును చేసి కంకరు పోశాడు. అనంతరం పనులు జరగడం లేదు. దీంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

❖ నియోజకవర్గంలో 330 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బీ రహదారులు ఉంటే వాటిలో 200 కిలోమీటర్ల మీర రహదారులు దెబ్బతిన్నాయి. వైకాపా ప్రభుత్వం రోడ్ల నిర్వహణ గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని రోడ్లపై పడిన గుంతలను పూడ్చినా ఇంకా బాగు చేయాల్సిన రహదారులు 110 కిలోమీటర్ల మేర ఉన్నాయి. వీటి మరమ్మతులకు సుమారు రూ.6 కోట్లు కేటాయించారు. ఇంకో రూ.20 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపారు. వీటి సంగతి ఇంతవరకు అతీగతి లేదు. రోడ్లపై పడిన గుంతల్లో వర్షపునీరు చేరడంతో ఎక్కడ గుంతో, ఎక్కడ మెరక అర్థం కాని పరిస్థితి.

❖ చుండూరు మండలంలో మండల కేంద్రానికి వచ్చే అన్ని అనుసంధాన రహదారులు, తారురోడ్లు కాస్త గ్రావెల్‌రోడ్లను తలపిస్తున్నాయి. మండూరు నుంచి పెదగాదెలవర్రు మీదుగా చుండూరు వెళ్లే రోడ్డుపై ఒక్కో చోట రెండడుగులలోతున గుంతలు పడ్డాయి. చినపరిమి నుంచి చినగాదెలవర్రు రోడ్డు దయనీయంగా మారింది. భట్టిప్రోలు నుంచి బ్రాహ్మణకోడూరు వెళ్లే రోడ్డు ఆలపాడు నుంచి చుండూరు వరకు రెండు కిలోమీటర్లు బాగా దెబ్బతింది. మరమ్మతులు చేయడానికి రోడ్డును చదును చేసి ఆరునెలలు దాటింది. ఇంతవరకు ఆ దారి గురించి పట్టించుకున్న వారు లేరు. కొల్లూరు మండలంలో కృష్ణానది వరదల కారణంగా కొల్లూరు కరకట్ట నుంచి పెసర్లంక, చింతల్లంక మీదుగా చిలుమూరులంక రోడ్డు బాగా దెబ్బతింది. దోనేపూడి నుంచి పోతర్లంక, తోకలవానిపాలెం మీదుగా జువ్వలపాలెం, తడికిలపూడి వెళ్లే రోడ్డు గోతులుగా మారింది. భట్టిప్రోలు మండలంలో వెల్లటూరు నుంచి కిష్కిందపాలెం మీదుగా చింతమోటు వెళ్లే రహదారి పూర్తిగా పాడైంది. అమృతలూరు మండలంలో కూచిపూడి నుంచి అమృతలూరు మీదుగా చెరుకుపల్లి వెళ్లే రోడ్డంతా గోతులు. వేమూరు నుంచి రావికంపాడు మీదుగా అబ్బనగూడవల్లి వెళ్లే రహదారి కిలోమీటర్ల మేర దెబ్బతింది. రోడ్ల సమస్యపై బాపట్ల, రేపల్లె ఆర్‌అండ్‌బీ డీఈలు అరుణ, రాజేష్ మాట్లాడుతూ దెబ్బతిన్న రహదారులను బాగుచేయడానికి రూ.20కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.


ఆలపాడు నుంచి చుండూరు వెళ్లే దారి

వేమూరు నుంచి చావలి వెళ్లే రోడ్డు ఇలా..

జనరల్ నోటీసు

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు (యఫ్.టి.సి.) : బాపట్ల
జి.డబ్ల్యూ.ఓ.పి.నెం.512/2025 (గార్డియన్ అండ్ వార్డ్స్ చట్టము, 1956-మైనర్ వార్డు మద్దిబోయిన జస్వంత్ వెంకట కోటేశ్వరరావు, తండ్రి : లేటు స్వాములు)
బిట్వీన్ :
మద్దిబోయిన జ్యోతి, భర్త : లేట్ స్వాములు, హిందూ, వయస్సు 34 సం, గృహిణి, మద్దిబోయినవారిపాలెం, మరుప్రోలువారి పంచాయతి, బాపట్ల మండలం, బాపట్ల జిల్లా .... పిటీషనర్
అండ్
నిల్ : .... రెస్పాండెంట్
పై నెంబర్ పిటీషన్‌లో పిటిషనర్ భర్త మద్దిబోయిన స్వాములు కాలము చేసినందున, మైనర్ వార్డు సంరక్షణ బాధ్యతలు, ఉన్నత చదువులు, బాగోగులను చట్టపరముగా చూడవలసిన బాధ్యత ఉన్నందున మైనర్ వార్డుకి తల్లి అయిన పిటిషనర్‌ను మైనర్ వార్డుకి మరియు దిగువ షెడ్యూల్ ఆస్తికి గార్డియన్‌గా నియమించమని మరియు మైనర్ను చదివించుకునుటకు, పోషణకు సరి అయిన ఆదాయము, సామర్థ్యము మరియు మగదిక్కు లేకపోవుట వలన దిగువ షెడ్యూల్ ఆస్తిని కోర్టు ద్వారా పర్మిషన్ తీసుకొని అమ్ముకొనుటకు శ్రీ కోర్టు వారి యందు పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్‌పై ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్నయెడల ది.31-07-2025 ఉదయం 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా కానీ లేదా అడ్వకేట్ గారి ద్వారా కాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.
షెడ్యూలు : నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, (ప్రస్తుతము బాపట్ల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్), బాపట్ల సబ్ డిస్ట్రిక్ట్, బాపట్ల మండలం, బాపట్ల ఆర్.ఓ, అడవి పంచాయతీలోని అడవి గ్రామం తాలూకు డి.నెం.293/3రు యం.0-57½ సెంట్లలో మింజుమలె మైనర్‌కు హక్కు కలిగిన య.0-28 సెంట్లు మాగాణి భూమికి హద్దులు : **తూర్పు:** మద్దిబోయిన శ్రీనివాసరావు వగైరాల భూమి హద్దు, **దక్షిణము:** మద్దిబోయిన కృష్ణవేణి గారి భూమి హద్దు, **పడమర:** జన్ని వెంకటేశ్వర్లు మరియు వగైరాల భూమి హద్దు, **ఉత్తరం:** మద్దిబోయిన సురేష్ గారి భూమి హద్దు. ఈ నాలుగు హద్దుల మధ్య య.0-28 సెంట్లు లేక హె.0-112 ర్లు మాగాణి భూమిన్ని, ఈ భూమికి ఈరోజు వరకు గల పంట మరియు నీటీ పారుదల హక్కులతో సహా.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో) వాయిదా తేది : 31-07-2025
తెమిడిదెపాటి కృష్ణారావు, పిటీషనర్ తరపు అడ్వకేట్, వింజమూరు వారి వీధి, బాపట్ల. సెల్: 9063006996

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

పొగాకు రైతులకు సీఎం అండ

కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి

గొనసపూడి (చినగంజాం), న్యూస్‌టుడే: గొనసపూడిలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు మంగళవారం ప్రారంభించారు. పొగాకు రైతులకు సీఎం చంద్రబాబునాయుడు అండగా ఉన్నారన్నారు. ఇక్కడ గొనసపూడి, చింతగుంపల, సంతరావూరు, చినగంజాంకు చెందిన 290 మంది రైతులు పండించిన 16 వేల క్వింటాళ్ల పొగాను కొనుగోలు చేస్తామన్నారు. అలాగే అన్ని గ్రామాల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్నారు.

★ సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గ్రామంలో ఇంటింటి పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దివంగత ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోకులం షెడ్లను ప్రారంభించారు. సౌర విద్యుత్తులో పర్చూరు నియోజకవర్గాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతానని ఏలూరి తెలిపారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఏడీఏ రత్నకుమారి, ఏవో ఆర్.చంద్రశేఖర్, పెదగంజాం పీ4 మార్గదర్శి, పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు, చినగంజాం, ఇంకొల్లు తెదేపా అధ్యక్షులు పొద వీరయ్య, నాయుడు హనుమంతరావు, నాయకులు బత్తుల శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీహరిరావు, పొద శేషగిరిరావు, సంతరావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలో విద్యుత్తు టవర్ల నిర్మాణం నేపథ్యంలో బుధవారం ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈ దామోదరం తెలిపారు. భవానీకూడలి నుంచి శింగరకొండ రోడ్డుకు ఇరువైపులా, ఎన్టీఆర్ నగర్, కొత్తదామావారిపాలెం, పాత దామావారిపాలెం, భవానీ కూడలి నుంచి దర్శి రోడ్డు, కట్టకిందపాలెం, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, తపాలా కార్యాలయం రోడ్డు, గాంధీబొమ్మ కూడలి రోడ్డు, నాగులబండ నుంచి సాయిబాబా గుడికి వెళ్లే రోడ్డు, కలవకూరు రోడ్డులో సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

ఆరోగ్య కేంద్రాలకు ఆక్సిజన్ పరికరాలు

వాహనంలో తెచ్చిన ఆక్సిజన్ పరికరాలు డాక్టర్ అంజలికి అందజేస్తున్న శ్రీనివాస్

ఇంకొల్లు, న్యూస్‌టుడే: చీమకుర్తికి చెందిన మిడ్‌వెస్ట్ గ్రానైట్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్సార్) కింద 59 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలకు అందజేసింది. సంస్థ ప్రతినిధి అంబటి శ్రీనివాస్ మంగళవారం ఆ పరికరాలను ప్రత్యేక వాహనంలో ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి వైద్యాధికారిణి అంజలికి అందజేశారు. స్థానిక వైద్యశాలకు 2, మిగిలినవి జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలకు అందిస్తామని అంజలి తెలిపారు.

సెయింట్ ఆన్స్‌కు పురస్కారం

వేటపాలెం, న్యూస్‌టుడే: చెన్నైకు చెందిన స్వయం-ఎన్‌పీటీఈఎల్ మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ అండ్ డెవలప్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారిచే తమ కళాశాలకు యాక్టివ్ లోకల్ ఛాప్టర్ యాస్పిరెంట్ అవార్డు లభించినట్లు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్న ఈ సంస్థ ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు కళాశాలకు చెందిన 222 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్‌బాబు చెప్పారు. అత్యధికంగా విద్యార్థులు ఉత్తీర్ణ సాధించడంతో ఈ అవార్డును ఇటీవల చెన్నైలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ఎస్‌పీవోసీ డాక్టరు డి.వి.ఎన్.సుకన్యకు అందజేశారు.

పోటీ పరీక్షల్లో సత్తా చాటాలి

జె.పంగులూరు: విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనడంతో నైపుణ్యం తెలుస్తుందని మైనంపల్లి డైట్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ జె. సర్దార్ పాపారాయుడు అన్నారు. కొండమంజులూరు ఎస్ఆర్‌జేఆర్‌వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థి పవన్ గోపికృష్ణకు ఆయన ప్రశంసాపత్రం అందజేశారు.

ప్రధాన రహదారిలో ప్రమాదకర వంతెనలు

దెబ్బతిన్న వీరయ్యవాగు అడుగు భాగం వంతెనపై మొక్కలు

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న చిన్నవాగు (పాత చిత్రం)

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు-నాగులుప్పలపాడు మధ్య పాతచెన్నై రహదారిలో వంతెనలు, చప్టాల దగ్గర ప్రమాదం పొంచి ఉంది. ఇంకొల్లు-కట్టావారిపాలెం మధ్య వీరయ్య వాగుపై 35 ఏళ్ల క్రితం సిమెంటు పైపులతో వంతెన నిర్మించారు. రహదారిపై వాహనాల రద్దీ పెరుగుతున్న కొద్దీ వంతెన అడుగు భాగం దెబ్బతింటోంది. సిమెంటు పైపుల మధ్య ఖాళీలు ఏర్పడ్డాయి. వాగులో ఉప్పునీటి కారణంగా కాంక్రీటు దెబ్బతింది. వంతెన పైభాగంలో పలుచోట్ల రావి, మర్రి చెట్లు పెరిగి వేళ్లు కిందికిదిగి వంతెన పగుళ్లకు కారణమవుతున్నాయి. దుద్దుకూరు సమీపంలోని చిన్నవాగు చప్టా ప్రమాదంగా ప్రవహిస్తోంది. చిన్నవర్షం కురిసినా గంటల తరబడి రాకపోకలు నిలిచిపోతూ ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో వాగు దాటుతూ ముగ్గురు మృతిచెందారు. చప్టా స్థానంలో వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు పులుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు చెవికెక్కడంలేదు. రాచపూడి కండ్లగుంట, ప్రాసంగులపాడు క్రాస్ రోడ్ల చప్టాల దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పరిశీలించి, అవసరమైన చోట పైవంతెనలు నిర్మించాలని అద్దంకి, సంతనూతలపాడు, పర్చూరు నియోజకవర్గాల ప్రజలు కోరుతున్నారు.

పేదల మనిషి చంద్రమౌళి

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

చీరాల, న్యూస్‌టుడే: ప్రముఖ వైద్యుడిగా ఎంతో మందికి సేవలందించటమే కాక, ఎమ్మెల్యేగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలుచేసిన మహనీయుడు, పేదల మనిషి సజ్జా చంద్రమౌళి అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చంద్రమౌళి జయంతిని పురస్కరించుకొని మంగళవారం గడియారస్తంభం కూడలిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు చంద్రమౌళి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతలు సజ్జా హేమలత, కె.జనార్దన్, డాక్టర్ రవీంద్ర, సత్రం మల్లేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య, దామర్ల శ్రీకృష్ణ పాల్గొన్నారు.

★ క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం గడపవచ్చని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో క్రికెట్ టోర్నమెంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. కీర్తి పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

★ కొత్తపేట శ్మశాన వాటికలో పూర్తయిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కరణం శ్రీనివాస బాబు, మాధవరావు, మధు, శంభుప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

పీ4లో జిల్లా ప్రథమ స్థానం

మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి బాలమ్మ

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రతి గెజిటెడ్ ఉద్యోగి ఐదు కుటుంబాలను దత్తత తీసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి పావులూరి బాలమ్మ అన్నారు. అద్దంకి నియోజకవర్గ విజన్-2047పై సమీక్షా సమావేశం మంగళవారం స్థానికంగా నిర్వహించారు. సమావేశానికి ఎంపీడీవో బి.సింగయ్య అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే పీ4లో బాపట్ల జిల్లా ప్రథమస్థానంలో నిలిచినట్లు చెప్పారు. చీరాల ఉపవిద్యాధికారి డి.గంగాధర్, ఐదు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, ఆర్‌డబ్ల్యూఎస్, కొరిశపాడు, సంతమాగులూరు సీడీపీవో, వ్యవసాయ శాఖ, వెలుగు అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు వితరణ

వెల్లలచెరువు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: వెల్లలచెరువు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివృద్ధికి స్థానిక తెదేపా నాయకుడు ఆలూరి శ్రీనివాసరావు రూ.50 వేల చెక్కును అందించారు. పాఠశాలలో మంగళవారం జరిగిన విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటనలో భాగంగా ఇది అందజేశారు.

అర్బన్ ఎంఈవో పోస్టు మంజూరు చేయాలి

చీరాల: పనిభారం పెరిగిన నేపథ్యంలో పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణ కోసం అర్బన్ ఎంఈవో పోస్టు మంజూరు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు వి.ప్రభాకరరావు కోరారు. సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం నాయకులు పట్టణంలోని వివిధ పాఠశాలల్లో పర్యటించారు. ఎం.ఏసురత్నం, రాజ్‌కుమార్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

మార్టూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలన సాగుతోందని తెదేపా నాయకుడు జంపని శ్రీనివాసులు అన్నారు. మార్టూరు 15వ బూత్‌లో సోమవారం రాత్రి సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శ్రేణులతో కలిసి ఇంటింటికి పర్యటించారు. జి.హేమంత్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, గింజుపల్లి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన అవసరం

వెంపరాల(అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని వెంపరాలలో ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను నేరుగా కేంద్రానికి తరలించాలని ఎంపీడీవో బి.సింగయ్య హరిత రాయబారులకు సూచించారు. ఇళ్లలోని చెత్తను ఎప్పటికపుడు వేరు చేసి ఉంచుకోవాలని చెప్పారు.

నాగులపాలెం విద్యార్థినికి విట్‌లో ఉచిత విద్య

పర్చూరు: పర్చూరు బీఏఆర్అండ్‌టీఏ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన నాగులపాలెం విద్యార్థిని షేక్ సమీరా విట్ కళాశాలలో ఇంజినీరింగ్ విద్యకు ఉచిత సీటు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎస్.శేషుకుమారి మంగళవారం తెలిపారు. రాజధానిలోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అమరావతిలో సీఎస్ఈ విభాగంలో సీటు పొందినట్లు చెప్పారు.

క్రీడా సామాగ్రి అందజేత

పర్చూరు,న్యూస్‌టుడే: స్థానిక ఏఎన్ అండ్‌వీఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల సౌకర్యార్థం రోటరీక్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో మంగళవారం క్రీడా సామగ్రి అందజేశారు. దండా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వీటిని అందించినట్లు క్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ తెలిపారు.

పర్యవేక్షణతోనే పేదలకు ఫలాలు

మార్టూరు: పేదల కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలు వారికి దక్కేలా అధికారుల పర్యవేక్షణ ఉండాలని బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి కోరారు. మంగళవారం మార్టూరు ఎంపీడీవో కార్యాలయంలో యద్దనపూడి, పర్చూరు, మార్టూరు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవోలు శ్రీనివాసరావు, అఖిబ్ జావెద్, ప్రద్యుమ్న కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి అవసరం

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మార్టూరు రూరల్ సర్కిల్ సీఐ జి.లక్ష్మీ శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం సీఐను పర్చూరు ఎస్సై జీవీ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

కొత్తపేట(వేటపాలెం): తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇళ్ల వద్దనే సేకరించాలని, వాటిని రెండు డబ్బాల్లో వేసేలా గృహ యజమానులకు అవగాహన కల్పించాలని డీఎల్‌డీవో పద్మావతి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం పరిధిలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలు, పంచాయతీ కార్యదర్శులకు ఆమె పలు సూచనలు చేశారు. ఎంపీడీవో రాజేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు ఉన్నారు.

కొనుగోలు వేగవంతం చేయండి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పొగాకు కొనుగోలు వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వలేటి కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పంగులూరులో పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయాలన్నారు. తల్లపనేని రామారావు, రాయిని వినోద్ పాల్గొన్నారు.

చీరాల

•చీరాల •అద్దంకి •పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

బల్లికురవ న్యూస్‌టుడే: ? కొండాయపాలెంలో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగటం లేదు - **స్థానికులు కొండా యపాలెం** ✔ సమస్య మా దృష్టికి వచ్చింది. వెంటనే పరిష్కరిస్తాం. - **అంజిబాబు, గ్రామ సర్పంచి**

వెలిగిన వీధి దీపం

స్పందనకు వందనం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పేరాల బుజ్జా బత్తుని వారి వీధిలో రెండు వారాలుగా వీధిదీపాలు వెలగడంలేదు. రాత్రి పూట ఆ దారిన నడవాలంటే ఇబ్బందిగా ఉందని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి ఈనెల 11న తీసుకొచ్చారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనరు అబ్దుల్ రషీద్ సిబ్బందిని పంపి మంగళవారం దీపం బిగింపజేశారు. దీంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సంతరావూరు (చినగంజాం), న్యూస్‌టుడే: సంతరావూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతంలోని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సమస్యను ఈ నెల 11న 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. దీనికి పంచాయతీ కార్యదర్శి కె. కృపారావు స్పందించారు. పంచాయతీ ఒప్పంద కార్మికులను పంపించి మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు 15 వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, వెలిగేలా చేశారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

పెదగంజాం (చినగంజాం): పెదగంజాం పరిధిలోని పల్లి పాలెం నుంచి సముద్రం ఒడ్డుకు ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. స్థానికులు సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి ఈ నెల 4న తెచ్చారు. దీనికి ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి కె.కృపారావు స్పందించారు. పంచాయతీ ఒప్పంద కార్మికులను పంపించి మంగళవారం వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, వెలిగేలా చేశారు.

డ్రైనేజీ అభివృద్ధి పనులు ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు పరిధిలోని జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో తరచూ నిలిచిపోతున్న మురుగు నీటిపై ఈనెల 12న 'ఈనాడు'లో ప్రచురితమైన 'పారిశుద్ధ్యం అస్తవ్యస్తం' కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు, పాలకవర్గం మంగళవారం చర్యలు చేపట్టారు. స్థానిక ఎస్బీఐ కాలనీ నుంచి సర్వీసు రోడ్డు వెంట పూడిపోయిన కాలువలో మట్టిని పొక్లెయిన్‌తో తీసి, ట్రాక్టర్లకు నింపి అక్కడి నుంచి తరలిస్తున్నారు. ప్రజా సంఘాల సూచనలు స్పందించిన పంచాయతీ అధికారులు, పాలకులకు స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

చీరాల (గ్రామీణం): ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తోటవారిపాలెంలో చోటుచేసుకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తోటవారిపాలెం పెద్దపాలెనికి చెందిన సాంబశివరావు వ్యవసాయ దారుడు. ఇతని చిన్న కుమారుడు సాయి గణేష్ (18) ఇంటర్ పూర్తి చేసి ఎంసెట్ పరీక్ష రాశాడు. ఇందులో అనుకున్న ర్యాంకు రాలేదని ఆవేదన చెందాడు. ఈ బాధలో సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు బయట ఉండగా.. గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గణేష్ ఉన్న గది తలుపులు చాలా సేపటి వరకు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు పగలగొట్టి చూడగా.. ఫ్యానుకు వేలాడుతూ కనిపించాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రికి ఆహ్వానం

అద్దంకి, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు ఉద్యోగుల సంఘం ప్లాటినం జూబ్లీ వేడుకలకు విశిష్ట అతిథిగా విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను సంఘ నేతలు మంగళవారం ఆహ్వానించారు. చిలకలూరిపేటలోని మంత్రి స్వగృహం వద్ద కలిశారు.

దయనీయం.. పశువైద్యశాల భవనం

కూలిపోయే స్థితిలో దగ్గుబాడు పశువైద్యశాల

కారంచేడులో పగుళ్లిచ్చి ప్రమాదభరితంగా..

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు మండలంలోని కారంచేడు, దగ్గుబాడులోని పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన ఇవి మరమ్మతులకు నోచక ఎక్కడికక్కడ పెచ్చులూడి ప్రమాదభరితంగా మారాయి. వర్షాల సమయంలో నీరు వైద్యశాలల్లోకి చేరి కనీసం కూర్చొనేందుకు వీలు కాకుండా పోయింది. వర్షం నీరు వైద్యశాలల్లోకి చేరి, విలువైన మందులు తడిసిపోతున్నాయని వైద్యులతో పాటు పశుపోషకులు వాపోతున్నారు. పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వైద్యులు ఆరుబయటే కుర్చీల్లో వేచి ఉంటూ పశువులకు వైద్యం అందిస్తున్నారు. నిల్వ చేసిన మందులను వర్షం కురిసే సమయంలో పట్టాలు కప్పి ఉంచుతున్నామని కొందరు వైద్యసిబ్బంది తెలుపుతున్నారు. ఈ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరటంతో పాటు పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలకు నిలయంగా మారాయని పశుపోషకులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు నూతన పశు వైద్యశాలలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రూ.ఐదు లక్షల ఉపకరణాల అందజేత

అద్దంకి, న్యూస్‌టుడే: సమగ్ర శిక్ష ద్వారా 2024-25లో దివ్యాంగ విద్యార్థులకు రూ.ఐదు లక్షల విలువైన ఉపకరణాలను ప్రభుత్వం అందించినట్లు చీరాల ఉప విద్యాధికారి డి.గంగాధర్ అన్నారు. స్థానిక భవిత విద్యావనరుల కేంద్రం వద్ద 27 మంది విద్యార్థులకు ఉపకరణాలు అందించారు. పాలపర్తి యోనా, కొంగల శ్రీనివాసు, జె.బాబూరావు, ఎం.ధనలక్ష్మి, విజయకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన సభ

జె.పంగులూరు: మండలంలోని కోటపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రావణ్, ప్రదీప్, మమత, తేజశ్రీ, కావ్యశ్రీలు 2024-25లో ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతన పోటీ పరీక్షలో విజేతలుగా నిలిచారు. వీరికి మంగళవారం అభినందన సభ నిర్వహించారు. గుంటుపల్లి రాజేంద్ర, పరాన్ కాలేషావలి సమకూర్చిన బహుమతులు పేర్ని వీరనారాయణ, వడ్లపల్లి వీరనారాయణ అందజేశారు.

సహకార సంఘాల కమిటీల నియామకం

మార్టూరు, పర్చూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే: పర్చూరు నియోజకవర్గంలోని పలు సహకార సంఘాలకు ఛైర్మన్లతో పాటు మరో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిటీ సహకార సంఘాల ఛైర్మన్లకు, డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. రైతు సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఛైర్మన్లుగా గొట్టిపాటి నరసింహారావు(జొల్లాపల్లి), ముప్పరాజు అంజనేయులు(ద్రోణాదుల), మండి చిన్నమస్తాన్‌రావు(దగ్గుబాడు), పాలేటి కోటేశ్వరరావు(రమణయపాలెం), అమ్మినేని వెంకటేశ్వర్లు(యద్దనపూడి), రాయపాటి వెంకట్రావు(భీమవరం), కర్రి శ్రీనివాసరావు(ఇంకొల్లు), బోడెంపూడి సుబ్బారావు(కొణికి), నారిశెట్టి రాంబాబు(పావులూరు), యార్లగడ్డ లక్ష్మి(సంతరావూరు), దండా శ్రీనివాసరావు(ఆదిపూడి), జరుగుల శ్రీనివాసరావు(నాయుడువారిపాలెం), అప్పలనేని నరేంద్రబాబు(అన్నంబొట్లవారిపాలెం), తెల్లప్రోలు శ్రీనివాసరావు(బి.మందగుంట), అడ్డగడ్డ సుబ్బారాయుడు(నాగులపాలెం), విన్నకోట సతీష్(నూతలపాడు), కొల్లా చంద్రం(పర్చూరు), యర్ర వాసుబాబు(పోతుకట్ల), గోరంట్ల హరికృష్ణ(వీరన్నపాలెం)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

కారంచేడు, న్యూస్‌టుడే : కారంచేడు, బల్లికురవ మండలాల్లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. కారంచేడు మండలం స్వర్ణపాలెం సమీపంలో ఎదురుగా గేదెలు అడ్డురావటంతో స్వర్ణపాలెం నుంచి రంగప్పనాయుడుపాలెం వైపు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో రంగప్పనాయుడుపాలెనకు చెందిన ఎం. రామసీతమ్మ(65) రోడ్డుపై పడి, అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. ద్విచక్రవాహనం నడుపుతున్న స్వర్ణ గ్రామానికి చెందిన శ్రీనివాసరావుకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

బల్లికురవ: వేమవరం నాలుగు రోడ్ల కూడలిలో ఎదురుగా వస్తున్న కలప ట్రాక్టరు, ద్విచక్ర వాహనం ఢీకొని బైక్‌పై ప్రయాణిస్తున్న మండలంలోని కొండాయపాలెం గ్రామానికి చెందిన పి.గోపి(26) మరణించాడు. దీనిపై కేసు నమోదుచేసి, మృతదేహాన్ని అద్దంకి ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

యద్దనపూడి, న్యూస్‌టుడే: మండలంలోని చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై అర్ధరాత్రి గుర్తుతెలియని మృతదేహం స్థానికులను ఆందోళనకు గురిచేసింది. చిలకలూరిపేట నుంచి ఒంగోలు ఎక్స్‌ప్రెస్ హైవేలో సూరవరపుపల్లె పంచాయతీ పరిధిలోని లక్కీ దాబా సమీపంలో పురుషుడి మృతదేహం ఉన్నట్లు యద్దనపూడి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై రత్నకుమారి ఘటనాస్థలికి చేరుకున్నారు. గుర్తుతెలియని వాహనం నుంచి కిందపడినట్లు ఎస్సై అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు యద్దనపూడి స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని రత్నకుమారి కోరారు.

ఒప్పంద ఉద్యోగులదే కీలకపాత్ర

చీరాల, న్యూస్‌టుడే: ప్రస్తుతం పురపాలక వ్యవస్థ ముందుకు నడుస్తుందంటే అందులో ఒప్పంద ఉద్యోగులదే కీలకపాత్ర అని మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం. మాల్యాద్రి పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మెకు అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. కార్మికులకు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.బాబూరావు, వసంతరావు, వీరాస్వామి, కట్టా వెంకటరావు, విశ్వేశ్వరరావు, కిషోర్, సంగీతరావు, మురళి, అయ్యప్ప, కాంతారావు, బాషా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

పర్చూరు: మండలంలోని పలు ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణాల్లో నిల్వలకు సంబంధించి రికార్డులను, ఎరువులు, పురుగుమందుల గడువు తేదీలను పరిశీలించారు. మైలవరం ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, విజిలెన్స్ సీఐ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ నకిలీ పురుగుమందులు విక్రయించినట్లు తమ దృష్టి వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో టెక్నికల్ ఏవో మోహన్‌రెడ్డి, ఏవో కె.భాస్కరరావు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా రామ్మోహనరావు

కారంచేడు,న్యూస్‌టుడే: మండల డిప్యూటీ ఎంపీడీవోగా వి.రామ్మోహనరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీపై సింగరాయకొండకు వెళ్లారు. పదోన్నతిపై అక్కడి నుంచి కారంచేడు మండలానికి విచ్చేశారు. ఎంపీడీవో కె.నేతాజీని మర్యాదపూర్వకంగా కలిశారు.

భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

పర్చూరు, కారంచేడు: మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పర్చూరు, కారంచేడు ఎస్సైలు జీవీ చౌదరి, ఖాదర్‌బాషా సూచించారు. మంగళవారం పర్చూరులోని బీఏఆర్ అండ్ టీఏ ప్రభుత్వ కళాశాలలో, కారంచేడులోని యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్సై చౌదరి సూచించారు.

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

మేదరమెట్ల, న్యూస్‌టుడే: శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ ఉంటుందని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాలలో శక్తి యాప్‌పై మంగళవారం అవగాహన కలిగించారు. ప్రతి మహిళ తమ చరవాణిలో శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో యాప్‌ను ఏ విధంగా ఉపయోగించాలో చూపించారు. అనంతరం యాప్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎస్సైలు హరిబాబు, మహమ్మద్ రఫి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే భవిత

జె.పంగులూరు: విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎస్సై వినోద్‌బాబు సూచించారు. చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం చీరాల శక్తి బృందం, రేణింగవరం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మానవత్వం చాటిన ఉపాధ్యాయ బృందం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సీఆర్పీ మోషే కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యాయులను ఎంఈవో నాగభూషణం అభినందించారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరు కలసి రూ.1.15లక్షల నగదును సమీకరించి, మంగళవారం రేణింగవరంలోని మోషే భార్య నాగేశ్వరమ్మకు ఎంఈవో చేతుల మీదుగా అందజేశారు.

నేడు సంతమాగులూరుకు మంత్రుల రాక

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ అధ్యక్షుడు తేలప్రోలు రమేష్, ఉపాధ్యక్షుడు దేవినేని నరేంద్రతో పాటు 15 మంది పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం ఉదయం 10 గంటలకు జరుగనున్నట్లు అధికారులు తెలిపారు. పుట్టావారిపాలెం కూడలిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జరుగనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నట్లు చెప్పారు.

బాలికపై అసభ్య ప్రవర్తన

చీరాల అర్బన్: ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసిన ఒక వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం కుటుంబ సభ్యులకు బాధితురాలు చెప్పడంతో ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం.

ఇరువర్గాల ఫిర్యాదు

చీరాల అర్బన్: పట్టణంలో వెళుతున్న ఆటోను స్కూటీ ఢీకొన్న ఘటనలో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నాయి. ఈఘటన ముంతావారి సెంటరు సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కావాటి కృష్ణవేణి ఆటోలో వెళ్తుండగా స్కూటీపై వెళుతున్న వారు దాన్ని ఢీకొట్టారు. ఈసమయంలో ఆ మహిళ వారితో వివాదానికి దిగడంతో మరికొందరు అక్కడికి చేరుకున్నారు. ఇంతలో కృష్ణవేణి వీపునకు కత్తి గాయం కావడంతో ఆమె చికిత్స కోసం ఏరియా వైద్యశాలలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి గాయాలు కావడంతో అతడు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ సుబ్బారావు వైద్యశాలకు వెళ్లి బాధితురాలి నుంచి ఘటన వివరాలు తెలుసుకున్నారు.



ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యుంటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిఫాల్ట్‌గా అదృశ్యమవుతాయి. ముమ్ముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!



అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్స్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతోంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు ".onion" డొమైన్లను వాడుకుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరపున వెబ్ పేజీలను శోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

its@eenadu.in

ఈ-నాడు

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర.. 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్.. ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా



ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

- చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
- డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?

తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

(c) eenadu

ఈనాడు
చిత్తూరు
బుధవారం జులై 16, 2025

గప్‌చుప్!

గుట్టక్కుమంటున్నా

నిఘా

■ రేణిగుంట, పాలసముద్రంలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా

■ నామమాత్రపు చర్యలతో సరిపెడుతోన్న యంత్రాంగం

పాలసముద్రం మండలం బలిజకండ్రిగలో మట్టి తవ్వకాలు (పాతచిత్రం)

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: వైకాపా హయాంలో ప్రకృతి వనరులను కొల్లగొట్టిన అక్రమార్కులకు కూటమి పాలనలోనూ చెలరేగుతున్నారు. కొన్నిచోట్ల వైకాపా పార్టీ నుంచి వలస వచ్చిన నేతలు దందాకు పాల్పడుతుండగా మరికొన్నిచోట్ల అధికార బలంతో ప్రస్తుత నాయకులే రంగంలోకి దిగారు. తిరుపతి జిల్లాలో ప్రధానంగా రేణిగుంట మండలంలో, చిత్తూరు జిల్లా పాలసముద్రంలో కనిపించిన చెరువులు, కొండలు, గుట్టలను కొల్లగొట్టి మట్టిని అమ్ముకుంటున్నారు. జలవనరుల అనవాళ్లే లేకుండా చేస్తున్నారు. గ్రామస్థులు ఫిర్యాదు చేసినప్పుడే యంత్రాంగం ఒకటిరెండు వాహనాలు సీజ్ చేస్తోంది. రెండు- మూడు రోజులకే అక్రమార్కులు తమ పనిలో నిమగ్నమవుతున్నారు. శ్రీకాళ

రోడ్డు వేసి.. వాహనాల రాకపోకలు

రేణిగుంట మండలం లోని మల్లెమడుగు వెనుక భాగంలోని కొండను వైకాపా హయాంలో ఛిద్రం చేసి గ్రావెల్ తవ్వించిన నేత.. ఇప్పుడు రెండో కొండపై పడ్డారు. టిప్పర్లు వెళ్లేందుకు వీలుగా జలాశయంలోకి నీరు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా రోడ్డు వేశారు. రాత్రంతా వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. ఇలా ఒక్కపూటే దాదాపు 100 టిప్పర్ల గ్రావెల్. చెన్నై, తిరుపతి నగరంలోని వెంచర్లకు తరలుతోంది. ఒక్క ట్రిప్పునకు రూ.30వేలు వసూలు చేస్తున్నారు. ఒక్క రాత్రి సంపాదనే రూ.30 లక్షలు ఉందంటే ఏవిధంగా అక్రమ రవాణా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో కీలక ప్రజాప్రతినిధికీ వాటాలు అందుతున్నాయి.

హస్తి నియోజకవర్గంలో వైకాపా హయాంలో ఓ నాయకుడి అనధికారిక వ్యవహారాలకు అడ్డే లేదు. రేణిగుంటను కేంద్రంగా చేసుకుని మట్టి అక్రమ రవాణాకు దిగాడు. మల్లెమడుగు సమీపంలో ఓ కొండనే గుటుక్కుమనిపించాడు. ఎన్నికలకు ముందు ఈయన తెదేపాలో చేరారు. ఇప్పుడు అతని హవానే సాగుతోంది. కీలక ప్రజాప్రతినిధి అనధికారిక పీఏగా వ్యవహరిస్తోన్న నేత కూడా ఇతనితో జత కట్టి

చెరువా.. లోయా.. అన్నట్లుగా..

తిరుపతి కలెక్టరేట్‌కు సమీపంలోని తూకివాకం పెద్ద చెరువుది మరో వ్యథ. జాతీయ రహదారి నిర్మాణం మాటున గుంతలో 15- 20 అడుగుల లోతు వరకు మట్టి తీశారు. భారీగా వర్షాలు పడి చెరువు నిండితే పశువులు అటుగా వెళితే గుంతలో పడి మరణించడం ఖాయం. మనుషుల ప్రాణాలకూ ముప్పు వాటిల్లేలా తవ్వకాలు చేశారు. కొత్రమంగళం, వెంకటాపురం చెరువుల నుంచి అక్రమంగా మట్టి రవాణా జరుగుతోంది. చెరువులా? లోయలా? అన్న చందంగా తవ్వకాలు జరుపుతున్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఆదాయం రావడంలేదు. అయినా జలవనరులు, రెవెన్యూ, గనుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలనేనే జంకుతున్నారు.

సహజ సంపదను కొల్లగొడుతున్నారు.

ఫిర్యాదులు వస్తే గానీ..

చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం బలిజకండ్రిగ, వనదుర్గాపురం పంచాయతీ అత్తిమాంజేరిపేట ఉన్నత పాఠశాల పక్కన, ఇదే పంచాయతీలోని వడకప్పం వద్ద సైతం ఇష్టారాజ్యంగా చెలరేగుతున్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు తూతూమంత్రంగా రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి ఒకట్రెండు టిప్పర్లు సీజ్ చేస్తున్నారు. ఈ నెల 14న జేసీ విద్యాధరికి స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఆరు టిప్పర్లు సీజ్ చేశారు. వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తేనే అక్రమార్కులు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

శాస్త్రోక్తంగా.. తిరుమంజనం

తిరుపతి (తితిదే): ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ముందురోజు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుమలలోని శ్రీవారి ఆలయంతోపాటు ఆలిపిరిలోని శ్రీవారి పాదాల మండపం, ఇతర ఆలయాల్లో శుద్ధి అనంతరం పవిత్ర జలాన్ని ప్రోక్షణం చేశారు. స్వామి, అమ్మవార్లకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజల అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు.

35వ వర్ధంతి
మీరు వెళ్ళినది
తిరిగిరాని లోకము
మాకు మిగిలినది
తీరని దుఃఖము
మీ జ్ఞాపకాలతోనే
బ్రతుకుతున్నాము.
మా ఇలవేలుపు
కీ॥శే॥ శ్రీ N.A.K. చెంగల్రాయశెట్టి
నీలం దాసార్లపల్లి, ఐ.కోట
మరణం: 16-7-1990
డా॥ ఎన్.ఎస్.రఘుపతి, డా॥ సి.కె.లక్ష్మీదేవి
M.D., D.C.H., తిరుపతి M.B.B.S., D.L., M.D.
మనుమడు: డా॥శశాంక్ నీలం M.B.B.S., M.D. DNB Cardiology
డా॥ నీలిమ శశాంక్ DNB, Anaesthesia
శ్రీమతి ప్రియాంక ఆర్.శివకుమార్
B.Tech, MS. అమెరికా B.Tech, MBA, అమెరికా
ఓం సాయి కార్తీక్ - గహన్ - శాన్విక
తనిష్క

అసలే ఎండ.. అరచేయే అండ

ఎండలు మండిపోతుండటంతో రుయా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు అల్లాడుతున్నారు. స్ట్రెచర్‌పై రోగిని ఓ విభాగం నుంచి ఇంకో విభాగానికి పరీక్షల కోసం తీసుకెళ్తున్న క్రమంలో మంగళవారం ఉదయం పది గంటలకే భానుడి భగభగలు ఉండటంతో బంధువు చేయి అడ్డుగా ఉంచుతూ కనిపించారు. రోగులు ఇబ్బంది పడకుండా గ్రీన్‌షెడ్ క్లాత్ ఏర్పాటు చేసినా ఎండలు తగ్గాయని ఇటీవల తొలగించారు.

- ఈనాడు, తిరుపతి

పీ4పై గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనలో భాగంగా పీ4 కార్యక్రమంపై ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. బంగారు కుటుంబాల తుది జాబితా రూపకల్పనలో భాగంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. పీ4 జిల్లా ప్రతినిధి రంజుకుమారి, సీపీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

◆ పుర, నగరపాలక సంస్థ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు సరఫరా, ఓవర్ హెడ్ ట్యాంకుల పరిశుభ్రత, వీధిదీపాల ఏర్పాటు, ఇతర అంశాలపై సమీక్షించారు.

◆ డీఆర్‌డీఏ సమీక్షలో మహిళలు డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పీడీ శ్రీదేవి పాల్గొన్నారు.

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI
MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి
న్యూరాలజీ
రోగ లక్షణాలు మరియు రుగ్మతలు:
• తలనొప్పితో కూడిన వాంతులు
• ఫిట్స్ / మూర్ఛ • ఆకస్మిక అంధత్వం
• ముఖం / మెడ / వెనుక భాగాలలో నొప్పి
• ఆందోళన • శరీర అవయవాల బలహీనత
• చెవుల్లో శబ్దం / వినికిడి లోపం • డిప్రెషన్
• నిద్ర రుగ్మతలు • స్ట్రోక్ / పక్షవాతం
• వణుకు/ అసాధారణ కదలికలు • పార్కిన్సన్
• మెదడు కణితులు
Dr. M.M Salahudeen
MBBS, MCh (Neurosurgery)
Senior Neurosurgeon
సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
తేదీ మరియు సమయం: 19 జూలై 2025 శనివారం (10am - 5pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam – 517 426, Chittoor Dist., A.P
Accredited by NAAC with 'B' Grade
College Code: DRAVSF
University College of Engineering and Technology
Admissions Open – 2025
Courses Offered
❖ B.Tech CSE
❖ B.Tech CSE with AI & ML
❖ MCA
❖ MBA
Facilities Available
❖ Separate Hostels for Boys & Girls
❖ 1M1B Training Centre for Skilling
❖ Industry Linkages & Career Support
❖ Central Digital Library
❖ Dedicated Placement Cell
❖ WiFi Enabled Campus
❖ Excellent Sports Infrastructure
❖ University Health Centre
GOVERNMENT FEE REIMBURSEMENT AVAILABLE
For Further Details Contact: 9949031968
Visit Website : www.dravidianuniversity.ac.in

తీరనున్న స్టాంపు పత్రాల కొరత

భారీగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సరఫరా

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నాన్ జ్యుడీషియల్ స్టాంపు కొరత తీర్చేందుకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థులకు కుల, ఈడబ్ల్యూఎస్ తదితర ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు నోటరీ అవుతుంది. ఇందుకోసం స్టాంపు పత్రాల్ని కొనుగోలు చేయాల్సి ఉంది. బయటి మార్కెట్‌లో స్టాంప్ వెండర్లు అధికంగా వసూలు చేస్తున్నారు. వివిధ అగ్రిమెంట్లు రాసుకునేవారు స్టాంపు పత్రాల్ని వినియోగించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా కార్యాలయం నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రూ.50, రూ.100 నాన్‌జ్యుడీషియల్ స్టాంపు పత్రాల్ని సరఫరా చేశారు. రూ.50 స్టాంపు పత్రాల్ని 40 వేలు సరఫరా చేశారు. వాటి మొత్తం విలువ రూ.20 లక్షలు. రూ.100 స్టాంపు పత్రాల్ని 48 వేలు సరఫరా చేశారు. వీటి విలువ రూ.48 లక్షలు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా పంపిణీ ఇలా

సబ్ రిజిస్ట్రార్	స్టాంపు పత్రాలు రూ.50	రూ.100
చిత్తూరు ఆర్‌వో	8000	7000
చిత్తూరు రూరల్	7000	7000
బంగారుపాళ్యం	2000	2000
పలమనేరు	5000	7000
పుంగనూరు	5000	6000
కుప్పం	5000	7000
నగరి	6000	8000
కార్వేటినగరం	2000	4000

అపోలో నిపుణులను సంప్రదించండి
Apollo HOSPITALS
ఇఎన్‌టి, తల & మెడ సర్జరీ క్లినిక్ @ అరగొండ
తేదీ: ఆదివారం, 20 జులై 2025
సమయం ఉ.10.30.గం నుంచి మ.2.00గంవరకు
అపోలో హాస్పిటల్స్
అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
డా. ఎస్.శ్యాం కుమార్
MS (ENT), AIIMS
కన్సల్టెంట్ ఇఎన్‌టి, తల మరియు మెడ సర్జన్
మీకు ఈ దిగువ లక్షణాలు/రుగ్మతలు ఉన్నట్లయితే, మా వైద్యనిపుణుడిని సంప్రదించండి:
• బొంగురు గొంతు/గొంతు మారడం మరియు మెడ వాపు
• థైరాయిడ్ సమస్యలు
• దీర్ఘకాలిక గొంతు నొప్పి
• నోటిలో పుండ్లు
• నోరు మరియు మెడ క్యాన్సర్లు
• మింగడంలో కష్టం
• ముక్కులో నుంచి రక్తం కారడం
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915
రోబోట్ ఖచ్చితత్వం సర్జన్ నైపుణ్యం
తక్కువ నొప్పి & త్వరితంగా కోలుకోవడం
రోబోటిక్ సర్జరీలు చేయబడుతాయి.
కార్డియోథొరాసిక్ మోకాలిమార్పిడి /వెన్నెముక కొలోరెక్టల్ తల & మెడ యురోలజి
బేరియాట్రిక్ గైనకాలజి పీడియాట్రిక్ ఆంకాలజి
15000+ రోబోటిక్ సర్జరీలు చేయబడినవి
మరిన్ని వివరాలకు సంప్రదించండి: : 72999 42572

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పక్కన ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం

ప్రతి ఒక్కరూ పరిశ్రమలు స్థాపించాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్-2047లో భాగంగా 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అన్న నినాదాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కడా కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్త అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కుప్పం ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇక్కడి యువత, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అనేక కార్యక్రమాలకు సీఎం నాంది పలికారన్నారు. పరిశ్రమలు స్థాపించాలన్న ఆలోచనలు ఉంటే ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉండటంతో పాటు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించేందుకు సహకారం అందిస్తుందన్నారు. ఇలాంటి అవకాశాలను ఔత్సాహికులు సద్వినియోగం చేసుకుని.. మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, కడా పీడీ వికాస్ మర్మత్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: ఎలాంటి టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 74,149 మంది దర్శించుకోగా రూ.4.72 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

కలిసికట్టుగా జరుపుకునే వేడుకలకు
మినిస్టర్ వైట్®
పంచెలు · చొక్కాలు · ఫ్యాబ్రిక్ · లోదుస్తులు
ఇప్పుడు మన తిరుపతిలో
2వ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్
జూలై 16, 2025
బుధవారం • ఉదయం 11 గంటలనుండి
EXCLUSIVE BRAND STORES
11-1-241, 242, 243, గాంధీ రోడ్, తిరుపతి | PLOT NO.6, హథీరాంజీ కాలనీ, తిరుపతి
P : 0877 2253339 | www.ministerwhite.com | @ministerwhiteofficial

రామిరెడ్డి రాయలసీమ విద్యా సంస్థల వారి
SREE RAMA ENGINEERING COLLEGE-SRET
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu) - Recognised under Section 2(F) of the UGC Act, 1956
ACCREDITED BY NAAC WITH Grade 'A'
Rami Reddy Nagar, Karakambadi Road, Tirupati - 517507 |
Ph: 99634 66669, 97045 66669 | www.sreerama.ac.in | Email: info@sreerama.ac.in
Sri. M.RAMI REDDY, M.A., H.D.C. Chairman
A/C HOSTEL FACILITY FOR GIRLS WITHIN CAMPUS
COUNSELLING CODE:EAPCET/ECET/ ICET / PGECET
SRET
COURSES OFFERED
B.Tech Courses
CE - Civil Engineering
EEE - Electrical & Electronics Engineering
ME - Mechanical Engineering
ECE - Electronics & Communication Engineering
CSE - Computer Science Engineering
AI&DS - Artificial Intelligence & Data Science
AI&ML - Artificial Intelligence & Machine Learning
M.Tech Courses
SE - Structural Engineering
ES - Embedded Systems
VLSID - VLSI Design
CSE - Computer Science & Engineering
MBA - Master of Business Administration
Salient Features : Highly Qualified & Experienced Faculty · Fully Equipped Laboratory · Ragging Free Campus · Hygienic Canteen & Lush Green Campus · A/c Hostel Facility for Girls within the campus · 80% of the Eligible Students are getting jobs · Campus under CCTV Surveillance · Each Classroom with LCD Projector for blended / hybrid learning · Bus Facility from Srikalahasthi, Kodur, Chandragiri, Venkatagiri
Follow us sreeramaengineeringcollege sreerama engineeringcollege
SRI MANNEM RAMI REDDY, Chairman M.A, H.D.C.
M.ARAVIND KUMAR REDDY, DIRECTOR & JOINT SECRETARY B.E., M.Tech., MBA (London)
M.RAMASUBBA REDDY, SECRETARY B.E., MBA (London)

(c) eenadu

అన్నార్థులకు అండగా మిషన్ వాత్సల్య

● మొదటి విడతలో 380.. రెండో విడతలో 161 మందికి

పుంగనూరు, న్యూస్‌టుడే: మిషన్ వాత్సల్య పథకం ద్వారా అన్నార్థులకు అండగా.. వారి విద్యకు అఘాతం కలగకుండా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. కరోనా మహమ్మారి, హెచ్ఐవీ, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా తల్లిదండ్రులు మృతి చెంది అనాథలైన వారు జిల్లాలో అనేక మంది ఉన్నారు. కొందరు తల్లి, మరికొందరు తండ్రిని కోల్పోయిన వారూ ఉన్నారు. ఇలాంటి వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం 'మిషన్ వాత్సల్య పథకం' పేరుతో ముందుకొచ్చింది. 18 ఏళ్ల లోపు ఉన్నవారికి భరోసా కల్పించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టారు. వైకాపా ప్రభుత్వం అనాథ పిల్లలను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రకటించినా.. ఆచరణలో నిర్లక్ష్యం వహించింది. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి అర్హులందరికీ సాయమందిస్తోంది. కొత్తవారి నుంచి ఐసీడీఎస్ అధికారులు వినతులు స్వీకరిస్తున్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తుల్లో మొదటి విడతలో 380 మందికి, రెండో విడతలో 161 మందికి ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తంలో 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా. ఈ నిధుల్లో నెలకు రూ.4 వేలు ప్రకారం ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆరు నెలలకు రూ.24 వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు.

అవసరమైన పత్రాలు అందించాలి..

తల్లి, తండ్రి లేని, తల్లీతండ్రీ లేనివారు, హెచ్ఐవీ బారిన పడినవారు, ఎలాంటి ఆదాయం లేనివారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పథకానికి అర్హులు. వీరు అంగన్‌వాడీ కార్యకర్త, పర్యవేక్షకురాలు, సీడీపీవోను సంప్రదించి అవసరమైన ధ్రువపత్రాలు అందించాలి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి జాబితాను ఎంపిక చేస్తాం.
- వెంకటేశ్వరి, పీడీ, ఐసీడీఎస్, చిత్తూరు

జలం.. ప్రత్యామ్నాయమే శరణ్యం

● దుస్థితికి చేరిన సూర్య పుష్కరిణి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీజ్ఞానప్రసూనాంబికతో పాటు శ్రీకాళహస్తీశ్వరునికి నిత్యం అభిషేక నిర్వహణకు సూర్యపుష్కరిణి జలాన్ని మాత్రమే వినియోగిస్తుంటారు. పురాణ ప్రాశస్త్యం ప్రకారం ఏళ్ల తరబడి అలాగే నిర్వహిస్తూ వచ్చారు. ఎం తటి దుర్భిక్ష పరిస్థితులు ఎదురైనప్పటికీ ఇక్కడి బావిలో నీరు మాత్రం అందుబాటులో ఉంటూ వచ్చింది. ప్రస్తుతం నీటి నిల్వలు అందని కారణంగా చంద్రపుష్కరిణి నీటితో అభిషేకాలు చేపట్టాల్సి వస్తోంది.

ప్రాశస్త్యం.. ఎంతో వైభవం..: ముక్కంటి ఆలయానికి సంబంధించి కైంకర్యాలు, అభిషేకాల నిర్వహణ ఇక్కడి ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తూ వస్తున్నారు. సన్నిధివీధిలోని శ్రీసూర్యనారాయణమూర్తి ఆలయాన్ని ఆనుకుని ఉన్న సూర్యపుష్కరిణి జలాలను అభిషేక సేవలకు వినియోగిస్తుంటారు. ఇక ప్రసాదాల తయారీ కోసం ఈ బావికి ఎదురుగా ఉన్న చంద్ర పుష్కరిణి నీటిని వాడుతుంటారు. ఇవి రెండు అందుబాటులో లేని పక్షంలో ముక్కంటి ఆలయంలోని సరస్వతీ బావి నుంచి నీటిని అభిషేకాలకు వినియోగించేలా అప్పట్లోనే ఏర్పాట్లు సిద్ధం చేశారు. అయితే ప్రస్తుతం దీర్ఘకాలంగా చంద్ర పుష్కరిణి నీటితో అభిషేకాలు జరుపుతున్నారు.

బావిలో నీటి నిల్వ

శ్రీకాళహస్తీశ్వరుని నిత్య అభిషేకాలకు జలాన్ని వినియోగించే సూర్యపుష్కరిణి బావి

సూర్యపుష్కరిణిపై అశ్రద్ధ..

ముక్కంటి ఆలయంలోని స్వామి, అమ్మవార్లకు నిత్య అభిషేక జలాల కోసం ఏర్పాటు చేసిన సూర్య పుష్కరిణి విషయంలో అశ్రద్ధ స్పష్టంగా కన్పిస్తోంది. పుష్కరిణిలో పూడికతీత పనులు సక్రమంగా చేపట్టని కారణంగా నీటి ఊట తగ్గిపోయింది. పాతిక అడుగుల దూరంలో ఉన్న సువర్ణముఖి నదికి నిండుగా నీటి ప్రవాహం వచ్చినా ఇక్కడి పుష్కరిణి లోకి నీళ్లు చేరకపోవడం గమనార్హం. మళ్లీ ఊట నిల్వలు సమృద్ధిగా చేరే విధంగా ఇక్కడి పుష్కరిణిని అభివృద్ధి పరిచి నిత్యం ఇక్కడి జలాలతో అభిషేకాలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

22 నుంచి అధునాతన తపాలా సేవలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: వినియోగదారులు ఇంటి నుంచే సేవల్ని పొందేలా ఈనెల 22వ తేదీ నుంచి అధునాతన తపాలా సాంకేతికత 2.0 విధానాన్ని అమలు చేయనున్నట్లు తపాలా శాఖ చిత్తూరు డివిజన్ సూపరింటెండెంట్ లక్ష్మణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సేవల్లో సామర్థ్యం పెంపు, చరవాణి ద్వారా ఆర్థిక, బీమా, బ్యాంకింగ్ ఇతర లావాదేవీల నిర్వహణతోపాటు మెరుగైన ట్రాకింగ్‌తో వినియోగదారులకు సేవల్ని అందించడం నూతన సేవల ఉద్దేశమన్నారు. చిత్తూరు డివిజన్ పరిధిలోని చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని 427 తపాలా కార్యాలయాల్లో ఈ విధానం అమలవుతుందన్నారు. నూతన సంస్కరణల్లో భాగంగా ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు తపాలా కార్యాలయాల్లో సేవల్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. 22వ తేదీ నుంచి తపాలా కార్యాలయాల్లో సేవలు పునఃప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి

పులిగుండు వద్ద సర్వే

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పులిగుండును పర్యాటక ప్రాంతంగా చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పర్యాటక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులు పులిగుండు వద్ద సర్వే నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా పర్యాటక శాఖ అధికారి గౌరి, మండల సర్వేయర్ చిరంజీవి, వీఆర్వో మధు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు, పర్యాటక శాఖ అధికారులు

మధ్యవర్తిత్వంతో సత్వర పరిష్కారం

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం విధానంలో కేసులకు సత్వర పరిష్కారం లభిస్తోందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా న్యాయ సేవాసదన్ భవనంలో బ్యాంకులు, బీమా సంస్థలు, చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో మధ్యవర్తిత్వం విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ విధానంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాలశేఖర్‌రెడ్డి మధ్యవర్తిత్వ విధానంలో కేసుల పరిష్కారంపై సమగ్రంగా వివరించారు.

జిల్లాలో శిశు మరణాలు తగ్గించాలి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఉన్న ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాల్లో సేవలను మెరుగుపరచి.. శిశు మరణాలు తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుధారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం శిశు మరణాల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్ష జరిగింది. జూన్‌లో నాలుగు పీహెచ్‌సీల్లో నాలుగు శిశు మరణాలు సంభవించాయని, అది కూడా సిఫార్సు అనంతరం తిరుపతి రుయా ఆస్పత్రిలో సంభవించాయన్నారు. ఇకపై అలాంటి మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమిటీ నోడల్ అధికారి హనుమంతరావు, వైద్యులు పాల్గొన్నారు.

తితిదే ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై తితిదే ధర్మకర్తల మండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు బోర్డు సభ్యులతో కలిసి మంగళవారం సాయంత్రం తిరుమలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలయ సమీపంలో భక్తులతో మాట్లాడి క్యూ లైన్లు, ఆహార పంపిణీ, లడ్డూలపై సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జంగా కృష్ణమూర్తి, శాంతారాం, నరేష్, జానకీదేవి తదితరులు వెంట ఉన్నారు.

భక్తులతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

ఆస్తి తీసుకుని అనాథను చేసి..!

తల్లిని వృద్ధాశ్రమంలో చేర్పించిన పిల్లలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆదరణ, ఆప్యాయతగా చూడాల్సిన పిల్లలు ఆ తల్లి పట్ల అమానుషంగా వ్యవహరించారు. కన్నతల్లి ఆస్తి తీసుకుని తల్లిని వృద్ధాశ్రమంలో చేర్పించి చేతులు దులుపేసుకున్న ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సీఐ సుబ్బరాయుడు కథనం మేరకు.. పట్టణంలోని బజారు వీధికి చెందిన కాంతమ్మ(86)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏళ్ల కిందట భర్త మృతి చెందారు. అనంతరం ఆస్తిని బిడ్డలకు పంచారు. తల్లి కాంతమ్మకు వచ్చిన అర కిలో బంగారం, ఐదు కిలోల వెండి, దుకాణం విక్రయించగా వచ్చిన రూ.25 లక్షలు ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరికి చెందిన పెద్ద కుమార్తె రత్నమ్మ, అల్లుడు శ్రీనివాసులు తీసుకుని తల్లిని తీసుకెళ్లారు. వారు కొంత కాలం చూసుకున్న తర్వాత మదనపల్లెలోని ఓ అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమె మంగళవారం తనను కుమారులు కృష్ణయ్య, బాలాజీ, కుమార్తెలు సరిగా చూసుకోవడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమం యాక్ట్-2007 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై అశ్వర్థనారాయణ పేర్కొన్నారు.

కాణిపాకం ఆలయానికి రూ.81 లక్షల ఆదాయం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ.81,25,200 ఆదాయం వచ్చినట్లు ఈవో పెంచల కిశోర్ తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలను పోగు చేసి లెక్కించారు. రూ.71 లక్షలు, కల్యాణకట్ట ఎదురుగా బంగారు నిర్వహణ ద్వారా రూ.5,00,200, శీఘ్రదర్శనం, ఆలయ పరిసరాల్లో పోటోలు తీసేందుకు రూ.5,25,000 వేలంలో పాడి దక్కించుకున్నారు. డీఈవో సాగర్‌బాబు, చిత్తూరు ఏసీ చిట్టెమ్మ, ఏఈవోలు ప్రసాద్, రవీంద్రబాబు, ధనపాల్, హరిమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయండి

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు ఆర్టీసీ రెండో డిపోను మంగళవారం కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) చంద్రశేఖర్ పరిశీలించారు. గ్యారేజీలోని ప్రతి సెక్షన్‌ను పరిశీలించారు. వసతులు, సౌకర్యాలు సరిచూశారు. ఆపై ఆయన అధికారులు, ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డీపీటీవో రాము, చిత్తూరు ఆర్టీసీ రెండో డిపో మేనేజర్ రూపశ్రీ, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నగదు రహిత వైద్యసేవలు అందించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పింఛనర్ల కోసం సమగ్ర ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం పింఛనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. పింఛనర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మురుగానందం, ప్రభాకర్ నాయుడు, మురళి, శివకుమార్, దశరథనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఖాళీల భర్తీకి కౌన్సెలింగ్

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: జిల్లాలోని ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు గురుకులాల జిల్లా సమన్వయకర్త పద్మజ మంగళవారం పేర్కొన్నారు. ఆన్‌లైన్ మాధ్యమంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు చిత్తూరులోని పూతలపట్టు మార్గంలో గల జిల్లా ఉపాధి కార్యాలయ సమీపంలోని గురుకుల పాఠశాల సమన్వయకర్త కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని ఆమె కోరారు.

17న ఐఐటీ ఆహారశుద్ధి కేంద్రం ప్రారంభం

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో నూతనంగా నిర్మించిన ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ గురువారం ప్రారంభించనున్నట్లు ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ నెల 13న కేంద్రం ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయగా కేంద్ర మంత్రి పర్యటన వాయిదా పడటంతో నిలిచిన విషయం తెలిసిందే. మంత్రి ఈనెల 17న జిల్లాకు వస్తుండటంతో ఐఐటీలో కేంద్రాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

బ్యూటీషియన్, రిటైల్ కోర్సుల్లో శిక్షణ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు బ్యూటీషియన్, రిటైల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి దొణప్ప తెలిపారు. పదో తరగతి/ఇంటర్/డిగ్రీ (పాస్-ఫెయిల్) అర్హత కలిగి.. 18-35 ఏళ్లలోపు వారు యువత శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ పూర్తయిన వారికి ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 17న ఉదయం 10.30 గంటలకు చిత్తూరులోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం వద్ద హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

21న తితిదే ఎస్వీ శిల్ప కళాశాల ప్రవేశ పరీక్ష

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలోని ఎస్వీ శిల్ప కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి ఈనెల 21వ తేదీన పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆ రోజున ఉదయం 9 గంటలకు బాలాజీ లింకు బస్టాండు సమీపంలోని కళాశాల ప్రాంగణంలో పరీక్ష నిర్వహిస్తామని, దరఖాస్తు చేయనివారు నేరుగా పదో తరగతి ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావచ్చని, రుసుం రూ.350 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర్హత సాధించినవారికి అదేరోజున ప్రవేశాలు ఇవ్వనున్నట్లు, 28వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఉపాధి అవకాశాల నిమిత్తం మొదటి ఏడాదిలోనే తితిదే రూ.లక్ష మొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేస్తుందని, నాలుగేళ్లకు సంబంధించిన ఆలయ నిర్మాణం, శిల్ప, సుధా, దారు, లోహ శిల్పాలకు సంబంధించిన కోర్సులతో పాటు సంప్రదాయ చిత్రలేఖనం కోర్సులు ఉన్నాయని, వివరాలకు 0877 2264637, 98669 97290, 94403 67826లో సంప్రదించవచ్చన్నారు.

పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 17వ తేదీలోపు బ్రిడ్జి కోర్సులు పూర్తి చేసిన ఐటీఐ అభ్యర్థుల నుంచి ద్వితీయ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వై.ద్వారకానాథ్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. అర్హత పొందిన విద్యార్థులు 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని, సీటు పొందిన అభ్యర్థులు అదే రోజున రూ.6,000 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే పాలిసెట్ చివరి విడత ప్రవేశాలు ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 20వ తేదీ వరకు ధ్రువపత్రాల సమర్పణ, వెబ్ ఆప్షన్ల నమోదు ఉంటుందన్నారు.

శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద పాత పేర్లతో క్యూఆర్ కోడ్ లోకేషన్ ఫ్లెక్సీ

ప్రస్తుతం స్వర్ణనిలయంగా మార్చిన టీఎస్‌ఆర్ అతిథిగృహం

అతిథిగృహాలకు పాత పేర్లతోనే ఉన్న సూచిక బోర్డు

పేర్లు మార్చి.. దారి చూపడం మరిచి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి విచారణ కేంద్రం పరిధిలోని అతిథిగృహాలకు తితిదే ధర్మకర్తల మండలి తీర్మానం మేరకు కొత్త పేర్లను ఏర్పాటు చేశారు. దాదాపు 90 శాతం భవనాలకు తితిదే సూచించిన వాటిని ఏర్పాటు చేశారు. అయితే వాటిని చేరుకునేందుకు తితిదే ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ లోకేషన్ ఫ్లెక్సీ, సూచిక బోర్డుల్లో పాత పేర్లే కొనసాగుతున్నాయి. దీంతో భక్తులు కొంత అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చొరవతీసుకుని నూతన సూచికబోర్డులను, క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీలను మార్చాలని భక్తులు కోరుతున్నారు.

పాఠశాల స్థలం కబ్జాకు యత్నం

కలెక్టర్‌కు ఫిర్యాదు

విద్యార్థులు ఆడుకుంటున్న పాఠశాల స్థలం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆడుకుంటున్న స్థలాన్ని గ్రామానికి చెందిన వైకాపా సానుభూతిపరులు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. కమిటీ ఛైర్మన్ రమణ వివరాల మేరకు.. గూడూరుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 365 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలకు ఆటస్థలం లేకపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం సర్వే నంబరు 323-3లో 50 సెంట్ల స్థలాన్ని విద్యార్థులు 20 ఏళ్లకు పైగా ఆట స్థలానికి వాడుకుంటున్నారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన వైకాపా సానుభూతిపరులు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని చర్యలు తీసుకోవాలని పాఠశాల కమిటీ ఛైర్మన్, గ్రామస్థులు మంగళవారం చిత్తూరులో కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. స్పందించిన ఆయన సమస్యను పరిష్కరించాలని తహసీల్దారు రాముకు కలెక్టర్ సూచించారు. కాగా ఈ ఆట స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలంటూ ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అంబేడ్కర్ చిత్రపటాన్ని పెట్టి పూలమాల వేశారు.

రైలుబోగీ ప్రమాదంపై ముమ్మర దర్యాప్తు

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రత్యేక బృందం

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: హిసార్- తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లోని జనరల్ బోగీలో సోమవారం చోటుచేసుకున్న అగ్నిప్రమాదంపై దర్యాప్తు ప్రారంభమైంది. సికింద్రాబాద్, విజయవాడకు చెందిన రైల్వే, ఆర్పీఎఫ్ ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ మంగళవారం తిరుపతికి చేరుకుంది. కాలిపోయిన జనరల్ బోగీ, యార్డ్‌లో అగ్నిప్రమాద ఘటనా స్థలానికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై అధికారులను ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. రైలు ఏ సమయంలో తిరుపతికి చేరుకుంది? యార్డ్‌కి ఎప్పుడు వెళ్లింది? ప్రమాదాన్ని ఎలా గుర్తించారు? సాంకేతిక సమస్యలు ఏవైనా ఉన్నాయా? బోగీ తయారు చేసిన సంవత్సరం వివరాలు? ఇలా అనేక కోణాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్యాప్తు కొనసాగినట్లు సమాచారం. ఘటన జరిగిన సోమవారం సాయంత్రమే క్లూస్ టీం రంగంలోకి దిగింది. బోగీలో పలు ఆధారాలు సేకరించినట్లుగా తెలుస్తోంది. క్లూస్‌టీం ఇచ్చే నివేదిక ప్రకారం ప్రమాదానికిగల కారణాలు వెల్లడి కానున్నాయి.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న పార్సిల్ వ్యాన్

● ఒకరి దుర్మరణం, మరొకరికి తీవ్ర గాయాలు

అవనాక్షయ్య (పాతచిత్రం)

పుత్తూరు, న్యూస్‌టుడే: పరమేశ్వర మంగళం వద్ద మంగళవారం ద్విచక్ర వాహనాన్ని, కారును పార్సిల్ వ్యాన్ ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. నారాయణవనం మండలం దిగువ కనకంపాళేనికి చెందిన అవనాక్షయ్య(55) స్థానిక ప్రైవేటు పాఠశాలలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఉదయం విధులు ముగించుకుని ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. తిరుపతి నుంచి చెన్నై వెళ్తున్న పార్సిల్ వ్యాన్ డ్రైవర్ విజయన్ నిద్రలోకి జారుకోవడంతో వాహనం అదుపుతప్పి ద్విచక్ర వాహనంతో పాటు అక్కడ ఆగి ఉన్న రెండు కార్లను ఢీకొంది. ద్విచక్ర వాహనంపై ఉన్న అవనాక్షయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ ఎస్.రాజా తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చెన్నై తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓబయ్య తెలిపారు. వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

చెక్కుబౌన్స్ కేసులో ఏడాది జైలు

తిరుపతి (లీగల్): చెక్కుబౌన్స్ కేసులో నిందితునికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ మొదటి అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సీకేవీ సత్యకాంత్ కుమార్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఫిర్యాది తరఫు న్యాయవాది ఎ.భూపతి తెలిపారు. నగరి మండలం గుండ్రాజుకుప్పం చెందిన ఎ.బాలప్రసాద్ 2016లో తిరుపతి భవానీనగర్‌కు చెందిన ఎస్సీ యువరాజు వద్ద రూ.12 లక్షల అప్పు తీసుకున్నారు. అసలు, వడ్డీ కలిపి 2019లో రూ.20,04,000 లకు చెక్కు జారీ చేయగా బౌన్సు కావటంతో ఫిర్యాది తిరుపతి కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితునికి ఏడాది జైలుశిక్ష విధించడంతోపాటు రూ.30,29,993 పరిహారం కింద ఫిర్యాదికి చెల్లించాల్సిందిగా కోర్టు తీర్పు వెలువరించింది.

గ్రిల్‌లో ఇరుక్కున్న కాలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ప్రాంగణం ప్రధాన గేటు వద్ద ఉన్న ఇనుప గ్రిల్‌లో విశ్రాంత ఉపాధి కల్పనాధికారి సూర్యకుమార్ కాలు ఇరుక్కుపోయింది. మంగళవారం కలెక్టరేట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్లు ధర్నా చేపట్టారు. ఇందులో పాల్గొనేందుకు వచ్చిన సూర్యకుమార్ నడుస్తుండగా గ్రిల్‌లో కాలు ఇరుక్కుంది. ఎంత ప్రయత్నించినా కాలిని బయటకు తీయలేకపోయారు. అరగంట పాటు అక్కడే కూర్చుండిపోయారు. గమనించిన ప్రభుత్వ వాహన డ్రైవర్ పన్నీర్‌సెల్వం.. అగ్నిమాపక శాఖ సిబ్బందికి ఫోన్‌లో సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న సిబ్బంది.. కాలును బయటకు తీసేందుకు ప్రయత్నించారు. సాధ్యపడకపోవడంతో కట్టర్‌తో గ్రిల్‌ను వెడల్పు చేసి కాలును బయటకు తీయడంతో ఆయన ఊపిరి పీల్చుకున్నారు.

గ్రిల్‌ను వెడల్పు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఉరేసుకుని తోట కాపరి బలవన్మరణం

వి.కోట, న్యూస్‌టుడే: ఉరేసుకుని తోట కాపరి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ సోమశేఖర్‌రెడ్డి వివరాల మేరకు.. మండలంలోని కపట్లబండకు చెందిన సుబ్రహ్మణ్యం(37) గెస్తింపల్లెలో భార్యా పిల్లలతో కలిసి మామిడి తోటలో కాపరిగా పని చేస్తున్నారు. కుటుంబ తగాదాల కారణంగా సోమవారం ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురై తోటలోనే చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి

రాజశేఖర్ (పాతచిత్రం)

పాలసముద్రం, న్యూస్‌టుడే: వ్యవసాయ పొలం వద్ద విద్యుత్తు షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన పాలసముద్రం మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం నిశ్శింకాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్(35) తమ పొలం వద్దనున్న బోరు మోటారు స్టార్టర్‌ను ఆన్ చేయగా అందులోని విద్యుత్తు తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అడవి పంది దాడి

బాలికను పరామర్శిస్తున్న జయశంకర్, సిబ్బంది

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆవులకు పశుగ్రాసం కోసుకొచ్చేందుకు పొలానికి వెళ్లిన ఓ బాలికపై అడవి పంది దాడి చేసి గాయపరిచిన ఘటన కుప్పం మండలం వి.మిట్టపల్లిలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మీనాక్షి ఇంటి పక్కనే ఉన్న పొలంలో ఆవులకు గడ్డి కోసుకొచ్చేందుకు వెళ్లింది. అక్కడే ఉన్న అడవి పంది బాలికను వెంబడించి దాడి చేసింది. ఈ ఘటనలో బాలిక కుడికాలికి తీవ్రగాయమైంది. బాలిక గట్టిగా కేకలు వేయడంతో గమనించిన కుటుంబీకులు అక్కడికి చేరుకుని బాలికను చికిత్స నిమిత్తం కుప్పం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కుప్పం అటవీశాఖాధికారి జయశంకర్, డీఆర్వో షమీర్‌తో పాటు సిబ్బంది ఆస్పత్రికి చేరుకుని బాలికను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున పరిహారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికను ఏడాది కిందటే ఎద్దు పొడిచింది.. ఆ ఘటన మరువక ముందే మళ్లీ అడవి పంది దాడి చేయడంతో ఆ కుటుంబం అయోమయంలో పడింది.

అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య

పుంగనూరు గ్రామీణ: అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. పుంగనూరు మండలం ఆరడిగుంట పంచాయతీ జౌకొత్తూరుకు చెందిన కార్తిక్‌నాయుడు (26) బెంగళూరులో జిమ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. వ్యాయామశాల నిర్వహణకు చేసిన అప్పులకు వడ్డీలు అధికమవడంతో వాటిని తీర్చే మార్గం లేక.. ఈ నెల 8న స్వగ్రామానికి వచ్చారు. ఇంట్లో చెప్పుకోలేక.. అప్పులిచ్చిన వారి వేధింపులు తాళలేక 9న రసాయనం తాగి ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి..

పెనుమూరు, న్యూస్‌టుడే: నడవలేని స్థితిలో ఉన్న ఓ వ్యక్తి జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం అబ్బాయిపురం ఎస్టీ కాలనీలో జరిగింది. ఎస్సై రామచంద్రయ్య కథనం మేరకు.. గ్రామానికి చెందిన వెంకట్రాయులు(45) ఏడాదిన్నర క్రితం భవనం పైనుంచి కింద పడి మంచానికే పరిమితం అయ్యాడు. ఈ నేపథ్యంలో అతను మంచం పైభాగంలో ఉన్న ఎలుకల మందు తాగాడు. కుటుంబసభ్యులు పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

104 FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

HEALTH & CARE

శ్రీ విష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: Dr. K. కీర్తన గారిచే పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణములు సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు Cell: 95154 83527.

JOBS

WANTED TEACHING STAFF : ASR DEGREE COLLEGE, PACHIKAPALLAM, COMPUTER STAFF, EXP: 2+ YEAR. PH: 95022 38828.

JP DENTAL HOSPITAL, 208, K K STREET, TIRUPATI. VACANCY FOR RECEPTIONIST. INTER / DEGREE. ✆ 78425 23356.

Srinadha Furnitures and Interiors Hiring for Sales, Marketing & Telecaller Positions Walk-in Interviews on 18th & 19th July 2025 Salary ₹18,000 + incentives for experienced, freshers welcome Venue: 5-71, Bommala Quarters, Mangalam, Tirupati ✆ 75691 23469.

తిరుపతిలో శ్రీ లక్ష్మీనరసింహ గ్యాస్ ఏజెన్సీ ఆటిలా టూవీలర్ వెహికల్ ఉండి గ్యాస్ డెలివరీ చేయుటకు బాయ్స్ (Sal: 18K to 25K) ఆటో డ్రైవింగ్ తెలిసినవారు గ్యాస్ డెలివరీ చేయుటకు కావలెను & Office Staff కావలెను. Cont: ✆ 91333 31415, 97052 25444.

తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. Salary Negotiable. ✆ 97015 10490.

తిరుపతిలోని బిస్కెట్ కంపెనీలో పనిచేయుటకు లేడీస్ కావలెను. టైమింగ్స్: 1st షిఫ్ట్ 6 AM to 2 PM, 2nd షిఫ్ట్ 12 PM to 8 PM వరకు మరియు రూట్ సేల్స్ చెయ్యడానికి 4 వీలర్స్ తెలిసిన డ్రైవర్ కావలెను. Age: 25 సం॥ లోపల, అర్హత: 10th క్లాస్ చదువు లేకున్నా పర్వాలేదు. ✆ 99660 84429.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS THE WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్, నాయకులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా 25, 26, 27, 28వ డివిజన్ల అంబేడ్కర్‌నగర్, బాలాజీనగర్, చామంతిపురం, వినాయకపురం పరిధిలో పర్యటించారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఎ.ఎస్.మనోహర్, నాయకులు పాల్గొన్నారు. ● పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే అన్నారు. ఆయన కార్యాలయంలో నాయకులు, బ్యాంకు ప్రతినిధులతో సమావేశమయ్యారు. ● ప్రముఖ ప్రవచనకర్త రాధామనోహర్‌దాస్ బీవీరెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే నివాసానికొచ్చారు. ఆయనకు ఎమ్మెల్యే స్వాగతం పలికారు.

పచ్చికాపల్లం కాలనీలో జాతర

వెదురుకుప్పం: మండల పరిధి పచ్చికాపల్లం ఎస్సీ కాలనీలో మంగళవారం గ్రామ జాతరను కాలనీ వాసులు కోలాహలంగా నిర్వహించారు. అమ్మవారిని ఊరేగించారు.

నేడు విద్యుత్తు సమస్యలపై గ్రీవెన్స్

చిత్తూరు(టుటౌన్), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి బుధవారం విద్యుత్తు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర తెలిపారు. స్థానిక గాంధీరోడ్డులోని చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వినతులు స్వీకరిస్తామన్నారు.

అనర్హుల ఇళ్ల పట్టాలు రద్దు చేయాలి

గుడిపాల: గుడిపాల పీహెచ్‌సీ వెనుక వైపున అనర్హులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేయాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాలాజీ తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో మండలంలో పనిచేసి మరణించిన తహసీల్దార్ సంతకాన్ని పలువురు ఫోర్జరీ చేసి తప్పుడు పట్టాలను సృష్టించుకుని తమకు స్థలాలు కేటాయించాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పారు.

నరికేస్తున్నా చూడరు.. తరలిస్తున్నా అడగరు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కలప అక్రమ రవాణా జరుగుతున్నా అటవీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో కలప వ్యాపారులు యథేచ్ఛగా రూపాదుల్లోనే కలపను సరిహద్దులు దాటిస్తున్నారు. యాదమరి, గుడిపాల, బంగారుపాళ్యం, జీడీనెల్లూరు, పాలసముద్రం, ఎస్.ఆర్.పురం మండలాల్లో ఎక్కువగా చెట్లు నరికేస్తున్నారు. ముఖ్యంగా పగలంతా చెట్లను నరికేసి రాత్రి వేళల్లో వాహనాల్లో సరిహద్దులు దాటిస్తున్నారు. కొందరు స్థానికంగా ఉన్న ఇటుక బట్టీలకు తీసుకెళ్తున్నారు. ఇదంతా క్షేత్ర స్థాయి అటవీ సిబ్బందికి తెలిసే జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. వాహనాల్లో కలప లోడు చేసుకుని వాటిపై పట్ట కప్పి దర్జాగా రవాణా చేస్తున్నారు.

సమాచారమిచ్చినా చర్యలేవీ?

యాదమరి మండల పరిధిలోని రాచూరు, బోడబండ బీట్ పరిధిలో ఇటీవల కలపను తమిళనాడుకు చెందిన వ్యాపారులు రైతుల నుంచి కొనుగోలు చేసి ట్రాక్టర్లలో తీసుకెళ్తున్నట్లు స్థానికులు అటవీశాఖ సిబ్బందికి సమాచారమిచ్చారు. అయితే ఆ విషయం వెంటనే వ్యాపారుల చరవాణికి చేరడంతో కలపను అక్కడి నుంచి తరలించేశారు. ఆలస్యంగా అక్కడకు చేరుకున్న సిబ్బందికి.. తిరిగెళ్లిపోయినట్లు సమాచారమిచ్చిన రైతు తెలిపారు. వివిధ జాతుల చెట్లతో పాటు, టేకు కలపను సైతం వ్యాపారులు తరలించుకుపోతున్నారు. అటవీశాఖ తనిఖీ కేంద్రాలు, క్షేత్ర స్థాయి సిబ్బంది ముడుపులు చెల్లించి కలపను రవాణా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

యాదమరి మండలంలో ట్రాక్టరులో తరలుతున్న కలప

నిఘా పెడతాం

కలప రవాణాపై నిఘా పెంచుతాం. అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు చేపడతాం. ఎక్కడైనా కలప అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే సమాచారం ఇస్తే స్పందించి చర్యలు తీసుకుంటాం.

- పట్టాభి, ఎఫ్ఆర్వో, అటవీశాఖ పశ్చిమ విభాగం

గంజాయిపై ఉక్కుపాదం మోపండి

నగరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అధికారులను ఆదేశించారు. ఆర్‌డీవో కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీఎస్పీ సయ్యద్ మహ్మద్, సీఐలు విక్రమ్, భాస్కర్, సురేంద్రనాయుడు, రవీంద్ర, ఎస్ఐలు, తహసీల్దార్లు పాల్గొన్నారు. ● **పుత్తూరు:** ఆరో వార్డులో ఎమ్మెల్యే భానుప్రకాష్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమమే సీఎం ధ్యేయమని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కాటప్పగారిపల్లె, బోడబండ్ల, 170గొల్లపల్లె, నల్లగాడు, శెట్టేరి, గ్రామాల్లో మంగళవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

సూర్యప్రభపై శ్రీరాముడు

తవణంపల్లె, న్యూస్‌టుడే: టి.పుత్తూరులోని శ్రీకోదండ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి శ్రీరాముడు సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో విహరించారు.

రూ.5.41 లక్షల రికవరీకి ఆదేశం

నిండ్ర, న్యూస్‌టుడే: మండలంలోని 21 పంచాయతీల్లో జరిగిన 504 పనులకు గాను రూ.66,74,9662, పీఆర్ 77 పనులకు రూ.19,77,8525 విలువ గల నిధులతో వివిధ పనులు చేపట్టారు. అందుకు గాను 18వ విడత ఉపాధి సామాజిక తనిఖీ బృందం ఇటీవల మండలంలో పర్యటించి పనులు పరిశీలించింది. కీళంబాకం, మేళంబాకం పంచాయతీ మినహా మిగిలిన పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో కొలతల్లో తేడా, మస్టర్లు సక్రమంగా రాయనివి, వివిధ రకాల పొరపాట్లకు గాను ఉపాధి పనులను పర్యవేక్షించిన సిబ్బందిపై రికవరీ కింద రూ.4,19,202 చూపించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు జరిమానా కింద రూ.1,22,000 విధించినట్లు తనిఖీ బృందం ప్రకటించింది. ఉపాధి పీడీ రవికుమార్, నగరి క్లస్టర్ ఏపీడీ సునీల్‌కుమార్, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో డీఆర్పీలు చెబుతున్న అంశాలను పరిశీలిస్తున్న పీడీ రవికుమార్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

పాలసముద్రం, న్యూస్‌టుడే: సమస్య: శ్రీకావేరిరాజుపురం పంచాయతీ సీఎం కండ్రిగలోని చివరి వీధిలో వీధి లైట్లు లేక ఇబ్బంది పడుతున్నాం. **-హరి, గ్రామస్థుడు**

సమాధానం: ఏర్పాటు చేయిస్తాం. **-మహేష్, సర్పంచి**

యాదమరి, న్యూస్‌టుడే: సమస్య: జన్నావాళ్లమిట్ట గ్రామంలో తాగునీటి బోరు మోటారు స్టార్టరు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పుపడుతోంది. ట్యాంకుకు వెళ్లే పైపు పగిలి నీరు వృథాగా పోతోంది. **-గ్రామస్థులు**

సమాధానం: స్టార్టరు, పైప్‌లైనును రెండు మూడ్రోజుల్లో బాగు చేయిస్తాం. **-సుధాకర్‌రావు, డీపీవో**

నగరి, న్యూస్‌టుడే: సమస్య: నగరి బైపాస్ రోడ్డు వద్ద మట్టి దిబ్బలు ప్రజలకు ఇబ్బందిగా ఉన్నాయి. -రామన్

సమాధానం: పరిశీలించి దిబ్బలు తొలగిస్తాం.

-పురుషోత్తం, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వీధి దీపాల మార్పు

స్పందనకు వందనం

పెనుమూరు, న్యూస్‌టుడే: గుంటూరువాండ్లఊరు గ్రామంలో మరమ్మతుకు గురైన వీధి దీపాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశారు. ఈనాడులో మేమున్నాం మీకు తోడుగా శీర్షికన వెలగని వీధి దీపాలపై వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన కార్యదర్శి జ్యోతీశ్వరన్ సిబ్బంది సాయంతో సమస్య పరిష్కరించారు.

పాఠశాల ప్రహరీ నిర్మిస్తాం

పాలసముద్రం, న్యూస్‌టుడే: కూలిపోయిన పాఠశాల ప్రహరీని వెంటనే నిర్మాణం చేపట్టి ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సతీష్ పేర్కొన్నారు. వెంగళరాజు కుప్పం పంచాయతీ పోస్టాఫీసు వద్దనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ కూలిపోవడంపై ఈనాడులో 'కూలిన ప్రహరీ.. వెనుకనే బావి' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో సతీష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయరాజ్, సిబ్బంది కలిసి ప్రహరీని పరిశీలించారు. వెంటనే నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాలువపై పైపుల ఏర్పాటు

ఈనాడు, చిత్తూరు: దొడ్డిపల్లి కింది వంతెన వద్ద కాలువపై ఏర్పాటు చేసిన పైపులు విరిగిపోయాయి. ఈనాడులో 'పైపులు విరిగి.. ప్రమాదకరంగా మారి' అనే చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. పాత పైపులను తొలగించి కొత్తవాటిని అమర్చారు.

చాలని శుద్ధనీరు.. విద్యార్థులకు తిప్పలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చాలీచాలని శుద్ధ నీటి సరఫరాతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. వీరు నిత్యం మధ్యాహ్న భోజన సమయంలో శుద్ధనీరు చాలకపోవడంతో తంటాలు పడుతున్నారు.

వైకాపా ప్రభుత్వం హయంలో విద్యార్థులకు శుద్ధనీరు అందించాలన్న ఉన్నతాశయంతో శుద్ధ నీటి యంత్రాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. యంత్రం సామర్థ్యం తక్కువగా ఉండటంతో విద్యార్థులకు కావాల్సినంత నీరు సరఫరా కావడం లేదు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు అందరూ ఒక్కసారిగా శుద్ధనీటి కోసం రావడం.. అందరికి సరిపడా నీరు సరఫరా కాకపోవడంతో పడుతున్న తిప్పలు వర్ణనాతీతం. పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు హాయంలో మరో శుద్ధ నీటి కేంద్రం ప్రారంభించినా కొద్దిరోజులకే మరమ్మతులకు గురైంది. తర్వాత ఏళ్లు గడిచినా మరమ్మతులకు నోచుకోలేదు. పాఠశాలలో నిరుపయోగంగా ఉంది.

మరమ్మతుకు నోచుకోని శుద్ధనీటి కేంద్రం

పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

ఇటీవల ఎమ్మెల్యే మురళీమోహన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి రావడంతో పాఠశాల ఉపాధ్యాయులు సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన దాతల సహకారంతో శుద్ధనీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రన్‌ను వివరణ కోరగా.. సమస్యను జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపామన్నారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తవణంపల్లె, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఐరాల క్రాస్ సమీపంలోని నారాయణాద్రి కల్యాణ మండపంలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రెడ్డెప్ప, సునీల్‌కుమార్, లలితకుమారి, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి, పక్కన నాయకులు

ఎస్సైగా మహేష్‌బాబు బాధ్యతలు

విజయపురం, న్యూస్‌టుడే: ఎస్సైగా మహేష్‌బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించండి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యంపై సర్పంచులు, కార్యదర్శులు శ్రద్ధ వహించాలని జడ్పీ సీఈవో రవికుమార్ అన్నారు. కత్తెరపల్లిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన మంగళవారం తనిఖీ చేశారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణ మన బాధ్యత

పూతలపట్టు, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్య పరిరక్షణ, యువత పొగాకు పదార్థాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ కృష్ణమోహన్ తెలిపారు. స్థానికం దుకాణాల్లో ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఆలోచన.. ఆవిష్కరణ

పుత్తూరు, న్యూస్‌టుడే: నేడు ఇంజినీరింగ్ విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. తద్వారా నూతన ఆవిష్కరణలు రూపొందించి తమ ప్రతిభ చూపుతున్నారు. కళాశాలల్లో ఏటా నిర్వహించే కార్యక్రమాల్లో తమ మెదడుకు పదును పెట్టి ప్రాజెక్టులు ఆవిష్కరించి సత్తా చాటుతున్నారు. ఇలా కొత్త ప్రాజెక్టులు తయారు చేసి అబ్బురపరుస్తున్నారు ఎస్వీ పీసెట్ విద్యార్థులు.

స్మోక్ డిటెక్షన్ అలారం

పొగ తాగితే అంతే..

నేడు ఎక్కడ పడితే అక్కడ గ్యాస్ లీకై జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కావ్య, నందిని, నీరజ, శ్రీకాంత్ తదితరులు స్మోక్ డిటెక్షన్ అలారం రూపొందించారు. ముఖ్యంగా దీన్ని వంట గదిలో అమర్చుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు. గ్యాస్ లీకైన వెంటనే అలారం మోగుతుంది. దీంతో ప్రమాదాన్ని ముందే పసిగట్టేయవచ్చు. తద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు ప్రాజెక్టు రూపంలో చక్కగా ఆవిష్కరించారు.

ట్రాఫిక్ లైట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్

ట్రాఫిక్ నియంత్రణ..

నేడు ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. దీని నియంత్రణ కోసం పోలీసులు ఎంతగానో శ్రమిస్తున్నారు. అయితే ట్రాఫిక్ సిగ్నళ్లను కంట్రోల్ చేయడానికి విద్యార్థులు ప్రశాంత్, సాయిబాబు, మహేష్, సురేష్ తదితరులు ట్రాఫిక్ లైట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ రూపొందించారు. దీన్ని వినియోగించడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉందని వారు పేర్కొన్నారు. అంతే కాక.. సాగునీటి ప్రాజెక్టులలో చేరిన నీటి మట్టాలు కొలిచేందుకు సైతం ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

సింగిల్‌విండో ఛైర్మన్ల నియామకం

రంజిత్‌రెడ్డి



అమాస రాజశేఖర్‌రెడ్డి

భూచంద్ర ప్రసాద్

తవణంపల్లె, న్యూస్‌టుడే: అరగొండ సింగిల్ విండో ఛైర్మన్‌గా ఎ.రంజిత్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్లుగా ఎ.విజయ్‌కుమార్, ఎస్.వెంకటేశ్వర్లును నియమించారు.

● **పుత్తూరు, న్యూస్‌టుడే:** తడుకు, పరమేశ్వర మంగళం పీఏసీఎస్ అధ్యక్షులుగా కరుణయాదవ్, మోహన్‌రాజును నియమించారు. మంగళవారం వారు ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను కలిసి సత్కరించారు.

● **వడమాలపేట, న్యూస్‌టుడే:** డీసీసీబీ ఛైర్మన్‌గా అమాస రాజశేఖర్‌రెడ్డిని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో భాగంగా కాయంపేట సింగిల్ విండో ఛైర్మన్‌గా ఆయన్ను నియమించారు. వడమాలపేట ఛైర్మన్‌గా భూచంద్ర ప్రసాద్(కుమార్) నియమించారు.

ఫోర్జరీ సంతకాలతో గ్రామకంఠం ధ్రువపత్రాల జారీ

కార్వేటినగరం, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి గ్రామకంఠం ధ్రువ పత్రాలను కొందరు మంజూరు చేస్తున్నట్లు తహసీల్దారు నాగరాజు సోమవారం గుర్తించారు. మంగళవారం కార్వేటినగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్వేటినగరం మండలం టీకేఎంపేట గ్రామంలో కుమారస్వామికి చెందిన ఇంటిస్థలం సర్వే నంబరు 85-10లో ఉంది. ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి తహసీల్దారు సంతకాలను ఫోర్జరీ చేసి గ్రామకంఠం ధ్రువపత్రాలను కొందరు దళారులు మంజూరు చేశారు. ఈ ధ్రువపత్రాలు రెవెన్యూ కార్యాలయానికి చేరడంతో గుర్తించిన తహసీల్దారు.. సీఐ హనుమంతప్పకు ఫిర్యాదు చేశారు. కార్వేటినగరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో రిజిస్ట్రేషన్లకు సంబంధించి గ్రామకంఠం నకిలీ ధ్రువపత్రాలు భారీ సంఖ్యలో ఉన్నట్లు సమాచారం.

ఇరువర్గాల గొడవ

పాలసముద్రం: డబ్బులు ఇచ్చిపుచ్చుకొన్న విషయంపై పాలసముద్రం పంచాయతీ దళితవాడ గ్రామానికి చెందిన ఇరు కుటుంబాలు గొడవలు పడటంతో పరస్పర ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు.

ఇంటి స్థలం కోసం తగాదా

వెదురుకుప్పం: ఇంటి స్థలం విషయమై అల్లంవారికండ్రిగకు చెందిన లక్ష్మమ్మ వర్గీయులు, రమణమ్మ కుటుంబ సభ్యులకు మధ్య నెలకొన్న తగాదాపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. పరస్పరం దాడులు చేసుకోగా పలువురు గాయపడినట్లు చెప్పారు.

చిట్టీ నగదు విషయమై దాడి

వెదురుకుప్పం: బలిజపల్లెకు చెందిన చిట్టీల వ్యాపారి బాబు చీటీ నగదు ఇవ్వకుండా బెదిరించడమే కాకుండా, తనపై దాడి చేశారంటూ బాధితురాలు ఫిర్యాదు చేయగా, తనపైనే దాడి చేశారంటూ చిట్టీల నిర్వాహకుడు సైతం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

ఐరాల: ఇరువారంపల్లె సమీపంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో మంగళవారం హల్‌చల్ చేశాడు. ఇరువారంపల్లె గ్రామానికి చెందిన రత్నమ్మ సమీపంలోని పొలాల్లో పశువులను మేతకు తోలుకెళ్లింది. ఆ దారిన ద్విచక్ర వాహనంలో వెళుతున్న ఓ వ్యక్తి వాహనం ఆపి ఆమె దగ్గరకు వెళ్లాడు. మద్యం వాసన రావడంతో రత్నమ్మ భయంలో కేకలు వేసింది. సమీపంలో ఉన్న కొందరు దగ్గరకు వచ్చే సరికి మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ద్విచక్ర వాహనం వదిలేసి పరారయ్యాడు.

గొలుసు మద్యం దుకాణాదారుడిపై కేసు

గంగాధరనెల్లూరు: ఎస్ఎస్ కొండలో గొలుసు మద్యం దుకాణాదారుడైన బాలగంగనపల్లె ఎస్సీకాలనీకి చెందిన గిరిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసంతి తెలిపారు.

మాన్యం భూముల ఆక్రమణపై ఫిర్యాదు

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: మంగుంట రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలోని దేవుడి మాన్యం భూమి ఆక్రమించి, అదే గ్రామానికి చెందిన ఓ రైతు కంచె వేస్తున్నారని గ్రామానికి చెందిన కొందరు మంగళవారం తహసీల్దారు లోకనాథపిళ్లైకి ఫిర్యాదు చేశారు. దాదాపు రెండెకరాలు ఆక్రమించినట్లు అధికారులకు తెలిపారు. ఉప తహసీల్దారు రవికుమార్, వీఆర్‌వో మోహన గ్రామానికి చేరుకుని భూమిని పరిశీలించారు. భూమికి సంబంధించి కోర్టులో వివాదం ఉందని రైతు చెప్పారు. తాత్కాలికంగా కంచె వేయడం ఆపేయాలని చెప్పారు. రికార్డులు పరిశీలించి, మరోసారి సర్వే చేసి ఆలయ భూముల లెక్క తేలుస్తామని తహసీల్దారు తెలిపారు.

రూ.3.50 కోట్లకు వడ్డీ వ్యాపారి ఐపీ

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: తనను దివాలదారునిగా ప్రకటించాలని కోరుతూ స్థానిక న్యూబాలాజీ కాలనీకి చెందిన వడ్డీ వ్యాపారి నందకుమార్ స్థానిక అదనపు సీనియర్ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వడ్డీ వ్యాపారం, ఇతర వ్యాపార లావాదేవీల్లో కరోనా తదితర కారణాలతో సుమారు రూ.3.50 కోట్లు నష్టం వాటిల్లింది. 105 మంది వ్యక్తుల నుంచి తీసుకున్న అప్పులను చెల్లించలేకపోతున్నాను. తనకు సుమారు రూ.కోటి విలువచేసే ఆస్తులున్నాయని.. కోర్టు అఫీషియల్ రిసీవర్ ద్వారా ఆస్తులను వేలం వేసి అప్పుదారులకు పంచి ఇవ్వాలని న్యాయవాది త్రిమూర్తి సహకారంతో నందకుమార్ కోర్టులో ఐపీ దాఖలు చేశారు. ఐపీ పిటిషన్‌ను కోర్టు స్వీకరించి మంగళవారం ఆమోదం తెలిపింది.



నిద్ర మాత్రలు విక్రయిస్తే చర్యలు

పుత్తూరు, న్యూస్‌టుడే: వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా డ్రగ్స్ అధికారిణి రూత్ మందుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. పుత్తూరు ఎంబీ రోడ్డులోని అల్ట్రాకేర్ మందుల దుకాణాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

వడమాలపేట, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు జనాభా పెరుగుదల వల్ల లాభనష్టాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. రాణించిన విద్యార్థులకు ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ అధికారి పురుషోత్తంరెడ్డి బహుమతులుగా అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు కరుణానవనీతం పాల్గొన్నారు.

కామరాజర్ జయంతి వేడుకలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: తమిళనాడు మాజీ సీఎం కామరాజర్ జయంతిని మంగళవారం జీడీనెల్లూరులో రాష్ట్ర నాడార్ సంఘ అసోసియేట్ అధ్యక్షుడు ఉదయసూరియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మునీశ్వరన్, కోశాధికారి సెల్వకుమార్, నేతలు పేదలకు అన్నదానం, విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు.

తెదేపా సీనియర్ నేత మృతికి నివాళి

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: గొడుగుచింతకు చెందిన తెదేపా సీనియర్ నేత భాస్కర్ నాయుడు(73) మంగళవారం తెల్లవారుజామున హఠాన్మరణం చెందారు. సమాచారం తెలుసుకొన్న మండల నాయకులు లోకనాథరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

అత్యాచార ఘటనపై కేసు

చిత్తూరు (నేరవార్తలు) : మాపాక్షి గ్రామంలో మతిస్థిమితం లేని మహిళపై జరిగిన అత్యాచార ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

యువకుడి అదృశ్యం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలోని పెద్దబావి కాలనీకి చెందిన తరుణ్(19) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య తెలిపారు.

లాటరీ విక్రయాలపై దాడులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలో లాటరీ విక్రయాలపై చిత్తూరు రెండో పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. రెండో పట్టణ ఎస్సై రమేష్ తన బృందంతో కలసి గాంధీరోడ్డులోని పలు లాటరీ దుకాణాల్లో సోదాలు చేపట్టారు. నగరానికి చెందిన బాల రామణ భాస్కర్, జానకి రామన్‌ని చేసి, వారి నుంచి కొన్ని లాటరీ స్లిప్పులు, రూ.17,940 నగదును స్వాధీనం చేసుకున్నారు.

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న వైద్యాధికారి అరుణ్‌కుమార్

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దోమకాటు వల్ల సంక్రమించే డెంగీ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తీర్థం పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో కలిసి ఆయన అవగాహన ర్యాలీ చేపట్టారు. తీవ్రమైన జ్వరం, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, కీళ్లు, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రిలో రక్త పరీక్ష చేయించుకుని వైద్యుల సూచన మేరకు మందులు వాడాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈ కాంతమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలి

పలమనేరు, న్యూస్‌టుడే: ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని తిరుపతి జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకుడు ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులతో మాట్లాడుతూ స్టాకు పుస్తకం సక్రమంగా నిర్వహించాలన్నారు. నిల్వలు కూడా పుస్తకంలో ఉన్నదానికి అనుగుణంగా ఉండాలని సూచించారు. పరీక్షల కోసం ఎరువుల నమూనాలు సేకరించారు. పలమనేరు వ్యవసాయ అధికారి సంధ్య, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: అన్నివర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతోందని రాష్ట్ర కురవ సంఘం డైరెక్టర్ వుయ్యాల రమణ పేర్కొన్నారు. మంగళవారం రొంపిచెర్ల పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాసంక్షేమం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పుంగనూరు ఇన్‌ఛార్జి చల్లా బాబు పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఇబ్రహీంఖాన్, పట్టణ తెదేపా అధ్యక్షుడు ఇమ్రాన్, నాయకులు గౌస్‌పీర్‌ఖాన్, అంజాద్, రామ్మూర్తి, రాజేంద్ర పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న తెదేపా నాయకులు

ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని తులసమ్మగుడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఇటీవల బదిలీ అయిన వినాయక, ప్రధానోపాధ్యాయుడిగా విధుల్లో చేరిన షఫీవుల్లాను లింగాపురం సర్పంచి రుద్రమూర్తి, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు హరిప్రసాద్, నాగవేణి, లింగాపురం సచివాలయ సాంఘిక సంక్షేమ అధికారి ఇబ్రహీం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న సర్పంచి రుద్రమూర్తి, ఉపాధ్యాయులు

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయమని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కటప్పగారి పల్లె, బోడబండ్ల, 170గొల్లపల్లి, నల్లంగాడు, శెట్టేరి, గ్రామాల్లో మంగళవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

కౌలు రైతులకు భరోసా దక్కేనా?

✦ పత్రాలిచ్చేందుకు భూ యజమానులు ససేమిరా

పుంగనూరు, న్యూస్‌టుడే: కౌలు రైతులకు కాలం కలిసి రావడం లేదు. ఇటు సాగులో లాభాల్లేక. అటు ప్రభుత్వ లబ్ధి అందక సతమతమవుతున్నారు. వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంట సాగు హక్కు పత్రాలు(సీసీఆర్‌సీ) పంపిణీ చేస్తోంది. ఈ మేరకు గ్రామాల్లో రైతులు, కౌలు రైతులకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. అయితే కౌలు రైతు గుర్తింపు కార్డు రావాలంటే సంబంధిత భూ యజమాని అంగీకార పత్రం తప్పనిసరి. కానీ భూ యజమానులు పలు అపోహలతో అంగీకారం తెలపడం లేదు. ఫలితంగా సీసీఆర్ కార్డుల పంపిణీలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

క్షేత్రస్థాయిలో అడ్డంకులు

జిల్లాలో 4,200 మంది కౌలు రైతులకు సీసీఆర్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యం. వీరికి ప్రభుత్వ లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం అవగాహన సదస్సులు నిర్వహించింది. సరైన అవగాహన లేక. కొందరు భూ యజమానులు అంగీకార పత్రం ఇచ్చేందుకు విముఖత చూపుతున్నారు. అంగీకార పత్రం ఇస్తే భూమిపై హక్కు కోల్పోతామని, ప్రభుత్వం ద్వారా లభించే రాయితీలు అందవనే అపోహలు వారిని కలవరపెడుతున్నాయి. తద్వారా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

పొలం పనుల్లో నిమగ్నమైన రైతన్న

ప్రయోజనాలివీ..

పంట సాగు హక్కు కార్డులు పొందిన వారికి బ్యాంకు ద్వారా రుణాలు, అన్నదాన సుఖీభవ పథకంలో పెట్టుబడి సాయం అందుతుంది. విత్తనాలు, ఎరువులపై ప్రభుత్వ రాయితీ వర్తిస్తుంది. ప్రకృతి విపత్తుల సమయంలో నష్టపరిహారం సైతం అందుతుంది. కరువు కాటకాలు వచ్చినా, పంట నష్టపోయినా సాయాన్ని అందుకోవడానికి అర్హత కలిగి ఉంటారు. కొత్త కార్డులతో పాటు గతంలో ఇచ్చిన కార్డులు ఉన్న రైతులు నవీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తులు విక్రయించుకోవచ్చు.

సద్వినియోగం చేసుకోండి

జిల్లాలో కౌలు రైతులు కౌలు కార్డులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి. సంబంధిత గ్రామాల రైతులు వీఆర్వోను సంప్రదించి దరఖాస్తు అందజేయాలి. గతంలో కౌలు కార్డు పొందినవారు తక్షణమే క్రమబద్ధీకరించుకోవాలి. అవగాహన సదస్సుల ద్వారా భూ యజమానులను చైతన్యపరుస్తున్నాం.

- శివకుమార్, ఏడీఏ, పుంగనూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ఎర్రల చెరువు కట్ట సమీపంలోని ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లోని నివాసాల వద్ద మురుగు రోడ్డ మీద ప్రవహిస్తోంది. కాలువలను శుభ్రం చేయాలి. - సుబ్బమ్మ, పలమనేరు

సమాధానం: ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపడతాం. - ఎన్సీ రమణారెడ్డి, కమిషనర్

సోమల, న్యూస్‌టుడే: సమస్య: సోమల నంజంపేట మార్గంలో కాలువల్లో పూడిక తీసి రహదారిపైనే వదిలేశారు. - స్థానికులు

సమాధానం: పూడిక మట్టిని తొలగిస్తాం. - లక్ష్మీదేవి, ఈవోపీఆర్డీ, సోమల

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: శాంతినగర్ రోడ్డు పక్కన వ్యర్థాలు పడివేయడంతో ప్రమాదకరంగా మారింది. - ఆర్ముగం, కుప్పం

సమాధానం: వ్యర్థాలను తొలగించేలా సిబ్బందిని ఆదేశిస్తాం. - శ్రీనివాసరావు, కమిషనర్

కాలువలు శుభ్రం

పుంగనూరు, న్యూస్‌టుడే: కమిషనరు మధుసూదనరెడ్డి ఆదేశాలతో శానిటరీ ఇన్‌స్పెక్టరు మునివెంకటప్ప ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు కాలువల్లోని మురుగు తొలగించారు. మేలుపట్ల కల్వర్టు వద్ద, వనమలదిన్నె మార్గంలో కాలువలు పూడిపోయాయని 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు శుభ్రత పనులు చేపట్టారు.

స్పందనకు వందనం

చెత్త తొలగింపు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎల్‌ఎం బ్యాంకు వెనుకవైపు ఉన్న చెత్తను మున్సిపల్ సిబ్బంది మంగళవారం తొలగించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది అధికారులు స్పందించి శుభ్రత పనులు చేశారు.

పారిశుద్ధ్య పనులు..

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ప్యాలెస్ రోడ్డులో మురుగు కాలువల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో అపరిశుభ్రంగా మారాయి. స్థానికులు సమస్యను 'ఈనాడు'కు తెలపగా 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో పుర అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

కూటమి పాలనలో గాడిన పడుతున్న విద్యుత్తు రంగం

శాంతిపురం, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని విధాలా నాశనమైన విద్యుత్తు రంగాన్ని గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ అసమర్థ పాలనలో విద్యుత్తు శాఖపై రూ.1.30 లక్షల కోట్ల భారం మోపారని తెలిపారు. విద్యుత్తు రంగంలో సంస్కరణలతోపాటు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

విమర్శించే అర్హత వైకాపాకు లేదు

కల్లూరు, న్యూస్‌టుడే: సూపర్ సిక్స్ పథకాలపై విమర్శించే అర్హత వైకాపాకు లేదని రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, మండల సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు మండిపడ్డారు. మంగళవారం కల్లూరు జడ్పీ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు పెన్షన్ సొమ్మును ఒక్కసారిగా రూ.వెయ్యి పెంచారన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం మంజూరు చేశారన్నారు. ఈ విషయాలు మరచిపోయి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అని గోడపత్రికలు ఆవిష్కరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాయకులు కుమార్‌రెడ్డి, మురళీనాయుడు, మహేష్, నూరుబాషా, అష్రఫ్, కరుణాకర్‌నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముల్లంగి వెంకటరమణ

ప్రథమస్థానంలో నిలిచిన హేమలతకు బహుమతి అందిస్తున్న వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్

ప్రతిఒక్కరూ చేతిరాత మెరుగుపరచుకోవాలి

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే చేతిరాతను మెరుగుపరచుకోవాలని వీసీ ఆచార్య దొరస్వామి పేర్కొన్నారు. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలోని ఆంగ్లశాఖ విభాగం ఆధ్వర్యంలో చేతిరాతపై రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లోని నైపుణ్యం కలిగిన 11 మంది ఉపాధ్యాయులు హాజరై ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ ఇచ్చారు. పలువురికి చేతిరాతపై పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, ఆంగ్లశాఖ అధ్యక్షులు ఆచార్య రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ చట్టవిరుద్ధం

శాంతిపురం, న్యూస్‌టుడే: బలవంతంగా భూసేకరణ చేపట్టడం చట్ట విరుద్ధమన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిందిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబులరాజు పేర్కొన్నారు. విమానాశ్రయం భూసేకరణ బాధిత రైతులతో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు సమ్మతిస్తేనే భూసేకరణ చేపట్టాలని కోరారు. భూసేకరణకు సంబంధించి.. భూసేకరణ చట్టం-2013 ప్రకారం రైతులు అభ్యంతరాలను వ్యక్తం చేసేందుకు ఎనిమిది వారాలు గడువు ఇవ్వాలని స్పష్టం చేశారు. కేవలం 15 రోజుల గడువును నిర్దేశించడం.. అధికారులు బెదిరింపు ధోరణితో వ్యవహరించడం భావ్యం కాదన్నారు. బలవంతపు భూసేకరణపై పలువురు రైతులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. రెస్కో మాజీ ఛైర్మన్ జె.చక్రపాణిరెడ్డి, రైతు సంఘం నేతలు సురేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంగౌడు, జ్ఞానేంద్ర, విజయ్‌ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొద్దిపాటి వర్షానికే చిత్తడి చిత్తడి

పలమనేరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కొద్దిపాటి చినుకులకే రొచ్చుగా మారింది. అడుగు పెట్టడానికి కూడా వీల్లేని విధంగా బురద పేరుకుపోయింది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మంగళవారం ఉదయం మార్కెట్‌లో ఎటు చూసినా బురద నీరే కనిపించింది. రైతులు పంటలను మార్కెట్‌కు తీసుకొచ్చేందుకు ఇబ్బంది పడ్డారు.

- న్యూస్‌టుడే, పలమనేరు

ఆలస్యంగా వేరుసెనగ సాగు

అదనులో పదును వర్షం కురవక పోవడంతో వేరుసెనగ సాగు ఆలస్యమైంది. మెట్టభూముల్లో వర్షాధార పంటగా జూన్ మొదటి వారంలో విత్తాల్సిన వేరుసెనగ నెల రోజులు పైగా ఆలస్యమైంది. అదను దాటిపోతోందని ఆందోళన చెందుతున్న సమయంలో సోమవారం కురిసిన ఓ మోస్తరు వర్షానికి కొందరు రైతులు వేరుసెనగ సాగుకు శ్రీకారం చుట్టారు. ఆలస్యంగా విత్తనం విత్తితే దిగుబడిపై ప్రభావం చూపుతుందని పలువురు రైతులు సాగుకు వెనుకడుగు వేస్తున్నారు. పలమనేరు నియోజకవర్గ పరిధిలో సాధారణ సాగు విస్తీర్ణం 12,700 హెక్టార్లు కాగా ఈ ఏడాది 10 శాతం కూడా సాగుకు నోచుకోని పరిస్థితి నెలకొంది.

- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

ఏడేళ్లుగా మొండి గోడలకే పరిమితం

కామినాయనిపల్లెలో అంగన్‌వాడీ కేంద్ర భవనం ఏడేళ్లుగా మొండి గోడలకే పరిమితమైంది. గత తెదేపా ప్రభుత్వంలో రూ.5 లక్షలతో అంగన్‌వాడీ భవనం మంజూరైంది. పనులు చేపట్టిన గుత్తేదారు గోడల దశలోనే అర్ధంతరంగా ఆపేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అంగన్‌వాడీ భవన నిర్మాణానికి నిధులివ్వక విస్మరించింది. ప్రస్తుతం స్థానిక ప్రాథమిక పాఠశాలలోని ఓ గదిలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ విషయమై ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రమాదేవిని వివరణ కోరగా.. అసంపూర్తి భవన నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు వివరించారు.

- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

ఇరుకైన దారి.. తప్పవు ఇబ్బందులు..!

మండలంలోని రాజుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు సరైన దారి లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇరుకైన దారిలో ఒక విద్యార్థి మాత్రమే నడిచేందుకు అవకాశం ఉంది. సైకిల్, ద్విచక్ర వాహనం లోపలికి వెళ్లలేని పరిస్థితి. మండలంలోని అన్ని పాఠశాలలకు సువిశాలమైన దారి ఉన్నా.. ఇక్కడ మాత్రం ఇరుకైన దారి ఉండటం గమనార్హం. పాఠశాలలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తొందరగా బయటకు వెళ్లడం వీలుకాని పరిస్థితి. విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సౌకర్యార్థం కనీసం ఆరడుగుల వెడల్పుతో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

లోవోల్టేజీ సమస్య రానివ్వం

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ఏ ప్రాంతంలో కూడా లోవోల్టేజీ సమస్య రానివ్వమని విద్యుత్తు శాఖ పట్టణ ఏఈ ఉమామహేశ్వరావు తెలిపారు. మంగళవారం పట్టణంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు నిర్మిస్తున్న దిమ్మెల పనులను పరిశీలించారు. మేలుపట్ల, దండుపాళ్యం రోడ్డులో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో లోవోల్టేజీతో ఇబ్బందులు ఉన్న ప్రాంతాల వినియోగదారులు తన దృష్టికి తీసుకువస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

బాధ్యతల స్వీకరణ

పుంగనూరు గ్రామీణ: పుంగనూరు ఎస్సైగా హరిప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై లోకేశ్ చిత్తూరుకు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు. శాంతి భద్రతలు, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎస్సై పేర్కొన్నారు.

లాటరీ విక్రయాలపై దాడులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలో లాటరీ విక్రయాలపై చిత్తూరు రెండో పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. రెండో పట్టణ ఎస్సై రమేష్ తన బృందంతో కలసి గాంధీరోడ్డులోని పలు లాటరీ దుకాణాల్లో సోదాలు చేపట్టారు. నగరానికి చెందిన బాలరామణ భాస్కర్, జానకి రామన్‌ని చేసి, వారి నుంచి కొన్ని లాటరీ స్లిప్పులు, రూ.17,940 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేకాలంకారంలో చాముండేశ్వరి దేవి

17 నుంచి జయంతి ఉత్సవాలు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక తూర్పు మొగశాలలోని చాముండేశ్వరి ఆలయంలో ఈ నెల 17 నుంచి 25 వరకు అమ్మవారి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 17న వజ్రకవచ, 18న పసుపు, 19న పచ్చికొబ్బరి, 20న నవధాన్య, 21న విభూది, 22న వెన్న, 23న శాకంబరి, 24న జీడిపప్పు, ద్రాక్ష, 25న ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారన్నారు. అలాగే 17న అమ్మవారి రథోత్సవం, 25న తెప్పోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా సత్యసాయి రథయాత్ర

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పుట్టపర్తి సత్యసాయి జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం కుప్పంలో సత్యసాయి ప్రవాహిని రథయాత్రను శ్రీసత్యసాయి సేవా సంఘం సభ్యులు నిర్వహించారు. స్వామివారి రథానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని పూజలు నిర్వహించారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

దోమ కాటుకు గురి కావొద్దు

పుంగనూరు, న్యూస్‌టుడే: దోమకాటుకు ఏ ఒక్కరూ గురి కావొద్దని మలేరియా సబ్ యూనిట్ అధికారి గంగయ్య అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని దోబీ కాలనీలో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. కొత్తపేట అర్బన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగీ వ్యాధికి కారణమైన దోమ పుట్టుక, పెరుగుదల, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. డీపీఎంవో దేవప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు తేజోమూర్తి, సోమశేఖర్, ఏఎన్‌ఎం హేమలత పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

సోమల, న్యూస్‌టుడే: పశువులకు సోకే చర్మ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి చందనప్రియ పేర్కొన్నారు. మండలంలోని కందూరు పంచాయతీ బాలప్పగారిపల్లెలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి టీకాలు వేశారు. అనంతరం రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పశు వైద్యాధికారి మాట్లాడుతూ... ఇటీవల కురుస్తున్న వర్షాలకు పశువులకు ముద్ద చర్మ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి సోకితే పశువుల్లో రోగనిరోధక శక్తి, పాల దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు.

టీకా వేస్తున్న పశు వైద్యాధికారిణి చందనప్రియ

ప్రతి మంగళవారం సదరం శిబిరం

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రతి మంగళవారం సదరం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.హరిగోపాల్ తెలిపారు. మంగళవారం శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఆర్థో వైద్యుడు మధుమోహన్ వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరం స్లాట్ బుకింగ్‌కు గ్రామ, వార్డు సచివాలయాల్లో, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అవసరమైన ధ్రువపత్రాలు తీసుకెళ్లాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హెచ్చరించాం.. మీరే చూసి వెళ్లండి..!

✦ అప్రమత్తంగా లేకుంటే ప్రమాదమే ✦ పట్టించుకోని అధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: వంతెనలు కూలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చూస్తున్నా.. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వంతెన బలహీనంగా ఉంది అనే సూచిక బోర్డు పెట్టి చేతులు దులుపుకొంటున్నారు. నిత్యం భారీ వాహనాలు తిరిగే రోడ్డు మీద నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పలమనేరు మండలంలోని కోతిగుట్ట, సముద్రపల్లె గ్రామాల మధ్య కౌండిన్య నది ప్రవహిస్తుంది. దీని మీద రాకపోకల కోసం ఏళ్ల కిందట చిన్న వంతెన నిర్మించారు. ప్రస్తుతం ఈ వంతెన కుంగిపోయి దుస్థితికి చేరుకుంది. అలాగే గతంలో కురిసిన భారీ వర్షాలకు పలమనేరు, గంగవరం మండలాల పరిధిలోని కురప్పల్లె, కూర్నిపల్లె, కొంగోళ్లపల్లె రోడ్డులోని వంతెనలు సైతం దెబ్బతిన్నాయి. అధికారులు మాత్రం తాత్కాలిక చర్యల్లో భాగంగా మట్టి పోసి మమ అనిపించారు. ప్రస్తుతం ఆ రాళ్లు, మట్టి జారిపోయింది. ఈ విషయమై పలమనేరు ఆర్‌అండ్‌బీ డీఈఈ ధనలక్ష్మిని సంప్రదించగా... సముద్రపల్లె వద్ద పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి రూ.7 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాం. ఇక కురపల్లె, కూర్నిపల్లె వద్ద కొత్త కల్వర్టులు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ డీఈఈ మహేష్ తెలిపారు.

దెబ్బతిన్న కొంగోళ్లపల్లె కల్వర్టు

వంతెన బలహీనంగా ఉందని తెలిపే హెచ్చరిక బోర్డు

క్రైం కార్నర్

పరారీలోని నిందితురాలు అరెస్టు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మామ మరణానికి కారణమై పరారీలో ఉన్న కోడలును అరెస్టు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. మండలంలోని అంకుతోటపల్లెకు చెందిన చిన్నరెడ్డెప్పరెడ్డిపై అతని కుమారుడు మనోహర్ మార్చి 31న దాడి చేశాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 21న ఆయన మృతి చెందారు. ఇందుకు కారణమైన మనోహర్ భార్యను మంగళవారం అరెస్టు చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై వివరించారు.

భార్యపై భర్త వేధింపులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గంగినాయనిపల్లెకు చెందిన మునిరత్నను ఎర్రకదిరేపల్లెకు చెందిన విజయ్ కొన్నేళ్ల క్రితం రెండో వివాహం చేసుకున్నారు. మునిరత్నను భర్త కుటుంబ సభ్యులతో కలిసి తరచూ వేధింపులకు గురి చేసేవాడు. ఆమె ఫిర్యాదు మేరకు విజయ్‌తో పాటు కుటుంబీకులపై మంగళవారం వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరశురాముడు తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ.. ముగ్గురికి గాయాలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని పలార్లపల్లెలో మంగళవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి ముగ్గురికి గాయాలయ్యాయి. పొదుపు సంఘంలో చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకోవడంతో సొంత సోదరి సోదరుడి కుటుంబం మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో తిమ్మరాజు, అతని భార్య రాజమ్మ, సోదరి తిమోజీలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మద్యం మత్తులో దాడి.. పోలీసులకు ఫిర్యాదు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఈస్టుపేటకు చెందిన భాస్కర్, రాఖీ అనే యువకులు మంగళవారం మద్యం మత్తులో దారిన పోయే వారిపై దౌర్జన్యం చేసి దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ జయకుమార్ తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

ఐదుగురిపై కేసు..

సోమల, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివశంకర్ మంగళవారం తెలిపారు. మండలంలోని కామిరెడ్డిగారిపల్లె పంచాయతీ చెనకంవారిపల్లెకు వెంకటేష్‌పై సోమవారం అదే గ్రామానికి చెందిన వెంకట్రమణ వర్గీయులు దాడి చేశారు. సదుం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేష్ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదుపై వెంకట్రమణ కుటుంబసభ్యులైన ఐదుగురిపై కేసు నమోదు చేశామన్నారు.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్
కోనసీమ

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం పర్యాటక, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో ఆరుప్రాంతాల్లో బోటింగ్ కోసం ప్రవేశపెట్టిన ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించారు. వశిష్ఠ గోదావరి నది సముద్రలో కలిసే ముఖ ద్వారం వద్ద బోటింగ్ స్పోర్ట్స్ నిర్వహించడం ద్వారా పర్యాటకాన్ని అభివృద్ధి చేయవచ్చన్నారు. అంతర్వేది ఏటా వేల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నా మౌలిక వసతులు లేవన్నారు. పురాతన కట్టడాలతో కూడిన లొల్ల లాకుల వద్ద ఫుడ్ కోర్టులు, స్పీడ్ బోట్లు, బోటింగ్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఈ నెల 18న అధికారుల బృందం అంతర్వేది, దిండి, లొల్లతో పాటు 6 ప్రాంతాల్లో పరిశీలన చేస్తుందన్నారు. జేసీ నిశాంతి, పర్యాటక శాఖ అధికారి పవన్ కుమార్, బోటింగ్ అధికారి బాబు, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

జంట లాకుల పరవళ్లు

లొల్ల లాకుల పరిధిలోని జంటకాలువలు కనువిందు చేస్తున్నాయి. అమలాపురం, బొబ్బర్లంక రాష్ట్రీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ కాలువల సోయగాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. కోనసీమ తిరుమల వాడపల్లికి విచ్చేసే భక్తులు ఇక్కడ కొద్దిసేపు ఆగి సేదతీరుతున్నారు. అధికారులు సిమెంటు బల్లలు వంటివి ఏర్పాటు చేసి తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఆత్రేయపురం

4 నుంచి పవిత్రోత్సవాలు

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆగస్టు 4 నుంచి 6 వరకు మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ముహూర్తాన్ని అర్చకులు ఖరారు చేసి ఈవో చక్రధరరావుకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా రోజుల్లో కల్యాణోత్సవం, అష్టోత్తర పూజలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి యథావిధిగా జరుగుతాయన్నారు.

విశేష అలంకరణలో శ్రీవారు

అల్లవరం మండలం గోపాయిలంకలో ఘాట్

పుష్కర స్నానం.. ఘాట్లు పుష్కలం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

జిల్లాలో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 2027లో ప్రారంభం కానున్న ఈ మహా క్రతువుకు ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోని పుష్కర ఘాట్లకు మరమ్మతులు, కొత్తవి ఏర్పాటు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నారు. హెడ్‌వర్క్స్ అధికారులు రూ.75 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. 2015లో ఘాట్లు అభివృద్ధి పనులు చేశారు. నిర్వహణ లోపం కారణంగా గత పుష్కరాల అనంతరం పలు చోట్ల అధ్వానంగా మారాయి.

ఏర్పాటు చేయనున్న ఘాట్లు (అంచనా నిధులు రూ.కోట్లలో)

డివిజన్	ఘాట్‌లు	నిధులు
అమలాపురం	29	18.80
రామచంద్రపురం	35	12.35
కొత్తపేట	11	4.35

రద్దీ ఆధారంగా..

జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రాంతాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయం, అప్పనపల్లి వేంకటేశ్వరస్వామి, వాడపల్లి, అంతర్వేది, కుండలేశ్వరం వంటి ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది.

గతంలో ఇలా..

గత పుష్కరాలకు జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఘాట్లలో 12 రోజుల్లో సుమారు 75 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. 2027లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

పాతవి 58.. కొత్తవి 17

75 పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గోదావరి నది ఏడు పాయలుగా ప్రవహిస్తోంది. ఈ ప్రాంతాల్లో పుష్కరాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 58 పాత ఘాట్లకు మరమ్మతులు, 17 కొత్తవి ఏర్పాటుకు అధికారులు అంచనాలు రూపొందించారు. 'రూ.75 కోట్లతో ఘాట్ల మరమ్మతులు, అభివృద్ధి పనులకు సంబంధించి నివేదిక అందజేశాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.' అని ఎస్ఈ శ్రీనివాస్ తెలిపారు.

తగ్గిన వరద.. తొలగని వెత

పంట దిగుబడులు తీసుకొచ్చేందుకు లంక రైతుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, పి.గన్నవరం

లంక భూముల్లో కూరగాయలు, ఇతర పంటలు విస్తారంగా పండే రోజులివి. ఇదే సమయంలో గోదావరికి వరదలు వస్తుండటంతో ఏటా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. కోనసీమతో పాటు సరిహద్దులోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన లంకభూముల్లో విస్తారంగా కూరగాయలు పండిస్తున్నారు. గోదావరి వరదల సమయంలో ఈ ఉత్పత్తులను బయటకు తీసుకురావడానికి వ్యయప్రయాసలు పడుతున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 4 వేలు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఆనగార్లంక, పెదమల్లంక, అయోధ్యలంక, మర్రిమూల, పెదలంక, కనకాయలంక, పుచ్చల్లంక, రావిలంక, నక్కిడిలంక తదితర గ్రామాల్లో మరో మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో కూరగాయలతో పాటు తమలపాకు సాగు చేస్తుంటారు.

పి.గన్నవరం వైనతేయ గోదావరిలో తగ్గిన వరద ఉరవడి

ముంపుబారిన తోటలు

కోనసీమ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యేకించి లంకభూముల్లో సుమారు 90 వేల మెట్రిక్ టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతాయి. సరిహద్దులోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన లంక భూముల్లో సుమారు 45 వేల మెట్రిక్‌టన్నుల కూరగాయలు పండిస్తారు. గోదావరి వరద ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి రెండో ప్రమాద హెచ్చరికకు చేరుకుంటే ఈ భూముల్లో తోటలు పూర్తిగా ముంపుబారిన పడతాయి. ఈ నెల 13న బ్యారేజీ నుంచి అత్యధికంగా 6,56,341 క్యూసెక్కులు సముద్రంలోకి విడిచిపెట్టారు. దీంతో పలుచోట్ల నదీపాయలకు అనుబంధంగా ఉన్న పాయల్లోకి నీరుచేరి బాటలు తెగిపోయాయి. ప్రస్తుతం మరపడవల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. లంకరైతులు పండించిన వివిధ ఉత్పత్తులను రేవుల వరకు మోసుకొచ్చి అక్కడ పడవల్లో ఎక్కించి తిరిగి ప్రధాన రహదారుల చెంతకు చేర్చి అక్కడి నుంచి పి.గన్నవరం, రాజోలు, రావులపాలెం, అమలాపురం, పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం తదితర మార్కెట్లకు తరలించేందుకు నానాయాతన పడుతున్నారు. ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి.

ఆనగార్లంక నుంచి పి.గన్నవరం మండలం వై.వి.పాలెం వైపు కూరగాయల ఉత్పత్తులను తీసుకొస్తున్న రైతులు

నదీపాయల్లో తగ్గిన ఉద్ధృతి

ప్రస్తుతం వరద గణనీయంగా తగ్గింది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 1,59,747 క్యూసెక్కులు సముద్రంలోకి విడిచిపెట్టారు. బ్యారేజీకి దిగువన ఉన్న వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి నదీపాయల్లో ఉరవడి తగ్గింది. కొన్నిచోట్ల ఇసుకతిన్నెలు బయటకు కనిపిస్తున్నాయి. ఖరీఫ్ సాగు, తాగునీటి అవసరాల కోసం తూర్పుడెల్టాకు 5 వేలు, మధ్యడెల్టాకు 2,600, పశ్చిమడెల్టాకు 6,800 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నారు.

చైతన్యంతోనే మహమ్మారికి అడ్డుకట్ట

చాపకింద నీరులా క్యాన్సర్ కేసులు

న్యూస్‌టుడేఅమలాపురం పట్టణం

మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు.. వ్యసనాలు తదితర కారణాలతో ఉమ్మడి జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీనిని త్వరగా గుర్తిస్తే మెరుగైన చికిత్స ద్వారా జీవితాలను నిలబెట్టొచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నా అవగాహన లేమి, ఖర్చుతో కూడుకున్న పని అనుకుని ముందస్తు పరీక్షలకు ఎవరూ చొరవ చూపడం లేదు. దీర్ఘకాలిక వ్యాధులపై క్షేత్రస్థాయి అధ్యయనానికి ప్రభుత్వం ఎన్‌సీడీ 3.0(అసంక్రమిత వ్యాధులు) సర్వే చేపడుతోంది. ఇందులో భాగంగా వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేస్తున్నారు.

రాజానగరం: పల్లకడియంలో నోటి క్యాన్సర్ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఇదీ పరిస్థితి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో గతేడాది నవంబరు నుంచి ఇప్పటి వరకు జరిగిన ఎన్‌సీడీ సర్వేలో 135 మందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు గుర్తించారు. వీరిని కాకినాడ జీజీహెచ్‌లోని ప్రివెంటివ్ ఆంకాలజీ విభాగానికి రిఫర్ చేశారు. ❖ ఉమ్మడి జిల్లాలో నోటి, గొంతు, రొమ్ము, థైరాయిడ్, సంబంధిత క్యాన్సర్ కేసులు అధికంగా వస్తున్నాయి. వీటిని నిర్ధారించేందుకు బయాప్సీ వంటి అన్ని పరీక్షలు ఉమ్మడి జిల్లాలో జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం, కాకినాడ జీజీహెచ్‌ల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉంది.

ఈ లక్షణాలు గమనించాలి..

❖ శరీరంపై కాయ మాదిరి వస్తే గమనించుకోవాలి. ❖ ఏదైనా మింగలేకపోవడం, దగ్గు తగ్గకపోవడం ఉంటే పరీక్షలు చేయించుకోవాలి. ❖ తీవ్ర రక్తహీనత, ఒకేసారి బరువు తగ్గినా, చర్మం రంగు మారినా పరిశీలన చేసుకోవాలి. ❖ ఎలాంటి దెబ్బ లేకుండా రక్తం కారినా పరీక్షలు తప్పనిసరి. ❖ జీర్ణకోశ వ్యాధులున్న వారు మల, మూత్ర విసర్జనలో రక్తం పడడం, శరీరంలో పుండు పడి రోజుల తరబడి తగ్గకపోయినా ప్రమాదమేనని గుర్తించుకోవాలి.

'ఉమ్మడి జిల్లాలో మూడు రకాల క్యాన్సర్ లక్షణాలున్న కేసులు పెరుగుతున్నాయి. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలున్న వారు ఎక్కువగా ఓపీకి వస్తున్నారు. చాలా మంది వ్యాధి ముదిరిన తరువాతే ఆసుపత్రులకు వస్తున్నారు.' అని రాజమహేంద్రవరంలోని జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆంకాలజిస్టు సమీరజా అన్నారు.

వక్కలంకలో కేంద్రబృందం పర్యటన

అంబాజీపేట: వక్కలంకలో కేంద్రబృంద సభ్యులు మంగళవారం పర్యటించారు. స్వచ్ఛభారత్ మిషన్ ఫేజ్-2లో భాగంగా ఎం.ప్రశాంత్, కె.శ్రీనివాసరావు, పి.ప్రవీణ్‌కుమార్‌లతో కూడిన బృంద సభ్యులు గ్రామంలోని మరుగుదొడ్ల నిర్మాణం పరిశీలించారు. గత ప్రభుత్వంలో మంజూరైన నిర్మాణాలకు సంబంధించి 16 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని, ఈ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టారా లేదా అనేది వివరాలు సేకరించారు. అనంతరం గ్రామంలోని దేవాలయం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, హెల్త్‌క్లినిక్‌ల వద్ద పారిశుద్ధ్యం తీరును పరిశీలించారు. దీనికి సంబంధించిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని వెల్లడించారు. దీని ఆధారంగా పంచాయతీలకు ర్యాంకులు కేటాయిస్తారన్నారు. సర్పంచి రేవతి, ఎంపీటీసీ సభ్యురాలు సత్యవేణి, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఎంఈవో ఎం.ప్రకాష్ పాల్గొన్నారు.

ఈదరపల్లి వంతెన సుందరీకరణకు చర్యలు

అమలాపురం కలెక్టరేట్: అమలాపురం మండలం ఈదరపల్లి వద్ద ప్రధాన పంట కాలువపై నిర్మిస్తున్న వంతెన సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో అముడా, పురపాలిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వంతెనకు ఇరువైపులా రెండు వృత్తాకార కూడళ్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని ర.భ. శాఖ అధికారులను ఆదేశించారు. వాహనదారులు ఇబ్బందులు పడకుండా మార్గ నిర్దేశం చేసే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జేసీ నిశాంతి, ట్రాన్స్‌కో ఎస్ఈ రాజేశ్వరి, ర.భ శాఖ ఈఈ బి.రాము తదితరులు పాల్గొన్నారు.

BANK OFFICERS CLERKS
RRB / SSC
For All Competitive Exams
This Coaching is also useful for TCS-NQT (AN ONLINE EXAM FOR CORPORATE COMPANIES IN INDIA)
♦ Daily Mock Tests ♦ Topic Wise Tests
♦ Complete Explanation ♦ Doubts Clarification
Long term batch : 21.07.2025
ADITYA College of Competitive Exams
KAKINADA 99639 76661 95428 76662

ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జలవనరులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఖరీఫ్‌లో శివారు భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. తహసీల్దారు ఆధ్వర్యంలో బృందాలు పంట కాలువల వెంబడి ఆక్రమణలను గుర్తించాలన్నారు. వ్యవసాయ, జలవనరుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

గోళ్ళమూడి అజయ్ కుమార్ గారి తండ్రి గారు
CPM మాజీ కార్పొరేటర్ గారైన
కీ॥శే॥ శ్రీ గోళ్ళమూడి నాగేశ్వరరావు గారు (మాస్టారు)
ది. 14-07-2025 సోమవారం మధ్యాహ్నం 2-30 ని॥లకు స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
ఇట్లు, భార్య : లలిత కుమారి
మరియు కుటుంబసభ్యులు
గీతం స్కూల్ ఎదురు వీధి, నేతాజీ వీధి, అశోక్ నగర్, కాకినాడ. సెల్: 94401 76653

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ఎండ సుర్రున.. మీటరు గిర్రున..

రికార్డు స్థాయిలో పెరిగిన విద్యుత్తు వినియోగం

న్యూస్‌టుడే, అల్లవరం

కొన్ని రోజులుగా ఎండలు ఆదరగొడుతున్నాయి. భానుడి తాపానికి భయపడి అవసరం ఉంటే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడానికే జనం భయపడుతున్నారు. మండే ఎండల నుంచి ఉపసమనం పొందేందుకు ఉదయం నుంచే ఏసీలు వినియోగిస్తున్నారు. ఫ్యాన్లు 24 గంటలూ గిర్రున తిరుగుతున్నాయి. దీంతో రోజువారీ విద్యుత్తు వాడకం గణనీయంగా పెరిగింది. ఈ ఏడాదిలోనే ఈ నెల 12న రికార్డు స్థాయిలో జిల్లాలో 6 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది.

వాడిన యూనిట్లు (మిలియన్ యూనిట్లలో)

తేదీ	వినియోగం
1	4.0
8	5.01
9	5.33
10	5.52
11	5.29
12	6.0
13	5.70
14	5.70

గృహ విద్యుత్తే ఎక్కువ

జిల్లాలో 5,43,089 గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఏటా వేసవిలో ఈ కేటగిరీ విద్యుత్తు వినియోగమే ఎక్కువ. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న నేపథ్యంలో దాని నుంచి ఉపశమనం కోసం పట్టణాల్లో ఏసీలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ✦ ఆషాఢ మాసం ప్రారంభం నుంచి జిల్లాలో విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఈ నెల 1న జిల్లాలో 4 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైతే 12న రికార్డు స్థాయిలో 6 మిలియన్ యూనిట్లకు చేరింది.

'వేసవిలోనూ లేని విధంగా ప్రస్తుతం విద్యుత్తు వినియోగం పెరిగింది. ఆ మేరకు అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నాం. అదనపు లోడు వినియోగించే వారు సర్వీసును క్రమబద్ధీకరించుకోవాలి. దీనివల్ల అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు వీలు కలుగుతుంది.' అని ఎస్ఈ రాజేశ్వరి అన్నారు.

కేటగిరీ	1	2	3	4	5
సర్వీసులు	5,43,089	63,704	2,071	15,922	8,139

అంతులేని ఆక్రమణలు

మధ్య డెల్టా పరిధిలో కాలువలపై 2,149 నిర్మాణాలు

ఈనాడు, అమలాపురం

గోదావరి కాలువలపై యథేచ్ఛగా ఆక్రమణలు పెరుగుతున్నా కట్టడికి అధికారులు చర్యలు చేపట్టడం లేదు. వీటివల్ల సాగునీటి ప్రవాహానికి అవరోధాలు ఎదురవుతున్నాయి. ఏటా ముంపు లేదా శివారుకు నీరందక దాదాపు 15 వేల ఎకరాలు సాగుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లా పరిధిలోని మధ్య డెల్టాలో దాదాపు 2149 ఆక్రమణలున్నట్లు అధికారులు గుర్తించారు. వరదలు, ఇతర సందర్భాల్లో సాగునీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఆక్రమణలన్నింటినీ సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా తొలగిస్తేనే అన్నదాతకు మేలు చేకూరుతుంది. ❖ బొబ్బర్లంక నుంచి అంతర్వేది, ఐ.పోలవరం వరకు మధ్య కాలువ గట్లపై, మధ్యలో నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన ప్రత్యేక డ్రైవ్‌గా చర్యలు చేపడితేనే పూర్తి ఆయకట్టుకు సమర్థంగా రెండు పంట కాలాల్లో నీరందుతుంది. జిల్లాలో 16 ప్రధాన, 36 మధ్య తరహా, 200కుపైె చిన్న తరహా డ్రెయిన్లు అమలాపురం, రాజోలు సబ్ డివిజన్ల పరిధిలో ఉన్నాయి. ఆక్రమణలు తొలగించక ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం, అల్లవరం, ఉప్పలగుప్తం, సఖినేటిపల్లి, రాజోలు తదితర మండలాల పరిధిలో 2022లో 22వేల ఎకరాల్లో పంట విరామం ప్రకటించారు.

కొత్తపేటలో తాజాగా ఆక్రమిస్తున్నారిలా..

ఆక్రమణలు	పక్కా భవనాలు	ఇళ్లు/ దుకాణాలు	పాకలు/ షెడ్లు	ఆల యాలు	చర్చిలు	విగ్ర హాలు
రావులపాలెం	9	27	21	3	1	3
కొత్తపేట	41	97	193	13	0	12
అంబాజీపేట	23	34	48	4	0	4
అమలాపురం	2	58	67	36	2	22
అయినవిల్లి	47	84	158	59	6	42
ఐ.పోలవరం	2	90	180	25	13	58
కాట్రేనికోన	15	47	128	16	2	9
ముమ్మిడివరం	12	117	80	32	0	32
ఉప్పలగుప్తం	20	58	40	18	2	17

పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

అమలాపురం కలెక్టరేట్: పేదరికంలేని సమాజ స్థాపనే పి-4 లక్ష్యమని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్థిక గణాంకాల శాఖ, డీఆర్‌డీఏ, డ్వామా, జీఎస్‌డబ్ల్యూ అధికారులతో ఈ పథకంపై చర్చించారు. ప్రభుత్వం పి-4 పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ లక్ష్యం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీపీవో మురళీకృష్ణ, డ్వామా పీడీ మధుసూదన్, డీఆర్‌డీఏ పీడీ జయచంద్ర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన
Sri Rajah Cock Shutt Aided UP School

S. No.	Name of Post	Number of Post to be filled	Qualification
1.	B.Ed. S.A.	1	B.Ed. Degree
2.	L.P.Hindi	1	M.A. Hindi
3.	S.G.T.	2	D.Ed.

Ph: 93928 25999

పత్రికా ప్రకటన
CBM Simpson Memorial Aided UP School

S. No.	Name of Post	Number of Post to be filled	Qualification
1.	S.G.T.	01	D.Ed.
2.	Gr. II H.P.	01	M.A. Hindi

Ph: 93928 25999

గాలి ఎక్కువైనా.. తక్కువైనా పేలతాయ్

వాహన టైర్లపై అవగాహన తప్పనిసరి

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

■ పాలకొల్లుకు చెందిన బొండాల నరసింహాగుప్తా(51) భార్య వీర వెంకటలక్ష్మి ఈ నెల 3న కారులో రాజమహేంద్రవరం వెళుతుండగా రావులపాలెం మండలం ఈతకోట వద్ద టైరు పేలడంతో వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహాగుప్తా అక్కడికక్కడే మృతి చెందారు. ■ ఈ ఏడాది జనవరి 25న కర్నూలు జిల్లా కోడుమూరులో లారీ టైరు పేలి ఎదురుగా వస్తున్న కారును ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారులో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.

కారు ప్రయాణానికి చక్రాలు అత్యంత కీలకం. వీటిని ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి. టైర్లు పేలడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రావులపాలెం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఓలేటి శ్రీనివాస్ చెబుతున్నారు. వాహన టైర్ల విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు.

కోడ్‌పై అవగాహన తప్పనిసరి

కారు టైర్ల వివరాలు తెలిసి ఉండాలి. ప్రతి టైరుపై డీవీఎస్ కోడ్ ఉంటుంది. ఉదాహరణకు 32.25 ఉంటే 2025 సంవత్సరంలో 32వ వారంలో తయారైనట్లు. ఎక్కువ వాడినా.. వాడకపోయినా ఆరు ఏళ్లు మాత్రమే వాటి జీవితకాలం. లేదా 50 వేల కి.మీ దూరం. 95 హెచ్ ఉంటే ఆ టైరు 690 కేజీల బరువు మోస్తుందని, హెచ్ అంటే 210 కి.మీ. వేగం, ఎస్ ఉంటే 160 కి.మీ. వేగంతో నడపవచ్చు.

రావులపాలెం ఈతకోట వద్ద కారు టైరు పేలడంతో జరిగిన రోడ్డు ప్రమాదం (పాత చిత్రం)

కారణాలివే ■ టైరులో గాలి ఎక్కువగా ఉన్నా. ఒక్కో టైరుకు ఒక్కో పరిమాణంలో గాలి అవసరం. సంబంధిత కంపెనీ మాన్యువల్ బుక్‌లో సూచించిన విధంగా గాలి నింపాలి. ■ దూర ప్రయాణాల్లో మాత్రం పరిమితి కన్నా 1, 2 పాయింట్లు తక్కువ గాలి పట్టించాలి. సుదీర్ఘ ప్రయాణంలో గాలి వ్యాకోచం, వేడి పెరుగుతుంది. రెండు గంటలకు ఒకసారి కొంత సేపు విశ్రాంతి ఇస్తే మేలు. ■ గాలి తక్కువగా ఉండటం వల్ల రాపిడి వేడి పెరుగుతుంది. 75 శాతం టైర్లు పేలుళ్లకు ఇదే కారణం. ■ నైట్రోజన్ గాలి నింపడం వల్ల టైరు వేడెక్కడం తగ్గుతుంది. మండే స్వభావం ఉండదు. సాధారణ గాలి పట్టడం వల్ల ఆక్సిజన్, తేమ ఎక్కువగా ఉండి టైరు దెబ్బతింటుంది. ■ కొన్ని టైర్లు మధ్యలో, మరికొన్ని పక్కన అరగడం జరుగుతుంటాయి. చూసుకోకపోతే ఎక్కువగా అరిగిపోవడం మరో టైరు అరగకుండా ఉండటం జరుగుతుంది.

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు

శ్రీ వేయుటి శ్రీనివాసరావు (రాజబాబు) గారు
PACS చైర్మన్, కందులపాలెం, రామచంద్రపురం మండలం
కందులపాలెం, కాపవరం గ్రామాల రైతులు, మిత్రులు, శ్రేయోభిలాషులు

(c) eenadu

అమ్మవారి వేషధారణలో

ఇన్నీసుపేటలో నృత్యకారుల వేషంలో..

జజ్జనకరి జనారే.. ఊరంతా జాతరే..

ఆషాడమాసం సందర్భంగా గ్రామదేవతల సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాజమహేంద్రవరంలోని ఇన్నీసుపేట గౌడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకన్నమాంబ అమ్మవారి జాతర మూడురోజులుగా వేడుకగా జరుగుతోంది. లింగంపేట ప్రాంతంలో శ్రీపైడితల్లి అమ్మవారి 107వ జాతర మంగళవారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అమ్మవారి ఘటాలను పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శక్తివేషధారణలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

\- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మహిమల అమ్మ.. మరిడమ్మ

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు మంగళవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. దేవస్థానం ప్రాంగణమంతా కూరగాయలతో అందంగా తీర్చిదిద్దారు.

\- న్యూస్‌టుడే, పెద్దాపురం

సిరుల వల్లి.. సత్తెమ్మతల్లి

ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలోని సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని విశేషంగా అలంకరించారు. ఆషాడమాసం మంగళవారం కావడంతో అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

\- న్యూస్‌టుడే, ముమ్మిడివరం

కేబుల్ ఆపరేటర్లపై వైకాపా దుష్ప్రచారం తగదు

ఏపీ ఫైబర్‌నెట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేబుల్ ఆపరేటర్లపై వైకాపా దుష్ప్రచారం తగదని ఏపీ ఫైబర్‌నెట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బండారు కృష్ణమూర్తి హితవు పలికారు. మంగళవారం కాకినాడలోని ర.భ.శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'మీ ఛానల్ సమస్య మీరు పరిష్కరించుకోవడం చేతకాక.. కేబుల్ ఆపరేటర్లపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టడం ఏమాత్రం సమ్మతం కాదని' అన్నారు. అంబటి వ్యాఖ్యలు కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాసినట్లు ఉన్నాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కొన్ని ఛానళ్లను ప్రసారం కాకుండా చేసినపుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. కేబుల్ ఆపరేటర్లు సామాన్య జీవనం సాగిస్తున్నారని, వీరిపై ఇష్టానుసారం మాట్లాడితే సహించమని స్పష్టం చేశారు. ఏపీ ఫైబర్ నెట్ వ్యవస్థను పట్టణాల నుంచి పల్లెలకు తీసుకువెళ్లడంలో కేబుల్ ఆపరేటర్ల పాత్ర ఎంతోఉందన్నారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గతంలో ప్రభుత్వ టెలికాం వ్యవస్థను మూసేవేసే స్థితికి తీసుకొచ్చారని, ఇప్పుడు కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థ మూతపడేలా చేయాలని కార్పొరేట్ వ్యవస్థలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఏపీ ఫైబర్‌నెట్‌పైన, గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన పరిస్థితులపైన, భవిష్యత్తులో చేయాల్సిన మార్పులపైనా సమీక్ష నిర్వహించారని, దానికిగాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నామన్నారు.

ఇష్టారీతిన తవ్వేసి.. నచ్చినట్టు అమ్మేసి

న్యూస్‌టుడే, మామిడికుదురు

తీర ప్రాంతాల రక్షణ చట్టం(కన్జర్వెన్సీ యాక్ట్) ప్రకారం లంక గ్రామాల నుంచి మట్టిని తవ్వి బయటకు తరలించడం, ఇతర చోట్ల నుంచి లోపలికి తీసుకురావడం నిషేధం. లంక భూములను ఇష్టారీతిన తవ్వేసి వాతావరణం అనుకూలించినంత కాలం మట్టిని తరలించడం వల్ల అక్కడ అగాధం పెరిగిపోతోంది. దీనివల్ల మరింత నదీపాతమవుతున్నాయి. ఇతరచోట్ల నుంచి తవ్వి తీసిన మట్టిని తీర గ్రామాల్లోకి తీసుకొచ్చి గుట్టలుగా పెట్టి విక్రయాలు చేయడం వల్ల అక్కడ పాటురేవుల్లో పూడిక పెరిగిపోయి వరద సమయంలో ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయి. పటిష్ఠమైన చర్యలతో దీనిని సమర్థంగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అప్పనపల్లి పాటురేవు సమీపంలో లంకమట్టి గుట్టలు

పాశర్లపూడి ఏటిగట్టు సమీపంలో బోదెలా మారిన పాటురేవు

వ్యాపారం జోరుగా..

లంక మట్టికి ఉన్న డిమాండు ఇంతా అంతాకాదు. ఇటుక బట్టీలు, లేఔట్లు మొదలు కొని రహదారులు, భవన నిర్మాణాల చుట్టూ పూడిక పనులకు ఇదే ఆధారమైంది. దీంతో నది ఒడ్డున పొక్లెయిన్లతో తవ్వేసి లారీల్లో తరలిస్తున్నారు. వైనతేయ నదీ తీరంలోని పి.గన్నవరం నుంచి మామిడికుదురు మండలం వరకు ఏటిగట్టుకు కుడివైపున ఉన్న గ్రామాల్లో మట్టి తరలింపులతో పాటు గుట్టలుగా పెట్టి ఇటుక బట్టీలను నిర్వహించడం యథేచ్ఛగా జరిగిపోతోంది. తవ్వి తీసిన మట్టిని రాత్రి సమయాల్లో గోప్యంగా తరలిస్తున్నారు. ఇక్కడ దాదాపు 60 వరకు 80 వరకు ఇటుక బట్టీలున్నాయి. ప్రధాన రహదారులు, 216 బైపాస్ ఆనుకుని 30 నుంచి 40 చోట్ల లేఔట్లు ఏర్పాటయ్యాయి. వరద సమయం వస్తుందంటే చాలు ముందుగానే మట్టిని తరలించుకుని గుట్టలుగా పెట్టేస్తున్నారు. పాటురేవుల మధ్యలోనూ, సమీపంలోను పెట్టిన వీటివల్ల అక్కడ ముంపు నీటిపారుదలకు విఘాతం ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయి.

- పాశర్లపూడిబాడవ నుంచి అప్పనపల్లి కాజ్‌వే వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర ఉన్న పాటురేవు పూడిపోయి చిన్న బోదెలా మారింది.
- బి.దొడ్డవరం కాజ్‌వే నుంచి 2 కిలోమీటర్లు, బి.దొడ్డవరం ఆంజనేయస్వామి ఆలయ సమీపం నుంచి 2.50 కిలోమీటర్లు, అప్పనపల్లి నుంచి పెదపట్నంలంక వరకు 2 కిలోమీటర్ల మేర ఉన్న పాటురేవులు చాలావరకు ఉనికి కోల్పోయే దుస్థితికి చేరుకున్నాయి.
- పెదపట్నంలోని మధ్యలంక ఆనుకుని మానేపల్లి పరిధిలోని తీరంలో మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేయడంతో ఇటీవల అక్కడ అగాధాలుగా మారాయి. దీంతో కొబ్బరి, కూరగాయలు సాగు చేసుకునే లంక భూములు నదీగర్భానికి చేరవయ్యే పరిస్థితులు ఏర్పడుతుండటంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు.

ప్రత్యేకంగా పరిశీలిస్తా..

లంక గ్రామాల్లోకి మట్టిని ఎవరూ తరలించకుండా నిఘా పెడతాం. గుట్టలు ఎక్కడెక్కడ ఉన్నాయో పరిశీలిస్తాం. తీరంలో మట్టిని తవ్వకుండా చూస్తాం. పాటురేవుల్లో వరద నీరు సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

\- పి.సునీల్‌కుమార్, తహసీల్దార్, మామిడికుదురు

ఐటీఐలలో రెండో విడత ప్రవేశాలకు గడువు పెంపు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ, ఏటీఐ జులై-2025 పరీక్షల కారణంగా రెండో విడత గడువు పెంచినట్లు కాకినాడ, కోనసీమ జిల్లాల అడ్మిషన్ల కన్వీనర్ వేణుగోపాల వర్మ తెలియజేశారు. ఐటీఐలలో ప్రవేశం కోరుకునేవారు దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 20వ తేదీగా పేర్కొన్నారు. ప్రవేశపత్రాల పరిశీలన చివరి తేదీ ఈ నెల 22గా తెలియజేశారు. ప్రభుత్వ ఐటీఐల కౌన్సెలింగ్ 23, 24, 25 తేదీలుగా, ప్రైవేట్ ఐటీఐల కౌన్సెలింగ్ 26, 27 తేదీల్లో జరుగుతుందన్నారు.

బాస్కెట్‌బాల్ జిల్లా బాలికల జట్టు ఎంపిక 20న

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో ఆగస్టు 14 నుంచి 17 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు ఎంపిక ఈ నెల 20న జరుగుతుందని సంఘం జిల్లా కార్యదర్శి బొజ్జా మాణిక్యాలరావు తెలిపారు. పిఠాపురంలోని పాత బస్టాండు హైస్కూల్ ఆవరణలో జిల్లా జట్టు ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. 2007 జనవరి ఒకటి తరువాత పుట్టిన వారై ఉండాలని, ఒరిజినల్ ఆధార్, పుట్టిన తేదీ ధ్రువపత్రాలు తెచ్చుకోవాలన్నారు. ఉదయం 8 గంటలకు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని పేర్కొన్నారు.

త్వరలో వాజ్‌పేయీ విగ్రహం ఏర్పాటు



అటల్ విగ్రహం వద్ద శిల్పి వుడయార్‌తో సాయిరాం

మండపేట, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని త్వరలో మండపేటలో ఏర్పాటుచేసే పనుల్లో భాజపా నాయకులు నిమగ్నమయ్యారు. బైపాస్ రోడ్డు వంతెన సమీపంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా [illegible] విగ్రహాన్ని నెలకొల్పాలని భావిస్తున్నారు. ఈ మేరకు స్థలాన్ని గుర్తించి అనుమతులు ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ కె.వి.వి.సాయిరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఫణిప్రకాష్, పార్టీ నేతలు రవీంద్రబాబు, గొడవర్తి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బండారు, ఆర్డీవో శ్రీకర్

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో శ్రీకర్ కోరారు. మంగళవారం వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలోని అన్నదాన భవనంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం 50 వేల నుంచి 70 వేల మంది భక్తులు వస్తున్నందున వారికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. రానున్న కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున తొక్కిసలాట వంటివి జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, పార్కింగ్, క్యూలైన్లు తదితర వాటికి ఏర్పాట్లు చేయాలన్నారు. గోపాలపురం నుంచి వజ్ర[illegible] వరకు రోడ్డు విస్తరణ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్యసిబ్బంది ఆలయం లోపల, బయట కూడా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రోత్సాహకం అందిస్తామని టూరిజం డీఈ పవన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈవో నల్లం సూర్యచక్రధరరావు, సీఐ విద్యాసాగర్, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత అందిపుచ్చుకో.. అధిక దిగుబడి అందుకో

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: రైతులు సాంకేతిక వనరులను వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు అన్నారు. నాగుల్లంక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు కేటాయించిన 40 డ్రోన్లకుగాను 23 డ్రోన్లను రైతు బృందాలు తీసుకున్నాయన్నారు. ఆసక్తి ఉన్నవారు బృందాలుగా ఏర్పడి ముందుకు వస్తే వీటిని కేటాయిస్తామన్నారు. జిల్లాలో 1,63,399 ఎకరాలకు గాను ఇంతవరకు 45,077 ఎకరాల్లో ఖరీఫ్ వరినాట్లు వేశారని వెల్లడించారు. కె.గంగవరం, రామచంద్రాపురం, కపిలేశ్వరపురం, రాయవరం, ఆలమూరు, మండపేట, రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయపురం మండలాల్లో ఎక్కువగా వేశారన్నారు. ఆగస్టు 15 నాటికి నూరుశాతం పూర్తవుతాయన్నారు. 25,588 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ఆసక్తి పెంచుకోవాలని ఆయన సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్.డి.విజయకుమార్, సర్పంచి యల్లమెల్లి కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

పింఛనర్ల హక్కులు కాపాడాలి

కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పింఛనర్లు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పింఛను వ్యాలిడేషన్ బిల్లును తక్షణం రద్దు చేయాలని పింఛనర్ల సంఘం అధ్యక్షుడు వరప్రసాదరావు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు, ప్రయోజనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాయడం అమానుషం అన్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే అనేక మంది ఉద్యోగులతో పాటు, పింఛను దారులు నష్టపోతారన్నారు. తక్షణం ఐఆర్ ప్రకటించాలని, అన్నిరకాల బకాయిలను విడుదల చేయాలని, ఆరోగ్యబీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో ప్రతిభ

మలికిపురం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-17 విభాగంలో మోరి గ్రామానికి చెందిన ముప్పర్తి కృష్ణకార్తిక్ ప్రథమ స్థానంలో నిలిచాడు. రాజమహేంద్రవరం గోదావరి గోల్డెన్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో కృష్ణకార్తిక్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు కోచ్ సతీష్ తెలిపారు. ఇతను కాకినాడలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల కరస్పాండెంట్ ఎం.వెంకటేశ్వరరావు, స్థానిక శ్రీరామ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత దెందుకూరి రాంబాబురాజు, కోచ్ హరికృష్ణ అభినందించారు.

సీఎం సహాయ నిధి.. సంజీవని

రూ.12.93 లక్షల చెక్కులు అందించిన మంత్రి సుభాష్

మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రం అందిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్నవారిని ఆదుకునేందుకు సీఎం సహాయనిధి సంజీవనిలా మారిందని రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో చికిత్సపొందిన, పొందుతున్న వారికి రూ.12.93 లక్షల విలువైన చెక్కులను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన అందించారు.

- పేదల పక్షపాతిగా, ప్రజాహితం కోరే గొప్ప నాయకుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1.19 లక్షల చెక్కులను ఇద్దరు బాధితులకు మంగళవారం ఆయన అందజేశారు. కె.గంగవరం మండలం పామర్రుకు చెందిన కడలి దుర్గాప్రసాద్‌కు రూ.94,626, రామచంద్రపురం మండలం నరసాపురపుపేటకు చెందిన రేగులబండ అప్పారావుకు రూ.24,500 విలువైన చెక్కులు అందించారు.

ముఖ్యమంత్రి హామీల అమలులో అధికారుల నిర్లక్ష్యం: ఆరుద్ర

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన కుమార్తెకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరుద్ర వాపోయారు. మంగళవారం ఆమె సామాజిక మాధ్యమాల ద్వారా మాట్లాడుతూ మే నెలలో కోనసీమ పర్యటనకు వచ్చిన సీఎం దివ్యాంగురాలైన తన కుమార్తె పరిస్థితి చూసి స్పందించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం ఇవ్వాలని, తమపై దాడులకు పాల్పడిన వారిపై ఛార్జిషీట్ వేయాలని అధికారులను ఆదేశించారన్నారు. అధికారులు ఇప్పటి వరకు వీటిని అమలు చేయడం లేదన్నారు. తమను ముఖ్యమంత్రే కాపాడాలని పేర్కొన్నారు.

ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగాలకు ముఖాముఖి

19న

రామచంద్రపురం, న్యూస్‌టుడే: నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్‌కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19న ఉదయం 10 గంటలకు రామచంద్రపురం ఉపాధి భవన్‌లో మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి సుభాష్ కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంకులో బ్యాంక్ ఎండ్ ప్రాసెస్, సేల్స్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకి 18 నుంచి 34 సంవత్సరాలు కలిగి డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులకు నెలకు రూ.17 వేల నుంచి రూ.25 వేల జీతంతో రాష్ట్రంలో ఎక్కడైనా ఉద్యోగం చేసేలా ఐ ప్రాసెస్ ద్వారా అవకాశం ఉందన్నారు. అలాగే యాక్సిస్ బ్యాంకులో 18 నుంచి 27 సంవత్సరాలు కలిగి ఏదైనా డిగ్రీ, డ్రైవింగ్ లైసెన్సు కలిగిన అభ్యర్థులకు సేల్స్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా పనిచేసేలా టైంప్రో ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఆసక్తిగలవారు మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలోని రత్నంపేట ఉపాధి కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు.

ఆంధ్రా పాలిటెక్నిక్‌లో తక్షణ ప్రవేశాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ కోర్సు ద్వారా రెండో సంవత్సరం డిప్లొమా కోర్సుల్లో మిగిలిన సీట్లకు ఈ నెల 19న స్పాట్ అడ్మిషన్లు(నేరుగా ప్రవేశాలు) నిర్వహించనున్నట్లు ఆంధ్రా పాలిటెక్నిక్ ప్రధానాచార్యులు ఎన్.జనార్దనరావు తెలియజేశారు. ఐవీసీ-2025, ఇంటర్ ఒకేషనల్ ఉత్తీర్ణత సాధించినవారు ఈ నెల 18న సాయంత్రం 5 గంటల్లోగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఏదో ఒక పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ మార్కుల మెమో, 6-10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ఇంటర్ స్టడీ సర్టిఫికెట్, పదోతరగతి మార్కుల మెమో, టీసీ, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్‌ల జిరాక్స్ కాపీలను జతపరిచి దరఖాస్తు చేయాలన్నారు. తమ అసలు ధ్రువపత్రాలతో 19న ఉదయం 11 గంటలకు కాకినాడ జగన్నాథపురంలోని ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ రుసుం రూ.400, ఓసీ, బీసీ అభ్యర్థులు కౌన్సెలింగ్ రుసుం రూ.900, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.500 చెల్లించాల్సిఉంటుందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో రుసుం రూ.4700, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో రూ.25 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ట్రావెల్ బస్సు ఢీకొని ఒకరు దుర్మరణం

మరొకరికి గాయాలు

అవిడి సత్తిపండు (పాత చిత్రం)

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం గోపాలపురం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకవ్యక్తి మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపాలపురానికి చెందిన అవిడి సత్తిపండు(51) స్నేహితుడు అత్తిలి ఏసుబాబుతో కలిసి మంగళవారం ఉదయం పని నిమిత్తం స్థానిక వ్యవసాయ శాఖ చెక్‌పోస్టు వద్దకు వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు వీరి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలు కావడంతో హైవే అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సత్తిపండు మృతిచెందాడు. ఏసుబాబుకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్‌బాబు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కయిన సత్తిపండు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గడ్డి మందుతాగి కూలీ మృతి

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిరిపల్లి గ్రామానికి చెందిన షేక్ కలింగ్‌సాహెబ్(45) గడ్డి మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై హరికోటిశాస్త్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా.. కలింగ్‌సాహెబ్ కూలి పనికి వెళుతుంటాడు. మద్యానికి బానిసయ్యాడు. పలువురి వద్ద అప్పులు చేశాడు. దీనిపై భార్య వల్లీబీబీ మందలించడంతో సోమవారం రాత్రి గడ్డి మందు తాగేశాడు. కుటుంబ సభ్యులు గమనించి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి	24,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	94-00
రిటైల్ లైవ్	116-00
డ్రెస్డ్	168-00
స్కిన్‌లెస్	191-00

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-96 పైౖ

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మీ లాడ్జిలో మందులు. SVG మార్కెట్‌రోడ్. ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 3, 17 తేదీల్లో.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ॥లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LEASE/ RENT

GENERAL

RENT/ LEASE. 2000 Sq.Feet Office Purpose Residential area, Venkateswara Nagar, Bommuru. ✆ 98668 12612, 92932 20200.

JOBS

WANTED: (1) Accounts Managers-2, (2) HR Managers-2 (Hotels), At Mannanuru, Nagar Karnool Dist, Telangana. ✆ 94907 22345.

We Require Executives with Inter/ Diploma/ Any Degree Freshers/ Experienced at Kakinada. Cont: 82477 69521.

Wanted Reasoning faculty (Hourly) for CA Foundation Course Qualification: Any Degree/P.G competitive coaching experience. Salary negotiable working location: Master Minds College, Rajamundry. Contact Cell: 92487 33373, 80081 38811.

రాజమండ్రిలో పెట్రోల్‌బంక్‌లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి సెల్: 99633 18578.

కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667

రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థల్లో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్‌లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

Job Opportunity: 30 సంవత్సరముల అనుభవంగల రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టీము కల్గియున్న చీఫ్ మేనేజర్స్ కావలెను. 10,000 జీతం, 2,40,000 ఇన్సెంటివ్, వయస్సు 35-, M/F. ✆ 949484 5263, 70936 59282.

శ్రీ సాయి కార్తీక్ డేటా ఎంట్రీ ఆఫీసు, మోరంపూడి సెంటర్, రాజమండ్రిలో డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000 to 15,000. Cont: 99633 66355.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

కాకినాడలో కల్పన మిల్క్‌షేక్ జ్యూస్ & టీ సెంటర్ నందు "క్యాషియర్" & పార్ట్/ ఫుల్ టైమ్ పనిచేయుటకు యువతీ/ యువకులు కావలెను. కల్పన సెంటర్, సినిమా రోడ్ ✆ 93912 36199.

WANTED
Diploma/Engineering in Electrical and Electronics candidates min. 3 Yrs. Exp. in handling
Panel Boards, Packing Machine Drives and Transformers
SIVA SHAKTHI SOAP WORKS
Kakinada-Contact:
94408 05482, 94406 26012

FACULTY/ TEACHERS

WANTED TEACHERS: Qualified Telugu Pandit and PET for High School. Come for Interview with Certificates and for Demo. Nethanja Residential High School, A.V.A. Road, Rajahmundry. ✆ 99086 96677, 0883-2468120.

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

లోవోల్టేజీ నివారణకు చర్యలు: ఎమ్మెల్యే వరప్రసాద్

రాజోలు: గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు విద్యుత్తు ఉపకేంద్రం వద్ద రూ.1.14 కోట్లతో ఏర్పాటు చేసిన 8 మెగా ఓల్ట్ యాంపిఎస్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్తు సరఫరా సక్రమంగా ఉంటేనే శివారు ప్రాంతాలకు మంచినీటి సరఫరా సాధ్యమవుతుందన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు లోవోల్టేజీ అధికంగా ఉన్న గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో పరివర్తకాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్ట్ కమిటీ గుబ్బల శ్రీనివాస్, దిరిశాల బాలాజీ, సూరిశెట్టి శ్రీనివాస్, పినిశెట్టి బుజ్జి, చాగంటి స్వామి, కాట్నా రాజు, పామర్తి రమణ, సర్పంచి రేవు జ్యోతి పాల్గొన్నారు.

21న మండల సమావేశం

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండల పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 21 ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ కుండ అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంటరామన్ తెలిపారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులు, సభ్యులకు సమాచారం అందించినట్లు చెప్పారు.

బీఎల్వోలకు ఒక రోజు శిక్షణ

రాజోలు: రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాజోలు, మామిడికుదురు మండలాల బూత్ లెవెల్ అధికారులకు ఒకరోజు జాతీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓటరు నమోదు అధికారి, డీఆర్‌డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర పాల్గొన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పరీక్ష నిర్వహించి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ భాస్కర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

రాజోలు : 80085 74174

పి.గన్నవరం : 80085 74229

కొత్తపేట : 90323 93884

మురుగునీటి బోదెకు మోక్షం

మామిడికుదురు: స్థానిక రెవెన్యూ కార్యాలయానికి సమీపంలో ఉన్న మురుగునీటి బోదె మూసుకుపోవడంతో నీరు పారక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక రైతులు చెప్పిన సమస్యను నరేగా ఏపీవో వి.రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో బోదెను శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

చెత్తాచెదారం తొలగించారు

ఆత్రేయపురం: మెర్లపాలెంలోని పలుచోట్ల చెత్తాచెదారం పేరుకుపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి మెర్ల శ్రీరామచంద్రమూర్తి వద్ద ప్రస్తావించగా స్పందించి సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయించారు.

శాంతిస్తున్న గోదారమ్మ

బయటపడుతున్న ఇసుక తిన్నెలు

– న్యూస్‌టుడే, మామిడికుదురు, ఆత్రేయపురం

గోదారమ్మ శాంతిస్తుండటంతో నదీ పరీవాహక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. నీటిమట్టం గణనీయంగా తగ్గడంతో బొబ్బర్లంక, పిచ్చుకలంక వద్ద బ్యారేజీ దిగువన నిన్నటివరకు ఉద్ధృతంగా ప్రవహిస్తూ పరవళ్లు తొక్కిన గోదావరి నేడు సాధారణ స్థాయికి చేరుకుంటోంది. ఇసుక తిన్నెలు, లంకలు బయటపడుతున్నాయి. మత్స్యకారులు చేపల వేటకు సన్నద్ధమవుతున్నారు. సురక్షిత ప్రాంతాలకు చేరుకున్న పశుసంపదను తిరిగి మకాంలోకి తీసుకెళ్లేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

పెదపట్నంలంకలో విరిగిపడుతున్న మట్టిపెళ్లలు

బొబ్బర్లంక బ్యారేజీ దిగువన ఇసుక తిన్నెలు

కోతకు గురవుతున్న ఒడ్డు

వైనతేయ నదిలోకి పోటెత్తిన వరద ఉద్ధృతి తగ్గడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నా ప్రవాహ వేగానికి నది ఒడ్డు పలుచోట్ల అండలుగా విరిగి పడిపోవడంతో లంక గ్రామాల్లోని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తీరాన్ని ఆనుకుని పలుచోట్ల ఈ పరిస్థితి నెలకొంది. వరద ప్రవాహానికి సముద్రం పోటు నీటి తాకిడి తోడవ్వడంతో మట్టిపెళ్లలు జారిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. తీరాన్ని ఆనుకుని ఉన్న తమ తోటలు చాలావరకు నదీగర్భంలో కలిసిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అప్పనపల్లి వద్ద నది మధ్యలోకి కొట్టుకుపోయిన కొబ్బరిచెట్టు

నిర్వీర్యంగా గ్రోయిన్లు, రాతికట్లు

అప్పనపల్లి నుంచి పెదపట్నంలంక వరకు మూడు కిలోమీటర్ల పొడవునా పలుచోట్ల రెండేసి మీటర్ల మేర నది ఒడ్డు అండలుగా విరిగిపడిపోయింది. అక్కడున్న పలు చెట్లు క్రమేణా నదీపాతానికి చేరువవుతున్నాయి. కొన్ని కొబ్బరి చెట్లు నదీగర్భంలోకి కొట్టుకుపోయాయి. ఇక్కడ ప్రవాహ వేగాన్ని అదుపు చేసేందుకు గతంలో నిర్మించిన గ్రోయిన్లు, రాతికట్లు మరింత నిర్వీర్యంగా మారాయి. అందులోని రాళ్లు(రఫ్ స్టోన్)లు నదిలోకి జారిపోవడంతో కోత మరింత పెచ్చరిల్లుతోంది. పెదపట్నం, బి.దొడ్డవరం, పాశర్లపూడిబాడవలోనూ తోటలు నెర్రలు తీసి అండలుగా విరిగిపోవడంతో రైతులు కలవరపడుతున్నారు. ఇక్కడ శాశ్వత రక్షణ చర్యలు చేపట్టి నదీపాతాన్ని నివారించాలని విన్నపాలు చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు వివరిస్తాం

వరద కారణంగా ఒడ్డు అండలు జారిన ప్రదేశాల్లో నదీపాతాన్ని నివారించేందుకు కొత్తగా రాతికట్లు, గ్రోయిన్లు నిర్మించాల్సి ఉందని రాజోలు వశిష్ఠ సబ్‌డివిజన్ ఏఈఈ టీఎల్ఎన్ మూర్తి తెలిపారు. కోత తీవ్రతను పరిశీలన చేసి పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

రేపు తపాలా ప్రధాన కార్యాలయ భవనం ప్రారంభం

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలులో నూతనంగా నిర్మించిన హెడ్ పోస్టాఫీస్ భవనం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. రూ.2.2 కోట్లతో నిర్మించిన ఈ భవనాన్ని గురువారం ఉదయం 11 గంటలకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని అమలాపురం పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు, మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారన్నారు.

రాజోలులో నూతనంగా నిర్మించిన భవనం

ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వ రాయితీలు

కొత్తపేట, న్యూస్‌టుడే: అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టిపెట్టాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కొత్తపేట మండలం వానపల్లిలో సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్, జిల్లా ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ తోటల విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోని, మార్కెటింగ్ సమస్యలేని ఆయిల్‌పామ్ సాగు రైతులకు మేలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేలు రాయితీ ఇస్తోందని, మొక్క నాటిన 4 సంవత్సరాల నుంచి ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందొచ్చని వివరించారు. కార్యక్రమంలో వానపల్లి సర్పంచి పల్లి భీమారావు, ముత్యాల బాబ్జి, కాసా సాగర్, భూసి భాస్కరరావు, వాసంశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆలమూరు జూ. కళాశాలలో వసతుల కల్పన

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్‌రెడ్డి, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పూర్తిగా తొలగించాలని 2019లో ఆర్అండ్‌బీ అధికారులు సూచించారు. ఇటీవల ఆర్డీవో శ్రీకర్ సైతం పరిశీలించారు. నూతన భవనం నిర్మించేవరకు ప్రస్తుతం ఉన్న భవనాలపై మరో నాలుగు గదులు, ప్రహరీ నిర్మాణానికి కలెక్టర్ అనుమతుల మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు ఎమ్మెల్యేను వాడపాలెంలోని స్వగృహంలో మంగళవారం కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సేంద్రియ సాగు.. ప్రోత్సాహం బాగు

– న్యూస్‌టుడే, మామిడికుదురు

ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం దిశగా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో పొలాలు, తోటల్లో వీటిని చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించే దిశగా కృషి చేస్తోంది. ఖాళీగా ఉన్న భూముల్లో వ్యవసాయాభివృద్ధి చేయడంతో పాటు రైతులకు అదనంగా ఆదాయం, పర్యావరణ హితమైన పంట ఉత్పత్తులను పొందేలా గ్రామీణ ఉపాధిహామీ పథకం(నరేగా) అనుసంధానంతో సిద్ధమవుతోంది.

గట్టుపై పండించిన కూరగాయలు కోస్తున్న మహిళా రైతు

ఖాళీ భూములు ఉన్నచోట..

రాజోలు నియోజకవర్గంలోని రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు మండలాల్లో 11,090 ఎకరాల వరి ఆయకట్టు ఉంది. దీనిపై సుమారు 16 వేల మంది రైతులు ఆధారపడి ఉన్నారు. దీంతోపాటు 17,500 ఎకరాల్లో కొబ్బరి పంట కూడా విస్తరించి ఉంది. పలుచోట్ల భూములు ఖాళీగా ఉంటున్నా వాటిని ఉపయోగించేందుకు రైతులు చొరవ చూపడం లేదు.

రైతుల్లో అవగాహనకు చర్యలు

సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానంలో సొంతంగా పంటలు సాగుచేస్తే అన్నివిధాలా ప్రయోజనకరంగా ఉంటుందన్న దిశగా రైతులను చైతన్యవంతుల్ని చేసి పొలాలు, ఖాళీ భూముల్లో మూడు వైపులా విస్తరించేలా మీటరు ఎత్తున 120 మీటర్ల పొడవుతో నరేగా ఆధ్వర్యంలో గట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. వీటి పక్కనుంచి సాగునీటి బోదెలను ఏర్పాటు చేస్తారు. ఉద్యానశాఖ ప్రోత్సాహంతో గట్లపై పలు రకాల కూరగాయలతో పాటు ఇతర మొక్కలను పెంచుతారు. చక్కని ఆదాయంతో పాటు ఏవిధమైన రసాయనాల ప్రభావం లేని నాణ్యమైన ఉత్పత్తులను అందించే దిశగా అధికారులు కృషిచేస్తున్నారు. ప్రతి ఎకరాకు 20 సెంట్ల భూమిలో ఉద్యాన పంటలను సాగుచేసే దిశగా రైతులను చైతన్యవంతుల్ని చేస్తున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం

ఔత్సాహిక రైతులు తమ పొలాల్లో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలను సాగు చేసేందుకు మీటరు ఎత్తులో గట్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. అన్ని గ్రామాల్లోనూ వీటిని అమలు చేసేందుకు సిద్ధమవుతున్నాం. వీటివల్ల చక్కని ఆదాయంతో పాటు జీవన ప్రమాణాలను పెంచే దిశగా దోహదపడుతుంది.

– జి.కవిత, ఏపీడీ, నరేగా

కాలువలపై ఆక్రమణలు తొలగించండి

ఆలమూరు: ఆలమూరు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాగునీటి కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని సర్పంచులు ముందుకు రావాలని డీసీ ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి కోరారు. హౌసింగ్ రుణాలు మంజూరుకు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంశం పినపళ్ల సర్పంచి సంగిన సుభాష్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. బిల్లులు మంజూరు చేయడం ఆయ్యేలా చూడాలని హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావును కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాజు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణరావు

ఆర్థిక సాయం అందజేత

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడికి చెందిన మల్లవరపు దయామణి అనారోగ్యంతో బాధపడుతున్నందున రాజోలు నియోజకవర్గం ఫ్రెండ్స్ ఫర్ సర్వీస్ సంఘం, మన రక్షకుని సహవాసం సంఘ సభ్యులు మంగళవారం ఆమెకు అండగా నిలిచారు. రూ.20,100 ఆర్థిక సాయాన్ని జాలెం రమేష్, చామంతి పండు చేతుల మీదుగా అందజేశారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశం విజయవంతానికి పిలుపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఈ నెల 17న నిర్వహించే బీసీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు మట్టా వీరబాబుగౌడ్ కోరారు. ఆత్రేయపురంలో మంగళవారం స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందిస్తాం

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరు సామాజిక ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందిస్తానని సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.శివశంకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రోగులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎక్స్‌రే యూనిట్ త్వరలో అందుబాటులోకి రానుందని తెలిపారు.

తుప్పలు తొలగక.. భయం వీడక

లక్కవరం పీహెచ్‌సీ ఆవరణలో పిచ్చిమొక్కలు, తుప్పలు ఏపుగా పెరిగిపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. వీటిల్లోకి పాములు చేరే అవకాశం ఉందని రోగులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే శుభ్రం చేయాలని కోరుతున్నారు. ఈ పరిస్థితిపై పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావనిని వివరణ కోరగా తుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– న్యూస్‌టుడే, మలికిపురం

పంటకాలువలో వ్యర్థాలు

రావులపాలెం - అమలాపురం ప్రధాన పంటకాలువలో వక్కలంక వంతెన వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. సాగునీరు ప్రవాహం వేగంగా వెళుతున్నప్పటికీ ఈ వ్యర్థాలు వంతెన పిల్లర్ల వద్ద అడ్డుగా ఉన్నాయి. ప్లాస్టిక్ సీసాలతో పాటు పిచ్చిమొక్కలు నిలిచిపోయాయి. వీటిని తొలగించాలని రైతులు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ ఏఈ నవీన్‌కుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

అధ్వానంగా ఏటిగట్టు

గోదావరి పరీవాహక ప్రాంతాల వెంబడి నిర్మించిన ఏటిగట్లను పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. రావులపాలెం నుంచి కొమరాజులంక, కొత్తపేట మండలం మందపల్లి, బోడిపాలెం వంతెన వరకు గుట్టుకు ఇరువైపులా తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. అధికారులు స్పందించి వీటిని తొలగించాని రైతులు కోరుతున్నారు. ఎంపీడీవో మహేష్‌ను వివరణ కోరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

కొత్తపేట, మలికిపురం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కొత్తపేట మండలంలోని బిళ్లకుర్రు, వానపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి వీరేష్, సర్పంచులు పల్లి భీమారావు, భూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీను, ముత్యాల బాబ్జి, దర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిళ్లకుర్రులో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

● మలికిపురం మండలం మేడిచర్లపాలెం, గుడిమెళ్లంక గ్రామాల్లో అన్నంనీడి పురుషోత్తమరావు, కట్టా వెంకటరమణల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చిటికెన రామ్మోహనరావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, బందెల పద్మ, అడబాల రమాదేవి, ముత్యాల దుర్గాదేవి, చెల్లింగి అబ్బులు, మేడిచర్ల శ్రీనివాస్, పిండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేడిచర్లపాలెంలో పథకాల గురించి వివరిస్తున్న నాయకులు

గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు నియామకంపై హర్షం

కొత్తపేట, న్యూస్‌టుడే: పూసపాటి అశోక్‌గజపతిరాజును గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించడంపై మందపల్లిలోని మందేశ్వరస్వామి ఆలయ మాజీ ఛైర్మన్ చింతం కృష్ణ హర్షం వ్యక్తంచేశారు. ఆలయంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 108 దేవాలయాలకు ధర్మకర్తగా వ్యవహరించి రాజకీయ, ధార్మిక రంగాల్లో విశేష సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సురేష్‌బాబు, కామేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు సిద్ధంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

నైపుణ్యాలతో పురోగమిద్దాం

మామిడికుదురు, అంబాజీపేట, అయినవిల్లి, న్యూస్‌టుడే: మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నుంచి పదోతరగతి విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, వివిధ ఆవిష్కరణలకు సంబంధించిన పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు రూపొందించిన విభిన్న అంశాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు బహుమతులు అందజేశారు. వృత్తివిద్యా కోర్సు శిక్షకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు ధ్రువపత్రాలను అందజేశారు. హెచ్ఎం కడలి సాయిరాం, ఫణికుమార్, ఎస్ఎంసీ ఛైర్మన్ పితాని త్రిమూర్తులు పాల్గొన్నారు.

● అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

కొత్తపేట, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న క్రిమినల్, సివిల్, మోటారు వాహనాల కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి ఎ.సాయికుమారి అన్నారు. మంగళవారం కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం కూడలి నుంచి బస్టాండ్ మీదుగా కోర్టు ప్రాంగణం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 16 వరకు మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతల మోహనరావు, ఏపీపీ కె. వెంకటరెడ్డి, ఏజీపీ జి.పి.నాయుడు, బండారు రామకృష్ణ, ఏటీ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: మధ్యవర్తుల ద్వారా రాజీమార్గంతో కేసులు పరిష్కరిస్తే ఇరువురికీ గెలుపు సొంతమవుతుందని రాజోలు సీనియర్ సివిల్‌జడ్జి ఎం.ప్రమీలారాణి అన్నారు. రాజోలు కోర్టు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంతో డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రియబాంధవి, సుధ పాల్గొన్నారు.

ఆలమూరు: ఆలమూరు సివిల్‌జడ్జి కోర్టు నుంచి వినాయకుని ఆలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తి ఐ.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, ఏజీపీ, ఏపీపీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపేట: ర్యాలీలో జడ్జి ఎ.సాయికుమారి, న్యాయవాదులు

ఆలమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

రాజోలులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి ప్రమీలారాణి

పుంతదారులు.. అన్నదాతకు అవస్థలు

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం, ఆత్రేయపురం, ఆలమూరు

అన్నదాతలకు అత్యంత కీలకమైన పుంత దారులు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా తయారయ్యాయి. గత అయిదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో పట్టించుకోకపోవడంతో దుస్థితికి చేరాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరటి, కూరగాయలు, కంద వంటి ఉత్పత్తులను బయటకు తీసుకెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని గగ్గోలు పెడుతున్నారు. కోతలు పూర్తి చేసిన తర్వాత ధాన్యాన్ని ప్రధాన మార్గం వద్దకు చేర్చే క్రమంలో ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు దిగబడిపోతున్నాయని వాపోతున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట మండలాల్లో 57 గ్రామాలు ఉండగా, సుమారు 150 పుంతదారులు ఉన్నాయి. ప్రస్తుతం గుంతలుపడి అధ్వానంగా తయారయ్యాయి.

లంక పొలాలకు వెళ్లే రహదారి దుస్థితి

మండలాల్లో ఇలా..

★ ఆత్రేయపురం మండలంలో రామరాజు చెరువు పుంత, కట్టుంగ దబ్బపుంత, లింగంగారి పుంత, గన్నవరం కాలువగట్టు పుంత రోడ్లను అభివృద్ధి చేయకపోవడంతో అన్నదాతలు పాట్లు పడుతున్నారు. కనీస మరమ్మతులు కూడా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ రావులపాలెం మండలంలో కొమరాజులంక, లక్ష్మీపోలవరం, గోపాలపురం, పొడగట్లపల్లి, ఊబలంక ప్రాంతాల్లో అరటి, కూరగాయలు ఎక్కువగా సాగు చేస్తారు. వాటి ఉత్పత్తులను తీసుకురావాలంటే వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదు.

★ ఆలమూరు మండలంలో బడుగువానిలంక, మూలస్థానం, చొప్పెళ్ల, కొత్తపేట మండలంలో మందపల్లి, వానపల్లి, వాడపాలెం, నారాయణలంక, కేదార్లంకలో పుంత దారులు అధ్వానంగా ఉన్నాయి.

పన్ను వసూలు చేస్తున్నా..

పండిన వ్యవసాయ ఉత్పత్తులపై రైతుల నుంచి సెస్ వసూలు చేస్తున్నా.. పుంత రహదారుల అభివృద్ధిని మార్కెట్ కమిటీలు గాలికొదిలేశాయి. వాస్తవంగా వసూలు చేస్తున్న సెస్‌తో పుంత రహదారుల అభివృద్ధితో పాటు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.

ఆధునికీకరణకు చర్యలు

లంక ప్రాంతాల్లో పాడైపోయిన పుంత రోడ్లను పరిశీలిస్తాం. వాటి ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

– వీరభద్రరావు, పంచాయతీరాజ్ ఏఈ

అమృతమూర్తికి అశ్రునివాళి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు మాకు పంచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మహోన్నతవ్యక్తి

శ్రీ పినిశెట్టి గంగయ్యనాయుడు గారి మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీ పినిశెట్టి గంగయ్యనాయుడు -గారు
Ex. PACS అధ్యక్షులు, పెదపట్నంలంక
మామిడికుదురు మండలం

భార్య: కీ॥శే॥ శ్రీమతి సరోజినీదేవి

కుమారుడు: పినిశెట్టి వీరవెంకటేశ్వరరావు (చిన్నారెడ్డి) - కోడలు: శ్రీమతి మాధవి
మనుమలు: పినిశెట్టి భరద్వాజ్ నాగసత్యగంగాధర్, పినిశెట్టి నరసింహనాయుడు
కుమారుడు: పినిశెట్టి సత్యనారాయణమూర్తి - కోడలు: శ్రీమతి నీలిమ
మనుమలు: పినిశెట్టి శ్రీరామ్ గంగరాజ్ మనుమరాలు: పినిశెట్టి నిర్వి
కుమార్తె: యాళ్ళ విజయలక్ష్మి - అల్లుడు: యాళ్ళ వెంకటరత్నం
మనుమలు: యాళ్ళ సురేంద్ర గంగాధర్, యాళ్ళ దేవిమనోజ్
కుమార్తె: నైనాల హైమవతి - అల్లుడు: నైనాల సూర్యనారాయణమూర్తి
మనుమడు: నైనాల సందీప్
కుమార్తె: యాళ్ళ పుష్పావతి - అల్లుడు: యాళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి
మనుమరాలు: యాళ్ళ లక్ష్మీసాయిశ్రీజ

మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.16-07-2025 బుధవారం, మామిడికుదురు మండలం, పెదపట్నంలంకలో మా స్వగృహమునందు జరుపబడును.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మండలంలో నేటి నుంచి ఏర్పాటు చేయనున్న ఆధార్ శిబిరాలను వినియోగించుకోవాలని ఎంపీడీవో వెంకటాచలం తెలిపారు. కాట్రేనికోనలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 25 వరకు కాట్రేనికోన, పల్లంకుర్రు, చెయ్యేరు, పెనుమల్ల తదితరచోట్ల ఆధార్ శిబిరాలను నిర్వహిస్తామన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పల్లంకుర్రులో 33 కేవీ కొత్తలైన్ల ఏర్పాటు నిమిత్తం బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని అమలాపురం ఈఈ రాంబాబు తెలిపారు. బలుసుతిప్ప, కొప్పిగుంట, పల్లంకుర్రు, కందికుప్ప, నడవపల్లి, గెద్దనపల్లి, దొంతికుర్రు గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

మురుగుకాలువ పూడికతీత పనుల ప్రారంభం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: కూనవరం- గోగన్నమఠం మురుగుకాలువ పూడికతీత పనులను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మంగళవారం ప్రారంభించారు. 10.3 కిలోమీటర్ల మేర రూ.65 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మురుగుకాలువ గట్లపై ఉండే ఆక్రమణలను తొలగించి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆనందరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, లంకే భీమరాజు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల నానాజీ, చిక్కం భీముడు, దంగేటి చిట్టిబాబు, సలాది గణపతి, నాగులపల్లి రాజు, పెయ్యల దుర్గారావు, ఆకుల బుజ్జి, మంచెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

గోపీని అభినందిస్తున్న ఎమ్మెల్యే

అల్లవరం: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్లుగా ఎన్నికైన వారు రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆనందరావు సూచించారు. మంగళవారం అల్లవరం పీఏసీఎస్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కుశిపాటి గోపీని ఆయన అభినందించారు. పోలిశెట్టి బాబులు, తోలేటి విష్ణు, సత్తిబాబు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

రంగాపురం పీఏసీఎస్ ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ..

బాధ్యతలు స్వీకరిస్తున్న రామచంద్రరావు

అమలాపురం గ్రామీణం: రంగాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఛైర్మన్‌గా సత్తి రామచంద్రరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు సభ్యులుగా కర్రి వీరభాగ్యసత్యనారాయణ ప్రమాణస్వీకారం చేశారు. సర్పంచి పరమట శ్యామ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఉడుము రామకృష్ణ, మాజీ ఎంపీపీ యెరుబండి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

● భట్నవిల్లి పీఏసీఎస్ ఛైర్మన్‌గా నామాడి వెంకట్రావు, డైరెక్టర్లుగా కొలిశెట్టి జయప్రకాష్‌నారాయణ, మాండలీక సుబ్రహ్మణ్యశర్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వీరిని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు తదితరులు అభినందించారు.

ఏడు సంఘాలకు కమిటీల నియామకం

ఐ.పోలవరం: మండలంలోని తొమ్మిది సహకార సంఘాలు ఉండగా ఏడుచోట్ల ప్రభుత్వం కమిటీలను నియమించింది. తిళ్లకుప్ప సహకార సంఘ ఛైర్మన్‌గా కె.వెంకటేశ్వరరావు, కేశనకుర్రుపాలెంకి జి.విశ్వనాథరాజు, మురమళ్లకి పి.త్రినాథరావు, కొమరగిరికి పి.వెంకట్రావు, జి.వేమవరం పి.రవిప్రసాద్, గుత్తెనదీవి సి.శ్రీనివాస్, ఎదుర్లంక సంఘానికి ఎం.సత్యనారాయణరాజును నియమించారు. ఐ.పోలవరం, టి.కొత్తపల్లి సహకార సంఘాలకు కమిటీల నియామకం ఉత్తర్వులు త్వరలో వచ్చే అవకాశం ఉందని డీసీసీబీ మురమళ్ల బ్రాంచి సూపర్‌వైజర్ రాంబాబు తెలిపారు.

యానాంలో ఘనంగా విద్యార్థుల దినోత్సవం

యానాం, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసి విద్యార్థుల్లో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు అంకితభావంతో పనిచేసిన మహానాయకుడు కామరాజర్ అని పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి అన్నారు. స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో మంగళవారం కామరాజర్ జయంతిని విద్యార్థుల దినోత్సవంగా పుదుచ్చేరి విద్యాశాఖ నిర్వహించింది. కామరాజర్ చిత్రపటానికి మునిస్వామి, కమిషనర్ బుద్ధి అఖిల్, పీఎల్ ప్రవీణ్, తదితరులు నివాళి అర్పించారు.

కామరాజర్ చిత్రపటానికి అధికారుల నివాళి

ప్లాస్టిక్ నిషేధానికి నీళ్లు

మురుగు కాలువల్లో పేరుకుపోతున్న వైనం

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

జిల్లా కేంద్రం అమలాపురంలోని మురుగు కాలువలు, రహదారులు, డంపింగ్‌యార్డు.. ఇలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే. ఒక్కసారి వాడిపారేసే పాలిథీన్‌పై నిషేధం ఉన్నా.. అమలు కావడం లేదు. కొందరు వ్యాపారులు విచ్చల విడిగా విక్రయిస్తున్నారు. రూ.పది రూపాయల వస్తువుల నుంచి కిరాణా సామగ్రి వరకు ఇవే నిత్యం ఆధారం అవుతున్నాయి. వివిధ రూపాల్లో ఇళ్లలో చేరిన ఈ ప్లాస్టిక్ సంచులు డస్ట్‌బిన్లు, మురుగు కాలువల్లోకి చేరి పర్యావరణానికి కీడు చేస్తున్నాయి. 2022 నుంచి 16 రకాల ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉంది. క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు జరగడం లేదు. నిషేధం విధించిన కొత్తలో అవగాహన కార్యక్రమాలు, దుకాణాలపై దాడులు, జరిమానాలు విధింపు వంటి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం నిషేధాన్ని అటకెక్కించారు.

యర్రమిల్లివారివీధిలో ప్లాస్టిక్ వ్యర్థాలు

ఎక్కువగా దొరికే ప్రదేశాలు..

పట్టణంలో ముస్లింవీధి, సినిమారోడ్డు, గొల్లగూడెం బైపాస్ రోడ్డు, కె.అగ్రహారం, కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాలలో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు దొరుకుతున్నాయి. ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు, కల్యాణ మండపాలల్లో వినియోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను మురుగకాలువల్లో, రహదారుల పక్కన నిర్లక్ష్యంగా పడేస్తున్నారు. ప్లాస్టిక్ గుట్టలుగా ఉండటంతో మురుగు ముందుకు కదలక పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడంతో ప్రమాదకర వాయువులు వెలువడుతున్నాయి.

ప్రజా భాగస్వామ్యంతోనే కట్టడి

పర్యావరణ పరిరక్షణకు ప్రజలు, దుకాణదారులు సహకరించాలి. మార్కెట్‌కు వెళ్లినప్పుడు చేతి సంచులను తీసుకు వెళ్లాలి. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల క్రయవిక్రయాలు, నిల్వలపై భారీ జరిమానా విధిస్తాం. గతంలో దుకాణదారుల నుంచి రూ.30 లక్షలు విలువ చేసే 14 టన్నుల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నాం. రూ.5.20 లక్షల జరిమానా విధించారు. మరోసారి దాడులు నిర్వహిస్తాం.

– వి.నిర్మల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

పాలిటెక్నిక్‌లో అవకాశాలపై అవగాహన

కాట్రేనికోన: చెయ్యేరులోని శ్రీనివాస స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సర విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సమావేశాన్ని మంగళవారం సెక్రటరీ కరస్పాండెంట్ డీవీఎస్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కోర్సును పూర్తిచేసిన తర్వాత వచ్చే ఉద్యోగ అవకాశాలను తెలియజేశారు. ప్రిన్సిపల్ కె.సురేష్‌బాబు, రవికుమార్, వై.వెంకట్, బి.రత్నరాజు, అరుణ్‌కుమార్, బాపిరాజు, మధ్యూ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువతకు నైపుణ్యాలు అవసరం

యానాం: యువత చదువుతో పాటు ఇతర రంగాలలోనూ మంచి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటేనే బాగా రాణించగలరని మేరా యువ భారత్ యువజనాధికారి గోపీ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డ్రోన్ టెక్నాలజీ నిపుణుడు వై.శ్రీధర్ డ్రోన్ వినియోగం గురించి వివరించారు.

పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

అల్లవరంలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఆనందరావు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. భట్నవిల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. సమస్యలుంటే చెప్పాలన్నారు. ఏడాది పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షుడు చొల్లంగి సాయిబాబా, దేవరపల్లి వీరేష్‌కుమార్, దంతులూరి వాసురాజు, మాడా మాధవి, మాండలీక సుబ్రహ్మణ్యశర్మ, నామాడి తారక్, కటికిదల లక్ష్మణస్వామి, దాకారపు భీమేశ్వరరావు, కాట్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● ఉప్పలగుప్తం మండలం మునిపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది కూటమి పాలనపై ఆరా తీశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రాముం, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఎన్.సూర్యప్రకాష్, పి.భూలోకం తదితరులు పాల్గొన్నారు.

సుపరి పాలనే తెదేపా ధ్యేయం

అల్లవరం: రాష్ట్రంలో ప్రజలకు సుపరి పాలన అందించడమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆనందరావు పేర్కొన్నారు. మంగళవారం అల్లవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా హయాంలో రాష్ట్రం పూర్తిగా తిరోగమనంలో పయనించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముత్యాల బాబి, వెంకట్రాజు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెదేపా మండలపార్టీ అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు పేర్కొన్నారు. చెయ్యేరు, ఉప్పూడి, పల్లంకుర్రు, పల్లం, ఐ.చెరువు, నడవపల్లి తదితరచోట్ల మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వెంట్రు సుధీర్, ఐ.రాంబాబు, చెల్లి సురేష్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పల్లంకుర్రులో కరపత్రమిస్తున్న నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: కాలేజీరోడ్డులో చుట్టుపక్కలవారు చెత్త వేస్తున్నారు. చాలా ఇబ్బందిగా ఉంది.
– షణ్ముకరావు, వ్యాపారి

సమస్య: కె.అగ్రహారం రోడ్డులో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నాం.
– వంశీ, స్థానికుడు

సమస్య: భాస్కర్‌నగర్‌లో మురుగుకాలువ అపరిశుభ్రంగా ఉంది.
– షబ్బీర్, వ్యాపారి

సమస్య: మద్దాలవారి పేట మురుగుకాలువలో రాళ్లు పడిపోయి మురుగు ముందుకు కదలక ఇబ్బందులు పడుతున్నాం.
– శ్రావణ్, స్థానికుడు

స్పందనకు వందనం

పరిష్కారం: కాలేజీరోడ్డులో చెత్త, కె.అగ్రహారం రోడ్డులో పిచ్చిమొక్కలు, భాస్కర్‌నగర్, శ్రీకృష్ణనగర్ శివారు, మద్దాలవారి పేట మురుగుకాలువలు, సమస్యలు తెలుపగా సచివాలయ కార్యదర్శులు స్పందించారు. వారు సిబ్బందితో వాటిని తొలగింపజేశారు.
- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సమస్య: నగర పంచాయతీ పరిధిలోని పెద్దవంతెన వద్ద చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి సమస్యను పరిష్కరించాలి.
– కేవీవీ సుబ్రహ్మణ్యం, స్థానికుడు

పరిష్కారం: పెద్దవంతెన ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. సిబ్బందిని పంపి చెత్త తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు.
- న్యూస్‌టుడే, ముమ్మిడివరం

సమస్య: కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలలో తుప్పలు పెరిగాయి. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.
– స్థానికులు

సమాధానం: ఈ సమస్యను సర్పంచి సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. ఉపాధిహామీ సిబ్బందితో పాఠశాల ఆవరణలో తుప్పలను తొలగింపచేశారు.

సమస్య: కొప్పిగుంటలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయింది. పంచాయతీ అధికారులు తొలగించే పనులు చేయించాలి.
– గ్రామస్థులు

సమాధానం: ఈ సమస్యను సర్పంచి వెంకటలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో రోడ్డుపక్కన చెత్త తొలగించారు.
- న్యూస్‌టుడే,కాట్రేనికోన

ఆసుపత్రికి పరికరాల అందజేత

అమలాపురం పట్టణం: మాజీ ఎంఈవో పరమట సహదేవుడు జ్ఞాపకార్థం ఆయన సతీమణి సత్యవతి, కుమార్తెలు ఆసుపత్రికి పరికరాలు అందజేసినట్లు సూపరింటెండెంట్ కె.శంకర్రావు తెలిపారు. మంగళవారం ఐసీయూ కోట్, ఎయిర్‌బెడ్, పేషెంట్ మానిటర్, సెక్షన్ ఉపకరణం, ఆక్సిజన్ సిలెండర్ అందజేసినట్లు చెప్పారు. విజయశ్రీ, భారతి, శైలజ, నిర్మల, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

చేతికందే ఎత్తులో ప్రమాదం

కాట్రేనికోన మండలంలోని పల్లంలో వంతెన వద్ద విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

అసంపూర్తిగా వదిలేశారు..

ముమ్మిడివరం మండలం లంక ఆఫ్ ఠాణేలంకలో నాలుగేళ్ల క్రితం రూ.40 లక్షలతో ప్రారంభించిన సచివాలయ భవన నిర్మాణం ఇది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఈ పనులకు వైకాపా పాలనలో అరకొరగా బిల్లులు చెల్లించడం.. అందులోనూ తీవ్ర జాప్యం జరగడంతో పనులు ఇలా మిగిలిపోయాయి. సచివాలయ భవనానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ముమ్మిడివరం

రహదారిపై ధూళి రేగుతోంది..

అమలాపురం నల్లవంతెన, ఎర్రవంతెన మధ్య రహదారి గుంతలతో నిండిపోయి అధ్వానంగా తయారైంది. అటుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డులో వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము ఎగిసిపడుతోంది. రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మూడో రోజు కార్మికుల సమ్మె

ముమ్మిడివరం: ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం మూడో రోజుకు చేరింది. ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెం.36 ప్రకారం జీతాలు పెంచాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు అందజేశారు. సకిలే సూర్యనారాయణ, విళ్ల వీరాస్వామినాయుడు, ఎం.శ్రీనివాసరావు, ఎన్.అరుణ్‌కుమార్, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మంటలు

అల్లవరం: ఓడలరేవు ఓఎన్జీసీ వద్ద ఆక్వా చెరువులకు సంబంధించిన విద్యుత్తు తీగల వద్ద విద్యుదాఘాతం జరిగి మంటలు వ్యాపించాయి. అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, తుప్పలకు నిప్పు అంటుకుని మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న ఓఎన్జీసీ అగ్రిమాపక సిబ్బంది తక్షణం స్పందించి మంటలను అదుపుచేశారు. ఆక్వా చెవులకు సంబంధించిన నియంత్రికల నుంచి తీగలను ఎక్కువ దూరం తీసుకు వెళ్లడం, ఎండల తీవ్రత కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

అవగాహన ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్

ముమ్మిడివరం: మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం వల్ల కక్షిదారులకు సమయం, ధనం, ఆదా అవడంతో పాటు సమస్యలు సత్వర పరిష్కారానికి నోచుకుంటాయని ముమ్మిడివరం జూనియర్ సివిల్‌జడ్జి మహ్మద్ రహంతుల్లా అన్నారు. స్థానిక కోర్టు వద్ద 'మీడియేషన్ ఫర్ నేషన్' అనే అంశంపై 1కే వాక్ ర్యాలీని రహంతుల్లా ప్రారంభించారు. ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, న్యాయవాదులు కుచ్చర్లపాటి తాతంరాజు, దోనిపాటి ఆంజనేయులు, ప్యానల్ న్యాయవాదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డుభద్రత నిబంధనలు పాటించాలి

అమలాపురం పట్టణం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ వీరబాబు పేర్కొన్నారు. సావరం బైపాస్ రోడ్డులో చైతన్య జూనియర్ కళాశాల వద్ద వాహనదారులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్సై ఏసుబాబు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహనాల చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. లేకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులే బాధ్యత వహించాలని అన్నారు.

డ్రైవర్లకు జాగ్రత్తలు చెబుతున్న సీఐ, ట్రాఫిక్ ఎస్సై

వివాహిత ఆత్మహత్యాయత్నం

అమలాపురం గ్రామీణం: నల్లమిల్లికి చెందిన వివాహిత దూనబోయిన శ్యామల సోమవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం హైస్కూల్ సెంటర్‌కు చెందిన దూనబోయిన రమేష్ నల్లమిల్లికి చెందిన శ్యామలను వివాహం చేసుకున్నారు. తర్వాత రమేష్ ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లాడు. ఎనిమిది నెలలక్రితం తిరిగి వచ్చి వడ్రంగి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కువైట్‌లో ఉండగానే భార్య శ్యామలపై అనుమానం పెంచుకుని ఈ నెల 14న నేదునూరు పెదపాలెంలోని పెద్దల సమక్షంలో తగువు పెట్టారు. భార్యతో కలసి ఉండనని తెగేసి చెప్పడంతో శ్యామల అవమాన భారంతో సోమవారం రాత్రి గడ్డి మందు తాగడంతో అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు రమేష్ కుటుంబ సభ్యులపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌బాబు తెలిపారు.

అమ్మవార్లకు ఆషాఢం సారె

ముమ్మిడివరం, ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం మండలం అనాతవరంలోని సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ, మరిడమ్మకు మంగళవారం ఆషాఢమాసం సారె సమర్పించారు. సమితి సభ్యులు తూనికుంట్ల ప్రతిమ, వేటూరి పుష్ప, యాళ్ల రత్నకుమారి, కేతా రాము, తదితరులు పాల్గొన్నారు.

● ఐ.పోలవరం మండలం తిళ్లకుప్ప గ్రామ దేవత తిళ్లాలమ్మకు భక్తులు ఆషాఢం సారె సమర్పించారు. గ్రామస్థులు, ఆడపడుచులు పసుపునీళ్లతో అమ్మవారిని అభిషేకించి సారె, చీరలు, పండ్లు, మిఠాయిలు సమర్పించారు.

ముత్యాలమ్మ, మరిడమ్మ అమ్మవార్లకు సమర్పించిన సారె

అమ్మవారికి సారె తీసుకెళ్తున్న భక్తులు

పోలీసులకు హెచ్చరిక తగదు

అమలాపురం పట్టణం: మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, సీఐ ప్రశాంత్‌కుమార్ విధుల్లోకి వచ్చిన తర్వాత అమలాపురంలో శాంతిభద్రతలు బాగున్నాయని దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు అన్నారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామం జగరాజుపేటలో మంగళవారం రాత్రి దళిత నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వంలో దళితులపై దాడులు జరిగేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వ్యక్తిగత ద్వేషంతో మాట్లాడటం సరికాదని, నేరాలు చేసేవారిని శిక్షించాలని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యుడు బూసి బుజ్జిదొర, అయితాబత్తుల కృష్ణారావు, సత్యనారాయణ, గెడ్డం పల్లయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇసుకపట్ల రఘుబాబు

జీవో 5ను రద్దు చేయాలి

యానాం: ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి నిరోధకంగా పుదుచ్చేరి ప్రభుత్వం జారీచేసిన జీవో 5ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ యునైటెడ్ ఫోరం మంగళవారం పట్టణంలో పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించింది. ఫోరం అధ్యక్షుడు పొనుగుమట్ల విష్ణుమూర్తి, కార్యదర్శి గిడ్డి బలరాం, ఉపాధ్యక్షుడు నామాడి అప్పారావు, పురపాలక సంఘం మాజీ వైస్‌ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్ తదితరులు ఏర్పాటుచేసిన ధర్నాలో ప్రసంగించారు. కొత్త జీవో ద్వారా ఎస్సీ, ఎస్టీల వార్షిక ఆదాయ పరిమితిని రూ.2 లక్షలు నుంచి రూ.8 లక్షలకు పెంచడం మినహాయించి మిగిలినవి రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. అనంతరం పరిపాలనాధికారి ఆర్.మునిస్వామికి వినతిపత్రాన్ని అందజేశారు.

పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఫోరం సభ్యులు

'సూర్యఘర్'పై అవగాహన కల్పించండి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సౌరవిద్యుత్తు పలకాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ పథకంపై అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బందితో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నారని, గృహయజమానులకు ఈ పథకం గురించి వివరించాలని వార్డు సచివాలయ కార్యదర్శులకు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు పురపాలక సంఘ కార్యాలయంలో వివరాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో డీఈ సత్యనారాయణ, టీపీవో రాణి సంయుక్త, ఏఈలు వెంకటేష్, భాస్కర్, కృష్ణ, సచివాలయ కార్యదర్శులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్

● పట్టణం ప్రధాన రహదారుల్లో మట్టిని తొలగించి శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో మున్సిపల్ సిబ్బంది పనితీరును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.

దేవదాయ – ధర్మదాయ శాఖ

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం

మహిపాల వీధి, అమలాపురం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సీల్డుటెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. A4/21/2025 తేది: 15-07-2025

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ది.01-08-2025 నుండి ది.31-07-2026 వరకు అనగా ఒక సం॥రం కాలమునకు శ్రీ స్వామివార్కి భక్తులు ప్రతినిత్యం సమర్పించే కొబ్బరికాయలను శ్రీ స్వామివార్కి నివేదించిన తరువాత సగభాగం కొబ్బరి చెక్కలను ప్రోగుచేసుకుని తీసుకునివెళ్లు లైసెన్స్ హక్కునకు గాను ది.22-07-2025 మంగళవారం ఉదయం 11.00 గంటలకు దేవదాయ - ధర్మదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో సదరు దేవస్థానం కార్యాలయం వద్ద సీల్డు టెండర్-కమ్-బహిరంగ వేలంపాట నిర్వహించబడును. సదరు సీల్డు టెండర్ దాఖలు చేయువారు రూ.1000/-లు చెల్లించి టెండర్ షెడ్యూల్‌ను ది.21-07-2025 సాయంత్రం గం.5.00 లు వరకు పొందవచ్చును. ది.22-07-2025వ తేదీ ఉదయం గం.11.00 లు లోపు టెండర్ బాక్స్‌నందు వేయవలెను. పాట సమయం నందు ధరావతు రూ.1,00,000/-లు చెల్లించవలెను. మరియు సాల్వెన్సీ రూ.10,00,000/-లు లేదా పదిలక్షల రూపాయలు విలువగల భూమికి సంబంధించిన ఒరిజినల్ పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని పాటసమయమునందు సమర్పించవలెను. ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.

సదా శ్రీస్వామివారి సేవలో...

అమలాపురం, సం/- యర్రా వెంకటేశ్వరరావు

తేది:15-07-2025. కార్యనిర్వహణాధికారి

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన

మండపేట, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల విధానంపై ప్రతి ఒక్క రికి అవగాహన ఉండాలని పాఠశాల స్థాయి నుంచే తెలుసుకోవడం ద్వారా ఓటు హక్కు వచ్చిన తరవాత బాధ్యతలను మరింత మెరుగ్గా నిర్వర్తించగలమని ఎంఈవోలు నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి అన్నారు. ఎంపీఎస్ పాఠశాల, కళాశాలల్లో మంగళ వారం నిర్వ హించిన క్యాంపస్ ఎన్నికల కార్యక్రమంలో వారు మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి ఎంతో మంది నాయకత్వ లక్ష ణాలు అలవరచుకుని దేశంలో గుర్తింపుపొందిన పెద్ద నాయకులయ్యారని విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో విజేతలైన విద్యార్థులను అభినందించారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

మండపేట: ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఈనెల 16 నుంచి 25 వరకు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు తెలి పారు. 2వ వార్డు సచివాలయం, శ్రీరామాహిందూ మున్సిపల్ పాఠ శాల, 14వ సచివాలయం, సత్యశ్రీరోడ్డు, ఈనెల 22 నుంచి 25 వరకు 4వ వార్డు సచివాలయం బురుగుంటచెరువు, గోల్డు మార్కెట్, మున్సిపల్‌దుకాణ సముదాయం, 7వవార్డు సచివాలయం వల్లూరివారివీధి, కచేరిచావిడిలో శిబిరాలు ఉంటాయన్నారు.

నేడు డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

మండపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 11 గంటలకు 'ఈనాడు' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించనున్నారు. మండపేట సీఐ దారం సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.కె. వి. శ్రీనివాసరావు, అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు.

దొంగల చూపు.. ఇందిరమ్మకాలనీ వైపు

వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న స్థానికులు

చెల్లాచెదురుగా పడేసిన సామాన్లు

ద్వారపూడి, న్యూస్‌టుడే: వరుస చోరీలతో శివారు ప్రాంతాల వారు బెంబేలెత్తుతు న్నారు. పట్టణంతో పాటు మండల శివారు గ్రామాల్లో చోరీల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకొని గుర్తుతెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించి నగదు, సొత్తు దోచుకుంటు న్నారు. గతంలో సంపన్నులు ఎక్కువగా నివసించిన ప్రాంతా ల్లోనే చోరీలు జరిగేవి. ప్రస్తుతం జల్సాలు, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న యువకులు పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్లపై దృష్టి సారిస్తున్నారు. పిల్లల చదువులు, బ్యాంకు, డ్వాక్రా రుణాల చెల్లింపులకు నగదు సమకూర్చుకుంటున్నవారి కష్టా ర్జితాన్ని దోచుకుంటున్నారు. పోలీసులు కేసులు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినా దొంగల నుంచి నగదు రిక వరీ అంతంతమాత్రంగా ఉండటంతో పేదల కష్టాలు మళ్లీ మొదటికి వస్తున్నాయి.

రోజూ రెక్కీ..

ఇందిరమ్మకాలనీలో గుర్తుతెలి యని వ్యక్తులు దాదాపు రోజూ రెక్కీ నిర్వహిస్తున్నారు. తాళంవే సిన ఇళ్లను ఎంచుకుంటున్నారు. రాత్రి సమయంలో కొందరు, పగలే మరికొందరు వాటిని పగు లగొట్టి అందినంతా దోచుకుపోతు న్నారు. మధ్య తరగతి వర్గాలకి చెందిన వారి ఇళ్లు కావడంతో చిన్న మొత్తాల్లోనే నగదు దోచు కోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ఎక్కువ మంది ముందుకు రావడంలేదు.

కాలనీలోని ఓ ఇంటిలో తాళాలు పగలగొట్టిన బీరువా

మండపేటలో ఇలా..

మండపేట మండలం ద్వారపూడి ఇందిర మ్మకాలనీ, వేములపల్లి శివారు ప్రాంతం, ఇప్పనపాడు, తాపేశ్వరం, ఏడిద పరిధిలో ఇటీవల కాలంలో ఎక్కువగా చోరీలు జరుగు తున్నాయి. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకుని ఆయా ఇళ్లలో ఆభరణాలు, నగ దును ఎత్తుకుపోతున్నారు. ద్వారపూడి ఇంది రమ్మ కాలనీలో నిత్యం చోరీలు జరుగుతున్నా యని స్థానికులు చెబుతున్నారు. రోజుకూలి పనులకు వెళ్లేవారు ఎక్కువగా ఉండటంతో తాళం వేసి వారు వెళ్లడంతో పట్టపగలే దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ తరహా చోరీలపై ఫిర్యాదు చేసే ధైర్యంలేక చాలామంది పోలీసు స్టేషన్‌కు వెళ్లడం లేదు. అయితే పోలీ సుల లెక్కల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి మండపేట గ్రామీణ పరిధిలో 13 చోరీ కేసులు నమోదవ్వగా రూ.16.6 లక్షలు విలు వైన సొత్తు అపహరణకు గురైంది. ఇందులో రూ.1.7 లక్షల విలువైన సొత్తు రికవరీ చేసి నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు.

నెల రోజుల్లో 6 ఇళ్లలో..

నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మకాలనీ లోని 88, 119, 134, 172, 229, 881 నంబర్ల ఇళ్లలో చోరీలు జరిగినట్లు ఆయా ఇంటి యజ మానులు పేర్కొంటున్నారు. తక్కువ మొత్తంలో నగదు పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

గస్తీ ఏర్పాట్లు చేశాం..

ద్వారపూడి ఇందిరమ్మకాల నీకి సంబంధించి రెండు కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాం. రాత్రితో పాటు పగటి వేళలో కూడా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. ఎవరి కైనా ఎలాంటి ఇబ్బందికలిగినా మా దృష్టికి తీసుకునివస్తే తగిన చర్యలు తీసుకుంటాం. చోరీలను పూర్తిగా అరికడతాం.

- పీతల దొరరాజు, రూరల్ సీఐ, మండపేట

శాకంబరిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక వల్లూరివారివీధిలోని శ్రీకన్యకాపర మేశ్వరి అమ్మవారిని మంగళవారం సాయంత్రం శాకంబరిగా అలంక రించారు. అమ్మవారిని 150 కిలోల కూరగాయలతో అలంకరించామని ఆలయ దర్మకర్త సంకా రంగా తెలి పారు. ఈ సందర్భంగా అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేశారు.

అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

మండపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మండపేట, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తోందని ఎస్‌ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం 12, 13, 14, 15 వార్డుల్లో ఆయన ఇంటింటా పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిల్లి గణేశ్వర రావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న మంత్రి సుభాష్

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

రామచంద్రపురం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ పేర్కొన్నారు. పట్టణంలోని 12, 13, 14 వార్డుల్లో కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. రాష్ట్రం అభివృద్ధివైపు దూసుకెళ్తోందని చెబుతూ కరపత్రాలు పంపిణీచేశారు.

పామర్రు: కూటమి ప్రభుత్వ ఏడాది పాల నలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయ వంతంగా అమలుచేసిందని, అందరి మన్న నలు పొందిందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని మసకపల్లి, భట్లపా లిక గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటా కూటమి పాలనపై మీ అభిప్రాయాలు కచ్చితంగా చెప్పండి.. అని కోరుతూ కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో నాయకులు శివ, రమేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉన్నారు..

ద్రాక్షారామ: కూటమి పాలనలో ప్రజలు సంతో షంగా ఉన్నారని తెదేపా సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. మంగళవారం ద్రాక్షారామ వాసవీకన్య కాపరమేశ్వరి కల్యాణ మండపంలో నియోజక వర్గం పరిశీలకుడు కాకినాడ రామారావు అధ్యక్ష తన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావే శంలో ఆయన మాట్లాడారు.

రైతు పురోభివృద్ధే సహకార సంఘం లక్ష్యం

కాజులూరు, న్యూస్‌టుడే: రైతుల పురోభివృద్ధే సహకార సంఘం లక్ష్య మని ఆర్యవటం సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కోట తాతబ్బాయి అన్నారు. మంగళవారం సంఘం భవనంలో ఆయన ప్రమాణం స్వీకారం చేశారు. సభ్యులుగా ఎంపికైన తలాటం సత్తిరాజు, శాఖా పట్టాభిరామయ్యతో కలిసి మాట్లాడారు. గ్రామాల్లో రైతుల సంక్షే మానికి సంఘాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. గతంతో పోల్చితే కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డేగల వెంకటసతీష్, సిరిపురం నీటి సంఘం కార్య వర్గ సభ్యులు పేపకాయల నారాయణరావు, సనపాల ధనరాజు, తాడి రామారెడ్డి, జెక్కన రాజేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షుడికి అభినందన

మండపేట: మండపేట వల్లూరి అప్పారావు ప్రాథమిక వ్యవసాయ సహ కార పరపతి సంఘం అధ్యక్షుడిగా రెండోసారి ఛైర్మన్‌గా ఎంపికైన కుక్కల రామారావును బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు అభినందిం చారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో రామారావును పూలమా లలు, శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయ కులు దూలి జయరాజు, కోన సత్యనారాయణ, వీరమల్లు శ్రీనివాస్, షరీఫ్, జొన్నపల్లి సూర్యారావు, మందపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కూర్మాపురం ఛైర్‌పర్సన్‌గా సూర్యకుమారి

రాయవరం: కూర్మాపురం వట్టికూటి శేషమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా వట్టికూటి సూర్యకుమారి, సభ్యులుగా గుణ్ణం సత్యజానకీ రాంబాబు, కడలి వీర్రాజు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (కూర్మాపురం అబ్బు) మాట్లాడుతూ రైతులకు అండగా నిలవాలని, సంఘం అభివృద్ధికి కార్యవర్గం కృషి చేయాలని కోరారు.

ఆపరేషన్ క్యాంపస్ జోన్ తనిఖీలు

బాపూజీ మున్సిపల్ పాఠశాల సమీపంలోని దుకాణ వివరాలు నమోదు చేయిస్తున్న శిక్షణ డీఎస్పీ దీప్తి

మండపేట, న్యూస్‌టుడే: ఆపరేషన్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల సమీపంలోని పొగాకు ఉత్పత్తులు విక్రయించే దుకాణాలను రామచంద్రపురం శిక్షణ డీఎస్పీ దీప్తి తనిఖీచే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్‌కు మాదకద్రవ్యాలు అవరో ధంగా మారాయన్నారు. విద్యార్థి దశలో వ్యసనా లకు బానిస కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యా సంస్థల సమీపంలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి ఉత్పత్తులు విక్రయించడంపై నిషేధం ఉందని, నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుళ్లు రాంబాబు, మహేష్, విమెన్ కానిస్టేబుల్ దుర్గ, సిబ్బంది పాల్గొన్నారు.

శక్తి యాప్‌ని సద్వినియోగం చేసుకోండి..

పామర్రు: మహిళలు, విద్యార్థినులపై లైంగికదా డులు, వేధింపులు, గృహహింస తదితరాలను సమర్థంగా ఎదుర్కోవడానికి శక్తి యాప్ ఎంతో సహకరిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకో వాలని శిక్షణ డీఎస్పీ ప్రదీప్తి కోరారు. పామర్రు లోని జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మంగళవారం నిర్వహించిన అవ గాహన సదస్సులో శక్తి యాప్‌ను ఎలా వినియో గించుకోవాలో ప్రత్యక్షంగా చూపుతూ ఆమె అవ గాహన కల్పించారు. పిల్లలపై జరిగే లైంగిక దాడులు, గుడ్, బ్యాడ్‌టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్సై షేక్ జానీబాషా, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం చుండ్రు వీవీఎస్ చౌదరి కళాశాల, పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యా యినులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మార్జిన్ లైను ఏర్పాటు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన కేపీరో డ్డులో రూ.5 లక్షల వ్యయంతో రేడియం పెయింట్ మార్జిన్ ఏర్పాటుచేసే పనులు ప్రారంభించారు. ట్రాఫిక్ పెరగడంతో వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్డుపై నిలుపు తున్నారు. దీనివల్ల నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలు గుతోంది. మరోపక్క తోపుడుబండ్ల వ్యాపారులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పెరిగిపోవడంతో కొనుగోలు చేసేందుకు వచ్చే వారి వాహనాలతో తరచుగా ట్రాఫిక్‌కు అంతరాయం కలు గుతోంది. ఈ నేపథ్యంలో మార్జిన్ ఏర్పాటు చేయడం ద్వారా ఆ లైను దాటకుండా వాహనాలను నిలిపేలా పర్య వేక్షణకు పోలీసులకు అవకాశం ఉంటుంది.

సౌరశక్తితో ఎన్నో ఉపయోగాలు

మండపేట, న్యూస్‌టుడే: సౌరశక్తితో ఎన్నో ఉపయోగాలున్నాయని, ప్రతి ఒక్కరూ సూర్యఘర్ పథకాన్ని సద్విని యోగం చేసుకో వాలని విద్యుత్ శాఖ ఈఈ కె.రత్నాలరావు కోరారు. మంగ ళవారం మున్సిపల్ కార్యాలయంలో పథ కంపై ఆయన అధికారులు, సిబ్బం దికి అవగాహన కల్పించారు. అధిక విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమ నంతో పాటు మేలు జరుగుతుంద న్నారు. డీఈఈ సీహెచ్‌శ్రీధర్ మాట్లాడుతూ రాయితీలు, ఎలా పొందాలనే అంశాలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, అధికారులు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకంపై వివరిస్తున్న ఈఈ రత్నాలరావు

తండ్రి అదృశ్యంపై కుమారుడి ఫిర్యాదు

ద్రాక్షారామ: ఈనెల 7వ తేదీ నుంచి తండ్రి తోట వెంకట్రావు కనిపించడంలేదని కుమారుడు శ్రీనివాస్ ద్రాక్షారామ పోలీసు లకు ఫిర్యాదుచేశారు. ఆరోజు తాడేపల్లిగూడెం వెళుతున్నట్లు చెప్పారని అనంతరం రెండు రోజుల తరువాత తిరుపతిలో ఉన్నట్లు మరో వ్యక్తి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని వివ రించారు. అప్పటి నుంచి ఆయన నుంచి సమాచారం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ద్రాక్షారామ అదనపు ఎస్సై భుజం గరావు మంగళవారం అదృశ్యం కేసు నమోదుచేశారు.

అత్త, చిన్నత్త దాడిచేశారని మహిళ..

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: అత్త, చిన్నత్త తనపై దాడిచే శారని వెలంపాలేనికి చెందిన మందపల్లి చంద్రశీల మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాళ్లరేవు మండలం జార్జిపేటకు చెందిన నానితో ఆమెకు ఏడాది క్రితం వివాహమైంది. అత్త సుశీల కొంతకాలంగా తనపై లేనిపోని మాటలు చెబుతూ తన భర్తతో గొడవపెడుతు న్నారని, తాను అమ్మగారి ఇంట్లో ఉండగా అత్త సుశీల, చిన్నత్త జ్యోతి వచ్చి తనపై దాడిచేశారని పోలీసులను ఆశ్రయించారు. గాయాలతో చికిత్స నిమిత్తం రామచం ద్రపురం ఏరియా ఆసుపత్రిలో చేరినట్టు వివరించారు. ఆసుపత్రి నుంచి అందిన సమాచారంతో ద్రాక్షారామ అద నపు ఎస్సై భుజంగరావు కేసు నమోదు చేశారు.

పంటకాలువపై ఆక్రమణల తొలగింపునకు మార్కింగు

ద్రాక్షారామ: ద్రాక్షారామ ప్రధాన రహదారి పొడవునా ఏళ్లుగా ఆక్రమణల చెరలో చిక్కిన పంటకాలువకు విముక్తి కల్పించనున్నారు. అన్నాయిపేట విజయ థియేటరు నుంచి ద్రాక్షారామ యానాం కూడలి వరకు పంటకా లువపై ఆక్రమణలు తొలగించేందుకు మంగ ళవారం నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో మండల, పంచాయతీ సర్వేయర్లు సంయు క్తంగా మార్కింగ్ చేశారు. ద్రాక్షారామ మార్కెట్‌ను ఆనుకుని ఉన్న పంటకాలువను వ్యాపారులు ఆక్రమించుకుని కట్టడాలు నిర్మిం చడంతో సాగునీరు పంటలకు అందడం లేదని ఇటీవల సర్పంచి కొత్తపల్లి అరుణ కలెక్టర్‌కు ఫిర్యాదుచేయగా ఆర్డీవో డి.అఖిల కాలువను పరిశీలించారు. ఈనేపథ్యంలో ఆక్రమణలను గుర్తిస్తూ మార్కింగ్ ఇచ్చారు. సర్పంచి అరుణ, నీటి పారుదల శాఖ ఏఈ సుజాత, సర్వేయర్లు పాల్గొన్నారు.

యువ నైపుణ్యాల దినోత్సవం

విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న హెచ్‌ఎం హేమలత

ద్వారపూడి, న్యూస్‌టుడే: తాపేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్ర మంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వై.హేమలత, ఉపాధ్యాయులు వాడ్రేవు శ్రీనివాస్, గని రాజు, సీతారత్నం, జయకుమారి, ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ద్రాక్షారామ, పామర్రు, రాయవరం, ద్వారపూడి: రామచంద్ర పురం, మండపేట, రాయవరం, కె.గంగవరం మండ లాల్లోని పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం రాష్ట్రస్థాయి స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ శాఖ నుంచి నరసన్నపేట ఏడీ ఎల్.వి. మధు, విజిలెన్సు, ఎన్‌ఫోర్సుమెంటు శాఖ నుంచి డీవీ వీసతీష్‌కుమార్, ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ సంయుక్తంగా తనిఖీల్లో పాల్గొన్నారు. దుకాణాల్లో సరకు నిల్వలు, రికార్డులు పరిశీలించారు. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచవద్దని డీలర్లను హెచ్చరించారు. కొను గోలుదారుల నుంచి ఈపోస్ యంత్రంపై వేలిముద్ర కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. ఏ జిల్లాకు కేటాయించిన సరకును ఆ జిల్లాలోనే విక్రయిం చాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏడీ టీవీఆర్ మణిదీప్, గంగవరం ఏవో సద్గురుమూర్తి, ఏఈవో ప్రేమ్‌కుమార్, హేమంత్ పాల్గొన్నారు.

● రాయవరం మండలం పసలపూడిలోని ప్రైవేటు ఎరువుల దుకాణంలో తనిఖీలు చేసి నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలని ఏడీ ఎల్వీమధు (శ్రీకాకుళం), విజిలెన్స్ సీఐ డీవీసతీష్‌కుమార్ చెప్పారు. కృత్రిమ కొరత సృష్టించకుండా చేపట్టిన చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వివ రించారు. ఏడీ కె.రమేష్, ఏవోలు రమేష్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ: దుకాణంలో నిల్వలను తనిఖీచేస్తున్న అధికారులు

(c) eenadu

అంబులెన్స్‌లా ఆర్టీసీ బస్సు

కండక్టర్ ప్రాణాలు కాపాడేందుకు డ్రైవర్ చొరవ | బస్సులోనే జీజీహెచ్‌కు తరలింపు

జీజీహెచ్ ఆవరణలో కండక్టర్‌ను తీసుకొచ్చిన బస్సు ఇదే

రాజమహేంద్రవరం వైద్యం: తీవ్ర అస్వస్థతకు గురై విలవిల్లాడుతున్న కండక్టర్ ప్రాణాలు కాపాడే క్రమంలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ అంబులెన్స్ పైలట్ అవతారమెత్తారు.. బస్సే అంబులెన్స్‌గా మారి కండక్టర్‌ను జీజీహెచ్‌కు సకాలంలో తరలించడంతో ప్రాణాలు గట్టెక్కాయి. కొవ్వూరుకు చెందిన గణేష్‌బాబు రాజమహేంద్రవరం డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్నారు. మంగళవారం పురుషోత్తపట్నం-రాజమహేంద్రవరం షటిల్ సర్వీసులో పొరుగుసేవల డ్రైవర్ కుమార్‌తో కలిసి విధుల్లో ఉన్నారు. బస్సు నగరంలోకి వచ్చేసరికి ఒక్కసారిగా ఛాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన డ్రైవర్ కుమార్ ఆర్టీసీ అధికారులకు సమాచారమిచ్చారు. అంబులెన్సు, ఇతర వాహనాల కోసం వేచి చూడకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని వారు అప్రమత్తం చేయడంతో ఆయన ఆర్టీసీ బస్సును నేరుగా జీజీహెచ్‌లో రాత్రి తొమ్మిది గంటలకు తీసుకొచ్చారు. బస్సు నేరుగా ఆసుపత్రిలోకి రావడంతో అందరూ ఏం జరుగుతుందోనని గందరగోళంలో ఉండగా డ్రైవర్ బస్సు దిగి స్ట్రెచర్‌పై కండక్టర్‌ను వైద్యుడి వద్దకు తరలించారు. వెంటనే ఈసీజీ, ఇతర పరీక్షలు చేసి చికిత్స చేశారు. కండక్టర్ గణేష్‌బాబు కోలుకుంటున్నారని, ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

చికిత్స పొందుతున్న కండక్టర్ గణేష్‌బాబు

అడ్డగోలుగా తవ్వేశారు..!

వైకాపా హయాంలో యథేచ్ఛగా సాగిన దందా

ఈనాడు, రాజమహేంద్రవరం: వైకాపా జమానాలో దోచుకోవడమే లక్ష్యంగా విధివిధానాలు, నిబంధనలు పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు చేశారు. తమకు నచ్చిన సంస్థలను గుత్తేదార్లుగా నియమించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ జమానాలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు చేయడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. గత ప్రభుత్వ అయిదేళ్ల కాలంలో జేపీ వెంచర్స్ ఆధ్వర్యంలో తవ్వకాలు చేయగా, జిల్లా పరిధిలోని 14 ప్రాంతాల్లో 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వినట్లు నిర్ధారించారు. ఈ మేరకు ఏపీ స్టేట్ అప్లికేషన్ సెంటర్ (ఏపీసాక్) నివేదిక ఇచ్చింది. ప్రధానంగా కడియం, సీతానగరం, కొవ్వూరు, నిడదవోలు, పెరవలి మండలాల్లో తవ్వకాలు చేసినట్లు నిర్ధారించారు. దీనికి సంబంధించి ఇప్పటికే సంబంధిత సంస్థకు భూగర్భ గనుల శాఖ నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

కదలని యంత్రాంగం

ఇసుక తవ్వకాల విషయంలో ఓ అధికారిణి పెద్ద ఎత్తున లబ్ధి పొందారన్న ఆరోపణలు ఉన్నాయి. జలవనరుల శాఖ అధికారులు అయితే కళ్లెదుటే డ్రెడ్జింగ్ చేసి ఇసుక తరలిస్తున్నా.. అనుమతులున్నాయని అడ్డగోలుగా బుకాయించి అక్రమార్కులకు వత్తాసు పలికారు. భూగర్భ గనుల శాఖ అధికారులు సైతం తవ్వకాలతో మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరించారు.

చర్యలకు రంగం సిద్ధం..

గత ప్రభుత్వ హయాంలో నదీ పరివాహక, ఎన్‌జీటీ, పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కి ఇసుక తవ్వకాలు చేసిన సంస్థతోపాటు, అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైనంపై కూటమి ప్రభుత్వం చర్యలకు రంగం సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా భూగర్భగనుల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

కాతేరు వద్ద ఇసుక తవ్వకాలు (పాతచిత్రం)

శాంతించిన గోదారమ్మ

ధవళేశ్వరం: గత కొద్దిరోజులుగా ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వరదనీరు వచ్చి చేరుతుండటంతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి నీటిమట్టం మంగళవారం సాధారణ స్థాయికి చేరుకుంది. 1,59,742 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు 5000, 2600, 6800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.70 అడుగులకు చేరుకుంది.

రద్దీపైనే దృష్టి..!

పుష్కర ఏర్పాట్లపై మొదలైన కసరత్తు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

రానున్న పుష్కరాలకు యాత్రికుల రద్దీ నియంత్రణపైనే యంత్రాంగం దృష్టి సారిస్తోంది. గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి పకడ్బందీగా రద్దీ నియంత్రణ చేపట్టాలని నిర్ణయించింది. యాత్రికులు ఘాట్ వద్దకు చేరుకున్నది మొదలు తిరిగి గమ్యం చేరే వరకు పూర్తి స్థాయిలో నిఘాతో కూడిన వ్యవస్థ అమల్లోకి తీసుకురావాలని కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర నిఘా సంస్థ పుష్కర ఏర్పాట్లపై నివేదిక కోరింది. ముఖ్యంగా రద్దీ నియంత్రణకు ముందస్తుగా చేపడుతున్న ఏర్పాట్లపై వివరాలు ఇవ్వాలని పేర్కొంది. ఎంత మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా ఇక్కడ ఉన్న పరిస్థితులు, చేపట్టాల్సిన పనులపై కూడా సమాచారం తెలియజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

నిరంతర నిఘా..

పుష్కరాలకు వచ్చే యాత్రికులపై నిరంతర నిఘా కొనసాగుతుంది. దీనికోసం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. కుంభమేళాలో ఇదే విధానం అమలు చేశారు. ఏఐ టెక్నాలజీ కలిగిన కెమెరాలను ఘాట్లపై ఏర్పాటు చేస్తారు. వాటికి ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిఘా నియంత్రణ కొనసాగుతుంది.

అంచనాలు ఇలా..

❖ పుష్కరాలకు వచ్చే భక్తులు అంచనా: 8 కోట్లు ❖ ఒక రోజుకు వచ్చే యాత్రికులు: 65 లక్షల మంది ❖ స్నానానికి అనుమతి: ఉదయం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు (మొత్తం సమయం 18 గంటలు) ❖ ఒక గంటకు స్నానాలు చేసే భక్తులు: 3.6 లక్షల మంది ❖ ఒక్కొక్కరికి ఘాట్ వద్ద కేటాయించే సమయం: 15 నిమిషాలు

ఘాట్ల వద్ద పరిస్థితిని ఏఐ ముందుగానే పసిగట్టి కంట్రోల్ రూమ్‌కు చేరవేస్తుంది. అనుబంధంగా రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులకు సమాచారాన్ని చేరవేస్తుంది. దీన్ని అమలు చేసే ప్రక్రియలో ఘాట్ల వద్ద 136 అధునాతన ఏఐ టెక్నాలజీ కలిగిన కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ఘాట్ల వద్ద ప్రతీ స్క్వేర్ మీటరుకు నలుగురు భక్తులు పట్టే విధంగా నిర్ణయించారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు వద్ద ప్రధాన స్నాన ఘాట్‌లను 60 వరకు గుర్తించారు. ఇక్కడ ఏఐ టెక్నాలజీతో కూడిన పోల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. 365 డిగ్రీల్లో పని చేసే ఈ పోల్స్ మొత్తం వ్యవస్థను నడిపిస్తాయి. అన్ని కోణాల్లో పరిస్థితిని అంచనా వేసి ముందుగా సమాచారాన్ని సేకరిస్తాయి. ప్రత్యేకంగా వీటి కోసం రెండు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

గత పుష్కరాల్లో ఘాట్ వద్ద భక్తులు

BANK OFFICERS CLERKS
RRB / SSC
For All Competitive Exams
This Coaching is also useful for TCS-NQT (AN ONLINE EXAM FOR CORPORATE COMPANIES IN INDIA)
♦ Daily Mock Tests ♦ Topic Wise Tests
♦ Complete Explanation ♦ Doubts Clarification
Long term batch : 21.07.2025
ADITYA College of Competitive Exams
KAKINADA 99639 76661 95428 76662

ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలు!

చాపకింద నీరులా క్యాన్సర్ కేసులు

రాజమహేంద్రవరం వైద్యం: మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు.. వ్యసనాలు తదితర కారణాలతో ఉమ్మడి జిల్లాల్లో క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీనిని త్వరగా గుర్తిస్తే మెరుగైన చికిత్స ద్వారా జీవితాలను నిలబెట్టొచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నా అవగాహన లేమి, ఖర్చుతో కూడుకున్న పని అనుకుని ముందస్తు పరీక్షలకు ఎవరూ చొరవ చూపడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఎన్‌సీడీ 3.0(అసంక్రమిత వ్యాధులు) సర్వే చేపడుతోంది. వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేస్తున్నారు.

రాజానగరం: పల్లకడియంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

70 శాతానికి పైగా మహిళల్లోనే..

తూర్పుగోదావరి జిల్లాలో 931 క్యాన్సర్ కేసులు ఉన్నాయంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు. 70 శాతానికి పైగా మహిళలే క్యాన్సర్ బాధితులు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఎన్‌సీడీ సర్వేలో కొత్తగా 189 మందికి క్యాన్సర్ లక్షణాలున్న సిబ్బంది గుర్తించి రాజమహేంద్రవరం జీజీహెచ్‌లోని ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్‌కు రిఫర్ చేశారు. వీరిలో 92 మంది మాత్రమే ఆసుపత్రికి రాగా మిగిలిన వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లినట్లు సమాచారం.

అందుబాటులో వైద్యం

ఉమ్మడి జిల్లాలో నోటి, గొంతు, రొమ్ము, థైరాయిడ్, సంబంధిత క్యాన్సర్ కేసులు అధికంగా వస్తున్నాయి. రాజమహేంద్రవరం, కాకినాడ జీజీహెచ్‌ల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉంది. శస్త్రచికిత్సలు సైతం జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీ వైద్యులున్నారు. ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ నడుస్తోంది. క్యాన్సర్ ఓపీ నెలకు 300 వరకు ఉంటోంది. ఇందులో 100 వరకు కొత్త కేసులే ఉంటుండడం గమనార్హం. ఈ విభాగం ఇటీవలే ప్రారంభమైనా ఇప్పటికే 80 వరకు శస్త్రచికిత్సలు జరిగాయి. మ్యామోగ్రఫీ స్కాన్ సైతం పొరుగుసేవల ప్రాతిపదికన జరుగుతోంది.

ఈ లక్షణాలు గమనించాలి..

◗ శరీరంపై కాయ మాదిరి వస్తే గమనించుకోవాలి. ◗ ఏదైనా మింగలేకపోవడం, దగ్గు తగ్గకపోవడం ఉంటే పరీక్షలు చేయించుకోవాలి. ◗ తీవ్ర రక్తహీనత, ఒకేసారి బరువు తగ్గినా, చర్మం రంగు మారినా పరిశీలన చేసుకోవాలి.

'ఉమ్మడి జిల్లాలో మూడు రకాల క్యాన్సర్ లక్షణాలున్న కేసులు పెరుగుతున్నాయి. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలున్న వారు ఎక్కువగా ఓపీకి వస్తున్నారు. చాలా మంది వ్యాధి ముదిరిన తరువాతే ఆసుపత్రులకు వస్తున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా కొన్ని క్యాన్సర్ చికిత్సలకు ప్రభుత్వం ఉచితంగా సేవలందిస్తుంది.' అని రాజమహేంద్రవరంలోని జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆంకాలజిస్టు సమీరజా అన్నారు.

జిల్లాలో కేసులు: నోటి క్యాన్సర్: 174 రొమ్ము: 452 సర్వైకల్: 305

ఆరు నెలలు.. పడవలోనే రాకపోకలు

సీతానగరం: సాధారణంగా ఎవరికైనా కార్లు, ద్విచక్రవాహనాలు సొంతంగా ఉంటాయి. కానీ ఆ ఊళ్లో ప్రజలకు రెండు పడవలున్నాయి. వాటిపైనే ఆరునెలల పాటు బయటకు వస్తారు. సీతానగరం మండలం ములకల్లంక గోదావరి నదీ గర్భంలో ఉంటుంది. ఏటా గోదావరి నదికి వచ్చే వరదల సమయంలో బయటకు రావాలంటే బొబ్బిల్లంకకు చేరి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు.

సుమారు 782 జనాభా ఉంటుంది. తొలుత పడవలు అద్దెకు పెట్టుకుని బయటకు వచ్చేవారు. ఆరునెలలు పాటు పడవలపైనే రావాల్సి ఉండడంతో అధిక మొత్తంలో అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో ఊరి పెద్దలంతా సమావేశమై ఆర్థిక పరిస్థితిని బట్టి ఇంటికి కొంత నగదు వేసుకుని సొంతంగానే పడవలు నడపాలని నిర్ణయించుకున్నారు. అలా రెండు పడవలు కొనుగోలు చేశారు. ఒక్కో పడవ నిర్వహణకు ఏటా రూ.2.5 లక్షల ఖర్చును గ్రామస్థులే చూసుకుంటారు. ఆ గ్రామానికి ఎవరొచ్చినా ఉచితంగానే పడవలపై ప్రయాణం చేయొచ్చు. వరద తగ్గిన తర్వాత మిగిలిన ఆరునెలలు నదీగర్భంలో తాత్కాలిక గ్రావెల్ రోడ్డు వేస్తారు

పత్రికా ప్రకటన

Sri Rajah Cock Shutt Aided UP School

రామచంద్రపురం, Dr.B.R. అంబేడ్కర్ కోనసీమ జిల్లా

G.O.Ms.No.1, 1994 ప్రకారం ప్రభుత్వం అనుమతించిన ఆదేశాల మేరకు క్రింది ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల రెగ్యులర్ పోస్టులకు ఆహ్వానించడమైనది. దరఖాస్తుదారులు వారి విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్సులు, పాస్‌పోర్టు సైజు ఫోటోతో పాటు జతచేసి క్రింది అడ్రసుకు పంపించవలెను. అభ్యర్థి సర్టిఫికెట్స్ వ్యక్తిగతంగాగానీ, పోస్టు ద్వారా పంపించవలెను.

S. No.	Name of Post	Number of Post to be filled	Qualification
1.	B.Ed. S.A.	1	B.Ed. Degree
2.	L.P.Hindi	1	M.A., Hindi
3.	S.G.T.	2	D.Ed.

27-7-2025 ఉదయం 9 గం॥ రాత పరీక్ష నిర్వహించబడును.
పరీక్ష కేంద్రం: రాజా కాక్ షట్ ఎయిడెడ్ యు.పి. స్కూల్ రామచంద్రపురం, Dr. B.R అంబేడ్కర్ కోనసీమ జిల్లా
చిరునామా: రాజా కాక్ షట్ ఎయిడెడ్ యు.పి. స్కూల్ రామచంద్రపురం, Dr. B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా.533 255
కరస్పాండెంట్: చీర్ల వెంకటరత్నం, M.Sc., B.Ed.
Ph: 93928 25999

పత్రికా ప్రకటన

CBM Simpson Memorial Aided UP School

సినిమా రోడ్డు, కాకినాడ

G.O.Ms.No.1, 1994 ప్రకారం ప్రభుత్వం అనుమతించిన ఆదేశాల మేరకు క్రింది ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి రెగ్యులర్ ఎయిడెడ్ పోస్టులలో పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దరఖాస్తుదారులు వారి విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్సులు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో పాటు జతచేసి పంపవలెను. అభ్యర్థి సర్టిఫికెట్ వ్యక్తిగతంగా గానీ, పోస్టు ద్వారా పంపించవలెను.

S. No.	Name of Post	Number of Post to be Filled	Qualification
1.	S.G.T.	01	D.Ed.
2.	Gr. II H.P.	01	M.A. Hindi

27-7-2025 తేదీన ఉదయం 9గం॥లకు రాతపరీక్ష నిర్వహించబడును.
పరీక్ష కేంద్రం: C.B.M. Simpson Memorial Aided U.P. School, Kakinada.
చిరునామా: The Correspondent, CBM Simpson Memorial Aided UP School, Cinema Road, Kakinada-533 001
కరస్పాండెంట్: చీర్ల వెంకటరత్నం, M.Sc., B.Ed.
Cell: 93928 25999

గాలి ఎక్కువైనా.. తక్కువైనా పేలతాయ్

వాహన టైర్లపై అవగాహన తప్పనిసరి

● పాలకొల్లుకు చెందిన బొండాల నరసింహాగుప్తా(51) భార్య వీర వెంకటలక్ష్మి ఈ నెల 3న కారులో రాజమహేంద్రవరం వెళుతుండగా రావులపాలెం మండలం ఈతకోట వద్ద టైరు పేలిన ప్రమాదంలో గుప్తా అక్కడికక్కడే మృతి చెందారు. ● ఈ ఏడాది జనవరి 25న కర్నూలు జిల్లా కోడుమూరులో లారీ టైరు పేలి కారును ఢీకొట్టగా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కారు ప్రయాణానికి చక్రాలు అత్యంత కీలకం. జాగ్రత్తగా చూసుకోవాలి. టైర్లు పేలకుండా ఉండేలా అవగాహన పెంచుకోవాలని రావులపాలెం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ **ఓలేటి శ్రీనివాస్** చెబుతున్నారు.

❖ కారు టైర్ల వివరాలు తెలిసి ఉండాలి. ప్రతి టైరుపై డీవీఎస్ కోడ్ ఉంటుంది. ఉదాహరణకు 32.25 ఉంటే 2025 సంవత్సరం, 32వ వారంలో తయారైనట్లు. వాటి జీవిత కాలం ఆరేళ్లు లేదా 50 వేల కి.మీ. మాత్రమే. 95 హెచ్ ఉంటే ఆ టైరు 690 కేజీల బరువు మోస్తుందని, హెచ్ అంటే 210 కి.మీ. వేగం, ఎస్ ఉంటే 160 కి.మీ. వేగంతో నడపవచ్చు. కానీ రవాణా శాఖ చట్టం ప్రకారం 100 కి.మీ. దాటి ప్రయాణం చేయకూడదు.

❖ టైరులో గాలి ఎక్కువగా ఉన్నా.. తక్కువగా ఉన్నా ప్రమాదమే. కంపెనీ మాన్యువల్ బుక్‌లో సూచించిన విధంగా నింపాలి. దూర ప్రయాణాల్లో పరిమితి కన్నా 1, 2 పాయింట్లు తక్కువ పట్టించాలి. రెండు గంటలకు ఒకసారి కొంత సేపు విశ్రాంతి ఇస్తే మేలు. ❖ గాలి తక్కువగా ఉండటం వల్ల రాపిడితో వేడి పెరుగుతుంది. 75 శాతం టైర్ల పేలుళ్లకు ఇదే కారణం. ❖ నైట్రోజన్ గాలి నింపడం వల్ల టైరు వేడెక్కడం తగ్గుతుంది. టైర్ల అరుగుదల చూసుకోవాలి.

ఈతకోట వద్ద కారు టైరు పేలడంతో జరిగిన రోడ్డు ప్రమాదం (పాతచిత్రం)

మంటలు రావడానికి కారణాలు ఇవే

కారులో విద్యుత్తు వైర్లు అరిగిపోవడం, ఎలుకలు కొరకడం ఒక కారణం. కారు కంపెనీ ఇచ్చిన వాటి కన్నా అధికంగా లైట్లు వేయకూడదు. రేడియేటర్ బ్లాక్ కావడం, ఇంజిన్‌పై ఆయిల్ పడటం వల్ల మంటలు చెలరేగే ప్రమాదం ఉంది. ఇంజిన్ ఓవర్ హీట్ కాకుండా చూసుకోవాలి. కారు ప్రయాణంలో రబ్బర్, ప్లాస్టిక్, మాడిన వాసన వస్తున్నా...పొగ వస్తున్నట్లు కనిపించినా వెంటనే వాహనం నిలిపేయాలి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలి: ఎంపీ

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం), కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో పెట్టుకుని రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని ఎంపీ పురందేశ్వరి దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సూచించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను మంగళవారం కలిసి తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రైల్వే సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలపై ఎంపీ చర్చించారు. రాజమహేంద్రవరం ప్రధాన రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరై ఆరు నెలలు కావస్తున్నా ఇంకా టెండర్లు పిలవలేదని, వెంటనే పిలిచి పనులు ప్రారంభించాలని, 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఇక్కడి రైల్వే స్టేషన్ అభివృద్ధి చేసి ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జీఎంను కోరారు. కరోనా వ్యాప్తికి ముందు రాజమహేంద్రవరం నుంచి తణుకు, భీమవరం, నరసాపురం వరకు ప్యాసింజర్ రైళ్లు నడిచేవని,కొవిడ్ కారణంగా నిలిపేసిన వీటిని పునరుద్ధరించాలని ఎంపీ కోరగా దీనిపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు. రెండు, మూడు రోజుల్లో టెండర్లు పిలిచి ప్రధాన రైల్వే స్టేషన్‌లో మొదటి దశ అభివృద్ధి పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

రైల్వే సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలపై దక్షిణ మధ్యరైల్వే అధికారులతో చర్చిస్తున్న పురందేశ్వరి

కొవ్వూరులో రైళ్లకు హాల్ట్ ఇవ్వాలి..

కొవిడ్‌కు ముందు వరకు కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో 18 రైళ్లు ఆగేవని, ప్రస్తుతం 8 రైళ్లు మాత్రమే ఆగుతున్నాయని ఎంపీ పురందేశ్వరి దక్షిణ మధ్య రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చెన్నై, తిరుపతి వెళ్లడానికి కూడా కొవ్వూరు స్టేషన్‌లో రైళ్లు ఆగడం లేదని, సింహాద్రి ఎక్స్‌ప్రెస్ కూడా ఆపడం లేదనే విషయాన్ని ప్రస్తావించారు. కొవ్వూరు-భద్రాచలం రైల్వే ప్రాజెక్టు 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉండడం, సర్వే జరిగినప్పటికీ పనులు పూర్తవ్వకపోవడాన్ని ఆమె ప్రస్తావించారు. రాష్ట్రప్రభుత్వం 50 శాతం వాటా ఇవ్వాల్సి ఉందని, తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం వల్ల సత్తుపల్లి వరకు పనులు చేశామని, ఏపీ ప్రభుత్వం కూడా వాటా నిధులు ఇస్తే పూర్తి చేస్తామని జీఎం వివరణ ఇచ్చారు.

రైతుల అభ్యంతరాలకు పరిష్కారం చూపాలి: కలెక్టర్

నిడదవోలు: నిడదవోలు ఆర్వోబీ నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో రైతులు వెల్లడిస్తున్న అభ్యంతరాలకు సహేతుకమైన పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. ఈనెల 15న 'వారలా.. వీరిలా' శీర్షికన 'ఈనాడు'లో సాగునీటి సమస్యలపై కథనం ప్రచురితం అయ్యింది. దీనిపై స్పందించిన కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం నిడదవోలు వద్ద పశ్చిమడెల్టా ప్రధాన కాలువలో జరుగుతున్న ఆర్వోబీ నిర్మాణ పనుల ప్రాంతాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఆర్వోబీ నిర్మాణ పనుల నేపథ్యంలో పంట పొలాలు ముంపునకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిపుణుల కమిటీ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రైతులకు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రతిపాదించిన అంశాలపై నివేదిక అందజేయాలన్నారు. పనుల కారణంగా కాలువలో మట్టి పేరుకుపోయి ప్రవాహ దిశ మారి ఎగువున ముంపునకు గురవుతాయని, దిగువున సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. పశ్చిమడెల్టా ప్రధానకాలువలో ఉన్న మట్టిని తొలగించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, ర.భ.శాఖ ఈఈ రూప్‌కుమార్, డీఈ బి.వెంకటరమణ, నిడదవోలు, చాగల్లు తహసీల్దార్లు బి.నాగరాజు నాయక్, ఎం.మెరికమ్మ ఉన్నారు.

ఆర్వోబీ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ఈనాడు కథనానికి స్పందన

సార్వా సాగుకి సెగలు..!

నైరుతిలోనూ లోటు వర్షపాతం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభంలో కురిసిన వర్షాలకు అన్నదాత మురిశాడు. ఆ తర్వాత వానలు ముఖం చాటేయడంతో ఆవేదన చెందుతున్నాడు. ఇటీవల కురిసిన ఆడపాదడపా వర్షాలకు నారుమడులు కట్టి నాట్లు వేసినా ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వర్షాలు లేక వేడి, ఉక్కబోత, పొడిగాలుల తీవ్రతకు సార్వా సాగు నత్తనడకన సాగుతోంది. పడమర దిశగా పొడిగాలులు వీస్తుండటంతో వాతావరణం మరింత వేడెక్కి పంట చేలు నెర్రెలు తీస్తున్నాయి. జిల్లా మొత్తం 76,941 హెక్టార్లలో వరిసాగవుతుందని, దీనికి 3,848 హెక్టార్లలో వరినారుమడులు కట్టాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. 3,535 హెక్టార్లలో నారుమడులు కట్టారు. జులైలో నాట్లు వేసే సమయానికి సరైన వర్షపాతం నమోదు కాలేదు.

సార్వా సాగు వివరాలు (హెక్టార్లల్లో)

- నేరుగా విత్తనాలు విత్తినవి: 1,195
- ఎస్ఎంఎస్ఆర్ఐ పద్ధతి: 361
- డ్రమ్‌సీడర్: 361
- సాధారణ పద్ధతిలో నాట్లు: 20,465
- వరుసల క్రమంలో నాట్లు: 15,733.6
- ఇప్పటి వరకు మొత్తం నాట్లు: 37,819.6

తాళ్లపూడిలో ఎండ, పడమర గాలుల తీవ్రతకు నాట్లు వేసిన పొలంలో నెరలు

నీరు ఇంకిపోతూ..

మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు గోదావరి నిండుకుండలా మారింది. కాలువల ద్వారా నీరు పారుతున్నా, సరైన వర్షాలు లేక సార్వా సాగు ఆశాజనకంగా లేదు. ఎండ తీవ్రత, పొడి గాలులు వీస్తుండటంతో దమ్ము చేసిన పొలాల్లో నీరు ఇంకిపోతోంది. ఒకసారి నీరు పారిస్తే వారం రోజుల పాటు అవసరం ఉండేది కానీ, ప్రస్తుతం రెండో రోజే నీరు ఇంకిపోతోందని అన్నదాతలు అంటున్నారు. కాలువ నీరు, మోటారుబోరు బావుల నీరు పారించిన ఫలితం ఉండటం లేదని చెబుతున్నారు. గత ఏడాది జూన్‌లో 198.3 మి.మీ వర్షపాతం నమోదైతే ఈ ఏడాది 144.4మి.మీ మాత్రమే నమోదైంది. లోటు 53.9 మి.మీ కనిపించింది. గత ఏడాది జులై నెలలో 374.7మి.మీ వర్షపాతం ఉంటే ఈ ఏడాది జులై 15 నాటికి 26.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ నెలాఖరికి ఇంకా 348.5మి.మీ వర్షపాతం నమోదు కావాల్సిఉంది. జిల్లావ్యాపంగా 37,819 హెక్టార్లలో వరినాట్లు వేశారు.

శ్రద్ధాంజలి

శ్రీ జె.సుదర్శనరావు గారు, M.A. (SW)
Addl. Superintendent of Police (Retd)
ది. 12-07-2025న స్వర్గస్తులైనారు.
కరిగే కాలంలో... తరగని జ్ఞాపకం మీరు...
కదిలే ఆలోచనలో... చెరగని స్మృతి మీరు...
మా హృదయాలలో మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం.
మంచికి, సేవాతత్పరతకు మారుపేరుగా నిలిచి, ఎంతో మందికి ఉపాధిమార్గం చూపించి, పోలీసు శాఖలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి, మా అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించి, అజరామరమైన కీర్తి ప్రతిష్టలను సంపాదించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ...
మీ పవిత్రాత్మకు శాంతిని చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తూ...
భార్య : జె.సరోజారాణి
కుమారులు, కోడళ్లు, మనుమరాండ్రు మరియు కుటుంబసభ్యులు
ఆదరణ కూడిక: ది. 16-07-2025 బుధవారం, క్వారీ కెనాల్ రోడ్, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లాలో మా స్వగృహం నందు జరుగును.

అమృతమూర్తికి అశ్రునివాళి

గొళ్లమూడి అజయ్ కుమార్ గారి తండ్రి గారు
CPM మాజీ కార్పొరేటర్ గారైన
కీ॥శే॥ శ్రీ గొళ్లమూడి నాగేశ్వరరావు గారు (మాస్టారు)
ది. 14-07-2025 సోమవారం మధ్యాహ్నం 2-30 ని॥లకు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
ఇట్లు, భార్య: లలిత కుమారి
మరియు కుటుంబసభ్యులు
గీతం స్కూల్ ఎదురు వీధి, నేతాజీ వీధి, అశోక్ నగర్, కాకినాడ. సెల్: 94401 76653

(c) eenadu

ఇన్నీసుపేటలో నృత్యకారుల వేషంలో..

జజ్జనకరి జనారే.. ఊరంతా జాతరే..

ఆషాఢమాసం సందర్భంగా గ్రామదేవతల సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాజమహేంద్రవరంలోని ఇన్నీసుపేట గౌడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకన్యకాంబ అమ్మవారి జాతర మూడురోజులుగా వేడుకగా జరుగుతోంది. లింగంపేట ప్రాంతంలో శ్రీపైడితల్లి అమ్మవారి 107వ జాతర మంగళవారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అమ్మవారి ఘటాలను పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శక్తివేషధారణలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మహిమల అమ్మ.. మరిడమ్మ



పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు మంగళవారం శాకంబరీగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. దేవస్థానం ప్రాంగణమంతా కూరగాయలతో అందంగా తీర్చిదిద్దారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

ఛార్జిషీటు దాఖలుకు సూచనలు

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం అండర్ ట్రయల్ రివ్యూ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత నిర్వహించారు. విచారణలో ఉన్న ఖైదీల కేసుల దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు చేసే విషయంలో పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. బెయిలు, జామీను విషయంలో ఖైదీలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి తగిన సిఫార్సులు చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, బదిలీపై హాజరు కేసులపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే జానీబాషా, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, తూర్పుగోదావరి ఏఎస్పీలు ఏవీ సుబ్బరాజు, ఎన్‌బీకే మురళీకృష్ణ, కాకినాడ జిల్లా పోలీసు అధికారి మనీష్‌దేవ్ పటేల్, కోనసీమ ఏఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, అల్లూరి జిల్లా డీఎస్పీ జి.సాయిప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లపై వైకాపా దుష్ప్రచారం తగదు

ఏపీ ఫైబర్‌నెట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేబుల్ ఆపరేటర్లపై వైకాపా దుష్ప్రచారం తగదని ఏపీ ఫైబర్‌నెట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బండారు కృష్ణమూర్తి హితవు పలికారు. మంగళవారం కాకినాడలోని ర.భ.శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'మీ చానల్ సమస్య మీరు పరిష్కరించుకోవడం చేతకాక.. కేబుల్ ఆపరేటర్లపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టడం ఏమాత్రం సమ్మతం కాదని' అన్నారు. అంబటి వ్యాఖ్యలు కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్నట్టు ఉన్నాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కొన్ని ఛానళ్ల ప్రసారం కాకుండా చేసినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. కేబుల్ ఆపరేటర్లు సామాన్య జీవనం సాగిస్తున్నారని, వీరిపై ఇష్టానుసారం మాట్లాడితే సహించమని స్పష్టం చేశారు. ఏపీ ఫైబర్ నెట్ వ్యవస్థను పట్టణాల నుంచి పల్లెల వరకు తీసుకెళ్లడంలో కేబుల్ ఆపరేటర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గతంలో ప్రభుత్వ టెలికాం వ్యవస్థను మూసేవేసే స్థితికి తీసుకొచ్చారని, ఇప్పుడు కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థ మూతపడేలా చేయాలని కార్పొరేట్ వ్యవస్థలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఏపీ ఫైబర్‌నెట్ పైన, గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన పరిస్థితుల పైన, భవిష్యత్తులో చేయాల్సిన మార్పులపైనా సమీక్ష నిర్వహించారని, దానికిగాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నామన్నారు.

80 వసంతాలు.. సాంకేతిక సుగంధాలు

జేఎన్‌టీయూకేలో ఓక్ ఉత్సవానికి నేడు శ్రీకారం

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

లక్షల మంది ఇంజినీర్లను తయారు చేసిన కాకినాడ జేఎన్‌టీయూ 79 నుంచి 80వ వసంతంలోకి అడుగెడుతున్న వేళ.. ఏడాదిపాటు విశ్వవిద్యాలయం వేదికగా ఓక్ ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో సందడి నెలకొంది.

ప్రారంభంలో వైజాగ్ పేరుతో..

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక కళాశాలగా మారిన కాకినాడలోని ఇంజినీరింగ్ కాలేజీని 1946 జులై 16న అవిభక్త మద్రాసు రాష్ట్రంలో వైజాగ్ ఇంజినీరింగ్ కాలేజీ పేరుతో కాకినాడ నగరంలో ప్రారంభించారు. వాస్తవానికి దీనిని విశాఖపట్నంలో నెలకొల్పాల్సిఉంది, కానీ అదే సమయంలో రెండో ప్రపంచ యుద్ధ పరిస్థితుల దృష్ట్యా విశాఖ తీరంలో బాంబుల భయంతో నిర్ణయం మార్చుకున్నారు. కాకినాడలో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సైన్యం వదిలేసిన కొట్టాంలో దీన్ని పెట్టారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడు లక్కరాజు సుబ్బారావు పంతులు కృషితో కాకినాడలో కళాశాలను ఉంచేయగా, విశాఖపట్నంలో మరో కొత్త దాన్ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ విద్యాలయం సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ శాఖలతో 105 మంది విద్యార్థులు, ముగ్గురు అధ్యాపకులతో ప్రారంభమైంది.

ప్రయోగాలకు పీఆర్ కళాశాల..

చిన్నపాటి స్థలంలో రాతినార పైకప్పుతో ఉండే కొట్టాంలో కళాశాలతోపాటు భోజన వసతి ఉండేవి. భౌతిక, రసాయనశాస్త్ర ప్రయోగశాల తరగతులకు విద్యార్థులు ట్రక్‌లలో సమీప పీఆర్ కళాశాలకు వెళ్లేవారు. తరువాత ఈ కళాశాల 1972లో జేఎన్‌టీయూ హైదరాబాద్ అనుబంధ కళాశాలగా మారింది. 2008లో జేఎన్‌టీయూ కాకినాడ విశ్వవిద్యాలయంగా స్వయం ప్రతిపత్తి సంతరించుకుంది.

ఏడాదిపాటు వేడుకలు

కాకినాడలో ప్రారంభమైన ఇంజినీరింగ్ కళాశాల కాలక్రమంలో యూనివర్సిటీగా మారింది. 79 వసంతాలు పూర్తి చేసుకుని 80వ వడిలో ప్రవేశించిన కళాశాలలో ఓక్ ఉత్సవాలను నేటి నుంచి వచ్చే ఏడాది జులై 16 వరకు ఏడాది పాటు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. బుధవారం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా న్యూదిల్లీ సౌత్ ఏసియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కేకే అగర్వాల్ విచ్చేస్తున్నారు. అతిథులుగా యూజీసీ న్యూదిల్లీ మాజీ ఛైర్మన్ వేద్‌ప్రకాష్, ప్రత్యేక అతిథులుగా జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులు, ఐఐటీ మద్రాస్ సీఎస్‌ఈ ప్రొఫెసర్ జానకిరామ్, బెంగళూరు ఎక్స్ఐఎంఈ పరిశోధన విభాగం డీన్ ప్రొఫెసర్ ఎన్ఎంకే భట్టా, ఇన్వెకాన్ ఛైర్మన్ దశరథ్ గుడే హాజరవుతున్నారు.

స్ఫూర్తి నింపుతాం..

విశ్వవిద్యాలయంలో ఏడాది పాటు జరిగే ఉత్సవాల్లో అభ్యాసం, సాంకేతికత, నూతనత, సామాజిక బాధ్యత వివరిస్తాం. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల మధ్య బంధాలు మరింత బలపరుస్తాం. వివిధ రంగాల్లో అసాధారణ విజయాలు సాధించిన పూర్వ విద్యార్థులను సత్కరిస్తాం. పూర్వ విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరింపజేస్తాం.

- సీఎస్ఆర్‌కే ప్రసాద్, జేఎన్‌టీయూకే ఉప కులపతి

చేనేత ఉత్పత్తులను ఆదరించాలి

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): చేనేత ఉత్పత్తులను ఆదరించడం ద్వారా నేత కార్మికుల జీవనోపాధికి తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి కోరారు. ఆషాఢ, శ్రావణ మాసాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరం లాలాచెరువు వద్ద ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో విక్రయ కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల మెగా సేల్ కం ప్రదర్శనను మంగళవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

పోలవరం అక్విడక్టు పనుల్లో అపశ్రుతి

ఇద్దరు కార్మికులకు గాయాలు

తుని గ్రామీణం: మండలంలోని కుమ్మరిలోవ సమీపంలో తాండవ నదిపై నిర్మిస్తున్న అక్విడక్టు పిల్లర్ల నిర్మాణంలో అపశ్రుతి చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం పిల్లర్లకు బేస్‌మెంట్‌కు సంబంధించిన ఇనుప ఊచలు ఒక్కసారిగా ఒరిగి పోవడంతో వాటి కింద పశ్చిమ్‌బంగాకు చెందిన శ్రీహన్, రెహమాన్ అనే ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని చికిత్స నిమిత్తం సహచరులు తుని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారని పోలవరం డీఈ మురళి తెలిపారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించే చర్యలు చేపట్టామని ఈఈ గోవింద్ తెలిపారు. నిర్మాణ పనుల్లో భాగంగా భద్రతాచర్యలు తీసుకుంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని స్థానికులు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావుని సత్కరిస్తున్న సభ్యులు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మంగళవారం రాజమహేంద్రవరం లాహాస్పిన్ హోటల్‌లో ఏర్పాటు చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్‌బాబు, ఆడిటర్ వి.వి.రాహుల్ హాజరై మాట్లాడారు. ఐకమత్యంతోనే సంఘం గొప్పతనం తెలుస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా శరత్‌కుమార్, కార్యదర్శిగా మల్లికార్జునరావు, సహాయ కార్యదర్శిగా వెంకట ఫణికుమార్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారు సీతాపతిరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పరిపాలనాధికారి అభిషేక్‌కు వినతిపత్రం అందిస్తున్న సర్పంచి రాజమణి తదితరులు

గోకవరం, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కరించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే సమస్యలు పరిష్కరించాలని నిర్వాసితులు పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారి(అడ్మినిస్ట్రేటర్) అభిషేక్‌ను కోరారు. దేవీపట్నం సర్పంచి కుంజం రాజమణి ఆధ్వర్యంలో నిర్వాసితులు మంగళవారం ధవళేశ్వరం భూసేకరణ కార్యాలయం వద్దకు వెళ్లి ఆయనను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు. దేవీపట్నం గ్రామాన్ని ఖాళీ చేయించి నాలుగేళ్లు అయిందన్నారు. గోకవరంలో అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నామన్నారు. మాకు రావాల్సిన అద్దె సొమ్ములు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని, గోకవరం శివారున నిర్మిస్తున్న దేవీపట్నం ఆర్అండ్ఆర్ కాలనీలో 9 ఎకరాల భూమి సమస్యను పరిష్కరించి తమకు స్థలాలను అందజేయాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలని కోరారు. కోర్టు పరిధిలో ఉన్న 9 ఎకరాల భూసమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన వారికి హామీ ఇచ్చారు. నిర్వాసితులు గేదెల పెదసుబ్బారావు, లంకా హరిచంద్రుడు, తిరుమలశెట్టి శారదమ్మ, నారాయణ స్వామి, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు

బాలభాస్కర్‌ను సత్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

రాజానగరం, న్యూస్‌టుడే: ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, సాంకేతిక, సామాజిక, రాజకీయ, దౌత్య, ఆహార తదితర అంశాల్లో సవాళ్లు ఎదుర్కొంటోందని దౌత్యవేత్తగా పనిచేసిన డా. బి.బాలభాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథులుగా వీసీ ఎస్.ప్రసన్నశ్రీ, బాలభాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నన్నయలో అకడమిక్ పండగ జరుగుతోందన్నారు. వేర్వేరు అంశాలపై సదస్సులు జరుగుతున్నాయన్నారు. బాలభాస్కర్.. నార్వేలో భారత రాయబారి, బీజింగ్‌లో డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్, వాషింగ్టన్ డీసీలోని భారత రాయబారి కార్యాలయంలో కీలక పదవులు నిర్వహించారన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. సాంకేతికత వేగంగా మారుతుండటంతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. వాటిని ముందుగా గ్రహించకపోతే పెను సవాళ్లు ఎదుర్కోవాలన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు. అనంతరం ఆయనను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి.పెర్సిస్, పి.సురేష్‌వర్మ, బి.జగన్మోహన్‌రెడ్డి, కె.రమణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఐడీలు రాక.. ఉపాధ్యాయుల వేతనాలు ఆలస్యం

జిల్లా ఖజానాధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ సభ్యులు

శ్యామలాసెంటర్: బదిలీల్లో కొత్త పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులకు రాష్ట్ర డీటీఏ కార్యాలయం నుంచి పొజిషన్ ఐడీలు రాకపోవటం వల్ల జీతాలు ఆలస్యమవుతున్నాయని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా ఖజానాధికారి సత్యనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పొజిషన్ ఐడీలు రాగానే జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు డేవిడ్ లివింగ్‌స్టన్, గౌరవాధ్యక్షులు వి.అప్పయ్యశాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి ఉదయబ్రహ్మం పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నాం

మంత్రి నారాయణ

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ

జగ్గంపేట, పెద్దాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న అపారమైన అనుభవంతో అభివృద్ధి పథాన తీసుకెళుతున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ అన్నారు. మంగళవారం జగ్గంపేట తెదేపా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పుచేసి ఆర్థిక వ్యవస్థతోపాటు అన్ని వ్యవస్థలను అతలాకుతలం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ఉన్న ఒక్కొక్కటి తూచా తప్పకుండా అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. అధికారంలోకి పింఛన్లను రూ.మూడు వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో ఎందరు పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అనంతరం జగ్గంపేటలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, మారిశెట్టి భద్రం, ఎస్‌వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. ✤ పెద్దాపురం పట్టణంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. పురపాలకసంఘం మాజీ అధ్యక్షుడు రాజాసూరిబాబురాజు స్వగృహంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం కావడంతోపాటు ఖజానా ఖాళీ అయిపోయిందని, దానిని గట్టెక్కించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, కాకినాడ, గొల్లప్రోలు పురపాలిక, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో ఏలేరు జలాలను మళ్లించి తాగునీరు అందించడానికి రూ.1,000 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు. అనంతరం గంధంవారి బీడులో పర్యటించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, రాజాసూరిబాబురాజు, నాయకులు నిమ్మకాయల రంగనాగ్, రంధి సత్యనారాయణ, తూతిక రాజు పాల్గొన్నారు.

పరిమితికి మించి పొగాకు సాగు వద్దు

దేవరపల్లిలో వేలం ప్రక్రియ పరిశీలిస్తున్న బోర్డు ఛైర్మన్ యశ్వంత్ కుమార్

దేవరపల్లి, గోపాలపురం: పొగాకు బోర్డు పరిమితికి మించి సాగు చేయొద్దని గుంటూరు బోర్డు ఛైర్మన్ సీహెచ్. యశ్వంత్ కుమార్ సూచించారు. దేవరపల్లి లోని పొగాకు వేలం కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గతేడాది బోర్డు రద్దు చేసిన పన్నులతో రైతులు రూ.184 కోట్లు లబ్ధి పొందారన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో సరైన ధర లేకపోయినా, ప్రస్తుతం ఆశాజనకంగా ఉందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 167 మిలియన్ల కిలోలకు 100 మిలియన్ల కిలోలు కొన్నామన్నారు. అక్టోబరు 15వ తేదీ లోగా వేలం ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. రీజనల్ మేనేజర్ జీఎల్‌కే.ప్రసాద్, పొగాకు వేలం నిర్వహణ అధికారి హేమస్మిత, రైతు సంఘం నాయకులు కరుటూరి శ్రీనివాసరావు, కాద్రు సత్యనారాయణ, యాగంటి వెంకటేశ్వరరావు, బిక్కిన నాగరాజు, కరుటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ● గోపాలపురం టుబాకో బోర్డు వేలం ప్రక్రియను ఆయన పరిశీలించారు. సరాసరి గిట్టుబాటు ధర 278.49 వచ్చిందన్నారు. వాదాలకుంట క్లస్టర్ పరిధిలో 1,348 బేళ్లు అమ్మకానికి రాగా 953 బేళ్లను కొనుగోలు చేశామన్నారు.

సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి చర్యలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాలోని వసతిగృహాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, సమన్వయ శాఖలతో వసతి గృహాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రాజమహేంద్రవరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. జిల్లాలో 22 వసతి గృహాల్లో పనులు జరుగుతున్నాయన్నారు. రూ.3.78 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏడు చొప్పున పనులు చేపడుతున్నామన్నారు. మైనర్ మరమ్మతులకు రూ.2.10 కోట్లు, మేజర్‌కు 1.67 కోట్లు కేటాయించామన్నారు. ఉన్నతాధికారులు గయారుద్దీన్, శశాంక, నాగశిరీష, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలులో కేంద్ర బృందం పరిశీలన

బిక్కవోలు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పంచాయతీరాజ్ పనులకు సంబంధించి పరిశీలనకు నాగరాజు, వినోద్ ఇద్దరు అధికారులతో కూడిన కేంద్ర బృందం మంగళవారం బిక్కవోలు వచ్చింది. వివిధ పనులపై సమీక్షించారు. ఉపాధి పనుల దస్త్రాలు పరిశీలించారు. మహిళాశక్తి సంఘాలతో సమావేశమయ్యారు. 2021-22లో నిర్మించిన గృహాలను పరిశీలించి మాట్లాడగా, నగదు సరిపోవట్లేదని పలువురు చెప్పారు. ఎంతవరకు నిర్మిస్తే అంతవరకే నిధులు వస్తాయని, మిగిలిన వాటికి రావని గృహనిర్మాణశాఖ అధికారులు తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్, గృహనిర్మాణశాఖ డీఈఈ వనమయ్య, ఉపాధి హామీ ఏపీవో అగస్టిన్ కుమార్ పాల్గొన్నారు.

వచ్చేనెల 3న చదరంగం పోటీలు

శ్యామలాసెంటర్: రాజమహేంద్రవరం లారెల్ హై గ్లోబల్ స్కూల్లో కాల్ఫ్యూజన్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 3న జాతీయస్థాయి ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ విత్తనాల హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. విజేతలకు రూ.1.23 లక్షల బహుమతి ఉంటుందన్నారు. సంబంధిత గోడపత్రికను మంగళవారం లారెల్ హై గ్లోబల్ స్కూలు డైరెక్టర్ సుంకర రవికుమార్, ప్రిన్సిపల్ ఏక్తా, అకాడమీ డైరెక్టర్ విత్తనాల కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	24,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	94-00
రిటైల్ లైవ్	116-00
డ్రెస్డ్	168-00
స్కిన్‌లెస్	191-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

జిల్లా కార్యాలయం, కలెక్టరేట్ కాంపౌండ్

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం - 533124, Mail id: egdcsm2022@gmail.com

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

టెండర్ నోటీసు నెం.PDS/Stage-II/01/2025-27. టెండర్ ఐ.డి: 825068 ది.15-07-2025

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, తూర్పుగోదావరి జిల్లాలో బియ్యము, పంచదార, కందిపప్పు, పామ్ ఆయిల్, రాగి పిండి/ బెల్లం మరియు ప్రభుత్వము వారు నిర్ణయించినట్టి ఇతర నిత్య అవసర వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ, అంగన్‌వాడీలు మధ్యాహ్న భోజనం మరియు సంక్షేమ హాస్టల్స్‌కు వివిధ మండల స్థాయి గోదాములైన 1) రాజమండ్రి (కడియం మండలంలోని 45 చౌకదారు దుకాణాలు మినహాయించి) 2) బిక్కవోలు 3) కోరుకొండ 4) నిడదవోలు 5) గోపాలపురం నుండి లేదా బఫర్ గోదాముల నుండి అనుసంధానించబడిన మండలములోని చౌక ధర దుకాణములకు లేదా గ్రామ/ వార్డు సచివాలయములకు / సంక్షేమ సంస్థలకు / హాస్టల్స్/ స్కూల్స్ మరియు ప్రభుత్వము వారు సూచించిన ఏదేని ఇతర ప్రదేశములకు, 2025-27 సంవత్సరమునకు గాను (నియామకము తేది నుండి 31-03-2027 వరకు) రెండవ దశ రవాణా (స్టేజ్-2) చేయుటకు ఆసక్తి గల వారి నుండి ఇ-టెండర్లు ఏ.పి.ఇ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్ ద్వారా కోరబడుచున్నవి. టెండర్ ఫారము/ నోటిఫికేషన్ వివరములు www.apeprocurement.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

1. కాంట్రాక్టు పిరియడ్	ది.టెండర్ ఖరారు అయిన తేదీ నుండి 31-03-2027 వరకు
2. టెండర్ ఫారము డౌన్లోడ్ ప్రారంభ తేది:	ది. 16-07-2025 సమయము ఉ॥ 10.00 గంటల నుండి
3. టెండర్ ఫారము డౌన్లోడ్ ముగింపు తేది	ది. 22-07-2025 సమయం సా॥ 4.00 గంటలవరకు
4. టెండర్ దాఖలు చేయు ఆఖరితేది	ది. 22-07-2025 సమయము సా॥ 5.00 గంటల వరకు
5. టెక్నికల్ టెండర్ తెరిచే తేదీ, సమయము	ది. 23-07-2025 సమయము ఉ॥ 11.00 గంటల వరకు
6. ఫైనాన్షియల్ టెండర్ తెరిచే తేదీ, సమయము	ది. 24-07-2025 సమయము మ॥ 3.00 గంటల వరకు

ఏ కారణము చూపకుండా టెండర్లలో మార్పులు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు పరచుటకు గాని జాయింట్ కలెక్టర్, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారికి పూర్తి అధికారములు కలవు.

పూర్తి వివరాలకు సెల్ నెం.95733 65733 & 83098 97907 లకు సంప్రదించగలరు.

సం/- జిల్లా జాయింట్ కలెక్టర్ & ఇ.ఒ.ఇ.డి., ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మి లాడ్జిలో మందులు. SVG మార్కెట్‌రోడ్. ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ||లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LEASE/ RENT

GENERAL

RENT/ LEASE. 2000 Sq.Feet Office Purpose Residential area, Venkateswara Nagar, Bommuru. ✆ 98668 12612, 92932 20200.

JOBS

WANTED: (1) Accounts Managers-2, (2) HR Managers-2 (Hotels), At Mannanuru, Nagar Karnool Dist, Telangana. ✆ 94907 22345.

We Require Executives with Inter/ Diploma/ Any Degree Freshers/ Experienced at Kakinada. Cont: 82477 69521.

Wanted Reasoning faculty (Hourly) for CA Foundation Course Qualification: Any Degree/P.G competitive coaching experience. Salary negotiable working location: Master Minds College, Rajamundry. Contact Cell: 92487 33373, 80081 38811.

రాజమండ్రిలో పెట్రోల్‌బంక్‌లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి సెల్: 99633 18578.

కావలెను

ఆదిత్య యూనివర్శిటీ

సూరంపాలెంలో పనిచేయుటకు

బస్సు డ్రైవర్లు

హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.

రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు

సూపర్‌వైజర్లు

ఏదైనా డిగ్రీ విద్యార్హత తో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు

మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు

79976 86661, 80960 26667

రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్‌లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

Job Opportunity: 30 సంవత్సరముల అనుభవంగల రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టీము కల్గియున్న చీఫ్ మేనేజర్స్ కావలెను. 10,000 జీతం, 2,40,000 ఇన్సెంటివ్, వయస్సు 35+, M/F. ✆ 949484 5263, 70936 59282.

శ్రీ సాయి కార్తీక్ డేటా ఎంట్రీ ఆఫీసు, మోరంపూడి సెంటర్, రాజమండ్రిలో డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000 to 15,000. Cont: 99633 66355.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

కాకినాడలో కల్పన మిల్క్‌షేక్ జ్యూస్ & టీ సెంటర్ నందు "క్యాషియర్" & పార్ట్/ ఫుల్ టైమ్ పనిచేయుటకు యువతీ/ యువకులు కావలెను. కల్పన సెంటర్, సినిమా రోడ్ ✆ 93912 36199.

WANTED

Diploma/Engineering in Electrical and Electronics candidates min. 3 Yrs. Exp. in handling **Panel Boards, Packing Machine Drives and Transformers**

SIVA SHAKTHI SOAP WORKS Kakinada-Contact: 94408 05482, 94406 26012

FACULTY/ TEACHERS

WANTED TEACHERS: Qualified Telugu Pandit and PET for High School. Come for Interview with Certificates and for Demo. Nethanja Residential High School, A.V.A. Road, Rajahmundry. ✆ 99086 96677, 0883-2468120.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-96 పై అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

శాకంబరిగా అమ్మవార్లు

ఏవీఏ రోడ్డు: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నగరంలోని 27వ డివిజన్ ఇన్నీసుపేట రెడ్డి రామాలయంలో కనకదుర్గమ్మను మంగళవారం శాకంబరిగా అలంకరించారు. రామాలయంలోని దేవతామూర్తులనూ కూరగాయలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

రామాలయంలో..

అనాథ బాలలకు వితరణ

వి.ఎల్.పురం: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక గోదావరి బండ్‌పైనున్న గౌతమి జీవకారుణ్య సంఘం భవనంలో అనాథ బాలల మధ్య నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మేటి సోమశంకర్ ఆధ్వర్యంలో అనాథ బాలలతో కేకు కోయించి, వారికి పుస్తకాలు, పెన్నులు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఏపీ ట్యాక్సీ ఓనర్స్, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1 83282 39927, 80089 02897

వీధి దీపాలు వెలిగించరూ..

సమస్య: స్థానిక శ్యామలాసెంటర్ వద్ద, లలితానగర్, పి అండ్ టి కాలనీ, సుబ్బారావు నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
- టి. హనుమంతరావు, లక్ష్మి, సుకుమార్, ప్రసన్న

సమాధానం: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం.
- విమల, ఎలక్ట్రికల్ ఏఈ

- న్యూస్‌టుడే, టి.నగర్

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తం

'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ఎంహెచ్‌వో వినూత్న

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారిణి(ఎంహెచ్‌వో) వినూత్న తెలిపారు. 'ఈనాడు మీతోడు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంహెచ్‌ఓతో ఫోన్‌ఇన్ నిర్వహించగా నగరవాసులు పారిశుద్ధ్యం, కాలువల శుభ్రత తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మెరుగుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నీరు నిల్వ ఉండే చోట దోమలు పెరిగేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. దోమల నివారణకు (స్ప్రేయింగ్, ఫాగింగ్) క్రమంగా జరుగుతోందన్నారు. కాగా ఫోన్‌లో తెలియజేసిన సమస్యలను తక్షణం పరిష్కరిస్తామన్నారు.

ప్రశ్న: స్థానిక కోటకొండ రోడ్డు, మార్కెట్టు యార్డులో చెత్త తొలగించడం లేదు. కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. - గణేష్
సమాధానం: సిబ్బందిని పంపించి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

? స్థానిక లలితానగర్ మొదటి వీధి, ఆవ రోడ్డులో కాలువల్లో పూడిక తీయక దోమలు పెరిగిపోతున్నాయి. - వెంకటేశ్వరరావు
సిబ్బందిని పంపించి పూడిక తీయిస్తాం.

? స్థానిక 9వ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో వీధులను శుభ్రం చేసి పోగు చేసిన చెత్తను తొలగించడం లేదు. - రమేష్

? ఏవీ అప్పారావు రోడ్డులోని వైటుహౌస్, మెయిన్ రోడ్డు, ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద, శ్రీరామ వీధిలోని కాలువల్లో పూడిక తొలగించడం లేదు. - సుశీల, నరసింహా గుప్త, సత్యనారాయణ
వర్షాలకు కాలువల్లో పూడిక కొట్టుకువచ్చి పేరుకుపోతుంది. ఇప్పటికే రెండు సార్లు పూడిక తొలగించడం జరిగింది. మరోసారి ప్రత్యేక డ్రైవ్ ద్వారా పూడికను తొలగించడం జరుగుతుంది.

? స్థానిక సంజీవయ్యనగర్, కంబాలపేట, రాజేంద్రనగర్‌లో వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉంది. చర్యలు తీసుకోవాలి. - శిరీష, భాస్కర్, కుమార్
వీధి కుక్కల నియంత్రణకు వ్యాక్సినేషన్ ప్రక్రియ జరుగుతుంది. దశల వారీగా వాటి నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులు ముగ్గురికి జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ఏసీ) ప్రశాంతి చేతుల మీదుగా మంగళవారం కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

● సమయం: ఉదయం 8 నుంచి 11 గంటల వరకు
ప్రాంతాలు: రంగ్రీజుపేట, చందా సత్రం వీధి, గుండువారివీధి, సదనం పాఠశాలవీధి, నూనె కొట్టుల సందు, శంకర మఠం ప్రాంతం, వంకాయలవారివీధి, రాళ్లపల్లివారి వీధి, దాసరివారి వీధి, గోదావరి బండ్ ప్రాంతాలు.

● సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు
ప్రాంతాలు: హుకుంపేట, కార్తికేయ నగర్, వరలక్ష్మీకాలనీ, ఈనాడు కార్యాలయం ప్రాంతం, డీఎస్ఆర్ నగర్, రామకృష్ణనగర్, సావిత్రీనగర్, చైతన్య నగర్, డీ మార్ట్ ప్రాంతం, ఎంపీడీవో కార్యాలయం ప్రాంతం, మూడు గుడుల ప్రాంతం, నాగిరెడ్డినగర్.

బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఈనెల 12, 13వ తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో 14 విభాగాల్లో విజయ్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు బహుమతులు సాధించారని డైరెక్టర్ విజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం అకాడమీలో జరిగిన అభినందన సభలో విజేతలను సత్కరించారు. అండర్-11 డబుల్స్‌లో సుశాంత్, కె. యశ్వంత్, అండర్-13 డబుల్స్‌లో జె.సాహిత్య, హిమబిందు, అండర్-15 డబుల్స్‌లో ఎ.మానస్, నిశాంత్‌లు విజయం సాధించారు. అండర్-17 డబుల్స్‌లో కె.వర్షిత్, కె. సుహాని, అండర్-19 పురుషుల డబుల్స్‌లో బి.పార్థు, కె.శేఖర్, 35 సింగిల్స్‌లో కె.రాజేంద్ర, 45 ప్లస్ విభాగంలో కె.శ్రీదేవి, యు.పార్వతి రన్నర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి కె.బాబు, అను సత్యనారాయణ, బి.వెంకటరావు చేతుల మీదుగా బహుమతులు అందించారు.

బహుమతులు సాధించిన క్రీడాకారులు

మాస్టర్స్ క్రికెట్ పోటీలు ప్రారంభం

శ్యామలాసెంటర్: భారత్ రైజింగ్ ఫౌండేషన్, జైకిషన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు క్రీడా మైదానంలో మాస్టర్స్ క్రికెట్ కప్ పోటీలను మంగళవారం ఏఎస్పీ (అడ్మిన్) ఎన్‌బీఎం మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ చెంచురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల వయసు దాటిన ప్రతి ఒక్కరూ వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ పోటీల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఆడేందుకు ముందుకు రావటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, చల్లా మురళీ, జైకిషన్, మూర్తి, పిల్లి శ్యాంగంగరాజు, కాలెపు సత్యసాయిరాం, కల్యాణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వీసీ ప్రసన్నశ్రీకి అభినందనలు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ ఇటీవల నెల్సన్‌మండేలా ఇన్‌స్పైర్ అవార్డు-2025 అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనేతర ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం ఆమెకు అభినందనలు తెలిపారు. వీసీ ఛాంబర్‌లో ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించారు. ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుని రాష్ట్రపతి చేతులమీదుగా నారీ పురస్కార్ అందుకున్న మహిళ వీసీగా రావడం ఆనందంగా ఉందన్నారు.

కూటమి పాలనతోనే సంక్షేమం

టి.నగర్, న్యూస్‌టుడే: కూటమి పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం 37, 41, 42 డివిజన్లలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం సృష్టించారన్నారు. సంక్షేమ పథకాల నిధులను పక్కదారి పట్టించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ఐదేళ్ల పాలనలో [illegible]న్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కూటమి పాటుపడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సాకారం కాబోతున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఈ నెలలోనే సాయం అందిస్తామన్నారు. పీ4 సర్వే ద్వారా పేదలకు అండగా నిలవాలన్నది కూటమి నేతల లక్ష్యమన్నారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ పేదలకు జరిగిన సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు సారథ్యంలో చేసి చూపిస్తున్నామన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

● పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తిలక్ రోడ్డులోని కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇద్దరు బాధితులకు రూ. 7 లక్షల చెక్కులు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు ఎనలేనివి

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి సందర్భంగా స్థానిక ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆమె విగ్రహానికి సిబ్బంది, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఉదయకిరణ్ మాట్లాడుతూ సమాజానికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని, ఆంధ్ర మహిళా సభను స్థాపించి అనేకమంది పేద మహిళలకు విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు, రాజ్యాంగ సభ సభ్యురాలిగా ఆమె చేసిన సూచనలు భారత రాజ్యాంగ రూపుదిద్దుకోవడానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతి, రాంబాబు, మదన్‌మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద గల స్వతంత్ర సమరయోధురాలు పార్కులోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమితి పూర్వాధ్యక్షుడు దొరెడ్డి బలరామనాయుడు, సమితి సభ్యులు పద్మావతి, సత్యనారాయణ, సునీల్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ప్రయోగ పాఠాలు

దేవీచౌక్: ల్యాబ్ ఆన్ వీల్ కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థుల బృందం వేమగిరిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ ప్రయోగాలను ప్రదర్శించి వివరించడంతోపాటు వారితో ప్రయోగాలను చేయించారు. యాంత్రిక తరంగాల ప్రదర్శన, సౌరశక్తి ప్రయోగాలు, విద్యుత్తు డైనమో సహాయంతో యాంత్రిక శక్తిని విద్యుత్తు శక్తిగా మార్చడం వంటి ప్రయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, డి.సంజీవ్‌కుమార్, బి.హరినాథ్, కె.భార్గవి, పి.పద్మావతి, జె.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు పెన్షనర్ల శాంతియుత ధర్నా

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): అపరిష్కృత సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధనకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ బిల్లుతోపాటు ప్రవేశపెట్టిన పెన్షన్ వేలిడేషన్ అమెండ్మెంట్ రద్దు చేయాలని, కేంద్రంలో 8వ పే కమిషన్, రాష్ట్రంలో 12వ పే కమిషన్‌ను వెంటనే నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఆర్ బకాయిలను చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జేసీ చిన్నరాముడుకు అందజేశారు. ధర్నాకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నగర యూనిట్ మద్దతు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. జి. కె. మూర్తి, కార్యదర్శి పార్వతి, నగర యూనిట్ అధ్యక్షుడు సంజీవరావు, ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఎన్జీవో నగర అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం

RCC 4/2013

[illegible] ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా పిటీషన్ నోటీసులు పంపు విధంగా ఆర్డరు పొందియున్నారు. కావున వాయిదా తేదీ: 28-7-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 28-7-2025
సం/- మద్దా శ్రీనుబాబు, అడ్వకేట్, తాడేపల్లిగూడెం, సెల్: 99637 39591, 79977 44888

బస్సులో వస్తువులు మరిచిపోయారా..

హైరానా వద్దు..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ గమ్యస్థానానికి చేరుకోగానే దిగే హడావుడిలో లగేజీ బ్యాగో లేక విలువైన వస్తువో బస్సులోనే మర్చిపోయాయా? బస్సు వెళ్లిపోయింది పరిస్థితి ఏమిటని దిగులు చెందుతున్నారా?.

. అటువంటిదేమీ వద్దు. బస్సు దిగిన రెండు మూడు గంటలలోపు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించిన 0866-2570005 లేదా 149 నంబర్లకు ఫోన్ చేసి మీ బస్సు టికెట్‌పై ఉండే డ్రైవర్ లేదా కండక్టర్ ఐడీ నంబర్ తెలియజేస్తే వెంటనే అధికారులు సంబంధిత డిపో సిబ్బందిని అప్రమత్తం చేస్తామని, బస్సులో ప్రయాణికుడు మరిచిపోయిన లగేజీని భద్రపరచాలని వారికి సూచిస్తామని ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.సత్యనారాయణమూర్తి తెలిపారు. బస్సు సంబంధిత డిపోనకు చేరుకున్న తర్వాత ఆ లగేజీ, వస్తువులను యజమానికి సురక్షితంగా అందజేస్తామని చెబుతున్నారు. ఇలా ఇటీవల కాలంలో బస్సుల్లో నలుగురు ప్రయాణికులు మరిచిపోయిన వస్తువులను రాజమహేంద్రవరం డిపో వద్ద తిరిగి వారికి భద్రంగా అప్పగించినట్లు తెలిపారు. ఆర్టీసీ అందించే ఈ సేవలను వినియోగించుకుని తమ వస్తువులు, లగేజీని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

బస్సులో మరిచిపోయిన బంగారు చెవిదిద్దులను బాధితురాలి బంధువులకు అప్పగిస్తున్న ఆర్టీసీ సిబ్బంది (పాత చిత్రం)

మీ కోసం

తిరిగి అప్పగించినవి ఇవే..

● ఈ నెల 8న రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు నాన్‌స్టాప్ బస్సులో ప్రయాణించిన వ్యక్తి సామ్‌సాంగ్ గెలక్సీ ట్యాబ్ బస్సులోనే మరిచిపోయి దిగిపోయారు. తర్వాత ఆర్టీసీ అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేయడం వారు సిబ్బందిని అప్రమత్తం చేసి ఆ ట్యాబ్‌ను తిరిగి భద్రంగా యజమానికి మరుసటి రోజు స్థానిక ప్రధాన బస్టాండ్‌లో అందజేశారు.

● ఈ ఏడాది ఏప్రిల్ 21న రాజమహేంద్రవరం-కాకినాడ రూట్‌లో ప్రయాణించిన ఓ ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులోని తాను కూర్చున్న సీటులో విలువైన మొబైల్ ఫోన్‌ను మర్చిపోయి హడావుడిగా కిందకి దిగిపోయారు. బస్సు వెళ్లిపోయిన తర్వాత గమనించి ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో దానిని బస్సులోని సిబ్బంది భద్రపరిచి తిరిగి మరుసటి రోజునే బాధితుడికి అప్పగించారు.

● మే 24న రాజమహేంద్రవరం-కాకినాడ రూటులో వెళ్లే బస్సులో ఓ ప్రయాణికురాలు 12 గ్రాముల బరువుండే బంగారు చెవిదుద్దులను బస్సులో మార్చిపోయారు. అది గమనించిన సిబ్బంది అదేరోజు వాటిని స్థానిక ప్రధాన బస్టాండ్ వద్ద తిరిగి ఆమెకు అప్పగించారు.

● గతేడాది అక్టోబరు 8న ఒక ప్రయాణికురాలు తాను ఎక్కిన బస్సులో 20 గ్రాముల బరువుండే బంగారు మంగళసూత్రాలు వదిలేసుకోని స్థానిక ప్రధాన బస్టాండ్‌లో బస్సు దిగి వెళ్లిపోయారు. తర్వాత గమనించుకుని ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు సిబ్బందిని అప్రమత్తం చేసి సూత్రాలను భద్రపరిచి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదే ఏడాది నవంబరు 6న ఆమెకు అందజేశారు.

లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్సీ సోము

దేవీచౌక్: ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి నారా లోకేశ్‌ను ఎమ్మెల్సీ సోము వీర్రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విషయంలో గురువులతోపాటు తల్లితండ్రులను కూడా భాగస్వామ్యులను చేసి వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా లక్ష్యాలను అందుకునేలా మరిన్ని కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ఆకాంక్షించారు.



లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తూ..

THE INNESPETA COOPERATIVE URBAN BANK LTD. NO.B 3015
D.No. 6-5-10, Innespeta,
Opp. Syamala Theatre, RAJAHMUNDRY

RECRUITMENT NOTIFICATION FOR THE POSTS OF
IT CLERKS ON CONTRACT BASIS

Applications are invited from Candidates who fulfill below qualification.
Qualification : B-Tech (CSE, IT) / B.Sc., (Computers)
Experience : 2Years IT Domain preferably Bank CBS, IT
Age : Not more than 30 years as on 01-04-2025 (Age relaxation will be given to the MNC experience Candidates)
Last date of application to be reached to bank: 31-07-2025 by 5:00 p.m.
Applications can be sent through courier or through registered post or in person. Detailed Recruitment notification & Applications can be obtained from Bank Head Office at above address during working hours on or before 25-07-2025.
Date : 15-07-2025
Rajahmundry
CHIEF EXECUTIVE OFFICER

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఏవీఏ రోడ్డు, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యలో నైపుణ్యం ప్రదర్శించినప్పుడే భవిష్యత్తులో విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగగలుగుతారని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ మేడూరి శ్రీధర్ శర్మ తెలిపారు. స్థానిక ఎస్.కె.వి.టి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో సెంటర్ ఫర్ స్కిల్స్ డెవలప్‌మెంట్, ఎంప్లాయబిలిటీ అండ్ ప్లేస్‌మెంట్స్ (సి.ఎస్.డి.ఈ.పి), మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ నైపుణ్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి అవసరాల దృష్ట్యా ప్రతి విద్యార్థి నైపుణ్యాల వైపు, మరీ ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.తిరుపణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా ఇతర రంగాలపైనా దృష్టి పెట్టినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుదన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డా.స్వర్ణ, డా. సంజీవరావు, సత్యసాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీధర్ శర్మ

స్ఫూర్తిదాయకంగా నిలవాలి

వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా రాజమహేంద్రవరం ఆదిత్య బిజినెస్ స్కూల్‌లో మంగళవారం స్కిల్‌స్మార్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రీతి ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ రవిశంకర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పరచుకోవాలని, ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంత వ్యాపారాలను మొదలు పెడితే భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి కల్పించడంతోపాటు స్ఫూర్తిదాయకంగా ఉండడానికి వీలువుతుందన్నారు. డిజిటల్ మార్కెటింగ్, మానవ వనరుల నిర్వాహణ, మూలధనం తదితర అంశాలపై విద్యార్థుల సందేహాలు నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులకు ఈ అంశంపై పోటీ నిర్వహించి విజేతలకు ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గంగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ నాగేశ్వరారవు, వైస్ ప్రిన్సిపల్ సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత ఆరుగురి అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారు కాతేరులో 11 కిలోల గంజాయి పట్టుకుని అయిదుగురు వ్యక్తులు, మహిళను మంగళవారం రాత్రి మూడోపట్టణ పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు కాపుకాసి నిందితులను పట్టుకున్నారు. రాజమహేంద్రవరం, ఏలేశ్వరం ప్రాంతాలకు చెందిన పి.దుర్గబాబు, నక్కిరెడ్డి యాదవేంద్రనాగలోకేష్, అలీద్ బాషా, కాపా చంటి, వినోద్‌రామ్‌లతో పాటు షేక్ బేగం అనే మహిళ కారులో గంజాయిని నగరంలోకి తీసుకొస్తుండగా పోలీసులు అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మల్లయ్యపేటలోని ఇండస్ట్రియల్ కాలనీకి చెందిన బూమల గంగరాజు పేపరుమిల్లులో ఉద్యోగం చేస్తూ గత నెల 30న విరమణ చేశారు. భార్యతో కలిసి తిరుపతి వెళ్లి 14న తిరిగి ఇంటికొచ్చారు. ఆయన మంగళవారం ఉదయం నుంచి కనిపించకపోవడంతో సాయంత్రం అతని భార్య మూడోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి

బొమ్మూరు: హుకుంపేటలో వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రెసిడెంట్ బొప్పన శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శునకాల బెడదతో బెంబేలు

స్థానిక ప్రధాన రైల్వే స్టేషన్‌లో శునకాల బెడద తొలగకపోవడంతో ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. ప్లాట్‌ఫారాలు, ప్రయాణికుల నిరీక్షణ హాళ్లు, టికెట్ బుకింగ్ కౌంటర్లు.. ఇలా ఎక్కడపడితే అక్కడ కుక్కల తిష్ఠ వేస్తున్నాయి. రైళ్లు వచ్చినప్పుడు వాటిని ఎక్కే హడావుడిలో కింద నున్న పడుకుని ఉన్న శునకాలను చూసుకోకుండా పొరపాటున వాటిపై కాలు వేస్తే కరిసే ప్రమాదముందని ప్రయాణికులు అంటున్నారు. రైల్వేస్టేషన్‌లో కుక్కల బెడద అరికట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

రోజుల తరబడి ఇలా.. పట్టించుకోకుంటే ఎలా?

స్థానిక లాలాచెరువు రోడ్డులోని ఆర్టీవో కార్యాలయం వద్ద కొన్ని రోజులుగా రోడ్డు పక్కన నీరు నిలిచిపోయింది. ఆ ప్రాంతమంతా నాచుపట్టడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏమాత్రం అప్రమత్తంగా లేకపోయిన వాహనాలు జారిపోయి అదుపుతప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో దోమలు పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు వచ్చే వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటిని తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

WANTED

1997లో స్థాపించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాలలో 334 బ్రాంచ్‌లతో విస్తరించియున్న ప్రముఖ AKR ఎక్స్‌ప్రెస్ పార్శిల్ సర్వీస్ సంస్థకు రాష్ట్రంలో త్వరలో ప్రారంభమయ్యే ఈ దిగువ తెలిపిన సెంటర్లకు

ఏజెంట్లు, సేల్స్ ఆఫీసర్స్, డ్రైవర్లు మరియు కాంట్రాక్టు వెహికల్స్ కావలెను

ఏజెంట్లు
★ రాజమండ్రి
★ కాకినాడ
★ తాడేపల్లిగూడెం
★ ఏలూరు

సేల్స్ ఆఫీసర్స్ (మార్కెటింగ్)
మార్కెటింగ్ రంగంలో 2 సం॥ల అనుభవం

కాంట్రాక్ట్ వాహనాలు (కంటైనర్ బాడీ)
మోడల్స్ : TATA 407, 709, 909 & Eicher 1050, 1095

డ్రైవర్లు
హెవీ వెహికల్స్, అనుభవం కలిగిన వారు

WALK IN INTERVIEW: Today & Tomorrow
ADITYA PALACE, D.No. 36-3-4, Saikrishna Theatre Road, Rajamahendravaram.

Apply to .. AKR EXPRESS (P) LTD.,
సైట్ నెం: 21/21, నున్న మ్యాంగో మార్కెట్ కాంపౌండ్, విజయవాడ - నూజివీడు రోడ్, నున్న (విజయవాడ), కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 520 007.
e-mail: marketing@akrexpress.com 94433 00819 web: www.akrexpress.com

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

గృహనిర్మాణ రుణాలపై దృష్టి సారించాలి

కోరుకొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో గృహ నిర్మాణ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికపై దృష్టి సారించాలని గృహ నిర్మాణ సంస్థ డీఎం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కరరెడ్డి సూచించారు. కోరుకొండ తహసీల్దారు కార్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి సుమారు 2వేల మంది రుణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. వీటిని పరిశీలించాలని తహసీల్దారు స్వర్ణాగతతో సమీక్షించారు. ఎంపీడీవో అశోక్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో పీ4 సమావేశం నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రాజానగరంలో బుధవారం పీ4 సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.ఏ.యాన్నీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హాజరు కానున్నట్లు చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళికపై స్థిరమైన, సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ వ్యూహాలను రూపొందిస్తారన్నారు. సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాలకు చెందిన మండలస్థాయి అధికారులు, ఆయా శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు హాజరై కార్యాచరణపై చర్చిస్తారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947
ఉ. 10 - మ. 1

సమస్య: బొమ్మూరు రామవేంద్రనగర్ మూడో వీధి కాలువలో పూడిక నిండిపోయింది. మూడు రోజుల నుంచి కాలువ పారడం లేదు. - శ్రీధర్, స్థానికుడు

సమాధానం: ఆ ప్రాంతంలో కాలువలో పూడిక తీయమని సిబ్బందిని ఆదేశిస్తాం. - కాశీ, గ్రామ కార్యదర్శి

- న్యూస్‌టుడే, బొమ్మూరు

మోదకొండమ్మ జాతరకు శ్రీకారం

కోరుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో మోదకొండమ్మ జాతరకు మంగళవారం శ్రీకారం చుట్టారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో మహిళలు బోనాలతో ప్రదర్శనగా ఆలయానికి తరలివచ్చారు. విశేష అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి మహిళలతో కలిసి బోనాలు సమర్పించారు. ఈనెల 22న అమ్మవారికి జాతర నిర్వహించనున్నారు. ఆరోజు ఊరంతా వివిధ కళాకారులు అనేక వేషధారణలతో ప్రదర్శనలు ఇస్తారు. అమ్మవారికి మొక్కులు, నైవేద్యాలు సమర్పిస్తారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు సంబరాల్లో పాల్గొన్నారు. ఆలయ షెడ్డు నిర్మాణానికి, అన్నసమారాధనకు రూ.14.20 లక్షల విరాళం ప్రకటించారు. లక్కీడ్రా తీసి 500 మంది మహిళలకు పట్టు చీరలు అందజేశారు.

బోనాల సంబరాల్లో బత్తుల వెంకటలక్ష్మి

కంబాల ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

పాఠశాల విద్యార్థులకు ప్రయోగ పాఠాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: ల్యాబ్స్ ఆన్ వీల్ కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థుల బృందం మంగళవారం వేమగిరిలోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ ప్రయోగాలపై వివరించడంతోపాటు వారితో ప్రయోగాలు చేయించారు. యాంత్రిక తరంగాల ప్రదర్శన, సౌరశక్తి ప్రయోగాలు, విద్యుత్తు డైనమో సహాయంతో యాంత్రిక శక్తిని విద్యుత్తు శక్తిగా మార్చడం వంటి ప్రయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, డి.సంజీవ్‌కుమార్, బి.హరినాథ్, కె.భార్గవి, పి.పద్మావతి, జి.పద్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థితో ప్రయోగాలు చేయిస్తున్న అధ్యాపకులు

అరకొర సిబ్బందితో అగ్రిల్యాబ్‌లు..

సకాలంలో ఫలితాలు రాక ఆందోళనలో రైతులు

కడియం, న్యూస్‌టుడే: రైతులకు పంట దిగుబడి పెంచేందుకు అనువుగా ప్రభుత్వం నియోజకవర్గాల్లో అగ్రిల్యాబ్‌లను ప్రవేశపెట్టింది. వీటి ద్వారా వ్యవసాయ రైతులకు వారి పంటభూముల్లో భూసార పరీక్షలను నిర్వహించి దానికి అనుగుణంగా అవసరమైన పోషకాల వివరాల కార్యాచరణ వారికి నిశితంగా వివరిస్తారు. కాగా క్షేత్రస్థాయిలో అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న ఈ ల్యాబ్‌లు ఆశించినంత మేరకు సత్ఫలితాలు అందించకపోవడంతో రైతుల్లో వీటిపై ఆసక్తి సన్నగిల్లుతోంది. రైతులకు ల్యాబ్ ద్వారా వచ్చే ఫలితాలు పంట వేసిన తర్వాత కాకుండా వేయక ముందు వస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వారంతా వాపోతున్నారు. దీంతో రైతులు పంట పరీక్షలు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని కడియం, రాజమహేంద్రవరం గ్రామీణంతో పాటు పలు మండలాలకు క్వారీ సెంటర్‌లోని అగ్రిలాబ్ సేవలందిస్తోంది.

కాపవరం ల్యాబ్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఈనాడు పరిశీలన

తాత్కాలిక ఏఈవోతోనే నిర్వహణ..

బిక్కవోలు: అనపర్తి వ్యవసాయ సబ్‌డివిజన్‌కు సంబంధించి అనపర్తిలో అగ్రిల్యాబ్ ఏర్పాటు చేశారు. అరకొర సిబ్బందితో కార్యాలయంలో పనిచేసే అధికారు ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు ఏఈవోలు, అసిస్టెంట్ నియమించాల్సి ఉండగా, ప్రస్తుతం ఏఈవో మాత్రమే తాత్కాలికంగా డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలకు సంబంధించి వచ్చిన వస్తువులు పాడైతే వాటికి మరమ్మతులు చేయడానికి, విద్యుత్తు సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి ఎవరూ ఉండటం లేదు. ప్రతి ఏటా విత్తన నాణ్యతకు 136, ఎరువులకు 106 శాంపిల్స్ వస్తుంటాయి. పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో సకాలంలో పరీక్షలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు.

మొలకశాతం వరకే పరీక్షలు

రాజానగరం: రాజానగరం నియోజకవర్గానికి సంబంధించి కోరుకొండ మండలం కాపవరంలో 2021లో వ్యవసాయ ప్రయోగశాల (అగ్రిల్యాబ్) ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో ఇద్దరు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ప్రయోగశాలలో 2021 - 22లో 24, 2022 - 23లో 7, 2023-24లో 118, 2024-25లో 96 శాంపిల్స్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు రైతులకు తెలిపారు. కాగా అగ్రిల్యాబ్‌లో విత్తనాల స్వచ్ఛత, మొలకశాతం వరకే పరీక్షలు పరిమితమయ్యాయి. సిబ్బంది కొరత, సరైన పరికరాలు లేకపోవడంతో పరీక్షలు రైతులకు సత్వరమే అందించలేకపోతున్నారు. ఈ భవన నిర్మాణానికి సుమారు 60 లక్షలు వరకు వెచ్చించడం గమనార్హం.

ఇవి చేస్తే మేలు..

క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే భూసారం, పైర్లలో తెగుళ్ల నిర్ధారణ పరీక్షలు సైతం అందుబాటులోకి తేవాలి. ల్యాబ్‌లపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి. భూసార, సాగునీటి పరీక్షలు సైతం నిర్వహింపజేయాలి. చీడపీడల బారిన పడిన పైరు నమూనాలను పరీక్షించి రోగ నిర్ధారణ చేయడం, రైతులకు సస్యరక్షణకు సూచనలు ఇస్తే పలువురికి ఉపయోగకరంగా ఉంటుందని వ్యవసాయ నిపుణులు తెలుపుతున్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, సీతానగరం: అత్యవసర మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు.

సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు **ప్రాంతాలు:** హుకుంపేట, కార్తికేయనగర్, వరలక్ష్మికాలనీ, ఈనాడు కార్యాలయం ప్రాంతం, డీఎస్ఆర్ నగర్, రామకృష్ణనగర్, సావిత్రినగర్, చైతన్యనగర్, డీ మార్ట్ ప్రాంతం, ఎండీఓ కార్యాలయ ప్రాంతం, మూడుగుడుల ప్రాంతం, నాగిరెడ్డినగర్

సమయం: ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు **ప్రాంతాలు:** సీతానగరం మండలం వంగలపూడి, సింగవరం, చీపురపల్లి, అచ్యయ్యపాలెం, పెదకొండేపూడి గ్రామాల్లో గృహ అవసరాలకు, పురుషోత్తపట్నం, రామచంద్రపురం, చినకొండేపూడి గ్రామాల్లో వ్యవసాయ బోర్లకు సరఫరా నిలిచిపోతుందన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తివిద్యా కోర్సుల్లో ఖాళీగా సీఈటీ అధ్యాపక పోస్టును భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రధానాచార్యుడు సీహెచ్.దొరబాబు మంగళవారం తెలిపారు. బీటెక్ సివిల్ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు సంబంధిత గ్రూపులో కనీసం 50 శాతం మార్కులు ఉత్తీర్ణత పొందినవారు ఈనెల 19 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 21న కళాశాలలో మౌఖిక పరీక్ష జరుగుతుందన్నారు.

పోస్టుల భర్తీకి వినతి

రాజానగరం: వీఆర్ఏ, వాచ్‌మెన్, అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని తూర్పుగోదావరి వీఆర్ఏ ఉమ్మడి జిల్లాల సంఘం సభ్యులు మంగళవారం కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటరమణ, ప్రతినిధులు ప్రసాద్, దుర్గారావు, సుబ్బారావు విలేకర్లతో మాట్లాడారు. తమ వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. సంఘ భవనం నిర్మాణంపై చర్చించి త్వరలోనే ఒక నిర్ణయం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కలసిన వారిలో డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లా అధ్యక్షులు డి.వీరభద్రరావు, సురేష్, కార్యదర్శులు సత్యనారాయణ, బాబూజీ, వీఆర్ఏలు ఉన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: గోరంట్ల

బొమ్మూరు, బిక్కవోలు, రంగంపేట, న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. హుకుంపేటలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాదిలో నియోజకవర్గంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. అనంతరం గ్రామంలో స్థానిక సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రావి చెట్టు సెంటర్‌లో ఓ ఇస్త్రీ దుకాణం వద్ద బట్టలు ఇస్త్రీ చేశారు. గోరంట్ల రవిరామ్ కిరణ్, ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, మజ్జి పద్మ, దుద్దుపూడి రామకృష్ణ పాల్గొన్నారు. ● ఇల్లపల్లిలో ఏడాది కూటమి పాలనలో రూ.5,18 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని తెదేపా యువనాయకులు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇల్లపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచిపెట్టి ఏడాదిలో చేసిన అభివృద్ధిని వివరించారు. ● కూటమి ప్రభుత్వంలోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి ఆళ్ల గోవిందు అన్నారు. మంగళవారం రంగంపేట మండలం సుభద్రంపేటలో కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను గోవిందుతో పాటు మండల తెదేపా అధ్యక్షుడు ఎలుబండి సత్తిబాబు, నాయకులు ఉద్దండ్రావు శ్రీనివాసరావు, కొమ్మన రాంబాబు, పూసల శ్రీనివాస్, కృష్ణమూర్తి పంపిణీ చేశారు.

హుకుంపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

ఇల్లపల్లిలో కరపత్రాలు పంచుతున్న మనోజ్‌రెడ్డి

మాట్లాడుతున్న డీఈవో వాసుదేవరావు

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

రాజానగరం: ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు సూచించారు. మండలంలోని మల్లంపూడిలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్కూల్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు లక్ష్యసాధనలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు నాయకత్వం వహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంబంధిత కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచాలన్నారు. సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. సమగ్ర శిక్షా ఏఎంవో గౌరీశంకర్ రావు, శైలజ, అనపర్తి ఎంఈవో సత్తిరెడ్డి పాల్గొన్నారు.

THE INNESPETA COOPERATIVE URBAN BANK LTD. NO.B 3015
D.No. 6-5-10, Innespeta,
Opp. Syamala Theatre, RAJAHMUNDRY

RECRUITMENT NOTIFICATION FOR THE POSTS OF IT CLERKS ON CONTRACT BASIS

Applications are invited from Candidates who fulfill below qualification.
Qualification : B-Tech (CSE, IT) / B.Sc., (Computers)
Experience : 2Years IT Domain preferably Bank CBS, IT
Age : Not more than 30 years as on 01-04-2025 (Age relaxation will be given to the MNC experience Candidates)
Last date of application to be reached to bank: 31-07-2025 by 5:00 p.m.
Applications can be sent through courier or through registered post or in person. Detailed Recruitment notification & Applications can be obtained from Bank Head Office at above address during working hours on or before 25-07-2025.
Date : 15-07-2025
Rajahmundry
CHIEF EXECUTIVE OFFICER

సుబ్రహ్మణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ప్రతివారం స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి నిర్వహించే కాలసర్పదోష నివారణా పూజలు మంగళవారం 218 మంది చేయించుకున్నారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామికి పాలు, ఇతర ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి

బిక్కవోలు: మెళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతిని నిర్వహించారు. హెచ్.ఎం జి.లక్ష్మి దుర్గాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె గురించి విద్యార్థులకు వివరించి, ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

శిరస్త్రాణం మీ ప్రాణాలకు రక్ష

రంగంపేట: వాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని ఎస్సై శివప్రసాద్ అన్నారు. శిరస్త్రాణం లేకుండా రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులను మంగళవారం రంగంపేటలో ఏడీబీ రోడ్డుపై నిలిపి వారికి దాని ప్రయోజనాలను వివరించారు.

ఇంటిపట్టా కోసం మహిళపై దాడి

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: మహిళపై కొంతమంది దాడి చేసి గాయపరిచిన ఘటనపై ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రాజీవ్‌కాలనీలో నివాసం ఉంటున్న తిరుకోటి పావనిపై మంగళవారం కొత్తూరు పార్వతి, కొంతమంది మహిళలు కలిసి దాడిచేసి గాయపరిచారని బాధితురాలు ఫిర్యాదు చేశారన్నారు. ఇటీవల పావని నివాసం ఉంటున్న ఇల్లు తనదని పార్వతి పీజీఆర్ఎస్‌లో, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పావని ఆ ఇళ్లు తనదేనని ఫిర్యాదు చేసింది. ఇరువురి ఫిర్యాదులు తీసుకొని విచారించి తగాదాలు పడవద్దని చెప్పి పంపామన్నారు. ఇరువురి వద్ద ఉన్న ఇంటి పట్టాలను తహసీల్దారుకు పంపి ఎవరిపట్టా నిజమైనదో తేల్చాలని చెప్పామని సీఐ తెలిపారు. ఈక్రమంలో వారు పావనిని గాయపరచడంతో జీజీహెచ్‌లో చికిత్స పొందుతుంది. దాడికి పాల్పడిన పార్వతి, మరికొంతమంది మహిళలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లు అయిన జనపరెడ్డి సీతారామ వరలక్ష్మి, సత్యం వెంకటలక్ష్మి గార్లు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో మా క్లయింట్లకు గల జాయింటు హక్కు, పంపకం కొరకై రాజమండ్రి 5వ జిల్లా జడ్జివారి కోర్టు నందు O.S.71/2017గా బదిరెడ్డి మణికంఠ వగైరాలపై దావా వేయడం జరిగినది. సదరు దావా ఇంకా పెండింగులో వున్నది. ఇదిలా వుండగా సదరు దావాలో 1వ ప్రతివాది అయిన బదిరెడ్డి మణికంఠ సదరు దావా విషయాన్ని మరియు క్లయిములను కప్పిపుచ్చి దావాలో ఆస్తులను ఇతరులకు అన్యాక్రాంతం చేయడానికి చూస్తున్నారని మా క్లైంట్లకు రూఢీగా తెలియవచ్చినది. సదరు మణికంఠ చేసే లావాదేవీలు ఏవీ మా క్లయింట్లను బైండు చేయబోవని ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరిపినా అట్టివారు నష్టపోవుదురని తెలియచేయడమైనది.

షెడ్యూలు

ఐటెం నెం.1: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.1D/3రు మరియు మరొక విస్తీర్ణం య.0.31ట్లు పూర్తి విస్తీర్ణం ఆర్.యస్.నెం. 1D/5కు నందు పూర్తి విస్తీర్ణం య.2.36ట్లు నందు య.2.05ట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెట్టభూమి.

ఐటెం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.9రు నందు పూర్తి విస్తీర్ణం య.5.62ట్లు నందు య.5.02ట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెట్టభూమి.

ఐటెం నెం.3: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం. 195/2రు నందు పూర్తి విస్తీర్ణం య.4.09ట్లు నందు ఉత్తరం వైపు య.2.04ట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమి.

ఐటెం నెం.4: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.34/1రు నందు పూర్తి విస్తీర్ణం య.4.47ట్లు నందు మధ్యస్థం మరియు మరొక భూమి ఆర్.యస్.నెం. 34/2రు నందు య.0.80ట్లు పూర్తి విస్తీర్ణం ఆర్.యస్. నెం.34/4రు నందు పూర్తి విస్తీర్ణం య.1.24ట్లు నందు మధ్యస్థ విస్తీర్ణం య.0.44ట్లు నందు య.2.48ట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెరక భూమి.

ఐటెం నెం.5: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.441/2రు నందు పూర్తి విస్తీర్ణం య.7.90ట్లు నందు య.3.95ట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమి.

ఐటెం నెం.6: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.280రు నందు విస్తీర్ణం య.6.86ట్లు విస్తీర్ణం నందు ఉత్తరం వైపు య.0.84ట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమి.

ఐటెం నెం.7: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.285రు నందు పూర్తి విస్తీర్ణం య.5.65ట్లు నందు య.0.15ట్లు మరియు మరొక ఆర్.యస్.నెం.283/4 నందు య.0.41ట్లు పూర్తి విస్తీర్ణం గల వ్యవసాయ భూమి.

ఐటెం నెం.8: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.284రు నందు య.3.56ట్లు పూర్తి విస్తీర్ణం గల జిరాయితీ మెట్టభూమి.

ఐటెం నెం.9: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.442/2రు నందు య.2.09ట్లు పూర్తి విస్తీర్ణం గల జిరాయితీ మెట్టభూమి.

ఐటెం నెం.10: తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్-రిజిస్ట్రీ, గోకవరం మండలం, తంటికొండ గ్రామం, తంటికొండ గ్రామ పంచాయితీ నందు ఆర్.యస్.నెం.479రు నందు య.3.93 1/4ట్లు పూర్తి విస్తీర్ణం గల జిరాయితీ మెరక భూమి.

M/s.RAMANS, Advocates,
P.S.GOPAL, A.L.V.K.L. PRASAD, (Lakshman)
46-16-24/B, Danavaipeta, Rajamahendravaram
Cell: 75991 62782, 98483 38421

వీసీ ప్రసన్నశ్రీకి అభినందనలు

రాజానగరం: నన్నయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ ఇటీవల నెల్సన్ మండేలా ఇన్‌స్పైర్ అవార్డు-2025 అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనేతర పొరసేవల సిబ్బంది సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం ఆమెకు అభినందనలు తెలిపారు. వీసీ ఛాంబర్‌లో ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించారు. ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుని రాష్ట్రపతి చేతులమీదుగా నారీ పురస్కార్ అందుకున్న మహిళ వీసీగా రావడం ఆనందంగా ఉందన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి

బొమ్మూరు, న్యూస్‌టుడే: హుకుంపేటలో వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. చిరువ్యాపారులకు సహకార సంఘం తరఫున ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రెసిడెంట్ బొప్పన శ్రీనివాస్, సభ్యులు సోము వినాయక్, గోరంట్ల రవిరామ్ కిరణ్, మండల అధ్యక్షుడు ప్రసాద్, సర్పంచి రమేష్ పాల్గొన్నారు.

ఇద్దరు బాలికలు అదృశ్యం

కడియం, న్యూస్‌టుడే: కడియం గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమైన ఘటన కడియం పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటేశ్వరరావు వివరాల ప్రకారం.. కడియంలో నివాసముంటున్న ఇద్దరు బాలికలు స్థానిక ఆంజనేయ స్వామి గుడికి దర్శనానికి అని చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చారు. తిరిగి ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేయడంతో పాటు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని సీఐ వివరించారు.

తెగిన విద్యుత్తు తీగ

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురం రజకుల వీధిలో మంగళవారం రాత్రి విద్యుత్తు తీగ తెగిపడింది. ఆసమయంలో అక్కడ ఎవరూ లేకపోవటంతో ప్రమాదం తప్పింది. ఈ విషయం న్యూస్‌టుడేకి తెలిసిన వెంటనే బలభద్రపురం లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వగా సిబ్బందిని పంపి తీగ సరిచేయించి విద్యుత్తు పునరుద్ధరించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

దోచుకో దాచుకో ఇదే జగన్ నినాదం: టీకే విశ్వేశ్వరరెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: జగన్‌మోహన్‌రెడ్డి దోచుకో దాచుకో అనే నినాదంతోనే పని చేస్తుంటారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా సత్తి బుల్లిరెడ్డి నియమితులైన సందర్భంగా అనపర్తిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తి బుల్లిరెడ్డికి నియామకపత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు బుల్లిరెడ్డిని ఘనంగా సత్కరించారు. 151 సీట్ల నుంచి 11కి పరిమితమైన జగన్ వచ్చే ఎన్నికల్లో 1కే పరిమితమవుతారని అన్నారు. వైఎస్ఆర్ మీద అభిమానంతో జగన్ చెంతన చేరిన నాయకులంతా కాంగ్రెస్‌లో చేరేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. డా.వడయార్, మేడవరపు భద్రం దొర, జేటీరామారావు, కొల్లిచిన్న, దాసరి లావరాజు, కేవిఆనంద్ కుమార్, అరసాడ రాము పాల్గొన్నారు.



సత్తి బుల్లిరెడ్డికి నియామకపత్రాన్ని అందజేస్తున్న టీకే విశ్వేశ్వరరెడ్డి

ధవళేశ్వరంలో డ్రోన్ నిఘా

అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవటానికి ఏర్పాటు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఒకప్పుడు శివారు ప్రాంతాలపై గస్తీ అంటే పోలీసులకు తలకుమించిన భారంగా ఉండేది. ఎంత నిఘా పెట్టినా ఏదో ఒక చోట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండేవారు. ఇటీవల పోలీస్‌స్టేషన్లకు డ్రోన్ కెమేరాలు అందించి స్టేషన్ సిబ్బందికి డ్రోన్ ఆపరేటింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. ఈ డ్రోన్ కెమెరాలు శివారు ప్రాంతాలు ఎక్కువగా ఉన్న స్టేషన్లకు వరంగా మారింది. గోదావరి తీరంతోపాటు శివారు ప్రాంతాలు ఎక్కువగా కలిగి ఉన్న ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ డ్రోన్ కెమెరా సహాయంతో శివారు ప్రాంతాలపై నిఘా పటిష్ఠం చేసి శివారు ప్రాంతాలను పూర్తిగా జల్లెడ పడుతున్నారు. కోడిపందేలు, జూదశిబిరాలు, బహిరంగంగా మద్యం తాగుతున్న వారిని ఈ కెమెరాలతో గుర్తించి వారి ఆట కట్టిస్తున్నారు. పలు సంఘటనల్లో నేరాలు జరగకుండా ముందుగానే అరికట్టడానికి డ్రోన్ కెమెరా ఎక్కువగా ఉపయోగపడుతుంది.

సమస్యాత్మక ప్రాంతాలపై..

ధవళేశ్వరంలో సమస్యాత్మక ప్రాంతాలైన ఎర్రకొండ, కంచరలైన్, పీవీఆర్ లేఅవుట్, సుందర చైతన్య ఆశ్రమం, గోదావరి గట్టుప్రాంతం, కాటన్ బ్యారేజీ తదితర ప్రాంతాల్లో రోజూ ఉదయం, సాయంత్రం సమయాల్లో డ్రోన్ కెమెరాలతో గస్తీ కాస్తున్నారు. ● గతనెలలో డ్రోన్‌తో కంచరలైన్ వద్ద పరిశీలిస్తుండగా బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురు యువకులను గుర్తించి స్టేషన్‌కు సమాచారం అందించారు. సీఐ గణేష్ ఆధ్వర్యంలో నిమిషాల వ్యవధిలో అక్కడకు చేరుకొని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ● ఈ నెలలో జాతీయరహదారి చెంతన ఉన్న మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వద్ద మద్యం సేవిస్తున్న యువకులను డ్రోన్ కెమెరాతో గుర్తించి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ధవళేశ్వరం పరిధి గోదావరి పరివాహక ప్రాంతం (డ్రోన్ చిత్రం)

నిత్యం పర్యవేక్షిస్తున్నాం..

జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాలు, గోదావరి తీరప్రాంతాల్లో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో నిఘా పటిష్ఠం చేశాం. చట్టవ్యతిరేక పనులు, అసాంఘిక కార్యకలాపాలు సాగించేవారిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు కూడా తమప్రాంతాల్లో ఆకతాయిల అల్లర్లు గురించి సమాచారం అందించి సహకరించాలి.

- టి.గణేష్, ధవళేశ్వరం సీఐ

ప్రకటన

నా క్లయింటు శ్రీ యసమండి జగన్నాథరాజు, తండ్రి: యసమండి వెంకటరాజు, నివాసం : జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప్రస్తుతం ఏలూరు జిల్లా, లోగడ ప.గో. జిల్లా యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు వద్ద తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా) కరప మండలం, వేళంగి గ్రామ నివాసి అయిన శ్రీమతి నురుకుర్తి వీరలక్ష్మి, భర్త: సాలమన్ రాజు అనువారు ప్రోనోటు బాకీ తాలూకు ఈక్విటబుల్ మార్టుగేజ్ బాకీ బకాయి పడి, సదరు బాకీ ఎగవేయు దురుద్దేశముతో, సదరు బాకీకి హామీగా ఇచ్చిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తులను తన అనుచరులతో కలసి నా క్లయింటుపై దౌర్జన్యం చేసి, అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచుండగా, నా క్లయింటు బాకీ వసూలు చేసుకొనుటకు గాను మరియు సదరు నురుకుర్తి వీరలక్ష్మి మరియు వారి అనుచరుల నుండి ఇంజంక్షన్ కోరుతూ గౌరవ పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, తూ.గో. జిల్లా నందు ఓ.యస్. నెం. 73/2025 గల ఈక్విటబుల్ మార్టుగేజ్ దావా దాఖలు చేసినారు. కావున, సదరు షెడ్యూలు ఆస్తిపై ప్రతివాది అయిన నురుకుర్తి వీరలక్ష్మి ద్వారా ఎవరూ ఎట్టి అగ్రిమెంట్లు గాని, దస్తావేజులు గాని పొందే చర్యలు చట్ట విరుద్ధము అయివున్నవి. ఒకవేళ అట్టివి ఏమైనా లావాదేవీలు జరిపి, షెడ్యూలు ఆస్తిపై బాకీ వసూలు చేసుకొనే నా క్లయింటు హక్కుకు భంగం కలిగించిన యెడల, ప్రతివాదితో పాటు లావాదేవీలు జరిపే వారు కూడా తగు బాధ్యత వహించవలసివుండునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు :

తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు సబ్ రిజిస్ట్రార్లో చేరిన, ఈలకొలను పంచాయతీ ఏరియా, ఈలకొలను గ్రామం, జిరాయితీ మెరక.

1వ ప్రతి: ఆర్.యస్. నెం. 264, పూరా య. 7-65 ట్లులో దక్షిణం వైపు య. 3-82 1/2 ట్లు లేక 1.548 హెక్టార్లు, భూమికి హద్దులు: **తూర్పు:** కొవ్వూరి నాగిరెడ్డి గారి భూమి, **పడమర:** పుట్టా సత్యనారాయణ, వగైరాల భూమి, **దక్షిణం:** పంపన నాగరత్నం గారి భూమి, **ఉత్తరం:** పంపన నాగరత్నం గారి భూమి.

2వ ప్రతి: ఆర్.యస్. నెం. 265, పూరా య. 4-00ట్లులో దక్షిణం వైపు య. 2-16 1/2 ట్లు లేక 0.876 హెక్టార్లు, భూమికి హద్దులు: **తూర్పు:** కొవ్వూరి నాగిరెడ్డి గారి భూమి, **పడమర:** పుట్టా సత్యనారాయణ, వగైరాల భూమి, **దక్షిణం:** పంపన నాగరత్నం గారి భూమి, **ఉత్తరం:** పంపన నాగరత్నం గారి భూమి.

3వ ప్రతి: ఆర్.యస్. నెం. 267, పూరా య. 7-95 ట్లులో పడమర వైపు య. 5-75 ట్లులో దక్షిణం వైపు య. 2-87 1/2 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** కొవ్వూరి నాగిరెడ్డి గారి భూమి, **పడమర:** పుట్టా సత్యనారాయణ, వగైరాల భూమి, **దక్షిణం:** దుద్దుపూడి రామాచార్య వగైరాల భూమి, **ఉత్తరం:** పంపన నాగరత్నం గారి భూమి.

వెరశి మూడు ప్రతులు కలిపి య. 8-86 1/2 ట్లు భూమిని, ఇందలి యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.

స్థలం : పెద్దాపురం,
తేది : 14-07-2025.

శ్రీరాముల నాగ మునీంద్ర,
పిటీషనర్లు తరపు న్యాయవాది, కొవ్వూరు/పెద్దాపురం.

(c) eenadu

కొవ్వూరు

● కొవ్వూరు ● నిడదవోలు ● గోపాలపురం

గోకర్ణేశ్వరస్వామికి పూజలు

ఉండ్రాజవరం: ఆషాఢ మాసం పురస్కరించుకుని ఉండ్రాజవరంలో గోకర్ణేశ్వర స్వామి ఆలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణ మంగళవారం నిర్వహించారు.

ఉపాధ్యాయుడి గైర్హాజరుపై విచారణ

ఉండ్రాజవరం: చిలకపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రామచంద్రరావు విధులు సరిగ్గా నిర్వహించటం లేదని, సొంత వ్యాపార పనులు చేసుకుంటున్నారని స్థానికుల ఫిర్యాదుపై ఉపవిద్యాశాఖాధికారి మురళిసత్యనారాయణ గురువారం విచారణ చేపట్టారు. పాఠశాలలో సక్రమంగా ఉండటం లేదనే విషయాన్ని గుర్తించామన్నారు. చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఈవోలు శారదజ్యోత్స్న, సక్సేనారాజు పాల్గొన్నారు.

ఆదమరిచారో.. అంతే సంగతులు

జగన్నాథపురంలోని ఆయా కూడళ్ల వద్ద ఉన్న భూగర్భ మురుగు కాలువలకు మూతలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. సీసీ రోడ్డుకు మధ్యలో ఇవి ఉండడంతో వాహనదారులతోపాటు పాదాచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అప్రమత్తంగా లేకపోతే వాటిలో పడి క్షతగాత్రులయ్యే అవకాశం ఉంది. రాత్రి సమయాల్లో ఈ గుంతలు కనిపించడం లేదు. సమస్యపై గ్రామ సర్పంచి చెల్లారి శ్రీనివాస్‌ను వివరణ కోరగా వాటిపై మూతలు వేయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు - న్యూస్‌టుడే, నల్లజర్ల

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రహదారులపై ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అవసరమని ఎస్పీ బి.నరసింహ కిషోర్ అన్నారు. డీఎస్పీ జి.దేవకుమార్, టోల్ ప్లాజా ప్రతినిధులతో కలిసి మంగళవారం జాతీయ రహదారిని తనిఖీ చేశారు.

జాతీయ రహదారిని పరిశీలించి సూచనలిస్తున్న ఎస్పీ నరసింహ కిషోర్

గామన్ వంతెన టోల్‌ప్లాజా నుంచి గ్రామీణ స్టేషను పరిధి కాపవరం శివారు వరకు జాతీయ రహదారిపై వెళ్లి పలు ప్రదేశాలను పరిశీలించారు. అవసరమైన చోట్ల వేగ నిరోధకాలు, సూచికలు, సీసీ కెమెరాల ఏర్పాటుపై చర్చించారు. సర్వీసు రోడ్డు జాతీయ రహదారి కలిసే చోట్ల కెమెరాలు, వేగ నియంత్రణ, జీబ్రా లైన్లు, సూచికలు, తదితర ఏర్పాట్లు చేయాలని టోల్‌ప్లాజా మేనేజరు రాజీవ్‌జాదోన్, రూట్ ఇన్‌ఛార్జి ఆశిష్‌లకు సూచించారు. ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌నబీ, కొవ్వూరు పట్టణ, గ్రామీణ సీఐలు పి.విశ్వం, కె.విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనలేం.. తినలేం

■ పెరుగుతున్న కూరగాయల ధరలు
■ మారిన వాతావరణ పరిస్థితులే కారణం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: ఆషాఢమాసంలోనూ ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు నడి వేసవి తరహాలో ఎండ చుర్రుమంటోంది. చినుకు జాడ కనిపించడం లేదు. దీంతో ఉద్యానపంటలు కళ తప్పుతున్నాయి. సరైన దిగుబడి లేక కూరగాయల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. శ్రావణమాసం రాకముందే ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు.

తాళ్లపూడి వారపుసంతలో కూరగాయలు

కూరగాయలు	ప్రస్తుతం (కేజీ రూ.లలో)	పదిరోజుల కిందట
చిక్కుడు	120	60
మిర్చి	120	50
దోస	40	20
వంకాయలు	70(నలుపు)	40
వంకాయలు	50(తెలుపు)	35
బీర	60	40
టమాట	40	30
అల్లం	80	60
బంగాళదుంపలు	50	30
బెండ	40	20
మునగ	120	80
అనప(ఒకటి)	30	20

శ్రావణం రాకముందే..

వినియోగం పెరగడం, దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి. ఓ మోస్తారుగా ఉన్న ధరలు పది రోజుల్లోనే రెట్టింపయ్యాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలవారు బెంబేలెత్తుతున్నారు. సుమారు మరో పది రోజుల్లో ఆషాఢమాసం ముగుస్తోంది. శ్రావణమాసం ప్రారంభమవుతోంది. పెళ్లిళ్ల తదితర శుభకార్యాలు మొదలుకానుండటంతో ఈ ధరలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది.

దిగుబడిపై ఎండల ప్రభావం..

కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలోని ఆయా మండలాల్లో సుమారు 10 వేల హెక్టార్లల్లో కూరగాయల పంటలను సాగుచేస్తున్నారు. తాళ్లపూడి, కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, గోపాలపురం, నల్లజర్ల ప్రాంతాల్లో వీటి సాగు ఎక్కువగా ఉంటుంది. దుంపల సాగు తప్ప అన్నీ రకాల కూరగాయలు ఇక్కడ పండిస్తున్నారు. ఆయా వారపుసంతలతోపాటు రైతు బజార్లకు సరఫరా చేస్తున్నారు. అటు తాడేపల్లిగూడెం ఇటు రాజమహేంద్రవరం మార్కెట్‌లకు తరలిస్తుంటారు. ఈ ఏడాది జూన్‌లో వేసిన పంటలకు జులై వచ్చేసరికి ఎండల వల్ల ఎదుగుదల కనిపించడం లేదు. పూత, పిందెలేక దిగుబడిపై ప్రభావం పడిందని రైతులు చెబుతున్నారు.

ఘనంగా శేషారావు పుట్టినరోజు వేడుకలు

నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిడదవోలు తెదేపా కార్యాలయంలో పెరవలి డీసీ అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీనివాస్, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావులు కేకు కోసి పంచిపెట్టారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్లూరి పుష్పావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ● చివటం, వేలివెన్ను తదితర గ్రామాల్లో శ్రేణులు కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ● తీపర్రు తెదేపా కార్యాలయంలో కూటమి నాయకులు వేడుకలు నిర్వహించారు.

నిడదవోలులో కేకు కోస్తున్న తెదేపా శ్రేణులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ|| 10 - మ|| 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

వృథాగా పోతున్న తాగునీరు

సమస్య: క్రిస్టియన్‌పేట జగ్జీవన్‌రామ్ అసోసియేషన్ భవనం ఎదుట వీధిలో పైపులైను ధ్వంసమై మంచినీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా నీరు పోతున్నా పట్టించుకోవడం లేదు. - దాసు, దావీదు, స్థానికులు

సమాధానం: పైపులైను మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - జి.సంధీప్, పురపాలక కమిషనర్

- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పూడిక తీశారు

స్పందనకు వందనం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రక్కిలంక స్టేట్‌బ్యాంక్ బ్రాంచికి వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి పోయాయి. ఈ సమస్యను మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి సందీరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. సిబ్బందిని పంపి పిచ్చిమొక్కలు, వ్యర్థాలు తొలగింపజేశారు.

గుర్రపు డెక్క తొలగించారు

ఈనాడు స్పందన

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం శెట్టిపేట-ఉండ్రాజవరం మండలం వేలివెన్నుల మధ్య నరసాపురం కాలువపై ఉన్న కాకరపర్రు రెగ్యులేటర్ వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించారు. రెగ్యులేటర్ వద్ద గుర్రపుడెక్క పేరుకుపోయి ఆయకట్టు రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ఈనాడులో ప్రచురితమైన కథనానికి జలవనరులశాఖ అధికారులు స్పందించి గుర్రపుడెక్కను తొలగింపజేశారు.

రజకులను ఇబ్బంది పెడితే ఉద్యమిస్తాం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వృత్తి చెరువుల విషయంలో రజకులను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని రజక జన సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్టయ్య డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో రజక నాయకులు మంగళవారం పశివేదల గ్రామంలో పర్యటించారు. అక్కడి వృత్తి చెరువు సమస్యను స్థానిక నాయకులు బృందానికి వివరించారు. సర్పంచి తంపట్ల సింహాచలం, కార్యదర్శి భూపతి, ఎంపీటీసీ సభ్యుడు కె.బాలకృష్ణ, కొవ్వూరు ఆర్డీవో, డీఎల్పీవో కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చారు. అనంతరం కట్టయ్య మాట్లాడుతూ పశివేదలలో రజకులకు కేటాయించిన చెరువు ఆక్రమణలకు గురై విస్తీర్ణం తగ్గిందని, చెరువులో కొద్ది భాగాన్ని పూడ్చి రోడ్డు నిర్మాణం చేపట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కోటిచుక్కల నాగేశ్వరరావు, కార్యదర్శి రాచకొండ అమ్మిరాజు, కోశాధికారి బి.శ్రీనివాస్, కాకరపర్తి చినవెంకట్రావు, స్థానికులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

కొవ్వూరు పట్టణం, చాగల్లు, నల్లజర్ల, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని కుమారదేవంలో మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి అభివృద్ధి, సంక్షేమ పథకాల తీరును వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమ్మిశెట్టి రవితేజకు రూ.58 వేలు, శ్రీరంగం వెంకటలక్ష్మికి రూ.44,319 విలువైన చెక్కులను అందించారు. ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, కొప్పాక జవహర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ✦ చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం సాధించిన విజయాలను తెలియపరిచి కరపత్రాలను అందించారు. అక్క హరిబాబు, గొల్లిపల్లి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ✦ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నల్లజర్ల మండలంలోని తూర్పు చోడవరం, తెలికిచెర్ల, గుండేపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేశారు. తూర్పు చోడవరంలో సీసీ రోడ్డును ప్రారంభించారు. నియోజకవర్గ ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, జమ్మల సతీష్, కూచిపూడి ఉదయ్ భాస్కర్, ఉండవల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఊనగట్లలో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
దొమ్మేరు బ్రాంచ్
దొమ్మేరు, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534351.

స్వాధీనత ప్రకటన
అపెండెక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత : శ్రీ ఆకాశం రాజుబాబు గారు చెల్లించవలిసిన బకాయి మొత్తం రూ.5,02,467.27/- (అక్షరాల ఐదు లక్షల రెండు వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.03.05.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత బకాయిసొమ్ము చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), 2002 చట్టములోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4)కు అనుబంధమైన రూల్స్ (8) ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది.14.07.2025 న స్వాధీనపరుచుకున్నారని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము రూ.5,02,467.27/- (అక్షరాల ఐదు లక్షల రెండు వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికిఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు:
కొవ్వూరు మండలం, దొమ్మేరు, డి నెం.8-109/1, ఆర్ ఎస్ నెం.512/1 వద్ద విస్తీర్ణం 220 చ||గ||ములోని రెసిడెన్షియల్ ఇల్లు. హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్డు, దక్షిణం : ఆకాశం నాగలింగం గారి కుమారులు యొక్క స్థలం & ఇల్లు, పడమర : ఆకాశం వీరబ్రహ్మం గారి ఇంటి పోర్షన్ వాటా, ఉత్తరం : 8 అ||ల వెడల్పు దారి.

తేది : 14.07.2025
ప్రదేశం : దొమ్మేరు
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

సమ సమాజ నిర్మాణానికి బౌద్ధం దోహదం

ఉండ్రాజవరం: సమ సమాజ నిర్మాణానికి బౌద్ధం దోహదపడుతుందని బౌద్ధ పీఠాధిపతి అనాలయొ అన్నారు. ఉండ్రాజవరంలోని బుద్ధవిహార్‌ను భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ మంగళవారం సందర్శించారు. నిర్మాణంలో ఉన్న బుద్ధవిహార్‌కు రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. బౌద్ధపీఠంలో బుద్ధుని విగ్రహం వద్ద ఆరాధనలో పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు.

జ్యోతి వెలిగిస్తున్న రామచంద్రయాదవ్

స్మార్ట్ మీటర్లతో పేదలకు భారం

కొవ్వూరు పట్టణం, నిడదవోలు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లతో పేద ప్రజలపై భారం మోపుతున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈమని మల్లిక అన్నారు. సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో కొవ్వూరు రాజేశ్వరి రామకృష్ణన్ నగర్ (ఇందిరమ్మ కాలనీ)లో మంగళవారం ప్రదర్శన, ప్రజా చైతన్య సభను నిర్వహించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గతంలో తెదేపా బషీర్‌బాగ్ ఉద్యమం ప్రభావంతో అధికారం కోల్పోయిందని, ఇప్పుడు మరలా విద్యుత్తు ఉద్యమాన్ని రెచ్చగొట్టే నిర్ణయాలు చేయడం సరికాదన్నారు. ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఈమని గీష్మ, మల్లిక, గెడ్డం పార్వతి, బేబి రాణి, సత్య, జమీల, సుజాత పాల్గొన్నారు. ✦ ప్రజలపై పెనుభారం మోపి ఆదానికి లాభం కలిగించే స్మార్ట్ మీటర్లు వద్దంటూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నిడదవోలులో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాంబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రజలు తిరస్కరించాలని కోరారు.

కొవ్వూరులో సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ప్రదర్శన

సొసైటీలతో రైతుల అభివృద్ధికి కృషి

దేవరపల్లి, న్యూస్‌టుడే: సొసైటీల ద్వారా రైతులకు అండగా నిలబడి, వారి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. దేవరపల్లి మండలం కురుకూరు సొసైటీ ఛైర్మన్ యలమాటి భాస్కరరావు, సభ్యులు నూతలపాటి గాంధీ, బొల్లం నాగేశ్వరరావుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ధాన్యం అమ్మకాలు చేసిన రైతులకు సుమారు రూ.218 కోట్లు జమచేశామన్నారు. 34,990 మంది తల్లులకు తల్లికి వందనం పేరుతో రూ.45.46 కోట్లు అందించామన్నారు. పీ4 పథకంలో భాగంగా దేవరపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనానికి పరమేశు బయోటక్ కర్మాగారం యజమాన్యం రూ.కోటి విరాళం ప్రకటించారన్నారు. నియోజకవర్గంలో ఉన్న 17 సొసైటీలకు అభివృద్ధిలో పోటీ పెట్టి ప్రోత్సాహిస్తామన్నారు. రప్పా రప్పా పీకలు కోస్తామని వైకాపా నాయకులు పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజలు ఉన్న సీట్లను కూడా లేకుండా చేస్తారని మండిపడ్డారు. కొయ్యలమూడి చిన్నబాబు, సుధారాణి, గన్నమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, పెన్మత్స సుబ్బరాజు, సర్పంచి అనంతలక్ష్మి పాల్గొన్నారు.

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

విద్యారంగంలో చేస్తున్న కృషికి సత్కారం

నిడదవోలు, న్యూస్‌టుడే: విద్యారంగంలో చేస్తున్న కృషికి నిడదవోలుకు చెందిన డాక్టర్ ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తిని అఖిల భారతీయ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నరసారావుపేటలో సత్కరించారు. ఆయన విద్యారంగానికి, తెలుగు సాహిత్యానికి, పురాణ సాహిత్యానికి చేసిన విశిష్ట సేవలకు పురస్కారాన్ని అందచేశారు.

కృష్ణమూర్తిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘ నాయకులు

సమస్యలపై ప్రత్యేక దృష్టి

గోపాలపురం: మండలంలోని సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. ఆయన అధ్యక్షతన స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత సర్వసభ్యసమావేశంలో తెలియజేసిన సమస్యలు ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజమనోహర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అంతంతమాత్రంగానే హాజరయ్యారు.

మాట్లాడుతున్న సత్యనారాయణ

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

చాగల్లు: కార్మికులతో తాళ్లపూడి మండలం గోపవరం నుంచి వస్తున్న బస్సును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొన్న సంఘటనపై గ్రామీణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఈ నెల 12 కార్మికులతో వస్తున్న బస్సును కొవ్వూరు మండలం కుమారదేవం వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో బస్సును నడుపుతున్న డ్రైవర్ బి.రమేష్ కుమార్‌కు గాయాలయ్యాయి. అతనిని రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ కె.భగవాన్‌దాసు తెలిపారు.

దుర్గంధంతో అవస్థలు

నల్లజర్ల: మామిడి, నిమ్మ తుక్కు నిల్వ చేసిన ప్రదేశాన్ని ఖాళీ చేయాలంటూ గ్రామస్థులు గొడవ పడిన సంఘటన మండలంలోని దూబచర్లలో మంగళవారం చోటుచేసుకుంది. దూబచర్ల శివారులో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తులు మామిడి, నిమ్మకు సంబంధించిన తుక్కును డ్రమ్ముల్లో కొంతకాలం నిల్వ చేసాక వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో డ్రమ్ముల నుంచి దుర్గంధం విపరీతంగా రావడంతో భరించలేని గ్రామస్థులు నిల్వ చేసిన ప్రాంతానికి మంగళవారం మధ్యాహ్నం వెళ్లి ఖాళీ చేయాలని సంబంధిత వ్యక్తులతో గొడవకు దిగారు. అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

నిర్యాణము

కీ||శే|| శ్రీమతి కలగర సుభద్ర దేవి
బుట్టాయగూడెం
జననం: 10-10-1963 మరణం: 07-07-2025

కల్మషమెరుగని నిండు మనస్సుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నతమూర్తి శ్రీమతి కలగర సుభద్ర దేవి గారి మరణం మాకు తీరని లోటు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త: కలగర రామచంద్ర రావు Ex. PACS అధ్యక్షులు
తల్లి: పాలడుగు అనంత వెంకటలక్ష్మీ సత్యనారాయణమ్మ
కుమార్తెలు: వట్టికూటి శిరీష, త్సలికి శర్వాణి అల్లుళ్ళు: గౌతమ్, విజయ్
మనుమడు: వివన్
బావగారు: కలగర విఘ్నేశ్వరరావు తోటికోడలు: శేషారత్నం
బావ గారి కుమార్తెలు - అల్లుళ్ళు:
తానంకి సౌమ్య - ప్రసాద్, దేవినేని సునీల - దినేష్
బావ గారి మనుమలు: ఫణిసాయి విశిష్ఠ, సాయిష్; ఆశ్రిత సాయి
బావగారు: కలగర కుమారస్వామి తోటికోడలు: అమరావతి
బావ గారి కుమారులు - కోడళ్ళు:
కలగర శ్రీనివాస్ - పవిత్ర, కలగర శ్రీహర్ష - కవిత
బావ గారి మనుమలు:
అశీష్, అశ్విత్ శిశిర, అరవింద్
తమ్ముడు: పాలడుగు రామకృష్ణ బాబు మరదలు: అరుణశ్రీ
ఆడపడుచు: ఆలపాటి జానకీలక్ష్మి - పెదసోమరాజు
ఆడపడుచు కుమార్తెలు: కళ్యాణి, కవిత ఆడపడుచు కుమారుడు: జలకృష్ణ

పెద్దకార్యం: ది. 17-07-2025, గురువారం బుట్టాయగూడెం గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును. గాన తెలియపర్చడమైనది. 99892 24324

శ్రద్ధాంజలి

కీ||శే|| శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారు
W/o వీర్రాజు (లేటు)
మలకపల్లి, తాళ్లపూడి మండలం

మాకు అత్యంత ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీ మద్దిపాటి ప్రకాశరావు & బ్రదర్స్ మాతృమూర్తి శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారి మరణానికి చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

మలకపల్లి గ్రామ ప్రజలు

ముప్పిడి వెంకటేశ్వరరావు శాసనసభ్యులు కొవ్వూరు.
జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయచౌదరి కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఛైర్‌పర్సన్: మలకపల్లి LSCS, కొవ్వూరు
కంఠమణి రామకృష్ణారావు కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఛైర్‌పర్సన్: శ్రీరామ PACS, కొవ్వూరు
మద్దుకూరి సోమసుందరరావు, Rtd. S.I.
మద్దుకూరి ఎర్రఅబ్బులు
చెరుకూరి వెంకట్రావు
ఇమ్మణ్ణి రాధాక్రిష్ణ
నున్న సత్యనారాయణ (రవీంద్రభారతి స్కూలు)
చెరుకూరి సత్యనారాయణ (పుల్లారావు)
సుంకవల్లి సత్తిబాబు
మద్దుకూరి నవీన్‌కుమార్
మూతిన రాధాక్రిష్ణ (బరమయ్య)
మద్దుకూరి జానకిరామయ్య
కుంటముక్కల ప్రేమ్‌చంద్
మూతిన రాధాక్రిష్ణ
మద్దుకూరి సత్యనారాయణ (అబ్బులు)
గెడ్డం జగన్
గెడ్డం జాన్

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారు
W/o వీర్రాజు గారు (లేటు)
మలకపల్లి, తాళ్లపూడి మండలం
జననం: 1-1-1933 మరణం: 4-7-2025

మాకు అత్యంత ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీ మద్దిపాటి ప్రకాశరావు గారు, శ్రీ మద్దిపాటి సూర్యప్రభాకరరావు గారు, శ్రీ మద్దిపాటి రామారావు గార్ల మాతృమూర్తి శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

మలకపల్లి విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్, మలకపల్లి
ఛైర్‌పర్సన్: జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయ చౌదరి
పర్సన్లు: సిద్దా సీతారామకృష్ణ, బోడపాటి గంగరాజు
C.E.O: R.V.V.సత్యనారాయణ మరియు సిబ్బంది

(c) eenadu

జిల్లాలో 414 మలేరియా కేసులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఈ ఏడాది జిల్లాలో ఇప్పటి వరకు జిల్లాలో 414 మలేరియా, 13 డెంగీ కేసులు నమోదయ్యాయని జిల్లా మలేరియా అధికారి పీఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. జంగారెడ్డిగూడెంలో మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ఆర్‌డీ కిట్లతో చేసే పరీక్షలతో డెంగీ నిర్ధారణ కాదన్నారు. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే నిర్ధారణ పరీక్షలు జరగాలన్నారు. కాని పక్షంలో అది డెంగీ కాదన్నారు.

16 గ్రామాలకు విముక్తి

వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఎద్దువాగు వంతెన

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలోని ఎద్దువాగు వంతెన వద్ద గోదావరి వరద ఉద్ధృతి పూర్తిగా తగ్గింది. దీంతో 4 రోజులుగా జలదిగ్బంధంలో చిక్కుకున్న 16 గ్రామాల ప్రజలకు మంగళవారం ఉదయం నుంచి విముక్తి లభించింది. అయితే బురద ఎక్కువగా పేరుకుపోయింది. దాన్ని తొలగిస్తే రాకపోకలకు ఇబ్బందులు ఉండవని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బయట పడుతున్న ఇసుక తిన్నెలు

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరికి వచ్చిన వరద తగ్గుముఖం పట్టడంతో పోలవరం వద్ద ఇసుక తిన్నెలు బయట పడుతున్నాయి. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద మంగళవారం సాయంత్రానికి నీటి మట్టం 28.25 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 2.20 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తోంది. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల నుంచి ప్రాజెక్టు కుడి కాలువలోకి 7,700 క్యూసెక్కులు విడుదల కొనసాగుతోంది.

ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పాఠశాల నిర్వహణ, అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈవో కె.ఆనంద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తోటపల్లిలోని హీల్ పాఠశాలలో నాయకత్వ అభివృద్ధి లక్షణాలపై నిర్వహిస్తున్న శిక్షణలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని పాఠశాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, పీఎంసీ కమిటీ, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలను పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని సూచించారు.

రయ్‌రయ్‌కు అడ్డంకులు

జాతీయ రహదారుల పనుల్లో ఎడతెగని జాప్యం

ఈనాడు-ఏలూరు

సంవత్సరాలు గడుస్తున్నా కీలకమైన జాతీయ రహదారుల పనులు కొలిక్కి రావడం లేదు. అసంపూర్తి పనులతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా జాతీయ రహదారుల యంత్రాంగానికి, గుత్తేదారులకు కనువిప్పు కావడం లేదు. నాలుగేళ్ల కిందట తలపెట్టిన పామర్రు - దిగమర్రు జాతీయ రహదారి కైకలూరు ప్రాంతంలో.. జిల్లా మీదుగా విశాఖ వెళ్లే ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే కొయ్యలగూడెం వద్ద కొంత భాగం అసంపూర్తిగా ఉండిపోయింది. దీంతో గుంతల రహదారులపై ప్రయాణిస్తూ ఎంతో మంది గాయాల పాలవుతున్నారు.

భుజబలపట్నం వద్ద ఎగుడు దిగుడుగా రహదారి

1 పామర్రు-దిగమర్రు 165వ జాతీయ రహదారి విస్తరణ ప్రారంభించి నాలుగేళ్లయింది. ఈ పనులు జిల్లా పరిధిలోని కైకలూరు ప్రాంతంలో ఇంకా 4.5 కి.మీ మేర అసంపూర్తిగా ఉన్నాయి. ఇప్పటికే ఆగి ఐదారు మాసాలవుతోంది. దీని నిర్మాణానికి అవసరమైన భూసేకరణ 98 శాతం రైతుల అంగీకారంతో సజావుగా జరిగింది. ఒకరు కోర్టును ఆశ్రయించారు. ఇది పరిష్కరించాలి. సింగాపురం, భుజబలపట్నం, ఆటపాక, పల్లెవాడ వరకు చేపట్టాల్సిన పనులు ఆలస్యమై రహదారి ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. దీంతో ఆ మధ్య ఈ ప్రాంతాల్లో పనులను సబ్ లీజుకు ఇచ్చారు. వారికి బిల్లుల చెల్లింపులో ఆలస్యమైందని పనుల్ని అటకెక్కించారు.

2 ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు కొయ్యలగూడెం ప్రాంతంలో కన్నాయిగూడెం, రాజవరం, ఇడువడలపాలెం ప్రాంతాల్లో ఐదుగురు రైతులు పరిహారం పెంచాలని కోర్టును ఆశ్రయించడంతో 1.5 కి.మీ పరిధిలో పనులు నిలిచాయి. దీనిపై యంత్రాంగం కోర్టులో కౌంటర్ దాఖలు చేయగా ఇటీవల రైతులకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. పరిహారం విషయంలో ఏమైనా అభ్యంతరం ఉంటే కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవాలి తప్ప రోడ్డు పనులు ఆపలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రైతులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా యంత్రాంగం చొరవ తీసుకోవాలి.

పట్టిసీమ వచ్చే భక్తులకు నిరాశ

దేవస్థానం పడవ

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు వారం రోజులుగా నిరాశే మిగులుతుంది. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నది దాటే పరిస్థితి లేదని తెలియక పట్టిసీమ రేవుకు వచ్చి అక్కడ నుంచే స్వామికి నమస్కారం పెట్టి వెనుదిరుగుతున్నారు. పడవ, సరంగుకు లైసెన్స్ తీసుకు వచ్చి చూపించిన తరువాత పడవ తిప్పాలని అధికారులు నోటీసులు ఇవ్వడంతో రేవు పాటదారు పక్కన పెట్టారు. రేవులో లాంచీ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. స్వామి, అమ్మవార్లకు నిత్యపూజలు జరిపి, నైవేద్యం సమర్పించేందుకు ఆలయ అర్చకులు దేవస్థానం పడవపై ఆలయానికి వెళ్లి వస్తున్నారు.

చిన్నారుల ఎత్తు, బరువు నమోదు తప్పనిసరి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పిల్లల్లో పోషణ లోపాన్ని గుర్తించేందుకు వారి ఎత్తు, బరువు కీలకమైనవని, వీటిని తప్పులు లేకుండా నమోదు చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు(ఆర్జేడీ) బి.సుజాత రాణి సూచించారు. ఉంగుటూరులోని 179, 183 నంబరు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా పౌష్టికాహారం పంపిణీపై ఆరా తీశారు. కిశోరి వికాసం ద్వారా బాలికలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు.

దీర్ఘకాల లక్ష్యాలు.. పక్కా కార్యాచరణ

- స్థూల ఉత్పత్తి పెంచేలా పని చేయండి
- ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించాలి
- సమీక్షలో ఇన్‌ఛార్జి మంత్రి దిశానిర్దేశం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వృద్ధి శాతం ఏటా 15 శాతం వరకు సాధించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్లపై అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. విజన్ యాక్షన్ ప్లాన్‌పై నియోజకవర్గ ప్రత్యేకాధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల వారీగా నెలకొన్న సమస్యలతో పాటు విజన్ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన అంశాలను తెలియజేశారు. ఎమ్మెల్యే వెంకట్రాజు, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, ఆర్డీవో జోనల్ ఛైర్మన్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

● ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు 50 నుంచి 100 ఎకరాల భూమి గుర్తించండి. వచ్చే సమావేశం నాటికి విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాళిక, దీర్ఘకాల లక్ష్యాలతో సిద్ధం కావాలి. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనువైన భూములను గుర్తించడంతోపాటు ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలను స్థాపించేందుకు పలువురు ముందుకు వస్తారు. స్థూల ఉత్పత్తిని పెంచేలా పనిచేయాలి. **- నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి**

● ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటివరకు 27 ఏర్పాటు చేశాం. నూజివీడులో పెద్దతరహా పరిశ్రమ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేశాం. మిగిలిన నియోజకవర్గాల్లోనూ త్వరలో ఏర్పాటు చేస్తాం. పోలవరం, కొల్లేరు ప్రాంతాలతోపాటు ఆలయాల పర్యాటకం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. **- కె.వెట్రిసెల్వి, కలెక్టర్**

మాట్లాడుతున్న మనోహర్, వేదికపై ఎంపీ మహేశ్‌కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ తదితరులు

ఎవరేమన్నారంటే..

● కొల్లేరును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి భూములు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పోలవరం, కైకలూరు, చింతలపూడి ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. **- పుట్టా మహేశ్ కుమార్, ఎంపీ**

● జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచుతున్నాం. **- పద్మశ్రీ, జడ్పీ ఛైర్‌పర్సన్**

● ఏలూరు నియోజకవర్గంలో వివిధ రకాల పరిశ్రమలను స్థాపించడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. వారికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలి. **- బడేటి చంటి, ఎమ్మెల్యే**

● దెందులూరు నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలి. కొల్లేరు ప్రాంతంలో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరైనా అటవీ శాఖాధికారుల అభ్యంతరాలతో పనులు చేపట్టలేకపోతున్నాం. **- ప్రభాకర్, ఎమ్మెల్యే**

● చింతలపూడి నియోజకవర్గంలో రహదారులు నిర్మించాలి. ఇప్పటికే ప్రవాసాంధ్రులు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారు. **- రోషన్ కుమార్, ఎమ్మెల్యే**

● కొల్లేరు ప్రాంతాన్ని ముంపు నుంచి రక్షించాలి. ఆక్వా రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి. **- జయమంగళ, ఎమ్మెల్సీ**

చినుకు పడదు.. చిగురు తొడగదు!

వరుణుడు ముఖం చాటేయడంతో ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. గత నెలలో కురిసిన ఓ మోస్తరు వర్షాలకు వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల రైతులు అధిక విస్తీర్ణంలో పత్తి, జామాయిల్, వరి నారుమడులు పోశారు. పలు గ్రామాల్లో దుక్కులు దున్ని వరి నాట్లు వేసేందుకు రైతులు సిద్ధం కాగా వర్షాలు లేక భూములన్నీ బీటలు వారుతున్నాయి. తొలినాళ్లలో ఊరించిన వర్షాలు.. ఒక్కసారిగా ఉసూరుమనిపించడంతో చేసేది లేక పలువురు రైతులు వాటిని బతికించుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది ఏం చేయాలో తెలియక పంటలను అలాగే వదిలేయగా.. మరికొందరు కి.మీ. దూరం నుంచి ట్యాంకర్లు, బిందెలు, కావిళ్లతో నీటిని తెచ్చి పంటలను బతికించుకుంటున్నారు. **– న్యూస్‌టుడే, వేలేరుపాడు**

రామవరం సమీపంలో నెర్రెలు తీసిన నారుమడి

జామాయిల్ మొక్కలు బతికించుకునేందుకు శివకాశీపురం రైతుల పాట్లు

ఎండలు ప్రచండం.. వానలు సాధారణం



కుక్కునూరు, న్యూస్‌టుడే : ఆషాఢమాసం మరి కొద్ది రోజుల్లో ముగుస్తోంది. ఆషాఢ, శ్రావణాల నడుమ రుతుపవనాలు ప్రభావం అధికంగా ఉండి, వర్షాలు విరివిగా కురవాలి. కానీ ఈ ఏడాది ఆ పరిస్థితులు తారుమారయ్యాయి. ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ రీతిలో వానలు కురవలేదు. మెట్టప్రాంతంలో ఎక్కడా చెరువులు నిండలేదు.

ఉభయ జిల్లాల్లో ఎండలు ప్రచండంగా కాస్తున్నాయి. చల్లగా ఉండే డెల్టాలో కూడా భానుడు భగభగమంటున్నాడు. గణపవరం మండలం పిప్పరలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు 39.09 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావటం గమనార్హం. సాయంత్రం 4 గంటల సమయంలోనే ఇలా ఉంటే ఇక మధ్యాహ్నం 1-2 గంటల సమయంలో ఏ స్థాయిలో ఎండ కాచిందో అర్థం చేసుకోవచ్చు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంలో 38.29 డిగ్రీలు నమోదైంది. ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే వర్షాలు సాధారణానికి మించి నమోదు కావటం లేదు. పశ్చిమలో సాధారణం కన్నా 16.51 శాతం తక్కువగా కురిసింది. ఈ జిల్లాలో నాలుగు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో సాధారణం కన్నా తక్కువ నమోదవటం విశేషం. ఏలూరు జిల్లాలో కాస్త ఎక్కువగా నమోదైనా, సాధారణ వర్షపాతం స్థాయిలోనే ఉండటం గమనార్హం. ఇక్కడ సాధారణం 207.84 మి.మీ కాగా.. దీని కంటే 16.51 మి.మీ. ఎక్కువ కురిసింది. పేరుకేమో వర్షాకాలం.. పరిస్థితులేమో ఎండకాలం..ఇదీ జిల్లాలో ప్రస్తుత వాతావరణం. వర్షాలు లేకపోవటం, ఎండలు తీవ్రంగా మండిపోతుండటంతో పంటలు మాడిపోతున్నాయి.

మంగళవారం సాయంత్రం 4 గంటలకు జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇలా..

మండలం	గ్రామం	నమోదైన ఉష్ణోగ్రత (డిగ్రీలు సెల్సియస్‌లలో)
ఆగిరిపలి	ఈదులగూడెం	38.29
నూజివీడు	మీర్జాపురం	37.50
ఏలూరు	ఏలూరు	37.27
ఉంగుటూరు	నారాయణపురం	37.21

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : మంత్రి

సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న నారాయణ, వలవల బాజ్జీ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పేదల అభ్యున్నతే లక్ష్యంగా.. అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 19వ వార్డులో భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వలవల బాజ్జీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వార్డులో డ్రెయిన్లు, రహదారి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లగా డ్రెయిన్ల నిర్మాణానికి రూ.85 లక్షలు, సీసీ రోడ్డుకు తక్షణ ఆమోదం తెలిపారు. బాజ్జీ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల అరాచక పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారన్నారు.

త్వరలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు : తాడేపల్లిగూడెంలోని టిడ్కో గృహాలను మున్సిపల్ మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల నిర్మాణాల పనులు పూర్తిచేసి త్వరలో లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవన్నారు.

● ట్రిపుల్‌ఐటీలో 21 నుంచి తరగతులు | 6లో | ● డీఎస్సీ 98 కథ.. తీరని వ్యథ

మనమిత్ర యాప్ ద్వారా పన్నులు చెల్లించొచ్చు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నీటితీరువా పన్నులను మనమిత్ర యాప్ ద్వారా చెల్లించవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు మనమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నీటి తీరువా ఛార్జీలను చెల్లించవచ్చన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే 95523 00009 నంబరుకు ఫోను చేయవచ్చని తెలియజేశారు.

ఎన్నికలంటండోయ్!

- ✦ మూడు నెలల్లో పురపాలికలకు నిర్వహిస్తాం
- ✦ ప్రకటించిన మంత్రి నారాయణ

విలీన గ్రామాల సమస్యలు, కోర్టు కేసుల వల్ల రాష్ట్రంలో 21 పురపాలికల్లో నిలిచిపోయిన ఎన్నికలను మూడు నెలల్లో నిర్వహించనున్నాం.
–జిల్లా పర్యటనలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం.

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పురపాలికల్లో అభివృద్ధికి గ్రహణం పట్టింది. విలీన గ్రామాల విషయం గాలికి వదిలేయడంతో ఆర్థిక సంఘం నిధులు కోల్పోవాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపనుంది.

మున్సిపాల్టీల్లో శివారు గ్రామాలను విలీనం చేస్తూ 2019 డిసెంబరులో వైకాపా ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాల ప్రజలు హైకోర్టులో పిటిషన్లు వేయడంతో స్టే ఇచ్చింది. దీంతో విలీన ప్రక్రియ నిలిచిపోయింది. కోర్టు ఉత్తర్వులతో 2021 మార్చిలో పాలకొల్లు, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం పురపాలక సంఘాలకు, ప్రతిపాదిత విలీన పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదు. వాస్తవానికి పుర పాలకవర్గ పదవీకాలం 2019 జులై 4తో ముగిసింది. అప్పటి నుంచి అంటే గత ఆరేళ్లుగా ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. ఫలితంగా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదు.

స్థానిక నాయకుల పెత్తనమే .. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకవర్గాలు లేకపోవడంతో అటు పురపాలికలు, ఇటు గ్రామాల్లో స్థానిక నాయకుల పెత్తనమే కొనసాగడంతో అయిదేళ్ల అభివృద్ధి కుంటుపడింది. తాగునీటి సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, డ్రెయిన్లు, చెత్త సేకరణ వంటి పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు వాడాలి. తర్వాత ప్రాధాన్య క్రమంలో పార్కుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం వంటి పనులకు సాధారణ నిధులను జత చేసి ఉపయోగించాలి. ఇంటింటికీ రక్షితనీరు అందించడానికి కూడా నిధులు వినియోగించవచ్చు. అప్పటి ప్రభుత్వ అలసత్వం వల్ల చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి సైతం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చింది.

పట్టణం	ప్రతిపాదిత విలీన గ్రామాలు
భీమవరం	రాయలం, చినఅమిరం, తాడేరు, కొవ్వాడ అన్నవరం
పాలకొల్లు	పాలకొల్లు గ్రామీణ, వరిధనం, పూలపల్లి, భగ్గేశ్వరం, ఉల్లంపర్రు, కొంతేరు, అడవిపాలెం
తణుకు	పైడిపర్రు, వీరభద్రపురం, వెంకటరాయపురం టౌన్‌షిప్
తాడేపల్లిగూడెం	పడాల, కుంచనపల్లి, ప్రత్తిపాడు, కొండ్రుప్రోలు, ఎల్.అగ్రహారం

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారానే కేసులను పరిష్కరించవచ్చని ఈ విషయంలో న్యాయవాదులు కక్షిదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. ఏలూరు కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం న్యాయవాదులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ రాజీ పడితే కలిగే ప్రయోజనాలు, రాజీ పడకపోతే జరిగే నష్టాలను కక్షిదారులకు న్యాయవాదులు సున్నితంగా వివరించాలని చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఏలూరు కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాధికార సంస్థ భవన్‌లో మంగళవారం బీమా కంపెనీల ప్రతినిధులు, బ్యాంకు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ కేసులను ఎలా రాజీ చేసుకోవాలో వివరించారు. ఏమైనా సందేహాలుంటే 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలని చెప్పారు.

మరింత సమర్థంగా పాఠశాల సముదాయాలు

● నిర్వహణ గ్రాంటు పెంపు ● 19న క్లస్టర్ సమావేశాలకు ఏర్పాట్లు

పాఠశాల సముదాయ శిక్షణ సమావేశం

ముదినేపల్లి, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి కాంప్లెక్స్ (సముదాయాలు) సమావేశాలు నిర్వహిస్తుంటారు. గత వైకాపా ప్రభుత్వంలో అవి మొక్కుబడిగా జరిగేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సమావేశాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకువచ్చింది. విద్యావ్యవస్థలో మార్పులకనుగుణంగా విద్యార్థులకు బోధించడానికి అవి ఉపయోగపడతాయి.

జిల్లాలో గతంలో 160 స్కూల్ కాంప్లెక్సులుండేవి. ఒక్కో కాంప్లెక్సు పరిధిలో పది పాఠశాలలు ఉండేవి. వీటిని సమగ్ర శిక్షా అభియాన్ పంచాయతీల్లోని విద్యార్థుల సంఖ్య, జనాభా ప్రకారం కుదించారు. ప్రస్తుతం జిల్లాలో 111 సముదాయాలు(క్లస్టర్లు) ఉన్నాయి. గతంలో వీటి నిర్వహణకు రూ.25 వేలు గ్రాంటు ఇచ్చేవారు. ప్రస్తుతం ఒక్కో కాంప్లెక్సు నిర్వహణకు ఏడాదికి రూ.లక్ష నిధులు ఇస్తున్నారు. తొలి విడతగా రూ.28,700 చొప్పున విడుదల చేశారు. ఈ నెల 19న క్లస్టర్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఒక్కో కాంప్లెక్సు పరిధిలో ఆయా సబ్జెక్టుల నిపుణులు, రిసోర్సు పర్సన్లు(ఆర్పీ) బోధన గురించి అవగాహన కల్పిస్తారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) తయారీ గురించి శిక్షణనిస్తారు). ఈ నిధులతో నిర్వహణకు అవసరమైన కంప్యూటర్లు, మైకులు, కుర్చీలు వంటి సామగ్రిని కొనుగోలు చేస్తారు.

సక్రమంగా నిర్వహిస్తాం..జిల్లాలో ఈ నెల నుంచి కాంప్లెక్సు సమావేశాలు నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేశాం. సమావేశాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. దానికోసం నిధులు మంజూరయ్యాయి. మరింత సమర్థంగా సమావేశాలు నిర్వహించడంతో పాటు బోధన సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ పెరుగుతుంది.
-రెడ్డి రామారావు, సమగ్ర శిక్షా ఏఎంవో

మండల వనరుల కేంద్రాలకు నిధులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యా వనరుల కేంద్రాల నిర్వహణకు విద్యా సంవత్సరం ప్రారంభమైన నెల రోజుల్లోనే నిధులు మంజూరు చేసింది. ఏలూరు జిల్లాలో 28, పశ్చిమగోదావరి జిల్లాలో 19 మండల వనరుల కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో ఎమ్మార్సీకి రూ.70 వేలు చొప్పున మొత్తం రూ.32.9 లక్షలు మంజూరు చేస్తూ సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిర్వహణకు, కంటింజెంట్‌కు రూ.20వేలు, టీఎల్ఎంకు, సమావేశాల రవాణా భత్యానికి రూ.15 వేలు చొప్పున వినియోగించాల్సిందిగా మార్గదర్శకాలు విడుదల చేశారు. గతంలో ఎంఈవో-1లకు కాకుండా కొంత మంది ఎమ్మార్సీ అకౌంటెంట్ల ద్వారా ఎంఈవో-2లు నిధులు వినియోగించడం కొంత వివాదాలు తలెత్తాయి. వాటికి సరైన ఖర్చులు చూపలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సారి అలా జరగకుండా మార్గదర్శకాలు విడుదల చేశారు. నిధుల వినియోగంపై ఎమ్మార్సీ వద్ద బోర్డులు ఏర్పాటు చేసి ప్రదర్శించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు.

వేలం ప్రక్రియను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్ కుమార్ తదితరులు

సాగులో స్వీయ నియంత్రణ అవసరం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పొగాకు సాగులో రైతులు స్వీయ నియంత్రణ పాటించాలని బోర్డు ఛైర్మన్ సీహెచ్ యశ్వంత్ కుమార్ సూచించారు. జంగారెడ్డిగూడెంలోని రెండు వేలం కేంద్రాల్లో వేలం తీరును ఆయన మంగళవారం పరిశీలించారు. పొగాకు కోటా పెంచాలని కోరుతూ రెండు వేలం కేంద్రాల రైతు సంఘం అధ్యక్షులు పరిమి రాంబాబు, సత్రం వెంకట్రావు ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. వేలం నిర్వహణాధికారులు శ్రీహరి, సురేంద్ర, పొగాకు కంపెనీల ప్రతినిధులు ఆకాశ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రూ.359 గరిష్ఠ ధర.. పొగాకు వేలంలో గడిచిన కొద్ది రోజులుగా మేలు రకం పొగాకు ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రంలో కేజీ పొగాకుకు ఈ సీజన్‌లో అత్యధికంగా రూ.359 ధర పలికింది. సోమవారం రూ.348 ఉన్న ధర మంగళవారం మరో రూ.11 పెరగడంతో గరిష్ఠ ధర రూ.359కు చేరింది. కాగా ఇప్పటి వరకు 29.37 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు జరిగింది.

(c) eenadu

తుమ్మగూడెం సహకార సంఘానికి చేరిన బస్తాలు

ఎరువులొచ్చాయ్..

చాట్రాయి, న్యూస్‌టుడే: ఖరీఫ్ పనులు ముమ్మరం కావడంతో వ్యవసాయ శాఖ ఎరువుల నిల్వలు సిద్ధం చేసింది. చాట్రాయి మండలంలో 12 వేల ఎకరాలకుపైగా వరి సాగు చేస్తున్నారు. మొక్కజొన్న, పత్తి, కూరగాయలతోపాటు ఆయిల్‌పామ్, జామ, బొప్పాయి ఏడాది పొడవునా సాగులో ఉంటున్నాయి. వాటికి అవసరమైన ఎరువులను ముందుగానే సిద్ధం చేసేలా వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. చనుబండ సంఘంలో ఎరువులు అందుబాటులో లేక పోవడంపై వ్యవసాయాధికారి బండారు శివ శంకర్‌ను వివరణ కోరగా మార్క్‌ఫెడ్ డీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

రైతు సేవా కేంద్రాల్లో శూన్యం.. రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల అమ్మకాలకు ఈ ఏడాది అవకాశం లేదు. ఈ-క్రాప్ నమోదు, అన్నదాత సుఖీభవ అమలు దృష్టిలో పెట్టుకోవడంతో పాటు గోదాం కొరత వల్ల ఈ ఖరీఫ్‌లో ఎరువుల విక్రయాలకు విరామాన్ని ప్రకటించారు.

నీరు పారక.. పైరు తడవక..

కాలువల ఆక్రమణలతో రైతుల ఇక్కట్లు

మండవల్లి, కైకలూరు, న్యూస్‌టుడే: మంచినీటిని అందించే కాలువలను రైతులు ఇష్టారాజ్యంగా ఆక్రమించి అడ్డగా కట్టలు వేయడంతో కింద ఉన్న వందలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నీరు విడుదల చేసి 10 రోజులు గడుస్తున్నా ఆయా కాలువల్లోని అడ్డాలు తొలగించక పోవడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేకుండా పోయింది. అధికారుల అలసత్వంతో చెరువుల్లో నీరు లేక నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.కోట్లలో పెట్టుబడులు పెట్టి నీటి కోసం ఆయా గ్రామాల రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మండవల్లి మండలం మోటూరు ఛానెల్, భైరవపట్నం నుంచి నీలగిరి పట్నం వెళ్లే ప్రధాన కాలువపై వేసిన అడ్డుకట్టలతో రైతులకు గుదిబండల్లా మారాయి.

ప్రతిసారి అన్యాయమే.. ప్రభుత్వం నీటిని విడుదల చేస్తున్న ప్రతిసారి లంక గ్రామాల్లో ప్రజలకు అన్యాయమే జరుగుతుంది. మోటూరు ఛానెల్ పరిధిలో సుమారు 20 గ్రామాలకు నీటిని అందించాల్సి ఉంది. నుచ్చుమిల్లి వద్ద ఓ రైతు కాలువపై వంతెన నిర్మించే నిమిత్తం మట్టిని కాలువకు అడ్డంగా వేశాడు. పులపర్రు వద్ద మరో రైతు ఏకంగా అనధికార తూమును ఏర్పాటు చేసి మరీ కాలువను ఆక్రమించాడు. దీంతో కిందనున్న నుచ్చుమిల్లి, పులపర్రు, దెయ్యంపాడు, చింతపాడు, కొవ్వాడలంక గ్రామాలకు నీరు వెళ్లే వీలు లేదు. 4 వేల ఎకరాల్లో చేపలు రొయ్యల చెరువుల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై నీటిపారుదల శాఖ డీఈ భరత్‌ను వివరణ కోరగా వెంటనే ఏఈని సంఘటన స్థలానికి పంపి వెంటనే అడ్డంగా ఉన్న మట్టిని తొలగిస్తామని తెలిపారు.

మోటూరు ఛానెల్‌కు అడ్డంగా వేసిన గట్టు

రహదారి పనులతో.. జాతీయరహదారి 165 విస్తరణ పనుల్లో భాగంగా భైరవపట్నం శివారు నీలగిరి పట్నం వద్ద పంటకాలువపై వంతెనను నిర్మించారు. వంతెన నిర్మాణం కోసం కాలువకు ఒక వైపు మట్టిని అడ్డుగా గట్టుగా వేశారు. ప్రస్తుతానికి పనులు పూర్తయి ఆరునెలలు గడుస్తున్నా అడ్డుగా వేసిన మట్టిని తొలగించలేదు. కాలువ కింద ఉన్న చెరువులకు నీరు అందకపోవడంతో కాలువపై ఆధారపడిన 500 ఎకరాలకు చెందిన రైతులు మంగళవారం ఆందోళన చేశారు. దీనిపై ఎన్‌హెచ్ డీఈ సత్యనారాయణను వివరణ కోరగా అక్కడ పనులు పూర్తయ్యాయని అడ్డుగా ఉన్న మట్టిని తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఏలూరు విద్యార్థిని ఘనత

రూ.46.3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన ఒక ఇంజినీరింగ్ విద్యార్థిని అరుదైన ఘనతను సాధించింది. ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఏఐడీఎస్ నాలుగేళ్ల కోర్సు పూర్తిచేసుకున్న పెన్మెత్స నిఖిత ప్రముఖ సంస్థ అమెజాన్‌లో రూ.46.3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగానికి ఎంపికైందని ఆ కళాశాల ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు తెలిపారు. భీమడోలు మండలం మల్లవరం గ్రామానికి చెందిన ఈమె తండ్రి సోమరాజు వ్యాపారి. తల్లి విజయదుర్గ గృహిణి. ఈమె అక్క ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. నిఖిత చిన్నతనం నుంచి చదువులో ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు వివిధ రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేది. సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కావాలనే ఆశయంతో ఎంతో కష్టపడి చదివిన ఈమెకు అమెజాన్ సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీరుగా ఉద్యోగం లభించింది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల కరస్పాండెంట్ జాస్తి మల్లికార్జునుడు, ఇన్‌ఛార్జి కరస్పాండెంట్ కె.హరిరామకృష్ణ రాజు, సీఎస్ఈ విభాగాధిపతి ఏసుబాబు తదితరులు అభినందించారు.

పెన్మెత్స నిఖిత

అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలని డిమాండ్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించేలా ఫార్ములా రూపొందించాలని, రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. పంగిడిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద కోకో రైతు సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల ప్రాంతీయ సదస్సు మంగళవారం నిర్వహించారు. దీనికి ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం నాయకులు రుద్రరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు. సదస్సులో కోకో రైతుల సమస్యలు చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న 75వేల ఎకరాలకు అదనంగా మరో లక్ష ఎకరాలలో కోకో పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తామని ప్రకటించిందన్నారు. ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న కోకో గింజలను మార్కెట్‌లో అమ్ముకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ, ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, కోనేరు సతీష్‌బాబు మాట్లాడారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏలూరులో రెడ్‌క్రాస్ సేవలు బాగున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ప్రత్యేక తలసేమియా చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయటం గొప్పవిషయమన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం కూడా కల్పించారని చెప్పారు. సేవ చేయాలనే ఆసక్తి కలిగిన వైద్యులు ఇక్కడ అందుబాటులో ఉండటం కలిసి వచ్చిన అంశమన్నారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా రెడ్‌క్రాస్ ఛైర్మన్ మాగంటి ప్రసాద్ మంచి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారని బాధ్యతలు చేపట్టిన 3 నెలల్లోనే బ్లడ్‌బ్యాంక్‌లో రిపేరులో ఉన్న మిషన్‌లను బాగుచేయించారన్నారు. ప్రస్తుతం ఉన్న 2 డయాలసిస్ మిషన్‌లకు అదనంగా దాతల సాయంతో మరో రెండు ఏర్పాటు చేయాలని త్వరలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్‌క్రాస్ కమిటీ ఆలోచన చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ మాగంటి ప్రసాద్, వైస్ ఛైర్మన్ సత్యనారాయణ, కార్యదర్శి బెన్ని తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలను ఎంపీ., ఎమ్మెల్యేకు వివరిస్తున్న మాగంటి ప్రసాద్

కేఎల్ రావు సేవలు ఎనలేనివి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దేశంలోని అనేక జలవనరులకు సంబంధించిన కట్టడాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన పద్మభూషణ్ కేఎల్ రావు సేవలు ఎనలేనివని ఏపీఎన్‌జీవో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరావు కొనియాడారు. స్థానిక ఇరిగేషన్ డేటా కాంప్లెక్సులో కేఎల్ రావు జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ ఇంజినీరుగా ప్రసిద్ధి చెందిన కేఎల్ రావు ఇందిరా గాంధీ ప్రభుత్వంలో సుమారు 15 సంవత్సరాలపాటు జలవనరులు, విద్యుత్తు శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. నాగార్జునసాగర్ జలాశయం నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ పి.నాగార్జునరావు, నీరు-ప్రగతి ఎస్ఈ వెంకటస్వామి, ఈఈ దేవప్రకాశ్, విశ్రాంత ఇంజినీరు ఆర్.సతీశ్ కుమార్, జేఏసీ నాయకుడు ఆర్ఎస్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ రావు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఏపీఎన్‌జీవో సంఘ నాయకులు, జలవనరుల శాఖ అధికారులు

ఏసీ బస్సుల్లో ప్రయాణానికి రాయితీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా ఈ నెల 24వ తేదీ వరకు ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారికి పది శాతం రాయితీ కల్పిస్తున్నట్లు డీపీటీవో షేక్ షబ్బం ఒక ప్రకటనలో తెలిపారు. రాను పది శాతం, పోను పది శాతం చొప్పున రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిబ్బందితో మాట్లాడుతున్న శ్రీహరి

అలసత్వం వహిస్తే చర్యలు: జడ్పీ సీఈవో

లింగపాలెం, న్యూస్‌టుడే: చెత్త సేకరణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి సిబ్బందిని హెచ్చరించారు. మఠంగూడెంలోని చెత్త సేకరణ కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి [illegible] తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించి కేంద్రాలకు తరలించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వాణి, డిప్యూటీ ఎంపీడీవో సుందరి, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో 21 నుంచి తరగతులు

28 నుంచి స్టడీ అవర్స్ ప్రారంభం

మాట్లాడుతున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఒంగోలు, శ్రీకాకుళం, నూజివీడు క్యాంపస్‌లోని పీయూసీ విద్యార్థులకు ఈ నెల 21 నుంచి అకడమిక్ తరగతులు, 28వ తేదీ నుంచి స్టడీ అవర్స్ నిర్వహిస్తామని [illegible] నూజివీడు డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం పీయూసీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్ పద్ధతులను తెలుసుకుని వాటికి అలవాటు పడి మసలుకోవాలన్నారు. బాధ్యతతో వ్యవహరిస్తూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. [illegible] ముఖ్యంగా యూనివర్సిటీ ఆస్తుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. [illegible] వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలని తెలిపారు. క్యాంపస్‌లో విద్యార్థినులకు అనుచితంగా ప్రవర్తించినా, ర్యాగింగ్ చేసినట్లు [illegible] హెచ్చరించారు.

ఆరు మాసాంత పరీక్షలుంటాయి: డీన్ అకడమిక్స్ చిరంజీవి మాట్లాడుతూ పీయూసీ విద్యార్థులకు ఆరు మాసాంత పరీక్షలను నిర్వహిస్తామని ఇందులో నాలుగు పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిగణలోకి తీసుకుని, రిజర్వేషన్ ప్రాతిపదికన ఇంజినీరింగ్‌లో కేటాయించే బ్రాంచిలకు వర్తింపచేస్తామని చెప్పారు. పరిపాలనాధికారి లక్ష్మణరావు, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ రాజేశ్ తదితరులు పలు అంశాలను వివరించారు. మరో రెండు రోజుల పాటు అవగాహన కార్యక్రమం కొనసాగిస్తామని తెలిపారు.

మీకే స్పష్టత లేక పోతే ఎలా?

అధికారులపై ఇన్‌ఛార్జి మంత్రి ఆగ్రహం

ఈనాడు-ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వ విజన్-2047 డాక్యుమెంటరీ.. దాని కార్యాచరణ ప్రణాళికపై నియోజకవర్గ ప్రత్యేకాధికారులకే స్పష్టత లేకపోతే ఎలా అని ఇన్‌ఛార్జి మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకే స్పష్టత లేనప్పుడు [illegible] 2029 నాటికి వృద్ధి ఏ స్థాయిలో ఉండబోతుంది? [illegible] మంగళవారం గోదావరి సమావేశ మందిరంలో విజన్ డాక్యుమెంట్ 2047పై ఆయన సమీక్షించారు.

వాస్తవం కాదన్న ఎమ్మెల్యేలు.. [illegible] చూశామని, ఆయిల్‌పామ్ పంటల వైపు రైతులు మళ్లాలని సదస్సులు పెట్టామని అధికారులు చెబుతున్నారు. అవి సరి కాదు. అసలు పీ-4 విధి విధానాలపై అధికారులకే స్పష్టత కొరవడింది. ప్రభుత్వానికి చేయూత నివ్వటానికి, పేదలను ఆదుకోవటానికి, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించటానికి ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి. వారిని భాగస్వాములను చేయటంలో అధికారులు విఫలమయ్యారని [illegible]

నివేదిక ఇవ్వండి.. [illegible] ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి? సార్వత్రిక ఎన్నికలకు కొద్ది మాసాల ముందే కొల్లేరులో రహదారి నిర్మించారు. దానికి ఏం అనుమతులు ఉన్నాయి' అని ప్రశ్నించారు. మంత్రి మాట్లాడుతూ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం పెట్టి పరిష్కరించుకుందామన్నారు.

డీఏ బకాయిలు చెల్లించాలని నిరసన

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సంఘం నాయకులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: [illegible] పింఛనర్ల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. [illegible] 2018 జులై 1 నుంచి [illegible] 2019 జనవరి 12 నుంచి [illegible] 7 శాతం నుంచి 10 శాతానికి, 12 శాతం నుంచి 15 శాతానికి [illegible] కింద ఆరోగ్య కార్డుపై అన్ని ఆసుపత్రుల్లో అన్నిరకాల వ్యాధులకు చికిత్స అందించాలని, మెడికల్ రీయంబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని అన్నారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, వీవీ సుబ్రహ్మణ్యం, ఎస్ఎస్ ప్రతాప్, ఎం.కనకారావు, వై.శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలంతా వ్యతిరేకించాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గృహ వినియోగదారులకు, రైతులకు, వర్తక, వాణిజ్య వర్గాల వారికి పెనుభారంగా మారనున్న విద్యుత్తు స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలంతా వ్యతిరేకించాలని వామపక్ష, ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఏలూరులో స్ఫూర్తి భవనంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.రామకృష్ణ, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకుడు బద్దా వెంకట్రావు, ఎంసీపీఐ(యు) జిల్లా నాయకుడు ఎస్.నాగరాజు మాట్లాడుతూ విద్యుత్తు స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బండి వెంకటేశ్వరరావు, కృష్ణమాచార్యులు, లక్ష్మణరావు, హేమశంకర్, ఎ.లక్ష్మీ ఇందిర, కనకదుర్గారావు, కిషోర్ తదితరులు ప్రసంగించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ డాంగే, కోశాధికారి పుప్పాల కన్నబాబు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వి.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు

డీఎస్సీ 98 కథ.. తీరని వ్యథ!

ఎంటీఎస్ ఉపాధ్యాయుల బాధలు తీరేదెన్నడు?

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-98 ద్వారా ఎంటీఎస్ విధానంలో ఉపాధ్యాయులుగా నియమితులైన వారి బాధలను పట్టించుకునే వారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఎస్సీ పరీక్ష రాసి అర్హత పొందినప్పటికీ పలు కారణాల రీత్యా అప్పట్లో ఉద్యోగాలు పొందలేకపోయిన వారు 25 ఏళ్లపాటు సుదీర్ఘ పోరాటం సాగించడం ద్వారా ఎంటీఎస్ విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలను పొందగలిగారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ విధంగా ఉద్యోగాలు పొందినవారు 260 మంది వరకు ఉన్నారు.

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంటీఎస్ ఉపాధ్యాయుడు

అపరిష్కృత సమస్యలు.. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా ఎంటీఎస్ ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధిస్తున్నప్పటికీ కనీస సదుపాయాలు పొందలేకపోతున్నారు. వీరికి నెలవారీ వేతనంగా రూ.32,470 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోంది. కరవు భత్యం కానీ, రవాణా భత్యం కానీ హెచ్ఆర్ఏ సదుపాయం కానీ వీరికి అందే పరిస్థితి లేదు. ఎంటీఎస్ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉండగా మరణిస్తే కనీసం మట్టి ఖర్చులైనా ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదు. కొన్ని సందర్భాల్లో ఈ ఉపాధ్యాయులు చందాలు వేసుకుని ఇటువంటి ఖర్చులను భరించాల్సి వస్తోంది.

కనీస సదుపాయాలు కల్పించాలి.. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా ఎంటీఎస్ ఉపాధ్యాయులకు కనీస సదుపాయాలు కల్పించాలి. ఇంటి అద్దె ఇవ్వాలి. కరవు భత్యం, మెడికల్ రీయంబర్స్‌మెంట్ సదుపాయాలను కల్పించాలి. రవాణా ఛార్జీలను ఇవ్వాలి. ప్రస్తుతం ఇస్తున్న వేతనం కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. నిత్యావసర వస్తువుల ధరలు నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో జీతాన్ని పెంచాలి.

- తోట ఎడ్వర్డ్, డీఎస్సీ-98 ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

జాతీయ ఉపాధ్యాయ పురస్కారానికి దరఖాస్తు గడువు పెంపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధ్యాయ పురస్కారానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 17 వరకు పొడిగించారని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిర్ణీత గడువులోగా http://nationalawards.education.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి ప్రతిపాదనలను ఈ నెల 20వ తేదీలోగా సమర్పించాలని తెలియజేశారు.

బాలల గుర్తింపు .. వసతిగృహానికి తరలింపు..

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగర శివారు శనివారపుపేటలోని ప్రభుత్వ సత్ప్రవర్తన పర్యవేక్షణ వసతిగృహంలో ఉంటూ పరారైన ఐదుగురు బాలలను పోలీసులు గుర్తించారు. తిరిగి వసతిగృహ అధికారులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే వసతి గృహంలో ఉంటున్న చట్టంతో విబేధించిన ఐదుగురు బాలలు ఈ నెల 13 రాత్రి అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో వసతిగృహ అధికారి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాలలను గుర్తించే చర్యలు చేపట్టారు. ఐదుగురు బాలల్లో ఇద్దరు భీమవరంలో, జంగారెడ్డిగూడెం, తణుకు, తాడేపల్లిగూడెంలో ముగ్గురు బాలలున్నట్లు గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని వసతిగృహ అధికారులకు అప్పగించారు.

సైబర్ బాధితురాలికి నగదు అందజేత

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు తస్కరించిన నగదు పోలీసులు బాధితురాలికి అందజేశారు. తిరుపతి నుంచి వస్తున్న ఓ మహిళ చరవాణిని గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల దొంగిలించారు. ఆ ఫోను ఉపయోగించి ఆమె బ్యాంకు ఖాతాలోని రూ.25 వేలు సైబర్ నేరగాళ్లు కాజేశారు. దీంతో బాధితురాలు 1030కు ఫోను చేసి సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించింది. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టిన సైబర్ క్రైం సీఐ దాసు, మహిళా ఎస్సై వల్లీ పద్మ, సాంకేతికత ఆధారంగా సైబర్ నేరగాళ్లు కాజేసిన రూ.25 వేలను తిరిగి రాబట్టి మంగళవారం ఏలూరు సైబర్ క్రైం పోలీసుస్టేషన్‌లో బాధితురాలికి అందజేశారు.

ఎస్సీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను ఎస్సీలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎస్సీ కులాల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్, డైరెక్టర్ సునీల్‌కుమార్(హైదరాబాద్) పేర్కొన్నారు. ఎస్సీలకు అందిస్తున్న వివిధ పథకాల ప్రగతి, అందిస్తున్న రుణాలపై మంగళవారం భీమవరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శాఖల వారీగా సమీక్ష జరిపారు. పేద, బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, వాటి అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడానికి కమిషన్ వెనకాడదని హెచ్చరించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, ఎస్పీ నయీంఅస్మి, అదనపు ఎస్పీ భీమారావు, డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకులు, ప్రభుత్వ పాఠశాలల రాత్రి కాపలాదారుల నినాదాలు

వేతనాలు చెల్లించాలని ధర్నా

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నైట్ వాచ్‌మేన్‌లుగా పనిచేస్తున్న వారికి జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.బుచ్చిబాబు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ 2023 మే 1న రాష్ట్ర ప్రభుత్వం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ పరికరాలను సంరక్షించడానికి నెలకు రూ.6 వేల గౌరవ వేతనంతో నైట్ వాచ్‌మేన్‌లను నియమించిందని తెలిపారు. వీరికి నెలల తరబడి వేతనాలు చెల్లించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేతనాన్ని రూ.10 వేలకు పెంచడంతోపాటు ప్రతినెల క్రమం తప్పకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కె.వెంకటేశ్, బి.జాన్, సీహెచ్ రత్నరాజు, ఎన్.ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

తాపీమేస్త్రీ ఆత్మహత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ తాపీ మేస్త్రి మృతిచెందాడు.. పోలీసుల కథనం ప్రకారం. ఏలూరు అశోక్‌నగర్ ఏటిగట్టు ప్రాంతానికి చెందిన సత్యనారాయణ(45) తాపీమేస్త్రీగా పనిచేస్తుంటాడు. ఇతను ఈ నెల 14 రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు కిందకు దింపి సర్వజన ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. టూటౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి.. ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు.. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. ఏలూరు నగర శివారు వట్లూరు రైల్వేగేటు సమీపంలో మంగళవారం సుమారు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి రైలు ఢీకొనడంతో మృతిచెందాడు .. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు .. రైల్వే ఎస్సై సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళలపై అవమానకర వ్యాఖ్యలు

నిందితుడికి రూ.15 వేలు జరిమానా

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన నిందితుడికి న్యాయస్థానం రూ.15 వేలు జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జ్యోతుల దీపక్ అనే వ్యక్తి మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయటంతో త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో 2022వ సంవత్సరంలో కేసు నమోదైంది. దీపక్ మహిళలను అనుచిత వ్యాఖ్యలు, వేధింపులకు గురిచేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు విచారణలో తెలియటంతో ఏలూరు మొబైలు కోర్టు న్యాయమూర్తి అతనికి రూ.15 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పటిష్ఠమైన చట్టాలున్నాయని ఎవరైనా మహిళలను వేధించినా, అసభ్యకరంగా మాట్లాడినా కఠిన చర్యలు తప్పవని చెప్పారు.

రాజకీయాల్లో 50 శాతం కోటా ఇవ్వాలి

తణుకు, న్యూస్‌టుడే: మహిళలకు రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని భారతీయ చైతన్య యువజన (బీసీవై) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ పేర్కొన్నారు. బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహిళా రాజకీయ రిజర్వేషన్లు- బీసీ మహిళా కోటా అనే అంశంపై మంగళవారం స్థానిక సురాజ్య భవనంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయ ప్రత్యామ్నాయం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఇందులో భాగంగా బీసీవై పార్టీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు చేస్తోందన్నారు.

దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణుల జన జీవనంలో మమేకమైన దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆకాశపు స్వామి కోరారు. కొయ్యలగూడెం గణపతి ఆలయం వద్ద విలియం హోం గణపతిరామ టైలర్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ బాధ్యతలను గ్రామ స్థాయిలోని దర్జీలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, దర్జీల కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. దర్జీలకు విద్యుత్తు వినియోగంపై రాయితీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో విలియం హోం టైలర్ సేవా సంఘం అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజు, సంకు కృష్ణ, రమణ, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, 107, 118 చికెన్ విత్ స్కిన్ - 190 చికెన్ స్కిన్‌లెస్ - 200.

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2022 Model Leyland ECOMET 1615 రి.జి.నెం : AP 39 UE 6534. Cont: సుందరం ఫైనాన్స్ లి., ఏలూరు. సెల్ : 94409 09793, 08812-233433.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE
OLD AGE HOME
స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

REAL ESTATE
PLOT FOR SALE
ఏలూరు- BD కాలనీ వాణీనగర్ 5th రోడ్‌లో గ్రూవ్‌హాస్ ప్రక్కన 690 గ॥లు (69x90) స్థలం తూర్పు, నార్త్ రోడ్స్ గలది అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

TO LET
COMMERCIAL
అద్దెకు ఇవ్వబడును. భీమవరం టు ఉండి రోడ్డులోని కరిశేటి వారి మిల్లు ఎదురుగా 1) ఆఫీసు రూమ్ - 420 అడుగులు, 2) పెద్ద గొడౌను - 1650 అడుగులు, 3) చిన్న గొడౌను - 500 అడుగులు మొత్తంగా ఇవ్వబడును. Contact: 70363 02222, 96428 06505.

JOBS
భీమవరం- జె.పి.రోడ్‌లో (రాము స్వీట్స్ ఎదురు సందు) గల వినాయక హాస్పిటల్స్‌కు NICU & ICU నర్సులు మరియు B.Com/M.Com తో అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ మార్కెటింగ్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్ కావలెను. అర్హత కలిగిన వారు నేరుగా బయోడేటాతో హాస్పటల్ రిసెప్షన్ నందు ఏ రోజైనా ఉ॥ 11.30 గం॥లకు సంప్రదించగలరు. లేదా vinayaka-hospital.bvrm@gmail.com కు మీ బయోడేటా మెయిల్ చేయగలరు.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన MNC Life Insurance కంపెనీలో పనిచేయుటకు ఏజెంట్స్/ లీడర్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్‌టైమ్, నో టార్గెట్స్. ✆ 98488 70106, 93922 07498.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.96 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

(c) eenadu

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

హ్యాండ్‌బాల్ క్రీడకు ప్రాధాన్యం

సాధన చేస్తున్న వ్యాయామ కళాశాల విద్యార్థులు

దెందులూరు, న్యూస్‌టుడే: గోపన్నపాలెంలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో హ్యాండ్‌బాల్ క్రీడకు సంబంధించి మంగళవారం నిర్వహించిన కార్యశాలలో ప్రాక్టికల్స్ నిర్వహించారు. క్రీడాకారులను తయారు చేయడానికి అవసరమైన శిక్షణ, మెళకువలు, ఆట ఆడించే నియమ నిబంధనలపై రిసోర్స్ పర్సన్ బి.కృష్ణ దీపిక వివరించారు.

సమర్థంగా సేవలందించండి

అదనపు ఎస్పీ సూర్యచంద్రరావును సత్కరించిన మహిళా సంరక్షణ కార్యదర్శులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ప్రజలకు సమర్థ సేవలందించాలని అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు సూచించారు. సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులు ఇటీవల బదిలీలు చేసిన నేపథ్యంలో బదిలీలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేశారంటూ మహిళా కార్యదర్శులు మంగళవారం ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌కు, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఎస్పీని సత్కరించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కేంద్ర బృందం పర్యటన

చెత్త సేకరణను చరవాణిలో ఫొటో తీస్తున్న శివకుమార్

రావులపర్రు (ఉంగుటూరు), న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం మంగళవారం రావులపర్రులో పర్యటించింది. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణ, బహిరంగ మల విసర్జన, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీపీ పాఠశాలలో చిన్నారులు భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకుంటున్నారా, మరుగు దొడ్ల నిర్వహణపై ఆరా తీశారు. కార్యక్రమ సమన్వయకర్త కె.శివకుమార్, ఎంపీడీవో రాజమనోజ్, ఈవో పీఆర్డీ చంద్రశేఖర్, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వగృహ యోగం.. లక్ష్యానికి దూరం

నియోజకవర్గంలో నత్తనడకన పనులు

మండలం	లక్ష్యం	పూర్తైనవి	పూర్తి చేయాల్సినవి
ఉంగుటూరు	268	135	133
భీమడోలు	250	126	124
నిడమర్రు	138	81	57
గణపవరం	300	148	152

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నామంటూ ఎంతో ఆర్భాటంగా గత ప్రభుత్వం ప్రారంభించిన గృహ నిర్మాణ పథకం ఆరంభ శూరత్వంగానే మిగిలింది. ఇళ్లు కట్టి చూపిస్తామని గట్టిగా చెప్పి అదిగో ఇదిగో అంటూ గడువులు పెంచుతూ అధికారం కోల్పోయింది. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేయడానికి ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు అదనపు సాయం అందించి ప్రోత్సహిస్తోంది. తాజాగా కొన్నేళ్లుగా నిలిచిన గృహ నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు కూటమి ప్రభుత్వం శ్రావణమాసంలో ముహూర్తం పెట్టింది. మండలాల వారీగా లక్ష్యాలు నిర్దేశించింది.

మౌలిక వసతులు లేక...

ఉంగుటూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో 7,036 ఇళ్లు మంజూరయ్యాయి. చాలా కాలనీలు నిర్మాణ యోగ్యంగా లేవు. దీంతో లబ్ధిదారులు పనులు ప్రారంభించలేదు. కొన్ని చోట్ల కోర్టు కేసులు ఉన్నాయి. లక్ష్య సాధనలో భాగంగా ఇళ్లు నిర్మించుకోకుంటే ఇచ్చిన స్థల పట్టాలు రద్దు చేస్తామన్న హెచ్చరికలతో నాలుగేళ్ల వ్యవధిలో అతికష్టం మీద 4,635 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించలేదు. కూటమి ప్రభుత్వం హౌసింగ్ కాలనీల్లో డబ్ల్యూబీఎం రోడ్లు నిర్మించింది.

ఉంగుటూరులో లబ్ధిదారురాలికి అవగాహన కల్పిస్తున్న ఏఈ సతీశ్

చొరవ చూపితేనే..

నియోజకవర్గంలో 956 ఇళ్లు పూర్తి చేసి శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. నిర్దిష్ట తేదీ ప్రకటించలేదు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 22 వరకు శ్రావణమాసం ఉంటుంది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటి వరకు సగం మాత్రమే పూర్తయ్యాయి. సాధ్యమైనంత వేగంగా నిర్మాణాలు పూర్తి చేస్తామని ఉంగుటూరు గృహ నిర్మాణ సంస్థ ఏఈ చింతలపూడి సతీశ్ తెలిపారు.

రాత్రంతా అంధకారం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఏలూరు నగరం ఈ నెల 14 సోమవారం రాత్రి అంధకారంలో గడిపింది. రాత్రి 9 గంటల దాటిన తర్వాత గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని ఒక్క అశోక్‌నగర్ ప్రాంతం మినహా అన్ని చోట్ల సరఫరా నిలిచిపోయింది. గ్రేడెడ్‌నగర్, విద్యానగర్, శాంతినగర్, వంగాయగూడెం, హనుమాన్‌నగర్ కాలనీ, ఆంగ్లకుమారి, వన్‌టౌన్, టూటౌన్‌లోని అనేక ప్రాంతాలు అంధకారంగా మారాయి. వంగాయగూడెం సబ్‌స్టేషన్‌లోని 4 ఫీడర్లలో ఒకేసారి లోడ్ ఎక్కువైంది దీంతో 15 మెగావాట్లు ఉండాల్సిన కండక్టర్ ఒకటే 19 మెగావాట్లకు చేరటంతో లైను కట్ అయ్యింది. ఈ ప్రభావం మిగతా ఫీడర్లపై పడింది. దీంతో విద్యుత్తు సరఫరా పునరుద్ధరించడానికి కొంత ఆలస్యమైంది. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని ఏలూరు డివిజన్ డీఈఈ అంబేడ్కర్ తెలిపారు.

విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

ఎస్.కొండేపాడులో ప్రజల సమస్యలు వింటున్న ధర్మరాజు

గణపవరం, ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజలు జగన్ ప్రమాణాల్ని [illegible] రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించడంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం ఎస్.కొండేపాడు, కేశవరం, ముప్పర్తిపాడు, వెంకట్రాజపురం, పిప్పర, కోమట్లపాలెంలో ఆయన పర్యటించి స్థానికులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ● సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు ధనలక్ష్మి, సాయిలీల పాల్గొన్నారు.

కూటమి పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

ప్రభుత్వ పథకాల గురించి మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే

ఏలూరు అర్బన్, విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి సాధిస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 12వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పార్థసారథి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. ● నగరపాలక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పీఎఫ్ మొత్తాలను చెల్లించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి వినతి పత్రం అందజేశారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

పెదపాడు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా పెదపాడు మండలంలోని పునుకొల్లు, తోటగూడెం, గోగుంట, వసంతవాడ గ్రామాల్లో మంగళవారం తెదేపా నేతలు, కార్యకర్తలు, సాధికారిత కుటుంబ సభ్యులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తోటగూడెంలో మాట్లాడుతూ వైకాపా పాలనలో పేదలకు ఇవ్వాల్సిన పథకాలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఏడాది కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోందని వివరించారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత, పెదపాడు డీసీ ఛైర్మన్ బొప్పూడి కాశీబాబు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న నారుమడుల్లో రైతుల ధర్నా

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సాగునీరు అందక ఎండిపోతున్న నారుమడులు, బీటలు వారుతున్న వరి పొలాల్లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సాగునీటి కోసం రైతులు మంగళవారం ధర్నా చేశారు. వెంకటాపురంలోని రైతు సేవా కేంద్రం సమీపంలో బీటలు వారిన మట్టిగడ్డలతో నిరసన తెలిపారు. కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరందించి పంటలు కాపాడాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటాపురం, మాదేపల్లి, జాలిపూడి, చాటపర్రు, పోణంగి, కొమడవోలు, కాట్లంపూడి గ్రామాల్లోని వేలాది ఎకరాల సాగునీరు అందడం లేదని వాపోయారు.

ఏడాది కాలంలోనే ఎన్నికల హామీల అమలు

ప్రచారం చేస్తున్న ఆంజనేయులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రజలందరి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక నాగేంద్రకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలపుడు ఇచ్చిన హామీల్లో సగానికిపైగా ఏడాది కాలంలోనే ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పి.రాంబాబు, ఎం.కృష్ణ, గంగాధర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల సేవలు సద్వినియోగం చేసుకోండి

పెదకడిమి (పెదవేగి), న్యూస్‌టుడే: రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీడీఎం అనిల్‌కాంత్ తెలిపారు. పెదవేగి మండలం పెదకడిమిలో కొప్పాక సొసైటీ సమావేశాన్ని సొసైటీ ఛైర్‌పర్సన్ కొసరాజు వీరవెంకటవరప్రసాద్(బుజ్జి) అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రుణాలు మంజూరు, ప్రభుత్వ పథకాల అమలు చేస్తామని వివరించారు. అంతకు ముందు లీడ్ బ్యాంక్ మేనేజర్, డీసీసీబీ సీఈవో సింహాచలం, డీపీడీఎం పరమేష్, బ్యాంకు అధికారులు మొక్కలు నాటారు. సొసైటీ కార్యదర్శి రమేశ్, సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం

RCC 4/2013

[illegible]

R6: [illegible]
R8: [illegible]
R10: [illegible]
R11: [illegible]
R12: [illegible]

R8, R10, R11, R12 [illegible] ... గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 28-7-2025

సం/- మద్దా శ్రీనుబాబు,
అడ్వకేట్, తాడేపల్లిగూడెం,
సెల్: 99637 39591, 79977 44888

టెండర్ కమ్ బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు నగరం, అగ్రహారంలోని శ్రీ గాంధీ ఆంధ్ర జాతీయ మహావిద్యాలయం నకు చెందిన పోణంగి గ్రామంలో R.S.No. 690/3 లో గల య. 12.23 సెం. చేపల చెరువులో చేపలు పెంచుకొను లైసెన్సు హక్కు నకు దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో 3 సం.లు నకు అనగా ది.01.10.2025 నుండి ది.30.09.2028 వరకు 1 సం. లైసెన్సు సొమ్ము అడ్వాన్సుగా చెల్లించు పద్ధతిపై ది.29.07.2025 మంగళవారం ఉదయం గం. 11.00 లకు పోణంగి గ్రామ శివాలయం నందు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు ధరావతుగా రూ.1,00,000/- లు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాను.

సం/- కార్యనిర్వహణాధికారి, ఫోన్ : 98482 95603

వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలి: మంత్రి

ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న మనోహర్, కలెక్టర్ వెట్రి సెల్వి

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు నిచ్చారు. దెందులూరు మండలం సీతంపేట శివారు పంట పొలాల్లో మంగళవారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ 2025 - 26 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి మనోహర్, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ప్రభాకర్, రైతులు సమష్టిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయిల్ పామ్, కోకోతోపాటు అంతర్ పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చునని వివరించారు. సీతంపేట పంట పొలాల్లో డ్రోన్ల సాయంతో మందులు పిచికారీ చేస్తున్న విధానాన్ని మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఇటీవల విద్యుదాఘాతంతో మరణించిన కుటుంబానికి దాతలు సమకూర్చిన రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయవాడ ప్రాంతీయ ఆర్టీసీ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్, డీఏవో భాషా తదితరులు పాల్గొన్నారు. ● ఏలూరు మండలం చొదిమెళ్లలో నిర్వహించిన పశువైద్య శిబిరంతోపాటు లేగదూడల అందాల పోటీలను మంత్రి మనోహర్, కలెక్టర్ వెట్రి సెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడారు.

అవి ఇవి అన్నీ

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.. వడ్డిగూడెం (పెదపాడు), న్యూస్‌టుడే: పెదపాడు మండలం వడ్డిగూడెంలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంగళవారం రాత పుస్తకాలు పంపిణీ చేశారని ఎంఈవో 1, 2లు సబ్బితి నరసింహమూర్తి, జంగం రవీంద్ర తెలిపారు.

గణపవరం, నిడమర్రు, న్యూస్‌టుడే: చినరామచంద్రపురం చాణక్య జూనియర్ కళాశాల, మందలపర్రు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.30 వేలు విలువైన నోటు పుస్తకాలు, విద్యా సామగ్రి, పోషకాహారాలను పంపిణీ చేశారు. ● పిప్పర ఉన్నత పాఠశాలలో చదువుతూ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న 48 మందికి పాఠశాల పూర్వ పీఈటీ జమ్మ రామకృష్ణ క్రీడా దుస్తులను అందించారు.

బీఎల్వోలకు శిక్షణ తరగతులు.. పెదపాడు, న్యూస్‌టుడే: బీఎల్వోలు ఎన్నికల విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరముందని ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్.కృష్ణస్వామి అన్నారు. పెదపాడు మండల పరిషత్తు కార్యాలయంలో బీఎల్వోలకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేసి చిన్న కుటుంబంలో ఓటర్లందరినీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి, డిప్యూటీ తహసీల్దారు కె.సునీత పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి జయరాజు కృషి ఎనలేనిది..ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దళితుల సంక్షేమానికి దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు జయరాజు ఎనలేని కృషి చేశారని ఆ సంఘ నాయకులు కొనియాడారు. జయరాజు 55వ జయంతిని స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ జయరాజు ఆశయ సాధనకు తగిన కృషి చేస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు.. ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని ఏలూరు నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. ఆశ్రం శివారు గోదావరి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 150 హెచ్‌పీ మోటారును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

80 శాతం రాయితీతో డ్రోన్లు.. వెల్లమిల్లి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం 80 శాతం రాయితీతో సరఫరా చేస్తున్న డ్రోన్లను రైతు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వెల్లమిల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ పాఠశాలలే ముద్దు.. భీమడోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలే ముద్దని ప్రచారం చేస్తూ భీమడోలు మండలం సూరప్పగూడెం పంచాయతీ పరిధిలోని పాతూరు గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీ సభ్యులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు.

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత... గణపవరం, న్యూస్‌టుడే: మండలంలో సరిపల్లెకు చెందిన బాలిక సోమవారం నుంచి కనిపించడం లేదు. దీంతో కుటుంబ సభ్యులు గణపవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులకు బాలిక మంగళవారం గణపవరంలో ప్రత్యక్షమైంది. ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ గణపవరం వచ్చి బాలికను విచారించి తల్లిదండ్రులకు అప్పగించారు. నిడమర్రు సీఐ రజినీ కుమార్, ఎస్సై మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డుకు ఆర్థిక సాయం

నగదు అందిస్తున్న సీఐ రజినీ కుమార్

ఉంగుటూరు, గణపవరం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డుకి తమ వంతు ఆర్థిక సాయం అందించారు నిడమర్రు సర్కిల్ పోలీసులు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్న కైకరానికి చెందిన శానం శివాజీ అనారోగ్యంతో కొంత కాలంగా మంచానికే పరిమితమయ్యారు. దీంతో సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది తమవంతు సాయంగా రూ.లక్ష సమకూర్చారు. నగదును నిడమర్రు సీఐ ఎన్.రజనీకుమార్, చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ మంగళవారం హోంగార్డు శివాజీ ఇంటికి వెళ్లి అందజేశారు.

నేర వార్తలు

పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదవేగి మండలం కవ్వగుంటకు చెందిన కావూరి సాగర్ కుటుంబంతో కలిసి సీతారాంపురంలో ఉంటూ అక్కడ గేదెల ఫామ్‌లో పనిచేస్తున్నాడు. కొంత కాలంగా అతను కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈ నెల 14 రాత్రి కడుపునొప్పి ఎక్కువగా రావడంతో భరించలేక పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. స్థానికులు మంటలార్పి అతడిని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ మహిళ మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన షేక్ మల్లిక (59) నాలుగు రోజుల కిందట ద్విచక్ర వాహనంపై వస్తుండగా సీఆర్‌రెడ్డి పబ్లిక్ స్కూల్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలైంది. ఆమె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వృద్ధుడి అదృశ్యం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక సంతోషినగర్‌కు చెందిన నాగేశ్వరరావుకు 72 సంవత్సరాలు. అతడికి మతిస్థిమితం లేదు. ఈ నెల 5న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వృద్ధుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉంగుటూరు, న్యూస్‌టుడే: బాలిక అదృశ్యంపై ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి నల్లమాడులోని ఓ పరిశ్రమలో పని చేస్తూ స్థానికంగా నివాసముంటున్నారు. అతడి కుమార్తె (16) ఈ నెల 12వ తేదీ తెల్లవారుజాము నుంచి కనిపించడం లేదు. ఆమె ఆచూకీ కోసం చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్ల వద్ద గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

భర్తపై వేధింపుల కేసు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భర్తపై వేధింపుల కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక తంగెళ్లమూడి అరుంధతీ కాలనీకి చెందిన ఉషారాణి, బాలరాజు దంపతులు. 2003లో వీరికి వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. కొద్దిరోజులుగా బాలరాజు అదనపు కట్నం కోసం ఉషారాణిని వేధిస్తున్నాడు. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుత్తు నియంత్రికలో రాగి తీగ..

పెదవేగి, న్యూస్‌టుడే: పొలంలోని విద్యుత్తు నియంత్రికలో రాగి తీగను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. పెదవేగి ఎస్సై కె.రామకృష్ణ కథనం ప్రకారం.. ముసునూరు మండలం వలసపల్లికి చెందిన రైతు యంపాటి గోవర్ధనరావుకు బాపిరాజుగూడెంలో పొలం ఉంది. అందులో 25 హెచ్‌పీ నియంత్రిక ఏర్పాటు చేసుకొని సాగు చేస్తున్నాడు. ఈ నెల 9వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నియంత్రికలోని రాగి తీగ చోరీ చేశారు. ఈ ఘటనపై మంగళవారం పెదవేగి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పందుల చోరీ

పెదవేగి, న్యూస్‌టుడే: విజయరాయి, కూచింపూడి గ్రామాల్లో ఈ నెల 8, 9వ తేదీల్లో జరిగిన పందుల చోరీ ఘటనలపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు పెదవేగి ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు.

జూద శిబిరంపై పోలీసుల దాడి

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు మండలం అప్పనవీడులో జూద శిబిరంపై మంగళవారం దాడి చేసి పది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పెదపాడు ఎస్సై కట్టా శారదాసతీశ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.11,230 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యువతి ఆత్మహత్యపై కేసు నమోదు

సిరికోటి నర్మద (పాత చిత్రం)

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. గ్రామానికి చెందిన సిరికోటి నర్మద అలియాస్ మౌనిక(20) తన ఇంట్లో జులై 13న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయమై మృతురాలి అమ్మమ్మ మాణిక్యం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

అసంపూర్తి నిర్మాణం.. అరకొర సేవలు

అగ్రహార గోపవరంలో రైతు సేవా కేంద్రం ఇలా..

గణపవరం, న్యూస్‌టుడే: అగ్రహార గోపవరంలో రైతు సేవా కేంద్రం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. నాలుగేళ్ల కిందట ప్రారంభమైన ఈ నిర్మాణం నిధుల కొరత కారణంగా శ్లాబు దశలో నిలిచిపోయింది. ఇప్పటి వరకు దీని నిర్మాణానికి రూ.20 లక్షలు వెచ్చించారు. మరో రూ.10 లక్షలు వెచ్చిస్తే భవనం పూర్తయ్యి రైతులకు మెరుగైన సేవలందే అవకాశం ఏర్పడుతుంది. భవనం అందుబాటులో లేకపోవడంతో ఇరుకు గదిలో రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఫలితంగా అక్కడ సరైన సదుపాయాలు లేక రైతులు అటు వెళ్లేందుకు మొహం చాటేస్తున్నారు. ఈ సమస్యను గణపవరం పంచాయతీరాజ్ ఏఈ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నాలుగు కేంద్రాలకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఉన్నతాధికారులకు నివేదించామని చెప్పారు.

NOTICE

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION), ELURU, WESTGODAVARI DISTRICT

I.P.NO.16/2025

Between:
Jujjavarapu Leela Krishna Murthy ..Petitioner/Debtor.
Versus
Bogisetti Parvathi and 25 others ..Respondents/Creditors.

RESPONDENT:

1) Bogisetti Parvathi, W/o Not Known, resident of D.No 2-25, Padamata Lakulu, Near Saibaba Temple, Hanumanagar, Eluru, Eluru District., 2) Yadavalli Rambabu, S/o Not Known, resident of D.No 2-15, Near Vinayakatemple Temple, N.T.R Colony, Eluru, Eluru District., 3) K.Satish, S/o Not Known, resident of D.No.2-245, Near Vinayakatemple Temple, N.T.R Colony, Eluru, Eluru District., 4) Alapati Rajesh, S/o Not Known, resident of D.No. 6-116, Southern Street, Eluru, Eluru Dist., 5) Kolavennu Srinivasarao, S/o Not Known, resident of D.No. 5-15, Western Street, Near Pampula Cheruvu, Eluru, Eluru Dist., 6) Kouthvarapu R.K.S.S. Srinivaskumar, S/o Not Known, resident of D.No. 2-12-1/A, R.R.Peta, Eluru, Eluru Dist., 7) Govada Durgaprasad, S/o Not Known, resident of D.No 16-124, Rajakula Colony, Hanumanagar, Eluru District., 8) Chennuri Radharani, W/o Ramachandrarao, resident of D.No 28-2-7, Pirangula Dibba, Eluru, Eluru District., 9) Chennuri Sridevi, W/o Satyanarayana, resident of D.No.16-21, Rajakula Colony, Near N.T.R Statue, Hanumanagar, Eluru, Eluru District., 10) Poorapu Venu, S/o Not Known, resident of D.No.2-85, R.R.Peta, Near Venkataramana theatre, Eluru, Eluru District., 11) Mondi Eswari, W/o Not Known, resident of D.No 2-16, Near Old Sachivalayam, Hanumanagar, Eluru, Eluru District., 12) Kommanti Prameela, W/o Not Known, resident of D.No 1-84, Satyanarayana Rice Shop Sandhu, Hanumanagar, Eluru, Eluru District., 13) Veervalli Rambabu, S/o Not Known, resident of D.No.16-39, Rajakula Colony, Hanumanagar, Eluru, Eluru District., 14) Malavi Pushpalatha, W/o Not Known, resident of D.No.16-81, Rajakula Colony, Hanumanagar, Eluru, Eluru District., 15) Bomburi Siva, S/o Not Known, resident of D.No.17-01, Rajakula Colony. Hanumanagar, Eluru, Eluru District., 16) Vedula Sekhar, S/o Not Known, resident of D.No.2-01-2/A, Kothapeta, Eluru, Eluru District., 17) Velagampudi Sravanasandya, W/o Not Known, resident of D.No.3-01, M.R.C. Colony Road, Satrampadu, Eluru, Eluru District., 18) Veeravalli Satyanarayana, S/o Not Known, resident of D.No.16-01, Near Sikh Temple, Hanumanagar, Eluru, Eluru District., 19) Balusu Chinna, S/o Not Known, resident of D.No. 13-05, Gutta Sriramnagar Colony, N.T.R. Colony, Eluru, Eluru District., 20) Uppala Satyanarayana, S/o Not Known, resident of D.No.12-87, Near Kanakadurgamma Temple, Hanumannagar, Eluru, Eluru District., 21) Jangupalli Bhaskararao, S/o Not Known, resident of D.No. 2-87-12/A, Near Vedaraju Theatre, Pathebada, Eluru, Eluru District., 22) Kokkiripati Nagayya, S/o Not Known, resident of D.No.17-83, Rajakula Colony, Hanumanagar, Eluru, Eluru District., 23) Metikota Purnachadrarao, S/o Not Known, resident of D.No. 11-16, Near Padamata Lakhulu, Youngmen Tailors, Hanumanagar, Eluru, Eluru District., 24) Repuri Ramesh, S/o Not Known, resident of D.No.15-124, Near Sikh Temple, Hanumanagar, Eluru, Eluru District., 25) Chinta Mani Kumari, W/o Not Known, resident of D.No.13-1-23/2B, Near Venkateswaraswamy Temple, Western Street, Eluru, Eluru District.

The Petitioner filed the petition against the respondents above name whereas the Hon'ble court was pleased to ordered notice to 1 to 25 of you and posted the matter to 17-07-2025 for your appearance, therefore 1 to 25 of you are informed to appear before the Hon'ble court on 17-07-2025 at 10.30a.m and state your objections if any, else the matter will be decided according to law.

Sd/- **N.V.SATYANARAYANA,** Advocate
Eluru, Cell: 9866034418

పోలవరం

•పోలవరం •చింతలపూడి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఉప్పలపాడు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం రావికంపాడు, ఉప్పలపాడు, బొర్రంపాలెం క్రాస్ రోడ్డు, వెంకటాపురం, వల్లంపట్ల, నులకానివారిగూడెం, గొల్లగూడెం, నారాయణపురం, గోపాల్‌నగర్ కాలనీలకు బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పీర్ అహ్మద్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు బుధవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. బైపాస్, ఉప్పలమెట్ట, ప్రభుత్వ ఆసుపత్రి, రాజీవ్‌నగర్, ఎన్టీఆర్ నగర్, గరుడుపక్షి నగర్, సుబ్బంపేట తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల రాజీ

బార్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: న్యాయవాదులు మధ్యవర్తిత్వం వహించి కేసులు రాజీ చేసుకోవడంతో కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు తెలియజేయాలని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ మధుబాబు అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులతో స్థానిక కోర్టు ఆవరణలో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కేసుల రాజీతో సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందని కక్షిదారులకు సూచించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మీ గ్రామంలో సమస్యలా ?

జంగారెడ్డిగూడెం డీఎల్పీవోతో నేడు ఫోన్ ఇన్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మీ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయా? వెలగని వీధి దీపాలు, తాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? ఇంటి పన్నులు, పంచాయతీ స్థలాల ఆక్రమణలు ఉన్నాయా ? మీ గ్రామ పరిధిలో మీరు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.రాజు దృష్టికి తీసుకువెళ్లే అవకాశం 'ఈనాడు' కల్పిస్తోంది. పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలతోపాటు ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం గ్రామీణ, కామవరపుకోట మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. మీరు నిర్ణీత సమయానికి ఫోన్ చేసి మీ పేరు, గ్రామం తెలియజేసి మీరు ఎదుర్కొంటున్న సమస్య డీఎల్పీవో రాజు దృష్టికి తీసుకెళ్లవచ్చు.

తేదీ : 16.7.2025 (బుధవారం) సమయం : ఉదయం 11 నుంచి 12 గంటల వరకు
ఫోన్ నంబరు : 83338 19912

క్షేత్రస్థాయిలో తిరిగి.. ఇబ్బందులు అడిగి

'ఈనాడు' వాక్ విత్ కమిషనర్‌కు స్పందన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని 27వ వార్డు పరిధిలోని డాంగేనగర్, సీతానగరంలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పురపాలక కమిషనర్ కేవీ రమణ అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వాక్ విత్ కమిషనర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని పలు వీధుల్లో పర్యటించారు. ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు నేరుగా వారి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.

సీతానగరంలో స్థానికులతో మాట్లాడుతున్న రమణ

- సీతానగరంలో డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలి. రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం. - **నడిపల్లి నారాయణరావు, వీర్ల గాంధీ**
- డాంగేనగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. డ్రెయిన్లు కట్టకుండా రోడ్లు పోశారు. ఆ తరువాత మురుగు, వర్షపు నీరు పారడంపై కనీసం దృష్టి పెట్టలేదు. దీంతో ఇబ్బంది పడుతున్నాం. - **రత్నావతి, కుమారి**
- ఎగువున ఉన్న డాంగేనగర్ ప్రాంతం నుంచి సీతానగరంలోని రేషన్ దుకాణం వీధిలోకి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. దీంతో రహదారులన్నీ మునిగి పోతున్నాయి. కల్వర్టు నిర్మించి ఇబ్బందులు తొలగించాలి. - **నల్లమోతు శేఖర్, సోమశేఖర్**
- సీతానగరంలో పలు వీధులు తుప్పలు, చెత్తాచెదారాలతో నిండి ఉన్నాయి. తుప్పలు తొలగించి శుభ్రం చేయించాలి. - **కంపా రాజేంద్రబాబు**
- డాంగేనగర్‌లో మంచినీటి ట్యాంక్‌ను ఆనుకొని మా ఇళ్లు ఉన్నాయి. అయినా ఇక్కడ నీరు సరిగా రావడం లేదు. సన్నటి ధార వస్తోంది. ఉదయం వేళ రెండు గంటలు నీరు వదిలినా సరిపోవడంలేదు. ఇబ్బంది పడుతున్నాం. నీటి సమస్య పరిష్కరించండి. - **గిరి కుమారి, షేక్ ఫర్వీన్**

అన్నీ పరిష్కరిస్తాం.. 'డాంగేనగర్‌లో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాం. ఈ పనులు నెలాఖరులోగా ప్రారంభమవుతాయి. పారిశుద్ధ్య నిర్వహణను ఇక్కడ మరింత మెరుగు పరుస్తాం. క్లోరినేషన్ చేసిన మంచినీటిని సరఫరా చేయడంతో పాటు వీధి దీపాలన్నీ వెలిగేలా చూస్తాం. సీతానగరంలో రూ.5 లక్షలతో డ్రెయిన్లు నిర్మిస్తున్నాం. వీధుల్లో చెత్త తొలగించి పారిశుద్ధ్యం అమలు చేస్తాం. అనుసంధాన రహదారులు, శ్లాబ్ కల్వర్టులు కట్టడంతో పాటు మంచినీటి పైప్‌లైన్ పనులు కౌన్సిల్ ఆమోదంతో చేయిస్తాం.' అని కమిషనర్ తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? దేవుడిమాన్యం కాలనీలో డ్రెయిన్లు లేక మురుగు రహదారులపై పారుతోంది. ఇబ్బందులు పడుతున్నాం. - **రాజేశ్వరి**
✔ చర్యలు తీసుకుంటాం. - **రాంబాబు, కమిషనర్**

మద్ది హనుమకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులు ఆలయ ముఖమండపం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సువర్చలా హనుమద్ కల్యాణ క్రతువును అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,83,399 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు మంగళవారం ఉదయం దర్శించుకున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: డీఎస్పీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఆటో చోదకులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ యు.రవిచంద్ర అన్నారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో ఆటో యూనియన్ నాయకులు, చోదకులకు సీఐ ఎంవీ సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఆటో చోదకులు స్నేహపూర్వకంగా నడుచుకుంటూ.. ప్రజలతో చక్కటి సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అలాగే చోదకులు తప్పనిసరిగా లైసెన్సు, వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేకుంటే వాహనాలను సీజ్ చేయడంతో పాటు నూతన మోటారు వెహికల్ యాక్టు ప్రకారం జరిమానాలు విధిస్తామన్నారు. ఆటోల్లో సౌండ్ బాక్సులు తీసివేయడంతో పాటు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు జబీర్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవిచంద్ర

మళ్లింపు రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఏలూరు- జంగారెడ్డిగూడెం రహదారిలో ఆడమిల్లి వద్ద దెబ్బతిన్న వంతెన పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా వాహన రాకపోకలకు మళ్లింపు రోడ్డు ఏర్పాటు చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ కలెక్టర్‌ను కలిసి కోరిన నేపథ్యంలో అధికారులు ఆ మేరకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే వంతెన పునర్నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు ర.భ.శాఖ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం ర.భ.శాఖ ఎస్ఈ విజయరత్నం, డీఈ శ్రీకర్, కిశోర్‌బాబు, ఏఈ సుందరరావు దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. కాగా మళ్లింపు రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కాగా పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

కామవరపుకోట, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 కేంద్ర బృంద సభ్యులు బి.సురేశ్, ఎం.మధుప్రియ మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. అంకాలంపాడు, కండ్రికగూడెం, తాడిచెర్ల గ్రామాల్లోని మరుగుదొడ్ల నిర్వహణ, తడి పొడి చెత్త సేకరణ, పరిశుభ్రత వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల గురించి ఆరా తీశారు. ఎంపీడీవో సరళకుమారి, కార్యదర్శులు జి.వి.రమేశ్, జి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న సభ్యులు

నైపుణ్యంతోనే మెరుగైన ఉపాధి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నైపుణ్యంతోనే మెరుగైన ఉపాధి సాధించగలుగుతారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక సీమెన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం యువజన సేవా, స్కిల్ హబ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్‌బాబు అధ్యక్షత వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీవాసు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎం.నాగరాజు, అధ్యాపకులు బీవీ రాంబాబు, ఎం.శ్రీనివాసరావు, రాజా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవడంతో భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సాధించుకునేందుకు దోహదపడతాయని కేఆర్‌పురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఫణికుమార్ అన్నారు. అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మంగళవారం ప్రహేళిక, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ఆదిశేషు గుప్తా, ఉపాధ్యాయులు బక్కయ్య, సాయికిరణ్ పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వకుండా విక్రయిస్తే కఠిన చర్యలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వకపోతే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు (గుంటూరు) బి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బుట్టాయగూడెం, సూరప్పవారిగూడెం గ్రామాల్లో పలు ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గోదాముల్లో నిల్వలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. లైసెన్స్ నకళ్లను దుకాణాల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. నిల్వలను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ దస్త్రాల్లో నమోదు చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఎం.ప్రియాంక, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ జి.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

సూరప్పవారిగూడెంలో ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న అధికారులు

సర్వీసు రహదారులు నిర్మించాలని ఆందోళన

టి.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని ఆనుకుని సర్వీసు రహదారులు నిర్మించాలంటూ టి.నరసాపురంలో కూటమి నాయకులు, రైతులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకుడు జయవరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళుతున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి వెంబడి సర్వీసు రోడ్డు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ పొలాలకు వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తోందని, దీంతో సమయం, నగదు వృథా అవుతున్నాయన్నారు. జనసేన మాజీ ఎమ్మెల్యే నక్కా వెంకట్రావు, పెద్దిన సత్యనారాయణ, ఆడపా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, రైతులు

పూర్ణచందు మృతిపై విచారణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన దూబగుంట్ల పూర్ణచందు మృతికి సంబంధించి స్థానికంగా వైద్యం అందించిన ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జిల్లా మలేరియా అధికారి మీసాల ప్రసాద్ మంగళవారం విచారించారు. ఆసుపత్రి వైద్యుడి నుంచి పూర్ణచందు అనారోగ్య పరిస్థితి, మృతికి దారి తీసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా పూర్ణచందు డెంగీ లక్షణాలతో మృతి చెందలేదని ఈ సందర్భంగా డీఎంవో పేర్కొన్నారు. పూర్ణచందు కుటుంబ సభ్యులను పీహెచ్‌సీ డాక్టర్ సల్మాన్‌ఖాన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా వీరు కూడా పూర్ణచందు డెంగీ వల్ల చనిపోలేదని తెలిపినట్లు వీరు తెలిపారు.

సికిల్‌సెల్ ఎనీమియాపై మరింత అప్రమత్తం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై పాఠశాలల్లో అప్రమత్తంగా ఉండాలని కేఆర్‌పురం డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్ సూచించారు. రాజానగరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా మలేరియా నివారణాధికారి ప్రసాద్, కేఆర్‌పురం ఉప విద్యాశాఖాధికారి రవిప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: యువత పుస్తక పఠనంతో మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉద్యోగ, ఉపాధి సాధనే లక్ష్యంగా కృషి చేయాలని బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహేంద్రరావు అన్నారు. స్థానిక ఆదివాసీ విజ్ఞాన కేంద్రంలో జైనవారిగూడేనికి చెందిన కొవ్వాసు వెంకటలక్ష్మి తన భర్త జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కొవ్వాసు ముత్యాలు మెమోరియల్ గ్రంథాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. ఏలూరు ఏపీఆర్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకుడు బీవీఎల్ నరసింహారావు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

ఉగ్గబట్టలేరు.. ఇబ్బంది చెప్పలేరు!

నగర పంచాయతీగా వర్గోన్నతి పొందిన చింతలపూడిలో సామూహిక మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. చింతలపూడి, టి.నరసాపురం, లింగపాలెం మండలాల నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు పట్టణానికి వస్తుంటారు. పట్టణంలో ఎక్కడా సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పట్టణంలో ఏదైనా పని చూసుకొని ఇంటికి వెళ్లే వరకు మూత్రం ఆపుకోవాల్సిందే. మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు ఎన్నిసార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నా.. పట్టించుకునే నాథుడే లేడు. ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్లు బాగు చేయించకపోవడంతో అవి కూడా నిరుపయోగంగానే దర్శనమిస్తున్నాయి. త్వరలోనే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించనున్నట్లు కమిషనర్ రాంబాబు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయంలో మరుగుదొడ్లు ఇలా..

- న్యూస్‌టుడే, చింతలపూడి

గతమెంతో ఘనం.. ప్రస్తుతం కనం!

పాలవాగు కాలువ ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురవుతోంది. దీనిపై ఆధారపడిన రైతన్నలు పంటలకు నీరందక ఏటా నష్టపోతున్నారు. పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్కతో పూడిపోయి అధ్వానంగా తయారైంది. కాలువను బాగు చేయించకపోవడంతో ఈ ఏడాది కూడా ఆయకట్టుకు సాగు నీరందే పరిస్థితి కనిపించడంలేదు. గతంలో పుష్కలంగా సాగు నీరందించిన ఈ కాలువ ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురై.. పూర్తిగా పూడికతో నిండింది. ఫలితంగా ఆయకట్టు పరిధిలోని 4,200 ఎకరాల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. పూడికతీత పనులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, లింగపాలెం**

పాలవాగు కాలువ ధర్మాజీగూడెం వద్ద పిచ్చి మొక్కలతో ఇలా..

CHANGE OF NAME

I **PENMETCHA SRINIVASA RAJU** S/o. P.Venkata Satyanarayana Raju resident of H.No. 2-76, Dharmaraopet, Koyyalagudem Mandal, Eluru District, A.P. 534 312. I have changed my name from **PENMATHSA SRINIVASA RAJU** (oldname) to **PENMETCHA SRINIVASA RAJU** (New name) for all practical purposes.

CHANGE OF NAME

I **PENMETCHA SRUJANA** W/o. P.Srinivasa Raju resident of H.No. 2-76, Dharmaraopet, Koyyalagudem Mandal, Eluru District, A.P. 534 312. I have changed my name from **PENMATHSA SRUJANA** (oldname) to **PENMETCHA SRUJANA** (New name) for all practical purposes.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో గుండె సంబంధిత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డా.వేణు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమని డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, వైద్యులు గన్ని భాస్కరరావు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరం సమీపంలో నూతనంగా స్థాపించిన డా.వేణు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ మహోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పట్టణ ప్రముఖులతో వారు ప్రారంభించారు. కాగా ఆసుపత్రి నిర్వాహకులు డా.వేణు మాట్లాడుతూ.. అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ఆసుపత్రి లక్ష్యమన్నారు. వైద్యులు డా.శ్రీజ, డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.విన్నీశ్ తదితరులు పాల్గొన్నారు.

బడిలో చేరాలని ఇంటింటి ప్రచారం

లింగపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ లింగపాలెం ఎంఈవో కె.రామారావు శింగగూడెంలో మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారి తవ్వకం అడ్డగింత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రోడ్డు కూడా తనదేనంటూ ఓ రైతు రోడ్డును తవ్వడంతో వివాదాస్పదమైంది. రైతులు అక్కడకు చేరుకుని తవ్వకాలను అడ్డుకోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ద్వారకాతిరుమల నుంచి మలసానికుంట వెళ్లే రహదారిని ఆనుకుని కొమ్ముగూడెం రెవిన్యూ పరిధిలో సర్వే నంబరు 137/2లో 1.30 ఎకరాల భూమి ఉంది. దీనిని ముగ్గురు రైతులు కొనుగోలు చేశారు. తమ భూమి పక్కనే ఉన్న పుంత రోడ్డును సైతం తవ్వడం మంగళవారం ప్రారంభించారు. దీంతో 60 ఏళ్లుగా రాకపోకలు సాగిస్తున్న దారిని ఎందుకు తవ్వుతున్నారంటూ రైతులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న వీఆర్వో మహాలక్ష్మి, సిబ్బంది అక్కడకు చేరుకుని సర్వే చేసే వరకు ఈ తవ్వకాలు ఆపాలని ఆదేశించడంతో నిలిపివేశారు.

ఐటీఐ ప్రవేశాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఇప్పలపాడు వద్ద ఉన్న కేఆర్‌పురం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం (ఐటీఐ కళాశాల)లో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20 వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ వి.రవికుమార్ తెలిపారు. పూర్తి వివరాలకు చరవాణి నంబర్లు: 99590 67617, 89789 73344లలో సంప్రదించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మదాయ శాఖ

స్వయంభూ: శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం

గురవాయిగూడెం గ్రామము, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా, ఫోన్: 94910 00677

బహిరంగ వేలము కొరకు ప్రకటన

ఆర్.సి. సంఖ్య 100/2025 తేదీ: 16.07.2025

వ. నెం.	ఐటమ్ వివరములు	బహిరంగ వేలము	కాలపరిమితి	ధరావతు రూ.
1.	శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారికి మరియు ఇతర దేవతామూర్తులకు అలంకరించిన పూలతో (నిర్మాల్యము) తయారుచేసిన దూప్ స్టిక్స్, అగరబత్తులను భక్తులకు విక్రయించుకును లైసెన్సు హక్కునకు	ఇ-ప్రొక్యూర్‌మెంటు/ బహిరంగ వేలం	ది. 01.08.2025 నుండి ది. 31.07.2027 వరకు (2 సంవత్సరముల కాలపరిమితికి)	50,000
2	CLOCK ROOM (శ్రీ స్వామివారి దేవస్థానముకు విచ్చేసిన భక్తుల సామాన్లు, బ్యాగ్‌లు సూట్ కేసులు) భద్రపరచు హక్కునకు	బహిరంగ వేలం	ది. 01.08.2025 నుండి ది. 31.07.2027 వరకు (2 సంవత్సరముల కాలపరిమితికి)	5,000

1. ఇ-టెండరు దాఖలు చేయువారు www.apeprocurement.gov.in ద్వారా లాగాన్ అయి టెండరు దాఖలు చేయవచ్చును. 2. A) ముందుగా బహిరంగ వేలం నిర్వహించి, పిమ్మట ఇ-టెండర్లు తెరుబడును. B) బహిరంగ వేలం పాట తేది. 29-07-2025 ఉదయం గం. 11-00లకు, ఇ-టెండర్లు మధ్యాహ్నం గం. 12.30లకు తెరవబడును. C) బహిరంగ వేలంలో పాల్గొనువారు ధరావతు సొమ్మును Executive Officer Sri Maddi Anjaneya Swamy Temple, Guravaigudem వారి పేరున DD రూపములో చెల్లించి బహిరంగ వేలం నందు పాల్గొనవలయును. D) మరిన్ని వివరములకు దేవస్థానం కార్యాలయం పని వేళలలో సంప్రదించగలరు.

శ్రీ స్వామి వారి సేవలో...

సం/- **ఆర్.వి.చందన,** సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి

చికిత్స పొందుతూ మృతి

పోలవరం, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్ఎన్డీపేట గ్రామానికి చెందిన చల్లా మంగరాజు(22)కు నాలుగేళ్ల కిందట వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. ఇటీవల పండగకు చింతపల్లి అత్తవారి ఇంటికి వెళ్లి వచ్చాడు. అప్పటి నుంచి జ్వరం, నోటి పూతతో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల రాజమహేంద్రవరం ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు భార్య చల్లా మౌనిక ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

పాముకాటుతో యువకుడి.. పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ గ్రామానికి చెందిన కె.శేఖర్ మంగళవారం పొలంలో పాముకాటుకు గురయ్యారు. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి 108లో తరలించారు.

శస్త్రచికిత్స అనంతరం చికిత్స పొందుతూ మహిళ.. జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: శస్త్ర చికిత్స అనంతరం వైద్యం పొందుతూ జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో ఓ మహిళ మృతి చెందారు. పట్టణానికి చెందిన కవులూరి రామలక్ష్మి(60) మధుమేహంతో బాధ పడుతున్నారు. ఈమెకు ఎడమకాలు సెప్టిక్ కావడంతో సోమవారం ప్రాంతీయ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసి పాడైన కాలు భాగాన్ని తొలగించారు. ఆపరేషన్ అనంతరం అక్కడే చికిత్స పొందుతూ రామలక్ష్మి మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతురాలి కాలికి చేసిన శస్త్ర చికిత్స విజయవంతమైంది అంటూ సోమవారం ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు మీడియాలో ప్రచారం చేశారు. దురదృష్టవశాత్తూ శస్త్రచికిత్స అనంతరం మంగళవారం రామలక్ష్మి మరణించారు. మృతికి కారణాలు తెలుసుకునేందుకు యత్నించగా.. సూపరింటెండెంట్ బేబి కమల స్పందించలేదు.

బైండోవర్ ఉల్లంఘనపై జరిమానా.. టి.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: సారా కేసులో బైండోవర్ కేసును ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ మంగళవారం తెలిపారు. టి.నరసాపురం మండలం తిరుమలదేవిపేటకు చెందిన అబ్బదాసరి చిన్న సత్యనారాయణ అనే వ్యక్తి గతంలో సారా కేసుల్లో పట్టుబడటంతో తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా బైండోవర్ చేశారన్నారు. దానిని ఉల్లంఘించి సారా విక్రయిస్తూ పట్టుబడటంతో తహసీల్దార్ సాయిబాబా అతడికి రూ.10వేల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

నిర్యాణము

కీ॥శే॥ శ్రీమతి కలగర సుభద్ర దేవి
బుట్టాయగూడెం
జననం: 10-10-1963 మరణం: 07-07-2025

కల్మషమెరుగని నిండు మనస్సుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నతమూర్తి శ్రీమతి కలగర సుభద్ర దేవి గారి మరణం మాకు తీరని లోటు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త: కలగర రామచంద్ర రావు Ex. PACS అధ్యక్షులు
తల్లి: పాలడుగు అనంత వెంకటలక్ష్మీ సత్యనారాయణమ్మ
కుమార్తెలు: వట్టికూటి శిరీష, త్సలికి శర్వాణి అల్లుళ్ళు: గౌతమ్, విజయ్
మనుమడు: వివన్
బావగారు: కలగర విఘ్నేశ్వరరావు తోటికోడలు: శేషారత్నం
బావ గారి కుమార్తెలు - అల్లుళ్ళు: తానంకి సౌమ్య - ప్రసాద్, దేవినేని సునీల - దినేష్
బావ గారి మనుమలు: ఫణిసాయి విశిష్ఠ, సాయిష్; ఆశ్రిత సాయి
బావగారు: కలగర కుమారస్వామి తోటికోడలు: అమరావతి
బావ గారి కుమారులు - కోడళ్ళు: కలగర శ్రీనివాస్ - పవిత్ర, కలగర శ్రీహర్ష - కవిత
బావ గారి మనుమలు: అశీష్, అశ్వత్ శిశిర, అరవింద్
తమ్ముడు: పాలడుగు రామకృష్ణ బాబు మరదలు: అరుణశ్రీ
ఆడపడుచు: ఆలపాటి జానకీలక్ష్మి - పెదసోమరాజు
ఆడపడుచు కుమార్తెలు: కళ్యాణి, కవిత ఆడపడుచు కుమారుడు: జలకృష్ణ

పెద్దకార్యం: ది. 17-07-2025, గురువారం బుట్టాయగూడెం గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును. గాన తెలియపర్చడమైనది. 99892 24324

(c) eenadu

నూజివీడు

● నూజివీడు ● కైకలూరు

20న సుబ్రహ్మణ్యేశ్వరుడికి కావడి సేవ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తొలిసారిగా ఈ నెల 20న ఆడి కృత్తిక కావడి సేవా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఆర్. గంగా శ్రీదేవి తెలిపారు. పాలు, నెయ్యి, పన్నీరు, చందనం, విభూది, పుష్ప, పంచామృత కావడిలు స్వామివారికి సమర్పిస్తారని తెలిపారు. ఇందులో పాల్గొన దలచిన భక్తులు ఆలయ అధికారులకు సంప్రదించి, కావడిని పొందాలని సూచించారు. పసుపు రంగు వస్త్రాలు ధరించి మాత్రమే కావడి ఉత్సవంలో పాల్గొనాలని సూచించారు.

వ్యవసాయశాఖ సేవలు అందడం లేదా ?

ఏడీఏతో ఫోన్ ఇన్ రేపు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా.. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయా.. భూసార పరీక్షలను నిర్వహించలేదా, ఇటీవల అన్నదాత సుఖీభవ జాబితాల్లో మీ పేరు లేదా.. వ్యవసాయశాఖ పరిధిలో నెలకొన్న సమస్యలను వ్యవసాయశాఖ ఏడీ ఎ. చాముండేశ్వరి దృష్టికి తీసుకు వెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తుంది. కింద పేర్కొన్న సమయంలో ఫోన్ చేయవచ్చు.

తేదీ: 17-7-2025
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
ఫోన్ నంబరు 9440696489

భక్తిశ్రద్ధలతో ఆషాఢ సారె సమర్పణ

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు చిన చెరువుగట్టు వద్ద కొలువుదీరిన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోని సీతాదేవి అమ్మవారికి గ్రామ మహిళలు ఆధ్వర్యంలో మంగళవారం ఆషాఢ సారె సమర్పించారు. భారీ సంఖ్యలో మహిళలు సమూహమై.. పలు రకాల తీపి వంటకాలు, పట్టు వస్త్రాలు, పసుపు కావిడలు తీసుకుని మంగళ వాయిద్యాలతో ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం అందించి సారె సమర్పించి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామస్థుల సహకారంలో 2 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం జరిపారు.

ప్రభుత్వ వైద్యం.. ఓ ప్రహసనం

చికిత్స పొందేందుకు ఇక్కట్లు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే

వైకాపా హయాంలో ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు లేక.. వైద్యులు అందుబాటులో ఉండక.. ఆస్పత్రికి వచ్చే రోగులు పడే అవస్థలు వర్ణనాతీతం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైద్య ఆరోగ్యశాఖ పలు సంస్కరణలు చేపట్టింది. దీంతో నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రి రోగులతో కిటకిటలాడుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఓపీ చీటీ తీసుకునే దగ్గర నుంచి వైద్యుల వద్ద చూపించుకోవడం, అనంతరం వివిధ పరీక్షలకు వెళ్లడం రోగులకు పెద్ద ప్రహసనంగా తయారైంది.

ఓపీ చీటీ పొందాలంటే.. ఓపీ చీటీ పొందాలంటే ఆధార్ కార్డు తీసుకుని వచ్చి రిజిస్ట్రేషన్ చేయించాలి. మొబైల్ నంబరుకు వచ్చే ఓటీపీ చెబితే క్యూలైన్‌లో ఉన్న రోగికి ఒక సంఖ్య ఇస్తారు. దీనిని తీసుకుని ఓపీ కౌంటర్ వద్దకు వెళ్తే ఏ డాక్టరుకు చూపించుకుంటారో అడిగి అక్కడ మరో చీటీ ఇస్తారు. ఈ ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైంది. ఇక్కడ ఒక్కరే విధులు నిర్వహిస్తుండటంతో ఆస్పత్రికి వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారు. మరో ఇద్దరిని నియమించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేర్ల నమోదు వద్ద కిటకిటలాడుతున్న రోగులు

● రోగులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు చేపడతామని ఆస్పత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా.జి.పద్మజారాణి, ఆర్ఎంవో డా.వి.శ్రీనివాస్‌రావు తెలిపారు.

కాలు జారితే అంతే..

ఒకటికి.. రెండుకు వెళ్లాలంటే తలుపు చెక్క దాటాల్సిందే

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి బస్టాండులోని టాయిలెట్లకు వెళ్లాలంటే సాహసం చేయాల్సి వస్తుంది. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బస్టాండులోకి రాకపోకలకు లేకుండా డ్రెయిన్ తవ్వేశారు. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు బస్టాండులోని టాయిలెట్లకు వెళ్లే వీల్లేక అవస్థలు పడుతున్నారు. స్థానికులు పాత తలుపు చెక్క వేయడంతో దానిపై నుంచే వెళ్తున్నారు. బస్టాండులోకి ప్రయాణికులు వెళ్లే దారి తవ్వి సుమారు మూడు నెలలు కావస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. ఒకటికి.. రెండుకు ఆపుకోలేక తలుపు చెక్క దాటుతుండగా సోమవారం ఒక్క రోజే ముగ్గురు మహిళలు డ్రెయినేజీలో పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం నూతన తహసీల్దార్‌గా దాసరి ప్రశాంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన రాజ్‌కుమార్ రెండు నెలల కిందట కృష్ణా జిల్లా ఉయ్యూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఏవోగా బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి డీటీ వెంకటరమణ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. ప్రశాంతి చాట్రాయి మండల తహసీల్దార్‌గా పని చేస్తుండగా భూములు మ్యుటేషన్ చేయడంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో ఉన్నతాధికారులు ఆమెను నాలుగు నెలల కిందట విధుల నుంచి తొలగించారు. తాజాగా ఆమెను ముసునూరు తహసీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌కు సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు.

ప్రశాంతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

మధ్యవర్తిత్వంతో సత్వర పరిష్కారం, సమన్యాయం

నూజివీడు రూరల్ , న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారమే లక్ష్యంగా న్యాయవాదులు, కక్షిదారులు కృషి చేయాలని నూజివీడు 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగ శైలజ తెలిపారు. మంగళవారం నూజివీడు న్యాయస్థానం నుంచి ప్రధాన రహదారుల్లో 'మధ్యవర్తిత్వం దేశం కోసం' అనే కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నాగ శైలజ మాట్లాడుతూ 90 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ద్వారా సమన్యాయం పొందాలని కోరారు. న్యాయస్థానాల్లో కేసులను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెద ఖాసిం, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఒ.అనూష, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రావణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కోర్టుల్లోని పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం దొరకడంతో పాటు సమన్యాయం జరుగుతుందని కైకలూరు సివిల్ కోర్టు జూనియర్ న్యాయమూర్తి ఎం.శివకిరణ్ అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు నుంచి మసీదు కూడలి వరకు న్యాయవాదులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. 90 రోజుల పాటు ప్రతి కోర్టులో మీడియేషన్ కేంద్రంలో కక్షిదారులకు సేవలు అందిస్తారన్నారు. న్యాయవాదుల సమక్షంలో పరిరక్షరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కైకలూరు: ర్యాలీ నిర్వహిస్తున్న జడ్జి శివకిరణ్, న్యాయవాదులు

నూజివీడులో ప్రదర్శన ప్రారంభిస్తున్న న్యాయమూర్తి నాగశైలజ

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ముసునూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెదేపా గ్రామ అధ్యక్షుడు గార్లపాటి నరసింహారావు, నాయకులు కొండేటి బాబీ, నక్కా యోహాను అన్నారు. మంగళవారం ముసునూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి పాలనలో అన్ని వర్గాలకు నచ్చేలా.. జనం మెచ్చేలా సాగుతుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. తోమరాజు, ప్రకాశరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండలంలోని పలు ఎరువులు , పురుగుమందుల దుకాణాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవసాయశాఖ స్క్వాడ్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధిక ధరలకు ఎరువుల విక్రయాలు సాగుతున్నాయనే సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు రాజమహేంద్రవరం విజిలెన్స్ డీఎస్పీ ఎస్.తాతారావు తెలిపారు. పలు దుకాణాల్లో అనుమతులు లేని రూ.8.62 లక్షలు విలువ చేసే పురుగు మందులను సీజ్ చేశారు. ఇందులో తూర్పుగోదావరి జిల్లా అనపర్తి వ్యవసాయ సంచాలకుడు డి.వి.కృష్ణ, ఏలూరు, కైకలూరు, సహాయ సంచాలకులు అనిల కుమారి, జి.వెంకటమణి, మండల వ్యవసాయ అధికారిణి ఆర్.దివ్య సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు సంతమార్కెట్ వద్ద ...

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజమహేంద్రవరం విజిలెన్స్ డీఎస్పీ ఎస్.తాతారావు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ముదినేపల్లిలో జె.కె. ఎంటర్‌ప్రైజెస్‌లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని రూ.1,03,284 విలువ చేసే విత్తనాలు, రూ.76,800 విలువ చేసే ఎరువులు విక్రయాలు నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. మండలం మొత్తం మీద రూ.3,69,376 ఎరువులు, విత్తనాల విక్రయాలు నిలుపుదల చేసినట్లు మండవల్లి ఏడీఏ జి.వెంకటమణి తెలిపారు.

నీతి, నిజాయతీలకు నిలువుటద్దం అశోక్ గజపతి రాజు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నీతి నిజాయతీలకు నిలువుటద్దం, దాతృత్వానికి ప్రతిరూపం పూసపాటి అశోక్ గజపతిరాజు అని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీ కష్టసుఖాల్లో వెనువెంట ఉంటూ విలువలు, విశ్వసనీయతతో ముందుకు సాగిన గొప్ప రాజకీయ వేత్త అని కొనియాడారు. గోవా గవర్నర్‌గా నియమితులైన ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అమరావతిలో బిట్స్ పిలానీ కూటమి విజయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అమరావతి పట్టణ సమీపంలో రూ.వెయ్యి కోట్లతో బిట్స్ పిలానీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు బిర్లా సంస్థ ఛైర్మన్ కుమార్ బిర్లా ప్రకటించడం ఎంతో శుభ పరిణామమని, ఇది కూటమి ప్రభుత్వం సాధించిన విజయమని మంత్రి పార్థసారథి అన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు.

శుభాంశు శుక్లాకు మంత్రి అభినందనలు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రోదసీ యాత్రలో భాగంగా 18 రోజుల పాటు గగన్ యాన్ యాత్ర పూర్తి చేసుకుని దిగ్విజయంగా తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాకు మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపారు. ఏడు కేటగిరీల్లో చేపట్టే కీలకమైన పరిశోధనలు విజయవంతం అవ్వడానికి కృషి చేసిన శుక్లాకు ఆయనతో పాటు ఉన్న ఇరువురు వ్యోమగాములకు అభినందనలు తెలిపారు.

చిన్నంపేట రోడ్డులో గుంతలకు మోక్షం

ఈనాడు కథనానికి స్పందన

చాట్రాయి, న్యూస్‌టుడే: చిన్నంపేట-పర్వతాపురం గ్రామాల నడుమ రహదారికి ఎట్టకేలకు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఇక్కడ పనుల తీరుపై ఈ నెల 1న 'ఈనాడు'లో 'దారంతా గుంతలే' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. ఇక్కడ గోతులను పూడ్చే పనులను చేపట్టారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బాల్య వివాహాల సమాచారం అందించండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎక్కడైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే గోప్యంగా సమాచారం అందించాలని ప్రధానోపాధ్యాయులు ఎం.రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని పోతురెడ్డిపల్లి పాఠశాలలో బాల్య వివాహాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వివాహ వయసు బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు ఉండాలని అన్నవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం పాఠశాలలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమం నిర్వహించారు. విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	తమ్ముడు
సత్యనారాయణ మినీ	ఓ భామ అయ్యో రామ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	సూపర్ మ్యాన్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	ది 100
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	జురాసిక్ వరల్డ్ రీబర్త్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తమ్ముడు
కైకలూరు: విజయలక్ష్మి జీ3	సూపర్‌మ్యాన్
మాగంటి సినిమాస్	మార్గన్
శ్రీవెంకటరమణ సినిమాస్	ఓ భామ అయ్యో రామ
ముదినేపల్లి: పూర్ణిమ	ఓ భామ అయ్యో రామ

ఇదేమి కాలనీ.. నాయనో!

● పొలాల మధ్య ఇళ్ల స్థలాల కేటాయింపు
● కలిదిండిలో లబ్ధిదారులకు బహుముఖ కష్టాలు

కలిదిండి, న్యూస్‌టుడే : వైకాపా ఏలుబడిలో ఇంటి స్థలమిచ్చి, ఇల్లు కట్టించిస్తామంటే పేదలంతా తెగ సంతోష పడిపోయారు. ఆ సంతోషం. . సంబరం ఎన్నో రోజులు నిలవలేదు. దారీ తెన్నూ లేని చోట.. పొలాల మధ్య లేఅవుట్లు వేశారు. అందులోనే స్థలమిచ్చి ఇల్లు కట్టుకోమంటే.. లబ్ధిదారులు ఘొల్లుమన్నారు. 'ఇదేమి కాలనీ. . నాయనో' అంటూ పారిపోతున్నారు.

పల్లపు ప్రాంతం.. కలిదిండిలోని జగనన్న కాలనీలోని లబ్ధిదారుల కష్టాలు చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అక్కడ ఇల్లు కట్టాలంటే ముందుగా స్థలం మెరక చేయాల్సి ఉంది. ఒక ట్రాక్టరు బుసక రూ.వెయ్యికి పైగా పలుకుతున్న నేపథ్యంలో లక్షలు వెచ్చించే ఆర్థిక స్తోమత ఎవరికీ లేదు. అంత పల్లపు ప్రాంతంలో ఇంటి స్థలాలు ఎలా ఇస్తారంటూ మండిపడుతున్నారు.

శాపంగా మారిన ఇరుకు వంతెన

స్థలం వద్దకు ఎలా వెళ్లాలి.. ఈ కాలనీకి దారీ తెన్నూ లేదు. పేట కలిదిండి నుంచి పొలాల మధ్యలో పుంత రోడ్డు ఉంది. ఇది రేగడి మట్టితో ఉండటంతో ఒక రోజు వానొస్తే.. వంద రోజులు వచ్చినట్లే లెక్క. పుంత ఆరడానికి అన్ని రోజులు పడుతుంది. అంటే.. రమారమి ఏడాదంతా ఈ దారి కయ్యగానే ఉంటుంది. అడుగు తీస్తే.. అడుగు వేయలేనంత అధ్వానంగా ఉంటుంది.

దారీ తెన్నూ లేని రహదారి

ఊళ్లోకి రావాలన్నా.. ఈ కాలనీకి మరో శాపం ఇరుకు వంతెన. ఊళ్లోకి రావాలన్నా.. పోవాలన్నా ఇదొక్కటే మార్గం. ఇల్లు కట్టుకోవడానికి ఇసుక, కంకర, ఇనుము వంటివి తీసుకెళ్లడానికి వీలుకానంత ఇరుకైన వారధి ఇది. లబ్ధిదారులకు ఇదొక శాపంగా మారింది.

కూటమిపైనే ఆశలు.. బహుముఖ రూపాల్లో తిష్ఠ వేసిన లబ్ధిదారుల కాలనీ కష్టాలు కూటమి ఏలుబడిలోనే తీరతాయని ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది దాటుతున్న నేపథ్యంలో.. ఈ కాలనీపై ఎప్పుడు దృష్టి సారిస్తారోనని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

ఇదీ పరిస్థితి..	విస్తీర్ణం	ఇళ్ల పట్టాలు	నిర్మాణం ప్రారంభించినవి	నూరు శాతం పూర్తయినవి
	17.94 ఎకరాలు	755	20	0

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..!

చాట్రాయి, న్యూస్‌టుడే: సి.గుడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల సైకిళ్లు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ ఉంటున్నాయి. ఎండ తీవ్రతతో ట్యూబుల్లో గాలి పోతోందని, వర్షాలకు తడిసి మరమ్మతులకు గురవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నంపేట పోలవరం, మర్లపాలెం, చిత్తపూరు, చాట్రాయి ఉన్నత పాఠశాలలకు చుట్టు పక్కలా గ్రామాల నుంచి విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. వీటి పరిధిలో పూర్తి స్థాయిలో షెడ్లు అందుబాటులో లేవు. గత వైకాపా పాలనలో నాడు-నేడులో సకల వసతులను కల్పిస్తామని ఆడంబరంగా చెప్పినా తర్వాత వీటిని విస్మరించింది. ఈ సమస్యపై ఎంఈవో వీఎస్వీ బ్రహ్మాచారిని వివరణ కోరగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అతిథి అధ్యాపకులకు వేతనాలు పెంచాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీల్లో 2018లో నియమితులైన అతిథి అధ్యాపకులకు వేతనాలు పెంచాలని కాంట్రాక్ట్ టీచింగ్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నాయకులు మంగళవారం ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్‌కు వినతి పత్రం అందించారు. ఏడేళ్లుగా తమ వేతనం ఒక్క రూపాయి కూడా పెరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హస్సేన్, సునీత, భవ్య, రామకృష్ణ, నేతాజి తదితరులు పాల్గొన్నారు.

బంగారు గొలుసు మాయంపై కేసు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ అధికారి బంగారు గొలుసు మాయమైన సంఘటనపై ముదినేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని వాడవల్లి గ్రామానికి చెందిన పెనుమాల వెంకటేశ్వరరావు మండలంలోని బొమ్మినంపాడు గ్రామ రెవెన్యూ అధికారిగా పని చేస్తున్నారు. ఈ నెల 10న ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయంలో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నారు. ఉప్పరగూడెం వంతెన దాటిన అనంతరం గుర్తు తెలియని ముగ్గురు మహిళలు భిక్షగత్తెలుగా ఆపి నగదు అడిగారు. ఇందులో ఇక మహిళ వెంకటేశ్వరరావు తలను వంచి ఆలింగనం చేసుకుంది. వారికి రూ.60 ఇచ్చి అక్కడ నుంచి ఇంటికి వచ్చారు. 11న ఉదయం స్నానం చేస్తున్న సమయంలో మెడలో 2 కాసుల బంగారు గొలుసు కనిపించక పోవడంతో ఇల్లంతా వెతికినా కనిపించలేదు. దీంతో తనను డబ్బులు కావాలని అడ్డుకున్న మహిళలు దొంగతనానికి పాల్పడి ఉంటారని అనుమానంతో మంగళవారం ఫిర్యాదు చేయగా ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాలిక అదృశ్యంపై కేసు.. కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. బాలిక 9వ తరగతి చదివి.. బడికి వెళ్లడం మానేసి ఇంట్లోనే ఉంటుంది. ఈ నెల 4న ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. చుట్టు పక్కల, తెలిసిన వాళ్లను ఆరా తీసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: గత కొన్నేళ్లుగా హిప్నోథెరపిస్ట్‌గా అనేక మంది జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చినందుకు డాక్టర్ సాయి ప్రియ ఉత్తమ హిప్నోథెరపిస్ట్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన హిప్నోసిస్ అవార్డు-2025 కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండలం కనసానపల్లికి చెందిన డాక్టర్ పేట సాయి ప్రియకు మానసిక ఆరోగ్య సేవా రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతంలో పుట్టి గ్రామానికి రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడంపై గ్రామస్థులు ఆమెను అభినందించి మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరు రామచంద్రరావు, మైండ్ సపోర్ట్ ఫౌండర్ శశి కిరణ్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న సాయిప్రియ

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎస్ఆర్ఆర్ పాఠశాలలో చదువుకుంటున్న 485 మంది విద్యార్థులకు ఇటీవల కంటి పరీక్షలు నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో 35 మంది విద్యార్థులకు విజయవాడ నివాసి తుమ్మల నరేన్ వెంగయ్య చౌదరి కళ్లజోళ్లను అందించారు. 11వ తరగతి చదువుతున్న నరేన్ విజయవాడలోని ఓ ప్రైవేటు కంటి ఆస్పత్రి వైద్యుల సహకారంతో తాను దాచుకున్న నగదుతో పాటు, మిత్రులు, శ్రేయోభిలాషుల నుంచి కొద్ది మొత్తం నిధులను సేకరించి ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే పోరంకి, పెనమలూరు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో 5 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

గ్రామగ్రామాన 'నేను బడికి పోతా' ర్యాలీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు గ్రామగ్రామాన మంగళవారం 'నేను బడికి పోతా' ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులు అన్నారు. హెచ్ఎం డీవీ నరసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూజివీడు నుంచి ఎయిమ్స్‌కు ప్రత్యేక బస్సు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ఆర్టీసీ డిపో నుంచి మంగళగిరి వద్ద ఉన్న ఎయిమ్స్ ఆస్పత్రికి ప్రత్యేక బస్సు సర్వీసును నడుపుతున్నట్లు డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ జి.రాంబాబు తెలిపారు. ఈ బస్సు ఉదయం 6 గంటలకు విసన్నపేటలో బయలు దేరి నూజివీడు మీదుగా ఉదయం 8.50 గంటలకు ఆస్పత్రికి చేరుకుంటుందని తెలిపారు. ఆస్పత్రి ఓపీ ప్రారంభం అయ్యే సమయానికి ఈ బస్సును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పునరుత్పాదక ఇంధన వనరులతో పర్యావరణానికి మేలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పునరుత్పాదక ఇంధన వనరులతో పర్యావరణానికి మేలు కలుగుతుందని పవర్ రీసెర్చ్, ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్ ఇంజినీరు టి.శైలజ తెలిపారు. ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో పునరుత్పాదక ఇంధన వనరులపై ట్రాన్స్‌కో ఇంజినీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయేతర ఇంధన నిర్వహణ, సామర్థ్యం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రిడ్ ఇండియా చీఫ్ ఇంజినీరు కె.బి.వి.రామ్ కుమార్, ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగ భాస్కర్ పాల్గొన్నారు.

వరి నాట్లను సమ దూరంలో వెయ్యాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: వరి నారు సమాన దూరంలో నాటడం వల్ల పిలకలు అధికంగా వస్తాయని వ్యవసాయాధికారి బండారు శివ శంకర్ తెలిపారు. చాట్రాయిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గాలి, వెలుతురు, సూర్యరశ్మి తగలడం వల్ల చీడపీడల ఉద్ధృతి తగ్గుతుందని తెలిపారు. నాట్లు అనంతరం పైరులో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు ఆయన సూచించారు.

వరి పైరును పరిశీలన చేస్తున్న ఏవో శివ శంకర్

నైపుణ్యాల మెరుగుతోనే భవిత

కోరుకొల్లు(కలిదిండి), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి తన పరిధిలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారానే ఉజ్వల భవిత సొంతం చేసుకోవడం సాధ్యమవుతుందని హెచ్.ఎం. ఎన్.రాము తెలిపారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు కిరణ్ బాబు, తేజగౌతమ్, రామ్‌ప్రసాద్, సీఆర్పీ సీహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోరుకొల్లు : ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఉన్నత స్థితికి చేరుకోవాలనే ఆకాంక్షతో ముందుకు సాగాలి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలనే ఆకాంక్షతో ముందుకు సాగాలని ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి అన్నారు. మంగళవారం ముసునూరు బాలికల గురుకుల పాఠశాలలో వరల్డ్ యూత్ స్కిల్స్ డేను పీఎంశ్రీ ఒకేషనల్ కోర్స్ బ్యూటీ, వెల్‌నెస్ ఉపాధ్యాయినిగా నియమితులైన తులసీ బాయ్ ఆధ్వర్యంలో క్విజ్, డ్రాయింగ్, రోల్ ప్లే వంటి పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

వృత్తి విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.. నూజివీడు రూరల్ , న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే వృత్తి విద్య నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నూజివీడు ఎస్ఆర్ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత తెలిపారు. మంగళవారం పాఠశాలలో వరల్డ్ స్కిల్ డేను నిర్వహించారు. అగ్రికల్చర్, ఎలక్ట్రికల్, ఆటోమోటివ్‌లలో విద్యార్థులు వారికి ఇష్టమైన కోర్సుల్లో చేరవచ్చన్నారు. విద్యార్థులకు వరల్డ్ స్కిల్ డేను పురస్కరించుకుని క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.

బాబోయ్ భౌభౌ.. వామ్మో కిచకిచ..

● పది రోజుల క్రితం 12 ఏళ్ల బాలుడు వీధిలో ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేయడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

● నెల రోజుల క్రితం 25 ఏళ్ల యువకుడు ఉద్యోగం నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వీధి కుక్కలు వెంటపడి దాడి చేశాయి.

● మూడు నెలల క్రితం ఓ వ్యక్తి చెట్టు వద్ద పూలు కోస్తుండగా కోతుల మూక అతనిపై దాడి చేయడంతో చేతికి గాయమై 12 కుట్లు పడ్డాయి.

● మరో వ్యక్తి తనపై దాడికి ప్రయత్నించిన కోతులను బెదిరించబోయి అదుపుతప్పి మెట్ల మీద నుంచి జారి పడటంతో కాలికి గాయమై శస్త్ర చికిత్స చేయించాల్సి వచ్చింది ఇలాంటి ఘటనలు ఇక్కడ నిత్యం జరుగుతున్నాయి.

☛ వందల్లో శునకాలు.. వేలల్లో వానరాలు
☛ చిన్నారులు, వృద్ధులపై దాడులు

నూజివీడు, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వీధి కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా మారింది. ప్రధానంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో శునకాలు, వానరాలు ఇక్కడి జనాభా సంఖ్యకు మించిపోతున్నాయి. పిల్లలను ఒంటరిగా పంపడానికి పెద్దలు భయపడుతున్నారు. రోజూ ఏదో ఒక వీధిలో కుక్క కరిచిందనో, కోతి వెంబడించిందనో వినిపిస్తుంటే భయంతో వణికిపోతున్నారు.

రహదారిపై కోతుల గుంపు

అదిలిస్తే అంతే... వందల సంఖ్యలో కుక్కలు, వేల సంఖ్యలో కోతులు ఇష్టారీతిన సంచరిస్తున్నాయి. శునకాలు రహదారులపై విచ్చలవిడిగా గుంపులుగా తిరుగుతుంటే.. వానర మూక ఇళ్లల్లోకి చొరబడి అందిన ఆహార పదార్థాలను ఎత్తుకుపోతున్నాయి. అదిలిస్తే ఎదురు తిరిగి మీద పడి దాడి చేస్తున్నాయి. ఇంటి తలుపు తెరచి ఉంటే కోతుల మూక ఆ ఇంటిని చుట్టుముట్టి లోపలకు వెళ్లి అందిన వస్తువులు లాక్కుని వెళ్తున్నాయి.

చర్యలు తీసుకుంటాం..

గ్రామాల్లో కోతులు, కుక్కల నివారణకు చర్యలు చేపట్టాల్సిందిగా ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - **ఎంపీఎన్ సుందరి, డీఎల్పీవో, నూజివీడు**

(c) eenadu

బస్సే అంబులెన్సైంది.. కండక్టర్ ప్రాణం దక్కింది

చొరవతో నేరుగా జీజీహెచ్‌కు చేర్చిన ఆర్టీసీ డ్రైవర్ కుమార్

జీజీహెచ్ ఆవరణలో కండక్టర్‌ను తీసుకొచ్చిన ఆర్టీసీ బస్సు

చికిత్స పొందుతున్న ఆర్టీసీ కండక్టర్ గణేష్‌బాబు

రాజమహేంద్రవరం వైద్యం: రాజమహేంద్రవరంలో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. తీవ్ర అస్వస్థతకు గురై విలవిల్లాడుతున్న కండక్టర్ ప్రాణాలు కాపాడే క్రమంలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ అంబులెన్సు పైలట్ అవతారమెత్తారు.. బస్సు అంబులెన్సుగా మారి కండక్టర్‌ను నేరుగా జీజీహెచ్ సకాలంలో తరలించడంతో ప్రాణాలు దక్కాయి. వివరాల్లోకి వెళ్తే.. కొవ్వూరుకు చెందిన ఆర్.గణేష్‌బాబు రాజమహేంద్రవరం డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్నారు. మంగళవారం పురుషోత్తపట్నం-రాజమహేంద్రవరం షటిల్ సర్వీసులో పొరుగుసేవల ప్రాతిపదికన ఏ.ఎస్.కుమార్‌తో కలిసి విధులకు హాజరయ్యారు. బస్సు నగరంలోకి వచ్చేసరికి కండక్టర్ ఛాతి నొప్పితో కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన కుమార్ అధికారులకు తెలిపి.. వారి అనుమతితో సమయం వృథా చేయకుండా నేరుగా బస్సును జీజీహెచ్‌కి రాత్రి 9 గంటలకు తీసుకొచ్చారు. దాంతో ఏం జరుగుతోందో తెలియక అంతా ఆశ్చర్యపోయారు. స్ట్రెచర్‌పై కండక్టర్‌ను వైద్యుల వద్దకు తరలించారు. వెంటనే ఈసీజీ, ఇతర పరీక్షలు చేసి చికిత్స చేస్తున్నారు. కండక్టర్ గణేష్‌బాబు కోలుకుంటున్నారని, ప్రాణాపాయమేమీ లేదని వైద్యులు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సులతో సమస్యలా..?

అధికారితో ఈ నెల 17న ఫోన్-ఇన్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈ నెల 17న(గురువారం) కాకినాడలోని ఆర్టీసీ బస్సులలోని జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో 'డయల్ యువర్ డీపీటీవో' కార్యక్రమం జరగనుంది. జిల్లాలోని కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల పరిధిలో ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు తెలపవచ్చు.

సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబరు: 99483 97969

రాచపుండు.. రాకుండా చూడు..!

జిల్లాలో విస్తరిస్తున్న క్యాన్సర్ కేసులు ● నేటికీ పరీక్షలపై ఆసక్తి అంతంతే

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం, మసీదు సెంటర్(కాకినాడ), అమలాపురం పట్టణం: మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు.. వ్యసనాలు తదితర కారణాలతో ఉమ్మడి జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీనిని త్వరగా గుర్తిస్తే మెరుగైన చికిత్స ద్వారా జీవితాలను నిలబెట్టొచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నా అవగాహన లేమి, ఖర్చులతో కూడుకున్నది పరీక్షలు ముందస్తు పరీక్షలకు ఎవరూ చొరవ చూపడం లేదు. దీర్ఘకాలిక వ్యాధులపై క్షేత్రస్థాయి అధ్యయనానికి ప్రభుత్వం ఎన్‌సీడీ 3.0 సర్వే చేపడుతోంది. వైద్యారోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ఇంటింటా పరీక్షలు చేస్తున్నారు.

కాకినాడ జిల్లాలో పరిశీలిస్తే..

క్యాన్సర్	కేసులు
నోటి క్యాన్సర్	235
రొమ్ము క్యాన్సర్	392
సర్వైకల్ క్యాన్సర్	298

రాజానగరం మండలం పల్లకడియంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

బాధితుల్లో మహిళలే అధికం..

● కాకినాడ జిల్లాలో ఎన్‌సీడీ సర్వేలో ఇప్పటివరకు 96 మందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు బయటపడింది. వీరిలో మహిళలే అధికం. ● ఉమ్మడి జిల్లాలో నోటి, గొంతు, రొమ్ము, థైరాయిడ్, సంబంధిత క్యాన్సర్ కేసులు అధికంగా వస్తున్నాయి. వీటిని నిర్ధారించేందుకు బయాప్సీ, పాప్ స్మియర్ వంటి అన్ని పరీక్షలు ఉమ్మడి జిల్లాలో జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం, కాకినాడ జీజీహెచ్‌లలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉంది. వివిధ రకాల క్యాన్సర్ చికిత్సలతోపాటు రేడియేషన్, కీమో థెరపీలు ఇస్తున్నారు. శస్త్రచికిత్సలు సైతం జరుగుతున్నాయి. బ్రాకీథెరపీ యంత్రం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నా మోక్షం లేదు. కాకినాడలో రూ.50 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించాల్సి ఉంది. ప్రతినిధుల బృందం వచ్చి స్థల పరిశీలన చేసినా కదలిక లేదు.

ఈ లక్షణాలు గమనించాలి..

● శరీరంపై కాయ మాదిరి వస్తే గమనించుకోవాలి. ● ఏదైనా మింగలేకపోవడం, దగ్గు తగ్గకపోవడం ఉంటే పరీక్షలు చేయించుకోవాలి. ● తీవ్ర రక్తహీనత, ఒకేసారి బరువు తగ్గినా, చర్మం రంగు మారినా పరీక్షలు చేసుకోవాలి. ● ఎలాంటి దెబ్బ లేకుండా రక్తం కారినా పరీక్షలు తప్పనిసరి. ● జీర్ణకోశ వ్యాధులున్న వారు మల, మూత్ర విసర్జనలో రక్తం పడడం, శరీరంలో పుండు పడి రోజుల తరబడి తగ్గకపోయినా ప్రమాదమేనని గుర్తించుకోవాలి. ● 'ఉమ్మడి జిల్లాలో మూడు రకాల క్యాన్సర్ లక్షణాలున్న కేసులు పెరుగుతున్నాయి. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలున్న వారు ఎక్కువగా ఓపీకి వస్తున్నారు. చాలా మంది వ్యాధి ముదిరిన తరువాతే ఆసుపత్రులకు వస్తున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా కొన్ని క్యాన్సర్ చికిత్సలకు ప్రభుత్వం ఉచితంగా సేవలందిస్తుంది.' అని రాజమహేంద్రవరంలోని జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న అంకాలజిస్టు సమీరజా అన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నాం

మంత్రి నారాయణ

జగ్గంపేట, పెద్దాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న అపారమైన అనుభవంతో అభివృద్ధి పథాన తీసుకెళుతున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మంగళవారం జగ్గంపేట తెదేపా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పుచేసి ఆర్థిక వ్యవస్థతోపాటు అన్ని వ్యవస్థలను అతలాకుతలం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ఉన్న ఒక్కొక్కటి తూచా తప్పకుండా అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. అధికారంలోకి పింఛన్లను రూ.మూడు వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో ఎందరు పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అనంతరం జగ్గంపేటలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, మారిశెట్టి భద్రం, ఎస్‌వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ

● పెద్దాపురం పట్టణంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. పురపాలకసంఘ మాజీ అధ్యక్షుడు రాజాసూరిబాబురాజు స్వగృహంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం కావడంతోపాటు ఖజానా ఖాళీ అయిపోయిందని, దానిని గట్టెక్కించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, కాకినాడ, గొల్లప్రోలు పురపాలిక, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో ఏలేరు జలాలను మళ్లించి తాగునీరు అందించడానికి రూ.1,000 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు. అనంతరం గంధంవారిబీడులో పర్యటించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, రాజాసూరిబాబురాజు, నాయకులు నిమ్మకాయల రంగనాగ్, రంధి సత్యనారాయణ, తూతిక రాజు పాల్గొన్నారు.

సమీక్షలేనా.. సమస్యలు తొలగేనా..!

నేడు కలెక్టరేట్‌లో డీడీఆర్సీ సమావేశం

ఈనాడు, కాకినాడ: జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్షిస్తూనే ఉన్నారు. కానీ వీటిని పరిష్కరించడంలోనే తగిన చొరవ చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. గత సమావేశాల్లో చర్చించిన అంశాల్లో ఒకటి, రెండు మినహా ఇతర సమస్యలన్నీ అపరిష్కృతంగానే ఉన్నాయి. ఇన్‌ఛార్జి మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన బుధవారం జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం (డీడీఆర్సీ) నిర్వహించనున్నారు. పీ4, వ్యవసాయ అనుబంధ రంగాలు, జిల్లా పరిశ్రమలు, పురపాలకశాఖ, పీఎం సూర్యఘర్ వంటి అంశాలను అజెండాగా పెట్టి చర్చించనున్నారు.

వ్యవ'సాయం' చేయాలి..

ఏలేరు కాలువలో నీటిని విడిచిపెట్టడానికి ముందే పూడిక తీసి బాగుచేయాలని గతంలో తీర్మానించారు. ఈ పని కొంతవరకు చేసినా ఇంకా కొన్నిచోట్ల గుర్రపుడెక్కతో కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులను లక్ష్యం మేర జారీచేయాలని సూచించినా 30 శాతం మించి ఇవ్వలేకపోయారు. జల్‌జీవన్ మిషన్ పనులు సక్రమంగా జరగడంలేదు వాటిని సరిచేయాలని కోరారు. అయితే జిల్లాలో ఆయా పనులను పర్యవేక్షించే ఎస్ఈ పోస్టును ఏడాది కాలంగా ఇన్‌ఛార్జితోనే నెట్టుకొస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం పెంచాలని సూచించినా ఆశించిన స్థాయిలో సేంద్రియసాగు పెరగలేదు.

పిఠాపురంలోని ఏకేపీఎం స్కూల్ పక్కన కాలువలో గుర్రపు డెక్క

● ఏలేరు కాలువ కింద ఆయకట్టు భూములకు నీరు అందే పరిస్థితి కనిపించడం లేదు. రిజర్వాయర్‌లో జలాలు అడుగంటడంతో నారుమడి దశలోనే సాగునీటికి కటకటలాడాల్సి వస్తోంది. పిఠాపురం, గొల్లప్రోలు మండలాల పరిధిలో వేల ఎకరాలు బీడు భూములను తలపిస్తున్నాయి. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఏలేరు ఆయకట్టుకు నీరు అందిస్తేగానే నారుమడులను రక్షించుకోలేమని నేతలు చొరవ తీసుకుంటేనే సాధ్యమవుతుందని రైతులంటున్నారు.

పారిశ్రామిక ప్రగతికి పడాలి అడుగులు

నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దాపురంలో మాత్రమే ఈ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. మిగతా చోట్ల స్థలాలు అన్వేషణలోనే ఉన్నారు. పిఠాపురంలో రెండు ఎకరాలు గుర్తించి అక్కడ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్తిపాడు, కాకినాడ అర్బన్‌లో ఎఫ్ఎఫ్‌సీ ఏర్పాటుకు అవసరమైన స్థలాలు లేకపోవడంతో పారిశ్రామిక ప్రగతి పట్టాలెక్కడం లేదు.

రూ.323 కోట్లతో ఉప్పాడ తీరంలో రక్షణ గోడ: ఎంపీ తంగెళ్ల

సర్పవరం జంక్షన్: కాకినాడ జిల్లా ఉప్పాడ తీరప్రాంతంలో సముద్రకోత నివారణకు రూ.323 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన రక్షణ గోడ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కాకినాడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తీవ్ర అలల కారణంగా తీరం క్రమేపీ క్షీణించిపోతోందన్నారు. మూడు దశాబ్దాలుగా సగటున ఏడాదికి 1.23 మీటర్లు భూమి కోతకు గురవగా, 2017-18లో 26.3 మీటర్లకు పెరగడం ఆందోళనకు గురిచేస్తోందన్నారు. తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమాం, అమీనాబాద, సుబ్బంపేట, కొమరగిరి తదితర ప్రాంతాల్లో మత్స్యకార గ్రామాలు, రహదారులు, ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనలతో కేంద్ర హోంశాఖ ప్రతినిధులతో చర్చించి, మార్చి 17న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీకి లేఖ రాసి ఏపీ ప్రభుత్వం అందించిన ప్రాజెక్టు రిపోర్టు ఆమోదించాలని కోరామన్నారు. కేంద్రం ప్రతిపాదనలు చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చికి పంపగా, రూ.323 కోట్ల వ్యయంతో టెట్రాపాడ్‌ల ఆధారంగా శాశ్వత రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని ఎంపీ వివరించారు. దీనిపై ఈ నెల 20న దిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం కానుందని తెలిపారు.

ఇళ్ల స్థలాలకు అర్హుల జాబితా రూపొందించండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు అర్హులైన పేదల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన కాకినాడ డివిజన్‌లోని తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణంలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తోందని, దీనికి అర్హులైనవారిని గుర్తించాలన్నారు. క్షేత్ర స్థాయిలో కచ్చితమైన విచారణ చేసిన తర్వాతే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ పటిష్ఠంగా చేపట్టాలన్నారు. రీ-సర్వే సమస్యలు పరిష్కరించాలన్నారు. తహసీల్దార్లు జితేంద్ర, కుమారి, త్రినాథరావు, చిన్నారావు, జీఆర్ ఠాగూర్, సత్యనారాయణ, చంద్రశేఖరరెడ్డి, దుర్గాప్రసాద్, ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి డీబీ చైనులు, మున్సిపల్ కమిషనర్ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

గాలి ఎక్కువైనా.. తక్కువైనా పేలతాయ్

వాహన టైర్లపై అవగాహన తప్పనిసరి

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

● పాలకొల్లుకు చెందిన బొండాల నరసింహాగుప్తా(51) భార్య వీర వెంకటలక్ష్మి ఈ నెల 3న కారులో రాజమహేంద్రవరం వెళుతుండగా రావులపాలెం మండలం ఈతకోట వద్ద టైరు పేలిన ప్రమాదంలో గుప్తా అక్కడికక్కడే మృతి చెందారు. ● ఈ ఏడాది జనవరి 25న కర్నూలు జిల్లా కోడుమూరులో లారీ టైరు పేలి కారును ఢీకొట్టగా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కారు ప్రయాణానికి చక్రాలు అత్యంత కీలకం. జాగ్రత్తగా చూసుకోవాలి. టైర్లు పేలకుండా ఉండేలా అవగాహన పెంచుకోవాలని రావులపాలెం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ **ఓలేటి శ్రీనివాస్** చెబుతున్నారు.

❖ కారు టైర్ల వివరాలు తెలిసి ఉండాలి. ప్రతి టైరుపై డీవీఎస్ కోడ్ ఉంటుంది. ఉదాహరణకు 32.25 ఉంటే 2025 సంవత్సరం, 32వ వారంలో తయారైనట్లు. వాటి జీవిత కాలం ఆరేళ్లు లేదా 50 వేల కి.మీ. మాత్రమే. 95 హెచ్ ఉంటే ఆ టైరు 690 కేజీల బరువు మోస్తుందని, హెచ్ అంటే 210 కి.మీ. వేగం, ఎస్ ఉంటే 160 కి.మీ. వేగంతో నడపవచ్చు. కానీ రవాణా శాఖ చట్టం ప్రకారం 100 కి.మీ. దాటి ప్రయాణం చేయకూడదు. ❖ టైరులో గాలి ఎక్కువగా ఉన్నా.. తక్కువగా ఉన్నా ప్రమాదమే. కంపెనీ మాన్యువల్ బుక్‌లో సూచించిన విధంగా నింపాలి. దూర ప్రయాణాల్లో పరిమితి కన్నా 1, 2 పాయింట్లు తక్కువ పట్టించాలి. రెండు గంటలకు ఒకసారి కొంత సేపు విశ్రాంతి ఇస్తే మేలు. ❖ గాలి తక్కువగా ఉండటం వల్ల రాపిడితో వేడి పెరుగుతుంది. 75 శాతం టైర్ల పేలుళ్లకు ఇదే కారణం. ❖ నైట్రోజన్ గాలి నింపడం వల్ల టైరు వేడెక్కడం తగ్గుతుంది. టైర్ల అరుగుదల చూసుకోవాలి. ❖ కారులో విద్యుత్తు తీగలు బాలేకున్నా.. ఇంజిన్ అధికంగా వేడెక్కినా అగ్నిప్రమాదానికి ఆస్కారం ఎక్కువ.

ఈతకోట వద్ద కారు టైరు పేలడంతో జరిగిన రోడ్డు ప్రమాదం (పాతచిత్రం)

61.90 ఎకరాలకు రూ.6 లక్షల ఆదాయం

తొండంగి: పిఠాపురం శ్రీసంస్థాన్ ఈవో శ్రీరాములు ఆధ్వర్యంలో స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కౌలు వేలం పాటలు కొనసాగాయి. ఆ శాఖ ఈవోలు సూర్యరమణి, రామచంద్రరావు, శ్రీనివాసరావు పరిశీలకులుగా హాజరయ్యారు. 61.90 ఎకరాలకు వేలం నిర్వహించగా 30 మంది రైతులు రూ.6,02,700లకు దక్కించుకున్నారు. ఎస్సై జగన్మోహనరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

పోలవరం మట్టి.. దర్జాగా కొల్లగొట్టి..

అక్రమార్కుల బరితెగింపు.. నిద్రావస్థలో అధికారులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఇన్నాళ్లు కొండలు, గుట్టలను నేలమట్టం చేస్తూ సొమ్ము చేసుకున్న ప్రబుద్ధులు ఇప్పుడు తమ స్వార్థానికి ఏకంగా జాతీయ ప్రాజెక్ట్ పోలవరాన్నే ఎన్నుకోవడం గమనార్హం. గుట్టుచప్పుడు కాకుండా పోలవరం మట్టిని కొల్లగొడుతున్నారు. ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి మీదుగా వెళుతున్న పోలవరం కాలువ గట్టును అక్రమార్కులు మాయం చేస్తున్నారు. అనధికారికంగా రేయింబవళ్లు తవ్వకాలు జరుగుతున్నా.. రాజకీయ ఒత్తిడితో అధికారులు ఆ దిశగా కన్నెత్తి చూడడంలేదు. ఈ వైఖరే కొందరికి ఆడింది ఆటగా మారింది. అడ్డూ అదుపు లేకుండా యంత్రాలతో తవ్వేస్తూ వాహనాల్లో తరలించేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పోలవరం, రెవెన్యూ తదితర శాఖలు పట్టనట్టే ఉంటున్నాయి.

రూ.లక్షల్లో వ్యాపారం

గతంలో పోలవరం కాలువ నిర్మాణ సమయంలో వచ్చిన మట్టిని సమీపానే వేసి గట్టుగా రూపొందించారు. ఈ మట్టి కృత్రిమ కొండలను తలపిస్తుంది. మట్టిపై కన్నుపడిన కొందరు ఏ విధమైన అనుమతులు లేకుండా అమ్ముకుంటూ రూ. లక్షలు గడిస్తున్నారు. మట్టిని ఇటుక బట్టీలు, లేఔట్లు, ఇళ్ల పునాదుల్లో నింపేందుకు విక్రయిస్తున్నారు. పొలం మట్టి గృహ నిర్మాణాల్లో పునాదుల్లో వేస్తే చెద పడుతుంది. ఈ సమస్యతో పోలవరం మట్టికి గిరాకీ పెరిగింది. పోలవరం మట్టి నాణ్యమైంది కావడంతో ధరకు రెక్కలు వచ్చాయి. భారీ టిప్పర్ మట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఉంది. రోజూ పెద్ద సంఖ్యలో టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు మన్నును రవాణా చేస్తూ రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు.

పెద్దనాపల్లిలో పోలవరం మట్టిని తరలింపుకు వచ్చిన టిప్పర్లు, లారీలు

భవిష్యత్తుకు నష్టాలు

పోలవరం కాలువలకు చెంతనే ఉన్న గట్లు రక్షణ కవచంలా ఉంటాయి. నిర్మాణ సమయంలో వచ్చిన మట్టిని గట్టుగా అక్కడే నిల్వ చేశారు. ఏళ్ల కిందట మట్టిని వేయడంతో కొండలుగా దర్శమిస్తున్నాయి. ఈ గట్టే పోలవరం కాలువకు శ్రీరామరక్ష. భవిష్యత్తులో నీరు ప్రవహించే సందర్భాల్లో ఈ గట్టు ఉంటేనే కాలువ పటిష్ఠంగా ఉంటుంది. లేని పక్షంలో గండ్లు పడే ప్రమాదం ఉంటుంది. మట్టి తవ్వేస్తుండడంతో సమీప ప్రాంతాల్లో రాకపోకలు సాగించే వారికి రక్షణ ఉండదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న పోలవరంలోని ప్రతీ విభాగాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు.. ఇలా యథేచ్ఛగా బరితెగించి కబ్జా చేస్తున్నా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇకనైనా రెవెన్యూ, పోలవరం అధికారులు అక్రమ తరలింపు, తవ్వకాలను నిరోధించాల్సిన అవసరం ఉంది. భారీ వాహనాల తాకిడితో రహదారులు ధ్వంసమవుతున్నాయి. అధికారులు ఇకనైనా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్దాపురం సిల్క్.. స్వదేశీ మార్క్!

– న్యూస్‌టుడే, పెద్దాపురం

పెద్దాపురంలో ముప్పన సోమరాజు, వీర్రాజు సోదరులు 1913లో శ్రీలక్ష్మి సిల్క్ పరిశ్రమను స్థాపించారు. శ్రీకాకుళం నుంచి చీరాల వరకు నేత కార్మికులు ఇక్కడి నుంచే సిల్క్ దారాలు తీసుకువెళ్లేవారు. పెద్దాపురం, యల్లమిల్లి, ఇర్రిపాక, కాట్రావులపల్లిలో సుమారు వెయ్యి మగ్గాలపై చేనేత కార్మికులు వస్త్రాలు, 20 సిల్క్ మిల్లుల ద్వారా నూలు తయారు చేసేవారు. ఇక్కడ తయారైన సిల్క్ వస్త్రాలకు ఇతర దేశాల్లో గిరాకీ ఉండేది. అందుకే మహాత్మాగాంధీ పెద్దాపురం సిల్క్‌కు స్వదేశీ సిల్క్‌గా నామకరణం చేశారు. అంతర్జాతీయ ఖ్యాతి పొంది 1924లో లండన్‌లో జరిగిన చేనేత వెంబ్లీ ప్రదర్శనలో బంగారు పతకం సాధించడం విశేషం. ● ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద 2024-25కు పెద్దాపురం సిల్క్ కేంద్ర ప్రభుత్వ అవార్డుకు కాకినాడ జిల్లానుంచి చోటు దక్కించుకుంది. ● మన సిల్క్ మన్నిక వల్ల అప్పట్లో ప్యారాచూట్‌ల తయారీకి వాడేవారట. ● 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభంతో విదేశాల నుంచి ముడిసరకుతో ఓడలు రాక పరిశ్రమ గడ్డుపరిస్థితి ఎదుర్కొంది. కేంద్ర ప్రభుత్వం 13వ పంచవర్ష ప్రణాళిక నుంచి చేనేత వస్త్రాలపై రిబేటు నిలిపివేసింది. మిల్లు వస్త్రాలతో పోటీ తట్టుకోలేక ఉత్పత్తి స్తంభించిపోయింది. ప్రస్తుతం పెద్దాపురంలో 40 మగ్గాలు మాత్రమేఉన్నాయి. రెండు చేనేత సహకార సంఘాల పరిధిలో యల్లమిల్లి, పెద్దాపురం, కాట్రావులపల్లిలో సుమారు 140 మగ్గాలున్నాయి. సిల్క్ వస్త్రాలు తయారుచేసే సంఘాలను గత ఏడాది కేంద్ర బృందం పరిశీలించి వస్త్రాల నాణ్యత, ప్రత్యేకతను పరిశీలించింది. ఇక్కడ తయారుచేసే సిల్క్ చీరలు, పంచెలు, దోతీలు, అమ్మకాలు, కార్మికుల జీవన విధానాలను అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక సమర్పించింది. దానిని పరిగణనలోకి తీసుకుని పెద్దాపురం సిల్క్‌కు కేంద్ర ప్రభుత్వం పురస్కారం అందజేసింది.

దారం వడుకుతున్న మహిళ

రద్దీపైనే దృష్టి..!

పుష్కర ఏర్పాట్లపై మొదలైన కసరత్తు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

రానున్న పుష్కరాలకు యాత్రికుల రద్దీ నియంత్రణపైనే యంత్రాంగం దృష్టి సారిస్తోంది. గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలోపెట్టుకొని ఈ సారి పకడ్బందీగా రద్దీ నియంత్రణ చేపట్టాలని నిర్ణయించింది. యాత్రికులు ఘాట్ వద్దకు చేరుకొన్నది మొదలు తిరిగి గట్టు దిగే వరకు పూర్తి స్థాయిలో నిఘాతో కూడిన వ్యవస్థ అమల్లోకి తీసుకురావాలని కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర నిఘా సంస్థ పుష్కర ఏర్పాట్లపై నివేదిక కోరింది. ముఖ్యంగా రద్దీ నియంత్రణకు ముందస్తుగా చేపడుతున్న ఏర్పాట్లపై వివరాలు ఇవ్వాలని పేర్కొంది. ఎంత మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా ఇక్కడ ఉన్న పరిస్థితులు, చేపట్టాల్సిన పనులపై కూడా సమాచారం తెలియజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

నిరంతర నిఘా..: పుష్కరాలకు వచ్చే యాత్రికులపై నిరంతర నిఘా కొనసాగుతుంది. అందుకోసం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. కుంభమేళాలో ఇదే విధానం అమలు చేశారు. ఏఐ టెక్నాలజీ కలిగిన కెమెరాలను ఘాట్లపై ఏర్పాటు చేస్తారు. వాటికి ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిఘా నియంత్రణ కొనసాగుతుంది. ఘాట్ల వద్ద పరిస్థితిని ఏఐ ముందుగానే పసిగట్టి కంట్రోల్ రూమ్‌కు చేరవేస్తుంది. అనుబంధంగా రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులకు సమాచారాన్ని చేరవేస్తుంది. దీన్ని అమలు చేసే ప్రక్రియలో ఘాట్ల వద్ద 136 అధునాతన ఏఐ టెక్నాలజీ కలిగిన కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

అంచనాలు ఇలా..

● పుష్కరాలకు వచ్చే భక్తులు అంచనా : 8 కోట్లు
● ఒక రోజుకు వచ్చే యాత్రికులు : 65 లక్షలు మంది
● స్నానానికి అనుమతి : ఉదయం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు (మొత్తం సమయం 18 గంటలు)
● ఒక గంటకు స్నానాలు చేసే భక్తులు : 3.6 లక్షలు మంది
● ఒక్కొక్కరికి ఘాట్ వద్ద కేటాయించే సమయం : 15 నిమిషాలు

BANK OFFICERS CLERKS
RRB / SSC
For All Competitive Exams
This Coaching is also useful for TCS-NQT (AN ONLINE EXAM FOR CORPORATE COMPANIES IN INDIA)
♦ Daily Mock Tests ♦ Topic Wise Tests
♦ Complete Explanation ♦ Doubts Clarification
Long term batch : 21.07.2025
ADITYA College of Competitive Exams KAKINADA 99639 76661 95428 76662

పత్రికా ప్రకటన
Sri Rajah Cock Shutt Aided UP School
రామచంద్రపురం, Dr.B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా
G.O.Ms.No.1, 1994 ప్రకారం ప్రభుత్వం అనుమతించిన ఆదేశాల మేరకు క్రింది ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల రెగ్యులర్ పోస్టులకు ఆహ్వానించడమైనది. దరఖాస్తుదారులు వారి విద్యార్హతల సర్టిఫికెట్ బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో పాటు జతచేసి కింది అడ్రసుకు పంపించవలెను. అభ్యర్థి సర్టిఫికెట్ వ్యక్తిగతంగాగానీ, పోస్ట్ ద్వారా పంపించవలెను.

S. No.	Name of Post	Number of Post to be filled	Qualification
1.	B.Ed. S.A.	1	B.Ed. Degree
2.	L.P.Hindi	1	M.A., Hindi
3.	S.G.T.	2	D.Ed.

27-7-2025 ఉదయం 9గం|| రాత పరీక్ష నిర్వహించబడును.
పరీక్ష కేంద్రం: రాజా కాక్ షట్ ఎయిడెడ్ యు.పి. స్కూల్ రామచంద్రపురం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా
చిరునామా: రాజా కాక్ షట్ ఎయిడెడ్ యు.పి. స్కూల్ రామచంద్రపురం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా.533 255
కరస్పాండెంట్: చీర్ల వెంకటరత్నం, M.Sc., B.Ed.
Ph: 93928 25999

పత్రికా ప్రకటన
CBM Simpson Memorial Aided UP School
సినిమా రోడ్డు, కాకినాడ
G.O.Ms.No.1, 1994 ప్రకారం ప్రభుత్వం అనుమతించిన ఆదేశాల మేరకు క్రింది ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి రెగ్యులర్ ఎయిడెడ్ పోస్టులలో పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దరఖాస్తుదారులు వారి విద్యార్హతల సర్టిఫికెట్ బయోడేటా, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో పాటు జతచేసి పంపవలెను. అభ్యర్థి సర్టిఫికెట్ వ్యక్తిగతంగా గానీ, పోస్ట్ ద్వారా పంపించవలెను.

S. No.	Name of Post	Number of Post to be Filled	Qualification
1.	S.G.T.	01	D.Ed.
2.	Gr. II H.P.	01	M.A. Hindi

27-7-2025 తేదీన ఉదయం 9గం||లకు రాతపరీక్ష నిర్వహించబడును
పరీక్ష కేంద్రం: C.B.M. Simpson Memorial Aided U.P. School, Kakinada.
చిరునామా: The Correspondent, CBM Simpson Memorial Aided UP School, Cinema Road, Kakinada-533 001
కరస్పాండెంట్: చీర్ల వెంకటరత్నం, M.Sc., B.Ed.
Cell: 93928 25999

అమృతమూర్తికి అశ్రునివాళి



గోళ్ళమూడి అజయ్ కుమార్ గారి తండ్రి గారు
CPM మాజీ కార్పొరేటర్ గారైన
కీ||శే|| శ్రీ గోళ్ళమూడి నాగేశ్వరరావు గారు (మాస్టారు)
ది. 14-07-2025 సోమవారం మధ్యాహ్నం 2-30 ని||లకు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
ఇట్లు, భార్య : లలిత కుమారి
మరియు కుటుంబసభ్యులు
గీతం స్కూల్ ఎదురు వీధి, నేతాజీ వీధి, అశోక్ నగర్, కాకినాడ. సెల్: 94401 76653

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

ఐటీఐలో రెండో విడత ప్రవేశాల గడువు పెంపు

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ, ఏపీఐటీ జులై-2025 పరీక్షల కారణంగా తేదీలు పొడిగించారని ప్రిన్సిపల్, కాకినాడ, కోనసీమ జిల్లాల అడ్మిషన్ కన్వీనర్ వేణుగోపాలరావు తెలియజేశారు. ప్రవేశాల రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ ఈ నెల 20వ తేదీగా పేర్కొన్నారు. ధ్రువపత్రాల పరిశీలన చివరి తేదీ ఈనెల 22గా తెలిపారు. ప్రభుత్వ ఐటీఐల కౌన్సెలింగ్ 23, 24, 25 తేదీల్లో, ప్రైవేట్ ఐటీఐల కౌన్సెలింగ్ 26, 27 తేదీల్లో జరుగుతుందన్నారు.

ఇన్నీసుపేటలో నృత్యకారుల వేషంలో..

జజనకరి జనారే.. ఊరంతా జాతరే..

ఆషాఢమాసం సందర్భంగా గ్రామదేవతల సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాజమహేంద్రవరంలోని ఇన్నీసుపేట గౌడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీమున్నమాంబ అమ్మవారి జాతర మూడురోజులుగా వేడుకగా జరుగుతోంది. లింగంపేట ప్రాంతంలో శ్రీపైడితల్లి అమ్మవారి 107వ జాతర మంగళవారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అమ్మవారి మహిమలు పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శక్తివేషధారులు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మహిమల అమ్మ.. మరిడమ్మ

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు మంగళవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. దేవస్థానం ప్రాంగణమంతా కూరగాయలతో అందంగా తీర్చిదిద్దారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

19న ఆంధ్రా పాలిటెక్నిక్‌లో తక్షణ ప్రవేశాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ కోర్సు ద్వారా రెండో సంవత్సరం డిప్లొమా కోర్సుల్లో మిగిలిన సీట్లకు ఈనెల 19న స్పాట్ అడ్మిషన్లు(నేరుగా ప్రవేశాలు) నిర్వహించనున్నట్లు ఆంధ్రా పాలిటెక్నిక్ ప్రధానాచార్యులు ఎస్.జనార్దనరావు తెలియజేశారు. ఏపీసెట్-2025, ఇంటర్ ఒకేషనల్ ఉత్తీర్ణత సాధించిన వారు ఈనెల 18న సాయంత్రం 5 గంటల్లోగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఏదో ఒక పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ మార్కుల మెమో, 6-10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ఇంటర్ స్టడీ సర్టిఫికెట్, పదోతరగతి మార్కుల మెమో, టీసీ, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ అసలు ధ్రువపత్రాలతో 19న ఉదయం 11 గంటలకు కాకినాడ జగన్నాథపురంలోని ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ రుసుం రూ.400, ఓసీ, బీసీ అభ్యర్థులు కౌన్సెలింగ్ రుసుం రూ.900, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.500 చెల్లించాల్సిఉంటుందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో రుసుం రూ.4700, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లో రూ.25 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కేబుల్ ఆపరేటర్లపై వైకాపా దుష్ప్రచారం తగదు

ఏపీ ఫైబర్‌నెట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేబుల్ ఆపరేటర్లపై వైకాపా దుష్ప్రచారం తగదని ఏపీ ఫైబర్‌నెట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బండారు కృష్ణమూర్తి హితవు పలికారు. మంగళవారం కాకినాడలోని ఆర్.అండ్.బి. అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'మీ ఛానల్ సమస్య మీరు పరిష్కరించుకోకుండా చేతకాక.. కేబుల్ ఆపరేటర్లపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టడం ఏమాత్రం సమంజసం కాదని' అన్నారు. అంబటి వ్యాఖ్యలు కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాసేటట్లు ఉన్నాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కొన్ని ఛానళ్లను ప్రసారం కాకుండా చేసినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. కేబుల్ ఆపరేటర్లు సామాన్య జీవనం సాగిస్తున్నారని, వీరిపై విష్ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. ఏపీ ఫైబర్ నెట్ వ్యవస్థను పట్టణాల నుంచి పల్లెల వరకు తీసుకువెళ్లడంలో కేబుల్ ఆపరేటర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గతంలో ప్రభుత్వ టెలికాం వ్యవస్థను మూసేసే స్థితికి తీసుకొచ్చారని, ఇప్పుడు కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థ మూతపడేలా చేయాలని కార్పొరేట్ వ్యవస్థలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏపీ ఫైబర్‌నెట్ పైన, గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన పరిస్థితుల పైన, భవిష్యత్తులో చేయాల్సిన మార్పులపైనా సమీక్ష నిర్వహించారని, దానికిగాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నామన్నారు.

ఓక్ ఉత్సవాలకు నేడు శ్రీకారం

జేఎన్‌టీయూకేలో పూర్తయిన ఏర్పాట్లు

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

లక్షల మంది ఇంజినీర్లను తయారు చేసిన కాకినాడ జేఎన్‌టీయూకే 79 నుంచి 80వ వసంతంలోకి అడుగిడుతున్న వేళ.. ఏడాదిపాటు విశ్వవిద్యాలయం వేదికగా ఓక్ ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో సందడి నెలకొంది.

ఇంజినీరింగ్ శాఖలతో 105 మంది విద్యార్థులు, ముగ్గురు అధ్యాపకులతో ప్రారంభమైంది.

ప్రారంభంలో వైజాగ్ పేరుతో..

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక కళాశాలగా మారిన కాకినాడలోని ఇంజినీరింగ్ కాలేజీని 1946 జులై 16న అవిభక్త మద్రాసు రాష్ట్రంలో వైజాగ్ ఇంజినీరింగ్ కాలేజీ పేరుతో కాకినాడ నగరంలో ప్రారంభించారు. వాస్తవానికి దీనిని విశాఖపట్నంలో నెలకొల్పాల్సి ఉంది. కానీ అదే సమయంలో రెండో ప్రపంచ యుద్ధ పరిస్థితుల దృష్ట్యా విశాఖ తీరంలో బాంబుల భయంతో నిర్ణయం మార్చుకున్నారు. కాకినాడలో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సైన్యం వదిలేసిన కట్టాలలో దీన్ని పెట్టారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడు అల్లూరి సుబ్బరాజు పంతులు కృషితో కాకినాడలో కళాశాలను ఉంచేయగా, విశాఖపట్నంలో మరో కొత్త దాన్ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ విద్యాలయం సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్

ప్రయోగాలకు పీఠర్ కళాశాల..

చిన్నపాటి స్థలంలో రాతిరాళ్ల పైకప్పుతో ఉండే కట్టాల్లో కళాశాలతోపాటు భోజన వసతి ఉండేది. భౌతిక, రసాయనశాస్త్ర ప్రయోగశాల తరగతులను విశ్వవిద్యాలయం ట్రక్‌లో సమీప పీఠర్ కళాశాలకు వెళ్లేవారు. తరువాత ఈ కళాశాల 1972లో జేఎన్‌టీయూ హైదరాబాద్ అనుబంధ కళాశాలగా మారింది. 2008లో జేఎన్‌టీయూ కాకినాడ విశ్వవిద్యాలయంగా స్వయం ప్రతిపత్తి సంతరించుకుంది.

ఏడాదిపాటు వేడుకలు

కాకినాడలో ప్రారంభమైన ఇంజినీరింగ్ కళాశాల కాలక్రమంలో యూనివర్సిటీగా మారింది. 79 వసంతాలు పూర్తి చేసుకుని 80వ వడిలో ప్రవేశించిన కళాశాలలో ఓక్ ఉత్సవాలను నేటి నుంచి వచ్చే ఏడాది జులై 16 వరకు ఏడాది పాటు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. బుధవారం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా న్యూఢిల్లీ సౌత్ ఏషియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కేకే అగర్వాల్ విచ్చేస్తున్నారు. అతిథులుగా యూజీసీ మాజీ ఛైర్మన్ దేవేందర్, ప్రత్యేక అతిథులుగా జేఎన్‌టీయూకే పూర్వ విద్యార్థులు, ఐఐటీ మద్రాసు సీఎస్‌ఈ ప్రొఫెసర్ జానకిరామ్, బెంగళూరు ఎక్స్‌ఐఎంఐ పరిశోధన విభాగం డీన్ ప్రొఫెసర్ ఎన్‌వీకే జన్మ, ఇన్ఫోటెక్ ఛైర్మన్ దశరథ్ గుడే హాజరవుతున్నారు.

స్ఫూర్తి నింపుతాం..

విశ్వవిద్యాలయంలో ఏడాది పాటు జరిగే ఉత్సవాల్లో అకాడమిక్, సాంకేతిక, సాంస్కృతిక, నూతన, సామాజిక బాధ్యత వివరిస్తాం. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల మధ్య బంధాలు మరింత బలపరుస్తాం. వివిధ రంగాల్లో అసాధారణ విజయాలు సాధించిన పూర్వ విద్యార్థులను సత్కరిస్తాం. పూర్వ విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరింపజేస్తాం.

- సీఎస్‌ఆర్‌కే ప్రసాద్, జేఎన్‌టీయూకే ఉప కులపతి

బాస్కెట్‌బాల్ జిల్లా బాలికల జట్టు ఎంపిక 20న

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో ఆగస్టు 14 నుంచి 17 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు ఎంపిక ఈ నెల 20న జరుగుతుందని సంఘం జిల్లా కార్యదర్శి బొజ్జా మాణిక్యాలరావు తెలిపారు. పిఠాపురంలోని పాత బస్టాండు హైస్కూల్ ఆవరణలో జిల్లా జట్టు ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. 2007 జనవరి ఒకటి తర్వాత పుట్టిన వారై ఉండాలని, ఒరిజినల్ ఆధార్, పుట్టిన తేదీ ధ్రువపత్రాలు తెచ్చుకోవాలన్నారు. ఉదయం 8 గంటలకు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని పేర్కొన్నారు.

విశ్రాంత హోంగార్డులకు ఆర్థిక సాయం

హోంగార్డుకు చెక్కు అందిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్(కాకినాడ): ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మహిళా హోంగార్డు సీహెచ్ భవానీకి జనరల్ హోంగార్డు 626 మంది ఒకరోజు జీతం ఇవ్వగా ఆ మొత్తం రూ.4,44,460 చెక్కు రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ చేతులమీదుగా మంగళవారం అందజేశారు. మరో హోంగార్డు పి.రామకృష్ణారావుకు డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న 278 మంది అందించిన రూ.1,97,380 మొత్తాన్ని ఎస్పీ అందజేశారు. తోటివారికి అండగా నిలుస్తున్న వారిని అభినందించారు. హోంగార్డ్స్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు జిల్లాకు గర్వకారణం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అత్యుత్తమ సేవల్లో రెడ్‌క్రాస్ జిల్లాశాఖ మరిన్ని పురస్కారాలు పొందడం గర్వకారణమని కలెక్టర్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు షాన్‌మోహన్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో 2021-22 నుంచి 2023-24 వరకు వరుసగా మూడుసార్లు అత్యుత్తమ జిల్లాశాఖగా నిలిచి మొదటి స్థానం పొందింది. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈనెల 9న విజయవాడలో జరిగిన సమావేశంలో పురస్కారం అందజేశారు. మంగళవారం ఈ పురస్కారాలను రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు, కాకినాడ జిల్లా ఛైర్మన్ వైడీ రామారావు, రాష్ట్ర కోశాధికారి ఎన్‌వీవీఆర్‌కే ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి కె.శివకుమార్ కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌కు అందజేశారు. గవర్నర్ చేతులమీదుగా పురస్కారాలు అందుకున్న ఓఎన్జీసీ, కేఎస్‌పీఎల్ ప్రతినిధులు, శ్రీసాయిరామ ఫ్రోజెన్ ఫుడ్స్ అధినేత ఎల్.సత్యనారాయణ, చిత్ర దర్శకుడు బి.సుకుమార్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పురస్కారాలతో కలెక్టర్ షాన్‌మోహన్, రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వైడీ రామారావు

నాయీబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

కాకినాడ కలెక్టరేట్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నాయీబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని, 50 ఏళ్లు నిండిన వృత్తిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను అమలు చేయాలని జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘ సమావేశం తీర్మానించింది. మంగళవారం కాకినాడలోని కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని కింతాడ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కమిటీ పదవీ కాలం ముగియడంతో బై లా ప్రకారం రద్దు చేశారు. నూతన కమిటీ ఎన్నికలకు స్టీరింగ్ కమిటీని నియమించారు. దీనికి కన్వీనర్‌గా కింతాడ సత్యనారాయణ, సభ్యులుగా ఎన్.అర్పణ కుమార్, ఎస్.శ్రీనివాస్, పి.వీరరాఘవులు, టి.వాసు, ఎస్.భద్రరావును నియమించారు. 13 మంది నాయీబ్రాహ్మణ పెద్దలను సత్కరించారు. ఎస్.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, టి.ఈశ్వరరావు, పి.చంద్రరావు, రామారావు, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంఘ పెద్దలను సత్కరించిన కమిటీ ప్రతినిధులు

అయోధ్య డీసీసీబీ సందర్శన

గాంధీనగర్(కాకినాడ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకు(ఆప్కాబ్) ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన ఆప్కాబ్, డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జులు, సీనియర్ అధికారుల బృందం ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య డీసీసీబీని సందర్శించినట్లు జిల్లా డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి(బాబు) మంగళవారం తెలియజేశారు. కోఆపరేటివ్ రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం, అమలులో విజయవంతమైన మార్గాలు తెలుసుకోవడం ప్రధాన ఉద్దేశంగా ఈ సందర్శన సాగిందన్నారు.

శాంతించిన గోదారమ్మ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: గత కొద్దిరోజులుగా ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వరదనీరు వచ్చి చేరుతుండటంతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి నీటిమట్టం మంగళవారం సాధారణ స్థాయికి చేరుకుంది. 1,59,742 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు 5000, 2600, 6800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.70 అడుగులకు చేరుకుంది.

సత్యదేవుని దర్శించుకున్న తెలంగాణ మంత్రి

అన్నవరం, తుని గ్రామీణం: అన్నవరం సత్యనారాయణ స్వామిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఏ.లక్ష్మణ్‌కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి చిత్రపటం, ప్రసాదం అందించారు. ● తుని గ్రామీణ మండలంలోని కుమ్మరిలోవ కాశీతపోవనం ఆశ్రమాన్ని మంత్రి లక్ష్మణ్‌కుమార్ సందర్శించారు. ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆశీర్వచనాలు తీసుకున్నారు.

సీఎస్‌ఆర్ నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభం

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో సీఎస్‌ఆర్ నిధులు రూ.79 లక్షలతో కీలక అభివృద్ధి కార్యక్రమాలు కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్సీ పద్మశ్రీ, హెచ్‌డీఎస్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి మాట్లాడుతూ సీఎస్‌ఆర్‌లో భాగంగా ఓఎన్జీసీ సంస్థ ఇక్కడి ఆసుపత్రిలో న్యూరాలజీ, పల్మనాలజీ, అనస్తీషియా, కార్డియాలజీ విభాగాలకు రూ.50 లక్షల విలువైన వైద్యపరికరాలు అందజేసిందన్నారు. ఓపీ షెడ్ మరమ్మతులకు రూ.4.75 లక్షలు, న్యూరో ఓపీ షెడ్ నిర్మాణానికి యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.16.85 లక్షలు ఇచ్చాయన్నారు. ప్రివెంటివ్ ఆంకాలజీ షెడ్‌ను జెమిని ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ రూ.7.17లక్షలతో నిర్మించాయన్నారు. ఆయా సంస్థలు, కంపెనీలకు జిల్లా అధికారులు, వైద్యాధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీనివాసన్, పల్మనాలజీ హెచ్‌వోడీ డా.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్సీ పద్మశ్రీ తదితరులు

ముఖ్యమంత్రి హామీల అమలులో అధికారుల నిర్లక్ష్యం: ఆరుద్ర

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన కుమార్తెకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరుద్ర వాపోయారు. మంగళవారం ఆమె సామాజిక మాధ్యమాల ద్వారా మాట్లాడుతూ మే నెలలో కోనసీమ పర్యటనకు వచ్చిన సీఎం దివ్యాంగురాలైన తన కుమార్తె పరిస్థితి చూసి స్పందించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం ఇవ్వాలని, తమపై దాడులకు పాల్పడిన వారిపై ఛార్జిషీట్ వేయాలని అధికారులను ఆదేశించారన్నారు. అధికారులు ఇప్పటి వరకు వీటిని అమలు చేయడం లేదన్నారు. తమను ముఖ్యమంత్రే కాపాడాలని పేర్కొన్నారు.

23న జిల్లా పారా అథ్లెటిక్స్ పోటీలు

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ డీఎస్ఏ మైదానంలో ఈనెల 23న జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీలు, రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వి.రామస్వామి మంగళవారం తెలిపారు. ఈనెల 20లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 93901 31777, 93471 17081 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఎంపికైనవారు ఆగస్టు 22-24 తేదీల్లో హరియాణాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఒరిగిపోయిన ఆక్విడక్టు పిల్లర్ ఇనుప ఊచలు

పోలవరం అక్విడక్టు పనుల్లో అపశ్రుతి

ఇద్దరు కార్మికులకు గాయాలు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరిలోవ సమీపంలో తాండవ నదిపై నిర్మిస్తున్న ఆక్విడక్టు పిల్లర్ల నిర్మాణంలో అపశ్రుతి చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం పిల్లర్లకు బేస్‌మెంట్‌కు సంబంధించిన ఇనుప ఊచలు ఒక్కసారిగా ఒరిగిపోవడంతో వాటి కింద పశ్చిమ్‌బంగాకు చెందిన శ్రీహన్, రెహమాన్ అనే ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని చికిత్స నిమిత్తం సహచరులు తుని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారని పోలవరం డీఈ మురళి తెలిపారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించే చర్యలు చేపట్టామని ఈఈ గోవింద్ తెలిపారు. నిర్మాణ పనుల్లో భాగంగా భద్రతాచర్యలు తీసుకుంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని స్థానికులు పేర్కొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	24,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	94-00
రిటైల్ లైవ్	116-00
డ్రెస్డ్	168-00
స్కిన్‌లెస్	191-00

గంజాయితో అయిదుగురి అరెస్టు

గొల్లప్రోలులో నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ శ్రీనివాస్ తదితరులు

గొల్లప్రోలు: గంజాయితో కాకినాడ రేచర్లపేటకు చెందిన కడియపు ప్రేమ్‌కుమార్ (దుర్గాప్రసాద్), నక్కపల్లి మండలం రాజంపేటకు చెందిన మడ్డ లోకేష్(లోకి), పిఠాపురం మంగయమ్మరావుపేటకు చెందిన దనాల మనోహర్(మను), యు.కొత్తపల్లి మండలం మూలపేటకు చెందిన రామిశెట్టి దుర్గాప్రసాద్(అబ్బాస్)తోపాటు ఓ బాలుడిని అరెస్టు చేసినట్లు పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు. గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గొల్లప్రోలు శివారు లేఔట్‌లో కొంతమంది గంజాయి పంచుకుంటుండగా దాడి చేశామన్నారు. నలుగురు యువకుల నుంచి 4 కేజీల గంజాయి, మోటారుసైకిల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇద్దరు యువకులు నక్కపల్లిలో మోటారు సైకిల్ దొంగలించి, అక్కడే గంజాయి కొనుగోలు చేసి గొల్లప్రోలుకు తరలించారన్నారు. కొంత గంజాయి వాడుకుని మిగిలింది ఎక్కువ ధరకు అమ్ముకుని డబ్బులు సంపాదించాలని ప్రయత్నించారన్నారు. కేసు నమోదు చేశామని, పిఠాపురం కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ వివరించారు. ఎస్పీ బిందుమాధవ్, డీఎస్పీ పాటిల్ దేవరాజ్‌మనీష్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి క్షేత్ర సహాయకుల సస్పెన్షన్

పిఠాపురం: ఇద్దరు ఉపాధి క్షేత్ర సహాయకుల(ఫీల్డ్ అసిస్టెంట్లు)ను సస్పెండ్ చేసినట్లు ఏపీవో నాయుడు మంగళవారం తెలిపారు. పి.దొంతమూరు క్షేత్ర సహాయకుడు విఘ్నేశ్వరరావుపై ఉపాధి పనుల్లో అక్రమాలపై ఫిర్యాదు చేశారన్నారు. విచారించగా కేసులతో పాటు, పలువురి మస్తర్లు వేసి రూ.20 వేలకుపైగా దుర్వినియోగం చేసినట్లు రుజువైందన్నారు. మృతి చెందిన వ్యక్తి పేరున గోకివాడ ఫీల్డ్ అసిస్టెంట్ నవరత్నం మస్తరు వేసినట్లు విచారణలో తేలిందన్నారు.

కటకటాలకు.. అంతర్ రాష్ట్ర దొంగ

సామర్లకోట: ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని సామర్లకోట పోలీసులు అరెస్టు చేసి బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సీఐ కృష్ణభగవాన్ మాట్లాడుతూ ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలతో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు పర్యవేక్షణలో క్రైం సీఐ అంకబాబుతో కలిసి చోరీలు అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మంగళవారం సామర్లకోట కొత్త వంతెన వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న కంచర్ల మోహన్‌రావు అదుపులోకి తీసుకుని విచారించగా, ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర నిందితుడిగా గుర్తించామన్నారు. అతడి నుంచి 50 గ్రాముల బంగారు, 300 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చినట్లు తెలిపారు. ఎస్సై రమేష్‌బాబు ఉన్నారు.

పొలంలోనే కౌలు రైతు మృతి

నాగరాజు (పాత చిత్రం)

కాజులూరు, తాళ్లరేవు: ప్రమాదవశాత్తు పంటచేలో పడి కౌలు రైతు నరాల నాగరాజు (38) మృతిచెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. తాళ్లరేవు మండలం కోరంగి పరిధిలోని బొడ్డువానిలంక గ్రామానికి చెందిన నాగరాజు కాజులూరు మండలం ఒంటితాడి పంచాయతీ పరిధిలో రెండెకరాల భూమి సాగుచేస్తున్నారు. మంగళవారం చేనులో గడ్డిమందు పిచికారీ చేసేందుకు వచ్చిన ఆయన అక్కడే మృతిచెందారు. సాయంత్రం పనులు ముగించుకుని గ్రామానికి వస్తున్న కూలీలు మృతదేహాన్ని గమనించి గొల్లపాలెం పోలీసులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఎస్సై ఎం.మోహన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మి లాడ్జిలో మందులు. SVG మార్కెట్‌రోడ్. ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 3, 17 తేదీల్లో.

REAL ESTATE
HOUSE FOR SALE
GENERAL
రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 133 గ॥లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LEASE/ RENT
GENERAL
RENT/ LEASE. 2000 Sq.Feet Office Purpose Residential area, Venkateswara Nagar, Bommuru. ✆ 98668 12612, 92932 20200.

JOBS
WANTED: (1) Accounts Managers-2, (2) HR Managers-2 (Hotels), At Mannanuru, Nagar Karnool Dist, Telangana. ✆ 94907 22345.

We Require Executives with Inter/ Diploma/ Any Degree Freshers/ Experienced at Kakinada. Cont: 82477 69521.

Wanted Reasoning faculty (Hourly) for CA Foundation Course Qualification: Any Degree/P.G competitive coaching experience. Salary negotiable working location: Master Minds College, Rajamundry. Contact Cell: 92487 33373, 80081 38811.

రాజమండ్రిలో పెట్రోల్‌బంక్‌లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి సెల్: 99633 18578.

కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667

రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్‌లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

Job Opportunity: 30 సంవత్సరముల అనుభవంగల రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టీము కల్గియున్న చీఫ్ మేనేజర్స్ కావలెను. 10,000 జీతం, 2,40,000 ఇన్సెంటివ్, వయస్సు 35+, M/F. ✆ 949484 5263, 70936 59282.

శ్రీ సాయి కార్తీక్ డేటా ఎంట్రీ ఆఫీసు, మోరంపూడి సెంటర్, రాజమండ్రిలో డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000 to 15,000. Cont: 99633 66355.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

కాకినాడలో కల్పన మిల్క్‌షేక్ జ్యూస్ & టీ సెంటర్ నందు "క్యాషియర్" & పార్ట్/ ఫుల్ టైమ్ పనిచేయుటకు యువతీ/ యువకులు కావలెను. కల్పన సెంటర్, సినిమా రోడ్ ✆ 93912 36199.

WANTED
Diploma/Engineering in Electrical and Electronics candidates min. 3 Yrs. Exp. in handling
Panel Boards, Packing Machine Drives and Transformers
SIVA SHAKTHI SOAP WORKS
Kakinada-Contact: 94408 05482, 94406 26012

FACULTY/ TEACHERS
WANTED TEACHERS: Qualified Telugu Pandit and PET for High School. Come for Interview with Certificates and for Demo. Nethanja Residential High School, A.V.A. Road, Rajahmundry, ✆ 99086 96677, 0883-2468120.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-96 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 18, 20, వంకాయలు- 44, 55, బెండకాయలు- 30, పచ్చిమిర్చి- 60, 75, 80, కాకరకాయ- 40, బీర- 25, 36, క్యాబేజీ- 30, క్యారెట్- 36, దొండకాయలు- 26, బంగాళాదుంపలు- 20, 23, ఉల్లి- 23, 29, గోరుచిక్కుళ్లు- 40, దోసకాయలు- 20, చిక్కుళ్లు- 56, చేమదుంపలు- 40, బీట్‌రూట్- 36, కీర దోస- 40, బీన్స్‌కాయలు- 100, అల్లం- 48, క్యాప్సికం- 106, బొబ్బర్లు- 18, చిలకడదుంపలు- 36, ఒకటి చొప్పున ఆనపకాయ- 20, 25, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 7, 8, మునగకాడ- 6, 7, మామిడికాయ- 6, 8, నిమ్మకాయలు(డజన్)- 24, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్- సూపర్‌మ్యాన్, జురాసిక్ వరల్డ్ రీ బర్త్, ఓ భామ అయ్యో రామ, కుబేర, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్- ఓ భామ అయ్యో రామ, మార్గాన్, ది 100, లక్ష్మి- సూపర్‌మ్యాన్, సత్యగౌరి- వర్జిన్ బాయ్స్, తిరుమల- తమ్ముడు, సీలండీస్ 1- సూపర్‌మ్యాన్, సీలండీస్ 2- కుబేర, శ్రీప్రియ- జురాసిక్ వరల్డ్ రీ బర్త్(ఉ, సా), 3 బీహెచ్‌కే(మ, రా), పద్మప్రియ- సూపర్‌మ్యాన్, సూర్య1(వాకలపూడి)- తమ్ముడు, సూర్య 2- సూపర్‌మ్యాన్.

భక్తిశ్రద్ధలతో జయతీర్థ ఆరాధన

ప్రత్యేక పూజలందుకున్న జయతీర్థస్వామి బృందావనం

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడలో మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉత్తరాది మఠ పూర్వ యతివరేణులు జయతీర్థ స్వామీజీ ఆరాధన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. తొలుత చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీజయతీర్థ మృత్తికా బృందావనానికి మధ్వ పురోహితులు యాతగిరి మధ్వేష్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ జరిగాయి. అనంతరం రామారావుపేటలోని మధ్వసభ ప్రాంగణంలో పరశురామాచార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్వసభ కమిటీ కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, వైద్యులు సుసర్ల వెంకటరమణ, టి.సత్యనారాయణమూర్తి, ఉదయగిరి శేషగిరిరావు, వేముగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

అంతా సేవాభావం అలవర్చుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ బాదం బాలకృష్ణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా మాజీ లయన్స్ గవర్నర్ మాదిరెడ్డి బాబూజీరావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం విముక్తి కాలనీలో పేదలకు అన్న, వస్త్రదానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సఖి, కాకినాడ జిల్లా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాదం బాలకృష్ణ హాజరయ్యారు.

విముక్తికాలనీలో బాలకృష్ణ చేతులమీదుగా వస్త్రదానం చేస్తున్న సభ్యులు

ఆయన మాట్లాడుతూ సేవ ద్వారానే మనిషి మంచి మార్గంలో నడవగలరన్నారు. బాబూజీరావు పశ్చిమగోదావరి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సభ్యులు సునీత, నాగలక్ష్మి, విజయలక్ష్మి, సావిత్రి, లక్ష్మీశివాని, ఉమాదేవి, శివరామకృష్ణ, శోభన్‌బాబు, రాజేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పూడిక తీశారు..

ఈనాడు కథనానికి స్పందన

మసీదుసెంటర్(కాకినాడ): లక్ష్మీనారాయణనగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన కాలువ అధ్వానంగా ఉంది. పూడిక పేరుకుపోవడం, వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగు పారేందుకు వీల్లేని దుస్థితి. చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి, దోమల తాకిడి తట్టుకోలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ఈ నెల 14న 'ఈనాడు' సంచికలో పూడిక తీయక.. మురుగు కదలక శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

ఆకర్షణీయ నగరం.. అరెరే అంధకారం

న్యూస్‌టుడే, మసీదుసెంటర్

రాత్రయితే నగరంలో అంధకారం అలముకుంటోంది. ఆకర్షణీయ నగరిలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. చాలా చోట్ల దీపాలు పగటిపూట వెలుగుతూ.. రాత్రిపూట నిద్రిస్తున్నాయి. ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడల్లా సిబ్బంది మరమ్మతులు చేస్తున్నా.. మళ్లీ కొన్నిరోజులకే మొరాయిస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో తరచూ చీకట్లు రాజ్యమేలుతున్నాయి. ఆ కారణంగా కాలనీల్లో రహదారి ప్రమాదాలు, చోరీలు తీవ్రమవుతున్నాయి. అరకొర సిబ్బందితో నగరపాలక సంస్థ అధికారులే వీధి దీపాల నిర్వహణ చేపడుతున్నారు. పాడైన దీపాలను బాగుచేసే నాథుడే లేక ప్రజలు రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ని సమస్యలున్నా నగరపాలకసంస్థ అధికారులు మాత్రం వీధి దీపాల విషయంలో పట్టించుకోవడం లేదు.

వీధుల్లో రాకపోకలెలా..?

నగరంలోని పలు వీధుల్లో చిమ్మచీకట్లు అలముకున్నాయి. దీపాలు సరిగా వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రహదారులు, ఇతర పలు వీధుల్లో ఈ సమస్య నెలకొంది. ఆకర్షణీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడలో రాత్రి వేళ వెలుగులు లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. నగరంలో మొత్తం 50 డివిజన్లు ఉండగా, వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. నగర ప్రజలకు రాత్రిపూట వెలుతురు అందించేందుకు సుమారు 14 వేలకుపైగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ సర్కిళ్ల వద్ద 200 వాట్స్ సామర్థ్యం ఉన్న హైమాస్ట్ దీపాలు పెట్టించారు.


శ్రీనగర్‌లోని ఓ వీధిలో వెలగని వీధి దీపాలు

ప్రస్తుతం నగరంలోని శాంతినగర్, శ్రీనగర్, సాంబమూర్తినగర్, వెంకట్‌నగర్, భాస్కర్‌నగర్, బాలాజీచెరువు, జగన్నాథపురం తదితర ఇతర ప్రాంతాల్లోని అనేక చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. వీటికి మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. చీకటి కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, చోరీలు, కుక్కల బెడద వంటివి వేధిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. దీని గురించి నగరపాలక సంస్థ ఎస్ఈ వెంకటరావును అడగ్గా మరమ్మతులు చేపట్టామని చెప్పారు.

ప్లాస్టిక్ సర్జరీపై అవగాహన

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లోని ఎస్ఎస్ఏ పరిధిలో ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్ డా.రత్నమాణిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కాకినాడ ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ డా.శశి హాజరయ్యారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న డా.విష్ణువర్ధన్

ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

సాంబమూర్తినగర్: దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతిని సాంబమూర్తినగర్‌లోని సజ్జన్ సమాజ్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయంలో ఆ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా అధ్యక్షురాలు పావని మాట్లాడుతూ దుర్గాబాయిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు దేవి మాట్లాడుతూ నగర మహిళలు టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సౌమ్య, రాధిక, లక్ష్మి జగదీశ్వరి, సుష్మా, వెంకటలక్ష్మి, రుబీనా, అర్జున్, బాషా పాల్గొన్నారు.

దుర్గాబాయి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సభ్యులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కాకినాడ నగరం: కూటమి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం 8, 49వ డివిజన్లలో పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. కూటమి ఏడాది పాలనలో సాధించిన విజయాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. సామాజిక పింఛన్లు, తల్లికి వందనం పథకాల లబ్ధి గురించి చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం అనేక సాకులతో సంక్షేమ పథకాలను అర్హులకు దూరం చేసిందని, కూటమి పాలనలో ఎవరికీ అన్యాయం జరగదన్నారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చామని తెలిపారు. గంజాయి చెలామణి, గూండాయిజం, దందాలు, దౌర్జన్యాలు కట్టడి చేశామన్నారు. దాంతో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని కొండబాబు గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని, నాయకులు బచ్చు శేఖర్, సీకోటి అప్పలకొండ, బోనేపల్లి శ్రీనివాస్, నీలకాయల సన్నీ, సాదే సత్తిబాబు, చొక్కా బాబూరావు, నరం శ్రీనివాసరావు, నమ్మి సత్యవాణి, బడే శ్రీను పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు, చిత్రంలో మాజీ మేయర్ పావని

ఆర్ఎంసీలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల క్రీడ మైదానంలో ఈ నెల 12న ప్రారంభమైన కళాశాల 67వ వార్షిక క్రీడ దినోత్సవ పోటీలు మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. ప్రిన్సిపల్ డా. విష్ణువర్ధన్ పర్యవేక్షణలో స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ డా. ముఖర్జీ ఆధ్వర్యంలో వైద్యవిద్యార్థులు పోటీల్లో క్రీడా స్ఫూర్తి చాటారు. పీజీలు, హౌస్‌సర్జన్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో పీజీ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ, తృతీయ ఏడాది ఎంబీబీఎస్ జట్ల మధ్య కబడ్డీ మ్యాచ్‌లో ద్వితీయ ఏడాది విద్యార్థుల జట్టు విజయం సాధించింది. హౌస్ సర్జన్, మొదటి ఏడాది ఎంబీబీఎస్ జట్ల మధ్య షటిల్ బ్యాడ్మింటన్‌లో మొదటి ఏడాది జట్టు విజయం సాధించింది. బాల్‌బ్యాడ్మింటన్‌లో నాలుగో ఏడాది ఎంబీబీఎస్ జట్టు విజేతగా నిలిచింది. కళాశాల ఏవో లక్ష్మణరావు, స్టూడెంట్ కమిటీ ప్రతినిధి తోట హరికృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న వైద్య విద్యార్థులు

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు వచ్చేలా చూడండి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, మెరుగైన పూర్వ ప్రాథమిక విద్య అందించాలని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సిబ్బందికి సూచించారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా నగరంలోని 8వ వార్డు రాజ్యలక్ష్మినగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టౌలు, ప్రీ స్కూల్ పిల్లలకు పీపీ 1, పీపీ 2 వర్కుబుక్స్ అందించారు. అనంతరం సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీగౌరి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సకాలంలో సరుకులు వస్తున్నాయా, లబ్ధిదారులకు అందజేస్తున్నారా అంటూ ఎమ్మెల్యే సిబ్బందిని ఆరా తీశారు. వార్డు ఇన్‌ఛార్జి సీకోటి అప్పలకొండ, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఎంఎస్‌కేలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన స్విమ్మర్ శ్యామల..

కాకినాడ నగరం: అంతర్జాతీయ ఓపెన్ వాటర్ స్విమ్మర్ గోలి శ్యామల మంగళవారం నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు కొండబాబు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ 47 ఏళ్ల వయసులో 30 కి.మీ. పాక్ జలసంధిని 13.47 గంటల్లో ఈది ప్రపంచంలో రెండో మహిళగా శ్యామల గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. 2024లో విశాఖ నుంచి కాకినాడ వరకు 150 కి.మీ. సముద్రంలో ఈది ప్రపంచ రికార్డు నెలకొల్పారన్నారు. అనేక పోటీల్లో బంగారు పతకాలు సాధించడం విశేషమన్నారు.

జీజీహెచ్‌లో వెయ్యి మందికి అన్నదానం

మసీదు సెంటర్(కాకినాడ): తెదేపా రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు పుట్టినరోజు సందర్భంగా కాకినాడ జీజీహెచ్‌లో మంగళవారం రోగులు, వారి సహాయకులు, ప్రజలు 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, సమన్వయకర్త సత్యనారాయణమూర్తి, కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు తదితరులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దారిమాదన్నట్లు.. దరికి రాకన్నట్లు..

కాకినాడ గొడారిగుంట కూడలి వద్ద ప్రధాన రహదారిపై పశువులు అడ్డుగా ఉంటున్నాయి. దాంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పశువులు రహదారిపై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

అడ్డుగోడను తొలగించండి..

కాకినాడ బాలా త్రిపురసుందరి గుడి దారిలో అన్న క్యాంటిన్ దగ్గర విద్యుత్తు నియంత్రికకు చెందిన గోడ కొంతకాలంగా నిరుపయోగంగా పడి ఉంది. దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతోపాటు రాకపోకలకు ఇబ్బందిపడుతున్నామని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గోడను తొలగించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఇదేం పచ్చదనం.. ఇబ్బందిగా జనం

కాకినాడ పెద్దిరెడ్డివారివీధిలోని నగరపాలక సంస్థ ఉద్యానంలో ట్రాక్ పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా ఉంది. దాంతో దుర్వాసనవస్తోందని సందర్శకులు, పాములు వస్తాయని ట్రాక్‌పై నడక వ్యాయామానికి వచ్చేవారు, దోమలొస్తున్నాయని సమీప నివాసితులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలంటున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

మురుగుతో దుర్వాసన

సురేష్‌నగర్ బైపాస్ రహదారిలో ఆర్ఆర్‌నగర్ కూడలి వద్ద కాలువలో మురుగంతా ఓ గుంతలో నిలిచిపోయింది. నెలల తరబడి మురుగంతా అక్కడే పేరుకుపోవడంతో దుర్వాసనతోపాటు దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

అపాయకరం.. ఎందుకీ నిర్లక్ష్యం..?

కాకినాడ పల్లంరాజునగర్ నుంచి గొడారిగుంటకు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి మధ్యలో కాలువ వద్ద ఓ ఇనుపరేకు ప్రమాదకరంగా మారింది. ఈ దారిన రాకపోకలు సాగించేవారు ఆ రేకు తగులుతుండడంతో గాయపడుతున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

జేసీ రాహుల్‌మీనాకు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

డిగ్రీ ప్రవేశాలకు విద్యార్థుల డిమాండ్

కాకినాడ కలెక్టరేట్: డిగ్రీ అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. డిగ్రీ డ్యూయల్ మేజర్ విధానం కొనసాగించాలని, అడ్మిషన్లు ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, ఇంటర్న్‌షిప్ భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సాధారణ డిగ్రీ విద్యలో ఉన్నత విద్యా మండలి తీసుకొస్తున్న మార్పులు విద్యార్థులను గందరగోళానికి గురిచేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజులవుతున్నా.. డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరం ప్రవేశాలు చేపట్టలేదన్నారు. అనంతరం జేసీ రాహుల్‌మీనాకు వినతిపత్రం అందజేశారు. వాసుదేవ్, సాహిత్, కరుణ్, సత్య, తేజ, మహాలక్ష్మి, దీప్తి, అను తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్‌కు ఇబ్బందుల్లేవ్

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ ఆర్టీసీ బస్టాండులో వాహనాల పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ తెలిపారు. ఈ నెల 15న ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి డిపో అధికారులు స్పందించారు. బస్టాండు ఆవరణలో ఉన్న పార్కింగ్ షెడ్డు విషయమై 2021 నుంచి కోర్టులో వివాదం నడుస్తోందన్నారు. ప్రయాణికుల వాహనాల పార్కింగ్‌కు గ్యారేజ్ పక్కన ప్రధాన షెడ్డు ఉందన్నారు. బస్టాండు ఆవరణలో తాత్కాలిక పార్కింగ్‌కు ఏర్పాటు చేశామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

మసీదుసెంటర్: మోటార్ సైకిల్ నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ రమేష్ సూచించారు. మంగళవారం శాలిపేట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ హెల్మెట్ వాడకం అవసరాన్ని కుటుంబసభ్యులు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. వాహనాలు అతి వేగంగా, మద్యం తాగి నడపటం వల్ల జరిగే ప్రమాదాలు, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రమేష్

డ్రోన్‌లతో నిఘా చర్యలు

నగరంలోని కళాశాలల ప్రాంతంలో..

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాల వద్ద ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ నివారణకు ఎస్పీ బిందుమాధవ్ డ్రోన్‌లతో నిఘా చర్యలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ పాఠశాలలు, ప్రైవేటు కళాశాలల వద్ద ప్రతి రోజూ ఉదయం, సాయంత్ర సమయాల్లో డ్రోన్‌లతో ప్రత్యేక నిఘా చర్యలు కొనసాగిస్తున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానిత వ్యక్తులను గుర్తించడం, విద్యార్థుల్లో భద్రతా భావం పెంపొందించడమే లక్ష్యంగా శాంతిభద్రతల పర్యవేక్షణకు డ్రోన్‌లు వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

జిలానీకి మాజీ ఎంపీ శ్రీహరి పరామర్శ

కాకినాడ నగరం: అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద కోలుకుంటున్న తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ జహరుద్దీన్ జిలానీని మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి పరామర్శించారు. కాకినాడలోని రామకృష్ణారావుపేట జెండా వీధిలో ఉన్న జిలానీ నివాసానికి శ్రీహరి వచ్చి ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. నగర ఎమ్మెల్యే కొండబాబు, నగర తెదేపా అధ్యక్షుడు వీరు, ఉమ్మడి జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్, జిల్లా తెదేపా మీడియా కోఆర్డినేటర్ వీర్రాజుచౌదరి తదితరులు జిలానీని పరామర్శించారు.

20న యంగ్‌మైండ్స్ సంస్థ వార్షికోత్సవం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడకు చెందిన ప్రముఖ యంగ్‌మైండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ వాకాడ చిన్నా తెలిపారు. విద్య, వైద్య, ఆరోగ్యపరమైన సేవలే లక్ష్యంగా ఏర్పడిన తమ సంస్థ ఏడాదిలోపు ఎన్నో సేవలందించిందన్నారు. వార్షికోత్సవానికి డీఈవో రమేష్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో ఆహ్వానపత్రిక అందజేశారు.

విశ్రాంత ఉద్యోగుల మహాధర్నా

ప్లకార్డులతో నిరసన ప్రదర్శన

కాకినాడ కలెక్టరేట్: అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సమాఖ్య పిలుపులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వద్ద విశ్రాంత ఉద్యోగులు మహా ధర్నా నిర్వహించారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవీ వీరభద్రస్వామి, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం రామారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఆచంట రామారాయుడు, జగదీశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ వ్యాలిడేషన్ అమెండ్‌మెంట్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం, రాష్ట్రంలో వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఐఆర్ ప్రకటన, డీఏ బకాయిలు తదితర అంశాలపై మాట్లాడారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఏపీ జేఏసీ కో-ఛైర్మన్ శ్రీనివాసరావు, ఏపీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడు మూర్తిబాబు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నగేశ్, శ్రీనివాస్, ప్రదీప్‌కుమార్, ఏపీ ఎన్‌జీవో జిల్లా మాజీ అధ్యక్షుడు ఆశీర్వాదం తదితరులు మద్దతు తెలిపారు.

ఉన్నతి వచ్చే.. ఊరట తెచ్చే..!

- అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో కేంద్రాలు: 30
- అంగన్‌వాడీ సిబ్బంది: 240
- హెల్పర్లు: 225
- 7 నెలల నుంచి 3 ఏళ్లలోపు చిన్నారులు: 10,105
- 3 నుంచి 6 ఏళ్ల లోపు చిన్నారులు: 7305

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలు(మెయిన్)గా మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సిబ్బందిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లూ అంగన్‌వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్య కుంటుపడింది. సౌకర్యాలు లేకపోవడం, సమయానికి పాఠ్య పుస్తకాలు, పరికరాలు అందకపోవడం తదితర కారణాలతో హాజరు శాతం తగ్గింది. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాపరంగా పలు మార్పులు తీసుకొచ్చింది. సకాలంలో పాఠ్య పుస్తకాలు అందించడంతో పాటు మెరుగైన వసతులు సమకూరుస్తోంది. ఇక మినీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చాలంటూ వైకాపా ప్రభుత్వ హయాంలో ఆందోళనలు, నిరసనలు చేశారు. రోడ్డెక్కి ధర్నాలు నిర్వహించినా.. స్పందించలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిబ్బంది కష్టాలు గుర్తించి, ఉన్నతీకరణ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది.

మినీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ప్రభుత్వం మా శ్రమను గుర్తించింది..

మినీ అంగన్‌వాడీ కార్యకర్తల శ్రమను గుర్తించిన కూటమి ప్రభుత్వం మెయిన్ కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయం. కొన్ని సంవత్సరాలుగా సహాయకులు లేకుండా ఒక్కరమే అన్ని పనులూ చేయాల్సివచ్చేది. త్వరలో మా ఇబ్బందులు తొలగనున్నాయి. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. - పి.సత్యవాణి, కార్యకర్త

ఎన్నికల హామీ నిలబెట్టుకుంది..

ఈ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది. మినీ అంగన్‌వాడీ కార్యకర్తకు అండగా నిలుస్తూ మెయిన్ కేంద్రంగా మార్చడం హర్షణీయం. జీతాలు పెరగడం ద్వారా మా ఆర్థిక కష్టాలు తొలగనున్నాయి. మెయిన్ కేంద్రాలుగా గుర్తించినందుకు మరింత ఉత్సాహంతో కష్టపడి పనిచేస్తాం. కేంద్రాల బలోపేతానికి సహకారం అందిస్తాం.- పి.సునీత, కార్యకర్త, బాలాజీనగర్

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రైలు ప్రయాణాల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: ప్రయాణ సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని సీడబ్ల్యూసీ సభ్యురాలు సంతోషికుమారి అన్నారు. మంగళవారం సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ ఎస్సై వరప్రసాద్ ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్) బృందం ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. మానవ అక్రమ రవాణాను ఏవిధంగా అరికట్టవచ్చనే అంశాలు వివరించారు. ఏవైనా సమస్యలు వస్తే 139, 1098, 100 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. రైల్వే సూపరింటెండెంట్ జీవన్‌కే శ్రీదేవి, ఆర్పీఎఫ్ సిబ్బంది, సీఆర్ఏఎఫ్ కో ఆర్డినేటర్ సి.కుమారి, సభ్యులు బి.లక్ష్మి, మూర్తి, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

గడియార స్తంభం ప్రారంభం

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట రైల్వే స్టేషన్ వద్ద నిర్మించిన గడియార స్తంభాన్ని, ఐలవ్ సామర్లకోట బోర్డును ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తో కలిసి రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ మంగళవారం రాత్రి ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చినరాజప్ప పట్టుదలతో గడియార స్తంభాన్ని సుందరంగా తీర్చిదిద్ది, చక్కని బోర్డులు ఏర్పాటు చేశాడన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, పురపాలిక ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, కమిషనర్ శ్రీవిద్య, తెదేపా నాయకులు అడబాల కుమార స్వామి, బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, రాజా సూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ. 10 - మ. 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

స్పందనకు వందనం

సమస్య: గొల్లప్రోలు ఈవీఎంకాలనీ ప్రాథమిక పాఠశాల దగ్గర కాలువ పూడుకుపోయి మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. - **స్థానికులు**
పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రమాప్రసాద్ పూడికను తొలగింపజేశారు.
సమస్య: పిఠాపురంలోని కుంతీమాధవస్వామి ఆలయం, కోనేరు ఎదుట కాలువల్లో పూడికలు పేరుకుపోయాయి. నీరు పారక దుర్వాసన వస్తోంది. - **ఆచార్యులు, స్థానికుడు**
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ చొరవతో మురుగు కాలువ శుభ్రం చేయించారు.
సమస్య: పెద్దాపురం పట్టణంలోని మూలపేటలో మురుగు కాలువ మార్గంలేక రహదారిపై పారుతోంది. - **జగన్నాథం, పెద్దాపురం**
పరిష్కారం: మురుగు కాలువలో నీరు పోయేలా నిది పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణ చర్యలు తీసుకున్నారు.
సమస్య: ఉప్పాడ పంచాయతీ కొత్తపల్లెలో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - **స్థానికులు**
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని పంపి మురుగును తొలగించారు.
సమస్య: బీడిగ పంచాయతీ ప్రధాన రహదారి పక్కన మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - **ఎం.అప్పారావు, బీడిగ**
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి గోవిందరాజులు దృష్టికి తీసుకువెళ్లగా పూడిక తీయించారు.
- **న్యూస్‌టుడే, గొల్లప్రోలు, పిఠాపురం, పెద్దాపురం, కొత్తపల్లి, సర్పవరం జంక్షన్**

పథకాలు పొందాలంటే.. కౌలు కార్డు ఉండాల్సిందే

నత్తనడకన కార్డుల అందజేత

న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లో ఇప్పటికే 40 రోజులు ఆలస్యంగా వ్యవసాయ పనులు మొదలయ్యాయి. 70 శాతం మేర పంటలు పండించేది కౌలు రైతులే. వారిని ముందస్తుగా గుర్తించి అవసరమైన విత్తనాలు, ఇతర సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఇప్పటికే సీసీఆర్సీ కార్డులు జారీ చేయాల్సి ఉండగా 10 శాతం మంది రైతులకు కూడా అందలేదు. సాగు పనులు మొదలయ్యాయి వెంటనే వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఈ క్రాప్ నమోదు మొదలుపెడతారు. కౌలు రైతుల వద్ద సీసీఆర్సీ కార్డులు లేకపోతే ఈ క్రాప్ బుకింగ్‌లో వారి పేర్లు నమోదు కావు. దీనివల్ల పంట రుణాలు పొందలేరు. విపత్తుల సమయంలో పంట నష్టపోతే పరిహారం కూడా రాదు. ఇటీవల సచివాలయ, సాధారణ ఉద్యోగుల బదిలీ కారణంగా ఈ కార్డుల అందజేత ఆలస్యమయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కౌలు రైతులను గుర్తించి సకాలంలో వారికి ప్రయోజనాలు అందేలా చూడాలని కోరుతున్నారు.

సాగు, కౌలు రైతుల వివరాలు..

మండలం	సాగు విస్తీర్ణం హెక్టార్లలో	కౌలు రైతులు
పిఠాపురం	7,960	6,200
గొల్లప్రోలు	4,300	4,500
కొత్తపల్లి	4,483	2,231
కాకినాడ గ్రామీణ	1,780	1,235
కరప	5,868	5,200
సామర్లకోట	7,361	5,800
పెద్దాపురం	4,150	3,200

ప్రయోజనాలు ఇవే..

సీసీఆర్సీ కార్డు పొందిన రైతు వ్యవసాయశాఖ ద్వారా రాయితీపై విత్తనాలు, ఎరువులు తీసుకోవచ్చు. బ్యాంకులు, పీఏసీఎస్‌ల నుంచి రుణాలు పొందవచ్చు. అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి చేకూరుతుంది. ఈ కార్డు కోసం రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే)ను సంప్రదించాలి. కౌలు రైతుకు ఈ కార్డు ఉంటే భూ యాజమానితోపాటు సమానంగా పథకాలు వర్తిస్తాయి. ఈ క్రాప్ బుకింగ్ చేయాలంటే ఇది తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు.

కౌలు రైతుకు కార్డు అందజేస్తున్న ఏడీఏ స్వాతి (పాత చిత్రం)

అవగాహన కల్పిస్తున్నాం..

సీసీఆర్సీ కార్డుల అందజేత మొదలైంది. చాలా మంది కౌలు రైతులు ఆర్ఎస్‌కేల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నాం. ఈ నెలాఖరుకు ప్రతి ఒక్కరికీ ఈ కార్డులు అందిస్తాం. గ్రామాల వారీగా అవగాహన కల్పిస్తున్నాం. పంటలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - **పి.స్వాతి, ఏడీఏ, పిఠాపురం**

మంత్రి నారాయణ పర్యటన నేడు

పిఠాపురం: కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ బుధవారం పిఠాపురంలో పర్యటిస్తారని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు రాజుగారి కోటలోని తెదేపా కార్యాలయం నుంచి మిరపకాయలవీధి వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం సూరిపాలెంలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని చెప్పారు. తెదేపా శ్రేణులంతా హాజరవ్వాలని కోరారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

తాళ్లరేవు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా గురువు కామేష్ తెలిపారు. తాళ్లరేవు ఆర్యవైశ్య సంఘం భవనంలో వాసవి, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గణపతి సచ్చిదానంద స్వామిజీ, మైసూర్ శిష్యుల పర్యవేక్షణలో దత్తక్రియ యోగా తరగతులు మంగళవారం ప్రారంభించారు. యోగా గురువులు కామేష్, చక్రధరరావులు యోగాసనాలపై మెలకువలు నేర్పించారు. సామా భగవాన్, అత్మూలారి శ్రీను, వెలూరి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనతో ప్రజలకు మేలు

తాళ్లరేవు: కూటమి పాలనతో ప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. కోరంగి పంచాయతీ సీతారామపురం గెడ్డవారిపేటలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి చంటి, యానిమ్ సమన్వయకర్త కట్టమేను పాపారావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, తెదేపా నాయకులు టేకుమూడి సత్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

పిఠాపురం: పిఠాపురం జగ్గయ్యచెరువు ప్రాంతంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పాల్గొని ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంత అభివృద్ధికి రూ.10 కోట్లు ఖర్చు చేశామని, ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా దృష్టి సారించారని తెలిపారు.

కరపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పెదపూడి: కైకవోలులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్ పాల్గొన్నారు. కరకుదురు రోడ్డు అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. జుత్తుక సూర్యకుమారి, కృష్ణ, రాయుడు గోవిందు, సురేంద్ర పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ చేసుకోవాలి

పిఠాపురం: కోర్టుల్లో పెండింగ్ ఉన్న కేసులను మధ్యవర్తిత్వంతో రాజీ కుదుర్చుకోవాలని 12వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీహరి తెలిపారు. మంగళవారం పిఠాపురంలో మధ్యవర్తిత్వ వారోత్సవాల్లో భాగంగా కోర్టు ప్రాంగణం నుంచి చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంచారు. జడ్జి శ్రీహరి మాట్లాడుతూ న్యాయవాదులు, పోలీసులు, గ్రామ పెద్దలు.. కేసుల్లోని రెండు పక్షాల వారితో మాట్లాడి రాజీ కుదుర్చి కేసుల నుంచి విముక్తి కల్పించవచ్చన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఉమ, జూనియర్ సివిల్ జడ్జి ఎం.విజయమేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజారావు, జిల్లా కోర్టు ఏపీపీ బత్తిన లక్ష్మణదొర, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ర్యాలీలో న్యాయమూర్తి శ్రీహరి, న్యాయవాదులు

సొసైటీ అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ

కాజులూరు: ఆర్యవటం సంఘం అధ్యక్షుడిగా కోట తాతబ్బాయి మంగళవారం సంఘం భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా ఎమ్మెస్సై తలాటం సత్తిరాజు, శాఖ పట్టాభిరామయ్యతో కలిసి ఆయన ప్రమాణం చేశారు. జనసేన నాయకులు దేగల వెంకటసతీష్, సిరిపురం నీటి సంఘం కార్యవర్గ సభ్యులు మేడపాటి నారాయణరావు, సాపాల దొరబాబు, శాలి రామారెడ్డి, జెక్కల రాజేష్ పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీల నియామకం

సామర్లకోట గ్రామీణం: పీఏసీఎస్‌లకు అధ్యక్షుడు, ఇద్దరు సభ్యులతో త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్ష, ఇద్దరు సభ్యులు చొప్పున వరుసగా సామర్లకోట పీఏసీఎస్‌కు పైలి శ్రీనివాసరావు, ఎ.కృష్ణారావు, తుమ్మల శ్రీను, ఉండూరుకు బత్తుల వెంకటరమణమూర్తి, వెన్నపు వీవీ సత్యనారాయణ, మేడిద సుజాత, నవరకు తోట వెంకటేశ్వరరావు, నాగోయిన చంటిబాబు, గున్నాబత్తుల చలారావు. జి.మేడపాడుకు పాలకుర్తి వీరభద్రరావు, జానం వెంకట్రావు, పాలచర్ల వీర్రాజు నియమితులయ్యారు.
పెద్దాపురం: ఆర్సీపట్నం సొసైటీ అధ్యక్షుడిగా పెనుమర్తి దొరబాబు, సభ్యులుగా బట్టిరెడ్డి శ్రీనివాస్, సాగిరాజు శ్రీను నియమితులయ్యారు.
తాళ్లరేవు: కోరింగ సొసైటీ కొప్పిశెట్టి శ్రీనాగ వీరభద్రరావు(బాబి), వాసంశెట్టి గోవిందు, ఏసూరి సత్తి రాంబాబును నియమించారు.

బహిరంగ సభ విజయవంతం కోరుతూ ప్రదర్శన

పెద్దాపురం: ఈ నెల 16న సామర్లకోటలో నిర్వహించనున్న కాకినాడ జిల్లా సీపీఎం ద్వితీయ మహాసభల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం పెద్దాపురంలో నాయకులు ప్రదర్శన నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, కె.బోడకొండ, తోకల ప్రసాద్, పి.సత్యనారాయణ, కేవడపు అప్పలరాజు, ఎ.భవాని, చింతపల్లి సుబోధ్, పి.రామకృష్ణ, మడగల రమణ, ఎ.రామకృష్ణ, అర్జునరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చినజగ్గంపేటలో చెరువులు, ఎన్సీ కార్పొరేషన్ భూములు, గ్రామ పంచాయతీ స్థలాల్లో ఆక్రమణలను తొలగించాలని గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్‌కు కోరారు. చినజగ్గంపేటలో 8 చెరువులు ఉన్నాయని, వీటిని చాలావరకూ ఆక్రమించారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పేదలకు పంపిణీ చేసిన భూమిని కొనుగోలు చేసి గోడౌను షెడ్లు, విశ్రాంతి భవనాలు నిర్మించారన్నారు. సచివాలయం వద్ద పంచాయతీకి చెందిన భూమిని ఆక్రమించి మాంసం, మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారన్నారు. సీహెచ్ సంతోష్, వి.మల్లికార్జునరావు, వెంకటరమణ, అర్జునుడు, వీరబాబు, తదితరులు వినతిపత్రాన్ని సంతకాలు చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం
RCC 4/2013
పిటిషనర్:
బీమాని వెంకటరమణ వగైరాలు ... పిటీషనర్
పొలూరి కాశీవిశ్వేశ్వరరావు వగైరాలు ... రెస్పాండెంట్స్
R18: పంతం శ్రీనివాసు, S/o సుబ్బారావు, 58 సం., వ్యాపారం, లలిత కాంప్లెక్స్, మెయిన్ బజార్, RTC కాంప్లెక్స్ రోడ్, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం JCJ
R19: పంతం కామరాజు, D/o శ్రీనివాసు, 35 సం., లలిత కాంప్లెక్స్, మెయిన్ బజార్, RTC కాంప్లెక్స్ రోడ్, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం JCJ
R20: పంతం సూర్యకాంత్, S/o సుబ్బారావు, 33 సం., ప్రైవేట్ ఉద్యోగం, లలిత కాంప్లెక్స్, మెయిన్ బజార్, RTC కాంప్లెక్స్ రోడ్, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం JCJ
పై నెంబర్ గల పిటీషన్‌లో మీరు R18, R19, R20 గా ఉన్నారు. పిటీషనర్ మీద కోర్టు ద్వారా పంపిన నోటీసులు మీకు అందనందున మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడమైనది. కావున వాయిదా తేదీ: 28-7-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టులో హాజరై మీ సమాధానం చెప్పవలెను. లేనియెడల మీ మీద ఏకపక్షంగా నిర్ణయం తీసుకొనబడును.
వాయిదా తేదీ: 28-7-2025
సం/- మద్దా శ్రీనుబాబు, అడ్వకేట్, తాడేపల్లిగూడెం
సెల్: 89637 38591, 79977 44888

ఆరోపణలు నిగ్గు తేల్చాలి

సర్పవరం జంక్షన్: పి.వెంకటాపురం ద్వారా గ్రామ సంఘంలో పూర్వ వీవోఏ పలు కరకమహాలక్ష్మి ఆధ్వర్యంలో సుమారు రెండు కోట్లు అవినీతి జరిగిందన్న ఆరోపణలపై నిగ్గు తేల్చాలని సంఘ అధ్యక్షురాలు పిల్లి సత్యవేణి, కోశాధికారి పెంకే అన్నారు. మంగళవారం పి.వెంకటాపురం గ్రామాలయ సమావేశంలో ఏపీఎం చేసిన విచారణ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోపణలు చేసిన కుబూకు నిబంధనలు పాటించకుండా, గ్రామ సంఘం తీర్మానం లేకుండా వీవోఏ (యానిమేటర్) పదవి కట్టబెట్టారన్నారు. పాత వీవోఏ పలు మహిళల్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు.

వ్యక్తిగత రుణాలతో వ్యాపారవేత్తలుగా మహిళలు

డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: మహిళా సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా చేసేందుకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు అన్నారు. చేబ్రోలులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో 'లక్షపతి దీది' పథకంలో 100 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన రూ.1.02 కోట్ల వ్యక్తిగత రుణాలను మంగళవారం సాయంత్రం అందజేశారు. పీడీ మాట్లాడుతూ ప్రతి మహిళకు రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు బ్యాంకుల రుణాలు మంజూరు చేస్తున్నారు. సకాలంలో రుణాలు చెల్లిస్తే ప్రతి కుటుంబానికి సహకారం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆర్ఎం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ డివిజన్‌లో అధికంగా మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ద్వారా రుణాలు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల వరకు అందిస్తున్నామని తెలిపారు. ఏపీఎం సన్యాసిరావు, స్టాఫ్ మేనేజరు శ్రీనివాస్, చేబ్రోలు, గొల్లప్రోలు బ్యాంకు మేనేజర్లు సుధీర్, లక్ష్మీకాంత్, సీసీలు వెంకటరమణ, రాజ్‌కుమార్, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యులకు చెక్కును అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

సామర్లకోట, పెద్దాపురం, కరప: సామర్లకోట, పెద్దాపురం, కరప మండలాల పరిధిలోని ఎరువుల దుకాణాలు, గోదాముల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం మంగళవారం తనిఖీలు చేసింది. ఏలూరు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) పి.శివరామకృష్ణ, సామర్లకోట మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్, ఏఈవో జి.రూప, పెద్దాపురం ఏడీఏ మున్నర్‌లీపాష్, ముమ్మిడివరం ఏడీఏ ఎంఏ షఫీ, ఏవో ఐ.సత్య వ్యవసాయశాఖాధికారి కె.సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సామర్లకోటలో సరకు నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

రేపు తపాలా కార్యాలయ భవనం ప్రారంభం

గాంధీనగర్: పెద్దాపురం ఉప తపాలా కార్యాలయ కొత్త భవనం ప్రారంభోత్సవాన్ని ఈ నెల 17న నిర్వహించనున్నట్లు కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర సహాయ, గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వర్చువల్‌గా దీనిని ప్రారంభిస్తారని పేర్కొంది.

విట్ కళాశాలలో విద్యార్థినికి ఉచిత ప్రవేశం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన జ్యోతుల సాయిజ్యోతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో 983 మార్కులు సాధించడంతో అమరావతిలోని విట్ కళాశాలలో ఉచిత ప్రవేశం లభించిందని, ఇంజినీరింగ్‌లో ప్రవేశానికి కళాశాల ప్రతినిధుల పత్రాలు అందజేసినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.వెంకట్రావు తెలిపారు.

పరిశుభ్రతకు ప్రభుత్వం పెద్దపీట

కరప, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గ్రామాల్లో ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ సక్రమంగా చేపట్టేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణ సూచించారు. మంగళవారం ఆరట్లకట్టలో ఆయన పర్యటించి ఇంటింటా చేపడుతున్న తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించి మహిళలకు పలు సూచనలు చేశారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటిలో నాణ్యత, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. సర్పంచి జి.సత్యవేణి, ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న జడ్పీ సీఈవో లక్ష్మణరావు

ఏసుదాసు సేవలు అభినందనీయం

సర్పవరం జంక్షన్: పుట్టినరోజు సందర్భంగా కంటి వైద్య శిబిరం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అభినందనీయుడని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. కాకినాడ అర్బన్ రమణయ్యపేటలో మంగళవారం ఏసుదాసు పుట్టిన రోజును పురస్కరించుకుని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 400 మందికి పరీక్షలు చేశారు. పేదలు, కాకినాడ జీజీహెచ్ వద్ద రోగి సహాయకులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యేలు చినరాజప్ప, వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి, ఎస్వీఎస్ఎన్ వర్మ, నియోజకవర్గం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం కావు జేఏసీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, ఏసుదాసు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించండి

పెద్దాపురం: నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని బీఎల్‌వోలు పరిశీలించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అన్నారు. మంగళవారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో బీఎల్‌వోల శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. తహసీల్దార్ సీహెచ్. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి మంజూరు పత్రం అందజేత

కరప గ్రామానికి చెందిన దెయ్యాల గీతాశ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.90 వేలు మంజూరుపత్రాన్ని మంగళవారం కాకినాడ కార్యాలయంలో ఎమ్మెల్యే పంతం నానాజీ అందించారు.

స్మార్ట్ మీటర్లు వేయించుకోవద్దంటూ ప్రచారం

పెద్దాపురం: స్మార్ట్ మీటర్లు వేయించుకోవద్దంటూ మంగళవారం సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని నువ్వులగుంటవీధి, పడాల వారివీధులు, గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రచారం నిర్వహించారు. నాయకులు నీలపాల సూరిబాబు, జి.సత్తిబాబు, డి.క్రాంతికుమార్, డి.కృష్ణ, ఎస్.నరసింహమూర్తి, జి.పెంటయ్య, జి.సత్తిబాబు, బల్ల విశ్వనాథ్, కె.అప్పన్న, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ చట్టాలపై అవగాహన

కరప: బాలల పరిరక్షణ చట్టాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని చేలా గ్రామ, మండలస్థాయి బాలల సంరక్షణ, పర్యవేక్షణ కమిటీ సభ్యులు కృషి చేయాలని సీడీపీవో వై.లక్ష్మి సూచించారు. కరప మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో మట్టపర్తి అనుపమ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంపై గ్రామ, మండలస్థాయి బాలల సంరక్షణ, పర్యవేక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని సూచనలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య

పిఠాపురం: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే మెరుగైన విద్యాబోధన జరుగుతుందని ప్రిన్సిపల్ కేశవరావు అన్నారు. పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరుకాని వారితో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి.. ఇంటర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, పోటీ పరీక్షలకు శిక్షణ, వృత్తివిద్య కోర్సుల గురించి వివరించారు. తల్లిదండ్రుల అధ్యాపకులు స్వరాజ్యలక్ష్మి, మహ్మద్ హుస్సేన్, కాశీ విశ్వనాథ్, ప్రవీణ్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహిస్తేనే గుర్తింపు

పెదపూడి: విధులు సక్రమంగా నిర్వహించిన వారికి సరైన గుర్తింపు ఉంటుందని రీసెర్చ్ ఇన్వెస్టిగేషన్ సెంట్రల్ టీం సభ్యులు నేతి సుమ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా మంగళవారం పెదపూడి మండలం జి.మామిడాడ, శహపురం గ్రామాల్లో పర్యటించారు. శహపురం కార్యదర్శి చంద్రశేఖరు అభినందించి ప్రశంసాపత్రాన్నిచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.సత్యనారాయణ రెడ్డి, ఏవో శ్రీనివాసరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా సత్తెమ్మతల్లి జాతర

పిఠాపురం, న్యూస్‌టుడే: విరవాడలో సత్తెమ్మతల్లి జాతర వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భారీ అన్నదానం చేశారు. గ్రామ తెదేపా నాయకుడు కోలా రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన అన్నదానాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రారంభించారు. వైద్యులు కోలా రమ్య, కొత్తెం సంతోషలక్ష్మి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు.

యువత నైపుణ్య దినోత్సవం

సామర్లకోట, గొల్లప్రోలు: ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సామర్లకోట బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాల, గొల్లప్రోలు బాలికోన్నత పాఠశాలల్లో పీఎంశ్రీ జడ్పీ విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

సర్పవరం జంక్షన్: తూరంగి పంచాయతీ మహాలక్ష్మినగర్, పగడాలపేట ప్రాంతాల్లో క్రైస్తవులకు శ్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని మంగళవారం కాకినాడ కార్యాలయంలో ఎమ్మెల్యే పంతం నానాజీకి క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ పాస్టర్ మోసా అబ్రహం, ఇతర ప్రతినిధులు వినతిపత్రం అందించారు.

ప్రకటన
కాకినాడ జిల్లా R.R.Nagar ... L.P.No.2271/1983 ... ప్రకటన
పి.ఆర్.కె.నటరాజ్, అడ్వకేట్, కాకినాడ
కాకినాడ, Dt: 15-07-2025. సెల్: 98493 96804

గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

కరప, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండలంలోని జి.భావారం గ్రామానికి చెందిన వీరబాబు(47) చికిత్స పొందుతూ మృతి చెందిన విషయంపై ఎస్సై సునీత తెలిపారు. లారీ పనులు చేసే వీరబాబు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. భార్య కూలీపనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. చిన్నకుమార్తె పెళ్లి చేయాల్సి ఉండటం, సంపాదన మార్గం లేదన్న మనస్తాపంతో వీరబాబు సోమవారం గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పెద్దారు. ఒకరి చేతికి తీవ్రగాయం కావడంతో కట్టు కట్టేందుకు బదులు ఇద్దరూ చొక్కాలు చింపుకున్నారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరబాబు తెలిపారు.

తోపులాట.. ఒకరికి గాయాలు

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం తూరంగికి చెందిన ఇద్దరు స్నేహితులు మంగళవారం సాయంత్రం మద్యం మత్తులో గొడవపడి ఒకరినొకరు తోసుకోవడంతో ఒకరు సమీపంలోని మద్యం దుకాణం అద్దాల షోకేస్‌పై పడ్డారు.

వ్యభిచార గృహంపై దాడి

కాకినాడ అర్బన్ 2వ డివిజన్ గొడారి గుంట ప్రాంతం కొండలసంపేటలో వ్యభిచార గృహంపై దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సర్పవరం ఇన్‌ఛార్జి సీఐ చైతన్యకృష్ణ తెలిపారు.

ప్రకటన
నా క్లయింటు శ్రీ యదమనండి జగన్నాధరావు, తండ్రి: యదమనండి వెంకటరావు, నివాసం: ... ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, ... 73/2025 ... షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయదలచినవారు, తనఖా పెట్టదలచినవారు ఈ ప్రకటన ప్రచురించిన 7 రోజుల్లోగా తగిన ఆధారాలతో తెలియజేయవలెను.
షెడ్యూలు:
తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ పరిధి, తుంటికొండ గ్రామం, ...
1వ ఐటం: ఆర్.ఎస్. నెం. 264, పూర్వ ఆర్.ఎస్. నెం. 7-65 ... 3-82 1/2 ఖు లేక 1.548 హెక్టార్లు ...
2వ ఐటం: ఆర్.ఎస్. నెం. 265, ... 2-16 1/2 ఖు లేక 0.876 హెక్టార్లు ...
3వ ఐటం: ఆర్.ఎస్. నెం. 267, ... 5-75 1/2 ... 2-87 1/2 ...
వెరసి మూడు ప్రతులు కలిపి ఎ. 8-86 1/2 ఖు భూమి ...
స్థలం: పెద్దాపురం, తేది: 14-07-2025.
శ్రీరాములు నాగ మునీంద్ర, పిటీషనరు తరఫు న్యాయవాది, కొవ్వూరు/పెద్దాపురం

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

పురపాలకశాఖ మంత్రి నారాయణ

జగ్గంపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి నారాయణ

జగ్గంపేట,న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి పొన్నూరి నారాయణ అన్నారు. మంగళవారం జగ్గంపేటలోని శెట్టిబలిజపేటలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలన తొలి అడుగు'లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి నారాయణ, ఎమ్మెల్యే నెహ్రూలు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారానే మెరుగైన పాలన సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నారు. నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ అడపా భరత్‌కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, ఎస్‌వీఎస్ అప్పలరాజు, పాండ్రంకి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోతులూరులో గిరిబాబు పర్యటన

ప్రత్తిపాడు: నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు మండలంలోని పోతులూరు గ్రామంలో మంగళవారం పర్యటించారు. గ్రామంలోని పార్టీ నాయకుడు శెట్టి సత్తిబాబు, నాయకులను కలిశారు.

అద్దరిపేట, ఉప్పాడ మీదుగా కాకినాడకు అదనపు బస్సు

తుని పట్టణం, న్యూస్‌టుడే: అద్దరిపేట, ఉప్పాడ మీదుగా కాకినాడకు తుని డిపో నుంచి అదనపు బస్సు మంగళవారం నుంచి నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మార్గంలో అయిదు బస్సులు 14 ట్రిప్పులు తిరుగుతున్నాయన్నారు. అద్దరిపేట నుంచి కాకినాడ వెళ్తున్న బస్సు యు.కొత్తపల్లి మండలం అమీనాబాద్ కూడలిలో ఆపకపోవడంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. దీనిపై జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ మార్గంలో కాకినాడ వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా పాఠశాల సమయాల్లో ఉదయం ట్రిప్పు తుని నుంచి కృష్ణాపురం, ఒంటిమామిడి, ఉప్పాడ గ్రామాల మీదుగా నడుపుతున్నామన్నారు.

దుకాణాల అద్దెలు రాక.. అభివృద్ధి సాగక..

న్యూస్‌టుడే – తుని

రూ.కోట్ల బకాయిలు..

తుని మెయిన్ రోడ్డులోని పురపాలక దుకాణ సముదాయం

పురపాలక సంఘ ఖజానాకు దన్నుగా నిలిచే దుకాణాల అద్దె సకాలంలో వసూలు కావట్లేదు. ఏటా బకాయిల భారం మోయలేనంతగా పెరుగుతోంది. పురపాలక సంఘానికి చెందిన 615 దుకాణాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న అనేక మంది వివిధ కారణాలతో కొన్నేళ్లుగా సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదు. దీంతో రూ.3.13 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. వాస్తవానికి ఏటా వసూలు కావాల్సిన అద్దెల డిమాండ్ రూ.2.95 కోట్లు. మొత్తంగా రూ.ఆరు కోట్ల వరకూ ఉంది. దీనిలో ఇప్పటికి రూ.19.50 లక్షలు మాత్రమే సిబ్బంది వసూలు చేశారు. దీనికితోడు ఇటీవల పురపాలక సంఘ షరాఫ్‌లో అవకతవకలకు పాల్పడటం, రెవెన్యూ విభాగంలో కొందరు సిబ్బందిపై ఆరోపణలు రావడం వంటి సంఘటనలతో కార్యాలయ ప్రతిష్ఠకు భంగం వాటిల్లిన విషయం విదితమే.

అద్దె, వడ్డీ మాఫీ చేస్తారనే ఆశతో పడిగాపులు

ముఖ్యంగా జీఎన్‌టీరోడ్డు, మెయిన్‌రోడ్డు, పీడర్‌రోడ్డు తదితర ప్రాంతాల్లోని పురపాలక సంఘానికి చెందిన దుకాణ సముదాయాల్లో వ్యాపారాలు చేసుకునేవారు కరోనా కష్టాల్లో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దుకాణాలు తెరవక, ఉపాధి లేక అప్పులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకున్నారు. అప్పటికే అడపాదడపా కొన్ని నెలలు అద్దె బకాయిలు ఉన్నాయి. కరోనా కాలంలో సుమారు ఏడాదిన్నర పాటు అద్దెలు చెల్లించడం వారివల్ల కాలేదు. సకాలంలో అద్దెలు చెల్లించకుంటే రూ.100కు రూ.2 చొప్పున ఆన్‌లైన్లో అపరాధ రుసుము కూడా కలిసిపోతుండటంతో ఒక్కొక్కరికీ రూ.వేలల్లో అద్దె బకాయిలు భారంగా కట్టే పరిస్థితి ఉంది. వీటిని మాఫీ చేయాలని గతంలోనే పురపాలక కౌన్సిల్, ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. అయితే మాఫీ కుదరదని స్పష్టమైన ఆశతో చాలా మంది వ్యాపారులు చెల్లించలేదు. దీంతో పాత బకాయిలు భారం ఇటు వ్యాపారుల.. అటు పురపాలక సంఘంపై పడుతోంది.

బకాయిల వసూలుకు చర్యలు

పురపాలక దుకాణాల అద్దె బకాయిలు వసూలుకు ఇప్పటికే ఆయా వ్యాపారులకు నోటీసులు జారీచేశాం. ఉన్న బకాయిలను విడతల వారీగా కట్టే వెసులుబాటు కూడా ఉంది. పట్టణంలో 25 ఏళ్లు పూర్తి అయిన దుకాణాలకు తిరిగి వేలంపాటలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– సాల్మన్‌రాజు, పురపాలక ఆర్వో, తుని

వైభవంగా పాదాలమ్మ జాతర

అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

తుని గ్రామీణం: కొలిమేరు గ్రామ దేవతగా విరాజిల్లుతున్న పాదాలమ్మ అమ్మవారి జాతరోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు భక్తులతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. సంగీత విభావరి, హరికథ, హరిశ్చంద్ర నాటకం, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామీణ ఎస్సై కృష్ణమాచారి తన సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు.

రౌతులపూడి: ఏ.మల్లవరం గ్రామంలో మంగళవారం మావుళ్లమ్మ తల్లి జాతర నిర్వహించారు. భక్తులు పూజల్లో పాల్గొన్నారు, మొక్కులు చెల్లించుకున్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

సూపరింటెండెంట్‌కు చెక్కు అందిస్తున్న దాత

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ.లక్ష విరాళాన్ని మంగళవారం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నాగోల్ ప్రాంతానికి చెందిన వేముల బాల విరాళాన్ని చెక్కు రూపంలో సూపరింటెండెంట్ సతీష్‌కు అందజేశారు. నరసింహమూర్తి పేరుమీద ప్రతి ఏటా జనవరి 23న అన్నదానం చేయాలని దాత ఆలయ అధికారులను కోరారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

తెదేపాలోకి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దివ్య

తొండంగి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంగళవారం పీఈ చిన్నాయిపాలెంలో యనమల రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ములికి రాంబాబు,చిట్టిబాబు, రాజు, పీతల గంగ, లోవకుమారి తదితరులు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే దివ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నరహరశెట్టి సూర్య ప్రకాష్, వడ్డి రాంబాబు, తంగెళ్ల శ్రీను, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే

మండపంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

శంఖవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమం అందుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని మండపం గ్రామంలో పొలం చిన్న అధ్యక్షతన మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేశారు. లబ్ధిదారులకు కరపత్రాలు పంచుతూ సంక్షేమ లబ్ధిని వివరించారు. పార్టీ పరిశీలకుడు మెట్ల రమణబాబు, మండలాధ్యక్షుడు బద్ధి రామారావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు, పర్వత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికే ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. లింగంపర్తి గ్రామంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగులో ఎంపీపీ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, నాయకులు పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు, ధనేకుల వీరభద్రరావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ సాధ్యం

తుని గ్రామీణం(కోటనందూరు), కిర్లంపూడి: : వరి సాగులో ముందుగా విత్తన శుద్ధి చేయడం ద్వారా పంటపై వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ సూచించారు. కోటనందూరు మండలం బిళ్లనందూరు, ఎస్‌ఆర్‌పేట గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఈవో జగ్గఅప్పారావు, వీఏఏ సురేష్, సాయి, రైతులు పాల్గొన్నారు ● రామచంద్రపురంలో మంగళవారం వ్యవసాయాధికారులు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి సుధామాధురి రైతులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్ సమయంలో రైతులంతా దమ్ములు చేపట్టి నారుమడులు వేసుకోవాల్సిందిగా సూచించారు. వ్యవసాయ సహాయకులు పాటంశెట్టి హరికృష్ణ, పి.వెంకటలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కమిటీల నియామకం

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, తుని గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని లంపకలోవ, ఒమ్మంగి, ఏలేశ్వరం, శంఖవరం, కత్తిపూడి, తుని గ్రామీణ మండలం ఎస్.అన్నవరం సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఒమ్మంగి సొసైటీ అధ్యక్షుడిగా సత్యంశెట్టి సీతారామం, సభ్యులుగా కొప్పన శ్రీనివాసరావు, దేవర రామకృష్ణ, లంపకలోవ సొసైటీ అధ్యక్షుడిగా వరుపుల రామకృష్ణ, సభ్యులుగా మదినే వెంకన్నదొర, కంచిపాటి సూరిబాబులు నియమితులయ్యారు. ● శంఖవరం పీఏసీఎస్ అధ్యక్షుడిగా పర్వత వెంకట సత్యనారాయణ, సభ్యులుగా గుండ్రాజు సత్యనారాయణ, పల్లా అర్జుబాబు, కత్తిపూడి అధ్యక్షుడిగా గాబు కృష్ణమూర్తి, సభ్యులుగా సరణం జయబాబు, పట్టెం సత్తిబాబులు నియమితులయ్యారు. ● తిరుమాలి గ్రామానికి తెదేపా సీనియర్ నాయకుడు సూతి బూరయ్య (అప్పలరాజు)ని ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షుడిగా నియమించారు. సభ్యులుగా వైభోగుల సుబ్బారావు, కొప్పిశెట్టి సూరిబాబు ఎంపికయ్యారు. ● ఎస్.అన్నవరం పీఏసీఎస్ అధ్యక్షుడిగా పోలిశెట్టి రామలింగేశ్వరరావు, డైరెక్టర్లుగా జనసేన మండల అధ్యక్షుడు దారకొండ వెంకటరమణ, అనిమిరెడ్డి వెంకట మల్లీశ్వరరావులను నియమించారు.

ఎస్.సీతారామం, ఒమ్మంగి



వి.రామకృష్ణ, లంపకలోవ

సూతి బూరయ్య, ఏలేశ్వరం

పి.వి.సత్యనారాయణ, శంఖవరం



జి.కృష్ణమూర్తి, కత్తిపూడి

పి.రామలింగేశ్వరరావు, ఎస్.అన్నవరం

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

జగ్గంపేట,న్యూస్‌టుడే: జగ్గంపేటలోని మెయిన్‌రోడ్డులో ప్రతి మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. కురుమళ్ల నాగేశ్వరరావు, గంధం శ్రీను, సత్తి సోమరాజు, మాదరపు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక ప్రక్రియ మంగళవారం జరిగింది. కాకినాడ 3 ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ కోసం పాఠశాలలోని 46 మందిని ఎంపిక చేసినట్లు ఎన్‌సీసీ అధికారిణి శ్రీదేవి తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఎత్తు, బరువు, కంటిచూపు, శారీరక వైకల్యం ఇతర అంశాలు పరీక్ష చేసి క్యాడెట్లుగా ఎంపిక చేశారు.

క్యాడెట్లను ఎంపిక చేస్తున్న అధికారులు

106 చక్రాల బాహుబలి ట్రాలీ

ఎన్‌హెచ్‌పై వెళ్లే భారీ వాహనాలు, భారీ ట్రాలీలు చిత్ర విచిత్రంగా కనువిందు చేస్తుంటాయి. ఒక్కో వాహనం భారీ యంత్రాలు, వాహనాలను తరలిస్తుంటే, వాటిని మోసుకెళ్లే కొన్ని వాహనాలు ఎక్కువ చక్రాలతో ఉంటున్నాయి. మంగళవారం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వైపు ఆర్మీ వాహనాన్ని తీసుకెళ్తున్న భారీ బాహుబలి ట్రాలీ గండేపల్లి మండలం మల్లేపల్లిలో కనిపించింది. 106 చక్రాలతో ఉన్న ఈ భారీ ట్రాలీని ప్రయాణికులు, వాహనదారులు ఆసక్తిగా తిలకించారు. –న్యూస్‌టుడే, గండేపల్లి

తలుపులు ఏర్పాటు చేయరూ..!

తుని పట్టణంలోని జనరల్ మార్కెట్‌లో ఉన్న మరుగుదొడ్లకు తలుపులు లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. చెల్లించి - వినియోగించే పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ మరుగుదొడ్లను పదేళ్ల కిందట పురపాలక సంఘం నిర్మించి గుత్తేదార్లకు అప్పగిస్తూ వస్తోంది. గొల్లప్పారావు సెంటర్‌లో వంతెన కింద ఉన్న సులభ్ కాంప్లెక్స్‌తో తీవ్ర కాలుష్యం వస్తోందని, దీనిని తొలగించాలని తారకరామా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సలీమ్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, తుని

సైకిళ్లకు రక్షణ కరవాయె..!

జగ్గంపేట గ్రామీణ మండలంలోని గొల్లలగుంట హైస్కూల్‌లో విద్యార్థుల సైకిళ్లకు రక్షణ కరవైంది. సుమారు 450 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో సైకిల్ స్టాండ్ లేకపోవడంతో పాఠశాల ఆవరణలో కొంతమంది, బయట చెట్ల నీడలో కొంతమంది నిలుపుదల చేస్తున్నారు. దీంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ అనతికాలంలోనే పాడవుతున్నాయని వాపోతున్నారు. సైకిళ్లు నిలుపుదల చేసేందుకు షెడ్డు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

వీధి దీపాలు వెలుగుతున్నాయ్..

స్పందనకు వందనం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాజపూడిలో సంతమార్కెట్ వీధిలో రాత్రిపూట వీధిదీపాలు వెలగక కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. చీకట్లో బయటకు రావాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని కాలనీకి చెందిన పలువురు మేమున్నాం.. మీకుతోడుగా దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కార్యదర్శి ఎం.వి.ఆర్.మూర్తికి సమస్యను వివరించగా సిబ్బందిని సమకూర్చి వీధిదీపాలకు మరమ్మతులు చేపట్టారు.

ప్రతి విద్యార్థి మొక్కను నాటి సంరక్షించాలి

జగ్గంపేట: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మణికర్ణిక యువజన సంఘం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ చెన్నారావు అధ్యక్షతన ఏక్‌పేడ్ మాకె నామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి యొక్క బాధ్యత అని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. నాయకులు మారిశెట్టి భద్రం, ఎస్‌వీఎస్ అప్పలరాజు, మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షురాలు గున్నాబత్తుల అనూష, మొగలంక శ్రీనివాస్, చిక్కాల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

తొండంగి ఎంపీడీవోగా సాయి నవీన్

తొండంగి: తొండంగి ఎంపీడీవో (ఎఫ్ఏసీ) గా **కె. సాయినవీన్** మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పంచాయతీ కార్యదర్శులు రాజబాబు, రాము, అప్పారావు, ప్రేమ్, విశ్వాస్, శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని పింఛనుదార్ల ధర్నా

తుని, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కాకినాడ కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. దీనిలో పెన్షనర్ల సంఘం తునిశాఖ ద్వారా అనేక మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పి. మాధవరావు, త్రిమూర్తులు, వీఎస్ఆర్ ఆంజనేయప్రసాద్, జి. కృష్ణ, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జిలో యువకుడి బలవన్మరణం

విజయవాడ (గవర్నర్‌పేట): తాడేపల్లిగూడెంకు చెందిన శివప్రసాద్ (23) విజయవాడ, గవర్నర్‌పేటలోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. శివప్రసాద్ ఈ ఏడాది ఇంజినీరింగ్ పూర్తి చేశారు. అన్నవరం సమీపంలోని జైత్ర టెక్నాలజీస్ అనే సంస్థలో మోటార్ డిజైనింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 12న స్నేహితులతో కలిసి తిరుమల వెళ్లారు. 14న విజయవాడకు వచ్చానని తల్లికి ఫోన్ చేసి చెప్పారు. 14న మధ్యాహ్నం తల్లి.. అతడికి ఫోన్ చేయగా ఎత్తలేదు. సోదరుడు సాయికుమార్ విజయవాడకు వచ్చారు. లోకేషన్ ద్వారా గవర్నర్‌పేటలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున వచ్చి గది తలుపులు తెరవగా.. శివప్రసాద్ ఉరేసుకుని కనిపించారు. దీనిపై సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి పట్టివేత : ఆరుగురి అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారు కాతేరులో 11 కిలోల గంజాయి పట్టుకుని అయిదుగురు వ్యక్తులు, మహిళను మంగళవారం రాత్రి మూడోపట్టణ పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు కాపుకాసి నిందితులకు పట్టుకున్నారు. రాజమహేంద్రవరం, ఏలేశ్వరం ప్రాంతాలకు చెందిన పి.దుర్గబాబు, నక్కిరెడ్డి యాదవేంద్రనాగలోకేష్, అలీద్ బాషా, కాపా చంటి, వినోద్‌రామ్‌ల తోపాటు షేక్ బేగం అనే మహిళ కారులో గంజాయిని నగరంలోకి తీసుకొస్తుండగా పోలీసులు అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సేవాశ్రమంలో చిన్నారి పుట్టిన రోజు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం తెలిసిందే అది చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకలైతే ఆ సందడే వేరు. ఈ పద్ధతికి భిన్నంగా ఏలేశ్వరానికి చెందిన యువకుడు సేవాశ్రమంలో చిన్నారుల మధ్య తన కుమారుడి తొలి పుట్టినరోజును జరిపారు. వివరాలివీ.. ఏలేశ్వరానికి చెందిన చిరు వ్యాపారి మద్దుల స్వరూప్ తన కుమారుడు రుద్విక్ జన్మదినాన్ని ఏ ఆసరా లేని బాలల మధ్య మంగళవారం నిర్వహించారు. ఏలేశ్వరంలోని ఎయిమ్ ఫర్ సేవా స్వామి దయానంద సరస్వతీ సేవ ఆశ్రమంలో బాలలకు అవసరమైన చాపలు, మిఠాయిలు, ఫ్యాన్, ప్రెషర్ కుక్కర్‌ను అందజేశారు. పిల్లలకు అల్పాహారాన్ని సమకూర్చారు. హెల్పింగ్ యూత్‌లో సభ్యుడైన స్వరూప్ ఔదార్యాన్ని ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు. యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పనిచేయాలి

గండేపల్లి : గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా అధికారులు పనిచేయాలని ఎంపీపీ చలగళ్ల దొరబాబు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో చంద్రరావు, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖరీఫ్ గట్టెక్కేనా.. ?

న్యూస్‌టుడే, తొండంగి:

అడుగంటిన పంపా జలాలు

బీడు భూములుగా పంపా ఆయకట్టు పొలాలు

తొలకరి ప్రారంభమైనా వరుణుడి రాక కోసం అన్నదాత ఎదురుచూస్తున్నాడు. జులై ద్వితీయ పక్షం వచ్చిన పొలాలు తడిసేంత వాన పడలేదు. పంపా రిజర్వాయర్ నిండితేనే తొండంగి మండలంలో పొలాలు పండేది. ఈ ఆయకట్టు పరిధిలో 12,005 ఎకరాల ఆయకట్టు ఉంది. సుమారు అయిదు వేలమంది రైతులు, రెండు వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ప్రస్తుతం పంపా రిజర్వాయర్ అడుగంటింది. 103 అడుగుల సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్ మూడు సార్లు నిండితేనే ఈ ఆయకట్టు పొలాలకు నీరివ్వగలమని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఆయకట్టు నేలమట్టం 79 అడుగులు కాగా ప్రస్తుతం 89 అడుగులు మాత్రమే నీరుంది. ఈ ఆయకట్టుకు నీటి ఎద్దడి వస్తే ఏలేరు జలాలను పంపాలోకి తీసుకొచ్చి ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉండేదని ప్రస్తుతం ఏలేరు జలాలు సైతం అడుగంటాయని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ఈ ఏడాది ఖరీఫ్ పంట గట్టెక్కుతుందా..అనే మీమాంస రైతుకు కంటిమీద కునుకుకు దూరం చేస్తోంది. ఏటా జులై 15కి వరినాట్లు ప్రారంభమయ్యేవి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల జులై చివరి వరకు కూడా ప్రారంభం అయ్యే దాఖలాలు కనిపించడం లేదని రైతు ఆందోళనలో ఉన్నారు.

పెచ్చులూడుతున్న లైనింగ్ కాలువ

అన్నవరం నుంచి కృష్ణాపురం వరకు 12 కి.మీ. మేర సిమెంటు లైనింగ్ పంట కాలువ ఉంది. ఈ లైనింగ్ చాలాచోట్ల శిథిలమై పెచ్చులూడి కాలువలో పడుతుంది. గత అయిదేళ్ల వైకాపా పాలనలో పంపా కాలువల అభివృద్ధినే మరిచారు. దీంతో ఈ దుస్థితి కనిపిస్తోంది. అధికారులు, పాలకులు స్పందించి దీని అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లేవీ..?

ప్రస్తుతం వర్షాకాలం అయినా ఎండలు మండుతున్నాయి. దీంతో నారుమళ్లు వేసేందుకు సైతం రైతులు జంకుతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే ఈ ఏడాది ఖరీఫ్ ముందుకు సాగుతుందా అనే మీమాంసలో రైతులు ఉన్నారు. శ్రీసంస్థాన్ భూముల వేలం ప్రక్రియ వాయిదాలు వేయడంతో నారుమళ్లు వేయలేదు. ప్రస్తుతం ఆప్రక్రియ కూడా పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, నీరుపారుదల శాఖ అధికారులు సాగునీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.

రాయితీపై డ్రోన్లు

ప్రత్తిపాడు: పెద్దిపాలెం గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఏడీఏ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులకు 80 శాతం రాయితీపై డ్రోన్లు సరఫరా చేస్తున్నామన్నారు. రూ.2లక్షలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఏవో అమృత, ఉద్యానశాఖాధికారిణి దివ్యశ్రీ పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.49/2019 in O.S.9/2017

బిట్వీన్:
కాకర శివరామప్రసాద్ ..డిక్రీహోల్డర్
మరియు
దూలం అప్పారావు ...జడ్జిమెంట్ డెటార్

శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి శ్రీ కోర్టువారి ఎదుట ది.28-07-2025 తేదీన ఉదయం గం.10.30 ని॥ల లగాయితు శ్రీ కోర్టువారి యస్టియార్లు ప్రకారం వేలం వేయబడును. ఆసక్తి గలవారు వచ్చి వేలం పాటలో పాడుకొనవచ్చును. వివరములకు శ్రీ కోర్టువారి నాజరు గారి ఆఫీసులో గాని, DHR అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం కాకినాడ జిల్లా), తుని సబ్ రిజిస్ట్రార్, తొండంగి మండలం, శృంగవృక్షం గ్రామ పంచాయతీ, శృంగవృక్షం, పట్టా నెం.255, సర్వే నెంబర్ 222లోని య.1-20 జిరాయితీ భూమికి హద్దులు.
తూర్పు: ఆనసూరి నారాయణమూర్తి గారి భూమి; దక్షిణం: ఆనసూరి నారాయణమూర్తి గారి భూమి; పడమర: దూలం వీరన్న గారి భూమి; ఉత్తరం: దూలం చిలకమ్మ గారి భూమి.
DHR విలువ : రూ.6,00,000/-
అదీనా విలువ : రూ.24,00,000/-
JDR విలువ : ఇవ్వలేదు.

// By Court Order //

కాకినాడ, కాకర వెంకటేశ్వరరావు, న్యాయవాది
ది.12-07-2025. డోర్ నెం.12-1-40, జవహర్ స్ట్రీట్, కాకినాడ.
కొత్త మాణిక్యాలరావు, అడ్వకేట్, పిఠాపురం.

కౌలు హక్కు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన 3వ పిలుపు

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కె.ఓ.అగ్రహారం గ్రామములో వేంచేసియున్న శ్రీ విద్యాశంకరస్వామివారి దేవస్థానము యొక్క పై గ్రామంలో గల య.19.31ట్లు 2 ప్రతులు మెరక భూమి కౌలుకు సాగు చేసుకునే హక్కునకు 2025-26 అగు 1 సంవత్సరము కాలపరిమితికి మాత్రమే ది.25-07-2025వ తేది ఉదయం గం.10.30 ని.లకు దేవాలయం వద్ద టెండర్-కమ్-బహిరంగ వేలం నందు కౌలుహక్కు అమ్మకం జరుపబడును. కావున ఆసక్తిగలవారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొన కోరడమైనది.

కె.ఓ.అగ్రహారం,
ది.15-07-2025.

కార్యనిర్వహణాధికారి

(c) eenadu

దావణగెరెలో గంజాయి చాక్లెట్లు

దావణగెరె, న్యూస్‌టుడే : తన చిన్న దుకాణం ద్వారా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న రాజు అలియాస్ ప్యారీలాల్ (40)ను దావణగెరె నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి గంజాయి చాక్లెట్లు, గంజాయి ద్రావణాన్ని ఉపయోగించి చేసిన మిఠాయిలను జప్తు చేసుకున్నారు. యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఇతను విక్రయాలు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్ నుంచి వలస వచ్చి రామ్ అండ్ కో కూడలిలో కిళ్లీల దుకాణాన్ని నిర్వహిస్తున్నాడని చెప్పారు.

భూమాత ఒడిలో భువనసుందరి

దక్షిణాది వెండితెరను మెప్పించి- మెరిపించిన అలనాటి కథానాయిక డాక్టర్ బి. సరోజాదేవి సోమవారం కన్నుమూశాక.. మంగళవారం ఆమె అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. పార్థివ దేహ ఊరేగింపునకు ముందు.. బెంగళూరులోని ఆమె నివాసానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి.. ఆమె చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం. **మరిన్ని వివరాలు, చిత్రాలు.. 6లో..**

అన్నదాత.. విజయపతాక!

దేవనహళ్లి విషయంలో వెనక్కితగ్గిన సర్కారు

ఈనాడు, బెంగళూరు : రాజధాని నగర శివారు దేవనహళ్లి తాలూకా చెన్నరాయపట్టణ చుట్టుపక్కల 13 గ్రామాల పరిధిలోని 1,777 ఎకరాల భూమిలో 'ఏరోస్పేస్ పార్కు' ఏర్పాటు చేసేందుకు మూడేళ్ల కిందట అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన క్రమంలో.. మంగళవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. భూస్వాధీన ప్రక్రియను వ్యతిరేకిస్తూ నాటి నుంచి ఆందోళనలు కొనసాగిస్తున్న భూమిపుత్రులతో ప్రస్తుత సిద్ధరామయ్య సర్కారు కీలక చర్చలు నిర్వహించింది. బలవంతంగా రైతుల భూములను స్వాధీన పరచుకునేది లేదని- ఇష్టంగా ఇస్తేనే స్వీకరిస్తామని ప్రకటించడం రైతు ఉద్యమానికి లభించిన విజయం!

● ఓ వైపు అభివృద్ధి, మరోవైపు రైతు. చివరకు రైతే విజయం సాధించాడు. దశాబ్దాలుగా అమ్మలా చూసుకునే భూములు అన్యాక్రాంతం కాకూడదని పట్టుబట్టిన రైతులు దాదాపు వెయ్యి రోజులకు పైగా వీధి పోరాటం చేశారు. తొలినాళ్లలో ఓ ప్రాంతం రైతులే ఈ పోరాటంలో పాల్గొనగా క్రమంగా ఈ సమస్య రాష్ట్ర సమస్యగా మారింది. రైతు, ప్రజా సంఘాలతో పాటు కొందరు సామాజికవాదులు ఈ వేదికను పంచుకుని ఆందోళనను తీవ్రతరం చేశారు. చివరకు సర్కారు పట్టు సడలించి తమ ఆదేశాన్ని రద్దు చేసుకుంది. పారిశ్రామికాభివృద్ధి కంటే రైతు శ్రేయస్సే ముఖ్యమన్న సందేశాన్నిచ్చింది. బెంగళూరు విధానసౌధలో మంగళవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో దేవనహళ్లి-దొడ్డబళ్లాపుర మధ్య భూసేకరణ ఆదేశాన్ని రద్దు చేసే నిర్ణయం.. అతి పెద్ద తీర్మానంగా నిలిచింది. న్యాయ, చట్టపరమైన నిబంధనలను పలుమార్లు సమీక్షించి.. సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుంది.

నాటి ఆదేశాలకు తెర

అవకాశం దొరికితే పొరుగు రాష్ట్రాలు ఇట్టే అందిపుచ్చుకునే 'ఏరోస్పేస్ పార్కు' కోసం కర్ణాటక పోటీ పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చి స్థాపించేందుకు సిద్ధమైన ఏరోస్పేస్ పార్క్‌కు 2022లో అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై భూస్వాధీన ఆదేశాన్ని జారీ చేశారు. దేవనహళ్లి-దొడ్డబళ్లాపుర మధ్య కనీసం 1,777 ఎకరాల్లో ఈ పార్క్‌ను కేఐఏడీబీ ద్వారా స్థాపించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. దేవనహళ్లి పరిసరాల్లోని 13 గ్రామాలకు చెందిన భూములు స్వాధీనం చేసుకుని వాటికి మార్కెట్ ధరలు చెల్లించేందుకు మరో నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఈ సమయంలోనే దేవనహళ్లికి చెందిన రైతులు స్థానికంగా ఆందోళన వ్యక్తం చేశారు. పాళ్య, హరలూరు, పొలనహళ్లి, నల్లూరు, మల్లేపుర, నల్లపనహళ్లి, చీమచనహళ్లి, మత్తబర్లు, ముద్దేనహళ్లి, చెన్నరాయపట్టణ, ఎస్.తెల్లహళ్లి, హైదల్, గోకరె బచ్చెనహళ్లి గ్రామాల నుంచి భూముల సేకరణ కోసం సర్కారు ఆదేశాన్ని జారీ చేసింది. ఈ ఆదేశాన్ని రద్దు చేయాలని కోరుతూ దేవనహళ్లి రైతులు, జిల్లా సంఘాలు, కొందరు యువకుల సాయంతో జిల్లా కార్యాలయం వద్ద 2022 ఫిబ్రవరిలోనే ఆందోళన ప్రారంభించారు.

మంత్రులతో కలిసి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. చిత్రంలో నటుడు ప్రకాశ్‌రాజ్, రైతుసంఘ, వామపక్ష ప్రముఖులు

రైతుల వైపే సిద్ధు..

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ ఆందోళనపై కాస్త సున్నితంగానే వ్యవహరించారు. దేవనహళ్లి- దొడ్డబళ్లాపుర తాలూకా పరిసరాలు వైమానిక ఉత్పాదన యూనిట్లకు సానుకూలం. ఏమాత్రం అలసత్వంగా వ్యవహరించినా ఇతర రాష్ట్రాలకు ఈ వైమానిక పార్కు తరలిపోతుందని ముఖ్యమంత్రికి తెలుసు. అభివృద్ధి కంటే రైతు శ్రేయస్సు ముఖ్యమంత్రి భావించి మంగళవారం ఎంతో కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. 'ఇంత సుదీర్ఘంగా రైతులు పోరాటం చేయటం నేను మునుపెన్నడూ చూడలేదు. ఎంతో ఫలవంతమైన భూమిని కోల్పోయేందుకు రైతులు ఆసక్తి చూపలేదు. అలాగని భూమిలిచ్చేందుకు ముందుకొచ్చేవారిని నిరుత్సాహపరచబోయేది లేదు' అని సీఎం ప్రకటించారు. విధానసౌధలో ఈ ఆందోళనకు నాయకత్వం వహించిన వారితో తన మంత్రివర్గ సహచరులతో కలిసి సమావేశమయ్యారు. అనంతరం తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచాలంటే అభివృద్ధి పనులు ముఖ్యమని, రైతుల సమస్యలను కూడా పరిగణించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భూములిచ్చేందుకు ముందుకు వచ్చిన వారికి మార్కెట్ ధరకు మించిన పరిహారంతో పాటు బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ భూములు అందిస్తామన్నారు. వీటిని వాణిజ్య కార్యక్రమాలకు కూడా వినియోగించుకునేలా కేఐఏడీబీ చట్టాన్ని సవరిస్తామని హామీ ఇచ్చారు.

ఆచి తూచి నిర్ణయం

సిద్ధు సర్కారు అంత తేలికగా ఈ నిర్ణయం తీసుకోలేదు. రాజకీయపరమైన సవాళ్లతో పాటు అభివృద్ధిని పరిగణించటం, ఒసారి ఆదేశాలు జారీ చేసిన తర్వాత రద్దు చేసేందుకు ఏవైనా న్యాయపరమైన అడ్డంకులు వస్తాయా? అని సునిశితంగా అధ్యయనం చేసింది. గత నెలలో మొత్తం 13 గ్రామాల్లో మత్తిబర్లు, తెల్లహళ్లికి చెందిన 495 ఎకరాలను మినహాయించి 1,232 ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకుంటామని ప్రకటించింది.

ముఖ్యమంత్రితో చర్చలు ఫలవంతం కావడంతో రైతుల ఆనంద ప్రదర్శన ఇలా..

ఇందుకు ఎకరానికి రూ.3.5 కోట్లను పరిహారంగా చెల్లించాలని నిర్ణయించింది. రైతులు డబ్బు కంటే భూమి కోసమే పట్టుబట్టారు. ఈ వెయ్యి ఎకరాల్లో 350 ఎకరాలను ఇచ్చేందుకు కొందరు ముందుకు రాగా వీరి కోసం స్వాధీన ప్రక్రియను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం అఖిల భారతీయ న్యాయవాదుల సమాఖ్య (ఏఐఎల్ఏజే) కూడా ఆదేశాల రద్దు కేఐఏడీబీ చట్టంలోని 28(2), 4వ సెక్షన్ల ప్రకారం చట్టబద్ధతను కలిగి ఉందని సలహా ఇవ్వటంతో సిద్ధు సర్కారు గత ప్రభుత్వ ఆదేశాన్ని రద్దు చేసేందుకు ముందుకు వచ్చింది. సర్కారు తీసుకున్న ఈ నిర్ణయంపై విపక్షాలైన జేడీఎస్, భాజపా ఇంకా స్పందించాల్సి ఉంది.

అలుపెరగని పోరాటం..

బెంగళూరు గ్రామీణ, న్యూస్‌టుడే : దేవనహళ్లి తాలూకాకు పరిమితమైన ఈ ఆందోళన తర్వాత బెంగళూరు గ్రామీణ జిల్లాకు విస్తరించింది. ఈ సమయంలో ఆందోళనకు దిగిన రైతులపై పోలీసుల లాఠీ కూడా నాట్యమాడింది. ఈ సమయంలో కొందరు గాయాలపాలై ఆస్పత్రుల్లో చేరారు. ఆపై విధానసభ ఎన్నికలు నిర్వహించి కొత్త సర్కారు వచ్చినా దేవనహళ్లి రైతులు తమ పోరాటాన్ని సడలించలేదు. సిద్ధరామయ్య సర్కారు ఏర్పాటైన తర్వాత కేవలం ఓ జిల్లాకే పరిమితమైన ఈ పోరాటం బెంగళూరు నగర జిల్లాకు ఆపై క్రమంగా మండ్య, చిత్రదుర్గ ఇలా ఒక్కో జిల్లాకు విస్తరించింది. ఈ సమయంలో సంయుక్త హోరాట సమితి, సంయుక్త కిసాన్ మోర్చా, వాణిజ్య సంఘాలు కూడా తోడై రైతుల ఆందోళన కాస్త 'భూమి సత్యాగ్రహం'గా మారింది. ఇలా 2022 నుంచి 2025 జులై 15 వరకు 1,198 రోజుల పాటు కొనసాగిన ఈ ఆందోళన రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద రైతు పోరాటంగా నిలిచింది. ఈ సత్యాగ్రహ నాయకులు రెండు ప్రభుత్వాలతో 220సార్లు చర్చలు జరిపారు. కేంద్ర ప్రభుత్వ రైతు చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన రైతుల పోరాటానికి ఏమాత్రం తీసిపోని విధంగా భూమి సత్యాగ్రహం కొనసాగింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు బళ్లారి జిల్లా కుడతిని గ్రామంలో మెరుగైన భూపరిహారం కోసం చేట్టిన 900రోజుల ఆందోళనే సుదీర్ఘ పోరాటం కాగా ఈ రికార్డును భూమి సత్యాగ్రహం అధిగమించింది.

భారీగా ఐపీఎస్‌ల బదిలీ

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న 34 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులు.. వారికి కేటాయించిన శాఖలు ఇలా ఉన్నాయి. అక్షయ్ మచీంద్ర (డీసీపీ, కేంద్ర విభాగం), అజయ్ హిలోరి (జాయింటు పోలీసు కమిషనర్, నేర విభాగం), పరశురామ్ (డీసీపీ, వైట్‌ఫీల్డ్), కార్తిక్ రెడ్డి (జాయింటు పోలీసు కమిషనర్, ట్రాఫిక్), అనూప్ శెట్టి (డీసీపీ, ట్రాఫిక్ పశ్చిమ విభాగం), శివప్రకాశ్ దేవరాజ్ (ఎస్పీ, లోకాయుక్త), జయప్రకాశ్ (డీసీపీ, ఉత్తర ట్రాఫిక్ విభాగం), ఎం.నారాయణ్ (డీసీపీ, ఎలక్ట్రానిక్ సిటీ). అనిత బి.హద్దణ్ణనవర్ (డీసీపీ, ఆగ్నేయ విభాగం), సైదులు అడావత్ (ఎస్పీ, సీఐడీ), బాబాసాబ్ న్యామేగౌడ (డీసీపీ, ఉత్తర విభాగం), నాగేశ్ (డీసీపీ, వాయువ్య విభాగం), శ్రీహరిబాబు (డీసీపీ, సీసీబీ), సౌమ్యలత (డీసీపీ, సీఏఆర్ ప్రధాన కార్యాలయం), ఎంఎన్ అనుచేత్ (డీజీపీ, నియామక విభాగం), శాంతరాజు, (ఎస్పీ, నిఘా విభాగం), సిరిగౌరి (ఎస్పీ, రాష్ట్ర నేర రికార్డుల విభాగం), సుమన్ పన్నేకర్ (డీసీపీ, ఇంటెలిజెన్స్), సిమి మరియా జార్జ్ (డీసీపీ, దక్షిణ ట్రాఫిక్ విభాగం), వై.అమరనాథ్ (కమాండెంట్, కేఎస్ఆర్పీ మొదటి బెటాలియన్), ఎం.గోపాల్ (జాయింట్ డైరెక్టర్, ఫోరెన్సిక్ ప్రయోగశాల) వీరంతా బెంగళూరు కేంద్రంగా పని చేయనున్నారు. వర్తికా కటియార్ (ఐజీపీ, బళ్లారి వలయం), యదోద వట్టిగూడి (ఎస్పీ, హావేరి), గుంజన్ ఆర్య (ఎస్పీ, ధార్వాడ), సిద్ధార్థ గోయల్ (ఎస్పీ, బాగలకోటె), రోహన్ జగదీశ్ (ఎస్పీ, గదగ), శివాంశు రజపూత (ఎస్పీ, కేజీఎఫ్), జితేంద్రకుమార్ (డీసీపీ, శాంతిభద్రతల విభాగం, మంగళూరు), ఎంఎన్ దీపన్ (ఎస్పీ, ఉత్తర కన్నడ), ఎస్.జాహ్నవి (ఎస్పీ, విజయనగర).

ఇక.. ఆటో ఛార్జీల మోత

జయనగర, న్యూస్‌టుడే : ఆగస్టు ఒకటి నుంచి బెంగళూరులో ఆటో ఛార్జీలు పెరగనున్నాయి. ఇప్పటి వరకు కనీస ప్రయాణ ధర రూ.30 నుంచి రూ.36కు చేరుకోనుంది. ప్రతి కి.మీ.కి రూ.15గా ఉన్న ధర రూ.18 కానుంది. మొదటి ఐదు నిమిషాల అనంతరం వెయిటింగ్ ఛార్జీ ప్రతి 15 నిమిషాలకు రూ.10 చొప్పున పెరగనుంది. ప్రయాణికులకు లగేజ్ 20 కిలోల వరకు ఉచితం. అనంతరం ప్రతి 20 కిలోలకు రూ.10 చొప్పున, గరిష్ఠంగా 50 కిలోలు మాత్రమే తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఈ ధరలు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 వరకు మాత్రమే వర్తిస్తాయి. మిగిలిన సమయంలో మీటరుపై ఒకటిన్నర, రెండు రెట్లు వసూలు చేసుకునేందుకు రవాణాశాఖ ఇప్పటికే అనుమతులు జారీ చేసింది. ప్రభుత్వం సూచించిన ధరల కన్నా ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ అధికారులు హెచ్చరించారు.

చిన్నస్వామిపై నివేదిక తిరస్కరించిన హైకోర్టు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని చిన్నస్వామి క్రికెట్ మైదానం వెలుపల జూన్ 4న సంభవించిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నివేదికను ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. సీల్డు కవర్‌లో అందించిన నివేదికను జస్టిస్ వి.కామేశ్వరరావు, జస్టిస్ సీఎం జోషి నేతృత్వంలోని పీఠం పరిశీలించింది. ఘటనకు మొత్తం పోలీసులదే తప్పు అంటూ నివేదిక రూపొందించినట్లు ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఆ నివేదిక కర్ణాటక రాష్ట్ర క్రికెట్, ఆర్‌సీబీ, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్లతో పంచుకోవాలని ప్రభుత్వానికి ధర్మాసనం సూచించింది. నివేదికను వారితో పంచుకోవడం ద్వారా దర్యాప్తు, విచారణపై ఎటువంటి ప్రభావం పడదని ధర్మాసనం పేర్కొంది.

రక్తం రుచిచూసిన మాంసం ముక్క

బెళగావి, న్యూస్‌టుడే : యరగట్టి పట్టణ శివార్లలో జరిగిన వివాహ వేడుకలు విషాదాన్ని నింపాయి. వివాహం చేసుకున్న అభిషేక్ కొప్పద్ అనే వ్యక్తి మంగళవారం తన ఫాంహౌస్ ఆవరణలో మాంసాహార విందు ఏర్పాటు చేశారు. ఆ విందుకు వచ్చిన వినోద్ మాలశెట్టి (30) తనకు వడ్డించిన బిర్యానీలో మాంసం ముక్కలు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. వడ్డిస్తున్న విఠల్ హరుగోపాల్‌కు కోపం వచ్చింది. చివరికి విఠల్ కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే వినోద్ మరణించాడని వైద్యులు తెలిపారు. యరగట్టి ఠాణా పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

మాదకద్రవ్యాల ముఠా ఆటకట్టు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ఆఫ్రికన్ ఖండానికి చెందిన ఓ చిరుదేశ వాసులు ఖైట్ (45), కోఫీ (44) అనే వ్యక్తులతో పాటు కేరళ నివాసి రాహుల్‌ను బెంగళూరు నగర పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.70 కోట్ల విలువ చేసే హైడ్రో గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ విలేకర్లకు వివరించారు. కోరమంగల ఎన్‌జీవీ గేట్ సమీపాన మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి నిందితులను అరెస్టు చేశారు. రాహుల్ కేరళ నుంచి వచ్చి నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో పీజీ కోర్సు చేస్తున్నట్లు గుర్తించారు. ఎక్కువ నగదు సంపాదించాలన్న ఆలోచనతో ఇలా మాదక ద్రవ్య విక్రయాలకు దిగినట్లు పోలీసులు చెప్పారు.

నకిలీపత్రాలతో మహా మోసం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నకిలీ ఆధార్ కార్డులు, ఆర్టీసీ ఎంఆర్ పత్రాలు, నకిలీ స్టాంపులను సృష్టించి న్యాయస్థానాల్లో నిందితులకు జామీను ఇప్పిస్తున్న ఎనిమిది మంది నిందితులను హలసూరుగేట్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి 47 నకిలీ ఆధార్‌కార్డులు, 122 వివిధ రకాల పత్రాలు, నకిలీ స్టాంపులు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ వెల్లడించారు. ఆయన మంగళవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. విజయనగర జిల్లా హువిన హడగలి నివాసి రఫీ (35), యలహంక సింగనహళ్లికి చెందిన ప్రవీణ్ కుమార్(32), తిపటూరు అభిషేక్ (33), ఆనేకల్ గోవిందనాయక్(37), మాగడి దొరెరాజు(32), బీటీఎం లేఔట్ అబీద్‌వాసీం (48), యశ్వంతపుర నివాసి అహ్మద్ జుబేర (23), తావరెకెరె గోవిందరాజు(32) అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు వివరించారు. నకిలీ పత్రాలను న్యాయస్థానానికి అందించి, జామీనుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై నాలుగో ఏసీజేఎం న్యాయస్థానం శిరస్తేదార్ సెల్వరాజ్ హలసూరు గేట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేసి ఈ ముఠాను కటకటాల వెనక్కినెట్టారు.

స్వాధీనపరచుకున్న నకిలీ పత్రాలను చూపిస్తున్న పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో సిద్ధరామయ్య, శివకుమార్

సామాజిక న్యాయానికి పెద్ద పీట

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : కర్ణాటకలో సామాజిక న్యాయం అనేది కేవలం ప్రకటనకే పరిమితం కాకుండా దాన్ని ఆచరణలోకి తీసుకువచ్చామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. బెంగళూరులో మంగళవారం రాత్రి నిర్వహించిన ఏఐసీసీ ఓబీసీ జాతీయ స్థాయి సలహా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. బసవణ్ణ, నాల్వడి కృష్ణరాజ ఒడెయరు, దేవరాజ్ అరసులను ఆదర్శంగా తీసుకుని పాలనను అందిస్తున్నామని చెప్పారు. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ అనేది కేవలం పదవుల కోసం కొనసాగే పోరాటం కాదని, వారి గౌరవం, ఘనత, అధికారాల కోసమేనని చెప్పారు. శతాబ్దాలుగా మౌనంగా అవమానాలు, వేదనను అనుభవించిన వారికి మద్దతుగా ప్రభుత్వం నిలుస్తుందని చెప్పారు. అన్ని కులాలు, ధర్మాల వారికి కర్ణాటకలోనే సమన్యాయం లభిస్తుందని వివరించారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణ స్వామి, తెలంగాణ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సభను బుధవారం ఉదయం 10 గంటల నుంచి కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.

మనుషులంటేనే భయం

రష్యన్ మహిళ ఆవేదన

కార్వార, న్యూస్‌టుడే : నాకు ప్రజలంటేనే చాలా భయం. వన్య ప్రాణులంటే అసలు భయం లేదని గోకర్ణ సమీపంలోని రామతీర్థ అడవిలోని ఒక గుహలో దొరికిపోయిన రష్యా మహిళ నీనా కుటినా ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు దారితీసిన కారణాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదని అధికారులు తెలిపారు. వ్యాపారం చేసుకునేందుకు 2016 అక్టోబరులో ఆమె భారత్‌కు వచ్చారు. వీసా 2017 ఏప్రిల్ 17న ముగిసింది. దీంతో ఆమె నేపాల్‌కు వెళ్లి, మళ్లీ కొద్ది రోజుల అనంతరం భారత్‌కు వచ్చింది. గోవాలో పలు సంవత్సరాలు ఉన్న ఆమె రెండు నెలల కిందటే రామతీర్థ అడవికి చేరుకుందని పోలీసులు గుర్తించారు. ఆమెను, ఆమె కుమార్తెలను కూడ్లు సమీపంలోని శంకర ప్రసాద్ ఫౌండేషన్ నిర్వహణలో ఉన్న యోగరత్న సరస్వతి స్వామీజీ ఆశ్రమంలో ఉంచామని పోలీసులు తెలిపారు. ఇక్కడి నుంచే వారిని రష్యాకు పంపించాలని బెంగళూరులోని ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు ఆదేశాలు జారీ చేసిందని అధికారులు తెలిపారు.

రష్యన్ మహిళ కుటుంబం (పాతచిత్రం)

పంచమసాలి పీఠానికి తాళం

బాగలకోటె, న్యూస్‌టుడే : హునగుంద తాలూకా కూడలసంగమలోని పంచమసాలి పీఠానికి తాళాలు పడ్డాయి. పీఠాధిపతి జయ మృత్యుంజయస్వామి రాజకీయాలు మాట్లాడుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతలు విజయానంద కాశప్పనవర్, లక్ష్మీ హెబ్బాళ్కర్ (కాంగ్రెస్) ఆరోపించడం తెలిసిందే. వారికి ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ (భాజపా బహిష్కృత) మద్దతు పలికారు. పంచమసాలి నేతలు, కాంగ్రెస్ మద్దతుదారులు అందరూ వెళ్లి మఠానికి తాళం వేసి వచ్చారు. మఠాధిపతి సూచనలతో తాళాలు పగలగొట్టిన ఆరోపణలపై ఐదుగురిపై హునగుంద ఠాణాలో కేసు నమోదైంది. తాను మఠంలో లేని సమయంలో ఇలా తాళాలు వేయడం దారుణమని మఠాధిపతి ఆక్రోశించారు. హునగుందకు వెళితే అక్కడి భక్తుల నివాసంలో తాను ఉంటానని చెప్పారు.

స్మార్ట్ మీటర్లు ఉపయోగకరమేనా?

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : కొత్తగా విద్యుత్తు మీటర్లు తీసుకుంటున్న వారికే స్మార్ట్ మీటర్లను అందిస్తున్నామని బెస్కాం స్పష్టం చేసింది. స్మార్ట్ మీటర్లను తప్పనిసరి చేస్తున్నారని, అధిక ధర చెల్లించవలసి వస్తుందని సీనియరు న్యాయవాది లక్ష్మీ అయ్యంగార్ వాదించారు. ఈ మీటర్లకు కర్ణాటకలో ఒక ధర, రాజస్థాన్‌లో మరో ధర ఉందని తెలిపారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి వాదనలు వినిపించారు. కర్ణాటక అవసరాలకు తగిన విధంగా ఆ కంపెనీ స్మార్ట్ మీటర్లను తయారు చేస్తోందని వివరించారు. ఎటువంటి అదనపు ఛార్జీలను బెస్కాం వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. వాదనలు ఆలకించిన జస్టిస్ ఎం.నాగప్రసన్న తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

రామనగరలో నిందితుడిపై కాల్పులు

కార్వార, న్యూస్‌టుడే : యల్లాపుర సమీపంలోని రామనగరలో ఎస్సైపై దాడి, మరో 15కు పైగా కేసులను ఎదుర్కొంటున్న ప్రవీణ్ సుధీర్ (34) అనే నిందితుడిపై పోలీసులు మంగళవారం కాల్పులు జరిపి అరెస్టు చేశారు. అతన్ని పట్టుకునేందుకు వెళ్లిన సమయంలో ముగ్గురు కానిస్టేబుళ్లు, మరో ఎస్సైను గాయపరిచాడు. కాళ్లపైకి కాల్చడంతో కిందపడిన నిందితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

అభిమన్యుడే మైసూరు రథసారథి!

మైసూరు, న్యూస్‌టుడే: మైసూరు దసరా వేడుకల్లో జంబూ సవారీకి ఈసారి కూడా అభిమన్యు (59) అనే ఏనుగే నేతృత్వం వహించనుంది. జంబూ సవారీలో పాల్గొనే ఏనుగుల ఎంపిక ప్రక్రియను ఆరు శిబిరాల నుంచి ఎంపిక చేస్తున్నామని డీఎస్ఎఫ్ ప్రభుగౌడ తెలిపారు. ఇప్పటికే దుబారె, మత్తిగోడు, బళ్లె శిబిరాల్లో ఏనుగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. మొదటి దశలో పాతిక ఏనుగులకు పరీక్షలు చేసి, వాటి జాబితాను ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. తుది దశలో వాటి సంఖ్యను తగ్గించుకుంటూ వెళతామని వివరించారు.

16 జిల్లాల్లో వాన జోరు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బెంగళూరుతో కలిపి 16 జిల్లాల్లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఎల్లో అలర్ట్ కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. సోమవారం నుంచే ఆకాశం మేఘావృతమై ఉండగా.. మంగళవారం రాజధాని నగరంలో కొన్ని చోట్ల జల్లులు కురిశాయి. ఉడుపి, దక్షిణ కన్నడ, శివమొగ్గ, కొడగు, మైసూరు, శివమొగ్గ, చిక్కమగళూరు, చిత్రదుర్గ, ధార్వాడ, గదగ, కొప్పళ, బెళగావి, విజయపుర, కోలారు, బెంగళూరు, చిక్కబళ్లాపుర జిల్లాల్లో వర్షాలు కురువనున్నాయి. నేడు (బుధ) ఉడుపి, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఆరంజ్ అలర్ట్ ఉంటుంది. శుక్రవారం ఈ రెండు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో బంట్వాళ, ఉళ్లాల తాలూకాల్లోని అన్ని విద్యా సంస్థలకు మంగళవారం సెలవు ప్రకటించారు.

వ్యాక్సిన్‌తో ముప్పేమీలేదు: పాటిల్

బెంగళూరు (జయనగర): కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న వారే మరణిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని వైద్య విద్య మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ ఖండించారు. నిమ్హాన్స్, జయదేవ ఆసుపత్రుల వైద్యులు, నిపుణుల సమితి ఇచ్చిన నివేదికను వికాససౌధలో ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావుతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. ఆరోగ్య, జీవనశైలి మార్పులతోనే గుండెపోటు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. మహమ్మారి అనంతరం పలువురు తమ జీవనశైలిలో మార్పులు చేసుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఇంటి నుంచే పని చేయడంతో ఆహార విధానాల్లోనూ మార్పులు వచ్చాయన్నారు. ఛాతీలో నొప్పితో ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో జయదేవలో చికిత్సకు చేరిన 559 మందిలో పాతిక మంది మాత్రమే చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. మరణించిన వారందరికీ ముందస్తుగా హృద్రోగ సమస్యలు ఉన్నాయని వివరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

గనినాడు.. కాంగ్రెస్‌కు కంచుకోట

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత, కల్లుకంభ పంపాపతి, మంజునాథగౌడ, తదితరులు

ఊరేగింపుగా వస్తున్న యువ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజునాథ గౌడ, సభ్యులు

భాజపావి కక్ష సాధింపు రాజకీయాలు: మంజునాథగౌడ

బళ్లారి, న్యూస్‌టుడే: చారిత్రాత్మక బళ్లారి జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట.. ఇక్కడ భాజపా గెలుపొందడానికి ప్రయత్నాలు చేసినా ప్రయోజనం శూన్యమని యువ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.ఎస్.మంజునాథ గౌడ స్పష్టం చేశారు. స్థానిక డా.జోళదరాశి దొడ్డన గౌడ రంగమందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా యువ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పార్టీ అభ్యర్థులను ఓటర్లు దీవిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఈ క్షేత్రం నుంచి పోటీ చేసి గెలుపొందారని తెలిపారు. గనుల అక్రమ తవ్వకాలతో భాజపాకు అనుకూల వాతావరణం వచ్చినా.. అనంతరం 2023లో అసెంబ్లీ, 2024లో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మంచి బలం ఉందని నిరూపించారని తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ నేతృత్వంలో ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను పూర్తిగా అమలు చేశారని గుర్తుచేశారు. రెండేళ్లలో గ్యారంటీ పథకాలకు ప్రభుత్వం రూ.82,787 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. ఈ పథకాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడ్డాయి. బళ్లారి జిల్లాలో 97.05 శాతం మంది గ్యారంటీల ప్రయోజనం పొందారని పేర్కొన్నారు. శక్తి పథకానికి రూ.11,213 కోట్లు, గృహలక్ష్మీ పథకానికి రూ.44,376 కోట్లు అందుకుని, రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి చెందుతుంటే భాజపా నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వాల్మీకి అభివృద్ధి మండలిలో ఎలాంటి అవినీతి జరగలేదని మాజీ మంత్రి బి.నాగేంద్రకు సిట్ అధికారులు క్లీన్ చిట్ ఇచ్చారన్నారు. ఈడీ అధికారుల వద్ద ఎలాంటి ఆధారాలు లేకున్నా ఛార్జిషీట్ దాఖలు చేశారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, గణేశ్, నారా భరత్‌రెడ్డి, శ్రీనివాసులు, లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ నివాసాలపై దాడి చేయడం కక్ష సాధింపేనన్నారు. మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డిపై గనుల అక్రమ తవ్వకాల ఆరోపణలు వచ్చినా పార్టీలోకి చేర్చుకున్న నేతలకు అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ప్రతిపక్ష నేతల్లో 98 శాతం మందిపై దాడి చేయించారన్నారు. వారు భాజపాలో చేరితే కేసులు ఎత్తివేస్తున్నారని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. మేయర్ ముల్లంగి నందీశ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు అలివేలు సురేశ్, ముండరగి నాగరాజు, పార్టీ సీనియర్ నేత కల్లుకంబ పంపాపతి, విష్ణువర్ధన్ యువ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చిన్ని కృష్ణ, సభ్యులు తిమ్మపుర్, హుమాయూన్‌ఖాన్, మారెణ్ణ, రవికుమార్, శివరాజ్ హగ్డె పాల్గొన్నారు.

సిగందూరు 'వంతెన' చుట్టూ విమర్శల వెల్లువ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన సిగందూరు వంతెన ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించకుండానే ప్రారంభించి తప్పుడు సంస్కృతికి కేంద్ర ప్రభుత్వం తెరతీసిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. మీ పార్టీ మంత్రులు, నేతలకు దీనిపై అవగాహన కల్పించాలని సూచిస్తూ ప్రధాని మోదీకి ఆయన మంగళవారం లేఖ రాశారు. ముఖ్యమంత్రి ఆరోపణలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఖండించారు. ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కేంద్ర మంత్రి గడ్కరీ, ఎంపీ బీవై రాఘవేంద్ర కార్యాలయాల నుంచి ఆహ్వానాన్ని పంపించామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి పీఠాన్ని కాపాడుకునే హడావిడిలో మైసూరు, హాసన, బెంగళూరు మధ్య వరస ప్రయాణాలు చేస్తూ ఈ ఆహ్వానాన్ని చివరి వరకు ఆయన పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. చివరి క్షణంలో ఆహ్వానాన్ని చూసుకుని, తనను చివరలో ఆహ్వానించారని ఆరోపించడం సిద్ధరామయ్యకే చెల్లిందని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రగతికి కొన్ని పట్టువిడుపులు ఉండాలిగాని.. ఇలా పట్టుబట్టి కూర్చోవడం తగదని తప్పుబట్టారు.

బోధనలో మార్పులు అనివార్యం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత, కల్లుకంభ పంపాపతి, మంజునాథగౌడ, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ సమస్యలను పరిష్కరించడంలో అందుబాటులో ఉన్న ఏఐని గణిత సాధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం ముఖ్యమని వీటీయూ ఉపకులపతి మునిరాజు పేర్కొన్నారు. బళ్లారి రావ్ బహదూర్ వై.మహాబలేశ్వరప్ప ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ పరిశోధనలో అడ్వాన్స్‌డ్ గణిత పద్ధతులపై ఏర్పాటు చేసిన కార్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అధ్యాపకులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధన చేయాలన్నారు. అప్పుడే విద్యార్థులు చదువుపై మక్కువ పెంచుకుంటారన్నారు. నేటికీ గణితం అంటే భయపడుతున్నారు. విద్యార్థుల్లో భయాన్ని పోయే విధంగా బోధించాలన్నారు. బెంగళూరు కళాశాలకు చెందిన ఆచార్యుడు డా.అరులాలన్ రాజన్, శివమొగ్గ కువెంపు విశ్వవిద్యాలయం ఆచార్యుడు డా.బి.జె.గిరీశ, బళ్లారి వీఎస్కేయూ ఆచార్యుడు డా.పద్మనాభరెడ్డి, మహారాష్ట్ర కొల్హాపుర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రధాన ఆచార్యుడు డా.ఐశ్వర్య గణితం, పరిశోధనలపై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. కళాశాల అధ్యక్షుడు జానెకుంటె బసవరాజు, వి.వి.సంఘం కార్యదర్శి డా.అరవింద్ పాటిల్, ప్రధాన ఆచార్యుడు హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు

100 టీఎంసీలకు చేరువలో ఆలమట్టి

రాయచూరు, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటకలోని అతి పెద్ద జలాశయం ఆలమట్టిలో నీటి మట్టం వంద టీఎంసీల చేరువలో (మొత్తం సామర్థ్యం 123.081 టీఎంసీలు) ఉంది. మరో 25.943 టీఎంసీల వరద ప్రవాహం చేరితే నిండిపోతుంది. మంగళవారం ఉదయానికి 97.138 శతకోటి ఘనపుటడుగుల నీటి మట్టం నమోదైంది. 33.313 టీఎంసీల నీటి మట్టం కలిగిన నారాయణపురలో 30.001 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వ ఉంది. ఆలమట్టిలోకి 42,577 క్యూసెక్కులు వరద నీరు పారుతుంటే, నదికి పాతిక వేల క్యూసెక్కులను వదులుతున్నారు. గడిచిన రోజు మట్టాన్ని పరిశీలిస్తే ఇన్‌ఫ్లో తగ్గింది. అవుట్‌ఫ్లోను ఐదువేల క్యూసెక్కులకు పెంచారు. నారాయణపురలో ఇన్‌ఫ్లో 5వేల క్యూసెక్కులకు పుంజుకుంది. అవుట్‌ఫ్లో స్థిరంగా ఉంది.

కాంగ్రెస్ నాయకుడిపై వేటు

కలబురగి, న్యూస్‌టుడే : మహారాష్ట్రలో మాదక ద్రవ్యాలను తరలించి విక్రయిస్తూ దొరికిపోయిన కలబురగి దక్షిణ నియోజవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగరాజ్ కణ్ణిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు జగదేవ గుత్తేదార కాళగి ఆదేశాలు జారీ చేశారు. ఆయన పదవితో పాటు, కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేశామని ఆయన మంగళవారం ఇక్కడ వెల్లడించారు.

గృహ ఆరోగ్య పథకం.. పేదలకు వరం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి జీవితంలో ఆరోగ్యం చాలా ముఖ్యమైంది. ఎంతటి వారైనా ఆరోగ్యంగా లేకుంటే పేదవారే.. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మేయర్ ముల్లంగి నందీశ్ పేర్కొన్నారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, జిల్లా నిఘా విభాగం, జిల్లా అంటువ్యాధుల నివారణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గృహ ఆరోగ్య పథకాన్ని మేయర్ ప్రారంభించి మాట్లాడారు. మన జీవితాల్లో ఆరోగ్యం ఒక గొప్ప వరం. ప్రభుత్వం గృహ ఆరోగ్య పథకం అమలు చేసింది. ఇది పేద ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ ఆరోగ్య పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా, తాలూకా, గ్రామస్థాయిలో అధికారులు శ్రమించాలన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ పథకాన్ని అమలు చేసిందన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ తోలు పరిశ్రమల అభివృద్ధి మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజు మాట్లాడుతూ ఈ పథకం మొదట కోలారు జిల్లాలో ప్రారంభించిన సందర్భంలో పలు సమస్యలు వచ్చాయని తెలిపారు. వాటిని సరిచేసినట్లు చెప్పారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డా.యల్లా రమేష్‌బాబు మాట్లాడుతూ అంటువ్యాధులతో పాటు ఇతర వ్యాధులు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయన్నారు. ప్రైవేటు ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన చికిత్సకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. గృహ ఆరోగ్య పథకం జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. 30 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దనే పరీక్షలు నిర్వహించి, ఔషధాలను అందజేస్తున్నట్లు చెప్పారు. 30 ఏళ్లు పైబడిన వారికి మధుమేహం, అధిక రక్తపోటు నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం గోడపత్రాలను విడుదల చేశారు. సదస్సుకు ఉప మేయర్ డి.సుకం, అధికారులు హనుమంతప్ప, మరియంబీ, వీరేంద్రకుమార్, అధికారులు పాల్గొన్నారు.

హాజరైన వైద్యులు, సాంకేతిక నిపుణులు, సిబ్బంది

పరిశోధనలపై దృష్టి పెట్టాలి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపకులపతి మునిరాజు, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: భద్రత, పర్యావరణం, అత్యున్నత ప్రమాణాలను కొనసాగిస్తూ నైపుణ్యాలను పెంపొందించడానికి నిరంతరం పరిశోధన చేస్తున్నట్లు గుల్బర్గా విశ్వవిద్యాలయం భౌతికశాస్త్రం విభాగం విశ్రాంత ఆచార్యుడు ఎం.టి.లగారె పేర్కొన్నారు. బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్రం అధ్యయన విభాగం, అంతర్ విశ్వవిద్యాలయాలు, వేగవర్ధక కేంద్రం (దిల్లీ) సంయుక్త ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ సభాభవనంలో ఏర్పాటు చేసిన ఐయూఏసీ పరిచయ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐయూఏసీ పెల్లెట్రాన్ యాక్సిలరేటర్ ప్రయోగశాల 1991 నుంచి పనిచేస్తోందని తెలిపారు. వేగవర్ధక భౌతికశాస్త్రం అనేది కణాల రూపకల్పన నిర్మాణం, ఆపరేషన్‌పై దృష్టి సారించిన భౌతికశాస్త్రంలో ఒక ప్రత్యేక రంగమైతే అణు భౌతికశాస్త్రంలో పరమాణ కేంద్రకాలను కలిపి ఉంచే ప్రాథమిక శక్తులు, రేడియోధార్మిక క్షయం, విచ్ఛిత్తి, కలయిక వంటి వాటి ద్వారా జరిగే ప్రతిచర్యల సమాహారమన్నారు. వీటిపై మరింత అధ్యయనం చేయడానికి ఐయూఏసీ ఒక వేదిక అన్నారు. బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. శాస్త్ర రంగం భౌతికశాస్త్రంపై ఆధారపడి ఉన్నాయన్నారు. కల్యాణ కర్ణాటకలో సుమారు రూ.15కోట్ల వ్యయంతో విశ్వవిద్యాలయంలో సుసంపన్నమైన పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. యువ పరిశోధకులు ఐయూఏసీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త దిల్లీ ఐయూఏసీ కేంద్రం శాస్త్రవేత్త డా.పౌరన సింగ్, డా.రాజీవ్ మోహ్తా మాట్లాడుతూ విద్యార్థులు కేవలం నాలుగు గోడల మధ్య చదువులకే పరిమితం కాకుండా పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కేంద్రంలో 400 అనుబంధ సంస్థల్లో 1200 మంది విద్యార్థులు పరిశోధన చేస్తున్నారన్నారు. భౌతికశాస్త్రం విభాగం ఆచార్యులు జ్ఞానప్రకాశ, రిజిస్ట్రార్ ఎస్.ఎం.సాలి, తిప్పేరుద్రప్ప, డా.కొట్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోండి

జాతాను ప్రారంభిస్తున్న ఎంపీ ఇ.తుకారామ్, చిత్రంలో మేయర్ ముల్లంగి నందీశ్, డీసీ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎస్పీ డా.శోభారాణి, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం సామాన్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే మా లక్ష్యం. ప్రధాన మంత్రి జనజాతి ఉన్నత గ్రామ్ అభియాన కింద జులై 15 నుంచి 30 వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో 'ధర్తి అబా జన భాగి దారి' అభియాన్ నిర్వహిస్తున్నట్లు లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ పేర్కొన్నారు. గిరిజన వర్గాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రధాన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, గిరిజన సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం డీసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ధర్తి అబా జనభాగి దారి అభియాన్‌ను ఎంపీ ప్రారంభించి మాట్లాడారు. దేశంలో గిరిజన తెగలు ఎక్కువగా ఉన్న 26 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలు, రాష్ట్రంలోని 28 జిల్లాలు, 1,089 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీటిలో బళ్లారి జిల్లాలోని 5 తాలూకాల నుంచి 59 గ్రామాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 17 శాఖల సహకారంతో జిల్లాలో 59 గ్రామాల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి రూ.4 వేల కోట్లతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సి ఉందన్నారు. మేయర్ ముల్లంగి నందీశ్, జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఎస్పీ డా.శోభారాణి, అధికారి రాఘవేంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.

అభిమానసంద్రం.. కన్నీటిమయం

భౌతికకాయంతో ఇంటి నుంచి కదలిన వాహనం

మల్లేశ్వరం, రామనగర, న్యూస్‌టుడే : అపురూప సౌందర్యరాశిగా.. వెండితెర వేల్పుగా వెలుగొందిన అలనాటి కథానాయిక డాక్టర్ బి.సరోజాదేవి (87)కి అభిమానులు కడసారి.. కన్నీటి వీడ్కోలు పలికారు. వయోసహజ అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ సోమవారం తుదిశ్వాస విడిచిన ఆమె భౌతికకాయానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం ఉదయం నివాళి అర్పించారు. ఆమె నివాసం ఉన్న మల్లేశ్వరం 11వ అడ్డరోడ్డుకు 'సరోజా దేవి' పేరు పెడతామని ఆయన ప్రకటించారు. అభినయ సరస్వతికి దక్షిణాదిన అన్ని భాషల్లో అభిమానులు ఉన్నారని గుర్తు చేశారు. లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు దక్కించుకున్న భారతదేశపు మొదటి నటి ఆమేనని కీర్తించారు. ప్రభుత్వం తరపున అన్ని గౌరవ మర్యాదలతో అంత్యక్రియలకు చేసిన ఏర్పాట్లను ప్రస్తావించారు.

అప్పటి వరకు బాగానే ఉన్నారు

ఆమె నిత్యం ఉదయం లేచి దినపత్రిక చదివేవారు. స్నానం అనంతరం పూజ చేసి, అల్పాహారాన్ని తీసుకునేవారు. ఆ తర్వాత టీవీ చూసేవారని ఆమె దినచర్యలను మేనేజరు విజయ్ కుమార్ వివరించారు. సోమవారం ఉదయం తనకు అలసట ఎక్కువైందని చెబుతూ.. స్పృహ కోల్పోతున్న ఆమెను మల్లేశ్వరంలోని మణిపాల్ ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి కన్నుమూశారని చెప్పారు. కుటుంబ సభ్యుల సూచనల మేరకు తండ్రి సమాధి పక్కనే అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఆమె రాజకీయాల్లోకి వచ్చి ఉంటే తమిళనాడుకు ముఖ్యమంత్రి అయి ఉండేవారని.. కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ పేర్కొన్నారు.

దశవారలోని వ్యవసాయ క్షేత్రంలో భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న డీకే శివకుమార్

అంత్యక్రియల ప్రక్రియను వీక్షిస్తున్న శివకుమార్, చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖులు

స్మరించుకున్న సీనియర్లు..

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : సినిమాల్లో కథానాయకిగా దూసుకుపోతున్న సమయంలో ఆదాయ పన్ను శాఖ అధికారుల నుంచి ఆమెకు నోటీసులు జారీ అయ్యాయి. ఆ సమయంలో రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని కోరుకుంటున్న ఎస్ఎం కృష్ణతో వివాహం చేయాలని కుటుంబ సభ్యులు భావించారు. మాజీ మంత్రి హెచ్ విశ్వనాథ్ తన 'హళ్లి హక్కియ హాడు' పుస్తకంలో సరోజాదేవి- కృష్ణ సాన్నిహిత్యం.. వివాహం వరకువచ్చి ఆగిపోయిందని రాశారు. ఆ అంశాన్ని కృష్ణ, సరోజాదేవి ఇద్దరూ నిరాకరించలేదు. చివరి క్షణంలో మెకానికల్ ఇంజినీరు శ్రీహర్షతో ఆమెకు వివాహమైంది. వివాహమైన అనంతరం సినిమాలు వద్దని, ఇంట్లోనే ఉండాలని తల్లి రుద్రమ్మ సూచించారు. ఆమెను నటించాలని భర్త శ్రీహర్ష ప్రోత్సహించారు. భర్త 1985లో అనారోగ్యం పాలవడంతో ఆమె కుంగిపోయారు. అనంతరం ఏడాదికి భర్త కన్నుమూయగా, పూర్తిగా నిరాశకు గురయ్యారు. నెమ్మదిగా కోలుకుని, మళ్లీ నటన, వివిధ సమితులకు అధ్యక్షురాలిగా సేవలు అందించారు. తన సొంత ఊరు దశవారలో పాఠశాల నిర్మాణం, సమాజ సేవకు పెద్ద పీట వేశారు. తన జీవితం మొత్తం చిత్ర పరిశ్రమకే అంకితం చేశారు.

బెంగళూరులో కడసారి నివాళి అర్పించేందుకు వచ్చిన అభిమానులు

కాబోయే ప్రధాని గడ్కరీ
ఎమ్మెల్యే గోపాలకృష్ణ జోస్యం

శివమొగ్గ, న్యూస్‌టుడే : కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ త్వరలో ప్రధాని పదవి అందుకుంటారని సాగర ఎమ్మెల్యే బేళూరు గోపాలకృష్ణ జోస్యం చెప్పారు. పార్టీలో ఏ నాయకుడైనా 75 ఏళ్లు నిండితే ఎమ్మెల్యే, ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వకూడదని, వారికి ఉన్న పదవులు వీడాలని ఆర్ఎస్ఎస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీని ఉద్దేశించే అని పేర్కొన్నారు. నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న నితిన్ గడ్కరీకే తదుపరి ప్రధానిగా అవకాశం లభిస్తుందని తెలిపారు. సిగందూరుకు చేరుకునేందుకు శరావతి బ్యాక్ వాటర్‌పై నిర్మించిన కేబుల్ వంతెన ప్రారంభోత్సవానికి తనకు, ఆలయం ధర్మదర్శి రామప్పకు ఆహ్వానం అందలేదన్నారు. ప్రభుత్వం తరపున ప్రారంభోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి సతీశ్ జార్కిహొళి సాగర నుంచి వెనుదిరిగి వెళ్లారని గుర్తు చేశారు. కళసవళ్లి గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి స్థానికులను ఆహ్వానించిన భాజపా నాయకులు అధికార పార్టీ నేతలను ఉద్దేశపూర్వకంగా దూరం పెట్టారని విమర్శించారు.

మహిళా సంక్షేమంతోనే దేశాభివృద్ధి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లోని మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. ప్రపంచ కౌశల్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విధానసౌధలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ అభివృద్ధి చేసిన ఆధార్ ఆధారిత డిజిలాకర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ-కేవైసీ ద్వారా నమోదు చేసుకున్న ప్రమాణ పత్రాలను ఇందులో భద్రపరచుకోవచ్చని చెప్పారు. స్వయం సహాయ గ్రూపులు తాము తయారు చేస్తున్న ఉత్పత్తుల స్టాళ్లను ప్రారంభించారు. ఉత్తమ సేవలు, ఉత్తమ వ్యాపారం అందిస్తున్న మహిళలకు ప్రోత్సాహకాలు, బహుమతులు అందించి మాట్లాడారు. కర్ణాటకకు చెందిన ప్రేమ్, హర్షవర్ధన్, భాను ప్రసాద్, దర్శన్ నలుగురూ ఫ్రాన్స్‌లో లియాన్‌లో నిర్వహించిన ప్రపంచ కౌశల్య పోటీల్లో బహుమతులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి కౌశల్య పోటీలల్లో 62 మంది కన్నడిగులు పోటీ చేసి, 13 బంగారు, 12 వెండి, 4 కాంస్య పతకాలు దక్కించుకున్నారని, మరో 19 ప్రోత్సాహక పతకాలు, బహుమతులు పొందారని మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ తెలిపారు. కర్ణాటక నుంచి కౌశల్యం, పరిణితి పొందిన యువతను ప్రపంచానికి అందించే దిశలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

కార్యక్రమ పోస్టరు విడుదల చేసి ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య, శరణుప్రకాశ్ పాటిల్ తదితరులు

ప్రదర్శన విభాగంలో చీరను పరిశీలిస్తున్న సిద్ధరామయ్య

ప్రజలందరికీ 'గ్యారంటీ' ఫలాలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఐదు గ్యారంటీ పథకాల ప్రత్యేకతలపై ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం ఇక్కడ 'పీసీసీ భారత్ జోడో భవన్'లో ఏర్పాటు చేసిన గ్యారంటీ పథకాల అమలు సమితి జిల్లా, తాలూకా శాఖల అధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ పథకాల ప్రత్యేకతలను ప్రజలంతా తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. వారి సంక్షేమానికి ఉపకరిస్తాయని వెల్లడించారు. పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలే ఎనలేని సేవ చేశారని, వారికి ఈ అధికారంలో భాగస్వామ్యం అవసరమని అభిప్రాయపడ్డారు. పేదల సంక్షేమం కోసం 'గ్యారంటీ' పద్దుల్లో రూ.56 వేల కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. రైతులకు విద్యుత్తు సరఫరా చేసేందుకు రూ.19 వేల కోట్లు ఇచ్చినట్లు వివరించారు. చరిత్ర కలిగిన కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకూ మేలు చేకూరుతుందని చెప్పారు. అధికార సాధనకు కార్యకర్తలు నిర్విరామంగా శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణబైరేగౌడ, గ్యారంటీ పథకాల అమలు సమితి రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.ఎం.రేవణ్ణ తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర నదిలో మొసలి మృతి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లికోటె వద్ద తుంగభద్ర నది మధ్యలో సోమవారం సాయంత్రం చనిపోయిన మొసలి కన్పించింది. రాళ్లపై మొసలి వెల్లకిలా పడి ఉండి ఎంతసేపటికీ కదలకపోవడంతో మత్స్యకారులు తెప్పలో అక్కడికి వెళ్లి చూడగా అది మృతి చెందిందని గుర్తించారు. ఇటీవల నదిలో మొసళ్ల బెడద అధికమైంది. స్నానానికి నదిలోకి దిగాలంటే భయంగా ఉందని స్థానికులు తెలిపారు.

మొసలి కళేబరం

ముగ్గురు మత్స్యకారులు నీటిపాలు

ఉడుపి, న్యూస్‌టుడే : బైందూరు తాలూకా గంగొళ్లి సమీపాన అరేబియా సముద్రంలో నాటు పడవ మునిగి ముగ్గురు మత్స్యకారులు మంగళవారం మరణించారు. సురేశ్ ఖార్వి (45), రోహిత్ ఖార్వి (38), జగదీశ్ ఖార్వి (36)లను మృతులుగా గుర్తించారు. చేపలు పట్టేందుకు వెళ్లిన సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో వెనుదిరిగి వస్తున్నప్పుడు బోటు సముద్రంలో మునిగిపోయింది. మృతదేహాలను గజ ఈతగాళ్లు ఒడ్డుకు తీసుకువచ్చారు. గంగొళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇతరుల ఫోన్లతో 'బాంబు' హెచ్చరికలు

కార్వార: ఇతరుల ఫోన్లు తీసుకుని ఊళ్లలో, పాఠశాలల్లో, దుకాణ సముదాయాల్లో బాంబులు పెట్టానని బెదిరింపులకు పాల్పడుతున్న నితిన్ శర్మ అలియాస్ ఖలీద్ అనే నిందితుడ్ని భట్కళ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన కణ్ణన్ గురుస్వామి అనే వ్యక్తి ఫోను తీసుకుని నిందితుడు పోలీసులకు ఈ-మెయిల్ పంపించాడని గుర్తించారు. నితిన్ శర్మపై ఇప్పటికే, కర్ణాటక, కేరళ, దిల్లీ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 16 చోట్ల కేసులు నమోదయ్యాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. మైసూరు కేంద్ర కారాగారం నుంచి నిందితుడ్ని బాడీ వారెంటుపై తీసుకువచ్చేందుకు భట్కళ ఇన్‌స్పెక్టర్ దివాకర్ నేతృత్వంలోని సిబ్బంది బయలుదేరారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

జయతీర్థ గురుసార్వభౌమ పల్లకీ సేవ

భక్తిశ్రద్ధలతో మధ్యారాధన

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లికోటెలోని పట్టాభి రామచంద్ర ఆలయ రాయర మఠంలో జయతీర్థ గురుసార్వభౌమ మధ్యారాధన మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం అష్టోత్తర పారాయణం, పంచామృత అభిషేకం, భజన, పల్లకీ ఉత్సవం, ప్రసాద వితరణ జరిగాయి. రాయర బృందావనాన్ని పూలు, పండ్లతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజయనగర ఎస్పీగా జాహ్నవి

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా ఎస్పీగా 2019వ బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి ఎస్. జాహ్నవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆమె మైసూరు డీసీపీగా ఉండేవారు. ఇక్కడ ఎస్పీగా ఉన్న డాక్టర్ బి.ఎల్.శ్రీహరి బాబును బెంగళూరు క్రైంబ్రాంచి డీసీపీ-1గా బదిలీ చేశారు. విజయనగర జిల్లాకు ఈమె మూడో అధికారిణి కాగా, మొదటి మహిళా ఎస్పీ కావడం విశేషం. ఈ జిల్లాలో హంపీ, టీబీడ్యాంలో చాలా సున్నిత ప్రాంతాలు. వాటి పరిరక్షణకు నిరంతర కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 50వ జాతీయ రహదారిలో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మృతదేహం వెలికితీత

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకాలోని రబ్బణకల్ క్యాంపు వద్ద చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లి నీటిలో గల్లంతైన నాగరాజ్ మృతదేహాన్ని మంగళవారం వెలికితీశారు. సోమవారం మధ్యాహ్నం నుంచి మంగళవారం సాయంత్రం వరకు అగ్నిమాపక దళం సిబ్బంది చెరువులో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకి తీశారు. మృతదేహాన్ని చూడగానే నాగరాజ్ కుటుంబ సభ్యుల ఆక్రందన మిన్నంటింది. ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్, రబ్బణకల్ క్యాంపు చెరువు వద్ద పరిస్థితిని పరిశీలించారు. మాన్వి అగ్నిమాపకదళ ఠాణాధికారి ఎం.ఎఫ్. డిసోజా, పీఐ చంద్రశేఖర్ కెంచరెడ్డి, సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని ఎమ్మిగనూరు గ్రామ పంచాయతీ పరిధి బ్రాహ్మణ క్యాంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దుస్తులు, కలికా సామగ్రి పంపిణీ చేశారు. బడిగేర వీరేశ్ అనే వ్యక్తి తన కుమారుడు హర్షవర్ధన్ పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు వీటిని అందించారు. జ్ఞాన జ్యోతి శివలింగ మందిరం తాత ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై తోడేలు దాడి

కంప్లి, న్యూస్‌టుడే: సోమలాపుర గ్రామ శివారులోని గొర్రెల మందపై సోమవారం సాయంత్రం తోడేలు దాడి చేసింది. ఈ ఘటనలో నాయకర లింగప్పకు చెందిన 10 గొర్రెలు, 3 మేకలు మృతి చెందాయి. దాదాపు రూ.1.20 లక్షల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని గొర్రెల యజమాని నాయకర లింగప్ప కోరారు. మెట్రి పశువుల ఆసపత్రి వైద్యుడు ప్రదీప్ కుమార్ ఘటనా స్థలాన్ని మంగళవారం పరిశీలించారు.

జనస్నేహి రక్షక .. భద్రతకు అభయమిక

ఇంటింటికీ పోలీస్ బీట్‌కు శ్రీకారం

బళ్లారి, న్యూస్‌టుడే: పోలీస్ వ్యవస్థలో సమాజ భాగస్వామ్యాన్ని చేయడానికి.. ప్రజలకు. పోలీసులకు మధ్య సన్నిహిత సంబంధాన్ని పెంపొందించడానికి, సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి పరిష్కరించడానికి పోలీస్ శాఖ కార్యాచరణ ప్రారంభించింది. ఇందుకోసం వినూత్న రీతిలో 'ఇంటింటికీ పోలీసు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిపై ఇటీవల జిల్లా పోలీస్ శాఖాధికారులకు డీజీపీ 27 అంశాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేశారు.

50 కుటుంబాలకు ఓ సమూహం

జిల్లాలోని ఐదు తాలూకాల్లోని పోలీస్ స్టేషన్ల సరిహద్దుల్లో భౌగోళిక ప్రాంతాలుగా విభజించి 40 నుంచి 50 ఇళ్లను సమూహంగా ఏర్పాటు చేస్తారు. బీట్ పోలీసులు క్లస్టర్‌లోని ఇళ్లను సందర్శిస్తారు. ఈ ప్రక్రియ నిరంతరం జరగాలి. ఆ ప్రాంత ప్రజల ఫిర్యాదులను లిఖితపూర్వకంగా, మౌఖికంగా వినాలి. వాటిపై బీట్ పోలీసులు స్పందించి పరిష్కరించడానికి ప్రయత్నించాలి. ఇళ్ల చుట్టూ భద్రత పెంచాలి. ఏదైనా లోపం ఉంటే వారికి తెలియజేయాలి. ఇంటింటికీ బీట్ పోలీస్ నంబరుతో పాటు పోలీస్ అధికారి, ఠాణా, కంట్రోల్ రూం నంబరు - 112 ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బీట్ పోలీస్ రిజిస్టర్ నిర్వహణ

పౌరుల ఫిర్యాదులు, వాటికి సంబంధించి ఒక రిజిస్టర్ పుస్తకాన్ని నిర్వహించాలి. తీసుకున్న చర్యలను రిజిస్టర్‌లో రాయాలి. పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని పొందడానికి ఎలాంటి ప్రయత్నం చేయకూడదు.

మహిళలకు రక్షణ

మహిళలు మాత్రమే ఉన్న కుటుంబాలను మహిళా పోలీసు అధికారులు సంప్రదించాలి. మహిళలు, పిల్లలు రక్షణ, మానవ అక్రమ రవాణా, పిల్లల భిక్షాటన, తదితర వాటిపై అవగాహన కల్పించాలి. పోలీసు అధికారులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాల్సి ఉంటుంది.

సీసీకెమేరాలు అమర్చుకోవాలి

పోలీసులు బీట్‌లో సీసీ కెమేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భద్రత కారణాల దృష్ట్యా స్థానిక మున్సిపల్ అధికారులు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు చేయనున్నారు. దీనికి స్థానిక ప్రజలతో పాటు ఎన్‌జీవోలు పోలీసులకు సహకరించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలతో కలిగిన ప్రమాదాలు, నష్టాలను పౌరులకు వివరించి స్ఫూర్తిని నింపాలి. సైబర్ నేరాల బాధితులుగా మారకుండా వారికి అవగాహన కల్పించాలి. సైబర్ నేరాలను గుర్తించి తక్షణమే పోలీసులకు సమాచారం తెలియజేయాల్సి ఉంది. మాదక ద్రవ్యాల వ్యసనంతో అనారోగ్య సమస్యలు సమాజంపై ప్రభావంపై వివరించాల్సి ఉంది.

వెంటాడే సిబ్బంది కొరత

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 40 - 50 ఇళ్లను ప్రత్యేక గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఒక సిబ్బందికి బాధ్యత అప్పగించాల్సి ఉంది. ఇందుకు జిల్లాలో సిబ్బంది కొరత వెంటాడుతోంది. డీజీపీ విడుదల చేసిన ఆదేశాల్లో కొద్దిగా మార్పులు చేయాల్సి ఉంటుందని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. ఇంటింటికీ పోలీస్ బీట్‌లో దళిత, గిరిజన ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. వారి హక్కులకు ఇబ్బంది లేకుండా చూడాలని పోలీస్ శాఖ విడుదల చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. పోలీసులకు ఉత్తమ సలహా ఇచ్చిన వారిని గుర్తించి సన్మానం చేసి 'ఉత్తమ పోలీస్ స్నేహితుడు' అనే అవార్డు ఇవ్వడానికి పోలీస్ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

ఎస్పీ కార్యాలయం

ప్రజలతో సత్సంబంధాలు

ఇంటింటికీ పోలీస్ బీట్‌పై సిబ్బంది, అధికారులతో సమావేశం నిర్వహించాం. పోలీస్ బీట్‌పై తగిన సలహాలు ఇచ్చాం. త్వరలో 'ఇంటింటికీ పోలీస్ బీట్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. ఎస్పీ నేతృత్వంలో పల్లె నిద్ర చేయాల్సి ఉంటుంది. ఎస్పీ వస్తే కనీసం ఆ గ్రామంలో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి అనుకూలంగా ఉంటుంది. జిల్లా పోలీస్ అధికారిగా వచ్చిన తర్వాత జిల్లాకు ఏదైనా మంచి పనిచేసినప్పుడు ఆత్మ తృప్తి కలుగుతుంది.

- డాక్టర్ శోభారాణి, జిల్లా పోలీస్ అధికారి

19న చిగురు సాంస్కృతిక కార్యక్రమం

బళ్లారి, న్యూస్‌టుడే: కన్నడ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో చిగురు సాంస్కృతిక కార్యక్రమాన్ని ఈ నెల 19న ఉదయం 9గంటలకు సిరుగుప్ప తాలూకా యల్లమ్మ దేవి ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

రేపు నగర సభ సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: సిరుగుప్ప నగర సభ సామాన్య సమావేశం ఈ నెల 17న ఉదయం 11గంటలకు నగరసభ అధ్యక్షురాలు రేణు కమ్మ అధ్యక్షతన నగరసభ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆయన కోరారు.

17న పథకాలపై సమీక్ష

బళ్లారి, న్యూస్‌టుడే: మహిళ-శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాలపై ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా పాలనాధికారి కార్యాలయంలో డీసీ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యాలయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

22న జడ్పీ కేడీపీ భేటీ

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా కర్ణాటక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న ఉదయం 10.30 గంటలకు జిల్లా పంచాయతీ ప్రగతి పరిశీలన (కేడీపీ) సమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు.

28న భవిష్యనిధిపై సమావేశం

బళ్లారి న్యూస్‌టుడే: కార్మిక భవిష్య సంస్థ, బళ్లారి ప్రాదేశిక కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 'నిధి ఆప్కె నికట్' సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రాదేశిక కమిషనర్ ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా సమస్యలపై తక్షణ స్పందన

జిల్లా పాలనాధికారి కార్యాలయ ఆవరణలో స్పందన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీ దివాకర్

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి స్పందన కేంద్రాన్ని ప్రారంభించామని జిల్లా పాలనాధికారి ఎం.ఎస్.దివాకర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పాలనా భవనంలో ఆయన స్పందన కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రెవెన్యూశాఖ పనులకు వచ్చిన ప్రజలు అనవసరంగా కార్యాలయం చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇప్పటికే అటల్ బిహారి వాజ్‌పేయీ జనస్నేహి కేంద్రం ద్వారా పలు సౌకర్యాలు అందుతున్నాయి, ప్రస్తుతం స్పందన కేంద్రాన్ని కూడా ప్రారంభించామన్నారు. మధ్యవర్తుల నుంచి మోసపోకుండా నేరుగా స్పందన కేంద్రానికి వచ్చి పనులు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. అదనపు డీసీ ఇ.బాలకృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇద్దాం

సింధనూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యం గాడి తప్పితే చాలా కష్టం.. అన్నిటికంటే ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి, స్వచ్ఛమైన నీరు తాగాలి, శుభ్రమైన గాలి పీల్చాలి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి గబ్బరకల్ గ్రామంలో గ్రామస్థులనుద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్సీ నిధులతో ఆయన గ్రామంలో తలపెట్టిన నూతన ఆర్వో ప్లాంటు, తదితర అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బసనగౌడ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో మాత్రం రాజీ పడొద్దని సూచనలు ఇచ్చారు. గ్రామంలో జరగబోయే పనులు నాణ్యంగా చేయించుకోవాలని సలహా ఇచ్చారు.

గొబ్బరకల్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో విధానపరిషత్ సభ్యుడు బసనగౌడ బాదర్లి

తాయమ్మ కుటుంబానికి పరిహారం

బాధిత కుటుంబానికి పరిహారం చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకాలోని కాతరకి గ్రామంలో శుక్రవారం రాత్రి ఇంటి గోడ కూలి మృతి చెందిన తాయమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పరిహారం అందించారు. ప్రకృతి వికోపనిధి నుంచి విడుదలైన రూ.5 లక్షల చెక్కును ఆయన తాయమ్మ కుమారుడు రమేష్‌కు అందించారు. శవసంస్కారానికి రూ.25వేలు అందించాలని తహసీల్దార్ భీమరాయ రామసంద్రను సూచించారు. పంచాయతీ సమితి అధ్యక్షుడు బి.కె.అమరేశప్ప, పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు రాజా సుభాష్‌చంద్రనాయక్, మాజీ అధ్యక్షుడు జలాల్‌సాబ్, నరసింహ కాతరకి తదితరులు పాల్గొన్నారు.

యువతా.. మీదే భవిత

పీజీ విద్యార్థినులతో కలసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: నేటి యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేయాలి, రానున్న తరానికి మీరు ఆదర్శం కావాలి అని సింధనూరు శాసనసభ్యుడు హంపనగౌడ బాదర్లి విద్యార్థినులకు హితవు పలికారు. విజయపుర అక్కమహాదేవి స్నాతకోత్తర కేంద్రం పరిధిలోని సింధనూరు ప్రభుత్వ పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం జ్ఞానేంద్రియ ఆవరణలో ఏర్పాటైంది. కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడిన ఎమ్మెల్యే బాదర్లి గతంలో విద్యకు నేటి విద్యకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. రానున్న తరానికి విద్యలో మరింత మార్పు ఉంటుందని చెప్పారు. కాలంతో పాటే మనమూ పరుగెత్తాలి. అవకాశాలను చక్కగా అందిపుచ్చుకోవాలని కోరారు. వాటి ఫలాలు మీకే కాకుండా సమాజానికి చక్కగా ఉపయోగపడేలా ఉండాలని విద్యార్థినులకు సూచించారు. సింధనూరు స్నాతకోత్తర కేంద్రానికి అవసరమైన సదుపాయాలను త్వరలోనే కల్పిస్తామని బాదర్లి అన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు అరుణ్ దేశాయ్, రాష్ట్రీయ సేవాయోజనకు చెందిన ఆర్.సి.పాటిల్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులపై కేంద్రం నిర్లక్ష్యం

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విశ్రాంత ఉద్యోగులు

హొసపేటె, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని విజయనగర జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రముఖులు దుయ్యబట్టారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. నేతృత్వం వహించిన జిల్లాధ్యక్షుడు బి.రామప్ప, కార్యదర్శి నాగరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఉద్యోగుల పింఛను పథకాన్ని సవరించటానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 8వ ఆర్థిక సంఘం ఏర్పాటు చేసింది. లోకసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ 2026 ఏప్రిల్‌కు ముందు వృత్తివిరమణ చెందిన ఉద్యోగులకు 8వ ఆర్థిక సంఘం సౌకర్యాలు వర్తించవని తేల్చిచెప్పడంతో వందలాది మంది ఉద్యోగులు ఇబ్బందుల్లో పడ్డారని అన్నారు. ఆ నిర్ణయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రముఖులు రాజశేఖర్ పాటిల్, విజయ్‌కుమార్, సిద్ధలింగయ్య, మంజునాథ స్వామి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 986 కేసుల పరిష్కారం

కేసుల వివరాలను వెల్లడిస్తున్న న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్.

సిరుగుప్ప, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో 986 కేసులు పరిష్కారం చేసినట్లు న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్. పేర్కొన్నారు. న్యాయాలయంలో ఆయన విలేకరులకు అందించిన వివరాల మేరకు వివిధ కేసుల్లో కక్షిదారులు పెరుగుతున్న ఆర్థిక భారం, సమయం వృథా తగ్గించేందుకు లోక్ అదాలత్ నిర్వహించారు. సిరుగుప్ప న్యాయాలయంలో మొత్తం 2,783 కేసులు ఉండగా అదాలత్‌లో 986 కేసులు పరిష్కారమయ్యాయి. బ్యాంకు రుణాలు, భూమి పంపకం, కార్మిక కేసులు, ఇసుక అక్రమ రవాణా, జనన, మరణ కేసులు, ప్రమాదాలు, కుటుంబ సమస్యలు వంటివి పరిష్కరించారు. నగరసభ, పట్టణ పంచాయతీల్లో బిల్ పెండింగ్ 18,368 కేసుల్లో 17,542 కేసులు పరిష్కారమై, రూ.3.23 కోట్లు పరిహారం అందించినట్లు చెప్పారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు యు. వెంకోబ, ప్రభుత్వ న్యాయవాది శివరాజ్ పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల కొరత రానివ్వొద్దు

గృహ ఆరోగ్యం ప్రచార పత్రికలను చూపుతున్న ఎంపీ కుమార్‌నాయక్, ఇతరులు

యాదగిరి(మాన్వి): సేద్యపు పనులు ప్రారంభించేందుకు మంచి వర్షాలు కురిసిన క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్ నాయక్ సూచించారు. మంగళవారం యాదగిరి జిల్లా పంచాయతీ సభాంగణంలో ఏర్పాటు చేసిన దిశా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల అవసరాలకు తగినంత ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. డీఏపీ, యూరియా ఎరువులు కావాలని రైతుల నుంచి అధికంగా డిమాండ్ వస్తున్న క్రమంలో కొరత ఏర్పడకుండా చూడాలన్నారు. లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బాలింతల మృతి, బాల్యవివాహాలు పెరుగుతున్నాయని, ఇవి ఆందోళన కలిగించే అంశాలన్నారు. వైద్యులు, పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్త కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పౌష్టికాహారం కొరత ఉన్నట్లు తమకు సమాచారముందని, దీనిపై దృష్టి సారించాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. యాదగిరి జిల్లా బాధ్యమంత్రి శరణబసప్పగౌడ దర్శనాపూర్, ఎమ్మెల్యేలు రాజా వేణుగోపాల్‌నాయక్, శరణగౌడ కందకూర, జిల్లాపాలనాధికారి భోయర్ హర్షల్ నారాయణరావ్, జడ్పీసీఈవో లవీశ్ ఒరడియా, ఎస్పీ పృథ్విక్ శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

విద్యార్థిని యోగితకు సన్మానం

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి తాలూకా జంగమర కల్లుగుడి గ్రామ విద్యార్థిని తాళ్లూరి యోగితను గ్రామస్థులు, కమ్మ సంఘం నాయకులు మంగళవారం సత్కరించారు. నీట్‌లో ఆల్ ఇండియా 770వ ర్యాంకు, కర్ణాటక పరిధిలో 58వ ర్యాంకు, కల్యాణ కర్ణాటకలో టాపర్‌గా నిలిచిన యోగితను గ్రామంలోని కోదండ రామ సిద్ధి వినాయక సేవా సంఘం కల్యాణ మంటపంలో సన్మానించారు.

కొత్త పింఛను విధానంపై పునరాలోచించరూ..

తహసీల్దార్ గ్రేడ్-2 అబ్దుల్‌వాహిద్‌కు వినతిపత్రం అందిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

మాన్వి,న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పింఛను విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేసిన తర్వాత నష్టపోతారని, విశ్రాంత ఉద్యోగుల జీవనం కష్టసాధ్యంగా మారనుందని తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం పేర్కొంది. ఈ మేరకు తహసీల్దార్ గ్రేడ్-2 అబ్దుల్ వాహిద్‌కు వినతిపత్రం అందించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లులో విశ్రాంత ఉద్యోగులకు పాత పింఛను విధానం కల్పించటం సాధ్యంకాదని పేర్కొనటంతో విశ్రాంత ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించి ఆదుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షుడు రేవణసిద్ధయ్య హిరేమఠ, మడివాళయ్య నందికోల్‌మఠ, చంద్రశేఖరయ్యస్వామి, మహాదేవయ్యస్వామి, శ్రీశైలగౌడ, మూకప్పకట్టిమని, ముత్తయ్య, మల్లప్ప పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గుడిసె బుగ్గి

మంటల్లో కాలిపోతున్న గుడిసె

హొసపేటె, న్యూస్‌టుడే: ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదంలో ఓ గుడిసె కాలిబూడిదైన ఘటన కూడ్లిగి తాలూకా మహాదేవపురలో మంగళవారం జరిగింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులెవరూ గుడిసెలో లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇంటి యజమాని చెన్నమ్మ కూలి పనులకని ఉదయమే బయల్దేరింది. పిల్లలు కూడా పాఠశాలకు వెళ్లారు. ఆ సమయంలో గుడిసెకు నిప్పంటుకుంది. పొరుగు ఇళ్ల వారు వచ్చి మంటలను ఆర్పేలోగా ఇంట్లోని వస్తువులు దాదాపు కాలిపోయాయి. కూడ్లిగి పోలీస్, అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

వరసిద్ధి వినాయకునికి కాయపూజ



బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం రేడియో పార్క్ మెస్ రహదారిలో వెలసిన వరసిద్ధి వినాయకుడి ఆలయంలో మంగళవారం 'కాయ పూజ' చేశారు. ఈ సందర్భంగా వినాయకుడికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. తరలివచ్చిన భక్తులు కాయపూజ చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఐదు వారాల పాటు స్వామికి కాయపూజ చేయిస్తారు. ఇది ఇక్కడి ఆనవాయితీ అని అర్చకులు తెలిపారు. ఏటా నిర్వహించే ఈ పూజల కోసం భక్తులు వేర్వేరు ప్రాంతాల నుంచి తరలివస్తారు. ఆలయ సమితి వారు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

పోరాటాలతోనే ప్రభుత్వాలు దిగొస్తాయి

విజయోత్సవంలో ప్రదర్శనగా వస్తున్న రైతు సంఘం సభ్యులు, రైతులు

బళ్లారి, న్యూస్‌టుడే: బెంగళూరు గ్రామీణ జిల్లా దేవనహళ్లి సమీపంలో 13 గ్రామాల రైతులు నిరంతరం చేస్తున్న ఆందోళనకు ప్రభుత్వం దిగి వచ్చి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం రైతులు సాధించిన విజయమని సంయుక్త పోరాట కర్ణాటక (ఎస్.కె.ఎం) నేతలు పేర్కొన్నారు. సంఘం నేతృత్వంలో మంగళవారం సాయంత్రం బళ్లారి నగరంలో విజయోత్సవాన్ని నిర్వహించారు. కర్ణాటక ప్రాంత రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాధవరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యబాబు, ఎ.ఐ.కె.కె.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షుడు గోవింద్ ఆధ్వర్యంలో దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఊరేగింపుగా గడిగి చెన్నప్ప కూడలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బెంగళూరు గ్రామీణ జిల్లాలోని దేవనహళ్లి సమీపంలో 13 గ్రామాల రైతుల నుంచి భూమిని స్వాధీనం చేసుకోవడం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులు పట్టువిడవకుండా నిరంతరం పోరాటం చేయడంతో ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. సమస్యలపై ఐక్యమత్యంగా పోరాటం చేస్తే తమ డిమాండ్లు సాధించుకోవచ్చని దేవనహళ్లి రైతులు నిరూపించారన్నారు. సభ్యులు శివశంకర్, సంగనకల్లు కృష్ణప్ప, హనుమంతప్ప, గురళ్లి రాజ, లేపాక్షి, బసవరాజస్వామి, దొడ్డ నాగప్ప, ప్రభాకర్‌రెడ్డి, సురేంద్ర, విరూపాక్ష, చానాళ్ పాల్గొన్నారు.

అనుమతిలేని వైద్యులపై చర్యలు తప్పవు

రాయచూరు: కర్ణాటక వైద్య, ఆయుర్వేద, యునానీ బోర్డుల నుంచి అనుమతులు పొందకుండా వైద్యులుగా చలామణి అవుతున్నా, ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు నిర్వహిస్తున్నా చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా పాలనాధికారి నితీష్ హెచ్చరించారు. తన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన వైద్యుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. కేపీఎంఈలో ఆయుర్వేదం లేదా హోమియోపతి ఆసుపత్రిగా నమోదు చేయించి అల్లోపతి క్లినిక్‌లు నడిపితే చర్యలు తప్పవన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పట్టవా?

పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. బస్టాండు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శన చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన డాక్టర్ ప్రమోద్, జిల్లా కార్యదర్శి కె.ఎస్.గౌరమ్మ మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఆశా కార్యకర్తలకు నెలవారీ జీతం రూ.10వేలు చెల్లిస్తామని ప్రకటించారు, మూడు నెలల నుంచి పాత జీతాలనే ఇస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కొత్తగా ఆశా కార్యకర్తల బాధ్యతలను కూడా పెంచారని దుయ్యబట్టారు. మాతా,శిశు ఆరోగ్యానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు నిరంతర కృషి చేస్తున్నా, వారి బాగోగుల కోసం ప్రభుత్వం చేసింది శూన్యమని దెప్పిపొడిచారు. జిల్లాధ్యక్షురాలు పి.గీతా ప్రముఖులు మహేశ్వరి, చెన్నమ్మ, వీణా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీరు వదలండి

దడేసుగూరు బసవరాజ్

కారటగి, న్యూస్‌టుడే: చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరందించేందుకు తుంగభద్ర ఎడమ కాలువకు రోజూ 4 వేల క్యూసెక్కుల నీరు వదలాలని కొప్పళ జిల్లా భాజపా అధ్యక్షుడు, కనకగిరి మాజీ ఎమ్మెల్యే దడేసుగూరు బసవరాజ్ డిమాండు చేశారు. కారటగిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 1 నుంచి 4 వేల క్యూసెక్కుల నీరు వదులుతామని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం నదికి నీరు వృథాగా పోతోంది. కనకగిరి విధానసభ క్షేత్రంలోని 17, 25, 31 వితరణ కాలువల చివరి ఆయకట్టులో వరి నారు చేతికి వచ్చింది. నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటి నుంచే కాలువకు 4 వేల క్యూసెక్కుల నీరు వదలాలన్నారు. హాలసముద్ర, బూదగుంప, తిమ్మాపుర, శ్రీరామనగర్, కుంటోజీ తదితర గ్రామాల చివరి ఆయకట్టు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

15-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.80	1607.59
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	37,327	16,142
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	25,021	211
నీటి నిల్వ (టి.ఎం.సి)	79.135	33.074

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

ముగ్గురు మత్స్యకారులు నీటిపాలు

ఉడుపి, న్యూస్‌టుడే : బైందూరు తాలూకా గంగొళ్లి సమీపాన అరేబియా సముద్రంలో నాటు పడవ మునిగి ముగ్గురు మత్స్యకారులు మంగళవారం మరణించారు. సురేశ్ ఖార్వి (45), రోహిత్ ఖార్వి (38), జగదీశ్ ఖార్వి (36)లను మృతులుగా గుర్తించారు. చేపలు పట్టేందుకు వెళ్లిన సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో వెనుదిరిగి వస్తున్నప్పుడు బోటు సముద్రంలో మునిగిపోయింది. మృతదేహాలను గజ ఈతగాళ్లు ఒడ్డుకు తీసుకువచ్చారు. గంగొళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇతరుల ఫోన్లతో 'బాంబు' హెచ్చరికలు

కార్వార, న్యూస్‌టుడే : ఇతరుల ఫోన్లు తీసుకుని ఊళ్లలో, పాఠశాలల్లో, దుకాణ సముదాయాల్లో బాంబులు పెట్టానని బెదిరింపులకు పాల్పడుతున్న నితిన్ శర్మ అలియాస్ ఖలీద్ అనే నిందితుడ్ని భట్కళ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన కణ్ణన్ గురుస్వామి అనే వ్యక్తి ఫోను తీసుకుని నిందితుడు పోలీసులకు ఈ-మెయిల్ పంపించాడని గుర్తించారు. నితిన్ శర్మపై ఇప్పటికే, కర్ణాటక, కేరళ, దిల్లీ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 16 చోట్ల కేసులు నమోదయ్యాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. మైసూరు కేంద్ర కారాగారం నుంచి నిందితుడ్ని బాడీ వారెంటుపై తీసుకు వచ్చేందుకు భట్కళ ఇన్‌స్పెక్టర్ దివాకర్ నేతృత్వంలోని సిబ్బంది బయలుదేరారు.

మాలూరు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

కోలారు, ముళబాగిలు, న్యూస్‌టుడే : బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ వేలో మంగళవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ఫోక్స్ వ్యాగన్, ఆడి కార్లు ఒకదాన్ని మరొకటి ఢీకొనడంతో కేజీఎఫ్‌కు చెందిన ఈశ్వర్ (25), జనని (18) అక్కడికక్కడే మరణించారు. మాలూరు సమీపంలోని చిక్కసబ్బేనహళ్లి వద్ద ప్రమాదం సంభవించింది. మాలూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కత్తిపోట్లకు యువకుడి బలి

ధార్వాడ, న్యూస్‌టుడే : సోమవారం రాత్రి కత్తిపోట్లకు గురై హుబ్బళ్లి కిమ్స్‌లో చేరిన రాఘవేంద్ర రాజు గైక్వాడ్ (22) అనే యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఖాజా మల్లిక్ అనే నిందితుడు రాజుతో గొడవకు దిగి పరారయ్యాడు. నగదు లావాదేవీలకు సంబంధించి గత కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య గొడవలు ఉన్నాయి. పరారీలో ఉన్న నిందితుని కోసం ధార్వాడ ఉపనగర ఠాణా పోలీసులు గాలింపు చేపట్టగా మంగళవారం వేకువ జామున పోలీసులకు ఎదురయ్యాడు. పోలీసులపై దాడికి యత్నించిన అతనిపై కాల్పులు జరిపి పట్టుకున్నారు. కాల్లోకి తూటా దిగడంతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

కాబోయే ప్రధాని గడ్కరీ

ఎమ్మెల్యే గోపాలకృష్ణ జోస్యం

శివమొగ్గ, న్యూస్‌టుడే : కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ త్వరలో ప్రధాని పదవి అందుకుంటారని సాగర ఎమ్మెల్యే బేళూరు గోపాలకృష్ణ జోస్యం చెప్పారు. పార్టీలో ఏ నాయకుడైనా 75 ఏళ్లు నిండితే ఎమ్మెల్యే, ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వకూడదని, వారికి ఉన్న పదవులు వీడాలని ఆర్ఎస్ఎస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీని ఉద్దేశించే అని పేర్కొన్నారు. నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న నితిన్ గడ్కరీకే తదుపరి ప్రధానిగా అవకాశం లభిస్తుందని తెలిపారు. సిగందూరుకు చేరుకునేందుకు శరావతి బ్యాక్ వాటర్‌పై నిర్మించిన కేబుల్ వంతెన ప్రారంభోత్సవానికి తనకు, ఆలయం ధర్మదర్శి రామప్పకు ఆహ్వానం అందలేదన్నారు. ప్రభుత్వం తరఫున ప్రారంభోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి సతీశ్ జార్ఖిహొళి సాగర నుంచి వెనుదిరిగి వెళ్లారని గుర్తు చేశారు. కళసవళ్లి గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి స్థానికులను ఆహ్వానించిన భాజపా నాయకులు అధికార పార్టీ నేతలను ఉద్దేశపూర్వకంగా దూరం పెట్టారని విమర్శించారు.

కాంగ్రెస్ నాయకుడిపై వేటు

కలబురగి, న్యూస్‌టుడే : మహారాష్ట్రలో మాదక ద్రవ్యాలను తరలించి విక్రయిస్తూ దొరికిపోయిన కలబురగి దక్షిణ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగరాజ్ కణ్ణిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు జగదేవ గుత్తేదార కాళగి ఆదేశాలు జారీ చేశారు. ఆయన పదవితో పాటు, కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేశామని ఆయన మంగళవారం ఇక్కడ వెల్లడించారు.

ఆర్టీసీ ఉద్యోగి గుండెపోటుతో మృతి

కోలారు, న్యూస్‌టుడే : కోలారు ఆర్టీసీ డిపోలో సేవలు అందిస్తున్న బాబాజాన్ (53) అనే మెకానిక్ గుండెపోటుతో మరణించారు. ముతకపల్లి గ్రామానికి చెందిన ఆయన డ్రైవరుగా విధుల్లో చేరారు. ప్రమాదంలో కాలికి గాయం కావడంతో డిపోలో మెకానిక్‌గా అవకాశం కల్పించారు. విధులు ముగించుకుని ఇంటికి సోమవారం రాత్రి వచ్చి భోజనం చేసి నిద్రపోయారు. ఉదయం ఆయన నిద్ర నుంచి తిరిగి లేవలేదు. ఆర్టీసీ కార్మిక శాఖ అధికారి నాగరాజ్, కోలారు విభాగం మేనేజరు వెంకటేశ్, ఇతర సిబ్బందితో కలిసి బాబాజాన్ నివాసానికి వెళ్లి సాంత్వన పలికారు.

జక్కూరు. జలతారు!

నిన్న మొన్నటి వరకు జక్కూరు చెరువు దుస్థితి

చెరువులో మురుగు, వ్యర్థాల తొలగింపు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : విమానాశ్రయ మార్గంలో ఉద్యాననగర వాకిట అడుగుపెట్టే వారికి చల్లని గాలితో స్వాగతం పలికే ప్రాంతం జక్కూరు వైమానిక విన్యాసాలకు వేదికగా నిలిచే ఈ పరిసరాల్లో విస్తరించిన తటాకం.. అలనాటి పాలకుల ముందుచూపునకు నిదర్శనం. నిన్న మొన్నటి దాకా వ్యర్థాలతో అధ్వానంగా మారిన ఈ చెరువు బృహత్ బెంగళూరు పాలికె తీసుకున్న చర్యలు ఆదర్శనీయంగా నిలిచి, పశు పక్ష్యాదులకు ఆలంబనంగా మారాయి. నగర పరిసరాలు, పక్షులు సంరక్షణకు ఇలాంటి చెరువులెంతో ఉపకరిస్తున్నాయి. నగర పరిధి అతిపెద్ద చెరువుల్లో ఒకటిగా గుర్తింపు పొందిన 'జక్కూరు' సంరక్షణ కార్యక్రమాల మిగిలిన వాటికీ వర్తించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. శుద్ధీకరణ పనుల కోసం ఈ చెరువు ముంగిట విభిన్నంగా తడినేల విధానం 'వెట్‌ల్యాండ్ ప్రాజెక్టు' అభివృద్ధి చేశారు. జాతీయ రహదారి చేరువలో 164.70 ఎకరాల విస్తీర్ణంలోని ఈ వెట్‌ల్యాండ్ కోసం తొమ్మిది ఎకరాలు ప్రత్యేకించినట్లు అధికారులు తెలిపారు. 'బ్రాండ్ బెంగళూరు' పథకంలో భాగంగా నిధులు వెచ్చించామని వివరించారు. చెరువులో నీరు తరగక పోవడంతో చుట్టు పక్కల ఐదు కిలోమీటర్ల పరిధి భూగర్భ జలాల మట్టం నిలకడగా ఉన్నట్లు గుర్తించారు. ఇక్కడికి అత్యధికంగా ప్రవహించేది నగర మురుగునీరే. మాలిన్య జలాలను శుద్ధీకరించడానికి పైనూతన విధానం ఎంచుకున్నామని వెల్లడించారు. నిత్యం ప్రవహించే ఏడు ఎంఎల్‌డీ పరిమాణంలోని మురుగునీటిని శుద్ధీకరించేందుకు ఈ 'వెట్ ల్యాండ్' విధానం ఉపకరించిందని పాలికె ఉన్నతాధికారులు సంతోషం వ్యక్తం చేశారు. నగరంలో ఇది కొత్త ప్రయోగమని వెల్లడించారు. మలుపులు తిరిగిన వరుసల్లో ప్రవహించి.. శుద్ధీకరణకు నోచుకున్ననీరే ఓ తూము ద్వారా చెరువు గర్భంలోకి ప్రవేశిస్తుంది. వ్యర్థాలన్నీ కయ్యల్లో మిగిలిపోతాయి. చెత్తాచెదారాన్ని విడతలవారీ బయటకు తరలించి, చెరువు రక్షణకు ఉపక్రమించారు. ఫలితంగా వివిధ జాతుల పక్షులు, జలచరాలు చెరువును ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నాయి.

శుద్ధీకరించిన జక్కూరు చెరువు రూపురేఖలు

హత్యకేసు నిందితులపై విజయపురలో కాల్పులు

విజయపుర, న్యూస్‌టుడే : హత్య కేసులో నిందితులను పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఆకాశ్ కల్లవ్వగోళ (24), సుభాష్ బగళి (20) అనే యువకులపై విజయపుర గాంధీచౌక ఠాణా పోలీసులు కాల్పులు జరిపారు. పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని ఎస్ఎస్ రోడ్డులోని అమరవర్షిణి సహకార బ్యాంకు వద్ద సుశీల్ కాళె అనే యువకుడ్ని వీరు హత్య చేసి పరారయ్యారనేది అభియోగం. నిందితులు ఇట్టంగిహాళ రహదారిలో ఉన్నారని గుర్తించిన పోలీసులు వారిని పట్టుకునేందుకు చుట్టుముట్టారు. తమ వద్ద ఉన్న నాటు తుపాకీతో కాల్పులు జరుపుతూ, రాళ్లతో దాడి చేస్తున్న నిందితులపైకి పోలీసులు కాల్పులు జరిపారు. కాళ్లలోకి తూటాలు వెళ్లిన నిందితులను చికిత్స కోసం జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనతో విజయపుర జిల్లా వ్యాప్తంగా దిగ్భ్రాంతి వ్యక్తమైంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రజలందరికీ 'గ్యారంటీ' ఫలాలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఐదు గ్యారంటీ పథకాల ప్రత్యేకతలపై ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం ఇక్కడ 'పీసీసీ భారత్ జోడో భవన్‌'లో ఏర్పాటు చేసిన గ్యారంటీ పథకాల అమలు సమితి జిల్లా, తాలూకా శాఖల అధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ పథకాల ప్రత్యేకతలను ప్రజలంతా తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. వారి సంక్షేమానికి ఉపకరిస్తాయని వెల్లడించారు. పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలే ఎనలేని సేవ చేశారని, వారికి ఈ అధికారంలో భాగస్వామ్యం అవసరమని అభిప్రాయపడ్డారు. పేదల సంక్షేమం కోసం 'గ్యారంటీ' పద్దుల్లో రూ.56 వేల కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. రైతులకు విద్యుత్తు సరఫరా చేసేందుకు రూ.19 వేల కోట్లు ఇచ్చినట్లు వివరించారు. చరిత్ర కలిగిన కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకూ మేలు చేకూరుతుందని చెప్పారు. అధికార సాధనకు కార్యకర్తలు నిర్విరామంగా శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణబైరేగౌడ, గ్యారంటీ పథకాల అమలు సమితి రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.ఎం. రేవణ్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమంతోనే దేశాభివృద్ధి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల్లోని మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. ప్రపంచ కౌశల్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విధానసౌధలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ అభివృద్ధి చేసిన ఆధార్ ఆధారిత డిజిలాకర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ-కేవైసీ ద్వారా నమోదు చేసుకున్న ప్రమాణ పత్రాలను ఇందులో భద్రపరచుకోవచ్చని చెప్పారు. స్వయం సహాయ గ్రూపులు తాము తయారు చేస్తున్న ఉత్పత్తుల స్టాళ్లను ప్రారంభించారు. ఉత్తమ సేవలు, ఉత్తమ వ్యాపారం అందిస్తున్న మహిళలకు ప్రోత్సాహకాలు, బహుమతులు అందించి మాట్లాడారు. కర్ణాటకకు చెందిన ప్రేమ్, హర్షవర్ధన్, భాను ప్రసాద్, దర్శన్ నలుగురూ ఫ్రాన్స్‌లో లియాన్‌లో నిర్వహించిన ప్రపంచ కౌశల్య పోటీల్లో బహుమతులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి కౌశల్య పోటీల్లో 62 మంది కన్నడిగులు పోటీ చేసి, 13 బంగారు, 12 వెండి, 4 కాంస్య పతకాలు దక్కించుకున్నారని, మరో 19 ప్రోత్సాహక పతకాలు, బహుమతులు పొందారని మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ తెలిపారు. కర్ణాటక నుంచి కౌశల్యం, పరిణితి పొందిన యువతను ప్రపంచానికి అందించే దిశలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

కార్యక్రమ పోస్టరు విడుదల చేసి ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య, శరణుప్రకాశ్ పాటిల్ తదితరులు

ప్రదర్శన విభాగంలో చీరను పరిశీలిస్తున్న సిద్ధరామయ్య

అభిమానసంద్రం.. కన్నీటిమయం

భౌతికకాయంతో ఇంటి నుంచి కదలిన వాహనం

మల్లేశ్వరం, రామనగర, న్యూస్‌టుడే : అపురూప సౌందర్యరాశిగా.. వెండితెర వేల్పుగా వెలుగొందిన అలనాటి కథానాయిక డాక్టర్ బి.సరోజాదేవి (87)కి అభిమానులు కడసారి.. కన్నీటి వీడ్కోలు పలికారు. వయోసహజ అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ సోమవారం తుదిశ్వాస విడిచిన ఆమె భౌతికకాయానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం ఉదయం నివాళి అర్పించారు. ఆమె నివాసం ఉన్న మల్లేశ్వరం 11వ అడ్డరోడ్డుకు 'సరోజాదేవి' పేరు పెడతామని ఆయన ప్రకటించారు. అభినయ సరస్వతికి దక్షిణాదిన అన్ని భాషల్లో అభిమానులు ఉన్నారని గుర్తు చేశారు. లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు దక్కించుకున్న భారతదేశపు మొదటి నటి ఆమేనని కీర్తించారు. ప్రభుత్వం తరఫున అన్ని గౌరవ మర్యాదలతో అంత్యక్రియలకు చేసిన ఏర్పాట్లను ప్రస్తావించారు.

బెంగళూరులో కడసారి నివాళి అర్పించేందుకు వచ్చిన అభిమానులు

అప్పటి వరకు బాగానే ఉన్నారు

ఆమె నిత్యం ఉదయం లేచి దినపత్రిక చదివేవారు. స్నానం అనంతరం పూజ చేసి, అల్పాహారాన్ని తీసుకునేవారు. ఆ తర్వాత టీవీ చూసేవారని ఆమె దినచర్యలను మేనేజరు విజయ్ కుమార్ వివరించారు. సోమవారం ఉదయం తనకు అలసట ఎక్కువైందని చెబుతూ.. స్పృహ కోల్పోతున్న ఆమెను మల్లేశ్వరంలోని మణిపాల్ ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి కన్నుమూశారని చెప్పారు. కుటుంబ సభ్యుల సూచనల మేరకు తండ్రి సమాధి పక్కనే అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఆమె రాజకీయాల్లోకి వచ్చి ఉంటే తమిళనాడుకు ముఖ్యమంత్రి అయి ఉండేవారని.. కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ పేర్కొన్నారు.

స్మరించుకున్న సీనియర్లు..

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : సినిమాల్లో కథానాయకిగా దూసుకుపోతున్న సమయంలో ఆదాయ పన్ను శాఖ అధికారుల నుంచి ఆమెకు నోటీసులు జారీ అయ్యాయి. ఆ సమయంలో రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని కోరుకుంటున్న ఎస్ఎం కృష్ణతో వివాహం చేయాలని కుటుంబ సభ్యులు భావించారు.

అంత్యక్రియల ప్రక్రియను వీక్షిస్తున్న శివకుమార్, చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖులు

దశవారలోని వ్యవసాయ క్షేత్రంలో భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న డీకే శివకుమార్

మాజీ మంత్రి హెచ్ విశ్వనాథ్ తన 'హళ్లి హక్కియ హాడు' పుస్తకంలో సరోజాదేవి- కృష్ణ సాన్నిహిత్యం.. వివాహం వరకువచ్చి ఆగిపోయిందని రాశారు. ఆ అంశాన్ని కృష్ణ, సరోజాదేవి ఇద్దరూ నిరాకరించలేదు. చివరి క్షణంలో మెకానికల్ ఇంజినీరు శ్రీహర్షతో ఆమెకు వివాహమైంది. వివాహమైన అనంతరం సినిమాలు వద్దని, ఇంట్లోనే ఉండాలని తల్లి రుద్రమ్మ సూచించారు. ఆమెను నటించాలని భర్త శ్రీహర్ష ప్రోత్సహించారు. భర్త 1985లో అనారోగ్యం పాలవడంతో ఆమె కుంగిపోయారు. అనంతరం ఏడాదికి భర్త కన్నుమూయగా, పూర్తిగా నిరాశకు గురయ్యారు. నెమ్మదిగా కోలుకుని, మళ్లీ నటన, వివిధ సమితులకు అధ్యక్షురాలిగా సేవలు అందించారు. తన సొంత ఊరు దశవారలో పాఠశాల నిర్మాణం, సమాజ సేవకు పెద్ద పీట వేశారు. తన జీవితం మొత్తం చిత్ర పరిశ్రమకే అంకితం చేశారు.

సిగందూరు 'వంతెన' చుట్టూ విమర్శల వెల్లువ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన సిగందూరు వంతెన ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించకుండానే ప్రారంభించి తప్పుడు సంస్కృతికి కేంద్ర ప్రభుత్వం తెర తీసిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. మీ పార్టీ మంత్రులు, నేతలకు దీనిపై అవగాహన కల్పించాలని సూచిస్తూ ప్రధాని మోదీకి ఆయన మంగళవారం లేఖ రాశారు. ముఖ్యమంత్రి ఆరోపణలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఖండించారు. ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కేంద్ర మంత్రి గడ్కరీ, ఎంపీ బీవై రాఘవేంద్ర కార్యాలయాల నుంచి ఆహ్వానాన్ని పంపించామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి పీఠాన్ని కాపాడుకునే హడావిడిలో మైసూరు, హస్తిన, బెంగళూరు మధ్య వరుస ప్రయాణాలు చేస్తూ ఈ ఆహ్వానాన్ని చివరి వరకు ఆయన పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. చివరి క్షణంలో ఆహ్వానాన్ని చూసుకుని, తనను చివరిలో ఆహ్వానించారని ఆరోపించడం సిద్ధరామయ్యకే చెల్లిందంటూ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రగతికి కొన్ని పట్టువిడుపులు ఉండాలిగానీ.. ఇలా పట్టుబట్టి కూర్చోవడం తగదని తప్పుబట్టారు.

శుభకు సుప్రీంలో చుక్కెదురు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : వివాహ నిశ్చితార్థం అయిన అనంతరం సాఫ్ట్‌వేర్ ఇంజినీరు గిరీశ్‌ను తన ప్రియుడు, అతని అనుచరులతో కలిసి 2003లో హత్య చేయించిన న్యాయవాది శుభ, ఇతర నిందితులు వేసుకున్న అర్జీని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. నిందతులు జీవించి ఉన్నంత వరకు కారాగారంలోనే ఉండాలని దిగువ న్యాయస్థానం 2010లో, 2011లో ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ సర్వోన్నత న్యాయస్థానాన్ని వీరు ఆశ్రయించారు. డి.అరుణ్ వర్మ (ఏ1), ఎ.వెంకటేశ్ (ఏ2), దినేశ్ (ఏ3), శుభ (ఏ4) వేసుకున్న అర్జీని జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్.కె.సింగ్ పీఠం తోసిపుచ్చింది. వివాహం చేసుకోవడం ఇష్టం లేకపోతే, అదే విషయాన్ని చెప్పకుండా ప్రేమను చూపిస్తూ.. మాట్లాడాలి రమ్మని హెచ్ఏఎల్ విమానాశ్రయం పక్కన ఉన్న రహదారికి తీసుకువెళ్లి, తన ప్రియుడు, అతని అనుచరులతో కలిపి హత్య చేయడం రుజువైంది. అన్ని అంశాలు, సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని హంతకులకు జీవిత ఖైదును విధిస్తూ దిగువ న్యాయస్థానం ఆదేశించింది. ఆ ఆదేశాలను కర్ణాటక ఉన్నత న్యాయస్థానం కూడా సమర్థించింది. వయసుతో చేసిన దుడుకు పనిని క్షమించాలని కర్ణాటక గవర్నరును కోరుతూ ఎనిమిది వారాల్లోగా అర్జీ వేసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. గవర్నరుకు అర్జీ వేసుకునేంత వరకు బెయిలుపై ఉన్న నిందితులను అరెస్టు చేసి, కారాగారానికి పంపించవద్దని పోలీసులకు సర్వోన్నత న్యాయస్థానం సూచనలు చేసింది. ఈ కేసు చివరికి ఏ మలుపు తిరుగుతుందోననే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.



గిరీశ్‌తో శుభ (పాతచిత్రం)

తుంగభద్ర నదిలో మొసలి మృతి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లికోటె వద్ద తుంగభద్ర నది మధ్యలో సోమవారం సాయంత్రం చనిపోయిన మొసలి కన్పించింది. రాళ్లపై మొసలి వెల్లకిలా పడి ఉండి ఎంతసేపటికీ కదలకపోవడంతో మత్స్యకారులు బుట్టలో అక్కడికి వెళ్లి చూడగా మొసలి మృతి చెందిందని గుర్తించారు. ఇటీవల నదిలో మొసళ్ల బెడద అధికమైంది. స్నానానికి నదిలోకి దిగాలంటే భయంగా ఉందని స్థానికులు తెలిపారు.

మొసలి కళేబరం

ముఖ్యమంత్రికి ఖర్గే లేఖ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కర్ణాటకలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ నియమాల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు. ఉద్యోగుల పదోన్నతుల్లో అన్యాయం జరగకుండా చూడాలని లేఖలో కోరారు.

గడ్కరీ తీరుపై అసహనం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : శివమొగ్గ జిల్లా సింగదూరు వంతెన ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రొటోకాల్‌ను అనుసరించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందని హోం శాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ అసహనం వ్యక్తం చేశారు. కర్ణాటకలో చెడ్డ సంస్కృతికి తెరతీసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని విమర్శించారు.

ఒక పదవే చాలు: జార్ఖిహొళి

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : మంత్రిగా ఉన్న వ్యక్తులకు అదనపు బాధ్యతలు అప్పగించడం సరికాదని తాను పార్టీ వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సింగ్ సూర్జేవాలకు చెప్పానని ప్రజా పనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహొళి తెలిపారు. ఉత్తమ సేవలు అందించేందుకు ఒక పదవి చాలని ఆయన అభిప్రాయపడ్డారు.

పుష్కరకాలానికి నిందితుడి అరెస్టు

కార్వార, న్యూస్‌టుడే : బెయిలు తీసుకుని పుష్కరకాలంగా న్యాయస్థానం ముందు లొంగిపోని మహ్మద్ రఫీక్ బబ్బన్ ఖాన్ (48)ని యల్లాపుర ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. గుజరాత్‌లోని దాహోద్‌లో నిందితుడు తలదాచుకున్నట్లు గుర్తించి పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. నిందితుడ్ని అరెస్టు చేసి తీసుకువచ్చిన ఎస్సై సిద్ధప్ప గుడి, సిబ్బంది షఫీ, పరశురామ్ దొడ్డమనిని ఉన్నతాధికారులు అభినందించారు.

ప్రసాదంతిన్న భక్తులకు వాంతులు

హాసన, న్యూస్‌టుడే : అరసికెరె తాలూకా మాలెకల్ తిరుపతి గ్రామంలో చిక్కతిరుపతిగా గుర్తింపు పొందిన వేంకటేశ్వరస్వామి ఆలయం జాతరలో ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సోమవారం రాత్రి వితరణ చేసిన ప్రసాదాన్ని తిని పలువురు భక్తులు అస్వస్థతకు గురయ్యారు. పెరుగు, బిసిబెళెబాత్ రూపంలో 1500కు పైగా భక్తులకు ప్రసాదం తిన్న కొద్ది గంటల్లోనే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారిలో ఎక్కువ మంది వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడ్డారు. వారిలో 50 మంది భక్తుల పరిస్థితి విషమం కావడంతో వారిని చికిత్స కోసం అరసికెరె ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం అందరూ కోలుకున్నారని వైద్యులు తెలిపారు. మాలెకల్ తిరుపతి ఆలయంలో వెంకటరమణ స్వామి, పద్మావతి అమ్మవారి విగ్రహాలను వశిష్ఠ మహర్షి ప్రతిష్ఠాపించారని పురాణం చెబుతోంది. సుమారు 800 ఏళ్ల క్రితం హొయసళరు పాలనలో ఈ ఆలయాన్ని నిర్మించారు.

అది.. ఫైబర్ విగ్రహం కాదు

ఉడుపి, న్యూస్‌టుడే : కార్కళ శివార్లలోని ఉమ్మికల్ బెట్టపై ఏర్పాటు చేసిన పరశురాము' విగ్రహం ఫైబర్‌తో చేయలేదని నిపుణుల సమితి, పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. శిల్పి కృష్ణ నాయక్ కంచుతో చేయకుండా.. ఇత్తడితో దాన్ని చేశారని కార్కళ న్యాయస్థానంలో దాఖలు చేసిన 1231 పుటల నివేదికలో సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. కంచుతో చేయాలని చెబితే, ఫైబర్‌తో చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో న్యాయస్థానం విచారణకు సమితిని ఏర్పాటు చేసింది. ఆరోపణలకు సంబంధించి శిల్పి కృష్ణ నాయక, ఉడుపి నిర్మితి కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ్ కుమార్, ఇంజినీరు సచిన్ వై కుమార్‌లపై 2024 జూన్ 21న కేసు నమోదైంది. పరశురామ్ థీమ్ పార్కును బసవరాజ బొమ్మై ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించారు. కంచుబదులుగా ఇత్తడితో నిర్మించిన ఈ విగ్రహానికి సంబంధించిన కేసు విచారణ న్యాయస్థానంలో త్వరలో ప్రారంభం కానుంది.

అక్రమంగా తరలిస్తున్న గోవుల స్వాధీనం

ఉడుపి, న్యూస్‌టుడే : గ్రామాల్లో ఆవులు దొంగిలించి, కబేళాలకు తరలిస్తున్న మహ్మద్ కైఫ్, మహ్మద్ సుహైల్ ఖాదర్ అనే నిందితులను బైందూరు ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరు దొంగిలించి తరలిస్తున్న నాలుగు ఆవులను జప్తు చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, రెండు వారాలు న్యాయనిర్బంధానికి పంపిస్తూ బైందూరు న్యాయస్థానం ఆదేశించింది.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	75
క్యారెట్-	85
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	170
బీట్‌రూట్-	40
వంకాయలు-	60
బెండకాయలు-	65
ముల్లంగి-	45
నిమ్మకాయ-	280
పండ్లు,ఫలాలు ధరలు	
వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	195
బత్తాయి-	95

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

(c) eenadu

వ్యాపారులకు జరిమానా విధింపు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే: నగర పరిసరాలను నాశనం చేస్తున్న ప్లాస్టిక్‌ను నిషేధించినా కొందరు వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో పాలికె అధికారులు వారిపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా శివాజీనగర పండ్లు, కూరగాయల మార్కెట్‌లో తనిఖీలు చేపట్టారు. ప్లాస్టిక్ సంచులను వినియోగించే వ్యాపారులను గుర్తించారు. వారి నుంచి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. పదిమంది వ్యాపారులకు రూ.3600 జరిమానా విధించి వసూలు చేశారు. పర్యావరణ ప్రేమికుల నుంచి వస్తున్న ఫిర్యాదులతో నగరవ్యాప్తంగా తనిఖీలు చేస్తున్నామని, పట్టుబడిన వ్యాపారులపై భారీగా జరిమానాలు విధిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

రూపాయికి రూ.30వేలు చెల్లించిన ఆర్టీసీ

మైసూరు, న్యూస్‌టుడే: చిల్లర లేదంటూ న్యాయవాది జె.కిరణ్‌కుమార్ నుంచి ఆర్టీసీ కండక్టర్ ఒక్క రూపాయి అదనంగా తీసుకున్నారు. ఇందుకు ఆర్టీసీ రూ.30 వేలు మూల్యం చెల్లించాల్సి వచ్చింది. వివరాలు.. మైసూరు నుంచి బెంగళూరుకు 2024 డిసెంబరు 31న తాను వచ్చిన ఏసీ బస్సులో కిరణ్‌కుమార్ నుంచి కండక్టర్ టికెట్ ధర రూ.389 బదులుగా ఒక రూపాయి చేర్చి రూ.390లు తీసుకున్నాడు. తనకు చిల్లర ఇవ్వాలని కోరినా కండక్టర్ నిరాకరించడంతో కిరణ్‌కుమార్ వినియోగదారుల న్యాయస్థానంలో దావా దాఖలు చేశారు. విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం కిరణ్‌కుమార్‌కు వ్యాజ్యం ఖర్చు, పరిహారంతో కలిపి మొత్తం రూ.30వేలు ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించింది.

హో సూ రు క బు ర్లు

పేదల పక్షపాతి కామరాజ్

హోసూరు, న్యూస్‌టుడే: పేదల కోసం అనేక పథకాలు అమలుచేసి వారి గుండెల్లో నిలిచిన మహా నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి కామరాజ్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్ అన్నారు. హోసూరులోని నేతాజీ రోడ్డులో మురళీధరన్ నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ఎదుటనున్న కామరాజ్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలు సమర్పించి నివాళులర్పించి మాట్లాడారు. కామరాజ్ పాలనలో పేదలు ఎంతో ఆనందంగా ఉన్నారని గుర్తుచేసుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు త్యాగరాజన్, జిల్లా కోశాధికారి మహదేవ, సీనియరు నాయకులు శివన్నరెడ్డి, కీర్తిగణేష్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మునిరాజ్ ఆధ్వర్యంలో కామరాజ్ కాలనీలోని అప్పావు పిళ్లై కల్యాణ మంటపం దగ్గరనున్న ఆయన నిలువెత్తు విగ్రహానికి నాయకులు, కార్మికులు పూలమాల వేసి గౌరవం చెల్లించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు వితరణ చేశారు. విడుదల చిరుతలు జిల్లా అధ్యక్షుడు ఎం.రామచంద్రన్ కామరాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కామరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు మురళీధరన్ తదితరులు

కామరాజ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకుడు మునిరాజ్, కార్మికులు

ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

హోసూరు, న్యూస్‌టుడే: హోసూరు-డెంకణీకోట మార్గంలో మత్తిగెరి వద్ద ఆగిఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హోసూరు నగరపాలికె పరిధి మిడిగిరిపల్లి గ్రామానికి చెందిన మోహన్‌బాబు కుమారుడు హరీష్(14) సమీప అందివాడి ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన హోటలు కార్మికుడు వీరేంద్రసింగ్ పుత్రుడు ఆరియన్‌సింగ్(13) ఎనిమిది, మారెమ్మ ఆలయ పూజారి జగన్నాథన్ కొడుకు మదన్(14) తొమ్మిదో తరగతి చదువుతున్నారు. వీరు ముగ్గురూ మిత్రులు. సోమవారం సాయంత్రం మదన్ తన తండ్రి ద్విచక్ర వాహనంపై ఇద్దరు మిత్రులను ఎక్కించుకొని సరదాగా బయటకు వెళ్లారు. మత్తిగిరి కూటు రోడ్డులో వెళుతుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన విద్యార్థులు అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందుకున్న మత్తిగిరి పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హోసూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అడిషనల్ ఎస్పీ శంకర్, హోసూరు ఏఎస్పీ అక్షయ్ పరిస్థితిని సమీక్షించారు. రోడ్డు పక్కన లారీని ఆపిన కేరళలోని పాలక్కాడుకు చెందిన డ్రైవర్ రవిని అరెస్టు చేశారు. వంశోద్ధారకులను పోగొట్టుకున్న తల్లిదండ్రుల రోదనలతో ఆసుపత్రి మారుమోగింది. ఆ దృశ్యాన్ని చూసిన వారు కన్నీరు పెట్టుకోవడం కనిపించింది. కేసు దర్యాప్తులో ఉంది.

రోడ్డుపై విద్యార్థుల మృతదేహాలు

ఆడేద్దాం...కసరత్తులు చేసేద్దాం

పరికరాలు, ఆట వస్తువులకు మరమ్మతులు

ఆరుబయలు వ్యాయామశాలలో పరికరాన్ని బాగుచేస్తున్న కార్మికుడు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ఉద్యానవనాల్లో పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు, ఆరు బయలు వ్యాయామశాలల్లోని పరికరాలు పాడై నెలలు గడిచిపోయాయి. ఈ నేపథ్యంలో నగర పాలికె అధికారులు వాటికి మరమ్మతులు చేయిస్తున్నారు. పూర్తిగా పాడైన వాటి స్థానంలో కొత్తవి అమర్చుతున్నారు. కొన్నాళ్ల క్రితం పాలికె ప్రతి పార్కులో పిల్లలకు క్రీడా వస్తువులు, పెద్దలకు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసింది. కొన్ని ఉద్యానవనాల్లో అవి పాడై ఎందుకూ పనికి రాకుండా పోయాయి. కొంత మంది తెలియక వాటిని వినియోగించి చిన్నపాటి ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఫిర్యాదులు అందుకున్న పాలికె అధికారులు తగు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బసవేశ్వరనగర, జేపీనగర, జయనగర, యలహంక, మహదేవపుర తదితర ప్రాంతాల్లోని 38 ఉద్యానవనాలు, వ్యాయామశాలల్లో పాడైన పరికరాలు, ఆట వస్తువులను గుర్తించి బాగు చేయిస్తున్నారు. నగరంలో మొత్తం 1128 ఉద్యానవనాలు ఉన్నాయి. వాటిలో 800 పార్కుల్లో ఆరుబయలు వ్యాయామశాలలు, పిల్లలకు ఆట వస్తువులున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్నింటినీ పరిశీలించి పిల్లలు, పెద్దలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరమ్మతులు చేపడుతున్నట్లు పాలికె అధికారులు వివరించారు. పరికరాల, ఆట వస్తువులు అందుబాటులోకి రావడంతో పిల్లలు ఆడుకుంటామని, పెద్దలు కసరత్తులు చేస్తామంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారుల ఆట వస్తువుకు వెల్డింగ్ చేస్తూ..

శుభాంశు శుక్లాకు శుభాకాంక్షలు

బెంగళూరు (మారతహళ్లి): అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ నుంచి భూమికి క్షేమంగా తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుభాకాంక్షలు తెలిపారు. డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతరిక్షంలోకి వెళ్లి అక్కడ దిగ్విజయంగా 18 రోజులుండి, అనంతరం తిరిగి వచ్చిన ఆయనకు వారిద్దరూ తమ సామాజిక మాధ్యమాల ద్వారా అభినందనలు తెలిపారు.

19 నుంచి ఇంటింటికీ పోలీసు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: జనస్నేహి పోలీసు వ్యవస్థలో భాగంగా 19 నుంచి ఇంటింటికీ పోలీసు కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు విజయనగర టోల్‌గేట్ వద్దనున్న కాసియా భవన్‌లో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. హోంమంత్రి డాక్టర్ పరమేశ్వర్, డీజీపీ ఎం.ఎ.సలీం తదితరులు హాజరవుతారని తెలిపారు.

ప్రభుత్వ భూముల్లో అనధికార సాగు తగదు

తుమకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేయాలని జిల్లా పాలనాధికారి శుభా కళ్యాణ్ తహసీల్దారు రాజేశ్వరిని ఆదేశించారు. తుమకూరు తాలూకా హెబ్బూరు హోబళి బన్ని కుప్పే గ్రామానికి చెందిన సర్వే నంబర్ 82లోని ప్రభుత్వ బంజరు భూమిలో కొందరు అనుమతి లేకుండా సాగు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా పాలనాధికారి మంగళవారం గ్రామానికి వెళ్లి భూములను పరిశీలించారు. రెవెన్యూ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ ఇప్పటికే కబ్జాదారులను హెచ్చరించాం. నమూనా 57 దరఖాస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా పాలనాధికారి తెలిపారు. అనంతరం ఆమె సర్వే నంబర్ 156లోని హెబ్బూరు అమాని చెరువును పరిశీలించారు. సుమారు 420 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువులో మట్టిని అక్రమంగా తోటలు, ఇటుకల తయారీకి తరలిస్తున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. చెరువులో మట్టిని తరలించడానికి ప్రయత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దారు భూమేష్ నాయక్, పీడీఓ సవిత, తదితరులున్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న జిల్లాధికారి శుభా కళ్యాణ్ తదితరులు

సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే: నేటి ఆధునిక ప్రపంచంలో యువతకు సనాతన ధర్మం గొప్పదనం తెలియజేయాల్సిన అవసరం ఉందని దాసరహళ్లి నియోజకవర్గ శాసనసభ్యుడు మునిరాజు అన్నారు. ఆయన మంగళవారం కమ్మగుండనహళ్లి రెండో క్రాస్‌లో ఉన్న పోలేరమ్మ ఆలయంలో శ్రీరామ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన జాతరను ప్రారంభించి మాట్లాడారు. యువత మన హిందూ సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోతున్నారని, పాశ్చాత్య పోకడల పట్ల ఆకర్షితులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వెంకటరావు ఎమ్మెల్యే మునిరాజును సత్కరించారు. భక్తులు పోలేరమ్మను దర్శించుకుని పొంగళ్లు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షుడు సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి శశిరి మంజునాథ్, నాయకులు, రమేష్, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, పదాధికారులు

పారిశ్రామికవేత్తలకు బెదిరింపులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: మాఫియా డాన్ లారెన్స్ బిష్ణోయ్ పేరుతో పలువురు పారిశ్రామికవేత్తలకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న నిందితుల జేపీనగర్ నివాసి మహ్మద్ రఫీక్, ఉత్తరప్రదేశ్ వాసులు శిశుపాలిసింగ్, వంశసిదేవ్, అమిత్‌ను శేషాద్రిపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి కారు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 8న ఓ పారిశ్రామికవేత్తకు నిందితులు ఫోన్ చేసి రూ.కోటి ఇవ్వాలని, లేకపోతే ఆయన కుమారుడిని అపహరిస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ కేసు దర్యాప్తును సీసీబీ పోలీసులకు అప్పగించారు. వారు జేసీ రోడ్డులోని కారు సౌండ్ పరికరాలు వ్యాపారం చేస్తున్న మహ్మద్ రఫీక్‌ను అరెస్టు చేశారు. ఆయన ఇచ్చిన సమాచారంతో మిగిలిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఓ కేసులో దిల్లీ పోలీసులు మహ్మద్ రఫీక్‌ను అరెస్టు చేసి తిహార్ జైలుకు పంపించారు. ఆ సమయంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నిందితులు అతడికి పరిచయమైనట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసు అధికారులు తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

బెంగళూరు (యడియూరు), న్యూస్‌టుడే: నగరంలోని మహాలక్ష్మీపుర లేఅవుట్ నియోజకవర్గంలో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఇంజినీర్లపై ఉందని ఎమ్మెల్యే గోపాలయ్య అన్నారు. ఆయన మంగళవారం మహాలక్ష్మీపుర లేఅవుట్‌లోని మారుతినగర మూడో క్రాస్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి వార్డులో ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులు ఆలస్యం కాకుండా చూడాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రోడ్డు చూసి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే గోపాలయ్య

మృతదేహం వెలికితీత

మాన్వి: తాలూకాలోని రబ్బణకల్ క్యాంపు వద్ద చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లి చెరువులో గల్లంతైన నాగరాజ్ మృత దేహాన్ని అగ్నిమాపక వారు వెలికితీశారు. సోమవారం మధ్యాహ్నం నుంచి మంగళవారం సాయంత్రం వరకు అగ్నిమాపక దళం సిబ్బంది చెరువులో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకి తీశారు. మృతదేహాన్ని చూడగానే నాగరాజ్ కుటుంబ సభ్యుల ఆక్రందన మిన్నంటింది.

త్వరలో పాలికెకు ఎన్నికలు

బెంగళూరు (కుమారస్వామి లేఅవుట్), న్యూస్‌టుడే: గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) పరిధిలో ఐదు పాలికెలను ఏర్పాటు చేసి త్వరలో ఎన్నికలు జరుపుతామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. ఆయన మంగళవారం జక్కూర్ విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ్యుడు రిజ్వాన్ హర్షద్ నేతృత్వంలో ఏర్పడిన సమితి ఐదు పాలికెలను సిఫారసు చేసిందని గుర్తుచేశారు. కొందరు వ్యతిరేకించినా, పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఐదు పాలికెలు ఏర్పాటు చేయాల్సి వస్తోందన్నారు. దీనివల్ల కార్యకర్తలకు రాజకీయంగా ఎక్కువ అవకాశాలు దొరుకుతాయని ఆయన చెప్పారు.

ఔషధ ప్రదర్శనశాల అవసరం

రాయచూరు, న్యూస్‌టుడే: నవోదయ ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఔషధ ప్రదర్శనశాల సేవలు మొదలయ్యాయి. ఔషధ నియంత్రణ శాఖ సహాయక అధికారి పి.ఉదయ్ కిశోర్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు మందుల చరిత్రపై అవగాహన, విద్యా నైపుణ్యం పెంపొందించుకునేందుకు, పరిశోధనలకు ఈ ప్రదర్శనశాల ఉపయోగపడుతుందన్నారు.

45 కేజీల గంజాయి ధ్వంసం

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద వివిధ కేసుల్లో 45 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ఎస్పీ కార్యాలయ సిబ్బంది తెలిపారు. వాటిని జిల్లాస్థాయి మత్తుపదార్థాల నివారణ సమితి ఆధ్వర్యంలో ధ్వంసం చేయడానికి సంబంధిత కోర్టుల నుంచి అనుమతి పొందారు. అనంతరం తుమకూరు జిల్లా కోరా పోలీస్ స్టేషన్ సరిహద్దులోని పారిశ్రామిక వాడలో నిబంధనలకు అనుగుణంగా నాశనం చేసినట్లు సిబ్బంది వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి మూటలతో ఎస్పీ అశోక్ తదితరులు

బంగారు నగలు స్వాధీనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: మల్లేశ్వరంలోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు నిందితులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.38.41 లక్షల విలువచేసే బంగారు నగలు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. శ్రీరాంపుర నివాసి సుందర్, నెహ్రూ నగర్‌కు చెందిన రిచర్డ్, కమ్మగుండనహళ్లిలో ఉంటున్న అరుణ్‌కుమార్‌ను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్లు డీసీపీ సైదులు ఆడావత్ తెలిపారు.

58 ద్విచక్ర వాహనాలు...: నగరంలోని వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్నారనే ఆరోపణలపై హుసేన్, జాఫర్, ఇబ్రహీం, మహ్మద్ అలి అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.36 లక్షలు విలువచేసే 58 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రాజగోపాలనగర, వైట్‌ఫీల్డ్, మహదేవపుర తదితర ప్రాంతాల్లో వీటిని నిందితులు చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

క్రైం కార్నర్

ఆటోడ్రైవర్ హత్య

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే: దర్శన్ (27) అనే ఆటో డ్రైవర్‌ను కొంతమంది హత్య చేసిన ఘటన సోమవారం రాత్రి హెబ్బగోడి పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్శన్ జిగణిలో తన చిన్నమ్మ ఇంట్లో ఉంటున్నాడు. రాత్రి 11 గంటలకు చందాపుర మార్గంలో ఆటోలో వస్తుండగా నిందితులు అడ్డగించి కత్తులతో పొడిచి హత్య చేసి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో బెంగళూరు వాసి ఆత్మహత్య

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలోని రాఘవేంద్రకాలనీ శివారు తడకలేరు వాగులో సోమవారం బెంగళూరుకు చెందిన దేవరాజు అనే వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు వెలికితీశారు. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాజ్ కుమారుడు జోసెఫ్ మంగళవారం బెంగళూరు నుంచి బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వివరాలు తెలిపారు. బెంగళూరులో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే దేవరాజ్ కుటుంబ పోషణకు అప్పులుచేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవారు. ఈ నేపథ్యంలో ఐదు రోజుల కిందట బెంగళూరు నుంచి అనంతపురం వచ్చి తడకలేరు వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. జోసెఫ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో ఒకరి మృతి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆంధ్రా-కర్ణాటక సరిహద్దుల్లో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు మండలం కదిరికుంటపల్లెకు చెందిన శ్రీనివాసులు (42) ద్విచక్ర వాహనంపై మదనపల్లె నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా చీకలబైలు చెక్‌పోస్టు సమీపంలోని అక్కిబిక్కికాలనీ వద్ద వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న బెంగళూరుకు చెందిన ఉమేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనకు రాయల్పాడు 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాయల్పాడు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

17మందిపై రౌడీషీట్ నమోదు

బెంగళూరు (హొయసలనగర), న్యూస్‌టుడే: నగర రహదారులపై చిన్న కారణానికి వాహనచోదకులతో వాగ్వాదానికి దిగడంతో పాటు దాడులకు పాల్పడుతున్న నిందితు(రోడ్డు రేజ్)లపై నగర పోలీసులు రౌడీషీట్ నమోదు చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో కొందరు వాహనదారులు ఇతర వాహనాలను ఢీకొని గొడవకు దిగి బలవంతంగా డబ్బులు గుంజుతున్నారు. మరికొందరు కొన్ని వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఘర్షణకు దిగి వాటిని ధ్వంసం చేస్తున్నారు. 2022 నుంచి 2025 వరకు ఇలాంటివి 88 కేసులు నమోదు చేసుకున్న పోలీసులు 123 మందిని అరెస్టు చేశారు. వారిలో 17మందిపై రౌడీషీట్ నమోదు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

భారీగా డిటోనేటర్ల పట్టివేత

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం నుంచి గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత డిటోనేటర్లు తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఘట్‌కేసర్ పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం ఎస్సై ఎస్‌కే హీనా సిబ్బందితో కలిసి హైదరాబాద్ శివారులోని వరంగల్ జాతీయ రహదారి యంనంపేట కూడలి వద్ద వాహనాలను తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా వస్తున్న రెండు కార్లను ఆపి సోదా చేశారు. అందులో 12 వేల నిషేధిత ఎలక్ట్రిక్ డిటోనేటర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కార్లలో ఉన్న హనుమకొండ భీమారం మండలం గోపాల్‌పురానికి చెందిన బొమ్మకంటి వేణుగోపాల్ (54), యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం గాంధీనగర్‌కు చెందిన గుండు శ్రీనాథ్ (39), తాటిపల్లి రవీందర్ (41) కర్ణాటక రాష్ట్రానికి చెందిన సంగన్‌గౌడ్ (31), మడివలప్పగౌడ్ (32), బసప్పగౌడ్ (32)లను అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకలోని సాయి ఎంటర్‌ప్రైజెస్ నుంచి డిటోనేటర్లు కొనుగోలు చేసి భువనగిరి కాప్రయపల్లిలోని వెంకటేశ్‌కు అప్పగించేందుకు తీసుకువెళ్తున్నట్లు విచారణలో గుర్తించారు. వారి నుంచి డిటోనేటర్లు, రెండు కార్లను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు నిమిత్తం ఎస్సై ప్రభాకర్‌రెడ్డికి అప్పగించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం RCC 4/2013

పిటీషన్:
భీముని వెంకటరమణ వగైరాలు ... పిటీషనర్స్
మరియు
పాలూరి కాశీవిశ్వేశ్వరరావు వగైరాలు
... రెస్పాండెంట్స్

R7: భీముని కిషోర్, S/o లేటు సత్యనారాయణ, 44 సం॥, ప్రైవేట్ ఉద్యోగి, బెంగుళూరు, కర్నాటక రాష్ట్రం
R13: ముత్యాల గంగారత్నం, W/o సత్యనారాయణ, 58 సం॥, బెంగుళూరు, కర్నాటక రాష్ట్రం

పై నెంబర్ గల పిటిషన్‌లో R7, R13గా మీరు ఉన్నారు. పిటీషనర్ మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను అమలు కాని కారణంగా శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా పిటీషన్ నోటీసులు పంపు విధంగా ఆర్డరు పొందియున్నారు. కావున వాయిదా తేదీ: 28-7-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 28-7-2025
సం/- **మద్దా శ్రీనుబాబు,** అడ్వకేట్,
తాడేపల్లిగూడెం, సెల్: 99637 39591, 79977 44888

17న బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: జాతీయ సబ్-జూనియర్ బాలికల ఫుట్‌బాల్ పోటీల నేపథ్యంలో కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం 17న కర్ణాటక జట్టు ఎంపిక ప్రక్రియ నిర్వహించనుంది. బెంగళూరులోని ఫుట్‌బాల్ మైదానంలో జరగనున్న ఎంపిక పోటీల్లో 2012 తర్వాత పుట్టిన వారు పాల్గొనేందుకు అర్హులు. ఆసక్తి కలిగిన వారు ఆధార్ కార్డులు, జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో ఆరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరు కావాలని సంఘం కార్యదర్శి ఎం.కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అలరిస్తున్న నగల ప్రదర్శన

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నగరంలో ఈ నెల 7 నుంచి కొనసాగుతున్న భీమ బ్రిలియన్స్ డైమండ్ జువెలరీ ఫెస్టివల్ మహిళలను అలరిస్తోంది. చక్కని డిజైన్లతో అత్యున్నత నైపుణ్యంతో తీర్చిదిద్దిన బంగారు నగలు, వజ్రాభరణాలు రాయితీ ధరలపై లభిస్తున్నాయని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఎంచుకున్న ప్రతి వజ్రంపై క్యారెట్‌కు రూ.7 వేలు తగ్గింపు ఉంటుందని చెప్పారు. ఆఫర్‌లో వజ్రాభరణాలను కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు రూ.2లక్షల వరకు బంగారు, వెండి ఆభరణాలను ఉచితంగా పొందవచ్చని, ఈ అవకాశం 27 వరకే ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

ఆసక్తికరంగా క్రికెట్ ఆటగాళ్ల వేలం

వైశాక్ లువ్నిత్ సిసోడియా మన్వత్‌కుమార్ అభినవ్ మనోహర్ కరుణ్‌నాయర్ దేవదత్ పడికల్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక టీ20 ‘మహారాజ ట్రోఫీ’ పోటీలో తలపడనున్న జట్లలో ఆడే ఆటగాళ్ల వేలం ప్రక్రియ మంగళవారం ఆసక్తికరంగా సాగింది. ఆగస్టు 11 నుంచి 27 వరకు పోటీలు చిన్నస్వామి క్రీడాంగణంలో జరగనున్నాయి. వేలం ప్రక్రియలో గుల్బర్గా మైస్టిక్స్, హుబ్లీ టైగర్స్, శివమొగ్గ లయన్స్, మైసూరు వారియర్స్, బెంగళూరు బ్లాస్టర్స్, మంగళూరు డ్రాగన్స్ ఫ్రాంచైజీల యాజమాన్యాలు పాల్గొని ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. హుబ్లీ టైగర్స్ జట్టు దేవదత్త పడికల్‌ను రూ.13.20 లక్షలు, అభినవ్ మనోహర్‌ను రూ.12.20లక్షలు, కేసీ కారియప్పను రూ.4.20లక్షలు, మన్వత్‌కుమార్‌ను రూ.లక్ష, మహమ్మద్ తాహను రూ.4.60 లక్షలకు కొనుగోలు చేసింది. గుల్బర్గా జట్టు వి.వైశాక్‌ను రూ.8.80లక్షలు, లువ్నిత్ సిసోడియాను రూ.7.20లక్షలు, లవీష్‌కుశాల్‌ను రూ.7.75 లక్షలు, కేవీ సిద్ధార్థను రూ.6.10లక్షలు, ప్రవీణ్‌దుబేను రూ.6.80లక్షలు, మనీష్‌రెడ్డిని రూ.4.65లక్షలకు కొనుగోలు చేసింది. శివమొగ్గ జట్టు అనీశ్వర్‌గౌతమ్‌ను రూ.8.20 లక్షలు, వి.కౌశిక్‌ను రూ.5.90లక్షలు, హార్దిక్‌రాజ్‌ను రూ.5.80లక్షలు, డి.అవినాష్‌ను రూ.5.40లక్షలు, నిహాల్‌ఉల్లాళ్‌ను రూ.2.10 లక్షలకు కొనుగోలు చేసింది. మైసూరు వారియర్స్ జట్టుకు కరుణ్‌నాయర్ రూ.6.80లక్షలు, కె.గౌతమ్ రూ.4.40లక్షలు, శిఖర్‌శెట్టి రూ.4.70లక్షలకు అమ్ముడయ్యారు. బెంగళూరు బ్లాస్టర్స్ విద్యాధర్ పాటీల్‌కు రూ.8.30లక్షలు, రోహన్‌నవీన్‌కు రూ.4.25 లక్షలు, మాధవ్ బజాజ్‌కు రూ.3.15 లక్షలు వెచ్చించింది. మంగళూరు జట్టు శ్రేయస్‌గోపాల్‌ను రూ.8.60లక్షలు, ఎస్.శివరాజ్‌ను రూ.6.55లక్షలు, అభిలాష్‌శెట్టిని రూ.6.30లక్షలకు కొనుగోలు చేసింది.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

౧౦౦ టీఎంసీల చేరువలో ఆలమట్టి

రాయచూరు, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటకలోని అతి పెద్ద జలాశయం ఆలమట్టిలో నీటి మట్టం వంద టీఎంసీలకు చేరువలో (మొత్తం సామర్థ్యం 123.081 టీఎంసీలు) ఉంది. మరో 25.943 టీఎంసీల వరద ప్రవాహం చేరితే నిండిపోతుంది. మంగళవారం ఉదయానికి 97.138 శతకోటి ఘనపుటడుగుల నీటి మట్టం నమోదైంది. 33.313 టీఎంసీల నీటి మట్టం కలిగిన నారాయణపురలో 30.001 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వ ఉంది. ఆలమట్టిలోకి 42,577 క్యూసెక్కులు వరద నీరు పారుతుంటే, నదికి పాతిక వేల క్యూసెక్కులను వదులుతున్నారు. గడిచిన రోజు మట్టాన్ని పరిశీలిస్తే ఇన్‌ఫ్లో తగ్గింది. అవుట్‌ఫ్లోను ఐదువేల క్యూసెక్కులకు పెంచారు. నారాయణపురలో ఇన్‌ఫ్లో 5వేల క్యూసెక్కులకు పుంజుకుంది. అవుట్‌ఫ్లో స్థిరంగా ఉంది.

మృతదేహం వెలికితీత

మాన్వి: తాలూకాలోని రబ్బణకల్ క్యాంపు వద్ద చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లి చెరువులో గల్లంతైన నాగరాజ్ మృత దేహాన్ని మంగళవారం వెలికితీశారు. సోమవారం మధ్యాహ్నం నుంచి మంగళవారం సాయంత్రం వరకు అగ్నిమాపక దళం సిబ్బంది చెరువులో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకి తీశారు. మృతదేహాన్ని చూడగానే నాగరాజ్ కుటుంబ సభ్యుల ఆక్రందన మిన్నంటింది. ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్, రబ్బణకల్ క్యాంపు చెరువు వద్ద పరిస్థితిని పరిశీలించారు. మాన్వి అగ్నిమాపకదళ ఠాణాధికారి ఎం.ఎఫ్.డిసోజా, పీఐ చంద్రశేఖర్ కెంచరెడ్డి, సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

తాయమ్మ కుటుంబానికి పరిహారం

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకాలోని కాతరకి గ్రామంలో శుక్రవారం రాత్రి ఇంటి గోడ కూలి మృతి చెందిన తాయమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే హంపయ్యనాయక్ మంగళవారం పరిహారం అందించారు. ప్రకృతి వికోపనిధి నుంచి విడుదలైన రూ.5 లక్షల చెక్కును ఆయన తాయమ్మ కుమారుడు రమేష్‌కు అందించారు. శవసంస్కారానికి రూ.25వేలు అందించారని తహసీల్దార్ భీమరాయ రామసముద్ర సూచించారు. పంచ గ్యారంటీల సమితి అధ్యక్షుడు బి.కె.అమరేశప్ప, పిఠాపుర బ్యాంకు అధ్యక్షుడు రాజా సుభాష్‌చంద్ర నాయక్, మాజీ అధ్యక్షుడు జలాలీసాబ్, నరసింహ కాతరకి తదితరులు పాల్గొన్నారు.

అభిమన్యుడే రథసారథి!

మైసూరు: మైసూరు దసరా వేడుకల్లో జంబూ సవారీకి ఈసారి కూడా అభిమన్యు (59) అనే ఏనుగే నేతృత్వం వహించనుంది. జంబూ సవారీలో పాల్గొనే ఏనుగుల ఎంపిక ప్రక్రియను ఆరు శిబిరాల నుంచి ఎంపిక చేస్తున్నామని అటవీశాఖ ప్రభుత్వానికి తెలిపారు. ఇప్పటికే దుబారె, మత్తిగోడ, బళ్ల శిబిరాల్లో ఏనుగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. మొదటి దశలో పాతికి ఏనుగులను ఎంపిక చేసి, వాటి జాబితాను ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. తుది దశలో వాటి సంఖ్యను తగ్గించుకుంటూ వెళతామని వివరించారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అప్పణ్ణ

రంగమందిరంలో అప్పణ్ణకు నివాళి

ఊరేగింపులో కళాకారుల ప్రదర్శన

రాయచూరు, న్యూస్‌టుడే: సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు, బలహీన వర్గాల హక్కుల కోసం హడపద అప్పణ్ణ జీవితాంతం శ్రమించారని హట్టి ప్రభుత్వ పీయూసీ కళాశాల ప్రిన్సిపల్ కమలాబాయి కీర్తించారు. జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో అప్పణ్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయం బసవేశ్వర కూడలి వద్ద జిల్లా అదనపు పాలనాధికారి శివానంద అప్పణ్ణ చిత్రపటంతో చేపట్టిన ఊరేగింపును ప్రారంభించారు. అంబేడ్కర్ కూడలి మీదుగా బయలుదేరిన ఊరేగింపు మధ్యాహ్నం రంగమందిరం చేరుకుంది. అక్కడ నగర పాలక సంస్థ బాధ్య అధ్యక్షుడు సాజిద్ సమీర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పణ్ణ చిత్రపటానికి పుర ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమలాబాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అప్పణ్ణ అడుగుజాడల్లో నడవాలన్నారు. అనంతరం పది, పీయూసీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విశ్రాంత ఉద్యోగులను హడపద సమాజం సత్కరించింది. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గం ప్రముఖులు గద్దెప్ప, మహాలక్ష్మీశ్వరప్ప, శివబసవ, నాగరాజ్, ధనంజయ, శివణ్ణ, మరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వారపు రైళ్ల సేవలు పొడిగింపు

రాయచూరు రైల్వేస్టేషన్

రాయచూరు, న్యూస్‌టుడే: జులై నెలాఖరు వరకు నడిచే హుబ్బళ్లి-రామేశ్వరం మధ్య తిరిగే వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్ల సేవలను ఆగస్టు చివరి వరకు పొడిగించామని, రామనాథపురం వరకే సంచరిస్తాయని నైరుతి రైల్వే విభాగం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. హుబ్బళ్లి-రామేశ్వరం (రైలు సంఖ్య 07355) ఆగస్టు 9, 16, 23, 30 వరకు, రామేశ్వరం-హుబ్బళ్లి (రైలు సంఖ్య 07356) అదే నెల 10, 17, 24, 31 వరకు సేవలందిస్తాయి. ప్రయాణికుల రద్దీ దృష్టిలో ఉంచుకుని పొడిగించారు. హుబ్బళ్లిలో ఉదయం 6.50 గంటలకు బయలుదేరుతుంది. హావేరి, రాణిబెన్నూరు, హరిహర, దావణగెరె, చిక్కజాజూరు, బీరూరు, అరిసికెర, తిపటూరు, బాణసవాడి, హోసూరు, ధర్మపురి, సేలం, నామక్కల, కరూరు, తిరుచానపల్లి, పుద్దుకొక్కట్టై, కరైకుడి, శివగంగ, మన మదురై మీదుగా రామనాథపురాన్ని చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రామనాథపురంలో రాత్రి 10 గంటలకు వదులుతుంది.

ఆగస్టు 27 వరకు: సికింద్రాబాద్-అరిసికెర(07079), అరిసికెర-సికింద్రాబాద్ (07080) మధ్య వారపు రైళ్లు ఆగస్టు 27 వరకు సంచరిస్తాయి. సికింద్రాబాద్‌లో ఆదివారం సాయంత్రం 6.05 గంటలకు వదులుతుంది. బేగం పేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, యాదగిరి, కృష్ణా, రాయచూరు, మంత్రాలయం రహదారి, గుంతకల్లు, గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, తుమకూరు మీదుగా మరుసటి రోజు మధ్యాహ్నం 12.45 గంటలకు అరిసికెరెకు చేరుతుంది. రాయచూరు స్టేషన్‌కు 10.53 గంటలకు వస్తుంది. అరిసికెరెలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి రాయచూరుకు తెల్లవారుజామున 1.48 గంటలకు ఆగుతుంది.

అనుమతిలేని వైద్యులపై చర్యలు తప్పవు

వైద్యులు, అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా పాలనాధికారి నితీశ్

రాయచూరు, న్యూస్‌టుడే: కర్ణాటక వైద్య, ఆయుర్వేద, యునానీ బోర్డుల నుంచి అనుమతులు పొందకుండా వైద్యులుగా చలామణి అవుతున్న, ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబుల నిర్వహిస్తున్న చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా పాలనాధికారి నితీశ్ హెచ్చరించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన వైద్యుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. కేపీఎంఈలో ఆయుర్వేద లేదా హోమియోపతి ఆసుపత్రిగా నమోదు చేయించి అల్లోపతి క్లినిక్ నడిపినా, అగ్నిమాపక సురక్షా వ్యవస్థ కల్పించుకున్నా చర్యలు తప్పవన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దేవదుర్గ తాలూకాలో పది, సిరివార, మాన్వి తాలూకాల్లో రెండు చొప్పున క్లినిక్‌లకు ఆరోగ్య శాఖ నోటీసులిచ్చిందని వెల్లడించారు. ఆసుపత్రులను చట్టపరిధిలోనే నిర్వహించాలని సూచించారు. మూడేళ్ల జైలుశిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తారని నితీశ్ చెప్పారు. తరచూ తనిఖీలు చేపట్టాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.

దిన్నిలో ఘనంగా కళా సంభ్రమం

తబలా కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా దిన్నిలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కళా సంభ్రమం వైభవంగా జరిగింది. సోమవారం సాయంత్రం ఆరు గంటలకు ఆరంభమైన సంభ్రమం రాత్రి 10 గంటలకు ముగిసింది. తొలుత తబలా కొట్టి సంభ్రమాన్ని ప్రారంభించిన పంచాయతీ మాజీ సభ్యుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ చరవాణులతో ఎక్కువ సమయాన్ని గడిపే పిల్లలను ఇక్కడికి రప్పించి, వారికి దేశ సంప్రదాయ కళలను పరిచయం చేయడం అభినందనీయమన్నారు. ఉన్నత పాఠశాల ముఖ్య గురువు రమాదేవి మాట్లాడుతూ [illegible] సుదర్శ బృందం గ్రామానికి కళాకారులతో విచ్చేసి ఉల్లాసాన్ని కలిగించారని ప్రశంసించారు. ఈ సందర్భంగా గాయకులు ఆలపించిన భక్తి గీతాలను భక్తులను పారవశ్యంలో ముంచెత్తాయి. జానపద నృత్యాలు ఆద్యంతం అలరించాయి. పట్టణ ప్రముఖులు రాఘవేంద్ర, రాజగోపాల్, విజయకుమార్, పికళిహాళ అయ్యప్ప స్వామి, మోహన్ బడిగేరా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కత్తిపోట్లకు యువకుడి బలి

ధార్వాడ, న్యూస్‌టుడే: సోమవారం రాత్రి కత్తిపోట్లకు గురై హుబ్బళ్లి కిమ్స్‌లో చేరిన రామచంద్ర రాజు గైక్వాడ్ (22) అనే యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. బాజా మళ్లికి అనే నిందితుడు రాజుతో గొడవకు దిగి పరారయ్యాడు. నగదు లావాదేవీలకు సంబంధించి గత కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య గొడవలు ఉన్నాయి. పరారీలో ఉన్న నిందితుని కోసం ధార్వాడ ఉపనగర ఠాణా పోలీసులు గాలింపు చేపట్టగా మంగళవారం వేకువ జామున పోలీసులకు ఎదురయ్యాడు. పోలీసులపై దాడికి యత్నించిన అతనిపై కాల్పులు జరిపి పట్టుకున్నారు. కాల్లోకి తూటా దిగడంతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

కొత్త పింఛను విధానంపై పునరాలోచించరూ..

తహసీల్దార్ గ్రేడ్-2 అబ్దుల్‌వాహిద్‌కు వినతిపత్రం అందిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

మాన్వి,న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పింఛను విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేసిన తర్వాత నష్టపోతారని, విశ్రాంత ఉద్యోగుల జీవనం కష్టసాధ్యంగా మారనుందని తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం పేర్కొంది. ఈ మేరకు తహసీల్దార్ గ్రేడ్-2 అబ్దుల్ వాహిద్‌కు వినతిపత్రం అందించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లులో విశ్రాంత ఉద్యోగులకు పాత పింఛను విధానం [illegible] నెలకొందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించి ఆదుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షుడు రేవణసిద్ధయ్య హిరేమఠ, మడివాళయ్య నందికోల్‌మఠ, చంద్రశేఖరయ్య స్వామి, మహాదేవయ్యస్వామి, శ్రీశైలగౌడ, మూకప్పకట్టిమని, ముత్తయ్య, మల్లప్ప పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల కొరత రానివ్వొద్దు

గృహ ఆరోగ్యం ప్రచార పత్రికలను చూపిస్తున్న ఎంపీ కుమార్‌నాయక్, ఇతరులు

యాదగిరి(మాన్వి): సేద్యపు పనులు ప్రారంభించేందుకు మంచి వర్షాలు కురిసిన క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్ నాయక్ సూచించారు. మంగళవారం యాదగిరి జిల్లా పంచాయతీ సభాంగణంలో ఏర్పాటు చేసిన దిశా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల అవసరాలకు తగినంత ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. డీఏపీ, యూరియా ఎరువులు కావాలని రైతుల నుంచి అధికంగా డిమాండ్ చేస్తున్న క్రమంలో కొరత ఏర్పడకుండా చూడాలన్నారు. లోక్‌సభ పరిధిలో బాలింతల మృతి, బాల్యవివాహాలు పెరుగుతున్నాయని, ఇవి ఆందోళన కలిగించే అంశాలన్నారు. వైద్యులు, పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్త కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పౌష్టికాహారం కొరత ఉన్నట్లు తమకు సమాచారముందని, దీనిపై దృష్టి సారించాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. యాదగిరి జిల్లా బాధ్యమంత్రి శరణబసప్ప గౌడ దర్శనాపూర్, ఎమ్మెల్యేలు రాజా వేణుగోపాల్ నాయక్, శరణగౌడ కందకూర, జిల్లాపాలనాధికారి భోయర్ హర్షల్ నారాయణరావ్, జడ్పీసీఈవో లవీశ్ ఒరడియా, ఎస్పీ పృధ్విక్ శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యువతా.. మీదే భవిత

పీజీ విద్యార్థినులతో కలసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: నేటి యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేయాలి, రానున్న తరానికి మీరు ఆదర్శం కావాలి అని సింధనూరు శాసనసభ్యుడు బాదర్లి హంపనగౌడ స్నాతకోత్తర విద్యార్థినులకు హితవు పలికారు. విజయపుర అక్కమహాదేవి స్నాతకోత్తర కేంద్రం పరిధిలోని సింధనూరు ప్రభుత్వ పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం జ్ఞానసింధు ఆవరణలో ఏర్పాటైంది. కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడిన ఎమ్మెల్యే బాదర్లి గతంలో విద్యకు నేటి ఆధునిక విద్యకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. రానున్న తరానికి విద్యలో మరింత మార్పు ఉంటుందని చెప్పారు. కాలంతో పాటే మనమూ పరుగెట్టాలి. అవకాశాలను చక్కగా అందిపుచ్చుకోవాలని కోరారు. వాటి ఫలాలు మీకే కాకుండా సమాజానికి చక్కగా ఉపయోగపడేలా ఉండాలని విద్యార్థినులకు సూచించారు. సింధనూరు స్నాతకోత్తర కేంద్రానికి అవసరమైన సదుపాయాలను త్వరలోనే కల్పిస్తామని బాదర్లి అన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు అరుణ్ దేశాయ్, రాష్ట్రీయ సేవాయోజనకు చెందిన ఆర్.సి.పాటిల్ పాల్గొన్నారు.

అభిమానసంద్రం.. కన్నీటిమయం

భౌతికకాయంతో ఇంటి నుంచి కదలిన వాహనం

మల్లేశ్వరం, రామనగర, న్యూస్‌టుడే : అపురూప సౌందర్యరాశిగా.. వెండితెర వేల్పుగా వెలుగొందిన అలనాటి కథానాయిక డాక్టర్ బి.సరోజాదేవి (87)కి అభిమానులు కడసారి.. కన్నీటి వీడ్కోలు పలికారు. వయోసహజ అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ సోమవారం తుదిశ్వాస విడిచిన ఆమె భౌతికకాయానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం ఉదయం నివాళి అర్పించారు. ఆమె నివాసం ఉన్న మల్లేశ్వరం 11వ అడ్డరోడ్డుకు 'సరోజాదేవి' పేరు పెడతామని ఆయన ప్రకటించారు. అభినయ సరస్వతికి దక్షిణాదిన అన్ని భాషల్లో అభిమానులు ఉన్నారని గుర్తుచేశారు. లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు దక్కించుకున్న భారతదేశపు మొదటి నటి ఆమేనని కీర్తించారు. ప్రభుత్వం తరపున అన్ని గౌరవ మర్యాదలతో అంత్యక్రియలకు చేసిన ఏర్పాట్లను ప్రస్తావించారు.

బెంగళూరులో కడసారి నివాళి అర్పించేందుకు వచ్చిన అభిమానులు

అప్పటి వరకు బాగానే ఉన్నారు

ఆమె నిత్యం ఉదయం లేచి దినపత్రిక చదివేవారు. స్నానం అనంతరం పూజ చేసి, అల్పాహారాన్ని తీసుకునేవారు. ఆ తర్వాత టీవీ చూసేవారని ఆమె దినచర్యలను మేనేజరు విజయ్ కుమార్ వివరించారు. సోమవారం ఉదయం తనకు అలసట ఎక్కువైందని చెబుతూ.. స్పృహ కోల్పోతున్న ఆమెను మల్లేశ్వరంలోని మణిపాల్ ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి కన్నుమూశారని చెప్పారు. కుటుంబ సభ్యుల సూచనల మేరకు తండ్రి సమాధి పక్కనే అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఆమె రాజకీయాల్లోకి వచ్చి ఉంటే తమిళనాడుకు ముఖ్యమంత్రి అయి ఉండేవారని.. కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ పేర్కొన్నారు.

అంత్యక్రియల ప్రక్రియను వీక్షిస్తున్న శివకుమార్, చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖులు

దశవారంలోని వ్యవసాయ క్షేత్రంలో భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న డీకే శివకుమార్

స్మరించుకున్న సీనియర్లు..

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : సినిమాల్లో కథానాయకిగా దూసుకుపోతున్న సమయంలో ఆదాయ పన్ను శాఖ అధికారుల నుంచి ఆమెకు నోటీసులు జారీ అయ్యాయి. ఆ సమయంలో రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని కోరుకుంటున్న ఎస్‌ఎం కృష్ణతో వివాహం చేయాలని కుటుంబ సభ్యులు భావించారు. మాజీ మంత్రి హెచ్ విశ్వనాథ్ తన 'హళ్లి హక్కియ హాడు' పుస్తకంలో సరోజాదేవి- కృష్ణ సాన్నిహిత్యం.. వివాహం వరకువచ్చి ఆగిపోయిందని రాశారు. ఆ అంశాన్ని కృష్ణ, సరోజాదేవి ఇద్దరూ నిరాకరించలేదు. చివరి క్షణంలో మెకానికల్ ఇంజినీరు శ్రీహర్షతో ఆమెకు వివాహమైంది. వివాహమైన అనంతరం సినిమాలు వద్దని, ఇంట్లోనే ఉండాలని తల్లి రుద్రమ్మ సూచించారు. ఆమెను నటించాలని భర్త శ్రీహర్ష ప్రోత్సహించారు. భర్త 1985లో అనారోగ్యం పాలవడంతో ఆమె కుంగిపోయారు. అనంతరం ఏడాదికి భర్త కన్నుమూయగా, పూర్తిగా నిరాశకు గురయ్యారు. నెమ్మదిగా కోలుకుని, మళ్లీ నటన, వివిధ సమితులకు అధ్యక్షురాలిగా సేవలు అందించారు. తన సొంత ఊరు దశవారలో పాఠశాల నిర్మాణం, సమాజ సేవకు పెద్ద పీట వేశారు. తన జీవితం మొత్తం చిత్ర పరిశ్రమకే అంకితం చేశారు.

భారీగా ఐపీఎస్‌ల బదిలీ

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న 34 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులు.. వారికి కేటాయించిన శాఖలు ఇలా ఉన్నాయి. అక్షయ్ మచీంద్ర (డీసీపీ, కేంద్ర విభాగం), అజయ్ హిలోరి (జాయింటు పోలీసు కమిషనర్, నేర విభాగం), పరశురామ్ (డీసీపీ, వైట్‌ఫీల్డ్), కార్తిక్ రెడ్డి (జాయింటు పోలీసు కమిషనర్, ట్రాఫిక్), అనూప్ శెట్టి (డీసీపీ, ట్రాఫిక్ పశ్చిమ విభాగం), శివప్రకాశ్ దేవరాజ్ (ఎస్పీ, లోకాయుక్త), జయప్రకాశ్ (డీసీపీ, ఉత్తర ట్రాఫిక్ విభాగం), ఎం.నారాయణ్ (డీసీపీ, ఎలక్ట్రానిక్ సిటీ). అనిత బి.హద్దణ్ణనవర్ (డీసీపీ, ఆగ్నేయ విభాగం), సైదులు అడావత్ (ఎస్పీ, సీఐడీ), బాబాసాబ్ న్యామేగౌడ (డీసీపీ, ఉత్తర విభాగం), నాగేశ్ (డీసీపీ, వాయువ్య విభాగం), శ్రీహరిబాబు (డీసీపీ, సీసీబీ), సౌమ్యలత (డీసీపీ, సీఏఆర్ ప్రధాన కార్యాలయం), ఎంఎన్ అనుచేత్ (డీజీపీ, నియామక విభాగం), శాంతరాజు, (ఎస్పీ, నిఘా విభాగం), సిరిగౌరి (ఎస్పీ, రాష్ట్ర నేర రికార్డుల విభాగం), సుమన్ పన్నేకర్ (డీసీపీ, ఇంటెలిజెన్స్), సిమి మరియా జార్జ్ (డీసీపీ, దక్షిణ ట్రాఫిక్ విభాగం), వై.అమరనాథ్ (కమాండెంట్, కేఎస్ఆర్పీ మొదటి బెటాలియన్), ఎం.గోపాల్ (జాయింట్ డైరెక్టర్, ఫోరెన్సిక్ ప్రయోగశాల) వీరంతా బెంగళూరు కేంద్రంగా పని చేయనున్నారు. వర్తికా కటియార్ (ఐజీపీ, బళ్లారి వలయం), యదోద వట్టిగూడి (ఎస్పీ, హావేరి), గుంజన్ ఆర్య (ఎస్పీ, ధార్వాడ), సిద్ధార్థ గోయల్ (ఎస్పీ, బాగలకోటె), రోహన్ జగదీశ్ (ఎస్పీ, గదగ), శివాంశు రజపూత (ఎస్పీ, కేజీఎఫ్), జితేంద్రకుమార్ (డీసీపీ, శాంతిభద్రతల విభాగం, మంగళూరు), ఎంఎన్ దీపన్ (ఎస్పీ, ఉత్తర కన్నడ), ఎస్.జాహ్నవి (ఎస్పీ, విజయనగర).

ముగ్గురు మత్స్యకారులు నీటిపాలు

ఉడుపి, న్యూస్‌టుడే : బైందూరు తాలూకా గంగొళ్లి సమీపాన అరేబియా సముద్రంలో నాటు పడవ మునిగి ముగ్గురు మత్స్యకారులు మంగళవారం మరణించారు. సురేశ్ ఖార్వి (45), రోహిత్ ఖార్వి (38), జగదీశ్ ఖార్వి (36)లను మృతులుగా గుర్తించారు. చేపలు పట్టేందుకు వెళ్లిన సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో వెనుదిరిగి వస్తున్నప్పుడు బోటు సముద్రంలో మునిగిపోయింది. మృతదేహాలను గజ ఈతగాళ్లు ఒడ్డుకు తీసుకువచ్చారు. గంగొళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గుండెపోటుతో ఆర్టీసీ ఉద్యోగి మృతి

కోలారు: కోలారు ఆర్టీసీ డిపోలో సేవలు అందిస్తున్న బాబాజాన్ (53) అనే మెకానిక్ గుండెపోటుతో మరణించారు. ముతకపల్లి గ్రామానికి చెందిన ఆయన డ్రైవరుగా విధుల్లో చేరారు. ప్రమాదంలో కాలికి గాయం కావడంతో డిపోలో మెకానిక్‌గా అవకాశం కల్పించారు. విధులు ముగించుకుని ఇంటికి సోమవారం రాత్రి వచ్చి భోజనం చేసి నిద్రపోయారు. ఉదయం ఆయన నిద్ర నుంచి తిరిగి లేవలేదు. ఆర్టీసీ కార్మిక శాఖ అధికారి నాగరాజ్, కోలారు విభాగం మేనేజరు వెంకటేశ్, ఇతర సిబ్బందితో కలిసి బాబాజాన్ నివాసానికి వెళ్లి స్వాంత్వన పలికారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

15-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.80	1607.59
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	37,327	16,142
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	25,021	211
నీటి నిల్వ (టి.ఎం.సి)	79.135	33.074

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఔషధ ప్రదర్శనశాల అవసరం

ప్రదర్శనశాలను ప్రారంభిస్తున్న ఉదయ్ తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే: నవోదయ ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఔషధ ప్రదర్శనశాల సేవలు మొదలయ్యాయి. ఔషధ నియంత్రణ శాఖ సహాయక అధికారి పి.ఉదయ్ కిశోర్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు మందుల చరిత్రపై అవగాహన, విద్యా నైపుణ్యం పెంపొందించుకునేందుకు, పరిశోధనలకు ఈ ప్రదర్శనశాల ఉపయోగపడుతుందన్నారు. నవోదయ విద్యా సంస్థల అధ్యక్షుడు ఎస్.రాజేంద్ర రెడ్డి ప్రసంగిస్తూ ఈ ప్రదర్శనశాలలో వివిధ ఫార్ములు, మాలిక్యులర్ మోడల్స్, మానవ శరీర నిర్మాణం, అనేక రకాల మొక్కలు, ఖనిజాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఫార్మసీ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు వృత్తి లేదా ఉద్యోగంలో రాణించేందుకు ఉపకరిస్తుందని తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డాక్టర్ అమృతరెడ్డి, మెడికల్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ దేవానంద్, దొడ్డయ్య హిరేమఠ, ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమంతోనే దేశాభివృద్ధి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల్లోని మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. ప్రపంచ కౌశల్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విధానసౌధలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ అభివృద్ధి చేసిన ఆధార్ ఆధారిత డిజిలాకర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ-కేవైసీ ద్వారా నమోదు చేసుకున్న ప్రమాణ పత్రాలను ఇందులో భద్రపరచుకోవచ్చని చెప్పారు. స్వయం సహాయ గ్రూపులు తాము తయారు చేస్తున్న ఉత్పత్తుల స్టాళ్లను ప్రారంభించారు. ఉత్తమ సేవలు, ఉత్తమ వ్యాపారం అందిస్తున్న మహిళలకు ప్రోత్సాహకాలు, బహుమతులు అందించి మాట్లాడారు. కర్ణాటకకు చెందిన ప్రేమ్, హర్షవర్ధన్, భానుప్రసాద్, దర్శన్ నలుగురూ ఫ్రాన్స్‌లో లియాన్‌లో నిర్వహించిన ప్రపంచ కౌశల్య పోటీల్లో బహుమతులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి కౌశల్య పోటీల్లో 62 మంది కన్నడిగులు పోటీ చేసి, 13 బంగారు, 12 వెండి, 4 కాంస్య పతకాలు దక్కించుకున్నారని, మరో 19 ప్రోత్సాహక పతకాలు, బహుమతులు పొందారని మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ తెలిపారు. కర్ణాటక నుంచి కౌశల్యం, పరిణితి పొందిన యువతను ప్రపంచానికి అందించే దిశలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

ప్రదర్శన విభాగంలో చీరను పరిశీలిస్తున్న సిద్ధరామయ్య



కార్యక్రమ పోస్టరు విడుదల చేసి ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య, శరణుప్రకాశ్ పాటిల్ తదితరులు

(c) eenadu

ఆర్‌యూ విద్యార్థుల ల్యాబోదిబో

■ ఇంజినీరింగ్ కళాశాలలో ఊసేలేని ప్రయోగాలు ■ బోధనకు అతిథి అధ్యాపకులే దిక్కు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్య ఆధునిక పంథాలో సాగుతోంది. ప్రైవేటు కళాశాలల నిర్వాహకులు. . అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ.. ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్న కొత్త కోర్సులను బోధిస్తున్నారు. ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పుతూ.. ప్రాంగణ ఎంపికల్లోనే వారు ఉద్యోగాలు పొందేలా ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల మాత్రం ఇందుకు భిన్నంగా తిరోగమనం దిశగా సాగుతోంది. మూస పద్ధతిలోనే బోధన సాగుతోంది. సరైన వసతుల్లేవు. ల్యాబ్‌లు లేవు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు కరవయ్యారు. అతిథి అధ్యాపకులతో కాలం నెట్టుకొస్తున్నారు. దీంతో ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను అందిపుచ్చుకోలేకపోతున్నామని ఇక్కడ చేరిన విద్యార్థులు వాపోతున్నారు.

బోధన.. వేదన

ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ కోర్సుల్లో సుమారు 750 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి రెగ్యులర్ బోధకులు ఒక్కరు కూడా లేరు. 60 మంది రెగ్యులర్ బోధన సిబ్బంది అవసరమని, ఈ పోస్టులు మంజూరు చేయాలని గతంలో పనిచేసిన ప్రిన్సిపల్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి లేఖ రాశారు. దీనిపై అక్కడి నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. విద్యార్థులకు పాఠాలు చెప్పాలనే ఉద్దేశంతో పది మందిని ఒప్పంద పద్ధతిలో, మరో 20 మందిని అతిథి బోధకులుగా తీసుకున్నారు. త్వరలో వారి కాల పరిమితి ముగియనుంది.

రూ.10 కోట్లు ఏమైనట్లు

● ఇంజినీరింగ్ పాఠాలు చెప్పాలంటే తప్పనిసరిగా ల్యాబ్ వసతి ఉండాలి. ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పడినప్పటి నుంచి ల్యాబ్ వసతి లేదు. దీనికోసం రూసా కింద సుమారు రూ.10 కోట్ల నిధులు మంజూరైనా ఒక్క రూపాయి ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు.

● ఆర్‌యూలో సీఎస్‌సీ కోర్సుకు మాత్రమే కంప్యూటర్ ల్యాబ్ ఉంది. ఈఈఈ, ఏఐ, సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులకు ల్యాబ్ వసతి లేదు. ఒక్కో విద్యార్థి వారంలో మూడు రోజులు ల్యాబ్‌లో సాధన చేయడంతో పాటు మూడు రోజులు థియరీ పాఠాలు వినాల్సి ఉంటుంది. గత నాలుగు నెలలుగా ల్యాబ్ తరగతులు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

ఆరు నెలలుగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపలే..

ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఫిబ్రవరి 25న ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. అప్పటి నుంచి రిజిస్ట్రారు విజయ్‌కుమార్‌నాయుడు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలోనైనా రెగ్యులర్ ప్రిన్సిపల్‌ను నియమిస్తే కొంత వరకు ఇంజినీరింగ్ విద్య గాడిన పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. "వర్చువల్ పద్ధతిలో ల్యాబ్‌లు నిర్వహించాం. ల్యాబ్‌ల ఏర్పాటు విషయమై ఈసీ సమావేశంలో చర్చిస్తాం. ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని" రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ నాయుడు తెలిపారు.

నాలుగు నెలలుగా

● విద్యార్థులకు ల్యాబ్ నిర్వహించాలనే ఉద్దేశంతో సమీపంలో ఉన్న జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 2025 ఫిబ్రవరి వరకు తరగతులు నిర్వహించారు.

● మార్చి, ఏప్రిల్, జూన్, జులై నెలలకు సంబంధించి ల్యాబ్ తరగతులు ఇంత వరకు ఒక్కసారి జరగలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని చర్చ జరుగుతోంది.

● నాలుగో ఏడాది విద్యార్థుల చదువు పూర్తి కావస్తోంది. వీరు ల్యాబ్ తరగతులు పూర్తి చేసుకున్నట్లు సర్టిఫికేట్ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు వస్తాయి. లేదంటే వీరి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది.

గంప జాతరకు గుంపు

ఆదోని పట్టణ శివారు కొండపై వెలసిన రేణుకా ఎల్లమ్మవ్వ సన్నిధి భక్తజన సంద్రంగా మారింది. ఆషాఢ మాసం మూడో మంగళవారం పురస్కరించుకొని గంప జాతర ఉత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలొచ్చారు.
– న్యూస్‌టుడే, ఆదోని సాంస్కృతికం

చెట్లను కూల్చిన ఇసుక తోడేళ్లు

■ హంద్రీ నదిలో అరాచకం

ఈనాడు, కర్నూలు: నగర శివారులో దిన్నెదేవరపాడు, వెంకన్నబావి ప్రాంతాల్లో హంద్రీ నదిని ఇసుకాసురులు ఊడ్చేస్తున్నారు. నదీతీర ప్రాంతం కోతకు గురికాకుండా గతంలో పెంచిన చెట్లను నేలమట్టం చేస్తున్నారు. పట్టపగలే ఇసుకను తవ్వి నగరానికి తీసుకొస్తున్నా రెవెన్యూ, పోలీసు, గనులు, జల వనరులశాఖ అధికారులు ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. ఒక ట్రాక్టరు ఇసుకను రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు విక్రయిస్తున్నారు. నిత్యం వంద ట్రాక్టర్ల వరకు తరలించి రూ.3 లక్షల వరకు సొమ్ము చేసుకొంటున్నారు.

ఊరు దాటుతున్న ఉచితం

గృహ అవసరాల నిమిత్తం వాగులు, వంకలు, నదుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లొచ్చని ప్రభుత్వం ప్రకటించింది. 172 ప్రాంతాల్లో వాగులు, వంకలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో గృహ అవసరాల కోసం ఇసుక తవ్వడానికి జిల్లా యంత్రాంగం అనుమతులు జారీ చేసింది. గనులు, భూగర్భ శాఖ రూపొందించిన ఏపీ శాండ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఊరు దాటి వెళ్లే వాహనాలను తహసీల్దారు, ఎంపీడీవో, ఎస్సై పర్యవేక్షించాలి. ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు 'స్థానిక' అవసరాల పేరిట తవ్వి పట్టణాలకు తరలించి విక్రయిస్తున్నారు.

పర్యావరణ విధ్వంసం

నదీ ప్రాంతంలో ఇప్పటికే భారీ గుంతలు తీశారు.. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న చెట్లను పెకిలించివేస్తున్నారు. తవ్వకాలు జరిగే ప్రాంతానికి ఇతరులెవరూ రాకుండా కాపలాదారులను నియమించుకొన్నారు. ఇసుకను తవ్వి ట్రాక్టర్లలోకి నింపడానికి నిత్యం 200 మంది కూలీలను తీసుకెళ్తున్నారు. కొద్దినెలల కిందట ఇద్దరు అటవీశాఖ ఉద్యోగులు ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోగా వారిపై దౌర్జన్యం చేశారు. వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. హంద్రీనదిలో ప్రస్తుతం లభిస్తున్న ఇసుక నాణ్యత అంతగా లేదు. దాన్ని భవన నిర్మాణాలకు వినియోగిస్తే కుప్పకూలే ముప్పు ఉందని ఇంజినీర్లు పేర్కొంటున్నారు.

ప్రకటనలు నమ్మి మోసపోవద్దు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఉద్యోగాల పేరుతో మోసగాళ్లు ఇచ్చే తప్పుడు ప్రకటనలను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మంగళవారం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారని, నేరుగా నియామకాలు జరగవని స్పష్టం చేశారు. కొందరు నకిలీ నియామక పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలపై 1930కు ఫోన్‌చేసి గాని స్థానిక పోలీసు స్టేషన్‌లో గాని ఫిర్యాదు చేయాలన్నారు.

నాన్‌జ్యుడీషియల్ స్టాంపులొచ్చాయ్

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఎట్టకేలకు నాన్ జ్యుడీషియల్ స్టాంపులు వచ్చాయి. కొన్ని నెలలుగా ఈ స్టాంపులు లేకపోవడం సమస్యగా మారిన విషయం విదితమే. ఈ సమస్య ప్రభుత్వ దృష్టికి వెళ్లడంతో చర్యలు చేపట్టింది. కర్నూలు జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు రూ.16 లక్షల విలువ చేసే రూ.50, రూ.32 లక్షల విలువైన రూ.100 నాన్ జ్యుడీషియల్ స్టాంపులు పంపించింది. వీటితో పాటు రూ.2,02,28,000 విలువైన ప్రత్యేక రూ.5, రూ.10, రూ.20, రూ.50, రూ.100 స్టాంపు బిల్లులు, నోటరీ స్టాంపు బిల్లులు, కోర్టు రుసుం స్టాంపు బిల్లులు పంపారు. అన్ని రకాలు కలిపి రూ.2,50,28,000 విలువ చేసే స్టాంపులు జిల్లాకు వచ్చాయి. వాటిని ఆ శాఖ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి జిల్లాలోని 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపుతున్నారు. కర్నూలు, కల్లూరు, ఆదోని, ఎమ్మిగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు అధికంగా పంపారు.

దిగువకు సుంకేసుల నీరు

గూడూరు గ్రామీణం న్యూస్‌టుడే: సుంకేసుల జలాశయం నుంచి ఏడు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎగువ నుంచి 32,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. కేసీ కాల్వకు 2300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 292 మీటర్లు.. ప్రస్తుతం 290.90 మీటర్లు నిల్వ ఉంది.

సర్వే గొలుసుకు కాసుల ముడి

■ పురాల్లో వేధిస్తున్న సర్వేయర్ల కొరత
■ ఇళ్ల నిర్మాణానికి తప్పని అవస్థలు

కర్నూలు నగరంలోని సంతోష్ నగర్‌లో ఓ విశ్రాంత ఉద్యోగి గతంలో ప్లాట్ కొనుగోలు చేశారు. సర్వే చేసి దానికి హద్దులు చూపాలని ఏడాది కిందట కర్నూలు నగరపాలక సంస్థలో దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు సర్వే చేయలేదు. దీనిపై ఆయన పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది. చివరికి రాష్ట్ర సర్వేశాఖ కమిషనరేట్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే శాఖ కమిషనర్ ఆదేశించినా సరే కర్నూలు నగరపాలక సర్వేయర్ ఆ స్థలాన్ని కొలతలు వేసి ధ్రువపత్రం ఇవ్వకపోవడం గమనార్హం.

పట్టణాల్లో సర్వేయర్ల కొరత స్థలాల క్రయవిక్రయాలకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. స్థలాల రిజిస్ట్రేషన్లు, ఇళ్ల నిర్మాణం ఇలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్ల స్థలాలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందాలంటే సర్వే పత్రం తప్పనిసరి. స్థలాలను ఇతరులకు విక్రయించాలన్నా సర్వే చేయించాలి. సర్వేయర్లు లేకపోవడం, ఉన్నచోట పట్టించుకోకపోవడంతో పుర జనం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం, కర్నూలు నగరపాలక, నంద్యాల పట్టణం

అక్కరకురాని ప్రణాళిక కార్యదర్శులు

సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత వార్డు సచివాలయాల్లో ప్రణాళిక కార్యదర్శుల(ప్లానింగ్ సెక్రటరీ)ను నియమించారు. వారు భూములు, స్థలాలకు కొలతలు వేసి హద్దులు చూపించాలి. మున్సిపల్ సర్వేయర్లతో సర్వే ధ్రువపత్రాలు ఇప్పించాల్సి ఉన్నా స్పందించడం లేదు. ఆ బాధ్యత మాది కాదు. మా జాబ్ ఛార్ట్‌లో ఆ విధులు లేవని కొందరు బాహాటంగానే చెబుతుండటం గమనార్హం. మున్సిపల్ కమిషనర్లు కూడా ప్లానింగ్ కార్యదర్శులపై పర్యవేక్షణ చేయకపోవడం గమనార్హం. వారిని ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

●	●	●	●
కర్నూలు	207	207	175
నంద్యాల	96	101	87

● జిల్లా ● వార్డు సచివాలయాలు ● ప్లానింగ్ సెక్రటరీ పోస్టులు ● ప్రస్తుతం పనిచేస్తున్న వారు

ముడుపులిస్తేనే ముందుకు

▸▸ పురపాలక సంఘాల్లో సర్వే చేసేవారు లేకపోవడంతో ప్రజలు మండల సర్వేయర్లపై ఆధారపడాల్సి వస్తోంది. ఇదే అదనుగా వారు ప్లాట్లకు, భూములకు ధరలు నిర్ణయించారు. రూ.వేల నుంచి రూ.లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారు.

▸▸ పుర ప్రజలు భూములు, ప్లాట్లను సర్వే చేయించుకునేందుకు దరఖాస్తులు చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా సర్వే చేయడం లేదు. దీంతో దరఖాస్తుదారులు గత్యంతరం లేక ప్రైవేటు సర్వేయర్లను ఆశ్రయించి రూ.వేలల్లో సమర్పించుకుంటున్నారు. ▸▸ ప్రైవేటు సర్వేయర్లతో కొలతలు వేయించుకున్నా.. సర్వేయర్ సర్టిఫైడ్ చేసి ధ్రువపత్రాలు జారీ చేసేందుకు రూ.వేలల్లో ముడుపులు ఇవ్వాల్సి వస్తోంది. ▸▸ ఒక ప్లాట్‌ను సర్వే చేసి హద్దులు చూపించాలంటే రూ.10 వేలపైనే డిమాండ్ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ▸▸ వివాదాస్పద స్థలాలను కొలతలు వేసేందుకు రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పైగా వసూలు చేస్తున్నారు.

వ్యక్తిగత పనులకే ప్రాధాన్యం

కర్నూలు నగరపాలక, నంద్యాల పురపాలక సంఘాల్లో సర్వేయర్లు ఉన్నారు. డోన్ మున్సిపాల్టీకి ఇటీవల సర్వేయర్‌ను నియమించారు. ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు, ఆత్మకూరు, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, బేతంచెర్ల మున్సిపాల్టీల్లో సర్వేయర్ల కొరత నెలకొంది. మూడు మున్సిపాల్టీల్లో సర్వేయర్లు ఉన్నా వారు ప్రజల దరఖాస్తులను పట్టించుకోవడం లేదు. వ్యక్తిగత పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారుల పనులు మాత్రమే చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో పని చేస్తున్న ఓ సర్వేయర్ డిప్యుటేషన్ రద్దు చేసినా కొనసాగుతుండటం గమనార్హం.

ఆదాయం ఖాళీ

కర్నూలు నగరపాలక సంస్థతో పాటు తొమ్మిది మున్సిపాల్టీల్లో 20 వేలకు పైగా ఖాళీ స్థలాలున్నాయి. వాటికి పన్నులు వేయాలంటే సర్వేచేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలి. దాని ఆధారంగా పన్ను మొత్తం నిర్ణయించి ఆ మేరకు కట్టించుకుంటారు. సర్వేయర్లు లేకపోవడంతో ఖాళీ స్థలాల పన్ను వసూలు కావడంలేదు. దీంతో ఏటా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద ఇంజినీర్లకు సూచనలు ఇస్తున్న ఎస్‌ఈ పాండురంగయ్య, ఈఈ ప్రసాదరావు

17న ముఖ్యమంత్రి పర్యటన

కర్నూలు సచివాలయం, జల మండలి, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈనెల 17న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటిస్తారని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో మంగళవారం ఆయన జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. మల్యాల వద్ద హెచ్‌ఎన్ఎస్ఎస్ ఎత్తిపోతల పథకం వద్దకు నీటిని విడుదల చేస్తారని చెప్పారు. తర్వాత అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారన్నారు.

● సీఎం చంద్రబాబునాయుడు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. సీఎం పర్యటన ఖరారు కావడం.. తక్కువ సమయం ఉండటంతో ఇంజినీర్లు, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కర్నూలు ఎస్‌ఈ పి.పాండురంగయ్య, రెండో డివిజన్ ఈఈ ఎన్.ప్రసాదరావు ఇంజినీర్లతో కలిసి మంగళవారం మల్యాల వద్ద పంపులు, మోటార్లు పరిశీలించారు. జల హారతికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు.

బండెనక ఇసుక బండి

తుంగభద్ర జలాశయం గేట్లు ఎత్తి నదిలోకి విడుదల చేస్తున్నారు. నది నిండుగా ప్రవహిస్తోంది. ఈర్లదిన్నె ముడుమాల, కొత్తకోట, పల్దొడ్డి క్వారీల్లో ఇసుక తవ్వకాలు నిలిపేశారు. కె.శింగవరం క్వారీలో ఉన్న కొద్దిపాటి ఇసుకను తవ్వుతున్నారు. తీసుకెళ్లడానికి వాహనాలు బారులు తీరాయి. ప్రస్తుతం నిత్యం ఐదు వేల టన్నుల వరకు తరలిస్తున్నారు. మరికొన్ని రోజులు పోతే ఇక్కడా తవ్వకాలు నిలిచిపోనున్నాయి. –న్యూస్‌టుడే, సి.బెళగల్

నగరపాలకలో ఒప్పంద బదిలీలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక కార్యాలయంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పలువురు ఎగువశ్రేణి సహాయకుల అంతర్గత బదిలీలు రహస్యంగా జరిగాయి. ఇటీవల నగరపాలక ఉన్నతాధికారి బదిలీ అయ్యే క్రమంలో వీరిని బదిలీ చేసినట్లు సమాచారం. ఆయనే పరిపాలనా సౌలభ్యం కోసం చేసిన బదిలీలను మళ్లీ మార్చడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ ఉత్తర్వు పత్రాలు బయటకు రాకుండా ఉంచారు. ఎగువ శ్రేణి సహాయకులు తమకు బదిలీ జరిగిందంటూ ఆయా విభాగాల్లోని సీట్లలో కూర్చుని విధులు నిర్వహిస్తున్నారు.

నగరపాలకలో పరిపాలనా సౌలభ్యం పేరుతో చేస్తున్న బదిలీలు కొందరికి లబ్ధిచేకూర్చేలా ఉన్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం కేసులు ఎక్కువగా ఉండటంతో వీటిపై తక్షణ చర్యలు తీసుకోవడానికి ఇంజినీరింగ్ విభాగంలో 18 ఏళ్లుగా పనిచేస్తున్న ఓ ఎగువ శ్రేణి సహాయకుడిని తీసి పట్టణ ప్రణాళిక విభాగానికి బదిలీ చేశారు. రెవెన్యూ విభాగంలో 20 ఏళ్లుగా దిగువ శ్రేణి సహాయకుడిగా పనిచేస్తున్న వ్యక్తికి ఎగువ శ్రేణి సహాయకుడిగా పదోన్నతి ఇస్తూ ఇంజినీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. పింఛన్ విభాగంలో ఉన్న ఓ దిగువ శ్రేణి సహాయకుడిని ఎగువ శ్రేణి సహాయకుడిగా పదోన్నతి ఇచ్చి రెవెన్యూ విభాగానికి బదిలీ చేశారు. ఆయా విభాగాలకు బదిలీ చేసిన కొన్నిరోజుల వ్యవధిలోనే ఇద్దరు మళ్లీ బదిలీలు చేయించుకొని యథాస్థానాలకు వచ్చారు. లోపాయికారీ ఒప్పందాలు, ముడుపులు చేతులు మారడమే ఇందుకు కారణమన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారి బదిలీపై వెళ్తూ ఇలా చేయడం సరికాదని నగరపాలక ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

ఎరువుల నిల్వలపై విజిలెన్స్

దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, గోనెగండ్ల, గూడూరు గ్రామీణం, ఆదోని న్యూస్‌టుడే: యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు.. కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకొంటున్నారు. ఈ నేపథ్యంలో నిల్వలపై అధికారులు దృష్టి సారించారు. పశ్చిమ ప్రాంతంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మంగళవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. దస్త్రాలు పరిశీలించి నిల్వ లెక్కలు తీశారు.

● ఎమ్మిగనూరు పట్టణంలో రూ.8,35,604 విలువైన పురుగు మందులను సీజ్ చేశారు. రూ.45.5 లక్షల విలువైన ఎరువుల విక్రయాలు నిలిపివేస్తూ ఆదేశాలిచ్చారు. ● గోనెగండ్ల మండలం కైరవాడిలో బిల్లులు సరిగా లేని రూ.8,20,879 విలువైన పురుగుల మందుల అమ్మకాలను నిలిపివేశారు. ● గూడూరు మండల పరిధిలో కె.నాగలాపురంలో 82 టన్నుల ఎరువుల విక్రయాలను నిలిపేశారు.. వీటి విలువ రూ.24.39 లక్షలు ఉంటుంది. ● ఆదోని పట్టణంలో పలు దుకాణాల్లో తనిఖీలు చేయగా రూ.45 లక్షల విలువైన ఎరువుల విక్రయాలు ఆపేశారు.

ముందస్తుగా కురిసిన వర్షం ప్రస్తుతం రైతులను ఏడిపిస్తోంది. జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు పత్తికొండ ప్రాంతంలో రైతులు పత్తి, టమాటా, మిరప, ఉల్లి తదితర పంటలు సాగు చేశారు. నెల రోజులు దాటింది.. వర్షం జాడ లేదు.. చిన్నహుల్తిలో ఓ రైతు టమాటా రైతు సమీపంలోని వాగు నుంచి బిందెల్లో తెచ్చి పోస్తున్నారు. – న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

డిజిటల్ అరెస్టు పేరుతో మోసం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఓ బ్యాంకు విశ్రాంత ఉద్యోగి, ఆయన కుమారుడు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారు. శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటున్న బాబురాజేంద్రప్రసాద్ మంగళవారం ఉదయం ఆలయానికి వెళ్లారు. ఇంట్లో ఉన్న తన చరవాణికి గుర్తుతెలియని ఓ వ్యక్తి ఫోన్ చేయగా ఆయన కుమారుడు సాయికృష్ణ ఎత్తారు. తాను పోలీసు అధికారిని.. ఓ బ్యాంకు స్కామ్‌లో మీకు లింకు ఉంది.. మీ ఆధార్ కార్డు మ్యాచ్ అవుతోంది.. మరో 72 గంటల్లో మిమ్మల్ని అరెస్టు చేస్తామంటూ బెదిరించారు. అరెస్టు నుంచి తప్పించుకోవాలంటే వెంటనే రూ.15,625 పంపాలని ఫోన్ చేసిన వ్యక్తి ఆదేశించారు. అంతలో ఆలయం నుంచి ఇంటికొచ్చిన రాజేంద్రప్రసాద్‌కు జరిగిన ఘటన వివరిస్తూనే వారు అడిగిన మొత్తం ఫోన్‌పే ద్వారా పంపారు. గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేయడంతో మోసపోయామని తెలుసుకొని ఆదోని మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఏడాది పాలనపై ప్రజల సంతృప్తి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరం 24వ వార్డులోని లక్ష్మీనగర్‌లో మంగళవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు.

లక్ష్మీనగర్‌లో కరపత్రం అందజేస్తున్న మంత్రి టి.జి భరత్

పల్లె పద్దులో అక్రమాల చిట్టా

■ గత నాలుగేళ్లలో 17,805 అభ్యంతరాలు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే: పంచాయతీలకు కేంద్రం ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తోంది. వివిధ అభివృద్ధి పనులు, గ్రామాల్లో అవసరమైన వసతులు కల్పించుకునేందుకు కేటాయిస్తోంది. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సి ఉండగా పంచాయతీ పాలకవర్గాలు పక్కదారి పట్టిస్తున్నాయి. ఓ వైపు ఆదాయ వనరులు సమకూర్చుకోకపోగా.. వచ్చిన నిధులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామ పంచాయతీలకు సంబంధించి గత నాలుగేళ్ల కాలంలో ఆడిట్ అధికారులు తనిఖీలు జరిపి 17,805 అభ్యంతరాలను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.52.28 కోట్లు. ఇందులో ఉద్యోగుల రికార్డులు సరిగా లేకపోవడం, తప్పుడు లెక్కలు రాయడం వంటివి ఉన్నాయి. పంచాయతీ నిధులు వెచ్చించి కొనుగోలు చేసిన వస్తువులు, ఇతర పరికరాలకు బిల్లులు ఉండకపోవడం.. దస్త్రాలు సరిగా నిర్వహించకపోవడం.. ఇంటి పన్ను వసూలు చేయకపోవడం తదితరాలపై ఆడిట్ అధికారులు అభ్యంతరాలు తెలుపుతారు.

ఏడాది	15వ ఆర్థిక సంఘం నిధులు(రూ.కోట్లు)	పన్నులు (రూ.కోట్లు)
2020-21	152	21.10
2021-22	148	22.76
2022-23	79	19.15
2023-24	123	18.95
2024-25	61	19.60

తాఖీదులు జారీ చేస్తున్నా

లోకల్ ఫండ్ ఆడిట్ అధికారులు ఏటా పంచాయతీ దస్త్రాలను తనిఖీ చేసి నోటీసులు జారీ చేస్తున్నా పంచాయతీ అధికారులు ఖాతరు చేయడం లేదు. పంచాయతీల్లోని అభ్యంతరాల నివేదికలను ప్రతి మూడు నెలలకోసారి జిల్లా పంచాయతీ అధికారులకు నివేదికలు పంపుతున్నా ప్రయోజనం లేకపోతోంది. గ్రామ పంచాయతీల్లో ఆడిట్ అభ్యంతరాలకు సంబంధించి డీపీవోలకు ఆన్‌లైన్ ద్వారా సమాచారం పంపుతామని జిల్లా ఆడిట్ అధికారి రమేష్ బాబు తెలిపారు. సంబంధిత పంచాయతీలు, ఈవోఆర్డీలకు నోటీసులు ఇస్తామన్నారు.

ఇష్టారాజ్యంగా ఖర్చు

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు పంచాయతీల్లో వైకాపాకు సంబంధించి పాలకవర్గాలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించేవారు లేకపోవడంతో కొందరు సర్పంచులు ఇష్టారాజ్యంగా పంచాయతీ నిధులు ఖర్చు చేశారు. ఖజానా ఖాళీ చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఎడాపెడా ఖర్చు చేసినా పంచాయతీ అధికారులు ఏమీచేయలేకపోతున్నారు. కొందరు ఆడిట్ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు జరిపి కొంత సొమ్ము తీసుకుని అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to JNTUA, Anantapur)
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa Dist., A.P - 516003, web: www.aitskadapa.ac.in
COUNSELING CODE : AITK
COURSES OFFERED
B.Tech.
❖ Civil Engineering
❖ Electrical and Electronics Engg.
❖ Mechanical Engineering
❖ Electronics and Communication Engg.
❖ Computer Science & Engineering
❖ Artificial Intelligence & Data Science
❖ CSE (Artificial Intelligence & Machine Learning)
Diploma
❖ Electrical and Electronics Engg.
❖ Electronics and Communication Engg.
❖ Computer Engineering
● M-Tech.
● MCA
● MBA
For Admissions Contact :
9603999591, 7386324079
You can avail free help desk at our campus for web options

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
పదవీ విరమణ శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జీఎస్‌టీ 5% అదనం
ప్రకటనల కొరకు 99899 97628

(c) eenadu

వైభవంగా జయ తీర్థుల ఆరాధన


హారతి ఇస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, న్యూస్‌టుడే : రాఘవేంద్ర స్వామి మఠంలో జయతీర్థుల ఆరాధన మహోత్సవాన్ని నిర్వహించారు. జయతీర్థుల చిత్ర పటాన్ని బంగారు రథంపై ఉంచారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మంగళహారతి ఇచ్చారు. అనంతరం రథోత్సవాన్ని మేళతాళాలతో వైభవంగా నిర్వహించారు. శ్రీమఠం ఏఏవో మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచారి, సహాయ పీఆర్వో వ్యాసరాజాచార్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

■ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ రామలింగారెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం మంత్రాలయం విచ్చేశారు. రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు.

ఆలూరు కుర్రాడు.. ఆటలో అదరగొట్టాడు

కమరుద్దీన్

ఆలూరు, న్యూస్‌టుడే: క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే డబ్బు, పలుకుబడి కాదు.. ప్రతిభ ఎంతో అవసరం. తమలోని ప్రతిభ ప్రదర్శిస్తేనే జట్టులో చోటు దక్కుతుంది. ఆలూరుకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు కమరుద్దీన్ జాతీయస్థాయిలో ప్రత్యేకతను చాటాడు. ఆలూరుకు చెందిన మహబూబ్‌బాషా, శంషున్నీసాబేగం దంపతులకు నలుగురు కుమారులు. మహబూబ్ బాషా తపాలా శాఖలో పని చేస్తూ.. ఇటీవలే మృతి చెందారు. మిగితా ముగ్గురు కుమారులు వారికి నచ్చిన వ్యాపారాల్లో స్థిరపడగా.. వీరి నాలుగో కుమారుడు కమరుద్దీన్ మాత్రం క్రికెట్ ఆటే ప్రాణంగా సాగుతున్నాడు. తల్లిదండ్రులు కూడా కుమారుడి ఇష్టానికి అడ్డు చెప్పకుండా ప్రోత్సహించారు. క్రికెట్‌లో మంచి ప్రతిభ కనబరచి గల్లీ నుంచి రంజీ స్థాయి వరకు ఎదిగాడు.

ఏపీఎల్‌లో రూ.5.20 లక్షలు

కమరుద్దీన్ క్రికెట్‌లో దూసుకెళ్తున్నాడు. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్, వికెట్ కీపింగ్‌లో రాణిస్తూ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. గతంలో కమరుద్దీన్ విజయ్‌హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ వంటి రంజీ ట్రోఫీల్లో ఆంధ్రజట్టు తరఫున పాల్గొన్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటడంతో క్రీడా కోటా కింద సౌత్ సెంటర్ రైల్వేస్‌లో గ్రూప్-డీ ఉద్యోగం కూడా సాధించారు. అలా ఒక వైపు ఉద్యోగం చేస్తూనే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే కమరుద్దీన్‌కు ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో ఆడే అవకాశం లభించింది. 2023, 2024 సంవత్సరాల్లో ఏపీఎల్‌లో రాయలసీమ కింగ్స్ తరఫున బరిలో దిగాడు. అప్పట్లో రాయలసీమ కింగ్స్ యాజమాన్యం కమరుద్దీన్‌ను రూ.25 వేలతో సొంతం చేసుకుంది. ఇలా మొదటి సిరీస్‌లోనే నాలుగు సార్లు గేమ్ ఛేంజర్ అవార్డు అందుకున్నారు. ఇదే విధంగా ఆ సిరీస్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 13 వికెట్లు తీయడంతో సిరీస్ బెస్ట్ బౌలర్‌గా కూడా ఎంపికయ్యారు. ఇలా ఉండగా ఈ ఏడాది కమరుద్దీన్ కాకినాడ కింగ్స్ జట్టు నుంచి బరిలో దిగుతున్నాడు. తాజాగా సోమవారం విజయవాడలో జరిగిన జట్ల వేలాల్లో కాకినాడ కింగ్స్ రూ.5.20 లక్షలకు సొంతం చేసుకుంది. జట్టు విజయానికి తనవంతు కృషి చేస్తానని ఎప్పటికైనా ఐపీఎల్‌తో పాటు భారతజట్టులో ఆడటమే లక్ష్యమని కమరుద్దీన్ చెబుతున్నాడు.

నవీన విద్యకు నవోదయం

■ దరఖాస్తుల ఆహ్వానం ■ ఈనెల 29తో గడువు పూర్తి


జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య చాలా కీలకమైంది. పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నవీన విద్యను అందించాలన్న ఉద్దేశంతో జవహర్ నవోదయ విద్యాలయాలు నెలకొల్పారు. 2026-2027 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 29వ తేదీతో గడువు ముగియనుంది.

- మొత్తం సీట్లు : 80
- దరఖాస్తుల గడువు: 29.7.2025
- ప్రవేశ పరీక్ష తేదీ : 13.12.2025

పరీక్ష రకం	ప్రశ్నల సంఖ్య	మార్కులు	కాలవ్యవధి
మేధాశక్తి	40	50	60 నిమిషాలు
అంకగణితం	20	25	30 నిమిషాలు
భాషా పరీక్ష	20	25	30 నిమిషాలు

ఇలా దరఖాస్తులు

అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా https/// cbseitems.rcl.gov.in/nvs దరఖాస్తులు చేసుకోవాలి. తప్పులు లేకుండా చూసుకోవాలి. 3, 4వ తరగతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఐదో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉండాలి. అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన వారై ఉండాలి.

త్వరగా దరఖాస్తు చేసుకోండి - పద్మావతి, ప్రిన్సిపల్, ఎమ్మిగనూరు

ఈనెల 29వ తేదీన చివరి రోజు కావడంతో త్వరగా దరఖాస్తులు చేసుకోవాలి. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థులకు దరఖాస్తులో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకోవాలని కోరారు.

బసవన్నకు మానిన గాయం

మరమ్మతు చేశారిలా..

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండలం సమ్మతగేరి గ్రామ శివారులోని తుంగభద్ర దిగువ కాల్వ వంతెనకు మరమ్మతులు చేశారు. డీపీ 51వ వద్ద దిగువ కాల్వ 173 నుంచి 174 కి.మీ. మధ్య రైతుల రాకపోకల కోసం బసవన్న వంతెన నిర్మించారు. ఓ వైపు దిమ్మెరాళ్లు చెదరడంతో ఇసుక బస్తాలను పేర్చారు. బస్తాలు పగిలిపోయి.. వర్షం ధాటికి కుంగిపోయాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీనిపై మే 28వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన 'బసవన్నకు గాయం' అనే కథనానికి అధికారులు స్పందించారు. రెండు రోజులు కిందట వంతెనకు దిమ్మెను నిర్మించి వాటికి అదనంగా ఇనుప స్తంభాలు అమర్చి మరమ్మతులు చేశారు. వంతెనపై వాహనాల రాకపోకలు జరగకుండా దిమ్మెలను ఇరువైపులా నిర్మించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడా పోటీలతో వెలుగులోకి నైపుణ్యం

ఈనాడు ఛాంపియన్స్

విజేతలతో డీఆర్వో వెంకటనారాయణమ్మ

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : క్రీడా పోటీలతో ఆటగాళ్ల నైపుణ్యం వెలుగులోకి వస్తుందని డీఆర్వో వెంకటనారాయణమ్మ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న రెవెన్యూ భవన్‌లో మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. 4-3 సెట్లు సాధించిన జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌నాయుడు విజేతగా నిలిచారు. 3- 2 సెట్లతో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వరరెడ్డి రన్నర్‌గా నిలిచారు. వీరికి డీఆర్వో ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

లేజర్ రన్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

పతకాలు సాధించిన క్రీడాకారులతో అతిథులు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు నరసరావుపేటలో జరిగిన 8వ రాష్ట్రస్థాయి లేజర్ రన్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారు. అండర్-15 మహిళా డబుల్స్ రిలే విభాగంలో రూప, ఉషశ్రీ జంట మొదటి స్థానంలో నిలిచింది. సీనియర్ విభాగం మిక్స్‌డ్ డబుల్స్ రిలేలో వెంకటభరత్, వెంకటేశ్వర్లు మొదటి స్థానం సాధించారు. సీనియర్ పురుషుల విభాగంలో వెంకటభరత్ కాంస్యం, సీనియర్ మహిళా విభాగంలో వెంకటేశ్వరి స్వర్ణ పతకాలు సాధించారు. వీరిని ఇన్‌ఛార్జి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు, డీఎస్ఏ అథ్లెటిక్స్ శిక్షకుడు కాశీరావు, వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్ మంగళవారం అభినందించారు.

సర్వే శాఖలో పరస్పర బదిలీలలు

● గుట్టుగా సాగుతున్న ప్రక్రియ..
చేతులుమారుతున్న నగదు

వివిధ ప్రాంతాల నుంచి పరస్పర బదిలీల కోసం సర్వే ఏడీ కార్యాలయానికి వచ్చిన విలేజ్ సర్వేయర్లు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా సర్వే ఏడీ కార్యాలయంలో బదిలీల ప్రక్రియ గుట్టుగా సాగుతోంది. ముడుపులు తీసుకుని సిబ్బంది కోరుకున్న స్థానానికి బదిలీ చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సర్వే శాఖకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పీజీఆర్ఎస్)కి వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. అందులో విలేజ్ సర్వేయర్లపై అసంతృప్తి వ్యక్తమైన నేపథ్యంలో వారిని సర్వే ఏడీ కార్యాలయానికి రప్పించి సంజాయిషీ కోరుతున్నామని సర్వే ఏడీ మునికన్నన్ చెబుతున్నారు. అయితే బదిలీల ప్రక్రియ ముగిసి పక్షం రోజులవుతోంది. సర్వే ఏడీ కార్యాలయంలో మాత్రం పరస్పర బదిలీల పేరుతో గుట్టుగా కథ నడిపిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 800 మందికి పైగా సర్వేయర్లకు బదిలీలు చేశారు. విలేజ్ సర్వేయర్ల బదిలీల సందర్భంగా రూ.50 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం బయటకు పొక్కడంతో ఇటీవల అనిశా అధికారులు సర్వే ఏడీ కార్యాలయానికి వచ్చి వెళ్లారని తెలిసింది. ఏసీబీ అధికారులు వచ్చిన సమయంలో సర్వే అధికారి ఒకట్రెండు రోజులు తన సీటులో కూర్చోకుండా బయట బయటే తిరిగారని సిబ్బంది చెబుతున్నారు.

◆ కోరుకున్న చోటికి బదిలీ చేసేందుకు అధికారి ధరలు నిర్ణయించినట్లు సమాచారం. దూర ప్రాంతాలకైతే ఓ రేటు, జిల్లా కేంద్రానికి దగ్గరగా.. స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగే ప్రాంతాలకు వెళ్లాలంటే రూ. లక్షల్లో తీసుకుని పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిసింది. బదిలీల ప్రక్రియ ముగిసిందని సర్వే ఏడీ చెబుతున్నారు. కానీ మ్యూచువల్ (పరస్పర) బదిలీలు సాగుతున్నాయి. ఈ బదిలీలకు కూడా ముడుపులు పుచ్చుకొని మార్పులుచేర్పులు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు

◆ బదిలీల పేరుతో సర్వే ఏడీ కార్యాలయ అధికారులు రూ.లక్షల్లో వసూలు చేశారని కొందరు విలేజ్ సర్వేయర్లు కన్నీరుమున్నీరుగా విలపించారు. డిమాండ్‌ను బట్టి రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకున్నట్లు చెబుతున్నారు. స్థిరాస్తి వ్యాపారాలు జరిగే ప్రాంతాలకు వెళ్లేందుకు కొందరు విలేజ్ సర్వేయర్లు భారీ మొత్తం ముట్టజెప్పినట్లు చర్చ సాగుతోంది. పరస్పర బదిలీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సర్వే శాఖ అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వారం రోజుల సెలవుపై వెళ్లిన జేసీ

◆ ఇన్‌ఛార్జి జేసీగా డీఆర్వో వెంకటనారాయణమ్మ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా సంయుక్త కలెక్టర్ డా.బి.నవ్య వ్యక్తిగత సెలవుల్లో వెళ్లారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జేసీ సెలవులో ఉంటారు. ఈనెల 21న సోమవారం తిరిగి విధులకు హాజరుకానున్నారు. ఇన్‌ఛార్జి జేసీగా డీఆర్వో వెంకటనారాయణమ్మకు కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు.

ఐదు మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని ఐదు మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఎమ్మిగనూరులో 12.6 మిల్లీమీటర్ల వర్షం పడింది. గూడూరు 4.8, ఆదోని 2.8, పెద్దకడుబూరు 1.8, ఆస్పరిలో 1.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఐదు మండలాల్లో 23.2 మి.మీ వర్షం కురవగా, జిల్లా సగటు వర్షపాతం 0.9 మి.మీగా నమోదైంది. ఈనెల సాధారణ వర్షపాతం 90.7 మి.మీ కాగా ఇప్పటి వరకు 43.9 మి.మీ కురిసింది.

వాము క్వింటా గరిష్ఠ ధర రూ.14,116

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వాము క్వింటా గరిష్ఠ ధర రూ.14,116 పలికింది. వేరుశనగకాయలు రూ.6,970, వాము పొట్టు రూ.5,006, మొక్కజొన్నలు రూ.2,357, కందులు రూ.6,419, కందులు వడకలు రూ.3,089, శనగలు రూ.5,609, ఉల్లి రూ.1,711, కొర్రలు రూ.3,297, మినుములను రూ.6,597తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

శ్రీశైలంలో పూర్వ ఈసీఈ రాజీవ్‌కుమార్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను పూర్వ భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున సుప్రభాత సేవ, మహా మంగళహారతి, స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.

వృద్ధుడి నేత్రదానం


బసవన్న గౌడు(పాతచిత్రం)

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదోని డివిజన్ పరిధిలోని కౌతాళం గ్రామ సమీపంలోని బీరల్లి గ్రామానికి చెందిన సోమక్కమ్మ పరదేశి బసవన్నగౌడు వృద్ధుడు అనారోగ్యంతో సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన నేత్రాలు దానం చేస్తామని ఆదోని పట్టణానికి చెందిన సాయిజ్యోతి నేత్రదాన ఐ ఫౌండేషన్ సంస్థ సభ్యులను సంప్రదించారు. సంస్థల సభ్యులు అర్ధరాత్రి గ్రామానికి వెళ్లి మృతిచెందిన వృద్ధుడి నుంచి నేత్రాలు సేకరించారు. అనంతరం కుటుంబ సభ్యులు సంస్థ సభ్యులకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు రాజేశ్వరి, అనురాధ, రౌడూరు హనుమంతరెడ్డి, తిరుమలరెడ్డి, నరసింహారెడ్డి, సంస్థ సభ్యులు కొల్లి శ్రీధర్, పెండేకల్ శివ, సహారా శంకర్, మధుసుదన్‌రెడ్డి, టెక్నిషియల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విత్తన కలవరింత

ఉమ్మడి జిల్లాలో తుంగభద్ర దిగువ కాల్వ, కర్నూలు-కడప (కేసీ), శ్రీశైల ఎడమ గట్టు (ఎస్సార్బీసీ), హంద్రీనీవా, తెలుగుగంగ కాల్వలు ప్రవహిస్తున్నాయి. వాటికి 115.9 టీఎంసీల నీటిని కేటాయించారు.. ఆరు లక్షల వరకు సాగవుతోంది. కాల్వల కిందట సింహభాగం వరి పంటనే సాగు చేస్తుంటారు. ప్రధాన వంగడాలైన బీపీటీ-5204, ఎన్‌డీఎల్ ఆర్-7 రకాలకు ధర పెరగడం రైతులను కల'వరి'ంతకు గురి చేస్తోంది. గతేడాది గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద బీపీటీ 5204 ఫౌండేషన్ విత్తనం రాయితీపై ఇచ్చేవారు. ఈసారి అందుబాటులో లేకపోవడంతో బయట కొనుగోలు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ, రుద్రవరం

సన్నాల వైపే మొగ్గు

- జిల్లా రైతులు ఏళ్లుగా బీపీటీ-5204, ఎన్‌డీఎల్ఆర్-7 రకాలే సాగు చేస్తుంటారు. ఆయా రకాల నుంచి వచ్చే బియ్యం నాణ్యత, రుచి, ఆకర్షణీయమైన తెలుపు రంగు కలిగి ఉంటాయి. దీంతో మార్కెట్లో ఆదరణ ఎక్కువ. ఎకరానికి 35 నుంచి 45 సంచుల వస్తుంది.
- బీపీటీ-5204 రకం దిగుబడి ఎక్కువగా వస్తుంది.. వెంటనే విక్రయించడానికి వీలుంటుంది. నిల్వ చేసుకుని ధర వచ్చినప్పుడు అమ్మేందుకు ఎన్‌డీఎల్ఆర్-7కు రకం అనుకూలంగా ఉంటుంది.
- గతంలో రాయితీపై కిలో రూ.29 లోపే ఇచ్చేవారు. ప్రైవేటుగా గతేడాది 30 కిలో విత్తనపు వడ్లు రూ.1200కు విక్రయించగా.. ఈసారి 25 కిలోల ప్యాకెట్‌ను రూ.1300(కిలో రూ.52)కు విక్రయిస్తున్నారు. గతేడాది కంటే కిలోపై రూ.12 పెరగడంతో ఆందోళన చెందుతున్నారు.

తరిగిన గనిలో తరువు

● 30 లైమ్‌స్టోన్ ప్రాంతాల్లో మొక్కల పెంపకం
● పర్యావరణ పరిరక్షణకు అధికారుల చర్యలు

ఖనిజ ఖిల్లా.. భూగర్భంలో విలువైన సంపద దాగుంది.. వాటిని తవ్వి తీసే క్రమంలోపర్యావరణానికి ముప్పు తెచ్చి పెడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గనులను నిపుణులు ఇటీవల పరిశీలించారు. పెద్ద గనులున్న చోట్ల పర్యావరణం ప్రమాదకరంగా మారుతోందని.. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో వీటిని జీవ వైవిధ్య కేంద్రాలుగా మార్చడంతోపాటు పరిసరాల్లో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి, గనులు తదితర శాఖల అధికారులు ప్రతిపాదించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

కరిగిన కొండలు

నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల, బేతంచెర్ల, బనగానపల్లి, డోన్, ప్యాపిలి, గడివేముల, పాణ్యం మండలాలతోపాటు కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు, వెల్దుర్తి, దేవనకొండ మండలాల్లో ప్రధానంగా లైమ్‌స్టోన్ గనులున్నాయి. ఉమ్మడి జిల్లాలో 80 వరకు ఉన్నాయి. ప్రస్తుతం లీజులు అధికంగా ఉండడంతో ఆయా ప్రాంతాల్లో కొండలు తరిగిపోతున్నాయి. పచ్చదనం హరించుకుపోతుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ద్వారా ముప్పు అరికట్టొచ్చని అధికారులు పేర్కొంటున్నారు. చెట్లు ఏపుగా పెరగడం ద్వారా కర్బన ఉద్గారాలు తగ్గించనున్నాయి.

మ్యాపింగ్ పూర్తి

ఉమ్మడి జిల్లాలో గనుల శాఖ నివేదిక ప్రకారం 560 వరకు గనులు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 320, కర్నూలు జిల్లాలో 240 వరకు ఉన్నాయి. ఇవన్నీ 18 రకాలుగా ఉన్నాయి. ఈ గనులన్నింటినీ గతంలోనే మ్యాపింగ్ చేశారు. సాంకేతికత ద్వారా కొన్నింటికి సరిహద్దులు గుర్తించారు. ఈ క్రమంలోనే కొన్ని గనులు పర్యావరణానికి ముప్పుగా ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో ప్రమాదరహితంగా మార్చేందుకు సున్నపురాయి గనులు అనుకూలంగా ఉన్నట్లు తేల్చారు. ప్రధానంగా 30 లీజుల పరిసరాల్లో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టేలా నివేదికలు సిద్ధం చేశారు.

చిన్న వాటిపై శ్రద్ధేదీ..

పెద్ద గనుల్లో సున్నపురాయి లీజులపై అధికారులు దృష్టి పెట్టినప్పటికీ నాపరాయి గనులను పట్టించుకోవడం లేదు. ఇవి ప్రస్తుతం పర్యావరణానికి ముప్పుగా మారాయి. ప్రత్యేకించి బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల, బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల్లోని నాపరాయి గనులు ప్రమాదకరంగా మారాయి. చిన్న గనులుగా పేరొందిన ఐరన్ ఓర్, క్వార్ట్జ్, గ్రానైట్, రోడ్ మెటల్ తదితర గనులపై అధికారులు దృష్టి సారించలేదు. ఉమ్మడి జిల్లాలో ఐరన్‌ఓర్ గనులు పది వరకు ఉండగా, కంకర 34, క్వార్ట్జ్ 22, రోడ్‌మెటల్ 38, గ్రానైట్ 25, లైమ్ కంకర గనులు 30 వరకు ఉన్నాయి. వీటిపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

భారీగా నాటేలా

- గడివేములలోని జేఎస్‌డబ్ల్యూ సిమెంటు పరిశ్రమకు ఒక లీజు ఉంది. బనగానపల్లిలోని జయజ్యోతి పరిశ్రమకు మూడు, ప్యాపిలి మండలంలోని రేయిన్ పరిశ్రమకు ఒకటి, కొలిమిగుండ్ల మండలంలో రామ్‌కో సిమెంటు కర్మాగారానికి ఆరు, అల్ట్రాటెక్, పెన్నా సిమెంట్ పరిశ్రమలకు కొలిమిగుండ్ల మండలంలో ఐదు లీజులు ఉన్నాయి. లైమ్‌స్టోన్‌కు సంబంధించిన గనులనే లీజుకు ఇచ్చారు.
- లీజుకు తీసుకున్న సిమెంటు పరిశ్రమల ఆధ్వర్యంలో ఏటా మైనింగ్ ప్రాంతంతోపాటు లీజు పరిసరాలు, కర్మాగారాల్లో ఏటా 5 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటికే ఆయా పరిశ్రమలు మొక్కలు నాటుతున్నాయి. దీంతోపాటు మైనింగ్ జోన్ పరిసరాలను ఎప్పటికప్పుడు నీటితో క్యూరింగ్ చేసి దుమ్ము, ధూళి రేగకుండా చర్యలు చేపట్టనున్నారు. పరిశ్రమలకు సంబంధించిన భూములు, మైనింగ్ ప్రాంతాల్లో ప్రహరీలు నిర్మించి వ్యర్థాలు బయటకు రాకుండా చర్యలు తీసుకోనున్నారు.

బస్సులో మాదకద్రవ్యాల అక్రమ రవాణా

అమకతాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండల పరిధిలోని 44 నెంబరు జాతీయ రహదారిపై అమకతాడు టోల్‌ప్లాజా సమీపంలో పోలీసులు మంగళవారం ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సులో మాదక ద్రవ్యాలు తీసుకెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అప్రమత్తమై పోలీసులు టోల్‌ప్లాజా దగ్గర తనిఖీలు నిర్వహించగా ఓ యువకుడి దగ్గర మాదకద్రవ్యాలు గుర్తించినట్లు తెలిసింది. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విష జ్వరంతో మహిళ మృతి

ముడుమాల (సి.బెళగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: విష జ్వరంతో మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ముడుమాలలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన సరస్వతమ్మ జ్వరంతో అనారోగ్యానికి గురై స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి దగ్గర వైద్యం చేయించుకున్నారు. జ్వరం తీవ్రత తగ్గకపోవడంతో ఆమెను కుటుంబ సభ్యులు సోమవారం కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మంగళవారం మృతి చెందారు. గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మత్స్యకారుల మధ్య ఘర్షణ

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం ఆనకట్ట సమీపంలో మత్స్యకారుల మధ్య మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్ గేటును మూసేసిన వెంటనే లింగాలగట్టుకు చెందిన మత్స్యకారులు చేపల వేటకుగాను జలాశయం ముందు భాగం వద్దకు వెళ్లారు. వలలు వేసే విషయంలో ఘర్షణ జరిగి పలువురికి గాయాలైనట్లు సమాచారం.

భర్త చేతిలో భార్య హతం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని అబాండంతండాకు చెందిన కవిత (35)ను ఆమె భర్త శివకృష్ణ హత్య చేసినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య మంగళవారం రాత్రి తెలిపారు. వివరాల మేరకు.. కవిత కుండలు తయారుచేసి పట్టణంలో అమ్మేవారు. కాగా ఆమెపై అనుమానం పెంచుకున్న భర్త పలుమార్లు మందలించాడు. ఇదే విషయమై మంగళవారం భార్యాభర్తలిద్దరూ గొడవ పడ్డారని సీఐ చెప్పారు. మాటామాటా పెరిగి.. శివకృష్ణ తన భార్య తలపై రోకలిబండతో కొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడిందని.. నంద్యాల పట్టణంలోని సర్వజన వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రహదారి ప్రమాదంలో మహిళ దుర్మరణం

భారతి (పాత చిత్రం)

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మరాజుపల్లె సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో భారతి (53) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. భారతి భర్త శ్రీనివాసరావుకు కిడ్నీ సమస్య ఉంది. డయాలసిస్ చేయించేందుకు వారు పాణ్యం నుంచి కర్నూలుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తమ్మరాజుపల్లె ఘాట్ సమీపంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని నంద్యాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. కిందపడిన భారతిపై లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలవడంతో వైద్యశాలకు తరలించారు. శ్రీనివాసరావు, భారతి దంపతులు గుంటూరు జిల్లా దాచేపల్లెలో ఉంటున్నారు. శ్రీనివాసరావుకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కర్నూలులో చికిత్స చేయించుకునేందుకు అనువుగా ఉంటుందన్న ఉద్దేశంతో నెల కింద భారతి తన పుట్టినిల్లైన పాణ్యం వచ్చి తల్లి వద్ద ఉంటున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

యువకుడి మృతి

నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనంతరం రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాతపడిన ఘటన ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల ప్రకారం..నల్లగట్ల శివాలయంలో అర్చకుడు శివయ్య, సువర్ణ దేవి దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్నవాడైన యశ్వంత్ సోమవారం రాత్రి విషద్రావణం తాగి 40వ జాతీయ రహదారిపైకి చేరుకున్నాడు. గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో మంగళవారం ఉదయం విభాగినిపై విగతజీవిగా పడి ఉన్నాడు. గ్రామస్థులు గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. ఎస్సై వరప్రసాద్ మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు ఇంటర్ చదువుతున్నాడు. ఆలయంలో పూజలు చేస్తూ తండ్రికి చేదోడుగా ఉన్న యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెండేళ్ల వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ల నిలిపివేత

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కర్నూలు మండల పరిధిలోని బి.తాండ్రపాడులోని సర్వే నంబరు 16-2ఏ1లో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడంపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసినట్లు ఉప లోకాయుక్త పి.రజిని మంగళవారం తెలిపారు. దీనిపై కర్నూలు జాయింట్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న ఎం. హజ్మిజా నుంచి వివరణ కోరామన్నారు. వివరణ నమ్మశక్యంగా లేకపోవడంతో ఎం.హజ్మిజాకు రెండేళ్ల వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్లు నిలిపివేస్తూ సంబంధిత శాఖ ఉప లోకాయుక్తకు నివేదిక అందించినట్లు వెల్లడించారు. దీంతో ఈ కేసును ముగించినట్లు చెప్పారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కల్లూరు రిజిస్ట్రారు కార్యాలయంలో విధుల నిర్వహించిన ఎస్. మహబూబ్ అలీపై దాఖలైన ఫిర్యాదుపై విచారణ పూర్తి చేసినట్లు ఉప లోకాయుక్త పి.రజిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత ఆస్తుల రిజిస్టర్‌ను పరిశీలించకుండా 136 పత్రాలకు తక్కువ విలువ కట్టడంతో ప్రభుత్వానికి రూ.53 లక్షలు నష్టం వాటిల్లిందని రెగ్యులర్ ఎంక్వయిరీ అథారిటీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సమగ్ర నివేదిక అందజేసిందన్నారు. అనంతరం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ సీసీఏ నిబంధనల ప్రకారం సదరు ఉద్యోగికి ఐదు ఇంక్రిమెంట్లను నిలిపివేయడంతో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు లోకాయుక్తకు నివేదిక అందజేశారన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

EV బైక్‌లు కావలెను. నెలకు 5,000/- అద్దెకు (డెలివరీ కోసం) మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి లేదా WhatsApp 9000186267 చేయండి.

TO LET

TO-LET 3BHK with Full Interiors, Riverview Colony, Near Mourya Inn Circle, Kurnool. Cont: 94901 97337.

JOBS

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రూ.1.76 కోట్లతో ఏబీసీ అభివృద్ధి పనులు

కూలిపోయిన వంతెన దిమ్మెను పరిశీలిస్తున్న ఈఈ వెంకటరమణ, డీఈ నాగేశ్వరరావు, ఏఈ శ్రీధర్

చిప్పగిరి, న్యూస్‌టుడే: ఆలూరు ఉప కాలువ (ఏబీసీ) అభివృద్ధి పనులకు రూ.1.76 కోట్లు మంజూరైనట్లు ఈఈ ఎం.వెంకటరమణ, డీఈ నాగేశ్వరరావు తెలిపారు. చిప్పగిరి వద్ద ఏరూరు, బంటనహాల్‌కు వెళ్లే మార్గంలో కూలిన వంతెన దిమ్మెను మంగళవారం వారు పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఏబీసీలో కంపచెట్ల తొలగింపు, పూడికతీత, రహదారులకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వారు చెప్పారు. పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్, ఏబీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

ఆవిర్భావ దినోత్సవం 22న

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలులోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఈ నెల 22వ తేదీన డీఈఎఫ్ రాష్ట్ర కమిటీ ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమతం వెంకటేశు తెలిపారు. స్థానిక పురపాలక కార్యాలయ ఆవరణలో వారు మంగళవారం మాట్లాడారు. నాయకులు ఈరన్న, మారుతి, సాబీర్, గోవిందు, రవి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

పత్తికొండ గ్రామీణం?: పత్తికొండ పట్టణంలోని కుమ్మరి వీధి, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా లోవోల్టేజీతో ఇబ్బందులు పడుతున్నాం. గృహోపకరణాలు కాలిపోతున్నాయి. - కుమ్మరివీధి, లక్ష్మీనగర్ కాలనీవాసులు

✔: అదనపు విద్యుత్తు నియంత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - మహేశ్వరరెడ్డి, విద్యుత్తుశాఖ ఏఈ, పత్తికొండ

సానుకూల దృక్పథం అవసరం

ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న జిల్లా సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్

కృష్ణగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సానుకూల దృక్పథం అలవర్చుకోవాలని జిల్లా సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. ఆయన ఎంపీడీవో మోహన్‌కుమార్‌తో కలిసి కృష్ణగిరి ఆదర్శ, కస్తూర్బా పాఠశాల, కంబాలపాడు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ నిర్మలాకుమారి, కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు.

రాతన(తుగ్గలి), న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అందరూ కలిసి అడ్డుకోవాలని తుగ్గలి ఎస్సై బాలనరసింహులు అన్నారు. రాతన జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలకు సైబర్ నేరాలు, బాలికలు బాల్య వివాహాలు అడ్డుకొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం అవగాహన కల్పించారు. అందరూ కలిసి బాల్య వివాహాలు, సైబర్ నేరాలు అరికట్టేందుకు విద్యావంతులు సహకరించాలని ఎస్సై పిలుపు నిచ్చారు.

ఘనంగా శివానంద సుబ్రహ్మణ్య మహారాజ్ ఆరాధన

మొలగవల్లి(ఆలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామంలో వెలసిన శివానంద సుబ్రహ్మణ్య మహారాజ్ ఆరాధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహన్యాస పూర్వకంగా ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాలు గ్రామ పురోహితులు అనంతశర్మ నేతృత్వంలో అనువంశిక పీఠాధిపతులు సృష్టిదత్తాత్రేయ శర్మ, సృష్టి రవికిరణ్ శర్మ, సృష్టి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేట్టారు. అన్నదానం చేశారు.

విద్యార్థులకు ప్రయాణ కష్టాలు

● పాఠశాలలకు వెళ్లాలంటే గగనమే ● బస్సు ఏర్పాటు చేయాలంటున్న తల్లిదండ్రులు

కృష్ణగిరి ఆదర్శ పాఠశాలకు పరిమితికి మించి ఆటోల్లో వెళ్తున్న విద్యార్థులు

వెల్దుర్తి, చిప్పగిరి, న్యూస్‌టుడే: వెల్దుర్తి నుంచి కృష్ణగిరి ఆదర్శ పాఠశాలకు నిత్యం 150 మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు బస్సు వసతి లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. 120 నుంచి 150 మంది విద్యార్థులు కిక్కిరిసిన ఆటోల్లో సుమారు 15 కి.మీ. మేర ప్రయాణం చేస్తున్నారు. వెల్దుర్తి నుంచి రోజూ నాలుగు ఆటోల్లో విద్యార్థులు పాఠశాలకు వెళ్తున్నారు. పరిమితికి మించి ఎక్కుతూ.. ప్రమాద స్థితిలో ప్రయాణం చేస్తున్నారు. గత ఏడాదిలో సైతం ఆటో టైరు దెబ్బతినడంతో వాహనం అదుపుతప్పింది. ప్రమాదం తప్పడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. కృష్ణగిరి పాఠశాలకు వెళ్లేందుకు ప్రతి విద్యార్థి నెలకు రూ.800 చెల్లిస్తున్నారు. ఒక్కో విద్యార్థి ఏడాదికి రూ.7వేల చొప్పున ఆటో ఛార్జీల భారం తప్పడం లేదు. 150 మంది విద్యార్థుల ఆటో ఛార్జీలు లెక్కేస్తే రూ.10.50లక్షలు చెల్లిస్తున్నారు. ఇందుకోసం ఆర్టీసీ అధికారులు స్పందించి పాఠశాల సమయానికి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. స్థానిక నాయకులకు సైతం తల్లిదండ్రులు విన్నవించారు.

❍ ఆలూరులోని ఆదర్శ పాఠశాలకు మొలగవల్లి గ్రామం నుంచి నిత్యం 40 మంది రాకపోకలు సాగిస్తున్నారు. విద్యార్థులు వెళ్లే సమయానికి గ్రామానికి బస్సు రావడంలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆటోలు మాట్లాడుకుని వారిని మొలగవల్లి గ్రామం నుంచి ఆలూరుకు పంపుతున్నారు. సుమారు 13 కి.మీ. ఉంటుంది. గ్రామానికి బస్సు ఉదయం తొమ్మిది గంటలకు వస్తుంది. అక్కడి నుంచి ఆలూరుకు వెళ్లే సరికి పాఠశాల సమయం దాటిపోతుంది. దీంతో ఆటోల్లోనే వెళ్లక తప్పడం లేదని విద్యార్థులు చెబుతున్నారు.

5గంటలు దాటితే..

సాయంత్రం ఐదు గంటలు దాటితే చిప్పగిరి- ఆలూరు మధ్య బస్సు సర్వీసులు లేక విద్యార్థులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతకల్లు డిపో నుంచి ఉదయం 5 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతి అరగంటకు ఓ బస్సు గుంతకల్లు నుంచి చిప్పగిరి, ఆలూరు మీదుగా ఆదోనికి నడుపుతున్నారు. కలెక్షన్ లేదనే నెపంతో సాయంత్రం ఐదు గంటలు దాటితే బస్సు సర్వీసులు ఉండటం లేదు. చిప్పగిరి మండలానికి వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సులేకపోవడంతో కొందరు ఆటో డ్రైవర్లు ఆయా గ్రామాలకు వెళ్లేందుకు ఎక్కువ ఛార్జీ వసూలు చేస్తున్నారు. పైగా రాత్రి వేళ మహిళలు, ట్యూషన్‌కు వెళ్లొచ్చే విద్యార్థినులు ఆటోల్లో ప్రయాణించేందుకు భయపడుతున్నారు. ప్రజల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని గుంతకల్లు నుంచి చిప్పగిరి, ఆలూరుకు రాత్రి 7, 8, 9 గంటల దాకా గంటకో బస్సు నడపాలని చిప్పగిరి మండల ప్రజలు కోరుతున్నారు.

పన్నుల వసూలు వేగవంతం చేయండి

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూలు వేగవంతం చేయాలని డీపీఓ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆలూరులోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నుల వసూలు చేయాలని, అలాగే స్వర్ణ పంచాయతీ యాప్‌లో అన్ని వివరాలు నమోదు చేస్తేనే.. ఆలూరు పంచాయతీ కార్యదర్శిని రిలీవ్ చేస్తామని, అంతవరకు చేసేదిలేదన్నారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీల ఆదాయం పెంచేందుకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని డీఎల్‌పీవో ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. చిప్పగిరి మండల కార్యాలయంలో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అల్లాబకాష్, ఈవోఆర్డీ బాలన్న, కార్యానిర్వహణాధికారి శ్రీరాములు, శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ప్రమీల, సురేంద్ర, నరేంద్ర, సీసీంద్రి, నరసింహులు, జయరాం నాయక్ పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన అవసరమని డివిజినల్ పంచాయతీ అధికారి రమణారెడ్డి అన్నారు. 13వ వార్డులోని కాలనీవాసులతో మాట్లాడారు. చెత్తను రోడ్డుపై వేయరాదన్నారు. చెత్త సేకరణ వాహనాల్లో వేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికిషోర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్ పాల్గొన్నారు.

పల్లెలకు వెళ్లాలంటే.. భయమే

మద్దికెర నుంచి జొన్నగిరి వెళ్లే ప్రధాన రహదారిలో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. మండలంలోని బొమ్మనపల్లి- జొన్నగిరి గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో పలు చోట్ల దారి దెబ్బతింది. వాగుపై నిర్మించిన కల్వర్టు శిథిలమైంది. రాళ్లురప్పలు, లోతైన గుంతలతో వాహనదారులతో పాటు ఎండ్ల బండ్లపై పంట ఉత్పత్తులు తరలించేందుకూ ఇబ్బందిగా మారిందని ఈ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దికెర

రూ.లక్షలు చెత్తపాలు

గ్రామాల్లో ఉపాధి నిధులతో నిర్మించిన చెత్తతో సంపద తయారీ కేంద్రాలు, చెత్త తొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామాల్లో పంచాయతీలు చెత్త సేకరణ చేపట్టకపోవడంతో రూ.లక్షలు వృథా అయ్యాయి. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడంతో డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకొని చెత్తతో సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తేవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాంపల్లి(తుగ్గలి)

కూలితే నీటిలో గల్లంతే

దిగువ కాల్వకు ఇరువైపులా గట్టుపై రైతులు, మూగజీవాలు రాకపోకలు సాగించేందుకు కాల్వపై ఇనుప వంతెనలు ఏర్పాటు చేశారు. చింతకుంట గ్రామ శివారులో దిగువ కాల్వపై ఉన్న వంతెన నీటి తాకిడి వంతెన పిల్లర్లు తుప్పు పట్టి రంధ్రాలు పడ్డాయి. ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అనుకోకుండా మూగజీవాలు, రైతులు రాకపోకలు సాగిస్తున్న సమయంలో కూలితే నీటిలో గల్లంతు కావాల్సిన దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.. - న్యూస్‌టుడే, హాలహర్వి

చెన్నకేశవా.. నిన్ను చేరే మార్గమేదీ

ఆలూరు కోటవీధిలోని చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద మొలగవల్లి వెళ్లే మార్గంలో రహదారిపై మురుగు నిలుస్తోంది. దుర్వాసనతో రైతులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారిపై మురుగు నిల్వ ఉండకుండా చూడాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆలూరు

ఆదోనిలో నైపుణ్య ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

విద్యార్థుల ప్రతిభకు మెరుగులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యం పెంచుకున్నపుడే భవిష్యత్తుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని ప్రధానోపాధ్యాయుడు రవి, ముఖ్య అతిథులు రమేశ్‌నాయుడు, లోక్యానాయక్ అన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నైపుణ్య ఉపాధ్యాయులు రామాంజనేయులు, భార్గవిప్రియను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, శ్రీనివాసులు, నిర్మల, మిఏశ్వరి, శ్రీరాములు, చక్రపాణి, బ్రహ్మానందరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

పెద్దహరివాణం(ఆదోని విద్య), న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రోల్‌ప్లే, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.రామచంద్రరెడ్డి, వంశీ, నవీన్‌కుమార్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా నాయకులు అన్నారు. తెదేపా ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆలూరు, ఆస్పరి, పత్తికొండ, తుగ్గలి, మద్దికెర కృష్ణగిరి, తదితర మండలాల్లో నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించారు. - న్యూస్‌టుడే, బృందం

కృష్ణగిరి: జి.మల్లాపురం గ్రామంలో పథకాలు వివరిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

ఆస్పరి: చిన్నహోతూరులో పూల నాగరాజు, బీటీ నాయుడు, తదితరులు

విద్యుత్తు పొదుపును పాటిద్దాం

విద్యుత్తు అధికారులతో సమీక్ష చేస్తున్న ఎస్ఈ ఉమాపతి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదని రెవెన్యూ డివిజన్ పరిధిలో విద్యుత్తును పొదుపుగా వాడుకొని ఆదా చేద్దామని విద్యుత్తు శాఖ ఎస్ఈ ఉమాపతి తెలిపారు. స్థానిక కార్యాలయంలో డివిజన్‌లోని విద్యుత్తు శాఖ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. వంద శాతం విద్యుత్తు బిల్లుల వసూళ్లు జరగాలన్నారు. ఇంటింటికి ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఈ పురుషోత్తం, ఎస్ఏవో రాఘవులు, బాలచౌడయ్య, సహాయఇంజనీర్లు లోకేశ్, చెన్నయ్య, ఉలిగప్ప, రాజు, పత్తికొండ, ఆలూరు ఏఈలు పాల్గొన్నారు.

సమావేశాలకు రాని అధికారులపై చర్యలేవీ?

మద్దికెర, న్యూస్‌టుడే: మూడు నెలలకోసారి నిర్వహించే మండల సమావేశాలకు గైర్హాజరవుతున్న అధికారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. మద్దికెర మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అనిత అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశం ప్రారంభమైనా పలువురు మండల స్థాయి అధికారులు రాకపోకపోవడంతో పాటు, వచ్చిన సభ్యులు ప్రశ్నలడిగే సమయానికి బయటకు వెళ్లిపోవడంపై వారు ఆందోళన చేపట్టారు. ఇప్పటి వరకు కొన్ని శాఖల అధికారులు ప్రతిసారి గైర్హాజరవుతూనే ఉన్నా.. వారిపై ఎలాంటి చర్యలు లేవని సభ్యులు రామకృష్ణ, ఆంజనేయులు, విజయలక్ష్మి, రామకృష్ణారెడ్డి, తదితరులు ఎంపీడీవో కొండయ్యను నిలదీశారు. ఇక నుంచి హాజరు కాని వారిపై చర్యలు తీసుకునేలా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు మురళీధరరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి రాగిణి, ఎంఈవో రంగస్వామి, ఏవో రవి, ఏపీవో నర్సిరెడ్డి, గృహనిర్మాణ ఏఈ ఉమాకాంత్, సర్పంచి సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర మండల సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న సభ్యులు

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి

పత్తికొండలో మాట్లాడుతున్న ఆర్డీవో భరత్‌నాయక్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలాంటి తప్పులకు తావులేకుండా ఓటరు జాబితా రూపొందించడానికి బీఎల్‌వోలు కృషి చేయాలని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ అన్నారు. పత్తికొండ మండల పరిషత్తు సమావేశ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శిక్షణ కార్యక్రమంలో పత్తికొండ తహసీల్దారు హుసేన్ సాహెబ్, ఎన్నికల ఉప తహసీల్దారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: ఓటు నమోదులో నిర్లక్ష్యానికి తావు లేకుండా బీఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆలూరు నియోజక వర్గం ఎన్నికల అధికారి అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఎల్వోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల బీఎల్వోలు పాల్గొన్నారు.

సమృద్ధిగా పంటలు పండాలి

హాలహర్వి, న్యూస్‌టుడే: దిగువ కాల్వ కింద సాగు చేసే పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి సహకరించాలని బాపురం దిగువ కాల్వకు మంగళవారం జలహారతి ఇచ్చి, వాయనం సమర్పించారు. టీబీ డ్యాం బోర్డు డీఈ హుసేన్ బాషా, డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షుడు మల్లన్న, ఎల్లెల్సీ డీఈ షఫివుల్లా, ఏఈ ఈశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై మారుతి, తెదేపా నాయకులు సుధాకర్, ప్రహ్లాద రెడ్డి పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధిలో తుంగభద్ర దిగువ కాల్వలో నీరు పరవళ్లు తొక్కుతోంది. హొళగుంద దిగువ కాల్వ సరిహద్దు గ్రామాలైన సమ్మతగేరి, వందవాగిలి, గజ్జహళ్లి గ్రామాల ప్రజలు పూజలు చేశారు.

పూజలు చేస్తున్న అధికారులు, నాయకులు

విద్యార్థులకు స్వాగతం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల 2005-06 సంవత్సరం పూర్వవిద్యార్థులు స్వాగత తోరణం నిర్మాణం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్, ఉపాధ్యాయులతో చర్చించి, పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.1.20 లక్షలతో పాఠశాల ముఖ ద్వారం వద్ద నూతన స్వాగత తోరణం (ఆర్చ్) నిర్మించారు.

పాఠశాల ఆరోగ్య భద్రతా దినోత్సవం

☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి సూచికం
☛ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్ర బిందువు
☛ మధ్యాహ్న భోజన సమయంలో పిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
☛ మా విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలతో...

P.SRINIVASULU, MEO-2, Adoni
K.VENKATASWAMY, HM & Staff
Z.P.High School, Doddanageri, Adoni.

దృష్టి సారిస్తే.. సాంకేతిక నైపుణ్య ఫలం

➤ రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన భవనం నిరుపయోగం ➤ ఆదోని ఐటీఐ కళాశాల ఎదురు చూపులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: యువతలో దాగిన ప్రతిభను వెలికితీయాలని.. శిక్షణతో నైపుణ్యం పెంచాలని.. ఉపాధికి మార్గాలు వేయాలని నాడు తెదేపా ప్రభుత్వం భావించింది. ఆదోని డివిజన్ ప్రాంతంలో ముస్లిం మైనార్టీలు అధికంగా ఉండటంతో 2018 సంవత్సరంలో అప్పటి తెదేపా ప్రభుత్వం ఆదోని మండలం అరేకలు గ్రామంలో మైనారిటీ విద్యార్థుల కోసం పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) కళాశాల, విద్యార్థులు అక్కడే ఉంటూ చదివేలా వసతి గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వీటి కోసం రూ.3.91 కోట్లు సైతం వెచ్చించింది. 2018 సంవత్సరంలోపు ఈ కళాశాలకు సంబంధించి రెండు భవనాలు, ఒక వసతి గృహం నిర్మాణాలు సైతం పూర్తిచేశారు. 2018-19 సంవత్సరంలో కళాశాల ప్రారంభించాలని విద్యాధికారులు సైతం సిద్ధం చేశారు.

అరేకల్ గ్రామంలో నిర్మించిన పారిశ్రామిక విద్యా సంస్థ (మైనారిటీ) కళాశాల భవనం

వైకాపా పాలనలో..

ఈ ఐటీఐ కళాశాలను 2019 సంవత్సరంలో ప్రారంభించాల్సి ఉండగా.. అప్పుడు వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టింది. కళాశాల గురించి పట్టించుకోలేదు. ఫలితంగా రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన భవనాలు ఐదేళ్లుగా అలంకారప్రాయంగా మారాయి. కనీసం ఈ భవనాల వైపు కన్నెత్తి కూడా చూడలేకపోయారు.

ప్రభుత్వ కల నెరవేరేలా..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఆదోని మండలం అరేకలు గ్రామంలో నాటి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.కోట్లతో నిర్మించిన ఐటీఐ (మైనార్టీ) కళాశాల ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలి. ఈ 2025-26 విద్యా సంవత్సరంలోనైనా ఈ కళాశాలను ప్రారంభిస్తే వందలాది మంది విద్యార్థులకు నైపుణ్య విద్యను అందించి, వారి ఉపాధికి బాటలు వేసినట్లు అవుతుంది.

ఆదోని ఎమ్మెల్యే చొరవ చూపితే..

ఐటీఐ కళాశాలను ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించేలా ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర, రాష్ట్ర నైపుణ్య విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఈ విద్య సంవత్సరంలో కళాశాలను ప్రారంభించేలా చూడాలని ఆదోని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

సొంత ఖర్చులతో రహదారి పనులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని 37వ అమరావతినగర్‌లో వార్డు కౌన్సిలర్, భాజపా నాయకురాలు లలిత మధుసుదన్‌శర్మ తన సొంత ఖర్చులతో మంగళవారం గుంతలు పూడ్చివేత పనులు చేపట్టారు. కాలనీలో రహదారులు లేక వర్షాకాలంలో నీరు నిలిచి గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు స్పందించిన వార్డు కౌన్సిలర్ కాలనీలో గరుసు మట్టితో గుంతలు పూడ్చివేత పనులు చేపట్టారు. వాహనదారులకు ఇబ్బందులు తొలగాయి.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ఎరువుల అమ్మకాల నిలిపివేత

తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కౌతాళం, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్ రాజు తన బృందంతో తనిఖీలు చేపట్టారు. నిల్వలు సరిగా లేకపోవడంతో ఓ దుకాణంలో రూ.14.17లక్షల విలువ చేసే ఎరువుల నిల్వలను, మరో దుకాణంలో రూ.2.52 లక్షల విలువ చేసే ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ నిల్వలు, అమ్మకాలను సహించబోమన్నారు. వారి వెంట కౌతాళం మండల వ్యవసాయాధికారి శేషాద్రి తదితరులున్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

సి.బెళగల్, గుండ్రేవుల, బ్రాహ్మణదొడ్డి, తిమ్మందొడ్డి, కంబదహాల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని సి.బెళగల్, గుండ్రేవుల, బ్రాహ్మణదొడ్డి, కంబదహాల్, తిమ్మందొడ్డి గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించి సర్పంచుల ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. డీఆర్పీలు వీరభద్రరెడ్డి, నాగరాజు, మనోజ్‌కుమార్ పనులకు సంబంధించిన నివేదికలను, గుర్తించిన అవకతవకలను చదివి వినిపించారు.

మేమున్నాం... మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 | కోసిగి 9550434095

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని రంగాపురం గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దాంతో దోమల బెడద ఎక్కువైంది. - గ్రామస్థులు, రంగాపురం.

✔: గ్రామంలో నెలకొన్న సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపడతాం. - ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

కోసిగి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణం లోని పడమర వీధి, పడమర బీసీ కాలనీలో మురుగు కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయింది.

?: జంతువుల వ్యర్థాలు, రహదారులపై ఇష్టమొచ్చినట్లు కాల్వల్లో వేస్తున్నారు. దాంతో దుర్వాసన వెదజల్లుతోంది.

✔: సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర.

మంత్రాలయం, న్యూస్‌టుడే: ?: భూ సమస్యలు అధికంగా ఉన్నాయి. గ్రామంలో భూముల రీసర్వే ఎప్పుడు చేస్తారు. - వీరన్నగౌడు, సూగూరు గ్రామం, మండలం.

✔: ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియ ప్రారంభిస్తాం. - రమాదేవి, తహసీల్దార్.

గూడూరు, న్యూస్‌టుడే: ?: [illegible] గృహాలకు విద్యుత్తు సరఫరా చేసే తీగలు ఒక్క స్తంభానికి పదుల సంఖ్యలో ఉండటంతో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయి. - వెంకటేశ్వర్లు, గూడూరు.

✔: విద్యుత్తు అధికారులకు సూచించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. - రమేష్‌బాబు కమిషనర్.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

కె.శింగవరం, ఈర్లదిన్నె, ముడుమాల (సి.బెళగల్), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే బి.దస్తగిరి పేర్కొన్నారు. మండలంలోని కె.శింగవరం, ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాల్లో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. సింగిల్ విండో అధ్యక్షుడు బీసీ చిన్న తిమ్మప్ప, మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, వీరన్నగౌడ్, కోడుమూరు తెలుగు యువత అధ్యక్షుడు హరి, అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముడుమాల (సి. బెళగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ముడుమాల గ్రామానికి చెందిన ఎం.ఉషేన్న అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్య ఖర్చుల నిమిత్తం భార్య సుజనమ్మ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే సిఫారసుతో దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వచ్చి సుజనమ్మకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1,78,919 చెక్కును అందజేశారు. సీఎంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.7,000

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.7,000 మధ్యస్థ ధర రూ.6,390 కనిష్ఠ ధర రూ.3,070గా పలికింది. మార్కెట్‌కు 65 మంది రైతులు 2,442 వేరుసెనగ బస్తాలు అమ్మకానికి తీసుకొచ్చారు.

సవాళ్ల మధ్యే చదువులు

◆ వసతి కోసం 300 మంది విద్యార్థినుల ఎదురుచూపులు
◆ కొత్త వసతిగృహం ఏర్పాటు అవశ్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో ఆడపిల్లల అక్షరాస్యత శాతం క్రమంగా పెరుగుతోంది. చేనేతపురంలో వసతిగృహంతోపాటు బాలికలకు ప్రత్యేకంగా పాఠశాల ఉండడంతో తల్లిదండ్రులు ఎమ్మిగనూరు బాలికల వసతి గృహాన్ని ఎంచుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ చేరేందుకు రావడంతో కిటకిటలాడుతోంది. అయితే వారందరికీ తగ్గట్లుగా వసతులు లేవు. కొత్తది ఏర్పాటు చేయాల్సిన అవసరం కనిపిస్తోంది.

గదుల్లో ఖాళీ లేక వరండాలో విద్యార్థుల సామగ్రి

గృహాలు ఏర్పడడంతో చదువుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని విద్యార్థులందరికీ వర్తింపజేయడం మరో కారణం. ఎమ్మిగనూరు మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలలో అత్యధికంగా 3,612కు చేరుకున్నారు. బయటి ప్రాంతాల నుంచే దాదాపు 2 వేలకు పైగానే బాలికలు చదువుకునేందుకు వస్తున్నారు. కొత్తవారికి తరగతి గదిలో కూర్చునేందుకు స్థలం లేని పరిస్థితి నెలకొంది.

విరబూస్తున్న విద్యాకాంతులు

పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో బాలికలు అక్షరాస్యతలో వెనుకబడి ఉన్నారు. ప్రస్తుతం బాలికలకు ప్రత్యేక పాఠశాల, వసతి

మరొకటి ఏర్పాటయితేనే...

బీసీ బాలికల వసతి గృహం ఎమ్మిగనూరులో ఉండడంతో పశ్చిమాన ఉన్న ఐదు నియోజకవర్గాలకు చెందిన బాలికలు ఇక్కడికి ఎక్కువగా తరలివస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ 350 మందికి పైగానే విద్యార్థినులు ఉన్నారు. వారికే వసతులు అరకొరగా ఉండగా... కొత్తగా ఆరో తరగతిలో చేరేందుకు మరో 300 మంది దరఖాస్తులు సమర్పించారు. కానీ, సౌకర్యాల లేమి కారణంగా కొత్త దరఖాస్తులు స్వీకరించలేదు. వసతి దొరకపోతే వారు చదువు సాగించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో మరో వసతి గృహాన్ని మంజూరు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై సత్వరం స్పందించాలని విన్నవిస్తున్నారు.

దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులు : 300
ప్రస్తుతం వసతి పొందుతున్న వారు: 350
నియోజకవర్గాలు: ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, ఆదోని, పత్తికొండ, కోడుమూరు
ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య: 3,612

చెత్త తొలగదు.. మురుగు పారదు

పట్టణంలో మురుగు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ రాజ్ శాఖ సబ్‌డివిజన్ కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వరకు కాల్వలో చెత్తాచెదారం చేరి మురుగు పారడం లేదు. నెలల తరబడి కాల్వలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగును తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

నిండా మురుగు.. వేయలేం అడుగు

మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో మారెమ్మ దేవాలయం సమీపంలో రోడ్డుపై మురుగు నిలిచి బురదమయంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. అటుగా రాకపోకలు సాగించలేని విధంగా తయారైంది. దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ చూపి సీసీ రహదారిపై నిలిచిన బురదను తొలగించాలని కోరుతున్నారు. - పల్లెదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే

పగిలిన పైపు.. వృథాగా నీరు

మండల పరిధిలోని గురజాల గ్రామంలో సచివాలయం సమీపంలో తాగునీటి పైపు పగిలి పలు రోజులు అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దాంతో నీరంతా మురుగు కాల్వలోకి ప్రవహిస్తోంది. ఎస్సీ కాలనీలో సుమారు 20 కుళాయిలకు పైగా బిరడాలు లేక తాగునీరు మురుగులో కలిసిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపునకు మరమ్మతులు చేయించి, కుళాయిలకు బిరడాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నందవరం

వంతెన వెత తీరేదెన్నడో?

గోనెగండ్ల గ్రామశివారులోని బీసీ బాలికల వసతి గృహానికి వెళ్లే దారిలో వంతెన ప్రమాదకరంగా మారింది. గతంలో కాల్వపై తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. నాణ్యత లోపంతో మట్టి కోతకు గురై విద్యార్థినులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వంతెన పునర్నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆషాఢమాసం వేడుకల్లో భాగంగా మంగళవారం ఆయా దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. పట్టణంలోని హెచ్‌బీఎస్ కాలనీలో ఉన్న గాయత్రీదేవిని కూరగాయలతో అలంకరించారు. శివన్ననగర్ కాలనీలో ఎల్లమ్మ అవ్వ దేవాలయం, సంత మార్కెట్‌లో దేవీమాత, సుశీలాంబ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కౌతాళం, న్యూస్‌టుడే: మండలంలోని తిప్పలదొడ్డిలో గ్రామ దేవత దేవమ్మ అమ్మవారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేసి అన్నదానం నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సంగాల (సి.బెళగల్): సంగాల గ్రామంలో సోప్పలమ్మ దేవత ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా సోప్పలమ్మ ఆలయానికి చేరి ప్రత్యేక పూజలు చేశారు. ఏటా పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా గ్రామ ప్రజలు ఆనవాయితీగా నిర్వహించుకుంటారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బి.హనుమంతు మాజీ సర్పంచులు హనుమంతుయాదవ్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

తిమ్మందొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మందొడ్డి గ్రామంలో మంగళవారం సోమాపురం మారెమ్మ దేవత ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈర్లదిన్నె మారందొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే : మండలంలోని ఈర్లదిన్నె మారందొడ్డి గ్రామంలో వెలసిన ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆయా పురోహితుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు..

ఆధ్యాత్మికం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రజలు గంప జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక తుల్జ భవాని ఆలయం నుంచి ఉత్సవ విగ్రహంతో భక్తులు పట్టణ పురవీధుల గుండా వల్లెలాంబ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో మూడో మంగళవారం గంప జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

మాతాశిశు సంక్షేమంపై నిర్లక్ష్యం తగదు

చనుగొండ్ల (గూడూరు), న్యూస్‌టుడే: మాతాశిశు సంక్షేమంపై నిర్లక్ష్యం చేయకూడదని సంచార చికిత్స కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ రఘు ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని చనుగొండ్లలో మంగళవారం నిర్వహించిన సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. గర్భిణుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలని రక్తహీనత, మూత్ర పరీక్షలతోపాటు థైరాయిడ్, హెచ్ఐవీ, సిఫిలిస్, సుఖ వ్యాధి పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు అహమ్మద్ ఫాతిమా, ఆరోగ్య కార్యకర్తలు రాజరావు, సోమేశ్వరి ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రూ.1.76 కోట్లతో ఏబీసీ అభివృద్ధి పనులు

చిప్పగిరి, న్యూస్‌టుడే: ఆలూరు ఉప కాలువ (ఏబీసీ) అభివృద్ధి పనులకు రూ.1.76 కోట్లు మంజూరైనట్లు ఈఈ ఎం.వెంకటరమణ, డీఈ నాగేశ్వరరావు తెలిపారు. చిప్పగిరి వద్ద ఏరూరు, బంటనహాల్‌కు వెళ్లే మార్గంలో కూలిన వంతెన దిమ్మెను మంగళవారం వారు పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఏబీసీలో కంపచెట్ల తొలగింపు, పూడికతీత, రహదారులకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వారు చెప్పారు. పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్, ఏబీసీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే లక్ష్య సాధన

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: యువత నైపుణ్యం పెంచుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ శాంతి పేర్కొన్నారు. మండల పరిధిలోని చిలకలదోణ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశాభివృద్ధి యువశక్తిపై ఆధారపడి ఉందన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులపై మంగళవారం సెమినార్ నిర్వహించారు. బీఎఫ్ఎస్సై, ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్, ఐటీ, ఐటీఈఎస్‌లపై ఉపాధ్యాయులు అందించిన శిక్షణలో విద్యార్థులు ప్రతిభ చాటారు. చార్ట్ ప్రిపరేషన్, నైపుణ్యాలను ప్రదర్శించిన విద్యార్థులకు హెచ్ఎం రామచంద్రుడు ప్రశంసాపత్రాలు అందజేశారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న సోమనాథ్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు కృషి, పట్టుదల, ఏకాగ్రతతో చదివి అనుకున్న లక్ష్యం సాధించాలని మాచాని సోమప్ప ట్రస్టు సభ్యుడు మాచాని సోమనాథ్ సూచించారు. మాచాని సోమప్ప మెమోరియల్ హాల్‌లో మంగళవారం ట్రస్టు తరపున పదోతరగతి విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. సోమనాథ్ మాట్లాడుతూ..ట్రస్టు తరపున విద్యార్థుల ఉన్నత చదువులకు అవసరమైన చేయూత అందించేందుకు తాము ఎల్లప్పుడు ఉంటామన్నారు. క్రమశిక్షణతో చదివితే అనుకున్న విజయాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో మాచాని రాకేష్, లలిత్‌కుమార్, శివన్న, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, నాగభూషణం రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు: విద్యార్థులు పాఠశాల దశ నుంచి క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని పట్టణ సీఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్సై మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో జడ్పీ ఉన్నత పాఠశాల, నారాయణ పాఠశాలలో మంగళవారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ శ్రద్ధగా చదువుకోవాలని చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసలయితే విలువైన జీవితాలు నాశనమవుతాయన్నారు.

తల్లిదండ్రులపై కేసు నమోదు

మంత్రాలయం: బాల్య వివాహం చేశారని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివాంజల్ మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాలికకు(15) మంత్రాలయానికి చెందిన శ్రీనివాస్‌తో 2024 ఆగస్టు 28న వివాహం చేశారు. ఈ విషయమై 2025 జూన్ 17న రాయచూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందగా.. కర్ణాటక పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ చేశారు. ఆంధ్రాలో వివాహం చేశారని ఆ కేసు కర్నూలు జిల్లా మంత్రాలయం చేరుకోగా, మంత్రాలయం పోలీసులు బాలిక, అబ్బాయి తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారు.

సింగిల్‌విండో అధ్యక్షుడిగా రామాంజనేయులు

గోనెగండ్ల: గోనెగండ్ల వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడిగా ఎన్వీ రామాంజనేయులు త్రిసభ్య కమిటీలో ఎన్నికైనట్లు సొసైటీ సీఈవో చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. గుంటూరు కమిషనర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు చెప్పారు. సభ్యులుగా కడపల రమేష్, కులుమాల వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు తెలిపారు. రామాంజనేయులుకు మండలంలోని తెదేపా నాయకులు, అభినందనలు తెలిపారు.

భూ నిర్వాసితులతో సమావేశం

మంత్రాలయం, న్యూస్‌టుడే: బైపాస్ రోడ్డులో భూములు, ప్లాట్లు కోల్పోయిన చెట్నిహళ్లి రైతులతో సమావేశం నిర్వహించినట్లు తహసీల్దార్ రమాదేవి తెలిపారు. దాదాపు 6.09 కిలో మీటర్ల దూరం రోడ్డు నిర్మాణంలో 30,132 ఎకరాల భూములు కోల్పోయిన రైతుల నుంచి వివరాలను స్వీకరించారు. 18న మంచాల గ్రామం, 21న కల్లుదేవకుంట రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన నకలు పత్రాలను కార్యాలయంలో అందజేయాలని సూచించారు.. కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

పత్రాలు స్వీకరిస్తున్న తహసీల్దార్ రమాదేవి

తుంగభద్ర నదిలో స్నానాలకు అనుమతి లేదు

మంత్రాలయం, న్యూస్‌టుడే: తుంగభద్ర నదిలో వరద ఉద్ధృతి కారణంగా భక్తుల నది స్నానానికి అనుమతి లేదని సీఐ రామాంజులు తెలిపారు. మంగళవారం మంత్రాలయం తుంగభద్ర నది తీరంలో భద్రత ఏర్పాట్లను సిబ్బందితో కలిసి పరిశీలించారు. భక్తులు నది స్నానానికి వెళ్లకుండా తాత్కాలిక బారికేడ్లు ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించామన్నారు. స్నానాలు ఆచరించడానికి నది తీరంలో షవర్లు ఏర్పాటు చేశామన్నారు.

సంక్షిప్త సమాచారం

గూడూరు గ్రామీణం: మండలంలోని గూడూరు, ఖానాపురం గ్రామాల్లో మండల వ్యవసాయధికారి దస్తగిరి రెడ్డి ఆధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పత్తి పంటలో ఆశించే తెలుళ్లు, వాటి నివారణకు వాడవలిసిన పురుగు మందుల గురించి ఆయన అవగాహన కల్పించారు.

కె.నాగలాపురం(గూడూరు గ్రామీణం): కె.నాగలాపురం గ్రామంలో వెలసిన సుంకులాపరమేశ్వరి అమ్మవారికి మంగళవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోడుమూరు గ్రామీణం: 'అన్నదాత సుఖీభవ' పథకానికి సంబంధించి ఏమైనా సందేహాలుంటే రైతు సేవా కేంద్రాల్లో నివృత్తి చేసుకోవాలని ఏఈవో బాలకృష్ణ సూచించారు. లద్దగిరిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ నిర్వహించింది.

సి.బెళగల్: సి.బెళగల్‌లో రైతు సేవాకేంద్రంలో ఏవో మల్లేశ్‌కుమార్ అధ్యక్షతన రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఏవో పర్యటించి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

గోనెగండ్ల: మండలంలోని అల్వాలలో బడి బయట ఉన్న బాలిక అశ్వితను గుర్తించి ఎంపీడీవో మణిమంజరి, తహసీల్దార్ రాజేశ్వరి కేజీబీవీలో మంగళవారం చేర్పించారు. ఏడో తరగతి చదివి బడి మానేసినట్లు తల్లిదండ్రులు చెప్పారు.

గోనెగండ్ల: మండలంలోని అల్వాల గ్రామంలో జరుగుతున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నట్లు గ్రామ అధ్యక్షుడు, సర్పంచి బాషా మంగళవారం చెప్పారు.

కౌతాళం: కౌతాళం కేజీబీవీలో మొదటి సంవత్సరం ఇంటర్‌లో 5 సీట్లు ఖాళీ ఉన్నట్లు ప్రిన్సిపల్ పుష్పలత తెలిపారు. అర్హులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంటలో కొడి పీర్ల నిమజ్జనాన్ని కులమతాలకు అతీతంగా నిర్వహించారు. ఏటా మొహర్రం తర్వాత వారం రోజులకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్థులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాయలం తాలూకాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆరెకటిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన తాలుకా అధ్యక్షుడిగా ఎన్నికైన కె.రానోజీ రావు అన్నారు. మంగళవారం మంత్రాలయంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో తాలుక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడిగా రాంపురం సోమోజీరావు, గౌరవ అధ్యక్షుడిగా నరసింహారావు, ఉపాధ్యక్షులుగా భీమోజీ రావు, భర్మోజీ రావు, ప్రధాన కార్యదర్శిగా బందోజీరావు, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

ఎమ్మిగనూరు: పట్టణంలో బాలికల వసతి గృహంలో సీటు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ వసతి కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నాయకుడు నాగరాజు డిమాండు చేశారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

ఎమ్మిగనూరు: పురపాలక సంఘంలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకుడు తిమ్మగురుడు, యూనియన్ నాయకులు తహసీల్దార్ శేషఫణికి వినతిపత్రాన్ని అందజేశారు.

ఎమ్మిగనూరు: శివారు ప్రాంతాల్లో విద్యుత్తు కోతలు ఆపాలని సీపీఎం నాయకులు రాముడు కోరారు. స్థానిక విద్యుత్తు కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

కోడుమూరు గ్రామీణం: బదిలీపై కల్లూరు మండలం పెద్దకొట్టాలకు వెళ్తున్న ఉపాధ్యాయుడు డా.హరికిషన్ పాఠశాలకు తన వంతు సాయంగా రూ. 21వేలు విలువ చేసే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను విరాళంగా అందజేశారు. అమడగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం బదిలీపై వెళ్లిన ఆయనను హెచ్ఎం అనంతయ్య శాలువాతో సత్కరించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టి ప్రాధాన్యమిచ్చారని కౌన్సిలర్ దయాసాగర్, భాజపా జిల్లా నాయకుడు నరసింహులు అన్నారు. మంగళవారం 6వ వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

ముడుమాల... జ్వరంతో విలవిల...

○ గ్రామంలో అధ్వానంగా పారిశుద్ధ్యం
○ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

ఓ వీధిలో రోడ్డుపై నిలిచిన మురుగు

ముడుమాల (సి.బెళగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం గురించి అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో అమలులో మాత్రం బాగా వెనుకబడుతున్నారన్న విమర్శలున్నాయి. ఇటీవల మండలంలోని ముడుమాల గ్రామంలో విష జ్వరంతో ఇద్దరు మహిళలు మృతి చెందడం అందుకు ఉదాహరణ. పారిశుద్ధ్యం అధ్వానంగా ఇందుకు కారణమని స్థానికులు అంటున్నారు. కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్లపై నిలిచి దోమలకు ఆవాసంగా మారుతోంది. ఫిర్యాదు చేసినప్పుడు అధికారులు మొక్కుబడిగా బ్లీచింగ్ పౌడర్ చల్లి, వైద్య శిబిరం ఏర్పాటుతో చేతులు దులుపుకొంటున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికే పలువురు డెంగీ, మలేరియా జ్వరాలతో చికిత్స పొందుతున్నారని తెలిపారు.

ఏటా ఇలానే..

ఏటా జులై, ఆగస్టు నెలల్లో గ్రామంలో అతిసారం లేదా జ్వరాల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది ఆగస్టులో వ్యాధులు ప్రబలాయి. ఈ ఏడాది నెల ముందే రోగాలతో ఆసుపత్రులకు ప్రజలు పరుగు పెడుతున్నారు. తాజాగా మంగళవారం మరో మహిళ విష జ్వరంతో మృతి చెందింది. ఇందుకు కారణం పారిశుద్ధ్య లోపామా? తాగునీటి కలుషితమా? అనే విషయాన్ని అధికారులు తేల్చలేకపోతున్నారు. అధికారులు పరీక్షలు నిర్వహించి సమస్యలు ఎక్కడ ఉత్పన్నం అవుతున్నాయో గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం – రాణెమ్మ, ఎంపీడీవో

గ్రామంలో పర్యటించి చర్యలు తీసుకుంటాం. వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తాం. కాలువలు నిర్మించాలని సర్పంచికి సూచిస్తాం.

శ్రీమఠానికి రూ.2 లక్షల విరాళం

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠం అన్నదాన కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన శంకర్ రాధాకృష్ణ, రూ.1,08,600, భరద్వాజ్ రూ.లక్ష విరాళంగా అందజేసినట్లు మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు తెలిపారు. వారు మంగళవారం కుటుంబ సభ్యులతో కలసి మంత్రాలయం చేరుకుని గ్రామ దేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం వారు చెక్కులను విరాళంగా అందజేశారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష

కౌతాళం: గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. నగదును ఆలయ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పెద్దలు చెన్నబసప్పను సత్కరించారు. కార్యక్రమంలో లింగారెడ్డి, జనార్దన్‌రెడ్డి, బీమయ్య, రఘురాం, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పెద్దలకు నగదు అందజేస్తున్న చెన్నబసప్ప

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

లొద్దిపల్లెలో పారిశుద్ధ్యంపై ఆరా తీస్తున్న సీఈవో నాసరరెడ్డి

పారిశుద్ధ్య పనులు సకాలంలో చేపట్టాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సకాలంలో చేపట్టాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని లొద్దిపల్లెలో మంగళవారం ఆయన పర్యటించారు. పారిశుద్ధ్య పనులపై ఆరా తీశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈగా సాయిశశాంక్

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : ఆర్‌డబ్ల్యూఎస్ నాణ్యత విభాగం కర్నూలు సబ్ డివిజన్ డీఈఈగా సాయిశశాంక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈఎన్‌సీ కార్యాలయంలో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న ఈయనకు డీఈఈగా పదోన్నతి కల్పించి కర్నూలుకు బదిలీ చేశారు. ఈయన డిప్యుటేషన్‌పై ఈఎన్‌సీ కార్యాలయంలోనే పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : ?: గీతానగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రోజూ ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు

?: అబ్బాస్‌నగర్‌లో మురుగు కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు.- రమణ, స్థానికుడు

✔: తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. కాలువలు శుభ్రం చేయిస్తాం. - నగరపాలక అధికారులు

వీధి వ్యాపారుల సముదాయాల ఏర్పాటు వేగవంతం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరంలో వీధి వ్యాపారుల సముదాయాల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. వెంకటరమణ కాలనీ, బిర్లా కాంపౌండ్, సీక్యాంపు ప్రాంతాల్లో వెండర్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. పాతనగరంలోని చిదంబరరావు వీధిలో శిథిలావస్థకు చేరిన అమీర్‌మియా భవనాన్ని చూశారు. అంతకుముందు శ్రీరామ్‌నగర్, దేవనగర్, గాయత్రీ ఎస్టేట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ప్రజారోగ్యాధికారి డా.కె.విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలువను పరిశీలిస్తున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ

పారిశ్రామిక వాడ.. సమస్యల పీడ

☛ అభివృద్ధి జాడలేక అవస్థలు ☛ రహదారులు ఛిద్రం.. కాలువలు అధ్వానం

గుంతలమయమైన ప్రధాన రహదారి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కల్లూరు పారిశ్రామిక వాడ సమస్యలకు నిలయంగా మారింది. దశాబ్దాలుగా అభివృద్ధి జాడలేక మౌలిక వసతులు కరవయ్యాయి. రహదారులు అడుగుకో గుంతతో అధ్వానంగా మారాయి. పారిశ్రామిక వాడ మొత్తం ఎటుచూసినా గుంతల దారులే దర్శనమిస్తున్నాయి. ఇక కాలువల అస్తవ్యస్తంగా మారాయి. ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ చెదిరిపోయింది. మురుగునీరు రోడ్లపైనే పారుతోంది. పారిశ్రామిక వాడ 2002లోనే కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైనప్పటికీ.. ఈ ప్రాంతంలో నగరపాలక సంస్థ చేసిన అభివృద్ధి శూన్యం.

రాత్రయితే అంధకారం

పారిశ్రామిక వాడలో ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం, పక్కన జిల్లా యువజన సంక్షేమశాఖ- సెట్కూరు, చేనేత జౌళిశాఖ వారి ఆప్కో సంస్థ, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఏపీ సీడ్ కార్పొరేషన్, ఏపీ ఆగ్రోస్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌సీ), విద్యుత్తు ఉపకేంద్రం తదితర ప్రభుత్వరంగ సంస్థలు ఉన్నాయి. ● ఈ ప్రాంతంలో వీధిదీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో చిమ్మచీకటి అలుముకుంటోంది. దీంతో తరచూ చోరీలు జరుగుతున్నాయని పరిశ్రమల నిర్వాహకులు వాపోతున్నారు. మందుబాబులు, ఆకతాయిలకు అడ్డాగా మారిందని, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాలువల్లేక రహదారి పక్కన పారుతున్న మురుగు

భద్రత కరవు

ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో చిన్నతరహా పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో 600 మందికి పైగా కార్మికులు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి భద్రత కరవైంది. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స చేసేందుకు వైద్యకేంద్రం కూడా లేదు. కార్మికులు కాసేపు సేదదీరేందుకు ఒక్క పార్కు కూడా అభివృద్ధి చేయలేదు. పార్కు కోసం కేటాయించిన స్థలంలో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు పెరిగాయి.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

ఇటీవల కలెక్టర్ పి.రంజిత్‌బాషా కల్లూరు పారిశ్రామిక వాడలో సమస్యలు పరిష్కరించాలని, తాగునీరు సరఫరా చేయాలని, రహదారులు, మురుగు కాలువలకు మరమ్మతులు చేయించాలని నగరపాలక అధికారులు, ఏపీఐఐసీ జెడ్ఎంను ఆదేశించారు. ఇంతవరకు ఒక్క పనికూడా చేయలేదు. కలెక్టర్ ఆదేశాలను కూడా అధికారులు పట్టించుకోవడం లేదని పరిశ్రమల యజమానులు, కార్మికులు వాపోతున్నారు. తాగునీరు సరిగా రావడం లేదు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ, ఏపీఐఐసీ అధికారులు స్పందించి పారిశ్రామిక వాడలో సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు చేపడతామని ఎస్సైలు మల్లికార్జున, సతీష్‌కుమార్ హెచ్చరించారు. కర్నూలు రెండో పట్టణ ఠాణా పోలీసులు మంగళవారం నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 17 మంది ఆకతాయిలను పట్టుకున్నారు. కేవీఆర్, నారాయణ, శ్రీచైతన్య కళాశాలల వద్ద మఫ్టీలో నిఘా పెట్టి ఆకతాయి చేష్టలకు పాల్పడుతున్న పలువురు విద్యార్థులను పట్టుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో ఎస్సైలు మంత్రణం చేశారు. క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. మరోసారి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి పంపివేశారు.

పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం
☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
☛ మధ్యాహ్న భోజన సమయంలో చిన్న పిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
☛ విద్యార్థులకు టాయ్‌లెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పని సరిగా ఏర్పాటు చేయాలి.
S.ABDUL GAFOOR
Head Master
Z.P.High School
Bastipadu (V), Kallur (M)

పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం
☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి సూచికం.
☛ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్రబిందువు.
మణిసాయి EM స్కూల్
బస్తిపాడు గ్రామం, కల్లూరు మండలం
బి.చిరంజీవి, కరస్పాండెంట్
సెల్: 99894 93468

డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్ నియంత్రణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులో ట్రాఫిక్ నియంత్రణ, నిబంధనలు ఉల్లంఘించే వాహనచోదకులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు డ్రోన్ కెమెరాలను ఉపయోగించనున్నట్లు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు. నగరంలో పలు కూడళ్లలో మంగళవారం ఆయన డ్రోన్ కెమెరా పనితీరును పరిశీలించారు.

భవనం పైనుంచి పడి కూలీ మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని బుధవారపేటకు చెందిన నాగేంద్ర (40) నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి కింద పడి మృతి చెందారు. భవన నిర్మాణ కూలీగా పనిచేసే నాగేంద్రకు భార్య నాగమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం ఆయన బుధవారపేటలోనే ఓ మూడంతస్తుల భవనం నిర్మాణ పనికి వెళ్లారు. సిమెంటు బస్తాను పైకి తీసుకెళ్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. స్థానికులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రమాద ఘటనపై స్పష్టత రావాల్సి ఉంది. కర్నూలు మూడో పట్టణ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

దిల్లీ దొంగలకు రిమాండు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : దిల్లీకి చెందిన సోనూ రషీద్‌మున్నాఖాన్, జయచంద్రలను కర్నూలు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక విష్ణుటౌన్‌షిప్ కాలనీలోని అసియానా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న అఫ్జల్‌బేగ్ ఇంట్లో గతనెల 27న 18 తులాల బంగారం, రూ.5 లక్షల నగదు అపహరణకు గురైన విషయం విదితమే. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలతో దిల్లీకి చెందిన పాతదొంగలు నేరానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు ఇద్దరిని పట్టుకుని ఇక్కడికి తీసుకొచ్చి సోమవారం రాత్రి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారు. వారిని అర్ధరాత్రి జిల్లా కారాగారానికి పంపారు.

హామీల అమలు ఘనత సీఎం చంద్రబాబుదే

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఎన్.కొంతలపాడు, గుట్టపాడు గ్రామాల్లో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు విశ్వేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, సుధాకరరెడ్డి, పెద్దస్వామి, శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చరితారెడ్డి

రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి తథ్యం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రానున్న ఎన్నికల్లో పులివెందులలో జగన్ ఓటమిపాలవడం ఖాయమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నగరంలోని తెదేపా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రజల్లో చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక పేర్ని నాని లాంటి వైకాపా నాయకులు ఆయన్ను అప్రతిష్ఠపాలు చేయాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వల్లభనేని వంశీ, కొడాలి నానికి పట్టిన గతే త్వరలో పేర్ని నానికి కూడా పడుతుందన్నారు.

మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

జాతీయ పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం
☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
☛ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్ర బిందువు.
☛ మధ్యాహ్న భోజన సమయంలో చిన్న పిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
☛ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పని సరిగా ఏర్పాటు చేయాలి.
M.కృష్ణారెడ్డి, HM & స్టాఫ్
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
పంచలింగాల గ్రామం, కర్నూలు మండలం.

ప్లాస్టిక్ సర్జరీ సేవలు విస్తృతం చేస్తాం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలో రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ సర్జరీ సేవలు విస్తృతం చేస్తామని కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్యులకు పిలుపునిచ్చారు. ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైద్య కళాశాల ఆవరణలోని సుశ్రుతుడి విగ్రహానికి వైద్యులతో కలిసి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మంజులాబాయి మాట్లాడుతూ తమ విభాగంలో నెలకు 60కి పైగా శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డా.హరిచరణ్, డా.సాయిసుధీర్, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా.ప్రకాష్, డా.రవికుమార్, డా.బాలాజీ, డా.వెంకటరమణ, డా.విజయ్‌చంద్రమౌళి, డా.సింధు, డా.ప్రియాంక, డా.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సుశ్రుతుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ, డా.వెంకటేశ్వర్లు, వైద్యులు

ప్రతిఒక్కరు దైవమార్గంలో నడవాలి

కర్నూలు బి.క్యాంపు, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : క్రైస్తవులంతా దైవ మార్గంలో నడవాలని మతగురువు డా.జోహానస్ గోరంట్ల పిలుపునిచ్చారు. నగరంలోని ఉద్యోగనగర్‌లో ఉన్న మిలీనియం చర్చి రజతోత్సవాలను బాప్టిస్ట్ సంఘం ఫౌండర్, కాపరి కేజే విజయ్‌కుమార్, క్రైస్తవ సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి ఫౌండర్ కాపరి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు బైబిల్ బోధనలను అనుసరించాలని పేర్కొన్నారు.

మిలీనియం రజతోత్సవాలను ప్రారంభిస్తున్న అతిథులు

క్రీడల రాజధాని కర్నూలు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : కర్నూలు నగరం క్రీడలకు రాజధానిగా పేరుగాంచిందని సీనియర్ వైద్యుడు డా.శంకర్‌శర్మ పేర్కొన్నారు. నగరంలోని డీఎస్‌ఏ స్టేడియంలో జిల్లాస్థాయి ఆట్యాపట్యా పోటీలను ఆ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నసుంకన్నతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. బాలుర విభాగంలో జరిగిన తుది పోరులో పెండేకంటి ఆంగ్ల పాఠశాల జట్టు విజయం సాధించింది. ఓర్వకల్లు ఆదర్శ పాఠశాల, కర్నూలు కేశవరెడ్డి ఉన్నత పాఠశాల జట్లు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో ఓర్వకల్లు కస్తూర్బా పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. మంత్రాలయం కస్తూర్బా పాఠశాల జట్టు ద్వితీయ, తుగ్గలి కేజీబీవీ జట్టు తృతీయ స్థానాలు సాధించాయి. విజేతలకు డా. శంకర్‌శర్మ ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

డిగ్రీ ప్రవేశాలు తక్షణమే ప్రారంభించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ఆలస్యమైతే విద్యార్థులు నష్టపోతారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చి మూడు నెలలు దాటినా డిగ్రీ ప్రవేశాలు చేపట్టకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అబూబకర్, నగర కార్యదర్శి సాయిఉదయ్, జిల్లా సహాయ కార్యదర్శి అమర్, నాయకులు రామకృష్ణ, మల్లేష్, యోగి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జాతీయ పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం
☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
☛ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్ర బిందువు.
☛ మధ్యాహ్న భోజన సమయంలో చిన్న పిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
☛ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పని సరిగా ఏర్పాటు చేయాలి.
పి.శ్రీనివాసరెడ్డి, H.M. & స్టాఫ్
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గొందిపర్ల గ్రామం, కర్నూలు మం॥, జిల్లా

పాఠశాల భద్రతా, ఆరోగ్య దినోత్సవం
★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
★ పర్యావరణ పరిరక్షణ గురించి పిల్లలకు అవగాహన కల్పించండి
★ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్ర బిందువు
★ మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరం
మిల్టరీ కాలనీ ప్రజలు, కర్నూలు

అజాగ్రత్తగా వెళ్తే ఆసుపత్రికే

నగరంలోని బుధవారపేటలో ప్రైవేటు ఆసుపత్రుల సముదాయాల చెంత నాలుగు రోజుల కిందట రహదారి మధ్యలో ఓ కల్వర్టును తవ్వేశారు. కంకర, కాంక్రీటు వ్యర్థాలు రోడ్డుపైనే వేశారు. ఈ ప్రాంతంలో ఆసుపత్రుల అధికంగా ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. రాత్రిళ్లు కూడా వాహనదారులు, పాదచారుల రాకపోకలు అధికంగా ఉంటాయి. వేగంగా వచ్చే వాహనదారులు కల్వర్టుపై గుంతను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే కొందరు ద్విచక్ర వాహనదారులు గాయాలపాలైనట్లు స్థానికులు చెబుతున్నారు. తక్షణమే కల్వర్టుకు మరమ్మతులు చేయించి ప్రమాదాలను అరికట్టాలని అధికారులను కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు**

పూడిక తొలగక.. మురుగు కదలక

నగరంలోని బళ్లారి చౌరస్తా నుంచి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారికి అనుబంధంగా ఉన్న సర్వీసు రోడ్డులో మురుగు కాలువ శిథిలావస్థకు చేరింది. పలు ప్రాంతాల్లో పక్కగోడలు కూలిపోయి పూడిపోయింది. కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో ఎక్కడికక్కడ మురుగు నిల్వ చేరి దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ దారిన రాకపోకలు సాగించే వారు అవస్థలు పడుతున్నారు. కాలువలో పూడిక తొలగించి, మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

దారి అపరిశుభ్రం.. రాకపోకలకు సంకటం

సంతోష్‌నగర్‌కు వెళ్లే సర్వీసు రహదారిపై ఆటోనగర్ సమీపంలో మురుగునీరు నిలిచి అపరిశుభ్రంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో మురుగు నిల్వతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరపాలక అధికారులు స్పందించి రోడ్డుపైకి మురుగు చేరకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

జాతీయ పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం
☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
☛ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్ర బిందువు
☛ మధ్యాహ్న భోజన సమయంలో చిన్న పిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
☛ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పని సరిగా ఏర్పాటు చేయాలి.
ఆదినారాయణ రెడ్డి, P.S.H.M.
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (M)
నన్నూరు గ్రామం, ఓర్వకల్లు మం॥, కర్నూలు జిల్లా.

జాతీయ పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం
☛ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి సూచికం
☛ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికికేంద్ర బిందువు
☛ మధ్యాహ్నభోజన సమయంలో పిల్లల పట్ల జాగ్రత్త అవసరం
☛ విద్యార్థులకు పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి
☛ కర్నూలు జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు.
శ్యామూల్ పాల్
జిల్లా విద్యాశాఖాధికారి, కర్నూలు.

కిక్ బాక్సింగ్‌లో కింగ్‌లు

☛ జాతీయస్థాయిలో రాణిస్తున్న యువకులు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : క్రీడల్లో రాణించి.. తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలన్న పట్టుదలతో కిక్ బాక్సింగ్ నేర్చుకున్న యువకులు.. నిత్య సాధనతో విజయపథంలో దూసుకెళ్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యర్థులను చిత్తుచేసి పతకాలు సాధించారు సుజిత్, హరికల్యాణ్. ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

తిరుగులేని సుజిత్

నందికొట్కూరు మండలంలోని నాగటూరు గ్రామానికి చెందిన సుజిత్ కర్నూలు నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం పూర్తిచేశారు. ఇతను కిక్ బాక్సింగ్ సత్తా చాటుతున్నారు. ఓవైపు బ్యాంకు ఉద్యోగం కోసం సిద్ధమవుతూనే పోటీల్లో పాల్గొంటున్నారు.

● 2023 ఆగస్టులో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో 65 కిలోల విభాగంలో కిక్ లైట్‌లో స్వర్ణ పతకం గెలుపొందారు. ● 2023 జులై 1 నుంచి 5వ తేదీ వరకు పంజాబ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో 65 కిలోల విభాగంలో పాయింట్ ఫైట్‌లో ఐదో స్థానంలో నిలిచారు. ● 2024 జూన్ 29 నుంచి 30వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 71 కిలోల విభాగంలో కిక్‌లైట్, పాయింట్ ఫైట్ విభాగాల్లో స్వర్ణ పతకాలు అందుకున్నారు. ● 2024లో గోవాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో 74 కిలోల విభాగంలో పాయింట్ ఫైట్, కిక్‌లైట్‌లో సత్తా చాటారు. ● 2025 ఏప్రిల్‌లో కర్నూలు నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 74 కిలోల కిక్‌లైట్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు.

హరికల్యాణ్ ధనాధన్

కర్నూలు నగరానికి చెందిన గుర్రం హరికల్యాణ్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. కిక్ బాక్సింగ్‌పై మక్కువతో నేర్చుకున్నారు. ఆటపై పట్టుసాధించి జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు.

● 2024 జూన్‌లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 74 కిలోల విభాగంలో లోకిక్‌లో స్వర్ణం పతకం అందుకున్నారు. ● 2024 అక్టోబరులో గోవాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించారు. ● 2025 ఏప్రిల్‌లో కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 76 కిలోల విభాగంలో లో కిక్‌లో స్వర్ణ పతకం గెలుపొందారు. ● 2025 జనవరిలో దిల్లీలో జరిగిన అంతర్జాతీయస్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీల్లో 75 కిలోల రింక్ ఫైట్ విభాగంలో స్వర్ణం పతకం అందుకున్నారు. ● ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పుర్‌లో జరిగే జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

కె.మార్కాపురం (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కల్లూరు మండల పరిధిలోని కె.మార్కాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డా.రఘు తనిఖీ చేశారు. డెంగీ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు.

పెద్దపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : పెద్దపాడులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకుడు గోపి కోరారు. ఈమేరకు మంగళవారం సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. పెద్దపాడు నగరపాలకలో విలీనమైనా అభివృద్ధి జరగడం లేదన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో యేసురాజు, శ్రీను, కృష్ణ, భీమేష్, రాముడు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు ఏఈ సి.వెంకటేశ్వర్లకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎ.కృష్ణ, కె.మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెట్లమల్లాపురం (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కల్లూరు మండల పరిధిలోని చెట్లమల్లాపురం గ్రామంలో ఎంపీడీవో జీఎన్ఎస్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

(c) eenadu

ఈనాడు నంద్యాల
బుధవారం జులై 16, 2025

17న హంద్రీ కాల్వకు నీటి విడుదల

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు ● కలెక్టర్ రాజకుమారి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే : మల్యాల వద్ద ఈనెల 17న హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి నీటి విడుదల జరుగుతుందని.. దీనిని విజయవంతం చేయాలని కలెక్టర్ రాజకుమారి అన్నారు. ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జేసీ విష్ణుచరణ్ తదితరులతో కలిసి ఎత్తిపోతల పథకాన్ని, అల్లూరులో ఏర్పాటుచేయనున్న హెలిప్యాడ్ ప్రదేశాన్ని మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నీటి విడుదల కార్యక్రమానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశముందని.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఏర్పాట్లపై పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, కలెక్టర్ రాజకుమారి తదితరులు

యూరియా వెతలు వినిపించండి

● నేడు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్

ఖరీఫ్ 'కాడి' కదిలింది.. కాల్వలకు నీటి విడుదల మొదలైంది.. సాగు విస్తీర్ణం మరింత పెరగనుంది.. ఇప్పటికే యూరియా కొరత వేధిస్తోంది. ఇదే అవకాశంగా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించారు. ధరలు పెంచేసి విక్రయిస్తున్నారు. డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ఫోన్ ఇన్ నిర్వహిస్తున్నారు. రైతుల సందేహాలను జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు నివృత్తి చేస్తారు. – న్యూస్‌టుడే, నంద్యాల వ్యవసాయం

ఫోన్ చేయాల్సిన తేదీ : 16.07.2025 (బుధవారం)
సమయం : ఉదయం 11 నుంచి 12 వరకు
ఫోన్ నంబర్లు : 83310 57582, 83310 57561, 80086 22833

హెడ్‌రెగ్యులేటర్ వద్ద గేట్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

గేట్లు.. సీమకు పాట్లు

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. చిన్నపాటి మరమ్మతులు చేయలేదు. ఫలితంగా మొత్తం 10 గేట్లలో ఏడు మరమ్మతులకు గురయ్యాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేయిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఐదు గేట్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. ఓ పక్క గేట్లకు పనులు జరుగుతుండగా.. మరో వైపు కొన్ని గేట్లు పైకెత్తి నీటిని వదిలారు.

–ఈనాడు, నంద్యాల, న్యూస్‌టుడే, జూపాడుబంగ్లా

చేనుకు చేరని గంగ

● కానరాని కాల్వల నిర్వహణ
● తెలుగు గంగ రైతుల ఆందోళన

ఖరీఫ్ పరుగులు పెడుతూ కృష్ణమ్మ చెన్నై నగరానికి చేరుకుంటోంది.. ఎల్లలు దాటి అక్కడి ప్రజల దాహం తీరుస్తోంది.. జిల్లా 1,14,500 ఎకరాలకు సాగు, ఆళ్లగడ్డ పట్టణానికి మంచి నీరు అందించాల్సి ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల జిల్లాలో పొలాలకు చేరడం లేదు. ప్రధాన కాల్వ మినహా మిగిలిన వాటి నిర్వహణ మట్టిలో కలిసింది. గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా పట్టించుకోలేదు. ఇటీవల 'కూటమి' ప్రభుత్వం స్పందించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పనులు చేపట్టడానికి రూ.1.5 కోట్లు విడుదల చేసింది. పనులన్నీ నీటి యాజమాన్య సంఘానికి అప్పగించారు. కాల్వ కట్ట పనులు తప్ప కాంక్రీట్ పనులు చేయలేని దుస్థితి నెలకొంది. కాల్వలు సరిగా లేకపోవడంతో ఈసారీ చేనుకు నీరు చేరడం కష్టంగానే ఉంది.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

సిబ్బంది కొరత

తెలుగు గంగ సబ్ డివిజన్ పరిధిలో సిబ్బంది కొరత వేధిస్తోంది. 17 ఏఈలకు నలుగురు, 17 ఎతతులకు ముగ్గురే ఉన్నారు. లస్కర్ వ్యవస్థ లేకపోవడంతో వర్క్ ఇన్‌స్పెక్టర్లపై పని భారం పడుతోంది. దాదాపు 35మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 16 మందే ఉన్నారు.

పల్లగా.. బీళ్లుగా మారాయి

ఆళ్లగడ్డ పరిధిలో 78వేల ఎకరాలకు నీరు అందాల్సి ఉంది.. మేజర్, మైనర్ కాల్వలు బాగు చేయకపోవడంతో 22వ బ్లాక్ నుంచి దిగువకు నీరు పారడం లేదు. చిలకలూరు, చందలూరు, మందలూరు, ముత్యలూరు, నరసాపురం, నల్లవాగుపల్లె, బాచాపురం, వడకల్లు, ఓబులంపల్లె పరిధిలోని పొలాలు బీళ్లుగా మారాయి. వాగులమర్రి పరిధిలోని గొడిగనూరు సమీపంలోని కాల్వలకు నీరు అందకపోవడంతో 500 ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకంగా మారుతోంది.

ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలోని తెలుగు గంగ-21వ బ్లాక్‌లో మైనర్ కాల్వ దుస్థితి ఇది. దట్టంగా ముళ్లపొదలు పెరగడంతో నీళ్లు ముందుకెళ్లడం లేదు.

అంతా అస్తవ్యస్తం

● తెలుగుగంగ ప్రధాన కాల్వ 0 కి.మీ నుంచి 18.20 కి.మీ వరకు, 18 కి.మీ నుంచి 42.566 కి.మీ వరకు రూ.239.03 కోట్లతో లైనింగ్ పనులు ఐదేళ్ల కిందట చేశారు. క్రమపద్ధతిలో పట్టించుకుని చదును చేసుకుంటూ దానిపై సిమెంట్ లైనింగ్ చేయాల్సి ఉండగా ఇష్టానుసారంగా చేపట్టారు. చాలా చోట్ల లైనింగ్ పగుళ్లిచ్చాయి. కొట్టుకుపోకుండా సిమెంట్ పూత పూశారు.

● బ్లాక్, మేజర్, మైనర్, సబ్ మైనర్, ఫీల్డ్ కాల్వలు పూర్తి చేసేందుకు 2006లో గుత్తేదారు టెండర్ దక్కించుకున్నారు. అసంపూర్తిగా వదిలేయడంతో 2020లో ఒప్పందం రద్దు చేశారు. కొత్తగా టెండర్లు పిలిచారు. రూ.18 కోట్లు వెచ్చించి ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో పనులు మొదలు పెట్టారు. ఇప్పటికే అసంపూర్తిగానే ఉండిపోయాయి.

ఐటీఐలో ప్రవేశాలకు గడువు పెంపు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రెండో విడత ప్రవేశాలకుగాను గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ పి.ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 20వ తేదీలోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 22వ తేదీలోగా పత్రాల పరిశీలన చేయించుకోవాలన్నారు.

మీ కోసం

గురుకులాల్లో సీట్ల భర్తీ..

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: డా. అంబేడ్కర్ గురుకులాల్లో పదో తరగతి, సీనియర్ ఇంటర్‌లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త డా. శ్రీదేవి మంగళవారం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 16వ తేదీ ఉదయం 9.30 గంటలకు చిన్నటేకూరులో గురుకులంలో హాజరుకావాలన్నారు.

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హిస్టరీ విభాగంలో అతిథి అధ్యాపకుడి నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ డా. ఎస్. శశికళ మంగళవారం తెలిపారు. ఎంఏ హిస్టరీలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారు 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 99665 85236 నంబరును సంప్రదించాలని కోరారు.

విత్తన కలవరింత

ఉమ్మడి జిల్లాలో తుంగభద్ర దిగువ కాల్వ, కర్నూలు-కడప (కేసీ), శ్రీశైల ఎడమగట్టు (ఎస్సార్బీసీ), హంద్రీనీవా, తెలుగుగంగ కాల్వలు ప్రవహిస్తున్నాయి. వాటికి 115.9 టీఎంసీల నీటిని కేటాయించారు.. ఆరు లక్షల వరకు సాగవుతోంది. కాల్వల కిందట సింహభాగం వరి పంటనే సాగు చేస్తుంటారు. ప్రధాన వంగడాలైన బీపీటీ-5204, ఎన్‌డీఎల్ఆర్-7 రకాలకు ధర పెరగడం రైతులను కల'వరి'ంతకు గురి చేస్తోంది. గతేడాది గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద బీపీటీ 5204 ఫౌండేషన్ విత్తనం రాయితీపై ఇచ్చేవారు. ఈసారి అందుబాటులో లేకపోవడంతో బయట కొనుగోలు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ, రుద్రవరం

సన్నాల వైపే మొగ్గు

- జిల్లా రైతులు ఏళ్లుగా బీపీటీ-5204, ఎన్‌డీఎల్ఆర్-7 రకాలే సాగు చేస్తుంటారు. ఆయా రకాల నుంచి వచ్చే బియ్యం నాణ్యత, రుచి, ఆకర్షణీయమైన తెలుపు రంగు కలిగి ఉంటాయి. దీంతో మార్కెట్లో ఆదరణ ఎక్కువ. ఎకరానికి 35 నుంచి 45 సంచుల వస్తుంది.
- బీపీటీ-5204 రకం దిగుబడి ఎక్కువగా వస్తుంది.. వెంటనే విక్రయించడానికి వీలుంటుంది. నిల్వ చేసుకుని ధర వచ్చినప్పుడు అమ్మేందుకు ఎన్‌డీఎల్ఆర్-7కు రకం అనుకూలంగా ఉంటుంది.
- గతంలో రాయితీపై కిలో రూ.29లోపే ఇచ్చేవారు. ప్రైవేటుగా గతేడాది 30 కిలో విత్తనపు వడ్లు రూ.1200కు విక్రయించగా.. ఈసారి 25 కిలోల ప్యాకెట్‌ను రూ.1300(కిలో రూ.52)కు విక్రయిస్తున్నారు. గతేడాది కంటే కిలోపై రూ.12 పెరగడంతో ఆందోళన చెందుతున్నారు.

తరిగిన గనిలో తరువు

● 30 లైమ్‌స్టోన్ ప్రాంతాల్లో మొక్కల పెంపకం
● పర్యావరణ పరిరక్షణకు అధికారుల చర్యలు

ఖనిజ ఖిల్లా.. భూగర్భంలో విలువైన సంపద దాగుంది.. వాటిని తవ్వి తీసే క్రమంలోపర్యావరణానికి ముప్పు తెచ్చి పెడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గనులను నిపుణులు ఇటీవల పరిశీలించారు. పెద్ద గనులున్న చోట్ల పర్యావరణం ప్రమాదకరంగా మారుతోందని.. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో వీటిని జీవ వైవిధ్య కేంద్రాలుగా మార్చడంతో పాటు పరిసరాల్లో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి, గనులు తదితర శాఖల అధికారులు ప్రతిపాదించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

సున్నపురాయి గని

కరిగిన కొండలు

నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల, బేతంచెర్ల, బనగానపల్లి, డోన్, ప్యాపిలి, గడివేముల, పాణ్యం మండలాలతోపాటు కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు, వెల్దుర్తి, దేవనకొండ మండలాల్లో ప్రధానంగా లైమ్‌స్టోన్ గనులున్నాయి. ఉమ్మడి జిల్లాలో 80 వరకు ఉన్నాయి. ప్రస్తుతం లీజులు అధికంగా ఉండడంతో ఆయా ప్రాంతాల్లో కొండలు తరిగిపోతున్నాయి. పచ్చదనం హరించుకుపోతుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ద్వారా ముప్పు అరికట్టొచ్చని అధికారులు పేర్కొంటున్నారు. చెట్లు ఏపుగా పెరగడం ద్వారా కర్బన ఉద్గారాలు తగ్గించనున్నాయి.

మ్యాపింగ్ పూర్తి

ఉమ్మడి జిల్లాలో గనుల శాఖ నివేదిక ప్రకారం 560 వరకు గనులు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 320, కర్నూలు జిల్లాలో 240 వరకు ఉన్నాయి. ఇవన్నీ 18 రకాలుగా ఉన్నాయి. ఈ గనులన్నింటినీ గతంలోనే మ్యాపింగ్ చేశారు. సాంకేతికత ద్వారా కొన్నింటికి సరిహద్దులు గుర్తించారు. ఈ క్రమంలోనే కొన్ని గనులు పర్యావరణానికి ముప్పుగా ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో ప్రమాదరహితంగా మార్చేందుకు సున్నపురాయి గనులు అనుకూలంగా ఉన్నట్లు తేల్చారు. ప్రధానంగా 30 లీజుల పరిసరాల్లో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టేలా నివేదికలు సిద్ధం చేశారు.

చిన్న వాటిపై శ్రద్ధేదీ..

పెద్ద గనుల్లో సున్నపురాయి లీజులపై అధికారులు దృష్టి పెట్టినప్పటికీ నాపరాయి గనులను పట్టించుకోవడం లేదు. ఇవి ప్రస్తుతం పర్యావరణానికి ముప్పుగా మారాయి. ప్రత్యేకించి బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల, బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల్లోని నాపరాయి గనులు ప్రమాదకరంగా మారాయి. చిన్న గనులుగా పేరొందిన ఐరన్‌ఓర్, క్వార్ట్జ్, గ్రానైట్, రోడ్‌మెటల్ తదితర గనులపై అధికారులు దృష్టి సారించలేదు. ఉమ్మడి జిల్లాలో ఐరన్‌ఓర్ గనులు పది వరకు ఉండగా, కంకర 34, క్వార్ట్జ్ 22, రోడ్‌మెటల్ 38, గ్రానైట్ 25, లైమ్ కంకర గనులు 30 వరకు ఉన్నాయి. వీటిపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

భారీగా నాటేలా

- గడివేములలోని జేఎస్‌డబ్ల్యూ సిమెంటు పరిశ్రమకు ఒక లీజు ఉంది. బనగానపల్లిలోని జయజ్యోతి పరిశ్రమకు మూడు, ప్యాపిలి మండలంలోని రేయిన్ పరిశ్రమకు ఒకటి, కొలిమిగుండ్ల మండలంలో రామ్‌కో సిమెంటు కర్మాగారానికి ఆరు, అల్ట్రాటెక్, పెన్నా సిమెంట్ పరిశ్రమలకు కొలిమిగుండ్ల మండలంలో ఐదు లీజులు ఉన్నాయి. లైమ్‌స్టోన్‌కు సంబంధించిన గనులనే లీజుకు ఇచ్చారు.
- లీజుకు తీసుకున్న సిమెంటు పరిశ్రమల ఆధ్వర్యంలో ఏటా మైనింగ్ ప్రాంతంతోపాటు లీజు పరిసరాలు, కర్మాగారాల్లో ఏటా 5 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటికే ఆయా పరిశ్రమలు మొక్కలు నాటుతున్నాయి. దీంతోపాటు మైనింగ్ జోన్ పరిసరాలను ఎప్పటికప్పుడు నీటితో క్యూరింగ్ చేసి దుమ్ము, ధూళి రేగకుండా చర్యలు చేపట్టనున్నారు. పరిశ్రమలకు సంబంధించిన భూములు, మైనింగ్ ప్రాంతాల్లో ప్రహరీలు నిర్మించి వ్యర్థాలు బయటకు రాకుండా చర్యలు తీసుకోనున్నారు.

ప్రత్యేక శిబిరానికి స్పందన

● 2,330 మంది పేర్ల నమోదు

పేర్లు నమోదు చేసుకుంటున్న బాధితులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో 2,330 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ ఫాతిమా అన్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సూచనలమేరకు పాణ్యంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏడీఐపీ పథకం ద్వారా ఉచితంగా ఇవ్వనున్న సహాయ పరికరాల కోసం మంగళవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాలకు చెందిన దివ్యాంగులు, వృద్ధులు పెద్దఎత్తున తరలివచ్చారు. అర్హులకు బ్యాటరీ ఆధారిత మోటారు ట్రైసైకిళ్లు, చేతితో నడిపే ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు తదితరాలు అందజేయనున్నట్లు ఏడీ తెలిపారు. శిబిరాన్ని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, విజయ్‌కుమార్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేపల వేట.. ప్రాణాలతో ఆట

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ గేట్ల నుంచి 20 వేల క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. దిగువకు ప్రవహిస్తున్న నీటిలో పెద్ద చేపలు లభ్యమవుతున్నాయి. వేటగాళ్లు రెగ్యులేటర్ పైనుంచి, కాల్వ గట్ల మీదుగా పొడువైన తాళ్ల సాయంతో వలలు వేస్తూ పడుతున్నారు. ఏమాత్రం అదుపుతప్పి నీటిలో పడిపోయినా ప్రాణాలకే ప్రమాదం. పది నుంచి 18 కిలోల చేపలు వలకు చిక్కుతుండడంతో వేటగాళ్లు పోటీ పడుతున్నారు. ఒక్కో చేప రూ.2 వేలకు పైగా ధర పలుకుతోంది. – ఈనాడు, నంద్యాల

సర్వే గొలుసుకు కాసుల ముడి

● పురాల్లో వేధిస్తున్న సర్వేయర్ల కొరత
● ఇళ్ల నిర్మాణానికి తప్పని అవస్థలు

నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్జీవోకాలనీలో సుజాత 162 గజాల స్థలం కొనుగోలు చేశారు. వీఎల్‌టీ ట్యాక్స్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని నంద్యాల సబ్ రిజిస్ట్రారు కార్యాలయ అధికారులు స్పష్టం చేశారు. తమ స్థలం సర్వేచేసి హద్దులు చూపుతూ ధ్రువపత్రం ఇవ్వాలని ఆమె పురపాలక అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. నెలలు గడుస్తున్నా మున్సిపాలిటీ సర్వేయర్ స్థలం కొలతలు వేయలేదు.. ధ్రువపత్రం ఇవ్వలేదు. దీంతో స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోలేకపోతున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టణాల్లో సర్వేయర్ల కొరత స్థలాల క్రయవిక్రయాలకు ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. స్థలాల రిజిస్ట్రేషన్లు, ఇళ్ల నిర్మాణాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్ల స్థలాలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందాలంటే సర్వే పత్రం తప్పని సరి. స్థలాలను ఇతరులకు విక్రయించాలన్నా సర్వే చేయించాలి. సర్వేయర్లు లేకపోవడం, ఉన్నచోట పట్టించుకోకపోవడంతో పుర జనం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం, కర్నూలు నగరపాలక, నంద్యాల పట్టణం

కర్నూలు నగరపాలక సంస్థతో పాటు తొమ్మిది మున్సిపాలిటీల్లో 20 వేలకు పైగా ఖాళీ స్థలాలున్నాయి. వాటికి పన్నులు వేయాలంటే సర్వేచేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలి. దాని ఆధారంగా పన్ను మొత్తం నిర్ణయించి ఆ మేరకు కట్టించుకుంటారు. సర్వేయర్లు లేకపోవడంతో ఖాళీ స్థలాల పన్ను వసూలు కావడంలేదు. దీంతో ఏటా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

అక్కరకురాని ప్రణాళిక కార్యదర్శులు

సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత వార్డు సచివాలయాల్లో ప్రణాళిక కార్యదర్శుల(ప్లానింగ్ సెక్రటరీ)ను నియమించారు. వారు భూములు, స్థలాలకు కొలతలు వేసి హద్దులు చూపించాలి. మున్సిపల్ సర్వేయర్లతో సర్వే ధ్రువపత్రాలు ఇప్పించాల్సి ఉన్నా స్పందించడం లేదు. ఆ బాధ్యత మాది కాదు. మా జాబ్ ఛార్ట్‌లో ఆ విధులు లేవని కొందరు బాహాటంగానే చెబుతుండటం గమనార్హం. మున్సిపల్ కమిషనర్లు కూడా ప్లానింగ్ కార్యదర్శులపై పర్యవేక్షణ చేయకపోవడం గమనార్హం. వారిని ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముడుపులిస్తేనే ముందుకు

- పురపాలక సంఘాల్లో సర్వే చేసేవారు లేకపోవడంతో ప్రజలు మండల సర్వేయర్లపై ఆధారపడాల్సి వస్తోంది. ఇదే అదనుగా వారు ప్లాట్లకు, భూములకు ధరలు నిర్ణయించారు. రూ.వేల నుంచి రూ.లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారు.
- పుర ప్రజలు భూములు, ప్లాట్లను సర్వే చేయించుకునేందుకు దరఖాస్తులు చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా సర్వే చేయడం లేదు. దీంతో దరఖాస్తుదారులు గత్యంతరం లేక ప్రైవేటు సర్వేయర్లను ఆశ్రయించి రూ.వేలల్లో సమర్పించుకుంటున్నారు.
- ప్రైవేటు సర్వేయర్లతో కొలతలు వేయించుకున్నా.. సర్వేయర్ సర్టిఫైడ్ చేసి ధ్రువపత్రాలు జారీ చేసేందుకు రూ.వేలల్లో ముడుపులు ఇవ్వాల్సి వస్తోంది.
- ఒక ప్లాట్‌ను సర్వే చేసి హద్దులు చూపించాలంటే రూ.10 వేలపైనే డిమాండ్ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.
- వివాదాస్పద స్థలాలను కొలతల వేసేందుకు రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పైగా వసూలు చేస్తున్నారు.

వ్యక్తిగత పనులకే ప్రాధాన్యం

కర్నూలు నగరపాలక, నంద్యాల పురపాలక సంఘాల్లో సర్వేయర్లు ఉన్నారు. డోన్ మున్సిపాల్టీకి ఇటీవల సర్వేయర్‌ను నియమించారు. ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు, ఆత్మకూరు, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, బేతంచెర్ల మున్సిపాల్టీల్లో సర్వేయర్ల కొరత నెలకొంది. మూడు మున్సిపాల్టీల్లో సర్వేయర్లు ఉన్నా వారు ప్రజల దరఖాస్తులను పట్టించుకోవడం లేదు. వ్యక్తిగత పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారుల పనులు మాత్రమే చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నియామకం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: జిల్లా మలేరియా అధికారిగా సి. చంద్రశేఖర్‌రావు నియమితులయ్యారు. ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన డీఎంహెచ్‌వో డా. వెంకటరమణను కలిశారు.

VIJAYA DIAGNOSTIC CENTRE®
Hiring for Nandyal & Kurnool
WALK-IN
17th July, 2025 (Thursday)
Time: 11:00 am - 5:00 pm

- MRI & CT Technicians (Exp. 6 to 9 years) - DMIT / B.Sc-Radiology
- X-Ray Technicians (Exp. 1 year & above) - DMIT / B.Sc-Radiology
- Ultrasound Assistants - Female (Fresher or upto 2 years experience) Inter / Graduate
- Consultant Radiologists (Exp. 2 years & above) - MD / DNB / DMRD-Radiology
- Consultant Pathologists (Exp. 2 years & above) - MD / DNB Pathology
- Lab Technicians - Biochemistry / Haematology / Clinical Pathology / Histopathology / Microbiology (Exp. 2 to 10 years)
- Staff Nurse -(Exp. 2years & above) GNM / B.Sc-Staff Nurse
- Sample Collection [Phlebotomists] (Exp. 2 years & above) - DMLT / MLT / B.Sc-MLT
- Front Office / Billing Executives (Exp. 1 year & above) - Any Graduate / Post Graduate
- Typists / Documentation / Medical Transcriptionists (3 to 5 years Relevant Exp.) - Graduate / Post Graduate
- IT Executives (Exp. 0 to 2 years in Hardware & Networking) - B.Tech / BE
- Sales Executives / Managers (Exp. 3 to 10 years in Doctors connect from any Hospital/ Diagnostic Centre) - Graduate / Post Graduate
- Executives-Stores (Exp. 2 to 5 years in Hospital / Diagnostic Centre) - Graduate / Post Graduate
- Maintenance Supervisors (Exp. 2 to 5 years) - B.Tech / BE / Diploma in Engineering
- House Keeping Supervisors (Exp. 2 to 5 years) - Graduate

Please carry your Photograph, Educational & Experience Certificates.
Vijaya Diagnostic Centre, Plot No. 192, Revenue Ward #25, Near Nagarjuna Junior College, Beside TDP office, Padmavathi Nagar, Nandyal .
Ph: +91 87126 30339 / 91000 96499
Email: ta4@vijayadiagnostic.in

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు 99899 97628

పల్లె పద్దులో అక్రమాల చిట్టా

■ గత నాలుగేళ్లలో 17,805 అభ్యంతరాలు

పంచాయతీలకు కేంద్రం ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తోంది. వివిధ అభివృద్ధి పనులు, గ్రామాల్లో అవసరమైన వసతులు కల్పించుకునేందుకు కేటాయిస్తోంది. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సి ఉండగా పంచాయతీ పాలకవర్గాలు పక్కదారి పట్టిస్తున్నాయి. ఓ వైపు ఆదాయ వనరులు సమకూర్చుకోకపోగా.. వచ్చిన నిధులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామ పంచాయతీలకు సంబంధించి గత నాలుగేళ్ల కాలంలో ఆడిట్ అధికారులు తనిఖీలు జరిపి 17,805 అభ్యంతరాలను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.52.28 కోట్లు. ఇందులో ఉద్యోగుల రికార్డులు సరిగా లేకపోవడం, తప్పుడు లెక్కలు రాయడం వంటివి ఉన్నాయి. పంచాయతీ నిధులు వెచ్చించి కొనుగోలు చేసిన వస్తువులు, ఇతర పరికరాలకు బిల్లులు ఉండకపోవడం.. దస్త్రాలు సరిగా నిర్వహించకపోవడం.. ఇంటిపన్ను వసూలు చేయకపోవడం తదితరాలపై ఆడిట్ అధికారులు అభ్యంతరాలు తెలుపుతారు.

– న్యూస్‌టుడే, కర్నూలు జడ్పీ

తాఖీదులు జారీ చేస్తున్నా

లోకల్ ఫండ్ ఆడిట్ అధికారులు ఏటా పంచాయతీ దస్త్రాలను తనిఖీ చేసి నోటీసులు జారీ చేస్తున్నా పంచాయతీ అధికారులు ఖాతరు చేయడం లేదు. పంచాయతీల్లోని అభ్యంతరాల నివేదికలను ప్రతి మూడు నెలలకోసారి జిల్లా పంచాయతీ అధికారులకు నివేదికలు పంపుతున్నా ప్రయోజనం లేకపోతోంది. గ్రామ పంచాయతీల్లో ఆడిట్ అభ్యంతరాలకు సంబంధించి డీపీవోలకు ఆన్‌లైన్ ద్వారా సమాచారం పంపుతామని జిల్లా ఆడిట్ అధికారి రమేష్‌బాబు తెలిపారు. సంబంధిత పంచాయతీలు, ఈవోఆర్డీలకు నోటీసులు ఇస్తామన్నారు.

ఏడాది	15వ ఆర్థిక సంఘం నిధులు (రూ.కోట్లు)	పన్నులు (రూ.కోట్లు)
2020-21	152	21.10
2021-22	148	22.76
2022-23	79	19.15
2023-24	123	18.95
2024-25	61	19.60

ఇష్టారాజ్యంగా ఖర్చు

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు పంచాయతీల్లో వైకాపాకు సంబంధించి పాలకవర్గాలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించేవారు లేకపోవడంతో కొందరు సర్పంచులు ఇష్టారాజ్యంగా పంచాయతీ నిధులు ఖర్చు చేశారు. ఖజానా ఖాళీ చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఎడాపెడా ఖర్చు చేసినా పంచాయతీ అధికారులు ఏమీచేయలేకపోతున్నారు. కొందరు ఆడిట్ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు జరిపి కొంత సొమ్ము తీసుకుని అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

(c) eenadu

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను రాష్ట్రస్థాయి తనిఖీ బృందంతోపాటు వ్యవసాయాధికారులు మంగళవారం తనిఖీలు జరిపినట్లు మండల వ్యవసాయాధికారి జయప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, విజిలెన్స్ ఎస్సై (అనంతపురం) గోపాలుడు తదితరులు కలిసి ఎరువులు, పురుగు మందు దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. రూ.5.76 లక్షల విలువైన ఎరువులకు సంబంధించి అమ్మకాలు చేయకుండా తాత్కాలికంగా ఆపేశారు. ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

తనిఖీ చేస్తున్న అధికారులు

ఆలూరు కుర్రాడు.. ఆటలో అదరగొట్టాడు

కమరుద్దీన్

ఆలూరు, న్యూస్‌టుడే: క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే డబ్బు, పలుకుబడి కాదు.. ప్రతిభ ఎంతో అవసరం. తమలోని ప్రతిభ ప్రదర్శిస్తే జట్టులో చోటు దక్కుతుంది. ఆలూరుకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు కమరుద్దీన్ జాతీయస్థాయిలో ప్రత్యేక చాటాడు. ఆలూరుకు చెందిన మహబూబ్‌బాషా, శంషున్నీసాబేగం దంపతులకు నలుగురు కుమారులు. మహబూబ్ బాషా తాపీ శాలలో పని చేస్తూ.. జీవితంలో మృతి చెందారు. మిగతా ముగ్గురు కుమారులు వ్యాపారాల్లో స్థిరపడగా.. నాలుగో కుమారుడు కమరుద్దీన్ మాత్రం క్రికెట్ ఆటే ప్రాణంగా సాగుతున్నాడు. తల్లిదండ్రులు కూడా కుమారుడి ఇష్టానికి అడ్డు చెప్పకుండా ప్రోత్సాహం అందించారు. క్రికెట్‌లో మంచి ప్రతిభ కనబరిచి గల్లీ నుంచి రంజీ స్థాయి వరకు ఎదిగాడు.

ఏపీఎల్‌లో రూ.5.2 లక్షలు

కమరుద్దీన్ క్రికెట్‌లో దూసుకెళ్తున్నాడు. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్, వికెట్ కీపింగ్‌లోనూ రాణిస్తూ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. గతంలో కమరుద్దీన్ విజయ్‌హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ వంటి రంజీ ట్రోఫీల్లో ఆంధ్రజట్టు తరఫున పాల్గొన్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటడంతో క్రీడా కోటా కింద సౌత్ సెంటర్ రైల్వేస్‌లో గ్రూప్-డీ ఉద్యోగం కూడా సాధించాడు. అలా ఒక వైపు ఉద్యోగం చేస్తూనే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నాడు. ఈ క్రమంలోనే కమరుద్దీన్‌కు ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో ఆడే అవకాశం లభించింది. 2023, 2024 సంవత్సరాల్లో ఏపీఎల్‌లో రాయలసీమ కింగ్స్ తరఫున బరిలో దిగాడు. అప్పట్లో రాయలసీమ కింగ్స్ యాజమాన్యం కమరుద్దీన్‌కు రూ. 25 వేలతో వేలంలో సొంతం చేసుకుంది. ఇలా మొదటి సిరీస్‌లోనే నాలుగు సార్లు గేమ్ చేంజర్ అవార్డు అందుకున్నాడు. ఇదే విధంగా ఆ సిరీస్‌లో ఏడు మ్యాచులు ఆడి 13 వికెట్లు తీయడంతో సిరీస్ బెస్ట్ బౌలర్‌గా కూడా ఎంపికయ్యాడు. ఇలా ఉండగా ఈ ఏడాది కమరుద్దీన్ కాకినాడ కింగ్స్ జట్టు నుంచి బరిలో దిగుతున్నాడు. తాజాగా సోమవారం విజయవాడలో జరిగిన జట్టు వేలంలో కాకినాడ కింగ్స్ రూ.5.20 లక్షలకు సొంతం చేసుకుంది. జట్టు విజయానికి తనవంతు కృషి చేస్తానని ఎప్పటికైనా ఏపీఎల్‌తో పాటు భారతజట్టులో ఆడటమే లక్ష్యమని కమరుద్దీన్ చెబుతున్నాడు.

నవీన విద్యకు నవోదయం

■ దరఖాస్తుల ఆహ్వానం ■ ఈ నెల 29తో గడువు పూర్తి

జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య చాలా కీలకమైంది. పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నవీన విద్యను అందించాలన్న ఉద్దేశంతో జవహర్ నవోదయ విద్యాలయాలు నెలకొల్పారు. 2026-2027 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 29వ తేదీతో గడువు ముగియనుంది.

- మొత్తం సీట్లు : 80
- దరఖాస్తుకు గడువు: 29.7.2025
- ప్రవేశ పరీక్ష తేదీ : 13.12.2025

పరీక్ష రకం	ప్రశ్నల సంఖ్య	మార్కులు	కాలవ్యవధి
మేధాశక్తి	40	50	60 నిమిషాలు
అంకగణితం	20	25	30 నిమిషాలు
భాషా పరీక్ష	20	25	30 నిమిషాలు

ఇలా దరఖాస్తులు

అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా https/// cbseitems.rcl.gov.in/nvs దరఖాస్తులు చేసుకోవాలి. తప్పులు లేకుండా చూసుకోవాలి. 3, 4వ తరగతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఐదో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉండాలి. అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన వారై ఉండాలి.

త్వరగా దరఖాస్తు చేసుకోండి - పద్మావతి, ప్రిన్సిపల్, ఎమ్మిగనూరు

ఈ నెల 29వ తేదీన చివరి రోజు కావడంతో త్వరగా దరఖాస్తులు చేసుకోవాలి. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకోండి. అభ్యర్థులు దరఖాస్తులో ఎలాంటి సందేహాలు, ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి.

రోటరీ జిల్లా 3160 పుస్తకాల ఆవిష్కరణ

డోన్, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ 25ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా రోటరీ జిల్లా 3160 గవర్నర్ రవీంద్ర పంపిన పుస్తకాలను రోటరీ జిల్లా అధ్యక్షుడు జింకల కృష్ణ, ఫౌండర్ రాజావిజయకుమార్, డోన్ సీనియర్

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

సభ్యులు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం రోటరీ సీనియర్ సభ్యులను డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. కార్యదర్శి సందుబలరాం, జగన్‌మోహన్, దశరథరామిరెడ్డి, నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, శివశంకర్ గౌడ్, ఎల్‌ఐసీ శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర ప్రయాణం

ఈ ట్రాక్టర్ నిండా విద్యుత్తు సామగ్రి, తీగలు, ఇతర పరికరాలు ఉన్నాయి. వీటిపైనే దాదాపు పది మంది వరకు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. డోన్ మండలంలోని ఉంగరానిగుండ్ల వద్ద జాతీయ రహదారిలో మంగళవారం కనిపించిన చిత్రమిది. అకస్మాత్తుగా ఏదైనా జరిగితే పెద్ద ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. - న్యూస్‌టుడే, డోన్

జారితే రాళ్లు.. ప్రయాణికులకు జల్లు

హెచ్‌కొట్టాల బిలుకు నుంచి ఆర్ఎస్ రంగాపురం, చిన్నమల్కాపురం, డోన్ వెస్ట్ ప్యాక్టరీలకు ట్రాక్టర్లు, లారీల్లో రాళ్లను వేసుకొని వెళ్తుంటారు. మార్గమధ్యలో రాళ్లు కింద పడడంతో వెనుక వచ్చే ప్రయాణికులు హడలెత్తిపోతున్నారు. అవి ఎక్కడ తమపై పడతాయోనని ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆర్ఎస్.రంగాపురం(బేతంచెర్ల)

TMB Tamilnad Mercantile Bank Ltd — Be a step ahead in life

L65110TN1921PLC001908

తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
నంద్యాల శాఖ, నం.25/629-ఎ, రామ్‌సాయి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస నగర్, టిటిడి రోడ్, నంద్యాల, ఏపీ, - 518501.
ఫోన్ 9177701974 ఇమెయిల్ ఐడి: nandyal@tmbank.in

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేసిన స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), గ్యారంటర్లుగా ఉన్న రుణగ్రహీత/ తనఖారుణగ్రస్తులు/ గ్యారంటర్లు: 1) శ్రీ ఈశ్వరి ట్రేడర్స్, ప్రాతినిధ్యం చేయు దాని ప్రొప్రైటరు శ్రీ భీమ్‌వర్ల రఘురామిరెడ్డి 2) శ్రీభీమ్‌వర్ల రఘురామి రెడ్డి తండ్రి పేరు భీమ్‌చెర్ల వీరా రెడ్డి 3) శ్రీమతి భీమ్‌వర్ల అన్నపూర్ణమ్మ భర్త పేరు రఘురామిరెడ్డి 4) శ్రీమతి చప్పిడి లక్ష్మీదేవి భర్త పేరు సి.వి.నాగిరెడ్డి గార్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/చార్జిచేయబడిన మరియు తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ యొక్క అధీకృత అధికారిచే సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖకు 04.07.2025 నాటికి ఉన్న బకాయి **రూ.1,31,78,277.72/-** (రూపాయలు కోటి ముప్పైఒక్కలక్షల డెబ్బై ఎనిమిదివేల రెండువందల డెబ్బై ఏడు మరియు డెబ్బైరెండు పైసలు మాత్రమే) లను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదికన **21.08.2025న** విక్రయించబడును.

రిజర్వు ధర: **రూ.75,00,000/-** (రూపాయలు డెబ్బై ఐదులక్షలు మాత్రమే) మరియు **ధరావతు: రూ.7,50,000/-** (ఏడులక్షల యాభైవేల రూపాయలు మాత్రమే)

ఇఎండి దాఖలు చేయు మరియు వేలం ప్రదేశం:	తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ నంద్యాల శాఖ, నం.25/629-ఎ, రామ్‌సాయి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస నగర్, టిటిడి రోడ్, నంద్యాల, ఏపి, - 518501. ఫోన్ 9177701974 ఇమెయిల్ ఐడి: nandyal@tmbank.in. L65110TN1921PLC001908
వేలం విక్రయం తేది మరియు సమయం:	21.08.2025 మ.3.00 గం.
అప్‌సెట్ ధర:	రూ. 75,00,000/- (రూపాయలు డెబ్బై ఐదులక్షలు మాత్రమే)

ఆస్తి వివరం: శ్రీమతి చప్పిడి లక్ష్మీ దేవి భర్త సి.వి నాగిరెడ్డి పేరిట మరియు కడప జిల్లా-516360, శ్రీ లక్ష్మీ సాయి అపార్ట్‌మెంట్స్ సమీపాన, ప్రొద్దుటూరు, గోపవరం గ్రామ పంచాయతీ, గోపవరం, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎస్.నెం.654, డి.నెం ఎల్‌ఐజి-6/44, వద్ద 2.75 సెంట్లు లేదా 133.33 చ.గజాల విస్తీర్ణపు భూమిలో 1620 చ.అడుగుల (జి.ఎఫ్-810 చ.అడుగులు & F.F - 810 చ.అడుగులు) విస్తీర్ణంతో నిర్మించిన భవనం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 20 అ.వెడల్పు రోడ్, దక్షిణం: ఇంటి నెం.43 ఎల్‌ఐజి, తూర్పు: 20 అ.వెడల్పు రోడ్, పడమర: ఇంటి నెం.25 ఎల్‌ఐజి.

గమనిక: 1) **వెబ్‌సైట్** www.tmb.in లో విక్రయ ప్రకటన అప్‌లోడ్‌చేయబడింది/ప్రచురించబడింది. వేలం నియమ నిబంధనలకు **మా వెబ్‌సైట్ www.tmb.in / నంద్యాల బ్రాంచిని సందర్శించండి.** 2) SARFAESI చట్టం కింద గల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ రూల్ 8(6) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ఒక నోటీసును రుణగ్రహీత మరియు గ్యారంటర్లకు, జారీ చేసారు కానీ వారు పూర్తి బకాయిని చెల్లించుటలో విఫలం అయినారు.

అమ్మకం తాలూకు వివరమైన నియమనిబంధనలకై సెక్యూర్డ్ క్రెడిటార్ **వెబ్‌సైట్ (www.tmb.in)** లో ఇవ్వబడిన లింకును దయచేసి చూడండి.

ప్రదేశం: నంద్యాల
తేది: 15-07-2025

అధీకృత అధికారి
తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ

రాజీవ్‌కుమార్‌కు స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక అందజేస్తున్న ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలంలో పూర్వ సీఈసీ రాజీవ్‌కుమార్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను పూర్వ భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున సుప్రభాతసేవ, మహా మంగళహారతి, స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. దర్శనం అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవస్థానం అర్చకులు వేదాశీర్వచనాలు పలికారు. స్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను ఈవో అందజేశారు.

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

పాములపాడు, న్యూస్‌టుడే: ఓ యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పాములపాడు మండలంలోని ఇస్కాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై సురేశ్‌బాబు తెలిపిన వివరాల మేరకు.. తనకు ఇష్టంలేని పెళ్లి నిశ్చయించడంతో గ్రామానికి చెందిన మానస(20) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

డిజిటల్ అరెస్టు పేరుతో మోసం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ విశ్రాంత బ్యాంకు ఉద్యోగి, అతని కుమారుడు సైబర్ ఉచ్చులో చిక్కి మోసపోయారు. బాధితుడి కథనం ప్రకారం.. ఆదోని పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో ఉంటున్న ఎస్బీఐ విశ్రాంత ఉద్యోగి బాబూరాజేంద్రప్రసాద్ మంగళవారం ఆలయానికి వెళ్లారు. ఇంట్లో ఆన సెల్‌ఫోన్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశారు. కుమారుడు సాయికృష్ణ మాట్లాడాడు. తాను పోలీసు అధికారినని.. బ్యాంకు స్కామ్‌లో మీకు లింకు ఉందని.. 72 గంటల్లో అరెస్టు చేస్తామనడంతో సాయికృష్ణ బెదిరిపోయాడు. అరెస్టు చేయరాదంటే ఆన్‌లైన్ ద్వారా రూ. 15,625 పంపాలన్నారు. ఇంటికి వచ్చిన రాజేంద్రప్రసాద్‌కు తెలిపాడు. కుమారుడి టెన్షన్‌కు భయపడి వారికి నగదు ఫోన్‌పే చేశారు. గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేయడంతో మోసపోయామని తెలుసుకున్నారు. ఆదోని మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రైతులకు అండగా ఉంటాం

వెలుగోడు, న్యూస్‌టుడే: రైతులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి వెలుగోడు జలాశయం నుంచి తెలుగుగంగ ప్రధాన కాలువకు మంగళవారం ఐదు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బుడ్డా వెంగళరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో వెలుగోడు జలాశయం వద్ద వన్నార్ తూము ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీని ద్వారా సుమారు ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

కాలువకు నీటిని విడుదల చేస్తున్న శ్రీశైలం, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ

శ్రీశైలం ప్రాజెక్టు నిండడంతో వెలుగోడు జలాశయం నుంచి నీరు విడుదల చేసే అవకాశం వచ్చిందన్నారు. ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో సాగునీరు సక్రమంగా విడుదల చేయకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం నుంచే ఖరీఫ్, రబీ పంటలకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు జలాశయం వద్ద గంగమ్మకు పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ ఎస్ఈ ప్రతాప్, ఈఈలు జవహర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, కేసీ కాలువ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రామలింగారెడ్డి, ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శేషిరెడ్డి, బండిఆత్మకూరు తెదేపా మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత అవసరం

సమీక్షిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీంద్రకుమార్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు ఆర్థిక సాయం అందించాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.రవీంద్రకుమార్ పేర్కొన్నారు. స్థానిక పీజీఆర్ఎస్ సమావేశ హాలులో బ్యాంకర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జన సురక్ష శిబిరాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. అర్హులైన కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని, పశుసంవర్ధక, మత్స్యశాఖలకు ఆర్థిక సాయం అందించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, శీతల గిడ్డంగుల నిర్మాణాలు, ఉద్యానవన రంగాలకు చేయూతనివ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో రూ.37,90,000 పట్టివేత

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: వాహన తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో బంగారు వ్యాపారి వద్ద రూ. 37,90,000 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్‌రాణా, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ, గ్రామీణ సీఐలు ఇంతియాజ్‌భాషా, రాకేష్.. ఎస్సైలు శరత్‌కుమార్‌రెడ్డి, మమత, సిబ్బందితో కలిసి డోన్ జాతీయ రహదారిలోని మ్యాక్స్4 హోటల్ వద్ద మంగళవారం తెల్లవారుజామున వాహనాల తనిఖీ చేపట్టారు. నంద్యాలకు చెందిన బంగారు వ్యాపారి షేక్ అన్వర్ హుస్సేన్ బెంగళూరు వెళ్లడానికి కర్నూలుకు వచ్చారు. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఎక్కారు. డోన్ జాతీయ రహదారిలో పోలీసులు బస్సును ఆపి తనిఖీ చేయగా ఆయన వద్ద రూ. 37,90,000 నగదును గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారం నిమిత్తం నగదును బెంగళూరుకు తీసుకెళుతున్నట్లు వ్యాపారి తెలిపారు. సరైన పత్రాలు చూపించి నగదు తీసుకెళ్లాలని, లేకుంటే ఆదాయ పన్ను అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు.

నగదును చూపుతున్న సీఐలు ఇంతియాజ్‌భాషా, రాకేష్, ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి

TMB Tamilnad Mercantile Bank Ltd — Be a step ahead in life

L65110TN1921PLC001908

తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
నంద్యాల శాఖ, ఇంటి నెం. 25/629-ఎ, రామ్‌సాయి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాసనగర్, టిటిడి రోడ్, నంద్యాల, ఏపి- 518501, ఫోన్ నెం.9177701974, ఇమెయిల్ ఐడి: nandyal@tmbank.in.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల
విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన /చార్జిచేయబడిన మరియు తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, **తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ, సెక్యూర్డు క్రెడిటార్‌కు 4.7.2025 నాటికి ఉన్న బకాయి రూ.1,31,78,277.72** (ఒక కోటి ముప్పైఒక్క లక్షల డెబ్బైఎనిమిదివేల రెండువందల డెబ్బైఏడు రూపాయల డెబ్బైరెండు పైసలు మాత్రమే) లను **రుణగ్రహీత/ తనఖారుణగ్రస్తులు/ గ్యారంటర్స్: 1) మెసర్స్ శ్రీ ఈశ్వరి ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని ప్రొప్రైటర్ శ్రీ బీమ్‌చర్ల రఘురామిరెడ్డి, 2) శ్రీ బీమ్‌చర్ల రఘురామిరెడ్డి తండ్రి శ్రీ బీమ్‌చర్ల వీరారెడ్డి, 3) శ్రీమతి బీమ్‌చర్ల అన్నపూర్ణమ్మ భర్త శ్రీ బీమ్‌చర్ల రఘురామిరెడ్డి, మరియు 4) శ్రీమతి చప్పిడి లక్ష్మీ దేవి భర్త సి.వి నాగిరెడ్డి** నుండి రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదికన **21.8.2025న** విక్రయించబడును.

రిజర్వు ధర: రూ.1,25,00,000/- (ఒక కోటి ఇరవైఐదు లక్షల రూపాయలు మాత్రమే) మరియు **ధరావతు: రూ.12,50,000/-** (పన్నెండు లక్షల యాభైవేల రూపాయలు మాత్రమే).

ఇ-వేలం వెబ్‌సైట్:	https://sarfaesi.auctiontiger.net
ప్రారంభ ధర:	**రూ.1,25,00,000/-** (ఒక కోటి ఇరవైఐదు లక్షల రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం:	**21-8-2025** ఉ.10.00 గం. నుండి సా.4.00 గం. మధ్య అమ్మకం పూర్తయ్యేంత వరకు ప్రతీసారి 5 నిమిషాల ఆటోటైమ్ పొడిగింపుతో.
ధరావతు:	**రూ.12,50,000/-** (పన్నెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ఇఎండితో బిడ్ దాఖలుకు చివరి తేది:	తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ తోపాటు బిడ్‌ను 20-8-2025 సా.6.00 గం.లోగా దాఖలు చేయవలెను.
ఇఎండితో బిడ్ దాఖలు ప్రదేశం:	అధీకృత అధికారి, తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ, ఇంటి నెం. 25/629-ఎ, రామ్‌సాయి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాసనగర్, టిటిడి రోడ్, నంద్యాల, ఏపి- 518501
బిడ్ గుణిజం:	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరం: శ్రీమతి బీమ్‌చర్ల అన్నపూర్ణమ్మ భర్త శ్రీ బీమ్‌చర్ల రఘురామిరెడ్డి పేరిట 2400 చ.అడుగుల (జి.ఎఫ్-1350 చ.అడుగులు & F.F - 1050 చ.అడుగులు) విస్తీర్ణంపై నిర్మించిన భవనం మరియు కడప జిల్లా-516360, ప్రొద్దుటూర్ మున్సిపాలిటీ, ఆంజనేయ స్వామి టెంపుల్, 3వ వార్డు, వైఎంఆర్ కాలనీ, డోర్‌నెం.3-468/1/2, ఎస్.నెం.307/3ఎ & 2 వద్ద 3.625 సెంట్లు లేదా 181.50 చ.గజాల (యాక్చువల్ ప్రకారం) మరియు 175.45 చ.గ.ల (డాక్యుమెంట్ ప్రకారం) విస్తీర్ణపు భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 2 గజాల వెడల్పు ఉమ్మడి రస్తా, దక్షిణం: నల్లబల్లె శివుడు స్థలం, తూర్పు: రోడ్‌కు వదిలి వేసిన 1.5 సెంట్లు, పడమర: చెన్న లక్ష్మమ్మ స్థలం.

గమనిక: 1) అమ్మకం ప్రకటన వెబ్‌సైట్ **(www.tmb.in)** నందు కూడా అప్‌లోడ్ చేయబడినది/ ప్రచురించబడినది. వేలం యొక్క నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **www.tmb.in/ నంద్యాల బ్రాంచ్**ను దర్శించండి.
2) పూర్తి రుణ మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు SARFAESI చట్టం క్రింద సెక్యూరిటీ (ఇంటరెస్ట్) రూల్స్‌లోని రూలు 8(6) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ ఇప్పటికే విక్రయ ప్రకటనను జారీ చేశారు.
3) ఇ-వేలంలో పాల్గొనుటకు బిడ్ ఫారం వెబ్‌సైట్: http://sarfaesi.auctiontiger.net లో లభించును.
4)బిడ్డర్లు ఇతర సంబంధిత సమాచారం మరియు ఐడి మరియు పాస్‌వర్డు కేటాయింపునకు సంబంధించి సమర్థప్రాధికారిచే జారీ చేయబడిన చెల్లుబాటగు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి (ఔత్సాహిక బిడ్డరుకు ఇ-మెయిల్ ఐడి పూర్తిగా అవసరం) కలిగియుండవలెను. ఇ-వేలంలో పాల్గొనుటకు **సంప్రదించండి: 9722778828, 07935022145/149/182.**
అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డు క్రెడిటార్ వెబ్‌సైట్ (www.tmb.in) నందు ఇవ్వబడిన లింకును చూడగలరు.

ప్రదేశం: నంద్యాల
తేది: 15-7-2025

అధీకృత అధికారి
తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ

రూ.12.7 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలిపివేత

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే : బండిఆత్మకూరులోని ఓంకారేశ్వర, దుర్గాభవాని ఎరువుల దుకాణాలను రాష్ట్ర స్థాయి అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, విజిలెన్స్ ఎస్సై గోపాలుడు, మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్‌తో కలిసి ఎరువుల దుకాణాల్లో

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

నిల్వలు, దస్త్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేకపోవడంతో ఓంకారేశ్వర దుకాణంలో రూ. 12 లక్షల విలువైన ఎరువులు, దుర్గాభవాని దుకాణంలో రూ. 70 వేల విలువైన ఎరువుల అమ్మకాలు ఆపేసినట్లు అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేని ఎరువులు, పురుగు మందులను అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాలి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : దేశంలో ఎక్కడ నకిలీ విత్తనాలు లభించినా దాని మూలాలు నంద్యాలలోనే ఉంటాయని భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు. పట్టణంలోని నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌ను ఆయన మంగళవారం సందర్శించారు. మేనేజరు మోహన్‌రాజుతో కలిసి విత్తనశుద్ధిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీడ్‌హబ్‌గా నంద్యాల పేరుగాంచిందన్నారు. కొందరు స్వార్థపరులు నకిలీ విత్తనాలను తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి అడ్డుకట్ట వేయాలని.. నాణ్యమైన విత్తనాలను మాత్రమే మార్కెట్‌లోకి పంపాలని అధికారులను కోరారు.

రహదారి ప్రమాదంలో మహిళ దుర్మరణం

భారతి (పాత చిత్రం)

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మరాజుపల్లె సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో భారతి (53) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. భారతి భర్త శ్రీనివాసరావుకు కిడ్నీ సమస్య ఉంది. డయాలసిస్ చేయించేందుకు వారు పాణ్యం నుంచి కర్నూలుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తమ్మరాజుపల్లె ఘాట్ సమీపంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని నంద్యాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. కిందపడిన భారతిపై లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలవడంతో వైద్యశాలకు తరలించారు. శ్రీనివాసరావు, భారతి దంపతులు గుంటూరు జిల్లా దాచేపల్లెలో ఉంటున్నారు. శ్రీనివాసరావుకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కర్నూలులో చికిత్స చేయించుకునేందుకు అనువుగా ఉంటుందన్న ఉద్దేశంతో నెల కింద భారతి తన పుట్టినిల్లైన పాణ్యం వచ్చి తల్లి వద్ద ఉంటున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ఆత్మహత్యాయత్నం, ప్రమాదం.. యువకుడి మృతి

యశ్వంత్(పాత చిత్రం)

నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనంతరం రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాతపడిన ఘటన ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల ప్రకారం.. నల్లగట్ల శివాలయంలో అర్చకుడు శివయ్య, సువర్ణ దేవి దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్నవాడైన యశ్వంత్ సోమవారం రాత్రి విషద్రావణం తాగి 40వ జాతీయ రహదారిపైకి చేరుకున్నాడు. గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో మంగళవారం ఉదయం విభాగినిపై విగతజీవిగా పడి ఉన్నాడు. గ్రామస్థులు గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. ఎస్సై వరప్రసాద్ మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు ఇంటర్ చదువుతున్నాడు. ఆలయంలో పూజలు చేస్తూ తండ్రికి చేదోడుగా ఉన్న యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే : జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న ఘటన మంగళవారం కొలిమిగుండ్లలో చోటుచేసుకొంది. సీఐ రమేష్ బాబు కథనం ప్రకారం.. స్థానికంగా ఉన్న వెంకటేశు అలియాస్ చిన్న కొండయ్య(50) తాగుడుకు బానిసగా మారాడు. ఇంట్లో భార్యను వేధించేవాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో గుర్తు తెలియని రసాయనం తాగాడు. కుటుంబసభ్యులు తాడిపత్రి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ చనిపోయాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భర్త చేతిలో భార్య హతం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని అబాండంతండాకు చెందిన కవిత (35)ను ఆమె భర్త శివకృష్ణ హత్య చేసినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య మంగళవారం రాత్రి తెలిపారు. వివరాల మేరకు.. కవిత కుండలు తయారుచేసి పట్టణంలో అమ్మేవారు. కాగా ఆమెపై అనుమానం పెంచుకున్న భర్త పలుమార్లు మందలించాడు. ఇదే విషయమై మంగళవారం భార్యాభర్తలిద్దరూ గొడవ పడ్డారని సీఐ చెప్పారు. మాటామాటా పెరిగి.. శివకృష్ణ తన భార్య తలపై రోకలిబండతో కొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడిందని. . నంద్యాల పట్టణంలోని సర్వజన వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మత్స్యకారుల మధ్య ఘర్షణ

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం ఆనకట్ట సమీపంలో మత్స్యకారుల మధ్య మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్ గేటును మూసేసిన వెంటనే లింగాలగట్టుకు చెందిన మత్స్యకారులు చేపల వేటకుగాను జలాశయం ముందు భాగం వద్దకు వెళ్లారు. వలలు వేసే విషయంలో ఘర్షణ జరిగి పలువురికి గాయాలైనట్లు సమాచారం.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తాం

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తామని డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ అన్నారు. నంద్యాల జీజీహెచ్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం వారితో సమావేశమయ్యారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామన్నారు. గ్రామాల్లో గర్భిణులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి వీరన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
EV బైక్‌లు కావలెను. నెలకు 5,000/- అద్దెకు (డెలివరీ కోసం) మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి లేదా WhatsApp 9000186267 చేయండి.

TO LET
TO-LET 3BHK with Full Interiors, Riverview Colony, Near Mourya Inn Circle, Kurnool. Cont: 94901 97337.

JOBS
WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

రాష్ట్ర ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

వెలుగోడు, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కొమ్ముపాలెం, రాజానగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తోందని అన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

నమోదు చేసుకోండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ 'ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన' పథకానికి సంబంధించి మీసేవా కేంద్రాల్లో ప్రీమియం చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి హేమలత మంగళవారం తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, కరవు పరిస్థితుల్లో పంట దిగుబడులు తగ్గి రైతు నష్టపోతే ఆర్థిక సాయం అందుతుందని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం:?: ఆర్టీసీ బస్టాండు ఎదురుగా రహదారిపైనే ఆటోలు నిలుపుతున్నారు. వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. తగిన చర్యలు అవసరం. **- రషీద్**

ఆత్మకూరు పట్టణం : ?: లక్ష్మీనగర్‌లో వెలుగు కార్యాలయం ప్రాంతంలో వీధి దీపం వెలగటం లేదు. చీకటిగా ఉంది. ఇబ్బందులు పడుతున్నాం. **- నాగరాజు**

✔: పరిశీలించి వీధి దీపానికి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ**

నంద్యాల పురపాలకం:?: నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో వీధి కుక్కల బెడద అధికమైంది. బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. **- ప్రసాద్**

నంద్యాల పురపాలకం : ?: పట్టణంలోని విశ్వనగర్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. జనంపై దాడి చేస్తున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. **- శేఖర్**

నంద్యాల పురపాలకం : ?: అంజుమాన్ వీధిలో కాల్వలు వ్యర్థాలతో నిండిపోయాయి. భరింపరాని దుర్గంధం వస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. **- శివ**

నంద్యాల పురపాలకం : ?: నంద్యాల పట్టణంలోని ఫారూక్‌నగర్‌లో కాల్వలు శుభ్రం చేయడంలేదు. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. **- రవి**

✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. దోమల మందు పిచికారీ చేయిస్తాం. ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం. **- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

వంతెన నిర్మాణానికి కృషి చేస్తా

పాములపాడు, న్యూస్‌టుడే: కోల్స్ ఆనందాపురంలో నిలిచిన వంతెన నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. 'వంతెన పనులు అంతేనా' శీర్షికన 12వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు ఆయన స్పందించి మంగళవారం పరిశీలించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామలింగేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, గోవిందు, కృష్ణయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

పేదల పక్షాన నిరంతర పోరాటం

బనగానపల్లి, న్యూస్‌టుడే: పేదల కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పేర్కొన్నారు. మంగళవారం సీపీఐ మండల ఏడో మహాసభలు నిర్వహించారు. ముందుగా బస్టాండు సమీపంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

అక్రమాలకు పునాదేసి..

తాఖీదులతో మాయచేసి

☛ పట్టణంలో అనుమతులు లేకనే నిర్మాణాలు

☛ దృష్టి సారించని అధికారులు

నంద్యాల రైతు నగరం, పురపాలకం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. గత కొన్నేళ్లుగా పెద్దఎత్తున భవన నిర్మాణాలు జరిగాయి. ఇందులో చాలావాటికి అనుమతులు లేవు. మరికొన్ని నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి అనుమతులు తీసుకున్నా అందుకు విరుద్ధంగా పనులు చేశారు. కొన్నిచోట్ల నివాస భవనం కోసం అనుమతులు తీసుకొని వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు సిబ్బందికి మామూళ్లు అందుతుండటంతోనే చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

కొందరు నిర్మాణదారులు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఒకటి రెండు అంతస్తులు నిర్మించేందుకు అనుమతులు తీసుకుని నాలుగైదు అంతస్తులు వేస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా తీసుకుంటున్న చర్యలు శూన్యమే. పట్టణ ప్రణాళిక విభాగంలో కొందరు అక్రమార్కులకు సహకరిస్తున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల ప్రణాళిక కార్యదర్శులు అనుమతులు లేని భవనాలకు తాఖీదులు ఇచ్చినా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.

● ప్రతి వార్డులోని సచివాలయాల్లో ప్రణాళిక కార్యదర్శులు ఉన్నారు. ఆ వార్డు పరిధిలో అక్రమ నిర్మాణాలపై సమాచారం ఉన్నప్పటికీ కొందరు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు భవన యజమానుల నుంచి డబ్బులు తీసుకొని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

నంద్యాల పట్టణంలో అనుమతులు లేకనే పలు అంతస్తుల నిర్మాణం

ఎక్కడెక్కడ ఎలా ఉందంటే..

● చామకాల్వ కూడలి ప్రాంతంలో ఓ భవనాన్ని ఇష్టానుసారంగా నిర్మిస్తున్నా అధికారులు దృష్టి సారించలేదు.

● పద్మావతి నగర్‌లో ఓ భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. సెట్‌బ్యాక్ వదలకుండా పనులు చేపట్టారు. అధికారులు కేవలం నోటీసులతోనే సరిపెట్టారు.

● శ్రీనివాసనగర్ ప్రధాన మార్గంలో రెండు నంబర్లతో అనుమతులు తీసుకొని ఒకే భవనం నిర్మించినా చర్యలు చేపట్టలేదు.

● పట్టణంలోని రైతునగర్ శివారులో ఓ భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. ప్రణాళిక కార్యదర్శి గుర్తించి నోటీసులిచ్చినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదు.

● పట్టణంలోని రైతునగరం, ఎన్జీవోస్ కాలనీ, ఎస్బీఐ కాలనీ, పద్మావతినగర్ తదితర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా తీసుకుంటున్న చర్యలు శూన్యమే.

తగిన చర్యలు తీసుకుంటాం

- నరసింహమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్

పట్టణంలో ఎవరైనా నిర్మాణాలు చేపట్టాలంటే తప్పనిసరిగా పురపాలక అనుమతి తీసుకోవాలి. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు 169 అక్రమ కట్టడాలను గుర్తించాం. కొన్నింటిపై చర్యలు తీసుకున్నాం. తదుపరి కోర్టు ఆదేశాల ప్రకారం ముందుకు సాగుతాం.

నైపుణ్యంతోనే ఉత్తమ భవిత

మిడుతూరు, న్యూస్‌టుడే: నేటి యువత సమాజంలో రాణించాలంటే తప్పనిసరిగా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. మిడుతూరులోని ఆదర్శ పాఠశాలలో ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు వస్తువులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పరిశీలించారు.

చెరువు ఎండి.. సాగుకు గండి

ఈ ఏడాది సరైన వర్షాలు పడకపోవడంతో పట్టణ శివారులోని చెరువులు ఎండిపోయాయి. గతేడాది ఇదే సమయంలో కళకళలాడగా ప్రస్తుతం చుక్క నీరు కరవైంది. నీటి జాడ కానరాకపోవడంతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు పండించకపోతే తమ పరిస్థితి దయనీయంగా మారుతుందని రైతులు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

మురుగు ప్రవాహం.. జనానికి కష్టం

పట్టణంలోని కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి నుంచి వారపు సంతకు వెళ్లే మార్గంలో మురుగు నీరు నిత్యం ప్రవహిస్తోంది. భరింపరాని దుర్గంధం వస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. కిషన్‌సింగ్‌వీధి, ఖల్లావీధి, కొత్తపేట, పెద్దబజారు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో ప్రతినిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

రహదారి.. మరమ్మతులు మరిచి

జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు గ్రామం నుంచి సుమారు 6 కి.మీ. మేర చాబోలు వెళ్లేదారి అధ్వానంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపట్టగా.. భారీ వాహనాలు తిరిగాయి. ఫలితంగా బీటీ రహదారి గుంతలమయంగా మారి రూపు కోల్పోయింది. ఈ మార్గంలో చాబోలు, పోతులపాడు తదితర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దారి అధ్వానంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని జనం ఆవేదన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

మధ్యవర్తిత్వంతో ప్రయోజనం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో మధ్యవర్తిత్వం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని నంద్యాల మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్న రాజు పేర్కొన్నారు. స్థానిక న్యాయసేవా సదన భవనంలో మీడియేషన్ ఫర్ ద నేషన్ కార్యక్రమంలో భాగంగా పాత్రికేయులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సామరస్య కేసులను మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాదులు రామచంద్రరావు, సాయి స్వరూప్‌లు మాట్లాడుతూ న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను కక్షిదారుల మధ్యవర్తిత్వంతో రాజీకి రావొచ్చని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్న రాజు

సంక్షిప్త సమాచారం

మిడుతూరు, న్యూస్‌టుడే: చిన్నగండ్ల గ్రామంలో సర్పంచి భారతి అధ్యక్షతన మంగళవారం పీ4 గ్రామసభ నిర్వహించినట్లు కార్యదర్శి వినోద్ తెలిపారు. గ్రామంలో 65 నిరుపేద కుటుంబాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

గాజులపల్లె (మహానంది), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాలనలో ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉండవని కేసీ కెనాల్ నంద్యాల ప్రాజెక్టు ఛైర్మన్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. గాజులపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

మహానంది, న్యూస్‌టుడే: మండలంలోని గాజులపల్లె గ్రామానికి చెందిన 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్సీ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు, వీరయ్యలు ఇరువర్గాలుగా ఏర్పడి గొడవ పడ్డారు. అనంతరం ఇరువురు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారని పోలీసులు పేర్కొన్నారు.

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రం, సిస్టమ్ ఆపరేషన్ డైరెక్టర్ ఆఫ్ హైడల్ సుజయ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. శ్రీశైలం కుడిగట్టుకు చేరుకున్న ఆయనకు ఎస్‌ఈ శ్రీనివాస్, ఎస్‌ఈ (సివిల్) వెంకటరమణలు స్వాగతం పలికారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉర్దూ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని నంద్యాల ముస్లిం ఐకాస కన్వీనర్ మౌలానా అబ్దుల్ రషీద్, గౌరవాధ్యక్షులు మహ్మద్ అబులైస్, అబ్దుల్ సమద్‌లు కోరారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

నంద్యాల బొమ్మలసత్రం, న్యూస్‌టుడే: వరుణదేవుడు కరుణించాలని కోరుతూ రజకులు మంగళవారం గంగమ్మకు పూజలు నిర్వహించారు. పట్టణ శివారులోని చెరువు కట్ట వద్దనున్న గంగమ్మ గుడి వద్దకు బోనాలు తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. వర్షాలు కురిసి పంటలు పండాలని కోరారు. సమాజ నాయకులు సంజీవరాయుడు, చిన్న సంజీవ పాల్గొన్నారు.

గడివేముల, న్యూస్‌టుడే: ఎరువుల దుకాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను అధికారులు మంగళవారం తనిఖీ చేశారు.

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని తెలుగుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు, తెదేపా నేత మనోహర్‌చౌదరి అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సంక్షేమ పథకాలు అందిస్తాం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. జూపాడుబంగ్లా మండలం బన్నూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. అనంతరం స్థానిక సచివాలయంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కేసీ కాలువ అధ్యక్షుడు పరమేశ్వరరెడ్డి, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం స్పందించి తక్షణమే వేతన సవరణ కమిషన్ ఏర్పాటుచేయాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సహాధ్యక్షుడు ఉమర్ డిమాండ్ చేశారు. ఆత్మకూరులోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం డివిజన్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి అమలు చేయాలన్నారు. కరువు భత్యం వెంటనే విడుదల చేయాలన్నారు. అబ్దుల్‌వహీద్, ఆరిఫ్‌బాషా, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ నేత శ్రీనివాసులు

సమన్వయంతో సమస్యల పరిష్కారం

పగిద్యాల, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ మల్లేశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు దివ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలపై చర్చించారు. తాగునీటి ఎద్దడి లేకుండా పనిచేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో పగిద్యాల గ్రామ సర్పంచి శేషన్న, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగిరెడ్డి, ఎంపీడీవో సుమిత్రమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు అస్లాం తదితరులు పాల్గొన్నారు.

యోగాలో ఉచిత శిక్షణ

శ్రీశైలం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో స్థానికులు, భక్తుల సౌకర్యార్థం ప్రతి మంగళ, బుధవారాల్లో ఉచిత యోగా శిక్షణ తరగతులను దేవస్థానం నిర్వహిస్తోంది. చంద్రావతి కల్యాణ మండపంలో యోగా గురువు యోగాచార్య బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు, శివసేవకులు పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈవో శ్రీనివాసరావు ఓ ప్రకటనలో కోరారు.

యోగా శిక్షణలో స్థానికులు, భక్తులు

ఉపాధి కల్పించడమే లక్ష్యం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 39వ వార్డులో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. వార్డు ఇన్‌ఛార్జి జాకీర్ హుస్సేన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి గోవిందరెడ్డి, మల్లికార్జున, సురేష్, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఫిరోజ్

ఓటు హక్కు తప్పనిసరి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి ఓటు హక్కు కలిగి ఉండాలని ఓటరు నమోదు అధికారి ప్రేమంతకుమార్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, వైకాపా, జనసేన నాయకులు వేణుగోపాల్, సయ్యద్‌మీర్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ రిఫరీ బోర్డు సభ్యుడిగా చంద్రారెడ్డి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి.. ఏపీ బాల్ బ్యాడ్మింటన్ రిఫరీ బోర్డు సభ్యుడిగా ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డిని కళాశాల సిబ్బంది మంగళవారం అభినందించారు. 13వ తేదీన తిరుపతిలో జనరల్ బాడీ సమావేశం జరిగిందని.. ఈ సందర్భంగా ఆయన్ను ఎన్నుకున్నట్లు చెప్పారు.

చంద్రారెడ్డి

లోక కల్యాణార్థం పూజలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో లోక కల్యాణార్థం మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి, నందీశ్వరుడు, బయలు వీరభద్రస్వామికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం, పుష్పార్చనలు నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

1,410 మంది గుర్తింపు

గోస్పాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గ్రామాల్లో పీ4 కింద 1,410 మందిని గుర్తించినట్లు ప్రత్యేకాధికారి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

చంద్రబాబును కలిసిన నాగరాజు

సీఎం చంద్రబాబు నాయుడితో నాగరాజు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నంద్యాలకు చెందిన ఆర్యవైశ్య నేత నాగరాజు మంగళవారం దిల్లీ విమానాశ్రయంలో కలిశారు. ఆయనకు గతంలో వైకాపా నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిని దిల్లీలో కలవడం చర్చనీయాంశంగా మారింది.

సారె తీసుకొస్తున్న భక్తులు

అమ్మవారికి పుట్టింటి సారె

మహానంది, న్యూస్‌టుడే : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహానంది పుణ్యక్షేత్రంలోని కామేశ్వరీ దేవి అమ్మవారికి భక్తులు పుట్టింటి సారె సమర్పించారు. మహానంది గ్రామానికి చెందిన ఉప సర్పంచి శిరీష, దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, భక్తులు కలిసి సారెను అమ్మవారికి అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, వేద పండితులు రవి శంకర్ అవధాని, అర్చకులు రాజమాణిక్య శర్మ, మణి కంఠ శర్మలు స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రాల నడుమ అమ్మవారికి సమర్పించారు.

అభివృద్ధి దారి తప్పింది

☛ అధ్వానంగా అంతర్గత రహదారులు

☛ జనానికి తప్పని ఇబ్బందులు

మొత్తం వార్డులు : 24 జనాభా : 54,300
ఏటా పురపాలక ఆదాయం : రూ.2.72 కోట్లు
కాలనీలు : సుమారు 50

అడుగు పెట్టలేం

పట్టణంలో నంద్యాల-వెలుగోడు మార్గం నుంచి రహ్మత్‌నగర్, రఘునాథ్ థియేటరు ప్రాంతానికి వెళ్లే అంతర్గత రహదారి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం పడితే చాలు.. బురదమయంగా మారుతోంది. ప్రధాన రహదారి కావడంతో ప్రతి రోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. వర్షం పడితే కనీసం అడుగు పెట్టలేని పరిస్థితి. గతంలో సగం వరకు సిమెంటు రహదారి నిర్మించి వదిలేశారు. ఆ తర్వాత పనులు పూర్తి చేయలేదు. కాలనీవాసులు విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : పురపాలక సంఘ పరిధిలోని పలు కాలనీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షం కురిసినా నీళ్లు నిలిచి రాకపోకలు సాగించలేని పరిస్థితి. గత వైకాపా ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని విస్మరించింది. కనీసం మరమ్మతులు కూడా చేయించలేదు. ఫలితంగా వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. మున్సిపాలిటీకి ఏటా రూ.కోట్ల ఆదాయం సమకూరుతున్నా జనం సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

ఇందిరానగర్‌లో కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి నుంచి జంగాలవీధికి వెళ్లే దారి పూర్తిగా రూపు కోల్పోయింది. పట్టణ శివారు ప్రాంతం కావడంతో ఎవరూ పట్టించుకోవటం లేదు. గతంలో పెద్ద గుంతల్లో మట్టి వేశారు. నాసిరకం మట్టి కావడంతో చినుకు పడితే చాలు.. వాహనాలు మట్టిలో కూరుకుపోతున్నాయి. కనీస వసతులు కరవవడంతో కాలనీవాసులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

మిడుతూరు : వివరాలు సేకరిస్తున్న అధికారులు

బుక్కాపురం (మహానంది), న్యూస్‌టుడే: అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ తనిఖీ బృందం అధికారి.. ఏడీఏ నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుక్కాపురం గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు.

ఎరువుల విక్రయాలు నిలిపివేత

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ఎరువులు లేవంటూ కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని విజిలెన్స్ అధికారులు ఏఎంఈ ప్రసాద్, సీఐ ఎస్.శ్రీనివాసులు హెచ్చరించారు. పట్టణంలోని దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. 20 టన్నుల ఎరువులకు సంబంధించి అనుమతులు లేవని గుర్తించారు. వాటి విక్రయాలను ఆపేశారు. వీటి విలువ రూ.6.88 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

మిడుతూరు, న్యూస్‌టుడే : అనుమతులు లేని రసాయన, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అధికారి ప్రసాద్, ఏడీఏ గిరీశ్ హెచ్చరించారు. మిడుతూరులోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పురపాలక కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయం వద్ద పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులు మంగళవారం మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమ్మె కారణంగా ప్రజలకు కలిగే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్మికులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. నేటి నుంచి పారిశుద్ధ్య కార్మికులు సైతం సమ్మెలో పాల్గొంటున్నట్లు చెప్పారు.

మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న కార్మికులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా దిగువన కనపరిచిన నా క్లయింట్స్ వారి తరపున తెలియజేయడం ఏమనగా..

నా క్లయింట్స్ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని అమ్మకానికి పెట్టినారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎవరికైనను ఎలాంటి ఆక్షేపణలు గాని, హక్కు, అధికారములు వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపల సరియైన ఆధారములతో నన్ను సంప్రదించగలరు. తరువాత ఎలాంటి అభ్యంతరములు వచ్చినను చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, ఆలమూరు గ్రామం, పాణ్యం సబ్ రిజిస్ట్రార్ భూమి వివరాలు.

Sl.No	Name & Relation	Khata	Sy.No	LP.No	Extent
1	తలారి వెంకటేశ్వర్లు S/o తలారి వెంకటేశ్వర్లు	192	665/2	396	0.875
			665/1	2404	0.160
			691	2405	0.13
			691	2406	0.259
2	ఆకుల మద్దిలేటి S/o ఆకుల మద్దిలేటి	293	669	2377	0.500
3	ఆకుల చిన్నతిమ్మయ్య S/o మద్దిలేటి	294	669	2402	0.502
4	ఆకుల గోవిందు S/o చిన్న మద్దిలేటి	295	669	2400	0.502
5	పాణ్యం రామ సుబ్బయ్య S/o పాణ్యం సుబ్బయ్య	599	691	2352	0.160
6	పాణ్యం వెంకటసుబ్బయ్య S/o పాణ్యం సుబ్బయ్య	600	691	2350	0.160
7	సొన్నెం సుబ్బ లక్ష్మమ్మ W/o సొన్నెం రామచంద్రుడు	1316	703	565	1.575
8	మండ్ల వెంకటరాముడు S/o మండ్ల బాల వెంకట	1347	684	289	1.841
9	ఆకుల లక్ష్మీదేవి W/o ఆకుల తిమ్మయ్య	1348	669	2401	0.503
10	పలగాటి జగవాన్ S/o పలగాటి వెంకటేశ్వర్లు	1410	673-1	502	0.666
11	నల్లదిమ్మి రాజమ్మ W/o నాగసుబ్బయ్య	1413	668-3	498	0.887
12	మండ్ల హైమవతి W/o మండ్ల నాగేశ్వరరావు	1416	700	470	0.375
13	మండ్ల సుబ్బారావు S/o మండ్ల యుగన్న	1418	691	2351	0.337
14	మండ్ల సుబ్బారావు S/o మండ్ల హుస్సేని	1421	664	399	0.798
15	తలారి రామయ్య S/o తలారి వెంకటేశ్వర్లు		666	2411	1.08
		1422	691	2407	0.415
16	తలారి చిన్నవెంకటేశ్వర్లు S/o తలారి వెంకటేశ్వర్లు			406	1.13
		1423	666	2408	0.31
				2409	0.21
				438	0.231
17	రామతీర్థం రామ్మూర్తి S/o రమణయ్య	1210	664	416	0.936
18	మండ్ల కమలమ్మ W/o చిన్న బాలవెంకట	1426	691	312	0.438
	Total				14.98

ఇట్లు: Sd/- Khuddus Shaik, Advocate,
H.No.1-52, Thimmapur(V), Midturu (M), Nandyal. Cell: 90520 65030

(c) eenadu

ఆళ్లగడ్డ
● ఆళ్లగడ్డ ● బనగానపల్లి ● డోన్

కోర్టు భవనాన్ని నాణ్యతగా నిర్మించండి

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో కొత్తగా నిర్మించే కోర్టు భవనాన్ని నాణ్యతగా చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్డీ సూచించారు. మంగళవారం కోర్టు ఆవరణలో నిర్మిచే కొత్త భవనం నిర్మాణంపై ఆర్అండ్‌బీ డీఈ సునీల్‌రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమతో కలిసి ఆయన పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆదోనిలో నిర్మిస్తున్న భవనాన్ని ఒకసారి పరిశీలించి అదేస్థాయిలో నిర్మాణం చేపట్టాలని సూచించారు. కోర్టుకు కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఆర్డీవో నరసింహులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజా ఉశేన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస మూర్తి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు బిల్లుతో పేద ముస్లింలకు న్యాయం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: వక్ఫ్‌బోర్డు బిల్లుతో పేద ముస్లింలకు న్యాయం జరుగుతుందని, వారి ఆస్తులు అన్యాక్రాంతం కావని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కొత్తపేట కాలనీ, పాతబస్టాండు వంటి ప్రాంతాల్లో వక్ఫ్‌బోర్డు బిల్లుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. భాజపా, ఓబీసీ మోర్చా నాయకులు రామచంద్రనాయుడు, హరి నాయుడు, వెంకటేశ్వర్లు, నాగార్జున, అశోక్‌కుమార్, ముదిరాజ్ లక్ష్మణ్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?:పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లోపలికి బస్సులు ప్రవేశించే మార్గంలో కల్వర్టు వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది. - దస్తగిరి
✔: పారిశుద్ధ్య పనులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. -ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో
ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని ఆర్.కృష్ణాపురం ఎస్సీ కాలనీలోని మురుగు కాల్వలు పూడిపోయాయి. మురుగు పారడం లేదు. - మల్లయ్య, ఆర్.కృష్ణాపురం
✔: పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - అశ్విన్, ఈవోపీఆర్డీ.

పంటలకు బీమా అవసరం

సర్వాయిపల్లె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: సర్వాయిపల్లె, ఆర్.జమ్ములదిన్నె గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

సర్వాయిపల్లెలో ఏవో శ్రీనివాసరెడ్డి

ఈ సందర్భంగా బెండ పంటను పరిశీలించారు. ఏఈవోలు రాణి, సుజిత పాల్గొన్నారు.

దొర్నిపాడు: పంటకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని ఏవో ప్రమీల పేర్కొన్నారు. మండలంలోని బుర్రారెడ్డి పల్లె, రామచంద్రాపురం గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఏదైనా విపత్తు సంభవిస్తే ప్రభుత్వం నుంచి పంట నష్టంపై అర్హత పొందుతారన్నారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని ఆర్బీకేలో రైతులతో ఏవో విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డోన్ వ్యవసాయ శాఖ ఏడీ సునీత సమావేశం నిర్వహించారు. ఏఈవో మహమ్మద్, రాఘవ, యశోద, భారతీ బాయి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: పశువులకు వ్యాపించే ముద్దచర్మ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ డోన్ ఏడీ నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆసుపత్రి వద్ద పలు పశువులకు ఈ వ్యాధి టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ..ఆవులు, ఎద్దులు, 3 నెలలు పైబడిన ఆవుదూడలకు తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. లైవ్‌స్టాక్ అసిస్టెంటు మహమ్మద్ రఫీ, ఏహెచ్‌ఏ నవ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం

◆ తల్లికి వందనం అందక తల్లిదండ్రుల ఆందోళన

డోన్‌పట్టణం, బేతంచెర్ల, ప్యాపిలి, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని పోచా ప్రభాకర్‌రెడ్డినగర్ జంగాల కాలనీలో ఉంటున్న ముగ్గు మహేష్, సుశీలమ్మ దంపతులకు నలుగురు సంతానం. వారి పిల్లలు దేవనకొండ మండలంలోని బండపల్లి గ్రామంలో చదువుతున్నారు. వారికి సంబంధించి తల్లికి వందనం పథకం కింద నగదు జమ కాలేదు. డోన్‌లోని సచివాలయం వద్దకు వెళ్లి అడిగితే జాబితాలో పిల్లల పేర్లే లేవని సమాధానం ఇచ్చారంటూ తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఎలాగైనా తమ పిల్లలకు నగదు జమ అయ్యేట్లు చూడాలని అధికారులను కోరుతున్నారు.

వివిధ కారణాలతో అనర్హులుగా..

నియోజకవర్గంలో డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కలిపి మొత్తంగా దాదాపు 46 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. మొదట్లో 565 మందికి, రెండోసారి 159 మందికి తల్లికి వందనం పథకం కింద నగదు జమ కాలేదని రావడంతో వాటిని పైకి పంపిస్తే అన్నింటినీ క్లియరెన్స్ చేసినట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. చాలా మందికి వివిధ కారణాలతో నగదు జమ కాలేదనడంలో సందేహం లేదు. కొంతమందికి విద్యుత్తు బిల్లు తక్కువగా ఉన్నా..ఎక్కువ చూపడం, వ్యవసాయ భూములు ఎక్కువ చూపించడం, ఫోర్ వీలర్స్ ఉన్నట్లు చూపడం, 25 శాతం ఉచిత విద్య కింద సీటు పొందిన కుటుంబంలో మరొక పిల్లవాడి పేరు కూడా ఉచిత విద్య కోటా కింద చూపుతుండటంతో ఆ పథకానికి నోచుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.

డోన్‌లోని సచివాలయంలో వివరాలు చూసుకుంటున్న పిల్లలు, తల్లిదండ్రులు

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు

మండలం	ప్రభుత్వ	ప్రైవేటు	విద్యార్థులు
డోన్	78	43	23,000
పాపిలి	64	13	9,104
బేతంచెర్ల	56	25	13,395

అవకాశం కల్పిస్తే..

హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ డేటాలో తెలియని వ్యక్తికి సంబంధించి ఉద్యోగి జత కావడంతో అర్హులైన వారు అనర్హుల కిందకు వస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి వాటిని దృష్టిలో ఉంచుకుని హౌస్ ఓల్డ్ డేటాలో స్ప్లిట్ ఆప్షన్‌ను ఇచ్చినట్లయితే అర్హత పొందే అవకాశం ఉంటుంది.

మంత్రి మాట వినరా?

బనగానపల్లి పట్టణంలో విద్యుత్తు స్తంభాలకు తీగలు అస్తవ్యస్తంగా మారాయి. ఏ వైరు ఎటు పోతుందో తెలియని దుస్థితి నెలకొంది. ఇక్కడ కనిపిస్తున్న విద్యుత్తు స్తంభం ఖాజీవాడలోని ప్రధాన రహదారిలో ఉంది. స్తంభం చుట్టూ ఇలా వైర్లు వేలాడు కనిపిస్తున్నాయి. వర్షానికి మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. ఇటీవల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వీధుల్లో తిరిగి తీగలను సరిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయినా చాలాచోట్ల ఇలా ప్రమాదకరంగా కనిపిస్తుండడం గమనార్హం.- న్యూస్‌టుడే, బనగానపల్లి

తెచ్చారు సరే.. నాటేదెన్నడో?

పురపాలక పరిధిలోని రహదారుల పక్కన, ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీ స్థలాలు, పార్కుల్లో నాటేందుకు, పట్టణంలోని ప్రజలకు పంపిణీ చేసేందుకు అటవీశాఖ నుంచి మున్సిపల్ అధికారులు మొక్కలు తెప్పించారు. నెహ్రూనగర్‌లోని సచివాలయానికి ఇచ్చిన మొక్కల్లో కొన్నింటిని ప్రజలకు అందించగా.. మరికొన్ని పంపిణీ చేయకుండా అలాగే ఉంచడంతో నిరుపయోగంగా మారాయి. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

వ్యర్థాల నిల్వ.. ఆపై మంట

ఈ చిత్రంలో కనిపిస్తున్న చెత్తను చూస్తే డంపింగ్‌యార్డు అనుకుంటే పొరపాటే. మండలంలోని మందలూరు గ్రామంలోని సచివాలయం ఆవరణం ఇది. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో సచివాలయం ఎదురుగా పంచాయతీ సిబ్బంది చుట్టుపక్కల సేకరించిన చెత్తను రిక్షాల ద్వారా తీసుకొచ్చి రహదారి పక్కనే పడేస్తున్నారు. రెండు, మూడు రోజులకు వాటిని తగలబెడుతుండటంతో దారిన పోయేవారు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి.
– న్యూస్‌టుడే, మందలూరు(రుద్రవరం)

శాకంబరీదేవి అలంకారంలో అమ్మవారు

జలదుర్గం (ప్యాపిలి), న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ప్రజలు, మహిళలు మండలంలోని జలదుర్గం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని శాకంబరీ దేవి రూపంలో అలంకరించారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్య వైశ్య మహిళలు వాసవీ మాతకు పూజలు చేపట్టారు.

రేణుక ఎల్లమ్మ దేవాలయంలో..

చాగలమర్రి: చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం సమీపంలో వెలసిన చౌడేశ్వరిదేవి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున చేరి శాకంబరీదేవి అలంకారం చేశారు. స్థానిక ఆలయంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పారాయణాలు గావించారు.

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ: కేసుల పరిష్కారంలో న్యాయవాదులే కీలకమని సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్ పాల్గొన్నారు.

పెద్దబోధనం(చాగలమర్రి): పెద్దబోధనం గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ తాహీర్‌హుసేన్ పరిశీలించారు.

సంజామల: ఆదర్శ కుటుంబంగా ఎన్నికైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పీ4 గ్రామసభలు బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాల్మన్ చెప్పారు.

బనగానపల్లి: ఆర్టీసీ డిపోలో కార్మికులపై డీఎం దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఎన్ఎంయూ కార్యదర్శి శ్రీనివాసులు ఆరోపించారు. డీఎంకు వ్యతిరేకంగా డిపో ఎదుట నిరసన తెలిపారు.

ప్యాపిలి: గార్లదిన్నె, మాధవరం, రామకృష్ణాపురం గ్రామాలకు ఉదయం 10నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు.

చెర్వుపల్లి(బనగానపల్లి గ్రామీణం): చెర్వుపల్లి ఎంపీటీసీ లక్ష్మీనారాయణమ్మ(60) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.

రుద్రవరం: రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావును సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు.

ఆళ్లగడ్డ గ్రామీణం: పేదలను ఆర్థికంగా బలోపేతం చేసి బంగారు కుటుంబాలుగా మార్చేందుకు మార్గదర్శులు సహకరించాలని ఎంపీడీవో నూర్జహాన్ పేర్కొన్నారు. అహోబిలం, బాచేపల్లె, ఆర్.కృష్ణాపురం, కోటకందుకూరు మర్రిపల్లె గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

అవుకు: ఎర్రమల శ్రీలక్ష్మీ కంబగిరిస్వామి ఆలయ ఆదాయ వనరులకు మంగళవారం నిర్వహించిన వేలం పాటల్లో రాబడి పెరిగింది. తలనీలాలకు రూ.22.5లక్షలు, సీతల పానీయాల విక్రయానికి రూ.6.10లక్షలు, సప్లయర్సు సామగ్రి నిర్వహణకు 3.5లక్షలు, స్వామివారి చిత్ర పటాల విక్రయానికి రూ.2.3లక్షలు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

బనగానపల్లి గ్రామీణం: బనగానపల్లి పట్టణంలోని కస్బా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుంకన్న ఆధ్వర్యంలో మంగళవారం బదిలీ ఉపాధ్యాయురాలు పుష్పలతకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు.

రాష్ట్రంలో అభివృద్ధి దిశగా పాలన

కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

ఆర్.కొత్తపల్లె, బుక్కాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా నడిపిస్తోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య అధ్యక్షతన మంగళవారం ఆర్.కొత్తపల్లె, బుక్కాపురం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. గ్రామంలో సమస్యలను తెలుసుకున్నారు. సర్పంచి నాగరాజు, కొత్తపల్లె మునీశ్వరరెడ్డి, లక్ష్మన్న, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల): మద్దిలేటి నరసింహస్వామి దేవస్థాన ప్రాకార నిర్మాణం పూర్తయితేనే భక్తులకు పూర్తి సౌకర్యాలు లభిస్తాయని, ఆ దిశగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి అమ్మవారి ఆలయాన్ని ఎమ్మెల్యే మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం సూపరింటెండెంట్ రామ్మోహన్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని బుడగ జంగాల కాలనీ, ఆచారి కాలనీలో ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు పథకాలు అందుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. కాలనీలో దివ్యాంగులు సదరం శిబిరం నిర్వహణపై చేసిన ఫిర్యాదును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తెదేపా నాయకులు శేఖర్‌రెడ్డి, నాగాంజనేయులు, వీరన్న, రమీజా పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

అంబాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని అంబాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో తాగునీరు, పైపులైన్, సీసీరోడ్లు, మురుగు కాల్వలు, గోకులం షెడ్ల నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. తెదేపా నాయకులు భీమేష్‌రెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిరంతర పోరాటాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: పేదల కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పేర్కొన్నారు. మంగళవారం సీపీఐ మండల ఏడో మహాసభలు నిర్వహించారు. ముందుగా బస్టాండు సమీపంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బాలకృష్ణ, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, ఎర్రిస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీగా వెళ్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

డోన్: పేదలకు అండదండగా ఎర్రజెండా నిలుస్తోందని సీపీఐ రాష్ట్రకార్యవర్గసభ్యుడు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా మహాసభల ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా నాయకులు రాధాకృష్ణ, మోటారాముడు, నారాయణ పాల్గొన్నారు.

సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

సంజామల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సంజామల తెదేపా నాయకులు తోకల మద్దిలేటి, ఎస్సార్బీసీ ప్రాజెక్టు కమిటీ జిల్లా వైస్ ఛైర్మన్ మల్కి హుసేని అన్నారు. బనగానపల్లి పట్టణం సమీపంలోని రవ్వలకొండ దగ్గర ఉన్న ఎస్సార్బీసీ పదో బ్లాకుకు ప్రధాన కాలువ నుంచి సాగునీటిని ఎస్సార్బీసీ డీఈ తమ్మినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం సంజామల తెదేపా నాయకులు, ఎస్సార్బీసీ ప్రాజెక్టు కమిటీ జిల్లా వైస్ ఛైర్మన్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సూచన మేరకు ఎస్సార్బీసీ కాలువ నుంచి సాగునీటిని విడుదల చేశామన్నారు. నాయకులు మాధవ, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ సిబ్బందిపై దాడి ఘటనలో ఇద్దరిపై కేసు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: డోన్ జాతీయ రహదారిలో ఉన్న విజయ పాల డెయిరీ సిబ్బందిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఈనెల 13న రాత్రి ఆర్ఎంపీ వైద్యుడు బాలు, విజయ పాల ఆటో డ్రైవర్ నరేష్ ఇద్దరూ కలసి మద్యం తీసుకుని, పాల డెయిరీలో మేనేజర్ కుర్చీలో కూర్చుని తాగుతున్నారు. అక్కడి సిబ్బంది వారించగా వారిపై దాడికి పాల్పడ్డారు. వస్తువులను ధ్వంసం చేశారు. సిబ్బంది ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యాగంటి ఆలయానికి రూ.16.6లక్షల ఆదాయం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కడీయాలు, రుద్రక్ష, కలింగరి, పూసల మాలలు అమ్ముకునే, ఐస్‌క్రీం అమ్ముకునే హక్కుకు సంబంధించిన వేలం పాటలు నిర్వహించారు. ఐస్‌క్రీంను అమ్ముకునే హక్కును మల్లికార్జునరెడ్డి రూ.6,25,000లకు, మాలలు అమ్ముకునే హక్కును వెంకటేశ్వర్లు రూ.10,35,000లకు దక్కించుకున్నారు. మొత్తంగా ఆలయానికి రూ.16.6లక్షలు ఆదాయం లభించినట్లు ఆలయాధికారి తెలిపారు. పర్యవేక్షణాధికారి నర్సయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులున్నారు.

ఓటరు నమోదులో పారదర్శకత అవసరం

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఓటర్ల నమోదులో పారదర్శకత అవసరమని తహసీల్దార్ సువర్ణాదేవి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు వంటి అంశాలపై వివరించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదుబాబు, ఎస్.లింగందిన్నె, వీఆర్వో వెంకట సునీల్ బీఎల్‌వోల సందేహాలు నివృత్తి చేశారు.

కోవెలకుంట్లలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు

కోవెలకుంట్ల: కోవెలకుంట్లలోని తహసీల్దారు కార్యాలయంలో మండలంలోని బీఎల్‌వోలకు మంగళవారం ఎన్నికల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్‌లో వచ్చే ఫారం 6, 7, 8, చేర్పులు మార్పులు, తొలగింపులపై డిప్యూటీ తహసీల్దారు మంజుల శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించి ధ్రువపత్రాలు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి సోమశివారెడ్డి, తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ సూచించారు. ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పాతపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఎన్.ఎస్.బాబు, ప్రసాదరావు, మహేష్, అల్లిపీరా, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.39.3లక్షలతో అభివృద్ధి పనులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని నెహ్రూనగర్‌లోని ఓ వీధిలో రూ.6.3లక్షలతో రహదారికి ఇరువైపుల సీసీ డ్రైన్లు, రోడ్డు నిర్మాణం వంటి పనులకు చర్యలు తీసుకుంటున్నారు. నెహ్రూనగర్‌లో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైన్లు పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, డీఈ రఘు పరిశీలించారు. మొత్తం రూ.39.30లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్లు వంటి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ స్టీవెన్ సన్, సిబ్బంది ఉన్నారు.

దాతలను మరచిపోవద్దు

యు.కొత్తపల్లె(డోన్), న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి సహకరించే దాతలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని యు.కొత్తపల్లె గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు వైట్‌ఫీల్డ్ మినరల్ యాజమాన్యం రూ.80వేల విలువ చేస్తే పెద్ద సౌండ్‌బాక్సులను అందజేసింది. దీంతో నిర్వాహకులను పాఠశాల సిబ్బంది సన్మానించారు.

పేదింటి పిల్లలు.. ప్రతిభలో దిట్టలు

✦ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వారంతా నిరుపేద విద్యార్థులు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతూ వారిని చదివిస్తున్నారు. వారి కష్టానికి ప్రతిఫలంగా పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఉత్తమ మార్కులతో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి భవిష్యత్తు లక్ష్యాలకు అడుగులు వేసుకున్నారు.

ఇస్రో శాస్త్రవేత్తనవుతా జహీరూన్



మాది కోవెలకుంట్ల పట్టణం. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి 574మార్కులు సాధించా. ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. తండ్రి అబ్దుల్ గఫూర్, తల్లి షాబీరా. తండ్రి చికెన్ సెంటర్ నడుపుతూ.. నాతోపాటు ఇద్దరు చెల్లెళ్లను చదివిస్తున్నారు. ఇంజినీరింగ్ పూర్తి చేసి ఇస్రోలో శాస్త్రవేత్త కావాలన్నది నా లక్ష్యం.

ఏఐ ఇంజినీర్ అవుతా సి.హుస్సేన్ బాషా

దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామం మాది. అమ్మ ఇంటి పనులు చేస్తుండగా నాన్న అమితాబీ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 589 మార్కులు సాధించాను. ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాను. బాగా కష్టపడి చదివి ఏఐ ఇంజినీరు కావాలన్నదే నా ఆశయం.

సివిల్స్ పూర్తి చేస్తా: అందనం ప్రణవి

మాది కోవెలకుంట్ల మండలంలోని వెలగటూరు గ్రామం. నాన్న దేవరాజ్ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడు, అమ్మ శైలజ వ్యవసాయ కూలీ. కోవెలకుంట్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 571మార్కులు సాధించాను. ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. ఏఐలో ఇంజినీరింగ్ పూర్తి చేసి సివిల్స్ సాధించాలనుకుంటున్నా.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా: కల్పనాబాయి

కొలిమిగుండ్ల మండలంలోని ఉమ్మాయిపల్లె గ్రామం మాది. నాన్న సీతారామ్‌నాయక్ లారీడ్రైవర్, అమ్మ సుబ్బులుభాయి కూలీ పనులు చేస్తున్నారు. కోవెలకుంట్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో చదివి 541మార్కులు సాధించాను. ఒంగోలులోని ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. అమ్మానాన్నలు నన్ను, అక్కను కష్టపడి చదివిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి అమ్మానాన్నలకు అండగా నిలవాలని కోరిక.

సరళాదాస్‌కు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము శ్రద్ధాంజలి

ఆదికవి జయంతి కార్యక్రమం

సరళాదాస్ వేడుకలో పాల్గొన్న రాష్ట్రపతి, గవర్నరు, మంత్రులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆదికవి సరళాదాస్ విరచిత గ్రంథాలు ఉన్నతమైనవని, ఎన్నిసార్లు చదివినా తనివితీరదని ఆ మహనీయుని జయంతి వేడుకలో పాల్గొనడం తనకు అపూర్వ వరమని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కటక్‌లోని ఇండోర్ స్టేడియంలో కవి సరళ దాస్ 600వ జయంతి, సరళ సాహిత్య సంసద్ 45వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్రపతి ఆదికవి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సాహితీ రంగానికి మకుటాయమానంగా నిలుస్తున్న వారికి ఏటా 'కళింగరత్న' పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాదికి కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్‌కు ఈ అవార్డుతో సత్కరించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో గవర్నరు హరిబాబు, సీఎం మోహన్, సరళాసాహిత్య సంసద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మానస్

జస్టిస్ మానస్‌రంజన్ పాఠక్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మానస్‌రంజన్ పాఠక్ నియమితులయ్యారు. కేంద్ర న్యాయశాఖ సోమవారం రాత్రి ఈమేరకు అధికారికంగా ప్రకటించింది. మే 26న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మానస్‌ను కటక్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం గువాహటి (అస్సాం) హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న ఆయన 1965 ఆగస్టు 28న గువాహటిలో జన్మించారు. ఇక్కడి వర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ తీసుకున్న తర్వాత న్యాయవాదిగా ప్రస్థానం ప్రారంభించి కీలక పదవులు చేపట్టారు.

ఈనాడు ఒడిశా

బుధవారం జులై 16, 2025

ఆత్మహత్య కాదు, కలిసి హత్య చేశారు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సౌమ్యశ్రీ మృతిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంతాపం తెలిపారు. ఆమెది ఆత్మహత్య కాదని, అంతా కలిసి హత్య చేశారని మంగళవారం 'ఎక్స్' సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అమ్మాయిలకు భద్రత లేదని ఈ ఘటన రుజువు చేసిందన్నారు. తనకు న్యాయం చేయాలని సౌమ్యశ్రీ పాలకులు, అధికారులకు కోరినా ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమని, వివరికామె తనువు చాలించిన వైనం బాధాకరమన్నారు.

విపక్షాలవి దిగజారుడు రాజకీయాలు

విపక్షాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ బాధ్యత లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని బాలేశ్వర్ ఎంపీ ప్రతాప్‌చంద్ర షడంగి దుయ్యబట్టారు. మంగళవారం బాలేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సౌమ్యశ్రీ ఆత్మహత్య ఘటన తమను తీవ్ర ఆవేదనకు, మనస్తాపానికి గురి చేసిందన్నారు. దీనిపై ప్రభుత్వం సత్వర చర్యలన్నీ తీసుకుందని, విపక్షాలు దీన్ని రాజకీయం చేసి విమర్శలు, ఆందోళనలు చేపట్టడం తగదన్నారు. కాంగ్రెస్, బిజద కాలంలో జరిగిన దారుణాలు, అత్యాచారాలు, దేశ ప్రజలంతా చూశారన్నారు. విమర్శలు చేయడానికి హద్దులున్నాయని, విపక్ష నేతలు బాధ్యతలు విస్మరించి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

నారీశక్తికి అండ: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కటక్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు, రాష్ట్ర కాంగ్రెస్ నేతల విమర్శలు అత్యంత దురదృష్టకరమన్నారు. భాజపా నారీశక్తికి అండగా నిలుస్తోందని, ప్రధాని నరేంద్రమోదీ బేటీ బచావో..బేటీ పఢావో కార్యక్రమాలు అమలు చేసి మహిళాభ్యుదయానికి శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, బంధుప్రీతి, అరాచకాల గురించి దేశ ప్రజలందరికీ తెలుసునన్నారు. సౌమ్యశ్రీ మృతి బాధాకరమని, దీన్ని రాజకీయం చేయరాదని విపక్షాలను కోరుతున్నట్లు చెప్పారు.

అత్యంత దురదృష్టకరం: నవీన్

సౌమ్యశ్రీ బిశి తనువు చాలించిన వైనం అత్యంత దురదృష్టకరం, ఆవేదనా భరితమని విపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ పేర్కొన్నారు. బాధితురాలికి తీరని అన్యాయం జరిగిందని మంగళవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా పేర్కొన్నారు. పాలకులు, అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఈ ఘటన జరిగేది కాదన్నారు. లైంగిక వేధింపులకు గురవుతున్న తనను కాపాడాలని కోరినా అందరూ నిర్లక్ష్యం చేశారని, ఇది తనను తీవ్రంగా కలచి వేసిందని, పాలనా వైఫల్యానికిది నిదర్శనమన్నారు.

స్వగ్రామంలో సౌమ్యశ్రీ మృతదేహం

బతుకు పోరులో ఓడి.. లోకాన్ని వీడి..

రూ.20 లక్షలు ఆర్థిక సాయం

సౌమ్యశ్రీ మృతిపై ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఎఫ్.ఎం. కళాశాల అధ్యాపకుడు సమీర్‌సాహు, ప్రిన్సిపల్ దిలీప్‌ఘోష్‌లను మొదట సస్పెండు చేసి తర్వాత అరెస్టు చేశారని, అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందని, దీంతో ప్రమేయం ఉన్నవారిని విడిచిపెట్టబోమని పేర్కొన్నారు.

సౌమ్యశ్రీ బంధువులను ఓదార్చుతున్న ప్రతాప్

సౌమ్యశ్రీ (పాతచిత్రం)

అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రజలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని, తాను కోరుకున్న జీవితం కోసం ఇష్టపడి చదివి ప్రతిభ చాటుకోవాలని ఆ విద్యార్థిని కళాశాలలో అడుగు పెట్టింది. తండ్రి స్థానంలో ఉండి ఆమెను కంటికి రెప్పలా కాపాడాల్సిన లెక్చరర్ తన వాంఛ తీర్చమని వేధించాడు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఆత్మహత్యాయత్నం చేసింది. చావుబతుకుల మధ్య పోరాడి సోమవారం అర్ధరాత్రి ప్రాణాలొదిలింది.

బాలేశ్వర్ జిల్లాలోని ఖొగ్రాయి సమితి పాలాసియా గ్రామానికి చెందిన సౌమ్యశ్రీ బిశి (20) బాలేశ్వర్‌లోని ఎఫ్.ఎం. కళాశాలలో

మోహన్‌చరణ్‌మాఝి

చదువుతోంది. చదువు చెప్పాల్సిన లెక్చరర్ వేధించడంతో ప్రిన్సిపల్, ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. విద్యాసంస్థ పరువు పోతుందన్న కారణంతో ప్రిన్సిపల్ పట్టించుకోలేదు. ఎంపీ ప్రతాప్ ఆయనకు ఫోన్ చేసినా మౌనం వహించారు. చేసేది లేక ఆమె శరీరంపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుంది. 95 శాతం కాలిపోవడంతో భువనేశ్వర్ ఎయిమ్స్‌లో చేర్పించారు. 60 గంటలు మృత్యువుతో పోరాడి ఈ లోకాన్ని వీడింది.

విలపించిన స్వగ్రామం

సౌమశ్రీ బిశి (20) మృతదేహాన్ని మంగళవారం స్వగ్రామానికి తరలించారు. ప్రతిభ గల విద్యార్థినిగా అందరి మన్ననలందుకున్న ఆమె తనువు చాలించడాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోయారు. పొలాగియా గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు బోరున విలపించారు.

రోదిస్తున్న సౌమ్యశ్రీ బంధువులు

మహాపాపానికి ఒడిగట్టారు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: న్యాయం చేయమని వేడుకున్న విద్యార్థిని సౌమ్యశ్రీని నిర్లక్ష్యం చేసిన భాజపా పాలకులు మహాపాపానికి ఒడిగట్టారని, దీనికి నిరసనగా బిజద రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతుందని ఆ పార్టీ యువజన శాఖ అధ్యక్షుడు, చాందబలి ఎమ్మెల్యే వ్యోమకేష్‌రాయ్ అన్నారు. మంగళవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు పెరిగాయని, విద్యార్థినులకు భద్రత కరవైందని, అధ్వాన పాలనకిది నిదర్శనమని, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, బాలేశ్వర్ ఎంపీ ప్రతాప్ చంద్ర షడంగి, ఎమ్మెల్యే మానసదత్తాలు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాలేశ్వర్ పాలనాధికారి, ఎస్పీలపైనా చర్యలు తీసుకోవాలన్నారు.

బాలేశ్వర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆందోళన

వ్యోమకేష్‌రాయ్

ఉన్నత పాఠశాల ఆవరణలో బాలబాలికల మౌన ప్రార్థన

అన్నిచోట్లా నిరసనలు

సౌమ్యశ్రీ మృతి నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల ఆందోళనలు, నిరసనలు, ప్రదర్శనలు జరిగాయి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయాచోట్ల ప్రార్థనలు చేశారు. బాలేశ్వర్‌లోని ఉన్నత పాఠశాల విద్యార్థులు మృతురాలి చిత్రపటాలతో మౌనప్రార్థన చేశారు.

హరిబాబు సంతాపం

సౌమ్యశ్రీ మృతిపై గవర్నరు కంభంపాటి హరిబాబు సంతాపం తెలిపారు. మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో బాలేశ్వర్ ఎఫ్.ఎం. స్వయం ప్రతిపత్తి (అటానమస్) కళాశాల విద్యార్థిని మృతి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సినవసరం ఉందన్నారు.

సౌమ్యశ్రీ భౌతికకాయం అంత్యక్రియలకు చితి పేరుస్తున్న గ్రామస్థులు

17న కాంగ్రెస్, వామపక్షాల ఒడిశా బంద్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న భక్తచరణ్‌దాస్, ఇతర నాయకులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: న్యాయపోరాటం చేసి తనువు చాలించిన విద్యార్థిని విషాద ఘటనకు నిరసనగా కాంగ్రెస్, వామపక్షాలు, వాటికి మద్దతిస్తున్న 7 రాజకీయ పార్టీలు గురువారం (17న) ఒడిశా బంద్‌కు పిలుపునిచ్చాయి. మంగళవారం భువనేశ్వర్‌లో పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్, ఇతర నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. సౌమ్యశ్రీది ఆత్మహత్య కాదని, హత్యేనని పేర్కొన్నారు. పాలకులంతా దీనికి బాధ్యులని, దీనికి నిరసనగా శాంతియుత బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. రాకపోకలు నిలిపివేయాలని, వ్యాపార సంస్థలు, దుకాణాలు, స్కూళ్లు, కళాశాలలు, వర్సిటీలు మూతపడతాయన్నారు. ఒక విద్యార్థినికి న్యాయం చేయలేకపోయిన ప్రభుత్వం ఆమె చావుకు కారణమైందని, సర్వత్రా నిరసనలు వెల్లుబుకుతున్నాయన్నారు. స్వీయ ప్రచారానికే పరిమితమైన భాజపా పెద్దల గురించి రాష్ట్ర ప్రజలకు తెలిసిందన్నారు.

గ్రిడ్కో నిర్మాణాలపై సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో గ్రిడ్కో అధికారులతో సమావేశమయ్యారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనుల గురించి కూలంకషంగా చర్చించారు. ప్రస్తుతం గ్రిడ్కో 10,960 మెగావాట్ల విద్యుదుత్పత్తి ధ్యేయంగా నిర్మాణాలు చేపట్టింది. నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తి చేయాలని సింగ్‌దేవ్ ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి విశాల్‌దేవ్, గ్రిడ్కో సంచాలకుడు సత్యప్రియరథ్, ఆర్థిక వ్యవహారాల సలహాదారు దేవీదత్త త్రిపాఠి, అదనపు కార్యదర్శి నివేదితా మిశ్ర తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లు, గొప్ప ఆలోచనలతో సాగాలి

కటక్ రెవెన్షా వర్సిటీ స్నాతకోత్సవంలో ద్రౌపదీముర్ము

వేదికపై రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, గవర్నరు హరిబాబు, సీఎం మోహన్, కేంద్రమంత్రి ధర్మేంద్ర, రాష్ట్రమంత్రి సూర్యవంశీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'మీ నుంచి ఈ దేశం, రాష్ట్రం ఎంతో ఆశిస్తోందని విస్మరించొద్దు. విశాల ప్రయోజనాలు ఉన్నత విద్యావంతుల ధ్యేయం కావాలి' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కటక్‌లోని రెవెన్షా విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 'వికసిత్ భారత్' లక్ష్యసాధన బాధ్యత అందరిపై ఉందని విద్యార్థులకు తెలిపారు. 2047 నాటికి భారత్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనుండగా, అన్ని రంగాల్లో సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం ముందంజ వేసిందని, గగన్‌యాన్, చంద్రయాన్ యాత్రలు విజయవంతం కావడం గర్వకారణమన్నారు. ఖగోళంలో పరిశోధనలు జరుగుతున్న నేపథ్యంలో రెవెన్షా విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ విద్యాసంస్థతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్న రాష్ట్రపతి తన కుమార్తె ఇక్కడ రెండేళ్లు చదివినట్లు చెప్పారు. జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని, విద్యార్థులు మంచి అలవాట్లు, ఉత్తమ ఆచరణ, గొప్ప ఆలోచనలతో ముందుకు సాగి రాష్ట్ర ప్రతిష్ఠ పెంచాలని కోరుకుంటున్నానన్నారు. ఉపాధి కోసం వెంపర్లాడకుండా ఉద్యోగాలు సృష్టించేస్థాయికి ఎదగాలన్నారు. తాను చెబుతుండగా మీరంతా చప్పట్లు కొట్టడం కాదని, మిమ్మల్ని చూసి అందరూ గర్వించే స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నానని చెప్పారు.

స్నాతకోత్సవంలో భాగంగా ప్రముఖ శాస్త్రజ్ఞుడు డా॥ అజిత్‌కుమార్ మహంతికి డాక్టర్ ఇన్ సైన్స్ (డీఎస్సీ), వ్యవసాయ రంగంలో రాణించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సబర్మతి, సాహితీరంగానికి బిజయ్‌కుమార్ రథ్, బహుముఖ ప్రజ్ఞాశాలి, కటక్ ఎంపీ భర్తృహరి మెహతాబ్‌లకు డాక్టర్ ఇన్ లిటరేచర్ (డీలిట్) డిగ్రీలతో రాష్ట్రపతి సత్కరించారు. 329 మందికి పీహెచ్‌డీ(డాక్టరేట్)లు అందజేశారు. కార్యక్రమంలో గవర్నరు కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, రెవెన్షా వర్సిటీ ఉపకులపతి ఆచార్య సంజయ్‌కుమార్ నాయక్, ఇతర ఆచార్యులు, అధికారులు, పూర్వ విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

డాక్టరేట్ డిగ్రీ అందజేస్తున్న రాష్ట్రపతి

ఎగసిన నిరసన జ్వాలలు

కళ్లికోట వర్సిటీ బయట యువ, విద్యార్థి కాంగ్రెస్ నాయకుల నిరసన

డీఎస్‌వో ఆధ్వర్యంలో ఎస్‌బీఆర్ కళాశాల బయట విద్యార్థినుల ప్రదర్శన

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ సోమవారం రాత్రి మృతి చెందింది. దీంతో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు ఎగసిపడ్డాయి. బ్రహ్మపురలోని కళ్లికోట వర్సిటీ, ఎస్‌బీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల బయట మధ్యాహ్నం యువ, విద్యార్థి కాంగ్రెస్, యువ, విద్యార్థి బిజద, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఆలిండియా డీఎస్‌వో తదితర సంస్థల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థిని మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ వారు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వారు రాజీనామాలు చేయాలని నినదించారు.

యూజీసీ నిజనిర్ధారణ సంఘం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థిని సౌమ్యశ్రీ మృతి ఘటనపై పూర్వాపరాలు అధ్యయనం చేయడానికి విశ్వవిద్యాలయ విత్తసంస్థ (యూజీసీ) మంగళవారం ఆచార్య రాజ్‌కుమార్ మిట్టల్ అధ్యక్షత నలుగురు సభ్యులతో నిజ నిర్ధారణ సంఘం ఏర్పాటు చేసింది. ఇది అన్ని కోణాల్లో పరిస్థితి సమీక్షించి 7 రోజుల్లో యూజీసీకి నివేదిక సమర్పిస్తుంది.

కురుమిర నుంచి ఖరగ్‌పూర్ వరకు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఢెంకనాల్ జిల్లా హిందోల్ గ్రామంలో అతి సాధారణ కుటుంబంలో పుట్టిన ఆయుష్‌జెనా పట్టుదలతో అసాధ్యాన్ని సుసాధ్యంగా మార్చిన యువతిగా ప్రశంసలందుకుంటోంది. తండ్రి సంతోష్‌జెనా టాటా మెటలిక్స్‌లో ఉద్యోగి. తల్లి అనుపమ గృహిణి. దేశంలో ప్రతిష్ఠాత్మక ఐఐటీ జామ్ (జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్) పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకు 173 సాధించింది. ఆ విజయంతో ఆమె ఖరగ్‌పూర్ ఐఐటీలో ఎంఎస్సీ కెమిస్ట్రీలో ప్రవేశం పొందింది. ఆమె బాల్యంలో అక్షరాలు దిద్దిన జగన్నాథ శిశు వికాస కేంద్రంవారు ఆమెను అభినందించారు.

పతకాలు చూపిస్తున్న క్రీడాకారులు

కిక్ బాక్సింగ్‌లో జయపురానికి 16 పతకాలు

జయపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర కిక్ బాక్సింగ్ మహాసంఘం, రాష్ట్ర క్రీడా, యువసేవా శాఖ సంయుక్తంగా అనుగుల్‌లో నిర్వహించిన అంతర్ జిల్లా కిక్ బాక్సింగ్ పోటీల్లో జయపురానికి 16 పతకాలు, స్థానిక ఇండియన్ అల్టిమేట్ పాయింట్ క్లబ్ నుంచి వెళ్లిన 13 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో తలపడి 16 పతకాలు సాధించినట్లు కోచ్ సయ్యద్ హబీబ్ తెలిపారు. 7 బంగారు, 2 రజత, 7 కాంస్య పతకాలు సాధించారు. తరుణ్ ఖోస్లా-2, రాహుల్ పట్నాయక్, బిజయ్‌పాల్, రిహాన్ ఖాన్, శేఖ్ సెహరాజ్ హుస్సేన్, రంజిత్‌కుమార్ ఒక్కొక్క స్వర్ణం, అభిషేక్ దాస్, మానస్ నాయక్ ఒక్కొక్క రజతం, మోహిత్ జాదవ్-2, శేఖ్‌సెహరాజ్ హుస్సేన్-1, అభిషేక్‌దాస్-1, కె.బాహుల్య, రిహాన్ అలీ, ఆర్యాన్ మిశ్ర-1 కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు తెలిపారు.

గజపతి జిల్లాలో ఆంధ్రా పథకాలపై ప్రచారం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మరోసారి తెరపైకి వచ్చిన ఒడిశా-ఆంధ్ర గ్రామాల సమస్య. గజపతి జిల్లా రాయగడ సమితి ఒడిశా- ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన గంగాబడో పంచాయతీలోని మాణిక పట్నా, ఓమరింగి గ్రామాల్లో ఆంధ్రా అధికారులు పర్యటించారు., ఆంధ్రా పథకాలను వివరించారు. వారు నివాసముంటున్న భూభాగం ఆంధ్రాదని, విడిచి వెళ్లాలని హెచ్చరించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ అనూప్‌పండా ఓ బృందంతో మంగళవారం ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ పంచాయతీ గజపతి జిల్లా పరిధిలో ఉందని, పంచాయతీ అభివృద్ధికి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మరోసారి ఆంధ్రా అధికారులు గ్రామాల్లోకి వస్తే సమాచారం అందజేయాలని, వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామస్థునికి పథకాలను వివరిస్తున్న ఆంధ్రా అధికారి

గ్రామస్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అనూప్ పండా

నేడు ఉత్తర కోస్తా జిల్లాల్లో వర్షాలు?

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మంగళవారం బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారి ఉత్తర ఝార్ఖండ్ వైపునకు తరలిపోయినట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం(ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. దీని ప్రభావం రాష్ట్రంపై మరో 48 గంటల వరకు ఉంటుందని పశ్చిమ, ఉత్తరకోస్తా జిల్లాల్లో వర్షాలకు అవకాశం ఉందన్నారు. బుధవారం (16న) మయూర్‌భంజ్, కేంఝర్, సుందర్‌గఢ్, ఝార్సుగడ్, బరగఢ్ జిల్లాలకు 'ఆరెంజ్' హెచ్చరికలు జారీ చేశామన్నారు. జాజ్‌పూర్, నువాపడ, బొలంగిర్, సోన్‌పూర్, ఢెంకనాల్, అనుగుల్, దేవ్‌గఢ్ జిల్లాల్లో క్యూములోనింబస్ మేఘాలు (థండర్‌స్టార్మ్) ఏర్పడి, వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున 'ఎల్లో' హెచ్చరికలు జారీ చేశామన్నారు. బాలేశ్వర్, భద్రక్, కేంద్రపడ, జగత్సింగ్‌పూర్, కటక్ జిల్లాల్లోనూ ప్రభావం ఉంటుందన్నారు. గడిచిన 24 గంటల్లో పశ్చిమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని, కేంఝర్ జిల్లాలోని తెల్కొయిలో 13, సుందర్‌గఢ్‌లోని రాజ్‌గంగపూర్‌లో 11, మిగతాచోట్ల 5 నుంచి 10 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

(c) eenadu

ముఖ్యమంత్రి రాజీనామా చేయాల్సిందే

రాయగడ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బిజద కార్యకర్తలు

పర్లాఖెముండిలో బాలుర పాఠశాల వద్ద నిరసన చేపడుతున్న బిజద నాయకులు

రాయగడ, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్ఎమ్ కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ మృతిపై ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని బిజద పార్టీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ రాష్ట్రంలో ఆందోళన చేపట్టారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపట్టారు. సీఎం రాజీనామా చేయకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి లాల్ బిహారీ హిమిరిక, బి.తిరుపతిరావు, ఎం.గంగాధర్, వి.కిరణ్ కుమార్, దూడల శ్రీనివాస్, అభినాష్ బిస్వాయి, మహిళ, యువ, ఛాత్ర బిజద నాయకులు పాల్గొన్నారు. ఈ ఘటనపైనే పర్లాఖెముండి పట్టణంలో బాలుర పాఠశాల ప్రాంగణంలో బిజద నాయకులు, రాజు గారి కోట ప్రాంగణంలో సంఘ సేవకులు జగన్నాథ్ పాఢి నిరసన చేపట్టారు.

నందపూర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అల్ట్రాసౌండ్ సేవలు ప్రారంభం

కార్యక్రమంలో నీలా మాధవ్, ధ్రుబ రాజ్ తదితరులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అల్ట్రాసౌండ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ యంత్రాన్ని వైద్య విభాగం ఇక్కడ ఏర్పాటు చేయగా జిల్లా అదనపు ముఖ్య వైద్యాధికారి నీలా మాధవ్ శత్పతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందపూర్ సమితి ప్రజలు చాలాకాలంగా అల్ట్రాసౌండ్ సేవలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో ప్రజల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. తొలిరోజు 26 మంది గర్భిణులకు అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించారు.

నిరాహారదీక్షకు నిర్ణయం

రైల్వే అధికారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న మంచ్ సభ్యులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్‌యూబీ నిర్మాణానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేకపోవడంతో త్వరలో నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు ప్రగతిమంచ్ పేర్కొంది. ఈమేరకు సభ్యులు మంగళవారం రైల్వే అధికారులు, ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీలకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. మంచ్ అధ్యక్షుడు సింహాచల్ పండా మాట్లాడుతూ ఆర్‌యూబీ లేకపోవడంతో మునిగుడలో చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 21న నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సుదాం పండా, ప్రదీప్ పొరిచా తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం చూపిస్తున్న అనుప్ పండా తదితరులు

సమస్యలు పరిష్కరించాలి

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంస్థ (బీఈఎంసీ) పరిధిలోని రెండో వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆ వార్డు ప్రజలు కోరారు. మంగళవారం పలువురు వార్డు ప్రజలు బీఈఎంసీ కార్యాలయానికి వెళ్లి ఉపకమిషనర్ కల్యాణి సంఘమిత్రను కలిసి తమ గోడును పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ-కేవైసీ చేసుకోకపోతే రేషన్ కట్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 3 నెలల్లో ఈ-కేవైసీ చేసుకోకుంటే రేషన్ సరకులు నిలిపివేస్తామని ఆహార సరఫరాల శాఖల మంత్రి కృష్ణచంద్రపాత్ర్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 20.58 లక్షల మంది ఈ-కేవైసీ చేయించుకోలేదని, వారికిది చివరి అవకాశమని చెప్పారు.

ఉత్సాహంగా 'మా పెంద్రాణి' ఉత్సవాలు

ఆలయ సమీపంలో అమ్మవారి ఊరేగింపులో భక్తుల రద్దీ

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితిలో మా పెంద్రాణి ఉత్సవాలు ఘనంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయం వద్ద పోటెత్తారు. అమ్మవారికి పంచామృతాల అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, నక్షత్ర హారతులు జరిగాయి. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నట్లు కమిటీ తెలిపింది.

కళాశాలలో వనమహోత్సవం

మొక్క నాటుతున్న ప్రిన్సిపల్ సరస్వతి, సిబ్బంది

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ స్వయం ప్రతిపత్తి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు మంగళవారం కళాశాల ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ సరస్వతి రే, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

చదవండి...ప్రయోజకులు కండి: రాష్ట్రపతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్య విలువైన ఆభరణం కాగా చదవండి, ప్రయోజకులై నారీశక్తిని నిరూపించండని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము కోరారు. మంగళవారం సాయంత్రం కటక్‌లోని రెవెన్షా బాలికోన్నత పాఠశాల ఆధునికీకరణ పనుల్లో నూతన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ బాలికల విద్యకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రాధాన్యత నిస్తూ, ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గవర్నరు కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండొ, కటక్ ఎంపీ భర్తృహరి మెహతాబ్, మేయరు సుభాష్‌సింగ్ తదితర ప్రముఖులు, బాలికల తల్లులు పాల్గొన్నారు.

పోటాపోటీగా జాతీయ బ్యాడ్మింటన్ టోర్నీ

డబుల్స్ మ్యాచులో క్రీడాకారిణుల ఆట

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భారత బ్యాడ్మింటన్ సంఘం తరపున భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న జాతీయ సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీలో వివిధ రాష్ట్రాల పురుషులు, మహిళా క్రీడాకారులు పోటాపోటీగా ఆడుతున్నారు. రెండురోజులుగా జరుగుతున్న డబుల్స్ మ్యాచులలో క్రీడాకారులు తమ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రంజితకు పతకాలు

పసిడి, రజతపతకాలతో రంజిత మిశ్ర

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జపాన్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన ఆసియా ఆఫ్రికన్ పసిఫిక్ పవర్‌లిఫ్టింగ్, బెంచ్‌ప్రెస్ పోటీల్లో రంజిత మిశ్ర సత్తా చాటి అయిదు పతకాలు గెలుచుకున్నారు. బ్రహ్మపురానికి చెందిన రంజిత భారత జట్టు తరపున పవర్‌లిఫ్టింగ్, స్క్వాట్స్, బెంచ్ ప్రెస్, డెడ్‌లిఫ్ట్ అంశాల్లో రెండు పసిడి, మూడు రజత పతకాలు కైవశం చేసుకున్నారు.

జాతీయ మహిళా హాకీలో ఒడిశాకు రజతం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాంచీలో జరిగిన 15వ హాకీ ఇండియా సబ్‌జూనియర్ జాతీయ మహిళా హాకీ పోటీల్లో ఒడిశా క్రీడాకారిణులు ద్వితీయస్థానం పొందారు. సోమవారం జరిగిన తుదిపోరులో రాష్ట్ర జట్టు క్రీడాకారిణులు ఝార్ఖండ్ జట్టు క్రీడాకారిణులతో ఆడి ఓటమి పాలయ్యారు. దీంతో రాష్ట్ర జట్టు రన్నర్ ట్రోఫీ, రజతపతకం కైవశం చేసుకుంది.

హైటెక్‌లో అత్యాధునిక ప్రసూతి సేవల విభాగం

ఆధునిక ప్రసూతి సేవల కేంద్రం ప్రారంభిస్తున్న డా. తిరుపతి తదితర ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని హైటెక్ వైద్య కళాశాల ఆసుపత్రిలో అత్యాధునిక ప్రసూతి సేవల విభాగం ప్రారంభమైంది. సోమవారం రాత్రి ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో హైటెక్ గ్రూపు సంస్థల అధినేత డా.తిరుపతిపాణిగ్రాహి ప్రముఖుల సమక్షంలో ప్రసూతి సేవల యూనిట్ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ విభాగంలో సిజేరియన్ స్థానంలో సాధారణ కాన్పులకు ప్రాధాన్యమిస్తున్నామని, పురిటి నొప్పులు అంతగా లేకుండా తగినన్ని సౌకర్యాలున్నాయన్నారు. స్కిన్(చర్మం) కేర్ యంత్ర పరికరాలనూ ప్రారంభించారు. కార్యక్రమంలో పర్లాఖెముండి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి, హైటెక్ సంచాలకుడు సురేష్‌కుమార్ పాణిగ్రాహి, అధ్యక్షురాలు పుష్పాంజలి, సంచాలకుడు బిశ్వరాజ్ పాణిగ్రాహి, వైద్య కళాశాల సూపరింటెండెంట్ డా. రవీంద్రనాథ్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరగాల్సిందేనంటూ బిజద ఆందోళన

జయపురం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ విద్యార్థిని సౌమ్యశ్రీ మృతికి న్యాయం జరగాలంటూ మంగళవారం జయపురం పట్టణం బిజద శ్రేణులు ఆందోళన చేశారు. విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయం ఎదుట బిజద నేతలు బాలారాయ్, మున్నారథ్, అరుణ, శిల్పాపాణి నేతృత్వంలో రహదారిపై టైర్లు కాల్చి రాస్తారోకో చేశారు.

రహదారిపై టైర్లు కాల్చి ఆందోళన చేస్తున్న నేతలు

భవన నిర్మాణ స్థలం కోసం వినతి

బిజయ్‌కుమార్ దాస్‌కి వినతిపత్రం అందజేస్తున్న అంకబోయిన కులవర్ధన్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు భవన నిర్మాణం స్థలానికి ఆమోదం తెలపాలని సోమవారం రాత్రి సంఘం సభ్యులు వినతి పత్రాన్ని పాలనాధికారి బిజయ్‌కుమార్ దాస్‌కి అందజేశారు. సంఘం సభ్యుడు అంకబోయిన కులవర్ధన్, జిల్లా భాజపా అధ్యక్షుడు నబ కిశోర్ సబర్, ఉపాధ్యక్షుడు చిత్రీ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చండి

పర్లాఖెముండిలో పాలనాధికారి కార్యాలయం ఎదుట విశ్రాంత ఉద్యోగులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు గజపతి జిల్లా శాఖ సభ్యులు మంగళవారం తమ న్యాయపరమైన పలు డిమాండ్లు నెరవేర్చాలని వినతి పత్రాన్ని పాలనాధికారి బిజయ్‌కుమార్ దాస్‌కి అందజేశారు. సంఘం అధ్యక్షుడు అశ్వినికుమార్ పాడి, ఉపాధ్యక్షుడు బిచిత్రనంద బెబం పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు చేయాలి

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లా జోరిగావ్ సమితి మండియాడిసి నుంచి బందకానా గ్రామం వరకు దాదాపు 16 కిలోమీటర్ల రహదారి మరమ్మతులకు గురైందని సమస్య పరిష్కరించాలని మంగళవారం అదనపు పాలనాధికారి తపన్‌కుమార్ కుండియాను కలిసి వినతిపత్రాన్ని చందహండి వాసులు అందజేశారు.

అదనపు పాలనాధికారితో మాట్లాడుతున్న గ్రామస్థులు

ఉరేసుకొని ఆత్మహత్య

నవరంగపూర్, న్యూస్‌టుడే: చెట్టుకు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి బడభరండి పంచాయతీ సానభరండి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన అర్జునగండ్ (22) మంగళవారం ఉదయం గ్రామ శివారులో ఉన్న మామిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

యువకుడి అనుమానాస్పద మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక బైద్యనాథపూర్ (బీఎన్‌పూర్) ఠాణా పరిధిలో ఎమ్మెకేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి ఆవరణలోని క్రీడా మైదానం సమీపాన నిర్జన ప్రదేశంలో మంగళవారం గుర్తు తెలియని సుమారు నలభై ఏళ్ల యువకుడి మృతదేహం కలకలం రేపింది. మృతదేహంపై పురుషాంగం కోసినట్లుగా ఉండటంతో ప్రాథమికంగా ఇది హత్యేనన్న వార్తలు వినిపిస్తున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శాస్త్రీయ బృందంతో ఆధారాలు సేకరించారు.

గాయపడ్డ వ్యక్తి మృత్యువాత

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి కొడిపరి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గురునాథ మాఝి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మాఝి శనివారం గ్రామం నుంచి కాశీపూర్‌కు బైక్‌తో వస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు.

వలస వెళ్లి... అనంతలోకాలకు చేరి

చైతుమాఝి (పాతచిత్రం)

నవరంగపూర్, న్యూస్‌టుడే: కూలి పనికి పొరుగు రాష్ట్రానికి వెళ్లి మరో జోరిగావ్ సమితి యువకుడు మృత్యువాత పడ్డాడు. నవరంగపూర్ జిల్లా జోరిగావ్ సమితి పాలియా పంచాయతీ కురంగబెడ గ్రామానికి చెందిన చైతుమాఝి (22) స్థానిక యువకులతో కలిసి తమిళనాడు రాష్ట్రం డిండిగల్ జిల్లాకు కూలి పనికి వెళ్లాడు. సోమవారం ఉదయం పని కోసం వ్యానులో వెళుతుండగా, వాహనం అదుపు తప్పి ఆగి ఉన్న ట్రక్కును ఢీకొంది. చైతు తీవ్రంగా గాయపడడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం అతడు మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు.

చోరీ కేసులో ఐదుగురి అరెస్టు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా చందిలి(జేకేపూర్)పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రెండు దొంగతనాల కేసుల్లో ఐదుగురిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఐఐసీ ఉత్తమకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక బీసీరోడ్డులో రెండు ఇళ్లలో ఈ నెల 12న దొంగతనం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆ కేసుకు సంబంధించి చందిలి ప్రాంతానికి చెందిన అర్జున్‌మినియక, రాహుల్ ధనబెడ, రవింద్ర గౌడొ, సురత్‌కొండ, మనోజ్‌దుర్గలను అరెస్టు చేశారు.

మద్యం దుకాణాలపై మహిళల దాడి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి బెనర పంచాయతీ ఖాలీబెడ గ్రామంలో ప్రతి మంగళవారం వారపు సంతలో సంపాదించిన డబ్బులు మద్యం కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. నాలుగేళ్లుగా మద్యం విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నా, ఫలితం లేకపోవడంతో మద్యం దుకాణాలపై దాడి చేసి సీసాలను పగలగొట్టి ఆందోళన చేశారు.

సామూహిక అత్యాచారం ఆరోపణల్లో నిజం లేదు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలోని ఓ ప్రాంతానికి చెందిన 27 ఏళ్ల వివాహిత ఇంట్లో భర్తతో పాటు ఆయన ముగ్గురు స్నేహితులు తనకు మత్తు మందిచ్చి సామూహిక అత్యాచారం చేశారంటూ సోమవారం రాత్రి ఆరోపించింది. ఎమ్మెకేసీజీ ఆసుపత్రిలో చికిత్సకు చేరిన బాధితురాలి వాంగ్మూలం, ఆమె ఇంటి సమీపంలోని సీసీటీవీ టీవీ ఫుటేజీల ఆధారంగా చేపట్టిన దర్యాప్తు, మహిళకు వైద్య పరీక్షలతో ఆమె ఆరోపణల్లో నిజం లేదని తేలిందని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్. ఎం. మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

భువనేశ్వర్‌లో ప్రధాన నిందితురాలి అరెస్టు

భాగ్యలక్ష్మీ రౌత్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రైల్వేలో ఉద్యోగాల పేరిట ఐదుగురు నిరుద్యోగుల నుంచి రూ. 62.50 లక్షలు మోసగించిన కేసులో ప్రధాన నిందితురాలైన భాగ్యలక్ష్మీ రౌత్‌ను బ్రహ్మపుర సదర్ ఠాణా పోలీసులు భువనేశ్వర్‌లో సోమవారం అరెస్టు చేశారు. భువనేశ్వర్‌లోని ఆమె ఇంటిపై ఠాణాకు చెందిన ప్రత్యేక పోలీసు బృందం దాడి చేసి ఆమెను పట్టుకుందని, నిందితురాలిని న్యాయస్థానానికి తరలించామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. భాగ్యలక్ష్మీపై వివిధ నేరారోపణలపై 2024లో భువనేశ్వర్‌లోని టమాండొ, కేపిటల్, ఇన్ఫోసిటీ ఠాణాల్లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో ఇంతకుముందు పోలీసులు ఒకర్ని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించిన సంగతి తెలిసిందే.

వేర్వేరు కేసుల్లో ఏడుగురి వేటగాళ్ల అరెస్టు

అధికారుల అదుపులో నిందితులు. స్వాధీనం చేసుకున్న నాటు తుపాకులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వేర్వేరు కేసుల్లో ఏడుగురిని సిమిలిపాల్ అటవీ అధికారులు అరెస్టు చేశారు. అటవీ వర్గాల సమాచారం మేరకు సిమిలిపాల్‌లోని భంజబాస రేంజ్ పరిధిలో ఏఐ కెమెరాకు చిక్కిన మయూర్‌భంజ్ జిల్లా పథరఖాన్ గ్రామానికి చెందిన గోవిందోహో(35), మంగల్ హో(38), సోమసామద్ (34), బహదూర్‌సిదు (26), బిక్రమ్ సామద్(32)గా గుర్తించారు. వారి నుంచి రెండు నాటు తుపాకులు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

మరో కేసులో ఇద్దరు: నార్త్ డివిజన్ గుర్గురియా రేంజ్ పరిధిలో మరో ఇద్దరు నిందితులను అటవీ అధికారులు అరెస్టు చేశారు. వీరు మైనా జాతి పక్షి పిల్లలను రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. జాషిపూర్ పోలీసుస్టేషన్ పరిధి మటియాగఢ్‌కు చెందిన మనొదెహురి (40), గుర్గురియాకు చెందిన అతుల్‌చంద్ర బెహరాలను అదుపులోకి తీసుకున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

విద్యుత్తు యంత్రాలతో కుండలు తయారీ చేస్తున్న మహిళలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఓర్మాస్ కృషి చేస్తుందని గ్రామ పరిశ్రమల కమిషన్ అదనపు డైరెక్టర్ అమిత్‌కుమార్ భుయాన్ అన్నారు. నందపూర్ సమితి కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక మహిళలకు ఓర్మాస్ ద్వారా విద్యుత్ కుండల తయారీ యంత్రాలను మంగళవారం అందజేశారు. విద్యుత్‌తో కుండలు, ఇతర వస్తువులు తయారీ చేసే యంత్రాలు 20 మంది మహిళలకు అందజేశామన్నారు. అమిత్‌కుమార్, హస్తకళల విభాగం అదనపు డైరెక్టర్ సమీర్ పాత్ర్, దుర్గాప్రసాద్ దొర పాల్గొన్నారు.

అధ్వానంగా జాతీయ రహదారులు

విజిలెన్స్ కార్యాలయం ముందు ఎన్‌హెచ్-326పై ఏర్పడిన గుంతలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం మీదుగా ఉన్న జాతీయ రహదారి-326, 26లను కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నా, మరమ్మతులు చేయించకుండా వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారులపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే రహదారులు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' సబ్ కలెక్టర్ సస్యరెడ్డిని అడగ్గా, జాతీయ రహదారి నిర్మాణ శాఖ ఇంజినీర్లతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుడారి అభివృద్ధి పనులపై సమీక్ష

లోకనాథ్‌పూర్ గ్రామంలో భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న అధికారులు

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి సమితిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా స్థాయి అధికారి సమీక్ష జరిపారు. సోమవారం సాయంత్రం జిల్లాపరిషత్ కార్యనిర్వాహక అధికారి అక్షయ కుమార్ ఖైముండ్, గుడారి బీడీవో సుచిస్మితా బెహరా ఇతర ఇంజినీర్లు అధికారులు సమితిలో పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు.

నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

ఎగ్జిబిషన్ తిలకిస్తున్న అతిథులు

రాయగడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఐటీఐలో ప్రపంచ యువ నైపుణ్యాభివృద్ధి దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి రామచంద్ర నాహక్ పాల్గొన్నారు. నైపుణ్యం ఉంటేనే అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రిన్సిపల్ బి.కె.బసంతరాయ్ అధ్యక్షతన జరిగిన బిజయ్‌కుమార్ సాహు, బసంత్‌కుమార్ ప్రధాన్ పాల్గొన్నారు.

తగ్గని వరదనీటి కష్టాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమమిడ్నాపూర్ జిల్లా ఘటాల్, చంద్రకోణా, కేస్‌పూర్ వరద నీటి కష్టాలు ఇంకా తగ్గలేదు. ఘటాల్ బ్లాకులో ఆరు గ్రామ పంచాయతీలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. 145 ప్రాథమిక పాఠశాలలు, 20 ఉన్నత పాఠశాలలు, 70 అంగన్‌వాడీ కేంద్రాలు నీటిలోనే మునిగి ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రాష్ట్ర అధ్యక్షులకు అభినందన

మన్మోహన్ సమాల్ పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: నూతనంగా మూడోసారి ఎన్నికైన రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మన్మోహన్ సమాల్‌ను మంగళవారం గజపతి జిల్లా భాజపా మాజీ అధ్యక్షుడు, పర్లాఖెముండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ర్యాగింగ్ వ్యతిరేకతపై శిబిరం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న విక్రమ్‌దేవ్ విశ్వ విద్యాలయంలో కామర్స్ ప్రొఫెసర్ దేవదత్తా ఇండోరియా నేతృత్వం మంగళవారం ర్యాగింగ్, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా శిబిరం నిర్వహించారు. శిబిరంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసాదం కోసం సేంద్రియ సాగు

కొరాపుట్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథుని మహాప్రసాదానికి జిల్లాలో కొరాపుట్, కొట్పాడ్, జయపురం, బొరిగుమ్మ సమితులలో 80 హెక్టార్లలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 40 మంది రైతులు సేంద్రియ పద్ధతుల్లో ప్రత్యేక ధాన్యం సాగు నిర్వహిస్తున్నారు.

డిమాండ్లు నెరవేర్చాలంటూ మౌన ర్యాలీ

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గంజాం జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం మంగళవారం మౌన ర్యాలీ, ప్రదర్శన నిర్వహించింది. -న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

'నిస్ట్ వర్సిటీ'లో పర్యావరణంపై చైతన్య శిబిరం

శిబిరంలో పాల్గొన్న బ్రహ్మపుర సబుజ వాహిని ప్రతినిధులు, వర్సిటీ అధికారులు, విద్యార్థులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గొళంత్రాలోని 'నిస్ట్ వర్సిటీ'లో మంగళవారం పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, సంరక్షణపై చైతన్య శిబిరం జరిగింది. వర్సిటీ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగిన ఇందులో బ్రహ్మపుర సబుజ వాహిని అధ్యక్షుడు శిబరామ్ పాణిగ్రాహి, ప్రతినిధి ఎం.దిలీప్ కుమార్, స్నేక్ హెల్ప్‌లైన్ ప్రతినిధి స్వాధీన్ కుమార్ సాహు తదితరులు పాల్గొని మాట్లాడారు.

నేడు బాలేశ్వర్ బంద్‌కు బిజద పిలుపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సౌమ్యశ్రీ మృతికి నిరసనగా బిజద బుధవారం(16న) బాలేశ్వర్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఆ పార్టీ నేత దేవీప్రసాద్ మిశ్ర భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌కు ఘొరావ్ చేస్తామన్నారు. ఛాత్ర కాంగ్రెస్ నేతలు మంగళవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ నివాసం వద్ద నిరసనలు తెలిపారు. కోడిగుడ్లు రువ్వారు. పోలీసులు వార్ని అదుపులోకి తీసుకున్నారు. పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్ సాయంత్రం బాలేశ్వర్‌లోని పొలాసియా గ్రామానికి వెళ్లి సౌమ్యశ్రీ తండ్రి బలరాం బిశిని కలిసి పరామర్శించారు.

భంజవిహార్ సందర్శించిన సభాసంఘం

గోపాలపూర్, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కళ్లికోట ఎమ్మెల్యే పూర్ణచంద్ర సెఠి అధ్యక్షతన అయిదుగురు సభ్యులతో కూడిన శాసన సభా సంఘం సోమవారం సాయంత్ర బ్రహ్మపుర విశ్వవిద్యాలయం సందర్శించింది. ఉన్నత విద్యాశాఖకు చెందిన ముగ్గురు అధికారులు ఈ బృందంలో ఉన్నారు. వర్సిటీ ఉపకులపతి(వీసీ) ఆచార్యిణి గీతాంజలిదాస్, ఇతర అధికారులతో విద్యాప్రమాణాలు, ఇబ్బందులపై చర్చించారు.

బిజయకుమార్ రథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: అంధుల ఆశాజ్యోతి, రాష్ట్రంలో అంధ విద్యార్థుల ఉన్నత విద్యకు జీవితాంతం ఉద్యమించిన బ్రహ్మపురకు చెందిన అంధుడు బిజయ కుమార్ రథ్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. మంగళవారం కటక్‌లో రెవెన్షా వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను అందజేసి సత్కరించారు.

ప్లాస్టిక్ సర్జరీపై చైతన్య ర్యాలీ, సమావేశం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెకేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం' సందర్భంగా మంగళవారం చైతన్య ర్యాలీ, సమావేశం జరిగింది. ఉదయం ఎమ్మెకేసీజీ ఆవరణలో ర్యాలీ జరిపిన విభాగం వైద్యులు, ఇతర సిబ్బంది ప్లాస్టిక్ సర్జరీపై ప్రజల్ని చైతన్యపరిచారు. అనంతరం ఆసుపత్రిలో విభాగం సమావేశ మందిరంలో కేక్ కోసి వేడుకలు జరిపారు.

ప్రముఖులకు పౌర సన్మానం



సన్మానం అందుకున్న రాజేంద్ర జెనా, రబినారాయణ బెహర, మనోజ్‌కాంత్ దాస్‌లు. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'నాగరిక మంచ్ బ్రహ్మపుర' ఆధ్వర్యంలో సోమవారం ముగ్గురు ప్రముఖులకు పౌర సన్మానం జరిగింది. నగర శివారున రెవెన్యూ అతిథి భవనం సమావేశ మందిరంలో ఏర్పాటైన దీనికి నిర్వాహక మంచ్ సమన్వయకర్త డాక్టర్ మిహిర్ కుమార్ త్రిపాఠి అధ్యక్షత వహించారు. రాజేంద్ర జెనా, రబినారాయణ బెహర, మనోజ్ కాంత్ దాస్‌లను సన్మానించారు.

డెబ్రిగడ్‌లో అడవి కుక్కల గుర్తింపు

కెమెరాకు చిక్కిన అడవి కుక్క

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: డెబ్రిగడ్ అభయారణ్యంలో అంతరించిపోతున్న జాతికి చెందిన అడవి కుక్కలు దర్శనమిచ్చాయి. అటవీ వర్గాల సమాచారం మేరకు ఓ ఆడ, మగ అటవీ కుక్కలు సంచరిస్తున్న చిత్రాలు ట్రాప్ కెమెరాలకు చిక్కాయి. అడవి కుక్కల కోసం ప్రత్యేక సంరక్షణ చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

ఓంఫెడ్ ఉద్యోగుల ఆందోళన

ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఓంఫెడ్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉద్యోగులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. శాశ్వత ఉపాధి కల్పించాలని, నైపుణ్య స్థాయిలో ఉద్యోగం ఇవ్వాలని దాంతో పాటు పలు డిమాండ్లు చేస్తూ ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేశారు.

(c) eenadu

వ్యాధులపై అవగాహన అవసరం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డా.కేవీఎస్ పద్మావతి సూచించారు. మంగళవారం జియ్యమ్మవలస పీహెచ్‌సీని సందర్శించారు. దస్త్రాలు పరిశీలించి సికిల్ సెల్ ఎనిమీయా, పీఎంజేఏవై కేసుల వివరాలు తెలుసుకున్నారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చూడాలన్నారు.

కలుషితాహారంతో కార్మికులకు అస్వస్థత

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఏపీలోని కాకినాడ సీపోర్టు ప్రాంతంలో ఓ షిప్పింగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురవడంతో ఆదివారం రాత్రి కాకినాడ జీజీహెచ్‌లో చేరారు. ఒడిశాకు చెందిన చెందిన ఆరుగురు, అరకు ప్రాంతం నుంచి వచ్చిన ఎనిమిది ఇక్కడ ఓ కంపెనీలో పనిచేస్తున్న కూలీలుగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం అల్పాహారంతోపాటు మధ్యాహ్నం భోజనం వండుకుని తిన్నారు. వారంతా రాత్రి వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురవడంతో తోటి కార్మికులు, సిబ్బంది జీజీహెచ్‌కు తరలించారు. వెంటనే వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం అందరూ కోలుకున్నారు. కలుషితాహారమే దీనికి కారణమని భావిస్తున్నారు. దీనిపై సర్పవరం పోలీసులు వివరాలు సేకరించారు.

రైతేరాజు

ఆగాకర సాగు.. ఆదాయం బాగు

– న్యూస్‌టుడే, జలుమూరు

ఆగాకర పండించి సారవకోట మండలం కోపిరిగూడ గ్రామానికి చెందిన రైతు బురుజువాడ సోమేశ్వరరావు మంచి ఆదాయం చూస్తున్నారు. ఎకరాన్నర విస్తీర్ణంలో ఈ ఏడాది పంట వేసి సంతృప్తికరమైన దిగుబడులు సాధించారు. ఈ సాగులో పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. మొక్కలు సైతం విక్రయిస్తుండటంతో అదనంగా కొంత ఆదాయం సమకూరుతుందన్నారు. విత్తనం, పందిరి వేయడం, నీటి తడులు అందించడం, ఎరువులు, పురుగు మందులు ఇలా పంట చివరి వరకు రూ.33 వేల వరకు పెట్టుబడి పెడితే.. నాటిన 40 రోజుల నుంచి పంట చేతికి అందుతుందన్నారు. అక్కడ నుంచి మరో రెండు నెలల పాటు పంట చేతికి వస్తుందని వివరించారు. వాతావరణం అనుకూలిస్తే పంట చివరి నాటికి 700 కిలోల ఆగాకర కాయల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.150 ధర పలుకుతుంది. ఈ ధర ప్రకారం.. రూ.1,05,000 పంట వస్తుంది. పెట్టుబడి తీసేయగా రూ. 72,000 ఆదాయం గడించొచ్చని వెల్లడించారు.



కోపిరిగూడ వద్ద పందిరిపై ఆగాకర పంట

సస్యరక్షణ చర్యలు ఇలా

ఆగాకర పంట రైతులకు లాభదాయకమే. సస్యరక్షణ చర్యలు చేపడితే మరింత దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది తీగజాతి పంట మొక్కకు మొక్కకు రెండు నుంచి మూడు అడుగుల దూరం ఉండాలి. వాటికి అనువుగా పందిరి ఏర్పాటు చేయాలి. ఎక్కువగా ఆకు కుళ్లు, వేరు కుళ్లు తెగులు ఆశిస్తుంది. వేరు కుళ్లు తెగులు నివారణకు శాఫ్ - 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి వేరు తడిసేలా పోయాలి. ఆకు కుళ్లు తెగులు నాశనానికి ప్రొపినోఫాస్ - 2 ఎంఎల్, శాఫ్ - 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే బాగుంటుంది. అలాగే పిందె దశలో రసం పీల్చే పురుగు ఆశిస్తుంది వాటి నివారణకు ఇమిడిక్రోప్రిడ్ - 0.3 ఎంఎల్, శాఫ్ - 2 గ్రాములు కలిపి పిచికారీ చేస్తే మంచి దిగుబడులు వస్తాయని ఉద్యాన శాఖ అధికారిని మంగమ్మ తెలిపారు.

పొలం వద్దే కొనుగోలు చేస్తారు

ఆగాకర పంట మూడేళ్లుగా పండిస్తున్నాను. శాశ్వత పందిరి ఏర్పాటు చేసుకున్నాను. కొండపై నాటు ఆగాకర విత్తనాలు తీసుకువచ్చి మొక్కలుగా తయారు చేసి వరుస పద్ధతిలో నాటి వాటిని పందిరిపైకి పాకేలా ఏర్పాట్లు చేస్తాం. 40 రోజుల నుంచి పంట చేతికి అందుతుంది. తనకు ఉన్న 50 సెంట్ల విస్తీర్ణంతో పంట వేశాను. వ్యాపారులు పొలం వద్దకే వచ్చి కొనుగోలు చేస్తుంటారు. సమీపంలోని మార్కెట్‌కు తరలించి విక్రయిస్తుంటాం.

– బురుజువాడ సోమేశ్వరరావు, రైతు (కోపిరిగూడ)

కత్తెర పురుగు ఆశిస్తే.. మొక్కజొన్న ఆకులపై రంధ్రాలు !

–న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

తెగుళ్లు, పురుగు కలుపును నివారించుకుంటే అధిక దిగుబడులు సాధించొచ్చని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ **జి.చిట్టిబాబు** అన్నారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు.

? ప్రశ్న: కొబ్బరి మొక్కలు పెంచుతున్నాం. వాటికి ఏ విధంగా ఎరువులు అందజేయాలో తెలియజేయండి

- కె.తిరుపతి(రెడ్డి కవిటి)

☛ **సమాధానం:** కొబ్బరి మొక్కలకు సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు 1.3 కిలోల యూరియా, 2.0 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 2.0 మ్యూరేట్‌ఆఫ్ పొటాష్‌ను రెండు సమాన భాగాలుగా విభజించి జూన్, జులై, నవంబరు, డిసెంబరు నెలల్లో రెండు సార్లు వేసుకోవాలి.

? : మొక్కజొన్న ఆకులపై రంధ్రాలు కనిపిస్తున్నాయి. నువ్వు పురుగు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.

-పి.తవిటినాయుడు, రణస్థలం

☛ **:** మొక్కజొన్న విత్తిన పది రోజుల నుంచి కత్తెర పురుగు ఆశించి లేత ఆకులపై రంధ్రాలు చేస్తోంది. అలాగే మొవ్వు పూర్తిగా కొరికేయడం వల్ల పంటకు నష్టం కలుగుతుంది. నివారణకు తొలిదశలో వేపనూనె లీటరుకు 5 మి.లీ చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే అధిక దిగుబడి సాధించొచ్చు.

? : వరి నారుమడి తెల్లగా పాలిపోయినట్లుగా కనిపిస్తోంది. నివారణకు చర్యలు తెలపండి.

-కె.లక్ష్మీనారాయణ, గార

☛ **:** వరిలో ఇనుప ధాతు లోపం ఉంటే ఆకులపై తెల్లని చారలు ఏర్పడతాయి. మొక్క ఎదుగుదల మందగిస్తుంది. నివారణకు 5 గ్రాములు అన్నభేదిని, 1 గ్రాము నిమ్మ ఉప్పు ఒక లీటరు నీటికి కలిపి నారుమడుల్లో పిచికారీ చేసుకుంటే నివారించొచ్చు.

ఎండాకు తెగులు ఇలా నివారించాలి

సారవకోట, న్యూస్‌టుడే: మామిడి మొక్కలకు ఎండాకు తెగులు సోకితే ఆకులు పత్రహరితం కోల్పోయి, పెరుగుదలకు అవరోధం కలుగుతుందని మండల ఉద్యానవన శాఖాధికారిణి మంగమ్మ తెలిపారు. ఈ తెగులు సోకిన మొక్కలను గుర్తించి, లీటరు నీటిలో 2 గ్రాముల కార్బండిజం పొడిమందును కలిపి మొక్క మొదళ్లలో వేయాలన్నారు. మొక్కల చుట్టూ పశువుల గెత్తం లేదా వానపాముల గెత్తం వేసి అవసరం మేర నీటి తడులు అందించాలని సూచించారు. గెత్తం లేకపోతే కొద్దిపాటి యూరియా, డీఏపీ ఎరువును మొక్కల మొదళ్లకు కొద్ది దూరంలో వేసి నీటి తడులు అందిస్తే తెగులు నాశనమవుతుందన్నారు.

ఎండాకు తెగులు సోకిన మామిడి మొక్క

చేను ఎండుతోంది.. గుండె మండుతోంది

– న్యూస్‌టుడే, సారవకోట, నరసన్నపేట, పోలాకి, జలుమూరు

వరుణుడు ముఖం చాటేయడంతో వరి చేను ఎండిపోతోంది. తడులు అందించడానికి చెరువుల్లో సైతం నీరు లేక రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. జూన్ నెలలో కురిసిన తేలిక పాటి వర్షాలకు నరసన్నపేట నియోజకవర్గంలో అధిక శాతం మంది వెద రూపంలో సాగు చేపట్టారు. పది రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉంటుందే తప్ప చినుకు రాలడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఎండలు కాస్తుండటంతో పొలాల్లో నీటి తడి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చుక్క నీరులేని గొర్రిబంద సమీపంలోని కోనాకం చెరువు

నియోజకవర్గం వివరాలు

మండలం	వ్యవసాయ భూమి (ఎకరాల్లో)	చెరువులు, వర్షాధారంగా సాగు
సారవకోట	16,275	11,900
నరసన్నపేట	18,272	950
పోలాకి	17,200	1,870
జలుమూరు	20,100	250

వాబ సమీపంలో ఎండుతున్న వరిచేను

ఏం చేయాలో తెలియడం లేదు

10 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. రెండు వారాలుగా వర్షాలు కురవడం లేదు. పొలాల్లోని చేను ఎండిపోతుండటంతో ఏం చేయాలో తెలియడం లేదు. మొదట కురిసిన వానలకు కలుపు నివారణ మందులు పిచికారీ చేశాం. ప్రస్తుతం పంట పసుపు వర్ణంలోకి మారుతోంది.

– గొద్దు మాధవరావు, రైతు, గొర్రిబంద

జాగ్రత్తలు తీసుకోవాలి

మెట్ట భూముల్లో పైరు ఎండిపోతున్న మాట వాస్తవమే. అవకాశం ఉన్న రైతులు తడులు అందించాలి. నారు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. త్వరలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

– వెంకటరావు, చిరంజీవి, ఏవోలు, సారవకోట, పోలాకి

వెంటాడుతున్న గత పాలకుల వైఫల్యాలు

సారవకోట పరిధిలో సగానికి పైగా భూముల్లో చెరువులు, వర్షాధారంగా సాగు చేపడుతున్నారు. 2018లో తెదేపా హయాంలో మండలంలోని 11,700 ఎకరాలను సాగునీరందించాలనే ఆలోచనతో బొంతు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని రూ.180.22 కోట్లు నిధులు మంజూరు చేశారు. మహేంద్రతనయ నది నీటితో సస్యశ్యామలం చేయాలని నిర్ణయించారు. పనులు పూర్తిచేయడానికి రెండేళ్ల కాలపరిమితిని అప్పటి పాలకులు విధించారు. సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయి. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం దీని గురించి పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి అధికారంలోకి రావడంతో నిర్మాణం ఊపందుకుంది. అయినా ఈ ఖరీఫ్‌కు నీరందే అవకాశం లేదు. నరసన్నపేట మండలంలో జమ్ము, తామరపల్లి, పోతయ్యవలస, గొట్టిపల్లి పంచాయతీల్లోని మెట్ట భూములు వరుణిడి కరుణ కోసం ఎదురు చూస్తున్నాయి. జలుమూరు, పోలాకి మండలాల్లో అధిక శాతం భూములకు వంశధార ఎడమ కాలువ నీరందుతుంది.

ఆటల్లేవ్.. ఆడుకోవడాల్లేవ్!

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, పొందూరు, ఆమదాలవలస గ్రామీణం

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాలు ఏర్పాటుచేశారు. కొన్ని స్కూళ్లలో అందుకు తగ్గ వసతులు లేక విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. వ్యాయామ ఉపాధ్యాయులున్నా ఆశించిన ఫలితాలు కనబడటం లేదు. ఆట స్థలాలు అభివృద్ధి చెందితే గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

● క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు
● ప్రభుత్వ పాఠశాలల్లో కానరాని మైదానాల అభివృద్ధి

అభివృద్ధికి నోచుకోని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం

నియోజకవర్గంలో క్రీడామైదానాల పరిస్థితి

మండలం	జడ్పీహెచ్ఎస్	ఆటస్థలాలు	
		ఉన్నవి	లేనవి
సరుబుజ్జిలి	07	04	03
ఆమదాలవలస	07	07	00
పొందూరు	08	03	05
బూర్జ	08	06	02

నిబంధనలు ఇలా..

విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలు ఆడుకోవడానికి విధిగా ఆట స్థలాలు ఉండాలి. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రాథమిక పాఠశాలలకు 1.5 ఎకరాలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు 2 ఎకరాలు, జడ్పీహెచ్ఎస్‌లకు 4 ఎకరాల విస్తీర్ణంలో ఆట స్థలం ఉండాలి. ప్రస్తుతం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు పూర్తి స్థాయిలో క్రీడా మైదానాలు కరవయ్యాయి.

ఇదీ పరిస్థితి.. ● నియోజకవర్గంలో 30 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు ఉండగా వీటిలో 24 స్కూళ్ల క్రీడా మైదానాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. మరి కొన్నిచోట్ల ఆట స్థలాలే లేవు. గోనెపాడు, చిన్న కాకితాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు క్రీడా మైదానాలు లేక అవస్థలు పడుతుండగా, కొత్తకోట, సరుబుజ్జిలిలో ఆట స్థలాలు ఉన్నా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం నిర్వహించే మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడానికి విద్యార్థులకు ఆసక్తి ఉన్నా పాఠశాల స్థాయిలో శిక్షణ లేకపోవడంతో మిన్నకుంటున్నారు.

చర్యలు తీసుకుంటాం.. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల క్రీడా మైదానాల అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తున్నాం. ఇప్పటికే విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జిల్లా అధికారులకు తెలియజేశాం. ఉపాధి నిధులతో ఆటస్థలాలు అభివృద్ధి చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

– డి.బాలరాజు, రాజేంద్రప్రసాద్, శ్రీరాములు, శ్యామసుందరరావు నియోజకవర్గ ఎంఈవోలు

న్యూస్‌టుడే పరిశీలన

దయచేసి వినండి.. సౌకర్యాలు కల్పించడం లేదండి..!

● రైలు నిలయాల్లో సమస్యల తిష్ఠ ● తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

–న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, ఆమదాలవలస

రైలు నిలయాలకు వెళ్లే ప్రయాణికులు వసతుల లేమితో అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఏ రైల్వేస్టేషన్ చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. ఆదాయం ఆశించినంత వస్తున్నా... సౌకర్యాల కల్పనకు రైల్వేశాఖ ముందడుగు వేయడం లేదు. ఇచ్ఛాపురం, సోంపేట (కంచిలి), పలాస, నౌపడా, తిలారు, ఆమదాలవలస(శ్రీకాకుళం), పొందూరు వంటి ప్రధాన రైలు నిలయాలతో పాటు జాడుపూడి, బారువ, మందస, సుమ్మాదేవి, పూండి, దండుగోపాలపురం, కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం, ఉర్లాం, దూసి, బాతువలాంటి చిన్న స్టేషన్లు సమస్యలకు నిలయాలుగా కనిపిస్తున్నాయి.

ఎండకు ఎండాలి.. వానకు తడవాలి

☛ **ఆమదాలవలస**
★ **3,800**
● **రూ.3.5 లక్షలు**

శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయం(ఆమదాలవలస) జిల్లాకే తలమానికం. 1, 3, 4 ప్లాట్‌ఫాంపై మరుగుదొడ్డి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పైకప్పులు లేకపోవడంతో ఎండ, వానకు బాధలు పడుతూ రైళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. టికెట్ కౌంటర్ దూరంగా ఉండటంతో వెళ్లాలంటే ఆయాసం తప్పడం లేదు.

పనులు నత్తనడకన

☛ **పలాస**
★ **3 వేలు**
● **రూ.3.12 లక్షలు**

తూర్పుతీర రైల్వే పరిధిలోని ఒడిశాలో ఖుర్ధారోడ్డు డివిజన్‌లో ఆఖరిగా పలాస రైల్వేస్టేషన్ ఉంది. అమృత్ పథకంలో అభివృద్ధికి నిధులు కేటాయించగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. లిఫ్ట్ ఏర్పాటుకు గోతులు తవ్వి వదిలేయడంతో ప్రయాణికులు అందులో పడి గాయాలపాలవుతున్నారు. గుర్తింపు కలిగిన స్టేషన్ అయినప్పటికీ 14 రైళ్ల నిలిపివేతకు అనుమతి ఇవ్వలేదు. పలు రైళ్లను రద్దు చేయడంతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. కొత్తగా ఏర్పాటు చేసిన సౌత్‌ఈస్ట్‌కోస్ట్ డివిజన్‌లో విలీనం చేస్తే అభివృద్ధి జరుగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పలాసతోపాటు పూండి, మందస స్టేషన్ల రైలు నిలయాల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపివేసేందుకు రైల్వేశాఖకు ఎమ్మెల్యే గౌతు శిరీష పలుమార్లు వినతి పత్రాలు అందించారు.

పలాస రైలు నిలయంలో 2వ ప్లాట్‌ఫాంపై ప్రమాదకరంగా ఉన్న గోతులు

సంక్రాంతి, దీపావళి, దసరా వేళల్లో రెట్టింపు ఆదాయం వస్తుంది.

☛ **రైలు నిలయం : సోంపేట**
★ **రోజువారీ ప్రయాణికులు: 2 వేల మంది**
● **ఆదాయం: రూ. 1.50 లక్షలు**

పట్టాలు దాటి.. ప్రమాదకరంగా

సోంపేటలోని కాలిబాట వంతెన శిథిలావస్థకు చేరడంతో రైలు పట్టాలు దాటి ప్రయాణికులు ప్రమాదకరంగా ప్లాట్‌ఫాంపైకి చేరుకుంటున్నారు. కొత్తగా వంతెన నిర్మించి, లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఫలక్‌నుమా, పూరీ అహ్మదాబాద్ వంటి రైళ్లు ఆపాలని కోరుతున్నారు.

ఒడిశాకు వెళ్లాల్సిందే

☛ **ఇచ్ఛాపురం**
★ **2 వేలు**
● **రూ.3.12 లక్షలు**

ఇచ్ఛాపురంలో ప్రయాణికులు వేచి ఉండేందుకు ప్లాట్‌ఫాంపై పైకప్పులు లేవు. కొన్ని చోట్ల ఒకటీ అరా ఉన్నా.. అవి శిథిలమై వర్షం పడితే కారిపోయి నీరు ప్రయాణికులపై పడుతోంది. ప్యాసింజర్లు, కోణార్క్, ఫలక్‌నుమా, విశాఖ, తిరుపతి వంటి రైళ్ల హాల్ట్ తప్ప ఇతర సూపర్ ఫాస్ట్‌లు ఆపకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు పలాస లేదంటే ఒడిశాలోని బ్రహ్మపుర వెళ్లిపోతున్నారు. విశ్రాంతి భవనాలు, కూర్చునేందుకు కుర్చీలు లేవు. ముఖద్వారం వద్ద తలుపులు లేకపోవడంతో పశువులు లోపలకు వచ్చేస్తున్నాయి. ఉదయం 6 గంటలకు ఇచ్ఛాపురం- విశాఖపట్నం రైలు అందుబాటులోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సాగుపై అవగాహన

కవిటి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: వరి నారుమడిలో సూక్ష్మదాతు నివారించినప్పుడే నారు వేగంగా ఎదుగుతుందని సోంపేట ఏడీఏ భవానీ శంకర్ అన్నారు. మంగళవారం మాణిక్యపురం, బల్లిపుట్టుగ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి నారు మడులను పరిశీలించిన ఆయన సూక్ష్మధాతు నివారణకు ఫార్ములా 4- 5 గ్రాముల లిటు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో పి.శ్రీదేవీ, ఏఈవో కళ్యాణ్, ఎంఐఏవో శరణ్య, ఎంపీఈవో లలిత, జగదీష్ పాల్గొన్నారు. ★ సేంద్రియ ఎరువు వినియోగంలో బుషాభద్ర రైతులు ఆదర్శంగా నిలవడం మంచి పరిణామమని వ్యవసాయాధికారులు అభినందించారు. గ్రామంలో 80 ఎకరాల వరిసాగు చేయనుండగా 60 ఎకరాల్లో పచ్చిరొట్ట సాగు చేస్తున్నారన్నారు. వరినాట్లు వేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, హరీష్ సూచనలిచ్చారు.

బల్లిపుట్టుగలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ భవానీ శంకర్

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

వజ్రపుకొత్తూరు మండలంలోని ఒంకులూరులో ఆదిబలిజ సంఘం పర్యవేక్షణలో మంగళవారం రహదారుల పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఉద్దానం హెల్పింగ్ హాండ్స్ సభ్యురాలు రీతా ఈ మొక్కలను వితరణ చేశారు. మొక్కల సంరక్షణను అందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. సంఘం అధ్యక్షుడు ధనంజయ్, ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

2 కిలోల గంజాయితో ఒకరి అరెస్టు

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం ఘాటిగూడకు చెందిన బిటున్‌హాసన్‌ను రెండు కిలోల గంజాయితో అరెస్టు చేసినట్లు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు. బిటున్‌హాసన్ కేరళలో పనిచేస్తున్న సమయంలో సుబ్రత్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ నేపథ్యంలో ఒడిశాకు చెందిన అంబాజిహోలా నుంచి గంజాయి కిలో రూ.3 వేలకు కొనుగోలు చేసి సుబ్రత్‌కు రూ.10 వేలకు అమ్మేందుకు తీసుకెళ్తుండగా పట్టుపడ్డాడని డీఎస్పీ తెలిపారు. గంజాయి స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచామని తెలిపారు.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: ఇంట్లో ఉరి వేసుకొని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన కపింద్రశ్యామల్ కుటుంబం తుర్కయంజాల్ పురపాలిక పరిధి ఉమర్‌ఖాన్‌గూడలో నివాసం ఉంటోంది. ఆయన కుమార్తె ప్రియదర్శిని (18) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. మంగళవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ప్రియదర్శిని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఇంట్లో పరిశీలించగా.. ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. పోలీసులకు సమాచారం అందించారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు.. మృతదేహాన్ని ఉస్మానియాకి తరలించారు. ప్రస్తుతం తాను చదువుతున్న కళాశాల నచ్చలేదని, మరో కళాశాలలో తనను చేర్చాలని ప్రియదర్శిని.. తల్లిదండ్రులను కోరినట్లు సమాచారం. మరో కళాశాలకు మార్చకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మీరే పెంచుకోండి.. ఆదాయం పంచుకోండి..!

● ఉద్యాన తోటల పెంపకానికి ప్రభుత్వం శ్రీకారం
● మహిళా సంఘాలకు సంరక్షణ బాధ్యతలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో కార్మికులు, మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది. వీరంతా స్థిరమైన ఆదాయం అందుకోవడమే లక్ష్యంగా సమాలోచనలు చేసింది. కార్మికులకు ఇంతవరకు చెరువుల్లో మట్టి, కాలువల్లో పూడిక, నీటికుంటలు ఇతర పనులు అప్పగించేది. ఈ జాబితాలో ఉద్యానతోటల పెంపకాన్ని చేర్చింది.

కొంగరాంలో చెరువు గట్టుపై కొబ్బరి మొక్కలు నాటుతున్న వేతనదారులు

2,500 ఎకరాలు లక్ష్యం: ఉద్యానతోటల పెంపకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,500 ఎకరాల్లో మొక్కలు పెంచాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 1450 ఎకరాల్లో కొబ్బరి తోటలు పెంచేందుకు నిర్ణయించారు. చెరువులు, జలాశయాల గట్లతోపాటు పంచాయతీల పరిధిలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటుతున్నారు. ఈ నెల 10న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొంటున్నారు. ఎకరాకు 60 మొక్కలు చొప్పున నాటుతున్నారు.

ధర సర్కారు నిర్ణయమే

మొక్కలు నాటేంత వరకు చేసే పనుల్లో ఉపాధి కూలీలను భాగస్వాములను చేయనున్న అధికారులు.. వాటి సంరక్షణ బాధ్యతను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించనున్నారు. అవి పెరిగి దిగుబడి రాగానే వాటిపై వచ్చే ఆదాయాన్ని సభ్యులందరూ పంచుకునేలా ప్రణాళిక రూపొందించారు. మొక్కలను ప్రభుత్వం నిర్వహిస్తున్న నర్సరీల నుంచి తెప్పించి నాటేందుకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు నిర్ణయించారు. ఒక్కో మొక్క కొనుగోలు ధర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ఒక వేళ లబ్ధిదారులే మొక్కలు కొనేందుకు ముందుకొస్తే ప్రభుత్వం ధర చెల్లిస్తుంది. 'ఉద్యాన తోటల పెంపకం వల్ల కొన్నేళ్ల తరువాత ఆదాయం వచ్చి ఆర్థిక బలోపేతానికి ఉపయోగపడుతుంది. జిల్లా వ్యాప్తంగా 85 వేలకు పైగా కొబ్బరి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నాం' అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ బి.సుధాకరరావు తెలిపారు.

లక్ష్యం ఇలా.. / **ఎంత ఇస్తారంటే..**

నియోజకవర్గం	విస్తీర్ణం (ఎకరాల్లో..)	మొక్క	ఒక్కోదాని ధర (రూ. లలో)
ఎచ్చెర్ల	446	కొబ్బరి	90
ఆమదాలవలస	233	(పోలి బ్యాగులో)	
ఇచ్ఛాపురం	271	కొబ్బరి సీడిలింగ్	60
నరసన్నపేట	300	జీడిమామిడి	40
పలాస	283	మామిడి	40
పాతపట్నం	579	మునగ	08
శ్రీకాకుళం	125	చింత	55
టెక్కలి	263	సీతాఫలం	40
మొత్తం	2500	పనస	08



(c) eenadu

మీటర్లు గిర్రు గిర్రు

* వేసవిని తలపించేలా ఎండలు
* పెరిగిన విద్యుత్తు వినియోగం

నరసరావుపేట, న్యూస్‌టుడే

నైరుతి రుతు పవనాలు పలకరించి.. అనంతరం మందగించడంతో వాతావరణం చల్లబడలేదు. వర్షాలు కురవాల్సిన సమయంలో వేసవిని తలపించే వాతావరణం కనిపిస్తోంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు ఈదురుగాలులు.. ఉక్కపోతతో విద్యుత్తు వినియోగం పెరిగింది. ఓవర్ లోడ్‌తో సరఫరా బ్రేక్‌డౌన్ అవుతోంది. నియంత్రికలు మరమ్మతులకు గురవుతూ తరచూ అనధికార కోతలు విధించాల్సి వస్తోంది. వేసవి తరహాలో జిల్లాలో ప్రస్తుతం విద్యుత్తు వినియోగం ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

విద్యుత్తు వినియోగం గత నెలతో పోల్చుకుంటే ఈ నెలలో భారీగా తగ్గాల్సి ఉండగా.. ఊహించని విధంగా పెరిగింది. రోజుకు సగటున 1.110 మిలియన్ యూనిట్ల వినియోగం పెరిగింది. వర్షాలు కురిసే వరకు ఇదే పరిస్థితి ఉంటుందని ఆ శాఖాధికారులు చెబుతున్నారు.

జిల్లాలో వినియోగం (మిలియన్ యూనిట్లలో)

తేదీ	జూన్	జులై	పెరుగుదల
10	5.892	6.506	0.614
11	5.689	6.820	1.131
12	5.340	6.690	1.350
13	5.190	6.196	1.006
14	5.051	6.271	1.220

మళ్లీ విద్యుత్తు పొదుపు మాట

వివిధ రకాల ఛార్జీలతో బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని విద్యుత్తు శాఖ నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌లలో వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారు. విద్యుత్తు వినియోగం పెరిగితే బిల్లులు భారమయ్యే అవకాశముంది. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ పొదుపుమాట వినిపిస్తోంది. విద్యుత్తు పొదుపుగా వాడుకోవాలని లేదంటే బిల్లుల మోత తప్పదని అధికారులు చెబుతున్నారు. పీఎం సూర్యఘర్ కింద సౌర పలకలు ఏర్పాటు చేసుకున్న ఇళ్లలో విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉన్నా బిల్లులు తక్కువగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు సౌర పలకల ఏర్పాటుకు విద్యుత్తు శాఖ అధికారులను సంప్రదిస్తున్నారు.

మలాథియాన్ మందు పిచికారీకి చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

బొల్లాపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో మూలకు చేరిన మలాథియాన్ మందును పిచికారీ చేయాలని ఎంపీడీవో సీతారామయ్య ఆదేశించారు.

గ్రామాలకు తరలిస్తున్న మలాథియాన్ బస్తాలు

'మూలకు చేరిన మలాథియాన్' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మందు బస్తాలను ప్రత్యేక వాహనాల్లో గ్రామాలకు తరలించారు. వెంటనే ఇళ్లలో పిచికారీ చేయిస్తామని ఎంపీడీవో తెలిపారు.

లెక్క తప్పింది

పౌర సేవల నగదు జమ చేయని సిబ్బంది

గ్రామ, వార్డు సచివాలయాలు వచ్చిన తరువాత వివిధ పౌర సేవలకు ప్రభుత్వం నిర్దేశిత రుసుం వసూలు చేస్తోంది. కొన్నాళ్లుగా విద్యుత్తు బిల్లులు చెల్లించే అవకాశాన్ని కూడా కల్పించింది. సేవలు పొందే క్రమంలో ప్రజలు చెల్లించిన నగదును ఒకటి, రెండ్రోజుల్లోనే ఉద్యోగులు ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. చాలామంది ఉద్యోగులు 2022 నుంచి ఆ నగదు జమ చేయలేదు. తమ సొంతానికి వాడుకుని ఉంటారని తెలుస్తోంది. ఆన్‌లైన్ ద్వారా అందించిన పౌర సేవలకు సంబంధించి ఫీజుల రూపంలో జమ కావాల్సిన నగదు లెక్కల్ని కూటమి ప్రభుత్వం తీసింది. సరైన పర్యవేక్షణ లేక లెక్క తప్పినట్లు గుర్తించింది. ఉద్యోగుల నుంచి నగదు వెనక్కి తీసుకుని వెంటనే జమ చేయాలని అధికారులను ఆదేశించింది.

ప్రభుత్వానికి జమ కావాల్సిన ఈ-సర్వీసు నగదు (రూపాయల్లో)..

జిల్లా	2022	2023	2024	2025	మొత్తం
పల్నాడు	1,74,676	97,125	64,962	25,46,593	28,83,356
బాపట్ల	67,523	46,371	77,766	46,97,773	48,89,163

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలోని 416 గ్రామ, 122 వార్డు సచివాలయాల ద్వారా 500కి పైబడి సేవలు అందిస్తున్నారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాల్ని ఏపీ సేవా పోర్టల్ ద్వారా జారీ చేస్తున్నారు. వివిధ రకాల సేవలకు ప్రజల నుంచి రుసుం వసూలు చేసినా చాలామంది ఉద్యోగులు ఆ నగదును ప్రభుత్వ ఖాతాలో జమ చేయలేదు. గత నాలుగేళ్లలో ఆన్‌లైన్‌లో అందించిన సేవలకు ప్రజల నుంచి వసూలు చేసిన రుసుం సరిగ్గా ప్రభుత్వ ఖజానాకు జమైందా? లేదా అని పరిశీలిస్తే ఎన్నో లోపాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విద్యా డేటా ప్రాసెసింగ్ కార్యదర్శుల నుంచి ఈ-సర్వీసు నగదు తీసుకుని వెంటనే ప్రభుత్వ ఖజానాకు జమయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు ఉన్నతాధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించారు.

సచివాలయంలో సేవలందిస్తున్న ఉద్యోగులు

వెంటనే జమ చేయాలని ఆదేశాలు.. పల్నాడు జిల్లాలో రూ.28.83 లక్షలు, బాపట్ల జిల్లాలో రూ.48.89 లక్షల పౌర సేవల రుసుం నగదు ఉద్యోగుల నుంచి ప్రభుత్వ ఖజానాకు అందాల్సి ఉంది. నగదు తిరిగి చెల్లింపులో (చలానా జనరేషన్) సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం సూచించింది. 2.0- ఏపీ సేవా పోర్టల్ పెండింగ్ నగదును(ఈ-సర్వీసు) వెంటనే జమ చేసేలా పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు పురపాలక, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు.

వైభవం.. కార్మెల్ మాత ఉత్సవం

వాక్యోపదేశం చేస్తున్న బిషప్ భాగ్యయ్య, బాలయేసు, మేరీమాత ప్రతిమల ఊరేగింపు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: లోక రక్షణకు మరియు మాత క్రీస్తుకు జన్మనిచ్చిందని గుంటూరు మేత్రాసన పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగ్యయ్య తెలిపారు. ఫిరంగిపురం కార్మెల్ మాత ఉత్సవాలు విచారణ గురువులు పాతిమా మర్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాలయేసు కెథెడ్రల్ దేవాలయం నుంచి దివ్య సత్ప్రసాదం తీసుకుని ఊరేగింపుగా కార్మెల్ కొండ వద్దకు వెళ్లారు. అక్కడ దివ్య బలిపూజ, అఖండ జపమాల జరిగింది. ముఖ్య అతిథి భాగ్యయ్య మాట్లాడుతూ కార్మెల్ మాత ఆలయ ఘన చరిత్రను వివరించారు. నంద్యాల జిల్లా బనగానపల్లి గ్రామానికి చెందిన బూశ్యా రాజారత్నం బాల రాజమ్మ ఉభయదాతలుగా వ్యవహరించారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నదానం జరిగింది. విశ్వాసులు మెట్ల మార్గం ద్వారా కొండపైకి వెళ్లి మాతను దర్శించుకున్నారు. కొబ్బరి కాయలు కొట్టి కానుకలు చెల్లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కృష్ణా బేసిన్లో వరద తగ్గుముఖం

విజయపురిసౌత్: కృష్ణా ఎగువ బేసిన్లో వరద తగ్గుముఖం పట్టింది. సాగర్ జలాశయానికి నీటి ప్రవాహం తగ్గింది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 64,789 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి 56,562 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం సాయంత్రం 6 గంటలకు 557.00 అడుగులకు పెరిగింది. ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1650 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి

బాపట్ల, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మధుకర్ గుప్తా అన్నారు. జడ్పీ, మండల పరిషత్తు, పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై బాపట్ల జిల్లా అధికారులతో మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలన్నారు. పంచాయతీరాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. డీలిమిటేషన్, రిజర్వేషన్ల అమలును పరిశీలించాలని, ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. రాజకీయంగా ప్రభావితం చేసే అంశాలను ముందస్తుగా గుర్తించాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు

మాట్లాడుతున్న మధుకర్ గుప్తా, పక్కన నీలం సాహ్ని

చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా సమర్థంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 459 పంచాయతీలు ఉన్నాయని, 426 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, మిగిలిన వాటికి కోర్టు కేసుల నేపథ్యంలో నిలిచిపోయాయన్నారు. మొత్తం 4,306 వార్డులు ఉండగా.. గత ఎన్నికల్లో గెలుపొందిన వారి అధికారాలు 2026 ఏప్రిల్ ఒకటితో ముగుస్తాయని తెలిపారు. జిల్లా పరిషత్తు స్థానాలు గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోనే ఉన్నాయన్నారు. గుంటూరు జిల్లా పరిధిలో 862 ఎంపీటీసీ, 57 జడ్పీటీసీ స్థానాలు, ప్రకాశం జిల్లా పరిధిలో 792 ఎంపీటీసీ, 57 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని తెలిపారు. డీలిమిటేషన్ ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. డీపీవో ప్రభాకరరావు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో గ్లోరియా, పురపాలక కమిషనర్లు పాల్గొన్నారు.

బావి ఒకటి.. మోటార్లు 15



శావల్యాపురం మండలం వేల్పూరు ఎస్సీ కాలనీలో మినీ తాగునీటి పథకం మూలకు చేరడంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు కాలనీలోని బావికి 15 విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటిని తోడి వినియోగించుకుంటున్నారు. కాలనీలో సరిపడా చేతిపంపులు లేకపోవడంతో తాగునీటి సమస్య పరిష్కారం కావడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వేల్పూరు (శావల్యాపురం)

పండ్ల తోటలతో దీర్ఘకాలిక లాభాలు

ఈనాడు మీతోడు

ఫోన్ ఇన్‌లో జిల్లా ఉద్యాన శాఖాధికారి వెంకట్రావు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం: పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోందని.. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే దీర్ఘకాలిక లాభాలుంటాయని జిల్లా ఉద్యాన శాఖాధికారి వెంకట్రావు అన్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, మండల కేంద్రాల్లో ఉద్యాన శాఖాధికారుల వద్ద దరఖాస్తులు ఉంటాయన్నారు. మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉద్యాన పంటలపై రైతుల సందేహాలను ఉద్యాన శాఖాధికారి నివృత్తి చేశారు. కొత్తగా పండ్ల తోటలు వేయాలనుకునేవారు మట్టి, నీటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ప్రశ్న: దొండ పందిరి వేసుకుంటున్నాం. అంతర పంటగా అల్లం వేసుకోవచ్చా? **- ఉపేంద్రరావు, కోటప్పకొండ**

డీహెచ్‌వో: నిరభ్యంతరంగా వేసుకోవచ్చు. అల్లం పంటకు పాక్షిక ఎండ సరిపోతుంది. దొండ ఉన్నా అల్లం పంటకు నష్టం రాదు. పందుల బెడదకు మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలి.

? : మొన్నటివరకు నర్సరీలో మిర్చి నారు సాగు చేశా. ఈసారి పూల మొక్కలు సాగు చేసుకోవాలని ఉంది.. సబ్సిడీ వర్తిస్తుందా? **- కోటేశ్వరి, క్రోసూరు**

✔ : తీగలు, పందిరి ద్వారా పూల మొక్కలు సాగు చేసుకుంటే సబ్సిడీ వర్తిస్తుంది. ప్రభుత్వం హెక్టారుకు రూ.1,87,500 రాయితీ కల్పిస్తుంది.

? : రెండెకరాల్లో దానిమ్మ తోట సాగు చేస్తున్నా. ప్రస్తుతం కాపు దశకు వచ్చింది. ఈ సమయంలో చిలకల బెడద ఎక్కువైంది? ఏం చేయాలి? **- రాజా, కరాలపాడు**

✔ : చిలకల బెడద నుంచి బయటపడాలంటే తోట కవరయ్యేలా నెట్ వేసుకోవాలి. అలాగే కాయలకు కవర్లు, సంచులు కట్టుకోవాలి. యాంటీబాడీ నెట్ దొరుకుతుంది. దీన్ని రాయితీపై ప్రభుత్వం ఇస్తుంది.

? : కౌలు రైతులు పండ్ల తోటలకు సంబంధించి సబ్సిడీలు ఎలా పొందాలి? **- రాము పెదకూరపాడు**

✔ : కేంద్రం కొత్తగా నిబంధనలు మార్చింది. కౌలు అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దాన్ని దరఖాస్తులో పొందుపరచాలి. అప్పుడే కౌలురైతులకు రాయితీ వస్తుంది.

? : సబ్సిడీపై జింక్, పైపులు, ఇతర యంత్రాలు ఇస్తున్నారా? **- దుర్గారావు, శావల్యాపురం, కోటిరెడ్డి, వితంరాజుపల్లి**

✔ : మినీ ట్రాక్టర్‌కు సబ్సిడీ ఉంది. పవర్ ట్రిల్లర్, ఆయిల్ ఇంజిన్‌కు రాయితీ లేదు.

? : 2019లో దొండపందిరి వేశా. ఇంతవరకు రాయితీ డబ్బులు జమ కాలేదు. **- నాగిరెడ్డి, చిరుమామిళ్ల**

✔ : అప్పుడు దరఖాస్తు చేసిన కాగితాలతో మరోసారి సిబ్బందిని సంప్రదించండి. వచ్చేలా చూస్తాం.

? : అవకాడో సాగు చేయాలనుకుంటున్నాం. రాయితీ వివరాలు చెప్పగలరు. **- రామారావు, మాదినపాడు**

✔ : రెండు సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.50 వేల రాయితీ వస్తుంది. నిరభ్యంతరంగా సాగు చేసుకోవచ్చు. మంచి లాభాలొస్తాయి.

? : ఆయిల్‌పామ్ సాగు చేయాలని ఉంది? ఎవరిని సంప్రదించాలి? **- నాగేశ్వరరావు, గురజాల, సయ్యద్ మియా, దైద, కోటేశ్వరరావు, దమ్మాలపాడు**

✔ : జిల్లాలో ఎంపిక చేసిన మండలాల్లో మాత్రమే ఆయిల్‌పామ్ మొక్కలు సరఫరా చేస్తున్నాం. కంపెనీల ద్వారా రైతులు సాగు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. నీటి వసతి ఉండాలి. సాగు ప్రాంతాలను పెంచినప్పుడు మీకు తెలియజేస్తాం.

? : మా మండలంలో కొత్తగా బొప్పాయి సాగు పెరిగింది. సాగులో మెలకువలు తెలిసేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. **- వెంకటేశ్వర్లు, నాదెండ్ల**

✔ : బొప్పాయి సాగు వైపు మళ్లడం శుభపరిణామం. తప్పకుండా మా సిబ్బందితో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాం.

? : మిర్చి సాగు చేయాలనుకుంటున్నాం. మేలైన రకాలు ఎక్కడ దొరుకుతాయి? **- రామకృష్ణ నూజండ్ల, సుభాని, కాశయ్య పెదగార్లపాడు.**

✔ : లాం ఫాం వారి మిర్చి విత్తనాలు ఎల్‌సీఏ 643, 334, 680, 684 వాడొచ్చు.



రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనుల తనిఖీ

వినుకొండ, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: వినుకొండ, నరసరావుపేట రైల్వేస్టేషన్లలో ఆధునికీకరణ పనులను గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్ణసేన్ మంగళవారం తనిఖీ చేశారు. వినుకొండలో ప్లాట్‌ఫాంపై ఏర్పాటు చేయనున్న టైల్స్ చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. నీడ కోసం ఏర్పాటు చేస్తున్న షెడ్ల పైకప్పును పరిశీలించి.. నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. నడక వంతెనకు ఇరువైపులా త్వరితగతిన లిఫ్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేషన్ బయట ప్రాంగణం సుందరీకరణకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట డివిజనల్ రైల్వే అధికారులు ఉన్నారు. నరసరావుపేట స్టేషన్‌లో అమృత్ భారత్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

పరిశీలిస్తున్న డీఆర్ఎం సుధేష్ణసేన్, అధికారులు

నాయకత్వ లక్షణాలతో వ్యవస్థలో మార్పు

గుంటూరు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు నాయకత్వ లక్షణాలు పెంచుకోవడం ద్వారా వ్యవస్థలో మార్పు తీసుకురావచ్చని జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో మహిళా జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు 'మార్పు ద్వారా విజేతలు- సాధికారతతో స్వపరిపాలన సాధ్యం' అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జ్యోతి వెలిగించి క్రిస్టినా ప్రారంభించి మాట్లాడారు. జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, డీపీవో నాగసాయికుమార్, బాపట్ల ఈటీసీ సీనియర్ ఫ్యాకల్టీ కె.లలిత, రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

పంట కుంట.. తీర్చింది చింత

- మేలో కురిసిన వర్షాలతో జలకళ
- అన్నదాతలకు ఆసరా

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

మాచర్ల మండలం కంభంపాడులో నీటి కుంట పక్కనే పత్తి చేను

వేసవిలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించుకున్న పంట కుంటలు ప్రస్తుతం అన్నదాతలను ఆదుకుంటున్నాయి. జులై రెండో వారం ముగిసినా వరుణుడు పలకరించక పోవడంతో చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ, పంటకుంటలు నిర్మించుకున్న వారు మాత్రం ఉపశమనం పొందారు. మే నెలలో కురిసిన వర్షాలకు కుంటలు నిండాయి. ఆ నీటితో ప్రస్తుతం సాగు చేసిన పంటలను కాపాడుకుంటున్నారు.

మెట్ట ప్రాంత రైతులకు వరం.. జిల్లాలోని 529 పంచాయతీల్లో పంట కుంటలు తవ్వాలని డ్వామా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక్కో పంచాయతీ పరిధిలో అయిదు కుంటలకు ప్రణాళికలు రూపొందించారు. అలా ముందుకొచ్చిన రైతులకు సంబంధించి నిర్మాణాలు చేపట్టారు. మెట్ట ప్రాంతంలో ప్రధానంగా వాణిజ్య పంటలు సాగుచేసే వారికి వీటితో ప్రయోజనం చేకూరింది. పొలం విస్తీర్ణాన్ని బట్టి రూ.60 వేల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు చేశారు. వంద శాతం ఉపాధి నిధులతో పనులు చేస్తారు. వీటికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుంది.

ఈ ఆర్థిక సంవత్సరం ఇలా..

మొత్తం మంజూరైనవి:	4,613
జూన్‌లోపు పూర్తి చేయాల్సినవి:	2,424
నిర్మాణం పూర్తయినవి:	1132
తుది దశలో ఉన్నవి:	123

జిల్లాలో పంట కుంటల నిర్మాణ పనులను మార్చిలో ప్రారంభించారు. రైతులు ముందుకొచ్చిన చోట ఉపాధి కూలీలతో పూర్తి చేశారు. అలా పూర్తయిన వాటిల్లో మే నెలలో కురిసిన వానలకు నిండి జలకళను సంతరించుకున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యాక వేసిన పత్తి మొక్కలకు వానలు పడకపోయినా, ఈ పంట కుంటల్లో నీటిని ఉపయోగించుకుంటూ కాపాడుకుంటున్నారు. అలాగే పండ్ల తోటల నీటి అవసరాలు తీరుస్తున్నాయి. మాచర్ల, గురజాల, నూజండ్ల, యడ్లపాడు, నరసరావుపేట, చిలకలూరిపేట మండలాల్లో ఎక్కువమంది రైతులు పంటకుంటల్ని నిర్మించుకుని ప్రస్తుతం నీటి ఎద్దడి నుంచి గట్టెక్కుతున్నారు.

❖ 'అయిదు ఎకరాల్లో పత్తి వేశా. వానలు పడితేనే మొక్కలు బతికేది. అదృష్టవశాత్తూ పంట కుంటలో నీరు ఉండటంతో చేను పచ్చగా ఉంది' అని మాచర్లకు చెందిన రామిరెడ్డి తెలిపారు. ఇరవై ఎకరాల్లో జామ, సపోట, దానిమ్మ తోటలు సాగు చేస్తున్నా. పంటకుంటల్లోని నీటితో తోటల్ని కాపాడుకుంటున్నా' అని యడ్లపాడు మండలం కొత్తపాలెం రైతు శ్రీనివాసరావు వివరించారు.

అవసరానికి ఆదుకుంటాయి.. 'చాలామంది రైతులు పంట కుంటల నిర్మాణానికి ఇష్టపడటం లేదు. పంటల సాగుకు వర్షాలు, కాలువల నీటిపై ఆధారపడుతున్నారు. ఒకసారి నిర్మించుకుంటే జీవితాంతం ఉపయోగపడతాయి. అవసరానికి ఆదుకుంటాయి. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వమే నిర్మించి ఇస్తుంది' అని డ్వామా పీడీ సిద్ధాలింగమూర్తి తెలిపారు.

(c) eenadu

విద్యార్థినుల వ్యక్తిగత చిత్రాలు, వీడియోలు తీసిన వార్డెన్‌కు దేహశుద్ధి

కారంపూడి, న్యూస్‌టుడే: వసతి గృహ విద్యార్థినులను కంటికి రెప్పలా సంరక్షించాల్సిన వార్డెన్, తాను మహిళ అన్న సంగతి మరిచి స్నానాల గదుల్లోని విద్యార్థినుల చిత్రాలు, వీడియోలు తీసిన విషయం వెలుగుచూసింది. వార్డెన్ తీరుతో విసుగుచెందిన విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో మంగళవారం వారు పాఠశాలకు చేరుకుని ఆమెకు దేహశుద్ధి చేశారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు.. కారంపూడిలోని ఆదర్శ పాఠశాలలో 9 నుంచి ఇంటర్ వరకు 80 మంది విద్యార్థినులు చదువుతూ అక్కడే వసతి గృహంలో ఉంటున్నారు. విద్యార్థినులు స్నానాల గదుల్లో ఉన్నప్పుడు తలుపులు వేయవద్దని చెప్పి వార్డెన్ శౌరీబాయి చిత్రాలు, వీడియోలు తీసింది. ఈ విషయం ఎవరికైనా చెబితే అంతుచూస్తానని బెదిరించింది. విద్యార్థినులు ఎదురు తిరిగితే వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు తల్లిదండ్రులకు లేనిపోని మాటలు చెప్పి, ఫిర్యాదు చేస్తూ వచ్చింది. గతంలోనూ ఆమె ప్రవర్తనపై ప్రిన్సిపల్‌కు, పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు వాపోయారు. వార్డెన్ ఆకృత్యాలు పెరిగి విద్యార్థినులు భయాందోళనలు వ్యక్తం చేస్తుండటంతో ప్రశ్నించేందుకు మంగళవారం పాఠశాలకు వచ్చామని తల్లిదండ్రులు తెలిపారు. సత్తెనపల్లి డీవైడీఈవో ఏసుబాబు, ఎంఈవో రవికుమార్, తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్, సీడీపీవో కృష్ణవేణి పాఠశాలకు వచ్చి ప్రిన్సిపల్ నయోమి, వార్డెన్ శౌరీబాయిలను విచారించారు. విద్యార్థినులతో మాట్లాడి నివేదికలు తయారు చేశారు. దీనిపై ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలలో పరిస్థితులపై విచారణ జరిపామని, వార్డెన్‌పై దాడి చేసింది విద్యార్థినుల తల్లిదండ్రులు కాదని, బయటి వ్యక్తులు వచ్చి దాడి చేశారని ఉపాధ్యాయులు తెలిపారన్నారు. నివేదికలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు వివరించారు.

వార్డెన్‌ను ప్రశ్నిస్తున్న మహిళలు

గతేడాది ఉపాధ్యాయుడిపై దాడి

గతేడాది అదే పాఠశాలలో విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడిపై తల్లిదండ్రులు దాడి చేశారు. అప్పట్లో ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. అప్పట్లో వార్డెన్‌గా పనిచేస్తున్న నాగలక్ష్మిపైనా ఇలాంటి ఫిర్యాదులే రావడంతో ఆమెతోపాటు ఏడుగురిని సస్పెండ్ చేశారు.

జాబితాలో చోటు దక్కే.. ఆనందం వెల్లివిరిసే..

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

కేవీ, నవోదయ విద్యార్థులకు 'తల్లికి వందనం'

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' లబ్ధి అందజేస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. జూన్ 12న విడుదల చేసిన తొలి జాబితాలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు చోటు దక్కక పోవడంతో వారంతా ఆందోళన చెందారు. తమకు లబ్ధి అందుతుందా లేదా అని సచివాలయాలు, విద్యాశాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గ్రీవెన్స్‌లోనూ అర్జీలు అందజేశారు. తల్లిదండ్రుల విజ్ఞప్తుల మేరకు కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నడిచే కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో చదివే అల్పాదాయ కుటుంబాల విద్యార్థులకు తల్లికి వందనం లబ్ధి అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ నెల 10న విడుదల చేసిన రెండో జాబితాలో కేవీ, నవోదయ విద్యార్థుల వివరాలు ఉండటంతో తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది.

సచివాలయాల్లో తల్లికి వందనం లబ్ధి వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థినులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం, నాదెండ్ల మండలం ఇర్లపాడు, తెనాలి పట్టణం, బాపట్ల మండలం సూర్యలంక, గుంటూరు నగర శివారు నల్లపాడులో కేంద్రీయ విద్యాలయాలున్నాయి. ఒక్కో తరగతికి 40 మంది చొప్పున 400 నుంచి 450 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రెండు షిఫ్టులు ఉన్న నల్లపాడులో 900 మంది చదువుకుంటున్నారు. మొత్తం విద్యార్థుల్లో పేద కుటుంబాల వారు 25 నుంచి 30 శాతం మంది ఉన్నారు. వీరందరికి యూడైస్ ప్లస్ నుంచి సేకరించిన వివరాలతో తల్లికి వందనం లబ్ధి అందజేయనున్నారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల నవోదయ విద్యాలయంలో ఎక్కువమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి కూడా తల్లికి వందనం వర్తింపజేశారు.

పది పూర్తి చేసిన.. ఒకటో తరగతి విద్యార్థులకు కూడా..

2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్తిచేసి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కూడా రెండో జాబితాలో చోటు దక్కింది. జిల్లాలో గత ఏడాది 25,382 మంది పదో తరగతి చదివారు. వీరిలో 21,358 మంది రెగ్యులర్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. మరో 2 వేలకు పైబడి విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. వీరికి తల్లికి వందనం లబ్ధి అందించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ఒకటో తరగతిలో ఇప్పటికే 24,800 మంది వరకు విద్యార్థులు చేరారు. వీరిలో సింహభాగం విద్యార్థుల పేర్లు అర్హుల జాబితాలో కనిపించాయి. ఛైల్డ్ ఇన్ఫోలో ఆలస్యంగా వివరాలు నమోదు చేసిన ఒకటో తరగతి విద్యార్థుల వివరాలు జాబితాలో లేవు. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ అర్హత ఉండి కూడా జాబితాలో చోటు దక్కని విద్యార్థుల నుంచి ఫిర్యాదులు తీసుకోవడంపై ఇంకా మార్గదర్శకాలు వెలువడలేదు. గ్రీవెన్స్‌కు అవకాశం కల్పిస్తే వివరాలన్నింటిని అందించేందుకు తల్లిదండ్రులు సిద్ధంగా ఉన్నారు. ఛైల్డ్ ఇన్ఫో, యూడైస్ ప్లస్ వివరాల ఆధారంగా అర్హులతో కూడిన మరో జాబితా వచ్చే అవకాశం ఉందని ఉద్యోగులు చెబుతున్నారు.

ప్రభుత్వాన్ని తూలనాడితే ప్రజలు సహించరు: కొమ్మాలపాటి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వాన్ని తూలనాడితే ప్రజలు సహించరని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం ఆయన వీడియో ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాది సుపరిపాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సీఎం దూరదృష్టితో చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలతో వైకాపా తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని గ్రహించి జగన్‌తో ప్రారంభమై వైకాపా నాయకులు దుర్భాషలకు తెగబడుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఓదార్పు యాత్రల పేరుతో వెళ్లి ఏదో ఒక వివాదాన్ని సృష్టించి రాష్ట్రంలో అలజడి రేపాలని కుట్రలు చేస్తున్నారన్నారు. అదే అంశాన్ని ఇటీవల వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అదే అంశాన్ని రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధినేత మాటలకు కట్టుబడి కార్యకర్తలు మిన్నకుంటున్నారని లేకుంటే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించారు.

పాఠశాల భూమి అన్యాక్రాంతం వదంతులపై ఆర్డీవో విచారణ

యడ్లపాడు, న్యూస్‌టడే: యడ్లపాడులో లూథరన్ ఉన్నత పాఠశాల భూమి అన్యాక్రాంతం అవుతుందన్న వదంతులపై అధికారులకు ఫిర్యాదులు అందటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట ఆర్డీవో మధులత మంగళవారం ఆ పాఠశాలను సందర్శించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల భూమి అన్యాక్రాంతం కాలేదన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ 1952లో గ్రామానికి చెందిన పోపూరి వెంకట సుబ్బారావు అనే రైతుకు సంబంధించిన 333 సర్వే నంబరులో 0.88 సెంట్లు ఇవ్వగా గ్రామస్థుల సహకారంతో పాఠశాల భవనం నిర్మించారన్నారు. నిర్వహణ భారంతో పాఠశాల కమిటీ అప్పట్లో పాఠశాలను గుంటూరుకు చెందిన ఏఈఎల్‌సీ సంస్థకు కేవలం నిర్వహణ బాధ్యతలు మాత్రమే అప్పగించారన్నారు. కాలక్రమంలో ఏఈఎల్‌సీ పాఠశాల నిర్వహణలో అశ్రద్ధ చేయటంతో ఉపాధ్యాయులు లేకుండా పోయారన్నారు. పాఠశాలను మరింత అభివృద్ధిగా చేయాలని అభివృద్ధి కమిటీ సభ్యులు కోరినట్లు చెప్పారు. డీఈవో చంద్రకళ, ఉప విద్యాశాఖ అధికారి షేక్ సుబానీ, తహసీల్దారు విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, ఎంఈవో నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో మధులత

ఈ ఏడాదీ మెరుగైన మార్కులు సాధించాలి

యడ్లపాడు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ విద్యార్థినులు ఈ ఏడాది కూడా మెరుగైన మార్కులు సాధించాలని డీఈవో చంద్రకళ అన్నారు. యడ్లపాడు హైస్కూల్ ప్లస్‌ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థుల రాత పుస్తకాలు పరిశీలించారు. పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. డిప్యూటీ డీఈవో షేక్ సుభాని, ఎంఈవో నాగరత్నం, హెచ్ఎం విజయభారతి పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ పక్కన డిప్యూటీ డీఈవో షేక్ సుబానీ

లక్ష్యానికి మించి ఉపాధి పని దినాల కల్పన

యడ్లపాడు, న్యూస్‌టుడే: జిల్లాలో లక్ష్యానికి మించి ఉపాధి పనుల నిర్వహణ కొనసాగుతోందని డ్వామా పీడీ ఎమ్మెస్ మూర్తి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అధికారులతో మాట్లాడారు. ఈ ఏడాది 45 లక్షలకు గాను ఇప్పటికే 55.13 లక్షల పని దినాలు కల్పించినట్లు వివరించారు. ఈ ఏడాది 912 గోకులం షెడ్లు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 632 ఎకరాల్లో పూలు, పండ్ల తోటలను 582 మంది రైతులు సాగు చేశారన్నారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న వంద శాతం రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ మూర్తి

PUBLIC NOTICE

1. Know all men by these presents that the present Notice is being issued to the public at large and particularly to the persons who have been uploading their interviews in private channels through youtube with allegations against my client Sri. Siva Manikanta Annadana Charitable Trust, rep. by its Founder, Sri. M.Prudhvi Raghavendra, address H.O.8-3-228/354A, Rehmath Nagar, Yusufguda, Hyderabad, Telangana-500045.
2. My client informed me that my client being a Charitable Trust, undertaking various charitable services like Annadanam to the Pilgrims visiting Sri. Arunachaleswara Swamy vari Devasthanam, Thiruvannamalai, situated in State of Tamil Nadu, apart from pilgrims visiting various other temples in the state of Telangana and Andhra Pradesh.
3. My client except conducting charitable services at free of cost, has never collected any amounts from anybody for purposes other than Annadanam. But recently, it came to light that 1. Mr.Sri Guru Murthy, who functioned as Secretary of my client's Trust, alleged to have organized holy trips to various religious places by collecting amounts from the public and upon coming to know of the same, the management of the Trust have taken disciplinary action against him by suspending him from his role as Trustee, vido proceedings dt 24.06.2025.
4. While so, it is noticed that, several individuals have been uploading personal interviews through private channels in 'you tube', making public to know about alleged collection of amounts by the said suspended Trustee namely Sri. Guru Murthy. However, it is noticed from the said videos uploaded in you tube that the persons while making allegations against the said Guru Murthy, have been making several attributions by referring the name of my client Trust i.e. Sri. Siva Manikanta Annadana Charitable Trust, thereby causing disruption and damage to the reputation of my client Trust, so as to make public to loose confidence, such actions are unwarranted and untenable. Therefore the present notice is being issued.
5. Therefore the public at large and particularly the persons who are uploading remarks against my client in you tube are hereby continued to defer and refrain from repeating such actions, failing which appropriate legal proceedings will be initiated involving consequences of civil and criminal proceedings.

G.V.SHIVAJI, ADVOCATE, HIGH COURT OF A.P.
H.No.3-3537, Mangalagiri Road, Polakampadu, Tadepalli Mandal, Guntur District. Ph: 9849054698, 7013962398

Date: 15.07.2025

కుమారుడిని చంపి.. కాలువలో పూడ్చి

క్రోసూరు మండలం ఎర్రబాలెంలో దారుణం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి తన కుమారుడిని చంపి కాలువలో పూడ్చిపెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వర్లునాయక్, తన కుటుంబంతో మూడేళ్ల కిందట ఎర్రబాలెం వచ్చారు. పొలాల్లోనే తాత్కాలిక గుడారం వేసుకుని ఉంటున్నారు. వెంకటేశ్వర్లు నాయక్ 20 ఏళ్ల కిందట కోటేశ్వరమ్మబాయిని వివాహం చేసుకొన్నాడు. వారికి ఇద్దరు మగ సంతానం. కొంతకాలానికి భార్యభర్తల మధ్య వివాదం తలెత్తడంతో విడాకులు తీసుకున్నారు. అనంతరం ప్రమీల బాయిని రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. మొదటి భార్య కుమారుడు మంగ్యానాయక్ (19) కూడా తండ్రి వద్దనే ఉంటున్నాడు. అతడికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే కారణంగా ఈనెల 3వ తేదీ రాత్రి నిద్రిస్తున్న కుమారుడు మంగ్యానాయక్ తలపై గొడ్డలితో మోది చంపేసి, గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని సమీపంలోని కాలువలో పూడ్చి వేశాడు. మంగ్యానాయక్ కనిపించకపోవడంతో బంధువులకు అనుమానం వచ్చి క్రోసూరు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గ్రామానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా విషయం వెలుగుచూసింది. కోటేశ్వరమ్మబాయి, బంధువులు ఎర్రబాలెం చేరుకున్నారు. పోలీసులు మంగళవారం మధ్యాహ్నం మృతదేహాన్ని వెలికితీయించి, అక్కడే వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించారు. ఈక్రమంలో పోలీసులు జీపులో తరలిస్తున్న నిందితుడిని అడ్డుకునే ప్రయత్నం బంధువులు చేశారు. అచ్చంపేట, క్రోసూరు సీఐలు శ్రీనివాసరావు, సురేష్ విచారణ చేపట్టారు.

మంగ్యానాయక్ (పాత చిత్రం)

విషాదంలో తల్లి కోటేశ్వరమ్మబాయి

మద్యం మత్తులో ఉన్మాదిగా మారి..

వెంకటేశ్వర్లు నాయక్ మద్యం మత్తులో ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నాడని, అతను నేరప్రవృత్తి కలిగిన వ్యక్తి అని మొదటి భార్య కోటేశ్వరమ్మబాయి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అతడిపై గతంలోనూ హత్యాయత్నం కేసులు ఉన్నాయని ఆరోపించారు. ఆయుధంతో సమీప బంధువులపై దాడికి పాల్పడ్డాడు. తన కుమారుడిని హత్య చేసిన అతడిని కఠినంగా శిక్షించాలని వేడుకున్నారు. సీఐ సురేష్ మాట్లాడుతూ నిందితుడు 2014లో తల్లిని చంపేసినట్లు ఆరోపణలు రావడంతో అచ్చంపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందని, అయితే సాక్ష్యాధారాలు లేనందున కోర్టు కేసు కొట్టివేసిందన్నారు. పుట్లగూడెంలో పొరుగింటి వారితో గొడవ పడగా 2024లో మరో కేసు నమోదైందన్నారు.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నరసరావుపేటలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛను సవరణ బిల్లు లక్షలాది మంది పింఛనుదారుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉందన్నారు. ఆ బిల్లును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం 8వ పే కమిషన్, రాష్ట్రంలో 12వ పే కమిషన్‌ను వెంటనే నియమించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో మురళిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న పింఛనుదారుల సంఘం నేతలు

బొల్లాపల్లి రిజర్వాయర్ సర్వే 76 శాతం పూర్తి

బొల్లాపల్లి, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పోలవరం బనకచర్ల ప్రాజెక్టులో కీలకమైన బొల్లాపల్లి రిజర్వాయర్ ముంపు ప్రాంతాలుగా గుర్తించిన ఐదు రెవెన్యూ గ్రామాల్లో ఆరు సచివాలయాల పరిధిలో సామాజిక, ఆర్థిక సర్వే 76 శాతం పూర్తైనట్లు ఎంపీడీవో సీతారామయ్య తెలిపారు. మంగళవారం సర్వే నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు, గ్రామస్థులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని 5 రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 7,164 కుటుంబాలు ఉండగా 5,473 కుటుంబాల సర్వే పూర్తి చేశామన్నారు. అయ్యన్నపాలెం సచివాలయం పరిధిలో 100 శాతం పూర్తైనట్లు చెప్పారు. మేళ్లవాగులో సచివాలయం పరిధిలో 80 శాతం, గరికపాడులో 36 శాతం, రేమిడిచర్ల 86 శాతం, గుమ్మనంపాడు 81 శాతం, చక్రాయపాలెం 75 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.

మరో కేసులో తురకా కిశోర్‌కు రిమాండ్

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు, మాచర్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ తురకా కిశోర్‌కు మరోమారు రిమాండ్ విధిస్తూ జడ్జి తీర్పుఇచ్చారు. 2022లో వెల్దుర్తి మండలం లోయపల్లికి చెందిన దారపనేని శ్రీనివాసరావు పార్టీ మారడం లేదని, అతడి ఇంటిపై తురకా కిశోర్, బోదిలవీడుకు చెందిన మేదరమెట్ల శ్రీను, పంగులూరి బాబు, మరికొందరు దాడి చేసి హత్యాయత్నం చేశారు. అప్పట్లో పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. మరోమారు బాధితుడు ఈనెల 13న వెల్దుర్తి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా మేదరమెట్ల శ్రీను, పంగులూరి బాబులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. ఇప్పటికే పలు కేసుల్లో గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తురకా కిశోర్‌ను మంగళవారం మాచర్ల కోర్టులో హాజరు పరచగా జడ్జి శ్రీనివాస కల్యాణ్ ఈనెల 28 వరకు రిమాండ్ విధించారు. '6 నెలలుగా కేసుల మీద కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. తన కుమార్తె బెంగ పెట్టుకుంది. పాపను చూడాలని ఉంది. నాకు బెయిల్ మంజూరు చేయాలని' జడ్జికి కిశోర్ విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.

కోర్టు వద్దకు కిశోర్‌ను తీసుకొచ్చిన పోలీసులు

రహదారి ప్రమాదంలో మహిళ దుర్మరణం

దాచేపల్లి, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని తమ్మరాజుపల్లె సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో భారతి (53) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. భారతి భర్త శ్రీనివాసరావుకు కిడ్నీ సమస్య ఉంది. డయాలసిస్ చేయించేందుకు వారు పాణ్యం నుంచి కర్నూలుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తమ్మరాజుపల్లె ఘాట్ సమీపంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని నంద్యాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. కిందపడిన భారతిపై లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలవడంతో వైద్యశాలకు తరలించారు. శ్రీనివాసరావు, భారతి దంపతులు దాచేపల్లెలో ఉంటున్నారు. శ్రీనివాసరావుకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కర్నూలులో చికిత్స చేయించుకునేందుకు అనువుగా ఉంటుందన్న ఉద్దేశంతో నెల కింద భారతి తన పుట్టినిల్లైన పాణ్యం వచ్చి తల్లి వద్ద ఉంటున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

భారతి (పాత చిత్రం)

యూట్యూబ్ చూసి.. బుల్లెట్ బైక్‌ల చోరీలు

ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల అరెస్టు

అద్దంకి, న్యూస్‌టుడే: యూట్యూబ్ చూసి బుల్లెట్ ద్విచక్రవాహనాల తాళాలు ఎలా తీయాలో నేర్చుకొని దొంగతనాలు చేస్తున్న ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను అద్దంకి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.25.20 లక్షల విలువైన 16 బుల్లెట్‌లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా అద్దంకికి చెందిన పల్లా సాయిరాం, పల్నాడు జిల్లా రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామానికి చెందిన నార్లగడ్డ గోవిందరాజు, ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలేనికి చెందిన రాయపూడి వసంతకుమార్, కొత్తపట్నం మండలం ఆలూరు గ్రామానికి చెందిన అక్కల వెంకటసాయిరెడ్డి, జరుగుమల్లి మండలం యెద్దూరిపాడు గ్రామ వాసి దివి వేణుగోపాల్, నెల్లూరు జిల్లా కావలి మండలం చౌదరిపాలేనికి చెందిన కోడెల పవన్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కొత్త పెండ్యాల గ్రామానికి చెందిన జీనేపల్లి నరేంద్రవర్మ బీటెక్ చదువుతున్నారు. వీరంతా ఒంగోలు వీఐపీ రోడ్డులో గది అద్దెకు తీసుకుని కళాశాలకు వెళ్లి వస్తున్నారు. వ్యసనాలకు బానిసలైన వీరు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో చోరీల బాట ఎంచుకున్నారు. శింగరకొండ తిరునాళ్ల నుంచి ఇప్పటివరకు 17 ద్విచక్రవాహనాలను దొంగతనం చేశారు. ఒకే తరహాలో బుల్లెట్‌లు అపహరణకు గురికావడాన్ని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ తీవ్రంగా పరిగణించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. అపహరించిన ద్విచక్రవాహనాలను అద్దంకి పట్టణ శివారు బ్రహ్మానందం కాలనీలో దాచినట్లు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు.

శ్రీగురు పురస్కారాల ప్రదానం

నరసరావుపేట అర్బన్: అఖిల భారతీయ మహాసంఘ్ ఏపీ విభాగం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని శ్రీ కాసు సెంట్రల్ కల్యాణ మండపంలో రాష్ట్రస్థాయి పండితుల సదస్సు నిర్వహించారు. సదస్సులో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ మనుమడు, పీఎం మోదీ సలహాదారు డాక్టర్ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా శ్రీగురు పురస్కారాలు అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో సీనియర్ జర్నలిస్ట్ బీఎస్ఎస్ శశి, విశ్రాంత రెవెన్యూ అధికారి ద్వారకామయి ట్రస్టు ఛైర్మన్ చల్లా విజయ్‌కుమార్ (చిలకలూరిపేట) ఉన్నారు. విజయ్‌కుమార్‌ను ఆధ్యాత్మిక సేవా దురంధర బిరుదుతో సత్కరించారు. రాష్ట్ర ప్రతినిధులు దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి శ్రీనివాస శర్మ, ఏబీబీఎం ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

చల్లా విజయ్‌కుమార్‌కు పురస్కారం అందిస్తున్న మహాసంఘ్ ప్రతినిధులు

టెయిల్‌పాండ్ తనిఖీ

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాల టెయిల్‌పాండ్ డ్యాంను మంగళవారం రాత్రి జలవిద్యుత్తుశాఖ డైరెక్టరు సుజిత్‌కుమార్ తనిఖీ చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు కృష్ణా జలాలు పుష్కలంగా వస్తున్న తరుణంలో టెయిల్‌పాండ్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పరిస్థితి, విద్యుత్తు తయారీ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, రిటైల్ ధర - 121, చికెన్ విత్‌స్కిన్ - 175, చికెన్ స్కిన్‌లెస్ - 200.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 98, 107, 118 చికెన్ విత్ స్కిన్ - 190 చికెన్ స్కిన్‌లెస్ - 200.

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU eClassifieds

BUSINESS SERVICES

FINANCIAL SERVICES

SHARES

PEOPLE CARE

OLD AGE HOME

REAL ESTATE

LEASE/ SALE

GENERAL

JOBS

Wanted Mobile Technician and Front Desk Officer Experience minimum 2 years. Mi Authorized service center Guntur. Ph no: 93474 96394 15k to 20k.

Wanted Part time/full time faculty in Management, Commerce, Microbiology, Nutrition, Tourism Management, Hotel Management, English, Communication Skills. Interested candidates may attend a Walk-in-interview at 11 A.M on 19-07-2025. Anantha Institute of Business & Hotel Management, NGO Colony road, Near Syamala Nagar Railway Gate, Guntur. 96480 32250, 90630 09624.

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

Guntur, Lakshmipuram Vacancy for Male and female and Unisex hair stylist in reputed Salon. Salary based on experience. Contact: 93412 50222 or 89795 63463.

Wanted Lady Faculty to Teach MS Office, Accounts (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94940 99254.

గమనిక

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

భవిత కేంద్రాల సేవలతో పిల్లల ఆరోగ్యం మెరుగు

నూజండ్ల, న్యూస్‌టుడే: భవిత కేంద్రాల సేవలతో పిల్లల ఆరోగ్యం మెరుగవుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రవిచంద్ర కోరారు. నూజండ్ల భవిత కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రోజువారీగా కేంద్రాలకు రావడంతో వైద్య శిబిరాల్లో ఫిజియోథెరపీ ఇప్పించడం ద్వారా మానసిక వికాసం చెందుతారని తెలిపారు.

విత్తన శుద్ధి తప్పని సరి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పంటల సాగుకు ముందు విత్తన శుద్ధి తప్పని సరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి శివలలిత అన్నారు. మండలంలోని విప్పర్లపల్లి, వడ్లమూడివారిపాలెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పలు సూచనలు చేశారు.

కనులపండువగా వీరాంజనేయస్వామి వేడుక

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వీరాంజనేయస్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలోని చౌత్రా కూడలిలో ఉన్న ఆలయంలో మంగళవారం వేడుక కనుల పండువగా చేశారు. ఈ సందర్భంగా 3 వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదవితరణ చేశారు. నిర్వాహకులు అర్వపలి శ్రీను, మున్నలూరి శంకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అలంకరణలో స్వామి

ఉపాధ్యాయుల సంక్షేమానికి ఏపీటీఎఫ్ కృషి

ప్రమాణం చేస్తున్న ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులు

వినుకొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఏపీటీఎఫ్-257 కృషి చేస్తుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ తెలిపారు. స్థానిక ఎన్జీవో భవన్‌లో మంగళవారం ఐదు మండలాల నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికకు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్‌తో కలిసి పరిశీలకులుగా హజరయ్యారు. ఎన్నికైన వారు నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

నూతన కమిటీల వివరాలు

మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల వివరాలు మండలాల వారిగా ఇలా..వినుకొండకు ఎంఎస్‌కే మొహమ్మద్, మీసాల గోపి, శావల్యాపురానికి సీహెచ్ రామకృష్ణ, తిరుమలగురు బాబు, నూజండ్లకు బొప్పూడి వీరస్వామి, లక్కిరెడ్డి రామాంజిరెడ్డి, ఈపూరుకు వి.శివానాయక్, మొహమ్మద్ ఖాన్, బొల్లాపల్లికి మస్తాన్ షరీఫ్, సైదా ఎన్నికయ్యారు.

రోజుకు 50 రైళ్లు.. నాలుగు గంటలు అవస్థలు

గేటు పడటంతో నిలిచిపోతున్న వాహనాలు

వినుకొండ, న్యూస్‌టుడే

గుంతకల్లు- గుంటూరు రైలు మార్గం వినుకొండ పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు మీదగుండా వెళ్తోంది. ఇక్కడ ఉన్న రైల్వే గేటు నంబరు 264ను ప్రతి రోజు నాలుగు గంటలకు పైగా మూసి వేస్తున్నారు. దీని వల్ల పగలు, రాత్రి తేడా లేకుండా రెండు వైపులా వందల వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఎక్స్‌ప్రెస్‌లతో పాటు గూడ్సు రైళ్లు 50కి పైగా ఈ మార్గంలో నడుస్తున్నాయి. బండి వచ్చిన ప్రతి సారి గేటు వేయడంతో ఐదు నిమిషాల పాటు రహదారిపై రాకపోకలు నిలిచిపోతున్నాయి. వినుకొండ పురపాలక సంఘంలోని రైలు పేట, అంబేడ్కర్ కాలనీ, మసీదు మాన్యంతో పాటు వ్యవసాయ మార్కెట్‌యార్డు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం, కాశినాయన ఆశ్రమానికి గేటు దాటి వెళ్లాలి. ఈ మార్గంలో నియోజకవర్గంలోని సుమారు 20 గ్రామాల ప్రజలతో పాటు బాపట్ల జిల్లా అద్దంకికి ఇటు నుంచి వెళ్తారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి.

ఏళ్లు గడిచినా మారలేదు: దీనికి ముందున్న నూజండ్ల రోడ్డులో గేటు నంబరు 263 స్థానంలో అండర్ పాస్ నిర్మించి రెండేళ్లు గడిచింది. ఇక్కడ మాత్రం ఇంకా ప్రతిపాదన దశలోనే ఉంది. గతనెలలో రైల్వే, ఆర్అండ్‌బీ, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటి పరిశీలించి వెళ్లింది. గతంలో అండర్‌పాస్‌కు (ఆర్‌యూబీ)అనుమతించినప్పటికీ ట్రాఫిక్ దృష్ట్యా రైలు ఓవర్ బ్రిడ్జి(ఆర్‌ఓబీ) నిర్మించాలని స్థానికులు కోరారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న దీనికి ఆర్‌ఓబీ మంజూరు చేయించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రైలు గేటు వేయడంతో ఇరువైపులా ఆగిన వాహనాలు

ముగిసిన కోడింగ్ ఛాలెంజ్ పోటీలు

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో 24 గంటల పాటు నిరంతరాయంగా నిర్వహించిన కోడింగ్ ఛాలెంజ్ పోటీలు ముగిశాయి. నిర్దిష్టమైన సమస్యలను వినూత్న ఆలోచనలతో విద్యార్థులు పరిష్కరించే నైపుణ్యాలపై పోటీ ఏర్పాటు చేశామని కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, శిక్షణ అధికారి ఆనంద్, తదితరులు ఉన్నారు.

హామీలు నెరవేర్చాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మె మూడో రోజు సాగింది. మున్సిపల్ కార్యాలయం వద్ద శిబిరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా గుంటూరు రోడ్డు వరకు ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యే అరవిందబాబుకు వినతిపత్రం అందజేశారు.

చంద్రబాబు నాయకత్వంలో పేదల జీవితాల్లో వెలుగులు

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పక్కన కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయకత్వంతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండలం గణపవరంలో ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే, జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణతో కలిసి పర్యటించారు. దాతల సహకారంతో నిర్మించిన బస్‌షెల్టర్, కల్వర్టులను ప్రారంభించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా సురక్షిత నీటి పంపిణీని ప్రారంభించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ రూ.34 లక్షలతో గ్రామంలో పిల్లర్ బెడ్ల సమస్య పరిష్కరిస్తామన్నారు. త్వరలో గణపవరంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గణపవరం గ్రామాన్ని పురపాలక సంఘం నుంచి తొలగించి మేజర్ పంచాయతీగా కొనసాగిస్తామని తెలిపారు.

రౌడీయిజం నమ్ముకుని వైకాపా రాజకీయాలు చేస్తోంది: జీవీ

కరపత్రం అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ఆంజనేయులు

వినుకొండ, ఈపూరు: రౌడీయిజాన్ని నమ్ముకుని వైకాపా రాజకీయాలు నడపాలని చూస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు విమర్శించారు. పట్టణంలోని 27వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణ తాగు నీటి కోసం మూడు చెరువులను అనుసంధానం చేసి నీటి సరఫరా మెరుగుపరుస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ హేమలత, తెదేపా పట్టణ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య పాల్గొన్నారు. ఈపూరు మండలంలోని వనికుంటలో జీవీ పర్యటించారు. తెదేపా జిల్లా అధికార ప్రతినిధి జగ్గారావు, పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

వినుకొండ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల రాకపోకలు, వేళల్లో మార్పులు, ఇతరత్రా సలహాలు, సూచనలపై బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు 9959225431కు ఫోన్ చేసి ప్రయాణికులు అభిప్రాయాలు తెలియజేయాలని సూచించారు.

19న ఉద్యోగమేళా

వినుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీమతి గంగినేని కల్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా ఈనెల 19న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావులు తెలిపారు. పదోతరగతి పై బడి చదివి 18-35 సంవత్సరాల మధ్య వయస్సున్న వారు బయోడేటాతో పాటు విద్యకు సంబంధించిన సర్టిఫికెట్లను తమతో పాటు ఇంటర్వ్యూకు తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలకు జానీబాషా 9951214919, సురేష్ 9100566581ను సంప్రదించాలని సూచించారు.

బీసీల సమగ్రాభివృద్ధికి కృషి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బీసీల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. జ్యోతిరావ్ పులె బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు జన్మదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం బీసీ భవనానికి కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అరవిందబాబు మాట్లాడుతూ పట్టణంలో బీసీల సామాజిక భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

నైపుణ్యాలతోనే ఉన్నతమైన భవిష్యత్తు

నూజండ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. నూజండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల్లో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించారు. నైపుణ్యాలు ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేశారు.

తాగునీటి పైపులైను మరమ్మతులు

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు పంచాయతీ పరిధిలో మంగళవారం వాటర్ ఆడిట్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తాగునీటి పైపులైను లీకులను గుర్తించి తాగునీరు వృథా కాకుండా మరమ్మతులు చేశారు. ఎంపీడీవో వి.శ్రీనివాసరావు పరిశీలించి సూచనలు చేశారు.

కూటమి పాలనలో రాష్ట్రం గాడిలోకి

కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

రొంపిచర్ల, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని నల్లగార్లపాడులో మంగళవారం సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీలను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు.

నూజండ్ల: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్, మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు అన్నారు. ముప్పరాజుపాలెం, తిమ్మాపురం, నూజండ్లలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు.

అడ్డంగా తీగలు.. తీయకుంటే ఇబ్బందులు

విఠంరాజుపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు భూములున్న రైతులు ఎన్నెస్పీ కాలువ కట్టపైనే పొలాలకు వెళ్లాల్సి ఉంటుంది. కాలువతో పాటు కట్టలు బాగు చేస్తున్నారు కానీ ఆ మార్గంలో వెళ్తున్న విద్యుత్తు లైనుకు వేసిన సపోర్టు తీగలు మాత్రం తొలగించడం లేదు. ఒక వైపు విద్యుత్తు స్తంభం మరోవైపు సపోర్టు తీగలు ఉండి రాకపోకలకు ఆటంకంగా ఉందని రైతులు వాపోతున్నారు. తీగలను పక్కకు మార్చి కట్టపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ శ్రీనివాసరావును సంప్రదించగా సమస్య తన దృష్టికి రాలేదని వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

ఇటుకలే మ్యాన్‌హోల్‌కు ఆధారం

పట్టణంలోని కోట సెంటర్‌లో జమిందార్ పడ్జన్ హాలుకు వెళ్లే మార్గంలో మ్యాన్ హోల్ పాడైపోయి రంధ్రం పడింది. అటుగా నడిచే వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు. సమస్యపై మున్సిపల్ ఏఈ జ్యోతి మాట్లాడుతూ కొత్త మూత ఏర్పాటు చేస్తామని తెలిపారు. - నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే

రోడ్డుపై రాళ్లు.. ప్రమాదాలబారిన ప్రయాణికులు

క్వారీ నిర్వాహకుల అలసత్వం. ..లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం... ప్రజల ప్రాణాల మీదకొస్తున్నాయి. నరసరావుపేట మండలంలోని కోటప్పకొండ, ఈటీ వద్ద నుంచి పలు ప్రాంతాలకు తరలించే కంకర లారీలు ఉప్పలపాడు బైపాస్ వద్ద, కోటప్పకొండ మలుపు వద్ద రాళ్లు కింద పడుతున్నాయి. దీంతో వాహనచోదకులు రాళ్లపై ప్రయాణించిన సమయంలో ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ విషయమై గ్రామీణ ఎస్సై కిషోర్ మాట్లాడుతూ లోడు లారీలు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాం. అప్పటికి మారకుంటే కేసులు నమోదు చేస్తాం. -నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే

నిరుపయోగంగా శౌచాలయాలు

స్వచ్ఛ భారత్‌లో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో నరసరావుపేట రోడ్డులోని పోలిరెడ్డిపాలెం సమీపంలో, కొండ్రుపాడు వద్ద రహదారి సామాజిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వాటిని పర్యవేక్షించేవారు లేక నిరుపయోగంగా మారాయి. మరుగుదొడ్ల లోపల అధ్వాన పరిస్థితులు ఉన్నాయి. సమస్యను కమిషనర్ శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను స్వచ్ఛ భారత్ అధికారులకు తెలియజేశామని నిధులు మంజూరు కాగానే బాగు చేయించి ఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

పడిన స్తంభాలు పట్టించుకోరా?

పట్టణంలోని మార్కాపురం రోడ్డులో పడిపోయిన వీధి దీపాల స్తంభాలు తిరిగి పునరుద్ధరించకుండా డివైడర్లపై అలాగే వదిలేశారు. నరసరావుపేట, కారంపూడి మార్గంలో పలు చోట్ల ఇలాగే నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని అలాగే వదిలేస్తే త్వరలో పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. త్వరలో వాటిని పునరుద్ధరిస్తామని మున్సిపల్ ఏఈ ఆదినారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, వినుకొండ

చేయిచేయి కలిపి.. సమస్య పరిష్కరించి..

పిచికలపాలెం(శావల్యాపురం),న్యూస్‌టుడే : మండలంలోని పిచికలపాలేనికి చెందిన రైతులు తమ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లడానికి వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారాయి. దీంతో వాటిని అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. ఇందుకు ఎకరానికి రూ.400 నుంచి రూ.500 వరకు రూ.1.60లక్షలు విరాళాలు సేకరించారు. వీరికి గ్రామ సర్పంచి తనవంతుగా పొక్లెయిన్‌తో చదును చేయించేందుకు రూ.60 వేలు ఆర్థికసాయం అందిస్తానని ముందుకు వచ్చారు. ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని మిట్ట పొలాలకు వెళ్లు రోడ్డు, గంగమ్మ పొలాలకు, కొట్టల పొలం, గుర్రం పొలాలకు వెళ్లు మార్గాలను అభివృద్ధి చేస్తున్నారు.

ట్రాక్టరుతో మట్టి పోస్తూ..

ఊసు మరిచి.. ప్రమాదకరంగా మార్చి

పసుమర్రు- ఈవూరివారిపాలెం రోడ్డు దుస్థితి

పసుమర్రు- విజనంపాడు రోడ్డు ఇలా..

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, న్యూస్‌టుడే

చిలకలూరిపేట నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రోడ్లు అధ్వానంగా మారాయి. చిలకలూరిపేట మండలంలో పంచాయతీరాజ్ పరిధిలో 53, నాదెండ్ల మండలంలో 46, యడ్లపాడు మండలంలో 71 రోడ్లు ఉన్నాయి. ఇవి కాకుండా అదే శాఖ ఆధ్వర్యంలో పీఐయూ (ప్రాజెక్టు ఇంప్రూవ్‌మెంట్ యూనిట్) రోడ్లు ఉన్నాయి. గత వైకాపా హయాంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలోని రోడ్ల మరమ్మతుల ఊసే మరిచారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎక్కువగా ఆర్‌అండ్‌బీ రోడ్లకు మరమ్మతులపైనే దృష్టిపెట్టింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో లింకురోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయి.

అధ్వానంగా పీఐయూ రోడ్లు

2018లో పసుమర్రు నుంచి ఈవూరివారిపాలెం వెళ్లే 4.8 కి.మీ మార్గం రూ.2 కోట్లతో నిర్మించారు. ఈ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోకపోవటంతో రోడ్డు మొత్తం కుంగిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. దీంతో ఈ మార్గంలో పది గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. పసుమర్రు నుంచి విజనంపాడు వెళ్లే రహదారి 4 కి.మీ. దూరం అధ్వానంగా మారింది. కావూరు నుంచి కమ్మవారిపాలెం వెళ్లే 4 కి.మీ. దూరం గుంతలమయంగా ఉంది. ఈ మూడు పీఐయూ పరిధిలో ఉన్నాయి. పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేస్తే గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది. మండల కేంద్రమైన యడ్లపాడు, మరో మండల కేంద్రమైన నాదెండ్లను కలిపే రోడ్డు 4 కి.మీ. దూరం ఉన్న రోడ్డు అధ్వానంగా ఉన్నాయి.

• ప్రతిపాదనలు పంపాం

మూడు మండలాల పరిధిలో మరమ్మతులకు గురైన పంచాయతీరాజ్, పీఐయూ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాం. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేపట్టి పూర్తి చేసి సమస్య పరిష్కరిస్తాం. **- శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ, చిలకలూరిపేట**

అవీ ఇవీ

సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి ఎన్నిక

వినుకొండ, న్యూస్‌టుడే: సీపీఐ ప్రాంతీయ కార్యదర్శిగా బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శిగా ఉలవలపూడి రాము ఎన్నికయ్యారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ తెలిపారు. సోమవారం నిర్వహించిన నియోజకవర్గ, పట్టణ మహాసభల్లో వారితో పాటు నియోజకవర్గ కమిటీలో తొమ్మిది, పట్టణంలో 11 మంది సభ్యులు ఉంటారని ఆయన తెలిపారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

నరసరావుపేట అర్బన్: పట్టణంలోని ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు అన్నారు. పురపాలిక పరిధిలోని 2, 29 వార్డులను మంగళవారం కమిషనర్ సందర్శించారు. అనంతరం పరిశుభ్రత, ప్రజా సేవా కార్యక్రమాల అమలుపై సమీక్ష చేశారు.

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ జయంతి

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: గణపవరం సీఆర్ డిగ్రీ కళాశాలలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్, డైరెక్టర్ చుండి రంగనాయకులు, ఆర్యన్, ఆదిత్య పాల్గొని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

కంటి వైద్యశిబిరం

వినుకొండ, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన్‌లో మంగళవారం నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 40 మందికి పరీక్షలు చేసి 24 మందికి కంటి శస్త్రచికిత్సలు చేయాలని నిర్ణయించారని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భువనగిరి సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ప్రత్యేక వాహనంలో ఆసుపత్రికి వారిని తీసుకెళ్లి శస్త్రచికిత్సలు చేయిస్తామని చెప్పారు.

విద్యా సామగ్రి వితరణ

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వంకాయలపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఉప్పరపాలెంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పారిశ్రామికవేత్త వడ్డేపల్లి శివనాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా మంగళవారం రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల డైరీలు అందజేశారు.

మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం

ప్రచార బోర్డులు ప్రదర్శిస్తున్న ఒకటో పట్టణ సీఐ, విద్యార్థులు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: డ్రగ్స్ వద్దు..ఆరోగ్యమే ముద్దు అని ఒకటో పట్టణ సీఐ విజయ్ చరణ్ తెలిపారు. భాష్యం పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల దుర్వినియోగంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఎస్సైలు వంశీకృష్ణ, అరుణ, ఈగల్ టీమ్ ఎస్సై రాజీవ్ శ్యామూల్ ఉన్నారు.

అగ్నిబాధితులకు సాయం

వినుకొండ, న్యూస్‌టుడే: ఇటీవల అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన 29 వార్డు హనుమాన్‌నగర్‌కు చెందిన హరిబాబు కుటుంబానికి మంగళవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వంట సామగ్రి, దుస్తులు, నిత్యావసర సరకులు అందజేశారు. శివశక్తిలీలా అంజన్ ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు.

సొసైటీ అధ్యక్షులకు అభినందనలు

నూజండ్ల, న్యూస్‌టుడే: సొసైటీలకు నూతనంగా ఎంపికైన అధ్యక్షులకు అభినందనలు తెలిపారు. గురపనాయుడు పాలెం సొసైటీ అధ్యక్షుడిగా ముంద్రు సుబ్బారావు, నూజండ్లకు బచ్చు అంజిరెడ్డి ఎంపికయ్యారు. తెదేపా అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత సొసైటీల త్రిసభ్య కమిటీలు ఎంపికను పూర్తి చేశారు. వీరిని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు తదితరులు అభినందనలు తెలిపారు.

క్రైం కార్నర్

జూదరుల అరెస్టు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట మండలం రావిపాడు గ్రామ శివారులో జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్సై కిశోర్ తెలిపారు. నిందితుల వద్ద రూ.4,500 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

యువకుడి అదృశ్యంపై కేసు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. నరసరావుపేట రామిరెడ్డిపేటకు చెందిన బీమవరపు విశృత్‌రెడ్డి పంజాబ్‌లో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. ఇటీవల రాసిన పరీక్ష ఫలితాల్లో సబ్జెక్టులు మిగలడంతో తండ్రి మందలించారు. దీంతో మనస్తాపం చెందిన అతను సోమవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మినీలారీ టైర్లు చోరీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఈనెల 12న అందుగుల కొత్తపాలెం సమీపంలో లారీ ఢీకొని ఆగి ఉన్న మినీ లారీ పొలాల్లోకి దూసుకెళ్లింది. దానిని తీసుకెళ్లేందుకు యజమాని మంగళవారం అక్కడకు వెళ్లగా.. లారీకి వెనుక ఉన్న రెండు చక్రాలను (టైర్లతో సహా) దొంగలు చోరీ చేశారు. సమీపంలోని వారిని విచారించగా ఇటీవల తరచూ ఆగి ఉన్న వాహనాల్లోని టైర్లు, డీజిల్‌ను దొంగిలిస్తున్నారని చెప్పారు.

సర్వీసు రోడ్డులోకి దూసుకెళ్లిన కారు.. ఒకరికి గాయాలు

వినుకొండ రూరల్: వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి ఇనుప కడ్డీల మీదకు దూసుకెళ్లి కాలువ దాటి సర్వీసు రోడ్డులోకి వెళ్లింది. కర్నూలు గుంటూరు జాతీయ రహదారిలో చీకటీగలపాలెం వద్ద మంగళవారం ఇది జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని ప్రైవేటు వాహనంలో వైద్యశాలకు తరలించారు. వారి పేర్లు, వివరాలు తెలపడానికి నిరాకరించారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

సారెతో ఊరేగింపుగా వస్తున్న గ్రామస్థులు

అమ్మవారికి సారె

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని భవానీనగర్‌లో కనకదుర్గమ్మతల్లికి ఆషాఢమాసం మంగళవారం సందర్భంగా మహిళలు సారె సమర్పించారు. శివాలయం నుంచి మహిళలు సారె, పసుపు కుంకుమ, గాజులు, పూలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం దగ్గరకు చేరుకున్నారు.

కిసాన్ మేళాకు రండి

మాచవరం, న్యూస్‌టుడే: ఈనెల 17న నడికూడి మార్కెట్ యార్డులో నిర్వహించే కిసాన్ మేళాకు తరలిరావాలని మండల వ్యవసాయాధికారి రామమ్మ రైతులకు పిలుపునిచ్చారు. శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? చిన్న మసీదు ప్రాంతంలో సైడు కాలువల్లో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది. **- భాజి, రెడ్డిగూడెం.** ✔ పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువల్లో పూడిక తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. **- మిల్లరాజ్, కార్యదర్శి.** - న్యూస్‌టుడే, రాజుపాలెం

? జెట్టిపాలెం ఆదర్శ పాఠశాలకు నిత్యం కొత్తగంగరాజుపల్లి నుంచి బాలబాలికలు బస్సులో వెళుతున్నారు. తుమ్మకోట వరకే పాస్ ఇచ్చారు. కొత్త గంగరాజుపల్లెకు కూడా పాస్ ఇవ్వాలి. **- వెంకటేశ్వర్లు కేజీపల్లి**

✔ గతంలో రహదారి బాగాలేనప్పుడు తుమ్మకోట వరకు పాస్ ఇచ్చాం. గ్రామస్థులు రహదారి బాగు చేశారు. కొత్త పాస్‌లు ఇస్తాం.
- వీరస్వామి, మాచర్ల డిపో మేనేజరు. - న్యూస్‌టుడే, రెంటచింతల

సంక్షేమానికి తొలి ప్రాధాన్యం

నీలేశ్వరపాలెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మైటీడీపీ యాప్‌లో ప్రజల సమస్యలు నమోదు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బెల్లంకొండ, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం గ్రామాల్లో తెదేపా నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించారు. తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్, సర్పంచి జ్యోతి సముద్రం, నరసరావుపేట పార్లమెంట్ కమిటీ కార్యదర్శి క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ తమ్మిశెట్టి సత్యనారాయణ పాల్గొని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

పిడుగురాళ్ల: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నట్లు తెదేపా నాయకుడు యరపతినేని సాయినిఖిల్ చెప్పారు. పట్టణంలోని 2, 3వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంతమంది పిల్లలకు లబ్ధి చేకూరిందో అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు ఉన్నం నాగమల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం చాగల్లు గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్రామంలో సమస్యలు తెలుసుకున్నారు.

నీలేశ్వరపాలెంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

బెల్లంకొండలో ప్రచారం

కరపత్రం అందజేస్తున్న సాయినిఖిల్ తదితరులు

పింఛను పంపిణీపై ఆరా

రాజుపాలెం, న్యూస్‌టుడే: వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే పింఛన్ సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అనే అంశంపై డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి మంగళవారం రాజుపాలెంలో విచారణ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్‌దారులతో మాట్లాడారు. ఐవీఆర్ కాల్స్ వస్తున్నాయా, వాటికి ఎటువంటి సమాధానం ఇస్తున్నారు అనే విషయంపై ఆరా తీశారు. ఆమె వెంట ఎంపీడీవో సత్యన్నారాయణ, వెలుగు ఏపీఎం శివకుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులున్నారు.

అనుమతుల్లేని పాఠశాలకు మరో నోటీసు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: గుండ్లపాడు గ్రామంలోని భ్రమరాంబ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు అనుమతులు లేని కారణంగా రెండోసారి మంగళవారం నోటీసులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి షేక్ ఖాసిం తెలిపారు. పాఠశాలకు అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని ఆయన సూచించారు.

జాతీయ గుర్తింపు గర్వకారణం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత డిజైనర్ కర్నాటి మురళికి జాతీయస్థాయి గుర్తింపు దక్కడం సత్తెనపల్లికి గర్వకారణమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక 31వ వార్డులోని మురళి నివాసానికి మంగళవారం ఎమ్మెల్యే కన్నా వెళ్లి ఆయనను సత్కరించారు. వచ్చే నెల 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా మురళి అవార్డు అందుకోనుండటం మనందరూ గర్వించదగిన విషయమని కన్నా చెప్పారు. వార్డు కౌన్సిలర్ మేరిగ్రేస్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చేనేత డిజైనర్ కర్నాటి మురళిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, కూటమి పార్టీల నాయకులు

బాలల సంరక్షణకు ప్రాధాన్యం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: బాలల సంరక్షణకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి అన్నారు. పట్టణంలోని తితిదే కల్యాణ మండపంలో మంగళవారం సత్తెనపల్లి పట్టణం, మండలం, క్రోసూరు మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, సచివాలయ సంక్షేమ కార్యదర్శులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో పీడీ మాట్లాడారు. బాలల భద్రత, రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు అమలు చేస్తున్నాయని, అవి పకడ్బందీగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలల సంరక్షణ అధికారి శౌరిబాబు, సీడీపీవో శ్రీలత, ఏసీడీపీవో సంతోషకుమారి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి

ఆరుగురికి ఆర్థిక సాయం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కామేపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆరుగురికి తెదేపా నాయకుడు యరపతినేని సాయినిఖిల్ ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈనెల 11న కామేపల్లిలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెదేపా కార్యకర్తలు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్నారు. ఆయన కుమారుడు సాయినిఖిల్ ద్వారా దిలీప్‌కు రూ.20 వేలు, రంగయ్యకు రూ.10 వేలు, ఏసుకు రూ.10 వేలు, పుల్లయ్యకు రూ.5 వేలు, హుస్సేనయ్యకు రూ.5 వేలు, బాలరాజుకు రూ.5 వేలు చొప్పున అందజేశారు.

పంటకు బీమా చేయించండి

వెల్దుర్తి: పంటలకు తప్పనిసరిగా బీమా చేయించాలని వ్యవసాయాధికారి బాలాజి గంగాధర్ అన్నారు. మంగళవారం వెల్దుర్తిలోని రైతుసేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుపాన్లు లేదా వర్షాభావ పరిస్థితులతో పంటల దిగుబడి తగ్గినా బీమా మేలు చేస్తుందన్నారు.

పత్తిలో యాజమాన్య పద్ధతులు

మాచవరం, న్యూస్‌టుడే: 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంగళవారం తురకపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామమ్మ పత్తిలో అవలంబించాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి, సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గి, ముటుకూరుతోపాటు పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహసీల్దారు కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులపై ఆరా తీశారు. ముటుకూరు ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ట్రాక్టర్ డ్రైవర్ బలవన్మరణం

విజయవాడ, న్యూస్‌టుడే: ట్రాక్టర్ డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వైఎస్ఆర్ కాలనీలో జె.దుర్గాప్రసాద్(34), మల్లేశ్వరి దంపతులు ఉంటున్నారు. ఇద్దరు సంతానం. దుర్గాప్రసాద్‌కు మద్యం తాగే అలవాటు ఉంది. భార్యాభర్తలిద్దరికీ తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య పుట్టింటికి మాచర్ల వెళ్లగా.. దుర్గాప్రసాద్ కూడా కొంతకాలం అక్కడే ఉన్నాడు. అక్కడ కూడా గొడవలు జరగడంతో తిరిగి కాలనీలోని అతని అక్క సీతామహాలక్ష్మి ఇంట్లో ఉంటున్నాడు. ఈనేపథ్యంలో ఈనెల 15న భార్యతో ఫోన్‌లో గొడవపడ్డాడు. అనంతరం ఎదురుగా ఉండే బంధువు లేని సమయంలో వారి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. లుంగీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న అక్క.. చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే దుర్గాప్రసాద్ మృతి చెందాడు. మృతుడి అక్క కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

స్మృత్యంజలి

కీ॥శే॥ యెల్లినేడి వెంకటేశ్వరరావు గారు
అడ్వకేట్, వడ్డవల్లి, సత్తెనపల్లి

సేవాగుణం, దాతృత్వంగల మృదుస్వభావి, మంచికి మారు పేరు, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మమ్మల్ని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన దైవ సమానులు, మా తండ్రి గారైన స్వర్గీయ "యెల్లినేడి వెంకటేశ్వరరావు" గారి వర్థంతి సందర్భంగా స్మరించుకొంటూ... సదా వారి అడుగు జాడలలో..

కుమారులు - కోడళ్ళు:
యెల్లినేడి రామస్వామి (మాజీ మున్సిపల్ ఛైర్మన్) - పార్వతి
యెల్లినేడి తులశేశ్వరరావు - జయప్రదాంబ
యెల్లినేడి సాంబశివరావు - సుధారాణి
మరియు మనుమలు, మునిమనుమలు, మనుమరాండ్రు, బంధుమిత్రులు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన యన్.టి.ఆర్ జిల్లా, జి కొండూరు మండలం, చెరువు మాధవరం గ్రామ కాపురస్తులు ఇర్ల కొండమ్మ, ఇర్ల శ్రీనివాసరావు, ఇర్ల నరసింహారావు అను వార్ల నుండి సమాచారము పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్లు పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామ కాపురస్తులు ఇర్ల గురవమ్మ, ఇర్ల వెంకటేశ్వర్లు గార్లపై షెడ్యూలు దాఖలా ఆస్తి బాగపంపిణీ విషయమై ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జికోర్టు- నరసరావుపేట నందు ఓ.యస్.నెం. 255/2016గా దావా వేసి అట్టి దావాపై శ్రీ కోర్టు నందు ది.20-02-2017వ తేదీన డిక్రీ కూడా పొందియున్నారు. దరిమిలా అట్టి విషయమును సంబంధిత రిజిస్ట్రారు వారి కార్యాలయమునకు కూడా తెలియచేసియున్నారు. పై తెలిపిన వాస్తవమైన విషయములన్నింటిని మధ్యపెట్టి షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇర్ల గురవమ్మ, ఇర్ల వెంకటేశ్వర్లు గార్లు స్వర్గస్తులైనందున వారి వారసులు అయిన ఇర్ల నాగేంద్రం, ఇర్ల శివనారాయణ, ఇర్ల లక్ష్మీనారాయణ, ఇర్ల సత్యనారాయణ అను వార్లు మరికొంత మంది కోర్టు వారి ఉత్తర్వులతో సంబంధం లేకుండా సదరు ఆస్తిని బ్యాంకులలో గాని, ఇతర వ్యక్తులకు గాని, క్రయ విక్రయములు, తనఖాలు చేయుచున్నట్లుగా తెలియవచ్చినది. ఎవ్వరైన సదరు ఆస్తిపై ఏవైన వ్యవహారములు జరిపే యెడల మా క్లయింటును ఏ విధము గాను బద్ధుడను చేయవని మరియు శ్రీ కోర్టువారి తీర్పుకు లోబడి వుంటారని యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూలు: నరసరావుపేట (రి.డి) డిటో (స.డి) పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామ పంచాయితీకి చెందినట్టిన్నీ నకరికల్లు గ్రామ డి.నెం.338-సి రు య.1-59ట్లు, డి.నెం.339 రు య.0-75ట్లు వెరశి య.2-34ట్లు భూమికి హద్దులు. **తూర్పు:** రోడ్డు హద్దు, **దక్షిణం:** ఇర్ల వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు, **పడమర:** వాగుహద్దు, **ఉత్తరం:** ఇర్ల వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు. యీ నాలుగు హద్దుల మధ్యన గల య.2-34ట్లు రెండు యకరముల ముప్పై నాలుగు శెంట్లు శేరి మెరక భూమికి సరియగు 0.9477 హెచ్.సిల భూమి.

ఇట్లు: సింగం చంద్రశేఖర్, వై సురేష్‌బాబు, అడ్వకేట్స్
ప్రకాష్‌నగర్, నరసరావుపేట. ఫోన్ నెం.95734 27200, 9502686472

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)
క్రోసూరు బ్రాంచి, యన్‌టిఆర్ సెంటర్, మెయిన్‌రోడ్డు, క్రోసూరు-522410, పల్నాడు జిల్లా, ఎ.పి. ✆ 6281003914, email: bm0703@apgb.bank

Lr.No. 7999/RONRT/SARFAESI/ 2025-26/18 Date: 03-07-2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము **డిమాండ్ నోటీసు**

టు, ఋణగ్రహీత: 1) శ్రీ కొండమీద వెంకటేశ్వర్లు, తండ్రి: అమరయ్య, డి.నెం.3-66, దొడ్లేరు రోడ్డు, అనంతవరం, క్రోసూరు, పల్నాడు జిల్లా-522410. 2) శ్రీ కొండమీద వీరాంజనేయులు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.3-66, దొడ్లేరు రోడ్డు, అనంతవరం, క్రోసూరు, పల్నాడు జిల్లా-522410. సహ-పూచీదారు/హామీదారు: 3) శ్రీ తాడిబోయిన శ్రీనివాసరావు, తండ్రి: గోపయ్య, అనంతవరం, క్రోసూరు, పల్నాడు జిల్లా-522410. తనఖాదారు/లు: 2) శ్రీ కొండమీద వీరాంజనేయులు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.3-66, దొడ్లేరు రోడ్డు, అనంతవరం, క్రోసూరు, పల్నాడు జిల్లా-522410.

అయ్యా / అమ్మా,
ఈ నోటీసులో ఉదహరించిన మీలోని 1&2 వార్లు మా బ్యాంక్ యొక్క క్రోసూరు బ్రాంచి నుండి రెసిడెన్షియల్ భవనము నిర్మాణము కొరకు హౌసింగ్ లోన్ (HLPGN) అకౌంట్ నెం.770330100003776 క్రింద రూ.7,00,000/- (అక్షరాల ఏడు లక్షల రూపాయలు మాత్రమే) ఋణసౌకర్యము పొందియున్నారు.
ఈ దిగువ ఆస్తిని తనఖావుంచడం ద్వారా:
రిజిస్టర్డ్ / ఈక్విటబుల్ తనఖావుంచిన స్థిరాస్తి యొక్క వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఆస్తి యొక్క వివరములు		ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనముతో 338.8 చ॥గ॥ల స్థలము
లొకేషన్		డోర్ నెం.42/1, దొడ్లేరు రోడ్డు, బ్రహ్మంగారి టెంపుల్ దగ్గర, అనంతవరం గ్రామము, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా.
సర్వే నెం.		42/1
విస్తీర్ణము		338.8 చ॥గ॥
యజమాని పేరు		శ్రీ కొండమీద వీరాంజనేయులు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.3-66, దొడ్లేరు రోడ్డు, అనంతవరం, క్రోసూరు, పల్నాడు జిల్లా-522410.
హద్దులు	తూర్పు:	గుమ్మా పెద్ద కాశియ్యకు చెందిన ఇల్లు - 78'9"
	దక్షిణం:	తోక వెంకటేశ్వర్లుకు చెందిన స్థలము - 38'6"
	పడమర:	దర్శి గోపయ్యకు చెందిన ఇల్లు - 78'9"
	ఉత్తరం:	ఆర్&బి రోడ్డు - 38'6"

పైన ఉదహరించబడిన మీలో నెం.1&2 వార్లు ఋణమును/ సౌకర్యమును మరియు/ లేదా వాయిదాలలో/ వడ్డీని రెండింటిని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.30.06.2025** నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. మరియు మీరందరూ ఉమ్మడిగా మరియు విడివిడిగా **ది.30.06.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.7,66,010/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఆరు వేల పది రూపాయలు మాత్రమే)** మరియు అగ్రిమెంటు ప్రకారము తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలు చెల్లించవలసియున్నది. కావున మీ యావన్మందిని ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు బకాయి రాబట్టుకొను నిమిత్తము సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 నందు పేర్కొనబడిన అధికారములతో, కోర్టువారి ప్రమేయములేకుండా, ఈ క్రింద పేర్కొనబడిన వాటిలో ఒకటిగాని లేదా అంతకుమించిగాని చర్యలను తమ బ్యాంకుకు తనఖావుంచిన ఆస్తులపై తీసుకొనుట అనివార్యమౌతుంది. ● ఋణగ్రహీత తనఖావుంచిన ఆస్తులను (పై తెలిపిన) లీజుద్వారా గాని అద్దెకు ఇచ్చుట ద్వారా గాని విక్రయించుట ద్వారా గాని బకాయి రాబట్టుకొనుటకు హక్కుభుక్తములతో స్వాధీన పరచుకొనుట. ● ఋణగ్రహీత తనఖావుంచిన ఆస్తులను లీజుద్వారా గాని అద్దెకు ఇచ్చుట ద్వారా గాని విక్రయించుట ద్వారా గాని బకాయి రాబట్టుకొనుటకు మేనేజ్‌మెంట్‌ను స్వాధీనపరచుకొనుట. ● ఈ ఆస్తుల వ్యవహారము చూచుటకు వ్యాపార లావాదేవీలు నడుపుటకు ఒక వ్యక్తిని నియమించటము ● వ్యాపార నిర్వహణను బ్యాంక్ వారు స్వాధీనము చేసుకొనిన పిమ్మట వార్తా పత్రికలలో ప్రచురణ ద్వారా వ్యాపారము నిర్వహించుచున్న వ్యక్తులను, డైరెక్టర్లతో సహా తొలగించుట అంతేకాకుండా ఈ ఆస్తులపై ఆసక్తి గల వ్యక్తులను, మీకు ఋణపడి ఉన్నవారిని లేదా ఋణపడి ఉండబోవు వారిని ఆ మొత్తములను బ్యాంకుకు చెల్లించవలసినదిగా కోరవచ్చును. ఈ ప్రక్రియలో అన్ని విధములైన ఖర్చులు మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు విక్రయార్జితములో నుండి సర్దుబాటు చేయబడును. ఒకవేళ విక్రయార్జితములు బ్యాంకువారి మొత్తము బకాయికి సరిపోనిచో నిల్వబాకీ వసూలు చేసుకొనుటకు తగిన చట్టబద్ధమైన చర్య తమ అందరిపై ఉమ్మడిగా మరియు విడివిడిగా తీసుకొనబడును. చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం తనఖావుంచబడిన ఆస్తుల యొక్క బహిరంగ వేలము నోటీసు ప్రచురణకు ముందుగా గాని లేదా కొటేషన్లు ఆహ్వానించుటకు ముందుగా గాని లేదా టెండర్లను ప్రజల నుండి లేదా ప్రైవేట్ వ్యక్తుల నుండి ఒప్పందాల మేరకు స్వీకరించుటకు ముందుగా గాని ఆస్తులను బదిలీ చేయుటకు ముందుగా గాని, లీజుకు ముందుగా గాని, ఎవరికైనా కేటాయించుటకు ముందుగా గాని, అమ్మకమునకు ముందుగా గాని బ్యాంకు వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు మరియు బ్యాంకు వారిచే చెల్లించబడిన అన్ని కాస్ట్‌లు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు కలుపుకొని చెల్లించినట్లయితే మీ ఆస్తులను విడిపించుకొను హక్కు కలదు. చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 13 ప్రకారం ఈ నోటీసు అందిన తరువాత, మీరు బ్యాంకు ముందస్తు అనుమతి లేనిదే మామూలు వ్యవహారాలు మినహా పైన తెలిపిన సెక్యూరిటీలను విక్రయించుట లేదా మరే విధంగా లావాదేవీలు జరుపుటకు మీరు నిరోధించబడినారు. ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగమువాటిల్లకుండా జారీచేయబడినది.

ప్రదేశం : క్రోసూరు
తేది : 03.07.2025
సం/- ఛీఫ్ మేనేజర్ కమ్ అధీకృత అధికారి
క్రోసూరు బ్రాంచి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్





సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

యువతే దేశ సంపద

వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్కిల్‌హబ్, సేవాసంస్థ బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: యువత దేశానికి విలువైన సంపద అని, వివేకానందుడు చూపించిన మార్గంలో పయనిస్తూ నైపుణ్యాల్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని ఏపీ నైపుణ్యాభివృద్ధి స్కిల్‌హబ్ ఇన్‌ఛార్జ్ కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక టీచర్ మస్తాన్ ఐటీఐ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ రమేష్, సేవాసంస్థ బాధ్యుడు బుల్లిబాబు, సిద్ధార్థ, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కారంపూడి: గిడ్డంగిలోని ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న అధికారులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరువుల దుకాణాలపై రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది, జిల్లా విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. మెగా సీడ్స్ దుకాణంలో సరియైన పత్రాలు లేకపోవడంతో రూ.1,11,781 విలువగల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. ఈ దాడుల్లో ఏడీఏ కె.కన్నయ్య, విజిలెన్సు సీఐ ఎన్.అపర్ణ, వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్లు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కారంపూడి, న్యూస్‌టుడే: కారంపూడిలో పలు ఎరువుల దుకాణాలు, గిడ్డంగుల్లో తనిఖీలతోపాటు దస్త్రాలను పరిశీలించారు. ఓ దుకాణంలో రూ.5 లక్షల విలువ చేసే 312 ఎరువుల బస్తాల అమ్మకాలను నిలుపుదల చేశారు. నెల్లూరు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కన్నయ్య, స్థానిక వ్యవసాయాధికారులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, విజిలెన్స్ సీఐ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన వైకాపా నాయకుల విచారణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, ప్రజల ఆస్తుల ధ్వంసంపై పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు ఏడుగురిని మంగళవారం సీఐ నాగమల్లేశ్వరరావు విచారించారు. ఎవరు పిలిస్తే మీరు జగన్ ర్యాలీలో పాల్గొన్నారు? మీతోపాటు ఎంతమందిని ర్యాలీకి తీసుకెళ్లారు? రప్పారప్పా ఫ్లకార్డులు మీకు ఎవరైనా ఇచ్చారా? వాటిని ఎక్కడ, ఎవరు ముద్రించారు? ర్యాలీలో స్టంట్లకు వాహనాలు, డీజే ఎవరు పెట్టారు? అని వైకాపా నాయకుల్ని ప్రశ్నించారు. వారివద్ద నుంచి వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. వైకాపా నాయకులు చలంచర్ల సాంబశివరావు, చెంచిరెడ్డి, కార్యకర్తలు కల్యాణ్, సాయి, ఆశూల్, విశ్వేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యం

ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ విజయ్‌కుమార్ తదితరులు

దుర్గి, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే ధ్యేయమని ఆ శాఖ ఎస్ఈ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం దుర్గి, ముటుకూరు, నెహ్రూనగర్ తండాలలోని ఉపకేంద్రాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆయా ఉపకేంద్రాల్లో మొక్కలు నాటారు. రైతులకు 9 గంటల విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ఉపకేంద్రాల్లో లోపాలను గుర్తించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈఈ సింగయ్య, డీఈ రామయ్య, ఏఈ శ్రీశైలం పాల్గొన్నారు.

వసతి గృహంలో భోజనం బాగుందా?

సమస్యలపై ఆరా తీస్తున్న తహసీల్దారు కిరణ్‌కుమార్

మాచర్ల (కారంపూడి): మాచర్లలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని మంగళవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దారు కిరణ్‌కుమార్ నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి భోజనం, వసతులు తదితరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటరమణ, ఏఎస్‌డబ్ల్యూవో సుజాతకుమారి తదితరులు పాల్గొన్నారు.

రూ.3.86 కోట్లతో నిర్మాణం.. నీరివ్వని పథకం!

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

పేటసన్నెగండ్ల వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకం

రూ.3.86 కోట్లతో ఎత్తిపోతల పథకం నిర్మించారు. ట్రయల్ రన్ నిర్వహించి పుష్కరకాలం గడిచింది. అయినా ఒక్క ఎకరాకు నీరివ్వలేదు. దాన్ని నడిపించే నాథుడు లేడు. పేట సన్నెగండ్ల పరిధిలోని 1255 ఎకరాలకు సాగు నీరందించేందుకు నాగులేరు వాగుపై పథకాన్ని నిర్మించారు. కిలో మీటర్ల కొద్దీ పైప్‌లైన్ ఏర్పాటు, కాలువలు తీసి ఏళ్లు గడుస్తున్నా పథకం అందుబాటులోకి తేలేదు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యమే కారణమని రైతులు ఆవేదన చెందుతున్నారు.

మూడుసార్లు ట్రయల్‌రన్: 2007లో నాగులేరు వాగుపై రూ.3.86 కోట్లతో పథకం నిర్మించారు. ఆ తరువాత సాగిన నిర్మాణం 2012 నాటికి పూర్తి చేశారు. అప్పట్లోనే మూడు పర్యాయాలు ట్రయల్ రన్ నిర్వహించి, లీకులున్న చోట మరమ్మతులు చేయించారు. సాగు భూముల వద్ద కాలువలు తవ్వారు. పుష్కరకాలం గడిచినా పథకాన్ని అందుబాటులోకి తేకపోవడంతో కాలువలను పొలాల్లో కలిపేసుకుని, వర్షాధారంగా పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పేటసన్నెగండ్ల పథకాన్ని నడిపించాలని రైతులు కోరుతున్నారు.

వాగులోకి నీరు మళ్లిస్తేనే..: ఎత్తిపోతల పథకం ఉన్న నాగులేరు వాగులో పూర్తిగా జలాలు అడుగంటాయి. మరోవైపు వాగులో పూడిక పెరిగింది. వర్షాలు వచ్చినా నీరు నిలిచే పరిస్థితులు లేవు. పక్కనే పారుతున్న కుడికాలువ నుంచి నీటిని మళ్లించాల్సి ఉంది. వాగులోకి నీటిని మళ్లించేందుకు ఎన్నెస్పీ ఛానల్ ఉన్నా.. ఆ దిశగా పాలకులు చర్యలు తీసుకోవటం లేదు.

అందుబాటులోకి తెస్తాం: పేటసన్నెగండ్ల ఎత్తిపోతల పథకానికి కుడికాలువ ద్వారా నీటిని అందించి వినియోగంలోకి తీసుకొస్తాం. దీనిపై ఇప్పటికే ఐడీసీ అధికారులతో చర్చించాం. ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రితో మాట్లాడి రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రయత్నిస్తున్నా. **- ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి**

మున్సిపల్ కార్మికుల దీక్ష

పిడుగురాళ్ల: దీక్షలో కార్మికులు, నాయకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు మూడురోజులుగా సమ్మె చేస్తున్నారు. మంగళవారం జానపాడు రోడ్డులోని దీక్షా శిబిరం వద్ద కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షా శిబిరానికి వైకాపా నేతలు వచ్చి సంఘీభావం తెలిపారు. వైకాపా రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల న్యాయబద్ధమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు చింతా సుబ్బారెడ్డి, కొన్నెరు కత్తెరపు వాసుదేవరెడ్డి, అల్లు పిచ్చిరెడ్డి, సయ్యద్ జబ్బీర్, జూలకంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: సమ్మెలో భాగంగా మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు మంగళవారం పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. జీవో నంబరు 36 ప్రకారం వేతనం రూ.21 వేలు నుంచి రూ.24 వేలకు పెంచాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఉద్యోగ విరమణ, అనారోగ్యంతో మృతి చెందే కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని, ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచాలని, పర్మనెంట్ సర్వీసు పూర్తి చేసుకున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని నినాదాలు చేశారు.

మాచర్ల గ్రామీణ ఎస్సైగా సంధ్యారాణి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్సైగా సంధ్యారాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై నరసింహారావును వీఆర్‌కు పంపించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సంధ్యారాణి గ్రామీణ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు.

ఆదర్శంగా పీఎంశ్రీ పాఠశాలలు

విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకులు రమేష్‌కుమార్

75త్యాళ్లూరు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులకు ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) దోహదపడుతోందని రాష్ట్ర పరిశీలకులు రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం 75త్యాళ్లూరు పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తన బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. అటల్ ల్యాబ్, వొకేషనల్ ల్యాబ్, పీఎంశ్రీలో భాగంగా జరుగుతున్న పనులు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.

విద్య, వైద్యానికి ఊతం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చిట్టా ఈశ్వరసాయి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థుల చదువు, నిరుపేదల ఆరోగ్యానికి ఊతం అందిస్తామని ఆ ట్రస్టు నిర్వాహకురాలు చిట్టా సాయిబ్రాహ్మణి అన్నారు. పట్టణంలోని శబరిగిరి అపార్ట్‌మెంట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్టు ఆధ్వర్యంలో 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున రూ.లక్ష సాయాన్ని అందజేశారు. 2013 నుంచి ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాదులు జ్ఞానరాజ్ పాల్, సుబ్బారెడ్డి, శివనాగేశ్వరరావు, విజయభాస్కరరెడ్డి, విజయ్‌కుమార్ మాట్లాడారు.

నేడు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

సత్తెనపల్లి గ్రామీణ: మండల పరిధి భట్లూరులో ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్‌పై అవగాహన సదస్సు జరుగుతుందని హెచ్‌వో సురేష్ తెలిపారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభిస్తారన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకటరావు, గోద్రెజ్ డీజీఎం మురళీధర్ తదితరులు అవగాహన కల్పిస్తారన్నారు.

వరి గడ్డి దగ్ధం

వెల్దుర్తి: మండాది గ్రామానికి చెందిన రైతు పులి సుందరరామిరెడ్డికి చెందిన సుమారు రూ.20 వేల విలువచేసే 150 వరిగడ్డి కట్టలు మంటల్లో కాలిపోయాయి. మాచర్ల ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పినా, అప్పటికే పశుగ్రాసం బూడిదైపోయాయి.

అధిక రసాయనాలతో దిగుబడి పతనం

పెదకూరపాడు: పంటల సాగులో రైతులు అధిక ఎరువులు, రసాయన మందులు వినియోగించడంతో దిగుబడి తగ్గి, భూమిసారం కోల్పోతుందని జిల్లా డీఆర్సీ డీడీఏ మద్దినేని శివకుమారి అన్నారు. మంగళవారం పెదకూరపాడు రైతు సేవా కేంద్రంలో రాష్ట్రీయ కృషి వికాస యోజనలో భాగంగా సమగ్ర పంటల యాజమాన్యంపై అన్నదాతలకు శిక్షణనిచ్చారు. డీఆర్సీ ఏవో అరుణకుమారి, ఏవో కృష్ణయ్య, కూటమి నేతలు బ్రహ్మయ్య, ఆంజనేయులు, అప్పారావు, సర్పంచి రాజు తదితరులు పాల్గొన్నారు.

20న సీపీఐ మహాసభ

అచ్చంపేట, న్యూస్‌టుడే: సీపీఐ నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, రామకృష్ణ కోరారు. అమరావతిలో ఈనెల 20న మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అచ్చంపేటలో మహాసభ కరపత్రాలు పంపిణీ చేశారు.

వైద్య పరీక్షలు చేయించుకోవాలి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: హెచ్ఐవీ బాధితులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు అన్నారు. ఆసుపత్రిలోని లింక్ ఏఆర్‌టీ ప్లస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరు నెలలకు ఒకసారి రక్తపోటు, మధుమేహం పరీక్షలు విధిగా చేయించుకోవాలన్నారు. ఆర్ఎంవో డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతినెలా వైరల్ లోడ్ సీడీ 4, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారని, ఏఆర్‌టీ మందులు వాడేవారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎట్టకేలకు కదులుతున్న పనులు

ముప్పాళ్ల: సత్తెనపల్లి- నరసరావుపేట మార్గంలో నార్నెపాడు అడ్డరోడ్డు వద్ద గుంటూరు బ్రాంచి కాలువపై వంతెన శిథిలావస్థకు చేరింది. నూతన వంతెన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. గత డిసెంబరు మొదటివారంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేసినా ఇప్పటివరకు పనులు మొదలవ్వలేదు. తాజాగా పనులు మొదలయ్యాయి.

ఎంపీఈవోలకు రెన్యూవల్ కష్టాలు

రెంటచింతల, న్యూస్‌టుడే: అన్నదాతలకు అండగా ఉండే ఎంపీఈవోలకు పునరుద్ధరణ కష్టాలు ఏటా తప్పడంలేదు. ఏటా ఆర్థిక సంవత్సరం ముగింపు మార్చి 31 వరకే విధుల్లో ఉంటారు. ఏప్రిల్ 1 నుంచి తిరిగి వారిని పునరుద్ధరిస్తున్నట్లు జీవో వెలువడాల్సి ఉంది. నాలుగు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. జీవో ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నందున కొద్దిరోజుల్లో ఉత్తర్వులు వెలువడతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.



ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యుంటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిఫాల్ట్‌గా అదృశ్యమవుతాయి. ముందుముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!

అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్స్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతోంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు ".onion" డొమైన్లను వాడుకుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరపున వెబ్ పేజీలను శోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

ఈనాడు its@eenadu.in

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర.. 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్.. ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా

ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

- చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
- డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?

తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

(c) eenadu

చిట్టిబుర్రకు చక్కనైన పాఠం

అంగన్‌వాడీలకు నవచేతన, ఆధార్ శిల పుస్తకాల సరఫరా

బాలలకు పంపిణీ చేసిన పుస్తకాలు

న్యూస్‌టుడే, భామిని, కొమరాడ చిన్నారుల భవితే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అంగన్‌వాడీల్లో బాల్యం నుంచే అమ్మభాషలో నాణ్యమైన బోధన అందిస్తూ, పిల్లలకు చక్కగా అర్థమయ్యే రీతిలో పాఠాలు రూపొందించిన రెండు కొత్త పుస్తకాలను ఈ ఏడాది అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో పిల్లలతో పాటు తల్లులకు ఉపయోపడే అంశాలు పొందుపరిచి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది.

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు	
● ఐసీడీఎస్ ప్రాజెక్టులు	: 10
● మొత్తం అంగన్‌వాడీలు	: 2064
● మినీ కేంద్రాలు	: 639
● ప్రధాన	: 1425
● 7 నుంచి 36 నెలల చిన్నారులు	: 27,233
● 37 నుంచి 72 నెలల బాలలు	: 28,024

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రస్తుతం ప్రాథమిక విద్య అందిస్తున్నారు. మూడేళ్లలోపు చిన్నారులను ప్రీ ప్రైమరీ-1, మూడు నుంచి ఆరేళ్లలోపు వారిని పీపీ-2గా విభజించి బోధిస్తున్నారు. వీటికి సంబంధించిన పుస్తకాలు నెల క్రితమే చేరాయి. కొత్తగా నవ చేతన, ఆధార్‌శిల పుస్తకాలను చేర్చారు. వీటి ద్వారా కబుర్లు, కథలు చెప్తూ, వినోదం పంచుతూ పాఠాలు, పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వారితో ఎలా ప్రవర్తించాలి వంటి అంశాలను చిత్రాలతో సహా రూపొందించారు. చిన్నారికి మూడేళ్లు వచ్చేవరకు ఏం చేస్తే శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఎదుగుతారో వివరించారు. వీటితో అంగన్‌వాడీ కార్యకర్తలు బాలింతలు, తల్లులకు అవగాహన కల్పిస్తారు. అభ్యసన మొత్తం ఆటలు ఆడించే ప్రక్రియగానే ఉంటుంది.

కార్యకర్తల పాత్ర కీలకం

చిన్నారుల మెదడులో అభివృద్ధి, సమగ్ర ఎదుగుదలలో అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర కీలకం. 85 శాతం మెదడు అభివృద్ధి ఆరేళ్లలోపే పూర్తవుతుంది. ఈ సమయంలో సరైన సంరక్షణ, ప్రేరణ, అనుభవాత్మక ఆలోచన, ఆసక్తి, శ్రద్ధ పెంపొందించాలి. దీనికోసం అంగన్‌వాడీ సిబ్బందికి పుస్తకాలు అందించాం. వీటిలోని అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు శిక్షణ ఇచ్చాం. అమలు తీరును పర్యవేక్షిస్తున్నాం. – శాంతి భవానీ, ఐసీడీఎస్ సీడీపీవో, భామిని

శాకంబరిగా కన్యకా పరమేశ్వరి



సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా మంగళవారం అమ్మవారిని, వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాకంబరిగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

నేల తడిసేనా.. రైతు మురిసేనా?

- ★ తోటపల్లి కాలువల్లో సమస్యలు
- ★ నేడు నీటి విడుదల

న్యూస్‌టుడే –వీరఘట్టం

ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఏటా సాగు కష్టాలు తప్పడం లేదు. తోటపల్లి ఎడమ, పాత కుడి ప్రధాన కాలువలు మెరుగు పడక ఇబ్బందులు పడుతున్నారు. కాలువల ఆధునికీకరణ అర్ధాంతరంగా నిలిపేయడంతో ఉపాధి హామీ ద్వారా పొదలు, పూడిక తొలగించారు. కొన్నిచోట్ల షట్టర్లు తుప్పు పట్టి పనికిరాకుండా పోయాయి. లస్కర్ల కొరత వేధిస్తోంది. బుధవారం తోటపల్లి ఎడమ, పాత కుడి ప్రధాన కాలువల ద్వారా సాగునీరు విడుదల చేయనున్నారు. దీంతో ఈ ఏడాదైనా నీరు సక్రమంగా అందుతుందో.. లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

తోటపల్లి ఆధునికీకరణకు 2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.139 కోట్లు మంజూరు చేసింది. నాటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పాలకొండ మండలం నవగాం వద్ద భూమి పూజ చేశారు. 2018లో రూ.195.38 కోట్లకు పెంచి నిధులు మంజూరు చేశారు. ఇందులో రూ.40 కోట్లు ఖర్చు చేసి 23శాతం పనులు మాత్రమే చేశారు. 2021లో పనులు పునః ప్రారంభించి, ఎడమ కాలువ పరిధిలో 16 కి.మీ., పాత కుడి కాలువలో 9.37 కి.మీ. మేర కాంక్రీటు లైనింగ్ పనులు మాత్రమే చేశారు.

సరఫరాకు అంతరాయం?

ఎడమ కాలువ పరిధిలో వీరఘట్టం, పాలకొండ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, పాతకుడి కాలువ పరిధిలో విజయనగరం జిల్లా వంగర, బలిజిపేట, గరుగుబిల్లి మండలాలు ఉన్నాయి. రెండు కాలువల పరిధిలో స్థిరీకరణ ఆయకట్టు 39,544 ఎకరాలు ఉంది. అనధికారికంగా మరో 29,456 ఎకరాలు సాగవుతోంది. ఆధునికీకరణ అటకెక్కడంతో పాత నిర్మాణాలు కొన్ని శిథిలమయ్యాయి. దీంతో సాగునీటి సరఫరాకు అంతరాయం కలిగే పరిస్థితి ఏర్పడింది. సాగునీటి కోసం రైతుల మధ్య పలుమార్లు వివాదాలు చోటు చేసుకున్నాయి.

34 మంది లస్కర్లకు 9 మంది మాత్రమే ఉన్నారు. దీంతో కాలువల పర్యవేక్షణ కరవవుతోంది. సీజనల్ లస్కర్లను నియమించాలని రైతులు కోరుతున్నారు.

అచ్చపువలస ఎడమ ప్రధాన కాలువ నుంచి 6వ బ్రాంచి ముఖద్వారం వద్ద షట్టర్ దుస్థితి

వివరాలు ఇలా

కాలువ	ఆయకట్టు (ఎకరాల్లో)	ఓపెన్‌హెడ్ ఛానెళ్లు	డిస్ట్రిబ్యూటరీలు	బ్రాంచి కాలువలు
ఎడమ	31,200	04	32	08
కుడి	8,344	05	12	11

శివారుకు నీరందిస్తాం..

తోటపల్లి ఎడమ, పాత కుడి ప్రధాన కాలువల ద్వారా సాగు నీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటాం. సమస్యలు పరిష్కరించి, శివారు భూములకు నీరందేలా కృషి చేస్తాం.

– గన్నిరాజు, డీఈఈ, జలవనరుల శాఖ

తరగతి ఫస్టొచ్చినా.. లాస్టొచ్చినా నీవేనమ్మా!

జిల్లాలోని సీతానగరం మండలం తామరకండి పంచాయతీ రేపటివలస ప్రాథమిక పాఠశాలలో పరిస్థితి ఇది. ఇక్కడ ప్రస్తుతం ఒక ఉపాధ్యాయుడు, ఒక విద్యార్థి మాత్రమే మిగిలారు. గతేడాది ముగ్గురు పిల్లలు ఉండగా ఇద్దరు ఆరో తరగతిలో చేరేందుకు వెళ్లిపోయారు. మరో విద్యార్థిని నాలుగో తరగతి చదువుతున్నా వేరే పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ఈనెల 10న ఒకటో తరగతిలో ఒక విద్యార్థిని చేరడంతో ఆమెకు ఉపాధ్యాయుడు డి.సత్యనారాయణ బోధిస్తున్నారు. గ్రామంలో బడిఈడు పిల్లలు మరెవరూ లేరని ఎంఈవో సూరిదేముడు తెలిపారు. – న్యూస్‌టుడే, సీతానగరం

రేపు గిరిజన సంక్షేమ సంస్థ డైరెక్టర్ రాక

పార్వతీపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ సంచాలకురాలు సదాభార్గవి గురువారం జిల్లాకు రానున్నారు. పార్వతీపురం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. జీవో 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో గిరిజనుల అభిప్రాయాలు, ప్రత్యామ్నాయ అంశాలపై చర్చించే అవకాశం ఉందని ఐటీడీఏ పీవో అశుతోష్‌శ్రీవాస్తవ తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం గిరిజన సంఘాల నాయకులతో ముందస్తు సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జయరాజు, తమ్మయ్య, చంద్రశేఖర్, రంజిత్‌కుమార్, విప్లవ్‌కుమార్, సురేష్‌సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

చెడును తరుముదాం : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

పాలకొండ, న్యూస్‌టుడే: సమాజంలో చెడును తరుముదామని ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి పేర్కొన్నారు. 'సంకల్పం' పేరిట అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వివరాలు తెలియజేయాలని, కేసులు నమోదు చేయకుండా, కౌన్సెలింగ్ ఇచ్చి మార్పు తెస్తామన్నారు. చిన్నారులకు గుడ్, బ్యాడ్ టచ్‌లు, వనితలకు శక్తియాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. మహిళా భద్రతపై శక్తి వారియర్స్ దృష్టి సారించాలన్నారు. సైబర్ క్రైం పెరుగుతోందని, తెలియని లింకులు తెరవద్దన్నారు. డీఎస్పీ ఎం.రాంబాబు, ఎస్సై ఎం.చంద్రమౌళి, కళాశాల ఉపప్రధానాచార్యులు జయమణి, కోఆర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లన్నారు.. గుల్లచేశారు

- ● ఆర్థికభారం మోపిన నాటి వైకాపా ప్రభుత్వం
- ● టిడ్కో లబ్ధిదారులకు నేటికీ తప్పని యాతన

ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఓ అందమైన స్వప్నం. పేద, మధ్యతరగతి వర్గాలైతే పస్తులుండైనా స్వగృహం సాకారం కావాలని కష్టపడతారు. అలాంటి ఇంటి కలను అయిదేళ్లపాటు ఊరిస్తూ వచ్చిన నాటి వైకాపా ప్రభుత్వం ఆఖర్లో లబ్ధిదారులపైనే రుణభారం మోపింది. ఇదీ టిడ్కో గృహాల కథ. టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్ బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన దృష్టికి సమస్యలు తీసుకెళ్లేందుకు లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

– న్యూస్‌టుడే, సాలూరు


లబ్ధిదారుల పేరున అప్పులు తెచ్చి ఆరేళ్లుగా పనులు చేయని 365 చ.అ.ఇళ్లు

రోడ్డు కోసం గోతులు తవ్వి వదిలేయడంతో వర్షం నీరు చేరిందిలా..

పట్టణ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు తెదేపా ప్రభుత్వం 2018లో టిడ్కో గృహాలను మంజూరు చేసింది. సాలూరు పురపాలిక పరిధిలో 1,440 మంది లబ్ధిదారులను ఎంపిక చేసింది. 300, 365, 430 చదరపు అడుగుల గృహాలను నిర్మించింది. గత వైకాపా ప్రభుత్వం రివర్స్ టెండర్ల పేరుతో 192 పేదల ఇళ్లు రద్దు చేసింది. 1,248 నిర్మించాల్సి ఉంది. వీటిలో 365 చ.అ.ఇళ్లు 96 ఉండగా 90 మంది లబ్ధిదారుల పేరుతో పలు బ్యాంకుల్లో రూ.1.80 కోట్లు ప్రభుత్వం అప్పుగా తీసుకొచ్చింది. అయిదే ళ్లలో సిమెంటు పని కూడా చేపట్టలేదు. ఇదే సమయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన రుణాలకు వడ్డీలు చెల్లించాలని బ్యాంకర్ల నుంచి లబ్ధిదారులకు నోటీసులు వెళ్లడంతో ఆందోళన చెందారు. దీనికి తోడు వారు డిఫాల్టర్‌గా మారడంతో సొంత అవసరాలకు సైతం అప్పు పుట్టని పరిస్థితి నెలకొంది.

సదుపాయాలూ కరవే..

300 చదరపు అడుగుల గృహాలకు సంబంధించి 96 పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మిగిలిన 1056 ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి గతేడాది ఫిబ్రవరిలో గృహ ప్రవేశాలు హడావుడిగా చేయించారు. తాగునీరు, రహదారులు, కాలువ నిర్మాణ పనులు చేపట్టలేదు. దీంతో మౌలిక వసతులు లేక లబ్ధిదారులు ఇళ్లకు తాళాలు వేసి అద్దె నివాసాల్లో ఉంటున్నారు. కాలనీలో ఇళ్లకు విద్యుత్తు మీటర్లు అమర్చడంతో లబ్ధిదారులపై ఛార్జీల భారం పడుతోంది. బకాయిలు చెల్లించక గుత్తేదారు పనులు ఆపేశారని, పూర్తి చేయాలని నోటీసులు ఇచ్చామని టిడ్కో డీఈ శశిధర్ తెలిపారు.

గాలుల బీభత్సం

మన్యంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ గాలులతో కూడిన వర్షం పడింది. గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఎల్విన్‌పేట నుంచి గుణుపురం వెళ్లే ప్రధాన రహదారిలోని తాటిశీల సమీపంలో రెండు వృక్షాలు రహదారిపై కూలిపోయాయి. గంట పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానిక యువత స్పందించి వాటిని తొలగించారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

జీజీహెచ్‌లో అదనపు గదుల నిర్మాణానికి కసరత్తు

వైద్య విభాగం, న్యూస్‌టుడే: మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అదనపు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసేందుకు విజయవాడ నుంచి ఏపీఎంఎస్ఐడీసీ ముఖ్య కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాసరావు మంగళవారం జిల్లాకు విచ్చేశారు. తొలుత సర్వజన ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం వైద్య కళాశాల నిర్మాణ పనులను చూశారు. సూపరింటెండెంటు ఎస్.అప్పలనాయుడు, సర్కిల్ ఇంజినీర్ కె.విజయ్‌కుమార్, జిల్లా ఈఈ కె.భారతి తదితరులు పాల్గొన్నారు.

పక్షోత్సవాల్లో పంచాయతీలకు పురస్కారాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నుంచి పారిశుద్ధ్య పక్షోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా అన్ని పంచాయతీలు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. ఎవరు నిర్లక్ష్యం వహించినా, వ్యాధులు ప్రబలినా బాధ్యులపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రతి మండలంలో బాగా పనిచేసిన మూడేసి పంచాయతీలకు పురస్కారాలు అందజేస్తామని ప్రకటించారు. రోజు, పక్షం, నెల, మూడు నెలలకు లక్ష్యాలు విధించుకుని పనులు చేపట్టాలన్నారు. ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు, వైద్యులు విధిగా తమ పరిధిలోని పీహెచ్‌సీలను తనిఖీ చేయాలన్నారు. డీపీవో కొండలరావు, డీఎంహెచ్‌వో భాస్కరరావు, డ్వామా పీడీ రామచంద్రరావు, ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు పాల్గొన్నారు.

బిడ్డ ఏడ్చింది.. అమ్మ మనసు మురిసింది!

డోలీతో గర్భిణిని తీసుకువెళ్తున్న గ్రామస్థులు

ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో శిశువు

మీరు విన్నది నిజమే. ఏడిస్తే బాధపడాలి కదా? అనేగా మీ సందేహం. ఓ మన్యం మహిళ ప్రసవ వేదన.. బిడ్డ కోసం పడ్డ యాతన ఇది. గిరిజన గ్రామాలకు చెందిన గర్భిణులకు డోలీ మోతలు, పురిటి కష్టాలు తప్పడం లేదు. నెలలు నిండిన ఓ తల్లికి పురిటి నొప్పులు రావడంతో గ్రామానికి రోడ్డు మార్గం లేక ఆసుపత్రికి వెళ్లేందుకు పడిన వేదన మాటలకందనిది. మార్గమధ్యలో ప్రసవమవ్వగా పుట్టిన బిడ్డ ఏడవడం లేదని తెలిసి ఆ తల్లి గుండె విలవిల్లాడిపోయింది. బిడ్డ ఏడుపు విన్న తర్వాతే అమ్మ మనసు కుదుటపడింది.

సాలూరు మండలం కొదమ పంచాయతీ కొంజపాక గ్రామానికి చెందిన కొండతామర సుందరి అనే గర్భిణికి మంగళవారం పురిటినొప్పులు వచ్చాయి. గ్రామానికి రోడ్డు లేక గ్రామస్థులు డోలీ కట్టి పొలాల గట్లపై ఆమెను నాలుగు కిలోమీటర్ల దూరంలోని దుగ్గేరుకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆటోలో శంబర పీహెచ్‌సీకి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం సాలూరు ప్రాంతీయాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవమై మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించి శిశువు ఏడవడం లేదని గుర్తించారు. వెంటనే తల్లీబిడ్డను విజయనగరం ఘోషాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యం అందించడంతో శిశువు ఏడ్చాడు. ప్రస్తుతం వారి ఆరోగ్యం బాగుందని వైద్యులు తెలిపారు.

– న్యూస్‌టుడే, మక్కువ, సాలూరు గ్రామీణం

విశ్రాంత ఉద్యోగుల ఆందోళన

కలెక్టరేట్ వద్ద శిబిరంలో విశ్రాంత ఉద్యోగులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జి.జగన్నాథం, డి.గణపతిరావు మాట్లాడుతూ. . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛను వ్యాలిడేషన్ అమెండ్‌మెంట్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందినవారు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. 12వ పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని, డీఆర్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఈహెచ్‌ఎస్‌ను రూ.5 లక్షలకు పెంచాలన్నారు. రైలు, విమాన సర్వీసుల్లో విశ్రాంత ఉద్యోగులకు రాయితీలు అమలు చేసేలా చూడాలన్నారు.

కేజీబీవీ ప్రత్యేకాధికారిణి.. నలుగురు సిబ్బంది సస్పెన్షన్

పార్వతీపురం పట్టణం, సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలంలోని కరాసవలస కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ప్రశాంతితో పాటు నలుగురు కుక్‌లను సస్పెండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఏపీసీ తేజేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేసవి సెలవుల ముందు విద్యాలయాన్ని మంత్రి జి.సంధ్యారాణి సందర్శించిన సమయంలో విద్యార్థులకు పెట్టిన భోజనం నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు. ఉడకని అన్నం పెట్టడం, కొందరు విద్యార్థులకు భోజనం చాలని పరిస్థితి చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేపట్టి జిల్లా సమగ్ర శిక్షా ఛైర్మన్, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు నివేదిక అందజేశారు. ఆయన ఆదేశాలతో అయిదుగురినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏపీసీ తెలిపారు.

150 మందికి వైద్య పరీక్షలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 150 మంది పోలీసులకు శ్రీకాకుళం, విజయనగరం ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు చేసినట్లు ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు.

పదవీ విరమణ సన్మాన శుభాకాంక్షలు

ఎందరో విద్యార్థులకు విద్య నేర్పి, వారి ఉన్నతగమ్యాలకు చేరుకునేందుకు దోహదపడ్డ మీకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ...

మీ పూజ్యులు తండ్రి : (Late) రాపిపల్లి వెంకటరావు
తల్లి : (Late) పద్మావతి
శివ్వాం (గ్రామం), గరుగుబిల్లి (మండలం)
మామగారు : బంటుపల్లి గోపాలరావు అత్తగారు : (Late) సీతమ్మ
కుమార్తె - అల్లుడు - మనుమడు
సౌమ్య - బాలకృష్ణ - వేదాంత్‌సాయి
కుమారుడు - కోడలు - మనుమరాలు
రఘు - అపర్ణ - సర్వజ్ఞ
అక్కాచెల్లెళ్లు : రూపవాణి (భర్త (Late) వెంకటరావు), శశికళ (భర్త గోపాలకృష్ణ)
సోదరులు : శ్రీను - (భార్య రాధిక), వాసుదేవరావు (భార్య చారుమతి)
బావమరిది : మల్లిబాబు (భార్య అనూరాధ)

శ్రీమతి & శ్రీ రాపిపల్లి శివదయాళ్, శ్రీవాణి దంపతులు
శంబర, మక్కువ మండలం

సన్మానం తేది : 16-7-2025దిన బుధవారంనాడు శంబర గ్రామంలో సన్మానం జరుగును.

అక్రమాలు తగ్గేలా.. ఆదాయం పెరిగేలా..!

న్యూస్‌టుడే– విజయనగరం పట్టణం

పురపాలికల్లో చేపట్టే అభివృద్ధి పనులకు.. అక్కడ పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతో కమిషనర్ల ఆధ్వర్యంలో బిల్లు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో ఆస్తిపన్ను ఆదాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో సీడీఎంఏ ఆదేశాల మేరకు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఆస్తిపన్ను మదింపుపై ముమ్మర పరిశీలన జరుగుతోంది.

పన్ను తగ్గుదల కారణాలపై సర్వే

ఆయా ప్రాంతాల రీజనల్ డైరెక్టర్ల ద్వారా జిల్లాల వారీగా పురపాలక సంఘాల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు ఈ బృందంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, రాజాం, నెల్లిమర్ల, పాలకొండలో ప్రస్తుతం సర్వే జరుగుతోంది. ఒక మున్సిపాలిటీలో వేరే మున్సిపాల్టీకి చెందిన సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. విజయనగరం, నెల్లిమర్లకు జీవీఎంసీ అధికారులను.. పార్వతీపురం, సాలూరుకు బొబ్బిలి నుంచి బృందాలను పంపించారు.

సర్వే చేస్తున్న బృందం(పాతచిత్రం)

లోటుపాట్ల గుర్తింపు

కొన్ని అసెస్‌మెంట్లకు సంబంధించి ఆస్తిపన్ను తక్కువ మదింపు జరిగినవి గుర్తించి.. వాటికి గల కారణాలను బృంద సభ్యులు పరిశీలిస్తున్నారు. పలు చోట్ల అదనపు నిర్మాణాలు చేపట్టినా కొత్త పన్ను అమలు కాకపోవడం, వాణిజ్య సముదాయాన్ని నివాస భవనంగా పరిగణనలోకి తీసుకోవడం వంటి లోపాలు గుర్తిస్తారు. ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం జరిగితే, ఆస్తుల విభజన వల్ల పన్ను తగ్గే అవకాశం ఉంటుంది. ఇటువంటి వాటిని విశ్లేషించి ఏ కారణంతో పన్ను తక్కువ మదింపు జరిగిందనే నివేదిక ఇవ్వాల్సి ఉంది.

జిల్లాల్లో అన్ని రకాల ఆస్తులకు సంబంధించి పన్నులు

పేరు	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)
పాలకొండ	8,125	3.42
పార్వతీపురం	14,313	17.38
సాలూరు	12,808	7.98

విశ్లేషణ కోసమే సర్వే.. ఉమ్మడి జిల్లాలో అసెస్‌మెంట్లకు విధించిన ఆస్తిపన్ను తక్కువగా ఉన్న జాబితాలను డీఎంఏ కార్యాలయం ఆయా పుర, నగరపాలక, నగర పంచాయతీలకు పంపించారు. తగ్గుదలకు గల కారణాలను గుర్తించేందుకు అన్ని చోట్ల సర్వే జరుగుతోంది. ఈ విధానంతో మున్ముందు ఆస్తి పన్ను మదింపు విషయంలో తప్పిదాలకు తావులేకుండా ఉంటుంది. – రవీంద్ర, ఆర్డీ, విశాఖ రీజియన్

బాష్పాంజలి

భౌతికంగా దూరమైన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం

భర్త: పట్నాయకుని శశిభూషణరావు

కీ.శే. పట్నాయకుని లీలావతి గారు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9000866020, 8008597609

(c) eenadu

పట్టు తప్పింది.. లక్ష్యం నేల వాలింది..!

మక్కువ మండలం ఎ.వెంకంపేటలోని రక్షిత మంచినీటి పథకం ఇది. గ్రామంలోని ఓ కాలనీకి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో పదేళ్ల కిందట దీన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ సుమారు వంద కుటుంబాలు ఉంటాయి. కింద రాళ్లు పెట్టి, దానిపై ట్యాంకు నిర్మించేశారు. నాణ్యత లోపం, సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో మూడేళ్లకే కింది భాగంలో పగుళ్లు ఏర్పడి పక్కకు ఒరిగిపోయింది. నేటికీ ట్యాంకును బాగు చేసేందుకు అధికారులెవ్వరూ చొరవ చూపకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణం సరిచేయాలని, తాగునీరు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మక్కువ

అశోక్‌కు అభినందనల వెల్లువ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు మంగళవారం బంగ్లాకు విచ్చేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. మంత్రి సంధ్యారాణి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, ఎమ్మెల్యేలు తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ, విజయచంద్ర, బేబినాయన, కోండ్రు మురళీమోహన్, నిమ్మక గోపాలకృష్ణ, లోకం నాగమాధవి, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంపకృష్ణ, మాజీ మంత్రులు పడాల అరుణ, నారాయణస్వామినాయుడు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పి.యశస్వి ఉన్నారు.

అశోక్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి సంధ్యారాణి. చిత్రంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తదితరులు

బరువు.. బాధ్యతగా సాగాలమ్మా..

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆసియా ఛాంపియన్‌షిప్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన కొండకరకాం గ్రామానికి చెందిన క్రీడాకారిణి రెడ్డి భవానీని జేసీ సేధుమాధవన్ మంగళవారం తన కార్యాలయంలో సత్కరించారు. క్రీడా ప్రాధికార సంస్థ తరఫున రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. వచ్చే ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వరరావు, శిక్షకుడు ఆనంద్ పాల్గొన్నారు.

క్రీడాకారిణిని అభినందిస్తున్న జేసీ సేధుమాధవన్

ఎరువు కోసం ఆందోళన వద్దు

సీతానగరం, న్యూస్‌టుడే: ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ అందజేస్తామని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. సీతానగరం మండలంలోని కాశాపేటలో డీకేటీ విధానంలో డీఏపీ, కౌలు రైతులకు ధ్రువపత్రాలు మంగళవారం అందజేశారు. కౌలు కార్డులు 11 నెలల వరకు చెల్లుబాటు అవుతాయన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నవధాన్యాల సాగును పరిశీలించారు. భూమి సారవంతం కావడానికి పచ్చిరొట్ట ఎరువులు దోహదం చేస్తాయని, సాగుపై దృష్టి సారించాలన్నారు. డీవీఓ రాబర్ట్‌పాల్, డీఈవో రాజశేఖర్, ఏవో అవినాష్, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దారు ప్రసన్నకుమార్, ఎంఈవో-2 వెంకటరమణ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవధాన్యాల పంట పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

అవకాశాలకు పాస్‌పోర్టు

విజయనగరం తపాలా కార్యాలయంలోనే కేంద్రం

న్యూస్‌టుడే- విజయనగరం కోట

ఉమ్మడి జిల్లావాసులు పాస్‌పోర్టు సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. విజయనగరం కంటోన్మెంట్ తపాలా కార్యాలయంలోనే సేవలు అందుతున్నాయి. కొత్త పాస్‌పోర్టు, రెన్యువల్ చేసుకునేందుకు ఇక్కడ అవకాశం ఉంది. తత్కాల్ పాస్‌పోర్టు కావాలంటే మాత్రం విశాఖలోని ప్రధాన కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది.

పాస్‌పోర్టు కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న తపాలా సిబ్బంది

దరఖాస్తులిలా..

పాస్‌పోర్టు అవసరమైనవారు ముందుగా www.passportindia.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. స్లాట్ బుక్ చేసుకునేందుకు POPSK VZM (పోస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రం, విజయనగరం) అని ఎంపిక చేసుకొని దరఖాస్తు వివరాలు నమోదు చేయాలి. అనంతరం ఒక తేదీని కేటాయిస్తారు. ఆ రోజు కేంద్రానికి వెళ్లాలి.

తీసుకెళ్లాల్సిన ధ్రువపత్రాలు

- పుట్టిన తేదీ నిర్ధారణకు పదో తరగతి మార్కుల జాబితా, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పథకం బాండు ఏదో ఒకటి తప్పనిసరిగా ఉండాలి.
- చిరునామా కోసం ఆధార్ కార్డు, ఏదైనా బ్యాంకు ఖాతా పుస్తకం, ఓటరు గుర్తింపు కార్డు వంటి వాటిలో ఒకటి ఉండాలి.
- పుట్టిన తేదీ, చిరునామాకు సంబంధించిన పత్రాల్లో పేర్లు, చిరునామా తేడా లేకుండా చూసుకోవాలి.

రుసుము ఇలా..

15 ఏళ్లలోపు వారైతే రూ. 1,000, పెద్దవారైతే రూ. 1,500 చొప్పున రుసుము చెల్లించాలి. సీనియర్ సిటిజన్స్ కొత్తగా దరఖాస్తు చేస్తే పదిశాతం రాయితీ ఉంటుంది. రూ. 1,350 చెల్లిస్తే సరిపోతుంది. రెన్యువల్ అయితే పూర్తి రుసుము చెల్లించాలి.

మరికొన్ని సేవలు..

- పాస్‌పోర్టు ఉన్నప్పటికీ విదేశాల్లో ఉద్యోగం, చదువు కోసం వెళ్లే వారి నుంచి పలు దేశాలు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ అడుగుతుంటాయి. దాన్ని కూడా ఈ కేంద్రంలో పొందవచ్చు. దీని కోసం రూ.500 రుసుము చెల్లించాలి.
- ఈ కేంద్రంలో రోజుకు 40 పాస్‌పోర్టులు, 5 పోలీస్ క్లియరెన్స్ ధ్రువపత్రాలు మంజూరుకు అవకాశం ఉంది. గతంలో పాస్‌పోర్టు ప్రధాన కార్యాలయం నుంచి ఒకరు ఇక్కడ తప్పనిసరిగా ఉండేవారు. ప్రస్తుతం వారానికి ఒకసారి వచ్చి పరిశీలించి వెళ్తున్నారు.

అంతరాయం లేకుండా అందిస్తున్నాం..

విజయనగరంలోని సేవా కేంద్రంలో ఎటువంటి అంతరాయం లేకుండా సేవలు అందిస్తున్నాం. పాస్‌పోర్టు సేవల కోసం నిత్యం ఇద్దరు సిబ్బంది తప్పనిసరిగా ఉంటారు. దరఖాస్తుదారుల ధ్రువపత్రాల్లో లోపాలుంటే ఇబ్బంది అవుతుంది.
– కె.శ్రీనివాసు, తపాలాశాఖ సూపరింటెండెంటు, విజయనగరం

మహిళలను భాగస్వామ్యం చేయాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీలో మహిళలను భాగస్వామ్యం చేయాలని డీఆర్డీఏ పీడీ కె. సావిత్రి సూచించారు. గ్రామ పేదరిక తగ్గింపు ప్రణాళికపై సెర్ప్- డీఆర్డీఏ పరిధిలో పనిచేస్తున్న ఏపీఎం, సీసీలకు జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల ప్రణాళికలను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలన్నారు. ఎస్‌హెచ్‌జీ, పంచాయతీ రాజ్ సంస్థల సమన్వయంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. డీపీఎంలు ఎ. చిరంజీవి, ఎస్.రాజశేఖర్, వి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ సావిత్రి

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పూసపాటిరేగ, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: వెంపడాం ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీల్లో పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎం.సూర్యకుమారి మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారన్నారు. జాతీయస్థాయి పోటీలు 26 నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో జరగనున్నాయన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

40 లక్షల చేప పిల్లల పెంపకం

చేప పిల్లలు విడుదల చేస్తున్న ఏడీఏ, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మత్స్యకార సంఘాలకు అందజేసేందుకు 40 లక్షల చేప పిల్లలను పెంచుతున్నట్లు మత్స్యశాఖ ఏడీఏ సంతోష్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలంలోని డుమ్మంగి కేంద్రంలో 40 లక్షల చేప పిల్లలను సర్పంచి క్రాంతి కుమార్ చేతులమీదుగా మంగళవారం విడుదల చేశారు. ఏడీఏ మాట్లాడుతూ.. మత్స్యకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, 3 నెలల వయసున్న చేప పిల్లలను కేంద్రంలో పెంచి జలాశయాల్లో విడుదల చేసేందుకు ఇస్తామన్నారు. తెదేపా ఎస్టీసెల్ కన్వీనర్ భూషణరావు, సిబ్బంది చాందిని, సురేష్, ఇంద్రజ ఉన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి జిందాల్ సమస్య

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోటలోని జిందాల్ భూ నిర్వాసితుల సమస్యలు, ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం వాటిల్లుతున్న అంశంపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంటు సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రను అమరావతిలో కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మంగళవారం తెలిపారు. న్యాయం చేస్తానని, దీనిపై నివేదికను జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఇవ్వాలని సూచించారన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ అడ్డగింపు

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడ మండలంలోని మారిక గ్రామంలో ఏర్పాటు చేయదలచిన రైవాడ ఓపెన్ లూప్ పంపెడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేపట్టేందుకు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారుల బృందాన్ని సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం అడ్డుకున్నారు. గ్రామ పొలిమేరల్లో రోడ్డుకు అడ్డంగా కంచె వేసి నిరసన తెలిపారు. ప్రాజెక్టు కోసం 213.80 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఇందులో 62.2 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, మరో 151.60 ఎకరాల జిరాయితీని రైతుల నుంచి సేకరించాల్సి ఉంది. ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు సామాజిక నిపుణులు ఎ.మాధవరెడ్డి, పి.దేవరాజు, వేపాడ డీటీ పి.రామకృష్ణ, ఆర్ఐ రామలక్ష్మీ సుమారు 8 కిలోమీటర్లు కాలినడకన కొండపైకి వెళ్లగా వారిని గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలోనే సామాజిక సర్వేను అడ్డుకున్నారని, ఇప్పుడు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చామని, వివరాలు చెప్పాలని అధికారులు వారిని కోరారు. దీనిపై గిరిజన సంఘం నాయకులు జలారి వీర్రాజు, గెమ్మెల బాబూరావు, సోమేష్, అప్పలనాయుడు స్పందిస్తూ.. ఏళ్లుగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నామని, మైదాన ప్రాంతంలో ఎలా బతకగలమని చెప్పడంతో అధికారులు అక్కడ్నుంచి వెనుదిరిగారు.

రోడ్డుకు అడ్డంగా కంచె వేసి, ఎస్ఐఏ బృంద సభ్యులను అడ్డుకుంటున్న గిరిజనులు

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మహిళల ఫోన్లలో శక్తి యాప్ ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఉంటుందని అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అన్నారు. మంగళవారం నగరంలోని ఆపెక్స్ కళాశాలలో విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపద సమయంలో అందులోని బటన్ నొక్కితే పోలీసు బృందం క్షణాల్లో చేరుకుంటుందన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఏ వాహనం ఎక్కినా భయపడాల్సిన పనిలేదని, సేఫ్ ట్రావెల్ ఆప్షన్ క్లిక్ చేసి, ఎక్కడికి వెళ్లాలో రాస్తే సరిపోతుందన్నారు. ఆ ప్రాంతానికి చేరుకున్నారో లేదో అనే విషయాన్ని పోలీసులు గమనిస్తూ ఉంటారన్నారు. 18 ఏళ్ల లోపు అమ్మాయిలను వేధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. మహిళా స్టేషన్ సీఐ నర్సింగరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ పి.సౌమ్యలత

17 వరకు అభ్యంతరాల స్వీకరణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్-2047పై ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలు, సూచనలు చేయడానికి ఈనెల 17 వరకు గడువు ఇచ్చారు. అధికారులు జిల్లా కేంద్రానికి వచ్చి ఈనెల 14, 15 తేదీల్లో కలెక్టరేట్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్‌లో vmrda.gov.in ద్వారా 17లోగా తెలపవచ్చని వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనరు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. రెండు రోజుల్లో 11 వరకు అభ్యంతరాలు వచ్చినట్లు వీఎంఆర్‌డీ ఏపీవో పి.అమ్మాజీరావు చెప్పారు. జేపీవో నిర్మల, ఎస్‌డీఎం సతీష్, ఏడీఎం రమేష్ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ టెండర్ల పరిశీలన.. విజయనగరం అర్బన్: మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలోని అంగన్‌వాడీలకు సరకుల సరఫరాకు టెండర్ల ప్రక్రియను కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ సేధుమాధవన్ పర్యవేక్షించారు. ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి తదితరులు పాల్గొన్నారు.

తాళాలు విరగ్గొట్టి.. బియ్యం ఎత్తుకెళ్లి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గతంలో కొన్ని నెలలకు సంబంధించి బియ్యం ఇవ్వకపోవడంతో గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరుగా రేషన్ దుకాణం తాళాలు విరగ్గొట్టి బియ్యం బస్తాలను ఎత్తుకెళ్లారు. మూడు రోజుల క్రితం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలంలోని గొయిపాకలో కిత్తలాంబ, రసాబడికి చెందిన ప్రజలకు రేషన్ సరకులు ఇస్తారు. గతంలో ఇక్కడ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో డీలర్‌ను 2024 ఆగస్టులో సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి గ్రామైఖ్య సంఘం ద్వారా వేరే మహిళ డిపో నిర్వహిస్తున్నారు. డీలర్ న్యాయస్థానానికి వెళ్లి స్టే తెచ్చుకొని 2025 మే నుంచి మళ్లీ సరకులు ఇస్తున్నారు. గతంలో 4 నెలలకు సంబంధించిన బియ్యం ఇవ్వాలని లబ్ధిదారులు ఒత్తిడి చేయడంతో ఈనెల 11న ఇస్తామని డీలర్ హామీ ఇచ్చారు. ఇవ్వకపోవడంతో 12న కిత్తలాంబకు చెందిన పలువురు డిపో తాళాలు విరగ్గొట్టి 230 బస్తాల సరకును వాహనంలో తీసుకెళ్లారు. సమాచారం అధికారులకు తెలియడంతో మంగళవారం తహసీల్దారు శేఖర్, జీసీసీ మేనేజరు రాము, ఎస్సై శివప్రసాద్ గ్రామానికి వెళ్లి ప్రజల నుంచి వివరాలు సేకరించారు. బియ్యం పంపిణీ చేస్తామని డీలర్ తెలియజేశారు. చర్చల తర్వాత సంబంధిత బియ్యంను తిరిగి గ్రామస్థులు డిపోకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై చెప్పారు.

వివరాలు సేకరిస్తున్న అధికారులు

అమ్మాయి విషయంలోనే విద్యార్థుల ఘర్షణ!

గట్టిగా దెబ్బతగలడంతోనే కార్తికేయ మృతి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బాల్యం గాడితప్పుతోంది. తెలిసీతెలియని వయసులో చిరు తప్పిదాలు.. వాళ్ల జీవితాలతో పాటు కన్నవారికి కన్నీరు మిగుల్చుతున్నాయి. బొబ్బిలి పట్టణంలో ఇద్దరు బాలుర మధ్య సోమవారం జరిగిన ఘర్షణ అలాంటిదే. ఈ ఘటనలో ఓ విద్యార్థి మృతిచెందిన విషయం తెలిసిందే. ఓ అమ్మాయి విషయంలో కొన్నాళ్ల క్రితం తలెత్తిన మనస్పర్థలు తీవ్ర రూపం దాల్చడంతో కొట్టుకోగా తొమ్మిదో తరగతి విద్యార్థి మృత్యువాతపడ్డాడు. పదో తరగతి విద్యార్థి బాల నేరస్థుల పాఠశాలలో చేరి.. తల్లిదండ్రులకు వేదన మిగిల్చాడు.

పట్టణంలోని రావువారి వీధికి చెందిన సంతోష్, విజయ దంపతులకు కుమారుడు కార్తికేయ, కుమార్తె కీర్తన ఉన్నారు. సెలూన్ దుకాణం నడుపుతున్న సంతోష్ కష్టమైనా ఒక్కగానొక్క కుమారుడిని ఎన్నో ఆశలతో ప్రైవేటు పాఠశాలలో చేర్చారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కార్తికేయకు పదో తరగతి విద్యార్థితో కొన్నాళ్లుగా ఓ అమ్మాయి విషయమై మనస్పర్థలు ఉన్నాయి. ఈ కారణంతో పరస్పరం హేళనగా మాట్లాడుకుంటూ ఉండేవారు. చివరికి పంతాలకు పోయి సోమవారం ఉదయం ఓసారి గొడవపడ్డారు. సాయంత్రం బడి వదిలేసిన తర్వాత కోటలో తేల్చుకుందామని సవాలు చేసుకున్నారు. అనుకున్నట్లే మరోసారి ఘర్షణకు దిగారు. తోటి విద్యార్థులంతా చూస్తుండగానే పిడిగుద్దుల వరకు వెళ్లి, తగలరాని చోట దెబ్బలు పడటంతో కార్తికేయ బలయ్యాడు. ఈ ఘటనపై డీఎస్పీ భవ్యారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో కీలక ఆధారాలు లభ్యం కావడంతో దాడికి పాల్పడిన విద్యార్థిని అదుపులోకి తీసుకుని విశాఖలోని బాల నేరస్థుల పాఠశాలకు పంపారు.

డీఈవో ఎదుట విలపిస్తున్న కార్తికేయ కుటుంబ సభ్యులు

మిన్నంటిన రోదన..

కార్తికేయ మృతదేహానికి మంగళవారం బొబ్బిలి ప్రభుత్వాసుపత్రిలో పంచనామా నిర్వహించారు. బిడ్డ దూరం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. డీఎస్పీ, సీఐ సతీష్‌కుమార్ చేరుకుని వివరాలు సేకరించారు. ఎమ్మెల్యే బేబినాయన, డీఈవో మాణిక్యాలనాయుడు, ఉప విద్యాశాఖాధికారి మోహనరావు, ఎంఈఈ చల్లా లక్ష్మణరావు మృతుడి తల్లిదండ్రులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి పాఠశాల యాజమాన్యం న్యాయం చేయాలని అంబేడ్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య అధ్యక్షతన తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించారు.

అత్యాచారం కేసులో ఏడాది జైలు శిక్ష

పార్వతీపురం పట్టణం, పాచిపెంట: మోసం, అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. సంబంధిత వివరాలను ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం తెలిపారు. పాచిపెంట మండలం సరాయివలసకు చెందిన ఎం.రామరాజు ఓ యువతిని ప్రేమ, పెళ్లి పేరిట నమ్మించి మోసం చేశాడు. 2021లో ఆమెకు బిడ్డ పుట్టిన తర్వాత పెళ్లికి నిరాకరించాడు. బాధితురాలు కేసు పెట్టారు. నేరారోపణ రుజువు కావడంతో ఏడాది జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎన్.పద్మావతి తీర్పు ఇచ్చారు. సాలూరు గ్రామీణ సీఐ రామకృష్ణ, ఎస్సై వెంకటసురేష్, కోర్టు పీసీ బి.రామకృష్ణ, హెచ్‌సీ రాజును ఎస్పీ అభినందించారు.

నాలుగు ఇసుక లారీల పట్టివేత

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండలంలో అధిక ఇసుక లోడుతో వెళ్తున్న నాలుగు లారీలను పట్టుకొని మోటారు వెహికల్ అధికారులు మంగళవారం రూ. 2 లక్షల అపరాధ రుసుము విధించారు. అందిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం నుంచి విశాఖ వైపునకు పరిమితికి మించి అధిక ఇసుక లోడుతో వెళ్తున్న నాలుగు లారీలను స్థానిక పెట్రోలింగ్ పోలీసులు పట్టుకున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో జిల్లా మోటారు వెహికల్ అధికారులకు అప్పగించారు. దీనిపై ఆర్టీవో అధికారులను సంప్రదించగా వివరాలు వెల్లడించేందుకు గోప్యత పాటించారు. ఒక్కో వాహనానికి రూ.52 వేలు అపరాధ రుసుము విధించినట్లు విశ్వసనీయ సమాచారం.

కాలువ విషయంలో ఇరువర్గాల వివాదం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: పొలంలో కాలువ విషయమై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఆరుగురికి గాయాలైన ఘటన మండలంలోని నారాయణపట్నంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నారాయణపట్నానికి చెందిన జనసేన మండలాధ్యక్షుడు అచ్చింనాయుడు.. సామంతుల రమణలకు చెందిన వ్యవసాయ భూములు పక్కపక్కనే ఉన్నాయి. గతంలో పొలంలో ఉన్న సాగునీటి కాలువ హద్దులను అచ్చింనాయుడు మార్చడంతో ఆ కుటుంబ సభ్యులను మంగళవారం రమణ నిలదీశాడు. మమ్మల్ని ప్రశ్నించడానికి నువ్వు ఎవరంటూ రమణపై వారు దాడి చేయగా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెప్పారు. వారంతా రాత్రి అచ్చింనాయుడు కుటుంబంపై కర్రలతో దాడిచేశారు. ఇరు కుటుంబాలకు చెందిన ఆరుగురికి గాయాలయ్యాయి. వీరిని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.



తలకు గాయంతో అచ్చింనాయుడు

పిచ్చికుక్క దాడిలో 14 మందికి గాయాలు

రేగిడి, న్యూస్‌టుడే: అంబకండిలో మంగళవారం రాత్రి పిచ్చికుక్క దాడిచేయడంతో సుమారు 14 మంది గాయాలపాలయ్యారు. వర్షం కారణంగా గ్రామంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో చీకట్లో కుక్క విరుచుకుపడి గాయపర్చింది. వారికి చికిత్స అందజేస్తున్నట్లు బూరాడ పీహెచ్‌సీ వైద్యాధికారి చలమయ్య తెలిపారు.

EENADU eClassifieds

PROFESSIONAL SERVICES | TO LET | JOBS

ASTROLOGY

శ్రీగాయత్రీ జోతిష్యం, గతం 25 సంII లు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

COMMERCIAL

Siddartha Nagar Wheels Mart 1st Floor 1800 Sft IInd floor 800 Sft near GST Commercial Office (Opp) VZM Town. ✆ 9701129889.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Male House Keeping Boy for House Food and Accomodation Available. Contact: 8897663366.

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ 5, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 5, టెలీ కాలర్లు 5, ఆఫీస్ బాయ్ 1, కారు డ్రైవరు 1, అటెండెంట్ 1, వంట మనిషి కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు, మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

ఇంటర్, డిగ్రీ ఆపై చదువుకున్న యువతీ యువకులకు, గృహిణులకు గొప్ప అవకాశం. మీ ఇంటి వద్ద చేస్తూ నెలనెలా వేలల్లో సంపాదన. ఈ అవకాశం కొందరికి మాత్రమే. ✆ 89787 74595.

FACULTY/ TEACHERS

Wanted PRO's/marketing staff for a reputed residential school in Vizag. No's: 9441225296, 7569534430.

వైకాపా ప్రచారాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు?

విద్యావిభాగం, రింగురోడ్డు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు వైకాపా అనుచరుడిగా మారి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారనే విషయం నగరంలోని సామాజిక మాధ్యమాల గ్రూపుల్లో చర్చనీయాంశమైంది. డెంకాడ మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న ఉపాధ్యాయుడు జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. ఆయన సతీమణి కార్పొరేటర్ కావడంతో వైకాపాకు అనుచరుడిగా మారారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి డివిజన్ తరఫున హాజరయ్యారని వాట్సాప్ గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. పార్టీ నియమించిన ఒక విభాగానికి నేతృత్వం వహించే బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

పీఎం సూర్యఘర్ విస్తృతంగా అమలు చేయాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పీఎం సూర్యాఘర్ పథకం విస్తృతస్థాయిలో అమలు చేయడానికి ఈపీడీసీఎల్ అధికారులు, బ్యాంక్‌లు, సోలార్ వెండర్లు సమన్వయంతో పనిచేయాలని ఏపీఈపీడీసీఎల్ సోలార్ ఎనర్జీ చీఫ్ జనరల్ మేనేజరు బి. సులేఖరాణి కోరారు. మంగళవారం విజయనగరం సర్కిల్ కార్యాలయం విద్యుత్తు భవన్‌లో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రమణమూర్తి, ఆర్ఎం ఎం.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోలార్ ఎనర్జీ చీఫ్ మేనేజర్

లఖ్‌నవూ శిక్షణలో డీసీసీబీ ఛైర్మన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆప్కాబ్ ఆధ్వర్యంలో లఖ్‌నవూలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. రాష్ట్రంలో 13 డీసీసీబీల ఛైర్మన్లకు లఖ్‌నవూ లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాగార్జున పలు సంస్థలను సందర్శించారు. వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

మీ గ్రామంలో పారిశుద్ధ్యం ఎలా ఉంది?

● ఐవీఆర్ఎస్ కాల్స్‌లో సమాచార సేకరణ ● పల్లెల పరిశుభ్రతకు ప్రభుత్వం పెద్దపీట

న్యూస్‌టుడే- చీపురుపల్లి గ్రామీణం

'మీ గ్రామంలో పారిశుద్ధ్యం ఎలా ఉంది? తాగునీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా? ప్రతి రోజూ క్లోరినేషన్ చేస్తున్నారా.. తడి, పొడి చెత్త సేకరణ జరుగుతుందా.. మేం అడిగిన ప్రశ్నలకు చెప్పే నంబర్లను నొక్కండి.' ఇది కొద్ది రోజులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి పలు గ్రామ పంచాయతీల ప్రజలకు వెళ్తున్న ఫోన్ కాల్స్ సంభాషణ. వారిచ్చిన సమాచారం క్రోడీకరించి ఎక్కడైతే పారిశుద్ధ్యం నిర్వాహణ అధ్వానంగా ఉందో గుర్తించి.. జిల్లా అధికారులకు సమాచారమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో స్థితిగతులను తెలుసుకునేలా రోజూ ఉదయం 8 గంటల్లోగా ఆయా గ్రామాలకు పంపిస్తున్నారు. పల్లెల పరిశుభ్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది.

చీపురుపల్లి: విశ్వనాథపురంలో ట్యాంకు శుభ్రం చేసిన వివరాలు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

జడ్పీ సీఈవోతో పాటు డీపీవో, డీడీవో, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, గ్రామీణ నీటి సరఫరా, గ్రామ సచివాలయ విభాగాల సిబ్బందిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు. రోజూ క్షేత్రస్థాయికి వెళ్లి ఆయా గ్రామాల్లోని పారిశుద్ధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, మంచి నీటి వనరుల తీరు, తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్ పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తున్నారు.

సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం..

పది రోజులుగా కార్యక్రమం జరుగుతోంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సూచించిన మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. గ్రామస్థాయిలో స్థానికులు, అధికారులకు అవగాహన కల్పించే ప్రణాళిక వేస్తున్నాం. రోజూ గ్రామ పంచాయతీల్లో చేపట్టే పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాం. – బీవీ సత్యనారాయణ, జడ్పీ సీఈవో, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో తాగునీటి పథకాల వివరాలు..

	విజయనగరం	పార్వతీపురం మన్యం
మండలాలు	27	15
సీపీడబ్ల్యూ పథకాలు	34	11
పీడబ్ల్యూఎస్ ॥	951	810
ఎంపీడబ్ల్యూఎస్ ॥	187	492
ఓపెన్ బావులు	410	1691
చేతిబోర్లు	15,807	7,519

(c) eenadu

మంత్రి దృష్టికి సమస్యలు

సత్యకుమార్‌యాదవ్‌తో ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: జనాభా ప్రాతిపదికన కాకుండా గిరిజనులు అధికంగా ఉన్న నియోజకవర్గంలో అదనంగా వైద్యులు, సిబ్బందిని నియమించాలని వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు ఎమ్మెల్యే విజయచంద్ర విన్నవించారు. మంగళవారం విశాఖలో మంత్రిని ఎమ్మెల్యే కలిశారు. పార్వతీపురంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఆశా వర్కర్లను అదనంగా నియమించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.

అంకితభావంతో పని చేయాలి

వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎంపీ తనూజా రాణి, మాజీ ఎమ్మెల్యే కళావతి

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎంపీ జి.తనూజారాణి సూచించారు. సీతంపేట ప్రాంతీయాసుపత్రిని మంగళవారం సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. ఇటీవల కిడ్నీ, క్షయ, ఎనీమియా కేసులు ఎక్కువగా వస్తున్నట్లు ఆసుపత్రి పర్యవేక్షకుడు శ్రీనివాసరావు తెలిపారు. తాగునీరు, అంబులెన్సులు అందించేందుకు ఎంపీ లాడ్స్ నిధులిస్తామన్నారు. సీటీ, ఎం.ఆర్.ఐ యంత్రాల కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే వి.కళావతి, ఎంపీపీ బి.ఆదినారాయణ, ఆర్ఎంవో డి.వి.శ్రీనివాస్, వైద్య నిపుణుడు శివప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తికి గవర్నర్ పదవి

అశోక్ గజపతిరాజుతో విప్ జగదీశ్వరి, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం, గ్రామీణం, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజును ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యే విజయచంద్ర మంగళవారం విజయనగరంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మహోన్నతమైన వ్యక్తికి ఇలాంటి గౌరవం దక్కడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు రామకృష్ణ, తవిటినాయుడు, సురేష్, భుజంగరావు, శ్రీనువాసు ఉన్నారు. ● అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికి వన్నె తెస్తారని మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు అన్నారు. ఆయనను కలిసి సత్కరించారు.

కళ్ల ముందే ఆపద.. కనిపించదా?

సాలూరు పట్టణంలోని డబ్బివీధి కూడలి వద్ద విద్యుత్తు నియంత్రిక చేతికి అందే ఎత్తులో ఉంది. దీనికి తోడు తీగలు బయటకు వేలాడుతున్నాయి. ఇక్కడ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. సమీపంలో పాఠశాల ఉండటంతో విద్యార్థులు ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగిస్తారు. రద్దీ ఎక్కువ ఉండే ప్రాంతం కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పరిశీలించి చర్యలు చేపడతామని ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

తుప్పు పడుతున్నా.. పట్టించుకోరా?

వీరఘట్టం మేజర్ పంచాయతీకి చెందిన చెత్త తరలించే వాహనమిది. గతంలో ఇక్కడ మూడు ట్రాక్టర్లు, ఒక వ్యానుతో పట్టణంలోని చెత్తను తరలించేవారు. రెండు ట్రాక్టర్లు వినియోగంలో ఉండటంతో మూడోది మూలన పడేశారు. దీంతో ఎండకు ఎండి, వానకు తడుస్తోంది. చుట్టూ పనికిరాని మొక్కలు పెరగడంతో రూ.9 లక్షల విలువైన వాహనం పాడవుతోంది. పారిశుద్ధ్య పక్షోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వినియోగంలోకి తీసుకొస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఇన్‌ఛార్జి ఈవో కోటేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. వాహనాన్ని వినియోగిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

నీరు వచ్చేనా.. గొంతు తడిసేనా..!

పాలకొండ, గ్రామీణం, సాలూరు, పార్వతీపురం పురపాలిక, న్యూస్‌టుడే

దశాబ్దాల క్రితం పథకాలు.. ఎక్కడికక్కడ లీకులతో పట్టణ ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. కేవలం వేసవిలో మాత్రమే కాదు ఏడాది పొడవునా ఇదే సమస్య. పట్టణ ప్రజల కష్టాలు తీర్చేందుకు కేంద్రం 2018లో భారీ తాగునీటి పథకాలకు నిధులు మంజూరు చేసింది. గత వైకాపా పాలనలో పనులు ప్రారంభించినా పూర్తి చేయలేదు. దీంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పనులపై దృష్టి సారించింది.

పాలకొండ శివారు ప్రాంతంలో ట్యాంకరుతో సరఫరా

పాలకొండలో కష్టాలు..

పాలకొండ పట్టణానికి గతంలో నాన్‌అమృత్ పథకంలో భాగంగా ఏఐబీలో రూ.57 కోట్లు మంజూరయ్యాయి. ప్రభుత్వం కొత్త అంచనాల ప్రకారం పనులు పూర్తి చేసేందుకు రూ.71.94 కోట్లు అవసరం అవుతాయని గుర్తించారు. పట్టణంలో 65 కి.మీ. మేర పైపులైను వేయాల్సి ఉంది. ప్రస్తుతం పట్టణంలో 4 రక్షిత పథకాలున్నా తాగునీటికి కొరత ఏర్పడుతోంది. ప్రస్తుతం పట్టణ జనాభా 40 వేలకు చేరింది. చాలా ప్రాంతాలకు తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాల్సి వస్తోంది.

అయిదేళ్లుగా నిరుపయోగంగా పైపులు

సాలూరులో అవస్థలు..

సాలూరు పట్టణంలో నీటి పథకాల నిర్మాణానికి కేంద్రం రూ.68.68 కోట్లు ఇచ్చింది. కొత్త అంచనాల ప్రకారం వ్యయం రూ.100.13 కోట్లకు చేరింది. పట్టణంలో 55 వేల జనాభాకు ఒక్క రక్షిత పథకమే ఉంది. చాలా ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నెలకొంది. సుమారు 5 వేల మందికి వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు.

పార్వతీపురంలో పాట్లే..

పార్వతీపురంలో నాన్‌అమృత్ పనులకు ఏపీయూఐడీఎఫ్‌లో రూ.63.63 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. తాజాగా ఈ అంచనాలు రూ.86.11 కోట్లకు చేరాయి. ప్రస్తుతం పట్టణంలో 62 వేల జనాభాకు 5 పథకాలున్నా పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదు. మూడు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా చేస్తున్నారు. రెండు వీధులకు ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు.

త్వరలో టెండర్లు పిలుస్తాం..

ఏడేళ్ల క్రితం కేంద్రం నాన్‌అమృత్ పథకంలో భాగంగా నిధులు మంజూరు చేసినా పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. పాలకొండ, పార్వతీపురంలో పనులు ప్రారంభించిన కొన్ని నెలలకే నిలిచిపోయాయి. సాలూరులో ప్రారంభం కాలేదు. దీనిపై పురపాలిక డీఈ ఎం.వంశీకృష్ణ మాట్లాడుతూ.. త్వరలో పనులకు టెండర్లు పిలుస్తామన్నారు. గుత్తేదారుతో అంగీకారం జరిగిన రెండేళ్లలో పథకాలు పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు.

చెట్లకు దీపాలు.. రాత్రయితే చీకట్లు

సాలూరు మండలంలోని మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. నాలుగేళ్ల క్రితం ఇక్కడ ఏర్పాటు చేసిన దీపాలు మరమ్మతులకు గురవుతున్నాయి. కొన్ని వెలుగుతున్నా చెట్ల కొమ్మలు అడ్డు రావడంతో ఉపయోగం లేకుండా పోతోంది. దీంతో ఆసుపత్రికి వెళ్లే వారు చీకట్లో దారి కనిపించక ఇక్కట్లు పడుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ మాట్లాడుతూ.. దీపాల మరమ్మతులకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

వాన కురిస్తే.. లుంబూరు వెళ్లలేం

పాలకొండ మండలం లుంబూరు రహదారి అధ్వానంగా మారింది. గత ప్రభుత్వంలో నిర్వహణ లేక 3 కి.మీ. మేర గుంతలే కనిపిస్తున్నాయి. వాటిల్లో నీరు చేరి రాకపోకలు చేయలేని పరిస్థితి. ఓని, గరుగుబిల్లి, గుడివాడ, కొత్తఊరు, జగనన్న కాలనీకి వెళ్లేవారంతా నిత్యం నరకం చూస్తున్నారు. రహదారి బాగుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

సూర్యఘర్ లక్ష్యాల పూర్తికి ఆదేశం

సమీక్షిస్తున్న ఎస్ఈ మల్లికార్జునరావు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ పార్వతీపురం సర్కిల్ పరిధిలో లక్ష్యాలు పూర్తి చేయాలని ఎస్ఈ కె.మల్లికార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీఎం సూర్యఘర్, జన్‌మన్, విద్యుత్తు నియంత్రికల ఏర్పాటు, వ్యవసాయ సర్వీసుల లక్ష్యాలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్తు బకాయిలపై సమీక్షించారు. పీఎం జన్‌మన్ లక్ష్యాలను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈఈ గోపాలరావునాయుడు, అధికారులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన అవసరం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీడీఎంహెచ్‌వో డా. కేవీఎస్.పద్మావతి సూచించారు. మంగళవారం జియ్యమ్మవలస పీహెచ్‌సీని సందర్శించారు. దస్త్రాలు పరిశీలించి సికిల్‌సెల్ ఎనీమియా, టీబీ కేసుల వివరాలు తెలుసుకున్నారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చూడాలన్నారు. వైద్యుడు జగదీష్, హెల్త్ లక్ష్మీకాంతమ్మ, ఏఎన్ఎం, సిబ్బంది ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న డీడీఎంహెచ్‌వో పద్మావతి

పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు

మందులు పరిశీలిస్తున్న అధికారులు

కొమరాడ, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి హాని కలిగించే పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారి రమణయ్య అన్నారు. మంగళవారం గంగరేగువలసలో పురుగు మందు దుకాణాల్లో తనిఖీలు చేశారు. ప్రభుత్వం రద్దు చేసిన మందుల నిల్వలు, దస్త్రాలు పరిశీలించారు. కాలం చెల్లిన మందులు ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఏడీఏ కె.చంద్రరావు, ఏవో సీహెచ్.ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

స్కౌట్స్, గైడ్స్ శిక్షణ ప్రారంభం

సీతానగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని 18 పీఎంశ్రీ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన స్కౌట్స్, గైడ్స్‌కు 5 రోజుల శిక్షణ మంగళవారం జోగింపేట కేజీబీవీలో ప్రారంభమైంది. స్కౌట్స్, గైడ్స్ కార్యదర్శి నారాయణస్వామి, రజియా బేగం, నాగేశ్వరరావు, నారాయణమూర్తి, చిన్నంనాయుడు, విజయకుమార్ ఆధ్వర్యంలో తొలిరోజు ప్రక్రియ జరిగింది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రథమ చికిత్స అందించడం, తాళ్లు, కర్రలతో వంతెనల నిర్మాణం, నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇస్తామని అధికారులు చెప్పారు. డీఈవో రాజకుమార్ ఉన్నారు.

హాజరు వేస్తున్న కార్యదర్శి నారాయణస్వామి

పురయాప్‌తో ప్రజలకు మేలు

సూచనలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే పుర యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పురపాలక ఆర్డీ వి.రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం కమిషనర్లు, అధికారులతో దూర దృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. పార్వతీపురంలో 6 వేల మందితో యాప్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు. కాలువల్లో పూడికతీత పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. మేనేజర్ జి.లక్ష్మి, ఏఈలు సన్యాసిరావు, అప్పారావు, టీపీఎస్ సీహెచ్‌వీ.నారాయణరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? కాశాపేట రాజా కాలనీలో కాలువలు మురుగుతో నిండిపోయాయి. - రామినాయుడు
★ కాలువల్లో పూడికతీత పనులు చేపడతాం. - శ్రీలక్ష్మి, కార్యదర్శి – న్యూస్‌టుడే, సీతానగరం

? బలిజిపేట నుంచి పలగరకు వెళ్లే రోడ్డు కంటే కాలువ ఎత్తులో ఉంది. రహదారిపై నీరు నిలిచిపోతోంది. - ప్రవీణ్
★ పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - విజయలక్ష్మి, ఎంపీడీవో – న్యూస్‌టుడే, బలిజిపేట

? పాలకొండ వెంకటరాయుడు కోనేరు గట్టుపై చెత్తకు నిప్పు పెడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. - రాజేష్, వ్యాపారి
★ నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకుంటాం. - రత్నరాజ్, నగర పంచాయతీ కమిషనరు – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కేకు కోస్తున్న చిరంజీవులు

పార్వతీపురం గ్రామీణం, పురపాలిక, న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణపల్లిలో మాజీ ఎమ్మెల్యే బి.చిరంజీవులు జన్మదిన వేడుకలను అభిమానులు నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ఆర్సీఎం చర్చిలో కుటుంబంతో వెళ్లి విచారణకర్త సునీల్ జోషెఫ్ ఆశీర్వచనాలు పొందారు. అనంతరం కేకు కోశారు.

బదిలీ ఉద్యోగికి సత్కారం

సీతానగరం: సీతానగరం ప్రాంతీయ పశువైద్యశాలలో ఏడీగా విధులు నిర్వహించి బదిలీపై పార్వతీపురం వెళ్లిన సీహెచ్.దీనకుమార్‌ను సిబ్బంది హేమంత్‌కుమార్, ఉమ, ఆనందరావు సత్కరించారు. ప్రస్తుత ఏడీ శ్రీనివాసరావు అధ్యక్షతన సీతానగరం, బలిజిపేట మండలాలకు చెందిన వైద్యాధికారులు, సిబ్బంది వీడ్కోలు పలికారు. వైద్యులు రామారావు, గణేష్, చక్రధర్, సంతోష్‌కుమార్, గోపాలమిత్రలు, సిబ్బంది పాల్గొన్నారు.

కరిరాజుల సంచారం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని నాగావళి పరివాహక ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తోంది. మంగళవారం బిత్రపాడు, బాసంగి గ్రామాల పరిసరాల్లోకి ఏనుగులు రావడంతో ప్రజలు ఆందోళన చెందారు. వ్యవసాయ పనులకు వెళ్లలేక ఇళ్లకే పరిమితం అవుతున్నట్లు వారు చెబుతున్నారు. ట్రాకర్లు పర్యవేక్షిస్తూ రైతులను అప్రమత్తం చేస్తున్నారు.

కొనసాగిన కార్మికుల సమ్మె

పాలకొండ, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిటు జిల్లా అధ్యక్షుడు డి.రమణారావు కోరారు. నగరపంచాయతీ కార్యాలయం ఎదుట మూడోరోజు మంగళవారం మానవహారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పది నెలలుగా కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. జీవో 36 ప్రకారం వేతనాలు అందించాలన్నారు. వై.హరిబాబు, సతీష్, బాబూరావు, శ్రీనివాసరావు, రాజు, నర్సింగరావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సీతానగరం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ తనూజా రాణి హామీ ఇచ్చారు. సీతానగరంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో నాయకులతో సమావేశమయ్యారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగులో ఉన్నాయని పలువురు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. నాయకులు చిట్టిరాజు, శ్రీరాములునాయుడు, ఎంపీపీ రమణమ్మ, రామకృష్ణ, పార్థసారథి, తిరుపతిరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

శాకంబరిగా జ్ఞానసరస్వతి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండలోని నక్కలపేట మృత్యుంజయేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని జ్ఞాన సరస్వతిని మంగళవారం వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గుమ్మడి, అనాస, కర్బూజా, సొరకాయతో తయారు చేసిన శివలింగం అందరినీ ఆకర్షించింది.

రైతులకు అందుబాటులో ఎరువులు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి రాబర్టుపాల్ అన్నారు. మంగళవారం పెదమరికి సచివాలయం పరిధిలో ఎరువుల పంపిణీ తీరును పరిశీలించారు. యూరియాతో పాటు డీఏపీ, పొటాష్, కాంప్లెక్సు ఎరువులు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఏవో అశోక్, సచివాలయ సిబ్బంది ఉన్నారు. ●గరుగుబిల్లి: మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల్లో 194 టన్నుల యూరియా, 133 టన్నుల డీఏపీ సిద్ధం చేసినట్లు ఏడీఏ ఆర్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైతులు అవసరం మేరకు తీసుకోవచ్చని సూచించారు. మండలంలోని శివ్వాం, గొట్టివలసలో ఏవో టి.జ్యోత్స్న పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఈవో హరీష్ ఉన్నారు.

ఏపీటీఎఫ్ అధ్యక్షుడిగా శేషగిరిరావు

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని పలగర ఎంపీ పాఠశాల ఉపాధ్యాయుడు మజ్జి శేషగిరిరావు ఏపీటీఎఫ్ (1938) జిల్లా శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్వతీపురంలో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన శేషగిరిరావును ఎన్నుకున్నారు. ఆయనను సంఘం మండలాధ్యక్షుడు జి.నరసన్నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్.పకీరునాయుడు, కార్యదర్శులు పి.ధనుంజయరావు, కూర్మినాయుడు తదితరులు అభినందించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కళాశాలల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ లాంటివి చేస్తే కఠిన చర్యలు చేపడతామని ఎస్సై పి.అనీష్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు, దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

నేడు టిడ్కో ఛైర్మన్ రాక

సాలూరు, న్యూస్‌టుడే: టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్ బుధవారం సాలూరు రానున్నట్లు ఏఈ స్వాతి, జనసేన పట్టణ అధ్యక్షుడు శివకృష్ణ మంగళవారం తెలిపారు. పట్టణంలోని టిడ్కో గృహాలను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటారన్నారు. పలు అంశాలపై చర్చించనున్నారని చెప్పారు.

ఐటీఐలో ప్రవేశాలకు గడువు పెంపు

సాలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో రెండో విడత ప్రవేశాలకు ప్రభుత్వం మరో అయిదు రోజుల గడువు పెంచినట్లు జిల్లా ప్రభుత్వ ఐటీఐల కన్వీనర్ డి.శ్రీనివాసాచారి మంగళవారం తెలిపారు. ఈ నెల 15తో గడువు ముగియగా 20 వరకు పెంచిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ధ్రువపత్రాలతో 22న కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. 23న ప్రభుత్వ ఐటీఐలు, 26న ప్రైవేటు ఐటీఐలలో ఖాళీగా ఉన్న సీట్లలో చేరవచ్చన్నారు.

ఏఎంసీ అధ్యక్షురాలికి సత్కారం

కళావతిని సత్కరిస్తున్న గ్రామస్థులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: లక్కగూడకు చెందిన గిరిజన మహిళకు మార్కెట్ కమిటీ అధ్యక్షురాలుగా నియమించడంతో గ్రామానికి గౌరవం దక్కిందని పలువురు తెలిపారు. మంగళవారం ఏఎంసీ ఛైర్మన్ కడ్రక కళావతిని మహిళలు, యువత సత్కరించారు. తనకు అప్పగించిన బాధ్యతలు నెరవేరుస్తామని పేర్కొన్నారు.

పంట కుంట.. తీర్చేను చింత

సతివాడలో ఓ రైతు పొలంలో తవ్విన కుంట

భామిని, న్యూస్‌టుడే: భూగర్భ జలాలు పెంచి, రైతులకు సాగునీటి కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం యోచించింది. ఇందుకోసం ఉపాధి హామీ పథకంలో భాగంగా పంటకుంటల తవ్వకాల పనులు ప్రారంభించింది. రైతులు వ్యక్తిగతంగా తమ పొలాల్లో విస్తీర్ణాన్ని బట్టి కొలతల ప్రకారం తవ్విస్తారు. దీనికి ప్రభుత్వం రాయితీ ఇస్తుండడంతో జిల్లాలో ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

జిల్లాలో ఇలా..

మండలాల సంఖ్య	15
పంచాయతీలు	450
ప్రభుత్వ లక్ష్యాలు	11250
మంజూరైన పంట కుంటలు	13825
పూర్తయినవి	10102

నియోజకవర్గంలో పరిస్థితి..

మండలం	మంజూరు	పూర్తి
భామిని	990	727
పాలకొండ	580	417
సీతంపేట	1364	1008
వీరఘట్టం	692	569

త్వరితగతిన పూర్తి..

పంట కుంటల పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. రెండు మీటర్ల లోతు, 20x20 మీటర్ల, పొడవు, వెడల్పులతో నిర్మించే వాటికి రూ. 2.75 లక్షలు, 15x15 మీటర్లకు రూ. 2.30 లక్షల చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తోంది.
– ఏపీడీ శ్రీహరి రావు, ఏపీడీ, సీతంపేట క్లస్టర్

బాధ్యతలు చేపట్టిన పాలకవర్గాలు

సాలూరులో సభ్యులను అభినందిస్తున్న నాయకులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా డి.వెంకటరమణ, సభ్యులుగా నాగార్జున, వెంకటేశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు నాయకులు వారికి అభినందనలు తెలిపారు. సీఈవో నాని, జేఈ పి.జ్యోతి, ఎంపీటీసీ రమాదేవి, నాయకులు పాల్గొన్నారు. ● పార్వతీపురం గ్రామీణం: మండలంలోని పెదబొండపల్లి, బందలుప్పి వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులుగా సూడిగాం మాజీ సర్పంచి జి.చంద్రమౌళి, బి.శ్రావణ్, డైరెక్టర్లుగా సీహెచ్.శ్రీరాములు, బి.కూర్మారావు, ఎన్.సింహాచలం, జె.వెంకటరమణను నియమించారు. వీరు ఎమ్మెల్యే విజయచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. ● గరుగుబిల్లి: మండలంలోని రావివలస పీఏసీఎస్ అధ్యక్షురాలిగా మాజీ ఎంపీపీ కె.గౌరమ్మ ఎంపికయ్యారు. సభ్యులుగా లఖణాపురం గ్రామానికి చెందిన ఎం.రాధ, ఎం.జానకమ్మను ఎంపిక చేశారు.

డీఐవోగా జగన్మోహనరావు

నియామక పత్రం స్వీకరిస్తున్న జగన్మోహనరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఇమ్యునైజేషన్ (డీఐవో) అధికారిగా టి.జగన్మోహనరావును నియమిస్తూ డీఎంహెచ్‌వో భాస్కరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆర్బీఎస్కే, ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారిగా ఉన్నారు. గత నెలలో డీఐవో ఉద్యోగ విరమణ పొందడంతో జగన్‌మోహనరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

మర్యాద పూర్వక కలయిక

శ్రీకాకుళం జిల్లా న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానాను మన్యం ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులోని న్యాయమూర్తి ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధితులకు న్యాయం చేసేలా, నిందితులకు శిక్షలు పడేలా రెండు శాఖల అధికారులు, సిబ్బంది స్నేహపూర్వక వాతావరణంలో సమర్థంగా పనిచేద్దామని వారు ఆకాంక్షించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

సంక్షేమ పథకాలపై ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న భూదేవి, నాయకులు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: 'నా జీవితం ప్రజల సేవకే అంకితమ'ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రావుపల్లిలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఎ.మధుసూదనరావు, ఎం.పురుషోత్తంనాయుడు, ఎ.తవిటినాయుడు, ఎం.సింహాచలంనాయుడు పాల్గొన్నారు. ● పాలకొండ: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గండి రామినాయుడు పేర్కొన్నారు. మండలంలోని ఎం.సింగుపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి, ఇంటింటి ప్రచారం చేశారు. సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ప్రతిభను ప్రోత్సహించేలా పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి అన్ని విధాలా వారిని ప్రోత్సహించేలా పోటీలు నిర్వహించాలని జీసీడీవో భారతి అన్నారు. మంగళవారం పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్కూల్స్ కోఆర్డినేటర్ మధుకిశోర్, హెచ్ఎం వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● వీరఘట్టం, కొమరాడ, గరుగుబిల్లి: వీరఘట్టం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వృత్తి విద్యా పరికరాలపై ప్రధానోపాధ్యాయుడు శొంబరు అవగాహన కల్పించారు. గరుగుబిల్లి కేజీబీవీలో ఎస్‌వో ఛాయాదేవి ఆధ్వర్యంలో నైపుణ్య దినోత్సవం జరిగింది. వృత్తి విద్య శిక్షణ ఉపాధ్యాయురాలు శైలజ పాల్గొన్నారు.

విద్యార్థులకు వివరిస్తున్న హెచ్ఎం శొంబరు, ఉపాధ్యాయులు

(c) eenadu

ఈనాడు ప్రకాశం
బుధవారం 16 జులై 2025

మూలకు చేరిన వాహనం... రోగుల ఒళ్లు హూనం...!

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులు ఆసుపత్రి ప్రధాన ద్వారం నుంచి ఓపీ, అత్యవసర విభాగం, ల్యాబ్, రక్తనిధి తదితర విభాగాలకు వెళ్లడానికి గతంలో ఎంపీ నిధులతో బ్యాటరీ వాహనాలను సమకూర్చారు. ఇవి చాలా కాలంగా క్యాజువాలిటీ విభాగం ముందు మూలకు చేరాయి. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని రోగులు ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఆసుపత్రి ఆర్‌ఎంవో డా.మాధవిలత మాటడుతూ వాహనాలను పరిశీలిస్తామని, బాగోలేకుంటే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.
–ఈనాడు, ఒంగోలు న్యూస్‌టుడే ఒంగోలు నగరం

34 పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని 34 ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ (పీఏసీఎస్)లకు త్రిసభ్య కమిటీలను నియమించారు. ఎన్నికలు జరుగుతాయని భావించినప్పటికీ వివిధ కారణాలతో ఎన్నికల ప్రతిపాదన లేకపోవడంతో త్రిసభ్య కమిటీల నియామకం చేపట్టారు. జిల్లాలో 90 సొసైటీలుండగా, తొలి విడత కింద 34 సొసైటీలకు కమిటీలను ఖరారు చేశారు. వీటిలో ఒంగోలు డివిజన్ పరిధిలో 24 ఉండగా, మార్కాపురంలో 10 ఉన్నాయి.

పేద రైతుల ఇంట ఉపాధి పంట!

- గ్రామీణుల స్వయం సమృద్ధికి సర్కారు చేయూత
- త్వరలో లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్న డీఆర్‌డీఏ

ఈనాడు, ఒంగోలు

జిల్లాలో అత్యధిక జనాభా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉంది. గ్రామాల్లోని పేద రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు వ్యవసాయంతోపాటు దాని అనుబంధ రంగాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. ఇందుకయ్యే ఖర్చులో 50 శాతం రాయితీ రూపంలో అందించడంతోపాటు పేదలు నిలదొక్కుకొనేవిధంగా చేయూతనందించ నుంది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేయనున్నారు. డీఆర్‌డీఏలోని జీవనోపాధులు విభాగం యూనిట్ల పర్యవేక్షణ చేపట్టనుంది. కాస్త నేర్పుగా రాణించేవారు ఎవరైనా పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

- గ్రామాల్లోని పొదుపు సంఘాల్లోని మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులను గుర్తించనున్నారు. పల్లెల్లో పెరటి కోళ్ల పెంపకానికి మరింత ప్రోత్సాహం అందించే విధంగా ఒక్కో లబ్ధిదారుకు పది కోళ్ల చొప్పున అందించనున్నారు. వీటిని పెంచుకుని వాటి విక్రయాల ద్వారా ఆదాయం పొందవచ్చు. కోళ్ల మేత, టీకాలు తదితర వాటికి సాయమందిస్తారు. ఇది ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. జిల్లాలో పెరటి కోళ్ల పెంపకం 2,000 యూనిట్లను అందించాలని ఈ ఏడాది లక్ష్యం పెట్టుకున్నారు. అదేవిధంగా మునగ సాగు తీసుకుంటే లబ్ధిదారుల పేరిట అర ఎకరా పొలం ఉంటే వారు సాగు చేపట్టవచ్చు. మొక్కలు అందించడంతోపాటు పోషణ ఖర్చులు ఇవ్వనున్నారు. బంజరు భూముల్లో వెదురు సాగు ప్రోత్సహించేందుకు 37 సెంట్లు భూమి ఉంటే మొక్కలు అందించడంతోపాటు సాగు అనంతరం కొనుగోలు చేసేవిధంగా ఒప్పందం కుదుర్చుకోనున్నారు. పండ్ల తోటలుండే ప్రాంతాల్లో తేనెటీగల పెంపకం, తీర ప్రాంతాల్లో ఉండేవారు సముద్ర నాచు పెంపకం చేపట్టేవిధంగా చేయూనందిస్తున్నారు.

పెరటి కోళ్ల పెంపకం

ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు కేటాయింపులు

రకం	యూనిట్లు
షేడ్‌నెట్ సాగు	200
వెదురు సాగు	1,000
మునగ సాగు	300
మిల్లెట్ దుకాణాలు	10
తేనెటీగల పెంపకం	300
పెరటి కోళ్ల పెంపకం	2,000
సముద్ర నాచు సాగు	100
చేపల పెంపకం	50
నమో డ్రోన్ దీదీ	38

సాగుకు చేదోడుగా డ్రోన్లు

గ్రామాల్లో పైరుకు పురుగుల మందు పిచికారీకి చేయూతనందించేవిధంగా జిల్లాలో 38 డ్రోన్లు అందించనున్నారు. రూ.లక్షల వ్యయంతో కూడిన డ్రోన్ ఖరీదులో మూడొంతులకు రెండొంతులు రాయితీ రూపంలో అందించనున్నారు. లబ్ధిదారుల కుటుంబంలో ఎవరైనా తప్పనిసరిగా పదోతరగతి చదివి ఉండాలి. వీరికి ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నారు. నారు పెంపకం, కూరగాయల సాగు చేపట్టేవారికి షేడ్‌నెట్ సాగుకు రూ.3 లక్షలపైనే ఖర్చవుతుంది. వీటిని 50 శాతం రాయితీపై అందించనున్నారు. పేదలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చేయూతనిస్తుందని, అర్హులను ఎంపిక చేసి యూనిట్లు విజయవంతంగా నడిపేవిధంగా చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు.

జల పథకానికి పాచి... జనారోగ్యానికెవరు పూచీ?

ప్రజారోగ్యంపై శ్రద్ధ కొరవడిందనడానికి ముండ్లపాడు పంచాయతీ [illegible] తాగునీటి ట్యాంకే నిదర్శనం. ట్యాంకు మొత్తం పాచి పట్టి దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ నీటినే స్థానికులు వినియోగిస్తుండడం గమనార్హం. మరోపక్క ట్యాంకు కుళాయిలకు బిరడాలు లేకపోవడంతో మోటారు వేసిన సమయంలో నిరంతరం వృథాగా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారంతా స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

గిరిజన ఆవాసాల్లో మౌలిక వసతులు: కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గిరిజన ఆవాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. పీఎం జన్‌మన్ పురోగతిపై కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గిరిజనులకు సమర్థంగా అందే విధంగా నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. గృహనిర్మాణాల్లో ప్రతి వారం స్పష్టమైన పురోగతి ఉండాలని ఆదేశించారు. ఆవాస గ్రామాలకు రహదారులు, విద్యుత్తు సౌకర్యం, తాగునీరు, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, వంటగ్యాస్, చరవాణి టవర్ల నిర్మాణం, వంట గ్యాస్ తదితర సేవలందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ అన్వేషణ్!

- పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిక్షేపాలకు పరీక్షలు
- జిల్లాలో సముద్రతీర మండలాల్లో నిర్వహణ

భూగర్భంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిక్షేపాలున్నాయన్న ఉద్దేశంతో ఓఎన్‌జీసీ ఆదేశాల మేరకు జిల్లాలోని సముద్ర తీర మండలాల్లో 'మిషన్ అన్వేషణ్' పేరుతో క్షేత్రస్థాయిలో సర్వేకు శ్రీకారం చుట్టారు. సర్వే విజయవాడ నుంచి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వరకు చేపట్టేవిధంగా ప్రణాళిక రూపొందించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తొలి విడతగా ఈ ఏడాది ఫిబ్రవరిలో కొరిశపాడు మండలం పమిడిపాడులో ప్రారంభం కాగా; అనంతరం అద్దంకి, ముండ్లమూరు, తాళ్లూరు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల పరిధిలోని వ్యవసాయ భూముల్లో పరీక్షల నిర్వహణ పూర్తి చేశారు. తాజాగా ఒంగోలు మండలంలోని గ్రామాల్లో పరీక్షలకు శ్రీకారం చుట్టారు. మండలానికి రెండు, మూడు చొప్పున గ్యాస్ నిక్షేపాలున్నా సమీప అవసరాలకు వినియోగించవచ్చునన్నదే ఓఎన్‌జీసీ ఉద్దేశం. తద్వారా వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గనుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో మట్టి పరీక్షల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. శాటిలైట్ ఆధారంగా 2డీ సర్వే చేపట్టారు. ఇందులో భాగంగా 80 అడుగుల లోతున డ్రిల్లింగ్ చేసి భూమిలోని మట్టిని సేకరిస్తున్నారు. నమూనాలను దిల్లీలోని ఓఎన్‌జీసీ పరిశోధన కేంద్రానికి పంపిస్తున్నారు. అక్కడ ప్రాథమికంగా నిర్ధారణ పూర్తికాగానే 3డీ పరీక్షలు నిర్వహించనున్నారు. తద్వారా భూగర్భంలోని నిక్షేపాలను వెలికి తీసి స్థానిక అవసరాలకు వినియోగించనున్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

పరీక్షల నిమిత్తం డ్రిల్లింగ్ చేస్తున్న ఓఎన్‌జీసీ సిబ్బంది

పరీక్షలు పునఃప్రారంభం

గ్యాస్, పెట్రోల్, డీజిల్, క్రూడాయిల్ నిక్షేపాల పేరుతో ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెం, వెంగముక్కపాలెం, యరజర్ల గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో ఈ నెల 12న డ్రిల్లింగ్ సాయంతో ప్రత్యేక బృందాలు పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అందుకు అవసరమైన విస్తీర్ణంలో ముందస్తుగా జెండాలు పాతారు. భూముల్లో డ్రిల్లింగ్ నిమిత్తం పరికరాలతోపాటు ట్రాక్టర్లను తరలించారు. సమాచారం తెలుసుకున్న ఆయా గ్రామాల రైతులు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని పరీక్షలను అడ్డుకున్నారు. దీంతో ఓఎన్‌జీసీ అధికారులు సోమవారం ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నను కలిసి అనుమతి పత్రాలు చూపడంతో పరీక్షలకు అనుమతి ఇచ్చారు. ఇందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూశాఖాధికారులు సహకరించేవిధంగా ఆదేశాలిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఓఎన్‌జీసీ అధికారులు సర్వేను పునఃప్రారంభించారు. ఒంగోలు మండలంలో సర్వే పూర్తయిన అనంతరం టంగుటూరు, జరుగుమల్లి, పొన్నలూరు, సింగరాయ కొండ మండలాల్లోనూ పరీక్షలు నిర్వహించేవిధంగా ప్రణాళికలు రూపొందించినట్లు ఓఎన్‌జీసీ అధికారులు తెలిపారు.

నిధులొచ్చాయ్!

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రాథమిక విద్యలో చేపట్టిన సంస్కరణల్లో భాగంగా జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన క్లస్టరు సముదాయాలకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. మొదటి ఏడాది రూ.లక్ష చొప్పున నిధులు విడుదల చేసింది. జిల్లాలోని 38 మండలాల్లో 150 క్లస్టర్లు ఉండగా, 2025-26 విద్యాసంవత్సరానికి ఒక్కో క్లస్టరుకు తొలివిడతగా రూ.28,700 కేటాయించింది. మొత్తం రూ.43,05,000 క్లస్టరు హెచ్‌ఎం ఖాతాలకు జమ చేసింది. మరో రెండు విడతలు నిధులు కేటాయించనుంది. ప్రస్తుతం ఇచ్చిన నిధుల్లో ట్రావెలింగ్ అలవెన్స్ కింద రూ.4,700, నిర్వహణకు రూ.10 వేలు, కంటింజెన్సీకి రూ.10 వేలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌కు రూ.4 వేలు ఖర్చు చేసుకోవచ్చునని మార్గదర్శకాల్లో పేర్కొంది. ఎంఈవో కార్యాలయం ఉండే మండల సముదాయానికి ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి రూ.70 వేలు చొప్పున విడుదల చేసింది. మొత్తం 38 మండలాలకు రూ.26,60,000 మంజూరయ్యాయి. వీటిలో ట్రావెలింగ్ అలవెన్స్ కింద రూ.15 వేలు, నిర్వహణకు రూ.20 వేలు, కంటింజెన్సీకి రూ.20 వేలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కొనుగోలుకు రూ.15 వేలు ఖర్చుచేసుకునేవిధంగా మార్గదర్శకాలు జారీ చేసింది.

గురి తప్పిన డ్రాగన్

- భారీగా తగ్గుముఖం పట్టిన ధరలు
- కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన

న్యూస్‌టుడే, కనిగిరి

ఎన్నో పోషక విలువలున్న డ్రాగన్‌ఫ్రూట్ సాగు నష్టాల బాట పట్టింది. ఏటా లాభాలందించే పంట ప్రస్తుతం ధరల్లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏ పంటకు నష్టం వాటిల్లినా డ్రాగన్‌ఫ్రూట్ సాగు చేసి రైతులు ఆదాయం పొందేవారు. అలాంటిది ఎన్నడూ లేనివిధంగా బహిరంగ విపణిలో ధరలేక, కొనుగోలు చేసేందుకు వ్యాపారులు రాక చెట్లపైనే మగ్గిపోవాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని కనిగిరి, హనుమంతునిపాడు, పొన్నలూరు, గిద్దలూరు, దర్శి, తదితర ప్రాంతాలో సుమారు వంద ఎకరాలకుపైగా డ్రాగన్ ఫ్రూట్ సాగవుతోంది. ఒక్క ఎకరా సాగు చేయాలంటే సుమారు రూ. 4 లక్షల వరకు ఖర్చవుతుంది. జూన్ నుంచి నవంబరు వరకు కాపు కాసే ఈ పంట ఎన్నడూ లేనివిధంగా ఎకరాకు 10 టన్నుల వరకు తైవాన్ పింక్ రకం దిగుబడి వచ్చింది , ప్రస్తుత సీజన్‌లో కిలో ధర రూ.150 నుంచి రూ.200 వరకు పలకాల్సి ఉండగా రూ.50కు పడిపోయింది. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ముందుగానే వ్యాపారులు కొనుగోలు చేసేవారు. ఈ ఏడాది ఆ పరిస్థితి లేకుండాపోయింది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి డ్రాగన్‌ఫ్రూట్స్ రావడంతో జిల్లా దిగుబడులకు గిరాకీ లేకుండాపోయింది. కనీసం మన మార్కెట్లో కూడా ధర లేక కొనుగోలు చేసేవారు కనిపించక ఏం చేయాలో అర్థంకాక పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఉద్యానవనశాఖ ఏడీ గోపిచంద్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి దిగుబడులు రావడంతో స్థానిక దిగుబడుల ధర తగ్గిందని, రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

2,338 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో మంగళవారం 2,338 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,592 బేళ్లు రాగా 1,397, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,467 బేళ్లు రాగా 941 బేళ్లు తిరస్కరించారు.

విద్యార్థులకు రవాణా భత్యం!

న్యూస్‌టుడే, పామూరు

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దూరప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా వారిక రవాణా భత్యం చెల్లించేందుకు నిర్ణయించింది. జిల్లాలో 100కి పైగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 2,700 మందికిపైగా విద్యార్థులు దూరప్రాంతాల నుంచి పాఠశాలలకు వస్తున్నట్లు గుర్తించింది. వీరికి రవాణా ఖర్చు భారం కాకూడన్న ఉద్దేశంతో ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున చెల్లించనుంది. ఆ మొత్తాన్ని మూడు నెలలకొకసారి రూ.1,800 చొప్పున విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేయనుంది. పాఠశాలకు నివాసం కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉన్న ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి పిల్లలు, 3 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉండే 6, 7, 8 తరగతుల విద్యార్థులు రవాణా భత్యానికి అర్హులు. గతంలో ఏడాదికొకసారి రవాణా ఛార్జీలు చెల్లింపులు జరిగేవి. ఇలా చెల్లించడం ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులందడంతో మూడు నెలలకొకసారి చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయమై డీఈవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వసతులు, పథకాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి చక్కగా చదివించాలని సూచించారు.

పది కిలోమీటర్ల దూరంలోని డీజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళుతున్న పిల్లిపల్లి, బోయమడుగుల విద్యార్థులు

ప్రశాంతంగా ఏపీపీఎస్సీ పరీక్షలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధ్యాపకుల పోస్టుల భర్తీకి జిల్లాలోని ఆరు కేంద్రాల్లో మంగళవారం ఆన్‌లైన్ విధానంలో ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొలి రోజు పరీక్షలకు 205 మందికి 129 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు కొనసాగనున్న పరీక్షకు మొత్తం 1,950 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దేవరాజుగట్టులోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మార్కాపురంలోని శ్యామ్యూల్ జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, ఒంగోలులోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, రైజ్ కృష్ణసాయి ప్రకాశం, రైజ్ కృష్ణసాయి గాంధీ, నేషనల్ కౌన్సిల్ ఫల్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియాలోని కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయిలో డీఆర్వో ఓబులేసు పరీక్షల నిర్వహణ పర్యవేక్షిస్తున్నారు. పరీక్షలు ఈ నెల 23వ తేదీ వరకు జరగనున్నట్లు డీఆర్వో తెలిపారు.

ఒంగోలులోని ఓ పరీక్ష కేంద్రంలో అభ్యర్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

ముప్పా సురేష్ బెయిల్ పిటిషన్ కొట్టివేత

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తెదేపా నేత, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులో ప్రధాన నిందితుడు ముప్పా సురేష్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సురేష్ మేలో హైకోర్టును ఆశ్రయించారు. జులై 11న పిటిషన్‌ను విచారించిన హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. సురేష్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. కేసు దర్యాప్తు దశలో బెయిల్ మంజూరైతే అవరోధాలు కలిగించే అవకాశాలున్నాయని ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించినట్లు కేసు దర్యాప్తు అధికారి, ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

పచ్చదనంతో కనువిందు చేస్తున్న జలాశయం పరిసరాలు

గుండ్లకమ్మ... చూడచక్కనమ్మ!

గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూపుకోల్పోయిన గుండకమ్మ జలాశయం కూటమి సర్కారు చర్యలతో కొత్త రూపు సంతరించుకుంది. పచ్చదనం కనుమరుగై చిల్లచెట్లతో చిట్టడవుల్లా మారిన ఉద్యానవనాలు నేడు ఆహ్లాదం పంచుతూ సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. బోటు షికారు సైతం సరికొత్త హంగులతో అందుబాటులోకి వచ్చింది. పర్యాటకుల తాకిడి పెరగడంతో జలాశయం పరిసరాల్లో నిత్యం సందడి నెలకొంటోంది. – న్యూస్‌టుడే, మద్దిపాడు

జలాశయంలో బోటు షికారు

వైద్యసేవల్లో లోపం... వేదనలో కార్మిక లోకం!

- జిల్లాలో 40 వేల మందికి అవస్థలు
- డిస్పెన్సరీలో మందులూ అరకొరే

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఈఎస్ఐ పరిధిలోని కార్మికులకు వైద్యసేవలు నామమాత్రంగా మారాయి. ప్రతినెలా వేతనంలో ఈఎస్ఐ వాటా చెల్లింపులు జరుగుతున్నా వైద్యసేవలకు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. కార్మికుల సంఖ్య పెరుగుతున్నా వారికి వైద్యసదుపాయాలు విస్తరించడంలేదు. కేవలం జిల్లాలో మూడు డిస్పెన్సరీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. గతంలో ఒంగోలు, మార్కాపురం, చీమకుర్తిలో ఈఎస్ఐ క్లినిక్‌లు ఉండగా, ప్రస్తుతం ఒంగోలులో మాత్రమే కొనసాగుతోంది. మిగిలినవి ఆరేళ్ల కిందటే మూతపడ్డాయి. ఒంగోలు నగరంలో ఉన్న డిస్పెన్సరీ ఆన్‌లైన్ క్లైమ్‌లు, మెటర్నటీ లీవు సర్టిఫికేట్లు ఇవ్వడానికే ఉపయోగపడుతోందే తప్ప అనారోగ్య సమస్యలకు సాంత్వన కలిగించడంలేదు. పూర్తిస్థాయిలో మందులు ఉండక వెళ్లిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. జిల్లాలో సుమారు 40 వేల మంది ఈఎస్ఐ కార్డుదారులుండగా, వారిలో 13 వేల మంది ఒంగోలు నగరంలోనే ఉంటున్నారు. రూ.10 వేల నుంచి 24 వేలు వేతనం పొందే వారు ఈఎస్ఐలో రిజిస్ట్రేషన్ పొందడానికి అర్హులు. ఎక్కువ మంది చిరుద్యోగులే ఉన్నారు. తమ వేతనంలో నెలకు రూ.75లు చొప్పున చెల్లిస్తుండగా, వారు పనిచేసే యాజమాన్యసంస్థ కొంత వాటా కలిపి ఈఎస్ఐకి జమచేస్తుంది. ఈ విధంగా నెలకు రూ. కోట్లలో చెల్లిస్తున్నారు.

ఆసుపత్రి అవసరం

జిల్లాలో గ్రానైట్ కార్మికులు, రొయ్యల హేచరీల్లో పనిచేసేవారు, పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువగా ఉన్నారు. వీరికి సేవలందించడానికి కనీసం 50 పడకల ఆసుపత్రి అవసరం. ప్రస్తుతం నగరంలో ఉన్న ఏకైన డిస్పెన్సరీలో వ్యాధినిర్ధారణ పరీక్షలు కూడా ఉండడంలేదు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యులు రాసిన మందులు అక్కడ తీసుకోవడానికి వెళితే అన్నీ అందుబాటులో లేక సగం బయట కొనుక్కోవల్సివస్తోందని కార్మికులు వాపోతున్నారు. జిల్లాలో పూర్తిస్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఎంతో కాలంగా కార్మిక సంఘాలు కోరుతున్నా అమలుకు నోచుకోవడంలేదు. వైద్యం కోసం విజయవాడ వెళ్లడం వ్యయ ప్రయాసలతో కూడుకుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒంగోలు నగరంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల / ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రచురణ కొరకు
వివరాలకు సంప్రదించండి
ఈనాడు ప్రకటనల విభాగం
ఈనాడు కార్యాలయము, పేర్నమిట్ట, ఒంగోలు
GST 5% అదనం
97011 12824

స్టార్ హాస్పిటల్స్ వైద్యనిపుణులను ఇప్పుడు స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, ఒంగోలులో సంప్రదించగలరు
STAR HOSPITALS Expertise • Excellence • Empathy Hyderabad

డా. శ్రీనివాస రెడ్డి జి

డా. విశ్వక్‌సేన రెడ్డి పి

17 జులై, 2025 (ప్రతి నెల 3వ గురువారం అందుబాటులో ఉంటారు)
ఉ॥ 10:00 - సా॥ 04:00
స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, వేమూరి మెడికల్స్ వెనుక, సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు
అపాయింట్‌మెంట్ కొరకు, కాల్ చేయండి:
9063 443 707 | 9849 133 956
స్టార్ హాస్పిటల్స్ నానక్‌రామ్‌గూడ • బంజారాహిల్స్

(c) eenadu

టీకా అభయం.. ఆరోగ్యం నిబ్బరం

● చిన్నారులకు వేయించడం బాధ్యత

న్యూస్‌టుడే, పామూరు

చిన్నారులు ఏ వ్యాధుల బారిన పడకుండా ఎదిగితేనే ఆరోగ్యకర సమాజం తయారవుతుంది. పూర్వం టీకాలు అందుబాటులో లేకపోవడం, ఉన్నా సరైన అవగాహన లేకపోవడం తదితర కారణాలతో మాతా శిశుమరణాలు జరిగేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేందుకు చక్కటి టీకాలు అందుబాటులోకి వచ్చాయి.

ప్రతి బుధ, శనివారాల్లో..

ప్రతి బుధ, శనివారాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీలు తదితర చోట్ల చిన్నారులు, గర్భిణులకు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

ఈ వ్యాధులకు అడ్డుకట్ట...

- ప్రసవం నుంచి 24 గంటలు: టీబీ, జాండిస్ నుంచి రక్షణకు బీసీసీ, పోలియో, నివారణకు ఓపీవీ 0 డోసు, కామెర్ల వ్యాధి అరికట్టేందుకు హెపటైటిస్ టీకాలు.
- 45 రోజులు: పోలియో నివారణకు ఓపీవీ-1, ఓపీవీ-2, ఓపీవీ-3, ఐపీవీ
- 75 రోజులు: కంఠ సర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, మెదడువాపు, న్యూమోనియా నివారణకు పెంటా-1, 2, 3.
- 105 రోజులు: తీవ్ర నీళ్ల విరోచనాలు, వాంతులు, జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన, బరువు తగ్గడం వంటి నివారణకు ఆర్‌వీవీ-1, 2, 3.
- 9-12 నెలలు: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్-1, అంధత్వ నివారణకు విటమిన్-ఎ, మెదడువాపు నివారణకు జేఈ-1, దగ్గు, జ్వరం, శ్వాసలో ఇబ్బందుల నివారణకు ఎఫ్ఐవీవీ-3, అంధత్వ నివారణకు విటమిన్-ఏ2
- 5-6 సంవత్సరాలు: కంఠ సర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం నివారణకు డీపీటీ-2

ఉప్పలపాడులో బాలికకు టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

అందుబాటులో 12 రకాల వ్యాక్సిన్లు

పుట్టి బిడ్డ నుంచి 16 ఏళ్ల వయసు వరకు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు 12 రకాల వ్యాక్సిన్‌లు వేస్తున్నాం. పిల్లలకు తల్లులు, గర్భిణులు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలి.
- డాక్టర్ ఎ.సుజన, డిప్యూటీ డీఎంహెచ్‌వో, కనిగిరి

భక్తుల కొంగుబంగారం మిట్టపాలెం నారాయణుడు

■ 17న స్వామి ఆరాధన మహోత్సవం

న్యూస్‌టుడే, సి.ఎస్.పురం

జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్య క్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఈ నెల 17వ తేదీన స్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహణ చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోరిన కోరికలు తీర్చే ఇంటి ఇలవేల్పుగా, కొంగు బంగారంగా నారాయణుడుడిని కొలుస్తారు. గురువారం జరిగే ఆరాధన మహోత్సవంలో స్వామికి పంచామృత పంచగవ్యములతో అభిషేకం, గణపతి పూజ, కలశ స్థాపన తదితరాలు జరుగుతాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకుంటారు.

ఏడాదికి రూ.1.90 కోట్ల ఆదాయం : నారాయణస్వామి ఆలయం అంచలంచెలుగా అభివృద్ధి చెంది నేడు దివ్య క్షేత్రంగా వెలుగొందుతోంది. ప్రస్తుతం ఆలయంలో భక్తులకు 60కి పైగా విశ్రాంతి గదులు ఉన్నాయి. ఏడాదికి రూ.1.90 కోట్లు మేర ఆలయానికి ఆదాయం వస్తోంది. జిల్లాలో అధిక ఆదాయం వచ్చే ఆలయాల్లో ఇది తొలిస్థానంలో ఉంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీగిరి రాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ కోరారు.

మూలవిరాట్టు

మిట్టపాలెం నారాయణస్వామి ఆలయం

తెదేపా నేత నిమ్మ తోటకు నిప్పు

● వైకాపా నాయకుల దుశ్చర్య: చేకూరి ఆరోపణ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు నిమ్మతోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. వారి దుశ్చర్యతో రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని, వైకాపా నాయకుల వెనుక ఉన్నారని ఆయన ఆరోపిస్తున్నారు. బాధితుడి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మొగళ్లపల్లెలో సోమవారం రాత్రి దుండగులు చేకూరి సుబ్బారావు మూడెకరాల నిమ్మతోటకు నిప్పు పెట్టడంతో కాపుకొచ్చిన చెట్లన్నీ కాలిబూడిదయ్యాయి. పదేళ్ల నుంచి ఆయన తోటను సంరక్షించుకుంటూ వస్తున్నారు. స్థానిక రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. తనను ఆర్థికంగా దెబ్బతీసేందుకు వైకాపా నాయకులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని సుబ్బారావు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన మంగళవారం వై.పాలెం పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

మొగళ్లపల్లెలో కాలిపోయిన నిమ్మ తోట

రొయ్య రైతులను ఆదుకోండి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ధరలు తగ్గి రొయ్య రైతులు నష్టపోతున్న నేపథ్యంలో విద్యుత్తు రాయితీ ఇచ్చి ఆదుకోవాలని జిల్లా రొయ్య రైతుల సంఘం నేతలు కోరారు. మొత్తం 1,800 మంది రైతులు ఉండగా వెయ్యి మందికి మాత్రమే రాయితీ అందుతోందని... పది ఎకరాలకు మించిన విస్తీర్ణం, డీకేటీ భూముల్లో సాగు వంటి కారణాలతో మిగతావారికి వర్తించడం లేదని పేర్కొన్నారు. వారికీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు రోడ్డులోని సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు దుగ్గినేని గోపీనాథ్ నేతృత్వంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో సాగుదారుల సమస్యలపై చర్చించారు. మేత (ఫీడ్) ధర తగ్గిస్తామని కంపెనీలు హామీ ఇచ్చినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లాక్ టైగర్ రకం ధరలు తగ్గకుండా చూడాలని విన్నవించారు. సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల వద్దకు రాయబారం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. గౌరవాధ్యక్షుడు పమిడి సుబ్బానాయుడు, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు శింగంనేని అంజిబాబు, రమణయ్య, రమేష్‌రెడ్డి, వేణుగోపాలరెడ్డి, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం గౌరవాధ్యక్షుడు సుబ్బానాయుడు

పచ్చదనం అల్లుతూ... చల్లదనం పంచుతూ

పచ్చని తీగలు.. అల్లుకున్న పాదులతో ఆ ఇల్లు నందనవనంలా కన్పిస్తోంది. ఎండలు మండిపోతున్న తరుణంలోనూ చల్లదనాన్ని ఇస్తోంది. ఒంగోలు నగరంలోని పాత సుజాతనగర్‌లోని ఆ గృహం పచ్చదనంతో కళకళలాడుతూ వచ్చిపోయేవారిని ఆకర్షిస్తోంది. **- ఈనాడు, ఒంగోలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్
జిల్లా కార్యాలయం:: డోర్ నెం:58-9-20, కామశాస్త్రి వీధి, ఒంగోలు 523 001

2025-27 సంవత్సరములకు సంబంధించి ప్రజా పంపిణీ పథకం క్రింద స్టేజి-II ద్వారా ఆహార ధాన్యములు మరియు ఇతర నిత్యావసర వస్తువులు రవాణా చేయుట కొరకై

టెండరు నోటీసు

నెం. పి.డి.ఎస్/స్టేజి-II Tr./3/2025 తేది:15.07.2025

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఒంగోలు వారి తరఫున ప్రకాశం జిల్లాలోని 8 మండల స్థాయి గోదాముల **1. చీమకుర్తి 2. కంభం 3. గిద్దలూరు 4. కనిగిరి 5. మార్కాపురం 6. ఒంగోలు 7. పామూరు 8. సింగరాయకొండ** నుండి సదరు స్టాక్ పాయింట్లకు అనుసంధానము చేసిన మండలములలో గల చౌకధరల దుకాణములకు, మరేదైనా నిర్ణయించబడు ప్రదేశాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు, మధ్యాహ్న భోజన పథకము బియ్యము కాలానుగుణంగా ప్రవేశపెట్టే మరే ఇతర ప్రభుత్వ పథకం కింద అయిన రెండో దశ చేయుటకు 2025-27 సంవత్సరమునకు అనగా 31.03.2027 వరకు ఆన్లైన్ (https://apeprocurement.gov.in) టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.స	వివరములు	తేది	సమయము
1.	ఆన్లైన్ నందు అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకునే తేదీ సమయం	16.07.2025	ఉదయం 11.00 గంటల నుండి
2.	ఆన్లైన్ నందు అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకునే చివరి తేదీ సమయం	24.07.2025	మధ్యాహ్నం 4.30 గంటలకు
3.	ఆన్లైన్ నందు అప్లికేషన్‌ని సమర్పితం చేసుకునే చివరి తేదీ సమయం	24.07.2025	సాయంత్రం 5.30 గంటలకు
4.	టెక్నికల్ సాంకేతిక బిట్టున ఓపెనింగ్ తేది మరియు సమయం	25.07.2025	ఉదయం 10.00 గంటలకు
5.	ఫైనాన్షియల్ ఆర్థిక బిట్టును ఓపెనింగ్ తేదీ మరియు సమయం	29.07.2025	ఉదయం 10.00 గంటలకు

పూర్తి వివరాలు మరియు టెండర్ ఫారం పొందుటకుగాను (https://apeprocurement.gov.in) నందు వివరములు పొందగలరు. ఎటువంటి కారణం తెలుపకుండా ఈ టెండర్లను పూర్తిగాగాని పాక్షికంగాగాని రద్దు చేయుటకు తిరస్కరించుటకు మరియు కొత్తగా టెండర్లు పిలుచుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ప్రకాశం వారికి పూర్తి అధికారం కలదని తెలియజేయడమైనది.

సం/- **జాయింట్ కలెక్టర్ & పదవీరీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, ఒంగోలు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ బ్రాంచ్ (08999), ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002

స్వాధీనత ప్రకటన (లాంఛనాత్మక)

(స్థిరాస్తి కొరకు) రూల్ 8(1) & (2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా,** యొక్క దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ పెట్లూరి హనుమంతరావు,** తండ్రి : కొండయ్య, ఫ్లాట్ నెం.308, బాలాజీ టవర్స్, అంజయ్య రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002. **హామీదారు: శ్రీమతి పెట్లూరి జానకి దేవి,** భర్త : హనుమంతరావు, ఫ్లాట్ నెం.308, బాలాజీ టవర్స్, అంజయ్య రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002. **(NPA - EB HL A/c No.31438079553)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.10-02-2025** నాటికి **రూ.14,12,804/-** (అక్షరాల పద్నాలుగు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.10.02.2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మొ॥ వాటితో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.10-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత కొంత బకాయి చెల్లించినారు.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.10.02.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.14,12,804/-** (అక్షరాల పద్నాలుగు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా,** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ పెట్లూరి హనుమంతరావు, తండ్రి : కొండయ్య గారికి చెందిన ఆస్తి : ఐటమ్-1: ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఒంగోలు మున్సిపాలిటీ, ఒంగోలు టౌన్ మరియు రాజీవ్ నగర్, సర్వే నెం.280/2 వద్ద 806.7/9 చ॥గ॥లు లేదా 677 చ॥మీ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 37 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.14079/2010, రిజిస్ట్రేషన్ తేది.22.09.2010 ప్రకారం కలదు. **హద్దులు: తూర్పు :** 20 అ॥ల వెడల్పు రోడ్డు - విస్తీర్ణం 137 అ॥లు, **దక్షిణం :** 60 అ॥ల వెడల్పు రోడ్డు - విస్తీర్ణం 53 అ॥లు, **పడమర :** శ్రీ కొత్తా పిచ్చమ్మ మరియు ఇతరుల ఆస్తి - విస్తీర్ణం 137 అ॥లు, **ఉత్తరం :** శ్రీమతి శివరాజు కమలమ్మ గారి ఆస్తి - విస్తీర్ణం 53 అ॥లు.,
ఐటమ్-2: పైన తెలిపిన హద్దులలోని "శ్రీ శ్రీనివాస నిలయం" అను పేరు గల ప్రతిపాదిత అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు 1577 చ॥అ॥లు (ప్లింత్ ఏరియా + కామన్ ఏరియా) విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.404. **హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కారిడార్ మరియు ఓపెన్ టు స్కై.

తేది : 10-07-2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : టౌన్ బ్రాంచ్, ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఐసీడీఎస్ బడ్జెట్‌లో కోత తగదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలపై పని భారం తగ్గించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తోందని విమర్శించారు. 2024 జులైలో వేతనాలు పెంచుతామని ఒప్పందం చేసుకున్నా నేటికీ పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. సెప్టెంబర్ 20, 21న ఒంగోలులో నిర్వహించనున్న సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సంఘం నాయకులు ఎం.రమేష్, జీవీ.కొండారెడ్డి, సుబ్బమ్మ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

మూడు నెలల్లో పనులు పూర్తిచేయండి: డీఆర్ఎం

దొనకొండ, న్యూస్‌టుడే: ఆగిన పనులు వెంటనే మొదలుపెట్టి మూడు నెలల్లో పూర్తి చేయాలని గుంటూరు రైల్వే డివిజినల్ మేనేజర్ సుదేష్ణ సేన్ అన్నారు. దొనకొండలోని రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం మంగళవారం ప్రత్యేక బోగీలో వచ్చారు. అన్ని గదులు, సౌకర్యాలను పరిశీలించారు. రెండు సంవత్సరాల క్రితం అమృత్ భారత్ పథకం కింద రూ.18.19కోట్లు మంజూరయ్యాయి. వీటితో చేపట్టిన పనులు సగంలోనే ఆగిపోయినట్లు అధికారులు తెలపటంతో ఎందుకు ఆగాయని అడిగి తెలుసుకొని మ్యాపులను పరిశీలించారు. గుత్తేదారులను పిలిపించి వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తిచేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 3వ ప్లాట్‌ఫారంలో నీరు రావటంలేదని, మరుగుదొడ్లు శుభ్రం చేసేవారు లేక ఉపయోగంలో లేవని ఆర్వో ప్లాంట్‌కు నీరు రాకపోవటంతో నీటికోసం ఇబ్బందులు పడుతున్నామని డీఆర్ఎం దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లారు. కొత్తగా వచ్చానని సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. లాక్‌డౌన్ ముందు దొనకొండ స్టేషన్‌లో అన్ని రైళ్లు ఆగేవని ప్రస్తుతం కొన్ని మాత్రమే ఆగుతున్నాయని ఈ మార్గంలో నడిచే రైళ్లు ఆపాలని విన్నవించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం రమేష్‌బాబు, సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్, సీనియర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రైల్వే వైద్యులు ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం సుదేష్ణ సేన్

ఆక్రమణలు అడ్డుకున్నందుకు మహిళలపై దాడి

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం పంచాయతీ పరిధి గంగపాలెంలో మహిళలపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కొందరు అనుచరులతో కలిసి దాడి చేశారు. దీనిపై తాళ్లూరు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఆ గ్రామానికి చెందిన సిలార్‌బీ తన తల్లిదండ్రుల దిబ్బ స్థలంలో మూడు నెలల క్రితం రేకులు షెడ్డును నిర్మింపజేసింది. అదే గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి అక్కడి పొలం పక్కన ఉన్న స్థలం నాదేనంటూ ఆమె నిర్మించిన ఇంటిని ఇటీవల కూల్చి వేశాడు. మళ్లీ మంగళవారం దిబ్బ స్థలంలో రాళ్లు పాతిస్తుండగా ఎందుకు రాళ్లు వేస్తున్నారని ఆమె అడగ్గా మౌలాలి కోపోద్రిక్తుడై ఆమెపై దాడి చేసి కొట్టాడు. ఆ సమయంలో ఆమె బంధువు సయ్యద్ వహీదా అడ్డు రావడంతో కొందరు అనుచరులతో కలిసి ఆమెపై కూడా దాడి చేయడంతో గాయాలపాలయ్యారు. అందిన సమాచారంతో ఎస్సై ఎస్. మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన సిలార్‌బీ

రెండు అనువాద రచనలకు నాగభైరవ పురస్కారాలు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రెండు అనువాద సాహితీ రచనలను డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పురస్కారాలకు ఎంపిక చేశారు. ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి రచించిన 'నెత్తురు నది' నవల... ప్రథమ (రూ.10 వేలు); కోనేరు కల్పన రచించిన 'దర్పణం' కథాసంపుటి... ద్వితీయ (రూ.5 వేలు) బహుమతికి ఎంపికయ్యాయి. ఆగస్టు 17న నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలియజేశారు.

సీపీఐ రాష్ట్ర మహాసభల జయప్రదం చేయండి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వచ్చే నెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా సమితి సమావేశంలో మాట్లాడారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడదామన్నారు. విష సంస్కృతికి వ్యతిరేకంగా కళారూపాలను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని లక్ష కుటుంబాలకు మహాసభల కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ తెలిపారు. నాయకులు అందె నాసరయ్య, వై.రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, డి.మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 102, రిటైల్ లైవ్ - 124, చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్- 205

ప్రజానేతగా దామచర్లది చెరగని ముద్ర

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగి ప్రజానేతగా చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే జనార్దన్ కొనియాడారు. ఆంజనేయులు జయంతి సందర్భంగా మంగళవారం... బాపూజీ దుకాణ సముదాయం సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం శ్రమించడంతో పాటు... జిల్లాలో తెదేపా బలోపేతానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలోని విగ్రహం వద్ద నాయకులు అంజలి ఘటించారు. కామేపల్లి శ్రీనివాసరావు, యక్కల తులసీరావు, సింగరాజు రాంబాబు, గుర్రాల రాజ్‌విమల్, షేక్ కపిల్‌బాషా, బండారు మదన్, రావుల పద్మజ, బీరం అరుణ, టి.అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, పార్టీ నాయకులు

706 రేషన్ బియ్యం బస్తాల పట్టివేత

దర్శి, న్యూస్‌టుడే: రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి రంగుల గోతాల్లో ప్యాక్ చేసి తరలించటానికి సిద్ధంగా ఉంచిన వాటిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో దర్శిలో కురిచేడు రోడ్డులోని అన్నపూర్ణ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 706 (25 కిలోల) రేషన్ బియ్యం బస్తాలను సోమవారం రాత్రి పట్టుకోగా ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. ప్యాకింగ్ చేసిన బస్తాల్లో ఉన్నవాటిని రేషన్ బియ్యంగా గుర్తించిన అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని దొనకొండలోని డిపోకు తరలించి, రైస్‌మిల్లు నిర్వాహకుడు అచ్యుత ప్రకాశరావుపై కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ రాధాకృష్ణ తెలిపారు.

పామూరులో ఐటీ దాడులు

పామూరు: పామూరులో ఆదాయ పన్ను రిటర్న్ చేయించే ఆడిట్ కార్యాలయంలో ఆదాయ పన్ను (ఐటీ) శాఖ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. పామూరుకు చెందిన తాళ్లూరి శ్రీనివాస్ ఐటీ రిటర్న్‌లు, తాళ్లూరి కార్తీక్ జీఎస్‌టీ రిటర్న్‌లు చేయిస్తుంటారు. వీరు చేయించిన రిటర్న్‌లలో తేడా లుండడంతో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఆరుగురు ఐటీ అధికారుల బృందం పామూరు వచ్చి రాత్రి 12.30 గంటల వరకు తనిఖీలు చేపట్టారు. వారిద్దరితో అధికారులు మాట్లాడారు. ఐటీ రిటర్న్స్ తయారుచేసే కంప్యూటర్లలోని దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలకు సంబంధించి అధికారులు వివరాలేమీ వెల్లడించలేదు.

ప్రసంగిస్తున్న ప్రభుత్వ సలహాదారు అంకారావు

అడవుల పరిరక్షణపై దృష్టి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు (అటవీకరణ) కె.అంకారావు పేర్కొన్నారు. జిల్లాలోని ఏపీవో, ఈసీ, టీఏలకు డ్వామా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. నల్లమలలో పచ్చదనం పెంపు, అడవుల పరిరక్షణపై దృష్టి సారించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఏపీడీలు భాస్కరరావు, నిర్మలాదేవి పాల్గొన్నారు.

'ఫైనాన్స్ బిల్లుతో ఉద్యోగులు, పెన్షనర్లకు నష్టం'

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు మాట్లాడుతూ... కేంద్రం తెచ్చిన ఫైనాన్స్ బిల్లుతో ఉద్యోగులు, పెన్షనర్లు నష్టపోయే అవకాశం ఉన్నందున ఆ బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ఆర్డీఏ చట్టం రద్దుతో పాటు ఎన్‌పీఎస్ విధానాలను నిలిపివేయాలని కోరారు. కేంద్రం ఎనిమిదో పేకమిషన్‌ను నియమించడంతో పాటు... ప్రతి అయిదేళ్లకోసారి పేరివిజన్ చేపట్టాలన్నారు. పెన్షనర్లు, ఉద్యోగులు, ఒప్పంద కార్మికులకు వైద్యశాలల్లో నగదు రహిత చికిత్స అందించాలన్నారు. రైల్వే, విమాన టికెట్లలో సీనియర్ సిటిజన్ రాయితీలు పునరుద్ధరించాలన్నారు. అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు బి.అంకిరెడ్డి, పరిటాల సుబ్బారావు, ఎండీ ఇబ్రహీం, ఎం.కృష్ణయ్య, మర్రి లక్ష్మీనారాయణ, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం, ఒంగోలు. కోర్సులు: M.Sc ఫుడ్ & న్యూట్రిషన్, M.Sc మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, M.Sc బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్. డిగ్రీ: B.A, B.Com, B.Com కంప్యూటర్స్. సంప్ర॥ ప్రకాశం అకాడమి, ఒంగోలు. 70936 21555.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్ / నో బ్రోకర్స్. M.S.R గ్రూప్, వైజాగ్. Ph: 9491314477.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

JOBS

సింగరాయకొండ శ్రీచైతన్య స్కూల్ నందు పనిచేయుటకు P.E.T, హిందీ టీచర్లు (Primary) మరియు ఆఫీసు స్టాఫ్ కావలెను. సెల్ : 96038 45549.

ఒంగోలు ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు (18-35) సం॥లోపు. జీతం : 12,000. సెల్ : 90305 90855.

ప్రముఖ ఆటోమొబైల్ టూవీలర్ రంగంలో అనుభవం కల్గిన సబ్ డీలర్లు మండలాల వారీగా కావలెను. (మద్దిపాడు, కురిచేడు, కుంట, బేస్తవారిపేట) సంప్ర॥ తిరుమల బజాజ్, ఒంగోలు. 95425 11999.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WWW.RXWALA.COM మా సంస్థ నందు పనిచేయుటకు ఫార్మాశిస్టులు, RMP నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. Cell: 6300923212.

Wijon AI Private Ltd Software Company లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను 10th పాస్ or ఫేయిల్. సంప్ర॥ 89851 88844.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన Marketing Managers, Operation Managers, Field Officers కావలెను. అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. Location: Vijayawada, Guntur & Ongole. ✆ 79972 06111, 72077 73417.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకాశం జిల్లా అన్ని మండలాలలో పనిచేయుటకు ఏరియా ఇన్‌చార్జులు రికవరీ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ: 16K + ఇన్సెంటివ్స్. వ: 30 సం॥లోపు. సంప్ర: వరప్రసాద్ కాంప్లెక్స్ నెల్లూరు బస్‌స్టాండ్ దగ్గర ఒంగోలు. 73823 80603.

పయనీర్ హోండా, ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ 97054 61160, 93980 27849.

పద్మప్రియ ఆటోఫైనాన్స్ ఒంగోలు బ్రాంచినందు పని చేయుటకు లేడి టెలికాలర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. నెహ్రూనగర్, గుంటూరు రోడ్డు, ఒంగోలు. 93939 88877, 80191 91144.

సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పెద్దదోర్నాలలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న వైపాలెం నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్‌బాబు

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఉపాధి హామీ పనుల పరిశీలన

కంభం, న్యూస్‌టుడే: మండలంలోని హజరత్‌గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వీరభద్రాచారి మంగళవారం పరిశీలించారు. చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లపై వైకాపా సస్పెన్షన్ వేటు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కొందరు వైకాపా కౌన్సిలర్లను ఆ పార్టీ అధిష్ఠానం సస్పెండ్ చేసింది. పార్టీలో ఉంటూ అధికార తెదేపాకు అనుకూలంగా పనిచేస్తుండటంతో వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపింది. సస్పెండ్ అయిన వారిలో షేక్ ఇస్మాయిల్, బుస్సెట్టి నాగేశ్వరరావు, టి. రంగలక్ష్మమ్మ, షేక్ ఖుర్షీద్, ఏలూరి జ్యోతి, షేక్ ఫాతిమా, బుర్రి యల్లమ్మ ఉన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది పాలనలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. త్వరలో మార్కాపురం జిల్లా కల సాకారం అవుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని ఎస్సీ పాలెంలో మంగళవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, మాబు, కాశయ్య, జడి లక్ష్మయ్య, సర్పంచి చిత్తూరి హారిక, హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగుల నిరసన

మార్కాపురం పట్టణం: తమ సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను తమకు కూడా వర్తించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు ఆందోళనలు, ధర్నాలు, చేసినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ● గిద్దలూరు పట్టణం: తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మూడో రోజు గిద్దలూరు పురపాలక కార్యాలయం ఎదుట ఇంజినీరింగ్ ఒప్పంద ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జీవో నెంబరు 36 ప్రకారం వేతనాలు అందించాలని, గత సమ్మెకాలంలో ప్రభుత్వం కార్మికులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం వారికి వసతులన్నీ కల్పించాలన్నారు. పురపాలక ఒప్పంద ఉద్యోగుల సంఘం నాయకులు మౌలాలీ, మస్తాన్‌రెడ్డి, పుల్లయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో ఇంజినీరింగ్ సిబ్బంది నిరసన

చదువుతో పాటు నైపుణ్యం అవసరం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు ఎంతో అవసరమని జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారిణి ఇందిరాదేవి అన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సాధన డిగ్రీ కళాశాలలో మంగళవారం దీక్షయూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టెక్నాలజీని అందిపుచ్చుకొని భవిష్యత్తులో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.మధుసూదన్, వైస్‌ప్రిన్సిపల్ శ్రీధర్, దీక్షయూత్ ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొదిలిలో..

పొదిలి: విద్యార్థినులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జీసీడీవో హైమావతి చెప్పారు. ప్రపంచ నైపుణ్య దినోత్సవం సందర్భంగా పొదిలి కస్తూర్బా విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎం. అనూరాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వృత్తివిద్య కోర్సుల వల్ల భవిష్యత్తులో ఆదాయం పెంపొందించుకోవచ్చన్నారు. క్విజ్, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వృత్తివిద్యా కోర్సు సమన్వయకర్త ఎ.కిషోర్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి శివారు.. కష్టాలతో బేజారు

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం:

పశ్చిమ ప్రాంతానికి గుండెకాయ లాంటి మార్కాపురం పట్టణంలోని శివారు కాలనీల దశ మారడం లేదు. ఒక్కో కాలనీలో ఒక్కో సమస్య వేధిస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. విశ్వబ్రాహ్మణ కాలనీ, లింగారెడ్డి కాలనీ, రాజ్యలక్ష్మీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని వారంటున్నారు. కొచ్చెర్లకోట చెరువుకు వెళ్లే కాలువకు ఇరువైపులా దాదాపు వంద కుటుంబాల వారు విశ్వబ్రాహ్మణ కాలనీని ఏర్పాటు చేసుకున్నారు. పదిహేనేళ్ల క్రితం నుంచి తాము అక్కడ నివాసముంటున్నామని, ఎప్పుడో వేసిన గ్రావెల్ రోడ్డు గుంతలమయంగా మారి రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో సాయంత్రం ఆరు దాటితే చీకట్లో కాలనీలోకి రావాలన్నా, అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలన్నా ఆందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్యం కూడా అధ్వానంగా ఉంది. కనీసం జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో ముళ్ల చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వచ్చేసి రాకపోకలు సాగించేవారు గాయపడుతున్నారు.

చిల్ల చెట్లతో మూసుకుపోయిన విశ్వబ్రాహ్మణ కాలనీలోని ప్రధాన రహదారి

అన్ని చోట్లా అదే దుస్థితి

లింగారెడ్డి కాలనీలో రహదారులు సరిగా లేవు. మురుగు కాలువలను సైతం నిర్మించలేదు. రాజ్యలక్ష్మి కాలనీలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో అధికారులు అప్పటి వైకాపా పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి నిధులు మంజూరు చేయలేదు. కొత్త ప్రభుత్వం స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ డీవీఎస్.నారాయణరావు వివరణ కోరగా, ప్రస్తుతానికి పారిశుద్ధ్య సమస్య, చిల్లచెట్ల తొలగింపు చేపడతామన్నారు.

వీధి దీపాలన్నీ అలంకారప్రాయం

కాలనీలో కరెంటు దీపాలున్నా ఉన్నా అవి వెలగకపోవడంతో రాత్రయితే బయటకు రాలేకపోతున్నాం. రోడ్డు ఎగుడుదిగుడుగా ఉండి మంచినీటి, కూరగాయల తోపుడు బళ్లు కాలనీలోకి రావడం లేదు. – మానేపల్లి శేషమ్మ, విశ్వబ్రాహ్మణ కాలనీ.

ఏఎంసీ ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ

మార్కాపురం గ్రామీణం: మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) ఛైర్మన్‌గా తెదేపా సీనియర్ నాయకుడు మాలపాటి వెంకటరెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులకు సేవలందించడానికి ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటానని తెలిపారు. అనంతరం సిబ్బంది పూలమాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇడమకల్లు సొసైటీ అధ్యక్షుడిగా బిజ్జం

దద్దవాడ (కొమరోలు గ్రామీణం): ఇడమకల్లు ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడిగా దద్దవాడకు చెందిన బిజ్జం రవీంద్రనాథ్ రెడ్డిని నియమించారు. ముగ్గురు సభ్యుల నియామకంలో నరసింహునిపల్లెకు చెందిన నాగేశ్వర్‌రెడ్డి, నల్లగుంట్లకు చెందిన బి.రంగయ్యలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇడమకల్లు సొసైటీ పరిధిలోని రైతుల అభ్యున్నతికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

జన సురక్షతో బీమా

గిద్దలూరు పట్టణం: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి జన సురక్ష బీమాతో ప్రతి ఒక్కరికీ బీమా లభిస్తుందని గిద్దలూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పి.రాంమోహన్ అన్నారు. ఆయన మంగళవారం గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ హరినాథ్, సందీప్, బ్యాంకు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంలో మధ్యవర్తులు కీలకం

పొదిలి, న్యూస్‌టుడే: కోర్టు కేసులు త్వరగా పరిష్కరించడంలో మధ్యవర్తులు కీలకమని జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి.శ్రీప్రత్యూష చెప్పారు. 'మధ్యవర్తిత్వం అవగాహన' వారోత్సవాల సందర్భంగా మంగళవారం పొదిలి కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పొదిలి కోర్టు వద్ద ఇద్దరు మధ్యవర్తులను రాష్ట్ర లీగల్ సర్వీసెస్ వారు నియమించినట్లు చెప్పారు. వారు తమకు కేటాయించిన కేసుల్లో ఇరు పార్టీలకు మధ్యవర్తిత్వం వ్యవహరిస్తారన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి.రమణకిషోర్, ఏజీపీ షేక్ షబ్బీర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

పొదిలి : మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీప్రత్యూష

కేంద్ర బృందం స్వచ్ఛ సర్వేక్షణం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలో మంగళవారం కేంద్ర బృందం విస్తృతంగా పర్యటించింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా బృంద సభ్యులు జి.రవివర్మ, భాజావలీ స్థానిక అధికారులతో కలిసి గ్రామంలో పారిశుద్ధ్యం, మురుగునీటి పరిస్థితి, తడి, పొడి చెత్త నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలగొట్ల సమీపంలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఎంపీడీవో రంగనాయకులు, ఈవోపీఆర్డీ జిలానీ బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలగొట్లలో చెత్త సంపద కేంద్రం పరిశీలన

నీళ్లో రామచంద్రా..

మార్కాపురం పట్టణం: పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీలో కొన్ని రోజులుగా సాగర్ నీరు రాకపోవడంతో మహిళలు రోడ్డుపైకి వచ్చి బిందెలతో నిరసన తెలిపారు. పన్నులు వసూలు చేస్తున్న సిబ్బంది తాగునీటి విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి నీటి సమస్య పరిష్కరించాలన్నారు.

బిందెలతో నిరసన తెలుపుతున్న కాలనీలోని మహిళలు

ట్యాంక్ చెంతే ముప్పు

రాచర్ల: చోళ్లవీడు గ్రామంలోని టౌన్ ప్రాంతంలో మినీ ట్యాంకు వద్ద విద్యుత్తు బోర్డు ప్రమాదకరంగా ఉంది. తలుపు ఊడిపోయి తీగలు కన్పిస్తున్నాయి. ట్యాంక్ చుట్టూ తడితడిగా ఉండటంతో విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదముంది.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: వై.పాలెం పట్టణంలోని బ్రహ్మంగారి ఆర్చి బజారులో సీసీ రోడ్డుపై మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. తగిన చర్యలు తీసుకోవాలి. -స్థానికులు

✓: సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. -శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ

-న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

ఆరుగురికి జైలుశిక్ష

గిద్దలూరు పట్టణం: మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురికి జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తూ గిద్దలూరు అదనపు కోర్టు న్యాయమూర్తి భరత్‌చంద్ర మంగళవారం తీర్పు వెలువరించారు. గిద్దలూరు, కంభం పోలీసుస్టేషన్ల పరిధిలో ఒక్కొక్కరికి, బేస్తవారపేట పరిధిలో ఇద్దరు, కొమరోలు పరిధిలో ఇద్దరికి జైలుశిక్ష జరిమానా విధించారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

మార్కాపురం గ్రామీణం: ద్విచక్ర వాహనం అదుపుతప్పి చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మార్కాపురం గ్రామీణ ఎస్సై అంకమ్మరావు కథనం మేరకు..పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం బోయపాలేనికి చెందిన బత్తుల సాంబశివరావు ద్విచక్రవాహనంపై పొదిలి వైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాలయ్యాయి.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గిద్దలూరు పట్టణం: గిద్దలూరులోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో మంగళవారం రాష్ట్ర విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని చీతిరాల నాగేశ్వరరావు దుకాణంలో రూ.9.71 లక్షల విలువ చేసే ఎరువుల విక్రయాలు, శ్రీకృష్ణ ట్రేడర్స్‌లో రూ. 2,70,260 విలువ చేసే పురుగు మందుల విక్రయాలను నిలుపుదల చేశారు. ఈ దాడుల్లో మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు, నెల్లూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి షేక్ సుభానీ, సాంకేతిక వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసనాయక్ పాల్గొన్నారు.

బేస్తవారపేటలో..:

బేస్తవారపేట: బేస్తవారపేటలోని న్యూ వైష్ణవి విత్తనాల దుకాణాన్ని మంగళవారం రాష్ట్ర స్క్వాడ్ టీం ఏడీఏ టి.శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు. విజిలెన్స్ సీఐ షేక్ సుభానీ, ఒంగోలు సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీనివాసనాయక్ పాల్గొన్నారు.

బేస్తవారపేటలో దస్త్రాలు పరిశీలిస్తున్న దృశ్యం

పారదర్శకంగా ఓటర్ల జాబితా

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాపూరిత వాతావరణంలో నిర్వహించాలంటే తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండల బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర చాల కీలకమని, ఎప్పటికప్పుడు ఓటరు జాబితా సవరణను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ మీనిగ చిన్న అంకయ్య బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు పలు అంశాలపై శిక్షణ అందించారు. అనంతరం బీఎల్వోలకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జితేంద్రకుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం ఖలీల్, మండల బీఎల్వోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నియోజకవర్గంలోని బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు ఓటర్ల జాబితా తయారీలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫారం 6,7,8పై ఓటర్లకు అవగాహన కల్పించడంపై మాస్టర్ ట్రైనర్ వెంకట కృష్ణారెడ్డి శిక్షణ ఇచ్చారు. అనంతరం వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి సత్యనారాయణ, తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.వెంకట శివరామిరెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని శివరాంపురం గ్రామంలో మంగళవారం భాజపా 11 సంవత్సరాల సుపరిపాలన - పేదల సంక్షేమం పేరుతో నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్నవేనని, పేదల సంక్షేమమే ఎన్డీఏ ధ్యేయమని అన్నారు. వెనుకబడిన మార్కాపురం ప్రాంతాన్ని గుర్తించి రూ. 1290 కోట్లతో ఇంటింటికీ మంచినీరు అందించే పథకం తమ ప్రభుత్వం వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి ప్రవీణ్, కన్వీనర్ రాఘవేంద్ర, భాజపా నాయకులు పాల్గొన్నారు. ● పొదిలి: భాజపా పాలనలో దేశం వికసిత భారత్ దిశగా అడుగులు వేస్తోందని భాజపా సీనియర్ నాయకులు ముప్పల పార్థసారధి అన్నారు. పొదిలిలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం పురోగతి చెందుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ఖాదర్‌బాషా, మహేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి

తర్లుపాడు: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి పోరాటం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్రయ్య కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తర్లుపాడు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు ఎర్రయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు వచ్చే వరకు విద్యా వాలంటీర్లను ఏర్పాటుచేసి తాత్కాలికంగా ఖాళీలను పూర్తి చేయాలని కోరారు. తర్లుపాడు మండల ఎస్టీయూ అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి నజీర్, తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు సారె పంపిణీ

పొదిలి, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరపున విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి సారె సమర్పించనున్నారు. మంగళవారం పొదిలి విరాట్‌నగర్‌లో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద మహిళలు పసుపు కుంకుమ, చీర, గాజులు సారెను జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు ఎస్. విజయలక్ష్మికి అందజేశారు. బుధవారం మహిళలు విజయవాడ వెళ్లి కనకదుర్గమ్మకు సారె సమర్పించనున్నారు.

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ మార్కాపురం డిపో పరిధిలో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను మంగళవారం ఏ.పి.పి.టి.డి.(ఆర్టీసీ) ప్రాంగణంలో డిపో మేనేజరు అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు యం.రంగయ్య, బి.సుబ్రమణ్యం, టి.పద్మజ, జివి రెడ్డి, డ్రైవర్లు కె.ఎల్.నారాయణ, సిహెచ్ విశ్వనాథ్‌లకు డిపో మేనేజరు నగదు ప్రోత్సాహంతో సత్కరించారు.

దశాబ్దాలుగా దశ మారని రోడ్డు

న్యూస్‌టుడే, పుల్లలచెరువు:

గ్రామం ఆవిర్భవించి వందేళ్లు దాటినా.. ఇప్పటికీ రహదారి నిర్మించకపోవడంతో స్థానికులకు కష్టాలు తప్పడం లేదు. మండల కేంద్రం నుంచి కేవలం రెండు కిమీల దూరంలో ఉండే గంగవరంలో రెండు వేల జనాభా ఉంది. నేటికీ వారు మట్టి రోడ్డుపైనే రాకపోకలు సాగిస్తున్నారు. 2014లో నాటి తెదేపా ప్రభుత్వం రూ. 1.9 కోట్ల నిధులు మంజూరు చేసినా.. ఆ తదనంతరం వైకాపా అధికారంలోకి రావడంతో పనులు ముందుకు సాగలేదు.

పట్టించుకోని నాటి మంత్రి సురేష్

'గడప గడప'కు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ గ్రామానికి వెళ్లారు. అయితే కార్లలో వస్తే గ్రామంలోని అనుమతించమని, కాలి నడకన రావాలని గ్రామస్థులు భీష్మించారు. దీంతో ఆయన బురదమయమైన రోడ్డులోంచి నడుచుకుంటూ వెళ్లి వారితో మాట్లాడారు. రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చిన ఆయన కొంతమేర సీసీ రోడ్డు వేయించి చేతులు దులుపుకున్నారు. గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి నిర్మాణాన్ని విస్మరించారు. తమ కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

రాళ్లు తేలిన పుల్లలచెరువు – గంగవరం రోడ్డు

2019లో వేసిన శిలాఫలకం (అంతరచిత్రం)

కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలి

పొదిలి: పొదిలిలో అనధికారిక నీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలని నగర పంచాయతీ కమిషనరు కె.ఎల్.నారాయణరెడ్డి కోరారు. ఈనెల 26 లోపు చెల్లించకపోతే ఎటువంటి నోటీసులు లేకుండా తొలగిస్తామని హెచ్చరించారు. నగర పంచాయతీకి చెల్లించాల్సిన అన్నిరకాల బకాయిలు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

ఆర్వో ప్లాంట్ అందజేత

రాచర్ల, న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థిని సహకరించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు బి.ఎల్.రామానాయక్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల 1997-2002 పూర్వ విద్యార్థిని గుంపెల్ల గిరిజాదేవి రూ.లక్ష విలువైన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం అందజేశారు. ఈ దాత దంపతులను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు కోటేశ్వరరావు, మస్తాన్, వేణుగోపాల్, ఖాదర్‌బాషా, నారాయణమ్మ, రమాదేవి, శ్రీను పాల్గొన్నారు.

రూ.15 వేలతో పోడియం

రాచర్ల: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు 2003-04 పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ. 15 వేల విలువైన పోడియంను మంగళవారం సమకూర్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామానాయక్, ఎన్.చంద్రశేఖర్, రమణారెడ్డి, పూర్వ విద్యార్థులు పి.గోపాల్, వీరాంజనేయులు, కేశవ, బ్రహ్మయ్య, చాంద్‌బాషా హసీనా, సంతోష్‌కుమారి పాల్గొన్నారు.

పశుపోషణ భూములు కేటాయించాలి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: బయోగ్యాస్ ప్లాంట్‌కు కొండ పోరంబోకు భూములు కేటాయించారని గొట్లగట్టు ఎంపీటీసీ సభ్యుడు రాంనారాయణరెడ్డి, మరి కొందరు సభ్యులు ఎండీవో దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుపోషణ భూములు కేటాయించాలన్నారు. ఉప ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఏడు కొండలు, ఏవో ప్రకాష్ పాల్గొన్నారు.

ఆస్తి ఇవ్వలేదని పంట పీకేశారు

మాతృమూర్తి ఫిర్యాదు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: ఆస్తి కోసం కన్న కూతుళ్లే తనను హింసిస్తున్నారని, సొంత పొలంలోని పంటను పీకేసి రోడ్డున పడేలా చేశారని ఓ మాతృమూర్తి అధికారుల వద్ద వాపోయారు. బాధితురాలి కథనం మేరకు..దోర్నాల మండలం కొత్తూరుకు యేర్వ చిన్నమ్మికి గ్రామంలో 0.87 ఎకరాల పొలం ఉంది. భర్త చనిపోవడంతో ఉన్న కొద్దిపాటి పొలాన్ని సాగు చేసుకుంటూ ముగ్గురు కుమార్తెలకు వివాహాలు చేశారు. అయితే మొదటి, రెండో కుమార్తెలు, అల్లుళ్లు కలిసి తన పొలాన్ని కాజేసేందుకు యత్నిస్తున్నారన్నారు. తదనంతరం ఇస్తానని చెప్పినా సహించడం లేదని..ఇటీవల సాగు చేసిన పత్తిపంటను వారు కూడబలుక్కుని పీకేశారన్నారు. దీనిపై దోర్నాల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, అక్కడి ఎస్సై పట్టించుకోలేదన్నారు. దీంతో మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రవీంద్రారెడ్డి, డీఎస్పీ నాగరాజుకు వినతిపత్రాలు అందజేశానన్నారు.

పెకిలించిన పత్తి మొక్కల వద్ద చిన్నమ్మి

అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

మార్కాపురం పట్టణం: ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సెరీకల్చర్ కార్యాలయంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి వారికి పలు సూచనలు చేశారు. టైలరింగ్‌లో మంచి మెళకువలు నేర్చుకుంటే మంచి ఆదాయాన్ని గడించవచ్చన్నారు. మూడు నెలల శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందజేసి ముద్రలోన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎస్‌కె.ఫిరోజ్, శిక్షకులు సుల్తాన్‌భాషా, అబ్దుల్ గఫూర్ తదిరతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి

బేస్తవారపేట, న్యూస్‌టుడే; మండల సచివాలయ జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక విద్యుత్తుశాఖ కార్యాలయంలో ఆ శాఖ ఏఈ సన్యాసిరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులకు ప్రభుత్వం అమలు చేసిన వివక్షపూరిత సర్వీస్ నిబంధనలను రద్దు చేసి పాత సర్వీసు నిబంధనల ప్రకారం తమకు ఏఎల్ఎం ప్రమోషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులు పాల్గొన్నారు.

“ప్రభువు నందు మృతినొందు మృతులు ధన్యులు” ప్రకటన 14:13.
జ్ఞాపకార్థ ప్రార్థన కూటము
తేది: 17-07-2025, ప్రార్థన సమయం: ఉదయం 10 గం॥లకు
నీవు మా నుండి భౌతికంగా దూరమైనా నీ జ్ఞాపకాలు మమ్మల్ని వీడలేదు.. మిమ్మల్ని మేము మరువలేము. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా దేవున్ని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

కుటుంబ సభ్యులు
కీ.శే. ఆదిమూలపు బాపూజీ గారు
M.A.,B.Ed(LLB)
Head Master(SGT) MPPS Gorantla(V) Kodumur(M)Kurnool(Dt)
జననం: 04-05-1966 మరణం: 17-07-2024
Adress: C/C39, C Camp, Near Rythu Bazar, Kurnool
Ph: 6304326609 9581802915

(c) eenadu

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

ప్రకృతి సేద్యంతోనే నాణ్యమైన పంటలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: పంట సాగు చేసిన రైతులందరూ తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని శింగన్నపాలెం, వేంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట పొందవచ్చన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏడీఏ బాలాజీనాయక్, ఏవో తిరుమలరావు

❖ తాళ్లూరు: రైతులు పొగాకు పంటను సాగు చేయవద్దని, దానికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, చిరుధాన్యాలు, అపరాలు, ఆపరాలు పంటలు సాగు చేయడం లాభదాయకంగా ఉంటుందని దర్శి ఏడీఏ కె.బాలాజీనాయక్ అన్నారు. తాళ్లూరులోని రెండు రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు.

❖ కురిచేడు, న్యూస్‌టుడే: రైతులందరూ తప్పని సరిగా పొలంలో భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సంపత్‌కుమార్ అన్నారు. పొట్లపాడు, పడమర గంగవరం గ్రామాల్లో మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు తెలియజేశారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ మాగుంట

తాళ్లూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలో భాగంగా అక్కడ విమానాశ్రయంలో దిగిన వెంటనే ఎంపీ మాగుంట సీఎం వద్దకు వచ్చి కలిశారు. సాధారణ విషయాలపై సీఎంతో చర్చించారు.

ఆదాయ వనరు.. అభివృద్ధి కనరు

❖ అసౌకర్యాల మధ్య కనిగిరి వ్యవసాయ మార్కెట్

❖ పట్టించుకోని అధికారులు

అసంపూర్తిగా ఆగిపోయిన దుకాణ సముదాయం

న్యూస్‌టుడే, కనిగిరి:

కనిగిరి వ్యవసాయ మార్కెట్ అంటే ఒకప్పుడు ఆదాయంలో జిల్లాలో మేటిగా ఉండేది. ఏటా రైతుల పండించిన ఉత్పత్తుల ద్వారా పన్ను కింద అధిక మొత్తంలో వసూలయ్యేది. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల అభివృద్ధికి ఆమడ దూరంగా మారింది. పంటల దిగుబడి, చెక్ పోస్టుల ద్వారా చెస్ కింద ఆదాయం పొందుతున్నా కనీస వసతులు కరవయ్యాయి. ఎటు చూసినా మొండి గోడలు.. మూత పడిన గదులు, వ్యర్థాలు, పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. కనీసం కూటమి ప్రభుత్వం అయినా దీని అభివృద్ధికి దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

ఖాళీచేసి వెళ్లిపోయారు

అదే విధంగా నిమ్మ కాయలు నిల్వ చేసుకుని ధర వచ్చిన సమయంలో విక్రయించుకునేందుకు మార్కెట్ యార్డులో ప్రత్యేకంగా నిమ్మ మార్కెట్ ఏర్పాటు చేసి గదులు నిర్మించారు. కొద్ది రోజులు బాగానే నడిచినా సరైన సౌకర్యాలు కల్పించక పోవడంతో నిమ్మ వ్యాపారులు గదులు ఖాళీ చేసి వెళ్లిపోయారు.

❖ ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఇక్కడ వసతి, తాగునీరు కల్పించాలని రైతులు కోరుతున్నా పట్టించుకున్న వారు లేరు.

ఎలాంటి రహదారులు నిర్మించలేదు

కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, పామూరు, పిసిపల్లి, వెలిగండ్ల, సీయస్ పురం, హనుమంతునిపాడు మండలాల రైతులకు ఉపయోగ పడటమే వ్యవసాయ మార్కెట్ ఉద్దేశం. రుణాలు ఎలాగూ లేవు. కనీసం గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యం తీసుకుచ్చేందుకు గత వైకాపా పాలనలో ఎలాంటి లింకు రోడ్లు నిర్మించలేదు. మార్కెట్‌లో సుమారు కోటి రూపాయలకు పైగా వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. నిధులు లేక మధ్యలోనే నిలిచి పోయింది.

రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం

మధ్యలో నిలిచి పోయిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. నిధులు రాగానే పనులు పూర్తి చేస్తాం. చెస్ వసూలు చేపడుతున్నాం. వాటి ద్వారా రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం. నిమ్మ వ్యాపారులకు సఖ్యత లేక ఖాళీ చేసి వెళ్లిపోయారు.

– రవిచంద్ర, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి

భూముల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల కృషి

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి ప్రాంత అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బల్లిపల్లి వద్ద నిర్మించనున్న ట్రిపుల్ ఐటీకి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బల్లిపల్లి వద్ద 220 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించామన్నారు. తహసీల్దార్ ఆసుల రవిశంకర్, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

❖ కనిగిరి పట్టణంలోని పీవీఆర్ పార్కు, మున్సిపాలిటీ పరిధిలో మోడల్ స్కూల్‌ను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి, విద్యుత్ ఏఈ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి అభివృద్ధి ప్రదాత దామచర్ల

టంగుటూరు: కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి దామచర్ల ఆంజనేయులు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలను తూర్పు నాయుడుపాలెంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతుల కల్పనకు ఆయన విశేష కృషి చేశారన్నారు. తెదేపా సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, సర్పంచ్ తలపనేని రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, దామచర్ల పూర్ణచంద్రరావు తదితరులు

❖ కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: : కొండపి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మంగళవారం మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలను ఏఎంసీ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ స్వామి, వసంతరాయుడు, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడండి

దర్శి, న్యూస్‌టుడే: భూసార పరీక్షల ఆధారంగా పంటలకు ఎరువులు వాడాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.శేషమ్మ అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని తూర్పువెంకటాపురంలో ఖరీఫ్ కాలంలో పంటల్లో చేపట్టే యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించి ఆమె మాట్లాడారు. విత్తు నుంచి పంట చేతికి వచ్చేంత వరకు మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడి వస్తుందన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

కనిగిరి: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని మాజీ ఎంపీటీసీ, తెదేపా మహిళా విభాగం నాయకురాలు దాసరి శ్యామల తెలిపారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని 15వ వార్డులో తెదేపా నాయకులతో కలసి ఇంటింటా తిరిగి కరపత్రాలు అందజేసి మాట్లాడారు. తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్, ఆనంద్ సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

❖ పామూరు: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మండల తెదేపా అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బోడవాడ, దూబగుంట్ల, రావిగుంటపల్లి, పామూరులో మంగళవారం తెదేపా తొలి అడుగులో మాట్లాడారు.

❖ హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని హెచ్ఎంపాడు, మోరావారిపల్లి, గ్రామాల్లో తెదేపా మండల మాజీ అధ్యక్షులు గాయం తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు మురహరి నరసయ్య పార్టీ గురించి ప్రచారం చేశారు.

అధికారులూ.. ఆత్మపరిశీలన చేసుకోండి

టంగుటూరు, న్యూస్‌టుడే: 'కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన అధికారులు పనులు చేయకపోతే ఎలా.. మూడు నెలలకోసారి జరిగే సమావేశాలకు హాజరుకాకపోతే ప్రజలకు ఏ విధంగా పని చేస్తారు. అధికారులూ.. ఓసారి ఆత్మపరిశీలన చేసుకోండి' అని టంగుటూరు ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ ప్రభుత్వ ఉద్యోగులనుద్దేశించి అన్నారు. టంగుటూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కోటేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ప్రజా ప్రతినిధులు వెంటనే రాకపోవడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చాలా మంది అధికారులు సమావేశానికి రాలేదు. సమస్యలు ఎవరికి చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవసేన కుమారి, జడ్పీటీసీ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, ఎంపీడీవోలకు సమస్యలను వివరిస్తున్న ప్రజా ప్రతినిధులు

❖ *గౌరవం ఉండదూ..గౌరవ వేతనమూ రాదు...*

కొన్నాళ్లుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఇచ్చే గౌరవ వేతనం రావడం లేదని, సభలకు, గ్రామాల్లో జరిగే సమావేశాలకు వెళ్లినా గౌరవం లేదని ఎంపీపీ ఎదుట కొందరు ప్రజా ప్రతినిధులు వాపోయారు. అధికారుల పనితీరును విమర్శించారు. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య మాటల యుద్ధంతో సభ రసాభాసగా మారింది.

విద్యుత్ చౌర్యంపై రూ.1.42 లక్షల జరిమానా

దర్శి, న్యూస్‌టుడే: అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్న వారిపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయటంతో పాటు రూ.1.42 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ వివరాలను దర్శిలో విజిలెన్స్ ఈఈ టి.హైమావతి, దర్శి ఈఈ పి.శ్రీనివాసులు వివరించారు.

సమస్యల పరిష్కారానికి కార్మికుల సమ్మె

కనిగిరి: సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం కనిగిరి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పిసి కేశవరావు మాట్లాడుతూ నెలల తరబడి పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. నాయకులు లక్ష్మయ్య, చార్లెస్ పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చొరవ

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని తుంగోడు, పిల్లిపల్లి, కె.అగ్రహారం ప్రాథమిక పాఠశాలలను మంగళవారం వారు తనిఖీచేసి మాట్లాడారు. సి.నాగులవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి తిని రుచిచూశారు.

విద్యా వాలంటీర్లను వెంటనే నియమించండి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలో చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ప్రభుత్వం వెంటనే విద్యావాలంటీర్లను నియమించి విద్యా వ్యవస్థను కాపాడాలని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారిశెట్టి వెంకటరామయ్య, షేక్ పాదుషాలు తెలిపారు. మండలంలోని పాఠశాలల్లో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు మంగళవారం నాయకులతో కలిసి మాట్లాడారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ముండ్లమూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెదేపా లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ అన్నారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ముండ్లమూరులో మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కనిగిరి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో మురుగు కాల్వలు వ్యర్థాలతో నిండి మురుగు కదిలే పరిస్థితి లేకుండా పోతోంది. పారిశుద్ధ్య సిబ్బంది ఇటువైపు రావడం లేదు. వెంటనే చెత్తా చెదారాన్ని తొలగించి మురుగు సాఫీగా పోయేలా చూడాలి.
– ఎన్జీవో కాలనీ ప్రజలు

✓: వెంటనే మా సిబ్బందిని పంపి శుభ్రం చేయించి మురుగు సాఫీగా పోయేలా చేస్తాం.
– నాయబ్ రసూల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: మర్రిపూడి మండలంలోని వేమవరం ప్రధాన రహదారిలోని కాలువ లేక పోవటంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. వెంటనే చర్యలు తీసుకోండి.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. – నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి

?: తాళ్లూరు మండలంలోని మాధవరం ప్రధాన రహదారిలో ప్రభుత్వ పాఠశాల, రామాలయం సమీపాన విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు పగటి వేళల్లోనూ వెలుగుతున్నాయి. అధికారులు తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలి. – వెంకటేశ్వర్లు, మాధవరం

✓: విద్యుత్తు లైన్లకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరింపజేసేందుకు చర్యలు చేపడతాం.
– అల్లం వెంకటేశ్వర్లు, కార్యదర్శి, మాధవరం

?: పీసీపల్లి మండలంలోని పెద్దన్నపల్లిలో ఆర్డీఎస్ పథకం కింద ఇటీవల ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభం విరిగి ప్రమాదకరంగా మారింది. ఇది ప్రధాన రహదారి పక్కనే ఉండటం, రాకపోకలు అధికంగా ఉండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.
– సురేష్ కుమార్, పెద్దన్నపల్లి

?: పీసీపల్లి పంచాయతీ పరిధిలోని గోపవరపువారిపల్లిలో విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకుని ప్రమాదకరంగా మారింది. తీగలు తొలగించగలరు.– పులి ప్రతాప్, పీసీపల్లి.

✓: ఈ రెండుచోట్ల పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– ఉమాకాంత్, డీఈఈ, కనిగిరి డివిజన్
- న్యూస్‌టుడే, కనిగిరి, మర్రిపూడి, తాళ్లూరు, పీసీపల్లి

పనులపై అవగాహన పెంచుకోవాలి

దర్శి, న్యూస్‌టుడే: ప్రతి ఒక బీఎల్వో బూత్‌స్థాయిలో చేయవలసిన పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని దర్శి నియోజకవర్గ ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎస్.జాన్సన్ అన్నారు. దర్శి ఉప ఖజానా కార్యాలయ ఆవరణలో మంగళవారం బూత్‌లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

వెలుగు సభ్యులను మోసం చేశారనడం అవాస్తవం

పామూరు, న్యూస్‌టుడే: పామూరు మండలంలో వెలుగు కార్యాలయంలో ఇటీవల పొదుపు సంఘాల సభ్యులకు తెలియకుండా రుణాలను తీసుకుని సభ్యులను మోసం చేసిందని గ్రామైక్య సంఘం అధ్యక్షురాలైన తనపై జోరుగా ప్రచారం జరిగిందని, ఇది నిజం కాదని వీవోఏ పి.బేబి తెలిపారు. వెలుగు ఏపీఎం విద్యాసాగర్, సీసీ విజయభాస్కర్‌రెడ్డిలు నన్ను దోషిని చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల వేదికలో కలెక్టర్‌ని, మంగళవారం ఎస్పీని కలిసి బేబి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించాలని కోరారు.

దాతృత్వం అభినందనీయం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని చింతపూడి గ్రామానికి చెందిన గుంటిమడుగు శ్రీనివాసవర్మ విద్యాభివృద్ధికి చేస్తున్న సహకారం, దాతృత్వం ఎంతో అభినందనీయమని ఎంఈవోలు జనగ్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని 390 మంది విద్యార్థులకు శ్రీనివాసవర్మ సహకారంతో విద్యాసామగ్రిని మంగళవారం వారు పంపిణీచేసి మాట్లాడారు.

విద్యార్థినులకు సామగ్రి పంపిణీచేస్తున్న ఎంఈవోలు ప్రసాదరావు, కొండారెడ్డి

లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలకు..

దర్శి: దర్శిలోని ఆదర్శ పాఠశాలను డీఈవో ఎ.కిరణ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. పాఠశాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుపై అంతర్గత విచారణకు వచ్చిన డీఈవో పాఠశాల పరిసరాలను, తరగతులను పరిశీలించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే మంచి లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటికి అనుగుణంగా శ్రమించాలని పదో తరగతి విద్యార్థులకు కొంత సమయం ఉపాధ్యాయుడిగా మారి హితబోధ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హసీనాభాను, పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దర్శి ఆదర్శ పాఠశాలలో డీఈవో కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ హసీనాభాను, విద్యార్థులు

● **ప్రార్థన సమయానికి అందరూ హాజరు కావాలి** :ముండ్లమూరు: తప్పనిసరిగా విద్యార్థులందరూ ప్రార్థన సమయానికి ముందే పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్‌కుమార్ అన్నారు. ముండ్లమూరు జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ప్రార్థన సమయంలో ఆకస్మికంగా సందర్శించారు. మొత్తం 191మంది విద్యార్థులు ఉండగా 93 మంది మాత్రమే సమయానికి వచ్చారని మిగిలిన వారు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు అన్నారు. మండలంలోని కెల్లంపల్లి పంచాయతీలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని ఐవీఆర్ఎస్ పంచాయతీగా ఎన్నిక చేశారన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఆర్.జనార్దన్, పంచాయతీ కార్యదర్శి గురునాథం, సర్పంచి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు

పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

దర్శి: దర్శి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం డీఎస్పీ లక్ష్మీనారాయణ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఎస్సై మురళి, సిబ్బంది డీఎస్పీకి స్వాగతం పలికారు.

విద్యార్థులకు చేయూత

మర్రిపూడి: పేద విద్యార్థుల చదువుకు చేయూతనివ్వటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు టీవీ.సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు రూ.20000 విలువైన జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను న్యూరాలజిస్ట్ , ఉదయ్ వైద్యశాల అధినేత రామకృష్ణారెడ్డి అందించగా, వాటిని ట్రస్ట్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు చేతులమీదగా పంపిణీ చేశారు.

విద్యుత్తు పరివర్తకం చెంత పారిశుద్ధ్య పనులు

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామ పరిధిలోని టీపీనగర్ ప్రధాన రహదారి వెంబడి విద్యుత్తు పరివర్తకం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను మంగళవారం విద్యుత్తు సిబ్బంది తొలగించారు. పిచ్చి మొక్కలు అల్లుకుని తీగలను తాకుతూ నిత్యం మంటలు చెలరేగుతుండటంతో 'పరివర్తకం.. మంటలతో ప్రమాదకరం' అనే శీర్షికన 'ఈనాడు'లో సోమవారం కథనం ప్రచురితమైంది. దీనిపై ఏఈ సాంబశివరావు స్పందించి సిబ్బందితో పరివర్తకం వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు.

ఈనాడు కథనాలకు స్పందన

కురిచేడులో అందుబాటులోకి ఆధార్ కేంద్రం

కురిచేడు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కురిచేడులో ఏడాదికి పైగా ఆధార్ స్థిర నమోదు కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఇటీవల 'ఈనాడు'లో 'బయోమెట్రిక్ నవీకరణ చేసేదెలా..' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన స్థానిక ఎంపీడీవో కేజీఎస్ రాజు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంగళవారం కురిచేడు సచివాలయం -2లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. మండల ప్రజలందరూ ఆధార్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో కోరారు.

నినాదం గోడపైన.. నీరంతా నేలపైన..

న్యూస్‌టుడే, తాళ్లూరు: చుక్క నీరు వృథా కారాదు. వీలున్నంతలో పొదుపుగా ఉపయోగించండి. 'నీరు తరిగే నిధి... పదిలపర్చడం మన విధి' అంటూ గ్రామ పంచాయతీ, గ్రామీణ మంచి నీటి సరఫరా విభాగం అధికారులు గ్రామాల్లోని ప్రధాన ప్రాంతాలు, మంచినీటి వనరుల వద్ద నినాదాలు రాయిస్తున్నారు. అంతవరకూ బాగానే ఉంది. అయితే ఆచరణలో కళ్లముందే నీరు నేలపాలవుతున్నా పట్టించుకోవడంలేదు.

మంచినీరు వృథా కారాదని పంపుహౌస్ గోడలపై రాసిన నినాదాలు

❖ తాళ్లూరు మండలం లక్కవరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నాటి పరిస్థితులకు అనుగుణంగా పంపు హౌస్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ గతంలో ప్రజలు మంచినీటిని పట్టుకొని గ్రామంలోని మోసుకెళ్లే వారు. ప్రస్తుతం ఆ కుళాయి పాఠశాల చిన్నారుల అవసరాలకు ఉపయోగిస్తున్నారు. పైపులు, కుళాయిలు ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో మంచినీరు మట్టిపాలవుతోంది.అదే సమయంలో గోడపైనున్న నినాదాలు అమలు చేసి వృథాను నిరోధించే అవకాశాల గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. 'ఎదుటి వారికి చెప్పేందుకే నీతులు ఉన్నాయన్నట్లుగా' అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ విషయమై గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈ వాలిని వివరణ కోరగా అక్కడి పరిస్థితుల గురించి సిబ్బందిని పంపి విచారిస్తామన్నారు. మంచినీరు వృథా కాకుండా పైపులు, కుళాయిలకు వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలియజేశారు.

కుళాయి, పైపులు బాగాలేక వృథాగా పోతున్న మంచినీరు

నీరు అందదు... దప్పిక తీరదు

తాళ్లూరు మండలం గుంటిగంగవద్ద తూర్పుగంగవరం పంచాయతీ ఆధ్వర్యాన రూ.40వేల ఉపాధి నిధులు వెచ్చించి పశువులకు దప్పిక తీర్చేందుకు నీటి తొట్టి నిర్మించారు. అయితే ఆ ప్రాంతం అటవీ, కొండ ప్రాంతంగా ఉండడంతో తూర్పుగంగ వరం పరిసర గ్రామాలకు చెందిన పశు పోషకులు, గొర్రెలు, మేకల పెంపకందార్లు నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకూ అక్కడకు తీసుకు వస్తున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. మూగ జీవాలు పలు దఫాలుగా మంచినీరు తాగాల్సి వస్తోంది. తొట్టి వద్దకు వచ్చిన గొర్రెలు, మేకలు మంచినీరు తాగేందుకు ప్రయత్నిస్తే తొట్టి ఎత్తుగా ఉండడంతో నీరందడం లేదు. దీంతో అవి చేసేదేమీ లేక కొంతసేపు అక్కడే తచ్చాడుతున్నాయి. పెంపకందారు తోలడంతో తరలి పోతున్నాయి. తొట్టి చుట్టూ మట్టిని పోయించి చదును చేయిస్తే సమస్య పరిష్కారం అయ్యేందుకు వీలుంది. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పాడిరైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఏపీఓ వెంకటేశ్వర్లును సంప్రదించగా అక్కడ సమస్య ఉన్నది వాస్తవమేనని, వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, తాళ్లూరు

తొట్టి వద్ద తచ్చాడుతున్న మేకలు, గొర్రెలు

(c) eenadu

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీల ఎంపిక

ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చీమకుర్తి సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు, నాయకులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్)కు పాలక వర్గాలను నియమిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పి.రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. చీమకుర్తి సంఘానికి సీనియర్ నాయకుడు పూనాటి వెంకట్రావు ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. క్రిష్టిపాటి బ్రహ్మారెడ్డి (పాటిమీదపాలెం), యానం వెంకటేశ్వర్లు (తొర్రగుడిపాడు) సభ్యులుగా నియమితులయ్యారు. గుడిపూడివారిపాలెం సహకార సంఘానికి కడియాల వెంకట్రావు ఛైర్మన్‌గా... ఒ.శ్రీరాములు, ఎం.రామారావు సభ్యులుగా ఎంపికయ్యారు. పూనాటి వెంకటరావును పట్టణ రజక సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

● **సంతనూతలపాడు:** సొసైటీ ఛైర్మన్‌గా రుద్రవరానికి చెందిన కూకట్ల విజయమ్మ; డైరెక్టర్లుగా ఎం.రామకృష్ణారెడ్డి, పెరుగు రాము ఎంపికయ్యారు. మంగమూరు సొసైటీకి నల్లూరి నారాయణరావు (ఛైర్మన్), కంకణాల గోపీకృష్ణ, ఎస్కే మస్తాన్ (డైరెక్టర్లు); గురవారెడ్డిపాలేనికి కురుగుంట్ల సుబ్బారెడ్డి, పాలేటి ఆనందరావు, శ్రీకాంత్; పేర్నమిట్ట సొసైటీ ఛైర్మన్‌గా కందుకూరు వెంకటేశ్వరరావు(బాబు), డైరెక్టర్లుగా పత్తిపాటి శ్రీనివాసరావు, అట్లూరి బ్రహ్మయ్య ఎంపికయ్యారు. ● **మద్దిపాడు:** నందిపాడు పీఏసీఎస్ ఛైర్మన్‌గా ఎంపికైన ఉప్పుగుండూరి నాగేశ్వరావు, సభ్యులు బోడపాటి సుబ్బారావు, తుమ్మల ఆంజనేయులు ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు.

● **నాగులుప్పలపాడు:** ఓబన్నపాలెం సొసైటీకి మండవ ఆంజనేయులు, ఉప్పుగుండూరు... కాట్రగడ్డ చంద్రబాబు, నిడమానూరు.. నలమలపు అంకిరెడ్డి, చదలవాడ.. కె.నాగరాజు, తిమ్మసముద్రం.. మన్నెం శివనాగేశ్వరరావు, రాపర్ల సొసైటీకి గంగి రమణారెడ్డి ఛైర్మన్‌లుగా ఎంపికయ్యారు. ఎంపికైన వారంతా స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

పేరులోనే కొత్త... తీరేమో చెత్త!

● వైకాపా హడావుడి పనులతో ఇకట్లు

న్యూస్‌టుడే – కొత్తపట్నం

పనులు నిలిచిపోవడంతో కొత్తపట్నం ప్రధాన రహదారి దుస్థితి ఇది

గత వైకాపా ప్రభుత్వం ఓట్ల వేటలో భాగంగా ఎన్నికలకు ముందు ప్రారంభించిన కొత్తపట్నం ప్రధాన రహదారి పనులు మధ్యలోనే నిలిచి వాహనదారులకు పరీక్ష పెడుతున్నాయి. అప్పట్లో బిల్లులు చెల్లించకపోవడం, ప్రస్తుతం పునఃప్రారంభించాలన్నా సాంకేతికంగా చిక్కులు ఎదురవుతుండడంతో సమస్య కొనసాగుతోంది. జిల్లా యంత్రాంగమైనా దృష్టి సారించి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అసంపూర్తి పనులతో చిక్కులు... : మొత్తం మూడున్నర కిలోమీటర్ల రహదారిలో రెండున్నర కిలోమీటర్లు తారు రోడ్డు, మిగతా సిమెంట్ మార్గంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఆర్అండ్‌బీ నిధులు రూ.2.75 కోట్లు, మధ్యలో డివైడర్ ఏర్పాటుకు ఒడా (ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) నుంచి రూ.39 లక్షలు కేటాయించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాలను కొంతమేర తొలగించి పనులు చేపట్టారు. తరువాత... బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు మధ్యలోనే పనులు ఆపేశారు. డివైడర్ నిర్మాణం కోసం అటు ఇటు రోడ్డు వేసి మధ్యలో ఖాళీ వదిలేయడంతో అది గుంతలా మారింది. చిన్నపాటి వర్షం పడినా అందులో నీరు చేరి కాలువను తలపిస్తోంది. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

కీలక మార్గం... : బీచ్‌కు వెళ్లే మార్గం కావడంతో ఒంగోలు నగరం, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. వారాంతాలు, ఇతర సెలవు రోజుల్లో రద్దీ మరింత పెరిగి ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. పరిసర గ్రామాల వారు జిల్లా కేంద్రానికి వచ్చేందుకు ఇదే ఆధారం. ముఖ్యంగా మోటుమాల కూడలి వద్ద నలువైపుల నుంచి ఒకేసారి వాహనాలు రావడంతో తప్పుకోవడమూ కష్టమై ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోంది. సమస్య తీవ్రత దృష్ట్యా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గంగవరంలో ఉచిత వైద్య సేవలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: శాంతినికేతన్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుడు తానిపర్తి సుబ్బారెడ్డి జయంతి సందర్భంగా గంగవరంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఒంగోలులోని గాయత్రి, ఉపాస్ ఆసుపత్రుల వైద్య నిపుణులు ఎస్.బి.హర్షవర్ధన్‌రెడ్డి, వి.మహేష్, ఇతర సిబ్బంది... 550 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, కంటి పరీక్షలు చేశారు. విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. ముందుగా సుబ్బారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ మదన్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలిథిన్ సంచుల విక్రయాలపై కొరడా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నిషేధిత పాలిథిన్ సంచులు విక్రయిస్తున్న దుకాణాలపై మున్సిపల్ శానిటరీ అధికారులు మంగళవారం దాడులు చేశారు. ట్రంకు రోడ్డు, గాంధీ రోడ్డు, మంగమూరు రోడ్డు, కొత్త కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి... 35 మంది అమ్మకం దారులకు రూ.20 వేలు జరిమానా విధించారు. సహాయ కమిషనర్ రాంబాబురెడ్డి, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీహరి, ఇన్‌స్పెక్టర్ షేక్ బాషా, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పింఛన్లు, రేషన్ కార్డులకు వినతుల వెల్లువ

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా'లో భాగంగా ఒంగోలు నగరంలోని 33, 37 డివిజన్లలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీరు సక్రమంగా రావడం లేదని శివప్రసాద్ కాలనీ వాసులు తెలియజేశారు. పింఛన్లు, రేషన్ కార్డుల కోసం పలువురు విన్నవించారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, పార్టీ నగర అధ్యక్షుడు బండారు మదన్, నాయకులు నల్లూరి రవి, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, గంగవరపు కృష్ణమోహన్, మేడికొండ మోహన్ పాల్గొన్నారు. ● **సంతనూతలపాడు:** పి.గుడిపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, అడకా స్వాములు, తన్నీరు శ్రీనివాసరావు, ఆర్.అంకారావు, రామకృష్ణారెడ్డి, టి.మోహన్ పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల భిక్షాటన

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సహకార ఉద్యోగులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గత మూడు నెలలగా జీతాలు లేకపోవడంతో జిల్లా సహకార శాఖ ఉద్యోగులు... మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో భిక్షాటన చేస్తూ కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. రెగ్యులర్ అధికారి లేని కారణంగా మూడు నెలలగా జీతాలు లేక అప్పులు తెచ్చుకోలేక కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సంఘం నాయకులు దాసరి వేణుగోపాల్, ఎస్.తిరుమల నాయుడు, షేక్ కరీం, ఎన్.సురేంద్రబాబు పాలొన్నారు.

సరోజాదేవి మృతి తీరని లోటు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అలనాటి నటి, పద్మ విభూషణ్ బి.సరోజాదేవి మృతి కళారంగానికి తీరని లోటని ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య ప్రతినిధులు నివాళులర్పించారు. సీవీఎన్ రీడింగ్ రూమ్, క్లబ్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో మాట్లాడారు. చిత్రపరిశ్రమకు అందించిన సేవలు స్మరించుకున్నారు. డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, ఏల్చూరి అనంతలక్ష్మి, శ్రీదేవి, శేషారత్నం, తబలా పాండు, అంగలకుర్తి ప్రసాద్, గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తూ సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి పొందిన పి.ఎస్.ఎస్.కోటేశ్వరరావు, కె.ప్రశాంత్‌వర్మలను ఎస్పీ దామోదర్... మంగళవారం అభినందించారు. మరింత ఉత్సాహంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని హమాలీల వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పౌర సరఫరాల శాఖ హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ప్రతినిధులు సంస్థ డీఎం వరలక్ష్మికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు పీఎఫ్, పెన్షన్, బీమా ప్రయోజనాలు ఇవ్వాలని కోరారు. రేషన్ సరకుల రవాణా బిల్లులు సకాలంలో విడుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు వచ్చే సరకులు రవాణా చేయడం ఇబ్బందిగా ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కాలం సుబ్బారావు, నాయకులు బి.ఆంజనేయులు, బి.గోపాలరావు, బాబూరావు పాల్గొన్నారు.

జవివే రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు ప్రాధాన్యం లభించింది. కడపలో జరిగిన మహా సభల్లో రాష్ట్ర ప్రధాన సలహాదారుగా ఒంగోలుకు చెందిన **డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు,** ఉపాధ్యక్షుడిగా కొల్లా మధు, కార్యదర్శిగా కంచర్ల వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. సమతా, ఐటీ విభాగాల్లో కొండమ్మ, మీనాలకు చోటు దక్కింది. వీరిని పలువురు ప్రముఖులు అభినందించారు.

ఇంటి పట్టాల పునఃపరిశీలనపై దృష్టి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జేసీ గోపాలకృష్ణ పేర్కొన్నారు. జిల్లాలోని తహసీల్దార్లతో మంగళవారం సాయంత్రం నిర్వహించిన వీక్షణ సమావేశంలో మాట్లాడారు. ఇంటి పట్టాల పునఃపరిశీలనపై దృష్టి సారించాలన్నారు. నిత్యావసర సరకుల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. డీఆర్వో ఓబులేసు, ఎస్‌డీసీ వరకుమార్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, గృహనిర్మాణశాఖ అధికారి శ్రీనివాస్ ప్రసాద్, డీఎస్వో పద్మశ్రీ పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు అదాలత్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలులోని జిల్లా విద్యుత్తుశాఖ కార్యాలయంలో ఈ నెల 17న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్తు అదాలత్ నిర్వహించనున్నట్లు డీఈ ఎం.హరిబాబు తెలిపారు. సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, చీమకుర్తి మండలాల పరిధిలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **మద్దిపాడు:** పోలీసు స్టేషన్, సాయిబాబా ఆలయానికి వెళ్లే దారిలోని వీధి దీపాలు పగలు, రాత్రన్న తేడా లేకుండా వెలుగుతున్నాయి. – పి.రామకృష్ణ, గ్రామస్థుడు
✓: సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. – చెన్నారెడ్డి, విద్యుత్తు ఏఈ

?: **మద్దిపాడు:** దొడ్డవరంలో రామాలయం వెనుక కాలువలు పూడిపోయి మురుగు కదలడం లేదు. దోమల సమస్యా పెరిగింది.
– బి.వెంకట్రావు, స్థానికుడు
✓: ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేయించి ఇబ్బంది లేకుండా చూస్తాం.
– రమేష్ రాజా, పంచాయతీ కార్యదర్శి

?: **కొత్తపట్నం:** క్రిష్టియన్ వీధిలో చాన్నాళ్లుగా శుభ్రత పనులు చేపట్టడం లేదు.
- సునీల్, స్థానికుడు
✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.
– అల్లయ్య, పంచాయతీ కార్యదర్శి

అమ్మనబ్రోలులో పారిశుద్ధ్య పనులు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అమ్మనబ్రోలులో వీధుల వెంబడి పిచ్చి మొక్కలు పెరగడంతో పాటు కాలువలు పూడిపోయిన విషయం 'ఈనాడు - మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. మంగళవారం... సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించి, పిచ్చి మొక్కలపై గడ్డి మందు పిచికారీ చేయించారు. పనులను ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ మురళీమోహన్ పర్యవేక్షించారు.

వ్యర్థాల తొలగింపు

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: సుజాత నగర్ పదో లైన్‌లో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం 'ఈనాడు'లో మంగళవారం ప్రచురితం కావడంతో... నగర పాలక సంస్థ అధికారులు స్పందించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

యూట్యూబ్ చూసి బుల్లెట్ బైక్‌ల చోరీ

● ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల అరెస్టు

అద్దంకి, న్యూస్‌టుడే: యూట్యూబ్ చూసి బుల్లెట్ వాహనాల చోరీకి పాల్పడుతున్న ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను అద్దంకి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.25.20 లక్షల విలువైన 16 బుల్లెట్‌లు, ఓ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపిన వివరాల ప్రకారం... పల్లా సాయిరాం (అద్దంకి), నార్లగడ్డ గోవిందరాజు (రెంటచింతల మండలం తుమ్మకోట), రాయపూడి వసంతకుమార్ (దర్శి మండలం తూర్పు వీరాయపాలెం), అక్కల వెంకటసాయిరెడ్డి (ఆలూరు), దివి వేణుగోపాల్ (జరుగుమల్లి మండలం యెడ్లూరిపాడు), కోడెల పవన్‌కుమార్ (కావలి మండలం చౌదరిపాలెం), జీనేపల్లి నరేంద్రవర్మ (కంచికచర్ల మండలం కొత్త పెండ్యాల)... ఒంగోలు, కందుకూరులోని ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ చదువుతున్నారు. వీరంతా ఒంగోలు వీఐపీ రోడ్డులో అద్దెకు ఉంటున్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి చోరీల బాట పట్టారు. యూట్యూబ్‌లో చూసి బుల్లెట్ వాహనాల తాళాలు తీయడం నేర్చుకున్నారు. శింగరకొండ తిరునాళ్ల నుంచి ఇప్పటి వరకు 17 ద్విచక్ర వాహనాలు అపహరించారు. ఈ విషయమై అద్దంకిలో తొమ్మిది, చిలకలూరిపేటలో మూడు, జె.పంగులూరులో రెండు, నరసరావుపేట గ్రామీణ, మేదరమెట్ల, మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఒక్కో కేసు నమోదయ్యాయి. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించి... చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్, అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. టవర్ డంప్ (సెల్ టవర్ పరిధిలోని మొబైల్ నంబర్లపై నిఘా) పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. అపహరించిన వాహనాలను అద్దంకి పట్టణ శివారు బ్రహ్మానందం కాలనీలో ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసును పకడ్బందీగా ఛేదించిన సీఐ సుబ్బరాజు, ఏఎస్సై బి.వసంత, హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు, పీసీలు వి.బ్రహ్మయ్య, పి.బ్రహ్మయ్య, ఎం.వెంకటగోపయ్యలకు నగదు రివార్డులు అందజేశారు.

ఆటో డ్రైవర్ బలవన్మరణం

విజయవాడ: ఆటో డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడలోని భవానీపురం నులకపేటకు చెందిన బాలరాజు (32) ఐరన్‌యార్డులో రవాణా ఆటో నడుపుతుంటారు. భార్య ఆదిలక్ష్మి ప్రకాశం జిల్లాలో నివాసముంటోంది. భవానీపురంలో ఉంటున్న ఓ మహిళతో ఆయనకు వివాహేతర సంబంధం ఉంది. సదరు మహిళ అతడి సంపాదనతో పాటు వాహనాన్ని సైతం ఆమె పేరిట రాయించుకుంది. ఈ నేపథ్యంలో 14వ తేదీ మధ్యాహ్నం బాలరాజు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ మృతి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. పటాన్‌చెరు ఎస్సై శ్రీశైలం వివరాల ప్రకారం.. ఈ నెల 11న సంగారెడ్డి నుంచి పటాన్‌చెరు వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారు... జాతీయ రహదారి దాటుతున్న ఒంగోలుకు చెందిన అనిల్ కుమార్(35)ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆయనను తొలుత పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం గాంధీకి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.

తీగలకు అడ్డమని చెట్లే నరికేశారు!

ఎనిమిదేళ్ల కిందట ఈదుమూడి శ్మశాన వాటిక ప్రహరీని ఆనుకుని నాటిన గానుగ, వేప, తరాయి చెట్లను విద్యుత్తు సిబ్బంది మొదలు మేర నరికేయడం విమర్శలకు తావిస్తోంది. మనం - మన ఊరు- మన ఈదుమూడి సేవా సంస్థ ఆధ్వర్యంలో వీటిని నాటి సంరక్షిస్తున్నారు. తీగలకు అడ్డంగా ఉంటే కొమ్మలు తీయాలి తప్ప మొదలు వరకు తొలగించడం సరికాదని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కావూరి వాసు పేర్కొన్నారు. కనీస సమాచారమూ ఇవ్వలేదని వాపోయారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఇన్‌ఛార్జి ఏఈ రమేష్‌బాబు మాట్లాడుతూ... కొమ్మలు లేకుండా చెట్లు ఒకటే బారుగా ఉండడంతో తొలగించాల్సి వచ్చిందని తెలిపారు.

– న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు







(c) eenadu

శుభ స్వాగతం

అనంతసాగరం, న్యూస్‌టుడే: అంతరిక్షంలో భారత కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన భరతమాత ముద్దు బిడ్డ శుభాంశు శుక్లా సురక్షితంగా భూమికి తిరిగి రావడాన్ని స్వాగతిస్తూ మంగళవారం చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబరాలు నిర్వహించారు. వెల్‌కమ్ బ్యాక్ శుభాంశు అంటూ పలకలు చేతపట్టి జాతీయ జెండాలతో స్వాగతం పలికారు.

సమస్యలు ఉన్నాయి.. పరిష్కరించండి..

నెల్లూరు(జీజీహెచ్), న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలోని ఎంసీహెచ్‌లో కనీస వసతులు లేవని, వాటిని పరిష్కరించాలని ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు మంగళవారం సూపరింటెండెంట్ డాక్టర్ మాధవికి విన్నవించారు. ఈ సందర్భంగా వార్డుకి తీసుకెళ్లి సమస్యలను చూపెట్టారు. మరుగుదొడ్లు, టైల్స్ తదితర సమస్యల గురించి వివరించారు. స్పందించిన ఆమె వీలైనంత వరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట డిప్యూటీ కలెక్టర్ మహేశ్వర రెడ్డి, హెచ్‌వోడీ కళారాణి, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కన్వీనర్ శ్రీనివాసులు, సభ్యులు మొగరాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డులో సమస్యలు పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి

భూచోళ్ల అడ్డా!

నిగ్గు తేల్చినా నిర్లిప్తతే

జలదంకి, న్యూస్‌టుడే

జలదంకి మీదుగా జాతీయ రహదారి ఏర్పాటుతో స్థిరాస్తి వ్యాపారం జోరందుకుంది. కావలి, జలదంకి రహదారులు భవనాలశాఖ రోడ్ల పక్కన భూములు కొనుగోలు చేసి చాలా మంది లేఅవుట్లు వేస్తున్నారు. కొందరు ఎకరం రూ. 2 కోట్ల చొప్పున కొనుగోలు చేసినట్లు సమాచారం. అదే సమయంలో కొందరు ఇక్కడి ప్రభుత్వ భూములపై కన్నేశారు. వాటిని ఆక్రమించి.. వ్యాపారాలకు అద్దెకు ఇచ్చి డబ్బు వసూలు చేసుకుంటున్నారు. గతంలో పనిచేసిన కొందరు వీఆర్వోల తీరుతోనే ఇక్కడ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు తమ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా వివాదాస్పదం కాని ప్రభుత్వ భూములను గుర్తించి.. తమ బంధువులు, అనుకూలమైన వారిని పట్టాదారులుగా నమోదు చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

రూ. కోట్ల స్థలం.. కొట్టేద్దాం!

జమ్మలపాలెంలో ఓ కల్యాణ మండపం ఎదురుగా.. కావలి జాతీయ రహదారి పక్కనున్న విలువైన భూమి ఇది. ఓ వ్యాపారి కొన్నేళ్లుగా ఆక్రమించి వ్యాపారం పెట్టారు. వైకాపా ప్రభుత్వంలో పేదలందరికి ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చేందుకు తహసీల్దారు ఈ స్థలాన్నే ఎంపిక చేశారు. లేఅవుట్ ఏర్పాటుకు పొక్లెయిన్‌తో చదును చేయించి.. 334 సర్వే నంబరులో 21.63 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఎవరు ఆక్రమించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు పెట్టించారు. ఆక్రమణదారులు నాటి రాజకీయ పెద్దలను ఆశ్రయించగా.. వారి సిఫార్సుతో దీనికి బదులు చెరువు లోతట్టు ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. అధికారులు మిన్నకుండిపోగా.. ఇప్పటికీ ఆక్రమణదారులు సొంత భూమిలా వాడుకుంటున్నారు.

జమ్మలపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 1420 ఎకరాల ప్రభుత్వ భూములున్నట్లు ఇటీవలి రీ సర్వేలో అధికారులు గుర్తించారు. 334 సర్వే నంబరులోనే రూ. 40 కోట్ల విలువైన 21.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినా.. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గతంలో కావలి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఇక్కడి ఎకరా భూమిపై కన్నేశారు. కొనుగోలు చేశానంటూ టిప్పర్లతో గ్రావెల్ తోలుతుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. గత ప్రభుత్వంలో అంతా తానై వ్యవహరించిన ఓ అధికారి.. ఆక్రమణదారుడికి అండగా నిలిచారు. అది చుక్కల భూమిగా నమోదైందని, క్రమబద్ధీకరించి పట్టా ఇవ్వాలంటూ కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. నాటి కలెక్టర్ దాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి తిరస్కరించడం గమనార్హం.

పరిశీలించి తొలగిస్తాం

ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. తహసీల్దారుతో మాట్లాడి వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటాం.

– వంశీకృష్ణ, ఆర్డీవో, కావలి

ప్రాణాలు పోతున్నా.. పట్టింపేదీ!

పడవలో పేలిన యంత్రం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే పొదలకూరు రూరల్: జిల్లాలో ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. పూడికతీత పేరుతో భారీ యంత్రాలతో రేయింబవళ్లు తవ్వకాలు చేస్తున్న నిర్వాహకులు.. పెన్నానదికి తూట్లు పొడుస్తున్నారు. ఎన్‌జీటీ ఆదేశాల మేరకు ఓపెన్ రీచ్‌ల్లో జూన్ 1 నుంచి తవ్వకాలు నిలిపివేయగా... పూడికతీత పనులు దక్కించుకున్న గుత్తేదారులు తిరిగి చేతివాటం చూపుతున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత నదిలో తవ్వడం.. బయటకు విక్రయించడం వంటివి చేయకూడదన్న ఆదేశాలు ఉన్నా పట్టించుకోవడం లేదు. మొన్నటి వరకు సూరాయపాళెం-2లో అక్రమాలకు తెగబడగా.. ప్రస్తుతం అది మూతపడింది. దీంతో సూరాయపాళెం రీచ్-1లో దోపిడీకి శ్రీకారం చుట్టారు. రేయిబవళ్లు జరుగుతున్న డ్రెడ్జింగ్ కారణంగా.. సోమవారం ఇక్కడ యంత్రం పేలి.. ఒకరు చనిపోగా, మరొకరు తీవ్రగాయాలపాలయ్యారు. అయినా అధికారులకు చీమకుట్టినట్లు లేదు.

ఇక్కడ మాత్రం మినహాయింపు

కలెక్టర్ ఆదేశాలు, ఎన్‌జీటీ సూచనల మేరకు నదిలోకి వెళ్లకుండా ట్రెంచ్(గుంత)లు తీయాల్సి ఉండగా.. విరువూరు రీచ్‌కు అధికారులు మినహాయింపు ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఇక్కడున్న నిల్వ కేంద్రంలో జూన్ 1 నాటికి అయిదు వేల మెట్రిక్ టన్నులు ఉండాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1350 టన్నులు మాత్రమే విక్రయించినట్లు చూపించారు. అధికారులకు లెక్కలు చూపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ రెండు రీచ్‌లు పొదలకూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి కనుసన్నల్లో ఉండటం.. ఆయన రాజకీయ నాయకుల పేర్లు చెబుతుండటంతో అధికారులు అటువైపు చూసేందుకూ ఆలోచిస్తున్నారు.

● దీనిపై జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాసరావు వివరణ కోరగా.. సూరాయపాళెం-1 రీచ్‌లో యంత్రం పేలి మనిషి చనిపోయిన విషయం తనకు తెలియదన్నారు. విరువూరు రీచ్‌కు ట్రెంచ్ కొట్టని విషయం కూడా తనకు తెలియదని చెప్పారు. ఓపెన్ రీచ్‌ల్లో తవ్వకాలు చేయకూడదని, ఎక్కడైనా జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు.

కార్డుకు కష్టాలెన్నో!

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్): రేషన్‌కార్డు దరఖాస్తుదారులకు పూర్తిగా కష్టాలు తొలగలేదు. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సమస్యలకు తోడు.. ఇతర సాంకేతిక కారణాలు ఇప్పటికీ సచివాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. గతంలో ఆధార్ సంఖ్యతో మ్యాపింగ్ చేసే సమయంలో జరిగిన తప్పులతో.. ప్రస్తుతం కొత్త జంటలు దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు పౌరసరఫరాలశాఖ వెబ్‌సైట్ తరచూ మొరాయిస్తుండటమూ ఇక్కట్లను అధికం చేస్తోంది.

ఈకేవైసీకి రేషన్ దుకాణం వద్ద నిరీక్షిస్తున్న నగరవాసులు

ఇదీ సంగతి	
మొత్తం దరఖాస్తులు	2,04,256
చిరునామా మార్పునకు	4,886
ఆధార్ తప్పులు	2,471
సభ్యుల చేర్పుకు	1,27,650
పేర్లు తొలగింపునకు	18,353
కొత్త రేషన్‌కార్డులకు	27,514
విభజనలు	21,883

ఎన్నో సమస్యలు

మార్పులు, చేర్పులకు సంబంధించి 15 ఏళ్ల లోపు పిల్లలకు అవకాశం కల్పించారు. దాటిన వారి పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. 40 నుంచి 50 ఏళ్ల వారికే కార్డు అవకాశం కల్పించారు. 50 ఏళ్లు పైబడిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం లేదు. పెళ్లయి.. ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారి పేర్లు కార్డు నుంచి తొలగించేందుకు ఆప్షన్ ఇవ్వలేదు. చనిపోయిన వారి పేర్లకే ఇచ్చారు. ఈకేవైసీని కొన్నిచోట్ల తీసుకోవడం లేదు. ఆదాయపు పన్ను చెల్లించడం లేదంటూ సంబంధిత శాఖ నుంచి పత్రాలు తీసుకొచ్చినా కొన్నిచోట్ల అవకాశం ఇవ్వడం లేదని అంటున్నారు.

● దీనిపై డీఎస్వో విజయకుమార్ వివరణ కోరగా.. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులో తలెత్తుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి.. పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

చెస్ పోటీల్లో విద్యాశాఖ ఉద్యోగులు

విజేతలతో డీఈవో బాలాజీరావు

క్రీడలతో మానసిక ప్రశాంతత

ఉత్సాహంగా 'ఈనాడు ఛాంపియన్ చెస్' పోటీలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: క్రీడలతో ఉద్యోగుల్లో మానసిక ప్రశాంతతతో పాటు విధుల్లో ఉత్సాహంగా ఉంటారని డీఈవో ఆర్.బాలాజీరావు అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా అభియాన్ ఉన్నతాధికారులు, సిబ్బందికి 'ఈనాడు-ఛాంపియన్ చెస్' పోటీలు నిర్వహించారు. ఉద్యోగులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా తరచూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. 'ఈనాడు' సంస్థ వార్తలకే పరిమితం కాకుండా సమాజ సేవలో ముందు ఉంటోందని.. ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా సమగ్ర శిక్షా అభియాన్ ఏపీసీ డాక్టర్ డి.వెంకటసుబ్బయ్య పోటీలను ప్రారంభించారు.

విజేతలు వీరే...

మహిళల విభాగంలో ఎన్.కోమలిదేవి(డీఈవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్) ప్రథమ, బి.గీతావాణి(సీనియర్ అసిస్టెంట్) ద్వితీయ స్థానాల్లో నిలిచారు. పురుషుల విభాగంలో సీహెచ్ వెంకటేశ్వరరావు(ముత్తుకూరు మండలం ఎల్ఎన్ పురం ఎంపీపీఎస్ స్కూల్ ఎస్జీటీ), ఎం.విల్సన్(సంతపేటలోని మోడల్ హైస్కూల్ ప్లస్ ఉపాధ్యాయుడు) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి డీఈవో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంవో సుధీర్‌బాబు, ప్రసాద్ పాల్గొనగా.. ఆర్బిటర్లుగా అబ్దుల్ అజీజ్, బషీర్, విష్ణువర్ధన్‌రెడ్డి వ్యవహరించారు.

ఎడగారుకు సాగునీరు పుష్కలం

సోమశిల ఎస్ఈ వెంకట రమణారెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎస్ఈ వెంకటరమణారెడ్డి

సంగం, న్యూస్‌టుడే: ఎడగారుకు అవసరమైన సాగునీరు పుష్కలంగా ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సోమశిల జలాశయం ఎస్ఈ వెంకటరమణారెడ్డి తెలిపారు. సంగంలోని క్రాస్ రెగ్యులేటర్ వద్ద మంగళవారం సాయంత్రం ఆయన కనిగిరి జలాశయం, బెజవాడ పాపిరెడ్డి కాలువల ద్వారా వెళుతున్న సాగునీటి సరఫరాను పరిశీలించారు. ఇటీవల క్రాస్ రెగ్యులేటర్ వద్ద సాగునీటి సరఫరా, నియంత్రణ సక్రమంగా లేక కనిగిరి జలాశయంలో నీటి మట్టం తగ్గిందని, ఫలితంగా డెల్టా పరిధిలో పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందారు. దాంతో ఎస్ఈ పెన్నా డెల్టా ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు జె.రాజగోపాల్‌రెడ్డి, ఈస్ట్రన్ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షుడు బి.హరిబాబుయాదవ్, జలవనరులశాఖ డీఈఈ వై.పెంచలయ్య, ఇతర అధికారులతో క్రాస్ రెగ్యులేటర్ వద్దకు వచ్చారు. సమస్య రాకుండా సాగునీటి సరఫరా చేయాలని జలవనరులశాఖ, సోమశిల జలాశయం ఏఈలను సూచించారు. కాలువల్లో సాగునీటి సరఫరా, ప్రవాహ వేగాన్ని అధికారులతో అక్కడే లెక్కలు వేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎడగారు సాగు కోసం 41 టీఎంసీలు కేటాయించారని, ఇప్పటికే అందులో దాదాపు 45 శాతం వినియోగమైనట్లు అంచనా ఉందన్నారు. త్వరలో పూర్తి లెక్కలు తేలుస్తామన్నారు. జలవనరులశాఖ ఏఈ వినయ్ పాల్గొన్నారు.

సరిపెట్టారా.. సర్దేశారా!

సొసైటీలు, ఆర్ఎస్‌కేల వద్ద యూరియాకు పడిగాపులు

"నెల్లూరు రూరల్ కందుకూరుకు చెందిన ఓ రైతు 8 ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. అవసరమైన యూరియా కోసం అనేక చోట్ల తిరిగారు. పొదలకూరులో బస్తా రూ. 400 చెప్పగా.. గూడూరుకు వెళ్లి రూ. 340 చొప్పున కొనుగోలు చేశారు. ఆ క్రమంలో అనేక వ్యయప్రయాసలకు గురయ్యారు."

"యూరియా కష్టాలు రైతులను వీడటం లేదు. సొసైటీలు, ఆర్ఎస్‌కేల వద్ద బారులు తీరడం పరిపాటిగా మారింది. మరోవైపు దుకాణందారులు కొన్నిచోట్ల ధరలు పెంచేసి అమ్మకాలు సాగిస్తుండటం అన్నదాతలను ఆవేదనకు గురి చేస్తోంది."

అనంతసాగరం పీఏసీఎస్ వద్ద ఇటీవల బారులుదీరిన రైతులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే

ఈ ఏడు ఎడగారు(ముందస్తు ఖరీఫ్)లో 79,333 హెక్టార్లలో వరి సాగు జరిగినట్లు వ్యవసాయశాఖ లెక్కలు చెబుతున్నాయి. వేరుసెనగ 5,559, పత్తి 2,427, నువ్వులు 702 హెక్టార్లు.. ఇలా అన్ని పంటలు కలిపి 83,057 హెక్టార్లలో సాగు జరుగుతోంది. వరి నాట్లు దాదాపు పూర్తవగా.. కర్షకులు సాగు పనుల్లో తలమునకలయ్యారు.

33 వేల మెట్రిక్ టన్నులు అవసరమని...

ముందస్తు ప్రణాళికలో భాగంగా 33వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయశాఖ లెక్కగట్టింది. సాగు పెరగడంతో 47 వేల మెట్రిక్ టన్నులు అవసరమని ఇండెంట్ పెట్టింది. ఇప్పటి వరకు 42 వేల మెట్రిక్ టన్నులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నా.. మొదటి నుంచి కొరత వేధిస్తూనే ఉంది. ఏఎస్‌పేట, నెల్లూరు రూరల్, ఆత్మకూరు.. ఇలా అన్నిచోట్ల రైతులు పడిగాపులు కాస్తున్నారు. కొందరు వ్యవసాయశాఖ సిఫార్సుల కంటే అదనంగా చల్లడం, సరుగుడు, సుబాబులు తదితరాలకూ వినియోగించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతుంటే.. కంపెనీల నుంచి తక్కువగా దిగుమతి కావడం.. వ్యవసాయశాఖ ప్రణాళిక లేమినే కారణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యం మేరకు అందించాం

ఈ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం కంటే ఎక్కువగా వరిసాగు జరిగింది. 33 మెట్రిక్ టన్నుల కంటే అదనంగా అవసరమైంది. దాదాపుగా రైతులకు అందించాం.

– నరసోజీరావు, వ్యవసాయశాఖ ఏడీఏ

19, 20 తేదీల్లో వైద్యుల రిజిస్ట్రేషన్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీల్లో నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యువల్, రీ రిజిస్ట్రేషన్, ఎన్‌వోసీ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వైద్యమండలి ఛైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, ఐఎంఏ రాష్ట్ర నాయకులు అశోక్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వైద్యులకు 19, 20ల్లో ఉదయం పది నుంచి సాయంత్రం 6గంటల వరకు నమోదు చేసుకున్న సేవలను అందిస్తామన్నారు. గతంలో ఈ సేవలకు విజయవాడకు వెళ్లాల్సి వచ్చేదని, మొదటి సారిగా వైద్యుల వద్దకే మెడికల్ కౌన్సిల్ సిబ్బంది వచ్చి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు స్లాట్ బుక్ చేసుకుని సేవలు వినియోగించుకోవాలని కోరారు.

మత్తులో నేరం.. మారని నైజం!

● నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట పరిధిలో ఓ వ్యక్తి గంజాయి తీసుకుంటూ.. మద్యం తాగుతూ చుట్టుపక్కల వారిని ఇబ్బంది పెడుతున్నారు. దాంతో పక్కింటివారు ఇల్లు ఖాళీ చేయించాలని యజమానికి చెప్పారు. దాంతో ఖాళీ చేయాలని వారికి చెప్పారు. దాంతో కోపం పెంచుకున్న అతడు.. తన స్నేహితులతో కలిసి పక్కింటి వ్యక్తిపై దాడికి తెగబడ్డారు. చుట్టుపక్కలవారు అరవడంతో అక్కడి నుంచి పరారయ్యారు. ఇందులో గంజాయి తీసుకుంటున్న వ్యక్తిపై ఇప్పటికే రెండు మర్డర్, రెండు కొట్లాట కేసులు ఉండటం గమనార్హం.

● బీవీనగర్ రైల్వేగేటుకు సమీపంలోని ఓ రేషన్ దుకాణం సమీపంలో ఖరీదైన ద్విచక్ర వాహనాలు వరుసగా పెట్టి ఉండగా- కొందరు కుర్రోళ్లు గుమిగూడి ఉన్నారు. పరీక్షగా చూస్తే.. ఓ యువకుడిని కూర్చోబెట్టి కాళ్లపై కర్రలతో కొడుతున్నారు. అటుగా వెళ్లేవారు ఒక్కరూ ఇదేమిటని అడిగే సాహసం చేయలేదు. మరి పోలీసులు పట్టించుకోలేదా అంటే.. ఆ ప్రాంతం అయిదు, నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ల సరిహద్దు అట. అందుకే.. అటువైపు ఎవరూ చూడలేదనే విమర్శలు ఉన్నాయి.

ఈనాడు, నెల్లూరు: ఇటీవల జరిగిన.. ప్రస్తుతం జరుగుతున్న కొన్ని సంఘటనలు నగరంలో శాంతిభద్రతలను సమీక్షించాల్సిన ఆవశ్యకతను చాటిచెబుతున్నాయి. గంజాయి, సొల్యూషన్ మత్తులో వీరంగం చేసేవారు అధికమవుతుండగా- ఎవరైనా ప్రశ్నించినా, ఏదైనా చెప్పినా.. ఆ మత్తులో దాడులు చేయడం పరిపాటిగా మారింది. పోలీసులు బీట్ పెంచామని.. డ్రోన్‌తో నిఘా పెట్టామని చెబుతున్నా.. ప్రజలకు తగినంత భరోసా మాత్రం దొరకడం లేదు. పోలీసులు అసాంఘిక శక్తులపై మరింత దృష్టి సారించాల్సిన ఆవశ్యకత నెలకొంది.



వరుస సంఘటనలతో నగర ప్రజలు బెంబేలు

నగర బహిష్కరణ చేసినా.. ఇక్కడే ఉంటున్న పరిస్థితి. ప్రధానంగా శివారు వేదాయపాళెం, నెల్లూరు రూరల్, బాలాజీనగర్, నవాబుపేట వన్‌టౌన్ తదితర స్టేషన్ల పరిధిలో అలజడి సృష్టిస్తున్నారు. దాడుల మొదలు హత్యల వరకు అన్ని కేసుల్లో వీరి ప్రమేయం ఉంటోంది. ఒకప్పుడు ఇలాంటి వారిపైనా, వారి కార్యకలాపాలపైనా పోలీసులు కఠినంగా వ్యవహరించేవారు. ముఠాల కదలికలను గుర్తించేందుకు ప్రత్యేకమైన బీట్‌లు వేసేవారు. కదలికలు ఉన్న ప్రాంతాలపై నిఘా వేసి.. పట్టుకునేవారు. వారిపై కేసు పెడితే కనీసం 6 నెలల వరకు బెయిల్ కూడా వచ్చేది కాదు. ఇలాంటి వారిపై గంజాయి విక్రయం, మారణాయుధాల రవాణా వంటి కేసులు పెట్టి బెయిల్ రాకుండా చేసేవారని ఓ విశ్రాంత అధికారి వెల్లడించారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి.

ఏవీ ఆ నాటి తనిఖీలు

నగరంలో రౌడీషీటర్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. జైలుకు వెళ్లడం, బయటకు రావడం, మళ్లీ నేరం చేయడం.. జైలుకు వెళ్లడం.. ఆనవాయితీగా మారింది. కొందరిని

ఉక్కుపాదం మోపాం

జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాం. స్టేషన్ల వారీగా కేసులు నమోదు చేస్తున్నాం. ఇటీవల కేజీల కొద్దీ స్వాధీనం చేసుకున్నాం. ప్రతి స్టేషన్ పరిధిలో డ్రోన్ల సాయంతో తనిఖీలు చేపడుతూ.. అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నాం. గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం. – జి.కృష్ణకాంత్, ఎస్పీ

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం, అదుపులోకి తీసుకున్న స్మగ్లర్లను చూపుతున్న అధికారులు

రూ.50 లక్షల ఎర్రచందనం స్వాధీనం

నలుగురి అరెస్టు

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు అక్రమ రవాణాకు అనుకూలంగా రీపర్లు, పలకలుగా మార్చిన ఎర్ర చందనాన్ని ఏపీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిలోని కార్యాలయంలో మంగళవారం కేసు వివరాలను డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, షరీఫ్ వెల్లడించారు. ఆర్ఐ సాయిగిరిధర్‌రెడ్డి, ఆర్ఎస్సై లింగాధర్, ఎఫ్‌బీవో జనార్దన్‌తో కలిసి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఆ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున కలువాయి బీట్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న ఎర్రచందనంతో పాటు సమీపంలో దాచిన 192 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 50 లక్షలుగా అంచనా వేశారు. తమిళనాడు, నెల్లూరుకు చెందిన నిందితులను అరెస్టు చేశారు. ఎస్సై రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తరక్రియలు



జననం : 01-07-1946
మరణం : 01-07-2025
స్వర్గీయ శ్రీ దేవరపల్లి మాల్యాద్రిరెడ్డి గారు
శ్రీ ఇందిరా సీడ్స్, కావలి
ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు, మంచికి, మానవత్వానికి మారుపేరైన మనసున్న మంచి మనిషి, మా ఇంటి వెలుగు శ్రీ దేవరపల్లి మాల్యాద్రిరెడ్డి గారు తేది 01-07-2025 మంగళవారం మధ్యాహ్నం 12.30 ని॥లకు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: తేది 17-07-2025 గురువారం ఉదయం 10.00 గం॥లకు (జలదంకి) మండలం B.K. అగ్రహారం లోని వారి స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.
గమనిక : సమయాభావం వలన పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

కలెక్టరేట్‌కు లిఫ్ట్ సౌకర్యం

నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ భవనానికి లిఫ్ట్ వసతి కల్పిస్తున్నారు. బ్రిటీషు కాలంలో 1906లో భవనం నిర్మించారు. ఇటీవల ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఇప్పటి వరకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు మెట్లపై నడవలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరిని దృష్టిలో ఉంచుకుని అధికారులు లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

భారీ వాహనాల రాక.. ప్రజలకు అవస్థ

ఇది పట్టణంలోని ఉదయగిరి వంతెన నుంచి ట్రంకురోడ్డులోకి వస్తున్న లారీ. ఇలా నిత్యం ట్రంకు రోడ్డులోకి భారీ వాహనాలు వస్తున్నాయి. ఇవి నేరుగా తుమ్మలపెంట మార్గంలో జాతీయ రహదారి పైకి వెళితే ట్రాఫిక్ ఇక్కట్లు తగ్గుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారు. ఈ విషయమై కావలి ఒకటో పట్టణ ఎస్సై జమాల్‌వలి స్పందిస్తూ ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కావలి

రెండున్నరేళ్లుగా పునాదులకే పరిమితం

సైదాపురం మండల పరిషత్తు కార్యాలయం రెండున్నరేళ్లుగా పునాదుల దశ దాటలేదు. భవన నిర్మాణానికి రూ.1.60 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. సకాలంలో పనులు పూర్తికాకపోవడంతో పనులు రద్దయ్యాయి. ప్రస్తుతం ఉపాధి హామీ కార్యాలయంలో కార్యకలాపాలు సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టిసారించి మండల పరిషత్తు కార్యాలయ భవన నిర్మాణ పనులు సత్వరం చేపట్టేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సైదాపురం

జిల్లా న్యాయమూర్తికి సన్మానం

రొద్దం, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి జిల్లా రొద్దం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం నెల్లూరు మహిళా కోర్టులో జిల్లా న్యాయమూర్తిగా పని చేస్తున్న సోమశేఖర్‌ను మంగళవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ నైపుణ్య దినోత్సవ వేడుకలను పాఠశాలలో జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి హాజరై మాట్లాడారు.. ఇదే గ్రామానికి చెందిన తాను ఈ పాఠశాలలో 1981లో పదోతరగతి చదివి అత్యుత్తమ మార్కులతో ప్రతిభ సాధించినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో క్రమశిక్షణతోపాటు, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థికి నైపుణ్యాలను నేర్పించేవిధంగా ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఐక్యరాజ్యసమితి 2014 జులై 15న ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవంగా ప్రకటించింది. దీంతో మంచి వ్యవస్థాపకత కోసం ఏర్పాటు చేసుకునేందుకు, మెరుగైన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, వాటిని ఇతరులకు పంచడం ఎంతో కీలకమన్నారు. ఇదే యువతకు ఉపాధి మంత్రం అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జి సోమశేఖర్‌ను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రాబడిలో వెనుకంజ!

- లక్ష్యం రూ.200 కోట్లకు తగ్గించిన ప్రభుత్వం
- జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో ఇదీ పరిస్థితి

నెల్లూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో వేచి ఉన్న జనం

న్యూస్‌టుడే, నెల్లూరు (బృందావనం)

ప్రభుత్వానికి ఏటా రాబడి సమకూర్చే శాఖల్లో రిజిస్ట్రేషన్ శాఖ ప్రధానమైంది. ఆ శాఖ ద్వారా ప్రభుత్వ ఖజానాకు నిధులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ఏటా ప్రతి జిల్లాకు లక్ష్యాన్ని నిర్దేశిస్తోంది. అందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.545.47 కోట్ల లక్ష్యాన్ని ఇచ్చింది. అయితే ఏటా లక్ష్యం రూ.100 కోట్ల నుంచి రూ.200 పెంచుకుంటూ వస్తోంది. ఈ ఏడాది మాత్రం పెంచకపోగా.. రూ.200 కోట్లు తగ్గించింది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖకు స్థిరాస్తులకు సంబంధించి క్రయ విక్రయాల ధరలు ఏటా పది నుంచి 30శాతం మేర పెంచుతోంది. పెంచిన ధరల ప్రకారం ఆ ఏడాది ఇచ్చిన లక్ష్యానికి మించి పెంచడం ఆనవాయితీ. అయితే అందుకు విరుద్ధంగా ఆర్థిక సంవత్సరానికి తగ్గించడం గమనార్హం.

62.42 శాతమే

జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో నెల్లూరు, స్టోన్‌హౌస్‌పేట, కావలి, బుజబుజనెల్లూరు, ఇందుకూరుపేట, కందుకూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ముత్తుకూరు, వింజమూరు, పొదలకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, అల్లూరు, రాపూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఈ ఏడాదికన్నా రూ.200 కోట్లు అధిక లక్ష్యాన్ని ఇచ్చింది. అంటే రూ.712.37 కోట్లను కేటాయించింది. గత ఏడాది రూ.444.59 కోట్లు సాధించి 62.42 శాతంతో వెనుకబడింది.

నూరుశాతం ఊసే లేదు

గత ఏడాది లక్ష్య సాధనలో జిల్లాలోని ముఖ్యమైన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వంద శాతం సాధించలేదు. ముత్తుకూరు కార్యాలయం లక్ష్యం రూ.36కోట్లకు రూ.31.95 కోట్లతో 88.75 శాతం సాధించి ప్రథమ, కోవూరు రూ.25.84 కోట్లకుగాను రూ.22.85 కోట్లతో 88.43 శాతంతో రెండో స్థానాలకు చేరుకున్నాయి. ఆత్మకూరు రూ.14.22 కోట్లకు రూ.11.31 కోట్లతో 79.59శాతంతో మూడోస్థానంలో ఉంది. నెల్లూరు ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల లక్ష్యం రూ.255.87కోట్లకు కేవలం రూ.143.86 కోట్లతో 56.23శాతం సాధించింది. ఈ ఏడాది ప్రభుత్వం నిర్దేశించిన జిల్లా లక్ష్యం రూ.545.47 కోట్లలో ఎంత మేర సాధించి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చుతుందో వేచి చూడాలి.

లక్ష్య సాధనకు కృషి

'ప్రభుత్వం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖకు ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాన్ని నూరుశాతం పూర్తిచేసేందుకు కృషి చేస్తాం. ఇప్పటికే జిల్లాలోని అందరు సబ్‌రిజిస్ట్రార్లతో సమావేశం అయ్యాం' అని జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తెలిపారు.

అమ్మా.. కూలి గిట్టుబాటు అవుతోందా: కలెక్టర్

అల్లూరు, న్యూస్‌టుడే: అమ్మా.. ఎలా ఉన్నారు.. ఎన్నాళ్లుగా పని చేస్తున్నారు.. ఎంత కూలి వస్తుంది.. గిట్టుబాటవుతుందా అంటూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలను కలెక్టర్ ఆనంద్ ఆరా తీశారు. మంగళవారం మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇస్కపల్లి పంచాయతీ పరిధిలోని కాలువలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. పొలాల్లో తిరుగుతూ రైతులతో సంభాషించారు. సుమారు గంట వరకు అక్కడే ఉన్నారు. అనంతరం అల్లూరులోని రామకృష్ణ కళాశాలలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. బాలికల గురుకుల పాఠశాలలో వసతులను తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అదనపు తరగతి గదులు అవసరం ఉందని ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ ఆయన దృష్టికి తీసుకుపోగా మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ, పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్, తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రజనీకాంత్, పలగాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

పీజీఆర్ఎస్‌లో ప్రతి అర్జీని పరిష్కరించాలి

కోవూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రతి సోమవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల దినంలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆనంద్ సూచించారు. కోవూరు తహసీల్దారు కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. తహసీల్దారు సుబ్బయ్య, వీఆర్వోలతో సమావేశమై రెవెన్యూ, ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

రైతుల పోరులో భాగమవుతాం

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఐద్వా, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు

ఉలవపాడు: కరేడు రైతుల పోరులో భాగమవుతామని పలు సంఘాలు, పార్టీల మహిళా నాయకులు ప్రకటించారు. మంగళవారం ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు వనజాక్షి, మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి కరేడు పంచాయతీలోని గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు పండే భూములను పరిశ్రమలకు కట్టబెట్టడం దారుణమన్నారు. భూములు తీసుకుంటే ప్రాణాలను పణంగా పెట్టి అయినా పోరాడతామన్నారు. పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీపీఎస్సీ పరీక్షలు

పరీక్ష కేంద్రం తనిఖీ చేస్తున్న డీఆర్వో హుస్సేన్‌సాహెబ్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఏపీపీఎస్సీ పరీక్షలు మొదటి రోజు మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మూడు నోటిఫికేషన్లకు సంబంధించి లెక్చరర్ల పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తోంది. నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాళెం అయాన్ డిజిటల్ సెంటరును డీఆర్వో హుస్సేన్‌సాహెబ్ తనిఖీ చేశారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 23వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి.

పింఛనర్లను ఇబ్బంది పెట్టేలా కేంద్రం చర్యలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతోపాటు ప్రవేశపెట్టిన పెన్షన్ వేలిడేషన్ అవెండ్‌మెంట్.. పెన్షనర్ల పాలిట గొడ్డలిపెట్టు వంటిదని, దానిని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి డీఆర్వో హుస్సేన్‌సాహెబ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, అనేక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ఇచ్చిందే తీసుకోండి.. భవిష్యత్తులో ఏమీ అడగకండని పెన్షనర్లను ఇబ్బంది పెట్టే చట్టాన్ని కేంద్రం తీసుకురావడం అన్యాయమన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎంఎస్‌ఎం గౌస్ మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలని, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యమనేత పి.బాబురెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రమణయ్య, కోశాధికారి హజరత్తయ్య, నాయకులు రఘునాథ్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పెన్షనర్లు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.9,419
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.75,352
వెండి గ్రాము :	రూ.118.10

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్స్	184
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	116
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	190

జ్యోతి వెలిగిస్తున్న డా. ఎస్ సూర్యకుమారి

భవిష్యత్తు కాలం చిరుధాన్యాలదే

గుడ్లూరు, న్యూస్‌టుడే: భవిష్యత్తంతా చిరుధాన్యాలదేనని వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ సూర్యకుమారి పేర్కొన్నారు. చినలాటరపి ఉద్యాన కళాశాల వార్షికోత్సవం ఓగూరు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కళాశాల ఆవరణలో మిల్లెట్ ప్రాజెక్టు ప్రారంభిచామన్నారు. స్థానిక రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన పెంచడం, నూతన పద్ధతులను పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ విజయభాస్కర్, పవిత్ర, సీటీఆర్ఐ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పంట కుంటల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కాకుటూరు పంచాయతీ పరిధిలోని గొలగమూడి రోడ్డు వద్ద పరిశ్రమల కేంద్రంలో చేపట్టిన పంట కుంటల తవ్వకాలు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పరిశ్రమల శాఖ అధికారులు విజ్ఞప్తి మేరకు... పరిశ్రమల కేంద్రంలో అయిదు పంట కుంటలు తవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. నెల రోజుల క్రితం ఉపాధి హామీ పథకంలో తవ్వకాలు చేపట్టి అడుగు మేర తవ్వి వదిలేశారు. 'ఈనాడు'లో ఈనెల 7న 'వదిలేస్తారా.. పూర్తిచేస్తారా..?' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు అసంపూర్తిగా ఉన్నవి పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం ఉపాధి కూలీలతో తవ్వకాలు చేపట్టారు. త్వరలో పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

పంట కుంట తవ్వుతున్న కూలీలు

ప్రభుత్వ ఐటీఐలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండలం హసనాపురంలోని ప్రభుత్వ ఐటీఐలో 2025-26 సంవత్సరానికి ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడుల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్స్‌పల్ గౌస్‌బాషా తెలిపారు. పదో తరగతి పాసైన ఆసక్తి గల అభ్యర్థులు 20వ తేదీలోగా, ఐటీఐ.ఏపీ.గవర్నమెంట్.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 22వ తేదీన తమ ధ్రువపత్రాలతో కళాశాలలో వెరిఫికేషన్‌కు హాజరు కావాలని పేర్కొన్నారు.

తాత్కాలిక ఉద్యోగాలకు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభించిన మండల లీగల్ సర్వీస్ అథారిటీలో తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. గూడూరు, ఉదయగిరి పరిధిలోని లీగల్ సర్వీస్ అథారిటీలో ఆఫీసు సబార్డినేట్, టైపిస్టు కం అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆఫీసు సబార్డినేట్‌కు రూ.15 వేలు, టైపిస్టు కం అసిస్టెంట్‌కు రూ.18,500 గౌరవ వేతనం ఇస్తారని తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

ఉత్పాదక పత్రాలు లేని ఉత్పత్తుల నిలిపివేత

చేజర్ల, పొదలకూరు. న్యూస్‌టుడే: జిల్లాలో పలు చోట్ల ఎరువుల దుకాణాల్లో విజిలెన్సు అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ విజిలెన్సు అధికారులు రవికుమార్ రాఘవరావు తదితరులు చేజర్ల మండలంలోని పలు దుకాణాల్లో ఎరువుల నిల్వలు, అమ్మకాలు పరిశీలించారు. క్రిమిసంహారకాలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. కొన్ని ఉత్పత్తులకు సంబంధించి తాజా ఉత్పాదక పత్రాలు లేని కారణంగా ఒక దుకాణంలో రూ.4 లక్షల విలువైన పురుగు మందుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపేశారు. ఎరువులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని సూచించారు.

పొదలకూరు: గోదాములో తనిఖీ చేస్తున్న విజిలెన్సు అధికారులు

- పొదలకూరులోని ఒక ఏజెన్సీలో నిల్వ ఉన్న సూపర్ అనే ఎరువును నాణ్యతపై ప్రయోగశాలకు శాంపిల్ పంపాలని ఆదేశించారు. పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. ఒంగోలు విజిలెన్సు సీఐ రాఘవరావు, వినుకొండ ఏడీఏ రవికుమార్, స్థానిక అధికారులు పాల్గొన్నారు. విజిలెన్సు తనిఖీల ముందస్తు సమాచారంతో పలు దుకాణాల యాజమానులు తాళాలు వేసి వెళ్లిపోయారు.

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

నెల్లూరు(నేర విభాగం): విదేశాల్లో సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ.6లక్షల నగదు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న మున్వర్, అతని అల్లుడు ఇంతియాజ్, సబీనాలపై చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేశారు. రంగనాయకులపేటకు చెందిన సయ్యద్ లియాఖత్ ఉల్ హక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూట్యూబ్ చూసి.. బుల్లెట్ బైక్‌ల చోరీలు

ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల అరెస్టు

అద్దంకి, న్యూస్‌టుడే: యూట్యూబ్ చూసి బుల్లెట్ ద్విచక్రవాహనాల తాళాలు ఎలా తీయాలో నేర్చుకొని దొంగతనాలు చేస్తున్న ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను అద్దంకి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.25.20 లక్షల విలువైన 16 బుల్లెట్‌లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల, పల్నాడు , ప్రకాశం, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన అయిదుగురి తోపాటు నెల్లూరు జిల్లా కావలి మండలం చౌదరిపాలేనికి చెందిన విద్యార్థి, కందుకూరులోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థి ఒంగోలు వీఐపీ రోడ్డులో గది అద్దెకు తీసుకుని కళాశాలలకు వెళ్లి వస్తున్నారు. వ్యసనాలకు బానిసలైన వీరు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో చోరీల బాట ఎంచుకున్నారు. బుల్లెట్ ద్విచక్రవాహనాల తాళాలు ఎలా తీయాలో తాను యూట్యూబ్‌లో చూశానని గోవిందరాజు మిగిలినవారికి వివరించాడు. దీంతో శింగరకొండ తిరునాళ్ల నుంచి ఇప్పటి వరకు 17 ద్విచక్రవాహనాలను దొంగతనం చేశారు. అద్దంకిలో తొమ్మిది, చిలకలూరిపేటలో మూడు, జె.పంగులూరులో రెండు, నరసరావుపేట గ్రామీణ, మేదరమెట్ల, మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. ఒకే తరహాలో బుల్లెట్‌లు అపహరణకు గురికావడాన్ని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ తీవ్రంగా పరిగణించారు. చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్ సారథ్యంలో అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. టవర్ డంప్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో విచారణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎన్ఆర్‌హెచ్‌ఎం విభాగంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగిపై వచ్చిన ఆరోపణలపై డీఎంహెచ్‌వో కార్యాలయంలో జేడీ మల్లేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ మంగళవారం విచారణ చేశారు. ఉద్యోగి తిరుపతికి బదిలీ అయినా ఎటువంటి ఆర్డర్ లేకుండా నెల్లూరులో పనిచేస్తున్నట్లు, ఉన్నతాధికారికి అద్దెకారును ఏర్పాటు చేసి దానికి ప్రభుత్వ డ్రైవర్‌ను నియమించుకుని డబ్బులు సంపాదిస్తున్నట్లు ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేయించారు.

చందు హత్య కేసులో నిందితుల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఆర్థిక లావాదేవీల విషయంలో స్నేహితుడిని హత్య చేసిన కేసులో నలుగురిని నెల్లూరు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. నెల్లూరుగ్రామీణ మండలం యనమలవారిదిన్నె ప్రాంతానికి చెందిన కాయల మోహన్ చందు(21)ను ఈ నెల 5న పొదలకూరు మండలం విరువూరు పెన్నానది వద్ద హత్య చేసి పూడ్చిపెట్టారు. దీనిపై పోలీసులు దర్యాప్తు నిర్వహించి సోమవారం మృతదేహాన్ని వెలికితీశారు. కేసులో నిందితులైన పొదలకూరు మండలం విరువూరు ప్రాంతానికి చెందిన తుమ్మల తరుణ్‌కుమార్ రెడ్డి అలియాస్ తరుణ్ రెడ్డి, అనంతసాగరం మండలం కాకువారిపల్లి గ్రామానికి చెందిన పోలు సోమశేఖర్ రెడ్డి, చేజర్ల మండలం రాపూరు సురేష్ బాబు, పొదలకూరు మండలం విరువూరు గ్రామానికి చెందిన కొట్టే శ్రీధర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి [illegible]

ఇ-వేలం తేదీ: 31.07.2025, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు

ఆస్తుల వివరములు :

[illegible]

www.canarabank.com www.baanknet.com

తేదీ: 14.07.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU eClassifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్ / నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. Ph: 9491314477.

REAL ESTATE

FLAT FOR SALE

2 BHK Flat (1050 sq ft.) For Sale, North facing, 2nd floor. Mohan Residency, Opposite Telugu Ganga Colony, Kothur, Nellore. Cell : 96185 57576

PLOT FOR SALE

వనంతోపు సెంటర్‌కు దగ్గరలోని స్నేహనగర్‌లో 27 అంకణాలు తూర్పు వాకిలి ప్లాట్ మరియు 22.5 అంకణాలు పడమర వాకిలి ప్లాట్ అమ్మకానికి కలదు. Contact: 96422 18382

TO LET

నెల్లూరు సండే మార్కెట్, సుబ్రమణ్యస్వామి గుడి ప్రక్కవీధి, Opp: విజయలక్ష్మీ హాస్పిటల్. 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అన్నీ వసతులతో బాడుగకు కలదు. Contact: 98850 19844

JOBS

State Bank అనుబంధ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కలవు. విద్యార్హత : Inter +, Age: 23+, శాలరీ : 12,000/- సంప్ర: ✆ 77023 20574

మా షోరూంలో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్, సేల్స్‌బాయ్స్ కావలెను. మంచి జీతము, ఆకర్షణీయ కమీషన్ ఇవ్వబడును. శ్రీ దక్షిణామూర్తి టెక్స్‌టైల్స్, మినీబైపాస్ రోడ్, నెల్లూరు. సంప్ర ✆ 94411 32023

WWW.RXWALA.COM మా సంస్థ నందు పనిచేయుటకు ఫార్మాసిస్టులు, RMP నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. Cell: 6300923212.

విజయ కేర్ హాస్పిటల్. విజయమహల్ గేట్ దగ్గర, నెల్లూరు నందు పనిచేయుటకు (GNM, ANM, B.Sc., నర్సింగ్ అనుభవం) మరియు ఆయమ్మలు కావలెను. Cell: 99894 33567

నెల్లూరు మిని బైపాస్ రోడ్డు శ్రీహరి నగర్ ఇంటిలో వంట చేయుటకు లేడీ వంట మనిషి కావలెను. ఉదయం 8.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు మాత్రమే. సంప్ర: 90108 68509.

నెల్లూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు మేనేజర్ / ఇన్‌ఛార్జి కావలెను. Qly: డిగ్రీ, ఎంబీఏ, హోటల్ మేనేజ్‌మెంట్, హోటల్లో పనిచేసిన అనుభవం: 1-3 సంవత్సరాలు. ✆ 79815 40612, 89857 17076

నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు TDP ఆఫీసు ఎదురుగా HPCL పెట్రోలు బంకులో పనిచేయుటకు అబ్బాయిలు / అమ్మాయిలు కా॥. జీ : 15000, ✆ 89199 23469, 83418 28889

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach primary 1 to 5 classes English, Telugu, Hindi, Social and Incharges with fluent English. ✆ 89855 83305

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను: నెల్లూరు ట్రంక్ రోడ్ ఏరియాలో పనిచేయుటకు, జీతం: 13,000 - 14,000/-. సంప్ర: 8099444758 / 7285963951

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... వివరాలకు..
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

స్వర్ణాంధ్రే లక్ష్యం: ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో కందుకూరును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. సబ్ కలెక్టర్ టి.శ్రీపూజ విజన్ 2047 లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు ఉన్నం వీరా స్వామి, అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

కనిగిరి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలగపాడు పంచాయతీలో బూత్ ఇన్‌ఛార్జి జి.ప్రసాద్ ఆధ్వర్యాన మంగళవారం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు అందజేశారు. పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్ కార్డులు, పొలాల ఇబ్బంది చాలని పలువురు కోరారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

70 ఏళ్ల తరువాత అమ్మవారి పొంగళ్లు

కావలి గ్రామీణం, న్యూస్‌టుడే: దాదాపు 70 ఏళ్ల తరువాత అమ్మవారి పొంగళ్ల మహోత్సవం జరగడం శుభపరిణామని ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. గౌరవరంలో మంగళవారం రాత్రి పోలేరమ్మ పొంగళ్ల మహోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

కమిషనర్‌కు మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

కావలి, న్యూస్‌టుడే: సీఐటీయూ అనుబంధ పురపాలక కార్మికులు ఈ నెల 17వ తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నారు. ఆ మేరకు పురపాలక కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి తమ కృష్ణమోహన్, నాయకులు టి.శీనయ్య, మహేష్, రమేష్, చిన్నమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా ప్రాంతంలో పైపులైన్ల ద్వారా నీరు సరిగా రావడం లేదు. ట్యాంకర్లు ఆయిన రోజులకు ఒకసారి వస్తున్నాయి. - **చాటూరు ఆనంద్, చెరువు కట్ట కాలనీ, కావలి**

సమాధానం: సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. అప్పటివరకు ట్యాంకర్ల ద్వారా ఇస్తాం. - **సాయిరాం, డిప్యూటీ ఇంజినీర్ - న్యూస్‌టుడే, కావలి**

సమస్య: పొలాలపై పడి ఆవులు పంటలు నాశనం చేస్తున్నాయి. **-శశిరెడ్డి, అల్లూరు**

సమాధానం: పంటలపై ఆవులు పడకుండా చర్యలు తీసుకుంటాం. - **ఉమామహేశ్వరరావు, నగరపంచాయతీ కమిషనర్, అల్లూరు**

- న్యూస్‌టుడే, అల్లూరు

ఆటపాటల బోధన ఏదీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా కాని క్రీడా పరికరాలు

న్యూస్‌టుడే, దుత్తలూరు, ఉదయగిరి

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు ఆటపాటల బోధనకు దూరమవుతున్నారు. ఆటల పరికరాలు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. గతంలో ఇచ్చినవి చాలా కేంద్రాల్లో దెబ్బతినడంతో చిన్నారులు ఆడుకోలేకపోతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ప్రీస్కూల్ చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. అనేక కేంద్రాల్లో ఆసౌకర్యాల మధ్య పౌష్టికాహారంతో సరిపెడుతున్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరు, ఉదయగిరిలో ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి. వీటి పరిధిలో 462 అంగన్‌వాడీ కేంద్రాలుంటే.. 7172 మంది పిల్లలు ఉన్నారు. గతంలో కేంద్రాలన్నింటికీ జారుడు బల్లలతోపాటు కుర్చీలు, కదిలే బొమ్మలు, ఊయలలు, రింగులు, ప్లాస్టిక్ బ్యాట్లు, బంతులు వంటివి అందించేవారు. వీటితో కార్యకర్తలు, ఆయాలు చిన్నారులకు విద్య అందించేవారు. ప్రస్తుతం గతంలో ఇచ్చిన పరికరాలు విరిగిపోయి దర్శనమిస్తున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు

పౌష్టికాహారంతో సరి

కేంద్రాలకు వచ్చే ప్రీస్కూల్ చిన్నారులకు వివిధ రకాల ఆట వస్తువులతో ఆడిస్తూ బోధన చేయాలి. కానీ ఏ కేంద్రంలో కూడా ఆ ఛాయలే కనిపించడం లేదు. చిన్నారులకు పౌష్టికాహారం పెట్టి కార్యకర్తలు చేతులు దులుపుకొంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల బొమ్మలతో కూడిన పుస్తకాలను పంపిణీ చేసింది.

ఇలాగే కొత్త ఆట పరికరాలను అందించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈవిషయమై ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఆట పరికరాలు చాలా కేంద్రాల్లో పనికిరాకుండా ఉన్న మాట వాస్తవమన్నారు. వీటి విషయమై ఉన్నతాధికారులతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరికరాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

కావలి, న్యూస్‌టుడే: తమ సామాజికవర్గం సమస్యలు పరిష్కరించేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అఖిల భారత బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రేపూరు వెంకటశివధరరావు డిమాండ్ చేశారు. కావలికి చెందిన ఇంద్రజాలికులు వేమలపాటి మాధవరావుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం రావడంతో మంగళవారం ఆయన్ను అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నరసరావుపేటలో ఇటీవల జరిగిన రాష్ట్ర సభల్లో జిల్లాకు కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రతినిధులు వై.శేషగిరిరావు, మామిడిపల్లి చంద్రశేఖర్, భట్టారం రాఘవేంద్ర, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ఉష్ణోగ్రతలు.. అన్నదాతకు నీటి కష్టాలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: సోమశిల జలాశయం వద్ద పవర్‌హౌస్‌లో సాంకేతిక లోపాలు, ఉష్ణోగ్రతల ప్రభావంతో అన్నదాతలకు కష్టాలు వచ్చాయి. శివారు ఆయకట్టుకు నీరందించడం కష్టమైంది. తలమంచి ఆయకట్టు రైతులు సీఎంఓ కార్యాలయానికి వాడిన వరి పైరు చిత్రాలు పంపించారు. అక్కడి నుంచి ఆదేశాలు రావడంతో మంగళవారం ఎస్‌ఈ బీవీ రమణారెడ్డి ఇరిగేషన్, ఎస్‌ఈ దేశానాయక్ సోమశిల జలాశయం నుంచి పాపిరెడ్డి కాలువ వరకు పర్యవేక్షించారు. జలాశయం పవర్‌హౌస్ వద్ద నాలుగు రోజుల కిందట తలెత్తిన సాంకేతిక సమస్య కూడా తొలగిపోవడంతో ప్రధాన కాలువలకు నీటి పెంపునకు అవకాశం ఏర్పడింది. ఈ క్రమంలో రైతుల అవసరాలకు తగ్గట్లుగా కాలువలకు సాగునీరు పెంచామని పేర్కొన్నారు. వారి వెంట సోమశిల ప్రాజెక్ట్-2 డివిజన్ ఈఈ సుబ్రమణ్యేశ్వరరావు, పాపిరెడ్డి కాలువ ఈఈలు మహేష్, మురళి, సత్యప్రసాద్, ఏఈలు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న సోమశిల జలాశయం ఎస్‌ఈ బీవీ రమణారెడ్డి

ఆదమరిస్తే ఆసుపత్రికే!

దుత్తలూరు మీదుగా వెళ్లే 565వ జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. ఇసుక లారీలు అధికంగా వెళుతుండడంతో వాటి నుంచి రాలే ఇసుక రహదారి అంచుల్లో నిల్వ ఉంటోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై జాతీయ రహదారి నిర్వహణ ఏఈ గంగాధర్ మాట్లాడుతూ వెంటనే ఇసుక తీయిస్తామని వివరించారు. **- న్యూస్‌టుడే, దుత్తలూరు**

పైపులైనుకు లీకు.. నిలిచిన నీరు

లింగసముద్రంలోని మీసేవా కేంద్రం సమీపంలో తాగునీటి పథకం పైపులు మరమ్మతులకు గురయ్యాయి. రెండు రోజులుగా సరఫరా నిలిచి పోయింది. బోర్లు సక్రమంగా పని చేయక నీటి కొరత ఏర్పడింది. అధికారులు స్పందించి త్వరితగతిన పైపులకు మరమ్మతులు చేసి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, లింగసముద్రం**

శాకంబరి అలంకారంలో అమ్మవారు

పట్టణంలోని పొట్టిశ్రీరాములు వీధిలో ఉన్న కోదండ రామాలయంలో సరస్వతి అమ్మవారికి మంగళవారం శాకంబరి అలంకారం చేశారు. ఉదయం పంచామృతాభిషేకం, చందనాభిషేకం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

చల్లగా.. చలచల్లగా..

బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ముంగమూరుతోటలు జాతీయ రహదారి, విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు మార్గాల్లో ఇరువైపులా కానుగ చెట్లు పచ్చని తోరణాన్ని తలపిస్తున్నాయి. ఈదారిలో వెళ్లే వాహనదారులు ఉపశమనం పొందుతున్నారు. **- న్యూస్‌టుడే, బిట్రగుంట**

మొరాయించిన బోరు

వింజమూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురంలో తాగునీటి సమస్య ఉత్పన్నమైంది. ఎప్పటి నుంచో ఉపయోగిస్తున్న బోరుకు నీరు అందడం లేదు. దీంతో గ్రామస్థులు తాగునీటిని దూరంగా ఉన్న పొలాల నుంచి తెచ్చుకుంటున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె. రామారావు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి రెండు బోర్లు వేసినా నీరు పడలేదన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

తప్పుల్లేని ఓటర్ల జాబితాకు సహకరించాలి

ఉదయగిరి, దుత్తలూరు, న్యూస్‌టుడే : తప్పుల్లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని ఏఆర్వోలు, రాజకీయ పార్టీల నాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఆర్వోలు, బీఎల్వోలు, రాజకీయ పార్టీల నాయకులను సమన్వయం చేసుకొని తప్పుల్లేని జాబితా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు. దుత్తలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా తయారీపై బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు, శిక్షకులు సలీమ్ బాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ఆర్థిక ప్రోత్సాహం

వింజమూరు, న్యూస్‌టుడే : షైనింగ్ స్టార్ అవార్డు రానందుకు నిరాశ చెందవద్దని ఉపాధ్యాయులు 592 మార్కులు సాధించిన పాతల ధనలక్ష్మికి రూ.20 వేలు నగదు మంగళవారం అందజేశారు. ఈమె స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించగా.. షైనింగ్ స్టార్ అవార్డు వస్తుందని ఆశించింది. రాకపోవడంతో రూ. 20 వేలు ఉపాధ్యాయులు అందజేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

విద్యార్థికి నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్‌లో షేక్ మహమ్మద్ హమీద్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులు గుంటుపల్లి ఉమర్‌అలీ, హనీఫ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన ఆస్తి, ఆర్థిక లావాదేవీల విషయంలో వారి మధ్య వివాదం తలెత్తి ఈనెల 11వ తేదీన హమీద్ ఫంక్షన్ హాల్‌కు తాళం వేసేందుకు వెళ్లగా ఉమర్‌అలీ, హనీఫ్ అతన్ని హత్య చేసి పారిపోయారు. అప్పటి నుంచి వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా పామూరులో ఉన్నట్లు గుర్తించి మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హమీద్‌ను హత్య చేసేందుకు ఉపయోగించిన ఇనుప రాడ్‌ను ఫంక్షన్ హాల్ సమీపంలోని ముళ్ల పొదల్లో గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

రోడ్లున్నాయ్.. అభివృద్ధి కాకున్నాయ్

న్యూస్‌టుడే, అల్లూరు

మండలంలోని పలు గ్రామాలకు జాతీయ రహదారికి అనుసంధానంగా రోడ్లు ఉన్నా అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నార్తుఆములూరు, గొల్లపాలెం నుంచి రాచర్లపాడు వద్ద జాతీయ రహదారికి అనుసంధానంగా గ్రావెల్ రోడ్డు ఉంది. దీన్ని అభివృద్ధి చేస్తే అల్లూరు, కొడవలూరు, విడవలూరు మండలాల ప్రజలకు దగదర్తి మండలంలోని గ్రామాలకు వెళ్లేందుకు దూరం తగ్గుతోంది. జాతీయ రహదారికి త్వరగా వెళ్లేందుకు వీలవుతుంది. నార్తుఆములూరు, బట్రకాగొల్లు ప్రాంతంలో వందల ఎకరాల భూములున్నాయి. రోడ్డు ఏర్పాటైతే వీటికి వెళ్లే రైతులకు అనువుగా ఉంటుంది. అల్లూరు ప్రాంతం నుంచి ఈ రోడ్డులో ప్రస్తుతం ద్విచక్రవాహనదారులు వెళుతున్నారు. భారీ వాహనాలు పోయేందుకు అనుకూలంగా రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని చెలికసంఘం నుంచి గ్రద్దగుంట గ్రామానికి రోడ్డు నిర్మాణానికి 2019లో శంకుస్థాపన జరిగింది. తరువాత ప్రభుత్వం మారడంతో టెండరు రద్దయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నిర్మాణం చేస్తే గ్రామాల మధ్య దూరం తగ్గుతుందని ఆయా ప్రాంతాల వాసులు ఆశిస్తున్నారు. అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట నుంచి సున్నపుబట్టికి జాతీయ రహదారికి అనుసంధానంగా రోడ్డు ఉన్నా రెండు వరుసలుగా అభివృద్ధి జరగలేదు. ఈమార్గంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అల్లూరు ప్రాంత వాసులు జాతీయ రహదారికి పోయేందుకు ఈమార్గాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.

గొల్లపాలెం రాచర్లపాడు రోడ్డు మధ్యలో రైల్వే గేటు

అభివృద్ధి జరగాలి : భాస్కర్‌రెడ్డి, అల్లూరు

అల్లూరు ప్రాంతం అభివృద్ధికి రోడ్ల సౌకర్యం కల్పించాలి. సంవత్సరాలుగా మా ప్రాంతంలో వసతులు మెరుగుపడలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

ఆన్‌లైన్‌లో ఇంటి పన్నుల వివరాలు

దుత్తలూరు, న్యూస్‌టుడే : స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులందరూ తప్పనిసరిగా ఇంటి పన్నుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కావలి డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరమణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యదర్శి తమ పరిధిలోని ఇళ్ల కొలతలు, హద్దులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. చెత్త సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరమణ

జీప్‌ట్రాక్ పరిశీలన

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని దుండిగం సమీపంలో 14 ఎల్ కాలువ జీప్‌ట్రాక్‌ను నీటిపారుదల శాఖ డీఈ మురళీకృష్ణ, ఏఈ మధుమోహన్‌రావు మంగళవారం పరిశీలించారు. మండలంలోని అయిదు గ్రామాలకు సాగునీరందించే 14 ఎల్ లింకు కాలువ, దాని జీప్‌ట్రాక్ పనులు జరుగుతున్నాయి. దీన్ని కొందరు ధ్వంసం చేసి పొలంలో కలుపుకుంటున్నట్లు ఫిర్యాదు అందడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. జీప్‌ట్రాక్‌ను ధ్వంసం చేస్తే చట్టపమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంగళరావు నగర్ పొట్టిశ్రీరాములు పురపాలకోన్నత పాఠశాలలో ఎన్‌సీసీలో ప్రవేశాలకు మంగళవారం ఎంపికలు జరిగాయి. ఏటా కావలిలోని వివిధ పాఠశాలల నుంచి ఎన్‌సీసీలో చేరి 'ఏ' సర్టిఫికెట్లతో 10, ఆంధ్ర నావెల్ యూనిట్‌లో పలువురు విద్యార్థులు సత్తా చాటుతున్నారు. విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎన్‌సీసీ పదో ఆంధ్రా నావెల్ యూనిట్ కమాండింగ్ అధికారి బాలాజీ గణేశ్‌గోదంగవే పేర్కొన్నారు.

ఎన్‌సీసీలో ఎంపికకు హాజరైన విద్యార్థులు

జీవన ఎరువులతో పంటలకు మేలు

దగదర్తి,న్యూస్‌టుడే: జీవన ఎరువులు వేస్తే పంటకు ఎంతో మేలు జరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉలవపాళ్ల, దామవరంలో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వాటితో ఖర్చు తగ్గడంతో పాటు మొక్కల ఎదుగుదల బాగుంటుందని చెప్పారు. పంటల బీమాకు ఆగస్టు 15 వరకూ సమయం ఉందని, రైతులు ఉపయోగించుకోవాలని ఎంఏవో శ్రీధర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీజ, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తు పథకాన్ని వినియోగించుకోవాలి

సీతారామపురం, న్యూస్‌టుడే : రాయితీపై అమలుచేస్తున్న సోలార్ విద్యుత్తు పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు శాఖ ఆత్మకూరు ఈఈ ఎం.భానునాయక్ సూచించారు. సీతారామపురం పంచాయతీలోని పండ్రంగిలో త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు పథకంలో మిగులు విద్యుత్తును విద్యుత్తు శాఖ కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఏఈ శ్రీహరి, ఏఎల్ఎం మురళీకృష్ణ, జేఎల్ఎంలు హరికృష్ణ, రవి, కల్యాణ్ పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రికను ప్రారంభిస్తున్న ఈఈ భానునాయక్

అశోక్‌గజపతిరాజుకు శుభాకాంక్షలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్ మంగళవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. గతంలో యువ శాసనసభ్యులకు రాజకీయ, సామాజిక అంశాలపై అవగాహన కల్పించారని కొనియాడారు.

అక్రమ లేఅవుట్లపై ఏవీ చర్యలు: రామిరెడ్డి

బిట్రగుంట, న్యూస్‌టుడే: కావలి నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లను గుర్తించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. బోగోలులోని వైకాపా కార్యాలయంలో మంగళవారం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంపై సమావేశం జరిగింది. మండల వైకాపా అధ్యక్షుడు ఎం.వీరరఘు తదితరులు మాట్లాడారు. బోగోలు ఎంపీపీ ఎం.సుజాత, జడ్పీటీసీ సభ్యురాలు కీర్తన, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామరాజు, యువత అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, రైతు విభాగం నాయకుడు మాచర్ల పాల్గొన్నారు.

ఉపాధి పనులు మెరుగుపరచాలి

కావలి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో పనులను మెరుగుపరచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి, మండల కమిటీ అధ్యక్షులు పి.సీతారామయ్య, కమలాకర్, జాన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై కావలి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

లంపిస్కిన్ వ్యాధికి ఉచిత టీకాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని గండిపాలెం పశువైద్యశాల పరిధిలో ఈనెల 30వ తేదీ వరకు లంపి స్కిన్ (చర్మ వ్యాధి) నివారణకు ఉచిత వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల వయసు పైబడిన ఆవు దూడలు, ఆవులు, ఎద్దులకు టీకాలు వేస్తామన్నారు. రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులు.. సేవా దీపికలు

న్యూస్‌టుడే, దగదర్తి, కావలి

గ్రామీణ విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో రాణిస్తున్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో పేదల సమస్యలు గుర్తించి పరిష్కరిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తోటి విద్యార్థులతో కలసి పనిచేస్తున్నారు దగదర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు. ఈ కళాశాలలో చదువుతున్న తేజ, శృతి తోటి విద్యార్థులను సమీకరించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు.

ఆవరణలో పెరిగిన మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

మొక్కల పెంపకంపై ఇష్టంతో



చెన్నూరుకు చెందిన వ్యవసాయ కార్మికుడైన శ్రీనివాసులు కుమారుడు **తేజ.** ఇతనికి మొక్కల పెంపకమంటే ఎంతో ఇష్టం. దగదర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఒకేషనల్ కోర్సు చదువుతున్నాడు. జూనియర్ ఇంటర్‌లో 500 కు 478 మార్కులు సాధించి ప్రథముడిగా నిలిచాడు. చదువుతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. విద్యార్థులతో కలసి కాలనీల్లో మొక్కలు నాటి సంరక్షిస్తున్నాడు.

పర్యావరణ పరిరక్షణలో..



దగదర్తిలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన **శృతి** పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతోంది. తండ్రి శ్రీనివాసులు ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాలు చేస్తోంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్ సీఈసీ చదువుతోంది. జూనియర్ ఇంటర్‌లో 500కు 436 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థులతో కలసి కళాశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తోంది. మొక్కలు నాటి సంరక్షిస్తోంది. ప్లాస్టిక్ వినియోగంలో అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. తోటి విద్యార్థులతో కలసి గ్రామీణులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తోంది. మొక్కలు నాటించి పెరిగేలా చేస్తోంది.

క్యాన్సర్ బాధితురాలికి సాయం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని బెస్ట్ వాకర్ల సంఘం ఔదార్యం చాటుకుంది. క్యాన్సర్‌తో బాధపడుతున్న వైకుంఠపురం పీజీ కళాశాల సమీపంలో నివసించే ఇత్తడి కృష్ణవేణికి మంగళవారం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, విశ్రాంత ఎస్సై శేషయ్య, కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు, భాస్కర్‌నాయుడు, సుంకు కృష్ణ, శ్రీను, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

గుడ్లూరు : మండలంలోని మిట్టపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నేత్రపురి శ్రీరామ సేవక్ సంస్థ ఆధ్వర్యంలో రాత పుస్తకాలను మంగళవారం అందజేశారు. రూ.15 వేల విలువైన పుస్తకాలను సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఇన్నమూరి సుధాకర్, ప్రమీల, సీహెచ్ శ్రీనివాసులు, మనోహర్, బ్రహ్మయ్య, మణిదీప్, హెచ్ఎం నాగరాజకుమారి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం

ఉదయగిరి, న్యూస్‌టుడే : గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులను ఆసుపత్రిలో మంగళవారం వైద్యులు శివకల్పన, వినీత సిబ్బందితో కలిసి సన్మానించారు. బదిలీ అయిన హెచ్ఈ వెంకటసుబ్బయ్య, యూడీసీ సర్దార్, ఏఎన్ఎంలు నూర్జహాన్, షర్మిల, పద్మ, దేవి, గిరిజను సత్కరించి బహుమతులు అందజేశారు.

పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవం

● పాఠశాల మన దేవాలయం ● పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
● మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
● పాఠశాల పరిసరాలలో అపరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్య భద్రతకు హానికరం.

పముజుల పెంచల నరసింహారావు, MEO & Dy. E.O., కందుకూరు.

ఎం.జయమ్మ, MEO-2, బోగోలు మండలం

పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవం

● పాఠశాల మన దేవాలయం
● పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
● మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరం. ● పాఠశాల పరిసరాలలో అపరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్య భద్రతకు హానికరం.

ఎం.భాస్కర్, మండల విద్యాశాఖాధికారి, దగదర్తి (మండలం)

పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవం

● పాఠశాల మన దేవాలయం ● పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం.
● మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరం.
● పాఠశాల పరిసరాలలో అపరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్య భద్రతకు హానికరం.

మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (MEO) మరియు సిబ్బంది, ఉదయగిరి మండలం

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

పాఠశాలలో వసతులు పరిశీలిస్తున్న సభ్యులు

పరిసరాల శుభ్రతపై అధికారుల పరిశీలన

కలువాయి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కలువాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం అధికారులు మంగళవారం పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల వద్ద నిశితంగా పరిశీలించారు. పరిశుభ్రత పాటిస్తున్నారా.. లేదా.. అని స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. సమగ్రంగా పరిశీలించి నివేదికను తయారు చేశారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లోనే నీటి తీరువా చెల్లించండి

మనుబోలు, న్యూస్‌టుడే: రైతులు నీటి తీరువాను ఆయా గ్రామ సచివాలయాల్లోనే చెల్లించవచ్చని తహసీల్దారు రమాదేవి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన నీటి తీరువా చెల్లించాలన్నారు. ఆయకట్టు రైతుల వివరాలను ఏపీ సేవా పోర్టల్‌లో నమోదు చేశారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు: 80085 73987, సర్వేపల్లి: 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: రాపూరు మండలం తెగచర్ల జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే దారి కంప చెట్లతో నిండింది. బస్సులు వెళ్లే సమయంలో ప్రయాణికులకు తగులుతున్నాయి. **- స్థానికులు**

సమాధానం: కంప చెట్లు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **- భవాని, ఎంపీడీవో**

? అనుమసముద్రం నుంచి గుడిపాడు వెళ్లే మార్గంలో ర.భ రోడ్డు గోతులతో అధ్వానంగా ఉంది. ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేయండి. **- పెంచలయ్య, స్థానికుడు**

✓ అనుమసముద్రం నుంచి గుడిపాడు వరకు పనులు చేశారు. మిగిలినవి చేయాల్సి ఉంది. త్వరలో గోతులు లేకుండా చర్యలు తీసుకుంటాం. **- అమానుల్లా, ర.భ ఏఈ**

? ఏఎస్‌పేటలోని మహాల్ వీధిలోపల దర్గా వెళ్లే మార్గంలో మెట్ల సమీపాన చెత్త గుట్టలుగా పడి ఉంది. స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. **- మొయిన్, గ్రామస్థుడు**

✓ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- షరీఫ్, పంచాయతీ కార్యదర్శి**

? పొదలకూరు రూరల్ పరిధిలోని మర్రిపల్లి బీసీ కాలనీలో సైడు కాలువలు శుభ్రం చేయక దోమల బెడద తీవ్రంగా ఉంది. **- రాజేశ్**

✓ సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. **- యశ్వంత్ సింగ్, పంచాయతీ కార్యదర్శి**

? సంగంలో తిరుమనపల్లి బీసీ కాలనీలో కాలువలు పూడికతో నిండాయి. వెంటనే తొలగించాలి. **- పెంచలయ్య, స్థానికుడు**

✓ పరిశీలించి దోమల బెడద లేకుండా చేస్తాం. **- నరసయ్య, పంచాయతీ కార్యదర్శి**

? మర్రిపాడు మండలం నందవరం చెరువు వెంట రహదారి అధ్వానంగా ఉంది. **- రియాజ్**

✓ నిధులొచ్చాయి. త్వరలో పనులు మొదలు పెడతాం. **- మహేశ్వర్‌రెడ్డి, పీఆర్ ప్రాజెక్టు ఏఈ**

? విడవలూరులోని మన్నూరురావుపేటలో విద్యుత్తు దీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. నిర్వహణ సరిగా లేదు. **- స్థానికులు**

✓ పరిష్కరిస్తాం. **- మస్తాన్‌ఖాన్, ఈఓపీఆర్డీ**

? కొడవలూరు మండలంలోని మానేగుంటపాడు నాలుగో వీధిలో వీధి దీపం సక్రమంగా వెలగడం లేదు. **- శీనయ్య, స్థానికుడు**

✓ సమస్య పరిశీలించి పరిష్కరిస్తాం. **- వెంకటసుబ్బారావు, ఎంపీడీవో**

అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు

విడవలూరులో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న మహిళలు

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి.. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలు ఆయన కుటుంబ సభ్యులు కూడా సమర్థించరని తెదేపా మహిళా నాయకులు పల్లం శేషమ్మ, చలంచర్ల కామేశ్వరమ్మ పేర్కొన్నారు. విడవలూరులో మంగళవారం సినిమాహాల్ నుంచి అంకమ్మగుడి వరకు కొవ్వొత్తులు వెలిగించి ప్రసన్నకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో మహిళలు నిరసన ప్రదర్శన చేపట్టారు. వారు మాట్లాడుతూ మరో సారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తెదేపా నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సత్యంరెడ్డి ప్రసన్న, తెదేపా మండల అధ్యక్షుడు ఏటూరు హరిరెడ్డి, మండల ఇన్‌ఛార్జి అడపాల శ్రీధర్‌రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, అచ్యుత్‌రెడ్డి పాల్గొన్నారు. ❖ మాజీ సీఎం జగన్‌కు మహిళలపై ఏమాత్రం గౌరవం ఉన్నా ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్నను వైకాపా నుంచి సస్పెండ్ చేయాలని పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు. కోవూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

రహదారుల విస్తరణకు సర్వే

పొదలకూరు, న్యూస్‌టుడే: రహదారుల విస్తరణ నేపథ్యంలో రోజుకు ఈ మార్గంలో ఎన్ని వాహనాలు తిరుగుతున్నాయి... వాటి సామర్థ్యంపై మంగళవారం విశాఖకు చెందిన సీపీ కన్సల్టెన్సీ ప్రతినిధుల బృందం సభ్యులు పొదలకూరు- మనుబోలు మార్గంలో సర్వే నిర్వహించారు. రెండు వరుసలు ఉన్న రోడ్డును నాలుగు వరుసల రహదారిగా మార్చే ప్రతిపాదన ఉందని సభ్యులు తెలిపారు. సోమశిల నుంచి మనుబోలు మీదుగా కృష్ణపట్నం పోర్టుకు అనుకూలమైన రహదారిగా గుర్తించినట్లు తెలిపారు.

వ్యర్థాలు ఇలా... కాలుష్య నియంత్రణ ఎలా.?

న్యూస్‌టుడే, వెంకటాచలం

'పరిశ్రమల ఏర్పాటుతో కాలుష్యం పెరుగుతుంది... స్థానికులకు ఇబ్బందులు లేకుండా చెట్లు నాటడంతో పాటు ఇతర చర్యలు తీసుకుంటాం'.. ఇది పరిశ్రమల ఏర్పాటు సమయంలో నిర్వాహకులు, అధికారులు చెప్పే మాటలు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. నియంత్రణ పక్కన బెడితే... అక్కడి వ్యర్థాలను మరోక చోట వేసి ఆ ప్రాంతాలను కలుషితమయం చేయడంతో స్థానికులు హడలి పోతున్నారు. పారిశ్రామికీకరణ అటుంచితే.. వాటి మాటున జరుగుతున్న నష్టంపై పెదవి విరుస్తున్నారు.

కాకుటూరు పరిశ్రమల కేంద్రం వెనుక చెరువు సమీపంలో గుట్టలుగా వ్యర్థాలు

భూగర్భ జలాలు కలుషితం...

కృష్ణపట్నం పోర్టుకు అనుబంధంగా ముత్తుకూరు మండలంలో పరిశ్రమలు అధికంగా ఏర్పాటయ్యాయి. వీటిలో ప్రధానమైనవి పామాయిల్ కర్మాగారాలు. నిబంధనల ప్రకారం వాటి నుంచి వెలువడే హానికర వ్యర్థాలను నిర్వీర్యం చేయాలి. కొందరు ఇలా చేయడం లేదు. ముత్తుకూరు మండల పరిధిలో నిర్వహిస్తున్న ఒక కర్మాగారానికి చెందిన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వెంకటాచలం మండలం గొలగమూడి రోడ్డు వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న పరిశ్రమలకేంద్రంలో వేస్తున్నారు. ఈ ప్రాంతం కలుషితంగా మారి, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వీటి ప్రభావం భూగర్భ జలాలపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏదీ..?

గతంలో వ్యర్థాలను పంట కాలువల్లో వేస్తుండటంతో స్థానికుల నుంచి అభ్యంతరాలు రావడంతో ప్రస్తుతం బయట ప్రాంతాల్లో వేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. గతంలో నిబంధనలు ఉల్లంఘించినవారిపై కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రహదారి ఆద్యంతం కంకర మిక్సింగ్

వెంకటాచలం మండలంలోని పరిశ్రమల కేంద్రంతో పాటు మరో ప్రాంతంలో కంకర మిక్సింగ్ ప్లాంట్లున్నాయి. సిమెంట్ రోడ్లు, భవన నిర్మాణాలకు ఇక్కడి నుంచి తీసుకెళతారు. మిల్లర్‌లో మిగిలిన మిశ్రమాన్ని తిరిగి కర్మాగారానికి తీసుకురావాలి. వాహన డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ పడితే అక్కడ పోస్తున్నారు. సర్వేపల్లి-వెంకటాచలం మధ్య ప్రధాన రహదారిపై సుమారు 50 చోట్ల గుట్టలుగా పోయడంతో వృక్షాలు దెబ్బతింటున్నాయి.

❖ వెంకటాచలం ఎంపీడీవో కల్పన మాట్లాడుతూ... విషయం నాదృష్టికి రాలేదని, కలుషిత వ్యర్థాలు ఇష్టారాజ్యంగా పడేస్తే చర్యలు తప్పవన్నారు. పరిశ్రమల కేంద్రం వద్ద వ్యర్థాలు వేయడం, రోడ్డు పక్కన కంకర మిశ్రమం వేయడం సరికాదన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు... తాము పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

ముత్తుకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యంతో ముందుకు సాగాలని సెంట్రల్ సీఈవో నాగేశ్వరరావు సూచించారు. సెంట్రల్ ఆధ్వర్యంలో ముత్తుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఈవో మాట్లాడుతూ... కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ కష్టపడి చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠ్యాంశాలు మరచిపోవడం, భవిష్యత్తు లక్ష్యాలు, వాటిని నెరవేర్చుకోవాలంటే పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్ బాబు, ఎంఈవో హేమసుందర రావు, సెంట్రల్ సూపరింటెండెంట్ గయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సామగ్రి అందిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ చేయూత

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు మండలం వరిణి ఎస్టీ కాలనీలో రెండు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన నాలుగు గిరిజన కుటుంబాలకు రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ విజయకుమార్‌రెడ్డి ఆదేశాలతో బాధిత కుటుంబాలను సిబ్బంది పరామర్శించారు. వంట సామగ్రి, దోమతెరలు, టార్పాలిన్ పట్టలు మంగళవారం అందజేశారు. ఏవో చంద్రశేఖర్, సిబ్బంది, సర్పంచి రావిళ్ల మల్లికార్జున పాల్గొన్నారు.

154 పొగాకు బేళ్ల తిరస్కరణ

మర్రిపాడు, న్యూస్‌టుడే: డీసీపల్లి వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన పొగాకు వేలంలో 154 బేళ్లను వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. వేలం కేంద్రానికి రైతులు 822 బేళ్లను అమ్మకానికి తీసుకువచ్చారు. 668 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర కిలో రూ. 280 కాగా, కనిష్ఠ ధర కిలో రూ. 160 పలికింది.

పూడిక తీస్తేనే సాగునీరు..!

విడవలూరులోని మలిదేవి వాగు గుర్రపుడెక్క, జమ్ముతో నిండి సాగునీరందడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడిక తీయిస్తే చివరి ఆయకట్టు వరకు అందుతుందని సాగుదారులు చెబుతున్నారు. ఆధునికీకరణ చేసి, పూడిక తీస్తే వరదల సమయంలో ముంపునకు గురికాకుండా చూడాలన్నారు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, విడవలూరు**

పట్టించుకునేదెవరు

కోవూరు పట్టణ పరిధిలోని రైల్వే రోడ్డు సమీపంలో కల్యాణ మండపం పరిసర ప్రాంతంలోని నీటి పంపు మరమ్మతులకు గురైంది. కొన్ని నెలలుగా వినియోగంలో లేదని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చేతి పంపును మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, కోవూరు**

ప్రమాదకరంగా మలుపు

ఏఎస్‌పేట నుంచి గుడిపాడు వెళ్లే మార్గంలో రాజవోలు అడ్డరోడ్డు వద్ద మలుపు ఉంది. గత నెలలో పెద్దబ్బీపురం యువకుడు బైకుపై వెళుతూ మలుపు వద్ద బోల్తాపడి మృతిచెందారు. అధికారులు కనీసం సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ర.భ ఏఈ అమానుల్లా మాట్లాడుతూ సూచిక బోర్డు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట**

ఇలా ఉంటే శుభ్రంచేసేదెలా..

పొదలకూరు మండలం మర్రిపల్లి గ్రామం ప్రధాన రహదారి వద్ద నిర్మించిన మంచి నీటిని సరఫరా చేసే ట్యాంకు వద్ద ముళ్ల చెట్లు పెరిగి అధ్వానంగా ఉంది. రెండు వందలకు పైగా నివాసమున్న గ్రామంలో కండలేరు జలాశయం ద్వారా నీటిని నింపి గృహాలకు సరఫరా చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేశ్ మాట్లాడుతూ సిబ్బందికి చెప్పి శుభ్రం చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్**

నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు!

మర్రిపాడు మండలం సన్నెపల్లి బోగోలు గట్టున నిర్మించిన పశువుల నీటి తొట్టి నిరుపయోగంగా మారింది. తొట్టెకు నీటి సౌకర్యం కల్పించలేదు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో పశువుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించినా సంబంధిత సిబ్బంది గ్రామాల్లో పట్టించుకోవడంలేదు. అధికారులు స్పందించి నీటి సౌకర్యం కల్పించాలని పశు పోషకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)**

పెద్ద మనసుతో సాయం.. పేదరికం దూరం

సమావేశానికి హాజరైన పంచాయతీ కార్యదర్శులు

సంగం, న్యూస్‌టుడే: సమాజంలో ఆర్థికంగా స్థోమత కలిగిన వారు పెద్దమనసుతో స్పందిస్తే పేదరికం దూరమవుతుందని పశువైద్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు కె. రమేష్‌నాయక్ తెలిపారు. సంగంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 పథకం ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులను గుర్తించి వారిని అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. తహసీల్దారు సోమ్లానాయక్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్ హాజరయ్యారు.

నైపుణ్యాభివృద్ధితోనే యువత రాణింపు

మనుబోలు, సంగం, న్యూస్‌టుడే : యువత అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించాలని ఎంఈవో-2 రమేశ్‌కుమార్ సూచించారు. మంగళవారం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువత నైపుణ్యాభివృద్ధి రోజు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మెహిందీ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ❖ సంగంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వివిధ పోటీలు జరిగాయి. విజేతలకు ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య బహుమతులు అందించారు.

పోషకాహారం అందకుంటే చర్యలు

పొదలకూరు రూరల్, తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే : చిన్నారులకు పోషకాహారం అందించకుంటే సిబ్బందిపై చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ అన్నారు. తోటపల్లిగూడూరు మండలం వరిగొండ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కేంద్రంలో ఉన్న సరకులు, వాటి నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి నిల్వలేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రికార్డులను, దస్త్రాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రంగమ్మ పాల్గొన్నారు.

మురుగు తొలగించాలని ఆందోళన

అన్నారెడ్డిపాళెం వీధిలో మురుగు నీరు

సంగం, న్యూస్‌టుడే: అన్నారెడ్డిపాళెంలో మురుగు ముప్పు తొలగించాలంటూ గ్రామస్థులు మంగళవారం సంగంలో ఆందోళన చేపట్టారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి మండల ప్రత్యేకాధికారి, పశువైద్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు రమేష్‌నాయక్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసి తమ గోడు వినిపించారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పలువురు అనారోగ్యానికి గురయ్యారని వివరించారు. ఆయన కార్యదర్శి మల్లికార్జునతో మాట్లాడారు. వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు.

కలెక్టర్ ప్రతిపాదన కార్యరూపం..!

మహ్మదాపురం జడ్పీ ఉన్నత పాఠశాల

పొదలకూరు, న్యూస్‌టుడే: జిల్లాలోనే మహ్మదాపురం పాఠశాలను మోడల్ స్కూలుగా మారుస్తామని కలెక్టరు ఆనంద్ చేసిన ప్రతిపాదనలకు తొలి అడుగు పడింది. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు పాఠ్యాంశాలు బోధించే విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఉన్నతాధికారులు ఆదేశించారు. మెట్ట ప్రాంతంలో ఆ గ్రామానికి చెందిన దాత దొడ్ల శేషారెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ. 6.50 కోట్ల (సీఎస్సార్) కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో నిర్మించిన దొడ్ల శంకరమ్మ వసతిగృహాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 25న కలెక్టరు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి ప్రభుత్వానికి అప్పగించారు. ఆ రోజు కలెక్టరు మాట్లాడుతూ సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో ఒకే ప్రాంగణంలో నిర్మించిన జడ్పీ ఉన్నత పాఠశాల, ఎస్సీ, బీసీ వసతిగృహాల సముదాయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసి ఒక మోడల్‌గా రూపొందించేందుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. అధునాతన కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన క్రీడా మైదానంలో వాలీబాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్ కోర్టులు, మోడల్ కిచెన్ వంటి అత్యాధునిక వసతులను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

విజయపథం ప్రత్యేక తరగతులు ప్రారంభం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట కస్తూర్బా పాఠశాలలో మంగళవారం విజయపథం నూతన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ శ్రీలక్ష్మమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాఠశాల సమయం కన్నా ముందుగా ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అనంతరం పరీక్షలు నిర్వహించారు. ప్రతి విద్యార్థిని మరింత సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలన్న ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కోవూరులో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

అనుమతి లేనివి విక్రయించొద్దు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరులోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, గోదాములను విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పురుగుమందుల డిపోలను తనిఖీ చేసి పీసీలు సరిగా లేని సుమారు రూ. 3.24 కోట్ల విలువ చేసే స్టాక్‌ను విక్రయించకుండా నిలుపుదల చేశారు. అనుమతి లేనివి విక్రయించొద్దన్నారు. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా వ్యవసాయ అధికారి, స్థానిక అధికారులకు వివరాలు అందజేశారు. ఏవో తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా చేయించుకోవాలి

సంగం, చేజర్ల, ముత్తుకూరు, న్యూస్‌టుడే: బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకోని రైతులు తాము సాగు చేసే పంటలకు బీమా చేయించుకోవాలని కోవూరు ఏడీఏ అనిత తెలిపారు. సిద్దీపురం, పడమటిపాళెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఆమె వరి పొలాలను పరిశీలించారు. రైతుల సందేహాలకు సమాధానాలు తెలిపారు. వరి పంటకు రూ. 840, వేరుసెనగకు రూ. 280 వంతున ప్రీమియం సీఎస్సీ కేంద్రాల ద్వారా చెల్లించాలని సూచించారు. చేజర్ల మండలం తూర్పుపల్లి, మామూడూరు గ్రామాల్లో ఏవో హిమబిందు పర్యటించి రైతులకు సూచనలు చేశారు.

ఆక్రమణదారుడిపై కేసు నమోదు

మనుబోలు : ప్రభుత్వ స్థలం ఆక్రమించి, అడ్డుకున్న పంచాయతీ కార్యదర్శిపై దౌర్జన్యానికి దిగిన ఆక్రమణదారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మడమనూరుకు చెందిన ఒకరు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. గతంలో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రి శిథిలావస్థకు చేరడంతో మరొకచోటికి మార్చారు. ఖాళీగా ఉన్న ప్రాంతాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టారు. గ్రామస్థుల ఫిర్యాదుతో పంచాయతీ కార్యదర్శి బాబురెడ్డి అడ్డుకోవడంతో దౌర్జన్యానికి దిగారు. కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రాకేశ్, సర్వేయర్ చేరుకొని కొలతలు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించింది వాస్తవమేనని తేల్చారు. వెంకయ్యపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆటో బోల్తా.. ఒకరి దుర్మరణం

రాపూరు: గోనుపల్లి నుంచి రాపూరు వెళుతున్న ఆటో పెనుబర్తి వద్ద మంగళవారం ఉదయం బోల్తా పడింది. మస్తాన్‌కు తీవ్ర గాయాలై మృతిచెందగా ఆయన కుమారుడితో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యం కోసం రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటరాజేష్ పేర్కొన్నారు.

విద్యుత్తు నియంత్రిక తీగ చోరీ

మర్రిపాడు, న్యూస్‌టుడే : తిక్కవరంలోని పొలాల్లో గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్తు నియంత్రిక ధ్వంసం చేసి రాగి తీగ చోరీ చేశారు. మంగళవారం ఉదయం రైతు తిరుపతి వెళ్లి చూడగా ధ్వంసం చేసి ఉండటంతో పోలీసులకు ఆశ్రయించారు. వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆధార్ కోసం.. నిత్యం అగచాట్లు..?

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, వెంకటాచలం

ప్రజలను ఆధార్ కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు.. బ్యాంకు ఖాతాలు.. పిల్లల చదువు ఏదైనా ఆధార్ అడుగుతుండటంతో పేర్లు, చిరునామాలు.. ఇతర అవసరాల కోసం వస్తుంటారు. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో సమస్య తీవ్రంగా ఉంది. కొన్ని ప్రైవేట్ కేంద్రాల్లో భారీగా నగదు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, తపాలాశాఖ, సచివాలయాల్లో మార్చుకునే అవకాశమున్నా సిబ్బంది లేకపోవడం, పరికరాలు మూలనపడటంతో పలు కేంద్రాల వద్ద ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నారు. ఎక్కువ వసూలు చేస్తున్న చోట తనిఖీ చేయాల్సిన అధికారులు కనీసం పరిశీలిస్తున్న దాఖలాలు లేవు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రాల్లో రోజుకు లక్ష్యం 40 అయినప్పటికీ 50 దరఖాస్తులు నమోదు చేసి వచ్చిన వారిలో సగం మరుసటి రోజు రావాల్సి వస్తోంది.

❖ కోవూరు, పడుగుపాడు, ఇనమడుగు, రేబాల, దామరమడుగు, నార్తురాజుపాలెం, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, కొత్తూరు, తోటపల్లిగూడూరు, కసుమూరు, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు, రాపూరు, సైదాపురం, కలువాయి మేజర్ పంచాయతీలతో పాటు బుచ్చి నగర పంచాయతీలోనూ సమస్య తీవ్రంగా ఉంది.

పొదలకూరులోని ఆధార్ కేంద్రంలో వేచి ఉన్న ప్రజలు

❖ సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఆధార్ కేంద్రానికి ప్రజలు ఉదయం ఆరు గంటలకే వచ్చి వేచిఉంటున్నారు. ఆధార్‌లో ఉన్న తప్పులతో 'తల్లికి వందనం' జమకానివారు కొందరైతే, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు అనుమతించడంతో పిల్లలకు బయోమెట్రిక్, నవీకరణ కోసం తరలివస్తున్నారు.

❖ పొదలకూరులో నాలుగు ఆధార్ కేంద్రాలకు గానూ రెండే పనిచేస్తున్నాయి. వీటిలో ఒకటి ఎంపీడీవో కార్యాలయం పరిధిలోని ఉన్న కేంద్రం, మరొకటి పోలీసు స్టేషన్ వద్ద గల సచివాలయం-2లో మాత్రమే ఇస్తున్నారు. తపాలా కార్యాలయంలోని కేంద్రం నెలల తరబడి పనిచేయడం లేదు. స్టేట్ బ్యాంకు వద్ద గల కేంద్రంలో పరిమిత సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించడంతో ఎక్కువ మంది ఎంపీడీవో కార్యాలయం వద్దకే వెళుతున్నారు. ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్వహించాలని కోరిన చోట్ల ఎలా ఉందో పరిశీలించి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

వసతులేవీ...

ఇటీవల పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమయ్యాయి. దీంతో ఆధార్ నవీకరణ, మార్పుల కోసం పదుల సంఖ్యలో వచ్చే వృద్ధులు, పిల్లలతో వచ్చే తల్లిదండ్రులతో కేంద్రం రద్దీగా ఉంటుంది. అయినప్పటికీ కూర్చునేందుకు కనీస వసతులు లేకపోడంతో గంటల కొద్ది క్యూలో వేచి ఉండలేక కొందరు నేలపై సేదతీరుతున్నారు.

❖ పొదలకూరు ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ... ఆధార్ సేవల కోసం వచ్చే వారి రద్దీ దృష్ట్యా కేంద్రాలు పెంచుతున్నామన్నారు. డేగపూడి, తాటిపర్తి సచివాలయాల్లో నమోదుకు కొత్త కిట్‌లను సైతం అందజేశామని, అక్కడ సేవలు ప్రారంభిస్తామన్నారు. సాంకేతిక సమస్య తలెత్తితే మా దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ

సైదాపురం, న్యూస్‌టుడే : అర్హులైన రైతులందరికి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అందించనుందని వ్యవసాయశాఖ ఏడీ శ్రీదేవి సూచించారు. మండలంలోని వేములచేడు, అనంతమడుగు గ్రామాల్లో మంగళవారం పొలంబడి గ్రామసభను ఏర్పాటు చేశారు. **పొదలకూరు :** పొదలకూరు మండలంలో ప్రతి ఏటా తక్కువ విస్తీర్ణంలో ఏడగారు కింద వరిపంట సాగు చేసేవారని, ఈ ఏడాది 15000 ఎకరాలకు పైగా పంట వేశారని పొదలకూరు ఏడీఏ శివనాయక్ తెలిపారు. మంగళవారం బిరదవోలు, ఇనుకుర్తి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతుల పొలాలను పరిశీలించారు.

వారి ప్రోత్సాహంతోనే దాడులు

కోవూరు, న్యూస్‌టుడే: వేమిరెడ్డి దంపతుల ప్రోత్సాహంతోనే వారి అనుచరులు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమారెడ్డి ఇంటిపై దాడి చేశారని వైకాపా మైనార్టీ నాయకులు ఆరోపించారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఇంటిపై దాడులు చేయడం ఇప్పటి వరకు చూడలేదన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యాఉపకరణాల పంపిణీ

బుచ్చిరెడ్డిపాళెం : పేదవిద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని ఎంఈవో-2 వెంకటరత్నం తెలిపారు. ఖాజానగర్ ఎంపీయూపీ ఎస్‌లో సహారాఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నోటుపుస్తకాలు, విద్యాఉపకరణాలు పంపిణీ చేశారు.

PASSPORT LOST

I, SHAIK GOUSEBASHA (Aadhar No:6477 3365 5931) S/o SHAIK VALI SAHEB, residing at Kacheri Devarapalli Village, Ananthasagaram Mandal, SPSR Nellore District, AP -524303, I lost my Original Passport bearing No: U 0195219, has been lost by me while I was traveling from Chennai to Kacheri Devarapalli by bus. If anyone found Please inform up to the above address or call : 9100992876

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

వేడుకగా పాండవుల పట్టాభిషేకం

నెల్లూరు(జడ్పీ): మహాభారత యుద్ధం ముగిశాక ప్రత్యేక దర్బార్ అలంకరణతో పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు నగరం మూలాపేటలో ద్రౌపదీదేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజులస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. గతనెల 25న ప్రారంభమైన ఉత్సవాలు 21 రోజులపాటు సాగాయి. చివరి రోజు పాండవుల పట్టాభిషేకం కార్యక్రమం అనంతరం ధ్వజావరోహణం నిర్వహించారు. భారీగా అన్నదానం చేశారు. ఆలయ ఈవో జానకమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు మీద ప్రజలు కార్యాలయాలకు వస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి 22వ డివిజన్‌లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: హెచ్‌పీ గ్యాస్ 51వ ఫౌండేషన్ సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా హెచ్‌పీ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి గ్యాస్ వినియోగించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు వివరించారు. స్టోన్‌హౌస్‌పేట వివేకానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు గైనకాలజిస్ట్ డాక్టర్ కొల్ల జ్యోతి సౌమ్య తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: రవీంద్రనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలతో నిండిపోయి.. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది– మంజుల

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ చైతన్య, నగరపాలక ఆరోగ్యాధికారి

? దర్గామిట్ట పోలీస్ కాలనీ మొదటి వీధిలో చెత్తడబ్బా దెబ్బతిని చెత్త రోడ్డుపై చేరుతోంది. కొత్తది ఏర్పాటు చేయాలి. –సుబ్బారావు

✓ కొత్త చెత్తడబ్బా ఏర్పాటు చేయిస్తాం.
– డాక్టర్ చైతన్య, నగరపాలక ఆరోగ్యాధికారి

? బుజబుజనెల్లూరు మెయిన్‌రోడ్డులో కుక్కల సమస్య ఎక్కువగా ఉంది. గుంపులుగా తిరుగుతున్నాయి. – ఖాసీంసాహెబ్, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం.
– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఈఎస్ఐని సద్వినియోగం చేసుకోండి

సదస్సులో మాట్లాడుతున్న ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వం కల్పిస్తున్న ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండులోని ఆర్ఎం సమావేశ మందిరంలో ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అధికారులు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈఈ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షమీమ్, సీటీఎం రవికాంత్, నెల్లూరు-1 డిపో మేనేజర్ మురళీకృష్ణ, వివిధ డిపోల మేనేజర్లు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేదు.. ఆదాయం రాదు

ట్రేడ్ లైసెన్సులు లేకుండానే వ్యాపారాలు

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నెల్లూరు నగరంలో ట్రేడ్ లైసెన్సులు లేకుండానే వ్యాపారాలు చేస్తున్నారు. ఫలితంగా నగరపాలక సంస్థ ఆదాయాన్ని కోల్పోతోంది. నగరంలో 30వేలకు పైగా వివిధ వ్యాపార కేంద్రాలు ఉన్నాయి. ఇందులో అనుమతులున్నవి కేవలం 13,383 మాత్రమే. చిన్న కొట్టు నుంచి పెద్ద వ్యాపారం వరకు అందరూ వీటి పరిధిలోకే వస్తారు. టీ, హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల అమ్మకందారులు, మందుల దుకాణాలు, ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లు.. ఇంకా చెప్పాలంటే డబ్బుతో జరిగే వ్యాపారాలన్నీ ట్రేడ్ లైసెన్సు పరిధిలోకే వస్తాయి. వ్యాపారం నిర్వహించాలంటే కచ్చితంగా నగరపాలక సంస్థ నుంచి ట్రేడ్, లేబర్ లైసెన్సు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ) విభాగం నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.

అవగాహన ఏదీ..?

వ్యాపార నిర్వహణకు ఓ చట్టం, నిబంధన ఉంది. ఇవి చాలా మందికి తెలియదు. తెలిసినా దరఖాస్తు చేయరు. మరో వైపు సంబంధిత యంత్రాంగం అవగాహన కల్పించకపోవడం పెద్ద సమస్యగా మారుతోంది. మధ్యలో కొంత మంది సిబ్బంది మామూళ్లు పుచ్చుకుని ఆ దిశగా అనుమతులు ఇప్పించే పనులు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఆధార్, అద్దె ఒప్పందం, చిరునామా కోసం విద్యుత్తు బిల్లు, పన్ను రశీదు, రెండో ఫొటోలు ఉంటే ట్రేడ్ లైసెన్సు తీసుకోవడం సులభం. పెద్ద యంత్రాలు వినియోగించాల్సి వస్తే శబ్ద కాలుష్య నివారణ కోసం ఎన్‌వోసీ అవసరం. పొందిన లైసెన్సు ఏడాది పాటు విలువతో ఉంటుంది. అనంతరం దాన్ని పునరుద్ధరించుకోవాలి. రుసుం కనీసం రూ.500 నుంచి రూ.10వేల వరకు ఉంటుంది. ● నగరంలోని ప్రతి ఒక్క వ్యాపారి లైసెన్సు తీసుకోవాలని.. లేకుంటే చర్యలు తీసుకుంటామని కమిషనర్ వైవో నందన్ తెలిపారు.

నగరంలో వ్యాపార కేంద్రాలు

నడకదారుల వ్యాపారులకు..

ఫుట్‌పాత్ వ్యాపారులకు సైతం ఆరు నెలల వ్యవధితో కూడిన తాత్కాలిక లైసెన్సులు జారీ చేస్తారు. వీరిలో 90 శాతం మంది అసలు లైసెన్సులు తీసుకున్న దాఖలాలు లేవు. దీని వల్ల నగరపాలకసంస్థతోపాటు ఆయా శాఖలకు ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం నగరపాలకసంస్థకు ఏడాదికి వచ్చే ఆదాయం రూ.4.50 కోట్ల లోపే. అదే లైసెన్సుల సంఖ్య పెరిగితే రూ.10కోట్లు వస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

గణేశ్ నిమజ్జనోత్సవానికి సహకరిస్తాం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: గణేశ్ నిమజ్జన ఉత్సవాలకు ఈసారి గతం కంటే మిన్నగా ఏర్పాట్లు చేస్తామని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం విక్రమ సింహపురి గణేశ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు బయ్యా వాసు, అధ్యక్ష, కార్యదర్శులు సి.సత్యనాగేశ్వరరావు, సురేంద్రరెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధి బృందం ఎమ్మెల్యేతో భేటీ అయ్యారు. వచ్చేనెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అయిదో రోజైన 31న సామూహిక నిమజ్జన వేడుకలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. అందుకు ఆయన వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు వి.మహేశ్‌తో పాటు ప్రధాన సభ్యులు ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, కప్పిర శ్రీనివాసులు, మదన్‌కుమార్, హర్షవర్ధన్, స్వామి, హరికృష్ణ, మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

రెవెన్యూ వసూళ్లు పెంచాలి

కమాండ్ కంట్రోల్ సెంటరును తనిఖీ చేస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో చేపడుతున్న ట్యాక్స్ రివిజన్ సర్వేను అన్ని డివిజన్లలో పూర్తిస్థాయిలో ముగించి సమగ్ర నివేదికను అందించాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. మంగళవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రెవెన్యూ అధికారులు, వార్డు అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లను గత ఏడాది కన్నా అదనంగా 20 శాతం పెంచాలన్నారు. ఖాళీ స్థలాల పన్నులు నూరు శాతం వసూలు చేయాలన్నారు. పన్నులు చెల్లించని యజమానులకు సూచనలు జారీ చేసి నోటీసు బోర్డులు ప్రదర్శించాలని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విభాగాల తనిఖీ

నెల్లూరు(టౌన్): నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయాలని కమిషనర్ వైవో నందన్ సూచించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. మలేరియా, ప్రజా సమస్యల పరిష్కారం, పీఆర్‌వో విభాగాలతో పాటు కమాండ్ కంట్రోల్ సెంటరులో జరుగుతున్న పారిశుద్ధ్య మానిటరింగ్ విభాగాన్ని పరిశీలించారు.

కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రదర్శనలో కార్మికులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విభాగం కార్మికులు మూడు రోజులుగా సమ్మెలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకపోవడం దారుణమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనరసయ్య, గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు అన్నారు. జీతాలు పెంచాలని మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు మంగళవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. నగరంలోని సర్వోదయ కళాశాల నుంచి వీఆర్సీ సెంటరులోని అంబేడ్కర్ విగ్రహం ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇంజినీరింగ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొండా ప్రసాద్, మాలకొండయ్య, నరసింహారెడ్డి, ఎం.శ్రీనివాసులు, కె.బాలు పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రతిభ అభినందనీయం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగులు క్రీడల్లో ప్రతిభ చూపడం అభినందనీమని జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్‌సాహెబ్ తెలిపారు. రెవెన్యూ క్రీడల్లో ప్రతిభ చూపిన మహిళా ఉద్యోగులు మంగళవారం డీఆర్వో హుస్సేన్‌సాహెబ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు క్రీడల్లో మంచి ప్రతిభ చూపారని ప్రశంసించారు. డీఆర్వోను కలిసిన వారిలో శాంతకుమారి, శరణ్య, చరణి, మ్యాగి, కావ్య తదితరులు ఉన్నారు.

డీఆర్వో హుస్సేన్‌సాహెబ్‌ను కలిసిన ఉద్యోగులు

జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికయిన శ్రీనివాసులును నగరంలోని బాలకోటేశ్వరరావు ఆసుపత్రిలో మంగళవారం జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌస్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకోటేశ్వరరావు, కోశాధికారిణి గీతాంజలి, నాయకులు చక్రి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన బీఈడీ విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నిర్వహించిన బీఈడీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో నెల్లూరు సంతపేట ప్రభుత్వ బీఈడీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం ఆమె అభినందించారు. ఆమె మాట్లాడుతూ సీహెచ్ మహిమ ప్రథమ స్థానం, షేక్ తమ్‌సిన్ ద్వితీయ స్థానంతో నిలిచారని.. 95 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు.

అభినందిస్తున్న ప్రిన్సిపల్ లక్ష్మీప్రసూన

కరేడు రైతులకు బాసటగా కాంగ్రెస్ దీక్ష

బారకాసు(నెల్లూరు), న్యూస్‌టుడే: కరేడులో బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ కమిటీ మంగళవారం నిరశనదీక్షకు దిగింది. వీఆర్సీ సెంటర్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆదేశాలతో నగర అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి సూచనలతో కరేడు రైతుల తరపున పోరాటం చేస్తున్నామని తెలిపారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ శిబిరం వద్దకు వచ్చారు. పార్టీ నాయకులు సి.నరేష్, సుధీర్, సుధాకర్, హనీఫ్, సుజాత, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వీఆర్సీ సెంటర్ వద్ద దీక్షచేస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందంజ

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఏపీటీఎఫ్ ముందుంటుందని ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు ఎ.సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ సభ్యత్వం అందించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. 12వ పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మురళీకృష్ణ, పట్టణ బాధ్యులు శ్రీనివాసులు, వెంగబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సభ్యత్వం ఇస్తున్న నాయకులు

తాగునీరు లీకేజీ

నెల్లూరు నగరం మూలాపేట దగ్గరున్న చెమ్మండివారి తోటలో భూగర్భ పైపులైన్ పగలడంతో కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతోంది. భూమి లోపల నుంచి ఉబికివస్తున్న నీరు, రోడ్డు అంచున కాలువలోకి చేరుతున్నాయి. కుళాయిలకు నీరు వదిలినప్పుడల్లా ఇక్కడ నీరు వృథాగా పోతోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు పరిశీలించి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

పూడిక తీసి.. ఆపై నిర్లక్ష్యం

పొగతోటలోని రైల్వేట్రాక్ ఆనుకుని ఉన్న ప్రధాన రోడ్డుపై కాలువ నుంచి తీసిన వ్యర్థాలు నిల్వ ఉంచారు. వారం రోజులుగా రోడ్డుకు అడ్డుగా ఉండటంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది పూడిక తీసి తొలగించడం మరిచారు. ఇది రోడ్డుపై చేరి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి వ్యర్థాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

చెత్తకుండీలుగా డ్రైనేజీ పైపులు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు వినియోగించే సిమెంట్ పైపులు చెత్తకుండీలుగా మారాయి. నగరంలోని మినీబైపాస్ రోడ్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేశారు. రోడ్డు మధ్యలో కనెక్టవిటీకి వినియోగించే పైపులు పగిలిపోవడంతో వాటిని వనంతోపు సెంటర్ సమీపంలో మినీబైపాస్ పక్కనే ఉంచారు. కొన్ని రోజులుగా వీటిని ఇక్కడే ఉంచడంతో స్థానికులు వీటిలో చెత్త వేస్తున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

ఏసీ సెంటర్‌లో భవన నిర్మాణ వ్యర్థాలు

నగరంలోని ఏసీ సెంటర్‌లో రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు భారీగా నిల్వ ఉంచారు. ట్రంకు రోడ్డు నుంచి నర్తకి హాల్, ఆర్ఆర్ వీధిలోకి వెళ్లే మలుపు వద్ద ఇవి ఉన్నాయి. వీటివల్ల వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రాత్రి పూట ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి వ్యర్థాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

స్కానింగ్ కేంద్రాల తనిఖీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో పలు స్కానింగ్ సెంటర్లలో మంగళవారం వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి ఖాదరవల్లి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి నరసింహారావు, వెంకటాచలం హాస్పిటల్ సూపరిండెంట్ వేదవల్లి వాణిశ్రీ తనిఖీలు చేపట్టారు.

అనాలోచిత నిర్ణయాలతో విధ్వంసం

నెల్లూరు(టౌన్): గత వైకాపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని మంత్రి నారాయణ అనాలోచిత నిర్ణయాలతో విధ్వంసం చేస్తున్నారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నెల్లూరులోని వైకాపా కార్యాలయంలో మాట్లాడుతూ రూ.100 కోట్లతో జాఫర్‌సాహెబ్ కాలువకు వైకాపా ప్రభుత్వంలో రివిట్‌మెంట్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. మరో రూ.20కోట్లతో 60 అడుగుల నాలుగు లైన్ల విశాలమైన మైపాడురోడ్డు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. వాకింగ్ ట్రాక్‌పై 200 బంకులు పెట్టాలనే ఆలోచన దురదృష్టకరం అన్నారు. నగరానికి మారుమూల ఉండే ప్రాంతంలో 200 షాపులు ఒకే దగ్గర పెడితే నిర్వహణ సాధ్యం కాదన్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళా న్యాయవాది మృతి

నెల్లూరు (లీగల్): నెల్లూరు బార్ అసోసియేషన్‌కు చెందిన మహిళా న్యాయవాది ఏనుగు అలేఖ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ఆమె మృతికి నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అయ్యప్పరెడ్డి, ఎన్.నాగరాజు కమిటీ సభ్యులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ, పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు

విద్యుత్తు వినియోగదారులకు సంతృప్తికర సేవలు

నెల్లూరు(విద్య): రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ వి.విజయన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని విద్యుత్తు భవన్ నుంచి ఆయన సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యుత్తు వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించేందుకు సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు..

పేద మహిళలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ ద్వారా వ్యాపారంలో మెలకువలను నేర్చుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. మంగళవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్‌కలాం సమావేశమందిరంలో ఎంటర్‌ప్రైన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండర్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద మహిళలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్దేశించిన ఈ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షకులు రాజ్యలక్ష్మి, మధు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలను హాస్టల్‌లో చేర్పిస్తాం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: వెంకటాచలం మండలం సర్వేపల్లి ఎస్టీకాలనీ నిరుపేద కుటుంబీకులు తమ పిల్లలతో నెల్లూరు నగరంలో భిక్షాటన చేస్తున్న సమాచారం అందడంతో జిల్లా బాలల సంరక్షణాధికారి పి.సురేష్ స్పందించారు. మంగళవారం రాజరాజేశ్వరి గుడి సమీపంలో ఆ కుటుంబం ఉందని తెలుసుకుని సిబ్బందితో వారి వద్దకు చేరుకున్నారు. కుటుంబానికి చెందిన నలుగురు చిన్నారులు భిక్షాటన చేస్తున్న సంగతిని గమనించారు. పిల్లలను సర్వేపల్లికి దగ్గరగా ఉండే హాస్టల్‌లో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులందరినీ సర్వేపల్లి గ్రామానికి తిరిగి పంపించారు. కార్యక్రమంలో పోలీసుశాఖ నుంచి ఎస్సై సతీష్‌బాబు, రాంబాబు, ఐసీపీఎస్ నుంచి రత్నం, సామాజిక కార్యకర్త సుజాత తదితరులు పాల్గొన్నారు.

SURRENDER OF CERTIFICATE
Jinay Jain proprietor of The Definite Investor going to surrender SEBI registration certificate as an Investment Adviser with registration number **INA000017578** and BSE IA Enlistment No. **1946** and that if anyone has any grievances, they can lodge the grievances at scores.sebi.gov.in

మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నారాయణ విద్యాసంస్థల డీన్ డి.నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామలింగాపురంలోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో వన మహోత్సవం, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంగయ్య, సోని, ఏవో శివరంజిత్ పాల్గొన్నారు.

ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్.: స్క్రీన్.1 సూపర్ మ్యాన్3డి తెలుగు, నాలుగు షోస్ స్క్రీన్.2. ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్ స్క్రీన్.3. జురాసిక్ వరల్డ్ 3డి తెలుగు రెండు షోస్, 100 తెలుగు రెండు షోస్ ఎస్వీ సినిమాస్: స్క్రీన్.1. జురాసిక్ వరల్డ్ 3డి తెలుగు రెండు షోస్, ఎఫ్.1 ఇంగ్లీష్ ఒక షో స్క్రీన్.2. మైబేబీ తెలుగు రెండు షోస్, కుబేర తెలుగు రెండు షోస్ స్క్రీన్.3. 100 తెలుగు రెండు షోస్, ఎఫ్.1 ఇంగ్లీష్ రెండు షోస్ స్క్రీన్.4. సూపర్ మ్యాన్3డి తెలుగు మూడు షోస్, సూపర్ మ్యాన్3డి ఇంగ్లీష్ ఒక షో స్క్రీన్.5 ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్ రెయిన్ సినిమా: స్క్రీన్.1. సూపర్ మ్యాన్3డి, తెలుగు, సూపర్ మ్యాన్3డి ఇంగ్లీష్ స్క్రీన్..2. ఓ భామ అయ్యో రామ తెలుగు, జురాసిక్ వరల్డ్ 3డి తెలుగు స్క్రీన్..3.. కుబేర తెలుగు, ఓ భామ అయ్యో రామ తెలుగు, ఎఫ్1 ఇంగ్లీష్ స్క్రీన్..4.. 100 తెలుగు, వర్జిన్ బాయ్స్ తెలుగు, దీర్ఘాయుష్మాన్‌భవ తెలుగు, బకాసుర రెస్టారెంట్ తెలుగు

నటన భళా.. మేకప్ కళ

ఆదర్శం.. లక్ష్మీకాంత్

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నాటికలు, నాటకాల్లో నటుడిగా, మేకప్‌మెన్‌గా గుర్తింపు పొందారు.. నెల్లూరు వెంకట్రామాపురం విజయమహల్‌గేట్ ప్రాంతానికి చెందిన సురభి లక్ష్మీకాంత్ [illegible] సురభి నాటక సంస్థకు చెందిన కళాకారుడు. [illegible] చెన్నై, ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా వంటి మహానగరాల్లో [illegible] జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు కళాసంస్థలకు పౌరాణిక, సాంఘిక నాటకాలకు సేవలందించారు. దూరదర్శన్ ఛానల్‌లో వచ్చిన ధారావాహికలకు కూడా మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. 1998-99 [illegible] 2012-14లో [illegible]

సీఎం చంద్రబాబు నుంచి అవార్డు అందుకున్న లక్ష్మీకాంత్(పాత చిత్రం)

పురస్కారాల పంట

నృత్య కళాకారుడు శివశంకర్ మాస్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. [illegible] 2006లో [illegible] 2016లో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టెలివిజన్ నాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ మేకప్‌మెన్‌గా సీఎం చంద్రబాబు నుంచి అవార్డు అందుకున్నారు. ఇటీవల ఉగాది పురస్కారం వరించింది.

జాతీయ పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
❖ పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
❖ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరుపోసి పెంచాలి. ❖ పిల్లలందరూ చదువుకోవాలి.
Dr.Siva's అంధుల పాఠశాల
అబ్బిజ్ఞ బొటిక్ ప్రక్కన, బాలాజీనగర్, నెల్లూరు.
Cell: 90006 23432

జాతీయ పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
❖ పాఠశాల మన దేవాలయం
❖ పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత పాటించాలి.
❖ పాఠశాల ఆవరణలో మొక్కలు విరివిగా నాటి పచ్చదనాన్ని పెంచాలి.
❖ భోజనం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలెను.
బి.తిరుపాలు మండల విద్యాశాఖాధికారి నెల్లూరు రూరల్ మండలం

ఈనాడు
శ్రీ సత్యసాయి
బుధవారం జులై 16, 2025

సమయస్ఫూర్తే ప్రధానం

నేడు పాఠశాల భద్రత, ఆరోగ్యదినోత్సవం నేపథ్యంలో మంగళవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ధర్మవరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన సదస్సుకు పెద్దసంఖ్యలో విద్యార్థినులు హాజరయ్యారు. ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ ఆదినారాయణ, విశ్రాంత వైద్యాధికారి నరసింహులు, అగ్నిమాపక శాఖ డివిజన్ అధికారి నరసింహులు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ధర్మవరం

పూర్తి వివరాలు 6వ పేజీలో..

జిల్లాలో 48 మంది పోలీసుల బదిలీలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 48 మంది పోలీసులను ఎస్పీ రత్న బదిలీ చేశారు. పోలీసు కుటుంబాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వచ్చిన వినతుల మేరకు మంగళవారం 18 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 30 పోలీసులను బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారు తక్షణం విధుల్లో చేరాలని ఆదేశించారు.

నేడు మడకశిర మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక

మడకశిర, న్యూస్‌టుడే: పట్టణంలోని స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ సమక్షంలో మడకశిర మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. గతంలో పని చేస్తున్న లక్ష్మీనరసమ్మ, రామచంద్రారెడ్డిలను నెల క్రితం అవిశ్వాస తీర్మానం పెట్టడంతో వారికి మద్దతు లేక పదవులు కోల్పోయారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఛైర్మన్‌గా పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ నరసింహరాజుకు కౌన్సిలర్లు మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

రేపు తుంగభద్ర.. కృష్ణమ్మ విడుదల

18న హెచ్చెల్సీకి జలహారతి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఎట్టకేలకు తుంగభద్ర.. కృష్ణమ్మ విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఉమ్మడి అనంత జిల్లా వరప్రదాయినులుగా భావించే హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువల ద్వారా నీటి ప్రవాహాన్ని కొనసాగించేందుకు సర్వం సిద్ధం చేశారు. గురువారం అటు తుంగభద్ర జలాశయం, ఇటు శ్రీశైలం ప్రాజెక్టు వెనుక ఉన్న మాల్యాల పంప్‌హౌస్ నుంచి నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు హెచ్చెల్సీ, హంద్రీనీవా ఎస్ఈలు విశ్వనాథ్‌రెడ్డి, స్వరూప్‌కుమార్ వెల్లడించారు. 17న 500 క్యూసెక్కుల ప్రకారం నీటిని విడుదల చేయాలంటూ ఇక్కడి హెచ్చెల్సీ ఎస్ఈ మంగళవారం టీబీ బోర్డుకు ఇండెంట్ పంపారు. ఇప్పటికే కర్ణాటక పరిధిలో 105 కి.మీ. దాకా హెచ్చెల్సీ జలాలు చేరాయి. అనంత జిల్లా సరిహద్దులో ఈనెల 18న జలహారతి కార్యక్రమంతో షట్టర్లను పైకెత్తి నీటి విడుదలకు శ్రీకారం చుడతారు. గురువారం మాల్యాల పంప్‌హౌస్ వద్ద హంద్రీనీవా కాలువకు నీరు విడుదల చేస్తే... జిల్లా సరిహద్దుకు ఈనెల 21 లేదంటే 22న చేరే అవకాశం ఉందని ఇంజినీర్లు పేర్కొన్నారు.

హెచ్చెల్సీకి 18.396 టీఎంసీలు..

ప్రస్తుత నీటి సీజన్‌లో తుంగభద్ర ప్రాజెక్టుకు 120 టీఎంసీలు లభ్యం అవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. దామాషా (ప్రొరేట్) ప్రకారం హెచ్చెల్సీ వాటాగా 18.396 టీఎంసీలను కేటాయించారు. ఈనెల 17 నుంచి ప్రవాహం మొదలుకానుంది. గతేడాది నీటి సీజన్‌లో 30.430 టీఎంసీలు, కేసీ కాలువ మళ్లింపు వాటా కింద 3.5 టీఎంసీలు కలిపి 33.930 టీఎంసీలు జిల్లాకు విడుదల చేశారు. ఈదఫా డ్యాం గేట్ల భద్రత, ఇతరత్రా కారణాలతో వాటా తగ్గినట్లు తెలుస్తోంది. గతేడాది జులై 22న నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం హెచ్చెల్సీ పరిధిలో కొన్ని నిర్మాణ, మరమ్మతు పనులు చేస్తున్నారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

హంద్రీనీవాకు 40..: హంద్రీనీవా ప్రధాన కాలువకు ఈదఫా ముందస్తుగా నీటిని విడుదల చేస్తున్నారు. గతేడాది ఆగస్టు ఒకటో తేదీన ప్రవాహం మొదలైంది. గతేడాది మాల్యాల పంప్‌హౌస్ వద్ద 27.604 టీఎంసీలు ఎత్తిపోయగా.. జిల్లా సరిహద్దుకు 24.351 టీఎంసీలు చేరాయి. ఈసారి హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు చేయడంతో రోజువారీ ప్రవాహాన్ని రెట్టింపు స్థాయిలో పెంచాలని భావిస్తున్నారు. తొలుత ఆరు పంప్‌లతో ఎత్తిపోసినా.. క్రమంగా పంపుల సంఖ్యను పెంచాలని ఇప్పటికే నిర్ణయించారు. కనీసం 40 టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెండో దశ ప్రధాన కాలువలో లైనింగ్ పనులు జరుగుతున్న దృష్ట్యా... రెండు వారాలపాటు జీడిపల్లి జలాశయం నుంచి నేరుగా పీఏబీఆర్‌కు నీటిని మళ్లించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అనంత, శ్రీసత్యసాయి జిల్లాలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పీఏబీఆర్‌లో నీటిని నిల్వ చేయనున్నారు.

బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామసభలు నిర్వహించండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: అర్హులైన వారిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహించాలని జేసీ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పీ4 కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఎంపికైన బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి. అర్హులైన వారిని ఉంచి, అనర్హులను తొలగించాలని చెప్పారు. తుది జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించాలని ఆదేశించారు. సీపీవో విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బడి భళా.. భవితకు భరోసా!

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేవి పాఠశాలలు. విజ్ఞానం పెంపొందించుకోవడానికి వేసే తొలి అడుగు ఇక్కడే ఆరంభమవుతుంది. అలాంటి బడుల్లో సకల సౌకర్యాలు, భద్రత ఉంటేనే విద్యార్థులకు మనుగడ ఉంటుంది. ఇప్పటికీ పలు పాఠశాలలు సమస్యల వలయంలోనే ఉన్నాయి. కొన్ని మాత్రం అన్ని విధాలా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలుస్తున్నాయి. నేడు పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొన్ని ప్రభుత్వ బడులపై స్ఫూర్తిదాయక కథనం.

రాయలుకు తగ్గట్టుగా ఎస్కేడీ..

జేఎన్‌టీయూ: అనంత జిల్లా కేంద్రంలోని ఎస్కేడీ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతోంది. అరవిందనగర్‌లో శ్రీకృష్ణదేవరాయ నగరపాలకోన్నత పాఠశాల ఏర్పాటు చేశారు. ఇక్కడ 738 మంది విద్యార్థులున్నారు. పెద్ద ప్రహరీతోపాటు పది తరగతి గదులున్నాయి. నాణ్యమైన భోజనం, తాగునీటి కోసం వాటర్‌ప్లాంట్ ఉంది. 19 మంది ఉపాధ్యాయులు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. 10 డిజిటల్ తరగతులు, ఒక వర్చువల్‌గది ఉంది. ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

తరగతి గదిలో డిజిటల్ బోధన

ప్రత్యేక నిఘా.. వైద్యసేవలు

పెనుకొండ: మండలంలోని గుట్టూరు జడ్పీ ఉన్నత పాఠశాల భద్రతకు దాతల సహకారంతో హెచ్‌ఎం నాగార్జునుడు ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. కిచెన్‌షెడ్డు నిర్మించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ప్రతి గురువారం స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ద్వారా విద్యార్థులకు పరీక్షలు చేయిస్తున్నారు. బాలికలకు అవసరమైన రుతు రుమాళ్లు అందుబాటులో ఉంచారు. ఇక్కడ 221 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

పాఠశాలలో సీసీ కెమెరాలు

బాలికల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గది

బుళ్లసముద్రం.. ఆదర్శం

మడకశిర గ్రామీణం: మడకశిర మండలం బుళ్లసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించారు. 330 మంది అభ్యసిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ సొంత నిధులతో గ్రిల్స్‌తో భోజనశాల, విద్యార్థులకు ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేశారు. ఎక్కడా లేని విధంగా బాలికలకు విశ్రాంతి గది ఉంది. ప్రతి తరగతి గది ముందు తాగునీటి క్యాన్లు ఉంచారు. బడి చుట్టూ ప్రహరీ ఉంది. గోడలపై ఉన్న జాతీయ నాయకుల చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి.

రుచికర భోజనం.. అందుబాటులో ఔషధాలు

ఉరవకొండ: ఉరవకొండలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థినులు ఉన్నారు. బడి చుట్టూ ప్రహరీ ఉంది. భద్రతాపరంగా సమస్యలు లేవు. ప్రాంగణంలో పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. విధిగా మెనూ పాటిస్తూ నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ప్రాథమిక వైద్యానికి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు ఉన్నాయి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఏపీఎల్‌కు ఉమ్మడి జిల్లా నుంచి 11 మంది

పి.గిరినాథ్‌రెడ్డికి అత్యధిక ధర

పి.గిరినాథ్‌రెడ్డి (కదిరి)

బి.వినయ్‌కుమార్ (అనంతపురం)

కేహెచ్ వీరారెడ్డి (అనంతపురం)

డీబీ ప్రశాంత్‌కుమార్ (అనంతపురం)

అర్జున్ తెండూల్కర్ (ధర్మవరం)

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు సంబంధించి నిర్వహించిన వేలంలో ఉమ్మడి జిల్లా నుంచి 11 మంది ఎంపికయ్యారు. రంజీ ఆటగాడు పి. గిరినాథ్‌రెడ్డి అత్యధిక ధర పలికాడు. రాయల్స్ ఆఫ్ రాయలసీమ ఫ్రాంఛైజీ అతన్ని రూ. 10.50లక్షలకు దక్కించుకుంది. ఆగస్టు 8నుంచి ప్రారంభమయ్యే ఈ లీగ్‌లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటాయి. అన్ని మ్యాచ్‌లు విశాఖలోనే నిర్వహిస్తారు. బి.వినయ్‌కుమార్‌ను అమరావతి రాయల్స్ రూ. 7.50 లక్షలకు, కేహెచ్ వీరారెడ్డిని సింహాద్రి వైజాగ్ రూ. 4.20 లక్షలకు, డీబీ ప్రశాంత్‌కుమార్‌ను తుంగభద్ర లయన్స్ రూ. 2.20లక్షలకు, పి.అర్జున్ తెండూల్కర్‌ను కాకినాడ కింగ్స్ రూ.1.20 లక్షలకు, జి.మల్లికార్జునను అమరావతి రాయల్స్ రూ. 90వేలకు, బి.సంతోశ్‌ను రూ. 60వేలు, ఎస్.కామిల్‌ను సింహాద్రి వైజాగ్ రూ. 50 వేలకు, ఎం.దీపక్‌ను తుంగభద్ర లయన్స్ రూ. 30వేలకు, ఎన్.మనోజ్‌ను రాయల్స్ ఆఫ్ రాయలసీమ రూ.30 వేలకు కొనుగోలు చేశారు. ఈసారి ఉమ్మడి జిల్లా నుంచి 11 మంది లీగ్‌లో చోటు సంపాదించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, కార్యదర్శి భీమలింగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

అందరి చూపు రామగిరి ఎంపీపీ ఎన్నిక వైపు!

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

రామగిరి, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రామగిరి ఎంపీపీ ఎన్నిక చర్చనీయాంశం కావడంతో అందరి చూపు రామగిరి వైపు మళ్లింది. రామగిరి ఎంపీపీ మీనగ నాగమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో అప్పటి నుంచి ఎంపీపీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం, వాయిదా పడటం జరుగుతోంది. ఇప్పటికీ రెండుసార్లు అలా జరగడంతో మూడోసారైనా జరుగుతుందా? అన్న అనుమానం సర్వత్రా వ్యక్తమవుతోంది. రామగిరి ఎంపీపీ ఎన్నిక ఈ నెల 16న నిర్వహించనున్నట్లు ఉత్తర్వులు రావడంతో పాటు, ప్రాదేశిక సభ్యుల ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఎన్నికల అధికారి సభ్యులకు ఉత్తుర్వులు అందజేశారు. రామగిరి ఎంపీపీ ఎన్నికకు రెండు సార్లు నోటిఫికేషన్ వచ్చినా కోరం లేక వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పేరూరు-1 ఎంపీటీసీ కరెన్నతో పాటు మాదాపురం ఎంపీటీసీ సంతప్‌కుమార్ తెదేపాలోకి రావడంతో తెదేపా సభ్యుల సంఖ్య మూడుకు చేరింది. మూడోసారి నోటిఫికేషన్ రావడంతో ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలువురు పోలీసులు ఇతర ప్రాంతాల నుంచి రామగిరికి తరలివచ్చారు. మంగళవారం ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో రామగిరిలో కవాతు నిర్వహించారు.

DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam – 517 426, Chittoor Dist., A.P
Accredited by NAAC with 'B' Grade
College Code: DRAVSF
University College of Engineering and Technology
Admissions Open – 2025
Courses Offered
❖ B.Tech CSE
❖ B.Tech CSE with AI & ML
❖ MCA
❖ MBA
Facilities Available
❖ Separate Hostels for Boys & Girls
❖ 1M1B Training Centre for Skilling
❖ Industry Linkages & Career Support
❖ Central Digital Library
❖ Dedicated Placement Cell
❖ WiFi Enabled Campus
❖ Excellent Sports Infrastructure
❖ University Health Centre
GOVERNMENT FEE REIMBURSEMENT AVAILABLE
For Further Details Contact: 9949031968
Visit Website : www.dravidianuniversity.ac.in

ఆలోచన వినూత్నం.. ఆర్డీటీ నందనవనం

ఏపుగా పెరిగిన వృక్షాలు

మురుగునీటిని శుద్ధి చేసే యంత్రం

మురుగునీటిని వృథా చేయరాదని, దాన్ని శుద్ధి చేసి వినియోగించాలని ఆర్డీటీ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ ఆలోచించారు. ఇరవై ఏళ్ల కిందటే బత్తలపల్లి ఆర్డీటీ ప్రాంగణంలో భూగర్భ మురుగు కాలువలు ఏర్పాటు చేశారు. తద్వారా వచ్చే మురుగునీటిని పెద్ద సంపులో నింపారు. అక్కడి నుంచి ప్లాంటుకు తరలించి శుద్ధి చేస్తారు. అలా శుద్ధి చేసిన నీటిని చెట్లకు డ్రిప్పు ద్వారా సరఫరా చేస్తున్నారు. ఆర్డీటీ ఆసుపత్రి ప్రాంగణంలోని విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద ఉద్యానవనం, రహదారులకు ఇరువైపులా, నర్సింగ్ స్కూల్, వసతిగృహాలు, ఫీల్డ్ కార్యాలయం, భవిత సెంటర్లు తదితర చోట్ల మొక్కలు పెంచారు. శుద్ధి చేసిన నీటిని మొక్కలకు సరఫరా చేయగా ప్రస్తుతం వృక్షాలు ఏపుగా పెరిగాయని మేనేజర్ హనుమంతరెడ్డి తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం బృందావనాన్ని తలపిస్తోంది. ఇక్కడ వైద్యం కోసం వచ్చే రోగులకు చల్లటి వాతావరణం ఆనందాన్ని కలిగిస్తోంది.

- న్యూస్‌టుడే, బత్తలపల్లి

వివాహేతర సంబంధం.. కుటుంబాలు విచ్ఛిన్నం!

ఈనాడు, పుట్టపర్తి: కుటుంబాల్లో బంధాలు, ఆత్మీయతకు చోటు తగ్గుతుండటం, భార్యాభర్తల మధ్య అన్యోన్యత లోపించడంతో జిల్లాలో వివాహేతర సంబంధాలు అధికమై హత్యలకు దారి తీస్తున్నాయి. ఫలితంగా బాధ్యుడు, బాధితుల కుటుంబాలు విచ్ఛిన్నమై.. పిల్లలు అనాథలుగా మారుతున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకు ఏడు హత్యలు జరిగాయి. గొడవలు, ఘర్షణలు, పంచాయితీ చేసిన కేసులు అనేకం ఉన్నాయి.

★ గాండ్లపెంట మండలానికి చెందిన ఓ వివాహిత ఐదేళ్ల కిందట భర్తను వదిలి తలుపులకు వలస వచ్చింది. కూలీ పనులకు వెళ్తుండగా ఓ బేల్దారితో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధంగా మారింది. ఆమె మరొకరితో సన్నిహితంగా ఉంటోందన్న అనుమానంతో ఏప్రిల్ 22న ప్రియుడే ఆమెను దారుణంగా హత్య చేశాడు. దీంతో ఆమె ఇద్దరు కుమారులు తల్లి ప్రేమను కోల్పోవాల్సి వచ్చింది.

★ లేపాక్షి మండలం మైదుగోళంలో ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడన్న కారణంతో జూన్ 26న ఓ వ్యక్తిని తల మొండెం వేరు చేసి హతమార్చారు. సదరు మహిళ భర్తే హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వారి పిల్లలు అనాథలుగా మారారు.

★ ఈనెల 3న తనకల్లు మండలం ఎర్రగుంటపల్లికి చెందిన ఓ వ్యక్తి ముదిగుబ్బ మండలంలో దారుణహత్యకు గురయ్యాడు. మరదలితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, ఆస్తి కాజేయడంతో సొంత మామే అంతమొందించాడు. కుటుంబ పెద్ద లేకపోవడంతో కుమార్తె, కుమారుడి పోషణ, చదువులు ఇబ్బందిగా మారాయి.

పర్యవేక్షణ తగ్గిపోవడంతో..



- ఎండ్లూరి ప్రభాకర్, మానసిక వైద్యనిపుణులు

ప్రతి మనిషికి నైతిక, కుటుంబ, సామాజిక విలువలు అవసరం. నేడు అవి లోపిస్తుండటం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లేక పర్యవేక్షణ తగ్గిపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటు పడి విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారు. పిల్లలున్నా వివాహేతర సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు నేర్చుకుంటూ సమాజానికి చేటు చేస్తున్నారు. ఇవి తగ్గాలంటే.. పిల్లలకు నైతిక విలువలు నేర్పించడం, నిరంతరం వారిని పర్యవేక్షిస్తుండటం ద్వారా వారు సత్ప్రవర్తనతో మెలిగే అవకాశం ఉంది.

ఎవరికీ తెలియదనుకుంటారు..

- ఆదినారాయణ, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ

వివాహేతర సంబంధాలు పెట్టుకున్నవారు కొంతకాలం బాగానే ఉంటారు. వారి మధ్య పొరపొచ్చాలు వచ్చాక అసలు రూపం బయటపడుతుంది. నేరం చేసినా.. ఎవరికీ తెలియదులే అనుకుంటారు. ప్రస్తుతం నేరం చేసి తప్పించుకోలేరు. ఒక్కసారి జైలుకు వెళ్లొచ్చాక వారితోపాటు కుటుంబం నాశనమవుతుంది. తమతో ప్రేమగా మాట్లాడకపోవడం, అన్యోన్యంగా జీవించకపోవడం, నిర్లక్ష్యం చేస్తుండటంతో తాము ఇతరుల ఆదరణ పొందాల్సి వస్తోందని కొందరు మహిళలు మాతో చెబుతుంటారు.

వైకుంఠ సమారాధన



మంచికి మారుపేరుగా నిలిచి మమతానురాగాలను పంచి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
కీ॥ శే॥ శ్రీమతి నెట్టెం నరసమ్మ గారు
W/o కీ॥ శే॥ నెట్టెం వెంకటరాముడు గారు
కనగానపల్లి గ్రామం, మరణం: 6-7-2025
కుమారులు - కోడళ్లు
నెట్టెం వెంకటేసులు, DCMS ఛైర్మన్, అనంతపురం మరియు శ్రీసత్యసాయి జిల్లా - ఎన్.లక్ష్మిదేవి
నెట్టెం సూర్యనారాయణ - ఎన్.సుధ
నెట్టెం కొండయ్య - ఎన్.భారతి
కూతుర్లు - అల్లుళ్లు
కీ॥శే॥ ఎం.వెంకటలక్ష్మి - కీ॥శే॥ మనుబోలు సంజీవనాయుడు
బి.రామలక్ష్మి - బొల్లినేని నడిపి నరసింహులు
వి.సువర్ణ - వేలూరి నరసయ్య
మనుమళ్లు, మనుమరాళ్లు మరియు మునిమనుమళ్లు, మునిమనుమరాళ్లు
వైకుంఠ సమారాధన: 16-7-2025 బుధవారం మా స్వగృహము కనగానపల్లి గ్రామం నందు జరుగును.

దిగుబడి ఘనం.. ధర పతనం

ఆందోళనలో టమాటా రైతులు

సంతకు తెచ్చిన టమాటాలను కొనేవారులేక ఎదురుచూస్తున్న రైతులు

మడకశిర గ్రామీణం, అమరాపురం, న్యూస్‌టుడే: టమాటా దిగుబడి గణనీయంగా పెరిగింది. స్థానికంగా మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో రైతులు అధికంగా వచ్చిన టమాటాను కర్ణాటకలోని కోలార్, మదనపల్లె మార్కెట్‌లకు తీసుకెళ్తున్నారు. అక్కడ కూడా కేవలం నాణ్యతగా ఉంటేనే గ్రేడ్‌లు చేసి కొంటున్నారు. మార్కెట్‌కు అధికంగా వచ్చిన టమాటాను లాట్‌లుగా వేలం వేస్తున్నారు. 14 కేజీల బుట్ట రూ.80ల నుంచి రూ.350 వరకు మాత్రమే ధర పలుకుతోందని రైతులు అంటున్నారు.

3వేల ఎకరాల్లో సాగు

శ్రీసత్యసాయి జిల్లా మొత్తం 3వేల ఎకరాల్లో టమాటా సాగు చేశారు. అందులో అత్యధికంగా మడకశిర నియోజకవర్గంలోనే 2 వేల ఎకరాల్లో టమాటా సాగులో ఉంది.

తెగుళ్లు సోకి..

ప్రస్తుతం వర్షాకాలం, వాతావరణంలో మార్పు కారణంగా మచ్చలు, గారా వంటి రోగాలు సోకాయి. ఇలాంటి టమాటాను మార్కెట్‌కు తీసుకెళ్లినా కొనడం లేదు. దీంతో రైతులు దిగుబడి ఎలా అమ్ముకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. టన్నుల కొద్దీ వచ్చిన దిగుబడికి స్థానికంగా అమ్ముకోలేక రైతులు టెంపోల్లో, బొలెరో వాహనాల్లో అధిక బాడుగలు చెల్లించి తీసుకెళ్తున్నారు. అక్కడ కూడా గిట్టుబాటు ధర దొరక్కపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు.

బాడుగలు చెల్లించలేక..

సుదూర ప్రాంతాల్లోని మార్కెట్‌లకు తీసుకెళ్లేందుకు వేలల్లో బాడుగలు అవుతుండడంతో భరించలేక స్థానికంగా వారపు సంతల్లో, డైలీ మార్కెట్ వ్యాపారులను బతిమిలాడి తక్కువ ధరకు కట్టబెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా వ్యాపారులు 10 కేజీల బుట్ట కేవలం రూ.50కే అడుగుతున్నారు. మరోవైపు ట్రాక్టర్లు, ఆటోల్లో గ్రామ, గ్రామాన తిరిగి విక్రయించినా టమాటాను కొనేవారు లేరని కనీసం డీజిల్ ధరలు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడి కూడా దక్కలేదు..

మాకున్న మూడున్నరెకరాల్లో టమాటా పంట సాగు చేశాం. డ్రిప్పులు, ప్లాస్టిక్ పేపర్లు పరిచేందుకు, టమాటా మొక్కలకు కట్టెలు ఏర్పాటుచేసి దారాలు కట్టేందుకు రూ.2లక్షల ఖర్చు వచ్చింది. టమాటాను కోలార్‌కు తీసుకువెళ్లాం. మూడు దఫాలు విక్రయించినా రూ.లక్ష మాత్రమే వచ్చింది. మరో లక్ష వరకు నష్టం వాటిల్లింది. టమాటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- నాగరాజు, జవనడుకుతండా, గుడిబండ మండలం

శాకంబరిగా వాసవీమాత



ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు మంగళవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. 2 వేల కిలోల కూరగాయలు, పండ్లతో మహిళా మండలి సభ్యులు అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

ఎస్సీ గురుకులాల్లో ఖాళీ సీట్లకు నేడు కౌన్సెలింగ్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు, ఐదో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి బుధవారం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆ విద్యాలయాల ఉమ్మడి జిల్లా సమన్వయకర్త కె.జయలక్ష్మి తెలిపారు. స్పాట్ కౌన్సెలింగ్ కురుగుంట విద్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆర్ట్స్ గ్రూపుల్లో మాత్రమే సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె వివరించారు. నల్లమాడ విద్యాలయంలో సీఈసీ, ఉరవకొండలో ఎంఈసీ, సీఈసీ, బ్రహ్మసముద్రంలో సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపుల్లో మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్లు ఉన్నాయన్నారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో ఉరవకొండ, నల్లమాడ, కురుగుంట, హిందూపురం బాలికలు, అమరాపురం, మలుగూరు కళాశాలల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఐదో తరగతిలో ఉరవకొండలో (ఎస్సీ-1, బీసీ-1, జనరల్-1), హిందూపురం బాలికల పాఠశాలలో ఎస్సీకి ఏడు సీట్లు, అమరాపురం (ఎస్టీ-1, జనరల్-1), మలుగూరు పాఠశాలలో ఎస్సీ-2, ఎస్టీ-1 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు అర్హతలకు సంబంధించిన పత్రాలు తీసుకురావాలని ఆమె వివరించారు.

సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరిధిలో ఇటీవల నిర్వహించిన బీటెక్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్ష విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్ ఫలితాలను విడుదల చేశారు. బీటెక్ ఒకటో సంవత్సరం మొదటి సెమిస్టర్, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేశారు.

రాబోయే ఐదు రోజుల్లో మోస్తరు వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: రానున్న ఐదు రోజుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయశంకరబాబు, నారాయణస్వామి తెలిపారు. 25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. పగటి ఉష్ణోగ్రతలు 34.8 నుంచి 35.6 డిగ్రీలుగానూ రాత్రి ఉష్ణోగ్రతలు 23.6 నుంచి 24.3 డిగ్రీలుగా నమోదు కావచ్చన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 14 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 73 శాతం, మధ్యాహ్నం పూట 67 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల విజయం

విజేతలతో ఉపాధ్యాయులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: (గ్రాప్లింగ్, రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను కదిరి పెన్నార్ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ అభినందించారు. ఈనెల 12, 13 తేదీల్లో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విష్ణువర్ధన్, మనోహర్ (గ్రాప్లింగ్ విభాగంలో మూడో స్థానంలో నిలిచి పతకాలు పొందారు. బ్లూమూన్ డిగ్రీ కళాశాల విద్యార్థిని నిఖిత రెజ్లింగ్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచి పతకం దక్కించుకుంది. మంగళవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సురేంద్రరెడ్డి, మాధవరెడ్డి, రామాంజులురెడ్డి విజేతలను అభినందించారు.

భద్రతే బలం.. ఆరోగ్యమే మహాభాగ్యం

- సరైన నిర్ణయాలు తీసుకుంటే సత్ఫలితాలు
- ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

ధర్మవరం, న్యూస్‌టుడే: జీవితంలో సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు ఉంటాయని వక్తలు పేర్కొన్నారు. పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపల్ వనితావాణి అధ్యక్షతన జరిగిన సదస్సులో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, మహిళా పీఎస్ డీఎస్పీ ఆదినారాయణ, అనంతపురం 'ఈనాడు' యూనిట్ మేనేజర్ టీవీ. చంద్రశేఖర ప్రసాద్, విశ్రాంత వైద్యాధికారి నరసింహులు, అగ్నిమాపక శాఖ డివిజన్ అధికారి నరసింహులు, సహాయ అధికారి ముస్తఫా, కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండి వేణుగోపాల్, సీఐ గోపీనాథ్‌రెడ్డి, సైబర్ క్రైం సీఐ మోహన్, ఎస్‌ఐ వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. పాఠకులకు వార్తలు అందించడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 'ఈనాడు' యూనిట్ మేనేజర్ పేర్కొన్నారు.

కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి

- డాక్టర్.నరసింహులు, విశ్రాంత వైద్యాధికారి

విద్యార్థినులు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. రక్తహీనతను అధిగమించాలంటే వేరుసెనగ, బెల్లం చిక్కీలు తినాలి. పౌష్టికాహారంతోనే సరైన ఎదుగుదల ఉంటుంది. ఫోన్ ఎక్కువగా చూస్తే కంటి సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. తగినంత నిద్ర కూడా అవసరమే.

శక్తి యాప్‌లో ఫిర్యాదు చేయండి

-ఆదినారాయణ, డీఎస్పీ (మహిళా పోలీస్‌స్టేషన్)

ఏవైనా సమస్యలు తలెత్తితే శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందిస్తాం. 112, 181 టోల్‌ఫ్రీ నంబర్లకూ ఫోన్ చేసినా పోలీసు సేవలు అందుతాయి. సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా నిలబడి పోలీసుల దృష్టికి తీసుకురావాలి. ఎవరికీ భయపడనవసరం లేదు.

ధైర్యంగా ముందుకు రండి

సమస్య ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా సరైన నిర్ణయం తీసుకుంటే జీవితంలో రాణిస్తారు. సమాజం పట్ల విద్యార్థులు అవగాహనతో మెలగాలి. సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు పెంచుకొని మోసగించే ఘటనలు అధికమయ్యాయి. విజ్ఞానాభివృద్ధికి సామాజిక మాధ్యమాన్ని వినియోగించుకోవచ్చు. విద్యార్థినులకు ఏసమస్య వచ్చినా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయండి.

- హేమంత్‌కుమార్, డీఎస్పీ, ధర్మవరం

ఎంతో ఉపయుక్తం

- ప్రసన్న, ఇంటర్ ద్వితీయ సంవత్సరం

సదస్సు ద్వారా పాఠశాల భద్రత, ఆరోగ్యంపై మంచి విషయాలు తెలుసుకున్నాను. పోలీసు, వైద్య, అగ్నిమాపక అధికారులు చెప్పిన విషయాలు అవగతం చేసుకున్నా. నిత్యజీవితంలో ఇవి ఎంతోగానో ఉపయోగపడతాయి.

మంచి విషయాలు తెలుసుకున్నాం

- అంజుమ్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం

పలు అంశాలపై వక్తలు, ఆయా రంగాల నిపుణులు చెప్పిన విషయాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. మా కళాశాలకే వచ్చి ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది.

అగ్ని ప్రమాదాల్లో ఆందోళన అనవసరం

-ఎండీ ముస్తఫా, అగ్నిమాపక శాఖ సహాయ అధికారి

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళన చెందకూడదు. సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి. పొగలో పరుగెత్తకుండా మాస్క్ ధరించి పాకుతూ బయటకు చేరుకోవాలి. అప్పుడే సురక్షితంగా బయటపడొచ్చు. ప్రాథమికంగా మంటలను ఆర్పే విధానం తెలుసుకుంటే ప్రాణాలు, ఆస్తులను రక్షించుకోగలం.

ప్రదర్శనగా వెళుతున్న కార్మికులు

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు గతంలో ఉన్న సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభ మంగళవారం గోరంట్లలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా స్థానిక మాధవరాయ ఆలయం నుంచి షాదీమహల్ వరకు వివిధ రంగాలకు చెందిన కార్మికులు ప్రదర్శన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్రకార్యదర్శి మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల సమయంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాల్లో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఇంతవరకు నెరవేరలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న జీఎస్టీలో ఒకశాతం కార్మికుల నిధికి జమ అవుతోందని, ఆసొమ్ము ఇతర సంక్షేమ పథకాలకు ప్రభుత్వం వినియోగిస్తోందన్నారు. పొరుగు రాష్ట్రాల్లో సంక్షేమబోర్డు అమల్లో ఉందని ఇక్కడా ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సాంబశివ, రామకృష్ణ, నరసింహులు, మండల అధ్యక్షుడు వెంకటరమణ, బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ యోజనకు హల్కూరు ఎంపిక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనకు శ్రీసత్యసాయి జిల్లాలోని అమరాపురం మండల పరిధిలోని హల్కూరు రెండో విడతలో ఎంపికైనట్లు జేసీ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో హల్కూరు గ్రామ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షలు నిధులు మంజూరు చేస్తోందన్నారు. వీటితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కన్వర్జెన్స్ కింద పై నిధులను గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్‌గా వాడుకుంటూ ఇంతకు ఐదు రెట్లు పనులు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి విలేజ్ ప్లాన్ ఆమోదం కోసం జిల్లా స్థాయి సంబంధిత అధికారులు పలు విషయాలపై చర్చించారు. అంగన్‌వాడీ భవనం, శుద్ధజల కేంద్రం, ఎస్సీ కాలనీలో విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, ఎస్‌హెచ్‌జీ రిసోర్స్ సెంటర్ కోసం విలేజ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Vehicles for Sale: (1) 2023 Model Ashok Leyland Dost Strong AP39UQ9613, (2) Bada Dost AP39VC6217, (3) 2022 Model Eicher Pro 2080 AP39UK7769. Sundaram Finance, Cell: 9440909745/7901679182.

EDUCATION

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో క్వాలిఫై కానీ స్టూడెంట్స్‌కి B.Sc (MLT), BPT (ఫిజియోథెరపి)కి గవర్నమెంట్ సీట్స్‌కు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

JOBS

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989152444.

ATP నందు పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్లు, సూపర్‌వైజర్లు కావలెను. Males/ Females. ఆకర్షణీయమైన జీతం. ✆: 94906 95786.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రామకృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద జిల్లా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్‌బిల్‌తో పాటు పెన్షన్ వ్యాలిడేషన్ సవరణ ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ఈ ఫైనాన్స్ బిల్లు అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కూడా నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రంలో 12వ పే కమిషన్ వెంటనే నియమించి, పెండింగ్‌లో ఉన్న డీఆర్ బకాయిల విడుదల తదితర వాటిని పరిష్కరించాలని డిమాండు చేశారు. అనంతరం డీఆర్వో విజయసారథికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి నాగార్జునశెట్టి, రాష్ట్ర కార్యదర్శి ఆత్మారెడ్డి, జేఏసీ ఛైర్మన్ లింగా రామ్మోహన్, కదిరి, హిందూపురం, పెనుకొండ, మడకశిర, ధర్మవరం తాలుకా యూనియన్ల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దు పొడవడంతో రైతు మృతి

వెంకటప్ప

రొద్దం, న్యూస్‌టుడే : దొడగట్ట పంచాయతీ డి. రంగాపురం గ్రామానికి చెందిన వెంకటప్ప (69) అనే రైతు మంగళవారం తన కాడెద్దులను పశుగ్రాసం కోసం సమీప పొలంలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఎద్దు పొడవడంతో పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభానికి ఆయన తల బలంగా తగిలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు.. దీంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న రొద్దం పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు, మృతదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. రైతుకు భార్య వెంకటమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు.

రైలు కిందపడి ఇద్దరు ఆత్మహత్య

పెనుకొండ: మండలంలోని హనుమపల్లి శివారులో రైలుకింద పడి గంగాధర్(37) మృతి చెందాడు. రైల్వే ఎస్సై సజ్జప్ప తెలిపిన వివరాల మేరకు.. సోమందేపల్లిలో నివాసం ఉంటున్న గంగాధర్ తన కుటుంబ సభ్యులతో సోమవారం పెనుకొండ మండలంలోని హనుమపల్లిలో ఉంటున్న సోదరుడి ఇంటికి వెళ్లాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గ్రామశివారులో 20 అడుగుల ఎత్తులో ఉన్న రైలు పట్టాలపైకి ఎక్కి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య భువనేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై పేర్కొన్నారు.

ధర్మవరంలో చేనేత కార్మికుడు..

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రైల్వే గేటు వద్ద మంగళవారం రైలు కిందపడి చేనేత కార్మికుడు మల్లప్ప (55) ఆత్మహత్య చేసుకున్నాడు. సాయినగర్‌కు చెందిన మల్లప్ప కూలి మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పోతుకుంట రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలపై తలపెట్టడంతో మృతిచెందాడు. అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్థానికులు పేర్కొన్నారు. హిందూపురం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ప్రమీల, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

HYUNDAI TRANSYS

Hyundai Transys is a Global Automotive

WANTED

SAFETY OFFICER

Candidates should possess a recognized Degree in any Branch of Engineering or Technology and Degree or Diploma in Industrial Safety recognized by Govt.of A.P. in accordance with the A.P. Factories Rules 1950, with 5-10 years' experience in large Automobile / Manufacturing industry and age group 30-40 years.

Mail your CV to info@hyundai-transys.com

జవాన్ మురళికి కన్నీటి నివాళి

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

మురళి పార్థివదేహంపై జాతీయ పతాకాన్ని కప్పుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, సీఆర్‌పీఎఫ్ అధికారులు

కనగానపల్లి, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈనెల 13న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పుర్‌లోని 65వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తూ.. తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న సీఆర్‌పీఎఫ్ జవాన్ మురళి పార్థివ దేహాన్ని మంగళవారం సొంత గ్రామం కనగానపల్లి మండలం శివపురం కొట్టాలకు తీసుకొచ్చారు. పార్థివదేహాన్ని సందర్శించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకొని నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు అందరినీ కలచి వేసింది. తన తండ్రి తనువు చాలించిన విషయం తెలియని నాలుగేళ్ల కుమారుడు తారకరామ్.. 'మీరంతా ఇంటికి వెళ్తే మా నాన్న లేచి కూర్చుంటాడు.. నాతో మాట్లాడతాడు' అంటున్న మాటలు అందరినీ కంటతడి పెట్టించాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత, సీఆర్‌పీఎఫ్ అధికారులతో కలిసి మురళి పార్థివదేహంపై జాతీయ పతాకాన్ని కప్పి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టారు.

అన్ని విధాలా ఆదుకుంటాం..

చిన్న వయసులోనే జవాన్ మృతి చెందడం బాధాకరమని సునీత పేర్కొన్నారు. మురళి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామన్నారు. రూ. 50 వేల నగదును మురళి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. జవాన్ సోదరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి కుటుంబ సభ్యులకు వర్తించే పరిహారాన్ని త్వరలో అందజేస్తామన్నారు. లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రిపై అనుచిత పోస్టు

వైకాపా నాయకుడిపై కేసు నమోదు

బత్తలపల్లి న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత పోస్టును సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసిన వైకాపా నాయకుడు బండి కిష్టప్పపై బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం ఓబుళాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు బండి కిష్టప్ప తన సెల్ ఫోన్ స్టేటస్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రద్ధాంజలి అంటూ ఫొటోలు పెట్టి.. సామాజిక మధ్యమాల్లో వైరల్ చేయడంపై మండల తెదేపా నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జి సురేంద్ర నాయుడు, ధర్మవరం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ అయ్యప్ప, జాంపుల రవి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, నాగభూషణ, రవి, కేశవులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సోమశేఖర్ తెలిపారు.

తోపుదుర్తిపై చర్యలు ఉంటాయా?

ముగిసిన హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల గడువు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండల పోలీసులు వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై తదుపరి చర్యలను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల గడువు 15తో ముగిసింది. రామగిరి మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనలో బాధిత బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వైకాపా నాయకులు పోలీసులు అనుమతి నిరాకరించినా వెళ్లే ప్రయత్నం చేశారు. కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామం వద్ద తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మతోపాటు మరికొంత మందిని పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి తరలించారు. ఓ వాహనంలో వైకాపా నాయకులు పేరూరుకు చేరుకున్నారు. కూటమి నేతలు ఒకరికొకరు తారసపడి అక్కడ ఘర్షణ తలెత్తింది. తమ ఆదేశాలను ధిక్కరించి వెళ్లారని ఓ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తోపుదుర్తితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. విచారణకు రావాలని రెండుసార్లు తాఖీదులు జారీ చేసినా రాలేదు. దీన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు చర్యలకు సిద్ధమైనట్లు తెలియడంతో తోపుదుర్తి హైకోర్టు మెట్లు ఎక్కారు. అతనిపై తదుపరి చర్యలను 3 వారాలు నిలిపివేస్తూ గత నెల 24న కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కౌంటర్ వేయాలని పోలీసులను ఆదేశించి విచారణను వాయిదా వేసింది. మూడు వారాల గడువు 15తో ముగిసింది. పోలీసుల చర్యలు ఏమిటన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వచ్చేవారంలో కేసుపై విచారణ జరుపనున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. మరోవైపు పాపిరెడ్డిపల్లి హెలిప్యాడ్ ఘటనలో సైతం గత నెల 20న విచారణకు రావాలని 17న తోపుదుర్తికి తాఖీదులు జారీ చేయగా గైర్హాజరయ్యారు.

వాహనం ఢీకొని ఒకరి మృతి

పోస్టుమార్టం నిమిత్తం వైద్యుడితో వాగ్వాదం

గంగన్న

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మండలం కౌలేపల్లి సమీపంలో జాతీయ రహదారి 42పై బొలెరో ఢీకొనడంతో అడపాలవీధికి చెందిన గంగన్న (55) మృతిచెందారు. మంగళవారం ఉదయం వ్యాపార నిమిత్తం బయటకు వెళ్లి కౌలేపల్లి వద్ద జాతీయ రహదారి పక్కన నిలబడి ఉన్నప్పుడు నల్లచెరువు వైపు వెళ్తున్న బొలెరో ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిర్వహించే విషయమై వైద్యుడు రామప్రకాశ్‌రెడ్డి తీరుకు వ్యతిరేకంగా మృతుడి బంధువులు అత్యవసర విభాగం ఎదుట నిరసనకు దిగారు. ఎఫ్‌ఐఆర్ ఆధారంగా పోస్టుమార్టం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు వైద్యుడిని కోరారు. పోలీసులు పంచనామా సమర్పించే వరకు కుదరదని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో ఆసుపత్రికి వచ్చినందున అంత్యక్రియలకు స్వగ్రామానికి వెళ్తారని, పంచనామా అందజేస్తామని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పంచనామా వచ్చేవరకు చేసేదిలేదంటూ చెప్పడంతో మృతుడి బంధువులు, వైద్యుడి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టణ సీఐ నారాయణరెడ్డి, ఎస్సై బాబ్జాన్ సమస్యను ఆసుపత్రి ఆర్ఎంవో డా.హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు, ఆర్ఎంవో మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమింపజేశారు. అనంతరం పోస్టుమార్టం పూర్తి చేయడంతో వివాదం సద్దుమణిగింది.

'రైల్వేలైన్లకు భూములివ్వం'

గుంతకల్లు, న్యూస్‌టుడే : ఇప్పటికే తాము ఎస్‌ఎస్‌ట్యాంకులు, సాగునీటి కాలువలు, రైల్వే లైన్ల నిర్మాణం కోసం 1500 ఎకరాలను ప్రభుత్వానికి అందజేశాం. మిగిలి ఉన్న కొన్ని భూములను రైల్వే బైపాస్‌లైన్ నిర్మాణం కోసం తీసుకోకుండా తమను ఆదుకోవాలని గుంతకల్లుకొట్టాల గ్రామ రైతులు రైల్వే అధికారులను వేడుకున్నారు. మంగళవారం డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, ఏఈఎన్ సుధాకర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. నక్కనదొడ్డి రైల్వే స్టేషన్ నుంచి గుంతకల్లు కొట్టాల గ్రామం గుండా బంటనహాల్‌కు రైల్వే అధికారులు బైపాస్‌లైన్‌ను నిర్మించడానికి సర్వే చేపట్టారు. ఆపనులు చేస్తే ఉన్న భూములను కోల్పోయి రోడ్డున పడతామని అధికారులతో వాపోయారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, ప్రసాద్, రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, చంద్రశేఖర్, రాజ్‌గోపాల్‌నాయుడు, వెంకటనాయుడు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పలు సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లాలో 11 సంఘాలకు, శ్రీసత్యసాయి జిల్లాలో 16 సంఘాలకు త్రిసభ్య కమిటీలు నియమించింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 120 సొసైటీలు ఉన్నాయి. దశల వారీగా కమిటీలను నియమిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నందున ఆచితూచి పాలకవర్గాలను నియమిస్తున్నారు. ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన సభ్యుల అర్హతను పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి జాబితాను పంపిస్తున్నారు. త్రిసభ్య కమిటీల సొసైటీల వారీగా ఇలా.... అనంతపురం జిల్లాలోని మామడూరు, తొండపాడు, గుంతకల్లు, పి.కొత్తపల్లి, గార్లదిన్నె, చాగల్లు, యర్రగుంటపల్లి, యాడికి, చాపిరి, గొల్లపల్లి, డి.కొండాపురం సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో చిలమత్తూరు, సోమఘట్ట, బూదిలి, గోరంట్ల, వానవోలు, మహమ్మద్‌బాద్, గొల్లలచెరువు, పీకేవీ పల్లి, టి.సదం, అమరాపురం, మండ్లపల్లి, మడకశిర, ఇస్లాపురం, సోమందేపల్లి, దామాజిపల్లి, కనగానిపల్లి సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.

19న జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల సమావేశం



పోస్టరును విడుదల చేస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం ఈ నెల 19న నిర్వహించాలని నిర్ణయించారు. వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టరును జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య మంగళవారం విడుదల చేశారు. వీసీ మాట్లాడుతూ కళాశాల ఆడిటోరియంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ అనుభవాలు, సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి శోభాబిందు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

జిల్లా ఎంపీడీవోల నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

పుట్టపర్తి, గోరంట్ల, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లా ఎంపీడీవోల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం అనంతపురంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎంపీడీవోల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా నరేంద్రకుమార్ (గోరంట్ల), ఉపాధ్యక్షుడిగా సాయిమనోహర్ (ధర్మవరం), ప్రధాన కార్యదర్శిగా నరేశ్‌కృష్ణ (పెనుకొండ), సహాయ కార్యదర్శిగా నసీన (తలుపుల), కోశాధికారిగా రఘునాథగుప్తా (నల్లచెరువు)లతో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీవోలు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

పాలిటెక్నిక్‌లో ఐవీసీ ప్రవేశాలు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఒకేషనల్ కోర్సులు చదివిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో చేరడానికి తక్షణ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ నెల 19న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. 18న సాయంత్రం 4లోపు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ANDHRA PRADESH STATE WAQF BOARD
(4th Floor, Imdad Ghar Complex,
Near Head Post Office, Vijayawada-1)

F.No. 149/Lease/DM&Rent/ATP/2024, Dated: 15-07-2025

TENDER NOTICE

Sealed tenders are invited from the interested bidder / persons to participate in the bid for utilization of JCNRM (Moulana Abul Kalam) Shadi Khana hall only for Exhibition of Handicrafts and Handlooms purpose situated at Tadipatri (Town & Mandal) Anantapuramu District for a period of Thirty (30) days only from the date of handing over of the premises.

The tender schedule can be obtained from the 0/o A.P.State Waqf Board at Vijayawada during office hours or can be downloaded from the QR code. For further details please contact Mobile No.99493 52388.

Sd/- CHIEF EXECUTIVE OFFICER

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

నేడు రెవెన్యూశాఖ మంత్రి పర్యటన

హిందూపురం, న్యూస్‌టుడే: చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లో బుధవారం కొనసాగనున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొననున్నారు. చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లిలో పాల్గొని, లేపాక్షి మండలం బిసలమానేపల్లిలో ఇంటింటి కార్యక్రమం చేసి రచ్చబండకు హాజరవుతారని తెదేపా నాయకులు తెలిపారు.

జలధికి తరలిన పీర్లు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : మంచేపల్లి, కేతగానిచెరువు, ముద్దపుకుంట తదితర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వేడుకగా పీర్లను జలధికి తరలించారు. ప్రత్యేక ప్రార్థనలు, చక్కెర చదివింపులు చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కురుబరపల్లి బీసీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. - **నిరంజన్**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం.
- అమరీశ్, పంచాయతీ కార్యదర్శి, మద్దనకుంట
సమస్య: రాళ్లపల్లి ఎస్సీకాలనీలో తాగునీటి సమస్య నెలకొంది - **చంద్రశేఖర్**
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం.
- లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి
- న్యూస్‌టుడే, గుడిబండ
సమస్య: కె.బొజ్జిగెర గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **మంజునాథ్**
సమాధానం: వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయిస్తాం.- **లక్ష్మమ్మ, సర్పంచి, కాకి**
సమస్య: ఆదినకుంట తండాలో మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయింది. - **బద్రినాయక్**
సమాధానం: పరిశీలించి రెండు రోజుల్లో మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం.
- శ్రీనాథ్, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ
- న్యూస్‌టుడే, అమరాపురం
సమస్య: గోళ్లాపురంలో ప్రధాన రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **నాగేంద్ర**
సమాధానం: అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మతులు చేయిస్తాం.- **సరస్వతి, ఎంపీడీవో**
సమస్య: కె.బసవనపల్లిలో ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రోడ్డులో కుళాయిల్లో నీరు వదలినపుడు వృథా అవుతున్నాయి. - **గంగమ్మ**
సమాధానం: పంచాయతీ అధికారులను కలిసి వృథా అయ్యే నీటిని నియంత్రించేలా చూస్తాం.
- భాగ్యమ్మ, సర్పంచి
– న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

భూసేకరణ నిలిపేయాలని వినతి

హిందూపురం, న్యూస్‌టుడే: చలివెందుల గ్రామ పంచాయతీలో పరిశ్రమల ఏర్పాటుకు చేస్తున్న భూసేకరణ నిలిపి వేయాలని ఆ గ్రామ సర్పంచి ఉపేంద్రకుమార్‌రెడ్డి మంగళవారం అమరావతిలో రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శికి వినతిపత్రం అందించారు. రైతులు వ్యవసాయం, తోటల పెంపకంతో ఉపాధి పొందుతున్నారని అలాంటి భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వారు ఉపాధి కోల్పోతారన్నారు. అందువల్ల అధికారులు చేస్తున్న భూసేకరణ పనులు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచి అధికారులను కోరారు.

స్తంభాన్ని ఢీకొన్న అంబులెన్స్.. తప్పిన ప్రమాదం

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలోని అంబేడ్కర్ నగర్‌లో సోమవారం అర్ధరాత్రి దాటాక రెండు గటల ప్రాంతంలో అంబులెన్స్ వాహనం విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. స్తంభం విరిగి వాహనంపై పడింది. ఈ ఘటనలో వాహనంలో ప్రయాణిస్తున్న వారు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వివరాలిలా.. శ్రీరంగరాజుపల్లి గ్రామానికి చెందిన శంకరప్ప మధుమేహంతో బాధపడుతుండేవాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆయన సోమవారం మృతి చెందగా ప్రైవేటు అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్తంభం విరగడంతో పరిగిలో 10 గంటల పాటు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

మేళాపురంలో చోరీ

హిందూపురం : పట్టణంలోని మేళాపురంలో నివాసం ఉన్న మహబూబ్‌బాషా ఇంట్లో రెండు రోజుల కింద చోరీ జరిగింది. వీరు 12వ తేదీ రాత్రి ఎన్‌పీ కుంట మండలం ఆరవాండ్లపల్లిలో జరుగుతున్న పీర్ల పండుగలో పాల్గొనేందుకు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులంతా వెళ్లారు. వీళ్లు తిరిగి 13వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో వచ్చి ఇంటి తలుపులు తీసి లోపలికి వెళ్లగా వెనుకవైపు నుంచి దొంగలు తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన బంగారు, వెండి ఆభరణాలు, రూ.50వేలు నగదు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఈ సంఘటనపై పట్టణ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం?

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం ప్రాంతానికి చెందిన ఇద్దరు పాత నేరస్తుల నుంచి సోమందేపల్లి వద్ద పోలీసులు మంగళవారం పెద్ద ఎత్తున గంజాయి స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసింది. హిందూపురం ప్రాంతంలో వీరు గతంలో పలు నేరాలకు పాల్పడి ప్రస్తుతం గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకొన్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసింది. పోలీసులు ఈ విషయాలను అధికారికంగా చెప్పాల్సి ఉంది.

కర్ణాటక మద్యం పట్టివేత

కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు): అనంతపురం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు కొడికొండ చెక్‌పోస్టు వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా వేర్వేరుగా కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. న్నారు. బెంగళూరుకు చెందిన విజయ్‌కుమార్, మహాలింగలను అదుపులోకి తీసుకొని వారి నుంచి 155 మద్యం ప్యాకెట్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కేసు నమోదు చేసి వారిని హిందూపురం స్టేషన్‌కు తరలించారు.

ముక్కుమూసుకుంటేనే ఊర్లోకి..!

ప్రధాన రోడ్ల పక్కన వ్యర్థాలు.. దుర్వాసనతో అవస్థలు

గుట్టూరు వద్ద రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రధాన రోడ్ల పక్కన నివాసగృహాలు, వ్యాపార సముదాయాల్లోని వ్యర్థాలు పడేస్తున్నారు. అందులోంచి వచ్చే దుర్వాసన భరించలేని ప్రయాణికులు ముక్కుమూసుకుని గ్రామంలోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఎర్రమంచిలో కియా ఇండియా, అనుబంధ పరిశ్రమలు రావడంతో గుట్టూరు గ్రామంలో జనాభా రెట్టింపైంది. ఇళ్ల అద్దెలు పెరిగాయి. వీటితో పాటుగానే చెత్త, దుకాణాల వ్యర్థాలు అధికమయ్యాయి. గ్రామంలోని చికెన్ వ్యాపారులు వ్యర్థాలను 44వ జాతీయ రహదారి కూడలి పక్కనే పడేస్తున్నారు. నివాస గృహాల్లోని వ్యర్థాలను పాత జాతీయ రహదారి పక్కన వేస్తున్నారు. వీటిలో అధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలు, వ్యర్థ ఆహార పదార్థాలు, చికెన్‌వ్యర్థాలు ఉండడంతో ఈ ప్రాంతంలో నుంచి వెళ్లే పాదచారులు, వాహనదారులు ముక్కుమూసుకుని నడవాల్సిన దుస్థితి నెలకొంది.

ప్లాస్టిక్‌పై అధికారుల మౌనం

ఒక్కసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లు వాడడం ద్వారా పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని తెలిసినా అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో మండలంలోని కియా, అమ్మవారిపల్లి, గుట్టూరు గ్రామాల్లో అత్యధికంగా ప్లాస్టిక్ కవర్లను హోటళ్లు, వ్యాపారాలు ఉపయోగిస్తున్నారు. గ్రామాల్లో వస్తున్న వ్యర్థాల్లో 60శాతానికి పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కవర్ల వినియోగం నియంత్రించాల్సి ఉంది.

నోటీసులిచ్చినా స్పందించడం లేదు

గ్రామంలో రోడ్డు పక్కన వ్యర్థాలు పడేస్తున్న వారిని గుర్తించి ఇదివరకే నోటీసులిచ్చాం. అయినప్పటికీ రోడ్డు పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. వెంటనే రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి సమస్య పరిష్కరిస్తాం. నోటీసుకు స్పందించని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం.
-బుజ్జిబాబునాయక్, పీఎస్, గుట్టూరు

నెల్లూరు జిల్లా న్యాయమూర్తికి సన్మానం

జిల్లా జడ్జి సోమశేఖర్‌ను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం నెల్లూరు మహిళా కోర్టులో జిల్లా న్యాయమూర్తిగా పని చేస్తున్న సోమశేఖర్‌ను మంగళవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ నైపుణ్య దినోత్సవ వేడుకలను పాఠశాలలో జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి హాజరై మాట్లాడారు.. ఇదే గ్రామానికి చెందిన తాను ఈ పాఠశాలలో 1981లో పదోతరగతి చదివి అత్యుత్తమ మార్కులతో ప్రతిభ సాధించినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో క్రమశిక్షణతోపాటు, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థికి నైపుణ్యాలను నేర్పించేవిధంగా ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఐక్యరాజ్యసమితి 2014 జులై 15న ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. దీంతో మంచి వ్యవస్థాపకతను ఏర్పాటు చేసుకునేందుకు, నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇది యువతకు ఉపాధి మంత్రం అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం మేలు

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి అదనపు జూనియర్ సివిల్ జడ్జి అశోక్‌కుమార్

హిందూపురం: కక్షిదారులు మధ్యవర్తిత్వంతో తమ కేసులు పరిష్కరించుకోవటం మేలని ఇన్‌ఛార్జి అదనపు జూనియర్ సివిల్ జడ్జి అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి కక్షిదారులకు మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించారు. కేసుల సత్వర పరిష్కారానికి సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ విధానంలో కేసులు పరిష్కరించుకుంటే అన్ని విధాలా కక్షిదారులకు ఉపయోగం ఉంటుందన్నారు. ఈ విధానంలో కేసులు పరిష్కరించుకొంటే తిరిగి అప్పీలు చేసే అవకాశం ఉండదన్నారు. దీనిపై న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో న్యాయవాదులు రామచంద్ర, నరసింహమూర్తి, భాగ్య, నౌరిన్ తాజ్, అభిలాశ్, హేమావతి పాల్గొన్నారు.

మడకశిర సింగిల్‌విండో ఛైర్మన్‌గా నరేశ్‌కన్నా

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిర మండలం వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా ఆర్.అనంతపురం గ్రామానికి చెందిన నరేశ్‌కన్నా నియమితులయ్యారు. ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్‌గా భాజపాకు చెందిన బుల్లసముద్రం చంద్రశేఖర్, దర్శకుడిగా గౌడనహళ్లి నరసింహప్పను నియమించారు. ఎంపికైన ఛైర్మన్, డైరెక్టర్లను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సన్మానించారు.

మందలపల్లికి మద్దనకుంటప్ప..

సన్నలింగప్ప, మద్దనకుంటప్ప, ప్రకాశ్

గుడిబండ: గుడిబండ మండలం మందలపల్లి సింగిల్‌విండో ఛైర్మన్‌గా మద్దనకుంటప్పను, డైరెక్టర్లుగా కె.ప్రకాశ్, సన్నలింగప్పలను నియమించారు. తమను ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

కోడిపల్లిలో కరపత్రాలు అందజేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెదేపా జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు. మండలంలోని కోడిపల్లి, కోనప్పపాళ్యం గ్రామాలలో మంగళవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం వారు పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని ఎస్.రాయాపురం, ఎస్ఎస్ గుండ్లు, పూజారిపల్లి, మందలపల్లి, మేకలగట్ట తదితర గ్రామాలలో మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్పలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: కొలింపల్లి, బ్రహ్మసముద్రం, ఈదులబళాపురం, సోమందేపల్లిలోని శివానగర్, దుర్గానగర్, ధనలక్ష్మీ రోడ్డు తదితర కాలనీల్లో మంగళవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు కలిసి నిర్వహించారు.

పనితీరు మెరుగుపరుచుకోవాలి: డీఎంహెచ్‌వో

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో ఫైరోజాబేగం

మడకశిర గ్రామీణం, అమరాపురం, న్యూస్‌టుడే: వైద్య, ఆరోగ్య సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకుని ఆసుపత్రికి వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి వైద్య చికిత్సలు సకాలంలో అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి ఫైరోజాబేగం అన్నారు. మంగళవారం మండలంలోని కదిరేపల్లి, గుండుమల, అమరాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందులు, వ్యాక్సిన్‌లు, రోజు ఓపీ తదితర వివరాలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల గదులను పరిశీలించారు. రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. డీఎంహెచ్‌ఓ వెంట డీఐఓ నాగేంద్రనాయక్, వైద్య సిబ్బంది ఉన్నారు.

మరమ్మతు చేశారు.. నిర్వహణ మరిచారు

బసవనపల్లిలో ఎనిమిదేళ్ల క్రితం ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీకి అప్పగించింది. మూడేళ్ల పాటు సక్రమంగా నడిచినా ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం మరమ్మతు చేయించకపోవడంతో మూలన పడింది. వారం రోజుల క్రితం స్థానిక పంచాయతీ నిధుల నుంచి రూ.60వేలు వెచ్చించి మరమ్మతు చేయించారు. మైనర్ పంచాయతీ కావడంతో నిర్వహణ చూసేవారు లేక ప్రారంభానికి నోచుకోలేదు. ఈ విషయమై ఎంపీడీవో రామారావును వివరణ కోరగా ప్రైవేటు వ్యక్తులెవరైనా ముందుకు వస్తే నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. **–న్యూస్‌టుడే, అమరాపురం**

నీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత

శివబాలయోగి నగర్‌లో నీటి ట్యాంకు వద్ద పిచ్చి గడ్డి పెరిగి ప్రమాదకరంగా ఉంది. ట్యాంకు వద్ద వృథానీరు వెళ్లేందుకు దారి లేకుండా పాచి పట్టింది. కాలనీలోని వృద్ధులు, పిల్లలు నీటిని తెచ్చుకునే సమయంలో జారిపడి గాయాలపాలయ్యారు. గడ్డిలో విషపు పురుగులు చేరుతున్నాయని పలుసార్లు పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ శ్రీనాథ్‌ను వివరణ కోరగా రెండురోజుల్లో గడ్డి, పాచి తొలగించి ట్యాకు శుభ్రం చేయిస్తామన్నారు. **–న్యూస్‌టుడే, రొళ్ల**

బలవంతపు భూసేకరణ ఆపాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: పెనుకొండ నియోజకవర్గంలో ఆర్థిక మండలి పేరుతో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చేపడుతున్న బలవంతపు భూసేకరణ ఆపాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు నరసింహులు ఓ ప్రకటన ద్వారా మంగళవారం డిమాండ్ చేశారు. తరాలుగా జీవనాధారంగా ఉన్న వ్యవసాయ భూములను తీసుకోవడంతో ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

ఉచిత బ్యూటీషియన్ కోర్సుకు ఆహ్వానం

పెనుకొండ, న్యూస్‌టుడే: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో 3నెలల ఉచిత బ్యూటీషియన్ కోర్సును నిర్వహిస్తున్నారు. ఆసక్తి కలిగిన 18 ఏళ్ల నుంచి 38 ఏళ్ల లోపు ఉన్న యువతీ, యువకులు దరఖాస్తులను కళాశాలలోని స్కిల్‌హబ్ కేంద్రంలో అందజేయాలన్నారు. వివరాలకు 9966682246కు సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పేద కుటుంబాలకు అమృతకలశం

సోమందేపల్లి, న్యూస్‌టుడే : సోమందేపల్లిలో పలు నిరుపేద కుటుంబాలకు సత్యసాయి సేవా సమితి సభ్యులు అమృత కలశం పేరుతో నిత్యావసర వస్తువులను మంగళవారం పంపిణీ చేశారు. అనాథ వృద్ధులు, కుటుంబ పెద్దలను కోల్పోయిన, వ్యాధులతో బాధపడుతున్న పేద కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, కందిపప్పు, ఇతర నిత్యావసరాలను సేవా సమితి సభ్యులు సీతారాములు, వెంకటేశ్ కుమార్, గంగాధర్,శ్రీరాములు, వెంకటరాముడు అశ్వర్థనారాయణ కలసి ప్రతినెల అందజేయడం ఆనవాయితి.

జిల్లా మహాసభను విజయవంతం చేయండి

హిందూపురం, న్యూస్‌టుడే: ధర్మవరంలో ఈనెల 31న నిర్వహించే సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పిలుపు నిచ్చారు. ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీశ్ తదితరులు హాజరవుతారన్నారు. మంగళవారం అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం పార్టీ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరంతరం కార్మిక, కర్షక, ప్రజా ఉద్యమాలకు ఊపిరిపోస్తూ అన్ని వర్గాలకు అండగా నిలిచిన పార్టీ సీపీఐ అన్నారు.

మహారాజరాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగారి కోర్టులో, అనంతపురము.
G.O.P.No.24/2025
Between:
డి.ఎస్.మంజునాథ్ ...వాది
మరియు
-నిల్- ...ప్రతివాదులు
బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, పై కనిన వాది పై కేసును దాఖలు చేసి మైనరు అయినటువంటి డి.ఎం.పవన్‌కుమార్, తండ్రి డి.ఎస్.మంజునాథ్, భాగమునకు వచ్చిన దొడగట్ట గ్రామ పొలం, రొద్దం మండలంలోని ఆస్తులను అమ్మడానికి హైకోర్టు వారి అనుమతి కోరుతూ దాఖలు చేసినారు. ఈ విషయంలో ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది 24-07-2025వ తేదీన ఉదయం 10.00 గంటలకు పై కోర్టు వారి ఎదుట ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనంతట పై కేసును వాది తరపున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.
వాయిదా: 24-07-2025
పి.గోపాల్‌రావు,
వాదిపరం న్యాయవాది, అనంతపురము.

త్రిసభ్య కమిటీల ఏర్పాటు

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని గోరంట్ల, బూదిలి, వానవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామక ఉత్తర్వులు మంగళవారం వెలువడినట్లు తెదేపా నాయకులు పేర్కొన్నారు. గోరంట్ల సంఘం ఛైర్మన్‌గా గోపాలరెడ్డి, సభ్యులుగా నబీరసూల్, గంగాధర్. బూదిలి సంఘానికి ఛైర్మన్‌గా శివశంకరరెడ్డి, సభ్యులుగా నవీన్‌కుమార్, కుళ్లాయప్ప, వానవోలు సంఘం ఛైర్మన్‌గా గుత్తా వెంకటరమణప్ప, సభ్యులుగా శ్రీనివాసులు, నగేష్‌లను నియమిస్తూ ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

గౌనివారిపల్లి ఛైర్మన్ ఎంపికలో స్వల్ప వివాదం

గౌనివారిపల్లి సహకార సంఘానికి త్రిసభ్య కమిటీ ఎంపికపై చర్చించడానికి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఛైర్మన్ పోటీల్లో ఇద్దరు ఉండడంతో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడి కుర్చీలు విసురుకున్నారు. మండల నాయకుల జోక్యంతో పరిస్థితి తాత్కాలికంగా సద్దుమణిగింది.

మురుగు కాల్వను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రమేశ్

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

హిందూపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గం శాసనసభ్యుడు బాలకృష్ణ మంజూరు చేయించిన రూ.92 కోట్లతో మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ మోతుకపల్లిలో వార్డు పర్యటన నిర్వహించారు. వీధుల్లో పర్యటించి మురుగుకాలువలు, రహదారి పనులు పరిశీలించి వెంటనే మురుగుకాలువలు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పి.వెంకటేశ్, నాయకులు చంద్రమోహన్‌యాదవ్, ఆనంద్, శీన, రామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ఎరువుల దుకాణాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పుంగనూరు ఏడీఏ శివకుమార్, విజిలెన్స్ అధికారి శివన్న, హిందూపురం ఏడీఏ అల్తాఫ్‌అలీఖాన్ పర్యవేక్షణలో హిందూపురంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం అధికారులు తనిఖీ చేపట్టారు. బాలాజీ, బృందావన్ ట్రేడర్స్‌లకు వెళ్లి అక్కడ నిల్వ ఉన్న ఎరువుల్లో తేడాలున్నందున జప్తు చేశారు. రికార్డులను ఎప్పటికప్పుడు నిర్ధారణ చేసుకోవాలని, ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లులు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయాధికారులు సురేంద్రనాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు చెక్..!

కేంద్రంలో ముఖ ఆధారిత హాజరు నమోదు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

ముఖ ఆధారిత గుర్తింపుతో పోషకాహారం పంపిణీ

నియోజకవర్గం	: హిందూపురం
మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు	: 330
గర్భిణులు	: 1,619
బాలింతలు	: 1,536
0-6 ఏళ్ల చిన్నారులు	: 14,995

లేపాక్షి, హిందూపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు చెక్ పెట్టి పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పోషకాహారం, సరకులు పక్కదారి పట్టకుండా కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ ఆధారిత గుర్తింపునకు స్పందించే ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై పోషకాహారం, బాలసంజీవని కిట్ల పంపిణీ సమయంలో లబ్ధిదారుల ముఖ గుర్తింపు తీసుకుని పంపిణీ చేయనున్నారు.

మూలకు చేరిన 2జీ ఫోన్లు...

గత ప్రభుత్వం బాల సంజీవని నమోదుకు అంగన్‌వాడీ కార్యకర్తకు 2జీ ఫోన్లు అందజేసింది. అవి చాలా వరకు పనిచేయట్లేదు. దీంతో ఎక్కువ మంది సిబ్బంది సొంత చరవాణులను వాడుతున్నారు.

- నియోజకవర్గంలో 330 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంతో పాటు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారు. గతంలో అప్పటి వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌లు లోపాలమయంగా ఉండటంతో కేంద్రాల్లో సరకులు పక్కదారి పడుతుండేవి. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు పక్కాగా పోషకాహారం అందేలా కీలక నిర్ణయం తీసుకుంది.
- ఇటీవల 'బాల సంజీవని యాప్ 2.0' తీసుకొచ్చింది. ఉదయం, సాయంత్రం ముఖ హాజరు తప్పనిసరి చేసింది. ఎంతమంది కేంద్రాలకు వచ్చారో చరవాణి ద్వారా ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జులై ఒకటి నుంచి 'పోషణ్ ట్రాకర్' పేరుతో మరో ముఖ ఆధారిత యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై అంగన్‌వాడీ కార్యకర్తలు బాల సంజీవని యాప్, పోషణ్ ట్రాకర్ రెండింట్లోనూ వివరాలు నమోదు చేసి ఈకేవైసీ, ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాల్సిందే. దీంతో పోషకాలు ఎంతమేరకు పంపిణీ జరిగిందో పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

పారదర్శకంగా సరకులు అందిస్తున్నాం

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం, సరకులు లబ్ధిదారులకు ఇచ్చేందుకు వారి ముఖ ఆధారిత హాజరును ప్రభుత్వం తప్పనిసరి చేసింది. లబ్ధిదారులు సహకరించి సరకులు, పోషకాహారాన్ని కేంద్రాలకు వెళ్లి తీసుకోవాలి. ముఖ ఆధారిత హాజరుతో అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా సరకుల పంపిణీ జరుగుతోంది.
-వరలక్ష్మి, సీడీపీవో, హిందూపురం

జాతీయ పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవం
• పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
• ఆహ్లాదకరమైన వాతావరణం-ఆరోగ్యకరమైన పరిసరాలు
• జాతీయ పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలతో..
అమర్ విద్యామందిర్ (EM) హైస్కూల్
పరిగి, రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్
కరస్పాండెంట్: సయ్యద్ ఇబ్రహీం
9866306067, 7799505905.

Founder:

జాతీయ పాఠశాల భద్రతా, ఆరోగ్య దినోత్సవం
• పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
• మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లలపట్ల జాగ్రత్త అవసరం.
• విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.
VENU VIDYA VIHAR
E.M. High School
Mukkadepet, Hindupur

వేణుగోపాల్
President & Correspondent
Cell: 9440711108


జాతీయ పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం
★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
★ మధ్యాహ్నభోజన సమయంలో చిన్నపిల్లలపట్ల జాగ్రత్త అవసరం
★ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.
★ శిథిల భవనములో విద్యాబోధన ప్రాణాంతక ప్రమాదాలకు మూలం
★ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్రబిందువు. కావున రద్దీ, గోల ధ్వనులు లేని ట్రాఫిక్ సమస్య లేని విధంగా విద్యార్థుల భద్రతకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.
L.R.G. విద్యాసంస్థలు
కిరికెర, హిందూపురం

(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

సాంకేతిక కారణాలతో నగదు జమ కాలేదు: ఆర్డీవో

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో మహేశ్

తాడిమర్రి, న్యూస్‌టుడే: జాయింట్ ల్యాండ్ పొజిషన్ (ఎల్‌పీ) నంబర్ల సాంకేతిక కారణాలతో కొందరికి తల్లికి వందనం పథకం నగదు జమ కాలేదని, ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆర్డీవో మహేశ్ తెలిపారు. మంగళవారం తాడిమర్రి తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి దస్త్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. భూసమస్యలపై ఇరు వర్గాలతో మాట్లాడి శాంతియుతంగానే రాజీ చేయాలని అధికారులకు సూచించారు. తహసీల్దారు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించండి: ఆర్డీవో

బుక్కపట్నం, న్యూస్‌టుడే: రైతుల భూసమస్యలను త్వరితగతిని పరిష్కరించాలని ఆర్డీవో సువర్ణ తెలిపారు. మంగళవారం బుక్కపట్నం తహసీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్ సమస్యలు ఎంతవరకు పరిష్కరించారనే విషయమై తహసీల్దారు నరసింహులును అడిగారు. అనంతరం రీసర్వేపై తెలుసుకున్నారు. భూముల సర్వేకి వినతులు అందితే వెంటనే సర్వేచేసి నివేదికలు అందించాలన్నారు. రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 17న అగ్రహారంలో రైతు భూసమస్యలపై గ్రామసభను నిర్వహిస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: కదిరిలోని క్లాక్‌టవర్‌కు ఆనుకుని ఉన్న కాలువ పొంగుతుండటంతో సమస్యగా ఉంది. సమస్యను పరిష్కరించండి. - చంద్రశేఖర్
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి తొలగిస్తాం. - నటరాజ్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
సమస్య: కటారుపల్లిలోని వేమన విహారం వద్ద నీటి పథకం పైపులైను లీకేజీ వల్ల నీరు వృథా అవుతోంది. మోటారు ఆగిన తర్వాత కలుషితమైన నీళ్లన్నీ పైపులైన్‌లోకి వెళ్తున్నాయి. - రమణారెడ్డి
సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలిపి సమస్యను పరిశీలిస్తాం. నీటివృథా, కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం. - సునీత, ఈవోఆర్డీ
– న్యూస్‌టుడే, కదిరి

సమస్య: బుక్కపట్నం సుందరయ్యకాలనీ సమీపంలో గృహాల సముదాయం నుంచి మురుగు రోడ్డుపైకి వస్తోంది. - రమణ
సమాధానం: పరిశీలించి, ఆ ప్రాంతంలోని యజమానులకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం.
- సాధిక్‌వలి, పంచాయతీ కార్యదర్శి
సమస్య: బుచ్చయ్యగారిపల్లి బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. - సూర్యనారాయణ
సమాధానం: రెండ్రోజుల్లో ఏర్పాటు చేస్తాం. - వర్దారెడ్డి, కార్యదర్శి
– న్యూస్‌టుడే, బుక్కపట్నం

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కదిరి సీనియర్ సివిల్‌జడ్జి జయలక్ష్మి సూచించారు. మంగళవారం కదిరి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మధ్యవర్తిత్వం ఉద్దేశాన్ని వివరించారు. 90 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానాలు ఆదేశించినట్లు తెలిపారు. వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం మంచిమార్గమని, న్యాయస్థానాల నుంచి ఈ పద్ధతిలో ఇరువర్గాలు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని వివరించారు.

కదలని మురుగు.. వదలని రోగాలు

☛ పట్టించుకోని అధికార యంత్రాంగం ☛ ప్రజలకు తప్పని తిప్పలు

ధర్మవరం పట్టణంలోని పల్లవి థియేటర్ సమీపంలో కాలువలో పందులు

ధర్మవరం పట్టణం, కదిరి, న్యూస్‌టుడే: పట్టణాల్లో ప్రధాన రహదారులు, వీధుల్లోని కాలువలు మాత్రమే శానిటేషన్ అధికారులు కార్మికులతో శుభ్రం చేయిస్తారు. శివారు కాలనీలు, లోతట్టు ప్రాంతాల్లోని కాలువను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో కాలువల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుని ముందుకు కదలక మడుగును తలపిస్తున్నాయి. దీంతో ఆ పరిసర ప్రాంతాలు దుర్వాసన వెదజల్లుతూ దోమలు వృద్ధి చెంది రోగాలకు కారణమవుతున్నాయి. పందులు స్వైరవిహారం చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

● గత రెండేళ్ల కిందట కురిసిన వర్షాలకు ధర్మవరం, కదిరి పట్టణాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బురద, వ్యర్థాలను తొలగించడానికి వారం రోజులు పట్టింది. ● గత వైకాపా ప్రభుత్వంలో ధర్మవరం, కదిరి మున్సిపాలిటీలు అభివృద్ధికి నోచుకోలేదు. పన్నుల రూపంలో ఏటా కోట్లాది రూపాయలు వసూలు అవుతున్న వీటిపై నిర్లక్ష్యం వహించారు. డ్రైనేజీ, తాగునీటి, విద్యుత్తు సమస్యలను తీర్చేవారే లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు.

● పట్టణాల్లోని ప్రధాన కాలువల్లో పేరుకున్న వ్యర్థాలతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. భారీగా వర్షాలు కురిస్తే కాలువల నిండా వరద నీరు ప్రవహించడం వల్ల పక్కనే ఉన్న నివాసాల్లోకి చేరి మునిగే ప్రమాదముంది. మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా చేరుతాయి.
● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే ఈ రెండు మున్సిపాలిటీలకు సుమారుగా రూ.2 కోట్ల మేరకు కాలువ పూడికతీత (సిల్ట్) పనులకు నిధులు మంజూరు చేసింది. ఉన్నతాధికారులు ఆదేశించిన పనులు చేయించడంలో స్థానిక అధికారులు జాప్యం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

త్వరలోనే పూడికతీత పనులు చేపడతాం

పూడికతీత పనులు మూడు రకాలుగా ఉన్నాయి. వీటికి నిధులు మంజూరయ్యాయి. కొన్ని కారణాలతో ప్రధాన రహదారుల్లోని పనులు చేపడుతున్నాం. మిగతా వాటిని త్వరలోనే చేస్తాం. కార్మికులు సమ్మెలో ఉండటంతోనే సమస్యలు ఉన్నాయి.
- వీరేశ్‌కుమార్, డీఈ, పురపాలకశాఖ

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు (ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి పేర్కొన్నారు. అమడగూరు మండలం చినగానిపల్లి పంచాయతీలోని రామనాథపురం, బాబాజీకొత్తపల్లి, మారుతీపురం, ఈడిగవారిపల్లి, ఆకులోల్లపల్లి గ్రామాల్లో మంగళవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పాలనలోనే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ పెంపు తదితరాలను ప్రజలకు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ కృష్ణమూర్తి, నాయకులు శ్యాంబాబు, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, నంజప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల కన్వీనర్ మల్లిరెడ్డి తెలిపారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాముదుర్తి, సిద్ధరాంపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.

ధర్మవరం: పట్టణంలోని 1వ వార్డు గూడ్స్‌షెడ్‌కొట్టాల కాలనీలో మంగళవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటా వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం పథకం వర్తింపజేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: పథకాలను వివరిస్తున్న పరిటాల శ్రీరామ్, నాయకులు

క్రికెట్, కబడ్డీ పోటీలు ప్రారంభం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ఆర్డీటీ ఓ వరమని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్‌బాబు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మశ్రీ తెలిపారు. మంగళవారం పట్టణంలోని తారకరామాపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో క్రికెట్, కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. క్రికెట్ మ్యాచ్‌లో విశ్వభారతి, ఎంపీపీ బాలుర ఉన్నత పాఠశాల జట్టు పోటీపడ్డాయి. విశ్వభారతి పాఠశాల జట్టు విజయం సాధించింది. మరొక మ్యాచ్‌లో ఏపీ మోడల్ పాఠశాల జట్టు, పీసీఎంఆర్ జట్టుపై విజయం సాధించినట్లు కోచ్‌లు రాజశేఖర్, పృథ్వీ తెలిపారు.

క్రీడాకారులతో మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్‌బాబు, ప్రిన్సిపల్ పద్మశ్రీ

సహకార సొసైటీ అధ్యక్షుడి నియామకం

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దకడపలవాండ్లపల్లి సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా తెదేపా సీనియర్ నాయకుడు రాజారెడ్డి నియమితులయ్యారు. మండలంలోని బొంతలపల్లి పంచాయతీ యర్రబల్లికి చెందిన ఆయన గతంలో తెదేపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రెండేళ్లు, తెదేపా మండల కన్వీనర్‌గా ఎనిమిదేళ్లు పనిచేశారు. సహకార సంఘం అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనతో పాటు సభ్యులుగా గేమేనాయక్ తండాకు చెందిన ఉత్తన్ననాయక్, లక్ష్మన్నలను ఎన్నిక చేస్తూ సహకార సంఘం కమిషన్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ పంపిణీ చేశారు. ఏడుగురికి మంజూరైన రూ.5,12 లక్షల చెక్కులు అందజేశారు. భాజపా నాయకులు శ్యామ్‌రావు, రాజు, లక్ష్మీనారాయణ, సురేంద్ర నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రహిత గ్రామాలే లక్ష్యం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: నాటుసారా వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ సారా రహిత గ్రామాలే లక్ష్యంగా అవగాహన కల్పించాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సూచించారు. మంగళవారం కదిరి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కదిరి, తనకల్లు సీఐలతో సమావేశమై నవోదయం 2.0 ఉద్దేశాన్ని వివరించారు. అందరి సహకారంతో నాటుసారా తయారీని నివారించాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

సాహితి గగన్ మహల్ ట్రస్టు ఔదార్యం!

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: సాహితి గగన్ మహల్ ట్రస్టు వారు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో నీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ట్రస్టు సభ్యుడు ప్రతాప్‌రెడ్డి హాజరై మంగళవారం నీటిశుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు సంస్థ కృషి చేస్తోందన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు వారి కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రూ.1.30 లక్షల విలువ చేసే 500 లీటర్ల సామర్థ్యం గల నీటి శుద్ధి ప్లాంట్ పరికరాలు అందించారన్నారు. బ్యాంకు, సంస్థ కృషితో తమకు నీటిశుద్ధి పరికరాలు సమకూర్చినందుకు వసతి గృహ విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఏఈ, లైన్‌మెన్‌పై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు అధికారులు, అపార్ట్‌మెంట్ యజమాని నిర్లక్ష్యం వల్ల తమ కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడని హసన్ ఫిర్యాదు మేరకు కదిరి పట్టణ పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. గత నెల 26న రామిరెడ్డికాలనీకి చెందిన బాలుడు దాదాపీర్ ఆడుకుంటూ తక్కువ ఎత్తులో ఉన్న తీగల వల్ల విద్యుదాఘాతానికి గురై గాయపడ్డాడు. ఇందుకు బాధ్యులైన ఏఈ శ్రీనివాసులు నాయక్, లైన్‌మెన్ అమీర్, అపార్ట్‌మెంట్ యజమాని శ్రీనివాసులుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

ముగ్గురు మహిళలపై..

చీట్టీల ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపి మోసం చేశారన్న ఫిర్యాదు మేరకు ముగ్గురు మహిళలపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వేస్టేషన్ రోడ్డుకు చెందిన గౌసియా, బంగారు లక్ష్మణ్‌కాలనీకి చెందిన బాబులమ్మ, సింధూర దేవళంబజారుకు చెందిన షకీరున్నీ చీట్టీల ద్వారా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని నమ్మించి ఆమె నుంచి రూ.9 లక్షలు తీసుకున్నారు. మోసపోయినట్లు గుర్తించిన షకీరున్నీ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో బెదిరిస్తున్నారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

స్థలంలోకి ప్రవేశించారని..

కదిరి పట్టణం బేరిపల్లికాలనీకి చెందిన కొండమ్మకు గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలానికి ఏర్పాటు చేసుకున్న సిమెంటు దిమ్మెలు, ఇనుపకంచెను తొలగించి అక్రమంగా ప్రవేశించిన వారిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన రెండు సెంట్ల స్థలానికి కంచె వేసుకున్నారు. ఈ స్థలానికి ఆనుకుని ఇల్లు నిర్మించుకున్న నరసింహులు, ఆయన భార్య ఆదిలక్ష్మి దౌర్జన్యంగా తొలగించి ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారు. దీన్ని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

మహిళ అదృశ్యంపై

కొత్తచెరువు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ అదృశ్యంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు సీఐ మారుతీశంకర్ తెలిపారు. నాలుగు రోజుల కిందట పుట్టపర్తి ఆసుపత్రికి వెళ్లి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అన్ని ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఓబుళదేవరచెరువు: మండలంలోని కొండకమర్ల మినీ, ఓడీసీలోని 1, 3 అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసంతో పాటు రికార్డులు పరిశీలించారు. మెనూ ప్రకారం చిన్నారులకు భోజనం వడ్డించాలని ఆదేశించారు. ఆమె వెంట సీడీపీవో గాయత్రి, సూపర్‌వైజర్లు విజయకుమారి, సత్యవతి, గంగాదేవి ఉన్నారు.

మారెమ్మకు బోనాలు

నల్లచెరువు, న్యూస్‌టుడే: స్థానిక అంబేడ్కర్ కాలనీలోని మారెమ్మకు మంగళవారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు పడకపోవడంతో పశువులకు మేత, నీరు దొరకడం లేదని బోనాలు సమర్పించినట్లు కాలనీ వాసులు తెలిపారు. వర్షాలు కురవాలని వేడుకున్నారు.

'సమస్యలు తెలిపేందుకు అనుమతి ఇవ్వడం లేదు'

ధర్మవరం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యలపై కుల సంఘాలతో సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు కుళ్లాయప్ప అన్నారు. మంగళవారం విలేకరులతో రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందరరావు, దాసగానిపల్లి కుళ్లాయప్పలతో కలిసి మాట్లాడారు. సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లేందుకు కూడా పుట్టపర్తి డీఎస్పీ అనుమతించడం లేదన్నారు. దీనికి కారణం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అని ఆరోపించారు.

ఆస్తి తీసుకుని.. అనాథని చేసి..!

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆదరణ, ఆప్యాయతగా చూడాల్సిన పిల్లలు ఆ తల్లి పట్ల అమానుషంగా వ్యవహరించారు. కడుపున పుట్టినవారే ఆస్తి తీసుకుని తల్లిని వృద్ధాశ్రమంలో చేర్పించి చేతులు దులుపేసుకున్న ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. పట్టణంలోని బజారు వీధికి చెందిన కాంతమ్మ(86)కు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడేళ్ల కిందట భర్త మృతి చెందారు. అనంతరం ఆస్తిని బిడ్డలకు పంచారు. తల్లి కాంతమ్మకు వచ్చిన అర కిలో బంగారం, ఐదు కిలో వెండి, దుకాణం విక్రయించగా వచ్చిన రూ.25 లక్షలను ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరికి చెందిన పెద్ద కుమార్తె రత్నమ్మ, అల్లుడు శ్రీనివాసులు తీసుకుని తల్లిని తీసుకువెళ్లారు. వారు కొంత కాలం చూసుకున్న తర్వాత మదనపల్లెలోని ఓ అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమె మంగళవారం తనను తన కుమారులు కృష్ణయ్య, బాలాజీ, కుమార్తెలు సరిగా చూసుకోవడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమం యాక్ట్-2007 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై అశ్వర్థనారాయణ పేర్కొన్నారు.

ముక్తాపురంలో పరస్పర దాడి

కనగానపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ముక్తాపురంలో మంగళవారం ఒకరినొకరిపై పరస్పర దాడి చేసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ముక్తాపురం గ్రామానికి చెందిన విష్ణు, అదే గ్రామానికి చెందిన వంశీలు ఇద్దరు బంధువులు. వీరి ఇద్దరి మధ్య కొన్ని రోజుల నుంచి వ్యక్తిగత విభేదాలు తలెత్తాయి. ఇద్దరూ పశువులను మేపడానికి పొలాలకు వెళ్లారు. అక్కడ మాటలు కాస్త గొడవకు దారి తీయడంతో ఒకరినొకరిపై దాడికి దిగారు. అక్కడ ఉన్నవారు గమనించి ఇద్దరికీ సర్దిచెప్పడంతో అక్కడి నుంచి ఇళ్లకు వెళ్లిపోయారు. తిరిగి మరలా ఇంటి వద్ద వంశీ కుటుంబసభ్యులు విష్ణుపై దాడి చేసినట్లు తెలిపారు.

దాడి ఘటనలో నిందితుడి అరెస్టు

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని టిసదుం గ్రామంలో ఈనెల 11న మొహర్రం సందర్భంగా భాస్కర్‌పై ఇస్మాయిల్ కర్రతో దాడిచేసి గాయపరిచాడు. నిందితుడు ఇస్మాయిల్‌ను మంగళవారం కొక్కంటిక్రాస్‌లోని చెక్ పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి కర్రను స్వాధీనం చేసుకొని, న్యాయవాది వద్ద హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

అదుపు తప్పితే అంతే..!

కొత్తచెరువులో చావిడి నుంచి మఠం వెళ్లే మార్గంలో కాలువపై వేసిన బండలు చెదరడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. గాంధీ బజారు వీధి నుంచి దిగువకు కాలువ ఉంది. చావిడి దగ్గర ప్రధాన కాలువలో కలిపారు. రోడ్డుకు అడ్డంగా వెళ్లిన డ్రైన్ కాలువపై బండలు వేశారు. అయితే ట్రాక్టర్ల రాకపోకలతో బండలు విరిగి చెదిరిపోయాయి. ఈ విషయాన్ని గ్రామ సచివాలయం-2 కార్యదర్శి అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. స్థానికుల ఫిర్యాదు మేరకు ఈవో శ్రీనివాసరెడ్డితో పాటు పరిశీలించి కాలువపై ర్యాంపు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తచెరువు

నిరుపయోగంగా చెత్త వాహనం

ముదిగుబ్బ మండలంలోని సానేవారిపల్లిలో చెత్త తరలించే వాహనం నిరుపయోగంగా మారింది. గ్రామాల్లోని తడి, పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేసిన రిక్షా మూలకు చేరింది. ఫలితంగా గ్రామంలో చెత్త పేరుకుపోతోంది. మండలంలోని అనేక గ్రామాల్లో సంపద కేంద్రాలకు చెత్త తరలించడం లేదు. కొన్నిచోట్ల వాహనాలు నిరుపయోగంగా మారగా, మరికొన్ని చోట్ల రోడ్డుపక్కనే చెత్త పారబోస్తున్నారు. దీనిపై ఎంపీడీవో దివాకర్‌ను వివరణ కోరగా.. గ్రామాల్లో కచ్చితంగా చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని సూచిస్తున్నామన్నారు. - న్యూస్‌టుడే, ముదిగుబ్బ

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

బత్తలపల్లి, తాడిమర్రి, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లు, రెండు ట్రాక్టర్లను మంగళవారం ఆర్డీవో మహేశ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. తాడిమర్రి మండలం సీసీ రేవు, బత్తలపల్లి మండలం గరిశేనపల్లి వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఆర్డీవో సీసీ రేవు, గరిశేనపల్లి వద్ద తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్లను పట్టుకుని జరిమానా విధించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవో వెంట బత్తలపల్లి తహసీల్దారు స్వర్ణలత, మైనింగ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

'కార్మికుల గోడు పట్టించుకోరా'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కార్మికులు 20 రోజులుగా సమ్మెను చేస్తున్నా.. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ సంఘం యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు పెద్దన్న ఆరోపించారు. పట్టణంలోని పురపాలక శాఖ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. రోడ్డున పడి నిరసనలు, ధర్నాలు చేస్తున్న ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని వాపోయారు. న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని వివరించారు. ఇంజినీరింగ్ కార్మిక సంఘం నాయకులు జయకృష్ణ, కాటమయ్య, వరదరాజులు, యోగేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్టాటర్ పనిచేయక అవస్థలు

పోలతలవాండ్లపల్లి పంచాయతీ దేవరపల్లి తాగునీటి పథకం బోరులో నీరు పుష్కలంగా ఉన్నా, విద్యుత్తు స్టాటర్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు వాపోయారు. స్టాటర్‌కు ఫ్యూజ్ క్యారీయర్ సరిగా లేకపోవడంతో తీగలు తగిలించి మోటారు ఆడిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా సాంకేతిక లోపాలు వస్తే విద్యుత్తు మోటారు కాలిపోతుంది. చెట్టుకు ఏర్పాటు చేయడంతో తాకితే విద్యుదాఘాతానికి గురై ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి మధును వివరణ కోరగా.. రెండ్రోజుల్లో కొత్త విద్యుత్తు స్టాటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.
- న్యూస్‌టుడే, తలుపుల

సీపీఐ కాలనీలో తాగునీటి కష్టాలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ సున్నపుగుట్టతండా సమీపంలోని సీపీఐ కాలనీలో గత కొన్ని నెలలుగా తాగునీటి సమస్యతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సుమారు 150 కుటుంబాలు నివసిస్తున్నాయి. తాగునీటి సరఫరా చేసే ట్యాంకుకు మోటారు నుంచి నీరు సరిపడా రావడం లేదు. దీంతో కాలనీ దిగువ ప్రాంతంలోని సుమారు 100 కుటుంబాల ప్రజలు ఇతర ప్రాంతాల్లో పంచాయతీ బోరు వద్ద పట్టుకుంటున్నారు. దాదాపు మూడు నెలలుగా ట్యాంకుకు నీరు సరఫరా కాకపోవడం, బోరులో సరిపడా నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.

ట్యాంకరు నీటిని పట్టుకుంటున్న మహిళలు

కొనుగోలు చేస్తున్నాం

పంచాయతీ నీరు సరఫరా కాకపోవడంతో ఆటోలో వచ్చే నీటిని కొనుగోలు చేసి అవసరాలు తీర్చుకుంటున్నాం. వృద్ధులు, అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న వారు నీటి సరఫరా లేకపోవడంతో చుట్టుపక్కల వారిపై ఆధారపడాల్సిన పరిస్థితి. కూలి పనులకు వెళ్లే తమకు నీరు కొనుగోలు చేయడం అదనపు భారంగా మారింది.
-రామచంద్ర, సీపీఐ కాలనీ

పైపులైన్ ఏర్పాటు చేస్తాం

సీపీఐ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు తవ్వించి మోటారు ఏర్పాటు చేశాం. పైపులైన్ ఏర్పాటు చేసి ట్యాంకుకు నీటిని సరఫరా చేస్తాం. ఇంటింటా నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. -పోలప్ప ఎంపీడీవో

మానవ అక్రమ రవాణాపై అవగాహన

బ్యానర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కదిరి రైల్వేస్టేషన్ ఆవరణలో సమతా స్వచ్ఛంద సంస్థ అవగాహన కార్యక్రమం చేపట్టింది. స్టేషన్ మాస్టర్ శివశంకర్‌కుమార్, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు, మహిళలు పాల్గొన్నారు. మహిళలు, బాలల అక్రమ రవాణా లేని జిల్లాగా శ్రీ సత్యసాయి జిల్లాను చూడాలంటే అవగాహన ఉండాలని సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిని అడ్డుకునేందుకు 1098, 10 నంబర్లకు సమాచారం ఇవ్వాలని వివరించారు.

జాతీయ పాఠశాల భద్రతా, ఆరోగ్య దినోత్సవం

★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
★ మధ్యాహ్నభోజన సమయంలో చిన్నపిల్లలపట్ల జాగ్రత్త అవసరం
★ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.
★ శిథిల భవనములో విద్యాభ్యాసం ప్రాణాంతక ప్రమాదాలకు మూలం
★ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి కేంద్రబిందువు. కావున రణ, గొణ ధ్వనులు లేని ట్రాఫిక్ సమస్య లేని విధంగా విద్యార్థుల భద్రతకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

L.R.G. విద్యాసంస్థలు
కిరికెర, హిందూపురం

(c) eenadu

ఎన్టీఆర్ ఆరోగ్య కార్డులు

అర్హులందరికీ త్వరలో

– న్యూస్‌టుడే, పొందూరు

అర్హులందరికీ త్వరలో ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య కార్డులు మంజూరు చేయనుంది. దాని ద్వారా జిల్లాలోని 33 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు చేపడుతోంది. 3,527 రకాలు వ్యాధులకు ఉచిత వైద్యం అందించనుంది. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు(ఆరోగ్యశ్రీ) సమన్వయకర్త డాక్టర్ పొగిరి ప్రకాశరావు కోరారు. ట్రస్టు ద్వారా చేపడుతున్న కార్యకలాపాలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన వివరించారు.

3,527 రకాల వ్యాధులకు ఉచిత వైద్యం

ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సమన్వయకర్త ప్రకాశరావు

33 ఆసుపత్రుల ద్వారా సేవలు

జిల్లాలో 17 ప్రభుత్వ, 16 ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులున్నాయి. అన్నిచోట్ల ఆరోగ్యమిత్రల వ్యవస్థ ఉంది. వాటి ద్వారా వైద్యం, ఇతర సేవలు మెరుగ్గా అందించేలా పర్యవేక్షిస్తున్నాం. ఏమైనా ఇబ్బందులుంటే మా దృష్టికి తీసుకురావచ్చు. కొన్ని ఆసుపత్రులు నిబంధన పేరుతో నగదు వసూలు చేసినా, సక్రమంగా సేవలందించకున్నా 104, 14400 టోల్‌ఫ్రీ నంబర్లు, పీజీఆర్ఎస్, ఆరోగ్య మిత్రలకు తెలియజేయొచ్చు. 92810 68139 నంబరును కూడా సంప్రదించవచ్చు.

12,459 మందికి కార్డులు..

ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన(పీఎంజేఏవై) కార్డున్న వారు దేశంలో ఎక్కడైనా ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు పొందొచ్చు. గతేడాది జిల్లాలో 12,459 పీఎంజేఏవై, 5,98,784 ఆరోగ్యశ్రీ కార్డులు అందించాం. పీఎంజేఏవై కార్డులు కావాల్సిన వారు స్థానిక ఏఎన్‌ఎంలను సంప్రదించాలి. 70 ఏళ్ల వయసు దాటిన వృద్ధులకు ఎలాంటి నిబంధనలు లేకుండానే కార్డులు జారీ చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక ఎన్టీఆర్ హెల్త్ కార్డులు ఇస్తాం. ప్రస్తుతానికి ఆ కార్డు లేకపోయినా రేషన్‌కార్డు ఉంటే ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తున్నాం.

గతేడాది 68,129 మందికి మేలు..

హెల్త్ కార్డు లేనివారు గ్రామ, వార్డు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలి. సమీపంలోని నెట్‌వర్క్ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య మిత్రను కలవాలి. ఆ తర్వాత వారే మా కార్యాలయంతో సంప్రదింపులు జరిపి.. అర్హత ఆధారంగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి అనుమతులు తీసుకొని వైద్య సేవలందేలా చూస్తారు. గతేడాది ఈ పథకం కింద 68,129 మందికి మేలు జరిగింది. 3,527 రకాల వ్యాధులకు ఉచితంగా సేవలందిస్తున్నాం. రూ.25 లక్షల వరకు ఖర్చు లేకుండా వైద్యం చేస్తున్నాం.

అర్హులు వీరే..

హెల్త్‌కార్డు పొందేందుకు రేషన్ కార్డు ఉన్నవారు వార్షిక ఆదాయం రూ.5 లక్షలు, అంతకన్నా తక్కువ ఉండే వారంతా అర్హులే. 12 ఎకరాలలోపు మాగాణి, 35 ఎకరాలలోపు మెట్టు, మాగాణి, మెట్టు కలిపి 35 ఎకరాల లోపు ఉండాలి. శాశ్వత ఉద్యోగి లేదా పింఛనుదారులు మినహాయించి రూ.5 లక్షల వార్షిక ఆదాయం కలిగిన ఇతర ఉద్యోగులంతా ఈ పథకంలో చేరవచ్చు. పురపాలక సంఘ పరిధిలో మూడు వేల చదరపు అడుగులు అంత కన్నా తక్కువ ఆస్తిపన్ను చెల్లించినవారు పేర్లు నమోదు చేసుకోవచ్చు.

తాబేళ్లు లేక.. తప్పిన కళ..!

గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలోని తాబేళ్ల పార్కు కళ తప్పింది. ప్రస్తుతం అక్కడ కేవలం 25 కూర్మాలు మాత్రమే ఉన్నాయి. ప్రారంభంలో 187 తాబేళ్లు ఉండగా.. కాలక్రమేణా సంతతి పెరిగి వాటి సంఖ్య 341కు పెరిగింది. అందుకు అనుగుణంగా పార్కులో స్థలం చాలక పోవడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు తలెత్తి కొన్ని చనిపోయాయి. ఆ తర్వాత నిర్వహణ సక్రమంగా లేక మరో 37 మృత్యువాత పడటం గతంలో వివాదాస్పదమైంది. ఆ ఘటన తర్వాత గుత్తేదారు వాటి సంరక్షణ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో అప్పటి నుంచి దేవస్థానమే చూస్తోంది. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఇక్కడి పార్కులో కొన్ని తాబేళ్లు ఉంచి.. 280 తాబేళ్లను విశాఖపట్నం జంతు ప్రదర్శనశాలలో సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు ఈవో నరసింహనాయుడు తెలిపారు. – న్యూస్‌టుడే, గార(శ్రీకూర్మం)

అక్రమాల గొలుసు.. విడగొట్టేదెవరు..

● గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు ● 6 నెలల్లో 1,031 మందిపై కేసులు

● ఎచ్చెర్ల మండలంలోని కొంగరంలో ఓ వ్యక్తికి అదే ఊరిలో మద్యం దుకాణం ఉంది. అక్కడి నుంచి పక్కనున్న ధర్మవరం, పొన్నాడ, బొంతలకోడూరు గ్రామాల్లో బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్నారు.

● ఆమదాలవలసలోని కృష్ణాపురంలో అక్రమంగా మద్యం వ్యాపారం సాగుతోంది. ఇక్కడి నుంచి మండలంలోని శ్రీహరిపురం, కొల్లివలస, రామచంద్రపురం, పొన్నంపేట, సైలాడ, చిట్టివలస, కుమ్మరిపేటలోని బెల్టు దుకాణాలకు సరకు వెళ్తోంది.

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఊరూరా గొలుసు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఓ వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి సమావేశంలోనూ గొలుసు దుకాణాలు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరిస్తూనే ఉన్నారు. అనుమతులున్న దుకాణాల్లో నిర్దేశించిన ధరలకే అమ్మాలని చెబుతున్నా కొందరు పట్టించుకోవట్లేదు. అధికార పార్టీ నాయకుల అండతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో అనుమతులున్న మద్యం దుకాణాలు 175 ఉన్నాయి. ఒక్కోదాని పరిధిలో సుమారు 10 నుంచి 15 వరకు గొలుసు దుకాణాలు నడుస్తున్నాయి. వేలం పాట ద్వారా వీటిని దక్కించుకుంటున్నారు. ఒక్కో దాని కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పాడుతున్నారు. కొన్నిచోట్ల అంగీకార ప్రకారం ఏడాదికి రూ.5 లక్షల వరకు చెల్లించేలా స్థానిక అనుమతులున్న దుకాణదారులతో ఒప్పందం చేసుకుంటున్నారు.

ఎచ్చెర్ల మండలంలోని ఓ గొలుసు దుకాణంలో మద్యం విక్రయాలు(పాత చిత్రం)

అక్కడి నుంచే సరకు..

అక్రమంగా మద్యం తరలిస్తున్న, విక్రయిస్తున్నవారిపై ఆబ్కారీశాఖ అధికారులు గత 18 నెలల్లో మొత్తం 1,810 కేసులు నమోదు చేశారు. వాటిల్లో 1,859 మందిని అరెస్టు చేశారు. 6,389 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకు

మద్యం దుకాణాలు లేని గ్రామాల్లో బడ్డీలు, టిఫిన్ దుకాణాలు, కొన్నిచోట్ల ఇళ్లలో పెట్టి మరీ రాత్రి పగలు తేడా లేకుండా విక్రయిస్తున్నారు. క్వార్టర్ సీసాపై రూ.20

24 గంటలు అందుబాటులో..

నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పలు చోట్ల సరకు కల్తీ కూడా జరుగుతోంది. ఖరీదైన సీసాల్లో నాసిరకం మద్యం కలిపి అమ్మేస్తున్నారు. మందు బాబులు వీటిని తాగి ఆరోగ్యం గుల్ల చేసుకుంటున్నారు.

న్నారు. గత ఆరు నెలల్లో జిల్లావ్యాప్తంగా 1,031 మందిపై కేసులు నమోదు చేయడం గమనార్హం. అనుమతులున్న మద్యం దుకాణాల నుంచి ఎక్కువ శాతం సరకు వస్తున్నట్లు సమాచారం.

చర్యలు తీసుకుంటాం..

మద్యం వ్యాపారం అక్రమంగా చేయడం నిషేధం. జిల్లాలో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఎక్కడికక్కడ కేసులు నమోదు చేస్తున్నాం. అనుమతులున్న దుకాణాల్లో కూడా వారి పరిధికి లోబడి మాత్రమే విక్రయించాలి. నిబంధనలకు విరుద్ధంగా లేదా గొలుసు దుకాణాలను ప్రోత్సహించేలా అమ్మకాలు సాగిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం.

– తిరుపతి నాయుడు, డీసీ, ఆబ్కారీశాఖ

జిల్లాలో వివరాలిలా..

సంవత్సరం	కేసులు	అరెస్టైన వారు	స్వాధీనం చేసుకున్న మద్యం (లీటర్లలో)
2024	779	828	4,730
2025(జూన్ 30 నాటికి)	1,031	1,031	1,659

నెలాఖరుకు బంగారు కుటుంబాల తుది జాబితా

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన పీ-4 విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం అధికారులతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల్లో భాగంగా నెలాఖరు నాటికి బంగారు కుటుంబాల తుది జాబితా సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై వస్తున్న ఫిర్యాదులు, వినతులు పరిష్కరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల కేంద్రాల నిర్మాణం, నిర్వహణ, ఎరువుల తయారీ ఇతర అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అధికారులు

చినుకు రాలదు.. చేను తడవదు..!

తుడ్డలి వద్ద బావి నుంచి పొలానికి నీరు పెట్టేందుకు ఇంజిన్ సిద్ధం చేస్తున్న రైతులు

వర్షాకాలం వచ్చింది.. ఇక వానలే వానలు అని వాతావరణ శాఖ ప్రకటనలు ఖరీఫ్ సాగుపై రైతుల్లో ఆశలు రేపాయి. తొలుత అడపాదడపా వర్షాలు కురిసినా ఆనక ముఖం చాటేశాయి. వరి విత్తనాలు వేసిన అన్నదాత వరుణుడి కరుణ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో భానుడి భగభగలు రోజురోజు పెరుగుతున్నాయి. వరినార్లు, వెద సాగుపై ఉష్ణోగ్రతల ప్రభావం తీవ్రంగా పడుతోంది. కాలువల్లో నీరు లేక సమీపంలోని నేలబావులు, చెరువుల్లో ఉన్న కాస్త నీటిని ఆయిల్ ఇంజిన్ల సాయంతో పైపుల ద్వారా పంటను కాపాడేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఖరీఫ్ సాగుకు ఆదిలోనే ప్రతికూల ప్రభావం కనిపించడంతో రైతులంతా అయోమయంలో ఉన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

కొల్లివలస వద్ద వెద పంటకు నీరు పెడుతూ..

ఐటెప్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం (ఐటెప్) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ పీలా సుజాత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ నిర్వహించిన జాతీయ ప్రవేశ పరీక్ష-25లో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. ఈ నెల 16 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీ వారు రూ.1000, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ. 500 దరఖాస్తు రుసుంగా ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. బీఎస్సీ బీఈడీ కోర్సుల్లో చేరేందుకు గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో ఇంటర్, బీఏ, బీఈడీ కోర్సుల్లో చేరేందుకు చరిత్ర, అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం సబ్జెక్టుల్లో ఇంటర్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఒక్కో కోర్సులో 50 సీట్లు ఉంటాయన్నారు. వెబ్ ఆప్షన్లు పూర్తయిన వారు వర్సిటీ వెబ్‌సైట్‌లో జాతీయ ప్రవేశ పరీక్ష-25 దరఖాస్తు పొంది ఈ నెల 29వ తేదీలోగా నేరుగా అందజేయాలన్నారు. అదనపు వివరాలకు www.brau.edu.in వెబ్‌సైట్ లేదా 86746 00280 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

వైభవంగా ఆవేటి వారాలు

ముగ్రాటలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

పాతపట్నంలో కొలువుదీరిన నీలమణిదుర్గమ్మ ఆవేటి వారాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ప్రధాన ఆలయం నుంచి అమ్మవారిని పలు వీధుల్లోని ఆలయాలకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వందల సంఖ్యలో ఘటాలతో ఆలయానికి వెళ్లారు. ముగ్రాటలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అమ్మవారిని దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

పూజలందుకుంటున్న నీలమణిదుర్గ అమ్మవారు

నాన్నే అమ్మయ్యాడు.. ఆయనా దూరమయ్యాడు

కృష్ణ(పాత చిత్రం)

నరసన్నపేట, న్యూస్‌టుడే: భార్య క్యాన్సర్‌తో మృతి చెందారు. కటిక పేదరికంతో బాధపడుతున్నా.. ఇద్దరు కుమార్తెలను ఆయన కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఇంతలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చివరికి ఆ ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసన్నపేట మండలం దేవాది గ్రామం వద్ద టైర్ల మరమ్మతులు చేసుకుని జీవించే బండి కృష్ణ (38)కు భార్య స్వాతి, కుమార్తెలు మోహిని, యోగిత ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం. స్వాతికి క్యాన్సర్ రావడంతో ఆమె వైద్యం కోసం అప్పులు చేసినా.. డబ్బులు సరిపోక సొంత ఇంటిని కూడా అమ్మేశారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ ఏడాది జనవరి 30న ఆమె మృతి చెందారు. టైర్ల దుకాణంలోనే ఉంటూ ఇద్దరు కుమార్తెలను పోషిస్తూ కృష్ణ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో విధి ఆ కుటుంబాన్ని మరింత కుంగదీసింది. కృష్ణ సోమవారం రాత్రి మడపాం సమీపంలో టోల్ గేట్ వద్ద టిఫిన్ సెంటర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా, దేవాది వద్ద లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరు నెలల వ్యవధిలో తల్లిదండ్రులను కోల్పోయిన మోహిని, యోగిత భవిష్యత్తు అంధకారమైంది. ఈ ప్రమాదంపై నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనాథలైన ఇద్దరు చిన్నారులు

బీటెక్, పీజీ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్, అనుబంధ పీజీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను వర్సిటీ ఎగ్జామినేషన్ డీన్ డా.ఉదయ్‌భాస్కర్ మంగళవారం విడుదల చేశారు. బీటెక్, ఎంసీఏ రెండో సెమిస్టర్ ఈ నెల 25, ఆరో సెమిస్టర్ పరీక్షలు 17, నాలుగో సెమిస్టర్ 26 నుంచి ప్రారంభమవుతాయన్నారు. పీజీ రెండో సెమిస్టర్, ఐటెప్ రెండు, నాలుగో సెమిస్టర్, స్పెషల్ బీఈడీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29న ప్రారంభమవుతాయన్నారు.

విద్యుత్తు తీగలా.. మృత్యుపాశాలా..?

● ఆరేళ్లలో 134 మంది మృత్యువాత

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

విద్యుత్తు తీగలు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఏటా ఎంతో మందిని బలిగొంటున్నాయి. ప్రస్తుతం వానాకాలం ప్రారంభమైంది. ఈ సమయంలో సర్వీసు వైర్లు, వ్యవసాయ మోటార్ల కారణంగా ఎక్కువగా విద్యుత్తు ప్రమాదాలు జరుగుతుంటాయి. పశువులు గడ్డి మేసేందుకు వెళ్లి మృత్యువాత పడిన ఘటనలు గతంలో అనేకం ఉన్నాయి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా గత ఆరేళ్లలో 134 మంది విద్యుత్తు ప్రమాదాల్లో చనిపోయారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 167 మూగజీవాలు విద్యుదాఘాతంతో మృతి చెందాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1.87 కోట్ల నష్ట పరిహారం చెల్లించినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

నందిగాం: నౌగాంలో విద్యుదాఘాతంతో ఇటీవల మృతి చెందిన ఆవు

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

★ పొలాల్లో మోటార్లకు ఎర్త్ వైర్లు అమర్చుకోవాలి. మోటార్లు, స్టాటర్లు ఉన్న చోట తడి లేని రబ్బరు మ్యాట్లు వేసుకోవాలి.

★ ఎక్కడైనా తీగలు తెగి పడితే వాటిని తాకకుండా సిబ్బందికి వెంటనే సమాచారం అందజేయాలి.

★ ఇళ్లలో తడి చేతులతో స్విచ్‌లు వేయకూడదు.

★ మేడలపై దుస్తులు ఆరేసేటప్పుడు పక్కన ఉన్న విద్యుత్తు తీగలను గమనించాలి.

★ సర్వీసు వైర్లకు ఆధారంగా ఉండే తీగలపై దుస్తులు ఆరేయకూడదు.

★ ఇంటి వైరింగ్‌కు నాణ్యమైన తీగలు వినియోగించాలి.

ప్రమాదాలకు ప్రధాన కారణాలివే..

తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు వేయడం, స్తంభాల మధ్య దూరం క్రమ పద్ధతిలో లేకపోవడం, నియంత్రికల వద్ద అనధికారిక ఫ్యూజుల ఏర్పాటు, తెగిన, వేలాడుతున్న తీగలు అలాగే వదిలేయడం, స్తంభాలకు ఆధారంగా ఉన్న స్టే తీగలు, విద్యుత్తు లైన్ల నుంచి అనధికారికంగా తీగలు వేయడం, స్తంభాలకు పశువులను కట్టడం వంటివి ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణాలు.

అవగాహన కల్పిస్తున్నాం..

విద్యుత్తు ప్రమాదాల విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. సిబ్బందికి కూడా అవగాహన కల్పిస్తున్నాం. ప్రమాదాల్లో మరణించే వారికి నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తున్నాం. సకాలంలో మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

– ఎస్.కృష్ణమూర్తి, ఎస్ఈ, శ్రీకాకుళం సర్కిల్, ఈపీడీసీఎల్

రైతుకు ఊరట.. తోటకు బాసట..!

ఉద్దానం కొబ్బరి సీమ పూర్వవైభవానికి ప్రభుత్వం చర్యలు

– న్యూస్‌టుడే, సోంపేట, కంచిలి గ్రామీణం

వరుస తుపాన్లు, చీడపీడలతో ఉద్దానం కొబ్బరి సీమ అతలాకుతలమైంది. తిత్లీ తుపాను తర్వాత మిగిలిన చెట్లు 60 ఏళ్లపైబడినవి కావడంతో దిగుబడులు పెద్దగా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం, కొబ్బరి అభివృద్ధి బోర్డు భాగస్వామ్యంతో అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తోంది. రైతులందరికీ పథకం లబ్ధి అందజేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే సాయం అందుకుంటున్నవారి క్షేత్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్నారు. దిగుబడులు పెంచుకునే మార్గాలను సూచిస్తున్నారు.

ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, మందస, పలాస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, మండలాల పరిధిలోనే 90 శాతం కొబ్బరి తోటలున్నాయి. లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల మండలాల్లోని కొంత విస్తీర్ణంలో తోటలు సాగువుతున్నాయి. 2018లో తిత్లీ తుపాను ధాటికి 16 లక్షల చెట్లు నేలకొరిగాయి. సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి మండలాల్లోని తోటల్లో 10 శాతం చెట్లు కూడా మిగల్లేదు. కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లో కొంత ఫర్వాలేదు. ఆ తర్వాత నాలుగేళ్ల పాటు దిగుబడుల్లేని పరిస్థితి ఏర్పడింది. అనంతరం ప్రభుత్వం కొబ్బరి అభివృద్ధి బోర్డు సాయంతో మొక్కలు సరఫరా చేయడం, నిర్వహణకు సహకారం అందించడంతో పరిస్థితి మెరుగైంది. మూడేళ్లుగా తెల్లదోమ, గ్యానోడెర్మా వంటి చీడపీడలు వేధిస్తున్నాయి.

కత్తివరంలో చీడపీడలతో దిగుబడులకు దూరమైన చెట్లు

అన్ని అంశాలు వివరిస్తూ..

60 ఏళ్లు దాటిన తర్వాత కొబ్బరి చెట్టు ద్వారా పెద్దగా దిగుబడులు రావు. కొన్నింటిని చీడపీడలు ఆశించడంతో ఇతర చెట్లను నాశనం చేస్తుంటాయి. అలాంటి వాటిని తొలగించి కొత్తవి నాటుకోవాలి. దీనిపై రైతులకు పెద్దగా అవగాహన లేకపోవడం, యాజమాన్య చర్యలు తీసుకోకపోవడంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యాన అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అన్ని అంశాలు వివరిస్తున్నారు. ప్రభుత్వ సాయం సద్వినియోగం చేసుకుంటే మంచి దిగుబడులు ఎలా సాధించవచ్చో తెలియజేస్తున్నారు.

★ కొబ్బరి అభివృద్ధి పథకంలో భాగంగా హెక్టారు విస్తీర్ణం కలిగిన తోటకు గరిష్ఠంగా రూ.53,500 వరకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.

★ సరిగ్గా దిగుబడులు ఇవ్వని చెట్లు తొలగించేందుకు గరిష్ఠంగా 32 చెట్లకు రూ.1,000 చొప్పున మంజూరు చేస్తున్నారు.

★ వంద మొక్కల కొనుగోలుకు ఒక్కోదానిపై రూ.40 రాయితీతో పాటు నిర్వహణ, ఎరువుల యాజమాన్యానికి ఏడాదికి రూ.8,750 చొప్పున రెండేళ్ల పాటు ఇస్తున్నారు.

దిగుబడులు పెంచేందుకు చర్యలు..

కొబ్బరి దిగుబడులు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల మూలంగా ఎదురయ్యే ఇబ్బందులు అధిగమించేందుకు అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తున్నాం. దాని అమలు తీరును ఇటీవల బోర్డు అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. సందేహాలుంటే సమీపంలోని ఉద్యాన అధికారులను సంప్రదించాలి.

– రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి

జిల్లాలో సాగు విస్తీర్ణం	పథకం వర్తింపు	లబ్ధిదారులు	ఇప్పటి వరకు అందించిన	సరఫరా చేసిన
40 వేల ఎకరాలకుపైగా..	13 వేల ఎకరాలు	11 వేల మంది	ఆర్థిక సాయం: రూ.37 కోట్లు	మొక్కలు: 4 లక్షలు

ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

మందస, న్యూస్‌టుడే: జిల్లాకు ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మందసలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డీవీజీ శంకరరావు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలోని అన్ని గిరిజన ప్రాంతాలను ఐదో షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటించి 1/70 చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.జగన్నాయకులు కోరారు. సంతబొమ్మాళి స్టేషన్ ఏఎస్సై కె.మునీశ్వరరావు నకిలీ కుల ధ్రువపత్రం ద్వారా ఉద్యోగం పొందారని, ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల సాగులోని భూములకు పట్టాలిచ్చేలా చూడాలని, జాతీయ రహదారి నుంచి కొండలోగాం మీదుగా ఎంఎం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్టీ కమిషన్ ఛైర్మన్ తెలిపారు.

మందసలో గిరిజనుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శంకరరావు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జూన్‌టి 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు
యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

ఆక్రమణ ఆగదు..అధికారులకు పట్టదు!

గార మండలం వమరవల్లి గ్రామంలో సర్వే నం.198లో 77.22 సెంట్లలో ఉన్న పెద్ద చెరువు ఆక్రమణకు గురవుతోంది. దీని కింద సుమారు 500 ఎకరాల మేర ఆయకట్టు ఉంది.. ఉపాధి హామీ పనుల్లో వేతనదారులు, పొక్లెయిన్‌తో తవ్విన మట్టిని ట్రాక్టర్లలో యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఆక్రమణదారులు మరో అడుగు ముందుకేసి జిబీవల చెరువు గర్భాన్ని కప్పేసి పంట భూములుగా మార్చుకుంటున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయమై తహసీల్దారు మునగవలస చక్రవర్తిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా చెరువు ఆక్రమణపై ఫిర్యాదు అందిందని తెలిపారు. మట్టి తరలిస్తున్న వాహనాలను అదుపుకుని ఆక్రమ తవ్వకాలను నిలిపివేసామని స్పష్టం చేశారు. హద్దులు నిర్దేశించమని రైతులు అభ్యర్థిస్తే పరిశీలిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, గార (వమరవల్లి)

డల్లాస్‌లో డ్యాన్స్ ఆఫ్ యోగా

అమెరికాలోని డల్లాస్‌లో మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా ఆధ్వర్యంలో తోటకూర ప్రసాద్ నిర్వాహణలో జిల్లాకు చెందిన ప్రసిద్ధ నర్తకి స్వాతి సోమనాథ్ బృందం డ్యాన్స్ ఆఫ్ యోగా, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ప్రవాసాంధ్రులను ఆకట్టుకున్నారు. తెలుగు కవన నర్తనం పేరిట అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు కీర్తనలు, ఎంపిక చేసిన పాటలకు నర్తించి అందరి ప్రశంసలు పొందినట్లు స్వాతి సోమనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. భాజపా నేత పాతూరి నాగభూషణం, ప్రవాసాంధ్రులు పాల్గొన్నారని ఆమె పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ పింఛనుదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామచంద్రరావు, డి.పార్వతీశం డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో జ్యోతిరావు పులే పార్కు వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఎన్జీవో సంఘం అధ్యక్షుడు హనుమంతు సాయిరాం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ అమెండ్‌మెంట్‌ను రద్దు చేయాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న డీఆర్ బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ పింఛనుదారులకు ఆరోగ్య బీమా పథకాలు అమలు చేయాలని, రైలు, విమాన ప్రయాణికులకు సీనియర్ సిటిజన్ రాయితీ పునరుద్ధరించాలని, కేంద్ర, రాష్ట్ర పింఛనుదారుల కమ్యుటేషన్ రికవరీ కాలం 15 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు.

నిరసన తెలుపుతున్న ప్రభుత్వ పింఛనుదారులు

ఈ ఏడాదిలో టిడ్కో ఇళ్లు పూర్తి

ఇచ్ఛాపురం, పలాస, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి వారికి సొంతింటి కలను నెరవేర్చేందుకు తెదేపా ప్రభుత్వం టిడ్కో పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల ఇళ్ల కోసం రూ.16,280 కోట్లు వెచ్చించినట్లు ఏపీ టిడ్కో అధ్యక్షుడు వేములపాటి అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ తెలిపారు. ఇచ్ఛాపురంలో మంగళవారం వారు పర్యటించారు. పురపాలక సంఘ కార్యాలయంలో టిడ్కో ఇళ్ల నిర్మాణ పరిస్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనుల జాప్యంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ ఏడాదిలో అన్ని ఇళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. బ్లాక్‌ల మధ్య స్థలం లేకుండా నిర్మించడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో ఎస్ఈ డీవీఎన్ మూర్తి, క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ రామిరెడ్డి, ఈఈ బి.హరి, తహసీల్దారు ఎన్.వెంకటరావు, కమిషనర్ నల్లి రమేష్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు పి.చంద్రమోహన్ పాల్గొన్నారు. ★ టిడ్కో ఇళ్లు అప్పగిస్తేనే లబ్ధిదారులకు ప్రయోజనం ఉంటుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు. పలాస మండలం కోసంగిపురం సమీపంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు విఠల్, కృష్ణారావు, కృష్ణమూర్తి, నవీన్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో సమీక్షిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్, టిడ్కో అధ్యక్షుడు అజయ్‌కుమార్

ఇసుక పరిశ్రమలో నిల్వలపై ఆరా

గార (సతివాడ), న్యూస్‌టుడే: గార మండలం సతివాడ వద్ద టీజీఐ ఇసుక పరిశ్రమలో వివిధ రకాల ఖనిజాలకు సంబంధించిన నిల్వలు ఎంత ఉన్నాయని నిర్ధారించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. సుమారు రూ.48 వేల కోట్ల విలువైన 40 వేల టన్నుల ఖనిజాలు చోరీకి గురైనట్లు పరిశ్రమ ఛైర్మన్ గతంలో ఇచ్చిన ఫిర్యాదుపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడంతో కదలిక వచ్చింది. ఇందులో భాగంగా ఈ నెల 9న భూగర్భ, గనుల శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులతో కూడిన బృందం ఇసుక పరిశ్రమను పరిశీలించింది. జియాలజీ విభాగం నుంచి హరకుమార్‌నాయుడు, సత్యనారాయణతో (సర్వే విభాగం) కూడిన బృందం మంగళవారం రోవర్ సాయంతో ఎంత మేర నిల్వలున్నాయనే గుర్తించే ప్రక్రియ చేపట్టింది. పరిశ్రమ వెలుపల ఉన్న నిల్వలను పరిశీలించింది.

ఇసుక నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

బ్యాంకు ఖాతాతో భరోసా..!

న్యూస్‌టుడే, రణస్థలం

● మహంతిపాలేనికి చెందిన పొట్నూరు సన్యాసి ఏడాది కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఖాతా మనుగడలో ఉండటంతో ఆయన భార్య భారతికి రూ.2 లక్షలు బీమా సొమ్ము అందింది.

● జేఆర్‌పురానికి చెందిన గొర్లె సరోజినికి ఇద్దరు పిల్లలున్నారు. వారు ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. తల్లికి వందనం పథకం జాబితాలో వారి పేర్లు ఉన్నాయి. ఆమె బ్యాంకు ఖాతా మనుగడలో లేకపోవడంతో సొమ్ము జమ కాలేదు.

బ్యాంకులో ఖాతా ఉంటే బహుళ ప్రయోజనాలు సమకూరుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు సక్రమంగా నిర్వహించకపోవడంతో మనుగడలో ఉండటం లేదు. ఆపద సమయాల్లో రావాల్సిన ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. మనుగడలో లేని ఖాతాలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశాలతో గ్రామ స్థాయి జన సురక్ష ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నెల 1 నుంచి సెప్టెంబరు 30 వరకు గ్రామాల్లో అవగాహన కల్పించి ఈకేవైసీ చేయించి నిర్వహణలోకి తెచ్చేలా బ్యాంకు సిబ్బంది కృషి చేస్తున్నారు.

ఆమదాలవలస మండలం పొన్నంపేటలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

మనుగడలో లేకుంటే ఈకేవైసీ తప్పనిసరి

ఉండటం కూడా దీనికి కారణమని చెప్పారు.

★ జిల్లాలోని 917 గ్రామ పంచాయతీల్లో బ్యాంకు సిబ్బంది లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 80 పంచాయతీల్లో పూర్తి చేశారు. మనుగడలో లేని ఖాతాలను నిర్వహణలోకి తీసుకురావడం, ఆన్‌లైన్ మోసాలు, ముద్ర, కౌలు రైతుల రుణాలపై అవగాహన కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని చెబుతున్నారు.

ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన

ఏటా రూ.436 చెల్లిస్తే రూ.2 లక్షల వరకు జీవిత బీమా సౌకర్యం వర్తిస్తుంది. వయసు 18 నుంచి 50 సంవత్సరాల లోపు ఉండాలి. బ్యాంకు ఖాతా మనుగడలో ఉంటే ప్రీమియం దీని నుంచే వెళ్తుంది. బీమా కాలపరిమితి జూన్ ఒకటో తేదీ నుంచి మే 31 వరకు ఉంటుంది.

సురక్ష బీమా యోజన

ఏటా రూ.20 చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుంది. వయసు 18 నుంచి 70 సంవత్సరాల లోపు ఉండాలి. బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి. ప్రమాదవశాత్తు అంగవైకల్యానికి గురైతే బీమా వర్తిస్తుంది. జూన్ 1 నుంచి మే 31 వరకు ఉంటుంది.

అటల్ పెన్షన్ యోజన

ఈ పథకం 18 నుంచి 40 సంవత్సరాల వయసు గల వారికి వర్తిస్తుంది. వయసు ప్రకారం ప్రీమియం నిర్ధారిస్తారు. 60 సంవత్సరాలు పూర్తయిన అనంతరం నెలకు పింఛను రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు వస్తుంది.

★ జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో కలిపి సుమారు 10 లక్షలకు పైగా ఖాతాలు మనుగడలో లేవని లీడ్ బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండేళ్లకు పైగా లావాదేవీలు చేయకపోతే మనుగడలో లేనట్లు గుర్తిస్తామని తెలిపారు. చాలా మందికి రెండు కంటే ఎక్కువ ఖాతాలు

ప్రాధాన్యం గుర్తించాలి

ఖాతాలు మనుగడలో లేకుంటే ఈకేవైసీ, ఆధార్ అనుసంధానం చేసుకోవాలి. బీమా, సంక్షేమ పథకాలు వర్తిస్తుండటంతో ప్రాధాన్యం గుర్తించాలి. గ్రామాల్లో సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.

– పి.శ్రీనివాసరావు, లీడ్ బ్యాంకు మేనేజర్, శ్రీకాకుళం

తపాలా రాష్ట్ర సహాయ సర్కిల్ కార్యదర్శిగా నందికేశ్వరరావు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం గరుడభద్ర తపాలా అధికారి ఎన్.నందికేశ్వరరావు రాష్ట్ర తపాలా సహాయ సర్కిల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల రెండు రోజుల పాటు నంద్యాలలో జరిగిన రాష్ట్ర గ్రామీణ తపాలా ఉద్యోగుల మహాసభల సందర్భంగా కేంద్ర సంఘం నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడంతో కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఇ-డివిజనల్ మేనేజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పలాస ఆర్డీవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఇ-డివిజనల్ మేనేజర్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు నమూనా srikakulam.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు పత్రాన్ని, సంబంధిత ధ్రువపత్రాలు, జిల్లా రెవెన్యూ అధికారి పేరిట రూ.300 డీడీ తీసుకుని రిజిస్టర్డ్ పోస్టు/నేరుగా కలెక్టర్ కార్యాలయంలోని ఏ విభాగంలోని డ్రాప్ బాక్స్‌లో ఈ నెల 29 లోగా సమర్పించాలని సూచించారు.

మెడలో పుస్తెల తాడు చోరీ

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం గ్రామానికి చెందిన చలుమూరు వెంకట కుమారి మంగళవారం ప్రభుత్వ పాఠశాల సమీపంలో నడిచి వెళ్తుండగా మెడలోని సుమారు మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు లాక్కెళ్లారు. యూనియన్ బ్యాంకులో పింఛను సొమ్ము తీసుకుని వస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. ఆమె కేకలు వేయడంతో పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె.రాము తెలిపారు.

మృత్యువులోనూ వీడని బంధం

ట్రాక్టర్ బోల్తా పడి అన్నాచెల్లెలు దుర్మరణం

చోడి లక్ష్మి ఆదినారాయణ (పాత చిత్రాలు)

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ అన్నాచెల్లెళ్లిద్దరికీ ఒకరంటే ఒకరికి ప్రాణం.. చిన్నప్పటి నుంచి కలిసిమెలిసి పెరిగారు. పెళ్లి అయినా సొంతింటి వారిపై మమకారం వదులుకోలేక భర్త, పిల్లలతో కలిసి ఆమె పుట్టింట్లోనే ఉంటోంది. ఎప్పటిలాగే మంగళవారం అన్నతో కలిసి కూలీ పనుల కోసం ఇంటి నుంచి ట్రాక్టర్‌లో బయలుదేరారు. అరగంటలోనే వాహనం బోల్తా పడటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసన్నపేట మండలం లుకులాం గ్రామానికి చెందిన గొద్దు ఆదినారాయణ(42), చోడి లక్ష్మి (35) స్వయానా అన్నాచెల్లెళ్లు. తోటి కూలీలతో కలిసి గ్రామానికి చెందిన కట్టెల వ్యాపారి పకీర్‌స్వామి ట్రాక్టర్ తొట్టెలో కూర్చొని పనులకు బయలుదేరారు. వాహనం కామేశ్వరపేట వద్దకు చేరుకునే సరికి టైరు పేలడంతో అదుపుతప్పి రహదారి పక్కనే కాలువలో బోల్తా పడింది. ప్రమాదంలో అన్నాచెల్లెళ్లిద్దరూ ట్రాక్టర్ కింద నలిగి దుర్మరణం చెందారు. జి.బంగారమ్మ, లంక శ్రీనివాసరావు, గొద్దు అశోక్‌కు స్వల్ప గాయాలు కాగా చోదకుడు పకీర్‌స్వామి సురక్షితంగా బయటపడ్డారు. మృతి చెందిన ఆదినారాయణకు ఇద్దరు కుమారులు, లక్ష్మికి ఇద్దరు కుమార్తెలున్నారు. ఈమె భర్త చిన్నారావు నెల్లిమర్లలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్నారు. ఇన్‌ఛార్జి ఎస్సై రంజిత్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూటీఆర్‌సీతో సత్వర న్యాయ సహాయం

సూచనలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ (యూటీఆర్‌సీ) ద్వారా సత్వర న్యాయ సహాయం పొందొచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం యూటీఆర్‌సీ సమీక్షా సమావేశం నిర్వహించారు. జైలులో విచారణ ఖైదీలకు అందుతున్న న్యాయ, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహన ప్రమాదాల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. 1, 3, 4 అదనపు జిల్లా జడ్జిలు పి.భాస్కరరావు, సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్ఎం ఫణికుమార్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, ఎస్‌డీపీవో వి.వెంకట అప్పారావు, వి.రఘురాం పాల్గొన్నారు.

ఖతార్‌లో ఉద్యోగావకాశాలు

శ్రీకాకుళం అర్బన్: ఖతార్‌లో వెల్డర్‌గా పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి యు.సాయికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 24 నుంచి 45 ఏళ్ల వయసున్న వారు ఐటీఐ లేదా ఐటీసీ అర్హతతో నాలుగేళ్ల అనుభవం కలిగి ఉండాలని సూచించారు. రెండేళ్ల పాటు ఉచిత వసతి, భోజనం, వైద్యం అందిస్తారని వివరించారు. ఈనెల 31 లోగా https://naipunyam.ap.gov.in/user-registration లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ముందు జాగ్రత్తగా వంశధార గట్లు పటిష్ఠం

పనులు పర్యవేక్షిస్తున్న ఈఈ మురళీమోహన్, తహసీల్దారు హనుమంతరావు

హిరమండలం, న్యూస్‌టుడే: వంశధార ఎడమ కాలువపై గండ్లు పూడ్చివేత పనులు మంగళవారం పూర్తయినట్లు నరసన్నపేట వంశధార డివిజన్ కార్యాలయం ఈఈ మురళీమోహన్ తెలిపారు. 5.2 కి.మీ. వద్ద ఏర్పడిన రెండో గండి పూడ్చి వేశామన్నారు. సమీపంలో మరో స్లూయిస్ వద్ద గండి పడే అవకాశమున్న ప్రదేశాన్ని గుర్తించి ముందు జాగ్రత్తగా మరమ్మతులు చేపట్టామన్నారు. ఎడమ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నీరు విడుదల చేశారు. గొట్టా బ్యారేజీ డీఈఈ బి.సరస్వతి, ఏఈఈలు పాల్గొన్నారు.

తెదేపా వర్గీయులపై దాడి

పలాస ప్రభుత్వాసుపత్రిలో బాధితుడిని పరామర్శిస్తున్న తెదేపా నాయకులు

పలాస, న్యూస్‌టుడే: పెసరపాడు కూడలి వద్ద తెదేపా వర్గీయులపై దాడి జరిగింది. బాధితుల కథనం ప్రకారం... కొత్తమ్మతల్లి సంబరం సందర్భంగా మంగళవారం రాత్రి తెదేపా పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు కారు డ్రైవర్ టి.సంతోష్‌కుమార్, బావమరిది ఎల్.అవినాష్‌లు పెసరపాడు కూడలి వద్దకు వచ్చేసరికి వైకాపాకు చెందిన నలుగురు ఒక్కసారిగా సీసాలతో దాడి చేశారు. కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణకు సమాచారం అందించటంతో ఆయన ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పోలీసులు బాధితుల నుంచి వివరాలు సేకరించారు. తెదేపా నాయకులు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

నరసన్నపేటలో వ్యాపారిపై..

గాయపడిన కోరాడ రాకేష్

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట పెద్దపేట సమీపంలో ఓ పాన్‌షాపు దుకాణం నిర్వాహకుడిపై యువకులు విచక్షణా రహితంగా దాడి చేయడం నరసన్నపేటలో కలకలం రేపింది. కోరాడ రాకేష్‌పై గంజాయి బ్యాచ్‌గా చెబుతున్న కొందరు యువకులు సోమవారం రాత్రి దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. నరసన్నపేటలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఓ వ్యాపారిపై దాడికి పాల్పడినా ఇప్పటి వరకు చర్యలు లేవని చెబుతున్నారు. తాజా ఘటనపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి జిల్లా ఎస్పీతో మాట్లాడారు. పట్టణంలో శాంతిభద్రతలు క్షీణించాయని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధర్మాన కృష్ణచైతన్య పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

42 కిలోల గంజాయి పట్టివేత: అయిదుగురి అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు, సీఐ సూర్యనారాయణ

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ పరిధిలో 42 కిలోల గంజాయి తరలిస్తున్న అయిదుగురిని అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకటఅప్పారావు తెలిపారు. కాశీబుగ్గలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బిహార్ గ్యాంగ్ ముఠాగా ఏర్పడి గంజాయి రవాణా చేస్తుండగా పలాస రైలు నిలయం వద్ద హరిహరపూర్‌కు చెందిన ముంతోష్‌షా, ఆశాదేవి, అనితాదేవి, బీమాదేవిని పట్టుకున్నారు. వీరితో పాటు పింకీ పట్నాలోని ఓ హోటల్‌లో వంట మనుషులుగా పనిచేస్తున్నారని, పింకీకి సుమత్ గుప్తా, మనోజ్‌గుప్తా అనే గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పరిచయం ఉందని, భార్యాభర్తలైన ముంతోష్‌షా, ఆషాదేవికి గంజాయి రవాణా చేస్తే రూ.5వేల చొప్పున ఇస్తామన్నారు. వీరు ఒడిశా రాష్ట్రం కొందమాల్‌లో సంబల్‌పూర్‌కు చెందిన గీత, ఆమె భర్త నుంచి 40 కిలోల గంజాయి కొనుగోలు చేసి పలాస మీదుగా బిహార్ తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. పలాస రైలు నిలయం పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తన బృందంతో ముగ్గురు మహిళలతో పాటు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని పలాస మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. పింకీ పరారీలో ఉందని డీఎస్పీ తెలిపారు. ★ ఒడిశా రాష్ట్రం ఘాటిగూడకు చెందిన బిటున్‌హాసన్‌ను రెండు కిలోల గంజాయితో అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. బిటున్‌హాసన్ కేరళలో పనిచేస్తున్న సమయంలో సుబ్రాత్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ నేపథ్యంలో ఒడిశాకు చెందిన అంబాజిహోలా నుంచి గంజాయి కిలో రూ.3వేలకు కొనుగోలు చేసి సుబ్రాత్‌కు రూ.10 వేలకు అమ్మేందుకు తీసుకెళ్తుండగా పట్టుపడ్డాడన్నారు. సరకు స్వాధీనం చేసుకుని అతనిని కోర్టులో హాజరుపరిచామని తెలిపారు. గంజాయిని పట్టుకున్న సీఐతోపాటు సిబ్బందిని అభినందించారు.

నగల చోరీ కేసులో మహిళ..

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస బస్టాండ్‌లో గత నెల జరిగిన ఓ నగల చోరీ కేసును కాశీబుగ్గ పోలీసులు ఛేదించారు. పలాసకు చెందిన రోహిణి అనే మహిళ జూన్ 4న శ్రీకాకుళం నుంచి పలాస వస్తుండగా తన బ్యాగు, అందులో ఉన్న 6 తులాల రెండు బంగారు హారాలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేశారు. సీఐ సూర్యనారాయణ రైల్వేస్టేషన్, బస్టాండ్, ఆటోస్టాండ్ ప్రాంతాల్లో నిఘా పెట్టి సీసీ కెమెరాల్లో సమాచారం సేకరించి చోరీకి పాల్పడింది మహిళ అని గుర్తించారు. ఆమె అనకాపల్లి జిల్లాకు చెందిన పి.దుర్గగా గుర్తించి పట్టుకుని విచారించగా నేరం అంగీకరించిందని కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు. దుర్గ టెక్కలిలో బస్సు ఎక్కి పలాసలో రోహిణి దిగుతున్న సమయంలో ఆమె పర్సు చోరీ చేసిందని, నిందితురాలిపై గతంలో పోలీసు కేసులు ఉన్నాయని, జైలుకు కూడా వెళ్లి వచ్చిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయని, నిందితురాలిని పలాస కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ తెలిపారు.

పాముకాటుతో వృద్ధురాలి మృతి

నారాయణమ్మ (పాతచిత్రం)

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: సీతాపురం గ్రామానికి చెందిన మూల నారాయణమ్మ(75) పాముకాటుతో మంగళవారం మృతిచెందారు. పోలీసులు, గ్రామస్థుల సమాచారం మేరకు.. ఇంటివద్ద చెప్పులు తీసేందుకు చేయి పెట్టడంతో నాగుపాము కాటేసింది. ఈమెకు కంటి చూపు మందగించడంతో పాముకాటు వేసినట్లు గుర్తించలేకపోయింది. అస్వస్థతకు గురైన వృద్ధురాలిని టెక్కలి జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈమెకు ఓ కుమారుడు ఉన్నాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

EENADU Classifieds

JOBS

Male House Keeping Boy for House Food and Accomodation Available. Contact: 8897663366.

Looking for Sales & Marketing professional for food manufacturing company in Srikakulam town Bachelor Degree and Social Media knowledge required. Cont: 8555873648 for details drive sales growth, billed brand presence.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

571 లీటర్ల కలుపు మందు అమ్మకాల నిలిపివేత

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేటలోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. స్థానిక కొత్తబస్టాండ్‌లోని ఎరువుల దుకాణంలో నిల్వలు, విక్రయాల దస్త్రాలను పరిశీలించారు. ఈ దాడుల్లో అధికారులు విజయప్రసాద్, సంతోష్‌కుమార్, ఏడీ వెంకటరావు, వ్యవసాయాధికారి సూర్యకుమారి పాల్గొన్నారు. దస్త్రాలు సరిగా లేకపోవడంతో 4.4 లక్షల విలువైన 571 లీటర్ల కలుపు మందు అమ్మకాలు నిలిపేశారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	100	155	175

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ఎంపీడీవో సస్పెన్షన్

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తుకు చెందిన సుమారు రూ.6.34 లక్షలు పక్కదారి పట్టడంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. వారు సమర్పించిన నివేదిక ఆధారంగా అప్పటి ఇన్‌ఛార్జి ఎంపీడీవో బడే రాజేశ్వరరావును సస్పెండ్ చేస్తూ ఈనెల 9న ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా తొండంగి ఎంపీడీవోగా పనిచేస్తున్నారు. ఈ వ్యవహారంపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి.

మహిళా మార్ట్‌కు మంగళం..!

న్యూస్‌టుడే, నరసన్నపేట

నరసన్నపేటలో నిలిచిన వ్యాపారం

మహిళా సంఘాల సభ్యులు వ్యాపార రంగంలోనూ స్థిరపడటానికి ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్టులు నష్టాల్లో కూరుకుపోగా వాటి నుంచి గట్టెక్కడానికి ఆపసోపాలు పడుతున్నాయి. వైకాపా హయాంలో నియోజకవర్గానికో మార్టు తెరుస్తామని ప్రగల్భాలు పలికారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో మూడేళ్ల కిందట జిల్లాలో రెండు చోట్ల ప్రారంభించారు. నరసన్నపేటలోని మార్టులో లావాదేవీలు లేక వ్యాపారాలు స్తంభించిపోయాయి. శ్రీకాకుళంలో ప్రస్తుతానికి కొనసాగుతోంది.

మహిళా సంఘాల్లోని సభ్యులకు వ్యాపార భాగస్వామ్యం కల్పించాలని 2022లో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అదే ఏడాది డిసెంబరు 14న నరసన్నపేటలో మహిళా మార్టు తెరిచారు. ఆ మండలంలోని 1,990 మహిళా సంఘాల్లోని 2,243 మందిని సభ్యులుగా చేర్చి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మహిళా మార్టు ప్రారంభించారు. శ్రీకాకుళం మండలంలో 1,558 మహిళా సంఘాల పరిధిలో 18,861 మంది సభ్యులతో జిల్లా కేంద్రంలోని రైతు బజారు ఆవరణలో నిర్వహిస్తున్నారు. తక్కువ ధరకు నాణ్యమైన సరకులు అందించడం దీని ఉద్దేశం.

ఇదీ పరిస్థితి

మార్టు నిర్వహణకు అప్పట్లో ప్రతి సభ్యురాలి నుంచి రూ.100 వాటా ధనంగా, మరో రూ.10 సభ్యత్వ రుసుం కింద వసూలు చేశారు. నరసన్నపేట మహిళా మార్టు ఆధ్వర్యంలో రూ.24,67,740, శ్రీకాకుళంలో మార్టు ఏర్పాటుకు రూ.20,74,710 షేర్ ధనాన్ని వసూలు చేశారు. కొన్నాళ్ల పాటు బాగానే నడిచినా క్రమేపీ నష్టాల్లో చిక్కుకున్నాయి. గతేడాది అక్టోబరు నాటికి నరసన్నపేట మహిళా మార్టుకు రూ.17 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. మార్టుల నిర్వహణ గాడి తప్పడంతో పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన నాలుగు కమిటీలు దస్త్రాలకే పరిమితమయ్యాయి.

శిథిలావస్థలో భవనం

నరసన్నపేటలో మహిళా మార్టు భవనం పైకప్పు నుంచి వర్షపు నీరు కారుతుండటంతో సరకులు తడిచిపోతున్నాయి. సుమారు రూ.2 లక్షల విలువైన నిత్యావసరాలు మూలకు చేరాయి. మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, కొనుగోలుదారులు మార్టు వైపు కన్నెత్తి చూడకపోవడంతో మూత పడింది.

పూర్వ వైభవం తీసుకొస్తాం..

నరసన్నపేటలో మహిళా మార్టుకు పూర్వ వైభవం తీసుకొస్తాం. డీఆర్‌డీఏ పీడీ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం. శ్రీకాకుళంలో మార్టు బాగానే నడుస్తోంది.

– కొండలరావు, ఏసీ, నరసన్నపేట క్లస్టర్

కాలం చెల్లిన సరకులు తొలగించాం..

ఇటీవల కాలం చెల్లిన రూ.2 లక్షల విలువైన సరకులను మార్టు నుంచి తొలగించాం. భవనం పైకప్పునకు మరమ్మతులు చేయాలి. మార్టు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నాం.

–పుచ్చల కల్పన, ఎంఎంఎస్ అధ్యక్షురాలు

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

అడుగుకో గుంత..!

పలాస మండలం గరుడఖండి పంచాయతీ గోపాలపురం ప్రధాన వీధిలో రోడ్డంతా గుంతలతో అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వర్షం పడినా రాకపోకలకు అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి జానకిరామ్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

యువకులే ఆదర్శం

గ్రామానికి యువకులే ఆదర్శంగా నిలవాలని యూత్ అధ్యక్షుడు హంగరి బెహరా పేర్కొన్నారు. ఈదుపురంలో ప్రపంచ యువత దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు సంఘాలుగా ఏర్పడి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టినప్పుడే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. ఈ మేరకు యువకులతో కలిసి యువజన సంఘాలు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాల్సిందే

మాట్లాడుతున్న ఎంపీపీ నీలవేణి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మందస-వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో ఏర్పాటు చేయదలచిన కార్గో విమానాశ్రయం ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయకుమార్, మెట్టూరు సర్పంచి లింగాల సంధ్య డిమాండ్ చేశారు. కనీస సమాచారం లేకుండా బృందాలు నేల నమూనా పరీక్షలకు రావడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ఎలాంటి పనులు చేపట్టొద్దని తహసీల్దార్ సీతారామయ్యను కోరారు. వజ్రపుకొత్తూరు మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు అంశాలను చర్చించారు. గ్రామీణ ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు సక్రమంగా అందడం లేదని, అత్యధికులు మధుమేహం, రక్తపోటు కిడ్నీ వ్యాధులతో బాధ పడుతుండగా.. 104, 108 సేవలు, ప్రతి శుక్రవారం డ్రైడే వంటి కార్యక్రమాలు తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారంటూ సభ్యులు మండిపడ్డారు. మరో వారం రోజుల్లో వంశధార సాగునీరొచ్చే అవకాశముండటంతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పొలాలకు చేరేలా జేఈ రాజశేఖర్ తెలిపారు. ఉప ఎంపీపీ శ్రావణి, వీవో గణ, ఈవోపీఆర్డీ తిరుమలరావు, ఏవో ధనంజయ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నారీశక్తిపై అవగాహన

మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన నారీశక్తిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఎస్సై ఎం.ముకుందరావు అన్నారు. ఇచ్ఛాపురం పట్టణం తారకేశ్వరవీధి సమీపంలోని పాత జాతీయ రహదారిపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, వాటిని కొన్నా, విక్రయించినా నేరమేనని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే, యజమానిపై కూడా కేసు నమోదవుతుందని వివరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వైద్య సేవలు వరం
భోజనం గగనం..!
సామాజిక ఆసుపత్రుల్లో అందని పోషకాహారం

ఇంటి నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని తింటున్న రోగులు, సహాయకులు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం/గ్రామీణం

ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్య సేవలు బాగున్నా పోషకాహారం మాత్రం భారంగా మారింది. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు సీహెచ్‌సీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రాల్లోని వైద్యశాలలకు వచ్చే రోగులు, వారి బంధువులు భోజనానికి నానా పాట్లు పడుతున్నారు.

❖ జిల్లా వ్యాప్తంగా 13 సామాజిక ఆసుపత్రులు రోగులకు సేవలందిస్తున్నాయి. వైద్యంపై రోగులు సంతృప్తి చెందుతున్నా, పోషకాహారం అందక అవస్థలు పడుతున్నారు. వాస్తవానికి ఆసుపత్రుల్లో రోగులకు పోషకాహారం అందించేందుకు రోజుకు ఒకరికి రూ.80 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. ప్రభుత్వం కేటాయించిన సొమ్ము సరిపోదని గుత్తేదారులు ముందుకు రావడం లేదు. దీంతో కొన్ని చోట్ల ఉపసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల నుంచి బయటి నుంచి ఆహారం తెప్పించి అందిస్తున్నారు. ఇచ్ఛాపురం, హరిపురం, పలాస, కవిటి తదితర సీహెచ్‌సీల్లో రోగులు తమ ఇళ్ల లేదా బయట స్తరాల నుంచి ఆహారం తెచ్చుకుంటున్నారు.

రోగుల పరిస్థితి ఇది..

ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పురుషోత్తపురానికి చెందిన బందారు మీనాక్షి 14 రోజులుగా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా చికిత్స పొందుతున్నారు. వైద్యం బాగానే ఉందని, ఆమె కోలుకుంటోందని, కానీ రోజూ ఇంటి నుంచి భోజనం తీసుకురావాల్సి వస్తోందని రోగి బంధువులు వాపోయారు. బెల్లుపడకు చెందిన కందుల సత్యవతి, తెలుకుంచికి చెందిన పి.సావిత్రి కూడా ఇలాంటి అవస్థలు పడుతున్నారు. తాగు నీరు ఉందని, ఆహారం కూడా అందించాలని కోరుతున్నారు.

మెనూ ఇది..

సామాజిక ఆసుపత్రుల్లో మెనూ చూస్తే.. రోగులకు ఉదయం ఇడ్లీ, కిచిడీ, ఉప్మా తదితర ఆహార పదార్థాలతో పాటు ఒకటి, ఐదు రొట్టె ముక్కలు, టీ లేదా పాలు. మధ్యాహ్నం అన్నం, కూర, సాంబారు, ఉడకబెట్టిన కోడిగుడ్డు ఎనిమిది పుల్కాలు. రాత్రి అదే పుల్కాలు, కూర, ఉడకబెట్టిన కోడిగుడ్డు. ఇవన్నీ రూ.80లో అందించడం సాధ్యం కాదంటూ గుత్తేదారులెవరూ ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో సమీప పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీకి, అన్న క్యాంటీన్ నిర్వాహకులకు అప్పగిస్తే ఇబ్బందులు తప్పుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నాలుగేళ్లుగా ఇబ్బంది..

ఇచ్ఛాపురంతోపాటు పలు సీహెచ్‌సీల్లో పోషకాహార సరఫరా కోసం ఏజెన్సీలను నియమించాలని ప్రభుత్వం టెండర్లు పిలుస్తున్నా ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం. వారి సూచనల మేరకు ముందుకు సాగుతాం. రోగులు ఏ ఏ ఆహారం తీసుకోవాలో వారికి, వారి బంధువులకు అవగాహన కల్పిస్తున్నాం.
– డా.పాతిర్ల దేవేంద్రరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇచ్ఛాపురం

మేమున్నాం.. మీకు తోడుగా
(10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం : 9440437129
పలాస : 8008574279
కవిటి గ్రామీణం : 9063144707
పలాస గ్రామీణం: 7386408926
కంచిలి గ్రామీణం: 9063144708

?: ఇచ్ఛాపురం పుర పరిధి తారకేశ్వరవీధి దిగువ చిన్నవీధిలో ఇళ్ల వద్ద వర్షపునీరు నిలిచిపోతోంది. **- బి.పుణ్యవతి, ఇచ్ఛాపురం**
❖ నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపడతాం. **- పి.ఉపేంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం**
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: పలాస మండలం కైజోలలోని పెద్ద వీధిలో కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. **- స్థానికులు** ❖ త్వరలోనే కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరిస్తాం. **- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, తర్లాకోట** – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

చెత్త తొలగింపు

స్పందనకు వందనం

కంచిలి మండలం ఎంఎస్ పల్లిలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడి సమస్యపై ఈనెల 11న 'పారిశుద్ధ్యం అస్తవ్యస్తం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో వి.తిరుమలరావు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి గురుమూర్తి ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ వేశారు.
– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

పొంచి ఉన్న ప్రమాదం

బెనుగానిపేటలో ప్రజలకు ఉపయోగపడే బావి ప్రమాదకరంగా మారింది. చాలా కాలంగా బావి చుట్టూ పగుళ్లు ఏర్పడటంతో మహిళలు అక్కడికి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బావికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. విషయాన్ని ఈవోపీఆర్డీ కృష్ణ వద్ద ప్రస్తావించగా సర్పంచితో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

భవనం పూర్తయ్యేనా..!

చిన్న జల్లుపుట్టుగలో గత తెదేపా హయాంలో నిర్మించతలపెట్టిన అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చిన్నారులు అద్దె గదిలో ఇబ్బందులు పడుతున్నారు. సూపర్‌వైజర్ పల్లవిని వివరణ కోరగా అసంపూర్తి భవనాలపై ఉన్నతాధికారులకు తెలియజేశామని, నిధులు రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఇక్కడో కాలువ ఉంది..

బెల్లుపడ ప్రధాన రోడ్డు మలుపులో అమ్మవారి గుడి వద్ద గతంలో రహదారికి అటువైపు నుంచి ఇటువైపునకు కాలువ నిర్మించారు. దానిపై పలకలు వేసి, రోడ్డు వేశారు. రోడ్డు అంచుల్లో కాలువపై పలకలు అమర్చలేదు. అక్కడ కాలువ కనిపించనంతగా మొక్కలు పెరిగిపోవడంతో, వాహనదారులు అదుపుతప్పి గాయపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నరకం చూస్తున్నాం..

కవిటి మండలం సన్యాసిపుట్టుగలోని రోడ్డు వీధిలో కాలువ లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన, దోమలతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బంది మురుగును తొలగించాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అసంపూర్తి నిర్మాణాలు.. వంటకు తంటాలు!

మందస మండలం కుసుమాల ప్రాథమిక పాఠశాలకు చెందిన వంట గది ఇది. చివరి దశ పనులతో ఆపేశారు. కింద గచ్చు, గోడలకు రంగులు వేయాల్సి ఉంది. మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రస్తుతం పాఠశాలకు ఎదురుగా చెట్టు కింద వంట చేస్తున్నారు. వర్షం పడినప్పుడు బడి వరండాలో వండుతున్నారు. పరిశీలించి వంట గది పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు.
– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

బంగారు కుటుంబం సర్వే పూర్తి చేయాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పీ-4 బంగారం కుటుంబం సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో త్రినాథ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, స్వర్ణ పంచాయతీ సర్వే, ఇంటి పన్నులు, పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని, పంచాయతీలో కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవో కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో అబ్దుల్ ఖాన్ పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు హనుమంతు కృష్ణారావు మంగళవారం దాదాపు రూ.45 వేలు విలువైన రెండు ఇన్వర్టర్లను వితరణగా అందించారు. ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందుతుండటంతో ఉపాధ్యాయుల బృందం శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు హేమారావు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో పారిశుద్ధ్య పనులు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బెజ్జిపుట్టుగలో సర్పంచి నారాయణస్వామి ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. కాలువల్లోని మురుగు, రోడ్డుపై ఉన్న చెత్త నిల్వలను పొక్లెయిన్‌తో తొలగించి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రానికి తరలించారు. రోడ్డుకిరువైపులా ఉన్న పనికిరాని మొక్కలను తొలగించారు. కార్యదర్శి జి.చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పోటీల్లో ప్రథమ స్థానం

ఎస్‌పీడీ నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందుకుంటున్న ఉమాశంకర్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (ఏఐ బేస్డ్) పోటీల్లో ఇచ్ఛాపురం ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. విశాఖపట్నం జోనల్ స్థాయి విజ్ఞాన అంశాలపై అమెజాన్ సంస్థ నిర్వహించిన పోటీలకు గీతం విశ్వవిద్యాలయం వేదికైంది. ఇందులో ఇచ్ఛాపురం విద్యార్థులు పి.దీపక్ కుమార్ (10), జాహ్నవి (9), హేమలత (8వ తరగతి)లు ప్రథమ బహుమతి అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ డి.వైకుంఠరావు తెలిపారు. బెంగళూరులో జరగబోయే 'హ్యాక్ టు ఫ్యూచర్' పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థులకు ఐటీ ఒకేషనల్ శిక్షణ ఇచ్చిన ఉమాశంకర్ ఉత్తమ శిక్షకుడిగా సమగ్ర శిక్షా ఎస్‌పీడీ బి.శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులు, శిక్షకుడిని ప్రత్యేకంగా అభినందించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న అధికారులు

సోంపేట, న్యూస్‌టుడే: ఎరువుల అమ్మకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మంగళవారం తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఏడీఏ టి.భవానీశంకర్, ఏవో బి.నరసింహమూర్తి సోంపేటలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. లైసెన్స్‌దారులు తమ వద్దనున్న నిల్వలు స్టాకు బోర్డులో విధిగా ప్రదర్శించాలని సూచించారు. రైతుల వేలిముద్ర, సంతకం తీసుకొని సాగుకు అవసరమయ్యే ఎరువులు అందించాలని వ్యాపారులకు సూచించారు. మండలంలో రైతుసేవాకేంద్రాల వద్ద 140 టన్నుల డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలున్నాయని, ప్రైవేటు, సహకార సంఘాల వద్ద 50 టన్నుల యూరియా, 13 టన్నుల పొటాష్ అందుబాటులో ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎరువుల పరంగా ఎలాంటి కొరత లేదని ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. సుంకిడి, కొరం జబద్ర గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధి పథంలో నడిపిద్దాం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులకు పుష్‌కార్ట్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

పలాస, న్యూస్‌టుడే: పురపాలక సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులకు పుష్‌కార్డులు, మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు, డిజిలక్ష్మి పథకం నిర్వాహకులకు పరికరాలను మంగళవారం పంపిణీ చేశారు. గతప్రభుత్వం పురపాలక సంఘాలను పట్టించుకోకుండా వదిలేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కమిషనర్ ఎన్.రామారావు, టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, కౌన్సిలర్లు శ్రీకాంత్, సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు నాగరాజు, నవీన్, కృష్ణారావు, విఠల్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

సుపరిపాలన అందించేందుకు కృషి

పలాస, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో 22వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటం ఆనందంగా ఉందన్నారు. కౌన్సిలర్ జ్యోతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీల రక్షణకు చర్యలు తీసుకునే వరకు పోరాటం

సోంపేట, న్యూస్‌టుడే: జాతీయ హరిత న్యాయస్థానం ఆదేశాలు అమలు చేసి బీలను రక్షిత ప్రాంతంగా గుర్తించే వరకు పోరాటం ఆగదని పర్యావరణ పరిరక్షణ సంఘం, మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధులు స్పష్టం చేశారు. మంగళవారం డాక్టర్ వై.కృష్ణమూర్తి అధ్యక్షతన సోంపేటలో జరిగిన సమావేశంలో నాగు, సుందరరావు, దానయ్య, దీనబంధు, నారాయణరావు, వెంకన్న, శంకరరావు, కోదండరావు, గంగాధర్ తదితరులు మాట్లాడుతూ బీల అమరుల సంస్మరణ సభకు హాజరైన ప్రముఖులు ప్రభుత్వ విప్ అశోక్, ఆర్.నారాయణమూర్తి, జయరాజు, వి.ఎస్.కృష్ణ ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

వర్షం.. రైతుల్లో హర్షం... కంచిలి, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు ఆశగా ఆకాశంవైపు చూస్తున్నారు. మబ్బులతో ఊరించడం మినహా వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మంగళవారం ఓ మోస్తరుగా వర్షం కురవడంతో వారికి కొంతమేర ఊరట కలిగింది.

ఎంపీపీ పరామర్శ... కంచిలి గ్రామీణం: మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంగళవారం ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పరామర్శించారు. అంపురానికి చెందిన ఉప్పాడ చిరంజీవి(63), కాలనీకి చెందిన ఉమ్మడి రమణమ్మ(53) అనారోగ్యంతో మృతి చెందగా.. కొనకకు చెందిన రవీంద్ర దొన్నాయి (36) కిడ్నీ వ్యాధితో మరణించారు. ఎంపీపీ ఆయా గ్రామాల్లో పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

వజ్రపుకొత్తూరు మండలంలోని ఒంకులూరులో ఆదిబలిజ సంఘం పర్యవేక్షణలో మంగళవారం రహదారుల పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఉద్దానం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యురాలు రీతా ఈ మొక్కలను వితరణ చేశారు. మొక్కల సంరక్షణను అందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. సంఘం అధ్యక్షుడు ధనంజయ్, ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

గురువుకు పూర్వ విద్యార్థుల సన్మానం

వజ్రపుకొత్తూరు మండలంలోని గల్లీకి చెందిన మూల ఉపేంద్రరావు ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. గతంలో పల్లిసారధి ఉన్నత పాఠశాలలో పని చేసిన కాలంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న 1995-96 బ్యాచ్ విద్యార్థులు పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఉపేంద్రరావు దంపతులను ఘనంగా సన్మానించారు. పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు. దుష్యంత్, కుమార్‌వర్మ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

జీవనోపాధుల కల్పనకు రుణాలు వినియోగించాలి

సోంపేట, న్యూస్‌టుడే: గ్రామ సంఘాల సభ్యులు తీసుకుంటున్న రుణాలను జీవనోపాధుల కల్పనకు వినియోగించాలని ఏపీఎం ఎస్.ప్రసాదరావు సూచించారు. మంగళవారం గ్రామ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదాయాలు పెంచుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. మహిళలు పారిశ్రామికవేత్తగా తయారయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని, గ్రామ సంఘాల కార్యకలాపాలపై ప్రతి సభ్యురాలు అవగాహన పెంచుకోవాలని కోరారు. సంఘ సహాయకులు ధనలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

సొంత విత్తనాలతోనే మేలు

కంచిలి, కవిటి గ్రామీణం, సోంపేట, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సొంతంగా తయారు చేసుకొన్న విత్తనాలతోనే రైతులకు మేలు జరుగుతుందంటూ ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ శివానందం తెలియజేశారు. మంగళవారం బలియాపుట్టుగలో జీవవైవిధ్యానికి అనుగుణంగా సేంద్రియ వ్యవసాయంతో వాతావరణ పరిస్థితులను తట్టుకొనే స్వదేశీ విత్తనాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ❖ వరి నారుమడిలో సూక్ష్మధాతు నివారించినప్పుడే నారు వేగంగా ఎదుగుతుందని సోంపేట ఏడీఏ భవానీ శంకర్ అన్నారు. మంగళవారం మాణిక్యపురం, బల్లిపుట్టుగ గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వరి నారు మడులను పరిశీలించిన ఆయన సూక్ష్మధాతు నివారణకు ఫార్ములా 4- 5 గ్రాముల లీటు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఏవో పి.శ్రీదేవీ, ఏఈవో కల్యాణ్ పాల్గొన్నారు. ❖ సేంద్రియ ఎరువు వినియోగంలో బుషాభద్ర రైతులు ఆదర్శంగా నిలిచారని, గ్రామంలో 80 ఎకరాల వరి సాగు చేయనుండగా 60 ఎకరాల్లో పచ్చిరొట్ట సాగు చేస్తున్నారన్నారు. ❖ ఇచ్ఛాపురం మండలం మశాఖపురం, అరకభద్ర గ్రామాల్లో ఏవో అజయ్ కుమార్ పొలం పిలుస్తోంది నిర్వహించారు.

నాటుసారాతో ముగ్గురి అరెస్టు

కంచిలి, సోంపేట, న్యూస్‌టుడే: కంచిలి, మందస మండలాల పరిధిలో సోంపేట ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది మంగళవారం నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జీవీ రమణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కంచిలి మండలం భువనపురంలో సుమిత్ర నాయిక్ వద్ద నుంచి 10 లీటర్ల సారా, జెన్నాఘాయిలో నల్ల హరిబంధు నుంచి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మందస మండలం పిడిమందస పరిధిలో కడ్డాల రాజారావు నుంచి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముగ్గురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు. అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలపై 94409 02358 వివరాలు తెలియజేయాలని సీఐ కోరారు. సోంపేట, పలాస ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ మధుకుమార్, సిబ్బంది మార్కారావు, అరుణ్, ఉమాపతి పాల్గొన్నారు.

రైతన్నా.. పొలం పిలుస్తోంది..

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వ్యవసాయంలో అన్నదాతకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపుతూ సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఖరీఫ్‌లో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విత్తనం నుంచి పంట చేతికందే వరకు ప్రతి దశలో రైతులకు వ్యవసాయ శాఖాధికారులు సలహాలు, సూచనలు ఇస్తారు. ప్రకృతి సేద్యం, రసాయన ఎరువుల వాడకంలో జాగ్రత్తలు, విత్తనాల ఎంపిక, బయో ఎరువులు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.

ప్రతి మంగళ, బుధవారాల్లో..

కూటమి ప్రభుత్వం ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు ఆయా రోజుల్లో రెండు గ్రామాలను సందర్శిస్తున్నారు. ఏవో, ఉద్యానశాఖాధికారి, ప్రకృతి వ్యవసాయ ఉద్యోగి, పశుసంవర్ధక శాఖాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందులో భాగస్వాములవుతారు. రైతులు అవగాహన సదస్సులకు హాజరైతే వ్యవసాయశాఖ అధికారులు చైతన్యం కలిగిస్తారు. పొలాలు పరిశీలించి చీడపీడల నివారణ, పోషకాల లోపాలు, సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.

పాతటెక్కలిలో రైతులకు క్షేత్రస్థాయిలో సూచనలిస్తున్న అధికారులు

అధిక దిగుబడులు సాధించాలి

పొలం పిలుస్తోంది శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలి. అధికారులిచ్చే సూచనలు, సలహాలు పాటిస్తే ఖర్చులు తగ్గించుకోవచ్చు. ఎరువులు, మందులు తగు మోతాదులో వాడాలి. ఎక్కువ మొత్తంలో వాడితే పంటకు నష్టం జరుగుతుంది. – బమ్మిడి ధనంజయరావు, కె.పోలారావు, వ్యవసాయాధికారులు, వజ్రపుకొత్తూరు, పలాస

ప్రకృతి సాగు ప్రోత్సహిస్తే ఫలితం

వ్యవసాయ సాగులో రైతులు ఎక్కువగా రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రకృతి సాగు ప్రోత్సహించే సీఎన్ఎఫ్ సిబ్బందితో రైతులకు జీవామృతం, బీజామృతం తదితర కాషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్నారు. పొలం గట్లు, ఉద్దానం జీడి తోటల్లో కూరగాయల సాగు పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు.

రెండు నియోజకవర్గాల పరిధిలో వివరాలిలా..

నియోజకవర్గం	రైతులు	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
పలాస	27,377	14,282
ఇచ్ఛాపురం	25,779	12,669

బీఎల్‌వోలకు ధ్రువపత్రాలు

పలాస, న్యూస్‌టుడే: పలాస రెవెన్యూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న బీఎల్‌వోలకు పలాస ఆర్డీవో జి.వెంకటేశ్ ధ్రువపత్రాలు అందజేశారు. వారం రోజులపాటు నిర్వహించిన శిక్షణ మంగళవారంతో పూర్తికావడం, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 284 మందికి ధ్రువపత్రాలిచ్చారు. తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, ఎన్నికల డీటీ గురుప్రసాద్, పలాస డీటీ గిరి పాల్గొన్నారు.

పాఠశాల భద్రత మరియు ఆరోగ్యదినోత్సవ శుభాకాంక్షలు
★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
★ విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను
★ మధ్యాహ్న భోజన సమయంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరం
శుభాకాంక్షలతో...
గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల
ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది
నువ్వాగడ, కంచిలి మండలం

(c) eenadu

టెక్కలి
•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

సంతబొమ్మాళి: లక్ష్మీపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

ఎల్ఎన్‌పేట, హిరమండలం, నందిగాం, సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: రసాయన ఎరువులు వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. మంగళవారం టెక్కలి, పాతట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

ఎల్ఎన్‌పేట మండలంలో శ్యామలాపురానికి చెందిన ఇప్పిలి జగదీష్(49) పాముకాటుతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన కుమారుడు రెండేళ్ల కిందట విశాఖపట్నంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో లండన్‌లో ఉన్న కుమార్తె లావణ్య సోమవారం రాత్రి గ్రామానికి చేరుకుని మంగళవారం దహన సంస్కారాలు చేపట్టారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

మహిళకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

పోలాకి, సారవకోట, పోలాకి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం మబుగాంలో సారవకోట మండలానికి చెందిన గొట్టి ఈశ్వరమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.60,713 చెక్కు అందజేశారు. * పేటలో గంజాయి ముఠా ఆగడాలను అరికట్టాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం మబగాంలో విలేకరులతో మాట్లాడారు. పోలీసులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

ఉత్తమ సేవలకు సత్కారం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: గంగాదేవిపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భవానీని యూటీఎఫ్ ప్రతినిధులు మంగళవారం సన్మానించారు. విద్యార్థులకు [illegible] లో 20 మందిని చేర్పించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వైకుంఠరావు, చిన్నబాబు, పాపారావు, కుమారస్వామి, ధర్మారావు, నరేష్ పాల్గొన్నారు.

సంక్షోభం నుంచి సంక్షేమం వైపు అడుగులు

కూటమి ప్రభుత్వం చొరవతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం వైపు అడుగులు వేస్తోందని ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ.. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. – న్యూస్‌టుడే బృందం

పల్లె గ్రామంలో కరపత్రాలు అందిస్తున్న [illegible] ఎమ్మెల్యే గోవిందరావు

వ్యాధుల కాలం.. అప్రమత్తత అవసరం

– న్యూస్‌టుడే, కొత్తూరు

వర్షాకాలం ప్రారంభమైంది. తాగునీటి వనరుల్లో కొత్త నీరు చేరింది. గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం, దోమల బెడద, కలుషిత నీరు వంటి వాటితో వ్యాధులు ప్రబలుతున్నాయి. ఉద్యోగులు అప్రమత్తంగా వ్యవహరిస్తే వీటిని సమర్థంగా ఎదుర్కోవచ్చని, ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రజలు సైతం జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరుతున్నారు.

కొత్తూరు: వెంకటాపురం కాలనీలో రహదారిపై ప్రవహిస్తున్న మురుగు

ఇదీ పరిస్థితి..

★ కొత్తూరు మండల కేంద్రంలో సామాజిక ఆసుపత్రితో పాటు మెట్టూరు, కురిగాం గ్రామాల్లో పీహెచ్‌సీలున్నాయి. గొట్టిపల్లి, అడ్డంగి, కారిగూడ, కాకరగూడ, అల్తి వంటి గిరిజన పంచాయతీల ప్రజలకు ఆర్ఎంపీలే దిక్కు. కొత్తూరు, మెట్టూరు, నివగాం, సోమరాజపురం, పారాపురం, కారకగూడ, పొన్నుటూరు, కర్లెమ్మ, కురిగాం, బలద గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని స్థానికులు కోరుతున్నారు. ★ హిరమండలం పరిధిలో హిరమండలం, చొర్లంగి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. హిరమండలం, సుభలయ, గులుమూరు, కొండరాగోలు, పిండ్రువాడ, భగీరథపురం, ధనుపురం గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని ఆయా ప్రాంతాల వారు వాపోతున్నారు. ★ ఎల్ఎన్‌పేట పరిధిలో ఎల్ఎన్‌పేట, తురకపేట గ్రామాల్లో పీహెచ్‌సీలున్నాయి. ఎల్ఎన్‌పేట, చొర్లంగి, రావిచెంది, పెద్దకొజ్జిరియా, చిన్నకొజ్జిరియా గ్రామాల్లో కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో మురుగు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. ★ పాతపట్నం మండలంలో సామాజిక ఆసుపత్రితో పాటు, బైదలాపురం, గంగువాడలో పీహెచ్‌సీల ద్వారా సిబ్బంది సేవలందిస్తున్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీ, సీతారాంపల్లి, కొరసవాడ, కాగువాడ, గంగుపేట, బడ్డుమర్రి, పురిటి, తిడ్డిమి పంచాయతీల్లో అపరిశుభ్రత నెలకొంది. మెళియాపుట్టి మండలంలో మెళియాపుట్టి, దాసర, కరజాడ గ్రామాల్లో పీహెచ్‌సీలున్నాయి.

గ్రామాల్లో పెరుగుతున్న బాధితులు

పాతపట్నం నియోజకవర్గం వివరాలు

మండలం	గ్రామాలు	వైద్యశాలలు	నెలవారీ ఓపీ (సగటున)
కొత్తూరు	138	3	3,600
హిరమండలం	86	2	1,500
ఎల్ఎన్‌పేట	63	2	1,400
పాతపట్నం	118	4	4,000
మెళియాపుట్టి	164	3	3,000

అందుబాటులో ఉండాలి

వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు. అన్ని విధాలా వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకుంటాం. – మేరీ కేథరిన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, టెక్కలి

కొత్తూరు సామాజిక ఆసుపత్రిలో రోగులు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, ఫొటోలు వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: శ్రీముఖలింగంలోని రక్షిత మంచినీటి ట్యాంకు కింద నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. పైపులైన్లలోకి కలుషిత నీరు చేరి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. – నాయుడుగారి రాజశేఖర్, స్థానికుడు

★ రక్షిత మంచినీటి పథకం ట్యాంకు శిథిలావస్థకు చేరింది. నేరుగా గ్రామానికి నీరు సరఫరా చేస్తున్నాం. ఎటువంటి సమస్య లేదు. – కె.చంద్రమౌళి, జేఈఈ, గ్రామీణ తాగునీటి విభాగం – న్యూస్‌టుడే, జలుమూరు

?: నందిగాం మండలం కర్లపూడి పంచాయతీ మాలపేట గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం పైపులైను మరమ్మతులకు గురయ్యాయి. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. సంబంధిత అధికారులు స్పందించాలి. – బెలమర గవరయ్య, స్థానికుడు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. పైపులైను బాగుచేయించి, సరఫరా పునరుద్ధరిస్తాం. – ఐయుక్కన్న, పంచాయతీ కార్యదర్శి, కర్లపూడి – న్యూస్‌టుడే, నందిగాం

దారుణం మురుగు.. వేసేదెలా అడుగు

జలుమూరు మండలం మాకివలస (పి) గ్రామంలో పాఠశాల ముందు రహదారి పైన మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువ ఆక్రమణలకు గురవడంతో ఈ పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. వర్షం పడితే ఇబ్బందులు తీవ్రమవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. సమస్యను ఈవోపీఆర్డీ ఉమామహేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

ఆది నుంచి అలంకారప్రాయమే..!

సారవకోట మండలం మాకివలస పాఠశాలలో అదనపు తరగతి గది ఆది నుంచి అలంకారప్రాయంగానే ఉంది. పదేళ్ల కిందట ఎస్ఎస్ఏ నిధులతో దీన్ని నిర్మించారు. చుట్టూ పొలాలు ఉండటంతో దారి లేక నాటి నుంచి ఉపయోగానికి దూరమైంది. ఇక్కడ 21 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు, 2 తరగతి గదులున్నాయి. ఒక గది శిథిలావస్థకు చేరింది. త్వరలోనే అదనపు తరగతి గదిని వినియోగంలోకి తీసుకొస్తామని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

తరచూ ఇదే తంతు..!

జలుమూరు మండలం తిలారు రైల్వే నిలయం వద్ద చిన్నపాటి వర్షం పడినా నీరు నిలిచిపోతోంది. దీంతో స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని రైల్వే నిలయం అధికారి వద్ద ప్రస్తావించగా.. రాకపోకలకు ఇబ్బంది లేకుండా మట్టి వేస్తున్నట్లు తెలిపారు. వర్షం నీరు ట్రాక్ వైపు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం మురుగు కాలువలు నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. – న్యూస్‌టుడే, జలుమూరు

చోదకా.. ముక్కు మూసుకో

నందిగాం మండలం పెద్దతామరాపల్లి ప్రాథమిక విద్యాలయానికి ఎదురుగా, జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నినెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా.. పట్టించుకునే వారే లేకుండా పోయారని వాపోతున్నారు. తక్షణమే చెత్త తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తామని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

ప్రాణాలు పోతే చూద్దాంలే..!

ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాలను కలిపే ప్రధాన మార్గంలో మెళియాపుట్టి వద్ద కల్వర్టు కుంగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఓ ఆటో అందులో పడి ఇరుక్కుపోయింది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు గుర్తించేలా స్థానికులు సూచికగా ఇలా ఓ మొక్కను ఏర్పాటు చేశారు. కల్వర్టును బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ ఏఈ యోగేశ్వరరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ర్యాలీలో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

పీఎం జన్ ఆరోగ్య యోజనపై అవగాహన

టెక్కలి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జన్ ఆరోగ్యయోజన పథకంపై టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఎన్‌సీసీ విద్యార్థులతో ముందుగా సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, కెప్టెన్ రవికుమార్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

టెక్కలి: టెక్కలిలోని ఎరువుల దుకాణాల్లో అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పాతబస్టాండు సమీపంలోని ఓ దుకాణంలో దస్త్రాల నిర్వహణ సరిగా లేకపోవడంతో రూ.లక్ష విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. సంతోష్‌కుమార్, విజయప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనమవుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ అన్నారు. కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు.

విద్య విలువ పెంచుతుంది

ఇంద్రజను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మెళియాపుట్టి, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఉన్నత స్థాయిలో గుర్తింపు పొందాలంటే విద్యే మూలమని ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి అన్నారు. మంగళవారం మెళియాపుట్టి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ట్రిపుల్ ఐటీ సాధించిన రాజాన ఇంద్రజను సత్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు రాజమోహన్, సర్పంచి గణేష్ ప్రధాన్ పాల్గొన్నారు. ★ ఎల్ఎన్‌పేట మండలంలో కొమ్మువలజ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శిమ్మ జాహ్నవి ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఎంఈవో చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి బాలికను అభినందించారు.

భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా కురుడు పంచాయతీ కాలనీలో మంగళవారం పల్లకీసేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోటబొమ్మాళి సేవా మండలి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో కొత్తపేట, కోటబొమ్మాళికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు

మధ్యవర్తిత్వంతో మేలు

కక్షిదారులకు మధ్యవర్తిత్వంతో మేలు జరుగుతుందని, న్యాయస్థానాల్లో అపరిష్కృతంగా ఉన్న కేసుల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మంగళవారం పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే బృందం



కొత్తూరులో న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న జడ్జి రాణి, సిబ్బంది

నరసన్నపేటలో న్యాయమూర్తి వాణి ఆధ్వర్యంలో..

టెక్కలిలో ర్యాలీలో పాల్గొన్న జడ్జి నిర్మల, బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజా సంక్షేమం గాలికొదిలేశారు

ముకుందాపురంలో వైకాపా శ్రేణుల కరపత్రాల ప్రదర్శన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు మించిన వారు లేరని వైకాపా నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం ముకుందాపురం గిరిజన గ్రామంలో చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ఏడాదిగా ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందంటూ ఎద్దేవా చేశారు. ఎంపీపీ రాణా ఈశ్వరి పాల్గొన్నారు.

పెట్రోల్ కల్తీపై ఆందోళన

నరసన్నపేట, న్యూస్‌టుడే: కోవెలవీధి సమీపంలోని ఓ పెట్రోల్ బంకు వద్ద వాహన చోదకులు మంగళవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. జిల్లేడు మాకివలస గ్రామానికి చెందిన కొందరు పెట్రోల్ కొట్టించగా, నీరు రావడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వాహనాలు మరమ్మతులకు గురయ్యాయని వందల సంఖ్యలో జనం ఆందోళనకు దిగారు. రెండు గంటల పాటు వివాదం కొనసాగింది.

బంకు వద్ద ఆందోళన చేస్తున్న వాహన చోదకులు

పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

నరసన్నపేట, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులకు యూనివర్సల్ ఫ్యామిలీ సంస్థ సైకిళ్లు అందజేసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు వీటిని పంపిణీ చేశారు.

గరిమెళ్లకు నివాళి

పోలాకి, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరయోధుడు ప్రజాకవి గరిమెళ్ల సత్యనారాయణ జయంతిని ప్రియాగ్రహారం ప్రగతి సాహిత్య సమాఖ్య నిలయం వద్ద మంగళవారం నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షుడు ఇలపండ గణపతి గరిమెళ్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పారిశుద్ధ్య నిర్వహణ అందరి బాధ్యత

హిరమండలం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణ అందరి బాధ్యతని ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు అన్నారు. మంగళవారం హిరమండలం, లోకొండ, మన్మానుగూడ గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావుతో కలిసి పర్యటించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి డీఎన్ ఆచారి పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: కోవిలాం గ్రామంలో చెత్తశుద్ధి కేంద్రంలో మంగళవారం జూదమాడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సరుబుజ్జిలి ఎస్ఐ బి.హైమావతి తెలిపారు. వారి నుంచి రూ.9,430 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ముగ్గురిపై కేసు నమోదు

ఎల్.ఎన్.పేట, న్యూస్‌టుడే: తురకపేట కూడలిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు చేసినట్లు సరుబుజ్జిలి ఎస్ఐ బి.హైమావతి తెలిపారు. తనిఖీల్లో ఈ మూడు దుకాణాల్లో అక్రమ మద్యం ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు.

ప్రశాంతంగా ఏపీపీఎస్సీ పరీక్షలు

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో అధ్యాపకుల పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న రాత పరీక్షకు 53 మంది గైర్హాజరయ్యారు. స్థానిక కోర్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రాన్ని డీఆర్వో వెంకటేశ్వరరావు పరిశీలించారు.

పీఆర్సీ అమలుపై నిర్ణయం తీసుకోవాలి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: పీఆర్సీ అమలుపై కమీషన్ నిర్ణయం తీసుకోవాలని ఏపీఎస్టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావు పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం గెద్దలపాడులో మంగళవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు.

బాధ్యతల స్వీకరణ

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిగా అనురాధ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు సెక్టారు పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

అచ్చెన్న దృష్టికి మండల సమస్యలు

మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు తీసుకెళ్లినట్లు జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు తెలిపారు. మంగళవారం అమరావతిలో మంత్రిని కలిసినట్లు చెప్పారు. మంత్రి సానుకూలంగా స్పందించి దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బి.సురేష్, వై.భాస్కరరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

నిలకడగా విద్యార్థుల ఆరోగ్యం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గంగువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివ అన్నారు. సోమవారం పలువురు విద్యార్థులకు జ్వరాలు వచ్చిన నేపథ్యంలో మంగళవారం పరీక్షలు నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

గుక్కెడు నీరు గగనమే..!

– న్యూస్‌టుడే, హిరమండలం, పాతపట్నం, ఎల్ఎన్‌పేట

మండల కేంద్రాల్లోనూ దాహం కేకలు

పాతపట్నం నియోజకవర్గంలో మారుమూల గ్రామాలతో పాటు మండల కేంద్రాల్లోనూ దాహం కేకలు వినిపిస్తున్నాయి. జల్‌జీవన్ మిషన్ పనులు మధ్యలో నిలిచిపోవడంతో పూర్తిస్థాయిలో ప్రజలకు తాగునీరు అందడం లేదు. తరచూ ఏదో ఒక వీధిలో నీటి కోసం పాట్లు తప్పడం లేదు. పాలకులు స్పందించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

అదే తీరు.. అవే అవస్థలు

★ హిరమండలం మేజరు పంచాయతీలోని చిన్నకోరాడలో లక్షలు వెచ్చించి జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా పైపులు అమర్చారు. వాటి నుంచి నీరు రావడం లేదు. గ్రామస్థుల ఆందోళనతో రూ.10 లక్షల వ్యయంతో బోరుబావి తవ్వించారు. అయినా ఆ నీరు ఉప్పుగా ఉండటంతో తాగడానికి ఉపయోగ పడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాతహిరమండలం, సుభలయలో కుళాయిల ద్వారా అరకొరగా నీరు వస్తోంది.

చిన్నకోరాడలో అరకొరగా వస్తున్న నీటికోసం మహిళలు పాట్లు

గొట్టా బ్యారేజీ కూడలిలో తాగునీటి పైప్‌లైన్లు వేయలేదు. ★ పాతపట్నం పరిధిలో సత్యసాయినగర్‌కు నీరు సరఫరా కావడం లేదు. బాలాజీ నగర్‌లో ఒకవైపు మాత్రమే వస్తోంది. గాంధీనగర్, దుర్గమ్మగుడి కాలనీ, ఎర్రచెరువు, ఆర్టీసీ బస్టాండు, శివశంకర్ కాలనీలో బిందెడు నీరు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ ఎల్ఎన్‌పేట మండలం చొర్లంగి, గోలుకుప్ప, బిడ్డికిపేట, కోతిగార్లపాడు, మెళియాపుట్టి మండలంలో పెద్దకేదారితో పాటు పలు గిరిజన గ్రామాల్లోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కొత్తూరు మండలం కేంద్రంలో తాగునీటి సమస్య నెలకొనడంతో ట్యాంకరు ద్వారా సరఫరా చేస్తున్నా అన్ని వీధులకు అందడం లేదు.

హిరమండలంలో దూర ప్రాంతం నుంచి నీరు తెచ్చుకుంటున్న మహిళ

రూ.256 కోట్లు మంజూరు

పాతపట్నం నియోజకవర్గంలో ఉద్దానం- 2 ప్రాజెక్టు పనులకు ప్రభుత్వం రూ.256 కోట్లు మంజూరు చేసింది. వీటికి ఇటీవల శంకుస్థాపన జరిగింది. ఇవి పూర్తయితే అన్ని గ్రామాలకు నీరు సరఫరా అవుతుంది. – వెంకటప్పలనాయుడు, డీఈఈ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పాతపట్నం

మానవ జీవనంలో పాడిది కీలక పాత్ర

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ మానవాళి జీవనంలో కీలక పాత్ర పోషిస్తుందని టెక్కలి పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ నర్సింహమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పశుసంవర్ధక కేంద్రాన్ని సందర్శించి వార్షిక తనిఖీలు చేపట్టారు. వైద్యుడు అనీల్ పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. బూతాలగూడలో సీఐటీయూ తొలితరం నాయకులు వీజీకే మూర్తి జయంతిని మంగళవారం నిర్వహించారు. నాయకులు కృష్ణమూర్తి, మోహనరావు, సిర్ల ప్రసాదరావు, అప్పన్న పాల్గొన్నారు.

పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకటశ్రీనివాసరావు తెలిపారు. పాతజాతీయ రహదారిపై డివైడర్ మధ్యలోని పనికిరాని మొక్కలు, చెత్త తొలగింపు పనులు మంగళవారం చేపట్టారు. చెత్త డబ్బాలు ఏర్పాటు చేయిస్తామని, 40 చెత్త తరలింపు రిక్షాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయండి

ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో 77 రద్దు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలో మంగళవారం ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

తెరపై ఈనాడు

● కిన్నెర: ఓ భామ... అయ్యో రామ..! ● కీర్తన: జురాసిక్ వరల్డ్ రీబర్త్ ● కీర్తిక: 3బీహెచ్‌కే ● మారుతి: డీ 100 ● సూర్యమహల్: కన్నప్ప ● ఎస్వీసీ (రామలక్ష్మణ): కుబేర ● సన్ మాక్స్: తమ్ముడు ● సరస్వతి: సూపర్ మ్యాన్ –న్యూస్‌టుడే, పాతబస్టాండ్.

పనికిరాని మొక్కల తొలగింపు

స్పందనకు వందనం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పురపాలికలోని మురుగునీటి కాలువలు మట్టూ మొక్కలు పెరగడంతో విషసర్పాలు వస్తున్నాయని ఈనాడు 'ఇక్కడ ఒక కాలువ ఉండాలి' శీర్షికన కథనం ప్రచురించింది. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి మొక్కలు తొలగించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదమా.. ఈ జాగ్రత్తలు తీసుకోండి

మాక్‌డ్రిల్‌లో ఓ సన్నివేశం

రణస్థలం, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రా ఆర్గానిక్స్ జనరల్ మేనేజర్ ఎం.కృష్ణయ్య అన్నారు. మంగళవారం పరిశ్రమలో ప్రమాదాల నివారణపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. అత్యవసర సమయాల్లో రక్షించుకోవడంతో పాటు, ప్రమాద నివారణపై రెస్క్యూ టెక్నిక్‌లపై పలు సూచనలు చేశారు. పరిశ్రమలో అమ్మోనియా ట్యాంకర్‌ను దించడంతోపాటు సాల్వెంట్ యార్డ్‌లో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్‌టీం మంచి ప్రదర్శన చేసింది.

మట్టి తరలింపు అడ్డగింత

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం జాతీయ రహదారి బెజ్జిపురం సమీపంలోని గొర్లెవాని చెరువు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించిన వైనంపై ఈనాడులో ఈ నెల 15న 'అడ్డగోలుగా తవ్వకాలు.. అడ్డు చెప్పని అధికారులు..!' శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మంగళవారం పరిశీలించారు. చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు ఆదేశించినట్లు ఇన్‌ఛార్జి తహసీల్దారు డి.శ్రీనువాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రత్నకుమార్ తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

స్థలాన్ని పరిశీలిస్తున్న వీఆర్వో రాజు, సర్వేయరు జగదీష్

అమ్మో.. ఆ రోడ్లు..!

గోతులు, బురదతో అధ్వానం

న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

39 గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట రహదారి

ఆమదాలవలస నియోజకవర్గంలోని పల్లెల్లో దారులు అధ్వానానికి అద్దంలా మారాయి. గోతులు, శిథిలమై, రాళ్లు తేలి ఎక్కడికక్కడ సమస్యాత్మకంగా ఉండటంతో ప్రజలకు బాధలు తప్పడం లేదు. ఆటోలు, ద్విచక్రవాహనాల్లో రాకపోకలు చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో రహదారులు బురదగా మారి, నీరు చేరి అవస్థలు రెండింతలయ్యాయి. గ్రామాలు ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాల్లో ప్రధానంగా

దూసిపేట రోడ్డు బురదమయం

నిధులు మంజూరైన వెంటనే పనులు

నాలుగు మండలాల్లోని అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి, నూతన రోడ్లు నిర్మిస్తాం. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ సమస్యలపై ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యాత్మకంగా ఉన్న రహదారులను గుర్తించి నివేదిక అందించడంతో ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

–గణపతిరావు(డీఈ), ఆర్‌అండ్‌బీ, ఆమదాలవలస

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్ చేసి వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో శునకాలు దాడి చేస్తున్నాయి. - శ్రీను, సానికుడు ● చర్యలు తీసుకుంటాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస ?పట్టణంలోని పలు వీధుల్లోని రోడ్లపై గోతులు ఏర్పడి అధ్వానంగా మారాయి. - రవి, సానికుడు ● రహదారులు నిర్మిస్తాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస ? రాత్రి సమయంలో ఆకతాయిలు రహదారులపైకి వచ్చి కేకలు వేస్తున్నారు. - రాము, సానికుడు ● తగు చర్యలు తీసుకుంటాం. - బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

'మధ్యవర్తిత్వం'తో కేసులు పరిష్కారం

న్యాయమూర్తి జ్యోత్స్న, న్యాయవాదుల ప్రదర్శన

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సివిల్ జడ్జి జ్యోత్స్న అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో అవగాహన కల్పించారు. జులై 1 నుంచి సెప్టెంబరు 30 వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ఇరువర్గాల వారితో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.

తీగలు తొలగించరూ.. !

పట్టణంలోని వన్‌వే జంక్షన్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ప్రధాన రహదారిలో విద్యుత్తు తీగలకు తీగ మొక్కలు అల్లుకోవడంతో ప్రమాదకరంగా కనిపిస్తుంది. ఇలాగే ఉంటే విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు తెలిపారు. విద్యుత్తు శాఖ ఏఈ రామారావును అడగగా తొలగిస్తామన్నారు. -న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

రోడ్డు నిర్మించండి

పొందూరు మండలం పెదబొడ్డేపల్లి గ్రామ పంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో మట్టి రోడ్డు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో నరకం చూస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయమై సర్పంచి బొడ్డేపల్లి వెంకటరమణను సంప్రదించగా ప్రతిపాదనలు పంపించామని, వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు. -న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

చెత్తతో దుర్వాసన

ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో రహదారి పక్కనే చెత్త పోగులను ఉంచడంతో పేరుకు పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే చెత్త కుళ్లి దుర్వాసన వేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు. చెత్తను తొలగించి విధిగా చర్యలు చేడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు. -న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఎప్పుడు ఏమవుతుందో...!

సరుబుజ్జిలి మండలంలోని అలికాం-బత్తిలి రహదారిలో చిన్నవెంకటాపురం కూడలి వద్ద కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు, వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. బ్రిటీషుల కాలంలో నిర్మించిన కల్వర్టుకి ఇరువైపులా రక్షణ గోడలు విరిగిపోయింది. అంతర్‌రాష్ట్ర రహదారి కావడంతో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ఆర్‌అండ్‌బీ ఏఈ ఆంజనేయనాయక్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

శునకాలు.. బెంబేలు

పొందూరులో శునకాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. చిన్నారులు, పాదచారులు, వాహనదారులు ఎవరినీ వదలడం లేదు. వెంటపడి భయపెడుతున్నాయని ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుని నియంత్రించాలని కోరుతున్నారు. ఎంపీడీవో మన్మథరావు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

నిజాయతీకి నిలువుటద్దం తిలక్

నీతి, నిజాయతీలకు నిలువుటద్దం స్వాతంత్య్ర సమరయోధుడు, విజయనగరం మాజీ ఎంపీ కేవీఎస్ తిలక్ అని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీకాకుళం నగరం శాంతినగర్ కాలనీలోని గాంధీ మందిరం, స్వాతంత్య్ర సమరయోధుల స్మృతి వనంలో మంగళవారం తిలక్ జయంత్యుత్సవం నిర్వహించారు. డా.నిక్కు అప్పన్న, డా.చింతాడ కృష్ణమోహన్, నటుకుల మోహన్, ఎంవీఎస్ శర్మ, వీధి వ్యాపారికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఇళ్ల పట్టాల పంపిణీ

శ్రీకాకుళం గ్రామీణ మండలం కుందువానిపేటలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరై బాధితులకు 96 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఆర్డీవో సాయి ప్రత్యూష అధికారులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

అబద్ధపు హామీలతో అధికారంలోకి

జి.సిగడాం, న్యూస్‌టుడే: మోసపూరిత హామీలతో కూటమి ప్రభుత్వం గద్దె ఎక్కిందని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జి.సిగడాం మండలం వాండ్రంగి గ్రామంలో మంగళవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంటర్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇప్పటికీ పూర్తి అమలు జరగలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మీసాల వెంకటరమణ, పార్టీ మండల అధ్యక్షుడు దోల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా తమ్మినేని రవి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ పదవీ విరమణ చేయడంతో ప్రభుత్వం నూతన మున్సిపల్ కమిషనర్‌గా తమ్మినేని రవిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మంగళవారం ఉదయం ఇన్‌ఛార్జి కమిషనర్ జాన్సన్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తే చర్యలు

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలో ఎక్కడైనా అనధికారిక మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై ఎం.ప్రవల్లిక అన్నారు. సింగన్నపాలెంలో మంగళవారం ఉదయం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేని 10 ద్విచక్రవాహనాలు గుర్తించామన్నారు.

మోదీ పాలనలో అభివృద్ధి

పొందూరు, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ పాలనలో అభివృద్ధి పరుగెడుతోందని భాజపా మండల నాయకులు జి.కరుణాకరరావు, పి.శ్రీనివాసరావు, వెంకటరమణ, సింహాచలం అన్నారు. పొందూరు మండలం లోలుగు గ్రామంలో మంగళవారం జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా. డి.వి.జి.శంకరరావు

నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలి

ఎచ్చెర్ల, పాతబస్టాండ్, శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్‌విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల్లో సీట్లు భర్తీ, ఉద్యోగ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా. డి.వి.జి.శంకరరావు అన్నారు. ఎచ్చెర్లలోని బీఆర్ఏయూను మంగళవారం సాయంత్రం ఆయన సందర్శించారు. వర్సిటీలో ఉద్యోగ నియామకాలు ఎస్టీ రిజర్వేషన్ ఏ విధంగా అమలు జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో జరిగే నియామకాల్లో రోస్టర్ పాయింట్స్ కచ్చితంగా పాటించాలన్నారు. అవసరమైతే ఎస్టీ కేటగిరీ ఖాళీల భర్తీకి ప్రత్యేక ప్రకటన జారీచేయాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని, రెక్టార్ బిడ్డికి అడ్డయ్య తదితరులు పాల్గొన్నారు. ● గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలకు సంబంధించి పలు ప్రశ్నలను అడిగారు. వసతి, భోజన సదుపాయలపై ఆరా తీశారు.

ఆదిత్యుని సేవలో.. అరసవల్లిలో సూర్యనారాయణస్వామిని మంగళవారం ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా.డీవీజీ శంకరరావు దంపతులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో పండితుల బృందం వేదాశీర్వచనం పలికి స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందజేసింది.

ఇంట్లోనే ఉంటే అభివృద్ధి కనిపిస్తుందా..?

మాట్లాడుతున్న తెదేపా నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, చిత్రంలో గ్రామీణ మండల అధ్యక్షుడు మూకళ్ల శ్రీనివాసరావు, నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఇటీవల వైకాపా సమావేశాల్లో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెదేపా నేతలు మాదారపు వెంకటేష్, మూకళ్ల శ్రీనివాసరావు అన్నారు. మోసానికి పర్యాయ పదమే వైకాపా అని వ్యాఖ్యానించారు. జనం మధ్యలో తిరిగితే అభివృద్ధి కనిపిస్తుందని..ఇంట్లోనే ఉంటే ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. శ్రీకాకుళం నగరంలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం శ్రీకాకుళం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యే గొండు శంకర్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ, ఆయన నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. తెదేపాలో వ్యతిరేక వర్గం ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని.. అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నేతలు ఎస్వీ రమణమాదిగ, తిరుమలరావు, చిట్టి నాగభూషణం, పెదబాబు, రమణమూర్తి, శింతు సుధాకర్, కె.సుశీల, ఎం.నరసింహమూర్తి, లక్ష్మీరాజ్యం, సంతోష్, కల్యాణ్, పి.శంకర్ పాల్గొన్నారు.

పాఠశాల భద్రతా ఆరోగ్య దినోత్సవం శుభాకాంక్షలు

ప్రాణస్నేహితులను మనకందిచేది పాఠశాల, మన ప్రగతి బాటను నడిపే పండితులను మనకందిచేది మన పాఠశాల, పాఠశాల శుభ్రతే మన ఆరోగ్యానికి భద్రత, పాఠశాల భద్రతే మన బ్రతుకుబాటకు రక్షణ, పాఠశాలను పరిశుభ్రం చేద్దాం మన ఆరోగ్యానికి రక్షణ కల్పిద్దాం.

SVS స్కూల్

(Nursery to 10th English Medium)

Recognised by the Govt of A.P

పాలకొండ రోడ్, బొడ్డేపల్లిపేట, ఆమదాలవలస cell: 9440162221

PV. ప్రతాప్ కుమార్
M.Sc, M.Phil, B.Ed
ప్రిన్సిపాల్

అశోక్ గజపతిరాజును కలిసిన ఎమ్మెల్యే

రణస్థలం, న్యూస్‌టుడే : గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్‌గజపతి రాజును ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు కలిశారు. విజయనగరంలోని బంగ్లాలో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. గవర్నరుగా మంచి సేవలందించాలని ఆకాంక్షించారు.

కళా వెంకటరావును కలిసిన తెదేపా మండల నాయకులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావును మంగళవారం రాజాం క్యాంప్ కార్యాలయంలో తెదేపా మండల అధ్యక్షుడిగా నియమితులైన కుమరాపు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. రవికుమార్‌ను కళావెంకటరావు అభినందించారు. మండల పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు.

క్షయ వ్యాధిపై అవగాహన

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలంలోని గిరిజన గ్రామం జి.జి.వలసలో మంగళవారం క్షయవ్యాధిపై గ్రామస్థులకు అవగాహన కల్పించినట్లు రణస్థలం టీబీ యూనిట్ పర్యవేక్షకుడు భాస్కరరావు తెలిపారు. టీబీ పోషణ్ యోజనలో భాగంగా ప్రతి నెల రూ.1000 ఆరు నెలల పాటు ఇస్తామన్నారు. గ్రామంలో 11 మందికి టీబీ నిర్ధారణకు నమూనాలు సేకరించామన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

జి.సిగడాం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. జి.సిగడాం మండలం పెంట గ్రామంలో పరిసరాలు పరిశుభ్రతపై మంగళవారం అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా వేసుకోవాలన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజ్యాంగ పీఠిక నుంచి సెక్యులరిజం, సోషలిజం పదాలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ డిమాండ్ చేయడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని.. రాజ్యాంగ స్ఫూర్తికి ఇది విరుద్ధమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజాశర్మ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు గరిమెళ్ల సత్యనారాయణ, గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకుడు దివంగత వీజీకే మూర్తి జయంతి సందర్భంగా గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగానికి ఎదురవుతున్న తాజా సవాళ్లు, ప్రజాస్వామ్య మనుగడపై ప్రభావం అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ చైతన్యవంతంగా ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. డైట్ విశ్రాంత ప్రిన్సిపల్ కొత్తకోట అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎన్టీఆర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం తరపున జామి భీమశంకరరావు, ప్రసిద్ధ రచయిత అట్టాడ అప్పలనాయుడు, జనవిజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం.ప్రభాకరరావు, కోశాధికారి పి.సుధాకరరావు మాట్లాడారు. గొంటి గిరిధర్, సతీశ్‌కుమార్, రమణమూర్తి, రామకృష్ణ, వీజీకే మూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజాశర్మ

ఆటో చోరీ

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి బలగ ప్రాంతానికి చెందిన బచ్చు శంకరరావుకు చెందిన ఆటో చోరీకి గురైందని మంగళవారం రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 7న సాయంత్రం బలగ మెట్టు సమీపంలో హరినారాయణ కల్యాణ మండపం వద్ద ఇంటి ఆవరణలో ఆటో నిలిపారు. 8న తెల్లవారుజామున చూడగా కనిపించలేదని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.రామారావు తెలిపారు.

పాఠశాల భద్రత మరియు ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

● బడి ఈడు పిల్లలను బడిలో చేర్పిద్దాం..... వారికి భరోసానిద్దాం
● పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
● నేటి సురక్షిత ఆహారమే - రేపటి ఆరోగ్యం.

గార మండల విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అందరికీ పాఠశాల భద్రత మరియు ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

N.రామకృష్ణ మండల విద్యాశాఖాధికారి, గార

P. వినోదిని మండల విద్యాశాఖాధికారిణి, గార

వైభవంగా ఆషాఢ మాసోత్సవాలు

శ్రీకాకుళం సాంస్కృతికం: ఆషాఢ మాసం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో మంగళవారం ఆవేటి వారాల పండుగలు, అమ్మవార్లకు ముర్రాటలతో చల్లదనోత్సవం, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ఫాజుల్‌బేగ్‌పేటలోని భద్రమహంకాళి ఆలయంలో ఆవేటి వారాలు ఘనంగా నిర్వహించారు. మేళతాళాలతో భక్తులు పాదాలమ్మ, బండార్లమ్మవార్లకు ముర్రాటలతో పూజలు చేశారు. పాతశ్రీకాకుళంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ముత్యాలమ్మ తల్లికి చల్లదనం సంబరాలు జరిగాయి. పాలకొండ రోడ్డు పెద్ద రెల్లి వీధిలో మరిడమ్మతల్లికి, కత్తెర వీధిలో ముత్యాలమ్మ తల్లికి వారాల పండుగలు నిర్వహించారు.

బేస్‌బాల్‌లో పతకాల పంట

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించిన 7వ సీనియర్ అంతర్రాష్ట్ర బేస్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. మహిళా విభాగం స్వర్ణ, పురుషుల విభాగం కాంస్య పతకాలు అందుకున్నాయి. క్రీడాకారులను జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు జి.వీరభద్రరావు తదితరులు, అభినందించారు.

ప్రారంభించి ఏళ్లు.. ఆశలపై నీళ్లు

అసంపూర్తిగా స్త్రీశక్తి భవనాలు

-న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

సరుబుజ్జిలి మండల కేంద్రంలో స్త్రీశక్తి భవనం పనుల కోసం కేటాయించిన స్థలంలో వేసిన శిలాఫలకం

ఆమదాలవలస నియోజకవర్గంలో సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ మండల కేంద్రాల్లోని స్త్రీశక్తి భవనాలు నిర్మాణం 14 ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. అప్పట్లో భవన నిర్మాణానికి రూ.25 లక్షల నిధులను మంజూరు చేశారు. అయినప్పటికీ అవి సరిపోవని గుత్తేదారులు చేతులెత్తేశారు.

సమావేశాలకు సమస్యలు

సరుబుజ్జిలిలో స్త్రీశక్తి భవనం నిర్మాణానికి 2011లో మండల రిసోర్సు కేంద్రం వెనక స్థలంలో కాంగ్రెస్ పాలనలో అప్పటి ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి శంకుస్థాపన చేశారు. నిధులు చాలవని గుత్తేదారు ముందుకు రాకపోవడంతో వదిలేశారు. ఈ స్థలం ఆక్రమణకు గురవుతోంది. పొందూరులో వెలుగు కార్యాలయం పక్కన స్థలాన్ని చూసి పునాదులు కట్టారు. ఆ తరువాత పనులు ముందుకు కదల్లేదు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బూర్జలో భవనం పూర్తి చేయగా ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. మిగతావి కూడా పూర్తి చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు. స్త్రీశక్తి భవనాల నిర్మాణాల విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు చర్యలు తీసుకుని పూర్తి చేస్తారని సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ మండలాల వెలుగు ఏపీఎంలు గోవిందరాజులు, సింహాచలం, బాబూరావులు తెలిపారు.

నైపుణ్యాభివృద్ధితోనే యువతకు ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న రామ్మోహనరావు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి నైపుణ్యాభివృద్ధిని పెంచుకోవాలని డీఎల్‌టీసీ సహాయ సంచాలకుడు వై.రామ్మోహనరావు అన్నారు. నెహ్రూ యువ కేంద్ర, మేరా యువ భారత్ సంయుక్తంగా శ్రీకాకుళం స్కిల్ హబ్ హాల్లో మంగళవారం అంతర్జాతీయ యువ నైపుణ్యాభివృద్ధి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాంకేతిక రంగాల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఎన్‌వైకే డిప్యూటీ డైరెక్టర్ కేవీ ఉజ్వల్, జిల్లా ఉపాధి అధికారి కొత్తలంక సుధ, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్వితీయ వర్ధంతి



"మంచిపోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని, నాకొరకు నీతికిరీటముంచబడియున్నది"
II తిమోతి 4:7 మహోన్నతుడైన సృశక్తుని నీడను విశ్రమించి ఆయన రెక్కల క్రింద ఆశ్రయము పొందుతున్న మిమ్ములను సదా స్మరిస్తూ...

కీ॥శే॥ తోట సత్యవతి గారు
W/o. TJ కృపావరం (లేటు)
జననం: 28-08-1943, మరణం: 16-07-2023

కుమారులు - కోడళ్లు, కుమార్తె - అల్లుడు
మనుమలు-మనుమరాండ్రు-మునిమనుమడు
మునిమనుమరాళ్లు మరియు బంధుమిత్రులు

MIG-121, APHB కాలనీ, జిల్లా పరిషత్ దరి, శ్రీకాకుళం. 9440520669 (Henry)



జాతీయ పాఠశాల భద్రతా మరియు ఆరోగ్య దినోత్సవం

★ విద్యార్థులు బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు క్యూలైన్ పాటించవలెను.
★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం
★ ప్రశాంతమైన వాతావరణం, విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయి.

న్యూ సెంట్రల్ స్కూల్

(ఆం॥ప్ర॥ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ)

P.N. కాలనీ, శ్రీకాకుళం. ఫోన్: 08942-220060

నర్సరీ to 10 వ తరగతి - English Medium

★ అపార అనుభవం, అంకితభావం గల ఉపాధ్యాయులచే విద్యా బోధన
★ కంప్యూటర్‌లలో ప్రత్యేక శిక్షణ
★ అన్ని వసతులతో హాస్టల్ సౌకర్యం
★ స్కూల్ బస్ సౌకర్యం

(c) eenadu

గ్రూప్‌-2, 2ఏ ఉద్యోగాల భర్తీకి ప్రకటన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్‌-2, 2ఏ ఉద్యోగాల భర్తీకి ప్రకటనను టీఎన్‌పీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. టీఎన్‌పీఎస్సీ కార్యదర్శి గోపాల సుందరరాజ్‌ విడుదల చేసిన ప్రకటనలో... డిప్యూటీ రిజిస్ట్రార్, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, ఫారెస్ట్ సీనియర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ తదితర విభాగాల్లో 6,445 ఖాళీల భర్తీకి ఇంటిగ్రేటెడ్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌-2 (వాల్యూమ్‌-2, వాల్యూమ్‌-2ఏ) నోటిఫికేషన్‌ను 2025 సంవత్సరానికిగాను మంగళవారం విడుదల చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు మంగళవారం నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు టీఎన్‌పీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రిలిమినరీ పరీక్ష సెప్టెంబర్ 28న ఉంటుందని, రుసుము యూపీఐ ద్వారా కూడా చెల్లించవచ్చని పేర్కొన్నారు.

ప్రభుత్వం తరఫున శిక్షణ

సైదాపేట: టీఎన్‌పీఎస్సీ గ్రూప్‌-2, 2ఏ ప్రిలిమినరీ పరీక్షకు శిక్షణ సోమవారం ప్రారంభమైంది. రాష్ట్ర వృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో అనుభవజ్ఞులతో ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి శిక్షణ ఇస్తున్నారు. ఆ మేరకు గ్రూప్‌-2, 2ఏ ప్రిలిమినరీ పరీక్షలకు శిక్షణ సోమవారం నుంచి ప్రారంభమైంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు అన్ని పని దినాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తరగతులు ఉంటాయి. కావున ఆసక్తిగలవారు చెన్నై గిండి ఎస్టేట్‌లోని రాష్ట్ర వృత్తివిద్యా శిక్షణ కేంద్రాన్ని నేరుగా సంప్రదించాలని అధికారులు తెలిపారు.

అన్ని కోర్సుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

10 శాతం రిజర్వేషన్: పుదువై సీఎం రంగసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్యవిద్యలో మాత్రమే కాక ఇతర కోర్సుల్లోనూ 10శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాల విద్యా డైరెక్టరేట్ తరఫున కామరాజర్ జయంతి మంగళవారం కరువడికుప్పంలో జరిగింది. పలు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. కామరాజర్ అవినీతిరహిత పాలనను అందించారని చెప్పారు. విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. విద్య కోసం పుదుచ్చేరి ప్రభుత్వం ఏడాదికి రూ.1,350 కోట్ల కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 10శాతం రిజర్వేషన్ ఈ విద్యా సంవత్సరంలోనే అమలు చేస్తామన్నారు. మరో నెలలోపు ల్యాప్‌టాప్‌లు అందిస్తామని చెప్పారు.

141 ఇంజినీరింగ్ కళాశాలల్లో లోపాలు

నోటీసులు జారీ చేసిన అన్నా వర్సిటీ

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలోని 450 ఇంజినీరింగ్ కళాశాలల్లో అన్నా వర్సిటీ అధికారులు నేరుగా వెళ్లి తనిఖీలు చేసిన తర్వాత లోపాలుండటంతో 141 కళాశాలలకు నోటీసులు జారీ చేశారు. ఇందులో 10 కళాశాలల్లో చాలా సమస్యలను కనిపించాయి. వాటికి షోకాజ్ నోటీసులు అందించారు. కళాశాలల్లో సరైన సదుపాయాలు, అధ్యాపకులు లేకుండా కోర్సులకు గుర్తింపు కల్పిస్తే ప్రమాదముంది. అన్నా వర్సిటీ కళాశాలలకు జారీ చేసిన సర్క్యులర్‌లో.. లోపాలు సరిదిద్దుకుని, పూర్తి వివరాలు వర్సిటీకి జులై 18వ తేదీలోగా తెలియజేయాలని ఆదేశించింది. 2025-26 సంవత్సరానికి జనరల్ కౌన్సెలింగ్ సోమవారం ప్రారంభమైంది.

గతంలో ఒకసారి అవకాశం

2025-26 విద్యా సంవత్సరానికిగాను వర్సిటీ అధికారులు మే నెలలో 450 ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. పలు కళాశాలల్లో అధ్యాపకులు, ప్రయోగశాలలు, తరగతి గదులు లోపాలతో కనిపించాయి. వీటన్నింటినీ సరిదిద్దుకోవడానికి గతంలోనే కొంత సమయాన్ని కేటాయించారు. ఈ కళాశాలలు లోపాలు సరిచేశాయో లేదో తెలుసుకోవడానికి మరో విడత ప్రత్యక్ష తనిఖీ ఉంటుందని వర్సిటీ ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు.

అధ్యాపకులకు బయోమెట్రిక్ హాజరు

గత ఏడాది నకిలీ అధ్యాపకులు చెలామణి అయిన నేపథ్యంలో ఈసారి వర్సిటీ నిబంధనలు కఠినతరం చేసింది. అధ్యాపకులకు ఆధార్‌తో కూడిన గుర్తింపు, తనిఖీలు జరిగేటప్పుడు వీడియో రికార్డింగుతో పాటు పలు చర్యలను ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో వర్సిటీ అధ్యాపకులకు ఆన్‌లైన్‌లో బయోమెట్రిక్ హాజరు పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆలోచిస్తోంది. తద్వారా అధ్యాపకులు కళాశాలల్లో పని చేస్తున్నారా? లేదా? అనేది తెలుసుకోవచ్చు. తాము చేపట్టాలనుకుంటున్న ఈ విధానంతో నకిలీ అధ్యాపకులకు తావు ఉండదని వర్సిటీ ఉన్నత వర్గాలు పేర్కొన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డాటా సైన్స్ ప్రోగ్రామ్స్ (ఎమర్జింగ్) వంటి వాటి కోర్సుల బోధనకు అధ్యాపకులు తక్కువగా ఉన్నారని పలువురు ఆచార్యులు పేర్కొన్నారు. ఎమర్జింగ్ వంటి వాటిల్లో బోధించేందుకు పరిశ్రమ రంగానికి చెందిన అనుభవజ్ఞులను 20శాతం మంది వరకు వినియోగించుకోవచ్చని ఏఐసీటీఈ పేర్కొంది. పరిశ్రమ అనుభవజ్ఞుల నియామకాలతో కంప్యూటర్ సంబంధిత కోర్సులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆచార్యులు చెబుతున్నారు. సైన్స్, హ్యూమానిటీ విభాగాల్లో కూడా అధ్యాపకుల కొరత ఉంది. చాలా మంది 'ఎన్‌ఈటీ', 'ఎస్‌ఈటీ' అర్హత లేనివారే ఉన్నారని వర్సిటీ పేర్కొంది.

విశ్రాంత ఆచార్యుల సేవలు

ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసిన విశ్రాంత ఆచార్యులను గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిషు, సైన్స్, హ్యూమానిటీస్ వంటివి బోధించేందుకు కళాశాలలు నియమించుకోవచ్చని అన్నా వర్సిటీ సీనియర్ ఆచార్యులు ఒకరన్నారు. అన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో సౌకర్యాల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలిసేందుకు కళాశాలలు వారి పోర్టల్‌లో ఉన్న సౌకర్యాలను 'ఏఐసీటీఈ'కి అప్‌లోడ్ చేయాలని వర్సిటీ స్పష్టం చేసింది.

భాజపాతో కూటమి డీఎంకేకు అవసరం లేదు

మంత్రి రఘుపతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: భాజపా 'సి' టీమ్ విజయ్ అని మంత్రి రఘుపతి ఆరోపించారు. పుదుకోట్టైలో 'ఉంగళుడన్ స్టాలిన్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. అన్నాడీఎంకేలో సభ్యత్వ నమోదు సంఖ్య తగ్గుతున్నందున పళనిసామి డీఎంకే పథకాలను విమర్శిస్తున్నారన్నారు. డీఎంకే పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉండటంతో ఓర్వలేకే ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. మగలిర్ ఉరిమైతొగై పథకాన్ని ఆయన అన్నాడీఎంకే హయాంలో ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. తానే ముఖ్యమంత్రి అని ఎడప్పాడి చెబుతున్నారని, ఈ విషయమై భాజపా అధిష్ఠానంతో ఆయన చర్చించాల్సి ఉందన్నారు. డీఎంకేను విమర్శించడానికి భాజపా తెరవెనుక ప్రారంభించిన పార్టీనే టీవీకే అని ఆరోపించారు. భాజపాతో పరోక్షంగా కూటమి పెట్టుకోవాల్సిన అవసరం డీఎంకేకు లేదన్నారు.

నా ప్రాణాలకు ప్రమాదం: ఆదవ్ అర్జున

ప్యారిస్, న్యూస్‌టుడే: డీఎంకే నేతలతో తన ప్రాణాలకు ప్రమాదం ఉందని తమిళగ వెట్రి కళగం(టీవీకే) ఎన్నికల వ్యవహారాల విభాగం ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీనగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఇచ్చిన ఫిర్యాదులో.. తాను ఆళ్వార్‌పేట కార్యాలయంలో గతనెల 10న ఉన్న సమయంలో చుట్టూ డీఎంకే జెండాలు కట్టిన ఆటో, కార్లలో ఆయుధాలతో కొంతమంది తిరిగిరాని, ప్రాణాలకు ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తనకు, కార్యాలయం, ఇంటికి పోలీసు భద్రత కల్పించాలని కోరారు. డీఎంకే జెండా ఉన్న వాహనాలు కార్యాలయం చుట్టూ తిరిగిన సీసీ కెమెరా ఫుటేజీ రికార్డులను పోలీసులకు అందించారు.

కోర్టు ధిక్కరణ కేసులో ఐఏఎస్ అధికారులు హాజరవ్వాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: కోర్టు ధిక్కరణ కేసులో ఐదుగురు ఐఏఎస్ అధికారులతో పాటు మరో అధికారి ఆగస్టు 4న హాజరవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తమిళనాడులో జనాభా లెక్కల పనుల కోసం 1991లో రాష్ట్ర ప్రభుత్వం కొందరిని నియమించింది. అనంతరం వారిని తొలగించింది. బాధితులు అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్‌లో కేసు వేశారు. వారికి ప్రత్యామ్నాయ పని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ట్రైబ్యునల్ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వులను హైకోర్టు, సుప్రీంకోర్టు సమర్థించింది. ఆ ప్రకారం షర్మిళ బేగం తదితర 16 మందికి రెవెన్యూశాఖ, పాఠశాల విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమించారు. 2004 నుంచి పర్మినెంట్ చేస్తూ 2019లో జీవో జారీ అయింది. వారిని పాత పింఛన్ విధానంలో చేర్చకపోవడంతో షర్మిళబేగం తదితర 16 మంది హైకోర్టులో కేసు వేశారు. ఈ కేసును ఇదివరకే విచారించిన న్యాయమూర్తి జస్టిస్ మంజుల సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు పిటిషనర్లకి 1996 నుంచి పర్మినెంట్ చేస్తూ పాత పింఛన్ పథకం కింద చేర్చాలని 2024లో ఉత్తర్వులు ఇచ్చారు. ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపి ఐఏఎస్ అధికారులు పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ముఖ్య కార్యదర్శి సమయమూర్తి, ఆర్థికశాఖ కార్యదర్శి ఉదయచంద్రన్, రెవెన్యూ అడ్మినిస్ట్రేటివ్ ముఖ్య కమిషనర్ రాజేష్ లక్కాని, వాణిజ్యపన్నులశాఖ కమిషనర్ జగన్నాథన్, ట్రెజరీ, అకౌంటింగ్ శాఖ కమిషనర్ కృష్ణన్ ఉన్ని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు కన్నప్పన్ తదితర ఆరుగురు అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలైంది. ఈ కేసును న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ సోమవారం విచారించి ఐదుగురు ఐఏఎస్ అధికారులతో పాటు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆగస్టు 4న కోర్టులో హాజరవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు.

కామరాజర్ సేవలు చిరస్మరణీయం

కామరాజర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

◆ టీవీకే అధ్యక్షుడు విజయ్

చెన్నై, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కామరాజర్ 123వ జయంతి సందర్భంగా మంగళవారం గిండిలోని గాంధీ మండపంలోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి గవర్నర్ ఆర్.ఎన్.రవి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కామరాజర్ జయంతిని విద్యాభివృద్ధి దినోత్సవంగా నిర్వహించారు. అన్నాసాలైలోని పల్లవన్ హౌస్ సమీపాన ఉన్న కామరాజర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి మంత్రులు అనితా రాధాకృష్ణన్, పి.కె.శేఖర్‌బాబు, జీసీసీ మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు వేలు, విక్రమరాజా, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, తమిళనాడు కల్లుగీత కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ ఎర్ణావూర్ నారాయణన్ తదితరులు నివాళులర్పించారు. పనైయూర్‌లోని టీవీకే ప్రధాన కార్యాలయంలో ఉన్న కామరాజర్ విగ్రహానికి ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తన 'ఎక్స్' పేజీలో... కాలం అపహరించలేని ఖజానా విద్య మాత్రమేనని నాడే కామరాజర్ గుర్తించారన్నారు. రైతుల కోసం ఆనకట్టలు నిర్మించారని, ఉద్యోగావకాశాలు కోసం పరిశ్రమలు స్థాపించారని తెలిపారు. నిస్వార్థ సేవలతో రాష్ట్రాన్ని తలెత్తుకునేలా చేశారన్నారు. పార్టీ సిద్ధాంత నేతల్లో ఒకరైన కామరాజర్ తన హయాంలో లౌకికవాద యంత్రాంగంతో నిజాయతీగా వ్యవహరించారని తెలిపారు. సామాజిక న్యాయం సిద్ధాంత మార్గంలో సామాన్యులకు అధికారాన్ని అందించారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.

◆ **చెన్నై:** ముఖ్యమంత్రి స్టాలిన్ తన 'ఎక్స్' పేజీలో... నాడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా శతాబ్ద కాలం విద్యా స్వప్నానికి కామరాజర్ పునాది వేశారన్నారు. పాఠశాలల్లో విద్యను మాత్రమే అందించాలి, భోజనం అందించడానికి అవి హోటళ్లా? అని ప్రశ్నించే అతిమేధావులు నాడు లేరని, అందుకే పలు ప్రయోజనాలు రాష్ట్రానికి నేడు లభించాయని తెలిపారు. విద్యా నేత్రం తెరిచిన కామరాజర్‌కు కీర్తి వందనమని పేర్కొన్నారు.

చిదంబరం ప్రభుత్వ పాఠశాలలో కామరాజర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం స్టాలిన్. చిత్రంలో మంత్రులు ఎంఆర్కే పన్నీర్‌సెల్వం, ఈవీ వేలు, ఎంపీ తిరుమావళవన్, ఎమ్మెల్యే వేల్‌మురుగన్, టీఎన్‌సీసీ మాజీ అధ్యక్షుడు కేఎస్ అళగిరి తదితరులు ఉన్నారు. - వేళచ్చేరి, న్యూస్‌టుడే

మహిళ నుంచి వినతి స్వీకరిస్తున్న సీఎం స్టాలిన్

◆ ప్రజా సమస్యల పరిష్కారానికి

ఉంగళుడన్ స్టాలిన్ ప్రారంభం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి, వారి నుంచి వినతులు స్వీకరించి పరిష్కరించడానికి వీలుగా 'ఉంగళుడన్ స్టాలిన్' పథకాన్ని మంగళవారం కడలూర్ జిల్లా చిదంబరంలో సీఎం స్టాలిన్ ప్రారంభించారు. మహిళా హక్కు పథకం కింద సాయం అందనివారు, వివిధ రకాల సమస్యలపై వినతుల్ని అధికారులకు అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అర్హులైన మహిళలందరికీ కచ్చితంగా సాయం అందిస్తామని తెలిపారు. 2021లో 'మీ నియోజకవర్గంలో స్టాలిన్' అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన వినతులను 100 శాతం పరిష్కరించామని పేర్కొన్నారు. మక్కళుడన్ ముదల్వర్(ప్రజలతో ముఖ్యమంత్రి)లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5వేల శిబిరాలు నిర్వహించి అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. ప్రస్తుతం 46 సేవలకు పరిష్కారం చూపేలా 10వేల శిబిరాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఆ మేరకు రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో 3,768 శిబిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో 6,232 శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. కడలూర్ జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 130, గ్రామీణ ప్రాంతాల్లో 248 శిబిరాలను నెల రోజుల పాటు కొనసాగించి 45 రోజుల్లో పరిష్కారిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, ఈవీ వేలు, ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం, సీవీ గణేశన్, సామినాథన్, చిదంబరం ఎంపీ తిరుమావళవన్, విష్ణుప్రసాద్, ఎమ్మెల్యేలు అయ్యప్పన్, రాజేంద్రన్, వేల్‌మురుగన్, కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై, కలెక్టర్ ఆదిత్య సెంథిల్ కుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దిల్లీ కాషాయ ప్రణాళిక ఇక్కడ పని చేయదు

వేళచ్చేరి: తమిళనాడు ఒకే జట్టుగా ఉన్నప్పుడు దిల్లీ కాషాయ ప్రణాళిక రాష్ట్రంలో పని చేయదని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. లాల్‌పురంలోని చిదంబరం బైపాస్ రోడ్డులో రూ.6.39 కోట్లతో ఏర్పాటు చేసిన ఇళయ పెరుమాళ్ విగ్రహం, ఆయన స్మారక మందిరాన్ని స్టాలిన్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఇళయ పెరుమాళ్ జీవితాన్ని అంకితం చేశారని, ఆదిద్రావిడ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ఆయన పోరాటాల కారణంగానే ఆదిద్రావిడులకు అనేక పథకాలు అమలవుతున్నాయన్నారు. అర్హత ఉండి మహిళా హక్కు కింద సాయం పొందని వారందరూ ప్రజలతో ముఖ్యమంత్రి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటే అందుతుందని చెప్పారు. చిదంబరంలో తిరుమావళవన్ సంస్కరణల బిడ్డ అని, ప్రజలకు ఆయన చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు.

ఇళయపెరుమాళ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం స్టాలిన్

వీసీకే ఓట్లే: చిదంబరం ఎంపీ తిరుమావళవన్ ప్రసంగిస్తూ ఇళయపెరుమాళ్‌కు శతజయంత్యుత్సవ మణిమంటపం నిర్మించడం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి నందనార్ కృషి చేశారన్నారు. రాష్ట్రంలో మళ్లీ డీఎంకే ప్రభుత్వం ఏర్పడుతుందని, కూటమికి పడే ఓట్లు వీసీకే నుంచి నాలుగింట ఒక భాగం ఉంటాయన్నారు.

సైదాపేట: చెన్నై చేపాక్కం- ట్రిప్లికేన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మహావీర్ జైన్ భవన్ కల్యాణ మండపంలో మంగళవారం ఉంగళుడన్ స్టాలిన్ శిబిరం జరిగింది. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొని ప్రజలతో మాట్లాడారు. వైద్య శిబిరం కూడా నిర్వహించారు. మహిళా హక్కుల కోసం నూతనంగా దరఖాస్తులు స్వీకరించారు. ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. మంత్రులు మా.సుబ్రమణియన్, శేఖర్‌బాబు, చెన్నై మేయర్ ప్రియ, ఎంపీ దయానిధి మారన్, ఎమ్మెల్యేలు వేలు, జోసఫ్ శామ్యూల్, చెన్నై కార్పొరేషన్ ఉప మేయర్ మహేశ్‌కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని పలకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

'పొయ్‌గళుడన్ స్టాలిన్' అంటే బాగుంటుంది: జయకుమార్

సైదాపేట, న్యూస్‌టుడే: 'ఉంగళుడన్ స్టాలిన్' పథకానికి పొయ్‌గళుడన్ స్టాలిన్(అబద్ధాలతో స్టాలిన్) అనే పేరు పెట్టి ఉండొచ్చని అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్ తెలిపారు. చెన్నైలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రజల వద్ద పొందిన వినతులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అయ్యాక వాటిని తానే చదివి పరిష్కరిస్తానని చెప్పారని, ఇంతవరకు వినతుల పెట్టె తెరవలేదని ఎద్దేవా చేశారు. తాను సీఎం అయ్యాక ప్రజలు సచివాలయంలో తన గదికి రావొచ్చని చెప్పారని, నాలుగేళ్లలో సచివాలయంలో స్టాలిన్ ప్రజలను కలిశారా అని ప్రశ్నించారు.

అమెరికా వెళ్లేందుకు అనుమతివ్వండి

అశోక్‌కుమార్ అభ్యర్థన

ప్యారిస్, న్యూస్‌టుడే: గుండె చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లేందుకు అనుమతివ్వాలని మాజీ మంత్రి సెందిల్‌బాలాజీ సోదరుడు అశోక్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఇదే విషయమై దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రిన్సిపల్ సెషన్ కోర్టు కొట్టివేసింది. దానిని సవాలు చేస్తూ మద్రాసు హైకోర్టులో అప్పీల్ చేశారు. ఈ పిటిషన్ జస్టిస్ ఎస్ఎం రమేష్, జస్టిస్ లక్ష్మీ నారాయణన్ ధర్మాసనంలో మంగళవారం విచారణకు వచ్చింది. అశోక్‌కుమార్ తరఫున హాజరైన సీనియర్ లాయరు జాన్‌సత్య.. 15 రోజుల పాటు అనుమతిస్తే చాలని, కోర్టు విధించే నిబంధనలు పాటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జోక్యం చేసుకున్న న్యాయమూర్తులు.. మీరు అనుకున్నా ఎక్కువ రోజులు ఉండడం కుదరదని, ట్రంప్ మిమ్మల్ని అక్కడి నుంచి పంపుతారన్నారు. అనంతరం ఈడీ తరఫున పిటిషన్‌పై జవాబిచ్చేందుకు గడువు కావాలని కోరారు. ప్రయాణ తదితర వివరాలు దాఖలు చేయాలని అశోక్‌కుమార్ తరఫుకి, పిటిషన్‌పై జవాబివ్వాలని ఈడీకి ఉత్తర్వులు ఇచ్చి విచారణను 22కి వాయిదా వేశారు.

బీఐఎస్ డిప్యూటీ చీఫ్ డైరెక్టర్‌గా మీనాక్షీ గణేశన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: భారత ప్రమాణాల సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) దక్షిణ జోన్ డిప్యూటీ చీఫ్ డైరెక్టర్‌గా శాస్త్రవేత్త డాక్టర్ మీనాక్షీ గణేశన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఈ పదవికి ఎంపికైన మొదటి మహిళ కావడం గమనార్హం. మీనాక్షీ గణేశన్ దిల్లీ, కోయంబత్తూర్, కొచ్చి, హైదరాబాద్, చెన్నైలలో పలు కీలకమైన పదవులు నిర్వర్తించారు. ఇదివరకు చెన్నైలోని బీఐఎస్ దక్షిణ జోన్ పరిశోధన కేంద్రం చీఫ్‌గా పని చేశారు. దాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారు. బీఐఎస్‌లో పలు విభాగాలలో పనిచేసిన అనుభవం ఉంది. చెన్నైలోని బీఐఎస్ దక్షిణ జోన్ పరిధిలో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్ణాటక, ఆంధ్రా, తెలంగాణ, అండమాన్ అండ్ నికోబార్ దీవులు, గోవా ఉన్నాయి.

స్టాలిన్ వ్యూహం ఫలించేనా?

■ పార్టీలకు అతీతంగా సభ్యత్వ నమోదు ■ డీఎంకే బలోపేతమే 'ఓరణియిల్ తమిళ్‌నాడు' లక్ష్యం

చెన్నై, న్యూస్‌టుడే:

వచ్చే శాసనసభ ఎన్నికల్లోపు డీఎంకేను బలోపేతం చేసేందుకు, పార్టీలకు అతీతంగా డీఎంకేలో సభ్యత్వ నమోదును పెంచే లక్ష్యంతో ప్రారంభించిన 'ఓరణియిల్ తమిళ్‌నాడు' స్టాలిన్ వ్యూహం ఫలిస్తుందా అనేది రాజకీయ ఆసక్తి రేకెత్తిస్తోంది. 2026 శాసనసభ ఎన్నికల్లో గెలిచి మళ్లీ అధికార పీఠాన్ని దక్కించుకోవాలని డీఎంకే, ఈసారి అధికారంలోకి రావాలని ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే, తొలి ఎన్నికల్లో సత్తా చాటి అధికారాన్ని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తున్నాయి. ఈ ప్రయత్నాల్లో భాగంగా శాసనసభ ఎన్నికల్లోపు పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించాయి. అందుకోసం సభ్యత్వ నమోదు ప్రక్రియనూ ప్రారంభించాయి. ఇంటికొక ఓటరుకు పార్టీలో సభ్యత్వం కల్పించాలని టీవీకే, పోలింగ్ బూత్ స్థాయిలో 30 శాతం ఓటర్లను పార్టీ సభ్యులుగా చేర్చాలని డీఎంకే లక్ష్యం నిర్దేశించుకున్నాయి. సభ్యత్వ నమోదును 'ఓరణియిల్ తమిళ్‌నాడు' పేరిట డీఎంకే ప్రారంభించి విస్తృతం చేసింది.

ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ..

'ఓరణియిల్ తమిళ్‌నాడు' అసలు లక్ష్యం అన్నాడీఎంకే, భాజపాల బలోపేతాన్ని నిర్వీర్యం చేయడమనే విషయం ముఖ్యమంత్రి మాటల్లో తేటతెల్లమవుతోంది. తమిళ నేల, తమిళ ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు, రాష్ట్రానికి ప్రాజెక్టులు నిరాకరించి, రాష్ట్ర సాంస్కృతిక ఔన్నత్యాన్ని నిరాకరించి, తమిళ భాషా అభివృద్ధికి నిధులు కేటాయించకుండా వంచిస్తూ, రాష్ట్ర ప్రజల్లో మతవిబేధాలు రెచ్చగొట్టే వారికి, వారికి అండగా ఉండేవారికి రాష్ట్రంలో చోటులేదని ప్రజలు చాటాలంటూ స్టాలిన్ పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యల ద్వారా 'ఓరణియిల్ తమిళ్‌నాడు' అసలు లక్ష్యం భాజపా, అన్నాడీఎంకే అనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ పార్టీలపై వ్యతిరేక భావన కలిగినవారిని, ఆ పార్టీలోని ప్రాంతీయ అభిమానం కలిగినవారిని డీఎంకేలోకి ఆహ్వానించేలా ఈ సభ్యత్వ నమోదును కొనసాగిస్తున్నారు.

భిన్నాభిప్రాయాలు..

ప్రతిపక్షాల సభ్యులు 'ఓరణియిల్ తమిళ్‌నాడు' పిలుపుతో డీఎంకేలో చేరతారా అనే ప్రశ్న ప్రస్తుతం రాజకీయవర్గాల్లో చర్చాంశంగా మారింది. ప్రాంతీయ అభిమానాన్ని లేవనెత్తి స్టాలిన్ పిలుపునివ్వడంతో ఇది కొంతవరకు విజయవంతం కావచ్చనే అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. భాజపా, అన్నాడీఎంకే పార్టీలపై వ్యతిరేక భావన ఉన్న తటస్థ ఓటర్లు ఇటు వైపు మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయనీ చెబుతున్నారు. స్వయంగా పార్టీ సీనియర్ నేతలు, నిర్వాహకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్రం పట్ల కేంద్ర వైఖరి, చూపుతున్న వివక్షను వివరిస్తూ పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతుండటంతో కొంత లాభించవచ్చని తెలుస్తుంది. చెన్నై, తిరువళ్లూర్‌వంటి జిల్లాల్లో స్టాలిన్ స్వయంగా ప్రజలను కలిశారు. ఈ చర్యలను పర్యవేక్షించడానికి పార్టీ ఐటీ విభాగం తరఫున వార్ రూమ్‌ను సైతం ఏర్పాటు చేయడం గమనార్హం. వారం రోజుల్లోనే 50లక్షలకుపైగా 'ఓరణియిల్ తమిళ్‌నాడు'లో చేరినట్లు స్టాలిన్ వెల్లడించారు. ఈ ప్రక్రియ ఆగస్టు 15 వరకు కొనసాగనుండటంతో సుమారు 2కోట్ల మంది సభ్యులుగా చేరొచ్చని పార్టీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి.

కొత్త పాస్‌పోర్ట్‌కు సీమాన్ పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: పాస్‌పోర్ట్ జారవిడుచుకున్నట్లు కొత్తది అందించాలని నామ్ తమిళర్ కట్చి(ఎన్టీకే) ప్రధాన సమన్వయకర్త సీమాన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చింది. సీమాన్ తరఫున.. పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను పేర్కొంటూ పాస్‌పోర్ట్ జారీచేయాలన్న తన వినతిని రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి నిరాకరిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల కారణంగా కేసులు నమోదు చేయడంతో వినతిని నిరాకరిస్తూ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేసి పాస్‌పోర్ట్ అందించాలని కోరారు. కేసు విచారించిన న్యాయమూర్తి ఈ పిటిషన్‌పై రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి, నీలాంగరై పోలీసు ఇన్‌స్పెక్టరు నివేదిక దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ 22కి వాయిదా వేశారు.

ఎన్నార్ కాంగ్రెస్‌లో చేరిన పుదువై మాజీ స్పీకర్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: శాసనసభ మాజీ స్పీకర్ వి.పి. శివకొలుందు ఎన్నార్ కాంగ్రెస్‌లో ఆ పార్టీ అధ్యక్షుడు, పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి సమక్షంలో సోమవారం చేరారు. లాస్‌పేట్టై నియోజకవర్గం కుమరన్‌నగర్‌లో ఎన్నార్ కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవం సోమవారం సాయంత్రం జరిగింది. అక్కడ వి.పి శివకొలుందు, ఆయన కుమారుడు వి.పి.ఎస్ రమేష్‌కుమార్ నేతృత్వంలో వెయ్యిమందికిపైగా రంగసామి సమక్షంలో ఎన్నార్ కాంగ్రెస్‌లో చేరారు. తొలుత సీఎం రంగసామి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం లాస్‌పేట్టై నియోజకవర్గానికి చెందిన అన్ని కుటుంబాలకు పార్టీ తరఫున కుట్టుమిషన్ తదితర పలు సంక్షేమ సహాయాలు అందించారు. కార్యక్రమంలో మంత్రి లక్ష్మీనారాయణన్, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.


శివకొలుందుకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానిస్తున్న సీఎం రంగసామి తదితరులు

(c) eenadu



తమిళ ఉద్యమ నేత మలైమలై అడిగళార్ 149వ జయంతి సందర్భంగా మంగళవారం తమిళాభివృద్ధిశాఖ తరఫున పల్లవరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి టీఎం అన్బరసన్. చిత్రంలో జిల్లా కలెక్టర్ స్నేహా, ఎంపీ టీఆర్ బాలు, పలువురు అధికారులు ఉన్నారు. - మహాబలిపురం, న్యూస్‌టుడే

అరుణాచలేశ్వరాలయ హుండీల ఆదాయం రూ.4.73 కోట్లు

తిరువణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆలయ సిబ్బంది పాల్గొని లెక్కించారు. ఈ సందర్భంగా రూ.4,73,22,676 నగదు, 116 గ్రాముల బంగారం, 2,438 గ్రాముల వెండి ఆదాయంగా లభించినట్లు అధికారులు తెలిపారు.

కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

రాష్ట్ర సరిహద్దుల్లో కెమెరాలతో పోలీసు తనిఖీలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా గూడలూర్ రెవెన్యూ డివిజన్‌లో కేరళ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులున్నాయి. బయటి రాష్ట్రాల నుంచి వస్తున్న వాహనాలు, పర్యాటక వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో వాహన చోదకులు, పర్యాటకుల మధ్య గొడవలు జరగకుండా నివారించడానికి సరిహద్దులలో తనిఖీ చేపడుతున్న పోలీసులకు నీలగిరి జిల్లా యంత్రాంగం అత్యాధునిక కెమెరాలు అందజేసింది. వాహన తనిఖీ సమయంలో ఛాతికి కెమెరాలను అమర్చుకుని వాహనాలలో ఉన్న వారి ప్రవర్తనను కెమెరాలో రికార్డు చేయనున్నారు. తద్వారా పోలీసుల గురించి వస్తున్న తప్పుడు సమాచారాన్ని అడ్డుకోవచ్చని చెబుతున్నారు.

వాహనాల్లో సోదా చేస్తున్న పోలీసులు

కోయంబేడులో మెట్రో కొత్త డిజైన్

రెండో దశలో నిర్మాణం

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై నగరంలో మెట్రో రెండో దశ ప్రాజెక్టు పనులు మూడు వేర్వేరు మార్గాల్లో 118 కిలోమీటర్ల మేర జరుగుతున్నాయి. ప్రాజెక్టులో భాగంగా కోయంబేడు ప్రాంతంలో కొన్ని మార్పులు చేస్తూ చేసిన డిజైన్‌కు ఏడాది క్రితమే అధికారిక ఆమోదం లభించింది. ప్రస్తుతం ఆ డిజైన్ కార్యరూపం దాల్చనుంది. మెట్రో రెండో దశలోని మాధవరం నుంచి షోలింగనల్లూరు వరకు అయిదో మార్గం మొదట్లో వీఆర్ మాల్, కేంద్రీయ విద్యాలయాన్ని అనుసంధానించడానికి, డీఎండీకే పార్టీ కార్యాలయాన్ని దాటడానికి, ఆ తర్వాత కోయంబేడు వైపు వెళ్లేందుకు వంపులు తిరిగిన డిజైన్ చేశారు. అయితే చెన్నై మొఫుసిల్ బస్టాండ్(సీఎంబీటీ) కోయంబేడు నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల టెర్మినల్ కిళాంబాక్కానికి మారడంతో ప్రయాణికుల నుంచి ప్రతిపాదనలు తగ్గాయి. ఈ క్రమంలో సీఎంఆర్ఎల్ కేంద్రీయ విద్యాలయ, కోయంబేడు మధ్య ప్రత్యక్ష అలైన్‌మెంట్‌ను ఎంచుకుని, మలుపులు తొలగించి ప్రతిపాదించిన కాళియమ్మన్ కోయిల్ స్ట్రీట్ స్టేషను ప్రణాళికను తొలగించింది.



కొత్త డిజైన్‌ను సూచించే మ్యాప్

ఒకే హబ్‌గా రెండు మార్గాలు

భూసేకరణ తగ్గించే దిశగా, కార్యకలాపాలను క్రమబద్ధీకరించే విధంగా కొత్తగా చేపట్టిన అలైన్‌మెంట్‌తో 100 అడుగుల రోడ్డు దాటనుంది. ఇప్పటికే ఉన్న కోయంబేడు స్టేషనుకు పైన కొత్త స్టేషను నిర్మాణం కానుంది. ఈ నిర్మాణంతో రెండు మార్గాలు ఒకే హబ్ కిందకు వచ్చే విధంగా డిజైన్ చేశారు. సీఎంఆర్ఎల్ చేసిన కొత్త డిజైన్‌తో రెండో మార్గానికి దగ్గరగా ఉండనుంది. పనులు 2026 జూన్‌కల్లా పూర్తి కావాలన్నది సీఎంఆర్ఎల్ లక్ష్యంగా ఉంది. కొత్తగా చేసిన డిజైన్‌పై పలువురు స్థానికుల నుంచి సానుకూల స్పందన వస్తోంది. ఇప్పటికే ఈ ప్రాంతం వాహనాల రద్దీతో కిటకిటలాడుతోంది. కేంద్రీయ విద్యాలయ, కోయంబేడు మధ్య మరో స్టేషను ఉంటే ట్రాఫిక్, పాదచారుల రాకపోకలు మరింత అధ్వానంగా ఉండేవని ఆ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో నేరుగా ఉండే మార్గమే అందరికీ ఆమోదయోగ్యమని, ఇబ్బందులుండవని అంటున్నారు.

స్కైవాక్ నిర్మాణానికి మార్గం సుగమం

సీఎంఆర్ఎల్ చేపడుతున్న మార్పుతో ఈ ప్రాంతంలో రూ.18 కోట్లతో కాలినడక పైవంతెన(స్కైవాక్) నిర్మాణం జరపాలనుకున్న హైవేస్ విభాగానికి మార్గం సుగమం కానుంది. జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు (వంద అడుగుల రోడ్డు), పూనమల్లి హైరోడ్డు కూడలిలో ప్రణాళిక జరిగిన స్కైవాక్, ఆగిపోయిన స్టేషను నిర్మాణం రోడ్డుకు అడ్డంగా ఎంటీసీ బస్టాప్‌తో ప్లాన్ చేసిన డీఎండీకే కార్యాలయ ప్రాంతాన్ని కలపనుంది. తిరుమంగళం వద్ద మొదట్లో పైవంతనపై నిర్మాణం జరపాలనుకున్న మెట్రో స్టేషను నిర్మాణాన్ని పక్క స్థలానికి మార్చారు. దీంతో నివాసాలుంటున్న నాలుగు అపార్ట్‌మెంట్లను స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. పనులు పూర్తయ్యాక మెట్రో రైళ్లు ఈ భవనాల గుండా నడుస్తాయి.

పాల బిందెలతో వెళ్తున్న మహిళలు

గంగై అమ్మవారికి క్షీరాభిషేకం

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం ఆరణిలోని ప్రసిద్ధ గంగై అమ్మవారి ఆలయంలో పది రోజులపాటు నిర్వహించే వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామ దేవత ఆలయం నుంచి పాల బిందెలతో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బయలుదేరి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ఘనంగా అగ్నితిరునాల

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరు సమీపం పెరియముల్లైవాయల్‌లో పురాతన పొన్నియమ్మ వారి ఆలయం ఉంది. ఈ క్షేత్రంలో ఈనెల 8న అగ్నితిరునాల ప్రారంభమైంది. ప్రధాన ఘట్టమైన అగ్నిగుండ ప్రవేశం సోమవారం రాత్రి నిర్వహించారు. కంకణం కట్టుకున్న వ్రతం పాటించిన 400 మందికి పైగా భక్తులు సమీపంలోని పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి గుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు.

అగ్నిగుండంలోకి ప్రవేశిస్తున్న భక్తులు

వైభవంగా గంగమ్మ జాతర

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: పళ్లిపట్టు తాలూకా ఆర్కేపేట యూనియన్ వెంగత్తూర్ గ్రామంలో గంగమ్మ తిరునాల మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో గంజి బిందెలతో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గంజి బిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

సామూహిక లలితా సహస్రనామ పారాయణం

సైదాపేట, న్యూస్‌టుడే: మహామంత్ర భజన మండలి నిర్వహిస్తున్న 92వ వార్షిక శ్రీ షోడశనామ అఖండ సంకీర్తన సప్తాహ మహోత్సవంలో భాగంగా మంగళవారం భక్తులు అనేకులు శ్రీ లలితా సహస్రనామం, కనకధారా స్తోత్రం, శ్రీ సూక్తంను బృంద పారాయణం చేశారు. ముందుగా మండలి సభ్యుల భజన కార్యక్రమం భక్తిభావాన్ని పెంచింది. సాంస్కృతిక కార్యక్రమంలో కీరవాణి బృంద సభ్యుల భక్తి గేయాలాపన అలరించింది. అధ్యక్షుడు వి.జనార్దనరావు ఉత్సవ ఉభయదారులు, కళాకారులను సత్కరించారు. కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పారాయణం చేస్తున్న భక్తులు

రైల్వే స్టేషన్‌లో ఐఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికుడు వెతికి అప్పగించిన ఆర్పీఎఫ్ పోలీసులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై అన్నానగర్‌కు చెందిన వివేకానందన్ (61) అనే వ్యక్తి మంగళవారం ఉదయం పెరంబూరు నుంచి విల్లివాక్కానికి సబర్బన్ రైలులో ప్రయాణించారు. విల్లివాక్కం నుంచి తిరువళ్లూరుకు ఈఎంయూ ఫాస్ట్ రైలులో వెళ్లేందుకు ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం నుంచి మూడో నెంబరు ప్లాట్‌ఫారానికి పట్టాలు దాటి వెళ్లారు. వేపంపట్టు స్టేషనులో తన ఐఫోన్ కనిపించకపోవడంతో తన కుమార్తె సెల్‌ఫోను ద్వారా రైల్వే టోల్‌ఫ్రీ నెంబరు 139కి ఫిర్యాదు చేశారు. ఏఎస్సై అశోక్ కుమార్, మహిళా కానిస్టేబుల్ ప్రియాంక 1, 3 ప్లాట్‌ఫారాలపై సోదా చేసి ప్రయాణికులు, స్టేషనులోని దుకాణదారులు, రైల్వే సిబ్బంది వద్ద విచారించారు. రైల్వే సిబ్బంది ఒకరు.. గుర్తు తెలియని ఓ వ్యక్తి తనకు సెల్‌ఫోన్ ఇచ్చి పడేయమని చెప్పాడని తెలిపారు. సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న ఏఎస్సై వివేకానందన్‌ను సంప్రదించి ఫోను వివరాలు చెప్పారు. వివేకానందన్ అది తనదే అని చెప్పంతో వచ్చి తీసుకెళ్లమన్నారు. బుధవారం వివేకానందన్ విల్లివాక్కం ఆర్పీఎఫ్ వద్ద నుంచి ఫోన్ తీసుకుని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వివేకానందన్‌కు సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఏఎస్సై అశోక్‌కుమార్

సౌందర్య ఉత్పత్తుల తయారీపై శిక్షణ

సైదాపేట, న్యూస్‌టుడే: మూలికలతో సౌందర్య, చర్మ సంరక్షణ ఉత్పత్తుల తయారీ గురించి శిక్షణ ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగనుంది. తమిళనాడు ప్రభుత్వ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్స్ విభాగం తరఫున చెన్నైలో శిక్షణ అందించనున్నారు. శిక్షణలో భాగంగా కొబ్బరి నూనె, మూలికలు, ఆయుర్వేద వస్తువులతో సబ్బులు, వెంట్రుకల పెరుగుదలకు నూనె. షాంపూలు, ఫేష్‌వాష్ జెల్, హ్యాండ్ వాష్ జెల్ తదితర ఉత్పత్తుల తయారీ నేర్పిస్తారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలని సంబంధిత అధికారులు తెలిపారు. కనీస విద్యార్హత 10వ తరగతి. వయసు 18 ఏళ్ల నిండి ఉండాలి. అదనపు వివరాలకు www.editn.in అనే వెబ్‌సైట్‌ను చూడాలని లేదా 86681 02600, 80729 14694 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

నేడు పలు మెము సర్వీసులు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మూరు-విల్లుపురం సెక్షనులోని మయిలాం యార్డులో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా బుధవారం పలు మెము రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ▶ **66045** తాంబరం-విల్లుపురం మెము 09.45 రైలు దిండివనం వరకు నడుస్తుంది. ▶ **66046** విల్లుపురం-చెన్నై బీచ్ మెము 13.40 రైలు దిండివనం వరకు వెళ్తుంది. ▶ **ఆలస్యంగా...** చెన్నై డివిజన్‌లో జరుగుతున్న పలు రకాల ఇంజినీరింగు పనుల కారణంగా 12712 చెన్నై సెంట్రల్-విజయవాడ పినాకిని ఎక్స్‌ప్రెస్ 14.05 రైలు 15, 22, 29 తేదీలు 14.50 గంటలకు (45 నిమిషాలు ఆలస్యంగా) బయలుదేరుతుంది.

ఇతర భాషలు నేర్చుకుంటే మన గుర్తింపు మారదు: అన్నామలై

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇతర భాషలు నేర్చుకోవడం వలన మన గుర్తింపు మారదని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. తిరుప్పూర్ జిల్లా వెళ్లకోవిల్‌లో సోమవారం సాయంత్రం జరిగిన పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వకుండా పుస్తకాలు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం శ్రమించే యువత అధికంగా ఉన్నారన్నాని, 35ఏళ్ల తర్వాత దేశం అభివృద్ధి ఉండదన్నారు. ఎందుకంటే శ్రమించే వయస్సు తగ్గి వృద్ధులే ఉంటారన్నారు. అందువలన మన దేశానికి కృషి చేసే యువకులు, మంచి అధికారులు అవసరమన్నారు. పిల్లలు మూడు, నాలుగు భాషలైనా నేర్చుకోవాలన్నారు. అప్పుడే ఇతర రాష్ట్రాలవారితో మాట్లాడగలరని చెప్పారు. ఇతర భాషలు నేర్చుకోవడం వలన మన గుర్తింపు మారదన్నారు.

టీవీకే అధ్యక్షుడు విజయ్‌పై కేసు నమోదు

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగైకి చెందిన ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ పోలీసుల దర్యాప్తు సమయంలో మృతిచెందడానికి నిరసనగా టీవీకే తరఫున ఆదివారం చెన్నై ట్రిప్లికేన్ స్వామి శివానందసాలైలో ఆందోళన జరిగింది. అప్పుడు రద్దీ కారణంగా ఆ రోడ్డులో ఉన్న బారికేడ్లు ధ్వంసమయ్యాయి. ఈ విషయమై చెన్నై కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ ఫిర్యాదు మేరకు టీవీకే అధ్యక్షుడు విజయ్, ఆందోళనలో పాల్గొన్న వారిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుపై మంగళవారం నుంచి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కరుణానిధి విగ్రహంపై నలుపు రంగు పోసిన దుండగులు

సేలం, న్యూస్‌టుడే: సేలం నగరంలోని ఫోర్‌వేస్ రోడ్ అన్నాపార్క్ ఆవరణలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహంపై దుండగులు నలుపు రంగు పోసి అగౌరవపరిచారు. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటనపై స్థానిక డీఎంకే నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో అస్తంబట్టి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మంత్రి రాజేంద్రన్ అక్కడకు వెళ్లి పరిశీలించారు.

విగ్రహంపై నలుపు రంగు పోసిన దృశ్యం

నిందితులను కఠినంగా శిక్షించాలి : ముత్తరసన్

చెన్నై, న్యూస్‌టుడే: కరుణానిధి విగ్రహంపై నల్ల రంగు పోసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్ డిమాండ్ చేశారు. ఆయన తన ప్రకటనలో... విగ్రహంపై కొందరు నల్ల రంగు పోయడం నీచమైన చర్య అన్నారు. దీనిని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. కొన్నేళ్లుగా రాజకీయాన్ని కాషాయమయం చేస్తున్న సంఘ్ పరివార్ ముఠా ఇలాంటి హీన చర్యలకు పాల్పడుతున్నట్లు ఇప్పటివరకు జరిగిన ఘటనల్లో దర్యాప్తు చర్యలు నిర్ధారించాయని పేర్కొన్నారు. ఇది రాష్ట్రాన్ని హింసాత్మకంగా మార్చి రాజకీయ లబ్ధి వెతికే చౌకబారు రాజకీయ కుట్రగా ఆరోపించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సైదాపేట, అంబత్తూరు, తరమణి, కారంబాక్కం, అరుంబాక్కం ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్తు శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి వేడుకలు

టీనగర్, న్యూస్‌టుడే: శ్రీ కన్యకాపరమేశ్వరి మహిళా కళాశాల ఐక్యూఏసీ సృజన తెలుగు భాషా మండలి, దుర్గా స్రవంతి సాంస్కృతిక విభాగం, దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి వేడుకలు మంగళవారం చెన్నై కేటీసీటీ మహిళా పాఠశాలలో ఘనంగా జరిగాయి. కాయిదే మిల్లత్ కళాశాల విశ్రాంత ఆచార్యులు సుమబాల అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్‌కేపీసీ కళాశాల కరస్పాండెంట్ ఊటుకూరు శరత్‌కుమార్, కేటీసీటీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిలా, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ భరణి కుమారి, దుర్గా స్రవంతి కార్యదర్శి చల్లపల్లి భానుమతి, సభ్యులు ఆముక్త మాల్యద, జయశ్రీ, అనురాధ, ఎస్‌కేపీసీ అధ్యాపకురాలు డా.మైథిలి తదితరులు పాల్గొన్నారు.

అతిథులు, నిర్వాహకులతో విద్యార్థులు

ఆర్కేనగర్: శిబిరంలో పాల్గొన్న వైద్యులతో మాట్లాడుతున్న మంత్రి మా.సుబ్రమణియన్

వేలూరు: వినతులు పరిశీలిస్తున్న మంత్రి దురైమురుగన్

ఊత్తుకోట: వృద్ధురాలి నుంచి వినతి అందుకుంటున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

ఉంగళుడన్ స్టాలిన్ శిబిరానికి స్పందన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై సైదాపేటలోని అన్నై వేలాంగణ్ణి కళాశాలలో 'ఉంగళుడన్ స్టాలిన్' పథక ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇంటి చెంతకే సేవలు అందించే పథకం 'ఉంగళుడన్ స్టాలిన్' అని తెలిపారు. చెన్నైలో మంగళవారం 109 శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కలైజ్ఞర్ మగళిర్ ఉరిమై తొగై పథకానికి అధిక దరఖాస్తులు వస్తుండటంతో అదనంగా స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. నవంబర్ చివరి వరకు చెన్నైవ్యాప్తంగా 4వేల శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు సులభతరం చేయనున్నట్లు వివరించారు. ● **వేలూరు:** వేలూరు జిల్లా కాట్పాడి సమీపం సెంగుట్టైలో మంగళవారం 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం జరిగింది. మంత్రి దురైమురుగన్ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అధికారులు వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ● **ఆర్కేనగర్:** తిరుచ్చి తిరువెరుంబూర్‌లోని నావల్‌పట్టులో శిబిరాన్ని మంత్రి అన్బిల్ మహేష్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పుదుమైపెన్ పథకం కింద 34,784 మంది, తమిళ్ పుదల్వన్ పథకంలో 16,955 మంది, అల్పాహార పథకంలో 86వేల మంది, నాన్ ముదల్వన్ పథకంలో 68వేల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ● **ఊత్తుకోట:** తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోటలో 'ఉంగళుడన్ స్టాలిన్' ప్రత్యేక శిబిరం మంగళవారం నిర్వహించారు. డీఆర్వో సురేష్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు ఇళ్ల పట్టాలు, కొత్త రేషన్ కార్డులు, మగళీర్ ఉరిమై తొగై కోసం వినతులు అందజేశారు. ఆర్డీవో రవిచంద్రన్, పట్టణ పంచాయతీల డిప్యూటీ డైరెక్టర్ జయకుమార్, తహసీల్దారు రాజేష్, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు అబ్దుల్‌రషీద్, ఈవో సతీష్ పాల్గొన్నారు.

ఆర్కేనగర్: శిబిరాన్ని పరిశీలిస్తున్న మంత్రి అన్బిల్ మహేష్

● **అరక్కోణం:** రాణిపేట జిల్లాలోని ఐదు ప్రాంతాల్లో 'ఉంగళుడన్ స్టాలిన్' పథకం శిబిరాలు మంగళవారం జరిగాయి. రాణిపేట మున్సిపాలిటీ 13వ వార్డులోని టౌన్‌హాలు కల్యాణ మండపంలో జరిగిన శిబిరంలో శాఖ మంత్రి ఆర్.గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. లబ్ధిదారులకు సంక్షేమ సాయం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చంద్రకళ, అరక్కోణం మున్సిపాలిటీ అధ్యక్షురాలు లక్ష్మీపారి, కమిషనర్ దురై సెంథిల్‌కుమార్, అరక్కోణం తహసీల్దారు వెంకటేశన్ తదితరులు పాల్గొన్నారు. ● **చెన్నై:** చెన్నై నగరంలో పలుచోట్ల మంగళవారం 'ఉంగళుడన్ స్టాలిన్' పథక శిబిరాలు జరిగాయి. తిరు.వి.క నగర్ కార్పొరేషన్ జోన్ కార్యాలయం ప్రాంగణంలో పలు ప్రభుత్వ శాఖలు తరఫున ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మంత్రి పి.కె.శేఖర్‌బాబు పరిశీలించారు. వెంట మేయర్ ప్రియ, తిరు.వి.క నగర్ ఎమ్మెల్యే తాయగం కవి, పుళియంతోప్పు పోలీస్ డిప్యూటీ కమిషనరు ముత్తుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్‌లో పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సంక్షేమ సాయం అందజేస్తున్న ఎంపీ టీఆర్ బాలు. చిత్రంలో మంత్రి టీఎం అన్బరసన్, కలెక్టరు కలైసెల్వి తదితరులు ఉన్నారు. - శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే

అరక్కోణం: లబ్ధిదారులకు సాయం అందజేస్తున్న మంత్రి ఆర్.గాంధీ ● సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి పి.కె.శేఖర్‌బాబు

ఆటోలో మరిచిపోయిన నగలు అప్పగించిన డ్రైవర్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణికురాలు జారవిడుచుకున్న బ్యాగును డ్రైవరు సాయంతో పోలీసులు యజమానికి అప్పగించారు. చెన్నై పాత వన్నారపేటకి చెందిన శరవణన్ ఆటో డ్రైవర్. ఆయన ఆటోలో ఆదివారం వన్నారపేట నుంచి ఓ మహిళ, ఆమె కుమార్తెను పురసైవాక్కంకి తీసుకెళ్లారు. వారు దిగేసిన కొంత సమయం తర్వాత ఆటోలో బ్యాగును శరవణన్ గుర్తించి తెరిచి చూడగా రెండు పట్టు చీరలు, 8 సవర్ల నగలు ఉన్నాయి. ఆయన తండయారపేట పోలీస్‌స్టేషన్‌లో బ్యాగు అప్పగించాడు. పోలీసులు దర్యాప్తు చేసి నగలు జారవిడుచుకున్న పళనిసెల్విని ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. ఆటోడ్రైవరు శరవణన్ ఆమెను గుర్తుపట్టడంతో నగలు అప్పగించారు. పళనిసెల్వి కుటుంబీకులు ఆటోడ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

త్వరలో అన్బుమణి నన్ను కలుస్తారు: రామదాస్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై నగరంలో మాజీ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి ఏకే మూర్తి కుటుంబ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ విళుపురం జిల్లా దిండివనం సమీప తైలాపురానికి మంగళవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా రామదాస్‌ను విలేకరులు పలు ప్రశ్నలు అడిగారు. జీకే మణిని అన్బుమణి చెన్నైలో కలిశారని అడగ్గా.. ఆ విషయాన్ని బుధవారం వివరిస్తానని, తండ్రీకుమారుల మధ్య విభేదాలు త్వరలో ముగుస్తాయని, త్వరలో అన్బుమణి తనను కలుస్తారని తెలిపారు.

అజిత్‌కుమార్ కేసులో ఐదుగురు పోలీసులకి రిమాండ్ పొడిగింపు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ మృతి కేసులో అరెస్టయిన ఐదుగురు పోలీసులకు రిమాండ్‌ని పొడిగించారు. చోరీ కేసులో పోలీసులు దర్యాప్తు చేసేందుకు తీసుకెళ్లిన శివగంగై జిల్లా తిరుభువనం ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ మృతిచెందాడు. అనంతరం ఈ వ్యవహారమై ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు కణ్ణన్, ప్రభు, ఆనంద్, రాజా, శంకర్ మణికంఠన్‌ను అరెస్టు చేసింది. ఈ కేసులో సీబీఐ అధికారులు సోమవారం దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఈ కేసు మంగళవారం తిరుభువనం కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా అరెస్టయిన ఐదుగురిని మదురై సెంట్రల్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు. అనంతరం వారికి జులై 30 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

కడలూర్ జిల్లా చిదంబరం తాలూకా పేట అంబేడ్కర్ నగర్‌లో పునరుద్ధరించిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్. చిత్రంలో మంత్రులు ఈవీ వేలు, ఎంఆర్కే పన్నీర్‌సెల్వం, సీవీ గణేశన్, ఎంపీ తిరుమావళవన్ తదితరులు ఉన్నారు. - **వేళచ్చేరి, న్యూస్‌టుడే**

ట్రాక్స్ ఇండియా పుస్తకం విడుదల

సైదాపేట, న్యూస్‌టుడే: సర్ఫింగ్ క్రీడకు సంబంధించి 'ట్రాక్స్ ఇండియా' అనే పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మంగళవారం విడుదల చేశారు. ఆగస్టు 3 నుంచి 13 వరకు మామల్లపురంలో నాలుగో ఆసియా సర్ఫింగ్ ఛాంపియన్‌షిప్ తమిళనాడు-2025 పోటీలు జరగనున్న నేపథ్యంలో చెన్నైలో జరిగిన కార్యక్రమంలో భారత సర్ఫింగ్ క్రీడాకారులతో ఉదయనిధి స్టాలిన్ గ్రూప్ ఫొటో తీసుకున్నారు. ట్రాక్స్ ఇండియా పుస్తకం తొలిప్రతిని భారత సర్ఫింగ్ సమాఖ్య అధ్యక్షుడు అరుణ్ వాసు అందుకున్నారు. కార్యక్రమంలో తమిళనాడు యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధిశాఖ అదనపు ప్రభుత్వ కార్యదర్శి అతుల్యా మిశ్రా, తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి, భారత సర్ఫింగ్ సమాఖ్య కౌన్సిల్ సభ్యుడు సోమ్‌దేవ్ దేవ్‌వర్మన్, తమిళనాడు సర్ఫింగ్ సంఘ ఉపాధ్యక్షుడు వీరబాహు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం విడుదల చేస్తున్న ఉదయనిధి స్టాలిన్

(c) eenadu

కర్మయోగి కామరాజర్‌కు ఘన నివాళి

విగ్రహానికి అంజలి ఘటిస్తున్న టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్

అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్

టీఎన్‌సీసీ మాజీ అధ్యక్షుడు తిరునావుక్కరసర్

సైదాపేట, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కామరాజర్ జయంతి సందర్భంగా చెన్నై మౌంట్ రోడ్డులోని ఆయన విగ్రహానికి అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్, టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్, టీఎన్‌సీసీ మాజీ అధ్యక్షుడు తిరునావుక్కరసర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ తదితర పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● **సైదాపేట:** అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఆయన నివాసంలో కామరాజర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ● **ఆర్కేనగర్:** చెన్నై టీనగర్‌లోని కేసరి మహోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగుల గోపాలయ్య, విద్యార్థులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు కామరాజర్ గురించి తెలుగు, తమిళం, ఆంగ్ల భాషలలో ఉపన్యసించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ● **అరక్కోణం:** రాణిపేట జిల్లా అరక్కోణం పట్టణ సమీపంలోని బంగారమ్మ కండ్రిగ వద్ద ఉన్న డాక్టర్ గెంగుస్వామినాయుడు మెట్రిక్యులేషన్ మహోన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయిని వనిత నేతృత్వంలో కామరాజర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● **తిరుత్తణి:** తిరుత్తణి కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షుడు రామకృష్ణన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నేతలు అనేకమంది పాల్గొని కామరాజర్‌కు నివాళులర్పించారు. కె. వినాయకం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.వినాయకం ఛారిటబుల్ ట్రస్టీ బాలాజీ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పలువురు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొన్నారు. ● **టీనగర్:** ఎస్‌కేపీడీ పాఠశాలలో మంగళవారం పోలీసు ఉన్నతాధికారి టి.శ్రీనివాసరావు కామరాజర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పాఠశాల పూర్వ విద్యార్థి వెంకట కృష్ణన్, పాఠశాల కరెస్పాండెంట్ సోలేటి లోకయన్ సుదర్శనం, ప్రధానోపాధ్యాయులు లీలారాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ● **శోళింగర్:** రాణిపేట జిల్లా శోళింగర్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు డి.గోపాల్ అధ్యక్షతన ఎమ్మెల్యే ఏఎం మునిరత్నం ఆధ్వర్యంలో కామరాజర్ విగ్రహానికి అంజలి ఘటించారు. తర్వాత ఎమ్మెల్యే మునిరత్నం ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ● **పళ్లిపట్టు:** పళ్లిపట్టు తేరు వీధిలో ఉన్న యూనియన్ ప్రాథమిక పాఠశాలలో కామరాజర్ జయంతిని విద్యాభివృద్ధి దినంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆరుముగం అధ్యక్షత యూనియన్ బీడీవో అర్పుదరాజ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని పాఠశాలలో కొత్తగా చేరిన 22 మంది విద్యార్థులకు పూలమాలలు వేసి సత్కరించారు.

సైదాపేట: పళనిసామి

అరక్కోణం: గెంగుస్వామి నాయుడు పాఠశాలలో..

తిరుత్తణి: విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్

ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్

టీనగర్: ఎస్‌కేపీడీ పాఠశాలలో సోలేటి లోకయన్ సుదర్శనం, శ్రీనివాసరావు, వెంకటకృష్ణన్, లీలారాణి తదితరులు

పళ్లిపట్టు: కొత్త విద్యార్థులకు పూలమాలలు వేసి సత్కరించిన బీడీవో అర్పుదరాజ్

కాంచీపురం: అయ్యంపేటలో విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న టీఎన్‌సీసీ కార్యవర్గ సభ్యుడు ఆర్డీ కుప్పన్

ఆర్కేనగర్: కేసరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల గోపాలయ్య

కారును వెంబడించిన ఏనుగు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం పులుల అభయారణ్యం తాళవాడి అటవీ సర్కిల్ పరిధిలో మంగళవారం వేకువజామున రామాపురానికి చెందిన నలుగురు రైతులు తాళవాడి నుంచి కారులో సామ్రాజ్ నగర్ వైపు వెళ్తున్నారు. అప్పుడు రామాపురం వద్ద రోడ్డు పక్కన నిలబడిన అడవి ఏనుగు కారును వెంబడించింది. వేగంగా నడిపినా వెంటాడింది. దీంతో అందులోని రైతులు భయాందోళనకు గురై అటవీ శాఖవారికి తెలియజేశారు. సిబ్బంది అక్కడకు చేరుకొని ఏనుగును అడవిలోకి తరిమారు.

పోలీసు స్టేషన్‌ను ముట్టడించిన కార్మికులు

శుభ్రతా కార్మికుల ఆందోళన

వేలూరు, న్యూస్‌టుడే: తిరుప్పత్తూరు జిల్లా ఆంబూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న శుభ్రతా కార్మికులు మంగళవారం వార్డుల్లో చెత్త సేకరిస్తున్నారు. సంపత్ అనే కార్మికుడు చేపల మార్కెట్‌లో చెత్త తొలగిస్తుండగా చేపల దుకాణ యజమానితో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో దుకాణ యజమాని సంపత్‌పై దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. సమాచారం మేరకు శుభ్రతా కార్మికులందరూ పనులు వదిలేసి ఆంబూర్ పట్టణ పోలీసు స్టేషన్‌ని ముట్టడించారు. పోలీసులు దుకాణ యజమాని, కార్మికుడు సంపత్‌తో చర్యలు జరిపారు.

నీళ్ల ట్యాంకర్ లారీలకు జీపీఎస్ పరికరాలు

నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.10 వేల జరిమానా

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరాలో జరుగుతున్న అవినీతిని అడ్డుకోవడానికి ట్యాంకర్ లారీలకు జీపీఎస్ పరికరాలు అమర్చి కంట్రోల్ రూం ద్వారా జలమండలి పర్యవేక్షిస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన లారీలకు రూ.10 వేల జరిమానా విధిస్తోంది. ఇలా మూడుసార్లు జరిగితే ఒప్పందం రద్దు చేయనున్నట్లు జలమండలి హెచ్చరించింది. చెన్నై నగరంలో నివసిస్తున్న సుమారు కోటి మందికి జలమండలి తరఫున రోజుకు 107 కోట్ల లీటర్ల తాగునీటిని ట్యాంకర్ లారీల ద్వారా సరఫరా చేస్తున్నారు. తాగునీటి కనెక్షన్లు లేని రోడ్డు వెంబడి తొట్టెలు, నమోదు చేసుకున్న గృహాలు, వాణిజ్య సంస్థలకు 452 లారీల ద్వారా 20 కోట్ల లీటర్లు సరఫరా చేస్తున్నారు. ఈ లారీలను మూడేళ్లపాటు ఒప్పంద ప్రాతిపదికన నడుపుతున్నారు. లారీ డ్రైవర్లు తొట్టెలలో నింపే నీటిని వాణిజ్య సంస్థలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు తలెత్తాయి. డబ్బు చెల్లిస్తున్న నీటిని కూడా ట్యాంకుల్లో పూర్తిగా నింపడం లేదు. దీంతో లారీ యజమానులు, డ్రైవర్లపై జలమండలికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటర్ ఫిల్లింగ్ కేంద్రాలలో లారీలలో అక్రమంగా నీరునింపి బయట విక్రయిస్తున్నందున జలమండలికి నష్టం వాటిల్లుతోంది. దీనిని అడ్డుకోవడానికి లారీలకు జీపీఎస్ పరికరాలు అమర్చి అవి ఎక్కడికి వెళ్తున్నాయో జలమండలి పర్యవేక్షిస్తోంది. అంతేకాకుండా లారీ ట్యాంకులకు సెన్సార్ అమర్చి ఫిల్లింగ్ కేంద్రాల నుంచి తీసుకెళ్తున్న నీటిని సంబంధిత ప్రాంతాలకు తీసుకెళ్తున్నారా? లేదా? అని గమనిస్తున్నారు. దీని గురించి జలమండలి అధికారులు మాట్లాడుతూ.. ప్రతి లారీ రిజిస్ట్రేషన్ నెంబరు ఆధారంగా స్మార్ట్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఫిల్లింగ్ కేంద్రంలో ఏ ప్రాంతానికి ఏ లారీ వెళ్లాలి, ఎన్ని లీటర్ల నీరు అందజేయాలన్న వివరాలు ఉన్నాయని చెప్పారు. నీరు పట్టుకునే ప్రాంతంలో సైతం పొందుపరచిన పరికరంలో స్మార్ట్ కార్డు పెడితే లారీ సామర్థ్యం మేరకు నీరు నిండుతుందని వివరించారు. ట్యాంకు నిండిన తర్వాత జీపీఎస్ పరికరం ద్వారా లారీ ఏ మార్గంలో వెళ్లాలన్న రూట్ మ్యాపు అందజేస్తారని తెలిపారు.

రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో మినీ హార్బర్లు

పెట్టుబడిదారులకు రాష్ట్ర మెరైన్ బోర్డు ఆహ్వానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో మినీ హార్బర్లను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర మెరైన్ బోర్డు పెట్టుబడిదారులను ఆహ్వానించింది. తమిళనాడు మెరైన్ బోర్డు రాష్ట్రంలోని ప్రైవేట్, మైనర్ పోర్టుల శాఖ కింద పనిచేస్తోంది. దీని నియంత్రణలో పలు జిల్లాల్లో 17 మినీ హార్బర్లున్నాయి. వీటిలో కొన్ని సక్రమంగా పనిచేయడం లేదు. ఇవి సరిగా పనిచేస్తే ఎగుమతి, దిగుమతులు పెరుగుతాయి. తద్వారా రాష్ట్ర మెరైన్ బోర్డుకు ఆదాయం అందడంతో పాటు స్థానికులకు ఉపాధి కూడా లభిస్తుంది. ఇందుకోసం అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో ఓ ప్రణాళిక రూపొందించారు. కానీ, అమలు పరచలేకపోయారు. ప్రస్తుతం హార్బర్లను పని చేయడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి శాఖ మంత్రి ఈవీ వేలు, కార్యదర్శి సెల్వరాజ్, మెరైన్ బోర్డు సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం 40ఏళ్ల తర్వాత కడలూరు హార్బర్‌ను కార్యాచరణలోకి తీసుకురావడానికి ఓ ప్రైవేట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని తర్వాత చెంగల్పట్టు జిల్లాలోని ముగైయూర్, విళుపురం జిల్లాలో పనైయూర్, కడలూర్ జిల్లాలో మరక్కాణం, నాగపట్టిణం జిల్లాలో సిలింబిమంగళం, తూత్తుకుడి జిల్లాలో విళుందుమావడి, మైలాడుదురై జిల్లాలో మనప్పాడు, కన్నియాకుమరి జిల్లాలోని వానగిరి తదితర 8 ప్రదేశాలలో మినీ హార్బర్‌లను నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం తమిళనాడు మెరైన్ బోర్డు పెట్టుబడిదారులను ఆహ్వానించింది. వీటిని 30 నుంచి 99 ఏళ్ల వరకు లీజుకు ఇవ్వనున్నారు. ఇక్కడ సముద్ర పర్యాటకం, నౌకాశ్రయ నిర్మాణం, చేపల ఆహార పరిశ్రమలను ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.

హార్బర్ ఏర్పాటు కానున్న ఓ ప్రదేశం

ఊత్తుకోటలో దుప్పట్ల పంపిణీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట పట్టణ పంచాయతీలో వంద మందికి పైగా శుభ్రతా కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి నాడార్ల సంఘం తరఫున వర్షపు కోట్లు, దుప్పట్లు, చీరలు అందజేసే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు సెల్వకుమార్ అధ్యక్షత వహించి సాయం పంపిణీ చేశారు.

శుభ్రతా కార్మికులతో సెల్వకుమార్ తదితరులు

కోర్కెల సాధనకు పింఛనుదారుల నిరసన

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద తమిళనాడు ఆల్ డిపార్ట్‌మెంట్స్ పెన్షనర్స్ అసోసియేషన్ తరఫున నిరసన కార్యక్రమం మంగళవారం జరిగింది. దీనికి జిల్లా అధ్యక్షుడు పన్నీర్‌సెల్వం అధ్యక్షత వహించారు. కోశాధికారి జ్ఞానశేఖరన్, కార్యదర్శి రవి, అఖిల భారత ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి పాల్గొని ప్రసంగించారు. కుదించిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, పెన్షన్ ఫండ్ నియంత్రణ చట్టాన్ని రద్దు చేయాలని, 1995 పీఎఫ్ పింఛనుదారులకు స్థిరమైన జీతం ఇవ్వాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు.

నిరసనలో పాల్గొన్న సంఘ సభ్యులు

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

ముగ్గురు పాఠశాల విద్యార్థుల మృతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ముగ్గురు పాఠశాల విద్యార్థులు మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. కృష్ణగిరి జిల్లా హోసూర్ తాలూకా నవదికి చెందిన మారియమ్మన్ ఆలయ పూజారి జగన్నాథన్ కుమారుడు 9వ తరగతి చదువుతున్న మదన్(14), మిడిగిరిప్పళ్ళికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి బీరేంద్రసింగ్ కుమారుడు 8వ తరగతి చదువుతున్న అరియన్ సింగ్(13), అదే ప్రాంతానికి చెందిన ప్రైవేట్ పాఠశాల వాహన డ్రైవర్ మోహన్‌బాబు కుమారుడు 9వ తరగతి చదువుతున్న హరీష్(14) స్నేహితులు. సోమవారం మదన్ పాఠశాలకు వెళ్లలేదు. సోమవారం సాయంత్రం మదన్ తన తండ్రి ద్విచక్ర వాహనం తీసుకుని తాను చదివే పాఠశాలకు వెళ్లి అరియన్ సింగ్‌ను ఎక్కించుకొని తర్వాత అందివాడికి వెళ్లి అక్కడ హరీష్‌ని ఎక్కించుకొని వెళ్తున్నాడు. మత్తగిరి కూడలి ప్రాంతంలో ఆగి ఉన్న లారీని వేగంగా వెళ్లి ఢీకొట్టడంతో ముగ్గురు ఎగిరి దూరంగా పడ్డారు. అరియన్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందగా మదన్, హరీష్‌ను స్థానికులు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయారు. మత్తగిరి పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టానికి హోసూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని లారీ డ్రైవరును అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతులు (పాతచిత్రాలు)

అగ్నిప్రమాదంలో గాయపడిన తల్లి, కుమార్తె...

కాంచీపురం: కాంచీపురం పిళ్లయార్‌పాళ్యం సమీపం లింగప్పన్ ఒత్తవాడై వీధికి చెందిన మణిమేఘలై(29)కు కుమార్తె కృభాషిణి (8) ఉంది. ప్రస్తుతం మణిమేఘలై గర్భం దాల్చడంతో పుట్టింటికి వెళ్లింది. రెండు రోజుల క్రితం కుమార్తెకు వేడి నీళ్లు కాచడానికి గ్యాస్ స్టౌ వెలిగించింది. నీళ్లు కాగిన తరువాత స్టౌ ఆపి స్నానాల గదిలో కుమార్తెకు నీళ్లు పోస్తుండగా గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకుని తల్లి, కుమార్తె గాయపడ్డారు. వారిని కాపాడిన స్థానికులు కాంచీపురం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నై కీళ్‌పాక్కం ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి, కుమార్తె మంగళవారం మృతి చెందారు.

కృభాషిణి, మణిమేఘలై (పాతచిత్రాలు)

లోయలో పడిన మహిళ...

విల్లివాక్కం: నీలగిరి జిల్లా కున్నూర్ సమీపం ఒట్టుపట్టరై సమీపంలోని వళ్లువర్ నగర్‌కు చెందిన కూలీ విన్సెంట్ భార్య మేరీ రిఫేలా(56). ఈమె సోమవారం మేకలను వాసుగి నగర్ ప్రాంతానికి మేతకు తోలుకెళ్లింది. అక్కడ ప్రమాదవశాత్తు 150 అడుగుల లోయలో పడి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న అరవంగాడు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో మునిగి వ్యక్తి...

వేలూరు: వేలూరు పాత జీపీహెచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన ఇళంగోవన్ (52) సోమవారం కుమారుడు సత్యమూర్తితో కలిసి జీఆర్ పాళైయం చెరువులో చేపలు పడుతున్నాడు. మద్యం మత్తులో ఉన్న ఇళంగోవన్ జారి చెరువులో పడి మునిగిపోయాడు. తండ్రిని కాపాడేందుకు యత్నించిన సత్యమూర్తి బురదలో చిక్కుకున్నాడు. స్థానికులు వెంటనే తాడుతో సత్యమూర్తిని కాపాడారు. సమాచారం మేరకు అరియూర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని ఇళంగోవన్ మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కోత్తగిరిలో చిరుత...

విల్లివాక్కం: నీలగిరి జిల్లా కోత్తగిరి కట్టబెట్టు అటవీ సర్కిల్ పరిధి కణ్ణేరిమూక్కు సమీపంలోని నారవారి గ్రామంలో ఉచ్చులో చిక్కుకొని చిరుత మృతి చెందింది. వన్యప్రాణులు తోటలను ధ్వంసం చేస్తుండటంతో స్థానికులు అధికారులకు తెలియకుండా ఉచ్చులు వేశారు. నారగిరి గ్రామంలో చిరుత మృతి చెందినట్లు సోమవారం అటవీశాఖ సిబ్బంది సమాచారం అందింది. ఘటనా స్థలిలో నాలుగేళ్ల ఆడ చిరుత కళేబరాన్ని స్వాధీనం చేసుకొని వెటర్నరీ వైద్యుడితో పరీక్ష చేయించి దహనం చేశారు.

వ్యక్తి ఆత్మహత్య కేసులో ఆరుగురి అరెస్టు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా పరమత్తివేలూర్ డివిజన్ తిడుమల్ రాజాంపాలయానికి చెందిన శివషణ్ముగం(37) మదురైకి చెందిన దళారులు కస్తూరి, ముత్తులక్ష్మి, వేల్‌మురుగన్, శంకర్ అలియాస్ నారాయణన్, తమిళ్‌సెల్వి తదితరులతో తాను రెండో పెళ్లి చేసుకోవడానికి యువతిని చూడాలని చెప్పారు. దీంతో వారంతా కలిసి వివాహిత అయిన జ్యోతిమణి అలియాస్ దీపతో మార్చి 7వ తేదీ పెళ్లి చేశారు. అందుకుగాను మధ్యవర్తులకు శివషణ్ముగం రూ.1.20 లక్షలు కమిషన్ ఇచ్చారు. వివాహం జరిగిన మరుసటి రోజు భర్తతో గొడవ పెట్టుకున్న జ్యోతిమణి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన శివషణ్ముగం లేఖ రాసి ఈ నెల 10వ తేదీ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకున్న నల్లూర్ పోలీసులు జ్యోతిమణి, దళారులు ముత్తులక్ష్మి, వేల్‌మురుగన్, శంకర్ అలియాస్ నారాయణన్, తమిళ్‌సెల్వి, కస్తూరిలను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వివాహితపై హత్యకు యత్నించిన యువకుడు...

వేలూరు: వేలూరు జిల్లా గుడియాత్తంకి చెందిన 25ఏళ్ల యువతికి ఐదేళ్ల క్రితం వివాహమైంది. అభిప్రాయభేదాలతో భార్యాభర్తలు విడిపోయారు. ఆమెకు ఐదేళ్ల కుమారుడున్నాడు. ఇదిలా ఉండగా గుడియాత్తం ఎల్ఐసీ కాలనీకి చెందిన 24ఏళ్ల ధనుష్‌కుమార్ చెన్నైలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇతని బంధువు ఇంట్లో సదరు మహిళ పనిచేస్తోంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరు కలిసి సోమవారం బాలమతి కొండపై ఉన్న ఆలయాని కెళ్లారు. అక్కడ మహిళ తనను పెళ్లి చేసుకోమని ధనుష్‌కుమార్‌ని బలవంతం చేసింది. నిరాకరించిన అతను ఆమెపై బండరాయితో దాడిచేసి హత్య చేయడానికి యత్నించాడు. స్థానికులు రావడంతో అక్కడి నుంచి పారిపోయాడు. గాయపడిన ఆమెను వేలూరు అడుక్కంపారై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధనుష్‌కుమార్‌ని అరెస్టు చేశారు.

యువతి అసభ్యకర ఫొటోలు పోస్టు చేసిన వ్యక్తి...

ప్యారిస్: చెన్నై ఆదంబాక్కం ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల యువతి పేరిట గుర్తు తెలియని వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్‌లో పలు నకిలీ ఖాతాలు ప్రారంభించి ఆమె ఫొటోలను అసభ్యకరంగా చిత్రీకరించి పోస్టు చేశారు. ఈ విషయమై బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆదంబాక్కం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం ధర్మపురికి చెందిన గణపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. దర్యాప్తు అనంతరం అతన్ని సోమవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

నిందితుడు గణపతి

రూ.1.29 లక్షల నగదు స్వాధీనం

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది అవకతవకలకు పాల్పడుతున్నారని అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదులందాయి. ఈ క్రమంలో డీఎస్పీ గణేష్ నేతృత్వంలో మంగళవారం అధికారులు కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. లెక్కలోకి రాని రూ.1.29 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. విధుల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ సురేష్‌పై శాఖాపరమైన చర్యలు చేపట్టనున్నట్లు గణేష్ తెలిపారు.

దిల్లీ పోలీసుల పేరుతో నగదు మోసం

నిందితుడిని పోలీసు కస్టడీకి తీసుకుని దర్యాప్తు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై కొళత్తూర్‌కి చెందిన రమా అనే మహిళకి ఫోన్ చేసిన ఓ వ్యక్తి.. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు వెరిఫికేషన్ కోసం చేశామని, రూ.1.90 లక్షల బిల్లు చెల్లించలేదని తెలిపారు. తన వద్ద క్రెడిట్‌కార్డు లేదని ఆమె చెప్పడంతో దిల్లీ పోలీసులకి కనెక్షన్ కలుపుతున్నట్లు చెప్పాడు. ఏప్రిల్ 14 నుంచి 17వ తేదీ వరకు దిల్లీ పోలీసుల్లా మాట్లాడి ఆమెను, ఆమె కోడలిని బెదిరించారు. ఇద్దరిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపి రమా బ్యాంకు ఖాతాలోని రూ.17.40 లక్షలు కాజేశారు. అనంతరం మోసపోయినట్లు తెలుసుకున్న రమా సైబర్ క్రైం పోలీసులకి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆమె నగదు పంపిన బ్యాంకు ఖాతా వివరాలను సేకరించి పరిశీలించారు. ఆ ఖాతా నుంచి పలు బ్యాంకు ఖాతాలకు నగదు వెళ్లినట్లు గుర్తించారు. అనంతరం తూత్తుకుడికి చెందిన ఆనంద్‌కుమార్‌ని అరెస్టు చేశారు. అతను తన కుటుంబ సభ్యుల పేరిట, ఇంటి పక్కన ఉండేవారి పేర్లపై బ్యాంకు ఖాతాలను ప్రారంభించి, అందుకుగాను వారికి కమిషన్ ఇచ్చేవాడని తెలిసింది. అదేవిధంగా బ్యాంకు ఖాతాల వివరాలను మిగిలిన నిందితులకు ఇచ్చి కమిషన్ పొందడమే కాకుండా ఆ బ్యాంకు ఖాతాల్లోకి వచ్చే నగదు చెక్కులను పొంది నగదు విత్‌డ్రా చేసి ఇచ్చేవాడని తేలింది. అనంతరం అతన్ని కోర్టులో హాజరుపరిచి పుళల్ జైలుకి తరలించారు. ఈ నేపథ్యంలో అతన్ని సోమ, మంగళవారాలు పోలీసు కస్టడీకి తీసుకొని దర్యాప్తు చేశారు.

వృద్ధుడి ఆత్మహత్య

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా కాట్పాడికి చెందిన ఏళుమలై (60) కూలీ. ఇతని భార్య గతేడాది మృతిచెందింది. అప్పటినుంచి మనోవేదనతో ఉన్న ఏళుమలై మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి విషం తాగి స్పృహకోల్పోయాడు. గమనించిన స్థానికులు వేలూరు అడుక్కంపారై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఘటనపై కాట్పాడి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెకానిక్...

రెడ్‌హిల్స్: తూత్తుకుడి జిల్లా కళుగుమలైకి చెందిన మహేశ్వరన్ (23) మెకానిక్. ఈయన తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీప పుళల్‌లోని ఓ కర్మాగారంలో పనిచేస్తున్నాడు. ఈయన నివాసం ఉంటున్న అద్దె గదిలో సోమవారం రాత్రి ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకుగల కారణాలు తెలియలేదు. పుళల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్‌లో భోజనం చేస్తున్న రౌడీ హత్య

మదన్‌కుమార్ (పాతచిత్రం)

సేలం, న్యూస్‌టుడే: తూత్తుక్కుడి పెరియార్ నగర్‌కు చెందిన మదన్‌కుమార్ (28), తరువైకుళం ప్రాంతానికి చెందిన లూకాస్‌మణి మధ్య పాతకక్షలున్నాయి. గత జూన్‌లో లూకాస్‌మణిపై దాడి చేసిన మదన్‌కుమార్ హతమార్చినట్లు ఆరోపణలున్నాయి. ఆ కేసుకు సంబంధించి హాజరయ్యే నిమిత్తం మదన్‌కుమార్ మంగళవారం సేలం పోలీసు స్టేషన్ చేరుకున్నాడు. స్టేషన్ పక్కనే ఉన్న ఓ హోటల్‌లో భోజనం చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై కత్తితో దాడి చేసి దారుణంగా హతమార్చారు. పక్కనే ఉన్న అతని భార్య మోనిషా భయంతో పరుగులు తీసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ముళ్లపొదల్లో వ్యక్తి మృతదేహం లభ్యం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరు సమీపం రామారెడ్డిపాళ్యం గ్రామ పొలిమేరలో కుశస్థలి నది ఒడ్డున దట్టమైన ముళ్లపొదలు ఉన్నాయి. ఇందులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉండడాన్ని స్థానికులు మంగళవారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతు ఇంటిపై పెట్రోల్ బాంబు దాడి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీప పుదుమావిలంగై గ్రామానికి చెందిన శివరాజ్ రైతు. ఈయన తన కుటుంబ సభ్యులతో సోమవారం రాత్రి ఇంట్లో ఉండగా ద్విచక్ర వాహనాలపై వచ్చిన వ్యక్తులు పెట్రోల్ బాంబులు విసిరి పారిపోయారు. అదృష్టవశాత్తు ఎవరికీ ప్రమాదం జరగలేదు. శివరాజ్ ఫిర్యాదు మేరకు కడంబత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

వైకాపా హయాంలో ప్రకృతి వనరులను కొల్లగొట్టిన అక్రమార్కులు కూటమి పాలనలోనూ చెలరేగుతున్నారు. కొన్నిచోట్ల ఫ్యాను పార్టీ నుంచి వలస వచ్చిన నేతలు దందాకు పాల్పడుతుండగా మరికొన్నిచోట్ల అధికార బలంతో స్థానిక నాయకులే రంగంలోకి దిగారు. తిరుపతి జిల్లాలో ప్రధానంగా రేణిగుంట మండలంలో, చిత్తూరు జిల్లా పాలసముద్రంలో కనిపించిన చెరువులు, కొండలు, గుట్టలను కొల్లగొట్టి మట్టిని అమ్ముకుంటున్నారు.- **ఈనాడు- తిరుపతి**

గుట్టక్కుమంటున్నా గప్‌చుప్!

- రేణిగుంట, పాలసముద్రంలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా
- నామమాత్రపు చర్యలతో సరిపెడుతోన్న యంత్రాంగం

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైకాపా హయాంలో ఓ నాయకుడు రేణిగుంటను కేంద్రంగా చేసుకుని మట్టి అక్రమ రవాణాకు దిగాడు. మల్లెమడుగు సమీపంలో ఓ కొండనే గుటుక్కుమనిపించాడు. ఎన్నికలకు ముందు తెదేపాలో చేరిన ఈయన కీలక ప్రజాప్రతినిధి అనధికారిక పీఏతో జత కట్టి సహజ సంపద కొల్లగొడుతున్నారు.

పాలసముద్రం: బలిజకండ్రిగలో మట్టి తవ్వకాలు (పాతచిత్రం)

నిఘా

రోడ్డు వేసి.. వాహనాల రాకపోకలు

రేణిగుంట మండలంలోని మల్లెమడుగు వెనుక భాగంలోని కొండను వైకాపా హయాంలో ఛిద్రం చేసి గ్రావెల్ తవ్వించిన నేత.. ఇప్పుడు రెండో కొండపై పడ్డారు. టిప్పర్లు వెళ్లేందుకు వీలుగా జలాశయంలోకి నీరు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా రోడ్డు వేశారు. రాత్రంతా వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. ఇలా ఒక్కపూటే దాదాపు 100 టిప్పర్ల గ్రావెల్.. చెన్నై, తిరుపతి నగరంలోని వెంచర్లకు తరలుతోంది. ఒక్క ట్రిప్పునకు రూ.30వేలు వసూలు చేస్తున్నారు. ఒక్క రాత్రి సంపాదనే రూ.30 లక్షలు ఉందంటే ఏవిధంగా అక్రమ రవాణా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో కీలక ప్రజాప్రతినిధికీ వాటాలు అందుతున్నాయి.

మల్లెమడుగు జలాశయం వెనుక భాగంలోని కొండ వద్ద జరిపిన తవ్వకాలు

చెరువా.. లోయా.. అన్నట్లుగా..

తిరుపతి కలెక్టరేట్‌కు సమీపంలోని తూకివాకం పెద్ద చెరువుది మరో వ్యథ. జాతీయ రహదారి నిర్మాణం ముసుగులో 15- 20 అడుగుల లోతు వరకు మట్టి తీశారు. భారీగా వర్షాలు పడి చెరువు నిండితే పశువులు అటుగా వెళితే గుంతలో పడి మరణించడం ఖాయం. మనుషుల ప్రాణాలకూ ముప్పు వాటిల్లేలా తవ్వకాలు చేశారు. కొత్రమంగళం, వెంకటాపురం చెరువుల నుంచి అక్రమంగా మట్టి రవాణా జరుగుతోంది. చెరువులా? లోయలా? అన్న చందంగా తవ్వకాలు జరుపుతున్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఆదాయం రావడంలేదు. అయినా జలవనరులు, రెవెన్యూ, గనుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలంటేనే జంకుతున్నారు.

ఫిర్యాదులు వస్తే గానీ..

చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం బలిజకండ్రిగ, అత్తిమాంజేరిపేట ఉన్నత పాఠశాల పక్కన, వడకుప్పం వద్ద సైతం ఇష్టారాజ్యంగా చెలరేగుతున్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు తూతూమంత్రంగా రెవెన్యూ అధికారులు ఒకట్రెండు టిప్పర్లు సీజ్ చేస్తున్నారు. వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తేనే అక్రమార్కులు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

శాస్త్రోక్తంగా తిరుమంజనం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ముందురోజు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని తిరుమలలోని శ్రీవారి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఇసుక ఉచితానికా.. వ్యాపారానికా?

- సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు ఉచిత ఇసుక అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం కాస్త పక్కదారి పడుతోంది. కొందరు రాజకీయ నేతల అండతో సొమ్ము చేసుకుంటున్నారు. నది నుంచి విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్నారు.

ఓజిలి మండలం ఉమ్మాయిపాళెం సమీపంలోని ప్లాంట్ వద్దకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టరు

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ పరిధిలో కొత్తగా పలు కంపెనీలు వస్తున్నాయి. ఇప్పటికే పనులు జరుగుతున్నాయి. పరిసర ప్రాంతాల్లో డిమాండు దృష్ట్యా.. స్వర్ణముఖి నదిలో ఇసుక తరలించేందుకు అనువుగా దగ్గర్లో మిక్సర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వ్యాపారానికి వినియోగిస్తున్నారు. మండలంలోని చిగురుపాడు పంచాయతీ పరిధిలో ఇటీవల కొందరు మిక్సర్ ప్లాంట్లు పెట్టారు. దీనికి గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. పంచాయతీకి తెలియకుండానే రాజకీయ నాయకుల జోక్యంతో చేస్తున్నారు. ఇక్కడికి ఓజిలి మండలం జోష్యులవారికండ్రిగ నుంచి స్వర్ణముఖినది ఇసుకను తరలిస్తున్నారు. ఓజిలి మండలం ఉమ్మాయిపాళెం సమీపంలో మరో ప్లాంటు అమర్చారు. ఇక్కడికీ స్వర్ణముఖినది నుంచే ఇసుక తరలిస్తున్నారు. దీంతో నది ఎడారిలా మారుతోంది. ఈ విషయమై తహసీల్దారు రాజేంద్రను అడగ్గా.. ఇసుక తరలింపులపై నిబంధనల మేరకు నడుచుకుంటామన్నారు.

నాయుడుపేట మండలం చిగురుపాడు పరిధిలోని మిక్సర్ ప్లాంట్

అసలే ఎండ.. అరచేయే అండ

ఎండలు మండిపోతుండటంతో రుయా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు అల్లాడుతున్నారు. స్ట్రెచర్‌పై రోగిని ఓ విభాగం నుంచి ఇంకో విభాగానికి పరీక్షల కోసం తీసుకెళ్తున్న క్రమంలో మంగళవారం ఉదయం పది గంటలకే భానుడి భగభగలు ఉండటంతో బంధువు చేయి అడ్డుగా ఉంచుతూ కనిపించారు. రోగులు ఇబ్బంది పడకుండా గ్రీన్‌షేడ్ క్లాత్ ఏర్పాటు చేసినా ఎండలు తగ్గాయని ఇటీవల తొలగించారు.- **ఈనాడు, తిరుపతి**

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల: ఎలాంటి టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 74,149 మంది దర్శించుకోగా రూ.4.72 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam – 517 426, Chittoor Dist., A.P
Accredited by NAAC with 'B' Grade
College Code: DRAVSF
University College of Engineering and Technology
Admissions Open – 2025
Courses Offered
❖ B.Tech CSE
❖ B.Tech CSE with AI & ML
❖ MCA
❖ MBA
Facilities Available
❖ Separate Hostels for Boys & Girls
❖ 1M1B Training Centre for Skilling
❖ Industry Linkages & Career Support
❖ Central Digital Library
❖ Dedicated Placement Cell
❖ WiFi Enabled Campus
❖ Excellent Sports Infrastructure
❖ University Health Centre
GOVERNMENT FEE REIMBURSEMENT AVAILABLE
For Further Details Contact: 9949031968
Visit Website : www.dravidianuniversity.ac.in

అపోలో నిపుణులను సంప్రదించండి
Apollo HOSPITALS
ఇఎన్‌టి, తల & మెడ సర్జరీ క్లినిక్ @ అరగొండ
తేది: ఆదివారం, 20 జులై 2025
సమయం ఉ.10.30.గం నుంచి మ.2.00గంవరకు
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
డా. ఎస్.శ్యాం కుమార్
MS (ENT), AIIMS
కన్సల్టెంట్ ఇఎన్‌టి, తల మరియు మెడ సర్జన్
మీకు ఈ దిగువ లక్షణాలు/రుగ్మతలు ఉన్నట్లయితే, మా వైద్యనిపుణుడిని సంప్రదించండి:
- బొంగురు గొంతు/గొంతు మారడం మరియు మెడ వాపు
- థైరాయిడ్ సమస్యలు
- దీర్ఘకాలిక గొంతు నొప్పి
- నోటిలో పుండ్లు
- నోరు మరియు మెడ క్యాన్సర్లు
- మింగడంలో కష్టం
- ముక్కులో నుంచి రక్తం కారడం
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915
రోబోట్ ఖచ్చితత్వం సర్జన్ నైపుణ్యం
తక్కువ నొప్పి & త్వరితంగా కోలుకోవడం
రోబోటిక్ సర్జరీలు చేయబడుతాయి.
కార్డియోథొరాసిక్ · మోకాలిమార్పిడి /వెన్నెముక · కొలోరెక్టల్ · తల & మెడ · యురాలజి · బేరియాట్రిక్ · గైనకాలజి · పిడియాట్రిక్ · ఆంకాలజి
15000+ రోబోటిక్ సర్జరీలు చేయబడినవి
మరిన్ని వివరాలకు సంప్రదించండి: : 72999 42572

35వ వర్ధంతి
మీరు వెళ్ళినది తిరిగిరాని లోకము
మాకు మిగిలినది తీరని దుఃఖము
మీ జ్ఞాపకాలతోనే బ్రతుకుతున్నాము.
మా ఇలవేలుపు
కీ॥శే॥ శ్రీ N.A.K. చెంగల్రాయశెట్టి
నీలం దాసార్లపల్లి, వి.కోట
మరణం: 16-7-1990
డా॥ ఎన్.ఎస్.రఘుపతి, డా॥ సి.కె.లక్ష్మీదేవి
M.D., D.C.H., తిరుపతి M.B.B.S., D.L., M.D.
మనుమడు: డా॥శశాంక్ నీలం M.B.B.S., M.D. DNB Cardiology
డా॥ నీలిమ శశాంక్ DNB, Anaesthesia
శ్రీమతి ప్రియాంక ఆర్.శివకుమార్
B.Tech, MS. అమెరికా B.Tech, MBA, అమెరికా
ఓం సాయి కార్తీక్ - గహన్ - శాన్విక తనిష్క

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ శ్రీమతి ఆర్. సుభద్రమ్మ గారు
3వ క్రాసు, కేశవాయనగుంట, అనంత లా కాలేజ్ దగ్గర, తిరుపతి
అలసి సొలసిన మనస్సుకు నీ చిరునవ్వే ఆలంబనగా మా ఉన్నతిని కాంక్షించే మా మార్గదర్శిగా ...
ప్రేమానురాగాలకు ప్రతిరూపమై మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి ఇలవేల్పు
శ్రీమతి ఆర్. సుభద్రమ్మ గారు తేది 15-07-2025వ తేది స్వర్గస్థులైనారు.
దహనక్రియలు తేది 16-07-2025 బుధవారం మ॥ 2 గం॥లకు తిరుపతిలోని కరకంబాడి రోడ్డు వద్దనున్న గోవిందధామం నందు జరుగునని తెలియజేయడమైనది.
శోకతప్త హృదయాలతో ...
భర్త : రెడ్డివారి ప్రభాకర్ రెడ్డి, Retd., Spl. Deputy E.O., TTD, Tirupati.
కుమారులు : శ్రీమతి & శ్రీ ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీమతి & శ్రీ రాజేష్
కుమార్తె : శ్రీమతి రమ - అల్లుడు : సునీల్ కుమార్, మనవడు, మనవరాళ్ళు
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

MIOT HOSPITALS OUTREACH CLINIC TIRUPATI
MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి
న్యూరాలజీ
రోగ లక్షణాలు మరియు రుగ్మతలు:
- తలనొప్పితో కూడిన వాంతులు
- ఫిట్స్ / మూర్ఛ • ఆకస్మిక అంధత్వం
- ముఖం / మెడ / వెనుక భాగాలలో నొప్పి
- ఆందోళన • శరీర అవయవాల బలహీనత
- చెవుల్లో శబ్దం / వినికిడి లోపం • డిప్రెషన్
- నిద్ర రుగ్మతలు • స్ట్రోక్ / పక్షవాతం
- వణుకు/ అసాధారణ కదలికలు • పార్కిన్సన్
- మెదడు కణితులు
Dr. M.M Salahudeen
MBBS, MCh (Neurosurgery)
Senior Neurosurgeon
సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
తేదీ మరియు సమయం: 19 జూలై 2025 శనివారం (10am - 5pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

కలిసికట్టుగా జరుపుకునే వేడుకలకు
మినిస్టర్ వైట్®
పంచెలు · చొక్కాలు · ఫ్యాబ్రిక్ · లోదుస్తులు
ఇప్పుడు మన తిరుపతిలో
2వ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్
జూలై 16, 2025
బుధవారం • ఉదయం 11 గంటలనుండి

EXCLUSIVE BRAND STORES
11-1-241, 242, 243, గాంధీ రోడ్, తిరుపతి | PLOT NO.6, హథీరాంజీ కాలనీ, తిరుపతి
P : 0877 2253339 | www.ministerwhite.com | @ministerwhiteofficial

రామిరెడ్డి రాయలసీమ విద్యా సంస్థల వారి
SREE RAMA ENGINEERING COLLEGE-SRET
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu) - Recognised under Section 2(F) of the UGC Act, 1956
ACCREDITED BY NAAC WITH Grade 'A'
Rami Reddy Nagar, Karakambadi Road, Tirupati - 517507 |
Ph: 99634 66669, 97045 66669 | www.sreerama.ac.in | Email: info@sreerama.ac.in
Sri. M.RAMI REDDY, M.A., H.D.C. Chairman
A/C HOSTEL FACILITY FOR GIRLS WITHIN CAMPUS
COUNSELLING CODE:EAPCET/ECET/ ICET / PGECET
SRET
COURSES OFFERED
B.Tech Courses
CE - Civil Engineering
EEE - Electrical & Electronics Engineering
ME - Mechanical Engineering
ECE - Electronics & Communication Engineering
CSE - Computer Science Engineering
AI&DS - Artificial Intelligence & Data Science
AI&ML - Artificial Intelligence & Machine Learning
M.Tech Courses
SE - Structural Engineering
ES - Embedded Systems
VLSID - VLSI Design
CSE - Computer Science & Engineering
MBA - Master of Business Administration
Salient Features : Highly Qualified & Experienced Faculty · Fully Equipped Laboratory · Ragging Free Campus · Hygienic Canteen & Lush Green Campus · A/c Hostel Facility for Girls within the campus · 80% of the Eligible Students are getting jobs · Campus under CCTV Surveillance · Each Classroom with LCD Projector for blended / hybrid learning · Bus Facility from Srikalahasthi, Kodur, Chandragiri, Venkatagiri
Follow us sreeramaengineeringcollege · sreerama engineeringcollege
SRI MANNEM RAMI REDDY, Chairman M.A, H.D.C. | M.ARAVIND KUMAR REDDY, DIRECTOR & JOINT SECRETARY B.E., M.Tech., MBA (London) | M.RAMASUBBA REDDY, SECRETARY B.E., MBA (London)

(c) eenadu

కోట మండలం నెల్లూరుపల్లి పంచాయతీ పరిధిలోని వీపీ అగ్రహారంలో రామయ్యకు 82 సెంట్లు పట్టాభూమి ఉంది. సాగరమాల రోడ్డు నిర్మాణానికి ఈభూమిని సేకరించారు. సరైన పత్రాలు లేవనే కారణంతో ఇంత వరకు పరిహారం ఇవ్వలేదు. భూమి కోల్పోయి జీవనం లేక ఇబ్బందులు పడుతున్నారు.

వీపీ అగ్రహారానికి చెందిన మౌలమ్మకు చెందిన 42 సెంట్ల భూమిని సాగరమాల రోడ్డు నిర్మాణానికి సేకరించారు. పరిహారం ఇంత వరకు అందలేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంది.

పరిహారం.. పక్కా నాటకం

- సా..గుతున్న పంపిణీ
- ఆందోళనలో సాగరమాల రోడ్డు నిర్వాసితులు
- చోద్యం చూస్తున్న అధికారులు

కోట, న్యూస్‌టుడే: కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానంగా భారతమాల పరియోజన కింద నాయుడుపేట నుంచి తూర్పు కనుపూర్ వరకు 34.88 కిలోమీటర్లకు ఆరు వరుసల సాగరమాల రోడ్డు పనులు రూ.961.20కోట్లతో రెండేళ్లుగా కొనసాగుతునే ఉన్నాయి. కోట మండలం రుద్రవరం, ఊనుగుంటపాళెం, చెందోడు, గూడలి, నెల్లూరుపల్లి, కొత్తపాళెం, సిద్ధవరం గ్రామాల మీదుగా చిల్లకూరు మండలం తూర్పుకనుపూర్ వరకు 16.5 కిలోమీటర్ల వరకు పనులు జరుగుతున్నాయి. 34.88కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి 1,300 మంది రైతులకు చెందిన 730 ఎకరాలు భూములు సేకరించారు. అందులో 630 ఎకరాలకు పరిహారం అందజేశారు. ఇంక వంద ఎకరాలకు పరిహారం అందాల్సి ఉంది.

పనులు అడ్డుకున్నా..

కోట మండలంలోని ఊనుగుంటపాళెం, చెందోడు, నెల్లూరుపల్లి, వీపీఅగ్రహారం గ్రామాల్లో 40 మంది రైతులకు పైగా పరిహారం అందాలి. నెలలు తరబడి తిరుగుతున్నా రాలేదు. దీంతో ఆగ్రహంతో రైతులు పలు పర్యాయాలు పనులు అడ్డుకున్నారు. ధర్నాలు, ఆందోళనలు, బైఠాయింపులు, నిరసనలు చేశారు. దీంతో జేసీ, సబ్‌కలెక్టర్, తహసీల్దారు జయజయరావు, రెవెన్యూ అధికారులు

నెల్లూరుపల్లి పంచాయతీలో పనులు చేస్తున్న సాగరమాల రోడ్డు ఇదే..

గ్రామసభలు నిర్వహించి అవసరమైన పత్రాలు లేక పరిహారంలో జాప్యం జరుగుతుందని విచారించి అందజేస్తామని సర్దుబాటు చేసి పనులు జరిగేలా చూశారు. కానీ నేటికీ పరిహారం అందలేదు.

అర్హు లందరికీ అందజేస్తాం

వీరికి భూములకు సంబంధించిన పత్రాలు లేవు. గ్రామసభలు నిర్వహించి పంచనామా చేసి రైతులను ఎంపిక చేశాం. త్వరలోనే అర్హులందరికీ పరిహారం అందుతుంది. రోడ్డు పనులు అడ్డుకోవడం చట్టరీత్యా నేరం.

- జయజయరావు, తహసీల్దారు, కోట

జలం.. ప్రత్యామ్నాయమే శరణ్యం

దుస్థితికి చేరిన సూర్య పుష్కరిణి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీజ్ఞానప్రసూనాంబికతో పాటు శ్రీకాళహస్తీశ్వరునికి నిత్యం అభిషేక నిర్వహణకు సూర్యపుష్కరిణి జలాన్ని మాత్రమే వినియోగిస్తుంటారు. పురాణ ప్రాశస్త్యం ప్రకారం ఏళ్ల తరబడి అలాగే నిర్వహిస్తూ వచ్చారు. ఎంతటి దుర్భిక్ష పరిస్థితులు ఎదురైనప్పటికీ ఇక్కడి బావిలో నీరు మాత్రం అందుబాటులో ఉంటూ వచ్చింది. ప్రస్తుతం నీటి నిల్వలు అందని కారణంగా చంద్ర పుష్కరిణి నీటితో అభిషేకాలు చేపట్టాల్సి వస్తోంది.

ప్రాశస్త్యం.. ఎంతో వైభవం..: ముక్కంటి ఆలయానికి సంబంధించి కైంకర్యాలు, అభిషేకాల నిర్వహణ ఇక్కడి ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తూ వస్తున్నారు. సన్నిధివీధిలోని శ్రీసూర్యనారాయణమూర్తి ఆలయాన్ని ఆనుకుని ఉన్న సూర్యపుష్కరిణి జలాలను అభిషేక సేవలకు వినియోగిస్తుంటారు. ఇక ప్రసాదాల తయారీ కోసం ఈ బావికి ఎదురుగా ఉన్న చంద్ర పుష్కరిణి నీటిని వాడుతుంటారు. ఇవి రెండు అందుబాటులో లేని పక్షంలో ముక్కంటి ఆలయంలోని సరస్వతీ బావి నుంచి నీటిని అభిషేకాలకు వినియోగించేలా అప్పట్లోనే ఏర్పాట్లు సిద్ధం చేశారు. అయితే ప్రస్తుతం దీర్ఘకాలంగా చంద్ర పుష్కరిణి నీటితో అభిషేకాలు జరుపుతున్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని నిత్య అభిషేకాలకు జలాన్ని వినియోగించే బావి

బావిలో నీటి నిల్వలు

సూర్యపుష్కరిణిపై అశ్రద్ధ..: ముక్కంటి ఆలయంలోని స్వామి, అమ్మవార్లకు నిత్య అభిషేక జలాల కోసం ఏర్పాటు చేసిన సూర్య పుష్కరిణి విషయంలో అశ్రద్ధ స్పష్టంగా కన్పిస్తోంది. పుష్కరిణిలో పూడికతీత పనులు సక్రమంగా చేపట్టని కారణంగా నీటి ఊట తగ్గిపోయింది. పాతిక అడుగుల దూరంలో ఉన్న సువర్ణముఖి నదికి నిండుగా నీటి ప్రవాహం వచ్చినా ఇక్కడి పుష్కరిణి లోకి నీళ్లు చేరకపోవడం గమనార్హం. మళ్లీ ఊట నిల్వలు సమృద్ధిగా చేరే విధంగా ఇక్కడి పుష్కరిణిని అభివృద్ధి పరిచి నిత్యం ఇక్కడి జలాలతో అభిషేకాలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు

తిరుపతి (విద్య): బ్రిడ్జి కోర్సులు పూర్తి చేసిన ఐటీఐ అభ్యర్థుల నుంచి ద్వితీయ సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 17వ తేదీలోపు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా.వై.ద్వారకానాథ్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. అర్హత పొందిన విద్యార్థులు 19న ఒరిజినల్ ధ్రువపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని, సీటు పొందిన అభ్యర్థులు అదేరోజున రూ.6,000 ఫీజు చెల్లించాలన్నారు. పాలిసెట్ చివరి విడత ప్రవేశాలు ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 20వ తేదీ వరకు ధ్రువపత్రాల సవరణ, వెబ్ ఆప్షన్ల నమోదు ఉంటుందన్నారు.

17న ఐఐటీ ఆహారశుద్ధి కేంద్రం ప్రారంభం

తిరుపతి కలెక్టరేట్, ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో నూతనంగా నిర్మించిన ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ గురువారం ప్రారంభించనున్నట్లు ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ తెలిపారు. బుధవారం జిల్లాకు వస్తున్న ఆయన తిరుపతి తాజ్ హోటల్‌లో బస చేస్తారు. 17న తెల్లవారుజామున తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని కలెక్టరేట్ ఓ ప్రకటనలో పేర్కొంది.

నౌకా నిర్మాణ భూములపై కసరత్తు

వాకాడు, న్యూస్‌టుడే: తూపిలిపాలెంలో నిర్మించ తలపెట్టిన దుగరాజపట్నం నౌకా నిర్మాణ భూములపై మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కసరత్తు మొదలు పెట్టారు. వాగ్ధరు రెవెన్యూతో పాటు పది గ్రామాల్లో మొత్తం 2,487 ఎకరాల భూములను మొదటి విడతలో అధికారులు గుర్తించడంతో ఆ భూముల స్థితిగతులపై మండల సర్వేయర్లతో కలిసి సమీక్షించారు. ఈ విషయమై తహసీల్దార్ రామయ్యను వివరణ కోరగా పూర్తి నివేదికను కలెక్టర్‌కు పంపుతామన్నారు.

పంటల బీమాపై అవగాహన కల్పించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలోని రైతులకు పంటల బీమా పథకంపై అవగాహన కల్పించాలని జేసీ శుభం బన్సల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో పథకంపై సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ 2025కుగాను రెండు బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. అంతకుముందు బీమా కరపత్రాలను ఆవిష్కరించారు. అధికారులు ప్రసాద్, దశరథ రామిరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నేడు ధ్వజారోహణ ఘట్టం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీవల్లీ, దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. తమిళనాడులోని ప్రధానమైన సుబ్రహ్మణ్య ఆలయాల్లో వచ్చే నెలలో ఈ విశేషోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అయితే చంద్రమాన పద్ధతిన ప్రకారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం నుంచి ఈ విశేషోత్సవాలు ప్రారంభిస్తారు. మిగిలిన ఆలయాల్లో లేకపోవడం, ఇక్కడ ఒక్కటే నిర్వహించడం కారణంగా భక్తులు అశేషంగా వచ్చే అవకాశముంది. ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ ఘట్టాన్ని చేపట్టనున్నారు. ఉత్సవాల్లో 16న ధ్వజారోహణం, 17న భూతవాహన సేవ, 18న రావణవాహనం, 19న శేషవాహనం, 20న ఆడికృత్తిక సందర్భంగా మయూర వాహనసేవ, 21న రథోత్సవం, రాత్రి నారద పుష్కరిణి అలలపై తెప్పోత్సవం, 22న గజవాహనంపై కల్యాణోత్సవం, 23న పార్వేట, 24న ధ్వజావరోహణం, 25న పల్లకీసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. విజ్ఞానగిరి వద్ద నిర్వహించే భరణి, ఆడికృత్తిక ఉత్సవాల సందర్భంగా ఇక్కడి ఆలయాన్ని, నారద పుష్కరిణి ముస్తాబయ్యాయి.

ముస్తాబైన నారద పుష్కరిణి

విజ్ఞానగిరిపై కుమారస్వామి ఆలయం

21న తితిదే ఎస్వీ శిల్ప కళాశాల ప్రవేశ పరీక్ష

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలోని ఎస్వీ శిల్ప కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి ఈనెల 21వ తేదీన పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆ రోజున ఉదయం 9 గంటలకు బాలాజీ లింకు బస్టాండు సమీపంలోని కళాశాల ప్రాంగణంలో పరీక్ష నిర్వహిస్తామని, దరఖాస్తు చేయని వారు నేరుగా పదో తరగతి ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావొచ్చని, రుసుం రూ.350 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర్హత సాధించినవారికి అదేరోజున ప్రవేశాలు ఇవ్వనుండగా 28వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఉపాధి అవకాశాల నిమిత్తం మొదటి ఏడాదిలోనే తితిదే రూ.లక్ష మొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేస్తుందని, నాలుగేళ్లకు సంబంధించి ఆలయ నిర్మాణం, శిలా, సుధా, దారు, లోహ శిల్పాలకు సంబంధించిన కోర్సులతోపాటు సంప్రదాయ చిత్రలేఖనం కోర్సులు ఉన్నాయని, వివరాలకు 0877 2264637, 98669 97290, 94403 67826లో సంప్రదించవచ్చన్నారు.

తితిదే ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై తితిదే ధర్మకర్తల మండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు బోర్డు సభ్యులతో కలిసి మంగళవారం సాయంత్రం తిరుమలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భక్తులతో మమేకమై తాగునీరు, ఆహార పంపిణీ, క్యూలైన్లలో సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. భక్తులతో కలిసి భోజనం చేశారు. అంతకు ముందు ఆలయ మాడవీధుల్లో బంగారు తిరుచ్చిపై ఊరేగిన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారిని దర్శించుకున్నారు. బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జంగా కృష్ణమూర్తి, శాంతారాం, నరేష్, జానకీదేవి తదితరులు వెంట ఉన్నారు.

శ్రీవారి భక్తులతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, చిత్రంలో బోర్డు సభ్యుడు శాంతారామ్ తదితరులు

గృహనిర్మాణ సంస్థలో ఇద్దరు ఇన్‌ఛార్జి ఏఈల తొలగింపు

ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై క్రిమినల్ కేసులు

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: గృహనిర్మాణ సంస్థ పరిధిలో క్షేత్రస్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. పాత ఇళ్లకు బిల్లులు మంజూరు చేయడం, ఉక్కులో అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఎంపేడు, వరదయ్యపాలెం ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై క్రిమినల్ కేసుల నమోదుకు సిఫార్సు చేసినట్లు విభాగం పీడీ దయాకర్ మంగళవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఏర్పేడు, నాగలాపురంలో ఇన్‌ఛార్జి ఏఈలుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించామన్నారు. గృహనిర్మాణ శాఖలో అవకతవకలు పాల్పడేవారిపై పటిష్ఠ నిఘా ఉందని, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

తెలుగు బహుజన పార్టీకి ఈసీ నోటీసులు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయని తెలుగు బహుజన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. గూడూరు మిట్టపాలెం వీధి చిరునామాతో నమోదైందని, పార్టీ ప్రతినిధులు బుధవారం సంబంధిత పత్రాలతో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలవాలని ఆయన సూచించారు.

అన్యమత ఉద్యోగులు తితిదేను వీడాల్సిందే

బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి చెంత పనిచేస్తూ అన్యమతాలను పాటించేవారు వెంటనే తితిదే నుంచి వెళ్లిపోవాలని తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం శ్రీవారి ఆలయంలో నిర్వహించిన ఆణివార ఆస్థానంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ. ఆలయ శుద్ధి జరిగిన విధంగానే అన్యమత ఉద్యోగులను శుద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మీ దేవుడు కావాలనుకుంటే మా దేవుణ్ని వదిలేయండంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న తితిదే బోర్డు సమావేశం దృష్టికి తీసుకెళ్లి అన్యమత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే సమయంలో ఎవరైనా తిరిగి హిందూమతంలోకి రావాలనుకుంటే వారితో ప్రమాణం చేయించి తీసుకోవడంపైనా సానుకూలంగా ఉన్నామని, లేనిపక్షంలో ఇతర ప్రభుత్వ విభాగాలకు బదిలీ చేయడంపై చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు.

శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద పాత పేర్లతో క్యూఆర్ కోడ్ లోకేషన్ ఫ్లెక్సీ

ప్రస్తుతం స్వర్ణనిలయంగా మార్చిన టీఎస్ఆర్ అతిథిగృహం

అతిథిగృహాలకు పాత పేర్లతోనే ఉన్న సూచిక బోర్డులు

పేర్లు మార్చి.. దారి చూపడం మరిచి..

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి విచారణ కేంద్రం పరిధిలోని అతిథిగృహాలకు తితిదే ధర్మకర్తల మండలి తీర్మానం మేరకు కొత్త పేర్లను ఏర్పాటు చేశారు. దాదాపు 90 శాతం భవనాలకు తితిదే సూచించిన వాటిని ఏర్పాటు చేశారు. అయితే వాటిని చేరుకునేందుకు తితిదే ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ లోకేషన్ ఫ్లెక్సీ, సూచిక బోర్డుల్లో పాత పేర్లే కొనసాగుతున్నాయి. దీంతో భక్తులు కొంత అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చొరవతీసుకుని నూతన సూచికబోర్డులను, క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీలను మార్చాలని భక్తులు కోరుతున్నారు.

ఆయన ఇన్‌ఛార్జి కాదు.. ప్రోగ్రాం కోఆర్డినేటరే

నాగలాపురం, న్యూస్‌టుడే: కూరపాటి శంకర్‌రెడ్డితో తనకు మంచి అనుబంధం ఉందని, ఆయన పార్టీ నియమించిన ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాత్రమే, ఇన్‌ఛార్జి కాదని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరులో మంగళవారం ప్రస్తుత పరిస్థితులపై విలేకర్లతో మాట్లాడారు. సత్యవేడులో నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో శంకర్‌రెడ్డి అందరినీ సమన్వయం చేసుకొని.. పార్టీని బలోపేతం చేసే బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆయన గత ఎన్నికల్లో పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులకు పెద్దపీట వేస్తూ నిజమైన కార్యకర్తలను విస్మరిస్తుండటం బాధాకరమన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు పన్నినా సత్యవేడుకు తానే ఎమ్మెల్యేనని.. పదవులున్న నేతలు సైతం వారి పదవులకు తగినట్లు నడుచుకోవడం ఉత్తమమన్నారు. కోవర్టులు అసత్య ప్రచారాలు చేస్తుండటం మంచి పద్ధతి కాదన్నారు. జనరల్ నియోజకవర్గాల్లో ఇటువంటి పనులు చేయగలరా అని ప్రశ్నించారు.

ఆదిమూలం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

అగ్రిగోల్డ్ భూముల పరిశీలన

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని అక్కరపాక జాతీయ రహదారి సమీపంలోని అగ్రిగోల్డ్ భూములను మంగళవారం సీఐడీ, రెవెన్యూ, పోలీసు అధికారులు పరిశీలించారు. అగ్రిగోల్డ్‌కు చెందిన 104 ఎకరాల భూములను సర్వే చేసి హద్దులు చూపాలని సీఐడీ అధికారులు కోరినట్లు స్థానిక తహసీల్దారు శైలకుమారి తెలిపారు. ఎస్సై అజయ్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

తెలుగు గంగ కాలువలో జారిపడి వ్యక్తి మృతి

సత్యవేడు, న్యూస్‌టుడే: చీకట్లో తెలుగు గంగ కాలువలో కాళ్లు కడుక్కొనేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు జారి పడిపోయి మృతి చెందాడు. తొట్టంబేడు మండలం చిన్నసింగమాల గ్రామానికి చెందిన మునిరత్నం కుమారుడు సూరకాని మునస్వామి (58) ఈ నెల 9న సాయంత్రం బహిర్భూమికి వెళ్లారు. రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అదే రోజు శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం కొత్తమారికుప్పం సమీపంలోని తెలుగుగంగ కాలువలో మృతదేహం వెలుగు చూసింది. ఎస్సై రామస్వామి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మగ్గం పని చేస్తూ తమకు చేదోడు వాదోడుగా ఉండే తండ్రి మరణించడంతో కుమారుడు ఓంకార్, కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

మునస్వామి (పాతచిత్రం)

ఆటో బోల్తా ఘటనలో చోదకుడు..

రేణిగుంట, న్యూస్‌టుడే: ఆటో బోల్తా పడి చోదకుడు మృతి చెందాడు. గాజులమండ్యం పోలీసుల కథనం మేరకు... తిరుపతి నగరం ఇందిరానగర్‌కు చెందిన సూర్యముని(48) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో తిరుపతి నుంచి పుత్తూరు బయలుదేరారు. స్థానిక కేవీఎం ఆస్పత్రి కూడలి నుంచి గాజులమండ్యం వద్దకు వెళ్తుండగా స్థానిక వంతెన సమీపంలో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సూర్యముని తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. గాజులమండ్యం ఎస్సై సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడు..

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: కోటపోలూరు రైల్వే వంతెన 177, స్తంభం నంబరు 2-3 మధ్య మంగళవారం దిగువ మార్గంలో వెళ్తున్న రైలు నుంచి 20-25 ఏళ్ల యువకుడు ప్రమాదవశాత్తు జారిపడి దుర్మరణం చెందారు. మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వై.చెన్నకేశవ తెలిపారు.

చెక్కుబౌన్స్ కేసులో ఏడాది జైలు

తిరుపతి (లీగల్): చెక్కుబౌన్స్ కేసులో నిందితునికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ మొదటి అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సీకేవీ సత్యకాంత్ కుమార్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఫిర్యాది తరఫు న్యాయవాది ఎ.భూపతి తెలిపారు. నగరి మండలం గుండ్రాజుకుప్పం చెందిన ఎ.బాలప్రసాద్ 2016లో తిరుపతి భవానీనగర్‌కు చెందిన ఎస్వీ యువరాజు వద్ద రూ.12 లక్షల అప్పు తీసుకున్నారు. అసలు, వడ్డీ కలిపి 2019లో రూ.20,04,000లకు చెక్కు జారీ చేయగా బౌన్సు కావటంతో ఫిర్యాది తిరుపతి కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితునికి ఏడాది జైలుశిక్ష విధించడంతోపాటు రూ.30,29,993 పరిహారం కింద ఫిర్యాదికి చెల్లించాల్సిందిగా కోర్టు తీర్పు వెలువరించింది.

రైలుబోగీ ప్రమాదంపై ముమ్మర దర్యాప్తు

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రత్యేక బృందం

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: హిసార్- తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లోని జనరల్ బోగీలో సోమవారం చోటుచేసుకున్న అగ్నిప్రమాదంపై దర్యాప్తు ప్రారంభమైంది. సికింద్రాబాద్, విజయవాడకు చెందిన రైల్వే, ఆర్పీఎఫ్ ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ మంగళవారం తిరుపతికి చేరుకుంది. కాలిపోయిన జనరల్ బోగీ, యార్డ్‌లో అగ్నిప్రమాద ఘటనా స్థలానికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై అధికారులను ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. రైలు ఏసమయంలో తిరుపతికి చేరుకుంది? యార్డ్‌కి ఎప్పుడు వెళ్లింది? ప్రమాదాన్ని ఎలా గుర్తించారు? సాంకేతిక సమస్యలు ఏవైనా ఉన్నాయా? బోగీ తయారు చేసిన సంవత్సరం వివరాలు? ఇలా అనేక కోణాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్యాప్తు కొనసాగినట్లు సమాచారం. ఘటన జరిగిన సోమవారం సాయంత్రమే క్లూస్ టీం రంగంలోకి దిగింది. బోగీలో పలు ఆధారాలు సేకరించినట్లుగా తెలుస్తోంది. క్లూస్‌టీం ఇచ్చే నివేదిక ప్రకారం ప్రమాదానికిగల కారణాలు వెల్లడి కానున్నాయి. అప్పటి వరకు పరిశీలన, దర్యాప్తును గోప్యంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న పార్సిల్ వ్యాన్

ఒకరి దుర్మరణం, మరొకరికి తీవ్రగాయాలు

పుత్తూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పరమేశ్వర మంగళం వద్ద మంగళవారం ద్విచక్ర వాహనాన్ని, కారును పార్సిల్ వ్యాన్ ఢీకొన్న సంఘటనలో ఒకరు దుర్మరణం చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి జిల్లా నారాయణవనం మండలం దిగువ కనకంపాళేనికి చెందిన అవనాక్షయ్య(55) స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఉదయం విధులు ముగించుకుని ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. తిరుపతి నుంచి చెన్నైకు వెళ్తున్న పార్సిల్ వ్యాన్ డ్రైవర్ విజయన్ నిద్రలోకి జారుకోవడంతో వాహనం అదుపుతప్పి ద్విచక్ర వాహనంతోపాటు, అక్కడ ఆగి ఉన్న రెండు కార్లను ఢీకొంది. ద్విచక్ర వాహనంపై ఉన్న అవనక్షయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. కారు డ్రైవర్ ఎస్.రాజా తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని పుత్తూరు ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓబయ్య తెలిపారు. వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

అవనాక్షయ్య (పాతచిత్రం)

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)

బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

అసభ్యకర పోస్టుల కేసులో సర్పంచి అరెస్టు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికలకు ముందు తెదేపా అధినేత నారా చంద్రబాబు, యువనేత నారా లోకేశ్‌పై అసభ్యకర పోస్టులను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసిన వైకాపా సానుభూతిపరుడు, సర్పంచి షేక్ అర్షద్ అయూబ్ బాషా (33)ను తిరుపతి ప్రాంతీయ విభాగం సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రామస్వామి ఆధ్వర్యంలోని బృందం వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి గుంటూరులోని సీఐడీ కోర్టులో ప్రవేశపెట్టారు. చక్రాయపేట మండలం ఉప్పరాండ్లపల్లి సర్పంచి అయిన నిందితుడు వైకాపా సానుభూతిపరుడిగా కొనసాగుతున్నాడు. వైకాపా అధినేత వైఎస్ జగన్ దృష్టిలో పడేందుకు చంద్రబాబు, లోకేశ్ చిత్రాలను అసభ్యకరంగా చిత్రీకరించి. . అనుచిత పోస్టులు వైరల్ చేయగా ఘటనపై అప్పట్లో కేసు నమోదు చేసిన తిరుపతి సీఐడీ పోలీసులు విచారణ అనంతరం అరెస్టు చేశారు.

నిందితుడు షేక్ అర్షద్ అయూబ్ బాషాతో పోలీసులు

రూ.50 లక్షల ఎర్రచందనం స్వాధీనం: నలుగురు దొంగల అరెస్టు

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు అక్రమ రవాణాకు అనుకూలంగా రీపర్లు, పలకలుగా మార్చిన ఎర్రచందనాన్ని ఏపీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిలోని కార్యాలయంలో మంగళవారం కేసు వివరాలను డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, షరీఫ్ వెల్లడించారు. ఆర్ఐ సాయిగిరిధర్, ఆర్ఎస్సై లింగాధర్, ఎఫ్‌బీవో జనార్దన్‌తో కలసి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం తెల్లవారు జామున కలువాయి బీట్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న ఎర్రచందనంతోపాటు సమీపంలో దాచిన 192 దుంగలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.50 లక్షలుగా అంచనా చేశారు. తమిళనాడు, నెల్లూరుకు చెందిన నిందితులను అరెస్టు చేశారు. ఎస్సై రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం, అదుపులోకి తీసుకున్న స్మగ్లర్లను చూపుతున్న అధికారులు

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

HEALTH & CARE

శ్రీ విష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: Dr. K. కీర్తన గారిచే పుట్టిన బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు Cell: 95154 83527.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

WANTED TEACHING STAFF : ASR DEGREE COLLEGE, PACHIKAPALLAM, COMPUTER STAFF, EXP: 2+ YEAR. PH: 95022 38828.

JP DENTAL HOSPITAL, 208, K K STREET, TIRUPATI. VACANCY FOR RECEPTIONIST. INTER / DEGREE. ✆ 78425 23356.

Srinadha Furnitures and Interiors Hiring for Sales, Marketing & Telecaller Positions Walk-in Interviews on 18th & 19th July 2025 Salary ₹18,000 + incentives for experienced, freshers welcome Venue: 5-71, Bommala Quarters, Mangalam, Tirupati ✆ 75691 23469.

తిరుపతిలో శ్రీ లక్ష్మీనరసియా గ్యాస్ ఏజెన్సీ, అవిలాల టూవీలర్ వెహికల్ ఉండి గ్యాస్ డెలివరీ చేయుటకు బాయ్స్ (Sal: 18K to 25K) ఆటో డ్రైవింగ్ తెలిసినవారు గ్యాస్ డెలివరీ చేయుటకు కావలెను & Office Staff కావలెను. Cont: ✆ 91333 31415, 97052 25444.

తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. Salary Negotiable. ✆ 97015 10490.

తిరుపతిలోని బిస్కెట్ కంపెనీలో పనిచేయుటకు లేడీస్ కావలెను. టైమింగ్స్: 1st షిఫ్ట్: 6 AM to 2 PM, 2nd షిఫ్ట్: 12 PM to 8 PM వరకు మరియు రూట్ సేల్స్ చెయ్యడానికి 4 వీలర్స్ తెలిసిన డ్రైవర్ కావలెను. Age: 25 సం॥ లోపల, అర్హత: 10th క్లాస్ చదువు లేకున్నా పర్వాలేదు. ✆ 99660 84429.

EENADU THE Ee WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

తితిదేకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రూ.44.81 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి రూ.44,81,059 విరాళం అందించారు. ఈనెల 13వ తేదీన అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి విరాళం డీడీని అందజేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తిరుమలకు వెళ్లే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అలిపిరి చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేయనున్న సెక్యూరిటీ లగేజీ స్కానర్ కోసం ఈ విరాళం అందజేసినట్లు వెల్లడించారు.

వెంకయ్య చౌదరికి విరాళం డీడీ అందిస్తున్న బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

ఆదర్శప్రాయుడు కామరాజర్ నాడార్

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: సామాజిక న్యాయం కోసం పాటుపడిన కామరాజర్ నాడార్ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొనియాడారు. ఆయన జయంతి వేడుకలను మంగళవారం స్థానిక కృష్ణ దేవరాయ కూడలి సమీపంలో ఏపీ హిందూ నాడార్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్ర తమిళనాడు సంఘం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా నాడార్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఆరణి నివాళులర్పించారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భాజపా నేత నవీన్‌కుమార్ రెడ్డి, నాయకులు రామ్‌కుమార్, వీరకిరణ్, ఆనంద్, అరుణ్ కుమార్, కార్పొరేటర్ దూది కుమారి, రాజారెడ్డి, వరప్రసాద్, గుండాల గోపీనాథ్ రెడ్డి, తిరుత్తణి వేణుగోపాల్, మధుబాబు, ఆళ్వార్ మురళి, ఆముదాల వెంకటేష్,రాజేష్ ఆచారి, పగడాల మురళి, మధులత, శిరీష పాల్గొన్నారు.

తొలి అడుగు.. పల్లెనిద్ర

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పులివర్తి నాని

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని ఉస్తికాయలపెంట పంచాయతీలో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని ప్రభుత్వం అమలుచేసిన సూపర్ సిక్స్ పథకాలు, మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం ఇక్కడే పల్లెనిద్ర నిర్వహించి ప్రజలు యోగక్షేమాలు తెలుసుకున్నారు. తెదేపా మండల అధ్యక్షుడు రఘునాథ, మహేష్ నాయుడు, మధు, ప్రసాద్ నాయుడు, గోపి, వేణు, నిరంజన్, అశోక్ రెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బుధవారం యల్లమంద పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటిస్తారని ఎంపీడీవో మదనమోహన్ రాజు తెలిపారు.

అవిలాల కార్యవర్గంతో జిల్లా కార్యదర్శి నరేష్ తదితరులు

నమోదు.. కొరబడి

☛ వెలవెలబోతున్న సర్కారు పాఠశాలలు ☛ విలీనంతో మరిన్ని సమస్యలు

తిరుపతి (గ్రామీణ), పాకాల, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నా ఆశించిన స్థాయిలో ప్రభుత్వ ప్రవేశాలు నమోదు కావడం లేదు. ఎన్ని ప్రణాళికలు అమలు చేస్తున్నా ఉచిత పథకాలు వర్తింపజేస్తున్నా ఏటా నమోదు శాతం గణనీయంగా తగ్గిపోతోంది. ఈ ఏడాది చంద్రగిరి నియోజకవర్గంలో 60 పైగా పాఠశాలల్లో ఐదుగురులోపు విద్యార్థులు ఉండటం గమనార్హం. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలు తిరుపతికి అనుసంధానంగా ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు రూ.లక్షల్లో ఉన్నా అక్కడ నిపుణులైన ఉపాధ్యాయుల లేకున్నా వాటిలో చేర్చడానికే తల్లిదండ్రులు మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమైన తర్వాత బడిబాట ఆలస్యంగా మొదలుపెడుతోంది. దీంతో అప్పటికే ప్రైవేటులో విద్యార్థులు చేరిపోతున్నారు. చివరకు బడిబాట మొక్కుబడిగా ముగుస్తోంది. ఉపాధ్యాయులు సైతం పిల్లల భరోసా మాది, ప్రభుత్వ బడులకు పంపించండి అని అడిగే పరిస్థితి అరుదుగా కనిపిస్తోంది. దీనికితోడు పాఠశాలల విలీన ప్రక్రియతో విద్యార్థులు మరింత తగ్గిపోతున్నారు. నియోజకవర్గంలో వాటి సంఖ్య వంద దాటడంతో ఒక్కొక్కరుగా బడి వీడుతున్నారు.

❖ పాకాల మండలంలోని దేశిరెడ్డిపల్లి, పెద్దబయనపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఇప్పటి వరకు ఒక్క విద్యార్థి నమోదు కాలేదు. ఒకే విద్యార్థితో 6 పాఠశాలలు, ఇద్దరితో మూడు, ముగ్గురితో 4 పాఠశాలలు కొనసాగుతుండటం పరిస్థితికి అద్దం పడుతోంది. చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

పాకాల: మొరవపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థికి బోధన

ఎస్వీనగర్ ప్రాథమిక పాఠశాలలో ఆరుగురే విద్యార్థులు

ప్రాథమిక పాఠశాలలు, వాటిలో విద్యార్థుల నమోదు ఇలా..

మండలం	పాఠశాలలు	ఐదుగురులోపు	6-10లోపు	మొత్తం
తిరుపతి గ్రామీణ	46	5	2	2086
చంద్రగిరి	57	10	28	1380
రామచంద్రాపురం	46	18	30	756
యర్రావారిపాలెం	46	11	21	834
పాకాల	63	20	14	1315

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: శివజ్యోతి నగర్‌లో రత్నం పాఠశాల సమీపంలో 20 రోజులుగా యూడీఎస్ మ్యాన్‌హోల్ పొంగి వీధంతా పారుతోంది. వాసనతో పాటు దోమల సమస్య ఎక్కువగా ఉంది. సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదు. **- అమర్, శివజ్యోతినగర్**

సమాధానం: సిబ్బందిని ఆదేశించి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. **- డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

సమస్య: వెంకటరమణ లేఅవుట్‌లో ఇటీవల రోడ్డు పనులు చేపట్టిన సమయంలో వ్యర్థాలు అక్కడే వదిలేశారు. వాటిలో స్థానికులు చెత్త వేయడంతోపాటు మూత్ర విసర్జన చేస్తున్నారు. ఇబ్బందికరంగా ఉంది. **- ఖాదర్‌వలి, వెంకటరమణ లేఅవుట్**

సమాధానం: పరిశీలించి వ్యర్థాలు తరలించే ఏర్పాట్లు చేస్తాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

వ్యర్థాలు తొలగించారు

స్పందనకు వందనం

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: నలందానగర్ ప్రధాన రహదారిలోని వ్యర్థాలను సిబ్బంది తొలగించారు. రోడ్డు పక్కన వేసిన వాటిని తొలగించకపోవడంపై ‘మేమున్నాం మీకు తోడుగా’ శీర్షికన సమస్య వెలువడగా పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు స్పందించి సిబ్బంది చేత వాటిని తొలగించారు.

అందుబాటులోకి ఓవర్‌హెడ్ ట్యాంక్

ఈనాడు కథనానికి స్పందన

చంద్రగిరి, న్యూస్‌టుడే: పాతశానంబట్ల గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌పై పెరిగిన మర్రిచెట్టును ఎట్టకేలకు తొలగించారు. వేర్లు ట్యాంకులోకి చొచ్చుకుని వెళ్లడంతో ట్యాంకు అడుగుభాగం, పిల్లర్లు పెచ్చులు ఊడిపోయి ఇనుపచువ్వలు బయటపడగా సమస్య ఈనెల 7న ఈనాడులో‘పొంచిఉన్న ప్రమాదం’ శీర్షికన ప్రచురితమైంది. ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు ఆదేశాలతో సర్పంచి యశోద, పంచాయతీ కార్యదర్శి హరిత మర్రిచెట్టును పూర్తిగా తొలగింపజేశారు. ట్యాంక్‌కు సున్నం వేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు.

భాజపా నూతన కార్యవర్గం ఏర్పాటు

చంద్రగిరి, తిరుపతి (గ్రామీణ, గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల అధ్యక్షుడిగా కాకిమాను మునిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయలపురం పంచాయతీలోని ప్రైవేట్ హోటల్‌లో మంగళవారం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. పార్టీ ఇన్‌ఛార్జి టీడీ వరప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. భాజపా సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యంయాదవ్, మునిగంగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, సునీల్‌యాదవ్, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవిలాల: అవిలాల భాజపా నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు గాలి పుష్పలత ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి.శశిధర్, ఉపాధ్యక్షులుగా టి.మునిరాజా, వరలక్ష్మి, ఎ.రమ్య, జి.గీత, ప్రధాన కార్యదర్శులుగా రెడ్డెబాబు, హరికృష్ణ, కార్యదర్శులుగా మురళీమోహన్, శ్రీహరి, జ్యోతి, నాగేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా నాగార్జున ఎన్నికయ్యారు.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రతినిత్యం తరగతి గదిలో పాఠాలతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని దక్షిణకొరియాలోని యొన్సెయి యూనివర్సిటీకి చెందిన ఆచార్య వాసుదేవరెడ్డి సూచించారు. మంగళవారం భౌతికశాస్త్ర విభాగం విద్యార్థులకు ఉన్నత విద్యలో ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. విభాగాధిపతి దేవప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కురుపాండవ విద్యాభ్యాస ఘట్టం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సి.రామాపురంలో శ్రీద్రౌపది సమేత శ్రీ ధర్మరాజుల మహాభారత వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం భాగవతారిణి అనసూయ కురుపాండవ విద్యాభ్యాసం ఘట్టాన్ని ప్రేక్షకులకు వివరించారు.

విద్యార్థుల హాజరు పెంచాలి: డీఈవో

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచుతూ వారి ప్రగతికి సహకరించాలని డీఈవో కేవీఎన్ కుమార్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించి జవాబులు రాబట్టారు. మెనూ మేరకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో లలిత కుమారి, ప్రధానోపాధ్యాయిని శారద, ఉపాధ్యాయులు ఉన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

ప్లాస్టిక్ సర్జరీతో లోపాల సరిచేత

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సర్జరీ ద్వారా అందాన్ని మెరుగుపరచడమే కాకుండా ప్రమాదాలు, పుట్టుకతో వచ్చే లోపాలు సరిచేయవచ్చని స్విమ్స్ సంచాలకులు ఆర్‌వీ కుమార్, రుయా ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి రవీంద్రరెడ్డి, బర్డ్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ రూప్స్ పేర్కొన్నారు. ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం సందర్భంగా స్విమ్స్‌లో కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు విజయ, సురేశ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా యువ నైపుణ్యాల దినోత్సవం

పాకాల, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని మొగరాల ఉన్నత పాఠశాల హెచ్ఎం సుమలత పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు వి.వెంకటసిద్ధులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సుల్తాన్, బాబు, విమలా విక్టోరియా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వినాయకసాగర్‌ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: వినాయకసాగర్‌ను ఆహ్లాదంగా తీర్చిదిద్దుతామని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. వినాయకసాగర్‌లో రూ.3.30 కోట్లతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్యతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. 2021లో స్మార్ట్‌సిటీ మిషన్‌లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపట్టారు. రూ.17.95 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. వాకర్స్ కోసం వ్యాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంట్ నెలకొల్పిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తోందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి కార్పొరేషన్‌ను అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. వారు రూ.150 కోట్ల అప్పు చేయగా అందులో సగం ఇప్పటికే కూటమి ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. చిన్నారులు, పెద్దలకు వేర్వేరు పూల్ ఏరియాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ చెప్పారు.

స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య

శుభాంశు.. ఆగమనంపై ఆసక్తి

రోదసిలో 18 రోజులు గడిపిన దేశానికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా మంగళవారం క్షేమంగా భూమికి తిరిగి వచ్చారు. ఈ ఉత్కంఠ క్షణాలను లీలామహల్ కూడలి సమీపంలోని ఓ దుకాణంలో ఆసక్తిగా వీక్షించారు. **- ఈనాడు, తిరుపతి**

పల్లె బస్టాప్‌పై.. చిన్నచూపేల

దోసిళ్లతో నీటిని తాగుతున్న ప్రయాణికుడు

పంకాలు, కుర్చీలు తగినన్ని లేని ప్రాంగణం

ఏపీఎస్ఆర్టీసీ సెంట్రల్ బస్టాండ్‌కు నిత్యం వేలసంఖ్యలో భక్తులు, ప్రయాణికులు, విద్యార్థులు, రోగులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇదే ప్రాంగణంలోని పల్లె బస్టాప్ వద్ద ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంకాలు లేకపోవడం, తాగునీటికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడే విద్యుత్తు బోర్డుకు ఎటువంటి రక్షణ లేకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- ఈనాడు, తిరుపతి**

ఆరేళ్లుగా.. మారని కొత్తశానంబట్ల రోడ్డు

శానంబట్ల నుంచి తిరుపతి గ్రామీణ మండలంలోని దుర్గసముద్రం మీదుగా రామచంద్రాపురం మండలం రామాపురం వరకు ఉన్న సుమారు 8 కి.మీ. రోడ్డు గుంతలమయమైంది. వైకాపా పాలనలో దుస్థితికి చేరగా ఇసుక, గ్రావెల్ పెద్దఎత్తున తరలిస్తుండటంతో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. మూడు మండలాల పరిధిలోని ఈ రహదారిని విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

‘జడ్పీ ఛైర్మన్ హారికపై దాడి హేయం’

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్మన్ హారికపై దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వైకాపా మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ చిలమాల మునికృష్ణ, నగర మహిళా అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ మాజీ సభ్యుడు దేవానందనాయుడును సన్మానిస్తున్న తెదేపా శ్రేణులు

దేవానందంనాయుడు పుట్టినరోజు వేడుకలు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: జడ్పీటీసీ మాజీ సభ్యుడు, తెదేపా సీనియర్ నాయకుడు అబ్బూరు దేవానందంనాయుడు పుట్టిన రోజు వేడుకలను మంగళవారం తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వసంత నాయుడు ఆధ్వర్యంలో సి.రామాపురం అక్షయ క్షేత్రంలో అనాథల మధ్య భారీ కేకు కోసి పంచిపెట్టారు. అల్పాహారాన్ని అందించారు. తెదేపా శ్రేణులు ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించాయి.

అన్నదానానికి సరకుల వితరణ

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తలకోన సిద్ధేశ్వర స్వామి ఆలయ అన్నదాన కార్యక్రమానికి నెరబైలు పంచాయతీ పులిబోనుపల్లికి చెందిన వెంకట సిద్ధులు రూ.13,000 విలువగల సరకులు అందజేసినట్లు ఈవో రవీంద్రరాజు తెలిపారు. తలకోనకి చెందిన యర్రా బాలాజీ పది బస్తాల బియ్యాన్ని అందజేశారన్నారు.

18న సీపీఐ నగర మహాసభ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ఈనెల 18న జరగనున్న సీపీఐ నగర మహాసభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మురళి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో ప్రసంగించారు. నాయకులు విశ్వనాథ్, కేవై రాజా, రాధాకృష్ణ, బండి చలపతి, ఉదయ్ కుమార్, రవి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ సీసాతో ఆందోళన చేస్తున్న సింగ్ వంశానికి చెందిన మహిళలు

ఆలయం మాదంటే.. మాదే

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాసమంగాపురంలోని శ్రీఒస్కోటాలమ్మ ఆలయ వివాదం తారస్థాయికి చేరింది. ఆలయం మాదంటే.. కాదు మాదే అంటూ ఇటు గ్రామస్థులు అటు సింగ్ వంశస్థులు పోటీపడుతున్నారు. మంగళవారం డీఎస్పీ ప్రసాద్ ఆలయాన్ని సందర్శించి ఇరువర్గాల వారితో సంప్రదింపులు జరిపారు. ఎస్సైలు, కానిస్టేబుళ్లతో పికెటింగ్ ఏర్పాటు చేశారు. సింగ్ వంశస్థులు పెట్రోల్ సీసా తీసుకుని ఆలయాన్ని తమకు అప్పగించకుంటే ఆత్మాహుతి చేసుకుంటామంటూ ఆందోళన చేశారు. దీంతో ఎస్సై అనిత వారినుంచి పెట్రోల్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

సింగిల్‌విండో అధ్యక్షుల నియామకం

సుబ్రహ్మణ్యం నాయుడు   వినోద్ కుమార్ రెడ్డి

చంద్రగిరి, న్యూస్‌టుడే: నరశింగాపురం, ఐతేపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు, సభ్యుల నియామకాన్ని ప్రభుత్వం ఖరారు చేసింది. ఐతేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడిగా పల్లినేని సుబ్రహ్మణ్యంనాయుడు, నరశింగాపురం రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్‌గా రాజుల గారి వినోద్‌కుమార్‌రెడ్డిలతో పాటు సభ్యులను నియమించారు.

జనార్దన్ చౌదరి నియామకం హర్షణీయం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సింగిల్ విండో ఛైర్మన్‌గా జనార్దన్‌చౌదరిని నియమించడం హర్షణీయమని తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతిలో ఆయన్ను తెదేపా మండల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో దేవానందంనాయుడు, నీలకంఠచౌదరి, ధనంజయరెడ్డి, మునిరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జగదీష్, చిట్టిబాబు, మునినాదం తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో ఛైర్మన్ జనార్దన్‌చౌదరిని సన్మానిస్తున్న తెదేపా శ్రేణులు

తెదేపా నూతన కార్యవర్గం నియామకం

సి.పరంధామయ్య

ఎం.శ్యాంబాబు

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం వేదాంతపురం తెదేపా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సి.పరంధామయ్య, ఉపాధ్యక్షుడిగా ఎం.శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి తోట, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రవిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సి.వెంకటేష్, కార్యదర్శులుగా రఘురామిరెడ్డి, కుమారస్వామి, సాయికుమార్, కోశాధికారిగా జయచంద్ర ఎన్నికయ్యారు. తెలుగు యువత అధ్యక్షుడిగా నవీన్, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, తెలుగు మహిళ అధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శిగా జ్యోతి, తెలుగు రైతు అధ్యక్షుడిగా తిరుపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా సి.దిల్లి, ప్రధాన కార్యదర్శిగా మునిరామయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా బాబు, ప్రధాన కార్యదర్శిగా సుందరమ్మ, ఐతెదేపా అధ్యక్షుడిగా ఎం.కోదండయ్య, ప్రధాన కార్యదర్శిగా మాధవశంకర్ ఎన్నికయ్యారు.

పథకాల అమలుపై ఆరా

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: ఏమ్మా.. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పథకాలు అందుతున్నాయా అంటూ స్థానిక ప్రజలతో వైకాపా తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. మంగళవారం జీవకోన పరిధి 48వ డివిజన్‌లోని అంబేడ్కం`కాలనీలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా నేతలు మల్లం రవిచంద్రరెడ్డి, వాసుదేవ యాదవ్, తలారి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మెప్మా సిబ్బందిపై ఆరోపణలు తగవు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలిక పరిధిలోని మెప్మా సిబ్బందిపై కొందరు రాజకీయనాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని, ఆర్పీ లత అవకతవకలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మెప్మా పీడీ రవీంద్ర తెలిపారు. సంఘాల సభ్యుల సొమ్ము కాజేసిన ఆమెపై విచారణ కోసం కమిటీని నియమించామని ఆయన వివరించారు. ఎంతమంది సభ్యుల నుంచి ఎంత మొత్తం కాజేశారో కమిటీ నివేదిక ఇస్తుందని, దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ విషయంలో సభ్యులను ఆందోళనకు గురిచేసేలా ఆరోపణలు చేయరాదని ఆయన సూచించారు.

పొలాలపై ఒంటరి ఏనుగు దాడి

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలో ఒంటరి ఏనుగు పంటపొలాలపై పడి రైతులకి కన్నీరు మిగిలిస్తోంది. సోమవారం రాత్రి నెరబైలు పంచాయతీ పులిబోనుపల్లికి చెందిన రైతు రామచంద్ర పొలంలోని టమాటా పంటని ధ్వంసం చేసి పైపులు విరిచేసింది. అటవీశాఖాధికారులు స్పందించి ఏనుగు బారి నుంచి తమని కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

ధ్వంసమైన పైపులు

‘అన్యమత ఉద్యోగులపై ప్రకటన సరికాదు’

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: కాంగ్రెస్ హయాంలో 2జీ, బొగ్గులో అవినీతి జరిగిందని పదేపదే చెప్పే భాజపా బ్యాంకుల రుణాల మాఫీలో లక్ష కోట్లు అవినీతికి పాల్పడిందని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డా.చింతామోహన్ ఆరోపించారు. తిరుపతిలోని తితిదే పరిపాలనా భవనం వద్ద మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇటీవల తిరుమలకు వచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ తితిదేలో అన్యమత ఉద్యోగులు వెయ్యిమంది ఉన్నారనడంలో వాస్తవం లేదని, అంతకు మించే ఉన్న వారంతా పారిశుద్ధ్య పనుల్లో ఉన్నారని, వారిని మంత్రి తొలగించగలరా అని ఆయన ప్రశ్నించారు. తిరుమలలో అంటరానితనం స్పష్టంగా కనిపిస్తోందని, కూటమి పాలనలో ఒక్క దళితుడు తిరుమల ఆలయంలో అధికారిగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపై వందల సంఖ్యలో దుకాణాలు ఉన్నా ఎస్సీ, ఓబీసీల్లో ఒక్కరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. తితిదే ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, వర్క్‌ఫ్రమ్ హోమ్‌లా తోస్తోందని దుయ్యబట్టారు. తితిదే అర్చకులకు, శాశ్వత ఉద్యోగులకు ఐదు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని సుమారు 36 సార్లు ఆందోళన చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు గోపిగౌడ్, రవి, తేజోవతి, మునిశోభ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కేంద్ర మాజీమంత్రి చింతామోహన్, కాంగ్రెస్ నాయకులు



(c) eenadu

చంద్రబాబును కలిసిన కోఆర్డినేటర్ శంకర్‌రెడ్డి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నియోజకవర్గంలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువస్తూ నివేదిక అందించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని ఆయనకు వివరించారు. రహదారుల ప్రగతికి నిధులు మంజూరునకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని కూరపాటి శంకర్‌రెడ్డి తెలిపారు.

రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: గాజులమండ్యం పారిశ్రామికవాడలో సోమవారం రియాక్టర్ పేలిన ఘటనలో గాయపడిన కార్మికులకు క్రోమో మెడికేర్ సంస్థ రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి హరినాథ్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన కార్మికులు రవీంద్ర, వెంకటేష్‌కు తాము అండగా ఉంటామని, పరిశ్రమ వారే వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేయాల్సి వస్తుందని ఆ ప్రకటనలో తెలిపారు.

శ్రీకాళహస్తిగ్రామీణం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నేతలు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

శ్రీకాళహస్తిగ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: కూటమిప్రభుత్వంలో అర్హులందరికి నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని శ్రీకాళహస్తి మండలం తెదేపా సీనియర్ నాయకులు కామేష్ యాదవ్ తెలిపారు. మండలంలోని కుంటిపూడి, కొత్తూరు, రామానుజపల్లిలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాపిరెడ్డి, చెంచయ్యనాయుడు, రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. **ఏర్పేడు:** పేదల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి తెలిపారు. ఏర్పేడు మండలంలోని నచ్చనేరి, నాగంపల్లిలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు నాగరాజునాయుడు, పొన్నారావు, మోహన్‌నాయుడు పాల్గొన్నారు. **తొట్టంబేడు:** పార్టీ మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు ఆధ్వర్యంలో శివనాథపాలెం ఎస్టీ కాలనీలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మోహన్‌నాయుడు, మురళీనాయుడు, కమల్‌కుమార్, రామానాయుడు పాల్గొన్నారు.

'దేశం కోసం మధ్యవర్తిత్వం'పై అవగాహన

న్యాయవాదులతో సమావేశమైన 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'దేశం కోసం మధ్యవర్తిత్వం' అనే అంశంపై 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్ న్యాయవాదులకు అవగాహన కల్పించారు. స్థానిక న్యాయస్థాన సముదాయంలో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానంగా వాజ్యానికి ప్రత్యామ్నాయంగా మధ్యవర్తిత్వాన్ని ఎంచుకుని కక్షిదారులతో చర్చించి కేసులకు పరిష్కార మార్గం చూపాలన్నది సుప్రీంకోర్టు భావనని తెలిపారు. ఈ న్యాయస్థాన పరిధిలో పెండింగ్‌లో వివాహ వివాదాలు, ప్రమాద క్లెయిమ్‌లు, గృహహింస, చెక్‌బౌన్స్ కేసులు, వాణిజ్య వివాదాలు, సర్వీసు విషయాలు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రుణ రికవరీ కేసుల విషయంలో కక్షిదారులకు అవగాహన కల్పించి వీలైనంత సత్వరమే పరిష్కరించుకునేలా చూడాలని కోరారు.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షికోత్సవాల సందర్భంగా నారద పుష్కరిణి వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టాయిలెట్స్ అందుబాటులోనికి తీసుకురావాలని హిందూ ధార్మిక మండలి సమన్వయకర్త రమేష్‌బాబు కోరారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశముందని, అందుకు తగ్గట్టుగా అవసరమైన వసతులు అందుబాటులోనికి తీసుకురావాలని కోరారు.

ఏటా.. ఏటికి ఎదురీతే

గతేడాది వరదలకు అరికసేను వద్ద తెగిన కల్వర్టు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: వరదలొస్తే చాలు.. ఊరు నుంచి కదలలేని పరిస్థితి. ఏరు దాటలేని కన్నీటి దుస్థితి. వరదలో చిక్కుకుని బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి పలు గ్రామాలు, కాలనీలు అనాగరిక జీవనాన్ని గడపక తప్పడం లేదు. సరిహద్దు నియోజకవర్గం సత్యవేడులోని అన్ని మండలాల్లో ఇలాంటి గ్రామాలున్నాయి. అత్యవసర వైద్యచికిత్సలను సకాలంలో అందక ప్రాణాలు గాలిలో కలసిపోవాల్సిందే. ప్రభుత్వ కార్యక్రమాలు, ఎన్నికల సమయాలలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హామీలే తప్ప ఫలితం శూన్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి కల్వర్టులు, కాజ్‌వేలు ఏర్పాటుచేసి జలగండం నుంచి తమను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

జలగండం.. దిగ్బంధం

మండలంలోని సీఎల్ఎన్‌పల్లి వద్ద ప్రవహిస్తున్న పాముల కాలువ వరసగా రెండు రోజులు పాటు జోరు వర్షం కురిస్తే చాలు రాకపోకలు స్తంభిస్తాయి. మండల కేంద్రం నుంచి సంతవేలూరు మార్గంలోని ఈ కాలువ కారణంగా దాదాపు పది గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా సీఎల్ ఎన్‌పల్లి పంచాయతీ అరికసేను వద్ద గతేడాది వరదలకు కల్వర్టు కొట్టుకుపోయింది. దీంతో వర్షం వస్తే కాలువ కారణంగా ఊరు దాటలేరు.

వానొస్తే రాకపోకలు బంద్

● మండలంలోని పాండూరు పంచాయతీ వెంకటేశ్వర ఎస్టీకాలనీ ప్రజలు ఏటా వర్షాలకు ఇబ్బంది తప్పడం లేదు. మధ్యలో అరుణానది (రాళ్లవాగు) ప్రవహిస్తుండటంతో వర్షం వస్తే ఆ కాలనీ వాసులు బయటకు రాలేని దుస్థితి. ఏదైనా ప్రసవం, ప్రమాదాలు, ప్రాణాపాయ పరిస్థితుల్లో అత్యవసర వైద్యసేవలకు ఏరు దాటలేక ఇబ్బందులు పడుతున్నారు.

● నాగలాపురం-వెంకటాపురం మార్గంలో గొడ్డేరు కాలువ ప్రవాహ ఉద్ధృతికి ఆ మార్గంలో రాకపోకలు స్తంభిస్తాయి.

● బీఎన్‌కండ్రిగ మండలం కంచనపుత్తూరు, ఆళత్తూరు, పుత్తేరి మార్గాలలో పంటకాలువల కారణంగా ఆ మార్గాలలో రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు వ్యవసాయ అవసరాలకు ఇబ్బందులు పడుతున్నారు. కారణి, సిద్దేశ్వరపురం ఎస్టీకాలనీ మార్గాలలో సైతం ఇదే పరిస్థితి.

● కేవీబీపురం, నారాయణవనం మండలాల్లో సైతం పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

గతేడాది వరదలకు ఉద్ధృతంగా ప్రవహిస్తున్న సీఎల్ఎన్‌పల్లి పాముల కాలువ

పట్టించుకోని వైకాపా

గత ఐదేళ్ల పాలనలో వైకాపా సర్కార్ పట్టించుకున్న పాపాన పోలేదు. భారీ వర్షాలకు కల్వర్టులు, కాజ్‌వేలు కొట్టుకుపోయాయి. తర్వాత తాత్కాలిక మరమ్మతులతో మమ అనిపించారు. తర్వాత పాలకులు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఐదు మండలాల్లో పదుల సంఖ్యలో ఇలాంటి గ్రామాలున్నా.. రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోలేదు. కనీసం శాశ్వత పనులకు ప్రతిపాదనలు కూడా పంపలేదని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూటమిపైనే ఆశలన్నీ

ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో తమ పరిస్థితి మారుతుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. రాబోయే వర్షాకాలానికి ఇబ్బందులు లేకుండా చూడాలని. . ఇప్పటికే అధికారులకు వినతి చేశారు. ఆ విధంగా ఎమ్మెల్యే, పాలకులు స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని గొల్లవారిపాళెం పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉంది. విద్యార్థులు ఆడుకునే సమయాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. **-శేఖర్, స్థానికుడు**

సమాధానం: స్థానిక పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులతో మాట్లాడి శుభ్రం చేయిస్తాం. **- రవి, ఎంఈవో, సత్యవేడు**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బంగారమ్మకాలనీ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలతో ఇబ్బందులు తప్పడం లేదు. **- సురేంద్ర, బంగారమ్మకాలనీ**

పరిష్కారం: వ్యర్థాలు పేరుకుపోవడంపై మేమున్నాం మీకు తోడుగా సమాచారం అందడంతో పారిశుద్ధ్య సిబ్బంది పంపి అక్కడి ప్రాంతాల్లో వ్యర్థాలను తొలగించాం.

- మోతీలాల్, పారిశుద్ధ్య విభాగం, పురపాలక సంఘం

విద్యుత్తు కోతల నివారణ

స్పందనకు వందనం

ఏర్పేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలంలో విద్యుత్తు కోతల సమస్యను అధికారులు పరిష్కరించారు. బీవీపురం పరిసరప్రాంతాల్లో విద్యుత్తు కోతలు అధికంగా ఉండటంతో రైతులు పంటలు ఎండబెట్టుకోవాల్సి వస్తుందని 'ఈనాడు'లో 'మేమున్నాం- మీకుతోడుగా' శీర్షికన మంగళవారం వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్తుశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు తీగలు పూర్తిస్థాయిలో పరిశీలించి బాగుచేశారు. కోతల్లేకుండా సరఫరా చేసేలా చర్యలు చేపట్టారు.

స్తంభం నిలిచింది

ఈనాడు కథనానికి స్పందన

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మండలంలోని చోడవరం గ్రామ పంట పొలాల్లో 33కేవీ సరఫరా అవుతున్న విద్యుత్తు స్తంభం ఓ పక్కకు ఒరిగిపోయి పడిపోయే స్థితిలో దర్శనమిస్తోంది. దీనిపై 'ఈనాడు'లో మంగళవారం 'పడిపోతుంది.. పట్టించుకోండి' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ ఏఈ బాలాజీ సిబ్బందితో గ్రామానికి చేరుకుని స్తంభాన్ని సరిచేసి విద్యుత్తును పునరుద్ధరించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

అద్దాల మండపం వద్ద అంకురార్పణ పూజలు నిర్వహిస్తున్న దీక్షా గురుకుల్

అంకురార్పణ పూజలయ్యాక పల్లకీతో యాగశాలకు వెళ్తున్న అర్చకస్వాములు, అధికారులు

ఆడికృత్తిక ఉత్సవాలకు అంకురార్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక వార్షికోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని అంకురార్పణ పూజలు ఆగమోక్తంగా జరిపారు. ఈ విశేషత సందర్భంగా మంగళవారం రాత్రి పుట్టమట్టిని తీసుకువచ్చి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ దీక్షా గురుకుల్ సురేష్, నిరంజన్, ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్ నేతృత్వంలో పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ● వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీవల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణను వేదోక్తంగా జరిపారు. వెండి పల్లకీ ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, తనిఖీ అధికారి వెంకటస్వామితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

సత్యవేడు, న్యూస్‌టుడే: ఇటీవల బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్రీయ బాల కిశోర్ ఆధ్వర్యంలో తిరుపతి వైద్యులు ప్రత్యూష, ప్రసాద్, గుణశేఖర్ బృందం పలువురు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఏడుగురు విద్యార్థులకు దృష్టి లోపం ఉందని డాక్టర్లు గుర్తించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి క్రిస్టల్ దాస్ వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. ఎంఈవో-2 ఉష, ఎంపీహెచ్ఈవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అద్దాలు పంపిణీ చేస్తున్న క్రిస్టల్‌దాస్, ప్రిన్సిపల్ సత్యనారాయణ

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరుకు చెందిన మహేంద్రన్‌కు సీఎం సహాయనిధి రూ.5,88,991 చెక్కును స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అందించారు. మహేంద్రన్ భార్య మూత్రపిండాల మార్పిడి చికిత్సకు చేసిన ఖర్చుకు సంబంధించి అతనికి సహాయనిధిలో నగదు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సుమాంజళి, పద్దురాజు, వాసురెడ్డి, రవిరెడ్డి పాల్గొన్నారు.

డీఎస్పీ నరసింహమూర్తికి వినతి పత్రం అందజేస్తున్న తెదేపా శ్రేణులు

అర్ధరహిత విమర్శలపై చర్యలు తీసుకోండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిపై కొందరు దురుద్దేశంతో సామాజిక మాధ్యమాల్లో అర్ధ రహిత విమర్శలు చేస్తున్నారంటూ తెదేపా నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నరసింహమూర్తిని కలసి వినతి పత్రం అందజేశారు. జనసేన కార్యకర్త శ్రీనివాసులు హత్య కేసు విషయమై సంబంధం లేకున్నా ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ కమిటీ అధ్యక్షులు విజయకుమార్, కంఠా రమేష్, కాసరం రమేష్, శ్రీనివాసులరెడ్డి, ఆర్ముగం పాల్గొన్నారు.

చేనేతలకు ఉచిత విద్యుత్తు పథకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: చేనేత కార్మికులు మగ్గం నేసుకునేందుకు ఉచితంగా విద్యుత్తు పథకాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెదేపా బీసీ విభాగం నేతలు అన్నారు. ఈ పథకం గురించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పద్మశాలిపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. రవి, ఉమేష్, బాలాజీరెడ్డి, మునిరాజాయాదవ్ పాల్గొన్నారు. * పట్టణంలోని పానగల్ పరిధిలోని 107, 108 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రకాష్‌నాయుడు, శ్రీనివాసులరెడ్డి, దేవీమోహన్, గోపి పాల్గొన్నారు. ● పట్టణంలోని 30వ వార్డులో తెదేపా నేతలు ఇంటింటా ప్రచారాన్ని కల్పించారు. తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు విజయకుమార్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి పద్మశాలిపేటలో ఉచిత విద్యుత్తు పథకంపై అవగాహన కల్పిస్తున్న తెదేపా బీసీ విభాగం నేతలు

ఎన్టీఆర్ నగర్ కాలనీ పల్లెనిద్ర కార్యక్రమంలో సూచనలిస్తున్న డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ గోపి

నేరాలకు దూరంగా ఉండాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: నేర ప్రవృత్తికి అలవాటు పడితే జీవితం అంధకారం అవుతుందని డీఎస్పీ నరసింహమూర్తి, పట్టణ సీఐ గోపి అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్లో మంగళవారం రాత్రి పట్టణ పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అనుమానితుల సంచారంపై నిఘా ఉంచి పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. బుజ్జి, శివకుమార్, శంకరయ్య, శేఖర్, మునిబాబు పాల్గొన్నారు

కూటమితోనే సుపరిపాలన సాధ్యం

నారాయణవనం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అందిస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. మంగళవారం తెదేపా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నారాయణవనంలో ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికీ వెళ్లి తొలి ఏడాది లో చేపట్టిన కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పంతాలను వదిలి మండల అభివృద్ధికి కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. చేనేత సహకార సంఘాన్ని పునఃప్రారంభానికి కృషి చేస్తానని చెప్పారు. ఉదయం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో జరిగిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏకాంబరం, గోవిందస్వామి, రవి, కందస్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

స్థానిక నాయకులకు ధ్రువపత్రం అందిస్తున్న జిల్లా కార్యదర్శి బాలాజీ

ఎన్డీయే పథకాలపై ప్రజల్లో చైతన్యం కల్పిద్దాం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించి భాజపాను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ పిలుపునిచ్చారు. మండలంలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రాయల్ (దిల్లీ ప్రకాష్) అధ్యక్షతన భాజపా మండల విస్తృత కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలు, శక్తి కేంద్ర ప్రముఖ్‌ల నియామకంపై చర్చించారు. గుత్తి త్యాగరాజు, వేలూరు పురుషోత్తం, భాస్కర్‌రెడ్డి, సిద్దులయ్య, కేబీ గురుదేవ్ పాల్గొన్నారు.

భోజనం నాణ్యత బాగుండాలి

వసతి గృహంలో వండిన అన్నం పరిశీలిస్తున్న బృందమ్మ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంక్షేమ వసతి గృహాల్లోని పిల్లలకు పెట్టే ఆహార పదార్థాల నాణ్యత బాగుండాలని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల వసతి గృహాన్ని మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహార పదార్థాలు రుచి చూశారు. సంక్షేమాధికారులు పిల్లలతో పాటు భోజనాలు చేయాలని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలంటూ సూచనలు చేశారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టాలంటూ ఈవో బాపిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయం, విజ్ఞానగిరి, నారదపుష్కరిణి ప్రాంతాలను సందర్శించారు. అక్కడ చేపట్టే ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఆలయ అధికారులు హేమమాలిని, శ్రీనివాసులరెడ్డి, వెంకటరెడ్డి, రవి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సూచనలిస్తున్న బాపిరెడ్డి

అదనపు కట్న వేధింపులు.. నలుగురిపై కేసు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని కాట్రపల్లి ఎస్సీ కాలనీలో ఓ వివాహితను అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధిస్తున్న భర్త అతని కుటుంబ సభ్యులపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్సై నరేష్ తెలిపారు. కాలనీకి చెందిన లక్ష్మణ్, ప్రత్యూషలకు 2024లో వివాహం చేశారు. రెండు నెలలకే అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, అత్తమామలు జయమ్మ, ఏయుమలై, ఆడపడుచు జ్యోతి నిత్యం వేధిస్తూ కొట్టి తరిమేశారని దీంతో పుట్టింటికి చేరుకున్నట్లు ప్రత్యూష ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి నుంచి కాపురానికి వెళ్లేందుకు ఎంత ప్రయత్నం చేసినా వారు రానీయలేదన్నారు. మంగళవారం సాయంత్రం కేవీబీపురం పోలీసులను ఆశ్రయించినట్లు ఎస్సై తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలతో పాటు ఆడపడుచుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

క్రైం కార్నర్

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని సదాశివపురం సమీపంలో జరిగింది. మోదుగులపాళెంకు చెందిన చెంగలరాయులు ఆదివారం ద్విచక్రవాహనంపై పొలం వద్దకు వెళ్తుండగా సరస్వతికండ్రిగకు చెందిన ఓ యువకుడు వేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టాడు. ఈఘటనలో చెంగలరాయులు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు గుర్తించి వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మంగళవారం ఏర్పేడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బాలుడిని ఢీకొన్న ద్విచక్ర వాహనం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: సైకిల్‌పై వెళ్తున్న బాలుడిని ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ ఆలయం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రహదారిపై పాఠశాల నుంచి సైకిల్‌పై ఇంటికెళ్తున్న ఓ బాలుడిని అటువైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొన్నాడు. ఘటనలో సైకిల్, ద్విచక్ర వాహనం బోల్తా కొట్టగా, ఇరువురు గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు వీరిని ఆస్పత్రికి తరలించారు.

కాలనీలు... రోగాలకు నిలయాలు

బిస్మిల్లానగర్‌లో ప్రధాన కాలువ దుస్థితి

పట్టించుకోని పంచాయతీ పెద్దలు

రేణిగుంట, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీల్లో ఒక్కటైన ఇక్కడ నిత్యం సమస్యలు తాండవిస్తున్నాయి. పారిశుద్ధ్య లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్త సేకరణ, శుభ్రత చర్యలు చేపట్టాల్సిన వారు కొన్ని ప్రదేశాలకు పరిమితం కావడంతో పంచాయతీ సరిహద్దు ప్రాంతాలైన పలు కాలనీల్లో పరిస్థితి దారుణంగా తయారైంది. పంచాయతీలో దోమల నివారణ, పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు ఆమేరకు తీసుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారింది. గ్రామ నడిబొడ్డున ఉన్న ప్రాంతమైన సరే పంచాయతీ సరిహద్దు ప్రాంతమైన సరే దోమల దాటికి తట్టుకోలేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మూడేళ్లగా ఇక్కడ సక్రమంగా ఫాగింగ్ చేసిన చేసిన దాఖలాలు కూడా లేవు. గతంలో ప్లాస్టిక్ నిషేధం, ఇటీవల ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాలు చేపడుతున్న అనుకున్న ఫలితాలు రావడం లేదు.

బాలాజీనగర్‌లో రోడ్డు పక్కనే నిలిచిన మురుగు

బాలాజీనగర్‌లో అధ్వానంగా పారిశుద్ధ్యం

సుమారు రూ.90 లక్షల వరకు ఖర్చు

పంచాయతీలో పారిశుద్ధ్య పనులకు ఏడాదికి సుమారు రూ.90 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. రోజుకు సుమారు 10 టన్నుల వరకు చెత్త సేకరిస్తున్న దోమల బెడద మాత్రం తప్పడం లేదు. పైగా ఇటీవల కాలంలో పందుల సంఖ్య పెరిగింది. జ్యోతినగర్, సీబీఐడీ కాలనీ, బాలాజీ కాలనీ, రజక కాలనీ, బిస్మిల్లానగర్, రాజరాజేశ్వరినగర్‌లో సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నిలిచిపోతుంది. పైగా ప్లాస్టిక్ వ్యర్థాలతో దురాస్వన వెదజల్లుతుంది. ఇటీవల ప్రజలు విషజ్వరాల బారిన పడ్డారు. పంచాయతీ కార్యదర్శి మాధవి వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు.



గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు

రెండో రకం: కిలో రూ. 15 నుంచి రూ. 20 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	116
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	190

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

పీ4 లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు

నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, న్యూస్‌టుడే: మూడు మండలాల్లో కాపులూరు, కువిచాడ అర్కేనుపాడు అత్తివరం, భట్టుకనుపూరు, కలవకూరు గ్రామాల్లో మండల పరిషత్ అధికారులు పీ4 సర్వేకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు. ఎంపీడీవోలు సురేష్‌బాబు, విజయలక్ష్మి, ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు. తడ: పేదరికం లేని సమాజం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో శేఖర్ నాయక్ అన్నారు. తడ, తడకండ్రిగ పంచాయతీల్లో మంగళవారం నిర్వహించిన పీ4 గ్రామసభలో ఆయన మాట్లాడారు. 288 పేద కుటుంబాలను గుర్తించామన్నారు. నిఫ్ట్ పరిశ్రమ ప్రతినిధి రమేష్, సర్పంచులు కె.అర్మయ్య, తుమ్మ జయప్రద, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆత్మారామలిక్ ధ్యాన మందిరంలో మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా పట్టువస్త్రాలతో ముస్తాబు చేశారు. స్వామివారికి కల్యాణోత్సవం జరిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.



ప్రత్యేకాలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

కోటమ్మకు చీర, సారెలతో భక్తుల ర్యాలీ

కోట, న్యూస్‌టుడే: ఆషాఢపౌర్ణమిని పురస్కరించుకుని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోటలోని కోటమ్మదేవతకు భక్తులు చీర, సారెలతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అమ్మవారికి విశేష అలంకరణలు, పూజలు చేశారు. ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్లారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ప్రసాదాలు పంచి పెట్టారు. ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, కవితమ్మ దంపతులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

డక్కిలి, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని అల్లూరుపాడు పంచాయతీలోని వెల్లంపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరుపాడు రిజర్వాయర్‌లలో పూడిక తీత పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం రూ.55లక్షలతో నూతనంగా నిర్మించిన తారురోడ్డు ప్రారంభించారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు రామచంద్రయ్య, తెదేపా మండలాధ్యక్షుడు కోటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ఆక్రమణలపై కేసు నమోదు

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు మండలం పూడిరాయదొరువు పంచాయతీ పరిధిలోని మొనపాలెంలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణ నిర్మించిన భవనం విషయమై జరుగుతున్న వివాదంలో గ్రామస్థులపై అదే గ్రామానికి చెందిన ఆళిరెడ్డి, ఆతని కుమారుడు ప్రతాప్ వారిని బెదిరిస్తూ, దుర్భాషలాడారని మంగళవారం గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తండ్రి, కుమారుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.

‘పుర కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి’

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు స్థానిక కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. జిల్లా సీఐటీయూ అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం, చెంగయ్య, మునిరాజ, సాంబశివయ్య, రామయ్య, వెంకటరత్నం పాల్గొన్నారు.

అడిగేవారు లేక.. అక్రమాలు ఆగక

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో పురపాలిక, రెవెన్యూ, జలవనరులు, ర.భ.శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం ఆక్రమార్కులకు అవకాశంగా మారింది. దీంతో ప్రధాన మురుగునీటి కాలువలు, రోడ్ల మార్జిన్ స్థలాలు ఆక్రమించి డ్రైనేజీ వ్యవస్థను ఎక్కడికక్కడ స్తంభింపజేస్తున్నారు. వ్యవసాయ భూములు ఇళ్లస్థలాలుగా మారిన తరువాత పట్టణంలో చంద్రయ్య చెరువు ప్రధాన కాలువలను మురుగుకు వినియోగిస్తున్నారు. వీటిలో పూడిక తీత కోసం ఏటా రూ.లక్షలు ఖర్చు

✦ కాలువలు పూడ్చేస్తున్న వైనం

చేస్తున్నారు. వీటి పక్కనే రాష్ట్ర జాతీయ రహదారులు ఆనుకుని ఉన్నాయి. ఈ స్థలాలను కొందరు ఎక్కడపడితే అక్కడ ఆక్రమించి చదును చేసి నిర్మాణాలు చేపడుతున్నారు.

ఎవరికి వారే యమునా తీరే..

రహదారి పక్కనున్న స్థలాలను నాయకులు అండతో ఆక్రమించి ఏకంగా వాణిజ్య గదులు

ప్రధాన మురుగు నీటి కాలువను పూడ్చేస్తున్న దృశ్యం

నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. పురపాలిక సిబ్బంది అధికారులు కూడా ఇందుకు సహకరిస్తున్నారు. జాతీయ రహదారి నుంచి రైల్వే వంతెన వరకు చంద్రయ్య చెరువు మురుగు నీటి కాలువ 40 అడుగులకు.. ఆక్రమణలతో నాలుగు అడుగులకు పరిమితమైంది. కాలువ ఆక్రమణలు గురించి పలుమార్లు పుర కమిషనర్‌తో చర్చించగా తనకు సంబంధం లేదని.. జలవనరులశాఖ చూసుకుంటుందని సమాధానమిచ్చారు. వీరేమో... కాలువలు నిర్వహణ బాధ్యత పురపాలిక సంఘం చూసుకోవాలని తమకు సంబంధం లేదని చెబుతున్నారు.

ప్రశ్నార్థకంగా....

ర.భ, ఎన్‌హెచ్ శాఖల రోడ్ల మార్జిన్ ఆక్రమణ విషయంతో తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరించడంతో పట్టణంలో

కాలువ పూడ్చడంతో నిలిచిన మురుగు

పోటాపోటీగా ప్రధాన డ్రెయిన్లు, మురుగు నీటి కాలువల స్థలాలు ఆక్రమణకు హద్దు లేకుండా పోయింది. వర్షాకాలం సమీపిస్తుండటం, కాలువల ఆక్రమణలకు గురవతుండటంతో పట్టణంలో చిన్నపాటి వర్షం కురిసినా.. నీరంతా వెలుపలికి చేరి మునుగడ ప్రశ్నార్థకంగా మారింది.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో చిల్లకూరు, తాళ్వాయిపాడు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం శిశుసంక్షేమశాఖ పీడీ వసంతబాయ్ పరిశీలించారు. చిల్లకూరు ఎన్‌హెచ్ రహదారి విస్తీర్ణంలో తొలగించిన కేంద్రం స్థానంలో కొత్తగా నిర్మిస్తున్న భవనం పనులు పరిశీలించారు. సీడీపీవో ఉమామహేశ్వరి ఉన్నారు. సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని క్రిస్టియన్‌పేట, గణపతినగర్, రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాలను పీడీ ఎస్.వసంత బాయ్ తనిఖీ చేశారు. కేంద్రాల్లో దస్త్రాలను పరిశీలించి, స్టాకు వివరాలు తెలుసుకున్నారు. సీడీపీవో జ్యోతి కిరణ్, నోడల్ అధికారిణి వాసంతి ఉన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీడీ వసంతబాయి, సీడీపీవో ఉమామహేశ్వరి

మూడో రోజూ కొనసాగిన ఆందోళన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు. పట్టణంలోని పురపాలక కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లుకి సమ్మె నోటీసును మంగళవారం అందజేశారు. పట్టణంలోని పురపాలక కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు 3వ రోజు సమ్మెని కొనసాగించారు. నాయకులు శివకుమార్, రమణయ్య, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పోలయ్య, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

పాకపూడిలో స్థల పరిశీలన

పాకపూడి (బాలాయపల్లి): పాకపూడిలో ఇద్దరి మధ్య వివాదమైన అంటిన ఫిర్యాదు మేరకు మంగళవారం తహసీల్దారు విజయలక్ష్మి, ఎస్సై గోపి సిబ్బంది పరిశీలించారు. హద్దుల విషయంలో సమస్యపై ఆరాతీశారు.

సమ్మెలోకి ఇంజినీరింగ్ కార్మికులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: జీతాలు పెంచాలని ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేపట్టారు. పురపాలక సంఘం కార్యాలయం ఎదుట మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేపట్టారు. జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జీతాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. నాయకులు శివకవి ముకుంద, కార్మికులు నాగరాజు, శీనయ్యలు పాల్గొన్నారు.

పుర కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు

స్పందనకు వందనం

విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో చెన్నపునాయుడుపేట పొలాల్లో వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించిన విద్యుత్తు స్తంభం పడిపోవడంతో ఈనాడులో సమస్య ప్రచురితమైంది. స్పందించిన డిస్కం అధికారులు స్తంభం సరిచేసి పంపుసెట్లకు విద్యుత్తు పునరుద్ధరించారు.

కదిలిన మురుగు.. గూడూరు పట్టణం: పట్టణంలోని వాలయానందాపురంలో డ్రైనేజీ కాలువలో మురుగు ముందుకు కదలకపోవడంతో ‘ఈనాడు’లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు సిబ్బందితో తొలగించారు.

ట్రాఫిక్ నియంత్రణ.. కోట: రద్దీగా ఉండే కోట ప్రధాన ర.భ. రోడ్డు మార్గంలోని ఇరువైపులా ట్రాఫిక్ అంతరాయం కల్పిస్తూ భారీ వాహనాలు ఉంచి వ్యాపారాలు చేస్తున్న వారిపై ఎస్సై పవన్ కుమార్, సిబ్బంది దాడులు చేశారు. ‘ఈనాడు’లో దీనిపై సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎస్సై నివారణ చర్యలు తీసుకున్నారు.

వెలిగిన వీధి దీపాలు .. తడ: చేనిగుంటలో వారం రోజులుగా దీపాలు వెలగడం లేదన్న విషయమై ఈనాడులో సమస్య ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర స్పందించారు. ఎంపీడీవో ఆదేశాలతో జేఈఎస్ ద్వారా ఫ్యూజు బాక్సును సరిచేసి దీపాలు వెలిగే ఏర్పాటు చేశారు.

కాలువలు శుభ్రం

చిల్లకూరు, న్యూస్‌టుడే: స్థానిక దళితవాడలో మురుగుకాలువల్లో పేరుకున్న వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. ‘ఈనాడు’లో ఇటీవల ప్రచురితమైన వార్తకు శానిటరీ సూపర్‌వైజర్ షబ్బీర్ స్పందించి చర్యలు చేపట్టారు.

గూడూరు పట్టణం: సమస్య: జడ్పీ పాఠశాల ప్రాంతంలో రోడ్డుపై చెత్తాచెదారాలున్నాయి. - కోటేశ్వరరావు

సమాధానం: చెత్త చెదారాలను సిబ్బందితో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వర్లు, కమిషనర్

చిట్టమూరు(కోట), న్యూస్‌టుడే: సమస్య: కొత్తగుంటలోని బస్‌షెల్టర్ ఆక్రమణకు గురైంది. - రాజేశ్వరి

సమాధానం: పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తాం. - మనోహర్‌గౌడ్, ఎంపీడీవో

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మలుపులో ఉండే సెంట్రల్ లైటింగ్ వెలగక అంధకారం నెలకొంది. - బాషా

సమస్య: నాయుడుపేట బజారువీధుల్లో గుంతలతో దుమ్ము లేచి అపరిశుభ్రంగా మారుతోంది. - స్థానికులు

సమాధానం: వీధిలైట్లు మరమ్మతులు చేస్తాం. రోడ్డు మరమ్మతులు చేస్తాం. - ఎస్.కె.ఫజులుల్లా, కమిషనర్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని కోళ్లమిట్టలో నాలుగు రోజులుగా కుళాయిల్లో తాగునీరు రావడం లేదు. - లత

సమాధానం: నీటి పథకం వద్ద మోటార్లు మొరాయించాయి. పునరుద్ధరిస్తాం. - చిన్నయ్య, పుర కమిషనర్

తడ: సమస్య: తడ రైల్వేస్టేషన్ ద్విచక్ర వాహన స్టాండ్ ఏర్పాటైనా వాహనాలు నిలపడం లేదు. - వెంకట్

సమాధానం: భద్రత లేని ప్రదేశాల్లో, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కు చేయకూడదు. అపరాధ రుసుం విధిస్తాం. - కొండల నాయుడు, ఎస్సై, తడ

దొరవారి సత్రం, న్యూస్‌టుడే: సమస్య: దొరవారి సత్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఇళ్లపై విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. - బాబురావు

సమాధానం: తీగలను పరిశీలించి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. - బాలసుబ్రహ్మణ్యం, లైన్‌మెన్

సమస్య: పూలతోట, కల్లూరుకండ్రిగ, శ్రీధనమల్లి, మానేరి ప్రాంతాల్లో ఉన్న ర.భ. రహదారి పక్కనే మద్యం తాగుతున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - గిరిబాబు, కల్లూరు

సమాధానం: జరిగిన ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కేసు నమోదు చేస్తున్నాం. - అజయ్‌కుమార్, ఎస్సై

వెంకటగిరి, న్యూస్‌టుడే : సమస్య: పట్టణంలోని 5వ వార్డు షిర్డీ సాయిబాబా ఆలయం మార్గంలోని కాలువలో వ్యర్థాలు తొలగించలేదు. - రమణయ్య

సమాధానం: కాలువల్లో తొలగిస్తాం. - రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

డక్కిలి, న్యూస్‌టుడే: సమస్య: మండల కేంద్రం వద్ద ఉన్న బస్టాండ్ మద్యం ప్రియుల నిలయంగా మారి దోమలు విజృంభిస్తున్నాయి. - శ్రీను, స్థానికుడు

సమాధానం: త్వరలో పరిష్కరిస్తాం. - గుణశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో

మురుగు ఇలా.. రాకపోకలెలా?

నాయుడుపేట ప్రధాన వీధుల్లో ఎక్కడ చూసినా మురుగు పారుతోంది. అగ్రహారపేటలోని ప్రధాన వీధిలో సైడు కాలువలు దెబ్బతిని పూడికతో పేరుకుని మురుగు రోడ్డుపైకి చేరుతోంది. రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు అవస్థలు తప్పడం లేదు. - న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

కాలువలో వ్యర్థాలు.. తొలగక అనర్థాలు

పట్టణంలోని బొగ్గులమిట్ట ప్రాంతంలోని సైడు కాలువలో వ్యర్థాలు, రాళ్లు పేరుకుపోయాయి. దాంతో మురుగు నీరు సాఫీగా ముందుకు సాగడం లేదు. కాలువలో చెత్త చెదారంతో దుర్వాసన వెదజల్లుతుంది. పట్టపగలే దోమలు పెరిగిపోయాయి. పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రత చర్యలు విస్మరించారు. నెలల పాటు వ్యర్థాలు తొలగించడం లేదు. అధికారులు స్పందించి కాలువలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలి.
- న్యూస్‌టుడే, వెంకటగిరి

నియంత్రికను కమ్మేసిన తీగలు

సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు పొలాల్లో దొండ్లకాలువ సమీపాన విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చి మొక్కలు చేరాయి. కొన్ని తీగలు నియంత్రికతోపాటు, స్తంభాన్ని తీగలను కమ్మేశాయి. మరొకచోట కూడా ఇదే పరిస్థితి. ఇలుపూరు-తుంగమడుగు రహదారి పక్కనే నియంత్రికలను పిచ్చి మొక్కలు కమ్మేస్తున్నా.. - న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

జెట్టిని బాగు చేసేదెప్పుడో?

గోవిందపల్లిపాళెం సమీపంలోని బంగాళాఖాతం తీరం అంచున 2016లో ఆర్‌డీఎఫ్ నిధులు రూ.కోటితో జెట్టి నిర్మాణం చేపట్టారు. దీని వల్ల వేటాడిన మత్స్య సంపదను ఎండబెట్టుకునేందుకు, ఇతర అవసరాలకు వినియోగిస్తారు. అయితే నిర్మాణం నిధులున్నంత చేసి తర్వాత అసంపూర్తిగానే వదిలేశారు. దీంతో వరదలు, ఆటుపోట్లు ఉద్ధృతంగా వస్తే కోతకు గురవుతోంది. దీన్ని పూర్తిచేసేందుకు ప్రతిపాదనలు పంపామని ర.భ. అధికారులు చెబుతున్నారు.
- న్యూస్‌టుడే, కోట

మాట్లాడుతున్న సర్పంచి జయప్రద

మార్కెట్ స్థలం ఎంపికపై ఏకగ్రీవ తీర్మానం

తడ, న్యూస్‌టుడే: తడకండ్రిగ పంచాయతీలో ఏళ్ల తరబడిగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే దిశగా మార్కెట్ స్థలం ఎంపికపై మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. పంచాయతీ సర్పంచి తుమ్మ జయప్రద ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆమోదం తెలిపారు. హైవే స్థలంలో నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించాల్సిందిగా ఇది వరకే నిర్వహణ సంస్థ పలుమార్లు హెచ్చరించింది. ఈనేపథ్యంలో పంచాయతీ పరిధిలో సర్వే నంబరు 89/5 లో రెండెకరాల ప్రభుత్వ భూమిని కూరగాయలు, చేపల మార్కెట్ కోసం వినియోగించాల్సిందిగా అజెండా రూపొందించారు. ఏకగ్రీవ తీర్మానాన్ని కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని సర్పంచి తెలిపారు. సీపీఐ నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, మురళి, వ్యాపారులు పాల్గొన్నారు.

రెండేళ్లకు రెగ్యులర్ ఏపీఎం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు మండలం వెలుగు పథకం ఏపీఎంగా రెండేళ్ల తర్వాత పోలమ్మను నియమించారు. ఈమె బాలాయపల్లిలో పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. అనంతరం మండలంలోని సీసీలు, సిబ్బందితో సమీక్షించారు. సరోజనమ్మ, మాధవి, రమణమ్మ, గున్నయ్య, వెంకటరమణయ్య, శారద పాల్గొన్నారు.

బీఎల్వోలకు శిక్షణ

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రంలోని తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో మంగళవారం బీఎల్వోలకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలక్షన్ ఉప తహసీల్దారు అర్చన, ప్రత్యేకాధికారి ఆర్.ఎన్.క్రిష్టీలు పాల్గొని సూచనలు చేశారు. తహసీల్దారు శైలకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం కొత్త కమిటీ ఎంపిక మంగళవారం చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రాజు ఎంపిక చేశారు. పట్టణాధ్యక్షుడుగా పి.రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.కోటేశ్వర రావు, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సూళ్లూరుపేట: పట్టణంలో మంగళవారం రాత్రి మండల భాజపా అధ్యక్షుడిగా సుగ్గుపల్లికి చెందిన ఎం.కరుణాకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు ఆరణి విజయ భాస్కర్‌రెడ్డి అభినందించారు. పట్టణ కమిటీ సూళ్లూరుపేట: పట్టణంలోని భాజపా కార్యాలయంలో రాష్ట్ర ప్రత్యేక ఇన్వైటీర్ దువ్వూరు గిరిధర్‌రెడ్డి, అధ్యక్షుడు అత్తిరాల కిరణ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యాన పూర్తిస్థాయి పట్టణ కమిటీని నియమించారు.

కొత్తకమిటీ ఎంపిక చేపట్టిన ఎన్నికల పరిశీలకులు, కమిటీ సభ్యులు

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు.. సూళ్లూరుపేట, నాయుడుపేట: తిరుపతిలోని స్విమ్స్ ఆధ్వర్యాన సూళ్లూరుపేట, నాయుడుపేట మండలాల్లోని పేర్నాడు, గొట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం ఉచిత మొబైల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. స్విమ్స్ వైద్యులు చైతన్యభాను, పద్మావతి, పేర్నాడు, గొట్టుప్రోలు వైద్యులు శంకరయ్య, జయశ్రీదేవి, ఐ. రమణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ బీసీ మహాసభ విజయవంతం చేయండి..గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే జాతీయ మహాసభ విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలాది మంది బీసీలు తరలిరావాలని తెలిపారు.

పీఏసీఎస్ అధ్యక్షుల నియామకం

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని మూడు పీఏసీఎస్‌లకు ప్రభుత్వం మంగళవారం త్రిసభ్య కమిటీని నియమించింది. తిప్పగుంటపాలెం, బూదనం, చిల్లకూరు పీఏసీఎస్ అధ్యక్షులుగా దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, పెజ్జాయి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కొండా రామచంద్రారెడ్డిలను ఎంపిక చేసింది.

రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

సింగిల్ విండో పాలకవర్గం..

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సింగిల్ విండోలకు అఫీషియల్ పర్సనల్ ఇన్‌ఛార్జి కమిటీల స్థానంలో కూటమి ప్రభుత్వం నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీలను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు 24సొసైటీ పాలకవర్గంలో చెన్నూరుకి చెందిన అల్లూరు కరుణాకర్‌రెడ్డి, అయ్యవారిపాలెం గ్రామానికి చెందిన బచ్చల రవీంద్రారెడ్డి, గూడూరు పట్టణానికి చెందిన దువ్వూరు రవీంద్రరెడ్డిలను నియమించారు.

కరుణాకర్‌రెడ్డి, బీ.రవీంద్రారెడ్డి, డీ.రవీంద్రరెడ్డి

వాకాడులో...

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు సహకార సంఘం నూతన అధ్యక్షుడుగా ముట్టెంబాక పంచాయతీ సీనియర్ తెదేపా నేత మాజీ సర్పంచి ఉచ్చూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి నియమితులయ్యారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, గంగన్నపాలెంకు చెందిన తిరుమూరు వెంకటకృష్ణారెడ్డిని నియమించారు.

లక్ష్మీప్రసాద్‌రెడ్డి

కళకళలాడుతున్న స్వర్ణముఖి బ్యారేజీ

✦ రెండో పంటకు సాగునీరు

గూడూరు గ్రామీణం-వాకాడు, న్యూస్‌టుడే: ఎన్నడూ లేని విధంగా వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీ పరిధిలోని ఆయకట్టు రైతులకు కూటమి ప్రభుత్వం రాకతో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ చొరవతో రెండో పంటకు సాగునీరు అందించారు. నాలుగు రోజులుగా బ్యారేజీ వద్దకు తెలుగుగంగ జలాలు చేరుతుండటంతో గంగజలాలతో కళకళలాడుతోంది. బ్యారేజీ ఆయకట్టు పరిధిలో 9,500 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా కొందరు రైతులు 2,500 ఎకరాల్లో రెండో పంట వేశారు. వాటికి సాగునీరు అందించాలని తూపిలి చెరువు ఆయకట్టు అధ్యక్షుడు తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, రైతులు. ఎమ్మెల్యేను కోరడంతో పది రోజుల కిందట 150 క్యూసెక్కుల గంగజలాలను రాంబట్లపల్లి నుంచి నదిలోకి విడుదల చేశారు. దాంతో తూపిలి చెరువుకు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం జులైలో ఎండలు మండుతున్న తరుణంలో సాగునీటితో పాటుగా తాగునీటికి ఈ నీటి నిల్వ ఎంతో ఉపయోకరంగా ఉంటోందని ప్రజలు అంటున్నారు.

బ్యారేజీ వద్ద గంగజలాలు

రోజుకు 60 క్యూసెక్కులు..

బ్యారేజీకి రోజూ 60 క్యూసెక్కుల గంగ జలాలు నది ద్వారా వస్తున్నాయి. రెగ్యులేటర్ ద్వారా కాలువకు 60 క్యూసెక్కుల నీటిని వదిలేస్తున్నారు. సాగునీరుతో పాటుగా వాకాడు, కోట, చిట్టమూరు, దొరవారిసత్రం మండలాలకు బ్యారేజీ వద్ద ఉన్న బోరు పాయింట్లు ద్వారా మంచినీరు గ్రామాలకు పైపుల ద్వారా చేరతాయి. గంగజలాలు రావడంతో తాగునీటి కష్టాలు తీరినట్లు అయింది. ఈ విషయమై బ్యారేజీ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా బ్యారేజీకి రోజూ 60 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని, వచ్చిన నీటిని అన్నీ చెరువులకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండో పంటకు నీరు అందించడం ఇదే ప్రథమమని చెప్పారు.

రూ.20 లక్షలు పరిహారమిచ్చి ఆదుకోవాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: రాజంపేట సమీపంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.10 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తిరుపతి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. మంగళవారం ర.భ. అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లారీ బోల్తా పడడంతో వెంకటగిరి మండలం వల్లివేడుకి చెందిన మునిచంద్ర, శ్రీకాళహస్తి మండలం కలవగుంట ప్రాంతానికి చెందిన చిట్టెమ్మ మృతి చెందారన్నారు. నేత అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునరావు

నివాళులర్పిస్తున్న ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ అధ్యాపకులు, సిబ్బంది

ఘనంగా ఎన్‌బీకేఆర్ వ్యవస్థాపక దినోత్సవం

కోట, వాకాడు, న్యూస్‌టుడే: విద్యాప్రదాత పద్మశ్రీ దివంగత నేదురుమల్లి బాలకృష్ణరెడ్డి ప్రతిమకు 90వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు విద్యా సంస్థలను స్థాపించారని కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి కొనియాడారు.

వ్యవసాయ సొసైటీలకు ఛైర్మన్లు

కోట, న్యూస్‌టుడే: మండలంలోని ఐదు వ్యవసాయ సొసైటీలకు ఛైర్మన్లు ఎన్నికయ్యారు. ఊనుగుంటపాళెం సొసైటీకి నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, తిన్నెలపూడికి పలగాటి భాస్కర్‌రెడ్డి, కొత్తపాళెంకు ఉచ్చూరు రవీంద్రరెడ్డి, చిట్టేడుకి చాపల శ్రీనివాసులు, సిద్ధవరానికి పాదర్తి కోటేశ్వరరెడ్డిని నియమించారు.

జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, శ్రీనివాసులు

(c) eenadu

ఆక్రమణల తొలగింపు ప్రారంభం

బింద్రానగర్ పార్కు స్థలంలో నిర్మాణాలు కూల్చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన పార్కులు, ఖాళీ స్థలాల్లో ఆక్రమణల తొలగింపునకు జీవీఎంసీ చర్యలు ప్రారంభించింది. పలుచోట్ల ఆక్రమణలు జరుగుతున్నాయన్న ప్రజల ఫిర్యాదులతో పాటు, మంగళవారం 'ఈనాడు'లో 'గజానికో గజదొంగ' శీర్షికతో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ స్పందించారు. జీవీఎంసీ 8వ వార్డు బింద్రానగర్‌లో ఆక్రమణకు గురైన పార్కులోని నిర్మాణాలు తొలగించారు. వుడా ఎల్పీ నెంబరు 24/94, సర్వే నెంబర్లు 281/8, 9, 10లోని 81 సెంట్ల పార్కు స్థలంలో నిర్మాణాలు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో భీమునిపట్నం ఆర్డీఓ, జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు కలిసి రెండు రేకుల షెడ్లు కూల్చివేశారు. మిగతా పార్కు స్థలాల్లో ఆక్రమణలు గుర్తించి త్వరలో తొలగింపు చర్యలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

నేడు 'న్యాయ' వాక్‌థాన్

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి '1కే' వాక్‌థాన్ నిర్వహిస్తామని జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయసేవల ప్రచార కార్యక్రమంలో భాగంగా 'దేశం కోసం- మధ్యవర్తిత్వం' అనే అంశంపై అవగాహన కల్పించేలా వాక్‌థాన్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ శాఖ సిబ్బందితో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

విద్యా సంస్థల్లో దాహం కేకలు..!

మూలకు చేరిన ఆర్వోప్లాంట్లు

ఈనాడు పరిశీలన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలి. ముఖ్యంగా సురక్షిత మంచినీరు తప్పనిసరి. కానీ, పలు విద్యాసంస్థల్లో ఆ సౌకర్యం కనిపించడం లేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రక్షిత మంచినీటి ప్లాంట్ల (ఆర్‌ఓ)ను దాతలు విరాళంగా ఇచ్చినా వినియోగంలోకి తీసుకురాలేక నిరుపయోగంగా ఉంచారు.

రూ.2.36 కోట్లతో: దివీస్ లేబొరేటరీ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.2.36 కోట్లతో 71ఆర్వో ప్లాంట్లను ఆంధ్రవిశ్వవిద్యాలయానికి వితరణగా ఇచ్చింది. వీటిని గతేడాది డిసెంబరులో అందజేయగా ఇప్పటి వరకు విభాగాల్లో పూర్తి స్థాయిలో అమర్చలేదు. కొన్ని అలాగే ఉంచేశారు. అమర్చిన తర్వాత ఏడాదిపాటు టాటా కంపెనీ నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. ఒక్కో ప్లాంటు ఏర్పాటుకు రూ.5వేల నుంచి రూ.10వేలు ఖర్చు అవుతుంది. ఈ మాత్రం భరించలేని స్థితిలో ఏయూ ఉందా అనే విమర్శలు వస్తున్నాయి.

ఏయూ స్టూడెంట్స్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద ఆరు నెలలుగా నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్లు

★ ప్రస్తుతం అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహాలు, ఇతర వసతిగృహాలు, సైన్స్, కామర్స్, మహిళా ఇంజినీరింగ్ కళాశాల విభాగాల్లో ఆర్వోప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఆర్ట్స్ కళాశాల, గ్రంథాలయం, సెక్యూరిటీ విభాగం, ఏయూ వైద్య ఆరోగ్యశాలల్లో అమర్చాల్సి ఉంది. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఆయా పనులు జరుగుతున్నాయి.

★ వేసవి సెలవుల అనంతరం ఈనెల 1న ఏయూ పునఃప్రారంభమైంది. ఇప్పటికే విద్యార్థులు వసతిగృహాలు, తరగతులకు హాజరవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ పెట్టి ఆర్వో ప్లాంట్లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు.

జూనియర్ కళాశాలల్లో పరిస్థితి ఎలా ఉందంటే.. 6లో

కక్ష కట్టారు.. కత్తి పట్టారు

జనం మధ్యలోనే దాడులు... హత్యలు

వరస ఘటనలతో నగరంలో కలకలం

ఈనాడు–విశాఖపట్నం: నగరంలో రౌడీమూకలు రెచ్చిపోతున్నాయి. కత్తులు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారు. పాతకక్షలను మనసులో పెట్టుకుని ఒక్కసారిగా ఘర్షణలు, దాడులకు తెగబడుతున్నారు. ప్రత్యర్థులను విచక్షణారహితంగా జనం మధ్యలోనే కత్తులతో పొడిచి ప్రాణాలు తీస్తున్నారు. ప్రశాంత నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.

అలా ఒక్కసారిగా..

1 ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత డాబా గార్డెన్స్ వద్ద ఎల్లాజీ (21) అనే యువకుడిపై దాడి చేసి కత్తితో పొడవగా కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. డెలివరీ బాయ్‌గా పనిచేసే ఎల్లాజీ మద్యం తాగిన సమయంలో స్నేహితులతో చిన్న గొడవ జరగ్గా... అది తీవ్ర పరిణామాలకు దారి తీసింది.

2 ఈ నెల 9న మాధవధారలో లోహిత్ (20) అనే యువకుడిని ప్రత్యర్థులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. నేర చరిత్ర కలిగిన నలుగురు అర్ధరాత్రి వరకు మద్యం తాగారు. పాత కక్షలు మనసులో పెట్టుకుని కత్తులతో దాడి చేసిన తీరు సీసీ ఫుటేజీలో వెలుగులోకి రాగా...నగరంలో చర్చనీయాంశమైంది.

మత్తులో రెచ్చిపోతున్నారు

★ రెండు రోజుల క్రితం మద్యం మత్తులో రైల్వే గ్రౌండ్స్ వద్ద కొట్లాట చోటు చేసుకుంది. వీధివ్యాపారి, ఓ రైల్వే ఉద్యోగి మధ్య ఘర్షణ.. ఇరువర్గాలు ఇనుప రాడ్లతో పరస్పరం దాడి చేసుకునే స్థాయికి వెళ్లింది. ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

★ గాజువాక బీసీ రోడ్డులో 14వ తేదీ అర్ధరాత్రి యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అక్కడ గొడవ పడొద్దని చెప్పిన ఓ ఇంటి యజమానిపై బీరు బాటిళ్లతో దాడి చేశారు. ఆ ప్రాంతంలో హల్‌చల్ చేశారు.

అర్ధరాత్రి తనిఖీలేవీ?: రౌడీ మూకలు అర్ధరాత్రిళ్లు నిర్మానుష్య ప్రదేశాల్లో, పార్కుల్లో మద్యం, గంజాయి తాగుతున్నారు. అక్కడ జరుగుతున్న ఘర్షణల్లో ఒకరిపై ఒకరు దాడులకు తెగబడుతున్నారు. నేర చరిత్ర కలిగిన యువకులు కొందరు ఏకంగా జేబుల్లో కత్తులు పెట్టుకుని రాత్రిళ్లు ద్విచక్రవాహనాలపై ప్రధాన రహదారులపై చక్కర్లు కొడుతున్నారు. ఇలాంటి వారిపై పోలీసుల నిఘా ఏమైందనే విమర్శలొస్తున్నాయి. పకడ్బందీగా తనిఖీలు జరగడం లేదు. గోపాలపట్నం వద్ద కొన్ని రోజుల క్రితం కత్తులతో రోడ్డుపై హల్‌చల్ చేసిన తీరుతో జనం హడలిపోయారు.

డాబా గార్డెన్స్ వద్ద ఘటనలో స్వాధీనం చేసుకున్న కత్తులు

కౌన్సెలింగ్‌తో సరి: నగరంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్‌తో సరిపెడుతున్నారు. జైలుకు వెళ్లి వచ్చినా కొందరు రౌడీషీటర్లలో మార్పు రావడం లేదు. ఇటీవల ఓ రౌడీషీటర్ శ్మశానం వద్ద పనిచేసుకునేవారిని మద్యానికి డబ్బులివ్వాలని కత్తితో బెదిరించగా..కొందరు అతడిపై దాడి చేయడంతో మృతి చెందాడు. గతంలో మాట వినని రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేసిన ఉదంతాలున్నాయి. అలాగే వారితో కలిసి తిరిగే కొందరు బార్ల వద్ద మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్నారు.

ప్రత్యేక నిఘా: 'ప్రతి స్టేషన్ పరిధిలో హద్దు మీరుతున్న రౌడీ షీటర్ల జాబితా సిద్ధం చేస్తున్నాం. కొందరిపై ఇప్పటికే పీడీ యాక్టు ప్రతిపాదన ప్రభుత్వానికి పంపాం. మద్యం మత్తులో రాత్రిళ్లు ఘర్షణలకు పాల్పడుతున్నారు. వారిని వ్యసన విముక్తి కేంద్రాలకు పంపడంతోపాటు, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెడతాం' అని సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు.

విశాఖ కమిషనరేట్ పరిధిలో స్టేషన్లు	రౌడీషీటర్లు	కార్యకలాపాలు సాగిస్తుంది
22	350 మందికి పైగా	180మందికి పైగా

17న కేంద్ర రక్షణమంత్రి రాక

వన్‌టౌన్, సింధియా, న్యూస్‌టుడే: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 17న విశాఖ రానున్నారు. ఆ రోజు సాయంత్రం దిల్లీ నుంచి నగరానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. 18న ఉదయం 10 గంటలకు నేవల్ డాక్‌యార్డులో రక్షణశాఖకు సంబంధించిన ఐఎన్ఎస్ నిస్తార్‌ను ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం తిరిగి దిల్లీకి బయలుదేరి వెళ్తారు. కేంద్రమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం ఎస్పీజీ, నేవల్ అధికారులు, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, జీవీఎంసీ తదితర శాఖల అధికారులు భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

19న పాలిటెక్నిక్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్ ఒకేషనల్(ఐవీసీ) గ్రూపులో బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఈనెల 19న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా రెండో ఏడాది ప్రవేశాలకు వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈనెల 18లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. 19న అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.

బాలలూ.. ప్రమాదంతో ఆటలా?!!

విశాఖ సెంట్రల్ పార్కు బయట మంగళవారం క్రికెట్ ఆడుకుంటున్న సమయంలో బంతి లోపల పడిపోయింది. దీంతో బాలురు ఇనుప గ్రిల్ ఎక్కి అవతలివైపునకు వెళ్లి..మళ్లీ ఇటు దూకారు. వీరి తీరు చూసిన స్థానికులు ఇది ఎంత ప్రమాదకరమోనని ఆందోళన చెందారు. –ఈనాడు, విశాఖపట్నం

వైద్యఆరోగ్య రంగాల బలోపేతంపై దృష్టి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో అభివృద్ధి చేసిన సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాలను మంగళవారం ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.29.70కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

★ అభివృద్ధి చేయాలంటే నిధులు ముఖ్యం కాదని, ఆశయం ప్రధానమన్నారు. మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాన్ని ప్రారంభించడానికి ఏడేళ్ల సమయం పట్టిందన్నారు. అదే ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే ఏడు నెలల్లో పూర్తి చేసేవారన్నారు. ఈ ఆసుపత్రి మనరాష్ట్రం వారికే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలకు కూడా సేవలందిస్తోందని పేర్కొన్నారు.

★ ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేలా విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ(విమ్స్)ను నిమ్స్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పెదవాల్తేరులో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, తూర్పు, ఉత్తరం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్.. చిత్రంలో ఎమ్మెల్యే వెలగపూడి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు

TANISHQ
A TATA PRODUCT
గాజువాక జ్యూయలరీ షోరూం కొరకు కావలెను.
•కరిగర్
•సేల్స్ సిబ్బంది
సంబంధిత రిటైల్ అనుభవం ఉన్న యువకులు కావలెను.
అనుభవం లేనివారు కూడా ధరఖాస్తు చేయవచ్చు.
వాక్-ఇన్ ఇంటర్వ్యూ
జులై 16, 17 & 18 తేదీలలో
ఉ. గం.11 నుండి మ. గం.2 వరకు
తనిష్క్, గాజువాక
Ph : 80192 51234

కీ॥శే॥ వేగేశ్న ఆనందరాజు గారు

ప్రముఖ పారిశ్రామికవేత్త &
రాజు వేగేశ్న పౌండేషన్ FORMER TRUSTEE

జననం (తొలి ఏకాదశి): 27-06-1958
స్వర్గప్రాప్తి (తొలి ఏకాదశి): 06-07-2025

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

విశాఖపట్నం క్షత్రియ సంక్షేమ సమితి ద్వారా ఎందరో పేద విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చి, వారి విద్యాభివృద్ధికి ప్రోత్సహించిన విద్యాస్ఫూర్తి ప్రదాత, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలలో గల ప్రముఖ దేవాలయాలు తిరుపతి, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గ, సింహాచలం, శ్రీశైలం, యాదాద్రి మొదలగు అనేక దేవాలయాలలో మరియు గ్రామాలలో రాజు వేగేశ్న ఫౌండేషన్ ద్వారా జల ప్రసాదం అందిస్తున్న అపర భగీరథుడు, వివిధ దేవాలయాలలో భక్తుల సౌకర్యార్థం అనేక అతిథి గృహాలను మరియు హాస్పిటల్స్ నిర్మించిన దానకర్ణుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వేగేశ్న ఆనందరాజు గారు ఇక లేరన్న చేదు నిజాన్ని నమ్మలేకున్నాము. వారు చేసిన సేవలు అపురూపమైనవి.. అనిర్వచనీయమైనవి. ఎన్నో కోట్ల రూపాయలు ప్రజల సౌకర్యార్థం వెచ్చించి అభినవ దానకర్ణుడిగా పేరుగాంచిన మీ దేహానికి మరణం తప్ప మీ త్యాగానికి, మీ సేవలకు మరణం లేదు.

మీకు మా హృదయపూర్వక అంజలి ఘటిస్తూ...

KSHATRIYA SAMKSHEMA SAMITHI (KSS) - SEETHAMMADHARA, VISAKHAPATNAM

P. VISHNUKUMAR RAJU MLA, VISAKHAPATNAM NORTH BJP FLOOR LEADER	U.V. RAMANA MURTHY RAJU Ex. MLA, SEETHAMMADHARA	D.V. SURYA NARAYANA RAJU Ex. MLC, THANGEDU	K.K. RAJU YSRCP VISAKHA DISTRICT PRESIDENT	S.V.S.S. RAMACHANDRA RAJU PF COMMISSIONER Rtd., Ex. PRESIDENT, KSHATRIYA SAMKSHEMA SAMITHI	P.S. RAMACHANDRA RAJU Rtd. MD, AP SUGARS, Ex. PRESIDENT, KSHATRIYA SAMKSHEMA SAMITHI
A. SATYANARAYANA RAJU (A.S.N. RAJU) Ex. PRESIDENT, KSHATRIYA SAMKSHEMA SAMITHI FOUNDER: ABHAYANJANEYA SWAMI TEMPLE	Ch. VENKATAPATHI RAJU (PEDHABABU) PRESIDENT, KSHATRIYA FEDERATION, AP, Ex. PRESIDENT, KSHATRIYA SAMKSHEMA SAMITHI	D. TIRUPATHI RAJU (SIVAJI) PRESIDENT, KSHATRIYA SAMKSHEMA SAMITHI, CHAIRMAN, VIJAYANAGAR BIOTECH	M.S.N. RAJU (BUDDHAM) Ex. DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI	M.R.K. RAJU CHAIRMAN, MAHARAJA BANK, Ex. CHAIRMAN, KSHATRIYA SAMKSHEMA SAMITHI	CA.G. VIKRAMADITYA VARMA CHARTED ACCOUNTANT, DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI
M.R.K. RAJU Rtd. Addl. SP	P. SUBBA RAJU S.L.C. PROJECTS PVT. LTD, VSP	N.V. RAMA RAJU JALAVIHAR, HYDERABAD	P. SIVARAMA RAJU, INDUSTRIALIST P.V. RAMANI Ex. DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI	GOTTIMUKKALA SATYANARAYANA RAJU (DHARMARAJU) Ex. SARPANCH, CHINNAMIRAM	S.V.J. RAJU (VISWANATH RAJU) VIJAYA SREE ORGANICS PVT. LTD., VISAKHAPATNAM
G.K. RAMA RAJU (GORINTA PEDHABABU) DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI	ALLURI SATYANARAYANA RAJU (BOBY) DIERCTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI CHAIRMAN, M.I.M.S. MEDICAL COLLEGE, VIZIANAGARAM	Dr. K. VIJAYA NARASIMHA RAJU (VIJAY) P.J.R. CONSTRUCTIONS, Ex. DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI	G.V.V. HARI VARMA DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI	D.S. VARMA (BHPV) D. PRABHAKARA VARMA (HYDERABAD)	R.V. GANAPATHI RAJU SECRETARY, KSHATRIYA SAMKSHEMA SAMITHI
KATARI ANIL KUMAR RAJU CORPORATOR, 14 WARD, GVMC	G.V. RAVI RAJU Ex. CORPORATOR, Ex. PRESIDENT, YSRCP, VIZAG	N. SRINIVASA RAJU DIRECTOR, KSHATRIYA SAMKSHEMA SAMITHI, N. GOWTHAM RAJU, KODURUPADU	A. BALARAMA RAJU A.L.N. RAJU (BULLI BABU)	INDUKURI MAHESH KUMAR BJP MAHESH	RAGHU KALIDINDI CHAIRMAN, RAGHU ENGINEERING COLLEGE
J. SRINIVASA RAJU CHAIRMAN, SIDM, AP; MD, GEOMARDY LLP	M. SATISH VARMA COROMANDEL CARTONS & CONTAINERS	KALLEPALLI KRISHNAM RAJU (MANASA SAROVAR)	U.V.S. SIVA KUMAR (KUMAR)	ALLURI GOPI RAJU (BANK RAJU GARI GOPI) SBI COLONY	GCON® G. S. RAJU
P.R.S. RAJU (RAMA RAJU) BUILDER, SEETHAMMADHARA	KALIDINDI RAVI KUMAR RAJU (BHARAT RAVI) BUILDER	K.S.R.K. RAJU (SAI) BUILDER, M/s. SAI SREE CONSTRUCTIONS	K. NARASIMHA RAJU (PEDAPULLERU) LAND LORD	D.R. RAJU (RAMBABU) R.C. ENTERPRISES	SRIPAKALAPATI RAMACHANDRA RAJU SP VARMA, (DOSAKAYALAPALLI VARMA)
Dr. R. GOPALA RAJU DIRECTOR, KIMS HOSPITAL, VIZAG	K. HARANADH RAJU GALAXY	I. RAJABABU SUNRAY RESORTS, MD	G. KRISHNAM RAJU (GK RAJU)	MUDUNURI SRINIVAS BAYROCK GRANITES PVT. LTD.	MANTHENA LATCHI RAJU BUILDER
BHUPATHIRAJU SUBBA RAJU CREAM STONE, SIRIPURAM	V.V.N. RAJU (RAMBABU) BLUBERRY ICE CREAM	PINNAMARAJU VENKATAPATHI RAJU LAND LORD, BUILDER	PERICHERLA KASI VISWANADHA RAJU (GANAPAVARAM KASI RAJU), BUILDER	D.S.V.R.K. RAJU G.K. PRINT HOUSE PVT. LTD.	MANTHENA PRASAD RAJU (KOPALLE PRASAD) SAIL EMPLOYEE
PERICHERLA APPALA RAJU LAND LORD, REAL ESTATE, MADHURAWADA	P. APPALA RAJU A.R. CONSTRUCTIONS, MADHURAWADA	K. LAKSHMANA MURTHY RAJU K.V. RAMABHADRA KUMAR RAJU, BUILDERS	G.V.S. SEETHARAMA RAJU G. SAI RAJU (USA) CHINNAMIRAM, BHIMAVARAM	N. KRISHNAM RAJU (MVP) CONTRACTOR	KALLEPALLI SUBBA RAJU EX SECRETARY, KSHATRIYA SAMKSHEMA SAMITHI

దశాహం: తేది. 16-07-2025 బుధవారం సెంచురీ ఆడిటోరియం, వాల్తేర్ క్లబ్, సిరిపురం, విశాఖపట్నం నందు జరుపబడును.

(c) eenadu

జనన, మరణ ధ్రువపత్రాలు తీసుకుంటున్నారా..!

మీకోసం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విద్య, ఉద్యోగం, బీమా... తదితర రంగాల్లో వివిధ సేవలు పొందేందుకు జనన, మరణ ధ్రువపత్రాలు తప్పనిసరి. వాటిని మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జారీ చేస్తుంటారు.

★ బిడ్డ పుట్టిన వెంటనే సంబంధిత వివరాలు ఆసుపత్రిలో నమోదు చేసి, వార్డు సచివాలయ ఇన్‌స్పెక్టర్‌కు అందజేస్తారు. ఇళ్ల వద్ద ప్రసవం జరిగితే కుటుంబీకులే పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేయాలి. పది రోజుల తర్వాత తల్లిదండ్రుల వివరాలు, ఆధార్‌కార్డు జిరాక్సులు, ప్రసవ సమయంలో ఆసుపత్రిలో ఇచ్చిన పత్రాన్ని జత చేసి వార్డు సచివాలయంలో దరఖాస్తు చేస్తే వారంలో జనన ధ్రువీకరణ పత్రం చేతికొస్తుంది. అయితే వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా సరి చూసుకోవాలి.

★ ఎవరైనా వ్యక్తి ఆసుపత్రిలో మరణిస్తే.. ఆసుపత్రి సిబ్బందే పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేస్తారు. ఇంటి వద్ద సహజ మరణమైతే కుటుంబీకులే సమాచారం ఇవ్వాలి. శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించిన తర్వాత జీవీఎంసీ సిబ్బంది ఇచ్చే ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలి. మృతి చెందిన వారి తల్లి లేదా తండ్రి, భార్య లేదా భర్త, కుమారుడు లేదా కుమార్తె.. ఇలా ఎవరైనా తమ ఆధార్‌కార్డుతో పాటు శ్మశానంలో ఇచ్చిన పత్రాన్ని జత చేసి వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. పది రోజుల్లో మరణ ధ్రువీకరణ పత్రం జారీ అవుతోంది.

ఇటు అడుగేయకు.... నీళ్లేవని అడగకు!!

జూనియర్ కళాశాలల్లో పని చేయని ఆర్వో ప్లాంట్లు

పరిశీలన

విద్యార్థుల దాహం తీర్చేందుకు జిల్లాలోని పలు జూనియర్ కళాశాలల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటిలో కొన్ని దాతలు సమకూర్చారు. విలువైన మెషినరీ.. చాలా వరకు నిరుపయోగంగా మారిపోయాయి. వాటిని అందుబాటులోకి తీసుకువచ్చి విద్యార్థులకు సురక్షిత నీటిని అందించాలనే ధ్యాస కరవవుతోంది. మరమ్మతులపై గుర్తింపు ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదు.

మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు నెలలుగా ప్లాంట్ పని చేయకపోవడంతో ఓ ప్రైవేటు ప్లాంట్ నుంచి కొనుగోలు చేసి నీటిని తీసుకొస్తున్నారు. కొందరు విద్యార్థులు ఇంటి నుంచి నీటి సీసాలు తెచ్చుకుంటున్నారు. -న్యూస్‌టుడే, కొమ్మాది

మద్దిలపాలెంలోని ప్రభుత్వ వృత్తివిద్య కళాశాలలో 'నాడు-నేడు' పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మూలకు చేరింది. జీవీఎంసీ సరఫరా చేసే తాగునీటిపై విద్యార్థులు ఆధారపడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ప్రిన్సిపల్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఆర్వోప్లాంట్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు.

అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 470మంది విద్యార్థులు ఉన్నారు. మూడు నెలల క్రితం ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురవగా నిధులు లేక అలాగే వదిలేశారు. -న్యూస్‌టుడే, అగనంపూడి

ఐదు వందల మంది విద్యార్థులున్న పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. ఒకటి మాత్రమే పని చేస్తోంది. మరొకటి ఎన్నిసార్లు బాగు చేయిస్తున్నా పదేపదే మరమ్మతుకు గురవుతోందని ప్రిన్సిపల్ లలిత కుమారి తెలిపారు. -న్యూస్‌టుడే, పెందుర్తి

పాతజైలు రోడ్డు సమీపంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ మూలకు చేరడంతో విద్యార్థినులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సుమారు 1300మంది చదువుతున్నారు. ఇటీవల మరమ్మతులకు గురవగా బాగు చేయించామని, మళ్లీ అదే పరిస్థితి తలెత్తిందని ప్రిన్సిపల్ విజయ పేర్కొన్నారు. -న్యూస్‌టుడే, మద్దిలపాలెం

ప్రాంతీయ నౌకాశ్రయ సహకారానికి ప్రాధాన్యం

నగరంలో ముగిసిన బిమ్స్‌టెక్ సదస్సు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులోని హోటల్లో జరుగుతున్న బిమ్స్‌టెక్ పోర్టుల సదస్సులో భాగంగా మంగళవారం బంగాళాఖాత తీర ప్రాంతంలో ప్రాంతీయ నౌకాశ్రయ సహకారం, పోర్టు సామర్థ్యం, క్రూయిజ్ పర్యాటకం, మానవ వనరుల ప్రగతిపై చర్చించారు. వివిధ రంగాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రాంతీయ అంతర్ వాణిజ్యాన్ని పెంపొందించాలని, ప్రస్తుతం ఉన్న 7 శాతం వృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ మేరకు క్రమబద్ధ విధానాల సరళీకృతం చేయడంతో పాటు, సరకు రవాణాలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచనున్నారు. తీర ప్రాంతాల్లో జీవ వైవిధ్యం, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక, ఆధ్యాత్మిక పర్యటనలు, ఎకోటూరిజం తదితరాలపై ప్రణాళికలు చేశారు. నౌకాశ్రయ కార్యకలాపాలు ప్రస్తుతం పెంపొందించడం, డీపీఎస్ అమలుపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ హిందుస్థాన్ షిప్‌యార్డును సందర్శించి, ఆ తర్వాత డ్రెడ్జింగ్ కార్పొరేషన్ సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జలరవాణా శాఖ కార్యదర్శి టీకే రామచంద్రన్, విశాఖ పోర్టు ఛైర్మన్ ఎం.అంగముత్తు, డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ పాల్గొన్నారు. రెండు రోజుల సదస్సు మంగళవారంతో ముగిసింది.

మాట్లాడుతున్న కేంద్ర జలరవాణా శాఖ కార్యదర్శి టీకే రామచంద్రన్, చిత్రంలో పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ తదితరులు

అలా వెళ్లి.. చూసొచ్చారు...!

- 'ఫేకర్ లేఅవుట్'లో నామమాత్రపు తొలగింపులు
- 'ఈనాడు' కథనంతో యంత్రాంగంలో కదలిక

ఫేకర్ లే అవుట్ పార్కులో జేసీబీతో పొదలు తొలగిస్తున్న దృశ్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 28వ వార్డు ఫేకర్ లే అవుట్ పార్కు స్థలానికి సంబంధించి టీడీఆర్ మంజూరు చేయాలని అధికారులకు దరఖాస్తు అందిన నేపథ్యంలో మంగళవారం 'ఈనాడు'లో 'గజానికో గజదొంగ' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన పట్టణ ప్రణాళికాధికారులు జేసీబీతో సహా పార్కు స్థలంలోకి వెళ్లి నేలను చదును చేశారు. అక్కడున్న షెడ్డును జీవీఎంసీ గుత్తేదారు నిర్మించారా..? లేదా..? అనే అంశం తేలకపోవడంతో వెనుదిరిగి వచ్చేశారు. అయితే తాము ఎలాంటి షెడ్డు నిర్మించలేదని జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పేర్కొనడం విశేషం.

★ ఇదిలా ఉండగా... పార్కు స్థలం తమ ఆధీనంలోనే ఉందని ఫేకర్ లే అవుట్ ఓనర్స్ అండ్ రెసిడెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి బి.రమణమూర్తిరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో ఉన్న షెడ్డుని గతంలో జీవీఎంసీ గుత్తేదారు నిర్మించారని పేర్కొన్నారు. స్థలంలో పార్కు నిర్మాణానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని, ఇదే అంశంపై గతంలో కమిషనర్‌ను కలిసి విన్నవించినట్టు ఆయన స్పష్టం చేశారు.

పాఠశాలల స్థితిగతులపై ఆరా

జిల్లా విద్యా శాఖాధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి స్థితిగతులపై త్వరితగతిన సమగ్ర నివేదిక అందించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పత్రికల్లో వచ్చిన కథనాలపై ఆయన స్పందించారు. ఈ క్రమంలో డీఈఓ ఎన్.ప్రేమకుమార్, సమగ్ర శిక్షా సహాయ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహారావు తదితరులతో ఎంవీపీ కాలనీలోని నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. పాఠశాలల్లో తరగతి గదుల కొరత, ఫర్నీచర్ లేక నేలపై కూర్చుని విద్యాభ్యాసం చేయడం తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం 'నాడు-నేడు' కింద జిల్లా వ్యాప్తంగా 309 పాఠశాలలకు రూ.105 కోట్లు మంజూరు చేయగా రూ.48 కోట్లు విడుదల చేయడంతో పాఠశాలల్లో చాలా వరకు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఇలాంటి పాఠశాలలు ఎన్ని ఉన్నాయో అధ్యయనం చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. తద్వారా సీఎస్సార్ నిధుల ద్వారా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు.

ఎవరెవరు.. ఎక్కడున్నారో...?

- వృద్ధులు, దివ్యాంగుల చిరునామాలు దొరక్క డీలర్లకు అవస్థలు
- ఇంటి వద్ద రేషన్ సరకుల పంపిణీకి అవాంతరాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి నెలా 26 నుంచి వృద్ధులు, దివ్యాంగులకు మరుసటి నెల రేషన్ సరకులను ఇంటి వద్దే పంపిణీ చేస్తున్నారు. జిల్లా పరిధిలో నివాసం ఉంటున్న వృద్ధులు, దివ్యాంగుల చిరునామాలు దొరక్క రేషన్ డీలర్లు అవస్థలు పడుతున్నారు. వృద్ధాప్యం, వైకల్యంతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మంది సొంత చిరునామాల్లో కాకుండా బంధువుల ఇళ్లలో ఉంటున్నారు.

సరకులు అందజేస్తున్న డీలర్

ఇళ్ల చుట్టూ తిరుగుతున్నా..!

★ రేషన్‌కార్డుల్లో పేర్కొన్న చిరునామాలకు డీలర్లు సరకులు తీసుకెళ్లి, అక్కడ లబ్ధిదారులు లేకపోవడంతో మళ్లీ వెనక్కి తీసుకురావాల్సి వస్తోంది. ఇలా ఒకటికి రెండుసార్లు తిరగడంతో సరకుల పంపిణీ పుంజుకోవడం లేదు. ★ జిల్లా వ్యాప్తంగా 33,666 మంది దివ్యాంగులు, వృద్ధులు ఉన్నారు. వారికి జులై నెల సరకుల్ని జూన్ 26 నుంచే పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 27,340 మందికి సరకులు చేరాయి. మిలిగిన 6326 మందికి చేరాల్సి ఉంది.

ఇదీ పరిస్థితి..!

★ పౌర సరఫరాల శాఖ సర్కిల్-1, సర్కిల్-2, సర్కిల్-3 పరిధిలో ఎక్కువ మంది చిరునామాలు దొరకడం లేదు. ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల పరిధిలో 90 శాతం మందికిపైగా సరకులు ఇచ్చారు.

★ అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు కార్డుల్లో పేర్కొన్న చిరునామాల్లో ఉంటే.. డీలర్లు సరకులు తీసుకొచ్చి, వేలిముద్రల ఆధారంగా పంపిణీ చేస్తారని డీసీఎస్ఓ వి.భాస్కర్‌రావు తెలిపారు.

★ సరకుల పంపిణీకి గడువు ముగుస్తున్న నేపథ్యంలో... జిల్లాలో మిగిలి ఉన్న రేషన్ కార్డుదారులు ఈనెల 17వ తేదీ సాయంత్రంలోపు డిపోలకు వెళ్లి సరకులు తీసుకోవాలని డీసీఎస్ఓ సూచించారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయము, రుషికొండ, విశాఖపట్నం
టెండరు ప్రకటన
Roc.No.TTD-116S021OF(GEN)/19/2022-SVSTVSPM
ఒక (01) సంవత్సర కాల పరిమితిలో పూల మాలలు టెండర్ కోసం 24.07.2025 న టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి వివరాల కోసం సంప్రదించు ఫోన్ నెంబర్లు: 9000786020, 7416124647.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No:137), Dt: 15-07-2025 కార్యనిర్వహణాధికారి

మారిటైం పురోగతిలో షిప్‌యార్డు కీలకపాత్ర

కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్‌కు షిప్‌యార్డు నమూనాను వివరిస్తున్న షిప్‌యార్డు అధికారులు

సింధియా, న్యూస్‌టుడే: దేశ మారిటైం పురోగతిలో హిందుస్థాన్ షిప్‌యార్డు కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర జలరవాణా, పోర్టులశాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. రెండు రోజులపాటు నోవోటెల్ హోటల్‌లో జరిగిన రెండో (పోర్టుల) సదస్సు ముగింపు అనంతరం ఆయన హిందుస్థాన్ షిప్‌యార్డుని సందర్శించి మాట్లాడారు. ప్రధాని మోదీ లక్ష్య సాధనలో ఒకటైన మారిటైం విధానాన్ని పెంపొందించే దిశగా 'భారత్‌లో తయారీ' నినాదాన్ని షిప్‌యార్డు అందిపుచ్చుకోవడంపై అభినందించారు. హైడ్రోజన్ టగ్ నిర్మాణం ఇందులో కీలక అంశమని పేర్కొన్నారు. బంగాళాఖాతం ప్రాంతంలో మారిటైం రవాణా, సహకారం, నౌకల నిర్మాణ లక్ష్యాలను చేరుకోవడంలో మారిటైం నాయకత్వం ఆవశ్యకమని వెల్లడించారు. తొలుత షిప్‌యార్డు సీఎండీ కమొడోర్ హేమంత్ ఖత్రీ యార్డులోని ముఖ్య విభాగాల గురించి కేంద్రమంత్రికి వివరించారు. విశాఖ పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, షిప్‌యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

రూ.264.58 కోట్లతో సూక్ష్మ, ఆర్థిక ప్రణాళిక

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో ఇతర అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా గ్రామీణ మండలాల పరిధిలోని 4872 స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీవనోపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు రూ.264.58 కోట్లతో సూక్ష్మ, ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వార్షిక సూక్ష్మ ఆర్థిక ప్రణాళిక అమలుపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ పాల్గొన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా రూ.198.24 కోట్లు, ఇతర మూలల ద్వారా రూ.66.34 కోట్లు ఇవ్వనున్నామన్నారు. 17,128 మంది సభ్యులకు వ్యవసాయ ఆధారిత రుణాల కింద రూ.158.34 కోట్లను, 8192 మంది సభ్యులకు వ్యవసాయేతర రుణాల కింద రూ.82.57 కోట్లు పంపిణీ చేస్తామన్నారు. ఇతర అవసరాలకు రూ.27.07 కోట్లు ఇస్తామన్నారు. రుణాలు సకాలంలో మంజూరు చేసి సభ్యుల జీవనోపాధి మెరుగుపరచాలని అధికారులకు, బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

నగర పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రజారోగ్య విభాగం సిబ్బందితో సమావేశమయ్యారు. సకాలంలో ఇళ్ల నుంచి చెత్త సేకరించాలని, రహదారి పక్కన, కూడళ్లలో ఎక్కడా వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలన్నారు. దోమల నియంత్రణ చర్యలు పక్కాగా అమలు చేయడం లేదంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మలేరియా, డెంగీ వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదనపు కమిషనర్ రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ విమానాశ్రయంలో ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

విశాఖ చేరుకున్న ఇస్రో ఛైర్మన్

విశాఖపట్నం(ఎన్ఏడీకూడలి), న్యూస్‌టుడే: విశాఖ బీచ్‌రోడ్డులోని ఒక హోటల్‌లో బుధవారం శాస్త్రవేత్తల సమ్మేళనం జరగనుంది. ఇందులో పాల్గొనేందుకు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. పలువురు శాస్త్రవేత్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో హోటల్‌కి బయలుదేరి వెళ్లారు.

'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధనకు ప్రైవేటు ఆసుపత్రుల సహకారం అవసరం



గీతం ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో ప్రైవేటు ఆసుపత్రుల సహకారం కూడా అవసరమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీకి అనుబంధంగా ఉన్న గీతం ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో నెలకొల్పిన 40 పడకల ఎమర్జెన్సీ విభాగాన్ని, ఆపరేషన్ థియేటర్ల సమూహాన్ని మంగళవారం ఆయన గీతం అధ్యక్షుడు, ఎంపీ ఎం.శ్రీభరత్, సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ సమక్షంలో ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి విభాగాలు అత్యున్నతంగా ఉన్నాయన్నారు.

★ సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా గీతం ఆసుపత్రి ద్వారా కృషి చేస్తున్నామని ఎంపీ శ్రీభరత్ వివరించారు. జిమ్సర్ ఆసుపత్రి ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ కొత్తగా అత్యవసర విభాగాన్ని ఏడు ఐసీయూ పడకలు, ఆపరేషన్ థియేటర్లతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్, రేడియాలజీ, పెయిన్ క్లినిక్‌తో తీర్చిదిద్దామన్నారు. గీతం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎం.గంగాధరరావు, వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా, రిజిస్ట్రార్ ఆచార్య డి.గుణశేఖరన్, సూపరింటెండెంట్ డాక్టర్ వి.వి.నర్సింహరావు, డాక్టర్ కృష్ణకార్తీక్ భోగవల్లి తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని ధర్నా

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు డీడీ.ప్రసాదరావు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు నెరవేర్చాలని ఏపీ ప్రభుత్వ పింఛనుదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం కలెక్టరేట్ వెనుకభాగంలోని పింఛనుదారుల భవనంలో ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు డీడీ.ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ అమెండ్‌మెంట్ బిల్లును రద్దు చేయాలన్నారు. ఆ బిల్లుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. కేంద్రంలో 8వ వేతన సవరణ, రాష్ట్రంలో 12వ వేతన సవరణ సంఘాలను తక్షణమే నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేసి, ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలన్నారు. సంఘం సభ్యులు జె.సత్యారావు, టీవీ.రమణమూర్తి, అప్పలనాయుడు, పైలా రామలింగేశ్వరరావు, టి.గోపాలకృష్ణ, బి.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ల పార్కింగ్ స్థలాలకు వేలం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగరంలోని ఎంవీపీ కాలనీ, గోపాలపట్నం, మధురవాడ, కంచరపాలెం రైతుబజార్లలో వాహన పార్కింగ్ స్థలాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు జేసీ మయూర్‌అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గుత్తేదారులు ఈనెల 19లోపు టెండర్లు వేయాలని, 21న సాయంత్రం 5 గంటలకు టెండర్లు తెరిచి గుత్తేదారులను ఎంపిక చేస్తామన్నారు. ఇతర వివరాలకు 99595 92474 నంబరులో సంప్రదించాలన్నారు.

నేడు మాజీ ఉపరాష్ట్రపతి రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు బుధవారం నగరానికి రానున్నారు. హైదరాబాద్ నుంచి ఉదయం 8.40 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి నేరుగా కిర్లంపూడి లేఅవుట్‌లోని నివాసానికి వెళ్తారు. ఉదయం 11.20 గంటలకు వాల్తేర్ క్లబ్‌లో జరిగే దివంగత వేగేశ్న ఆనందరాజు స్మారకసభలో పాల్గొని నివాళి అర్పిస్తారు. ఈనెల 20న తిరిగి హైదరాబాద్‌కు వెళ్తారు. అప్పటి వరకు విశాఖలోనే ఉంటారు.

నిందితుడికి జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడేళ్ల కారాగార శిక్ష, రూ.26వేలు జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) ప్రత్యేక న్యాయమూర్తి పి.మంగాకుమారి తీర్పు ఇచ్చారు. బాధితురాలికి రూ.25వేలు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. మంగళవారం పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన కేసు వివరాలివి. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బి.ఆనంద్‌కుమార్(20) వృత్తి రీత్యా పెయింటర్. అతడు 2022 జూన్‌లో పదో తరగతి చదువుతున్న బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో, బాధిత కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదైంది. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

ఒడిశా నుంచి కోళ్ల దిగుమతి నిలిపేయాలి

ఆనందపురం, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రంలో బ్రాయిలర్ కోళ్లకు వైరస్ వచ్చిందని అక్కడి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మన రాష్ట్రంలోకి దిగుమతి కాకుండా నిలుపుదల చేయాలని ఉత్తరాంధ్ర బ్రాయిలర్ రైతుల అసోసియేషన్ (బ్యాగ్) ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం విశాఖ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉత్తరాంధ్ర బ్యాగ్ అధ్యక్షుడు కోట్యాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఒడిశా కోళ్లను రాష్ట్రంలోకి దిగుమతి చేసుకుంటే ఇక్కడి కోళ్లకు వైరస్ సోకే ప్రమాదం ఉందన్నారు. గతేడాది ఇదే మాదిరి అనుమతించడంతో దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి పరిస్థితి ఉత్తరాంధ్ర రైతులకు మళ్లీ రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాగ్ కోశాధికారి ఎస్.ఎన్.మాధవరావు, తాత్రాజు అప్పారావు, కె.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బ్యాగ్ ప్రతినిధులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

Good Running Restaurant for sale with equipment 60ft Road Jayabheri Road, Nakkavanipalem ✆ 9032861822, 7799657888.

BUILDING CONSTRUCTION

ఇళ్లు, ఫ్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

INDUSTRY

పరవాడ APIIC లో 1 ఎకరం స్థలంలో 20,000 Sft. షెడ్‌తో అద్దెకి ఇవ్వబడును. గొడౌన్ & ఇండస్ట్రీస్‌కి అనుకూలం. 9848294957, 9581686558.

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ✆ 9866321992.

RUSHIKONDA

2700 Sft New 3BHK E/F Beachview Residential Flat, Sagarnagar Beach Road. One Flat Per Floor. Ph: 7893126804.

SEETHAMMADHARA

2450 Sft New Smart 3BHK N/F Luxory Flat. One Flat Each Floor. Seethammadhara, HB Colony. Ph: 7893126804

YENDADA

2/3BHK E, Visalaxingr, 2/3BHK E,N,S, Yendada, MVP 2000 E, Akkaypalem 1500 E, Setamdara 2/3 BHK E/N. ✆ 8125469243/ 8688926789.

PLOT FOR SALE

ANAKAPALLI

90 yards VUDA approved west plot very near Anakapalli Collector office, Rebaka. ✆ 9030840631.

GAJUWAKA

వైజాగ్- గాజువాక స్టీల్ ప్లాంట్ రోడ్, బాబా గుడి ఎదురు రోడ్, K.L. రావునగర్, ఉడా లేఅవుట్ (ప్లాట్ నెం. 54) 284 గ॥ (64x40) లు స్థలం అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

TO LET

COMMERCIAL

GENERAL

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475.

JOBS

Wanted Mathematics Faculty (Part Time) for CA Foundation course qualification: M.Sc Maths EAPET/IIT Teaching. Experience is desirable. Salary Negotiable. Working Location: Master Minds College, Vizag. Contact: 92487 33325, 92487 33303.

Wanted Office Assistant in Arilova, Hanumanthavaka Area. Should have 2 wheeler. Contact: 9441106114.

ద్వారకానగర్ కళ్యాణి మెస్‌లో పనిచేయుటకు *వెజ్ అసిస్టెంట్ కుక్స్ *వెజ్ చైనీస్ అసిస్టెంట్ కుక్స్ * పుల్కా తయారు చేయువారు కావలెను. జీతం+వసతి. Ct: 9912462673.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, ఈవెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్‌సెంటివ్స్. ✆ 9985209038.

సువర్ణావకాశం మీరు VRS, Rtd. ఇన్సూరెన్స్, టీచర్స్, చిట్స్, హౌస్‌వైఫ్స్, బిజినెస్ వారికి మా కార్పొరేట్ సంస్థలో మేనేజర్ హోదాతో నెలకు 1 లక్ష ఆపై సంపాదనకి (స్త్రీ/పు) Cont: 9032838397, 9553529529.

బెంగుళూరు సిటీలో పెద్ద ఇంట్లో సహాయకురాలుగా పనిచేయుటకు ఎటువంటి బాదరబందీలేని 20 నుండి 25 సం॥ మధ్య వయస్సుగల ఆడ మనిషి కావలెను. జీతం: 20,000/-. ఫోన్: 7331167845.

MARKETING/ SALES

Wanted PRO's/marketing staff for a reputed residential school in Vizag. No's: 9441225296, 7569534430.

FACULTY/ TEACHERS

Wanted Teachers Higher Classes Maths & Social Springdales High School New Gajuwaka. ✆ 9848199867.

Wanted Tutors for NEET Chemistry Spoken Hindi Trainer, Engineering Maths. Office Boy. Ct: 9397955328.

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు Day JL's (8.30AM-6PM) Sal- 8 వేలు Evening JL's (6.30PM-9.30PM) Sal- 4 వేలు, Qul: B.Sc/ B.Tech. Ph: 9059035255 / 7660001061.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **సూపర్ మ్యాన్ (2డీ తెలుగు)**

స్క్రీన్-2 - **ఓ భామ.. అయ్యో రామ**

జూద శిబిరంపై పోలీసుల దాడి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక సమీపంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై మంగళవారం పరవాడ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడ జూదం ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సై కృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.8430 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రపంచ రాజ్యాంగాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం ఉందని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ) వ్యవస్థాపక ఉప కులపతి వై.సత్యనారాయణ అన్నారు. డీఎస్ఎన్ఎల్‌యూలో మొదటి సంవత్సరం విద్యార్థులకు 'భారత రాజ్యాంగం - ముఖ్య లక్షణాలు' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యాసం చేశారు. దేశంలో అనేక జాతులు, కులాలు, వర్గాల హక్కులకు భారత రాజ్యాంగం రక్షణగా నిలుస్తోందన్నారు. బీఆర్ అంబేడ్కర్, బీఎన్ రావు వంటి న్యాయ కోవిదులు రూపొందించిన ఈ రాజ్యాంగం అనేక చట్టాలకు మార్గదర్శకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ డి. సూర్యప్రకాశరావు, అకడమిక్ డీన్ సోమా భట్టాచార్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డీఎస్ఎన్ఎల్‌యూ వ్యవస్థాపక ఉపకులపతి వై.సత్యనారాయణను సత్కరిస్తున్న వీసీ డి.సూర్యప్రకాశరావు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: 97వ వార్డు చినముషిడివాడ చాణక్యనగర్‌లోని రామాలయం కూడలి వద్ద హైమాస్ట్ దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ కూడలి వద్ద చీకటిగా ఉంటోంది. **– గణపతిరావు, చాణక్యనగర్**

✓: త్వరలోనే మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **– హరి బహదూర్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 97వ వార్డు**

వేపగుంట, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 98వ వార్డు అప్పన్నపాలెంలో వీధి దీపాలు సమయపాలన లేకుండా వెలుగుతున్నాయి. రాత్రి 11 గంటలకు వెలిగి ఉదయం 10 గంటలకు ఆరుతున్నాయి. **– వెంకటరావు, అప్పన్నపాలెం**

✓: సమయానికి వెలిగేలా తగు చర్యలు తీసుకుంటాం. **– హరిబహదూర్, వీధి దీపాల నిర్వహణ అధికారి, జోన్–8**

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం చినగొల్లలపాలెం వద్ద వ్యర్థాలు పేరుకు పోయాయి. దోమలు, ఈగలు వృద్ధి చెంది కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. – డి.సోమేశ్వరరావు, చినగొల్లలపాలెం

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – డి.ప్రసాదరావు, సర్పంచి సబ్బవరం

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం బుడగ జంగాల కాలనీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు ముందుకు కదలడం లేదు. అధికారులు సమస్యను పరిష్కరించాలి. – గ్రామస్థులు, బుడగ జంగాల కాలనీ

✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. – చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ నుంచి భరణికం వెళ్లే మార్గంలోని పలు స్తంభాలకు వీధి దీపాలు లేవు. రాత్రయితే చీకటిగా ఉంటోంది. ప్రయాణాలకు ఇబ్బందులు తప్పడం లేదు. – నాగేశ్, పరవాడ

✓: దీపాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం. – ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ

లక్ష్యాన్ని మింగేస్తున్న నిర్లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే

కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా మంచి లక్ష్యంతో ప్రభుత్వ రంగ, ప్రైవేట్ సంస్థలు చేపడుతున్న అభివృద్ధి పనులు అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. సింహాద్రి ఎన్టీపీసీ పరవాడ మండల కేంద్రం, వాడచీపురుపల్లిలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించింది. గత 10 నెలలుగా ఇవి మూతపడి నిరుపయోగంగా మారడంతో స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరవాడ మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో ప్రయాణికుల తాకిడి బాగా పెరుగుతోంది. ఇక్కడి ప్రజలు, బయట నుంచి వచ్చే వారి అవసరార్థం 2021 జులైలో పరవాడ సంతబయలు కోనాం వద్ద, వాడచీపురుపల్లి పీహెచ్‌సీ వద్ద మొత్తం రెండు ప్రాంతాల్లో సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు ఒక్కోదానికి రూ.18.50 లక్షలు చొప్పున మొత్తం రూ.37 లక్షలు వెచ్చించి సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. ఒప్పందం ప్రకారం మూడేళ్ల పాటు వీటి నిర్వహణను సింహాద్రి ఎన్టీపీసీ చూసుకుంది. పారిశుద్ధ్య కార్మికులను నియమించి వారికి నెలనెలా జీతాలు కూడా అందజేసింది. ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు వీటిని కార్మికులు తెరచి ఉంచేవారు. ఒప్పంద గడువు ముగియడంతో వీటి నిర్వహణను ఆయా పంచాయతీలకు అప్పగించి తాళాలను అందించింది. అప్పటి నుంచి ఇవి మూతపడి ఉన్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో విధులకు రావడం మానేశారు. బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాలనే మంచి లక్ష్యాన్ని అధికారులు, పంచాయతీల పాలకవర్గం నిర్లక్ష్యం మింగేసింది.

పరవాడలో మూతపడిన సామాజిక మరుగుదొడ్లు

అత్యవసరమైతే తప్పని ఇబ్బందులు: వాడచీపురుపల్లిలో పీహెచ్‌సీ రోగులతో పాటు తీర ప్రాంతానికి చాలామంది పర్యాటకులు వస్తారు. పరవాడలో ప్రతి మంగళవారం పెద్దఎత్తున వారపు సంత జరగడంతో పాటు మిగిలిన రోజుల్లో మార్కెట్ ఉంటుంది. ఆయా రోజుల్లో ఇక్కడికి వచ్చే వారంతా అత్యవసరమైతే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో గత్యంతరం లేక సమీప రహదారులు పక్కన బహిర్భూమికి వెళ్లడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 10 నెలలుగా మరుగుదొడ్లు మూతపడి ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు పాలకులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గొర్లెవానిపాలెంలో ర్యాలీలో పాల్గొన్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, తదితరులు

ప్రభుత్వ పథకాలపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెంలో మంగళవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు గండి ముత్యాలునాయుడు, ఎల్లాజీ గొర్లె కృష్ణ చైతన్య, బలిరెడ్డి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై తీవ్ర నిర్లక్ష్యం

జిందాల్‌కు గనుల కేటాయింపును వ్యతిరేకిస్తున్న కార్మికులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు కాదని, జిందాల్ కర్మాగారానికి ఐరన్ ఓర్ గనులు కేటాయించడంతో... విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు మరోసారి రుజువైందని ఉక్కు సిటూ నాయకులు జె.అయోధ్యరామ్, వై.టి.దాసు, యు.రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలు చేస్తుంటే.., చట్టం అనుమతించడం లేదని చెబుతున్న కేంద్రం, ఇప్పుడు జిందాల్‌కు గనులు కేటాయించడంలో చట్టం ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో గనుల కొండల్ని జిందాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, విశాఖ ఉక్కుకు గనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

కాలనీవాసులకు కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. 97వ వార్డు సుజాతనగర్ కార్యకర్త, గిరిప్రసాద్‌నగర్-3 కాలనీలో కార్పొరేటర్ తెలి వసంత శంకర్రావు ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు అవగడ్డ అప్పలనాయుడు, తెదేపా నాయకులు తైనాల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుంచే చట్టాలపై అవగాహన అవసరం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో భవిష్యత్తులో మంచి పౌరులుగా ఉంటారని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ అన్నారు. 97వ వార్డు చినముషిడివాడలోని కేకేఆర్ గౌతమ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నేరాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. పోక్సో చట్టం, శక్తి యాప్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వేదికగా జరిగే మోసాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించి, చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయో వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సీఐ సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు

సీఎం సహాయనిధి అందజేత

బాధిత కుటుంబీకులకు సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని పలువురి అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి మంజూరైంది. మంగళవారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో వేపగుంట గౌతమ్ నగర్‌కు చెందిన పొలమర్తి శివకుమార్‌కు రూ.2,24,100, నాయుడుతోట, గణేశ్‌నగర్‌కు చెందిన గిండుగు గోవిందకు రూ.2,00,990, లంకెలపాలెంకు చెందిన తరసల అప్పలనర్సమ్మకు రూ.15,861, పరవాడ మండలం రావాడకు చెందిన మోటూరు వినాయక రామసత్య అరుణకు రూ.2,00,479 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, నాయకులు పిళ్లా శివకృష్ణ, పిన్నింటి పార్వతి, వియ్యపు చిన్న, కంచిపాటి మధు, ఆదిబాబు, డీబీఎల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సహకారంతో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. శిబిరాన్ని మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించి మాట్లాడారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 106 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 30 మందికి శస్త్రచికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ గొంప వెంకటరావు, ఉప సర్పంచి కుంద్రపు శ్రీను, ట్రస్ట్ సభ్యులు రామారావు, సత్యనారాయణ, మురళి, రాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేడు పినగాడిలో ఎమ్మెల్యే పర్యటన

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పినగాడి పంచాయతీలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం పర్యటిస్తారని ఆయన కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పంచాయతీ పరిధిలోని కోట్నివాని పాలెంలో ఉదయం 9.30 గంటలకు రూ.61.20 లక్షలతో నిర్మించిన రోడ్లు, కాలువలు, రూ.90 లక్షలతో చేపట్టిన జలజీవన్ మిషన్ మంచినీటి సరఫరాను ప్రారంభోత్సవం చేస్తారని పేర్కొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొంటారని వివరించారు.

సబ్బవరంలో తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ..

సబ్బవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ నేడు సబ్బవరంలో పర్యటించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం అంతకాపల్లి, అసకపల్లి, పెదగొల్లలపాలెంలో నిర్వహించబోయే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అయ్యన్నపాలెం, బోదువలస, గుల్లేపల్లి గ్రామాలను సందర్శించి గ్రామస్థులతో మమేకమవుతానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా విన్నకోట రాము

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా చినముషిడివాడకు చెందిన విన్నకోట రామును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడానికి కృషి చేస్తానని రాము తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును పలువురు అధికారులు రత్నగిరినగర్‌లోని కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలను వివరించారు. విద్యుత్తు శాఖ ఈఈ బి.సింహాచలంనాయుడు, జిల్లా విజిలెన్స్ అధికారి కె.ప్రభాకర్‌నాయుడు, దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి దాసరి సూర్యప్రకాశరావు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

పంచకర్లతో వీసీ దాసరి సూర్యప్రకాశరావు

ఆర్థిక సమస్యలతో విద్యార్థిని ఆత్మహత్య

గోపాలపట్నం, న్యూస్‌టుడే: చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 92వ వార్డు ఇందిరానగర్‌కి చెందిన ఓ విద్యార్థిని (18) పాలిటెక్నిక్ పూర్తి చేసింది. ఇటీవల ఈసెట్‌లో 300వ ర్యాంకు వచ్చింది. ప్రభుత్వ కోటాలో కాకుండా మేనేజ్‌మెంట్ కోటాలో సీటు వచ్చింది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చేర్పించేందుకు తండ్రి రూ.5లక్షలు అప్పు చేశారు. తన చదువు కోసం తండ్రి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చూడలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థిని తండ్రి గోపాలపట్నంలో సెల్‌ఫోన్ రిపేర్ దుకాణం నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

పదోన్నతులు కల్పించాలని వినతి

గురుద్వారా, న్యూస్‌టుడే: జేఎల్ఎం గ్రేడ్-2 విద్యుత్తు సహాయకులను ఏపీఈపీడీసీఎల్‌లో పూర్తిగా విలీనం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యురాలు, సంస్థ సీజీఎం డి.సుమన్ కల్యాణిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. జేఎల్ఎం గ్రేడ్-2 సహాయకులను సహాయక లైన్‌మెన్లగా పదోన్నతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వేపాడ సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.సత్యారావు, పి.శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, ఎస్.అప్పలరాజు, కె.శంకరరావు, ఎస్.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుమన్ కల్యాణికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

శ్మశానవాటిక స్థలం పరిరక్షణకు చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం రావాడ పంచాయతీ గొల్లగుంట ముస్లిం మైనార్టీ ప్రజలకు చెందిన శ్మశానవాటిక స్థల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. శ్మశాన వాటిక ఆక్రమణలపై ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో నునపర్తి, సచివాలయ వీఆర్వోలు చేరుకుని శ్మశానవాటిక స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరారు.

గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను ప్రారంభించడంలో ఆలస్యం జరుగుతున్న కారణంగా గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే జారీ అయ్యేలా చూడాలని రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీ శ్రీభరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచితంగా పెళ్లి మండపాలు కేటాయించాలి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పరిధిలో పెళ్లి మండపాల వేలం జరగనున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు పేద భక్తులకు ఉచితంగా మండపాలు కేటాయించాలని వీహెచ్‌పీ మందిర అర్చక పురోహిత్ విభాగం రాష్ట్ర సురక్ష ప్రముఖ్ పూడిపెద్ది శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉచిత మండపాల కేటాయింపుపై గతంలో నిరాహార దీక్ష చేసినప్పుడు దేవస్థానం అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మేరకు రోజూ అయిదు మండపాలు నిరుపేదలకు ఉచితంగా అందజేయాలని కోరారు.

జాతీయ బీసీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పద్మావతి

గురుద్వారా: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 24వ వార్డు నక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన తొత్తడి పద్మావతి నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, సమన్వయకర్త యలగాల నూకాలమ్మ చేతులమీదుగా మంగళవారం నియామక పత్రాన్ని అందుకున్నట్లు పద్మావతి పేర్కొన్నారు.

కంఫర్ట్ హోమ్స్‌లో స్వచ్ఛతపై అవగాహన

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: అందరూ స్వచ్ఛత, పరిశుభ్రతను పాటించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి పేర్కొన్నారు. పురుషోత్తపురం కంఫర్ట్‌హోమ్స్‌లోని బహుళ అంతస్తుల భవన సముదాయంలో స్వచ్ఛత-శుభ్రతపై జేడీ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ అను ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన వైద్యాధికారి నరేశ్‌కుమార్, కంఫర్ట్ హోమ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శేషకుమార్, కాళికేశ్వరరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి

ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జీసీడీవో జమీమా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. నైపుణ్యాలు గల యువత ప్రపంచ ప్రగతికి ఎంతో ఉపయోగపడతారన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీత ఒకేషనల్స్ కోఆర్డినేటర్స్ సుధాకర్, రమేశ్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తెలిపారు. రైల్వేన్యూకాలనీలోని సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉత్తమ విద్యార్థులకు బహుమతులిచ్చి సత్కరించేందుకు కార్యవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలోని ఆశీర్వాద్ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గణబాబు, మేయరు పీలా శ్రీనివాసరావు, సూరిశెట్టి జవహర్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చుఅప్పారావు, సంఘం ప్రతినిధులు కె.వి.కె.శ్రీనివాసరావు, మల్లా బలరాం, వేగి సత్యనారాయణ, పి.గణేశ్, మల్లా రవి తదితరులతో కలిసి బుద్ధ శివాజీ ఆవిష్కరించారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బుద్ధ శివాజీ, సంఘం ప్రతినిధులు

ఉక్కులో పరిశుభ్రతకు పెద్దపీట

ప్రారంభోత్సవంలో ఉక్కు సీజీఎం రంజన్ మొహంతి, తదితరులు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలోని సింటర్ ప్లాంట్-2 వద్ద నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చి వ్యాక్యూమ్ క్లీనర్ యంత్రాన్ని మంగళవారం ఉక్కు సీజీఎం(వర్క్స్) ఇంఛార్జి రంజన్ మొహంతి ప్రారంభించారు. సింటర్‌ప్లాంట్, ఎఫ్ఎండీ విభాగాల ఉద్యోగుల కృషితో అందుబాటులోకి తీసుకొచ్చిన యంత్రంతో పరిశుభ్రత పనులు చకచకా సాగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, వీరేశం, పి.ఎస్.రావు, రమాదేవి, గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

వేపగుంట, న్యూస్‌టుడే: గుంటూరులో ఇటీవల నిర్వహించిన 9వ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో స్థానిక ఆళ్వార్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థిని మరిశెట్టి మోక్షిత ప్రసన్నశ్రీ ప్రతిభ చూపింది. సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ప్రసన్నశ్రీ రెండు విభాగాల్లో విజేతగా నిలిచిందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ హర్షలత, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, కోఆర్డినేటర్ భగవాన్ ప్రసన్నశ్రీని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ హర్షలత, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్

వైభవంగా పైడితల్లమ్మ ఉత్సవం

కృష్ణరాయపురం(వేపగుంట), న్యూస్‌టుడే : అనంతగంధవరం పైడితల్లమ్మ వారి మారువారం ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామునుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయధర్మకర్త మీసాలగోపీ ఆధ్వర్యంలో అర్చకులు ఓరుగంటి సన్యాసిశర్మ భక్తులను ఆశీర్వదించారు. బాణాసంచా కాల్పులు, ఘటాల ఊరేగింపు నడుమ అమ్మవారి అనుపుఉత్సవం జరిపారు.

ఘనంగా జువ్వాలమ్మవారి పండగ

గౌతంనగర్(వేపగుంట), న్యూస్‌టుడే : జువ్వాలమ్మవారి మారువారం పండగ మంగళవారం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. 93, 94వార్డుల కార్పొరేటర్లు రాపర్తికన్నా, బల్ల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కమిటీ సభ్యులు బల్ల రాంబాబు, నాగేశ్వరరావు, బాపూజీ, అప్పలనాయుడు, శానాతి దేముడు పాల్గొన్నారు. అమ్మవారి అనుపు ఉత్సవం జరిపి.. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు.

భయపెడుతున్న శిథిల కల్వర్టు

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక నుంచి యాష్ పాండ్ మీదుగా తిక్కవానిపాలెం వెళ్లే ప్రధాన రహదారిలో ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ సమీపంలో ఉన్న కల్వర్టు(మినీవంతెన) శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. వంతెన శ్లాబుకు పెద్ద రంధ్రం పడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. వంతెన దెబ్బతిని నేడోమాపో అన్నట్లుగా ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రంధ్రం పడిన ప్రాంతం మీదుగా వాహనాలు రాకపోకలు సాగించకుండా పెద్ద ఇనుప గొట్టాలు అమర్చి చేతులు దులుపుకొన్నారు. వంతెనకు మరమ్మతులు చేపట్టకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పరిసర ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి వంతెన కూలిపోకముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

వంతెనకు పడిన రంధ్రం

రాకపోకలు సాగించకుండా అడ్డుగా పెట్టిన గొట్టాలు

ఆగని మట్టి అక్రమ తవ్వకాలు

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు పరిధి చినపాలెం సమీపంలోని వక్ఫ్ భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా రెండురోజులుగా యంత్రాలతో తవ్వకాలు చేసి మట్టి తరలించుకుపోతున్నారు. నిర్మాణాలు ఊపందుకోవడంతో మట్టికి డిమాండ్ ఏర్పడింది. లారీ మట్టి రూ.3 వేలు పలుకుతోంది. దీన్ని ఆసరాగా తీసుకొని కొంత మంది మట్టి అక్రమ తవ్వకాలకు తెరలేపారు. రాత్రి వేళల్లో యంత్రాలతో తవ్వి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. తవ్వకాల కారణంగా ఏర్పడిన గుంతల్లో వర్షాలు పడితే నీరు చేరి పశువులకు, పిల్లలకు ప్రమాదం పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



తవ్వకాలతో ఏర్పడిన గొయ్యి

(c) eenadu



ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యుంటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిఫాల్ట్‌గా అదృశ్యమవుతాయి. మున్ముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!

అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబొరేటరీ అభివృద్ధి చేసిన ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లలో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాన్ని రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగిల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతుంటుంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారంగా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఉపసంస్థలు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ ఇక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు “.onion” డొమైన్లను వాడుకుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరచుగా వెబ్ పేజీలను శోధించలేరు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

its@eenadu.in
ఈనాడు

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర.. 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్..

ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా

ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

● చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
● డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?
తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

ముంచెత్తిన మురుగు..!

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రహదారి మధ్యలోని మ్యాన్‌హోల్ లీకవ్వడంతో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ చెరువును తలపించింది. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఎదురుగా గెడ్డ పక్కన ఉన్న మ్యాన్‌హోల్ ఉదయం 8 గంటల నుంచి లీకవ్వడంతో మురుగు ముంచెత్తింది. దీంతో ఉదయాన్నే విధులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని మురుగు నీటికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

పడకేసిన ఆహార పరీక్షలు

ప్రజా ప్రయోగశాలలో సిబ్బంది కొరత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రాంతీయ ప్రజా ప్రయోగశాలలో ఆహార పరీక్షలు పడకేశాయి. సిబ్బంది కొరత దీనికి కారణమని చెబుతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కడ ఆహార కల్తీ జరిగినా ఆయా ఆహార పదార్థాల నమూనాలు సేకరించి ఇక్కడ పరీక్షలు నిర్వహించి నివేదికలు ఇస్తుంటారు. అదే విధంగా నీటితో వ్యాధులు వ్యాప్తి చెందితే ఆ నీటిని పరీక్షించి లోపాలను తెలియజేస్తారు. సిబ్బంది కొరతతో ప్రస్తుతం ఆహార పదార్థాల పరీక్షలు జరగడంలేదు. కేవలం నీటికి సంబంధించి కొన్ని పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నారు.

ప్రజా ప్రయోగశాలలోని నీటిపరీక్షల కేంద్రం

31 పోస్టులకు 11మంది మాత్రమే..

కార్యాలయంలో గతంలో సుమారు 32 మంది ఉద్యోగులు ఉండేవారు. వారిలో కొంతమంది బదిలీపై వెళ్లగా మరికొంత మంది ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం ఇద్దరు డిప్యుటేషన్‌పై వచ్చి పని చేస్తున్నారు. వారితో కలిపి 11మంది మాత్రమే ఉన్నారు. ఇటీవల సీనియర్ అనలిస్టు బదిలీ కావడంతో పరీక్షలపై మరింత ప్రభావం పడింది. ప్రస్తుతం ఇక్కడ డిప్యూటీ డైరెక్టర్ పోస్టు 1, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ 2, సీనియర్ వాటర్ అనలిస్టు 1, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 2, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ 2, ల్యాబ్ టెక్నీషియన్లు 2, ల్యాబ్ అటెండెన్స్ 5, స్వీపర్ 1, యానిమల్ అటెండెంట్ ఒక పోస్టు ఖాళీగా ఉంది.

నెలకు 300 నీటి నమూనాల రాక

ప్రాంతీయ ప్రజా ప్రయోగశాలకు ప్రతి నెల సుమారు 300 వరకు నీటి నమూనాలు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి వస్తుంటాయి. ఆయా నీటి నమూనాల్లో రసాయనాలు, వ్యాధి కారక బ్యాక్టీరియాలను గుర్తించి నివేదిక అందజేస్తారు. సీనియర్ అనలిస్టు లేకపోవడంతో ఈ పరీక్షలు జరగడం లేదు. సిబ్బంది జీతాల బిల్లులపై కూడా సీనియర్ అనలిస్టు సంతకాలు చేయాల్సి ఉంది. ఆ పోస్టు ఖాళీగా ఉండడంతో జీతాలు రావడం ఆలస్యమయ్యే అవకాశం ఉందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రాంతీయ ప్రజా ప్రయోగశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అదే విధంగా ఆహార, నీటి ప్రయోగ పరీక్షలు పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్మార్ట్ మీటర్లతో ఆర్థిక భారం : సీపీఎం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విద్యుత్తు స్మార్ట్ మీటర్లతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మంగళవారం సాయంత్రం పాతనగరం సింగ్‌హోటల్ కూడలిలో సీపీఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. లాంతర్లు చేతపట్టుకుని వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ... కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయి, స్మార్ట్ మీటర్లు బిగించడం సరికాదన్నారు. ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చేలా ప్రభుత్వాలు పని చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.గంగారావు తదితరులు పాల్గొన్నారు.

దీపాలతో నిరసన ప్రదర్శనలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు

మద్యం మత్తులో బీరుసీసాతో దాడి

11 మంది యువకుల్ని అరెస్టు చేసిన పోలీసులు

గాయపడిన జీవన్ కుమార్

గాజువాక, న్యూస్‌టుడే : అర్ధరాత్రి వేళ ఇంటి ఎదుట ఘర్షణ పడుతున్న యువకుల్ని మందలించిన ఇంటి యజమానిపై బీరుసీసాలతో దాడి చేసిన ఘటనపై గాజువాక పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. బాధ్యులైన 11 మందిని అరెస్టు చేశారు. సీఐ పార్థసారథి వివరాల ప్రకారం.... బి.జీవన్‌కుమార్(31) బీసీరోడ్డులో నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి సింహగిరికాలనీ, అజీమాబాద్, తదితర ప్రాంతాలకు చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో ఆయన ఇంటి ఎదుట గొడవపడ్డారు. స్పందించిన జీవన్‌కుమార్... ‘ఇక్కడ గొడవ పడకండి. పక్కనే పార్క్ చేసి ఉన్న కారు పాడైపోతుంది. మీ ఇళ్లకు వెళ్లిపోండి..’ అని సూచించారు. దీంతో ఆగ్రహించిన డి.అప్పలరాజు(21), ఎం.వెంకటరమణ (22), షేక్ బషీర్(19), మోహన్ కార్తీక్(21) తదితరులు ఆయన ఇంటి గేటుపైకి ఎక్కి పూల కుండీలను ధ్వంసం చేశారు. ఇంతలో కిందకు వచ్చిన జీవన్‌కుమార్ తలపై అప్పలరాజు బీరుసీసాతో దాడి చేశాడు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న బాధితుడిని కుటుంబీకులు గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఈ ఘటనలో నలుగురు ప్రధాన నిందితులపై రౌడీషీట్లు తెరుస్తున్నట్లు సీఐ తెలిపారు. హత్యాయత్నం కేసు కింద మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గాజువాక ఎస్ఐ నజీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దాడికి పాల్పడిన నిందితులు

‘కో-ఆపరేటివ్’లో సంస్కరణలపై ఆరా

గాజువాక, న్యూస్‌టుడే : జిల్లా సహకార బ్యాంకుల్లో అమలవుతున్న వివిధ అంశాల అధ్యయనం కోసం రాష్ట్రం నుంచి ఓ బృందం ఉత్తరప్రదేశ్ వెళ్లింది. రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావుతో పాటు ఇతర సభ్యులు మంగళవారం అయోధ్యలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌ను సందర్శించారు. కో-ఆపరేటివ్ రంగంలో నూతన సంస్కరణలు, అమలు తీరు తెన్నులపై ఆరా తీశారు. ఆర్థికపరమైన అంశాలను మెరుగు పరిచేందుకు ఈ అధ్యయనం దోహదపడుతుందని తాతారావు పేర్కొన్నారు.

అయోధ్య సహకార బ్యాంకు వద్ద బృంద సభ్యులు

కాంతులు ధగధగ... రూపాలు మిలమిల

వివిధ రూపాల్లో దీపాలు

ఇక్కడ వివిధ రూపాల్లో కనిపిస్తున్నవన్నీ విద్యుద్దీపాలే. అదేంటీ...ఇలా ఉన్నాయి? అనే సందేహం కలుగుతుందా...ఆంధ్ర మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు విరాళాలతో నిర్మించిన సెంటినరీ అలుమ్ని బిల్డింగ్‌లోకి వెళితే...అడుగడుగునా కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతులు అబ్బురపరుస్తాయి. సీలింగ్‌కు తాడుకట్టినా...గోడకు చెక్కలు కొట్టినా...అవన్నీ అలంకారాలు కాదు...స్విచ్ వేస్తే వెలుగులతో మెరిసిపోతాయి. ఇంకా ఇలాంటివి మరెన్నో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ భవనాన్ని ఇటీవల ప్రారంభించారు.



– ఈనాడు, విశాఖపట్నం

16, 17 తేదీల్లో బృహత్తర ప్రణాళికపై సూచనల స్వీకరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బృహత్తర ప్రణాళిక(మాస్టర్‌ప్లాన్)-2041కు సంబంధించి సలహాలు, సూచనలు ఈనెల 16, 17 తేదీల్లో స్వీకరిస్తామని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ తెలిపారు. కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ కూడా పాల్గొంటారన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయం 3వ అంతస్తులో సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని వీఎంఆర్డీఏ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిష్కరించాలి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఇటీవల జరిగిన బదిలీల్లో నూతన స్థానాలలో చేరిన ఉపాధ్యాయుల జీతాలకు సంబంధించిన బిల్లులను సాంకేతిక కారణాలతో 10వ తేదీ లోపు సమర్పించలేని పరిస్థితి నెలకొందని, 16వ తేదీ నుంచి అప్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించాలని యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టీఆర్ అంబేడ్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో బదిలీ అయిన ఉపాధ్యాయులకు మరోనెల రోజులపాటు జీతం ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. పిల్లల ఫీజులు, ఈఎంఐలు, అద్దెలు, కుటుంబ నిర్వహణ, మందులు తదితర అవసరాలు ఉన్నందున ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయుల జీతాల సమస్యను పరిష్కరించాలని కోరారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎస్.సర్జన

సీతంపేట, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎస్.సర్జనను నియమిస్తూ ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈమె డిప్యుటేషన్‌లో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపీఎం) డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తిరిగి ఆమెను మాతృ సంస్థకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అశోక్ గజపతిరాజుకు అప్పన్న ఆశీర్వచనాలు

సింహాచలం, న్యూస్‌టుడే: గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజును సింహాచలం దేవస్థానం తరపున మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈవో వేంద్ర త్రినాథరావు, ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, వేద పండితులు విజయనగరంలోని అశోక్ బంగ్లాలో ఆయనను కలిశారు. పండితులు వేదమంత్రాలతో అశోక్‌ను ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈవో త్రినాథరావు దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈవో రమణమూర్తి, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్ గజపతిరాజును ఆశీర్వదిస్తున్న ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు

‘సారథి’తో ట్రాఫిక్ నియంత్రణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖలో ట్రాఫిక్ నియంత్రణకు ‘సారథి’ (సిస్టమేటిక్ అగ్మెంటెడ్ రేడియల్ ట్రాఫిక్ అండ్ హూప్ ఇండక్షన్) అనే ప్రత్యేక ప్రాజెక్టును పైలట్‌గా ప్రారంభించామని కమిషనర్ కేతన్‌గార్గ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కృత్రిమ మేధ పరిజ్ఞానంతో పని చేసే ‘సారథి’ని ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ప్రవేశపెట్టామన్నారు. అక్కయ్యపాలెం, సంపత్ వినాయగర్ ఆలయం రహదారి, ఊర్వశికూడలి, ద్వారకా బస్‌స్టేషన్ కూడలి, పాస్‌పోర్టు కార్యాలయం, ఆర్‌అండ్‌బీ, గోపాలపట్నం పెట్రోల్‌బంకు, సింహాచలం ఆర్టీసీ డిపో, ఎండాడ, విమ్స్, పాత డైరీ ఫాం వద్ద వివిధ సంస్థల ప్రతినిధుల సాయంతో ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నట్లు తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు నెల రోజుల పాటు అమలు చేసి, వివిధ అంశాలపై నివేదిక సిద్ధం చేస్తామన్నారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉక్కులో వీఆర్ఎస్‌కు 1,152 దరఖాస్తులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో మంగళవారం సాయంత్రం నాటికి 1152 మంది ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. దరఖాస్తుల ఉపసంహరణకు ఈనెల 18 వరకు అవకాశం ఉంది. అయితే ఎక్కువ మంది అనర్హులే దరఖాస్తు చేశారని, వేరీ గుడ్ క్వాలిటీ ఉన్న వారు కొందరే దరఖాస్తు చేశారని సమాచారం. తొలిదశ వీఆర్ఎస్‌లో 1160 మంది స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖలో వినియోగదారులకు జియో సంస్థ ఆధ్వర్యంలో మెరుగైన మొబైల్ నెట్‌వర్క్ అందుతుందని ట్రాయ్ నిర్వహించిన ఇండిపెండెంట్ టెస్ట్ డ్రైవ్‌లో తేలింది. ట్రాయ్ నివేదిక ప్రకారం రిలయన్స్ జియో తన 4జీ నెట్‌వర్క్‌లో 204.91 ఎంబీపీఎస్ సగటు డౌన్‌లోడ్ వేగాన్ని నమోదు చేసింది. ఇతర ఆపరేటర్ల కంటే ఇది అత్యధికం.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే:
గౌరీ : ఓ భామ అయ్యో రామ
రామలక్ష్మి : వర్జిన్ బాయ్స్
తాతా : కుబేర
సప్తగిరి : 3బీహెచ్‌కే

విద్యా సామగ్రి పంపిణీ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: గ్రేస్ హ్యాపీనెస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు, కాంపాస్ బాక్సులను పంపిణీ చేశారు. భీమిలి జోన్ మామిడిపాలెం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పి.నవీన్ కుమార్ విద్యార్థులకు వీటిని అందజేశారు. త్వరలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి గాజువాక దరి అక్కిరెడ్డిపాలెం పంచవటి టౌన్‌షిప్‌నకు చెందిన తాడి రామ నిర్మల మంగళవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో పీఆర్‌వో కార్యాలయంలో పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాతలు

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: పీఎంపాలెంలో బాబా కళాశాల రోడ్డులో శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణం చేపట్టక ఆక్రమణలకు గురవుతోంది. - పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్ ఏఈ

?: రుషికొండ బీచ్‌లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - పర్యాటకులు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - కిరోర్, ఆరోగ్య అధికారి

?: కృష్ణా లేఅవుట్ (రుషికొండ)లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. - శర్మ, రుషికొండ ✓: త్వరలో తారురోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, ఏఈ

?: ఎండాడ ఎమ్మెస్ గోల్డ్ అపార్ట్‌మెంట్ వెనుక మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. - నాగరాజు, అపార్ట్‌మెంట్ వాసి ✓: త్వరలో సమస్య పరిష్కరిస్తాం. - కనకమహాలక్ష్మి, జోన్-2 కమిషనర్

?: మారికవలస (మధురవాడ) కూడలిలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిపేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. - రామారావు, ప్రయాణికుడు ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. - పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు

పాఠశాలల్లో సమస్యలపై ఆరా

స్పందనకు వందనం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6, 7 వార్డుల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై విద్యాశాఖాధికారులు మంగళవారం ఆరా తీశారు. పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీ, మధురవాడ వాంబే కాలనీల్లో పాఠశాలల్లో అసంపూర్తి నిర్మాణ పనులు, శిథిల తరగతి గదులు, నిరుపయోగంగా ఉన్న బల్లల చిత్రాలతో మంగళవారం 'పాఠశాలలివా.. పాఠాలెలా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారులు ఆయా పాఠశాలల్లో అసంపూర్తి నిర్మాణ పనుల తీరుపై వెంటనే వాస్తవ నివేదిక అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నాడు-నేడు పనుల ప్రారంభం, విడుదలైన నిధులు, ఎప్పటి నుంచి పనులు నిలిచిపోయాయనే వివరాలతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

అందుబాటులో ఉన్నా.. అందని ఆహ్లాదం

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఎండాడ ట్యాంక్ బండ్ (పార్కు) అస్తవ్యస్తంగా తయారైంది. వాకింగ్ ట్రాక్ మట్టు తుప్పలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి కాలిబాటే కనిపించనంతగా మారింది. అక్కడక్కడ పాము పుట్టలు కనిపించడంతో సందర్శకులు హడలిపోతున్నారు. ఫలితంగా ఇక్కడికి రావాలంటే భయాందోళనలకు గురవుతున్నారు.

★ తెదేపా హయాంలో జీవీఎంసీ సుమారు రూ.1.50 లక్షలు వెచ్చించి 2017లో ట్యాంక్ బండ్‌ను నిర్మించింది. ఆ తర్వాత నిర్వహణను గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గుర్రపుడెక్క పెరిగి నీటి నిల్వకు అవకాశం లేకుండా పోయింది. బెంచీలు విరిగిపోయాయి. సమీప మద్యం, ఆటిఫిన్ దుకాణాల నిర్వాహకులు ట్యాంక్ బండ్‌ను డంపింగ్‌యార్డుగా ఉపయోగిస్తున్నారు. చెత్తా చెదారాన్ని అందులో వేయడంతో మరింత అధ్వానంగా మారుతోంది. దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆహ్లాదానికి దూరమవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి ట్యాంక్ బండ్ అభివృద్ధికి, పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని సందర్శకులు కోరుతున్నారు.

తుప్పల మధ్య బెంచీలు

ఎండాడ ట్యాంక్ బండ్‌లో పిచ్చి మొక్కలు

అడుగడుగునా సమస్యలే..: ఎండాడ పార్కు నిర్లక్ష్యానికి గురైంది. విష సర్పాల సంచారం ఎక్కువైంది. నిత్యం వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడద నెలకొంది. - సాంబశివరావు, ఉమామహేశ్వరి, శిరుడునగర్

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి: పార్కును అభివృద్ధి చేయాలని పలుసార్లు కోరినా జీవీఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇది మందుబాబులకు అడ్డాగా మారుతోంది. పెద్ద చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించాలి. పరిశుభ్రత నెలకొల్పి సందర్శకుల ఆహ్లాదానికి అందించాలి. - వి.సతీష్‌బాబు, ఎండాడ

అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం: పార్కులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లాం. పార్కు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జీవీఎంసీ అధికారులకు సూచించాం. అతి సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తాం. - లొడగల అప్పారావు, 8వ వార్డు కార్పొరేటర్

అభివృద్ధి పనులకు శ్రీకారం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గంలో గతంలో పాటు ఇప్పుడు కూడా తమ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6వ వార్డులో రూ.1.77 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఆర్‌హెచ్ కాలనీ సూరాలమ్మ ఆలయం సమీపంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2014-19లో రూ.4,700 కోట్లు ఖర్చు చేసి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామన్నారు. ఆరో వార్డులో ఏడాది కాలంలో రూ.5 కోట్లతో రోడ్లు, కాలువలతో పాటు వివిధ పనుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. అనంతరం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆర్‌హెచ్ కాలనీలో పలు నివాసాలకు వెళ్లి ఏడాది కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్సీ కె.కనకమహాలక్ష్మి, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పి.వి.నరసింహం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌హెచ్ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

పతకాలు దక్కించుకున్న విద్యార్థులు, చిత్రంలో ఉపాధ్యాయులు

కొమ్మాది, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా తిరుపతిలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్, రెజ్లింగ్ బాలుర క్రీడా పోటీల్లో అండర్ 14, 17 వయసు విభాగాల్లో చంద్రంపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా తరఫున పోటీల్లో పాల్గొని తొమ్మిది, పదో తరగతులు చదువుతున్న పి.రవి, ఎల్.పవన్‌కుమార్, జి.నరేంద్రలు బంగారు పతకాలు, వై.సాయికుమార్, కె.పవన్, కె.దీపక్‌లు వెండి పతకాలు దక్కించుకున్నారు. వీరిని మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ములుగు వెంకటలక్ష్మి, వ్యాయామ విభాగం ఉపాధ్యాయుడు, ఎస్ఎంసీ ఛైర్మన్ అచ్యుతరావు, శ్రీనివాస్, శ్రీలక్ష్మి తదితరులు అభినందించారు.

మర్యాదపూర్వక కలయిక

పీఎంపాలెం, న్యూస్‌టుడే: తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, గోవా గవర్నర్‌గా నియమితులైన పి.అశోక్‌గజపతిరాజును నగర క్షత్రియ సంఘం సభ్యులు మంగళవారం విజయనగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డి.టి.పి.రాజు, జానకిరామరాజు, సభ్యులు కూనపరాజు రంగరాజు, పూసపాటి కృష్ణంరాజు, గోపాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌గజపతిరాజును సత్కరించిన నగర క్షత్రియ సంఘం సభ్యులు

మద్యం తాగి వాహనం నడిపితే కేసులు

మధురవాడ, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు, శిక్షలు ఉంటాయని పీఎంపాలెం ట్రాఫిక్ ఎస్సై జి.ప్రసాద్ అన్నారు. ఎండాడ, మిథిలాపురి వుడా కాలనీ, క్రికెట్ స్టేడియం తదితర ప్రాంతాల ప్రధాన రోడ్లపై మంగళవారం నార్త్ జోన్ ట్రాఫిక్ సీఐ నల్లి సాయి ఆదేశాల మేరకు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు శిరస్త్రాణం ధరించాలని, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, కారులో సీటుబెల్ట్ ధరించాలని సూచనలు చేశారు. పెండింగ్ చలానాలను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని తెలియజేశారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్సై జి.ప్రసాద్

బాలికల అదృశ్యం.. గుర్తించిన పోలీసులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలో ఇద్దరు బాలికల అదృశ్యం కేసును పీఎంపాలెం పోలీసులు ఛేదించారు. సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. కొమ్మాదిలో ఉంటున్న దగ్గరి బంధువులకు చెందిన 14, 15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలికలు నగరంలోని షాపింగ్ కోసం వెళ్తున్నామని తల్లిదండ్రులకు చెప్పి సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లారు. రాత్రి వరకు ఎదురు చూసినా రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు మంగళవారం తెల్లవారుజామున పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టగా శక్తినగర్‌లోని దుకాణ నిర్వాహకుడు ఇద్దరు బాలికలు తన సెల్‌ఫోన్ నుంచి సోమవారం ఉదయం ఎవరితోనో మాట్లాడారని చెప్పాడు. ఆ సమాచారం మేరకు పోలీసులు సాయిరాం కాలనీలో ఓ ఇంటికి వెళ్లగా ఇద్దరు బాలికలతో పాటు అమరావతినగర్‌కు చెందిన ఇద్దరు యువకులు అక్కడున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించామని సీఐ తెలిపారు.

రూ.13.65 కోట్లతో భీమిలి డైట్ కళాశాల అభివృద్ధి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)ను రూ.13.65 కోట్లతో అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డైట్ అభివృద్ధికి ఈ నిధులు మంజూరు చేశారన్నారు. డైట్ ప్రాంగణంలో ఆడిటోరియం, రెండు హాస్టల్ భవనాలు, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, స్టాఫ్ క్వార్టర్లు, క్యాంటీన్, స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్, సీసీ కెమెరాలు, ప్రహరీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రానున్న రెండేళ్ల వ్యవధిలో ఈ పనులను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పాఠశాల విద్యా శాఖ తోడ్పాటుతో రాష్ట్రంలో భీమునిపట్నం, గుంటూరు, నెల్లూరులోని జిల్లా విద్యా శిక్షణ సంస్థల అభివృద్ధికి మొత్తం 43.22 కోట్లు మంజూరు కాగా భీమిలి డైట్‌కు రూ.13.65 కోట్లు కేటాయించారన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్, సమగ్రశిక్షా పథకం అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

పద్మనాభం, న్యూస్‌టుడే: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న పద్మనాభం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఏ.జగన్మోహన రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే కార్యక్రమంలో విద్యుత్ సంబంధ సమస్యలు పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.

విరిగినా.. కానరాని పట్టింపు

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడోవార్డు పరిధి స్వతంత్రనగర్ కాలనీలో రోడ్డు మధ్యలో కాలువపై సిమెంటు పలక దెబ్బతినడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇది విరిగి రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు అధికారులు పట్టించుకోలేదు. దీంతో చీకటి పడితే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డుపై నడిచి వెళ్లేవారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

స్వతంత్రనగర్‌లో రోడ్డు మధ్య కాలువపై విరిగిన సిమెంట్ పలక

రోడ్డుపై మురుగు.. ఉద్యోగులు పరుగు

ఐటీహిల్స్ ప్రధాన కూడలిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

మధురవాడ, న్యూస్‌టుడే: రుషికొండ ఐటీ హిల్స్ ప్రధాన కూడలి అపరిశుభ్రతకు నిలయంగా మారింది. రోడ్డుపై మురుగు ప్రవహించడంతో దుర్వాసన వెదజల్లుతోంది. కూడలిలోని పోలీసు అవుట్‌పోస్టు ఎదురుగా కాలువల్లో మురుగు పేరుకుపోయి వ్యర్థపు నీరు రోడ్లపై పొంగిపొర్లుతోంది. గత వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఐటీ ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అక్కడికి రాగానే పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు చెబుతున్నారు. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఇక రాకపోకలు సాఫీగా

ఈనాడు కథనానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస కూడలి సమీప సేవా రహదారిని పెట్రోల్ బంకు నిర్వాహకులు ఆక్రమించి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఇటీవల 'ఈనాడు'లో 'ఆక్రమణలు.. రాకపోకలకు ఇబ్బందులు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన జెడ్సీ కనకమహాలక్ష్మి పరిశీలించి అక్కడున్న టైల్స్‌ను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో గత రెండు రోజులుగా వాటిని తొలగించడంతో జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సేవా రహదారిని అభివృద్ధి చేశారు. మారికవలస కూడలి నుంచి రాజీవ్‌గృహకల్ప న్యూకాలనీ వరకూ రూ.26 లక్షల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.

అభివృద్ధి చేసిన సేవా రహదారి

పందుల సంచారంతో బెడద

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం హౌసింగ్‌బోర్డు కాలనీలోని సాంకేతిక కళాశాల ఎదురుగా ఉన్న నివాస ప్రాంతాలు పందుల సంచారానికి నిలయంగా తయారయ్యాయి. కాలనీ వీధుల్లో ఎక్కడ చూసినా గుంపులుగా స్వైరవిహారం చేస్తూ రోగాలను ప్రబలిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే వారే కరవయ్యారని నివాసిత ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇళ్ల ఎదుట, పార్కుల్లో తవ్వుతూ మొక్కలను తొలగిస్తున్నాయని, కాలువల్లో తిరగడం వల్ల అపరిశుభ్రత నెలకొంటోందని వాపోయారు. అధికారులు స్పందించి పందులు లేకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సాంకేతిక కళాశాల ఎదురుగా ఇళ్ల మధ్య గుంపులుగా పందులు

14శాతం బాలింతల్లో మానసిక సమస్యలు

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

విశాఖపట్నం(పెదవాల్తేరు), న్యూస్‌టుడే: ప్రస్తుతం దేశంలో 15కోట్ల మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, వారిలో 80 శాతం మంది రోగమేంటో తెలియని పరిస్థితిల్లో ఉన్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మంగళవారం విశాఖ మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 25వేల మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉన్నారని, ఈ సంఖ్య 50వేలకు పెరగాల్సి ఉందన్నారు. కనీసం లక్ష మందికి ముగ్గురైనా మానసిక వైద్యులు ఉండాలన్నారు. ప్రస్తుతం 0.7 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని చెప్పారు. దీన్ని అధిగమించేందుకు యువత సైకాలజీ కోర్సులను ఎంచుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రంలోని తీర ప్రాంతంలో చేసిన కొన్ని సర్వేలను పరిశీలిస్తే 14.5 శాతం బాలింతలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఇందులో 19 శాతం గ్రామీణులు కాగా, గిరిజనులు 21శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: వైద్యుల సూచన మేరకు ఔషధాల వినియోగం, పోషకాహార పదార్థాలను సమయపాలన మేరకు గర్భిణులు తీసుకోవాలని వాసవ్య మహిళా మండలి కుషాల్ మెటర్నిటీ మెంటల్ హెల్త్ కార్యకర్తలు సూచించారు. వాడపాలెం (చిన రుషికొండ) అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ధ్రువపత్రాల అందజేత

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో స్వల్పకాలిక బ్యూటీ థెరపిస్ట్ కోర్సు పూర్తి చేసిన 28 మంది అభ్యర్థులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కళాశాల ప్రాంగణంలో మంగళవారం ప్రపంచ నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రధానాచార్యులు డా.సి.హెచ్.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యతో పాటు నైపుణ్యం పెంపుదల చేసే ఇటువంటి కోర్సుల వల్ల ఉపాధి అవకాశాలు సులువుగా లభిస్తాయన్నారు. నిర్వాహకులు సి.హెచ్.దీపక్ రాజేష్, స్కిల్‌హబ్ కో-ఆర్డినేటర్ ఎం.అన్నపూర్ణ పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న అభ్యర్థులతో ప్రధానాచార్యులు డా.మురళీకృష్ణ

స్వామి, అమ్మవార్లు

వైభవంగా అప్పన్న స్వామి నిత్యకల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై వైభవంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల వివాహ వేడుకను జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

కుంచమాంబ వారాల పండగ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బ్యాంక్‌కాలనీ- కేటీన్‌పేట ప్రాంతీయుల ఆరాధ్య దేవత కుంచమాంబ అమ్మవారి వారాల పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజాధికాలు చేశారు. మహిళలు పసుపు, కుంకుమలు, చీరలు సమర్పించారు.

ఘనంగా దుర్గాలమ్మ వారాల ఉత్సవం

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు పరిధి ఎండాడలో దుర్గాలమ్మ అమ్మవారు వారాల పండగను భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎండాడ, గొల్లల ఎండాడ తదితర గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

పాదాలమ్మకు పసుపు కుంకుమల సమర్పణ

అడివివరం, న్యూస్‌టుడే: సింహగిరి పునరావాస కాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీఉమామహేశ్వరీ పాదాలమ్మ, బంగారమ్మ అమ్మవార్ల పండగ మంగళవారం సంప్రదాయబద్ధంగా జరిగింది. భక్తులు జగన్మాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని వేపచెట్టును అమ్మవారి ప్రతిరూపంగా అలంకరించి మహిళలు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు సమర్పించారు. సింహాచలం దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు దంపతులు అమ్మవార్లను దర్శించుకుని కానుకలు సమర్పించారు.

పాదాలమ్మ అమ్మవారు

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టు దుర్గాలమ్మ ఆలయంలో క్షేత్రపాలకుడైన పంచముఖ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుగంధద్రవ్యాలతో అభిషేకాలు జరిపి పూలు, తులసి, తమలపాకులు, వడ మాలలతో స్వామి వారిని అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు.

రాసపోలమ్మతల్లి

శాకంబరిగా రాసపోలమ్మ

చిట్టివలస (తగరపువలస) న్యూస్‌టుడే: భీమిలి మండలం మజ్జివలస శ్రీ రాసపోలమ్మ తల్లిని గ్రామస్థులు మంగళవారం శాకంబరిగా అలంకరించారు. క్యారెట్, బెండకాయలు, ముల్లంగి, వివిధ రకాల పూలతో ముస్తాబు చేశారు.

పేదలకు ఉచితంగా పెళ్లి మండపాలు కేటాయించాలి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పరిధిలో పెళ్లి మండపాల వేలం జరగనున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు పేద భక్తులకు ఉచితంగా మండపాలు కేటాయించాలని వీహెచ్‌పీ మందిర అర్చక పురోహిత్ విభాగం రాష్ట్ర సురక్ష ప్రముఖ్ పూడిపెద్ది శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉచిత మండపాల కేటాయింపుపై గతంలో నిరాహార దీక్ష చేసినప్పుడు దేవస్థానం అధికారులు ఇచ్చిన హామీ మేరకు రోజూ అయిదు మండపాలు నిరుపేదలకు ఉచితంగా అందజేయాలని కోరారు. అలాగే దేవస్థానంలో జరిగే ప్రధాన ఉత్సవాల సమయంలో వివిధ స్వచ్ఛంద సంస్థల తరపున సేవలను పొందేటప్పుడు ఇతర మతస్థులు రాకుండా చూసుకోవాలన్నారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు మరువలేనివి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశముఖ్ అందించిన సేవలు మరువలేనివని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు అన్నారు. ఏయూలో మంగళవారం దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతిని సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సెంటర్ సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి అధ్యక్షత వహించారు. ఆచార్య నరసింహారావు మాట్లాడుతూ ఏయూలో ఆమె మొదటి విద్యార్థి అన్నారు. మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. తొలుత దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాళ్లు ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య ఆర్.పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆచార్యులు

భవిత కేంద్రం సందర్శన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తోటగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రాన్ని చినగదిలి ఎంఈఓ సీహెచ్ రవీంద్రబాబు మంగళవారం సందర్శించారు. విద్యార్థుల ప్రవేశాలకు తీసుకుంటున్న చర్యలను ఉపాధ్యాయులు సలీమా, శాంతిలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులు, వారిని తీసుకొని వచ్చేవారికి ప్రభుత్వం రవాణా ఛార్జీలు అందిస్తుందన్నారు.

ముగిసిన శిక్షణ కార్యక్రమం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: నగరంలోని ఓ కంప్యూటర్ సంస్థలో షార్ట్‌టెర్మ్ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ డా.శ్రీవాణి మంగళవారం ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్‌లపై మూడు వారాల పాటు విద్యార్థులు శిక్షణ పొందారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించిన ప్రిన్సిపల్ శ్రీవాణి

(c) eenadu

విశాఖ తూర్పు

ఆర్థిక సమస్యలతో విద్యార్థిని ఆత్మహత్య

గోపాలపట్నం, న్యూస్‌టుడే: చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. గోపాలపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 92వ వార్డు బంగారునగర్‌కు చెందిన ఓ విద్యార్థిని (18) పాలిటెక్నిక్ పూర్తి చేసింది. ఇటీవల ఈసెట్‌లో 300వ ర్యాంకు వచ్చింది. ప్రభుత్వ కోటాలో కాకుండా మేనేజ్‌మెంట్ కోటాలో సీటు వచ్చింది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చేర్పించేందుకు తండ్రి రూ. ఫీజులు చెల్లించారు. తన చదువు కోసం తండ్రి పడుతున్న ఆర్థిక ఇబ్బందులకు మనస్తాపం చెంది మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఆకట్టుకున్న స్వాగతోత్సవం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆల్ఫోర్డ్స్ జూనియర్ కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎస్.పి. రవీంద్ర అన్నారు. మంగళవారం ఎంవీపీకాలనీలోని కళాశాల ప్రాంగణంలో స్వాగతోత్సవం(ఫ్రెషర్స్ డే) నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమన్నారు. కష్టపడి చదివితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. జానపద నృత్యాలతో ఆకట్టుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.విజయరవీంద్ర, ప్రొఫెసర్ కృష్ణమనోహర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎంవీపీ కాలనీ: 8008574768

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 16వ వార్డు భానునగర్ ప్రాంతంలో రహదారిపై చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - శివకుమార్, భానునగర్. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - సూరిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ టీఐసీ పాయింట్ ప్రాంతంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. వర్షం వస్తే మురుగు పొంగి రోడ్డుపై పారుతోంది. - సన్యాసిరావు, టీఐసీ పాయింట్. ✓: సిబ్బందిని పంపించి కాలువల్లో పూడిక తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. - ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

స్పందనకు వందనం

వ్యర్థాల తొలగింపు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మానసిక ఆసుపత్రి నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే రహదారిలో చెత్త పేరుకుపోయిందని జీవీఎంసీ 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి 20వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభాకరరావు స్పందించారు. సిబ్బందిని పంపించి చెత్తను తొలగించడంతోపాటు పరిసరాలను శుభ్రం చేయించారు.

కుళాయిల్లో నీటిధార పెంచారు..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఆరిలోవ రెండో సెక్టార్ భరత్‌నగర్‌లో కుళాయిల నుంచి నీటిధార సన్నగా వస్తోందని, సరిపడా తాగునీరు అందక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మంచినీటి సరఫరా విభాగ ఏఈ సురేష్ స్పందించారు. సిబ్బందిని పంపించి కుళాయిల్లో నీటిధారను పెంచి సమస్యను పరిష్కరించారు.

న్యాయవిద్య చదువు.. ఉపాధి సులువు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలకు ఘన చరిత్ర ఉంది. ఇక్కడ చదివినవారు సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, తదితర ఉన్నత పదవులు అధిరోహించారు. 1945లో ఈ కళాశాల ప్రారంభమైంది. దీని ఏర్పాటులో అప్పటి ఉపకులపతి ఆచార్య సీఆర్ రెడ్డి, మద్రాస్ అడ్వకేట్ జనరల్ పి.వి.రాజమన్నార్ ముఖ్య పాత్ర పోషించారు. మొదట మచిలీపట్నంలో ప్రారంభించి తర్వాత ఏయూలోకి మార్చారు. అప్పట్లో రెండేళ్ల కోర్సు ఉండేది. తదనంతర కాలంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ న్యాయ కళాశాలగా నామకరణం చేశారు.

▶▶ **నడుస్తున్న కోర్సులు ఇవి...:** కళాశాలలో 3ఏళ్ల ఎల్ఎల్‌బీ, 5ఏళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, సైబర్ లాపై ఎల్ఎల్ఎం, త్వరలో సైబర్ సెక్యూరిటీ కోర్సు

ఏయూలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాల

ప్రవేశ పెట్టనున్నట్లు ప్రిన్సిపల్ ఆచార్య సీతామాణిక్యం తెలిపారు. పీజీలో 5కోర్సులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. 25 మంది పీహెచ్‌డీలు చేస్తున్నారు. ఇక్కడ ఏటా జాతీయ స్థాయిలో మూట్ కోర్టు పోటీలు నిర్వహిస్తున్నారు.

▶▶ **ఉన్నతస్థాయికి చేరినవారు ఎందరో:** ఏయూలో న్యాయ విద్యను చదివినవారు ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించారు. ఆంధ్ర

ఏయూ కళాశాలకు ఘన చరిత్ర

ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ కె.అమరేశ్వరి, ది హేగ్ అంతర్జాతీయ న్యాయస్థానంలో పనిచేసిన జస్టిస్ బి.ఎస్.మూర్తి, అంతర్జాతీయ న్యాయ కమిషన్ సభ్యునిగా, ప్రపంచ మేధోహక్కుల సంస్థ సభ్యునిగా పనిచేసిన జస్టిస్ పి.ఎస్.రావు, యూఎన్ఓలో భారత ప్రతినిధిగా పనిచేసిన ఉమాశంకర్ ఈ కళాశాల పూర్వ విద్యార్థులే. జస్టిస్ రామస్వామి, జస్టిస్ చలమేశ్వరరావు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పనిచేశారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు, జస్టిస్ రజని, జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ బట్టు దేవానంద్ హైకోర్టు న్యాయమూర్తులుగా పనిచేశారు. డి.వి.సుబ్బారావు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాగా పనిచేశారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి, మాజీ ఎంపీ దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు ఇక్కడ న్యాయ శాస్త్రం చదివిన వారే.

▶▶ **70శాతం ఉద్యోగాలు...:** కళాశాలలో ఏటా నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికల్లో సుమారు 70శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. మిగిలిన వారు ఉన్నత చదువులు, లీగల్ ప్రాక్టీసులకు వెళుతున్నారు. ఏయూ న్యాయ కళాశాలలో చదివేందుకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు.

– ఆచార్య సీతామాణిక్యం, ఏయూ న్యాయ కళాశాల

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. మంగళవారం పెదవాల్తేరులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది పాలనలో పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్‌సిలిండర్లు వంటి పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమబాటలో సాగుతున్నామన్నారు. త్వరలో ఉచితబస్సు, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంటింటికి వెళ్లి పథకాల అమలుతీరుపై అభిప్రాయాలు సేకరించారు. కరపత్రాలు పంపిణీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెదేపా నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, రాజ్యలక్ష్మి, సి.హెచ్.జ్యోతి, వాసు, నరేంద్ర, కంబాపు శివారెడ్డి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

అడ్డుగా మట్టికుప్పలు.. తప్పని అవస్థలు..

ఫోకస్

కళాభారతి గేటు వద్ద మట్టి కుప్పలు

రాకపోకలకు చెక్క ఏర్పాటు చేసిన దృశ్యం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియానికి వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా కాలువ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. కాలువల కోసం తీసిన మట్టిని రహదారిపై కుప్పలుగా పోశారు. రోజుల తరబడి వాటిని తొలగించకపోవడంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళాభారతి ఆడిటోరియం గేటు ఎదురుగా కాలువ నిర్మాణం పూర్తయినా మట్టిని తరలించడం లేదని స్థానికులు చెబుతున్నారు. గత 20రోజులుగా ఈ మార్గంలో అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. పనులు కూడా నత్తనడకగా సాగుతున్నాయని, పలువురు నివాసితులు ఇళ్ల ముందు చెక్కలు ఏర్పాటు చేసుకుని రాకపోకలు సాగించాల్సి వస్తోందంటున్నారు. దీనిపై డి.ఇ. పద్మావతి వివరణ కోరగా తక్షణమే మట్టిని తరలిస్తామని చెప్పారు.

యూజీడీ పొంగి.. రహదారిని ముంచెత్తి..!

దర్పణం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీలో యూజీడీ మ్యాన్‌హోల్, కాలువ పొంగిపోవడంతో భారీగా మురుగు నీరు రహదారిపై ప్రవహించింది. ఈ మార్గంలో ఓ పత్రికా కార్యాలయం ఉంది. ఆ భవనం వద్ద కాలువపై సిమెంట్ పలకలు వేసి మూసి వేయడంతో మురుగు కాలువలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో రహదారిపై ప్రవహించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పిఠాపురంకాలనీలో రోడ్డుపైకి చేరుతున్న మురుగునీరు

నడిచే మార్గం ఏదీ?

క్లిక్ క్లిక్

తారామసీదు ప్రాంతంలో తవ్విన రోడ్డు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు మంగాపురం కాలనీ తారామసీదు వెనుక భాగంలో యూజీడీ నిర్మాణానికి రోడ్డును తవ్వి వదిలేశారు. ఇరుకు రోడ్డు కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభించి 20రోజులైందని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారుడు మధ్యలోనే పనులను నిలిపివేశాడని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యూజీడీ నిర్మాణం వేగవంతమయ్యేలా చూడాలని కోరుతున్నారు. దీనిపై ఎ.ఇ. సత్యనారాయణను వివరణ కోరగా రెండురోజుల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

భవిత కేంద్రం సందర్శన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తోటగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రాన్ని చినగదిలి ఎంఈఓ సీహెచ్ రవీంద్రబాబు మంగళవారం సందర్శించారు. విద్యార్థుల ప్రవేశాలకు తీసుకుంటున్న చర్యలను ఉపాధ్యాయులు సలీమా, శాంతిలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులు, వారిని తీసుకొని వచ్చేవారికి ప్రభుత్వం రవాణా ఛార్జీలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే పోషకాహారం, పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు ఉచితంగా అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని వినతి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను ప్రారంభించడంలో ఆలస్యం జరుగుతున్న కారణంగా గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే జారీ అయ్యేలా చూడాలని రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీ శ్రీభరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. డీఆర్‌యుసీసీ సభ్యుడు చలసాని గాంధీ, జోనల్ కార్యదర్శి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ శ్రీభరత్‌తో సంఘం నాయకులు చలసాని గాంధీ తదితరులు

విద్యార్థినులకు రాతపుస్తకాల పంపిణీ

విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న సంఘం సభ్యులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ పోర్టు అథారిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఇతర ఉద్యోగ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు మంగళవారం రాతపుస్తకాలు వితరణగా ఇచ్చారు. ఎంవీపీకాలనీలోని ఎస్టీ బాలికల వసతిగృహంలోని 300మంది విద్యార్థినులకు వెయ్యి రాతపుస్తకాలు పంపిణీ చేశామని సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు, ఒ.రామలింగం తెలిపారు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తీరం కలుషితం కాకుండా చర్యలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తీర ప్రాంతం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ అధికారులను సూచించారు. బీచ్‌రోడ్డులో మంగళవారం ఉదయం జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజినీర్ సత్యనారాయణరాజుతో కలిసి సబ్‌మెరైన్ వరకు పర్యటించి సముద్రంలో మురుగు కలుస్తున్న విషయం గుర్తించారు. పాండురంగాపురంలోని మురుగుశుద్ధి కేంద్రంలో కొంత కాలంగా పంప్‌హౌస్ పనిచేయడం లేదని అధికారులు తెలిపారు. వెంటనే మరమ్మతులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌ను మినీ స్వీపింగ్ యంత్రంతో శుభ్రం చేసినా అనుకున్న ఫలితం రావడం లేదన్నారు. పాండురంగాపురంలోని అరకు కాఫీ స్టాల్ వద్ద వ్యర్థాలు లేకుండా చర్యలు చేసుకోవాలని సూచించారు. కార్యనిర్వాహక ఇంజినీర్ గంగాధర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదనరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ అన్నమనాయుడు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, అధికారులు

శాకంబరిదేవిగా చినపోలమాంబ అమ్మవారు

శాకంబరిదేవి అలంకరణలో చినపోలమాంబ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం మంగళవారం సందర్భంగా 22వ వార్డు శివాజీపాలెంలో కొలువైన చినపోలమాంబ అమ్మవారిని అర్చకులు శాకంబరి దేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీవేపచెట్టు అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి పండగ

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు బంగారమ్మతల్లినగర్‌లో కొలువైన బంగారమ్మతల్లి పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అభిషేకం, అర్చనలు, కుంకుమ పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు నీళ్లతో ముర్రాటలు సమర్పించారని అర్చకులు తెలిపారు. శ్రీకృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, దారపాలెం, బంగారమ్మ తల్లినగర్ గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. 13వ వార్డు తెదేపా అధ్యక్షుడు పి.ధర్మారావు, నాయకులు వై.సురేష్, బాలస్వామి, మజ్జి రమణి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై తీవ్ర నిర్లక్ష్యం

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కుకు కాదని, జిందాల్ కర్మాగారానికి ఐరన్ ఓర్ గనులు కేటాయించడంతో... విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు మరోసారి రుజువైందని ఉక్కు సీటూ నాయకులు జె.అయోధ్యరామ్, వై.టి.దాసు, యు.రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలు చేస్తుంటే.., చట్టం అనుమతించడం లేదని చెబుతున్న కేంద్రం, ఇప్పుడు జిందాల్‌కు గనులు కేటాయించడంలో చట్టం ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో గనుల కొండల్ని జిందాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, విశాఖ ఉక్కుకు గనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

సేవలకు పురస్కారం

పురస్కారం అందుకుంటున్న శశి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జర్నలిజంలో అందించిన సేవలకు గాను విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బి.ఎస్.ఎస్.శశి గురుపురస్కారం-2025 అందుకున్నారు. పల్నాడు జిల్లా నరసారావుపేటలోని కాసు కల్యాణమండపంలో మంగళవారం అఖిల భారతీయ మహాసంఘ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సాహితీ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పలు రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులు ప్రదానం చేశారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు మరువలేనివి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశముఖ్ అందించిన సేవలు మరువలేనివని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు అన్నారు. ఏయూలో మంగళవారం దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతిని సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సెంటర్ సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి అధ్యక్షత వహించారు. ఆచార్య నరసింహారావు మాట్లాడుతూ ఏయూలో ఆమె మొదటి విద్యార్థి అన్నారు. మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. తొలుత దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. ప్రిన్సిపాళ్లు ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య ఆర్.పద్మశ్రీ, ఆచార్య నగరాజ కుమారి, ఆచార్య పేటేటి ప్రేమానందం, తదితరులు పాల్గొన్నారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆచార్యులు

పిల్లల్లో దృష్టి లోపాలను ప్రారంభంలోనే గుర్తించాలి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పిల్లల్లో దూరదృష్టి (మయోపియా) సమస్య ఇటీవల ఎక్కువగా కనిపిస్తోందని ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు కౌసల్య అక్కిన అన్నారు. హనుమంతువాకలోని ఆసుపత్రిలో మంగళవారం మయోపియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమస్యను ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందించాలన్నారు. తరగతి గదిలో బోర్డుపై అక్షరాలు కనిపించకపోవడం, దగ్గరకు వస్తేగాని వ్యక్తులను గుర్తించకపోవడం వంటి లక్షణాలు ఉంటే పిల్లల్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిపుణులైన వైద్యుల వద్దకు తీసుకెళ్లాలన్నారు. లేజర్ చికిత్స, కంటి అద్దాలు, వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి కాంటాక్ట్ లెన్స్ ఏర్పాటు చేసి సరి చేస్తారని చెప్పారు.

మానసిక వైద్యంలో నిపుణుల కొరత

సమావేశంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి, విష్ణుకుమార్‌రాజు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మానసిక వైద్యంలో మరింత నాణ్యత పెరగాలని, వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా సేవలు అందాల్సి ఉందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. మానసిక ఆసుపత్రిలో మంగళవారం ఉదయం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాల ప్రారంభ కార్యక్రమంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. డి అడిక్షన్ విభాగ సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ మెంటల్ కేర్ ఆసుపత్రిగా పేరు మార్చితే బాగుంటుందన్నారు. న్యూరో సైన్స్ అండ్ రీసెర్చ్‌గా నామకరణం చేయడానికి ఆలోచన చేయాలని మంత్రి సత్యకుమార్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా మానసిక సమస్యలకు లోనైతే త్వరితగతిన స్పందించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఇలాంటివారి కోసం భవిత కేంద్రాలు పనిచేస్తున్నాయని చెప్పారు. మానసిక సమస్యలతో సతమతమయ్యే విద్యార్థులు మానసిక వైద్యులను సంప్రదించాలని కోరారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తెదేపా దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం RCC 4/2013

బిట్వీన్:

భీముని వెంకటరమణ వగైరాలు ... పిటీషనర్స్

మరియు

పాలూరి కాశీవిశ్వేశ్వరరావు వగైరాలు ... రెస్పాండెంట్స్

R23: [illegible] VSPMJCJ

R24: [illegible] VSPMJCJ

[illegible] కారణంగా శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా పిటీషన్ నోటీసులు పంపు విధంగా ఆర్డరు పొందియున్నారు. కావున వాయిదా తేదీ: 28-7-2025 తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 28–7–2025

సం/- మద్దా శ్రీనుబాబు, అడ్వకేట్, తాడేపల్లిగూడెం, సెల్: 99637 39591, 79977 44888

లక్ష జనాభా.. 20 మంది సిబ్బంది

మలేరియా సబ్‌యూనిట్ విభాగం దుస్థితి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాలయాన్ని సిబ్బంది కొరత వేధిస్తోంది. ఇక్కడ వాస్తవంగా 78మంది సిబ్బంది ఉండాలి. ప్రస్తుతం 20మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో మలేరియా, వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. నగరంలోని 63 పట్టణ ఆరోగ్యకేంద్రాలు ఉన్నాయి. అక్కడి నుంచి రక్త పరీక్షల వివరాలు మలేరియా కార్యాలయానికి చేరుతాయి. ఇక్కడ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారు. జనవరి 1నుంచి ఇప్పటి వరకు నగరంలో 30 మలేరియా కేసులు నమోదయ్యాయని మలేరియా సబ్ యూనిట్ అధికారి నగేష్ పట్నాయక్ తెలిపారు. సబ్‌యూనిట్‌లో పరిధిలో లక్ష మంది జనాభా ఉన్నారని, సిబ్బంది కొరతతో నిర్ధారణ పరీక్షలు వేగంగా చేయలేకపోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

★ **అధ్వానంగా కార్యాలయ పరిసరాలు:** కార్యాలయంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. రోజుకు 20-30 మంది వరకు మలేరియా పరీక్షలకు వస్తుంటారు. అలాంటి సబ్ యూనిట్ కార్యాలయం పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. భవనం శిథిలావస్థలో ఉంది. చీకటిపడితే మందుబాబులకు అడ్డాగా మారుతోంది. కార్యాలయం ఆవరణలో మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. చెత్త పేరుకుపోయి దుర్గంధం వస్తోంది. దీంతో ఇక్కడ పరీక్షల కోసం వచ్చిన పలువురు ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు. పరిసరాల్లో పిచ్చిమొక్కలు మొలవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన కార్యాలయమే వాటికి కేంద్రంగా మారడంపై విమర్శలొస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మలేరియా సబ్ యూనిట్ కార్యాలయం ఆవరణను మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.

కార్యాలయంలో పగిలిన కిటికీ అద్దాలు



ప్రాంగణంలో ఖాళీ మద్యం సీసాలు, వ్యర్థాలు

14-శాతం బాలింతల్లో మానసిక సమస్యలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం దేశంలో 15కోట్ల మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, వారిలో 80శాతం మంది రోగమేంటో తెలియని పరిస్థితిల్లో ఉన్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మంగళవారం విశాఖ మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 25వేల మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉన్నారని, ఈ సంఖ్య 50వేలకు పెరగాల్సి ఉందన్నారు. కనీసం లక్ష మందికి ముగ్గురైనా మానసిక వైద్యులు ఉండాలన్నారు. ప్రస్తుతం 0.7 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని చెప్పారు. దీన్ని అధిగమించేందుకు యువత సైకాలజీ కోర్సులను ఎంచుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రంలోని తీర ప్రాంతంలో చేసిన కొన్ని సర్వేలను పరిశీలిస్తే 14.5 శాతం బాలింతలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఇందులో 19 శాతం గ్రామీణులు కాగా, గిరిజనులు 21శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు.

రెండు ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల గుర్తింపు రద్దు

ఈనాడు, అమరావతి: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని నైటింగేల్, ఫ్లోరెన్స్ నర్సింగ్ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. క్లినికల్ శిక్షణ ఒప్పందాలు, విద్యార్థుల శిక్షణకు సంబంధించి నకిలీ పత్రాలు సమర్పించడంతో ఈ చర్యలు తీసుకుంది. విశాఖలోని 1 బోన్స్ అండ్ జాయింట్ ఆసుపత్రి యాజమాన్యం ఆయా నర్సింగ్ కళాశాలలు తమ వైద్యశాలలో ఎటాచ్మెంట్ అనుమతి పొందలేదని, విద్యార్థులకు తాము శిక్షణ ఇవ్వలేదని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో నకిలీ పత్రాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు విచారణ జరపగా.. నైటింగేల్ కళాశాల తమ విద్యార్థులకు 'క్యూ 1 ఆసుపత్రి', కమల నర్సింగ్ హోమ్‌లలో క్లినికల్ శిక్షణ ఇప్పించినట్లు, ఫ్లోరెన్స్ కళాశాల కేజీహెచ్‌తోపాటు.. 'క్యూ 1 ఆసుపత్రి'లో శిక్షణ ఇప్పించినట్లుగా తప్పుడు పత్రాలు సమర్పించాయని తేలింది. దీంతో ప్రభుత్వం ఈ రెండు విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసింది. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులను గుర్తింపు పొందిన ఇతర కళాశాలల్లో చేర్చాలని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

కనకమహాలక్ష్మికి స్వర్ణపుష్పార్చన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం అష్టాదళ పాద పద్మారాధన పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. 108 బంగారు పుష్పాలు నివేదించి పూజాదికాలు కొనసాగించారు. ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో జరిగిన పూజల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు.

నేడు దక్షిణం ఎమ్మెల్యేతో 'ఈనాడు- ఫోన్‌ఇన్'

విశాఖ దక్షిణం నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల్ని నేరుగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఫోన్-ఇన్' కార్యక్రమం నిర్వహించనున్నారు. వార్డుల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులతో పాటు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలపై నేరుగా ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయొచ్చు.
–న్యూస్‌టుడే, వన్‌టౌన్

✦ తేదీ : 16.07.25, బుధవారం

✦ సమయం : ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

✦ ఫోన్ నెంబర్ : 98661 92555

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు టీపీటీకాలనీ ఎస్‌జీఎస్ పార్శిల్ దుకాణం మార్గంలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – రామారావు, స్థానికుడు ✓: చెత్త తరలించే చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వరరావు, పారిశుద్ధ్య విభాగం అధికారి

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు పీఅండ్‌టీకాలనీ ఎన్‌ఎస్‌సీహెచ్ పాఠశాల సమీపంలో విద్యుత్ దీపాలు కొన్ని వెలగడం లేదు. రాత్రుళ్లు అంధకారం అలముకుంటోంది. – శ్రీను, స్థానికుడు ✓: దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – సచివాలయం సిబ్బంది

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు వుడాకాలనీ ప్రధాన రహదారిలో రెండు రోజులుగా వ్యర్థాలను తరలించడం లేదు. తీవ్ర దుర్వాసనతో పాటు ఈగలు, దోమల కారణంగా కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. – పి.రామకృష్ణ, స్థానికుడు ✓: తక్షణమే సిబ్బందిని పంపించి వ్యర్థాలను తరలిస్తాం. – హేమసుందర్, శానిటేషన్ కార్యదర్శి.

సౌర విద్యుత్తు.. ఇంటింటా సూర్యోదయం..

మాధవధార, న్యూస్‌టుడే

వినియోగదారులకు విద్యుత్తు బిల్లులను తగ్గించడంతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను పెంచుకోవడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకం తీసుకొచ్చింది. దీనిపై విద్యుత్తు శాఖ అధికారులు జోరుగా ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఎక్కువ మంది సౌర పలకాల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. బ్యాంకులు సైతం లక్ష్యాల మేరకు రుణాలు అందజేస్తున్నారు.

✦ ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇవీ..: పీఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఒక కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు కిలో వాట్లకు రూ. 60వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేలు రాయితీగా అందిస్తోంది. బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీకి రుణాలు సమకూర్చుతోంది. సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనా కింద ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఒక్కో ఇంటిపై రెండు కిలో వాట్ల సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తారు. ఇందుకయ్యే వ్యయంలో 65 శాతం కేంద్రం, 45 శాతం రాష్ట్రం భరిస్తుంది. రాష్ట్ర వాటాను డిస్కంలు రుణంగా తీసుకుని, వాయిదాలను ప్రభుత్వమే చెల్లిస్తుంది. సౌర విద్యుతు పలకాల ద్వారా నెలకు 200ల యూనిట్లు ఉత్పత్తి కాగా వంద యూనిట్లు సొంతానికి వాడుకుంటే మిగతా 100 యూనిట్లకు రూ.2.00 చొప్పున ప్రభుత్వం ఇచ్చి కొనుగోలు చేస్తుంది. దీని ద్వారా వినియోగదారుడికి ఉచిత విద్యుత్తుతో పాటు కొంత ఆదాయం రానుంది.

ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న విద్యుత్తు శాఖ అధికారులు

✦ ఉత్తరం నియోజకవర్గంలో..: ఎన్ఎస్‌టీఎల్, మురళీనగర్, మద్రిపాలెం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, సీతమ్మధార, సీతంపేట సబ్‌స్టేషన్ల పరిధిలో మొత్తం గృహ విద్యుత్తు సర్వీసులు 3.80 లక్షలు, వాణిజ్య సర్వీసులు 24,326 ఉన్నాయి. ఈ సెక్షన్ల పరిధిలో పీఎం సూర్యఘర్ పథకానికి మొత్తం 760 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోగా, అందులో దాదాపుగా 370 మంది సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేసుకున్నారు. సౌర విద్యుత్తు ద్వారా పొదుపు చేసిన మొత్తాన్ని, ఇతర కుటుంబ అవసరాలకు వినియోగించుకోవచ్చునని అధికారులు తెలియజేశారు.

✦ అవగాహన కల్పిస్తున్నాం: వినియోగదారులకు నిత్యం అవగాహన కల్పిస్తున్నాం. పెరిగిన విద్యుత్తు వినియోగంతో వీటిని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకొస్తున్నారు. సౌర పలకలు సరఫరా చేసే సంస్థల ప్రతినిధులను కూడా తీసుకెళ్లి వినియోగదారుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. – బి.కె. నాయుడు, జోన్–2, డీఈఈ

అసంపూర్తి పనులతో అవస్థలు

దర్పణం

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 32వ వార్డు నేరేళ్లకోనేరు ప్రాంతంలో అసంపూర్తి యూజీడీ(భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ) పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది నెలల కిందట ప్రారంభించిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎక్కడికక్కడ గోతులు తవ్వేసి వదిలేయడంతో... ఇళ్లలో వాడుక నీరు చేరి వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించే వారికి అవస్థలు తప్పడం లేదు. రాత్రి సమయంలో పలువురు ద్విచక్ర వాహనచోదకులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. గుత్తేదారుడు నిర్లక్ష్యంతోనే పనులు సాగడం లేదని నివాసితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

'దక్షిణం'లో పక్కాగా 'పీ-4' సర్వే

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 'పీ-4' సర్వే, ఇతర ప్రణాళిక అంశాలను పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాబాగ్‌లోని జోన్-4 కార్యాలయంలో 'పీ-4' అమలుపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం అమలులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. బంగారు కుటుంబాలను ఎంపిక చేయడంతో పాటు, మార్గదర్శకుల్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో జోన్-4 జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు, తెదేపా ఇంఛార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, కందుల నాగరాజు, భీశెట్టి వసంతలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, చిత్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

జాతీయ బీసీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పద్మావతి

గురుద్వారా, న్యూస్‌టుడే: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 24వ వార్డు నక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన తొత్తడి పద్మావతి నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, సమన్వయకర్త యలగాల నూకాలమ్మ చేతులమీదుగా మంగళవారం నియామక పత్రాన్ని అందుకున్నట్లు పద్మావతి పేర్కొన్నారు. బీసీ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు.

కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న పద్మావతి

ఉత్తమ సేవలకు ప్రోత్సాహం

రాజశేఖర్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఈఓ రాజగోపాల్‌రెడ్డి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం టౌన్‌కొత్తరోడ్డులోని జగన్నాథస్వామి ఆలయంలో ఇటీవల నిర్వహించిన రథోత్సవాల సందర్భంగా వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఎంవీ.రాజశేఖర్‌తో పాటు, ఇతర సేవలు అందించిన వారిని ఆలయ ఈఓ టి.రాజగోపాల్‌రెడ్డి, ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు అభినందించారు. మంగళవారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురికి ప్రశంసాపత్రాలు అందించి, సత్కరించారు. ఆలయ సిబ్బంది ప్రసాద్, శ్రీరామ్, శ్రీహరి, ఎన్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో ఆశ్రయం పొందుతున్న వారికి మంగళవారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు ఏ.శ్రీనివాసరావు, గొర్లె శ్రీనివాసనాయుడు, వై.వెంకటేశ్వరరావు, కామన సుబ్బారావు, పల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

గోతులు పడ్డాయి.. పూడ్చండి సారూ..

నగరంలోని పలుచోట్ల రోడ్లు గోతులు పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిలోని గురుద్వారా బస్టాండ్ దగ్గర అడుగు లోతుగా గొయ్యి ఏర్పడింది. దీంతో బస్సులు బస్టాప్‌లోకి రాకుండా రహదారిపైనే నిలుపుతున్నారు. దీంతో తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. మద్దిలపాలెం బస్టాండ్ లోపలికి వెళ్లే మార్గంలో గోతులు కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులను బాగు చేయాలని కోరుతున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

స్ఫూర్తిదాయకంగా వనితా వాకర్స్ క్లబ్ సేవలు

మురళీనగర్, న్యూస్‌టుడే: మహిళలు సమాజానికి తమదైన రీతిలో సేవలందించేందుకు ముందుకురావడం అభినందనీయమని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి పేర్కొన్నారు. వనితా వాకర్స్ క్లబ్ 23వ వార్షికోత్సవ వేడుకలకు సెక్టార్-8 వైశాఖి స్పోర్ట్స్ పార్కు వేములపల్లి కళాక్షేత్రంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభావతి మాట్లాడుతూ సంఘ సంస్కర్త దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి రోజున ఈ క్లబ్‌ను ఆవిర్భవించడం ఎంతో సంతోషమన్నారు. వనితా వాకర్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. అనంతరం వనితా వాయిస్ జులై సంచికను అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించారు. సాంస్కృతిక నృత్యాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం, రీజనల్ కౌన్సిలర్ యు.శుభ, జిల్లా 101 గవర్నర్ కె.ద్వారకానాథ్, క్లబ్ పూర్వ అధ్యక్షులు వి.ప్రమీల, వి.జయప్రభాశర్మ, జె.ఉమాదేవి, సుశీలవాణి, ఎలక్ట్ గవర్నర్ మహేశ్, మహిళా సాధికారిత సంచాలకులు ఎ.లక్ష్మీరెడ్డి, స్పోర్ట్స్ పార్కు అధ్యక్షులు వరప్రసాద్, వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.ప్రభావతి, ఎం.జయ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభావతి

రెండు ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల గుర్తింపు రద్దు

ఈనాడు, అమరావతి: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని నైటింగేల్, ఫ్లోరెన్స్ నర్సింగ్ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. క్లినికల్ శిక్షణ ఒప్పందాలు, విద్యార్థుల శిక్షణకు సంబంధించి నకిలీ పత్రాలు సమర్పించడంతో ఈ చర్యలు తీసుకుంది. విశాఖలోని 1 బోన్స్ అండ్ జాయింట్ ఆసుపత్రి యాజమాన్యం ఆయా నర్సింగ్ కళాశాలలు తమ వైద్యశాలలో ఎటాచ్మెంట్ అనుమతి పొందలేదని, విద్యార్థులకు తాము శిక్షణ ఇవ్వలేదని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో నకిలీ పత్రాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు విచారణ జరపగా.. నైటింగేల్ కళాశాల తమ విద్యార్థులకు 'క్యూ 1 ఆసుపత్రి', కమల నర్సింగ్ హోమ్‌లలో క్లినికల్ శిక్షణ ఇప్పించినట్లు, ఫ్లోరెన్స్ కళాశాల కేజీహెచ్‌తోపాటు.. 'క్యూ 1 ఆసుపత్రి'లో శిక్షణ ఇప్పించినట్లుగా తప్పుడు పత్రాలు సమర్పించాయని తేలింది. దీంతో ప్రభుత్వం ఈ రెండు విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసింది. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులను గుర్తింపు పొందిన ఇతర కళాశాలల్లో చేర్చాలని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

'విశాఖ ఉక్కుపై తీవ్ర నిర్లక్ష్యం'

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కుకు కాదని, జిందాల్ కర్మాగారానికి ఐరన్ ఓర్ గనులు కేటాయించడంతో... విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు మరోసారి రుజువైందని ఉక్కు సిటూ నాయకులు జె.అయోధ్యరామ్, వై.టి.దాసు, యు.రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలు చేస్తుంటే.., చట్టం అనుమతించడం లేదని చెబుతున్న కేంద్రం, ఇప్పుడు జిందాల్‌కు గనులు కేటాయించడంలో చట్టం ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో గనుల కొండల్ని జిందాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, విశాఖ ఉక్కుకు గనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అలరించిన 'స్వర సాగర ప్రవాహం'

సీతంపేట, న్యూస్‌టుడే: రసరాగ మాధురి సాంస్కృతిక సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. కళారంగ ప్రముఖులు ఫణిస్వామి, కొణతాల రాజు, సన్‌మూర్తి, భయ్యా శ్రీనివాస్, తిలక్ పట్నాయక్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'మధుమాస వేళలో మరుమల్లె తోటలో' పేరితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గాయకులు గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు.

17న పద్మనాభంలో సీజీఆర్ఎఫ్ సదస్సు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ జోన్-3 డివిజన్ పద్మనాభం సెక్షన్‌లో ఈనెల 17న విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) సదస్సు నిర్వహించనున్నట్లు వేదిక చైర్మన్ బి.సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సులో వినియోగదారులు పాల్గొని విద్యుత్తు హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జాప్యం, మీటర్ల మార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సదస్సులో చైర్మన్ బి.సత్యనారాయణతో పాటు, సభ్యులు రాజబాబు, ఎన్.సుబ్బారావు, ఎస్.మురళీకృష్ణ పాల్గొంటారు.

మత్తుతో.. జీవితాలు చిత్తు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్తు పదార్థాల వినియోగానికి జీవితాలు చిత్తవుతున్నాయని మానవ హక్కుల సంఘం ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం కేజీహెచ్‌లో మత్తు వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ ఐ.వాణిని కలిశారు. యువత మత్తుకు అలవాటు పడకుండా, సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు సహాయ, సహకారాలు అందించాలని కోరుతూ వినతి అందించారు. సంఘం సభ్యులు జేఎం.నాయుడు, ఎం.రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో విద్యార్థిని ఆత్మహత్య

గోపాలపట్నం, న్యూస్‌టుడే: చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 92వ వార్డు ఇందిరానగర్‌కి చెందిన ఓ విద్యార్థిని (18) పాలిటెక్నిక్ పూర్తి చేసింది. ఇటీవల ఈసెట్‌లో 300వ ర్యాంకు వచ్చింది. ప్రభుత్వ కోటాలో కాకుండా మేనేజ్‌మెంట్ కోటాలో సీటు వచ్చింది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చేర్పించేందుకు తండ్రి రూ.5లక్షలు అప్పు చేశారు. తన చదువు కోసం తండ్రి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చూడలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దోమల నివారణ చర్యలు షురూ..!

ఈనాడు కథనాలకు స్పందన

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 41వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో దోమల బెడద అధికంగా ఉందన్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ మలేరియా విభాగం అధికారి శ్రీనివాస్ స్పందించారు. తమ సిబ్బందితో ఆయా వీధుల్లో ఫాగింగ్ చేయించారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలు పాటించడం ప్రాధాన్యం ఇవ్వాలని, కాలనీ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు.

ఫాగింగ్ చేస్తున్న మలేరియా సిబ్బంది

మార్కెట్లలో వ్యర్థాల తొలగింపు

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 35వ వార్డు పూర్ణ మార్కెట్, రామకృష్ణ కూడలిలోని జీవీఎంసీ కూరగాయల మార్కెట్ల వద్ద భారీ స్థాయిలో వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల 'ఈనాడు'లో 'కదలని వ్యర్థాలు...కానరాని శుభ్రత' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన జోన్-4 ఏఎంహెచ్‌ఓ డాక్టర్ కృష్ణంరాజు శుభ్రత పనులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ శివ ఆధ్వర్యంలో సిబ్బంది ఆయా మార్కెట్ల పరిసరాల్లో శుభ్రత పనులు నిర్వహించి, అవసరమైన చోట చెత్తకుండీలు ఏర్పాటు చేశారు.

రామకృష్ణ కూడలిలో ఏర్పాటు చేసిన చెత్తడబ్బా

విద్యుత్ సరఫరాకు అంతరాయం

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలో ఆశీల్‌మెట్ట సెక్షన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 డీఈఈ బి.సింహాచలం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సీతంపేట, కృష్ణనగర్ ఆలయం ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

వైకాపా ఆధ్వర్యంలో ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తున్నామని వైకాపా జిల్లా అధ్యక్షుడు కేకే రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం వైకాపా పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

In the Hon'ble Court of the Prl. Senior Civil Judge at Visakhapatnam
SOP 15/2025
Between:
CHINTAPALLI ESWARA RAO
KANTUMUCHU LALITHA ..... Petitioners
And
Visakhapatnam Port Authority
..... Respondent

జనరల్ నోటీసు

యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా యిందలి పిటీషనర్లు, పై కోర్టులో సదరు కేసును దాఖలు చేసి [illegible] Death/Retirement Benefits, Port Authority వారి నుండి తీసుకొను నిమిత్తం Successions Certificate జారీ చేయవలసిందిగా కోరియున్నారు. సదరు కేసు నెం. [illegible] 06-08-2025వ తేదీ ఉ॥ 10.30 గంటలకు పై కోర్టులో [illegible] తీర్మానించబడును.
(By Court Order)
Sri D. NAGABHUSANA RAO
Advocate
Visakhapatnam, Dt: 09-07-2025
Cell: 9440224137

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తెలిపారు. రైల్వేన్యూకాలనీలోని సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉత్తమ విద్యార్థులకు బహుమతులిచ్చి సత్కరించేందుకు కార్యక్రమం నిర్ణయించినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలోని ఆశీర్వాద్ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, సూరిశెట్టి జవహర్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చుఅప్పారావు, సంఘం ప్రతినిధులు కె.వి.కె.శ్రీనివాసరావు, మల్లా బలరాం, వేగి సత్యనారాయణ, పి.గణేశ్, మల్లా రవి తదితరులతో కలిసి బుద్ధ శివాజీ ఆవిష్కరించారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బుద్ధ శివాజీ, సంఘం ప్రతినిధులు

పదోన్నతులు కల్పించాలని వినతి

గురుద్వారా, న్యూస్‌టుడే: జేఎల్ఎం గ్రేడ్-2 విద్యుత్తు సహాయకులను ఏపీఈపీడీసీఎల్‌లో పూర్తిగా విలీనం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యురాలు, సంస్థ సీజీఎం డి.సుమన్‌కల్యాణిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. జేఎల్ఎం గ్రేడ్-2 సహాయకులను సహాయక లైన్‌మెన్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వేపాడ సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.సత్యారావు, పి.శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, ఎస్.అప్పలరాజు, కె.శంకరరావు, ఎస్.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుమన్ కల్యాణికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

శాకంబరిగా లలితాదేవి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు లలితా పీఠంలో మంగళవారం ఆషాఢ మాసం బహుళ పంచమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లలితా దేవి, వారాహి అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు జరిపారు. అమ్మవారి అలంకరణకు ఉపయోగించిన కూరగాయలతో ఈ నెల 17న మధ్యాహ్నం అన్నప్రసాదంగా పెట్టడం జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ పేర్కొన్నారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెంలోని పరదేశమ్మ అమ్మవారిని శాకంబరిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ భవానీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. పూజల్లో కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు దాడి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు నూనెల పోలారావు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

లలితా పీఠంలో కూరగాయలతో అలంకరణ

పరదేశమ్మ అమ్మవారు

ఘనంగా కుంచుమాంబ మారువారం పండుగ

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార గ్రామ ఇలవేల్పు కుంచుమాంబ అమ్మవారి మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఘటాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. జీవీఎంసీ 51వ వార్డు సీతన్నగార్డెన్స్‌లో వెలిసిన కనకమహాలక్ష్మి జాతరను గురువారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

అమ్మవారి ఘటాల ఊరేగింపు

శ్రద్ధాంజలి



మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి శ్రీ వేగేశ్న ఆనందరాజు గారు అకాల మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ వేగేశ్న ఆనందరాజు గారు
డైరెక్టర్: రాజు వేగేశ్న ఫౌండేషన్
జననం: 27-06-1958 మరణం: 06-07-2025

CS ALLA CHANDRA SEKHAR & FAMILY
COMPANY SECRETARY, VISAKHAPATNAM
AND OFFICE STAFF

Dr. PRADEEP VUNDAVALLI
ENT SURGEON
ASIAN SUPERSPECIALITY ENT HOSPITAL, VISAKHAPATNAM

ALLA SNEHALATHA DEVI
VIZAG HEARING AID CENTER

B.A. RAJA RAO, ADVOCATE
M. JAYASREE, ADVOCATE
VISAKHAPATNAM

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి గాజువాక దరి అక్కిరెడ్డి పాలెం పంచవటి టౌన్‌షిప్‌నకు చెందిన తాడి రామ నిర్మల మంగళవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో పీఆర్వో కార్యాలయంలో పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాతలు

గుట్కా విక్రయిస్తున్న 8మందిపై కేసులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: పిల్లల తప్పులకు తల్లిదండ్రులే బాధ్యత వహించాలని గోపాలపట్నం స్టేషన్ ఎస్సైలు అప్పలనాయుడు, రామారావు తెలిపారు. గోపాలపట్నం, కొత్తపాలెం, ఎల్లపువానిపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలకు వంద మీటర్ల సమీపంలోని దుకాణాలపై మంగళవారం దాడులు నిర్వహించారు. పొగాకు, గుట్కాలు విక్రయిస్తున్న 8మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమ, మద్యపానం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ముంగిట్లో మురుగు.. ఎన్నాళ్లీ ఇక్కట్లు

పెదగంట్యాడలో..

దర్పణం

పెదగంట్యాడ ఉక్కు నిర్వాసిత కాలనీల్లో మురుగు నీటి పారుదల వ్యవస్థ మెరుగుపడడం లేదు. రోజూ తెల్లారేసరికే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న మురుగునీరు ముందుకు వెళ్లే వీల్లేక వీధుల్లో ఏరులై పారుతోంది. గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి ఉండడంతో పెదగంట్యాడ, వడ్లపూడి, అగనంపూడి ప్రాంత ఉక్కు నిర్వాసిత నివాసితులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మంగళవారం జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది రంగంలోకి దిగి కొంత మేర పూడిక తీసినా... పూర్తిస్థాయిలో సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, చినగంట్యాడ (గాజువాక)

దారులు... భయపెడుతున్న గోతులు..!

ఫకీరుతక్యా- అపరెల్‌పార్కు మార్గంలో..

కూర్మన్నపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే : గాజువాక సమీప ఆటోనగర్‌లో రహదారులన్నీ ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఎక్కడికక్కడ ఏర్పడిన పెద్దపెద్ద గోతులు... వాహనదారులకు పరీక్షలు పెడుతున్నాయి. దీనికతోడు భారీ వాహనాలు దూసుకురావడంతో.. దుమ్ము, ధూళి గాల్లోకి రేగడంతో, ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో గోతుల ప్రాంతంలో పలువురు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

★ ఫకీరుతక్యా నుంచి అపెరల్ పార్కుకు వెళ్లే మార్గంలో, ఆటోనగర్ ఈ-బ్లాకులో ఏర్పడిన గుంతలు మరింత ప్రమాదకరంగా మారాయి. వీటికితోడు ఇటీవల భూగర్భ విద్యుత్తు కేబుళ్ల ఏర్పాటుకు ఎక్కడికక్కడ తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో వర్షాలు కురుస్తున్న సమయంలో ఆయా రహదారులు చిత్తడిగా మారి, ప్రయాణించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆటోనగర్‌లో పని చేసే కార్మికులు రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్తు దీపాలు బిగించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు పక్కన విద్యుత్తు లైన్ల కోసం తవ్వకాలు..

పిల్లల భవిష్యత్తుకు భరోసా ఏదీ..?

కంచరపాలెం ప్రాథమిక పాఠశాల విలీనంపై తల్లిదండ్రుల ఆందోళన

పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాలను రామ్మూర్తిపంతులపేట పాఠశాల్లో విలీనం చేయడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన బాటపట్టారు. 206 మంది విద్యార్థులు, 10మంది ఉపాధ్యాయులు, పది తరగతి గదులతో ఉన్న ఈ పాఠశాలను విలీనం చేయాల్సిన అవసరం ఏముందని తల్లిదండ్రులు సంబంధిత అధికారులను ప్రశ్నించారు. తక్కువ మంది విద్యార్థులు ఉంటే విలీనం చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉండగా, కంచరపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నా మండల విద్యాధికారులు కావాలనే విలీనం చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తీర్మానంపై పాఠశాల కమిటీ ఛైర్మన్ సంతకం పెట్టకుండానే విలీనంపై ముందుకు వెళ్లిన ఎంఈవోల తీరుపై మండి పడుతున్నారు. ఇటీవల పాఠశాలల పునఃప్రారంభమైన తరువాత విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా చేసి కంచరపాలెం మెట్టు వద్ద ట్రాఫిక్‌ను సైతం నిలిపి నిరసనలు తెలియజేశారు. సమస్యపై డీఈఓ రెండుసార్లు తల్లిదండ్రులతో మాట్లాడి సర్ది చెప్పినప్పటికీ విలీనానికి అంగీకరించలేదు.

స్థానిక ఎమ్మెల్యేకు అందని సమాచారం...: పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు పాఠశాల విలీనంపై ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడంపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమస్యపై ఇటీవల రెండుసార్లు డీఈఓ పాఠశాలను సందర్శించినపుడు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నిరసన ఎదురైంది. ఎంఈఓల పనితీరుపై డీఈఓ అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇటీవల ఎంఈఓ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య జరిగిన చర్చల దృశ్యం

కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాం: పాఠశాల విలీనాన్ని తల్లిదండ్రులు వ్యతిరేకిస్తుండడంపై జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశాం. కొద్ది రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుంది. గతంలో ఒక కిలో మీటరు దూరంలో ఉన్న పాఠశాలలను కూడా విలీనం చేశారు. మండల పంచాయతీలోనూ ప్రతిచోట ప్రైమరీ మోడల్ పాఠశాలను ఏర్పాటు చేశాం. కొన్నిచోట్ల 30, 100 కంటే తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను దగ్గర్లో ఉన్న మరో పాఠశాలలో విలీనం చేశాం. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాం. – ప్రేమకుమార్, డీఈఓ

ఆర్థిక సమస్యలతో విద్యార్థిని ఆత్మహత్య

గోపాలపట్నం, న్యూస్‌టుడే: చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 92వ వార్డు ఇందిరానగర్‌కి చెందిన ఓ విద్యార్థిని (18) పాలిటెక్నిక్ పూర్తి చేసింది. ఇటీవల ఈసెట్‌లో 300వ ర్యాంకు వచ్చింది. ప్రభుత్వ కోటాలో కాకుండా మేనేజ్‌మెంట్ కోటాలో సీటు వచ్చింది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చేర్పించేందుకు తండ్రి రూ.5లక్షలు అప్పు చేశారు. తన చదువు కోసం తండ్రి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చూడలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థిని తండ్రి గోపాలపట్నంలో సెల్‌ఫోన్ రిపేర్ దుకాణం నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక మండల ఏఈపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా డి.సత్యనారాయణ, పల్లా అప్పారావు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఎన్.విజయశ్రీ, టి.రామకృష్ణారావు వ్యవహరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: **సమస్య:** గంగవరం పెద్ద గెడ్డ, పాత వాగులో వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా మారాయి. –రమేష్, సూరకాలు, గంగవరం, **సమాధానం:** జీవీఎంసీ శుభ్రత పనులు చేయిస్తాం. –శివకుమార్, ఏఎంహెచ్‌వో,

?: గాజువాకలోని పలుచోట్ల జీవీఎంసీ ప్రజా మరుగుదొడ్లకు నిర్వహణ కరవైంది. ఉపయోగం లేకుండా ఉంటున్నాయి. –గోవింద్, వీసీరెడ్డి ✓: రోజూ శుభ్రత పనులు చేపట్టేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. –శేషాద్రి, జెడ్సీ

మల్కాపురం, న్యూస్‌టుడే: ?: 62వ వార్డు శ్రీహరిపురం కాలనీలో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. విద్యార్థులు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. – లెనిన్, స్థానికుడు, ✓: సిబ్బందిని పంపించి కుక్కల నియంత్రణ చర్యలు తీసుకుంటాం. – కిశోర్, పశువైద్యాధికారి

మెరుగుపడిన రహదారి...!

స్పందనకు వందనం

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే : మురుగునీరు ముంచెత్తడంతో అధ్వానంగా తయారైన శ్రామికనగర్ ఎస్వీటీ కళాశాల రహదారి ఎట్టకేలకు మెరుగుపడింది. ఇక్కడి సమస్యపై సోమవారం 'ఈనాడు'లో 'మురుగు ముంచెత్తే..' శీర్షికతో వార్త ప్రచురితమైంది. జోనల్ కమిషనర్ శేషాద్రి, ఏఎంహెచ్‌వో డాక్టర్ కిరణ్‌కుమార్ స్పందించి.. అదనపు పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి షణ్ముఖరావు

గాజువాక, న్యూస్‌టుడే : ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని గాజువాక అదనపు జిల్లా జడ్జి షణ్ముఖరావు సూచించారు. గాజువాక కోర్టు కాంప్లెక్స్ వద్ద మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి వివిధ అంశాలపై మాట్లాడారు. న్యాయమూర్తి ఎం. వెంకటశేషమ్మ, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రెండు ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల గుర్తింపు రద్దు

ఈనాడు, అమరావతి: సబ్బవరం మండలంలోని నైటింగేల్, ఫ్లోరెన్స్ నర్సింగ్ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. క్లినికల్ శిక్షణ ఒప్పందాలు, విద్యార్థుల శిక్షణకు సంబంధించి నకిలీ పత్రాలు సమర్పించడంతో ఈ చర్యలు తీసుకుంది. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులను గుర్తింపు పొందిన ఇతర కళాశాలల్లో చేర్చాలని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

14శాతం బాలింతల్లో మానసిక సమస్యలు

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం దేశంలో 15కోట్ల మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, వారిలో 80శాతం మంది రోగమేంటో తెలియని పరిస్థితిల్లో ఉన్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మంగళవారం విశాఖ మానసిక ఆసుపత్రిలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 25వేల మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉన్నారని, ఈ సంఖ్య 50వేలకు పెరగాల్సి ఉందన్నారు. కనీసం లక్ష మందికి ముగ్గురైనా మానసిక వైద్యులు ఉండాలన్నారు. ప్రస్తుతం 0.7 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని చెప్పారు. దీన్ని అధిగమించేందుకు యువత సైకాలజీ కోర్సులను ఎంచుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రంలోని తీర ప్రాంతంలో చేసిన కొన్ని సర్వేలను పరిశీలిస్తే 14.5 శాతం బాలింతలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఇందులో 19శాతం గ్రామీణులు కాగా, గిరిజనులు 21శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే : పారిశ్రామిక సందర్శనలో భాగంగా దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మంగళవారం ఏపీ మెడ్‌టెక్ జోన్, ఉక్కు కర్మాగారాలను సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను పరిశీలించి... అక్కడ జరుగుతున్న కార్యకలాపాలపై అవగాహన పెంచుకున్నారు. అధ్యాపకులు పి.గణేష్, బి.మహాలక్ష్మి పర్యవేక్షించారు. పారిశ్రామిక సందర్శనతో విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు, ఈసీఎం విభాగాధిపతి హెచ్.దేవన్న పేర్కొన్నారు.

మెడిటెక్ జోన్ సందర్శనకు వెళ్లిన విద్యార్థులు, అధ్యాపకులు

ఉక్కులో పరిశుభ్రతకు పెద్దపీట

ప్రారంభోత్సవంలో ఉక్కు సీజీఎం రంజన్ మొహంతి, తదితరులు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారంలోని సింటర్ ప్లాంట్-2 వద్ద నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చి వ్యాక్యూమ్ క్లీనర్ యంత్రాన్ని మంగళవారం ఉక్కు సీజీఎం(వర్క్స్) ఇంఛార్జి రంజన్ మొహంతి ప్రారంభించారు. సింటర్‌ప్లాంట్, ఎఫ్ఎండీ విభాగాల ఉద్యోగుల కృషితో అందుబాటులోకి తీసుకొచ్చిన యంత్రంతో పరిశుభ్రత పనులు చకచకా సాగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, వీరేశం, పి.ఎస్.రావు, రమాదేవి, గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై తీవ్ర నిర్లక్ష్యం

జిందాల్‌కు గనుల కేటాయింపును వ్యతిరేకిస్తున్న కార్మికులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు కాదని, జిందాల్ కర్మాగారానికి ఐరన్ ఓర్ గనులు కేటాయించడంతో... విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు మరోసారి రుజువైందని ఉక్కు సిటూ నాయకులు జె.అయోధ్యరామ్, వై.టి.దాసు, యు.రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలు చేస్తుంటే.., చట్టం అనుమతించడం లేదని చెబుతున్న కేంద్రం, ఇప్పుడు జిందాల్‌కు గనులు కేటాయించడంలో చట్టం ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో గనుల కొండల్ని జిందాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, విశాఖ ఉక్కుకు గనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రూ.36లక్షలతో చిల్లర వర్తకులకు సదుపాయాలు

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు గుల్లలపాలెం మహాత్మాగాంధీ వ్యాపార సముదాయం వెనుక చిల్లర వర్తకుల కోసం జీవీఎంసీ రూ.36లక్షలతో హాకర్ జోన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు పశ్చిమ శాసనసభ్యులు పి.గణబాబు ఆదేశాలతో ప్రజాపనుల విభాగ అధికారులు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. మంగళవారం అధికారులు, గుత్తేదారుడు క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. హాకర్‌జోన్‌లో 12ఏళ్ల కిందట నిర్మించిన దుకాణాలకు అదనంగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు, చుట్టూ ప్రహరీ, రెండువైపులా దుకాణాలకు వేర్వేరుగా వెళ్లేందుకు సౌకర్యాలు కల్పిస్తామని ఏఈ సంతోష్ వెల్లడించారు.

అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు తెలిపారు. గోపాలపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5వజోన్ పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్(ఆర్పీ)లకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను మంగళవారం అందజేశారు. సచివాలయ సిబ్బంది, కూటమి నాయకుల సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అర్హులైనవారికి పథకాలు అందేలా ఆర్పీలు కృషి చేయాలన్నారు. కార్పొరేటర్లు గల్లా చిన్నా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

రూ.3 లక్షల సీఎం సహాయనిధి అందజేత

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు అప్పన్నకాలనీకి చెందిన కె.మహేశ్‌కు సీఎం సహాయనిధి నుంచి రూ.3,05,250లు మంజూరైంది. మంగళవారం గాజువాక తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇంఛార్జి ప్రసాదుల శ్రీనివాస్ చేతుల మీదుగా బాధితుడికి చెక్కు అందించారు. రెండు కిడ్నీలు పాడైపోవడంతో మహేశ్‌కు ఇటీవలే కిడ్నీ మార్పిడి జరిగిందని, బాధిత కుటుంబం పరిస్థితిపై తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పందించి.. ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడంతో సాయం మంజూరైందని ప్రసాదుల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అనంతలక్ష్మి, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి చెక్కు అందిస్తున్న గాజువాక తెదేపా ఇంఛార్జి శ్రీనివాస్

రాయితీ విత్తనాల పంపిణీ

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ తెలిపారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి లిమిటెడ్ బ్యాంక్‌లో మంగళవారం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను తక్కువ ధరకే సరఫరా చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఏపీసీఎస్ ఛైర్మన్ విజయ్‌కుమార్, వ్యవసాయశాఖాధికారి నవీన్ పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు అందిస్తున్న కూటమి నాయకులు

అప్రమత్తతతో క్షయవ్యాధి నివారణ

విద్యార్థులకు మెలకువలు సూచిస్తున్న వైద్యులు

గోపాలపట్నం (ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే: ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి టీబీ విభాగం ఆధ్వర్యంలో మేహాద్రిగెడ్డ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు రక్తపరీక్షలు చేశారు. ప్రిన్సిపల్ మృదుల ప్రియదర్శిని, టీబీ యూనిట్ సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను అర్హులకు అప్పగించాలి: సీపీఐ

మల్కాపురం, న్యూస్‌టుడే: పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను అర్హులకు వెంటనే అందజేయాలని సీపీఐ పశ్చిమ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ డిమాండ్ చేశారు. 63వ వార్డు కాకరలోవలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 62వ వార్డు అచ్చెంనాయుడులోవలో, 59వ వార్డు ములగాడలో ఉన్న ఇళ్లు శిథిలావస్థకు చేరకముందే మౌలిక వసతులు సమకూర్చి అర్హులకు అప్పగించాలన్నారు. శ్రీహరిపురం కోరమండల్ వద్ద ఉన్న ఎఫ్ఆర్‌యూ ఆసుపత్రిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, ఎన్వీ త్రినాథ్, గోపి, కామేశ్వరావు, కనకేశ్వరావు, జయ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి దేవస్థానానికి వితరణ

సింధియా, న్యూస్‌టుడే: జింక్ ఆంజనేయ స్వామి దేవస్థానానికి మంగళవారం పారిశ్రామిక ప్రాంత తెదేపా సీనియర్ నాయకులు సాలాపు చిన్నా దంపతులు రూ.లక్ష విలువైన సామగ్రిని వితరణగా ఇచ్చారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద స్టీలు రెయిలింగ్, లోపల ప్రాంగణంలో స్టీలు గ్రిల్స్ నిర్మించారు. అర్చకులు దాతలకు స్వామి దర్శనం కల్పించి వేదాశీర్వచనం ఇచ్చారు.

స్టీల్ రెయిలింగ్ వద్ద సాలాపు చిన్నా దంపతులు

శాకంబరిదేవిగా మోదకొండమ్మ తల్లి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: మోదకొండమ్మ తల్లి నెల పండగను 92వ వార్డు ఇందిరానగర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల ఫలాలు, కూరగాయలు, పుష్పాలతో శాకంబరిదేవిగా అలంకరించారు. పశ్చిమ ఎమ్మెల్యే కుమారుడు మౌర్యసింహ, ఆలయ అభివృద్ధి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నసంతర్పణ చేశారు.

నైపుణ్యాలతోనే మహిళాభ్యున్నతి సాధ్యం

ప్రసంగిస్తున్న భాగ్యలక్ష్మి

సింధియా, న్యూస్‌టుడే: మహిళా యోజన పథకాలను పక్కాగా అమలు చేస్తే అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం సెయింట్ ఆన్స్ కళాశాలలో 'మహిళాభివృద్ధి- వ్యూహాలు' అంశంపై మూడు రోజుల సదస్సు ప్రారంభమైంది. ఆమె మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాలు పెంచుకోవడం, స్థిర ఉపాధి రంగాల్లో చోటు సాధించడం వంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. మహిళల రక్షణ, భద్రత వ్యవస్థలు బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చట్టాలను కఠినతరంగా అమలు చేయాలన్నారు. కళాశాల ప్రతినిధులు బి.శాంతి, సిస్టర్ ప్రేమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

గాజువాక, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి దూసుకెళ్తున్న పాఠశాలల ఆటోలు, ద్విచక్ర వాహనదారులపై మంగళవారం గాజువాక ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ విజయకుమార్ ఆధ్వర్యంలో పలు ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలు చేపట్టారు. అధికలోడుతో వెళ్తున్న 20 మంది ఆటోడ్రైవర్లపై, శిరస్త్రాణం ధరించని మరో 40 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు.

కేసులు నమోదు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

తెదేపా, వైకాపా నాయకుల మధ్య రగడ

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 52వ వార్డులో బోర్ల మంజూరుపై తెదేపా, వైకాపా నాయకుల మధ్య వివాదం నెలకొంది. వార్డులోని పలు ప్రాంతాలకు సుమారు రూ.కోటి నిధులతో మంచినీటి బోర్లు మంజూరయ్యాయి. గౌరీనగర్, రిక్షాకాలనీలకు మూడు బోర్లు మంజూరు కాగా.. ఇందులో ఒక దాన్ని మాజీ ఉపమేయర్, స్థానిక వార్డు కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ప్రారంభించారు. మిగిలిన రెండు బోర్లు వేసేందుకు అధికారులు స్థల పరిశీలన చేశారు. తమకు తెలియకుండా బోర్లు ఏర్పాటు చేస్తుండటంపై స్థానిక తెదేపా నాయకులు అభ్యంతరం తెలిపి అడ్డుకున్నారు. దీనిపై కాలనీ వాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. వారికి జియ్యాని శ్రీధర్ మద్దతు తెలిపారు.

జాతీయ పాఠశాల భద్రత - ఆరోగ్య దినోత్సవం
❖ పాఠశాలలో మరుగుదొడ్ల పరిశుభ్రత మన అందరి భాధ్యత.
❖ ప్రతి తరగతి గదిలో గాలి, వెలుతురు ఉండటం ఆహ్లాదకరం.
SAKTHI E.M SCHOOL
Recog.by Govt. of A.P
ADMISSIONS ARE IN PROGRESS Limited Seats only
NURSERY TO X CLASS
అత్యుత్తమమైన విద్యే మా లక్ష్యం...
అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన
Principal:N.ROJA,BSc,BEd Correspondent: N.VENKATARAO,MSc,BEd
30-95-30, Appikonda Colony, Vadlapudi, VSP-46
Ph: 77939 46509, 89788 44455

హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు
Canara Bank కెనరా బ్యాంక్
చట్టివానిపాలెం బ్రాంచ్, ఆటోనగర్, విశాఖపట్నం-26
Ph: 8897743286, 9000505509
మా ఖాతాదారులకు ఎన్నో మెరుగైన సేవలు అందిస్తున్న చట్టివానిపాలెం కెనరా బ్యాంక్ వార్షికోత్సవం శుభసందర్భంగా చీఫ్ మేనేజర్ శ్రీ S. RAJASEKHAR గారికి మరియు సీనియర్ మేనేజర్ BANDARU ABHISHEK KUMAR గారికి మరియు బ్యాంక్ సిబ్బందికి ఇవియే మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
P. MOHAN DAS
Managing Director
United Freight Carriers Pvt. Ltd.
Srinagar, Gajuwaka, VSP-26
చవ్వా ప్రసాదరెడ్డి, చవ్వా పురుషోత్తమరెడ్డి
చట్టివానిపాలెం, విశాఖ-26.
LALITHA FEEDS
Kothavalasa, Vizianagaram
GORLE INFRA PROJECTS
Sheelanagar, Visakhapatnam-12
HIMAGIRI ENTERPRISES
Autonagar, Visakhapatnam-12

WANTED
Nausenabagh, Sindia ఏరియా గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు Hindi (Compulsory) English Knowledge కలిగినవారు సానికులు కావలెను. ఆకర్షణీయమైన జీతం
◆ RECEPTIONIST -1 (Male)
◆ RECEPTIONIST -2 (Female) Married Preferable
Timings: 9 AM to 6PM
SVS GANESH GAS AGENCY
Malkapuram, Visakhapatnam
Ph: 9951137464

CHANGE OF NAME
I, ANNAPURNA VASANTHA W/o CHINA DEMUDU KUNCHELA, residing at Q. NO 204/B, Sector-1, Ukkunagaram, Visakhapatnam- 32. Hereby declare that in my daughter SANJANA KUNCHELA's CBSE 10th certificate RegnNo M123/57034/0088 session 2022-23 my name was entered as KUNCHELA ANNAPURNA instead of ANNAPURNA VASANTHA. I request concerned authorities to kindly correct my name as ANNAPURNA VASANTHA vide affidavit no.82AA4/60544 dated 09/07/2025 sworn before notary at Visakhapatnam.

జీవితోత్సవం

ఎంతో ఘనమైన దేవుని సేవచేసి, దేవుని రాజ్య సత్య సువార్తను నిరాటంకముగా ప్రకటించి, అనేకమందిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, దేవుని ప్రేమను తన కుటుంబానికి, ప్రజలకు పంచి, ఆయన జీవితాన్ని దేవుని సేవకై సమర్పించి, మంచి పోరాటము పోరాడి, ఆయన పరుగు కడ ముట్టించి, తన విశ్వాసమును కాపాడుకొని,
"భళా, నమ్మకమైన మంచి దాసుడా!!"
అనే మాట వినుటకొరకు పరమ తండ్రి అయిన దేవుని చెంతకు వెళ్లిన పద్మరాజు గారికి మా ఘన నివాళి.
భార్య : అంబటి అన్నపూర్ణ, కొడుకు : అంబటి బాలస్వామి, కుమార్తెలు : రత్నకుమారి, సుశీల, పద్మ మరియు కుటుంబ సభ్యులు
"విశ్వాసపరుడు" అంబటి పద్మ రాజు గారు. (పెద్దన్న) HSL ENGINEER
DOB జననం 01-01-1930 DOD మరణం 06-07-2025
జ్ఞాపకార్థ కూడిక : 16-07-2025, బుధవారం ఉ॥ 10.00 గం॥లకు
అంబటి పద్మరాజు గారి నిలయం వద్ద, ఇండస్ట్రియల్ కోలనీ, 2వ వీధి, మల్కాపురం, విశాఖపట్నం-11.

శ్రద్ధాంజలి

అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మాకు అత్యంత ఆప్తులు, గాజువాక క్లబ్ మెంబర్
కీ॥శే॥ ఆచంట సదాశివరావు గారు
స్వర్గస్తులైనందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...
THE GAJUWAKA CLUB MEMBERS
కీ॥శే॥ ఆచంట సదాశివరావు గారు
జననం: 22-03-1954 మరణం: 06-07-2025

అధికారం కోసం జగన్ కుట్రలు

కిమిడి కళావెంకటరావు

రాజాం, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ అధికారం కోసం కుట్రలు పన్నుతున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆరోపించారు. రాజాంలోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి పేర్ని నాని సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడారన్నారు. జగన్ అండ్ కో అధికారం లేకపోవడంతో భరించలేక పోతున్నారని, పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుకు పన్నాగం పన్నుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగిందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన ఆయన ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

శాకంబరిగా తోగాలమ్మ

ఆషాఢమాసం సందర్భంగా భోగాపురం మండలంలోని గుడివాడ గ్రామంలో వెలసిన తోగాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సంగమ నదీ జలాలతో తల్లిని అభిషేకించి.. వివిధ కూరగాయలతో అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు దేవతామూర్తిని దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, భోగాపురం

అధ్యాపక ఉద్యోగాలకు 3,265 మంది పోటీ

విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ అధ్యాపకుల పోస్టుల భర్తీకి మంగళవారం నుంచి ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 23 వరకు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 3,265 మంది పోటీపడుతున్నారు. వీరికి నాలుగు పరీక్షా కేంద్రాలు కేటాయించగా.. తొలిరోజు గాజులరేగ అయాన్ డిజిటల్ జోన్‌లో మాత్రమే రెండు విడతలుగా పరీక్ష నిర్వహించారు. 189 మందికిగాను 119 రాసినట్లు కేంద్రం నిర్వాహకులు ప్రకటించారు. కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ సేదుమాధవన్ తనిఖీ చేశారు. ఏర్పాట్లను పరిశీలించారు. అవకతవకలకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దారు కూర్మనాథరావు ఉన్నారు.

అసాంఘిక శక్తుల కదలికపై డ్రోన్లతో నిఘా

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై డ్రోన్ల సాయంతో నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జామి మండలం అలమండ సంత పరిసర ప్రాంతాల్లో ఆరుబయట మద్యం తాగుతున్న తొమ్మిది మందిని డ్రోన్ల సాయంతో గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు.

దుక్కిదున్నిన పొలం.. దక్కక శోకం

● ప్రశ్నార్థకంగా 278 ఎకరాలు ● తరతరాలుగా పట్టాలులేక రైతుల వేదన

న్యూస్‌టుడే, దత్తిరాజేరు

దాదాపు 400 ఏళ్లుగా రైతులు దుక్కిదున్ని చెమటోడ్చి పంటలు సాగు చేస్తున్న పచ్చని భూమి అది. తరతరాలుగా కుటుంబ పోషణకు అండగా నిలిచి ఆదుకుంది. కానీ ఆ మాగాణి అన్నదాతల పేరు మీద లేకపోవడంతో వ్యవసాయపరంగా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు అందడం లేదు. విద్య, వైద్యానికి అమ్ముకునే పరిస్థితీ లేదు. అయిదుగురు ఇనాందారుల పేరుపై ఉండటం, వారి ఆచూకీ ఏళ్లుగా లేకపోవడంతో పట్టాలు ఇచ్చేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. ఈ విషయమై అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసినా ఫలితం లేకపోయిందని, ప్రభుత్వం, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

దత్తిరాజేరు మండలంలోని భూపాలరాజపురం గ్రామంలో 196 ఎకరాల భూమి ఇనాందారులు మరంగంటి బిట్టి వెంకటాచార్యులు, చిలకమర్రి కస్తూరి, వక్కలక్క జానకమ్మ, చిలకమర్రి విజయలక్ష్మి, చిలకమర్రి సీతారామాచార్యులు పేరున ఉంది. మరో 84 ఎకరాలు బంజరు పేరున ఉంది. మొత్తం 278 ఎకరాలు పూర్వం నుంచి గ్రామానికి చెందిన దాదాపు 130 మంది సాగు చేసుకుంటున్నారు. పట్టాలు లేక ప్రభుత్వ లబ్ధి పొందడం లేదు. అవసరానికి అమ్ముకోలేని పరిస్థితి. అయితే పై పేర్లున్న వ్యక్తులు, వారసులు ఎక్కడా ఉన్న దాఖలాలు లేవని, తమ ముత్తాతలకు కూడా తెలియదని రైతులు చెబుతున్నారు. లేని వారిని ఎలా తీసుకొస్తామని ఆవేదన చెందుతున్నారు. ఇనాందారులు ఉంటే మొత్తం భూమిలో 33 శాతం వారికి వెళ్తుందని, మిగిలిన 66 శాతం ఇన్నాళ్లూ సాగు చేసిన రైతులకు వస్తుందని అధికారులు చెబుతున్నారు.

భూపాలరాజపురం భూములు

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎత్తుగడ

భూపాలరాజపురంలో ఇనాంభూమి ఉందని తెలుసుకున్న కొంతమంది రియల్ ఎస్టేటు వ్యాపారులు రంగ ప్రవేశం చేశారు. ఎలాగైనా అమ్ముతామంటూ కార్లలో వచ్చి భూములు చూసి, రూ.లక్షలు అడ్వాన్సుల రూపంలో తీసుకుంటున్నారు. అంతేకాదు తామే ఇనాందారులమంటూ 2024 ఎన్నికల ముందు కొంతమంది రెవెన్యూ అధికారులను కలిశారు. మిగిలిన ఇనాందారుల చిరునామా ఏదని ప్రశ్నించగా.. తమకు తెలియదని, తమ పేరున ఉన్న 150 ఎకరాలకు సెటిల్‌మెంటు చేయాలని కోరారు. రైతులను కలవాలని చెప్పినా వినిపించుకోలేదు. ఇటీవల కొంతమంది వ్యాపారులు పొలం వీడియోలు తీసుకునివెళ్లారు. స్థలాలు అమ్మకానికి ఉన్నాయని వాట్సాప్‌లో చక్కర్లు కొట్టడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామ చుట్టుపక్కల ఎకరా సుమారు రూ.30 లక్షలకుపైమాటే.

దారి చూపడం లేదు



పూర్వీకుల కాలం నుంచి సాగు చేసుకుంటున్నాం. పట్టాలు లేక బ్యాంకు రుణాలు రావడం లేదు. పథకాలు అందడం లేదు. న్యాయం చేయాలి. ఎన్నికల ముందు నాయకులు సమస్య పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడమే కానీ ఆపై దారి చూపడంలేదు. **- ఎం.నీలకంఠం, రైతు, భూపాలరాజపురం**

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

భూపాలరాజపురం ఇనాంభూముల సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ రైతులు నన్ను కలిశారు. అయితే ఇనాందారులు లేకుండా పట్టాలివ్వడం కష్టం. ఈ విషయాన్ని మంత్రి, కలెక్టరు, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా. **- విజయభాస్కర్, తహసీల్దారు, దత్తిరాజేరు**

2,626 తల్లికి వందనం అందలేదని అర్జీలు

న్యూస్‌టుడే- విజయనగరం విద్యావిభాగం

వివిధ కారణాలతో తల్లికి వందనం పథకానికి అనర్హులైన వారంతా సరైన ధ్రువపత్రాలను జోడించి ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందజేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం నాటికి 2,626 వినతులు వచ్చాయి. లబ్ధిదారుల ధ్రువపత్రాల ఆధారంగా పరిశీలించి, వాటిని సరిచేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో కొంతమందికి అర్హత లభిస్తోంది. ఇప్పటివరకు 164 మంది అర్హత జాబితాలోకి వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు.

రోజారాణి

సచివాలయాల్లో ఫిర్యాదుల మేరకు తొలుత డిజిటల్ సహాయకుడి వద్ద పరిశీలన ప్రారంభమవుతుంది. లబ్ధిదారులు తమ అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలు ఉన్నాయా? లేవా? అన్న అంశాలను పరిశీలిస్తారు. అర్హులైతే సంక్షేమ సహాయకుడి లాగిన్‌కు పంపిస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు, తుదిగా సంయుక్త కలెక్టర్‌కు చేరుతుంది. ఇక్కడ పరిష్కారం దొరుకుతుంది. ఇవి కాకుండా తల్లులకు ఈ-కేవైసీ లేకపోవడం, తల్లి, పిల్లలు మృతి చెందడంతో పథకానికి దూరమైనవారు ఉన్నారు. వారి అర్హత పరిశీలించాలంటూ లబ్ధిదారులతో కూడిన జాబితా రాష్ట్రస్థాయి నుంచి జిల్లాకు చేరింది. ఇందులో 135 మంది తల్లులకు ఈ-కేవైసీ లేదని, 28 మంది తల్లులు, పది మంది పిల్లలు చనిపోయినట్లు పొందుపర్చారు.

విచారణ పూర్తి.. వినతులు ఆరు కేటగిరీల్లో ఉన్నాయి. తల్లి, తండ్రి ప్రభుత్వ ఉద్యోగంలో ఉండడం, అధిక ఆస్తులు, ఆదాయపన్ను చెల్లిస్తుండడం, ఆరు అంచెల నిబంధనలు దాటి భూమి, విద్యుత్తు, నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నట్లు తప్పుగా నమోదైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. వీటిపై సరైన ధ్రువపత్రాల ఆధారంగా అర్హత పొందేలా చూస్తున్నామని జిల్లా సచివాలయ అధికారిణి ఎస్.రోజా రాణి తెలిపారు. కొందరు దరఖాస్తు మాత్రమే చేశారని, ధ్రువపత్రాలు జతచేయడం లేదన్నారు. రాష్ట్రస్థాయి నుంచి వచ్చిన జాబితాపై వందశాతం విచారణ పూర్తిచేశామన్నారు. తల్లులు మృతిచెందినవారికి తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాకు నగదు జమచేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మృతిచెందిన పిల్లల్లో ఒకపేరే పది సార్లు జాబితాలో తప్పుగా వచ్చిందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

టిడ్కో ఇళ్ల సాకారం ఇంకెంత దూరం?

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నేడు జిల్లాలో ఛైర్మన్ పర్యటన

జిల్లాలోని టిడ్కో లబ్ధిదారులకు సొంతింటి సాకారం అందని ద్రాక్షగానే మిగిలింది. వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో అరకొరగా నిధులు మంజూరు చేసి ప్రాజెక్టు జాప్యానికి కారణమైందనే విమర్శలున్నాయి. 2022 నాటికి పూర్తిచేసి అందిస్తామన్న హామీ గాలి కొదిలేసింది. పునాదుల స్థాయి దాటని ఇళ్లను ఆపింది. కొన్నింటిని రద్దు చేసింది. కొన్నిచోట్ల రివర్స్ టెండర్లకు వెళ్లింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు వసతులు కల్పించకుండా హడావుడిగా కొన్నిచోట్ల లబ్ధిదారులకు గృహాలను అప్పగించారు. టిడ్కో గృహాల ఛైర్మన్ అజయ్‌కుమార్ బుధవారం జిల్లాలో పర్యటించి, ఇళ్ల పరిస్థితి పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాలు కల్పించి నివాసానికి యోగ్యంగా మార్చాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

సారిపల్లి గృహ సముదాయం

ఇళ్ల నిర్మాణ ప్రగతి వివరాలు

పేరు	మంజూరు	పూర్తి	రద్దు	మౌలిక వసతుల శాతం
సారిపల్లి	2,752	2,656	96	60
సోనియానగర్	1,280	1,120	160	75
నెల్లిమర్ల	720	-	144	20
రాజాం	1,104	-	768	-
బొబ్బిలి	2,848	1,680	768	74

ఇది ప్రస్తుత పరిస్థితి

ఉమ్మడి జిల్లాల్లో హౌసింగ్‌నకు సంబంధించి గుత్తేదారులకు రూ.21.50 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు గుర్తించారు. మౌలిక వసతులకు మరో రూ.9.20 కోట్ల వరకు చెల్లించాలి. మిగిలిన పనుల పూర్తికి రూ.98.27 కోట్లు అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

వడ్డీలు కడుతూ అద్దె ఇళ్లలో..

ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకపోవడం వల్ల బ్యాంకుల్లో తీసుకున్న రుణానికి వడ్డీలు కట్టాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇళ్ల నిర్మాణాలు శత శాతం పూర్తయిన వాటికే బ్యాంకులు ఈఎంఐలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి రాసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. విజయనగరంలోని సారిపల్లి, సోనియానగర్‌లలో గత ఏడాది మార్చి 24న తాళాలు ఇచ్చారు. వసతుల్లేవని లబ్ధిదారులు వెళ్లడం లేదు.

ముందుకు రావాలని కోరాం..:

గుత్తేదారులకు పనులు చేయడానికి ముందుకు రావాలని చెప్పాం. వచ్చే నెల నుంచి అన్నిచోట్లా పనులు పూర్తిస్థాయిలో జరిగే పరిస్థితి ఉంది. కొన్ని బిల్లులు అప్‌లోడ్ అయ్యాయి. **- డీవీ రమణమూర్తి, ఈఈ, టిడ్కో**

ఆటపాటాల బడి.. అంగన్‌వాడీ

న్యూస్‌టుడే, కొత్తవలస, బొండపల్లి

పిల్లల జీవితంలో తొలి అయిదేళ్లు కీలకం. ఈ దశలో వేసే పునాది వారి భవిష్యత్తుకు బంగారు బాట అవుతుంది. దీన్ని గుర్తించిన ప్రభుత్వం 'జాతీయ విద్యా విధానం-2020, బాల్యారంభ సంరక్షణ-విద్య'కు అత్యంత ప్రాధాన్యమిస్తోంది. మహిళా-శిశు సంక్షేమ శాఖ సహకారంతో 'నవచేతన' బాల్యారంభ ప్రేరణ జాతీయ చట్టాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఓ క్రమపద్ధతిలో బోధన, అభ్యసనకు దృష్టి సారించింది. 'నవ చేతన, ఆధార్ శిల' పుస్తకాలు రూపొందించి కేంద్రాలకు సరఫరా చేసింది.

నవచేతన, ఆధార్ శిల పుస్తకాలు

'నవ చేతన'లో..

'నవచేతన' పుస్తకంలో గర్భస్థ శిశువుకు గర్భధారణ దశ నుంచే శారీరక, మానసిక ప్రేరణ అవసరాన్ని తెలియజేస్తుంది. చిన్నారుల మెదడు, శరీర అభివృద్ధిని గుణాత్మకంగా పెంచేందుకు తల్లిదండ్రులు, సంరక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ పుస్తకం దోహదపడుతుంది. నేను నా కుటుంబం, శరీర భాగాలు, ఆహారం-రుచులు వంటి అంశాలను పాఠ్యాంశాలుగా ఇచ్చారు. కార్యకర్తలు మూడేళ్లలోపు వారికి వీటిని బోధించడంతో పాటు వారి తల్లిదండ్రులకు వివరించాలి. వారు ఇంటి వద్ద అనుసరించాలి. చిన్నారుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందించేలా కబుర్లు, కథలు ఎలా చెప్పాలనేది వీటిలో చిత్రాలతో సహా ఇచ్చారు.

'ఆధార్ శిల'లో..

కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో ఎక్కువగా మూడు నుంచి ఆరేళ్లలోపు వయసు వారుంటారు. వారికి పాఠాలు వినోదాత్మకంగా ఎలా బోధించాలనే అంశాలను 'ఆధార్ శిల' పుస్తకంలో రూపొందించారు. ఆడుతూ పాడుతూ అభ్యసన జరిగేలా, నీతి పద్యాలు వీటిలో పొందుపరిచారు. ఇందులోని ఇతివృత్తాలు అంగన్‌వాడీ కార్యకర్తలకు సహాయపడేలా రూపుదిద్దారు. నా గ్రామం, నా కుటుంబం, రుతువులు-పండగలు, పండ్లు-కూరగాయలు వంటి ఇతివృత్తాల ద్వారా పిల్లలు స్థానిక పరిసరాలు, సంస్కృతిని అర్థం చేసుకోవడానికి దోహదపడతాయి.

పుస్తకాలు సరఫరా చేశాం: అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకూ నవ చేతన, ఆధార్ శిల పుస్తకాలను సరఫరా చేశాం. ఇందులోని అంశాలను చిన్నారులు, తల్లిదండ్రులకు ఎలా తెలియజేయాలో ప్రాజెక్టుల స్థాయిలో కార్యకర్తలకు అవగాహన కల్పించాం. వీటి ద్వారా పిల్లల భవిష్యత్తు సమగ్రాభివృద్ధి చెందుతుంది. **- విమలారాణి, పీడీ, ఐసీడీఎస్, విజయనగరం**

జిల్లాలో ఇలా..: ● ఐసీడీఎస్ ప్రాజెక్టులు 11 ● ప్రధాన కేంద్రాలు 2,206 ● మినీ కేంద్రాలు 293

రేపు గిరిజన సంక్షేమ సంస్థ డైరెక్టర్ రాక

పార్వతీపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ సంచాలకురాలు సదాభార్గవి గురువారం జిల్లాకు రానున్నారు. పార్వతీపురం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. జీవో 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో గిరిజనుల అభిప్రాయాలు, ప్రత్యామ్నాయ అంశాలపై చర్చించే అవకాశం ఉందని ఐటీడీఏ పీవో అశుతోష్‌శ్రీవాస్తవ తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం గిరిజన సంఘాల నాయకులతో ముందస్తు సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జయరాజు, తమ్మయ్య, చంద్రశేఖర్, రంజిత్‌కుమార్, విప్లవ్‌కుమార్, సురేష్‌సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ల కమిషనర్!

● అనిశాకు చిక్కిన నెల్లిమర్ల అధికారి
● చేయి తడిపితేనే పనులు ముందుకు

ఏసీబీకి పట్టుబడిన కమిషనరు తారక్‌నాథ్

ఇంటి నిర్మాణ అనుమతులు కావాలా రూ.20 వేలు..
పన్ను విలువ తగ్గించాలా రూ.5 వేలు..
సిబ్బందికి సెలవు కావాలా రూ.3వేలు..

ఇవన్నీ ప్రభుత్వం వసూలు చేస్తున్న నిర్దేశిత రుసుములు అనుకుంటే పొరపాటే నండోయ్. నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ పెట్టిన పనికో రేటు పథకం!. ఇళ్లు, దుకాణాలు, ఇతర భవన నిర్మాణాలు.. ఇలా ఏమి చేపట్టాలంటే ముందుగా ఆయనను కలిసి చేయి తడపాల్సిందే. అప్పుడే మీ నిర్మాణంలో ఇటుక కదిలిస్తారు.. సిమెంటు కలిపిస్తారు. కాదంటే కట్టడం అడుగు కదలనీరు. మరో ఎనిమిది రోజుల్లో ఉద్యోగ విరమణ చేసే ఆయన అనిశా వలకు చిక్కారు.

- న్యూస్‌టుడే, నెల్లిమర్ల

ఇంటి నిర్మాణ ప్రణాళికకు అనుమతి ఇచ్చేందుకు ఓ వ్యక్తి నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటూ నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ తారక్‌నాథ్ అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు మంగళవారం చిక్కారు. పట్టణంలోని మహేష్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ప్లాన్‌కు రూ.20 వేలు లంచం ఇవ్వాలని కమిషనర్ డిమాండు చేశారు. ఇచ్చుకోలేనని చెప్పి మహేష్ నిర్మాణం ప్రారంభించారు. దీంతో కమిషనర్ ఆ ఇంటి వద్దకు వెళ్లి నిర్మాణ పనులు ఆపించారు. విసుగు చెందిన నిర్మాణదారుడు అనిశా అధికారులకు విషయం చెప్పారు. అధికారుల సూచనల మేరకు వారిచ్చిన రూ.15 వేలు మంగళవారం పంచాయతీ కార్యాలయానికి వెళ్లి కమిషనర్‌కు అందజేశారు. వెంటనే అనిశా అధికారులు కమిషనర్‌ను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

23న ఉద్యోగ విరమణ.. ఇంతలోనే..

ఈ నెల 23న తారక్‌నాథ్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 17నే ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం పురపాలికలో ఆర్వోగా విధులు నిర్వహించిన నెల్లిమర్ల నగర పంచాయతీకి కమిషనరుగా పదోన్నతిపై వచ్చారు. గత మూడు నెలల్లో కమిషనర్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. పనితీరు నిరసిస్తూ కౌన్సిల్ సమావేశంలో 16 మంది కౌన్సిలర్లు ఆయన్ను విధుల నుంచి తొలగించాలని తీర్మానం చేశారు. దీనిపై జిల్లాస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఆ విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

జీజీహెచ్‌లో అదనపు గదుల నిర్మాణానికి కసరత్తు

వైద్య విభాగం, న్యూస్‌టుడే: మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అదనపు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసేందుకు విజయవాడ నుంచి ఏపీఎంఎస్ఐడీసీ ముఖ్య కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాసరావు మంగళవారం జిల్లాకు విచ్చేశారు. తొలుత సర్వజన ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం వైద్య కళాశాల నిర్మాణ పనులను చూశారు. సూపరింటెండెంటు ఎస్.అప్పలనాయుడు, సర్కిల్ ఇంజినీర్ కె.విజయ్‌కుమార్, జిల్లా ఈఈ కె.భారతి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని పరిశీలిస్తున్న ముఖ్య కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాసరావు

అక్రమాలు తగ్గేలా.. ఆదాయం పెరిగేలా

న్యూస్‌టుడే- విజయనగరం పట్టణం

పురపాలికల్లో చేపట్టే అభివృద్ధి పనులకు.. అక్కడ పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతో కమిషనర్ల ఆధ్వర్యంలో బిల్లు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో ఆస్తిపన్ను ఆదాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో సీడీఎంఏ ఆదేశాల మేరకు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఆస్తిపన్ను మదింపుపై ముమ్మర పరిశీలన జరుగుతోంది.

ఆయా ప్రాంతాల రీజనల్ డైరెక్టర్ల ద్వారా జిల్లాల వారీగా పురపాలక సంఘాల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు ఈ బృందంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, రాజాం, నెల్లిమర్ల, పాలకొండలో ప్రస్తుతం సర్వే జరుగుతోంది. ఒక మున్సిపాలిటీలో వేరే మున్సిపాల్టీకి చెందిన సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. విజయనగరం, నెల్లిమర్లకు జీవీఎంసీ అధికారులను.. పార్వతీపురం, సాలూరుకు బొబ్బిలి నుంచి బృందాలను పంపించారు.

విజయనగరం మంచుకొండవారి వీధిలో సర్వే చేస్తున్న బృందం

జిల్లాలో పన్ను వివరాలు..

పేరు	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)
బొబ్బిలి	14,536	10.36
నెల్లిమర్ల	6,818	11.01
రాజాం	12,580	3.99
విజయనగరం	73,889	97.81

లోటుపాట్ల గుర్తింపు

కొన్ని అసెస్‌మెంట్లకు సంబంధించి ఆస్తి పన్ను తక్కువ మదింపు జరిగినవి గుర్తించి.. వాటికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. పలుచోట్ల అదనపు నిర్మాణాలు చేపట్టినా

పన్ను తగ్గుదల కారణాలపై సర్వే

కొత్త పన్ను అమలు కాకపోవడం, వాణిజ్య భవనాన్ని నివాస భవనంగా పరిగణనలోకి తీసుకోవడం వంటి లోపాలు గుర్తిస్తారు. ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం జరిగితే, ఆస్తుల విభజన వల్ల పన్ను తగ్గే అవకాశం ఉంటుంది. ఇటువంటి వాటిని విశ్లేషించి ఏ కారణంతో పన్ను తక్కువ మదింపు జరిగిందనే నివేదిక ఇవ్వాల్సి ఉంది.

విశ్లేషణ కోసమే సర్వే..

ఉమ్మడి జిల్లాలో అసెస్‌మెంట్లకు విధించిన ఆస్తిపన్ను తక్కువగా ఉన్న జాబితాలను డీఎంఏ కార్యాలయం ఆయా పుర, నగరపాలక, నగర పంచాయతీలకు పంపించారు. తగ్గుదలకు గల కారణాలను గుర్తించేందుకు అన్నిచోట్లా సర్వే జరుగుతోంది. ఈ విధానంతో మున్ముందు ఆస్తి పన్ను మదింపు విషయంలో తప్పిదాలకు తావులేకుండా ఉంటుంది. **- రవీంద్ర, ఆర్డీ, విశాఖ రీజియన్**

పీ-4 కుటుంబాల నిర్ధారణకు సర్వే

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పీ-4 కుటుంబాల నిర్ధారణకు మరోమారు సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం రిసోర్స్ పర్సన్, ఎస్‌పీపీఎఫ్ కన్సల్టెంట్ బి.బలరాం తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం పీ-4పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపికైన బంగారు కుటుంబాల వివరాలను పరిశీలించి, అవసరమైన కొత్త కుటుంబాలను చేర్చేందుకు ఈ నెలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంయుక్త కలెక్టర్ సేధుమాధవన్, సీపీవో బాలాజీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



(c) eenadu

పట్టు తప్పింది.. లక్ష్యం నేల వాలింది..!

మక్కువ మండలం ఎ.వెంకంపేటలోని రక్షిత మంచినీటి పథకం ఇది. గ్రామంలోని ఓ కాలనీకి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో పక్కనే కిందట దీన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ సుమారు వంద కుటుంబాలు ఉంటాయి. కింద రాళ్లు పెట్టి, దానిపై ట్యాంకు ఏర్పాటు చేశారు. నాణ్యత లోపం, సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో మూడేళ్లకే కింది భాగంలో పగుళ్లు ఏర్పడి పక్కకు ఒరిగిపోయింది. నేటికీ ట్యాంకును బాగు చేసేందుకు అధికారులెవ్వరూ చొరవ చూపకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణం సరిచేయాలని, తాగునీరు అందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మక్కువ

అశోక్‌కు అభినందనల వెల్లువ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు మంగళవారం బంగ్లాకు విచ్చేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. మంత్రి సంధ్యారాణి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, ఎమ్మెల్యేలు తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ, విజయచంద్ర, బేబీనాయన, కేంద్ర మాజీమంత్రి, నిమ్మక గోపాలకృష్ణ, లోకం నాగమాధవి, డీసీసీబీ ఛైర్మన్ గొంప కృష్ణ, మాజీ మంత్రులు పడాల అరుణ, నారాయణస్వామినాయుడు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, బాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పి.యశస్వి ఉన్నారు.

అశోక్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి సంధ్యారాణి. చిత్రంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తదితరులు

బరువు.. బాధ్యతగా సాగాలమ్మా..

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆసియా ఛాంపియన్‌షిప్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన కొండకరకాం గ్రామానికి చెందిన క్రీడాకారిణి రెడ్డి భవానీని జేసీ సేతుమాధవన్ మంగళవారం తన కార్యాలయంలో సత్కరించారు. క్రీడా ప్రతిభా పురస్కారం కింద ఆమెకు రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. వచ్చే ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వరరావు, శిక్షకుడు ఆనంద్ పాల్గొన్నారు.

క్రీడాకారిణిని అభినందిస్తున్న జేసీ సేతుమాధవన్

ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,050 ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు రూ.5,600 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఏపీఎస్ ఐడీసీ ఈఈ త్రిమూర్తులు ఎమ్మెల్యే బేబీ నాయనకు వివరించారు. మంగళవారం కోటలో ఆయనను కలిసి ఆయా పథకాల వివరాలు, ప్రతిపాదన ప్రతులను అందజేశారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వివరిస్తున్నట్లు చెప్పారు. పథకాలకు పూర్వవైభవం తీసుకురానున్నట్లు వెల్లడించారు. రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటిని అందజేస్తామన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలోని రాముడువలస, లోచర్ల ఎత్తిపోతల పథకాల నిధుల విషయమై ఎమ్మెల్యే ప్రస్తావించగా, త్వరలోనే మంజూరవుతాయని త్రిమూర్తులు చెప్పారు.

ప్రతిపాదనల ప్రతులను ఎమ్మెల్యేకు అందజేస్తున్న ఏపీఎస్ ఐడీసీ అధికారులు

40 లక్షల చేప పిల్లల పెంపకం

చేప పిల్లలు విడుదల చేస్తున్న ఏడీఏ, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మత్స్యకార సంఘాలకు అండగా నిలిచేందుకు 40 లక్షల చేప పిల్లలను పెంచుతున్నట్లు మత్స్యశాఖ ఏడీఏ సంతోష్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలంలోని దుమ్మంగి కేంద్రంలో 40 లక్షల చేప పిల్లలను సర్పంచ్ క్రాంతి కుమార్ చేతులమీదుగా మంగళవారం విడుదల చేశారు. ఏడీఏ మాట్లాడుతూ.. మత్స్యకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, 3 నెలల వయస్సున్న చేప పిల్లలను కేంద్రంలో పెంచి జలాశయాల్లో వదిలేందుకు ఇస్తామన్నారు. తెదేపా ఎస్సీసెల్ కన్వీనర్ భూషణరావు, సిబ్బంది చాందిని, సురేష్, ఇంద్ర ఉన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి జిందాల్ సమస్య

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోటలోని జిందాల్ భూ నిర్వాసితుల సమస్యలు, ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం వాటిల్లుతున్న అంశంపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంటు సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రను అమరావతిలో కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మంగళవారం తెలిపారు. న్యాయం చేస్తానని, దీనిపై నివేదికను జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఇవ్వాలని సూచించారన్నారు.

తాళాలు విరగ్గొట్టి.. బియ్యం ఎత్తుకెళ్లి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గతంలో కొన్ని నెలలకు సంబంధించి బియ్యం ఇవ్వకపోవడంతో గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరుగా రేషన్ దుకాణం తాళాలు విరగ్గొట్టి బియ్యం బస్తాలను ఎత్తుకెళ్లారు. మూడు రోజుల క్రితం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలంలోని గొయిపాకలో కిత్తలాంబ, రసాబడికి చెందిన ప్రజలకు రేషన్ సరకులు ఇస్తారు. గతంలో ఇక్కడ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో డీలర్‌ను 2024 ఆగస్టులో సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి గ్రామైఖ్య సంఘం ద్వారా వేరే మహిళ డిపో నిర్వహిస్తున్నారు. డీలర్ న్యాయస్థానానికి వెళ్లి స్టే తెచ్చుకొని 2025 మే నుంచి మళ్లీ సరకులు ఇస్తున్నారు. గతంలో 4 నెలలకు సంబంధించిన బియ్యం ఇవ్వాలని లబ్ధిదారులు ఒత్తిడి చేయడంతో ఈనెల 11న ఇస్తామని డీలర్ హామీ ఇచ్చారు. ఇవ్వకపోవడంతో 12న కిత్తలాంబకు చెందిన పలువురు డిపో తాళాలు విరగొట్టి 230 బస్తాల సరకును వాహనంలో తీసుకెళ్లారు. సమాచారం అధికారులకు తెలియడంతో మంగళవారం తహసీల్దారు శేఖర్, జీసీసీ మేనేజరు రాము, ఎస్సై శివప్రసాద్ గ్రామానికి వెళ్లి ప్రజల నుంచి వివరాలు సేకరించారు. బియ్యం పంపిణీ చేస్తామని డీలర్ తెలియజేశారు. చర్చల తర్వాత సంబంధిత బియ్యంను తిరిగి గ్రామస్థులు డిపోకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై చెప్పారు.

వివరాలు సేకరిస్తున్న అధికారులు

అవకాశాలకు పాస్‌పోర్టు

విజయనగరం తపాలా కార్యాలయంలోనే కేంద్రం

న్యూస్‌టుడే- విజయనగరం కోట

ఉమ్మడి జిల్లావాసులు పాస్‌పోర్టు సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. విజయనగరం కంటోన్మెంట్ తపాలా కార్యాలయంలోనే సేవలు అందుతున్నాయి. కొత్త పాస్‌పోర్టు, రెన్యువల్ చేసుకునేందుకు ఇక్కడ అవకాశం ఉంది. తత్కాల్ పాస్‌పోర్టు కావాలంటే మాత్రం విశాఖలోని ప్రధాన కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది.

పాస్‌పోర్టు కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న తపాలా సిబ్బంది

దరఖాస్తులిలా..

పాస్‌పోర్టు అవసరమైనవారు ముందుగా www.passport india.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. స్లాట్ బుక్ చేసుకునేటపుడు POPSK VZM (పోస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రం, విజయనగరం) అని ఎంపిక చేసుకొని దరఖాస్తు వివరాలు నమోదు చేయాలి. అనంతరం ఒక తేదీని కేటాయిస్తారు. ఆ రోజు కేంద్రానికి వెళ్లాలి.

తీసుకెళ్లాల్సిన ధ్రువపత్రాలు..

- పుట్టిన తేదీ నిర్ధారణకు పదో తరగతి మార్కుల జాబితా, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పథకం బాండు ఏదో ఒకటి తప్పనిసరిగా ఉండాలి.
- చిరునామా కోసం ఆధార్ కార్డు, ఏదైనా బ్యాంకు ఖాతా పుస్తకం, ఓటరు గుర్తింపు కార్డు వంటి వాటిలో ఒకటి ఉండాలి.
- పుట్టిన తేదీ, చిరునామాకు సంబంధించిన పత్రాల్లో పేర్లు, చిరునామా తేడా లేకుండా చూసుకోవాలి.

రుసుము ఇలా..

15 ఏళ్లలోపు వారైతే రూ.1,000, పెద్దవారైతే రూ.1,500 చొప్పున రుసుము చెల్లించాలి. సీనియర్ సిటిజన్స్ కొత్తగా దరఖాస్తు చేస్తే పదిశాతం రాయితీ ఉంటుంది. రూ.1,350 చెల్లిస్తే సరిపోతుంది. రెన్యువల్ అయితే పూర్తి రుసుము చెల్లించాలి.

మరికొన్ని సేవలు..

- పాస్‌పోర్టు ఉన్నప్పటికీ విదేశాల్లో ఉద్యోగం, చదువు కోసం వెళ్లే వారి కోసం పలు దేశాలు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ అడుగుతుంటాయి. దాన్ని కూడా ఈ కేంద్రంలో పొందవచ్చు. దీని కోసం రూ.500 రుసుము చెల్లించాలి.
- ఈ కేంద్రంలో రోజుకు 40 పాస్‌పోర్టులు, 5 పోలీస్ క్లియరెన్స్ ధ్రువపత్రాలు మంజూరుకు అవకాశం ఉంది. గతంలో పాస్‌పోర్టు ప్రధాన కార్యాలయం నుంచి ఒకరు ఇక్కడ తప్పనిసరిగా ఉండేవారు. ప్రస్తుతం వారానికి ఒకసారి వచ్చి పరిశీలించి వెళ్తున్నారు.

అంతరాయం లేకుండా అందిస్తున్నాం..

విజయనగరంలోని సేవా కేంద్రంలో ఎటువంటి అంతరాయం లేకుండా సేవలు అందిస్తున్నాం. పాస్‌పోర్టు సేవల కోసం నిత్యం ఇద్దరు సిబ్బంది తప్పనిసరిగా ఉంటారు. దరఖాస్తుదారు ధ్రువపత్రాల్లో లోపాలుంటే ఇబ్బంది ఉంటుంది. - కె.శ్రీనివాసు, తపాలాశాఖ సూపరింటెండెంట్, విజయనగరం

మహిళలను భాగస్వామ్యం చేయాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీలో మహిళలను భాగస్వామ్యం చేయాలని డీఆర్‌డీఏ పీడీ కె.సావిత్రి సూచించారు. గ్రామ పేదరిక తగ్గింపు ప్రణాళికపై సెర్ప్- డీఆర్‌డీఏ పరిధిలో పనిచేస్తున్న ఏపీఎం, సీసీలకు జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల ప్రణాళికలను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలన్నారు. పంచాయతీ రాజ్ సంస్థల సమన్వయంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. డీపీఎంలు ఎ.చిరంజీవి, ఎస్.రాజకుమార్, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సావిత్రి

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పూసపాటిరేగ, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: వెంపడాం ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీల్లో పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎం.సూర్యకుమారి మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారన్నారు. జాతీయస్థాయి పోటీలు 26 నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో జరగనున్నాయన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

17 వరకు అభ్యంతరాల స్వీకరణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్-2047పై ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలు, సూచనలు చేయడానికి ఈనెల 17 వరకు గడువు ఇచ్చారు. అధికారులు జిల్లా కేంద్రానికి వచ్చి ఈనెల 14, 15 తేదీల్లో కలెక్టరేట్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్‌లో vmrda.gov.in ద్వారా 17లోగా తెలపవచ్చని వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనరు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. రెండు రోజుల్లో 11 వరకు అభ్యంతరాలు వచ్చినట్లు వీఎంఆర్‌డీ ఏపీవో పి.అమ్మాజీరావు చెప్పారు. జేపీవో నిర్మల, ఎస్‌డీఎం సతీష్, ఏడీఎం రమేష్ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ టెండర్ల పరిశీలన.. విజయనగరం అర్బన్: మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలోని అంగన్‌వాడీలకు సరకుల సరఫరాకు టెండర్ల ప్రక్రియను కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ సేతుమాధవన్ పర్యవేక్షించారు. ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ అడ్డగింపు

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడ మండలంలోని మారిక గ్రామంలో ఏర్పాటు చేయదలచిన రైవాడ ఓపెన్ లూప్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేపట్టేందుకు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారుల బృందాన్ని గిరిజన నాయకుల ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం అడ్డుకున్నారు. గ్రామ పొలిమేరల్లో రోడ్డుకు అడ్డంగా కంచె వేసి నిరసన తెలిపారు. ప్రాజెక్టు కోసం 213.80 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఇందులో 62.2 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, మరో 151.60 ఎకరాల జిరాయితీని రైతుల నుంచి సేకరించాల్సి ఉంది. ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు సామాజిక నిపుణులు ఎ.మాధవరెడ్డి, పి.దేవరాజు, వేపాడ డీటీ పి.రామకృష్ణ, ఆర్ఐ రామలక్ష్మి సుమారు 8 కిలోమీటర్లు కాలినడకన కొండపైకి వెళ్లగా వారిని గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలోనే సామాజిక సర్వేను అడ్డుకున్నారని, ఇప్పుడు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చామని, వివరాలు చెప్పాలని అధికారులు వారిని కోరారు. దీనిపై గిరిజన సంఘం నాయకులు జలారి వీర్రాజు, గెమ్మెల బాబూరావు, సోమేష్, అప్పలనాయుడు స్పందిస్తూ.. ఏళ్లుగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నామని, మైదాన ప్రాంతంలో ఎలా బతకగలమని చెప్పడంతో అధికారులు అక్కడ్నుంచి వెనుదిరిగారు.

రోడ్డుకు అడ్డంగా కంచె వేసి, ఎస్ఐఏ బృంద సభ్యులను అడ్డుకుంటున్న గిరిజనులు

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మహిళా భద్రతకు రూపొందించిన శక్తి యాప్ ఉంటే ఆపద సమయాల్లో రక్షణ ఉంటుందని అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అన్నారు. మంగళవారం నగరంలోని ఆక్సిజన్ కళాశాలలో విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపద సమయంలో అందులోని బటన్ నొక్కితే పోలీసు బృందం క్షణాల్లో చేరుకుంటుందన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఏ వాహనం ఎక్కినా భయపడాల్సిన పనిలేదని, సేఫ్ ట్రావెల్ ఆప్షన్ క్లిక్ చేసి, ఎక్కడికి వెళ్లాలో రాస్తే సరిపోతుందన్నారు. ఆ ప్రాంతానికి చేరుకున్నారో లేదో అనే విషయాన్ని పోలీసులు గమనిస్తూ ఉంటారన్నారు. 18 ఏళ్ల లోపు అమ్మాయిలను వేధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. మహిళా స్టేషన్ సీఐ నర్సింగరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ పి.సౌమ్యలత

అమ్మాయి విషయంలోనే విద్యార్థుల ఘర్షణ!

గట్టిగా దెబ్బతగలడంతోనే కార్తికేయ మృతి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బాల్యం గాడితప్పుతోంది. తెలిసీతెలియని వయసులో చిరు తప్పిదాలు.. వాళ్ల జీవితాలతో పాటు కన్నవారికి కన్నీరు మిగుల్చుతున్నాయి. బొబ్బిలి పట్టణంలో ఇద్దరు బాలుర మధ్య సోమవారం జరిగిన ఘర్షణ అలాంటిదే. ఈ ఘటనలో ఓ విద్యార్థి మృతిచెందిన విషయం తెలిసిందే. ఓ అమ్మాయి విషయంలో కొన్నాళ్ల క్రితం తలెత్తిన మనస్పర్థలు తీవ్ర రూపం దాల్చడంతో కొట్టుకోగా తొమ్మిదో తరగతి విద్యార్థి మృత్యువాతపడ్డాడు. పదో తరగతి విద్యార్థి బాల నేరస్థుల పాఠశాలలో చేరి.. తల్లిదండ్రులకు వేదన మిగిల్చాడు.

పట్టణంలోని రావువారి వీధికి చెందిన సంతోష్, విజయ దంపతులకు కుమారుడు కార్తికేయ, కుమార్తె కీర్తన ఉన్నారు. సెలూన్ దుకాణం నడుపుతున్న సంతోష్ కష్టమైనా ఒక్కగానొక్క కుమారుడిని ఎన్నో ఆశలతో ప్రైవేటు పాఠశాలలో చేర్చారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కార్తికేయకు పదో తరగతి విద్యార్థితో కొన్నాళ్లుగా ఓ అమ్మాయి విషయమై మనస్పర్థలు ఉన్నాయి. ఈ కారణంతో పరస్పరం హేళనగా మాట్లాడుకుంటూ ఉండేవారు. చివరికి పంతాలకు పోయి సోమవారం ఉదయం ఓసారి గొడవపడ్డారు. సాయంత్రం బడి వదిలేసిన తర్వాత కోటలో తేల్చుకుందామని సవాలు చేసుకున్నారు. అనుకున్నట్లే మరోసారి ఘర్షణకు దిగారు. తోటి విద్యార్థులంతా చూస్తుండగానే పిడిగుద్దుల వరకు వెళ్లి, తగలరాని చోట దెబ్బలు పడటంతో కార్తికేయ బలయ్యాడు. ఈ ఘటనపై డీఎస్పీ భవ్యారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో కీలక ఆధారాలు లభ్యం కావడంతో దాడికి పాల్పడిన విద్యార్థిని అదుపులోకి తీసుకుని విశాఖలోని బాల నేరస్థుల పాఠశాలకు పంపారు.

డీఈవో ఎదుట విలపిస్తున్న కార్తికేయ కుటుంబ సభ్యులు

మిన్నంటిన రోదన..

కార్తికేయ మృతదేహానికి మంగళవారం బొబ్బిలి ప్రభుత్వాసుపత్రిలో పంచనామా నిర్వహించారు. బిడ్డ దూరం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. డీఎస్పీ, సీఐ సతీష్‌కుమార్ చేరుకుని వివరాలు సేకరించారు. ఎమ్మెల్యే బేబీనాయన, డీఈవో మాణిక్యాలనాయుడు, ఉప విద్యాశాఖాధికారి మోహనరావు, ఎంఈఈ చల్లా లక్ష్మణరావు మృతుడి తల్లిదండ్రులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి పాఠశాల యాజమాన్యం న్యాయం చేయాలని అంబేడ్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య అధ్యక్షతన తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించారు.

అత్యాచారం కేసులో ఏడాది జైలు శిక్ష

పార్వతీపురం పట్టణం, పాచిపెంట: మోసం, అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. సంబంధిత వివరాలను ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం తెలిపారు. పాచిపెంట మండలం సరాయివలసకు చెందిన ఎం.రామరాజు ఓ యువతిని ప్రేమ, పెళ్లి పేరిట నమ్మించి మోసం చేశాడు. 2021లో ఆమెకు బిడ్డ పుట్టిన తర్వాత పెళ్లికి నిరాకరించాడు. బాధితురాలు కేసు పెట్టారు. నేరారోపణ రుజువు కావడంతో ఏడాది జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎన్.పద్మావతి తీర్పు ఇచ్చారు. సాలూరు గ్రామీణ సీఐ రామకృష్ణ, ఎస్సై వెంకటసురేష్, కోర్టు పీసీ బి.రామకృష్ణ, హెచ్‌సీ రాజును ఎస్పీ అభినందించారు.

నాలుగు ఇసుక లారీల పట్టివేత

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండలంలో అధిక ఇసుక లోడుతో వెళ్తున్న నాలుగు లారీలను పట్టుకొని మోటారు వెహికల్ అధికారులు మంగళవారం రూ.2 లక్షల అపరాధ రుసుము విధించారు. అందిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం నుంచి విశాఖ వైపునకు పరిమితికి మించి అధిక ఇసుక లోడుతో వెళ్తున్న నాలుగు లారీలను స్థానిక పెట్రోలింగ్ పోలీసులు పట్టుకున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో జిల్లా మోటారు వెహికల్ అధికారులకు అప్పగించారు. దీనిపై ఆర్‌టీవో అధికారులను సంప్రదించగా వివరాలు వెల్లడించేందుకు గోప్యత పాటించారు. ఒక్కో వాహనానికి రూ.52 వేలు అపరాధ రుసుము విధించినట్లు విశ్వసనీయ సమాచారం.

కాలువ విషయంలో ఇరువర్గాల వివాదం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: పొలంలో కాలువ విషయమై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఆరుగురికి గాయాలైన ఘటన మండలంలోని నారాయణపట్నంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నారాయణపట్నానికి చెందిన జనసేన మండలాధ్యక్షుడు అచ్చింనాయుడు.. సామంతుల రమణలకు చెందిన వ్యవసాయ భూములు పక్కపక్కనే ఉన్నాయి. గతంలో పొలంలో ఉన్న సాగునీటి కాలువ హద్దులను అచ్చింనాయుడు మార్చడంతో ఆ కుటుంబ సభ్యులను మంగళవారం రమణ నిలదీశాడు. మమ్మల్ని ప్రశ్నించడానికి నువ్వు ఎవరంటూ రమణపై వారు దాడి చేయగా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెప్పారు. వారంతా రాత్రి అచ్చింనాయుడు కుటుంబంపై కర్రలతో దాడిచేశారు. ఇరు కుటుంబాలకు చెందిన ఆరుగురికి గాయాలయ్యాయి. వీరిని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.

తలకు గాయంతో అచ్చింనాయుడు

పిచ్చికుక్క దాడిలో 14 మందికి గాయాలు

రేగిడి, న్యూస్‌టుడే: అంబకండిలో మంగళవారం రాత్రి పిచ్చికుక్క దాడిచేయడంతో సుమారు 14 మంది గాయాలపాలయ్యారు. వర్షం కారణంగా గ్రామంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో చీకట్లో కుక్క విరుచుకుపడి గాయపర్చింది. వారికి చికిత్స అందజేస్తున్నట్లు బూరాడ పీహెచ్‌సీ వైద్యాధికారి చలమయ్య తెలిపారు.

EENADU Classifieds

PROFESSIONAL SERVICES | TO LET | JOBS

ASTROLOGY

శ్రీగాయత్రీ జోతిష్యం, గతం 25 సంలు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

COMMERCIAL

Siddartha Nagar Wheels Mart 1st Floor 1800 Sft IInd floor 800 Sft near GST Commercial Office (Opp) VZM Town. ✆ 9701129889.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Male House Keeping Boy for House Food and Accomodation Available. Contact: 8897663366.

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ 5, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 5, టెలీకాలర్లు 5, ఆఫీస్ బాయ్ 1, కారు డ్రైవరు 1, అకౌంటెంట్ 1, వంట మనిషి కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు, మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

ఇంటర్, డిగ్రీ ఆపై చదువుకున్న యువతీ యువకులకు, గృహిణులకు గొప్ప అవకాశం. మీ ఇంటి వద్ద చేస్తూ నెలనెలా వేలల్లో సంపాదన. ఈ అవకాశం కొందరికే మాత్రమే. ✆ 89787 74595.

FACULTY/ TEACHERS

Wanted PRO's/marketing staff for a reputed residential school in Vizag. No's: 9441225296, 7569534430.

వైకాపా ప్రచారాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు?

విద్యావిభాగం, రింగురోడ్డు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు వైకాపా అనుచరుడిగా మారి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారనే విషయం నగరంలోని సామాజిక మాధ్యమాల గ్రూపుల్లో చర్చనీయాంశమైంది. డెంకాడ మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న ఉపాధ్యాయుడు జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. ఆయన సతీమణి కార్పొరేటర్ కావడంతో వైకాపాకు అనుచరుడిగా మారారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి డివిజన్ తరఫున హాజరయ్యారని వాట్సాప్ గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. పార్టీ నియమించిన ఒక విభాగానికి నేతృత్వం వహించే బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

పీఎం సూర్యఘర్ విస్తృతంగా అమలు చేయాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకం విస్తృతస్థాయిలో అమలు చేయడానికి ఈపీడీసీఎల్ అధికారులు, బ్యాంక్‌లు, సోలార్ వెండర్లు సమన్వయంతో పనిచేయాలని ఏపీఈపీడీసీఎల్ సోలార్ ఎనర్జీ చీఫ్ జనరల్ మేనేజరు బి.సులేఖరాణి కోరారు. మంగళవారం విజయనగరం సర్కిల్ కార్యాలయం విద్యుత్తు భవన్‌లో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. ఎస్‌ఈ ఎం.లక్ష్మణరావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రమణమూర్తి, ఆర్ఎం ఎం.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోలార్ ఎనర్జీ చీఫ్ మేనేజర్

లఖ్‌నవూ శిక్షణలో డీసీసీబీ ఛైర్మన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆప్కాబ్ ఆధ్వర్యంలో లఖ్‌నవూలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. రాష్ట్రంలో 13 డీసీసీబీల ఛైర్మన్లకు లఖ్‌నవూ లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాగార్జున పలు సంస్థలను సందర్శించారు. వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

మీ గ్రామంలో పారిశుద్ధ్యం ఎలా ఉంది?

● ఐవీఆర్ఎస్ కాల్స్‌లో సమాచార సేకరణ ● పల్లెల పరిశుభ్రతకు ప్రభుత్వం పెద్దపీట

న్యూస్‌టుడే- చీపురుపల్లి గ్రామీణం

'మీ గ్రామంలో పారిశుద్ధ్యం ఎలా ఉంది? తాగునీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా? ప్రతి రోజూ క్లోరినేషన్ చేస్తున్నారా.. తడి, పొడి చెత్త సేకరణ జరుగుతుందా.. మేం అడిగిన ప్రశ్నలకు చెప్పే నంబర్లను నొక్కండి.' ఇది కొద్ది రోజులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి పలు గ్రామ పంచాయతీల ప్రజలకు వెళ్తున్న ఫోన్ కాల్స్ సంభాషణ. వారిచ్చిన సమాచారం క్రోడీకరించి ఎక్కడైతే పారిశుద్ధ్యం నిర్వాహణ అధ్వానంగా ఉందో గుర్తించి.. జిల్లా అధికారులకు సమాచారమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో స్థితిగతులను తెలుసుకునేలా రోజూ ఉదయం 8 గంటల్లోగా ఆయా గ్రామాలకు పంపిస్తున్నారు. పల్లెల పరిశుభ్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది.

చీపురుపల్లి: విశ్వనాథపురంలో ట్యాంకు శుభ్రం చేసిన వివరాలు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

జడ్పీ సీఈవోతో పాటు డీపీవో, డీడీవో, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, గ్రామీణ నీటి సరఫరా, గ్రామ సచివాలయ విభాగాల సిబ్బందిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు. రోజూ క్షేత్ర స్థాయికి వెళ్లి ఆయా గ్రామాల్లోని పారిశుద్ధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, మంచి నీటి వనరుల తీరు, తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్ పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తున్నారు.

సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం..

పది రోజులుగా కార్యక్రమం జరుగుతోంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సూచించిన మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. గ్రామస్థాయిలో స్థానికులు, అధికారులకు అవగాహన కల్పించే ప్రణాళిక వేస్తున్నాం. రోజూ గ్రామ పంచాయతీల్లో చేపట్టే పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాం. - బీవీ సత్యనారాయణ, జడ్పీ సీఈవో, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో తాగునీటి పథకాల వివరాలు..

	విజయనగరం	పార్వతీపురం మన్యం
మండలాలు	27	15
సీపీడబ్ల్యూ పథకాలు	34	11
పీడబ్ల్యూఎస్ ॥	951	810
ఎంపీడబ్ల్యూఎస్ ॥	187	492
ఓపెన్ బావులు	410	1691
చేతిబోర్లు	15,807	7,519

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

గ్రంథాలయ సమస్యల పరిష్కారానికి కృషి

పాఠకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి శాఖా గ్రంథాలయంలో మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. మంగళవారం గ్రంథాలయంలో పాఠకులతో మాట్లాడారు. కూటమి వచ్చాక ఇక్కడ వసతి సమస్య తీరింది. ఇంకా మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి వెళ్లడంతో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రేకుల షెడ్డు వల్ల వేడి ఎక్కువగా ఉందని చెప్పగా సొంత నిధులతో సీలింగు చేయిస్తానని చెప్పారు. పుర అధ్యక్షుడు ఆర్.శరత్‌బాబు, గ్రంథాలయాధికారిణి స్వర్ణలత ఉన్నారు.

ఇబ్బందులుంటే చెప్పండి

బొబ్బిలి, న్యూస్‌టుడే: పోలింగు కేంద్రాల్లో ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో రామ్మోహనరావు కోరారు. మంగళవారం పలు రాజకీయ పక్షాల నేతలతో సమీక్షించారు. శిథిలావస్థకు చేరుకున్నా, సరైన సౌకర్యాలు లేకపోయినా చెబితే సరిచేస్తామని పేర్కొన్నారు. వికలాంగులు, వృద్ధ ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తహసీల్దారు శ్రీను, ఉప తహసీల్దారు గౌరీ శంకరరావు పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో షెడ్డు నిర్మాణం

స్పందనకు వందనం

గంట్యాడ, న్యూస్‌టుడే: దాదాపు మూడు దశాబ్దాలుగా గంట్యాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశాలు నిర్వహించేందుకు భవనం లేదు. ఎండలో నేలపై కూర్చునేవారు. మరుగుదొడ్లు లేక మహిళలంతా తుప్పల్లోకి వెళ్లాల్సిన దుస్థితి. ఈ ఇబ్బందులపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు వెలువడ్డాయి. స్పందించిన ఎంపీపీ పీరుబిండి హైమావతి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలు కేటాయించారు. షెడ్డు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎంపీడీవో ఆర్వీ రమణమూర్తి తెలిపారు.

కాలువలు శుభ్రం

గంట్యాడ గ్రామీణం: నీలావతి సచివాలయ వీధిలో రహదారిపై నిలిచిన మురుగును తొలగించారు. కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని వాడుక నీరంతా బయటకు పోయేందుకు మార్గంలేక రహదారులపై చేరడంపై ఈనెల 2న 'ఈనాడు' 'మేమున్నాం.. మీకుతోడుగా'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు.

తొలగిన ప్రమాదం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: బోనంగి ఉన్నత పాఠశాల భవనాలపై వాలిన భారీ వృక్షాన్ని ఎట్టకేలకు తొలగించారు. ఇటీవల ఈదురుగాలులతో కురిసిన వర్షానికి చెట్టు వాలి ప్రమాదకరంగా ఉండటంపై సోమవారం 'ఈనాడు'లో 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికతో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు.

పరిశుభ్రత పనులు

రామభద్రపురం: రామభద్రపురం సర్పంచి ఈశ్వరరావు, ఉప సర్పంచి రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. మారుతీ కాలనీలో మురుగు సమస్యపై ఈనెల 9న 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు స్పందించి చెత్తాచెదారాన్ని డంపింగ్‌యార్డుకు తరలించారు.

అశోక్‌ను సత్కరించిన ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజును ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మంగళవారం సత్కరించారు. విజయనగరంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. అశోక్ రాజకీయాలకు వన్నె తెచ్చారని, అలాంటి ఆయనకు పదవి రావడం సంతోషంగా ఉందన్నారు.

అర్హులందరికీ పథకాల లబ్ధి

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. పొగిరి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికీ వెళ్లి పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. వెంకట మన్మథరావు, నారాయణరావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు. ❖ పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన వంగా గోవిందరావును కోండ్రు ఒమ్మి గ్రామంలో కలిసి సత్కరించి, అభినందించారు.

ఎమ్మెల్యే పరామర్శ.. రాజాం: బుక్కావీధికి చెందిన సీనియర్ నాయకుడు గైరునాయుడుకు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. ఆయన్ను ఎమ్మెల్యే కోండ్రు పరామర్శించారు. బుచ్చెంపేటలో స్థల వివాదంలో గాయపడిన కార్యకర్తలను జీఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రిలో పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న తెదేపా కార్యకర్త ఉమాను కొండంపేటలో పరామర్శించారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం

మహిళలను పలకరిస్తున్న మంత్రి సంధ్యారాణి

మెంటాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని శిశు, గిరిజనశాఖ మంత్రి జి.సంధ్యారాణి తెలిపారు. మెంటాడ మండలంలోని జయితి గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల్ని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈనెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, నాయకులు అన్నవరం, ముసలినాయుడు, ప్రవీణ్, రామచంద్రుడు తదితరులు ఉన్నారు.

25 ఏళ్ల కల.. సాగునీరు కల్ల

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సుమారు రెండున్నర దశాబ్దాల కిందట చేపట్టిన వెంగళరాయసాగర్ అదనపు ఆయకట్టు పనులు నేటికీ పూర్తి కాలేదు. అప్పట్లో తెదేపా హయాంలో ప్రారంభించిన పనులను తర్వాత పట్టించుకోలేదు. రూ.5 కోట్లతో పూర్తి చేయాలని తొలుత నిధులు మంజూరు చేశారు. తీవ్ర జాప్యంతో ఇప్పుడు ఆ అంచనా విలువ రూ.24 కోట్లకు చేరింది. గత వైకాపా ప్రభుత్వం ప్రతిపాదనలకు ఆమోదం తెలపకుండా అయిదేళ్ల కాలయాపన చేసింది. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి భూ సేకరణపై ఆరా తీస్తోంది. ఇటీవల గ్రామంలో రైతులతో సమావేశమై, భూమికి చెల్లించాల్సిన ధర గురించి చర్చించారు.

అయిదేళ్లూ కాలయాపనే..

అసంపూర్తిగా వెంగళరాయ అదనపు ఆయకట్టు పనులు

బొబ్బిలి, సీతానగరం మండలాల్లోని కోమటిపల్లి, కలవరాయి, వాకాడవలస, జానుమల్లువలస, చింతాడ, గొల్లిపల్లి, కృష్ణాపురం, కోట సీతారాంపురం తదితర గ్రామాలకు చెందిన సుమారు అయిదు వేల ఎకరాలు వర్షాధారంపై ఆధారపడి సాగవుతున్నాయి. ఈ పొలాలకు నీరు అందించాలని వెంగళరాయసాగర్ అదనపు ఆయకట్టు పనులు తలపెట్టారు. 2006లో మరోసారి దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి గొల్లపల్లి వద్ద శిలాఫలకం వేసి పనులు నామమాత్రంగా ప్రారంభించారు. కాలువల నిర్మాణానికి సుమారు 52 ఎకరాలు అవసరమని గుర్తించి భూసేకరణ ప్రారంభించారు. 2017 వరకు కేవలం 31.51 ఎకరాలు అధికారులు సేకరించారు. కలవరాయి నుంచి వాకాడవలస వరకు కాలువలు తవ్వి, వదిలేశారు. ఆపై రైతులకు పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. పెరిగిన వ్యయం ప్రకారం వైకాపా పాలనలో 18 ఎకరాలు భూసేకరణ, కాలువల నిర్మాణానికి రూ.21 కోట్లతో ప్రతిపాదనలు మరోసారి పంపించారు. అనుమతి రాకపోవడంతో కార్యరూపం దాల్చలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప ఒరిగింది లేదని, ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

వాకాడవలస వద్ద ఆగిపోయిన కాలువ పనులు

ఏటా వరి ఎండుతోంది

చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉండిపోయిన వెంగళరాయసాగర్ కాలువ అదనపు ఆయకట్టు పనులు పూర్తి చేస్తే పదుల సంఖ్యలో గ్రామాలకు సాగునీరు అందుతుంది. ఈ గ్రామాల్లో వర్షం పడితేనే పొలం తడిసేది. వేరే ఆధారం లేకపోవడంతో ఏటా వరి పంట ఎండిపోతోంది. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి పనులు పూర్తి చేయాలి.

– గుల్ల హరికృష్ణ, రైతు, కలవరాయి

ప్రతిపాదనలు పంపాం

గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు చేస్తే పనులు చేయడానికి అవకాశముంది. ఎమ్మెల్యే బేబీనాయనకు కూడా ఈ సమస్య వివరించాం.

– సుధీర్, ఏఈ, వెంగళరాయసాగర్ ప్రాజెక్టు

అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యం



కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే కళా

గుర్ల, న్యూస్‌టుడే: అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మంగళవారం రాత్రి గుర్ల మండలంలోని రాగోలు గ్రామంలో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వర్షంలోనే ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను ప్రారంభించారు. నాయకులు కె.త్రిమూర్తులురాజు, కిరణ్‌కుమార్, వెన్నె సన్యాసినాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ తప్పనిసరి

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని జడ్పీ సీఈవో బీవీ సత్యనారాయణ తెలిపారు. అలజంగి, విశ్వనాథపురం, ఆర్తివలస, ఎలకలపేట గ్రామాల్లో డీడీవో హేమసుందర్, ఎంపీడీవో సురేష్‌తో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో తాగునీటి వనరులు, కాలువలు, చెత్త సంపద తయారీ కేంద్రం నిర్వహణ, నీటి ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ తదితర అంశాలపై స్థానికులతో మాట్లాడి ఆరా తీశారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశం మేరకు గత పది రోజులుగా జిల్లాలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య తీరును పరిశీలిస్తున్నామన్నారు.

దివ్యాంగులు అభివృద్ధి సాధించాలి

మాట్లాడుతున్న అన్నపూర్ణ

రామభద్రపురం, న్యూస్‌టుడే: దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని రామభద్రపురం సీడీసీ ప్రాజెక్టు డైరెక్టర్ శతపతి అన్నపూర్ణ అన్నారు. రామభద్రపురం ఉన్నత పాఠశాలలో దత్తిరాజేరు, రామభద్రపురం, బాడంగి, బొబ్బిలి, సాలూరు మండలాలకు చెందిన దివ్యాంగుల సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. సీడీసీ, రెహాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పలు రాయితీలు అందించనున్నామని చెప్పారు. సొంతంగా వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు వి.గోపాల్‌నాయుడు, సీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వీటివల్ల జీవితాలు నాశనం అవుతాయని చీపురుపల్లి ఎస్సై ఎల్.దామోదరరావు సూచించారు. చీపురుపల్లిలో జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, అలజంగి, మెట్టపల్లి గ్రామాల్లో విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల్ని వివరించారు. ప్రధానాచార్యుడు జి.సూర్యప్రభు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అలజంగి, మెట్టపల్లి గ్రామాల పరిధిలో యువతకు అవగాహన కల్పించారు.

పురుగు మందు అమ్మకాలు నిలిపివేత

అరసాడలో నిల్వలు పరిశీలిస్తున్న అధికారులు

రాజాం, వంగర, సంతకవిటి, న్యూస్‌టుడే: వంగర మండలం అరసాడలోని పలు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని రూ.4,12,119 విలువైన పురుగు మందుల అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. విజిలెన్స్ సీఐ అప్పలనాయుడు, ఏడీ ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు. ❖ రాజాం పట్టణంలోని ఓ ఎరువుల దుకాణంలోనూ తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. ఈ-పాస్ యంత్రం, ఎరువుల నిల్వలతో సరిపోల్చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిస్‌ప్లే బోర్డులో నిల్వలు, ధరల వివరాలు పేర్కొనాలన్నారు. ❖ సంతకవిటి మండల పరిధిలోని ఓ ఎరువుల దుకాణాన్ని కూడా అప్పలనాయుడు, ఎం.రామారావు తదితరులు తనిఖీ చేశారు.

1,100 కిలోల చేపలు మృతి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తి గ్రామానికి చెందిన పాచిబందలో గుర్తు తెలియని వ్యక్తులు విష ప్రయోగం చేయడం వల్ల తన 1,100 కిలోల చేపలు మృతిచెందినట్లు వ్యాపారస్థుడు పి.ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వెళ్లి చూడగా నీటిలో చేపలు తేలియాడుతున్నాయని వాపోయారు. సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. 15 ఏళ్లుగా చేపల వ్యాపారం చేస్తున్నానని, ఎప్పుడూ ఇలా జరగలేదని వాపోయారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ

శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం – గర్భాం గ్రామం

మెరకముడిదాం మండలం, విజయనగరం జిల్లా

ఆర్.సి. నెం. 1/2025 తే 14.07.2025 ది

టెండర్ కం బహిరంగ వేలము ప్రకటన

విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, గర్భాం గ్రామము నందు వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానమునకు సంబంధించి వివిధ సర్వే నెంబర్లు గల విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూములను అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలపరిమితికి టెండర్ కం బహిరంగ వేలం పాటలో సంవత్సరము ఒక్కింటికి శిస్తు ప్రాతిపదికపై లైసెన్సు ఇచ్చుటకు గాను తే 30.07.2025ది ఉదయం గం. 10.00ల నుండి సదరు దేవాలయము వద్ద దేవాదాయ శాఖ అధికారుల సమక్షమున టెండర్ కం బహిరంగ వేలము జరుపుటకు నిర్ణయించడమైనది. కావున సదరు పాటలో పాల్గొనదలచిన వారు పాట కాలమునకు ముందుగా ఈ క్రింది తెలిపిన విధముగా డిపాజిట్లు చెల్లించవలెను.

వ. నెం	సర్వే నెం	విస్తీర్ణం (ఎ.సెం)	ప్రథమ ధరావత్తు	కాల పరిమితి
1	667/10	ఎ 0.46 సెం	రూ. 1000/-	భూమి అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సరముల కాల పరిమితి వరకు
2	512/16	ఎ 0.15 సెం	రూ. 1000/-	భూమి అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సరముల కాల పరిమితి వరకు
3	512/17	ఎ 0.20 సెం	రూ. 1000/-	భూమి అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సరముల కాల పరిమితి వరకు
4	2	ఎ. 1.87 సెం	రూ. 1000/-	భూమి అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సరముల కాల పరిమితి వరకు

షరతులు

1. ఈ టెండర్ కం బహిరంగ వేలం పాటను దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశములకు అనుమతులకు లోబడి నిర్వహించబడును.
2. ఈ టెండర్ కం బహిరంగ వేలము నందు కేవలం హిందువులు మాత్రమే పాల్గొనవలెను.
3. ఈ టెండర్ కం బహిరంగ వేలము పాటను దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో డిపార్టుమెంట్ వారి ఉత్తర్వులకు లోబడి ఉండును.
4. సదరు దేవస్థానమునకు ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గానీ, బకాయిలు ఉన్నవారు లేదా యెట్టి లావాదేవీలు ఉన్నవారు గాని సదరు టెండర్ కం బహిరంగ వేలము పాటలో పాల్గొనరాదు. పాట దారులలో/ టెండర్ దారులలో ఏ ఒక్కరైనా పాటలో పాల్గొనకుండా చేయు అధికారము కార్యనిర్వహణాధికారి/ పర్యవేక్షణాధికారి వారికి కలదు.
5. సదరు టెండర్ కం బహిరంగ వేలము పాటలో పాల్గొన్న ప్రతి వారు ముందుగా షెడ్యూల్‌లో నిర్దేశించిన ప్రథమ ధరావత్తుగా చెల్లించవలెను. టెండర్ కం బహిరంగ వేలము పాట అనంతరము హెచ్చు పాటదారుడు/ టెండర్ దారుడు ధరావత్తు మినహా మిగిలిన వారు ధరావత్తులు వాపసు ఇవ్వబడును.
6. మిగిలిన వివరములు దేవాలయము పని వేళలలో, కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, గ్రూపు దేవాలయములు, చీపురుపల్లి నందు అడిగి తెలుసుకొనగలరు.

బి. శ్రీనివాస్

కార్యనిర్వహణాధికారి, ఫోన్ నెం: 9701270410

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జ్ఞాపికలు చూపిస్తున్న విద్యార్థులు

రాజాం, న్యూస్‌టుడే: జీఎంఆర్ వరలక్ష్మి డీఏవీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 12, 13వ తేదీల్లో శ్రీకాకుళంలో జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. అండర్-11 సింగిల్స్ విభాగంలో బి.పుష్కర్ (ప్రథమ), వి.కౌశిక్‌నాయుడు (ద్వితీయ), డబుల్స్ విభాగంలో బి.పుష్కర్, వి.కౌశిక్‌నాయుడు విజేతలుగా నిలిచారు. బాలికల అండర్-13 డబుల్స్ విభాగంలో పి.నిషిక, పి.వాస్తుప్రియ (ద్వితీయ), అండర్-13 విభాగంలో పి.గోవర్ధన్, అన్మయాన్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల పీఈటీ అప్పలనాయుడు తెలిపారు. నెల్లూరు, ఒంగోలులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. డైరెక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపల్ విజయకుమార్ తదితరులు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మెంటాడ, న్యూస్‌టుడే: పోరాంలో కిమ్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మంది పేదలకు సేవలు అందజేశారు. వైద్యులు అభినయ్ నాయుడు, పావని, పల్లవి పాల్గొన్నారు. ❖ గజపతినగరం: స్థానిక మిమ్స్ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 125 మంది రోగులకు సేవలు అందించారు. గుండె, శ్వాసకోశ, ఇతర విభాగాలకు చెందిన వైద్యులు శిబిరంలో పాల్గొన్నారని ఆసుపత్రి పర్యవేక్షకురాలు ఎలిజబెత్ తెలిపారు.

నైతిక విలువలు నేర్పించండి

ప్రత్యేక తరగతిని పరిశీలిస్తున్న మాణిక్యంనాయుడు

బొబ్బిలి గ్రామీణం, రామభద్రపురం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం పారాది ఉన్నత పాఠశాలను డీఈవో మాణిక్యంనాయుడు మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్య పుస్తకాలను చదివించారు. వెనుకబడిన వారి కోసం అదనపు సమయం కేటాయించి బోధించాలని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటనాయుడికి సూచించారు. పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించాలని చెప్పారు. ❖ ఆపై రామభద్రపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు వి.గోపాల్‌నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వమే మేలు

రాజాం, న్యూస్‌టుడే: కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వమే మేలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంస్థ అధ్యక్షురాలు కె.శారదాంబ అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం స్థానిక కోర్టు నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని, ప్రయోజనాలను వివరిస్తూ ప్రతినిధులు నినాదాలు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష, సీనియర్ న్యాయవాదులు జె.అప్పలనాయుడు, వైఎస్ శ్రీనివాస్, ఆర్ఈసీహెచ్ జయదేవ్, ఎ.సత్యనారాయణ, పీపీ పి.శ్రీనివాస్, సీఐ కె.అశోక్‌కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ తదితరులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మెంటాడ, న్యూస్‌టుడే: ఇద్దనవలస విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్తు నిర్వహణ పనుల కారణంగా అన్ని గ్రామాలకు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ బి.రఘు, డీఈ శివకుమార్ తెలిపారు.

రేషన్ సరకులు అందలేదు

సంతకవిటి: గుళ్లసీతారాంపురంలో తూనిక యంత్రం మొరాయించడంతో 25 మంది లబ్ధిదారులకు రేషన్ సరకులు అందలేదు. మూడు నెలల కిందట గ్రామంలోని డీలర్ ఆర్.మురళీ మృతి చెందటంతో వీఆర్వో ద్వారా పంపిణీ చేస్తున్నారు. ఈ-పాస్ యంత్రాలకు తూనిక యంత్రాలు అనుసంధానం కాకపోవటంతో కొంత మందికి పంపిణీ నిలిచిపోయినట్టు వీఆర్వో రాజమోహన్ తెలిపారు.

నాట్లు వరుస క్రమంలో వేస్తే మేలు

శ్రీరంగరాజపురంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

గజపతినగరం: నాట్లు వరుసగా వేసుకుంటే పైరు ఏపుగా ఎదిగేందుకు, తెగుళ్లబారి నుంచి కాపాడుకునేందుకు, వెలుతురు, గాలి తగిలేందుకు అనువుగా ఉంటుందని ఏవో కిరణ్‌కుమార్ అన్నారు. కొత్త శ్రీరంగరాజపురం, వేమలి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ❖ దత్తిరాజేరు మండలం గడసాంలో ఏడీఏ నిర్మలజ్యోతి వరి నారు నిర్వహణపై అవగాహన కల్పించారు. ఏవో అనురాధ ఉన్నారు. ❖ తెర్లాంలోని కూనాయవలసలో ఏవో బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ❖ బొబ్బిలి గ్రామీణం: ఖరీఫ్ పంటలకు మితిమీరి రసాయనిక ఎరువులు వాడొద్దని ఏడీఏ శ్యామ్ సుందర్ కోరారు. అలజంగిలో రైతులతో మాట్లాడారు. యూరియా, డీఏపీ వినియోగించేటప్పుడు వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

రోడ్డును తవ్వేశారని నిరసన

గొయ్యిని కప్పిస్తున్న స్థానికులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: జి.అగ్రహారం సమీప జగనన్న కాలనీకి వెళ్లే రహదారి స్థలం తమదంటూ జనసేన పార్టీ నాయకుడు శ్రీనివాసరావు తవ్వడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో వైకాపా నాయకులు, స్థానికులు మంగళవారం నిరసన తెలిపారు. జేసీబీని తెప్పించి మళ్లీ మట్టి వేయించారు. అయితే రహదారి స్థలం తమదని, గత ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీకి వెళ్లేందుకు మార్గంగా వినియోగించారని, కనీసం నష్టపరిహారం ఇవ్వలేదని సదరు పార్టీ నాయకుడు చెబుతున్నాడు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో రోడ్డును తవ్వించానని చెప్పారు. జి.అగ్రహారం అన్‌సెటిల్డ్ ఇనామ్ గ్రామమని తహసీల్దార్ ధర్మరాజు తెలిపారు.

జాతీయ పాఠశాల భద్రత మరియు ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

❖ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనందదాయకం

❖ ప్రశాంతమైన వాతావరణం విద్యార్థుల మానసిక వికాసానికి మూల బిందువు

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిన్నాం గ్రామ విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం.

M. గ్రేస్ విజయలక్ష్మి

Head Master & Staff

ZPH School, లక్కిడాం గ్రామం, గంట్యాడ మండలం

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం

☛ ఇరుకు గదుల భవంతులు అభద్రతా నిలయాలు

☛ భౌతిక దూరం పాటించండి ☛ మాస్క్ ధరించండి

☛ బడి పిల్లలకు భరోసానిద్దాం.

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ సందర్భంగా గజపతినగరం మండలం విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం.

Ch. రమేష్‌కుమార్

Head Master మరియు ఉపాధ్యాయులు

Govt. Girls High School, పురిటిపెంట, న్యూకోలనీ, గజపతినగరం

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం

★ నేటి సురక్షిత ఆహారమే రేపటి ఆరోగ్యం

★ ఇరుకు గదులు భవంతులు అభద్రతా నిలయాలు

★ బడి పిల్లలకు భరోసానిద్దాం. ముఖానికి మాస్క్ ధరించండి

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ సందర్భంగా లోగిస గ్రామ ప్రజానీకానికి, విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు.

Ch. క్రిష్ణారావు

Head Master మరియు ఉపాధ్యాయులు

ZPH School, లోగిస గ్రామం, గజపతినగరం మండలం

జాతీయ పాఠశాల భద్రత దినోత్సవం

SRI SAI DEDEEPYA E.M. SCHOOL

(Recognised by Govt. of A.P.)

The Education of new Child

BRANCHES: Hostel & Day Scholar, Kotarubilli Junction, Lakkidam Way, Gantyada Mandal, Vizianagaram

Contact No: 7794943428, 9866645859

● బడి పిల్లలకు భరోసానిద్దాం ● నేటి సురక్షిత ఆహారమే రేపటి ఆరోగ్యం

● పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గంట్యాడ మండలం విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల భద్రత మరియు ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..

మీ పిల్లలు బంగారు భవిష్యత్‌కి శ్రీకారం చుట్టండి ఈ పవిత్ర రోజున

పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

● బడి పిల్లలకు భరోసానిద్దాం

● నేటి సురక్షిత ఆహారమే రేపటి ఆరోగ్యం

● పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెరకముడిదాం మండలం విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..

M. చంద్రశేఖర్ – మండల విద్యాశాఖాధికారి - I, మెరకముడిదాం

T. ధర్మశ్రీను – MEO II, మెరకముడిదాం

జాతీయ పాఠశాల భద్రతా మరియు ఆరోగ్య దినోత్సవం

● బడి పిల్లలకు భరోసానిద్దాం ● నేటి సురక్షిత ఆహారమే రేపటి ఆరోగ్యం

● పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గజపతినగరం మండలం విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల భద్రత మరియు ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..

మీసాల వెంకటేశ్వరరావు

గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్

పురిటిపెంట - గజపతినగరం

జాతీయ పాఠశాల భద్రత ఆరోగ్య దినోత్సవం

★ విద్యార్థి ఆరోగ్యం - భవితకు వెలుగు ఆ భవితకు భద్రత - పాఠశాలల బాధ్యత

★ పాఠశాల దేవాలయం లాంటిది. దానిని పరిశుభ్రంగా ఉంచుదాం...

PRAGATHI

ENGLISH MEDIUM HIGH SCHOOL

Kotarubilli Junction, Gantyada Mandal, Vizianagaram Dist.

★ మధ్యాహ్న భోజన సమయంలో చిన్న పిల్లల పట్ల జాగ్రత్త అవసరం

★ ప్రశాంతమైన వాతావరణంలో మా స్కూలు ఉన్నది.

★ పాఠశాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఆనంద దాయకం ★ తల్లి లాంటి సంరక్షణ

★ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన

★ తరగతికి 30 మంది విద్యార్థులు మాత్రమే

★ కంప్యూటర్ విద్య ★ ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కలదు



ADMISSIONS OPEN

TIME to CHOOSE A FUTURE NOW

CONTACT: 7702353444, 8331015344

కరస్పాండెంట్: కొరుపోలు వెంకటేశ్వరరావు

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం: 80089 02900
విజయనగరం గ్రామీణం: 80085 74317
ఎస్.కోట: 8008574326
భోగాపురం: 70959 54646

?: పద్మావతినగర్-3, పైడిమాంబ కాలనీ-4, వస్తా పాఠశాల, దక్షిణ వీధి ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. - శ్రీనివాస్, బ్యాంకుకాలనీ
★ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - ప్రవీణ్, ఏఈ, నగర పాలక సంస్థ
- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: శృంగవరపుకోటలోని పుణ్యగిరి న్యూకాలనీలో ప్రధాన రోడ్డులో కాలువల నిర్మాణంతో పైపులైను దెబ్బతింది. తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు, పుణ్యగిరి న్యూ కాలనీ
★ పైపులైనును మరమ్మతు చేసి నీటి సరఫరా పునరుద్ధరిస్తాం. - సత్యకిశోర్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్. - న్యూస్‌టుడే, ఎస్.కోట.

?: జామి గొర్లె వీధిలో కాలువలేక అవస్థలు పడుతున్నాం. - గొర్లె శ్రీనివాస్, జామి
★ గొర్లె వీధిలో కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు చేయిస్తాం. - ప్రసాద్, ఈవో - న్యూస్‌టుడే, జామి

దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పూల్‌బాగ్ కాలనీ ఫేజ్-2, కంటోన్మెంట్ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడంలేదని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలియజేశారు. ఏఈ ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

వ్యర్థాలు తొలగించారు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో రైల్వే స్టేషన్ సమీపంలో విశాఖపట్నం-అరకు జాతీయ రహదారి పక్కనున్న చెత్త కుండీలు, ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సమస్యపై 'జాతీయ రహదారి పక్కనే వ్యర్థాలు' శీర్షికతో మంగళవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి పంచాయతీ కార్యదర్శి బి.శైలజ స్పందించారు. వ్యర్థాలు తొలగింపజేశారు

గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ రోటరీ క్లబ్ సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ అధ్యక్షుడు విజయ అగర్వాల్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో విజయనగరంలో సుమారు 82 మంది గర్భిణులకు మంగళవారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు అందించారు.

రైతుబజార్లలో ధరలు (కిలో రూ.లలో)

కూరగాయల ధరలు

★ వంకాయలు: (తెల్లవి) 46, (దవళంగ్) 36, (నల్లవి) 30 ★ టమాట: (దేశవాళీ) 30 ★ బెండ: 33 ★ కాకర: 30 ★ బీర: 33 ★ క్యాబేజీ: 28 ★ పొట్ల: 25 ★ బరబాటి: 30 ★ క్యారెట్: 36 ★ దొండ: 36 ★ బీట్‌రూట్: 36 ★ ఉల్లి: 23 ★ బంగాళదుంపలు: 20 ★ గోరుచిక్కుడు: 45 ★ క్యాప్సికమ్: 98 ★ పొటల్స్: 45 ★ బీన్స్: 90 ★ ఆగాకర: (హైబ్రిడ్) 90
- న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

తెరపై ఈనాడు

★ ఎస్వీఎన్: 3 బీహెచ్‌కే ★ శ్రీకృష్ణ: జురాసిక్ వరల్డ్ రీబర్త్ (తెలుగు డబ్బింగ్) ★ లీలామహల్: కుబేర ★ రంజని స్క్రీన్-1: ఓ బామా.. అయ్యో రామ ★ శివరంజని స్క్రీన్-2: కుబేర, తమ్ముడు ★ హిమగిరి: సూపర్ మేన్ (తెలుగు) ★ సప్తగిరి: ఓ బామా.. అయ్యో రామ - న్యూస్‌టుడే, కంటోన్మెంట్.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విజయనగరం గ్రామీణం, భోగాపురం, ఎస్.కోట: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. మంగళవారం ద్వారపూడిలో సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. భారీ వర్షంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు నర్సింగరావు, శ్రీనివాసరావు, ప్రసాద్ పాల్గొన్నారు. ★ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ముంజేరులో, ఎమ్మెల్యే లలితకుమారి ఎస్.కోట మండలంలోని సీతారాంపురంలో కార్యక్రమం నిర్వహించారు.

ప్రచారంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

అశోక్ గజపతిరాజుకు అభినందనలు

కంటోన్మెంట్, వైద్య విభాగం, నెల్లిమర్ల, భోగాపురం, డెంకాడ, ఎస్.కోట: గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్‌గజపతిరాజును నాయకులు అభినందించారు. పార్టీ జిల్లా పూర్వ అధ్యక్షుడు శివప్రసాదరెడ్డి, గజపతినగరం ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, గోపాలకృష్ణ, రచయిత గురుప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ★ మహారాజా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.అప్పలనాయుడు, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ జేసీ నాయుడు తదితరులు కలిశారు. తెదేపా నాయకులు ఎస్.వనజాక్షి, ఎస్.రవికిరణ్, కె.ఆనందకుమార్, కె.సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, చంద్రశేఖర్ ఆయనను కలిశారు.

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం

ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయమూర్తి కనకలక్ష్మి, న్యాయవాదులు

ఎస్.కోట: మధ్యవర్తిత్వంతో పెండింగ్ కేసులు సులువుగా పరిష్కరించుకోవచ్చని, కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ బి.కనకలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలో 'మధ్యవర్తిత్వం-దేశం కోసం' అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.సూరిదేముడు, రామారావు, ఉపాధ్యక్షుడు వెంకటరావు, కోశాధికారి త్రిమూర్తులు, ఎస్సై గంగరాజు పాల్గొన్నారు.

చుట్టూ సమస్యలు.. చూసేవారేలేరు?

డివిజన్ విజిట్

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగర పరిధిలోని 40వ డివిజన్‌లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మురుగు పారడం లేదు. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

డివిజన్ పరిధిలో రైల్వేస్టేషన్, న్యూకాలనీ, బొగ్గులదిబ్బకు వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. వాడుక నీరు రోడ్డు పక్కన నిలుస్తోంది. విద్యుత్తు సరఫరాలో లోవోల్టేజ్ సమస్య ఎదురవుతోంది.

★ డివిజన్ : 40
★ ఓటర్లు : 3,300
★ జనాభా : 5469
★ ఇళ్లు : 1600
★ సమస్యలున్న ప్రాంతాలు..
ప్రధాన ప్రాంతాలు బొగ్గులదిబ్బ, పోస్టాఫీసు ఎదురుగా, సీబీఎం స్కూలు, పోలీసు బ్యారెక్స్ రోడ్డు, ఎల్‌బీ కాలనీ, పోలయ్యపేట, రైల్వేఓవర్ బ్రిడ్జి, రైల్వే కాలనీ, సుబ్రమణ్య కోవెల ఎదుట

బొగ్గులదిబ్బకు ప్రధాన దారి పక్కన చెత్తకుప్పలు, నిలిచిన నీరు

★ గూడ్స్‌షెడ్ రోడ్‌లో గుంతలు ఏర్పడ్డాయి. ★ ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. ★ గోశాల డౌన్‌లోని పబ్లిక్ కుళాయి ఏడాది నుంచి పనిచేయడం లేదు. రెండేళ్ల క్రితం కల్వర్టు, చర్చి ప్రాంతంలో బోరు మరమ్మతులకు గురయ్యాయి. ★ అమరావతి లేఅవుట్ ప్లాట్ల ప్రవేశ మార్గం వద్ద తాగునీటి పైపులైను లీకవుతోంది. ★ పోలయ్యపేటలో కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. రహదారులు మరమ్మతులకు గురయ్యాయి. ★ ఎల్‌బీ కాలనీలో కల్వర్టులు పాడయ్యాయి. ఎక్సైజ్ కార్యాలయం వద్ద సామాజిక మరుగుదొడ్డి శిథిలావస్థలో ఉంది. సెయింట్ ఏన్స్ పాఠశాల మార్గంలో కుళాయిల కోసం తవ్విన గోతులు పూడ్చ లేదు. పలు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు.

ఎల్‌బీ కాలనీలో ప్రమాదకరంగా కల్వర్టు

అభివృద్ధి చేస్తున్నాం..

డివిజన్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో రూ.30 లక్షలతో రోడ్లకు ప్రతిపాదించాం. ఎల్‌బీ కాలనీలో రూ.80 లక్షలపైగా వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేశాం. రూ.1.50 కోట్లతో రోడ్లు, కాలువలు, డ్రైన్స్ నిర్మించాం. మిగతా చోట్ల చేపడతాం. - బీవీఎస్ ధనలక్ష్మి, కార్పొరేటరు

ఇబ్బందులు లేకుండా చూస్తాం..

పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాం. నిధుల లభ్యత మేరకు ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు, కాలువలు, రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతాం.
- పి.నల్లనయ్య, కమిషనర్
★ సక్రమంగా విద్యుత్తు సరఫరా చేసేలా చూస్తాం. - త్రినాథరావు, ఈఈ

విచారణ ఖైదీల కోసం సమీక్ష

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత

న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో బెయిల్, పూచీకత్తు దొరకక జైళ్లలోనే ఉండిపోయిన విచారణ ఖైదీల కోసం మంగళవారం జిల్లా న్యాయస్థానం వద్ద సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 27 మంది ముద్దాయిల కోసం చర్చించారు. పార్వతీపురం మన్యం జిల్లా జేసీ శోభిత, ఏఎస్పీ అంకిత సురానా తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్ విధానంతో ప్రయోజనం

డెంకాడ: డ్రమ్‌సీడర్ విధానంతో సాగుకు మేలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మణరావు అన్నారు. గొడిపాలెంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. డ్రమ్‌సెట్ చేసిన 15 రోజుల తర్వాత ఎకరాకు నామినిగోల్డ్ 100 గ్రాములు, ఆల్‌మిక్స్ 8గ్రా. వేసుకోవాలన్నారు. ఏవో టి.సంగీత, ఏఈవో పాల్గొన్నారు.

ఆర్‌యూబీ రోడ్డుపై బళ్లు పెడితే చర్యలు

స్పందనకు వందనం

అపరాధ రుసుము వేస్తున్న ఎస్సై

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలోని ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్డుపై తోపుడు బళ్లు పెట్టి వ్యాపారాలు చేస్తే కేసులు నమోదుచేసి కోర్టుకి పంపిస్తామని ఎస్సై హేమంత్ కుమార్ హెచ్చరించారు. ఈ రోడ్డు పక్కన పెడుతున్న బైకులకు అపరాధ రుసుము విధించారు. విశాఖ-అరకు మార్గంలో ఉన్న ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్డుపై తోపుడు బళ్లు పెట్టి వ్యాపారాలు సాగిస్తుండటం, బైకులు నిలపడంతో ఇబ్బందులపై 'రహదారిపై బళ్లు.. రాకపోకలకు అవస్థలు' శీర్షికతో సోమవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి సీఐ షణ్ముఖరావు స్పందించారు. ఆయన ఆదేశాలతో ఎస్సై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

మిత్రుడికి కన్నీటి వీడ్కోలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని సీతారాంపురానికి చెందిన తూర్పాటి లోకేశ్(36) రెండ్రోజుల కిందట కారు ప్రమాదానికి గురై విశాఖలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సామాజిక సేవలో ముందుండే అతని మృతి ఈ ప్రాంత ప్రజలను బాధించింది. అవయవ దానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఆయన మృతదేహాన్ని మంగళవారం అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకొచ్చారు. గ్రామానికి 6 కి.మీ. దూరంలో రంగారాయపురం వద్దకు గ్రామస్థులు, యువత భారీగా చేరుకుని వాహనాలతో ర్యాలీగా గ్రామానికి తీసుకొచ్చారు. గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

గరిమెళ్ల కవితల పుస్తకావిష్కరణ

పుస్తకం ఆవిష్కరిస్తున్న అతిథులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కవి గరిమెళ్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా కేంద్ర గురజాడ గ్రంథాలయంలో మంగళవారం అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో గరిమెళ్ల కవితల పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. రత్నాల బాలకృష్ణ సంపాదకత్వంలో అరసం ప్రచురించిన కవితను విజయనగరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.సవరమ్మ ఆవిష్కరించారు. జీవీస్ చలం సంపాదకత్వం వహించిన జాతీయాలు-సామెతలు పుస్తకాన్ని అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, రాజాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పెన్నేటి స్వప్నహైందవి రూపొందించిన 'శోక విజయం' పుస్తకాన్ని అశోక్‌గజపతిరాజు ఆవిష్కరించారు.

నవధాన్యాలతో నేలకు జీవం

వ్యవసాయవిభాగం, న్యూస్‌టుడే: రైతులు పంట వేసే ముందు నవధాన్యాలు సాగుచేసి 45 రోజుల తర్వాత కలియదున్నడం ద్వారా నేల సారవంతమవుతుందని ప్రకృతి వ్యవసాయ సాంకేతిక నిపుణుడు కె.ప్రకాష్, వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి ఎస్ఎస్‌కే పాత్రో అన్నారు. మంగళవారం వ్యవసాయ పరిశోధనా స్థానంలో చోడి పంట క్షేత్రంలో నవధాన్యాల సాగు కోత ప్రయోగం చేపట్టారు. ఆర్.మెర్సి, ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

నవధాన్యాల పంట కోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ నిపుణులు

వెయిట్‌లిఫ్టర్‌కు సత్కారం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన రెడ్డి భవానీని మంగళారం జిల్లా పౌరవేదిక ఆధ్వర్యంలో పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ఘనంగా సత్కరించారు. కోచ్ ఆనంద్, ప్రతినిధులు రామచంద్రరాజు, రాంమోహన్, కొండబాబు, నాగభూషణం పాల్గొన్నారు.

ఆగస్టు 19న ఐద్వా మహాసభలు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐద్వా ప్రతినిధులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 9వ జిల్లా మహాసభలు ఆగస్టు 19న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.పుణ్యవతి, రమణమ్మ తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ఎల్‌బీజీ భవనంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

వైకాపా విస్తృతస్థాయి సమావేశం

కొత్తవలస, న్యూస్‌టుడే: వైకాపా మండల విస్తృతస్థాయి సమావేశాన్ని అర్ధానపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు మంగళవారం నిర్వహించారు. సీఎం చంద్రబాబు సూపర్-6 పథకాల పేరుతో చేసిన మోసాలు ప్రజలకు తెలపాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపీపీ గోపమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీదేవి, నాయుడుబాబు, జయప్రకాష్ నారాయణ, సర్పంచి రామస్వామి పాల్గొన్నారు.

లెక్కలేనన్ని లీకులు.. తాగునీటి ఇక్కట్లు!

విద్యుత్తు స్తంభం కింద నుంచి లీకవుతున్న నీరు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే

శృంగవరపుకోటలో తాగునీటి ఇక్కట్లు ఏళ్లుగా వీడడం లేదు. 40 వేలు పైబడి జనాభా ఉన్న పట్టణంలో పైపులైన్లు ఎక్కడికక్కడే లీకేజీలు ఉండడంతో నీరు వృథాగా పోతోంది. సమగ్ర రక్షిత నీటి పథకం నుంచి తాగునీటి సరఫరా అవుతున్నా.. ఎగువ ప్రాంతాలకు నీరందని పరిస్థితి.

పుణ్యగిరి రోడ్డులో శివాలయం నుంచి రైల్వేగేటు వరకు మంచినీటి పైపులైను లీకై నీరు నేల పాలవుతోంది. ఉదయం కుళాయిల నుంచి నీరు సరఫరా అయ్యే సమయంలో సుమారు గంటన్నర పాటు ఈ పరిస్థితి ఉంది. అన్నపూర్ణ ఆశ్రమం వద్ద పైపులైను మీద విద్యుత్తు స్తంభం వేయడంతో దీని కింద నుంచి నీరు లీకవుతోంది. రైల్వేగేటు వరకు పలుచోట్ల పైపులైను పరిస్థితి ఇంతే. కొన్ని చోట్ల మురుగు కాలువల వద్ద పైపులు ఉండడం, లీకవడంతోంది. మరోవైపు రహదారులపై నీరు చేరి బురదమయంగా మారుతోంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యకిశోర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి పైపులైన్లు బాగుచేసి వృథా అరికడతామన్నారు.

రైల్వేగేటు సమీపంలో నీటి వృథా

వేతనాలు లేక వెతలు

ఎల్.కోట: పారిశుద్ధ్య కార్మికులకు 10 నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎల్.కోటలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరుబాట చేపడతామని సీఐటీయూ నాయకులు గాడి అప్పారావు, వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఎల్.కోటకు వచ్చిన వారు మాట్లాడుతూ క్లాప్‌మిత్ర, గ్రీన్ అంబాసిడర్లతో కలిసి గురువారం నుంచి ఎల్.కోటలో నిరసన కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎ.జగన్మోహనరావు, రాజు, రాములు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

భోగాపురం: పాండ్రంకి సత్యవతికి రూ.76,154లు, గవిడి దమయంతికి రూ.45,318ల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే లోకం మాధవి మంగళవారం అందజేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

వేపాడ: వల్లంపూడి ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సీతారామ యువజన సేవా సంఘం సభ్యులు పెన్సిళ్లు, డైరీలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.

కనీస జీతం చెల్లించాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్, నాన్ పీహెచ్ కార్మికులకు బేసిక్ వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, టెక్నికల్ వేతనం రూ.24,500 చెల్లించాలని డిమాండు చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మంగళవారం

'రైతుల పక్షాన నిలబడితే కేసులా..'

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: నిర్వాసిత రైతుల తరపున అండగా ఉన్న ప్రజాప్రతినిధులపై బైండోవర్ కేసులు పెట్టి ఇళ్లల్లో ఆడవాళ్లని భయపెట్టడం సరికాదని, ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే మరింత బలంగా పోరాటం చేస్తామని సీపీఎం నాయకుడు చల్ల జగన్ అన్నారు. మంగళవారం శిబిరం వద్ద మాట్లాడారు. ★ సాయంత్రం నిర్వాసిత మహిళలు మాట్లాడుతూ జిందాల్ వల్ల నష్టపోయిన వారంతా శిబిరంలో ఉంటే లోక్‌సత్తా అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ గ్రామాల్లో తిరిగి ఎవరిని కలిశారో చెప్పాలన్నారు.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పింఛనుదారులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పింఛన్ దారులకు నష్టం కలిగించే పెన్షన్ వాలిడేషన్ ఎమెండ్‌మెంట్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, అసోసియేట్ అధ్యక్షుడు వీఎస్ఆర్ నాయుడు డిమాండు చేశారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎనిమిదో పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు, పింఛనుదారులకు బకాయిపడిన డీఏ, డీఆర్‌లను చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు కామేశ్వరరావు సంఘీభావం తెలిపారు. జిల్లా కార్యదర్శి నారాయణ, కోశాధికారి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీకి ఇద్దరు ఎంపిక

డెంకాడ: జొన్నాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పెనుమత్స భానుప్రకాష్ (586 మార్కులు) నూజివీడు, బూర్ల భూషణ్(569) ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం జి.లక్ష్మి తెలిపారు.



చదురుగుడిలో చండీహోమం

కంటోన్మెంట్, భోగాపురం, డెంకాడ: పైడితల్లి అమ్మవారి చదురుగుడిలో మూడో మంగళవారం పురస్కరించుకుని చండీహోమం జరిగింది. రుత్వికులు సాయి కిరణ్‌శర్మ, నాగేంద్రశర్మ సంప్రదాయంగా పూజలు చేశారు. ★ గుడివాడలో వెలిసిన ముత్యాలమ్మని మంగళవారం ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. ★ గునుపూరుపేటలో తాడమ్మతల్లి అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామస్థులు, మహిళలు ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు.

ప్రత్యేక అలంకరణలో తాడమ్మతల్లి విగ్రహం

PUBLIC NOTICE

As per the instructions of my client State Bank of India, Nellimarla Branch Code No. 2768, Vizianagaram, rep by its Chief Branch Manager, I hereby inform to all the public at large as follows.

The applicant Sri. Meesala Suribabu, S/o. Ramu Naidu is resident of Door No. 27-32, Near Rama Mandiram, Nellimarla, Vizianagaram District and he approached to my client's branch for obtaining housing loan against their property more fully described hereunder. The applicant got the below schedule property through a Registered Sale Deeds, dated 29-09-2020 Registered as Document No. 3399/2020 S.R.O. Nellimarla. He informed that he lost his original link document Nos. 259/1985, 261/1985, 262/1985 and 2642/2005 of S.R.O., Nellimarla while travelling from his house to SBI, Nellimarla. Further he informed that he gave complaint to the Police Station, Nellimarla. The Police after conducting the enquiry, they have issued non traceable certificate. As such if anybody has any claims, charges, mortgages, sale agreement, court attachments, court disputes or title or interest over the schedule property, should intimate in writing to following address and above mentioned Bank within 7 days from the date of publication, with proper proof of documents of their claim. If no claim received within above time period, it presume that the property is free from encumbrances, litigations, charges etc., and the bank will proceed to grant loan against the below mentioned schedule property. If objections will be raised subsequently, that will not be binding the charge of the bank over the schedule property.

SCHEDULE OF THE PROPERTY: Vacant site an extent of 198 Sq.yds. (165.54 Sq.mtrs.), covered by Sy. No. 104/1 part, situated at Block No.2, Ward No. 1, Yatha veedhi, Nellimarla Village, Nellimarla Nagara Panchayat, Nellimarla Mandal, Nellimarla Sub-Registration, Vizianagaram District having the following boundaries

BOUNDARIES: East: Slab House belongs to Yerra Dharma, **South:** Panchayat Road, **West:** RCC Slab House belongs to Koppaka Bangarayya **North:** Site belongs to Vendor Meesala Ramunaidu.

G.R.K.S.S.K.SARMA., B.B.M. LL.M., Advocate, Plot No.706, MIG, Phase-II, Vuda Colony, Cantonment, Vizianagaram-3. Mobile: 9440343624

35 మంది విద్యార్థులకు బహుమతులు

విద్యార్థులతో ఫౌండేషన్ ప్రతినిధులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత కందాళ సుబ్రహ్మణ్యం తిలక్ కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేసేవారని హైదరాబాద్‌కు చెందిన విశ్రాంత ఇంజినీర్ ఐ.ఎస్.ఎన్.రాజు అన్నారు. మంగళవారం ఆయన 105వ జయంతిని విజయనగరంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పలు వర్గాలకు చెందిన 35 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, రూ.2000 నగదు బహుమతిని అందించారు. తిలక్ కుమార్తె వేదుల అమల తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్య విభాగం, న్యూస్‌టుడే: పురపాలక మాజీ ఛైర్మన్ అవనాపు సూరిబాబు 70వ జయంతి సందర్భంగా నాగవంశం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మంచు కుమారస్వామి ఆసుపత్రి నుంచి వచ్చిన నిపుణులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. జనసేన నాయకుడు అవనాపు విక్రమ్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కాళ్ల గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతో భవితకు బాట

ప్రాజెక్టు రూపొందిస్తున్న విద్యార్థులు

ఎల్.కోట, కొత్తవలస: విద్యార్థి దశలో నైపుణ్యాలను మెరుగుపరచుకుంటే బంగారు భవిత ఉంటుందని ఆదర్శ కళాశాల/పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాశరావు తెలిపారు. మంగళవారం యువజన నైపుణ్య అభివృద్ధి దినోత్సవం పురస్కరించుకుని వృత్తి విద్యా ఉపాధ్యాయులు కె.హరిబాబు, బి.కల్పన పర్యవేక్షణలో విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించారు. ప్రదర్శన నిర్వహించారు. విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ★ దెందేరు పాఠశాలలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు వి.కమలవాణి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ తరపున విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

(c) eenadu

ఆక్వా సాగులో సమస్యలా?

రేపు మత్స్య శాఖ జిల్లా అధికారితో ఫోన్‌ఇన్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆక్వా సాగులో సమస్యలు ఎదుర్కొంటున్నారా? కష్టపడి పండించిన రొయ్యలు, చేపలకు ధర లభించడం లేదా? వ్యాధుల విజృంభణతో నష్టం వాటిల్లుతుందా ఇలా ఆక్వా రంగంలో సమస్యలు ఏవైనా మీరు మత్స్య శాఖ జిల్లా అధికారి నాగలింగాచారి దృష్టికి తేవొచ్చు. ఈ అవకాశాన్ని ఈనాడు-మీతోడు కల్పిస్తోంది.

తేదీ 17-7-25 (గురువారం)
సమయం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
చరవాణి సంఖ్య 94408 14728

మధ్యవర్తిత్వంతోనే కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారానే కేసులను పరిష్కరించవచ్చని ఈ విషయంలో న్యాయవాదులు కక్షిదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. ఏలూరు కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం న్యాయవాదులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ రాజీ పడితే కలిగే ప్రయోజనాలు, రాజీ పడకపోతే జరిగే నష్టాలను కక్షిదారులకు న్యాయవాదులు సున్నితంగా వివరించాలని చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఏలూరు కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాధికార సంస్థ భవన్‌లో మంగళవారం బీమా కంపెనీల ప్రతినిధులు, బ్యాంకు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ కేసులను ఎలా రాజీ చేసుకోవాలో వివరించారు. ఏవైనా సందేహాలుంటే 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలని చెప్పారు.

స్కూల్ కాంప్లెక్సులకు నిర్వహణ నిధులు

89 కేంద్రాలకు రూ.25.54 లక్షలు మంజూరు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా ఆధ్వర్యంలోని పాఠశాల సముదాయ వనరుల కేంద్రా (క్లస్టర్ రిసోర్సు సెంటర్లు- సీఆర్‌సీ)లకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో నిర్వహణ నిధులు మంజూరయ్యాయి. ఏలూరు జిల్లాలో 111 సముదాయ వనరుల కేంద్రాలకు ఒక్కో దానికి రూ.28,700 వంతున మొత్తం రూ.31.85 లక్షలు మంజూరైనట్లు ఏలూరు సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్‌కుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో 89 సీఆర్‌సీలకు రూ.25.54 లక్షలు కేటాయించారు. ప్రతి నెలా 3వ శనివారం నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఈ నిధుల నుంచి నిర్వహణ ఖర్చులకు రూ.10వేలు, రవాణా భత్యం రూ.4,700, కంటెంజెన్సీ రూ.10 వేలు, బోధనోపకరణాలకు రూ.4 వేల చొప్పున వెచ్చించాలని నిర్దేశించారు. ఆ మేరకు సముదాయ ప్రధానోపాధ్యాయులకు దిశానిర్దేశం చేస్తూ అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు.

ఏటిగట్టు.. లేదు పట్టు!

➡ పలు ప్రాంతాల్లో బలహీనం
➡ వరద పోటెత్తితే ముప్పే..

➡ మండల కేంద్రం యలమంచిలి పరిధిలోని లంక పొలం సమీపాన ఏటి గట్టు ఇది. సాధారణ పుంతరోడ్డును తలపిస్తున్న ఈ ప్రాంతంలో గట్టు అత్యంత బలహీనంగా తయారైందని స్థానిక రైతులు చెబుతున్నారు. ఇక్కడ గట్టు పటిష్ఠీకరణకు నిధులు మంజూరైనా టెండర్ల దశ దాటలేదు.

➡ పెనుగొండ మండలం సిద్ధాంతం పరిధి నక్కావారి పాలెం వద్ద ఏటిగట్టు ఇలా కోతకు గురవుతోంది. గత అయిదేళ్లలో ఇక్కడ దాదాపు వంద మీటర్ల మేర గట్టు కోతకు గురై కుంగిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.

పాలకొల్లు, పెనుగొండ గ్రామీణ, ఆచంట, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే

పశ్చిమలో వశిష్ఠ గోదావరి వెంబడి ఏటిగట్టు పలు చోట్ల అధ్వానంగా తయారైంది. వైకాపా ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలు భారీ స్థాయిలో వరదలొచ్చినా గట్టు పటిష్ఠీకరణకు పైసా విదల్చలేదు. మళ్లీ వరదలొస్తే గట్టు తెగిపోవడం ఖాయమని తీర గ్రామాల ప్రజలు గగ్గోలు పెట్టడంతో 2023లో ప్రతిపాదనలు చేసి మమ అనిపించారు తప్ప కనీస నిర్వహణ పనులు కూడా చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక యలమంచిలి మండల పరిధిలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో గట్టు పటిష్ఠీకరణకు రూ.24 కోట్లు కేటాయించింది. మొదట విడతలో రూ.7 కోట్లతో పనులు పూర్తిచేశారు. మరో రెండు విడతల పనులు చేపట్టాల్సి ఉంది.

నరసాపురం మండలం మాధవాయపాలెం వద్ద ఏర్పడిన గాళ్లు

అన్ని చోట్లా ఇదే పరిస్థితి..

● నరసాపురం మండలం పాతనవరసపురం నుంచి మాధవాయపాలెం వరకు పలు ప్రాంతాల్లో గాళ్లు, బీటలు ఏర్పడ్డాయి. ● పెనుగొండ మండలం సిద్ధాంతం, నడిపూడి, చినమల్లం ప్రాంతాల్లో గట్టు జారిపోతుంది.
● ఆచంట మండలంలో పెదమల్లం నుంచి భీమలాపురం మధ్యలో 15 చోట్ల వర్షాలకు గాళ్లు ఏర్పడ్డాయి. ఇసుక అక్రమ రవాణా కూడా గట్టును బలహీనం చేసింది.
● యలమంచిలి మండలంలో యలమంచిలిలంక నుంచి యలమంచిలి, చించినాడ, వైవీ లంక గ్రామాల పరిధిలో కొన్నిచోట్ల గట్టు ఎత్తు తక్కువగా ఉంది.

గాళ్లు పూడ్చేందుకు నిధులు: యలమంచిలి మండలంలో రెండో విడత పనులు టెండర్ల దశలో ఉన్నాయని ఏటిగట్టు పరిరక్షణ శాఖ ఏఈ పవన్‌కుమార్ తెలిపారు. ఆచంట మండలం భీమలాపురం, కరుగోరుమిల్లి ప్రాంతాల్లో గాళ్లు పూడ్చేందుకు రూ.7 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.

జిల్లాలో ఏటిగట్టు పొడవు- 60 కి.మీ.
బలహీన ప్రాంతాలు - 06
తాజాగా మంజూరైన పనులు- 03
కేటాయించిన నిధులు- రూ. 25 కోట్లు

పట్టిసీమ వచ్చే భక్తులకు నిరాశ

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు వారం రోజులుగా నిరాశే మిగులుతుంది. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నది దాటే పరిస్థితి లేదని తెలియక పట్టిసీమ రేవుకు వచ్చి అక్కడ నుంచే స్వామికి నమస్కారం పెట్టి వెనుదిరుగుతున్నారు. పడవ, సరంగుకు లైసెన్స్ తీసుకు వచ్చి చూపించిన తరువాత పడవ తిప్పాలని అధికారులు నోటీసులు ఇవ్వడంతో రేవు పాటదారు పక్కన పెట్టారు. రేవులో లాంచీ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. స్వామి, అమ్మవార్లకు నిత్యపూజలు జరిపి, నైవేద్యం సమర్పించేందుకు ఆలయ అర్చకులు దేవస్థానం పడవపై ఆలయానికి వెళ్లి వస్తున్నారు.

దేవస్థానం పడవ

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : మంత్రి

సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న నారాయణ, వలవల బాబ్జీ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పేదల అభ్యున్నతే లక్ష్యంగా.. అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 19వ వార్డులో భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వలవల బాబ్జి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వార్డులో డ్రెయిన్లు, రహదారి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లగా డ్రెయిన్ల నిర్మాణానికి రూ.85 లక్షలు, సీసీ రోడ్డుకు తక్షణ ఆమోదం తెలిపారు. బాబ్జి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల అరాచక పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారన్నారు. టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, గంధం సతీష్, పరిమి రవికుమార్, తెదేపా మాజీ కౌన్సిలర్లు కొల్లి రమావతి, కాకర్ల సుభద్ర, కృష్ణమోహన్, గురుజు సూరిబాబు, దాట్ల జగన్నాథరాజు, లింగంపల్లి స్వాతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు : తాడేపల్లిగూడెంలోని టిడ్కో గృహాలను మున్సిపల్ మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల నిర్మాణాల పనులు పూర్తిచేసి త్వరలో లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవన్నారు.

వానమ్మ కినుక.. గంగమ్మ చేరక!

నారు దశలోనే సాగునీటి ఎద్దడి

యలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో వానలు లేకపోవడంతో ఖరీఫ్ నారుమళ్లు ఎండిపోతున్నాయి. పంట కాలువల్లో జలాలతో నారుమళ్లను బతికించుకుందామంటే అవి కూడా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. పశ్చిమ డెల్టా వ్యాప్తంగా ఈ సమస్య తీవ్రంగానే ఉంది. పాలకొల్లు, యలమంచిలి, నరసాపురం మండలాల్లో వందలాది ఎకరాల నారుమళ్లు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. గోదావరికి వరద పోటెత్తి లక్షలాది క్యూసెక్కుల జలాలు సముద్రంలోకి పోతుండగా.. పంట కాలువల్లో నీరు లేకపోవడం ఏంటనేది ఇప్పుడు ప్రతివారిలో మెదులుతున్న ప్రశ్న. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఎగువ ప్రాంతంలో జరుగుతున్న పనుల కారణంగా విజ్జేశ్వరం దగ్గర ప్రధాన కాలువకు అడ్డుకట్ట వేయడం వల్ల ఈ ఇబ్బంది తలెత్తిందని అధికారులు చెబుతున్నారు. దీనిపై జల వనరుల శాఖ ఏఈ నరేశ్‌ను సంప్రదించగా రెండు రోజుల్లో పంట కాలువలకు నీరు వస్తుందని చెప్పారు. ఏలూరు జిల్లాలోని పలు గ్రామాల్లో దుక్కులు దున్ని వరి నాట్లు వేసేందుకు రైతులు సిద్ధం కాగా వర్షాలు లేక భూములన్నీ బీటలు వారుతున్నాయి.

యలమంచిలి-ఊటాడ రహదారిలో ఎండుతున్న నారుమడి

పూర్తిస్థాయిలో నీరు రాని పంట కాలువ

ఎండలు ప్రచండం.. వానలు సాధారణం



కుక్కునూరు, న్యూస్‌టుడే : ఆషాఢ మాసం మరికొద్ది రోజుల్లో ముగుస్తోంది. ఆషాఢ, శ్రావణాల నడుమ రుతుపవనాలు ప్రభావం అధికంగా ఉండి, వర్షాలు విరివిగా కురవాలి. కానీ ఈ ఏడాది ఆ పరిస్థితులు తారుమారయ్యాయి. ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ రీతిలో వానలు కురవలేదు. మెట్ట ప్రాంతంలో ఎక్కడా చెరువులు నిండలేదు.

ఉభయ జిల్లాల్లో ఎండలు ప్రచండంగా కాస్తున్నాయి. చల్లగా ఉండే డెల్టాలో కూడా భానుడు భగభగమంటున్నాడు. గణపవరం మండలం పిప్పరలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు 39.09 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావటం గమనార్హం. సాయంత్రం 4 గంటల సమయంలోనే ఇలా ఉంటే ఇక మధ్యాహ్నం 1-2 గంటల సమయంలో ఏ స్థాయిలో ఎండ కాచిందో అర్థం చేసుకోవచ్చు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంలో 38.29 డిగ్రీలు నమోదైంది. ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే వర్షాలు సాధారణానికి మించి నమోదు కావటం లేదు. పశ్చిమలో సాధారణం కన్నా 16.51 శాతం తక్కువగా కురిసింది. ఈ జిల్లాలో నాలుగు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో సాధారణం కన్నా తక్కువ నమోదవటం విశేషం. ఏలూరు జిల్లాలో కాస్త ఎక్కువగా నమోదైనా, సాధారణ వర్షపాతం స్థాయిలోనే ఉండటం గమనార్హం. ఇక్కడ సాధారణం 207.84 మి.మీ కాగా.. దీని కంటే 16.51 మి.మీ. ఎక్కువ కురిసింది. పేరుకేమో వర్షాకాలం.. పరిస్థితులేమో ఎండకాలం.. ఇదీ జిల్లాలో ప్రస్తుత వాతావరణం. వర్షాలు లేకపోవటం, ఎండలు తీవ్రంగా మండిపోతుండటంతో పంటలు మాడిపోతున్నాయి.

మంగళవారం సాయంత్రం 4 గంటలకు జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇలా..

మండలం	గ్రామం	నమోదైన ఉష్ణోగ్రత (డిగ్రీలు సెల్సియస్‌లలో)
గణపవరం	పిప్పర	39.09
తణుకు	దువ్వ	37.53
భీమవరం	గొల్లవానితిప్ప	37.49

జిల్లాలో వర్షపాతం వివరాలు (జూన్ 1 నుంచి జులై 15 వరకూ)
* సాధారణం(మి.మీ.లలో) 208.07
* నమోదైంది 152.46 * వ్యత్యాసం(-) 26.73%

రయ్‌రయ్‌కు అడ్డంకులు

జాతీయ రహదారుల పనుల్లో ఎడతెగని జాప్యం

ఈనాడు-ఏలూరు

సంవత్సరాలు గడుస్తున్నా కీలకమైన జాతీయ రహదారుల పనులు కొలిక్కి రావడం లేదు. అసంపూర్తి పనులతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా జాతీయ రహదారుల యంత్రాంగానికి, గుత్తేదారులకు కనువిప్పు కావడం లేదు. నాలుగేళ్ల కిందట తలపెట్టిన పామర్రు - దిగమర్రు జాతీయ రహదారి కైకలూరు ప్రాంతంలో.. జిల్లా మీదుగా విశాఖ వెళ్లే ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే కొయ్యలగూడెం వద్ద కొంత భాగం అసంపూర్తిగా ఉండిపోయింది. దీంతో గుంతల రహదారులపై ప్రయాణిస్తూ ఎంతో మంది గాయాల పాలవుతున్నారు.

భుజబలపట్నం వద్ద ఎగుడు దిగుడుగా రహదారి

1 పామర్రు-దిగమర్రు 165వ జాతీయ రహదారి విస్తరణ ప్రారంభించి నాలుగేళ్లయింది. ఈ పనులు జిల్లా పరిధిలోని కైకలూరు ప్రాంతంలో ఇంకా 4.5 కి.మీ మేర అసంపూర్తిగా ఉన్నాయి. ఇప్పటికే ఆగి ఐదారు మాసాలవుతోంది. దీని నిర్మాణానికి అవసరమైన భూసేకరణ 98 శాతం రైతుల అంగీకారంతో సజావుగా జరిగింది. ఒకరు కోర్టును ఆశ్రయించారు. ఇది పరిష్కరించాలి. సింగాపురం, భుజబలపట్నం, ఆటపాక, పల్లెవాడ వరకు చేపట్టాల్సిన పనులు ఆలస్యమై రహదారి ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. దీంతో ఆ మధ్య ఈ ప్రాంతాల్లో పనులను సబ్ లీజుకు ఇచ్చారు. వారికి బిల్లుల చెల్లింపులో ఆలస్యమైందని పనుల్ని అటకెక్కించారు.

2 ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కొయ్యలగూడెం ప్రాంతంలో కన్నాయిగూడెం, రాజవరం, ఇడువడలపాలెం ప్రాంతాల్లో ఐదుగురు రైతులు పరిహారం పెంచాలని కోర్టును ఆశ్రయించడంతో 1.5 కి.మీ పరిధిలో పనులు నిలిచాయి. దీనిపై యంత్రాంగం కోర్టులో కౌంటర్ దాఖలు చేయగా ఇటీవల రైతులకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. పరిహారం విషయంలో ఏమైనా అభ్యంతరం ఉంటే కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవాలి తప్ప రోడ్డు పనులు ఆపలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రైతులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా యంత్రాంగం చొరవ తీసుకోవాలి.

ఎన్నికలంటండోయ్!

✦ మూడు నెలల్లో పురపాలికలకు నిర్వహిస్తాం
✦ ప్రకటించిన మంత్రి నారాయణ

విలీన గ్రామాల సమస్యలు, కోర్టు కేసుల వల్ల రాష్ట్రంలో 21 పురపాలికల్లో నిలిచిపోయిన ఎన్నికలను మూడు నెలల్లో నిర్వహించనున్నాం.
– జిల్లా పర్యటనలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పురపాలికల్లో అభివృద్ధికి గ్రహణం పట్టింది. విలీన గ్రామాల విషయం గాలికి వదిలేయడంతో ఆర్థిక సంఘం నిధులు కోల్పోవాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపనుంది.

మున్సిపాల్టీల్లో శివారు గ్రామాలను విలీనం చేస్తూ 2019 డిసెంబరులో వైకాపా ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాల ప్రజలు హైకోర్టులో పిటిషన్లు వేయడంతో స్టే ఇచ్చింది. దీంతో విలీన ప్రక్రియ నిలిచిపోయింది. కోర్టు ఉత్తర్వులతో 2021 మార్చిలో పాలకొల్లు, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం పురపాలక సంఘాలకు, ప్రతిపాదిత విలీన పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదు. వాస్తవానికి పుర పాలకవర్గ పదవీకాలం 2019 జులై 4తో ముగిసింది. అప్పటి నుంచి అంటే గత ఆరేళ్లుగా ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. ఫలితంగా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదు.

స్థానిక నాయకుల పెత్తనమే
గత వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకవర్గాలు లేకపోవడంతో అటు పురపాలికలు, ఇటు గ్రామాల్లో స్థానిక నాయకుల పెత్తనమే కొనసాగడంతో అయిదేళ్ల అభివృద్ధి కుంటుపడింది. తాగునీటి సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, డ్రెయిన్లు, చెత్త సేకరణ వంటి పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు వాడాలి. తర్వాత ప్రాధాన్య క్రమంలో పార్కుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం వంటి పనులకు సాధారణ నిధులను జత చేసి ఉపయోగించాలి. ఇంటింటికీ రక్షితనీరు అందించడానికి కూడా నిధులు వినియోగించవచ్చు. అప్పటి ప్రభుత్వ అలసత్వం వల్ల చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి సైతం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చింది.

పట్టణం	ప్రతిపాదిత విలీన గ్రామాలు
భీమవరం	రాయలం, చినఅమిరం, తాడేరు, కొవ్వాడ అన్నవరం
పాలకొల్లు	పాలకొల్లు గ్రామీణ, వరిధనం, పూలపల్లి, భగ్గేశ్వరం, ఉల్లంపర్రు, కొంతేరు, అడవిపాలెం
తణుకు	పైడిపర్రు, వీరభద్రపురం, వెంకటరాయపురం టౌన్‌షిప్
తాడేపల్లిగూడెం	పడాల, కుంచనపల్లి, ప్రత్తిపాడు, కొండ్రుప్రోలు, ఎల్‌.అగ్రహారం

16 గ్రామాలకు విముక్తి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలోని ఎద్దువాగు వంతెన వద్ద గోదావరి వరద ఉద్ధృతి పూర్తిగా తగ్గింది. దీంతో 4 రోజులుగా జలదిగ్బంధంలో చిక్కుకున్న 16 గ్రామాల ప్రజలకు మంగళవారం ఉదయం నుంచి విముక్తి లభించింది. అయితే బురద ఎక్కువగా పేరుకుపోయింది. దాన్ని తొలగిస్తే రాకపోకలకు ఇబ్బందులు ఉండవని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బయట పడుతున్న ఇసుక తిన్నెలు.. పోలవరం, న్యూస్‌టుడే: గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద మంగళవారం సాయంత్రానికి నీటి మట్టం 28.25 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 2.20 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తోంది.

వసతి గృహాల్లో ప్రవేశాలు పెంచాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వసతి గృహాలను గతం కంటే బాగా అభివృద్ధి చేశామని కలెక్టర్ నాగరాణి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, పలువురు విద్యార్థులతో ఆమె మంగళవారం గూగుల్‌మీట్ నిర్వహించారు. వసతిగృహాల్లో ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్లు, డ్రెయినేజీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండటానికి వీల్లేదన్నారు. సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డీఎస్సీ 98 కథ.. తీరని వ్యథ!
ఎంటీఎస్ ఉపాధ్యాయుల బాధలు తీరేదెన్నడు? 6లో
17 నుంచి పాలిసెట్ తుది దశ కౌన్సెలింగ్

భూ పందేరానికి కళ్లెం

కొత్త చట్టంతో సత్వరమే పరిష్కారం

ఈనాడు డిజిటల్- భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: నాలుగు తిండి గింజలు పండించుకునేందుకు రైతులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను వైకాపా నాయకులు కొందరు లాగేసుకున్నారు. అసైన్డ్ భూముల రికార్డులను తారుమారు చేశారు. ఖాళీ జాగాలు కనిపిస్తే తమదే అన్నట్లు ఆక్రమించేశారు. అలాంటి భూ అక్రమాలకు కూటమి ప్రభుత్వం కళ్లెం వేసింది.

జిల్లాలో గత ప్రభుత్వం నిషేధిత జాబితా నుంచి కొన్ని భూములను తొలగించింది. అత్యధికంగా నరసాపురం డివిజన్‌లో 181 ఎకరాలు ఉండగా, భీమవరం డివిజన్‌లోని ఏడు మండలాల్లో 53, తాడేపల్లిగూడెంలో డివిజన్‌లో అయిదు మండలాల్లో 21 ఎకరాల మేర ఫ్రీహోల్డ్ భూములున్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న అడ్డగోలు నిర్ణయంతో పలుచోట్ల రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయి. నరసాపురం మండలంలో ఓ వైకాపా నేత 150 ఎకరాల అసైన్డ్, డీపట్టా, జిరాయితీ భూములను తన అనుచరులతో తక్కువ మొత్తానికి కొనుగోలు చేశారు. మొగల్తూరు మండలం మోళ్లపర్రులో కూడా దాదాపు 50 ఎకరాల అసైన్డ భూమి కొనుగోలు చేయించి ఏకంగా రిజిస్ట్రేషన్ కూడా చేయించడంతో అప్పట్లో పెద్ద దుమారమే రేగింది.

ఛైర్మన్‌గా కలెక్టర్.. భూముల క్రయ, విక్రయాల సమయంలో సబ్ రిజిస్ట్రార్లు ఆ భూమి, స్థల దస్త్రాలను పరిశీలించాలి. ఒక వేళ ప్రభుత్వానికి చెందిన లేదా నిషేధిత జాబితా (22ఏ)లో ఉన్న భూములు ఉంటే వాటి వివరాలు ముందుగానే రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ శాఖకు అందజేస్తారు. ఆ జాబితాలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదు. కానీ.. గత ప్రభుత్వ హయాంలో కొందరి నాయకుల ఒత్తిడితో జిల్లాలో రిజిస్ట్రేషన్లు చేసేశారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు కొత్తగా వచ్చిన చట్టంతో జిల్లాలో ఒక కమిటీ ఏర్పడుతుంది. కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటే, రిజిస్ట్రేషన్, రెవెన్యూ తదితర శాఖల నుంచి ఇతర సభ్యులు ఉంటారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిందని కలెక్టర్‌కు ఫిర్యాదు అందితే ఈ కమిటీ విచారణ చేస్తుంది. దీని వల్ల పేదలకు న్యాయం జరుగుతుందని జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస్ తెలిపారు.

డబ్బులివ్వాలి.. గొంతు తడవాలి

ఆగిన జల్ జీవన్ పనులు

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే

జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిలు వేసి తాగునీరు అందిస్తామని గత వైకాపా పాలకులు ఊదరగొట్టారు. ఐదేళ్లలో కనీసం గొంతు తడపలేదు. కూటమి ప్రభుత్వం జిల్లాలో 2,193 పనులకు గత ప్రభుత్వంలో మొదలు కాని 705 రద్దు చేశారు. మిగిలిన 1,488 పనులకు 862 పూర్తి కాగా.. 626 వివిధ దశల్లో ఉన్నాయి. 2024 సెప్టెంబరు 17 వరకు పెండింగ్ బిల్లులను అక్టోబరులో విడుదల చేసింది. ఇప్పటి వరకు రూ.100.68 కోట్లు చెల్లించగా ఇంకా రూ.12.90 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం పనుల విలువ రూ. 335.73 కోట్లు.

ఇంటింటి కుళాయి పైపులు ఇలా

➡ వీరవాసరం మండలం రాయకుదురు గ్రామంలో రూ.96 లక్షలతో జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించారు. ఎస్సీ, బీసీ కాలనీలో 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓహెచ్ఎస్ఆర్ రూ.14.35 లక్షలతో పూర్తిచేసి నెలలు గడుస్తున్నా వినియోగంలోకి రాలేదు. ప్రధాన పైపులైన్ల విస్తరణ పనులు జరగాలి. గుత్తేదారుడికి బిల్లులు విడుదల చేయకపోవడంతో నాలుగు నెలలుగా పనులు నిలిపేశారు.

➡ భీమవరం గ్రామీణ మండలం చినఅమిరంలో రూ.56.05 లక్షలతో పనులు చేపట్టారు. ఇక్కడ రూ. 34.25 లక్షలతో 150 వేల లీటర్ల సామర్థ్యంతో ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణం, పైపులైన్ల విస్తరణ పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

జిల్లా కేంద్రంలో చూస్తే.. జిల్లా కేంద్రం భీమవరం నియోజవర్గంలోని 48 పంచాయతీల్లో రూ.20 కోట్లతో 64 పనులు చేపట్టారు. ఇప్పటి వరకు రూ.8 కోట్లు విలువ చేసే 40 శాతం పనులు పూర్తయ్యాయి. వాటికి సంబంధించి రూ.5 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పనులు పూర్తి చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదని ఆ శాఖాధికారులు చెబుతున్నారు. 2019 ముందు నియోజకవర్గంలో 36 వేల కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇటీవల నిర్వహించిన పల్స్ సర్వేలో రెండు గ్రామీణ మండలాల్లో నాలుగు వేల ఇళ్లకు మాత్రమే కుళాయిలు లేవని గుర్తించారు. వీరవాసరం మండలం రాయకుదురు, చింతలకోటిగరువు, మత్స్యపురి, వీరవాసరం, కొణితివాడ తదితర గ్రామాల్లో పైపులైన్ల విస్తరణ ఇంకా పూర్తి చేయలేదు. కొణితివాడ, రాయకుదురులో నిర్మించిన ట్యాంకులను వినియోగంలోకి తేలదు.

త్వరలోనే బిల్లుల మంజూరు: ఈనెలాఖరులోపు గుత్తేదారులకు బిల్లులు మంజూరయ్యే అవకాశం ఉంది. అవి రాగానే ఆగిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.
- బీవీ గిరి, ఆర్‌డబ్ల్యూఎస్, ఈఈ

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

ఎరువుల దుకాణంపై విజిలెన్స్ అధికారుల తనిఖీ

తనిఖీలు చేస్తున్న అధికారులు

కాళ్ల, న్యూస్‌టుడే: ఏలూరుపాడులోని శ్రీవెంకటరమణ ఏజెన్సీ (ఎరువుల దుకాణం)లో విజిలెన్స్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సుమారు రూ.20 వేల విలువైన 500 కిలోల జింకును సీజ్ చేసినట్లు వ్యవసాయాధికారి పి.రమేశ్ నాయుడు తెలిపారు. విజిలెన్స్ అధికారులు ఐ.గోపాలకృష్ణ, (రాజమహేంద్రవరం), ఏడీఏ ఎస్.బుల్లిబాబు (పెద్దపురం), జిల్లా సాంకేతిక వ్యవసాయాధికారి కె.కృష్ణకాంత్ (భీమవరం) తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ 98 కథ.. తీరని వ్యథ!

ఎంటీఎస్ ఉపాధ్యాయుల బాధలు తీరేదెన్నడు?

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-98 ద్వారా ఎంటీఎస్ విధానంలో ఉపాధ్యాయులుగా నియమితులైన వారి బాధలను పట్టించుకునే వారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఎస్సీ పరీక్ష రాసి అర్హత పొందినప్పటికీ పలు కారణాల రీత్యా అప్పట్లో ఉద్యోగాలు పొందలేకపోయిన వారు 25 ఏళ్లపాటు సుదీర్ఘ పోరాటం సాగించడం ద్వారా ఎంటీఎస్ విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలను పొందగలిగారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ విధంగా ఉద్యోగాలు పొందినవారు 260 మంది వరకు ఉన్నారు.

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంటీఎస్ ఉపాధ్యాయుడు

అపరిష్కృత సమస్యలు.. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా ఎంటీఎస్ ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధిస్తున్నప్పటికీ కనీస సదుపాయాలు పొందలేకపోతున్నారు. వీరికి నెలవారీ వేతనంగా రూ.32,470 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోంది. కరవు భత్యం కానీ, రవాణా భత్యం కానీ హెచ్ఆర్ఏ సదుపాయం కానీ వీరికి అందే పరిస్థితి లేదు. ఎంటీఎస్ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉండగా మరణిస్తే కనీసం మట్టి ఖర్చులైనా ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదు. కొన్ని సందర్భాల్లో ఈ ఉపాధ్యాయులు చందాలు వేసుకుని ఇటువంటి ఖర్చులను భరించాల్సి వస్తోంది.

కనీస సదుపాయాలు కల్పించాలి.. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా ఎంటీఎస్ ఉపాధ్యాయులకు కనీస సదుపాయాలు కల్పించాలి. ఇంటి అద్దె ఇవ్వాలి. కరవు భత్యం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయం కల్పించాలి. రవాణా ఛార్జీలు ఇవ్వాలి. ప్రస్తుతం ఇస్తున్న వేతనం కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. నిత్యావసర వస్తువుల ధరలు నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో జీతాన్ని పెంచాలి.
- తోట ఎడ్వర్డ్, డీఎస్సీ-98 ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ఏలూరు విద్యార్థిని ఘనత

రూ.46.3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం

పెన్మెత్స నిఖిత

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన ఒక ఇంజినీరింగ్ విద్యార్థిని అరుదైన ఘనతను సాధించింది. ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఏఐఎంఎల్ నాలుగేళ్ల కోర్సు పూర్తిచేసుకున్న పెన్మెత్స నిఖిత ప్రముఖ సంస్థ అమెజాన్‌లో రూ.46.3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగానికి ఎంపికైందని ఆ కళాశాల ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు తెలిపారు. భీమడోలు మండలం మల్లవరం గ్రామానికి చెందిన ఈమె తండ్రి సోమరాజు వ్యాపారి. తల్లి విజయదుర్గ గృహిణి. ఈమె అక్క ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. నిఖిత చిన్నతనం నుంచి చదువులో ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు వివిధ రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేది. సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కావాలనే ఆశయంతో ఇంజినీరింగ్ కష్టపడి చదివిన ఈమెకు అమెజాన్ సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీరుగా ఉద్యోగం లభించింది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల కరస్పాండెంట్ జాస్తి మల్లికార్జునుడు, ఇన్‌ఛార్జి కరస్పాండెంట్ కె.హరిరామకృష్ణ రాజు, సీఎస్ఈ విభాగాధిపతి ఏసుబాబు తదితరులు అభినందించారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

పోడూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం బుధవారం పోడూరు మండలం గుమ్ములూరు, కవిటం గ్రామాల్లో పర్యటిస్తుందని డిప్యూటీ ఎంపీడీవో క్షేమ వైభవి తెలిపారు. ఈ గ్రామాల్లో సంపద కేంద్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ తీరు, ఇతర అంశాలను బృంద సభ్యులు పరిశీలిస్తారన్నారు.

17 నుంచి పాలిసెట్ తుది దశ కౌన్సెలింగ్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పాలిసెట్- 2025 తుది దశ కౌన్సెలింగ్ షెడ్యూలు విడుదలైందని నరసాపురంలోని స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కరణ్మయి తెలిపారు. అభ్యర్థులు రుసుములను ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు ఆన్‌లైన్లో చెల్లించవచ్చన్నారు. 18 నుంచి 20వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన, ఐచ్ఛికాల నమోదు ప్రక్రియ, 21న సీట్ల కేటాయింపు జరుగుతాయన్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత కళాశాలలో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు: జడ్పీ సీఈవో

లింగపాలెం, న్యూస్‌టుడే: చెత్త సేకరణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి సిబ్బందిని హెచ్చరించారు. మఠంగూడెంలోని చెత్త సేకరణ కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించి కేంద్రాలకు తరలించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వాణి, డిప్యూటీ ఎంపీడీవో సుందరి, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

తణుకు, న్యూస్‌టుడే: మహిళలకు రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని భారత బీసీ చైతన్య యువజన (బీసీవై) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ పేర్కొన్నారు. బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహిళా రాజకీయ రిజర్వేషన్లు- బీసీ మహిళా కోటా అనే అంశంపై మంగళవారం స్థానిక సూర్యా భవనంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయ ప్రత్యామ్నాయం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఇందులో భాగంగా బీసీవై పార్టీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు చేస్తోందన్నారు. మరో ముఖ్య అతిథి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ చట్ట సభల్లో, మహిళా రిజర్వేషన్ చట్టంలో వెనుకబడిన కులాల మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించడానికి బీసీ చైతన్య వేదిక దేశవ్యాప్త మహోద్యమానికి పశ్చిమ గోదావరి జిల్లా నుంచే ప్రారంభించే లక్ష్యంతో కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రయాదవ్, సత్యనారాయణను బీసీ చైతన్య వేదిక సభ్యులు సత్కరించారు. బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు బీసీ చైతన్య వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలగాని కృష్ణవేణి అధ్యక్షత వహించారు. బీసీ చైతన్య వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు కాగిత సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అరటికట్ల త్యాగరాజాచారి, జాతీయ మహిళా అధ్యక్షురాలు వై.లక్ష్మీ శైలజ, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పీవీ రమణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు అన్నం వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లేశ్వరి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు దుర్గంపాటి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయాదవ్, సత్యనారాయణను సత్కరిస్తున్న మహిళలు

సాగులో స్వీయ నియంత్రణ అవసరం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పొగాకు సాగులో రైతులు స్వీయ నియంత్రణ పాటించాలని బోర్డు ఛైర్మన్ సీహెచ్ యశ్వంత్‌కుమార్ సూచించారు. జంగారెడ్డిగూడెంలోని రెండు వేలం కేంద్రాల్లో వేలం తీరును ఆయన మంగళవారం పరిశీలించారు. పొగాకు కోటా పెంచాలని కోరుతూ రెండు వేలం కేంద్రాల రైతు సంఘం అధ్యక్షులు పరిమి రాంబాబు, సత్తెం వెంకట్రావు ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. వేలం నిర్వహణాధికారులు శ్రీహరి, సురేంద్ర, పొగాకు కంపెనీల ప్రతినిధులు ఆకాశ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రక్రియను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్ కుమార్ తదితరులు

రూ.359 గరిష్ఠ ధర.. పొగాకు వేలంలో గడిచిన కొద్ది రోజులుగా మేలు రకం పొగాకు ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రంలో కేజీ పొగాకుకు ఈ సీజన్‌లో అత్యధికంగా రూ.359 ధర పలికింది. సోమవారం రూ.348 ఉన్న ధర మంగళవారం మరో రూ.11 పెరగడంతో గరిష్ఠ ధర రూ.359కు చేరింది. కాగా ఇప్పటి వరకు 29.37 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు జరిగింది.

కలెక్టరేట్ వద్ద ఉద్యోగ పింఛనుదారుల ధర్నా

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్రం తీసుకొచ్చిన పింఛను వ్యాలిడేషన్ సవరణను రద్దు చేయాలని ఉద్యోగ పింఛనుదారులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. పీఆర్సీ అమలు చేయాలని, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డీఆర్‌లను విడుదల చేయాలని నినాదాలు చేశారు. బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ధర్నాలో పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. విశ్రాంత ఉద్యోగులపై ప్రభుత్వ వైఖరి మారాలని, వారి సమస్యల పరిష్కారానికి ఇప్పటికైనా స్పందించాలని కోరారు. అనంతరం జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

శశి విద్యార్థులకు అంతర్జాతీయ గౌరవం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం శశి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు 'సౌర శక్తితో శీతలీకరణ వ్యవస్థ' రూపొందించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఏఎస్-ఐపీసీ ఎస్‌డీ ఇంజినీరింగ్ స్టూడెంట్ చాప్టర్ డిజైన్ పోటీల్లో ఈ ప్రాజెక్టు సౌత్ ఆసియా-2025లో విజేతగా నిలిచిందన్నారు. ఈ మేరకు రూ.1.65 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని విద్యార్థులు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.

నమూనాతో విద్యార్థులు, యాజమాన్యం

ఎస్సీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను ఎస్సీలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎస్సీ కులాల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్, డైరెక్టర్ సునీల్‌కుమార్(హైదరాబాద్) పేర్కొన్నారు. ఎస్సీలకు అందిస్తున్న వివిధ పథకాల ప్రగతి, అందిస్తున్న రుణాలపై మంగళవారం భీమవరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శాఖల వారీగా సమీక్ష జరిపారు. పేద, బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, వాటి అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడానికి కమిషన్ వెనకాడదని హెచ్చరించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, ఎస్పీ నయీం అస్మి, అదనపు ఎస్పీ భీమారావు, డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామచందర్, పాల్గొన్న ఇతర ప్రముఖులు

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏలూరులో రెడ్‌క్రాస్ సేవలు బాగున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ప్రత్యేక తలసేమియా చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయటం గొప్పవిషయమన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం కూడా కల్పించారని చెప్పారు. సేవ చేయాలనే ఆసక్తి కలిగిన వైద్యులు ఇక్కడ అందుబాటులో ఉండటం కలిసి వచ్చిన అంశమన్నారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా రెడ్‌క్రాస్ ఛైర్మన్ మాగంటి ప్రసాద్ మంచి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారని బాధ్యతలు చేపట్టిన 3 నెలల్లోనే బ్లడ్‌బ్యాంక్‌లో రిపేరులో ఉన్న మిషన్‌లను బాగుచేయించారన్నారు. ప్రస్తుతం ఉన్న 2 డయాలసిస్ మిషన్‌లకు అదనంగా దాతల సాయంతో మరో రెండు ఏర్పాటు చేయాలని త్వరలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్‌క్రాస్ కమిటీ ఆలోచన చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ మాగంటి ప్రసాద్, వైస్ ఛైర్మన్ సత్యనారాయణ, కార్యదర్శి బెన్ని తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ., ఎమ్మెల్యేకు సేవలు వివరిస్తున్న మాగంటి ప్రసాద్

18న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో ఈనెల 18న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మండా సూరిబాబు తెలిపారు. మంగళవారం భీమవరం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా మహాసభ నిర్వహణపై చర్చించారు. అనంతరం కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు.

పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరిక

ఇందుమూలముగా యావన్మందికి నా క్లయింటు మోస్ట్ రెవ. బిషప్ జాన్ అగస్టీన్ ఛైర్మన్ మరియు జాతీయ డైరెక్టర్ వరల్డ్ మిషనరీ ఇవాంజిలిజమ్ ఆఫ్ ఇండియా రి.నెం. 182/69 గారి సంజాయిషిపై తెలియజేయునదేమనగా.

పై సంస్థకు దేశ వ్యాప్తముగా స్థిరాస్తులు కలవు. సదరు ఆస్తులను పై సంస్థ అనాథ పిల్లలు శరణాలయమును, విద్యాలయములను నడుపుచూ అనాథ బాలల సేవలు చేయుచూ సమాజ సేవకు వినియోగించుచున్నది.

ఇట్లుండగా కొంతమంది అసాంఘిక శక్తులు పై సంస్థయొక్క పూలపల్లికి చెందిన ఆస్తులను కాజేయాలనే దురుద్దేశముతో తప్పుడు పత్రములను సృష్టించి రిజిస్ట్రేషన్ చేయుటకు ప్రయత్నించుచున్నారు. సదరు వరల్డ్ మిషనరీ ఇవాంజిలిజమ్ ఆఫ్ ఇండియా సంస్థ వారికి భారత దేశము నందుగల ఆస్తులపై వ్యవహారములను నడుపుటకు సదరు సంస్థ తరపున మోస్ట్ రెవ. బిషప్ జాన్ అగస్టీన్ గారికి తప్ప ఇతరులెవ్వరికీ ఎట్టి హక్కు లేదనీ మరియు సదరు ఆస్తులపై ఎవరైననూ ఎట్టి వ్యవహారములు నడిపిననూ అవి చెల్లనేరవనిన్ను అట్టి వ్యవహారములు నడిపిన వ్యక్తులు సంస్థ తీసుకునే చట్టబద్ధమైన చర్యలకు బాధ్యులగుదురనీ ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సం/- వంగల వేంకటాచార్యులు
నరసాపురం V.S.K. శ్రీరంగనాథన్
15-7-2025 అడ్వకేట్స్, నరసాపురం

మహిళలపై అవమానకర వ్యాఖ్యలు

నిందితుడికి రూ.15 వేల జరిమానా

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన నిందితుడికి న్యాయస్థానం రూ.15 వేలు జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జ్యోతుల దీపక్ అనే వ్యక్తి మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయటంతో త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో 2022వ సంవత్సరంలో కేసు నమోదైంది. దీపక్ మహిళలను అనుచిత వ్యాఖ్యలు, వేధింపులకు గురిచేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు విచారణలో తెలియటంతో ఏలూరు మొబైలు కోర్టు న్యాయమూర్తి అతనికి రూ.15 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పటిష్ఠమైన చట్టాలున్నాయని ఎవరైనా మహిళలను వేధించినా, అసభ్యకరంగా మాట్లాడినా కఠిన చర్యలు తప్పవని చెప్పారు.

ట్రిపుల్ ఐటీలో 21 నుంచి తరగతులు

28 నుంచి స్టడీ అవర్స్ ప్రారంభం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఒంగోలు, శ్రీకాకుళం, నూజివీడు క్యాంపస్‌లోని పీయూసీ విద్యార్థులకు ఈ నెల 21 నుంచి అకడమిక్ తరగతులు, 28వ తేదీ నుంచి స్టడీ అవర్స్ నిర్వహిస్తామని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ నూజివీడు డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం పీయూసీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్ పద్ధతులను తెలుసుకుని వాటికి అలవాటు పడి మసలుకోవాలన్నారు. బాధ్యతతో వ్యవహరిస్తూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఆర్జీయూకేటీని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో చేర్చిందన్నారు. ముఖ్యంగా యూనివర్సిటీ ఆస్తుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాపర్టీని పాడు చేస్తే బాధ్యులపైన కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలని తెలిపారు. క్యాంపస్‌లో విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించినా, ర్యాగింగ్ చేసినట్లు తమ దృష్టికి వస్తే క్యాంపస్‌లో అదే ఆఖరి రోజు అవుతుందని హెచ్చరించారు.

మాట్లాడుతున్న అమరేంద్రకుమార్

ఆరు మాసాంత పరీక్షలుంటాయి: డీన్ అకడమిక్స్ చిరంజీవి మాట్లాడుతూ పీయూసీ విద్యార్థులకు ఆరు మాసాంత పరీక్షలను నిర్వహిస్తామని ఇందులో నాలుగు పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిగణలోకి తీసుకుని, రిజర్వేషన్ ప్రాతిపదికన ఇంజినీరింగ్‌లో కేటాయించే బ్రాంచిలకు వర్తింపచేస్తామని చెప్పారు. పరిపాలనాధికారి లక్ష్మణరావు, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ రాజేశ్ తదితరులు పలు అంశాలను వివరించారు. మరో రెండు రోజుల పాటు అవగాహన కార్యక్రమం కొనసాగిస్తామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న బలరాం

ప్రజలపై భారాలు వేస్తే ఉద్యమం తప్పదు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేస్తే ఉద్యమం తప్పదని కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బి.బలరాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భీమవరం సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్తు సంస్థలు ఇప్పటికే ప్రజలపై ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో భారాలు వేస్తున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లపై మంత్రి నారా లోకేశ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా స్పందించడం ప్రజల్ని మోసగించడమేనన్నారు. ఏఐటీయూసీ నాయకుడు చల్లబోయిన రంగారావు, వ్యకాసం జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాసరాజు, జక్కంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జిలో యువకుడి బలవన్మరణం

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : తాడేపల్లిగూడెంకు చెందిన శివప్రసాద్ (23) విజయవాడ, గవర్నర్‌పేటలోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. శివప్రసాద్ ఈ ఏడాది ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కాకినాడ జిల్లా అన్నవరం సమీపంలోని జైత్ర టెక్నాలజీస్ అనే సంస్థలో మోటార్ డిజైనింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 12న స్నేహితులతో కలిసి తిరుమల వెళ్లారు. 14న విజయవాడకు వచ్చానని, స్నేహితుడి రూమ్‌కు వెళ్లి.. అక్కడి నుంచి దుర్గగుడికి వెళ్లి వస్తానని తల్లికి ఫోన్ చేసి చెప్పారు. 14వ తేదీ మధ్యాహ్నం తల్లి.. అతడికి ఫోన్ చేయగా ఎత్తలేదు. రాత్రి వరకు సమాధానం లేకపోవడంతో.. సోదరుడు సాయికుమార్ విజయవాడకు వచ్చారు. లోకేషన్ ద్వారా గవర్నర్‌పేటలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున వచ్చి గది తలుపులు తెరవగా.. శివప్రసాద్ ఉరేసుకుని కనిపించారు. దీనిపై సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామానికి చెందిన ఎం.నాగభవాని (24) కొంతకాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నారు. నొప్పి తాళలేక ఆమె ఆదివారం పురుగు మందులు తాగారు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను విజయవాడలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాలకొల్లు గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -94 రిటైల్ ధర 116 చికెన్ విత్ స్కిన్ - 168, చికెన్ స్కిన్‌లెస్ - 191.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 99, 107, 118 చికెన్ విత్ స్కిన్ - 190 చికెన్ స్కిన్‌లెస్ - 200.

ఒప్పందాలు రద్దు చేయకుంటే ఉద్యమం పునరావృతం

తణుకు, న్యూస్‌టుడే: ప్రజలపై భారం పెరిగే విద్యుత్తు స్మార్ట్ మీటర్లను అందరూ వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అమరవీరుల భవనంలో స్మార్ట్ మీటర్లు వద్దు - ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు ప్రజలకు చాలా ప్రమాదకరమన్నారు. గత వైకాపా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కూటమి ప్రభుత్వం కూడా అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఒప్పందాలు రద్దు చయకుంటే ఉద్యమం పునరావృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, విద్యుత్తు కోతలు ఆపాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించి ప్రదర్శించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు, సూరిబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరించి చూపిస్తున్న నాయకులు

కేఎల్ రావు సేవలు ఎనలేనివి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దేశంలోని అనేక జలవనరులకు సంబంధించిన కట్టడాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన పద్మభూషణ్ కేఎల్ రావు సేవలు ఎనలేనివని ఏపీఎన్‌జీవో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరావు కొనియాడారు. స్థానిక ఇరిగేషన్ డేటా కాంప్లెక్సులో కేఎల్ రావు జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ ఇంజినీరుగా ప్రసిద్ధి చెందిన కేఎల్ రావు ఇందిరా గాంధీ ప్రభుత్వంలో సుమారు 15 సంవత్సరాలపాటు జలవనరులు, విద్యుత్తు శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. నాగార్జునసాగర్ జలాశయం నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందన్నారు. జలవనరుల శాఖ ఎస్‌ఈ పి.నాగార్జునరావు, నీరు-ప్రగతి ఎస్‌ఈ వెంకటస్వామి, ఈఈ దేవప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల గుర్తింపు .. వసతిగృహానికి తరలింపు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగర శివారు శనివారపుపేటలోని ప్రభుత్వ సత్ప్రవర్తన పర్యవేక్షణ వసతిగృహంలో ఉంటూ పరారైన ఐదుగురు బాలలను పోలీసులు గుర్తించారు. తిరిగి వసతిగృహ అధికారులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే వసతి గృహంలో ఉంటున్న చట్టంతో విబేధించిన ఐదుగురు బాలలు ఈ నెల 13 రాత్రి అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో వసతిగృహ అధికారి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాలలను గుర్తించే చర్యలు చేపట్టారు. ఐదుగురు బాలల్లో ఇద్దరు భీమవరంలో, జంగారెడ్డిగూడెం, తణుకు, తాడేపల్లిగూడెంలో ముగ్గురు బాలలున్నట్లు గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని వసతిగృహ అధికారులకు అప్పగించారు.

ఎమ్మెల్యే బొలిశెట్టికి తప్పిన ముప్పు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అతని కుటుంబానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఎమ్మెల్యే తన మనవడిని ఊటీలోని ఓ కళాశాలలో చేర్పించేందుకు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం బయలుదేరి వెళ్లారు. రేణిగుంట వద్ద ఎమ్మెల్యే వాహన శ్రేణికి సంబంధించిన కారును వెనుక వస్తున్న మరో కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. రెండు కార్లు మాత్రం పాక్షికంగా దెబ్బతిన్నాయి.


దెబ్బతిన్న కారు

దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణుల జన జీవనంలో మమేకమైన దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆకాశపు స్వామి కోరారు. కొయ్యలగూడెం గణపతి ఆలయం వద్ద విలియం హోం గణపతిరామ టైలర్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ బాధ్యతలను గ్రామస్థాయిలోని దర్జీలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, దర్జీల కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. దర్జీలకు విద్యుత్తు వినియోగంపై రాయితీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో విలియం హోం టైలర్ సేవా సంఘం అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజు, సంకు కృష్ణ, రమణ, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2022 Model Leyland ECOMET 1615 రి.జి.నెం : AP 39 UE 6534. Cont: సుందరం ఫైనాన్స్ లి॥, ఏలూరు. సెల్ : 94409 09793, 08812-233433.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE
OLD AGE HOME
స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

REAL ESTATE
PLOT FOR SALE
ఏలూరు- BD కాలనీ వాణీనగర్ 5th రోడ్‌లో గ్రూప్‌హౌస్ ప్రక్కన 690 గు॥లు (69x90) స్థలం తూర్పు, నార్త్ రోడ్స్ గలది అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

TO LET
COMMERCIAL
అద్దెకు ఇవ్వబడును. భీమవరం టు ఉండి రోడ్డులోని కరిశెట్టి వారి మిల్లు ఎదురుగా 1) ఆఫీసు రూమ్ - 420 అడుగులు, 2) పెద్ద గొడౌను - 1650 అడుగులు, 3) చిన్న గొడౌను - 500 అడుగులు మొత్తంగా ఇవ్వబడును. Contact: 70363 02222, 96428 06505.

JOBS
భీమవరం- జె.పి.రోడ్‌లో (రాము స్వీట్స్ ఎదురు సందు) గల వినాయక హాస్పిటల్స్‌కు NICU & ICU నర్సులు మరియు B.Com/M.Com తో అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ మార్కెటింగ్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్ కావలెను. అర్హత కలిగిన వారు నేరుగా బయోడేటాతో హాస్పటల్ రిసెప్షన్ నందు ఏ రోజైనా ఉ॥ 11.30 గం॥లకు సంప్రదించగలరు. లేదా vinayaka-hospital.bvrm@gmail.com కు మీ బయోడేటా మెయిల్ చేయగలరు.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన MNC Life Insurance కంపెనీలో పనిచేయుటకు ఏజెంట్స్/ లీడర్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్‌టైమ్, నో టార్గెట్స్. ✆ 98488 70106, 93922 07498.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల్లద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.96 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

(c) eenadu

భీమవరం

● భీమవరం ● ఉండి

మధ్యవర్తిత్వంతో ఆమోదయోగ్య రాజీ

అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి హనీష

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో ఇరు పార్టీలకు ఆమోదయోగ్యమైన రాజీ చేయవచ్చని భీమవరం ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష అన్నారు. మధ్యవర్తిత్వంపై మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లకు మంగళవారం అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న సీఐ జగదీశ్వరరావు

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల నిరోధక సెల్, ఆకివీడు సర్కిల్ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వి.జగదీశ్వరరావు, ప్రిన్సిపల్ కె.సుజాత, ఎస్సై నాగరాజు మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై రాజమహేంద్రవరానికి చెందిన యడవల్లి బ్రదర్స్ కళాజాత బృందం బుర్రకథ రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టి.ఓగేశ్వరరావు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలను 27న ఉండి ఉన్నత పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరంలో ఉచితంగా అందజేస్తారని ఎంపీడీవో వి.రెడ్డియ్య తెలిపారు.

సమస్యలకు లోబడి చదువులు

అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు

ఉండి, పాలకోడేరు, కాళ్ల, ఆకివీడు, భీమవరం గ్రామీణ, వీరవాసరం, న్యూస్‌టుడే

నాడు.. నేడు పేరిట గత ప్రభుత్వం ఉండి, భీమవరం నియోజకవర్గాల్లో వివిధ పాఠశాలల్లో చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఆ పనులు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయనే దానిపై స్పష్టత కరవైంది. గత ప్రభుత్వ వైఫల్యాలను ఈ పనులు గుర్తుచేస్తున్నాయి. దీంతో అరకొర వసతుల మధ్యే నేడు విద్యాబోధన జరుగుతోంది.

ఉత్తరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఆగిన గోడ

ఇదీ పరిస్థితి

● ఉణుదుర్రు ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం నిలిచిపోయింది.
● పులుగుమ్మ, ఉండి ఎస్‌జీఎం, ఉప్పరగూడెం పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా చేశారు.
● ఉండి మండలంలో 22 చోట్ల 71 పనులు పురోగతిలో ఉన్నాయి.
● కాళ్ల ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం మధ్యలో నిలిచింది. మరో రూ.12 లక్షలుంటే పూర్తవుతోంది.
● ఏలూరుపాడు ఉన్నత పాఠశాలలోని తరగతి గదుల్లో విద్యుద్దీకరణ, రంగులు తదితర పనులు జరగాలి.
● ఆకివీడు మండలంలో 35 అదనపు తరగతి గదులకు 12 పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో నిలిచిపోయాయి.

యండగండి ఉన్నత పాఠశాలలో నిలిచిన అదనపు గదుల నిర్మాణం

● భీమవరం నియోజకవర్గంలో రూ.51.30 కోట్లతో 73 అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదించారు. వీరవాసరం మండలంలోని తోలేరు, కొణితివాడ తదితర పాఠశాలల్లోని తరగతి గదుల్లో విద్యుద్దీకరణ, రంగులు వేయడం తదితర పనులు మిగిలిపోయాయి.

● కాళ్ల మండలానికి 204 పనులు మంజూరు కాగా 36 పెండింగ్‌లో ఉన్నాయి.

● భీమవరం గ్రామీణ మండలం కొవ్వాడ, గూట్లపాడు ఉన్నత పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరైనా ఈ పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. రెండు నియోజకవర్గాల్లో వివిధ పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కావాల్సి ఉందని ఆకివీడు పంచాయతీరాజ్ డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

చట్టాలపై అవగాహన

కాళ్ల (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండటం, మహిళా భద్రతకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు, మత్తు పదార్థాలు విక్రయిస్తే ఎదురయ్యే శిక్షలు తదితర విషయాలపై మండలంలోని పలు విద్యాసంస్థల్లో మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎస్సై ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MARRIVADA POORNA V VENKATA RAJEEV (New Name), S/O Marrivada Venkatarao, Previously Called MARRIVADA POORNA VEERA VENKATA RAJEEV (Old Name), Resident of D.No.No.3-19, Kammavari Peta, Near Lock, Chinakapavaram Village, Akividu Mandal, W.G.Dt., Pin: 534235, Andhra pradesh. I have changed my name from MARRIVADA POORNA VEERA VENKATA RAJEEV (Old Name) To MARRIVADA POORNA V VENKATA RAJEEV (New Name) for all practical purposes.

అర్హులందరికీ రేషన్ కార్డులు: తోట

కరపత్రం అందిస్తున్న సీతారామలక్ష్మి, నాయకులు

భీమవరం అర్బన్, పాలకోడేరు, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం నాలుగో వార్డులో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఆ పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులతో కొత్త రేషన్‌కార్డుల జారీ ఆలస్యమైందని, త్వరలోనే అర్హులందరికీ అందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ యిందుకూరి రామలింగరాజు, పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, పట్టణ మాజీ అధ్యక్షుడు యిందుకూరి సుబ్రహ్మణ్యంరాజు పాల్గొన్నారు. ● ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తుందని మోగల్లు తెదేపా సీనియర్ నాయకుడు కలిదిండి సందీప్‌వర్మ తెలిపారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వి.వెంకటేశ్, సరస్వతీరావు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో పేద కుటుంబం తాడేపల్లి శ్రీనివాస్, కనకదుర్గ దంపతులకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు రూ.20 వేల ఆర్థికసాయం అందించడం అభినందనీయమని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు తెలిపారు. ఉండి లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జి.రంగరాజు, పి.రంగప్రసాదరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో దాతలు రాము, జగన్నాథరాజు, నారాయణరెడ్డి, శివరామరాజు, బ్రహ్మారెడ్డి, హరనాథరాజు, మహంకాళి, రంగ ప్రసాదరాజులను ఎంపీపీ అభినందించారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న రమేశ్‌నాయుడు

సార్వా నాట్లు సమయంలో జాగ్రత్తలు

కాళ్ల, న్యూస్‌టుడే: సార్వా నాట్లు వేసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వ్యవసాయాధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. కోపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారులు రైతులతో మాట్లాడారు. సార్వా పంటలో పచ్చిరొట్టను, కంపోస్టును ఎరువుగా వినియోగిస్తే 15 నుంచి 20 శాతం రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చన్నారు. మండల వ్యవసాయాధికారి పి.రమేశ్ నాయుడు, కె.మౌనిక, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని వినతి

అంబేడ్కర్‌కు నివాళులర్పించిన రామచందర్, సునీల్‌కుమార్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని కోరుతూ జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వి.రామచందర్, జి.సునీల్‌కుమార్‌బాబులకు బుద్ధిస్ట్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం వినతిపత్రం అందించారు. పట్టణంలో ఒక కార్యక్రమానికి వచ్చిన వారు సొసైటీ సభ్యులతో కలిసి అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.జోసెఫ్, జిల్లా అధ్యక్షుడు ఈది రవికుమార్, సభ్యులు కేసీ రాజు, గంటా సుందరకుమార్, బి.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ స్వీకార శుభాకాంక్షలు

ఆలయాలను దర్శించిన ప్రముఖులు

ఎమ్మెల్యే నరేంద్ర దంపతులకు చిత్రపటం అందిస్తున్న ఈవో, చిత్రంలో రామరాజు దంపతులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం పంచారామక్షేత్రం సోమేశ్వర జనార్దన స్వామి, మావుళ్లమ్మ ఆలయాలను మంగళవారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర దంపతులు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు దంపతులు దర్శించుకున్నారు. సోమేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమ పూజలు నరేంద్ర దంపతులు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వాదం, ఈవో రామకృష్ణంరాజు శేషవస్త్రం, స్వామివారి చిత్రపటం అందించారు. అనంతరం మావుళ్లమ్మను దర్శించుకున్న ఇద్దరికీ అమ్మవారి ఆశీర్వాదం శేషవస్త్రం, ప్రసాదం అందించినట్లు ఆలయాధికారులు తెలిపారు.

బాలాత్రిపురసుందరికి ఆడపడుచు సారె

వివిధ రకాల పండ్లు, మిఠాయిలు తీసుకొస్తున్న మహిళా భక్తులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా మెంటేవారితోటలో ఉన్న బాలాత్రిపురసుందరి అమ్మవారికి మంగళవారం తోటకూర కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో 108 కిలోల సారె సమర్పించారు. ఆలయానికి 108 మంది మహిళా భక్తులు పసుపు, కుంకుమ, చీర, గాజులు, వివిధ రకాల మిఠాయిలు ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. అర్చకుడు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.8/2022
In OS No.63/2019

Between :
ఆకుల త్రిమూర్తులు ...DHR/ వాది
మరియు
పంజా పూర్ణభాస్కర వరప్రసాదరావు అనే పుల్లయ్యనాయుడు...JDR/ ప్రతివాది

పై నంబర్ గల E.P. గ్రంథంలో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ది.**31.07.2025** సం॥రం తేదిన పై కోర్టు వారి యెదుట బహిరంగగా వేలం వేయబడును. కావలసినవారు వేలంపాటలో పాల్గొని సదరు ఆస్తిన్ని పాడు కొనవచ్చును.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, భీమవరండిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, వీరవాసరం సబ్-రిజిస్ట్రీ, కొణితివాడ పంచాయితీ ఏరియాలోని కొణితివాడ గ్రామం తాలుకా

ఎ: జిరాయితీ పల్లపు భూమి రి.స.నెం.329/8లో య 2-33 సెంట్లు భూమి (పూరా)ఈ దిగువ హద్దుల మధ్య తూర్పు:దొంగా మునలయ్య మరియు కౌరు విజయలక్ష్మి గార్లభూమి, **దక్షిణం:** రాయకుదురు పొలిమేర గట్టు, **పడమర:** పంజావేమవరం పొలిమేర గట్టు **ఉత్తరం** : జోగి సంపతరావు గారి భూమి.
పై షెడ్యూలు ఆస్తి DHR విలువ : రూ.**13,50,000/-**
పై షెడ్యూలుఆస్థి అమీనావిలువ: రూ.**97,86,000/-**

బి: జిరాయితీ పల్లపు భూమి రి.స.నెం.329/11లో య0-24 సెంట్లు (పూరా) ఈ దిగువ హద్దుల మధ్య
తూర్పు:గొట్టుముక్కల సత్యవెంకట సోమరాజు మరియు కాళ్ళ శ్రీనివాసు గార్ల భూమి **దక్షిణం:** రాయకుదురు పొలిమేర గట్టు, **పడమర:** కౌరు విజయలక్ష్మిగారి భూమి **ఉత్తరం** : దొంగా రామకృష్ణగారి భూమి
ఇరిగేషన్ మరియు డ్రైనేజి హక్కులతో సహా
పై షెడ్యూలు ఆస్థి DHR విలువ :రూ.**1,50,000/-**
పై షెడ్యూలుఆస్థిఅమీనావిలువ : రూ.**10,00,000/-**

వెంకట్రామయ్య కోటి
DHR.తరపు అడ్వకేట్
కాళ్ళ

భీమవరం
ది.15.07.2025

(c) eenadu

ట్విటర్ (నేటి ఎక్స్) సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే కొత్త మెసేజింగ్ యాప్‌ను పరిచయం చేశారు. దీని పేరు బిట్‌చాట్. దీనికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకపోవటం విశేషం. వాట్సప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల మాదిరిగా కాకుండా బ్లూటూత్ ద్వారానే మెసేజ్‌లను పంపుతుంది, స్వీకరిస్తుంది. ఇదో వికేంద్రీకృత వేదిక కూడా. అంటే దీనికి కేంద్రీకృత సర్వర్లేవీ ఉండవన్నమాట.

కొత్త మెసేజింగ్ తరంగం బిట్‌చాట్

తోటి వికేంద్రీకృత నెట్‌వర్క్ పరిజ్ఞానాన్ని వాడుకునే టోరెంట్స్ మాదిరిగా బిట్‌చాట్ పనిచేస్తుంది. సమీపంలో ఉన్న బ్లూటూత్ ఎనేబుల్డ్ పరికరాల మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ద్వారా మెసేజ్‌లను ప్రసారం చేస్తుంది. అంటే ఒక పరికరం నుంచి మరో పరికరానికి నేరుగా మెసేజ్‌లను పంపిస్తుందన్నమాట. నెట్‌వర్క్ మీదున్న ఒక్కో పరికరం ఒక్కో నోడ్‌గా వ్యవహరిస్తుంది. యూజర్ ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లినప్పుడు పరికరాలు నిరంతరం బ్లూటూత్ కేంద్రాల నుంచి మారుతూ, జతకూడుతూ వస్తుంటాయి. ఇలా ఒక పరికరం నుంచి మరో పరికరానికి మెసేజ్‌లు వెళ్తాయి.

అంతర్జాలం అవసరం లేదు

బిట్‌చాట్‌కు వై-ఫై గానీ సెల్యులర్ సేవలు గానీ అవసరం లేదు. అందువల్ల అంతర్జాల సేవలకు అంతరాయం కలిగినా, పూర్తిగా నిలిపేసినా దీన్ని వాడుకోవటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నెట్‌వర్క్ కనెక్షన్ సరిగా ఉండని కిక్కిరిసిన ప్రాంతాల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులను గుర్తించటానికి, వారితో కనెక్ట్ కావటానికి దోహదం చేస్తుంది. ఇతర అధునాతన మెసేజింగ్ యాప్‌ల మాదిరిగానే బిట్‌చాట్ సైతం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ అయ్యుంటుంది. అందువల్ల మెసేజ్‌లను పంపించినవారు, అందుకున్నవారు మాత్రమే వాటిని చూడగలరు, చదవగలరు.

తక్కువ పరిధిలోనే

బ్లూటూత్ చాలా తక్కువ విస్తీర్ణంతో కూడుకున్నది కావటం వల్ల బిట్‌చాట్ సుమారు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. కానీ ఇది 300 మీటర్ల వరకూ మెసేజ్‌లను ప్రసారం చేయగలదని డోర్సే చెబుతున్నారు. సర్వర్‌కు బదులు పరికరంలోనే మెసేజ్‌లు స్టోర్ అవుతాయి కాబట్టి డిఫాల్ట్‌గా అదృశ్యమవుతాయి. ముందుముందు దీన్ని వైఫై డైరెక్ట్‌ను సపోర్టు చేసేలా తీర్చిదిద్దాలనీ భావిస్తున్నారు. దీంతో విస్తీర్ణ పరిధి, వేగం పరిమితులను అధిగమించటానికి అవకాశముంటుంది.

గ్రూప్ చాట్ సైతం

బిట్‌చాట్‌లో రూమ్స్ ఫీచర్ కూడా ఉంటుంది. దీన్ని ఒకరంగా గ్రూప్ చాట్స్ అనుకోవచ్చు. ఇందులో హ్యాష్‌ట్యాగ్‌తో పేరు మొదలవుతుంది, పాస్‌వర్డ్స్‌తో భద్రంగా ఉంటుంది. రూమ్స్‌లో మెసేజ్‌లను స్టోర్ చేసుకునే సదుపాయమూ ఉంటుంది. తిరిగి ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు వీటిని ఫార్వర్డ్ చేసుకోవచ్చు. బిట్‌చాట్‌కు సైన్ అప్ కావటానికి ఈమెయిల్ చిరునామా గానీ ఫోన్ నంబరు గానీ అవసరం లేదు కూడా.

ప్రస్తుతం యాపిల్ యూజర్లకే

బిట్‌చాట్ ప్రస్తుతం టెస్ట్‌ఫ్లైట్ ద్వారా యాపిల్ యూజర్లకు అందుబాటులో ఉంది. దీన్ని పరీక్షిస్తున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. ఈ యాప్ ఇప్పుడు సమీక్ష దశలో ఉందని, త్వరలోనే యాపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని డోర్సే చెబుతున్నారు.

తెలిసింది గోరంత. తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్టు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరో ఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలావరకూ నేరాలకే ఎందుకు వాడుకుంటారు? ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏంటి?

చీకటి వెబ్ సామ్రాజ్యం!

అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్‌ఫాక్స్, గూగుల్, యాహూ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్య వేక్షిస్తాయి. అదే డార్క్ వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య, అదృశ్య భాగం 90ల్లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద అనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్స్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది. అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించటం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్‌డైన్, ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్లిస్తుంది. డేటాను ఎన్‌క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు ప్రసిద్ధి పొందింది.

మొత్తమంతా అక్రమాలేనా?

అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనా డార్క్‌వెబ్ విశ్వసనీయ పనులకూ ఉపయోగపడుతోంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు. సెక్యూర్‌డ్రాప్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వటానికి అవకాశమిస్తాయి. సోర్సుల వివరాలు బయటకు పొక్కనీయవు. అంతర్జాల సెన్సార్‌షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ వెబ్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తోంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం, హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్‌క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం.

ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్యలిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. ఈ చీకటి అంతర్జాలంలో వెబ్‌సైట్లు ".onion" డొమైన్లను వాడు కుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల సూచికల్లో ఇవి ఉండవు. టోర్ యూజర్ తరపున వెబ్ పేజీలను శోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్‌ప్లేసెస్, వేదికలు, చివరికి లైబ్రరీలూ డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, దొంగిలించిన డేటా అమ్మటానికి.. హ్యాకింగ్ సర్వీసులకే ఎక్కువగా వాడుకుంటుంటారు.

ఈనాడు its@eenadu.in

వివో ఎక్స్200 ఎఫ్ఈ వచ్చింది

వివో సంస్థ తమ ఎక్స్200 శ్రేణిని విస్తరించింది. కొత్తగా ఎక్స్200 ఎఫ్ఈ ఫోన్‌ను మనదేశంలో విడుదల చేసింది. వివో ఎక్స్ ఫోల్డ్ 5 పరికరంతో పాటే దీన్ని పరిచయం చేసింది. 1.5కే రెజల్యూషన్, 1,216×2,640 పిక్సెల్స్‌తో కూడిన 6.31 అంగుళాల ఎమోలెడ్ తెర..

120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 1,800 గరిష్ఠ నిట్స్ ప్రకాశం, 6,500ఎంఏహెచ్ బ్యాటరీ, 90డబ్ల్యూ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, ఫింగర్ ప్రింట్ స్కానర్ ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. వెనకాల 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో లెన్స్. ముందు వైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50ఎంపీ కెమెరా ఉన్నాయి. దుమ్ము, నీటిని తట్టుకోవటంలో ఐపీ68, ఐపీ69 రేటింగ్స్ కలిగుంది. పసుపు, నీలం, బూడిద రంగుల్లో ఆకర్షిస్తోన్న ఇది రెండు రకాల్లో వస్తోంది. 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ రకం ధర రూ.54,999. 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ రకం ధర రూ.59,999. జులై 23 నుంచి అమ్మకాలు ఆరంభం కానున్నాయి.

ఇన్‌ఫినిక్స్ హాట్‌గా

ఇన్‌ఫినిక్స్ తాజాగా ప్రత్యేకమైన ఏఐ బటన్‌తో కూడిన హాట్ 60 5జీ ఫోన్‌ను విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్‌ఓసీతో పనిచేసే ఇందులో గూగుల్‌కు చెందిన సర్కిల్ టు సెర్చ్‌తో పాటు ఇన్‌ఫినిక్స్‌కు చెందిన ఫోలాక్స్ ఏఐ అసిస్టెంట్ కూడా ఉంటుంది. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ రైటింగ్ అసిస్టెంట్ ఫీచర్లూ అదనం. ఆండ్రాయిడ్ ఆధారిత ఎక్స్‌ఓఎస్ 15తో పనిచేసే ఇది 6.7 అంగుళాల హెచ్‌డీ+ తెర, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ వేగం, 700 నిట్స్ గరిష్ఠ ప్రకాశం, వెనకాల 50ఎంపీ ప్రైమరీ సెన్సర్, ముందు 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5200ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో అలరిస్తోంది. షాడో బ్లూ, స్లీక్ బ్లాక్, టండ్రా గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీతో కూడిన దీని ధర రూ.10,499. జులై 17 నుంచి అమ్మకాలు మొదలవుతాయి.

వన్‌ప్లస్ బడ్స్ 4

వన్‌ప్లస్ సంస్థ మనదేశంలో బడ్స్ 4 పేరుతో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేసింది. ఇవి 55 డెసిబెల్స్ వరకూ యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్ (ఏఎన్‌సీ)ను సపోర్టు చేస్తాయి. యూజర్లు ఏఎన్‌సీ, ట్రాన్స్‌పరెన్సీ మోడ్‌లలోకి తేలికగా మార్చుకోవచ్చు. కొన్ని ఎంపిక చేసిన వన్‌ప్లస్ పరికరాలకు వీటి బ్లూటూత్ పరిధి ఈ బడ్స్ 250 మీటర్ల వరకూ విస్తరించి ఉంటుందని కంపెనీ చెబుతోంది. ఇయర్‌ఫోన్ల మీద తాకి పైకీ, కిందికీ జరపటం ద్వారా వాల్యూమ్‌ను పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. కేవలం 10 నిమిషాల్లోనే ఛార్జ్ అవగల ఇవి 11 గంటల వరకూ మ్యూజిక్‌ను ప్లేబ్యాక్ చేస్తాయి. వీటి ధర రూ.5,999.

- చాటింగ్ మాదిరిగా సెర్చ్ చేయటానికి తోడ్పడే ఏఐ బ్రౌజర్ల కథేంటి?
- డిజిటల్ పరికరాల వాడకంలో చేదోడుగా నిలిచే చిట్కాలేంటి?

తెలుసుకోవాలంటే చూడండి. https://epaper.eenadu.net

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

భీమవరం పట్టణం:	80085 74471	ఉండి:	80085 74526
భీమవరం మండలం:	80085 74533	పాలకోడేరు:	80085 74467
ఆకివీడు	:80085 74525	కాళ్ల	: 80085 74474
వీరవాసరం	:80085 74475		

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? లోసరి- గుట్లపాడు పంట కాలువలో చెత్త ఉంది. గొల్లవానితిప్పరోడ్డు పరిధిలో చెత్త, ప్లాస్టిక్ వంతెనలకు అడ్డుపడి నీరు కలుషితమవుతోంది. -రామ్‌కుమార్

? రెండో పట్టణంలోని డీఎన్నార్ కళాశాల కూడలి, బలుసుమూడి వెళ్లే దారుల్లో చెత్త గుట్టలను తొలగించడం లేదు. - చందు

✔ వెంటనే తరలింపజేస్తాం. - శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొమరాడ పంట కాలువలో చెత్త వేయడంతో అధ్వానంగా తయారైంది. -బి.నాగరాజు

✔ చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. -ప్రసాదరాజు, ఏఈ, జలవనరులశాఖ, భీమవరం

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? గత రెండు రోజులుగా కుళాయి నీరు రావడం లేదు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. -రాజబాబు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -బంగారు గోపి, కార్యదర్శి, పాలకోడేరు

ఉండి, న్యూస్‌టుడే: ? కాపులపేట ప్రధాన రహదారిలో కొన్ని వీధి దీపాలు వెలగక అంధకారం అలముకుంటోంది. -స్థానికుడు

✔ చర్యలు తీసుకుంటాం. -అనిల్‌కుమార్, గ్రామ కార్యదర్శి, ఉండి

నేడు సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

కాళ్ల, న్యూస్‌టుడే: కలవపూడి సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉప సభాపతి రఘురామకృష్ణరాజు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

ఉండి త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా కనకరాజు సూరి

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా జనసేన పీఏసీ సభ్యుడు, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ వేగేశ్న సూర్యనారాయణరాజు (కనకరాజు సూరి) నియమితులయ్యారు. సభ్యులుగా ఉద్దరాజు సూర్యనారాయణరాజు, జీవీ సత్యనారాయణలను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కనకరాజుసూరి సుమారు 25 సంవత్సరాల కిందట ఉండి సహకార సంఘం ఛైర్మన్‌గా పనిచేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేండ్ర శివాలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు పుష్పాలంకరణ నిర్వహించారు.

పారిశ్రామికవేత్త సుబ్బరాజుకు పితృ వియోగం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ప్రముఖ పారిశ్రామికవేత్త, అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు తండ్రి వెంకట రామరాజు (84) సోమవారం ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

వెంకట రామరాజు

కంచాల అందజేత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఝాన్సీలక్ష్మీబాయి బాలికోన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థినులకు స్టీలు కంచాలు, గిన్నెలను భోగలింగేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు పుసలూరి కృష్ణమూర్తి సౌజన్యంతో అందజేశారు. హెచ్‌ఎం కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్కంఠ వీడేనా.. పాలకవర్గం కొలువుదీరేనా?

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే అత్యంత సంపన్నమైన భీమవరం ఏఎంసీకి పాలకవర్గం ఏర్పాటు అందని ద్రాక్షలా మారింది. వైకాపా హయాంలో పాలకవర్గాలు ఉన్నా అయిదేళ్ల పాటు అభివృద్ధి అనే ఊసే ఎక్కడా వినిపించలేదు. కూటమి ప్రభుత్వంలో అయినా పాలకవర్గం కొలువుదీరితే పుంత రోడ్ల నిర్మాణం, పశువులకు ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు చేపట్టవచ్చు. తద్వారా రైతులకు ఉపయోగం ఉంటుంది.



యార్డు లోపల రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం (పాతచిత్రం)

జనరల్ మహిళకు కేటాయింపు

జనసేన ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న భీమవరంలో ఏఎంసీ ఛైర్మన్ పదవిని మొదట ఆ పార్టీకే కేటాయించారని ప్రచారం జరిగింది. తర్వాత దాన్ని తెదేపాకు కేటాయించారనే సమాచారం బయటికొచ్చింది. జనరల్ మహిళకు పదవిని రిజర్వు చేయగా.. మండలంలోని తెదేపా సీనియర్ నేత భార్యకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు ధ్రువీకరించాయి. కానీ అధికారికంగా ప్రకటించకపోవడంతో దానిపై స్పష్టత రాలేదు. తాజాగా ఇక్కడ ఏఎంసీ ఛైర్మన్ పదవిని ఎస్టీ మహిళకు ప్రతిపాదిస్తూ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అది కాస్తా బయటకు రావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి జనరల్ మహిళకి కేటాయించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అయితే నూతన పాలకవర్గం ఏర్పాటు ఎప్పుడనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. 'ఇటీవల జాబితా విడుదలైంది. త్వరలోనే ఇక్కడ పాలకవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉంది' అని మార్కెటింగ్ శాఖ ఏడీ సునీల్ తెలిపారు.

ఏఎంసీ పరిధి

పూర్వం దీని పరిధిలో పాలకోడేరు మండలం కూడా ఉండేది. తర్వాత దాన్ని ఉండి ఏఎంసీలో విలీనం చేశారు. ప్రస్తుతం భీమవరం ఏఎంసీ పరిధిలో భీమవరం, వీరవాసరం మండలాలున్నాయి. 22 వేల ఎకరాల్లో వరి, 40 వేల ఎకరాల్లో ఆక్వాసాగు చేస్తున్నారు. రెండింటి ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.9 కోట్ల ఆదాయం లభిస్తుంది. యార్డులో ధాన్యం ఆరబోసుకునేందుకు కల్లాలు, నిల్వ చేసుకునేందుకు గోదాములున్నాయి.

స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి

కాళ్ల, న్యూస్‌టుడే: గ్రామీణ పేద వర్గాలు ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి సాధించాలని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణంరాజు అన్నారు. పెదఅమిరంలో కళాశాల సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో డీఎస్‌టీ సహకారంతో 'ఆక్వా కల్చర్ ఇన్నోవేషన్ ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధిని మార్చడం' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభకు హబ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.హరీష్‌కుమార్‌వర్మ అధ్యక్షత వహించారు. కాళ్ల ఎంపీడీవో జి.స్వాతి, వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణంరాజు

ఏకరూప దుస్తులు అందజేత

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: పెదకాపవరం ఉన్నత పాఠశాలలో గతంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన జమ్మ రామకృష్ణ ప్రస్తుతం పెదవేగి మండలం రామసింగవరం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం రామకృష్ణ పెదకాపవరం పాఠశాలలో చదువుతున్న 48 మంది విద్యార్థులకు రూ.20 వేల విలువ చేసే క్రీడా ఏకరూప దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంబటి నాగవెంకట సత్యనారాయణ, బలరామ్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌తో నిఘా

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జూదరులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగేవారిని గుర్తించేందుకు పోలీసులు డ్రోన్ సహాయం తీసుకుంటామని సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు. ఈ మేరకు డ్రోన్ పనితీరును మంగళవారం ఎస్సైతో కలిసి పరిశీలించారు.

డ్రోన్ వినియోగిస్తున్న సీఐ జగదీశ్వరరావు, ఎస్సై నాగరాజు

విజేతలకు బహుమతులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని వీరమ్మ పార్కు ఆవరణలో న్యూ ఆంధ్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వహించిన శరీర సౌష్ఠవ పోటీల్లో విజేతలకు బహుమతులు మంగళవారం అందజేశారు. మిస్టర్ భీమవరంగా ప్రసాద్, ఫిజిక్ మోడలింగ్‌లో షణ్ముఖ ప్రథమంలో నిలవగా అసోసియేషన్ అధ్యక్షుడు డి.ఎన్ రాజు, కార్యదర్శి షేక్ ఖాసిం తదితరులు బహుమతులు అందజేశారు.

200 మందికి కొలువులు

నవుడూరు (వీరవాసరం), న్యూస్‌టుడే: నవుడూరు కేఎస్ఎన్ఆర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో కళాశాల విద్యార్థులతో పాటు మొత్తం 200 మంది వివిధ సంస్థల్లో కొలువులు సాధించినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కేవీడీ. ప్రసాద రెడ్డి, ప్రిన్సిపల్ వి.శేషు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

24న వైద్య శిబిరం

ఉండి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందించేందుకు అర్హత, నిర్ధారణ శిబిరం ఉండి ఉన్నత పాఠశాలలో ఈ నెల 24న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏవీఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన దివ్యాంగులు తమ ఆధార్ కార్డు, సదరం ధ్రువపత్రం, రేషన్ కార్డు, రెండు ఫొటోలతో ఉదయం 10 గంటల్లోపు శిబిరానికి హాజరు కావాలని కోరారు.

అదిగో భవనం.. ఇవిగో దస్త్రాలు

భీమవరం పురపాలక సంఘంలోని దస్త్రాలు భద్రపరిచే భవనం పైకప్పు శిథిలమైంది. వర్షం నీరు నేరుగా గదుల్లోకి చేరడంతో దస్త్రాలు తడిసిపోతున్నాయని భవనం ఖాళీగా వదిలేశారు.

పురపాలక సంఘానికి చెందిన దస్త్రాల పర్యవేక్షక విభాగాన్ని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అక్కడైనా దస్త్రాలు భద్రంగా ఉంచారా అంటే చిత్తు కాగితాల్లా వదిలేశారు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పురపాలక సంఘ కార్యాలయంలోని దస్త్రాలు భద్రపరిచే స్థలం కరవైంది. పాత భవనాన్ని నిరుపయోగంగా వదిలేశారు. దాన్ని తొలగించి కొత్తది నిర్మాణం చేస్తామంటూనే కొన్నేళ్లు గడిపారు. పురపాలక మెప్మా సమావేశాలకు కేటాయించిన హాలులో దస్త్రాలను ఉంచారు. వాటిని భద్రపరిచేందుకు రాజమహేంద్రవరం నుంచి బీరువాలు, అరలను గతంలో తీసుకొచ్చారు. వాటిని నిరుపయోగంగా వదిలేసి దస్త్రాలన్నీ నేలపై పడేశారు. ఏమాత్రం చెమ్మ తగిలినా చెదలతో విలువైన దస్త్రాలు కనుమరుగవుతాయి. రూ.లక్షల విలువైన పుస్తకాలు నిరుపయోగమవుతాయి. ఈ విషయమై కమిషనర్ కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కొత్త భవనం నిర్మించే వరకు దస్త్రాలను ఓ చోట భద్రపరచాలని ఇప్పటికే చెప్పానన్నారు. పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

బ్యాంకు రుణాన్ని చెల్లించండి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు 2017-18లో సుమారు 18 మంది పేరుతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గ్రీన్ ఆటోలు కొనుగోలు చేసి వాటిని గ్రామ పంచాయతీలో చెత్త తరలింపునకు వినియోగించేవారు. అప్పట్లో పంచాయతీ అధికారులు కేవలం 5, 6 బ్యాంకు వాయిదాలు మాత్రమే చెల్లించారు. అనంతరం చెల్లించకపోవడంతో బ్యాంకు నుంచి తమకు నోటీసులు వస్తున్నాయని మంగళవారం మాసిపోగుల కోటేశ్వరరావు ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో బైఠాయించి నోటికి నల్ల రిబ్బను కట్టుకుని నిరసన తెలిపారు. వేరే రుణాలు తీసుకోవడానికి అవరోధంగా మారిందని, అధికారులు వెంటనే బ్యాంకు రుణాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.

చెట్ల తొలగింపు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఉపయోగంలోకి తెచ్చే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక హైడాక్టర్ వీధిలో ఉన్న బందెలదొడ్డి స్థలంలో గుబురుగా పెరిగిన చెట్లను జేసీబీ యంత్రం సహాయంతో తొలగించారు. పనులను ఏఈ విజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు శ్రీరామపురం ప్రాంతానికి చెందిన గొర్రెల నాగేశ్వరరావుపై ఈ నెల 9వ తేదీ రాత్రి 7 గంటలకు గ్రామంలోని కర్రలఅడితి వద్ద అదే ప్రాంతానికి చెందిన నాగరాజు పాత గొడవలు నేపథ్యంలో కర్రతో దాడిచేశాడు. గాయపడ్డ నాగేశ్వరరావు ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణానికి చెందిన జి.రామచంద్రరావు (32) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఫిట్స్‌తో బాధపడుతూ ఈ నెల 13న ప్రమాదవశాత్తు కాలువలో పడిపోవడంతో పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

కాలువలో దూకిన యువకుడు?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం బైపాస్ రోడ్డులోని యనమదుర్రు కాలువ వంతెనపై నుంచి యువకుడొకరు దూకాడని సమాచారం. వేగంగా వచ్చిన యువకుడు పాదరక్షలు వంతెనపై వదిలి దూకడం చూశానని ఓ ప్రయాణికుడు చెప్పారు. దీంతో జనం వంతెన వద్దకు చేరారు. కాలువలోకి దిగి గాలించారు. ఊబి ఎక్కువగా ఉండటంతో కూరుకుపోయి ఉండొచ్చంటున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు ఎవరు అన్నది తెలియలేదు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	తమ్ముడు
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	ది 100
కిషోర్ స్క్రీన్ 1	తమ్ముడు
కిషోర్ స్క్రీన్ 2	మార్గన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	ఓ భామ అయ్యో రామ
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సూపర్ మ్యాన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	జురాసిక్ వరల్డ్ 3డీ (తెలుగు)
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	3 బీహెచ్‌కే, ది 100
విజయలక్ష్మి స్క్రీన్	మార్గన్

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మంత్రి నిమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం

నిధుల మంజూరుపై హర్షం

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం పెదలంక వద్ద వంతెన నిర్మాణానికి మంత్రి నిమ్మల రామానాయుడు రూ. 80 లక్షలు మంజూరు చేయించారు. దీనికి కృతజ్ఞతగా సర్పంచి తాళ్ల నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు నిమ్మల చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు.

ఇష్టంగా చదివితే ఉత్తమ ఫలితాలు

మాట్లాడుతున్న ఆర్డీవో దాసి రాజు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యతోనే ఉన్నత స్థాయికి చేరడం సాధ్యమని నరసాపురం ఆర్డీవో దాసిరాజు అన్నారు. పాలకొల్లులోని చాంబర్స్ కళాశాలలో డిగ్రీ కోర్సులపై అవగాహన సదస్సును మంగళవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రణాళికబద్ధంగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. తహసీల్దార్ వై.దుర్గా కిశోర్, కేపీఆర్ నరసింహారావు, కేవీ సీతారామరాజు, డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? భూపతివారి వీధి ప్రాంతంలో వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని పగటి పూట కూడా వెలుగుతున్నాయి. - ఎం.సాయిబాబు, నరసాపురం
✔ మరమ్మతులు చేయిస్తాం. - ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్
? మాలెంవారి వీధిలో డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - జీఎస్ దుర్గాప్రసాద్, నరసాపురం
✔ పరిశీలించి చర్యలు చేపడతాం. - వి.ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్
పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? ఎల్ఆర్‌పేటలో కొద్ది రోజులుగా డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. - రాజు, పాలకొల్లు
✔ డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. - లక్ష్మీ, ప్రజారోగ్య విభాగం
పెనుగొండ, న్యూస్‌టుడే: ? మనమడ్రులోని పలు ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. - డి.వెంకట సూర్యనారాయణ
✔ ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. - టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో
మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కొత్త రోడ్డులో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - నాగేశ్వరరావు, మొగల్తూరు
✔ వెంటనే మరమ్మతులు చేయిస్తాం. - ముద్దు వర్మ, పంచాయతీ కార్యదర్శి

వెలిగిన వీధి దీపాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ పరిధి రాజగూడెంలో పది రోజులుగా మూడు వీధి దీపాలు వెలగకపోవడంపై ఈ నెల 12న 'ఈనాడు-మేమున్నాం..మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి స్పందించి మరమ్మతులు చేయించారు.

ప్రదర్శనలో సీపీఎం శ్రేణులు

స్మార్ట్ మీటర్లతో అదనపు భారం

ఆచంట, న్యూస్‌టుడే: ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరిట వినియోగదారులపై అదనపు భారం మోపుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ విమర్శించారు. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు, సర్దుబాటు ఛార్జీలను నిరసిస్తూ మంగళవారం సీపీఎం శ్రేణులు ఆచంట మండలంలో పలు గ్రామాల మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆచంటలో సభ నిర్వహించారు. నాయకులు పి.మోహనరావు, కె.వెంకటేశ్వర్లు, ఎస్వీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో ఆమోదయోగ్య రాజీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో ఆమోదయోగ్యమైన రాజీ చేయవచ్చని భీమవరం ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష అన్నారు. న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లకు మంగళవారం అవగాహన కల్పించారు.

ప్రయాణమంటే.. హడలే!

బురద కయ్యల్లా పల్లె దారులు

పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో కీలకమైన వరిధాన-పెదమామిడిపల్లి రహదారి ఇది. వరిధాన నుంచి కాజ, కొంతేరు, దిండిపాడ గ్రామాలకు వెళ్లే దగ్గరి మార్గం కావడంతో పాటు జాతీయ రహదారికి అనుసంధానంగా ఉండటంతో రద్దీ ఎక్కువ. ఈ మార్గం పలు ప్రాంతాల్లో కుంగిపోయింది. వర్షం కురిస్తే బురదగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

పాలకొల్లు గ్రామీణ, ఆధ్యాత్మికం, పోడూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో పలు రహదారులు కొత్త రూపు సంతరించుకున్నాయి. కానీ కొన్ని గ్రామాల్లో రహదారులు ఇప్పటికీ అధ్వానంగానే ఉన్నాయి. భారీ గుంతలతో పాటు రాళ్లు పైకి తేలిపోవడంతో వాహనాలు పాడైపోతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.

★ సత్యనారాయణపురం- భగ్గేశ్వరం రహదారి కొన్నేళ్లుగా గుంతలు మయంగా ఉంది. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి పోవడంతో రాత్రి వేళ వాహన చోదకులు జారి పడిపోతున్నారు. కొన్ని చోట్ల ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పించలేని పరిస్థితి ఏర్పడుతోంది.

అభివృద్ధికి ప్రణాళికలు

ఈ సమస్యపై పంచాయతీరాజ్ డీఈ స్వామి స్పందిస్తూ పలు రహదారుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. రోడ్ల పరిస్థితిని ఇప్పటికే మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. తగిన అనుమతులు రాగానే పనులు చేపడతామని తెలిపారు.

పోడూరు మండలంలో చిట్టేశ్వరం-పెనుమదం రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. దాదాపు అయిదేళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి కల్పనకు ప్రాధాన్యం

కరపత్రాలు అందజేస్తున్న రామరాజు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 6, 7 వార్డుల్లో ఆయనతో పాటు నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. మత్స్యకార సహకార సంఘాల ఫెడరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, నాయకులు సంకు భాస్కరనాయుడు, నాగిడి రాంబాబు, ఆకుల భుజంగరావు, రెడ్డి సూర్యనారాయణ, కోరాడ పాపారావు, కొలచన శ్రీపద్మ, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో వృత్తి నైపుణ్యం

జ్యోతి వెలిగిస్తున్న నాగ తులసీరావు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళలు హస్తకళల్లో వృత్తి నైపుణ్యం పెంచుకొనేందుకు శిక్షణ దోహదపడుతుందని రుస్తుంబాదలోని లేసు ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కల్వకొలను నాగ తులసీరావు అన్నారు. గురు శిష్య హస్తశిల్ప్ పరిశిక్షణ్ క్రొచెట్ లేస్ పోగ్రాం ద్వారా 50 రోజుల పాటు నిర్వహించే శిక్షణను ఆయన మంగళవారం ప్రారంభించారు. మహిళలు హస్తకళల రంగంలో మరింత రాణించి ఆర్థిక స్వావలంబన సాధించాలన్నదే ఈ శిక్షణ ఉద్దేశమన్నారు. అనంతరం మహిళలకు టూల్‌కిట్లు పంపిణీ చేశారు. హస్తకళలు, జౌళి మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు అపర్ణలక్ష్మి, లేసు ఎగుమతిదారుడు అడ్డగళ్ల బాబా తదితరులు పాల్గొన్నారు.

కొమ్ముచిక్కాల వీఆర్వోగా సత్యనారాయణ

పోడూరు, న్యూస్‌టుడే: కొమ్ముచిక్కాల వీఆర్వోగా అంపావల్లి సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో చించినాడలో పనిచేసిన ఆయన బదిలీపై కొమ్ముచిక్కాల వచ్చారు.

ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకుడిగా సంతోష్‌కుమార్

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకుడిగా సంతోష్ కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతలను వైద్యురాలు సుప్రియ నిర్వర్తించారు.

విధుల్లో అలసత్వం వద్దు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన విధుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని గ్రామ కార్యదర్శులు, సిబ్బందికి జిల్లా పంచాయతీ అధికారి ఎస్.రామనాథ్‌రెడ్డి సూచించారు. కె.బేతపూడిలో గ్రామ సచివాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. పంచాయతీ రికార్డులు, ఆన్‌లైన్ రిపోర్టులు, పీఆర్ఐ వన్ యాప్, స్వామిత్వ సర్వే, పన్నుల వసూళ్లు తదితర అంశాలను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి గణేశ్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం



కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు, అధికారులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొంటే ఆరోగ్యంగా జీవించవచ్చని స్వచ్ఛ సర్వేక్షణ్ జిల్లా టీమ్ లీడర్ ఎం.మధుమతి పేర్కొన్నారు. పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో స్వచ్ఛసర్వేక్షణ్ బృందం మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి చెత్త సేకరణపై స్థానికులను ఆరా తీశారు. సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్ట్ తయారీ యూనిట్‌ను పరిశీలించారు. సర్పంచి నడపన శ్రీనివాస్ పాల్గొన్నారు.

18న నిర్మాణ కార్మికుల సంఘం మహాసభ

ఆచంట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిబాబు కోరారు. ఈ నెల 18న భీమవరంలో నిర్వహించే సంఘం మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆచంటలో మంగళవారం ఆవిష్కరించారు. కార్మికులకు ఉపాధి కల్పించాలని, ప్రమాదాలకు గురైన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దాసిరెడ్డి కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి రుద్రాభిషేకం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు ర్యాలీ వాసుశర్మ, సాయి గణేశ్‌శర్మ ఆధ్వర్యంలో కాల సర్ప దోష నివారణ పూజలు చేశారు. ఆంజనేయస్వామికి సహస్రనామార్చనలు, సోమేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

వారాహిమాతకు ప్రత్యేక పూజలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పంచమి సందర్భంగా మల్లిపూడిలో శ్రీవారాహి మాతకు అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

చార్‌ధామ్ యాత్రలో పశ్చిమ భక్తులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: యలమంచిలి, ఆచంట, పాలకొల్లు ప్రాంతాలకు చెందిన 80 మంది భక్తులు చార్‌ధామ్ యాత్రకు తరలివెళ్లారు. యలమంచిలి మండలం అబ్బిరాజుపాలేనికి చెందిన ఆధ్యాత్మిక గురువు మానేపల్లి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో వీరు బదరీనాథ్ క్షేత్రంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగా పార్వతీ సమేత గంగాధర్ మహాదేవ్, లక్ష్మీనారాయణ స్వామి కల్యాణోత్సవాల్లో పాల్గొన్నట్లు పాలకొల్లుకు చెందిన భక్తుడు ప్రసాద్ స్వామి తెలిపారు. వీరు ఈ నెల 20న తిరిగి జిల్లాకు చేరుకుంటారు.

బాలాత్రిపుర సుందరికి సారె సమర్పణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా మెంటేవారితోటలో ఉన్న బాలాత్రిపురసుందరి అమ్మవారికి మంగళవారం భక్తులు 108 కిలోల సారె సమర్పించారు.

చెరువు తవ్వకం నిలిపివేతకు ఆదేశాలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రులో చేపట్టిన రొయ్యల, చేపల సాగు చెరువు తవ్వకాన్ని వెంటనే నిలుపుదల చేయాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కొల్లాటి భారతి ఆదేశించారు. అప్సడా- 2020 ప్రకారం ప్రభుత్వ అనుమతులు లేకుండా రొయ్యల చెరువు తవ్వడం చట్ట విరుద్ధమన్నారు. పనులు నిలిపివేయడంతో పాటు దీనిపై వివరణను లిఖితపూర్వకంగా మత్స్యశాఖ కార్యాలయానికి అందజేయాలని తవ్వకందారులను ఆదేశించారు.

అద్దె భవనం కావలెను
ప॥గో॥జిల్లా, పెనుగొండ గ్రామంలో ఉప ఖజానా కార్యాలయం నిర్వహించుకొనుటకు 1100 నుండి 1200 Sq.Ft. ఉన్న అద్దె భవనం కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
ఉప ఖజానా అధికారి, పెనుగొండ
సెల్: 91105 33569

త్రిసభ్య కమిటీలు ఇవే!

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు నియోజకవర్గంలో 12 సొసైటీలకు త్రిసభ్య కమిటీలను ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఒకరు ఛైర్మన్‌గా, మిగిలిన ఇద్దరు సభ్యులుగా కొనసాగనున్నారు. కమిటీల వివరాలు ఇలా..

సొసైటీ	ఛైర్మన్	సభ్యులు
యలమంచిలి	బొప్పన హరికిశోర్ (చిన్నా)	కాసా సాయి, దొంగ శ్రీనివాస్
మేడపాడు	అడ్డాల వెంకటసత్య రాజశేఖర్	బండి లక్ష్మీకుమారి, ఆకుమర్తి సునంద
చించినాడ	రుద్రరాజు సత్యనారాయణరాజు	కె.వెంకటసత్యనారాయణ, కె.శ్రీనివాసరావు
వై.వి.లంక	ఇనుకొండ వెంకటేశ్వరరావు	మేడిచర్ల చిన్ని, మల్లుల రామకృష్ణ
కొంతేరు	బత్తుల రాజు	పి.సత్యనారాయణ, పి.వీరాస్వామి
నార్నిమెరక	డేగల సత్యనారాయణ	ఏడిద నారాయణరావు, పూరిళ్ల మాణిక్యాలరావు
శివదేవునిచిక్కాల	వడ్డి సోమచంద్రశేఖర్	పంచదార రంగారావు, దండు కాశీరాజు
తిల్లపూడి	కామిశెట్టి రంగారావు	బొబ్బనపల్లి రంగారావు, దిడ్ల నందియ్య
గోరింటాడ	బోడపాటి వెంకటనారాయణ	సిరిమామిళ్ల మన్మథరావు, సీహెచ్ సహదేవుడు
లంకలకోడేరు	పెన్మెత్స సత్యనారాయణరాజు	ఎన్.వీరభద్రం, వై.సత్యనారాయణమూర్తి
అరట్లకట్ట	పొత్తూరి కుమారస్వామిరాజు	చింతపల్లి సత్యనారాయణ, పి.రామకృష్ణ
దిగమర్రు	కవురు సందీప్‌కుమార్	పెచ్చెట్టి సత్యనారాయణ, రేపాక డేవిడ్‌రాజు

నారు దశలోనే నీటి కష్టాలు

ఆచంట, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు మండలాల పరిధిలో ఖరీఫ్ ఆరంభంలోనే సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. బ్యాంకు కెనాల్ ద్వారా దేవ, కొడమంచిలి, వల్లూరు, జగ్గరాజు ఉప కాలువలకు సాగునీరు రావాల్సి ఉండగా కొద్దిరోజులుగా సరఫరా సక్రమంగా లేదు. ఆచంట మండలంలో కొడమంచిలి, ఆచంట, పెనుమంచిలి, వేమవరం, వల్లూరు రైతులతో పాటు పెనుగొండ మండలంలో ములపర్రు, దేవ, చినమల్లం, నడిపూడి గ్రామాల్లో.. నాట్లు వేసిన చేలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. దమ్ము చేసిన చేలు ఆరిపోవడంతో నాట్లు వేసే అవకాశం లేకుండా పోయిందని ఆందోళన చెందుతున్నారు.

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
ఆచంట	11,330
పెనుగొండ	11,700
పెనుమంట్ర	10,200
పోడూరు	15,860

ములపర్రు వద్ద తడారిన నాట్లు వేసిన పొలం

ఎండల తీవ్రతతో..

వారం రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో పాటు ఎగువున సరఫరా తగ్గడంతో బ్యాంకు కెనాల్ ద్వారా ఉపకాలువలు శివార్లకు నీరు అందడం లేదు. చేలలోకి మళ్లించిన నీరు ఎండలకు ఆవిరి కావడంతో నాట్లు వేసిన చేలు నెర్రలు తీస్తున్నాయి. దీంతో రైతులు ఇంజిన్లతో నీటిని తోడి మూనలు ఎండిపోకుండా కాపాడుకుంటున్నారు. ఈ సమస్యపై ఏఈ నరేశ్ స్పందిస్తూ బ్యాంక్ కెనల్‌కు మరో 400 క్యూసెక్కుల మేర సరఫరా పెంచినట్లు తెలిపారు. దీంతో సాగునీటి సరఫరా 7200 క్యూసెక్కులకు పెరిగిందన్నారు. బుధవారం సాయంత్రానికి అన్ని ప్రాంతాలకు పూర్తి స్థాయిలో నీరందిస్తామని పేర్కొన్నారు.

చెత్త పొగ.. ప్రజారోగ్యానికి సెగ

యలమంచిలి మండలం చించినాడలోని 216వ నంబరు జాతీయ రహదారి పక్కన వ్యర్థాలను కుప్పలుగా పోసి నిప్పంటించారు. దట్టమైన పొగ వెలువడి మార్గాన్ని కమ్మేయడంతో వాహనదారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు తరలించకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, యలమంచిలి

ఫసల్‌బీమాతో రైతులకు లబ్ధి

పెనుగొండ, న్యూస్‌టుడే: రైతులకు లబ్ధి చేకూర్చే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి.స్పందన సూచించారు. పెనుగొండ, మునమర్రు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అధికారుల సూచనలు పాటిస్తూ తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించేలా రైతులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సాగునీటి ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

శ్రద్ధాంజలి

ప్రేమానురాగాలను, ఆప్యాయతలను పంచి, మా అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా మార్గదర్శకులు కీ॥శే॥ వెలివెల బ్రహ్మం గారి ఆకస్మిక మరణమునకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ వెలివెల బ్రహ్మం గారు
జననం: 18-6-1974 నిర్యాణం: 5-7-2025
శిరగాలపల్లి

కుమార్తె: వెలివెల శ్రీలక్ష్మి భవాని
కుమారుడు: వెలివెల నిహార్
మరియు కుటుంబసభ్యులు

అవగాహనతో సైబర్ నేరాల కట్టడి

మాట్లాడుతున్న సీఐ యాదగిరి

నరసాపురం, న్యూస్‌టుడే: తగిన అవగాహన, అప్రమత్తతతో సైబర్ నేరాలకు అడ్డుకట్టవేయవచ్చని సీఐ బి.యాదగిరి పేర్కొన్నారు. పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాలలో మంగళవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరం జరిగిన గంటలోపు టోల్‌ఫ్రీ నంబరు 1930కు సమాచారం ఇస్తే నగదును తిరిగి రాబట్టే అవకాశం ఉంటుందన్నారు. ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆక్రమణలతో ఇక్కట్లు

సీతారాంపురం రహదారి ఇలా..

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం-కేపీపాలెం ప్రధాన రహదారి వెంబడి ఆక్రమణలు పెరిగిపోయాయి. దాదాపు పది గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. కొన్నిచోట్ల దుకాణాలు, నిర్మాణాలు రహదారి పైకి చొచ్చుకుని రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ అంశంపై ఆర్అండ్‌బీ డీఈఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

దాడులు అరికట్టాలని వినతి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని కోరుతూ జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వి.రామచందర్, జి.సునీల్‌కుమార్‌బాబులకు బుద్ధిస్ట్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం వినతిపత్రం అందించారు. పట్టణంలో ఒక కార్యక్రమానికి వచ్చిన వారు సొసైటీ సభ్యులతో కలిసి అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

వణికిస్తున్న శిథిల వారధులు

కొప్పర్రు మురుగు కాలువపై వంతెన దుస్థితి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం-మత్స్యపురి- భీమవరం ప్రధాన రహదారిలో పలు చోట్ల మురుగు కాలువలపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. నరసాపురం, భీమవరం నియోజకవర్గాల పరిధిలోని సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ వంతెనలు మీదుగా నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మార్గంలో కొప్పర్రు, కె.బేతపూడి గ్రామాల పరిధిలో వంతెనలు దారుణంగా మారాయి. వీటి పరిస్థితిని అనేక సార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లినా పట్టించుకున్న పరిస్థితి లేదు.

కె.బేతపూడిలో..

పుష్కర నిధులతో ప్రతిపాదనలు.. పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనుల్లో భాగంగా కొప్పర్రు, కె.బేతపూడి గ్రామాల్లో కొత్త వంతెనల నిర్మాణాలతో పాటు నరసాపురంలో రైల్వేస్టేషన్‌కు వెళ్లే నక్లెస్ రోడ్డును సీసీ రహదారిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆర్అండ్‌బీ నరసాపురం డీఈఈ జీవీఎస్ కిరణ్ కుమార్ తెలిపారు.

రాయితీపై దాణా పంపిణీ

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెదేపా సీనియర్ నాయకుడు వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్ అన్నారు. దేవ గ్రామంలోని పశువైద్యశాల వద్ద మంగళవారం ఆయన పాడి రైతులకు 50 శాతం రాయితీపై దాణా పంపిణీ చేశారు.

రోగులకు మందులు అందజేత..పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన ఆరుగురు రోగులకు రూ.30 వేల విలువైన మందులను వాకర్స్ క్లబ్ తరఫున మంగళవారం అందించారు. క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు, సభ్యులు వీటిని రోగులకు ఇచ్చారు.

ఇరువర్గాల ఘర్షణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంనార్తులో మంగళవారం చోటు చేసుకున్న ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సమయంలో గ్రామానికి చెందిన రమేశ్ చంద్రబాలాజీ, సానా నాగేంద్ర, వెంకటసత్యశ్రీనివాస్‌లు అడ్డుకుని తమపై దాడికి పాల్పడ్డారని కొపనాతి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. ✸ కొపనాతి శ్రీను, వైదాని నాగరాజు, మరికొందరు కలిసి పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ నెపంతో మత ప్రచారం చేశారని.. విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేశారని కటికిల రమేశ్ చంద్రబాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చర్మవ్యాధి తగ్గలేదని ఆత్మహత్య

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం పి.పోలవరం గ్రామానికి చెందిన ఖండవల్లి సుందరరావు(33) డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన కొద్దికాలం చర్మ వ్యాధితో బాధపడుతున్నారు. ఎన్ని మందులు వాడినా వ్యాధి తగ్గకపోవడంతో విరక్తి చెంది సోమవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు ఆయనను అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై సుధాకరరెడ్డి కేసు నమోదు చేశారు.

పదవీ స్వీకార శుభాకాంక్షలు

రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ఆలోచించే రైతు పక్షపాతి, నిరంతర ప్రజా నాయకులు, మా ఆప్త మిత్రులు, శ్రీ మంతెన నరసింహమూర్తిరాజు గారు నేడు కలవపూడి సహకార సంఘ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా పదవీ స్వీకార శుభాకాంక్షలు.

శ్రీ మంతెన నరసింహ మూర్తిరాజు గారు
ఛైర్‌పర్సన్: ది కలవపూడి PACS

పాతపాటి సూర్యనారాయణరాజు (జక్కరం ప్రెసిడెంట్)
V.V.S.N.B.బంగార్రాజు, మహదేవపట్నం
భూపతిరాజు రవికుమార్ రాజు, భీమవరం
వేగేశ్న రామకృష్ణంరాజు (జువ్వలపాలెం రామకృష్ణ)
ముదునూరి రామకృష్ణంరాజు (రాంబో - మహదేవపట్నం)
పత్సమట్ల సత్యనారాయణరాజు, పత్తేపురం
మంతెన వెంకట్రామరాజు (కలవపూడి మీసాలరాజు)
ఉప్పలపాటి వెంకట్రామరాజు (వాండ్రం చంటి)
నడింపల్లి ఉదయకుమారవర్మ (సరిపల్లె వర్మ)
దంతులూరి శ్రీరామ లక్ష్మణరాజు (కోపల్లె ప్రతాప్)
చిలువూరి ఫణీంద్రవర్మ, భీమవరం
చింతలపాటి రంగరాజు (నవ్వుల రంగరాజు - చినఅమిరం)
రుద్రరాజు సత్య బంగార్రాజు (పోడూరు రాంబాబు)
కూనపరాజు వెంకట రామసూర్యనారాయణరాజు (కోలమూరు రామసూరి)
పిన్నమరాజు పృథ్వీరాజు (బలుసుమూడి - భీమవరం)
గాదిరాజు నర్సింహరాజు (మహదేవపట్నం బుజ్జి)
అడ్డాల నాగరాజు మాజీ ఛైర్మన్: శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, కాళ్లకూరు
దాట్ల అచ్యుత రామరాజు, మాముడూరు

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

అమ్మవారికి సారె తీసుకు వస్తున్న భక్తులు

శాకంబరీదేవిగా గౌరీదేవి

పెంటపాడు, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా పెంటపాడులోని వెలమ సంఘం భవనం వద్ద గల గౌరీదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెలమ యువజన సంఘం నాయకులు 500 కిలోల వివిధ రకాల పండ్లు, కూరగాయలతో అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించారు. ముందుగా అమ్మవారికి సారెతో మహిళలు ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని పూజలు చేశారు. అనంతరం అమ్మవారి సారెను గ్రామంలోని అమ్మవార్లకు పంచారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈతకోట తాతాజీ, తదితర నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. వెలమ యువజన సంఘం నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

80 శాతం హామీలను అమలు చేశాం : రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం మోసపూరిత సంక్షేమాన్ని అమలు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 80 శాతం హామీలను అమలు చేసిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో మంగళవారం ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికను ఆయన ప్రారంభించారు.

రేలంగిలో విద్యుత్తు నియంత్రిక ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

అర్హులందరికీ రేషన్ కార్డులు: తోట

భీమవరం అర్బన్, పాలకోడేరు, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం నాలుగో వార్డులో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఆ పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులతో కొత్త రేషన్‌కార్డుల జారీ ఆలస్యమైందని, త్వరలో అర్హులందరికీ అందిస్తామని పేర్కొన్నారు.

రైతులు పంట బీమాకు అర్హత పొందాలి

తణుకు, న్యూస్‌టుడే: సార్వా సీజన్‌లో వరి సాగు చేసే ప్రతి రైతు ఎకరానికి రూ. 210 ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో పేరు నమోదు చేసుకుని పంటల బీమా పథకానికి అర్హత పొందవచ్చని మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్ కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోనాల, వేల్పూరు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. పథకంలో అర్హత పొందడానికి ఆగస్టు 15 చివరి తేదీగా నిర్ణయించారని, సమాచారం కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. కోనాల ఎంపీటీసీ సత్యనారాయణ, వీపీఏలు మల్లికార్జున్, అయ్యప్ప, రాము, వీహెచ్‌ఏ సోనియా, ఏహెచ్‌ఏ స్వామి, ఏవీసీఎన్‌ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

15 నుంచి ప్రత్యేక శిబిరాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ఆధార్ నవీకరణకు ఈ నెల 15 నుంచి 18 వరకు అదే విధంగా 22 నుంచి 25 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసు తెలిపారు. 15, 16న ఆరవల్లి, స్కిన్నెరపురం, ఈడూరు, మంచిలి సచివాలయాల్లో, 17, 18 తేదీల్లో కంచుమర్రు, ఉనికిలి, అత్తిలి4, మంచిలి, కె.సముద్రపుగట్టు, పాలూరు సచివాలయాల్లో, 22, 23 తేదీల్లో అత్తిలి 1, తిరుపతిపురం, కొమ్మర, వరిఘేడు సచివాలయాల్లో, 24, 25 తేదీల్లో అత్తిలి 2, బల్లిపాడు, లక్ష్మీనారాయణపురం, పాలి, ఉరదాళ్లపాలెం గ్రామ సచివాలయాల్లో క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లక్షలు వెచ్చించారు.. లక్ష్యం మరిచారు

• ఉద్యానాల్లో కానరాని ఆహ్లాదం • వసతులు లేక ఇబ్బందులు

చిరంజీవి పార్కులో ఇంటి నుంచి తెచ్చుకున్న ఫుట్‌బాల్‌తో ఆడుతున్న బాలుడు

న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్: యాంత్రిక జీవితంలో నిత్యం తీరిక లేకుండా గడిపే తాడేపల్లిగూడెం పట్టణ వాసులకు కాసేపు సేదతీరే చోటు కూడా లేకుండా పోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉరుకులు, పరుగుల జీవితంలో చిన్నారులు, వృద్ధులు సాయంత్రం ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి. 19వ వార్డులోని మున్సిపల్ పార్కు, చిరంజీవి పార్కు, హౌసింగ్‌బోర్డు కాలనీలోని ట్రాఫిక్ పార్కు, వావిలి పార్కు కళావిహీనంగా తయారయ్యాయి. ఇవి పార్కులేనా అనే సందేహం కలగక మానదు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఉద్యానాల నిర్వహణ సరిగా లేక మరింత అధ్వానంగా మారాయి. ప్రజలకు ఆహ్లాదం కల్పించాలని రూ.లక్షలు ఖర్చు చేశారు. లక్ష్యం మాత్రం నెరవేరలేదు. ఇప్పటికైనా పురపాలక సంఘం అధికారులు పట్టణంలోని పార్కులను పరిశీలించి మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఆట సామగ్రి ఏర్పాటు చేయాలని పురప్రజలు కోరుతున్నారు.

● చిరంజీవి మున్సిపల్ పార్కుకు నిత్యం అధిక సంఖ్యలో పట్టణ వాసులు వస్తుంటారు. పార్కులో ఆట పరికరాలు లేక పిల్లలు అవస్థలు పడుతున్నారు. సరైన నిర్వహణ లేక పార్కులో పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో కింద కూర్చోడానికి కూడా వీలు లేకుండా ఉంది. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికే ఈ పార్కు పనికొస్తోందని స్థానికులు చెబుతున్నారు.

● పట్టణంలోని 19వ వార్డు జయలక్ష్మి థియేటర్ వెనుక గల పార్కులో పిల్లలు ఆడుకునే వస్తువులు తుప్పుపట్టి అధ్వానంగా మారాయి. వాటిపైకి ఎక్కినప్పుడు ఎక్కడ విరిగి పడతాయోనని ఆందోళన చెందుతున్నారు. ఆట పరికరాలు కొత్తవి ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు.

19వ వార్డు పార్కులో పాడైన ఆట పరికరాలు

చర్యలు తీసుకుంటాం.. పట్టణంలోని పార్కులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. చిన్నారులు, వృద్ధులకు, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం. **- ఏసుబాబు, మున్సిపల్ కమిషనర్**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM	
తాడేపల్లిగూడెం	79950 67078
పెంటపాడు	79939 36123
తణుకు	85558 50851
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ? కొరిబిమ్మ కూడలి వద్ద రోడ్డు పక్కన ఇష్టానుసారంగా చెత్త పోస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతోంది. **- గోపాల్**

? వీవర్స్ కాలనీలో కుళాయిల నుంచి పూర్తి స్థాయిలో నీళ్లు రావడం లేదు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- శంకర్**

✔ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. మంచి నీటి సమస్య పరిష్కరిస్తాం. **-ఏసుబాబు, కమిషనర్**

పెంటపాడు న్యూస్‌టుడే: ? పెంటపాడు యూనియన్ బ్యాంకు సమీపంలోని మూర్తి పాఠశాల ఎదురుగా రహదారిని ఆనుకొని చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. **- రమేష్‌రెడ్డి**

✔ వ్యర్థాలను తొలగిస్తాం. **- బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

? ఉమామహేశ్వరం ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీ సక్రమంగా లేక రహదారిపైనే మురుగు నిలిచిపోతోంది. **- రాజు**

✔ పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- వైవీఆర్వీ ప్రసాద్, ఈవోపీఆర్డీ**

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాడేపల్లిగూడెం డీఎల్డీవో ప్రభాకరరావు సూచించారు. మంగళవారం నుంచి తాత్కాలికంగా సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎల్డీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ నవీకరణ, మార్పులు, చరవాణితో అనుసంధానం చేసుకోవాలన్నారు. ఈ నెల 25 వరకు ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు.

సూచనలిస్తున్న డీఎల్డీవో ప్రభాకరరావు

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణం విచ్చేసిన మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణకు ఇంజినీరింగ్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్మికుల జీతాలు పెంచడంతోపాటు ఇతర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

దోమల మందు పిచికారీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామంలో వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మంగళవారం యాంటీ లార్వా పిచికారీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తణుకు సబ్‌యూనిట్ అధికారి వేంకటేశ్వరరావు పరిశీలించి మాట్లాడారు. నీటి కుంటల్లో పిచికారీ చేయడంతో దోమ పుట్టుక ఆగిపోతుందన్నారు. డ్రెయిన్లలో చెత్తాచెదారం వేయడంతో మురుగు పారుదలకు ఆటంకం కలిగి దోమలకు స్థావరాలుగా మారుతాయన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటరాజు, ఆరోగ్య కార్యకర్త గనిరాజు, ఆరోగ్య కార్యదర్శులు, ఆశాలు పాల్గొన్నారు.

పిచికారీ పర్యవేక్షణలో పాల్గొన్న వైద్య సిబ్బంది

సుబ్రహ్మణ్యేశ్వరుడికి రుద్రాభిషేకం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు ర్యాలీ వాసుశర్మ, సాయి గణేశ్‌శర్మ ఆధ్వర్యంలో కాలసర్ప దోష నివారణ పూజలు చేశారు. ఆంజనేయస్వామికి సహస్రనామార్చనలు, సోమేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

కొత్త స్తంభం ఏర్పాటు

తణుకు, న్యూస్‌టుడే: విరిగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఈనాడు కథనానికి స్పందన

హ్యాండ్‌బాల్ క్రీడకు ప్రాధాన్యం

దెందులూరు, న్యూస్‌టుడే: గోపన్నపాలెంలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో హ్యాండ్‌బాల్ క్రీడకు సంబంధించి మంగళవారం నిర్వహించిన కార్యశాలలో ప్రాక్టికల్స్ నిర్వహించారు. క్రీడాకారులను తయారు చేయడానికి అవసరమైన శిక్షణ, షెడ్యూలు, ఆట ఆడించే నియమ నిబంధనలపై రిసోర్స్ పర్సన్ బి.కృష్ణ దీపిక వివరించారు.

కాలువలో దూకిన యువకుడు?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం బైపాస్ రోడ్డులోని యనమదుర్రు కాలువ వంతెనపై నుంచి యువకుడొకరు దూకాడని సమాచారం. వేగంగా వచ్చిన యువకుడు పాదరక్షలు వంతెనపై వదిలి దూకడం చూశానని ఓ ప్రయాణికుడు చెప్పారు. దీంతో జనం వంతెనకు చేరారు. కాలువలోకి దిగి గాలించారు. ఊబి ఎక్కువగా ఉండటంతో కూరుకుపోయి ఉండొచ్చంటున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు ఎవరు అన్నది తెలియలేదు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

తణుకు, న్యూస్‌టుడే: భాజపా రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు అంబేడ్కర్ ఆశయాలను కాపాడుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్‌రాజు, తణుకు నియోజకవర్గ అధ్యక్షుడు దిర్శిపో రామకృష్ణ పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో భాగంగా మంగళవారం పట్టణంలో రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పదర్శన ర్యాలీ చేపట్టారు. రాహుల్ గాంధీ, షర్మిల నాయకత్వంలో రాజ్యాంగ పరిరక్షణతో పాటు అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. గూడూరి దుర్గారామ్ ప్రసాద్, ఉదయకిరణ్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని వినతి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని కోరుతూ జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వి.రామచందర్, జి.సునీల్‌కుమార్‌బాబులకు బుద్ధిస్ట్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం వినతిపత్రం అందించారు. పట్టణంలో ఒక కార్యక్రమానికి వచ్చిన వారు సొసైటీ సభ్యులతో కలిసి అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.జోసెఫ్, జిల్లా అధ్యక్షుడు ఈది రవికుమార్, సభ్యులు కేసీ రాజు, గంటా సుందర కుమార్, బి.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదొస్తే అంతే సంగతులు

న్యూస్‌టుడే, తణుకు

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆస్తులతో పాటు ప్రజలను కాపాడే అగ్నిమాపక శకటం మొరాయించింది. తణుకు అగ్నిమాపక కేంద్రంలోని శకటం ఐదు రోజులుగా మరమ్మతులకు గురై మూలకు చేరింది. ఈ నెల 12న పట్టణంలోని వస్త్ర, ఫ్యాన్సీ దుకాణంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. తణుకు శకటం అందుబాటులో లేక సుమారు 20 కి.మీ. దూరం నుంచి అత్తిలి కేంద్రం నుంచి వాహనం రావడంతో అప్పటికే భారీ నష్టం వాటిల్లింది. ఈ దుకాణ సముదాయం తణుకు అగ్నిమాపక కేంద్రానికి 100 మీటర్ల దూరంలో మాత్రమే ఉంటుందని.. తణుకు వాహనం అందుబాటులో ఉంటే నష్టం చాలా వరకు తగ్గేదని స్థానికులు వాపోయారు.

పాత వాహనాలే.. అత్యవసర సేవల్లో కీలకమైన శకటాలకు ఏదైనా సమస్య తలెత్తితే ప్రమాద తీవ్రత ఊహించని స్థాయిలో ఉంటాయి. జిల్లాలో 2013లో వచ్చిన వాహనాలే నేటికీ సేవలు అందిస్తున్నాయి. అవి పాతవి కావడంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. దీనికి తోడు విడి భాగాలు సైతం లభించకపోవడంతో వాహనం రిపేరు చేసేందుకు పలు సార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత ఐదు రోజులుగా తణుకు అగ్నిమాపక వాహనం ఆయిల్ సీల్ లీకేజీ రావడంతో స్పేర్లు దొరక్క వాహనం అందుబాటులోకి రాలేదు. కొత్త వాహనాలొస్తే ఇటువంటి సమస్యలను అధిగమించవచ్చని, అలాగే జిల్లాలో ఎక్కడైనా వాహనం మరమ్మతులకు గురైన సమయంలో స్పేర్ వాహనం ఆ కేంద్రంలో అందుబాటులో ఉంచితే అత్యవసర సమయాల్లో ఇబ్బందులు తప్పుతాయని పలువురు వాపోతున్నారు.

శకటం షెడ్డుకు వెళ్లడంతో ఖాళీగా అగ్నిమాపక కేంద్రం

మరమ్మతులకు గురైన అగ్నిమాపక శకటం

ఇదీ పరిస్థితి.. తణుకు నియోజకవర్గంలోని తణుకు, అత్తిలిలో మండలాల్లో అగ్నిమాపక కేంద్రాలు ఉండగా వాటిలో ఒక్కో వాహనం అందుబాటులో ఉన్నాయి. తణుకు కేంద్ర పరిధిలో తణుకు, ఇరగవరం మండలాలు, తూర్పు గోదావరి జిల్లాలోని ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని 50 శాతం గ్రామాలు కలిపి సుమారు 45 గ్రామాలకు ఇది సేవలు అందిస్తోంది. అత్తిలి కేంద్రం పరిధిలో అత్తిలి మండలంతోపాటు పెనుమంట్ర, గణపవరం, ఇరగవరంలో కొన్ని గ్రామాలతోపాటు 35 గ్రామాలకు ఇది సేవలు అందించాల్సి పరిస్థితి. ఇంత ప్రధానత గల ఈ కేంద్రాల్లో వాహనం అందుబాటులో లేని సమయంలో ఒకే సారి వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిల్లే నష్టం ఊహించలేమని.. తక్షణమే వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

గణపవరం, ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగపరుస్తూ, రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం ఎస్.కొండేపాడు, కేశవరం, ముప్పర్తిపాడు, వెంకట్రాజపురం, పిప్పర, కోమట్లపాలెంలో ఆయన పర్యటించి స్థానికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ● సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు ధనలక్ష్మి, సాయిలీల పాల్గొన్నారు.

ఎస్.కొండేపాడులో ప్రజల సమస్యలు వింటున్న ధర్మరాజు

అసంపూర్తి నిర్మాణం.. అరకొర వసతులు

అగ్రహార గోపవరంలో రైతు సేవా కేంద్రం ఇలా..

గణపవరం, న్యూస్‌టుడే: అగ్రహార గోపవరంలో రైతు సేవా కేంద్రం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. నాలుగేళ్ల కిందట ప్రారంభమైన ఈ నిర్మాణం నిధుల కొరత కారణంగా శ్లాబు దశలో నిలిచిపోయింది. ఇప్పటి వరకు దీని నిర్మాణానికి రూ.20 లక్షలు వెచ్చించారు. మరో రూ.10 లక్షలు వెచ్చిస్తే భవనం పూర్తయ్యి రైతులకు మెరుగైన సేవలందే అవకాశం ఏర్పడుతుంది. భవనం అందుబాటులో లేకపోవడంతో ఇరుకు గదిలో రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఫలితంగా అక్కడ సరైన సదుపాయాలు లేక రైతులు అటు వెళ్లేందుకు మొహం చాటేస్తున్నారు. ఈ సమస్యను గణపవరం పంచాయతీరాజ్ ఏఈ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నాలుగు కేంద్రాలకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఉన్నతాధికారులకు నివేదించామని చెప్పారు.

హోంగార్డుకు ఆర్థిక సాయం

ఉంగుటూరు, గణపవరం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డుకి తమ వంతు ఆర్థిక సాయం అందించారు నిడమర్రు సర్కిల్ పోలీసులు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్న కైకరానికి చెందిన శానం శివాజీ అనారోగ్యంతో కొంత కాలంగా మంచానికే పరిమితమయ్యారు. దీంతో సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది తమవంతు సాయంగా రూ.లక్ష సమకూర్చారు. నగదును నిడమర్రు సీఐ ఎన్.రజనీకుమార్, చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ మంగళవారం హోంగార్డు శివాజీ ఇంటికి వెళ్లి అందజేశారు.

నగదు అందిస్తున్న సీఐ రజనీ కుమార్

వాహన చోరీలపై కేసులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఉనికిలి గ్రామంలో ద్విచక్రవాహనం చోరీకి గురైన సంఘటన ఈ నెల 10న జరిగినట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు. ఉనికిలికి చెందిన వట్టికూటి సత్యనారాయణ 10వ తేదీ రాత్రి తన ఇంటి ముందు ఉంచిన ద్విచక్రవాహనం మరుసటి రోజు ఉదయం కనిపించలేదని మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తణుకు, న్యూస్‌టుడే: ఇంటి ముందు పెట్టిన బుల్లెట్ వాహనం చోరీకి గురైన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజినీరింగ్‌గా పని చేస్తున్న మహమ్మద్ అలీషా బ్యాంక్ కాలనీలో అద్దెకు ఉంటున్నారు. సోమవారం రాత్రి ఇంటి ముందు పార్క్ చేసిన వాహనం ఉదయం లేకపోవడంతో వాపోయాడు. ఇద్దరు యువకులు వాహనం తీసుకెళ్లినట్లు సమీపంలోని సీసీ ఫుటేజ్ ద్వారా తెలుసుకొని పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అలీషా తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం

RCC 4/2013

బిట్వీన్:

భీముని వెంకటరమణ వగైరాలు ... పిటీషనర్స్

మరియు

పాలూరి కాశీవిశ్వేశ్వరరావు వగైరాలు .. రెస్పాండెంట్స్

R17: భీముని వెంకటరవణ, W/o వెంకటరమణ, 72 సం॥, H/o గంధంశెట్టి సత్యనారాయణ, 1st ఫ్లోరు, 24వ వార్డు, సాయికృష్ణ వీధి, ఇండేన్ గ్యాస్ కంపెనీ రోడ్, తాడేపల్లిగూడెం TPGJCJ

R22: భీముని వరప్రసాద్, S/o వెంకటరమణ, 52 సం॥, ప్రైవేట్ ఉద్యోగి, H/o గంధంశెట్టి సత్యనారాయణ, 1st ఫ్లోరు, 24వ వార్డు, సాయికృష్ణ వీధి, ఇండేన్ గ్యాస్ కంపెనీ రోడ్, తాడేపల్లిగూడెం TPGJCJ

పై నెంబర్ గల పిటీషన్‌లో R17, R22 గా మీరు ఉన్నారు. పిటీషనర్ మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను అమలు కాని కారణంగా శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా పిటీషన్ నోటీసులు పంపు విధంగా ఆర్డరు పొందియున్నారు. కావున వాయిదా తేదీ: 28-7-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 28–7–2025

సం/- **మద్దా శ్రీనుబాబు,** అడ్వకేట్, తాడేపల్లిగూడెం, సెల్: 99637 39591, 79977 44888

వైద్య సేవలపై ఆరా

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గీతాబాయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని గర్భిణితో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు అందిస్తున్న ఐరన్, సుక్రోజ్ ఇంజెక్షన్‌తో కలుగుతున్న ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సహజ ప్రసవాలు జరిగేలా చికిత్సలు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం గ్రామంలో జరుగుతున్న దోమల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యలపై వైద్యుడు నాగరాజు సూచనలందించారు. కార్యక్రమంలో హెచ్‌ఈ ప్రమీలారాణి, హెచ్‌వీ అమ్మాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణితో మాట్లాడుతున్న గీతాబాయి

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత... గణపవరం, న్యూస్‌టుడే: మండలంలో సరిపల్లెకు చెందిన బాలిక సోమవారం నుంచి కనిపించడం లేదు. దీంతో కుటుంబ సభ్యులు గణపవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులకు బాలిక మంగళవారం గణపవరంలో ప్రత్యక్షమైంది. ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ గణపవరం వచ్చి బాలికను విచారించి తల్లిదండ్రులకు అప్పగించారు. నిడమర్రు సీఐ రజినీ కుమార్, ఎస్సై మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం కస్పాపెంటపాడులో నూతన విద్యుత్తు ఉప కేంద్రం పనుల కోసం బుధవారం జట్లపాలెం, ఉమామహేశ్వరం, మౌంజీపాడు గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు ఏఈ పద్దరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలపల్లి

అస్తవ్యస్త పారిశుద్ధ్యంతో యాగర్లపల్లివాసుల అవస్థలు

న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్

తాడేపల్లిగూడెం పట్టణంలోని 24వ వార్డు యాగర్లపల్లిలో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు. 80 శాతం పేద ప్రజలు నివాసం ఉండే ఈ వార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. పలు వీధుల్లో నిర్మించిన రహదారులు శిథిలమయ్యాయి. మురుగు నీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా తయారైంది. ఖాళీ స్థలాల్లో వర్షపునీరు, మురుగు నీరు చేరి రోజుల తరబడి నిలిచిపోవడంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. రాత్రిళ్లు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా ఉన్న వీధిలో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. పురపాలక ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహం, పట్టణ ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాల్లో పందుల సంచారం ఎక్కువగా ఉండడంతో దుర్వాసన వస్తోందని ప్రజలు చెబుతున్నారు. పలు వీధుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్నా పురపాలక అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ● ఫ్లైఓవర్ వద్ద రహదారి, యాగర్లపల్లి నుంచి జట్లపాలెం రహదారి గోతులు పడి అధ్వానంగా ఉండడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

24 వార్డు వెతలు

ఖాళీ స్థలంలో నిచిలిన మురుగు

వార్డు : 24
జనాభా: 2,750
ప్రాంతాలు : అర్బన్‌హెల్త్ సెంటర్, ముత్యాలమ్మతల్లి ఆలయం, ఫ్లైఓవర్

చర్యలు తీసుకుంటాం.. యాగర్లపల్లిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తాం. పందులను దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. **- ఏసుబాబు, మున్సిపల్ కమిషనర్**

నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజను, పెంటపాడు మండలములోని పెంటపాడు మరియు ఉమామహేశ్వరం గ్రామములు "Unsettled Inam" గ్రామములు అయివున్నవి. సదరు అన్ సెటిల్డ్ ఈనామ్ గ్రామములు అయిన పెంటపాడు మరియు ఉమామహేశ్వరం గ్రామ రైతులకు "రైత్వారీ పట్టాలు" మంజూరు చేయు నిమిత్తం సదరు గ్రామములోని ఇనాందారులు మరియు రైతులు వారి భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్ నకళ్ళు మరియు లింక్ దస్తావేజులు మరియు ఇతర ఆధారములను తహశీల్దారు వారి కార్యాలయం, పెంటపాడు నందు తేది. 17-07-2025 నుండి 31-07-2025 లోపు సమర్పించవలసినదిగా తెలియచేయడమైనది.

సం/- **తహశీల్దార్,** పెంటపాడు

(c) eenadu

స్నేహితుడే.. కిరాతకుడా!

గండికోటలో ఇంటర్ విద్యార్థిని హత్య

టోల్‌గేట్ వద్ద సీసీ కెమెరాకు చిక్కిన విద్యార్థిని, ఆమె స్నేహితుడు (ఈ నెల 14వ తేదీ ఉదయం 8.32 గంటల సమయంలో)... అదే రోజు ఉదయం 10.40 గంటలకు ఒక్కడే తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తున్న లోకేశ్

ఈనాడు, కడప, జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మండలం గండికోటలో దారుణం చోటుచేసుకుంది. ఇంటర్ విద్యార్థిని(17) హత్యకు గురికావడం జిల్లాలో సంచలనంగా మారింది. స్నేహితుడే కిరాతకుడిగా మారి ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు.

ప్రేమ పేరుతో వేధింపులు

ఎర్రగుంట్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థిని ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. అదే గ్రామానికి చెందిన లోకేశ్, అతని స్నేహితులు ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవారు. భరించలేని తల్లిదండ్రులు ఇటీవల తమ నివాసాన్ని ప్రొద్దుటూరుకు మార్చారు. అయినా ప్రేమ పేరుతో లోకేశ్ వేధింపులు ఆపలేదు. మాట్లాడక పోతే బ్లేడుతో కోసుకుంటానని బెదిరించేవాడని యువతి కుటుంబ సభ్యులు తెలిపారు. కళాశాలకు వెళ్లే సమయంలో రోజూ ఎవరో ఒకరు బస్సు వద్ద వరకు విద్యార్థినికి తోడుగా వెళ్లేవారమని, సోమవారం తల్లి, అన్నయ్య అందుబాటులో లేకపోవడంతో ఒంటరిగా వెళ్లినట్లు చెప్పారు.

ఇద్దరు వెళ్లి.. ఒక్కడే వచ్చి

విద్యార్థిని, లోకేశ్ ఓ ద్విచక్ర వాహనంపై గండికోట వెళ్తున్నట్లు సోమవారం ఉదయం 8.32 గంటల సమయంలో టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీ ద్వారా పోలీసులు గమనించారు. అనంతరం ఉదయం 10.40 గంటలకు తిరిగి లోకేశ్ ఒక్కడే వాహనంపై వెళ్లిపోతున్న మరో సీసీ టీవీ ఫుటేజీని గుర్తించారు. సాయంత్రం 5.30 గంటలకు ఇంటికి తిరిగి వస్తానన్న తమ కుమార్తె రాకపోయేసరికి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ప్రొద్దుటూరు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదైంది.

ముళ్లపొదల్లో విగతజీవిగా యువతి

సోమవారం రాత్రి రంగనాథ స్వామి ఆలయంలో ఒక బ్యాగును గుర్తించిన పురావస్తు శాఖ సిబ్బంది జమ్మలమడుగు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మంగళవారం కుటుంబ సభ్యులతో పాటు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా రంగనాథ స్వామి ఆలయం వెనకాల ముళ్లపొదల గుట్టలో విగతజీవిగా యువతి ఉన్నట్లు గుర్తించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా పరిశీలించారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు డీఎస్పీ భావన, వెంకటేశ్వరరావుతో కలిసి దర్యాప్తు చేపట్టారు.

రంగనాథ స్వామి ఆలయం వద్ద డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న ఎస్పీ అశోక్ కుమార్, పోలీసు అధికారులు

బ్రహ్మోత్సవం.. పుష్ప శోభితం

రాజంపేట గ్రామీణ : రాజంపేటలో శివ, నారాయణ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామివార్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు. ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని స్వామివార్లకు పుష్పయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తితిదే వేద పండితులు తిరుమల నుంచి ప్రత్యేక వాహనంలో రెండు టన్నుల పుష్పాలు తెచ్చారు. శివకేశవులకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

గండికోట.. అల్లరి మూకల అడ్డా

- పర్యాటక ప్రాంతంలో నిఘా కరవు
- మద్యం మత్తులో పోకిరీల ఆగడాలు
- ఇష్టారాజ్యంగా ప్రైవేట్ హోటళ్లు, రిసార్ట్స్‌లు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: చుట్టూ కొండలతో.. కనచూపు మేర పెన్నా నది జల సోయగాలతో.. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది గండికోట. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలి వస్తుంటారు. కొందరైతే వెండి వెన్నెల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుని సేదతీరేందుకు ఆసక్తి చూపుతారు. మరికొందరు కొండలు ఎక్కుతూ సాహస కృత్యాలు ప్రదర్శిస్తారు. ప్రకృతి అందాలకు నెలవైన ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇంతటి కీలకమైన నేల పోలీసుల నిఘా కరవై అల్లరి మూకలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

కోనేరులో బీరు సీసాలతో యువకులు(పాత చిత్రం)

నడిబొడ్డునే మద్యపానం

గండికోటలో అత్యంత ప్రాముఖ్యత కలది ఎర్ర కోనేరు. ఇక్కడ కొందరు యువకులు గతంలో మద్యం తాగుతూ, ఫొటోలు తీసుకుంటూ నానా హంగామా చేశారు. వీరి తీరును చూసి కుటుంబాలతో వచ్చిన సందర్శకులు అసహనాన్ని వ్యక్తం చేశారు. పట్టపగలు గండికోట నడిబొడ్డునే మద్యం తాగుతున్నా వారికి అడ్డు చెప్పే వారే కరవయ్యారు. ఇది తప్పు అని చెబితే మద్యం మత్తులో ఉన్న ఆ యువకుల నుంచి ఎలాంటి ప్రతిస్పందన ఎదుర్కోవాల్సి వస్తుందోనని పర్యాటకులు భయపడి వెనుదిరిగారు.

నిరుపయోగంగా పోలీస్ అవుట్ పోస్టు గది

అనుమతులు లేకుండా నిర్వహణ

గండికోటకు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుండటంతో కొంతమంది ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రైవేట్ హోటళ్లు, రిసార్ట్స్‌లు ఏర్పాటు చేసుకున్నారు. వీటిలో కార్యకలాపాలపై ఎలాంటి నిఘా ఉండటం లేదు. లాభాపేక్షతో బాలబాలికలు, కళాశాలకు వెళ్లే మైనర్లకు కూడా ఇక్కడ గదులను అద్దెకిస్తున్నారు. ఎలాంటి భద్రతా చర్యలు, కఠిన ఆంక్షలు లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పర్యాటకుల రక్షణకు గండికోట వెలుపల పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసినప్పటికీ ఇంత వరకు సిబ్బందిని నియమించలేదు. ఉన్నతాధికారులు స్పందించి గండికోట పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు భద్రతా చర్యలతోపాటు మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆగస్టు 10 నాటికి బంగారు కుటుంబాల దత్తత

అధికారులతో సమీక్ష చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో పేదరికాన్ని రూపుమాపేందుకే ప్రభుత్వం పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని. . ఇందులో అందరూ భాగస్వాములు కావాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. పీ-4 కార్యక్రమం అమలు తీరుతెన్నులపై సంబంధిత అధికారులు, రాష్ట్ర సమగ్ర బృందం ప్రతినిధులతో కడప కలెక్టరేట్‌లో ఆమె మంగళవారం సమీక్షించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 78 వేల బంగారు కుటుంబాలను ప్రాథమికంగా గుర్తించామని, త్వరలో తుది జాబితా కోసం ఈ నెల 18 నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆగస్టు 10 నాటికి బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాలపరంగానూ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. సమీక్షలో కడప, ప్రొద్దుటూరు, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, సీపీవో హజరత్తయ్య, డ్వామా, డీఆర్డీఏ పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గౌరిదేవికి చీర, సారె సమర్పించేందుకు ఊరేగింపుగా వచ్చిన మహిళా భక్తులు

చల్లంగ చూడు.. వరముల నొసుగు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల సిద్ధేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మహిళలు భక్తి గీతాలను ఆలపిస్తూ డప్పు వాయిద్యాల మధ్య చీర, సారెలను ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి సమర్పించారు. చల్లంగ చూడాలని, కోరిన వరములివ్వాలని ఇష్టదైవాన్ని వేడుకున్నారు.

సమ్మె చీకట్లు.. పొర్లు దండాలు

పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధనకు కడప నగరపాలక కార్మికులు సమ్మె బాట పట్టారు. రోజుకో విధంగా నిరసన తెలుపుతున్నారు. ఇప్పటికే వీధి దీపాలు ఆర్పేశారు. మంగళవారం పొర్లు దండాలతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచాలని, ఇతర ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ నిలిపివేశారు. హార్టికల్చర్ విభాగాల కార్యక్రమాలపై పాక్షికంగా ప్రభావం చూపింది. లింగంపల్లి, గండి, వాటర్‌గండి తదితర హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఎలాంటి సమస్యలు లేవని అధికారులు చెబుతున్నారు. ఇక్కడి నుంచి నగరంలోని ఓవర్‌హెడ్ ట్యాంకులకు చేరిన నీటిని పైప్‌లైన్ల ద్వారా జనావాసాలకు చేరాల్సి ఉంది. దీనికి వాల్వ్‌ల నిర్వహణ అత్యంత కీలకం. ఉపరితల జలాశయం నుంచి ఏయే ప్రాంతాలకు ఎంతసేపు నీటిని సరఫరా చేయాలనే సమయాన్ని వాల్వ్‌ల ద్వారానే నియంత్రిస్తారు. వీటి నిర్వహణలో కీలకంగా పనిచేస్తున్న కార్మికులు సమ్మె బాటపట్టడం అధికారులకు సమస్యగా మారింది. సచివాలయ కార్యదర్శులకు సదరు బాధ్యతలను అప్పగించినా దీంతో ల్లోని వాల్వ్‌లను వెతికి ఆపరేట్ చేయడం వారికి సవాల్‌గా మారింది. దీంతో నగరంలోని రామాంజనేయపురం, వికలాంగుల కాలనీ, చిన్నచౌకు, మృత్యుంజయకుంట, పటేల్ రోడ్డు, శంకరాపురం తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకు పరిధిలోని చివరి ప్రాంతాలకు నీటి సరఫరా ఆగిపోయిందని దాదాపు నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నట్టు సమాచారం. ఇంజినీరింగ్ అధికారులు సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్లను పంపుతున్నారు.

ఉద్యానానికి ఊపిరులు

- సేంద్రియ సాగుకు ప్రోత్సాహం
- మరింత ఊతానికి ప్రభుత్వం నిర్ణయం

ఈనాడు, కడప: ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు మంచి రోజులొచ్చాయి. మరింతగా ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే వ్యవసాయ రంగంలో ఉద్యాన పంటలది కీలకపాత్ర. ప్రజల ఆహార సరళి మారుతున్న నేపథ్యంలో సదరు ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరుగుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఉద్యాన పంటల సాగుకు రైతులు ప్రాధాన్యమిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పలు రాయితీలనూ అందిస్తున్నాయి. ఫలితంగా ఆ పంటల విస్తీర్ణం, ఉత్పత్తి ఏటా పెరుగుతోంది. ఈ తరుణంలో సేంద్రియ ఉత్పత్తులకు గిరాకీ ఎక్కువగా ఉంది. ఉద్యాన పంటల సాగులో ఆ దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నారు. పాలీహౌస్‌లలో పెంచడానికి, బిందు సేద్యానికి తోడ్పాటు అందించడానికి, పంట కోత తర్వాత వాటిల్లే నష్టాలను నివారించడానికి, నాణ్యత మెరుగుపర్చడానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. స్వర్ణాంధ్ర-2047లో భాగంగా 2028- 29 నాటికి గణనీయమైన అభివృద్ధి సాధించేలా ప్రణాళిక రూపొందించారు.

అరటి పంట సాగు చేసే రైతులకు మరింత మేలు ఒనగూరనుంది

◆ **ఇదీ కార్యాచరణ ప్రణాళిక:** ◆10,012 హెక్టార్లలో కొత్తగా ఉద్యాన పంటల సాగు. ◆ అరటి, తీపి నారింజ, ఉల్లి, పసుపు క్లస్టర్ల ఏర్పాటు. ◆ 15 వేల హెక్టార్లకు బిందు సేద్యం విస్తరణ. ◆ 250 హెక్టార్లలో పాలీహౌస్‌ల ద్వారా వ్యవసాయం. ◆ పండ్లు, కూరగాయల కోసం 5 ప్రాసెసింగ్ యూనిట్లు. ◆ వంద ప్యాక్‌హౌస్‌లు నరేగా నిధులతో నిర్మాణం. ◆ వెయ్యి టన్నుల సామర్థ్యంతో సోలార్ కోల్డ్ రూమ్‌ల నిర్మాణం. ◆ 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యం.

ఏటా 15 శాతం వృద్ధి రేటు

జిల్లాలోని 36 మండలాల్లో ఉద్యానరంగం నుంచి ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రాయితీలు అందించడం, పంట నాణ్యత పెంపు, పురుగు మందుల అవశేషాలు లేకుండా పంటల ఎగుమతి, నిల్వకు శీతలీకరణ గిడ్డంగుల ఏర్పాటు, పాలీహౌస్‌లను ప్రోత్సహించడం ద్వారా వృద్ధి రేటును సాధిస్తాం.

- చెరుకూరి శ్రీధర్, కలెక్టర్

విచారణ ఖైదీల సమస్యలపై సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: విచారణ ఖైదీల సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని మంగళవారం సమీక్ష నిర్వహించారు. కోర్టు ద్వారా బెయిల్ మంజూరు ఉత్తర్వులు వెలువడినా పూచీకత్తు సమర్పించలేని వారి సమస్యలపై చర్చించారు. మొదటిసారి నేరం చేసి, శిక్ష కాలంలో మూడింట ఒకవంతు పూర్తి చేసిన వారి పైనా చర్చించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వైఎస్సార్ కడప జేసీ అదితి సింగ్, అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ భవనంలో మధ్యవర్తిత్వంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని, సీనియర్ జడ్జి బాబా ఫకృద్దీన్ పాల్గొని బ్యాంకు, చిట్‌ఫండ్, ఆర్టీసీ అధికారులు, న్యాయవాదులకు అవగాహన కల్పించారు.

DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam – 517 426, Chittoor Dist., A.P
Accredited by NAAC with 'B' Grade
College Code: DRAVSF
University College of Engineering and Technology
Admissions Open – 2025
Courses Offered
❖ B.Tech CSE
❖ B.Tech CSE with AI & ML
❖ MCA
❖ MBA
Facilities Available
❖ Separate Hostels for Boys & Girls
❖ 1M1B Training Centre for Skilling
❖ Industry Linkages & Career Support
❖ Central Digital Library
❖ Dedicated Placement Cell
❖ WiFi Enabled Campus
❖ Excellent Sports Infrastructure
❖ University Health Centre
GOVERNMENT FEE REIMBURSEMENT AVAILABLE
For Further Details Contact: 9949031968
Visit Website : www.dravidianuniversity.ac.in

నాడు మోకాలడ్డు.. నేడు చదువులకు నిధులు

కడప విద్య, న్యూస్‌టుడే: జగన్ ఏలుబడిలో విద్యాలయాలను నిర్లక్ష్యపు పొగలు కమ్మేశాయి. నిధులకు మోకాలడ్డి విద్యారంగం ఊపిరి తీసేలా వ్యవహరించారు. పాఠశాల నిర్వహణ నిధుల ఊసు లేదు. మండల వనరుల కేంద్రాలకూ విడుదల చేయలేదు. సుద్దముక్కకూ డబ్బులు ప్రధానోపాధ్యాయులే వెతుక్కోవాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. విద్యా వ్యవస్థ సమగ్ర మార్పుపై పాలకులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా నిధుల విడుదలతో పాటు నిర్వహణ పైనా దృష్టిసారించారు.

▲ **జిల్లాకు మంజూరు ఇలా:** ▲ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు జిల్లాలోని 1,981 పాఠశాలలకు రూ.2.15 కోట్లు నిధులు విడుదల చేశారు. ▲ 1 - 30 మంది విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 10 వేలు, 31 - 100 మంది వరకూ ఉన్న బడులకు రూ. 25 వేలు, 101 - 250 మంది ఉంటే రూ. 50 వేలు, 251 - 1000 మంది వరకూ ఉన్న వాటికి రూ. 70 వేలు, వెయ్యి మందికి పైబడితే రూ. లక్ష చొప్పున.. మొత్తంగా జిల్లాకు రూ.2.15 కోట్లు అందించారు. ▲ ప్రస్తుతం ఒక్కో మండల వనరుల కేంద్రానికి(ఎమ్మార్సీ) రూ.70 వేలు చొప్పున విడుదల చేసింది. అందులో భాగంగా మన జిల్లాలోని 36 ఎమ్మార్సీలకు రూ.25.20 లక్షలు విడుదలయ్యాయి.

వంటకు బిల్లుల బాధ ఉండదు

అంగన్‌వాడీలకు త్వరలో ఇండక్షన్ స్టవ్‌లు

కమలాపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట తయారీకి గ్యాస్ స్టవ్‌లు వినియోగించేవారు. బిల్లులు సకాలంలో విడుదలవ్వక నిర్వాహకులు ఇబ్బందులకు గురయ్యేవారు. అప్పులు చేసి బిల్లులు చెల్లించాల్సి వచ్చేది. ఈ కష్టాలు త్వరలో తీర్చేలా కూటమి ప్రభుత్వం కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. వంటకు విద్యుత్తు ఆధారంగా నడిచే ఇండక్షన్ స్టవ్‌లు అందజేయనుంది. ఈ దిశగా ఐసీడీఎస్ అధికారులు చర్యలు చేపట్టారు.

● **వంట సామగ్రి కూడా పంపిణీ!:** జిల్లాలో 13 ప్రాజెక్టుల పరిధిలో 2,389 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. సుమారు 2,300 మంది కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్లలోపు వయసు గల చిన్నారులు 59,262 మంది ఉన్నారు. ఇప్పటి వరకు వంట ఖర్చుకు ఒక్కో చిన్నారికి 50 పైసలు చొప్పున అందిస్తున్నారు. ఇవి రంచనుగా అందేవి కాదు. దీంతో అప్పులు చేసి గ్యాస్ సిలిండర్లు కొనుగోలు చేసి చిన్నారులకు ఆహారం అందించాల్సి ఉండేది. ఈ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి విద్యుత్తు ద్వారా పని చేసే ఇండక్షన్ స్టవ్‌లు అందుబాటులోకి తెస్తున్నారు. వీటితో పాటు వంట సామగ్రి పంపిణీకి కూడా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

● **మౌలిక వసతులకు నిధులు:** పలు అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీరు, ప్రహరీలు, మరుగుదొడ్లు వంటి వసతులు లేవు. ఈ ఇబ్బందులను తీర్చేందుకు పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు శిశుసంక్షేమ శాఖ ప్రత్యేక నిధులు కేటాయించేందుకు చర్యలు చేపట్టింది. ఒక్కో కేంద్రానికి రూ.లక్ష చొప్పున నిధులు కేటాయించనుంది. ఈ విషయాలపై కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీలత మాట్లాడుతూ.. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు అందజేసేలా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. వంట సామగ్రి వచ్చిన వెంటనే సిబ్బందికి పంపిణీ చేస్తామని తెలిపారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to JNTUA, Anantapur)
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa Dist., A.P - 516003, web: www.aitskadapa.ac.in
COUNSELING CODE : AITK
COURSES OFFERED
B.Tech.
❖ Civil Engineering
❖ Electrical and Electronics Engg.
❖ Mechanical Engineering
❖ Electronics and Communication Engg.
❖ Computer Science & Engineering
❖ Artificial Intelligence & Data Science
❖ CSE (Artificial Intelligence & Machine Learning)
Diploma
❖ Electrical and Electronics Engg.
❖ Electronics and Communication Engg.
❖ Computer Engineering
● M-Tech.
● MCA
● MBA
For Admissions Contact :
9603999591, 7386324079
You can avail free help desk at our campus for web options

కడప జైల్లో ఇంటి దొంగలు

- చరవాణుల నిలయంగా కారాగారం
- పలుమార్లు లభించినా చర్యలు శూన్యం

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప కేంద్ర కారాగారాన్ని ఇంటి దొంగలు భ్రష్టు పట్టిస్తున్నారు. గడిచిన అయిదేళ్ల వైకాపా పాలనలో ఇక్కడ పాలన గాడి తప్పింది. కొందరు జైలును తమ కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్నారు. అప్రూవర్‌గా మారి వేరే కేసుపై జైల్లో ఉన్న వ్యక్తి వద్దకు డబ్బుల సంచితో వెళ్లారు. కొందరైతే ఏకంగా బిర్యానీలే తీసుకెళ్లారు. అప్పట్లో జైలు అధికారులు కూడా వారికి వత్తాసు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ వ్యవహారాలు కాస్త సద్దుమణిగాయి. మళ్లీ ఇటీవల కాలంలో చరవాణుల గోల ఎక్కువైంది. అధికారుల నిర్లక్ష్యం.. ఇంటి దొంగల సహకారంతో ఈ ధోరణి రోజు రోజుకూ మరింత పెచ్చుమీరుతుండటం ఆందోళన కలిగించే పరిణామం.

నిఘా నేత్రాలు, అధికారులకూ మస్కా: కడప కేంద్ర కారాగారానికి పెద్ద పెద్ద నేరాలకు పాల్పడిన నాలుగు జిల్లాలకు చెందిన ఖైదీలు, నిందితులను తీసుకొస్తుంటారు. ప్రస్తుతం శిక్ష అనుభవిస్తున్న, రిమాండ్ ఖైదీలు సుమారు 590 మంది వరకు ఇక్కడ ఉన్నారు. వీరిని అధికారులు, సిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తుంటారు. పటిష్ఠ భద్రత, నిఘాకు కేంద్ర కారాగారంలో 40 వరకు సీసీ కెమెరాలున్నాయి. జైలుకు నాలుగు వైపులా కాపలా టవర్లు ఉన్నాయి. అక్కడ సిబ్బంది నిత్యం బందోబస్తు నిర్వహిస్తుంటారు. అయినా మస్కా కొడుతూ చరవాణులు లోనికి తీసుకెళ్తుండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బంది, అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



తనిఖీలు క్షుణ్నం.. నిఘా పెంపు: కడప కేంద్రకారాగారంలో పీడీ యాక్ట్‌పై ఉన్న జాకీర్ బ్యారక్ వద్ద నిఘా పెంచామని జైలు అధికారి రాజేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జాకీర్ వద్ద ఎలాంటి చరవాణి లభించలేదని.. రోజూ అతడితో పాటు ఇతరుల బ్యారక్‌లు, పరిసర ప్రాంతాలను క్షుణ్నంగా తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర కారాగారం చుట్టూ నిఘా పటిష్ఠం చేశామని తెలిపారు.

ఆ బడిలో వెనక బెంచీ విద్యార్థులుండరు

'బ్యాక్ బెంచీ స్టూడెంట్స్' కొన్ని సినిమాల ప్రభావంతో ఈ పదం బాగా ప్రాచుర్యం పొందింది. వెనక కూర్చునే విద్యార్థులు చదువులో వెనకబడి ఉంటారనే భావనతో ఈ పదాన్ని విరివిగా వినియోగిస్తుండటం పరిపాటిగా మారింది. దీంతో పుల్లంపేట మండల పరిధిలోని దళవాయపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్వీ.రమణ వినూత్నంగా ఆలోచించారు. వెనకబాటుకు తావు లేని విధంగా విద్యార్థులను వలయాకారంలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. తామంతా ఒకటే అనే భావన రేపటి పౌరుల్లో పెంపొందించేందుకే ఈ తరహాలో కూర్చోబెడుతున్నట్లు ఆయన తెలిపారు. **- న్యూస్‌టుడే, పుల్లంపేట**

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : ✆ 99899 97626

(c) eenadu

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో కడపపై చిత్తూరు జట్టు ఘన విజయం సాధించింది. కేఓఆర్ఎం మైదానంలో 193 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మంగళవారం బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు 239 పరుగులకు ఆలౌటైంది. చిత్తూరు బౌలర్లలో దినేష్, జయ ప్రకాష్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో చిత్తూరు 383 పరుగులు చేయగా కడప 139 పరుగులు చేసింది.

గ్రీన్ ఎనర్జీ విద్యుత్తు ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ప్రొద్దుటూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్థాగత వ్యయాలను తగ్గించుకోవడానికి గ్రీన్ ఎనర్జీలో భాగంగా పవన, సౌర విద్యుత్తు తయారీ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ సాంకేతిక విభాగం డైరెక్టర్ కె.గురవయ్య తెలిపారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులోని 33/11 కేవీ ఇండోర్ విద్యుత్తు ఉపకేంద్రాన్ని పరిశీలించిన ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 1 నుంచి 3 కిలో వాట్ వరకు సౌర ఫలకాల ఏర్పాటుకు ప్రభుత్వం లబ్ధిదారులకు రాయితీలను కల్పిస్తున్నట్లు వివరించారు. వినియోగదారుల ఆర్థిక సామర్థ్యం మేరకు రుణాలు కల్పించి కొంతమేర కొంతమొత్తాన్ని నెల వారీ బిల్లుల్లో చెల్లించే విధంగా బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేస్తామన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో కొత్తగా 50 ఉప కేంద్రాలు ఏర్పాటుకు అనుమతి మంజూరవనున్నట్లు తెలిపారు. అన్నదాతలకు ఉచిత విద్యుత్తు సరఫరాకు 18 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న మరో 40 వేల కనెక్షన్లు మంజూరుకు వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సప్లయి (ఏవీ), పరిశ్రమలకు ప్రత్యేకించి 24 గంటల విద్యుత్తు సరఫరాకు ఆర్డీఎస్ఎస్ పథకంలో త్రీఫేజ్ లైన్లు ఏర్పాటు పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం ఈ కార్యాలయంలో శాఖాపరమైన వివిధ అంశాలపై ఆయన సమీక్షించారు. ఈఈ రమణారెడ్డి, డీఈ శ్రీవాసులురెడ్డి, ఏఈ జబ్బార్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాల నివారణ

ఈనాడు ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : ఖరీఫ్‌లో సకాలంలో వర్షాలు కురవకపోతే రైతులు ఆముదం, అలసంద, ఆనప, కంది, పెసలు తదితర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవచ్చని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త వీరయ్యతో పాటు శాస్త్రవేత్తలు మానస సురేష్‌కుమార్‌రెడ్డి, శిల్పకళ, సాయిమహేశ్వరి పాల్గొన్నారు. పలువురు రైతులు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

రైతుల సందేహాలు నివృత్తి చేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

?: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వేరుసెనగ పంటను ఎప్పటిలోగా సాగు చేసుకోవచ్చు.
- బాలిరెడ్డి రైతు, గొర్లపల్లె, సీకేదిన్నె

✓: ఆగస్టు 15వ తేదీ వరకు వేరుసెనగ సాగు చేసుకోవచ్చు.

?: కృషి విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉన్న వరి విత్తనాల వివరాలు తెలియజేయండి.
- పవన్‌కుమార్, రాచనాయపల్లె, చెన్నూరు

✓: ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో కంది, నువ్వుల విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వరి విత్తనాలు నెల్లూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అందుబాటులో ఉంటాయి.

?: నారు మడిలో పొటాషియం చల్లుకోవచ్చా.
- ప్రతాప్‌రెడ్డి, వెంకట్రామపల్లె, సీకేదిన్నె

✓: నారుమడి దుక్కిలో ఎకరాకు ఒక కేజీ పొటాషియాన్ని దుక్కిలో వేసుకోవచ్చు.

?: చామంతిలో తామర పురుగుల నివారణకు చర్యలు తెలుపగలరు.
- సూరారెడ్డి, ఓబులంపల్లె

✓: చామంతిలో తామర పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ లేదా డయామిథాక్సామ్ 0.2 గ్రాములు, డైమిథోయేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవాలి.

?: తమలపాకు తోటల్లో ముడత మచ్చ తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?
- హరి, కృష్ణాపురం

✓: తమలపాకుల్లో ముడత మచ్చ తెగులు నివారణకు మైనోజోన్ 0.25 మి.లీ. ఇన్సెండ్ ఆఫ్ స్కోరాఫ్ 0.8, కార్బెండజిమ్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

?: నిమ్మలో పూత బాగా రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి.
- సుబ్బరాయుడు, గూడవాండ్లపల్లె

✓: లీటరు నీటికి ఆగ్రో సిట్రస్ స్పెషల్ 5 గ్రాములు కలిపి ఒక డ్రమ్ములో వేసి ఒక నిమ్మకాయ రసం కలిపి, ఒక షాంపు ప్యాకెట్ వేసి పూత ముందు పిందె కట్టిన తర్వాత పిచికారీ చేయాలి.

?: కేసీ కెనాల్ ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులకు అనువైన వరి రకాల గురించి వివరించండి.
- చంద్రశేఖర్‌రెడ్డి, రైతు, తాడిగొట్ల, సీకేదిన్నె

✓: కేసీ కెనాల్‌కు నీరు ఆలస్యమైతే ఉల్లి కోడు వంటి స్వల్ప కాలిక రకాలు సాగు చేసుకోవచ్చు. ఒకవేళ కొడును తట్టుకునే జేజీఎల్-384, ఎన్ఎల్ఆర్-7, బీపీటీ-5204 వంటి రకాలు సాగు చేసుకోవచ్చు. ఎన్ఎల్ఆర్-40052 అనే రకం నెల్లూరు నుంచి విడుదలైంది.

?: మూడు నెలల దూడ పారుడును ఎలా నివారించాలి. - వంశీ, సింహాద్రిపురం

✓: రోజుకు ఒక మెట్రినిడజోల్ మాత్రను వాడ దంతో దూడల్లో పారుడును నివారించవచ్చు.

?: పాల ఉత్పత్తి పెరిగేందుకు సూచనలు ఇవ్వగలరు.
- శ్రీనివాసులు, వెంకటగారిపల్లె

✓: కేజీ పచ్చి చెక్కు, నానబెట్టి పశువులకు పెట్టాలి. బైపాస్ ప్యాట్ రోజుకు 80 నుంచి 100 గ్రాములు అందించాలి. పచ్చి గడ్డి, 5 కేజీల ఎండుగడ్డితో పాటు ఎముకల పొడి పెట్టడంతో పాల ఉత్పత్తి పెంచవచ్చు.

అంతర్జాలంలో ప్రావిడెంట్ ఫండ్ వివరాలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి 2023-2024 సంవత్సరానికి సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ వివరాలు అంతర్జాలంలో పొందుపరచినట్లు జడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్రమణ్యం తెలిపారు. వివరాలను తెలుసుకునేందుకు http://www.zppysrkadapa.com/portal/pf-slips నుంచి స్లిప్‌ను తెలుసుకోవచ్చన్నారు. అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా సంబంధిత జడ్పీ కార్యాలయ అధికారి తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

అధ్యాపకుడికి యంగ్ సైంటిస్ట్ అవార్డు

పోరుమామిళ్ల జంతుశాస్త్ర విభాగం ఆధాపకుడు డాక్టర్ వీరినాగేంద్రకుమార్ ఉత్తమ జర్నల్స్ రాసినందున యంగ్‌సైంటిస్ట్ అవార్డు ప్రదానం చేశారు. పోరుమామిళ్ల చెందిన ఆయన అకాడమీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ లైఫ్‌సైన్స్ ఇండియా, యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ ఆరేలియా, యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ కర్ణాటక సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సులో గత నెల 30న పాల్గొన్నారు. నాగేంద్రకుమార్ మధుమేహ, ఆల్జీమర్స్ వ్యాధుల్లో మెదడులో వచ్చే మార్పులు వాటిపై కొవ్వు మొక్కల ప్రభావంపై పరిశోధనలు చేశారు.

'పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ఆచరణ అసాధ్యం'

వేంపల్లె, న్యూస్‌టుడే : పోలవరం -బనకచర్ల ప్రాజెక్టు ఆచరణ అసాధ్యమని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం గోదావరి నది పరీవాహక ప్రాజెక్టులు, ఇతరత్రా విషయాలపై స్థానికులు, పాత్రికేయులకు వివరించారు. గోదావరిలో మిగులు జలాలను రెండు తెలుగు రాష్ట్రాలు వాడుకోవాలని సీఎం చెప్పడం ఆయన అవగాహనలేమి అన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఏపీ తీవ్రంగా నష్టపోతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్‌గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, అమర్ పాల్గొన్నారు.

జన్ సురక్ష పథకాలపై విస్తృత ప్రచారం

అధికారులకు సూచనలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జన సురక్ష పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అందుకోసం ప్రతి బుధవారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. మంగళవారం ఆమె కడప కలెక్టరేట్ నుంచి క్షేత్రస్థాయి అధికారులతో దృశ్యమాధ్యమంలో సమీక్ష చేపట్టి పలు సూచనలిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్‌సురక్ష, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పింఛన్ యోజనను ప్రణాళికలతో సెప్టెంబరు 30వ తేదీ లోగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా శాఖలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఎల్డీఎం జనార్దన్, నాబార్డు ఏజీఎం విజయవిహారి, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, జెడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ గూండాల నుంచి రక్షణ కల్పించాలని వినతి

మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ఉప చైర్‌పర్సన్ సుజాతరాణి

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లాలోని రాజకీయ గూండాల నుంచి రక్షణ కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఉప చైర్‌పర్సన్ సుజాతరాణి కోరారు. కడప ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాయచోటిలోని మాసాపేట 123 సర్వే నంబరులో మొగల్ జాఫర్ బేగ్‌తో పాటు అతని సోదరుడికి 80 సెంట్ల స్థలముందన్నారు. వీరి నుంచి ఆ భూమిని తాను కొనుగోలు చేసి కేవలం అగ్రిమెంటు చేయించానన్నారు. కొంత డబ్బులు కూడా ఇచ్చానన్నారు. ఈ భూమి సమస్య కోర్టులో ఉండటంతో చివరకు అన్నదమ్ములకే దక్కిందన్నారు. జేసీ వద్దకు వెళ్లి భూమిని ఆన్‌లైన్ చేయాలని కోరానన్నారు. సర్వే చేయాలని సర్వేయర్‌కు చెప్పడంతో ఆయన పట్టించుకోలేదని పలుమార్లు తిరుగుతున్నా తహసీల్దారు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కొందరు తెదేపా నాయకులు తమను ఇబ్బంది పెడుతున్నారని తహసీల్దారు చెప్పారన్నారు. ఆర్డీవో ఈ భూమిని పరిశీలించి అసలు ఏ కేసు లేదని రాయచోటి ఆర్డీవో చెప్పిన తహసీల్దారు చేయడంలేదన్నారు. తమ వద్ద అన్ని రకాల ఆధారాలున్నాయన్నారు. తమపై రాజకీయ గూండాలు దౌర్జన్యానికి దిగారని వాపోయారు. 80 సెంట్ల భూమిని ఎలాగైనా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజకీయ గూండాలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తమకు న్యాయం చేయాలని కోరారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి వస్తువులు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను కడప చిన్నచౌకు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. మంగళవారం చిన్నచౌకు ఠాణాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. తెలంగాణలోని నల్గొండ జిల్లా భువనగిరి మండలానికి చెందిన శ్రీనివాస్ అలియాస్ శ్రీనివాసులు ఆటో డ్రైవర్‌గా పని చేసేవారు. జల్సాలకు అలవాటుపడి చోరీలు చేయడం మొదలు పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో 15 కేసులు నమోదయ్యాయి. అతడు జైలుకు కడపకు వచ్చి పగటి వేళల్లో నివాసాలను రెక్కీ చేస్తూ రాత్రిళ్లు చోరీలకు పాల్పడేవాడు. ఈ నేపథ్యంలో కడప నగరం వెంకటేశ్వర నగర్‌లోని రెండు ఇళ్లలో, సాయినగర్ కాలనీలో ఒక ఇంట్లో, చలమారెడ్డిపల్లెలో ఎన్జీఓ కాలనీలో ఓ ఇంట్లో చోరీలకు పాల్పడ్డాడు. అతడి కోసం చిన్నచౌకు సీఐ ఓబులేసు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అతడి చోరీ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వాటి ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించి దేవుని కడప ఆర్చి వద్ద అతడిని అరెస్టు చేసి 1,500 గ్రాముల వెండి, బంగారు నగలు, అతని చేతి గడియారాలు, రెండు మొబైళ్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల అదుపులో ఓ బాలుడు కూడా ఉన్నట్లు సమాచారం. కేసును ఛేదించిన పోలీసులను అభినందించి, నగదు బహుమతి అందజేశారు.

వివాదాస్పద ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఇద్దరు..

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన వివాదాస్పద ఫ్లెక్సీకి సంబంధించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వద్ద ఈ నెల 12న కడప బీకేఎం వీధికి చెందిన చిన్న పిల్లల వైద్యుడు నారపురెడ్డి నాగార్జునరెడ్డి, కడప రాజారెడ్డివీధికి చెందిన గ్రేస్ ఫ్లెక్సీ డిజిటల్ దుకాణం యజమాని అమృతరాజులు వివాదాస్పద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల మధ్య చిచ్చు పెట్టి, ఘర్షణ వాతావరణం సృష్టించి, ప్రజాశాంతికి భంగం కలిగించేలా ఫ్లెక్సీ ఉండటంతో వీరిద్దరినీ అరెస్టు చేశామన్నారు.

విలీనం వద్దు.. పాఠశాల కొనసాగింపే ముద్దు

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈవో షంషుద్దీన్, పక్కన ఎంఈవో విలియంరాజు

అట్లూరు, న్యూస్‌టుడే : మండలంలో మెరుగైన సౌకర్యాలున్న చెన్నేపల్లె పాఠశాలను వసతులు లేని ఎస్.వెంకటాపురానికి విలీనం చేయొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు డీఈవో షంషుద్దీన్‌కు విజ్ఞప్తి చేశారు. చెన్నేపల్లె పాఠశాలను విలీనం చేయొద్దని 29 మంది విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరు వద్ద, డీఈవో కార్యాలయం, పాఠశాల వద్ద పలుసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టడం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం డీఈవో చెన్నేపల్లెలో పర్యటించి పాఠశాల విలీనంపై స్థానికులతో, విద్యాశాఖాధికారుల వివరాలు సేకరించారు. ఎస్.వెంకటాపురంలోని పాఠశాలను పరిశీలించారు. పాఠశాల పూర్తి నివేదికలు ఉన్నతాధికారులకు పంపించి న్యాయం చేస్తామని డీఈవో తెలిపారు.

ఒంటిమిట్ట: విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో షంషుద్దీన్ పేర్కొన్నారు. మండలంలోని రాచపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి బ్రహ్మయ్యతో కలిసి మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ.. చదువులో వెనకబడిన పిల్లలను గుర్తించాలన్నారు. వారు చక్కగా రాణించేలా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధన ఉండాలన్నారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటికే నుంచే దృష్టి సారించాలని పేర్కొన్నారు.

జాతీయ కార్యశాలలో స్కౌట్ మాస్టర్ల ప్రతిభ

కడప విద్య : దిల్లీలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కేంద్ర కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ నేషనల్ వర్క్‌షాప్‌లో జిల్లాకు చెందిన స్కౌట్ మాస్టర్లు ఖాదర్ బాషా, సగినాల అహ్మద్, గైడ్ కెప్టెన్ చంద్రవతి హాజరయ్యారు. నాయకత్వ లక్షణాలతో పాటు అనేక సామాజిక హిత కార్యక్రమాల గురించి వర్క్‌షాప్‌లో ప్రజెంటేషన్ చేశారు. క్యాంపును విజయవంతంగా పూర్తిచేసుకుని జిల్లాకు విచ్చేసిన వీరిని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా చీఫ్ కమిషనర్, సెక్రటరీ, జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ మంగళవారం అభినందించారు.

ఆస్తుల పంపకంపై మాట్లాడేందుకు వెళితే దాడి

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కందుల రాజమోహన్‌రెడ్డి కుమారుడు కందుల మురళీమోహన్‌రెడ్డిపై కందుల శివానందరెడ్డి కుమారుడు కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అలియాస్ నానితో పాటు అతడి అనుచరులు మంగళవారం మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడు హుటాహుటిన రక్తస్రావంతోనే ఒకటో పట్టణ ఠాణాకు వచ్చారు. అక్కడి నుంచి పోలీసులు ఆయనను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన నగరంలో చర్చనీయాంశమైంది. బాధితుడు కందుల మురళీమోహన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. తాను రాజారెడ్డివీధిలోని కందుల బహుళ అంతస్తు భవనంలో ఉంటున్నానన్నారు. అదే భవనంలోని ఆరో అంతస్తులో కందుల శివానందరెడ్డి భార్య తన పెద్దమ్మ కందుల రాజేశ్వరమ్మ ఉంటున్నారు. తన భార్యపిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ప్రతి రోజు ఉదయం రాజేశ్వరమ్మ ఇంటికి వెళ్లి టీ తాగి మాట్లాడేవాడినన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం టీ తాగేందుకు పెద్దమ్మ ఇంటికి వెళ్లాను. ఇంతలో కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అలియాస్ నాని వచ్చి ఏమి మాట్లాడకుండా తనపై దాడికి దిగారని వాపోయారు. అతడితో కలిసి మరి కొందరు దాడి చేశారన్నారు. ఆస్తుల పంపకాల సరిగ్గా జరగలేదని, ఆ విషయం గురించి మాట్లాడేందుకు వెళ్లగా తనపై ఇలా విచక్షణారహితంగా దాడి చేశారని బాధితుడు ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అలియాస్ నానితో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : విశ్రాంత ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షన్ ఫెడరేషన్, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం సంయుక్తంగా కడప కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు చెన్నారెడ్డి, రామ్మూర్తినాయుడు, నాగమునిరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. పింఛన్ వ్యాలిడేషన్ అమెండ్‌మెంట్ బిల్లును తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ 8వ పే కమిషన్‌ను అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో 12వ పే కమిషన్‌ను నియమించి తాత్కాలిక భృతి మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఆర్, 11వ పీఆర్సీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు వారికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు బాల ఎల్లారెడ్డి, నారాయణ, సుబ్బరాయుడు, మస్తాన్, సుభాన్, సుబ్బరాయుడు, పార్వతమ్మ పాల్గొన్నారు.

అడవిలో తుపాకీతో వన్యప్రాణిపై వేట

ఒకరు అరెస్టు, ఇద్దరు పరారీ

పోలీసుల అదుపులో నిందితుడు

సిద్దవటం, అట్లూరు, న్యూస్‌టుడే : అట్లూరు మండల పరిధిలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి అభయారణ్యంలో వన్యప్రాణిని తుపాకీతో కాల్చి చంపిన కేసులో ఒకరిని అరెస్టు చేసినట్టు సిద్దవటం రేంజి అటవీ అధికారిణి కళావతి తెలిపారు. సిద్దవటం అటవీ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ.. గోపవరం మండలం వెంకటరామాపురం గ్రామానికి చెందిన బొడిమిగుంట రమణయ్య, అట్లూరు మండలం చెలంగారిపల్లె గ్రామానికి చెందిన గుమ్మల వెంకటసుబ్బయ్య, గుమ్మల శ్రీనివాసులు సోమవారం రాత్రి అట్లూరు మండలం చలంగారిపల్లెలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణిని నాటు తుపాకీతో కాల్చి చంపారన్నారు. కొంత మాంసాన్ని అడవిలోనే వండుకుని తింటుండగా తమకు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి వెళ్లి దాడులు చేశామన్నారు. బొడిమిగుంట రమణయ్య పట్టుబడగా మరో ఇద్దరు పరారయ్యారన్నారు. ఘటనా స్థలంలోని వన్యప్రాణి మాంసం, కత్తులు, టార్చిలైట్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. రమణయ్యను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని తెలిపారు.

అసభ్యకర పోస్టుల కేసులో సర్పంచి..

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే : సార్వత్రిక ఎన్నికలకు ముందు తెదేపా అధినేత నారా చంద్రబాబు, యువనేత నారా లోకేశ్‌పై అసభ్యకర పోస్టులను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసిన వైకాపా సానుభూతిపరుడు, సర్పంచి షేక్ అర్షద్ అయూబ్ బాషా (33)ను తిరుపతి ప్రాంతీయ విభాగం సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రామస్వామి ఆధ్వర్యంలోని బృందం వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి గుంటూరులోని సీఐడీ కోర్టులో ప్రవేశపెట్టారు. చక్రాయపేట మండలం ఉప్పరాండ్లపల్లి సర్పంచి అయిన నిందితుడు వైకాపా సానుభూతిపరుడిగా కొనసాగుతున్నాడు. వైకాపా అధినేత వైఎస్ జగన్ దృష్టిలో పడేందుకు చంద్రబాబు, లోకేశ్ చిత్రాలను అసభ్యకరంగా చిత్రీకరించి.. అనుచిత పోస్టులు వైరల్ చేసిన ఘటనపై అప్పట్లో కేసు నమోదు చేసిన తిరుపతి సీఐడీ పోలీసులు విచారణ అనంతరం అరెస్టు చేశారు.

इंडियन बैंक Indian Bank **ఇండియన్ బ్యాంక్**
इलाहाबाद ALLAHABAD
రాజీవ్‌పార్కు కడప బ్రాంచ్
1-2553/1, హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతీనగర్, కడప. ఫోన్ నెం. : 08562-254170

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు

1. మెస్సర్స్ MDH పవర్ గేర్స్ (ఋణగ్రహీత), రిజిష్టర్డు ఆఫీస్ చిరునామా: 8/184, అల్మాస్‌పేట, కడప-516001.
2. శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, (ఋణగ్రహీత, హామీదారు & తనఖాదారు) (మెస్సర్స్ MDH పవర్ గేర్స్ భాగస్వామి), తండ్రి : శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, చిరునామా 1 : డోర్ నెం. 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : డోర్ నెం. 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
3. శ్రీమతి షేక్ మల్లిక (ఋణగ్రహీత, హామీదారు & తనఖాదారు) (మెస్సర్స్ MDH పవర్ గేర్స్ భాగస్వామి), భర్త : శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా 1 : డోర్ నెం. 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : డోర్ నెం. 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
4. శ్రీమతి షేక్ ఫిరోజా షాహీన్ (హామీదారు), భర్త : యస్.అబ్దుల్ సత్తార్, చిరునామా : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
5. శ్రీమతి షేక్ రుబియాన్ (ఋణగ్రహీత), భర్త : మహమ్మద్ సిరాజుద్దీన్, చిరునామా : 39/650-16-3, పక్కీర్ పల్లి, కేశవ రెడ్డి కళాశాల పక్కన, చిన్న చౌక్, కడప-516001.
6. శ్రీమతి షేక్ నవైలా మహీన్, (ఋణగ్రహీత), తండ్రి : మహమ్మద్ నవీద్, చిరునామా 1 : డోర్ నెం. 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : డోర్ నెం. 8/164, అల్మాస్‌పేట, కడప-516001.

విషయం : ఇండియన్ బ్యాంక్ రాజీవ్‌పార్కు కడప బ్రాంచ్ వద్ద గల మీ OCC Account No-7541807712, GECLS account no- 7542767153, HPLS Account No 7424444479, HL Account No- 7424195689, IND MORTGAGE Account No- 7424678258, HL-ELITE Account No- 7541279203, HL-IMP Account No- 7543808113 ఖాతాల గురించి

మీరు పైన తెలిపిన లోన్‌ల యొక్క బకాయి తేది.06-07-2025 నాటికి రూ.11,28,81,801/- (సూచించిన బకాయి మొత్తం అనగా పుస్తకములోని బకాయి + ఎమ్.ఓ.ఐ) పూర్తి చెల్లింపువరకు అగు తదుపరి వడ్డీతో సహా చెల్లించడంలో విఫలమైనారు.

కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం పైన తెలిపిన బకాయి తేది.06.07.2025 నాటికి లోన్ రూ.11,28,81,801/-లు. తేది.07.07.2025 న చెల్లించమని కోరుతూ రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు జారీచేసియున్నాము. సదరు నోటీసు తిరిగి వచ్చినది.

ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తమ బకాయి రూ.11,28,81,801/-లు + తేది.07.07.2025 నుండి పూర్తి చెల్లింపువరకు అగు తదుపరి వడ్డీతో సహా చెల్లించడంలో విఫలమైనారు మరియు వడ్డీ చెల్లించవలసినదిగా లేని యెడల బ్యాంకు వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధనలననుసరించి సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు గైకొనెదరు. ఈ నోటీసు బ్యాంకు వారి హక్కుల భంగం కలిగించకుండా జారీచేయడమైనది.

సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు / చట్టరీత్యావారసులు తమ ఖాతా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల వివరములు : మీలోని నెం.2వ & 3వ వారి పేరున గల తనఖాలోని ఆస్తులు :

ఆస్తి నెం.1 : తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం & గ్రామం, కెపిహెచ్‌బి ఫేజ్-5 వద్ద సర్వే నెం.1009(పి), ఇంటి నెం.15-31-ఎల్‌ఎమ్-డి-1001 తో మొత్తం 21,288 చ.గ.లు విస్తీర్ణం గల ఏరియా భూమిలో గల లోధ మెరిడియన్ పేరుతో గల భవనము నందు డి-బ్లాకు (మాజెస్టో బ్లాకు) నందు 10వ అంతస్థులో (సెల్లార్ + జీఎఫ్+34 పై అంతస్థులు) 1629 చ.అ.లు బిల్టప్ ఏరియా కామన్ ఏరియాలతో సహా & ఒక కారు పార్కింగ్ కలిగి, 35.15 చ.గ.లు అవిభాజ్యపు వాటా కలిగిన రెసిడెన్షియల్ 3 బెడ్‌రూమ్‌ల ఫ్లాటు యావదాస్థి శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్ మరియు శ్రీమతి షేక్ మల్లిక గార్లకు చెందినది.
హద్దులు : తూర్పు : లాబీ స్థలము మరియు యూనిట్ 1002, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై

ఆస్తినెం.2: కడప జిల్లా & కడప టౌన్, అల్మాస్‌పేట, సంగం ఫంక్షన్ హాల్ ఎదురుగా, గూడూరు పరిధిలో గల సర్వే నెం.351/1 లో డి.నెం.8/188-1 లో 2468.4 చ.గ.లు విస్తీర్ణం స్థలము మరియు భవనము శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర : అబ్దుల్ సత్తార్ గారి స్థలము, ఉత్తరం : యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం : అబ్దుల్ సత్తార్ గారి స్థలము.
స్థలము ఏరియా : 51 సెంట్లు లేదా 2468.4 చ.గ.లు
ప్లాను ప్రకారం భవనము ప్లింత్ ఏరియా - జీఎఫ్, ఎఫ్ & యస్ ఎఫ్ : 3359.00 చ.అ.లు, ఒక్కొక్కటి 10077 చ.అ.లు

మీలోని 1వ వారి తనఖాలోని ఆస్తులు : తనఖాలో ఉన్న నిల్వలు మరియు 90 రోజుల వరకు సదరు మెస్సర్స్ MDH పవర్ గేర్స్ లోని పుస్తక బకాయిలు.
. కడప స్టోర్ : 8/184 అల్మాస్‌పేట, కడప-516001.

తేది: 07.07.2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

జిరాఫీ చెస్ ఫెడరేషన్ ఇంటర్న్‌షిప్‌లకు ఏఐసీటీఈ అనుమతి

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరుకు చెందిన ఇంటర్నేషనల్ జిరాఫీ చెస్ ఫెడరేషన్‌కు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)తో కలిసి ఇంటర్న్‌షిప్‌లు చేసేందుకు అనుమతి లభించింది. ఈ విషయాన్ని ఫెడరేషన్ డైరెక్టర్ నారె శైలజ తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇక నుంచి తమ సంస్థ ప్రొద్దుటూరులో మేనేజ్మెంట్, టెక్నాలజీ, స్పోర్ట్స్ సైన్స్ విభాగాల్లో డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు ఉచితంగా ఇంటర్న్‌షిప్‌లు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఏఐసీటీఈ ఇంటర్న్‌షిప్ పోర్టల్ ద్వారా విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. ఎన్నికైన వారికి ఫెడరేషన్ శిక్షణ ఇస్తుందన్నారు. ఇది పూర్తి చేసిన విద్యార్థులకు విలువైన ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారన్నారు. విద్యార్థులు తమ బయోడేటాలో పొందుపరచుకొని చక్కని ఉపాధి అవకాశాలు పొందొచ్చన్నారు.

వాటర్‌షెడ్ పథకం పనుల పరిశీలన

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పలుగురాళ్లపల్లెలో చేస్తున్న వాటర్‌షెడ్ పథక పనులను మంగళవారం గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపిచంద్, జిల్లా సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయకుమార్ తనిఖీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ పడే ప్రతి వర్షం చినుకును భూమిలోకి ఇంకేలా చేస్తామన్నారు. వర్షం నీరు వృథాగా పోకుండా అడ్డుకట్ట వేసి నీటిని భూమిలోకి ఇంకేలా చేస్తామన్నారు. ఉపాధిహామీ, వాటర్‌షెడ్ సిబ్బందికి, కమిటీ సభ్యులకు పలుసూచనలు, సలహాలిచ్చారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

వేతనాలు కోరుతూ కార్మికుల సమ్మె

ఒప్పంద కార్మికులకు మద్దతు చెబుతున్న జమాతే ఇస్లామిక్ సంస్థ నాయకులు, సభ్యులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు కార్మికుల కుటుంబాలకు తగిన వేతనాలు ఇవ్వకుండా వారి జీవనాన్ని అడ్డుకుంటున్నాయని విప్లవ రచయితల సంఘం (విరసం) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ఒప్పంద కార్మికులు చేపడుతున్న సమ్మెకు విరసం, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే), జమాతే ఇస్లామిక్ సంస్థల ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే ఒప్పంద కార్మికులు సంక్షేమ పథకాలను అడుగుతున్నారన్నారు. ప్రైవేటు రంగంలో పని చేసే కార్మికులు, ఉపాధ్యాయులు కూడా సంఘటితంగా లేకపోవడం వలన తక్కువ వేతనాలు తీసుకుంటున్నా ఆందోళన చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. మద్దతు తెలిపిన వారిలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, సీమ జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, జిల్లా అధ్యక్షుడు షేక్ జాకీర్, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్‌బాషా తదితరులు ఉన్నారు.

వైకాపా నిర్లక్ష్యం... వాహనదారులకు శాపం

గత వైకాపా పాలకుల నిర్లక్ష్యం కారణంగా పులివెందుల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట బాగున్న రోడ్లను కూడా తవ్వి కొత్త రోడ్లు వేసేందుకు పనులు చేపట్టారు. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. పాత బస్టాండు నుంచి ముదిగుబ్బకు వెళ్లే మార్గంలో రోడ్డు ఒక వైపు మాత్రమే వేసి మరో వైపు వదిలేశారు. ఈ మార్గంలో నిత్యం వాహనసంచారం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. - **ఈనాడు, కడప**

EENADU Classifieds

JOBS

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

పల్లా హాస్పిటల్, 7రోడ్స్ సర్కిల్, కడప నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ & C-ARM టెక్నీషియన్స్ కావలెను. Cont: 9849040153.

Krushi Samstha Thamballa Palli Required: ORW-1 Qualification : Inter or, Salary & TA: 12000/- Cont: 9703547150.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏ విధమైన డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

మట్టి కుప్పలు... రాకపోకలకు తిప్పలు

కడప, కర్నూలు జాతీయ రహదారి నిర్మాణంపై వాహనదారులు మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రోడ్డు పునర్నిర్మాణ పనుల్లో భాగంగా గుంతలు చదును చేయడానికి మట్టిని ఇరువైపుల తరలించారు. అయితే మట్టిని సమాంతరంగా నెరించకపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. స్థానిక సమాచారం ప్రకారం ఇప్పటికి సుమారు 15 మంది వరకు మట్టిలో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కింద పడ్డారు. అధికారులు తొందరగా పనులను నిర్వహించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఖాజీపేట

చట్టాలపై అవగాహన అవసరం

చాపాడు, న్యూస్‌టుడే: మనిషి నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు చట్టాలు పరిష్కారం చూపుతాయని వాటిపై అందరూ అవగాహన కల్గి ఉండాలని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఖాజామొయినుద్దీన్ తెలిపారు. మంగళవారం చాపాడు మండలం అన్నవరంలో న్యాయసేవా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎలాంటి ప్రమాదాలు, నష్టాలు సంభవించినా తిరిగి లబ్ధి పొందేందుకు న్యాయ స్థానాన్ని సంప్రదించాలని సూచించారు. న్యాయవాదులు జేకే.వాణి, శివరామకృష్ణ, జ్వాలా నరసింహశర్మ, కరిముల్లా, వహాబ్, తహసీల్దారు రమాకుమారి, కేసీ కాలువ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ లోకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు నియోజకవర్గం లోని 21 మంది బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.28,50,100 మంజూరైంది. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సహాయనిధి పత్రాలను, చెక్కులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు. కాశినాయన: మండలంలోని బాలాయపల్లె, మిద్దెల, నరసాపురం వడ్డమాను గ్రామానికి చెందిన నలుగురు అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రుల్లో సొంత డబ్బు ఖర్చు చేసి చికిత్స చేయించుకున్నారు. వీరికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.3.8 లక్షలు మంజూరైనట్లు తెదేపా నాయకులు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

వివరాలు చెప్పేస్తే.. ఖాతాలు ఖాళీ చేసేస్తారు!

• ఓటీపీ సంఖ్యను ఎవ్వరికీ తెలపొద్దు • 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు నేరవార్తలు

సైబర్ నేరగాళ్లకు చిక్కి మోసపోవద్దని, అప్రమత్తతే అసలైన అస్త్రమని ప్రొద్దుటూరు మూడో పట్టణ ఠాణా సీఐ గోవిందరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం వేదవ్యాస డిగ్రీ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీబీఐ, ఈడీ, ఇతర శాఖల నుంచి మాట్లాడుతున్నామని వచ్చే మోసపూరితమైన ఫోన్స్ కాల్స్‌ను నమ్మవద్దన్నారు. ప్రభుత్వ శాఖల నుంచి ఫోన్ కాల్ చేసి వివరాలు అన్నీ అడగరని, ఒకవేళ అలా అడిగితే సైబర్ నేరగాళ్లే అని అనుమానించి వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. డిజిటల్ అరెస్టులు ఉండవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆ తరహాలో పులివెందులకు చెందిన ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.కోట్లు తీసుకుని మోసం చేశారన్నారు. తెలియని వ్యక్తులతో ఫోన్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుకూడదన్నారు. ట్రేడింగ్‌ను నమ్మి మోసపోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. యాప్‌లో రుణాలు తీసుకోవద్దని సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని ఓటీపీ చెప్పాలని ఎవరైనా కాల్ చేస్తే సమాధానం ఇవ్వకూడదన్నారు. పరిచయంలేని వ్యక్తులకు చరవాణులు ఇవ్వకూడదన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదన్నారు.

మాట్లాడుతున్న సీఐ గోవిందరెడ్డి, పక్కన కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, హాజరైన విద్యార్థినులు

సదస్సులతో చాలా ఉపయోగం

చాలా మంది సైబర్ నేరాల బారిన పడుతున్న ఈ తరుణంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరం. సైబర్ క్రైం నుంచి ఎలా తప్పించుకోవాలి... అధికారులకు ఎలా ఫిర్యాదు చేయాలనే విషయాలు తెలుసుకున్నాను. ఎవరైనా డిజిటల్ అరెస్టులని పోలీసు దుస్తుల్లో ఫోన్ చేస్తే భయపడకూడదు. ఓటీపీలు చెప్పొద్దు.

-మీనాక్షి, ప్రొద్దుటూరు

మోసపోకముందే జాగ్రత్తపడటం మేలు

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. కష్టపడి సంపాదించుకున్న డబ్బులు పోతే చాలా బాధగా ఉంటుంది. మోసపోకముందే జాగ్రత్త పడటం ఉత్తమం. బెట్టింగ్, ఇతర యాప్స్‌లను ఉపయోగిస్తూ అనేక మంది నష్టపోతున్నారు. వాటికి దూరంగా ఉండాలి. ఫేక్ కాల్స్‌ను వచ్చినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి.

-బి.చందన, ప్రొద్దుటూరు

అమ్మాయిలూ జాగ్రత్త

అమ్మాయిల ఫొటోల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సామాజిక మాధ్యమాల్లో రియల్ ఫొటోలు షేర్ చేయకూడదు. వాటిని మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసే అవకాశాలు ఉన్నాయి. సైబర్ నేరాలపై అవగాహన లేని వ్యక్తులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. మాకు అవగాహన కల్పించడం ద్వారా కొత్త విషయాలు తెలుసుకున్నాం.

-ఎ.చందన, ప్రొద్దుటూరు

రౌడీయిజం చేసుంటే బయట తిరిగేవారా?

మైదుకూరు : వైకాపాలాగా రౌడీయిజం చేసి ఉంటే ఆ పార్టీ నాయకులు ఊర్లో తిరిగేవారే కాదని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. రౌడీయిజం చేయడం వల్లే 11 సీట్లకు పరిమితమయ్యారని తెలిపారు. రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలని, అవినీతికి రౌడీయిజానికి సహకరించబోమని నిజాయతీగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన సూచనను అనుసరించి నడుచుకుంటున్నామని పేర్కొన్నారు. మీ నాయకుడిని చూసి మీరు, మిమ్మల్ని చూసి మీ కార్యకర్తలు దోచుకున్నారని విమర్శించారు. వైకాపా హయాంలో పట్టణానికి తాగునీటి సరఫరా చేశారని తమ పాలనలో ఆ పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడా ఫ్యాక్షనిజం లేదని, స్థానిక ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరేసే పరిస్థితి లేదన్నారు. వైకాపా పాలనలో వైద్య నియామకంలో వ్యక్తికి బెదిరింపులు వచ్చాయన్నారు. తమ పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా చేస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు దాసరిబాబు, బీసీ శ్రీనివాసులు, ధనపాల రవీంద్ర పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జాతర పీరు ఊరేగింపు

పెద్దముడియం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జంగాలపల్లె గ్రామంలో బీబీఫాతిమా జాతర పీరు ఉత్సవాన్ని మంగళవారం భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. వాయిద్యాల నడుమ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. భక్తులు పాల్గొని స్వామివారికి చక్కెర చదివింపులు చేశారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని మొక్కులు తీర్చుకున్నారు.

జంగాలపల్లెలోని బీబీఫాతిమా జాతర పీరు

విద్యుత్తుశాఖపై సంతృప్తిస్థాయి పెరగాలి

మైదుకూరు, న్యూస్‌టుడే : విద్యుత్తు సంస్థపై ప్రజలో సంతృప్తి స్థాయి పెంచేలా సేవలు అందించాలని విద్యుత్తు శాఖ సాంకేతిక విభాగ డైరెక్టర్ కె.గురవయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విద్యుత్తు శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించారు. డైరెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో సంతృప్తికర స్థాయి 52 శాతం మాత్రమే ఉందని అందోళన వ్యక్తం చేశారు. మైదుకూరు డివిజన్ వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో రైతుల సమస్యలను పరిష్కరించాలని, వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లను జాప్యం లేకుండా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ రమణ, ఈఈలు భరణిక్రిష్ణ, మధుసూదన్, రమణారెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్లు మల్లికార్జున, శివకుమార్, డీఈలు శ్రీకాంత్, కుల్లయప్ప, రవిచంద్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల శిక్షణకు పేర్ల నమోదు తప్పనిసరి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే : గోపవరంలోని ప్రభుత్వ పశువైద్య కళాశాలలో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు 'ఎస్సీ రైతులకు సుస్థిర గ్రామీణ జీవనోపాధిలో పాడి పరిశ్రమ ఆవశ్యకత' అంశంపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అసోసియేట్ డీన్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. శిక్షణలో పాల్గొనేందుకు ఔత్సాహిక రైతులు, గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 17లోగా 'హెచ్‌వోడీ ఎక్స్‌టెన్షన్' చరవాణిలో 83093 39877 తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

కలెక్టర్ సారూ... బడి బాగు చేయించరూ..!

కూలిపోయే స్థితిలోని పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న భాజపా అసెంబ్లీ కో-కన్వీనర్ గౌరీశంకర్, ఏబీవీపీ నాయకులు

ప్రొద్దుటూరు విద్య: ప్రొద్దుటూరు మండలం సీతంపల్లెలో అధ్వానస్థితిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి బాగు చేయించేలా చర్యలు చేపట్టాలని భాజపా అసెంబ్లీ కోకన్వీనర్ గౌరీశంకర్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శరత్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం పాఠశాలను వారు పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ నాడు-నేడులో పాఠశాలలు అభివృద్ధి చేశామని ఊదరగొట్టిన వైకాపా నాయకులు ఒక్కసారి సీతంపల్లె పాఠశాల దుస్థితి చూడాలన్నారు. విద్యాశాఖ అధికారులు ఉండి పాఠశాలలను ఏం చేశారని మండిపడ్డారు. బడి భవనం కూలిపోయే స్థితిలో ఉండటంతో విద్యార్థులను పక్కనే ఉన్న గ్రామ సచివాలయం భవనంలో చదువులు బోధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి వెంటనే సీతంపల్లె ప్రాథమిక పాఠశాలకు నూతన తరగతి భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులు వెంకటేశ్, సునీల్, సప్తగిరి, ఆదినాథ్, సుమంత్, సూర్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి డిమాండ్

మైదుకూరు: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి ఏవీ. శివరాం డిమాండు చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పొరుగుసేవల పద్ధతిలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి, పట్టణ ప్రణాళిక సిబ్బందికి జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండు చేశారు. పెండింగులో ఉన్న 6 డీఏలను, ఉద్యోగ విరమణ కార్మికులకు గ్రాట్యూటీ అందించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఆందోళనలో సీపీఐ పట్టణ నాయకుడు డి.సుబ్బరాయుడు, కార్మిక సంఘ నాయకుడు బి.పీరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు వెంకటసుబ్బయ్య, బి.రాజారావు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ప్రతినిధులతో ధర్నా చేస్తున్న కార్మికులు

శక్తియాప్‌పై అవగాహన తప్పనిసరి

బద్వేలు, బద్వేలు గ్రామీణ: శక్తి యాప్‌పై అవగాహన తప్పనిసరని సీఐ ఈదురుబాషా అన్నారు. స్థానిక ఎస్‌బీవీఆర్ కళాశాలలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యాప్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మహిళలు, విద్యార్థినులు ఇబ్బందుల్లో చిక్కుకున్నప్పుడు 112, 181, 1098 నెంబర్లకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసి రక్షణ పొందవచ్చన్నారు. పట్టణ ఎస్సైలు సత్యనారాయణ, సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాట్లాడుతున్న సీఐ ఈదురుబాషా

మడూరు కాలువలపై ప్రహరీ నిర్మించాలని విజ్ఞప్తి

ప్రొద్దుటూరు పట్టణం: పట్టణంలోని మడూరు కాలువలపై ప్రహరీ నిర్మించాలని కమిషనర్ రవిచంద్రారెడ్డికి మూమెంట్ ఫర్‌పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇన్‌ఛార్జి ఎండీ. అయూబ్‌ఖాన్ వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. పట్టణంలోని సైదాగారివీధి, సుధా థియేటర్ పక్కన ఉన్న మడూరు కాలువపై ప్రహరీ లేకపోవడం వలన చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

పెద్దముడియం: గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఎంపీడీవో శంషాద్‌బాను సూచించారు. మంగళవారం ఎంపీడీవో సభాభవనంలో ఎంపీపీ కానపల్లె సుబ్బమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. చిన్నపసుపుల, చిన్నముడియం, గ్రామాల్లో చేపట్టిన పనులు మరమ్మతులు చేయాలని ప్రజాప్రతినిధులు సమావేశంలో తెలిపారు. గ్రామాల్లో శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు, ఉపాధ్యక్షులు, హౌసింగ్ ఏఈ సుబ్బరాయుడు, ఏవో జాకీర్‌హుసేన్, నీటి సరఫరా ఏఈ సుధీర్, ఉపాధి ఏపీవో వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఓటర్ల చేర్పులు, మార్పులపై శిక్షణ

గోపవరం, న్యూస్‌టుడే : బద్వేల్ ఆర్డీవో సభాభవన్‌లో గోపవరం తాహసీల్దార్ త్రిభువన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఎల్‌వోలకు ఓటర్ల చేర్పులు, మార్పులపై శిక్షణ నిర్వహించారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని సిబ్బంది హాజరయ్యారు.

కార్మికులకు వేతనాలివ్వకపోవడం బాధాకరం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంగారిమఠం మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 15 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని వారి గోడును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. స్థానిక సోమిరెడ్డిపల్లె సచివాలయం-1 వద్ద పారిశుద్ధ్య కార్మికులతో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను 15 నెలలుగా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు.

తెదేపాను బలోపేతం చేద్దాం

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలో తెదేపాను మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కలసపాడులో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. నాయకులు జి.వెంకటరామిరెడ్డి, పట్టాభిరెడ్డి, రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచి ఈశ్వరరెడ్డి, బి.రోషిరెడ్డి, బి.నారాయణరెడ్డి, దాదాహయ్యత్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

● వాక్ విత్ 'ఈనాడు'లో పురపాలక సంఘ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

మైదుకూరు, న్యూస్‌టుడే : ఏమ్మా... మీ వీధిలో తాగునీరు సకాలంలో వస్తోందా.. కాలువలు, వీధిదీపాలు తదితర సమస్యలు ఏమైనా ఉన్నాయా. పూడికలు పెరిగి మురుగు పారుదల సక్రమంగా లేని ప్రాంతాలు ఏవైనా ఉన్నాయా.. అని మైదుకూరు పట్టణంలోని గాంధీనగర్, మాబునగర్‌లోని వీధుల్లో పురపాలక సంఘం కమిషనర్ ఎం.శ్రీనివాస రెడ్డి ప్రజలకు పలకరించారు. వార్డులోని వీధులను తిరిగి స్థానిక సమస్యలను గుర్తించారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్ కార్యక్రమంలో పర్యటించారు. వారి సమస్యలు తెలుసుకుని కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. పందుల బెడద ఎక్కువగా ఉందని స్థానికుడు వీరభద్రుడు కమిషనర్ దృష్టికి తెచ్చారు. గాంధీనగర్‌లో పందుల పట్టివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వాలు లేకపోవడంతో కాలువల్లో మురుగు ప్రవహించలేదని, కాలువల వెడల్పు తక్కువగా ఉండటంతో వర్షాకాలంలో పొంగుతున్నాయని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎ.వి.రమణ చెప్పగా కమిషనర్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాలనీల్లో సిమెంట్‌రోడ్లు, కాలువలు నిర్మించాలని అల్తాఫ్ విన్నవించారు. పురపాలక జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య చర్యలకు కార్మికుల కొరత ఉన్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు పది మందిని ప్రైవేట్‌గా కార్మికులను రప్పించి పనులు చేయిస్తామన్నారు. మూడురోజులపాటు గాంధీనగర్, మాబునగర్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పూర్తిస్థాయిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు మధుబాబు, గంగిరెడ్డి పాల్గొన్నారు.

కాలువలో ప్రవాహానికి అడ్డంగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని స్థానికులతో కలిసి పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది

కాలువలో విద్యుత్తు స్తంభం

గాంధీనగర్‌లో మురుగుకాలువలో విద్యుత్తు స్తంభం ఉండటాన్ని కమిషనర్ గుర్తించారు. కాలువలోకి చేరిన వ్యర్థాలు స్తంభం వద్ద అడ్డుపడటంతో ప్రవాహానికి అవరోధంగా మారడాన్ని గమనించారు. మాబునగర్‌లో లోవోల్టేజీ సమస్య వస్తోందని స్థానికులు తెలిపారు. విద్యుత్తు నియంత్రిక నుంచి మంటలు వస్తున్నాయని చెప్పగా విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యకు పరిష్కారం చూపుతానని కమిషనర్ వివరించారు.

అదుపు తప్పి బోల్తా పడిన లారీ

దువ్వూరు, న్యూస్‌టుడే : కడప-కర్నూలు జాతీయ రహదారిపై దువ్వూరు మండలం రామాపురం మెట్ట వద్ద మంగళవారం అదుపుతప్పి డివైడరును ఢీకొట్టి లారీ బోల్తా పడింది. కడప వైపు నుంచి కర్నూలు వైపు పచ్చి టెంకాయల లోడుతో వెళుతున్న లారీ డివైడరును ఢీకొట్టి రహదారిపై బోల్తా పడింది. ఈ ఘటనలో లారీ డ్రైవరుకు గాయాలయ్యాయి.

మంత్రికి ఫిర్యాదు చేశారని దాడి.. కేసు నమోదు

కాశినాయన, న్యూస్‌టుడే: మండలంలోని బాలాయపల్లె గ్రామానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఎస్సీకాలనీకి చెందిన ఒక్కపోగు ఓబయ్య అనే వ్యక్తి తమ కాలనీలో అంగన్‌వాడీ భవన స్థలం ఆక్రమణకు గురైందని ఆయనకు ఫిర్యాదు చేశారు. దీంతో 'నాపైనే ఫిర్యాదు చేస్తావా, నీ అంతు చూస్తా' అంటూ ఫిర్యాదుదారుడిపై అదే గ్రామానికి చెందిన భాగ్యరాజు, కార్తీక్ దుర్భాషలాడుతూ దాడికి యత్నించారని ఎస్సై యోగేంద్ర తెలిపారు. ఈ ఘటనపై భాగ్యరాజు, కార్తీక్, యోహాన్‌లపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

దౌర్జన్యంగా పొలం దున్నడంపై కేసు...

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని నల్లగొండుపల్లెలో సి.వెంకటరెడ్డి అనే వ్యక్తి చెందిన పొలాన్ని ట్రాక్టరుతో దౌర్జన్యంగా దున్నినట్లు మంగళవారం బాధితుడు ఫిర్యాదు చేశారని ఎస్సై తిమోతి తెలిపారు. ఈ మేరకు సి.శివనారాయణరెడ్డి ఆయన భార్య వరలక్ష్మిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

న్యాయం చేయాలని వినతి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: సింహాద్రిపురానికి చెందిన కొందరు వ్యక్తులు తమపై దాడిచేసి ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్నారని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మల్లికార్జున ఆరోపించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 11న తమ ఇంటి వద్ద దాడికి దిగారని దీంతో తన భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలిపారు. ఆ వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. తమకు ప్రాణ హాని ఉందని, తమపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

దేశాభివృద్ధిలో యువత కీలకం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: యువత నైపుణ్యం పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎర్రగుంట్ల జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ యూత్ స్కిల్స్‌డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, రోల్‌ప్లే, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులరెడ్డి బహుమతులు అందజేశారు. వృత్తి విద్యా ఉపాధ్యాయులు చంద్రఓబుళరెడ్డి పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చాపాడు: ఎన్నికల ముందు అలివిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం అల్లాడుపల్లె దేవళాలులోని ఓ కల్యాణ మండపంలో వైకాపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాలనరసింహారెడ్డి మాట్లాడుతూ కేసీ కాలువకు నీరొదిలే సమయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేశారు. వైకాపా ప్రభుత్వంలో కాలువలకు నిధులు కేటాయించలేదని చెప్పి, సంబంధిత నిధులపై విజిలెన్సుకు ఫిర్యాదు చేసిన ఘనత ఈ ఎమ్మెల్యేకు దక్కిందన్నారు. ఎంపీపీ లక్ష్మమయ్య, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా మా కక్షీయదారురాలు అయిన పినుపోలు సుబ్బరత్నమ్మ, భర్త పెద్దరామయ్య, డి.నెం:11/289, జడల గారి వీధి, ప్రొద్దుటూరు వారి వలన సరి అయిన ఇన్‌స్ట్రక్షన్స్ పొంది తెలియజేయడం ఏమనగా మా కక్షీయదారురాలి హక్కు అనుభవంలో ఉన్న డి.నెం : 11/290, డి.నెం : 11/289, డి.నెం : 11/287, జడల గారి వీధి, ప్రొద్దుటూరు గల ఇళ్లకు సంబంధించిన ఒరిజినల్ రికార్డులు పోయినవి. అట్లు పోయినట్లు Ist Town PS, ప్రొద్దుటూరు నందు ఫిర్యాదు సహా చేసి ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు 03.04.2025వ తేదీన ప్రచురణ సహా ఇవ్వడమైనది. ఇంతవరకు దొరకలేదు. అయితే సదరు ఆస్తులను మా కక్షీయదారురాలు విక్రయములు జరుపుచున్నది. అట్లు ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ దినం నుండి ఒక 20 దినముల లోపల స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ తెలుపుకొనవలెనని తెలియజేయడమైనది.

కక్షీయదారురాలి నెం. 9849964777.

ఇట్లు : శ్రీ వి.సునిల్‌కుమార్‌రెడ్డి, ఎం.ప్రకాష్
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు. 9985289244, 9885430399.

ఎమ్మెల్యే ఆదేశాలూ బేఖాతరు

• రాత్రి వేళల్లో ఉద్యోగినులకు రక్షణ కరవు • చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దుస్థితి

-న్యూస్‌టుడే, చాపాడు

చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాచ్‌మెన్‌ను నియమించినా గత రెండేళ్లుగా డిప్యుటేషన్‌పై కడప డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేస్తున్నారు. ఆసుపత్రి ఊరిబయట ఉండటంతో రాత్రివేళ నర్సులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుకాగానే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ఆసుపత్రిలో పర్యటించారు. ఆ సమయంలో మహిళా సిబ్బంది రాతపూర్వకంగా వారికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే డీఎంహెచ్‌వో నాగరాజుతో ఫోన్ ద్వారా మాట్లాడారు. పోస్టు కేటాయించినా వాచ్‌మెన్‌ను ఇక్కడకు ఎందుకు పంపలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నెల రోజుల్లో వాచ్‌మెన్ ఇక్కడకు వచ్చేలా చూడాలని చెప్పినా ఇంతవరకు ఆచూకీ లేకపోవడం గమనార్హం. ఆసుపత్రి ఆవరణలో గ్రామపెద్దలు చాలా ఏళ్ల క్రితం నాటిన మొక్కలు పెద్ద వృక్షాలై నీడనిస్తున్నాయి. వాటికింద ఏర్పాటుచేసిన అరుగులు రోగులకు సౌకర్యవంతంగా ఉన్నాయి. తాజాగా గ్రామపెద్దలు మళ్లీ కొన్ని మొక్కలు నాటారు. వాటికి నీరు పోసేవారు లేక ఎండిపోతున్నాయి. ఈ సమస్యపై వైద్యాధికారి శివప్రసాద్‌రెడ్డితో మాట్లాడగా వాచ్‌మెన్ నియామకంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.

ఎండిపోతున్న మొక్కలు, చెట్టు

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

దువ్వూరు, న్యూస్‌టుడే : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దారు, సబ్ రిజిస్టర్, వ్యవసాయాధికారి కార్యాలయాలు, దువ్వూరు-2 సచివాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆరా తీశారు. అధికారులు ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా సమస్యలను పరిష్కరించాలని, ఎలాంటి అవినీతి లేకుండా పనులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఏపీ. రవీంద్ర, తెదేపా నాయకులు పుట్టా ప్రభాకర్ యాదవ్, బోరెడ్డి వెంకటరమణారెడ్డి, అన్నవరం సుధాకర్ రెడ్డి, పంగా సుబ్బరాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌తో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నాగరాజు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం...

చాపాడు: చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో నాగరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, క్షేత్రస్థాయిలో పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ లార్వా సర్వే చేయాలని, సీజనల్ వ్యాధులు, డయేరియా రాకుండా చూడాలని వైద్యాధికారి శివప్రసాద్‌రెడ్డికి సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మల్లేష్, డాక్టర్ శ్రీవాణి పాల్గొన్నారు.

ఎరువు దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ఎరువుల దుకాణాల్లో..

ముద్దనూరు: మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో మంగళవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పి.మల్లికార్జునరావు, ఏడీఏ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు పలు దుకాణాల్లోని నిల్వలను, కాలం చెల్లిన ఉత్పత్తులను పరిశీలించారు. దుకాణాల్లో రిజిస్టర్లను తనిఖీ చేసి పత్రాలు లేని ఎరువులను చూశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,, దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

ఆయిల్ పామ్ సాగు పైలెట్ ప్రాజెక్టుగా సిద్దవటం

సిద్దవటం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సిద్దవటం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు బద్వేలు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జయభరత్ రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని పెద్దపల్లె రైతు సేవా కేంద్రంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని సూచించారు. సిద్దవటం మండలంలో సాగుకు 125 ఎకరాలు గుర్తించినట్లు చెప్పారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె మేజర్ పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామని సర్పంచి శీను పేర్కొన్నారు. స్థానిక పాపఘ్ని నదిలో గ్రామపంచాయతీ నిధులతో కొత్తగా ఏర్పాటు చేసిన తాగునీటి ఫిల్టర్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. శ్రీరాంనగర్, గండిరోడ్డు, పుల్లయ్యతోట ప్రాంతాలకు తాగునీరందించే ఫిల్టర్లు ఎండిపోవడంతో తక్షణం స్పందించిన సర్పంచి నదిలో కొత్తగా ఫిల్టర్లను వేయించారు.

మధ్యవర్తిత్వమే శాంతి మార్గం

కమలాపురం, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో మధ్యవర్తిత్వమే శాంతియుత మార్గం అని న్యాయమూర్తి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి మధుసూదన్‌రావు, న్యాయవాదులు, పోలీసులు

రైతుబజారులో కూరగాయల ధరలు



కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : కడప రైతుబజారులో **(నిన్నటి)** కూరగాయల ధరలు కిలోల్లో.. బంగాళదుంప- 35, క్యాబేజీ-25, క్యారెట్-60, బీన్స్-80, బీట్‌రూట్-40, కీర-50, దోస-35, దొండకాయలు -50, ముల్లంగి-35, అల్లం - 70, కాలీఫ్లవర్-40, క్యాప్సికం-70, టమాట-25, మిరపకాయలు-58, వంకాయలు-25, బెండకాయలు-25, బీర-40, కాకర-40, మట్టిక్కాయ-40, చిక్కుడు-60, అలసందకాయలు-40, అనపకాయలు-55, ఉల్లి-25, మునగకాయలు-50

సీఎం సహాయ నిధి పేదలకు వరం

పులివెందుల, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తోందని తెదేపా వేంపల్లె పరిశీలకుడు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో బాధితులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. వేంపల్లె మండలం అమ్మగారిపల్లెకు చెందిన వై.నాగిరెడ్డి కుటుంబ సభ్యులకు రూ. 6 లక్షల చెక్కును అందించామన్నారు.

చెక్కు అందజేస్తున్న రఘునాథరెడ్డి

అప్రమత్తతే సొమ్ములకు రక్ష

సైబర్ నేరాల నియంత్రణపై ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎస్ఐ తిరుపాల్‌నాయక్

సదస్సుకు హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

వేంపల్లె, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె ఎస్ఐ తిరుపాల్‌నాయక్ సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు, మహిళలు, నిరక్షరాస్యులు తదితర అన్ని వర్గాల వారు సైబర్ నేరాలతో మోసపోతున్నారన్నారు. బ్యాంకుల పేరిట సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి ఆధార్ సంఖ్య, ఓటీపీలు అడుగుతుంటారని, వాటికి స్పందించవద్దన్నారు. యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతుంటాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫోన్లు చేస్తుంటారన్నారు. మహిళలు, విద్యార్థినులు తమ ఫొటోలను స్టేటస్‌లో పెట్టుకోవడం చేయరాదన్నారు. దీనివల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్ సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఓబుళరెడ్డి, మల్లేశ్వరమ్మ, చారిత్ర విభాగాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్ పాల్గొన్నారు.

● **అవగాహన అవసరం :** సమాజంలో నిత్యం జరిగే సైబర్ నేరాలపై అవగాహన అవసరం. 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఎస్ఐ పలు విషయాలు చెప్పారు. ఈ విషయమై మా ఇంటి చుట్టుపక్కల వారిలో కూడా అవగాహన కల్పిస్తాను. **- మానస, బీఎస్సీ**

యాప్‌ల గురించి తెలుసుకున్నాం : ప్రైవేట్ యాప్‌ల వారు వ్యక్తిగత సమాచారం అడుగుతున్నారు. చరవాణిని ఎంత అవసరమో అంతే వాడుకోవాలి. ప్రైవేట్ యాప్‌ల ద్వారా మోసపోకుండా జాగ్రత్తగా ఉంటాం. 'ఈనాడు - ఈటీవీ' వారు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం స్వాగతనీయం. **- షేక్ సునీర్‌బాషా, బీఏ**

గ్రామపంచాయతీ అధికారులకు చెక్‌పవర్ ఇవ్వాలని వినతి

వేంపల్లె, న్యూస్‌టుడే : గ్రామపంచాయతీ అధికారులకు జిల్లా అధికారులు చెక్ పవర్ ఇవ్వకపోవడం అన్యాయమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. 60వేల జనాభా ఉన్న ఈ పంచాయతీలో అధికారులకు చెక్‌పవర్ ఇవ్వకపోవడంతో పంచాయతీలో నిధులున్నా రూ.100 కూడా ఖర్చు చేసే పరిస్థితి లేదన్నారు. రెండు నెలల క్రితం ఇక్కడ తాగునీటి సమస్య తలెత్తడంతో జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి చొరవతో బోర్లు వేశారని, వాటిలో కొన్నింటికి విద్యుత్తు కనెక్షన్లు కూడా ఇవ్వలేదన్నారు. అధికారులకు చెక్‌పవర్ లేక వేంపల్లెలో అభివృద్ధి కుంటుపడుతోందన్నారు.

మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవి

మహిళలకు కరపత్రాలు అందిస్తున్న తెదేపా పరిశీలకుడు రఘునాథరెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని చిన్నచౌక్ పోలీసు స్టేషన్ సమీపంలో రహదారి నిర్మాణానికి తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదో డివిజన్ పరిధిలోని ముత్రాసుపల్లె తదితర ప్రాంతాల్లో 15 పనులను రూ.5.03 కోట్లతో చేపట్టనున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో సమస్యలు గుర్తించామని వాటిని దశల వారీగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కమిషనర్ మనోజ్‌రెడ్డి, అదనపు కమిషనర్ రాకేశ్, తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లె : గండి ఆలయ ఛైర్మన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని తెదేపా పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కుమ్మరాంపల్లె ఎస్టీ కాలనీలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైకాపా హయాంలో పదవి చేపట్టిన గండి ఛైర్మన్ ఇప్పటికీ పదవిని వదిలిపెట్టకపోవడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, తెదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, నాయకులు చెప్పలి రెడ్డయ్య, బాలప్రతాప్, వేమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై అధికారుల దాడులు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని ఎరువుల దుకాణాలను మంగళవారం విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఎరువులను నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ డీఎస్పీ మల్లికార్జునరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, పులివెందుల సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి, ఏవో చెన్నారెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సరైన పత్రాలు చూపని పలు దుకాణాల్లో రూ. 22లక్షల విలువుగల ఎరువుల విక్రయాలను ఆపినట్లు తెలిపారు.

కమలాపురం, న్యూస్‌టుడే: రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించాలని లేదంటే చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ మల్లికార్జున హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీబీటి యంత్రం ద్వారా రైతుల వివరాలు నమోదు చేసి రైతులకు విక్రయించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, ప్రతి రోజూ స్టాక్ బోర్డు, ధరల పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు.

దీక్ష భగ్నంపై ఆగ్రహం

మారుతీనగర్, న్యూస్‌టుడే : పాత కడపలో దళితుల భూములను విడిపించి పేద దళితులకు న్యాయం చేయాలని గత 29 రోజులుగా ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే, సమస్యను పరిష్కరించకపోగా దీక్షలను భగ్నం చేసి టెంటును కూల్చివేయడం బాధాకరమని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. న్యాయం కోసం పోరాడుతున్న దళితులపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు.

ప్లాస్టిక్‌తో అనర్థాలపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ రాముడు, కళాశాల సిబ్బంది

పులివెందుల, న్యూస్‌టుడే : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పలితాలను వివరించారు. ప్రిన్సిపల్ ఫాదర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ వనచిన్నప్ప పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కడప నగరంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షంషుద్దీన్‌ను కలిసి బీటీయూ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున మాట్లాడుతూ.. ఇటీవల బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులు రిలీవర్లు లేక పాత పాఠశాలల్లోనే పనిచేస్తున్నారని, బదిలీ అయిన ప్రాంతంలో వారు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పీఎస్ హెచ్ఎం లకు, బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రకాల పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. విద్యార్థులు మాధ్యమాన్ని ఐచ్ఛికంగా తీసుకునే వెసలుబాటు కల్పించాలని కోరారు. అనంతరం డీఈవోను పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు. బదిలీల నిర్వహణ విజయవంతంగా చేపట్టారని అభినందనందించారు. బీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌బాబు, జిల్లా అధ్యక్షుడు మేంద్రగుత్తి గంగరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా గంగాధర్, సురేంద్ర, కార్యదర్శులు గణేష్ తదితరులున్నారు.

చెరువు నిర్మాణానికి భూమి పరిశీలన

లింగాల, న్యూస్‌టుడే: లోపట్నూతల పెద్దబావి వంకపై చెరువు నిర్మిస్తే పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరుగుతాయని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నీటిపారుదల శాఖ ఈఈ వెంకట్రామయ్యతో కలిసి లోపట్నూతల వద్ద అటవీ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమన్నూతల నుంచి వచ్చే వాన నీరు వృథా అవుతోందని, ఈ ప్రాంతంలో చెరువు నిర్మిస్తే ప్రజలకు, రైతులకు లబ్ధి కలుగుతుందన్నారు. అనంతరం ఈఈ వెంకట్రామయ్య మాట్లాడుతూ చెరువు నిర్మాణానికి కొండప్రాంతం అనువుగా ఉంటుందని, సాంకేతిక నిపుణుల పరిశీలన అనంతరం చెరువు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గడ్డం అమర్, నాయకులు సుధాకరరెడ్డిపాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

వేముల, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని ఏవో ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం చింతల జూటూరు, కుప్పగుట్టపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగులో ఉన్న పత్తి, ఉల్లిపంటలకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పంట బీమాలపై అవగాహన కల్పించారు. ఏఈవో సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : సాగులో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులొస్తాయని ఇన్‌ఛార్జి మండల ఏవో కృష్ణ సుమంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాచునూరు, కొత్త సంగటిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఐ ఏవో నీలానందం, ఏఈవో గంగాధర్‌రెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో ఓబులేసు

కృష్ణాజలాలు రాకకు ఎదురుచూపులు

లింగాల, న్యూస్‌టుడే: వ్యవసాయ బోర్లలో భూగర్భజలాలు అడగంటడంతో సాగు, తాగునీటికి గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం బియాన్‌తాతిరెడ్డిపల్లె ఎత్తిపోతల పథకం నుంచి నీటిపారుదల శాఖ అధికారులు కృష్ణాజలాలను విడుదల చేశారు. రైతుల విన్నపం మేరకు కొమన్నూతల, ఎగువపల్లె, దిగువపల్లె, మురారిచింతల గ్రామాలకు ప్రాధాన్యం మేరకు జలాలను తరలిస్తామని అధికారులు తెలిపారు. దిగువ గ్రామాలైన దిగువపల్లె, మురారిచింతల గ్రామాల్లోని పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే కృష్ణజలాలను విడుదుల చేయాలని రైతులు డిమాండు చేశారు. ఈ విషయాన్ని రైతులు ఈఈ వెంకట్రామయ్య దృష్టికి తీసుకెళ్లగా పదిరోజుల్లో రెండు గ్రామాలకు కృష్ణాజలాలు విడుదల చేస్తామన్నారు.

ప్రకటన

నా క్లైంట్ అయిన కుప్పపాటి నాగరత్నమ్మ, భర్త కుప్పపాటి శాంతారాం నాయుడు, డోర్ నెం. 8/2067, మారుతీనగర్, కడప సిటీ, కడప జిల్లా వారి సూచనల మేరకు తెలియజేయడం ఏమనగా, నా క్లైంట్ భర్తగారు అయిన కుప్పపాటి శాంతారాం నాయుడు 19.08.1985 సం॥లో డాక్యుమెంట్ నెం. 6111/1985 రీత్యా కడప మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాగరాజుపల్లె గ్రామ పొలములో సర్వే నెం. పుంజి డి.నెం.197లో యం 0.05 సెంట్లు జాగాను షద్దర్శను రామకృష్ణ తండ్రి పిచ్చయ్య అనువారి నుండి కొనుగోలు చేసినారు. నా క్లైంట్ భర్తగారు మరణించినారు. నా క్లైంటు పై తెలిపిన [illegible] 817/1980 తేదీ 28.02.1980 దారిలో ఎక్కడో పడిపోయినది. నా క్లైంటు తిరిగి వెళ్ళి దారివెంట చూడగా డాక్యుమెంట్ కనబడలేదు. కావున యావన్మంది ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై డాక్యుమెంటు దొరికినచో క్రింద ఇవ్వబడిన న్యాయవాది నెంబరుకు ఫోన్ చేసి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. ఇచ్చిన వారికి తగిన నగదు పారితోషికం ఇవ్వబడును. అట్లుకాకుండా ఈ ఒరిజినల్ డాక్యుమెంట్‌తో క్రయ, విక్రయాలు, ఎటువంటి లావాదేవీలైననూ జరిపినచో వారిపైన చట్టరీత్యా క్రిమినల్, చీటింగ్ కేసుల క్రింద తగిన చర్యలు తీసుకొనబడును.

ఇట్లు : (వి.గంగాధర్), అడ్వకేటు, కడప. సెల్ : 9949803755

మహారాజరాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, కోవూరు, SPSR నెల్లూరు జిల్లా.

O.S.No. 9/2024

గుండ్లపల్లి శ్రీనివాసులు ... వాది
Vs.
సోంటం సరిత ... ప్రతివాది

నోటీసు

To,
సోంటం సరిత W/o. కాటంరెడ్డి శ్యామ్‌రెడ్డి, హిందువు, వయస్సు 45 సం॥, D.No: 20/978, కో-ఆపరేటివ్ కాలనీ, కడప, (Town and Mandal), YSR కడప జిల్లా.

ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది ఏమనగా పై నెంబరు కేసు, పై వారి కోర్టులో మీకు నోటీసు నిమిత్తం తేది: 23-07-2025న వాయిదా వేసి యున్నారు. కావున మీరు తేది: 23-07-2025న ఉ. 10.30 గంటలకు ప్రత్యక్షంగా గానీ (లేక) లాయరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో కోర్టు వారు మిమ్ములను ఎక్స్‌పార్టీ వేసి పై కేసులో తదుపరి చర్యలు తీసుకోగలరు.

ఇట్లు: జి. బాలక్రిష్ణ, B.Sc., LLB
వాది తరపు అడ్వకేట్

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, కడప

DRK No. 109/2023

M/s Sri Sai Anjana Chit Funds Rayalaseema Pvt. Ltd., Rajampet, Rep. by its Manager /Foreman - **Disputant**
Vs
1) Thupakula Dinesh Farek and others - **Opponents**

Opponents No. 1 to 5 కు నోటీసు

1) Thupakula Dinesh Farek, W/o T.Suresh, aged 43 years, Tailoring and Embaying works, Residing at Flat No. G-3, Dinesh Residency, "Y" junction, Vivekananda Nagar, Kadapa City
2) Tupakula Suresh, S/o T.Saibaba, aged 47 years, Working as Librarian, Residing at Flat No. G-3, Dinesh Residency, "Y" junction, Vivekananda Nagar, Kadapa City.
3) Kotam Prakash, S/o K. Subbarayudu, aged 45 years, working as Deputy Librarian, Residing at D.No. 9/42, Medara Street, Proddatur, Kadapa District.
4) Gondipalli Raj Kumar, S/o G. Nagamuni, aged 51 years, working as Librarian, Gr-III, Residing at D.No. 39/323, Om shanthi Nagar, Kadapa,
5) Jonnavaram Siva Sankar Reddy, S/o J.Chinna Hussain Reddy, aged 50 years, working as Librarian, Gr-III, Residing at D.No. 2/110, Pedda Singanapalli Village, Madirepalli, Duvvur Mandal, Kadapa District.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తం రూ. 4,71,592/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponents No. 1 to 5 అయిన మీరు తేదీ : 23.07.2025 న ఉదయం 11 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Town-Ship, Kadapa నందు మీరు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల మీపై దావా పరోక్షంగా తీర్మానించబడును.

By Order of The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Kadapa.

G. Srinivasulu Naidu, A.V. Ramana,
Advocates for Disputant Kadapa